SAHAJ MĀRG SPIRITUAL

DIVYA PADA KOSAM

సహజ్‌మార్గ్ ఆధ్యాత్మిక

దివ్య పదకోశం

SHRI RAMCHANDRA MISSION SHAHJAHANPUR

U.P

GRAND MASTER LALAJI MAHARAJ



MASTER BABUJI MAHARAJ

FIRST MEDITATION HALL

ముఖవాక్యం (ముందుమాట)

ఈ పుస్తకం ***సహజ్ మార్గ్*** అభ్యాసులు బాబూజీ మహారాజ్ బోధించిన విధానాన్ని సరిగ్గా అనుసరించేందుకు, అలాగే వారి సాధనలో తలెత్తే సందేహాలను నివృత్తి చేసుకోవడానికి సాయం చేయడానికి సిద్ధం చేయబడింది.

మొదటి సంకలనం శ్రీ రామ్ చంద్రజీ మహారాజ్ గారు, అధ్యక్షులు, శ్రీ రామ్ చంద్ర మిషన్, షాజహాన్‌పూర్ (ఉ.ప్ర.) రచనల ఆధారంగా, ***సహజ్ మార్గ్ పరిభాష*** సంకలనం డా. వి. శ్రీ రామచంద్ర మూర్తి గారి చేత ***దేవవాణి*** అనే పేరుతో ప్రచురించింది..

తరువాత, శ్రీ కె.సి. నారాయణ గారి మార్గదర్శకత్వంలో ISRC మరిన్ని బాబూజీ మహారాజ్ రచనలను చేర్చి, ***కృతి*** అనే పేరుతో ప్రచురించింది.

ప్రస్తుతం ఉన్న ఈ సంకలనం ఒక సహజ్ మార్గ్ అభ్యాసి, పై వారి అడుగు జాడల్లో, వారు సంకలనం చేసిన వాటి నుంచి గ్రహించి, వాటికి మరికొన్ని బాబూజీ గారి రచనలు నుంచి గ్రహించి సంకలనం చేయబడినది, ఏ రచనల నుండి తీసుకోబడింది ఆ రచనల పేర్లు క్రింద ఇవ్వబడినది. అందుచే చదువరులు ఈవిషయం గ్రహించవలెను, అభ్యాసిలకు సులభంగా అందే విధంగా సాఫ్ట్ కాపీ రూపంలో సిద్ధం చేయబడినది. దీనికి ఇంగ్లీష్‌లో ***SAHAJ MĀRG SPIRITUAL DIVYA PADA KOSAM***, తెలుగులో ***సహజ్‌మార్గ్ ఆధ్యాత్మిక దివ్య పదకోశం*** అని పేరు పెట్టబడింది.

ఈ అదనపు పరిభాష ***బాబూజీ గారి ఆత్మ కథ*** (అనువాదకుడు శ్రీ ఎస్.పి. శ్రీవాస్తవ గారు)

1960, 1967 సంవత్సరాల ***ప్రిసెప్టర్ గైడ్‌లైన్స్*** పుస్తకాల నుండి తీసుకోబడింది.

తెలుగు అభ్యాసుల కోసం, ప్రతి ఇంగ్లీష్ సంకలనం క్రింద తెలుగు అనువాదం ఇవ్వబడింది. ఈ అనువాదాలు బాబూజీ మహారాజ్ కాలంలో ముద్రించబడిన పాత తెలుగు పుస్తకాల నుండి తీసుకోబడ్డాయి.

నా హృదయపూర్వక మనవి ఏమనగా ఈ సంకలనాన్ని చదివి, దాని అంతరార్థాన్ని గ్రహించి, అందులోని నిజాన్ని అనుభూతి పరచుకోగలరు.

లాలాజీ మహారాజ్ బోధనలోని ఒక అంశం

ఇప్పుడు ఒక చిన్న ఉదాహరణ ఇస్తున్నాను. దానిపై నా వివరణ తప్పుగా అనిపిస్తే, మీ ఆలోచనను పంచుకోవాలని కోరుకుంటాను.

1944 జూలై 8 – లాలాజీ మహారాజ్ ఇలా అన్నారు:

"ప్రజలు నన్ను చనిపోయానని భావించారు. వారు నన్ను చనిపోయినవాడనుకున్నప్పుడు, ఆధ్యాత్మిక ప్రసరణ (ట్రాన్స్‌మిషన్) ధారలో అడ్డంకి ఏర్పడింది; మరియు చాలామంది నాతో సంబంధం కొనసాగించలేదు."

ఈ మాటలు మనకు తెలియజేస్తున్నది ఏమనగా *ఆధ్యాత్మిక ప్రసరణ* ఆధ్యాత్మికంగా గురువుతో అనుసంధానం ఉన్న అభ్యాసులకు మాత్రమే లభిస్తుంది. శరీరానికి మాత్రమే అనుబంధం కలిగినవారు, గురువు మరణించారని భావిస్తే, వారికి అది లభించదు.

లాలాజీ మహారాజ్ – బాబూజీ మహారాజ్ పరిపూర్ణత చేసిన పద్ధతి

లాలాజీ మహారాజ్ ఒకసారి, బాబూజీ మహారాజ్‌ను పరిపూర్ణునిగా ఎలా తీర్చిదిద్దారో వివరించారు:

"ఏదైనా చక్రాన్ని (ఫ్లెక్సస్) తెరవాలనుకున్నప్పుడు, పవిత్రం చేయాలనుకున్నప్పుడు లేదా కరుణ కలిగించాలనుకున్నప్పుడు, తన స్వంత ఆలోచన, అలాగే అభ్యాసి ఆలోచన, ఆ బిందువుకు తీసుకెళ్లాలి. అభ్యాసి ఆలోచనను అక్కడ వదిలి, తన ఆలోచనను వెనక్కి తీసుకోవాలి.

నా జీవితకాలంలోనే నేను నిన్ను పరిపూర్ణునిగా తీర్చిదిద్దాను, కానీ పైన చెప్పిన విధానాన్ని పూర్తిగా ఉపయోగించలేదు.

నేను నిన్ను అత్యున్న త స్థితికి తీసుకెళ్లి, శరీరాన్ని వదిలిన తరువాత కూడా, తిరిగి నీపై పని కొనసాగించాను. దాని ఫలితాన్ని నువ్వు పొందావు. నీ శరీరంలోని ప్రతి కణం గుండా నేను లోపలికి వెళ్లి బయటికి వచ్చినట్టు, ఆ విధంగా నేను నీపై పని చేశాను. ఈ విధంగా నీవు పూర్తిగా పరిపూర్ణుడవయ్యావు."

లాలాజీ మహారాజ్ 1931 ఆగస్టు 14న మహాసమాధి పొందారు. ఆయనకు బాబూజీ మహారాజ్‌ను పరిపూర్ణునిగా తీర్చిదిద్దడానికి పదమూడు సంవత్సరాలు పట్టింది. ఆ సంవత్సరాల్లో, లాలాజీ మహారాజ్, అభ్యాసుల వ్యవహారం మరియు బాబూజీ మహారాజ్ ఆధ్యాత్మిక అనుబంధాన్ని గమనించారు. లాలాజీ మహారాజ్ అనంతరం, 31 మార్చి 1945:రోజున ఫతేఘర్‌లో భండారా జరిగిన రోజు. లాలాజీ ఆదేశాల మేరకు. ఉదయం 8:40 గంటలకు, షాజహాన్‌పూర్‌కు చెందిన బాబు రామచంద్ర గౌరవనీయులైన లాలాజీ వారసుడు అని రామేశ్వర్ ప్రసాద్ (ధృవధిపతి) జనరల్ సత్సంఘ్‌లో ప్రకటన చేశారు.

మనమందరం నిజమైన గురువు ఎవరు, ఆయన గుణాలు ఏమిటి, దేహాన్ని విడిచిన తరువాత కూడా, ఆధ్యాత్మిక అనుబంధం ఉన్న శిష్యులపై నిజమైన గురువు ఎలా పని చేస్తాడో గ్రహించేందుకు కృషి చేద్దాం.

ఆధ్యాత్మిక శిక్షణ ఉద్దేశ్యము

సాధ్యమైనంతవరకు దైవగుణములను మానవుడు తనలో సమ్మిళితము గావించుకొనుట ఆరంభించుటే శిక్షణ యొక్క ప్రధానోద్దేశము.

శిక్షణ - శిక్షణా ఫలితములు

అంతర్గత శాంతి, మానసిక నిశ్చలత, నిరాడంబరత, తేలికతనము అనునవి సాధనల సహజ ఫలితముగా సమకూరకున్నచో నీవు తప్పుదారియందు పయనించుచున్నావనియు, నీవు పొందెడి శిక్షణ లోప భూయిష్టమనియు నిశ్చయముగా గ్రహింపవచ్చును.

ఆధ్యాత్మిక శిక్షణ – దీక్ష

శిష్యునికి దీక్ష నొసంగుట సర్వశక్తిమంతుడగు భగవంతునితో అనుసంధానమేర్పడుటను సూచించును.

ఈ క్రింది వెబ్ సైట్ లో (లాలాజీ గారి,బాబూజీ గారివి) తెలుగు, కన్నడం, హిందీ,ఆంగ్లం , పుస్తకాలు, తెలుగు, ఆంగ్లం, హింది ఆడియో పుస్తకాలు మరియు ఆయన సమయంలో సోదర, సోదరి అభ్యసిలు వ్రాసిన పుస్తకాలు, పరిశోధన పుస్తకాలు, త్రై మాసపత్రికలు, సావనీర్ లు, ఆధ్యాత్మిక మార్గదర్శకాలు, ఉచితముగా పొందవచ్చును.

Websites:

www.babujishriramchandra.com

www.sriramchandra.in

www.saintkasturi.org

www.sriramachandradivyasannidhi.com

https://babujisahajmarg.in

ఎంచుకోనబడిన పుస్తకాలు

1. సత్యోదయము
2. రాజయోగప్రభావము
3. దశదేశములు
4. బుతవాణి **1,2** భాగములు
5. అనంతం వైపు
6. సహజమార్గ దర్శనము,
7. రామచంద్రుని సందేశాలు
8. రామచంద్రుని స్వీయచరిత్ర **1,2,3,4** భాగములు.
9. ఆధ్యాత్మిక మార్గదర్శకాలు **1960** మరియు **1967.**

సహజ మార్గం యొక్క ఉద్దేశ్యం ఏమిటి

మన సంస్థలో, అభ్యాసీ సాధన మొదలు పెట్టిన మొదటి రోజు నుండే చైతన్యవంతంగా తయారవుతాడు, ఎందువలనంటే, సహజ మార్గ విధానంలో మాస్టరు గారి శక్తి ప్రశిక్షకుని ద్వారా పని చేస్తుంది. ప్రతి ప్రశిక్షకునికి పద్ధతి తెలుసు - నిర్మలీకరణ మరియు 'యాత్ర' అంతే. మనం ఈరోజున మనలో గమనిస్తున్నట్లే, యాత్రను నిర్లక్ష్యం చేస్తే, అభ్యాసీ అంత గతిశీలకంగా తయారుకాడు. మనము ఒక చక్రం గుండా ప్రయాణం చేసినపుడు, మనం ఆ చక్రంలో గల శక్తినంతటిని పూర్తిగా జీర్ణించుకుంటాం. ప్రాణాహుతి ప్రభావం ద్వారా యాత్ర జరిగిన తరువాత ఉన్నత స్థాయి కేంద్రాలు నిమ్న స్థాయి కేంద్రాలను తమ అదుపులోనికి తీసుకుంటాయి, ఇది ఒక సానుకూలమైన వాస్తవం. నిమ్న స్థాయి కేంద్రాలను పూర్తిగా నిర్మలీకరణ చేసిన తరువాత అవి తమ యధార్థ స్థితిని పొందుతాయి. అలా అవి ఉన్నత స్థాయి కేంద్రాలతో అనుగుణ్యంగా ఉన్నప్పుడు ఉన్నత స్థాయి కేంద్రాలు అసంకల్పితంగా పనిచేయటం మొదలుపెడతాయి. మీరు పని వేగంగా జరగాలనుకుంటే, నిమ్న స్థాయి కేంద్రాలను ఉన్నత స్థాయి కేంద్రాలతో అనుసంధానం చేసి నింపవలెను. సరైన విధానం మరియు ప్రాణాహుతి ప్రసారం వ్యవస్థను దివ్యీకరిస్తాయి. ఒక విషయంలో నేను మీ అందరికీ ఒక హెచ్చరిక చేయదలచుకున్నాను. అత్యున్నత స్థాయికి పురోగతి సాధించినపుడు దైవమే అభ్యాసీని తన అదుపులోనికి తీసుకుంటుంది. అప్పుడు అభ్యాసీ వెన్నెముకలోని, ఒక్క విధ్వంసక నేత్రం తప్ప, అన్ని కేంద్రాలు క్రమంగా జాగృతమవుతాయి. విధ్వంసక నేత్రాన్ని జాగృతం చేయడం కేవలం దైవము యొక్క పని. తగిన సామర్థ్యము గల వ్యక్తి, తనకు తానుగా కృషి చేసి వెన్నెముకలోని మిగిలిన కేంద్రాలను జాగృతం చేయవచ్చు. ఇక్కడ నేను మరొక్క సారి చెప్పదలచుకున్న దేమిటంటే మన సంస్థలోని ప్రతి ప్రశిక్షకుడు ఆపని చేయగల సామర్థ్యము గలవాడే, కాని అది ఎట్టి పరిస్థితులలోనూ ప్రయత్నం చేయరాదు. ఎందుకంటే ఇది చాలా ప్రమాదకరమైనది. అత్యున్నత స్థాయికి చేరిన వ్యక్తి కూడా ఆ ప్రయోజనానికి కావలసినంత సూక్ష్మంగా ఉండడు. అందువలన

నేను మిమ్ములను దానిని స్పృశించవద్దని హెచ్చరిస్తున్నాను. తన వెన్నెముకలోని బిందువులు అన్నీ జాగృతమవని ప్రశిక్షకుడు కూడా ఈ పనిని చేయగలడు, ఎందువలనంటే ఇక్కడ పనిచేసేది మాస్టరు గారి శక్తి; మానవ కార్యకలాపాల ఫలితం ఎలా ఉండాలంటే, శరీరంలోని అన్ని చక్రాలు కూడా కేంద్రముతో అనుగుణంగా ఉండాలి. మరోలా చెప్పాలంటే వాటికవే కేంద్రంగా మారాలి, మాస్టరు గారి కృప అభ్యాసీ మీదవర్షిస్తున్నపుడు, అభ్యాసీలో క్రొత్త స్థితి జాగృతమవుతుంది. శరీరములోని ప్రతి సూక్ష్మరంధ్రం దాదాపు కేంద్రము యొక్క స్థితిని పొందుతుంది. మరోలా చెప్పాలంటే మానవ శరీరంలోని ప్రతి అణువు కేంద్రంగా మారుతుంది. అప్పుడు అంతా 'ఒకటి' గా మారుతుంది. ప్రశిక్షకులు ఈ విషయాన్ని గ్రహించలేదని, నాకు అనిపిస్తోంది. అది ప్రారంభంలో అయినప్పటికీ, మీరు ప్రాణాహుతిని ప్రసారం చేసేటపుడు, మీలో ఏ విత్తనం నాటబడిందో అదే విత్తనాన్ని అది పూర్తిస్థాయికి ఎదుగుటకు అభ్యాసులలో కూడా నాటుతారు. అటువంటి స్థితి అనుగ్రహింపబడిన ఒక పరిపూర్ణమైన మాస్టరును మనం పొందినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. ప్రాణాహుతి ప్రధాన అంశం అయినప్పటికీ, ఈ ఫలితాన్ని తీసుకురావటానికి ఈ పద్ధతిలోని నిర్మలీకరణ కూడా చాలా సహాయం చేస్తుంది. సహజమార్గము అంటే ఇదే. మిగతా 'సంస్థల'కు ఇది ఒక సవాలుగా కూడా ఉంటుంది.

ప్రతి అభ్యాసీ చాలా అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే మనలోని ఒకరిని దివ్యత్వము తన పనికై తయారు చేస్తుంది. అలా జరిగినపుడు ఆదేశం నేరుగా వ్యక్తికే వస్తుంది. అందువలన అతను అప్రమత్తంగా లేకపోతే దానిని గ్రహించలేడు. కానీ తన సందేశాన్ని అందుకోగలిగిన వారినే దైవం ఎల్లప్పుడూ ఎంచుకుంటుంది. ఒక దైవికమైన పదవి ఇచ్చినా ఇవ్వకపోయినా ఈ విధమైనటుంటి అప్రమత్తత ఎంతో అవసరం. అది నిరంతర స్మరణ ద్వారా అలవడుతుంది. ఒక వ్యక్తి, భగవంతుని ఎఱుకను కలిగి ఉంటే సహజంగా భగవంతుడు కూడా అతని గురించిన ఎఱుకను కలిగి ఉంటాడు.

సహజ మార్గంలో శిక్షణా పద్ధతి

దివ్య స్థితియొక్క చైతన్యమే జీవితము. మనం మనవంతు జాగ్రదావస్థను మనతో తెచ్చుకున్నప్పుడే భౌతిక ప్రపంచానికి సంబంధించిన పనులు మొదలైపోయాయి. మొదట్లో అది దివ్యత్వంతో బాగా సన్నిహితమైన సంబంధం కలిగి ఉండేది, అక్కడి నుండే జీవితం ప్రారంభమయ్యింది. జీవితం ముందుకు సాగుతున్న కొద్దీ చర్యలు మొదలై అవి అలా కొనసాగుతూ, వాటి స్వభావాన్ని అనుసరించి వాటి ప్రభావం ఉండటం మొదలయ్యింది. ఇప్పుడు మనం సమతౌల్య స్వభావాన్ని కోల్పోయి, సమతౌల్యం లేకుండా అయిపోయాం. చర్య అనేది చాలా శక్తివంతమైనది ఎందుకంటే అది జీవశక్తితో సంబంధం కలిగి ఉంది. అందుకే దాన్ని దుర్వినియోగం చేయడం వల్ల తప్పుడు ప్రభావాలు కలగడం మొదలయ్యాయి. ప్రతీ కేంద్రం తన మూలతత్వాన్ని కోల్పోయి వేర్వేరు ప్రభావాలను సంతరించుకోవడం ప్రారంభించింది. దాని ఫలితంగా శరీర వ్యవస్థ అంతా కూడా ఒక మానవ కర్మాగారంలా తయారై అప్పటి వరకూ ప్రోగు చేసుకున్నవాటిని బహిర్గతం చేయడం మొదలుపెట్టింది. ఈ ప్రక్రియ కొన్నేళ్ళు కొనసాగింది. ఒక జన్మ పూర్తయిన తరువాత మరో జన్మనెత్తాం. ఆప్పటివరకు ప్రోగు చేసుకున్న స్టౌల్యత ఫలితంగా ఏర్పడిన ప్రభావాలతో సహా క్రొత్త జన్మను తీసుకున్నాం. ఆ విధంగా మనం ప్రతి జన్మకూ మనమే స్వయంగా చర్యలుగా మారేదాకా వాటిని ప్రోగు చేసుకుంటూ వెళ్ళాం. ప్రతీ నాడీ కేంద్రం ఒక ధృవంగా మారిపోయి తన వాతావరణాన్ని సృష్టించుకుంటూ, మార్పులు చేసుకుంటూ వచ్చింది. మన చర్యలను బట్టి మనం ధ్రువాలను ఏర్పరచుకున్నాం. అలా పదే పదే చేయడం వల్ల ప్రతి కేంద్రం మరింత శక్తివంతంగా తయారయ్యింది. ఫలితంగా, వివిధ విభాగాలకోసం వివిధ కేంద్రాలనుండి వచ్చిన ఆదేశాలలో చిక్కుకుపోయి ఉన్నాం.

మన జీవితం ఆధ్యాత్మికత నుండి భౌతికంగా మారిపోయింది. మనం ఇంకా అధ్వాన్నంగా తయారయ్యే వరకూ కూడా ఇది ఇలా కొనసాగుతూ పోయింది.

ఎలాగో మొత్తానికి అది పరిస్థితుల ప్రభావం మూలానో లేక సాధుపురుషుల సాంగత్యం వల్లనో, మనం దైవత్వానికి సంబంధించిన గాలి అనుభూతి చెందడం మొదలెట్టాం. దాన్ని మన ప్రస్తుత అంతరంగ

స్థితితో పోల్చుకోవడం ప్రారంభించాం. అప్పుడు మనకు తెలియని ఉన్నతమైనదేదో ఉందని మనకర్థమైంది.

ఇప్పుడు మనం ఆ మూల స్థితిని తిరిగి పునరుద్ధరించడానికి పద్ధతులను వెతకనారంభించాం. సరైన మార్గదర్శి కోసం అన్వేషించాం. ఈ ఆలోచన కొన్నిసార్లు కేంద్రం అంతరాళాన్ని స్పృశించేది, చివరికి ఆ స్పర్శ అన్ని కేంద్రాల్లో కనిపించడం మొదలయ్యింది. వేరే మాటల్లో చెప్పాలంటే, ఏదో విధంగా అన్ని కేంద్రాల్లోనూ ఉండే ఆ మౌలికమైన ఆధ్యాత్మిక పదార్థాన్ని ఒక రకమైన కంపనాన్ని పుట్టించే విధంగా స్పృశించగలిగాం. ప్రతి చర్యకూ ఒక ఫలితం ఉంటుంది కాబట్టి, దీనికీ సొంతంగా ఒకటుంటుంది. అది అసలైన ఆధ్యాత్మికత కల్గిన సరైన మార్గదర్శి వైపుకు మనలను నడిపిస్తుంది. ఆ స్థాయికి తక్కువగా గనుక ఉన్నట్లయితే, ఆధ్యాత్మికత ముసుగులో ఒక స్థూల వ్యక్తిత్వాన్ని కనుగొంటాం. కేవలం సాక్షాత్కారం కోసం మాత్రమే తపించే వ్యక్తి అయినప్పుడే మనం సరైన వ్యక్తిని కనుగొనగలుగుతాం. అదృష్టవశాత్తు సహజమార్గంలో మనకు సంపూర్ణమైన ఆధ్యాత్మిక మాస్టరున్నారు.

సమతౌల్యత లేని ఆలోచనా విధానం వల్ల కలిగిన ప్రభావాల వల్ల ఏర్పరచుకున్న ధ్రువాలను నాశనం చేయడం మాస్టరుగారి ధర్మం. అవి నాశనమైపోతే తప్పుడు ప్రభావం కలిగించే మార్గం త్రుంచి వేయబడుతుంది. మనం సరైన ఆధ్యాత్మిక స్థాయికి చేరుకోగలుగుతాం. అన్నిటినీ క్రమబద్ధం చేయడం, మనలో ఆ మూల స్థితిని పునరుద్ధరించడం ఇవన్నీ మాస్టర్ గారి బాధ్యతైపోతుంది. ఆ విధంగా మనవంతుగా వచ్చిన దివ్యత్వం పట్ల జాగృతిని మనం గుర్తించడం మొదలెడతాం.

మాస్టరు మనపై ఎలా పని చేస్తారు? తనలో ఉన్న ఆ పవిత్రమైన దివ్యత్వ ఆధ్యాత్మిక స్థితినే అభ్యాసీలోకి ప్రవేశపెడతారు, ఎందుకంటే అదే ఆయన పని కాబట్టి. సహాయ సహకారాల కోసం కొన్ని పద్ధతులను నిర్దేశిస్తారు. శ్రేష్టమైన పద్ధతి ధ్యానమే, అందులో కూడా ఆయన సహాయం అందిస్తారు. అసలు ధ్యానం అంటే ఏమిటంటే, మనస్సును అటూ ఇటూ తిరుగాడనివ్వకుండా, కేంద్రాన్ని అంటిపెట్టుకొని ఉండేలా అలవాటు చేయడమే. ఈ ప్రయోజనం సిద్ధించడం కోసం హృదయంపై ధ్యానించమని నిర్దేశించడం జరిగింది. మనం హృదయంపైనే ఎందుకు ధ్యానిస్తాము అనేది ఇప్పటికే మన పుస్తకాలలో వ్రాయబడింది, కాబట్టి నేను ఇక్కడ మరల చెప్పవలసిన అవసరం లేదు. నేను ఇంతకుముందే చెప్పినట్లుగా, అభ్యాసీ హృదయంపైనే ధ్యానించాలి, అయితే మాస్టర్ గారి పట్ల వినమ్రమైన వైఖరిని

కూడా కలిగి ఉండాలి. ధార్మిక మార్గంలో ఏదైనా సంకటముంటే, నేరుగా శరణాగతిని పొందడమే సరియైనది. సాధారణంగా జనం ఆలయాలకు వెడుతూ, విగ్రహాలకు మొక్కుతూ సమర్పించేసుకున్నాం అనుకుంటారు. అది సామాన్యంగా పెదవులకు మాత్రమే పరిమితమై ఉంటుంది. ఇది అసలు శరణాగతే కాదు. నిజానికి శరణాగతి స్థితి ఎలా ఉంటుందంటే పులి దాడి చేయడానికి వస్తున్నా సరే, తన తల్లి ఒడిలోకి పరుగెత్తే పిల్లవాడి స్థితిలా ఉంటుంది. తన తల్లి పులి నుండి కాపాడగలదో లేదో ఆ పిల్లవాడికి తెలియదు. శరణాగతి అయ్యే శ్రేష్ఠమైన మార్గం నేను చెప్పినట్లుగా, భగవంతునిపై ఆధారపడినట్లుగా అనుభూతి చెందడం. దానికి ముందు నిజంగా సమర్థుడైన మాస్టరు పట్ల సహకరించే వైఖరి కలిగి ఉండాలి. సాధారణంగా శరణాగతి చెందే ప్రక్రియలో, "నేను సమర్పించుకుంటున్నాను" అని అన్నప్పుడు "నేను చేస్తున్నాను" అన్నది మనకు తెలుస్తూ ఉంది, కాబట్టి ఈ ‘‘నేను’’ అన్నది పూర్తిగా పోవాలి. ఇలా చేస్తే ఈ నిమ్నాత్మ పెరుగుతుంది కాని శరణాగతి కాదు. శరణాగతి అనేది నిజమైన అర్థంలో గనుక సాధన చేసినట్లయితే, భక్తి (భక్తి మరియు ప్రేమ) వలన కలిగే పరిణామం. నిజమైన భక్తి అంటే లోపలున్న అసలు జీవితో అంటిపెట్టుకొని ఉండటం. భక్తి అనేది ప్రధాన సాధనం, అత్యున్నత భక్తిలో అభ్యాసీ దేనిని ప్రేమిస్తున్నాడో, ఎందుకు ప్రేమిస్తున్నాడో తెలియని అనుభూతి పొందుతాడు. శ్రీకృష్ణ భగవానునికి సంబంధించిన ఇటువంటి ఉదాహరణలు పవిత్ర గ్రంథాలలో చాలా ఉన్నాయి. విడిగా ఉన్నామన్న స్పృహ అనేది శరణాగతి స్ఫూర్తికి దూరంగా ఉంచడమే గాక ఒక్కోసారి అనుకున్న దానికి భిన్నంగా ఫలితాలుండే అవకాశం ఉంది. ఉదాహరణకు, ఒక మగ పులి తనను పులిగా భావిస్తే, అది తన సొంత పిల్లల మీదకే దూకుతుంది. మనిషి కూడా తనను తాను మనిషిగా భావించినట్లయితే, అతను ఇతరులను ఒక దెయ్యంలా హింసిస్తాడు. మీరు సంపూర్ణ శరణాగతి చెందారని మీకు ఎలా తెలుస్తుంది ? మొత్తం మానవాళి పట్ల మనం సహజంగా సమర్పణ భావంలో ఉన్నప్పుడు తెలుస్తుంది. శరణాగతి పరిపూర్ణమైనప్పుడు, శరణాగతి అన్నఆలోచనే పోతుంది, అది పూర్తిగా సహజంగా మారుతుంది. సహజత్వాన్ని సాధించే విషయంలో అభ్యాసీ ప్రధానమైన శ్రద్ధ వహించవలసి ఉంటుంది. శరణాగతి మరియు సహకారం అనేవి కవలలు. అభ్యాసీ రెండు విధాలుగా ముందుకు సాగుతాడు, రెండూ అవసరమే: ప్రాణాహుతి ప్రభావం వల్ల, తను స్వయంగా చేసే ప్రయత్నం వల్ల. ప్రశిక్షకుడు ప్రవేశపెట్టిన వెలుగు వివిధ కేంద్రాల్లో ప్రయాణించినప్పుడు అభ్యాసీ ఒకవిధమైన ప్రకంపనాన్ని అనుభూతి చెందుతాడు. ఆ అనుభూతి ఉన్నతమైన బిందువులలో కూడా కలుగుతుంది. ప్రశిక్షకుడు చేసే మరో పని

ఏమిటంటే, వివిధ మండలాల్లోనూ, కేంద్రాల్లోనూ అభ్యాసీ 'యాత్ర' జరిగేలా ప్రారంభించడం చేస్తారు. తమ స్వంత శ్రమతో 'యాత్ర'ను మొదలెట్టినవాళ్ళు బహుకొద్ది మంది మాత్రమే ఉంటారు. కేవలం సహజ మార్గంలో మాత్రమే, ఈ శిక్షణా పద్ధతిలోనే అభ్యాసీ యొక్క ఆధ్యాత్మిక దుస్తులకు అవసరమైనవాటిన్నిటిని పొందికగా అల్లడం జరుగుతుంది. అందుకే ప్రశిక్షకులు ఎంతో శ్రమతో కూడిన పనిని చెయ్యవలసి ఉంది. ప్రశిక్షకుల సహాయం లేకుండా మనిషి ఉన్నత క్షేత్రాలకు వెళ్ళలేడని నేను ఘంటాపథంగా చెప్పగలను, ఎందుకంటే జీవం అనేది ఉన్నత క్షేత్రాల నుండి క్రింది క్షేత్రాల్లోకి దిగి వచ్చేసింది కాబట్టి. మరోలా చెప్పాలంటే అది తన శక్తిలోనే దిగులోంది. ఆ సూక్ష్మమైన శక్తి చాలా బలంగా ఉంటుంది, అందుకే అభ్యాసీ తన స్వప్రయత్నంలో ముందుకు వెళ్ళాలని యత్నిస్తే, అతను క్రిందకి నెట్టివేయబడతాడు. ఎందుకంటే ఆ సూక్ష్మశక్తికి ఎదురెళ్ళలేడు. ఒకానొక దశ వరకూ అభ్యాసీ చెప్పుకోదగ్గ సమయంలో ముందుకెళ్ళగలుగుతాడు.. కాని దాన్ని దాటి తనకు తానుగా ముందుకు సాగలేడు. ప్రశిక్షకులకు ఆ కేంద్రాలను గురించిన జ్ఞానం, అందులో ఉండే శక్తిని గురించిన జ్ఞానం ఉంటుంది. వారు నేరుగా అందుకుంటున్న దివ్యశక్తితో మొత్తాన్ని సరిగ్గా అమర్చగలుగుతారు. అభ్యాసీ కేవలం తన స్వప్రయత్నంలోనే ముందుకు సాగినా, లేక మాస్టరును ఒక స్థాయిలో నిర్లక్ష్యం చేసినా అతను ఒక విధమైన వక్రతను ఏర్పరచుకుంటాడు, అది ముందుకు సాగనీయకుండా ఒక గ్రంధిలా మారిపోతుంది. దీనిని కేవలం ప్రాణాహుతి ద్వారా మాత్రమే సరిదిద్దగలుగుతాం. ప్రశిక్షకులకు పని చేయడానికి ముఖ్యమైన పనిముట్టు సంకల్పశక్తి. అయితే అభ్యాసులు త్వరితగతిన మంచి ఫలితాలను పొందే విధానాలను నేను ప్రశిక్షకుల కోసం ఇంతకు ముందే వ్రాశాను. ఇప్పుడు, వారి స్వంత అనుభవాలను జోడించవలసిందిగా మన మిషన్ ప్రశిక్షకులను నేను అభ్యర్థిస్తున్నాను. ప్రశిక్షకులు అభ్యాసుల కోసం అనుసరించే విధానాలు ధ్యానం, ప్రార్థనలు, ప్రశిక్షకులు స్వంతంగా అభ్యాసుల ఉన్నతి కోసం అనుసరించే ఇతరమైన అవసరమైన విధానాలున్నాయి.

ప్రార్థన - అవసరము

ప్రార్థనా ఎందువలననగా ఆసమయములో మనము దీనతతో వేడుకొను స్థితిలో, శరణాగతికి అతి దగ్గరగా చేరెదము. మనము సులభముగా శరణాగతి స్థితికి చేరలేను అని అనుకొన్నపుడు, యిది సరియైన పద్ధతి. ఇప్పుడు యితర విషయములు వచ్చును. ఒక వ్యక్తి తన మనస్సులో కోపము యొక్క ప్రభావమునకు తరచుగా కాని లేదా అలవాటుగా కాని లోబడవచ్చును. అతను గురువు వద్దకు పోయినపుడు వారు దీనిని తొలగించుకొనుటకు కొన్ని పద్ధతులను సూచించవచ్చును. కొన్ని మానసిక రుగ్మతలకు స్పష్టముగా పద్ధతులను సూచించుట మంచిది కాదని నా గురుదేవులు వారి పుస్తకములో వ్రాసియున్నారు. ఒక గొప్ప యోగి అటువంటి పరిస్థితులలో మంచి ఫలితములతో కూడిన ఏ పద్ధతిని సూచించునో, అటువంటి పద్ధతిని సూచించవలెను. అదియే సరియైన పద్ధతి. ఎందువలననగా దానికి తగిన రుజువు కలదు. దైవ జ్ఞానము పొందిన గురువు ఏ పద్ధతి చెప్పిననూ అది సరియైనదే యగును. సహజ మార్గ విధానములో, పనిచేయుట ప్రశిక్షకుల వంతు, మార్పుచెందుట అభ్యాసీ వంతు. "నీతివంతమైన ధైర్యమే" ఆధ్యాత్మికతకు ఆధారము. అది మనము నీతివంతముగా నున్నపుడు వృద్ధి చెందును. "ఒక వ్యక్తి ఆధ్యాత్మికముగా ఉన్నతి సాధించినప్పటికీ, అతని నీతివంతమైన నడవడిక సందేహాస్పదమైనచో, అతను ఆధ్యాత్మికంగా కొంతైనా ఎదగని వాడని నేను (పూజ్య లాలాజీ గారు చెప్పెదను". అని నా పూజ్య గురుదేవులు చెబుతుండెడివారు. నిజమైన భావనలో నీతివంతమనగా ఏమిటి? మనలోని అన్ని శక్తులు సమత్వస్థితికి చేరి సరిగా ఉపయోగపడుటయే. ఇది యేవిధముగా సాధ్యమగును? మనిషి తన అహంకారమును వీడినప్పుడు యిది వృద్ధిచెందుట మొదలిడును. అందువలన. ఏమతములో ఇచ్చిన పద్ధతులైనా దీని కొరకే. దీనికి సహజమార్గములోని పద్ధతులు చాలా సులభమైనవి. "అహం" నకు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చినచో నీతి నశించును. ఆత్మను దైవత్వము వైపు మళ్లించు పాత్రను ప్రశిక్షకులు మాత్రమే పోషించవలెను.

ఆత్మ అనగా నేమి? అది మనస్సు యొక్క ప్రభావము వలన యేర్పడిన స్థూలమైన స్థితి. ఇంకా వివరముగా అందరికీ అర్థమగునట్లు చెప్పవలెనన్న, “ఆత్మ తనకు తానుగా అస్థిత్వమునొంది, ఒక ప్రత్యేక శక్తిగా తయారగును". మనము సమర్థ గురువు చేతులలోనున్నచో "మనిషి మనిషనిపించుకొనుటకు” కావలసినవన్నియు వాటంతటవే క్రమేపి సమకూరును. వాస్తవముగా చెప్పవలెనన్న, మన సాధనా విధానములో నిద్రాణస్థితిలో నున్న అభ్యాసీలోనికి దైవత్వము ప్రశిక్షకులకు యిచ్చిన పద్ధతుల ద్వారా ప్రవేశపెట్టబడును. సతతస్మరణ అభ్యాసీకి చాలా సహాయకారి కాగలదు. గురువు అభ్యాసీలోని దట్టమైన పొరలను తొలగించుట వలన దైవత్వము వికసించుట మొదలిడును. ఈ ఆధ్యాత్మిక స్థితిలో అభ్యాసి వికసించుట మొదలిడును. ప్రశిక్షకుడు తనయందు తనకు నమ్మకము లేకుండా ప్రాణాహుతి యిచ్చిననూ లేదా అభ్యాసీ సున్నితత్వ లోపమువలన అనుభూతి చెందకపోయినను అది అతనికి వెలుగునిచ్చును. మనందరిలోను ఒకే దివ్యశక్తి పనిచేయుటయే దీనికి కారణము. అభ్యాసి స్వభావమును మార్చుట ప్రశిక్షకుని ధర్మము. సంస్థలోని ప్రశిక్షకులందరు, గురువులుగా కాకుండా, ఒక తోటి మానవునిగా, అభ్యాసీలకు మంచి సహాయము చేయుచున్నారు. ఇది యింకను అభివృద్ధి చెందుగాక.

CONTENTS

S.No		PAGE NO
1	ABHYAS అభ్యాస్, సాధన	**67**
2	ABHYASI, అభ్యాసి, సాధకుడు	
3	ABSOLUTE, సంపూర్ణ	
4	ABSORBENCY శోషణము	
5	ABSORBENCY IN BRAHMAN బ్రాహ్మంలో శోషణం,	
6	ABSORBENCY IN MASTER మాస్టర్‌లో శోషణ	
7	ABSORPTION శోషణ	
8	ABUDIYAT అత్యున్నత స్థాయి	
9	ACTIVITY కార్యాచరణ	
10	ACTUAL PATH వాస్తవ (సరైన నిజ) మార్గము	
11	ADEPT ప్రవీణుడు	
12	ADDRESS చిరునామా	
13	ADMIRE మెచ్చుకొను	
14	ADI GURU (LALAJI) ఆది గురు (లాలాజీ)	
15	ADITYAVARNAM TAMASAH PARASTAT ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్	
16	ADOPT ఆచరించు	
17	ADVAITA అద్వైత	
18	ADVANCE ముందుకు	
19	ADVICE సలహా	

20 ADWAITA అద్వైత

21 AFFLICTIONS బాధలు

22 AHAM అహం

23 AHAMKAR అహంకార్

24 AHAM BRAHMASMI అహం బ్రహ్మాస్మి

25 AHANKARA / AHAMKAR అహంకార

26 AILMENTS అనారోగ్యాలు

27 AJAPA (SHABA) అజపా

28 AJNA - CHAKRA అజ్ఞా చక్రం

29 AJNANATA అజ్ఞాత

30 AKSI (AKSHI) AND KASBI అక్సి మరియు కబ్సి

31 ALERTNESS అప్రమత్తత

32 ALLUREMENT ఆకర్షణ

33 ALMIGHTY దేవుడు

34 AMUSEMENTS వినోదాలు

35 ANAHAT / ANAHAD అనాహత్ / అనాహద్

36 ANAHAT JAPA అనాహ త్ జపం

37 ANALYTICAL CAPACITY విశ్లేషణాత్మక సామర్థ్యం

38 ANANDAM ఆనందం

39 ANGER కోపం

40 ANNIHILATION వినాశనం

41 ANUBHAVA SHAKTI అనుభవ శక్తి

42 ANUKOOLASYA SANKAPLA
అనుకూలస్య సంకల్పం

43 ANXIETIES ఆందోళనలు

44 ASAN /ASANA ఆసనం

45 ASHRAM ఆశ్రమం

46 ASHTANG YOGA అష్టాంగ్ యోగా

47 ASPIRATION ఆకాంక్ష

48 ASSERT(ED) నొక్కిచెప్పండి

49 ASTRAL BODY TECHNIQUE సూక్ష్మ శరీర పద్ధతులు

50 ATMAN ఆత్మ

51 ATTACHMENT అనుబంధం

52 ATTAIMENT సాధన

53 ATTENTIVENESS శ్రద్ధ

54 ATTITUDE TOWARDS PAIN నొప్పి పట్ల వైఖరి

55 ATTRACT ఆకర్షించు

56 ATTRACTION ఆకర్షణ

57 ATTRIBUTES గుణాలు

58 AUM / OM ఓం

59 AUTO TRANSMISSION **స్వయంచాలికమైన ప్రసారం**

60 AVADHUTA అవధూత

61 AVARANA అవరణ

62 AVATAR / AVATARS అవతారం / అవతారాలు.

63 AVIDYA అవిద్య

64 AVYAKTA GATI అవ్యక్త గతి

65 AWAAZ DHIL హృదయ స్వరం

66 AWAKENING మేల్కొలుపు

67 BACK-BONE వెన్నెముక **120**

68 BALANCE సంతులనం, సమతుల్యం

69 BALANCED STATE సమతుల్య స్థితి

70 BARKING మొరిగే

71 BARZAKH బర్జాఖ్

72 BASE ఆధారము, మూలము

73 BASER PRACTICES తక్కువ స్థాయి పద్ధతులు

74 BASIC FACT ప్రాథమిక వాస్తవం

75 BASIC PRINCIPLES ప్రాథమిక సూత్రాలు

76 BEARD గడ్డం

77 BECOMING మారుతోంది

78 BED TIME PRAYER పడక సమయ ప్రార్థన

79 BEEJ-DAGDH బీజ్-దగ్ధ

80 BEGGAR బిచ్చగాడు

81 BELONGINGS వస్తువులు

82 BHAKTHA భక్త

83 BHAKTI భక్తి

84 Bhakti - Anti-spiritual
భక్తి - ఆధ్యాత్మిక వ్యతిరేకమైనది.

85 Bhakti - Degradationభక్తి అధోకరణం

86 Bhakti-Devotion భక్తి – భక్తి

87 Bhakti flattery భక్తి - ముఖస్తుతి

88 Bhakti-purposeless భక్తి - ప్రయోజనం లేనిది

89 BHANDAR భండార్

90 BHANDARAS భండారాలు

91 BHARATA భరత

92 BHAVAS భావాలు

93 BHOGA / BHOG భోగా/ భోగ్

94 BHUMA భూమా

95 BIPOLAR-BEING దిస్వభావం -జీవి

96 BIRTH RIGHT బర్త్ రైట్

97 BLESSINGS దీవెనలు

98 BLIND FAITH గుడ్డి నమ్మకం

99 BLISS ఆనందం

100 BLUNDERS తప్పులు

101 BODIES శరీరాలు

102 BODY శరీరం

103 BONDAGE బంధం

104 BONES AND ASHES ఎముకలు మరియు బూడిద

105 BOOKS పుస్తకాలు

106 BOON వరం

107 BOUND నిర్బంధములో పెట్టు

108 BOUNDEN DUTY కర్తవ్యం

109 BOW AND ARROW విల్లు మరియు బాణం

110 B-1 PURIFICATION బి-1 శుద్ధీకరణ

111 BRAHMAGATI బ్రహ్మ గతి

112 BRAHMALOKA బ్రహ్మ లోక

113 BRAHMAN బ్రహ్మ

114 BRAHM(-AN) బ్రహ్మ

115 BRAHAM-GATI బ్రహ్మ గతి

116 BRAHMANDA MANDAL బ్రహ్మాండ మండలం

117 BRAHMANISTHA బ్రహ్మనిష్ఠ

118 BRAVEST ధైర్యవంతుడు

119 BREATH ఊపిరి, శ్వాస

120 BRETHREN బ్రదర్న్

121 BROODING బ్రూడింగ్, చాలా తీవ్రంగా ఆలోచించు

122 BROTHERHOOD సోదరభావం

123 BUD మొగ్గ

124 BUDHA బుద్ధుడు

125 BUFFERS / BUFFER STATES
బఫర్లు / మధ్యస్థ ఆధారము

126 BURNING మండుతోంది

127 BURNING FLAME మండుతున్న మంట

B-1 PURIFICATION బి-1 శుద్ధీకరణ

128 CAGE పంజరం **172**

129 CALAMITIES విపత్తులు

130 CALMNESS ప్రశాంతత

131 CARNALITY CONTROL శారీరక కోరికల నియంత్రణ

132 CARNALITY CALCULATED CONTROL శారీరకత
నియమిత నియంత్రణ

133 CAST OFF విడనాడి

134 CAUSE AND EFFECT కారణం మరియు ప్రభావం

135 CAUTION/PRECAUTION జాగ్రత్త/ముందుజాగ్రత్త

136 CENTER కేంద్రం

137 CENTRAL REGION కేంద్రం స్థానం

138 CENTREAL POINT కేంద్రం

139 CHAITANYA MAHAPRABHU చైతన్య మహాప్రభూ

140 CHAITANYATA చైతన్యత

141 CHAKRAS / BRACKETS చక్రాలు/బ్రాకెట్లు

142 CHANCHALATA చంచలత

143 CHANCE అవకాశం

144 CHANGE మారు

145 CHARACTER గుణం

146 CHARGE శక్తిని నింపు

147 CHARGE OF A PERSON BY DIVINITY దైవత్వంతో ఒక వ్యక్తిని నింపుట

148 CHARMS అందాలు

149 CHASTE LIFE పవిత్రమైన జీవితం

150 CHILD-HOOD చిన్న తనం, బాల్య దశ

151 CHITS చిత్

152 CHIT-LAKE చిత్ లేక్

153 CIRCLES వృత్తాలు

154 CLEANING శుభ్రపరచడం

155 CLEANING METHODS FOR PRECEPTORS ప్రతి శిక్షకులు నిర్మలీకరణ చేయు పద్ధతులు

156 CLEANING METHODS FOR ABHYASIS అభ్యాసీలకు నిర్మలీకరణ పద్ధతి

157 CLEANING TECHNIQES నిర్మలీకరణ పద్ధతిలు

158 COLOURFULNESS రంగు రంగుల

159 COLOURLESSNESS రంగులేనిది

160 COLOURS USING IN TRAINING శిక్షణలో ఉపయోగించే రంగులు

161 COMMANDMENTS ఆజ్ఞలు

162 COMPELLED బలవంతం చేయబడింది

163 COMPLAINT ఫిర్యాదు

164 COMPLETE IGNORANCE పూర్తి అజ్ఞానం

165 COMPLETE SURRENDER

166 COMPLEXITIES సంక్లిష్టతలు

167 CONCENTRATION ఏకాగ్రత

168 CONDITION పరిస్థితి

169 CONDITIONLESSNESS షరతులు లేనివి

170 CONDITION OF THE ASPIRENT ఆశావహుల పరిస్థితి

171 CONFIDENCE నమ్మకం విశ్వాసం

172 CONFIDENCE IN MASTER మాస్టర్ మీద నమ్మకం

173 CONFIDENTIAL గోప్యమైనది

174 CONFUSION గందరగోళం

175 CONNECTION WITH MASTER మాస్టర్‌తో అనుబంధం మాస్టర్‌తో అనుబంధం

176 CONNECTION ESTABLISHMENT అనుబంధం ఏర్పాటు

177 CONSCIENCE మనస్సాక్షి

178 CONSCIOUSNESS అనే స్థితి

179 CONSCIOUSNESS - STATES
స్పృహతో కూడిన స్థితి

180 CONSTANT REMEMBRANCE నిరంతర స్మరణ

181 CONTAGIOUS అంటుకొను

182 CONTROL నియంత్రణ

183 CONTROVERSY వివాదం

184 CO-OPERATION సహకారం

185 COPYING NATURE ప్రకృతిని అనుసరించుట

186 COTTAGE కుటీర

187 COURAGE ధైర్యం

188 COVERINGS కప్పు

189 CRAVING తృష్ణ, ప్రాకుట (వాలుట)

190 CRAWL ప్రాకుచుపోవుట

191 CREATION సృష్టి

192 CROOKED వంకర, పద్ధతిలేని

193 CULTURE సంస్కృతి

194 CURE నివారణ

195 CURSE శాపం

196 CURVATURE వంకర

197 CYCLE OF REBIRTHS పునర్జన్మల చక్రం

198 DAIRY WRITING రోజువారీ రచన **256**

199 DARKNESS చీకటి

200 DARSHANA దర్శనం

201 DEAD LEAVES (చనిపోయి) రాలిపోయే ఆకులు

202 DEALINGS వ్యవహారాలు

203 DEAF AND DUM మూగ మరియు చెవిటి

204 DEATH చనిపోవుట

205 DEBT అప్పు

206 DECLARATION ప్రకటన

207 DEDICATE అంకితం

208 DEFICIENCY లోపం

209 DEGENERATION క్షీణత

210 DEJECTION నిరుత్సాహం

211 DELIVERANCE విముక్తి

212 DELUSION భ్రములు

213 DEMANDS అధికారంతో

214 DEPENDENCY ఆధారపడడం

215 DEPENDENCY ON MASTER మాస్టర్‌పై ఆధారపడటం

216 DEPOSE తీసివేయడం

217 DEPRESSION IN SPIRITUALITY ఆధ్యాత్మికతలో నిరాశ

218 DEPRIVED వంచించు

219 DESERVING అర్హత

220 DESIRELESSNESS కోరికలేనితనం

221 DESIRES కోరికలు

222 DESPERATE RESOLVE తీరని పరిష్కరం

223 DESPONDENCY నిస్పృహ , నిరాశ

224 DESTINATION గమ్యం గమ్యస్థానం

225 DESTROY నాశనం

226 DESTRUCTION విధ్వంసం

227 DESTRUCTIVE EYE విధ్వంసక కన్ను

228 DETERMINATE ABSOLUTE ఖచ్చితమైనది

229 DETERMINATION నిర్ణయం

230 DEVELOPMENT OF VIRAGYA వైరాగ్యభివృద్ధి

231 DEVAVANI దేవవాణి

232 DEVOTEE భక్తుడు

234 DEVOTIONభక్తి

235 DHARMASASTRA దర్శశాస్త్రం

236 DHRUVADHIPATI ధృవధిపతి

237 DIARY దినచర్య

238 DIFFICULTY కష్టం

239 DIGEST జీర్ణించు

240 DIPLOMACY దౌత్యం

241 DISCIPLES శిష్యులు

242 DISCIPLINE క్రమశిక్షణ

243 DISCRETION విచక్షణ

245 DISCRIMINATION వివక్ష

246 DISCRIMINATIVE INTELLIGENCE వివక్షత మేధస్సు

247 DISEASE రోగం , వ్యాధి

248 DISINTRESTEDNESS ఆసక్తి లేకపోవడం

249 DISORDER రుగ్మత

250 DISCIPLINE క్రమశిక్షణ

251 DISSOLUTION రద్దు

252 DISTRUBANCE) ఆటంకం, కల్లోలం

253 DIVERSION OF THOUGHT ఆలోచన యొక్క మళ్లింపు

254 DIVERSITY వైవిధ్యం

255 DIVINE COMMAND దైవ ఆజ్ఞ

256 DIVINE CURRENTSదైవ ప్రవాహాలు

257 DIVINE DICTATE దైవ నిర్దేశం

258 DIVINE DUTY దైవ కర్తవ్యం

259 DIVINE EFFULGENCE దివ్య ప్రకాశము

260 DIVINE EYE దైవ నేత్రం

261 DIVINE FLOW దివ్య ప్రవాహం

262 DIVINE FORCE దైవ శక్తి

263 DIVINE GIFT దివ్య బహుమతి

264 DIVINE GRACE దైవకృప

265 DIVINE HELP దివ్య సహాయం

266 DIVINE INTOXICATION దివ్య మత్తు

267 DIVINE JUSTICE దివ్య న్యాయం

268 DIVINE LAMP దివ్య దీపం

269 DIVINE LOVE దివ్య ప్రేమ

270 DIVINE PERSONALITY దివ్య మూర్తిమత్వము

271 DIVINE POWERS దైవ శక్తులు

272 DIVINE VISION దివ్య దర్శనం

273 DIVINE WILL దైవ సంకల్పం

274 DIVINE WISDOM దివ్య జ్ఞానం.

275 DIVINISATION దైవీకరణ

276 DIVINITY దైవత్వం

277 DOERSHIP కర్తవ్యం

278 DOGMAS సిద్ధాంతాలు

279 DOMESTIC PROBLEM గృహ సమస్యలు

280 DORMANT SENSES నిద్రాణమైన ఇంద్రియాలు

281 DOUBT సందేహం

282 DREAMS కలలు

283 DUTY కర్తవ్యము

284 DUTIES OF SATSNAGIES సత్సంగీయుల విధులు

285 DUTIES OF TEACHER ఉపాధ్యాయుని విధులు

286 DUTIES OF TRAINER శిక్షకుడి విధులు

287 DYING చనిపోతున్నా

288 DYNAMIC METHOD క్రియాశీలక పద్ధతి

289 DYNAMOS డైనమోస్

290 EAGERNESS ఆత్రుత **345**

291 EASINESS IN UNEASINESS అసౌకర్యంలో సౌలభ్యం

292 EARNESTNESS గంభీరత

293 ECSTACY పారవశ్యం

294 EDUCATION చదువు

295 EFFIGY సమర్ధత

296 EGO అహం

297 EGOISM ఆత్మాభిమానం

298 EKAGRA-VRITTI ఏకాగ్ర-వృత్తి

299 ELAN VITAL సృజనాత్మకత పరిమాణం

300 ELMENTS అంశాలు

301 ELEMENTRY TRAINING ప్రాధమిక శిక్షణ

302 EMANCIPATION విమోచన

303 EMBLEM చిహ్నం

304 EMBRACE ఆలింగనం

305 EMINENCE ఘనత

306 EMOTION భావోద్వేగం

307 ENDEAVOUR కృషి

308 ENERGY శక్తి

309 ENSHROUDED కప్పి ఉంచుతుంది

310 ENTANGLEMENTS చిక్కులు

311 ENTERPRISE సంస్థ

312 ENVIRONMENT పర్యావరణం

313 ERUDITION పాండిత్యం

314 EQUILIBRIUM సమతుల్యం

315 ETIQUETTE మర్యాద

316 EVIL చేడు

317 EVOLUTION పరిణామం

318 EXCHANGE మార్పిడి

319 EXCUSES సాకులు

320 EXISTENCE ఉనికి

321 EXPANSION, EXPAND విస్తరణ

322 EXPERIENCE(S) అనుభవం

323 EXTRICATE వెలికి తీయు

324 EYES AND GAZE కళ్ళు మరియు చూపులు

325 FACTORS కరణాలు, నిజాలు **373**

326 FACULTIES అధ్యాపకులు

327 FAITH విశ్వాసం

328 FALL పతనం

329 FAMILY LIFE (GRIHASTHASHRAM)కుటుంబ జీవితం

330 FATE అదృష్టం

331 FAULT తప్పు

332 FEAR భయం

333 FEELING భావన

334 FICKLE MINDEDNESS చెంచలమైన మనస్తత్వం

335 FIELD క్షేత్రము

336 FINAL STATE అంతిమ స్థితి

337 FINITE పరిమిత

338 FIRE అగ్ని

339 FIRST MIND ప్రధమ మనస్సు

340 FITTEST OFFERING సరైన సమర్పణ

341 FLARE జ్వలించు

342 FLATTERY ముఖస్తుతి

343 FLEE పారిపోవుట

344 FLY(ING) ఎగురు

345 FLYING WITH BOTH WINGS రెండు రెక్కలతో ఎగురుట

346 FOLLOW అనుసరించు

347 FOLLOWING THE GUIDE

348 FOMENT పుంజుకోవడం

349 FOOD ఆహారం

350 FORBEARANCE/ TOLERANCE సహనం

351 FORCE బలము

352 FORESTS అడవులు

354 FORGET THYSELF నిన్ను నీవు మరచిపో

355 FORGETFULNESS మతిమరుపు

356 FORGOTTEN మర్చిపోయారు

357 FORM రూపం

358 FORMALITY లాంఛనప్రాయంగా

359 FOUNDATION పునాది

360 FRAGRANCE సువాసన

361 FRATERNITY సోదరభావం

362 FREEDOM స్వేచ్ఛ

363 FRIENDSHIP AND BONDAGE OF LOVEస్నేహం మరియు ప్రేమ బంధం

364 FIRST AND LAST మొదటిది మరియు చివరిది

365 FRUIT ఫలము

366 FUNCTIONARIES కార్యకర్త

367 GATHERING సేకరణ

368 GAYATRI MANTRAM గాయత్రి మంత్రం

369 GETTING RID OF RITUALISTIC TENDENCIES
ఆచారబద్ధమైన ప్రవృత్తులను వదిలించుకోవడం

370 GIFT బహుమతి

371 GITA గీత

372 COMMENTARIES ON THE GITA గీతపై వ్యాఖ్యానాలు

373 GLORY కీర్తి

374 GOAL లక్ష్యం

375 GOAL CLARITY లక్ష్యం స్పష్టత

376 GOD భగవంతుడు

377 GOD'S COMMAND దేవుని ఆజ్ఞ

378 GOD AND DEITIES భగవంతుడు మరియు దేవతలు

379 GODLY WORK దైవిక పని

380 GRACE OF GOD దేవుని దయ

381 GRATITUDE కృతజ్ఞత

382 GREATNESS గొప్పతనం

383 GREED దురాశ

384 GRIHASTHASHRAM గృహస్థాశ్రమం

385 GROSSNESS స్థూలత్వం

386 GUIDANCE మార్గదర్శకత్వం

387 GUIDE మార్గదర్శకుడు

388 GURU గురువు

389 GURU ADEPT గురువు - ప్రవీణుడు

390 Conscientious Guru చిత్తశుద్ధి గల గురువు

391 GURU - FRAUD మోసము పూరిత గురు

392 GURU - FREE THINKER గురువు - స్వేచ్ఛా ఆలోచనాపరుడు

393 GURU-CAPABLE GUIDE గురువు -సమర్థుడైన మార్గదర్శి

394 GURU-GUIDE గురువు -మార్గదర్శి

395 GURU-BRAHMA గురువు – బ్రహ్మ

396 GURUDOM గురు స్థానం

397 GURU-PASHU గురువు -పశువు

398 GURU-INGENUITY గురువు -చాతుర్యం

399 GURU-INITIATION గురువు -దీక్ష

400 GURU-KNOWLEDGE గురువు – జ్ఞానం

401 GURU-MAHATMA గురువు – మహాత్మా

402 GURU-MASTER గురువు – మార్గ దర్శకుడు

403 GURU-MOTHER గురువు – తల్లి

404 GURU-PERSONAL SERVICE గురువు – వ్యక్తిగత సేవలు

405 GURU-PREACHER గురువు – బోధకుడు

406 GURU-PROFESSIONAL GURU గురువు – వృత్తి పరమైన గురువు

407 GURU-PSEUDO-RELIGIOUS LEADERS గురువు – నాకింది మత నాయకుడు

408 GURU-QUALITY గురువు – గుణాలు

409 REAL GURU నిజమైన గురువు, సమర్థవండుడైన గురువు

410 GURU-ROLE గురువు – పాత్ర

411 SADGURU సద్గురువు

412 GURU-SEARCH గురువు - శోధన

413 GURU-SELECTION గురువు – ఎంపిక

414 GURU-SERMONS గురువు – ఉపన్యాసాలు

415 GURU-TEACHER గురువు – ఉపాధ్యాయుడు

416 GURU-TYPES గురువు – రకాలు

417 UNWORTHY-GURU అసమర్థ - గురువు

418 GURU- USURP గురువు – దోపిడి

419 WORTHY GURU యోగ్యమైన గురువు

420 GUIDENCE మార్గదర్శకత్వం

421 GURUMTA గురుమఠ

422 HABITS అలవాట్లు **482**

423 HAND AUFS HERZHANKERING ఆశయం

424 HANKERING కోరిక

425 HANUMAN హనుమాన్

426 HAPPIEST MAN సంతోషకరమైన మనిషి

427 HAPPINESS ఆనందము

428 HATHA YOGA హఠయోగ

429 HATRED ద్వేషం

430 HEALTH(Y) ఆరోగ్యం

431 HEALTH AND SELF RESPECT ఆరోగ్యం మరియు ఆత్మగౌరవం

432 HEART హృదయం

433 HEART REGION హృదయ ప్రాంతం

434 HEART'S EYE హృదయం చాక్షువు

435 HEAT వేడి

436 HEAT OF THE SUN సూర్యుని వేడి

437 HEAVINESS భారము

438 HERO వీరోచితమైనవాడు, నాయకుడు

439 HINDUISM హిందూ మతం

440 HOLI హో లీ

441 HOMAGE PERSONIFIED మర్యదపూర్వక వ్యక్తి

442 HOME LAND జన్మ భూమి

443 HONESTY నిజాయితీ

445 HUMAN DIGNITY

446 HUMAN EXPERIENCE మానవ అనుభవం

447 HUMAN NOBILITY మానవ గొప్పతనం

448 HUMAN PERFECTION మానవ పరిపూర్ణత

449 HUMANITY మానవత్వం

450 HUMAN WISDOM మానవ వివేకం

451 HUMILITY వినయం

452 HYMNS శ్లోకాలు

453 HYPNOTISM హిప్నాటిజం

454 I AND THOU నేను మరియు నీవు **510**

456 I AM YOURS నేను నీకు సొంతం

457 IDEAL WORSHIP PROBLEMS ఆదర్శ ఆరాధన సమస్యలు

458 IDENTITY గుర్తింపు

459 IDEO-MOTOR ACTION IDEO సైద్ధాంతిక - మోటార్ యాక్షన్

460 IDOLATRY విగ్రహారాధన

461 IGNORANCE అజ్ఞానం

462 ILLUMINE వికాసం కలిగించు

463 IMATATE అనుకరించు

464 IMPATIENCE అసహనం

465 IMPEDIMENTS ఆటంకం

466 IMPRESSIONABILITY సంవేదన

467 IMPRESSIONS ముద్రలు

468 IMPRESSION FRUITION ముద్ర ఫలించడం

469 IMPRESSIONS STOPPING ముద్రలు ఆపుట

470 IMPULSE ప్రేరణ

471 INATTENTIVE అజాగ్రత్త

472 INCARNATION అవతారం

473 INDEBTED కృతజ్ఞత గలిగియుండు

474 INDESCRIBABLE వర్ణించలేనిది

475 INDISPENSABLE అనివార్యమైన

476 INDIVIDUALITY వ్యక్తిగతం

477 INDUCEMENT ప్రేరణ

478 INERTIA జడత్వం

479 'I'NESS నాదనే తత్వం

480 INFINITE అనంతం

481 INFLUENCE పలుకుబడి

482 INGRATITUDE కృతఙ్ఞతతో

483 INITIATION దీక్ష

484 INITIATION INSTRUCTIONS దీక్ష సూచనలు

485 INGRATITUDE కృతఙ్ఞత లేకపోవడం

486 INNER POWERS అంతర్గత శక్తులు

487 INNER STATE అంతరంగికమయిన స్థితి

489 INNER VOICE అంతర్గత స్వరం

490 INNOVATION ఆవిష్కరణ

491 INSENSIBILITY ఉదాసీనత

492 INSPIRATION ప్రేరణ

493 INSTINCT ప్రవృత్తి

494 INSTRUMENT పరికరము

495 INTELLECTUALITY మేధస్సు

496 INTER-COMMUNE ఇంటర్ కమ్యూనికేషన్(ముచ్చట్లాడుట)

497 INTRODUCTION TO SYSTEM వ్యవస్థ కు పరిచయం

498 INTEREST ఆసక్తి

499 INTRICACIES చిక్కులు

500 INTUITION అంతర్ దృష్టి

501 INTUITIVE COMPREHENSION సహజమైన అవగాహన

502 INVENTION / INNOVATION ఆవిష్కరణ

503 INVERTENDO విలోమం (తారుమారు చేయడం)

504 INVISIBLE MOTIONS అదృశ్య కదలికలు

505 IRONY OF FATE విధి యొక్క వ్యంగ్యం

506	JANMA ASTMI జన్మాష్టమి	**572**
507	JAPA జపం	
508	JAPA - MECHANICAL జపము - యాంత్రికత	
509	JAPA METHODS జప విధానాలు	
510	JIVA జీవా	
511	JIVAN MOKSHA జీవన్ మోక్ష	
512	JOURNEY ప్రయాణం	
513	JNANA (GYAN) & GNANI జ్ఞాన (జ్ఞాన్) & జ్ఞాని	
514	JUSTICE న్యాయం	
515	KALA SHAKTHI కాళ శక్తి	**586**
516	KALIYUGA కలియుగం	
517	KAMA కామ	
518	KAMA-KRODHA-LOBHA కామ-క్రోధ-లోభాలు	
519	KANTA CHAKRA కంఠ చక్రం	
520	KARMA కర్మ	
521	KARMA-PRARABDA కర్మ – ప్రారబ్ధ	
522	KASBI కస్బి	
523	KINDLE కాంతివంతం	
524	KNOTS గ్రంధి	
525	FIRST KNOT మొదటి గ్రంధి	
526	SECOND KNOT రెండవ గ్రంధి	
527	THIRD KNOT మూడవ గ్రంధి	
528	FOURTH KNOT నాల్గవ గ్రంధి	
529	FIFTH KNOT ఐదో గ్రంధి	

530 SIXTH KNOT ఆరవ గ్రంధి

531 SEVENTH KNOT ఏడో గ్రంధి

532 EIGHTH KNOT ఎనిమిదో గ్రంధి

533 NINTH KNOT తొమ్మిదో గ్రంధి

534 TENTH KNOT పదో గ్రంధి

535 ELEVENTH KNOT పదకొండవ గ్రంధి

536 TWELFTH KNOT పన్నెండవ గ్రంధి

537 THIRTEENTH KNOT పదమూడవ గ్రంధి

538 KNOTS COLOURS గ్రంధులలో రంగులు

539 KNOTS AND PLEXUS CROSSING గ్రంధులు చక్రాలు దాటుట

540 KNOWER తెలిసినవాడు

541 KNOWLEDGE జ్ఞానం

542 KNOWLEDGELESSNESS జ్ఞానం తక్కువ (అజ్ఞాని)

543 KOSAS కోశాలు

544 KRODHA క్రోధా

546 KSHAT-SAMPATHI షట్ సంపత్తి

547 KSHIPTA క్షిప్త

548 KSHOB క్షోభ్

549 KUNDALINI కుండలిని

550 LACK OF EARNESTNESS గంభీరత లేకపోవడం **625**

551 LADDER నిచ్చెన

552 LADIES స్త్రీలు

553 LALAJI లాలాజీ

554 LALAJI ERA లాలాజీ యుగం

555 LAST STAGE చివరి దశ

556 LATENT MOTIONS గుప్తా చలనం

557 LAYAVASTHA లయ/ లయవస్థ

558 LAYAVASTHA IN BRAHM బ్రహ్మంలో లయస్థితి

559 LAYAVASTHA INVARIOUS KNOTS గ్రంధులలో లయవస్థ

560 LAZY/LAZINESS సోమరితనం/బద్ధకం

561 LEARNING నేర్చుకోవడం

562 LEISURE తీరిక

563 LEISURE HOURS తీరిక సమయం

564 LETHARGY బద్ధకం

565 LIBERATED SOULS విముక్తి పొందిన ఆత్మలు

566 LIBERATION విముక్తి

567 LIFE జీవితం

568 LIGHT తేలిక

569 LIGHT(NESS) తేలికగా

570 LIKES AND DISLIKES ఇష్టాలు మరియు అయిష్టాలు

571 LIMITATION పరిమితి

572 LIMITLESSNESS అపరిమితత్వం

573 LINK బంధము

574 LIVING DEAD జీవచ్ఛవము

575 LIVING DEAD CONDITION జీవించి ఉన్న మృత స్థితి

576 LIVING STONES జీవన రాళ్ళు

577 LOBHA లోభ

578 LOKAS లోకాలు

579 LONGING వాంఛ

580 LORD KRISHNA కృష్ణ భగవానుడు

581 LOTUSES కమలాలు

582 LOVE ప్రేమ

583 LOVE OF GOD దేవుని ప్రేమ

584 LOWER SELF-PURIFICATION దిగువ స్వీయ-శుద్ధీకరణ

585 LOWLINESS వంటరితనం

586 LUMINOSITY కాంతి

587 MACHINE యంత్రం **675**

588 MACROCOSM బ్రహ్మాండం, విశ్వం

589 MADNESS పిచ్చి

590 MAHA-KAL-CHAKRA మహా-కల్-చక్ర

591 MAHA PARISHAD మహా పరిషత్

592 MAHAMAYA మహామాయా

593 MAHAPRALAYA మహా ప్రళయం

594 MAHATMA మహాత్మా

595 MAKING చేయడం

596 MAKING OF MAN మనిషిగా మార్చడం

597 MALA చెడు

598 MAN మనిషి

599 MANAS మానస్

600 MANASIC PUJA మానసిక పూజ

601 MANIA ఉన్మాదం

602 MANIFESTATION వ్యక్తీకరణలు

603 MAMATA మన్మత

604 MASTER మాస్టర్

605 MASTER EGG/ CELL మాస్టర్ ఎగ్/సెల్, ముఖ్య కణం

606 MASTER'S APPEAL మాష్టర్ విజ్ఞప్తి

607 MASTER'S LOVE మాస్టర్ యొక్క ప్రేమ

608 MASTER'S MESSAGE మాస్టర్ యొక్క సందేశం

609 MASTER'S PLEASURE మాస్టర్ యొక్క ఆనందం

610 MASTER'S POWER మాస్టర్స్ శక్తి

611 MASTER'S PRESENCE మాస్టర్ యొక్క ఉనికి

612 MASTERS SPIRITUAL DESIRE మాస్టర్స్ ఆధ్యాత్మిక కోరిక

613 MASTER'S WORK – OBSTACLES
గురువు పని – అడ్డంకులు

614 MATERIALISM భౌతికవాదం

615 MATERIALISTS భౌతికవాదులు

615 MAYA మాయ

616 MAYA-MOHA మాయా-మోహ

617 MEANS అర్థం

618 MEAT EATING మాంసాహారం

619 MEDITATION ధ్యానం

620 Meditation - Attract ధ్యానం - ఆకర్షించు

621 Meditation Contemplation ధ్యానం - ధ్యాస

623 Meditation - Divine Light ధ్యానం - దివ్య కాంతి

624 Meditation - Heart ధ్యానం – హృదయం

625 Meditation - Points A And B
ధ్యానం - పాయింట్లు A మరియు B

626 Point 'A' పాయింట్ 'A'

627 Point B' పాయింట్ బి

628 09.00 P.M. Prayer09.00 P.M. ప్రార్థన

629 Meditation- Form ధ్యానం- రూపం

630 Meditation - Retain ధ్యానం – నిలుపుకోండి

631 Meditation - Special ధ్యానం- ప్రత్యేకం

632 Meditation - Thoughtsధ్యానం ఆలోచనలు

634 MEDITATION ON SOUL ఆత్మపై ధ్యానం

635 MASTERS SPIRITUAL CONSCIOUSNESS
గురువర్యుల ఆధ్యాత్మిక అభిలాష

636 MEEKNESS సౌమ్యత

637 MEND చక్కదిద్దు

638 MERGING లయం

639 MERGING IN MASTER మాస్టర్‌లో విలీనం

640 MESMARISAM ఇంద్రజాలము

641 MENTAL JUGGLERY మానసిక తర్కము

642 METHODS పద్ధతులు

643 IMPRACTICAL METHODS ఆచరణ సాధ్యం కాని పద్ధతులు

644 METHOD OF OFFERING PRAYER ప్రార్థన చేసే విధానం

645 METHOD OF MERGING IN KNOTS గ్రంధులలో విలీనం
చేసే పద్ధతి

646 METHOD OF TRAINING శిక్షణ పద్ధతి

647 MIND మనస్సు

648 MIND CONTROL మానసిక నియంత్రణ

649 MIND - FICKLE MINDEDNESS చంచలమైన మనస్సు

650 MIND - ORIGIN మనస్సు - మూలం

651 MIND - REGULATION మనస్సు - నియంత్రణ

652 MIND - TENDENCIES మనస్సు - ధోరణులు

653 MIND REGION మనోప్రాంతము

654 MIRACLES అద్భుతాలు

655 MIRAGE భ్రమ లేదా ఎండమావి

656 MIRE ఊబి

657 MISERIES కష్టాలు

658 MISSION సంస్థ

659 MISTAKE తప్పు

660 MOCKERY అపహాస్యం

661 MODERATION సమత్వము

662 MOHA మొహం

663 MOKSHA మోక్షం

664 MOODHA బుద్ధిహీనుడు

665 MOMENTUM వురువడి, ఉద్వేగం

666 MONOPOLY గుత్తాధిపత్యం

667 MORALITY నీతివంతము

668 MORTAL నైతిక

669 MOTIVE ఉద్దేశ్యం

670 MOULDING మలచుకోనుట

671 MOVED తరలించబడింది

672 MOVEMENT ఉద్యమం

673 MUMUKSHU ముముక్షు

674 MYSTERIOUS అనూహ్యమైన

675 MYSTERYమర్మాలు

676 MYTRI మైత్రి

678 NAKEDNESS నగ్నత్వం **795**

670 NATURALNESS సహజసిద్ధంగా

680 NATURE ప్రకృతి

681 NATURE PRODIGY ప్రకృతి అత్యద్భుతలు

682 NATURE'S MACHINERY ప్రకృతి యంత్రాలు

683 NAUGHT చిలిపి

684 NAVAL POINT బోడ్డు దగ్గర బిందువు

685 NEARNESS సామీప్యతా (సమీపం)

686 NECESSITY OF RIGHT COMPANY సరైన సహవాసం యొక్క ఆవశ్యకత

687 NECTAR జీవనామృతము

688 NEGATION అభావము (నిరాకరణ).

689 NEGLIGENCE నిర్లక్ష్యం

690 NERVOUSNESS మనోబలము లేకుండుట

691 NETWORK వలయము, మూలపదార్ధముల నిర్మాణము

692 NIRODH ఆపుట, నిలువరించుట

693 NISHKAM KARMA నిస్కామకర్మ

694 NISHKAM UPASANA నిష్కామోపాసనా

695 NON-BEING అస్తిత్వరాహిత్య

696 NON-ENTITY అవ్యక్తిత్వాము

697 NOTHINGNESS శూన్యత్వము

698 NOTHING WHATSOEVER ఏమీ లేదు

699 NOTIONS భావనలు

700 NUCLEAR METHODS అణుపద్ధతి

701 OBIDIENCE వినయం, విధేయత **827**

702 OBEDIENCE TO MASTER (A) మార్గదర్శికి విధేయత

703 OBLIGATION బాధ్యత

704 OCCIPITAL PROMINENCE పుర్రే వెనుకభాగము

705 ONENESS ఏకత్వం

706 OPENING OF PLEXUS చక్రాలు తెరవడం

707 ORGANIZATION STRUCTURE సంస్థ నిర్మాణం

708 ORIENTATION TO GOAL ములామునకు కలుపు విధానం

709 ORIENTATION TO MASTER గురుదేవులకు నియుత

710 ORTHODOXY పూర్వాచారపైదిక సాంప్రదాయం (సనాతన ధర్మం)

711 OWNING UPOF TO CONDITIONS వరకు స్వంతం చేసుకోవడం స్థితి

712 PAIN ఆవేదన **834**

713 PANCH AGNI VIDYA పంచతత్వా విద్య, పంచ అగ్ని విద్య

714 PARABRAHMANDA MANDAL పరబ్రహ్మాండ మండలం

715 PARALLELISM సమాంతరము

716 PARISHAD పరిషత్

717 PARTICLES కణాలు

718 PASSIONS అభిరుచులు

719 PATH మార్గాలు

720 PATRA పాత్రుడవు (అర్హత కలిగిన వ్యక్తి)

721 PATRIMONY పిత్రార్జితమైన

722 PEACE శాంతి

723 PEACE SATISFACTION AND RESTLESNESS శాంతి సంతృప్తి మరియు అశాంతి

724 PEEP INTO REALITY పరతత్వములోనికి తొంగిచూచుట (వాస్తవికతను పరిశీలన)

725 PENANCE తపస్సు

726 PENDULUN లోలకం

727 PERFECT IGNORANCE పరిపూర్ణ అజ్ఞానం

728 PERFECT పరిపూర్ణత

729 PERFECTION పరిపూర్ణత

730 PERFECT IGNORANCE పరిపూర్ణ అజ్ఞానం

731 PHILOSOPHERS తత్వవేత్తలు

732 PHILOSOPHYతత్వశాస్త్రం

733 PIND DESH పిండస్థానము

734 PIOUS EARNINGS పవిత్రమై సంపాదన

735 PLACE స్థలము

736 PLAY GROUND క్రీడా స్థలం

737 PLEASURES ఆనందాలు

738 PLEDGE ప్రతిజ్ఞ

739 PLUNGE మునిగి

740 POINTS బిందువులు

741 POINT OF EFFECTIVENESS ప్రభావశీలత యొక్క బిందువు

742 POISON విషం

743 POSITIVE OUTLOOK ఉత్తమత్వము (సానుకూల దృక్పథం)

744 POTENTIALITY సంభావ్యత

745 POWER శక్తి

746 POWERLESS శక్తిలేని

747 POWERLESSNESS శక్తిహీనత, శక్తిరహితము

748 POWERS అధికారాలు

749 PRABHUప్రభూ

750 PRACTICE(S) అభ్యాసం

751 PRAKRITI ప్రకృతి

752 PRALAYA ప్రళయము

753 PRANA ప్రాణ

754 PRANAHUTI ప్రాణాహుతి

755 PRANA PRATISHTA ప్రాణప్రతిష్ట

756 PRAPANNA PRABHU ప్రపన్న ప్రభూ

757 PRARABDA KARMA ప్రారబ్ధ కర్మ

758 PRASAD ప్రసాదం

759 PRAYER ప్రార్థన

760 PRECEPTORS / TRAINERS ప్రశిక్షకుడు

761 PREDICT అంచనా వేయడం

762 PREJUDICE పక్షపాతం

763 PRESENT EDUCATION SYSTEM ప్రస్తుత విద్యావ్యవస్థ

764 PRIDE AND ARROGANCE గర్వం మరియు అహంకారం,

765 PRIDE OF CASTE కుల అహంకారం

766 PRINCIPLES OF LIFE జీవిత సూత్రాలు

767 PRINCIPLES OF LIVING జీవన సూత్రాలు

768 PRINCIPLES OF NATURE ప్రకృతి సూత్రాలు

769 PRISON కారాగారము

770 PROBLEM సమస్య

771 PROBLEM OF LIFE జీవిత సమస్య

**772 PROCEDURE FOR PREPARING PREFECT AND PRECEPTOR ప్రిఫెక్ట్ మరియు ప్రిసెప్టర్‌ను సిద్ధం చేసే విధానం

773 PROCEEDING TOWARDS DIVINITY దివ్యత్వముపైపు పయనము

774 PSYCHOLOGY మనో విజ్ఞాన

775 PUJA పూజ

776 PUNISHMENTS శిక్షలు

777 PUPPETS తోలుబొమ్మ

778 PURIFICATION శుద్ధి, నిర్మలీకరణ

779 PURITY స్వచ్ఛత

780 PUZZLE చిక్కు ప్రశ్న

781 QUALITIES OF ASPIRANT AND CAUTION TO TRANERS ఆశావహులు లక్షణాలు మరియు శిక్షకులకు జాగ్రత్త

782 QUERY ప్రశ్న **907**

763 QUEST భావన, భావించినప్పుడు

784 QUESTIONS AND ANSWERS
ప్రశ్నలు మరియు సమాధానాలు

785 QUINTESSENCE శ్రమల సారము

786 RADIATION ప్రసరించడం, వ్యాపించడం **909**

787 RAJA JANAK జనక మహారాజు

788 RAJA YOGA రాజయోగము

789 REAL ESSENCE నిజమైన సారాంశం

790 REAL EYES నిజమైన నేత్రాలు

791 REAL HERO నిజమైన ధీరుడు

792 REAL MAN నిజమైన మనిషి

793 REAL SPIRIT నిజమైన ఆత్మ

794 REAL SUBSTANCE సత్పదార్థం, నిజమైన పదార్థం

795 REALISATION సాక్షాత్కారము

796 REALISATION - COMMON MAN
సత్ తత్వ ప్రాప్తి (సాక్షాత్కారము) - సామాన్యుడు

797 REALISE గ్రహించు

798 REALITY వాస్తవికత

799 REBIRTHS పునర్జన్మలు

800 RECITATION పారాయణం, జపించడం

801 RECITE వల్లించు

802 REFLECTION ప్రతిబింబం

803 REFUGE తిరస్కరించు

804 REGIONS స్థానములు ప్రాంతాలు

805 REGION OF HUMMILITY (A) వినయ ప్రాంతం

806 REGULARITY IN PRACTICE క్రమబద్ధముగా అభ్యాసము

807 RELATIONSHIP సంబంధం

808 RELATIONSHIP WITH MASTER గురుదేవులు ఎడల గల మన ప్రవృత్తిని

809 RELIGION మతం

810 RELIGION - FATE మతం - విధి

812 RELIGION - FORMALITY మతం-లాంఛనాలు (ఆచారము)

813 RELIGION - GODS AND DEITIES
మతం - దేవతలు మరియు దేవతలు

814 RELIGION - IDOL WORSHIP మతం - విగ్రహారాధన

815 RELIGION - RELIGIOUS FEUDS మతం - మత కలహాలు

816 REMEMBRANCE స్మరణ

817 REMOVAL OF DEFECTS లోపాల తొలగింపు

818 REMOVAL OF GLOOMINESS నోమరితనాన్ని తొలగించుటక

819 REMOVAL OF UNWANTED CRAVING అవాంఛిత కోరికను తొలగించడం

820 RENUNCIATION త్యజించు

821 REPENTANCE పశ్చాత్తాపం

822 REPRESENTATIVE ప్రతినిధి.

823 RESEARCH పరిశోధన

824 RESERVED ప్రత్యేకంగా ఉంచిన

825 RESIGNATION రాజీనామా

826 RESOLVE పరిష్కరము

827 REST విశ్రాంతి

828 RESTLESS అశాంతి

829 RESTLESSNESS అశాంతత

830 RESTRAINT సంయమనం

831 RETURN పునరాగమనం

832 REVELATIONS దైవ సంబంధమైన రహస్యాలు

833 REVERT తిరోగమనం, వెనకకు

834 REVERENTIAL OBLATION పూజ్యపూర్వక విధేయత

835 REVIVAL పునరుజ్జీవనం

836 RIGHT THINKING సరైన ఆలోచన

837 RINA రుణము

838 RITUALS ఆచారాలు

839 ROBBERY దోపిడీ

840 ROUTINE నిత్యకృత్యము

841 SACRIFICE త్యాగం **957**

842 SADGURU నిజమైన గురువు

843 SADHANA సాధన

844 SADHANA CHATUSHTAYA చతుష్టాయ సాధన

845 SAFEGUARD రక్షణ

846 SAHAJ MARG సహజ్‌మార్గ్

847 SHAB-E-QADR

848 SALIK ముందుకు (సాగినవాడు) ప్రయాణించినవాడు

849 SAINTLINESS పవిత్రత

850 SALVATION మోక్షం

851 SAMADHAN జవాబు

852 SAMADHI సమాధి

853 SAMADHI - NIRVIKALPA SAMADHI నిర్వికల్ప సమాధి

854 SAMADHI - SAHAJ SAMADHI సహజ సమాధి

855 SAMADHI - SAMADHI FORMS సమాధి రూపాలు

856 SAMASAM సమాసం

857 SAMAVASTHA సమవస్థ

858 SAMYAMA సంయమనము

859 SANDHYA సంధ్యా

860 SANG-E-BENAMAK సంగ్-ఇ-బేనమక్

861 SANKIRTANISTS
సంకీర్తనవాదులు, బృందగానము చేతుయు వారు

862 SANKIRTANISTS- LOGIC సంకీర్తన -తర్కం

863 SANSKARAS సంస్కారాలు

864 SANSKRIT సంస్కృతము

865 SARUPYATA సారుప్యత

866 SASTRAS శాస్త్రాలు

867 SATSANGH సత్సంగం

868 SATI సతి

869 SATISFACTION సంతృప్తి

870 SATPAD సత్పథము

871 SAYUJYATA సాయుజ్యత

872 SCOLDINGS నిందలు

873 SCYTHE OF TIME నశించుటకు కాలము

874 SECRETS నిగూఢమైన

875 SEED విత్తనం

876 SEEKER అన్వేషకుడు

877 SELF ఆత్మ (నేనే)

878 SELF CONFIDENCE ఆత్మ విశ్వాసం

879 SELF DISSOLUTION సంపూర్ణ విజయం

880 SELF EFFORT స్వయంకృషి

881 SELFISHNESS స్వార్థం

882 SELF SURRENDER శరణాగతి

883 SENSELESSNESS చేతనారహిత స్థితి

884 SENSITIVITY సున్నితత్వం, సూక్ష్మ బుద్ధి

885 SENSUALITY CONTROL ఇంద్రియ నియంత్రణ

886 SENSUOUSNESS ఇంద్రియాలకు సంబంధించిన

887 SERF సేవకుడు

888 SERVENT సేవకుడు

889 SERVICE సేవ

890 SERVICE AND SACRIFICE సేవా మరియు త్యాగాలు

891 SERVICE TO THE MASTER గురువుకు సేవ

892 SHABDA శబ్దం

893 SHAM కపటము

894 SHAB-E-QADR షబ్ - ఏ- క్వాదర్

895 SHASTRAS శాస్త్రాలు

896 SHATTER త్యజించి

897 SHELTER ఆశ్రమం

898 SIGNALS సంకేతాలు

899 SIGNS గుర్తు, చిహ్నం

890 SILENCE నిశ్శబ్దం

891 SILENCE NATURE నిశ్శబ్దం

892 SILENCING OF PASSIONS అభిరుచులను నియంత్రణ

893 SIMPLE METHOD సూక్ష్మపద్ధతి

894 SIMPLICITY నిరాడంబరత, సరళత

895 SINCERITY నిజాయితీ

896 SINGING AT SATSANGS సాత్‌సాంగ్స్‌లో పాడటం

897 SINNER పాపాత్ముడు

898 SIXTY-FOUR POINTS 64 బిందువులు

899 SOHBATI సహచరుడు

900 SOCRATES సోక్రటీస్

901 SOLIDITY దృఢత్వం

902 SOLUTION పరిష్కారము

903 SOUL ఆత్మ

904 SOUL DANCE ఆత్మ నృత్యం

905 SOUL ESSENCE(Sar Tattva) ఆత్మ సారాంశం (సత్ తత్వం)

906 SOUND శబ్దం

907 SPACE AND TIME ఆకాశం మరియు సమయం

908 SPARTAN స్పార్టను(spartan) మనస్తత్వం

909 SPECIAL METHODS FOR DISEASE RELIEF వ్యాధి నివారణకు ప్రత్యేక పద్ధతులు

910 SPECIAL PERSONALITY ప్రత్యేక వ్యక్తిత్వం

911 SPECIAL WILL ప్రత్యేక సంకల్పం, అజేయ సంకల్పాన్ని

912 SPIDER'S WEB సాలెగూడు

913 SPEECH వాక్ శక్తి, ప్రసంగం

914 SPIRIT ఉత్సాహం

915 SPIRITUALITY ఆధ్యాత్మికత

916 SPIRITUAL CONSCIOUSNESS ఆధ్యాత్మిక స్పృహ

917 SPIRITUAL DESTINY ఆధ్యాత్మిక గమ్యం

918 SPIRITUALITY DEFINITION ఆధ్యాత్మికత నిర్వచనం

919 SPIRITUAL INHERITORS ఆధ్యాత్మిక వారసత్వం

920 SPIRITUAL JOURNEY ఆధ్యాత్మిక ప్రయాణం

921 SPIRITUAL MOTHER ఆధ్యాత్మిక తల్లి

922 SPIRITUAL REGENERATION ఆధ్యాత్మిక పునరుత్పత్తి

923 SPIRITUAL RENAISANCE ఆధ్యాత్మిక పునరుజ్జీవనం

924 SPIRITUAL SPHERES ఆధ్యాత్మిక గోళాలు

925 SPIRITUAL SUICIDE ఆధ్యాత్మికంగా ఆత్మహత్య

926 SPIRITUALITY TERMS ఆధ్యాత్మిక పదాలు

927 SPIRITUAL TREASURE ఆధ్యాత్మిక నిధి

928 SPOILING పాడు చేయడం

929 STABILITY MEANING స్థిరత్వం అర్థం

930 STAGES OF PROGRESS ప్రగతి దశలు

931 STATELESSNESS స్థితిరహిత స్థితి

932 STEADFASTNESS నిశ్చలబుద్ధి, స్థిరత్వం

933 STRAYED దారి తప్పింది

934 STRENGTH OF MIND మనోబలం, మనస్సు యొక్క బలం

935 STRUCTURE OF THE WORLD ప్రపంచం యొక్క నిర్మాణం

936 STUMBLING BLOCK తొట్రుపాటుకు గురిచేసే అడ్డంకులు

937 STYLE OF SPEECH మాట్లాడే శైలి

938 SUBMISSION సమర్పణ

939 SUBTLENESS సూక్ష్మత

940 SUCCESS విజయము

941 SUDARSHAN CHAKRA సుదర్శన చక్రము

942 SUFFERINGS బాధలు

943 SUGGESTIONS సలహాలు

944 SUICIDE ఆత్మహత్య

945 SUKSHMA SHARIRA సూక్ష్మ శరీర

946 SUMMARISATION OF SENSES ఇంద్రియాల సంక్షిప్తరూపాలు

947 SUPER CONSCIOUSNESS - INFERIOR TYPE అధిచేతనస్థితిని తక్కువ స్థాయి

948 SUPER CONSCIOUSNESS - SUPERIOR TYPE (D1) ఉత్తమ తరగతికి చెందిన అధిచేతనస్థితి

949 SUPER CONSCIOUSNESS - SUPER FINE STATE (D2) అధిచేతనయొక్క అతి సూక్ష్మస్థితి

950 SUPER CONSCIOUSNESS - SUPER FINEST STATE అధిచేతనయొక్క అతి సూక్ష్మస్థితి

951 SUPERFICIAL KNOWLEDGE మిడి మిడి జ్ఞానం

952 SUPERFLUOUS ITEM నిరుపయోగమైన అంశం

953 SUPER HUMAN BEING మానవతీతమైన వ్యక్తి, ప్రాణి

954 SUPER - MIND ఉన్నతమైన -మనస్సు

955 SUPERSTITION మూఢనమ్మకం

956 SUPER-SUPRAMENTAL అతీత అధిమనస్సు

957 SUPPLICATION నిజమైన ప్రార్థన

958 SUPPORT మద్దతు

959 SURAT సూరత్

960 SUREST TEST నిజమైన నిదర్శనము, ఖచ్చితమైన పరీక్ష

961 SURRENDER శరణాగతి

962 SUSCEPTIBLE అనుమానించదగినది

963 SWIMMING ఈత

964 SYSTEM వ్యవస్థ

965 TALKIE అతిగా మాట్లాడేవాడు **1100**

966 TAM (తమ్)ఆనందం

967 TARGET లక్ష్యం

968 TEACHER శిక్షకుడు

969 TECHNIQUE FOR BALANCED CONDITION
సమతుల్య స్థితికి సాంకేతికత

970 TECHNIQUES FOR SPECIAL TRANSMISSION
ప్రత్యేక ప్రసారానికి సంబంధించిన సాంకేతికతలు

971 TEMPLE దేవాలయము

972 TEST పరీక్ష

973 THEATRE నాటకశాల, నాటకరంగం

974 THEORY OF BLOOD-HOUNDS రక్తార్పణం చేసే వేట
కుక్కల సిద్ధాంతం

975 THOUGHT ఆలోచన

976 THOUGHT FORCE/ POWER ఆలోచన శక్తి

977 THOUGHTLESS ఆలోచనలేని స్థితి

978 THOUGHTS DURING TRANSMISSION ప్రాణాహుతి ప్రసార సమయమున వచ్చు ఆలోచనలు

979 THRIFTY పొదుపుగా

980 THRIST దాహం

981 TIES సంబంధాలు

982 TIME కాలము

983 TIMIDITY పిరికితనము

984 TORPIDITY పనికిరాని

985 TRADITION సంప్రదాయం

986 TRAGEDY విషాదం

987 TRAINER శిక్షకుడు

988 TRAINING శిక్షణా

989 TRAINING - OBJECTIVE శిక్షణ – లక్ష్యం

990 TRAINING - DIFFICULTIES IN TRAINING శిక్షణ - శిక్షణలో ఇబ్బందులు

991 TRAINING - DEFECTIVE TRAINING శిక్షణ - లోపభూయిష్ట శిక్షణ

992 TRAINING FOR WOMEN మహిళలకు శిక్షణ

993 TRAINING TECHNIQUES FOR YATRA యాత్ర కోసం శిక్షణా పద్ధతులు

994 TRANSMISSION ప్రసారము

995 TRANSMISSION FOR ADVANCEMENT అభివృద్ధి కోసం ప్రసారం

996 TRANSMISSION FOR OTHERS ఇతరులకు ప్రసరణలో పద్ధతులు

997 TRANSMISSION – METHODS ప్రసారం - పద్ధతులు

998 TRANSMISSION - TECHNIQUES ప్రసారం - పద్ధతులు

999 TRANSCIENCY పారదర్శకం

1000 TRANSFORMATION పరివర్తన

1001 TRANSFORMATION - PARTICLES పరివర్తన - అణువులు

1002 TRANSMISSION – TECHNIQUES ప్రసారం విధానాలు

1003 TRANSMISSION TYPES ప్రసరణలో పద్ధతులు

1004 TRANSMISSION TECHNIQUES ప్రత్యేక ప్రసార సాంకేతికతలు

1005 TRANSCIENCY పరివర్తన

1006 TRANSFORMATION మార్పు, పరివర్తన

1007 Transformation – Particles అణువులు పరివర్తన

1008 TRAVEL ప్రయాణం

1009 TRAVEL LIGHT తేలికగా పయనించు

1110 TREASURE నిధి

1111 TRIKUTI త్రికుటి

1112 TRINITY త్రిమూర్తిత్వం

1113 TROUBLES ఇబ్బందులు

1114 TRUST నమ్మకం

1115 TRUSTEESHIP ధర్మకర్త

1116 TRUTH సత్యస్థితి

1117 TRUTHFULNESS సత్యసంధత

1118 ULTIMATE అంతిమం **1147**

1119 ULTIMATE STAGE పరతత్వస్థితి, అంతిమస్థితి

1120 UNCLEANLINESS అపరిశుభ్రత

1121 UNEASINESS అశాంతి, అసౌకర్యం

1122 UNFAILING WILL విఫలం కాని సంకల్పం

1123 UNGODLINESS భక్తిహీనత

1124 UNIFORMITY ఏకరూపత

1125 UNINVITED GUESTS అవాంఛిత అతిథులు

1126 UNIVERSE విశ్వం

1127 UNIVERSAL LAW OF NATURE సార్వత్రిక ప్రకృతి నియమం

1128 UNMINDFUL పట్టించుకోని

1129 UNINVITED GUESTS ఆహ్వానించబడని అతిథులు

1130 UNIVERSAL BROTHERHOOD
సహోదరు భావన, సౌభ్రాతృత్వ భావన

1131 UNIVERSAL LOVE విశ్వ ప్రేమ

1132 UNIVERSE ప్రపంచం

1133 UNKNOWN తెలియని

1134 UNLIMITEDNESS అపరిమితము

1135 UNREST అశాంతి, అస్తిమితత్వం

1136 UPANISHADS ఉపనిషత్తులు

1137 UPRATI ఉపరతి

1138 USURPఆక్రమించు, అన్యాయంగా

1139 UTTAR KASHI ఉత్తర కాశి

1140 VACUUM శూన్యత **1160**

1141 VAGARIES వైవిధ్యాలు

1142 VAIRAGYA వైరాగ్యము, అనాసక్తి

1143 VAIRAGYA - NON-ATTACHMENT ATTACHMENT
వైరాగ్యము -వ్యామోహరహిత

1144 VASU వసు

1145 VEDAS వేదాలు

1146 VEDANTA వేదాంత

1147 VEDANTISTS వేదాంతులు

1148 VEHICLE వాహనం

1149 VEILS పరదాలు

1150 VIBRATIONS ప్రకంపనలు

1151 VIDEHA MOKSHA జీవన్ముక్తి విదేహ ముక్తి, విదేహ మోక్షం,

1152 VIDYA AND AVIDYA విద్య మరియు అవిద్య

1153 VIKARAS వికారాలు, ప్రవృత్తులు

1154 VIKSHEPA విక్షేప

1155 VIKSHIPTA విక్షిప్త

1156 VIRAT విరాట్

1157 VISUDDHA CHAKRA విశుద్ధ చక్రం

1158 VIVEKA వివేకం

1159 VOICE కంఠ ధ్వని

1160 VRITTIS వృత్తులు, తలంపులు

1161 VYAVAHARA వ్యవహార

1162 WAITING నిరీక్షణ **1183**

1163 WAKE UP (AWAKEN) మేల్కొలపండం

1164 WARNINGS హెచ్చరిక

1165 WARP AND WOOF పడుగు మరియు పేకల

1166 WAY OF LIFE జీవన విధానం

1167 WAYS AND MEANS మార్గం మరియు సాధనాలు

1168 WEAKNESS బలహీనత

1169 WEAKNESS REMOVAL బలహీనతల తొలగింపు

1170 WEALTH సంపద

1171 WILL ఇచ్ఛ, సంకల్పం

1172 WILL POWER DEVELOPMENT ఇచ్ఛ, సంకల్పం అభివృద్ధి

1173 WINE DIVINE నిజమైన సత్ తత్వం, దివ్యమృతం

1174 WISDOM జ్ఞానం

1175 WISH కోరిక

1176 WONDER అద్భుతం

1177 WORKSHOP కర్మాగారం

1178 WORLD IS UNREAL ప్రపంచం స్వప్నం (అవాస్తవం)

1179 WORLD PEACE ప్రపంచ శాంతి

1180 WORLD TEACHERS జగద్గురువులు

1181 WORRIES చింతలు, క్లేశాలు

1182 WORSHIP పూజా

1183 WRONG HABITS దురభ్యాసాలు

1184 WRONG MAKING చెడు పనులు

1165 WRONG METHODS తప్పు పద్ధతులు

1186 YAJNAS యజ్ఞములు 1200

1187 YATRA యాత్ర

1188 YEARNING ఆత్రుత

1189 YOGA యోగ

1190 YOGI యోగి

1191 YONI యోనులు

1192 ZAAT విశ్వము 1206

1193 ZERO పూజ్యము

ABHYAS అభ్యాస్, సాధన

దైవసంకల్పం లేనిదే ఆయన దాసుని కూడ తనవైపుకు ఆకర్షించడు. ఆయన దర్శనం కూడ అసాధ్యం. ఇది నిజం. అయినప్పటికి యీకాఠిన్యత కొంత మంచి ఫలితాన్నే తీసికొని రావచ్చును. మరిదాసుని తన వైపుకు ఆకర్షించుటకు ఆయన ఎందుకు శ్రమ పడవలెనన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. ఎందువలననగా ప్రభువునందు ఏదో ఒక ఉద్దేశం ఉంటే ఆయన కూడ మన వలెనే సంసారిగానే వుండేవాడని అనుకుంటాను. దీనితోపాటు ఆయనతో కలయికే మన ఉద్దేశమైనప్పుడు అటువంటి పద్ధతులను మనం అనుసరిస్తామనడం యదార్థము. దీనినే అభ్యాసమని అంటాము.

నేను నీకు మరొక విషయాన్ని కూడ చెబుతాను. సరైన అభ్యాసానికి ఆ విద్యలో ప్రవీణుణ్ణి అన్వేషించడానికి ప్రయత్నించాలి. అభ్యాసికి అటువంటి వ్యక్తి లభించినప్పుడు సంపూర్ణంగ సమర్పించుకోవాలి.

అభ్యాసి మొట్టమొదటినుండి శ్రద్ధ, పట్టుదలతో అభ్యాసానికి అంకితం కావాలని నేను నీతో ఏకీభవిస్తాను.

నీ అభిప్రయం మెచ్చుకోదగినది. మీ సత్సంగంలో దీనిని నీవు ప్రవేశ పెట్టాలని నాకోరిక. సాధనకు సమయం దొరకడం లేదని చెప్పేవారిని నేను సాధారణంగా చూస్తూ ఉంటాను. క్రమం తప్పకుండ పూజ చేయక పోవడానికి వారికి అది తగినంత సాకు. పూజ (ధ్యానము) కు తప్ప తమకు అభిరుచి, యిష్టము ఉన్న ప్రతి విషయానికి ప్రతి ఒక్కరు ఏదోవిధంగ తమకు సమయం లభించేటట్లు చేసుకుంటారని నేననుకుంటాను. దీనికి కారణం స్పష్టంగా ఆసక్తి లేకపోడమే తప్ప సమయం దొరకకపోవడం కాదు. కాని పూజకు ఎక్కువ కాలాన్ని నాకు నేనే ఎన్నడు వినియోగించనప్పుడు నేను యీ సందర్భంగా ఏమి చెప్పగలను? అయినప్పటికి ఏ రోజున కూడ నేను అది చేయకుండ ఉండలేదు. నా గురువర్యులకు అది తెలుసు. కాని నేను అన్ని

వేళలలోను సతతస్మరణలోనే నిమగ్నమైఉండి, ఒక్క క్షణమైన దానిని విడిచి ఉండలేదు. ఈ కారణంగానే ఆయన నా స్వల్పకాల అభ్యాసానికి ఎన్నడు అభ్యంతరం చెప్పలేదు. నిజానికి నేను ఎక్కువకాలం ధ్యానానికి ఎన్నడు కూర్చోనప్పటికి, ఏ క్షణం కూడ నేను దానినుండి దూరం కాలేదు. ఫలితంగ దైనందిన క్రమంలో చేసే పూజనుండి నన్ను నాగురువర్యులు విముక్తుణ్ణి చేసినప్పుడు నేను అపరిమితమైన ఆనందాన్ని అనుభవించాను. అయినా నిజానికి అది ఆచరణార్థంలో మినహాయింపు కాదు, విధానంలో మార్పు మాత్రమే.

నీవు నీకుగా ప్రతిస్పందిస్తేనే గాని అంతర్గత సంక్షోభాన్ని, అలజడులను క్రమబద్ధము కావించడం ఎన్నటికి సాధ్యం కాదు. శాంతి నిశ్చలతలతో కూడిన వాతావరణాన్ని నెలకొల్పడానికి వాటిని కనీసం తాత్కాలికంగానైనా నిలిపివేయాలి. వాటిని నిలిపివేయనట్లయితే జీవిత విధానాలు క్రమబద్ధము కావించడం సాధ్యం కాదు. సరైన రీతిలో క్రమబద్ధము లేనంతవరకు, సమత్వము ఉండదు. అందువలన సమతుల్యత ఉండదు. అది లేనట్లయితే మనం ప్రకృతి ప్రక్కన నిలబడలేము. మనం ప్రకృతితో సన్నిహితంగ సంబంధాన్ని పొందినప్పుడు మాత్రమే, దానినుండి వచ్చే పరిశుధతను పొందనారంభిస్తాము మొదలెడతాము. క్రమమంగా మనం సాయుజ్యతను (identicality) పొందనారంభిస్తాము. ఒక్కమాటలో చెప్పాలంటే, మనం మనిషికి అతీతుడైన ఆ నిజమైన మనిషితో సంబంధాన్ని ఏర్పరచుకున్నప్పుడే ప్రతీది సాధ్యమై సిద్ధిస్తుంది.

ABHYASI, అభ్యాసి, సాధకుడు

ఒక విషయం ప్రత్యేకంగ ప్రముఖమైనట్టిది. అదేమిటంటే అభ్యాసి గమ్యాన్ని పొందడానికి సదా నిర్విరామతతో కూడిన ఆతురతను కలిగి ఉండి తీరాలి. విజయానికి యిదే కీలకము. ఇది అసలు మూలాన్నే తాకుతుంది.

గురువుకు పూర్తిగా విధేయంగా ఉండటంలో అభ్యాసి పాత్ర ఉంది. అంటే, ఆయన తన కిచ్చిన ఆదేశాలను పాటించమని, గురువుపై విశ్వాసం, లేదా కనీసం నమ్మకం కలిగి ఉండాలని, తనమీద తనకు నమ్మకం ఉండాలని నా ఉద్దేశ్యం.

ఒక అభ్యాసి, తన కోరికను తీవ్రతరం చేస్తూ, అదే సమయంలో ఒక పాఠశాల పిల్లవాడిలా తన గురువుకు లోబడి ఉండాలి, మరియు అది కూడా అతని విధిలో ఒక ముఖ్యమైన భాగం. గురువు తన కొరకు ఏమీ పొందడు, అయితే దీని ద్వారా లాభపడ్డవ్యక్తి తన సామర్థ్యాన్ని పెంపొందించుకుంటాడు.

సహజ్‌మార్గ్ ఆధ్వర్యంలో, గురువు తన అంతర్గత శక్తుల యొక్క అనువర్తనం ద్వారా, అభ్యాసి లో ఉన్న నిద్రిత శక్తులను వేగవంతం చేసి, ప్రాణహూతి ప్రక్రియ ద్వారా ఆభ్యసి హృదయంలోకి దైవశక్తుల ప్రవాహాన్ని ప్రసారం చేస్తాడు. ఫలితంగా, అభ్యాసి ఆధ్యాత్మికంగా ముందుకు సాగడం ప్రారంభిస్తుంది, మరింత ఎక్కువ ఆనందాలను అనుభూతినీ చెందును. ఆ అనుభూతినీ అందుకోవడానికి సిద్ధపడాలి. లేదా మరో విధంగా చెప్పాలంటే, తనను తాను సమర్థుడనై, అర్హత గలవాడుగా తయారు చేసుకోవాలి. ఈ విధంగా గతంలో నిరంతర శ్రమ, శ్రమ కాలం అవసరమైన వన్నీ ఇప్పుడు తక్కువ శ్రమతో చాలా సులభంగా సాధించవచ్చు. కానీ అదంతా ఆచరణాత్మకం. ఏ విధంగానూ మాటల్లో చెప్పలేం. ఆచరణాత్మక అనుభవం మాత్రమే దాని యొక్క యోగ్యతలను బహిర్గతం చేయగలదు.

అభ్యాసిలు చేసే ఏకైక పని ఏమిటంటే, గురువు యొక్క శక్తితో అనుసంధానం కావడం, వారి మనస్సు మరియు ఇంద్రియాలు అన్నీ కూడా పూర్తిగా క్రమశిక్షణతో క్రమబద్ధంగా ఉంటాయి. ఆ సందర్భంలో గురువు శక్తి తన మనస్సులోని ధోరణులను కూడా క్రమబద్ధం చేస్తూ, అభ్యాసి హృదయంలోకి ప్రవహించడం ప్రారంభిస్తుంది.

మన సంస్థలో అభ్యాసి (ఆధ్యాత్మిక వృద్ధి) అనే పనిని గురువు ద్వారా (పరమాత్మ ద్వారా) ఆధ్యాత్మిక శక్తిగా స్వీకరించాడు. ఇప్పుడు అది ఆభ్యసి పై ఆధారపడి ఉంటుంది. భక్తి, శరణాగతి ఎంత ఎక్కువగా ఉంటే అంత ఎక్కువగా అతనిలోకి ప్రవహించే శక్తి ఉంటుంది.

ABSOLUTE, సంపూర్ణము

మనము సంపూర్ణమైన జ్ఞానంతో సన్నిహితంగా ఉన్నప్పుడు, మీరు దాని విభిన్న పరిస్థితులకు అనుగుణంగా ప్రదర్శించబడే వాస్తవికతగా ఏదైనా తీసుకువస్తారు. దైవిక స్థితిని కలిగి ఉండటం నిజమైన వాస్తవికత గురించి మాట్లాడుతుంది. ఇది దాని ప్రభావంతో ఉత్పన్నం చేయబడిన కొన్ని కదలికలతో కూడిన ఒక విధమైన నృత్యం మరియు దానిలో వివిధ దశలు ఉన్నాయి. దైవం తన స్వంత స్థితిలో ఏమి ప్రదర్శించాడో, మనం అతని శక్తితో మన లోను ప్రదర్శించడం ప్రారంభిస్తాము.

మనము చివరకు చేరవలసినట్టి అంతిమ స్థితిని గురించి నేనిక్కడ కొన్ని మాటలను చెప్పవలసి ఉంది. అభావ స్థితి యొక్క చివరి పరిమితిని చేరిన పిమ్మట, ఇంకా ముందుకు అనగా అనంతము యొక్క అంతిమ అవధి(స్థితి) లేక పరబ్రహ్మము అనబడే దాని వరకు పోవలసి ఉంది. అక్కడ శరీరంలోని ప్రతి అణువు శక్తిగ పరిణామం చెయతుంది. అప్పుడేమి జరుగుతుంది? అతడు ప్రకృతి యొక్క పనిముట్టుగా అవుతాడు. ప్రతి వస్తువును తన శక్తి, అధీనములందు కలిగి వుంటాడు, కాని అతడికే తెలియకుండ వుంటాడు. కొన్ని అసాధారణ సందర్భాలలో తప్ప అతడికి తన స్వీయ స్థితిని గురించిన ఎరుక ఉండకపోవచ్చు. అయినప్పటికి దైవ కార్యము ఎడల అతడుసదా సంపూర్ణ ఎరుకను కలిగియుండి అప్రమత్తుడై ఉంటాడు. విశ్వకార్యక్రమం యావత్తు అతడి యిచ్చకు లోబడి ఉంటుంది. మార్పును తీసికొని వచ్చు ఉద్దేశముతో ప్రపంచమున అవతరించిన ప్రస్తుత యుగపురుషునివలె అతడు ప్రకృతి శక్తులను అన్నిటిని తన అధీనమున ఉంచుకుంటాడు.

వాస్తవానికి చెప్పాలంటే, పరమాత్మ తప్ప మరేమీ మిగిలిపోని స్థితి దాని అత్యున్నత స్థానంలో ఉంది. అతను తన స్వంత స్థితిలో సంపూర్ణుడు మరియు మన స్వంత స్థితిలో మనం సంపూర్ణంగా ఉంటాము. అతడు సంపూర్ణుడు. అతను పూర్తిగా సంపూర్ణుడు. జ్ఞానం

ఉపరితలంపై ఈదుతుంది మరియు వాస్తవం అధారంగా పనిచేస్తుంది. కనుక 'వాస్తవం' ఒక్కటే జ్ఞానం. కాబట్టి, మనకు వాస్తవికత ఉన్నప్పుడు దాని గురించి మనకు తెలుస్తుంది. 'వాస్తవం' అనేది నిజమే అయినప్పుడు జ్ఞానాన్ని ఇస్తుంది. లోపల మరియు వెలుపల ఉన్న వాస్తవికత జ్ఞానమే.

మనలో చాలా మంది తమ స్వతంత్రన్ని, తమ కర్తవ్యమని భావిస్తారు. కానీ మనం విధి గురించి మాట్లాడేటప్పుడు ఒక విధమైన పరిమితిలో మనం ఒక హద్దును కలిగి ఉంటాం. ఆ పరిమితి ఏమిటి? అది సంకుచిత మైన ఆలోచనా, అజ్ఞానం మాత్రమే. మన ప్రస్తుత స్థాయికి సంబంధించి, మనం దూరంగా ఉండలేని, దాని నుంచి విశాల భావాలు వరకు వెళ్లడమే. అది నిజ స్థితి యొక్క అసలు స్థితి అని అర్థం. కానీ అది ప్రధానంగా మనం ఉపయోగించే పద్దతులపై ఆధారపడి ఉంటుంది. మన పరిమితులు, బంధనాలు జోడించే మార్గాలపై మనం ఆధారపడి పడినట్లయితే, మనం ఖచ్చితంగా సత్యం యొక్క స్థితికి దూరంగా ఉంటాం- నిరపేక్ష. కొందరు వ్యక్తుల ప్రవర్తనకు తగిన విధంగా కొన్ని పద్ధతులు ఉండవచ్చు, కానీ ప్రాథమికంగా తప్పు కావచ్చు లేదా ఇతర విధాలుగా అసమర్థంగా ఉండవచ్చు, మరియు ఒక పిల్లవాడితో ఆడుకోవడానికి ఒక ఆటబొమ్మగా పనిచేయవచ్చు, కేవలం తాత్కాలికంగా అతనికి ఒక తాత్కాలిక మైన ఉల్లాసాన్ని అందించవచ్చు, అయితే ఇది మరింత ఎక్కువ ఆనందాలను పొందడానికి ప్రలోభానికి దారితీస్తుంది. బహుశా ఆ మంత్రమే అతన్ని సంతోషమార్గంలోకి మరింత ప్రేరేపించవచ్చు. కాని, దాని ఆకర్షణతో అతడు ఉన్నంత కాలం అతని ప్రగతి స్తంభించిపోతుంది. దానిని బావి లోని ఒక కప్పతో పోల్చవచ్చు, అది తన సంకుచిత (స్థితిని) భావాలతో మొత్తం విశ్వాన్ని భావిస్తుంది. కాని మన ప్రస్తుత స్థాయి మనలో ఒక ఉన్నతమైన ఆనందానుభూతిని ప్రేరేపించినప్పుడు, మనం అపరిమితమైన స్థితిలో కి వెళ్ళాలనే భావనను మేల్కొల్పవచ్చు.

ABSORBENCY. శోషణము.

తన గురువును భక్తి పూర్వకంగ ప్రేమించేవాడు తనకు చెందిన ప్రతి దానిని ఆయన ఆధీనానికి అంకితం చేస్తాడు. తన గురువులో సంపూర్ణలయాన్ని పొంది లోపల, బయట అంతటా ఎల్లప్పుడు ఆ గురువునే చూస్తాడు. అదే విధంగా ఒకటే అయినటువంటి ఆ 'సత్' లో లయాన్ని పొందినవాడే ఎల్లెడల ఆ దైవమే ప్రత్యక్షమయినట్లు చూస్తాడు. ఎందువలనంటే అతడి ఆలోచనా ప్రవాహం ప్రతీది అసలు దివ్యధారతో కలిసిపోవడం వలన, సతత్వం ప్రతీదానినుండి వెలువడుతున్నట్లు అనుభూతి చెందుతాడు. సత్ తత్త్వంలో లయం పొందడం అంటే తన స్వవిషయం దేన్నిగురించి ఎరుకలేకుండ ఉండడం. తన శరీరం, మనస్సు, ఆత్మ, తనలో ఉన్న మరి దేన్ని గురించి అతడికి ఎరుక ఉండరాదు. నిజానికి అదే అసలైన దైవిక స్థితి. ఏమైనప్పటికి పరిమితులు కొంతవరకు ఉండవచ్చు. అది సహజమే. ఎందువలనంటే వస్తువులు చెక్కుచెదరకుండా ఉంచే సంకల్ప క్రియ చే ఏర్పడిన గ్రంధి పని చేస్తూనే ఉంది. అది తీసివేయబడినట్లయితే ప్రపంచం తన ఉనికినే పోగొట్టుకుంటుంది. నీ శరీరం ఉండగానే అటువంటి అస్తిత్వస్థితిని పొందినట్లయితే జీవితంలో అదేస్థితిని నువ్వు అనుభవించడం జరుగుతుంది. ఈ రోజున కూడ ఉన్నతస్థాయికి చెందిన యోగి ఆ అంతిమ స్థితికి వచ్చినట్లయితే అతడు దానిని దర్శించడం సాధ్యమవుతుంది. ఏమైనప్పటికి హృదయ చక్షువుతో చూడని విషయాలను గురించి మాట్లాడడం మిక్కిలి అనుచితం.

నన్ను వ్యక్తిగతంగా చూసే అవకాశం మీకు దొరకనంత కాలం నేను మీతో ఇప్పటికే ఉన్నాను అని భావించండి. మీలో శోషించుకోడాన్ని పెంపొందించడానికి ఇది మీకు సహాయపడుతుంది.

పవిత్రమైన ఆలోచనలలో శోషణం లక్ష్యాన్ని సాధిస్తుంది.

ABSORBENCY IN BRAHMAN బ్రాహ్మంలో శోషణం, బ్రాహ్మ

స్వేచ్ఛ అనే ఆలోచన ఇంకా నిలిచి ఉంటే, లేదా ఏ విధంగానైనా అతను ఆ భావనకలిగి ఉంటే, అతను సంకెళ్ళనుండి విముక్తి పొందలేడు. స్వేచ్ఛ అనే చైతన్యం కూడా పోయినప్పుడు, ఆ అద్భుత స్థితి తాను పొందుతాడు. అసలు వాస్తవం అనే ఆలోచన కూడా లేదు. అనంతంతో తాను ముందుకు సాగటం లేదని ఆయన అభిప్రాయపడ్డాడు. పరిస్థితి పూర్తిగా కరిగిపోయిందని లేదా అనంతం మనలోకి పూర్తిగా కుమ్మరించబడిందని వర్ణించవచ్చు. అన్నీ కరిగిపోయినప్పుడు, ఎక్కడా కనబడదు. బ్రహ్మములోని శోష్యము ప్రారంభమౌతుంది. కాని మానవునికి అంతిమ దశను సాధించటానికి ఇంకా ముందుకు సాగతాం.

ఫతేగర్‌లో మా మాస్టర్ వార్షిక ఆధ్యాత్మిక సమావేశాన్ని లేదా భండారాను నిర్వహించేటటువంటి ఇది చాలా సంతోషకరమైన రోజు, నేను అకస్మాత్తుగా మాస్టర్ అనుగ్రహంతో బ్రహ్మములో అతని స్వంత శోషణ స్థితిని అనుభవించాను.

ఇది మూడుసార్లు పునరావృతమైంది. నేను సాధించవలసిన నిజమైన స్థితి ఇదే అని నేను నిశ్చయించుకున్నాను. అప్పటి నుండి, నేను ఆ స్థితిలో ఉన్నానని తీసుకురావడానికి నన్ను నేను సర్దుబాటు చేసుకోవడం ప్రారంభించాను, కాని నాలో ఏదో నిజమైన మేల్కొలపడం ప్రారంభించింది. మాస్టారుకి కూడా చెప్పకుండా నిశ్శబ్దంగా అదంతా చేస్తూనే ఉన్నాను.

గత కొన్ని రోజులుగా, గతంలోని సాధువుల పవిత్ర జీవులు నా ఉనికితో ఏకత్వంలో ఉన్నారని నేను నిరంతరం భావిస్తున్నాను. నేను ఈ పరిస్థితిని మరింత వివరించలేను. కూర్చున్నప్పుడు, లేచినప్పుడు, నిద్రపోతున్నప్పుడు లేదా మేల్కొన్నప్పుడు ఆధ్యాత్మిక వాస్తవ విషయంగా నిరంతరం శోషణ ఉంది, కానీ ఇది సంతృప్తిని ఇవ్వదు మరియు మరింత శోషణ కోసం తృష్ణ ఉంటుంది.

ABSORBENCY IN MASTE

1931 ఆగష్టు 15 ఉదయము నాలోపల, బయట, సర్వమూ ఒక అత్యంత ఉధృతమైన శక్తిని మా గురువు గారు నాకు అనుగ్రహించిరి (ప్రసాదించిరి) మా గురువుగారు ౧౯౩౧ ఆగష్టు ౧౪ రాత్రి మహా సమాధిలోనికి వెళ్ళిరి. (మహా సమాధిలో ప్రవేశించిరి) కాని ఆ విషయము అప్పటికి యింకనూ నాకు తెలియదు (తెలుపబడలేదు) యిది సమర్థులైన యోగులు తమ శక్తిని బదిలీ చేయుటకు (యితరులకు అప్పగించుటకు) సామన్యముగా అనుసరించు పద్ధతి. యీ ప్రక్రియ నిజముగ మా గురువుగారు నాలో లయము పొందుటయే (లీనమగుట).

సాయంత్రము నా ఉద్యోగము నుండి యింటికి తిరిగి వచ్చుసరికి మా సోదరి (బాంధవ్యముద్వారా Cousin) మా గురువు గారు పరమపదించిన విచారకర వార్తను తెలిపినది. అది నాకు భయంకరమైన గుండె పగిలిపోవునంతగ తల్లడిల్లిపోవునట్లు చేసినది. నాలో ఆ విపరీత ఘాతము యొక్క ముద్ర సంవత్సరముల తరబడి నిలిచిపోయినది అది యిప్పుడు కొంచెము తక్కువగ యింకనూ ఉన్నది. నా సంతాపము తెలియజేయుటకు వెళ్ళుటకు ఉద్యోగము నుండి సెలవు తీసుకొంటిని నాకు విరేచనములు పట్టుకున్నవి. సెలవు కాలమంతా ఆ వ్యాధితోనే గడిచిపోయినది. దానిని చివరకు కలరా అని తేల్చిరి. ఆ తరువాత ఆ విరేచనములు కొన్ని నెలలు పాటు కొనసాగినవి. కలరా నుండి కోలుకున్న తరువాత ఒక రోజు ఆయనను ఉదయము 1 గంటలకు కలలో చూచితిని. "విరేచనముల పరిస్థితి ఎట్లు ఉన్నది?" అని నన్ను ఆయన ప్రశ్నించిరి. "అది యింకనూ కొనసాగుచున్నదని" జవాబిచ్చితిని. అల్లోపతి వైద్యమును నిలిపివేయమని ఆయన చెప్పిరి. ఆరోజుననే దానిని నిలిపివేసితిని. ఆ తరువాతనే "ఆధ్యాత్మిక స్థితి ఎట్లు ఉన్నది?" అని ప్రశ్నించిరి. "అది మీకే బాగుగ తెలియును" అని జవాబిచ్చితిని. అది ఆయన బాధ్యత అని ఉద్దేశ్యము. "అటులనా?" "అవును ప్రభూ!" అప్పుడు ఆయన నాకు ఒక ప్రాణాహుతి కుదుపును యిచ్చిరి (jerk) అప్పుడు నా శరీర మంతయు నఖశిఖపర్యంతము ఆధ్యాత్మిక శక్తితో నింపి వేయుటకు సిద్ధముగానున్నది. గుండెలో విపరీతమైన బాధకలిగినది. మూడవ కుదుపు యిచ్చి యుండినట్లయిన నా జీవితము

పరిసమాప్తి అయి ఉండేది.(అంతమొంది-యుండెడిది) యీ ఉద్దేశ్యముతోనే (యిందు కొరకే యీ కోరికతోనే) పూర్వపు ఋషులు సంవత్సరముల కొలది అడవులలో ప్రాయశ్చితముననుభవించెడివారు. వారు ఆధ్యాత్మిక దైవీ పీఠము మీద వారి సర్వస్వమూ త్యాగము చేయుచుండిరి. అందువలన ఆయనను ప్రాణాహుతిని నిలిపివేయమని కోరుట నాకు సబబు కాదు.(మర్యాదకాదు) దీనికొరకే నేను అప్పుడు మా గురువుగారి చెంతచేరినది. దానినిప్పుడు నేను మూల్యము లేకుండగానే (ఊరకనే) పొందుచున్నాను. కాని నేను దానిని మరొక విధముగ వ్యక్తము చేసితిని. "ఓ ప్రభూ నేను మరణించిననూ లక్ష్య పెట్టను. " ఇది వినగానే ఆయన కలవరము చెంది (ఉలికిపడి) ప్రాణాహుతిని నిలిపివేసెను.

యిప్పుడు ఆ ప్రాణాహుతి ప్రభావమును. యిచ్చట వివరించెదను. చాలా రోజులపాటు ఆయన నా శరీరపు ప్రతి రంధ్రములోను ప్రతి అణువులోను నివసించి యుండుట నేను అనుభవించితిని (కనుగొంటిని)అది కొంతకాలము సాగినది. యిది చాలా అత్యున్నతమైన వృద్ధి చెందిన ఆధ్యాత్మిక స్థితి. దాని కొరకు యోగులు ఎంతో ఆరాటపడెదరు(తీవ్రముగ కోరుకొందురు) అది గురువుగారిలో పరిపూర్ణమైన నిమగ్నతను (లయమును) సూచించును.

"ధ్యానం సమయంలో నా అంతర్గత భావనలో మరొక మార్పు ఏమిటంటే, దేవుని ఆలోచన నాకు దూరమైనట్లు అనిపించింది, నా గురువుకు, మరియు గురువుకు మాత్రమే స్థానం ఇచ్చింది. నాకు నా గురువు తప్ప వేరే దేవుడు లేడు. నా గురువు మర్త్య చట్రం నుండి నిష్క్రమించినప్పుడు కలలో ఈ క్రింది మాటలలో వ్యక్తపరిచిన స్థాయికి చేరుకునే వరకు నేను దానిని కొనసాగించాను: నేను నువ్వు అవుతాను, నువ్వు నేను అవుతాను" ఇప్పుడు నేను నిన్ను తప్ప వేరేవాడిని అని లేదా నువ్వు నాకన్నా వేరేవాడివి అని ఎవరూ చెప్పలేరు".

ABSORPTION శోషణ

ఏకాగ్రత అనే పదంలో ఉన్న అంతరార్థాన్ని గురించి పట్టించుకోకుండ, ఆది మూలంనుండి తనకు వస్తున్న ఆ దివ్యజ్యోతిలో తాను లీనమవడమే సాధకుడికి గల ఒకే ఒక సరైన సందర్భంలో ఏకాగ్రత అన్న ప్రశ్న ఎంత మాత్రం ఉత్పన్నం కాదు. అతడు ఎల్లప్పుడు

ఏకాగ్రతగ కాని మరొకటిగా కాని వివరించుటకు సాధ్యం కాని దానితో ఉంటాడు. ఏకాగ్రత దానిలో యిమిడివున్న అంతరార్థాలన్నింటితో పాటు బంధమును ఏర్పరుస్తుంది. అది ఎటువంటి ఉపయోగము లేనిది కావడం వలన నేను "నైకాగ్రత" (non-concentration) అని పిలిచేదాని శక్తి మాత్రమే సాధకుడికి జ్ఞానం యొక్క మహోన్నత మండలాలకు ప్రవేశాన్ని కలుగజేస్తుంది.

ఆ మార్గంలో ముందుకు పోతుండగా దివ్యతేజస్సుతో తనను తాను ప్రకాశింపచేసికొనేటట్లు అతడు మూలశక్తిని గ్రహించుకుంటూనే ఉంటాడు.

"నైకాగ్రత" అనే పదం దేనిని సూచిస్తుంది? స్పష్టంగా అది ఉప్పొంగుతున్న ఆలోచనల ప్రవాహానికి సంబంధించినటువంటి ఒక స్థితిని సూచిస్తుంది. కాని దానికి రెండు అంశాలున్నాయి; ఒకటి ఆలోచనాప్రవాహము మన ఎరుకకు తెలియకుండ ఉన్నప్పుడు; రెండవది మనం ఎరుకను కలిగివుండి దాని ప్రభావాన్ని మనస్సుపై తెచ్చుకున్నప్పుడు. ఇది అనగా రెండవది నిస్సందేహంగ ఒకానొక చిత్తచాంచల్యస్థితికి సమానమవుతుంది. అది ముఖ్యంగ మనం ఏదో దుఃఖము, వ్యాకులమును గురించి చింతనపడుతున్నప్పుడు సంభవిస్తుంది. మొదటి అంశం విషయంలో ఆలోచనాప్రవాహం ఎడతెగక సాగుతున్నప్పటికి దానివలన కలిగే ఆటంక ప్రభావం మనస్సుపై పడదు. సామాన్యంగ యీ మానసికస్థితి కలత పెట్టేదిగ ఉండడం అరుదుగా జరుగుతుంది. ఈ రెండంశాలను దృష్టిలోకి తీసికొన్నప్పుడు రెండవది ఏకాగ్రతగ తెలియబడే స్థితికి పూర్తిగా సరిపోలి ఉంటుందని నేను చెప్పగలను. కాని వాటి మధ్యగల వ్యత్యాసం ఒక్కటి మాత్రమే. అది ఇక్కడ దైవ చింతనకు బదులుగ అతడి చిత్త చాంచల్యము, వ్యాకులమే అతడి ఏకాగ్రతకు లక్ష్యము అవుతుంది. అందువలన దానిని అసమగ్ర ఏకాగ్రతగా తీసికొనవచ్చు. దాన్ని మనకు తెలియకుండానే ప్రయత్న బలంతో నిలుపుకుంటాం. ఈ రెండు సందర్భాలలోను (అనగా తెలిసి చేసే ప్రయత్నం చేతను, తెలియకుండ చేసే ప్రయత్నం చేతను) ఫలితం ఒక్కటే. అది బరువు తనం, జడత్వం, అలసత్వం. ఏకాగ్రత అనే పదంలోనే కృత్రిమ భావం యిమిడి ఉంది. ఆ కారణంగా ప్రయత్నం చేయడం తప్పనిసరి. ఆలోచనా ప్రవాహం దానంతటదే నిరాఘాటంగా జరుగుతున్నప్పుడు, అది మనం సామాన్యంగా అర్థం చేసుకునే ఏకాగ్రత స్థితికి చాల దగ్గరగ పోలి

ఉంటుంది. అందువలన దానికి సరైన పదము “నిమగ్నత”. అది సహజపద్ధతి. సరైన విధానంలో చేసే ధ్యాన ఫలితంగా అది తనంతట తానే వస్తుంది.

నిమగ్నత అనే భావంలో తీసికొన్న ఏకాగ్రతే (ఆలోచనా ప్రవాహంతో కూడి, మనస్సుపై ఎటువంటి ప్రభావం కలిగించని నైకాగ్రత నిజమైన స్థితి). అది విభిన్న రీతులలో, విభిన్న స్థాయిలలో ఉండవచ్చు. ఒకటి నిమ్నస్థాయి ఏకాగ్రత, ఇంకొకటి ఉన్నత స్థాయి ఏకాగ్రత, మరొకటి అత్యున్నత స్థాయి ఏకాగ్రత కావచ్చు. ఇప్పుడు వీటిలోని సామాన్యాంశము "ఏకాగ్రతను బయటకు తీసినట్లయితే మిగిలేవి నిమ్నము, ఉన్నతము, అత్యున్నతము మాత్రమే. ఆ విధంగా పరతత్వము వైపుకు మన ప్రయాణాన్ని సాగించవలసి ఉంది. దానికి భిన్నంగ మన ఆలోచన ఏకాగ్రత భావంలోనే చిక్కుకొని ఉన్నట్లయితే, మనం ఉన్నతంగ వెళ్ళేటట్లు ప్రోత్సాహం కలిగించడానికి మన అంతరిక శక్తి పూర్తిగా పని చేయదు. అందువలన ఎటువంటి నిర్బంధమైన పట్టుదల ప్రయత్నం లేకుండ సంకల్ప రూపంలో (సూక్ష్మ భావం) ఆ ఆలోచనను చేపట్టడమే సరైన మార్గం. ఎటువంటి కృత్రిమత్వమును, నిర్బంధమును విధించక సరళము, సహజము అయిన పద్ధతిలో దానితో ముందుకు పోవాలి. సహజమార్గంలో అనుసరించే విధానం అటువంటిదే. వాస్తవానికి అది చిట్టచివరనున్న ఆ స్థితినే గురువర్యులు ప్రాణాహుతిద్వారా మొదటినుండే ప్రవేశ పెడుతుంది. ప్రారంభంలో అది అభ్యాసికి అప్పుడప్పుడు మాత్రమే గోచరిస్తుంది. అయినప్పటికీ నిరంతర సాధన తరువాత ఆ స్థితే అతడిని పూర్తిగా ఆవరిస్తుంది. అందువల్లనే, ధ్యాన సమయంలో తరచు ఆలోచనా పరంపర కనపడినప్పటికీ, సహజమార్గ సాధన చేసే వ్యక్తి ఒక విచిత్రమైన ఏకాగ్రతా స్థితిని అనుభవం చెందుతాడు. దానినే “నిమగ్నత” అని వివరిస్తే మరింత బాగుంటుంది

ABUDIYAT అత్యున్నత స్థాయి

మనిషి ఎప్పుడూ తన సొంత స్థాయి నుండి దూరంగా ఉండకూడదు; మరియు ఈ స్థాయిని అబుదియత్ అంటారు. ఇది కర్త (ప్రభువు) యొక్క విషయానికి ముఖ్యమైన లక్ష్యం.

నేను చాలాసార్లు వ్రాసినట్లుగా, ఇక్కడే అహంకార భారం చాలా తేలికగా ఉంటుంది. దీని తరువాత లక్ష్యం నెరవేరుతుంది.

ACTIVITY కార్యాచరణ

ప్రారంభమైన చైతన్యం, చివరకు చేతనకు ఆధారభూతమైన అచేతన భావన బయటపడే వరకూ కొనసాగినది. ఇదే అన్ని భావములకు మూలమైనది. ఈ స్థితిలోనే మహోన్నతమైన దానిని వెదకి చూడవలెననే ఆకాంక్షలు ప్రారంభమై మతములకు ప్రాతిపదిక అయినది. మనలో అప్పటికే ఉద్భవించియున్న చేతన, తన మౌలిక అచేతన స్థితిని (Non-existent state) మనకు గుర్తుచేసింది. దానిని (చేతనను) గురించి ఆలోచించినపుడు తత్పూర్వపు అచేతన స్థితి ఎఱుకకు వచ్చింది. ఈ విధముగా చైతన్యం అచేతనను గుర్తుచేయగా, అచేతన చేతన అంతరార్థమును విశదం చేసింది. ఈ రెండు పరస్పర వ్యతిరేకములు ఈ విధముగా మనకు తెలియ వచ్చినవి. చేతన ప్రారంభస్థితి ఇంచుమించు చైతన్య రహిత స్థితిని పొంది ఉంటుంది.

ACTUAL PATH వాస్తవ (సరైన నిజ) మార్గము

నా సహచరులలో కొందరిని శారీరకంగా చూడాలని నేను ఎంతో ఆతృత చెందుతాను. వారి హృదయంలో నాపై గల అనురాగ భావతీవ్రతే దానికి కారణం. ఈ భావం వారిలో తగ్గినప్పుడు నాలో కూడ స్వల్పంగా తగ్గుతుంది. మన ఆలోచన ప్రతిధ్వనించే మూలమును (Base) తాకి చుట్టూ ఉన్న నీటిలో తరంగాలను సృష్టించగల మార్గం యిది మాత్రమే. నేను మీ అందరిని గురించిన తలంపులో మునిగి ఉండడానికి యిష్టపడతాను. ఒక విధంగా అది నేను వివిధత్వము వైపుకు మళ్లినట్లుగా అర్థం చేసికొనవచ్చు. సాధారణంగా మనం మొదట వివిధత్వము నుండి ఏకత్వానికి పోతాము. కాని అంతములో మార్గము మారి మనం మరల వివిధత్వము వైపుకు పయనించ నారంభిస్తాము. మనం ఎక్కడనుండి బయలుదేరామో తుదకు అక్కడకే చేరాల్సి ఉందని దానర్థం. పరతత్వము వైపుకు మన ప్రయాణంలో, ఆరాధన విషయంలో కాని మరే విషయంలో కాని, మనం అదే మార్గాన్ని అనుసరించడం అవసరం. వాస్తవానికి అదే అసలైన

ఆధ్యాత్మిక మార్గం. కాని దైవ కృపచే ఎవరైన యింకా అతీతంగా వెళ్లినప్పుడు, అతడు ఏకత్వము, వివిధత్వము అనే యీ రెండు స్థితులతోను సంబంధం గల అత్యున్నత శ్రేణికి చెందిన వాడైతేనే కాని, మూలము యొక్క ఎరుకను (consciousness of the Base) కూడ నిలుపుకొనడం కష్టమవుతుంది.

ADAPT స్వీకరించు

ఈ మార్గంలో బాహ్య పరిస్థితులను మార్చడం అనే ప్రశ్నే పొసగదు. దైవ సంకల్పానికి విధేయతను అలవరచుకోవడానికి అభ్యాసి పరిస్థితులకు అనుగుణంగ సర్దుకుపోవడం మేలు. దైవ సంకల్పం ప్రబలమైనట్టిది. పరిస్థితులు దాని ఫలితాలు, వాటిని దైవానుగ్రహఫలితంగా వచ్చిన కానుకలుగా స్వీకరించడం మనం నేర్చుకోవాలి. సహజంగ సామాన్య మానవుడికిది అంత సులభమైన పని కాదు. అందుచేతనే ప్రకృతి సిద్ధమైన పరిమితులు అతనికి మితిమీరిన దుఃఖాన్ని కలిగించేవిగ కనబడుతాయి. కాని తన ఆధీనంలో లేని ఈ పరిస్థితుల గురించి వ్యాకులం చెందడానికి బదులు తన స్థూలస్థితిని సరిదిద్దుకోడానికి శక్తిని వినియోగించడం యింకా మేలు.

ADDRESS చిరునామా

నా అసలు చిరునామా ఎలా తెలుసుకోవాలో మీరు నన్ను అడుగుతారు. లేఖన భాషలో నేను ఇలా అనవచ్చు: "నిన్ను నీవు సాక్షాత్కరిచేసుకున్నప్పుడు నా చిరునామా మీకు తెలుస్తుంది." కానీ నేను దానికి సమాధానం ఇవ్వడానికి ఇష్టపడతాను, "నువ్వు మాత్రమే అయినప్పుడు" అని జవాబిస్తాను. అంటే, మీరు నన్ను స్వయంచాలకంగా మీలో చూడటం ప్రారంభించాలి, ఉద్దేశ్యపూర్వకంగా కాదు; లేదా అదే పరిస్థితి మీలో ఏర్పడినప్పుడు, అప్పుడు మాత్రమే మీరు నా నిజమైన చిరునామాను తెలుసుకోగలుగుతారు. ఇవన్నీ ధ్యాన సాధనద్వారానే వస్తాయి. ప్రియమైన సోదరా, పరిపూర్ణత కొరకు ప్రయత్నించడానికి స్థితి లోనికి ప్రవేశించండి. నా మీద నుంచి తీసేయండి. ఇది ఏ మాత్రం కష్టం కాదు. తనను తాను

నిర్ద్వందుడిగా చేసుకున్న వ్యక్తికి తనను తాను అప్పగించుకోవాలి. అప్పుడు ప్రతిదీ దానంతట స్వయంగా అతనికి వస్తుంది.

ADI GURU (LALAJI) ఆది గురు (లాలాజీ)

మహాత్ములు యాదృచ్ఛికంగా జన్మించరు. ప్రపంచం వారికోసం ఆతురతతో ఎదురు చూస్తున్నప్పుడు వారు అవతరిస్తారు. ప్రకృతి ధర్మం అటువంటిది. ఆధ్యాత్మికతకు పుట్టినిల్లయిన భారతదేశం పురాతనమైన తన యోగవిధానాన్ని పూర్తిగా మరచిపోయి, అంధకారంలో కొట్టుమిట్టాడుతూ ఉంది. సూక్ష్మమైన ఆధ్యాత్మికత స్థానాన్ని స్థూలమైన భౌతికత్వం ఆక్రమించింది. అజ్ఞానమనే నీలిమేఘాలు అన్ని దిశలా అలుముకుంటున్నాయి. ప్రాణాహుతి యోగప్రక్రియ హిందువులకు పూర్తిగా పరాయిది అయిపోయింది. ఆధ్యాత్మికత నిలద్రొక్కుకోలేక నిస్సహాయంగా ఊగిసలాడుతున్న ఈ దశలో, పరిస్థితులను చక్కదిద్దడానికీ మానవజాతిని ఉద్ధరించడానికీ ఒక మహానుభావుడు అవతరించవలసిన ఆవశ్యకత ఏర్పడింది.



1873వ సంవత్సరం, ఫిబ్రవరి 2వ తేదీ, వసంతపంచమి పర్వదినాన, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఫరూకాబాద్ జిల్లా ఫతేఘడ్ గ్రామంలో ప్రకృతి శక్తి సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ రూపంలో ఈ భూమిపై అవతరించింది. సంవత్సరంలో అత్యంత ఆహ్లాదకరమైన వసంత ఋతువుతో ఆ శుభదినం ఎంతో మనోహరంగా సమన్వయం చెంది, ప్రతి ఒక్కరి

హృదయంలోనూ వసంత శోభను చిలకరించింది. వీరి రాక తోడ్కొని వచ్చిన ఆ ఆనందవేళ ఆధ్యాత్మిక జాగృతిలో ఒక క్రొత్త శకాన్ని పరిచయం చేసింది. అది మానవజాతి మనుగడకు సంబంధించిన సమస్యకు ఆచరణాత్మక పరిష్కారాన్ని వాగ్దానం చేస్తున్నది. ఆధ్యాత్మిక రంగంలో వారు తీసుకువచ్చిన మహా పునరుద్ధరణను తలచుకుంటే చాలు, భక్తి పారవశ్యంతో పరవశించిపోతాం. మహా మహా ఋషులను సహితం కలవరపెడుతున్న మనుగడకు చెందిన సమస్యకు సులభమైన పరిష్కారాన్ని వారు తెలియజేశారు.

ఈ దివ్యపురుషుడు ఒక గౌరవనీయమైన 'కాయస్థ' కుటుంబంలో జన్మించారు. వారి బాల్యంపై వారి మాతృమూర్తి ప్రభావం ఎక్కువగా ఉండేది. మహోన్నత మనసు కలిగి, నిరాడంబరంగా ఉండే ఆ మాతృదేవత ఎక్కువ సమయం దైవారాధనలూ, పూజాపునస్కారాలతోనే గడిపేవారు. తల్లిగారి ప్రభావంవల్ల వారికి బాల్య దశలోనే దైవప్రేరణ కలిగింది. ఒకరోజు ఒక సంఘటన జరిగింది. వారు తమ తోటి పిల్లలతో ఆడుకుంటున్న సమయంలో, తాము జన్మించింది ఇలా ఆడుకోవడానికి కాదనే భావనను ఏదో దివ్యశక్తి వారిలో మేల్కొలిపింది. దానితో వారేమిటో తెలుసుకొని, వారు చేపట్టవలసిన బృహత్కార్యానికి తమను తాము సన్నద్ధం చేసుకోవాల్సి వచ్చింది. వారి ఆత్మ జాగృతమయింది. వారు చిత్తశుద్ధితో అందుకు నిమగ్నులయ్యారు. కేవలం ఏడు మాసాల్లోనే వారు పరిపూర్ణత్వాన్ని పొందారు. నిజంగా వీరిని ఒక అపూర్వ ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అప్పటినుండి వారు తమ జీవితాన్ని పూర్తిగా ఆధ్యాత్మికతకే అంకితం చేశారు. వారే మన సంస్థ ఆది గురువర్యులు.

మితస్వభావమూ, సహనమూ, భక్తిభావమూ మూర్తీభవించిన వ్యక్తి వారు. ప్రాణాహుతి ద్వారా యోగశిక్షణనిచ్చే ఒక నూతన శకం వారితోనే ప్రారంభమయింది. ఈ శిక్షణలో వారు సమర్థగురువులు. గృహస్థ ఆశ్రమంలోనే ఉంటూ, సంసార జీవితాన్ని కొనసాగిస్తున్న మానవుడిని ఒక జన్మలోనే పరిపూర్ణుడిని కావించే పద్ధతిని వారు తెలియజేశారు. గృహస్థ జీవితంలోని కష్టాలూ, కడగండ్లే వ్యక్తి ఆధ్యాత్మికోన్నతికి అవసరమయ్యే తపస్సూ, త్యాగములు అని వారు చెబుతూ ఉండేవారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఆధ్యాత్మిక

శిక్షణాపద్ధతిని వారెంతగానో సరళం చేశారు. దివ్యజ్యోతి స్వరూపుడైన మన ఆది గురువర్యులు గొప్ప సామర్థ్యంతో, ఆధ్యాత్మిక హుందాతనంతో తమ జీవితంలోని ప్రతిక్షణాన్నీ మానవాళి అభ్యున్నతి కోసం వినియోగించారు. వాస్తవానికి ప్రకృతి ప్రసాదించిన అసాధారణ వ్యక్తి వారు. ఆధ్యాత్మిక రంగంలో వారు చేసిన కృషి సాధారణ ఊహకు అందనిది. వారు ఈ రంగంలో చేసిన విశిష్ట పరిశోధనల కారణంగా అత్యున్నత ఆధ్యాత్మిక స్థితిని మానవుడు అతి తక్కువకాలంలో చేరుకోగలగడం సుసాధ్యమూ, ఆచరణ సాధ్యమూ అయింది. మెరుగు పరచబడిన రాజయోగ పద్ధతిని వారు పరిచయం చేశారు. అది ఆ తర్వాత 'సహజమార్గం' గా పేరొందింది. దాదాపు 36 సంవత్సరాలు మానవాళికి సేవ చేసిన ఆ ఆధ్యాత్మిక మేధాసంపన్నుడు తమ 58వ ఏట, అంటే 1931వ సంవత్సరం ఆగష్టు 14వ తేదీన తమ భౌతికరూపాన్ని విడిచి వెళ్ళిపోయారు. వారి జీవితకాలంలో వారు చేసిన కృషి ఊహకందనిది. వారి గొప్పతనాన్ని రాబోయే తరాలవారు తెలుసుకుంటారు.

ADITYAVARNAM TAMASAH PARASTATఆదిత్యవర్ణం తమసః పరస్తాత్

"ఆదిత్య వర్ణం తమసః పరస్తాత్" యొక్క అర్థాన్ని నాకున్న భగవద్గీత ఎనిమిదవ కొద్దిపాటి శక్తిని అనుసరించి వివరిస్తాను. అధ్యాయంలో తొమ్మిదవ శ్లోకంలో సమస్త ఉపాసనల లక్ష్యమైన ఆ అనంతత్వం యొక్క తేజో స్వరూపాన్ని శ్రీకృష్ణపరమాత్మ వర్ణించారు. ఇదే సమస్తం ప్రారంభమైన ప్రదేశము. ఆదిత్య వర్ణంలో "ఆది" అనే మాట దీనిని సూచిస్తోంది. కాని దానికి ఆవల యింకా సున్నితమైన సత్త్వము యొక్క ప్రదేశం ఉంది. దీనినే శ్రీకృష్ణ పరమాత్మ అదే అధ్యాయంలోని ఇరవై, ఇరవై ఒకటి శ్లోకాలలో వర్ణించారు. ఇది సమస్త ప్రారంభానికి అతీతమైన ప్రదేశం. మనం సామాన్యంగ అర్థం చేసుకునే భావంలో అక్కడ ఉపాసన కూడ అంతమవుతుంది. ఆస్థితిని సహజ పద్ధతిలో యింకా రుచిచూడని వారికి ఉపాసనాంతాన్ని గురించి చెప్పడం ప్రమాదకరం కావున వారికి

"ఆదిత్య వర్ణం"ను పరతత్వ స్థితి యని వివరించడం శ్రేయస్కరం.

ADMIRE మెచ్చుకొను

ప్రపంచం (యూనివర్స్) ఎలా ఏర్పడింది (అస్తిత్వం) అనే దాని గురించి ఆలోచించే బదులు, దానిని ఉనికిలోకి తెచ్చిన జీవిని మనం మెచ్చుకోవాలి. ఈ అద్భుత సృష్టి ఎలా ఏర్పడిందో మీకు తెలియజేస్తుంది. అయితే ఎప్పుడు? నిజస్వరూపం అతని వాస్తవ స్థితిలో ఉన్నట్లు తెలుసుకున్నప్పుడు మాత్రమే.

ADOPT ఆచరించు

చిన్న చిన్న అల్పకారణాలకే నీకు తరచు కోపం వస్తోందని అన్నావు. ఈ చెడు లక్షణాన్ని ఎంతగానో విమర్శిస్తూ వ్రాసిన విషయాన్ని నీవు గ్రంథాలలో చదివే ఉంటావు. అయినప్పటికి దీనిని జయించలేక పోతున్నావు. అప్పుడు నీ విద్యవలన నీకు ఒరిగిందేమిటి? స్వామిరామకృష్ణ పరమహంసను గురించి ఒక సంఘటనను చెబుతారు. ఆయన బాలుడుగా ఉన్నప్పుడు చిన్న పిల్లల పాఠశాలలో చదువుతూ ఉండేవారు. ఒక రోజున ఆయనకు ఒకపాఠం యిచ్చి చదువుకు రమ్మని చెప్పారు. ఆ పాఠం "ఎల్లప్పుడు సత్యమునే పలుకుము" అని. దాన్ని అభ్యసించడానికి ఆయన ప్రయత్నాన్ని కొనసాగించారు. ఆ పాఠాన్ని అభ్యసించడం అయిందా అని ఉపాధ్యాయుడు ఎప్పుడడిగినా ఆయన "యింకాలేదు" అని మాత్రమే సమాధానంయిచ్చేవారు. కొంతకాలం గడిచిన తరువాత తాను ఈ పాఠాన్ని బాగా అభ్యసించానని ఉపాధ్యాయుడికి చెప్పారు. అంత చిన్న వాక్యాన్ని నేర్చుకోవడానికి అంత కాలాన్ని ఎందుకు తీసుకున్నావని ఆశ్చర్యంతో ఉపాధ్యాయుడు అడిగారు. అందుకు ఆయన అప్పటివరకు తన దైనందిన నిత్యకృత్యంలో దానిని ఆచరించడం అభ్యసించలేక పోయానని వినమ్రంగా సమాధానం యిచ్చారు.

ADVAITA అద్వైత

అద్వైత సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నవ్యక్తి ఆదిలోనే భిన్నత్వంలో ఏకత్వాన్ని చూస్తాడు. ఆ స్థితిలోకి వచ్చినప్పుడే ప్రశ్న దానంతట అదే కరిగిపోతుంది.

ADVANCE ముందుకు

నా కంటే నా సత్సంగులు మరింత ముందుకు సాగాలన్నది నా ప్రగాఢ వాంఛ. కాని ఇదంతా వారి ప్రేమ, శ్రమ, దేవుని కృప మీద ఆధారపడి ఉంటుంది. ప్రేమ, శ్రమ ఉన్నప్పుడు అనుసంధానం ఏర్పడి మన మొర తప్పక గురుదేవులకు చేరును.

ADVICE సలహా

అన్వేషకులకు సలహాపూర్వకముగా ఒక విషయాన్ని చెప్పదలచినాను. మనస్సుతోనే మనస్సును అర్థం చేసుకోవచ్చు. అట్లే దైవత్వముతోనే దైవత్వము అర్థమౌతుంది. మరొకవిధంగా చెప్పాలంటే దివ్యత్వము కొరకు మనము దైవికమైన శక్తిని వినియోగించాలి. సూర్యుడు ఎల్లప్పుడు వెలుగుతూనే వుంటాడు. అయితే, ఆయన కాంతిని పూర్తిగా పొందడానికి నీవు, అవరించియున్న మేఘాలను తొలగించుకోవలసి వుంది. దీనికై, అసలు ఉనికి యొక్క అంతరాశాన్ని స్పృశింపగల విధానము.

ADWAITAఅద్వైత

మనము తుది స్థితికి చేరుకుని, ఆదేశాలను స్వీకరించడం ప్రారంభించినప్పుడు, అవి ఎక్కడ నుండి వచ్చాయో నిర్ణయించడంలో మన అవగాహన విఫలమవుతుంది. ఈ పరిస్థితి ఉదయించినప్పుడు, భక్తుడు కదిలేంత వరకు భగవంతుడు కదలడు అని సరిగ్గా భావించే స్థితికి చేరుకున్నామని మనం గ్రహించాలి. మనం ఈ అంతిమ స్థితిలోకి ప్రవేశించినప్పుడు మనం ఏకత్వ స్థితిలో ఉంటాము. ఇది నిజానికి అద్వైతం యొక్క నిజమైన గోళం అయినప్పటికీ, దాని స్పృహ ద్వంద్వంగా మిగిలి ఉంటే, నిజమైన అర్థంలో ఇంకా మనల్ని విడిచిపెట్టలేదు. మరో

మాటలో చెప్పాలంటే, అంతిమ మార్పులేని స్థితి ఇంతవరకు ఉదయించలేదు. అసలు విషయానికొస్తే, ద్వంద్వత్వం మరియు ద్వంద్వత్వం రెండింటి భావాలు అంతరించిపోయే ప్రదేశం.

ఒక కవి మాటల్లో చెప్పాలంటే, "నేను నీలో మారాను, "నేను' శరీరం మరియు 'నువ్వు' దానిలో 'జీవితం'గా మారాను, తద్వారా నేను మరియు మీరు ఒకరినొకరు వేరుగా ఉన్నారని ఎవరూ చెప్పకూడదు." సాధ్యమయ్యే చివరి పరిమితిలో విలీనం అయినప్పుడు మనం దానిలో స్థిరపడినప్పుడు మనం ఏమి సాధిస్తాము? కేంద్రం క్రింద నుండి ఉద్భవించే అన్ని శక్తులు మనకు వస్తాయి మరియు ఈ స్థితిలో ఉన్న అభ్యాసం ప్రకృతి చేసేదంతా చేయగలదని నేను సరళంగా చెబుతాను. ప్రకృతి యొక్క అన్ని శక్తులు అతని ఆధీనంలో ఉన్నాయి మరియు ప్రకృతి యొక్క పనిని అడ్డంకులు లేకుండా ఉంచడానికి అతను వారికి శక్తిని సరఫరా (వినియోగిస్థడు, పాంపిస్తాడు) చేస్తాడు. కానీ ద్వంద్వత్వం లేని తన స్థితిని మరచిపోయే అభ్యసిలో ఉన్నదంతా నిజమే. అస్తిత్వం యొక్క వ్యవధిని తగ్గించడానికి లేదా అతను కోరుకున్న మార్పుల ప్రభావాన్ని కూడా అతను కలిగి ఉన్నాడు. సమయం పట్టవచ్చు అయినప్పటికీ, అన్ని విషయాలలో అతని సంకల్పం పని చేస్తుంది. ఆదిలోనే అద్వైత సిద్ధాంతానికి కట్టుబడి ఉండే వ్యక్తి భిన్నత్వంలో ఏకత్వాన్ని అత్యంత క్రూరమైన రూపంలో చూస్తాడు. వాస్తవానికి ఆ స్థితిలోకి వచ్చినప్పుడు, ప్రశ్న తనంతట తానుగా కరిగిపోతుంది.

AFFLICTIONS బాధలు

క్లేశములు ఆనందానికి వ్యతిరేకమైనవని సామాన్యంగా భావిస్తారు. వాస్తవానికి అవే సత్చైతన్యాన్ని (వాస్తవికత యొక్క స్పృహ)(Consciousness of the Real) మన హృదయంలో పునరుజ్జీవింప చేసే ఏకైక వస్తువుగా రూపొంది, శాంతి ప్రగతి పథంలో మనం పయనించడానికి సహాయపడుతాయి.

వేరొకచోట ఆయన {లాలాజీ మహరాజ్} తన సహచరుల్లో ఒకరికి యీ విధంగా వ్రాసారు.

"క్లేశములు, దుఃఖముల విషయానికి వస్తే అవి నాకు కూడ వున్నాయి. వేరొకరికైతే అవి భయంకరంగా వుండేవేమొ. అనేక మారులు భోజనానికి ఏమి లేకుండ వుండేది. నాకున్న అనేక మంది బిడ్డల్ని, నాపై ఆధారపడిన చాలామందిని, నేను పోషించాల్సి వచ్చేది. ఇంతేకాక, కొన్ని సమయాలలో నేను యితరులకు కూడ సహాయం చేయవలసి వచ్చేది. దీన్ని తప్పించుకోడానికి నాకు సాధ్యమయ్యేది కాదు. బాధ్యత అంతా నాపై మాత్రమే వుండేది. దాన్నంతటిని నేనే నిర్వహించాల్సి వచ్చేది. కుటుంబం మొత్తం కప్పుకోడానికి ఒకే ఒక రజాయి వుండేది. అది కూడ బాగా చినిగిన దూదితో వుండేది. కాని నేను మాత్రం దాన్ని దురదృష్టం యొక్క ప్రదర్శనగానే తీసుకున్నాను. కాలంతోపాటు అది కూడ గతించింది. నా అస్తిత్వమంతటా ప్రధానంగా వున్న సతతత్వంతో పోల్చినప్పుడు ఇదంతా ఏమాత్రం ముఖ్యం కాదని నాకనిపించింది. అందువలన అదే జన్మరాహిత్యానికి అసలైన మార్గమని భావించి నేను వాటిని సదా చిరునవ్వుతో స్వీకరించాను."

అనేక మందికి నా ఆధ్యాత్మిక సేవ అవసరం లేనట్లు తెలుసుకున్నాను. అందువలన ఎటువంటి సేవకైన, అది ఆధ్యాత్మికం కాని, శారీరకం గాని, నన్ను అర్పించుకోడానికి నా మట్టుకు నేను సదా సిద్ధంగానే ఉన్నాను. అప్పుడు వారు సుఖ సౌఖ్యాలను పొందడానికి నానుండి కనీసం శారీరకమైన సేవనైనా పొందనీయండి. ఆ కారణంగ నేను కొంత అసౌకర్యానికి గురయినప్పటికి నేను లెక్క చేయను. ఎందుకంటే, నాకు యిప్పటికే శారీరక బాధలు అనేకం ఉన్నాయి. అందువలన వాటికి కొంచెం చేర్చడం వలన పెద్ద యిబ్బందేమీ లేదు. శారీరక బాధలన్నింటిలోను కూడ నేనొక వింత రకమైన ఆనందాన్ని, సంతోషాన్ని అనుభవిస్తాను. మహా చక్రవర్తులు కూడ దాన్ని పొందలేరు.

AHAM అహం

ఈ పరతత్వమును చేరు మార్గమును గురించి ప్రస్తావిస్తూ ఋషులు ఇలా చెప్పారు "ఆవల మరీ ఆవల". ఇలా మనము చెబుతుండగా, అంతా బాగానే వున్నట్లనిపిస్తుంది. అయితే మనము ఆచరించ ప్రయత్నించినప్పుడు, విషయాలు కొంత క్లిష్టతరమవుతాయి, ఎందుకంటే

తగినంతగా తయారుగాలేము. మన అభ్యాసాన్ని శ్రద్ధగా చేసినప్పుడు 'నేను' అనే చైతన్యము దూరముగాను దగ్గరిగానూ వుంటూ చివరికది సైతము మాయమగును. ఎల్లప్పుడూ మనకు కనిపించు సాధారణ తప్పిదము ఏమిటంటే, అందరూ 'నేను'ను శత్రువుగా భావిస్తారు. అది ఒక విరుద్ధ భావము. అది మన ప్రయత్నాన్ని మరీ కఠిన పరుస్తుంది, గమ్యాన్ని చేరుటకు వీలులేకుండా చేస్తుంది. మనము 'నేను'ని గురించి ఆలోచించునప్పుడు, అది మన ఆలోచనా శక్తివలన మరీ దృఢపడుతుంది, యీ ఆలోచనాశక్తి ఏకాగ్రత వలన ఏర్పడినది. 'నేను'ని మరిచిపోవటానికి ప్రయత్నించండి, అది ఎంతో సహాయకారి కాగలదు. ఒకసారి దివ్యత్వము ప్రకాశించినచో, జీవితము పట్ల నిరాసక్తత తొలగిపోతుంది. గతమును నిర్మూలించడ మనేది సహజమార్గములో ఒక భాగము.

AHAMKAR అహంకార్

మన మార్గంలో మన పురోగతికి సహాయపడే అంశాలను మరియు ఆటంకం కలిగించే ఇతర అంశాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. జీవిత అనుభవం తర్వాత కనుగొనబడినట్లుగా, మార్గంలో ఉన్న పెద్ద అడ్డంకి మన పక్షపాతం మరియు పక్షపాతం యొక్క భావాల ద్వారా అందించబడుతుంది, ఇది ఒక రకమైన అహంకారంగా భావించవచ్చు. ఇది అందరికీ తెలిసిన అనేక రూపాల్లో ఉంది. మరియు మరింత ఎక్కువ స్థూలత్వం మరియు దృఢత్వాన్ని జోడిస్తుంది.

AHAM BRAHMASMI అహం బ్రహ్మాస్మి

(నేనే బ్రహ్మము): బహుశా ఈ కాలంలో జ్ఞాని అనబడేవానికి ఉండవలసిన సర్వసమ్మతమైన లక్షణం ఇదే. తాను సాధించానని నటించి, ఇతరులపై రుద్దడానికి జ్ఞాని అని పిలువబడేవాడు ఇటువంటి వాక్యాలను యాంత్రికంగా వల్లిస్తూ వుంటాడు. ఊరకే వాక్యాలను వల్లించినంత మాత్రమున వాస్తవమునకు ఎవరూ జ్ఞాని కారు, అంతరంగంలో ఆ స్థితికి చేరినపుడు, మరింత ఖచ్చితంగా లయమైనపుడు మాత్రమే జ్ఞాని అనిపించుకుంటాడు. చెప్పాలంటే 'జ్ఞాని' అనే పదము అభ్యాసికి లభించిన స్థాయిననుసరించి అతనికి ఆ

పరతత్వముతో గల విడదీయరాని అనుబంధపు భావనా చైతన్యంకల అంతరంగిక స్థితికి వర్తిస్తుంది. (ఈ పుస్తకములో చెప్పబడిన విషయమును అనుసరించి,) అంతిమ గమ్యమునకు మనము చేయు ప్రయాణంలో మనలో ఏర్పడు ఒకానొక ఆధ్యాత్మిక స్థితి ఇది. ప్రతి గ్రంథివద్ద దీనికి సంబంధించిన చైతన్యపుస్థితి కొద్దిగానో, గొప్పగానో ఏదో ఒక విధంగా అనుభవమునకు వస్తుంది. ఉన్నతోన్నత స్థితులకు వెళ్ళేకొలది ఇది మరింత సున్నితంగా సూక్ష్మతరంగా మారుతుంది. దీనిలో సాధారణంగా మూడు దశలున్నాయి. అతి నిమ్నదశలో ఇది సోహం అనే (ఆత్మ, బ్రహ్మల) విడదీయరాని స్థితి, భావనారూపంలో వుంటుంది. తరువాతి దశలో "సర్వఖల్విదంబ్రహ్మ" అనే విధముగా మారుతుంది. అంటే, ఇందులో బ్రహ్మైక్యత అను విడదీయరాని స్థితి ధ్వనిస్తుంది. చివరి దశలో ఇది, "అంతయూ ఆ బ్రహ్మము నుండే" అనే భావనగా మారుతుంది. పూర్వపు దృక్పథాలన్నీ తొలగిపోయి వుంటాయి.

మొదటిది వ్యక్తిగత అస్తిత్వానికి (individuality) సంబంధించినది కాగా, మూడవది సర్వాంతర్యామిత్వానికి (universality) సంబంధించినది. రెండవది మధ్యంతర దశ మాత్రమే. చివరకు అది సర్వాంతర్యామిత్వానికి దారితీస్తుంది. జగతిలో ప్రసిద్ధులైన మహాత్ములలో అనేకులు మొదటి దశకు దాటి పైకి వెళ్ళలేకుండిరి. అయినప్పటికి భారతదేశ ఋషులలో అధిక సంఖ్యాకులు ఆ దశను దాటి సుదూరంగా వెళ్ళారు. ఈ స్థితులన్నీ ప్రతిబిందువు వద్ద ఉన్నాయి. అవి సూక్ష్మత్వ పరిమాణంలో మాత్రమే విభిన్నంగా ఉంటాయి. ప్రతి అభ్యాసికీ ఈ స్థితులన్నీ అతడి ప్రగతి మార్గంలో అనుభవానికి వస్తాయి. కాని అవి అతడి ఎరుకకు రాక పోవచ్చు.

పెక్కుమంది మతగురువులు అభ్యాసియందు కొన్ని ఆధ్యాత్మిక స్థితులను నెలకొల్పుటకు అసహజపద్ధతులను అవలంబించుచున్నారు. కాని, యిది చాల లోపభూయిష్టమగు మార్గము. ఉదాహరణకు జ్ఞాన సాధనార్థము, అభ్యాసిలో 'అహం బ్రహ్మాస్మి' అనెడి స్థితిని సృష్టించుటకు, దానిని సదా తలంచుచు, ఆ పదములనే ప్రతిక్షణమును వల్లించుచు బాహ్యముగా ధ్యానించుమని అతనికి ఉపదేశింతురు. ఇది యాంత్రికమైన పద్ధతి. అందుచే అంతర స్థూలత్వమునకు దారితీయును. నిజమైన "అహం బ్రహ్మాస్మి" యనెడి స్థితి

ఎన్నడును యిట్టి అస్వాభావిక మార్గమున కలుగదు. అవే పదములను మరిమరి వల్లించుటవలన అతని నాలుక వాటికి అలవాటుపడిపోవును. ప్రతిక్షణము వాని నోటినుండి ఆ పదములే దొరలుచుండును. అందువలన అతడు వాస్తవముగా జ్ఞానిని అయ్యాననుకొనుట అసంగతము. వంద సార్లు ఆ మాటలు వల్లించవచ్చును. తన భావనాబలముతో ప్రతిక్షణమూ, ప్రతి వస్తువూ బ్రహ్మమే అని బలవంతముగా ఊహించుకొనవచ్చును. కాని, ఆ స్థితినుండి మొదట ఉన్నంతదూరముననే ఎల్లకాలము వుందురు. ఈ సాధన అభ్యాసి చుట్టును కృత్రిమ వాతావరణమును సృష్టించును. అది, అతడెల్లప్పుడును బాహ్యముగా దానినే ఊహించుకొనునట్లు చేయును. అతడు ఆ మాటలు వల్లించు అలవాటు మానినతోడనే ఆ స్థితి మాయమైపోవును. ఇట్లు నెలకొల్పబడుననుకొనెడి అహం బ్రహ్మాస్మి స్థితి నిజముగా యదార్థము కాదనియు, అది కేవలము అబద్ధమును, ఊహాజనితమును ననుట ఇందుమూలముననే తేట తెల్లము. ఇదికాక అహం బ్రహ్మాస్మి స్థితి సాధారణముగా చాల ఉన్నతస్థితియని భావింపబడుచున్నది. కాని నిజమునకది సరికాదు. ఈ దశయందు మానవుడు కొంతవరకు మాయాబంధములనుండి విడివడినప్పటికి వాస్తవముగా దాని అంతిమ పరిమితులకు అతీతుడు కాడు. ఈ దశయందింకను తన ఉనికి ఎరుకలో యుండును. ఇది అతిసూక్ష్మ రూపముననున్న స్థౌల్యమేకాని యితరము గాదు. అదియే అన్నింటికంటెను గొప్పదైన జ్ఞానమనియు, దానికావల పొందవలసినది ఏమియు లేదనియు, వేదికలనుండి బోధనలు చేయువారు పూర్తిగా పొరపడినవారు. అది మన గమ్యస్థానము కాదు. మనము కేవలం తదుపరి దశయందు కాలిడుటకు దానినధిగమింతుము. అదియే సత్యమని గాని, అంతిమ గమ్యమని గాని భావించి, దానికే అంటిపెట్టుకొని ఎవరుందురో వారు తీవ్రప్రమాదమునకు లోనైన వారు. తుదకు మనము అహంభావముతో సహా అంతయు నశించిన స్థితికి చేరవలెను. చిట్టచివరకు మనము పొందవలసిన సంపూర్ణ లయావస్థ ఎట్టిదనగా అచట 'నేను' లేక 'అహం' అను ఆక్రందన సైతము శ్రుతి తప్పినట్లుండును. అహంబ్రహ్మాస్మి స్థితి, మనము సరియైన మార్గదర్శకత్వమున పురోగమించుచుండగా మనలోని చైతన్యము వలన తానుగా వుత్పన్నమగుచున్నది. మనలో అది స్పందనముల రేకెత్తించును. అటుపై మనస్సు

ఆ స్పందనములను ప్రతిఫలింప జేయును. ఈ మనఃస్థితి ఆధ్యాత్మిక ప్రగతిలో ప్రతి దశయందును యుండును.

“నేనే బ్రహ్మ", “అంతయును బ్రహ్మయే", “అంతయు బ్రహ్మనుండియే" అనెడి త్రివిధ రూపముల సాక్షాత్కరించును. త్రివిధాత్మకమగు ఈ స్థితియంతయు నిజమునకు బహురూపముల కానవచ్చెడి భిన్నత్వములో ఏకత్వనిరూపణమే. అది పిండదేశమున అపరిష్కృత రూపమున పొడచూపును. బ్రహ్మాండ మండలమున అది సూక్ష్మతరమగును. పరబ్రహ్మాండమండలమున అది అత్యంత సూక్ష్మ రూపమునకు మారును. ఈ స్థితులన్నియు పదునారు వృత్తములందలి తొలివృత్తములోనే సమాప్తమగుచున్నవి.

AILMENTS రుగ్మతలు

నిజానికి శారీరక రుగ్మత ఆధ్యాత్మిక వ్యాధులను నివారించడానికి ఉద్దేశించబడింది. ఎందువలనంటే దానివలన కొన్ని సంస్కారాలు దగ్ధంకాబడి, సహన శక్తి కూడ పెంపొందుతుంది. సరైన విధానంలో సాధన చేసేవాడు వ్యాధి ఫలితంగ తన ఆధ్యాత్మిక స్థితి బాగా మెరుగైనట్లు గమనిస్తాడు. నిజానికి, ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ కష్టాలను అనుభవించాలి. నేను కూడా కలిగి ఉన్నాను మరియు ఇప్పుడు కూడా చాలా వాటిని కలిగి ఉన్నాను. నా గురువుకు జీవితకాలంలో, నా కష్టాలను నేను ఆయనకు తెలియజేసినప్పటికీ, వాటిని తొలగించాలని నేను ఎప్పుడూ కోరుకోలేదు. ఇంతేకాక, వ్యాధి సమయంలో నిరంతర దైవచింతన అతనికి ఆనందకరమైన కాలక్షేపంగ కూడ ఉంటుంది. మానవునకు దేహం, ఆత్మ రెండూ కూడ ఉన్నాయి. అతడి ఉనికికి రెండూ ముఖ్యాంశాలే. ఆత్మకు ఆధారం దేహం. అది లేకుండ ఆత్మ ప్రకటితమవ్వడం సాధ్యం కాదు. ఆ రెండింటికి వాటి ప్రాముఖ్యత వాటికి ఉంది. ఆ రెండింటి ప్రాముఖ్యతను ఉచితరీతిని గుర్తించడానికి మానవుడు కర్తవ్యబద్ధుడై ఉన్నాడు. దేహానికి తగిన పోషణ ఉండడం అవసరం. మూలమును గుర్తించడం ఆత్మకు అవసరం. సహజంగ వ్యాధి

సమయంలో దేహాన్ని గురించి తీసుకోవలసిన జాగ్రత్త అంతా తీసుకోవాలి. కాని అదే సమయంలో రెండవ విషయాన్ని కూడ అలక్ష్యం చేయరాదు.

AJAPA అజపా

మన మనస్సు భగవంతుని వైపు మళ్ళించబడినప్పుడు, మన చర్యలు మరియు పనులన్నింటిలోనూ మనం సహజంగానే అత్యున్నత శక్తితో సంబంధం కలిగి ఉన్నట్లు అనుభూతి చెందడం ప్రారంభిస్తాము. ఈ మానసిక స్థితి శాశ్వతంగా స్థిరపడినప్పుడు, మనం చేసే ప్రతి చర్య భక్తిలో లేదా దైవిక సమర్పణలో భాగంగా కనిపిస్తుంది మరియు తద్వారా మనం ఎల్లప్పుడూ భగవంతుని స్మరణలో ఉంటాము.

మనం హృదయంపై ధ్యానం చేస్తాము. ధ్యానం సమయంలో మనం సహజంగానే లోతుగా మరియు లోతుగా వెళ్తాము, 'ఓం' అని ధ్వనించే సహజ ప్రకంపనలను మనం చూసే వరకు. మనం 'పైభాగాన్ని' తాకడం ప్రారంభించమని ఇది ఒక సూచన, ఇది చివరికి దాని స్వంత లక్షణాన్ని వెల్లడిస్తుంది.

ధ్యానం సాధన సమయంలో, హృదయంలో ఒక విచిత్రమైన విషయం గమనించబడుతుంది. హృదయంలోని అంతర్గత ప్రకంపనలు త్వరలోనే సాధకుడు అనుభూతి చెందడం ప్రారంభిస్తాడు. శబ్ద లేదా అజపు అని పిలువబడే ఆధ్యాత్మిక స్థితిలో ఇది ప్రారంభం, పవిత్ర పదం 'ఓం' పారాయణం గమనించబడుతుంది. సరైన మార్గదర్శకత్వంలో మనం సరైన మార్గంలో ముందుకు సాగుతున్నప్పుడు ఇది స్వయంచాలకంగా అభివృద్ధి చెందుతుంది. గురువు దానిని తన దైవిక శక్తితో నింపినప్పుడు అది వెంటనే ప్రారంభమవుతుంది. అభ్యాసికి వదిలేస్తే, అది ప్రారంభమైనప్పుడు రెండుసార్లు లేదా మూడుసార్లు హృదయాన్ని కుదిపేస్తుంది.

కొంతమంది చాలా కాలంగా హృదయంలో మంత్రాలను పదే పదే పఠించడం ద్వారా అజపు సాధన చేస్తారు. నిద్రలో కూడా వారు యథావిధిగా జపం చేస్తారు. ఇది కృత్రిమమైనది మరియు వారు దానిని అజపు లేదా శబ్దంగా తప్పుగా అర్థం చేసుకుంటారు. ఇది నిజంగా అలా కాదు.

నిరంతర సాధన ద్వారా, వారి హృదయం చివరి నాలుక దానికి అలవాటుపడిపోతుంది, చివరికి వారు నిద్రలో ఉన్నప్పుడు లేదా అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు కూడా చర్య కొనసాగుతుంది. ఈ పారాయణ సాధనను కొంత కాలం వదులుకుంటే, అజప పోతుంది. ఇది అలవాటు మాత్రమే మరియు అజప యొక్క వాస్తవ స్థితి కాదు.

అజప యొక్క నిజమైన స్థితిని పరిచయం చేయడం అనేది గురువుకు ప్రసార శక్తి ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. సంవత్సరాల తరబడి కష్టపడి పొందిన ఉన్నత ఆధ్యాత్మిక సాధన అని సరిగ్గా నమ్ముతారు, ప్రసార ప్రక్రియ ద్వారా సరైన శిక్షణ ద్వారా వారాలు లేదా రోజుల సమయం మాత్రమే. అభ్యాసిని ఉన్నత ప్రాంతాలకు తీసుకెళ్లే ఏకైక విషయం ప్రసారం.

సరియైన శిక్షణావిధానమున ప్రారంభదశ యందే అభ్యాసి మనోవైఖరి దైవోన్ముఖమగును. ఇందుకొరకు పండితులయిన మత గురువులు మత గ్రంథములనుండి గ్రహించిన శారీరక మానసిక బాహ్యాచరణములను విధించుచున్నారు. వాటిని పాటించుట ప్రజలకెంతయో దుష్కరమగు కార్యము. అందుచే వారు ప్రగతి లేకుండ ప్రారంభదశయందే చిక్కుకొని యుందురు. శాశ్వతముగాను, లోతుగాను పాతుకొనిపోవు భక్తి కల్గించుటకై అభ్యాసి మనోవైఖరిని దైవోన్ముఖమొనర్చు పనిని సమర్థవంతుడగు గురువు తన ఆత్మశక్తిని ఉపయోగించి, స్వయంకృషి తోడనే సాధించవలెను. మన మనస్సు భగవంతునివైపు మొగ్గగానే మనము సహజముగా మన కార్యాచరణము లన్నింటిలో పరమశక్తితో సాంగత్యమును అనుభూతి చెందుట ప్రారంభింతుము. మన మనస్సునందు ఇట్టిస్థితి శాశ్వతముగా నెలకొన్నప్పుడు మనము చేయు ప్రతిపనియు భక్తిలో భాగమనియో, దైవారాధనమనియో అనిపించును. ఆ విధముగా మనము నిరంతరమును దైవచింతన గలవారమగుదుము. అభ్యాసి హృదయాంతర్గత స్పందనలను అనుభూతి చెంద నారంభించును. ఇది 'శబ్దము' లేక 'అజప' మనెడి ఆధ్యాత్మికస్థితికి ఆరంభము. మనము సరియైన గురుసహాయమును పొంది, సక్రమ మార్గమున పయనించినచో ఈ స్థితి తనంతతానుగానే ఉత్పన్నమగును. బహుకాలముగా బాహ్యజపము చేయుచుండువారు కొందరు నిదురలోగూడ సాధారణముగా

జపము చేయుచుందురు. దీనినే అజపము లేక శబ్దమని అపార్థము చేసికొందురు. నిజమునకది సరికాదు. నిరంతరాభ్యాసము వలన వారి నాలుకయు, హృదయమును దానికి అలవాటుపడిపోయి, ఆ చర్య వారునిద్రించునపుడు, స్మృతి పెట్ట తప్పినప్పుడుకూడ సాగిపోవును. కానివారు ఆ అభ్యాసము కొంత కాలము విరమించినచో అది నిలచిపోవును ఇది అభ్యాసబలమేగాని ప్రత్యక్ష అజపానుభవము కాదు. పెక్కేండ్ల కఠిన పరిశ్రమానంతరము పొందదగు ఉన్నతాధ్యాత్మిక సాధనగా భావించు అజపస్థితి ప్రాణాహుతి విధానమునందు సక్రమశిక్షణ ద్వారా కేవలము కొన్ని వారములలో లేదా కొన్ని దినములలోనే గడింపవీలగు స్థితియే.

AJNA-CHAKRA ఆజ్ఞా చక్రము

బ్రహ్మాండము అజ్ఞ చక్రం నుండి ప్రారంభమవుతుంది, దానికి పిండ దేశాన్ని దాటిన తర్వాత వస్తుంది. మనం ఐదవ బిందువును దాటినప్పుడు, ఆజ్ఞా -చక్రం (గుహ ప్లెక్సస్) వైపు మన మార్గం నిటారుగా మారుతుంది. ఈ బిందువు వద్ద ఉన్న పరిస్థితి విచిత్రమైనది. మనం వినియోగించే శక్తి యొక్క ఈ బిందువు నుండి దిగువ ప్రాంతాల వైపు మళ్లించబడుతుంది. ఈ బిందువుకు మన ప్రయాణంలో, మనం అనుభవించే ప్రధాన పరిస్థితి నీడలాంటి చీకటి లాంటి అనుభూతి. మనం చివరకు కాంతిని దాటి వెళ్ళాలని చూపించడానికి ఇది ఒక సూచన. దాని వాస్తవ స్వభావం చీకటికి లేదా కాంతికి సంబంధించినది కాదు, తెల్లవారుజాము లాంటి రంగుకు సంబంధించినది.

మనం పైనుండి పొందే శక్తిని ఆజ్ఞా చక్రం పంచిపెడుతుంది. ఆజ్ఞా చక్రంపై ధ్యానం చేసే వారికి స్థిరమైన స్థితి కాక చంచల స్థితి అనుభవానికి వస్తుంది. నాకు అటువంటి ధ్యానంలో అనుభవం లేనప్పటికి అది నిజమని నేను భావిస్తాను. 'సహస్రారం' పై ధ్యానం ఆజ్ఞా చక్రంపై చేసే ధ్యానం కన్న ఉత్తమం.

త్రికుటి (కనుబొమ్మల మధ్య భాగం) ధ్యానం కోసం కూడా తీసుకోవచ్చు, కానీ అది సామాన్యులకు అంత తేలికైన పని కాదు ఎందుకంటే దీనికి అభ్యాసి నుండి ఎక్కువ శ్రమ అవసరం. అభ్యాసి ధ్యానం సరిగ్గా చేయకపోతే అది కాలక్రమేణా అనేక సమస్యలకు దారితీస్తుంది.

నాభి బిందువుపై ధ్యానం చేయడం వల్ల చక్కిలిగింత అనుభూతి కలుగుతుంది తప్ప ఆధ్యాత్మిక విలువ లేదు, ఇది చివరికి మనస్సు మరియు కోరికలను మరింత శక్తివంతం చేస్తుంది.

ఒక వ్యక్తి స్వేచ్ఛ కోసం తన ప్రయాణంలో త్రికుటి లేదా గుహ ప్లెక్సస్‌కు చేరుకున్నప్పుడు అటువంటి పరిస్థితులు ఏర్పడతాయి. అక్కడికి చేరుకోవడం యొక్క లక్షణం ఏమిటంటే, అభ్యాసి సూర్యకాంతిలో కూడా చుట్టూ చీకటిని అనుభవిస్తాడు. రాత్రి సమయంలో త్రికుటి వద్ద శబ్దం అంటే శబ్దం పొలంలో నాటిన గింజలు మొలకెత్తడం వల్ల వచ్చే మందమైన శబ్దం లాగా ప్రతిధ్వనించిందని నేను భావించాను.

నేను ఆజ్ఞా చక్రాన్ని ధ్యానానికి కేంద్ర బిందువుగా తీసుకోను. ఎందుకంటే పిండ ప్రదేశానికి శక్తి అందులోకి వస్తుంది, మరియు ఆ శక్తిని అది తన క్రింది ప్రదేశానికి వ్యాప్తి చేస్తుంది. ఈ బిందువుపై ధ్యానం చేస్తే మెరుపుల వంటిది ఏదో ధ్యానాన్ని ఆటంక పరుస్తున్నట్లు అనుభవానికి వస్తుంది. కెంపు వర్ణం గల చుక్కలు రావడం ఎంతో పరిశుద్ధం కావించబడిన స్థితికి అసలైన సూచకము. నేనిది చెబితే అది నన్ను నేనే పొగుడుకుంటున్నట్లవుతుంది. కాని నిజాన్ని చెప్పితీరాలి. బుద్ధ భగవానుని ఉద్దేశం ఈ విషయమేనా లేక మరేదైనా అనేది నాకు తెలియదు. టిబెట్ ని బౌద్ధులు "ఓం మణిపద్మేహం" అనే మంత్రాన్ని పఠిస్తారు. బుద్ధుడు చేసిన అద్భుత మహత్యం ఒకటి ఉంది. ఆయన కమల పుష్పదళాలతో అలంకరించబడిన ఒక స్థలంలో కూర్చుని ఉండగా, బౌద్ధులు ఒకరి తర్వాత మరొకరు ఆకాశంలో ఎగురుతున్నట్లు కనబడింది. బుద్ధుని పవిత్రత యీవిధంగ చూపబడిందని నా అభిప్రాయం

మనం చివరి బిందువు అయినట్టి ఐదవ బిందువును చేరునప్పటికి, “ఆజ్ఞా చక్రము” వైపుకు మన మార్గం సూటి అవుతుంది. ఈ బిందువు దగ్గర స్థితి విచిత్రంగ ఉంటుంది. ఈ

బిందువునుండి మనం ఉపయోగించే శక్తి క్రింది భాగానికి మళ్లించబడుతుంది. ఈ బిందువు వద్దకు పయనించేటప్పుడు అనుభవానికి వచ్చే ప్రధాన స్థితి ఏమిటన నీడవంటి ఏదో ఒక భావం. మనం చివరకు ప్రకాశానికి అతీతంగా పోవలసి ఉన్నదనడానికి ఇది ఒక సూచన మాత్రమే. దాని అసలు ప్రకృతి ప్రకాశమునకు గాని, చీకటికి గాని సంబంధించినది కాదు; అది ఉషఃకాల వర్ణమునకు చెందినది.

AJNANATA అజ్ఞాత

అంతిమ స్థితి లేదా పరిపూర్ణమైనది. అజ్ఞాత అనేది మార్పులేని స్థితి. అవును మరియు కాదు మధ్య ఉండేది.

AKSI (AKSHI) AND KASBI అక్సి మరియు కస్బి

ఒకానొక బిందువు లేక మండలంలో అభ్యాసి సాధించిన స్థితి గురుకృపచే ఉన్నత మండలాలలో కూడ ఒక్కొక్కప్పుడు ప్రతిబింబిస్తుంది. దాని ఫలితంగా అవి కొంతవరకు జాగృతమవుతాయి. అట్టి సందర్భములలో మన అవగాహనకు అభ్యాసి ఆ స్థితి వరకు ప్రవేశాన్ని పొందినాడని అనుకోవచ్చు. ఆ విధంగ మన ప్రవేశం రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి (నా గురువర్యులు ప్రయోగించిన ఉర్దూ పదాలలో) "అక్సి" అనగా "ప్రతిబింబించినది" కాగా రెండవది "కస్బి" అనగా "సిద్ధించుకున్నది".

ALERTNESS. అప్రమత్తత

సిద్ధాంతపరంగా భక్తుడు లేదా అభ్యసి, ఒక సైనికుడు క్రమ విన్యాసము సమయంలో చేసిన విధంగానే గురువు ముందు హాజరు కావాలి. శ్రద్ధ ('అటెన్షన్') అనే పిలుపులో అతడు అదే నిలకడైన భంగిమను కొనసాగించాలి, అధికారి వైపు దృష్టి సారిస్తారు. ఇది అప్రమత్తత, ఆరోగ్యకరమైన స్థితి మరియు శరీరం యొక్క తాజాదనాన్ని సూచిస్తుంది. గురువు ముందు ఆభ్యాసనికి కూర్చున్నప్పుడు కూడా అదే సూత్రం ఆభ్యాసి విషయంలో మంచి గా ఉంటుంది.

ALLUREMENT ఆకర్షణ

ఆధ్యాత్మిక శిక్షణను యిస్తామని చెప్పుకునే ఒక సంస్థ మన దేశంలో ఈ ప్రాంతాన ఉంది. దానిని అనుసరించే సభ్యులు హెచ్చు సంఖ్యలో ఉన్నారు. దానిలో చేరిన వారు దానిని విడిచి బయటకు వెళ్ళరు. నాకు వ్యక్తిగతంగా తెలిసిన వారిలో కొందరు దానిపై ఎంతో విరక్తి, అసహ్యము చెందినప్పటికి కూడ, విడిచి వెళ్ళలేదు. వారు ఆకర్షణలు చూపి, ఆశలు కలిగించడమే కాక, భయపెట్టి బెదిరించడం వలన కూడ అభ్యాసీలను గట్టిగా కట్టిపడవేసే ఆధ్యాత్మిక వ్యతిరేక విధానాలను అవలంబించారని నేనే తెలుసుకున్నాను. వారి అంతరస్థితిని పరిశీలించినప్పుడు వారిలో ఒక్కరు కూడ ఆధ్యాత్మికంగా సాధించింది ఏదీ లేకపోవడమేకాక, ఏదో భౌతికశక్తిచే బంధింపబడినట్లు తెలుసుకున్నాను.

ALMIGHTY దేవుడు

భగవంతుడు సర్వశక్తిమంతుడని సామాన్యముగా వర్ణింపబడినాడు. ఆయనను సర్వశక్తిమంతుడని ఎందువల్ల పిలుతుమనగా, మనలోగల శక్తి ఆ మహాశక్తిలో నొకభాగమని మనము తలంతుము. మనలో కన్పించుశక్తి, ఆ మహాశక్తి పనిచేయుటవల్ల నేర్పడినదియే! విద్యుత్తు 'డైనమో' ఉదాహరణమును పరిశీలించిన యీ విషయము బాగుగానర్థమగును. ఇది ఒక ప్రత్యేకపద్ధతిలో సూదంటు రాళ్లమర్చబడిన ఒక యంత్రము. ఇప్పుడీ 'డైనమో'లో స్వశక్తి ఎంతమాత్రము లేదు. కాని అది తిరిగినప్పుడు, ఒక విధమగు విద్యుత్ రంగము సృష్టింపబడును. ఆ రంగమునుండి శక్తి వేగముగ ఉద్భవించును. ఆ రంగమున అక్కడక్కడ బంధింపబడిన చివరి భాగములు (Terminals) ఆ శక్తిని గ్రహించును. ఆ చివరి భాగములకు, 'డైనమో' సూదంటు రాళ్ళకు నెట్టి సంబంధ స్పర్శలు లేకున్నను, వానినుండి విద్యుత్తు ప్రవహింప నారంభించును. అట్లే కేంద్రము దగ్గర ప్రాంతములోగల అదృశ్య చలనములు ఒక

విధమగు శక్తిరంగమును సృష్టించును. దానిని నీవు కేంద్రప్రాంతమని పిలువవచ్చును. కాని అదిమాత్రము నిశ్శబ్ద నిశ్చలముగానుండును.

కేంద్రప్రాంతమునుండి సరియైన వాహకముల ద్వారా వివిధ ప్రకృతిశక్తుల ఆకారములలో మాత్రమే అది బహిర్గతమగును.

AMUSEMENTS వినోదాలు

ఒకవిధంగా మనం ప్రవేశించిన స్థితి ఫలితాలను అనుభవిస్తూ, యిప్పటికి యింకా ఒక వినోదస్థితిలోనే ఉన్నాము. ఇది ఒక బిడ్డ తన కొత్త బొమ్మలతో వినోదిస్తున్నట్లు ఉంటుంది. నీ హృదయనేత్రంతో దీనిని చూస్తే ఇందులోని యదార్థాన్ని తేలికగా గ్రహించవచ్చు. దీన్ని నేను "వినోదం" అంటాను. దానికి కారణం అభ్యాసి దాని నుండి కొంచెం సేపైనా దూరమైతే దుఃఖం చెందుతాడు. మనలో అనేక మంది ఆరాధనా పరంగా చేసే దాని వెనుక ఒక భావం ఉంది. దాని ఫలితంగా అది ఒక విధమైన వినోదమే తప్ప వేరు కాదు. వినోద కారకాలు వివిధ రకాలైనవి ఉన్నాయి. శిశువుకు బొమ్మలు, పండితునకు గ్రంథ పఠనం, ఆరాధకునికి సాధనాభ్యాసాలు, భక్తునికి భావోద్రేక పూరిత ప్రేమ, ఆత్మప్రాప్తిపొందినవానికి శాశ్వత సత్ప్రాప్తి, లయావస్థ; పరిపూర్ణత్వం పొందినవానికి అతడి అజ్ఞాన స్థితి. కాని యింతవరకు యివన్నీ వినోదం కొరకు ఉద్దేశించిన వినోదాలు మాత్రమే. నిజమైన సత్తత్వం మనం యీ దశలన్నింటిని దాటినప్పుడు యింకా ముందు ఉంటుంది. ప్రజలు యీ వినోదాలనే సత్ తత్వమని భావించి వాటిలోనే చిక్కుపడి ఉండి తమ అన్వేషణను అంతటితోనే అంతమొందించుకోవడం శోచనీయకరమైన విషయం.

పసుపు కొమ్ము లభించిన వాడు తానొక వ్యాపారినని భావించాడట.

ANAHAT / ANAHAD అనాహత్ / అనాహద్

అజపా కారణంగా హృదయములో ఏర్పడిన కంపనాలు కొంత కాలం పాటు హృదయములో ఉంటాయి, ఆ తర్వాత అవి క్రమంగా ఇతర చక్రాలకు మరియు చివరకు శరీరంలోని ప్రతి కణానికి అభివృద్ధి చెందుతాయి. అప్పుడు దీనిని అనాహత్ అని పిలుస్తారు. తల నుండి పాదాల వరకు కొంత ఆలోచన ప్రవాహం(కరెంట్) దిగుతున్నట్లు మరియు అనాహత్ ఊగిసలాడుతున్నట్లు భావించబడింది మరియు శరీరం లోపల ధ్వని కంపనాలు ప్రతిధ్వనించేలా ఉత్పత్తి అవుతున్నాయి. అనాహత్ అనేది పరమాత్మ అనుగ్రహంతో, అంతర్గత అవగాహనను పెంపొందించిన వారికి తప్ప శాశ్వతంగా వినిపించదు. ఇది అనాహత్ అజపా మరియు త్రికూటి లేదా కావెర్నస్ ప్లెక్సస్ వద్ద తను (ప్రయాణం) యాత్ర వచ్చినప్పుడు నిజంగా ప్రారంభమవుతుంది, అప్పుడు దానిని ప్రారంభించడం మాస్టర్ యొక్క కర్తవ్యం, అయితే దానిని నిర్ధారించే అధికారం మాస్టర్ మాత్రమే.

ఈ విధముగా కలిగిన స్పందనములు హృదయమునందు కొంతకాలము నెలకొని, క్రమక్రమముగా వృద్ధిచెంది యితర చక్రములను ఆక్రమించి చివరకు శరీరమున అణువణువునకు వ్యాపించును. అప్పుడిది 'అనాహత మనబడును.

ANAHAT AJAPA

అనాహత్: అది దివ్య గోళముల గానము (గోళముల గీత) విశ్వములో శాశ్వతమైన శబ్దమొకటి కలదు. అది ఎవరికి వినబడదు. అది కేవలము దైవానుగ్రహము వలన అంతర అనుభవశక్తిని పొందిన వారికే అది వినబడును. అదియే అనహత్ అజపము.

మనము హృదయము మీద ధ్యానము చేయుదుము. ధ్యానములో మనము సహజముగనే అంతరాంత రాళములలోనికి లోలోతుగ సహజ స్పందనము 'ఓమ్' వినపడు వరకు పోయెదము. అది సాధకుడు ఊర్ధ్వమును -- పై దానిని స్పృశించు చున్నాడను దానికి సూచన. చివరకు అది తన సహజ స్వభావమును అవగతము చేయును. హృదయములో

అజపా అనుభవము కలిగినప్పుడు అది శరీరమంతయు వ్యాపించును. గ్రంధుల వద్ద దాని ప్రత్యేక ప్రభావము చూపును. అది నఖశిఖ పర్యంతము శరీర నిర్మాణము నందంతయు దాని అనుభవము కలుగును. అనహత్ నిజముగా సాధకుడు తన యాత్రలో త్రికుటిలో ప్రవేశించినపుడు అతని గురువు ఆయన శక్తి తో ప్రబల విధముగ అతనిని నింపినట్లయిన అది ప్రారంభమగును. సాధకుడు త్రికుటిలో ప్రవేశించినప్పటికి అనహత్ ప్రారంభము కాక పోయినట్లయిన దానిని ప్రారంభించుట గురువు యొక్క విధి. త్రికుటిలో ప్రవేశించుట అనహత్ ప్రారంభగుటకు పరిపక్వ సమయము (తగిన సమయము) అనహత్ ను అంతకు పూర్వమే ప్రారంభించవచ్చును. కాని అది గురువే నిర్ణయించవలెను.

ANALYTICAL CAPACITY విశ్లేషణాత్మక సామర్థ్యం

ఒక చెట్టు ఆకులను లెక్కిస్తూపోతే మీరు అంతవరకు లెక్కించిన ఆకుల సంఖ్యను త్వరలో మరచిపోవడానికి అవకాశం ఉంది. ఆ చెట్టు ఫలాన్ని రుచి చూడడానికి మీకు ఆ పద్ధతి ఎన్నడు వీలుపడనీయదు. నీవు ఆకును విశ్లేషించదలిస్తే, దాని ఫలాన్ని విశ్లేషించడం మరింత ఉత్తమం. దానినేవిధంగా విశ్లేషిస్తావు? ఆధునిక పద్ధతులలో అయితే దానిని ప్రయోగశాలలో పరీక్షించడం కాని పురాతన పద్ధతులలో అయితే దానిని తిని, జీర్ణించుకొని ఆ ఫలితాన్ని అనుభవించడం. అందువలన నీవు అగస్త్యమునివలె మహా సముద్రాన్ని త్రాగగల శక్తిని చిన్న నదులనుండి నీరు త్రాగుతూ పెంపొందించుకోవాలి. కూర్చుంటే మహా సముద్రాన్ని అంతటిని ఒక్క గుటకలో త్రాగుటకుగాని, కనీసం దాని తీరాన్ని చేరడానికిగాని కావలసిన కాలం, వయస్సు సమకూడడం ఎన్నటికి సాధ్యం కాదు.

అందుచే ప్రతి ఒక్కరికి నేనిచ్చే సలహా “నిన్ను అలక్ష్యంచేసే దానిని కాక, నిన్ను అన్వేషించే సతత్వాన్ని అన్వేషించు”.

ANANDAM ఆనందం

సత్ తత్వాన్ని ప్రయాణ మార్గంలో దాటవలసిన ఒక ప్రదేశంగా తీసుకొనవచ్చు. ఆవల తీరాన్ని చేరిన తరువాత మనం యింకా ముందు ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఎంతవరకు? ఎవ్వరూ దానిని ఖచ్చితంగా నిర్ణయించలేదు. 'తీరం' అనే పదం ఒక మహా విశాలమైన భావాన్ని స్ఫురింప జేస్తుంది. దానికి తీరం అనేది ఒక విభజన రేఖ మాత్రమే. ఈ ప్రదేశం ఎంత దూరం విస్తరించి వుందో ఊహకు అందని విషయం.

మనం మహా సముద్రం సముద్రం గుండా పయనిస్తున్నాం. నావ ఉన్నంతవరకు మన ప్రయాణం ఉదయపు చల్లని మంద(మలయ) మారుతాన్ని, నీటి ఆహ్లాద ప్రభావాన్ని ఆస్వాదిస్తూ ఎంతో ఉల్లాసంగా కొనసాగింది. ఇది ప్రతి ఒక్కరిని అట్టి వినోద యాత్రను కాంక్షించే విధంగా అది ఒక విధమైన సంతృప్తిని ఉద్వేగంతో కూడిన ఆకర్షిస్తుంది.

ఇంతవరకు ఉల్లాసాన్ని, మనశ్శాంతికి సమానమైన దానిని దేనినో యిచ్చింది. అదే ఆనందంగా తెలియబడింది. మనం యిప్పుడు ఎడారివలెవున్న తీరంలో దిగినాము. అక్కడ ఆహ్లాద పూరితమైన నీరు లేదు. భావోద్రేకాన్ని రేకెత్తించే చల్లని పిల్లవాయువు, చిన్న చిన్న అలలు లేవు. అందం లేదు. ఆకర్షణ లేదు. అక్కడ సర్వం శూన్యమైన నిర్జన ఎడారి ప్రదేశం మాత్రమే ఉంది. అది కూడ ఆనందానికి ఒక మూల స్థానమే. కాని ఆ ఆనందం వేరొక విధంగా వుంటుంది. ఇంతకుముందు ఉన్న ఆనందానికి దీనికి తేడా తెలియ చెప్పడానికి దీనిని నేను “పరిపూర్ణ ఆనందం' అంటాను. అది శాశ్వతమైనది, స్థిరమైనది, నిజమైనది, సమత్వాన్ని కలిగినట్టిది.

ఈ అనంతమైన విశాలం గుండా ముందుకు సాగుతూ, మనిషి పుట్టుకకు మూలమైన, అవతారాలకు కూడా చేరుకోలేని ఒక బిందువుకు సకాలంలో చేరుకోవాలి. అప్పుడు ఆనందము యొక్క నిజమైన స్థితి వెలుగులోకి వస్తుంది మరియు ఇది మాటలకు అతీతంగా ఉండటం వలన ఏ విధంగానూ వ్యక్తపరచబడదు. దానిని ఆచరణాత్మక మార్గంలో మాత్రమే గ్రహించవచ్చు

మరియు అనుభవించవచ్చు. దానిని చేరుకున్న వ్యక్తి తాను కోల్పోయినట్లు భావిస్తాడు. కానీ అది ప్రకృతి రహస్యం కాబట్టి, ప్రకృతితో ఏకమైన వ్యక్తికి మాత్రమే తెలుస్తుంది.

ANGER కోపం

కోపాన్ని పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదు, ఎందుకంటే అది భగవంతుడిచ్చినది. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

అపజయాలు, వైఫల్యాలు దురదృష్టకరమైన ప్రభావాన్ని కలిగించి, మనస్సును పాడుచేస్తాయి. మన మొండివైఖరే కోపానికి అసలు కారణం. దుష్ప్రభావ ఫలితంగా అలవడిన మూర్ఖస్వభావము మన వివేచనా శక్తిని కప్పివేస్తుంది. ఆవిధంగా అతడు యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి, తన అభిప్రాయాలనే దృఢంగా నమ్మి యితరుల అభిప్రాయాలకు తావీయడు. నిస్సందేహంగా ఇది ఆధ్యాత్మిక మార్గంలో ఒక తీవ్ర అవరోధం.

ఒక అభ్యాసి తన లేఖలో తనలో కోపం ఉందని వ్యక్తం చేసుకున్నాడు. దానికి సమాధానంగా, కన్నీళ్లు ధారగా వచ్చే విధంగా, దానిని తొలగించమని దేవుడిని ప్రార్థించాలి.

ANNIHILATION వినాశనం

ప్రార్థనచేయు సమయమున సామాన్యముగ మనసే స్థితియందుండునో ఆ స్థితికి తాను రావలెను. నిజమగు సేవకుడు నమ్రభావముతో తానొక అల్పభిక్షకుని వలె ప్రభువు నొద్ద కేగుచున్నానను భావమును హృదయమున కలిగియుండవలెను. అపుడే ఆ ప్రభువు ఇచ్చకు లోబడి ఆయనకడ తానేది యైనను నివేదించుకొనవలెను. ఆయన యిచ్చకు ఆధీనముగావలెను. ఆయనకు సర్వము సమర్పించుకొనిన తరువాత తన నిజరూపము నాతడు ధరించవలెను. అన్నివైపులనుండి సంకోచించుకొని ప్రాపంచిక వాసనలనన్నింటిని విడచి అన్ని విషయములనుండి తన మనస్సును మరల్చి దానిని ఆయనవైపు సంపూర్ణముగ మరల్చవలెను. అపుడు సంసారము నిస్సారముగ కనబడవలెను. జ్ఞాపకము తెచ్చికొను ప్రతి విషయమును పరతత్వము యొక్క జ్ఞాపకముతో మిళితముగావలెను. ఈ స్మరణ

ప్రతియణువు నందును ప్రతి రోమమునందును స్పందించవలెను. దీనినే ఆత్మ నిరసనము అనవచ్చును. ఇట్టి స్థితి మానవుడు తనలో అలవరచుకొనినచో అతడు నఖ శిఖ పర్యంతము ప్రార్థనారూపమేయని అర్థము చేసికొనవలెనని నా యభిప్రాయము. అట్టి వాని ప్రతి ఊహయు భగవంతుని కిష్టమగు నూహయే. దైవేచ్ఛకు వ్యతిరిక్తమగు దానిని అతడెప్పుడును భావింపడు. అతని మనస్సు ప్రభువు నిచ్ఛకనుగుణమగు దానినేకోరును.

ANUBHAVA SHAKTI అనుభవ శక్తి

వివిధ మతావలంబకులలో చావుపుట్టుకల గూర్చి ఉద్దేశ భేదములుండ వచ్చును. కాని, అనుభవరహితమగు శాస్త్రజ్ఞానము ఈ ప్రశ్నను పరిష్కరించలేదనుట తథ్యము. కార్యమునకు ఆత్మ విద్యారంగమున ప్రత్యక్షానుభవము అవసరము. సూక్ష్మాతిసూక్ష్మ రూపమగు అనుభవశక్తిని సాధించిన వెంటనే ఈ ప్రశ్న అంతరించును.

ANUKOOLASYA SANKAPLA అనుకూలస్య సంకల్పం

ప్రతి వ్యక్తి కూడా తన దృష్టిని విశ్వాసంతోను, ఆత్మవిశ్వాసంతో, ఆత్మసాక్షాత్కారానికి ఉపయోగపడే మార్గాలను అవలంబించడం చాలా అవసరం.

ANXIETIES ఆందోళనలు

ఆందోళనలు ఉపరితలంపైనే ఉంటాయి. వాటి గురించి ఆలోచించినప్పుడు వాటిలోశక్తి ఉన్నందున తీవ్రమవుతాయి. అలాంటిదేమైన కగిలితే సహజమైన శక్తితో ఆ ఆలోచనను మనసులోంచి తీసేయండి.

ASAN/ASANA ఆసనం

ఆసనమును గురించి ఇపుడు వివరింతును. యోగశాస్త్రమందు యోగ సాధనకు తొలిమెట్టుగా మహాత్ములచే ఆసనమునకు ప్రాముఖ్యతయొసగబడినది. ఐనను దిని మూలరహస్యమింతవరకును బహిర్గతము చేయబడలేదు. ప్రతివిషయమును నిర్ణీతమగు

సమయమునందే వెలుగులోనికి వచ్చును. సృష్టికి పూర్వము సర్వమును అచేతన స్థితిలో నుండి దాని మూలమునందు విలీనమై, వ్యక్తిత్వమును గోల్పోయి, అవి మూలముతో నైక్యమై యున్నను వాని భావముద్రలు మాత్రము అట్లే నిలచియుండెను.

సంకోచం ప్రారంభమైనప్పుడు ప్రళయ స్థితి వస్తుంది. అట్లే మనుజుని యందును వ్యక్తిగతమగు సంకోచత, వ్యక్తి ప్రళయమునకు దారి తీయును. అపుడతడు తన స్థూల్యస్థితినుండి నిజస్థితికి పురోగమించు చున్నాడని అర్థము. సంకోచత, వ్యాకోచతకు ఎల్లప్పుడును క్రిందినుండి వ్యతిరేకమగుటచే క్రమముగ ఊర్ధ్వమునకుబోవు స్వభావముగలది. అందుచే ఊర్ధ్వగమనమునకు మనుజుడు అధోముఖమునుండి పైకి సంకోచించుకొనవలెను. మన కాళ్ళను వానికి సంబంధించిన ఇతర అవయవములను ఒక నిశ్చల స్థితిలో నుంచుట దాని రూపమే. అది ఏవిధమున చేసినను ఆ రూపము చివరకొక ఆసనమగును. అది మన అనంతత్వమునకు మార్గమును సుఖకరము చేయుటచే ఆసనము మిగుల ముఖ్యమైనది. శ్రమ లేకుండునట్లు దైవచింతన చేయుట కెట్టి స్థితి సుఖముగనుండునో అట్టి ఆసనమే ఎల్లప్పుడును అనుసరించవలెను. ఈ విధముగ మనుష్యుడు మహాశక్తితో సంబంధము గలవాడగుచున్నాడు. కావున సత్ తత్త్వంతో సంబంధముగల స్థితి ఆధ్యాత్మిక సాధన యొక్క తొలిదశలో సాధనకు మిగుల సహాయపడును. పురాతన కాలము నుండియు ఋజుస్థితి (నిట్టనిలువుగా కూర్చుండుట) లో నుండిన సాధకునిపై భగవంతుని దివ్యశక్తి సూటిగా ప్రసరించుననియు, సంధ్యోపాసన చేయుటకు ఋజుస్థితిలో కూర్చుండుటయే అత్యంత ఉపయోగకరమనియు, సుఖకరమనియు భావింపబడినది. సాధకుడు వంకరగగాని, ఏటవాలుగగాని, అస్థిరముగగాని కూర్చొనినచో దైవీశక్తి ప్రవాహమునకు అవరోధముకల్గి కలత నొందును. అందుచే నతడు ఆ శక్తి ప్రభావముయొక్క సంపూర్ణసత్ఫలితమును పొందజాలడు. ఇట్టి ఆధ్యాత్మిక సత్ఫలితమును పొందుటకు సాధకుడు సరియైన పద్ధతిలో కూర్చుండవలెను.

అభ్యాసానికి సాధారణంగా సహజమైన సులభమైన భంగిమలో కూర్చోవాలని నేను సలహా ఇస్తున్నాను. అంతేకాకుండా, బిగుతుగా నిటారుగా ఉండే భంగిమను ఊహించుకునే

వారు కూడా, ఆనందకరమైన శోషణ స్థితిని ఏర్పాటు చేయడంతో, స్వయంచాలకంగా, కొంచెం ముందుకు పడిపోతున్న భంగిమకు దారి తీస్తోంది. స్పృహ యొక్క ఉన్నత స్థితికి ఆరోహణ. నిజానికి తులనాత్మకంగా తక్కువ ప్రాముఖ్యత కలిగిన ఒక అంశంపై వివాదం అసంబద్ధంగా కనిపిస్తోంది.

ASHRAM ఆశ్రమం

ఆశ్రమాన్ని కలిగి వుండాలన్న ఆలోచన ప్రాచీనకాలం నాటిది. నాగరికత అభివృద్ధి చెందుటవలన ఆశ్రమము కొరకు ఆధునిక భవనము నిర్మించాలనే ఆలోచన కూడా అభివృద్ధి చెందింది. ఆశ్రమ భవనం ఉండటం యొక్క ఉద్దేశ్యం, ఆధ్యాత్మిక సేవను అత్యుత్తమంగా చేయడం. నిజమైన ఆరాధన, ధ్యానం చేసే ఆశ్రమాలు, గురువు యొక్క ఆధ్యాత్మిక శక్తితో నిండి ఉంటాయని, ఇది మనిషి పరివర్తనదిశగా దోహదపడుతుందన్న విషయం అందరికి తెలిసినదే.

ఇక దేవాలయ నిర్మాణానికి అవసరమైన వస్తు సముదాయాన్ని సమకూర్చవలసిన బాధ్యత మీపై యున్నది. ఈ వస్తుసముదాయంలో కొన్ని సత్యాలు సూత్రాలకు సంబంధించిన సిద్ధాంతపరమైన జ్ఞానము మాత్రమేగాక వ్యక్తిగత ప్రత్యక్షానుభవాలు ప్రధానంగా చోటుచేసుకుంటాయి. బలవంతంగా ఒప్పించబడిన సమ్మతి గణనీయం కాదు. ఒక విషయపు (సాధనావిధానపు) మంచి చెడుగులు ప్రత్యక్ష అనుభవము ద్వారా మాత్రమే సరిగా నిర్ణయించవలెను. కాబట్టి జీవిత సమస్య పరిష్కారానికి అనుభవైక పద్ధతే సరియైనది.

దేవుడు చాలా సరళమైనవాడు, సరళమైన పద్ధతులద్వారా దీనిని సాధించవచ్చు. సహజమార్గ్ అంటే ఇదే. ఈ సరళమైన సత్యాన్ని ప్రజలు గ్రహించి, తమ దైనందిన జీవితంలో అన్వయించుకుంటే ఆశ్రమ ప్రయోజనం నెరవేరుతుంది.

ASHTANG YOGA అష్టాంగ్ యోగా

విజ్ఞులు మానసిక ప్రవృత్తులను అయిదు విధములుగా విభజించిరి. ఇందులో మొదటిది క్షిప్తము అనునది ఇది ఆకలి, దప్పిక, కోపము, దుఃఖమువంటి భావములు కీర్తిసంపదలవంటి

కోరికలు కలిగిన విచలిత మానసిక స్థితి. రెండవది మూఢము. ఇందు సోమరితనము, మాంద్యమును పెంపొందించు ప్రవృత్తులు చేర్చబడినవి. మూడవదైన విక్షిప్తము మనస్సును పవిత్రభావములనుండి దూరము చేసి, ధ్యాన కాలమున ఆలోచనలను పుట్టించునట్టిది. నాల్గవదియగు ఏకాగ్రవృత్తి యనునది మనదృష్టిని ఏకైక విషయముపైపు లగ్నము చేయించును. చివరిది నిరోధము. ఇది మనస్సునుండి చిక్కులను కలతలను తొలగించి, మనస్సును పరిపూర్ణమగు అచంచలస్థితికి తీసికొని వచ్చును. ఈ చివరి దశను పొందుటకు సాధారణముగా మహర్షులు సుప్రసిద్ధమైన అష్టాంగయోగమును (యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన సమాధులనబడు వాటిని) నిర్దేశించిరి. సహజ మార్గం శిక్షణావిధానమున ధ్యానము ఆచరించుటకై మనస్సు ఒకే విషయముపై లగ్నము చేసి యోగదశలలో ఏడవదియగు ధ్యానము ఆరంభింతుము. అంతకు ముందుదశలను ప్రత్యేకముగా. చేపట్టుటలేదు. అవి మనము ధ్యానము చేయుచుపోవుచున్నచో తమంతతాముగా అనుభూతములగును. ఈ విధముగా మార్గమున మనకు శ్రమ, సమయము చాలవరకు కలసివచ్చును. వాస్తవ తత్వముపై దృష్టినిలుపుటయే మనస్సుయొక్క నిర్విరామ వైఖరులను మళ్లించుటకు గల ఏకైక మార్గము.

ASPIRATION ఆకాంక్ష

దృఢ విశ్వాసముతో (శ్రద్ధతో) మీరు నిజంగా సతత్వప్రాప్తికై ఆకాంక్షిస్తే, మీరు చేయవలసిన పని అంతా నిర్మల హృదయంతో ఆ అనంతత్వముతో సన్నిహిత సంబంధ మేర్పరచుకొని దానిపైపు మీ దృష్టిని మరలించుట మాత్రమే. అప్పుడా దివ్య ప్రకంపన మీలోని నరనరాల గుండా ప్రవహించి నిజమైన భక్తిప్రేమలు మీ హృదయాలలో రగుల్కొల్పుతుంది.

నీవు సూక్ష్మంగా అయినప్పుడే అస్తిత్వం యొక్క సూక్ష్మస్థితిని అనుభవంలో గ్రహించగలవు. కాని దానిని మాటలతో చెప్పనలవి కాదు. ఆధ్యాత్మికత అనే నదీజలాన్ని అంతటినీ ఔపోసన పట్టవలెను అనే వాంఛ వ్యక్తికి ఉండవలెను. అప్పుడు అంతరంలోనూ, బయటగల వాస్తవశక్తి ఉదయించు సమయము ఆసన్నమవుతుంది. మనము వాంఛించిన

దానిని అనుభూతి చెందుతాము. అట్టడుగున ఉన్న బీజము దగ్ధమయినప్పుడు అవగాహన కలుగుతుంది.

ASSERTED వక్కాణించిన, ఉద్దేశించిన

సమస్త మానవ కళ్యాణానికై ఉద్దేశించిన నా గురువర్యుల సందేశాన్ని మీకు అందించడం నాకెంతో ఆనందంగా ఉంది. ఆయన పవిత్ర శుభనామం సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ (యు.పి. లోని ఫతేగడ్ కు చెందిన వారు) ఆయన మన సంస్థకు ఆది గురువు. ఆయన తన జీవితాన్నంతటిని మానవాళి ఆధ్యాత్మిక సేవకై అంకితం చేసారు. ముక్తిని సాధించడం కష్టసాధ్యమని అందులో ఒక జీవిత కాలం లోనే అది మరీ అసాధ్యమని సామాన్య జనబాహుళ్యం నమ్ముతారు.

అది తప్పు అభిప్రాయం. మన యీ జీవితమే మనల్ని ముక్తి స్థాయికి తీసికొని పోగల ఆఖరి జీవితం కావచ్చు. సాధకునకు నిజమైన శ్రద్ధ వుండి, సరైన గురువు కలిగివున్న భాగ్యం లభించినప్పుడు వాస్తవానికి యీ జీవితంలోనే, అంతేకాదు, అందులో ఒక భాగంలో కూడ, ముక్తిని పొందడం తప్పక సాధ్యం కాగలదని మా సమర్థ గురువర్యులు నిర్భయంగా నొక్కి చెప్పారు. దీనిని ఆయన అనేక సందర్భాలలో నిదర్శనాత్మకంగా చేసి చూపెట్టారు. ప్రత్యక్షానుభవం మాత్రమే దీనిని ఋజువు పరచగలదు.

ASTRAL BODY TECHNIQUE సూక్ష్మ దేహాన్ని నైపుణ్య శైలి

నైపుణ్య శైలి ఏమంటే సూక్ష్మ దేహాన్ని బయటకు తీయగానే దానిని జీవత్వంతో ప్రభావితం చేయాలి. చైతన్యం వెంటనే అనుభూతి చెంద వచ్చును. అప్పుడు అది(దాని)తనదగ్గర ఉన్న పనిని పూర్తి చేస్తుంది. ప్రత్యేక పనికై మరి కాస్త ప్రత్యేక శక్తిని ఇవ్వాలి

ATMAN ఆత్మ

ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి చాలా అవసరమైన నిష్కామ కర్మ స్థితి, వాస్తవానికి అర్జునుడికి ప్రసారం చేయబడిన వాస్తవ స్థితి, మరియు దాని ప్రభావంతో అతను ఒక్కసారిగా

ఉన్నత చైతన్య స్థాయికి ఎదిగాడు. గీతలో వర్ణించబడిన ఆత్మ స్థితి ఇదే విషయాన్ని మరింతగా స్పష్టం చేస్తుంది. ఒక వ్యక్తి ఆచరణాత్మకంగా ఆ స్థితిని చేరుకున్నప్పుడు, అతను అదే అనుభూతిని పొందడం ప్రారంభిస్తాడు. అది నిజానికి సాక్షాత్కారము యొక్క వాస్తవ స్థితి.

ATTACHMENT అనుబంధం

అభ్యాసి యొక్క స్వంత కోరికలు మరియు ముందస్తు ఆలోచనల ద్వారా మార్గనిర్దేశం చేయబడిన అన్ని కృత్రిమ ప్రకటనలు తప్పుదారి పట్టించడం హానికరమని రుజువు చేస్తుంది - చాలా తరచుగా తిరిగి పొందలేము. కాంతి మొదలైన వాటి దర్శనాలు కృత్రిమంగా సృష్టించబడవు లేదా నొక్కి చెప్పబడవు. వీటిలో దేనితోనైనా వ్యక్తిగత అనుబంధం అనే భావన లేకుండా, అవి తలెత్తినప్పుడు మాత్రమే వీటిని గుర్తించవచ్చు. వ్యక్తిగత అనుబంధం యొక్క ఏకైక లక్ష్యం అంతిమ లక్ష్యం, అనగా సాక్షాత్కారం, ఇది అంతటా దృఢంగా ఉంచబడుతుంది మరియు ఇది ఏదైనా మరియు ప్రతి అసంబద్ధమైన మళ్లింపుకు వ్యతిరేకంగా అత్యంత విశ్వసనీయమైన హామీని కలిగి ఉంటుంది.

జన్మించిన వ్యక్తి గందరగోళంలో ఉంటాడు, ఎందుకంటే అతను ఉనికిలోకి వచ్చిన క్షణంలోనే వైరుధ్యాలు తమను తాము ప్రదర్శించాయి. ఇప్పుడు వారితో మితిమీరిన తనను తాను జతచేసుకునే వ్యక్తి వారి అవరోధం గట్టిగా పట్టుకున్నట్లు కనుగొనబడింది.

వ్యక్తిగత అనుబంధానికి ఏకైక లక్ష్యం పరమాత్మ లక్ష్యం, అంటే సాక్షాత్కారం, అంతటా స్థిరంగా ఉంచవలసిన లక్ష్యం. ఇది ఏదైనా మరియు ప్రతి అసంబద్ధమైన మళ్లింపుకు వ్యతిరేకంగా అత్యంత విశ్వసనీయమైన హామీని కలిగి ఉంటుంది.

ఇందులో మనం చేసే పని; మనల్ని మనం మరింతగా పరతత్వంతో అనుసంధించుకుంటాము. దాని ఫలితంగా వైరాగ్యం మనలో దానికదే ఉపలక్ష్యంగా ఏర్పడుతుంది. ఆ విధంగా మనము ఈ సహజమార్గంలో, మన కృషితో పనిలేకుండా వైరాగ్య స్థితిలోనికి ప్రవేశిస్తాము.

మార్గానికి, గమ్యానికి ఎటువంటి తేడా కనబడడం లేదనే నీ అభిప్రాయం గాఢానురాగానికి ఒక సూచన. అభ్యాసి తనలో నిజంగ భక్తి కలిగినవాడై వుండి అనంతములో శాశ్వతముగ స్థిరపడి తన మూలము యొక్క స్మరణను తన హృదయంలో సజీవంగా ఉంచే మార్గదర్శిని ఏదో అదృష్టవశాన్న పొందగలిగినట్లయితే, అతడు తప్పకుండ పరిపూర్ణత్వాన్ని పొందడం నిశ్చయం.

ATTAINMENT: సాధన

నా భౌతిక ఉనికి ఉన్న కాలంలో మీరు సాధించే విజయాలు, నేను ఈ లోకం నుండి వెళ్ళిపోయిన తర్వాత కూడా మీకు విలువైనవిగా ఉంటాయని నేను మీకు హామీ ఇవ్వగలను. కానీ నేను ఈ భౌతిక ప్రపంచం నుండి వెళ్ళిపోయిన తర్వాత కూడా నాతో అనుబంధాలను పెంచుకోవడం ద్వారా మీరు దానిని పొందుతారనే ఆలోచనలో మునిగిపోయి, ఇప్పుడు మీరు దానిని నిర్లక్ష్యం చేస్తే, అప్పుడు అది సాధించడానికి చాలా కష్టమైన పని కావచ్చు.

ప్రతి సాధువుకు లేదా యోగికి తనదైన సాధన స్థాయి మరియు ఆత్మ ఉన్నతి స్థాయి ఉంటుంది. మనం వారిలో ఎవరికైనా విశ్వాసం మరియు భక్తితో అనుబంధం ఏర్పరచుకుని, వారి అత్యున్నత స్థితిలో లీనమైతే, మనం కూడా తదనుగుణమైన ఉన్నతిని పొందుతాము. అందువల్ల, అత్యున్నత స్థాయిని సాధించిన వారిలో ఒకరిని మన గురువుగా ఎంచుకోవడం అత్యంత అవసరం. దురదృష్టవశాత్తు, మనం ఏదో ఒక విధంగా తక్కువ స్థాయిని సాధించిన వారిని ఎంచుకోవడానికి ప్రేరేపించబడితే, మన అంతిమ గమ్యాన్ని చేరుకోవడంలో మనం కూడా అదే విధంగా వెనుకబడిపోతాము.

ATTENTIVENESS

నీ చేత అభివృద్ధి చేయబడిన నీతి శాస్త్రములు హృదయం ఆత్మల ద్వారా పరిశీలించబడిన ప్రతి సమస్యను పరిష్కరింప సామర్థ్యము కలది. కొన్ని చిన్నవైన సామాన్య విషయాలు ఇంకా మిగిలే ఉంటాయి. నీకు మరియు నీ ఆధ్యాత్మిక సంస్థకు చెందిన సోదరులకు సంబంధించినవి అగుటచే నీకై నీవు వాటిని చెప్పలేనివి చాలా విషయాలు ఉంటాయి. ఏది ఏమైనా సంస్కృతి ప్రతి చోటను అవసరమే దానికి నీకై నీవు కొన్ని విషయాలను స్థిరపరచి ఎవరికైనా అప్పగిస్తే అతడే

ప్రజలకు ఆయా కాలములలో చెబుతూ ఉంటాడు. ఇది పూర్తిగా మాష్టరు ఎడల గౌరవానికి సంబంధితమైన ఆధారపడి ఉంటాయి. ప్రతి వారు మార్చకుండా(కదలకుండా), ఒకే ఆసనంలో కూర్చుని ఉండాలి. అతడు తన మాష్టరు ముందుగానే లేక పూజనీయులైన పెద్దవారి ముందుగానే కూర్చుని ఉన్నప్పుడు ప్రత్యేకించి సత్సంగ సమయంలో ప్రతి వారు ఏమి ఆజ్ఞ ఉంటుందా అని శ్రద్ధగా నిరీక్షింపవలెను. మరొక అవశ్యకమైన విషయమేమంటే వ్యక్తి సహచర శిష్యులను సరిగ్గా తన సోదరుల వలే భావించి వారితో అలాగే మెలగవలెను. సహచర తోటి సోదరులు నిరాశలో ఉన్నప్పుడు నిజాయితీతో కూడిన ప్రయత్నము చేయాలి. మాష్టరుకు చేయడానికి ఏదైతో తగినదిగా ఉంటుందో అలాగే తోటి సోదరులకు సేవ చేసే విషయంలోనూ ఉండాలి. సాధ్యమైనంతవరకు విచారముగా ఉండరాదు. విచార సందర్భం ఇంకా ఉండే ఉన్నట్లయితే అది అలా ఉండటం దైవము లేక గురు సంకల్ప ప్రవాహముగా స్వీకరించి ఓర్పు కృతజ్ఞతలతో భరించాలి. ఇది ఊరటను కలిగిస్తుది. దైవ దూషణ సంభాషణ వినుట నష్ట భరితం. ఏదైనా సమావేశంలో అలాంటి సంభాషణలో జరుగుతూ ఉంటే ఏవైతే నిజంగా వినతగనివో అప్పుడు వ్యక్తి ఆ సమావేశానికి దూరంగా వెళ్ళి పోవడం మంచిది. గౌరవ నీయుడైన మార్గదర్శకునిగా ప్రతి వారి ఎడల సమదృష్టి అవసరం. కృపా వర్షము ఒకరు మరొకరు అని భేదము లేకుండా కొనసాగ వలెను. ఆయన బాధలు తనపైన వేసుకుని ప్రతివారికి ఆధ్యాత్మిక ప్రాపంచిక మార్గము రెండింటి లోనూ సేవ చేయాలి. ఈ విషయంలో సంస్థ సోదరులు ఒకరికి మరొకరు ఏమి చేయవలెనో అదియే గురుదేవులకు కూడా వర్తిస్తుంది. మరో మాటల్లో చెప్పాలంటే గురుదేవుల తను సంస్థ సోదరుల కంటే ఏ విషయంలోనూ గొప్పవాడినని తనకు తాను భావింపరాదు. ఎవరైతే మార్గదర్శకుడో అది నిజమైన అర్థంలో ఈ ప్రత్యేక దశలోనే ఉంటాడు. ఎవరైనా వ్యక్తి ఉత్తమ లేక మంచి సూత్రమునకు వచ్చి యుంటే అది తక్షణమే మార్గదర్శి యొక్క దృష్టికి తీసుకు రావలెను. ప్రేమ మాత్రమే సర్వమును పరిపూర్ణతకు తెస్తుంది. ఇది తనకు తానే నిర్వహింప బడేందుకు పైకి వచ్చునట్లుగా సంభవిస్తుంది. అందరూ ఈ సూత్రము ద్వారా అల్లిక చేయబడాలి పూలదండ లోని దారము వలె".

ATTITUDE TOWARDS PAIN నొప్పి పట్ల వైఖరి

"నొప్పి చాలా బాధగా ఉంది. ఇది దైవ సంకల్పమే అయితే నేను చెప్పేదేమీ లేదు. నేను సంతోషిస్తాను. కానీ ఇది రోగమే అయితే చాలా భరింపరానిదిగా ఉన్నది.

జవాబు: ఇది జబ్బు కాదు. ఇది మిగిలిపోయిన ముద్ర మాత్రమే. నీవు దీనిని భరించాలి. నేను కూడా ఈ బాధను భరిస్తున్నాను. నేను దానిని చివర్లో భరించాను. నీవు దానిని ప్రారంభంలో అనుభవిస్తున్నావు. మందులు తీసుకోవడం కొనసాగింపుము.

ATTRACT ఆకర్షించు

ఆకర్షణ యొక్క ప్రధాన విషయం ఏమిటంటే, అతను ఎవరిని ఆకర్షించాడో అతను మాత్రమే విజయం సాధిస్తాడు. మీరు మీ హృదయంలో దైవిక కాంతి ఉందని భావించి ధ్యానం ప్రారంభించినప్పుడు, 'లోపల ఉన్న దైవిక కాంతి మిమ్మల్ని ఆకర్షిస్తోందని ఒక్కసారి ఆలోచించండి.

నిజమైన అర్థంలో యజమానిని గురువుగా గుర్తించడంలో మానవ పరిపూర్ణత ఉంది మరియు అతని సేవకు పూర్తిగా అంకితమై అతని బానిసగా తనను తాను గ్రహించడం. అలా చేయడం ద్వారా ఒక వ్యక్తి తనలో నిరాకరణ స్థితిని సృష్టించుకుంటాడు, అది అతని ప్రత్యక్ష దృష్టిని ఆకర్షిస్తుంది మరియు అతనితో సంబంధాన్ని ఏర్పరుస్తుంది. ఇప్పుడు గురువు యొక్క గొప్పతనం అతని హృదయంలో నిమగ్నమై మరియు అతను అతని ప్రత్యక్ష దృష్టిలో ఉండేలా కలుపబడి చెక్కుచెదరకుండా ఉంచుతూ, అదే విధంగా తన విధులను నిర్వర్తించడం ఒకరిపై విధిగా మారింది.

ATTRACTION ఆకర్షణ

ఇతరులకు సేవకుడిగా ఉండటం గోప్పవరం సరే ఆ సమస్యను నాకు వదలి వేయి. తీవ్రమయినప్పుడు, సహజంగానే నేను నీవైపు ఆకర్షితుడను అవుతాను. ఏదో ఒక కష్టమైన

పనిని యిమ్మని అడుగుతున్నావు. దానిలో ఏ కష్టం లేకపోవడమే సమస్య. నిన్ను పరిపూర్ణత్వానికి సహజరీతిలో తీసికొనిపోవాలని నా కోరిక. దేవుడు నాకు సహాయం చేయుగాక.

ATTRIBUTE గుణాలు

అభౌతికమైన అవ్యక్తమైన ఆరాధనను ప్రజలు ప్రారంభించడం కష్టమైన పనిగా భావించిన ప్రాచీన ఋషులు, వారి ఉద్ధరణకు కొన్ని అనుకూలమైన మార్గాలను రూపొందించారు. వారు ఘన రూపంలో స్పష్టంగా కనిపించే దానిని స్వీకరించడం ద్వారా ప్రారంభించారు, దానిని ప్రజలు సులభంగా గ్రహించవచ్చు లేదా అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు సులభంగా గ్రహించగలిగే లేదా అర్థం చేసుకోగల విషయాలు వేర్వేరు వ్యక్తులకు భిన్నంగా ఉంటాయి, అత్యల్ప స్థాయి ప్రజలకు వారు స్పష్టంగా ఘన రూపంలో ఉన్నదాన్ని స్వీకరించారు. ఇతరులకు, మరింత ఉన్నతమైన కొన్ని అమూర్త రూపాన్ని ఉదాహరణ; వైభవం, కాంతి లేదా ఏదైనా దైవిక లక్షణంతో ప్రారంభించడానికి పరిచయం చేయబడింది. అత్యంత సంస్కారవంతమైన మనస్సులకు దేవుని సూక్ష్మమైన ఆలోచన సరిపోతుంది. అందువల్ల, అత్యల్ప స్థాయి ప్రజలకు మాత్రమే వారు చిత్రం లేదా చిత్రం వంటి ఘన రూపాన్ని స్వీకరించారు మరియు అది కూడా తాత్కాలిక కొంతకాలం మాత్రమే. వారు కొంత పురోగతి సాధించినప్పుడు వారు దానిని వదులుకుని తదుపరి దశకు బయలుదేరారు, తుది రూపాన్ని తీసుకుంటారు. అందువల్ల, ప్రతిమ వద్ద ఉన్న ఘన రూపాన్ని ప్రారంభకులు కొంతకాలం వరకు స్వీకరించాలి, ఆ తర్వాత వారు తదుపరి దశకు వస్తారు.

AUM / OM ఓం

మన మనస్సు భగవంతుని వైపు మళ్ళించబడినప్పుడు, మన చర్యలు మరియు పనులన్నింటిలోనూ మనం సహజంగానే అత్యున్నత శక్తితో సంబంధం కలిగి ఉన్నట్లు అనుభూతి చెందడం ప్రారంభిస్తాము. ఈ మానసిక స్థితి శాశ్వతంగా స్థిరపడినప్పుడు, మనం చేసే ప్రతి చర్య భక్తిలో లేదా దైవిక సమర్పణలో భాగంగా కనిపిస్తుంది మరియు తద్వారా మనం ఎల్లప్పుడూ భగవంతుని స్మరణలో ఉంటాము.

మనం హృదయంపై ధ్యానం చెస్తాము. ధ్యానం సమయంలో మనం సహజంగానే లోతుగా వెళ్తాము, 'ఓం' అని ధ్వనించే సహజ ప్రకంపనలను మనం చూసే వరకు. ఒకరు 'పైభాగాన్ని' తాకడం ప్రారంభించారని ఇది ఒక సూచన, ఇది చివరికి దాని స్వంత లక్షణాన్ని వెల్లడిస్తుంది.

ధ్యానం సాధన సమయంలో, హృదయంలో ఒక విచిత్రమైన విషయం గమనించబడుతుంది. హృదయంలోని అంతర్గత ప్రకంపనలు త్వరలోనే సాధకుడు అనుభూతి చెందడం ప్రారంభిస్తాడు. శబ్ద లేదా అజపు అని పిలువబడే ఆధ్యాత్మిక స్థితిలో ఇది ప్రారంభం: పవిత్ర పదం 'ఓం' పారాయణం గమనించబడుతుంది. సరైన మార్గదర్శకత్వంలో మనం సరైన మార్గంలో ముందుకు సాగుతున్నప్పుడు ఇది స్వయంచాలకంగా అభివృద్ధి చెందుతుంది. గురువు దానిని తన దైవిక శక్తితో నింపినప్పుడు అది వెంటనే ప్రారంభమవుతుంది. అభ్యాసికి వదిలేస్తే, అది ప్రారంభమైనప్పుడు రెండుసార్లు లేదా మూడుసార్లు హృదయాన్ని కుదిపేస్తుంది.

AUTOMATIC TRANSMISSION స్వయంచాలికమైన ప్రసారం

మాస్టారు జీవితకాలంలో, నేను ఫతేఘర్‌లో ఆత్మీయ సమ్మేళనం - భండారాలో పాల్గొనేవాడిని, సత్సంఘికులందరి హృదయాల వాహికలు గురువు హృదయంతో ముడిపడి ఉన్నాయని మరియు ప్రతి హృదయంలో దైవిక తేజస్సు ప్రవహించిందని నేను కనుగొన్నాను. కాబట్టి, (సమస్థ) సంస్థ యొక్క మాస్టారు అటువంటి సమావేశాల సమయంలో సత్సంఘికుల హృదయాలను వారి స్వంత హృదయాలతో అనుసంధానించాలి. (ప్రిసెప్టర్) ప్రతిశిక్షకుడు ద్వారా వేరుచే చేయకపోతే ప్రసారం కొనసాగుతుంది. ఇది ఇరవై నాలుగు గంటల పాటు వాటిని ప్రసారం చేసే శ్రమను ఆదా చేస్తుంది. లక్షలాది, కోట్లాది మంది సత్సంఘీలు ఉన్నప్పటికీ పర్వాలేదు, అందరూ ప్రయోజనం పొందుతారు.

AVADHUTA అవధూత

పారవశ్యత (Ecstatic): ఒక విచిత్రమైన ఉన్మాదమునకు గురియైన వానిని ఈ పదము సూచిస్తుంది. ఈ స్థితిలోని వ్యక్తి సంభాషణ అసందర్భముగాను, అతని చర్యలు అర్థరహితంగాను, విచిత్రంగాను ఉంటాయి. అతడు తన యిష్టమువచ్చిన రీతిన ప్రవర్తిస్తాడు. ఏదోఒక ప్రత్యేక విషయముపై మాత్రమే కేంద్రీకృతమై యుండు అతని భావనలు అతనికే దిగ్భ్రమను కలిగిస్తాయి అనేది స్పష్టము. ఒక గ్రంథిలో నున్న ఒక ప్రత్యేకస్థితిని అధిగమిస్తున్న సందర్భములో అభ్యాసికి ఒక్కొక్కప్పుడు ఇట్టి స్థితి సంభవింపవచ్చును. తాంత్రికులు లేదా యోగ సాధనాపరులలో చాలా మందికి ఈ స్థితి సంభవిస్తూ వుంటుంది. ఏదో ఒక కేంద్రము (Point)లోని అత్యంత ఆకర్షణీయ స్థితికి అభ్యాసి లొంగిపోయినపుడు ఆధ్యాత్మిక సాధనాపరులలో కూడా ఇది ఒక్కొక్కసారి సంభవిస్తూవుంటుంది. కానీ గురువు ఆ స్థితిని సరిగా అర్థము కానీ గురువు ఆ స్థితిని సరిగా అర్థము చేసుకోలేకపోయినపుడు, లేదా తన శక్తి స్థోమతలతో దానిని చేయలేనపుడు మాత్రమే ఇది సంభవిస్తుంది. ఇందులో పడిన అభ్యాసీ ఈ స్థితిని దాటుటకు యిష్టపడక, అక్కడి ఆకర్షణలకు దాసుడైన అతడు అందులోనే స్థిరముగా ఉండిపోతాడు. ఫలితముగా అతని ప్రగతి శాశ్వతముగా నిలిచిపోతుంది. ఈ స్థితులన్నింటిని జాగ్రత్తగా గమనించి అభ్యాసి వాటిలోనికి జారిపోకుండా కాపాడుట సమర్థుడైన గురువు యొక్క ప్రథమ కర్తవ్యం. మన సాధనా పద్ధతిలో ఈ అపాయ స్థితికి అవకాశమే లేదు. అభ్యాసి ఎఱుక లేకుండా గురుదేవులు తమ అసాధారణ శక్తిని వినియోగించి అభ్యాసి అటువంటి కేంద్రములనుండి తప్పుకొని ప్రక్కనుండి ముందుకు పోవునట్లు చేస్తారు.

నేను హృదయ ప్రాంతంలో ఉన్నప్పుడు, వారానికి కనీసం మూడు సార్లు అవధూత స్థితికి గ్రహించేవాడిని. ఒక వ్యక్తి కొన్నిసార్లు తాను చూసే కాంతికి లేదా తనకు ఉన్న స్థితికి ఆకర్షితుడవుతాడు మరియు ప్రభావితమవుతాడు. అతను దానితో విడిపోవడానికి ఇష్టపడడు మరియు ఆ స్థితిలో మునిగిపోతాడు. ఇది అభివృద్ధి యొక్క ఏ దశలోనైనా జరగవచ్చు. ఒక

అవధూత సాధువు ప్రసారం చేస్తే, అతను అన్నింటినీ ప్రసారం చేయాలి, ఫలితంగా అభ్యాసి స్వయంగా అవధూత అవుతాడు.

సహజ్ మార్గ్ వ్యవస్థలో అవధూతగతికి చోటు లేదు, ఎందుకంటే మనం మొదటి నుంచీ ప్రతిదీ సమతుల్యం చేసుకుంటాము. ఇంకా, ఇది శుద్ధి చేసిన అసహజత, దీనికి సహజ్ మార్గ్ వ్యవస్థ ప్రవేశం ఇవ్వదు. మన వ్యవస్థలో ఈ ప్రమాదకరమైన పరిస్థితి నివారించబడుతుంది మరియు అభ్యాసి అటువంటి అంశాలను గురువు యొక్క అసాధారణ శక్తి సహాయంతో దాని గురించి కూడా అవగాహన లేకుండా దాటవేసేలా చేస్తారు.

AVARNA ఆవరణా (కప్పడం)

శుచిత్వమును గూర్చి హైందవుల ఆదర్శము నిజముగ అత్యున్నతమైనది. కాని ప్రస్తుతము ఆ ఆదర్శము మిగుల అధోగతిలోనికి వచ్చి ఊహా మాత్రముగనే నిలచినది. ఆ ఆదర్శ సిద్ధాంతములన్నియు విస్మరింపబడి వాని అవశేషములు మాత్రము స్నానము, పాదప్రక్షాళన రూపమున నేడు నిలచియున్నవి. మన గమ్యమగు శాశ్వత నిర్మల సత్త్వము పూర్తిగా దోషరహితమై యున్నదను భావనపై మన శుచిత్వ సిద్ధాంతము ఆధారపడి యున్నది. పరమపావనమై, మల విక్షేప ఆవరణాది దోషరహితమై, అత్యున్నతమైన పరిపూర్ణ పవిత్రతయే మన ఆదర్శము. మనము ఈ త్రిదోషములచే కలుషితమైయున్నాము. కావున అట్టి ఆదర్శమునకు చాలా దిగువనున్నాము. అట్టి ఉన్నత స్థితియందుండు స్వచ్ఛతను పొందుట మన ధ్యేయముకనుక మొదట స్నానాదులవంటి బాహ్యశౌచ క్రియలచే దేహ శుభ్రతద్వారా ఆ ఆదర్శమును అనుకరించుటకు ప్రయత్నించెదము. ఈ బాహ్య ప్రయత్నముల ఫలితము మన మనస్సుపై ప్రసరించి తద్వారా మనలో ఆంతరంగిక పవిత్రత గూడ అభివృద్ధి చెందుట ప్రారంభించును.

ఈ నిరంతర కృషిని మన లక్ష్యముపై (దృఢమగునేకాగ్రతతో) జోడించుట అత్యున్నతమగు పవిత్రతాస్థితిని పొందుటకు ఉపకరించును. ఈ పద్ధతి ఇట్లు ప్రవృత్తమై నిజమగు పరిశుద్ధత మనయందు వ్యాపించి అంతఃశౌచముతోబాటు మనస్సు సహితము నిర్మలమై పవిత్రమగు భావనలను రేకెత్తించి మన పురోగమనమునకు దోహదము చేయును. ఇట్లు మనము రెండు విధములుగా లాభము పొందుచున్నాము. ఉపాసన సాధనలచే ఆంతరంగిక శుచిత్వమునకు మనము ప్రయత్నము చేయుటచే ఈ బాహ్యశౌచ ప్రక్రియలు దానికి సహాయపడి మన ఆదర్శమును సులభముగ పొందుటకు వీలగును. అంతఃశ్శౌచ బహిశ్శౌచములు రెండును అనురూపమగుచో అదియే ఒక శక్తిగా పరిణమించి మన మార్గమును సులభతరముచేసి మనము ఉన్నత స్థితికి పోవుటకు సహాయకారియగును. ఇట్లు పవిత్రతాభావన మన ఆదర్శమును పొందుటకు మిగుల ఉపయోగపడును.

మనము అతి పవిత్రమగు మూలమునుండి వచ్చితిమి. మన జననమునకు కారణమగు పవిత్రశక్తి ప్రవాహము ఆ పరమపవిత్ర స్థానమునుండియే ఉత్పన్నమైనది. అందుచే మనలో పవిత్రతా భావన సహజముగనే నెలకొనియున్నది. దానిలోనికి ఏ అపవిత్రతయు ప్రవేశింపజాలదు. సర్వసంహార సమర్థమగు కాలము సైతము దానిని ప్రభావితము చేయజాలదు. అత్యంత శక్తివంతమగు మూలమునుండి ఈ ప్రవాహము వచ్చినందున అది సంపూర్ణ పరిశుద్ధతచే నిండియున్నది. నిజముగా ఈ ప్రవాహము జగత్సృష్టికి కారణమైన "భూమ' యొక్క ఝంకార పరిణామమే. ఇట్టి పరమ పవిత్రమైన దానివలన ప్రభవించిన ప్రతి వస్తువును మొదట పవిత్రముగనే యుండెను. కాని ప్రభావము వాని పవిత్రతను కళంకపరచెను. నాల్గవ ఆదేశములో తెలిపినట్లు ఇది మన చర్యల ఫలితమే.

AVATARA / AVATARS అవతారములు

అవతార సిద్ధాంతంలో నాకు నమ్మకం వుంది. వారిలో శ్రీరామచంద్ర ప్రభువు ఒకరు. తన పరిపాలనా కాలంలో ఆయన అపారసహాయకారిగా వున్నారు. కానీ శ్రీ కృష్ణ భగవానుని ఆగమనంతో శ్రీ రామచంద్రుని పరిపాలన అంతరించింది. ఇప్పుడున్నది శ్రీ కృష్ణభగవానుని

పరిపాలన. ప్రపంచంలోకి తరువాతి అవతారము వచ్చేవరకు యిది కొనసాగుతుంది. ఇది ప్రకృతిలో గోచరమయ్యేవిషయం. మీ అవగాహనకై నేను దీనిని వెలుగులోకి తెచ్చాను.

మనం కేంద్ర బిందువుకు పైకి ఉన్నతంగా వెడుతున్న కొద్దీ శక్తి మరింత తక్కువ అవుతుంది. మనం 'సత్'కు మరింత సన్నిహితంగా వున్నామని యిది సూచిస్తుంది. ఈ అల్ప శక్తి మానవుడి వంతుకు రాగా, కేంద్ర బిందువు వద్ద ఉన్న బలవత్తర శక్తి అవతారముల వంతుకు వచ్చింది. కేంద్ర బిందువు వద్దనున్న స్థితిలో అవతారములు పూర్తిగా నింపబడి వుంటారు. శ్రీ కృష్ణ పరమాత్మ అవతార రూపంలో కేంద్రబిందువుయొక్క మండలంనుండి అవతరించగా, శ్రీ రామచంద్ర ప్రభువు ఆవలిపైపునుండి అవతరించారు. ఈ కారణంగానే ఆయనలో మానవ సారూప్యత ఎక్కువగా వుంది. మానవుని గమనం ఎటువంటి ఆదర్శ జీవితాన్ని కలిగివుండడానికి ప్రయత్నించాలో ఆయన మనకు చూపారు..

అవతారలకు గుర్తింపు లేదని కొందరి అభిప్రాయం. వారికి గుర్తింపు లేకపోతే, వారికి కేటాయించిన పనిని పూర్తి చేయడానికి వారు కృషి చేసి ఉండలేరు కనుక నేను వారితో ఏకీభవించను. వారి పని కోసం వారు ఒక భౌతిక శరీరం అవసరం, అది అభివృద్ధి అని అంగీకరిస్తుంది, కాబట్టి వారికి 'గుర్తింపు' అనేది కూడా అవసరం.

ఇతర జీవాలన్నింటివలెనే, మానవుడు కూడ సృష్టిలో ఒక భాగంగా మూలశక్తి ప్రభావానికి లోనై వున్నాడు. అవతారములు కూడ అంతే. సామాన్య మానవుడికి, అవతారమునకు తేడా ఏమిటంటే మానవుడు అనేకమైన కోశములచే ఆవరింపబడి వుండగా, అవతారము చాలా వాటిని లేకుండా వుంటాడు. దివ్యత్వము వారి గ్రహణ శక్తిలో వుంటుంది, మానవునికి అది లేకుండా వుంటుంది. ఆ విధంగా మానవునికి, అవతారములకు మూలము ఒక్కటే అయినప్పటికీ అవతారము దివ్యత్వముతో ఎక్కువ సన్నిహిత సంబంధాన్ని కలిగివుంటాడు. అవతారమునకు కావలసినదంతా శాశ్వత భాండారమునుండే వస్తుంది. తన కార్యనిర్వహణలో నడిపించడానికి ఆయనకు దివ్యాదేశాలు వస్తాయి. అవే దివ్యప్రేరణలు గాను,

దేవవాణిగాను సామాన్యంగా తెలియబడుతాయి. మానవునకు కూడ దివ్యాదేశాలను పొందడం సాధ్యమే. కానీ అతడు అటువంటి ఉన్నత స్థితిని పొందినప్పుడు మాత్రమే అది జరుగుతుంది.

అవతారములు చేతనను కలిగి ఉంటాయి. కావున మనస్సు ఉండడం వారికి కూడ అవసరం అయ్యింది. కానీ వారి మనస్సు ఎక్కువ నిర్మలత్వాన్ని, ఎక్కువ సమత్వాన్ని కలిగివుంటుంది. వారి పనులు కచ్చితంగా దైవేచ్ఛకు అనుగుణంగా వుంటాయి. అవతారములు మనస్సును కలిగి వుండరని భావించడం తప్పు. అవతారములు ఒక నిర్దిష్టమైన ఉద్దేశంతో అవతరిస్తారు. తమకు అప్పగించబడిన పనిని నెరవేర్చడానికి అవసరమైన శక్తి అంతా వారికి అనుగ్రహించబడుతుంది. వేరు మాటలలో చెప్పాలంటే అదే వారిని ఈ ప్రపంచంలోకి తీసుకొని వచ్చిన సంస్కారంగా పనిచేస్తుంది. వారి పని పూర్తి అయిన తరువాత ఆ శక్తి ఉపసంహరించబడుతుంది. అవతారములు భోగానికి సంబంధించిన సిద్ధాంతాన్ని గురించి నీవు అడిగిన ప్రశ్నకు సమాధానంగా యిది సరిపోతుంది.

ప్రస్తుతం పనిచేయుచున్న వర్తమాన యుగపురుషుని గురించి నేను పరిశీలించినంత వరకు ఆయన కేంద్ర బిందువునకు అతీతమైన మండలంనుండి అవతరించారని నేను చెప్పగలను. అందువలన ఆయన అత్యున్నత శక్తులు కలిగియున్నారు. మన బాహ్య దృష్టికి అవి తక్కువగా కనపడవచ్చు. భూమిపై యింతవరకు వచ్చిన ఏ అవతారానికి కూడ మూలమువద్దన ఉన్న శక్తి అనుగ్రహించబడలేదు. దైవానుగ్రహంవలన ప్రకృతిని పరిశీలించి నేను తెలుసుకొన్న దాని ఆధారంగా నేను దీనిని వెల్లడిస్తున్నాను. ఆ విషయాలను నిజంగా తెలిసినవాడు ఆ దైవమే.

AVIDYA అజ్ఞానం

జ్ఞాన, అజ్ఞానములు రెండూ, ఒకే వస్తువుకు రెండు చివరలు, ఒక హద్దువరకు దానిని అజ్ఞానమని అంటారు. తరువాత అది జ్ఞానముగా మారుతుంది. ఒకే అయస్కాంతపు రెండు ధృవాల వంటివి ఇవి. విద్య (జ్ఞానము) లేనిదే అవిద్యకు (అజ్ఞానమునకు) అస్థిత్వము లేదు, అవిద్యలేనిదే విద్యలేదు. ఒకటి వుంటే మరియొకటి వుండి తీరుతుంది. అంటే అజ్ఞానపు తెర

తొలగిపోగానే అవిద్యావిద్యలు రెండూ అంతమౌతాయని దీని భావము. అంటే అవిద్యా విద్యల క్షేత్రములు రెండూ, అవిద్యా పరిధిలోనే యిమిడి వుంటాయి. ఈ రెండింటికీ అతీతముగా వుండేదే 'తమ్' స్థితి. వాస్తవానికి ఇదే శాశ్వత సత్యప్రాప్తి. ఇందులో అవిద్య, విద్యలు రెండూ లేవు. మరి అయితే అక్కడ ఏముంది? రెండింటిలో ఏదీలేదు. అక్కడ వున్నది పరిపూర్ణ గుప్తస్థితి. ఏమీ తెలియని స్థితి లేదా పరిపూర్ణ జ్ఞాన శూన్యత. దీనిని శైశవంలో కనిపించే అజ్ఞానపుస్థితి అనవచ్చు. నిజానికి అజ్ఞానము, జ్ఞానపు పరాకాష్ట (అత్యుత్తమ చివరిదశ). అంటే మనము మామూలు అజ్ఞానపు స్థితితో ప్రారంభించి చివరకు ఉన్నతతర అజ్ఞానపు స్థితి (నేనన్నట్లు ఇది పరిపూర్ణ అజ్ఞాన స్థితి) లో అంతమవుతాము. సాధారణముగా అందరూ అనుకునే అర్థంలో జ్ఞానరంగం ఒక మధ్యస్థమైన స్థితి మాత్రమే. అంటే నిజానికి జ్ఞానక్షేత్రం కేవలం అజ్ఞానపు పరిధిలోనే ఇమిడి వుందన్నమాట.

జ్ఞానం అంటే తనకు మించిన దాని గురించిన అవగాహన. సాక్షాత్కారం అంటే సంపూర్ణతతో విలీనం లేదా ఏకత్వం. అలాంటప్పుడు జ్ఞానానికి సంబంధించిన ప్రశ్న ఎప్పుడూ తలెత్తదు. అలాంటప్పుడు దానిని ఏమని పిలవవచ్చు, జ్ఞానరాహిత్యం, తెలియకపోవడం, అజ్ఞానం లేదా మరేదైనా? దాన్ని మాటల్లో వ్యక్తీకరించడం అసాధ్యం కావచ్చు. నేను చెప్పినట్లుగా పూర్తి అజ్ఞానం, అయితే, సముచితతకు దగ్గరగా ఉండవచ్చు.

దైవిక మార్గంలో ఒకటి చీకటి నుండి వెలుగులోకి వెళ్లాలి. చీకటి అవిద్య (సాధారణంగా సూచించబడుతుంది) మరియు కాంతి విద్యగా ఉండనివ్వండి. సహజ్ మార్గ్ దాని లక్ష్యానికి వెలుగు లేదు. మేము అల్టిమేట్‌కు మార్చ్ చేస్తున్నప్పుడు ఇది ఒక మధ్యవర్తి స్థితి, ఇది కాంతి లేదా చీకటి కాదు, రెండింటికి మించినది కాదు. ఈ విధంగా మనం అవిద్య (అజ్ఞానం) నుండి ప్రారంభించి, విద్య (జ్ఞానం) ద్వారా అవిద్య లేదా విద్య కాదు, రెండింటికి అతీతమైనది. వెలుతురు లేదా చీకటి లేదా విద్య లేదా అవిద్య లేని దాని యొక్క సరైన భావాన్ని ఏ పదం సూచిస్తుంది? ప్రపంచంలోని ఏ పదజాలంలోనైనా దీనికి ఏదైనా పదం ఉందా? ఖచ్చితంగా ఏదీ లేదు, కాబట్టి

నేను "పూర్తి అజ్ఞానం" అని చెప్పినట్లు ఉండనివ్వండి, ప్రాథమిక అజ్ఞానం యొక్క క్రూరమైన స్థితికి భిన్నంగా ఉంటుంది.

AVYAKTA GATI అవ్యక్త గతి

విముక్తి స్థితిని సాధించిన తర్వాత మనం ఐదవ వృత్తాన్ని దాటే వరకు ఇతర వృత్తాలను దాటుకుంటూ వెళ్తాము. ఇది అవ్యక్తగతి (భేదం లేని స్థితి) స్థితి. ఈ దశలో మనిషి మాయ యొక్క హద్దుల నుండి పూర్తిగా విముక్తి పొందుతాడు. గతంలో చాలా కొద్ది మంది ఋషులు ఈ స్థానానికి చేరుకోగలిగారు. ఈ దశకు చేరుకోగలిగిన వారిలో జనక మహారాజు ఒకరు. ఇప్పుడు హృదయ ప్రాంతం దాటము, ఐదవ వృత్తం దాటిన తర్వాత మనం మనస్సు ప్రాంతంలోకి ప్రవేశిస్తాము.

AWAAZ DIL (మేల్కొలుపు) హృదయ స్వరం

ఒకటి చేయి మరొకటిని చూడనప్పుడు అలాంటి పరిస్థితి ఉంది, మరియు నేను చాలా పడిపోయినవాడిని, పిరికివాడిని (ఎవరో తన ఆస్తులను ఎవరో దోచుకున్నట్లు), వికృతమైన ఆలోచనలకు బాధితులిగా మరియు ఇబ్బందుల్లో ఓడిపోయినట్లు భావిస్తాను, దైవత్వం యొక్క చిహ్నము కూడా లేదు. ఏది ఏమైనప్పటికీ, నాకు ఓదార్పునిచ్చే ఒక విషయం ఏమిటంటే, అంతర్ గత (ఇన్‌కమింగ్) ఆలోచనల సమూహం ఆహ్వానించబడని అతిథుల స్థితిని కలిగి ఉంది మరియు వాటిలో చాలా వరకు ఆఫ్-షూట్‌లు వికసించవు, అవి కూడా గుర్తుండవు. చిమ్మటలాగా ఏమీ లేకుండా గుండెపై కొట్టుమిట్టాడే సమస్యలు కొన్నిసార్లు రత్నాన్ని కోల్పోయిన పాము అనుభూతిని కలిగిస్తాయి. అలాంటి ఒక ఆలోచన అతని స్థితి 'ఆవాజ్ దిల్' (హృదయ స్వరం) లేదా లక్ష్యాన్ని గుర్తుచేసే డోలు కొట్టడం లాంటిదని నేను ఊహించాను. నా అవగాహన ప్రకారం, శాశ్వతమైన మోక్షానికి లేదా అమర జీవితానికి మార్గం ఈ ముళ్ళు మరియు కలుపు మొక్కల గుండా వెళుతుంది ఎందుకంటే ఈ పరిస్థితి ప్రబలంగా ఉన్నప్పుడు, నొప్పి అపరిమితంగా పెరుగుతుంది.

AWAKENING మేల్కొలుపు

సత్ తత్వమును సాధించుటకై దృఢసంకల్పము కల్గియుండిన మనము ఆత్మజ్ఞాన విషయమున అంతరంగికముగా జాగృతమై ఉన్నామని అర్థము.

BACKBONE వెన్నెముక

నిన్న రాత్రి మాస్టర్ ప్రసారం చేస్తున్నప్పుడు, నేను ఒక విధమైన ప్రతిధ్వనిని అనుభవించాను మరియు వెన్నెముక మధ్యలో నుండి పైకి వెళుతున్న అనుభూతిని కలిగి ఉన్నాను. సహజ్ మార్గ్ వ్యవస్థలో, మాన యాత్ర సమయంలో మేము వివిధ ప్రాంతాలకు సంబంధించిన విభిన్న అనుభవాలను చూస్తాము. వెన్నుపాము యొక్క పాయింట్లు కూడా విధానానికి శక్తిని ఇవ్వడం ప్రారంభిస్తాయి.

BALANCE సంతులనం, సమతుల్యం

"విధి వైపరీత్యము" అనే పదాలను ఎప్పుడు ఉపయోగిస్తామో, దానితోనే సమతారాహిత్యత మనకు జ్ఞప్తికి వస్తుంది. సమతూకపు స్థితి యున్నంత కాలం మనకు రూపమంటూ ఏది ఉండేది కాదు. మనమిప్పుడు చేయవలసిన పనియేమిటంటే కేవలము అంతరంగాలను విప్పి, మనము పోగొట్టుకున్న సమతూకపు స్థితిని పునరుద్ధరించు కొనడం మాత్రమే.

కొద్దిపాటి తేడాతో శీతోష్ణములు చాలావరకు ఒకేలాంటివి. దాని క్రింది భాగము వేడి కలిగియుంటుంది. భారములేని బరువు దానిమీద యున్నది. రెంటినీ సహజముగా చేయగలిగితే అదే నిజమైనసత్త్వప్రాప్తి. కాబట్టి బరువు మాత్రముతీస్తే ఆ సాంద్రత కనిపించదు. గాలి ఐహికమైనవాటిని తాకినపుడు దాని సాంద్రత పెరుగుతుంది. ఆ తాకటం లేనప్పుడు అన్నిటిమీద సమానత కలుగుతుంది. ప్రకృతి రెండుచేతులను ఒకేసారికాక, ఒక చేతినే తెరుస్తుంది. ఒక చోట చల్లదనం ఉన్నప్పుడు దాని చెంతనే వేడిమికూడ వుంటుంది. వీటన్నిటిని

తనకు తగినట్లుగా మలచుకొనడానికి మనిషి జ్ఞానమే దీనికి ఉపయోగపడుతుంది. ఈ జీవనకాల చక్రంలో మనం ఒక భాగం. ఇంకో విధంగా చెప్పాలంటే, మనమంతా ప్రకృతిలో ఒక భాగం. ప్రకృతిలో యిమడడానికి ప్రయత్నించాలి తప్ప దాన్ని అణగతొక్కటానికి కాదు. అన్నీ, ప్రకృతికి సహకరించేలాగ మార్చుకోగలిగితే, సమానత్వం, సమతుల్యం పెంపొందుతుంది. అదే మనం కోరుకొనేదికూడా. ఈ సమతుల్యం సాధనవల్ల అభివృద్ధి చెందుతుంది.

పరిపూర్ణ సమతుల్యస్థితిని సాధించటం సాధ్యం కాదు, ఎందుకంటే పరిపూర్ణ సమతుల్యత మరణాన్ని తెస్తుంది. కానీ ఒక వ్యక్తి దాదాపు సమతుల్యత లో ఉన్న చోట చేరవచ్చు .

BALANCED STATE సమతుల్య స్థితి

మన మనస్సు సామరస్యస్థితికి వస్తే, దాని ప్రభావం ఉండదు, లోపల ఎలాంటి అలజడి ఉండదు. అన్ని పరిస్థితులలోనూ శాంతి, ప్రశాంతత లుంటాయి. ఉద్రేకాలు, ఉద్రేకాలు, కోరికలు వారి తీవ్రతను కోల్పోతాయి. ఆనందం, దుఃఖం మన దృష్టినుంచి మాయమవుతాయి.

BARKING మొరిగే, మొరుగుట

దివ్యకృప ఎడల మన మెన్నడు ఆశాభంగం చెందరాదు. దైవమే సర్వోత్కృష్ట ప్రభువు, ప్రతి విషయంలో ఆయన సంకల్పం నెరవేరవలసిందే. మన సర్వాన్ని పోగొట్టుకొన్నవారుగా వుండి మన మార్గంలో సంభవించే ఆటంకాలను, అలజడులను లెక్కచేయక భక్తి, ఆరాధనలతో సదా నిమగ్నమై వుండాలి. అంతః కలతలవలన పూజను సక్రమంగా కొనసాగించలేక పోతున్నామనే భావంతో మనం ఎన్నడూ నిరుత్సాహపడ కూడదు. వాటిని "కుక్కల మొరుగు" అని అంటాను. కుక్కల్ని బాగా కొట్టినప్పటికీ అవి మొరగడం మానవు. కుక్కలు మొరుగుతూనే ఉంటాయి, కాని ఏనుగు వాటిని లక్ష్యం చేయక ముందుకు నడుస్తూనే ఉంటుంది. సాధ్యమైతే మీ పూజకు అంతరాయం కలగకుండా ఉండటానికి, ఆ కుక్కలు మొరగకుండా ఉండేటట్లు శిక్షణ యివ్వడం యింకా మంచిది. కాని దానికి వాటి దురలవాట్లను సరిదిద్దుటకు సరైన విధానాలను

అనుసరించాలి. వాటి మొరుగును ఆపుటకు బలప్రయోగం చేస్తే అవి ప్రచండంగాను, హానికరంగాను ఎదురు తిరిగే ప్రమాదం ఉంది.

అందుచే వాటి మొరుగు మనకు ఆటంకం కాదని చూపుట మంచిది. ఆ స్థితికి వచ్చినప్పుడు వాటి మొరుగు తుదకు సద్దుమణుగుతుంది. ఇంతేకాక, మనం ముందరే జాగ్రత్త వహించి ఉంటే అవి మొరగనే మొరగవు. క్లుప్తంగా చెప్పాలంటే మనం, అవి తమంతట తాముగా క్రమ శిక్షణలోను అదుపులోను ఉండే విధంగా శిక్షణను యివ్వాలి. అందుకు ఒకటే మార్గం ఉంది. మన మనస్సు యొక్క అంతర స్థితి ప్రభావం వాటిపై కూడ పడే స్థాయికి మనం ఎదగాలి. అంటే మృగాలు కూడా ప్రభావితం అయ్యేటంత స్థాయి వరకు ఆధ్యాత్మిక ఔన్నత్యం ఉండాలి. ధ్యానాభ్యాసం వలన చివరకు నెరవేరే అసలు ప్రయోజనం యిదే.

అవాంఛనీయ భావములను దూరముగా వుంచుటకు జరుగు మనోగతమగు పోరాటము తరచుగా అపజయము పొందును. ఏలయన, అది బలీయమగు ప్రతిచర్యకలిగించును. దానిని అధిగమించుట సాధారణ సామర్థ్యముగల మానవునకు అసాధ్యము. పైగా అది కొన్ని సమయములందు తీవ్రవికల్పమునందుగాని, మానసిక ఉన్మాదస్థితియందుగాని తగు ఓజశ్శక్తిని అంతమగును. బ్రహ్మచర్యము ద్వారా సంపాదించియున్న వారికి ఈ ఆలోచనా ప్రవాహమును విజయవంతముగా నెదుర్కొనుటయు, దాని ప్రతిచర్యను ప్రతిఘటించుటయు వీలుకావచ్చును. కానీ, సామాన్యునకదియసాధ్యము. ఆలోచనలను దూరము చేయవలెనని యాతన పడుకంటే మనము వాటిని లెక్కచేయకున్న పక్షమున త్వరలోనే అవి తమ పటుత్వమును కోల్పోయి మనలను బాధించుట మానివేయును. అప్పుడవి సరకు చేయక సాగిపోవుచున్న వొంటెల బారును చూచి మొరిగెడు కుక్కలతీరున నుండును.

BARZAKH బర్జాఖ్

మహోన్నత ప్రతిభాశాలియైన గురువు తప్పనిసరిగ అవసరమనడానికి మరొక కారణం కూడ ఉంది. మన ఆధ్యాత్మిక పయనంలో మనం ఒక బిందువునుండి మరొక బిందువుకు వాటి మధ్యనగల స్థలాన్ని దాటుకుంటూ పురోగమిస్తూ ఉంటాము. తరువాతి బిందువుకు చేరుకోవాలంటే యీ మధ్యస్థలాన్ని దాటవలసి వస్తుంది. కాని వాటిని దాటునప్పుడు వాటి భోగాన్ని పూర్తిగా అనుభవించడానికి ఆ స్థలం అంతటా సమగ్ర యాత్ర చేయడం అవసరం. అది లేకుండ, అంతకన్న పైకి వెళ్లడం ఏ విధంగాను సాధ్యం కాదు. కేవలం స్వప్రయత్నంతోనే దీనిని సాధించపూనుకునే వ్యక్తి దాని చిక్కులలో ఇరుక్కొని చిక్కులలో ఇరుక్కొని నిరవధికంగ అందులోనే ఉండిపోతాడు. అతడు వాటినుండి బయట పడే ఆశే వుండదు. ఆ విధంగా జరగని వారు కొందరుండవచ్చు. కాని వారు చాల అరుదు. అది కూడ అసామాన్య ప్రతిభ కలిగి వుండి, ఆ దైవశక్తి అనుగ్రహాన్ని పొందినప్పుడు మాత్రమే సాధ్యము. ఆ దివ్య మూలంతో అవిచ్ఛన్నమైనటువంటి సంబంధాన్ని స్థిరపరచుకొన్న వ్యక్తియొక్క శక్తి మాత్రమే నిశ్చయంగ మనల్ని ఆ చిక్కులన్నింటి గుండా సురక్షితంగ తీసికొనిపోగలదు. అందుకోసం ఆయనను ఆశ్రయించడం అవసరం కాదా? నిశ్చయంగ అవసరం. ఆయనను నీ ప్రభువని సేవకుడని అన్నానీవాయనను ఏ భావంలో తీసికొన్నప్పటికీ ఆయన నీకు శిక్షకుడు, మార్గదర్శి, సామాన్యార్థంలో గురువు.

ప్రియ సోదరా, నా అభ్యాస కాలంలో నేనెంతో తాపపు మంటలతో బాధ పడ్డాను. దాని ఫలితంగా నా హృదయం అంతా కాలిన గాయాలే ఉన్నాయి. కాని అవి పూలతోటలుగాను, అగ్ని పుష్పాలు గాను అయినాయి. నేను శాంతిని విక్రయించి ఆధ్యాత్మిక రంగంలోకి వచ్చాను. అంటే దాన్ని పొందడానికి శాంతిని త్యాగం చేసాను. సాధకుడు ముందుకు పురోగమించడానికి 'బారక్' లలో (మధ్యనున్నప్రదేశాలు) కొంతకాలం ఆగవలసి ఉంటుంది. అటువంటి బార్జక్ లు ఎన్ని ఉన్నాయో ఆ దైవానికే తెలియాలి. బార్జక్ ల స్థితులను గురించి నేనొక ఉత్తరం వ్రాసాను. దాన్ని

నువ్వు శ్రద్ధగా పరిశీలించు. అందులోని విషయాల గురించి నాకంతగా గుర్తులేదు. ప్రియ సోదరా ఒకానొక వ్యక్తినుండి నిజమైన ఆధ్యాత్మిక లాభాన్ని పొందగలమనే నిజం అనుభవానికి వచ్చినప్పుడు తనకు తానుగా ఆ వ్యక్తి ఆధీనానికి ఒప్పగించు కోవాలి. ఇక్కడ మనం కేవలం ఒక జీవితంలోనే ముక్తిని పొందాలి కావున సంస్కారాలు అన్నింటిని, అందులో కొన్నింటిని భోగాన్ని అనుభవించడం ద్వారాను, మిగిలిన వాటిని దగ్ధం చేయడం ద్వారాను వదిలించుకోవాలి. సంస్కార భోగ పరంపర ఒకటి ఒకనిపై వచ్చిపడింది. నేను దాన్ని గమనించాను. కాని దానికి యిదే కాక ఇతర కారణాలు కూడా వున్నాయి. అతడు కూడ ఆ అనుభూతిని పొందగలడనే ఉద్దేశంతో నేను వాటిని గురించి అడగతలచాను. అతడిని సంతృప్తి పరచుటకు గురువర్యులను ప్రార్థించడం ద్వారా నేను వాటిని తొందరగా క్షాళన చేయవలసి వచ్చింది. లేనట్లయితే అతడి ప్రయోజనం కోసమే అతడిని అక్కడే ఉంచదలచాను. ఏమైనప్పటికి అటువంటిది ముమ్ముందు జరుగకుండనట్లు దయచేసి ప్రార్థించు.

BASE ఆధారము, మూలము

ఈ ఘన భౌతిక రూపమగు విశ్వము వెనుక మరొక సూక్ష్మతరమగు విశ్వమున్నది. బాహ్యజగత్తునకది హేతువు లేక కేంద్రము. మరల ఆ సూక్ష్మతర వృత్తమునకు కేంద్రముండవలెను. అది యింకను సూక్ష్మతరమైన వృత్త రూపమున నుండును. ఇట్లే అనంతముగా, దీనినే యింకొక తీరున చూచినచో, భావనాతీతమైన సూక్ష్మ బిందువు కేంద్రముకాగా దాని నొకటి వెనుక నొకటిగా అసంఖ్యాకములగు వృత్తములు చుట్టియుండి, అందులో ప్రతి దాని తర్వాతి ప్రతి వృత్తమును బాహ్యవృత్తమునకు కేంద్రముగా నొప్పారుచు ఈ విధముగా మనము ఘనరూపమగు ప్రస్తుత స్థితికి వచ్చునంతవరకున్నవి. మనమిప్పుడు చేయవలసినదేమనగా అడుగులు వెనుకకు వైచి ప్రస్తుత స్థూలరూపమగు స్థితినుండి మునుపటి సూక్ష్మ, సూక్ష్మతర రూపములు పొందుచు మానవ సాధ్యమగు సుదూరమైన అంతిమ మనము ఈ స్థితియందు స్థితివరకు పయనించవలెను. స్థాల్యవృత్తమునందే

పరిభ్రమించుచున్నాము. ఈ సూక్ష్మవృత్తముల నొకటి వెనుక దాటుచు, నొకటిగా కేంద్రమునకు పోవుట లేక మూలకారణమునకు చొచ్చుకొనుచు పోవుట మనకు తరుణోపాయము. ఇదియే ఆధ్యాత్మిక శాస్త్రములోని సారాంశము. అతి సూక్ష్మరూపము మొదలు అతి స్థూలరూపమువరకు గల యీ సమస్త విశ్వమునకు మూలకారణము మిక్కిలి అంతర్గతమయిన ఆధారము యీ కేంద్రము లేక పూజ్యము. మనము దానిని దైవమని, బ్రహ్మమని అనవచ్చును.

ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న అన్వేషకుడు దేవుని అత్యున్నత శక్తి అనే ఆలోచనను తుడిచివేస్తే, అతను తనను తాను దాని వైపుకు నెట్టుకోలేడు. ఆ దృక్పథాన్ని కలిగి ఉండటం చాలా అవసరం, కానీ దాని మూలంలో ఏమి ఉందో అతనికి తెలియనంత వరకు మాత్రమే. శక్తి ప్రారంభమయ్యే స్థావరంలో ఎటువంటి కార్యాచరణ ఉండదు. అక్కడ కార్యాచరణ ఉంటే బయటకు వచ్చే విషయాలు ఎప్పటికీ ఉనికిలోకి వచ్చేవి కావు. ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని, దేవుని సంపూర్ణ స్థితిలోకి తొంగి చూస్తే, అతను అక్కడ ఒక అతీంద్రియ కేంద్రాన్ని కనుగొంటాడు, ఇది శూన్యతకు సమానం. మూలంలో ఉన్న 'బలహీన శక్తి' యొక్క సహ-భాగస్వామి అయితే ఒక వ్యక్తి బలంగా ఉండవచ్చు. ప్రతి కార్యకలాపానికి అతీంద్రియ కేంద్రం ఎల్లప్పుడూ క్రియారహితంగా ఉంటుంది. ఇది ప్రకృతి యొక్క సిద్ధాంతం మరియు అన్ని రంగాలలో వర్తిస్తుంది. బాధ మరియు శాంతి రెండూ వాటి మూలాధారంలో ఒకటిగా మారతాయి.

BASER PRACTICES మూల పద్ధతులు

మెస్మెరిజం మరియు హిప్నాటిజం వంటి నీచమైన అభ్యాసాలు మనస్సు మరియు శరీరంపై భారం, అలసట మరియు నీరసాన్ని కలిగిస్తాయి. రాజయోగంలో నిష్ణాతుడైన వ్యక్తి తేలికగా ఉంటాడు మరియు అదే సమయంలో ప్రశాంతత అంతటా ప్రబలంగా ఉంటుంది. ఆ వ్యక్తితో నిరంతరం సహవాసం చేయడం వల్ల రాజయోగాలో నిష్ణాతుడిని కనుగొనడంలో మీకు స్పష్టమైన సూచనలు మరియు సూచనలు లభిస్తాయి.

ఒక్క విషయము మాత్రము గుర్తుంచుకొనవలయును. మనస్సును ఏవిధముగను శ్రమ పెట్టరాదు. దానికెట్టి భారమును కలుగరాదు. ఎందువల్లననగా ఈ స్థితి (వేధించు భావములు రాకుండ, మనస్సును నిశ్చలస్థితికి తెచ్చుట) (వశీకరణము) "మెస్మరిజమ్, హిప్నాటిజమ్" వంటి క్షుద్ర శాస్త్రములలో ప్రవీణులైన వారిచేగూడ తీసికొని రాబడవచ్చును. కానీ రెంటికి భేదమేమన్న రెండవదానిలో భారము, అలసట, మందకొడితనము, మానసికముగా, శారీరకముగ కలుగును. మొదటిదానిలో తేలికదనము, ప్రశాంతత అంతటా వ్యాపించి మనకానందము కలుగును. దానిని మొదటలోనే మీరు గ్రహింపలేక పోవుట సంభవించిన అట్టి మనుష్యునితో తరచూ కలసియున్నచో ఈ సందర్భములో కావలసిన సూచనలు మీకు తప్పక రాగలవు.

ఈ విధానానికి పోలిక ఇంద్రజాల, వశీకరణ విద్యలలో అపరిష్కృతంగా కనపడుతుంది. వాటి ఫలితాలు ప్రాణాహుతి ఫలితాలకు విరుద్ధమైనట్టివి. ఈ క్షుద్రకళలలో వశీకరణ కర్త భౌతిక శక్తి ఆధారంతో తన సంకల్ప శక్తిని ఉపయోగిస్తాడు. వశీకరణానికి గురైన వ్యక్తి సంకల్పం బలహీనమై వశీకరణ పారవశ్యమైకం నుండి మేల్కొనిన తరువాత మందకొడిగాను, హృదయం బరువెక్కునట్లుగాను ఉండుట గమనించును. వశీకరణ కర్త శక్తి మీదను, వశీకరణకు గురైన వ్యక్తి యొక్క లోబడే తత్వం మీదను ఆధారపడి ఏదైన ఒకానొక వ్యాధి నయం కావచ్చు. ఒకానొక మానసిక ప్రవృత్తి కొంతవరకు అణచిపెట్టబడి ఉండవచ్చు. కాని ఆ ప్రభావం ఎంతో కాలం నిలవదు. భౌతిక వస్తువులను కాని, మానసిక రూపాలను కాని, ఏకాగ్రత కోసం లక్ష్యాలుగా ఉపయోగించి చేసే కొన్ని తీవ్ర మానసిక, ఈ సాధనలు శారీరక సాధనలచే వశీకరణ శక్తి పెంపొందుతుంది. తరచు మానసిక వైకల్యానికి, ఉన్మాదమునకు దారి తీస్తాయి. ఒక్కొక్కప్పుడు వాటిఫలితంగా శారీరక వైకల్యాలు కూడ సంభవిస్తాయి. ఈ విధమైన సాధన చాలాకాలం తరువాతనే విజయవంతమవుతుంది. దాని ఫలితంగా మహా అయితే కొంత భౌతిక శక్తిని సంపాదింప వీలవుతుంది. అది కూడ పరిమితమైనదై ఆ శక్తి ఉన్నంత వరకు కొన్ని రకములైన కోరికలు నెరవేరుటకు మాత్రమే ఉపయోగపడుతుంది.

BASIC FACT ప్రాథమిక వాస్తవం

పరమాత్మ సులభుడు. ఆయనను సులభ పద్ధతుల ద్వారానే ఆయనను సాధింపవచ్చుననే మౌలిక భావన, దురదృష్టవశాత్తు, మానవులదృష్టినుండి తొలగి పోయింది.

BASIC PRINCIPLES మౌలిక సూత్రములు

సహజమార్గం విధానములో జిజ్ఞాసులు అనుసరింప వలసిన మౌలిక సూత్రములు పూజ్య లాలాజీ నిర్దేశించారు.

1) ఒకటి మన రంగములో గట్టి ప్రాముఖ్యత విశ్వాసముపై నిలిచి ఉన్నది. అదే ప్రథమ సోపానము. దానిని పరిపక్వత పరిపక్వము చేయుట ప్రతి సాధకుని కర్తవ్యము. ఇది లేకుండా సరియైన ప్రయోజనము పొందబడదు.

2) ఈ ప్రత్యేక విధానం తనకు శ్రేయస్సు చేకూర్చుతుందా లేదా అని ప్రతి సాధకుడు మొదట హృదయంలో నిశ్చయించుకోవాలి. మరియు ఇది అతనికి అనుభవం ద్వారా రుజువు అవుతుంది. అప్పుడు విశ్వాసాన్ని పరిపక్వం చేయడానికి దృష్టి కేంద్రీకృత మవుతుంది, తన మార్గదర్శకుని యొక్క ఆజ్ఞలకు అనుగుణంగా నడుచు కొనుట కర్తవ్యంగా తలంపవలెను.

3) అభ్యాసిలకు ఒక విషయం అవగాహన చేయబడాలి. వారికి చేయబడేది సమ్మోహనం కాదు. అది ప్రాణాహుతి ద్వారా 'అంతిమ సత్యము' నకు అనుసంధించేసే విధానము అని మరియు ఈ నూతన విధానంలో అదియే ప్రముఖ విషయము. సాధకుడు తన హృదయంలోబాగా నిశ్చయించుకుని మార్గదర్శి యెడల నమ్మకముతో వచ్చేంత వరకూ అతడు/ఆమెని ఆరంభించ అవసరము లేదు.

4) సత్ప్రవర్తన ప్రముఖ విషయం. మరియు బ్రహ్మచర్యము శీలము కూడా ఖచ్చితముగా అవసరమే. ఇది భక్తి మార్గము మరియు దానితో పాటు ఏమైనా పొందనీయండి.

BEARD గడ్డం

"ఇటీవల యూరప్‌లోని వైద్యులు ముఖంపై తగినంత వెంట్రుకలు ఉంటే (దీనిని గడ్డం అంటారు) దంత వ్యాధులను ఎదుర్కోవడానికి సహజమైన మద్దతు ఉందని మరియు ఇబ్బందులు తగ్గుతాయని కనుగొన్నారు. కాబట్టి, ప్రజల హేళనలు మరియు హేళనలను ధైర్యంగా భరించాలని మీకు అనిపిస్తే, గడ్డం (జుట్టు) పెరగనివ్వండి."

BECOMING మారుతోంది

సహజ మార్గ విధానములో, పనిచేయుట ప్రశిక్షకుల వంతు, మార్పుచెందుట అభ్యాసీ వంతు.

ఒక మతం ప్రకారం మనం "ఏడమ్ (Adam)" యొక్క సంతతి వారము. భగవంతుడు నిషేధించిన ఫలాన్ని తినడం వలన అతడు యీ భూమిపైకి తోసివేయబడ్డాడు. సహజంగా, యిదే కాని సోదరా! యీ సంఘటన మనందరిలోను జరిగి ఉండాలి. జరిగిన తరువాత కోట్లాది సంవత్సరాలు గడిచాయి. దాని ప్రభావం నీ రక్తంలో ఇప్పుడు ఏవిధంగా ఉండగలదు? రక్తంలో కలిసిపోవడం వలన ఆ ప్రభావం పోయింది. కాని ఏడమ్ భార్య 'ఈవ్' (Eve)'మనల్ని వెంటాడడం మానలేదు. తరతరాలనుండి ఆమె ప్రత్యక్షమవుతూనే ఉంది. ఈ "'ఈవ్'" స్వస్థలం నుండి స్వర్గానికి మనల్ని తీసికొని వచ్చింది. ఆమె తన పాదాలతో తన్నడం వలన మనం యీ భూమిపై పడటం కూడ జరిగింది. సోదరా, ఎంత దిగజారినాము! మనం యిప్పుడు యీ 'ఈవ్" వెంబడి పరుగెత్తడం మానేసినట్లయితే మరొకసారి మనం పోగొట్టుకున్న స్వర్గాన్ని తిరిగి పొందుతాం. నీవే "ఏడమ్" అనే భావాన్ని మరచిపో. అప్పుడు చూడు. నీవెక్కడినుండి వచ్చావో ఆ అసలు మూలమును చేరుతావు. మన హిందూ పురాణాలలో మనువు, శత రూపల కథకు, ఏడమ్, 'ఈవ్'ల కథకు సారూప్యత కనబడుతుంది. నీవే 'ఏడమ్' అనే భావాన్ని మరచిపో. 'ఈవ్' నుండి నిన్ను విముక్తుడ్ని కావించడం నాబాధ్యత. 'ఏడమ్' అనే భావాన్ని వదలించు కోడానికి నీవు రూపంపై ధ్యానం చేస్తున్నావు.

గాలిబ్ యీ విధంగా వ్రాసాడు. "అక్కడ ఏదీ లేనప్పుడు, దైవం ఉన్నాడు. నేనిది కాకుండ వుండినట్లైతే, దైవమే అయ్యుండే వాడిని. ఈ పరిణామం నన్ను పతనం చేసింది. నేనే లేకుండినట్లయితే ఏమి జరిగి ఉండేదో?

BED TIME PRAYER పడక సమయ ప్రార్థన

పడుకునే సమయంలో, దేవుని సన్నిధిని అనుభవిస్తూ, చేసిన తప్పులకు పశ్చాత్తాపపడండి. అన్ని పనుల నుండి విముక్తి పొందుతారు. ఏకైక విషయం విశ్రాంతి, అంటే తులనాత్మకంగా స్వేచ్ఛా స్థితిలో ఉంటాడు. ఈ స్వేచ్ఛను ప్రకృతి యొక్క సంతృప్తి స్థితిగా కూడా అర్థం చేసుకోవచ్చు. ఈ విధంగా మనం ప్రకృతి యొక్క కనీసం ఒక అంశంతో అనుగుణంగా ఉంటాము. పడుకునే సమయంలో ప్రార్థన మరింత ప్రభావవంతంగా ఉండటానికి మరియు తదనుగుణంగా చేసే చర్యలన్నీ బాగా సర్దుబాటు చేయబడటానికి ఇదే కారణం. అందువల్ల మనం గొప్ప ప్రయోజనాన్ని పొందాలి.

అభ్యాసపరముగా ఇంకను ఉన్న ఒక విషయమేదన అతినమ్రభావము కలిగి, దేవునియందు ప్రేమ పొంగిపొర్లెడి హృదయముతో ప్రతిరోజు పరుండబోవు సమయమున క్రింది సంగ్రహ ప్రార్థన చేయుట.

ఓ ప్రభూ! నీవే మానవ జీవితమునకు లక్ష్యమవు;

మేమింకను మాపురోగతికి ప్రతిబంధకములైన

కోరికలకు బానిసలమై యున్నాము

మమ్మా స్థితికి చేర్చగల ఏకైక దైవమవు, శ క్తివి నీవే.

పై దానిని నీమనస్సునందు ఒకటి, రెండుసార్లు చెప్పుకొని దానిపై కొన్ని నిమిషములు ధ్యానము చేయుము.

ప్రార్థన ఎట్లు చేయవలెనన్న అత్యంత దీనుడై నవ్యక్తి పరమోత్కృష్ట గురుదేవుల ముందట గాఢముగా బాధపడుచున్న హృదయముతో తన వేదనలను నివేదనము చేయుచున్నట్లు, కన్నీరు నిండిన కన్నులతో అతని దయానుగ్రహములకై వేడికొనుచు చేయవలెను. అప్పుడే అతడు అర్హుడగు ఆధ్యాత్మిక అభిలాషికాగలడు.

నిద్రవేళలో దీన్ని చేయడం మంచిదని కూడా పరిగణించబడుతుంది, ఎందుకంటే ఒకరు అన్ని నిశ్చితార్థాల నుండి విముక్తి పొందారు మరియు ఒకరి దృష్టిలో ఒకే ఒక్క అంశం విశ్రాంతి, మరో మాటలో చెప్పాలంటే, ఒక వ్యక్తి తనను తాను తులనాత్మకంగా స్వేచ్ఛగా కనుగొంటాడు. ఈ స్వేచ్ఛను ప్రకృతి సంతృప్తి స్థితిగా కూడా అర్థం చేసుకోవచ్చు. ఈ విధంగా మనం ప్రకృతిలోని కనీసం ఒక అంశానికి అనుగుణంగా ఉన్నాము. నిద్రవేళలో ప్రార్థన మరింత ప్రభావవంతంగా ఉండటానికి ఇది కారణం, మరియు తదనుగుణంగా చేసే చర్యలు అన్నీ చక్కగా సర్దుబాటు చేయబడతాయి. కాబట్టి మనం ఆ సమయం నుండి గొప్ప ప్రయోజనాన్ని పొందాలి మరియు ఆ పని చేయడానికి తగిన సమయం తీసుకోవాలి.

BEEJ-DAGDH బీజదగ్ధ" (పునర్జన్మలేనిస్థితి)

మరణించిన వాడు సామాన్యంగ మళ్లీ జన్మను ఎత్తవలసిందే ననడం నిజం. కాని ఉన్నత ప్రగతిని సాధించిన మహాత్ములు, ప్రవక్తల యొక్క ఆత్మల విషయంలో ఇది నిజం కాదు. ఎందువలనంటే, పైకి శారీరకంగా మరణించినట్లు కనబడుతున్నది, నిజానికి మరణమే కాదు. అది వారి ఉనికి స్థూలస్థాయినుండి సూక్ష్మస్థాయికి మారడం మాత్రమే. అందువలన వారు స్థూల భౌతిక రూపానికి తిరిగి రావడమన్న ప్రశ్నే లేదు. వారు ఆత్మ అభావమును ఫలింప చేసుకొని అప్పుడే మరణావస్థను (అంటే ఒక ప్రత్యేక విధమైన భౌతిక రూపం యొక్క అంతము అనే సామాన్య భావంలో) అనుభవించారు. వేరు మాటల్లో అది మనిషి లోతుగా మునిగి ఉన్న భౌతికత్వము యొక్క ఫలితమునుండి విముక్తిని పొందడం అని అర్థం. ఫలితంగా వారు తమ

భౌతికదేహం చెక్కు చెదరకుండ ఉండగానే, తాము మరణించి ఎక్కడికో వెళ్లిపోయామనే అనుభవాన్ని పొందనారంభిస్తారు. ఇది ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక స్థితి. తగినంత ప్రగతిని సాధించిన తరువాతనే దీనిని పొందవచ్చు. ఇదే "బీజదగ్ధ" స్థితిగ తెలియబడుతోంది. యదార్థానికి వారు మరణించరు. ఫలితంగ వారి విషయంలో పునర్జన్మ అన్న ప్రశ్న ఉత్పన్నం కాదు.

BEGGAR ఫకీరు, బిక్షకుడు

భౌతిక సంపదల విషయంలో ఒక మహాత్మునికి, బిచ్చగానికి బాహ్యంగా ఎటువంటి తేడా లేదు. అప్పుడు ఆ మహాత్మునికి ఉన్న సంపద ఏమిటి? వాస్తవానికి అతడొక బిక్షకుడు. కాని అతడు ఆ పరమ దివ్య ప్రభువు ముంగిట మాత్రమే బిచ్చమెత్తుకుంటాడు. చేతిలో భిక్షాటన పాత్రను ఉంచుకొని అతడు ఆ ప్రభువు ముంగిట నిలుస్తాడు. కాని తాను దేనికొరకు అర్థిస్తున్నాడో దాని ఎరుక అతడికి ఉండదు. అతడట్టి బిచ్చగాడు. అతడి మానసిక స్థితిని గూర్చి యోచిద్దాం. ఆ ప్రభువు ఔదార్యవితరణల నర్థించే ఉద్దేశంతో అతడాయన దరి చేరాడు. కాని అతడక్కడ ఒక మరచిన స్థితిలో లయమై వున్నాడు. తన పాత్రనునింపుకోవడానికి ఆయనవద్దకు వచ్చాను అనే విషయంకూడ గుర్తులేదు. భిక్షాటన పాత్రను ముందుకు చాస్తాడు, కాని భిక్షనడుగడు. ఎంతగా అంటే తానెవరి ముందు నిలబడి ఉన్నాడో ఆ ఎరుక కూడా లేదు. ఆ ప్రదేశ వైభవాన్ని ప్రకాశవంతం చేయడానికి చివరకు కాంతి కణంకూడా అక్కడ ఉండదు. అట్టి ప్రదేశంలో పూర్తిగా మరచిన స్థితిలో అతడు పిచ్చిగా చొరబడ్డాడు. భిక్షాటన పాత్రను పట్టి ఉన్న చేతులను మాత్రమే ఎత్తి ఉంచాడు. అతడంత లయస్థితిలో ఉన్నాడు. ఆటువంటి బిచ్చగాడు ఆ మహా ప్రభువు యొక్క ఔదార్యవితరణలచే సంపన్నుడు కాగలడని మీరు భావిస్తారా? అటువంటి మహా ప్రభువు నిజమైన అట్టి బిచ్చగానినుండి దేనినైనా దాచి వుంచగలడా? నిశ్చయంగా కాదు. పరిస్థితి ఏమౌతుంది? ప్రభువు అతనికి ఏది యిచ్చినప్పటికి తను పొందే దాని ఎరుక కూడా వానికి వుండదు. ఇప్పుడు మారిన తన పరిస్థితి కూడా తెలిసికొనడు.

భిక్షకుడు, ప్రభువు యిద్దరు కూడా అక్కడ ఉన్నారు. వారి మధ్య ఉన్న తేడా ఒక్కటి మాత్రమే. అదే భిక్షకుని చేతిలోని పాత్ర. చివరి వరకు అతడీ స్థితిని నిలుపుకుంటాడు.

ప్రభువునుండి అతనికి చేరని వస్తువేది ఉండదు. అప్పుడా భిక్షకుని స్థితి ఏమౌతుంది. అతడు శాశ్వతంగా సంతుష్టి పొందిన స్థితిలో నివసిస్తాడు. మహా చక్రవర్తుల సిరిసంపదలు కూడా దానికి సమానం కావు. ప్రభువు తనకున్నదంతా అనుగ్రహించాడు, భిక్షకుడు దానిని పొందాడు. మహా చక్రవర్తులు, ఉన్నతశ్రేణి మహాత్ములు దానిముందు మోకరిల్లవలసిందే. సాధకుడు అటువంటి భిక్షకుడుగా అవ్వాలి. అతడికి దానితో పోలిస్తే ప్రతీది వ్యర్థంగా కనబడుతుంది.

సోదరా, గడిచిన కాలము ఎన్నటికి తిరిగి రాదని గుర్తుంచుకో! అందువలన యీ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోడానికి ప్రయత్నించు. గురువుకు తనకు తాను సంపూర్ణంగ అర్పించుకున్నవాడు మాత్రమే యీ సాధనలో విజయుడు కాగలడు. సంపూర్ణంగా అర్పించుకోవడమంటే తను భిక్షకుడి వలె అవ్వాలి. వేరు మాటలలో చెప్పాలంటే అతడు దివ్యద్వారం వద్ద బిచ్చగానిగా కావలసి ఉంటుంది.

వాస్తవానికి మనమందరం గురువర్యుల వాకిలి వద్ద చేత భిక్షాటనపాత్రను కలిగి ఉన్న భిక్షకుల వంటి వారము. గురువర్యులు దానిని సత్వరమే నింపుతారు. కాని ఆ పాత్ర యిదివరకే ఆధ్యాత్మికతచేకాకుండ యితర విషయాలచే నింపబడి ఉంటే ఆయననుండి దేనినీ పొందడమనే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎందువలనంటే దానిలోకి పోసినది ఏదైనా సరే వెంటనే బయటకు పొరలిపోతుంది. అందువలన గురువర్యుల కృపచే నింపబడడానికి వీలుగా యివన్నీలేకుండ మనల్ని ఖాళీగా ఉంచుకోవడమే మన కర్తవ్యం.

BELONGINGS వస్తువులు

మనవి అనునవి మన సంస్కారముల యొక్కయు, తత్ఫలితమగు పలు పొరలయొక్కయు సమూహము. ఇట్లు మనచే ప్రోవుచేయబడి ఆత్మ నావరించుకొన్న పొరలు క్రియాచింతనల ఫలితములు. మనకు నిశితమైన మనో బుద్ధికుశలతలున్నవి. మన శారీరక చలనములను బుద్ధి నిర్ణయించును. మనము వస్తువులను చూచి, విని, తాకి అవగాహన చేసికోగలము. వాటిని ప్రేమింతుము, నిరసింతుము, క్రమముగా వాంఛలు ప్రవేశించి మన

కర్మల ప్రేరేపించును. ఈ వలయములు గుణితములగుచు పోవును. వాంఛాపరిత్పప్తికై మనము శ్రమింతుము.

పరిత్పప్తమైన వాంఛ మరొక దానికి తావొసగును. క్షణకాలమైనా వాటినుండి మనము విడుదల పొందలేము. వాటిని పొందవలెనను దృష్టితోడనే మనము పెక్కు వస్తువులను చూతుము. ఈ కోర్కెలు మానసిక శారీర కర్మలతీర్చిదిద్ది సంస్కార నిర్మాణమునకు దారి తీయుచున్నవి. అట్లు ఆత్మను పలు పొరలావరించుచున్నవి. అనుక్షణము క్రొత్త కోరికలును, వాటిని తీర్చు మన యత్నములును ఎడతెగని బంధములు కల్గించును. భోగ ప్రక్రియ ద్వారా అవి నిర్మూలమగు వరకు కారణ శరీరముపై వాటి గురుతులుండును.

మనం సృష్టి సమయంలో మనకు ఉన్న అదే స్వచ్ఛమైన రూపాన్ని పొందే చివరి బిందువు వరకు కొనసాగుతాము. అందుకోసం మనం సంస్కారాలు, మాయ మరియు అహంకారాల యొక్క అన్ని వస్తువులను తప్పనిసరిగా త్యజించాలి మరియు అడుగడుగునా తేలికగా మరియు తేలికగా పెరగాలి.

BHAKTI భక్తి

శ్రీకృష్ణుడు మొదట రాజయోగంలో భక్తిని ప్రవేశపెట్టాడు. ఎందుకంటే, జీవితం అనిశ్చితంగా ఉన్నప్పుడు సమయం ఆసన్నమైనదని ఆయనకు తెలుసు.

లక్ష్యం సాధించడానికి భక్తి సాధనమే తప్ప లక్ష్యం కాదు. నేను పైన పేర్కొన్న వాస్తవం ఏమిటంటే, వారు ప్రాథమిక పరిస్థితి యొక్క మనోహరమైన ప్రభావంతో ప్రభావితులయి, ఏ సమయంలోనైనా దాని నుండి దూరంగా ఉండాలని కోరుకోరు. వారు తీసుకున్న సంకుచిత దృక్కోణం, విశాల దృష్టి, అంతకు మించిన వాటి పట్ల వారి దృక్కోణం వారి దృష్టినుంచి దూరంగా ఉంటుంది. పై అభిప్రాయానికి మద్దతుగా ముందుకు వచ్చిన మరో లోపపు వాదన ఏమిటంటే, ఏ ప్రత్యేక వస్తువుతో నైనా ఆచరించే భక్తి నిష్కామ (వాంఛలేనిది) కాదు.

నిజమైన భక్తికి యింద్రియాలకు సంబంధించిన ఎటువంటి భౌతికవాంఛ ఉండదు. అది నిజమైన ఆకాంక్షతో ప్రేరేపించబడుతుంది. అది ఎటువంటి ఆకాంక్ష అంటే, అది తీరినప్పుడు దాని స్థానంలో మరొక దానిని పుట్టనీయక, సమస్త ఆకాంక్షలను అంతమొందిస్తుంది. యదార్థానికి అది మన యాత్రకు అంతిమ గమ్యమైన మూలము యొక్క స్మృతి. సహజంగానే మూలము యొక్క స్మృతి దైవస్మరణను మన హృదయంలో సజీవంగాఉంచుతుంది. అదేవిధంగా దైవస్మరణ కూడ మన హృదయంలో మూలము యొక్క స్మృతిని సజీవంగా ఉంచుతుంది. నిజానికి అది అంతము లేని అంతము. దాని కొరకు పడే తపన భౌతికత్వ పరిధికి అతీతంగా ఉంటుంది. అది ఇంద్రియ పరిధికి కూడ అతీతంగా ఉంటుందని వేరే చెప్పనవసరం లేదు. సామాన్యంగా దీనినే శాశ్వత సత్వ ప్రాప్తి అని, ఐక్యమని, గమ్యమని, అంతమని అర్థం చేసికొంటారు.

Bhakti - Anti-spiritual. భక్తి - ఆధ్యాత్మిక వ్యతిరేకమైనది.

భక్తిని గురించి చెప్పాలంటే, నా అంతర పరిశీలన వెళ్లగలిగినంతవరకు, జనులు సామాన్యంగా దేన్ని భక్తి అని భావిస్తారో అది వాస్తవానికి పొగడ్త మాత్రమేనని నేను నిర్భయంగా చెప్పగలను. నిజమైన భక్తి పొగడ్త కంటే ఎంతో భిన్నమైంది. అది దైవంతో వుండే సరళమైన, శక్తివంతమైన తిరుగులేనట్టి అనుబంధం. ప్రేమ బాధలుగ తెలియబడే వాటిని కూడ అనుభవించే వారు కొందరున్నారు. నా అభిప్రాయంలో అవి వ్రణం యొక్క పోటువంటి బాధలని వివరించడం మరింత సమంజసంగా వుంటుంది. అయితే అవి సాధారణమైన పొగడ్త స్థాయి కంటే కొంచెం ఉన్నతమైనవి కావచ్చు. దానిలో దైవ స్మరణలేదు. కావున నేను దాన్ని వ్రణ బాధ అని అంటాను. అంటే మన భక్తి లేక దైవంతో మనకు గల అనురాగ బంధం ఉండవలసినట్లు లేదని దాని అర్థం. అది ఆశించిన స్థాయి కంటే తక్కువగా వుంటుంది. అటువంటి బాధకు గల ఏకైక చికిత్స విషపదార్థాన్ని తొలగించగల శస్త్ర చికిత్స మాత్రమే. దాన్ని ఉపేక్షిస్తే కాలక్రమంలో అది

చికిత్సకు సాధ్యపడని దీర్ఘ కాలపు వ్రణంగా ఎదగవచ్చు. దుష్టసాంగత్యము, పరిసరాల ప్రభావంచే మన శరీరంలో పేరుకుపోయిన దైవవ్యతిరేకము, ఆధ్యాత్మిక విరుద్ధము అయిన పదార్థమే ఈ విష పదార్థం. పూజ లేక ధ్యానానికి మనం అనుసరించే పద్ధతులు మన హృదయాలలో నిజమైన ప్రేమను ప్రదర్శించేవిగా వుండాలనే నిర్ణయానికి అది మనల్ని తీసుకు వస్తుంది.

Bhakti - Degradationభక్తి అధోకరణం

కాని దురదృష్టవశాత్తు అంతిమ సిద్ధి యొక్క ప్రేమ అదే కాదు, పరిపూర్ణత్వపు ప్రమాణం కూడ ఎంతో దిగజారి, భక్తి చాల చవకబారు విషయంగా పరిణమించింది. అవి వాటి నిజమైన విలువను పూర్తిగ పోగొట్టుకొన్నాయి. కుళ్ళును వింతగ కదిలించడం కూడ భక్తిగా పరిగణింపబడుతోంది. దాని ప్రభావం వలన కలిగే అనుభవం ఒక ఉన్నత సిద్ధిగా భావింపబడుతోంది. ఈనాడు ఒకడు గురువుగా అగుటకు యిది చాలని నేనర్థం చేసుకున్నాను. కాల పరిస్థితులు మరింత హీనమై, మనల్ని ఆ విధంగా మరింత హీనం కావించాయి. క్షీణ దశ ప్రారంభమై ప్రజల మనస్సులను సరైన మార్గం నుండి పెడత్రోవ పట్టిస్తోంది. వారు దానివలన సంపూర్ణంగ కళంకితులై నప్పుడు, అధఃపతన భావం వారి మనస్సులను పీడించడం మొద లెట్టింది. కాని వారు వున్నటువంటి అధఃపతన స్థితిలో వారు తప్పును ఒప్పుగ స్వీకరించి, అదే జీవిత సమస్యలకు సరైన పరిష్కారమని తలచి దానితోనే ముందుకు వెళ్ళారు. వారు దాన్నే బోధించారు

Bhakti-devotion భక్తి – భక్తి

గ్రేట్ మాస్టర్ యొక్క ఆలోచనను మనస్సులో ఉంచుకుని మనం హృదయపూర్వకంగా అంకితభావంతో ఉంటే జీవిత లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చు. భక్తి ద్వారా మనకు మరియు గురువుకు మధ్య సంబంధాన్ని ఏర్పరుచుకుంటాము, అది మనం ముందుకు సాగడానికి మార్గంగా ఉపయోగపడుతుంది.

నిరంతర స్మరణ అనేది, వాస్తవానికి ధ్యాన సాధనలో జరిగే సహజసిద్ధమైన పరిణామం. అభ్యాసి తన ధ్యాన వస్తువు పట్ల లేదా నిరంతర స్మరణ పట్ల భక్తిశ్రద్ధలు కలిగినవాడైనప్పుడు, ఇది అత్యంత ప్రభావాన్ని సంతరించుకుంటుంది. నిస్సారమైన సాధనగా అది ఇక ఏమాత్రం ఉండక, సర్వస్వాన్నీ విలీనం చేసుకొనే మధురమైన కార్యకలాపమౌతుంది. కేవలం భక్తి, ప్రేమల అగ్ని మాత్రమే వ్యర్థమైన చెత్తా చెదారాన్ని భస్మం చేసి, ఆ మట్టిలో నుండి మాణిక్యాన్ని సిద్ధింపజేసుకుంటుంది. ఆ ప్రేమాగ్నిలో మూడు దశలు ఉంటాయి. మొదటిది చల్లార్చబడిన నిప్పు, దట్టమైన పొగను ఇస్తుంది. రెండవదానిలో అప్పుడప్పుడు వచ్చే నిప్పురవ్వలు ఉంటాయి. ఆఖరిది, ప్రకాశవంతంగా మండే జ్వాలను ఇస్తుంది, ప్రతిదానినీ క్షణకాలంలోనే మసిచేసే సమర్థత గలది. మొదటిరెండు స్థితులు అనేవి గాలిలోని మండించే పదార్థాలను అవి తాకినపుడు సంభవిస్తాయి. మండడాన్ని నిరోధించే స్థూలత్వం అంతర్గత వేడిమి ప్రభావంచేత తొలగించబడినపుడు, అంతిమకార్యం పూర్తి బలంతో మొదలవుతుంది. కాని అప్పుడు విద్యుదాగ్ని కూడా ఉంటుంది. అది మొదటి రెండు దశలలోనూ కాకుండా ఆఖరి దశలో మాత్రమే కనిపిస్తుంది. దానిలో పొగగానీ, ఆవిరిగానీ ఉండవు. అటువంటి ప్రేమాగ్నిని నీలో ప్రజ్వలింపచేసుకోగలిగితే, నీ పురోగతి ఆఘమేఘాలమీద ముందుకు సాగిపోతుంది. భక్తి, ప్రేమ ఈ రెండూ ఎంతో సులభమని అనిపించినా, వాటిని వెంటనే సాధించడం ఎంతో కష్టం. అసలైన భక్తిలో అభిమానపు ఛాయ అనేది ఉండక, జ్ఞానోదయంతో చెట్టాపట్టాలు వేసుకొని సాగిపోతుంది. ఆరంభ దశలలో భక్తునికి తన ఆరాధ్య వస్తువు పట్ల తనకున్న భావన యొక్క స్పృహ ఉంటుంది; కాని ఉన్నత దశలలో, ప్రేమలో ఉండే ఉద్వేగ ఆవేశాలు ఏ మేరకు మసకబారిపోతాయంటే, అంతిమదశలో దాని గురించిన స్పృహను దాదాపు పూర్తిగా కోల్పోతాడు. పరమోత్కృష్ట స్థాయిలోని భక్తిని పూర్తి ఆత్మ సమర్పణగా చెప్పుకోవచ్చు. ఈ స్థాయిలో ఆ మహాప్రభువు కృపాకటాక్షం చేత ఆత్మసమర్పణను గురించిన స్పృహ పూర్తిగా తీసివేయబడుతుంది.

భక్తి, శరణాగతి, ఇత్యాదులను సహజమైన రీతిలో సాధన చేయాలంటే సమస్యే. అందుకు ఒక మార్గముంది. తమ స్వజాతికే చెందిన మరో వ్యక్తినే అత్యంత అమితంగా ప్రేమించగలరని చెబుతారు. కనుక, గురువును ఆ పరబ్రహ్మం యొక్క మానవరూపంగా తీసుకోవడమైంది.

Bhakti flattery భక్తి - ముఖస్తుతి

ప్రజలలో అత్యధికులు భక్తిగీతాల్ని పాడుతూ, "జయ, జయ' చిత్ర పటాలను, విగ్రహమూర్తులను ఆచార ప్రకారం ఆరాధించడం వారికి అలవాటు. వారికి కథలు వాటి వివరణలు భక్తి సాధనాలు; పవిత్ర గ్రంథపారాయణ ఆరాధన; చర్చలు, ఉపన్యాసాలే జ్ఞానసిద్ధి, ఎవరి దగ్గరకైనా బోధకులు, ప్రచారకులు కూడ తక్కువ లేదు. వెళ్లండి, అతడు మీకు ఏదో ఒకటి అనుసరించమని చెబుతాడు. వారు చేసే ఆర్భాటాలకు సమస్త ఆకాశం ఆ గొడవతో ప్రతిధ్వనిస్తుంది. అప్పటికి కూడ అది వారి హృదయాలలో ప్రతిబింబించకపోవడమే అన్నిటికన్న విచిత్రం. ఇంత గొడవ, ఆర్భాటం చేసినప్పటికీ, వారు ఎప్పుడూ ఎక్కడ ఉన్నారో యిప్పుడు కూడ అక్కడే ఉంటారు. పొందవలసిన దానిని పొందడం లేదు, పోగొట్టుకోవలసిన దానిని పోగొట్టుకోనూ లేదు. వారి భక్తి ఆరాధనను ప్రదర్శించడానికి వారు విలపించారు, జపించారు, స్తుతించారు, దుఃఖించారు కాని అదంతా నిష్ప్రయోజనం. అయినప్పటికీ వారు తాము భక్తులమని భావిస్తారు, మహాత్ములుగా కీర్తింపబడుతారు. యిదంతా నటనకు ప్రతిఫలంగా లభించింది. వారు వారి భక్తులలో గురుస్థానాన్ని పొందుతారు. వారి పొగడ్త వారికి తెచ్చిపెట్టినది యింత మాత్రమే. సామాన్య ప్రజలు సాధారణంగ అనుసరించే ఆరాధనా పద్ధతులలోఅనేకమైనవి ఒక విధంగా కాకున్న మరోవిధంగానైనా పొగడ్తరూపాలేనని అనడం అసమంజసం కాదు. వాటియందు అనురాగము కాని, ప్రేమ కాని, శరణాగతి కాని బొత్తిగా ఉండవు. స్పష్టంగా వారు చేసేదంతా తమనుతాము తృప్తిపరచుకోడానికే గాని వారు ఆరాధించే దేవుళ్ళను తృప్తి పరచుటకు కాదు. దీనికి యింద్రియాలతో సన్నిహిత సంబంధం ఉండుటవలన ఇదొక హీనమైన కోరిక. వేరు మాటలలో చెప్పాలంటే, వారెల్లకాలం యింద్రియాలలోనే చిక్కుపడి ఉంటారు. అది ఒక అర్థరహితమైన భావంగా కనబడుతుంది. ఈ కారణంగానే, వారు ఎంతో కష్టపడి

నటించినప్పటికి, వారు ఆ అపార దైవకృపను శాశ్వతంగా పోగొట్టుకున్నవారుగా మిగిలిపోతారు. దీన్నంతటిని మీకు వివరించడంలో నాకు గల ఒకే ఒక ఉద్దేశం, అటువంటి బాహ్యపరమైన ముఖస్తుతి ప్రదర్శనలు హృదయంలో అంతఃచైతన్యాన్ని మేల్కొలపడానికి ఇదంతా ఎంతమాత్రం పనికిరావని మీమనస్సులో దృఢమైన అభిప్రాయాన్ని కలిగించడానికే. యింద్రియాలకు సంబంధించిన ప్రాపంచిక వాంఛల కొరకే. నిజానికి వీటికి అంతే లేదు. దీనికి కారణం ఒక విషయ వాంఛ తీరిన వెంటనే దాని స్థానంలో మరొకటి పైకి లేస్తుంది. అందువలన యీ సాధనలు వాంఛలు, కోరికల వలనుండి మనకు విముక్తిని కలిగించే మార్గాన్ని చూపవు. దాని ఫలితంగా వాటివలన ఎటువంటి ప్రత్యక్ష ప్రయోజనం లేదు.

నిజమైన భక్తికి యింద్రియాలకు సంబంధించిన ఎటువంటి భౌతిక వాంఛ ఉండదు. అది నిజమైన ఆకాంక్షతో ప్రేరేపించబడుతుంది. అది ఎటువంటి ఆకాంక్ష అంటే, అది తీరినప్పుడు దాని స్థానంలో మరొక దానిని పుట్టనీయక, సమస్త ఆకాంక్షలను అంతమొందిస్తుంది. యదార్థానికి అది మన యాత్రకు అంతిమ గమ్యమైన మూలము యొక్క స్మృతి. సహజంగానే మూలము యొక్క స్మృతి దైవస్మరణను మన హృదయంలో సజీవంగా ఉంచుతుంది. అదేవిధంగా దైవస్మరణ కూడ మన హృదయంలో మూలము యొక్క స్మృతిని సజీవంగా ఉంచుతుంది. నిజానికి అది అంతము లేని అంతము. దాని కొరకు పడే తపన భౌతికత్వ పరిధికి అతీతంగా ఉంటుంది. అది ఇంద్రియ పరిధికి కూడ అతీతంగా ఉంటుందని వేరే చెప్పనవసరం లేదు. సామాన్యంగా దీనినే శాశ్వత సత్వ ప్రాప్తి అని, ఐక్యమని, గమ్యమని, అంతమని అర్థంచేసికొంటారు. దానిపైగల అనురాగాన్ని వేరే విధంగా "సతతస్మరణము" అని వివరించవచ్చు. నిజానికి భక్తి అంటే అదే. కానట్లయితే అది కేవలం అపహాస్యమే అవుతుంది. అందువలన దానిని పొగడ్త అని మాత్రమే అనగలం. పొగడ్త చేసేవాడికి, చేయించుకున్నవాడికి యిద్దరికీ కూడ హానికరం. ఒక చక్రవర్తి తన చుట్టూ స్తోత్ర పాఠకులను కలిగివుంటే అతడు ఆ కారణంగా ప్రమాదంలో చిక్కుకోడం తథ్యం. అందుచేత అతడు యీ చెడును అరికట్టడానికి కఠిన చర్యలను తీసికోవాలి. ఆ ప్రయోజనం

నెరవేరడానికి ప్రకృతి కూడ ఒక కార్యక్రమాన్ని బహుశః అనుసరించే ఉంటుంది. ఏమైనప్పటికీ ఫలితము దానంతటదే కాలక్రమంలో వెలుగులోకి వస్తుంది.

Bhakti-purposeless భక్తి - ప్రయోజనం లేనిది

కొందరు నేను ప్రార్ధన లో భక్తి ని పెంపొందించుకొనటం వల్ల, ఈ లోకంలోకి మళ్ళీ మళ్ళీ రావాలని కోరుకుంటున్నాను. వారి భక్తి భావాన్ని నేను అభినందిస్తున్నాను. కాని తరువాత భాగం (అనగా మళ్లీ మళ్లీ జన్మలెత్తడం) నాకే మాత్రం అర్థం కావడం లేదు. దానికి ఎటువంటి అర్థంకాని, ఉద్దేశంకాని, లక్ష్యంకాని లేనట్లు కనపడుతోంది.

BHAKTA భక్తుడు

తమకు ముక్తి (విముక్తి) వద్దు అని చెప్పే వ్యక్తులు ఉన్నారు. వారు ఈ ప్రపంచంలోకి మళ్లీ మళ్లీ వచ్చి భక్తి (భక్తి) పాటించాలని మాత్రమే కోరుకుంటారు. వారి జీవిత లక్ష్యం నిర్ణయించబడలేదు మరియు నిరవధికంగా ఉంటుంది. భక్తి మరియు వారు చెప్పినట్లు మించినది వారి లక్ష్యం కాదు. వాస్తవానికి వారు భక్తుని (భక్తుడు) యొక్క మనోహరమైన ప్రభావంతో ఆకర్షితులవుతారు మరియు ఎప్పటికీ దానిలో చిక్కుకుపోవడానికి ఇష్టపడతారు. వారు తమను తాము సంతోషపెట్టడానికి మాత్రమే చేస్తారు. చిక్కుల నుండి తనను తాను విడిపించుకోవడానికి ఇష్టపడని వ్యక్తి ఎవరైనా ఉంటే అతనికి పరిష్కారం లేదు. భక్తి అనేది లక్ష్యాన్ని సాధించే సాధనం మరియు లక్ష్యం కాదు. వారు తీసుకున్న సంకుచిత దృక్పథం, విశాల దృక్పథం పట్ల వారి విధానాన్ని అడ్డుకుంటుంది మరియు మించినది వారి దృష్టిలో లేదు.

BHANDAR భండార్

"భాండారము" అనే పదంలోనే విస్తారతా భావం యిమిడి ఉంది. కేంద్రము, అదృశ్య చలనాలతో కూడిన దైవ మండలం అంతటా అది ఆవరించి ఉంది. దానిని గురించి సరిగ్గా తెలుసుకోడం చాలా కష్టం. ఈ చివరినుండి ఆ చివరివరకు విశ్వమంతటా ఉన్న వివిధ ఆవరణలు, వలయాలు అన్నీ ప్రతి సూక్ష్మాతి సూక్ష్మ అణువులో ఉన్నాయి. ఆవిధంగా ప్రతి

అణువు పూర్ణ వస్తువు యొక్క గుణాలనే కలిగి ఉంది. అందువలన ప్రధాన భాండారం ఏవిధమైన ప్రేరణను యిస్తుందో అదే ప్రేరణను ప్రతి అణువు యీయగలదు.

వాస్తవ విషయానికి, నాలో నాది అనేది ఏదీ లేనే లేదు. నాలోకూడబెట్టి ఉన్నదంతా మీ అందరి కోసమే. నా జీవితకాలంలోనే దానిని ఎవరికో అప్పగించి ఆ బరువునుండి విముక్తి పొంది, నాలో ఏదీ మిగలకుండ, వెళ్లిపోవాలని నాకోరిక. ఇప్పుడు గురువర్యులు నాకప్పగించిన బాధ్యతగా నేను కలిగి ఉన్నదానిని ఆధ్యాత్మికత అనిగాని, సత్ తత్వము అనిగాని, చివరకు ఆనందమని గాని అనలేము.

BHANDARAS భండారాలు

మహోన్నతులైన మన గురువర్యులు సమర్థగురు మహాత్మ శ్రీ రామచంద్రజీ మహారాజ్, ఫతేఘ(ఉ.ప్ర) వారి శతాబ్ది ఉత్సవ శుభ సందర్భంగా మనమంతా ఇక్కడ సమావేశమైనాము. మనమీ సందర్భాన్ని మన గురువర్యులలోనికి మాత్రమే ప్రవేశించేందుకు వినియోగించుకోవాలి. ఇది మన ఆధ్యాత్మిక ఉన్నతికి అవసరమైన ఆహారంగా, బలవర్ధక ఔషధంగా పనిచేస్తుంది. మనం ఏపదార్థాన్ని చూచినా అందులోనుండి స్మరణభావన స్రవిస్తున్న అనుభూతిని చెందే విధంగా స్మరణము ఉండాలి. మానవులకు ఉండవలసిన నిజమైన స్మరణమంటే ఇదే. అది మన మంచికి మనమాడే క్రీడ.

నా డెబ్భై ఐదవ జన్మ దినోత్సవవేడుకతో మీరు చూపిస్తున్న ఉత్సాహాన్ని నేను అభినందిస్తున్నాను. నా దృష్టిపథంలో ఈ అంశాన్నుంచుకొని నన్ను నేను గమనిస్తే ఇటువంటి ఉత్సవానికి నేను తగినవాణేనా అనే ప్రశ్న ఉదయిస్తుంది. నా అంతరంగంలోని భావాలకు అనుగుణంగా పనిచేస్తున్న అభ్యాసుల శక్తే దీనికి కారణమని సమాధానం వస్తుంది. అందువల్ల దీనికి సంబంధించిన కీర్తి ప్రతిష్ఠలన్నీ మీవే. నేను నా గురువర్యుల చేతిలోని ఒక ఆటవస్తువును మాత్రమే.

BHARATAభరత

మనము మహాప్రభువుతో ఏకత్వము సాధించుటకై భక్తిని పాటింతుము. మనము అతనిపట్ల భక్తి విశ్వాసములు గల్గియుందుము. క్రమేణ, మనమాతనికెంత సన్నిహితులమై పోదుమనగా తక్కినవాటి ప్రాధాన్యత మన దృష్టి నుంచి తొలగిపోతుంది. ఇది మనము ఆ ప్రభుని యిచ్చకు తలయొగ్గుట. వేరే మాటలలో చెప్పిన ఇది శరణాగతి ప్రారంభము. అది మన విశ్వాసముతోబాటు వృద్ధిచెందుచు పోవును. అది మానసిక చాంచల్యమును ఆపి, మనలను నిశ్చలస్థితికి దెచ్చును. కొంత కాలమునకు మన మనస్సును ఇతర విషయములన్నిటినుండి దూరము చేయు ఒకానొక గొప్ప శక్తి మనలను ఆకట్టుకొనుచున్నట్లు అనుభూతి చెందుట ప్రారంభింతుము. మన యింద్రియములన్నివేళల సక్రమవర్తనము కలిగియుండి అనవసర కార్యకలాపములనుండి వైదొలగుదుము. శరణాగతియన, స్వార్థచింతన ఏమాత్రము లేక ఆ మహాప్రభుని యిచ్చకు సంపూర్ణముగా తన్నుతాను సమర్పించుకొనుటేకాని వేరుకాదు. ఈ స్థితియందు స్థిరముగా నుండినచో అది సంపూర్ణ అభావస్థితికి దారితీయును. మనమా మహాప్రభుని శరణుజొచ్చిన, అతనినుండి ఒక మహోన్నత నిరంతర దివ్య శక్తిధారను ఆకర్షింప నారంభింతుము. ఈ స్థితియందు మానవుడు తన ప్రభుని యిచ్ఛానుసారమే ఆలోచించును లేక నడచుకొనును. ప్రపంచమందేదియు తనది కాదనియు, ప్రతిదియు ప్రభునియొక్క పవిత్ర నిధియనియు భావించి, ప్రతిపనియును ప్రభుని ఆజ్ఞానువర్తియై యొనర్చుచున్నట్లు తలచి, చేయును.

అతని యిచ్ఛ సంపూర్ణముగా ప్రభుని యిచ్చకు విధేయమైపోవును. దశరథుని కుమారుడగు భరతుడు అయోధ్యా పురజనులతోగూడి అడవికి వెళ్ళి, తన సోదరుడగు రాముని నగరమునకు తిరిగి రమ్మని ప్రార్థించుట శరణాగతిని గూర్చిన చక్కని దృష్టాంతము. రాముడు ప్రజల ప్రార్థనలు విని, భరతుడు తనను రమ్మన్నచో తాను రాజధానికి వచ్చుటకు నిరభ్యంతరముగా అంగీకరింతునని గంభీరముగా చెప్పెను. కన్నులన్నియు భరతునివైపు

తిరిగెను. అతడు స్వయముగా రాముని తిరిగిరమ్మని కోరుటకే అక్కడకు వచ్చియుండెను. అయినను, అతడు నెమ్మదిగా ఇట్లు బదులు పలికెను. “ఆజ్ఞాపించుటకాదు, అనుసరించుట మాత్రమే నేను చేయగల్గినది.”

భగవద్గీత కూడ శరణాగతిని గూర్చి చెప్పును. అది తేలికగా సంపాదింపవీలగు సామాన్య విషయముకాదు. అది, ఇంద్రియమానసిక శక్తులు పూర్ణ అభావము చెందిన తర్వాతనే ప్రారంభమగును. ఇందుకు మనము ప్రాథమిక భక్తి సూత్రములనుసరించి సాగిపోవుదుము. మనము మన గురువును మానవాతీతునిగా తలచి, అతనికి విధేయులమగుదుము. మనము ఆయన దృష్టిని ఆకర్షించుటకై భక్తివిశ్వాసములతో సర్వవిధముల అతనిని ప్రేమించెదము. ఇందు నిమిత్తము కేవలమనుకూలార్థమే ప్రాపంచిక బాంధవ్యరూపమున మనము అతనితో సంబంధ మేర్పరచుకొందుము. అతనిని మనము తండ్రిగా, సోదరునిగా, ప్రభునిగా లేక ప్రియునిగా తలపోయవచ్చును. ఈ విధానమును హృదయపూర్వకముగా పాటించినచో శిష్యునకు చాల ఉపయోగకారి. ఈ రీతిగా నెలకొల్పబడిన గట్టి ఆకర్షణాబంధము భక్తి, శరణాగతులకు దారి ఏర్పరచును.

నేను యింతకు పూర్వము చెప్పిన విధముగా అభ్యాసీలు హృదయముపై ధ్యానము చేసెదరు కాని గురువుకు లోబడియుండు లక్షణము వారికి యుండవలెను. ధర్మ మార్గములో శరణాగతి కష్టమైనది. శరణాగతివలన మంచి ఫలితములుండును. ప్రజలు సాధారణముగా దేవాలయములకుపోయి విగ్రహము ముందు తలవంచి మాటలలో మాత్రమే శరణాగతిని వ్యక్తపరచెదరు. అది శరణాగతి కానేకాదు. బిడ్డపై పులి దాడి చేసినపుడు కూడ ఆ బిడ్డ తల్లి ఒడిలోనికే చేరును. తనతల్లి పులినుండి కాపాడునో లేదో ఆ బిడ్డకు తెలియదు. శరణాగతి కూడ ఈ విధమైన స్థితియే. "భగవంతునిపై ఆధారపడినామను భావన” కలిగియుండుటయే నేను తెలియజేయు అత్యుత్తమమైన శరణాగతి మార్గము. దానికి ముందు, యింతక్రితమే చెప్పిన విధముగా, ఒక సమర్థ గురువుకు లోబడియుండు గుణము తప్పక కలిగి యుండవలెను. మనము శరణాగతులమైనప్పుడు నేను చేయుచున్నానను భావముండును. దీనిని పూర్తిగా

విడిచిపెట్టవలెను. లేనిచో శరణాగతి గాక అహంకారము వృద్ధి చెందును. భక్తిని సక్రమముగా ఆచరించినపుడు, దానియొక్క ఫలితమే శరణాగతి. భగవంతునితో ఆంతరంగిక అనుబంధము కలిగి యుండుటయే భక్తి. భక్తి మరియు ప్రేమ శరణాగతికి ముఖ్యమైన సాధనములు. అభ్యాసీ తాను దేనిని ప్రేమిస్తున్నాడో, యెందులకు ప్రేమిస్తున్నాడో కూడా తెలియని స్థితిలో నున్నప్పుడు, అది భక్తియొక్క అత్యుత్తమమైన దశ. మన పురాణములలో శ్రీ కృష్ణభగవానునికి సంబంధించిన యిటువంటి సన్నివేశములు కలవు. తాను వేరు అను భావము కలిగి యుండుట వలన, అది శరణాగతి భావమును అడ్డుకొనుటయేకాక మనము ఆశించిన దానికి విరుద్ధమైన ఫలితములను కలుగజేయును.

ఒక పులికి తాను పులి అను భావన కలిగినచో, దాని పిల్లలపై దాడి చేయును. ఒక మనిషి తాను మనిషినను భావము కలిగినచో, యితరులను రాకాసివలె హింసించును. సంపూర్ణ శరణాగతులమైనట్లు మనకు యేవిధముగా తెలియును? అభ్యాసీ సహజముగా అందరికీ ఒదిగి యున్నాడని తెలిసినపుడు, అతను సంపూర్ణ శరణాగతుడైనట్లు మనకు తెలియును. ఆత్మనివేదన ఆత్మనివేదన పరిపూర్ణమైనపుడు, దాని భావము కూడా పోయి, అది పూర్తి సహజత్వముగా మారును. "సహజత్వము పొందుట అభ్యాసి యొక్క ముఖ్య విధి కావలెను" శరణాగతి, సహకారము ఈ రెండును ఒక దానితో ఒకటి కలిసి యుండును. మరొక్క విషయం: హృదయాన్ని అర్పించడానికి గట్టి సంకల్పము మాత్రమే సులువైన మార్గము. అయితే, ఈ సంకల్పము ఎంత సూక్ష్మము, తేలిక అయితే, దాని చర్య అంత ప్రతిభావంతంగా ఉంటుంది. చైతన్యపు లోపలి పొరలలో చాల లోతుగా వుండే అల్పమైన బీజము వంటి సంకల్పచర్య త్వరలో తన శాఖలను నలు దెసల విస్తరించిన పరిపూర్ణమైన మహావృక్షంగా వృద్ధి చెందుతుంది.

ఈ విధానాన్ని అనుసరిస్తే, ప్రారంభదినం నుండే త్యాగ బుద్ధి తప్పక, ఏర్పడుతుంది. ధైర్యంగా అడుగు ముందుకు వేయడమే దీనికి కావలసినది. నిజమైన అన్వేషకుడు జ్యోతిని దర్శించి తన నిజాత్మ పిలుపునకు మేల్కొనుగాక.

స్థూలమైన, అపారదర్శమైన పొరలను ఒకదానిపై ఒకటి చేర్చి వ్యక్తిగత భౌతిక యునికి రూపంలో మనమే మనదైన ఒక చిన్న సృష్టిని ఏర్పరచుకొని యున్నాము. ఇప్పుడు మనము చేయవలసిన పని అపారదర్శకమైన ఈ పొరలను ఒక్కటొక్కటిగా తొలగించుకొని, సృష్టి ప్రారంభ సమయంలో మనముండిన పరిపూర్ణ స్థితి (absolute sate) పొందుట మాత్రమే. మన 'సహజమార్గ' తత్వసారమిదే. అంటే మనము మనదైన చిన్న సృష్టిని లయము చేయుట, లేక మనకు మనము పొరలచాటునుండి బయలు పడుట చేయవలెను.

ఈ ఫలాన్ని పొందడానికి సులువైన, రూఢియైన మార్గము మహోన్నతుడైన గురుదేవునకు నిన్ను నీవు వాస్తవముగా సమర్పించుకొని (శరణాగతిచెంది) "జీవన్ముక్తుడవు" కావలెను. ఈ శరణాగతి భావనను బలవంతంగా, యాంత్రికంగా ఏర్పరచుకుంటే అది నీ మనస్సుకు యదార్థమైనది (శుద్ధమైనది) ఎప్పటికీ కానేరదు.

ఏమాత్రపు శ్రమగాని, ఒత్తిడిగాని కలిగించక, దానికదే (స్వతహాగా) ఈ స్థితి పొందవలెను. శరణాగతుడైనావనే భావన లేశమున్నా, అది సరియైన శరణాగతి కాదు. నీవు నిజంగా శరణాగతుడవైనావంటే ఇక నీవు చేయవలసినది ఏమిలేదని నా అభిప్రాయము. ఈ స్థితిలో నీవున్నప్పుడు నీవు ఆ సత్త్వంతో ఎల్లవేళల సన్నిహితుడవై యుంటావు. ఆ దివ్య తేజో ప్రవాహము నీలోనికి ఎడతెగకుండ ప్రవహిస్తుంది.

మీ జీవిత సమస్యను సులభముగా అత్యంత సమర్థవంతమైన రీతిలో సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో పరిష్కరించుకునేందుకు సహాయపడడానికే ఈ విషయాలన్ని ఇప్పుడు మీ దృష్టికి తేవడం జరిగింది. ఈ కృషిలో మీ అందరికీ విజయము సిద్ధించాలని నా ప్రార్థన. తథాస్తు.

మహాపురుషుల దర్శనం కావాలని నీవు కోరడం మంచిదే. నీ ఆత్మ దర్శనం కలగడానికి మాత్రమే ప్రయత్నించడం యింకా మంచిది. మూలస్థితిని ఒక్కసారిగా పొందాలనే కోరిక నీకు లేదని అన్నావు. కారణం అది ఎక్కువ కాలం నిలవదని నీ భావం మంచిదే. దీనిని నాకు వదిలేయడం మరింత ఉత్తమం! సామాన్యంగ ఆధ్యాత్మిక యాత్ర దశలవారీగా ఒకదాని తరువాత యింకొకటి చేపడుతూ, పూర్తి కావింపబడుతుంది. నేను నీ సామర్థ్యాన్ని దృష్టిలోకి తీసికొనకుండ

నిర్లక్ష్యం చేస్తే సరైన శిక్షణను ఏవిధంగ యివ్వగలను? దయచేసి అధైర్యపడవద్దు. గృహాన్ని, సంసారాన్ని వదలివేయాల్సిన ప్రశ్నే లేదు; ప్రాణానికి ఎటువంటి ప్రమాదము కూడ లేదు. నిన్ను నీవు అర్పించుకున్నావని అంటున్నావు. కాని దాన్ని సంపూర్ణంగ చేస్తున్నావో లేదోనని మళ్లీ సంశయం వ్యక్తం చేస్తున్నావు. అది సందిగ్ధంగా ఉంది. నీవు సమర్పించుకున్నప్పుడు, సంశయమన్న ప్రశ్న ఏ విధంగాను ఉత్పన్నం కాదు. అందుచే సంశయాన్ని వదలుకోవాలి. అభ్యాసి మనస్సులో సహకార భావం ఉత్పన్నమైనప్పుడు అతడు శరణాగతి యొక్క మొట్టమొదటి దశకు చేరినట్లు అవుతుంది. దేనికైనా నీవు ధైర్యంగా నిర్ణయానికి రావాలి. దృఢ సంకల్పంతో లోపలికి అడుగు వేయాలి. నీకు విజయము తప్పక సిద్ధిస్తుంది.

మానవ జీవితంలో ఆటుపోటులు రెండూ సహజం. ఆధ్యాత్మికత ప్రభావంగ నీ స్వభావం మారినప్పుడు అవి తగ్గుతాయి. భవిష్యత్తులో జరుగబోవు సంఘటనలను తెలుసుకుని చెప్పే సామర్థ్యాన్ని గురించి నేను పట్టించుకోనని స్పష్టంగా చెబుతాను. కాని గురువర్యులు ఇష్టానుసారంగ అప్పుడప్పుడు వాటిని గురించి నాకు కొన్ని సూచనలు వస్తూంటాయి. మానవ మర్యాదను అనుసరించి వాటితోనే మనం తృప్తిని చెందాలి. అదే భక్తి యొక్క ప్రాథమిక నియమం. మన కోరికలకు సంబంధించిన దాన్ని అన్వేషిస్తే మనం నిజానికి సమర్పించుకున్నామని చెప్పుకోలేము. శరణాగతి విషయంలో అభ్యాసి యొక్క యిచ్ఛ, గురువు యిచ్ఛలో లయమవుతుంది.

సరియైన మార్గం యేమంటే, నీవు ఎవరివైనను సరే. దీని అంతటితోను అంతిమ లక్ష్యం వైపు సాగవలెను. ఆ వైపు దృష్టి మరలకుండా యేమాత్రం కూడా మిగిలి వుండరాదు. దీని భావము యేమంటే, వున్నవన్నీ అంటే భౌతికము, ఆధ్యాత్మికము, సమస్తమూ కూడా ఆయనకు అర్పణ చేయవలెను. నీ దగ్గర స్మృతి (స్మరణము) తప్ప మరి యిక యేమియు మిగిలియుండరాదు.

దైవానికి ఆత్మ సమర్పణ కావించుకోవడమే వాస్తవానికి చేయవలసింది. మొదట యీ విషయం కష్టమనిపించవచ్చు; కాని నిజానికది అత్యంత సులభం

BHAVAS భావాలు

దైవ ప్రేమను పెంపొందిచుకోడానికి అనేక మార్గాలున్నాయి. అందుకు పితృభావం, మాతృభావం, మిత్రభావం, గురుభావం వంటి అనేక భావాలను అనుసరించాలి. కాని నా అభిప్రాయంలో దైవాన్ని ప్రేయసిగ భావించడం మరింత శ్రేష్ఠము, అనుకూలము అయిన పద్ధతి. మనలను ప్రేమికునిగాను, దైవాన్ని ప్రేయసిగాను భావించి, అదే భావంతో పురోగమించినట్లయితే, మార్గం మరింత సులభం అవుతుంది. దీనివలన కలిగే ఫలితం ఏమిటంటే కొంతకాలానికి దైవమే ప్రేమికుడుగాను మనము ప్రేయసిగాను అవుతాం.

నిజానికి ఇదే ధ్యానంలో నాలుగవ దశ. కాని యీ దశలో మనం గమ్యాన్ని సాధించామనుకుంటే, అది పెద్ద పొరపాటవుతుంది. ముందర యింకా ఎంతో వుంది. కాని అదిమాటలకు అతీతం కావున, ప్రత్యక్షానుభవానికి మాత్రమే సంబంధించిన విషయం. మరింత ఆధ్యాత్మిక ప్రగతి కోసం అత్యంత ఉపయోగకరమైన విషయాలను నొక్కిచెప్పడానికే నేనిదంతా చెప్పాను

BHOGA / BHOG భోగా/ భోగ్

కోరికల ముగింపు అంటే సంస్కారాలు ఏర్పడటం ఆగిపోవడం. ఇప్పుడు మిగిలి ఉన్నది మన జీవిత కాలంలో అరిగిపోయే గతంలో ఏర్పడిన సంస్కారాల (ప్రభావాల) ప్రభావం (భోగ్) పొందడం మాత్రమే.

నిజంగా భోగము అనేది గతంలో చేసిన పనుల ప్రభావానికి లోనవడాన్ని మాత్రమే కాకుండా ఒక వ్యక్తి చిక్కుకుపోయిన జీవనవలయం యొక్క ప్రభావానికి లోనవడాన్ని కూడా సూచిస్తుంది.

మనస్సు సృష్టించే ఆలోచనలు గత ముద్రలను భోగానికి తీసుకురావడానికి చాలా సహాయపడతాయి. కొందరు వ్యక్తులు యోగాన్ని అవలంబిస్తే, సంస్కారాల బాట కొనసాగితే,

వారు ఎక్కువ ఇబ్బందులు పడవచ్చని మరియు అలిమెంట్స్, వ్యాధులు మరియు ప్రమాదాలకు గురవుతారని భయపడవచ్చు. వారు వారి భయాలలో సరైనదే కావచ్చు, కానీ అలాంటిది జరగాలంటే, మాస్టర్ యొక్క ఉనికి, ఆ సందర్భంలో, పనికిరానిది అవుతుంది. అభ్యాసి స్వయంగా వాటి తీవ్రతను తొలగించడంలో పని చేస్తాడు మరియు మాస్టర్ యొక్క శక్తి కూడా అభ్యాసికి వాటిని చాలా వరకు ప్రయత్నించే ప్రయత్నాలలో సహాయపడుతుంది. భోగ్ యొక్క ప్రభావం అభ్యాసి భావించినంత తీవ్రమైనది కాదు, చాలా ముద్రలు భోగ్ కోసం తమను తాము నెట్టాయి. వ్యవస్థను శుభ్రపరచడం అంటే ఈ విషయాలన్నింటినీ తొలగించడం.

మన తలంపును మరియు హృదయాన్ని వర్తింపజేయడం ద్వారా మనం ఏదైనా చేసినప్పుడు, మనం దాని యొక్క ఆధారాన్ని ఏర్పరుస్తాము, అవి భోగ్ (ప్రభావాలకు లోనయ్యే ప్రక్రియ) ప్రభావంతో కొట్టుకుపోయే వరకు విత్తన రూపంలో ఉంటాయి. భోగం కాబట్టి ఆవశ్యకమైనది మరియు అనివార్యమైనది.

మనం ఒక్క జన్మలో మాత్రమే ముక్తిని పొందవలసి ఉంటుంది కాబట్టి, కొందరిని భోగ్ (అనుభవం) చేసి, మిగిలినవాటిని వేయించుకోవడం ద్వారా అన్ని సంస్కారాలను వదిలించుకోవాలి. భోగ్ కోసం నిల్వ ఉన్న గత ప్రభావాలను తీసివేయడం చాలా శ్రమతో కూడుకున్న పని. రాజయోగం అభ్యాసం మరియు మంచి మార్గదర్శకత్వం కారణంగా దాదాపుగా భోగ్ తీసివేసిన స్థితిలో కనిపిస్తారు.

భోగ్ ప్రక్రియను నిద్రలో కూడా నిర్వహిస్తారు - ఆధ్యాత్మికతలో ముఖ్యమైన అవసరం - కలలో భోగ్ కోసం ఈ విషయాలను తీసుకురావడానికి మాస్టర్ అవసరం. భక్తి సాధన ద్వారా మాత్రమే మనల్ని మనం ఆవిష్కరించుకోవాలి. ఏది ఏమైనప్పటికీ, గురువు యొక్క మద్దతు సమక్షంలో ఎలా అసమర్థుడవుతాడు అనేది కొంత వింతగా మరియు అసహజంగా అనిపించవచ్చు. మాస్టర్ యొక్క మద్దతు ఉన్నప్పుడు భోగ్ అవసరం ఎలా తలెత్తదు అనేది అర్థం చేసుకోవడం చాలా కష్టం కాదు.

పురాకృతము యొక్క ఫలితములను అనుభవించుటయే కాక, మనము ప్రధానముగా చేరియున్న కేంద్రమునకు సంబంధించిన చిక్కులను విడదీయు మార్గమును అనుసరించుటే. భోగార్ద మీకేంద్రముల వద్ద మనము ఆగవలసిన కాలము కడు దీర్ఘము అగుటచే, పెక్కు సందర్భములలో కేవలము స్వయంకృషిచేత దీనిని అధిగమించుట అసాధ్యము. కొన్ని ప్రాథమికదశలలో ఇది వీలుకావచ్చును. అటుపై ఇది బహుదుష్కరమై పోవును. పూర్వము మహనీయులు కేవలము స్వయంకృషిచే ప్రయత్నించి జీవితాంతము తొలిదశయందో మలిదశయందో చిక్కువడియుండి, ఎన్నటికిని దానిని అధిగమించలేక పోయిరి. వాస్తవమేమనగా కొంత ఉన్నతమగు దశలయందు జారుడు స్థితి అనదగుస్థితిని ఎదుర్కొనవలసి యుండును. అచ్చట కొన్నివేళల కొద్దిగా పైకి పోగలిగినప్పటికిని మాటిమాటికి ఇట్లే వెంటనే మరల క్రిందికి జారిపోదుము. తత్ఫలితముగా అధిరోహణము అతి ప్రయాసాయుక్తము, దుష్కరము అగును.ఈ పరిస్థితులలో సమర్థుడగు గురుని బలమగు త్రోపు మాత్రమే సంభవించును. సుడిగుండమునుండి మనలను వెలికితీయగలదు. గురువు శక్తి సామర్థ్యములందు కొరవడియుండ కున్నచో తాను తన బలముతో శిష్యుని బంధమునుండి పైకి త్రోసి, అతనిని పై దశ యందుంచగలడు.

బిందువులకు మధ్యన ఉన్న స్థలములు అసంఖ్యాకములుగ ఉన్నాయి. మన యాత్రా మార్గంలో వాటి అన్నిటి గుండా వెళ్లవలసి వస్తుంది. ప్రతిభావంతుడైన సమర్థ గురువు సహాయంతో, యీ భోగ క్రమము చాలవరకు తగ్గుతుంది. ఈ స్థానాలలో అభ్యాసి ఉండవలసిన సమయం బాగా తగ్గింపబడి, దానివలన ఎక్కువ కాలము, శ్రమ వృథాకాదు. కాని గురుసహాయం ఉన్నప్పుడు "భోగము" ఎందువలన నిర్వీర్యము అవుతుందనేది కొంతవరకు విచిత్రంగాను, అసహజంగాను కనబడుతుంది. వాస్తవం ఏమిటంటే అభ్యాసి ఉంటున్న స్థానం యొక్క స్థితి అతడి చుట్టూ ఒక వల వలె ఏర్పడి అతడిని అందులో పూర్తిగా చిక్కుకొని ఉండేటట్టు చేస్తుంది. అతడు యింకా ఉన్నతంగా దానిని విచ్ఛిన్నం చేస్తేనే కానీ, కేవలం స్వప్రయత్నంతో వెళ్లడమనే ప్రశ్నే వుండదు. ఒక్కొక్కప్పుడు, కొంచెం ముందుకు వెళ్లవచ్చు. కానీ తిరిగి క్రిందికి

జారిపోవడం జరుగుతుంది. అనేక మంది ఋషులు యీ మధ్య స్థలాలను మొదట వున్న ఏవో కొన్నింటిని తప్ప, వాటిని యింతవరకు దాటలేకపోయినారని ప్రత్యక్ష పరిశీలన నిరూపిస్తోంది. తప్పించుకునే మార్గాన్ని కనుగొనలేక, వారు ఏదో ఒకదానిలో నిరవధికంగ తిరుగుతూ ఉన్నారు. బహుశః వారి గురువుకు ఆ మహోన్నత శక్తిని ప్రయోగించి మార్గాన్ని సుగమం చేయడానికి సరైన సామర్థ్యము, ప్రతిభ లేకుండడమే దానికి స్పష్టమైన కారణం. తమ స్వశక్తి మీద మాత్రమే ఆధారపడే వారు మొట్టమొదటి దశలోనో, రెండవ దశలోనో ఆగిపోతారు. గురు సహాయం ఉన్నప్పుడు “భోగము” యొక్క అవసరం ఎందుకు ఉత్పన్నం కాదో అర్థం చేసికోవడం ఏమంత కష్టం నిజానికి "భోగము” అంటే పూర్వ కర్మల ప్రారబ్ధాన్ని అనుభవించడమే కాదు; తాను చిక్కుకొని ఉన్న వల యొక్క ప్రభావాన్ని విచ్ఛిన్నం చేయడం కూడ. అది ఛేదించబడినప్పుడు మాత్రమే అభ్యాసి తరువాతి బిందువు వరకు వెళ్లగలడు. అది కూడ గురు సహాయంతో మాత్రమే సాధ్యమవుతుంది.

BHUMA భూమా

మధ్య ప్రాంత వైభవం యొక్క ఏడు వలయాలను దాటిన తర్వాత మరియు బ్రహ్మాంలో పూర్తిగా కలిసిపోయిన తర్వాత, భూమా, అంతిమ లేదా భగవంతుడు అతని సంపూర్ణ స్థితిలో ఉన్న వ్యక్తితో సన్నిహిత సంబంధాన్ని పొందుతాడు. అతను ఏమి లేదా ఎక్కడ ఉన్నాడు, అప్పుడు అతని అవగాహనకు మించినది.

భూమా ఏ స్థితిలో ఉన్నా, దాని చుట్టూ ఒక వలయం ఉంటుంది, అది మరింత అర్థమయ్యేలా చేయడానికి కాంతి లేదా శక్తి గోళం అని చెప్పవచ్చు మరియు దానిలో ఎవరూ ఉండడానికి అనుమతించదు.

తనని తాను కోల్పోయినప్పుడు వ్యక్తి జీవిత లక్ష్యమైన, వాస్తవముగా పొందదగిన శాశ్వత అస్తిత్వములోనికి ప్రవేశించును. ఆవ్యక్తిత్వమునకు పరాకాష్టయైన అంతిమ స్థితి-జీవరహితస్థితిగా పిలవబడుచున్నది.

బ్రహ్మగతి లేక మనమొక మార్పులేని స్థితిని అనుభవిస్తాము. దివ్యస్థితి అనగా అది. దానిని పూర్తి చేయడం అంటే మనము ప్రకాశము అనబడే దాని ఏడు వృత్తాలను దాటినామని అర్థం. తరువాత బ్రహ్మమునందు సంపూర్ణముగ లయమై సాధకుడు "భూమ" పరతత్వము లేక పరిపూర్ణస్థితిలో నున్న దైవముతో సన్నిహిత సంబంధాన్ని పొందుతాడు. అప్పుడు తానేమి అన్నది తాను ఎక్కడ ఉన్నాడనేది అతడు అర్థం చేసికోడానికి అతీతము.

BIPOLAR-BEING బైపోలార్-బీయింగ్, దిస్వభావం -జీవి

మానవుడు ద్విధృవప్రాణి (Bipolar Being). దాని ఒకకొన (మూలము) ఆధారానికి దగ్గరగా ఉంటుంది. మరొక కొన ప్రపంచం వైపు ఉంటుంది. ఏదో విధంగా వ్యక్తమౌతుంది. సృష్టికి కారణమైన ప్రకృతి శక్తుల చలనానికి కారణభూతమైన "క్షోభ" యొక్క ప్రతిబింబమే మానవ మనస్సు.

BIRTH RIGHT జన్మహక్కు

నా అభిప్రాయం ప్రకారము ప్రాచ్య పాశ్చాత్యుల నాగరికత యందలి భేదము స్వల్పము. మనము అంతర్దృష్టి నలవరచుకొనుటకు సాధనముగా పరమశ్రేష్ఠమగు చైతన్యమును మాత్రమే వినియోగించు చుండగా పాశ్చాత్యులు అట్టి ప్రయోజనమును సాధించుటకు తమ భౌతిక శక్తులను మాత్రమే ప్రయోగించి అట్టి దృష్టిని అలవరచు కొందురు. ఆధ్యాత్మికత కేవలము భారతీయుల సొంత ఆస్తి కాదు. కాని అది అందరియొక్క జన్మహక్కు.

BLESSINGS దీవెనలు

ముక్తిని పొందిన ఆత్మలు తరచుగ ఏ అభ్యాసిలోఅయితే వారికి కొంత కాంతి కనబడుతుందో అతడిని ఆశీర్వదించాలని ఉత్సాహపడుతారు. గురువుపై ప్రేమతో అభ్యాసి గాఢమైన పారవశ్యమైకంలో ఉన్నప్పుడు అది ముఖ్యంగా జరుగుతుంది. శ్రీలాలాజీ వారి రూపదర్శనం నిజమైనదే. ఆ తరువాత ఆ రూపం నా రూపంగ మారడం వారికి, నాకు మధ్య

ఆయన ఎటువంటి తేడాను వదలలేదని సూచిస్తుంది. అనేకమంది అభ్యాసీలలో అప్పుడప్పుడు అటువంటి అనుభవాలు కలుగుతూ వుంటాయి.

BLIND FAITHఅంధ విశ్వాసం

అంధ విశ్వాసం వలన ప్రయోజనాలు నష్టాలు రెండూ వున్నాయి. మనం ఎంచుకున్న గురువు (Guide, మార్గదర్శి) నిజంగా అత్యంత మహాసమర్థుడై యుండి, అత్యున్నతస్థాయిని పొందిన వాడైతే దీని విలువ అపారంగా వుంటుంది. కాని దురదృష్టవశాన్న కావలసిన ప్రమాణస్థాయి లేకుండా, తన పాండిత్య ప్రకర్షచే గాని, మహిమా ప్రదర్శనచే కాని మిమ్ములను ఆకట్టుకున్న వ్యక్తితో సంబంధాన్ని పెట్టుకుంటే, అతనిపై వున్న మీ అంధ విశ్వాసం మిమ్ములను పెడత్రోవ పట్టించి, ఆత్మ వంచనలకు దారి తీస్తుంది. ఆ సందర్భంలో అతడిని గ్రుడ్డిగా అనుసరించ పూనుకున్నారు కనుక, అతడి లోపాలు కూడ మీదృష్టికి కనపడవు. దాని ఫలితంగా మీరు లక్ష్యాన్ని పొందజాలరు. అందుచే ఎవరిపైన అయినా విశ్వాసం వుంచే ముందు ప్రతి ఒక్కరు రెండు మూడు సార్లు ఆలోచించడం అవసరం.

BLISS ఆనందం

మరణానంతరం నిత్యానందాన్ని సాధించడమే జీవిత లక్ష్యం అనే అంశాన్ని దాదాపు అందరూ అంగీకరిస్తారు. ఇందుకోసం వారు సద్గుణం, త్యాగం, భక్తి వంటి జీవితం కావాలని పట్టుబడతారు, ఇది వారికి స్వర్గం లేదా మోక్షం లేదా శాంతి యొక్క శాశ్వత ఆనందాన్ని అందిస్తుంది. కానీ సమస్య అంతానికి కాదు. ఇది చాలా వరకు కొనసాగుతుంది.

సాధారణంగా అభ్యాసీలు ఆనందస్థితిని గురించి పవిత్ర మత గ్రంథాలలో చదివి దాన్ని మాత్రమే పరిగణనలోకి తీసికొని అదెంతో గొప్పదనే భావంతో చూడ్డం ప్రారంభిస్తారు. నిస్సందేహంగా అదెంతో ఆహ్లాదకరమైనది; కాని అది ఏవిధంగాను మన గమ్యం కాదు.

అందరు అభ్యాసీలు "ఆనందం" నుండి, “ఆనందరహితం” నుండి కూడ విముక్తులు కావాలని నేను కోరుకుంటాను. అందుకోసమే ప్రార్థన. నా ప్రాణాహుతి ప్రభావాన్ని శ్రద్ధగా

పరిశీలిస్తే, ఆనందపు ఆకర్షణ ప్రభావం అది ఎంత స్వల్పంగా ఉన్నప్పటికి అతడు దాన్ని గమనించడం జరుగుతుంది. దానికి కారణం అభ్యాసీలకు యిష్టం ఉన్నా, లేకపోయినా సరే ఈశ్వర ప్రాప్తి యదార్థసారాన్ని వారిలో ప్రవేశ పెట్టాలని నాకోరిక. అభ్యాసికి విసుగు కలుగకుండా ఉండటానికి నేను అప్పుడప్పుడు తేలికైన ఆనందాన్ని స్వల్ప మోతాదులో యిస్తూంటాను. ఈ సందర్భంగా నేనొక సంఘటన గురించి చెబుతాను. ఒకసారి నా గురువర్యులను నాకప్పుడు ఉన్న ఆధ్యాత్మిక స్థితిని గురించి అడగడం జరిగింది. "ఎంతో గొప్పగా చెప్పుకునే ఆనంద స్థితి యిదేనా? ఇందు కోసమేనా ఎంతో కాలంగా నాయందు ప్రేమతో మీరు అంతగా శ్రమించారు?" అని అడిగాను. "ఇప్పుడు నువ్వున్న యీ స్థితి, రుచి హీనంగ ఉండవచ్చు; దాన్ని నీ నుండి వెనక్కు ఉపసంహరించుకుంటే ఏం జరుగుతుంది?" అని ఆయన చిరునవ్వుతో అడిగారు. ఆ స్థితిని తీసివేయడం కన్న మరణాన్నే యిష్టపడతానని నేను వెంటనే చెప్పాను. ఈ ప్రస్తుత స్థితిని పొందక ముందు నాకిష్టం వచ్చినప్పుడు నేను ఆనంద స్థితికి తిరిగి వస్తుండే వాడిని. కాని యిప్పుడు నేనున్న యీరుచిహీనమైన "ఆనందరహిత" స్థితి నుండి దిగి ఒక్క క్షణం కూడ "ఆనంద స్థితికి" రావడానికి యిష్టపడను.

ధార్మిక సాహిత్యంలో తలలు పండిన వారు లేదా ఇప్పటికే "ఆనంద రహిత" స్థిలో ఉన్నవారు మాత్రమే నా వివరణను ఆమోదిస్తారు. కాని దీన్ని విశ్లేషించకోరే వ్యక్తి ఇది ఒక మోహోన్నత మానసిక స్థితి అనే నిర్ణయానికి వస్తాడు. అదెప్పుడూ తన గమనం సునిశితమైన మార్గంలో ఉండాలని కోరుతుంది. ఆత్మకు యిష్ట అయిష్టాల ప్రశ్నే ఉండదు. అది యథాతథంగానే ఉంటుంది. అత్యున్నత ప్రగతి స్థితిలో వ్యక్తిగత మనస్సు మహోన్నతమైన కార్యానికి ఒక సాధనంగ అవుతుంది.

నిజమైన పరమానందంలో ఆనందం లేదు. ఆనందానుభూతి ఉన్నంత కాలం అందులో మాయ ఇమిడి ఉంటుంది.

BLUNDERS తప్పులు

ఒక నిర్దిష్ట మైన రూపానికి లేదా ఆచరణకు మనం కట్టుబడి ఉంటే, దాని నిజమైన ప్రాముఖ్యత మరియు అంతిమ విధానం గురించి స్పష్టమైన అవగాహన లేకుండా, బహుశా మనం అతి పెద్ద తప్పుకు పాల్పడతాం.

ఒక మనిషి ఏ రూపంలో తనను ఆరాధిస్తాడో అదే రూపంలో ఆయన ఆయన్ని పొందారని గీత చెబుతోంది. కానీ సాధారణ సమస్య ఏమిటంటే, ప్రజలు (వాస్తవ) నిజరూపంలోనూ ఆయన్ని ఆరాధించరు, బదులుగా వారు కేవలం రూపాన్ని మాత్రమే ఆరాధిస్తారు, తద్వారా మూలంలో ఉన్న వాస్తవం పూర్తిగా అదృశ్యమవుతుంది. ఇది నిజంగా గొప్ప తప్పు.

నేను దీర్ఘకాలం జీవించాలనే మార్గంలో నా సోదరులకు సహాయం చేయాలా వద్దా అని నేను చెప్పలేను, కానీ ఇది చాలా ఖచ్చితంగా ఉంది, ఎవరైనా తన అంతిమ ప్రయోజనం కోసం ఏమీ చేయకుండా తన సమయాన్ని వృధా చేసుకుంటే అది గొప్ప తప్పు అవుతుంది.

BODIES. శరీరాలు

మానవ నిర్మాణము కూడ విశ్వనిర్మాణమును పోలియున్నది. ఏ విధముగా ఈ ఘనరూపమగు బాహ్య విశ్వము వెనుక అసంఖ్యాకములగు సూక్ష్మాతి సూక్ష్మ రూపములగు విశ్వములున్నవో అట్లే మానవుని యీ స్థూల భౌతిక రూపము వెనుక అసంఖ్యాకములగు సూక్ష్మాతి సూక్ష్మములగు రూపములు కలవు. అన్నింటికంటెను వెలుపలనున్న రూపము ఈ స్థూల శరీరము, దాని వెనుక సూక్ష్మశరీరమును, కారణశరీరమును ఉన్నవి. ఈ మూడు బాహ్య రూపములకు తోడు లెక్కలేనన్ని ఇతర రూపములు కలవు. అవియెంత సూక్ష్మ రూపములైనవనగా వాటిని విజ్ఞులు శరీరములు అని అనకుండా ఆత్మను చుట్టియున్న సన్నని పొరలు అందురు. లెక్కకు మిక్కుటముగా వున్న వీటి కొక్కొక్క దానికి పేరు పెట్టుట నిజముగా బహుదుర్ఘటము, అతి సూక్ష్మమైనదానినుండి అతి స్థూలమైనదాని వరకుగల లెక్కలేనన్ని యీ

రూపములలో మానవుడు విశ్వమునకు లేదా అన్నింటికన్నను బయటనున్న పరిధినుండి అన్నింటికన్న మధ్యస్థమగు కేంద్రము లేక పూజ్యమువరకుగల సంపూర్ణవృత్తముతో పోల్చబడిన సమస్త భగవత్సృష్టికి ఒక యథార్థమైన ప్రతిరూపముగా ఈ భౌతిక ప్రపంచమున వెలుగొందుచున్నాడు. మానవుని ఉనికికి చెందిన కేంద్రము లేక పూజ్యమును భగవత్సృష్టికి చెందిన కేంద్రము, పూజ్యమును యథార్థముగా నొకటే. భగవత్ప్రాప్తి అనగా ఆత్మప్రాప్తియే. సమస్త విశ్వమును ఒకేబిందువు, పూజ్యమునుండి పరిణామ క్రమమున ఏర్పడినది. అట్లే మానవుని ఉనికికూడ అదే బిందువునుండి వృద్ధి చెందినది.

BODY శరీరము

ఎక్కువమంది ప్రజలు తమ శరీరమును తప్ప మరియేమియు తెలిసికొనరు. వారి ఆలోచనలన్నియు దానిపైనే కేంద్రీకరించి యుండును. శరీరమొక్కటి మాత్రమే కాపాడుకొనదగినదిగా వారు భావింతురు. వారికదే సమస్తము. వారి శరీరము నశించుట వారికిష్టముండదు. రోగగ్రస్థము కాగానే వైద్యుల చుట్టూ మూగుదురు. శరీరరక్షణమే వారి సర్వస్వముగా భావించెదరు. వారిలో ఊగులాడుచున్న ఈ భావములనుండి వారు స్వతంత్రము కాగోరరు. యజమానియైన శరీరమునకే వారు సేవ చేయుచున్నట్లుందురు. వారి దృష్టిలో ఆత్మకు విలువలేదు. వారికది అప్రధానమైన విషయము. పైగా వారికి తీరిక సమయముండదు. వారి శరీరము చుట్టూ ఎన్ని వృత్తముల నేర్పరచుకొనిరో! అసలు శరీరమే స్థూలమైనది. దానిపై పదే పదే సుత్తిదెబ్బలు కొట్టి దానినింకనూ ఘనీభవింపజేసిరి. వారి భావములిప్పుడెక్కడ వుండును? శరీరము పైనా? లేక లోపలనా? ఒకానొక విషయమును నొక్కి చెప్పునప్పుడు యిదివరలో దానిని గురించి ఏర్పరచుకొన్న భావములకు అనుగుణముగా అభిప్రాయములు దుముకుచూ జ్ఞప్తికి వచ్చును. అది శరీరము గురించి కృషి చేయు భావము. అంటే యిప్పుడు శరీరమునకై కృషి చేయుచున్నావు. అట్టి శరీరముతో బంధము కలిగి దానినింకనూ స్థూలతరము చేయుదువు. సహజముగా స్థూలశరీరము నుంచి (తాకి) వచ్చిన భావములునూ స్థూలములే అగును. ఏదోవిధమగు శరీరసంబంధ భావములుండుటచే అంతర్గతముగా కొంత

స్థాల్యము కలదు. పరస్పర స్థాల్యసంబంధము కలిగి అవి శరీరములోనే ఏకీభవించినవి. ఇప్పుడు నీవు లోపల అక్షము కలిగి, ధ్రువములు గల ఒక ఘనగోళమువలె నిర్వచింపబడదగి యుందువు.

మానవ శరీరం రూపంలో మనిషి యొక్క ఈ బాహ్య విస్తరణకు మనస్సు కేంద్రంగా ఉంది మరియు శరీరం యొక్క మాధ్యమం ద్వారా ప్రదర్శించబడే ప్రతిదీ కేంద్రం, మనస్సు నుండి ముందుకు సాగుతుంది. కొందరు తమను తాము ఒక విధమైన (అంగడి) వచ్చి పోయే విధంగా, చేసుకుంటారు, మరికొందరు బాటసారులందరినీ చేర్చుకోవడానికి హృదయాలను కారవాన్‌సరాయిగా మార్చుకుంటారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు తన శరీరాన్ని వదులుకోవాలని ఖచ్చితంగా అనుకుంటారు, ఇప్పటికీ అతను దాని కోసం పరిమితులకు మించి అంకితభావంతో ఉంటాడు మరియు తరచుగా అవసరమైన ఇతర వస్తువుల ఖర్చుతో ఉంటాడు. దానిని పూర్తిగా నిర్లక్ష్యం చేయమని మిమ్మల్ని ప్రేరేపించడం నా ఉద్దేశ్యం కాదు, ఎందుకంటే అది కూడా మహాపాపం. నా ఉద్దేశ్యం ఏమిటంటే, శరీరానికి తగిన జాగ్రత్తలు మరియు సరైన పోషణ తప్పనిసరిగా చూడబడాలి, కానీ న్యాయమైన అవసరానికి అనుగుణంగా మరియు తప్పనిసరిగా, అది భగవంతుడు మరియు స్వీయ మరియు ఇతరుల పట్ల తన కర్తవ్యాన్ని పూర్తిగా నిర్వర్తించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

మానవ శరీరం ఆత్మ నివాసం. ఆహ్లాదకరమైన లేదా అసహ్యకరమైన అన్ని విషయాలు ఉన్నాయి, అన్ని సమయాల్లో మన ప్రయోజనాన్ని అందిస్తాయి. చివర్లో మన ప్రయోజనం కోసం వాటిని సరైన క్రమంలో ఉంచుకోవాల్సింది మనమే. వాస్తవానికి, వాటి వినియోగం మరియు ఏర్పాటులోని క్రమరాహిత్యం ఇబ్బందులను సృష్టిస్తుంది, దానిలోని విషయం కాదు. బాధల సంగతి కూడా అంతే. వాటిని సరిగ్గా నిర్వహించినట్లయితే అవి మనకు ప్రయోజనకరంగా ఉంటాయి మరియు తప్పుగా ఉపయోగించినట్లయితే మన ఉనికికి హానికరం.

మనిషికి శరీరంతోపాటు ఆత్మ కూడా ఉంది. రెండూ మనిషి ఉనికికి ముఖ్యమైన లక్షణాలు. ఆత్మ యొక్క అభివ్యక్తి దాని పునాది, శరీరం లేకుండా ఎప్పటికీ సాధ్యం కాదు.

రెండింటికీ వాటి స్వంత ప్రాముఖ్యత ఉంది, మరియు మనిషి ఈ రెండింటినీ తగిన విధంగా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంది. శరీరానికి సరైన నిర్వహణ అవసరం, మరియు ఆత్మకు మూలం గురించి సరైన అవగాహన అవసరం. సహజంగా అనారోగ్యం సమయంలో శరీరం యొక్క అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి, కానీ అదే సమయంలో అతను ఇతర దశను కూడా నిర్లక్ష్యం చేయకూడదు.

BONDAGE బంధం

మార్పులేని స్థితి ఎప్పుడూ ఉంటుంది; కానీ మనం మార్చదగిన వాటితో అనుసంధానించబడి ఉన్నాము మరియు మనం దానిపై ఆసక్తి చూపుతాము లేదా తిరస్కరించాము; మరియు ఈ రెండూ బంధానికి (వలయము) లింకులు. మనం జీవితాన్ని గడపాలంటే వీటన్నింటికంటే పైకి ఎదగాలి. మన పద్ధతిని మనం ఆసక్తితో ఆచరిస్తే ఈ ఫలితాలు వస్తాయి.

BONES AND ASHES ఎముకలు మరియు బూడిద

ప్రపంచవ్యాప్తంగా అపారమైన రక్తపాతం జరగాలి మరియు వివిధ కారణాల వల్ల ప్రాణనష్టం జరగడం వల్ల ప్రపంచ జనాభా గణనీయంగా తగ్గుతుంది. రాబోయే ప్రపంచం యొక్క కొత్త నిర్మాణం ఎముకలు మరియు బూడిదపై నిలుస్తుంది. ఆధ్యాత్మికత ఆధారంగా ఒక రకమైన నాగరికత భారతదేశంలో పుట్టుకొస్తుంది మరియు అది కాలక్రమేణా ప్రపంచ నాగరికతగా మారుతుంది. ఆధ్యాత్మికత మూలంగా లేకుండా ఏ దేశం లేదా దేశం మనుగడ సాగించదు మరియు తన ప్రతి అస్తిత్వాన్ని కాపాడుకోవాలనుకుంటే చాలా దేశం త్వరగా లేదా తరువాత అదే విధానాన్ని అవలంబించాలి.

BOOKS పుస్తకాలు

ఆధ్యాత్మిక విషయములపై ధారాళముగ ఉపన్యసించుటకు, వాగ్వివాదములందు గెలుపొందుటకు వలయు విషయ పరిజ్ఞానము సముపార్జించుటకు (పుస్తకములు) అవి

సాయపడవచ్చునేమో కాని వాటి ద్వారా ప్రత్యక్ష ఆధ్యాత్మికానుభవము అసాధ్యము. పుస్తకములద్వారా గడించిన జ్ఞానముపై ఆధారపడిచేయు యోగ సాధనలు చెడుత్రోవను పట్టించునవే కాక మన ఆధ్యాత్మిక పురోగతికి ప్రమాదకరములు కూడా. సమర్థుడగు మార్గదర్శకుని సహాయమే మనలను గమ్యమునకు చేర్చగలదు. ఒకసారి అధ్యాత్మికతపై పదునెనిమిది గ్రంథములు రచించినట్టి మౌలానా రూమి అను ప్రఖ్యాత పర్షియను కవి ఒక మహనీయుని వద్దకు ఆధ్యాత్మిక శిక్షణ కోరి వెళ్లెనట. ఆ మహనీయుడు అతనికి తననుండి అనుభవజ్ఞానసాధన కావలసియున్నచో అతని గ్రంథముల నన్నింటిని నదిలో పారవైచిరావలెనని ఆదేశించెను. అది అతని జీవితమంతయూ పడిన పరిశ్రమకు తిలోదకములిచ్చుట యగుటచే దానికి అతడు ఇష్టపడలేదు. అతడు ఆ కోరికతో మహాత్ముని అనేక పర్యాయములు ఆశ్రయించెను గాని అదే సమాధానము పొందెను. గత్యంతరములేక చివరకు అతడు మహాత్ముని ఆదేశమునకు తన రచనలనన్నింటిని తలవంచి, నీటిపాలు కావించి, ఆతని శిష్యుడయ్యెను. ప్రత్యక్ష జ్ఞానానుభూతిని సాధనానంతరముననే పొందనగును. అందుకు విషయ పరిజ్ఞానము, పాండిత్య ప్రకర్షయు నిరర్థకములు.

గ్రంథాలనుండి పొందే మార్గదర్శకత్వం ఏమంత లాభదాయకం కాదు. అది తరచు తప్పుదారి పట్టించి, అప్పుడప్పుడు ప్రమాదకరంగ కూడ పరిణమిస్తుంది. గ్రంథాలలో నిర్దేశించిన పద్ధతులు బాహ్య విషయాలను మాత్రమే స్పృశిస్తూ తరచు తికమక పెడతాయి. మందుల పేర్లను వాటి గుణగణాలను గ్రంథాలలో చదివినంత మాత్రాన ఒక వ్యక్తి ఎన్నటికి సరైన వైద్యుడు కాలేడు. అదే విధంగా ఒక వ్యక్తి దైవం, ఆత్మ మొదలైన వాటి గురించి, మార్గమున గల వివిధ ఆధ్యాత్మిక స్థితులను గురించి బాహ్య భౌతిక పరిజ్ఞానాన్ని సంపాదించినంత మాత్రమున లక్ష్యాన్ని పొందినానని ఎన్నటికీ చెప్పుకోలేడు. మామిడిపండు రుచిని పూర్తిగా గ్రహించడం కేవలం పుస్తకాలలో దానిని గురించిన వర్ణనను చదివినంత మాత్రాన సాధ్యం కాదు. వంటకం యొక్క రుచికి నిదర్శనం దానిని తినడంలోనే ఉంది అనే సామెత అందరికీ తెలిసినదే.

నేను గ్రంథాలను వేటినీ చదవలేదని బాహాటంగా ఒప్పుకుంటాను. అవి ప్రయోజనకరమైనవని నేనెన్నడూ భావించలేదు. నా లక్ష్యం సత్ తత్వమే, అదొక్కటే పొందదగినదని నేను భావించాను. గ్రంథపఠనాన్ని పండితులకే వదిలేసాను. శంకరాచార్యుల వారు గాని, రామానుజాచార్యుల వారు గాని, ఇతరులు గాని వారి స్వీయానుభవం గురించి ఏమి చెప్పినప్పటికి, నేను చెప్పేదీ వ్రాసేదీ అంతా శాశ్వత సత్యప్రాప్తి మార్గంలో నా స్వానుభవాన్ని ఆధారంగా చేసికొని మాత్రమే. నేనిప్పుడు కూడ తప్పక అప్పుడప్పుడు చదువుతుంటాను. కాని అది కాలక్షేపం కొరకు మాత్రమే.

అభిప్రాయాలను సులభంగా వ్యక్తం చేయుటకు, వాటిని సాధ్యమైనంత ఎక్కువగా జ్ఞాపకముంచుకొనుటకు ప్రయత్నిస్తాను. శంకరాచార్యుల వారి వివేక చూడామణిలో నేను చదివిన అటువంటి విషయం ఒకటి నాకు జ్ఞాపకముంది.

"శాశ్వత సత్యప్రాప్తికి గ్రంథములు మనకు సహాయపడవు; మరియు శాశ్వత సత్యప్రాప్తిని పొందినప్పుడు గ్రంథములు నిరుపయోగములు అవుతాయి." అది చదవడం, రాయడం వల్ల ప్రయోజనం లేదు. విశ్వాసం, భక్తి, ఆత్మవిశ్వాసం ఉన్న (ప్రయోజనం) అభివృద్ధి పొందుతాడు

"రాజయోగము" వంటి సాధికారికమైన గ్రంథాలను మనము చదువము. ఇది మన దయనీయస్థితి. తప్పుడు పద్ధతులను అనుసరించడం ద్వారా పేరుకుపోయిన ఇతరములన్నీ తొలగిపోయినప్పుడే రాజయోగము ప్రవేశిస్తుంది.

నిజానికి జ్ఞానము అంటే ఏమిటి? మరియూ దానిని సాధించే మార్గములోని వివిధ స్థాయిలలో అది ఏ యే స్థితులలో వుంటుంది? అనే విషయమును ప్రజలకు తెలియజెప్పాలనే ఉద్దేశ్యముతో మాత్రమే {Towards Infinity} ఈ పుస్తకమును వ్రాయడమైనది. మన ప్రాచీన గ్రంథములలో ఈ జ్ఞానమును గురించి చాలా చెప్పబడి వుందనే విషయము నిజమే కాని, దురదృష్టవశాత్తు తరువాతి కాలపు (బూటకపు) వ్యాఖ్యాతలు తాము తప్పుగా అర్థంచేసుకొనుట వలన, దీని అసలు భావము పూర్తిగా మృగ్యమై పోవు విధముగా తప్పుడు వ్యాఖ్యలు చేసినారు.

నేను ఈ పుస్తకము వ్రాయుటలోని ఉద్దేశ్యము ఎవరినీ ఆక్షేపించుట కాదు. ప్రకృతి ఆదేశం మేరకు మొత్తం ప్రపంచమును పూర్తిగా పరివర్తనము చెందించే కార్యక్రమంలో పరతత్వమునందు స్థిరముగా నిలబడగల అర్హత సంపాదించుటకు, యీ 'జ్ఞానుల'మని భ్రమపడే వారు అహంకార, ఆడంబరములు తొలగించుకొనుటకు ఉపయోగపడుతుందనే ఆకాంక్షతో మాత్రమే వ్రాయబడినది. కాలం తప్పకుండా పరిస్థితులను సంస్కరిస్తుంది. కాని ఈ కార్యక్రమములో మనతోబాటు వీరు కూడా భాగం పంచుకొని సహకరిస్తే మరింత బాగుంటుంది.

BOON వరం

సంక్షిప్తంగా, ప్రతి ఒక్కరూ కోరుకునే శాంతి ప్రశాంతత స్థానంలో నా అభ్యాసాల కాలం బాధాకరమైన అశాంతితో గడిచిపోయింది. కానీ అది ప్రత్యేకంగా నాది మాత్రమే మరియు నా తోటి సహచరులు ఎవరూ దానిలో కనీసం పాల్గొనలేదు. నా హృదయంలో దాని కోసం ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది. నాకు 'శాంతి' ప్రసాదించటానికి నేను నా గురువును ప్రేరేపించాను అని చూపించడానికి నా పేరుకు వ్యతిరేకంగా ఒక నల్ల మచ్చ నుండి నేను రక్షించబడ్డాను . నాకు ఏదైనా వరం లభించినా, దానికి నేను నా గురువుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

నాకు బాధలు మరియు కష్టాల గురించి నా స్వంత అనుభవం ఉంది మరియు వాటి గురించి బాగా ఆలోచించిన తర్వాత నేను ఇప్పుడు సంస్కారాల ప్రభావాల నుండి విముక్తికి సహాయపడే ముసుగులో ప్రకృతి యొక్క వరం, బాధలు మరియు వ్యాధి అని నిర్ధారణకు వచ్చాను. వాటి అవశేషాల నుండి తొలగించబడినప్పుడు, ఆధ్యాత్మిక పురోగతి నిరాటంకంగా కొనసాగుతుంది, ఒకరి మనస్సు లోపలికి దాని వైపు మొగ్గు చూపుతుంది.

కొన్ని అసాధారణమైన సందర్భాల్లో, గురువు పనిని చేపట్టవలసి ఉంటుంది, దీని కోసం అతను సాధారణ క్రమశిక్షణ నియమాలకు విరుద్ధంగా వెళ్ళవలసి ఉంటుంది. కానీ వారిలో ఎవరైనా తద్వారా అధోకరణంలో పడిపోయారని దీని అర్థం కాదు. మీరందరూ కాలుష్యం మరియు అపవిత్రత లేని మార్గంలో వెళ్లాలని నేను కోరుకుంటున్నాను, అయితే నా మార్గం, అదృష్టం కొద్దీ, ధూళి మరియు విశ్వాసం ద్వారా ఉంది, ఇక్కడ రక్షించే అత్యున్నత దైవిక శక్తి

లేకపోతే ఎవరైనా సులభంగా వికారం అభివృద్ధి చెందుతారు. నా ప్రపంచం అలాంటిదే, నేను ఎక్కడ ఉండబోతున్నానో, చాలా విచారకరంగాను, శాంతి లేదు, మరోవైపు, మీరందరూ శాంతితో ఉండాలని కోరుకుంటున్నాను. క్లుప్తంగా చెప్పాలంటే ఇది నా కోసం నేను నిల్వ చేసుకున్నది - అద్దెకు తీసుకున్న హృదయంతో, మురికి కాలువలను మాత్రమే చూస్తున్నాను. నేను ఈ స్థితిలో చాలా మునిగిపోయాను, నేను బయటపడటం చాలా కష్టం. మరో మాటలో చెప్పాలంటే, ఇది నా జీవితంలో ప్రధాన వస్తువుగా మారింది. నా గురువు, ఒకసారి నా పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ, ఒక వ్యక్తి ఎంత ఎత్తుకు వెళ్తే అంత గొప్పతనం అతని దృష్టిలో ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ ఇది అన్ని తరువాత, యుగాలలో కూడా చాలా అరుదుగా మనిషికి ప్రసాదించబడిన గొప్ప వరం.

కష్టాలను సాధారణంగా అసహ్యకరమైనవిగా పరిగణిస్తారు, అయితే కష్టాలను స్వచ్ఛందంగా ఎదుర్కొన్న ఋషులు ఉన్నారు, వాటిని వరమని భావించి, వాటి కోసం తరచుగా దేవుణ్ణి ప్రార్థించారు.

"ఒకప్పుడు, నా సహచరులు ఎవరూ అభివృద్ధి చెందకూడదని నేను ఆత్రుతగా ఉన్నాను, వారు గతకాలపు సాధువుల పాదధూళిగా ఉండటానికి అర్హులు కానప్పటికీ, వారు కనీసం నా వినయానికి కళంకం కాకూడదు. గొప్ప సాధువుల ఆశీర్వాదాల కారణంగా దేవునికి కృతజ్ఞతలు చెప్పండి, అటువంటి లక్షణాలు వారు దైవిక ఆశీర్వాదాలను ఆస్వాదిస్తున్నారని ఇప్పుడు రుజువులో ఉన్నాయి ,మీరు కూడా వారిలో ఒకరు కావచ్చు. ఇదంతా సాధువుల బహుమానం, కానీ ఈ వరం బాహుబలం వల్ల కాదు, వరప్రసాదమైన భగవంతుడు ప్రసాదించినంత వరకు పొందలేము

BOUND నిర్బంధములో పెట్టు

ఆధ్యాత్మిక శిక్షణను యిస్తామని చెప్పుకునే ఒక సంస్థ మన దేశంలో ఈ ప్రాంతాన ఉంది. దానిని అనుసరించే సభ్యులు హెచ్చు సంఖ్యలో ఉన్నారు. దానిలో చేరిన వారు దానిని విడిచి బయటకు వెళ్ళరు. నాకు వ్యక్తిగతంగా తెలిసిన వారిలో కొందరు దానిపై ఎంతో విరక్తి, అసహ్యము చెందినప్పటికి కూడ, విడిచి వెళ్ళలేదు. వారు ఆకర్షణలు చూపి, ఆశలు కలిగించడమే కాక,

భయపెట్టి బెదిరించడం వలన కూడ అభ్యాసీలను గట్టిగా కట్టిపడవేసే ఆధ్యాత్మిక వ్యతిరేక విధానాలను అవలంబించారని నేనే తెలుసుకున్నాను. వారి అంతరస్థితిని పరిశీలించినప్పుడు వారిలో ఒక్కరు కూడ ఆధ్యాత్మికంగా సాధించింది ఏదీ లేకపోవడమేకాక, ఏదో భౌతికశక్తిచే బంధింపబడినట్లు తెలుసుకున్నాను.

BOUNDEN DUTY కర్తవ్యం

మన జీవిత లక్ష్యాన్ని సాకారం చేసుకోవడం అనేది మన విధి. కాబట్టి, శాంతి, ఇతర విషయాలకు సంబంధించిన విషయాలను ద్వితీయాశ్వాసంగా పరిగణించాలి.

BOW AND ARROW విల్లు మరియు బాణం

నేను నిన్ను ఆధ్యాత్మిక జీవితంలోకి తీసుకురావలసి ఉందనడం సరైనది కాదు. ఎందువలనంటే తీసుకురావడమనే ప్రశ్నే లేదు. మనం సత్తత్వములో స్థిరపడడం మాత్రమే చేయవలసి ఉంది. ఇప్పటికే నీ సంకల్పం నీకు అభ్యాసంలో సహాయపడుతున్నందుకు భగవంతునికి ధన్యవాదములు తెలుపుకోవాలి. నిన్ను ఆధ్యాత్మిక పథంలో నిలిపి ఉంచడానికి కావలసిన సామాగ్రిని నీవు యిప్పుడు నిశ్చయంగ సేకరించి ఉన్నావు. వేరు మాటలలో నీవు లక్ష్యాన్ని నీ దృష్టిలోకి తీసుకున్నావని చెప్పవచ్చు. ఇప్పుడు లక్ష్యన్ని గురి చూసి బాణాన్ని వేయడం మాత్రమే చేయాలి. సంకల్పం బాణంగాను, హృదయం విల్లుగాను అవుతుంది. కాని అదే సమయంలో అందుకు శక్తిని ప్రయోగించడం అవసరమవుతుంది. నీవు యిప్పుడు గమ్యాన్ని, మార్గదర్శిని కూడ తెలుసుకున్నావు.

BRAHMAGATI బ్రహ్మ గతి

మానసిక వృత్తులు ప్రకారం శూన్యము కావింపబడినప్పుడు లేక అభావములైనప్పుడు లేక వేరు మాటలలో ఒక అతీత స్థితిని పొందినప్పుడు, అప్పుడది బ్రహ్మగతి యొక్క నిమ్నరకమైన స్థితి అవుతుంది. దీనిని పొందినప్పుడు తెర ఛేదించబడి మనం దానికి

అతీతమైన తరువాతి అంతర్ వలయాన్ని ప్రవేశిస్తాము. అప్పుడు మన దృష్టి ఈ విధంగా అంతర్గతంగా మళ్ళి పురోగమిస్తాము.

ఆక్సిపిటల్ ప్రాముఖ్యత వైపు మన కవాతు సమయంలో మనం వారి స్వంత ప్రత్యేక స్థితిని కలిగి ఉన్న వివిధ కేంద్రాలను దాటాలి. ఆక్సిపిటల్ ప్రాముఖ్యత వద్ద మనం మార్పు తక్కువ స్థితిని అనుభవించడం ప్రారంభిస్తాము, అంటే బ్రహ్మగతి లేదా దైవిక స్థితి, దాని పూర్తి అంటే మనం కాంతి అని పిలువబడే ఏడు వలయాలను దాటాము.

BRAHMALOKA బ్రహ్మ లోక

పాపాత్ములకు నరకం; అజ్ఞానులకు స్వర్గం; అమాయకులకు బ్రహ్మలోకం ఉన్నాయి. కాని విజ్ఞులకు, పండితులకు వారు స్వయంగా నిర్మించుకున్న కృత్రిమ స్వర్గం ఉంది; దుర్బలులకు ఈ అశాశ్వత ప్రపంచం ఉంది. ఈ దుర్బలులు ఎవరై ఉంటారు? వారు స్వశక్తిపై ఆధారపడని వారు, ఆత్మ విశ్వాసం లేని వారు మాత్రమే.

పై విభాగాలు సరైనవని అనుకుంటాను. నేను దీన్ని వివరిస్తే, అనేక పుటలు కావలసివస్తుంది. అందుచేతనే యీ వివరణను మీకే వదిలేస్తున్నాను

BRAHMAN బ్రహ్మ

జీవముకు చలనం ఉండడం వలన అది సృష్టికర్త అయిన బ్రహ్మమును గుర్తెరిగి ఉంటుంది. ఆ విధంగ “జీవము” అనే మాటలో చలన శక్తి భావము, సంకల్ప శక్తి భావము కూడ ఉన్నాయి. జీవములో ఆ రెండూ సమానాంతరంగ ఉంటాయి. ఆ విధంగ "బ్రహ్మము”, “జీవము”ల రెండింటి చర్య యించుమించు సమానం. బ్రహ్మము ఈ విశ్వమంతటా వ్యాపించి ఉండగా, జీవము తన స్వీయ సంకుచిత పరిధి పరిమితమై ఉంటుంది. ఇదే యీ రెండింటికి గల భేదము. ఈ విషయంలో ఒక వ్యక్తి జీవుడికి ఉన్నట్లే బ్రహ్మముకి కూడా దాని స్వంత బంధం ఉందని చెప్పవచ్చు, బహుశా జీవ బంధం బ్రహ్మముతో పోలిస్తే మందంగా మరియు స్థూలంగా ఉంటుంది. ఇద్దరికీ పరిమితులున్నాయి. ఇది బ్రహ్మం యొక్క ఖచ్చితమైన భావన గురించి.

ఇప్పుడు మన జీవిలో చలనం మరియు ప్రకంపనల ఉనికి బ్రహ్మాంతో మన సంబంధాన్ని ఏర్పరుస్తుంది, అయితే ఆ విషయమే మనకు చిక్కుగా మారుతుంది.

BRAHMAGATI బ్రహ్మగతి

ఈ విధంగా వృత్తులు శూన్యమైనప్పుడు లేదా ప్రతికూలంగా మారినప్పుడు లేదా మరో మాటలో చెప్పాలంటే, అతీంద్రియ స్థితిని పొందినప్పుడు, అది బ్రహ్మగతి యొక్క తక్కువ స్థాయి స్థితి. ఇది సాధించినప్పుడు, ముసుగు తొలగిపోతుంది, మనం దానికి ఆవల ఉన్న తదుపరి అంతర్గత గోళంలోకి ప్రవేశిస్తాము. అప్పుడు మన దృష్టి లోపలికి మళ్లించబడుతుంది మనం దాని వైపుకు స్వీయతను వెతుకుతూ ముందుకు వెళ్తాము.

BRAHMANDA MANDAL బ్రహ్మాండ మండలం

పిండ్-దేశ్ గుండా వెళుతున్న వ్యక్తి. బ్రహ్మాండ మండలంలోకి అడుగుపెట్టిన పునర్జన్మ కోసం ఈ భూమికి తిరిగి రాడు.

(సూపర్-మెటీరియల్ గోళం లేదా) బ్రహ్మాండ మండలం ఆరవ గ్రంథి నుండి ప్రారంభమవుతుంది. అనుభవాల రూపం ఇప్పుడు మార్చబడింది మరియు పదార్థం యొక్క ప్రభావం గణనీయంగా తగ్గిపోతుంది. ఈ బిందువు నుండి మనం ఇప్పుడు సాధారణ (మార్గం) పద్ధతులు ద్వారా లేదా అందుబాటులో ఉన్న యోగ్యమైన గురువు సహాయం మరియు మద్దతుతో ముందుకు సాగుతున్నాము, అతను అతనిని ఖచ్చితంగా అవసరమైన దానికంటే ఎక్కువ కాలం నిర్బంధించడు, కానీ అతనిలో మునుపటి పరిస్థితులను సృష్టించిన తర్వాత తదుపరి గ్రంథి కి అతనికి సహాయం చేస్తాడు.

BRAHMANISTHA బ్రహ్మనిష్ఠుడు

సంకల్పం మానసిక స్థాయితో సంబంధం కలిగి వుంది. గమ్యాన్ని దృష్టిలో వుంచుకొని ఆలోచిస్తూ, మానసికంగా పనిచేయడం ప్రారంభిస్తావు. ఇది చివరివరకు కొనసాగుతుంది. ప్రతి రంగంలోను యిది కొత్త జీవితాన్ని సంతరించుకొంటూ పోతుంది. అది పవిత్రంగా వున్నంత

మేరకు త్వరగా పనిచేస్తూ, సందేహాలనుండి విముక్తి పొందుతుంది. అంటే దాని శక్తి వృద్ధి చెందుతూనే వుంటుంది. మహామాయ అని పిలువబడే ప్రాపంచిక రంగాలన్నింటిలోను అది చేసే పనులు ఫలవంతంగా ఉంటాయి. ఆ తరువాత అది స్వచ్ఛమైన మూల స్వరూపాన్ని పొందుతుంది. నిజానికది ఒక అమూల్యమైన ఆభరణం వంటిది. ఆ స్థాయికి చేరుకున్నప్పుడు, ఎవరినైనా సరే ఒక ఆధ్యాత్మిక స్థాయినుండి మరొక ఆధ్యాత్మిక స్థాయికి క్షణ మాత్రంలోనే తీసుకొని పోవడం చాల సులభం అవుతుంది. మనిషి బ్రహ్మలో గాఢంగా లీనమైవున్న బ్రహ్మనిష్ఠుడు అయినప్పుడు, అతడి సంకల్పం అజేయమవుతుంది. కాని, సోదరా, అటువంటి స్థాయికి ఎదిగిన ఈ సంకల్పశక్తి దైవకార్యాలకు మాత్రమే సహాయపడుతుంది. “అనంతం వైపు” అనే పుస్తకంలో నువ్వు చదివి వుండొచ్చు. మనిషి తన సందేహపు ఆధారాన్ని నిర్మూలించినట్లయితే సంకల్పం మహా శక్తివంతం అవుతుంది. పాశ్చాత్య తత్వం సందేహం మీద ఆధారపడి ఉంది. కాని ప్రాచ్యతత్వంలో దానికి స్థానం లేదు. సందేహానికి తావిస్తే యింట్లో దొంగకు స్థానం కల్పించినట్లవుతుంది. సోదరా, యీ విషయాలన్ని అవంతట అవే అభ్యాసం ద్వారా తెలుస్తాయి. పద్ధతి సరైనదై వుండాలి, గురువు సమర్థుడై వుండాలి. స్థూలత్వాన్ని తొలగించుకొని, అతి సూక్ష్మస్థితులలో నివసిస్తూ కొనసాగాలి.

సంకల్పం యొక్క అసలు రూపం స్థాయికి చేరుకోవడం, మనిషికి ఏదైనా ఒక ఆధ్యాత్మిక విమానం నుండి మరొకదానిని ఏ సమయంలోనైనా రవాణా చేయడం చాలా సులభం అవుతుంది. మరియు ఒకరు "బ్రహ్మనిష్ఠ" అయినప్పుడు, అంటే, బ్రహ్మంలో లోతుగా లీనమైనప్పుడు, అతని సంకల్పం విఫలమవుతుంది. కానీ ఈ మేరకు అభివృద్ధి చేయబడిన ఈ భాగం కేవలం దైవిక కార్యాలలో మాత్రమే సహాయపడుతుంది. ఒక వ్యక్తి సందేహం యొక్క ఆధారాన్ని ముగించినట్లయితే, అప్పుడు సంకల్పం అత్యంత శక్తివంతమైనది. స్థూలత్వాన్ని తొలగించి, సూక్ష్మ పరిస్థితుల్లో నివసించాలి.

BRAVEST ధైర్యవంతుడు

ప్రతిఒక్కడు ఎక్కువగా తన వ్యక్తిగత అవసరాలు, కోరికలకు సంబంధించిన సమస్యలనే ఎదుర్కొనవలసి వస్తోంది. అవే అతనికి దుఃఖాలను, కష్టాలను సృష్టిస్తున్నాయి. మనిషి వాటిలో చిక్కుకొని బయట పడే దారి తెలియకున్నాడు. కాని అన్ని సందర్భాల్లోను, పరిస్థితుల్లోను సంతోషంగా వుండేవాడే అందరికన్న ధైర్యవంతుడు.

BREATH ఊపిరి,శ్వాస

ధ్యానం చేసేటప్పుడు నీకు నీవే శ్వాసను ఆపివేయనవసరం లేదు. అదంతట అదే ఆగిపోతే మంచిదే. ఆధ్యాత్మిక యాత్రలో చాల ఉన్నత స్థితులలో విహరించేటప్పుడు గంటలతరబడి కూడ శ్వాస ఉండకపోవడం తరచు సంభవిస్తుంది. భావరాహిత్యం ఏర్పడినప్పుడు శ్వాస తగ్గుతుంది.

BRETHREN సోదరుల

సంస్థలోని సభ్యులను నేను సామాన్యంగా సోదరులని సంబోధిస్తాను. కాని అది సరైనది కాదని నేననుకుంటాను. దానికి బదులుగా నేను వారికి “నా హృదయము” లేక “నా ఆత్మ” అనే మాటను ఉపయోగించి ఉండవలసింది. కాని ఆ పదాలను వాడడానికి నేను తగినంత శ్రద్ధను ఎందుకు చూపడం లేదో నాకు అసలు అర్థం కావడం లేదు. ఆ విధంగ జరగడానికి కారణం వారు నన్ను ఆ మేరకు ప్రేమించడం లేదని నేనంటే అది పొరబాటే అవుతుంది. ఎందుకంటే వారు నన్ను గాఢంగా ప్రేమించడం స్పష్టంగా చూస్తున్నాను. మరి అప్పుడు లోపం ఏమిటై ఉంటుంది? నా హృదయాన్ని తాకేటట్లు వారి పిలుపులు నన్ను చేరడం లేదని భావిస్తాను. ఇప్పుడు నీకు నీవే దీనిపై ఆలోచించి, స్వయంగ నిర్ణయం తీసుకోవాలి.

మూలం నుండి వచ్చిన అన్ని విషయాలు ఒకే మూలం నుండి వచ్చినట్లు పరిగణించాలి. ఒకే తల్లి నుండి పుట్టిన పిల్లలు ఒకరికొకరు ఒకే విధంగా బంధుత్వం కలిగి ఉన్నట్లే, అందరూ ఒకే విధమైన సోదర బంధంతో ఒకరితో ఒకరు బంధించబడి ఒకే విధంగా ఉంటారు.

అంతర్లీన భావం ఎప్పుడూ పూర్తిగా గ్రహించబడలేదు. అన్నీ ఒకే వస్తవికతతో, (రియాలిటీతో) అనుసంధానించబడి ఉన్నాయి - కేంద్ర బిందువు, కదలిక ప్రభావంతో ప్రతిదీ చర్యగా (సెట్) సరి చేయబడింది. అయినప్పటికీ, వారి మధ్య గణనీయమైన వీపోవుటా లేదు. నిజానికి, మన ఆలోచనలు మరియు చర్యల ప్రభావమే సోదరులు మరియు స్నేహితులను అపరిచితులుగా మార్చింది. మన స్వార్థ భావన వల్లనే వాళ్ళు గ్రహాంతరవాసులలా కనిపించారు. ఈ ఉద్భవించిన వేర్పాటు భావన ఇప్పుడు తొలగించబడాలి, తద్వారా సోదర సంబంధాలు పునరుద్ధరించబడతాయి. భక్తుడిని కప్పి ఉంచే ముసుగులలో ఇది ఒకటి. సంఖ్య పెరిగినప్పుడు కుటుంబ సభ్యులలో దూరమనే భావన ఏర్పడినట్లే, అదే విధంగా మన సోదరులు మరియు బంధువులు కాలం మరియు దూరం మరియు అందరికీ ఉమ్మడిగా ఉన్న స్థితి అంతరించిపోవడం ద్వారా మరింత దూరంగా కనిపించడం ప్రారంభిస్తారు. ఆలోచనా గోళం నుండి; వీక్షించడానికి దాని ఘన రూపం మాత్రమే మిగిలి ఉంది, ఇది మనకు వీలైనంత వరకు ఉంటుంది. కానీ ప్రేమలో శత్రుత్వం యొక్క గుప్త భావన ఉంటుంది, కాబట్టి ఆలోచన యొక్క ప్రవాహం స్థిరపడటం మరియు ప్రతికూలంగా ప్రభావితం చేయడం ప్రారంభించింది. ప్రతిదీ భిన్నంగా కనిపించడం ప్రారంభమైంది మరియు ఒకదానికొకటి వేరు చేయడాన్ని ప్రభావితం చేసింది. ఇవన్నీ మన వ్యక్తిగత అనుబంధం ఏర్పడటానికి దోహదం చేశాయి, దీని కారణంగా మనిషిలో భావాల రూపంలో కనిపించే ప్రతి జీవిలోకి ప్రవహించే ప్రవాహాల గురించి మనం స్పృహ కోల్పోయాము.

సార్వత్రిక సోదర భావాన్ని అభివృద్ధి చేయడం అంటే ఒకదానికొకటి వేరుచేసే వ్యక్తిగత అనుబంధం విచ్ఛిన్నం కావడం మరియు సోదరభావం యొక్క బంధానికి దగ్గరగా ఉండటం. ఇది సహజంగానే పరస్పర అనుబంధానికి మరియు గొప్ప అనుబంధానికి దారి తీస్తుంది మరియు

ఒకరితో ఒకరు మన వ్యవహారాలు తదనుగుణంగా రూపొందించబడతాయి, అందరికీ ఎక్కువ శాంతి మరియు సంతృప్తిని అందిస్తాయి. అలా ఉంటే ఎంత బాగుంటుంది? దీన్ని పూర్తి చేసిన తర్వాత మేము మరింత ముందుకు వెళ్తాము, ఇది గ్రహించడం కూడా సులభం అవుతుంది.

BROODING బ్రూడింగ్ చాలా తీవ్రంగా ఆలోచించు

దాహం వేసినప్పుడు నీటిని త్రాగితేనే అది తీరుతుంది. దాని కారణం గురించి గాఢంగా ఆలోచిస్తూ వుంటే దాహం తీరదు.

నిరంతరం మన క్లేశాలను గురించి ఆలోచిస్తే మన దుఃఖాలు మరింత ఎక్కువ అవుతాయి. వాటితో మన సంబంధం పెరిగి, మరల వాటి చిక్కుల్లో గాఢంగా తగులుకొని వుంటాము. మన భావి ప్రగతికి ఇది అవరోధం అవుతుంది. విజయావకాశం తగ్గిపోతుంది. పెడదారి పట్టిన గురువులు దీనికొక ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచిస్తారు. అది సంసారం, స్నేహితులు, సంఘంనుండి తెగతెంపులు చేసుకొని ప్రాపంచిక బాధ్యతలను వదిలేయడం. నిజానికి అప్పుడు కూడ వారికుండే ప్రత్యేకమైన బాధలు, బంధములు వారికి వుంటాయి. అందువలన సమస్యకు అది పరిష్కారం కాదు. అంతేగాక అది ఆధ్యాత్మిక జీవితానికి అత్యంత విషప్రాయాలైన దురహంకారం, గర్వం, ద్వేషాల రూపంలో వుండే మహా తీవ్రమైన దోషాలను పెంచుతుంది.

భవిష్యత్తుని నిర్మించడానికి మాత్రమే ప్రయత్నించాలి తప్ప గతం గురించి ఆలోచించడానికి మన సమయాన్ని వృధా చేయకూడదు. మనం ముందుకు పరిగెత్తినప్పుడు, మనం వెనకవైపు చూడం.

BROTHERHOOD: సోదరభావం:

మూలం నుండి ఉద్భవించిన ప్రతిదాన్నీ ఒకే మూలం నుండి వచ్చినట్లుగా భావించాలి. ఒకే తల్లికి పుట్టిన పిల్లలందరూ ఒకే విధంగా ఒకరికొకరు సంబంధం కలిగి ఉన్నట్లే, అందరూ కూడా సోదరభావం అనే ఒకే సాధారణ బంధంతో ముడిపడి ఉన్నారు మరియు ఒకే విధంగా ఒకరికొకరు సంబంధం కలిగి ఉన్నారు.

దీని అంతర్లీన భావం ఎప్పుడూ పూర్తిగా గ్రహించబడలేదు. ప్రతిదానినీ కదలికలోకి తెచ్చిన చలనం యొక్క ప్రభావం ద్వారా అందరూ ఒకే వాస్తవికతతో – కేంద్ర బిందువుతో – అనుసంధానించబడి ఉన్నారు. అయితే, వారి మధ్య ఎటువంటి గణనీయమైన సంబంధ రాహిత్యం లేదు. సోదరులను మరియు స్నేహితులను అపరిచితులుగా మార్చినదంతా నిజానికి మన ఆలోచనలు మరియు చర్యల ఫలితమే. మన స్వార్థపూరిత భావన వలనే వారు మనకు పరాయివారిలా కనిపించారు. అందువల్ల, సోదర సంబంధాలు పునరుద్ధరించబడటానికి, ఈ వేర్పాటు భావనను ఇప్పుడు తొలగించాలి. ఇది ఒక భక్తుడిని కప్పి ఉంచే తెరలలో ఒకటి. ఒక కుటుంబంలో సభ్యుల సంఖ్య పెరిగినప్పుడు వారి మధ్య దూరం అనే భావన దానంతట అదే ఏర్పడినట్లే, అదే విధంగా కాలం మరియు దూరం గడిచేకొద్దీ మన సోదరులు మరియు బంధువులు మరింత దూరమైనట్లుగా కనిపించడం ప్రారంభిస్తారు మరియు అందరికీ సాధారణమైన స్థితి ఆలోచనా పరిధి నుండి అదృశ్యమవుతుంది; దాని యొక్క భౌతిక రూపం మాత్రమే దృష్టికి మిగిలి ఉంటుంది, దానిని మనం సాధ్యమైనంత వరకు కలిగి ఉండటానికి ప్రయత్నిస్తాము. కానీ ప్రేమ తనలో శత్రుత్వం అనే నిగూఢ భావనను కలిగి ఉంటుంది, కాబట్టి ఆలోచనా ప్రవాహం స్థిరపడటం ప్రారంభించి ప్రతికూలంగా ప్రభావితం చేసింది. ప్రతిదీ భిన్నంగా కనిపించడం ప్రారంభించి, ఒకరి నుండి ఒకరికి వేర్పాటుకు దారితీసింది. ఇవన్నీ మన వ్యక్తిగత వలయం ఏర్పడటానికి దోహదపడ్డాయి, దీని కారణంగా మనిషిలో భావాల రూపంలో కనిపించే ప్రతి జీవిలోకి ప్రవహించే ప్రవాహాల స్పృహను మనం కోల్పోయాము.

సార్వత్రిక సోదరభావం అనే భావన అభివృద్ధి చెందడం అంటే ఒకరి నుండి ఒకరిని వేరు చేసిన వ్యక్తిగత వలయాన్ని ఛేదించడం మరియు సోదర బంధానికి మరింత దగ్గరగా కట్టుబడి ఉండటం. ఇది సహజంగానే పరస్పర సహకారానికి మరియు గొప్ప అనుబంధానికి దారితీస్తుంది మరియు ఒకరితో ఒకరు మన వ్యవహారాలు తదనుగుణంగా రూపుదిద్దుకుంటాయి, ఇది ప్రతి ఒక్కరికీ గొప్ప శాంతిని మరియు సంతృప్తిని అందిస్తుంది. ఇలా ఉంటే ఎంత బాగుంటుంది? దీనిని సాధించిన తర్వాత మనం ముందుకు సాగుతాము, అది కూడా సులభంగా సాధ్యమవుతుంది.

BUD మొగ్గ

మనస్సు ప్రాంతంలో ఒక రకమైన (సూపర్ కాన్షియస్) అతేంద్రియ స్థితి ప్రబలంగా ఉంటుంది, ఇది దైవంతో పనిచేయడానికి ఒక సాధనంగా పనిచేస్తుంది. అన్ని ఇతర (సూపర్‌కాన్షియస్) అతేంద్రియ స్థితులు, సాధారణంగా మొగ్గ వంటి స్థితిలో కనిపిస్తాయి, తెరిచినప్పుడు పూర్తిగా వికసించిన పువ్వులుగా మారుతాయి. కానీ ఈ అతీంద్రియ స్థితికి విలోమ స్థానం ఉంది, దాని రేకులు క్రిందికి చూపబడతాయి. దాని గుండా వెళ్ళిన ఒక అభ్యాసి మధ్య ప్రాంతానికి చేరుకున్నప్పుడు ఈ అతీంద్రియ స్థితి అతనికి దైవిక శక్తులను పొందడంలో సహాయపడుతుంది. కానీ అది పూర్తిగా భగవంతునిపై ఆధారపడి ఉంటుంది. దానిని సంగ్రహించడం అభ్యాసానికి మించినది. ఒక అభ్యాసకుడు గురువుపై పూర్తి భక్తి మరియు విశ్వాసంతో మధ్య ప్రాంతంలోకి ప్రవేశించినప్పుడు, అది స్వయంచాలకంగా తెరవడం ప్రారంభమవుతుంది. అయితే అది అనుభవానికి సంబంధించిన విషయం మాత్రమే.

దైవిక కార్యకలాపాల సువాసన కోసం ఎదురుచూస్తున్న కొత్త మొగ్గలు వికసించడం ప్రారంభించాయి. ఒక విధమైన తేలికపాటి మత్తు ప్రారంభమైంది, ఇది హృదయానికి మరియు మనస్సుకు మాత్రమే కాదు, నా చుట్టూ ఉన్న వారందరికీ ఆహ్లాదకరంగా ఉంది. మరియు తేలికపాటి పారవశ్య స్థితిలో హృదయంలో ఒక ద్విపద పొంగిపొర్లుతోంది. "నైటింగేల్ యొక్క శ్రావ్యత తోట యొక్క ఆత్మను ఉత్తేజపరిచింది. లేకపోతే ప్రతి మొగ్గ కల గర్వంతో భ్రమపడింది.

BUDHA

"ఆధ్యాత్మికతలో దశలను సాధించడానికి రెండు పద్ధతులు ఉండవచ్చు. మొదటిది ఆ లక్ష్యం లేదా గమ్యంలో తనను తాను విలీనం చేసుకోవడం; మరియు రెండవది దానిని తనలో పూర్తి శక్తితో విలీనం చేసుకోవడం అవసరం. ప్రతి వ్యక్తి ఒకటి లేదా మరొకదాన్ని స్వీకరించడం ఇష్టం. ఈ పద్ధతులలో వ్యక్తిగత ధోరణిని బట్టి ఫలితం సాధారణంగా మొదటి పద్ధతిని వర్తింపజేస్తుంది దానిని అవలంబించడం చాలా కష్టం, అలాంటి వ్యక్తి మాత్రమే ఆవేశాలను మరియు ప్రేరణలను నిర్మూలించిన తర్వాత ఈ రంగంలోకి ప్రవేశించగలడు.

BUFFERS / BUFFER STATES మధ్యనున్న ప్రదేశాలు

మహోన్నత ప్రతిభాశాలియైన గురువు తప్పనిసరిగ అవసరమనడానికి మరొక కారణం కూడ ఉంది. మన ఆధ్యాత్మిక పయనంలో మనం ఒక బిందువునుండి మరొక బిందువుకు వాటి మధ్యనగల స్థలాన్ని దాటుకుంటూ పురోగమిస్తూ ఉంటాము. తరువాతి బిందువుకు చేరుకోవాలంటే యీ మధ్యస్థలాన్ని దాటవలసి వస్తుంది. కాని వాటిని దాటునప్పుడు వాటి భోగాన్ని పూర్తిగా అనుభవించడానికి ఆ స్థలం అంతటా సమగ్ర యాత్ర చేయడం అవసరం. అది లేకుండ, అంతకన్న పైకి వెళ్లడం ఏ విధంగాను సాధ్యం కాదు. కేవలం స్వప్రయత్నంతోనే దీనిని సాధించపూనుకునే వ్యక్తి దాని చిక్కులలో ఇరుక్కొని చిక్కులలో ఇరుక్కొని నిరవధికంగ అందులోనే ఉండిపోతాడు. అతడు వాటినుండి బయట పడే ఆశే వుండదు. ఆ విధంగా జరగని వారు కొందరుండవచ్చు. కాని వారు చాల అరుదు. అది కూడ అసామాన్య ప్రతిభ కలిగి వుండి, ఆ దైవశక్తి అనుగ్రహాన్ని పొందినప్పుడు మాత్రమే సాధ్యము. ఆ దివ్య మూలంతో అవిచ్ఛన్నమైనటువంటి సంబంధాన్ని స్థిరపరచుకొన్న వ్యక్తియొక్క శక్తి మాత్రమే నిశ్చయంగ మనల్ని ఆ చిక్కులన్నింటి గుండా సురక్షితంగ తీసికొనిపోగలదు. అందుకోసం ఆయనను ఆశ్రయించడం అవసరం కాదా? నిశ్చయంగ అవసరం. ఆయనను నీ ప్రభువని సేవకుడని అన్నానీవాయనను ఏ భావంలో తీసికొన్నప్పటికీ ఆయన నీకు శిక్షకుడు, మార్గదర్శి, సామాన్యార్థంలో గురువు.

ప్రియ సోదరా, నా అభ్యాస కాలంలో నేనెంతో తాపపు మంటలతో బాధ పడ్డాను. దాని ఫలితంగా నా హృదయం అంతా కాలిన గాయాలే ఉన్నాయి. కాని అవి పూలతోటలుగాను, అగ్ని పుష్పాలు గాను అయినాయి. నేను శాంతిని విక్రయించి ఆధ్యాత్మిక రంగంలోకి వచ్చాను. అంటే దాన్ని పొందడానికి శాంతిని త్యాగం చేసాను. సాధకుడు ముందుకు పురోగమించడానికి 'బారక్' లలో (మధ్యనున్నప్రదేశాలు) కొంతకాలం ఆగవలసి ఉంటుంది. అటువంటి బార్జక్ లు ఎన్ని ఉన్నాయో ఆ దైవానికే తెలియాలి. బార్జక్ ల స్థితులను గురించి నేనొక ఉత్తరం వ్రాసాను. దాన్ని

నువ్వు శ్రద్ధగా పరిశీలించు. అందులోని విషయాల గురించి నాకంతగా గుర్తులేదు. ప్రియ సోదరా ఒకానొక వ్యక్తినుండి నిజమైన ఆధ్యాత్మిక లాభాన్ని పొందగలమనే నిజం అనుభవానికి వచ్చినప్పుడు తనకు తానుగా ఆ వ్యక్తి ఆధీనానికి ఒప్పగించు కోవాలి. ఇక్కడ మనం కేవలం ఒక జీవితంలోనే ముక్తిని పొందాలి కావున సంస్కారాలు అన్నింటిని, అందులో కొన్నింటిని భోగాన్ని అనుభవించడం ద్వారాను, మిగిలిన వాటిని దగ్ధం చేయడం ద్వారాను వదిలించుకోవాలి. సంస్కార భోగ పరంపర ఒకటి ఒకనిపై వచ్చిపడింది. నేను దాన్ని గమనించాను. కాని దానికి యిదే కాక ఇతర కారణాలు కూడా వున్నాయి. అతడు కూడ ఆ అనుభూతిని పొందగలడనే ఉద్దేశంతో నేను వాటిని గురించి అడగతలచాను. అతడిని సంతృప్తి పరచుటకు గురువర్యులను ప్రార్థించడం ద్వారా నేను వాటిని తొందరగా క్షాళన చేయవలసి వచ్చింది. లేనట్లయితే అతడి ప్రయోజనం కోసమే అతడిని అక్కడే ఉంచదలచాను. ఏమైనప్పటికి అటువంటిది మున్ముందు జరుగకుండనట్లు దయచేసి ప్రార్థించు.

BURNING మండుతోంది

దీపం పురుగు మండే జ్వాలలో ఆత్మాహుతి చేసుకుంటుంది. కాని ఆరిన జ్వాలలో ఆత్మాహుతి చేసుకొనడం అరుదు, దాదాపు అసాధ్యం కూడ. ఈ విషయం కొందరికి వర్తించక పోవచ్చు. కాని అట్టి వారు నిజానికి చాలా అరుదు. కావున దానికి ఒకే ఒక పరిష్కారం ఆరిన జ్వాలలో ఆత్మాహుతిని సాధ్యం, ఆచరణీయం అయిన విషయంగా చేసుకోవడం, లేదా ఎంత మాత్రం ఆహుతి అనే ప్రశ్న తలెత్తని మహోన్నత స్థితిని పొందడం. కాని యిది దైవ కృపపైన, స్వీయ సాహస ప్రయత్నాలపైన ఆధారపడి ఉంటుంది.

ప్రతి అభ్యాసి ప్రతి బిందువులో పరిస్థితిని రుచి చూడాలనే ఆత్రుతతో నేను మండిపోతున్నాను. అభ్యాసి దానిలో కొంచెం కూడా తీసుకుంటే అతను గొప్పగా రూపాంతరం చెందుతాడు.

BURNING FLAME మండుతున్న మంట

నా సమర్థ గురువర్యుల లాలాజీ ఆశీస్సు అనే దేదీప్యమానంగా వెలుగొందే జ్యోతిగా ఉన్న నేను కేవలము భారతదేశానికే కాక సర్వప్రపంచానికి చెందినవాడను. పరతత్వము యెడల గల ప్రేమలో దాగియున్న రమణీయతను మీరందరూ చవి చూడవలెనని నా అభిలాష. ప్రజలు ఎచ్చట చూచిననూ మంచి వాతావరణము, మంచి పరిస్థితుల కొరకు అన్వేషిస్తారు.భారతీయులమయిన మనము అదే విధమయిన వాతావరణాన్ని రూపొందించుకొనగోరతాము. దాని ప్రసారము వలన ఇతరులు లాభము పొందుగాక అని ఆశిస్తాము.

B-1 PURIFICATION

It is left to the abhyasi to purify the point B-1 so that finer things may begin to reign.

బి-1 పాయింట్‌ను శుద్ధి

బి-1 పాయింట్‌ను శుద్ధి చేయడం అభ్యాసికి వదిలివేయబడుతుంది, తద్వారా సూక్ష్మమైన విషయాలు ప్రస్థానం ప్రారంభమవుతాయి.

CAGE పంజరం

సాధువు యొక్క నీడ అంతటా ఈ పేదవాడిపైనే ఉన్నప్పటికీ, మూలకమైన పంజరం నుండి ఎగిరిపోయేంత వరకు వాస్తవికత యొక్క పూర్తి దృష్టిని ఈ వినయపూర్వకమైన స్వీయ అభిప్రాయంలో పొందలేము.

CALAMITIES విపత్తులు

ఈ విధంగా మనం పుట్టినప్పటినుండి విశ్వాంతరాళాన్ని పాడు చేస్తూనే ఉన్నాము. ఆ కారణంగానే మనం ఒక క్షణమైనా ఆలోచనలేకుండ ఎన్నడూ ఉండలేము. కాని

విశ్వాంతరాళాన్ని దాటి పోగలవారు నిస్సందేహంగా దాదాపు ఆలోచనలేని స్థితికి వస్తారు. మానవుడు తను సామాన్యంగా చేసే పని, అదెటువంటిదైనప్పటికి, తన హృదయంపై ఎటువంటి భారం, ప్రభావం లేకుండా కర్తవ్య భావంతో చేసుకుంటూ పోతే, అతడు తనను కాని విశ్వాంతరాళాన్ని కాని పాడు చేయడు. అందువల్లనే శ్రీకృష్ణపరమాత్మ నిజమైన కర్తవ్య భావాన్ని గుర్తించాల్సిన అవసరం గురించి ఎంతగానో చెప్పడం జరిగింది. ఆ విధంగా మనం సదా విశ్వాన్ని కలుషితం చేస్తూ వుండగా, సర్వోత్కృష్టశక్తి అయిన మన ప్రకృతి ఈ కాలుష్య విషయాలను తీసివేయడంలో సదా నిమగ్నమై ఉంది. ఒక్కొక్కప్పుడు అది అధికంగా పేరుకుంటుంది. అప్పుడు ఒక యుగపురుషుడు ఆ కార్యాన్ని నిర్వహించడానికి అవతరిస్తాడు. మానవాళికి బాధలు, కష్టాలు కలిగించే భోగ వాతావరణం ఎల్లెడల ఏర్పడుతుంది. యుద్ధాలు, రుగ్మతలు విధి వైపరీత్యాల రూపంలో ప్రత్యేక పద్ధతులు కూడా ప్రయోగించబడుతాయి. అట్టి రకపు మహత్తరశక్తి ఈ కార్యనిర్వహణకై యిప్పటికే ఉపక్రమించి ఉంది. అది శ్రీకృష్ణపరమాత్మ దేనికై అవతరించాడో ఆ పనిని పోలి వుంది.

CALMNESS ప్రశాంతత

భౌతికత్వము నధిగమించి, స్వయంకల్పిత శక్తిని నిశ్శేషము చేసిన, సృష్ట్యాదినున్న స్థితిని నీవు చేరుదువు. దీనినే తిప్పిచెప్పవలెనన్న ఈ హృదయప్రాంతమందలి గ్రంథులను విడదీసికొన్నచో శాంతివ్యాపించి, ప్రాముఖ్యము వహించును. అచ్చటగల ప్రతిదానిలోనూ (ఇప్పుడచట మూలస్వరూపమున్నది) ప్రశాంతత అధికతరమగుట కన్పించును.

నీచేసృష్టింపబడినదేమియు నుండదు. కణములు మొదలగునవి అదృశ్యమగును. మెఱుపు కాంతికూడ తగ్గి క్రమక్రమముగా నదృశ్యమగును. ఇప్పుడు భారమేమియు నుండదు. దాని యందలి సత్యమును గ్రహించుస్థితికి రాని ఆత్మకు ఆ అనుభవము ఊహాతీతమే యగును. ఆత్మకు తన్నుతాను తెలిసికొనవలెనన్న కోరిక ఎప్పుడూ వుండును. కేంద్రముతో ఏకమైనప్పుడే అది సాధ్యమగును. బాహ్య విషయములు (ఈ స్థానమందలి పైపొరలు) ఇక ఎంత మాత్రము నుండవు. ఈ పెద్ద హృదయ ప్రాంతములో విశ్వశక్తులు (Cosmic Powers)

నివసించును. ఈ ప్రాంతముదాటి భగవన్మనస్సు చేరుటకు ముందు భగవత్కృపలో ఉపయోగించు అనేక శక్తులను పొందగలవు. ఆ శక్తులను గురించి యీ పుస్తకములో నేను చర్చించుటలేదు.

CARNALITY CONTROL

"శరీర కోరికల మొత్తం నాభి వద్ద నివసిస్తుంది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు దానిని క్రిందకు దించి (లాగి) అవతరించేటట్లు చేయవచ్చును. తరువాత మరల సంకల్పముచే పైకి తీసుకుపోవాలి.

ఒకవేళ మార్గంలో అటూ ఇటూ తిరుగుతూ కొంత అతిగా పొందినట్లయితే అప్పుడు అది నాభి ద్వారా ఆవిరి చేయబడాలి. ఇది సామాన్యులకు ఇవ్వరాదు. లేకపోతే సుఖపు మత్తు ఈ శక్తిని పరిమితికి అతీతంగా రావడం జరుగుతుంది అప్పుడు దానిని నిర్వహించడం లేక అదుపు చేయడం కష్టమవుతుంది. అదుపు విషయంలో సామర్థ్యము గొప్పగా కలిగియున్న వారి వలననే ఇది చేయబడాలి. నేను నీకు ఇది ఎందుకు చెప్పానంటే నీవు దానిని దాదాపు తుడిచి పెట్టేశావు. ఈ విషయంలో సరైన అంచనా వేయవలసిన అవసరం ఉన్నది. అలా అవసరమైనంత మేరకే తీయ గలగాలి. అందువలన నేను ఇది ప్రత్యేక వ్యక్తుల ఉపయోగం కోసం మాత్రమే చెపుతున్నాను. మన పరిధిలో దీనికి ప్రత్యేకమైన ప్రాధాన్యం ఈ బిందువుకు ఇవ్వడం లేదు. అనవసరమైన వికాసము ఈ బిందువుకు ఇచ్చే అవకాశమును వదులుటకై ఈ శక్తి యొక్క వినియోగము గూర్చి ఎవరికైతే సంపూర్ణ ప్రావీణ్యము వృద్ధి చెందినదో మరియు ఎవరి విషయంలో అయితే ఈ బిందువు సరి పడునంత నిర్మలత పొందినదో ఆ వ్యక్తి మాత్రమే ఈ బిందువు విషయంలో సరిగా నిర్వహింప గలడు. దృవ-పధము పొందిన వ్యక్తి ఈ ప్రయోజనానికి ప్రాముఖ్యము కలవాడు. ఎందుకంటే అతడు ఈ బిందువుపై నైపుణ్యాన్ని సంపాదిస్తాడు. దీని అర్థం అతడు ముందు జాగ్రత్తలు చేసుకోడనికాదు.

ఎప్పుడు మానవుడు దైవస్మరణ లో నిమగ్న మవుతాడో ఆ ప్రవాహం దేనికైతే నేను నీ అవగాహనకై ఆ పేరు పెట్టానో అది తల క్రిందులు చేయబడి తన మూలమునకు - అసలును చేరుతుంది.

అప్పుడు ఆ ప్రభావం రెండవ ప్రవాహ మార్గంలో దిగివస్తుంది. చెడు ప్రవాహపు దారిలో అనగా ఇంద్రియత్వపు ప్రవాహపు దారిలో అలా ఇంద్రియలోలత నిర్మలత్వం పొంది తన మామూలు ఆకర్షణ పదునును కోల్పోతుంది. మన విధానములో ఇంద్రియత్వము అన్నింటి కన్నా చివరన పరిపూర్ణత పొందుతుంది. ఇది ప్రతి చోటనూ ముఖ్య సూత్రం.

CARNALITY CALCULATED CONTROL

ఇంద్రియ గణనీయ నిగ్రహము అనే పద్ధతి నా అభ్యాసము నుండి చెబుతున్నాను. ఇక్కడ ఆలోచనల పైకి ఎగసి పడుతున్నాయి. అవి ఒకరి 'లో' లీనం చేయాలి. ఒకరిలో అంటే ఒకరి ఆత్మలో. ఎప్పుడు ఆలోచనలు ఎగసి పడితే అప్పుడు వాటి పునాదిని 'స్వ' – (oneself) లో లయం చేయబడాలి. దీని ఫలితము ఎంత చక్కగా ఉంటుంది అంటే ప్రజలు ఎంతో అబ్బుర పడతారు. సామాన్యంగా ఉపయోగించవలసిన పద్ధతి: తనను తాను గురుదేవులు గా తీసుకోవాలి అప్పుడు అందులో ఆయనలో (తత్) విలీనం చేయాలి. గురుదేవులు లో విశ్వాసం లేని వ్యక్తి ఈ విధానము నుండి మేలును పొందలేడు.

అపరిశుభ్రత జ్ఞానము ఇలా తెలుసుకోవచ్చును. ఎవరికైనా ప్రాణాహుతి ప్రసారం చేసిన తరువాత వెంటనే అపరిశుభ్రత అనుభూతి చెందినా లేక ఒక విధమైన చెడు భావన మనసుకు వచ్చినా అది ఆనందానికి వ్యతిరేకంగా ఉంటే ప్రాణాహుతి ప్రసారం సామాన్యంగా జరిగితే అప్పుడు ఇది సిట్టింగ్ తీసుకున్న వ్యక్తి యొక్క సంస్కారాల ప్రభావం అని అవగాహన చేసుకోవచ్చు.

CAST OFF. విడనాడి.

నేటి సమాజములోని విద్యావంతుల ముందీ విధానముగూర్చి తరచు ప్రస్తావించినపుడు కొందరు మతబోధకులు ప్రాణాహుతియందే విశేషము లేదని ప్రజలకు చెప్పి, ఈ విషయమున

తమ శక్తిహీనతను సమర్థించుకొనుచున్నారు. సాధారణముగా ఒక మహాత్ముని సన్నిధినిగాని, మహర్షి సన్నిధినిగా ఉన్నపుడు మనసును కలవరపరచు ఆలోచనలు కొంతవరకు తొలగిపోయి, కొలది సేపు ప్రశాంతత కలుగును. ఇది ఆ మహాత్ముని ప్రాణాహుతి వలని ప్రభావమని వారందురు. తమ అశక్తతను కప్పిపుచ్చుకొని ప్రజలను మోసపుచ్చు ఉద్దేశ్యముతో వారీ వివరణము ఒసంగుచున్నారు. ఏది ప్రాణాహుతి యని వారు వివరింతురో అది ఆ మహాత్మునినుండి తమంతతాముగా ప్రసారమగు దివ్యపరమాణువులు. అవి అచట సమావేశమైన అంద ప్రభావితులను చేయును. తత్ఫలితముగా వారచట ఉండునంతవరకు వారిలో కొంత ప్రశాంతత నెలకొనును. అది సహజానుభవమే కాని ప్రాణాహుతి కానేరదు. అట్టి పరమాణువులు కేవలము మహాత్మునినుండి, మహర్షినుండి మాత్రమే ప్రసరించుటలేదు. అవి ప్రతియొక్క నినుండియు అతడు పవిత్రుడుగాని, దుర్మార్గుడుగాని, సాధువుగాని, క్రూరుడుగాని ప్రసరించును. కొంతకాలము భక్తిరహితుడో, నైతిక పతితుడో అగు వాని చెంత నున్నచో వానినుండి అటువంటి భక్తిరహిత పరమాణువులే ప్రసరించి, ప్రభావితుల కావించును. తత్ఫలితముగా అప్పటికి మనస్సులోని ఆలోచనలును అదేధోరణిలో సాగును. అట్టి ప్రసార ప్రభావము స్వల్పకాలము మాత్రమే యుండి, ఆ వాతావరణమునుండి దూరమైన వెంటనే మాయమగును. ఇందు మూలముననే మత బోధకులు తరచు ప్రజలు బోధనలను అనుసరించుటలో నిర్లక్ష్యభావము చూపుచున్నారని నిందింతురు. ప్రజలు వారి ఉపదేశముల ఆలకించి వెళ్ళి, దానిలో ఇసుమంతయు మనస్సునందు వుంచుకొనక తాము విన్నదంతయు అప్పటికప్పుడే వదలివేయుదురని చెప్పుదురు. ఇందుకు నిందించవలసినది ఉపదేశకునిగాని, ప్రజలను కాదని నా తలపు. ఏలయన, తాను వేదికపై నుండి బోధింపతలచినది వారి హృదయములలో ప్రతిపాదించుటకు వలయు శక్తి సామర్థ్యములు అతనిలో లేవు. సంకీర్తనల గూర్చియు ఇటువంటి భావములే వెలిబుచ్చెదరు. అట్టి సందర్భములందు జనించెడి ప్రశాంత వాతావరణము ప్రాణాహుతి ప్రభావమేయని యందురు. వాస్తవమునకది బృందగానములోని సంగీత శబ్దతరంగ ప్రభావమే. సమస్త సంగీత సదస్సులందును మన మిట్టి అనుభవమే పొందుదుము. అట్టి తరుణములందు మన మనస్సు ఏకైక లక్ష్యముపై కేంద్రీకృతమై

యుండును. మనమే యితర విషయములను పాటింపకుందుము. సంకీర్తనమునందు మన ఆలోచనలేదో నొక పవిత్రాశయముపై లగ్నమైయుండును గాన దానినే మన హృదిలో స్వతస్సిద్ధముగా అనుభూతి చెందుట ప్రారంభింతుము. దీనికి ప్రాణాహుతితో నెట్టి సంబంధము లేదు.

CAUSE AND EFFECT. కారణం మరియు ప్రభావం

ఒక సాధారణ నియమం ప్రకారం, శరీరం లేదా మనస్సు యొక్క ప్రతి చర్య ఏదైనా మంచి లేదా చెడు ప్రభావాన్ని కలిగి ఉండాలి. అంటే పంచేంద్రియాలపై ఖచ్చితంగా కొంత ప్రభావం ఉంటుంది. ఇప్పుడు మానసిక ఆనందం ఎంత తేలికగా ఉంటుందో, దాని ప్రభావం అంత తక్కువగా ఉంటుంది మరియు తత్ఫలితంగా బంధం తక్కువగా ఉంటుంది.

CAUTION/PRECAUTION జాగ్రత్త/ముందు జాగ్రత్త

నేనిక్కడ ఉదహరిస్తాను. పూర్వం ఒక మహాత్ముడు తన శిష్యులలో ఒకరి భక్తి పూర్వక సేవలకు గాఢంగా సంతృప్తి చెంది తన సంపూర్ణకృపను అంతటిని ఒక్క మారుగ అనుగ్రహించి, అతడిని పూర్తిగా తనవలె మార్చివేసాడు. దాని ఫలితంగా ప్రాణాహుతి పూర్తయ్యే సరికి ఆ వ్యక్తి అంతిమ శ్వాసను వదలనారంభించాడు. గురువర్యులు కృపవలన నాకు యిప్పుడట్టి శక్తి ఉందనుకోండి. అభ్యాసి ప్రాణరక్షణకు కావల్సిన ముందు జాగ్రత్తలన్నీ తీసికొని నేను దానిని ప్రయోగించవచ్చు. అప్పుడది నిస్సందేహంగా ఒక్క క్షణమాత్రపు విషయం. కాని దానివలన అతడికి కలుగు ప్రయోజనం ఏమిటి? అప్పటివరకు అతడు నిమ్నస్థాయి స్థితులకే అలవాటుపడి వుండుటవలన అతడిలో ప్రవేశపెట్టబడిన స్థితిని అతడు గుర్తించలేడు. తత్ఫలితంగా అతడేమాత్రం దాన్ని లెక్కలోకి తీసుకోలేకపోవచ్చు. సాధారణంగా, సామాన్య మానవునకు శాంతిని పొందుటే అత్యున్నత సాధనా లక్ష్యం. ఫలితంగా దానిని సంపూర్ణంగా ప్రత్యక్షంకావించుకోడానికి అతడికి చాలా కాలం పడుతుంది. అంత దీర్ఘకాలం నిరీక్షించడానికి సహనంలేక తాను మోసగింపబడినానని భావించి మధ్యలోనే తెగతెంపులు చేసుకోవడం కూడ సంభవమే. అయినప్పటికి క్షణ మాత్రంలోనే ఆ స్థితిని పూర్తి ఉచ్చస్థాయిలో తీసికొని

వచ్చినట్లయితే అప్పుడు అతడి నరాలు తెగిపోయే ప్రమాదంవుంది. వేరు మాటల్లో చెప్పాలంటే ఇది మనిషిని స్వర్గానికి పంపడం కోసం బుద్ధి పూర్వకంగా చేసిన హత్యకు సమానమవుతుంది. దానికి వేరొక మార్గం కూడ వుంది. అది ఒక్క క్షణంలోనే మనస్సును సుశిక్షితమైన స్థితికి తేవడం. ఎంతో ఉన్నత ప్రగతి సాధించిన అభ్యాసులలో ఒకరిపై నేనొకమారు అవసరమైన అన్నిజాగ్రత్తలతో అత్యంత సున్నితమైన స్పర్శతో ఒక్క క్షణకాలం మాత్రమే దీనిని ప్రయోగించాను. దీని ప్రభావం సరిగ్గా నేనాశించినట్లు వాస్తవంగా నేను కోరిన మేరకు సంభవించింది. కాని నెలన్నరకు పైగా అతడి హృదయం ప్రభావంవలన భరింపలేని భారంతో ఉండిపోయింది. దాని ఫలితంగా అతడి హృదయం కృంగిపోవునేమో నన్న భయంతో ఆ కాలమంతా నేనతడిని అతి జాగ్రత్తతో కనిపెట్టాల్సి వచ్చింది. అతడి తీవ్రమైన భక్తికి చలించినవాడినై అదే సమయంలో అతడిని ప్రతి విపత్తు, ప్రమాదాలనుండి కాపాడుకుంటూ నేనిది చేసాను. అతడొక్కడిపై మాత్రమే నేను అట్టి ప్రయోగాన్ని ప్రయత్నించడం సాధ్యమైంది. ఏమైనప్పటికి ఇతరులెవ్వరు వారి విషయంలో నేనావిధంగా చేయడానికి తగినంత ప్రేరణను నాలో ఇంతవరకు కలిగించలేక పోయారని చెప్పడానికి విచారిస్తున్నాను

సృష్టి ఆవిర్భవానికి దిగివచ్చిన శక్తి ప్రవాహం పరిపూర్ణస్థితిలో వుంది. మన వ్యక్తిగత మనస్సు దాని అట్టడుగు కొన. ఇప్పుడు మనం ఈ రెండు కొనలకు మధ్య సమానత్వాన్ని సాధించగలిగితే మనం చేరేస్థితికి ఆవల ఆ పరబ్రహ్మం తప్ప వేరొకటి లేదు. నేనొకసారి పరిశోధన నిమిత్తం మిక్కిలి ఉన్నత స్థితిని పొందిన సహాధ్యాయిపై ఎంతో మెళకువతో సుమారు ఒక్క అర్ధనిముషం మాత్రమే దీనిని ప్రయోగించ ప్రయత్నించాను. అదికూడా అతని నిమ్నమనస్సు ప్రవృత్తులు ఆదిమూలం (Original source) వైపునకు ప్రేరేపింపబడునంతవరకు మాత్రమే. తత్ఫలితంగా దాని ప్రభావం అతడి హృదయంపై ఎంతో భారాన్ని కలిగించింది. దానినెంతో కష్టం మీద సుమారు ఒకనెలా పదిహేను రోజులలో క్రమపరచగలిగాను.

CENTRAL REGION కేంద్రం స్థానం

నా గురుదేవులుచేసిన అద్భుతమైన పరిశోధన, శూన్యత్వం యొక్క అత్యున్నత స్థితిలో తాకిడి మిక్కిలి స్వల్పంగ అనుభవానికి వస్తుంది. ప్రతి దశలో ముందుకు పయనించడానికి ఎల్లవేళలా అవకాశం కనబడుతుంది. ప్రతీది సవ్యంగా ఉండి, దివ్యశక్తితో పూర్తిగా నింపబడినప్పుడు, కేంద్ర మండలంలో ఈదడం ప్రారంభమవుతుంది. కాని అది కాంతి వలయాలను దాటిన తర్వాతనే. ఈదడం ప్రారంభించుటకు మహోన్నత శక్తి సహాయం అవసరమవుతుంది.

మరల మన విషయములోనికి వద్దాము. ఇప్పుడిచ్చట మన కర్తవ్యములన్నియు నంతమొందును. పవిత్ర రూపములో మనమిప్పుడు దైవస్థానములో ప్రవేశించితిమి. మన గమ్యస్థానము చేరుకొంటిమి. దానిలోనికి మనకు ప్రవేశము లభ్యమైనది. ఆత్మ సాక్షాత్కారమైనది. మనోప్రాంతములో నిబిడీకృతమైన జ్ఞానశక్తిని (Actual Consciousness), హృదయప్రాంతములో వ్యాపించిన చేతనత్వమును అధిగమించితిమి. అంతులేని పునర్జన్మ చక్రమునుండి ఇపుడు బయటపడితిమి.

వృత్తాకారములో నంతమగుచున్న ఈ కేంద్ర ప్రాంతమునకంతకును కేంద్రమునుండియే ప్రకాశము వచ్చుచున్నదని చెప్పిన ప్రజలాశ్చర్యపడవచ్చును. దానిని ప్రకాశమని చెప్పుటయు సరికాదు. ప్రకాశమన్నది దానికంటె మిక్కిలి బరువైనదై, వెనుక దూరముగా వదలివేయబడిన విషయము. కాని అర్థమగుటకు (వేరుమార్గము లేదు గాన) మాత్రమే అది ప్రకాశమని చెప్పబడినది. కేంద్రప్రాంతములో నున్నదంతయు సహజమై,పవిత్రమైనదైయున్నది. దానిలో నేమియును అన్యపదార్థము కలియలేదు. ఇప్పుడు దీనిలో ప్రవేశించుటకు, పైన వృత్తాకారముగా చెప్పబడిన దానిని దాట వలయును. దానిలో ప్రవేశించు మార్గము సుగమము కావలయునన్న అది గురుశక్తి మూలముననే జరుగును. అక్కడ (అనగా కేంద్రప్రాంతము) అర్థమగుటకు మాత్రమే ప్రకాశమని పిలువబడిన శక్తివంతమైనది అంతమగును. అక్కడ

చేరుటకు చివర బలవన్నిరోధక మొకటి గలదు. దానిని దాటింపగల సమర్థుడైన గురువుచేత మనోప్రాంతమునుండి, ప్రేరేపింపబడిన శక్తి బలమువలన మాత్రమే అది దాటుట సాధ్యమగును.

ఇంతకు పూర్వం సశరీరులైన ఆత్మలకు దీనిలోకి ప్రవేశం దుస్సాధ్యంగ వుండేది. కాని నా గురువర్యుల అద్భుత పరిశోధనా ఫలితంగా ఆస్థితిని యిప్పుడు భౌతిక శరీరంతోనే పొందడం సాధ్యమవుతుంది. ప్రజలు దీనిని నమ్మకపోవచ్చు. కాని ఒక వ్యక్తి దాని కోసం ప్రరిశ్రమించి నప్పుడుగాని, లేక అతనికి, తన ప్రాణశక్తి ప్రసారంచే, ఆ స్థితి సందర్శనాన్ని కనీసం ఒక్క క్షణమైన కలిగించగల సమర్థ గురువు లభించినప్పుడు గాని, ఈ స్థితిని ప్రత్యక్షంగా అనుభూతి చెందవచ్చనినేను చెబుతాను.

శిక్షణ పూర్తి కాక ముందే కూడ దైవం తనపై కొంత బాధ్యతను స్వీకరించునని నా అనుభవానికి వచ్చిన విషయం. కాని ఆయన అభ్యాసి యొక్క సంపూర్ణ బాధ్యతను స్వీకరించినపుడు గురువు నిర్వహించవలసిన కార్యము దాదాపు పూర్తి అయినట్లే అయినప్పటికీ అవసరమైతే ప్రకృతి కార్యం సుగమం కావడానికి ఆయన నిర్మలీకరణ కార్యక్రమాన్ని యింకా కొనసాగించాల్సి వస్తుంది. నా అధిచేతన స్థితిలో నాకు తెలిసిన విషయం ఏమిటంటే అభ్యాసి కేంద్రమండలాన్ని ప్రవేశించినప్పుడు దైవమే అతడి బాధ్యతను స్వీకరించును. ఇది అందరి విషయంలోను వర్తిస్తుంది. మానవత్వం దివ్యత్వంతో నింపబడినప్పటికి పూర్తిగా నశింపక, ఇంకా ఉంటుంది. అది కేవలం సామాన్య స్థాయిలోనే ఉంటుంది. అందువలన, దైవంతో అత్యంత సామీప్యతను పొందినప్పటికి కూడ, మానవ సహజమైన ప్రవృత్తి యింకా మిగిలి ఉంటుంది.

CENTER కేంద్రం

ఏదోవిధముగా పెద్ద వృత్తము దాటితిమేని యిక మనకు మిగిలినది ఈ సృష్టికి కారణమైన ఆదిమనస్సే. వాని వెనుక జీవిత గమ్యస్థానమగు కేంద్రము కలదు. ఆ కేంద్రస్థానము ఒక పెద్ద కోడిగ్రుడ్డు ఆకారమును గలిగియుండును. ఎందువల్లననగా సకల చలనములు ఆవిధముగానే కదలును. దానిక్రింద నేదో యున్నదని మనమేల అనుకొందుము? భగవచ్ఛక్తి ప్రవాహము ఈ

ప్రాంతమున నిండుగా ప్రవహించును. దానిక్రింద నొక గొప్ప పరమ రహస్యమిమిడి యున్నది. నీవొక చీకటి ప్రాంతములోని కెళ్ళినప్పుడు కనిపించు కణములవంటివి ఈ చైతన్యపు కదలికల కారణముగా అచ్చట వున్నవి. ఇది నీ జీవితములో నిత్యమునూ జరుగుచునే యుండును. నీవొక చీకటి గదిలోనికేగినపుడు గుండ్రని కాంతి పుంజములను చూడగలవు. ఇవి యన్నియూ పవిత్ర భగవత్ప్రాంతములోనూ గలవు. ఈ వృత్తములో గల కాంతిపుంజములు వివిధ శక్తులు గలవై యున్నవి. అవి నీవు రాజయోగముద్వారా పురోగమించినపుడు పూర్తిగా అంతమగువరకూ కరిగిపోవును. ఈ వృత్తము పై భాగమును చేరగనే అభ్యాసికి, రకరకముల శక్తులు కలుగనారంభించును.

ఈ ప్రాంతములో శూన్యత్వమని చెప్పబడిన స్థితి ఒకానొక విధముగా శక్తి రహితమను భావము కలుగజేయును. దగ్గరలో అదృశ్యచలనములున్నప్పటికీ, కేంద్రములో మాత్రము నెట్టి చైతన్యము నుండదు. నిశ్చలతను, మూకీభావమును అది స్ఫురింపజేయును. దానినింకను వివరించిన ప్రజలు కంగారుపడెదరు. దానిలో అది అనంతమే. ఎవరేని ఏమాత్రము ముందుకు పోయినను విస్మయాశ్చర్య సాగరములో మునిగిపోవుదురు.

అత్యుత్తమానుభవమునకు మాత్రమే అది సంబంధించినది. ఇచ్చటి స్థితి ఊహలకు, వర్ణనలకు అతీతము. ఎవరేని ఉన్నతస్థానములు అలంకరించి యిట్టి సేవ చేయుటకు అవకాశమిచ్చిన, నేను చాల సంతోషింతును.

దానిని భగవంతుడనియో! మరేమనియో నీయభీష్టము ప్రకారము పిలువుము. అది ముఖ్యమైన స్థానము. ఈ స్థానము పూర్తిగా నిశ్చలమైనది. అచ్చట శక్తియు నుండదు. మరి యట్టిదేదియు నుండదు. దాని సమీపముగ అంతర్గతమైయున్న చలనమువలన శక్తి ఉద్భవించి ముందునకు సాగును. కేంద్రములో అదృశ్యచలనము మాత్రమే ఉండును. ఈ స్థలవర్ణము, నిర్వర్ణముయొక్క అసమ ప్రతిబింబ (Faint reflection of colourlessness) మని చెప్పవచ్చును. అది కేంద్రప్రాంతమున కంతటికిని, ప్రకాశమని పైన చెప్పబడిన నీడవంటి యాకారమును ప్రసరింపజేయుచున్నది. ప్రాంతమందలి నీడవంటి యాకారము దీనివల్ల

కల్గుచున్నది. ముక్తజీవులు ఈదులాడు ప్రాంతమిది. అక్కడకు మన జీవిత కాలములోనే, సశరీరముగనే చేరి, ముక్తజీవులవలె నీదులాడవచ్చును. ఇది నా గురువుగారైన, ఉత్తరప్రదేశ్లోని ఫతేఘడ్కు చెందిన సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ గారు కనిపెట్టిన అత్యద్భుత విషయము. దీనిని అభ్యాసము చేయుటకు, దానిలో ప్రవేశించుటకు వారు వీలుకల్పించిరి. ఆధ్యాత్మిక చరిత్రలో నింతవరకూ అంతర్దృష్టి మేరలో నిట్టి విషయము ఎప్పుడును కని పెట్టబడలేదు. ఈ స్థితిని మనమభివృద్ధి పరచగల్గినచో, ఈ శరీరము విడిచి పెట్టక పూర్వమే, అచ్చట ప్రవేశింతుము. శరీరము విడిచిన యనంతరమును, అచ్చట నీదుట కొనసాగుచునే ఉండును. ఆ సమయములో పూర్తి శూన్యత్వములో (Utter Nothingness) ప్రసరించినంత ఈదులాడుచుందుము. అదృశ్యచలనము శక్తినుత్పాదనము చేయగా అది బహిర్గతమై ఒక పదార్థమును సృష్టించును. అది యర్థమగుటకై చేప గుడ్లవలె నుండు నని చెప్పవచ్చును. అదృశ్యచలనములు ఉత్పత్తిచేసిన సమీకృతశక్తి సంపత్తి ఆ గ్రుడ్లవంటి వానిలో నుండును. ఇప్పుడు ఈ మూడును- (కేంద్రము, అంతర్గత చైతన్యము గ్రుడ్లవంటివి) ఒకదానికొకటి విడిగా గుర్తింపలేనంత సన్నిహిత సంబంధము కల్గియున్నవి. ఈ మూడును పైకొకటిగనే కన్పించును. ఈ స్థలవర్ణము సంధ్యాసమయమందలి బూడిద వర్ణము కల్గియుండును. సరిగా చెప్పవలెనన్న ఆ రంగుయొక్క అసమగ్ర ప్రతిబింబమని చెప్పవచ్చును. అంతకంటే దృశ్యమానమైన సంధ్యాసమయమందలి బూడిదవర్ణ మేర్పడుటలోగల సారమేదికలదో దాని వర్ణమని చెప్పిన మిక్కిలి తగియుండును

ప్రస్తుత విషయమునకు వత్తును. ఒక్కొక్క కణము (చిన్న గ్రుడ్డువంటిదని చెప్పబడిన) ఒక్కొక్క ప్రపంచమునకు యజమాని, దాని ఉనికికి కారణమై దానిని కారణమై దానిని వశమందుంచుకొనును. కేంద్రముచుట్టు ఎన్ని కణములు (Cells) (గ్రుడ్లువంటివి) కలవో అన్నిప్రపంచములు గలవు.

ఇప్పుడు ప్రజలు కేంద్రము వద్దయున్న కణములలో కన్పించశక్తి కేంద్రములో భాగమేయనియు నందుచే కేంద్రము ఒక గూడువంటిదనియు అభ్యంతరము తెల్పి

వాదింపవచ్చును. కాని వారొక విషయము గుర్తుంచుకొనవలయును. అర్థమగుటకు మాత్రమే అట్లు స్థూలరూపమున వర్ణించి చెప్పబడినది. అచ్చట నిజముగా గ్రుడ్లవంటివి కేంద్రముచుట్టు కలవనుటలో సందేహము లేదు. పూర్తిగా నొక నిర్దిష్టాజ్ఞ ననుసరించి పనిచేయు నొకానొక శక్తియని పిలువవచ్చును. అది పై విధముగ మాత్రమే వివరింపబడవచ్చును. సూదంటుతాళ్ళ ధృవ తరంగములను (Field of a magnetic pole) ఉదాహరణముగా తీసికొనిన మీకిది బాగుగా అర్థముకావచ్చును. మాగ్నటిక్ (సూదంటు) రంగముగాని, దాని శక్తినిగాని, సూచనలుగాని, పనిచేయు బిందువులు గాని గుర్తింపవలెనన్న ఒక కాగితముగాని, ఒక గాజుపలకగాని ఉంచి దానిపై ఇనుపరజను ఉంచుము. ఆ పలక క్రింద సూదంటురాయి నుంచుము. ఆ పలకను వేలుతో తట్టిన యినుపరజను ఒక ప్రత్యేక పద్ధతిలో కుదురుకొనును, వాటిని కదిపిననూ మరల అదేవిధముగ కుదురుకొనును. దానినిబట్టి సూదంటురాయి ధృవముల శక్తి ఎచ్చట పనిచేయుచున్నది మనము గ్రహింపగలము. కాని ఆ యినుపరజను కుదురుకొనిన ప్రదేశము అసలుశక్తిగల రంగముకాదు. ఆ శక్తి రంగమును గ్రహించుటకై మాత్రమే అవి ఉపయోగపడును. ఆ విధముగ, అట్లే కేంద్రాధికారములో కేంద్రము చుట్టూగల శక్తి పనిచేయుచుండుటను తెలియజేయుటకై చేపగ్రుడ్లు ఉదాహరణ మాత్రముగా తెలియజేయబడినవి. తత్ఫలితముగ సూర్యగోళ పద్ధతియును, ప్రపంచములోని సమస్తమును పూర్తియైనది. కాని దాని యంతటికది ఒక ప్రత్యేక విషయము. ఆ విషయము నిచ్చట నేను చర్చింపబోవుట లేదు.

మధ్యమధ్యలో ఉన్న స్థానం మనిషి యొక్క అత్యున్నత మైన వైఖరి. ఒక వ్యక్తి శరీరం కలిగి ఉన్నప్పుడు మధ్య ప్రాంతానికి చేరుకోవచ్చు. అతడు అక్కడికి చేరుకున్నప్పుడు, దిగువ ప్రాంతాలతో కూడా సంబంధాలు కలిగి ఉండేవిధంగా ఒక బంధనం ఉంచబడుతుంది. ఈ బంధనంలో లేకపోతే ఆత్మ 'శాశ్వత శాంతి'లోకి దూకేస్తుంది, జీవితం అంతరించిపోతుంది.

సృష్టికి అసలు కారణం మనం కేంద్రం అని పిలుస్తాము అనడంలో సందేహం లేదు. తత్వవేత్తలు హేతువు మరియు వాదన ద్వారా దానిని వివరించడానికి ముందుకు రానివ్వండి,

కానీ అది ఎప్పటికీ సరైన ఆధారం కాదు. దాని గురించిన సరైన అవగాహన అనంతమైన 'నిరుత్సాహమైన వ్యర్థాలలో' ఈదుతున్న వ్యక్తికి ఆచరణాత్మక అనుభవం మరియు ప్రత్యక్ష అవగాహన ద్వారా మాత్రమే లభిస్తుంది మరియు ఇది నా మాస్టర్ వంటి అరుదైన వ్యక్తులకు మాత్రమే ప్రత్యేక హక్కు. భగవంతుని ఉనికి యొక్క మూలాన్ని కనుగొనడానికి ఇంకా ఎవరూ ప్రయత్నించలేదు.

దైవమే కేంద్రం; గురుకణము (Master Cell), మరియు ఇతర కణాలు అన్ని ఆయన సృష్టించినవే, ఎవరైనా కేంద్రంపై ధ్యానం చేయడానికి ప్రయత్నిస్తే అతడి శ్రమ విజయవంతం కాదు. అయినప్పటికి అతడు ధ్యానానికి కేంద్రాన్ని ఊహించుకొని దృష్టిలో పెట్టుకోవచ్చు. దానికి గల ఒకే ఒక పద్ధతి "అనంతము వైపునకు" అనే పుస్తకంలో సూచించినదే. కాని ప్రతి వ్యక్తి ఆపద్ధతిని అనుసరించి ప్రయత్నం చేయడాన్ని నేను నిషేధిస్తాను. నేనా విధంగా రెండు మారులు నా గురువర్యులను ప్రార్థించి ప్రయత్నం చేసాను. అది కూడ పట్టుకు రెండు మూడు సెకనులు మాత్రమే. దాని అంచున ఉన్న వలయం వద్ద అపార శక్తి ఉన్న కారణంగ నా హృదయాన్ని దృఢంగా అదుపులో పెట్టుకున్నాను, అదే సమయంలో గురువర్యుల శక్తివంతమైన అండ కూడా నాకుంది. అప్పటికి కూడ నేను దానిలోకి తొంగిచూడడం మాత్రమే చేయగలిగాను, కాని దానిపై ఏ మాత్రం ధ్యానం చేయలేక పోయినాను. దానికి కారణం నా హృదయంమీద ఒత్తిడి భరించలేనంత ఉధృతంగా వచ్చింది. పైగా ఆ వలయాన్ని సమీపించడం కూడ చాల కష్టమైన పని. ఎందుచేతనంటే అది మనల్ని బలంగా వెనక్కు నెట్టివేస్తుంది. నేనావిధంగా చేసినందుకు గురువర్యులు నన్ను మందలించి, మళ్లీ ఆవిధంగా చేయవద్దని హెచ్చరించారు.

నిద్రాణమై ఉన్న కేంద్రం కూడ వలయంలా ఉండే ఏదో ఒక దానిచే అద్భుతమై ఉన్నట్లు కనిపిస్తుంది. బహుశః ఈ వలయమే చిట్టచివరిది. అనుభవానికి, పరిశోధించడానికి నేను ఒకసారి దానిలోకి ప్రవేశించడానికి ప్రయత్నం చేసాను. కాని హఠాత్తుగ దాని నుండి ఒక మహా బలమైన శక్తి నన్ను వెనక్కు తోసివేసింది. అయినప్పటికి అందులోకి నేను క్షణం సేపు తొంగి చూడగలిగాను. బహుశః యిదే మానవుడు చేరుకోడానికి సాధ్యమయ్యే అంతిమ అవధి అనే

నిర్ణయానికి యిది నన్ను తీసుకువచ్చింది. ప్రతి ఒక్కరు దీని వరకు యింకా మానవ మాత్రుడికి సాధ్యమైతే దానికి అతీతంగా కూడ, ప్రవేశాన్ని పొందాలని నా కోరిక.



CENTREAL POINT కేంద్ర బిందువు

సమస్త సృష్టికి కారణమైన భగవంతుని యొక్క మొదటి లేదా సూపర్ మైండ్‌ని దాటిన తర్వాత, దాని వెనుక మనకు కేంద్రం ఉంది- అది జీవితం యొక్క నిజమైన లక్ష్యం. మధ్య ప్రాంతం యొక్క కేంద్ర బిందువు కేంద్రం. మీరు దానిని దేవుడని పిలిచినా లేదా భావవ్యక్తీకరణ కోసం మరేదైనా పిలిచినా, ఇది ప్రధాన విషయం, గొప్ప వ్యక్తీ ఉన్నట్లయితే, అతను తమ్‌కు మించిన వృత్తం ని నియమించగలడని కనుగొనగలడు. మధ్యలో ఒక వృత్తం యొక్క భావన చాలా అవసరం. ఇది బహుశా మానవ విధానం యొక్క చివరి సాధ్యం పరిమితి కావచ్చు. మానవీయంగా వీలైతే ప్రతి ఒక్కరూ దాని వరకు మరియు అంతకు మించి కూడా ప్రాప్యత కలిగి ఉండాలని నేను కోరుకుంటున్నాను.



కేంద్రం మధ్య ప్రాంతంలో కాంతి అని పైన వ్యక్తీకరించబడిన నీడలో ఏదో పంపింగుతుంది (విసురుతోంది). ఈ ప్రాంతం యొక్క నీడ రూపం దాని కారణంగా ఉంది మరియు ఇది విముక్తి

పొందిన ఆత్మలకు ఇది ఈత ప్రదేశం. మనం శరీరాలను కలిగి ఉన్నప్పుడు కూడా మనం అక్కడికి చేరుకోవచ్చు. మన జీవిత కాలంలో కూడా విముక్తి పొందిన ఆత్మల వలె ఈత కొట్టడం ప్రారంభించవచ్చు. మనం ఈ దశను అభివృద్ధి చేసుకుంటే, మన శరీరాన్ని విడిచిపెట్టే ముందు కూడా మనం అక్కడ స్థిరపడతాము మరియు శరీరాన్ని విడిచిపెట్టిన తర్వాత కూడా ఈత కొనసాగుతుంది. మనం ఇప్పుడు చెప్పాలంటే శూన్యం ఈదుతున్నాం.

ఇది (ఓవల్) గ్రుడ్డువలె కోల ఆకారం గల ఆకారంలో, ఎందుకంటే తిరిగే కదలికలు ఆ విధంగా కదులుతాయి. (ఆల్మైటీ) (సర్వశక్తిమంతుని) యొక్క ప్రవాహం ఈ ప్రాంతంలో ప్రవహిస్తుంది లేదా దానిలో పుష్కలంగా ఉంటుంది. దాని అంతర్లీనంగా ఒక గొప్ప రహస్యం ఉంది. తిరిగే కదలికల కారణంగా దేవుని పవిత్ర ప్రాంతంలో కొన్ని కణాలు లేదా నిప్పురవ్వల వంటి వృత్తం ఉన్నాయి. అవి వృత్తం కలిగి ఉండే విభిన్న శక్తి. మీరు రాజయోగం ద్వారా ముందుకు సాగినప్పుడు ఇవి కరిగిపోతాయి. ఈ వృత్తం యొక్క పైభాగానికి చేరుకున్నప్పుడు అభ్యాసిలకు వివిధ శక్తులు రావడం ప్రారంభమవుతాయి. ప్రతి గ్రంధి తెరవడం అంటే కొంత శక్తి లేదా మరొకటి రావడం.

కేంద్రం స్వతహాగా నిద్రాణంగా ఉంది మరియు దానిలో ఎటువంటి చర్య లేదు. ఇది ఖచ్చితంగా చలనం లేనిది మరియు శక్తి లేనిది, లేదా అలాంటిదేమీ లేదు. కేంద్రం గుప్త చలనాన్ని మాత్రమే నిర్వహిస్తుంది. ప్రదేశపు రంగు తెల్లవారుజాము వలె బూడిదరంగులో వ్యక్తీకరించబడవచ్చు లేదా మరింత సముచితంగా ఆ రంగు యొక్క మందమైన ప్రతిబింబం మాత్రమే కావచ్చు, బదులుగా ఆ రంగు యొక్క ఆత్మ లేదా సారాంశం ఉదయాన్నే భౌతిక అభివ్యక్తి. ఈ ప్రదేశం యొక్క రంగు రంగులేని తనం యొక్క మందమైన ప్రతిబింబంగా వ్యక్తీకరించబడుతుంది. దాని సమీపంలో లేదా దాని ప్రక్కనే కనిపించని కదలికలు నిస్సందేహంగా శక్తిని ఉత్పత్తి చేస్తాయి. ఇది చలనం లేని అనే ఆలోచనను తెలియజేస్తుంది. అది తనలో తాను అనంతమైనది మరియు అతను మరింత ముందుకు వెళితే ఆశ్చర్యం మరియు

ఆశ్చర్యం యొక్క సముద్రంలో మునిగిపోతాడు. ఇది అత్యున్నత రకానికి చెందిన అనుభవానికి సంబంధించినది. వ్యక్తీకరణ మరియు ఊహ పూర్తిగా విఫలమవుతాయి.

కేంద్రంలో కొన్ని గుడ్డు లాంటి వస్తువులు ఉన్నాయి, ఎటువంటి సందేహం లేదు; మీరు వాటిని శక్తి అని పిలుస్తారు, అవి ఖచ్చితంగా ఒక నిర్దిష్ట క్రమంలో పనిచేస్తాయి. చేప గుడ్ల ఉదాహరణ కేంద్రం చుట్టూ పనిచేసే శక్తులను అది నిర్వహించే వాటిని వ్యక్తీకరించడానికి మాత్రమే ఇవ్వబడింది. అందువలన, ఫలితంగా, సౌర వ్యవస్థ మరియు విశ్వంలోని ప్రతిదీ పూర్తయింది.

ఈ కేంద్రం మానవ శరీరంలో పుర్రె వెనుక భాగంలో ఆక్సిపిటల్ ప్రాముఖ్యత అని పిలువబడుతుంది. ఇది నిజమైన విషయంతో మాత్రమే సంబంధం కలిగి ఉంది. ఇది జీవితం యొక్క సారాంశం మరియు శరీర నిర్వహణకు అవసరమైన అన్ని శక్తులను పొందింది. ఇది పెంట్రుకల వెడల్పు కంటే తక్కువ గుజ్జు పదార్థం, మరియు రంగు తెల్లవారుజాము లేదా దాని మందమైన ప్రతిబింబం వలె బూడిద రంగులో ఉంటుంది. కేంద్రానికి సమీపంలో ఉన్న కణాలు వాస్తవానికి ఈ బిందువు దగ్గర పదార్థ రూపంలో ఉన్నట్లు కనుగొనబడింది. కేంద్రకు సమీపంలో ఉన్న కేంద్ర బిందువుతో వారికి అనుబంధం ఉంది.

కేంద్ర బిందువు యొక్క అనుభవాన్ని కలిగి ఉండగల సామర్థ్యం చాలా అరుదుగా పుడుతుంది. అటువంటి గొప్ప ఆత్మ ఉనికిలో ఉందని అనుకుందాం, అతను లోపల ఉన్నదాన్ని కనుగొనాలని కోరుకుంటాడు, ప్రకృతి యొక్క అన్ని శక్తులు ఉద్భవించిన వృత్తంలోకి చూడడానికి ప్రయత్నిస్తాడు, ఆపై అతను దాని నుండి వెనక్కి నెట్టబడ్డాడు. ఏమైనప్పటికీ, అన్ని వత్తిడీలకు గురైన తర్వాత దానిని వ్యక్తపరచడంలో విఫలమవుతారు. ఇది మానవ విధానం యొక్క ఆఖరి పరిమితి మరియు ఇప్పటి వరకు ఏదీ దాటి వెళ్ళలేకపోయింది మరియు భవిష్యత్తు కోసం వారు వీలైతే ఇతరులను ఊహించనివ్వండి. పైకి దాటలి ఆలోచన అతని హృదయంలో తలెత్తినప్పుడు అది కేంద్ర వృత్తంతో ముడిపడి ఉంటుంది. ఇప్పుడు ఎవరైనా తన హృదయాన్ని పగిలిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉన్నట్లయితే, అతను దాని గురించి కొంత సంగ్రహావలోకనం పొందగలడు, కానీ కొన్ని సెకన్ల తర్వాత అతను తిరిగి రావాలి. నేను ఇప్పుడు సులభమైన

మరియు చాలా సరళమైన పద్ధతిని నిర్దేశించాను వారు ఇష్టపడితే ధైర్యం చేయడం ఇప్పుడు ఇతరులపై ఉంది.

వ్యక్తీకరణ మరియు ప్రయోగం కోసం, నేను ఒకసారి దానిలోకి ప్రవేశించడానికి ప్రయత్నించాను, కానీ అకస్మాత్తుగా, బలమైన మరియు బలమైన కుధుపు నన్ను వెనక్కి విసిరింది, అయినప్పటికీ నేను దానిలోకి ఒక్క క్షణం చూడగలిగాను. ఇది బహుశా మానవ విధానం యొక్క చివరి సాధ్యమైన పరిమితి అని నేను నిర్ధారించాను. ప్రతిఒక్కరూ దీనికి ప్రాప్యత కలిగి ఉండాలని నేను కోరుకుంటున్నాను మరియు సాధ్యమైతే అంతకు మించి కూడా.

కేంద్రం లేదా భూమా అనే అర్థంలో తీసుకున్న దేవుడు మనస్సు లేదా మానసాన్ని కలిగి ఉండడు. అతను దానిని కలిగి ఉంటే, కర్మ-క్రియా చట్టం అతనికి కూడా వర్తించి ఉండేది మరియు అతను మనలాగే ప్రపంచంలో ఉండేవాడు.

స్థూల (దట్టమైన) గుర్తింపు యొక్క రూపం- నేను పిలుస్తాను- అన్ని సమయాలలో చివరి పరిమితి వరకు సూక్ష్మంగా మరియు సూక్ష్మంగా ఉంటుంది. మేము ఇప్పుడు కేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న స్థానాన్ని పొందాము ఇది మనిషికి సాధ్యమయ్యే అత్యున్నత విధానం. ఇక్కడ మనం నిజమైన స్థితికి దగ్గరగా ఉన్నాము. ఒక వ్యక్తి భూమాతో సన్నిహితంగా ఉన్నప్పుడు, పరమాత్మ లేదా పరమాత్మతో, అతను ఏమి లేదా ఎక్కడ ఉన్నాడో, అతని అవగాహనకు మించినది కాదు. దేవుడికి మరియు ఆత్మకు మధ్య నామమాత్రపు వ్యత్యాసాన్ని కొనసాగించడం చాలా అవసరం కాబట్టి, మధ్యలో లేదా సర్వశక్తిమంతుడిలో పూర్తిగా విలీనం చేయడం సాధ్యం కాదు. ఒక వ్యక్తి సాక్షాత్కార మార్గంలో గొప్ప పురోగతిని సాధించాలనుకుంటే, మొదటి నుండి మానవుడు తన దృష్టిని కొనసాగించడం చాలా అవసరం.

CHAITANAYA MAHAPRABHU చైతన్య మహాప్రభువు

సాధారణముగా మరింత ఉన్నతమైనదని భావింపబడు వేరొక ఆరాధనా పద్ధతి, తమకు నచ్చిన దేవునినో, దేవతనో పొగడుచు బృందగానము చేయుట, రాత్రులందు జనులు జట్టులుగా

గుమిగూడి ప్రశాంత వాతావరణమును చెదరగొట్టుచు గొంతులెత్తి బృందగానము చేతురు. వారు ఆ విధముగా తాము భగవంతుని పవిత్ర నామము వీలైనంతమంది చెవులకెక్కించుట అనెడి పవిత్ర ధర్మము నిర్వర్తించుచున్నామని భావింతురు. ఇంతేకాదు, కొన్ని సమయములందు శబ్దప్రసారముకొరకు దూరశ్రవణ యంత్రములను గూడ వాడుదురు. దినమంతయు కష్టించుటచే అలసియో, జబ్బుచే బాధపడుచుండియో కలతలేని విశ్రాంతిని అవసరమయ్యెడి వారికి కలిగెడి అసుఖమును వీరు లెక్కచేయరు. అట్లే ప్రశాంత నిశాసమయములలో భగవద్ధ్యానము నాచరించు వారికి కూడా తీవ్రతరమగు కలతను కల్గింపవచ్చును. మీదు మిక్కిలి నేడు సామాన్యముగా అనుసరించు విధానము ఆధ్యాత్మిక ప్రగతికి అంతగా ఉపయోగకారి కాదు. అందుచే దానివలన వాస్తవిక ప్రయోజనమును లేదు. సంకీర్తకుల గానమును వ్యాధిగ్రస్తుని మూల్గులకు చక్కగా పోల్చదగును. ఆ మూల్గులవలన తాత్కాలికముగా అతడు ఊరడి చెందవచ్చునే కాని నిజముగా బాధ నుంచి విముక్తి పొందలేడు. గానమాధుర్యము యొక్క ప్రభావమునకు ముగ్ధులగుట తప్ప ఈ గానముకూడా సంకీర్తకులకు నిరుపయోగమే. అది అప్పటికి మాత్రము వారి ఆలోచనలను అరికట్టుటలో సహాయపడును. తాత్కాలికముగా ఆశయప్రాప్తి పొందినట్లనిపించును. అట్టి దశలో మన ఆలోచనలవలన అంతరంగమున స్పందనములు పుట్టును. ఈ స్పందనములు వృద్ధిచెందినపుడు అవి శక్తి సృష్టించును. ఆ శక్తి శబ్దముతో గూడి వేగంగా బయటకు ప్రవహించును. ఈ స్పందనములు వ్యక్తుల ఆలోచనానుభూతుల ప్రభావమును మోసికొనివచ్చును. అందుచే అపవిత్రమనస్కుల దుష్ప్రభావముల చేత నిష్కల్మష మనస్కుల పవిత్ర ప్రభావము కలుషితమయి పోవచ్చును. కావున, ఇట్టి కార్యములందు పరిపూర్ణ లాభము పొందవలెనన్న దుష్టవ్యక్తులను దూరమందుంచవలెను. చైతన్య మహాప్రభువు అనుసరించిన పద్ధతి అటువంటిదే. అతడు మంచితనమును, భక్తిభావమును కలవారుగా తాను పూర్తిగా నెరిగినవారి తోడనే సంకీర్తనలు జరిపించెడి వారు. సంకీర్తనలు తలుపులు మూసివైచిన మందిరములందే జరుగుచుండెడివి. బయటివారికి ప్రవేశము లేదు. నిజముగా సంకీర్తనలు ప్రాథమిక పురోగతి సాధనములు కావు. కొంత పురోగతి సాధించిన పిమ్మట, అదియును కొలదిగా మాత్రమే ఉపయోగపడును.

CHAITANYATA చైతన్యత

సత్యసాక్షాత్కారం అంటే ఏకత్వం, శూన్యత అని చెప్పడం ఎంత మాత్రం వాస్తవం నుంచి మళ్లించేదే కేంద్రస్థానము కనిపెట్టబడక పూర్వము దాదాపు ప్రతివ్యక్తిలోను 'సత్యము' ప్రాముఖ్యము వహించియున్నది. సత్యానికి ఒక స్వంత నిర్వచనం ఉంది. మానవాభివృద్ధి సోపానములలోను, సర్వేసర్వత్ర సత్యమున్నది. ఆధ్యాత్మిక శాస్త్రములో సామాన్యముగా, వస్తుతత్వ నిజస్వరూపము తెల్పుటకు ఈ పదము ఉపయోగించెదరు. పదార్థమునుండి వేరైన ప్రతిదియు సత్యమనియే పిలువబడును. అనగా పదార్థము అంతమొందగా నేది మిగులునో అది సత్యమని పిలువబడును. కానీ యీ రెండును అంతమైన స్థితి ఏమని పిలుతువు? దానిని సత్యమని పిలువగలవా? లేదు. ఎందువల్లననగా ఎక్కడ పదార్థముగాని స్థూలత్వముగాని అంతమగునో అక్కడ చైతన్యము వచ్చును. ఇంక ముందుకు సాగి, ఆ రెంటిని దాటిన ఇవి ఏ స్థానమునుండి వచ్చినవో ఆ స్థానమును చేరుదువు. వానిని దాటనంతవరకు సత్యముయొక్క పరిధిలోనే ఉంటివన్నమాట, దానిని దాటగానే అదియు పోయి, నిశ్చైతన్యత్వమో, లేక శూన్యత్వమో మిగిలియుండును.

CHAKRAS/BRACKETS చక్రాలు/బ్రాకెట్లు

సర్వ వస్తువులు (జీవులు) ప్రస్తుతస్థితిని పొందుటకు ముందు, వృత్తాకారపు కదలికలు కొన్ని స్థలములందెక్కువగను, కొన్ని స్థలములందు తక్కువగను కలుగును. విద్యుచ్ఛక్తిని పెంపుచేయు బ్రాకెట్లవలె పై స్థానములు నిరోధక శక్తిని పెంపొందింపజేయుటకు తోడ్పడును. అట్టి ప్రతి బ్రాకెట్ అది చేయుపనిని బట్టి ప్రత్యేక నామముగల పద్మము (చక్రము) గుర్తింపబడినది. అందుచే నవి యన్నియూ హృదయ ప్రాంతమని పిలువబడు వృత్తములో నిండియున్నవి. ఇందు ప్రతి చక్రమునూ చేయుపనులు ప్రత్యేకముగా నుండును. మానవుల ఆధ్యాత్మికాభివృద్ధి కొంతవరకూ ఉపవృత్తములపై నాధారపడి యున్నది.

ఒక్కొక్క గ్రంధి విడివడుట యనగా ఒక్కొక్క శక్తి వచ్చుటయన్న మాట. సమర్థుడైన రాజయోగ గురువు పై భాగము మృదువుగా నుండుటకు వానినణచి వేయును. ఆ విధముగా నణచుటవలన కలిగినశక్తి అభ్యాసికి దానియంతటదే వచ్చును. పైనుండి వచ్చునట్టి చలన ఫలితమే అట్టి ప్రతి కాంతి కణము. వీనినన్నింటినీ లేకుండ చేసుకొన్నప్పుడు నీవు దాని అత్యున్నత స్థితికి చేరగలవు. వీటినన్నింటినీ పూర్తిగా నశింప చేసుకొన్నచో మొట్టమొదటగా నీవీ ప్రపంచములోనికి వచ్చుటకు ముందున్న ప్రశాంతతను అనుభవించగలవు.

మన ఆధ్యాత్మిక యాత్రలో (March to Freedom) వివిధాకృతులు, వర్ణములుగల వివిధ చక్రములు దాటవలయును. అవన్నియూ హృదయప్రాంతములో గలవు. దాని పైస్థితి యింతకు పూర్వపు అనుభవముకంటే భిన్నముగానుండును. "చక్రములు" గడచినవి. పురోగమించిన వెంటనే "ఆవరణలు" నశించును. కానీ సమర్థుడైన గురుసహాయమున తరువాతి మార్గము సుగమమగును. దృఢనిశ్చయము, గమ్యస్థానము చేర నిరంతర నిర్విరామత విజయమును సాధించును.

ఆధ్యాత్మిక యాత్ర యందు 'చక్రము' (అలంకారికముగా పద్మము) లనబడు పెక్కు స్థానములను దాటవలసి యుండును. అవియే వాస్తవిక శక్తికి, లేక మానవుని పూర్వార్జిత దివ్యశక్తికి కేంద్రములు. అవి మానవశరీరమున పెక్కుచోట్ల నున్నవి. ఆ కేంద్రముల మధ్యస్థమగు స్థలము అసంఖ్యాకములును, సంకీర్ణములునైన తంతువులచే కూర్చిన అల్లిక తీరున నుండును. పురోగమించినకొలది మనమీ మధ్యస్థమగు పొరలనెడి చిక్కులను దాటవలెను. సంస్కారములు భోగ సమాప్తికై అచట మనము చాల కాలమాగవలసి యుండును.

సహజ మార్గంలో ఒకదాని తర్వాత ఒకటిగా చక్రాలను తీసుకుంటూ ఈ విధంగా కొనసాగుతుంది. ఈ ప్రక్రియ మరింత వేగంతో ముందుకు సాగడానికి మనకు సహాయపడుతుంది.

CHANCE అవకాశం

ప్రజలు నాకు సేవ చేసే అవకాశం ఇవ్వలేదు, ఆధ్యాత్మిక మార్గంలో వస్తున్నందుకు వారికి తెలియకుండానే నేను ఎప్పుడూ కొంత మేర వారికి సేవ చేస్తూనే ఉన్నాను.

CHANCHALATA చంచలత

ప్రారంభంలో జీవితావసరాలు పరిమితంగా ఉండేవి. కాలం గడిచిన కొద్దీ పరిసరాలు ప్రజల జీవితాన్ని ప్రభావింపజేసాయి. దాని ఫలితంగ అవసరాలు పెరుగనారంభించినాయి. భౌతిక దృక్పధం నుండి చూస్తే ప్రపంచం దినదినాభివృద్ధి చెందుతోంది. ఆ కారణంగా భోగ విలాసాలు క్రమంగ అవసరాల స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. ఒక విధంగా జీవితం పూర్తిగ భోగ లాలసత్వంగ తయారయింది. ఆకర్షణలు, వ్యామోహాలకై మన కాంక్ష మరింత అధికంగాను, మరింత దట్టంగాను పెరుగుతూనే ఉంది. మన ఆలోచనాశక్తిచే అది నిరంతరం మరింత బలపడుతోంది. ఆవిధంగా వ్యక్తిగత మనస్సు పూర్తిగా చెడిపోయింది. ఆ కారణంగానే అత్యధికంగ చంచలమయ్యింది. వ్యక్తిగత మనస్సు యొక్క అతి చంచలత్వము మన ఆలోచనలు, చేతల ప్రభావంచే వృద్ధి అయి తీవ్రమవుతోంది. ఇది ఆ తరువాత మన విధిని రూపొందిస్తుంది. ఆవిధంగా మన విధి యీ మనోచంచలత్వముచే నడిపించబడుతోంది. వ్యక్తిగత మనస్సు యిప్పుడు అటువంటి స్వభావమునకు అలవాటుపడి మనం దాని ఆదేశాలనే అనుసరించేటట్లు చేస్తోంది. మనం ఆ విధంగా పూర్తిగా పాడయినాము. అందువలన మనం యిప్పుడు వ్యక్తిగత మనస్సును సరిదిద్దవలసి ఉంది. దానికి పద్ధతి, మనస్సు అనవసరంగ పాకులాడే విషయాలకు ఎటువంటి సంబంధంలేని సరళ జీవిత విధానాన్ని అనుసరించడమే. దాని అర్థం జీవన ప్రమాణాన్ని తగ్గించుకోవాలని కాదు; కాని దానిని క్షాళన చేసి దానినుండి అతిగ ఉండేటటువంటి వాటిని, అనవసరమైన వాటిని తీసివేయడమేనని దాని అర్థం.

నీవు నన్ను చూసిన సమయం ఆనందకరమైనది; నేను నిన్ను చూసే అవకాశం వచ్చినప్పుడు అది యింకా ఆనందకరం అవుతుంది. ఈ వాక్యానికి లోతైన అర్థము ఉంది;

అర్థంలో దానిని తీసికొనవచ్చు. నేను నిన్ను మొదట చూసినప్పుడు, నీలో అనేక విషయాలు మిశ్రములై ఉండి ఏకత్వంలో బహుత్వము ఉన్నట్లు కనబడింది. పదార్థం ఆత్మతో కలియడం వలన ఏర్పడిన ఫలితమే యీ అస్తిత్వం అనడంలో సందేహం లేదు. కాని అక్కడ యింకా మరొక విషయం కూడ ఉంది. ఒక యింటిలో వస్తువులన్ని తలక్రిందులుగాను, అంతటా చిందరవందరగాను ఉన్నాయనుకో, మరొక యింటిలో సకల వస్తువులు సక్రమ రీతిలో బాగా అమర్చబడి ఉన్నాయనుకో. సహజంగ మొదటిది అస్తవ్యస్త స్థితిలో (disturbed state) ఉందని, రెండవది క్రమభంగం లేకుండ అమర్చిన స్థితిలో ఉందని చెబుతారు. మనము నివసించు యీ గృహము అనగా మన యీ శరీర నిర్మాణ విషయంలో కూడ అంతే. అందులో అనేక వస్తువులు ఉన్నాయి. వివిధ అవయవ భాగాల చర్యల ఫలితముల రూపమున అవి యీ శరీర నిర్మాణంలో ఉన్నాయి. వాటిని వాటి స్వీయ ప్రవృత్తి, అభిరుచులకు అనుగుణంగ స్వతంత్రంగ పనిచేయునట్లు విచ్చలవిడిగా వదలినట్లయితే, వాటి చర్యలు క్రమరహితములై, అస్తవ్యస్తముగా ఉంటాయి. అందువలన వాటిని అదుపులో ఉంచుటకు శక్తివంతుడు, సమర్థవంతుడు అయిన వ్యక్తి కావలసి ఉంది. సామాన్యంగ యిది అనేక సందర్భాలలో లోపించి ఉంటోంది. ఈ విషయంలోనే మనం అపక్రమ స్థితిలో ఉన్న గృహము వంటి స్వరూపాన్ని కనబరుస్తు న్నాము. నావద్దకు నీవు మొదట వచ్చినప్పుడు నీ విషయం కూడ అంతే. అనేకమంది విషయంలో యిది సామాన్యంగ జరుగుతుంది.

CHANGE మార్పు ,అవకాశం

మార్పు రెండు విధములుగా తీసుకొని రావచ్చును. మొదటిది దానిని కోరుకొనినపుడు, రెండవది బలవంతముగా. కాని రెండవదానిలో స్థిరత్వముండదు. అందువలన ప్రతిసాధకుడు తన మార్పు తీవ్రతపనతో కోరుకొనవలెను.

మార్పు ఉండాలనేది సార్వత్రిక ప్రకృతి ధర్మం. ఈ రోజు మనం చూసేది రేపు ఇంకేదైనా ఉంటుంది, వ్యత్యాసం కనిష్టంగా ఉండవచ్చు. రాత్రి తర్వాత రోజు వస్తుంది, మరియు ప్రతి మార్పు కొంత ఫలితాన్ని ఇస్తుంది. మార్పు లేకపోతే, ప్రాథమిక సూత్రం లేదు, సంపూర్ణం లేదు.మార్పు

ప్రక్రియ ద్వారానే ప్రపంచంలోని ప్రతి వస్తువు ఫలవంతమవుతుంది. "ఆకాశం మరియు భూమి ఉంటే, ఆ కణం మెరుపుగా పెరుగుతుంది" అని ఒక కవి చెప్పాడు.

సూర్యుని వేడిలో ప్రస్తుతం తగ్గుదల అనేది ప్రకృతి యొక్క మార్పు ప్రక్రియను వేగవంతం చేయడానికి మాత్రమే ఉద్దేశించబడింది మరియు ఆ పని కోసం నియమించబడిన వ్యక్తి దానిని ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్నారు. ఇది ప్రపంచం యొక్క మొత్తం నిర్మాణంలో ఆసన్నమైన తిరుగుబాటు యొక్క విఫలమైన సంకేతం మరియు దాని తర్వాత సూర్యుడు మళ్లీ తన పూర్తి ప్రకాశాన్ని పునఃప్రారంభిస్తాడు.

ప్రస్తుత తిరుగుబాటు యొక్క పర్యవసానంగా, తీవ్రమైన మార్పులు అమలులోకి వస్తాయి మరియు ప్రపంచంలోని కొత్త నిర్మాణం ఈ రోజు మనం చూస్తున్న దానికి భిన్నంగా ఉంటుంది.

CHARACTER గుణం

ఆధ్యాత్మిక రంగంలో, నడవడికను (స్వభావం, గుణం) అభివృద్ధికి ప్రత్యేక స్థానం ఉంది, దాని ప్రాముఖ్యత ఆధ్యాత్మిక సంక్షేమం కంటే ఏ విధంగానూ తక్కువ కాదు. మన గౌరవనీయులైన లాలాజీ మహారాజ్ ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక అభివృద్ధిలో నడవడికను యొక్క ప్రత్యేక ప్రాముఖ్యతపై దృష్టి పెట్టారు. ఒక చోట అతను ఇలా వ్రాశాడు 'నేను ప్రతి మనిషికి చెప్తున్నాను, ప్రతి అన్వేషకుడు మొదటి నుండి తన వ్యక్తిగత నడవడికను యొక్క స్థితిని నిర్వహించడానికి మరియు మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తాడు. ఎవరికైనా అభ్యంతరం కలిగించే మాటను నోటి నుండి వదలకూడదు. అలాగే ఇతరులకు అసహ్యకరమైనదిగా ఉండేలా అలాంటి చర్య ఏదీ చేయకూడదు. నేను ఆధ్యాత్మికత కంటే స్వభావం పట్ల ఇష్టపడేవాడిని . ఒక అన్వేషకుడు ధ్రువ్ పధ్‌ను సాధించినప్పటికీ, అతనిలో నడవడిక బలహీనత ఉంటే, అతను నిజమైన తత్వాన్ని అర్థం చేసుకోలేదని నా అవగాహన.

యోగ మార్గమునకు మంచి నడత, యుక్తమైన స్వభావములే పునాదులు వంటివి. అందుకే మా గురువర్యులు మహాత్మ శ్రీరామచంద్రజీ మహారాజ్ గారు ఈ విషయాన్ని గట్టిగా

నమ్మి, నియమ నిష్ఠలతో గూడిన స్వభావమును అలవరచుకొనమని దృఢంగా చెప్పారు. జీవన యాత్రను సద్గుణములతో సాగించాలని ఉద్బోధించారు. అవిలేని వ్యక్తి, అన్నింటికంటే ఆవలనున్న, అతి విలువైన, పొందదగిన ఆధ్యాత్మికతను పొందుటకు అనర్హుడవుతాడు. విమోచనము, మనకు అత్యంత ప్రియమైనది. కాని దాని నిర్వచనముకూడ మనకు తెలియదు. ఓర్పు వ్రేళ్ళయితే, పుష్పాలు మన ఫల ప్రయోనాలు. ఇవి ప్రతి అభ్యాసీ కష్టించి సాధించాలి.

ఇక రెండవ అవసరము, మంచి నడవడిక. ఒకరు మనవైపు వేలెత్తి చూపనటువంటి సత్ ప్రవర్తన. మన దైనందిక జీవన విధానము అందరి పట్ల సత్ భావముతో నిష్కపటమై ఉండాలి. అలా చేయటం వల్ల, ఆనందాన్ని, సంతోషాన్ని పొందుతాం. వీటి ద్వారా మనలోపల శాంతి, ఆత్మానందస్థితి వెల్లివిరుస్తుంది. దైవ చింతనవల్ల భక్తి ప్రేమ పెంపొందుతాయి

CHARGE శక్తిని నింపు

మాస్టర్ మరొక (ట్రాన్స్మిషన్) ప్రాణహుతి ఇచ్చారు, అది నాకు తల నుండి పాదాల వరకు శక్తి నింపుబడింది మరియు గుండె చాలా విస్తరిస్తోంది మరియు గుండె నలిగిపోతుంది. అతను మూడు ప్రసారాలు ఇచ్చారు. ప్రసార సమయంలో నా మనస్సులో ఒక ఆలోచన వచ్చింది మరియు నేను శరీరాన్ని విడిచిపెడతానని భావించాను. అందుకు నేను సిద్ధమేనని చెప్పాను. మాస్టర్ ఆశ్చర్యపోయారు మరియు మాస్టర్ (ట్రాన్స్మిషన్) ప్రాణహుతి ప్రసారం ఉపసంహరించుకున్నాడు. చాలా రోజులుగా నేనే శక్తి నిండుగా (సంపూర్ణమైనాను)అయ్యాను.

CHARGE OF A PERSON BY DIVINITY ఒక వ్యక్తి దైవత్వం ద్వారా నింపుట.

భగవంతుడు ఏ వ్యక్తిపైనైనా బాధ్యతలు స్వీకరించినప్పుడు గురువు యొక్క పని ముగిసిందని నా గురువు నాకు చెప్పారు. ఇది నిస్సందేహమైన వాస్తవం మరియు అలాంటి వ్యక్తులు మన మధ్యలో ఉండటం నా అదృష్టం. చాలా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత, దైవం మనిషి బాధ్యత తీసుకుంటుందని అనుభవం చెబుతుంది. కానీ అన్నింటిలో మొదటిది అది కేవలం స్పర్శ మాత్రమే మరియు అది మొదటి అడుగు, తరువాత దాని కంటే కొంచెం ఎక్కువ

మరియు క్రమంగా అది ఒక వ్యక్తి యొక్క పూర్తి బాధ్యతను తీసుకుంటుంది మరియు ఆ సందర్భంలో గురువు అతనిని తాకలేరు. కానీ సేవకుని కర్తవ్యం ఎల్లప్పుడూ ఉంటుంది మరియు అది పనిచేసే వివిధ కేంద్రాలను శుభ్రపరచడం ద్వారా దైవత్వం యొక్క పనిని సులభతరం చేయడం.

కొంత సమయం వరకు దైవత్వం ఒక వ్యక్తి సెంట్రల్ రీజియన్‌లోకి ప్రవేశించకముందే అతని బాధ్యత తీసుకుంటుంది. కానీ ఇది చాలా అరుదుగా జరుగుతుంది. ఒక వ్యక్తి సెంట్రల్ ప్రాంతంలోకి ప్రవేశించాడని అనుకుందాం, కానీ అతను ఇంకా వృత్తాలను దాటలేదు. ఒక వ్యక్తి మధ్య ప్రాంతంలోకి ప్రవేశించే ముందు దైవత్వం అతని బాధ్యతను తీసుకుంటే, గురువు యొక్క కర్తవ్యం అతనికి వలయాలను దాటడంలో సహాయం చేస్తుంది. అతను సెంట్రల్ రీజియన్‌లోకి ప్రవేశించే ముందు దైవత్వం అతని బాధ్యతను తీసుకుంటుంది, గురువు యొక్క విధి అతనికి వలయాలను దాటడంలో సహాయం చేస్తుంది.

మానవ శరీరంలోని సమస్తాన్ని దైవీకరణ వైపు మళ్లించే మనిషి యొక్క మొత్తం పరివర్తన వైపు పనిచేస్తుంది. శరీరంలోని పరమాణువులను శక్తిగా మార్చడం మరియు ఆ తర్వాత వాటి సంపూర్ణ రూపాన్ని పొందడం అనేది భగవంతుని విధి (అల్టిమేట్) తనలో అలాంటి పరిస్థితి ఉన్న ఏ మనిషి అయినా వెంటనే ఈ పనిని చేయగలడు. కానీ ఇది అస్సలు అనుమతించబడదు ఎందుకంటే అతను దేవుని వలె సూక్ష్మంగా ఉండలేడు. పైన పేర్కొన్న అటువంటి పని కోసం, తీవ్ర సూక్ష్మత అవసరం. గురువుల ప్రోత్సాహం కోసం, సంస్థలోని ప్రతి గురువు, తనకు ఈ పరిస్థితి లేకపోయినా, రాయిని శక్తిగా మార్చగలడు మరియు అతను తనపై తనకు నమ్మకంగా మరియు మాస్టర్‌పై పూర్తి విశ్వాసం కలిగి ఉంటే, రాయిని శక్తిగా మార్చగలడని నేను వ్రాయాలనుకుంటున్నాను. . అయితే ఇది అభ్యసికి చాలా ప్రమాదకరం కాబట్టి సంస్థ యొక్క (ప్రిసెప్టర్లు) ప్రతిశిక్షకుడు అందరూ దీన్ని చేయరని నేను ఆశిస్తున్నాను.

నేను అలాంటి ఒక ప్రత్యేక స్థితిలో ఒక వ్యక్తిని తీసుకున్నాను, నేను కొంచెం చేయగలను - కొంచెం స్పర్శ మాత్రమే - మరియు ఫలితంగా దాదాపు ప్రతి నరాల కేంద్రం ఇబ్బందికరంగా

ఉంది. అప్పుడు నేను పనిని ఆపాను. అభ్యసికి తట్టుకోలేక పోతున్నాడో ఏమో నేను నిత్యం గమనిస్తూనే ఉన్నాను. భగవంతునికి పట్టింపు లేని అనేక ఇతర విషయాలు మాస్టర్ తీసుకోవలసి ఉంది. అవి ఏమిటి? మధ్య ప్రాంతం ప్రారంభానికి సమీపంలో ఉన్న (పాయింట్లు) బిందువులు మరియు వైభవం యొక్క వలయాలు మొదలైనవి. గురువుకు పని చేసే విధానం తెలిసి ఉండవచ్చు కానీ భగవంతుడు అంత సూక్ష్మంగా ఉండలేడని తెలుసుకున్నప్పుడు దైవత్వం మనిషిపై బాధ్యత వహిస్తుందని నాకు అనిపిస్తోంది. మాస్టర్ చాలా శక్తివంతమైన మరియు అధిక క్యాలిబర్ (శక్తి) ఉంటే. అతను ప్రారంభంలోనే ఒక వ్యక్తి యొక్క బాధ్యతను దేవునికి ఇవ్వగలడు. కానీ మనిషికి వీలైనంత వరకు ప్రకృతిపై నియంత్రణ ఉన్నవాడు మాత్రమే చేయగలడు.

కాబట్టి ఈ ప్రక్రియను ప్రయత్నించకూడదు. సర్వశక్తిమంతుడు (అల్టిమేట్) తన ప్రవాహాన్ని మనిషికి పంపినప్పుడు, అది ఎల్లప్పుడూ బ్రహ్మ రంధ్ర ద్వారా వస్తుంది. మేము శిఖను ఉంచే (పాయింట్) ప్రాంతం (బిందువు) ఇది.

ప్రక్రియ ఏమిటంటే, బ్రహ్మ రంధ్ర కేంద్రాన్ని దైవం వైపు తెరవాలి మరియు దైవిక ప్రవాహాన్ని దానితో అనుసంధానించాలి. చాలా ముందు జాగ్రత్త తీసుకోవాలి. ఈ ప్రక్రియను ప్రయత్నిస్తున్నప్పుడు, ఒక బంధాన్ని పక్కపక్కనే అభివృద్ధి చేయాలి, తద్వారా బ్రహ్మ రంధ్ర కేంద్రం అవసరమైనంత శక్తిని మాత్రమే పొందుతుంది - లేకుంటే అది చాలా ప్రమాదకరంగా మారుతుంది. అలాంటిదేమీ మనసులో పెట్టుకోకూడదని, ఆజ్ఞలు కూడా అలానే ఉండడంతో ఆ పని చేసే పీఠాధిపతులకు ఇవన్నీ వెల్లడిస్తున్నాను. ఇది మరింత ఆలోచనకు పునాదిగా మారవచ్చు. ఏదైనా ఆవిష్కరణ జరిగితే, కొంతమంది శాస్త్రవేత్తలు మరియు వైద్యులు చేసినట్లు నేరుగా మనిషిపై ప్రయత్నించకూడదు. ఉన్నత కేంద్రాలను సరిగ్గా తాకినట్లయితే ప్రమాదకరంగా మారుతుంది. కాబట్టి ప్రమాదాన్ని ఎలా నివారించాలో ముందుగా ఆలోచించాలి. అతను పూర్తిగా సంతృప్తి చెందినప్పుడు, అతను అటువంటి ప్రక్రియ ఏదైనా ఉపయోగంలోకి తీసుకురాగలడు. వాస్తవానికి అనుభవం కూడా ఆవిష్కరణకు కారకాలు. కానీ ఉన్నత పరిశోధన పని కోసం జ్ఞానం

సరిగ్గా ఉండాలి మరియు ఇది అభివృద్ధి యొక్క ఉన్నత స్థితిలో జరుగుతుంది. ఈ సమయంలో మనిషి ఏ ఆలోచన చేసినా ఆ ఆలోచన సరైనదేనని హృదయం సంకేతం ఇస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, ఆలోచన యొక్క ఖచ్చితత్వం హృదయం ద్వారా కూడా ధృవీకరించబడుతుంది.

ఇది ధృవీకరణగా సంకేతాలను ఇచ్చే హృదయం యొక్క లక్షణం, దాని కోసం నాకు పదాలు లేవు, లేకుంటే నేను వాటిని వ్రాయవలసి ఉంటుంది. సంస్థ యొక్క ప్రతిశిక్షకుడు వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించవచ్చు. ఒక అభ్యాసకుడు లయ-గురువులో లీనమైతే, అతను భౌతిక రూపంలో లేకపోయినా ధృవీకరణ అతని నుండి వస్తుంది.

CHARMS అందాలు

సాధారణంగ జనులు ఏదో ఒక వ్యాపకంలో నిమగ్నులై ఉంటారు. అది పండితులకు పుస్తక పఠనం వలన వచ్చే మానసికాహ్లాదం; ఆరాధకుడికి ఆరాధనలోని ఆనందం; భక్తుడికి భక్తిలోని ఆకర్షణలు; సిద్ధుడికి సిద్ధుల వలన వచ్చే సంతోషం; సన్యాసికి ఏకాంత జీవనము; ఉన్నత స్థితిని పొందిన వానికి పరిపూర్ణుడుగ ఉండడంలో తృప్తి. ఆవిధంగా ప్రతి ఒక్కనికి ఏదో ఒక ప్రత్యేక రకమైన ఆనందాన్ని కలిగిఉండడంలో ప్రత్యేకమైన ఆకర్షణ ఉండి, దానిలోనే మునిగి ఉంటాడు. అదే అతడికి ముఖ్యాన్వేషణ అవుతుంది. దైవ మార్గాన్ని నిజంగా అన్వేషించే వానికి యివేమీ ఎటువంటి ఆకర్షణను కలిగి ఉండవు. అనంతుడైన ఆ దైవంతో ఐక్యాన్ని పొందడానికి ఆ పరమ గురువు ఎదుట తన పరిపూర్ణస్థితిలో కనబడడమే అతడి ఏకైక లక్ష్యం అవుతుంది. తనని కప్పి వుంచిన ఆ ఆవరణలను అన్నింటిని విసర్జించిన తరువాత మాత్రమే యిది సాధ్యం అవుతుంది.

ప్రజలు వారికి ఒకానొక విషయంపై గల ఆకర్షణా వ్యామోహంచే ఆ పనిని చేయడానికి పూనుకుంటారు. అటువంటిదే ఏదో అకర్షణ వారిని దివ్యత్వం వైపుకు లాగుతుంది. ఆ విధంగా ఆరాధనలోను, భక్తిలోను, సన్యసించడంలోను, ప్రశాంతత, ఆనందాలలో కూడ ఆకర్షణ ఉంది. వారు ఆ సత్యవిషయం కోసం కాక ఆకర్షణానుభూతి కోసమే శ్రమిస్తారు. కాని అకర్షణానుభూతి

కోసమే శ్రమిస్తున్నంత కాలం అది ఒక వినోద కాలక్షేపమే అవుతుంది. నిజమైన లక్ష్యానికి చాల దూరమై ఉంటుంది.

CHASTE LIFE పవిత్రమైన జీవితం

నిర్మలమైన జీవితమునకు ప్రాధాన్యమీయవలెను. అన్ని వ్యవహారములలో సమత్వమును కలిగియుండవలెను. నిర్మలత మరియు సమత్వము వ్యక్తి యొక్క నడవడికను తెలుపును

CHILD-HOOD చిన్న తనం, బాల్య దశ

పసిబిడ్డ మాట్లాడుట, ఆలోచించగల స్థితి వచ్చువరకు, తల్లిదండ్రుల, ఇతరుల యొక్క సూచనలు, సలహాలు (భావప్రేరణలు) అప్పుడే ఏర్పడుచున్న వారి శీలము పై ప్రభావము కలుగి, వారి జీవన విధానములో ఒక భాగమైపోవును. ఆ బిడ్డకు యవ్వనము వచ్చుసరికి, తల్లిదండ్రుల, ఇతరుల సలహాలు,సూచనలుయొక్కప్రభావముఆ బిడ్డ మీద చాలా వరకు పనిచేయును. ఈ వయసు నుండే ఆలోచనాశక్తి ప్రారంభమగును గావున, తనకు తానుగా వాటికి తగినట్లుగా మలచుకొనును. యీ వయసులోనే తన చుట్టూ ఉన్న వాతావరణము ఆ బిడ్డ మీద ప్రభావముచూపును. మరియు ఆ బిడ్డ చుట్టచుట్టిన త్రాడులా తయారగును (త్రాడుచుట్ట) అప్పుడు ఆ చుట్టను భస్మము చేసినను ఆ చుట్ట చెరిగిపోదు. అందువలన తల్లిదండ్రులు, చంటిపిల్లలు మాట్లాడుట, తమకు తాముగా ఆలోచించుగల స్థితి వచ్చువరకు యీ విషయమై తగు శ్రద్ధ వహించవలయును. తల్లిదండ్రులు ఆ వయసులో చంటి పిల్లల ముందు సముచితమైన వాటినే మాట్లాడవలయును. పసిబిడ్డకు గ్రహణశక్తి, ఆలోచించుశక్తి లేకపోయినప్పటికి తల్లిడండ్రులు మాట్లాడిన మాటలు గుర్తులు, ముద్రలను గ్రహించగలరు. అందువలన పెద్దలు పసిపిల్లల ముందు అర్థంలేని అసందర్భపు మాటలు మాట్లాడకూడదు. మహాభారతంలోని అభిమన్యుని ఉదాహరణ అందరికీ తెలిసిందే.

CHITS చిత్

అస్థిత్వము, స్వాభావిక స్వరూపముతోడి ఆత్మయొక్క ఉనికిని సృష్ట్యాదివరకు గుర్తించ వీలగును. సూక్ష్మాతి సూక్ష్మమగు అంతటి ప్రాథమిక స్థితి యందలి ఉనికినుండి ఆత్మ స్థూలాతిస్థూల స్వరూపములవరకు వచ్చినది. వీటిని ఆత్మను చుట్టుకొనియున్న పొరలని అనవచ్చును. తొలి పొరలు బహు సూక్ష్మమైనవి. వీటితో మనము మన మాతృభూమియగు భగవత్ సామ్రాజ్యమున వుంటిమి. అహంకారమనెడి పొరలు చేరుచు వచ్చెను. అనంతరము అపరిష్కృత రూపమున ఉన్న మనస్సు, చిత్తము, బుద్ధి, అహంకారములనునవి మన స్థాల్యమును వృద్ధిపొందించ నారంభించెను. క్రమేణ సంస్కారములేర్పడుచు వచ్చెను. అవి వాటి ఫలితములు చూపసాగెను. సద్గుణ దుర్గుణములు పొడసూపెను. మెల్లగా మన ఉనికి సాంద్రస్వరూపము దాల్చెను. సంస్కారముల ప్రభావమున సుఖ, దుఃఖ, కష్ట సుఖానుభూతులేర్పడెను. మన సుఖసౌఖ్య ప్రీతులు కష్ట దుఃఖ నిరసనలు మరికొన్ని చిక్కులను సృష్టించినవి. మనము తరచు బాధాకష్టములచే పరివేష్టితులమై యుందుము. వీటినుండి వెలికివచ్చుటే మన ప్రధాన లక్ష్యమని తలచెదము. ఇది ఈ సమస్యను కడు సంకుచిత దృష్టితో చూచుట.



మనిషి ఆత్మ చైతన్యాన్ని కలిగి వుంది. ఈ చైతన్యము స్పష్టంగా దివ్య సంకల్ప ఫలితం. ఆ దివ్య సంకల్పమే వస్తువుల రూపకల్పనకు కారణం అయింది. మన సంకల్ప ఫలితంగా మన భావనా శక్తిని ప్రయోగించి మనతో తీసుకు వచ్చిన వస్తువులను మనం తయారు చేసుకోడం జరిగింది. ఆ విధంగా మన చుట్టూ వున్నదంతా ఆత్మయొక్క నిజస్వభావానికి వ్యతిరేకంగా వుంది. శాంతి ఆత్మయొక్క లక్షణం; దానికి వ్యతిరేకమైన అశాంతి శరీర లక్షణం. కాని దీన్నంతటిని మనకు మనమే చేసుకున్నాము. ఇది మన పనే. ఇప్పుడు ఈ చర్యలు ప్రతి చర్యల ఫలితంగా ఏర్పడిన భగ్గుమనే శబ్దం మనకు బాధలు దుఃఖాల రూపంలో కనపడింది. మనం వాటికి ఏదో విధంగా శక్తిని యివ్వకుండ ఆపివేస్తే అవి నీరుపోయని మొక్కల వలె వాడిపోతాయి. శారీరక ప్రజ్ఞతో కూడిన మన భావనను ఆత్మవైపుకు మరల్చినప్పుడు మాత్రమే ఇది సాధ్యం కాగలదు. మన తప్పుడు పనులు వలన దుఃఖాలు, క్లేశాల రూపాన్ని దాల్చిన విషయాలు వాడిపోవడం ప్రారంభిస్తాయి, లేదా అధిచేతన ఫలితంగా ఎక్కువగ ప్రభావితం అవుతాయి. కాల క్రమేణ అవి పూర్తిగా తొలగిపోతాయి. వాటి భగ్గుమనే శబ్దాలు కూడ ఆగిపోతాయి. మనిషి అప్పుడు ఆదిలో దివ్యసంకల్ప ఫలితంగా చైతన్యవంతమైన ఆత్మ ప్రజ్ఞా స్థితిలో వుంటాడు.

కొందరు వ్యక్తులు మనస్సాక్షి తమ గురువు అని చెబుతారు మరియు వారు దానిని అనుసరిస్తారు. మనస్సాక్షి అనేది మనస్ లేదా మనస్సు, బుద్ధి, లేదా బుద్ధి, చిత్త లేదా స్పృహ మరియు అహంకార్ లేదా అహంకారంతో రూపొందించబడింది. ఇవన్నీ శుద్ధి చేయబడి, సమతుల్యతలోకి వస్తే తప్ప, మనస్సాక్షి నిజమైన స్వరం ఇవ్వదు. కాబట్టి మనస్సు యొక్క అన్ని విభాగాలలో స్వచ్ఛత అవసరం.

పరమాత్మలో లేనిది, తనలో మాత్రమే ఉన్న దానితో వాదనకుదిగే వారిని ఎందరినో నేను కలవడం తటస్థించింది. కొందరు తాము తమ అంతరాత్మనే గురువుగా చేసుకున్నామని అంటారు. అయితే వారు తమ అంతరాత్మను గాక, కచ్చితంగా తమ అహంకారాన్నే గురువుగా చేసుకున్నారని నా నమ్మకము. శాస్త్రరీత్యా అంతరాత్మ అనబడేది మనస్సు, చిత్తము, బుద్ధి,

అహంకారాలనే నాల్గింటి సమ్మేళనము. ఈ నాలుగు పరిపూర్ణంగా శుద్ధమైనప్పుడే అంతరాత్మ సరియైన సూచనలనిస్తుంది. ఇవి పరిశుద్ధమైనపుడే ఉన్నత శక్తులు లభిస్తాయి. అదే సమయంలో పరిశుద్ధత అంతటా వ్యాపించడం మొదలవుతుంది. సరియైన మార్గాన్ని అనుసరించకపోతే, సరియైన ఫలితాలనివ్వదని ఇక్కడ స్పష్టం చేస్తున్నాను. మనమందరము సాక్షాత్కారాన్ని కోరుతాము కాని మనలో కావలసిన తపనలేదు. మనమందరము మన మొదటి స్థాయికి చేరాలనీ, ఈ భూలోకపు, ఆ దివ్యలోకపు జీవితాల అంతరాన్ని పరిశీలించగలగాలని ప్రార్థిస్తున్నాను.

CHIT-LAKE చిత్ లేక్

మానవ నిర్మాణానికై క్రిందికి ప్రవహించిన ఆ శక్తి ప్రవాహం దాని స్వభావ లక్షణంచేత ఆకాశం (Space) గుండా పయనించి, అనేక చర్యలను ప్రభావితం చేస్తూ మార్పు చెందుతూ వచ్చింది. సామాన్యంగా ప్రతి ఒక్క చర్యవలెనే అదికూడ ఒక కేంద్రాన్ని ఏర్పరచుకుంది. ఈ కేంద్రమే "మానస సరోవరము" గా తెలియబడుతోంది. అది తనకు అవసరమైన ప్రతి వస్తువును ఏర్పరచుకుంటూ క్రిందికి దిగి వచ్చింది. ఆ విధంగా సృష్టిక్రియకు సహకరించిన కారణాలన్నీ సమీకృతమయ్యాయి. ఈ విషయంలో అతడి స్వశక్తిగాని, గురుశక్తిగాని తోడ్పడక పోతే దానికి ఊర్ధ్వంగా పైకి వెళ్ళే స్వభావమే వుండదు. ఆ పరిస్థితిని అధిగమించినప్పుడు అది ఊర్ధ్వగమన స్వభావాన్ని తిరిగి పొందుతుంది.

CIRCLES వృత్తాలు

వృత్తం యొక్క కేంద్రం, సూక్ష్మంగా గమనించినట్లయితే, దానిలోనే మరొక చిన్న లేదా సూక్ష్మమైన వృత్తం ఉంటుంది. అందుకని దానికి ఇంకో చక్కటి కేంద్రం ఉండాలి. ఇదే ప్రక్రియ అనంతం వరకు కొనసాగుతుంది. లేకపోతే, చిన్న వృత్తాలలో ప్రతి ఒక్కటి పెద్ద బాహ్య వృత్తానికి కేంద్రంగా పనిచేస్తుంది. కారణం లేదా ఊహ మూలం లేదా ముగింపును కనుగొనడంలో విఫలమవుతుంది

“సత్యోదయము” లో వృత్తాకార చిత్రంలో చూపిన విధంగా మాయా పరిధికి సంబంధించిన మొదటి అయిదు వృత్తాలు అవ్యక్తగత స్థితి వరకు వ్యాపించి ఉన్నాయి. తరువాతి పదకొండు వృత్తాలు అహంకారపు చివరి అవధి వరకు గల వివిధ స్థితులను ఆవరించి ఉంటాయి. అహంకార మండలం తరువాత వచ్చు కేంద్ర మండలం కూడ ఏడు వలయాలను కలిగి ఉంది. అర్థం కావడానికి వాటిని తేజోవలయాలని అనవచ్చు. ఏడువృత్తాల గుండా పయనించిన వాడు అంతిమ స్థితి అయినటువంటి పూర్తి విముక్తిని పొందుతాడు

హృదయమండలం, కేంద్ర మండలం మధ్యన ఉన్న పదకొండు వృత్తాలు అహంకారపు దశలను అన్నింటిని ఆవరించి ఉంటాయి. వాటి ద్వారా పురోగమించిన కొద్దీ స్థితి మరి మరి సూక్ష్మం అవుతుందిఈ వృత్తాలలో ప్రతి దానియందు అసంఖ్యాకములైన బిందువులు, గ్రంథులు ఉన్నాయి. అద్భుతమైన యీ ప్రాణాహుతి పద్ధతే కనుక లేనట్లయితే సామాన్య పద్ధతిలో ఒక బిందువు నుండి మరొక బిందువుకు ప్రయాణం చేయాలంటే ఒక పూర్తి జీవితకాలం పట్టివుండేది. పరతత్వపు దిశలో మానవుడు చేరుకోగల అంతిమ పరిమితిని గురించి స్థూలంగ అంచనా వేయడానికి యిది తోడ్పడుతుంది కూడ. ఆపైన తేజో వలయాలు ఏడింటిని (Seven rings of light) దాటిన తరువాత అపారమైన, అవధులు లేని అనంతము యొక్క విశాల విస్తరణయందు ప్రవేశించి అందులో యీదులాడడం ప్రారంభిస్తాము.

ఒక మహాత్ముడు ఎంతటి ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికి, మానవత్వం యింకా మిగిలి ఉంటుంది. మానవత్వం అనేదే ఒక పరిమితి. "ప్రజలు మృత్యువు అంటే భయపడతారు, కాని సంపూర్ణ బ్రహ్మానందాన్ని పొందడానికి మరణించాలని నేను ఎంతో కోరుకుంటాను,” అని కబీరు ఒకసారి అన్నారు. ఒక్కొక్కప్పుడు నేను స్వర్గ సింహాసనాన్ని అధిష్టిస్తాను, ఒక్కొక్కప్పుడు నా పాదం కంటె కూడ తక్కువ స్థాయిలో వుంటాను,” అని ఒక పర్షియన్ కవి అంటాడు. ఈ పరిమితిని లేక బంధాన్ని తెంపేస్తే, అశాశ్వతమైన యీ మానవ శరీరాన్ని విడిచి ఆత్మ ఎగిరిపోతుంది. అందుచేతనే గురువులు దాన్ని ముట్టుకోరు. మన లాలాజీ కనిపెట్టిన అనేకమైన వాటిలో పదహారు వృత్తాలు ఒకటి. అది “సత్యోదయం”లో పటంలో చూపబడింది. నా

గురు మహారాజ్ మరియు ఆయన చే అనుగ్రహించబడిన వారు తప్ప మరెవ్వరు వాటిని దాటి యింతవరకు వెళ్లలేక పోయారు. తను 17 వ వృత్తంలోకి ప్రవేశించాలనే సంతోషకరమైన వార్తను ఎవరైనా తీసుకుని వస్తే ఆత్మ మూలంలోకి ఎగిరిపోకుండ ఉండేట్లు అక్కడ ఒక బంధాన్ని సృష్టించడం గురువు కర్తవ్యం. నా జీవిత కాలంలోనే ప్రజలు తాము దీని వరకు ప్రవేశాన్ని పొందామన్న సంతోషకరమైన వార్తను తేవాలని నా కోరిక. కాని యిదంతా దైవం చేతిలోనే ఉంది. దీని కతీతంగా వెళ్లడానికి ఎటువంటి ఆరాధన, సాధన కూడ ఎన్నటికి సహాయపడ జాలదు. దీని వరకు ప్రవేశాన్ని పొందిన గురువు సంకల్పశక్తి మాత్రమే ప్రయాణంలో ముందుకు పోవడానికి తోడ్పడుతుంది.

CLEANING శుభ్రపరచడం

మనిషి మనస్సును కలిగి ఉంటాడు, ఇది విశ్వం ఏర్పడటానికి దారితీసిన ప్రాధమిక ప్రకంపనల ప్రభావంతో చర్యలోకి వచ్చిన శక్తిలో ఒక భాగం. ప్రకంపనల మూలంలో ఉన్న సంపూర్ణ స్థితి మానవ మనస్సు లేదా మానస్ యొక్క పునాదిలో కూడా ఉంటుంది. కానీ మనస్సు యొక్క అధిక కార్యాచరణ కారణంగా, ఆ సంపూర్ణ స్థితి యొక్క అవగాహన పోతుంది మరియు అది నిస్తేజంగా పెరిగినట్లు కనిపిస్తుంది. సహజ్ మార్గ్ వ్యవస్థలో ప్రాథమిక అన్వేషణ ఏమిటంటే, దాని స్థూల మరియు అసంబద్ధ ధోరణుల నుండి విముక్తి పొందేందుకు, ప్రారంభ దశలోనే సరైన శుభ్రత మరియు మనస్సు యొక్క నియంత్రణను చూడడం.

సహజ్ మార్గ్ కేంద్రాలను శుభ్రపరిచే పద్ధతిని సిఫారసు చేస్తుంది మరియు మాస్టర్ స్వయంగా దానిని ప్రసార ప్రక్రియ ద్వారా చేస్తారు. మాల్ (స్థూలత్వం) విక్షేపం (చంచలత్వం) మరియు అవరన్ (కవరింగ్‌లు) తొలగించి పద్ధతి ప్రకారం శుభ్రపరిచేందుకు మాస్టర్ హాజరవుతారు. నా తీరిక వేళల్లో నా శిక్షణలో ఉన్న అభ్యాసాలను శుభ్రం చేయడంలో నేను ఎక్కువగా బిజీగా ఉంటాను, వారిలో భగవంతుని స్మరణను పెంపొందించుకోవడం కోసం, ఈ సేవ నాకు భగవంతుని ఆరాధనకు ప్రత్యామ్నాయం, అందుకే నా ముందున్న కర్తవ్యం. కానీ ఇది

చాలా దుర్భరమైన పని మరియు చాలా కాలం అవసరం, ఇది బహుశా అభ్యాసకుని ఓపికను పోగొట్టవచ్చు.

ఒక సాధారణ నియమం ప్రకారం, శుభ్రపరిచే ప్రక్రియ అమలులో ఉన్నప్పుడు, లేదా ముద్రలు మరియు బంధాలు వదులుతున్నప్పుడు ధ్యానం పట్ల పెద్దగా ఆసక్తి కనబరచదు, వాస్తవానికి ఇది ఏకైక ప్రభావవంతమైన (కోర్సు) పద్ధతులు మరియు అతని పవిత్ర కారణానికి గొప్పగా ఉపయోగపడుతుంది. కానీ నేను ఈ విధంగా ముందుకు సాగుతున్నప్పుడు, శాంతి మరియు సంతృప్తి కోసం అతని తృష్ణకు కూడా నేను భత్యం ఇవ్వాలి, అతను కోరుకునే మరియు విలువైనది. ఈ కారణంగా అతను నా నుండి ఈ రకమైన ప్రసారాన్ని పొందుతున్నప్పుడు మధ్యవర్తిత్వం పట్ల ఆసక్తి చూపనప్పుడు, అతను దాని వల్ల ప్రయోజనం లేదని భావించి, తత్ఫలితంగా సత్సంగాన్ని విడిచిపెట్టాడు. అతను తన ఆధ్యాత్మిక శిక్షణ మార్గాల కోసం నిబంధనలను నిర్దేశించకూడదు, ఎందుకంటే అభ్యాసకుడికి ఏది ఉత్తమమో ఉపాధ్యాయుడు మాత్రమే అర్థం చేసుకోగలడు.

సాయంకాలం సుఖాసనమున అర్ధగంట కూర్చొని క్లిష్టతలు, జటిలమైన నీ పూర్వాలోచనలు నీ శరీరంలోని స్థాల్యత, ఘనత్వములన్నీ నీ వెనుకభాగంనుండి కరిగిపోతున్నట్లు లేదా పొగరూపంలో ఆవిరైపోతున్నాయని భావించుము. అది నీ మనస్సును క్షాళన కావించడానికి తోడ్పడి, మన సమర్థ గురువర్యుల ఫలప్రదమైన ప్రభావాన్ని గ్రహించేటట్లు చేస్తుంది. నీవు యీ అవాంఛనీయ పదార్థమునుండి విముక్తుడవు అయినట్లు గుర్తించిన వెంటనే నేను తగిన చర్య తీసికుంటాను.

సాయంకాలం చేసే క్షాళన పద్ధతి వలన ప్రజలు ప్రయోజనం వారు దాన్ని చేసే విధానం పొందడం లేదని తెలుస్తోంది. లోపభూయిష్టంగ వుండడమే దానికి కారణం. మీ కేంద్రంలో సత్సంగాన్ని నిర్వహించే వారందరికి చెప్పి, నీవు కలిసే వారందరికి మాట పూర్వకంగ వివరించాలి. నిజానికి వారు మొదట స్థూలత్వం పై ధ్యానం చేయడం ప్రారంభించి, అప్పుడు అది

వెనుక వైపునుండి పొగ రూపంలో వెళ్ళిపోతున్నట్లు భావిస్తారు. నిజం చెప్పాలంటే వారు అది పొగ రూపంలో వెళ్ళి పోతోందని భావిస్తూ దాన్ని సంకల్ప శక్తితో బయటకు నెట్టి వేయాలి.

ప్రశిక్షకులు అభ్యాసులలోని స్థాల్యతలను తొలగించి శుద్ధిచేస్తూవుంటే, వారు మరల వాటిని తమచుట్టూ చుట్టుకుంటున్నారు. మీ కాళ్ళమీదనే మీరు నిలబడవలసి ఉన్నట్లుగా, ఈ సమస్యకు పరిష్కారం కూడ మీరే అన్వేషించవలసి ఉంది. దీనికి తగిన శక్తి అవసరమనుటలో సందేహంలేదు. దీనికై మా సహాయము తప్పని సరి.అది ఎల్లప్పుడూ మీ అందుబాటులోనే ఉంటుంది.

నిర్మలీకరణ చర్య జరుగుతున్నప్పుడు గాని, ముద్రలు, బంధములు సడలించబడుతున్నప్పుడు గాని సర్వ సాధారణంగా సాధకుడు ధ్యానంలో అంత ఎక్కువ ఆసక్తిని అనుభవించడు. వాస్తవానికి అదొక్కటే ప్రయోజనకర మార్గం; అతడి పవిత్రాశయానికి అది అత్యంత సహాయకారి. కాని నేనావిధంగా చేస్తూ పోతున్నప్పుడు, అతడు ఎంతో విలువిచ్చి కాంక్షించే శాంతి, సంతృప్తులకు అతడు పడే తపనకు కూడ నేను అవకాశమీయవలసి వస్తుంది. నానుండి ఈ విధమైన ప్రాణాహుతిని పొందేటప్పుడు ధ్యానంలో అతడికి ఆసక్తి వుండదు. దాని ఫలితంగా అది నిరుపయోగమని భావించి అతడు సత్సంగంనుండి వైదొలగుతాడు.

CLEANING METHODS FOR PRECEPTORS ప్రిసెప్టర్ల కోసం శుభ్రపరిచే పద్ధతులు

వ్యక్తిగత సిట్టింగ్ ఇచ్చే సమయంలో శిక్షకులకు.

శిక్షకుడు అభ్యాసీ హృదయంలోని అనవసరమైన వన్నీ తీసివేసి అతనిలో నిద్రాణంగా ఉన్న పరతత్వపు స్థితిని జాగృతం చేయాలి. ఈ ప్రక్రియ ద్వారా అభ్యాసి తన పురోగతికి కావలసిన శక్తిని నిరంతరాయంగా తనలో నుండే పొందుట వలన అతని పురోగతి శ్రీఘ్రముగాను, పరి పూర్ణముగాను జరిగి శాశ్వతమవుతుంది. అదెపద్ధతి ప్రతి బిందువు లేదా చక్రము వద్ద పునరావృతము చేయవలెను. ఈ ప్రక్రియలో గల సూక్ష్మ విషయాలు అనుభవం ద్వారా తెలియ వస్తుంది.

ఒక నిర్దిష్టమైన విధానంలో పని చేసుకుంటూ పోయే ఉప బిందువుల గురించిన అవగాహన సరిగా లేక పోయినా లేక ఎంతమాత్రపు శక్తిని ఉపయోగించాలి, అనె దానిపై అవగాహన లేక పోయినా శిక్షకుడు మాములుగా చెసే హృదయ నిర్మలీకరణ మాత్రమే చేయవలెను.

శిక్షకుడు అభ్యాసి మనస్సు పరతత్వపు స్థితిని పోలి ఉందని భావించి దాసిని పరతత్వం వైపుగా మళ్ళించి తనకు తానుగా అది పరతత్వం పై ధ్యానం చేస్తున్నట్లుగాను, తద్వారా అది తన విశ్వశృంఖలమైన ప్రవృత్తులను విడనాడుతున్నట్లుగాను సంకల్పము ఇవ్వాలి. ఈ మొత్తం ప్రక్రియను ఒక భావనగా తీసుకొని ప్రాణాహుతి ప్రసారం జరుగుతున్నంత సేపు అదే భావన తో ఉండాలి.

ప్రాచీన కాలంలో శిక్షకులు హృదయ మండలానికి పూర్తిగా ప్రాణహుతిని ప్రసారం చేసిన తరువాత ఉన్నత మండలాలను క్షేత్రాలను పరిగణలోనికి తీసుకొనే వారు కాని కాలానుగుణంగా ప్రస్తుత పరిస్థితులలో నిమ్నస్థాయి చక్రాలను కూడ హృదయ మండలాన్ని నిర్మలీకరణ చేసే ప్రక్రియతో కలిపి చేయడం మంచిదని నా అభిప్రాయం. కాని వాటిని మరీ ఎక్కువగా పూర్తిగా నిర్మలీకరణ, చేయకుండా జాగ్రత్త తీసుకొనవలెను. ఎందుకంటే అలాచేస్తే అది అతనిలో మానవాతీత శక్తులు లేక సిద్ధులు జాగృత మవటం జరుగుతుంది. తగిన స్థాయిలో మనో ప్రవృత్తులు, వైఖరులు నిర్మలీకరణ జరిగి మార్పు సంభవించకుండా ఇటు వంటి శక్తులు జాగృతం చేయడం మంచిదికాదు.

CLEANING METHODS FOR ABHYASIS అభ్యాసి కోసం శుభ్రపరిచే పద్ధతులు

అభ్యాసం కోసం: రోజువారీ అభ్యాసం కోసం క్రింది ప్రక్రియలు సిఫార్సు చేయబడ్డాయి మరియు ప్రతి అభ్యాసి అతనికి సూచించిన పద్ధతిలో క్రమం తప్పకుండా చేయాలి.

ఈ క్రింది ప్రక్రియలు ప్రతీ అభ్యాసీత రోజు వారీ కార్య (క్రమంలో భాగంగా ఆచరించవలెను).

1.నీలోని అనవసరమైనవి అన్నీ నీ శరీరపు వెనుక భాగం నుండి బయటకు పోవుచున్నట్లు గా భావించి వాటి స్థానములో పవిత్రమైన దివ్య కృప మాష్టరు గారి హృదయం నుండి నీ హృదయం లోనికి ప్రవహిస్తున్నట్లుగా భావించాలి.

2.నీతల యొక్క ఉపరితల భాగంలో దివ్య జ్యోతి ఉందని భావించు. అది శాశ్వత దివ్య భాండాగారం తో సంబంధాన్ని కలిగి యున్నదని భావించవలిను. ఆ శాశ్వత దివ్య భాండగారంలోనుండి కొద్ది పాటి దివ్య కృప నీ శిఖరమునుండి కిందకు (ప్రవహిస్తూ నీ కుడి మరియు ఎడమ వైపు వైళ్ళ ద్వారా బయటకు పోవుచున్నట్లుగా భావించాలి. ఇదె ప్రక్రియ నీ శరీరములోని కుడి పార్శ్వము మరియు ఎడమ పార్శ్వముల గుండా బయటకు పోవుచున్నటుగా దృఢ సంకల్పముతో భావించాలి.

3.నీవు దివ్య కృపానంద సాగరములో మునిగి యున్నట్లుగా భావించాలి. ఆ కృపా తరంగములు పారదర్శకముగా గల నీ శరీరపు ముందు భాగము నుండి వెనుకకు పోవుచున్నట్లుగా భావించి, ఆ తరంగాలు తమతో పాటు నీలోని మాలిన్యములను, స్థాల్యమును వెనుక భాగమునుండి బయటకు తీసి వేయుచున్నట్లుగా భావించవలెను. ఈ పద్ధతి ప్రగాఢమైన నిర్మలీకరణ అవసరమైన వారి కొరకు నిర్ధశించడమైనది. అలాగే ఈ ప్రక్రియను రోజూ సాయం కాలము చేయవలెను.

<u>గమనిక:</u>

పైన విశదీకరించిన పద్ధతిలన్నింటిలోను అవరసమైన వాటిని వ్యవస్థనుండి బయటకు పాలద్రోలుటకు వ్యక్తి గత సంకల్ప బలమును ఉపయోగించవలెను. అలాగే ఈ ప్రక్రియ పూర్తిగా నిశ్చితంగా జరిగి తీరిందనే దృఢ విశ్వాసముతో పూర్తిగావించవలెను. (వ్యవస్థలోని మాలిన్యములు, స్థాలములన్నింటిన బయటకు పారద్రోలిందనీ దృఢంగా భావించవలెను)

దివ్య గురుదేవులు నీ ముందు కూర్చుని ఉన్నారని భావింపుడు వారి దివ్య శక్తి నీ వ్యవస్థ గుండా పోవుచూ, అనంతత్వ సాధనకై నాలో గల ఆటంకము లన్నీ నా వెనుక భాగము నుండి బయటకు పారద్రోలు చున్నట్లుగా ధృడ విశ్వాసముతో భావించాలి.

ఈ క్షాళనా కార్యక్రమం జరిగిన తరువాత "'వ్యవస్థఅంతా వారి దివ్యకృప తో నిండి యున్నట్లు గా భావించవలెను.

CLEANING TECHNIQUES

మొదటి విధానం

హృదయంలో మనో స్థితి అనవసరమైన తపనతో కొట్టు మిట్టాడు తుంది. మనస్సును 'అంతిమ సత్యం' యొక్క అంతర్భాగ మేనని స్వీకరించాలి. ఎట్లాగంటే ఆ రెండూన్నూ అనగా మనస్సూ మరియూ 'అంతిమ సత్యం' ఏక వర్ణము లైనవిగా భావించాలి. ఇచట 'వర్ణము' అనడంలో నా ఉద్దేశ్యము ఎరుపు, పసుపు, నలుపు మొదలగునవి కాదు. అంతిమ సత్యం జ్యోతియని వర్ణింప బడినది కనుక, మనస్సు కూడా అదియే అంతిమం యొక్క అంశగా ఉంటుంది. అదియే రూపంలో నున్న మనో మోమును అంతిమ సత్యం వైపు మరల్చి, అదే అంతిమ సత్యం లో నిమగ్న మైపోవాలి. మనో మోము బాహ్యం వైపు నుండి లాగబడి 'తత్' వైపుకు లాగ బడాలి; మరియు ఈ ప్రాణాహుతి సిట్టింగు సమయమంతా ఎవ్వరైనా అభ్యాసికి నిల్పి ఉంచాలి.ఇది మనస్సు యొక్క అన్ని లోటు పాట్లను తొలగిస్తుంది. "

రెండవ-విధానం:

సర్వబింధువులు మరియు పద్మములు ఒకదాని తరువాత ఒకటి తీసుకుని, మరియు వాటిలో ఉన్నట్టి స్థితిని క్షాళన చేసి భూమాస్థితిలో ఏకత్వం, పొందేట్లుగా చేయాలి. ఎంతగా అంటే అంతిమం యే ఆ రూపులో లేక స్థితిలో తనకు తానే జాగృతమైనదా అన్నంతగా ! అప్పుడు నేను ఇప్పటికే చెప్పినట్లు, మొదటి విధానంలో ఆ ఏకత్వ దశను, భూమ వైపునకు లాగవలెను. అనగా లయం చేయవలెను. "

"ఎంత సూక్ష్మ మైన విజ్ఞాన విషయం ఇది. ఎప్పుడైతే, స్వల్ప వస్తువు పెద్ద వస్తువు చేత అన్ని వైపుల నుండీ నొక్కబడితే లేక అందులో ముంచ బడితే పెద్ద వస్తువు దాని పరిధిలో అన్ని వైపులా చుట్టు ముడుతుంది. ఒక వేళ చిన్న వస్తువు పెద్ద వస్తువు చేత అన్నివైపులా ఎక్కువ కాలము నొక్కబడితే, ఈ చిన్న వస్తువు ఆ పెద్ద వస్తువు లో అంశ కనుక ఆ రెండు వస్తువులు ఒకే ఒక్క వస్తువుగా లయ మౌతాయి. ఎప్పుడు అన్ని చక్రాలూ ఈ నూతన విధానం ద్వారా దాటబడుతాయో అనగా అన్ని చక్రాలూ అంతిమ సత్యంతో ఏకత్వ స్థితికి కొని రాబడతాయో అప్పుడు ఆ మొత్తం స్థితి, అంతిమ సత్యం లో మునిగి పోతుంది. ఈ అభ్యాసము సాధకుని పై తగినంత కాలము కొనసాగింప బడుతే, ఎందరో పెక్కు సుగుణవంతులు, ఉత్తములైన వారి సౌభాగ్యమునకు, కష్ట సాధ్యమైనట్టియు, తమ స్వీయ సాధనచే సంవత్సరాలు కొలదియు సాధన చేసినా లభ్యము కానట్టి దానిని సాఫల్య పొందుటకు ఇదియే పద్ధతి. ఈ మొదటి విధానం ద్వారా మనస్సు యొక్క తపన అంత మౌతుంది. ఈ విధానం చాలా కష్టము మరియు అందరి వలన అభ్యసింప బడగలిగేది కాదు. ఎవరికైతే దైవం సంబంధము అనుగ్రహిస్తాడో అతడు దానిని నిర్వహిస్తాడు. నేను వ్రాయడానికై ఒక రహస్యాన్ని చెబుతున్నాను. దైవంలో పరిపూర్ణ లయత్వం (ఫానా ఫిల్లా) పొందడానికి ఇదియే విధానము ."

COLOURFULNESS రంగు రంగుల, వర్ణమయత

కాల గమనంతో పాటు మనస్సు యొక్క సహజ నిరాడంబర లక్షణం కూడ మార్పును పొంది, ఒక వర్ణమయతా స్వభావాన్ని సంతరించుకుంది. అది మన బాహ్యాంతరాలలో ప్రతి దానిపై ప్రభావాన్ని ప్రసరించింది. అందువలన మన ఆలోచనలోను క్రియలోను దేన్నైనా చేపట్టిన అది వర్ణమయతను అన్ని దశలలోను ప్రదర్శిస్తుంది.

COLOURLESSNESS రంగులేనిది

మన సంస్థ యొక్క విశిష్టత ఏమంటే అది బాగా విరగ బూచియున్నప్పుడు అంతా పాడుచే కప్పబడి (Covered over with desolateness) అరణ్యకముగా మారుతుంది. ఈ కారణంగానే అందులో ఎటువంటి అందం, ఆకర్షణ లేవు. అది కొంత ఆహ్లాదమైనదని నేను

చెప్పినట్లయితే, అప్పుడది రుచిలేనిదైఉంటుంది. ప్రతి దశలో రమ్యమైన వర్ణమయతకు అలవాటుపడి శాశ్వతానందాన్ని (పరమానందాన్ని అన్వేషిస్తున్నానని చెప్పుకునే వ్యక్తి దానివైపుకు ఏ విధంగ ఆకర్షితుడవుతాడు? ఏది ఏమైన, ప్రేమతో పిచ్చివాడై తనకు తెలియని దానికోసం, విలపించి, శోకించే వాడు మాత్రమే యీ స్థితిని అర్థం చేసికోగలుగుతాడు. అటువంటి స్థితిలో ఉన్నవాడు వేడుకలు, వినోదాల మధ్య ఉన్నప్పటికి అదే స్థితిని అనుభూతి చెందుతాడు. నాకు సంబంధించినంతవరకు, నేను ఎక్కడ ఉండడం తటస్థించినప్పటికి అక్కడ పరిసరాలన్నీ నా ఉనికి కారణంగ ఒక విధమైన నిర్జన వాతావరణంచే ఆవరించబడి ఉంటాయి. చమత్కారి అయినటువంటివాడు దానిని నవ్వు కలిగించే విధాలుగ వివరించవచ్చు. కాని బహుశః అది మాత్రమే నా స్థితిని గురించిన సరైన వర్ణన. నిజానికి మనస్సు యొక్క వర్ణమయ స్వభావం సంపూర్ణంగ మారినప్పుడే మూలమున ఉన్న విషయం బయటపడుతుంది. భౌతిక ప్రపంచం దృష్టిలో లేనప్పుడే, భావన సహజంగ మరో దానిపై నిలబడుతుంది. నాతో నిరంతర సాంగత్యం వలన దానికి అలవాటుపడిన వారికి తప్ప, అనేక మందికి నా యీ వర్ణరాహిత్యం అంత ఎక్కువగ నచ్చదు.

మనం తెచ్చి పెట్టుకున్న వర్ణమయతను విసర్జిస్తూ పూర్తిగ వర్ణరహితం అయ్యే వరకు విభిన్న స్థితుల గుండా పురోగమిస్తాం. మనం నిత్యం కల్పించుకుంటున్న సుఖదుఃఖాల

సంస్కారాలు మన ఆలోచనల యొక్క వివిధ వర్ణచాయలు మాత్రమే.

COLOURS USES IN TRAINING

"ప్రియ రామచంద్ర మరొక చాలా ప్రభావితమైన పరిశోధన తెచ్చాడు. పాశ్చాత్యులు పదార్థమును నాశనానికి దృష్టి పెట్టారు. వారు సామాన్యమైన మంచికి చేసిన దానిలో కూడా ఉన్నది. అతడు ఎలాంటి పరిశోధన చేశాడంటే అది భౌతిక శక్తి తన ప్రభావాన్ని ఆధ్యాత్మికతపై చూపించినట్లు. అతడు ఈ విషయంలో ఇంకా ఎక్కువగా ఆలోచించడనికి నేను అనుజ్ఞ ఇస్తున్నాను.

ఈ పరిశోధనలో విద్యుత్తు కాంతిని గాజు పలక ద్వారా పోనిస్తే వివిధ వర్ణముల సృష్టించి వాటినివిభిన్న ఆధ్యాత్మిక ప్రాంతములలో ఉన్న దానిని బట్టి నిర్దిష్ట సాధకుని పై ప్రసరింపజేయాలి. నేను ఒక చేర్పు చేస్తున్నాను. సాధకునిపై ప్రభావము యొక్క బలము విద్యుత్తు యొక్క బలమునకు అనుగుణంగా ఉంటుంది. గాజు పలక ద్వారా ప్రసరింప పడిన వర్ణ తేజము. బ్రహ్మాండ మండలమునకు చిక్కటి బూడిద వర్ణము తగినది. పసిమి తో కూడిన తెలుపు పరబ్రహ్మాండానికి తగినది. పిండదేశానికి తగిన వర్ణము ఎర్రటి గులాబీ. ఎవరికైనా చెడుప్రవర్తన ఉంటే సరియైన రంగు తేజము తో పాటు అలాంటి ప్రాణాహుతిని ఇవ్వడం వలన మంచి ప్రభావం ఉంటుంది. సరిగ్గా ఇదే శిక్షణ శ్రీ కృష్ణుని నుండి పూజ్యనీయ మహమ్మదు ప్రవక్త గారిచే పొందబడినది. నైతిక వర్తన తో పాటు చాలా సూక్ష్మగ్రాహకత్వం స్వార్థాతీతమైనట్టిది. శ్రీకృష్ణభగవానునిచే ఇదియే కూర్పు చేయబడినది. ప్రభు రాముని విషయంలో సత్ప్రవర్తనకు ప్రాముఖ్యము ఇవ్వబడింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. నీవు వినాశనాన్ని ప్రవేశపెట్టాలి.

TEN COMMANDMENTS దశ నిమయములు

1."వేకువజామున నిదురలెమ్ము. నీ పూజ, ప్రార్థన ఒకే ఆసనమున కూర్చొని పూర్తి చేయుము. నిర్ణీత సమయమున సూర్యోదయమునకు ముందయినచో మంచిది - పూజ కొరకు ప్రత్యేక స్థలము మరియు ఆసనమును ఏర్పరచుకొనుము. మానసిక మరియు శారీరక పారిశుద్ధ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ వహింపుము."

2."భక్తి మరియు ప్రేమతో నిండిన హృదయముతో ఆధ్యాత్మికోన్నతిని ప్రసాదింపుమనే ప్రార్థనతో నీ పూజను ప్రారంభింపుము".

3."భగవంతునితో సంపూర్ణమగు ఏకత్వమును (లయావస్థను) నీ గమ్యముగా నిర్ణయించుకొనుము. లక్ష్యమును సాధించువరకు విశ్రమింపకుము.

4"ప్రకృతితో తాదాత్మ్యమును చెంది మయనితో మిళితమగునట్లు నిష్కపటముగను మరియు నిరాడంబరముగను జీవింపుము."

5 “ఎల్లప్పుడు సత్యసంధతను కలిగియుండుము. దుఃఖములు నీ శ్రేయస్సుకొరకు భగవంతుని వరములుగా భావించి ఆయనకు కృతజ్ఞుడవై యుండుము.

6 “అందరినీ సహోదరులవలె భావించి వారియెడ ఆ విధముగనే వర్తింపుము.”

7 "ఇతరులవలన జరిగిన తప్పులకు ద్వేషము వహింపకుము. వాటిని దైవ వరములుగా కృతజ్ఞతతో స్వీకరింపుము.”

8"నీతి మరియు పవిత్రతతో కూడిన సంపాదనతో సంతోషముగా భగవద్భావనతో నీకు లభించినది భుజింపుము.

9“ఇతరులలో ప్రేమ మరియు భక్తి పూరితమైన భావనలను మేల్కొలుపునట్లు నీ జీవితమును ఉత్తమముగా మలచుకొనుము.

10 “రాత్రి పరుండబోవుటకు ముందు భగవంతుని సన్నిధానమును భావించుచూ, తెలియక చేసిన తప్పులకు దీనతతో పశ్చాత్తాపమును తెల్పుకొనుము. అట్టి తప్పులను మరల చేయనని కృతనిశ్చయముతో వినమ్రభావనతో క్షమాభిక్షను అర్థించి ప్రార్థింపుము."

COMPELLED బలవంతం చేయబడింది.

ఆఖరి ఉత్తరం చాల కఠినంగా వ్రాసాననే భావం నాకు మళ్ళీమళ్ళీ వస్తోంది. కాని నేను ఆ విధంగా వ్రాయవలసి వచ్చింది. నాలుకలో కఠినత్వం లేకపోతేనేమి కలంలో ఉన్నది కదా అనుకున్నాను. ఎందువలనంటే దానిలో ఉక్కు, కొయ్య కూడా ఉన్నాయి. ఈ కఠినత్వం కారణంగా సాధ్యమైతే నీపైననే నీవు కాఠిన్యం వహించి దివ్యప్రేమ ధారను ప్రదర్శించవచ్చు.

దైవసంకల్పం లేనిదే ఆయన దాసుని కూడ తనవైపుకు ఆకర్షించడు. ఆయన దర్శనం కూడ అసాధ్యం. ఇది నిజం. అయినప్పటికి యీ కాఠిన్యత కొంత మంచి ఫలితాన్నే తీసికొని రావచ్చును.

COMPLAINT ఫిర్యాదు

పూజకు లేక ధ్యానానికి సమయం దొరకడం లేదని ప్రజలు చెప్పడం నాకు తెలుసు. కాని వారి రోగాలకు, కష్టాలకు, శారీరక అవసరాలకు కావలసినంత సమయం వారికెప్పుడూ దొరుకుతుందని నా భావం. ఇది అందరికి కూడ బాగా తెలుసు. దీనికి కారణం ఈ విషయాలన్నీ వారికి దైవ కార్యాలకన్న ఎంతో ముఖ్యం. నిజానికి తన ప్రాపంచిక కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం లేకుండ మనిషి ప్రతిక్షణం దైవచింతనలోనే నిమగ్నుడై వుండగలడు.

COMPLETE IGNORANCE పూర్తి అజ్ఞానం.

అజ్ఞానపు తెర తొలగిపోగానే లభించుదానిని జ్ఞానమని ఎప్పటికైనా అనవచ్చునా? నిశ్చయముగా అనరాదు. రెండు విరుద్ధములను దృష్టిలో పెట్టుకుని, ఎవరైనా బాహ్యార్థంలో దీనిని జ్ఞానమని అనవచ్చు, కాని అది సరికాదు. ఈ పదం జ్ఞానార్థాన్ని తనలో ప్రతిబింబిస్తూ వుందా? లేదు. ఆత్మను, అధిగమించినపుడు కలిగే ఎఱుకయే జ్ఞానము. సత్త్వప్రాప్తి అంటే పరతత్వంలో ఏకంకావడమే. అటువంటప్పుడు జ్ఞానమునకు సంబంధించిన ప్రశ్న ఎన్నటికీ ఉదయించదు. అయితే ఆ స్థితి ఏమై వుంటుంది? జ్ఞానహీనతా - ఏమీ తెలియని స్థితా - అజ్ఞానమా - మరేమి? అదేదో అటువంటిదే అయివుంటుంది. దాన్ని మాటలలో వర్ణించుట సాధ్యంకాదని చెప్పవచ్చును. ఈ స్థితిని తెల్పుటకు చాలావరకు యోగ్యమైన పదం, నేను ఇంతకు ముందు చెప్పినట్లు “పరిపూర్ణ అజ్ఞానము". ఆధ్యాత్మిక మార్గములో చరించే వ్యక్తి చీకటి నుండి వెలుగులోనికి పయనిస్తాడని అనుకొంటూ వుంటాము. అంధకారం అవిద్య అయితే (సామాన్యముగా అందరూ భావించే అర్థంలో) విద్య వెలుగు. సత్యపథము వెలుగును ధ్యేయంగా తీసుకోదు. వెలుగు కాని చీకటి గాని కాక, రెండింటికి అతీతమయిన అనంతమునకు మనం చేసే యాత్రలో, దారి మధ్యలో మనము పొందు ఒక స్థితిమాత్రమే ఇది. అదేవిధముగా అవిద్య (అజ్ఞానము) నుండి మనము ప్రారంభించి, విద్య (జ్ఞానము) గుండా పయనించి, అవిద్య విద్య కాని, రెండింటికి అతీతమయిన, ఆ స్థితికి చేరుకుంటాము. వెలుగు చీకటిలలో ఏదీకాని, అవిద్య

విద్యలలో రెండూకానట్టి, ఆ స్థితిని, సరిగా తెలియజెప్పగల పదమేదైనా వుందా? ప్రపంచ పదజాలంలో దీనికి ఖచ్చితంగా సరిపోయే శబ్దమేదైనా లభిస్తుందా? ముమ్మాటికీ లేదు. కాబట్టి నేను దానిని "పరిపూర్ణ అజ్ఞానము" అని అంటాను. ఇది ప్రాథమికమైన, స్థూలరూపంలోని, అజ్ఞానం కంటే భిన్నమైనది.

COMPLEXITIES సృష్టించుకొనియున్న చిక్కులు

నేను నిన్ను నిజంగా ప్రేమించక పోయినట్లయితే నాకు దివ్యప్రేమ లేదనే నిందను ఆరోపించడం సబబే అవుతుంది. మహాత్ముల కృపలో నీకు నమ్మకం ఉందని తెలుసుకోవడం నాకు సంతోషం కలిగించింది. దానికి సమానమైనది ఏదో నీ హృదయాంతరాళంలో ఉన్నప్పుడే ఆ నమ్మకం కలుగుతుంది. మనిషి తన లోపాలను గుర్తించడం ప్రారంభించినప్పుడు యీ భావం తీవ్రమవుతుంది. అప్పుడు హృదయానికి తాను సృష్టించుకున్న చిక్కులను సహించడం కష్టమవుతుంది. దైవం తన యందున్న దాన్ని మాత్రమే మనకు యివ్వడం జరుగుతుంది. మనం మాత్రం మన ప్రయత్నాలతో సృష్టించుకున్న దానిని మాత్రమే మనలో పోగుచేసుకున్నాం. మనం భౌతిక ప్రపంచానికి సన్నిహితంగ అంటి పెట్టుకుని ఉండడం వలన మన ప్రయత్నాలన్నీ మనకు తెలియకుండానే ఆలోచనలో చిక్కుల్ని సృష్టించడంవైపుకే మళ్ళాయి. ఇదే బంధముల రూపాన్ని పొందుతుంది. వాటి ప్రభావం మూలంగ ఆధారపడమని ఆదిలో మనకు ప్రసాదించబడిన దాన్ని సంపూర్ణంగ నిర్లక్ష్యం చేసి ఆబంధములన్నీ దైవంనుండే వచ్చినాయని మొరపెట్టుకుంటాము. మతాలన్నీ భగవంతుని కృపాకటాక్షాలపై ప్రోత్సహిస్తాయి. కాని మనలో చిక్కుల్ని సృష్టించిన వాడు భగవంతుడే అయితే ఆయన కృపాకటాక్షాలపై ఎదురు చూడాలనే ఆలోచన ఎవరికి వచ్చి ఉండేది కాదు.

COMPLETE SURRENDER

ఇప్పుడు వ్యక్తి ఒక స్థితి నుండి మరొక స్థితికి కదులుతున్నప్పుడు అచట ఒక విధమైన చైతన్య రహిత అనుభవాన్ని పొందుతాడు. దీనిని ఇలా ఉపమానంలా అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తి నదికి ఈవల ఒడ్డున నిలబడి ఉన్నాడు ఆవల ఒడ్డున చేరడానికి నదిని

దాటాల్సి ఉన్నది. అతడు చేయవలసిన మొట్టమొదటి పని నదిని దాటడానికి ఒక పడవను చూసుకోవాలి. అప్పుడు అతడు దానిపై కూర్చుంటాడు. అతడు ఇప్పుడు కూర్చున్నంత సేపూ అంతకు ముందు ఈవలి ఒడ్డుకు పరిగెత్తుకు వచ్చినప్పటి కదలికను ఇప్పుడు అనుభూతి చెందడు. ఇది మధ్యంతర స్థితి అని కూడా చెప్పబడుతుంది. ప్రతి అడుగులోనూ అభివృద్ధి పథంలో మన విధానంలో ఉంటుంది. కొంత మంది ప్రజలు ఈ మధ్యంతర స్థితిని నదిని తక్షణమే దాటి వేస్తారు. వారికి దానినిగూర్చి తెలియదు. కొంతమంది సమయం ఎక్కువ తీసుకుంటారు. ఎలాగైతేనేమి విశ్వాసం ధృఢంగా ఉంటే ప్రేమ రోజురోజుకు పెరుగుతుంటే అందరూ గమ్యాన్ని ఏదో ఒకరోజు చేరతారు. పరిపక్వతలో లోటు అక్కడ సంభవించేది ఇక్కడ ఉండే దానికి అనుగుణంగా ఉంటుంది. ఈ విధానంలో లెక్కలేనన్ని సూక్ష్మ బిందువులు ఉన్నాయి మరియు నేను హామీకూడా ఇస్తాను నిజమైన అన్వేషకులకు ఏదైతే ఎదురవుతుందో అదంతా ఆశాజనకంగా ఉంటుంది. గురుదేవుల ఎడల వ్యక్తికి ఉన్న ప్రేమ విశ్వాసములకు తగినట్లుగా అభివృద్ధి ఉంటుంది. దశలు కూడా దీనికి అనుగుణంగా ఉంటాయి. ఒక వ్యక్తి 'ఎ' అనే బిందువు నుండి 'బి' అనే బిందువుకు చేరినప్పుడు తనలో ఏది వృద్ధి చేసుకోడో మరొక వ్యక్తి 'ఎ' నుండి 'బి' కి పయనించేటప్పుడు పొందవచ్చును.

బాహ్య పరంగా చూస్తే ఇద్దరూ ఆ బిందువును చేరినట్లే అవుతుంది. కానీ వారి స్థితులలో తారతమ్యం వారి భావన మరియు ప్రేమాధిక్యత లేక లోటుకు తగ్గట్టుగా ఉంటుంది. మాష్టరు తన విధిని వారిద్దరు విషయంలో సమంగా వర్తించారు. మరియు వారిని గమ్యానికి తెచ్చారు. కానీ శిష్యుడు తన ఆత్మ నిగ్రహం మరియు విధి నిర్వహణలోని లోపము వలన బాధ అనుభవించాడు. అందరూ ఈ సూత్రములకు సంబంధించి తమను తాము గణించు కోవచ్చును మరియు తమ దర్శనం తమలో ఉన్న ప్రేమ విశ్వాసము ఆత్మ నిగ్రహములకు అనుగుణంగా అంచనా వేసుకోవచ్చును.

ఈ విషయాలు నేను ఈరోజు స్పష్టంగా చెప్పాను. ఎందుకంటే ప్రజలు రాబోయే కాలంలో తమ గురుదేవులును వ్యతిరేకించకుండా ఉండుటకై అన్నిటి కంటే ఉత్తమమైనది నేను ఈరోజు

చెబుతున్నాను. ఒక వ్యక్తి అన్నింటినీ తన గురుదేవులకే వదిలి వేయడం. ఇది అత్యుత్తమ పద్ధతి. విశ్వాసం, ప్రేమ అన్నీ ఆయనలో కోల్పోవడమే! అంతే కాక జిజ్ఞాసువు తాను ఏం చేస్తున్నాడో ఎఱుక లేకుండా ఉండాలి. దీని అర్థం అతని పరిపూర్ణ విధేయత. దీనిని సంపూర్ణ శరణాగతి అంటారు. అచట గురుదేవుల యెడల ఫిర్యాదు లేదు మరియు తన అభివృద్ధి గూర్చి ఆలోచన లేదు. గురుదేవులు తాను ఇష్టపడితే అచటకు తీసుకువెళ్ళవచ్చును. అతనికి దేనిని గూర్చి చింత లేదు.

మరొక విధానం కూడా ఉన్నది. పైన పేర్కొన్న అత్యుత్తమ విధానం కంటే కాస్త దిగువ స్థాయికి చెందినది. ప్రతీది అది మంచి కానీ లేక చెడు కాని ఏదైనా రానిమ్ము. గురుదేవులు నుండే అది వస్తున్నదనే భావన కలిగి ఉండటం.

CONCENTRATION ఏకాగ్రత

ఏకాగ్రత అనేది ఎరుకతో కూడిన మానసిక కార్యకలాపం ఆగిపోయినటువంటి స్థితిని సూచిస్తుందని సామాన్యంగా అర్థం చేసుకుంటారు. కాని దానిలో యిమిడివున్న భావాన్ని యిది సరిగ వెల్లడించదు. ఈవిధమైన ఏకాగ్రత శారీరక ప్రయత్నాన్ని సూచిస్తుంది. సాధకుడు దానిని తనకు తెలిసి చేయవచ్చు లేదా తెలియకుండానైనా చేయవచ్చు. సాధారణంగ ఏదో ఒక నిర్దిష్టమైన స్థితిని గురించి తనకు తెలుసునన్న భావంతో సాధకుడు దానిని అభ్యాసం చేస్తుంటాడు. దానినే అతడు ఏకాగ్రతగా చెప్పుకుంటాడు. సాధారణంగా ప్రజలు దీనిని యింద్రియ కార్యకలాపాలను తాత్కాలికంగ ఆపివేయడం వలన కలిగిన అసహజమైన గాఢ నిద్ర అనే భావంలో తీసుకుంటారు. ఆ విధంగా అది ఏదో మత్తుమందు యొక్క మైక ప్రభావం వలన కలిగిన స్పృహలేని స్థితిని పోలి ఉంటుంది. బహుశః ఆ కారణంగానే మహాత్ములనబడే కొందరు భంగు, ఛరస్, గంజాయి వంటి వాటికి అలవాటుపడినట్లు కనబడుతారు. సాధారణంగా గురువులు ప్రాథమిక దశగా అభ్యాసిని ఏకాగ్రతను సాధన చేయమని చెబుతారు. అభ్యాసి కూడ దానిని సాధింప ప్రయత్నించడానికి పూనుకుంటాడు. కాని సంవత్సరాల తరబడి అతడు శ్రమించినప్పటికి దానిని సాధించగలగడం అరుదుగా జరుగుతుంది. అది ఎందువలన?

ఏవిధంగాను కూడ యీ అపజయాన్ని అభ్యాసియొక్క ఏ లోపానికి ఆపాదించరాదు; ఆవిధంగ కాక ఆ అపజయాన్ని అనుభవ సిద్ధమైన శాశ్వత సత్యప్రాప్తి మార్గంలో అభ్యాసిని నడిపించడానికి తన పుస్తక పరిజ్ఞానాన్ని ఉపయోగించే గురువుకే ఆపాదించాలి. నిజం ఏమిటంటే ఆ గ్రంథంలో నిర్దేశించబడిన యీ పద్ధతి అంతా అసహజము; కృత్రిమం. అందుకు అవలంబించిన విధానాలు అన్నీ కూడా శారీరకమైనవి మరియు స్థూలమైనవి. దాని ఫలితంగ సూక్ష్మత్వం వైపుకు పురోగమించడానికి బదులు వారు మరింత ఘనత్వాన్ని, స్థాల్యతను సంతరించుకుంటూ చివరకు అభేద్యమైన ఒక శిలగా మారిపోతారు.

మానసిక కార్యకలాపాలను ఆపివేయడాన్నే ఏకాగ్రతగా తీసికొంటే, తనలో ఒక జడత్వ స్థితిని సృష్టించుకోడానికి ప్రయత్నించడం అభ్యాసికి అవసరం అవుతుంది. నిస్సందేహంగ దీనికి అవసరమైన శక్తి భౌతిక పదార్థంతో కూడి పనిచేసే శారీరక శక్తే. ఆవిధంగా దీని కోసం చేపట్టిన పద్ధతి అంతా యదార్థానికి భౌతిక సాధనే అవుతుంది. ఆ భావంలో ఏకాగ్రత అనేది చేతనస్థాయిలో ఉన్న మనోస్థితికి సంబంధించినటువంటిది. దీని కార్యకలాపం భౌతికశక్తిని ప్రయోగించడంవలన తాత్కాలికంగ అణచిపెట్టబడి ఉంటుంది. విధంగా ఏర్పడిన స్థితితో పురోగమించిన వారు ఆంతరంగికంగా ఎంతో స్థూలము, కఠినము అయి సున్నిత సూక్ష్మ ప్రభావములకు పూర్తిగా మొద్దుబారిపోతారు. దీనికి తగిన ప్రత్యక్ష ఉదాహరణలు ఉన్నాయి. ఆలోచనల్ని బలవంతంగ అణచడంవలన కలిగి ఏకాగ్రత మనస్సుపై దాని భారాన్ని కలిగిస్తుంది. అందుకు ప్రయోగించే శక్తి కూడ స్థూలమైనదే అగుటవలన దాని భారం కూడ ఉంటుంది. ఈ విధంగా ఒక్కమాటలో చెప్పాలంటే స్పృహలేని స్థితిగ చెప్పబడే ఏకాగ్రత మౌలికంగా తప్పు. దానికి కారణం అది భౌతిక పదార్థంతో కలిసి ఉండడం. ఆ భావంలో ఏకాగ్రతను బురద స్థితితో పోల్చడం యుక్తంగా ఉంటుంది. దాన్నుండి అభ్యాసి తనను తాను వదలించుకొని బయట పడడం చాల కష్టం. తన ప్రయత్నాలన్నీ విరమించుకొని సాగిలపడినప్పుడే, దానిలో లోతుగ కూరుకుపోవడం నుండి తనను తాను రక్షించుకోవడం అతడికి సాధ్యం అవుతుంది. ఆ స్థితితో ఆ విధంగానే అభ్యాసం చేసేవారు మొదటినుండి చివరివరకు భౌతిక పదార్థంతోనే కొనసాగుతారు.

అయితే అది వారి భౌతిక ప్రయోజనాలకు కొంతవరకు సహాయపడుతూ, వారియందు సమ్మోహన శక్తులను పెంపొందిస్తుంది. కాని స్వచ్ఛమైన ఆధ్యాత్మిక సాధనలో అదెంత మాత్రం సహాయకారి కాదు.

ప్రజలు ఏకాగ్రతలోకి వెళ్లడానికి యిష్టపడతారు. ఎందుకనగా, అది వారి యింద్రియాలకు ఆకర్షణీయంగ ఉంటుంది. అందువలన అది ఆధ్యాత్మిక సాధనలో సహాయకారి కాదనడం స్పష్టం. ఏకాగ్రతకు ఆలోచనలను అణచిపెట్టడంతో నేరుగా సంబంధం ఉంది. మన దృష్టికి సమ్మోహన విద్య వచ్చిన తరువాత మాత్రమే, యీ భావం మన మనస్సులో ప్రవేశించింది. ఎందువలనంటే, అక్కడ ఆలోచన యొక్క భౌతిక శక్తి అంతటా ఉపయోగపడింది. దానివలన ఎటువంటి ఆధ్యాత్మిక ప్రయోజనం నెరవేరదు. అయితే అది ఒక వస్తువు యొక్క స్వభావాన్ని, గుణగణాలను తెలియజేయగలదు. కాని దానిని సిద్ధించుకోవడంలో అది ఏవిధంగానూ సహాయపడదు. అందువలన దైవాన్ని పొందడానికి అది మాత్రం సాధనం కాజాలదు. అంతేగాక అది సాధకుడిని సత్ తత్త్వంనికి దూరంగా ఉంచడానికి మొగ్గు చూపుతుంది. స్వచ్ఛమైన ఆధ్యాత్మికమే ధ్యానానికి ఆధారం కాగా అహంకారమే ఏకాగ్రతకు ఆధారం. నీవు మనస్సును కేంద్రీకరించి ఏకాగ్రతను సాధించినట్లయితే "నీవు" అక్కడ నిస్సందేహంగా ఉంటావు. కాని ధ్యానం చేసేటప్పుడు మాత్రం ఏదో ఉన్నతమైన దానికోసం నిరీక్షిస్తావు. కావున అహంభావానికి దూరంగా ఉంటావు

ఒక ఉదాహరణ ఏమిటంటే, ఏకాగ్ర చిత్తం కోసం పట్టుబట్టడం. రాజయోగ సాధకులలో చాలా మంది ధ్యానసాధన చేసే ప్రతీసారీ దీనికోసం ఆదుర్దాగా ఎదురుచూస్తారు. యోగ సాధన చరిత్రలో ఇది భారతదేశంలోనూ, ఇతర చోట్ల కూడా ఎన్నో అనర్థాలకు దారితీసింది.

కాబట్టి ఏకాగ్రత అనే పదం యొక్క చిక్కులను పట్టించుకోకుండా అసలు మూలం నుండి దైవం తన వద్దకు వచ్చే వెలుగులో లీనమై ఉండటమే ఒక అభిలాషికి సరైన మార్గం. ఇది కేవలం `ఏకాగ్రత లేని' శక్తి మాత్రమే. జ్ఞానోదయం యొక్క ఉన్నత మరియు ఉన్నత ప్రాంతాలకు ఒక

వ్యక్తి యొక్క విధానం ఆ విధంగా కొనసాగుతుంది, ఒకరు తనను తాను దైవికంగా ప్రకాశింపజేయడానికి మూలం యొక్క శక్తిని ఇముడ్చుకుంటూ ఉంటారు.

కాని ఏకాగ్రత అనేది ఆలోచనల ప్రవాహానికి సంబంధించిన స్థితిని సూచిస్తుంది. కానీ అప్పుడు రెండు కోణాలు ఉన్నాయి, ఆలోచనల ప్రవాహం. కానీ దానిలో రెండు అంశాలు ఉన్నాయి; ఒకటి మన చేతన జ్ఞానంతో ప్రవహించనప్పుడు మరియు మరొకటి దాని గురించి మనకు చేతన అవగాహన కలిగి ఉన్నప్పుడు మరియు దాని ప్రభావాన్ని మనస్సుపై పడినప్పుడు. రెండవది పరధ్యాన స్థితికి సమానం, ప్రత్యేకించి ఒకరు కొంత బాధ లేదా బాధ యొక్క ఆలోచనతో ముడిపడి ఉన్నప్పుడు. మునుపటి సందర్భంలో, ప్రవాహం నిరంతరాయంగా కొనసాగినప్పటికీ, దాని భారం ప్రభావం మనస్సుపై కనిపించదు. సాధారణంగా ఈ మానసిక స్థితి చాలా అరుదుగా కలవరపెడుతుంది. రెండోది ఏకాగ్రత అని పిలువబడే స్థితికి చాలా పోలి ఉంటుంది, అయితే ఈ తేడాతో మాత్రమే ఇక్కడ ఏకాగ్రత యొక్క వస్తువు దైవిక ఆలోచనకు బదులుగా ఒకరి పరధ్యానం మరియు ఆందోళన.

ఆలోచన ప్రవాహం ఆకస్మికంగా ఉన్నప్పుడు అది అప్రయత్నంగా ఉంటుంది మరియు సాధారణంగా ఏకాగ్రత అని పిలువబడే స్థితికి దగ్గరగా ఉంటుంది. అందుచేత దానికి సరైన పదం `శోషణం' కావచ్చు, ఇది సహజమైన కారణం మరియు సరైన మార్గంలో ధ్యానం ఫలితంగా దానికదే అనుసరిస్తుంది. మీరు మీ వద్దకు ఆత్మను పిలవగలిగేంత వరకు ఇది అభివృద్ధి చెందుతుంది. ఆకర్షణ అత్యున్నత స్థాయికి వస్తే, గొప్ప ఆత్మ రావడానికి నిరాకరించదు.

శోషణ అర్థంలో తీసుకున్న ఏకాగ్రత (ఏకాగ్రత, ఆలోచనల ప్రవాహంతో, మనస్సుపై ప్రభావం లేకుండా) నిజమైన స్థితి. ఇది వివిధ స్థాయిలలో వివిధ రకాలుగా ఉండవచ్చు, అనగా తక్కువ ఎక్కువ మరియు అత్యధికం. ఈ విధంగా ఒక వ్యక్తి తన కవాతును అంతిమంగా కొనసాగించాలి. ఎటువంటి నిర్బంధ సంకల్పం లేదా ప్రయత్నం లేకుండా ఆలోచనను సంకల్ప (సూక్ష్మమైన ఆలోచన) రూపంలో చేపట్టడం మరియు ఎటువంటి కృత్రిమత లేదా విధింపును అమలు చేయకుండా సున్నితంగా మరియు సహజంగా దానిని కొనసాగించడం సరైన మార్గం.

సహజ్ మార్గ్‌లో అనుసరించిన ప్రక్రియ అటువంటిది, వాస్తవానికి, మాస్టర్స్ ప్రాణాహుతి ద్వారా మొదటి నుండి చాలా చివరలో ఉన్న స్థితిని పరిచయం చేస్తుంది. ప్రారంభంలో, కొన్నిసార్లు, దాని యొక్క సంగ్రహావలోకనం మాత్రమే ఉన్నప్పటికీ, నిరంతర అభ్యాసం తర్వాత అదే పరిస్థితి అతనిని మొత్తం కప్పివేస్తుంది. ఈ కారణంగానే. ధ్యానం సమయంలో తరచుగా ఆలోచనల కొనసాగింపు కనిపిస్తుంది, సహజ్ మార్గ్ ద్వారా కొనసాగే ఒక విచిత్రమైన ఏకాగ్రత స్థితిని "శోషణం"గా అర్థం చేసుకోవచ్చు.

CONDITION. పరిస్థితి

మొదటిగా నీవు చేస్తున్నదే సతత స్మరణ. రెండవది, మెదడు అలసిపోయినప్పుడు “దాని” స్మరణ అదే ప్రభావాన్ని కలిగిస్తుంది. విముక్తి పొందడమే మన లక్ష్యం. అంతరంగిక స్థితి ఒకే విధంగా ఉండటం లేదని, నీవు రాసినది ఒక్కొక్కప్పుడు ఎంతో సూక్ష్మంగాను, తేలికగాను, ఒక్కొక్కప్పుడు దానికి భిన్నంగాను ఉంటోందని వ్రాసావు. ఇది ఆవిధంగా జరుగుతూనే ఉంటుంది. తేలిక తనం, బరువు పరస్పర వ్యతిరేకాలైన యీ స్థితులు దృష్టికి రానట్లయితే, అత్యంత సూక్ష్మస్థితి అయిన ఆ శాశ్వత స్థితిని (Changeless State) గుర్తించడం వీలుకాదు. ఇదేకాక, మనమున్న ప్రస్తుత సూక్ష్మ స్థితి నుండి ఆతరువాత స్థితికి పురోగమించినప్పుడు బరువుతనాన్నిఅనుభవించడం జరుగుతుంది. దాని ప్రభావం తొలగిపోయి అటు పిమ్మట సూక్ష్మ స్థితి ప్రవేశించే సమయం వరకు ఆ బరువుతనం అట్లాగే ఉంటుంది. ఆపైన మరే స్థితులు లేని స్థితికి మనం వచ్చేవరకు యీ పరంపర కొనసాగుతునే ఉంటుంది. అందుచేతనే ఆ విషయాలన్ని నీవు సాధించిన ప్రగతి స్థితిని తెలుపుతున్నాయని నీవు యీ పాటికే అర్థం చేసికొని ఉంటావు.

ఆ ధ్యానంలో ఏ స్థితి వచ్చినప్పటికి, అది అభ్యాసికి ప్రియమైనను, అప్రియమైనను సర్వవిధాల ప్రయోజనకరమే అవుతుంది.

కింది నాలుగు పరిస్థితులు క్రమంలో, మొదట, హృదయ స్పందనలో అనుభూతి చెందుతాయి:

1. మనస్సులో దైవిక శక్తి యొక్క స్పృహను మేల్కొల్పుతున్న ఒక విచిత్రమైన స్థితి, అంతటా వ్యాపిస్తుంది.

2. ప్రతిచోటా ప్రబలంగా ఉన్న దైవిక స్థితి మరియు ప్రతిదీ దాని స్మరణలో లీనమై ఉంటుంది,

3. దైవిక శక్తి యొక్క అనుభూతి లేదా జ్ఞాపకం కాదు, కానీ ఒక భావన లేదా నిరాకరణ మాత్రమే

4. అంతా పోయింది. హృదయంపై ఎటువంటి ముద్ర లేదు, ఉనికి కూడా లేదు

ఈ నాలుగు పరిస్థితులు ప్రతిచోటా ప్రతి దశలో అనుభవించబడతాయి. సహజ్ మార్గ్ ఆధ్యాత్మిక శిక్షణ వ్యవస్థలో ప్రతి ఒక్కరూ వాటి గుండా వెళతారు, అయినప్పటికీ బహుశా వాటిలో సున్నితమైనవి మాత్రమే ఆ పరిస్థితులను వాటి సూక్ష్మ వివరాలలో అనుభవించగలవు. మనం అత్యల్ప నుండి ఉన్నత స్థాయి వరకు వివిధ ఉప కేంద్రాల ద్వారా ముందుకు సాగుతున్నప్పుడు ఇవి క్షీణిస్తూనే ఉంటాయి.

ప్రతి మనిషి తనలో నింపబడిన పరిస్థితుల ప్రభావాన్ని గ్రహించడం అవసరం. అది ఇతరుల అభ్యున్నతికి మాత్రమే ఉపయోగపడుతుంది. ఒక నిర్దిష్ట బిందువు లేదా ప్రాంతంలో అభ్యాసి సాధించే పరిస్థితులు కొన్నిసార్లు ఉన్నత ప్రాంతాలలో కూడా ప్రతిబింబిస్తాయి, గురువు యొక్క కృప, ఫలితంగా వారు కొంత మేరకు మేల్కొన్నట్లుగా కనిపించడం ప్రారంభిస్తారు. ఆ సందర్భంలో అభ్యాసి దాని వైపుకు వెళ్ళే విధానాన్ని అర్థం చేసుకోవడానికి ఊహించవచ్చు. అందువల్ల, చేరుకోవడానికి రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి " అక్షీ " లేదా "ప్రతిబింబించబడింది", మరొకటి 'కస్బి' లేదా 'సంపాదించబడింది'.

కొన్నిసార్లు అభ్యసి చాలా ఉన్నత స్థితిని అనుభవిస్తాడు, ఎందుకంటే పై నుండి గురువు ద్వారా అనుగ్రహం వస్తుంది. గురువు, తెలియకుండానే, చాలా ఉన్నత స్థితి నుండి ప్రసారం చేయడం మరియు సున్నితమైన అభ్యాసం ఆ ప్రభావాన్ని అనుభవించడం కూడా జరుగుతుంది.

అంతర్గత పరిస్థితి ఏకరీతిగా ఉండదు కానీ కొన్నిసార్లు దానికి విరుద్ధంగా ఉంటుంది. ఇలా జరుగుతూనే ఉంది. పరస్పర వ్యతిరేక స్థితులైన తేలిక మరియు భారం, మార్పులేని స్థితిని దృష్టిలో ఉంచుకోకపోతే, ఇది చాలా సూక్ష్మ స్థితి, దీనిని వేరుగా గుర్తించలేము. మన ప్రస్తుత సూక్ష్మ నివాసం ఉన్న బిందువు నుండి మనం మరింత బిందువుకు వెళ్ళినప్పుడు, భారం అనుభూతి చెందుతుంది. దాని ప్రభావాన్ని తొలగించిన తర్వాత సూక్ష్మ స్థితి ప్రారంభమయ్యే సమయం వరకు ఇది అనుభూతి చెందుతుంది. మరియు (పాయింట్లు) బిందువు లేని స్థితికి మనం వచ్చే వరకు ఈ క్రమం కొనసాగుతుంది. ఇవన్నీ పురోగతి స్థితిని చూపుతాయి. ధ్యానం సమయంలో ఏ పరిస్థితి అభివృద్ధి చెందుతుందో, అది అభ్యాసికి నచ్చినా లేదా ఇష్టపడకపోయినా, అన్ని విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది.

నా దృష్టిలో వేల కోరికలు ఉన్నప్పటికీ మోహం మరియు కోరికలు అంతమైనట్లు అనిపిస్తుంది. ఈ పరిస్థితి అన్ని స్థితులు కలిపినప్పుడు వాటి లక్షణాలను కోల్పోతున్నట్లుగా మారుతోంది. ఎరుపు, ఆకుపచ్చ, పసుపు అన్నీ మాయమవుతాయి. కాబట్టి, ప్రస్తుత స్థితిని నేను సాధారణ స్థితి అని పిలుస్తాను. ఇప్పుడు దానిపై ఎటువంటి హడావిడి లేదా సందడి లేదు. ప్రేమలో మతిమరుపు వెళుతుంది మరియు వందల మైళ్ల దూరం వెళ్ళిన తర్వాత అది కళ్ళ నుండి అదృశ్యమైంది మరియు ఆలోచనల గొలుసు దానిని బంధించలేనంత స్వతంత్రంగా మారింది.

ఇప్పుడు నా ప్రస్తుత పరిస్థితి ఏంటంటే, ఏకాంత ప్రదేశంలో కూర్చున్న వ్యక్తికి చెందని స్థితిలో ఉంది.

CONDITION OF THE ASPIRANT (To Know)

"ఒక వ్యక్తి యొక్క స్థితిని తెలుసుకొనుటకై విధానము: అతనిలో ఉన్న స్థితి ఏదో అది బయటికి వ్యక్తం కావాలి అనే భావనతో అతనికి కాస్త ప్రాణాహుతిని ఇవ్వాలి. ఇది చేసిన తరువాత అతని పై దృష్టి పెట్టుకోవాలి మరియు తన నుండి అతనికి ప్రవాహము ఎంత సూక్ష్మంగా వెడుతున్నదో గమనించాలి. అయినప్పటికీ ఎవరైతే ప్రసారం చేస్తున్నారో అతడు తాను ఎవరికి

ప్రసారం చేస్తున్నాడో ఆ వ్యక్తి యొక్క ప్రతి స్థితి గురించి, గ్రహించగలిగే సామర్థ్యం ఉండటం అవసరం. మరొక ఉత్తమ విధానం కూడా ఉన్నది. ఇది ప్రత్యేక వ్యక్తులు ఉపయోగించేది. ప్రియ రామచంద్ర దీనిని చాలా తరచుగా చెప్తుంటాడు. అతని స్థితిని వ్యాప్తి చేయించుట. తద్వారా ఆ స్థితి వెంటనే జ్ఞానాన్ని కలిగిస్తుంది. మదన్ మోహన్ లాల్ ప్రశ్నకు జవాబుగా నేను చెప్పిన దాని గూర్చి ఆలోచించమని నేను ప్రియ రామచంద్రను ఆదేశిస్తున్నాను. దీని కంటే అతడు ఇంకా ఉత్తమమైనది ఏదైనా ఆలోచించటం సాధ్యమవుతుంది."

సమర్పణ: "మరొక విధానం అవకాశం ఉన్నది. అదియే పరిపూర్ణమూ లేక మొత్తం కాకపోవచ్చు. అవతల వ్యక్తి యొక్క శక్తివంతమైన సూక్ష్మతను తన పైకి ప్రభావయుతంగా రప్పించుకొనుట."

"ఆనందంతో చూడు ప్రియ రామచంద్ర మరొక పరిశోధన ఎంత వేగంగా తెచ్చాడో! దీని కంటే ఉత్తమమైనది ఏదీ లేదు!! కానీ తప్పక ఈ విషయంలో అవసరమైనది దానిని చూసే దృష్టి సామర్థ్యం నా చే అతనిపై ప్రసాదింపబడినట్టిది కలిగి ఉండాలి. ఈ విధానము చనిపోయిన వ్యక్తిని సర్జను శరీరం లోని అన్ని లోని గ్రంధులు భాగాలను బయటకు తీసి మరణానికి అసలు కారణాన్ని కనుగొని పోస్టుమార్టం చేయడం లాంటిది."

"అలాగే సాధకుని స్థితి గమనించడానికై హృదయ బిందువు ద్వారా ప్రాణాహుతి చే దానిని బయటకు తీసి శూన్యం లో దానిని విస్తృత పరచి దానిని గమనించడం ద్వారా జరుగుతుంది. దాని తరువాత సూక్ష్మంగా పరిశీలించాలి. ఏ అణువులు ఆ స్థితిలో ఇంకా స్థూలంగా ఉన్నాయి ? ఏవి సూక్ష్మత్వం పొంది స్థితిని వెదజల్లుతున్నవో. స్థితి యొక్క ప్రభావాన్ని వెదజల్లే సామర్థ్యమున్న అణువులు సూక్ష్మత యొక్క జాగృత దశ పొందిన వానిగా తలంచవచ్చును. ఇదే పద్ధతి బ్రహ్మాండ మరియు పరబ్రహ్మాండ ప్రాంతములలో ఉపయోగపడుతుంది. రామచంద్ర యొక్క ఆధ్యాత్మిక అణువుల సిద్ధాంతము అద్భుతమైనది మరియు చాలా ప్రభావితమైనట్టిది. ఈ కోణము వైపుకు ఎవరి దృష్టి పడలేదు మరియు ఎవ్వరూ ఎప్పుడూ దీనిని వినియోగింప లేదు. నీవు నన్ను అడిగినట్లయితే ఇది మొత్తం ఆధ్యాత్మిక శిక్షణ యొక్క పూర్ణత్వం. దీని ద్వారా

తక్షణమే కోరిన ఫలితము పొందపడుతుంది. దీని ద్వారా దైవం వరకు పయనము చేయవచ్చు! ఇది సరళ మైన ఒకవిధానం !!

"నేను రామచంద్రను తన మేధస్సును పదునయిదిగా చేసుకోమని ప్రశ్నించాను - అతడు దానిని నూతన పారిభాషక పదాల్లో జవాబిచ్చాడు."

CONFIDENCE IN MASTER మాస్టర్ మీద నమ్మకం

విశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి అని మీరు అడిగారు. శిక్షకుడిపై కొంత నమ్మకం ఉంచి, అతని వల్ల కొంత ప్రయోజనం పొందినట్లయితే, ఇది నిజమైన అన్వేషకుడి హృదయంలో విశ్వాసాన్ని పెంపొందించడం ప్రారంభమవుతుంది

CONDITIONLESSNESS షరతులు లేనివి

కొన్నిసార్లు నేను ఎత్తైన శిఖరంపై కూర్చుంటాను మరియు ఇతరులలో నా పాదాల వెనుక భాగం కూడా కనిపించదు. కొన్నిసార్లు పరిస్థితి తీవ్ర సూక్ష్మత మరియు షరతులేమితో చాలా ప్రశాంతంగా మారుతుంది. కొన్ని సమయాల్లో తెలివి చాలా స్పష్టంగా మారుతుంది, అనేక చిక్కులు స్పష్టంగా చిక్కులు లేకుండా కనిపిస్తాయి. కొన్ని సమయాల్లో అనుభవ అధ్యాపకులు చాలా తీవ్రంగా మారతారు, తద్వారా ప్రతి ఆలోచన మరియు మానవ పరిస్థితి మరియు స్థలం, వాతావరణం మరియు స్థలంపై వాటి ప్రభావాలు వాటి అసలు స్థితిలో ఎటువంటి కల్తీ లేకుండా అనుభూతి చెందుతాయి, కానీ ప్రసారం యొక్క పూర్తి ప్రవాహం ఎవరి వైపు. వెళ్లదు. అది తనలోనే స్తంభించిపోయింది.

శరీరంలోని ప్రతి పరమాణువు నుండి పొడిగా మరియు ఇసుకతో కూడిన స్థితి (కానీ తక్కువ వెచ్చదనం కాదు) అనుభవించబడింది మరియు విపరీతమైన ఒంటరితనం లేదా నిర్జన స్థితిని అనుభవించారు. అయినా అందులో గొప్ప షరతులేమి ఉన్నాయి. రుచి లేదా రుచి లేదు. దీనిని మరింత విశదీకరించినట్లయితే, అది పూర్తిగా జనావాసాలు లేని మరియు పక్షులు కూడా

లేని ఎడారిగా ఉన్న నిర్జనమైన నివాసంతో పోల్చవచ్చు, మానవుల గురించి ఏమి చెప్పాలి మరియు వసంతకాలం లేదా శరదృతువు లేదా చలి లేదా వెచ్చదనం లేని ప్రదేశం.

షరతులేమి అనేది స్వీయ స్పృహ సరిహద్దుల వద్దకు చేరుకోవడం యొక్క లక్షణం.

CONFIDENCE విశ్వాసం

సాక్షాత్కారానికి అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే మన స్వంత సామర్థ్యం మరియు విజయాన్ని సాధించే శక్తిపై ఆత్మవిశ్వాసం. గతంలోని గొప్ప ఋషులు కూడా ఇప్పటివరకు సాధించిన అత్యున్నతమైన పరిపూర్ణత స్థితిని పొందలేనంత బలహీనంగా లేదా లోపభూయిష్టంగా ఉన్నామని ఒక్క క్షణం కూడా ఆలోచించడం అసంబద్ధం. పూర్తి విశ్వాసం మరియు ఆత్మవిశ్వాసంతో ధైర్యవంతుల వలె మనం సాక్షాత్కార మార్గంలో పయనించాలి మరియు నిరాశలు మన సంకల్పాన్ని బలహీనపరుస్తాయి మరియు మన దృఢత్వాన్ని విచ్ఛిన్నం చేస్తాయి. ఆత్మవిశ్వాసం లేని వాడు మాత్రమే బలహీనుడు.

CONFIDENTIAL. గోప్యమైనది.

కొన్ని సంస్థలలో సాధనకు అనుసరించే విధానాన్ని తరచు గుప్తంగా ఉంచుతారు. తమ సంస్థలలో నియమప్రకారం చేరడానికి ఒప్పుకున్నవారికి మాత్రమే వాటిని వెల్లడించడం జరుగుతుంది. వారి మూలోద్దేశం ఏమిటో బొత్తిగా అర్థం చేసుకోడానికి వీలుకాదు. ప్రకృతికి రహస్యాలు లేవు. నా ఉద్దేశంలో దైవమార్గాన్ని అనుసరిస్తున్నామని ప్రకటించుకునే వారికి కూడ అటువంటిది ఏదీ ఉండరాదు.

CONFUSION గందరగోళం

పరిశుద్ధత అస్థిత్వం నుండే మొదలవుతుంది. అంతర్గత వాతావరణాన్ని సరిగా వినియోగిం పకపోవడం ఫలితంగా అన్నిరకాల అపరిశుద్ధతలు, తప్పుడు సూచనలు కలిగినవి. ఇవన్నీ ఏకమైనప్పుడు సంకుచిత దృష్టి ఏర్పడుతుంది. ఇది కొన్నిమార్లు దానికదే ఏర్పడుతుంది. మరి కొన్నిమార్లు పరిస్థితుల ప్రాబల్యంవల్ల ఏర్పడుతుంది. ఒక విధమైన

అయోమయ స్థితి ఏర్పడడానికి ఇది ఒకానొక కారణము. ఇవన్నీ పేరుకుపోయినప్పుడు వేర్వేరు రంగులను సంతరించుకుంటాయి. ఇవన్నీ, ఊర్ధ్వభాగంలోని మనస్సుకు సూచన ఇచ్చే అధోమనస్సును కలుషితము చేస్తాయి. మార్గదర్శకత్వం సరిగా లేకపోతే నీ మనస్సే కంటకమయమౌతుంది. అప్పుడు మనం, పరతత్వానికి వ్యతిరేకదిశలో చరిస్తుంటాము. కాబట్టి అనుకూల స్పందనములను కలిగేట్లు చేయము.

CONNECTION ESTABLISHMENT బంధము

బంధము గురుదేవులు తో మాత్రమే నిలిచి ఉంటుంది. మార్గదర్శక గురుదేవులు కూడా అందులో కలిపి ఉంటారు.

ప్రశ్న: " గురుదేవులుకు ముందున్న పెద్దవారి బంధాలు కూడా తీసుకోవాలా!?"

జవాబు: "అన్ని బంధాలూ గురుదేవులు తోనే కలిసి ఉంటాయి."

CONNECTION WITH MASTER గురుదేవులతో బంధము

"మొట్టమొదట శిష్యుని యొక్క బంధము అతని స్వీయ గురువు మరియు అత్యున్నత పరిపాలకునికి స్థిరపరచ బడుతుంది. అపుడు శిష్యుడు హృదయము నుండి (మేధస్సు మెదడు) చిత్ కు సంబంధము మొదట స్థిర పరచ బడుతుంది. దాని తర్వాత హృదయం నుండి మనస్సు ద్వారా అత్యున్నత పరిపాలకునకు సంబంధము స్థిర పరచబడాలి. మరియు ఇది సూక్ష్మము –(తేలిక)– శక్తి తో ప్రసాదింపబడాలి".

“ఇది మాత్రమే భవిష్యత్తులో విధానమై ఉంటుంది. మరియు ఈ పరిశోధన ప్రియ రామచంద్రకు సంబంధించినదిగా నమోదు చేయబడి ఉంటుంది. ఇది స్థితికి సంబంధించినది. ఇలాంటివి అతని నుండి వస్తున్నవి”.

CONSCIENCE మనస్సాక్షి

కొందరు వ్యక్తులు మనస్సాక్షి తమ గురువు అని చెబుతారు మరియు వారు దానిని అనుసరిస్తారు. మనస్సాక్షి అనేది మనస్ లేదా మనస్సు, బుద్ధి, లేదా చిత్త లేదా స్ఫూహ మరియు అహంకారంతో రూపొందించబడింది. ఇవన్నీ శుద్ధి చేయబడి, సమతుల్యతలోకి వస్తే తప్ప, మనస్సాక్షి నిజమైన స్వరం ఇవ్వదు. కాబట్టి మనస్సు యొక్క అన్ని విభాగాలలో స్వచ్ఛత అవసరం.

పరమాత్మలో లేనిది, తనలో మాత్రమే ఉన్న దానితో వాదనకుదిగే వారిని ఎందరినో నేను కలవడం తటస్థించింది. కొందరు తాము తమ అంతరాత్మనే గురువుగా చేసుకున్నామని అంటారు. అయితే వారు తమ అంతరాత్మను గాక, కచ్చితంగా తమ అహంకారాన్నే గురువుగా చేసుకున్నారని నా నమ్మకము. శాస్త్రరీత్యా అంతరాత్మ అనబడేది మనస్సు, చిత్తము, బుద్ధి, అహంకారాలనే నాల్గింటి సమ్మేళనము. ఈ నాలుగు పరిపూర్ణంగా శుద్ధమైనప్పుడే అంతరాత్మ సరియైన సూచనలనిస్తుంది. ఇవి పరిశుద్ధమైనపుడే ఉన్నత శక్తులు లభిస్తాయి. అదే సమయంలో పరిశుద్ధత అంతటా వ్యాపించడం మొదలవుతుంది. సరియైన మార్గాన్ని అనుసరించకపోతే, సరియైన ఫలితాలనివ్వదని ఇక్కడ స్పష్టం చేస్తున్నాను. మనమందరము సాక్షాత్కారాన్ని కోరుతాము కాని మనలో కావలసిన తపనలేదు. మనమందరము మన మొదటి స్థాయికి చేరాలనీ, ఈ భూలోకపు, ఆ దివ్యలోకపు జీవితాల అంతరాన్ని పరిశీలించగలగాలని ప్రార్థిస్తున్నాను.

CONSCIOUSNESS స్ఫూహ, స్థితి

సాధారణంగా (స్ఫూహ) చైతన్యము మూడు స్థాయిలో ఉంటుందంటారు. అవి: బాహ్య చైతన్యము, అంతర్ చైతన్యము, అధిమానస చైతన్యము. ఏమైనా ఇవి విశాలతర విభాగాలు మాత్రమే. ఇందులోనిప్రతి విభాగములోను అసంఖ్యాకములుగా స్థాయిలున్నాయి. నిమ్న చేతన చర్యల ప్రభావము (ఉన్నతమైనచేతన) అంతర్ చైతన్యముపై స్థిరపడి విధిని ఏర్పరుస్తుంది.

అందువల్ల ప్రప్రథమంగా మనము చేయవలసిన పని సరియైన భావన, సాధనలతో దానికదే శక్తిగా మారి అంతర్ చేతనను కాంతివంతము చేయగలిగేట్లుగా అధోచేతనను సరిదిద్దాలి. ఇది మనలను అధిమానస చైతన్యస్థితికి తీసుకువస్తుంది. అధిమానస చైతన్యమనే దానిని అధి - అంతర్ - చైతన్యంగా మార్చుచేస్తే, అప్పుడు దాని తరువాతి ప్రభావాలు మనకు అర్థముకావడం సులభమౌతుందని నేను అనుకొంటాను. ఏది ఏమైనా, గురుదేవుల కృపవల్ల మనమాస్థితికి చేరితే, మరొక అంశము మనకై ఆవిష్కరింపబడుతుంది. దీనికంటే ఉన్నతతర దశలు మనకు గోచరం కావడానికి మనమొక విధంగా దీనిలో లయమౌతాము. "ఉన్నతతర" అనే పదం దీని అతి అరుదైన స్థితిని మాత్రమే సూచిస్తుంది. ఇదే అర్థంలోనే, ఈ సందర్భంలో ఉపయోగింపబడిన ఆధ్యాత్మిక రంగాలకు, స్థాయిలకు వర్తిస్తుంది. క్లుప్తంగా చెప్పాలంటే, చైతన్యంలోని వివిధ దశలు మనలను ఒకటి తర్వాత ఒకటిగా ముందుకు తీసుకుపోతూ త్రిమూర్తిత్వ స్థితికి, ఆ తరువాత అనంతత్వస్థితికి, దానికి అతీతంగా కూడా చేరుస్తుంది.

మనము ఏ విషయం గురించి ఆలోచించడం ప్రారంభిస్తామో ఆ పద్ధతిలోకి వెళ్ళి పోతాము. మనం ప్రాపంచిక విషయాల వైపు, మొగ్గు చూపుతున్నాము. స్పృహ భావం ఉన్నంత కాలం, ప్రాపంచిక భావన ఉనికిలో ఉంటాయి.

ప్రార్థన యొక్క ప్రారంభ స్థానం నిజానికి స్పృహ స్థితి. ప్రతి అడుగులో చైతన్యం ఉన్నప్పటికీ, ఇది ఉన్నతమైనది. నేను తదుపరి స్థితిలను చేపట్టను, ఎందుకంటే వాటిని గ్రహించడం చాలా కష్టం, మరియు చివరి దశ ఏ విధంగానూ ఊహించలేము. అక్కడ పూర్తిగా ఏకత్వం ప్రబలుతుంది. ఈ స్థితిలోకి ప్రవేశించే ముందు ప్రార్థన వస్తుంది. ఈ మూడు దశలు, లేదా రెండున్నర, ఒకరు చెప్పినట్లు - ఆ తర్వాత 'అవగాహన' కోల్పోయినందున, అవగాహన కోసం మొదటి నుండి చివరి వరకు మొత్తం తీసుకోవచ్చు. (ఇంటర్మీడియట్) మధ్య స్థితి కూడా ఇందులో సూచించబడింది. ఇది, నేను ప్రారంభం అని పేర్కొన్నాను, వాస్తవానికి ఇది నిజమైన స్థితి. ప్రార్థన యొక్క ప్రారంభం లేదా మొదటి దశగా అంగీకరించడంలో బహుశా కొంత ఇబ్బంది ఉండవచ్చు. ఈ ప్రాథమిక దశ దాని ఆఖరి దశతో పోల్చి చూస్తే అతిగా అనిపించవచ్చు. చైతన్యమే

జీవితానికి మూలకారణం. శరీర స్పృహ మరియు ఆత్మ చైతన్యం రెండూ తప్పనిసరిగా దూరంగా ఉండాలి.

"అన్న" అను పదాన్ని "అన్" (అన్నూ) శ్వాసించుట అనే మూలంనుండి సంగ్రహించడానికి ప్రయత్నించడంలో నీవొక అతి సున్నిత విషయాన్ని నిరూపించావు.

ప్రకృతి దృక్పథాన్నుండి సతతత్వ పరిణామాన్నుండి పదముల ప్రాముఖ్యతను గ్రహించడంలో వ్యాకరణ కర్తలు ఒక్కొక్కప్పుడు విఫలులయ్యారు. వారు గుర్తులకే అమిత ప్రాధాన్యతను యివ్వడం, భాష పైనే తదేక ధ్యాసను కలిగి ఉండడం దీనికి కారణం.

మార్చి 30వ తేది రాత్రి నాకొక విచిత్రమైన స్వప్నం వచ్చింది. నాకు జ్ఞాపకం ఉన్నది నీముందుంచుతున్నాను. "అన్న" అనే మాట యొక్క అర్థాన్ని యిది విశదీకరించవచ్చు. బాకుతో నామెడలో గాయం ఏదో విధంగా అయి నేను మరణించాను. నన్ను నదిలోకి విసిరేసారు. శ్వాసలేదు. గుండె కొట్టుకోవడం లేదు. కాని జరిగిన దానిని గురించి నాకు ఎరుక ఉంది. నన్నెవరో చంపేసారని తెలిసి ఒక వ్యక్తి పోలీసులకు తెలుపుదామనుకున్నాడు. అందుచేత, అతడు నన్ను క్షుణ్ణంగా పరిశీలించాడు. నా నాడిని పరీక్షించాడు. అది ఆగిపోయింది. గుండె కొట్టుకోవడం కూడ ఆగిపోయిందని తెలుసుకున్నాడు. శ్వాస లేనప్పటికి దీనిని అంతటిని కూడా నేనెరుగుదును. అప్పుడు మరల ప్రాణం మెల్లగా రావడం మొదలు అయింది. నాడి కొట్టుకోవడం ప్రారంభమైంది. గుండె తన పనిని తిరిగి ఆరంభించింది. ఆ తరువాత నిద్రనుండి మేల్కొని దీనిని గురించి ఆలోచించడం మొదలెట్టాను. అక్కడ శ్వాస మొదలైన యితర విషయాలు లేనప్పటికి శరీరం నిర్జీవంగా పడి ఉన్నప్పటికి చైతన్యము ఉందనే నిర్ణయానికి వచ్చాను. జీవితానికి మూల కారణం చైతన్యమేనని యిది చూపుతుంది. శ్వాసను గురించిన రహస్యాన్ని పరిష్కరించడానికి నాకు ఈ దృశ్యం కనబడింది.

STATES OF CONSCIOUSNESS స్పృహతో కూడిన స్థితి

అభ్యాసి తానుగా అత్యావశక్యంగా చేయవలసింది కొంత ఉంది. మొదటిది: అతనికి గురుదేవులపై సంపూర్ణ విశ్వాసముండి ఆయనతో అన్ని విధాల సహకరించాలి. ఆ విధంగా ఉంటే అతడు దిన దినాభివృద్ధి చెందుతూ తనలో కలిగే మార్పులను, పరివర్తనను అనుభూతి చెందుతాడు. అతనిలో అధోస్థాయి ఎరుకగల చైతన్యస్థితి పరివర్తన చెంది, ఉన్నతతర విధాల చైతన్యపు స్థితిలోనికి అతని యాత్ర మొదలవుతుంది. సాధారణంగా చైతన్యము మూడు స్థాయిలో ఉంటుందంటారు. అవి: బాహ్య చైతన్యము, అంతర్ చైతన్యము, అధిమానస చైతన్యము. ఏమైనా ఇవి విశాలతర విభాగాలు మాత్రమే. ఇందులోనిప్రతి విభాగములోను అసంఖ్యాకములుగా స్థాయిలున్నాయి. నిమ్న చేతన చర్యల ప్రభావము అంతర్ చైతన్యముపై స్థిరపడి విధిని ఏర్పరుస్తుంది. అందువల్ల ప్రప్రథమంగా మనము చేయవలసిన పని సరియైన భావన, సాధనలతో దానికదే శక్తిగా మారి అంతర్ చేతనను కాంతివంతము చేయగలిగేట్లుగా అధోచేతనను సరిదిద్దాలి. ఇది మనలను అధిమానస చైతన్యస్థితికి తీసుకువస్తుంది. అధిమానస చైతన్యమనే దానిని అధి - అంతర్ - చైతన్యంగా మార్పుచేస్తే, అప్పుడు దాని తరువాతి ప్రభావాలు మనకు అర్థముకావడం సులభమౌతుందని నేను అనుకొంటాను. ఏది ఏమైనా, గురుదేవుల కృపవల్ల మనమాస్థితికి చేరితే, మరొక అంశము మనకై ఆవిష్కరింపబడుతుంది. దీనికంటే ఉన్నతతర దశలు మనకు గోచరం కావడానికి మనమొక విధంగా దీనిలో లయమౌతాము. "ఉన్నతతర" అనే పదం దీని అతి అరుదైన స్థితిని మాత్రమే సూచిస్తుంది. ఇదే అర్థంలోనే, ఈ సందర్భంలో ఉపయోగింపబడిన ఆధ్యాత్మిక రంగాలకు, స్థాయిలకు వర్తిస్తుంది. క్లుప్తంగా చెప్పాలంటే, చైతన్యంలోని వివిధ దశలు మనలను ఒకటి తర్వాత ఒకటిగా ముందుకు తీసుకుపోతూ త్రిమూర్తిత్వ స్థితికి, ఆ తరువాత అనంతత్వస్థితికి, దానికి అతీతంగా కూడా చేరుస్తుంది.

CONSTANT REMEMBRANCE నిరంతర స్మరణ

తరచు భగవంతుని స్మరించుట చాల సహాయకారి అయినప్పటికిని శాశ్వతసత్త్వప్రాప్తి విషయమున అంతిమ విజయమునకు, మనకు కావలసినదంతియే కాదు. సాధారణముగా మనము యేముఖ్య కార్యమైనప్పటికిని దేవుని పేరున మొదలిడుదుము. అట్లు చేయుట అన్ని మతముల వారికిని ఆచారమే కాని దానిలో ఏ అంతరార్థము లేదు. మనము నిజముగా భగవంతునికి అంకితము చేయుట లేదు. హృదయాంతరములో వాస్తవమునకు భగవంతుడనెడి భావమునకే కడుదూరమందున్నాము. విధంగా దేవుని స్మరించుటయన్నది నిరర్థకము.

ఈ ఆచారములోని అంతరార్థమేమనగా మనదైహిక, మానసిక కార్యకలాపము లన్నింటిలోను భగవద్భావముతో సాన్నిహిత్యము కలిగియుండుట. ప్రతిక్షణమును ఆ పరమశక్తితో సంబంధము కలిగియున్నట్లు అనుభూతి చెందుచు అట్టి నిరంతర ఆలోచనాస్రవంతిని అన్ని పనులందును కలిగియుండవలెను. మనచేతలు కార్యములు దైవ కైంకర్యమున భాగమే యనియు, ఆ మహాప్రభుని మనకు వీలైనంత చక్కగా సేవించుటకై ఇది మనకివ్వబడిన సాధనములు అని భావించినచో దానిని తేలికగా సాధించవీలగును. ఆధ్యాత్మిక దేవాలయ నిర్మాణ కార్యమున సేవ, త్యాగములను రెండును అతిముఖ్య సాధనోపకరణములు. ప్రేమ దానికి ప్రాథమికాధార పీఠము. నిస్వార్థ బుద్ధితో చేసిన ఏ సేవయైనను మంచిదే. సేవతో భక్తిభావము ముడిపడి యున్నది.

స్వార్థచింతతో చేయకున్నచో మానవసేవ నిజముగా దైవసేవయే. మనము దైనందిన కార్యక్రమములో ఏది చేసినప్పటికిని అది మనపని సహచరులకు- వారు మన పిల్లలు గాని, స్నేహితులు గాని, బంధువులు గాని- సంబంధించినదే. మనము ఏ పనిచేయుచున్నను దైవసృష్టియగు ఒక ప్రాణికి సేవ చేయుచున్నాము గాని మన స్వార్థమునకు కాదని తలచినచో పైకి మనము ఎప్పటివలెనే మన చేయుచున్నను సేవాపథమునందే

నడచుచున్నవారమగుదుము. దాదాపు మన పనులన్నియు మన పిల్లలకు, ప్రియమైన వారికి జీవనోపాధికి తగు సాధనములు కల్పించుటతోనే సంబంధము కల్గియుందుము. మనము వారిని దేవుని పిల్లలుగా పరిగణించి, వారు పోషణకై మనకొసగబడినారనియు వారికి మనము అన్నియు సమకూర్చవలసి యున్నదనియు, కర్తవ్యబద్ధులమైనట్లు వారిని చూచుకోవలెనని భావించినచో మనము దేవుని పిల్లలను సేవించినట్లు, తద్వారా దేవునినే సేవించినట్లునగును. దీనివలన మనము అనవసరపు వ్యామోహమునుండి ముక్తులగుదుము. ఈ విధముగా మన మార్గమునుండి చాల గొప్ప ప్రతిబంధకమును తొలగించుకొందుము. ఈ పద్ధతి చాల తేలికయు, సూక్ష్మమును అయినప్పటికిని అన్ని పనులలోను సర్వోత్తముని భావన గూర్చి నిరంతర ధ్యానము అలవడునట్లు చేయును. ఈ భావము హృదయమున లోతుగా పాతుకొనిపోయినచో ప్రతి యొకచర్యయు కర్తవ్యపరముగానే తోచును. అది దైవ శాసనానుసారమై, అందులో స్వార్థచింతన, వ్యామోహములకు తావుండదు. అప్పుడు విశ్వప్రేమ ప్రధానమై వ్యామోహ భావము లేకుండ భగవత్ సృష్టిలోని ప్రతిప్రాణిని ప్రేమించి ప్రారంభింతుము. అది భక్తి త్యాగములకు దారితీయును. భక్తి మన మార్గమును సుగమమొనర్చి, దైవకృపధారకలతలను, మన హృదయములోనికి ప్రవహించుటకు మార్గమేర్పరచును. అది మన మార్గమునుండి మాలిన్యములను తొలగించి, మన గమనమును సులభము చేయును. మాలిన్యము నిజముగా మన మానసములలో విచారములను ఉద్భవింపజేయు పరస్పర విరుద్ధభావముల ప్రభావము. ధ్యానము ద్వారా మనస్సులలో తాత్కాలిక స్తబ్ధత నెలకొనును. మనము దైవిక శక్తితో స్పర్శను కలిగియుండునంత కాలము ప్రశాంతత వెల్లివిరియును. అయితే, ధ్యానము ఒక నిర్ణీత సమయములోనే చేసిన చాలదు. దానివలన కొంతసేపు మాత్రమే ఆ పవిత్రభావముతో స్పర్శను కలిగియుందుము. అటుతరువాత భగవంతుని ధ్యాసేవుండదు. దినములో చాలాభాగము భక్తి, సేవలనెడి మార్గమునుండి కడుదూరమందు వుందుము. సంవత్సరముల తరబడి సాధన యొనర్చియు మనము ఆధ్యాత్మికానుభవమునందు అధమస్థితి యందే యుండుటకు కారణమిదియే. సమర్థుడగు గురువుచే సరియైన మార్గమున కొనిపోబడినచో వాస్తవమున ధ్యానము చేయునపుడు మనమనుభూతి చెందునది కేవలము సరళతయు,

ప్రశాంతతయును. కాని అభ్యాసి సాధారణముగా దీనిని అర్థము చేసుకొనలేడు, ఎందుకనగా తొలిదశలలో అది అతని ఊహకందని విషయము. ఈ రీతిగా అనుభూతి గుర్తింపరానిదగుటచే అతడు తరచు ధ్యాన కాలమున ఏమియూ అనుభూతి చెందుటలేదని వాపోవును. దీనికి ముఖ్యకారణమేమనగా అతడు అభ్యాస సమయమున కొన్ని క్షణములు మాత్రమే దైవస్పర్శ కలిగియుండును. ఇట్లు ధ్యానము ద్వారా సంపాదించిన అనుభవము కొలది సేపు మాత్రమే అతనియందు వుండును. అట్లుగాక ధ్యానముద్వారా పొందిన ఆ అనుభవమును దినములో చాల భాగమువరకు నిలువరింపజేసికొనుటకు ప్రయత్నించి, తనవలన సాధ్యమైనంతవరకు అదే స్థితియందుండు వ్యక్తియూ ఉన్నాడు.

ఒకవిధముగ అతడు భగవంతుని నిరంతరము స్మరించు చున్నాడు. అతని పురోభివృద్ధి సులభము, త్వరితము అగును. ప్రాపంచిక బంధనములు, బాధ్యతల కారణమున అసంఖ్యాకములగు కలతలు, కలవరములచేత చుట్టుముట్టబడిన మానవుడు భగవంతుని సర్వదా లేదా తరచుగా స్మరించుటకూడ సాధ్యపడదని కొందరు భావింతురు. కాని, యదార్థముగా దృష్టిని దేవునిపై నెలకొల్పినట్లయిన అది కడు తేలికైన విషయమనియు, ప్రతియొక్కరును అనుసరింప వీలగుననియు సాధన, స్వానుభవములు వారికి నిరూపించి చూపును.

అర్పణచేయవలెను. నీ దగ్గర స్మృతి (స్మరణము) తప్ప మరి ఇక ఎమియు మిగిలి యుండరాదు.

ఆ స్థితికి చేరుట ఎట్లు? అనే ప్రశ్న ఉదయిస్తుంది. అ ఒక్క "స్మృతి యె తనతోపాటు అన్నిటిని గొనివస్తుంది. స్మృతి ఉన్నట్లయితే స్మరింపబడేది నికు సన్నిహితంగా ఉంటుంది. క్రమంగా పెరిగే స్మృతి యొక్క తీవ్రతాపం ద్వారా ఆ సన్నిహితత్వాన్ని పెరగనిమ్ము తరువాత ఎంత ఆనందము, పరవశము కలుగుతాయో గమనింపుము. దాని (సన్నిహితత్వము, సహాయంతో నివు అక్కడకు ఎంత త్వరగా చెరుకోగలవో గుర్తించుము. ఆరంభము అనదగిన హద్దును అది (సన్నిహితత్వము) చెరిన యెడల, అంటె ఒకవేళ ఆ ఆవరణ, మండలము, లేక

వృత్తము స్పృశించింది అంటె ప్రియురాలి ద్వారం వద్ద గల గంట మోగించినట్లె. ఎవరో ఒక వ్యక్తి, ఒక వాస్తవ అన్వేషకుడు, ప్రియుడు ఆయన వద్దకు వచ్చినట్లు గ్రహించగానే, ఆయన నీకు అతి సన్నిహితంగా రావడానికి కచ్చితమైన స్థితి ఎర్పడుతుంది. నీవు ఆ గృహంలోనికి ప్రవేశించకుండా ఉంటె ఆటంకం తొలగించబడుతుంది. ఒక క్షణము ప్రయత్నింపుము, అప్పుడు అది ఎమిటో నీకు తెలుస్తుంది. ఒకమారు దీనిని సాధించగలిగినపుడు నీవు దివ్యలక్షనాలు పొందినవాడవుతావు. ఈ లక్షణాలను పొందిన తదుపరి నివు సూర్యకాంతిలోనికి వచ్చినట్లు చెప్పుకోవచ్చు. ఈ కాంతి సూర్యుని నుండే వస్తుందనడం స్పష్టము. అంతకు పూర్వము మనం మన లక్షణాలను మాత్రమె ఎరుగుదుము. ఇప్పుడు దైవానికి ఆవల అనగా దాని వెనుకనె ని ఈత ఆరంభము అయినది.

ఇక్కడ వరకూ వచ్చిన పిదప ఇంకనూ ముందుకు వెళ్ళి సూచనలు గోచరిస్తాయి. స్మృతి అభివృద్ధి చెందుతూ, స్మృతి యొక్క ఎరుకకూడా లేకుండా పోయినప్పుడు స్మృతి యొక్క స్వరూపము మారిపోతుంది. మనము ముందుకు వెళ్ళిన కొలదీ ఇది తెలుస్తుంది. “తనకు ఎరుక ఎంతవరకూ ఉన్నదో దానిని గూర్చిన ఎరుకయే ఉండదు . దానిని బహిర్గతం చేయడానికి ఇంకనూ తగిన సమయము రాలెదు. ఒకడు ఆ స్టితిని తనంత తానే చేరడానికి ప్రయత్నించి చేరుకున్నప్పుడు దానిని గూర్చిన సూచనలు కలుగుతాయి. సూక్ష్మంగా విషయం ఎమంటే మన సర్వస్వమూ ఆయనకు అర్పించాలి. “నీ శిరస్సును సమర్పించి దైవాన్ని పొందవచ్చునంటె అదీ మంచి చౌకబేరమే అని నీవు తెలుసుకోవాలి .

శాశ్వత సత్వప్రాప్తి వైపుకు దృష్టి మళ్ళిస్తే అది చాలా సులభసాధ్యం అని నేను వేరొకచోట చెప్పి ఉన్నాను. అనగా దాని ప్రభావం హృదయంపై గాఢ ముద్రవేయాలని. ఆ భావముద్ర ఎంతో గాఢమైతే విజయం కూడా అంత శీఘ్రం, సులభం అవుతుంది. అంతచేసిన తరువాత యింక చేయవలసినది ఎక్కువగా ఏమీ ఉండదు. దీని ప్రభావాన్ని లోనికి తీసికోవడం అంటే సాధకుడు కాంక్షించే ఆ అసలు విషయమును ఆస్వాదించడమే అవుతుంది. ఆ సందర్భంలో దివ్యాలోచన అతడి హృదయంలో సదా సజీవంగా యుండి అతని దృష్టి ఎల్లప్పుడు దానివైపే

ఆకర్షింపబడుతుంది. సతత స్మరణ అర్థం సరిగ్గా యిదే. ఇప్పుడు ఈ ఆలోచన ఆ పరబ్రహ్మంలో లయమైనట్టి సహజీవి తలంపుతో కలిస్తే అది పరోక్షంగా ఆ పరబ్రహ్మంకు సంబంధిస్తుందో లేదో మీరే నిర్ణయించాలి. వాస్తవానికి అటువంటి సందర్భాలలో ఆ మనిషిని గురించిన భావం నామ మాత్రమే. ఈ ఆలోచనలో మీరెంత లోతుగా వెళ్ళితే అంత ఎక్కువగా సూక్ష్మ ఆవరణలు ఒక్కొక్కటిగా ఛేదింపబడతాయి. చివరకు అసలు మూలమైన ఆ ఒక్క ఆవరణ మాత్రమే అతడికి కనబడుతుంది. ఇప్పుడు ఆదిమూలం అతడి దృష్టిలో ఉంది కావున అతడికి నేరుగా దివ్యకృప ప్రాప్తిస్తుంది. ఇప్పుడు ఆ అంతిమ స్థితి దృష్టిలో ఉన్నప్పుడు, దానినే తదేకంగా చూచుటవలన దానినుండి ప్రసరించే అయస్కాంత శక్తి ప్రభావంచే చివరకు అతడి దర్శన శక్తి పూర్తిగా మూసుకుపోయి సత్ యొక్క మౌలిక లక్షణం అయిన స్థితిరహిత స్థితి స్థిరపడడం మొదలౌతుంది. ఈ కారణంగా తరతమ భావం వదలి, దాని స్థానంలో సమతా భావం ఏర్పడినప్పుడు మాత్రమే పరస్పర అనురాగం ఉంటుంది. కాని మీరింకా ముందుకు పోతున్న కొలది, సమతా భావం వృద్ధి అవుతూనే ఉంటుంది. ఆ ప్రభావంతో మీరు పూరింపబడుతారు. ఆ భగవంతుని మహోన్నత భావం నేపథ్యంలో యుండి, ఇప్పుడు స్మరణ తప్ప మరేది యుండదు. స్మరణ ఫలితంగా సమతా భావం ఏర్పడి ఆ భగవంతుడే మన స్మరణలో లీనమై ఉన్నట్లుకనబడుతుంది. ఈ భావం శాశ్వతమై కబీరుదాసు "మేరా రామ్ ముఝ భజే తబ్ పాయున్ బిస్రామ్" గా వర్ణించినట్టి స్థితిని ప్రవేశపెడుతుంది.

“నా ప్రభువు నా స్మరణలో నిమగ్నుడై వున్నప్పుడు మాత్రమే నా మనస్సుకు విశ్రాంతి లభిస్తుంది".

ఇది పరభక్తిస్థితి. ఈ దశలో ప్రేమికుడే ప్రేయసిగా అవుతాడు. యదార్థమైన గురు శిష్యుల పరస్పర సంబంధ విషయంలో యిది అవస్యం నిజమౌతుంది. నిజానికి, స్మరణ, ఆదికాలంలో సృష్టి నిర్మాణ క్రమానికి ఏర్పడిన ప్రకంపనకు దాదాపు సరిపోలుతుంది. స్మరణ (ప్రకంపన) యొక్క ఆదిస్థితిలో లయం కావడం ప్రతివారికి సాధ్యమయ్యే పనికాదు. అరుదైన వ్యక్తి మాత్రమే దీనికి సమర్థుడు. కాని దానర్థం యితరులందుకు ప్రయత్నం చేయకూడదని కాదు. నేను ఆది

ప్రకంపనలను స్మరణగా వివరించడం మీకు ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు. అది మొదట మనస్సులోకి వచ్చిన అతి సూక్ష్మభావం ఆ తరువాత యోచనగా మారుతుంది, కావున ఆవిధంగా సృష్టి నిర్మాణానికి అంతర్గర్భితంగాయున్న ఆ దివ్య సంకల్పం దానంతటదే ప్రకంపనలుగా ఏర్పడి ఆలోచనా రూపం దాలుస్తుంది. ఆలోచన, స్మరణ ఈ రెండింటి స్వభావాలు చాలా సన్నిహితంగా సరిపోలి ఉంటాయి. స్మరణలో ఒక విధమైన స్వల్ప ప్రేరేపణ ఇమిడి వుంది. అది ఆలోచనలో అంతర్గర్భిత స్థితిలో మాత్రమే వుంటుంది. ప్రేరేపణ శక్తి అధికమై దేహమంతట ప్రకంపనల్ని కదిలింపచేస్తుంది. ఈ ప్రేరేపణా కోశాన్ని దాటితే స్మరణయొక్క మూల స్థానాన్ని చేరుతారు. దానినే మూలంగా భావించవచ్చు. ఆ స్థాయికి ఆవల ఉన్న దానిని వివరించడం సాధ్యం కాదు. బహుశః అది కొంతవరకు అత్యధిక సూక్ష్మస్థితి రూపంలో అనుభవంలోకి వస్తుంది. సహాధ్యాయులకు అట్టి సూక్ష్మత్వస్థితిని పొందు సామర్థ్యం అనుగ్రహింపబడాలని కోరుతున్నాను. అదే స్మరణస్థితి ప్రకంపనలు వరుసగా ప్రతి దశలోనూ వస్తాయి. కాని సాంద్రత పరిమాణంలో తేడా ఉంటుంది. దీనిని వివరించడం మహా కష్టం

"ఇది దైవ ఆజ్ఞ అందువల్ల ఇది నిర్వర్తించుకుంటూ నాలోని" అనే భావనతో చేస్తే భగవత్ స్మృతి నీకు నిరాటంకముగా కొనసాగుతుంది. దీనివల్ల కలిగే ముఖ్య ప్రయోజనము సంస్కారములు ఏర్పడవు. ఎల్లవేళల భగవత్ స్మృతిని నిలుపుకొనుట, దైవముపైపు అనురాగమును కలుగజేసి, ఆయన మీద ప్రేమ పెంపొంది, ఉప్పొంగిపోవు దిశవైపు జేర్చును. తద్వారా భక్తి పరిపూర్ణతను పొందును. అందువల్ల ఈ విధానం అవలంబించుట అత్యవసరము.

నిరంతర దైవస్మరణ అనేది అధ్యాత్మికతలో ఒక ప్రత్యేక లక్షణం. మామూలు అభ్యాసంతో పాటు దీనిని చేయడానికి ప్రయత్నించవలసిందిగా నేను నీకు చెబుతాను. సతతస్మరణను అలవరచుకునే పద్ధతి ఏమిటనగా నీ కార్యాలయంలోను, గృహంలోను, దారిలోను, అంగడిలోను, విరామసమయములోను భగవంతుడు సర్వాంతర్యామి అని, ఆయన గురించి నీవు తలుస్తున్నావని దృఢవిశ్వాసముతో భావించాలి. ఆ తలంపులోనే నీవు ఉండగలిగినంత సమయం ఉండడానికి ప్రయత్నించాలి.

జీవిత లక్ష్యము అతి సులభముగా సాధింపబడగలదు. కావలసినదల్ల లక్ష్యము పట్ల అంకిత భావము వహించుట మరియు మొదటి నుండీ చివరివరకు గురువర్యుల ఎడల భక్తి భావన నిలుపవుకొనుట. ఆయనను నిరంతరము స్మరించటానికి విభిన్న పద్ధతులున్నాయి. అత్యున్నతమైన దాని పట్ట భక్తి ఎర్పడిన వెంటనే, మనము ఆయనకు మనకు మధ్యన ఒక మార్గాన్ని ఎర్పరుస్తామన్నమాట. అది ఆయన దగ్గరికి ఒక బాట అవుతుంది. మార్గము పొడవునావున్నటువంటి మురికి, చెత్తా చెదారములను తొలగించగానే అది శుభ్రమైపోతుంది, మరి దానిగుండా నడవటానికి ఎటువంటి ఇబ్బంది వుండదు. మన భక్తికి తగినట్లు ఆ బాట పరిశుభ్రమవుతుంది. ఆయనపై ధ్యానించెటప్పుడు, హృదయమునుండి నికొక తోపుడు కలుగుతుంది, అది దారిలో ముందుకు నెట్టుతుంది. ఘర్షణతో కూడిన భావాలే ఆ చెత్తాచెదారములు. ధ్యానకాలమందు, నివు ఒక తాత్కాలిక ప్రశాంతతను పొందిన ఎడల, మార్గములో నివొక అడుగు ముందుకు పోయినట్లె లెక్క. నీవు ఆ మార్గములో ప్రవెశించగానె ఘర్షణపడే భావాలన్నీ మాయమగునట్లు గ్రహించగలవు. నీ ధ్యానములో నీకు ఒక శాశ్వత స్టెతని పొందగానె, అదియు ఆ ఆంతరిక స్థాయిని తాకగానే ఆ పరతత్వము లేదా భగవంతుని భావన నికు అతి చేరువ అవుతుంది.

సాధకుడి దృష్టిలో గురువు రూపం ప్రధానంగ ఉండడంతో పాటు, దాని వెనుక ఆయన స్మరణ ఉంటుంది. భావ చాపల్యాన్ని అధిగమించడంలో గురుస్మరణ ఒక ముఖ్యమైన అంశం. సులభ విజయానికి అది తప్పనిసరిగా ఉండాలి. స్మరణ ఉన్నప్పుడు, స్మరించబడేవారు కూడ సమీపంగానే ఉండి తీరాలి. ఇది అభ్యాసిని తన ప్రియురాలి వాకిలి తలుపులను తట్టుతున్నానన్న భావాన్ని పొందే స్థాయికి తీసుకొని పోతుంది. తన తలుపులను తట్టేది భక్తితత్పరుడైన అన్వేషకుడేనని నమ్మకం కలిగినప్పుడు దైవం తనకు తానే అతడిని లోపలకు తీసికొని పోవుటకు ద్వారము వద్దకు రావడం జరుగుతుంది. ఆ విధంగా మన మార్గాన ఉన్న అవరోధాలు విచ్ఛిన్నమై మనం ఆయన వద్దకు ప్రవేశాన్ని పొందుతాము. కాని దానిని ప్రత్యక్షంగా అనుభవించినప్పుడు మాత్రమే మనం దాన్ని

సంపూర్ణంగా అర్థం చేసికోవడం సాధ్యమవుతుంది. సాధకుడు దైవ లక్షణాలను తనలో ఈ దశలో మిళితం చేసికొనడం ప్రారంభిస్తాడు. అనగా ప్రధాన మూలమునుండి వచ్చే కాంతిలోకి మనం యిపుడు వచ్చినామని దాని అర్థం. ఆ విధంగా మనం మూలము వద్దకు వచ్చినాము. మనం యిప్పుడు అనంతం యొక్క సాగరంలో ఉన్నాం. మనం అందులో యీదడం ప్రారంభమయింది. ఇప్పుడు, అంతా పోయింది; స్మరణ, శరణాగతి యొక్క అత్యంత సూక్ష్మ స్థితిగ పరిణామం చెంది దానికి మౌన ఆకాంక్ష, గుప్త నిర్విరామత అనుబంధమై, అదొక్కటే మనకు ఇప్పుడు ఏకైక సాధనగ మిగిలి వుంటుంది. ఆ స్థితి ఎటువంటి ఆకర్షణ గాని, రుచి గాని లేనిది. కాని దానిలో ఒక వింత ఆకర్షణ ఉంది; ఒక్క క్షణం కూడ దాన్నుండి విడిపోవడానికి యిష్టపడరు. నామట్టుకు నేను దానికి బదులుగ నా జీవితాన్ని కూడ త్యాగం చేయడానికి సిద్ధపడుతాను కాని దాన్ని ఎన్నటికి వదలుకోలేను. ఏమైనప్పటికి అది సతతత్వము యొక్క ప్రారంభమే. అక్కడ పరిశుద్ధత, ప్రశాంతత, ఆనందములు కూడ లేవు

మనం గుణం నుండి దాన్ని కలిగి ఉన్న వస్తువుకు, అక్కడ నుండి దాని మూలముకు వెడుతాము. అందువలన స్మరణను అభ్యాసం చేయడానికి మనం గుణాన్ని తీసుకొని దానిపై మన భావనను ఉంచుతాం. అనగా మనం ఆ గుణాన్ని కలిగి ఉన్న వ్యక్తిని చేరి, అప్పుడు యింకా అతీతంగా దాని మూలమైన పరతత్వం వరకు వెడుతామని దానర్థం. ఇది సహజమైన విధానం; ఎంతో ఫలప్రదమైనది కూడ.

అరగంట సేపు పూజచేయడం మంచిదే; కాని ఒక గంట సేపు చేసినట్లయితే యింకా బాగుంటుంది. అన్ని దశలను దాటడంలో సతతస్మరణ నీకు సహాయపడుతుంది. దానివలన అన్ని విభిన్న దశలు, అధిచేతన (Super consciousness) యొక్క వివిధ స్థితులు వికసిస్తాయి

సతతస్మరణకు నీవు అనుసరిస్తున్న పద్ధతి సరైనదే. అందుకు నాకు నేనుగ ఉపయోగించిన పద్ధతి కొంచెం అనాసక్తికరంగ ఉంటుందని అనుకోవచ్చు. కాని నాకు అదే అత్యధిక ఆనందకరమైనది. దానినుండి అత్యధిక ప్రయోజనాన్ని పొందాను. నా మనోదృష్టిలో నా

గురువర్యుల సంపూర్ణ భౌతిక రూపాన్నే ఎల్లప్పుడు చూడ్డానికి ప్రయత్నించేవాడిని. ధ్యానంలో ఆయన రూపాన్నే నా హృదయంలో ఉంచుకొని దానిపైనే ఎల్లప్పుడు ధ్యానం చేసేవాడిని. ఈ అభ్యాసం పరిపక్వమయినప్పుడు ఆ తరువాత దశ దానంతట అదే వస్తుంది. ఒక లయస్థితి దాటబడిందని దాని అర్థం. నిన్ను మర్యాదతో బంధించివేసానని ఆరోపించావు. అది నీ స్వీయ ప్రతిభేనని అనుకుంటాను. దాని ప్రభావంగానే నువ్వు ఆరాటపడడం మానివేసి ప్రేమబంధములోకి వచ్చావు. కాని యీ బంధంకూడ దాని పరిపూర్ణస్థితిని పొంది, ప్రేమ కూడ పోయినట్లనిపించినప్పుడు, ధ్యేయము తప్పక సిద్ధిస్తుంది.

దైవం అనుగ్రహిస్తే నీ సంశయాలు తప్పకుండ మాయమవుతాయి. కాని "ఎందుకు" అనే ప్రతిప్రశ్నకు సమాధానం యివ్వడం యింతవరకు ఎవ్వరికీ సాధ్యం కాలేదనడం నిశ్చయం. భవిష్యత్తులో కూడ సాధ్యమవుతుందనే ఆశ ఎటువంటిది లేదు. నీ అనుభవానికి వస్తున్న ఆ కాంతి నీ సద్భావనలు, నీ గాఢ ప్రేమ భావముల ప్రతిబింబమే. ఇంతవరకు ధ్యానంలో పురోగమించలేదనే భావాన్ని వదలుకోవాలి. సాధ్యమైనంతవరకు సతతస్మరణను చేస్తూ ధ్యానాన్ని కొనసాగించు. నీవు భక్తి కలవాడవు కావున యిది నీకు కష్టం కాదు. మనస్సు, పదార్థం, ఆత్మల సహజ స్థితిని గురించి చెప్పమని నీవు అడిగావు. నా గురించిన ఎరుక కూడ నాకు లేనప్పుడు నేనేమి చెప్పగలను? పోనీ, నాకున్న విజ్ఞానాన్ని ఆధారం చేసికొని ఊహించి చెబుదామంటే నేను శాస్త్రవేత్తను కాదు. ఇక్కడ భక్తుడు, ప్రవక్త,ప్రభువు గుర్తింపులోకి రారు; వీరు ముగ్గురు పూర్తిగ అదృశ్యమవుతారు. నేనప్పుడేమి వ్రాయగలను? త్వరలోనే నేను నిన్ను తప్పక స్వయంగా చూస్తాను. కాని నేనక్కడ లేనంతవరకు, నీ హృదయంలో నన్ను నీ అతిధిగా వుంచుకోవాలి.

నిజానికి తన ప్రాపంచిక కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం లేకుండ మనిషి ప్రతిక్షణం దైవచింతనలోనే నిమగ్నుడై వుండగలడు. అతడు దీన్ని తనకు అలవాటగునట్లు సాధన చేస్తే, అది అతడికి ఎంతో సులభం సహజం అవుతుంది. దాని ఫలితంగా ఒక్క క్షణం కూడ దాన్ని విడిచి వుండడానికి అతడు యిష్టపడడు. నేను మీ అందరికి మిక్కిలి సహాయకరంగా వుండే సూచన

యిస్తాను. ఏదైన ఒక పని చేపట్టేముందు దైవమే దాన్ని చేస్తున్నాడనే భావంతో ఒక్క క్షణం ఆయన్ని తలచుకోవాలి. ఇది అత్యంత సులభమైన పద్ధతి. మీరందరు దీన్ని హృదయ పూర్వకంగ అనుసరిస్తారని నా అభిలాష.

CONTAGIOUS అంటుకొను, అంటురోగ

అంటురోగ వ్యాప్తివలె ఒక విధంగ మీ నుండి ఆధ్యాత్మికత వ్యాపించేటట్లు మీలో ప్రతి ఒక్కరు తయారు కావాలని నా కోరిక. అప్పుడు మీరు ఎక్కడికి వెళ్లినప్పటికి గాఢ ముద్రను వేయగలుగుతారు. మీనుండి ఆ ప్రభావం దానంతట అదే ఒక అంటురోగం వలె బయటకు ప్రవహిస్తుంది. "నేనెవరిని చూసానో వారు మంత్రముగ్ధులైనారు; నేనెవరినిగురించి తలచానో వారు ఆకర్షితులయ్యారు; నన్నెవరు చూసారో వారు మార్పును పొందారు," అని నీవు వ్రాసావు. మన మిషన్లో అటువంటి ఉన్నతాత్ములు నాకున్నప్పుడు మిషన్ తప్పక తేజోవంతంగ ప్రకాశిస్తుంది.

CONTROL నియంత్రణ

అభ్యాసీ తన కార్యస్వాతంత్ర్యతను (freedom of action) అదుపులో నుంచుకొనవలెను. దశాదేశములు దీనికొరకే వుద్దేశింపబడినవి.

దినచర్యకు సంబంధించిన చిన్నవిషయములు, అలవాట్లు మొదలైనవి అభ్యాసీ అదుపులో నుండవలెను. లేకపోయినచో, పెద్ద విషములపై అదుపును వారు యేవిధముగా ఆశించగలరు.

ఈ భౌతికత మీద కానీ, ఆధ్యాత్మికతమీద కానీ సంపూర్ణ ఆధిపత్యాన్ని పొందడానికి ఏదోఒక పద్ధతి వుండాలని వ్రాసావు. ఒక కర్మాగారం పనిచేస్తున్నప్పుడు యంత్రంనుండి శక్తి వచ్చి ప్రతి భాగాన్ని త్రిప్పుతుంది. దాన్ని అదుపులో పెట్టుకోవాలని నీవు దాని చక్రాన్ని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే దానిఫలితంగా నీచేయి నలిగి దానికి ముక్కలైపోతుంది. యంత్రాన్ని ఆపాలనుకున్నప్పుడు ఎక్కడనుండి శక్తి వస్తున్నదో ఆ మూలస్థానంపై ఆధీనం సంపాదించాలి.

అప్పుడు యంత్రం ఆగిపోతుంది. భౌతికత్వంపై ఆధీనతను సంపాదించడానికి, ఆధ్యాత్మికతపై (చైతన్యం పై) ఆధిపత్యాన్ని పొందాలి.

మనమందరం అదే చేస్తున్నాము.ఆధ్యాత్మికతపై ఆధిపత్యం సంపాదించడానికి కావలసిన పద్ధతులు నీకిప్పటికే తెలుసు. దానికి సాధన, సత్సంగము తప్పనిసరిగా అవసరమవుతాయి. అయినప్పటికీ నీకొక విషయం చెబుతాను. ఆధ్యాత్మికతపై ఆధిపత్యం కావాలంటే ఆధ్యాత్మికత (చైతన్యము)కు కారణమేదైతే వుందో దానిలో ప్రవేశించాలి. దాన్ని ఏవిధంగా పొందగలం? దానివైపుకు తిరిగినంతనే దాని పవిత్రత, స్వచ్ఛతలతో మనం నిండిపోవాలి. అప్పుడు మన పరిసరాలు మారి సహజత్వం సృష్టింపబడుతుంది. నీవు దేనిని కోరినా అది జరిగితీరుతుంది. ప్రియసోదరా! నీవు తేలుతూ ముందుకు వెళ్ళాలి. తప్పకుండా మూలాన్ని చేరుకుంటావు. ఒకవేళ దాన్ని చేరాలనే కోరిక మరింత ఉద్ధృతమై ఆ దివ్యకృప నదీప్రవాహంలా తనంతతానుగా నీలో ప్రవహించినట్లయితే, ఎటువంటి అభ్యాసం చేయాల్సిన అవసరం ఏమాత్రం వుండదు.

CONTROVERSY వివాదం.

పరమ సత్ తత్వము అయినట్టి ఆ భగవంతుడి అస్తిత్వాన్ని గురించిన ప్రశ్నపై అనేక వివాదాలున్నాయి. నా మనసులోని అసలైన సమస్య అనంత పరతత్వం యొక్క అస్తిత్వాన్ని ఋజువు చేయడమో, నిరాకరించడమో కాదు. సముచితమూ, సంతృప్తికరమూ అయిన రీతిలో దానిని నిర్వచించడమెలాగ అన్నదే సమస్య. విభిన్న సంస్కృతుల నేపధ్యంలోని వ్యక్తిగత బాధలూ, తపనల చేత సృష్టించబడి, బలోపేతం కాబడిన అత్యుత్సాహపు గుడ్డి నమ్మకం మరిన్ని గందరగోళాలను జత చేసింది. దాని ఫలితంగా ఆలోచించే మనిషికీ, హేతువాదికీ 'భగవంతుడి' పేరెత్తితేనే విరక్తి కలుగుతోంది.

భగవంతుని గురించిన వివాదం కేవలం ఒక బూటకం మాత్రమేనని నా విశ్వాసం. మానవజాతిలోని వివిధ సంస్కృతీవర్గాల వారి చరిత్ర గమనంలో భగవంతుడిని గురించి ఏర్పడిన అపోహల వల్లనే నిజానికి ఈ వివాదం తలెత్తుతుంది. అందువల్ల ఈ సమస్యపట్ల ఆవేశపూరిత

విధానాన్ని వదిలివేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అది మన దృష్టిని మసకపరిచి, ఆ విధంగా లక్ష్యం వైపుగా మన ప్రగతిని అడ్డగిస్తుంది.

CO-OPERATION. సహకారం

అభ్యాసి తానుగా అత్యావశక్యంగా చేయవలసింది కొంత ఉంది. మొదటిది: అతనికి గురుదేవులపై సంపూర్ణ విశ్వాసముండి ఆయనతో అన్ని విధాల సహకరించాలి. ఆ విధంగా ఉంటే అతడు దిన దినాభివృద్ధి చెందుతూ తనలో కలిగే మార్పులను, పరివర్తనను అనుభూతి చెందుతాడు. అతనిలో అధోస్థాయి ఎరుకగల చైతన్యస్థితి పరివర్తన చెంది, ఉన్నతతర విధాల చైతన్యపు స్థితిలోనికి అతని యాత్ర మొదలవుతుంది.

COPYING NATURE

"వ్యక్తిగతమైన వ్యవస్థ బాహ్యాగానూ మరియు అంతర్గత మైన చెడు భావనలు లేకుండగనూ, పరిశుభ్రముగానూ ఉండాలి. మనో ప్రవృత్తి శాశ్వతంగా పరిశుభ్రంగానూ ఉండాలి. మరియు హృదయం భారము, విచారముల నుండి శాశ్వతంగా స్వేచ్ఛగా ఉండడానికి ప్రయత్నం చేయాలి. ఇది అభ్యాసము వలన అభివృద్ధి చెందుతుంది. పై నుండి పడే నీటి ప్రవాహము మార్గము శుభ్రముగా ఉన్నంతవరకూ ఎలా పావనముగా సరళముగా ప్రహిస్తుందో అలాంటి ఉదాహరణ అభ్యాసి తీసుకుని, తన స్థితిని పావనముగా ఉంచుకుని, మెలగవలెనని అర్థము...ఇదియే ముఖ్య సూత్రము. వ్యక్తి అలాంటి స్థితిని సృజించు కొన్నట్లయితే, అంతిమ మూలము నుండి, ఆరంభ మైనట్టిదియైన అది తిన్నగా ఉంటుంది. ఇది మరో మాటలలో చెప్పాలంటే ప్రకృతిని లేక దివ్య దశను అనుకరించడము మరియు దానితో ఒక సంబంధము సాధించడమే !"

COTTAGEకుటీరము

నా కుటీరానికి మీరు ఎల్లప్పుడూ వినయపూర్వకమైన స్వాగతం పలుకుతాను— ఇది చాలా శిథిలావస్థకు చేరుకుంది, ఆ కుటీరంలో ఎవరూ విశ్రాంతి తీసుకోవడానికి ఇష్టపడరు, స్థావరం నుండి వచ్చే తేలికపాటి జల్లుల వల్ల మొత్తం తడిసిపోతుందనే భయంతో.

COURAGE ధైర్యం

ఆత్మ విశ్వాసము ఉన్నప్పుడు ధైర్యం కలుగుతుంది. ధ్యేయాన్ని చేరాలి అనే దృఢసంకల్పము ఉన్నప్పుడు

నేటి పిలుపు ఏమిటి? కేంద్రం నుండి వచ్చే శక్తి తప్ప మరేమీ లేదు. అది మనల్ని కాల్చివేయాలి లేదా మనల్ని ఆలింగనం చేసుకోవాలి. మన పరివర్తన నిజంగా కావాలంటే అది మన ఆలోచనగా ఉండాలి, దాని కోసం మన స్వంత ధైర్యాన్ని పరీక్షించడానికి రంగంలో ఒక యోధునిలా ముందుకు రావాలి.

జీవితంలోని అసలైన అమృతాన్ని రుచి చూడాలంటే, అదృష్టపు ఒడిదుడుకులను పట్టించుకోకుండా, అఖండ ధైర్యంతో రంగంలోకి దిగండి. అది మన జీవితానికి కావలసినది, దానము కాదు.

దృఢ సంకల్పం మరియు నిస్సంకోచమైన ధైర్యం మనిషి పాత్ర యొక్క ముఖ్యమైన లక్షణాలు. అంతిమ విజయానికి కావాల్సింది అదే. కానీ ఈ విషయంలో నా సలహా సాధారణంగా వినబడదు. ప్రజలు నిష్ణాతులై. సాధారణంగా ఎక్కువగా విలువైన సాహిత్య జ్ఞానానికి, నా అసమర్థత దీనికి కారణం కావచ్చు.

ప్రజలకు ధైర్యం గూర్చి పూర్తిగా తప్పుడు అభిప్రాయం ఉన్నది. మనస్సు యొక్క నిబ్బరాన్నే ప్రజలు ధైర్యంగా భావిస్తున్నారు. మనస్సు ఎంత మేరకు తొలగింప బడాలంటే వ్యక్తి తనకు తాను నిరాశా పూరితుడవ్వాలి. అప్పుడు ఈ ప్రార్థన లేక ధైర్యము ఆదేశము లేక ఆజ్ఞ

యొక్క వ్యవస్థతో కలిసి ప్రసాదింప బడుతుంది. ఎవరి చేతిలోనైనా ఒక వ్యక్తి గొప్ప హానిని పొంది పగతీర్చుకోవడానికి తగిన ధైర్యము మనసులో లేక హృదయములో లేకపోతే పరిపూర్ణంగా బాధపడతాడు. తాను బలహీనుడనని మరియు నిస్సహాయుడునని మరియు అట్టి నిస్సహాయ స్థితిలో నిశ్శబ్దంగా కూర్చుంటాడు. అలాంటి నిస్సహాయ స్థితిలో ఉన్న వ్యక్తి యొక్క నిరాశాపూరిత స్థితిలోని మనసులో ఏ ఆలోచన వచ్చినా అది దృఢమైన సత్య స్థితిగా రూపు దిద్దు కుంటుంది. ఇదే గనక మామూలు భావనలో ఉండే ధైర్య స్థితిలో తన హోదా స్థితి గతుల విషయంలో సమానత్వపు వాసనలు ఇంకా మిగిలే ఉంటాయి. ఇది సేవాభావంతో కల వినమ్రత మరియు ఆయనకు చెందిన వాడినని దానికి వ్యతిరేకం. మనసులో ఉద్రేకము పెరిగింది(మరిగినదంటే) స్వీయ ప్రాముఖ్యత జోక్యం చేసుకుంటుంది. కానీ నీవు ఎవరికీ హాని లేక అవమానం చేసే విషయంలో కేంద్రీకరింపరాదు. సామాన్య ప్రజలకు నేను మరొక పద్ధతి చెబుతున్నాను. మనస్సును జోక్యము చేయడం నుండి వారు విడినాడాలి. వారికి ఇదియే ధైర్యం. నా ఉద్దేశము వారు అవును లేక కాదు అనే భావనను వదిలివేయాలి. ఇది ప్రతి వారికి అర్థమయ్యే విషయమే కాదు. మరియు దీనిని ఎవరూ ఇష్టపడరు.

COVERINGS కప్పు

మన సిద్ధాంతం ప్రకారం మనిషి మొదట జన్మించినప్పుడు, అతడు పరిపూర్ణుడు. అందువలన కేవలం మానవులే యీ ముడుల్ని తయారుచేసుకున్నారన్నది సుస్పష్ట విషయం. ఇవే మన దృష్టిని మూలం వైపుకు మరల్చడానికి అవరోధాలు. మనిషి కార్యకలాపాలే అతనిలో ఒక ప్రపంచాన్ని సృష్టించాయి. సృష్టికర్త మనల్ని పరిశుద్ధంగాను, స్ఫటికం వలె నిర్మలంగాను తయారు చేయడమే దీనికి కారణం. సృష్టికర్తయొక్క గొప్పతనానికి నిదర్శనం అదే. మనపై చేరిన యీ మాలిన్యం, చెత్తాచెదారాలకు బాధ్యత కేవలం మనపైనే వుంది. మనమే సంస్కారాలను తయారు చేసుకున్నాము. అవి పొరలు పొరలుగా తయారై పట్టుకాయలోని పట్టుపురుగువలె మనల్ని కప్పివేయడంలో విజయాన్ని సాధించాయి. సత్త్వమనే మహా సముద్రంనుండి మనం ఉద్భవించాము. అందువలనే మనం ఆపాదమస్తకం సత్ తత్వంగానే వున్నాం. మన ప్రథమ

స్థితి ఆవిధంగా వుండడం వలన, మన దృష్టి ఆ సత్ తత్వాన్ని నిరాటంకంగా చూడగలిగింది. దానికి "సత్ తత్వాన్ని" గురించిన జ్ఞానం వుంది. ఆజ్ఞాన స్వరూపమే వేదాలు.

అంటే, ఇదంతా అనేక ముడులు ఏర్పడి దాని రూపంలో వచ్చిన తాడుగా మారింది. ప్రకృతి యొక్క వివిధ చర్యలు ఆత్మ యొక్క శక్తిపై సృష్టించబడతాయి. ముందుగా వచ్చే భూమి, గాలి, నీరు మరియు అగ్ని, 3 విషయలు దృష్టి ఎప్పుడూ అసలు విషయం వైపు వెళ్ళలేదు.

నేను ఇప్పటివరకు ఒకదాని తర్వాత ఒకటిగా అనేక కవచంలను కలిగి ఉన్నాను. కానీ ఇప్పుడు నా దగ్గర ఉన్నది, సూక్ష్మంగా గమనించినట్లయితే, ఇది చివరిది, మరియు తొలగించబడినప్పుడు మరొకటి భర్తీ చేయబడదు. మీరందరూ ఒకే విధమైన నగ్న వస్త్రాన్ని ధరించాలని నేను కోరుకుంటున్నాను. కానీ ఈ బాహ్య కవచం, భౌతిక శరీరం యొక్క ఆకర్షణలు మరియు ఆకర్షణలలో చిక్కుకున్నంత కాలం అది సాధ్యం కాదు.

CRAVING తృష్ణ, తపన, ప్రాకుట

సాక్షాత్కారానికి తృష్ణను పెంపొందించుకోవాలి.

నిజమైన ఆకాంక్ష గలవానికి పరతత్వప్రాప్తి కష్టమేమి కాదనే విషయాన్ని చివరగా మరొకసారి మీకు నొక్కి చెప్పదలచుకున్నాను. గాఢ ఆకాంక్ష ఉంటే అతి తక్కువ కాలంలో పరతత్వప్రాప్తికి దారితీసే మార్గంలోనికి వ్యక్తి వచ్చిచేరుతాడు. వ్యక్తిలోని తీవ్ర ఆకాంక్ష అతనిలో నిరంతర నిర్విరామతను కలిగించి అతడు తన ధ్యేయాన్ని పొందడానికే కృషి చేసేట్లు చేస్తుంది. మనలో చాలమంది నిత్య ప్రార్థన పూజలు మన యింద్రియాలను సంతృప్తిపరచడానికే చేస్తాము. ఇందులో మానసి కానందము ఇంద్రియానందము ఉన్నాయి. ఇట్టి వారు ఇటువంటి ఎన్నో ఆనందాలలో చిక్కుకొని ఉన్నారు. అది వారిని శాశ్వత సత్యప్రాప్తికి దారి తీసే జీవితములోకి తొంగిచూసే అవకాశము లేకుండ వారిస్తున్నది.

అన్ని పరిస్థితుల్లోను తీవ్ర తపన ముఖ్యావసరం. దానికి తప్పక వుండవలసిన అంశం ధ్యానం. దానిలో గాఢంగా స్థిరపడిన వ్యక్తికి అతడి సమస్య తుదకు పరిష్కారం అవుతుంది. తపన

తీవ్రతను పెంచుకోడానికి అత్యంత సులభ మార్గం ఏమిటన నిజంగా అది మనస్సులో లేకపోయినప్పటికి దాన్ని కృత్రిమంగానైన అవలంబించడం. కాలక్రమంలో, నిరంతర సాధన వలన ఆ కృత్రిమ భావం నిజమైనది గాను, అసలైనది గాను అవుతుంది.

"మోక్షం మరియు ఉన్నతమైన ఆత్మతో సహవాసం కోసం వాంఛించే మానవ రూపాన్ని కాపాడుకోవడం చాలా కష్టమైన పని" అని స్వామి వివేకానంద చెప్పిన మాటలు నాకు గుర్తుకు వస్తున్నాయి. ఖచ్చితంగా అలా అనడంలో సందేహం లేదు. నిజంగా మోక్షం లేదా ఏదైనా ఉన్నత లక్ష్యం కోసం తహతహలాడే వారు చాలా తక్కువ. కానీ తీవ్రమైన కోరికతో కూడిన రకం యొక్క కోరిక ఇప్పటికీ చాలా కష్టం మరియు చాలా అరుదు. కానీ ఒక వ్యక్తి అత్యంత ఉన్నతమైన ఆత్మతో సన్నిహితంగా ఉంటే తప్ప, లక్ష్యం కోసం తీవ్రమైన కోరిక కూడా పెద్దగా ప్రయోజనం పొందకపోవచ్చు. ఇప్పుడు ఇది కూడా ఉందని అనుకుందాం, అప్పుడు కూడా ఒక విషయం కోరుతూనే ఉంటుంది మరియు అది అభ్యాసం లేదా అభ్యాసం. కాబట్టి ఈ కారకాలన్నీ కలిసి ఉండటం మాత్రమే తుది వస్తువు యొక్క సాక్షాత్కారానికి సహాయపడవచ్చు. ఇది మహానుభావులందరూ బాగా ఆలోచించిన అభిప్రాయం.

నేను సులభమైన మార్గాలను సూచిస్తున్నాను, ఇప్పటికీ కొంతమంది దానిని పెద్దగా పట్టించుకోరు. కారణం బహుశా వారికి అసలు తృష్ణ లేకపోవడమే కావచ్చు. తృష్ణ సృష్టించబడినప్పుడు (దేవుడు అలా చేస్తాడు) లక్ష్యాన్ని సాధించడం అనేది సమయం లేని ప్రశ్న అవుతుంది.

CRAWL తీవ్రమైన నిర్విరామత

ప్రియురాలు ప్రేమికుడిని తన యిష్టం వచ్చినట్లుగ కదిలేటట్లు చేయగలదు. కదలడం కూడ ప్రియురాలే ప్రేమికుడికి నేర్పుతుంది. కదలికకు ప్రేరణను కూడ ప్రేమికుడు ప్రియురాలినుండే గ్రహిస్తాడు. అందుచే, నేను దేనిలో బయలుదేరానో ఆ ఉద్యమం కనుక సరైనదే అయితే నీయొక్క ప్రశంసను అందుకుంటుంది. అదే కనుక సరైనది కాకపోతే నీకు నీవే ద్రోహం చేసుకున్నట్లు అవుతుంది. ఇప్పుడు దీనిని నీవు విశాల దృష్టితో ఆలోచిస్తే, ఆయననుండే యీ

కదలికను మనం స్వీకరించినామని నీకు అర్థం అవుతుంది. ఆయన స్మరణ భక్తుడిలో తీవ్రమైన నిర్విరామతను రేపుతుంది.

CREATION సృష్టి

సృష్టిని గురించిన నిజస్థితినిగూడ నేను తెలియజేయవచ్చును. సృష్టి రూపుదాల్చక పూర్వము కేంద్రము చుట్టును అంతర్గత చైతన్యము కలదు. దానిలోను మరియు దాని పరిసరములోనూ ఆది సంకల్పము (క్షోభ) కల్గినది. దీనిని నీకర్థమైనట్లు చైతన్యమనియో, కంపనమనియో, శక్తియనియో మరేమనియో పిలువుము. అది సృష్టికి, దానికవసరమైన ప్రతిదానికి ప్రధాన కారణము. సృష్టి సమయము రాగానే అంతర్గత చైతన్యమందు అణగియున్న లేక నిద్రించుచున్న భావము పరిపక్వమై, సర్వచైతన్యము మధింపబడి ఒకానొక శక్తి ఉద్భవించి ముందుకు దూసికొనివచ్చెను. ఆ కుదుపులు నేను పైన చెప్పిన కణములుగా (గ్రుడ్లవంటివిగా) రూపొంది శక్తిని సమీకరించుకొన్నవి

సృష్టికాలమునకు పూర్వము కేవలము మూలకారణమే యుండినది. సకల వస్తువులను తమ వ్యక్తిగత అస్థిత్వమును కోల్పోయి మనకు నేడు కానవచ్చు సృష్టి సర్వము ఆ మూల కారణములో నే లీనమై బహు సూక్ష్మరూపమున ఉండెడిది. మహావృక్షపు చిన్న బీజమునందు వలె అత్యంత సూక్ష్మ రూపమున కేంద్రము సర్వసృష్టిని అంతర్లీనము కావించుకొని యుండెను. ఇట్లు, అత్యంత సూక్ష్మరూపమున యుండిన మూలకారణమే మనమీనాడు చూస్తున్న సృష్టి. కేంద్రము అచలస్థితిలో నున్న చలనములు, అతి సూక్ష్మరూపముననుండు సర్వసృష్టి ఇవి యన్నియునొకటిగా సమీకృతమై సమయమాసన్న మైనంతట యన్నియునొకటిగా సృష్టికి కారణభూతములైనవి సృష్టి కాలమున ప్రతి యొక్కటియును రూపము ఏర్పరచుకొనుచున్నది

కచ్చితంగా చెప్పాలంటే సృష్టికి ఆధారమైన పదార్థాన్ని స్థిరపరచి సృష్టిని స్థాపించింది మనమే. క్షోభను కదిలించిన సంకల్పం యొక్క ప్రథమ తాకిడి తప్ప యిందులో భగవంతుని ప్రమేయం కేవలం నామమాత్రమే. భూమి అడుగున వున్న ముడి ఇనుము యంత్ర

పరికరాలన్నింటికి ఏవిధంగా మూలం అయిందో అదేవిధంగా సృష్టిలోవున్న అన్ని వస్తువులకు అసలు మూలం సాగర రూపంలో వున్న పదార్థం. సంకల్పం యొక్క తాకిడి, తీవ్రమైన చలనవేగంతో నిండి ఉంది. అది అక్కడ యింకా వుంది; సృష్టి అంతమువరకు కొనసాగుతుంది కూడ. ఈ విషయంలో సృష్టి యొక్క ఆది, అంతం కూడ ఒకే చలన వేగానికి వున్న రెండు కొనలవంటివి. అసలు శక్తి మధ్య భాగంలో వుంది. అదే విశ్వ నిర్మాణాన్ని అంతటిని ఉనికిలోకి తీసుకురావడానికి ముఖ్య పరికరం అయింది. దానికి అపారమైన శక్తి వుంది. అది విద్యుద్ఘాతాల వంటి వాటిని యిస్తుంది. ఈ మధ్య భాగం కేంద్రంగా పనిచేస్తుంది. కొంచెం క్రిందుగా ప్రధాన క్రియాశీలక శక్తి వుంది. అదే సృష్టికి కారణంగా పనిచేస్తుంది. అక్కడ యింకొక బిందువుకూడ వుంది. అక్కడ చైతన్యదాయక శక్తివంటిది ఏదో వుంది. అది సరియైన సమత్వస్థితిలో వుంది. పరిశీలించడం వలన అది కొన్ని మిల్లీమీటర్ల దూరం మాత్రమేనని అంటున్నాను. కానీ శరీర పరిమితుల్ని అధిగమించిన తరువాత దానిని సమీపంనుండి చూసినట్లయితే, అప్పుడు ఆ దూరం అనంతంగా కనబడుతుంది.

"సృష్టి సమయానికి ముందే అణువులు ఉన్నాయి" ... ఇక్కడ “అణువు" అనే పదం సామాన్యంగా వాడుకలో ఉన్న భౌతిక పదార్థపు అణువులనే భావంలో ప్రయోగించలేదు. ఎందుకంటే పదార్థం దాని సహజరూపంలో తరువాత సృష్టించబడింది. ఆ సృష్టి సమయంలో అది లేదు. అప్పుడు అక్కడ ఉన్నదానిని శక్తి అని అనడం మరింత సముచితం. ఇక్కడ ప్రయోగించిన పదం ఆ శక్తి అణువులకు సంబంధించినట్టిది. అది ఆ తరువాత ప్రథమ క్షోభయొక్క చర్య ఫలితంగా పదార్థంగా పరిణమించింది.

సృష్టి కార్యానికి ముందు పరిపూర్ణ ప్రశాంతత వ్యాపించి ఉంది. శక్తి కూడ దాని మూలంలో ఘనీభవించి ఉంది. కాని మార్పుకు సమయం వచ్చింది. చలనం జాగృతమైన వస్తువులను క్రియాత్మకం కావించింది. దాని ఫలితంగా ప్రకృతి యిచ్ఛానుసారంగ రూపాలు,

ఆకృతులు ఏర్పడ్డాయి. దీనంతటికి మూలంలో ఏదో ఉంది, దానిని మనం క్రియాత్మక శక్తి అని అనవచ్చు. కాని దానికి కూడ ఒక ఆధారం ఉండి తీరాలి. అదేలేక పోతే అది పని చేయలేదు.

అదే పరతత్వము. ఆ విధంగ సృష్టి చలన ఫలితమని, చలనము మూలము యొక్క ఫలితమని మనం నిర్ణయానికి వస్తాము.

సృష్టి నిర్మాణ సమయము వచ్చినపుడు దానికి అవసరమైన ఏర్పాట్లు (కార్యములు) మొదలైనవి, ప్రవాహములు వెలుపలికి పొరలి సూక్ష్మ కంపనము అధికమై గ్రంథుల రూపము సంతరించుకొనుట మొదలైనది. మధనము మొదలై క్రియ ప్రతిక్రియలు ప్రారంభమై వస్తువులు తమతమ ప్రత్యేక వ్యక్తిగత రూపములు దాల్చునంత వరకు కొనసాగినవి. ఈ విధముగా సృష్టికార్యము పూర్తి స్థాయికి చేరినది. అజడ జడ పదార్థములు ఉత్పన్నమైనవి. కాలక్రమేణా అన్ని వస్తువులు (పదార్థములు) వెలుగునకు వచ్చినవి. విశ్వము ఏర్పడినది. ఉష్ణము ఏర్పడి, దాని ద్వారా సృష్టికార్య నిర్వహణకు ధనశక్తి ఋణశక్తి పక్కనే తిరుగుతోంది. సృష్టి క్రమంకు దాదాపు నూటయిరవైవేల సంవత్సరాలు పట్టిందని నాకు అధిచేతనాస్థితి (Super Consciousness) లో వెల్లడైంది. ఆవిధంగా సృష్టి ఆవిర్భవించి, చలన ఫలితంగా కలిగిన ఉష్ణము, ఆకార స్వరూపాలు ఏర్పడడానికి ఆధారమైంది. ఇది మనలో కూడా వుంది. మన నిర్మాణానికంతకు ఆధారంగా వుంది. ఈ ఉష్ణాన్ని ఏదో విధంగా మితత్వ (Moderation) స్థితికి కొనివస్తే అది దాదాపు మూల ప్రవాహానికి సారూప్యం అవుతుంది

నేను ఈ రహస్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో వివరిస్తాను. శక్తి మొదలయ్యే కేంద్రం భగవంతుడు. దాని ప్రయోజనం లేకుంటే శక్తి స్తంభింపజేస్తుంది. కాబట్టి తన ఉనికిని కాపాడుకోవడానికి, అతను శక్తిని పంపాడు, అది సృష్టికి దారితీసింది.

“సృష్టి యొక్క ఆరంభమునకు ముందు అంతిమ తత్వంలో కొన్ని స్థితిలు ఒట్టి ఊహాత్మకంగా ఉండేవి. క్షోభప్రారంభంలో ఆ స్థితిలో ఒక నెమ్మదైన (కుదుపు) చలనం కలిగింది, ఆపధకము కనబడినది. చలనం యొక్క ఎక్కువ తనము ఉన్నపక్క, ఆస్థితులు చిక్కటి ప్రవాహముగా రూపొందినవే, లేక నీవు ఇలా చెప్ప వచ్చును విశ్వాన్ని నడిపించే విధానం అవసరం అయిన కణములు చిక్కగానూ దృఢంగానూ ఉన్నాయి, మాటలో చెప్పాలంటే ఇది ఇలా కూడా చెప్పవచ్చు శక్తిని నేను ఇప్పుడు వివరించాను. అవి వివిధ గుణశీలములను

సత్ప్రవర్తనకు పునాదులు ప్రేరకములై ఉన్నవి. ఈ శక్తులు వివేక శక్తి అని పిలవబడ్డాయి ఇందులో కొన్ని శక్తులలో మేధాసంపత్తిలో సంపదలో ఎక్కువ భాగం కలిగి ఉన్నాయి. కొన్నింటిలో కుస్తీ పోటీలకు ఉపయోగపడే భౌతికత ఉన్నాయి కొన్నింటిలో అజ్ఞానపు అంధకార దశ వున్నది ఎప్పుడు ఈ ప్రవాహములు కిందకు దిగి వచ్చిన అవి తేలిక అణువులను ఆకర్షించడం ప్రారంభించినా దానివలన సూక్ష్మత కన్నాకాస్త భారమైన దశ సంభవించినది. ఎప్పుడు మహర్షులుఈ తత్వాన్ని చదివారు వారి ఈఅసలైన మొదటి ప్రవాహాలకు విభిన్న నామములు ఇచ్చారు. మానవ శరీరం తో సంబంధము ఉన్నది ఇప్పుడు గణేష్, కార్తిక స్వామికి సంబంధిత కథలు గూర్చి చెబుతున్నాను ఇవన్నీ ఊహాత్మక నిర్మితాలే గణేష్ హోదాను స్థిరపరచడానికి కథ చెప్పబడింది. అది మూలాధార శక్తికి సంబంధించిన మరియు ఇది మెదడు వరకు చేరేటటువంటి ముఖ్య ప్రవాహము,హఠ యోగములో ఇది మొదటిమెట్టు. రాజ యోగములో ఇది చివరి మెట్టు ఈ బిందువు మురికి అయినప్పటికీ ఇది జాగృతమైన అన్ని ఇతర బిందువులు పద్మాలు తెరువబడతాయి మరియు శక్తులు సృష్టించబడతాయి. కాలము మార్పుచెందుతూ ఉన్నది అంధకారం నెలకొనడం కొనసాగింది. ఘనత్వంపెంపొందుతూ ఉన్నది మరియు సత్యం మరిచిపోవడం పెరుగుతూ ఉంది. అలల గూర్చి అన్వేషణ జరుగుతున్నది నీటి గూర్చి ఏమీ సంబంధము లేకుండా వివేకం రానురాను పొరలను సంతరించుకుంది. పర్యవసానంగా తన హోదా సామర్థ్యములను స్థిరపరచుటకు వ్యక్తులు తాజా కథలు అల్లుతున్నారు చదివినవారికి వాటి సృష్టికర్తల యాత్రలగూర్చిఋజువుగా ఉంటాయి. ఫలితం కథలే మిగిలాయి ఇదియేమార్పుచెందిన దుస్తులతో అలంకారాలతో పూజింప బడడం ఆరంభమైనది. సత్యము తన అస్తిత్వాన్నిఅలల్లో కోల్పోయింది.

CROOKED వంకరగా

కాషాయం రంగు దుస్తులు వేసుకోగానే గురుకుల వృత్తిని ప్రారంభించే చాలా మంది స్వామీజీలు, తమ శిష్యులు తమ మాటలను ఆసక్తిగా వింటున్నా ఆ తర్వాత కుక్క తోకలా వంకరగా ఉండిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారణం సుస్పష్టం. స్వామీజీ తన

సంకల్పాన్ని అమలు చేయడు లేదా అతనికి అధికారం లేదు. వారు చాలా శ్రమతో కూడిన మరియు మెదడు-కష్టపడే చేసే పద్ధతులను నిర్దేశిస్తారు మరియు వారి శిష్యులను వారి స్వంత విధికి వదిలివేస్తారు. ఆచారాల ఫలితం గురువుకి తెలియదు లేదా శిష్యుడు తన వివక్షను ఉపయోగించుకోడు. ఫలితంగా శిష్యునికి స్థూలమైన తెలివితేటలు మరియు మందబుద్ధి, మరియు బోధించే హక్కు గురించి మాత్రమే స్పృహలో ఉన్న గురువుల నుండి అవినీతి, అధోకరణం మరియు సాధారణ గందరగోళం మరియు బోధించే హక్కు గురించి పూర్తిగా పట్టించుకోకపోవడం. విధులు మరియు బాధ్యతలు.

CULTURE సంస్కృతి

విద్య మెదడు యొక్క విస్తరణకు మాత్రమే కారణమవుతుంది, అయితే మనస్సు యొక్క విస్తరణకు అత్యంత ముఖ్యమైన అంశం సంస్కృతి, ఇది మన ఆలోచన మరియు చర్యల మార్గాలను క్రమంలో ఉంచుతుంది. హృదయన్ని (హృదయ మనే పుస్తకాన్ని) నిశితంగా అధ్యయనం చేయకుండా కేవలం పుస్తకాలను చదవడం వల్ల ప్రయోజనం ఉండదు

CURE నివారణ

ఒక సాధువు నేను బాగానే ఉన్నాను మరియు నా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుంటానని వ్యాఖ్యానించాడు (నేను అప్పుడు గ్యాస్ట్రిక్ వ్యాధుల బాధితుడిని). అన్ని రంగులతో కూడిన గంగానది ప్రవహిస్తోందని, ఆ రంగులన్నింటిలోనుండి ఆ నిర్దిష్ట రంగు నాలోకి చొచ్చుకుపోతోందని, అది రోగనివారణ అని ఆలోచించమని అడిగాడు. ఏదైనా వ్యాధితో బాధపడుతున్న ఇతర వ్యక్తులను నయం చేయడానికి ఇదే మార్గం అని ఆయన అన్నారు. మీ ప్లెక్సస్ సహాయంతో మీరు ఆ సమస్యకు నివారణ అయిన ఆ రంగుని యొక్క ప్లెక్సస్ అయిన నిర్దిష్ట లతీఫా లేదా మార్గము ద్వారా మీయొక్క శరీరంలోకి పంపించుకోవాలి.

CURSE శాపం

మన మతపరమైన సాహిత్యంలో కొంతమంది సాధువులు ఉచ్చరించిన సందర్భాలు మనకు కనిపిస్తాయి. ఒక సాధువు ఒక వ్యక్తికి ఏదో అనారోగ్యం చెప్పాడు మరియు అది నెరవేరింది. దీంతో భయాందోళన నెలకొంది. నా వినయపూర్వకమైన అభిప్రాయం ప్రకారం, ఏదైనా సాధువు ఎవరినైనా శపిస్తే, ఉచ్చారణ ప్రభావం సాధారణంగా శపించబడిన వ్యక్తి యొక్క వ్యవస్థలో లోతుగా పాతిపెట్టబడిన సంస్కారాలను బయటకు తెస్తుంది. కాబట్టి సంస్కారాల వినియోగం – భోగ్ – మొదలవుతుంది, అది వేరే విధంగా, సంవత్సరాల తర్వాత ప్రారంభించబడింది, దాని గురించి భయపడాల్సిన అవసరం లేదు. ఒక విధంగా మనం అంతకు ముందు ఆ భారం నుండి విముక్తి పొందుతాము.

కేవలం తన మాటల ద్వారా సంస్కారాలను మరియు పరిస్థితులను సృష్టించగల వ్యక్తులకు మనం భయపడాలి. కానీ అలాంటి వ్యక్తులు చాలా అరుదు మరియు ఈ శక్తిని కలిగి ఉన్నవారు దీనిని ఉపయోగించరు. మీచేత శాపగ్రస్తుడైన వ్యక్తి ఎవరైనా ఉన్నారనుకోండి, దానిని తీసివేయాలనుకుంటున్నారు. పద్ధతి ఏమిటంటే, మీరు శాపం ఉన్న ప్రాంతం కంటే ఎత్తులో ఉన్న తదుపరి ప్రాంతానికి వెళ్లి, మీరు తదుపరి ప్రాంతానికి వెళ్లినప్పుడు అది పాతుకుపోయిన చోట నుండి బయటకు తీయండి. నేను మీకు ఒక మంచి విషయం చెబుతున్నాను. శాపానికి సంబంధించిన ఇంప్రెషన్‌లతో పాటు ఇంప్రెషన్‌లను తీసివేసే అభ్యాస వ్యవస్థను మేము శుభ్రపరుస్తాము, ఏవైనా ఉంటే స్వయంచాలకంగా మరియు తెలియకుండానే తొలగించబడతాయి.

మన ధార్మిక గ్రంధాలలో కొంత మంది మహాత్ములు, శపించిన సంఘటనలకు మనం చదివి ఉంటాం. ఒక మహాత్ముడు ఎవరిగురించైనా చెడుగా శపిస్తే అది జరిగి తీరుతుందని మనం నమ్ముతాం. ఇది ఒక విధమైన భయాన్నిప్రజలలో కలుగచేస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం అడిగితే నిజానికి ఎవరెని ఒక మహాత్ముడు ఎవరినైనా శపిస్తే ఆ వ్యక్తి అంతరంగంలో

నిగూఢంగా దాగి ఉన్న సంస్కారములు ముందుగానే అనుభవించడం జరుగుతుంది. అందువలన మనం ఏవిధంగాను భయపడవలసిన అవసరము లేదు. అంతటి సంస్కారము నుండి మనం ముందుగానే విముక్తులమయ్యాము.

తమ వాక్సుద్ది ద్వారా సంస్కారములను, పరిస్థితులను కల్పించే వారి ఎదల మనం ఎంతో జాగరూకతను భయాన్ని కలిగి ఉండాలి.కాని అటువంటి శక్తిగల వ్యక్తులు చాలా అరదుగా ఉంటారు. ఒక వెళ ఉన్నావారు దానిని ఉపయోగించరు. ఉదాహరణకు అలా శపించబడిన ఒక వ్యక్తి ఉన్నారని మనం అనుకుందాము ఇపుడు మన ఆ శాపం తాలూకూ (ప్రభావమును తీసివేయాలి అని అనుకుందాము. దీనికి ఉపయోగించవలసిన పద్దతి ఏమిటంటే – మనం శాపము ఇచ్చిన క్షేత్రమునకు అతీతమ్మెన క్షేత్రమునకు వెళ్ళాలి. అక్కడ ఆశాపము యొక్క ప్రభావమును పూర్తిగా తీసివేయాలి. ఇక్కడ మీకు నేను నిజంగా ఒక మంచి విషయాన్ని తెలుపుతాను. అది ఏమిటంటె, ఒక అభ్యాసి యొక్క వ్యవస్థను క్షాళనము చేయునపుడు సహజంగానే ఆ శాపమును కూడా తీసివేయడం జరుగుతుంది.

నా మాష్టరు ఒక సారి ఒక సన్యాసిని సంబంధించిన ఉదంతమును నాకు వివరించారు. కొంతవరకు ఉన్నత స్థితులను అధిరోహించిన సన్యాసి వారి వద్దకు రాత్రిపూట ఆధ్యాత్మిక శిక్షణ కొరకు వచ్చివారు. తాను ఎప్పుడు రావాలని ఆశించినా అతను అంతర్జిత సంభాషణ ద్వారా వారికి (లాలాజీ గారికి) తెలియ పరచివచ్చివాడు. అతను ఏ గృహస్థుల ఇళ్ళకు వెళ్ళకుండా గంగానది ఒద్దున ఆ సంవత్సర కాలమంతా ఉండేవాడు. అందువలన రాత్రుళ్ళు మాటత్రిమే అతను ఆధ్యాత్మిక శిక్షణకు వచ్చెవాడు ఒకసారి ఈ సన్వాసి ఎవరినో శపించడం జరిగి దాని ఫలితం అతను అనుభవించవలసి వచ్చింది దీని పర్యవసానంగా ఆ సన్యాసి మరలా రంగూన్‌లో జన్మించి 7/8 సంవత్సరాలు జీవించవలసి వచ్చింది.

ఇక్కడ మన మిషనుకు చెందిన అభ్యాసీలకు నేను ఒక హెచ్చరికను చేయదలచుకున్నాను. ఎందుకంటే ప్రతి అభ్యాసీ వ్యవస్థలోనూ మాష్టరు గారి ద్వారా దివ్యశక్తి పనిచేస్తుంది. మాష్టరు గారి పై పూర్తినమ్మకమున్న ప్రతి అభ్యాసీ రోజు ధ్యానంలో ఆధ్యాత్మికత

యొక్క సూక్ష్మమైన దశలను దాటడం జరుగుతుంది. అటువంటి పరిస్థితులలో అభ్యాసీ ఏదైనా అచెతనంగా సూచనప్రాయంగా అనుకొంటే అది వెనువెంఠనే జరిగితీరుతుంది. నెను వ్రాసిన ఉత్తరాలలో ఈ విషయం గురించి నేను చాలా సార్లు ప్రస్తావించటం జరిగింది.

CURVATURE వంకర

ఒక అభ్యాసి తన స్వంత ప్రయత్నాలతో ముందుకు సాగితే, లేదా అతను ఒక నిర్దిష్ట స్థాయిలో మాస్టర్‌ను నిర్లక్ష్యం చేసినట్లయితే, అతను ఒక వక్రతను ఏర్పరుచుకుంటడు అది అతని తదుపరి విధానాన్ని మినహాయించి ఒక ఆటంకం అవుతుంది. ఇది ప్రసార (transmission)పద్ధతి ద్వారా మాత్రమే సరిదిద్దబడుతుంది.

CYCLE OF REBIRTHS పునర్జన్మల చక్రం.

మన తదుపరి జీవితం, ఏది ఏమైనా అది మరణం తర్వాత ప్రారంభమవుతుంది. మన ప్రస్తుత జీవితానికి ముందు, మనం అనేక ఇతర జీవితాలను వివిధ రూపాల్లో కలిగి ఉన్నాము, అదేవిధంగా మన మరణం తర్వాత కూడా మనకు అనేక ఇతర జీవితాలు ఉండవచ్చు. జనన మరణ చక్రం నిరవధికంగా కొనసాగుతుంది. మన ముందున్న సమస్య మన ప్రస్తుత జీవితానికి పరిష్కారం కనుగొనడం కాదు, ఇకపై మనం కలిగి ఉన్న అన్ని జీవితాల కోసం. విస్తృత కోణంలో, ఇది మహాప్రళయ (చివరి విలుప్త) సమయం వరకు వివిధ సమయాల్లో వివిధ రూపాల్లో, స్థూల లేదా సూక్ష్మమైన ఆత్మ యొక్క మొత్తం ఉనికిని (కవర్) (కప్పబడిన)చేస్తుంది. అయితే, రహస్యాన్ని ప్రజలు వివిధ మార్గాల్లో వివరిస్తారు, అయితే జీవిత లక్ష్యం మరణం తర్వాత శాశ్వతమైన ఆనందాన్ని సాధించడమే అనే విషయాన్ని దాదాపు అందరూ అంగీకరిస్తున్నారు.

ప్రతి క్షణం ఏర్పడిన అన్ని సంస్కారాల భోగ్‌ని పూర్తి చేయడం సాధారణంగా జీవితాంతం సాధ్యం కాదు. ఈ విధంగా మన జీవితం ముగింపు దశకు వచ్చినప్పుడు మనలో ఇంకా చాలా సంస్కారాలు నిల్వ ఉంటాయి. ఈ సంస్కారాలు మన పునర్జన్మకు కారణమవుతాయి, వాటి

భోగ్‌ని పూర్తి చేసే అవకాశాన్ని మనకు అందించడానికి, కానీ దురదృష్టవశాత్తు, వాటిని పూర్తి చేయడానికి బదులుగా మనం అయిపోయిన దానికంటే ఎక్కువ జోడించాము.

DAIRY WRITINGదినచర్య

ఆధ్యాత్మిక దినచర్యయొక్క ముఖ్యోద్దేశము అభ్యాసి తన ఆధ్యాత్మిక స్థితి యందు అవధాన చిత్తుడైయుండుటయే. ఎందువలననగా అతను ఆ స్థితి ని గురించిన అనుభవమును వ్రాయ వలసియుండును. కావున అభ్యాసి తన స్థితి యందు అవధానము కలిగియుండి నట్లయున అతని అనుభవశక్తి వృద్ధి చెందును. ఎందువలన అనగా అతని అవధానమును ఒకచోట కేంద్రీకృతము చేయును గావున కేంద్రీకరణము లేక ఏకాగ్రత దివ్య జ్ఞానోదయమునకు దైవ సాధనము. ఏకాగ్రత లేనిదే ధ్యానము నిరుపయోగమని ప్రజలు తలంతురు. ఏకాగ్రత వలన భగవంతుని పొందలేరు, అని నేను దృడముగ చెప్పగలను. ఏకాగ్రతలో నీ దృష్టిని ఒకే బిందువు మీద నిలిపెదవు. అచ్చిట నిరీక్షణ ఉండదు. (అనగా ఒపికతో దేని గురించి ఎదురుచూడవు) వేచియుండవు. కాని, నీవు ధ్యానములో ఒకదాని కొరకు వేచియుందువు. ఎదురుచూచుచుందువు. అది భగవంతుడు. ఈ వేచియుండుట లేక ఎదురుచూచుటలోని అవిరామ ప్రయత్నము వలన తనంతటదే ఒక విధమైన ఆకర్షణను కలుగజేయును.

సంస్థ యొక్క ప్రతి సభ్యుడు దినచర్య వ్రాయడం పాటించాలి. అందులో మార్గదర్శక సూత్రాలు స్వామీజీచే ఆదేశించబడినవి వ్రాసుకుని వ్యక్తి అప్పుడప్పుడు దానిని క్షుణ్ణంగా చదివి తన లోటు పాట్లను తొలగించు కోవాలి. ఆ దినచర్యలో వ్యక్తి తన లోపాలను వ్రాసు కోవాలి. మరియు ఇకనూ ఏమేమి మిగిలి ఉన్నవో వ్రాయాలి."

DARKNESS చీకటి:

నాకు లోపల మరియు బయట కూడా చీకటి అనిపిస్తోంది. సూర్యరశ్మి ఉన్నప్పటికీ, చీకటి అనే భావన ఉంది. లోపలి దాని ప్రభావం బయటిపై ఉందని నేను భావిస్తున్నాను. లోపల మరియు బయట ఒకటిగా మారితే ఆశ్చర్యం లేదు. ధ్యానంలో నాకు ఎల్లప్పుడూ ఒక విషయం

అనుభవమవుతుంది, అదేమిటంటే, మాస్టర్ గారి స్థితి యొక్క ప్రభావం నా అంతరాత్మలోకి వ్యాపిస్తోంది, మరియు అది ప్రసారం (ట్రాన్స్‌మిషన్) కంటే భిన్నమైనది.

గత నెలలో, శరీరంలోని ప్రతి కణంలోకి ఒక చీకటి వ్యాపించిందని, మరియు శరీరంలోని ప్రతి అణువులో అపారమైన శక్తి అనుభవమైందని నేను భావిస్తూనే ఉన్నాను. ఆ చీకటి గాఢమైన లేదా సంపూర్ణమైన చీకటి రూపంలో లేదు. కానీ దాని ఛాయ, ప్రకాశవంతమైన సూర్యరశ్మిలో నడిచి ఒక గదిలోకి ప్రవేశించినప్పుడు అనుభవమయ్యే కాంతి యొక్క రంగులా ఉంది. ఆ స్థితిలో అతను నిస్సందేహంగా చీకటిని అనుభవిస్తాడు, కానీ అక్కడ ఒక సన్నని కాంతి కిరణాన్ని కూడా చూస్తాడు. ఈ అనుభూతి డిసెంబర్ 1 నుండి 11వ తేదీ వరకు కొనసాగింది.

DARSHANA దర్శనం

ఇప్పుడు మిగిలి ఉన్న సమస్య సాక్షాత్కార స్థితి మాత్రమే. సాధారణంగా ప్రజలు దాన్ని శంఖ, చక్ర, గద, పద్మములను నాలుగు చేతుల్లోనూ ధరించిన విష్ణుమూర్తి భౌతిక రూపాన్ని మానసికంగా దర్శించడమేనని భావిస్తారు. కాని నా అభిప్రాయంలో అటువంటి దర్శనం ఆరాధకుడి స్థూలతర మానసిక స్థితి ఫలితమే. అందుకు కారణం అదే రూపాన్ని తీసుకొని ధ్యానించడం వలన అతడికి సూక్ష్మమైన ఆత్మే ఆ రూపంలో అతడికి కనపడుతుంది. రాజయోగంలో సాధనా ఫలితంగా వృద్ధి చెందే మానసిక స్థితి చాలా భిన్నమైనట్టిది. ఆ స్థితిలో అతడు సర్వత్రా సర్వ విషయాలలోను దివ్య శక్తి ఉనికిని అనుభూతి చెందుతాడు. నిజమైన దర్శన స్థితి (లేక దివ్యదృష్టి) అంటే వాస్తవానికి అదే. ప్రజలు దీనిని విలోకించి, తమకు తామే దాని అనుభూతిని పొందాలి.

ఈ దర్శన స్థితిని పొందడం అంటే పరిపూర్ణత్వము కాదు. అది దైవం వైపుకు వేసిన మొదటి అడుగు మాత్రమే. మనం యింకా ఎంత దూరం వెళ్లవలసి ఉన్నదీ, యింకా ఎన్ని స్థితులను దాటవలసి వున్నది ఖచ్చితంగా నిర్ణయించలేము. మన అంతిమ లక్ష్యం “భూమ” లేక పరతత్వములో లయం కావడం అయినప్పుడు దర్శన స్థితిని ఏవిధంగాను పరమావధిగా తీసికోలేము.

DEAD LEAVES చనిపోయిన ఆకులు

ప్రజలు తమ తప్పుడు అలవాట్లను అధిగమించడానికి ప్రయత్నించరు ఎందుకంటే అప్పుడు వారు తాము కష్టపడాల్సి(ప్రయసలకు) వస్తుంది లేదా కొంత అసౌకర్యానికి పడాల్సి ఉంటుంది. కానీ వారు తమ సాక్షాత్కారానికి సరైన మార్గాన్ని మాత్రమే అవలంబిస్తే దాని కోసం తీవ్రమైన కోరికతో ప్రేరేపించబడితే, ఈ విషయాలేవీ వారికి అడ్డుగా ఉండవు, అవి ఎండిన ఆకుల్లా పడిపోతాయి.(ఆకులలా రాలిపోతాయి.)

DEALINGS వ్యవహారాలు

మన భావననుండియే మనకు శక్తి కల్గును. మన సృష్టికిని, దైవ సృష్టికిని మధ్య నైసర్గికముగా మధురమగు సమత్వ భావమును మనము సృష్టించుకొన్నపుడే ఇది సాధ్యమగును. వ్యవహారమను పదమునకు మిగుల విపులమగు అర్థము గలదు. పరతత్వమునకు తరువాతగల విశ్వమునంతయు ఈ పదము ఆవరించుకొనదగు వ్యాపకముగలదై యున్నది. దైవ కార్యములలో సమత్వము గలదు. కాని అది ఒక ప్రత్యేకార్థములో మాత్రమే గలదు. ఉదాహరణకు అతడు అందరకును సమానముగ వెలుగును, శ్వాసించుటకు గాలిని, త్రాగుటకు నీటిని ప్రసాదించును. ఇట్లు ప్రాణికోటి పెరుగుటకును, మన ఉనికిని పోషించుటకును అతడెన్నియో సృష్టించి యున్నాడు. ఇదియే ప్రకృతిచర్యల యందలి సమత్వమని చెప్పనగును.

మరికొన్ని విషయములలో వాని వ్యవహారము వేఱువిధముగ నుండును. అవి ప్రత్యేక విధముగా వర్ణింపబడినవి. మన యెదుట బంకమట్టి ముద్ద నుంచినపుడు ఆ ముద్దపై మనకు గలుగు అభిమానము కంటెను దానితో చేయబడిన వస్తువుపై మనకు అభిమానమెక్కువగా నుండును. అట్లే మానవుడు తన ప్రవర్తనను సరియగు పద్ధతిలో మార్చుకొని భగవంతుని సమీపించినచో ఆయన దృష్టి వాని విషయములో వేరొకవిధముగ నుండును. అందుచే ఆయన దృష్టిని మనపై కేంద్రీకరించుటకు సహాయపడు విధమున మనము మన ప్రవర్తనను మార్చుకొనవలెను. ఆయనదృష్టి మనపై పడవలెనన్న మనము వెలుగును

నేరుగాబడయుటకు భూమధ్య రేఖ గావలెను. భగద్వ్యవహారమిట్లున్నది. మనము దీని ననుకరించవలెను. మన యెడల భగవంతుడు ఏమి చేసెనో, ఏమి చేయుచున్నాడో అట్టి వ్యవహారములే మనదైనందిన జీవితములో మనము చేయవలెను. ప్రకృతియందలి ఈ రహస్యమును గమనించి మనము మన నిత్యజీవితములో దీనిని ఆచరణ యందుంచవలెను. పైన వివరించిన ప్రకృతి వ్యవహారములు పలువిధముల వ్యక్తీకరింపబడియున్నవి. వస్తువులయందలి వివిధ వర్ణములు దీనికి తార్కాణము. పూదోటలో వికసించిన పుష్పములలో ఒకటి ఎఱ్ఱగను దాని ప్రక్కనేగల మరియొక పుష్పము పసుపు లేక నీలముగను ఉండును. ఇట్లు ప్రకృతి వివిధ వర్ణములలో తన ప్రకాశమును వ్యక్తము చేయుచు ప్రతివస్తువు తన యోగ్యత, సామర్థ్యములకు దగిన రీతిని ప్రకృతి శక్తిని స్వీకరించునట్లు చేయును. అనగా ప్రకృతి వాని విషయములో ప్రత్యేక పద్ధతిలో వ్యవహరించును. ఈ విషయము దృష్టిలో నుంచుకొని మనము ఇతరుల యొక్క అవసరములకు, హక్కులకు అనుగుణముగా మన వ్యవహారములను చక్కబఱచుకొని వానిని ప్రకృతి వ్యవహారములతో తాదాత్మ్యముగా నుండునట్లు చూచుకొనవలెను. ఈ చర్య దానికి, దాని ఫలితమునకు నూతనమగు శక్తినిచ్చును. ఇందుచే ప్రజలు మనచే నాకర్షింపబడుదురు. ఈ వస్తువు సరిగా సమకూర్చినచో మరియు దీనియందలి భాగము ఇతరులకీయ నిచ్చగించినచో వారి ఆకర్షణ స్వయముగ మీ వైపు వాలును. ఈ ఆకర్షణమునే ప్రీతి యందురు. ఇతరుల యోగ్యత నీ దృష్టియందున్నపుడు సామరస్యము పుట్టుటవలన నీలో కలిగిన శక్తిప్రభావమునకు ఆధీనులైన ఇతరులకు వారి హృదయములందు నీపై ప్రేమ జనించి నీ విషయములో వారు నీకనుగుణముగ ప్రవర్తింతురు.

DEATH మరణం:

మనం ఈ ప్రపంచంలోకి వచ్చినప్పటి నుండి మనం ఎప్పుడూ కష్టాల నుండి విముక్తి పొందలేదు, మన జన్మ భూమి తిరిగి వచ్చే వరకు మనం ఎప్పుడూ కష్టాల నుండి విముక్తి పొందలేము. రాముడు, కృష్ణుడు వంటి అవతారాలు కూడా ఈ భూమిపై ఉన్నంత కాలం కష్టాలను అనుభవించవలసి వచ్చింది. నిజానికి, నొప్పి ,దుఃఖం నుండి విముక్తి జీవితం యొక్క

ప్రధాన సాధన. మహాత్మా గాంధీ "స్వేచ్ఛకు మార్గం జైలులో ఉన్నా" అని ఒకప్పుడు వ్యాఖ్యానించారని చెబుతారు. మనం ఈ ప్రపంచాన్ని జైలు గృహంగా తీసుకుంటే, పైన పేర్కొన్న సామెత ఆధ్యాత్మిక కోణంలో కూడా సరిగ్గా సరిపోతుంది. పూర్తిగా నిరాశలో ప్రజలు తరచుగా అంతం కావాలని కోరుకుంటారు. కానీ నా అభిప్రాయం ప్రకారం, అటువంటి పరిస్థితులలో మరణానికి సమాంతరంగా ఉండే జీవితాన్ని ప్రసాదించమని దేవుడిని ప్రార్థించడం చాలా మంచిది.

ఈ పరిస్థితులను ప్రతికూల మార్గంలో ఉత్తమంగా వివరించవచ్చు. నేను ప్రాపంచిక మార్గంలో నా దృష్టిని ఇస్తున్నాను. గతం యొక్క ముద్రలు చాలా చురుకుగా మారినప్పుడు, ప్రకృతి విశ్రాంతి కోసం మరణాన్ని ఒక విరామంగా తీసుకువస్తుంది, తద్వారా చర్య యొక్క ఫలితాలను పొందేందుకు తదుపరి జీవితంలో ఒకరు తాజాగా ఉండవచ్చు. ఇప్పుడు మనం ఆధ్యాత్మిక జీవన ప్రమాణానికి వచ్చాము. ఇక్కడ మరణం అంటే ఉన్నవాటిని తిరస్కరించే విస్మరణతో కూడిన మానసిక స్థితి. ఇది ఎలా జరుగుతుందో, నేను మీకు నా స్వంత అభిప్రాయాన్ని ఇస్తున్నాను. మనస్సు యొక్క ధోరణి ఏమిటంటే అది పొందేదాన్ని బయటకు పంపుతుంది. అందుకే మనిషికి నిత్యం ఆలోచనల హడావిడి అనిపిస్తుంది. ఆలోచనలు గాలితో ఎగిరే దుమ్ము లాంటివి, కానీ వాటిలో శక్తి లేనందున ఏ భవనాన్ని నిర్మించదు. మీరు వారికి అధికారం ఇస్తే, అవి తెల్ల చీమల పుట్టలా బలంగా మారుతాయి. ప్రతి ఒక్కరికీ జీవితం ఉంది, కానీ మనం జీవితంలో జీవితాన్ని వెతకాలి, అది చివరికి దాని స్వంత సారాంశంలో కలిసిపోతుంది.

రాత్రి నేను ఇప్పుడు చనిపోవాలి అనే ఆలోచన వచ్చింది. మరణం కోసం హృదయంలో తీవ్రమైన కోరిక ఉంది, ఈ ఆలోచన క్రింది ద్విపదలో వివరించబడింది:

ప్రపంచం మరణంనికి భయపడు తుంది

అది నాకు ఆనందం నేను ఎప్పుడు చనిపోతాను, మరియు పూర్తి ప్రశాంతతను పొందాలి.

రోజంతా మరణం కోసం కాంక్ష, జీవితం కంటే మరణానికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచన కొనసాగింది. మనసులో మెదిలిన ప్రతి ఆలోచన మృత్యువు కోసం తహతహలాడుతోంది. బయటి భావాలు లేకపోవడంతో ఈ స్థితిలోకి లోతుగా వెళ్లడం లయవస్థ. మనం సురక్షితంగా "డెత్ ఆఫ్ డెత్" అని పిలవగలిగే గొప్ప స్థితి ఇంకా ఉంది. ఈ స్థితికి చేరుకున్న వ్యక్తి జీవిత కాలం ముగిసిన తర్వాత తిరిగి రాలేడు. ఈ స్థితిలోనే మనిషి నిజంగా తాను చనిపోయాడని చాలా సూక్ష్మంగా భావిస్తాడు, మరణం యొక్క ఆలోచన ఉనికిలో ఉండదు. అంటే ఇది జీవి యొక్క లోతైన కోర్కి చాలా లోతుగా వెళుతుంది మరియు ఈ పరిస్థితి జీవితంలో భాగం అవుతుంది.

ఎవరైనా చనిపోవడం చూసి నా హృదయం కూడా చనిపోవాలని తహతహలాడుతోంది నా మాస్టర్ మహాసమాధి తర్వాత ఈ స్థితి తీవ్రమైంది.

DEATH IN LIFE(A)

పూర్వపు మహర్షులలో కూడా లేని ప్రత్యేకత ఒక దానిని నేను రామచంద్రకు ప్రసాదించి ఉన్నాను. అతనితో కూర్చుంటే ఒక విధమైన ఆనందముతో అనుసంధించబడతారు. అచ్చట విసుగు చెందరు మరియు పారిపోవాలని అనిపించదు. ఎవరైనా బ్రహ్మావిద్య తన అదృష్టంగా కలిగి యుండక నీ వద్దకు బలవంతంగానో లేక బెదిరింపు వలన వచ్చి ఆపై పారిపోవాలని అని అనుకునే వారి సంగతి వేరే విషయం. రామచంద్ర లో ఉన్నది నేను చెబుతున్నాను. అతని నుండి ప్రవహించే ఆ కృపా ధార ఎలా ఉంటుందంటే ఒక వ్యక్తి యొక్క ఇంద్రియాలు నిద్రావస్థలో ఉండి అనుకోకుండా స్వప్నంలో ఎవరి వైపు అయినా కేంద్రీకరింపబడి ఉంటే ఎలా ఉంటుందో అలా! ఈ విషయం నాలో ఉన్నది. ఈ రకమైన ప్రాణాహుతి ప్రతీచోట లభ్యమయ్యేది కాదు. అలాంటి వారితో సత్సంగము చేయగలిగే వారు ధన్యులు. ఇంకా ఎక్కువగా నేను ఏమి చెప్పను ? అనుభవం కలిగి ఉండాలి. తనకు తానుగా అదియే చెబుతుంది. పథకము కనిపించింది. ఈ స్థితి జీవన్మరణ స్థితి. ఇది అందరి అదృష్టము కాదు. గొప్ప గొప్ప మహర్షులే దానికోసం పరితపించి వెళ్లిపోయారు!

DEBT అప్పు

నిజంగా చెప్పాలంటే ప్రతి ఒక్కరూ మూడు అప్పులు తీర్చుకోవాలి. అయితే మీరు ఈ అప్పులు తీర్చుకుంటున్నారు. సోదరా, నేను 'ఋషుల ఋణం' (రిషి-రినా) కి బదులుగా 'మాస్టారు ఋణం' అనే పదాన్ని భర్తీ చేయాలనుకుంటున్నాను. నేను ఈ రుణాన్ని తిరిగి చెల్లించాలనుకుంటున్నాను మరియు నా యజమాని నన్ను సిద్ధం చేసినట్లే నేను ఒక వ్యక్తిని సిద్ధం చేయగలిగినప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది. కానీ అది కూడా తిరిగి చెల్లించడం నిజంగా నా యజమాని చేతిలోనే ఉంది.

DEDICATE అంకితం

ఆధ్యాత్మికాన్వేషణమున గురువును సర్వోత్కృష్ట దైవశక్తిగా భావించుట కడు సహాయకారి. అతనినొక మానవాతీత వ్యక్తిగా భావించి, అతని సహాయమునకై వేచియుండవలెను. సర్వమునూ గురువునకంకితమొనర్చి, ఎడతెరపిలేని నీ జీవన వ్యవహారక్రమముతో సాగిపోవుచున్నచో తుదకు నీకది ఎట్టిమేలు చేకూర్చి పెట్టునో చేయునపుడు ఊహించుము నీవు ఒక పని నీకొరకు చేసుకున్నప్పుడు, ఆ పని. నీ గురువునకై చేయుచున్నట్లు భావించుము; లేక నీ గురువే తనకొరకు చేయుచున్నాడనితలంపుము. నీ భోజన సమయమున నీ గురువు భోజనము చేయుచున్నాడని అనుకొన వలెను. నీవు కార్యాలయమునకు పోతివేని నీ గురువే యిదియంతము చేయుచున్నాడని భావింపుము. కార్యాలయమునుండి తిరిగి వచ్చునపుడు దారిలో ఆకర్షణీయమైన నీవు నాట్యప్రదర్శన చూచితివను కొనుము. నీ కనులా నర్తకి ముగ్ధమోహన రూపముచే ఆకర్షితములగును. నీ ఆలోచనలు కొంతసేపు తప్పుదారి పట్టినట్లు ఉండును. అప్పుడు కూడ నీ గురువేగాని, నీవు నాట్య ప్రదర్శన చూచుటలేదని తలంపుము. తక్షణమే నీకు దానిపైగల ఆసక్తి తొలగిపోవును. ఏలయన, నీ గురువు శక్తి ప్రవహించమొదలిడి, నిన్ను ఆ ఆకర్షణనుండి తొలగించును. నీవు కార్యాలయమునుండి తిరిగి వచ్చినపుడు చాల గంటల తరువాత నీ పిల్లలు నిన్ను చూచి

ఆనందముతో త్రుళ్లింతలాడుదురు. నీవు కూడ వారి వినోదములకు సంతోషింతువు. అది సహజమే. తృటికాలము నీ ధ్యాస వారివైపు మొగ్గుటతో నీవు పవిత్రచింతకు కాస్తంత దూరమైనట్లు అనుభూతి చెందుదువు. నీవప్పుడు చేయవలసినదేమనగా నీలోని నీ గురు వారితో ఆనందించుచున్నాడని భావించుట. అట్లయిన, నీవు మరల అదే పవిత్ర చింతతో స్పర్శ కలిగియుందువు. నీవు నీ మిత్రునితో నీ మాట్లాడుచుండినచో నీ గురువేగాని, నీవు మాట్లాడుచున్నదని తలపోయుము. నడచునపుడు నీ గురువే నడచుచున్నాడని భావించుము, ధ్యానకాలమున, నీవు కాదు, నీ గురువే తన రూపముపై ధ్యానించుచున్నాడని భావించినట్లయిన దానివలన అద్భుత ఫలితములుండును. ఇదేవిధముగా అన్ని పనులందును నిన్ను నీవు సరిచేసుకొనవచ్చును. భావమును పెంపొందించుకొని, నీ స్థానములో నీ గురువే సమస్తము చేయుచున్నాడను దృష్టి నెలకొల్పుకొన్నచో నీవు సదా ఎడతెగని భగవత్స్మరణ కలిగి యుండుటేగాక నీ కర్మలవలన ఎట్టి సంస్కారముల పుట్టవు. ఇక సంస్కారములును పెంపొందించుకొనుట అన్నది త్వరలో నశించును. ఈ ప్రక్రియను శ్రద్ధగా పాటిస్తే, గురువు యొక్క రూపాన్ని మీ దృష్టిలో నిరంతరం ఉంచుతుంది మరియు మీరు లోపల చుట్టూ ఆయన ఉనికిని అనుభూతి చెందుతారు. వాస్తవానికి, నిజమైన గురువు కేవలం అతని బాహ్య భౌతిక రూపం మాత్రమే కాదు, అతని అంతరంగ స్వరూపం అయినప్పటికీ, ఆ రూపాన్ని పూర్తిగా విస్మరించడం దాదాపు అసాధ్యం.

DEAF AND DUMB చెవిటి మరియు మూగ

నీ స్వీయ స్వభావములో నీవు వినోదించుచున్నావు. (నీలో నీవే ఆనందించున్నావు) నీ మూలమును నీవు స్పృశించుచున్నావు. (నీ రహస్యముతో నీకు సంబంధమేర్పడినదని అర్థము) నీ ఇంద్రియములకు నీవు పూర్తిగ దూరమైతివి (యింద్రియాతీతుడవు) ఇది సాధకుడు తన పరిమిత పరిధులను అధిగమించునపుడు సంభవించుస్థితి. యిది శాశ్వతమైన స్థితి కాదు. దీని కంటే అది చాలా ఉన్నతమైన స్థితి. అది మార్పులేని స్థితి. అది మన స్వాతంత్ర్య పురోగమనము లో మోక్ష గమనములో సంభవించును. ఇది సర్వ కార్యకలాపముల అంతము.

DECLARATION ప్రకటన

ఒక సాధకుడు ఒకే జన్మలో (జీవితకాలంలో) మాత్రమే కాకుండా (తక్కువ వ్యవధిలో కూడా శ్రామికుడు మరియు నిజమైన మార్గదర్శిని కలిగి ఉంటే అటువంటి విముక్తి స్థితిని చేరుకోగలడని మా గురువుగారి ప్రకటన. కూడా, కానీ రుజువు కేవలం మా అనుభవం దానిని చూపుతుంది.

DEDICATE అంకితం

ఆధ్యాత్మిక సాధనలో గురువును పరమాత్మ శక్తిగా భావించడం చాలా సహాయకారిగా ఉంటుంది. మీరు అతనిని మానవాతీత వ్యక్తిగా భావించి అతని మార్గదర్శకత్వంపై ఆధారపడి ఉంటారు. మీరు మీ బిజీ రొటీన్‌తో వెళితే, మీ మాస్టర్‌కి ప్రతిదీ అంకితం చేస్తే, దీర్ఘకాలంలో అది మీకు ఎలాంటి మేలు చేస్తుందో ఊహించుకోండి. ఒక పని చేస్తున్నప్పుడు, మీరు దానిని మీ కోసం చేయడం లేదని, మీ మాస్టర్ కోసం చేస్తున్నారని లేదా మీ మాస్టర్ తన కోసం చేస్తున్నాడని అనుకోండి. బ్రేక్‌ఫాస్ట్ టేబుల్ వద్ద ఉన్నప్పుడు మీ మాస్టర్ తన ఉపవాసాన్ని విరమిస్తున్నాడని మీరు అనుకోవాలి. ఆఫీస్‌కి వెళ్లగానే మీ మాస్టారు ఇదంతా చేస్తున్నారనుకోండి. ఆఫీసు నుండి తిరిగి వస్తుండగా, దారిలో మీకు ఆకర్షణీయమైన నృత్యం కనిపించిందనుకోండి. నర్తకి యొక్క మనోహరమైన రూపానికి మీ కళ్ళు ఆకర్షించబడ్డాయి. కాసేపటికి మీ ఆలోచనలు దారి మళ్లినట్లు కనిపిస్తున్నాయి. అప్పుడు మీరు కాదు మీ మాస్టర్ డాన్స్ చూస్తున్నారని కూడా అనుకోండి. మీరు ఒక్కసారిగా దాని పట్ల ఉత్సుకతను కోల్పోతారు, ఎందుకంటే మీ మాస్టర్ యొక్క శక్తి మిమ్మల్ని ప్రలోభాల నుండి ఉపశమింపజేయడానికి ప్రవహిస్తుంది. మీరు ఆఫీసు నుండి తిరిగి వచ్చినప్పుడు మీ పిల్లలు చాలా గంటల తర్వాత మిమ్మల్ని చూసి సంతోషిస్తారు. మీరు కూడా వారి ఆనందాన్ని ఆస్వాదించండి మరియు ఇది సహజమైనది. మీ దృష్టి కొంతకాలం వారి వైపు మళ్లింది మరియు మీరు పవిత్రమైన ఆలోచన నుండి కొంత దూరంగా ఉన్నట్లు అనిపిస్తుంది. అప్పుడు మీరు చేయవలసింది ఏమిటంటే, మీ యజమాని లోపల ఆనందిస్తున్నారని మరియు మీరు మళ్లీ అదే పవిత్రమైన ఆలోచనతో సన్నిహితంగా ఉంటారని భావించడం. మీరు మీ

స్నేహితుడితో చాట్ చేస్తుంటే, మీరు కాదు మీ మాస్టర్ అతనితో మాట్లాడుతున్నారని అనుకోండి. నడుస్తున్నప్పుడు, మీ గురువు స్వయంగా నడుస్తున్నారని అనుకోండి. ధ్యానం సమయంలో, మీరు కాదు, మీ గురువు స్వయంగా తన రూపాన్ని ధ్యానిస్తున్నారనే ఆలోచనను మీరు కలిగి ఉంటే, అది అద్భుతమైన ఫలితాలను తెస్తుంది. అదేవిధంగా, మీరు మీ పని యొక్క అన్ని దినచర్యలో మిమ్మల్ని మీరు సర్దుబాటు చేసుకోవచ్చు. మీరు ఈ భావాన్ని పెంపొందించుకుని, మీ యజమాని మీ స్థానంలో ప్రతిదీ చేస్తున్నారనే దృక్పథాన్ని కొనసాగిస్తే, మీరు నిరంతరం స్మృతిలో ఉండటమే కాకుండా, మీ చర్య ఎటువంటి అభిప్రాయాన్ని కలిగించదు మరియు అతి త్వరలో మీరు తదుపరి సంస్కారాలు చేయడం మానేస్తారు. ఈ ప్రక్రియను శ్రద్ధగా అనుసరించినట్లయితే, మీ దృష్టిలో మాస్టర్ యొక్క రూపాన్ని నిరంతరం ఉంచుతుంది మరియు మీరు అతని ఉనికిని మరియు అంతటా అనుభూతి చెందుతారు. వాస్తవానికి, నిజమైన మాస్టర్ కేవలం అతని బాహ్య భౌతిక రూపం కాదు, కానీ అతని అంతర్గత స్వయం, ఇప్పటికీ రూపాన్ని పూర్తిగా విస్మరించడం దాదాపు అసాధ్యం.

DEFICIENCY లోపం

తరచు ప్రజలు అత్యున్నత ప్రమాణము దాకా దైవశక్తిని అంతటిని ఒకే మారు తమలోకి ప్రవేశ పెట్టమని నన్ను కోరుతారు. దాపరికం లేకుండా చెప్పాలంటే, నేను కూడ ఆ విధంగా చేయడానికి ఎల్లప్పుడు ఆతృతతో ఉంటాను. కాని అందుకు చాలినంత సమర్థత అభ్యాసిలో అరుదుగా కనబడడం నాకు విచారాన్ని కలిగిస్తోంది. ఆలస్యం లోపం వలనే జరుగుతోంది. అందుకు నేను లోభినని నిందించడం ఏవిధంగాను తగదు.

DEGENERATION క్షీణత

మనము మొదట జన్మించినపుడు సంపూర్ణులమనియు, సర్వశక్తివంతునితో మనమందరము సన్నిహిత సంబంధము కల్గియున్నామనియు, హిందువుల విశ్వాసమే కాక నిజముకూడనై యున్నది. మనము కాలము గడచినకొలది క్షీణించి, తత్ఫలితముగ నేడు మానవత్వము యొక్క అధమస్థితిలో నున్నాము. మనలోని యీ మార్పునకు కారణమెవరు?

మనమే గాని మరెవ్వరును గారు. మనలను అంతర్గతముగ చెడగొట్టుకొన్నదియు మనమే! భగవత్ సామ్రాజ్యమునకు దూరముగ అంధకార కూపములో పడద్రోసికొన్నదియు మనమే! మనలోని ఈ నాశము కల్గించుకొని మన చెడ్డ నడతలు, చెడ్డ ఊహలతో వలనల్లుకొని అందులో చిక్కించుకొన్నదియు మనమే!

DEJECTION నిరుత్సాహం

దైవంపై నమ్మకము జనులు అత్యధిక ప్రశాంతతను, సౌకర్యాలను కోరుతారు. వారి కోరికలను " దైవమే తీర్చాలని అనుకుంటారు. ఆయన తీర్చనట్లయితే, తమను అన్యాయంగ అలక్ష్యం చేస్తున్నాడని ఆయనను నిందించి, పూర్తిగా నిర్లక్ష్యం చేస్తారు. దాని ఫలితంగా వారు ఎల్లప్పుడు అసంతృప్తికి, నిరుత్సాహానికి గురి అవుతారు. వారికి మానసిక ప్రశాంతత అన్న ప్రశ్నే లేదు. కాని కొన్ని సమయాలలో, అదీ కొందరి విషయంలోనే, ఇదే స్థితి వారి అలోచనలు దైవం వైపుకు మళ్లడానికి వీలుగ ఆధారాన్ని కల్పించింది.

DELIVERANCE విముక్తి

మన సంకల్పం విపరీతంగ బలహీనమై పోయింది. దాన్నిమళ్లీ శక్తివంతం చేయడానికి, ఏది దాన్ని సంపూర్ణ శక్తివంతంగ కలిగి ఉందో దానితో మన సంకల్పాన్ని కలపడం మాత్రమే మనం చేయవలసి ఉంది. బలహీనమైపోయిన నిమ్న కేంద్రాలను శక్తివంతములైన ఉన్నత కేంద్రాలతో కలపాలని దానర్థం. ఫలితంగ, మన నిమ్న కేంద్రాలు కూడ బలపడి శక్తివంతం అవుతాయి. వేరు మాటలలో చెప్పాలంటే నిమ్న కేంద్రాలను ఉన్నత కేంద్రాల అధీనానికి అప్పగించడమే మనం చేయాలి. కాని అది కూడ ఉన్నత కేంద్రాలను సంపూర్ణ చైతన్య స్థితికి తీసుకువచ్చిన తర్వాతనే.

మొదటిగా నీవు చేస్తున్నదే సతత స్మరణ. రెండవది, మెదడు అలసిపోయినప్పుడు “దాని” స్మరణ అదే ప్రభావాన్ని కలిగిస్తుంది. విముక్తి పొందడమే మన లక్ష్యం.

DELUSION

జ్ఞానం, వాక్చాతుర్యం లేదా శక్తి యొక్క బాహ్య ప్రదర్శన ఆధారంగా ప్రేరణ, అంధ విశ్వాసాన్ని ప్రోత్సహిస్తుంది, ఇది చాలా సందర్భాలలో వినాశకరమైన ఫలితాలకు దారితీస్తుంది. బాహ్యమైన శక్తి జ్ఞాన వక్తృత్వ ప్రదర్శనలవలన ఆకర్షణ గ్రుడ్డినమ్మకమును పెంపొందించును. అది పెక్కు సందర్భములలో దారుణ ఫలితములకు దారితీయును. వాటికి ఆధ్యాత్మిక రంగమున గణింపేలేదు.

DEMANDS అభ్యర్థనలు

ప్రజలు తరచు తమ శారీరక రుగ్మతలను నేనే గమనించి వాటి నివారణకై నా సంకల్ప శక్తిని ప్రయోగించాలని ఆశిస్తారు. ఇంతే కాదు, వారి స్నేహితులు, బంధువుల విషయాలను కూడ చేపట్టమని వారు నన్ను ప్రోత్సహిస్తారు. నేను స్వాభావికంగ అతి మర్యాద కలవాడను, ఉపకారం చేసే గుణం కలవాడను కాబట్టి నా కష్టాలను, శ్రమను లెక్క చేయక వానికి పూనుకుంటాను. నా సహచరులలో ఎవరి శారీరక బాధను గురించి అయినా వినడం జరిగినప్పుడు, సహజంగ నేను కనీసం కొంచెము సేపు వారి ఉపశమనానికి దృష్టి పెడతాను. కాని ఎవరైన తన రోగ నివారణకై నన్ను సూటిగా అర్థించవచ్చినప్పుడు అధికశ్రమ, ప్రయాసలను లెక్కచేయక నా శక్తికొలది అతనికి సహాయం చేయడానికి బద్ధుడనైనట్లు భావిస్తాను. వారికి నాపై అధిక ప్రేమ, భక్తి ఉన్నవని అనుకోవడం చేత వారు నానుండి ఇటువంటి సేవను కోరడానికి బహుశః ప్రేరేపించబడుతారు! ప్రాపంచిక లాభాన్ని కోరుతూ అభ్యర్థించడానికి వారికి ధైర్యాన్నిచ్చేది యిదే. బహుశః కారణంగానే సామాన్యంగా గురువులు తమ శిష్యులతో మితభాషులుగా ఉండాలని చెబుతారు. వాస్తవానికి ప్రపంచంలో ప్రతి ఒక్కరు కష్టాలను అనుభవించి తీరవలసిందే అవి నాకు కూడ ఉండేవి; ఇప్పుడు కూడ చాలా వున్నాయి. నా సమర్థ గురువర్యుల జీవితకాలంలో నా కష్టాలను వారికి చెప్పుకుని ఉన్నప్పటికి వాటిని కొంచెమైన నివారించమని నేనెన్నడు కోరలేదు. ఇది నాలో భక్తి లోపించడంవలన

అయ్యుండవచ్చు. నా సహచరులకు గల భక్తితో పోలిస్తే నా భక్తి తక్కువదై ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికి అది యీ నాటికీ కొనసాగుతోంది. ఒకవైపునుండి కాకపోతే మరోవైపు నుండి యీ రకమైన అభ్యర్థనలు నాకు విడువకుండ వస్తూనే ఉన్నాయి.

DEPENDENCY ఆధారపడి వుండడము

నాకు సంబంధించినంతవరకు నేను ఎల్లప్పుడు గురువర్యులపైనే ఆధారపడి ఉన్నాను. నా గురువర్యులు ఎవరైన ఒక వ్యక్తి అధీనంలో వుండమని నన్ను ఆదేశిస్తే నేను అతడి అధీనంలో వుండడానికి సమ్మతిస్తాను. ఈవిధంగా ఆధారపడి వుండడం వలన మాత్రమే నేను అటువంటి సంకల్పశక్తిని పెంపొందించుకున్నాను. ఫలితంగా ఒక సెకనులోనే వేలాది మందిని ఆధ్యాత్మిక శిక్షణ యిచ్చుటకు తయారు చేయగలను. ఇది కేవలం నా గురువర్యులు అనుగ్రహించిన కానుక.

DEPENDENCY ON MASTER (A)

తనకు ఎవరైతే సమర్పితుడయ్యాడో పూర్తిగా అతని రక్షణ వహించడం ప్రకృతి ఆరంభిస్తుంది. ఆ 'మహా శక్తి' (ప్రకృతి) నేత్రము ఆ వ్యక్తి పై స్థిర పడటం ఆరంభమౌతుంది. స్విచ్ ఉదాహరణ గా పనిచేస్తుంది. పరంపర ఒక కుదుపు స్వీకరించిన వెంటనే పై నుండి వాణి దిగివస్తుంది. ఈ ప్రేమ స్థాయి గల వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. మరియు ఇది కష్టము కూడా. అందువల్ల మనం గురుదేవుల సహాయమకై ప్రయత్నిస్తాము. మరియు వెనుక వైపుగా కదులుతూ ఈ దశకు చివరికి వస్తాము. కొందరు వ్యక్తులు గురుదేవులపై అసలు ఆధార పడటం అసలు చేయనే చేయరు. వారు తప్పక ఈ లోపం మిగుల్చు కుంటారు. చివరి సమయం లో అనగా భౌతిక దేహ త్యాగ సమయంలో ఇద్దరూ ఎవరైతే పూర్తిగా ప్రకృతికి శరణాగతులవుతారో మరియు ఎవరైతే గురుదేవుల పై ఆధారపడి ఉంటారో చివర వరకూ ఒకే సమాన దశను చేరెదరు. నేను ఏది ఏమైనా ఇదే దృష్టిలో పెట్టుకున్నాను. అనగా గురుదేవులపై ఆధార పడటం చివరివరకూ. మరియూ నిన్ను కూడా అదియే చెయ్యమని సలహా ఇచ్చాను. ఎప్పుడు సంకల్ప బలము సుషుప్తి నివాసమును నింపుతుందో అప్పుడు ప్రకృతి ప్రవాహము ఆరంభిస్తుంది."

DEPOSE తొలగించుట, పదవీచ్యుతి చేయు

ఒక సేవకుడు తన యజమాని ఎదుట, వెనుక కూడ తన శక్తి సామర్థ్యముల గురించి గొప్పలు చెప్పుకుంటున్నప్పుడు ఆ యజమానికి ఎంత బాధ కోపముగ ఉండును. అతని అతిశయము(గర్వము) అక్రమ ఆక్రమణల కారణముగ అతనిని పదవి నుండి తొలగించవచ్చు. మరొక సేవకుడు తన నిరంతర సామీప్య, సాహచర్య సేవల వలన తన యజమాని తన సర్వ అధికారములను సేవకునికి వప్పగించునంత ప్రభావము (పట్టు) తన యజమాని మీద కలిగి యుండవచ్చు. ఆ సేవకుడు ఆ శక్తులనుపయోగించు నపుడు ప్రతి కార్యమును తన యజమానికి అర్పించి చేసిన యెడల, ఆ యజమాని హృదయములో సేవకుని మీద అపనమ్మకము ఏర్పడు అవకాశము ఎన్నడూ తల ఎత్తదు. తన రాజరికమునకు ఎన్నడూ భంగము ఏర్పడునని తలంచడు. అందువలన యజమాని తన అధికారములను సేవకునికి అప్పగించిన తరువాత అతనిని పదవి నుండి తొలగించడు.

DEPRISSION IN SPIRITUALITY (A)

“గమ్యానికి చేరవలసిన జిజ్ఞాసువులు తరచుగా ఎదుర్కొనే విషయం మరొకటి ఉంది. వారు ఒక విధమైన నిరాశ, నిస్పృహను అనుభూతి చెందుతారు. ఈ దశలో తరచుగా ప్రజలు తరచుగా తమ సాధనా ధ్యానమునకు వీడ్కోలు చెబుతారు. దీనికి గురువు యొక్క రూపం పైన ధ్యానించుట నిగ్గుతేల్చిన చికిత్స. మన సంస్థలో ఈ దశకు వచ్చినప్పుడు ప్రజలు చాలా వరకు సాధన వదిలేస్తారు. ఎప్పుడు హృదయపు స్థితి వృద్ధి చెందుతూ ఉండి సత్- తత్వపు స్థితి ప్రభావము దానిలోనికి అవతరణ ఆరంభమవుతుందో అప్పుడు ఈ దశ సృష్టింప బడుతుంది. సూక్ష్మత పెంపొందడం ఆరంభమవుతుంది. మత్తు వెనుకంజ వేయడం ప్రారంభమవుతుంది. ఎప్పుడు ఈ స్థితి మొదలవుతుందో అప్పుడు అందులో ఆనందమయ ఉత్సాహం పెంపొందించాలి. అప్పుడు జిజ్ఞాసువు ఈ లోపాన్ని అనుభూతి చెందడు. నిజానికి ఇది లోటు కాదు. ఎప్పుడు ఈ దశ వృద్ధి చెందడం ఆరంభ మవుతుందో అప్పుడు దాదాపు ప్రజలు నా

మోమును చూసే సహనాన్ని కూడా కోల్పోవడం జరుగుతుంది. ఎవరు నీవద్దకు శిక్షణకై వస్తారో ప్రాణాహుతి నీనుండి పొందుతారో వారు ఈ దశ లోనికి అడుగు పెట్టాలి కానీ ఫిర్యాదు చేయడం ఆరంభించేంత అభివృద్ధి చెందక దానికే నిన్ను తృణీకరించడం చేయకుండా ఉండేందుకు నేను నీకు ఆశీస్సులు అందజేస్తున్నాను. ఈ దశలో నీలో ఉన్నది పథకం గోచరించింది. కానీ నీవు ఎన్నడూ ఫిర్యాదును వృద్ధి చేసుకోలేదు. నిజానికి ఏం వ్యక్తులలో అయితే ఆధ్యాత్మిక ప్రవృత్తులు తగినంత చురుకుదనాన్ని ప్రసాదింపబడి ఉండరో మరియు ఆకర్షణీయమైన మోహాలతో మరియు రెండవ స్థాయి భావనలు కలిగి తిరుగాడుతున్నారో వారిలో ఈ ఫిర్యాదు వృద్ధి చెందుతుంది. సరియైన ఆధ్యాత్మిక ప్రవృత్తి ప్రసాదింపబడిన వ్యక్తులలో అలౌకిక అనుభూతుల ఎడల అంతర్గత ఇష్టత తగు సూక్ష్మత వృద్ధి చెందుతుంది. సూక్ష్మదశలు పెరుగుతూ ఉంటే అంత మేరయు మరియు అతడు ప్రస్తుత దశ కన్నా అంతకు ముందున్న దశ ఎన్నో రెట్లు స్థూలమైనదని గ్రహిస్తాడు. నీవు ప్రతి దశలోనూ సరిగ్గా దీనినే అనుభవించావు. అంతేకాక చివరికి మరెవరి నుండి ప్రాణాహుతి పొందడానికి ఇష్టం లేనంత మేర దశను పొందావు. మర్యాదపూర్వకంగా కూర్చోవడానికి అంగీకరించేవారు; మరియు చాలా తరచుగా దానిని నివారించేవారు. ఈ విషయం ఉన్నతమైన సున్నితత్వం ఉన్నవారిలో అభివృద్ధి చెందుతుంది.

DEPRIVED పోగొట్టుకోనుట

ప్రాపంచిక జీవితాన్ని కొనసాగించడానికి అవసరమైన సకల వస్తువులు మనకు లేకుండా పోయినప్పటికి వాటి స్థానే యోగ్యమైనట్టి ఆంతరంగిక జీవితాన్ని మనకు యిచ్చినట్లయితే మనం ఏవిధంగాను నష్టపోమని నా వ్యక్తిగత అభిప్రాయం.

DESERVING అర్హత

అభావస్థితిని సిద్ధించుకోడానికి అవసరమయ్యే ముఖ్య విషయాలలో ఒకటి హృదయ పూర్వక భక్తి ప్రేమలతో కూడిన తీవ్ర ఆకాంక్ష. అది వేదనా పూరితమైన నిర్విరామమునకు సమానం కావాలి. ప్రేమ భావం హృదయంలో వున్నప్పుడు, నిర్విరామత తనకు తానుగా కలిగి తీరుతుంది. కాలక్రమేణ అది మరి మరి వృద్ధి చెందుతుంది. అందువలన యీ విషయంలో

ప్రమాణ వ్యత్యాసాన్ని అంతగా లెక్క చేయనవసరం లేదు. అయినప్పటికి పరుషమైన మందలింపు పదాన్ని ఉపయోగించినప్పుడు కోపగించి ఆగ్రహించే వారిని గురించి ఏమి అనగలం? తమ అహంకార భావాలనుండి విముక్తులు కావడం వారికి యిష్టం వుండదనే వాస్తవాన్ని యిది స్పష్టంగా సూచిస్తుంది. వారిని సరైనమార్గంలో వుంచి, వారికి ఉన్నత స్థితులను ప్రసాదించడం వారి ఎడల నాకు గల బాధ్యతని వారనుకోవడం కూడ సాధ్యమే. అది కొంతవరకు నిజమే కావచ్చు. కాని వారు దానికి అర్హులుగా తయారు కావాలనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. మీ ప్రతిఒక్కరి విషయంలో నేను శ్రద్ధ వహిస్తున్నాను. కాని అది నా ముఖ్య విధుల పరిధిలో వున్నంత వరకే. ప్రతి ఒక్కరు ఆత్మ అభావము కోసం ప్రయత్నించాలని నేను నచ్చ చెబుతాను. కాని వారు దానికి కావలసిన ప్రాథమిక చర్యలను కూడ తమ దృష్టిలోకి తీసికోవడానికి శ్రద్ధ వహించరు. నేనే దీనిని సహించాలి. ఎవరైనా కోపం తెచ్చుకోవచ్చునని భయంతో నేనతి జాగ్రత్తగా మాట్లాడుతున్నాను.

DESIRES కోరికలు

కోరిక నెరవేరడం హృదయానికి ఆనందాన్ని కలిగిస్తుంది, అయితే అది నెరవేరకపోవడం దుఃఖాన్ని, మరియు బాధను తెస్తుంది; మరియు చేసేది మీరే. దానిని ఆస్వాదించే వారు మీరు మాత్రమే.

కోర్కెలే దుఃఖమునకు మూల కారణము. కావున, కోరికల తెగనాడుటే దుఃఖ పరిష్కారమార్గము. కోరికలెంత తగ్గిన దుఃఖములంత తగ్గును. కానీ కోరికలు లేకుండుట మరొక సమస్య. కోరికలు ఒక వలగా అల్లుకొనును. దానిలో మనము చిక్కుబడియుందుము. అందుండి బయటపడుటకు మనమెంత తీవ్రముగా ప్రయత్నింతుమో అంత బిగువుగా వల త్రాళ్ళు మనలను పెనవైచుకొనిపోవును. ఈ చిక్కులనుండి మన దృష్టి మరల్చి నిజమైన వాస్తవతత్వముపై దృష్టి నిలుపుట ఒక్కటే మనము వాటినుండి విడుదల పొందుటకు మార్గము. వాటియెడల నిర్లక్ష్యభావమును అలవరచుకొన్నచో అవి మన దృష్టినుండి త్వరలో మాయమగుట ప్రారంభించును. తత్ఫలితముగా మన దుఃఖములు తగ్గిపోవును. సత్యము

మాత్రమే స్థిరముగా మన దృష్టియందు నిలిచియుండును. మిగిలినవన్నియు వాటి ఆకర్షణలను, ప్రాధాన్యమును కోల్పోవును.

సంకల్పము, కోరిక కోరికలు మంచివి సంకల్పం, కోరిక యీ రెండింటిని వివరించడానికి నేను కొన్ని విభజనలు చేయాల్సి వస్తుంది: 1) జంతుస్థాయి 2) మానసిక స్థాయి 3) ఆధ్యాత్మిక స్థాయి ఇవి కోరికల్లో రకాలు వుంటాయి, చెడ్డవి కూడ వుంటాయి. చెడ్డకోరికలు కామం మొదలుగాగల భావోద్రేకాలతో సంబంధం కలిగి వుంటాయి. అతి వ్యామోహం మొదలైనవి కూడ యీ తరగతిలోకే చేరుతాయి. మానసిక స్థాయిలో వున్న కోరికల్లో స్వార్థపరత్వం, స్వీయపురోగతి, స్వశక్తి మొదలైన వాటి రహస్యం దాగి వుంటుంది. ఈ విషయాలను ఆధ్యాత్మిక స్థాయికి కొనిపోయినప్పుడు తన కర్తవ్యం గుర్తుకు వచ్చి, యీ ఉచ్చులోంచి బయట పడడానికి కలత చెందుతాడు. అతడి దృక్పధం ఈశ్వర ప్రాప్తి వైపుకు మళ్ళుతుంది. అదే దృక్పధం వొకప్పుడు జంతుస్థాయిలో సంబంధం కలిగివుంది. కాని దానిలో కర్తవ్యభావం యిమిడి వుంది కావున దాన్ని కోరిక అనడం పొరపాటు.

పరితృప్తమైన వాంఛ మరొక దానికి తావొసగును. క్షణకాలమైనా వాటినుండి మనము విడుదల పొందలేము. వాటిని పొందవలెనను దృష్టితోడనే మనము పెక్కు వస్తువులను చూతుము. ఈ కోర్కెలు మానసిక శారీర కర్మల తీర్చిదిద్ది సంస్కార నిర్మాణమునకు దారి తీయుచున్నవి. అట్లు ఆత్మను పలు పొరలావరించుచున్నవి. అనుక్షణము క్రొత్త కోరికలును, వాటిని తీర్చు మన యత్నములును ఎడతెగని బంధములు కల్గించును. భోగ ప్రక్రియ ద్వారా అవి నిర్మూలమగు వరకు కారణ శరీరముపై వాటి గురుతులుండును. అనుక్షణము ఏర్పడునట్టి సంస్కారములన్నింటిని భోగముద్వారా సమాప్తము చేయుట ఒకే జీవితకాలమున సాధారణముగా సాధ్యము కాదు.

కోరికలను ఏవిధంగా అధిగమించగలమని నీవు నన్నడిగావు. అందుకు నాకు ఉన్న ఒకే ఒక సమాధానం యిది. "అలంకరించు వాని చేతిలో ఉన్న శవమువలె దైవానికి నిన్ను నీవు అర్పించుకోడానికి ప్రయత్నించు". కాని అందుకు నన్నొక పద్ధతిని సూచించమంటే నీకు ఒక

సులభోపాయాన్ని చెబుతాను. అది నీ కోరికలు నీవిగా కాక నావిగా తలుచుకోవాలి. నీకిష్టమైన ప్రశ్నను దేనినైన నన్నడగవచ్చు. నీ హృదయంలో వెలుగు మాత్రమే ఉండడాన్ని చూసి నేను ఆనందించాను. భక్తి సాధ్యమైనంత ఎక్కువగా ఉండడం అవసరం. సతతస్మరణ దాన్ని హృదయంలో సృష్టిస్తుంది.

DESI RELESSNESS నిష్కామ స్థితి, కోరికలేనితనం

కోరిక తగ్గడం అనేది విద్య యొక్క ధర్మం మరియు సారాంశం. ఇది ఒక ఆధ్యాత్మిక దశలో ఆలోచనల గొలుసుతో నిరంతర స్మరణ యొక్క సాధారణ ప్రక్రియతో సాధించవచ్చు.

కోరికల ముగింపు అంటే మన జీవిత కాలంలో పని చేయవలసిన సంస్కారాలు (ముద్రలు) నిలిపివేయడం.

నీవు ("డ్రెస్సర్) పనివాని చేతిలో చనిపోయిన వ్యక్తిలా దేవునికి అప్పగించాలని ప్రయత్నిస్తే" నీ కోరికలను అధిగమించవచ్చు. నేను ఒక సాధారణ పద్ధతిని అందిస్తాను మరియు అది "నీ కోరికలు నావిగా భావించండి, నీది కాదు".

"విజ్ఞానమే సౌశీల్యం" అని సోక్రటీసు చెప్పడం జరిగింది. సౌశీల్యం నిష్కామ స్థితికి చెందుతుందని ఆయన భావం. ఆయన ఉద్దేశంలో అది విద్యయొక్క సారాంశం. విద్యను సంపాదించడం వలన మనిషి ఆ నిష్కామ స్థితికి వస్తే విద్య యొక్క ప్రయోజనం నెరవేరిందని నా అభిప్రాయం. అది ఒక ఆధ్యాత్మిక స్థితి. దానిని ఏవిధంగా పొందగలం? సతత స్మరణే దానికి సులభమైన పద్ధతి. "ఎడతెగని ఆలోచనా పరంపరతో" అనే పదాలను సతత స్మరణకు చేరిస్తే అప్పుడా పద్ధతి సంపూర్ణం అవుతుంది.

"విజ్ఞానమే సౌశీల్యం" అని సోక్రటీసు చెప్పడం జరిగింది. సౌశీల్యం నిష్కామ స్థితికి చెందుతుందని ఆయన భావం. ఆయన ఉద్దేశంలో అది విద్యయొక్క సారాంశం. విద్యను సంపాదించడం వలన మనిషి ఆ నిష్కామ స్థితికి వస్తే విద్య యొక్క ప్రయోజనం నెరవేరిందని నా అభిప్రాయం. అది ఒక ఆధ్యాత్మిక స్థితి. దానిని ఏవిధంగా పొందగలం? సతత స్మరణే దానికి

సులభమైన పద్ధతి. "ఎడతెగని ఆలోచనా పరంపరతో" అనే పదాలను సతత స్మరణకు చేరిస్తే అప్పుడా పద్ధతి సంపూర్ణం అవుతుంది.

DESPERATE RESOLVE తీవ్ర సంకల్పము

హృదయం నిర్ణయాత్మకమైనందువలన, వ్యాకుల మనస్తత్వం వలన, మనస్సు అనేక సందర్భాలలో కల్లోల స్థితికి గురవుతుంది. ఒకసారి ఏర్పడిన అలవాటు సంకల్ప శక్తి వలన బలీయం అవుతే సాధారణంగా దాన్ని అధిగమించడం అత్యంత కష్టమవుతుంది. కొన్ని సమయాల్లో అది మనిషిని క్రమంగ అధఃపతనం యొక్క అత్యంత నిమ్నస్థాయికి దిగజారుస్తుంది. తన చెంతకు చేర్చుకొని తనలో ఇముడ్చుకొనగల ఒక మహాత్ముని శరణాగతి పొందుట ద్వారా దాన్నుండి నువ్వు బయట పడాలని నేను నిన్ను మళ్ళీ అర్థిస్తున్నాను. కొన్ని సందర్భాలలో నిస్సంశయంగ నీవు లోలోపల సుముఖతను చూపుతున్నావు. అయినప్పటికి కావలసింది ఒకటి వుంది. అది దృఢమైన తీవ్ర సంకల్పం. అదేమంత కష్టం కాదు. సరైన పద్ధతిలో చేయడానికి పూనుకుంటే అది బహుశ అత్యంత సులభం. ఇంచుమించు ప్రతి ఒక్కరు అందుకు ఏదోవిధంగ ఆసక్తి చూపుతున్నారు. నా గురించి చెప్పవలసి వస్తే దాన్ని గురించి నేనెన్నడు చింతపడలేదు. బాహ్య దృష్టికి అది నాతప్పే కావచ్చు, కాని అందుకు నావింత స్వభావమే కారణం. నా గురువర్యులే సర్వస్వమని భావించి ఎల్లప్పుడు ఆయన్నే గ్రుడ్డి భక్తితో ఆరాధిస్తూ వుండిపోయాను. నేనెన్నడు తప్పొప్పులను గురించి యాతనపడలేదు. సమస్తము కేవలం ఆయనను గురించిన ఆలోచనలోనే లీనమై వుండేది. దేవుళ్లు, దేవతల ఆరాధనకు సంబంధించినంత వరకు నాకెప్పుడు వారి అవసరం కలగలేదు. ఇప్పుడూ లేదు. నేను కోరింది ఆయన స్థితినే. నా అంతిమ గమ్యం ఆయన గమ్యము వంటిదే. నేను మరి దేనిని కాంక్షించలేదు. నన్ను ఉనికిలోకి తీసుకొని వచ్చింది దైవమేనని అనడంలో సందేహం లేదు. ప్రతి వ్యక్తి వలెనే, నాకు అన్నింటిని సక్రమంగ నిర్వహించుటకు శక్తి యుక్తుల్ని ప్రసాదించింది ఆయనే. కాని మనం తప్పుగ ఉపయోగించడం వలన అవే మనకు అవరోధాలై ప్రభువుకు సేవకునికి మధ్య తెరగా నిలిచాయి. గమ్యాన్ని చేరడానికి మనం చేసే అత్యుత్తమ ప్రయత్నాలన్నీ ఆ తెర ఉపరిభాగంపై

కేవలం ఒక సన్నని చినుగును చేయడంతోనే ఆగిపోతాయి. అంతకన్న పైకి పోవడం అనేది శాశ్వతంగ అసాధ్యమైన విషయం. ఇప్పుడు యీ సన్నని చినుగును దాటి పైకి తీసుకొని వెళ్ళేవారు ఎవరుంటారు? కనీసం నామట్టుకు నాగురువర్యులు తప్ప మరెవ్వరు లేరు. నేనెవరికి రుణపడి వుండాలి. దైవానికా లేక నా గురువర్యులకా? నాకు మాత్రం సమాధానం సుస్పష్టమే. అంతటికీ నా గురువర్యులకే రుణపడి వున్నాను. ఈ రుణాన్ని తీర్చడం ఎట్లు? నాకున్న ఒకే ఒక మార్గం మీ అందరికి నా శాయశక్తుల సేవ చేయడమే. మీ అందరు సంపూర్ణ విముక్తులు కావాలని నేను మనఃపూర్వకంగా కోరుతున్నాను. కాని గులాబి పుష్పం ఎక్కడైతే వుంటుందో అక్కడే ముల్లు కూడ వుంటుంది. గులాబి పూవులను కోరేవాడు ముళ్లకు ఎన్నడు భయపడడు. కారాగారం ద్వారానే మోక్షానికి మార్గం వుందని గాంధీ మహాత్ముడు ఒకమారు అన్నట్లు చెబుతారు. అందువలన ఆధ్యాత్మిక మార్గం రాళ్లతో నిండివున్న నేలమీదుగాను, ముళ్లపొదల గుండాను వుందని నేను కూడ ఒకసారి నాగురువర్యులకు వ్రాసిన ఉత్తరంలో నా అభిప్రాయాన్ని వ్యక్తం చేసాను. నేనొకమారు ఎంతో తీవ్రమైన బాధ, అశాంతి స్థితిలో వుండడం జరిగింది. ప్రాపంచిక విషయాలలో ఆసక్తి వున్న ఏ వ్యక్తి అయినా సరే నా పరిస్థితుల్లో ఆత్మహత్యే మేలని భావించేవాడని నేనప్పుడు నా గురువర్యులకు వ్రాసాను. కాని నా గురువర్యుల అమిత శక్తి ప్రభావంవలన అదంతా నాకు ఆనందంగానే కనపడింది. నేను పేదరిక జీవితాన్నే ఎంచుకున్నాను. ఉప్పు, రొట్టె తప్ప వేరొకటి ఏదీ లేకుండ వుండడమే నాకు ఎంతో ఆనందంగా వుండేది. ఇంతవరకు ఎవ్వరు కూడ తనలో అటువంటి స్థితిని కలుగజేసే అవకాశాన్ని నాకు యివ్వకపోవడం శోచనీయకరమైన విషయం. ఒకరి విషయంలో మాత్రమే నేను ఒకమారు ఆ స్థితిని బలవంతంగా కలిగించడానికి ప్రయత్నించాను. కాని నేను ఆ ప్రయత్నంలో ఎక్కువ దూరం వెళ్ళకుండానే ఆపివేయమని నాకు పైనుండి ఆదేశం వచ్చింది. నా సహచరులకు ఆ విధమైన శిక్షణను యిచ్చినట్లయితే, వారిలో సాధు స్వభావులు నానుండి మెల్లగ తప్పుకుంటారు, దుడుకు స్వభావం కలవారు బహిరంగ శత్రుత్వానికి పాల్పడతారని అనుకుంటాను. నా విషయంలో మాత్రం నేను ఆ సమయంలో నా ఆలోచనల్లోనే ఎంత లీనమై వుండేవాడినంటే, అప్పుడు కుక్కతిన్న భోజనంలో ఎంగిలి మెతుకులను తినడం కూడ నాకు ఆనందంగా వుండేది.

ఒక మానవ జాతికి చెందిన తక్కువ కులస్తుడి గురించి కాని, అంటరాని వానిని గురించి కాని వేరే చెప్పనవసరం లేదు. అందుకు నా కెప్పుడూ సావకాశం కలుగకపోవడం అనేది వేరు విషయం. నాకూ, శునకానికీ మధ్య భేదము వుందని నా హృదయానికి ఎప్పుడూ అనిపించలేదు. నేను అంతర్గతంగ బాధలతో నిండివున్నప్పుడు నాకు వున్న స్థితి యిది. ఆ విధంగా యిరవై ఒక్క సంవత్సరాలు నిర్విరామంగా నాకు శిక్షణ యిచ్చినందుకు, నేను నా గురువర్యులకు రుణపడి వున్నాను. ఆ దశ అయిన తర్వాత మాత్రమే నేను ప్రశాంతతను పొందనారంభించాను. ఇప్పుడు నేను అనుభవిస్తున్న శాంతి ఆ కాలంలో నాకున్న బాధ మొత్తం కన్న ఎంతో ఎక్కువ. పైగా ఆ సమయంలో నన్ను నా తండ్రి జాగ్రత్తగా గమనిస్తూ తన సంరక్షణలో వుంచారు. దైవం ఎడల నాకున్న ఆసక్తిని పసికట్టి, ఏదో రోజున నేను గృహాన్ని, ప్రపంచాన్ని పరిత్యజించి అరణ్యవాసం చేస్తానేమోనని ఆయన భయపడేవారు. ఆ కారణంగా, నాపై గట్టి నిఘా విధించారు. నా గురువర్యుల వద్దకు వెళ్లడానికి కూడ నన్ను అనుమతించే వారు కాదు. నా జీవితమంతటిలో కేవలం సుమారు పదిమారులో ఏమో నేను శారీరకంగ ఆయన వద్దకు వెళ్లగలిగాను. అయినప్పటికి నేను దానికి ఎక్కువగా బాధపడలేదు. దానికి కారణం యిటువంటి అనవసర విషయాలపై ఎక్కువగా ఆలోచించి బాధపడడానికి నాకు తీరిక సమయం లేదు. నా గురువర్యుల కృపానుగ్రహంచే నాలో పెంపొందిన భావరాహిత్య స్థితి కారణంగానే యిదంతా జరిగింది. నిజానికి ఇది "మానవ ఆరాధన" (Man - worship) యొక్క అద్భుత పరిణామం.

DESPONDENCY నిరాశ

ఎల్లప్పుడూ చిత్రం యొక్క ప్రకాశవంతమైన వైపు చూడండి మరియు అతను లక్ష్యాన్ని సాధించలేననే భావనకు తనను తాను సమర్పించుకోకూడదు. ప్రయోజనం కోసం బలమైన సంకల్పం అవసరం. దారిలో పెద్ద అడ్డంకి అయిన నిరుత్సాహానికి దారి తీయకూడదు. ఆధ్యాత్మిక రంగంలో నిరుత్సాహానికి కారణం ఏమిటంటే, ప్రజలు సాధారణంగా దీనిని చాలా కష్టమైన మరియు సంక్లిష్టమైన విషయంగా భావిస్తారు. మనం పొందవలసింది నిజంగా మన సులువుగా

అందుబాటులో ఉండే చాలా సులభమైన విషయం. ఇది కేవలం ఒక దురభిప్రాయం, ఇది తుడిచిపెట్టినట్లయితే, నిరుత్సాహాన్ని పూర్తిగా తొలగిస్తుంది.

నిరుత్సాహభావమునకు త్రోవదీయు ఆలోచన ఈ మార్గమునకు పెద్ద ఆటంకము. ఆధ్యాత్మిక రంగములో నిరుత్సాహమునకు కారణము, సామాన్యముగా విజయము సాధించుట చాలకష్టము, క్లిష్టమునని ప్రజలు తలంచుటయే యనిపించుచున్నది. మనము పొందవలసిన విషయము చాలసులభమై మన అందుబాటులో నున్నది. ఆ సులభవిషమును పొందుటకు మనము ఉపయోగించెడు కఠిన పద్ధతులే దానిని నిజముగా కష్టము, క్లిష్టము చేసినది. ఈ క్రింది ఉదాహరణము ఈ సమస్యను స్పష్టపరచును. ఒక సూది నేలమీదపడి యున్నదనుకొనుడు. దానిని పైకెత్తవలెనను కొనుడు. మీ వ్రేళ్ళ సహాయమున దానిని తీయుట చాల సులభము. అయినప్పటికినీ ఒక క్రేన్ (బరువు వస్తువులను ఎత్తు యంత్రముకు ఉపయోగించు మహాయంత్రము) గాని అంతకంటే పెద్ద యంత్రమును గాని ఆ సూదిని తీయుటకు ఉపయోగించినచో అది చాల కష్టమై మీ ప్రయత్నములో మీరు విఫలులగుటయు సంభవించును. సరిగానట్లే చాల సులభమైన భగవంతుని పొందుటలో మీరు క్లిష్టాతి క్లిష్టములైన పద్ధతుల ననుసరింపదలచినచో, విఫలులగుట సంభవించును. ఆధ్యాత్మిక రంగములో ప్రజలు సూదిని మహా యంత్రముతో నెత్తుటకు ప్రయత్నించుచున్నారు. అది కేవలము అపోహ. తుడిచివేసుకొన్నచో నిరుత్సాహము పూర్తిగా తొలగిపోవును.

మనము ధైర్య హృదయంతో ఎదురుదాడిని ఎదుర్కోవాలి మరియు ఆధ్యాత్మిక జీవితానికి అత్యంత ఘోరమైన లోపమైన మరియు ప్రాణాంతకమైన విషం అయిన నిరుత్సాహానికి ఎప్పుడూ దారి తీయకూడదు.

DESTINATION గమ్యస్థానం

ఎంతకాలము మనము పరిమితులకు కట్టుబడి ఉందుమో అంతవరకు మత సంబంధమగు దేవుడే మన దృష్టి యందుండును. అంతవరకు మనము సాకార నిరాకార భావములలోని ఒక దానిలో చిక్కువడి యుందుము. రెండింటికిని అతీతమయినప్పుడే ఉన్నత

ఆధ్యాత్మిక స్థితులను పొందుట సాధ్యమగును. వాస్తవముగా మతము ఎక్కడ అంతమగునో అక్కడే ఆధ్యాత్మికత మొదలగును. ముక్తి మార్గమునందు మతము ప్రారంభదశ మాత్రమే. ఆ మార్గముయందు అడుగు పెట్టిన వాడు మతపరిమితులకు అతీతుడైనట్లే. మతము యొక్క అంతిమమే ఆధ్యాత్మికత; ఆధ్యాత్మికత యొక్క అంతిమమే సత్ తత్వము; సత్ తత్వము యొక్క అంతిమమే వాస్తవ అనంతానందము. అదియును గతించిన మీదటనే గమ్యస్థానము చేరుదుము. మాటలకలవికాని మహోన్నత స్థితి అదియే

ఎక్కడ గాలి కాని, వెలుతురు కాని ప్రవేశింప వీలులేదో అక్కడే మన అంతిమ గమ్యము ఉంది. అది ఎటువంటి చలనము, క్రియలేని సంపూర్ణ కాంతి రహిత స్థానము. ప్రజలు కాంతిని గురించి ఎక్కువగా చెబుతారు. నేను చెప్పినట్లు అది పరతత్వము వైపు మన ప్రయాణమార్గంలో వచ్చే ఒక తాత్కాలిక స్థితి మాత్రమే. మనం గమ్యాన్ని చేరినప్పుడు పూర్తిగ అంతమవుతుంది. కాంతి కోసమై ఆక్రోశించడం అనేది వెర్రిభ్రమకు ఏమీ తక్కువ కాదు. అది తన వర్ణమయతనే ప్రదర్శిస్తుంది. దీనికి తోడు సాధకుడు ఆ భావాన్ని కలిగి ఉన్నప్పుడు తరుగ ఒకవిధమైన ఆనందాన్ని అనుభూతి అతీతమైనది, బహుశః మానవుడు చేరుకోగలిగిన అంతిమ అవధి చెందుతాడు. కాని ఆనందానుభూతి ఉన్నంతవరకు, అది లక్ష్యం కంటే తక్కువే. అప్పుడది అతి సున్నితమైన స్థితిలో ఉన్నప్పటికి, అదొక మాయా ప్రతిబింబం మాత్రమే. ఏది ఏమైనప్పటికి మిమ్మల్ని అందరినీ ఊహకు అతీతమైనది, బహుశః మానవుడు చేరుకోగలిగిన అంతిమ అవధి అయినటువంటి నిర్జన శూన్య ప్రదేశానికి తీసికొనిపోవడానికి ప్రయత్నిస్తున్నాను.

కనుచూపు మేరలో కనిపించకుండా పోయిన దాని నిజస్వరూపాన్ని అనుభూతి చెందాలని ఆత్మ తహతహలాడుతోంది మరియు ఈ అమూల్యమైన జీవి తన తోటి యాత్రికులను స్వాతంత్ర్య మార్గంలో పయనించాలని కోరుతోంది. నా కోరిక, తోటి ప్రయాణికుడిని పొందాలనే నా కోరిక అతని గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవడానికి సహాయం చేయడం కోసమే. ఈ ఆలోచన మీకు మొదటి చూపులో విదేశీగా అనిపించవచ్చు. కానీ, గమ్యం యొక్క సమస్యను పరిగణలోకి

తీసుకోవడానికి మీరు కొంచెం ఆగిపోతే, మీరు "విధి యొక్క వ్యంగ్యం" ద్వారా మిమ్మల్ని లాక్కున్న మీ స్వంత ఇంటి వైపు పయనిస్తున్నారనే నిర్ణయానికి మీరు ఖచ్చితంగా వస్తారు.

నిజమైన భక్తి అనేది ఇంద్రియానికి సంబంధించిన భౌతిక కోరికలు లేనిది. ఇది నిజమైన తృష్ణతో జతచేయబడుతుంది - ఒక కోరిక నెరవేరినప్పుడు దాని స్థానంలో మరొకటి పుట్టదు కానీ అన్ని కోరికలను అంతం చేస్తుంది. ఇది నిజమైన అర్థంలో మా ప్రయాణానికి చివరి ముగింపు అయిన మాతృభూమి యొక్క జ్ఞాపకం. నియమం ప్రకారం, ఇంటి జ్ఞాపకార్థం మన హృదయంలో దేవుని స్మరణను సజీవంగా ఉంచుతుంది మరియు దీనికి విరుద్ధంగా ఉంటుంది. వాస్తవానికి ఇది అంతులేని ముగింపు మరియు దాని కోసం తృష్ణ భౌతిక పరిధికి మించినది, ఇంద్రియాల గురించి మాట్లాడకూడదు. ఇది సాక్షాత్కారం, ఏకత్వం, గమ్యం లేదా ముగింపు అని సాధారణంగా అర్థం చేసుకోబడుతుంది.

DESTROY నాశనం చేయు

దివ్యమైన స్థితిలో ప్రకృతిని చదవడం ప్రపంచంలోని అవాంఛనీయ అంశాల నాశనం ఇప్పటికే ప్రారంభమైందని సూచిస్తుంది. ఇటువంటి ఉదాహరణలు ఈ ప్రపంచం ఉనికిలో ఉన్న కాలంలో చాలాసార్లు జరిగాయి. విధ్వంసం వివిధ మార్గాల ద్వారా సాధించబడుతుంది. ఇది యుద్ధం లేదా అంతర్గత వైరం, అగ్నిపర్వత తిరుగుబాటు వంటి స్వర్గపు విపత్తు ద్వారా లేదా ఇలాంటి ఇతర కారణాల వల్ల కావచ్చు. ఇప్పుడు దాని చివరి దశకు సమయం ఆసన్నమైంది మరియు ప్రపంచం దాని వైపు వేగంగా దూసుకుపోతోంది. ప్రస్తుత శతాబ్దం ముగిసే సమయానికి ఈ చర్య పూర్తి మార్పును తీసుకుని రావచ్చు, అయితే దిగువ పేర్కొనబడిన కొన్ని సంఘటనలు అమలులోకి రావడానికి ఎక్కువ సమయం పట్టవచ్చు.

కోపం మరియు మోహము పరమాత్మ యొక్క సృష్టి. లోభ-అత్యాశ, మరియు మోహ - మితిమీరిన అనుబంధం, మనిషి యొక్క సృష్టి. భగవంతుని సృష్టిని ఎవరూ నాశనం చేయలేరు, కానీ మనం దానిని సవరించగలము. మీ స్వంత సృష్టిని నాశనం చేయండి.

ప్రజలకు దేవునిపై విశ్వాసం లేదు, ఇది ఆధ్యాత్మిక ఆత్మహత్యకు సంకేతం. ఈ రోజుల్లో పంటలు బాగా లేవని, అంటే దేవుడు ఇప్పుడు వృద్ధుడయ్యాడని, అందుకే ఆయనకు కొన్ని విషయాలు గుర్తుండవని ప్రజలు అంటున్నారు. అయితే ఆయన ఇచ్చిన అధికారంతో ఆయన పనిలో ఎలాంటి గందరగోళం సృష్టించారో ప్రజలకు అర్థం కావడం లేదు. చర్యలు తమాషా ప్రకారం కొనసాగుతాయి. ఇప్పుడు, మన చర్యలు ప్రకృతికి విరుద్ధం వాతావరణంలో గందరగోళాన్ని సృష్టించాయి, తద్వారా మన గొంతులు కోసుకుంటున్నాయి. ఈ విషయాలు ఇప్పుడు శుభ్రం చేయవలసి ఉంది, ఇది కొంత వరకు చేయబడుతుంది మరియు కొనసాగుతుంది. అదంతా మీరు మాత్రమే చేయాలి, మరియు తెలియకుండానే ప్రతి సాధువు ఏదో ఒక పని చేస్తాడు.

నాకు ధైర్యం ఉంది మరియు నా గురువు దయ వల్ల ఏమీ లోటు లేదు. దీన్ని చేయడానికి మరో సెకను అవసరం లేదు. మీరు కూడా మీలో ధైర్యాన్ని పెంపొందించుకోవాలని ఈ విషయాలన్నీ వ్రాసాను. కానీ నేను ఇలా చేయడం లేదు ఎందుకంటే తమ అధికారాలను దుర్వినియోగం చేసి ఈ గందరగోళాన్ని సృష్టించిన వారు వారి చర్యల ఫలాన్ని పొందవచ్చు. ప్రకృతి కూడా అదే కోరుకుంటుంది. విధ్వంసం ఖచ్చితంగా వస్తుంది మరియు అది కూడా ప్రారంభమైంది, మరియు ఇవి కారణాలు.

ప్రపంచంలోని అవాంఛనీయ మూలకాల నాశనం ఇప్పటికే ప్రారంభమైందని సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రపంచం ఉనికిలో ఉన్న కాలంలో ఇటువంటి ఉదాహరణలు చాలా సార్లు జరిగాయి. రావణునితో రాముడి యుద్ధం, నోహ్ యొక్క వరద మరియు మహాభారత యుద్ధం వంటి అనేక ఉదాహరణలు ఉన్నాయి.

DESTRUCTION విధ్వంసం

ఈరోజుల్లో పంటలు బాగా పండడం లేదని ప్రజలు అంటూంటారు. అంటే భగవంతుడు యిప్పుడు ముసలివాడయినాడని అందువలన ఆయనకు కొన్ని విషయాలు గుర్తుండవని దాని అర్థం. కాని ఆయన యిచ్చిన శక్తితోనే తాము ఆయన పనిలో ఎంత గందర గోళాన్ని సృష్టించారో వారర్థం చేసికోరు. పనులు కూడ అందుకు తగినట్లే జరుగుతున్నాయి. మనం చేసే పనులు

ప్రకృతికి విరుద్ధంగా వుండి, వాతావరణాన్ని అస్తవ్యస్తం చేసాయి. దానివలన మన కుత్తుకలు తెగిపోతున్నాయి. ఇప్పుడు వీటిని క్షాళనం చేయాల్సివుంది. అది కొంతవరకు జరుగుతోంది. ఇకముందు కూడకొనసాగుతుంది. అదంతా మీ అందరివలన మాత్రమే జరగాలి. ప్రతి మహాత్ముడు తనకు తెలియకుండానే ఎంతోకొంత చేస్తాడు. నాకు ధైర్యం వుంది; గురువర్యుల అనుగ్రహంవలన నాకు దీనికిక కొరత లేదు. ఆవిధంగా చేయడానికి నాకొక్క క్షణం కూడ ఎక్కువ అవసరం లేదు. మీరందరు కూడ మీలో ధైర్యాన్ని పెంపొందించుకోవాలనే యీ విషయాలన్నిటిని వ్రాసాను. కాని నేను ఇది చేయను. ఎందువలనంటే తమ శక్తి యుక్తులను దుర్వినియోగపరచి యీ అస్తవ్యస్త పరిస్థితి అంతటిని సృష్టించిన వారు తమ అకృత్యాల' ఫలితాన్ని అనుభవించాలి. ప్రకృతి కూడ దాన్నే కోరుతోంది. వినాశం రావడం తప్పదు. అది ప్రారంభమయ్యింది కూడ. దానికి కారణాలు యివే.

ప్రపంచమున గల అవాంఛ నీయాంశముల వినాశమును సూచించు గురుతులప్పుడే మొదలయినట్లు కానవచ్చుచున్నవి. ఇట్టి దృష్టాంతములు ప్రపంచ చరిత్రలో నింతకు మునుపెన్నియో మార్లు కానవచ్చియున్నవి. రాముడు రావణునితో చేసిన యుద్ధము, నోహా వరదలు (Noah's flood), మహాభారత యుద్ధము ఇవి, పెక్కు నిదర్శనములలో కొన్ని. ఇట్టి వినాశము జరుగుటకు మార్గములు బహుళములు. అది యుద్ధము ద్వారా జరుగవచ్చును లేదా అంతఃకలహముల ద్వారా కావచ్చును. అగ్ని పర్వత స్ఫోటనము మొదలగు దైవిక విపత్తుల వలన కావచ్చును. లేదా యిట్టిదే యింకేదైన జరుగవచ్చును. అంతిమ దశకు కాలము పక్వము చెందియున్నది. ప్రపంచము అంతిమ దశను చేరుటకు వేగాతి వేగముగా పయనించుచున్నది. ఈ శతాబ్దాంతము లోననే ఈ కార్యము పరిపూర్ణ స్థాయికి రావచ్చును. కాని క్రింద పేర్కొనిన కొన్ని సంఘటనలు సంభవించుటకు చాల కాలము పట్టవచ్చును

DESTRUCTIVE EYE విధ్వంసక కన్ను

ఇప్పుడు మనము ముఖ్యవిషయమును గురించి చెప్పుట పూర్తి చేసితిమి గాన మానవ శరీరములో కేంద్రమునకు అధోభాగమునగల మరియొక స్థానమును తీసికొందము. అది

కేంద్రము యొక్క అపక్వరూపము. అది ప్రతిక్రియా స్వభావము కలది. దానిని నేను విధ్వంసకాక్షి (Destructive Eye) అని పిలుతును. దానిని తెరచినచో సర్వ ప్రపంచము క్షీణించుటయో, సర్వనాశనము అగుటయో తటస్థించును. మన ముఖ్య విషయమునకు అది సంబంధించి యుండకపోవుటచే దానినిచ్చట చెప్పుటలేదు. దానిని చెప్పుటకు నాకు అనుజ్ఞయు లేదు. ఈ సందర్భములో సంక్షిప్తముగానైనా, సర్వమునూ వివరించితిని. విషయ పరిపూర్ణతకు యీ విషయమును కూడ కొంత వివరించెదను.

ఈ విధ్వంసకాక్షి శ్రీకృష్ణ భగవానునిచే మహాభారత యుద్ధ సమయములో నాశనము కావలసినంతమేరకు 18 దినములు తెరచియుంచబడెను. అది మరియొక తడవ తెరువబడును. శ్రీకృష్ణభగవానుడు మార్పు చేయుటకు వచ్చెను. ప్రపంచ పరిస్థితులవలన

వాతావరణము విషపూరిత మగుట చూచినాడు. తుదకు మహాభారత పద్ధతిని యోచించినాడు. ఆఖరి సన్నివేశము వచ్చుటకు ముందు 24 సంవత్సరములనుండి ఆ విషపూరిత వాతావరణమును తన చిచ్ఛక్తిచే భంజించుచూ వచ్చినారు. మహాభారత యుద్ధసమయము రాగానే యుద్ధవీరులు రణరంగమున నిలబడగానే ఆ ప్రదేశమున విధ్వంసకాక్షిని తెరచియుంచినాడు. ఆనాడున్నంత విపరీతముగా లేకపోయినను ప్రపంచములో అట్టి చిహ్నములు మరల కన్పించుచున్నవి.అంధకారము వ్యాపించుచున్నది. వాతావరణములో విషపూరిత పరిస్థితులు ఏర్పడుచున్నవి. ప్రపంచము మార్పు గోరుచున్నది. ప్రకృతిమాతచే నట్టిపని ఒకానొక వ్యక్తికీయబడినది.

దానిని (మూడవ నేత్రం) తెరచినంతనే ఒక్క క్షణంలో ప్రపంచమంతటిని భస్మం చేయగలదని అంటారు. దానికి పైన చెప్పిన గ్రంథులతో ఎటువంటి సంబంధము లేదు. ఈ విధ్వంసక శక్తి గల నేత్రం శివునికి చెందినదని సామాన్య అభిప్రాయం. వాస్తవానికి అది తల వెనుక వున్న ఉబ్బెత్తు భాగంలో (Occipital Prominence) ఉంటుంది.

DETERMINATE ABSOLUTE ఖచ్చితమైనది

సగుణ బ్రాహ్మ (నిర్ధారిత సంపూర్ణమైనది) అపర బ్రహ్మం అని కూడా అంటారు.

DETERMINATION నిర్ణయం

అనంత సాగరమునందు మనము ఈదులాడుట ఇప్పుడు ప్రారంభమగును. మనము ఈదులాడుచున్న సాగరమునందలి అలల ప్రభావము మనకు సత్య జీవనమును ప్రసాదించును. మన వజ్ర సంకల్పమే మన గమ్యమును చేరుటకు సహాయపడెనని ఇపుడు నిశ్చయమగును. చరమ స్థితిలో మనము దృఢముగా నిలచియుండుటయే దీని ఫలితము. సరియగు గమ్య నిర్ణయం, దృఢసంకల్పము వలన ఈ క్లిష్టసమస్య ఎంత సులభముగ పరిష్కరింపబడెనో గ్రహించుట మనకు కష్టముగాదు. గమ్యమును చేరవలెననెడి మన సత్సంకల్పశక్తియే మన ప్రయత్నములను ఉత్సాహపూరితములుగా జేసెను. మన ఆదర్శము గంభీరమును, ఉదాత్తమును అగుటచే దానియందభిరుచి అభివృద్ధియై చివరికది ఆకాంక్షగా పరిణమించెను. అపుడు మనము దానిని చేరుటకొరకు

ఆతురత పడుచుంటిమి. ఇట్టిస్థితి అలవడినచో మానసిక ప్రవృత్తులు శక్తివంతములై దైవీమార్గము వైపునకే మొగ్గును. సృష్టి సమయమున నిద్రాణమైయున్న శక్తి అదృశ్య చలన (క్షోభ) రూపమున ఎట్లు బలవంతముగ మార్గము నేర్పరచుకొనెనో అట్లే మన గమ్యమును చేరుటకు మనలో రేకెత్తిన ప్రగాఢ వాంఛ తీవ్రమగు అశాంతి, తీవ్రమైన ఆకాంక్షగా పరిణమించి మనలో నెలకొన్నచో అదియే మ వైపునకు మన మార్గమును బలవంతముగ తెరచునని నిశ్చయింపవచ్చును.

DEVELOPMENT OF VIRAGYA వైరాగ్య అభివృద్ధి



మనిషి యొక్క ఆధ్యాత్మిక స్థితిని తెలుసుకోవాలనుకుంటే, అతను చిత్రంలో ఉన్నట్లుగా ఆలోచన యొక్క ప్రవాహాన్ని గుర్తించాలి. చిట్ సరస్సు Z గా సూచించబడుతుంది ఆలోచన శక్తి యొక్క ప్రవాహం బిందువు Z నుండి వస్తుంది మరియు బిందువు X వద్ద అది రెండువ మార్గాల్లోకి మళ్లిస్తుంది. ఒకటి గుండె యొక్క దిగువ ప్రాంతంలోకి మరియు మరొకటి ఆత్మ మధ్యలోకి ప్రవేశిస్తుంది. సాధారణంగా దాని ప్రవాహం దిగువ వైపుకు గొప్ప శక్తిని కలిగి ఉంటుంది. ఆత్మ కేంద్రం వైపు కాకుండా గుండె యొక్క ప్రాంతం. "L" అని గుర్తు పెట్టబడిన గుండె దిగువ ప్రాంతంలో ప్రవహించే ప్రవాహం చూడటం ద్వారా అభ్యాసి యొక్క పరిస్థితిని చదవవచ్చు. ఆధ్యాత్మిక పురోగతిలో "L" వైపు బలమైన ప్రవాహం క్రమంగా తగ్గిపోతుంది మరియు అది ఆత్మ కేంద్రం లేదా చక్రం వైపు బలంగా మారుతుంది. అభ్యాసికి ప్రసారం చేసే ప్రిసెప్టర్ దానిని ఆత్మ చక్రంలోకి ప్రవహించేలా చేయడానికి L బిందువు వద్ద X వైపు ప్రవాహాన్ని చేయవచ్చు. కానీ అతను దాని మొత్తాన్ని X వైపు మళ్లించకూడదు కానీ ఎగువ ప్రవాహాన్ని మాత్రమే X వైపుకు లాగాలి. దానిని చాలా తేలికగా చేయాలి మరియు బలవంతంగా ఉపయోగించకూడదు. ఫలితంగా అభ్యసి త్వరలో నిర్లిప్తత - విరాగ్యం అభివృద్ధి చెందుతాడు మరియు అతను చాలా సులభంగా మరియు సజావుగా కొనసాగుతున్నట్లు అతను కనుగొంటాడు. నేను ఈ పద్ధతిని ప్రయత్నించాను మరియు దాని యొక్క పూర్తి ప్రయోజనాన్ని అందించడంలో నేను ఒక్కసారి

కూడా విఫలం కాలేదు. దాని యొక్క తక్షణ ఫలితం అభ్యాసీలో ఆలోచనా రహితస్థితిని ఏర్పడుతుంది. అభ్యాసి తన పనిలో జోక్యం చేసుకుంటున్నారని అతను గుర్తించినప్పుడు తప్ప. అభ్యాసి మనస్సులు చాలా అశాంతిని కలిగి ఉన్నాడని నేను కొన్ని సందర్భాల్లో గుర్తించాను, ఫలితంగా నా హృదయంలో కూడా కొంత అలజడి కనిపించింది. ఆ సందర్భంలో నేను శుభ్రపరిచే ప్రక్రియ ద్వారా మొదట అశాంతిని తొలగించడానికి ప్రయత్నించాను. తరువాత ఆలోచనా ప్రవాహమును ఆపివెసినాను. ఆలోచనా శక్తిని ఆత్మ చక్రం వైపు మళ్లించే ఈ పద్ధతిని అభ్యాసీలు సత్సంఘ్‌లో చేరినప్పుడు కూడా (అంటే) మొదటి సిట్టింగ్‌లో ప్రయత్నించవచ్చు.

ఎవరైనా మానవ శరీరంలోని సముద్రాన్ని శోధించాలనుకుంటే అది చిత్ సరస్సు- Z అని గుర్తించబడిన పాయింట్. కంపనాలు అక్కడ ఉంటాయి మరియు ప్రకృతి వాటిని నియంత్రిస్తుంది. దీనికి ఆజ్ఞా చక్రంతో సంబంధం లేదు. ఆజ్ఞాచక్రానికి వేరే ప్రయోజనం ఉంది. ఇది మానవ జీవి యొక్క వినియోగానికి శక్తిని మాత్రమే పంపిణీ చేస్తుంది, అయితే చిత్ సరస్సు ఆలోచన శక్తిలో మాత్రమే పనిచేస్తుంది. విభిన్న మనస్తత్వాల వ్యక్తులలో వివిధ రంగులు కనిపిస్తాయి. కొద్దిగా పైకి లేచిన సాధారణ మానవునిలో బూడిద రంగు చిత్తసరస్సు యొక్క మధ్యస్థ రంగు. పరిపూర్ణ మానవుని విషయంలో చిత్తసరస్సు యొక్క రంగు చివరికి రూబీ రంగులోకి మారుతుంది. ఈ రూబీ రంగును డాక్టర్ కె.సి.వరదాచారి తిరుపతిలో తన పరిశీలనల ద్వారా కనుగొన్నారు మరియు ఇది పూర్తిగా సరైనది. ఇప్పుడు ఇక్కడ (గురువు) ప్రశిక్షకుని యొక్క కర్తవ్యం ఏమిటి? అతను దాని పెరుగుదల మరియు పతనం అదృశ్యమయ్యే విధంగా మరియు మితమైన స్థితి ప్రబలంగా ఉండేలా దానిని క్రమబద్ధీకరించడానికి ప్రయత్నించాలి. వాటిని సరిచేస్తే అది గుండె దిగువ భాగానికి పంపిణీ చేసే శక్తి కొంత దైవ(దివ్య) వాసననుకలిగి ఉంటుంది. ఇది ప్రాపంచిక వ్యవహారాలలో బాగా పని చేస్తుంది కానీ దైవత్వంతో ఛార్జ్ (నింపబడుతుంది) చేయబడుతుంది. చిత్తసరస్సుకు సంబంధించి పై పద్ధతిని ప్రయత్నించే ముందు, దానిని వీలైనంత వరకు పూర్తిగా నిర్మలీకరణము (శుభ్రం) చేయాలి. వాస్తవానికి, నిర్మలీకరణమునకు కొంత సమయం పడుతుంది మరియు బిందువును తక్షణమే నిర్మలీకరణము(శుభ్రం) చేయడం అంత సులభం

కాదు. ప్రతిశిక్షకునకు ప్రిసెప్టర్‌కు ఏదైనా ఇబ్బంది అనిపిస్తే, అతను మొదట చిత్రంలో చూపిన పాదం యొక్క కుడి బొటనవేలు నిర్మలీకరణము(శుభ్రం) చేసి, తరువాత చిత్తసరస్సు నిర్మలీకరణ చెయ్యాలి.

సమస్యలైతే ఎన్నో ఉంటాయి కాని వివిధ బిందువులు వెళ్ళి మార్గములోనె రకరకాలైన ఆటంకాలను ప్రిసెప్టరు సకల్పమును ఉపయోగించి తీసి వేయవచ్చు. కుడికాలు బొటనవేలు ముందు భాగం నేరుగా చిత్తసరస్సుతో సంబంధం కలిగి ఉంటుంది మరియు బొటనవేలు మొత్తం శుభ్రం చేస్తే, ఎటువంటి హాని ఉండదు.

అజ్ఞాచక్రము పై ధ్యానము ఎలా చేయాలో ఇక్కడ ప్రస్తావించడం చాలా సరియైనది అని నా అభిప్రాయము ఇది క్రశిక్షకులకు ఎంతో ఉపయోగకరమైనది అభ్యాసులకు దీనితో ఎటువంటి సంబంధము లెదు ఎందుకంటే మనం హృదయాన్ని ధ్యానకేంద్రముగా తీసుకొన్నాం కాబట్టి. అభ్యాసకులు దానిని ఏ విధంగానూ చేపట్టడానికి అనుమతించబడరు. ప్రజలు సాధారణంగా అజ్ఞాచక్రము యొక్క పై పొరలపై ధ్యానం చేస్తారు, ఇది మినుకుమినుకుమనే ఉంటుంది ఎందుకంటే ఇది వివిధ పనుల కోసం మానవ శరీరానికి శక్తిని పంపిణీ చేస్తుంది. పంపిణీ యొక్క ఈ పని కారణంగా కంపనాల రూపంలో కొంత కార్యాచరణ ఉంది. అందువలన అజ్ఞాచక్రపు నిమ్న/దిగువ భాగము పైధ్యానము చేయుట సరియైన పద్దతి. ఇక్కడ కొంత కాంతి కనిపిస్తుంది కాబట్టి ప్రజలు సాధారణంగా దాని ధ్యానాన్ని చేపట్టడానికి శోదించబడతారు. ఇది వారికి ఆడుకోవడానికి ఒక విధమైన బొమ్మగా మారుతుంది, లేకుంటే వాస్తవికత యొక్క రంగులేనిది బూడిద రంగులో ఉంటుంది కాంతి నుండి బూడిద రంగులోకి వెళ్తాము. నేను కాంతి మరియు చీకటి మధ్య ఆలోచన కోసం బూడిద రంగును ట్విలైట్ (మధ్యస్తంగా ఉన్న రంగులాగా)లాగా వ్యక్తీకరిస్తాను.(చీకటికి వెలుగుకు మధ్యనున్న రంగును నేను బూడిదరంగుతో ఆర్ధమయ్యందుకు పోల్చిచెప్పవలసి వస్తోంది) బూడిద రంగు యొక్క ఖచ్చితమైన ఛాయను వివరించడానికి నేను ఈ పదాలను కనుగొనలేదు. నేను దానిని బూడిద రంగు (గ్రే) లెస్ బూడిద రంగు (గ్రే) అని పిలిస్తే అది బహుశా ఆలోచనను తెలియజేస్తుంది (దానిని బూడిద రహిత బూడిద

వర్ణముగా చెప్పుట సరియెనదేమో!). గ్రంధాలు కూడా దీనిని సూచించే పరంగా మాత్రమే వర్ణించాయి, అక్కడ కాంతి లేదా చీకటి లేదు అని నారదీయ సూక్తం చెబుతుంది.

చిత్తసరస్సు ప్రకంపనలు చాలా తక్కువగా ఉన్నప్పుడు మరియు మధ్య ప్రాంతపు ప్రకంపనల మాదిరిగానే కొంత మందగించినప్పుడు, సహజత్వం యొక్క స్థితి ఉంటుంది మరియు వాటిని సహజ ప్రకంపనలు అని పిలుస్తారు. నిజంగా వాటిని చెడగొట్టింది మనమే. ఈ ప్రక్రియ పూర్తయితే, ఆలోచనలు తగ్గించబడతాయి మరియు అవసరమైనప్పుడు మాత్రమే పెరుగుతాయి.

హృదయా మండలంలో ఎడమ ప్రాంతం ఇప్పటికీ అన్వేషించబడలేదు, ఇది ప్రాపంచిక పని కోసం మాత్రమే. అక్కడ ఏమి ఉందో తెలుసుకోవడానికి నేను ప్రయత్నించాను, తద్వారా మనం ఆ శక్తిని మనిషి యొక్క ఆధ్యాత్మిక ప్రయోజనం కోసం కూడా ఉపయోగించుకోవచ్చు, కానీ మానవ శరీరంలోని వివిధ అవయవాలకు సంబంధించి అసంఖ్యాకమైన ప్రాంతాలు ఉన్నాయని కనుగొన్నాను. ఈ ప్రాంతాలను కలిగి ఉన్న శక్తి యొక్క స్వభావాన్ని వివరించడం చాలా కష్టం కాకుండా అసాధ్యం. మనం ఆ విధమైన పదజాలాన్ని ఎలా అభివృద్ధి చేసుకుంటే వాటి గురించి మనం కొంత చెప్పగలం. ఇది గుండె యొక్క కుడి వైపుకు ఎదురుగా ఉన్న చీకటి ప్రాంతం. మానవ అవయవాలలో స్వచ్ఛత మరియు దైవిక ప్రకాశాన్ని తీసుకురావడానికి వాటి ప్రభావం పని చేసేలా ఆ ప్రాంతాలు ఆధ్యాత్మికత యొక్క రంగును ఎలా తీసుకోవాలో నేను ఇప్పటికీ ప్రయత్నిస్తున్నాను. ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని అందించడానికి వాటిని తీసుకురావచ్చని నేను నిశ్చయించుకున్నప్పుడు, నేను రెండవ భాగము శిక్షణా పద్ధతిలో ఈ భాగానికి అనుబంధాన్ని వ్రాస్తాను.

DEVAVANI దేవవాణి

అవతార సిద్ధాంతంలో నాకు నమ్మకం వుంది. వారిలో శ్రీరామచంద్ర ప్రభువు ఒకరు. తన పరిపాలనా కాలంలో ఆయన అపారసహాయకారిగా వున్నారు. కానీ శ్రీ కృష్ణ భగవానుని ఆగమనంతో శ్రీ రామచంద్రుని పరిపాలన అంతరించింది. ఇప్పుడున్నది శ్రీ కృష్ణభగవానుని

పరిపాలన. ప్రపంచంలోకి తరువాతి అవతారము వచ్చేవరకు యిది కొనసాగుతుంది. ఇది ప్రకృతిలో గోచరమయ్యేవిషయం. మీ అవగాహనకై నేను దీనిని వెలుగులోకి తెచ్చాను.

మనం కేంద్ర బిందువుకు పైకి ఉన్నతంగా వెడుతున్న కొద్దీ శక్తి మరింత తక్కువ అవుతుంది. మనం 'సత్'కు మరింత సన్నిహితంగా వున్నామని యిది సూచిస్తుంది. ఈ అల్ప శక్తి మానవుడి వంతుకు రాగా, కేంద్ర బిందువు వద్ద ఉన్న బలవత్తర శక్తి అవతారముల వంతుకు వచ్చింది. కేంద్ర బిందువు వద్దనున్న స్థితిలో అవతారములు పూర్తిగా నింపబడి వుంటారు. శ్రీ కృష్ణ పరమాత్మ అవతార రూపంలో కేంద్రబిందువుయొక్క మండలంనుండి అవతరించగా, శ్రీ రామచంద్ర ప్రభువు ఆవలిపైపునుండి అవతరించారు. ఈ కారణంగానే ఆయనలో మానవ సారూప్యత ఎక్కువగా వుంది. మానవుని గమనం ఎటువంటి ఆదర్శ జీవితాన్ని కలిగివుండడానికి ప్రయత్నించాలో ఆయన మనకు చూపారు..

అవతారలకు గుర్తింపు లేదని కొందరి అభిప్రాయం. వారికి గుర్తింపు లేకపోతే, వారికి కేటాయించిన పనిని పూర్తి చేయడానికి వారు కృషి చేసి ఉండలేరు కనుక నేను వారితో ఏకీభవించను. వారి పని కోసం వారు ఒక భౌతిక శరీరం అవసరం, అది అభివృద్ధి అని అంగీకరిస్తుంది, కాబట్టి వారికి 'గుర్తింపు' అనేది కూడా అవసరం.

ఇతర జీవాలన్నింటివలెనే, మానవుడు కూడ సృష్టిలో ఒక భాగంగా మూలశక్తి ప్రభావానికి లోనై వున్నాడు. అవతారములు కూడ అంతే. సామాన్య మానవుడికి, అవతారమునకు తేడా ఏమిటంటే మానవుడు అనేకమైన కోశములచే ఆవరింపబడి వుండగా, అవతారము చాలా వాటిని లేకుండా వుంటాడు. దివ్యత్వము వారి గ్రహణ శక్తిలో వుంటుంది, మానవునికి అది లేకుండా వుంటుంది. ఆ విధంగా మానవునికి, అవతారములకు మూలము ఒక్కటే అయినప్పటికీ అవతారము దివ్యత్వముతో ఎక్కువ సన్నిహిత సంబంధాన్ని కలిగివుంటాడు. అవతారమునకు కావలసినదంతా శాశ్వత భాండారమునుండే వస్తుంది. తన కార్యనిర్వహణలో నడిపించడానికి ఆయనకు దివ్యాదేశాలు వస్తాయి. అవే దివ్యప్రేరణలు గాను,

దేవవాణిగాను సామాన్యంగా తెలియబడుతాయి. మానవునకు కూడ దివ్యాదేశాలను పొందడం సాధ్యమే. కానీ అతడు అటువంటి ఉన్నత స్థితిని పొందినప్పుడు మాత్రమే అది జరుగుతుంది.

అవతారములు చేతనను కలిగి ఉంటాయి. కావున మనస్సు ఉండడం వారికి కూడ అవసరం అయ్యింది. కానీ వారి మనస్సు ఎక్కువ నిర్మలత్వాన్ని, ఎక్కువ సమత్వాన్ని కలిగివుంటుంది. వారి పనులు కచ్చితంగా దైవేచ్ఛకు అనుగుణంగా వుంటాయి. అవతారములు మనస్సును కలిగి వుండరని భావించడం తప్పు. అవతారములు ఒక నిర్దిష్టమైన ఉద్దేశంతో అవతరిస్తారు. తమకు అప్పగించబడిన పనిని నెరవేర్చడానికి అవసరమైన శక్తి అంతా వారికి అనుగ్రహించబడుతుంది. వేరు మాటలలో చెప్పాలంటే అదే వారిని ఈ ప్రపంచంలోకి తీసుకొని వచ్చిన సంస్కారంగా పనిచేస్తుంది. వారి పని పూర్తి అయిన తరువాత ఆ శక్తి ఉపసంహరించబడుతుంది. అవతారములు భోగానికి సంబంధించిన సిద్ధాంతాన్ని గురించి నీవు అడిగిన ప్రశ్నకు సమాధానంగా యిది సరిపోతుంది.

ప్రస్తుతం పనిచేయుచున్న వర్తమాన యుగపురుషుని గురించి నేను పరిశీలించినంత వరకు ఆయన కేంద్ర బిందువునకు అతీతమైన మండలంనుండి అవతరించారని నేను చెప్పగలను. అందువలన ఆయన అత్యున్నత శక్తులు కలిగియున్నారు. మన బాహ్య దృష్టికి అవి తక్కువగా కనపడవచ్చు. భూమిపై యింతవరకు వచ్చిన ఏ అవతారానికి కూడ మూలమువద్దన ఉన్న శక్తి అనుగ్రహించబడలేదు. దైవానుగ్రహంవలన ప్రకృతిని పరిశీలించి నేను తెలుసుకొన్న దాని ఆధారంగా నేను దీనిని వెల్లడిస్తున్నాను. ఆ విషయాలను నిజంగా తెలిసినవాడు ఆ దైవమే.

DEVOTEE భక్తుడు

తన ప్రియమైన వ్యక్తిని ఎప్పుడూ చూడని వ్యక్తి ఉన్నాడు. ప్రియతమా యొక్క మధురమైన మర్యాదలు మరియు అందం గురించి వినగానే అతను తీవ్రమైన ప్రేమలో పడ్డాడు. ప్రియమైనవారి గురించి ఇంత మాత్రమే తెలుసు; గ్రహణశక్తితో కూడా కొలవలేని దూరంలో ఆమె ఉందని. ఒక్క ఆశ మాత్రమే మిగిలి ఉంది, ఆమెను చూసే ఆనందం విధిగా ఉంటుంది. మరియు

అతను (ప్రేమికుడు) తన జ్ఞాపకశక్తిలో విరామం లేకుండా ఉంటాడు, ఈ స్థితిలో ప్రేమ బంధాలను కలిగి ఉంటాడు. అతని ప్రియమైన వ్యక్తి అతనికి చాలా దూరంగా ఉన్నాడు. మరియు అతి సామీప్యంలో అతని స్మరణ మాత్రమే అతనికి అందుబాటులో ఉంది. ఈ నిరాడంబరమైన తన పరిస్థితి అలాంటిది, ఇది ఒక భక్తుడి స్థితి.

భక్తుడు తన స్వంత శక్తి ప్రవాహము ద్వారా తనను తాను గురువుకు తెలియజేసుకుంటాడు. ఇప్పుడు భక్తి ప్రభావంతో గురువు దగ్గర ఉన్నది ఈ రెండింటి మధ్య ఏర్పాటైన అనుసంధాన లింక్ మాధ్యమం ద్వారా సేవకుని వైపు ప్రవహించడం ప్రారంభమవుతుంది. క్రమంగా మాస్టర్ యొక్క ప్రతిదీ సెర్ఫ్‌లోకి ప్రవహించడం ప్రారంభమవుతుంది. ప్రారంభంలో భక్తుడు (సేవకుడు) తన స్వంత జ్ఞానాన్ని మాత్రమే యజమానికి తెలియజేసాడు. తదనంతరం భక్తి ప్రభావంతో గురువు అతనితో సన్నిహితంగా మెలగడం ప్రారంభించాడు, అది అతనిలో నిజమైన సహవాసం యొక్క ఆలోచన వ్యాపించే వరకు అభివృద్ధి చెందుతూనే ఉంది. దైవిక ద్యోతకాలు మరియు ప్రకృతి ఆజ్ఞలు అతనిపైకి దిగడం ప్రారంభిస్తాయి మరియు మొదటి దశ దీక్ష అమలులోకి వస్తుంది. ఇప్పుడు అది ఒక రహస్యం; నాలుక ముడిపడి ఉంది. సాధారణంగా; భక్తి మనల్ని బానిసలుగా చేస్తుందని ప్రజలు అనుకుంటారు, కానీ ఇక్కడ ఇన్వెర్టెండో నియమం మళ్లీ వస్తుంది.

పిచ్చుక పడితే దైవ సంకల్పం లేకుండా ఆకు వణుకదని భక్తితో చెబుతూ వస్తున్నాం. మరియు అది కూడా వాస్తవం. కానీ భగవంతుడు కూడా తన భక్తుని ఇష్టం లేకుండా కదలడు అని నేను చెబితే, సాధువుల జ్ఞానులు నా గురించి ఏమనుకుంటారో నాకు తెలియదు. కానీ ఇది సందేహాస్పదమైన వాస్తవం మరియు వాస్తవికతను బహిర్గతం చేయడానికి ఒక వాస్తవాన్ని ప్రకటించాలి. నేను నా గురువుగారి పాదాల వద్ద సాధన ప్రారంభించినప్పటి నుండి, నేను అతనిని నా సర్వస్వంగా తీసుకున్నానని మరియు నా ఈ భావన ఎప్పటికీ కొనసాగాలని నేను చెప్పగలను, ఆయనే నాకు విముక్తిని కలిగించాడు, కాబట్టి నేను అతుక్కొని ఉన్నాను. అందరూ.

వాస్తవ ప్రేమ, భక్తి భావములకు అత్యంత దూరము. ఏ మేలు కోరియో, ప్రాపంచిక లాభము కోరియో కాక కేవలము ప్రేమ కొరకే ఆతనిని ప్రేమించువాడే నిజమైన భక్తుడు.అతడు ఎల్లప్పుడు భగవంతుని యిచ్చకు సంపూర్ణ విధేయుడై యుండును. మంచిగాని, చెడుగాని, సంతోషకరము గాని, అసౌఖ్యము గాని తనకేది వచ్చిన దానితో సంపూర్ణముగా సంతృప్తుడై యుండును. సంతోషముగాని, విచారముగాని అతనికి అర్థరహితమే.ప్రతి ఒకటియు అతనికి తన ప్రేమమూర్తి యొక్క వరము. అట్టి సంపూర్ణసమర్పణ, నిస్సందేహ వైఖరియే మహోన్నత భక్తి స్వరూపము

టెలిగ్రఫీ యందలి సూత్రము అందరకునూ తెలియును. ఒక చివర విద్యుచ్ఛక్తితో సంబంధముగల్గియున్నచో అచటి వార్త వెంటనే రెండవ చివరకు చేరును. తన స్వశక్తియను విద్యుత్ప్రవాహముతో స్వవిషయమును ప్రభువునకు నివేదించుకొను భక్తుని స్థితియు నిట్టిదే. భక్తి ఫలితముగా వారిరువురి మధ్య ఏర్పడిన సంబంధము ద్వారా ప్రభువునందున్నది సేవకునిలోనికి ప్రవహించనారంభించును. క్రమక్రమముగా ప్రభువు యొక్క సర్వస్వమును సేవకునిలో ప్రవహించును. మొదట భక్తుడు (సేవకుడు) ప్రభువుతో తన ఉనికిని తెలియజేసుకొనును. కాని క్రమేపీ భక్తియొక్క ప్రభావముచే ప్రభువే చేరువకానారంభించును. అలా కొనసాగి వృద్ధి అవుతూ సందేశములు పంపవలెనను ఆలోచన కూడా ఆయనలో మెదలనారంభించును. ఎప్పుడైతే సందేశములు మొదలగునో సాన్నిహిత్యానికి దారితీయును. దివ్య సందేశములు మరియు ప్రకృతి ఆదేశములు అతనికి అందడం ప్రారంభించును. దీక్షయొక్క ప్రాథమిక దశ ఆరంభమగును. ఇక ముందు.... అంతా అద్భుతమే! అవాక్కయైపోతాము. భక్తి మనలను బంధించినదని ప్రజలందురు. కాని ఇచట వివర్త సిద్ధాంతము మరల వచ్చును. ఎవరైనను ఈ తత్వమును గ్రహించిన వారు పూర్ణత్వమును పొందినవారగుదురు. మానవుని ఊహాశక్తి యింతవరకూ పోలేదు. అందుచే ఇప్పటికిని ఈ రహస్యము దుర్భేద్యమైనది.

DEVOTION భక్తి

అభ్యసికి ముఖ్యమైనది ఏది? భక్తి'. నిరంతర స్మరణ భక్తిని దగ్గరకు తెస్తుంది మరియు భక్తి ములన్ని పొందే విత్తనం.

భక్తి సాధనం ద్వారా త్వరలో ప్రియమైనవారితో అనుబంధం ఏర్పడుతుంది. ప్రియమైనవారి ఆలోచన ఉంది ఇది మనిషి లోతైన స్పృహలోకి వెళ్ళడానికి సహాయపడుతుంది.

మానవ శ్రేష్ఠత యొక్క పరిపూర్ణత భక్తుడు ఎల్లప్పుడూ భక్తి పరిధిలో ఉండటంలోనే ఉంటుంది. భక్తి ద్వారా మనకు మరియు గురువుకు మధ్య ఒక సంబంధాన్ని ఏర్పరుచుకుంటాము, అది మనం ముందుకు సాగడానికి మార్గంగా ఉపయోగపడుతుంది.

భక్తి మన మార్గాన్ని సజావుగా చేస్తుంది మరియు దైవిక ప్రవాహాన్ని మన హృదయంలోకి ప్రవహించేలా చేస్తుంది. ఇది మన మార్గం నుండి మురికిని ,చెత్తను తొలగిస్తుంది మరియు మార్గం వెంట మన కవాతును సులభతరం చేస్తుంది. చెత్త అనేది నిజంగా మన మనస్సులలో కలతలను మరియు ఆందోళనలను సృష్టించే విరుద్ధమైన ఆలోచనల ప్రభావం.

స్థిరమైన స్మరణ, వాస్తవానికి, ధ్యాన సాధన యొక్క సహజ అభివృద్ధి మరియు అభ్యాసం ధ్యానం లేదా స్థిరమైన స్మరణకు అంకితమైనప్పుడు అది సామర్థ్యాన్ని పొందుతుంది. అది తర్వాత పొడి అభ్యాసంగా నిలిచిపోతుంది మరియు తియ్యని శోషక నిశ్చితార్థం అవుతుంది.

భక్తి మరియు ప్రేమ, వాస్తవానికి, చాలా తేలికగా ఉంటాయి మరియు ఒకేసారి సాధించడం చాలా కష్టం. నిజమైన భక్తిలో ఆప్యాయత లేదు మరియు జ్ఞానోదయంతో కలిసి ఉంటుంది. ప్రారంభ దశలలో భక్తుడు తన ప్రేమ వస్తువు పట్ల తన భావాన్ని గ్రహించవచ్చు; కానీ అధిక దశలలో నురుగు మరియు ఉగ్రత అంతిమ దశలో దాని అవగాహనను దాదాపు పూర్తిగా కోల్పోయేంత వరకు మసకబారుతుంది. సర్వోత్కృష్టమైన భక్తి స్థాయిని సంపూర్ణ స్వీయ-

శరణాగతి అని చెప్పవచ్చు, దాని నుండి సర్వోన్నత గురువు యొక్క దయతో పూర్తిగా లొంగిపోవాలనే అవగాహన పూర్తిగా ఉపసంహరించబడింది.

భక్తి, శరణాగతి మొదలైనవాటిని సహజంగా ఆచరించడంలో సమస్య ఉంది. ఈ ప్రయోజనం కోసం ఒకరు తన జాతికి చెందిన మరొక వ్యక్తిని ఉత్తమంగా ప్రేమించగలరని చెప్పబడింది. కాబట్టి గురువును సర్వోన్నత వ్యక్తిత్వంగా పరిగణిస్తారు. నా విషయానికొస్తే, నా ప్రేమకు గురువు ఒక్కడే. నేను స్వేచ్ఛ లేదా శాంతి లేదా పరిపూర్ణత లేదా మరేదైనా ప్రేమికుడిని కాదు, కానీ ఆయన మరియు ఆయన మాత్రమే. నా గురువు దానికి నిస్సందేహంగా అర్హుడు, ధ్యానం మరియు అంకితభావంతో ఉండవలసిన అత్యంత యోగ్యమైన వ్యక్తి. అతను పూర్తిగా అహంకార భావాలు, కోరికలు మరియు ప్రాపంచిక చిక్కుల నుండి పూర్తిగా విముక్తి పొందాడు మరియు తన "స్వంత స్వయం" కోసం మాత్రమే అంకితమయ్యాడు. ఈ పదబంధం సాధారణంగా మనిషికి అందించబడని ఉన్నత స్థాయి ఆధ్యాత్మిక స్థితిని సూచిస్తుంది. నేను అతనిని నాకు వీలైనంతగా ప్రేమించటానికి కారణం అదే. నేను అతనిలో పూర్తిగా విలీనం కావడానికి హృదయం మరియు ఆత్మను ప్రయత్నించాను మరియు ఇది నాకు జీవిత సాధన. అసమానమైన మరియు సాటిలేని ఒక గురువు నాకు లభించినందున ఇది జరిగింది. దాని నుండి సాధించిన ఫలితాల కోసం నేను వ్యక్తీకరించడానికి పదాలు లేవు. అతను అనంతమైన దయగల మహాసముద్రం, అందులో మనం అందరినీ విలీనం చేయాలి. ఇది ఆసక్తిగల అన్వేషకులందరికీ అందుబాటులో ఉంటుంది.

నేను ఏమి చేస్తున్నాను ,నేను ఏమి చేస్తున్నాను అనే వాస్తవం గురించి తెలియక సర్వశక్తిమంతుడి తరంగంలో కొట్టుమిట్టాడుతోంది. భక్తి యొక్క అత్యున్నత రకం తన గురించి మరియు ప్రక్రియ గురించి తెలియకపోవడం.

స్మృతి ప్రభావం ద్వారా అభివృద్ధి చెందిన సారూప్య భావన; అతనే మన స్మృతిలో లీనమై ఉన్నట్లు కనిపించడం ప్రారంభమవుతుంది. ఈ భావన శాశ్వతంగా మారిన తర్వాత భక్తికి అతీతమైన స్థితిని పరిచయం చేస్తుంది. ఈ దశలో ప్రేమికుడు స్వయంగా ప్రియమైనవాడు

అవుతాడు మరియు గురువు మరియు శిష్యుడు నిజమైన అర్థంలో పరస్పర సంబంధం కలిగి ఉన్నప్పుడు ఇది తప్పనిసరిగా ఉండాలి. వాస్తవానికి, స్మృతి అనేది ఉనికిలోకి తీసుకురావడానికి సృష్టి సమయంలో అభివృద్ధి చెందిన కంపనానికి దాదాపు సమానంగా ఉంటుంది. ఆ స్మృతి (కంపనం) యొక్క ఆదిమ స్థితిలో తనను తాను విలీనం చేసుకోవడం ప్రతి ఒక్కరి పని కాదు. అరుదైన వ్యక్తిత్వానికి మాత్రమే ఈ సామర్థ్యం ఉంటుంది. అయితే ఇతరులు దీనిని ప్రయత్నించకూడదని దీని అర్థం కాదు.

ఆలోచనలు పవిత్రమైనవైన, మాటలు కూడా పవిత్రము ప్రభావము కలవి యగును.

భక్తి : ఏమి చేయుచున్నది, ఎందుకు చేయుచున్నది. ఏ మాత్రము ఎరుక లేకుండా పరమాత్మ వెల్లువలో తల ముసకలగుట భక్తి (Lashing in the wave of Divine). తన ఎరుక తనకు తెలియకుండుట దాని ప్రయత్నము. ఏ మాత్రము ఎరుక లోనికి రాకుండ ఉండునది, అత్యంత ఉన్నత శ్రేణికి చెందిన భక్తి.

DHARMA SASTRA ధర్మశాస్త్రం

ధర్మశాస్త్రాను సవరణయందు నా హృదయము ఆకర్షింపబడుచున్నది. నాకు కేవలము ధర్మశాస్త్రము పేరు మాత్రమే తెలుసు. అటువంటి స్థితి ఒకటి బీజరూపములో నెలకొనియుండి - మతము యొక్క సర్వ ధర్మములు నీడ రూపములో అందులో ఉండి యీ రకమైన అనుభవమును యిచ్చినందులకు వందలాది ధన్యవాదములు. నీటి ధర్మమునుభూమి లాగివేసినట్లు నీరు భూమిలోనికి యింకిపోయి కేవలము (చెమ్మ) తడి మాత్రమే కనబడునట్లు క్రమక్రమముగా యీ స్థితి హృదయములో స్థిరపడిపోయినది నేను ఎప్పుడైన ధర్మశాస్త్రమునకు విరుద్ధముగా ప్రవర్తించినపుడు నా హృదయము ద్వేషముతో నిండిపోయి దానిని మరల తిరిగి తిరిగి చేయకుండా ఉండుటకు ప్రయత్నించును.

ధర్మ శాస్త్రాన్ని అనుసరించే అంశాలు నా ఆలోచనలో చొప్పించబడ్డాయి మరియు వాటి పరస్పర చర్య ఫలితంగా ధర్మ శాస్త్రాన్ని అనుసరించమని నన్ను బలవంతం చేస్తుంది. ఈ పరిస్థితి

నిరంతరం అనుభూతి చెందుతుంది మరియు ఇప్పుడు కూడా మనస్సు దానిని అనుసరించాలని కోరుకుంటుంది. కానీ ధర్మశాస్త్రం పేరు తప్ప నాకు ఏమీ తెలియదు.

DHRUVA/DHRUVADHIPATI ధ్రువ/ ధ్రువాధిపతి

అధికారులు ఎవరై ఉండవచ్చు? వారు దేవుళ్ళు, దేవతలు అని అనుకోవచ్చు. కాని నిశ్చయంగా వారు కాదు. వాస్తవానికి యంత్రంలోని వివిధ భాగాల వలే దేవుళ్ళు, దేవతలు ప్రకృతి యొక్క వివిధ శక్తులు. దేని ప్రసక్తి లేకుండ, వారు తమకు నియమించబడిన కార్యాన్ని యధా విధిగా నిర్వహిస్తూ ఉంటారు. వారికి దానిని మించి ఒక్క అంగుళం కూడ పోవుటకు సామర్థ్యం చాలదు. మూలంలో ఉన్న అసలు అధికారి "మనిషి". ప్రకృతి యంత్రాంగాన్ని సరిగ క్రమబద్ధం కావించి, దాని భాగాలు సక్రమంగా పనిచేయునట్లు చేసే బాధ్యత అతడిదే. ఇది కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు, కాని అది నిస్సందేహంగ యదార్థం.

ఈ స్థానముపై సర్వాధికారము సంపాదించిన పిదప మానవుడు సహజముగానే తనలో పదార్థ విజ్ఞానమునకు సంబంధించిన జ్ఞానమును ఆంతరంగికముగా పొందును. దీనిని అతడు తగు మాత్రపు సాధన, అనుభవములను పొందిన మీదట తన యిచ్చ వచ్చిన రీతిని ఉపయోగించుకొనవచ్చును. కాని, ఆధ్యాత్మికతకు చెందినంత వరకు ఈ సిద్ధులు అతనికి పనికిరావు. సమర్థవంతమైన శిక్షణా విధానమునందు అభ్యాసి బాహ్యమైన శక్తులగూర్చి ఎరుగనిస్థితిలో వుంచబడి, గురువునుండి ప్రసారితమైన శక్తి సహాయపడుచుండగా స్వచ్ఛమైన ఆధ్యాత్మికతత్వము తప్ప తదితరము అతనిని ఆకర్షించ కుండునట్లు చేయబడును. అప్పుడాతడు తనకప్పగించిన చిన్నచిన్న దైవకార్యము లొనరించుటకు తగియుండును. ఈ దశయందు ఆతని కార్యరంగము ఒక చిన్న ప్రదేశము. ఉదాహరణమునకు, ఒక పట్టణము గాని, ఒక జిల్లా గాని, అటుగాక కొంత పెద్ద విభాగముగాని కావచ్చును. అతని పని ఎట్టిదనిన అతని యాజమాన్యము క్రిందనున్న ప్రదేశమంతటనూ సంపూర్ణ ప్రకృతి ధర్మానుసారముగా ప్రతిదానిని చక్కదిద్దుటే. అతని పరిధిలో లోపములున్నచోట అతడు పూరించును. అవాంఛితములున్న వాటిని తొలగించును. అతడు ఋషియని పిలువబడును. అతని పదవి 'వసువు' అనబడును.

ధ్రువుని స్థానము దీనికంటే ఉన్నతమైనది. అతడు బ్రహ్మాండ మండలముపై యాజమాన్యము వహించును. అతడు మునుల వర్గమునకు చెందును. అతని కార్యరంగము చాల విస్తృతమైనది.అతడు వసువులపైనెల్ల అధికారము వహించును. అతని కర్తవ్యమేమన అంతరంగముననున్న వాతావరణమును అవాంఛనీయ భావముల నుండియు, ఆలోచనల నుండియు పరిశుద్ధము కావించుట. దైనందిన కార్యక్రమమునకు అతడు తాత్కాలికముగా తనకప్పగింపబడిన పెక్కితర కార్యములు కూడ నిర్వహింపవలసియుండును. శరీర నిర్మాణమునగల హృదయనికట స్థానము (Hylem shadow) లోనున్న ప్రదేశమును సంపూర్ణముగా ప్రకాశింపజేసి ఈ స్థితిని పొందనగును.

దీనికి పైన ధ్రువాధిపతి స్థానము కలదు. అతడు ధ్రువుల కార్యకలాపములను పర్యవేక్షించును. ఈ స్థితి నాభిస్థానముపై యాజమాన్యము గడించిన మీదట సాధింపనగును. ఇతని కార్యరంగము ప్రపంచమునకంతకు వ్యాపించును. కాని పనిమాత్రము ధ్రువుని పనిని పోలినది. వాతావరణమును పరిశుద్ధపరచుటకు సంబంధించిన దైనందిన కార్యక్రమమునకు తోడు ఇతడును అప్పుడప్పుడు సంభవించెడి హఠాత్సంఘటనలను, సంభవములను గమనించవలెను. ఈ దైవీయ కార్యకర్తలు మహాశక్తి సంపన్నులై గొప్ప పరిణతి చెందిన ఆత్మలు, వారు తనను భావము అణుమాత్రమును లేకుండ ప్రకృతి యొక్క యిచ్ఛానుసారముగా పనిచేయుదురు. వారి పనులు యాంత్రికముగా జరిగిపోవును. ఏ విషయమునందును వారికి వ్యక్తిగత స్వేచ్ఛకాని, నిర్ణయాధికారము కాని లేదు. ప్రకృతికి అత్యంతావశ్యకమైనట్టి ప్రత్యేక పరిస్థితులందే ధ్రువాధిపతి కంటె ఉన్నతమైన పరిషద్ పదవి ఒసగబడును. ఇతడు పైన పేర్కొనిన వివిధ కార్యకర్తల కార్యకలాపములన్నియు క్రమబద్ధము చేయుచు, మార్గదర్శకత్వము నెరపి ముఖ్యమైన పనులను తాను నిర్వర్తించుచు, వివిధ కార్యములను వారికి నిర్దేశించుచుండును. గొప్ప సాహసకృత్యముతో కూడిన కార్యములు, యుద్ధముల వంటి అన్ని ముఖ్య విషయములందును విధివిధాయకసమ ఫలితముల సమకూర్చుటకై అతని యిచ్ఛా శక్తి పనిచేయును. నిర్మాణాత్మక, వినాశాత్మక ప్రకృతి ప్రణాళిక లన్నియు అతడే

నిర్వహించును. అతని కార్యరంగ మీ ప్రపంచమునకు మాత్రమే పరిమితమైనది. మానవుడు సహస్ర దళ కమలము యొక్క కేంద్ర బిందువుపై యాజమాన్యము గడించిన మీదట ఈ స్థితి సంపాదించనగును.

మహాపరిషద్ పదవి పదవులలో కెల్ల ఉన్నతము. అది చిట్టచివరి దైవీయ పదవి. చాల అరుదుగా పొందదగినది. ప్రకృతి అత్యంతావశ్యకముగా పరిణామము చెందవలసి యున్నపుడుగాని, ప్రపంచమును పరిశుద్ధము కావింపవలసి వచ్చినపుడుగాని ఈ పదవి ఒసగబడును. ఈ పదవినందిన అతడు అత్యంతోన్నత శక్తి సంపన్నత అనుభవించును. ఇది తల వెనుక ప్రాంతమున కుడివైపు నుంచి నేను "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" లో తెలిపిన విధముగా ప్రారంభమగుచున్నది. రాజయోగమున పొందదగు అద్భుతమైన సిద్ధులు అట్టివి. శ్రద్ధగల ప్రతియొక్కడును సరియైన మార్గము ననుసరించి, సరియైన గురువు నాశ్రయించినచో వీటిని పొందనగును.

DAIRYదినచర్య నమోదు

మా గురువుగారికి నా స్థితి గురించి ఉత్తరములు వ్రాయుచుండెడి వాడిని. కాని వాటి నకలులను భద్రము చేయలేదు. ఆయన వారి శిష్యులను వారి అధ్యాత్మిక స్థితులను దినచర్య పట్టికలో వ్రాయమని ఆజ్ఞాపించినప్పుడు నేను వాని నకలులను భద్రపరచుట ప్రారంభించితిని, ఇప్పుడివి ఒక దాని తరువాత ఒకటి తెలుపబడును.

ఆధ్యాత్మిక దినచర్యయొక్క ముఖ్యోద్దేశము అభ్యాసి తన ఆధ్యాత్మిక స్థితి యందు అవధాన చిత్తుడైయుండుటయే. ఎందువల ననగా అతను ఆ స్థితి ని గురించిన అనుభవమును వ్రాయ వలసియుండును. కావున అభ్యాసి తన స్థితి యందు అవధానము కలిగియుండి నట్లయున అతని అనుభవశక్తి వృద్ధి చెందును. ఎందువలన అనగా అతని అవధానమును ఒకచోట కేంద్రీకృతము చేయును గావున కేంద్రీకరణము లేక ఏకాగ్రత దివ్య జ్ఞానోదయమునకు దైవ సాధనము.

నా దినచర్య నమోదు చేసే సమయంలో నేను గమనించిన ఒక ఆశ్చర్యకరమైన దృగ్విషయం ఏమిటంటే, వ్రాసేటప్పుడు, నా పరిస్థితి మందకొడిగా మరియు నిష్క్రియాత్మకంగా మారుతుంది మరియు కొంత అంతర్గత పరిస్థితి తెరపైకి వచ్చి దాని ప్రభావాన్ని చూపుతుంది. ఇది మనిషి వైన్ తీసుకోలేదు, కానీ దానిని మాత్రమే కరిగించిందనే భావనను కలిగిస్తుంది.

DIFFICULTY ఇబ్బంది, అసౌఖ్యం

నాకు ఇంకొక ఇబ్బంది ఉంది నా సమయం చాలావరకు మీ అందరితో ఆక్రమించబడి ఉంటుంది, దీని కారణంగా సాధారణ స్వభావాల యొక్క దైవిక పనికి కేటాయించడానికి నాకు తగినంత సమయం లేదు. అయితే నన్ను ఇలా అనవసరంగా ఆక్రమించుకునే వారు ఎవరు? నిజమైన అర్థంలో దైవం పట్ల కనీస తృష్ణ లేని వారు ఎక్కువగా ఉంటారు. వారు సరైన అర్థంలో 'సమర్పించగలిగితే', నా సమయం చాలా వరకు ఆదా అవుతుంది. నిస్సందేహంగా, వారు దానిని కలిగి ఉండాలని కోరుకుంటారు, కానీ వారు ప్రేమ మరియు భక్తితో తమను తాము అంకితం చేయకూడదనుకుంటున్నారు, అయినప్పటికీ నా వంతుగా నేను దీనిని నియమించినట్లు భావిస్తున్నాను కాబట్టి నేను దీనిని కనీసం పట్టించుకోను. నా సేవలన్నింటికీ వారు నాపై జాలి చూపితే, ఇతర వ్యవహారాలకు నన్ను కేటాయించడానికి నా సమయాన్ని కొంత ఆదా చేసుకునే అవకాశం నాకు ఉంటుంది.

మీకు డబ్బు కొరత ఉన్నప్పుడు మీరు ఆందోళన చెందుతున్నారని మీరు నాకు వ్రాసారు. ఇది ఎటువంటి సందేహం లేకుండా సమస్యాత్మకమైనది, కానీ దానిలో రెండు అంశాలు ఉన్నాయి; ఒకటి మనిషి ఉద్రేకానికి లోనైనప్పుడు అయోమయానికి గురైనప్పుడు మరియు మరొకటి అతను స్థిరంగా సమర్పణ స్ఫూర్తితో కూర్చున్నప్పుడు. కష్టాన్ని అధిగమించడానికి ఇద్దరూ తమ ప్రయత్నాలన్నీ చేస్తారు, కానీ ఇప్పటికీ కొంత తేడా ఉంది. ఒక జబ్బుపడిన వ్యక్తి తన ఇద్దరు సేవకులు హాజరైన ఉదాహరణను తీసుకుందాం. వారు అతనిని చూసుకుంటారు, సరైన సమయంలో ఆహారం మరియు మందులను అందిస్తారు మరియు అతని అన్ని సౌకర్యాలను చూస్తారు. కానీ వారిలో ఒకరు అతని తీవ్రమైన అనారోగ్యంతో చాలా ముందుగానే

కలత చెందారు, మరొకరు చాలా స్థిరంగా ఉన్నాడు. స్థిరమైన మరియు స్థిరమైన మనస్సు ఉన్న వ్యక్తి మరొకరి కంటే రోగికి మరింత సహాయకారిగా ఉంటాడు మరియు మెరుగైన సేవను అందిస్తాడు, అయినప్పటికీ ఇద్దరూ ప్రేమతో నిండిన హృదయంతో అతనికి నిజాయితీగా సేవ చేస్తున్నారు. కాబట్టి మీ ఇంటి కష్టాల విషయంలో ఇది మీతో ఉండాలి, మీరు ప్రశాంతంగా మరియు స్థిరంగా ఉన్నప్పుడు పరిష్కారాన్ని మరింత మెరుగ్గా పొందవచ్చు. భగవంతుని చిత్తానికి లొంగి కర్తవ్య భావంతో మనం ఎప్పుడూ మన పనిని కొనసాగించాలి. ఇది మీకు నిజ జీవితంలోని అమృతం యొక్క రుచిని ఇస్తుంది.

DIGEST జీర్ణించు

ఒక సాధారణ నియమంగా ఆధ్యాత్మిక ప్రయాణం ఒకదాని తర్వాత ఒకటి జరిగే దశల ద్వారా పూర్తి చేయబడుతుంది. ప్రతి దశలో పురోగతి కోసం ఎల్లప్పుడూ ప్రాంతన్ని కనుగొంటారు.

చెట్టు యొక్క ఆకులను లెక్కించే పద్దతి అది ఫలించే పండ్ల రుచిని కలిగి ఉండటానికి మీకు ఎప్పటికీ సాధ్యం కాదు. మీరు ఆకును విశ్లేషించాలనుకుంటే, అది భరించే పండ్లను విశ్లేషించడం మంచిది. ఆధునిక విశ్లేషణ సాధనాలు దీనిని ప్రయోగశాలలో పరీక్షించడం మరియు దాని ప్రభావాన్ని అనుభవించడానికి దానిని తిని జీర్ణం చేయడం పురాతన మార్గం. కాబట్టి, మీరు అగస్త్య ముని వంటి సముద్రాన్ని త్రాగే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. మీరు చిన్న వాగుల నుండి నీటిని తాగుతూ ఉంటే, సముద్రాన్ని మొత్తం మింగడానికి లేదా దాని ఒడ్డుకు చేరుకోవడానికి సమయం మరియు వయస్సును పొందడం ఎప్పటికీ సాధ్యం కాదు.

ప్రగతి పథంలో అభ్యాసిని పైకి తీసుకొనిపోవుటకు తగని తొందర కూడదు. ఈ విషయంలో నా గురువర్యులు కూడ ముందు జాగ్రత్తను తీసుకొనే వారు. బహుశః నా విషయంలో ఆయన ఎన్నడు ఆ విధంగా చేసి ఉండరు. అయినప్పటికి ఆయన యీ భౌతిక ప్రపంచం నుండి వెళ్లిపోయిన ప్రత్యేక సందర్భంలో తన శిష్యులకు ఎంతో ధారపోసారు. ఇంత సుదీర్ఘకాలం వరకు కూడ వారు దానిని జీర్ణించుకోలేక పోయారు. ఆయన కృపానుగ్రహం వలన నా అంతర దృష్టి

తెరువబడినప్పుడు నేను దీనిని కనుగొన్నాను. ఫలితంగ యితరులెవ్వరికి కూడ దానిని జీర్ణించుకునే సామర్థ్యము లేకపోవడం వలన అదంతా కూడా నాలోనే మిళితం అయింది.

DIPLOMACY దౌత్యం

దౌత్యం మరియు వ్యూహాల యుగం ఇప్పుడు వేగంగా గడిచిపోతోంది. ఈ శతాబ్ది చివరినాటికి ఒక గొప్ప మార్పు జరగాలి. ప్రతి ఒక్కరూ జరగబోయే దానిని సంతోషంగా స్వాగతించడానికి సిద్ధంగా ఉండాలి మరియు అతని సంక్షేమానికి హామీ ఇవ్వగల మరియు ప్రోత్సహించబడే ఆధ్యాత్మికత మార్గంలోకి రావాలి. ప్రజలు ఈ గొప్ప తత్వాన్ని గ్రహించవచ్చు లేదా ప్రారంభంలో కాదు, కానీ తగిన సమయంలో వారు ఖచ్చితంగా గ్రహించడం ప్రారంభిస్తారు.

ఆధ్యాత్మికతను ఆధారంగా లేకుండా భూమిపైన ఏ దేశము మనజాలదని త్వరలోనే ప్రపంచం గ్రహిస్తుంది. రాజకీయ చతురత, కపటోపాయాల యుగం యిప్పుడు అతి వేగంగా గడిచి పోతోంది. ఈ శతాబ్దాంతంలోగా గుర్తింపదగిన మార్పులు తప్పక రానున్నాయి. ఏది జరుగవలసిందని విధి నిర్ణయించిందో దానిని ఆనందంగా ఆహ్వానించుటకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలి. అందరు ఆధ్యాత్మిక మార్గానికి రావలసివుంది. దానివలన మాత్రమే వారికి శ్రేయస్సు నిశ్చయంగా కలుగుతుంది. నాకీ విషయంలో సేవ చేయడానికి ప్రజలు అవకాశం కలిగించడంలేదు. అయినప్పటికి వారికి కూడా తెలియకుండానే నేను వారికి ఎల్లప్పుడూ కొంతవరకు సేవ చేస్తూనే ఉన్నాను.

DISCIPLES శిష్యులు

మహర్షులు శిష్యులను 'మన్మతులు', 'గురుమతులు' అని రెండు ముఖ్యవర్గములుగా విభజించిరి. తొలివర్గమునకు చెందినవారు ప్రాపంచిక దుఃఖములనుండి విడుదల, సంపదలవంటి ఏదో ఒక ప్రాపంచిక లాభము దృష్టిలో ఉంచుకొని గురువు వద్దకు వచ్చువారు. వారికోరికలు నెరవేరు ఆశ ఉన్నంతవరకే వారానికి విధేయులై యుందురు. ఈ విషయమున నిరాశ చెందినచో వారిక ఉండరు. అట్టి శిష్యుల విషయమున నమ్రతావిధేయతలన్న ప్రశ్నయే

ఉదయించదు. శరణాగతి మాట చెప్పనేల? గురుమతులనబడు శిష్యులు గురువు యొక్క ఆజ్ఞలను అన్ని విషయములందును తలదాల్చి, అన్ని విధముల అతని యిచ్ఛకు విధేయత నమ్రతతో మొదలగును

ఇప్పుడు వివిధ తరగతులకు చెందిన శిష్యులను గురించి చెబుతాను:

1. స్వార్థపరుడు

2. "ఫజ్లి"

3. అఫ్లా

4. భక్తుడు

5. మురాద్తమ

స్వీయ ప్రయోజనాలను పొందగోరువారు స్వార్థపరులైన శిష్యులు. ఒక వ్యక్తి మహాత్ముడు, దైవభక్తుడని తెలిస్తే వెంటనే మహాత్మునితో సంబంధమేర్పచుకుని, ప్రాపంచిక లాభాన్ని పొందాలనే భావంతో అతడి వద్దకు పరుగెడతాడు. ప్రాపంచిక విషయాలతోనే సంబంధం గల అటువంటి వ్యక్తులు ఏపని చేయరు. వారు తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేరుటకు సత్సంగంలో పాల్గొంటారు. పొగడ్తలతో కావలసిన విషయాలను నెరవేర్చుకుంటారు. ఆ పని అయిపోయిన తరువాత మెల్లగా జారుకుంటారు. వారి పని నెరవేరక పోయినప్పటికి కూడ, వెనుతిరుగుతారు. ప్రేమానుబంధాలతో వారికి ఏమాత్రం పని లేదు.

"ఫజ్లి" తరగతికి చెందినవారు అప్పుడప్పుడు ధ్యానానికి కూర్చుంటారు. అది కూడ ఆనందపూరిత వాతావరణంలో ఉత్సాహమనస్కులై ఉన్నప్పుడు మాత్రమే. వారికి ఎటువంటి హృదయానుబంధం లేదు. అఫ్లా తరగతికిచెందిన వారిలో ఉన్నతమైన ఆరాధనకు సంబంధించిన సంస్కారాలు ఉంటాయి. వారు ఆరాధనను చేయాలని, దానిని కొనసాగించాలని కోరుకుంటారు. వారిలో కొందరు పురోగమించి, భక్తుని స్థాయికి చేరుకోవచ్చు. కాని కొందరు

ప్రపథమం నుండి భక్తుడి స్థితిలోనే ప్రారంభిస్తారు. గురువును ఎంతో గాఢంగా ప్రేమించువాడే భక్తుడు. అతడు సదా తన గురువుతో ఆంతరంగిక సంబంధాన్ని కలిగి ఉంటాడు. ఇటువంటి మనుష్యులు శిష్యుడికి ఉండవలసిన లక్షణాలన్నిటిని కలిగి ఉంటారు. భక్తులలో ఒకరో, యిద్దరో, అరుదుగా “మురాద్” స్థితిని పొందుతారు. గురువు యొక్క ప్రేమకు లక్ష్యవస్తువు అయిన వాడే మురాద్. వేరుమాటలలో చెప్పాలంటే, గురువు దృష్టి సదా అతడిపైనే కేంద్రీకృతమై ఉంటుంది. అతడిని ప్రేమించబడిన వ్యక్తిగా పేర్కొనవచ్చు కూడు. అటువంటి వ్యక్తులు అరుదుగా కనబడుతారు. ఈరోజుల్లో "మురాద్ కనబడడం మిక్కిలి అపురూపం. అదేవిధంగా గురువులు కూడ అరుదు. ఈ రోజుల్లో దేహానికి ఎన్ని రంధ్రాలున్నాయో అంత మంది "మురీద్” లను చూపగలం కాని "మురాద్" లు మాత్రం చాల అరుదు అని పూజ్య లాలాజీగారు ఒక ఉత్తరంలో నాకు వ్రాసారు.

DISCIPLINE క్రమశిక్షణ

శరణాగతికి క్రమశిక్షణ తొలిమెట్టు. మొదట మానసిక క్రమశిక్షణను అవలంబించడం సాధ్యం కానట్లయితే కనీసం శారీరక క్రమశిక్షణనైనా ప్రారంభంలో పాటించాలి. తరువాత గురువు సామర్థ్యం మనస్సుపై బాగా స్థిరపడి, శిష్యుడు కూడా నిజమైన సత్ తత్వాన్ని అన్వేషించేవాడైనట్లయితే మానసిక విధేయత దానంతట అదే వృద్ధి చెందడం ప్రారంభిస్తుంది. అతడు నిచ్చెన మొదటి మెట్టుపై కాలు పెట్టినప్పుడు, ఆ తరువాతి మెట్టు దానంతటదే అతడి దృష్టిలోకి వస్తుంది. ఆ విధంగా సాధనను చేపట్టినప్పుడు భక్తి ప్రేమలు అవంతటవే వృద్ధి చెందనారంభిస్తాయి. అది కూడ ముఖ్యంగా గురువు యొక్క యోగ్యతపై సాధకుడికి విశ్వాసం ఏర్పడినప్పుడే.

మనస్సులో ఉంచుకోవలసిన తరువాతి ముఖ్య విషయము నైతిక క్రమశిక్షణ, దీనిని గురించి ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించవలసి ఉంది. తనకు గాని, తన సంస్థకు గాని చెడ్డపేరు తెచ్చే పనిని ఎన్నడు చేయరాదు. అతడి జీవన విధానము, ఇతరులతో వ్యవహరించే తీరు ప్రేమ, కరుణ భావములతో ఉత్తేజితమై నిరాడంబరంగాను, నిగర్వంగాను, మర్యాద పూర్వకంగాను

ఉండాలి. ఇది అతడికి గూడ శాంతి, సంతృప్తులకు కారకమవుతుంది. సమస్త ప్రాపంచిక బాధ్యతలను, కర్తవ్యాలను సక్రమంగా నిర్వహిస్తూనే నిరంతర దైవిక చింతనలో లీనమై పవిత్రము, నిరాడంబరము అయిన జీవితాన్ని సాగించాలి.

ఈమధ్య నాకు వచ్చిన అనారోగ్య సందర్భంగా సంభవించిన ఒక సంఘటన మీకు తెలియజేస్తాను. నేను చిత్తభ్రమ స్థితిలో (Delirium) ఉన్నప్పుడు ఒక అభ్యాసికి అమోఘమైన శక్తితో ప్రాణాహుతి ప్రసారం కచ్చితంగా అతని అంతరంగ స్థితిని గమనిస్తూ చేసి, కొన్ని నిముషాల వ్యవధిలోనే అతడు యాభైయెనిమిది బిందువులు అధిగమించేటట్లు చేసినాను. సంస్థలోని ఇతర సోదరీ సోదరులకు కూడ నేను ప్రాణాహుతి ప్రసారము చేస్తూనే ఉండినాను. కొందరు అభ్యాసీలడిగిన ప్రశ్నలకు కూడ సమాధానమిచ్చినాను.

నాకు స్వస్థత చేకూరిన తర్వాత అవి వారికి చాల సంతృప్తికరంగా ఉండినవని వారు నాతో అన్నారు. ఇది పెద్ద కష్టమైన విషయమేమీ కాదు. నీ అంతరంగ చేతనను అది క్రమశిక్షణకు లోబడేటట్లుగా శుద్ధిపరచు, నీకు కావలసింది అక్కడే లభిస్తుంది. అదే విధంగా నిరాటంకంగా సాగిపోతున్న మన సంస్థ కార్యకలాపాలను గమనిస్తే మన విధానముయొక్క విశిష్టత ఎంత సార్థకమైనదో, అమోఘమైనదో తెలుసుకొనవచ్చును.

"విధానము:

వ్యక్తి తనలో తాను సాధ్యమైనంత మేరకు చొచ్చుకొని పోవాలి. వ్యక్తి తన స్వీయ లోపాలను గుర్తించాలి. మరియు వీటిని ఒకటొకటిగా తీసి వేయాలి. ఎక్కడే క్కడ కష్టము ఎదురవుతుందో అచట, గురుదేవులు, సహాయం ఆర్థింప బడాలి.

DISCRETION విచక్షణ

సమర్పణ యొక్క ప్రారంభ దశలలో, మేము విచక్షణ హక్కును కలిగి ఉన్నాము మరియు కాబట్టి, మంచి లేదా చెడు అయినా మన అన్ని చర్యలకు బాధ్యత వహిస్తాము.

వివేచనాధికారము మనకుండుటవలన మంచిగాని, చెడుగాని మన చేతలకు మనమే బాధ్యులము. ఉన్నతదశకు చెందిన శరణాగతియందు అట్టి వివేచనాశక్తి దాదాపు నశించి, అభ్యాసి ప్రతిపనియు గురువు యొక్క యిచ్ఛగా తలచి చేయును. ఇది సరి అవునా? కాదా ? అను ప్రశ్న అతని మనస్సున ఉదయించదు. ఎందుకనగా తన గురువు యిచ్ఛానుసారము, తాను సరియైనదే చేయుచున్నాడని, సరియైనది తప్ప చేయడని యనుట సంపూర్ణముగా సత్యము.

DISCRIMINATION (A)

"ఆయన్ని అనగా దైవాన్ని భక్తికి లక్ష్యంగానూ తనను తాను భక్తునిగానూ తలచుట మానవ మర్యాద! ప్రజలు ఇది మరచిపోయి దైవం తమ అవసరాలు తీర్చాలను కొంటారు, పరికరంగా తలంచి. ఇదే ఉదాహరణ దేవుళ్ళు, మార్గదర్శకుల విషయంలోనూ సరిపోతుంది. నేను నీకు ఇప్పటికే ఇది చెప్పి ఉన్నాను. ప్రజలు నా ఫోటోలు పూలతో పూజించడం దండలతో అలంకరించడం ప్రారంభించడం అది గుమస్తా తన గురువుగారి చెక్క పాదుకలు పూజించడం ఉదాహరణగా తీసుకోవచ్చు. ఈ ఉదాహరణలు బానిస పశు పూజా వర్గము కిందకు వస్తాయి. నిజానికి అలాంటి విషయాల్లో ఎవరికి ఛాయ లేక గుర్తు తీసుకున్నారో వారికే అంటిపెట్టుకోరు. సత్-తత్వము కనుమరుగవుతుంది. కాలక్రమేణా స్థూల వస్తువులను పూజించడమే సర్వ సామాన్యము అయిపోతుంది. గురుదేవులను భక్తుని అనుసంధించే ప్రవాహమును గ్రహించుటకు ప్రయత్నించాలి మరియు అవగాహన చేసుకోవాలి. అది వివేక సామర్థ్యం. ఇది భౌతికతకు సారము. ఇది విచక్షణకు సూక్ష్మ రూపం గా నిర్వహించ బడుతుంది. ప్రతిదీ దీనికి దిగువస్థాయినే ఉంటుంది.

DISCRIMINATIVE INTELLIGENCE వివక్షత తెలివితేటలు

కొందరు భయాన్ని, కొందరు ప్రేమను వ్యక్తపరుస్తున్నారు. ప్రేమ, భయాలు రెండూ ఒకే కేంద్రమునుండి వచ్చినవి. మన లౌకికమైన విషయాలలో పడితే అవి భయాన్ని కలుగజేస్తాయి. కానీ దివ్యత్వమువైపు మన దృష్టి మరలినప్పుడు దైవత్వమే గోచరిస్తుంది. ఈ రెండూ అత్యంత

అతిశయమైనవి ఎందుకంటే యివి ఒకే కేంద్రానికి చెందినవి. కాని మనం తెలివిగా మంచి దానిని తీసుకొని చెడును వదలివేయాలి. ఇది అంతా మన మంచి కొరకే.

దివ్యత్వమును గురించి యింతవరకు మనము కనీసము ఆలోచించనైనా లేదు. ఎందువలననగా దానికి తగిన వాతావరణము మనము సృష్టించుకొనలేదు. ఇది విచారించదగిన విషయము.

మనము చీకటినుండి వెలుగులోనికి పోవుటకు బదులుగా అంధకారములోనికే పోవుచున్నాము. పైగా పనిచేసినందున గర్వపడతాము. ఫలితంగా సత్ తత్వము నుండి దూరమవుతాము. దైవత్వంతో సంబంధంలేని వ్యక్తులు సృష్టించిన ప్రస్తుత వాతావరణానికి లోనైన మనం విచక్షణాశక్తిని కోల్పోయినాము. కాబట్టి, ఎవరైనా పై విషయాలు మన దృష్టికి తెచ్చినా మనము వాటిని పట్టించుకోము. మానవాళి ఉన్నత స్థితికి చేరాలనుకుంటే - మానవాళి తప్పక ఉన్నత స్థితికి చేరుతుంది కాల వైపరీత్యాలవల్లగాని లేదా అనుభవం వల్లగాని పరిస్థితులు మార్పు చెందవలసి వుంది, కొంత కాలం పట్టినా అది జరిగి తీరుతుంది

అభ్యాసి స్థూలత్వమును తననుండి తొలగించడానికి బదులు, దానిని మరింత వృద్ధి చేసే పద్ధతుల, సాధనల నుండి దూరంగా ఉండడం ముఖ్యావసరం. సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న తప్పుడు విధానాలకు మనము ఎన్నడు కట్టుబడి ఉండిపోరాదు. అవి ఆశించే ఫలితాలను యిస్తున్నట్లు కనబడదు. వాటికి బదులు సూక్ష్మత్వము వైపు మన పురోగమనానికి దోహదం చేసే వాటిని మాత్రమే మనం అవలంబించాలి.

మంచి చెడుల మధ్య వివక్ష చూపగలగాలి. వివక్ష చూపకపోవడం తక్కువ స్థాయి మనిషి లక్షణం.

అందుకు ఈ విషయంలో సహాయపడే అంశాలను వాటితో పాటు ఆధ్యాత్మిక పథంలో మన పురోభివృద్ధిని అడ్డగించే యితర విషయాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి.

సాధారణ జీవితంలో నిమ్న ప్రవృత్తుల వలన కలిగే భారము నుండి విముక్తి కలుగగా వచ్చే స్థితి." ఎప్పుడూ "అథో-ఆత్మ ప్రక్షాళన కావించబడుతుందో" (Tazkia e-Nafsa) అప్పుడు విచక్షణాపూర్వక బుద్ధి యొక్క అభ్యాస సామర్థ్యము ఉత్తేజ మవుతుంది. సామాన్యంగా హృదయం లేక అథో-ఆత్మ అనవసరంగా ప్రాపంచిక విషయాలలో మునిగి ఉంటుంది. ఆలోచనలకు మూలము రెండు కనుబొమల మధ్య పాలభాగము పైన - దానిని సాంకేతికపరంగా త్రికుటి లేక 2 దళాల పద్మము లేక ఆజ్ఞ చక్రము లేక దృఢ నిశ్చయ బిందువు అని కూడా పిలవబడుతున్నది.

DISEASE రోగాలు

మా ప్రసార ప్రక్రియ ద్వారా వ్యాధులు ఎప్పుడూ అభ్యాస శరీరంలోకి ప్రవేశించవని నిశ్చయించుకోండి. మరోవైపు, శుద్ధీకరణ ప్రక్రియ ప్రభావంతో కొన్ని వ్యాధులు బయట పడతాయని తరచుగా అనుభవంలోకి వచ్చింది.

రోగాలు లేకుంటే మొదట్లో ఉన్న ఆరోగ్యం ఎవరికీ గుర్తుండేదని మరోసారి చెబుతున్నాను. రోగి మాత్రమే ఆరోగ్యానికి సంబంధించి విలువ ఇవ్వగలడు. దీని నుండి విముక్తి పొందడం ద్వారా ఆరోగ్య లక్షణాలు సృష్టించబడతాయి.

నొప్పులు మరియు బాధలు వ్యాధి యొక్క లక్షణాలు మాత్రమే అని మనం మరచిపోతాము, కానీ వ్యాధి మరెక్కడా ఉంటుంది.

సృష్టి ఏర్పడింది. చైతన్యం ప్రవేశించిన వెంటనే మన పరిస్థితి బలహీనుడైన రోగి కోలుకోవడానికి బలవర్ధక ఔషధాన్ని సేవిస్తే ఏ విధంగా ఉంటుందో ఆ విధంగా ఉంది. దాని ఫలితంగా అతడు మరింత విషయలోలుడైనాడు. ఆ విషయలోలత్వ కారణంగా అతడు మరల బాధ ననుభవిస్తూ మరణ శయ్యపై ఉన్నాడు. అతడికిచ్చిన బలవర్ధక ఔషధంలో తప్పేమిలేదు. కాని లోపమంతా దానిని అనుచితంగా దుర్వినియోగం చేయడంలోనే ఉంది. బాధ ఏ రూపాన్ని దాల్చిందంటే ఔషధం యొక్క అవసరం తీవ్రమైనదిగా గుర్తించడం ప్రారంభించినాడు. రోగమే

కనుక లేనట్లయితే మొదట్లో ఉన్న ఆరోగ్యస్థితిని ఎవ్వరు గుర్తించుకోరని నేను మళ్ళీ చెప్పవలసి వస్తుంది. రోగి మాత్రమే ఆరోగ్యపు విలువను గుర్తిస్తాడు. దీని నుండి ముక్తిని పొందినప్పుడు మాత్రమే ఆరోగ్య లక్షణాలు ఏర్పడుతాయి.

నొప్పులు మరియు బాధలు వ్యాధి యొక్క లక్షణాలు మాత్రమే కానీ వ్యాధి మరెక్కడా ఉంటుంది.

DISINTERESTEDNESS ఆసక్తి లేకపోవడం

సాధనలో అనాసక్తి కలగడం ప్రేమ, భక్తి లేకపోవడం వలనే నన్ను నీ అభిప్రాయం సరైనది. కాని వారికి ప్రపంచంలో ప్రేమించడానికి అనేకమైనవి ఉండగా దైవాన్ని ప్రేమించేటట్లు వారిని ఏ విధంగ ప్రోత్సహించగలం అనేదే సమస్య. బహుశః ఏదో ఆకర్షణ ద్వారా వారు రావచ్చు, కాని కొంతకాలం తరువాత మరల దానిని వదిలేస్తారు. వారి హృదయాలను వశపరుచుకొని, యీ మార్గానికే వారు కటుబడి ఉండేటట్లు చేయడానికి యిక్కడ ఎటువంటి ఆకర్షణ, వినోదము, ఆనందము లేదు. ఏమైనప్పటికీ వారి బాధ్యతనంతా నాపైనే వేసుకొని సమస్త బంధములనుండి బంధములనుండి వారికి విముక్తి కలిగించడమే నాకున్న మార్గాంతరం! కాని అది కూడ నాకు మించిన పని అవుతుంది. ఉన్నతంగా పురోగమించిన నా సహాధ్యాయులను కొందరిని నాకు సహాయం చేయమన్నట్లయితే, వారు కూడ నావలెనే మితిమీరిన భారాన్ని మోయవలసి వస్తుంది. అందువలన ప్రతి ఒక్కరు తనవంతు కర్తవ్యాన్ని గుర్తించి, దానికే చిత్తశుద్ధితో అంటిపెట్టుకొని ఉండడం అవసరం.

DISORDER రుగ్మత.

ప్రజలు తమ సొంత రుగ్మతను చూసినప్పటికీ, వారు ఇప్పటికీ సమతుల్యత లేని (దిండుపై) పధతి (అవలంభీస్తతారు) అనుసరిస్తతారు.

ఒక ఇల్లు ఉంది, దానిలో అన్ని వస్తువులు చెల్లాచెదురుగా ఉన్నాయి, మరొకటి దానిలోని ప్రతిదీ సరైన క్రమంలో అమర్చబడి ఉంటుంది. సహజంగా మొదటిది చెదిరిన స్థితిలో ఉందని మరియు రెండోది కలవరపడకుండా నియంత్రించబడుతుందని చెప్పబడుతుంది. ఈ

మానవ అంతర్గత స్థితి కూడా మనం నివసించే ఇల్లు కూడా అలాగే ఉంటుంది. దానిలో అనేక వస్తువులు ఉంచబడ్డాయి. అవి, వ్యవస్థ పని చేస్తున్న వివిధ కార్యల చర్యల ఫలితాల రూపంలో ఉంటాయి. వాటి స్వంత ధోరణి ప్రకారం స్వతంత్రంగా పని చేయడానికి వాటిని వదులుకుంటే, వాటి చర్యలు ఎక్కువగా క్రమబద్ధీకరించబడవు మరియు కలవరపరుస్తాయి. అందువల్ల, వాటిని అదుపులో ఉంచడానికి వారికి బలమైన నైపుణ్యం అవసరం, ఇది సాధారణంగా చాలా సందర్భాలలో కోరుతూనే ఉంటుంది. చాలా సందర్భాలలో ఈ విషయంలో మాత్రమే మనము గందరగోళంలో ఉన్న ఇంటి చిత్రాన్ని ప్రదర్శిస్తాము. ఇది సాధారణం.

పుట్టిన ప్రతి వ్యక్తి క్షోభకు, అలజడికి లోనైవున్నాడు. అతడు పుట్టిన మరుక్షణంనుండే పరస్పర వైరుధ్యాలు ఎదురవ్వడమే దానికి కారణం. అనుచితంగా వాటికే అంటి పెట్టుకున్న వ్యక్తి వాటి బంధాలలో గట్టిగా చిక్కుకుని వుండడం కనపడుతుంది. దాన్నుండి బయటకు రావలసిందని అడుగుతే వృక్షాన్ని పట్టుకొని వృక్షమే తనను వదులుట లేదని మొరపెట్టుకునే వ్యక్తి వలె విలపిస్తాడు. జనులు యితరులు మరణించడం చూస్తున్నప్పటికీ, తాము కూడ త్వరలోనే మరణాన్ని రుచి చూడవలసి వస్తుందని ఎన్నడు తలవనైనా తలవరు. ప్రపంచంలోని వింతల్లో కెల్ల వింతైన విషయమని యుధిష్ఠురుడు యక్షుడు వేసిన ప్రశ్నకు చాల యుక్తంగా సమాధానం యిస్తాడు. జనులు తమ సంక్షోభ స్థితిని చూస్తూ కూడ, యింకా నిలకడ లేని యీ స్థితిని ఆధారం చేసికొని పడుకోవడమే వింతని నేనా ప్రశ్నకు సమాధానం యిచ్చి వుండేవాడిని. అదే నాకు అన్నింటికన్న వింతైన విషయం.

DISSOLUTION రద్దు

మీరు చెప్పిన అన్ని పరిస్థితులు కృతజ్ఞతకు అర్హమైనవి. ఇది శూన్యం కరిగిపోయే వరం, ఆ తరువాత దేవుడు కోరుకుంటే, ఆ మహోన్నత మందిరం నుండి శాశ్వతత్వం యొక్క ఆనందం ప్రసాదించబడుతుంది. కరిగిపోయే స్థితిలో ఉన్న ఆ స్థాయి మరియు స్థితికి అనుగుణంగా (శాశ్వతత్వం) అంతిమమైనస్థితి ప్రసాదించబడుతుంది.

DISTURBANCE ఆటంకం, కల్లోలము

మనసు చెదిరిపోవడం అనేది తరచుగా ఒకరి స్వంత హృదయం యొక్క నిరంకుశత్వం , చింతించే స్వభావం కారణంగా ఉంటుంది. ఒక అలవాటు, ఒకసారి ఏర్పడి, సంకల్ప శక్తి ద్వారా బలపడితే, దానిని అధిగమించడం సాధారణంగా కష్టం. కొన్నిసార్లు అది మనిషిని క్రమంగా అధోగతి స్థాయికి నెట్టివేస్తుంది.

మన మనస్సు సామరస్య స్థితికి వస్తే, పరిస్థితులు , వాతావరణాలు దానిపై ఎటువంటి ప్రభావాన్ని చూపవు మరియు లోపల ఎటువంటి కలవరం ఉండదు. అన్ని పరిస్థితులలోనూ శాంతి , ప్రశాంతత పరిస్థితి ఉంటుండి. కోరికలు, ఉత్సాహం వాటి తీవ్రతను కోల్పోతాయి, ఆనందం దుఃఖం దృష్టి నుండి అదృశ్యమవుతాయి.

DIVERSION OFTHOUGHT ఆలోచన యొక్క భ్రమణం

ఆలోచన మళ్లింపు అనేది సామాన్యుడి సామర్థ్యానికి మించినది కాబట్టి, అతను పతనం యొక్క అన్ని అవకాశాలను దాటి అత్యున్నత స్థాయిలో స్థిరపడిన గొప్ప వ్యక్తిత్వానికి తనను తాను జోడించుకోవాలి. ఆలోచన యొక్క అధోముఖ ధోరణి, ఒక వ్యక్తి స్థూల రూపాన్ని పొందుతూ దిగువ సమతలానికి దిగినట్లు సూచిస్తుంది. అటువంటప్పుడు, అతను విశ్వాసం మరియు భక్తితో తన తోటి జీవులలో ఒకరితో తనను తాను కలుపుకోవడం చాలా అవసరం, తద్వారా అతని ప్రభావంతో అతని అధోముఖ ధోరణి సరిదిద్దబడుతుంది.

ఇది అతనికి అన్ని అపసవ్య ఆలోచనల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అతను పరస్పరం అనుసంధానించబడిన వ్యవస్థ/నిర్మాణంను ఛేదించే ప్రయత్నాలకు అనుకూలంగా ఉండే అలవాట్లను కూడా పెంపొందించుకోవాలి. ఉదాహరణకు, చెవులు గంభీరమైన చర్చలకు మాత్రమే హాజరవ్వాలి, కన్ను పవిత్రమైనది మరియు మంచిది మాత్రమే ఉండాలి; హృదయం సద్గుణమైన దాని వైపు మాత్రమే మొగ్గు చూపాలి. అతను తర్వాత ఉంటే అతనికి

స్వయంచాలకంగా జ్ఞానానికి వచ్చే ఇలాంటివి అనేకం ఉండవచ్చు. ఇది కాకుండా అతను నెట్‌ను బద్దలు కొట్టడానికి తన స్వంత చిత్తశుద్ధితో కూడా ప్రయత్నించాలి. ప్రతి దశలో ఈ ప్రయోజనం కోసం అభ్యాసాలు మరియు ధ్యానాలు ఉన్నాయి కానీ ప్రతిచోటా బలమైన సంకల్పం మరియు విశ్వాసం అవసరం.

మనస్సును వెనుకకు మరల్చుట సామాన్య మానవుని శక్తికి మించిన పని. అందుచేనతడు అత్యున్నతమగు ఆధ్యాత్మిక స్థితిలోనుండి పతనభయము లేని మహాపురుషునియండ జేరవలెను. అట్లు చేరి భక్తిశ్రద్ధలతో ఆయనను సేవించి ఆయన సాన్నిధ్య ప్రభావముచే అధోముఖగాములగు తన మనఃప్రవృత్తులను ఊర్ధ్వ ముఖముగా మరల్చుకొనవచ్చును. దైవానుగ్రహముచే గలుగు ఇట్టి మహాపురుష సాన్నిధ్యము అతని చిత్త వైకల్యమును మాన్పగలదు. ఇది అతనికి అన్ని అపసవ్య ఆలోచనల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

నీ వ్యక్తిగత మనస్సును ఊర్ధ్వంగా అంటే దైవం వైపుకు మళ్లించానని నేను నీకు వెల్లడిస్తున్నాను. ఇదే యీ విధానంలో సామాన్యంగ అనుసరించే పద్ధతి. బహుశః హఠాత్తుగ దాని ప్రతిబింబం కొంచెం నీకు అనుభవానికి రావచ్చు. లేదా నీవు ధ్యాన సమయంలో కాని, ఇతర సమయాలలో కాని దాని కోసం చూసినప్పుడు అది అనుభవానికి రావచ్చు. నేను నీకోసం ఏమి ఏర్పాటు చేస్తున్నానో ఆ దైవానికి మాత్రమే తెలుసు. మరొకసారి నీవు నావద్దకు వచ్చినప్పుడు నాతో నీకు గల సంబంధం మరింత గాఢంగాను, బలీయంగాను చేయడానికి వీలుగా నీలో తగినంత ప్రగతిని చూసేటట్లు దైవం అనుగ్రహించుగాక! దివ్యకృప మూల భాండారంతో నీకు మరింత సన్నిహిత సంబంధాన్ని చేకూర్చడానికి కూడ నిన్ను సిద్ధం చేస్తున్నాను.

DIVERSITY వైవిధ్యం

సృష్టి జరగాలని దివ్య సంకల్పం తనంతట అదే బహిర్గతం కావడం ఆరంభమయ్యింది. ఏకత్వానికి వ్యతిరేకమైన భిన్నత్వం యొక్క సంకల్పం చైతన్యవంతమై ప్రాముఖ్యాన్ని పొందడం

ప్రారంభించింది. క్రియాశీలత ఉద్భవించింది. రెండూ కలిసి శక్తిని అధికం చేసాయి. అప్పుడు చర్య మొదలయింది.

వైవిధ్యమే జీవితం. వైవిధ్యమే లేకుంటే జీవితానికి అర్థం ఏమిటి? అది ఏవిధంగా సంభవించింది? మూలమున ఉన్న అసలు వస్తువును మరుగున పడవేసేటంత మేరకు మనం మన ఆలోచనలని ఘనీభవింపజేసాము అన్నదే దానికి సమాధానం అవుతుంది. మిరుమిట్లు గొలిపే సౌందర్యాకర్షణ మాత్రమే దృష్టిలో ఉంది. దానితో పరవశం చెందేటంతగా మనం దాని మోహంలో పడ్డాము. మత్తెక్కిన కైపులో నీవు బొంగరం వలె తిరుగుతూ, ఆనందాతిశయంతో గంతులు వేసావు. నీ స్వీయ నిర్మాణంలో ఎటువంటి పాత్రను వహించాలో దయయుంచి యిప్పుడు నిర్ణయించు. దానికి నీవు మాత్రమే ప్రత్యేకంగ బాధ్యుడవు.

DIVINE COMMAND దైవ ఆజ్ఞ

ఆధ్యాత్మికత అనేది మూల నిక్షిప్తస్థానం నుండి ప్రవహించే శక్తికి సంబంధించిన శాస్త్రం. ఇది సృష్టించగల శక్తినీ, వినాశనం చేయగల శక్తిని గ్రంథుల రూపంలో కలిగి ఉంది. భారతదేశంలోని ఋషులు మానవజాతిని సంస్కరించడానికి సృజనాత్మక శక్తిని ఉపయోగించారు. వినాశనం చేయగల శక్తి కూడా ఎంత విస్తారంగా ఉంటుందంటే, అణుబాంబు శక్తి సహితం దీనిముందు దిగదుడుపే. భగవంతుని ఆదేశాల ప్రకారం యోగి తన సంకల్పశక్తికి అనుగుణంగా వీటిని ఉపయోగిస్తాడు. ప్రస్తుతం కూడా ఈ శక్తిని వినియోగించుకుని కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు.

DIVINE CURRENTS దైవ ప్రవాహాలు

ఈ మొట్టమొదటి నియమము సంధ్యోపాసనలను సక్రమముగ నభ్యసించు విధానమునకు సంబంధించినది. నియమమును అనుసరించుటచే కాలక్రమమున మనము చివరకు పొందవలసిన శక్తిని పొందుట ప్రారంభిస్తాము. ఈ సందర్భమున మరియొక ముఖ్య విషయము చెప్పవలెను. దివ్యశక్తి ధార ప్రవహింప మొదలిడినపుడు దాని మధనము వలన

నుద్భవించిన క్రియ ప్రతిక్రియలు (Action and counter action) ఒక విధముగు స్థాల్యస్థితిని సృష్టించెను. దానినుండి ప్రత్యేకరూపము స్థితిగల అణువులు, పరమాణువులు ఏర్పడెను. ఆ నిరంతర ప్రవాహము ఉష్ణమును సృష్టించెను. ఇదియే జీవమునకు మూలమై ఉనికికి (Existence) ప్రేరేపించును. ఆ ఉష్ణము అచటనే యున్నను దాని శక్తి అధోగామియయ్యెను. ఊర్ధ్వముఖము అధోముఖము అను పదముల సార్థక్యమును గ్రహించుట కొంత కష్టమగునేమో! మనము అత్యున్నత స్థితిని గూర్చి ఊహించినచో మన వ్యతిరేకమైన అతి తక్కువ స్థితిని సైతము పరిగణించి యుండును. అత్యుత్తమమును, అత్యున్నతమును అగు స్థితిలోనున్న సత్త్వమునందు మనముద్భవించి యుండుట చే ఆ స్థితితో పోల్చినచో అది దానికి తరువాత స్థితి, సాధారణముగ దానికంటెను తక్కువస్థితి యనవచ్చును. ఈ భావనయే మన మనస్సునకు హెచ్చు, తక్కువ అను అభిప్రాయములను కలిగించును.

సూక్ష్మాణువుల అధోముఖ గమన స్వభావము తగ్గిపోగా వానిలోనికి నిరంతరమూ ఉష్ణమును ప్రవహింపజేసిన ఆ దివ్యశక్తియే వానిని తమ జన్మస్థానమును చేరుటకై వానిని ఊర్ధ్వగాములుగా చేయును. ఆ చలనముచే జనించిన ఉష్ణము వానిని మరింత తేలికగా చేయును. తేలికగానున్న వస్తువెపుడును ఊర్ధ్వముగ లేచు స్వభావము కలిగి వుండును. వేరొక మాటలలో చెప్పాలంటే అది మూలముపైపు పయనించును. ఇట్లు దివ్యశక్తి ప్రవాహ ప్రభావముచే స్పందించెడి ప్రతి వస్తువును దాని మూలస్థానమునకు ఎగురుట నారంభించును. అందుచే మానవునకును ఇదియే ఉన్ముఖత సంక్రమించినది. అందుచే వాని అధోముఖ గమనము నిరోధింపబడినచో వాని హృదయమున మూలమును చేరవలెననెడి ఆకాంక్ష సహజముగనే పునఃప్రవృత్తమగును. మనుజుడు సంధ్య, ఉపాసన పట్ల ఆసక్తుడగుటకిదియే కారణము.

మూలమునుండి క్రిందకు దిగిన ప్రవాహములు దట్టముగను, స్థూలముగను అగును. ఎందువలన? దీనిని వివరించుట మిగుల కష్టమగు విషయము. అత్యున్నతస్థానమునుండి క్రిందికి దూకిన వ్యక్తి మార్గమధ్యముననే ఇంచుమించు సగము మరణించినట్లగును. దీనికి

భూమ్యాకర్షణ శక్తి కారణమందురు. కాని, తాను క్రిందపడుచున్నానను (భావము) ఎఱుకచే జనించిన ఉష్ణశక్తి ప్రాణశక్తిని అధోముఖముగా మరలించును. అందుచే ఆ శక్తి ఆ త్రోపుడువలన వెలుపలికి వచ్చును. అధోముఖ ప్రవాహములకు ఇదియే స్థితి. ఘనత్వము స్థాల్యమును సూచించును. మరియు దానిలో జీవములేదు. దివ్య శక్తి ప్రవాహములు సజీవములుకావు అనుమాట మనకు సామాన్యముగా నచ్చదు. కాని దైవమునుండి ఉద్భవించినను ఖనిజములు, వృక్షములు, జంతువులు మొదలగునవన్నియు జీవముగలవియే యని చెప్పనలవిగాదు. వాని యన్నింటియందును జీవమున్నను అది అతి నిద్రాణస్థితిలో నుండి యుండవచ్చును. దివ్యశక్తి ప్రవాహములు గూడ ఈ రీతిగనే యుండును. కాని మనుష్యుడు గూడ స్వకర్మఫలితమున వానితో సంబంధమేర్పరచుకొని వానిచే బద్దుడగుచున్నాడు.

DIVINE DICTATE దైవ నిర్దేశం

నా యభిప్రాయము ప్రకారము ప్రాచ్య పాశ్చాత్యుల నాగరికత యందలి భేదము స్వల్పము. మనము అంతర్దృష్టి నలవరచు కొనుటకు సాధనముగా అత్యున్నతమైన చైతన్యమును మాత్రమే వినియోగించుచుండగా పాశ్చాత్యులు అట్టి ప్రయోజనమును సాధించుటకు తమ భౌతిక శక్తులను మాత్రమే ప్రయోగించి అట్టి దృష్టిని అలవరచుకొందురు. ఆధ్యాత్మికత కేవలము భారతీయుల సొంత ఆస్తి కాదు. కాని అది అందరియొక్క జన్మహక్కు. ప్రపంచమందలి అన్ని ప్రాంతముల మన సోదరీసోదరులందరును, ఆధ్యాత్మిక ప్రయోజనము కొరకు మనవైపు మాత్రమే ఆశగొని యుండరాదని నా అభిప్రాయము. అ కారణము చేతనే నేను శిష్యులనుగాక గురువులనే తయారు చేయుదును. ఈ ప్రపంచమందలి ప్రతిదేశమును, ఆధ్యాత్మికతయందు తన భాగమును తాను తప్పక పొందితీరవలెననియే నా యభిప్రాయము. ఇప్పుడు ప్రపంచమందంతటను ప్రజానీకము ఆధ్యాత్మికముగ జాగరూకమైయున్నది. సామ్యవాదులు (కమ్యూనిష్టులు) సైతము సమయము వచ్చినప్పుడు విధానమును స్వీకరింతురు. ఆధ్యాత్మికతకు ఆధారభూతమైన దివ్యశాంతికి సన్నిహితముగ దాదాపు మనమెల్లరమును చేరుకొనియున్నాము. ఈ స్థితి యింకను విశ్వవ్యాప్తమైనపుడు అది వారిని,

శాంతికి పిమ్మటయేమి కలదో అంత వరకును కొనిపోగలదు. ఇప్పటికి మనకు శాంతికి పూర్వమేమి కలదో అది మాత్రమే తెలియును. అయితే శాంతికి పిమ్మట యేమి కలదో ఆ సంగతి కొలది మందికి మాత్రమే తెలియును. కార్యము నానాటికి సులభమగుచున్నదని, నా అనుభవము దెలుపుచున్నది. ఏలయన యిది యిపుడు దివ్యాజ్ఞ.

DIVINE DUTY ధర్మ కర్తృత్వము

మన జీవితములో అన్నిటిని మన విధిగా భావించి ఆచరించినచో, అది ఆ మహాప్రభువు నుండి లభించిన పవిత్రమైన ధర్మమగును. మన పనులన్నియు గురుదేవులచే మనకు అప్పగించబడిన దైవవిధిలోని భాగముగా భావించి మనము గురుదేవులకు ఉత్తమంగా చేయగలిగినంత చేయు సేవాభావంతో ఆచరించవలెను. దీనిలో యిమిడియున్న సిద్ధాంతము స్థూలత్వమునుండి మొదలై మనందరము చేరవలసిన అంతిమ స్థితిలో ముగియును.

DIVINE EFFULGENCE దివ్యప్రకాశము

హృదయప్రాంతమును దాటిన తరువాత ప్రథమ మనస్సు (First Mind or Super-Mind of God)లో ప్రవేశింతుము. అక్కడ పొందు అనుభవమును వర్ణించుటకు భాష చాలదు. ఈ బృహత్ ప్రాంతము సూచించు కొన్ని గుర్తులు మాత్రమే కలవు. హృదయప్రాంతములో మనము పొందునది ఊహాతీతమైనది. మనమిప్పుడంతకంటే గొప్పస్థితిని గురించి మాట్లాడుకొందము. హృదయప్రాంతముయొక్క సారమచ్చటనున్నది. ప్రస్తుత ప్రపంచము యొక్క స్వరూపము ఆ ప్రథమ మనస్సువలన ఏర్పడినదే! అచ్చట అంతయు శక్తియే! యుండును. కలయికగా, కాంతిగాని లేదు. హృదయ ప్రాంతపు అసలు స్వరూపములో ప్రశాంతత ప్రాముఖ్యమును వహించునని చెప్పితిమి. ప్రశాంతత ఎట్టిదో ఎవరును ఊహించలేరు. కాని ఏదోవిధముగా దానిని చెప్పవలెనని, హృదయప్రాంతములో వ్యాపించు ప్రశాంతతను క్షాళనము చేసినచో మనోప్రాంతములో గల ప్రశాంత లక్షణమును చూచాయగా తెల్పును. ప్రశాంతతయన్న భావము మాత్రమే అచ్చట నుండును. మరొకవిధముగ చెప్పవలెనన్న ప్రశాంతమునే మరిపించు స్థితి (Forgetful State of Calmness) యచ్చట బలీయముగా

నుండును. మనము పొందవలసినది అది మాత్రమే కాదు. ప్రాంతములో ప్రవేశించినపుడు మన అనుభవశక్తి ఎక్కువగా అభివృద్ధిపొందును. ఇప్పుడెవరికి వారనుభవించుటయే మిగిలి యుండును. అక్కడనుండి సాకారము, ప్రకాశము బహిర్గతమగును. అక్కడ చైతన్యము కలదు. అదృశ్య చలనము సృష్టిసంకల్పముతో కలిసినపుడు శక్తి అధోముఖముగా విజృంభించును. దాని ఫలితమే మన మీ ప్రపంచములో కను అసంఖ్యాకములైన వైవిధ్యములు. అచట వాయువు వీచదు. ఇది భగవంతుని మిక్కిలి శక్తివంతమైన ప్రాంతము. నీకర్థముకావలెనన్న భగవంతుని యంత్రాగారము పని చేయునట్లు చేయు ఒకానొక శక్తి నిలయము (Powerhouse) అని పిలువవచ్చును. చలనరహిత వస్తువులు (అదృశ్య చలనముగా కన్పించుచు) ఎక్కువ శక్తివంతములై కంపనలను ప్రోత్సహించుచు అచ్చట ఉండును. ఈ విషయము అనుభవించవలసినదే కాని వివరించి చెప్పుట చాలా కష్టము. ఎంత తెలియనిదైనను, చైతన్యమచ్చట ఉన్నదన్నపుడు ప్రశాంతత ఎట్లుండగలదని ప్రజలు సందేహింపవచ్చును. అచ్చటి ప్రశాంతత క్షాళన పరచినదై యుండునని, అది తెలియనిదని సృష్టిని గురించిన యభిప్రాయము ఏ విధముగ ఊహాతీతమో, అట్టిదిగానే చెప్పుచున్నాను. అయినను ఇది కొంతవరకు ఉపయోగపడును. శూన్యత్వమని చెప్పబడిన ప్రదేశమునకు మనమింకను చేరలేదు. మనమీ స్థితికి ఎప్పుడు చేరగలము? సమానముగా మారగల్గినప్పుడే అది సాధ్యము. ఈ శూన్యస్థితిని మనమచ్చటి స్థితితో చేరుటకు ప్రథమ మనస్సునుండి మనము శక్తిని పొందుదుము. దేవదూతలు కూడ ఈ స్థితికొరకు తపించెదరు. ఈ స్థితి,స్థితులన్నింటిని అధిగమించిన జీవన్ముక్తులకు మాత్రమే సాధ్యము. దివ్య ప్రకాశము కూడ నింక కొద్దిగా మిగిలియున్నను ఇప్పుడది అదృశ్యమగును. కానీ ఎక్కడ? కొద్ది దూరము పోయిన తరువాత మాత్రమే అది కూడా మాయమగును. అనగా నీవు పొందదగు స్థానమును ప్రవేశించుటకు ఏర్పాట్లు చేసికొనుచున్నావన్నమా దివ్యప్రకాశము యొక్క పరిమితి కొలది మార్గము వరకే వ్యాపించి యుండును. ఆ తరువాత కేవలము ఊహయే మిగిలి యుండును. ముందునకు సాగుము. అది కూడ పోవును. ఇచ్చట భాషకు తావులేదు. మనోప్రాంతము దాటబడినది.

DIVINE EYE దివ్యదృష్టి

మనిషికి రెండు కళ్ళు ఉన్నాయని ప్రతి వ్యక్తికి తెలుసు. కాని శాస్త్రజ్ఞులు మనిషి పాల భాగంలో ఒక గ్రంధి నేత్ర రూపంలో వుందంటారు. దానికి దివ్యదృష్టితో సంబంధం ఉంది. అది మనిషి యొక్క మూడవ నేత్రంగా తెలియబడుతోంది. మానవ దేహాన్ని కోసి పరిశీలించడం ద్వారా సమీకరించిన సమాచారం దానిని గురించి మనకు ఒక సమగ్రమైన అభిప్రాయాన్ని యీయదు. యోగం ద్వారానే దానిని గురించి సరిగా తెలిసికొనగలం.

యోగం ద్వారా యీ దివ్య నేత్రాన్ని గురించిన నా స్వీయ పరిశోధనను, అనుభవాన్ని చదువరుల ముందు పెడుతున్నాను. పీనియల్ నేత్రం (Pineal eye) గా తెలియబడే యీ గ్రంధిలో మూడు రంగులు కనబడుతాయి. ముందు భాగం కాంతివంతంగా ఉండి దాని నిర్మాణం యిసుక రేణువుల వలె ఉంటుంది. ఈ బాహ్య ఉపరితల భాగమే మేధస్సు యొక్క స్థానం. దాని వెనుకన వున్న భాగం అనగా మధ్య భాగం ముదురు ఊదారంగులో ఉంటుంది. అన్నిటి కంటె వెనకాల భాగం ఎరుపు వర్ణంలో ఉంటుంది. ఇదే దివ్య జ్ఞానం యొక్క స్థానం. యోగాభ్యాసంలో కాంతివంతమైన యీబాహ్య ఉపరితల భాగం మొదట తెరచుకుంటుంది. దానిలోకి పూర్తి ప్రవేశాన్ని పొందిన తరువాత మధ్య భాగం తెరచుకోవడం ప్రారంభించి కాంతివంత మౌతుంది. కాని ఆ కాంతిలో ఊదారంగు ఛాయ తప్పని సరిగా ఉంటుంది. చివరిగ ఆఖరి భాగం తెరవబడే సమయం వచ్చినప్పుడు, అది కూడ కాంతివంతమౌతుంది. ఈ స్థితులను అన్నిటిని పొందిన యోగి గొప్ప సమర్థుడైన యోగిగా భావించబడతాడు. ఇంకా ముందుకు పోతే, యీ రెండు వర్ణాలు కూడ పోయి, కేవలం ఒక్క స్థితి మాత్రమే ఉంటుంది. అదే కాంతివంతమైన తేజస్సు. ఈ ప్రదేశము శుక్రగ్రహంతో సంబంధం కలిగివుంటుంది. దానిమీద ఆధీనం పొందిన వాడు శుక్రగ్రహం మీద పూర్తి ఆధిపత్యాన్ని సంపాదిస్తాడు. ఈ గ్రంధికి వెన్నుపాము (సుషుమ్నానాడి)తో ఎటువంటి సంబంధం లేదు. కాని అది హృదయం యొక్క కుడి భాగంతో సంబంధం కలిగి వుంది. ఈ ప్రదేశం పూర్తిగా తెరవబడినప్పుడు, దాని క్రింది చక్రాలన్నీ పరిశుద్ధం కావింపబడినప్పుడు దివ్యజ్ఞానం ఉదయించడం ప్రారంభిస్తుంది. అందువల్లనే యోగంలో యీ ప్రదేశాన్ని జ్ఞాన స్థానమని (Place

of Wisdom) అందురు. ఈ ప్రదేశానికి కొంచెము పైగా మరియొక బిందువు వుంది. అది చైతన్యవంతం అయినప్పుడు, అంతర విషయాల అనుభూతి మిక్కిలి ప్రభావితమవుతుంది. వాతావరణంలో తేలియాడే మంచి ఆలోచనలు, చెడు ఆలోచనలు కూడ అనుభూతిచెందడం కాని, తెలిసికొనడం గాని జరుగుతుందని దీని అర్థం.

ఇతరుల ఆంతరంగిక ఆధ్యాత్మికస్థితిని తెలుసుకొనడంలో ప్రదేశం ఉపయోగపడుతుంది. దీనిరంగు గోధుమ (Brown) వర్ణంలో ఉంటుంది. ఈ ప్రదేశాన్ని చేరిన తరువాత, మన బుద్ధియొక్క కార్యకలాపాలు ఆగిపోయి, ఆధ్యాత్మిక రంగం మొదలవుతుంది. దీనిలో పూర్తి లయం అయినప్పుడు దాని గోధుమవర్ణం కనబడకుండ పోయి ఆ ప్రదేశంకూడ కొంచెము తేజోవంతమౌతుంది. దీని తరువాత గ్రంధికి ఎటువంటి వర్ణం లేదు. కొంచెం బూడిద వర్ణంతో కలిసిన మరింత తెలుపు వర్ణమని లేక వేరు మాటలలో వెలుగు కాదు, చీకటి కాదు అని మనం చెప్పవచ్చు. దీని సహాయంతో భౌతిక ప్రపంచంలో జరిగేముందు బ్రహ్మాండ మండలంలో సూక్ష్మరూపంలో సంభవించే సంఘటనలను గురించి తెలుసుకోవచ్చును. కాని యీస్థితిపై సంపూర్ణ ఆధిపత్యం పొందినప్పుడు మాత్రమే యిది సాధ్యం కాగలదు.

DIVINE FLOW దైవ ప్రవాహం

మనకు యీనాడు ప్రాప్తించిన యీ సదవకాశాన్ని సద్వినియోగపరచు కోవడంలో మనందరం చేతులు కలపాలి. శ్రమ ఎన్నటికి వృధా పోదు. దివ్యధారను ప్రవహింపచేయడంలో దాని ఫలితం దానికి ఉంటుంది. కాని చాలమందికి వీడని శ్రమ అనేది కష్టంగా వుంటుంది. దీనికి కారణం కేవలం ఆసక్తి లేకపోవుటే. వారిలో కొందరు తమను తామే ఒక విధమైన ప్రదర్శన మందిరంగా తయారు చేసుకుంటారు. ఇతరులు తమ హృదయాలను దారినపోయే వారినందరిని చేర్చుకునే ఒక సత్రంగా మార్చుకుంటారు.

DIVINE FORCE దైవిక శక్తి

క్లుప్తంగా చెప్పాలంటే, అన్ని స్థితులను అవగాహన చేసికొని, తనలో దివ్యశక్తులను పెంపొందించుకున్న గురుదేవుల సహాయము సాధకునికి ఎంతో అవసరము. అప్పుడు మాత్రమే దివ్యశక్తి ఆ దైవిక కేంద్రాలనుండి అభ్యాసిలోనికి ప్రవహింప మొదలు పెడుతుంది.

DIVINE GIFT దివ్య బహుమతి

"అత్యున్నత చైతన్యము కాని, కేంద్రమే తనంతట తానుకాని కేంద్రము ఈ దేహ నిర్మాణ క్రమాన్ని పరిశుద్ధం చేసినప్పుడు మాత్రమే, మానవ మాత్రుడిగానే ఉంటూ కూడ కేంద్రంతో నేరుగ సంబంధాన్ని కలిగి వుండవచ్చు." నేను వేరేచోట వ్యక్తంచేసిన కొన్ని అభిప్రాయాల సందర్భంగా ఈ విషయం తలెత్తుతుంది. అందులో అత్యున్నత స్థితిని పొందే పద్ధతి కూడ ఈయబడింది. నా గురువర్యులు బోధించిన విషయాలలో యిది నిస్సందేహంగ ఒక అత్యంత విచిత్రకరమైన అంశం. ఈ మహోన్నత స్థితిని పొందడానికి పరిపూర్ణ పవిత్రత తప్పక అవసరం. అయినను దానిని పొందగల సామర్థ్యం మాత్రం ఒక దివ్య బహుమతి (దివ్యకానుక).

ఆ గ్రంథంలో చర్చించిన తాత్విక సిద్ధాంతాన్ని గురించి నేను ఒకటి చెప్పవలసి ఉంది. అది ఈ విషయాన్ని చర్చించాలనే నిర్దిష్టమైన ఉద్దేశమేదీ నాకు లేదు. కావున ఆ గ్రంథంలో దాన్ని ఒక క్రమ పద్ధతిలో వివరించడం జరుగలేదు. అక్కడ ఉన్నది ఏదైనప్పటికి యిప్పుడు చర్చించబడుతున్న విషయాలకు సూటిగ సంబంధించిన చెదురు మదురు సూచనల రూపంలో మాత్రమే ఉంది

ప్రకృతిపై ఆధిపత్యాన్ని పొంది దానితో పనిచేయడానికి సహాయపడే బిందువును వికసింపజేసి, ప్రతి ఒక్కరిని కేంద్రానికి అత్యంత సమీపంగా లాగి, ఆమండలంలో వారు యీదడం ప్రారంభించేట్లు చేయాలనే తీవ్ర వాంఛ నాకు వుంది. కాని అది కేవలం ఒక దివ్య ప్రసాదం. అది దైవం ఎవరికి సంకల్పించునో వానికిప్రాప్తిస్తుంది.

DIVINE GRACE దైవకృప

అభ్యసికి ప్రత్యక్షంగా అనుగ్రహం లభించనంత కాలం, గురువు తనపైకి నేరుగా వచ్చే అనుగ్రహాన్ని అభ్యసికి మళ్లిస్తాడు.

భగవంతుని అనుగ్రహం యొక్క ప్రవాహం గురువు యొక్క మాధ్యమం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఈ విధంగా ఒక అభ్యాసికి గురువు ద్వారా అతనికి దైవానుగ్రహం వస్తుంది. స్వయం కృషి (అభ్యాస్) అనేది ఒకరి స్వయాన కృపకు అర్హుడుగా మార్చుకునే సాధనం.

వాస్తవానికి మనం అంతిమ ధ్యేయాన్ని పొందడానికి అవసరం దైవకృప మాత్రమే. కాని ఆంతరికమైన చిక్కులవలన దాన్ని తనకు తానుగ పొందడం సాధకుడి సామర్థ్యానికి అతీతమైనట్టిది. ఆ కారణంగా గురువు సహాయం తప్పనిసరిగ అవసరం. ప్రారంభ దశలలో గురువు ద్వారానే దైవకృప అభ్యాసిలోకి ప్రవహిస్తుంది. అందువలననే దానిని తరచు గురుకృపగా వివరించడం జరుగుతుంది. అది గురువు ద్వారా వచ్చినా లేక సూటిగా వచ్చినా, రెండు సందర్భాలలోను వచ్చేది ఒకే దైవకృప. దానిని నేరుగా పొందే సామర్థ్యం అభ్యాసికి లేనంతవరకు అతడికి దానిని అనుగ్రహించే భారం గురువుపై ఉంటుంది. దానిని నేరుగా గ్రహించే సామర్థ్యాన్ని అతడు పెంపొందించుకున్నప్పుడు, గురువు బాధ్యత దాదాపు పూర్తి అయినట్లే. అయినప్పటికి కూడ జాగ్రత్త కోసం ఆయన అతడిని గమనిస్తూ ఉండాలి. వాస్తవానికి నిజమైన గురువు నిర్వహించవలసిన అసలు ధర్మం యిదే.

కొన్ని సందర్భాలలో అభ్యాసి కృపను నేరుగ గ్రహించడం జరుగుతుంది. కాని అది ఎక్కువగా గురువు ద్వారానే జరుగుతుంది. అభ్యాసి తన హృదయ మార్గాలను అన్నింటిని గురువుతో కలుపుకొని, తన సంకల్ప ప్రభావంతో ఆయనను కుదిపివేసి ఆవిధంగా చేసేటట్లు ప్రోత్సాహం కలిగించాలి. గురువుపై గల భక్తి ప్రేమల ఫలితంగ ఆ కుదుపు దానంతట అదే వస్తుంది. అభ్యాసి గురువులో పూర్తిగా లీనమై ఉన్నట్లయితే, గురువుకు వచ్చేదంతా అభ్యాసికి

దానంతట అదే బదిలీ అవుతుంది. అందువలనే, లయంగురువులో అవ్వడానికి అత్యున్నతమైన విలువ ఉంది. దానిని పొందడానికే అత్యంత ఫలప్రదమైన పద్ధతి అభావస్థితి.

దివ్య కృప అంటే విశ్వాన్ని ఉనికిలోకి తీసుకొని వచ్చిన శక్తేనా లేక అంతకన్న తక్కువ స్థాయికి చెందిన శక్తి లేక అది "ఈథర్" (ether) వంటిదా లేక అటువంటిది ఏదైనా వేరొకటి ఉందా అని నీవడిగిన ప్రశ్నకు సమాధానంగ నేను యీ విధంగా చెప్పవచ్చు. అది కేవలం సృజనాత్మక శక్తే అయినట్లయితే ప్రళయానికి కారణం ఏదని చెప్పగలము? దానికి వేరే ఏదైనా శక్తి ఉందా? ఈ విధంగా రెండు శక్తులు కాని పని చేస్తున్నాయా? నేనా విధంగ అనుకోను. నీవన్నట్లు దానిని సృజనాత్మక శక్తి అనే భావించినట్లయితే, అప్పుడు మనం ప్రతి క్షణం పెరుగుతూనే ఉండాలి. అప్పుడు ఫలితం ఏమవుతుంది? మనం వివిధత్వంలోనే ఎల్లప్పుడు ఉంటాము. ఏకత్వ భావమే మన దృష్టియందు ఏమాత్రం ఉండదు. దానిని అత్యున్నత విలువైనది గాను, పరతత్వసాధనకు ఎంతో ప్రయోజకరమైనదిగాను నీవు తీసుకున్నట్లయితే నీకు వచ్చే యిబ్బందేమిటో నాకు అర్థం కావడం లేదు.

ప్రతి ఒక్కరు తన సామార్థ్యానికి, అర్హతకు అనుగుణంగా దాని లోపాలు పంచుకోవడం నిశ్చయంగ జరుగుతుంది.

నిన్ను నా వానిగ చేసుకొని ప్రత్యేకంగ నావానిగ మాత్రమే స్వీకరించమని నన్ను అర్థిస్తున్నావు. ఇప్పటికే నేను వాడిని అయ్యాను. అయినప్పటికి నీవు నిజంగా నావాడివి అయ్యేటట్లు చేయడానికే నేను ప్రయత్నిస్తున్నాను. ప్రతి పనికి ఏది అంతమో దాన్ని అనుభవించాలని నీవు కోరుతున్నావని చెప్పవచ్చు. "మొదట మిల్టన్, షేక్సిపియర్ల భావాలను అర్థంచేసుకోనివ్వండి; ఆతరువాత అక్షరాలను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను", అని ఒక పిల్లవాడు చెప్పినట్లు ఉంటుంది; లేక "మొదట నాకు దైవం ప్రాప్తించాలి ఆ తరువాత ఆయనను పూజించడం మొదలెడ్తాను" అని ఒక అభ్యాసి చెప్పినట్లు ఉంటుంది. నీవు అన్వేషించే వస్తువు నీ వద్దకే వస్తున్నప్పుడు నీవు అప్పుడు అసలు ఎందుకు ఆరాధించాలి? తన నిమ్నత్వమును గుర్తించినవాడుమాత్రమే ఎత్తును అధిరోహించగలడు.

"నాకు నిజమైన అనుభవం కలుగక పోతే, నాకు పూర్తిగా నమ్మకం కలిగినట్లు చెప్పలేను," అని నీవు నీ ఆలోచనా సరళికి అనుగుణంగా చెప్పడం సవ్యమే కావచ్చు. అందుకు నీవు అన్వేషిస్తున్న దాని నిజమైన అనుభూతి కోసం అవసరమయ్యే విషయాలను నీలో సృష్టించుకోవాలి. నీకు దైవకృపలో నమ్మకం ఉందనడం సందేహంలేదు. కాని అటువంటి పైపై నమ్మకం వలన ప్రయోజనం లేదు. దానిని ఏవిధంగాను కృప అని కూడ అనలేము. పరిపూర్ణుడైన గురువు ఆధీనంలోకి రావడమే దైవకృప అని నేను భావిస్తాను. ఏమైనప్పటికి నీకోసం ఆయన పనికి ఉపక్రమించేటట్లు చేయడం నీ అనుగ్రహంపై ఆధారపడి ఉంది.

ఇప్పటికే ఆయన కృప కార్యరూపాన్ని దాల్చిందో లేదోనని గమనించి చూడమని నేను నిన్ను అర్థిస్తాను. తగినంత అభ్యాసం లేకుండ నీవు ఆయన సంకల్ప శక్తిని నీవైపుకు లాగడానికి ప్రయత్నిస్తే అప్పుడు నీలో పని చేసేది నీ స్వీయ సంకల్పమే అవుతుంది. దానివలన నీ ఊహలు గెంతులు వేయడాన్ని, ఆలోచనలు కుప్పలు తెప్పలుగ వచ్చి పడడాన్ని తప్ప మరి దేనినీ నీలో పెంపొందించుకోలేవు. ఈ స్థితి నీ ఆధ్యాత్మికత యొక్క కృత్రిమ రూపాన్ని మాత్రమే నీ దృష్టికి తీసికొని వస్తుంది. నీలో ప్రశాంతత వృద్ధి అవుతున్న స్థితి అనుభవానికి వచ్చినప్పుడు అది నాకృషి ఫలితమని నీవు భావిస్తున్నావని అంటున్నావు. దానికి నేనేం చెప్పగలను? ఒక్కసారి గమనించి, నీ మనస్సును ఆ ఆలోచనతో జోడించి దానిపై బాగా యోచించు. అప్పుడు మాత్రమే దాన్ని అర్థం చేసుకోవడానికి సాధ్యమవుతుంది.

DIVINE HELP దివ్య సహాయం

ఇది నిరాశ చెందు విషయము కాదు. ఏవిధముగా నైనా ఆధ్యాత్మిక సహాయము నిజమైన ధైర్యముగల మానవులకు మాత్రమే లభించును. అందువలన జీవిత లక్ష్యమును మరియు దానిని సాధించుటకు మార్గమును ఎంచుకొని యత్నము ఫలించువరకు విశ్రమించక, ఎవరైతే లక్ష్యమువైపు ఒక అడుగు వేసెదరో అది వారివైపు పది అడుగులు ముందుకు వేయునను వాగ్దానమును దృష్టిలోనుంచుకొని, మున్ముందుకు సాగవలెను. దైవ శక్తిపై

ప్రగాఢమైన నమ్మకము కలిగి దానికి నిశ్చయముగా అంటిపెట్టుకొని ముందుకు సాగుతున్నవానికి ఈ అనుభవము నిజమైన విషయము. తథాస్తు!

DIVINE INTOXICATION దివ్య మత్తు

కొందరు తమ మనస్సును కొంతసేపు ప్రశాంత స్థితిలో ఉంచుకోడానికి మాత్రమే నావద్ద కూర్చుంటారు. ఇది కూడ కొంతవరకు చేయదగ్గ పనే అవుతుంది. ఎందువలనంటే దాని వలన నేను వారికి కనీసం కొంచెం సేపైన కొంత సౌఖ్యాన్ని కలిగించవచ్చు. కాని అది మాత్రమే సరిపోదు. ఆధ్యాత్మికత విషయాన్ని గురించి పట్టించుకోకుండ, స్నేహభావంతోను సహచర్య భావంతోను నాతో కలిసి ఉండడానికి యిష్టపడే వారు కొందరు. ఇది కూడ నాకేమంత అల్ప విషయం కాదు. దానికి కారణం ఎవరైనా తన హృదయంలో నాయందు ప్రేమను కలిగి ఉండడాన్ని చూసినప్పుడు నేనెంతో ఆనందించి, ఉల్లాసాన్ని పొందుతాను. అయినప్పటికి ప్రపంచంలో ప్రేమించడానికి, యిష్టపడడానికి అనేకమైనవి ఉండగా నా కొరకు నన్ను ఎవరైనా ఎందుకు పట్టించుకోవాలి? తన్ను తాను కోల్పోయిన వాడు లేదా కనీసం విలయం చేసికోడానికి యిష్టపడేవాడు లేదా సర్వాన్నైనా వదులుకోడానికి సిద్ధపడే వాడు మాత్రమే నావైపు బహుశః మొగ్గుచూపుతాడు. నా మనః ప్రవృత్తి కొంచెము విచిత్రంగా ఉంటుంది. నన్ను నేను పూర్తిగా కోల్పోయి, ఇప్పుడు యితరులు నన్ను కనుగొనవలసిందని కోరుతాను. వివేకవంతుడు ఎన్నటికి దానికి పూనుకోడని నా నమ్మకం. ఆ కారణంగానే యితరుల హృదయాలలో నేను ఎటువంటి భావోద్రేకాన్ని రేకెత్తించలేకపోయాను. ఎందుకంటే నా స్వీయ అస్తిత్వం వలె, అది కూడ నాలో లేకుండ పోయింది. నా స్థితి అటువంటిది అయినప్పుడు వారు నన్ను కనుగొనడానికి సహాయపడే సూచన నాలో ఏముంటుంది? అటువంటి దివ్యోన్మత్తను పెంచుకున్నప్పుడే, యీ భావం మరింత స్పష్టమవుతుంది.

నీ ప్రేమ నన్నెంతో మంత్రముగ్ధుని చేసింది. అందువలన నీవు వ్రాసిన ప్రతి ఉత్తరం నాకెంతో ఆనందాన్ని కలిగిస్తుంది. నా ఉత్తరాన్ని అందుకున్నప్పుడు నీవు కూడ అటువంటి స్థితినే పొందుతున్నావని నా విశ్వాసం. ఈ భావంలో మనమిద్దరం ఒకరినొకరు ఎక్కువగా పోలి

ఉన్నాము. అందువలన నేను ప్రేమమైకాన్ని అనుభవిస్తున్నప్పుడు నీవు కూడ ఆ మైక ప్రభావాలను అనుభూతి చెందుతూ ఉండాలి. నీకేమీ అనిపించడం లేదని అంటున్నావు. నీ ఎరుకలోకి నేను కూడ వస్తున్నానో లేదో యిప్పుడు చెప్పాలి. అదే కనుక జరిగితే, నేను దాన్ని చాలా చిన్న విషయంగ పరిగణించను. ఈ ఊబినుండి నిన్ను రక్షించమని నన్ను వేడుకుంటున్నావు.

DIVINE JUSTICE దివ్య న్యాయం

ఇప్పుడు జీవితపు సాలెగూడులో క్రొత్త అధ్యాయము ప్రారంభమౌతుంది. మనలోని గాఢభక్తి ప్రభావము ఫలితంగా ఒకవిధమైన ప్రతిధ్వని మొదలై పరతత్వమే మనలను కలుగుతుంది. అది దైవిక స్మరిస్తున్నదన్న భావన మనకు న్యాయము. నీ కర్తవ్యమును నీవు పూర్తిగా పాటించినప్పుడు, పరమాత్మ తన కర్తవ్య నిర్వహణలో వెనుకాడడు.

అది ఉన్నత ఆధ్యాత్మికతకు ప్రారంభం మాత్రమే. తత్ఫలితంగా మన ఇంద్రియాలన్నీ పరతత్వంలో తమ భాగాన్ని పొందడానికి తగిన సంగ్రహరూపం పొందుతాయి. ఇది నా స్వానుభవము.

DIVINE LAMP దివ్యజ్యోతి

ప్రజలను ఉద్ధరించడానికి ఎంతో కొంత చేసిన మహాత్ములు, ఋషులు, గురువులు ప్రపంచంలో అనేకులు వుంటూ వచ్చారు. ప్రజా బాహుళ్యానికి వారు వెలుగును ప్రసరించి వ్యాపింపచేసారు. కాని వారు అప్పుడప్పుడు ఆయా ప్రదేశాలలో తమకు దగ్గరలో వున్న జనులకు వెలుగు నిచ్చుటకు దీపాలవలె వున్నారు. వారు మేలు చేయడం వలన జనులు ఆధ్యాత్మికంగా వృద్ధి చెందారు. కాని దైవం ఆదేశించినప్పుడు అరుదైన సందర్భాలలో మాత్రమే ఏక కాలమున సర్వ ప్రపంచాన్ని ప్రకాశింప చేయడానికి దివ్యజ్యోతి వెలిగింపబడుతుంది.

అది ఇప్పటికే దిగివచ్చి వుంది. అన్ని వైపులకు తన వెలుగును ప్రసరింపచేస్తోంది. కాని దానికొరకు కొద్దిమందే నిజమైన ఉత్సాహాన్ని కలిగివున్నట్లు కనపడుతున్నారు. కమ్ముకొని

వస్తున్న చీకటి, ప్రపంచాన్ని అంతటిని ఎంతో దట్టంగా ముంచివేసింది. అందువలన యీ దివ్యజ్యోతి యొక్క మిణుగురు కాంతి ఇప్పటికి కూడ వారి దృష్టికి అతీతంగా వుంది. ఇది సహజంగానే సంభవించే విషయం. ప్రపంచపు ఉనికి కాలంలో యిది అనేక మార్లు కార్యరూపంలోకి వచ్చింది. అధర్మం పరాకాష్ఠకు చేరుకొన్నప్పుడు, అట్టి దివ్యాత్మ ఎవరో ఒకర ప్రపంచమున అవతరించి అంధకారమేఘాలను పారద్రోలి వెలుగును అంతటా వ్యాపింపజేస్తారు. జ్యోతి యిప్పటికే వెలిగివుంది. భక్తితో నిండిన హృదయాలు మాత్రమే దాన్ని గ్రహించి లాభాన్ని పొందడం జరుగుతుంది. సమీప భవిష్యత్తులో మళ్లీ అటువంటి అవకాశం లభిస్తుందని మీరు అనుకుంటారా? అటువంటి మహాపురుషుడు మళ్లీ మళ్లీ అవతరించగలడా? ఇటువంటి కార్యం కొరకే ఇంతకు పూర్వం అవతరించిన మహాపురుషులెవ్వరితోనైనా యిప్పటి వానిని సరిపోల్చగలరా? అటువంటి వ్యక్తి అవతార రూపంలో యిదివరకు ఎప్పుడైన వచ్చి వుండడం జరిగిందా? నిశ్చయంగా లేదు. అటువంటి ప్రతి మహాపురుషుని శక్తి సామర్థ్యాలు అప్పటి కాల పరిస్థితులను అనుసరించి భిన్నంగా వుండేవి. ఇదొక అత్యంత అసాధారణ పరిస్థితి. దైవేచ్ఛ అటువంటిది. ప్రకృతి కార్యానికి యిప్పుడు అవతరించిన యుగపురుషుడు సామర్థ్య విషయంలోను, తనకప్పగించబడిన ప్రకృతి కార్యరంగం విషయంలోను యిదివరకటి వారిని అందరిని అధిగమించి వున్నాడు. నేటి ప్రపంచానికి అటువంటి పురుషుని అవసరం వుంది. ఇది ప్రకృతి యొక్క అవసరం. అందువలన యిది ఉనికిలోకి వచ్చింది. ఆ పురుషుడు మీ అందరికి ఆ మహోన్నత జీవితాన్ని యివ్వడానికి తన మేరకు తాను సదా సంసిద్ధుడై వున్నప్పటికి, దాన్ని పూర్తిగా వినియోగించుకోడానికి ఎవ్వరు ముందుకు వస్తున్నట్లు కనబడ్డం లేదు. దైవేచ్ఛ జరుగు గాక! నేను వెల్లడిస్తున్న ఈ విషయం మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు. పూర్వం వున్న ప్రసిద్ధ మహాత్ములు, మహర్షులు అందరిలోను అట్టి సామర్థ్యం కల ఒకరు నాకు గురువుగా లభించడం నా భాగ్య విశేషం. ఇందుకు ఘనత నాకు కూడ కొంత చెందుతుంది.

దైవము ఆవిధముగా నిర్ణయించినపుడు, చాలా అరుదైన సమయములలో, ప్రపంచమంతటిని ఒక్కసారి ప్రకాశవంతము చేయుటకు దివ్యజ్యోతి వెలిగించబడును. అది

అప్పుడే వచ్చి అంతట దివ్యకాంతులీయుచున్నది. దాని వలన లబ్ధి పొందుటకు భక్తిపరమైన హృదయములు మాత్రమే కావలెను. ప్రకృతి తన చేతులను చాచి నిన్ను తనలోనికి తీసుకొనుటకు ప్రస్తుతము ఆతురతతోనున్నది. దైవకృప పూర్తి శక్తితో ప్రవహించుచున్నది. ఇటువంటి సమయము వేయి సంవత్సరములైనను మరల తిరిగి రాకపోవచ్చును. సమయములో కొద్దిపాటి పరిత్యాగమైనను అమోఘమైన ఫలితములను యిచ్చును. అందరూ మేలుకొని కనీసము వారు చేయగలిగినంత పరిత్యాగము చేసిన, వారు అనంతసాగర తీరములకు చేరి పరిశుద్ధమైన దివ్యత్వపు చల్లగాలులను ఆస్వాదించెదరు గాక.

ప్రస్తుతము తన ముఖ్యమైన కార్యముతో పాటుగా అసంతృప్తిలో నున్న ఈ ప్రపంచములో మార్పు కలుగజేయుటకు; మీ ఆధ్యాత్మిక శిక్షణకై తమ సమయమును వెచ్చించుటకు దివ్యమూర్తిత్వము 1944వ సంవత్సరాంతము నుండి ఉనికిలో నుండుట మీ అదృష్టము. ఇటువంటి అనుకూలమైన పరిస్థితులను పరిగణించనివారు దివ్యమూర్తిత్వము భౌతిక ప్రపంచమును వీడిన పిమ్మట, వారికి కలుగు నష్టమునకు చింతించవలసియుండును.

DIVINE LOVE దైవ ప్రేమ

దైవ ప్రేమను పెంపొందిచుకోడానికి అనేక మార్గాలున్నాయి. అందుకు పితృభావం, మాతృభావం, మిత్రభావం, గురుభావం వంటి అనేక భావాలను అనుసరించాలి. కాని నా అభిప్రాయంలో దైవాన్ని ప్రేయసిగ భావించడం మరింత శ్రేష్ఠము, అనుకూలము అయిన పద్ధతి. మనలను ప్రేమికునిగాను, దైవాన్ని ప్రేయసిగాను భావించి, అదే భావంతో పురోగమించినట్లయితే, మార్గం మరింత సులభం అవుతుంది. దీనివలన కలిగే ఫలితం ఏమిటంటే కొంతకాలానికి దైవమే ప్రేమికుడుగాను మనము ప్రేయసిగాను అవుతాం.

నిజానికి ఇదే ధ్యానంలో నాలుగవ దశ. కాని యీ దశలో మనం గమ్యాన్ని సాధించామనుకుంటే, అది పెద్ద పొరపాటవుతుంది. ముందర యింకా ఎంతో వుంది. కాని అదిమాటలకు అతీతం కావున, ప్రత్యక్షానుభవానికి మాత్రమే సంబంధించిన విషయం. మరింత

ఆధ్యాత్మిక ప్రగతి కోసం అత్యంత ఉపయోగకరమైన విషయాలను నొక్కిచెప్పడానికే నేనిదంతా చెప్పాను

DIVINE PERSONALITY దివ్య మూర్తిమత్వము

ఇదంతా నేటి యీ దుఃఖ ప్రపంచంలో వున్న ఆ దివ్యపురుషుని యొక్క అనంతకృపవలనే జరుగుతోంది. సమీప భవిష్యత్తులో యిటువంటి తరుణం మరల వస్తుందని మీరు ఊహించగలరా? నేటివలె కేవలం చూపుమాత్రంలో చిట్టచివరి స్థితివరకు తీసికొనిపోగల అట్టి విధానాలు ఎప్పటికైనా సాధ్యం కాగలవా? ప్రకృతి కార్యనిర్వహణకు సంబంధించిన తన ప్రాథమిక కర్తవ్యంతో పాటు ఆయన మీ ఆధ్యాత్మిక శిక్షణకు కూడ తనను తాను నియోగించుకోడం మీ అదృష్టం కాబోలు. ఆశాజనకమైన యీ అంశాలను పరిగణించని వారు తరువాత ఆయన ఈ భౌతిక లోకాన్ని విడిచి వెళ్ళినప్పుడు నష్టపోయినామని విచారించాల్సి వస్తుంది.

దీనిని ఇప్పుడు పోగొట్టుకున్న వారు యుగాల పర్యంతం ప్రపంచంలో మరొక దివ్యపురుషుడు అవతరించేవరకు తిరిగి పొందలేకపోవచ్చు. బహుశ అది ముక్తి గాని, శాశ్వత సత్వప్రాప్తి గాని మళ్లీ సులభ సాధ్యం కాగల సమయం. కాని అది కూడ అప్పుడు ఈనాడున్నంత మేరకు వుండకపోవచ్చు. దానికి కారణం అప్పుడు నిర్మాణాత్మక కార్యక్రమమే కానీ విధ్వంశక కార్యక్రమం అమలులో వుండకపోవచ్చు.

DIVINE POWERS దైవ శక్తులు

నా గురువుగారి మహత్తర బోధనల ప్రకారం దేహంలోని ప్రతి రంధ్రానికి తనదైన శక్తి కేంద్రం ఒకటి ఉంది. దానికదే ఒక మహా ఖండము. విశ్వంలో గ్రహకూటమితో సహా అంతా అందులో కనబడుతుంది. అవన్ని వారి సంపూర్ణ ఎరుక స్థితికి రావలసిందే. నా సహచరులెల్లరు ఆ స్థితికి రావాలని, అటువంటి సేవను అందించే అవకాశాన్ని నాకు దైవం యివ్వాలని నేను ప్రార్థిస్తున్నాను. గురువర్యులకు అది ఒక క్షణకాలపు పని. వారికి మాత్రమే అది సాధ్యం. కాని

ఒక్క చూపు మాత్రాన్నే అట్టి శక్తిని గ్రహించడానికి సంసిద్ధంగ ఎవరున్నారు? నా సహచరులు ఈ దివ్యశక్తిని తట్టుకునే సామర్థ్యాన్ని కలిగివుండాలని నేను ప్రయత్నంమీద ప్రయత్నం చేస్తున్నాను. అందుచేతనే మనం క్రమంగ ముందుకు పురోగమించే పద్ధతికే కట్టుబడి ఉంటాము.

DIVINE VISION (DARSHAN) దివ్య దర్శనం

ఇప్పుడు మిగిలి ఉన్న సమస్య సాక్షాత్కార స్థితి మాత్రమే. సాధారణంగా ప్రజలు దాన్ని శంఖ, చక్ర, గద, పద్మములను నాలుగు చేతుల్లోనూ ధరించిన విష్ణుమూర్తి భౌతిక రూపాన్ని మానసికంగా దర్శించడమేనని భావిస్తారు. కాని నా అభిప్రాయంలో అటువంటి దర్శనం ఆరాధకుడి స్థూలతర మానసిక స్థితి ఫలితమే. అందుకు కారణం అదే రూపాన్ని తీసుకొని ధ్యానించడం వలన అతడికి సూక్ష్మమైన ఆత్మే ఆ రూపంలో అతడికి కనపడుతుంది. రాజయోగంలో సాధనా ఫలితంగా వృద్ధి చెందే మానసిక స్థితి చాలా భిన్నమైనట్టిది. ఆ స్థితిలో అతడు సర్వత్రా సర్వ విషయాలలోను దివ్య శక్తి ఉనికిని అనుభూతి చెందుతాడు. నిజమైన దర్శన స్థితి (లేక దివ్యదృష్టి) అంటే వాస్తవానికి అదే. ప్రజలు దీనిని విలోకించి, తమకు తామే దాని అనుభూతిని పొందాలి.

ఈ దర్శన స్థితిని పొందడం అంటే పరిపూర్ణత్వము కాదు. అది దైవం వైపుకు వేసిన మొదటి అడుగు మాత్రమే. మనం యింకా ఎంత దూరం వెళ్లవలసి ఉన్నదీ, యింకా ఎన్ని స్థితులను దాటవలసి వున్నది ఖచ్చితంగా నిర్ణయించలేము. మన అంతిమ లక్ష్యం "భూమ" లేక పరతత్వములో లయం కావడం అయినప్పుడు దర్శన స్థితిని ఏవిధంగాను పరమావధిగా తీసికోలేము.

DIVINE WILL దైవ సంకల్పం

ప్రజలకు ఆధ్యాత్మికత యొక్క విలువ తెలియదు. ఏలన అటువంటి వాటిని సమాజంగాని, తల్లి దండ్రులుగాని, వారికి బోధించుట లేదు. అయిననూ నేటి పరిస్థితులు వారిని ఆధ్యాత్మిక మార్గం లోనికి వచ్చేటట్లు మలచగలవు. వారికి మనము నిజమైన శాంతిని

చేకూర్చుటకు ప్రయత్నించవలెను. అది మన కర్తవ్యము. ప్రకృతి యొక్క ఒత్తిడి వలననే వారు సరియైన మార్గం లోనికి వచ్చే సమయము ఆసన్నమవుతుంది. అది వారి మేలు కొరకే.

ప్రతి పుష్పము తగిన ప్రమాణంలో పెరిగేటట్లుగా దైవము ప్రపంచాన్ని సృష్టించినాడు. కాని కాలవైపరీత్యాలు దైవ ప్రయోజనాన్ని మరచిపోయేటట్లు చేసినవి.

మానవాళి ఉన్నత స్థితికి చేరాలంటే - మానవాళి తప్పక ఉన్నత స్థితికి స్థితికి చేరుతుంది కాల వైపరీత్యాలవల్లగాని లేదా అనుభవం వల్లగాని పరిస్థితులు మార్పు చెందవలసి వుంది, కొంత కాలం పట్టినా పరిస్థితులు మారతాయని నేను నమ్ముతున్నాను

DIVINE WISDOMదైవిక జ్ఞానం

ప్రియసోదరా! భౌతిక పదార్థము యొక్క నిజతత్వాన్ని అర్థం చేసుకోలేకపోయానని సరిగ్గా వ్రాసావు. పంచదార బొమ్మకు ప్రాణంపోస్తే అదికూడా తనను గురించిన యదార్థాన్ని తెలుసుకోలేదు. నిరంతర భౌతిక పదార్థంలో జీవితాన్ని గడపడంవలన మన స్వీయ పదార్థాన్ని అంటే సతత్వాన్ని పోగొట్టుకున్నాము. ఇదొక్కటే ఆటంకం. ప్రకృతి ఏవిషయాన్ని భక్తుడినుండి రహశ్యంగా వుంచదు. ఎందుకంటే నిగూఢమైన రహశ్యం జటిలంగా వుంటుందని చెప్పవచ్చు. ఎక్కడైతే జటిలత్వం వుందో అది 'మాయ' తప్ప వేరు కాదు. ప్రకృతి తెరచిన గ్రంథం లాంటిది. కానీ దానివైపుకు ఎన్నడూ చూడం. మన దృష్టిని అంతా తలక్రిందులుగా చేసుకున్నాం.

ప్రియసోదరా! మొరటుగా చెప్పాలంటే మన నైపుణ్యమంతా తలక్రిందులైనదని చెప్పవచ్చు. మనం సతత్వానికి ఎదురుగా నిలచినప్పుడే అది సాక్షాత్కారమవుతుంది. అనగా మనం పదార్థాన్ని గురించి ఆలోచిస్తున్నప్పుడు ఆత్మ వైపుకు కూడా మెల్లిగా చేరుకుంటాము. అప్పుడు రెండింటిని పర్యాలోచిస్తే సతత్వాన్ని గురించి మనకు కొంత అవగాహన వస్తుంది. శాస్త్రజ్ఞుల గుట్టునుబట్టబయలు చేయాల్సి వస్తుంది. నిన్ను మాత్రం ఆ వర్గంలో చేర్చను. శాస్త్రజ్ఞులు తమ కృషిని అంతనూ ధారపోసి చివరకు మనిషిని పదార్థ శక్తికి బానిస అయ్యేటట్లు చేశారని ప్రజలు నాతో చెప్పడమో లేకపోతే ఈ భావం నాకు రావడమో జరిగింది. యోగ లక్ష్యమే

కనుక ప్రకృతిపై ఆధిపత్యాన్ని పొందడమైతే, దీనికన్నా యోగ లక్ష్యానికి దూరమైన విషయం వేరే ఏదైనా వుంటుందా? కానీ ప్రియసోదరా! సామాన్యమైన సర్కసు వాళ్ళు సైతం పెద్దపులి లాంటి క్రూరమృగాన్ని అదుపులో వుంచి ఆశ్చర్యం కొలిపే అద్భుత కార్యాలను ప్రదర్శించారు. శాస్త్ర సంబంధమైనవాటిని యితర వస్తువులనుపయోగించి విరుగుడు చేసి అధిగమించవచ్చునేమో గానీ, ఈ భయంకర లక్షణాన్ని జయించడం ఏ ఆమ్లానికి సాధ్యం కాదు. అందుచేతనే, సర్కస్ కళాకారుడు శాస్త్రజ్ఞుడికంటే ఎంతో మిన్న. ప్రియ సోదరా! మానవ మేధస్సు అభివృద్ధి చెందడం వలనే పదార్ధ శక్తిపై ఆధిపత్యం పొందడం సాధ్యం అవుతుంది. కానీ ఆధ్యాత్మిక మేధస్సు చేసే పని దాని పరిణామం వేరే విషయం. అక్కడ పదార్ధ శక్తి పనిచేయదు. దివ్యసంబంధమైన జ్ఞానం దీనికి వుండగా, దానికి అనగా మానవమేధస్సుకు మానవమాత్రుడికి వుండే మేధాశక్తి వుంది. సులభముగా శరణాగతి స్థితికి చేరలేనపుడు, యిది సరియైన పద్ధతి. ఇపుడు యితర విషయములు ఒక వ్యక్తి తన మనస్సులో కోపము యొక్క వచ్చును. ప్రభావమునకు తరచుగా కాని లేదా అలవాటుగా కాని లోబడవచ్చును. అతను గురువు వద్దకు పోయినపుడు వారు దీనిని తొలగించుకొనుటకు కొన్ని పద్ధతులను సూచించవచ్చును. కొన్ని మానసిక రుగ్మతలకు స్పష్టముగా పద్ధతులను సూచించుట మంచిది కాదని నా గురుదేవులు వారి పుస్తకములో వ్రాసియున్నారు. ఒక గొప్ప యోగి అటువంటి పరిస్థితులలో మంచి ఫలితములతో కూడిన ఏ పద్ధతిని సూచించునో, అటువంటి పద్ధతిని సూచించవలెను. అదియే సరియైన పద్ధతి. ఎందువలననగా దానికి తగిన రుజువు కలదు. దైవ జ్ఞానము పొందిన గురువు ఏ పద్ధతి చెప్పిననూ అది సరియైనదే యగును.

DIVINISATION దైవత్వం

విశుద్ధి చక్ర పరిధి దాటిన తరువాత మన మార్గం సూటి అవుతుంది. మనం శక్తితో దైవత్వం సిద్ధించడం ఆరంభమౌతుంది. దైవత్వసిద్ధి అంటే సకల యింద్రియ శక్తులు సమరసం కావింపబడి వాటి మూలము యొక్క స్థితిని (ఆది స్థితిని) పొంది 'సత్'లో లయమౌతాయి.

దేహంలో ప్రతి అణువు ఆ స్థితి – పరతత్వంతో ఏకత్వాన్ని పొందినప్పుడే దైవత్వ సిద్ధి (Divinisation) అంతిమ దశ లభిస్తుంది.

ఇపుడు, దీనిని యేవిధముగా చేయవలెను? ఎదిగిన వ్యక్తి తనకు తాను యేమి చేసుకొనవలెను? భగవత్పరమైన సహజ స్థితిని తెచ్చుకొనుటకు యేవిధముగా ఆతనికి సహాయము చేయవలెను? అతను తనలో అనేక మార్గములు యేర్పడకుండా తనను తాను మార్చుకొనవలెను. దీనిపై సరియగు అవగాహన కలుగుటకు సాధారణముగా కొన్ని పద్ధతులను లోకులు సూచించెదరు. వాటిని పరిగణలోనికి తీసుకొనవచ్చును. కాని, వారే అట్టి సమస్యతో బాధపడుచున్నపుడు, ఆతనిని స్వస్థత పరచలేరు. అతనికి యిచ్చిన అవగాహన పరిశుద్ధమైన ఆలోచనాశక్తితోను మరియు అతనికిచ్చు సూచనలు తాను యేమి చేయ సంకల్పించెనో దాని శక్తితోను కూడినదైనచో, అవి పనిచేయును. అనగా మొదట శిక్షకుడు, తన పాత నిర్మాణమును తొలగించి, క్రొత్త దానిని నిర్మించుకొనవలెను. ఇదే సహాయము యెదిగిన వ్యక్తికి కూడ అటువంటి పరిస్థితులలో చేయవలెను. ఇప్పుడు సహజమార్గ పద్ధతిలో ప్రశిక్షకుడు చేయు పని వచ్చును. మనలోని వివిధమైన ఆలోచనలకు మెదడులోని కణములు కారణము. వాటి బీజము కేంద్రములో నుండును. ప్రశిక్షకులు కేంద్రములో ఏర్పడిన ముద్రలను తొలగించుటవలన, వివిధమైన దారులలో పనిచేయుటకు తగిన శక్తి లభ్యము కాదు. ఇది కేంద్రమును స్పర్శించుట వలన కలుగు సహజమైన ఫలితము. దీని తరువాత మనము యేమి చేయవలెను? ఇపుడు దారులు లేవు కాని కొంతకాలము ఆలోచనా ప్రవాహము వాటిలో ప్రవహించి వుండుటవలన, దానిలో కొంత సారము ఉండును. దానికి కూడా పద్ధతి ఒక్కటే. అవి మరల వృద్ధి చెందకుండా వాటిని ఛేదించి, ఈ ప్రాంతమును సరిచేయవలెను.

దీని తరువాత, మరియొకటి జరుగును. ఈ ముద్రలు కేంద్రములో ప్రవేశించిన పిదప, వాటి మనుగడకై ఒక విధమైన విద్యుత్ను తయారు చేసుకొనును. అచట ఆలోచన మరియు దానిని ఆహ్వానించు గుణము కూడ వున్నది. దీనికి ఆ శిశువు లేదా వ్యక్తియే కారకుడు. ఇపుడు కేంద్రము ఆలోచనలను తనవైపు ఆకర్షించు వైఖరిని కూడ నిర్మూలించవలెను. ఇది

జరిగినపుడు, భవనము యొక్క అన్ని గోడలు కూలిపోవును. ఇపుడు దైవము యొక్క వంతు వచ్చును. ఏలనగా అది పనిచేయుటకు తగిన స్థితి ఏర్పడినది. అంతయు ధ్వంసమైన తరువాత యేమి వచ్చునని అనుకొనవచ్చును. శుద్ధతతప్ప వేరేమియు లేదు. దీనినే సత్ తత్వమని చెప్పినారు. ఇప్పుడు సహజమార్గములో ఒక క్రొత్త అధ్యాయము తెరవబడినది. అది మానవుని దైవీకరణము గావించి అతనిలోని అసురత్వమును తొలగించును. మనము ఈ పనిని సాధకునిలోని అన్ని కేంద్రములలోను చేయవలెను. ఆ పని శరీరములోని ప్రతి అణువులోను జరుగుచుండునని నేను చెప్పినచో, నన్ను చూచి నవ్వెదరు. క్లుప్తముగా మేము ఆచరించు పద్ధతిని చెప్పినాను. అటువంటి వ్యక్తిత్వమును తీసుకొని వచ్చుటకు సహజమార్గము మాత్రమే యోగ్యమైనది.

ధ్యానం యొక్క సాధారణ అభ్యాసం నిజంగా సమతుల్యతను కొనసాగించడానికి మన సంకల్పం యొక్క చర్య ద్వారా అక్కడ అస్థిరతను తొలగించడం లక్ష్యం. అలా మనలోని మానవత్వం దైవత్వంగా రూపాంతరం చెందడం ప్రారంభమవుతుంది. అది నిజానికి మనిషి యొక్క దైవీకరణ అనే పదం ద్వారా తెలియజేయబడిన ఖచ్చితమైన అర్థం. ఇలా చేయడం వలన, సమాంతరత అదృశ్యమవుతుంది మరియు దైవత్వం మానవత్వం రెండూ దాదాపుగా ఒకటిగా మారతాయి. అయితే, ఒక వ్యక్తి తన శరీరాన్ని కలిగి ఉన్నంత వరకు మానవత్వం ఎప్పటికీ పూర్తిగా అంతరించిపోదు. ఈ విధంగా సహజ మార్గ వ్యవస్థలో ధ్యానం యొక్క ప్రభావంతో, మానవత్వం యొక్క రేఖ వెంట పనిచేసే శక్తి యొక్క తీవ్రతను తగ్గించడం కొనసాగిస్తాము. సమాంతరత క్షీణించడం ప్రారంభమవుతుంది.మరియు దైవత్వం ఆ విధంగా పొందడం ప్రారంభమవుతుంది.

DIVINITY దైవశక్తి

సృష్టి ఏర్పడక పూర్వము ఆది దైవస్థితి మాత్రమే ఉండెడిది. అందులో సమస్త సారము ఇమిడ్చుకొని ఉన్నది. "క్షోభ"తో వీటి వ్యక్తీకరణ మొదలయింది. ఈ క్షోభ్ అంతర్గత చైతన్యంలో ఒకవిధమైన మధనమును రేకెత్తించినది. చైతన్యం పునరుజ్జీవనం పొందింది, దానితో శక్తికి

ఉత్సాహము పుట్టి, సృష్టి వ్యక్తీకరణకు చర్య మొదలయింది. ఈ చర్య పరతత్వంతో పరిపూర్ణ పొందిక కలిగి ఉన్నప్పటికి, ఈ స్థితికి వచ్చుటలో అది భిన్నమైన మార్గాన్ని అనుసరించినది, కాబట్టి బాహ్య ఆకారంలో దానికంటే భిన్నంగా కనిపించింది. దానికి మానవ రూపకల్పనతోగల సన్నిహిత సంబంధంవల్ల దీనిని మానవతా పథము (Line of humanity) అనవచ్చును.

ఇప్పుడీ రెండు పథములు - దివ్యత, మానవతలు - ఒక దాని సరసన ఒకటిగా, సమాంతరముగా, చైతన్యవంతంగా నడుస్తున్నవి. సృష్టి చేయుటయే మూలము యొక్క ప్రధానమైన వుద్దేశము కావున, మానవతా పథము ప్రాధాన్యతను సంతరించుకొని, సూక్ష్మస్థితిలో, మానవునితోబాటు సృష్టి మొదలైనది. మరొక విధంగా చెప్పాలంటే మానవతాపథము సమస్త నిర్మాణానికి మూలాధారమయిందని అనవచ్చు. అయితే దీని చర్యలు, దీనితో సమాంతరంగా పురోగమిస్తున్న దైవత్వ పథము యొక్క అంతర్గత చర్యలకు అనుగుణంగా ఉండినది. అందువల్ల శక్తి సక్రమంగా పనిచేస్తూ అకారాలను స్వరూపాలను బహిర్గతం చేయడం కొనసాగించింది. మానవతాపథము దివ్యత్వపథముతో పొందిక గలిగి పనిచేయక పోయివుంటే, నిజంగా అది అంత బాగుగా పనిచేసి ఉండేది కాదు. క్లుప్తంగా చెప్పాలంటే, మానవత దైవత్వంతో సమాంతరంగా పయనిస్తూ దానితో ఏకీభవించి పనిచేసింది.

చర్యలు అనేకరెట్లు పెంపొందుతూ పోయినవి. మిగిలినవాటితో సహా మానవుడుకూడా క్రమంగా, స్థూలరూపం పొందడం ప్రారంభమైంది. మానవ సృష్టిలో అంతర్భాగముగా దైవత్వము వుండుటవలన, పరమాత్మ మానవునిలో అంతర్యామిగా వున్నాడని అంటారు. ఇంచుమించు అన్ని మతాలవారు ఈ అభిప్రాయాన్నే కలిగియున్నారు. దివ్యత్వపథముతో మానవతాపథము సంబంధము కలిగియుంటూ, దివ్యత్వముపైపు పయనిస్తున్నపుడు మన అంతిమధ్యేయం నెరవేరుతుంది.

ఈ రెండూ దైవమునుండి, అంటే అనంతత్వంనుండి ఉద్భవించినవే కావడం వల్ల దివ్యత్వము వలెనే మానవత్వం కూడా పరిశుద్ధ రూపంలో ఉండినది. దానిలోని చైతన్య శక్తి స్థాయి నామమాత్రముగా లేదా నిద్రాణస్థితిలో ఉండినదని కూడా అనవచ్చును. గా చర్యలు ప్రతి

చర్యలవల్ల ప్రతి చర్యలవల్ల ఏర్పడిన తీవ్ర సంచలనములు (Jerks) ఒక విధమైన జాగృతిని కలిగించినవి, ఫలితంగా వ్యత్యాస, వ్యతిరేఖభావములు బయటపడడం మొదలయింది. శీతోష్ణములు విభిన్న మార్గాలలో సాగుతూ ఆకారాలను పెంపొందించినవి. ఇవన్నీ మానవనిర్మాణంలో ప్రవేశించడంవల్ల అతని ఉనికి వీటన్నింటి మిశ్రమముగా తయారైనది.

వీటన్నింటిని వాటి వాటి తొలిస్థితులకు తీసుకొనిరావడమే ఇప్పుడు మనము చేయవలసిన పని. లేదా అవి దివ్యత్వముతో తమ సంబంధాన్ని తిరిగి ఏర్పరచుకొనేటట్లు వాటిని సమత్వస్థితికి, నిర్మల స్థితికి పునరుద్ధరించాలి. దీనిని సాధించడానికి వాటిలోనికి తగిన సమతాస్థితిని ప్రవేశ పెట్టడం మాత్రమే సరియైన పద్ధతి. పరతత్వ ప్రాప్తికి సహజ విధానమైన మన సహజమార్గములో మనము ఆ పనే చేస్తాము.

మానవుని పరిపూర్ణంగా దైవీకరణము గావించటమంటే ఏమిటో ప్రజలందరికి పూర్తిగా అర్థంకావడానికే ఈ ప్రకృతి రహస్యాన్ని ఇక్కడ నేను వివరించడం జరిగింది. సహజమార్గ మౌలిక సూత్రాలను వివరించే అవకాశం నాకు కలిగినందుకు చాలా సంతోషంగా వుంది.

ఆ విధంగా సహజమార్గ పద్ధతిలోని ధ్యాన ప్రభావం వలన మానవతారేఖ దిశలో పనిచేసే బలం యొక్క తీవ్రతను తగ్గించుకుంటూ వెళ్తాం. దివ్యత్వం ఆ విధంగా వృద్ధి చెందనారంభించగా, సమాంతరతతగ్గిపోనారంభిస్తుంది. ఇంకో మాటలో చెప్పాలంటే, మానవత్వం దైవశక్తితో నిండిపోనారంభిస్తుంది. కాలక్రమేణా ఆ దివ్యశక్తి అంతటా నెలకొనడం ఆరంభిస్తుంది. ఈ స్థితులు పూర్తిగా స్థిరపడినప్పుడు, సమాంతరం వెళ్ళిపోయి, మానవత్వం తన సృష్టించేశక్తితో బాటుగా ప్రాధాన్యత లేనిదిగా అవుతుంది. ఈ విధంగా చూస్తే, అనంతుడైన భగవంతుడూ, అలాగే తను చేరుకోగలిగే అత్యున్నత స్థాయిలోనున్న మనిషి కూడా మానవత్వం పరిధిలోనే ఉన్నట్లు. మానవ పరిమితులు పోగానే, ఆత్మ విస్తరణ అపరిమితమవుతుంది. ఎంతగా అంటే, విశ్వమంతా అతడిలోనే ఉన్నట్లనిపిస్తుంది. అప్పుడు విశ్వంలో ఎక్కడ ఏది సంభవించినా, అది అతడి హృదయంలో ప్రతిధ్వనిని కలిగిస్తుంది. అప్పుడు ప్రకృతిలోని ప్రతీదీ అతడి ఎరుకలోనూ, దృష్టిలోనూ ఉంటుంది.

DOERSHIP కర్తవ్యం

కార్యరూపాన్ని దాల్చేది ప్రతిదీ ఎల్లప్పుడు దైవసంకల్పాను సారంగ జరుగుతుంది. ఆ దైవమే అసలు కర్త. మనం దానిని మన కృషి ఫలితమని భావించి, మన స్వీయ సంకల్పంతోను, ప్రయత్నంతోను ముడిపెట్టినప్పుడే సమస్య ఉత్పన్నమవుతుంది. విజయం సిద్ధించినప్పుడు ఆనందించి, అపజయం కలిగినప్పుడు కృంగిపోవడం కేవలం యీ కారణంగానే. ఇది మాత్రమే మనల్ని బంధంలో ఉండేటట్లు చేస్తుంది. ఈ అహంకార భావం లేకుండ వుండడమే నిజమైన మహత్తర శక్తి ఆవిర్భవించిందని అర్థం. దీనిని ఏ విధంగా సాధించగలం? భగవంతుని యొక్క మహాశక్తితో తనను కలుపుకోవడం వలన మాత్రమే. ఆ విధంగా చేయడం వలన, మనం ఒక్కొక్క దశను దాటుకుంటూ, ఆ భగవంతునికి మరింత సన్నిహితంగ చేరుకుంటాము. పూర్ణ అభావాన్ని పొందడం మాట అటుంచి, ఆ పరతత్వంతో తమను తాము కలుపుకోడానికి ప్రయత్నించే వారు కొద్దిమంది మాత్రమే కనబడడం విచారకరం. దానికి శరణాగతే ఏకైక మార్గం. అది ముఖ్యంగ తమ స్థూలత్వంతో అతిగా బరువెక్కి ఉన్న వారికి మాత్రం చాలా కష్టమైనపని.

DOGMAS సిద్ధాంతాలు

సిద్ధాంతాలు నీకు ఏమేలు చేయవు. అవి మిమ్ములను తమ సంకుచిత పరిధికి పరిమితం చేస్తాయి. కాబట్టి వాటివైపు నీ దృష్టి మరలింప పనిలేదు. నీవు పరతత్వాన్ని ఆలింగనం చేసుకొనుట మొదలు పెడితే అది నీవైపు అనుకూలంగా స్పందిస్తుంది. నీవు సరియైన మార్గంలో ఉన్నావని తెలుసు కునేందుకు అది ఒక గుర్తు. అది అనుభవములోని వచ్చు విధంగా నీవు దానిని పెంపొందించుకో. సాధారణంగా మన అలవాటు ఏమిటంటే, మనం మౌలిక పదార్థాన్ని గురించి మాట్లాడుతాము కాని, దానిని గ్రహించే ప్రయత్నము చేయము. నీవు పూర్తిగా ఆయన వాడవైనప్పుడు మాత్రమే దానిని గ్రహించడం జరుగుతుంది. పవిత్ర గ్రంథాలు నీకు పరతత్వపు జాడను సూచిస్తాయి. కాని దానిని సాధించడానికి ముందుకు పోవలసింది నీవే. సృష్టిని గురించి మాట్లాడడము సులభం, కాని దానిలో మనపాత్ర ఏమిటని ప్రశ్నిస్తే దానికి ఎప్పుడూ బదులుండదు. ఇతరులను చూసి వారు వారి కర్తవ్యాలను, విధులను

సరిగా చేయడం లేదని ఆరోపించడమే గాని, వ్యక్తులు ఆత్మపరిశీలన చేసుకొని తాము ఇతరులకు చేయవలసిన దేమిటో అర్థము చేసుకోరు. ప్రపంచంలో యిన్ని దుఃఖాలు బాధలు ఎందుకున్నవని దైవత్వాన్ని తప్పు పట్టడానికి వారు సర్వసిద్ధంగా వుంటారు. ప్రపంచపు బాగుకై తాము నిర్వహింపవలసిన పాత్రను గురించి ఆలోచించరు. ప్రపంచాన్ని తామే నాశనం చేస్తున్నామని, నిజంగా ప్రకృతి ప్రవాహమార్గంలో తామే చిక్కుముడులను సృష్టిస్తున్నామని అనుకోరు. ప్రకృతితో తమవైన అపరిశుద్ధ భావనలను నిరంతరం కలిపే విధంగా వారి ఆలోచనా సరళి కఠువుగా తయారైంది. ఫలితంగా అక్కడ అనేక చిక్కులు ఏర్పడినవి. ఇవన్నీ మానవ మనోనిర్మితాలే. వీటికంతా బాధ్యులు వారే. ఎందుకంటే, ప్రపంచ నిర్మాణానికై కేంద్రమునుండి శక్తి అవతరించిన వెంటనే ఏర్పడినది మనస్సే. మనస్సుతో బాటు తప్పుడు ఆలోచనా సరళి కూడా పెంపొందింది. అయితే ప్రపంచంలోని దురవస్థలు, బాధలు, దుఃఖాలకు వీరు పరమాత్మనే బాధ్యుడుగా భావిస్తారు. ఈ లోకం మరల ఉజ్వలంగా ప్రకాశించాలంటే వారు వారిదైన సృష్టిని నాశనము చేయవలెను. దీనికై అనుసరించ వలసిన విధానము - అత్యంత సూక్ష్మమైన దాని సాధనకై సూక్ష్మ విధానమే అవసరము అది 'యోగ' మాత్రమే. 'సహజమార్గము' అని పిలువబడే మన పద్ధతి దీనికొరకే వెలిసింది.

DOMESTIC PROBLEM గృహ సమస్యలు

పూర్వ కర్మలను గురించి ఆలోచిస్తూ మనల్ని మనం బలహీనపరచుకోరాదు. మన భవిష్యత్తును ఉజ్వలంగా చేసికోడానికి ఎల్లప్పుడు అత్యున్నతమైన దానినే సాధించడానికి ప్రయత్నించాలి. ఈ ప్రాపంచిక జీవితంలో అన్నీ అనుకూల పరిస్థితులే లభించడం కష్టం. మనం చేయవలసిందల్లా పరిస్థితులకు అనుగుణంగా వీలైనంత వరకు సర్దుకుపోతూ, వాటిని మనకు అత్యంత లాభదాయకంగా పనికి వచ్చేటట్లు చేసికోవడం. అటువంటి సందర్భాలలో కూడా సతతస్మరణ చాలాబాగా ఉపయోగపడుతుంది అన్ని చోట్లా కుటుంబ సమస్య తీవ్రంగానే ఉంది ఏదోవిధంగా దానిని భరించవలసి వస్తుంది.

DORMANT SENSES(A)

ఇప్పుడు చెప్పు అలాంటి స్థితి కలిగిన వ్యక్తి ఎందుకు ప్రకృతి సహాయం పొందలేడు ? నా ప్రయోజనం వ్యర్థమైన పొగడ్తలతో ఆనందించడానికి కాదు. అత్యున్నత సాంస్కృతిక సిద్ధి పొందిన అరుదైన వ్యక్తి యొక్క జ్ఞాన లక్షణాలతో అందరినీ మేలు పొందాలని చెబుతున్నాను. ఒక విషయం ఈ సందర్భంగా వదిలి వేసింది గమనించాల్సింది. అన్ని సాధనలు చేస్తూ కూడా రామచంద్ర తన ఇంద్రియాలను ఎంతగా నిద్రాణం చేశాడంటే అతడికి ముద్రలు ఏర్పడడం లేదు. ఈ ఇంద్రియ సంబంధమైనట్టి ఇది చాలా ప్రత్యేకమైన విషయం. నా ఉద్దేశ్యము ఇక్కడ అతడిని ప్రశంసించుట కాక అతడిని ప్రశంసించే సందర్భం లో ఎంతగా ప్రశంసించినా ఇంకా అది సరిపోదు. నా ఉద్దేశ్యము ప్రజలు అతడిలా అవ్వాలని. అందువలన పూజ్య గురుదేవులు గారి కృపను తమ వైపు ఆకర్షించి మరియు కేంద్రీకరించుకోగలరు !"

DOUBT అనుమానం

ఇక్కడకు వచ్చే ప్రతీ వ్యక్తి అనుమానంతోనే కొనసాగుతున్నాడు. తన సామర్థ్యాన్ని శీతోష్ణాలను శోధించే పరికరంగ తయారు చేసుకొని పరీక్షిస్తూనే వుంటాడు. ఇక్కడ ఉష్ణము వుండదు. శీతలం వుండదు. అందుచే వారప్పుడు తమ కల్పనాశక్తిని వినియోగించి ఏదో ఒక నిర్ణయానికి వస్తారు. అనుమానంతో వస్తారు కావున అది వారిని నిరాధారమైన నిర్ణయాలకు తీసుకు పెడుతుంది. నిజాన్ని చెప్పగల వారెవ్వరు కనపడరు. అనేకమంది అసత్యాన్నే వాస్తవత్వంగా చిత్రీకరించారు.

DREAM కలలు

ఒక రచయిత ఇలా అంటాడు: "ఎవరైనా ఆధ్యాత్మిక స్థితిని తెలుసుకోవాలనుకుంటే, అతనికి వచ్చే కలల ద్వారా అతను బాగా చూడవచ్చు. ఆలోచనలు పవిత్రంగా ఉంటే దృష్టి కూడా బాగుంటుంది మరియు అలాంటి కలలను చూస్తారు. కాబట్టి అన్ని చోట్లా భక్తి అవసరం.

దీని కోసం, సహజ్ మార్గ్ సిస్టమ్‌లో, శుభ్రపరిచే పద్ధతులు కూడా ఇవ్వబడ్డాయి మరియు మాస్టర్ దానిపై ఒత్తిడి తెచ్చారు. హృదయం శుద్ధి అయినప్పుడు, ఒక మనిషి కలను చూస్తాడు; ఆలోచన కంఠచక్రం లేదా ఫారింజియల్ ప్లెక్సస్‌తో సంబంధంలోకి వచ్చినప్పుడు, అది మాయ స్థూల రూపంలో ఉంటుంది. ఈ విషయం నాకు తెలుసు. ఒక వ్యక్తి కంఠచక్రంలోకి వెళ్ళడానికి సాధన చేస్తే, అతను మేల్కొనే స్థితిలో కూడా కలలను చూడగలడు. పగటిపూట మనం పేరుకుపోయే ఆలోచనలు రాత్రిపూట కలలు కంటామని అమెరికాలోని ఒక వైద్యుడు చెప్పారు.

ప్రపంచం ఒక కల లాంటిదని, దానిని అలానే తీసుకోవాలని మనం పట్టుదలతో వింటున్నాం. బోధకులు ఎప్పటినుంచో గట్టిగా నొక్కి చెబుతున్నప్పటికీ, ఈ పుస్తకాల పురుగులు ఆ వెలుగులో దానిని దృశ్యమానం చేయలేకపోయాయి. వాస్తవానికి, ఇది ఒక అంతర్గత స్థితి, ఇది ఒక వ్యక్తి దానిని చేరుకున్నప్పుడు సరైన అభ్యాస ప్రభావంతో స్వయంచాలకంగా వికసిస్తుంది. మన మనస్సును అలా అంగీకరించమని బలవంతం చేస్తే, అది కేవలం బూటకమే అవుతుంది, వాస్తవికతకు దూరంగా ఉంటుంది. ఇది నిజానికి మార్గంలో ఒక యాత్రికుడు తన ప్రయాణ సమయంలో ఎదురయ్యే నిర్దిష్ట ప్రదేశం యొక్క పరిస్థితి. మనం ఈ అనుభూతిని కృత్రిమ మార్గాల ద్వారా కఠినతరం చేసి, తద్వారా మనం జ్ఞానాన్ని సంపాదించుకున్నామని మరియు వాస్తవానికి ప్రపంచాన్ని ఒక కలగా గ్రహించామని నిర్ధారణకు వస్తే అది చాలా మోసపూరితమైనది. ఈ ప్రదేశం యొక్క లక్షణం శాంతి అంటే మనం పూర్తిగా గ్రహించినట్లు. ఐడెంటికాలిటీని సాధించడానికి మనం దాని నుండి బయటకు వచ్చినప్పుడు, పరిస్థితి యొక్క పూర్తి అనుభవాన్ని పొందుతాము. ఈ స్థితిలో, ఎండలో ఉన్న వ్యక్తి వేసవిలో నదిలో చల్లగా స్నానం చేసిన తర్వాత అనుభూతి చెందే తాజాదనాన్ని మనం అనుభవిస్తాము.

ప్రపంచం ఒక కలలా అవాస్తవమని చెబుతారు, నేర్చుకున్న ఉపాధ్యాయులు ప్రజలను అలా ఆలోచించేలా ప్రేరేపిస్తారు. కానీ కలలో ఉన్నంత కాలం ఎవరికీ కల నిజం కాదు. అదే విధంగా, మనం ఈ ప్రపంచ స్వప్నభూమిలో ఉన్నంత కాలం అది మనకు అసత్యంగా కనిపించదు. మనం మేల్కొని ఉన్నప్పుడు లేదా మరో మాటలో చెప్పాలంటే, మనం దాని నుండి

దూరంగా ఉన్నప్పుడు మాత్రమే ఒక కల మనకు అవాస్తవంగా కనిపిస్తుంది. అదేవిధంగా మనం భౌతిక స్పృహ పరిధిని దాటినప్పుడే ప్రపంచం మనకు అవాస్తవంగా కనిపిస్తుంది. కానీ ఇది కేవలం ఆలోచించడం, ఊహించడం లేదా "ప్రపంచం అవాస్తవం" వంటి పదాలను నిరంతరం పునరావృతం చేయడం ద్వారా సాధించబడదు. "అంతా మాయ లేదా భ్రాంతి". ఈ పరిస్థితిని అభివృద్ధి చేయడానికి సరైన మార్గాలు అవసరం.

DUTY కర్తవ్యము

మనము వున్న పరిస్థితులలో దైవిక చింతనతో, యించుమించు ఒకేవిధముగా నుండు దివ్యాదేశములకు కట్టుబడి యుండవలెను. అవి వ్యక్తి యొక్క సాధారణమైన విధులలో ముఖ్యమైన వాటితో కూడి యుండును.

తాము ఆలోచనలు, ఉద్రేకాల రొంపిలో నుండి బయటపడడానికి అతి కష్టముతో ప్రయత్నిస్తున్నామని అనేకమంది సహచరులు నాకు వ్రాస్తూ వుంటారు. అది అభ్యాసి విధి అనడంలో సందేహం లేదు. ఆ స్థితికి అతడు యెదిగినప్పుడు, దానికి తగిన విధంగా పని మొదలవుతుంది.

మనము మన దృష్టిని భగవంతునివైపు మరల్చి, శాశ్వత సత్ తత్వ ప్రాప్తినే ప్రాథమిక జీవనలక్ష్యముగా భావింతుమేని దానినే ప్రపంచములో తక్కిన అన్నిటికంటె సర్వోత్కృష్టము గాను, సర్వప్రథమము చూడనారంభింతుము. అట్లని మనము మన ప్రాపంచిక బాధ్యతల మరచి, మనపై ఆధారపడిన వారికి దుఃఖమును, దురవస్థను గాను కల్గించునట్లుగా మన కర్తవ్యమును నిర్లక్ష్యము చేయుమని కాదు. దైవమునెడల యెట్లో వారిపట్ల కూడా, తగని బంధనముల నేర్పరచుకొనకుండా తగిన రీతిలో మన కర్తవ్యమును ఎప్పుడునూ ఏమరకుండా నిర్వర్తించవలెను. ఇందుకు మన విరామ కాలములో (పడుకొనబోవుటకు ముందైనచో మరింత మంచిది) కొన్ని నిమిషములు వినియోగించి, ధర్మపథమున దైవ సహాయ సహకారముల అపేక్షించి, శ్రద్ధతోగూడిన హృదయముతో దేవుని ప్రార్థించవలెను. ఇట్లు మనము సక్రమముగా భక్తి ప్రేమలు నిండిహృదయముతో చేసిన ప్రార్థన ఎన్నడును వమ్ముకాదు.

అట్లు కర్తవ్య పరాయణత మనలో మేల్కొలపబడి, మన హృదయములందు భగవద్భావము ప్రధానరూపము దాల్చి, మనము శాశ్వత సత్ తత్వప్రాప్తిని జీవిత ప్రాథమిక లక్ష్యముగా తీసికొన నారంభింతుము. సహజముగా దానిగురించిన తపన మనలో దృఢతరమగుచుపోవును. అట్లు మనము ఎన్ని వ్యాపకములు, వ్యసనములున్నప్పటికిని, దైనందిన కార్యక్రమములలో కూడ భగవంతుని పలుమారు స్మరించుట జరుగును. కర్తవ్య పథమునుండి వైదొలగుట నిజమునకు కేవలము క్రమశిక్షణలేని అశిక్షిత మానసిక కార్యకలాపములవలననే కాని పరిస్థితులవలనను, బాహ్యవ్యాపకముల వలననూ కాదు. కేవలము దైవపరమైన జ్ఞానమే పెక్కు మానసిక దుర్గుణములను మాన్పి, మనదారియందలి కష్టములను తొలగించును. మనమావిధముగా మన ప్రాపంచిక కార్యకలాపములందు దినములో చాలభాగము వరకు భగవత్పరమైన జ్ఞాపకమును కలిగియుండవలెను.

శిష్యుని ఉన్నత పురోగతులు గురువు హృదయమున నిస్సందేహముగా ప్రధానస్థానమును ఆక్రమించియుండును. వాటికొరకు గురువు కూడ తన శక్తిమేరకు శ్రమించును. అంతమాత్రమున మనము మనవంతు పనికూడ అతనికే వదలిపెట్టి వూరకుండుట సరికాదు. ఎంతమేరకు మనకు మనమే నిర్వర్తించగలమో అంతమేరకు మన నిమిత్తము అతడనవసరపు శ్రమకు లోనుగాకుండ యత్నించుట మన ధర్మము. మన కర్తవ్యమును ఎట్టి సందర్భమునను నిర్లక్ష్యము చేయరాదు

ఘజనీ మహమ్మద్కు ఆయాజ్ అనే బానిస ఒకడుండేవాడు. అతడిని ఘజనీ మహమ్మద్ ఎక్కువగా ప్రేమించే వాడు. చక్రవర్తి యొక్క ఈ ప్రవర్తన ఆయన ఆస్థానంలో యితరులకు నచ్చలేదు. “ఆయాజ్ను అంతగా ఎందుకు ప్రేమిస్తారు?” అని ఎవరో చక్రవర్తిని అడిగారు. కొంత సమయం దాటిన తరువాత చక్రవర్తి తన ఆస్థానంలో ఉన్న ప్రతి ఒక్కరిని భారతదేశం నుండి తను తీసుకువచ్చి దర్బారు భవనంలో పైనుండి వ్రేలాడగట్టిన ఎంతో ఖరీదైన వజ్రాలవృక్షాన్ని తునాతునకలు చేయమని ఆజ్ఞాపించాడు. కాని అతడి ఆస్థానంలో ఎవ్వరు కూడ దానిని ముట్టుకోలేదు. అప్పుడు చక్రవర్తి ఆయాజ్ను పిలిచి ఆ వజ్రాల వృక్షాన్ని ముక్కలు

ముక్కలుగా చేయమని ఆజ్ఞాపించాడు. వెనువెంటనే ఆయాజ్ తన ప్రభువాజ్ఞను శిరసావహించి దానిని తునాతునకలు చేసాడు. "నేను ఆయాజ్ను ఇందుకు మాత్రమే ప్రేమిస్తాను. అతడు నా ఆజ్ఞను శిరసావహించడం తన కర్తవ్యంగా భావించి లాభ నష్టాలను గురించి ఎన్నడు విచారించలేదు" అని చక్రవర్తి తన ఆస్థానంలోని వారికి చెప్పాడు. అందుచేతనే కర్తవ్యాన్ని కోరిక అని అనడానికి వీలులేదు

ఎవ్వరినీ సోదరుడు, పుత్రుడు, పుత్రిక అనుభావంతో తీసికొనకుండ, ప్రతి ఒక్కరి స్థానము, వ్యక్తిత్వముల ఎడల తగు గౌరవంతో నీ కర్తవ్యాన్ని నిర్వహించమని సలహాయిస్తే దానిలో తప్పేముంది? దాహం వేసిన వ్యక్తి నీటిని అది నీరని తెలియకుండా తీసుకున్నంత మాత్రాన అది అతడి దాహాన్ని తీర్చదా? ఒక వ్యక్తి తను ఆలోచించే దానిని, చెప్పే దానిని నిజంగా ఆచరించి తీరాలి.

DUTIES FOR SATHSANGHIS

శ్రీ రామచంద్ర మిషన్ సోదర సభ్యులందరికీ సామాన్య విధులు.

1. ఉదయం తొందరగా మేల్కొని ప్రకృతి నియమాలు అనుసరించుట.

2. అలవాట్లలో సరళత, భోజనము మొదలగు వాటిలో మితముగా ఉండుము.

3. పవిత్రంగా ఉదారంగా ఉండుట

4. పలుకులు భావనలు మరియు చర్యలలో సత్య-సంధత

5. తమ స్వంత పిల్లలపై చూపేటట్లు ప్రతీవారి పైసానుభూతి.

6. తానున్న పరిసరాలలో సహచరులకు సేవా భావము కలిగి ఉండుట.

7. యావత్ ప్రపంచమూ ఒకే కుటుంబము వర్గముగా తలచి ప్రతీవారికి హక్కు ఉన్నదని భావించాలి.

8. మహోన్నత ప్రభువుకి, గురుదేవులకు ఆయన సంస్థకు విశ్వాసపాత్రులై ఉండుట.

9. పూజకై రెండుపూటలా నిమిత సమయానికి అంకితం చేయటం.

10. సంస్థ యొక్క ప్రతి అభ్యసి రాత్రి పడుకునేముందు సంస్థ విజయానికి ప్రకృతి నియమాలు మరియుసంస్థ నియమాలు అనుసరింప కలిగే దృఢచిత్తమునకై తప్పక ప్రార్థన సమర్పించాలి ఇది చాలా ప్రముఖమైన విషయము.

ఇది ప్రతివారికి, చిన్నయినా, పెద్దయినా బద్ధులై ఉండాలి. ప్రత్యేకమైన వారి విషయంలో మినహాయింపు ఉంది. వారు వారికి ఇవ్వబడిన ఆదేశములకు కట్టుబడి ఉండాలి.

DUTIES OF A TRAINER

"ప్రతి వారికి ఒక పని అప్పగింప బడవలెను మరియు వారు దానికి బాధ్యులుగా ఉండాలని నేను ఇష్ట పడుతున్నాను మరియు వారి హృదయాలు కూడా వారిని ఆ పనుల ఎడల బాధ్యులుగా పట్టి ఉంచాలి. నా ఉద్దేశ్యం ఏమంటే ప్రతి వారు బాధ్యతను అనుభూతి చెందేది తన స్వీయ హృదయం చేతనే !

నూతన తరము వారే ఉత్సాహముతో పని చేయ గలుగుతారు. ముఖ్యమైన పనులు మరియు సమర్థులైన వారికి దైవ కార్యములు అప్పగించబడాలి. అలాంటి వ్యక్తులకు పనిని ప్రత్యేక మొగ్గు చూపించే అప్పగించాలి. వారు ఇతర ముఖ్యమైన పనిలో కూడా నిమగ్నమై ఉండవచ్చును. అయ్యో మీరు సంఖ్యలో కొద్దిమందే! అయినప్పటికీ కూడా మీలో భేద భావములు దాట బడలేదు! భగవంతుడు క్షమించు గాక అలాంటి విషయం భావి తరములలో ఎన్నడూ పొడసూప కూడదు. నా పరిధిలోని శిష్యులు ఇప్పటికే చెడిపోయారు. నేను చేసిన పొరపాట్లు వెలుగులోనికి వచ్చాయి. నా సహాధ్యాయులకు మరియు శిష్యులకు నేను చూపించిన సానుభూతులు బాగా బదులు తీర్చాయి. ప్రజలు సంఖ్యలో కొద్దిమందే ఉన్ననూ మీరు అందరూ కలిసి మెలిసి ఉండే నిర్వహించలేని మరియు పూర్తి చేయలేని పని ఉండదని నేను హామీ ఇస్తున్నాను. సహాయము అంతేకాక దైవసహాయము మీతో ఉన్నది. దృఢ నిర్ణయమే కావాల్సినది. అదియే చైతన్యమును సృజిస్తుంది. మరియు దివ్య సాయము పనిచేయడం ఆరంభ మవుతుంది. ఎంతయో కార్యనిర్వహణల నుండి తీసి వేయడం జరిగింది. దైవం క్షమించు

గాక మిగిలిన వారిలో కూడా మరల తీసి వేయబడడం జరగకుండ గాక! ఒక వ్యక్తి బాధ్యత తో భారము పొంది ఉంటే చిత్రమేమంటే మొదటి వ్యక్తి ఆ బాధ్యత నెరవేర్చునట్లుగా అతనికి ఆ బాధ్యత అప్పగించిన వ్యక్తి కూడా దానిని చూడాలి మరియు ఏదో ఒకటి చేయాలి. ఒక రాజు ఎవరైనా అధికారి యొక్క హక్కులు తీసి వేస్తే అది ఆ అధికారి యొక్క మరియు రాజు యొక్క ఆధిపత్యము మరియు మొత్తం వ్యవస్థ ఏర్పాటు పతనాన్ని కూడా సూచిస్తుంది. అందుకే ప్రకృతి తాను ఎవరికైతే బాధ్యత ప్రసాదించినదో అతనికి తగు సహాయకులను ఏర్పరచి కార్యము పరిపూర్ణముగా చేయడంలో అపజయ మొందదు. ప్రతి పరిస్థితుల్లోనూ పనికి సంబంధించి అందరి సహకారముతో నిర్వహించబడి మరియు ఏ వ్యక్తి అయితే 'అంతిమ దశ' (Ultimate State - Permanent Base – DHUR) ను పొందాడో అతని సహాయం కోసం అర్థించుట ఉత్తమమని నేను భావిస్తున్నాను. నేను భావి తరముల నా శిష్యరికం వరుసలోని వారికి ఒక గమనికను వదులుతున్నాను. అది పెద్ద అక్షరములతో వ్రాయబడి ప్రముఖముగా చూప బడ్డవలెను. ఏ వ్యక్తిని కూడా అర్హుడు చేయబడకుండా ఉన్నత దశలకు తేబడ రాదు. ఉన్నత దశలకు తేవలెనని ఏ వ్యక్తిని గూర్చి అనుకున్నట్లయితే మార్గదర్శకుడు మరియు శిష్యుడు కూడా శ్రమకు బద్ధులైఉండాలి!

DUTIES OF A TEACHER (PRECEPTOR OR GUIDE)శిక్షకుని కి విధులు:

1. ఇతరులకు శిక్షణ ఒసంగుట ఎలా ఉండాలంటే వారిని తన స్వంత సోదరులుగా భావించాలి.

2. సోదరాప్రేమా సానుభూతీ శిష్యుల పట్ల ఉండాలి. నీ గురుదేవులు పూజ్య లాలాజీ సాహెబు ఈ విషయంలో గట్టిగా అనుసరించాలి.

3. సంభాషణా శైలి విధేయత మృదుత్వము కలిగి ఉండాలి. తన తోనే మాట్లాడుతున్నట్లుగా నిశ్చల నది ప్రవాహం వలె పలుకులు కొనసాగాలి.

4. అందరూ భగవంతుని సృష్టి, కావున వారిని హృదయపూర్వకంగా గౌరవించి మరియు ప్రేమించవలయును.

5. సత్సంగ సమయంలో వ్యర్థ భాషణలు అనుమతించ బడరాదు.

DYING మరణిస్తున్నాను, చనిపోతున్నా

నేను చనిపోతున్నా నని కలలు కన్నాను మరియు అపారమైన శాంతిని అనుభవించాను. రోజంతా చాలా మంచి పరిస్థితి కొనసాగింది. అది అనుభూతి కంటే బలంగా ఉన్నప్పుడు అన్ని ప్లెక్సీలలో (చక్రాలు) లేని పరిస్థితి ప్రారంభమవుతుంది. అభ్యసి తన స్వంత గుర్తింపును కోల్పోయి కేంద్రం యొక్క పరిస్థితిలో మునిగిపోయాడని అర్థం

DYNAMIC METHOD చైతన్యవంతమైన పద్ధతి

మనము చైతన్యవంతమైన పద్ధతులను అనుసరించాలి. ఆ పద్ధతులు ఏవి? ఏవి మనలో ప్రారంభంనుండే అనంతత్వ లక్షణాలను ప్రవేశ పెట్టగలిగేవో అవి. ఈ వాక్యములోని అర్థాన్ని మరింత బాగుగా అవగాహన చేసుకొంటే నేను పాఠకులకు చాలా కృతజ్ఞుడనై ఉంటాను.

అసలైన మౌలిక గుణాలను తమ కేంద్రాలలోనికి గ్రహించినవారు, ఉన్నత కేంద్రాలనుండి దిగువ కేంద్రాలలోనికి భక్తి విశ్వాసాలను శక్తిని ప్రసరింపచేయునట్టి ప్రక్రియ తెలిసినవారు, అభ్యాసులు కూడ అవే గుణాలను తాము పొందగలిగేట్లు వారిలోనికి వీటిని ప్రవేశ పెట్టడానికి వీలవుతుంది. దీనికై ఒక చైతన్యవంతమైన వ్యక్తి ఆవశ్యకత ఎల్లప్పుడు కలదు. మన కేంద్రాలలో పేరుకుపోయిన ఫౌల్యతను మనము తొలగించుకోనంతవరకు, దివ్యకృప లేదా ఉన్నత కేంద్రాల ప్రభావము మనకు చాలా దూరమౌతుంది

ఒక వ్యక్తి తన శిష్యులను సర్వోన్నతమైన శక్తితో ప్రోత్సహించే సామర్థ్యాన్ని పెంపొందించుకోనంత వరకు ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వడానికి తగినవాడు కాదు.

DYNAMISATION SPIRITUAL క్రియాశీలక ఆధ్యాత్మికత, ఆధ్యాత్మిక చైతన్యం

బ్రహ్మాండ మండలం వరకు చేరిన అభ్యాసీలో చైతన్య స్థితిని సృష్టించడం కోసం, ఈ క్రింది ప్రక్రియను అనుసరించవలెను. ఇక్కడ ప్రాణాహుతి ప్రసారం బిందువులకు ముక్కోణపు పద్ధతిలో జరుగుతుంది.

A, B & A, అభ్యాసీలో చైతన్య స్థితిని ప్రేరేపిస్తుంది. కొంతమంది అభ్యాసులు సహజంగానే చైతన్యంగా ఉంటారు, గనుక, వారంతట వారుగా చైతన్యాన్ని పెంపొందించుకునేందుకు అభ్యాసులకు తగినంత సమయాన్ని ఇవ్వవలెను.

DYNAMOS సృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రము (డైనమో)

మనిషి ఏదో విధంగ తనలోని పశుత్వాన్ని వదిలి నిజమైన మానవుడగుటకు ఒక పద్ధతి కనుక తెలిస్తే ఎంతో బాగుంటుందని నా తీరిక వేళల్లో అనుకుంటుండేవాడిని. సృష్టిలోను, నాలోను అంతటా పరిశీలించినప్పుడు, నేను రెండు విద్యుత్ యంత్రాలను (డైనమో)లను చూసాను. మొదటిది వ్యక్తిగత సృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రం, రెండవది విశ్వసృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రం. ప్రస్తుతానికి నేను రెండవ యంత్రం జోలికి పోవడం లేదు. ఎందువలనంటే దానిని ఉపయోగించే శక్తి ఆ విశిష్ఠ యుగపురుషుడికి మాత్రమే వుందని నాకు తెలుసు కావున. సామాన్య మహాత్ములెవ్వరు దీన్ని గురించి కనీసం ఆలోచించలేదు. ప్రస్తుతం మన సంస్థలో దాన్ని ఉపయోగించగలవారు ఇద్దరు, ముగ్గురు ఉన్నారు. కాని యీ విషయంలో నేను వారికెటువంటి సూచనను యివ్వదలుచుకోలేదు. దానికి కారణం నేను వారు అక్కడ ఉండడానికి ప్రత్యేకమైన శక్తిని యివ్వాలి. లేనట్లయితే వారి యీ జీవితం దానిలో లయం అవుతుంది.

నేనిప్పుడు వ్యక్తిగత సృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రాన్నిగురించి చెప్తాను. నాగురువర్యుల అనుగ్రహం వలన దీన్ని పరిష్కరించగలిగాను. ఆయనిచ్చిన పరిష్కారం చాల మంచిది. నేను దాన్ని గురించి భావించినదంతా కూడ సరైనదేనని నాగురువర్యులు కూడ ఆమోదించారు. ఈ పరిష్కారంలో ప్రమాదం ఏమీలేదు. అది చాల ప్రయోజనకరమైన సాధనం. దాన్ని ప్రయోగించే వ్యక్తి ఎంతో మెళకువగా ఉండాలి. పరిశీలన నిమిత్తం ఇద్దరిని తీసికొన్నాను. కాని జీవిత కాలమంతటికి కేవలం ఒక్క ప్రయోగమే సరిపోతుందా లేక కొంత విరామం తరువాత అనేకమార్లు ఆ ప్రయోగాలను తిరిగి చేయాలా అన్నది చూడాల్సివుంది. నేను ప్రాణాహుతి ప్రసారం చేసిన వారిలో మార్పుల సూచనలు కనపడుతున్నాయి; అది ఏరకం మార్పు అనేది, ఆవిషయం దృష్టిలో వున్నప్పుడు మాత్రమే. తెలిసికోడానికి వీలవుతుంది. ఈ విధానాన్ని "అణుపద్ధతి" అని అనవచ్చు.

EAGERNESS ఆసక్తి, ఉత్సాహములు

తమ స్వప్రయత్నం చేతనే ఉన్నతంగ పైకి వెడుతున్నారనే సంతోషకరమైన వార్తను ఎవ్వరూ తెస్తున్నట్లు కనబడడం లేదు. ఎక్కువ భాగం వారి కొరకు నేనే ప్రతీది చేయవలసి ఉంది. వారిని మార్గంలో ఉంచడం; దైవకృపతో వారిని ఉత్తేజితం చేయడం; వారిని శుద్ధం కావించడం; పైకి తీసికొని పొతూ అత్యున్నత స్థాయిలందు ఉంచడం. ఇదంతా ఎందువలన జరుగుతోంది; వారందరినీ అతి స్వల్ప కాలంలో అత్యున్నత స్థానమున చూడాలని ఇది నాకు ఉన్న అపరిమితమైన ఆతృతవలననే అయి ఉండవచ్చు. ఈ భావం యొక్క ప్రభావంగ నేను ఎల్లప్పుడు వారికి గల సామర్థ్యానికి మించి, ఆఖరుకు ఆకలి లేనట్లు చేసేవరకు కూడ, ఆధ్యాత్మికంగ ఆహారాన్ని యిచ్చి పోషిస్తున్నాను. దాని ఫలితంగ యింకా కావాలనే ఆకాంక్ష కొంతకాలము వరకు తగ్గి ఉంటుంది. కాని దానంతటితో కూడ, అభ్యాసికి ఉండవలసినట్టి ఆసక్తి, ఉత్సాహాలు లోపించి ఉన్నాయనడాన్ని కాదన లేము.

EASINESS IN UNEASINESS

సౌఖ్యమునకు అవలయిన్నది అసౌఖ్యము. ఏకరీతి స్థితి కి భంగము కలిగినప్పుడు మనిషికి దాని ఎరుక తెలియును. సౌఖ్యమున్నంత వరకు చికాకు తెలియదు. మనము ధ్యానము సహాయముతో పొందిన స్థితి మనము మరల వెనుకకు మరలునట్లు చేయును(Repulse) మనసు యిక్క స్వభావములు, బయటికి పోవుచున్నప్పుడు అది సౌఖ్యస్థితిని తాకినట్లయిన దానికి వ్యతిరేకమైన స్థితి (అసౌఖ్యము) సంభవించును. అందువలన మనము బయటకు పోవుచున్న మనో ప్రవృత్తులను కూడా కొంత శాంత పర్చుటకు ప్రయత్నించవలయును. యిప్పుడు చికాకు గురించి నీకు కొంత చెప్పెదను. ఏదో విధముగ మనిషి చికాకుస్థితి లోసౌఖ్యమును అనుభవించగలిగి నట్లయిన అప్పుడు బయటికి పోవుచున్న మనో ప్రవృత్తులను అతను సౌఖ్యపరిధి లోనికి ప్రవేశింపనీయదు.

(ఏదో ఒక విధంగా ఒక మనిషి అసౌకర్యంలో తేలికగా అనిపించడం ప్రారంభించగలిగితే, అప్పుడు అతను దానిలోకి ప్రవేశించడానికి బాహ్య ధోరణులకు స్థానం ఇస్తాడు.)

EARNESTNESS ఆర్తత

పెడదారి పట్టిన మీ స్వీయ చర్యల కారణంగానే మార్గాన ఉన్న అవరోధాలు కొన్ని ప్రత్యేకంగ సృష్టించబడినాయి. కాని మీకు మనః పూర్వకంగ మీ ధ్యేయంపైనే శ్రద్ధ ఉండిన, యీ విషయాలు వాటంతట అవే కరిగిపోతాయి. మీరు హృదయ పూర్వకమైన ఉత్సాహబలంతో అందుకై నన్ను ప్రేరేపించినట్లయితే నేను కూడ మీకు యీ విషయంలో సహాయకారిగా ఉండగలను.

ECSTACY పారవశ్యం

ధ్యానం లేదా ధ్యేతకం లేదు. మొత్తం 24 గంటలూ ఒక స్థితిమాత్రమే నాలో ఉంటుంది. అయినప్పటికీ, ఆనందం యొక్క ప్రవాహం తీవ్రతతో దిగినప్పుడు, తరంగాలు లోపల అనుభూతి

చెందుతాయి. అక్కడ ఆవేశం లేదా చాలా ధైర్యం ఉన్నప్పటికీ. నేను ఈ పరిస్థితిని పారవశ్యం అని పిలుస్తాను. మరియు నేను దానిని అలా పేర్కొనకపోతే, అది దైవిక ఆశీర్వాదానికి కృతఘ్నతతో సమానం

EDUCATION చదువు

నేను బాగా చదువుకున్న వాడిని కాదు కావున బహుశః "విద్య" అనే మాటకు గల నిజార్థాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నానేమో. నేను అవిద్య స్థితిలోనే జన్మించాను. ఇప్పుడు మరింత అవిద్య స్థితిలో ఉన్నాను.ఎందుచేతనంటే నా హృదయ గ్రంథాన్ని తెరిచినప్పుడు, దానిలో నాకు కనబడిన ఒకే ఒక పదం "అవిద్య".

EFFIGY సమర్థత

తగినంత అభ్యాసం లేకుండా మీరు అతని చిత్తాన్ని మీ వైపుకు ఆకర్షించడానికి ప్రయత్నిస్తే, అది మీ స్వంత సంకల్పమే మీలో పనిచేయడం ప్రారంభమవుతుంది మరియు తద్వారా మీరు మీలో కల్పనలు మరియు ఎక్కువ ఆలోచనలు తప్ప మరేమీ ప్రసారంచేయరు. పరిస్థితి మీ దృష్టికి ఆధ్యాత్మికత యొక్క ప్రతిరూపాన్ని మాత్రమే ప్రదర్శిస్తుంది.

EGO అహం

హృదయ మండలానికి అవతల చేరి ఉన్నటువంటి మనోమండలం అహంకార మండలం. దానిని దాటిన వాడు అహంకారం అత్యంత సూక్ష్మ దశను పొందిన స్థితికి చేరుకుంటాడు. ఇంకా ముందరకు వెళ్లి కేంద్ర మండలంలో ప్రవేశించినప్పుడు అహంకారం విశిష్టత్వముగా మార్పు చెందుతుంది. మొదటి దశలలో యీ వ్యక్తిగత అస్తిత్వము స్థూలమైనటువంటిదిగా ఉంటుంది. కాని ఆ మండలంలో వరుసగా వచ్చే వలయాల గుండా ముందుకు పోతున్నప్పుడు అస్తిత్వము దాని పరిపూర్ణ స్థితిని పొందేవరకు మరింత సూక్ష్మం చెందుతూ ఉంటుంది. అప్పుడు అహంకారం దాదాపు సంపూర్ణంగ నిర్మూలన అయినట్లు భావించవచ్చు.

మాయావలయాన్ని దాటినటువంటి మహాత్ములు ఉండవచ్చు. కాని వారిలో పదకొండు ఆవరణలను అన్నింటిని ఛేదించగలిగిన వారు ఒక్కరు ఉండడం కూడ అరుదు. వారిలో అనేకమంది స్థూలమైన వాటినైనా వదిలించుకోలేకపోయి ఉంటారు. ఇంక సూక్ష్మము, అత్యంత సూక్ష్మము అయినటువంటి వానిని గురించి వేరే చెప్పనవసరం లేదు. ఏది ఏమైనప్పటికి అహంకారం నుండి పూర్తిగా విముక్తులు కావడం అసాధ్యమే. ఎందువలనంటే, దైవానికి, మానవునకు మధ్య నామ మాత్రమైన భేదము ఉండవలసిన అవసరం ఉంది. వాస్తవానికి మానవుణ్ణి దైవం నుండి వేరుగ ఉంచే తెర అది మాత్రమే. ఈ తెర నిమ్నస్థాయిలలో అపరిష్కృతముగాను, స్థూలంగాను ఉన్నప్పటికి సాధకుడు మండలముగుండా పురోగమిస్తున్నప్పుడు అది మరింత సూక్ష్మము, సున్నితము అయి చివరకు దాదాపు నామమాత్రంగా ఉంటుంది. ఈ చివరి దశను నిజానికి యాత్ర పూర్తయిందనడానికి చిహ్నంగ తీసికోవచ్చు. అక్కడసాధకుడు అనంతములో లయమును పొందినట్లుగాని, పరబ్రహ్మముతో ఏకత్వమును సాధించినట్లుగాని భావించవచ్చు. కాని అటువంటి వాడు, నిజానికి అరుదే అయినప్పటికి, బహుశః అనేక యుగములలో ఒక్కసారే ఉనికిలోకి వస్తాడు; అది కూడ ప్రకృతి తన కార్య నిర్వహణకై భూమిపై ఆయన ఉనికిని కోరినప్పుడు మాత్రమే ఆయన వస్తారు. అహంకార, ప్రజ్ఞ యొక్క చివరి దశను పొందడానికి మీరు ప్రయత్నం చేయాలని ప్రోత్సహించడానికి మాత్రమే నీకు దీనిని వ్రాయడంలో గల నా ఏకైక ఉద్దేశం. అక్కడ దాదాపు అవ్యక్తిత్వము(non-entity) వరకు తగ్గుతుంది.

అహంకారము ప్రస్తుత పూర్వకవులందరి వలనను నిందింపబడినది. అహంకారము సర్వ కాలముల యందు చైతన్యము చలనము చేకూర్చును. నీవు ఒక పనిని చేయుట కవసర మైన శక్తి నీకున్నదని అహంకారము గుర్తు చేయును. కాని అహంకారము ఆత్మ సంబంధమైన దానిగ భావించుటకు బదులు శరీర సంబంధమైన దానిగ భావించెదము(నేను , శరీరము అని భావించెదము). నేను అత్మకు సంబంధించినదని భావించము) . నేను అనునది

(అహంకారము) దైవసృష్టి దానిని నీవు నాశనము చేయలేవు. నీవు దానిని మార్పు చేయవలెను.

ఒక వ్యక్తి విపరీతమైన ధనమును కలిగి, దానికి అతను గర్వించుచున్నాడని అనుకొనుము. అతను ఏమీ పాపము చేయలేదు. అతని గర్వభావము ఎవరికి హాని కలిగించదు.దాని ఫలితము అతని వివేకము మందగించును.

EGOISM. ఆత్మాభిమానం

ప్రజలు అహంకారము వెంటబడుచున్నారు. వారు దానికి బలియగుదురు. అది స్థూలశరీరాకారముగా గాని లేక దానికంటే అంత్యస్వరూపములో గాని ప్రత్యక్షమగుచున్నది. భగవంతుని తెలిసికొనుటలో నిదియొక ఆటంకము. అది హృదయ ప్రాంతములో ప్రారంభమగును. ఈ ప్రాంతము దాటగానే దాని స్థాల్యబలము తగ్గును. మరొక విధముగా చెప్పవలెనన్న, హృదయప్రాంతము దాటిన వారికి కర్తృత్వభావముమీది మమకారము తగ్గిపోవును. అప్పుడు మనోప్రాంతములో వారు ప్రవేశింతురు. ఈ ప్రాంతములోని అహంకారము చాల సున్నితమైనది. పరిశుభ్రము చేయబడిన అహంకార స్వరూపమే కాని దోష మెప్పటికిని దోషమే. దాని నివాసమైన మనోప్రాంతములోనికి వచ్చినప్పుడు దాని శక్తి పెరుగును. ఎందువల్లననగా దానితో వెళ్ళి, కంపనముల రూపములోనున్న చైతన్యమునుండి, శక్తిని బొందుదువు. ఇప్పుడు నీ గమ్యస్థానము ఉండవలసిన రీతిగా నున్నచో, దానిని పొందగల దీక్ష దృఢమై స్వచ్ఛముగా నున్నచో, కేంద్ర ప్రాంతమునుండి శక్తిని పొందుట ప్రారంభింతువు. ఆ ప్రాంతము ముందుకు పోదగిన మార్పుచేయును. కేంద్ర ప్రాంతములోనికి చొచ్చుకొని పోయినచో నది ఐక్యమైనట్లు తోచును. ఆ స్థానములో నీ శరీరమును విడుచువరకు నది ప్రాబల్యము వహించియుండును. అక్కడ భావము యుండదు. ఒక విధముగా నీవు నగ్నముగా నుందువు. అందుచే అహంకారము కూడ నగ్నముగనే కన్పట్టును. అది తుదకు ముక్తజీవుల అస్తిత్వమగును. అప్పుడది దాదాపు నశించినదనియే చెప్పవచ్చును. వివిధ రంగములలోని అహంకార స్థితులు నిర్ణయించుట ప్రజలకు తెలియజేయుటకై యీ విషయమింకను కొంత

చెప్పుట అప్రస్తుతము కాదని తలంతును. అహంకారమను భావము శరీరమునుండి పుట్టును. దీని ప్రభావముతో నీవేపని చేసినను స్థూలస్వభావము కలిగి, నీవే (శరీరమే) చేయుచుంటివని తలంతువు. ఇది అహంకారము యొక్క అధమ లేక అనాగరిక దశ. ఈ దశలో మనుష్యుని దృష్టి శరీరముపై నుండును. చూచునది, చేయునది శరీరముగనే భావించి దానిని అధిగమించి దూరము పోలేడు. భౌతిక శరీరము తప్ప యితర అభిప్రాయము అతనికుండదు. ఇది ప్రపంచములోని సామాన్య మానవుల స్థితి. ముందుకు పోయినకొలది, లోక వ్యవహారముల నడపునది నీ శరీరముకంటె నన్యవస్తువేదియో నీలో కలదని తెలిసికొనగలవు. ఇది అహంకారము యొక్క రెండవస్థితి. ఇక్కడ వ్యక్తి దృష్టి భౌతిక శరీరమునుండి అంతర్గతముగా మరలును. వివిధ మనుష్యులు వారివారి ఆలోచనలు విశ్వాసములను బట్టి వివిధములుగ భావింతురు. కొంతమంది ఆత్మయే అన్ని పనులు చేయుచున్నట్లును, శరీరము కార్మికుని చేతులలో పనిముట్టువలె మాత్రమే ఉన్నట్లు భావించెదరు. కార్మికుడే నిజముగా పనిచేయువాడు. పనిముట్లు అతని సహాయము కొరకు మాత్రమే! అట్లే ఆత్మయే నిజముగా పనిచేయుచున్నది. శరీరము కాదు. కొంతమంది వారి దర్శమైన మనస్సో, దైవమో, గురువో నిజముగా పనిచేయించువారని తలంతురు. ఇక్కడ భౌతిక శరీరము పనిచేయుచున్నదన్న అభిప్రాయమే మరువబడును. ఇంకనూ ముందునకు పొమ్ము! యే పని చేసినను శరీరముచేత గాని, లేక పైన సంగ్రహింపబడినట్లు శరీరమందలి మరియే యితరముచేత గాని చేయబడనట్లుగా తెలిసికొందువు. ఇప్పుడు సరియైన మార్గమునకు వచ్చి పనిచేయు కర్తను గురించి ఆలోచింపక పని తనంతటనదే జరుగుచున్నట్లు తెలిసికొందువు. కర్త శరీరము కాదు. మనస్సునూ గాదు లేక మరియే యితరమునూ గాదు. ఏదో మార్గమున పని దానంతటదే జరుగుచున్నది. ఈ స్థితిలో నెట్లు జరుగుచున్నది? ఎవరివలన? దేనిగుండా? అను ప్రశ్నలు మనస్సులో మెదలవు. ఇంకను ముందుకు పోయిన పనిచేయబడుచున్నదన్న భావము వుండదు. ఒక పనిచేయుటకు ముందుగాని, తరువాత గాని, ఏమి జరుగుచున్నది తెలియక, ప్రకృతి అవసరమునానుసరించి ఏది ఎప్పుడెట్లు జరుగవలెనో అప్పుడు అది జరుగుచుండునని మాత్రమే తెలిసికొందువు. ఈ విషయము ఈ క్రింది ఉదాహరణమువలన చక్కగా నర్థమగును.

ఒక మనుష్యుడు నిద్రించుచున్నాడు. నిద్రలో అతనిని దోమలు, చీమలు కుట్టును. లేక శరీరముపై కండూతి కలుగును. వెంటనే అతని హస్తమచటికి పోయి అవసరానుగుణముగా పని నెరవేర్చును. అతడు మాత్రము నిద్రావస్థలోనే యుండును.

ఇప్పుడతనికి ముందుగాని, అప్పుడు గాని, తరువాత గాని జరిగిన విషయము గుర్తుండదు. మేల్కొనిన తరువాత దాని గురించి ఏమియు జ్ఞాపకముకూడ నుండదు. ఈ మేల్కొనియూ నిద్రించువాని స్థితిని పొందునపుడు దానిని కొనసాగించి, అవసరానుగుణముగా పనిచేయుము. పనిని గురించి గాని, దాని కర్తను గురించి గాని ఆలోచింపకుము. అప్పుడు ఆ పనుల యొక్క ముద్రలు నీపై యుండవు. మరి కొలది దూరములో అదియొక గుర్తుగా మారును. ఈ అహంకారము యొక్క వివిధావస్థలు కేంద్ర ప్రాంతములో ప్రవేశించునపుడు దాదాపు నశించును. నేను చెప్పిన అస్తిత్వము, ముక్త జీవుల అస్తిత్వము యింకను కూడ మిగిలియే యుండును. సర్వమూ నశించి మహాప్రళయమున మాత్రమే అది అదృశ్యమగును. అప్పటికినీ శూన్యమని పిలువబడునట్టిది మిగులును. ముక్తజీవుల గుర్తులు గాని, మిగిలిన చరాచర ప్రపంచపు గుర్తుగాని లేక సమస్తమూ ఏకీభవించి వ్యక్తిత్వ అస్తిత్వములు బాయును. ఇది ఒక అస్తిత్వముగా నిలబడి సమయమురాగానే మరల క్రొత్తగా సృష్టి కార్యక్రమము సాగించును.

మనలను మనము గొప్పవారము అనుకుంటే మనం చేరవలసిన గమ్యానికి అడ్డుగోడ నిర్మించుకుంటాము. మనము బంధాన్ని సృష్టించుకున్నామన్న మాట. అది మన మార్గంలో ప్రతి బంధకంగా నిలుస్తుంది. మనలను మనం అధికులం అనుకున్నప్పుడు కలిగే హాని యేమిటి? ఇతరులను తక్కువగా చూడడం ప్రారంభిస్తాము. మనము కష్టపడి పయనించవలసిన మార్గం కూడా మూసుకుపోతుంది. నిజానికి మనం ధ్యేయాన్ని కోల్పోయి దారి తప్పినవారమవుతాము. ఒక వ్యక్తి ఒక ప్రత్యేక విషయంలో వేరొకనికంటే గొప్పవానిగా భావించినచో అది అనేక రూపులు దాల్చి అహంభావాన్ని పెంచుతుంది. దానివల్ల మనకు

లభించేది యేమీలేదు. మనమనస్సులో ఆత్మస్తుతి జరుపుకుంటాము. ఇలా వుండి మనం యెంతో పోగొట్టుకుంటాము.

EKAGRA-VRITTI ఏకాగ్ర-వృత్తి

విజ్ఞులు మానసిక ప్రవృత్తులను అయిదు విధములుగా విభజించిరి. ఇందులో మొదటిది క్షిప్తము అనునది ఇది ఆకలి, దప్పిక, కోపము, దుఃఖమువంటి భావములు కీర్తిసంపదలవంటి కోరికలు కలిగిన విచలిత మానసిక స్థితి. రెండవది మూఢము. ఇందు సోమరితనము, మాంద్యమును పెంపొందించు ప్రవృత్తులు చేర్చబడినవి. మూడవదైన విక్షిప్తము మనస్సును పవిత్రభావములనుండి దూరము చేసి, ధ్యాన కాలమున ఆలోచనలను పుట్టించునట్టిది. నాల్గవదియగు ఏకాగ్రవృత్తి యనునది మనదృష్టిని ఏకైక విషయముపైపు లగ్నము చేయించును. చివరిది నిరోధము. ఇది మనస్సునుండి చిక్కులను కలతలను తొలగించి, మనస్సును పరిపూర్ణమగు అచంచలస్థితికి తీసికొని వచ్చును. ఈ చివరి దశను పొందుటకు సాధారణముగా మహర్షులు సుప్రసిద్ధమైన అష్టాంగయోగమును (యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన సమాధులనబడు వాటిని) నిర్దేశించిరి. సత్యపథ శిక్షణావిధానమున ధ్యానము ఆచరించుటకై మనస్సు ఒకే విషయముపై లగ్నము చేసి యోగదశలలో ఏడవదియగు ధ్యానము ఆరంభింతుము. అంతకు ముందుదశలను ప్రత్యేకముగా. చేపట్టుటలేదు. అవి మనము ధ్యానము చేయుచుపోవుచున్నచో తమంతతాముగా అనుభూతములగును. ఈ విధముగా మార్గమున మనకు శ్రమ, సమయము చాలవరకు కలసివచ్చును.

వాస్తవ తత్వముపై దృష్టినిలుపుటయే మనస్సుయొక్క నిర్విరామ వైఖరులను మళ్లించుటకు గల ఏకైక మార్గము.

ELAN VITAL స్పజనాత్మకత పరిమాణం

నీవు యిప్పుడు గమ్యాన్ని మార్గదర్శిని కూడ తెలుసుకున్నావు.

నీ సంకల్పాన్ని దృఢంగ 'దానితో" (That) అనుసంధించడం తప్ప యిప్పుడు చేయవలసింది ఏదీ లేదు. ఈ అనుబంధం బలంగా వృద్ధి పొందినప్పుడు, ఎవరికి యీ అనుబంధం ఉంది, దేనితో ఉంది అనేది తెలుసుకోవడం కష్టమవుతుంది. శారీరక ప్రజ్ఞ (Consciousness of body) వీడిపోయి అసలు వస్తువే మిగులుతుంది. మనం దాన్ని జీవశక్తి అని అనవచ్చు. దీనికి పద్ధతి పైన చెప్పిందే అవుతుంది. లక్ష్యాన్ని నిశ్చయంగా ఛేదించడానికి గురువు సహాయం తప్పనిసరి. ఇందుకు శరీర ప్రభావము యొక్క భావ ముద్రలు పడకుండ తప్పించుకోవడం కూడ అవసరం. ఇది జరిగిన తరువాత కొత్త సంస్కారాలు ఏర్పడడం నిలిచిపోయి, అవి వృద్ధిచెందడం అంతమవుతుంది. దీనికి గల ఒకే ఒక పద్ధతి నీకు యిదివరకే నిర్దేశించినట్టి ధ్యానం.

ELEMENTS అంశాలు

పైనుండి క్రిందికి దిగి వచ్చినదంతా వ్యాకోచం చెందింది. దేనిని చూసినప్పటికి, ఏది అనుభవానికి వచ్చినప్పటికి పరిస్థితి నిండుకుండలోని నీరు ఒలికినప్పుడు అది ఏవిధంగా విస్తీర్ణంలో పెరుగుతూ పోయిందో ఆవిధంగా అయింది. పొంగి పొరలే యీ ప్రవాహాన్ని పట్టి గ్రహించుకొనడానికి మన ఋషులుండిరి. అది కాల ప్రారంభం కావున వారి దృష్టి కూడ అటువైపే ఉంది. అప్పటివరకు వారిలో ఎటువంటి సంస్కారాలు లేవు. ఆ వస్తువు ఏవిధంగా ప్రకాశించి మెరిసిందో సరిగ్గా అదేవిధంగా వారి గుర్తింపులోకి వచ్చింది. ఒకరి దృష్టి ఎక్కువ పరిమాణాన్ని దాల్చిన ఆ ఘనపదార్థం వైపుకు మరలింది. ఇంకొకరి దృష్టి తక్కువగా ఉప్పొంగి పొరలే ధారవలె ఉన్నదాని పైపడింది. ఆ ఘనపదార్థం ఏమై ఉంటుంది? ప్రతివ్యక్తి అవసరాలకు అతిముఖ్యమైన విషయాలే అవి. అందుచే, వారు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, సూక్ష్మ విషయాలను మరింత సూక్ష్మస్థితిలో ఉన్న ఋషులకు వదిలారు. నిజానికి అగ్ని, నీరు, వాయువుల అవసరాలు ఉన్నాయి. వాటి వేగానికి అనుగుణంగా వారు అప్పుడప్పుడు పని చేయవలసి ఉంది. ఋషులు వీటిని మాత్రమే స్వీకరించారు. తమ ఆంతరంగిక స్థితిలో ఒకానొక మలుపును సృష్టించి దాని ఫలితంగా ఏ ప్రదేశంలో దట్టమైన ధారాప్రభావం ఉందో అక్కడనుండే వారు వాటిని కదలికను

యిచ్చారు. అందువల్లనే అగ్ని, వాయువు మొదలైనవి ఏ ప్రదేశంతో అనుసంధింపబడి ఉన్నాయో, ఎక్కడ దట్టమైన ధారా ప్రభావం తగినంతగా ఉందో అక్కడనుండి మాత్రమే వాటికి ప్రేరణ యీయబడింది. ప్రథమంగా ఆ దృష్టి ఆత్మశక్తితో నిండి ఉన్న పంచభూతాలను చేరిందని నా వినమ్ర పూర్వక అభిప్రాయం. అందుచేతనే ప్రారంభంలో జీవితాన్ని నిలిపి కొనసాగించడానికి అవసరమయ్యే ఫలితాలను యిచ్చే మంత్రాలు మాత్రమే రచింపబడినాయి. అది కూడ ముఖ్యమైన విషయమే.

అగ్ని, గాలి మరియు ఇతర మూలకాలు ఎలా ఆవిర్భవించాయి అనే అంశాన్ని గ్రంధాలలో తగినంతగా వివరించినందున నేను దానిని తీసుకోను.

ELEMENTARY TRAINING ప్రాథమిక శిక్షణ

వాస్తవానికి, ప్రాథమిక శిక్షణ కోసం నేను చాలా అనారోగ్యంతో ఉన్నాను. ఆధ్యాత్మిక శిక్షణ కోసం నా వద్దకు వచ్చే ప్రాథమిక స్థాయి వ్యక్తులు నా స్వంతస్థితిలేదా కనీసం అలాంటిదేదో నా నుండి పొందుతారు. మరియు అది వారికి అస్సలు నచ్చదు, ఎందుకంటే అది వారి అభిరుచికి సరిపోదు. వారు ఉత్తేజకరమైన, ఆహ్లాదకరమైన, సంతోషకరమైన వాటిని కలిగి ఉండాలని కోరుకుంటారు, అది వారి అవగాహనకు అనుగుణంగా ఉండకపోవచ్చు. ఒక రాబందు మనిషి యొక్క విలాసవంతమైన వంటకం కంటే కుళ్ళిన మాంసాన్ని ఎక్కువగా ఆస్వాదిస్తుంది. నేను చాలా తక్కువ స్థాయి నుండి వారికి ప్రసారం చేసే ఆ స్థితికి అలవాటుపడనందున నాకు తీవ్రమైన కష్టం అనిపించడం ప్రారంభమవుతుంది. అయితే, అవసరమైతే నేను కొంత పరిమితికి దిగవచ్చు కానీ అది కూడా ఒకటి లేదా రెండు నిమిషాలు మాత్రమే

EMANCIPATION విమోచన

కబీర్ తన ఒక పద్యంలో ఈ ఆలోచనను (చెడు) చక్కగా ఉంచాడు. గురువు యొక్క అనంతమైన కృపకు తమను తాము సమర్పించుకున్న ఈ అల్పజాతి విముక్తిని పొందింది,

అయితే ఉన్నత జన్మలు కులం-ఆధిక్యత యొక్క అహంకారంతో సంతృప్తమై చివరకు మునిగిపోయాయి.

EMBLEM చిహ్నం

ఈ సంస్థ అనుసరించు విధానమునమునకు సంబంధించిన సమగ్ర రేఖా చిత్రమే ఈ చిహ్నము. ఈ సంస్థ అనుసరించు విధానము సహజ మార్గమనబడుచున్నది.

అడుగున నున్న స్వస్తిక చిహ్నము మనము ఆధ్యాత్మిక యానము మొదలు పెట్టు స్థానము. కష్టములు అడ్డంకులనెడి పర్వతములను ఛేదించి, ప్రకృతి స్వయముగా వైచిన బాటయే సహజ మార్గము. ఈ మార్గము ననుసరించి పురోగమించుట యందు మన మాచరించు పలురకములైన విధులు, విధానములు, సాధనల యొక్క స్థానచిహ్నము. మానవసాధ్యమగు మహోన్నత స్థానమును పొందువరకు అడుగడుగున సూక్ష్మ తరమగుచు సూర్యచంద్ర మండలములకు కడుంగడు ఉన్నతమైన మనము భిన్న రూపములు ధరించిన స్థూలత్వమునకు సంబంధించిన వివిధములైన ఛాయా కాంతి గోళముల ద్వారా పయనింతుము. ఉదయించుచున్న సూర్యుని వలన జనించిన కాంతిగోళము పవిత్రమూర్తియగు సమర్థగురు రామచంద్రజీచే ప్రారంభించబడిన నూతనాధ్యాత్మిక శకమును సూచించును. సహజ మార్గమును చేపట్టి పయనించునపుడు మొదటి నుండి గల మండలములన్నిటిని నాక్రమించుచు, ఇది విశ్వమంతయు వ్యాప్తమైయున్నది.

సృష్టికి పూర్వమంతటను వ్యాపించియున్నది అంధకారమని చెప్పవచ్చును. అంధకారమనగా కాంతిలేమి - కాంతిలేమి యనగా అంధకారము. కాంతిలేని చోట ఏముండును ? దానిని అంధకార మనవచ్చును. సమస్తము సమాప్తయిన చోట నేమి కానవచ్చును ? శూన్యమను టొక్కటే దానిని తెలుపుటకు గల మాటయనవచ్చును. కాని అంధకారము, శూన్యమను మాటలయందు, ఏదో యింకను అచ్చట నున్నదను భావముండుటచే యదార్థ విషయమునకు కడు దూరమే. పైన చెప్పిన పరివర్తన రహిత శాశ్వత విషయమును సూచించుటకు 'కాంతి లేమియు', 'అంధకార రాహిత్యమును' అనుట బహుశః సరిపోవచ్చును; అట్టి స్వచ్ఛ పరిపూర్ణస్థితి నుండి ప్రస్తుత స్థితికి మనము పరిణామము చెందితిమి. చిహ్నము యొక్క పైభాగమున కనబరచిన ఆ స్వచ్ఛ పరిపూర్ణ స్థితిని శాశ్వత ప్రశాంత గోళమని పిలువ వచ్చును. అచ్చట కాంతి గాని, అంధకారము గాని లేదు. దాని క్రిందుగా 'సత్యపధము' కలదు. అచ్చట సత్యమే ప్రధానముగా నుండును. అందువలన అది కాంతివంతమైన ప్రదేశము అయినను ఆ కాంతి అతి సూక్ష్మము.

EMBRACE ఆలింగనం

మిమ్మల్ని అతను కౌగిలిలోకి తీసుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్న వ్యక్తి ఒడిలో ఆశ్రయం పొందడం ద్వారా అధోగతి స్థాయికి దిగజారడం మరియు కూరుకుపోయే అలవాటు నుండి మిమ్మల్ని మీరు తప్పించుకోవడానికి ప్రయత్నించండి. నిస్సందేహంగా, కొన్ని సందర్భాల్లో, మీరు దాని పట్ల అంతర్గతంగా మొగ్గు చూపుతారు, కానీ ఒక విషయం ఇంకా కోరుకుంటుంది మరియు అది దృఢమైన మరియు తీరని సంకల్పం. అది చాలా కష్టం కాదు. సరైన మార్గంలో చేపట్టినట్లయితే, ఇది చాలా సులభం. దాదాపు ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా దాని కోసం ఆసక్తిగా ఉంటారు.

EMINENCE ఘనత

కొన్ని సమయాల్లో నేను అత్యున్నత శిఖరాగ్రంలో నిలబడ్డాను, మరికొన్నింటిలో నేను నా పాదాల వెనుక ఉన్న వస్తువులను కూడా చూడలేను. కొన్నిసార్లు నేను చాలా సూక్ష్మమైన

స్థితిలో ఉన్నాను, మరియు నా ఆలోచన విపరీతమైన ఆనందాన్ని ఇచ్చే అత్యంత సూక్ష్మమైన దానితో అనుసంధానించబడిందని భావిస్తాను కానీ ఇంద్రియాలకు సంబంధించినది కాదుమరియు కొన్నిసార్లు చెడు ఆలోచనలు నన్ను ఎంతగా కలవరపెడతాయంటే, ఆధ్యాత్మికత యొక్క ఆల్ఫా మరియు చివరిది కూడా తెలియని లోకపు మనిషిగా నన్ను నేను భావిస్తాను.

EMOTION భావోద్వేగం

ప్రేమ అంటే ఏమిటి, నేను అతనిని ఎందుకు ప్రేమిస్తున్నానో దేనికోసం అని నాకు తెలియనప్పుడు? కొన్నిసార్లు ప్రేమ స్థితిలో, భావోద్వేగం అనుసరిస్తుంది. కొన్నిసార్లు మనిషి ఏడవడం ప్రారంభిస్తాడు కొన్నిసార్లు అతను ఏడుపు స్థితిలో ఉంటాడు. భావోద్వేగం మానవ బలహీనత అనడంలో సందేహం లేదు, కానీ అది సహజంగా జరిగేటట్లు నేను దానిని అనుమతించవచ్చు. ఇది ఎటువంటి హాని కలిగించదు కానీ కొద్దిగా ప్రయోజనం ఇస్తుంది. సాధారణంగా, మనిషి భరించలేనప్పుడు ఏడుపు వస్తుంది; మరో మాటలో చెప్పాలంటే, అతను భరించే సామర్థ్యంలో ఉన్నాడు.

ప్రేమ యొక్క భావోద్వేగం అప్పుడప్పుడు చెలరేగింది మరియు నేను మాస్టర్‌ను చేరుకోవాలని తహతహలాడాను. నా గురువును కలలో చూసినప్పుడు ప్రేమ యొక్క భావోద్వేగం చాలా తీవ్రంగా ఉంది, నేను నా స్పృహ కోల్పోవడం ప్రారంభించాను

ENDEAVOUR కృషి

మనం బహిర్ముఖులుగా ఉన్నంత కాలం మన కన్ను లోపలికి మళ్లవు.

శాంతి, ఆత్మానందస్థితి వెల్లివిరుస్తుంది. దైవ చింతనవల్ల భక్తి, ప్రేమ ఈ అభివృద్ధి పట్ల అనురాగాన్ని పెంపొందించు కోవటమే మీ పని మరియు మీ కర్తవ్యము అని నేను ఖచ్చితముగా చెబుతాను. ఇది చేయలేక పోతే, సేవాధర్మంతో మెలిగే అభ్యాసి నెరవేర్చవలసిన వాటిని పొందలేరు, వాటిని నిర్వర్తించనూ లేరు. దీని ద్వారానే మీ కర్తవ్య విమోచనము పూర్తగును. మన

దృష్టిని మనం అంతర్ముఖంగా త్రిప్పుకొంటూ ఉంటామన్నది మహత్తర సత్యం. దీనిని ఇలా నిర్వర్తించడం వల్ల మనం అదేస్థానంలో, అంటే

ఏ చోటినుంచయితే మనకు సారము వచ్చిందో ఆ చోట స్థిరంగా ఉంటాము. అంటే నిజమైన 'భాండాగారము' మీద మన ముద్ర వేస్తాము. ఇప్పుడు ఈ విస్తరణ విధానాన్ని పెంపొందించుకొనటం మన చేతుల్లో ఉన్నది. మనం దేవుని ధ్యానించటం సాధన చేస్తున్నప్పుడే ఈ విస్తరణ విధానం జనిస్తుంది. ఈ ప్రయత్నం మన దృష్టిని మరింత అంతర్ముఖం గావిస్తుంది. దైవాన్ని పొందుటకు నిజమైన తపన మీలో పెరిగితే విజయం సాధించటానికి అట్టే సమయం పట్టదు. మీరు పరమానందం కొరకు సాగుతుంటే, నేను, మీ తపన గురించీ, నిర్విరామత గురించి చెబుతున్నాను. కానీ, సోదరులారా! ఈ తపన, నిర్విరామతల్లో లభించే ఆనందం, శాంతిలో పొందలేము. ఈ నిర్విరామత పెరిగి ఓ స్థాయిని చేరుకొనేటప్పటికి, అది శక్తిస్థాయిని అధిగమిస్తుంది. అప్పుడే నిజమైన శాంతి ఆవిర్భవించటం మొదలవుతుంది.

ENERGY శక్తి

మానవుడు సహజసిద్ధంగా తాత్వికుడనే నీ అభిప్రాయం సరియైనది. దానికి నిదర్శనాలున్నాయి. శిశువు జన్మించిన తరువాత కొంచెం చూడడం ప్రారంభించగానే ఒకవిధమైన ఆశ్చర్యానుభూతి వస్తుంది. ఇదే సర్వ భౌతిక, ఆధ్యాత్మిక, ఆధ్యాత్మిక శాస్త్రాల సారాంశం. కొందరు వ్యక్తులు పళ్లను తింటూ వాటి రుచి భోగాన్ని అనుభవిస్తూ ఆనందిస్తారు, మరికొందరు చెట్లను లెక్క పెట్టడం ప్రారంభిస్తారు. కాని వీటన్నిటికి ఆధారం ఆశ్చర్యమే. శాస్త్రజ్ఞులు జటిలమైన భౌతిక పదార్థంలో మునిగి ఉంటారు. అన్వేషకుడు దీనిని

సకల స్వరూపాలకు మూలమైన స్వరూపాన్ని చేరుకుంటాడు. పాషాణం (arsenic) లక్షణం మనకు తెలిసినప్పుడు, అది కలిసిన ప్రతి వస్తువు విషం అవుతుందనే నిర్ణయానికి వస్తాం. లేదా దానితో కలిసిన ప్రతివస్తువు విషపదార్థం అవుతుందని కూడ అనుకుంటాం. కేవలం యీ విషమే వస్తువులను విషంగా మారుస్తుంది. ఎందుచేతనంటే పాషాణం యొక్క యీ లక్షణం దానితో కలిసిన పదార్థపు ప్రతి అణువులోను నిండి ఉంటుంది. అదేవిధంగా భౌతిక పదార్థంలో

శక్తి పని చేస్తోంది. ఆత్మ "సర్వముతానే" అనేటటువంటి స్థితిగాను, "తాను తప్ప సర్వం నాస్తి" అనేటటువంటి స్థితిగా కూడ ఎందుకు భావింపబడుతోంది అనే నీ సమస్యను యీ ఉదాహరణ పరిష్కరిస్తుంది. అభ్యాసి కూడ తన ఆధ్యాత్మిక ప్రగతిలో మహాప్రళయానంతరం, ఆఖరుకు పదార్థం కూడ ఏవిధంగా మిగిలి ఉండదో అటువంటి శూన్యస్థితిని పొందుతాడు. ఎందుకంటే, ఏదైనా మిగిలి ఉన్నట్లయితే, మహాప్రళయమన్న పేరే దానికి తగదు. పదార్థం శాశ్వతమని నేను భావించను. ఆత్మమాత్రమే శాశ్వతం. అదొక్కటే అన్నిటికి కారణమైనప్పుడు "అది తప్ప మరేదీ మిగిలి వుండని సమయం ఆసన్నమవుతుంది. విశ్వసృష్టి సమయంలో పదార్థం ఏర్పడిందని ఆవిధంగా నిరూపించబడింది. పూర్వం ఈ పదార్థం ఏమిటి? అది ఘనపదార్థం ఏర్పడేటట్లు చేసే మధన క్రియలు. ప్రతి విషయం గుండ్రంగా కనపడుతుందని చెప్పడంలో ఎంతో చక్కటి తత్వం దాగి వుంది. ఆ మహాశిల్పి శక్తిని వినియోగించి విశ్వాన్ని సృష్టించాలని సంకల్పించినప్పుడు చలనాలు వలయాకారంలో ప్రారంభమై ఒక వర్తులాన్ని స్థిరంగా ఏర్పరచాయి. అందువలనే శక్తి పనిచేయగలుగు తోంది. నీవు ప్రాణాహుతిని ప్రసారం చేసేటప్పుడు కూడా నీ శక్తి వలయాకారంలో పనిచేస్తుంది. దానివలన అభ్యాసి ప్రభావితుడవుతాడు. మనం ధ్యానం చేసేటప్పుడు సత్సంగీకులను వలయాకారంలో కూర్చోండబెడుతాము. ఎందుచేతనంటే యిది కూడ మనకు సహాయపడవచ్చు. కాబట్టి ఈ శక్తి కేంద్రీకరించబడినప్పుడు అది ఘనపదార్థమని తెలియబడింది. ఇది చలనశక్తి కారణంగానే జరిగింది. అభ్యాసి ఆపాదమస్తకం ఆత్మశక్తిగా తయారగుటకు ఈ ఘనత్వాన్ని అతడినుండి తొలగించాల్సి వుంది. మౌలానా రూమీ రాజు, యోగి కూడ. అతడు షమితాబ్రెజ్ యొక్క శిష్యుడు. అతడివిధంగా అన్నాడు

"ఆయన తాను సర్వస్వతంత్రుడిగనే ఉన్నాడు మరియు ఆయన చేతనే బంధించబడ్డాడు కూడ". నిజానికి ఇది అస్తిత్వముయొక్క ఏకత్వాన్ని వివరిస్తుంది. కానీ నాకు దీంట్లో నమ్మకం లేదు. విశ్వ ప్రకటన అంతా ఒకటేనని మాత్రం నమ్ముతాను.

ఏమైనప్పటికీ శక్తి మరొకమలుపు తీసుకుందనే యదార్థాన్ని యిది తగినంత వెలుగులోకి తీసుకువస్తుంది.

ENSHROUDED కప్పి ఉంచుతుంది

ప్రాచీన కాలం నుండి భగవంతుని సాక్షాత్కారం మానవ ప్రయత్నం (పురుషార్థం) మరియు అస్తిత్వం, ప్రత్యేకించి భారతదేశంలోనే లక్ష్యంగా ప్రచారం చేయబడింది. కానీ భగవంతుని భావన వలె (అంటే, అంతిమ వాస్తవికత) భగవంతుని సాక్షాత్కారం యొక్క ఆలోచన కూడా అటువంటి రహస్యపు పొరలలో కప్పబడి ఉంది, హేతుబద్ధమైన మరియు విజ్ఞాన శాస్త్రం యొక్క నిజాయితీగల వ్యక్తి ఈ పదాన్ని ప్రస్తావించినప్పుడు అసహ్యంగా భావించడం ప్రారంభిస్తాడు.

వీధులలో తిరిగే సాధువులు, సన్యాసులు చూపే తప్పుడు ఆకర్షణలు మన గ్రహణ శక్తిని అత్యంత స్థూలమైనట్టి భౌతిక రూప సంబంధమైన అసత్య భావాలతో కప్పివేసి, ప్రజలను స్థూలమైన రూపాలకు, పద్ధతులకు దిగజార్చినాయి. ప్రజలు వాటిలోనే గట్టిగ నిమగ్నమై పోతారు. తమను తీర్చిదిద్దుకోవడం వారి శక్తి సామర్థ్యాలకు మించిన పని. ఈ విషయంలో వారు ఏమి చేయకుండావుండి వుంటే ఎంతో బాగుండేది. అందువలన అవకాశం వచ్చినపుడు వారు నిజమైన గురువుకు తమనుతాము అర్పించుకోగలిగి వుండెడి వారు. తయారైన అందంగా లేని కర్ర వస్తువులకంటె, తయారు కాని కర్ర ముక్క ఎంతో మేలు. దానికి కారణం తయారైన కర్ర వస్తువులను కోరుకున్న సరైన రూపంలోకి మార్చడం యించుమించుగా అసాధ్యం. ఈ కారణంగా అధఃపతనం దాదాపు పూర్తయి, దైవవిరుద్ధమైన విషయాలు, విధానాలు పవిత్రమైనవిగాను, దైవ సంబంధమైనవిగాను భావింప బడుతున్నాయి.

ENTANGLEMENTS చిక్కులు

ఒక నాట్య ప్రదర్శనలోని కీలుబొమ్మల వలె మనం ఆడుతున్నాము. మనం మాత్రమే దాన్ని ఆనందిస్తున్నాము. మనం దాని అకర్షణలలో ఎంత లీనమై పోయామంటే దానిలో మనం గట్టిగా పాతుకొని ఉన్నాము. బయటపడాలనే భావం భావం ఎప్పటికైన కలిగినట్లయితే, మనం చిక్కుకొని ఉన్న ఆ పాశం మనకు బాగా బలమైన బంధం అవుతుంది. దాన్నుండి బయట

పడాలని మనం ఎక్కువగా కోరుకుంటున్న కొలది మనపై దాని పట్టు మరింతగా బిగుస్తుంది. మన ప్రయత్నాలన్నీ నిష్ఫలమవుతాయి.

ఆకర్షణీయమైన యీ వినోదం మన దృష్టిని దాన్నుండి మరల్చనీయదు. దాన్నుండి బయటపడ్డానికి సాధ్యమయ్యే మార్గం ఒకే ఒకటుంది. అదేమిటంటే దాని మూల కారణాన్ని పరిగణించి దాన్నే పరతత్వంగ భావించాలి. మనం దాని మూలాన్ని మన ఆలోచనలోకి పదేపదే తీసుకుంటున్నప్పుడు, అదే భావం మన హృదయంలో స్థిరపడుతుంది. దీనినే స్మరణగ తీసుకోవచ్చు. కాని యిది మూలముతో కలుపబడింది. కావున మన ఆలోచన పరతత్వము వైపు వెడుతుంది. దీన్నే మనం ధ్యాన సాధనవలన వృద్ధి చేసుకుంటాము. మనం దాన్ని చేయడం ప్రారంభించినప్పుడు, ఆ మూలమునుండే సహాయం క్రిందికి ప్రవహిస్తుంది. నీవు దానితో సంబంధాన్ని ఏర్పరచుకున్నప్పుడు, బాహ్యాకర్షణలు వాటంతట అవే మాయమవుతాయి. నీవు అభ్యాసం చేయడానికి నిర్ణయించుకోవడం మంచిదే, కాని అది సఫలం కావడం కూడ నీపైనే ఆధారపడి ఉంది. సత్ తత్వం యొక్క భావము నీలో లోతైన ముద్రను వేసినట్లయితే, ధ్యానం దానంతట అదే మొదలై తీరుతుంది.

ENTERPRISE సంస్థ

గురువర్యులు మీ ఆధ్యాత్మికోన్నతికి కావలసిన నిజమైన భావాలతో మిమ్మల్ని ఉత్తేజపరుస్తూ మీకు తెలియకుండానే మీకెంతో చేస్తారు. కాని అప్పుడు మీవైపునుండి కూడ నిజమైన ప్రతిస్పందన ఉండాలి. మిమ్మల్ని పైపైకి నెట్టాలనే భావం తీవ్రంగా ఆయనలో కలిగేటట్లు మీరు చేయాలి. ఈ ఉద్యమంలో నీపాత్ర వాస్తవానికి అదే. అందుకు మీరు తీవ్ర ప్రేమ భక్తులను పెంపొందించుకొనాలి.

ENVIRONMENT పర్యావరణం

ప్రకృతి పరంగా ఉండే పరిసరాలు గల పర్వతాలకు వెళ్ళండని ప్రాచీన ఋషులు ప్రజలను ప్రోత్సహించేవారు. ఎంపిక చేయబడిన ప్రదేశము మానవ నివాసానికి చాల దూరంగా ఉండేది. పర్వత శిఖరంపై ఏ ఆలోచనను గాక, ఒక విధమైన ప్రతిధ్వని మాత్రమే వింటాడు.

మన ప్రాచీనులు, సాక్షాత్కార మార్గాలకై, క్రియాశీలక జీవనానికి దూరంగా, తమ సహచరులతోను ఇతరులతోను గల ప్రాపంచిక బంధాలన్నీ తెగదెంపులు చేసుకొని, అరణ్యాలలో అన్వేషించినారు. సహజమార్గ విధానంలో మనము మన ఇండ్లలో మన చుట్టూ ఆ వాతావరణాన్ని సృష్టించు కొంటాము.

పరిశుద్ధత అస్థిత్వం నుండే మొదలవుతుంది. అంతర్గత వాతావరణాన్ని సరిగా వినియోగిం పకపోవడం ఫలితంగా అన్నిరకాల అపరిశుద్ధతలు, తప్పుడు సూచనలు కలిగినవి. ఇవన్నీ ఏకమైనప్పుడు సంకుచిత దృష్టి ఏర్పడుతుంది. ఇది కొన్నిమార్లు దానికదే ఏర్పడుతుంది. మరి కొన్నిమార్లు పరిస్థితుల ప్రాబల్యంవల్ల ఏర్పడుతుంది. ఒక విధమైన అయోమయ స్థితి ఏర్పడడానికి ఇది ఒకానొక కారణము. ఇవన్నీ పేరుకుపోయినప్పుడు వేర్వేరు రంగులను సంతరించుకుంటాయి. ఇవన్నీ, ఊర్ధ్వభాగంలోని మనస్సుకు సూచన ఇచ్చే అధోమనస్సును కలుషితము చేస్తాయి. మార్గదర్శకత్వం సరిగా లేకపోతే నీ మనస్సే కంటకమయమౌతుంది. అప్పుడు మనం, పరతత్వానికి వ్యతిరేకదిశలో చరిస్తుంటాము. కాబట్టి అనుకూల స్పందనములను కలిగేట్లు చేయము.

ERUDITION పాండిత్యం

శాస్త్ర గ్రంథాలనుండి సేకరించిన జ్ఞానం యదార్థానికి ఏవిధంగాను జ్ఞానం అనిపించుకోదు. అది యితరుల అనుభవంపై ఆధారపడిన పాండిత్యం, మేధాశక్తి ఘనత మాత్రమే, కాని ఆత్మానుభవంతోను, హృదయంతోను సిద్ధించుకున్న అనుభవాత్మక జ్ఞానం కాదు. అసలు

జ్ఞానాన్ని నిజంగా అన్వేషించేవారికి ఇది మార్గాన్ని చూపే దీపం అవ్వాలి. నావిషయంలో ఆవిధంగానే జరిగింది. శాస్త్ర జ్ఞాన ప్రాప్తికి ప్రయత్నించడానికి మారుగా జ్ఞానానికి, పరిపూర్ణతకి నిలయం అయిన నాదివ్య గురువర్యులైన ఆయన అన్వేషణలోనే నేను ఎల్లప్పుడూ వున్నాను. ఈ కారణంగానే నేను నా ఆలోచనలు, పలుకులు అన్నింటిలోను సత్ తత్వంనుండి ఎన్నటికి దూరం కాలేదు. నా గురుదేవులపై నాకున్న ప్రేమ యొక్క అంతాన్ని దర్శించాలనే దహించి వేస్తున్న ఆకాంక్షతో నేనీ రంగంలో ప్రవేశించాను. అది నాకు సంపూర్ణంగా వెరవేరింది.

EQUILIBRIUM సమతుల్యత:

మీరు స్వయంగా మార్పుకు ప్రతిస్పందించనంత వరకు, అంతర్గత అస్తవ్యస్తత మరియు అలజడులను ఎప్పటికీ సరిదిద్దలేము. శాంతి మరియు ప్రశాంతమైన వాతావరణాన్ని సెలకొల్పడానికి వాటిని కనీసం తాత్కాలికంగానైనా నిలిపివేయాలి. కానీ వాటిని నిలిపివేయకపోతే, జీవన విధానాలను నియంత్రించి, మెరుగుపరచలేము. సరైన నియంత్రణ లోపించినంత కాలం సమతుల్యత ఉండదు, కాబట్టి ఏ మాత్రం సమతౌల్యం ఉండదు. అది లేకుండా మనం ప్రకృతితో కలిసి జీవించలేము.

ETIQUETTE మర్యాద

"దుఃఖం గురించి ఫిర్యాదు చేయవద్దు, ఎందుకంటే అది మర్యాదలకు దూరంగా ఉంది. బాధలు లేకుండా ఆనందం పొందలేము"(కవి).

నేను ఉదయము స్నానం చేస్తున్నప్పుడు, పూజ్యులైన నా గురుదేవులు లాలాజీగారిని కొంతైనా నేను తప్పక అనుకరించాలనే ఆలోచన నాకు కలిగింది. “నీకు తెలియకుండానే నా అంతర్గతస్థితిని అనుకరించినావు. మరెవరికీ ఈ సామర్థ్యము లేదు” అని లాలాజీగారు తెలిపిరి. ఒక ఆలోచన వచ్చింది: “ఫతేగర్‌లోని సమాధి వద్ద పాడటం నిషేధించబడింది. ఈ సూచనను పాటించవలెనా? ఆదేశించబడినది: ఎప్పుడైన ఒక ప్రదేశమును దర్శించినప్పుడు అచటి యజమానిగాని, అధికారిగాని నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పైనను, ఒప్పైనను

పాటించవలెను, ఈ నిబంధనలు నీ సత్సంగ్‌లో పాటించవలసిన అవసరం లేదు, నీ ఉన్నత స్థితి అభివ్యక్తమైనపుడు ప్రజలంతా నిన్ను అంగీకరించవలసి వస్తుంది, నీ స్థితియే స్వయముగా వారిని ఒప్పుకునేటట్లు చేస్తుంది. నీవు ప్రవేశపెట్టిన ఆలోచనల మేరకు సత్సంగీయులు(అభ్యాసిలు) సాధన చేయుదురు.

EVIL చెడ్డ, అరిష్ట

సాపేక్ష భావన దాదాపు అంతరించిపోయింది, సంబంధం యొక్క అనుబంధం తెగిపోయినట్లు అనిపించింది. నేను బంధుత్వ స్ఫూర్తితో నా సంబంధాలను ఎప్పుడూ చూడలేదు. నా తండ్రి, అమ్మ, ఇబ్బంది మరియు పిల్లలు, అందరూ నా దృష్టికి వారు నిజంగా తప్పక కనిపించారు. ఇది సాధారణ సాధన కానప్పటికీ, సహజ్ మార్గ్ యొక్క సాధారణ సాధన ద్వారా సులభంగా సాధించవచ్చు. తగినంత అభివృద్ధి తర్వాత స్థితి తనంతట తానుగా వస్తుంది. నిజానికి, ఇది వైరాగ్య అభివృద్ధి చెందిన స్థితి. ఇప్పుడు, నాతో శిక్షణ పొందుతున్న సహచరుల విషయంలో, నేను వారిని నా శిష్యులుగా భావిస్తున్నాను అనుకుందాం, మాయా ప్రభావంతో చాలా దయతో తెగిపోయిన బంధాన్ని మళ్లీ విధించుకోవడం ద్వారా నన్ను నేను అప్రతిష్టపాలు చేసుకోను. నా గురువు దయ వల్లనా? వారు శిష్యులుగా ఉండాలనే ఆలోచన నాలో నేనే గురువు అనే ఆలోచనను కలిగిస్తుంది. కాబట్టి అలాంటప్పుడు నేను ఇచ్చే శిక్షణ ఎప్పుడూ స్వచ్ఛమైనది మరియు అహంభావాల నుండి విముక్తమైనది కాదు మరియు నా స్థానానికి అవమానకరమైనది లేదా అవమానకరమైనది ఏదైనా నన్ను ఆగ్రహానికి ప్రేరేపిస్తుంది. సర్వోన్నత గురువు ఈ నీచమైన చెడును మన సంస్థ నుండి శాశ్వతంగా దూరంగా ఉంచుతాడు. ఇప్పుడు, నేను ఎవరినీ నా శిష్యుడిగా భావించడం లేదు కాబట్టి, అతని వైపు నుండి ఎటువంటి అనుచిత ప్రవర్తనను నేను పట్టించుకోవడానికి ఎటువంటి కారణం లేదు. మీరు దీన్ని హృదయ కన్నుతో పరిశీలిస్తే, మీరు ఆ స్థితిని కనుగొంటారు; నేను లేని భావనను ప్రచారం చేస్తున్నాను. కాబట్టి, మనం చివరిగా చేరుకోవాల్సిన విషయాన్ని మొదటి నుంచీ తీసుకుంటాము.

జీవితంలో ఒక్కసారైనా గురువుగా ఉండాలనే తలంపు అతని మనసులో మెదిలితే జీవితాంతం గురువుగా ఉండేందుకు అనర్హుడవుతాడు అని నేను నమ్ముతాను. ఈ ఆలోచన యొక్క ఉనికిని అతను తన హృదయంలో స్వీయ-ప్రాముఖ్యత లేదా గొప్పతనాన్ని కలిగి ఉన్నాడని చూపిస్తుంది. మాస్టర్ అనే స్పృహ, నిర్వహించబడితే, త్వరలోనే అహంకారం యొక్క క్రూరమైన రూపం అహంకారంగా అభివృద్ధి చెందుతుంది మరియు తత్ఫలితంగా, దాని ఫలితంగా ఏర్పడే లోపాలుగా మారతాయి, ఇవి గురువులో ఉన్న చెత్త లోపాలు. అందువల్ల, ఒక వ్యక్తి గురువుగా రంగంలోకి రాకముందే ఈ దుర్మార్గాలను వదిలించుకోవడం చాలా అవసరం.

దేవుడు ఏ కులానికి, మతానికి లేదా సమాజానికి చెందినవాడు కాదు, కాబట్టి ఆ ప్రాతిపదికన మనిషి మరియు మనిషి మధ్య తేడా ఉండకూడదు. ఇది భగవంతుని గుణము మరియు ఒక వ్యక్తి దానిని తనలో ఇముడ్చుకోవడానికి ప్రయత్నించాలి. బదులుగా మనం తక్కువ మరియు చిన్నవారిని ద్వేషంతో చూస్తే, మనం విధి లేదా ధర్మ మార్గం నుండి దూరంగా ఉంటాము. భగవంతుడు ప్రతి ఒక్కరిలో నివసిస్తాడు, కాబట్టి ఎవరితోనూ ద్వేషంతో వ్యవహరించడానికి ఎటువంటి కారణం లేదు. ఒక అభ్యాసి తన మార్గంలో కవాతు చేస్తున్నప్పుడు ఎదురయ్యే పరిస్థితులలో ఇది ఒకటి. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ దురాచారాల నుండి విముక్తి పొందేందుకు ప్రయత్నించాలి.

EVOLUTION పరిణామం

ఈ సమస్యా పరిష్కారము అన్వేషించుటకై మన వ్యక్తిత్వమెక్కడ ప్రారంభమైనదో పరిశీలించ వలయును. స్థూలాతిస్థూల రూపముననున్న యిప్పటి మన వ్యక్తిత్వము ఆకస్మికముగాని, ప్రమాదవశాత్తు వలన కాని కాదు. అది యొక క్రమానుగత పరిణామ ఫలితము.

EXCHANGE మార్పిడి

నేను నీనుండి ఎంతో పనిని తీసికోవాల్సివుంది. నీమీద కూడ నేనెంతో పని చేయాల్సి వుంది. ఆవిధంగ తీసికొనడం, యివ్వడం రెండు కూడ యిమిడి వున్నాయి. ఇచ్చిపుచ్చుకోవడం దొంగతనం కాదు" అనే సామెత ఆంగ్లంలో వుంది. నీ తీరిక సమయంలో నీవు దైవస్మరణ తప్పక చేయాలి. దాన్ని కొనసాగిస్తూ వుంటే నీవు కొన్ని మార్పులు జరుగుతున్నట్లు గమనించవచ్చు. ప్రస్తుతం నేను దీన్నిప్పుడే ప్రారంభించాను. భవిష్యత్తులో ఇది నీకు అవగతం కావచ్చని ఆశిస్తున్నాను. దీనికి నీవు "అంతరిక్షంలో పని చేయడానికి సిద్ధం కావాల్సి వుంది.

(నేను సర్వదా సంసిద్ధుడనై వున్నాను. కాని యింతవరకు ఎవ్వరు కూడ తన పాత్ర అంచువరకు పూర్తిగా నిండించుకొనే స్థాయికి రాలేదు.) నావద్దనున్న సర్వస్వాన్ని దోచుకొని, దానికి బదులుగా వారివద్దనున్న సర్వస్వాన్ని యిమ్మని అభ్యాసీలను తరచు అడుగుతాను. న్యాయంగా యిచ్చి పుచ్చుకోవడం దోపిడీ కాదు. వారికి చెందిందేదో యిప్పుడు చూద్దాం. జనక మహారాజు, అష్టావక్రుల కథ మనస్సులో వున్న వారు అది "మనస్సే" అయి ఉంటుందని వెంటనే ఊహిస్తారనేది స్పష్టమైన విషయం. కాని నా భావం అది కాదు. దానికి కారణం మనస్సును యిచ్చి వేయడానికి జనకమహారాజు అంతటి వానికి, దానిని స్వీకరించడానికి అష్టావక్రుడంతటి వారికి మాత్రమే సాధ్యపడుతుంది. అటువంటి సాహసం చేయడానికి నేను అష్టావక్రుడను కాను. వాస్తవానికి వారికి చెందేది ఏమంటే సంస్కారాల రూపంలో తమ సముపార్జితాలుగా యింతవరకు చేర్చినదే. తరచుగా జనులు వారి సముపార్జితాలన్నింటితో గురువు యొక్క ఆవరణలో ప్రవేశించి, దాని మూలంగా చాలా ఆలస్యానికి కారకులవుతారని నేను "సత్యోదయము"లో చెప్పివున్నాను. సముపార్జితాలు అనేవి వారే స్వయంగా సృష్టించుకొని, వాటిలో గాఢంగా మునిగి వున్నారు. దైవం పూర్తిగా నిరామయుడు; సర్వరహితుడు. అందువలన తాను కూడ ఆ విధంగా అయినప్పుడు మాత్రమే ఆయనను చేరగలడు. ఈ విషయాన్ని యింతకు మించి పొడిగించదలుచుకోలేదు. మీరందరు వివేకము, పాండిత్యం

కలవారు. మీరు మీ విద్యుక్త ధర్మాలను బాగా అర్థం చేసికోగలరు. దైవ శోభ అద్దం వలె నిర్మలంగా వున్న హృదయంలోనే ప్రతిబింబిస్తుంది. మీ జీవిత సమస్యను పరిష్కరించడానికి కావలసిన సామర్థ్యాన్ని భగవంతుడు మీ అందరికి అనుగ్రహించుగాక!

EXCUSES సాకులు

తరచుగ ప్రజలు తమ ధ్యాన సాధనను సక్రమంగ చేయకపోవుటకు సాకులు చెబుతారు. తాము దుఃఖాలు, కష్టాలు, వ్యాపకాలతో సతమత మవుతున్నామని చెబుతారు. దీనిని బట్టి దృష్టిని పెడదారి పట్టించే వ్యాపకాలన్నిటినుండి విముక్తి పొందినప్పుడు మాత్రమే తమ

ధ్యానాభ్యాసాన్ని కొనసాగించగలమని వారు భావిస్తారు. నిజానికి నేను నా శక్తిని, యిచ్ఛను ప్రయోగించి వారి దుఃఖాలు, కష్టాల బారినుండి విడిపించి మార్గంలో వారిని సుస్థిరంగా నిలపాలని వారాశిస్తారు. అప్పుడు మాత్రమే వారు అనుసరించడానికి, అభ్యాసం చేయడానికి సిద్ధపడతారు. నేను ఏవిధంగాను వారి వాదాన్ని కాదనలేను. కారణం నేను దీనికి ఆదర్శంగా వుండలేకపోయినాను. వాస్తవానికి నేను గట్టిగా చెప్పదలచినదంతా ప్రజలు కర్తవ్య భావంతో వారి వంతు కర్తవ్యాన్ని వారు జాగృతం కావాలని, చూచుకొన్నప్పుడు, నా వంతు కర్తవ్యభాగాన్ని నిర్వహించడానికి నేను పూనుకుంటాను. వారు తమ అభ్యాసానికి కట్టుపడి వుండి అప్పుడు దానివలన లాభముందో లేదో చూసుకోవాలి. అయినప్పటికి అభ్యాసము అనేది ప్రేమ, భక్తి భావాలతో అనుసంధింపబడాలి. నాకున్నదంతా నాగురువర్యుల అనుగ్రహం వలననే. అందుకు నేను వారికి కృతజ్ఞుడను. దానిని స్వీకరించడానికి తనను అర్పించు కొనుటకు తయారుగా వున్న వానికి ధారాళంగా అనుగ్రహించడానికి నేను సర్వదా సంసిద్ధుడనై వున్నాను

EXISTENCE ఉనికి

సృష్టి కాలమున ప్రతి యొక్కటియును రూపము ఏర్పరచుకొనుచున్నది. మానవుడుకూడ తనవ్య క్తిగత అస్థిత్వమును గైకొనినాడు. అట్టి వ్యక్తిత్వ ఎరుకయే నిర్మాణములో తొలిపొర. అటుపై ఒకటి తర్వాత ఒకటిగా పొరలు చేరుచుపోయినవి.

అహంకారము అభివృద్ధి చెందసాగినది. చివరికది ఒక స్థూలరూపము ధరించినది. మనస్సు, ఇంద్రియములు, బుద్ధి శక్తులు పనిచేయుటతో మరికొంత స్థూలత్వము చేరినది. శారీరక మానసిక చేష్టలు సంస్కారము లేర్పడుటకు దారితీసినవి. చివరకిప్పుడు మానవుడు అత్యంత స్థూలరూపములోనున్నాడు. ఈ స్థూలరూపము బయట స్థూలశరీరమును లోపల సూక్ష్మశరీరము మరియు పొరలు కలిసి ఏర్పడి యున్నది. ఈ వెలుపలి ఘనస్థితినుండి మనము ఒకటి తర్వాత ఒకటిగా సూక్ష్మస్థితులు దాటుకొనుచు తిన్నగా కేంద్రము వైపు పోవుదుము. స్థూలశరీరమునుండి మనశ్శరీరమునకును, అటుపై కారణ శరీరమునకును పోవుదుము. అట్లే తక్కిన పొరలను దాటుచూ పోవుదుము.

EXPANSION విస్తరణ

ప్రతి మహాత్మునకు, యోగికి ఒక పరిమితివరకు, అది ఎక్కువైనా, తక్కువైనా సరే, తనదైన విస్తరణ ఒకటి ఉంటుంది. కాని అన్వేషకుడి సంకల్పం దైవత్వంపై దృఢంగా నిలిచినప్పుడు, ఆ విధంగా అతడిలో చైతన్యము పొందిన దివ్యశక్తి అత్యంత అధిక విస్తరణను కలుగచేస్తుంది. క్రింది స్థాయిలలో విస్తరణ తక్కువగా ఉంటుంది. మన సంస్థలో ప్రతి అభ్యాసి తన సామర్థ్యానికి అనుగుణంగ విస్తరణను ఒక పరిమితివరకు పొంది వున్నాడు. భగవంతునితో సూటిగా సంబంధాన్ని ఏర్పరచుకోడానికి అదే కాలంలో ఉన్న అటువంటి మహోన్నత పురుషునితో అభ్యాసి సంబంధాన్ని పెట్టుకోవడం అత్యంత ముఖ్యమైన అవసరం. వేరు మాటలలో చెప్పాలంటే పరిపూర్ణుడిని (Perfect Being) పొందడమే దైవాన్ని పొందడం. శాస్త్రాలు కూడా యీ అభిప్రాయాన్నే సమర్థిస్తున్నాయి. అటువంటి మహాపురుషుడు ఆ కాలంలో అందుబాటులో లేనట్లయితే, ఆ మహాపురుషునితో కలిగిన వ్యక్తితో సంబంధం యధోచితమైన సంబంధాన్ని పెట్టుకోవడమే సరైన మార్గము. అత్యంత శ్రేష్ఠమైనది అందుబాటులో లేనప్పుడు, ఆ తరువాతి శ్రేష్ఠమైన దానినే ఆశ్రయించాలి.

మనము ధ్యానములో నిమగ్నులమై యున్నచో కోరిన ఆంతరంగిక విషయముతో సంబంధము కల్గియుందుము. ఇందలి భక్తి మన శక్తిని పెంచి మార్గమును మృదువుపరచును.

మన హృదయమును గురుశక్తికి లక్ష్యముగా నేర్పరచుకొన్నచో, అంతర్గతముగా వైశాల్యము హెచ్చి, కాలము గడచినకొలది భగవత్ సామ్రాజ్యమందంతటా మనము వ్యాపించుచున్నట్లు తోచును. నేనీ విషయము కేంద్రప్రాంత మధ్యమందు తమ్ముతాము నిల్పుకొన్న వారిని గురించి చెప్పుచున్నాను. అట్టివాడు తన చిచ్ఛక్తితో చేయు పనిని మిగిలిన వారు బాహుబలముతోడ చేయలేరు. భౌతికదృష్టికది నచ్చకపోవచ్చు. ఎందువల్లననగా ప్రపంచము దానికై వాదించు వారి ముందు చిన్నదిగా నుండును. ప్రజలు దృష్టిని అభివృద్ధిపరచుకొనకుండుట చే దీనిని'కుక్క మొరుగు' వంటి విషయముగా భావింపవచ్చును.

EXPERIENCE అనుభవం

ముల్లు గుచ్చుకొనినప్పుడు కలిగిన అనుభవముపై మనము ఇంకనూ దృష్టి పెట్టినచో, వాటిలో చాలా స్థితులు కలవు. ముల్లు గుచ్చుకొనుట వలన నొప్పి కలుగకపోవచ్చును లేదా దానిని గురించి చెప్పుటకు అవకాశము లేకపోవచ్చును. మనిషినేకాక అనేక యితర జంతువుల పాదములలో కూడ ముల్లు గుచ్చుకొనవచ్చును. కాని కొన్ని పరిస్థితులలో దానికి అనుభవమే లేకపోవచ్చును. కొన్నిటిలో అనుభవము యొక్క అనుభవము లేకపోవచ్చును. అప్పుడే జన్మించిన శిశువులలో యిదియే జరుగును. ఎదిగిన తరువాత కూడ ఈ శరీరమునకు సంబంధించిన భాగమునకు మత్తుమందు యిచ్చి పనిచేయకుండా చేయుటవలన, ఆ భాగమునకు కలుగు బాధ మనకు అనుభవములోనికి రాదు. శరీరములోని ఒక భాగమును తీసివేసినప్పుడు, లేక మస్తిష్కము పనిచేయనప్పుడు కూడా అనుభవము మరియు దాని వ్యక్తీకరణ వీలుపడదు. ఈ విధమైన మానవుని సాధారణ అనుభవ స్థితికి దిగువనువున్న ఉదాహరణలు అనేకము కలవు.

ఉన్నతశ్రేణికి చెందిన ఇతరమైన ఉదాహరణలు కూడ కలవు. హృదయమునకు సంబంధించిన ప్రేమ లేదా బంధము, అది లౌకికమైనను లేదా ఆధ్యాత్మికమైనను, దాని తీవ్రతను బట్టి అనుభవమును మరియు బాహ్య శరీరమునకు కలుగు బాధను వ్యక్తీకరించుటను తగ్గించును. ఇంకను కొంత హద్దు దాటిన తరువాత హృదయము మరియు మనస్సు వాటి

యొక్క బంధము వలన స్వాభావికముగా కలుగవలసిన అనుభవములకు అడ్డుతగులును. ఒకశాస్త్రజ్ఞుని గూర్చిన సంఘటన మనకు బాగా తెలిసినదే. అతను తన పనిలో పూర్తిగా మునిగి యున్నప్పుడు అతని కుక్క మధ్యాహ్న భోజనమును తినివేయగా ఈతడు సాయంత్రము తన సేవకుని తన భోజనము గురించి విచారించగా, అతడు భోజనము చేసినట్లు, ఖాళీ కంచమును శుభ్రము చేయుటకు తానే తీసికొని పోయితిననియు సమాధానము చెప్పెను. ఆ శాస్త్రవేత్త భోజనము యొక్క స్మరణయే లేక తాను భోజనము చేసినాననుకొని తృప్తి చెందెను. దీనిని ఉన్నత లేదా అధమ స్థితికి చెందినదని ఎవరు ఏవిధముగా భావించినను, ఇది మానవ స్థితిలోని అనుభవమునకు సంబంధించిన నిజమైన సంఘటన. అది అట్లా వుండగా, నీవు ఆ దివ్యమైన ఆధ్యాత్మిక స్థితిని అంచనా వేయవచ్చును. అచ్చట అనుభవము లేదా దాని గుర్తుకూడా మిగిలియుండలేదు. ఇటువంటి స్థితి కొన్ని సందర్భములలో మీకే అనుభవములోనికి వచ్చి యుండవచ్చును. ఇది ఒక ఉన్నతమైన స్థితికి సంబంధించిన అనుభవముగా గుర్తుచేసుకొనుటకు దీనిని వ్రాసి పెట్టుకొని వుండవచ్చును, లేదా ఈ మరుపు హృదయము మరియు మనస్సునకు సంబంధించిన భయంకరమైన వ్యాధిగా భావించి వ్యాకులత చెందియుండవచ్చును. వాస్తవములో మంచి, చెడు, తప్పు, ఒప్పులను వారి స్వంత లాభనష్టములపై ఆధారపడి నిర్ణయించుకొనెదరు. స్వలాభములు, ఇవి యని ఎట్లు చెప్పగలమని కలుగజేయునని చివరిగా మీరు అడగవచ్చును. ఆకలిగొన్న వ్యక్తిఆహారమును స్వలాభముగా పరిగణించును. కాని ఒక శాస్త్రవేత్త ఆతని పనియందు శ్రద్ధవలన తన ఆకలిని పూర్తిగా మరచిపోయెను. ఇక్కడ మనో సంబంధమైన లాభము, శారీరక సంబంధమైన లాభముపై ప్రాధాన్యత వహించెనని మనము కనుగొనవచ్చును. ఈ శాస్త్రవేత్తకు సంబంధించిన మరియొక వృత్తాంతము కలదు. అతని పెంపుడు కుక్క బల్లపైనున్న దీపమును పడదోసెను. దీనివలన అతను గత 20 సంవత్సరములనుండి కష్టపడినదంతయు క్షణములో బూడిద పాలైనది. అపుడు ఆ శాస్త్రవేత్త తన కుక్కను నెమ్మదిగా తట్టి, “నాకు ఎంత హానిచేశావో నీకు తెలియదు” అన్నాడని చెప్పబడినది. క్రీస్తు భగవానుడు తన బాధలో కూడ "తండ్రీ, వారు చేసిన ఘోరపాపము వారికి తెలియదు. వారిని క్షమించుము.” అని తనను శిలువ వేసిన వారిని గూర్చి

ప్రార్థించెను. ఇచ్చట పారమార్థికమైన లాభము ముందు మనోసంబంధమైన, భావసంబంధమైన లాభములు వాటి విలువలను కోల్పోయినవి. ఈ విధముగా మనము ముందుముందుకు పోగలిగినచో, ఉన్నతమైన అనుభవములు కలుగునపుడు, క్రింది స్థాయిలోని అనుభవములు వాటి విలువను కోల్పోవును. మరియు ఉన్నతమైన, సరళమైన అనుభవముల అవగాహనలేని వ్యక్తి తనకు ఏవిధమైన అనుభవము కలుగలేదని మాత్రమే చెప్పును.

క్లుప్తముగా చెప్పవలెననినచో ప్రతి యోగ్యమైన, నిజమైన సాధకుడు తప్పక తనకు ఆధ్యాత్మిక పురోగతిలో కలుగు అనుభవములను అవగాహన చేసుకొనగలడు. మొదటిలో శారీరకము మరియు భౌతికమైన వాటికి విలువ యివ్వవచ్చును. అయిననూ హృదయము మరియు మనస్సునకు సంబంధించిన శాంతి మరియు ఆరోగ్యము గూర్చిన అవగాహన నెమ్మదిగా వృద్ధిచెందవలెను. వింత, గారడీ, మాయ, తంత్రము, మోసము మొదలైన పద్ధతులవలన కలుగు ఫలితము ఆధ్యాత్మికతకు మరియు బ్రహ్మవిద్యకు పూర్తిగా విరుద్ధమైనది. ఈ పద్ధతుల వెంట పడువారు ఎప్పుడూ ఈ దివ్యమైన విద్యకు పాత్రులు కాలేరు. హృదయమునకు మరియు మనస్సునకు చాలా యున్నవి. కాని మన హృదయము మరియు మనస్సును ఆత్మ మరియు భగవంతునివైపు మరల్చినప్పుడే వాటి గూర్చిన సరియైన అవగాహన మరియు అనుభవము పొందుట సాధ్యమగును. అందువలననే దీని గురించి ఈ విద్యలో హృదయము మరియు మనసులను శుద్ధిచేసుకొనుటకు ప్రత్యేకమైన శిక్షణలు ఉన్నవి. మానవ సంతతియొక్క పిత్రార్జితమైన ఈ ఉత్తమమైన ఆధ్యాత్మిక బహుమానము అన్నివిధములా సంతులత స్థితిలో నుండు మానవులకు మాత్రమే ప్రత్యేకించబడినది. అయినప్పటికి దాని గురించి సరియైన దృష్టి మరియు ప్రయత్నము మన స్వంతము చేసుకొను అదృష్టము కష్టతరమైనది. "నిజమైన మానవునిగా వుండుట మానవాళికి లభించుట కడు దుర్లభము" అని సరిగా చెప్పబడినది.

ధ్యాన సమయమందు “అనంతం” వైపు మన ప్రయాణంలో, మనం వివిధ స్థితులగుండా పయనిస్తాము. అనుభవాలు కలుగుతాయి. ప్రారంభదశలో, బహుశ, కొన్ని అనుభవాలు ఊహాజనితాలు కావచ్చు. కాని తరువాతి దశలోనివి దివ్యమైనవి.

EXTRICATE వెలికి తీయు

మన సాధనా శక్తిని (Resourcefulness) మన ప్రగతికై ప్రయోగించడమనే అంశములో నిలిపివేసినపుడే కష్టము కలుగు తుంది. అటువంటిది ఏర్పడినప్పుడు మన మనస్సులో స్వేచ్ఛ అనే భావమే అంకురించదు. స్థితి నిజానికి మన దుఃఖపూరిత స్థితిని తెలియజేస్తుంది. అటువంటి వ్యక్తులు తమ ఆలోచనలకు, సాధనలకు ఒకదాని వెనుక ఒకటిగా పొరలను జతచేసికొని శాశ్వతంగా దానిలో బంధీయై ఉంటారు. అంటే వారు తాము చిక్కుకొని ఉన్న వలనుండి తమను విడిపించే మార్గాలను ఎవరైనా సూచించినా వినలేనంతగా తమ మార్గాలకు గట్టిగా బంధింపబడి ఉన్నారు.

ఆ విధముగా మనకు తొలిగా మొదలు పెట్టిన సాధనమే మనకు ప్రతిబంధకమైనది.

EYES AND GAZE కళ్ళు మరియు చూపులు

రాత్రి, నిద్రపోయే సమయంలో, పూర్వపు సాధువులతో ఏదో ఆలోచన ఉందని నేను భావించాను వారు నా పట్ల శ్రద్ధ వహిస్తున్నారు. వారి యొక్క కళ్లు నాపైనే ఉన్నాయి. సాయంత్రం వేళ, పూర్వపు సాధువుల కళ్ళు నాపై కేంద్రీకరించినట్లు నాకు అనిపించింది. నేను ధ్యానంలోకి వెళ్ళినప్పుడు ఈ దృగ్విషయాన్ని అనుభవించాను.

గతంలోని సాధువుల కన్ను నేరుగా నాపై కేంద్రీకృతమై ఉంది, నేను వారి కళ్లలో దైవిక ప్రకాశాన్ని తరచుగా చూస్తాను.

శిష్యులు చాలా మంది ఉన్నారు మరియు మార్గదర్శకులు చాలా అరుదు. ఈ రోజుల్లో శిష్యులు కూడా చాలా పొదుపుగా కనిపిస్తారు. శిష్యులు మరియు మన సహచరుల మధ్య భేదం చూపలేము, లేకుంటే శిష్యులుగా ఉండటం చాలా కష్టం అనే క్రమం యొక్క సాధువుల వరం

ఇది. సహచరులు సాంగత్యం యొక్క ప్రభావాన్ని పొందినప్పుడల్లా లేదా చూపులను అనుభవించినప్పుడల్లా, వారు కొంతసేపటికి, మేల్కొని, అగ్ని మసకబారిన తర్వాత మళ్లీ జారిపోతారు మరియు అతను సత్సంఘానికి హాజరుకావడం మానేస్తారు. వారి వ్యక్తిగత అనుబంధం మరియు భావోద్వేగం పేరుకు మాత్రమే.

FACTORS కారణాలు, నిజాలు.

దృఢసంకల్పము, శ్రద్ధ, విశ్వాసము- యివి యోగమార్గమున సులభముగా విజయమును చేకూర్చు ప్రాథమికాంశములు. సత్ తత్వమును సాధించుటకై దృఢసంకల్పము కలిగియుండిన మనము ఆత్మజ్ఞాన విషయమున ఆంతరంగికముగా జాగృతమై యున్నామని అర్థము. ఆ ఉద్దేశ్యముతోనే మనము మార్గమును ఎంచు కొందుము. మనము తీవ్రముగా గమనించవలసిన తొలివిషయము మనమెంచుకొను మార్గము నేరుగా మనలను గమ్యస్థానమునకు చేర్చు నట్టి సరియైనమార్గమా అన్నది. అందుచేత, అంతిమ గమ్యమును గూర్చి మనమనస్సు స్పష్టమును, నిర్దిష్టమునగు భావము కలిగియుండుట అత్యావశ్యకము. వేరువేరు జనుల అంతిమ గమ్యము అనేకాంశములందు వేరువేరు కావచ్చును. తత్ఫలితముగా దానిని పొందు మార్గములు కూడ వేరువేరుగా వుండవచ్చును. కావున, మనము ఏగమ్యస్థానమును పొందకోరుదుమో సూటిగా మనలనచ్చటికి చేర్చు మార్గమునే మనము ఎన్నుకొనవలెను. ఈ విషయమున తొందరపడి నిర్ణయము తీసుకొన్నచో అది తరచు నిరాశను కలిగించు ఫలితములకు దారితీయును. ఏలయన, ప్రోద్బలముచే నీవు స్వీకరింపదలచిన మార్గము, నీవాశించిన గమ్యస్థానమునకు చేర్చునది కాకపోవచ్చును. తప్పుత్రోవ త్రొక్కుటచే తరచు వాస్తవతత్వము కనుమరుగై పోవును. అటుపై అసత్యభావమును, భ్రమలును కలుగును. ఆ దారిని విడువక పోయినచో సత్త్వముతోడి సాన్నిహిత్యము దుస్సాధ్యమగును. దురదృష్టవశమున చెడు మార్గదర్శకత్వమునకు, తప్పైన శిక్షణలో నైనచో యిది తటస్థించును. అందుచేత, ఆదిలోనే సత్ తత్వప్రాప్తికై చేపట్టిన మార్గము నిజముగా సరియైనదేయని తీర్మానించుటకు సాధ్యమైన ప్రతి సాధనోపకరణమును వినియోగించుకొనుట తప్పనిసరిగా

ఆవశ్యకము. బహుపురాతనమైనది యని ఒక మార్గమును చేపట్టబోకుము. బహుపురాతనమైనది మారిపోయిన ప్రాపంచిక, సామాజిక పరిస్థితులకు బొత్తిగా సరికానిది కావచ్చును. బహుళ జనాదరణ పొందినదని యొకమార్గమును అనుసరింపవలదు. పెక్కుమంది ఎప్పుడునూ తప్పుచేయరనలేము. ఆ కొలదిమందికూడ చాలావరకు తప్పుదారి త్రొక్కించబడినవారు కావచ్చును. ఒక విషయము యొక్క యోగ్యతలను నిర్ణయ మొనర్చునపుడు మనము సంపూర్ణముగా మనకందుబాటులోనున్న సర్వసాధనోపకరణములను ఉపయోగించి, సహృదయత కలిగి యుండవలెను. మనము హేతువాద స్వానుభవములతోడ చక్కగా విచారించి పరీక్ష పెట్టి చూడక తొందరపడి తుది నిర్ణయమునకు రారాదు. ఆ విషయము గుణసహితమనెడి తృప్తి కలిగిన మీదట నమ్మకముతోడను, నిలకడతోడను దానినంటిపెట్టు కొనవచ్చును. ఈ రీతిగా ఏర్పడిన విశ్వాసము యదార్థమును, చిరస్థాయియునై యుండును. బాహ్యాకర్షక లక్షణములచేతను, మోహనకరములగు భౌతికసాఫల్య ప్రదర్శనములచేతను ప్రోత్సాహితులై విశ్వాసమును పెంపొందించుకొన్నచో అది విశ్వాసము కానేకాదు. బలవంతముగా రుద్దబడిన విశ్వాసమగును. దానికి చక్కగా నిలబడుటకు స్థిరమైనపునాది లేదు. అది సాధారణమైన ప్రతికూల పరిస్థితులలో మాయమై పోవును.

అనుభవ జీవితమే కలిగి ఉండడానికి అర్హమైనది. చదవడం వలన గాని వ్రాయడం వలన గాని ఏమాత్రం ప్రయోజనం లేదు. శ్రద్ధ, భక్తి, విశ్వాసాలు మాత్రమే విజయాన్ని సాధిస్తాయి. నీవు నిజంగా దైవాన్వేకనుక అన్వేషిస్తున్నట్లయితే అప్పుడు నువ్వు బంధములనుండి విముక్తిని పొందడానికి ఒక సమర్థుడైన వానిని అన్వేషించు.

స్వామి వివేకానందుడు చెప్పిన యీ పలుకులు నాకు జ్ఞాపకానికి వస్తాయి. "మోక్షం కోసం, ఉన్నతాత్ముని తోటి సాంగత్యం కోసం తపించే మానవరూపాన్ని పొందడం కష్టమైన విషయం. ఇది నిస్సందేహంగా వాస్తవం. మోక్షాన్ని గాని ఇతర ఉన్నత లక్ష్యాన్ని గాని నిజంగా కాంక్షించే వారు చాల తక్కువ. కాని తీవ్రతపనకు సమానమైనట్టి ఆకాంక్షను కలిగి వుండడం

యింకా కష్టం, అసాధారణం కూడ. కాని లక్ష్యాన్ని పొందాలనే తీవ్రతపన మాత్రమే అంత ప్రయోజనకారి కాకపోవచ్చు. దానికి మహోన్నతాత్ములలో ఒకరితో సన్నిహిత అనుబంధాన్ని కలిగి వుండాలి. అది కూడ వుందనుకోండి; అప్పటికి కూడ కావలసినది యింకొకటి మిగిలి వుంది. అది అభ్యాసం లేక సాధన. ఈ విధంగా అంశాలన్నీ ఒకటిగా

సమీకృతమైనప్పుడు మాత్రమే అంతిమ లక్ష్యప్రాప్తికి తోడ్పడుతాయి. మహాజ్ఞానులందరు బాగా ఆలోచించి నిర్ణయించిన అభిప్రాయం యిదే.

అభ్యాసీలకు నేర్పిన సాధనా విధానములన్నియు వారిని పరిణామదశలో అంతిమ స్థాయికి చేర్చునన్న సాధారణ భావము కలిగి ఉందురు. వారి ఆలోచన ఇంతకంటే ముందుకు సాగదు. రాజయోగము మన పద్ధతికి పునాది అని సూచిస్తాము. అదే నిజముకూడ. వారి తలంపు నిగూఢముగా పోక సూత్రములు అనుసరించుటతో నిలిపివేయబడును. కాని సహజమార్గమునందు ప్రాణాహుతి యొక్క సువాసన అంతర్వాహినిగా ఉన్నదన్నది యథార్థము. అయినను ప్రేమ, భక్తి అన్నవి వెనుకకు వదిలివేయబడినవి. ధ్యాన ప్రక్రియతో బాటు ఇవికూడ యిక్కడ చోటు చేసుకోవాలన్నది అవశ్యము. అన్ని భాగములను కలబోయవలెనని వక్కాణించుట నాకు అత్యవసరము.

దీని వలన సాధకుడు లక్ష్యమును త్వరగా చేరగలడు. మీలో మీరు ఈ విషయాన్ని ప్రేరేపించుకోవలసిన బాధ్యత మీది. దీనికి సాధనమేమనగా భగవత్ స్మృతి ఎల్లప్పుడూ పోకుండా కాపాడుకొనుటయే. ఈ విధానమువలన మనసు పూర్తిగా అలసిపోతామని, మహా అయితే ఒక అర్ధదినము మాత్రమే దీనిని నిలుపగలదు అని కొందరందురు. నువ్వు ఏ పని చేసినా "ఇది దైవాజ్ఞ అందువల్ల ఇది నిర్వర్తించుట నా విధి"అనే భావనతో చేస్తే భగవత్ స్మృతి నీకు నిరాటంకముగా కొనసాగుతుంది. దీనివల్ల కలిగే ముఖ్య ప్రయోజనము సంస్కారములు ఏర్పడవు. ఎల్లవేళల భగవత్ స్మృతిని నిలుపుకొనుట, దైవముపైపు అనురాగమును కలుగజేసి, ఆయన మీద ప్రేమ పెంపొంది, ఉప్పొంగిపోవు దిశవైపు జేర్చును. తద్వారా భక్తి పరిపూర్ణతను పొందును. అందువల్ల ఈ విధానం అవలంబించుట అత్యవసరము.

FACULTIES అధ్యాపకులు

పరతత్వము యందుగల సర్వ శక్తులను మనుజుని యందును గలవు. తొలిక్షోభ సమయమున వెలువడిన సూక్ష్మణు సముదాయము అతని సంకల్పశక్తి యందును ఉండుటయే దీనికి కారణము. కాని వానిది వ్యతిరేక వైఖరియగుటచే వాని చర్యలును వ్యతిరేక మార్గమున పయనించి పరావృత్తిమార్గమున వినియోగింపబడ జొచ్చెను. ఇవన్నియు కలసి అధికమగుటకు చిక్కులు తోడ్పడెను. వానియందలి ప్రతి సూక్ష్మణువును భగవంతుని సువ్యక్తస్పష్ట ప్రకాశమువలె మిగుల బలవంతమును, శక్తివంతమును అయ్యెను. ఈ విధముగ మనుజుడు స్వయముగా ఒక చిన్న సృష్టిని గావించెను. అతని శక్తులన్నియు ఈ విధముగా ఉజ్జీవనములగుటచే బలసంపన్నములై మొండిపట్టుదల గలవయ్యెను. అతని మనస్సు భావనలు వానితో సహకరింప మొదలిడెను

FAITH విశ్వాసం

ఆధ్యాత్మిక ముఖ్యాంశము గురువునందు విశ్వాసము. ఏలయన నేను పైన చెప్పినట్లు ఉన్నతాధ్యాత్మిక స్థితులు సాధించుటకు సమర్థుడగు గురుసహాయము ఉపేక్షింపరానిది. అభ్యాసికి దైవ ప్రేరణ లభించుటకు అతడే మధ్యవర్తి. అందుచేత మనమెంచుకొనెడు మార్గదర్శి మహోన్నతసామర్థ్యము గలవాడును, ప్రత్యక్షానుభవము కలవాడునునై యుండుట ఆవశ్యకము. మార్గదర్శకుని సమర్థతను నిర్ణయించుటకు మనమతనితో తప్పని సరిగా కలసియుండి, అతనిని మన వశమునన్న సమస్తోపకరణముల చేతను పరీక్షింపవలెను. అట్లు మనము బుద్ధి ద్వారా మరియు అనుభవము ద్వారా అతని సామర్థ్యము గూర్చి సంతృప్తులమైనచో అతనిని మన గురువుగాస్వీకరించి, అతని నిర్దేశమునకు విధేయులము కావలయును. ఈ సూత్రమును నిరాదరించిన యెడల మనము నిర్ణయము తీసుకొనుటలో తప్పటడుగు వేయవచ్చు. మనమెవరినైనా గ్రుడ్డిగా నమ్మి, వారి బాహ్యస్వరూపజ్ఞాన ప్రదర్శనములచేత ఆకర్షితులమై అనుసరింపరాదు. ఒక వ్యక్తియొక్క నిజమైన యోగ్యతను సరిగా నిర్ణయించుటకు ఆధ్యాత్మికరంగమున అతని ప్రత్యక్షానుభవములను లెక్కలోనికి

తీసుకొనవలెను. మనము ఏ సత్ తత్వమును ఆకాంక్షింతుమో దానినే అతనియందు అన్వేషించవలెను. ఈ రీతిగా మనకు నమ్మకము కుదిరినచో మనము సహజముగా అతనిపట్ల. అంతర్గతమగు ఆకర్షణానుభూతి చెందనారంభింతుము. అతడే మన పాలిటి భాగ్యనిర్ణేతయని భావింతుము. అటుపై, ఈ భావము క్రమముగా విశ్వాసముగా పరిణతి చెంది, మనమాతనిని ప్రేమించనారంభింతుము. మనమాతని వ్యక్తిత్వమునకు తగు గౌరవమిచ్చి అతని భావములకు తలయొగ్గి, అతడు నిర్దేశించిన పథమున సాగిపోయెదము. శిక్షణక్రమములో గడించిన ఫలితముల అనుభవ జ్ఞానమే గురువుయొక్క అసాధారణ శక్తులను గూర్చి మనకు మరింత నమ్మిక యేర్పరచును. మరియు అతనినొక మానవాతీతునిగా చూడ మొదలిడుదుము. ఇప్పుడు మన విశ్వాసము మన ఆధ్యాత్మికాభివృద్ధికి చాలా సహాయకారి అగును. అది సందేహ మేఘముల పారద్రోలి, మనదోవలోని అడ్డంకులను, కష్టములను తొలగించివేయును. ఆధ్యాత్మిక స్వరూపమునకు శ్రద్ధ నిజమైన పునాది. నీవు నిక్కముగా విజయము కోరినచో సత్ తత్వమునందు శ్రద్ధ, సత్ప్రాప్తికై నీవు అనుసరించు మార్గమునందు శ్రద్ధ, విధేయతతో నీవు సేవించుచున్న యోగ్య గురువునందు శ్రద్ధ- ఇవియే నీ ఆధ్యాత్మిక మహాసౌధమునకు ఆధారశిల. ఈ శ్రద్ధ పాదుకొన్నచో నీలోనొక అంతశ్శక్తి నిన్ను అవరించిన దుష్ట శక్తులనన్నింటిని విదిలింపజాలినంత గట్టిది, ఉత్పన్నమగును. అది నీకవసరము కలిగినప్పుడెల్ల కొంక్రొత్త దైవప్రేరణ నాకర్షించుటకు సహాయపడును.

కొందరు శ్రద్ధను గూర్చి దురభిప్రాయము కలిగియుందురు. వారు ఏమార్గమునవలంబించినను, ఏ గురువును సేవించిన శ్రద్ధ యొక్కటే వారి జీవిత సమస్యను పరిష్కరింపగలదని వారి నమ్మిక. ఈ అర్థరహితమగు నమ్మికకంటే తప్పుదారి పట్టించునది మరియొకటి వుండబోదు. కలకత్తా పోవుటకు తిన్నగా వ్యతిరేకదిశలో పెళ్ళి ఎవడైనను కలకత్తా చేరగలడా? స్వార్థపరుడు, మోసగాడునునగు వానికధీనుడై ఎవడైనా తాను స్వార్థరహితుడగు మహాత్ముడు కాగలడా? తన గొప్పకోసము పాటుపడువాడును, భౌతికవస్తుకాగలడా? తన గొప్పకోసము పాటుపడువాడును, భౌతికవస్తు సంపాదన బుద్ధి కలవాడునునైన ఆత్మవంచకుని

అనుసరించి అసూయాహంకార దూషిత వ్యామోహబంధములనుండి తన్నుతాను విడిపించుకోగలడా? మనము కేవలము పైపై మెరుగులు చూచి భ్రమసిపోరాదు. లోతుకువెళ్ళి, అట్టడుగునున్న సత్యమును వెలికితీయవలెను. బాహ్యమైన శక్తి జ్ఞాన వక్తృత్వ ప్రదర్శనలవలన ఆకర్షణ గ్రుడ్డినమ్మకమును పెంపొందించును. అది పెక్కు సందర్భములలో దారుణ ఫలితములకు దారితీయును. వాటికి ఆధ్యాత్మిక రంగమున గణింపేలేదు. అట్టి తప్పుడు ప్రదర్శనల మాయలో సజ్జనుడెప్పుడును గ్రుడ్డిగా పడిపోడు. నీవు త్రొక్కిన దారి యాదృచ్ఛికముగా సరియైనదైనప్పుడును, నీవెంచుకొన్న గురువు మహోన్నత శక్తిమంతుడును, బంధనాహంకారభావ విదూరుడైన యోగ్య గురువైనప్పుడును మాత్రమే గ్రుడ్డి నమ్మకము నిస్సంశయముగా చాల వుపయోగకారి. నీవప్పుడు సతత్వముతోనే సంబంధము కలిగియుందువు. కాన అట్టి గురువుయందు నీ సడలని విశ్వాసము నిన్ను ఆధ్యాత్మికోన్నత స్థితికి కొనిపోవును. వాస్తవమునకు శ్రద్ధ మనిషిని దైవముతో ఉజ్జీవింప చేయు అనుసంధానము. నిస్సంశయముగానది అమరత్వముతో ఆ సంబంధ మేర్పరచుకొనియున్న గురువుద్వారాయే జరుగగలదు. ఏర్పరుపబడినచో ఆ సంబంధము ఏ పరిస్థితిలోను తెగిపోదు. అది అంతనూ చివరివరకు నిలిచియుండును. అది తృతీయయోగ సాధనమందలి షట్సంపత్తిలో ఒకటి. ఈ దశయందు శ్రద్ధ నిజమును, నిష్కల్మషమును.

అది ఎంత దృఢముగా పాతుకొనుననగా ఎవడునూ క్షణమైనను దానినుండి దూరముకాలేడు. ఇందుకు కారణములు అతని ఊహకందవు. ఈ దశకు పూర్వము విశ్వాసము నిజముగా కృత్రిమమైనది; వివిధ కారణముల మూలమున నది పలుమారులేర్పడుచు, సడలిపోవుచు మరల పొందబడుచుండును. యోగ్యుడైన గురువు దానిపై ఆధారపడడు. శిష్యుని భక్తి, ప్రేమ, భావోద్రేకముల సహించుచు, అతడు చతుర్విధ యోగసాధనలలో చెప్పినట్లు శ్రద్ధయొక్క చివరి దశకు వచ్చువరకు గురువు ఓరిమితో వేచియుండును. అపుడు శ్రద్ధ ఆత్మార్పణ రూపము దాల్చనారంభించును. నిజమైన శ్రద్ధ చెప్పనలవిగాని సద్గుణము. అది మతపరిధికి అతీతమైనది. సడలని ధైర్యమే మనకు జయము

చేకూర్చును. ఆ సర్వవ్యాపక శక్తియే మన దారిని స్నిగ్ధమొనర్చును. వాస్తవమున అదొక్కటే మన జీవిత సమస్యను పరిష్కరించునది.

ఆధ్యాత్మిక సాధనలో గురువు యిచ్చేది ఏదైనప్పటికి అది సరైనదని, తనకు లాభదాయకమని భావించినప్పుడే గురువునందు విశ్వాసము ప్రారంభమవుతుంది. అది ఆ విధంగా జరిగేటప్పుడు అతడు దానిని విధేయతతో స్వీకరిస్తాడు. క్రమ క్రమంగా అనుభవం వలన, సాంగత్యం వలన అతడికి ఎక్కువ నమ్మకం, సంతృప్తి అనుభవానికి వచ్చి, గురువుపై ఆధారపడడం మరింత బలపడి, విధేయత వృద్ధి చెందుతుంది. ఈ ప్రకారం విశ్వాసం ఒక విధంగా పెంపొందనారంభిస్తుంది. అతడు ఎటువంటి సంశయం లేని మనోభావాన్ని పొందనారంభిస్తాడు. ఈశ్వర ప్రాప్తిని కాంక్షిస్తూ, ఎక్కువ జాగ్రత్తతో మార్గమును అనుసరించే వారి విషయంలో యీ సాధారణ క్రమం అన్వయిస్తుంది.

సాధకుడు తన సంకల్పాన్ని గురువు యొక్క సాహసంతో దృఢంగా కలుపుకోవాలి. శ్రద్ధ అంటే అర్థం అదే. శ్రద్ధయే అస్తిత్వం లేక ఆధారం. శాశ్వత సత్వప్రాప్తి ప్రారంభమయ్యేది యీ శ్రద్ధ అనే ఆధారంపైనే. శ్రద్ధ అనేది ఒకసారి ఏర్పడిన తరువాత ఎవరిచేతనూ విచ్ఛిన్నం చేయబడ లేనటువంటి అఖండ అనుబంధం. శ్రద్ధ పెంపొందించుకోని అభ్యాసి ఎన్నటికి ప్రగతిని సాధించజాలడు.

ప్రజలు విశ్వాసం పొందేందుకు ప్రోత్సహింప బడాలి. తమను తాము తీర్చిదిద్దుకుని అభివృద్ధి చెందాలి. బ్రహ్మ విద్యను అన్ని వైపులా విస్తరింపజేయడం మరియు బోధించడంలో నిమగ్నం కావాలి. అత్యున్నత సమర్థులైన పెద్దల నుండి అత్యుత్తమ ఆదర్శాలు గమనికలుగా నిరంతరం వస్తున్నాయి . అవన్నీ ఆకళింపు చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఆ స్థితులు అన్ని అదరిలోనూ మొదటగా తనలో వృద్ధి చేసుకోవడానికి ప్రయత్నించాలి. వేలాది పూర్వ జన్మలు గడచి పోయాయి. ఇంక ఏ మాత్రము ఇప్పుడు జారి పోనీకూడదు. ముక్తి అనేది ఏ మాత్రమూ కష్టము కాదు. అంటి పెట్టుకుని ఉండే భావం ఉంటే చాలు. ప్రియ రామ చంద్రను అడుగుము. అతడు ఎంత సులభంగా తన ప్రయోజనాన్ని పొందాడో! ఆతను అనుసరించిన విధానములు

నిరుపమానమైనవీ మరియు అవి అతని స్వంత పరిశోధనలే అతడు ఒక్కొక్కటిగా ప్రవేశపెడుతున్నారు. ఇవన్ని ఇప్పటివరకూ ఎవ్వరూ వాడనివి, కొత్తగా ఆవిష్కరించ బడినవి. ఈ విధానాలన్నీ వ్రాసుకుని ప్రజలకు ఆచరించడానికి చెప్పాలి. ఇవన్నీ చాలు చాలా తేలికైనవి. నా సాన్నిధ్యము నుండి దూరంగా ఉన్నా అతడు ఎన్నడూ నా భావం నుండి దూరంగా లేడు మరియు కలిసి ఉన్నప్పుడు కూడా అతడు స్మరణ నుండి విడివడి లేడు. ఆఖరికి అతడు ఈ సాధన చేస్తున్నదెవరు అనే భావనే కూడా కోల్పోయాడు. ఆనందము అతడు అనుభూతి చెందినది అవగాహనకు ఏమీ రాదు. అసలు సారవంతమైన విధానము ఏమిటి ? సర్వ విషయాలు కలిపి ఒక్క దానిలోనికి ఐక్యము అయిపోయాయి.

FALL పతనం

'ఈ పతనానికి కారణం ఏమిటి? ఈ ఆకర్షణ భ్రాంతి కంతకుకారణమైన వర్ణం ఏమిటి? మానవ మనస్సులలో ఉద్రేకాన్ని కలిగించేది ఏది? మన దృష్టి ఎల్లప్పుడు అటుయిటు తిరుగుతూ, పాయలను, పల్లాలను తయారు చేసుకోడానికి కారణం ఏమిటి? ఇదంతా ఏమిటి, దీనికి కారకులు ఎవ్వరు? అటువంటి పరిసర వాతావరణాలను ఎవరు సృష్టించారు దైవమా లేక కేవలం మనిషేనా? దానిపై పొరలను ఏర్పరచుకుంటూ వెళ్ళిన వారెవరు?" ఈ ప్రశ్నలనుగురించి నేను అప్పుడప్పుడు దీర్ఘంగా ఆలోచిస్తుంటాను. నాకు వచ్చిన సమాధానం యిది. మనం నిజమైన స్వేచ్ఛను పొందడానికి దైవం మనల్ని సృష్టించాడు. కాని కాలగతిలో సంభవించిన సంఘటనలు గమనాన్ని పూర్తిగా వేరు మార్గానికి మరలించాయి. మన మనస్సు యదార్థమైన స్వేచ్ఛాస్థితి నుండి మరలి ఇంద్రియముల వైపుకు పరుగెత్తింది. మనం కూడ ఎంతో ఆనందాన్ని పొందాము. అది యీ వైఖరిని ప్రోత్సహించింది. ఇంద్రియాల వైపు మొగ్గు చూపినవారు వాటిలోనే లీనమైనారు. వారు దానినుండి బయటపడినప్పటికి, ఇంద్రియ వాంఛలను రేకెత్తించి, సంతృప్తి పరచేటటువంటి విషయాలను మాత్రమే వారు సృష్టించుకున్నారు. వారు ఆ విషయాలకు అతీతంగా వెళ్ళలేక పోయారు. వారికి తటస్థపడిన వ్యక్తులు కూడ అటువంటి విషయాలను గురించి చెప్పిన వారే. తాము సృష్టించుకున్న కేంద్రాన్నే వారుసమర్థిస్తున్నారు గావున వారు

చెప్పిన విషయాలు వీరికి ప్రీతికరం అయినాయి కూడ. ఇదెలా జరిగింది? ఇంద్రియ భోగలాలసులై వుండి, ఉన్నతంగా పైకి చూస్తున్నట్లు నటించేటటువంటి వ్యక్తులతో వారికి గల సంబంధమే దీనికి కారణం. వారే మనకు మహాత్ములు. తాము సృష్టించుకున్న ఆ కేంద్రాన్ని ప్రజలు వదులుకోవాలని నీవు నేను అభిలషిస్తున్నాము. తాము ఏర్పరచుకున్న ఆ కేంద్రాన్ని దివ్య కేంద్రంలో కనుగొన్నప్పుడు మాత్రమే వారావిధంగా చేయడానికి సిద్ధపడుతారు. ఈ మాటలు చాల కఠినంగ కనపడవచ్చు, కాని నేనీ విధంగా వ్రాయవలసి వస్తోంది. "గొర్రెల కళ్లేలు తోడేలు చేతుల్లో ఉన్నాయి. మొత్తం గుంపు అంతా చెల్లాచెదరైంది."

FAMILY LIFE కుటుంబ జీవితం

మనం ఎటువంటి వ్యామోహాన్ని, అనుబంధాన్ని ఏర్పరచుకోకుండా ప్రతిదానినీ విధినిర్వహణ కోసమే చేస్తూ, గృహస్థ జీవితాన్ని వైరాగ్యపద్ధతిలో గడపాలి. సరైన పద్ధతిలో తీర్చిదిద్దుకుంటే గృహస్థ జీవితాన్ని నిందించనవసరం లేదు. నీవు దేనినైనా బలవంతంగా చేయవలసి వచ్చినప్పుడు ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా దానిని, దానికోసమే చేస్తే, అది మీ మనస్సుపై ఎటువంటి సంస్కార ముద్రనూ కలిగించని, వైరాగ్యభావంతో చేసిన పని అని నేనంటాను. ప్రతి పనినీ దైవాజ్ఞానుసారంగా చేస్తున్నామని, మనం ఆఖరుకు భార్యాబిడ్డల విషయంలో కూడా ఇదేవిధంగా చేస్తున్నామని భావించాలి. ఈ విధంగా మన చర్యలన్నీ చివరకు పూజగా మారుతాయి. సర్వశక్తిమంతుడైన భగవంతునితో మీ ఆలోచనను అనుసంధానం చేయుటకు ఇది మిక్కిలి సులభమైన పద్ధతి.

కుటుంబ జీవితము అర్థమైన జీవితము. ఏలన అందులోనే మనము ఇతరులను ప్రేమించడం నేర్చుకుంటాము. అది వాస్తవ జీవితానికి శిక్షణారంగము. వేర్పాటు తత్వాన్ని తొలగించుకొనవలెను. ప్రేమ అందరికీ సమానంగా ప్రవహించడం గమనిస్తావు. అప్పుడది విశ్వప్రేమ అవుతుంది. కుటుంబజీవితము కలతలు, ఉద్రిక్తతలు మొదలైన వాటిని కలుగజేస్తుంది. కలత చెందడము అన్నది మానవులకు ఉంటుంది. కాని జంతువులకు కాదు. అది నిజానికి దైవము నుండి మానవులకు కలిగే ఒక గొప్ప అనుగ్రహము అవుతుంది. అది

ఎందువలన? అది వ్యక్తిని ఉన్నతదశలకు తీసుకువెళ్ళే విజ్ఞానంలో ఒక భాగము. నేతపనివాడు తన వివేకంతో బట్టలు నేస్తాడు. అతడు తన చేతులతో కృషిచేస్తాడు. అతడు తన వివేకంతో చేతులు కదుపుతాడు. వివేకానికి తన కేంద్రము ఉన్నది. అది అవసరమైనప్పుడు శారీరక కృషికి కూడ సహాయకారిగా ఉంటుంది.

మనస్సును క్రమశిక్షణలో పెట్టుకొనడమువల్ల క్రమశిక్షణలో లేని మనస్సువల్ల కలిగే బాధలు, కష్టాలు తొలగిపోగలవు. సహజమార్గ సిద్ధాంతాలను పాటిస్తే అది సాధ్యము అవుతుంది. ఏదో ఒక విధంగా కుటుంబ సభ్యులను ఆధ్యాత్మికతవైపు మరల్చినచో గృహ వాతావరణము మార్పు చెందుతుంది. ప్రపంచ సంపదలకన్న అంతర్గత శాంతి చాలా ముఖ్యము. మనము అంతర్గతంగా వృద్ధిచెందినప్పుడు బాహ్య అంతరాలు రెండునూ ఒకటిగా అవుతాయి. ఈ విధంగా స్వచ్ఛత సర్వత్రా వ్యాపిస్తుంది. ఆ విధంగా మనము ప్రకృతికి కూడా సహాయపడతాము.

క్రమశిక్షణ లేని మనస్సు ద్వారా ఏర్పడే బాధలు మరియు ఇబ్బందులు మనస్సును చక్కగా క్రమశిక్షణతో ఉంచడం ద్వారా మాత్రమే ఉపశమనం పొందవచ్చు; మరియు మీరు సహజ్ మార్గ్ సూత్రాలకు కట్టుబడి ఉన్నప్పుడు అది సాధ్యమవుతుంది. కుటుంబ సభ్యులు ఏదో ఒకవిధంగా ఆధ్యాత్మికంగా ఉంటే, ఇంటి వాతావరణం మారుతుంది. ప్రపంచంలోని అన్ని సంపదల కంటే అంతర్గత శాంతి చాలా ముఖ్యమైనది. మనము అంతర్గతంగా అభివృద్ధి చెందినప్పుడు, లోపల మరియు వెలుపల ఒకే విధంగా మారతాయి. ఈ విధంగా, స్వచ్ఛత అంతటా ప్రస్థానం ప్రారంభమవుతుంది. కాబట్టి మనం ప్రకృతికి కూడా సహాయం చేస్తాము.

FAT E విధి

ప్రారంభంలో జీవిత అవసరాలు పరిమితంగా ఉండేవి. కాలం గడిచేకొద్దీ పరిసరాలు జనజీవనాన్ని ప్రభావితం చేశాయి, ఫలితంగా అవసరాలు పెరగడం ప్రారంభించాయి.

భౌతికవాద దృక్కోణం నుండి ప్రపంచం రోజురోజుకు పురోగమిస్తోంది మరియు ఆ కారణంగా విలాసాలు క్రమంగా అవసరాల స్థానంలో ఉన్నాయి. ఒకరకంగా జీవితం

విలాసవంతంగా మారింది. ఆకర్షణలు మరియు ఆకర్షణల పట్ల మన ఆకలి ఎక్కువగా మరియు దట్టంగా పెరుగుతోంది మరియు అది ఆలోచనా శక్తి ద్వారా నిరంతరం బలోపేతం చేయబడుతోంది. అందువలన, వ్యక్తిగత మనస్సు పూర్తిగా చెడిపోతుంది. అందుకే అది ఓవర్ - అతి చంచలమైంది (చంచల్). వ్యక్తిగత మనస్సు యొక్క మితిమీరిన అశాంతి (చంచలత) మన ఆలోచనలు మరియు పనుల చర్య ద్వారా పెరుగుతూ మరియు తీవ్రతరం అవుతూ ఉంటుంది, దీని ఫలితంగా మన విధి ఏర్పడుతుంది. మన విధి ఈ విధంగా మనస్సు యొక్క చంచలతచే నిర్వహించబడుతుంది. వ్యక్తిగత మనస్సు ఇప్పుడు అలాంటి పాత్రకు అలవాటు పడి, దాని స్వంత ఆదేశాలను అనుసరించేలా చేస్తుంది. మేము పూర్తిగా చెడిపోయాము. కాబట్టి మనం ఇప్పుడు వ్యక్తిగత మనస్సును సరిదిద్దుకోవాలి. మనస్సు యొక్క అనవసరమైన కోరిక నుండి విడదీయబడిన సరళమైన జీవన విధానాలను అనుసరించడం ప్రక్రియ. దీని అర్థం జీవన ప్రమాణాన్ని తగ్గించడం కాదు, దాని నుండి నిరుపయోగమైన మరియు అనవసరమైన వాటిని మాత్రమే ప్రక్షాళన చేయడం.

ఏది జరిగినా అది మన చర్య ఫలితమే అని దాదాపు అన్ని మతాలు ఏకగ్రీవంగా అంగీకరిస్తాయి. ఈ సూత్రానికి విరుద్ధంగా ఎవరూ బాధపడరు. అలాంటప్పుడు సహజంగానే అది నిజంగా అతనే నిర్మించుకున్న విధి అనే నిర్ధారణకు దారి తీస్తుంది. నిజంగా చెప్పాలంటే మనమే విధి నిర్మాతలం.

FAULT తప్పు

నేను యిచ్చేది నిజమైన వజ్రం మాత్రమే. నగల వ్యాపారి మాత్రమే దానిని పరీక్ష చేయగలడు. అద్దాల వ్యాపారి వజ్రపు విలువను తెలుసుకోలేనట్లయితే ఆ తప్పు వజ్రానిది కాదు. "గబ్బిలం సూర్యుణ్ణి పగటి పూట చూడలేనట్లయితే, అది సూర్యుడి లోపం వలన కాదు, అని ఒక పర్షియను పద్యం చెబుతుంది. ఒక వస్తువు వలన యితరులు అనేకులు ప్రయోజనం పొంది ఉండగా, ఒక్క వ్యక్తి మాత్రం ఆ ప్రయోజనాన్ని పొందక పోయినట్లయితే అది అతడి పొరబాటు

వలనే. నీ వద్దకు ఎవరైన శిష్యుడిగాను, అన్వేషకుడిగాను వచ్చినట్లయితే, అతడు ఎన్నటికి ప్రయోజనం పొందకుండా ఉండడు.

FEAR భయం

భయము అధోగతి మనసు యొక్క సృష్టి (దిగువ మనసు)(Lower Mind) ప్రేమ ఊర్ధ్వగతి మనసు యొక్క సృష్టి (ఎగువ మనసు) భయము ఒక రకమైన మానసిక భ్రమ కూడ. ప్రేమ మేల్కాంచినపుడు భయము మాయమైపోవును. అధ్యాత్మిక సాధకుడికి నిష్కారణముగ (కారణము లేకుండగనే) భయపడు స్థితి కూడ ఒక్కపుడు సంభవించును. అనగా అధోగతి మనసు (Lower Mind) వీడ్కోలు పలుకు స్థితి కి అతను పెరుగు చున్నాడని దీని అర్థము. దీపము ఆరిపోయున తరువాత పురుగులు దాని మీద పడవు. బీజము దగ్ధమైపోయిన పిమ్మట (విత్తనము నశించిపోయిన తరువాత) అది మొలకెత్తుటకు అవకాశము లేదు. ఆధ్యాత్మిక భాస్కరుడు ప్రకాశించునపుడు ప్రపంచమునకు ఘన కీర్తులు గల తేజో వైభవమును (Glory) గొనివచ్చును. దానిని కేవలము పరచైతన్యము (Ultimate consciousness) మాత్రమే రూపొందించగలదు. (అంతిమ ఎరుక, చరమ చైతన్యము) ఆ ఘనకార్య నిర్వహణకే నేను మనుష్యులను తయారు చేయుచున్నాను. యీ నా కృషి యొక్క ఫలితము ను ప్రజలు అనుభవింతురని నా ప్రగాఢ విశ్వాసము.

మూడేళ్ల క్రితం దేవుడిపై ఉన్న భయాందోళనలు ఈ నెలలో పునరావృతమయ్యాయి. గతంలో అది భయాన్ని కలిగి ఉండగా, ఈసారి పరిస్థితి "ప్రేమ భయం" కలిగి ఉంది; తన ప్రియమైన వ్యక్తి పట్ల గాఢమైన ప్రేమను కలిగి ఉన్న వ్యక్తి వలె, అతను ఉద్దేశపూర్వకంగా లేదా తెలియకుండానే తన ప్రియమైనవారి ఇష్టానికి వ్యతిరేకంగా జరిగే ఏ చర్యను చేయకూడదనే హెచ్చరికను తన మనస్సులో ఉంచుకుంటాడు. మరో మాటలో చెప్పాలంటే, అటువంటి ఆలోచన నేపథ్యంలో ఎల్లప్పుడూ భయం ఉంటుంది, కానీ ఈ భయం ఇప్పుడు ప్రేమగా రూపాంతరం చెందింది.

ఈ రోజుల్లో, నా హృదయంలో గొప్ప నిర్భయత అనుభవిస్తున్నాను, కానీ దానిలో తొందరపాటుతనం కలిసిపోయింది.

FEELING భావన

"బుద్ధి, అనుభవం రెండూ ఎప్పుడు ఒకటి అవుతాయి?" అని చాలా చిక్కు ప్రశ్న వేసావు. "లైలా, మజ్ను యిద్దరు ఒకే చోట నివసిస్తున్నారు అనేదే సంక్షిప్తంగా దానికి సమాధానం. వారికలయికను దేహాత్మల కలయికగాను మనస్సు, బుద్ధిల కలయికగాను భావించవచ్చు. రెండు యించుమించు తప్పనిసరిగా కలిసి ఉంటాయి. కొంచెం ముందుకు పోతే బుద్ధి వేరే రూపాన్ని దాలుస్తుంది. దానినే దివ్యజ్ఞానమని అంటారు. ఇది జరిగినప్పుడు అనుభవ స్వరూపం కూడ మార్పు చెందుతుంది. అనగా అనుభవం కూడ దానిని అనుసరించి ఉండడం ప్రారంభిస్తుంది. ఒకటి చూపేది రెండవది తెలిపేది. నేనింకొకటి కూడ చెబుతాను. అనుభవానికి ఆత్మతో అతి సన్నిహిత సంబంధం ఉంది. బుద్ధి అనుభవంతో సాన్నిహిత్యాన్ని కలిగి ఉంటుంది. వేరు మాటలలో చెప్పాలంటే అనుభవం ఆత్మకు సన్నిహితమైనట్టిది కాగా బుద్ధి అనుభవానికి సన్నిహితంగా ఉంటుంది. ఈ రెండింటిలో ఏదీ నిన్ను వదలి పోదు. కాని వాటిని సక్రమంగా వినియోగించుకోవడం ప్రారంభమౌతుంది. నీ సతతస్మరణ బుద్ధికి సంబంధించినది కాద హృదయానికి సంబంధించినది. దయచేసి బుద్ధి అనుభవాల గురించి పండితులనే అడిగి వారిని వేధించు. వారు మంచి సమాధానాన్ని యిస్తారు. నాది పామరుడు యిచ్చే సమాధానం. సతత స్మరణ అనుభవానికి వచ్చేది కాదు. అది మనం చేయవలసినట్టిది. దానికి పద్ధతి నీకిపాటికే తెలుసు.

FICKLE MINDEDNESS చంచలమైన మనస్తత్వం

చంచలమైన మనస్తత్వం మన జీవితంలో భాగమైపోయింది, ఎందుకంటే మనం వ్యక్తిగత మనస్సును ఆ మార్గం వైపు మళ్లించాము. మనం ప్రపంచంలోకి వచ్చినప్పుడు పరిస్థితి అలా లేదు. పరిసరాలు, పర్యావరణం మరియు బయటి అలవాట్లు వాటి స్వంత ప్రభావాన్ని కలిగించాయి, ఫలితంగా మనం పూర్తిగా చెడిపోయాము. కానీ నిజానికి వీటన్నింటికీ మనమే

బాధ్యులం. అందువల్ల, దాన్ని మళ్లీ సరైన మార్గంలోకి తీసుకురావడం ఇప్పుడు మనపై ఉంది. దీని కోసమే మనం మనస్సును దాని సంచరించే ధోరణి నుండి ఉపశమనం పొందేందుకు ధ్యానం సాధన చేస్తాము.

ఏది ఏమైనప్పటికీ, ఒక విషయం తరచుగా చంచలమైన మనస్తత్వాన్ని ఉత్పత్తి చేస్తుంది, అంటే, విరుద్ధమైన పవిత్రత మరియు అపవిత్రత రెండూ అనుభూతి చెందుతాయి. బ్రహ్మాండంలో పవిత్రత మరియు పిండ్‌దేశ్‌లో అపవిత్రత ముఖ్యంగా హృదయం మరియు సమీప ప్రాంతంలో అనుభవించబడుతుంది; కానీ అపవిత్రత యొక్క పరిస్థితి ప్రబలంగా ఉన్నప్పుడు, ఆకాశం నుండి అసంఖ్యాకమైన చిన్న ప్రవాహాలు పడుతున్నాయని తరచుగా భావించబడుతుంది. నా చంచలమైన మనస్తత్వానికి మరొక కారణం ఏమిటంటే, ఈ నెలలో నా గత వైఫల్యాలన్నీ, నా ఆలోచనల్లో కూడా లేని చాలా వాటిని చూడటం జరిగింది.

FIELD క్షేత్రము

అభ్యాసి ఒక్కొక్కప్పుడు ధ్యానంలో నిమగ్నతను పొందడం జరుగుతుంది. ఒక్కొక్కప్పుడు అట్లు జరుగదు. దీనికి కారణం గాఢంగా నాటుకు పోయిన సంస్కారాలు బయటకు పోవడానికి హృదయం వైపుకు వస్తాయి. ధ్యానం హృదయంలో ఒక శూన్యాన్ని సృష్టించడం వలన ఇది జరుగుతుంది. సంస్కారాలన్నీ బయటకు పోనంతవరకు ముక్తి ఉండదు. వాస్తవానికి నిత్యం జరిగే పద్ధతిలో కూడ వాటిని నేను క్షాళనం చేస్తూనే వుంటాను

FIRST AND LAST మొదటి మరియు చివరి

ప్రారంభానికి ముందు ఉన్న పరిస్థితి ఇప్పుడు కూడా అదే విధంగా అనుభూతి చెందుతోంది. ఇది "ఆయన మొదటివాడు, ఆయన చివరివాడు" అనే దృగ్విషయం. ఆత్మ అది ప్రారంభమైన ప్రదేశానికి తిరిగి వచ్చింది. దానిని వివరంగా వివరించాలంటే ఒక గ్రంధము(వాల్యూమ్) అవసరం. ఇంకా భక్తి భావం కూడా నన్ను నిగ్రహిస్తుంది ఎందుకంటే ఇది దైవిక రహస్యం. మానవ శరీరంలోకి ఆత్మ చొప్పించడంతో అన్ని లక్షణాలు, అవగాహన మరియు

ఇంద్రియ ప్రక్రియ, వాటి అత్యున్నత పరిపూర్ణతలో అంతర్లీనంగా ఉన్నాయి. విశ్వం యొక్క సృష్టికి సంబంధించి భావోద్వేగాలు తలెత్తాయి. ఆత్మ యొక్క శ్రద్ధ మరియు మళ్లింపు పదార్థం వైపు వెళుతూనే ఉంది. సమతుల్యత నిలిచిపోయింది. అన్ని భావోద్వేగాలు చనిపోయే వరకు స్వాభావిక పరిస్థితులలో నియంత్రణ లేదు.

ఇప్పుడు గురువులు నిద్రాణమైన భావోద్వేగ పరిస్థితులను ప్రసారం మరియు ఆనందం సహాయంతో మళ్ళీ ఆచరణలోకి తెస్తారు. ఇది ఎంతవరకు జరుగుతుందంటే, మన క్రమం యొక్క బోధనా ప్రక్రియలో వారు దానిని జాస్బ్ నుండి ప్రారంభించేలా చేస్తారు మరియు జాస్బ్ (తీవ్రమైన ఆధ్యాత్మిక మత్తు) యొక్క అన్ని అంశాలను పూర్తి చేసిన తర్వాత, వారు శిష్యుడిని సులోక్ (ఆధ్యాత్మిక మార్గం) వైపుకు తీసుకువస్తారు మరియు తరువాత వారు సులోక్ యొక్క అన్ని దశలను పూర్తి చేస్తారు. ఇదే అంతిమ సులోక్. ప్రారంభంలో మానవ హృదయాలు మరియు ఆత్మలలో ఉన్న ఆ మితమైన స్థితి ఇప్పుడు వస్తుంది. మధ్యస్థ పరిస్థితులు మరియు దశలు తరంగాలు. వాటి నుండి శాంతి అంటే ఏమిటో, అది ఎక్కడ ఉంటుందో తెలియదు. ఇప్పుడు వాస్తవానికి మనిషి మనిషి రూపంలో ఉన్నాడు, అయితే దీనికి ముందు అతను మనిషి రూపంలో ఉన్న జంతువు. తరంగాలలో వాస్తవికత ఎప్పుడు దొరుకుతుంది? ఇక్కడ ప్రారంభం మరియు చేరుకోవడం అనే ప్రశ్న లేదు. ఏమి ఉంది. అన్ని లక్షణాలు మితంగా మారినప్పుడు శాంతి ఉంటుంది. కోరికలు ఉన్నప్పటికీ ఇది కోరికలేని స్థితి. అలాంటి పరిస్థితి హృదయం అలసిపోయినప్పుడు లేదా ఓదార్పు మరియు సంతృప్తి పొందిన హృదయంలో ఉంటుంది. ఏదైనా చేస్తున్నప్పుడు హృదయం చివరికి ఏకరీతిగా మారుతుంది, అంటే, అది ఉపాసనకు లోబడి ఉంటుంది. అది వాస్తవికత కోసం అయితే, మంచిది మరియు మంచిది. అది ప్రాపంచికమైనదైనా కూడా అది హృదయాన్ని ఉత్సాహపరుస్తుంది ఎందుకంటే దాని తర్వాత మరోసారి ఆరోహణ కాలం ప్రారంభమవుతుంది. ఇది దైవిక మార్గంలో ప్రయాణీకుల అభ్యాసం.

FINAL STATE అంతిమ స్థితి

ప్రియసోదరులారా, ఇంతవరకు మనం చర్చించిన దానితో అంతా పరిసమాప్తం కాదు. మనమింకా ముందుకు పోవలసివుంది. కాని మనకిప్పుడు జ్ఞానము సహాయపడదు. నేను 'అజ్ఞానము అని పేర్కొనిన జ్ఞానరహితస్థితి ఇప్పుడు మనదైనది. ఈ స్థితి శుద్ధమయినపుడు మనలను అది అంతిమ గమ్యమును చేరుస్తుంది. ఈ యాత్రలో మరేదీ సహాయపడ సమర్థవంతం కాదు. సారూప్య, సాయుజ్య, లయలతోకూడిన దశలన్నియు ఇప్పుడు సమసి పోయినవి. ఇప్పుడు మనలో జ్ఞానరహిత స్థితి నెలకొనివున్నది. జ్ఞానియైన వ్యక్తికి, తానీ సాగరంలో మునకవేయగనే తన జీవితము వుండదనే విషయము తెలుసు కాబట్టి, అతడు ఇందులో మునక వేయకపోవడం స్వాభావికమే (ఆశ్చర్యకర విషయం కాదు). అంటే అతనికి అంత ఎఱుక వున్నదన్నమాట! మన ఈ జ్ఞానహీనత, లేక జ్ఞానరహిత స్థితియే మనలను ఈ అగాధ అనంత సాగరములోనికి చేర్చింది. మనం ఇందులో మునక వేయగనే అంతిమ స్థితిని చేరాలనే ఆకాంక్ష ఎక్కువైనది. మనమిప్పుడు అదే భావనతో ముందుకు పోతాము. మనకిక్కడ ఏ నావ లభించదు. ఎందుకంటే అది యింతకు మునుపే మునిగిపోయింది కనుక. ఇక ఇప్పుడు ముందుకు కొనసాగడం తప్ప మరేమీ లేదు. మన యాత్రా మార్గములో మనకు లెక్కలేనన్ని చిన్న అలలు, మడతలు మిట్టపలాలు ఎదురౌతాయనుట వాస్తవం. కానీ ఇవన్నీ మౌనంగా, చైతన్యరహితంగా ఉంటాయి. వాటి ఉనికికి సంబంధించిన ఒక నామమాత్రపు ముద్ర (Impression) లీలగా మాత్రమే వుంటుంది. దీనిలో మనమింకా ముందుకు పోతాము. చివరకు ఆ ముద్ర కూడా అదృశ్యమవుతుంది. అది ఆవిధముగా అదృశ్యమైతీరవలసిందే.

ఇప్పుడు ఉపరితలం గరుకులు, మిట్టపల్లాలు లేకుండా సాఫీగా అవుతుంది. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అనే గ్రంథములో నేను పేర్కొనిన కేంద్రప్రాంతములోని ఏడు వృత్తాలు ఈపై చెప్పినస్థితినే సూచిస్తాయి. సుదీర్ఘంగా ప్రయాణం చేస్తున్న బాటసారికి, తన అలసటను కూడ మరచిపోయే స్థితి వంటిది సంభవిస్తుంది. ఇది అనుభవైకవేద్యం. ఎవరైనా

అనుభవించి పరిశీలించవచ్చును. ఇదే విధముగా మనలను సాగరపు తీరమునకు చేర్చిన జ్ఞానహీనత కూడ మన భావననుండి తొలగి, చివరకు పూర్తిగా అదృశ్యమవుతుంది. అయినా మనమింకనూ ముందుకు పోవలసివున్నది. మన జ్ఞానహీనత కూడా ఇప్పుడు అంతమయినది. ముందు ముందు కలిగే స్థితిని - అది ఇంకా ఏర్పడలేదనే చెప్పవలసి వుంది 'తమ్' అవస్థ అనుట సబబుగా వుంటుంది. ఇందులో వెలుగులేదు. చీకటిలేదు. (ప్రకాశము లేదు, అంధకారము లేదు. ఇప్పుడు ఇదే మనలను ముందుకు నడిపిస్తుంది. దీనికి అంతము లేదు. మనము ఎంత ముందుకుపోయినా, ఇది మనలను అంటిపెట్టుకునే వుంటుంది. ఇంకా ముందు ఏమున్నదో చూడగల సమర్థుడైన మహాత్ముడున్నచో అతడక్కడ ఒక బిందువును, లేక ఒక వృత్తమును (వృత్తమనుట సరియైనది) కనుగొనగలడు. కేంద్ర బిందువు చుట్టూ వృత్తం వుందనే కేంద్ర బిందువు యొక్క భావన తప్పనిసరిగా కలుగుతుంది. అనుభవము పొందగలిగిన మహాత్ముడు చాలా అరుదుగా జన్మిస్తాడు. అయినప్పటికీ, దానిని గురించి నేను కొంత చెప్పదలచినాను. అందులో ఏమున్నదో కనుగొనగలిగే, ప్రకృతి శక్తుల పుట్టుకకు మూలమైన ఆ వృత్తంలోనికి తొంగి చూడగలిగే మహాత్ముడున్నాడనే అనుకుందాము. అస్థితిలో ఆయన వెనుకకు త్రోసివేయబడతాడు. అయినా పట్టుదలతో అధిగమించి, చివరకతడు దానిని గూర్చిన కొంత విషయమును గ్రహించగలిగితే ఇక దానిని గురించి చెప్పడానికి మాటలు చాలవు. ఇదే మానవుడు సాధించగల అత్యున్నత స్థితి. దీనిని దాటిపోగలిగినవారు ఇంతవరకు ఎవరూ లేరు. భవిష్యత్తులో దీనిని ఎవరైనా సంభవింపచేయగలరేమో చూద్దాము.

అసలీ బిందువువరకు ప్రగతి సాధించుటయే ఇంచుమించు అసంభవం. ఈ ఏడు వృత్తాలు ఏమిటి? కేంద్రం నుంచి వుద్భవించే సమస్త శక్తుల గాఢమైన సారమే ఈ వృత్తాలు. ఈ కేంద్రీయ వృత్తమును చేరే అవకాశము ఇంచుమించు అసాధ్యం. అయినా దీనికీ మార్గమును తెలియజేస్తున్నాను. ఈ ఉపాయం చాలా సులభం, తేలిక. మన హృదయంలో ఎప్పుడు పైకి ఎగరాలనే ఆలోచన ఏర్పడుతుందో అప్పుడే అది ఆ కేంద్ర వృత్తంతో సంబంధము ఏర్పరచుకుంటుంది. ఈ వృత్తములో తన భావనను లయం చేయుటకు సాహసించినచో ఆ

కేంద్రపు తాత్కాలిక దర్శనము అతనికి లభిస్తుంది. తన హృదయమును జాగ్రత్తగా నిశితముగా పరిశీలించుచూ ఈ పనిని చేయవలెను. లేకుంటే హృదయము బ్రద్దలయ్యే ప్రమాదమున్నది. అది కూడా కొద్ది క్షణాలు మాత్రమే. తరువాత అతడు వెనుదిరగవలసి వుంటుంది. ఇప్పుడు నేనీ ఉపాయమును అందజేసినాను. ఇష్టమున్నవారు సాహసించవచ్చును. ఆధ్యాత్మికత యొక్క మరియొక ప్రత్యేక లక్షణము విశిష్ట సంకల్పము (special will). బహుశా ఏ కొద్దిమందికో దీని ప్రాధాన్యత తెలిసి వుండవచ్చును. అత్యున్నత ఆధ్యాత్మిక ప్రగతి స్థానమునుండి దీనిని ప్రయోగించిన దాని ప్రభావము తప్పక ఫలిస్తుందనుటలో సందేహము లేదు. అది ప్రభావము చూపగల బిందువు వరకు నిరాటంకముగా పనిచేస్తుందనే విషయం మరచి పోరాదు. ఏడు కేంద్రీయ మండల వృత్తములను దాటిన తరువాతి స్థితి నుండి దీనిని ప్రయోగిస్తే, ఫలవంతమై దాని ప్రభావము కాలక్రమేణా తప్పక బైటపడుతుంది. గ్రహాల, నక్షత్రాల గతులనే అది నిలిపివేస్తుంది. వాటి ప్రభావమును త్రిప్పికొడుతుంది. అప్రతిహతమైన ఈ విశిష్ట సంకల్పము ప్రభావమునే మన పురాణ గ్రంథములలో "బ్రహ్మ-గతి" యొక్క విశిష్ట లక్షణముగా అనేక విధముల వర్ణించుట జరిగింది. దీనిని గురించి సంపూర్ణముగా తెలుపుట అసాధ్యమైననూ, ఋషులని పేర్కొనబడిన వారు తమ స్థితిని గురించి సరైన అవగాహన కలిగి యుండుట కొరకై ఈ మాత్రమైనా తెలియజేసినాను. ఇట్టి విశిష్ట శక్తిగల వ్యక్తి మాటిమాటికి ఉదయించడనే విషయం, తన విశిష్ట సంకల్పమును ఆధ్యాత్మిక క్షేత్రంలో తప్ప, మరోవిధముగా ఉపయోగించడనే విషయం ముమ్మాటికి సత్యం ఈ విశిష్ట సంకల్పము ఏమిటి? అది అనుమానమునకు, అపార్థమునకు తావివ్వనిది. ఇందులో వ్యతిరేకత ఊహకు కూడా వుండదు. కాబట్టి ఏది మిగిలివుండాలో అదే వుంటుంది. ఆత్మవిశ్వాసం అధికమైనపుడు విరుద్ధ భావాలు దాని దారిలో నిలువలేవు. ఈ ఆత్మ విశ్వాసమును మొదటి నుండి కలిగి వుండే ధీరులు బహుశా కొందరు వుండవచ్చును. కాని వారిలో అది తన క్షేత్రమునకు (రంగమునకు) పరిమితమై పనిచేస్తుంది. అంతకంటే అధికతర క్షేత్రములలో అది పనిచేయదు. ప్రజలు దీనికై ప్రయత్నించేందుకు వీలుగా నేను ఈ రహస్యమును కొంత బయట పెడతాను. ప్రాపంచిక లేదా ఆధ్యాత్మిక విషయాలన్నింటిలోనూ వ్యక్తి ఈ శక్తిని వినియోగించుకొని, తనలో అపజయ భావన

నిరాశానిస్పృహలను చేరకుండా చేసుకొనవలెను. ఇది ప్రధానముగా ఆధ్యాత్మిక రంగమునకే చెందినదయినా, ప్రాపంచిక విషయాలలో ఈ శాస్త్రజ్ఞానమును ఉపయోగింపరాదనే నిషేధమేమీ లేదు. ఆధ్యాత్మిక వ్యక్తికి ఇది తప్పనిసరి. అతడీ శక్తిని తన యిష్టము వచ్చినపుడు ఉపయోగించవచ్చును. జ్ఞానమునకు సంబంధించిన విషయాలు గురించి తెలుపుతూ, పదార్థ విజ్ఞానముపై కూడా కొంత వెలుగును నేను ప్రసరింప చేసినాను. కాని అది మాట వరుసకు చెప్పినదే. పరిశోధించిన మీదటనే దీనిని అనుసరించవలసివుంది. ప్రకృతిలో నిర్మాణ, వినాశకర శక్తులు (సృష్టిలయములు) రెండూ యిమిడి వున్నవి. నిర్మాణ శక్తి ఎక్కడ వుందో వినాశశక్తి కూడా అక్కడే వుంటుంది. నేను మొదట పేర్కొన్నట్లుగా మొదటి గ్రంథి మధ్యలో ఒక బిందువు లేదా ఒక గింజవంటిది వున్నది. మన ఆధ్యాత్మిక సాధనలో దీనిని మనం గ్రహిస్తాము. ఈ బిందువు నుండి, పరమాణువులోని కేంద్రము వలె, సన్నని దారపు పోగులు వంటివి బయటకు వచ్చి సాలెగూడు వంటిది ఏర్పడుతుంది. దీనిలో సాయుజ్యత పొందుటకు కేంద్రములోనే మనము లయమవుతాము. 'భూమ' ఎక్కడవున్నా, ఏ స్థితిలోవున్నా దాని చుట్టూ ఒక వలయముంటుందని నేనింతకు ముందే తెలిపినాను. అర్థమయ్యేటట్లు చెప్పాలంటే దాని చుట్టు కాంతిగోళము లేదా శక్తి గోళముంటుంది.

తనలో ఎవరూ నిలచిపోవుటకు ఇది అనుమతించదు. ఈ కేంద్రకము (Nucleus) విషయము కూడా అంతే. దీని చుట్టు కూడా వలయముంటుంది. కాని ఇది ఇతరులు తనను పరిశీలించుటకు అనుమతింపనంతటి శక్తివంతము కాదు. ఈ వలయం అన్ని వినాశకర లక్షణాలు కలిగియుంటుంది. తన స్థాయిలో తాను వినాశనము సృష్టింపగలదు. కాబట్టి దీనిని ప్రాపంచిక భౌతిక పదార్థముల సృష్టిలయములకు సృష్టిలయములకు ఉపయోగింపవచ్చును. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అను గ్రంథములో నేను వివరించినట్లు, లంకను దహింప చేయుటకు హనుమంతుడు, హిందూ మహాసముద్రములోని ఇంధన వాయువును ఆకర్షించడంలో ఈ శక్తినే వినియోగించాడు. ఈ వినాశకర శక్తిని వినియోగించుటకు అనుసరించే సాధారణ పద్ధతి యిది:- ఇచ్ఛాశక్తితో ఈ శక్తిని గ్రహించి అనుకున్న ఒక ప్రత్యేక స్థలములో

ప్రయోగిస్తే, అనుకున్న ఫలితాలు లభిస్తాయి. దూర ప్రాంతములోని ఒక భాగముపై దీనిని ప్రయోగించి దానిని బూడిదగా మార్చవచ్చును. కాని శక్తినే మంచిపనికుపయోగిస్తే, కొండపై మోసెస్ దర్శించిన దివ్యకాంతి స్థితి వంటి కాంతిని సృష్టించగలదు. ఈ విధముగా దీనినుండి మంచి చెడు- రెండు విధములైన ఫలితములను పొందవచ్చును. యోగి ఎప్పుడూ మంచినే ఆశిస్తాడు. కాబట్టి ప్రత్యేకమైన, తప్పనిసరియైన పరిస్థితులలో తప్ప, వినాశనానికి ఈ శక్తిని వినియోగింపడు. తరువాతి అన్ని గ్రంథుల విషయము కూడా ఇంతే. నేను మరియొక రహస్యమును కూడా బయట పెడుతున్నాను. దైవేచ్ఛ లేనిదే గడ్డిపోచకూడా కదలదని, పక్షికూడా ఎగరలేదని మనం భక్తి పూర్వకముగా అంటూవుంటాము. అది వాస్తవము. కాని భగవంతుడు కూడ భక్తుని అభీష్టములేనిదే కదల లేడని నేనంటే నన్నుగురించి కపట మహాత్ములు ఏమనుకుంటారో నాకు తెలియదు. అయినప్పటికిని నిజానికిది వాస్తవము. నిజతత్వమును ప్రత్యక్షీకరించుకొనుటకై వాస్తవమును బయట పెట్టక తప్పదు. నా విషయమునకు వస్తే నేను ఉత్తరప్రదేశ్లోని ఫతేఘడ్కు చెందిన సమర్థగురు శ్రీ రామచంద్రజీ వారి పాదపద్మముల వద్ద నా సాధన ప్రారంభించిననాటినుండి వారినే నా సర్వస్వముగా భావించినాను. ఈ నా భావన అనంతముగా, అవిచ్ఛిన్నముగా కొనసాగుగాక! నాకు 'విముక్తి' ని ప్రసాదించిన వారు వారే! కాబట్టి నేను వేరెవ్వరితోనూ సంబంధము పెట్టుకోలేదు. ఇక ఇప్పుడు అసలు చర్చనీయాంశమునకు వస్తాను. దైవమును 'భూమి' గా లేక కేంద్రముగా అనుకుంటే ఆయనకు మనస్సు వుండదు. ఆయనకు మనస్సే కనుక వుంటే ఆయనకూడా కర్మ సిద్ధాంతమునకు లోబడి వుండేవాడు. మనవలెనే ప్రపంచములో జన్మించి యుండేవాడు. మనస్సనేది ఆయన మానవులకు ప్రసాదించిన సాధనం. అది మనకు అత్యంత అవసరము. దీనిలోని ఒక కొన మనలో వుంది. మరియొక కొన ఆయనవరకూ వ్యాపించివుంది. మన దృష్టి రెండింటి మీదనూ వుంది. మొదటి దానితో లౌకిక కార్యాలలో పాల్గొంటాము. రెండవదానితో ఆధ్యాత్మిక కార్యంలో నిమగ్నమవుతాము. ఈ రెండు కొనలను ఒకదానితో ఒకటి కలిపితే సర్వత్ర ఒకేవిధమయిన శక్తి ప్రవాహం కలుగుతుంది. దీనికై మనం సాధన చేసి, దైవపరమైన మనోభాగంలో ఏ కుదుపు (Throb) కలిగినా, అది మానవ మనోభాగములో ప్రతిధ్వనించునట్లు

చేసుకొనవలెను. తన హృదయమును ఈ విధముగా మలుచుకొని కేంద్ర ప్రాంతములోనికి ప్రవేశించి, సప్తవృత్తములను అధిగమించి, అనంతసాగరములో ఈదే శక్తి పొందిన వ్యక్తి స్థితి ఎలా వుంటుందో ఊహించుము. అతడు తప్పక 'భూమ' స్థితికి అతిచేరువగ వుంటాడు. ఇంకా ముందుకు వెళితే, అంటే 'భూమ' స్థితిలో లయావస్థ చెందితే, అప్పుడు అంతా సిద్ధించినట్లే. ఆధ్యాత్మిక క్షేత్రములో అతని కార్యకలాపములన్నీ ముగిసినట్లే. మిగిలినది ఏమైనా వుంటే, అది ఊహకు అందునట్టిది కాదు. ఈ చివరి లయావస్థ చెందిన జీవితమే జీవితము; ఇది పూర్తిగా పూర్ణ ఆత్మ అభావము (Complete negation of self) తర్వాతనే సాధ్యము. దానిని కూడా మనం లయం చేస్తే అప్పుడు జీవనం ప్రక్షాళిత అస్థిత్వమవుతుంది. అది కూడా లయమవుతే ఇక మిగిలివున్నది సత్ (Real). ఈ చివరి స్థితి కూడా లయమవుతే, తరువాత దానిని గురించి చెప్పుటకు మాటలు చాలవు. ఈ స్థితిలో వ్యక్తికి, 'భూమ'కు పేరుకు మాత్రమే భేదముంటుంది. ఇంకా ముందుకు పోతే భూమస్థితి సంపూర్ణముగా అవగతమైన తరువాతనే, తరువాతి స్థితి. భావన ఇంకా ముందుకు పోగలిగినా, పై చెప్పిన స్థితి తరువాతి స్థితి చెప్పుట కష్టము. ఈ యాత్రకు అంతము లేదు.

మనము చిట్టచివరి స్థితికి చేరి దివ్యాదేశములు గ్రహించుట ప్రారంభించినపుడు, ఆ ఆదేశములు ఎక్కడనుండి వస్తున్నాయన్న ధ్యాసకూడ మనకుండదు. ఈ స్థితి మనలో ఏర్పడినపుడు "భక్తుడు కదలిస్తేనే తప్ప భగవంతుడు కదలలేడు" అనే స్థితికి మనము చేరినామని అనుకోవచ్చును. మనమీ చివరిస్థితిని చేరుసరికి ఏకత్వ స్థితిలో వుంటాము. ఈ ఎరుక వుంటే నిజమైన ద్వంద్వ భావన ఇంకా వదలనప్పటికీ, ఇదే వాస్తవానికి అద్వైత క్షేత్రం. మరోవిధంగా చెప్పాలంటే మార్పులు లేని చివరిస్థితి ఇంకా మొదలు కాలేదనే అనవలసి వుంటుంది. నిజానికి ఈ క్షేత్రంలో ద్వైతాద్వైత భావనలు రెండూ తొలగిపోతాయి. ఒక కవిగారి మాటలలో ఈ స్థితిని ఈ విధముగా చెప్పవచ్చును. "నేను నీవు అయినాను, నేను శరీరం నీవు అందలి ప్రాణం. ఇక మీదట నీవు నేను వేరని ఎవరూ అనలేరు." ఈ స్థితిలోని చివరి హద్దువరకూ లయమై, అందులో మునిగిపోయినపుడు మనకేమి లభిస్తుంది? సూక్ష్మంగా చెప్పాలంటే,

కేంద్రపు దిగువభాగమునుండి వచ్చే శక్తులన్నీ లభించి, అభ్యాసికి ప్రకృతి చేసే కార్యములన్నింటిని చేయగలస్థితి వస్తుంది అని నేనంటాను. ప్రకృతికి సంబంధించిన శక్తులన్నీ అతనికి వశమైవుంటాయి. ప్రకృతి కార్యము కుంటుపడకుండా కొనసాగుటకు అతడే వాటికి శక్తినిస్తాడు. కొన్ని

సందర్భములలో కొందరు దేవతలు 'యజ్ఞాల' ద్వారా, కొన్ని కార్యముల సాధనకు ప్రత్యేక శక్తులను పొందినట్లు మన ప్రాచీన గ్రంథాలలో చెప్పబడివుంది. అయితే ఇంకా ద్వంద్వ క్షేత్రములో వున్నవారు మాత్రమే ఇటువంటి పనులు చేపడతారు. తనదైన అద్వైత స్థితిలో తానే మరచియున్న అభ్యాసిలో నున్నదే నిజమైన సత్యం. అస్థిత్వపు వ్యవధిని తగ్గించుటకు గాని, తనకు కావాలనుకున్న పరివర్తనమును సాధించుటకు కాని అతనికి శక్తి వుంటుంది. అతని ఇచ్చా శక్తి సర్వత్రా పనిచేస్తుంది. అయితే దీనికి కొంత కాలము పడుతుంది. ఎందుకంటే అసలీ విశ్వ నిర్మాణమునకే కాలం పట్టింది. పరిపూర్ణ ప్రజ్ఞతో (Highest Super consciousness) ధ్యాన పూర్వకముగా పరిశీలిస్తే పరిశీలిస్తే విశ్వ నిర్మాణమునకు 1,20,000 సంవత్సరములు పట్టిందని అర్థమౌతుంది. భూమకు దిగువన గల శక్తిక్షేత్రములో కేవలం ఒక ఆఘాతం (Shock) మాత్రమే సంభవించినా, దాని ప్రభావము మాత్రము ప్రకటితమౌతూ పోతూ విశ్వనిర్మాణమునకు వలసిన సామాగ్రిని సమకూర్చుకొనుటకు పైన చెప్పినంత కాలం పట్టినది. పాఠకుల మనస్సులలో ఈ విషయం మరింతగా హత్తుకొనుటకు, దీనిని ఈ విధంగా వివరిస్తాను. సృష్టికి సంబంధించిన సమస్త క్రియల గతి ప్రదక్షిణంగా సాగిపోయింది. ఇప్పుడీ గతిని వ్యతిరేక దిశలోనికి మారిస్తే, విశ్వమంతయూ లుప్తమైపోతుంది. సూర్యచంద్రుల కాంతి తరిగిపోతుంది. భూమి ఆయుస్సు (జీవితకాలం) తగ్గిపోతుంది. నేనింతకు మునుపు చెప్పినట్లు, కేంద్ర స్థానం చుట్టు వున్న వలయం (వృత్తం) తనను ఎవరినీ దాటనివ్వదు. అయిననూ కొన్ని క్షణాలైనా దానిలోనికి తొంగి చూడగల ఉన్నతోన్నతమైన ప్రత్యేక ప్రావీణ్యంగల వ్యక్తి వుంటే, ఆ మహాత్ముడు, ఆ వలయంచుట్టూ, ఈ విశ్వమును అంతం చేయాలనే సజీవభావనను తన సంకల్పశక్తి ద్వారా ప్రసరింపచేసి, దాని ప్రవాహాన్ని కేంద్రప్రాంతముపైపు మళ్ళిస్తే, ఈ విశ్వమంతా

నాశనము చేయగలడు. అప్పుడా శక్తి కేంద్రీయశక్తితో కలిసి స్పందనములను కలిగిస్తుంది. ఆ స్పందనములను వ్యాప్తి చేస్తే, అవి ఆ శక్తిని క్రిందకు తీసుకువస్తాయి. శక్తి ఉత్పత్తి ఎంత ఎక్కువౌతే, దాని చర్య అంత బలీయంగా వుంటుంది. క్రిందకు దిగుతున్న శక్తుల ప్రవాహమును ఇచ్ఛాశక్తితో కేంద్రము వైపు మళ్ళించుట మరియొక విధానము. ఆ విధముగా చేయుటవలన ఈ చలనగతి గడియారపు ముల్లుగతికి వ్యతిరేక దిశలో పనిచేస్తుంది. ఇచ్ఛాశక్తి ప్రభావము ఈ పనిని త్వరితం చేస్తుంది. ఆ విధంగా కాక, అతని ఇచ్ఛాశక్తి కేంద్రమునకు చుట్టూవుండే వృత్తమునకు మాత్రమే పరిమితమౌతే, దాని ప్రభావ ఫలితం చాలా నెమ్మది నెమ్మదిగా బయట పడుతుంది. ఇది ఇలా వుండగా మానవునిలో అంతర్గతంగా ఉండే దివ్యశక్తుల పూర్తి అవగాహన బహుశా ఎవరికీ సాధ్యంకాదు. అయినా, నేను ఈ విషయాలన్నీ సూచన ప్రాయంగా వ్యాఖ్యానించినాను. ఈ వ్యాఖ్యానం కూడా చాలా జాగరూకతతో చేయడం జరిగింది. ఈ స్థితివరకు ప్రగతి సాధించిన వ్యక్తి, ప్రకృతిలోవిశేషమైన మార్పును కలిగించాలని సంకల్పిస్తే, అతనికి ఏదీ అసంభవము కాదు. అతడు అనుసరించే పద్ధతి చాలా సూక్ష్మంగా వుంటుంది. ఫలితమును ఇవ్వకపోవడమంటూ జరుగదు. అతడు అనుసరించవలసిన విధానం యిది: తన భావనను మౌలిక స్థితితో అనుసంధించవలెను. ఈ అనుసంధానములో మాటల మధ్యవర్తిత్వమునకు అవకాశము లేదు. తను చేయవలసిన కార్యమునకు సంబంధించిన సూచన మాత్రం చాలు. అదే తన పని సాఫల్యమునకు పూనుకొంటుంది. అదే భగవదాదేశము కూడా అవుతుంది. కాని, ఇది ఎప్పుడు సంభవమౌతుంది? ఒక తీగెను ఒక కొనవద్ద స్పందింపజేస్తే, మరియొక కొనవద్ద ప్రతిస్పందిస్తుంది. అట్లే, మన హృదయంలోని స్పందనములు 'భూమ'లో ప్రతిస్పందించేంతగా భూమతో మన సంబంధం గాఢంగా ఏర్పడినప్పుడు. భక్తుడు ఈ స్థితిని అందుకున్నప్పుడు నిజానికి వినయ విధేయతలు కలిగియుండ పనిలేదు. కాని విధిగా అవి అతనిని అంటిపెట్టుకునే వుంటాయి.

నిజానికి అతని గుణ సౌమ్యతయే అతనిని ఈ స్థితికి చేర్చి, ఇందులో అంతటా స్థిరపరచింది. తదనుగుణంగానే, ప్రకృతికి అవసరమగు కార్యములు చేయుటకు అవసరమైన

ఆజ్ఞలు అతనికి అందుతూనే వుంటాయి. ఈ విషయంలో అతనికి స్వంత వ్యక్తిత్వం అనేది ఏమీ వుండదు. ఒక విధంగా అతడు 'భూమ' లో ఒక అంశము మాత్రమే. ప్రకృతి ఈ విశ్వంలో పరివర్తనం తేవాలనుకున్నప్పుడు, అరుదైన పరిస్థితులలో మాత్రమే తప్ప ఈ స్థితి ఎవరికీ అబ్బదు. విశ్వంలో ఏకసమయంలో ఇట్టి విశిష్ట వ్యక్తులు ఇరువురు ఉద్భవించుట అసంభవము. విశ్వమునకంతకూ ఒక సమయంలో ఒకే ఒక విశిష్ట వ్యక్తి మాత్రమే ఉద్భవిస్తాడు. అది కూడా ప్రకృతికి అట్టి వ్యక్తితో చాలా అవసరం ఏర్పడినప్పుడు మాత్రమే. ఇంతవరకూ నేను, అంతిమస్థితి వరకు జ్ఞానపు వివిధ దశలను వివరించినాను. మరింత తులనాత్మకముగా దీనిని వివరించ పూనుకొంటే, 'జ్ఞాన'మనే పదమే ఉచితము కాకుండా పోతుంది. ఈ అత్యున్నత స్థితిని సాధించుటకు అభ్యాసులు ప్రయత్నింతురు గాక! ఈ స్థితి తరువాత కూడా మరేదో స్థితి వుండి వుండవచ్చును. భవిష్యత్తులో రాబోయే వారికిది ఒక సూచన. వర్తమాన కాలం వారిలో కూడా కొందరు దీనిని గురించి పరిశీలించవచ్చును.

మనము చివరకు ఒకస్థితిని చేరుకొనవలెను. అచట దైవము భక్తుడు కదిలించువరకు కదలని స్థితిగా భావించవచ్చును. ఈ అంతిమస్థితికి మనము చేరినపుడు మనము ఏకత్వస్థితిలో నున్నాము. జ్ఞానశూన్యత, తన యొక్క నిర్మలమైన స్థితిలో మనలను అంతిమ స్థితికి దారి చూపును.

FINITE పరిమిత

అసలు భావన పరిమితులనుండి అపరిమితికి ప్రగతి సాధించాలని ఉండాలి. అంతమును అనంతములో (పరిమితిని అపరిమితములో) లయము చేయాలని కూడ ఉండాలి. మరొక విధంగా చెప్పాలంటే, పరిమితత్వము మొదట్లో ఆకర్షణీయంగా ఉండాలి, అప్పుడు మనం దాని ఆధారంగా మూలాధారమువైపు ముందుకు పోగలము. సరే. పరిమితత్వమంటే ఏమిటి? మనలోని కేంద్రస్థానము అనంతాన్ని గ్రహించేశక్తిని కోల్పోయింది. మననుండి పరిమితత్వము ఏపని కోరుతుందో దానిని మనము నెరవేర్చగలిగే విధంగా మనలను తయారుచేసి, అనంతత్వం అపరిమితమైనవైపు ముందుకు సాగడానికి వీలు కల్పించే ఉద్దేశముతోనే సహజమార్గ

విధానము ఏర్పడింది. మన ధర్మము మనకు ప్రధాన కర్తవ్యమనే విషయాన్ని ఈ పద్ధతి విశదపరుస్తుంది. కాబట్టి మనము రెండింటిని సరిదిద్దాలి, అంటే రెండు రెక్కలతో పైకి ఎగరాలి. మనము పరిమితత్వాన్ని అంటి పెట్టుకుంటే దుర్బలమైన ఆధారంతో ముందుకు పోతున్నామన్న మాట. మనము అపరిమితత్వం కోసము పరిమితత్వాన్ని చేపట్టాలి.

FIRE అగ్ని

మన ప్రస్తుత చేతిని స్థాయికి తీసికొనివచ్చిన ఆ అంతరాగ్నిని ఉద్దీపింప చేయాలని కొందరు మతాచార్యులు చెబుతారు. అది ఒక వక్ర భాష్యం మాత్రమే. వాస్తవానికి దాని సృజనాత్మక ప్రభావాలు తొలిగే విధంగా ఆ అగ్నిని లేక ఉష్ణాన్ని చల్లార్చాలి.

FIRST AND LAST మొదటిది మరియు చివరిది.

ప్రారంభానికి ముందు ఉన్న పరిస్థితి ఇప్పుడు కూడా అదే విధంగా అనుభూతి చెందుతోంది. ఇదే "ఆయనే మొదటివాడు, ఆయనే చివరివాడు" అనే దృగ్విషయం. ఆత్మ ఎక్కడ నుండి ప్రారంభమైందో అక్కడికే తిరిగి వచ్చింది. దీనిని వివరంగా వర్ణించాలంటే ఒక గ్రంథమే అవసరం. అంతేకాకుండా, ఇది ఒక దైవిక రహస్యం కాబట్టి, గౌరవభావం కూడా నన్ను నిరోధిస్తోంది. మానవ శరీరంలోకి ఆత్మ ప్రవేశించినప్పుడు, అన్ని లక్షణాలు మరియు విశేషాలు, మరియు గ్రహణశక్తి, ఇంద్రియ జ్ఞానం అన్నీ వాటి అత్యున్నత పరిపూర్ణతతో అంతర్లీనంగా ఉన్నాయి. విశ్వ సృష్టికి సంబంధించి భావోద్వేగాలు ఉద్భవించాయి. ఆత్మ యొక్క శ్రద్ధ మరియు ధ్యాస పదార్థం వైపు మళ్ళాయి. సమతుల్యత కనుమరుగైంది. అన్ని భావోద్వేగాలు నశించే వరకు అంతర్లీన పరిస్థితులలో ఎటువంటి మితత్వం లేకుండా పోయింది.

ఇప్పుడు గురువులు ప్రసారం సహాయంతో ఆనందం మరియు నిద్రాణంగా ఉన్న భావోద్వేగ పరిస్థితులను తిరిగి కార్యాచరణలోకి తీసుకువస్తారు. దీనిని ఏ స్థాయికి చేస్తారంటే, మా సంప్రదాయ బోధనా ప్రక్రియలో వారు దానిని జస్ట్ (తీవ్రమైన ఆధ్యాత్మిక మత్తు) నుండి ప్రారంభిస్తారు మరియు జస్ట్ యొక్క అన్ని కోణాలను పూర్తి చేసిన తర్వాత, శిష్యుడిని తిరిగి

సులూక్ (ఆధ్యాత్మిక మార్గం) వైపు తీసుకువచ్చి, ఆపై సులూక్ యొక్క అన్ని దశలను పూర్తి చేయిస్తారు. ఇదే అంతిమ సులూక్. ప్రారంభంలో మానవ హృదయాలలో మరియు ఆత్మలలో ప్రబలిన ఆ మితమైన స్థితి ఇప్పుడు తిరిగి వస్తుంది. మధ్యలో ఉన్న పరిస్థితులు మరియు దశలు కేవలం తరంగాలు. వాటి నుండి శాంతి అంటే ఏమిటో, అది ఎక్కడ నివసిస్తుందో తెలుసుకోలేము. ఇప్పుడు వాస్తవానికి మనిషి మనిషి రూపంలో ఉన్నాడు, అంతకు ముందు అతను మనిషి రూపంలో ఉన్న జంతువు. తరంగాలలో వాస్తవికత ఎప్పుడు లభిస్తుంది? ఇక్కడ ప్రారంభం మరియు గమ్యం అనే ప్రశ్నే లేదు. ఉన్నది మాత్రమే ఉంది. అన్ని లక్షణాలు మితంగా ఉన్నప్పుడు శాంతి ఉంటుంది. ఇది కోరికలు ఉన్నప్పటికీ కోరికలు లేని స్థితి. ఇటువంటి పరిస్థితి హృదయం అలసిపోయినప్పుడు లేదా ఓదార్పు మరియు సంతృప్తి పొందిన హృదయంలో ఏర్పడుతుంది. ఏదైనా చేస్తున్నప్పుడు చివరికి హృదయం ఏకరీతిగా మారుతుంది, అంటే అది ఉపరామానికి లోనవుతుంది. అది వాస్తవికత కోసం అయితే మంచిదే. అది లౌకికమైనదైనా సరే, అది హృదయానికి ఆనందాన్నిస్తుంది, ఎందుకంటే దాని తర్వాత మళ్ళీ ఉన్నత స్థితికి చేరే కాలం ప్రారంభమవుతుంది. ఇదే దైవిక మార్గంలో ప్రయాణించే యాత్రికుడి సాధన.

FIRST MIND ప్రథమ మనస్సు

సృష్ట్యారంభమున కేంద్రాధఃస్థానమందలి కదలిక విపరీతమై తరువాత ప్రపంచావిర్భావమునకు కారణమైనది. ఆ కదలికయే సర్వశక్తివంతుని ఆది మనస్సు (First or Super-mind of the Almighty) అని పిలువవచ్చును. మనకు పుట్టుక స్థానమదియే. దానిని ప్రథమ మనస్సని పిలువవచ్చును.

సృష్టి ఏర్పడకముందు సమస్థితి ఉండేది. ఈ సమస్థితి చెదిరిన ఫలితమే మన పుట్టుకకు కారణమైంది. ఈ అంశాన్ని వేదాంత పరంగా నేను విశదీకరించదలుచుకోలేదు. సృష్టి చేయవలెననే భావనవలనే కేంద్రపు దరిదాపుల్లో కదలిక యేర్పడింది. శక్తి బయటకు ప్రవహించడం మొదలయింది. ఆ శక్తి యేమిటి? అదే నిర్మలమైన, నిరాడంబరమైన ప్రథమ

మనస్సు. అదే మన రూపాన్ని, ఆకారాన్నీయేర్పరచింది. దానితోబాటు వచ్చిన పరిశుద్ధత యింకనూ మనలో వున్నది. దానికి మనము తప్పుడు సలహాలనిచ్చినప్పుడు, పరిపూర్ణంగా నిర్మలంగా ఉన్న అ మనస్సు, తనలోని నిర్మలత్వాన్ని కాపాడుకునేందుకు వీటిని బయటకు త్రోసివేస్తుంది. అదే ఆలోచనలు ఏర్పడడానికి కారణం. వాస్తవానికి అది లోపల ఉండే వాటిని బయటకు త్రోసివేస్తుంది. అవి ఉపరితలాన్ని ఆవరించి ఉన్న పొగమంచువలె కనబడతాయి. వాటినే మనము ఆలోచనలు అంటాము. వాటిపట్ల మనము శ్రద్ధ చూపితే వాటి శక్తి పెరుగుతుంది. మీరెవరైనా దివ్యభావనలు పెంపొందించుకుంటే మీ మనస్సు, అది వాస్తవంగా ఆ అసలైన మూలమునుండి ఉద్భవించింది కాబట్టి, దాని నిజస్వభావము అదే కాబట్టి, ఈ దివ్యభావనలను గ్రహిస్తుందే కాని తిరస్కరించదు.

FITTEST OFFERING సరైన సమర్పణ

నా వ్యక్తిగత అనుభవాన్ని పురస్కరించుకొని, అందరూ అతి సులువుగా అనుసరించగల సరళమైన సాధనావిధానాన్ని మీకు సూచిస్తాను. ఎవరైనా తమ హృదయాన్ని అమ్మగలిగితే, అంటే దివ్యప్రభువుకు దానిని కానుకగా సమర్పింపగలిగితే, మరింక చేయవలసిన పని ఏమీ లేదు. సహజంగానే ఇది అతనిని అనంత పరతత్వంలో లయమయ్యే స్థితికి తీసుకువస్తుంది. సూక్ష్మమైన సరళమైన ఈ పద్ధతిని అనుసరిస్తే, సాధనా ప్రారంభమే దాని చివరిస్థితిగా మారుతుంది. ఈ ప్రేరణ అతనిలోనికి దానికదే ప్రవహింప మొదలిడి వ్యక్తి మొత్తం ఉనికిని పరివర్తన చెందిస్తుంది. మన జీవితానికి అత్యంత ముఖ్యమైన దానిని పొందుటకు, కేవలం ఒక చిన్న హృదయాన్ని సమర్పించడంకంటే అత్యంత అర్హతగల కానుక మరింకేమి ఉంటుంది?

“నేను నీలో జీవించాలని నా కోరిక అని నీవు చేసిన వ్యాఖ్యానం నిజంగా బంగారంతో తూచదగినది. ప్రియసోదరా, వాస్తవానికి నేను జీవించి ఉండడం మీ అందరివలనే. ఎందుకంటే, నాపని చాలా క్రితమే పూర్తి అయింది. కావున నేనీపాటికి ఈ భౌతిక ప్రపంచాన్ని వదలి వెళ్లిపోయి ఉండేవాడిని. ఇప్పుడు మీరందరూ సంస్థను తేజోవంతంగా ప్రకాశించేటట్లు చేసేవరకు నేను వెళ్లిపోవడం గురించి తలవనైనా తలవను కూడ. లయావస్థ దాని పరిమితులను దాటిన

తరువాత, సారూప్యతారూపాన్ని పొందినప్పుడు ఏ ఆలోచనలు వచ్చినప్పటికి అవి హృదయంనుండి మాత్రమే ఉత్పన్నమవుతాయి.

"బాబూజీకి ఏదైనా హృదయం అనేది ఉందా?" అని ఈశ్వర సహాయ్ నిన్ను ప్రశ్నించడానికి బహుశః కారణం అదే అయి ఉంటుంది. కాని ఆ ప్రశ్నకు సమాధానంగ "దయ ఉంచి నా హృదయాన్ని మీతోనే ఉంచుకొనండి" అని నీవు ఎంతో యుక్తంగా నివేదించావు. స్పష్టంగ

చెప్పాలంటే, నీహృదయం యిప్పటికే నాతో ఉంది. ఆవిధంగ ఉండనట్లైతే, నేను నిన్ను ఎన్నటికి జ్ఞాపకం ఉంచుకొనేవాడిని కాను

FLARE జ్వలించు

ఆత్మ దేహమనే వస్త్రాన్ని ధరించినప్పుడు మాత్రమే దాని వివర్త రూపము ఆవరణరూపంలో కనిపించింది. అనగా అదంతా స్వీయరూపంలో ఒక తాడుగా అయి అనేక ముడులను ఏర్పరుచుకుంది. ప్రియ సోదరా! ఆత్మతోపాటు మొదటనే మనము దాని వివర్త రూపాన్ని పునరుజ్జీవింప చేసాము. అగ్ని, నీరు కలిస్తే జ్వాల రెట్టింపు అవడం దానిలోకి వాయువు ప్రవేశించినప్పుడు అది మెరవడం, ఆ మెరుపుకూడ దానికి తగినట్లుగా ఉద్భతం కావడం నీవు గమనించలేదా? ఈ జ్వాలేమిటి? ఇవి ఆత్మశక్తిపై ప్రకృతి సృష్టించిన విభిన్న చర్యలు. ఇప్పుడు వీటిలో అనగా మన దృష్టికి ప్రత్యక్షమైన పృధ్వీ, వాయువు, జలము, అగ్ని యొక్క క్రీడాకలాపంతో మన దృష్టి సత్య వస్తువు అయిన "దాని" వైపుకు ఎన్నడు పోలేదు. కొంచెం ఊహించు. సక్రమంగా వినియోగించక పోవడం వలన వానియందు ఆ సత్యవస్తువు యొక్క చర్య తెరమరుగై దృష్టికి అగోచరం అయింది. ఆ పరిస్థితిని వాటిలో సృష్టించిందేది? వినాశనాన్ని కలిగించే అటువంటి చర్యను "అది" ఎందులకు చేయవలసి వచ్చిందో కూడ అర్థం కాదు. సత్యవస్తువు సృష్టి సంకల్పంతో పాటు ప్రపంచాన్ని సృష్టించాలనే ఆత్మసంకల్పంతో కలవడం ఆ చర్యకు కారణమైంది. సృష్టి నిర్మాణమనే అనేకత్వభావం ఏకత్వభావానికి విరుద్ధంగా వుంటుంది. ఒక విధంగా రెండూకూడ పరస్పర వ్యతిరేకాలు. వేరు మాటలలో చెప్పాలంటే,

సంకల్ప ప్రభావంగా ఏర్పడిన యీ రెండవది, దాని మూలం కంటె స్థూలమైనదిగా వుంటుంది. కాని యీ రెండూ చాల సన్నిహితంగ కలిసిపోయి సృష్టి ఏర్పడాలనే సంకల్పాన్ని వేగ పరచాయి. అదే విధంగా వాటి చర్య కూడ అగ్ని, నీరుల సంయోగం వలన సంభవించే చర్యను పోలి వుంటుంది. మనం ప్రకృతి నుండి ఆత్మను తీసుకొని వచ్చాము. దాని యందు ఒక విధమైన చైతన్యము కూడ కలిసి ఉంది.

విభిన్నస్వరూపాలు ప్రత్యక్షం అగుటకు కారణమైన పరమాత్మ సంకల్పము యొక్క ప్రభావమే ఈ చైతన్యం. ఇప్పుడు మన సంకల్ప ఫలితంగా మనతో వున్న వస్తువులకు మన ఆలోచన వలన శక్తి యిచ్చి వాటిని కూడ చైతన్యం కావించాము. ఇంతకు పూర్వం అక్కడేముంది? ప్రశాంతత ఆత్మ లక్షణం, దేహం ఆత్మకు విరుద్ధమైనది కావున దాని లక్షణం ప్రశాంతతకు విరుద్ధంగా వుంటుంది. కాని మనం మాత్రమే దాని సృష్టికర్తలం. ఇది మన స్వయంకృతమే. పైన వివరించినట్లుగ మన కర్మఫలంగా ఏర్పడినట్టిదే. కేవలం అదే కష్టాలు బాధలతో కూడిన అశాంతి. దానికి శక్తిని యీయకుండ ఆపగలిగే సామర్థ్యం ఎప్పటికైనా మనకు కలిగితే, అప్పుడు దాని పరిస్థితి నీరు పోయని మొక్కల వలె వుంటుంది. అది ఏ విధంగా సాధ్యమవుతుంది? ఇప్పుడు మన ఆలోచన భౌతికతత్వం, శరీరం వైపు మొగ్గి ఉంది. దానిని ఆత్మవైపునకు మరల్చినప్పుడు మన చర్య ఫలితంగా కష్టాలరూపంలో ఏర్పడిన యీ విషయాలు క్రమంగా సమసి పోతాయి. దృష్టిని ఆత్మ వైపుకు మరల్చడం వలన ఏర్పడిన ప్రభావం దానిని కూడ ప్రభావితం చేస్తుంది. క్రమంగా శుద్ధీకరణం వలన దానిస్థితి ఆ జ్వాల అదృశ్యమయ్యేటట్లు చేస్తుంది. ఈ స్థితి సజీవ సంకల్పం నుండి పొందిన చైతన్యశక్తిని ప్రయత్న పూర్వకంగా ఆత్మవైపుకు మరల్చడం వలన ఏర్పడినట్టిది.

FLATTERY ముఖస్తుతి

మూలం అనుబంధాన్ని 'నిరంతర జ్ఞాపకం' అని అర్థం చేసుకోవచ్చు మరియు నిజమైన అర్థంలో భక్తి అంటే అదే. అది లేకపోతే అది అపహాస్యం మాత్రమే, మరియు దానిని ముఖస్తుతి అని మాత్రమే చెప్పవచ్చు. ముఖస్తుతి ముఖస్తుతి చేసేవారికి మరియు ముఖస్తుతి పొందేవారికి

ఇద్దరికీ హానికరం. ప్రకృతి ఈ ప్రయోజనం కోసం ఒక చర్యను అనుసరించి ఉండవచ్చు. అయితే, ఫలితం కాలక్రమేణా స్వయంగా వెలుగులోకి వస్తుంది.

ముఖ్యమైన పాత్ర యొక్క నిజమైన స్ఫూర్తికి మూగగా ఉన్నప్పుడు సాధారణంగా చేసే శ్లోకాలు మరియు ప్రార్థనలు ముఖస్తుతికి దారితీస్తాయి.

ముఖస్తుతి యొక్క బాహ్య ప్రదర్శనలు హృదయంలోని అంతర్గత చైతన్యాన్ని మేల్కొల్పడంలో తక్కువ ప్రాముఖ్యతను కలిగి ఉండవు.

FLEE పారిపోవుట

తన ప్రాపంచిక బాధ్యతలను పూర్తిగా విస్మరించి గృహమునుండి పారిపోయి ఎటువంటి నిర్దిష్ట లక్ష్యము, ప్రయోజనము లేకుండ తిరుగాడుట ఎవరికీ ఎంత మాత్రం సమర్థనీయం కాదు. వాస్తవానికి వైరాగ్యమని పిలువబడే ఆ స్థితిలో కూడ సాధకుడు ప్రాపంచిక భావాలనుండి విముక్తుడవ్వడం అరుదుగ జరుగుతుంది. దైవాన్ని అలక్ష్యం చేసిన గృహస్థు దైవాన్ని మోసగించినట్లు భావిస్తే విరాగి యని పిలువబడే వ్యక్తి మరింత పాపి అవుతాడు. కబీరు మహనీయుడు చాల యుక్తంగ చెప్పాడు.

"భగవంతుడు బ్రహ్మచారికి ఇరవై అడుగుల దూరంలోనూ, సన్యాసికి ముప్పై అడుగుల దూరంలోను ఉంటాడు. కాని తన హృదయంలో ఆయనను ఆరాధించే గృహస్థుడిలోనే ఆయన నివాసం ఏర్పరచుకొని ఉంటాడు."

FLY(ING) ఎగురు

ఒక వ్యక్తి ఆధ్యాత్మిక జీవితంలో యిప్పుడే ప్రవేశించినాడను కొనుము. అతనిని 'A' అని అందాము. అతడు ఏ విధంగా ప్రవేశిస్తాడు. ఒకానొక మహాపురుషుని మహోన్నత్వాన్ని గురించి విని ప్రవేశిస్తాడు. 'B' ని తన విధి నిర్ణయకర్త అయిన ఒక మహోన్నత వ్యక్తిగా 'A' తెలుసుకుంటాడు. ఇప్పుడు అతడు 'B' ని ప్రేమించ నారంభిస్తాడు. కొంత కాలం తరువాత అతడి ప్రేమ మరింత వృద్ధి అవుతుంది. 'B' ని ఒక మానవాతీత అద్భుత వ్యక్తిగా భావిస్తాడు. అతడి

ప్రేమ వృద్ధి అయినప్పుడు, ఆ వ్యక్తిని ఎంతో ఆరాధనా. భావంలో పెట్టుకోవాలనే తలంపు అతడికి కలుగుతుంది. ఇది నిజమైనప్పుడు, 'B' ని దైవంగా భావించి, ప్రగాఢ ప్రేమ కారణంగా అతడి రూపాన్ని తన హృదయంలో ఏర్పరచుకుంటాడు. అతడు ఒక్క క్షణం కూడ ఆ ఆలోచననుండి విడివడుటకు యిష్టపడడు. మహావ్యక్తిని తన హృదయంలో పదిలంగా ఉంచుకుంటాడు. కాని అతడికి ఎక్కువగా బాధను కలిగించే విషయం 'B' యొక్క వినోద క్రీడ. అది పసిబిడ్డ కొంత ఎదిగిన తరువాత తల్లి ధరించిన వస్త్రముల ముసుగులోనే దాగి ఉండి తనను వెదకికొనమని ఆమెను అడిగినట్లు ఉంటుంది. బిడ్డతల్లికి ఆచ్ఛాదన లేదనుకొనుము. అప్పుడు బిడ్డ ఎక్కడ దాగుతుంది? 'B' మీద 'A' ధ్యానం చేస్తున్నాడు. ముసుగు దానంతట అదే వచ్చి అతడి రూపం దాగినట్లు అనిపిస్తుంది. ఈ ముసుగు ఎక్కడ నుండి వచ్చింది? అది అతని స్వీయ

ఆలోచనవలన ఏర్పడిన తెర. అదే అతనిని సర్వ శక్తివంతుడైన తన ప్రభువు నుండి దూరంగా ఉంచింది. ముసుగు మాటున తన గురువును అతడు దర్శించలేదనుకొనండి. అతడు విసుగు చెందరాదు. ఎందువలన? కారణం 'B' అని పిలువబడుచున్న అతడి గురువు యీ ముసుగులోనే ఉన్నాడు. అతడు తన గురువును ఆయన రూపంలో దర్శించలేనట్లయితే ఏమాత్రం కలవరపడరాదు. విస్పష్టంగా చెప్పాలంటే ఆయన సర్వాంతర్యామిగ ఉన్నాడు. కాని ఆయన ఉనికిని అన్నిచోట్ల దర్శించడం అతడికి సాధ్యం కాని పని. అందువలన ఏకాగ్రత కోసమై ఆయన తనలోనే వున్నట్లు పరిమితం చేసాడు. తన గురువు తనలోనే వున్నట్లు భావిస్తే, అది అతడిలో ఆయన ఉనికి భావాన్ని పరిపూర్ణం కావిస్తుంది. అతడి హృదయంలో అతడి గురువర్యుల భావం లోతుగ నాటుకొని వుందని దానర్థం. అతడు గురువుని తను కల్పించిన స్థానంలోనే అన్వేషించుట చాలా అపహాస్యంగా ఉంటుంది. గురువుని తన హృదయ ఫలకం పై ఆసీనులు కమ్మని ప్రార్థించినాడనుకొనండి. అతడి మొరవిని అతడు అర్థించినట్లుగానే గురువు "నేను మార్పును పొందుదును కాని, అంతం కాలేను" అని మాటలలో ప్రత్యుత్తరం పలికితే, ఆ భావము సంపూర్ణంగా సరైనదేనని అనాలి. భావం ఉన్నదున్నట్లుగా ఉండాలి. రూపం మారవచ్చును.దానిని గురించి చింతపడనవసరం లేదు. ఇప్పుడు శిష్యుడు సంతృప్తి

చెందుతాడు. తన గురువర్యుని ధ్యానిస్తాడు. అతడి హృదయంలో ఆయన సాన్నిధ్య భావం ఉంటుంది. ఇది సరిపోవునని అనుకుంటాను. దీని వెనుక ఒక తత్వము దాగి ఉంది. మొదటిసారిగా పక్షిని పంజరములో దానికి కారణం ఉంచినప్పుడు అది రెక్కలు కొట్టుకొంటుంది. పంజరానికి అది అలవాటు పడలేదు కావున. అనంతుడైన వానిని నీ హృదయ పంజరంలో ఉంచావు. నీవు అర్థం చేసికొనుటకు అనంతుడైన వానిని పక్షితో పోల్చినపుడు, అది నీతో ఎగరడం ప్రారంభిస్తుంది. అప్పుడు దాని రూపాన్ని అన్వేషించడం మొదలెడతావు. ఎగరడం ప్రారంభించనంతవరకే ఆ రూపం కనబడుతుంది. మీరు యిరువురు కూడ కలిసి ఎగురుటవలన నీవు ఆయనతో ఏకమౌతావు. ఇది జరిగినప్పుడు అనగా నీవు ఎగరడం మొదలెట్టినప్పుడు, నీ సర్వస్వంతో పాటు ఎగరాలి.

FLYING WITH BOTH WINGS రెండు రెక్కలతో ఎగురుట

నీ ప్రాపంచిక బాధ్యతలు నీ మార్గానికి అవరోధాలని అనుకుంటున్నావు. కాని అది తీవ్రమైన పొరబాటు భావం. మనం యీ రెండు భాగాలను, అనగా ప్రాపంచికము, పారమార్థికము, ప్రక్క ప్రక్కనే జతగ తీసికొని ముందుకు సాగాలి. ఈ విషయంలో నా గురువర్యులు ఒక ఆదర్శమూర్తి. నేను కూడ వారి అడుగుజాడల్లో అనుసరిస్తున్నాను. వైరాగ్యమనగా కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చేయాలని అర్థం కాదు; అది ప్రాపంచిక విషయంలోనైనా సరే; లేక దైవ విషయంలోనైనా సరే.

మనం ఈ ప్రపంచాన్ని త్యజించి, తపస్సుకై అరణ్యాలకు వెళ్లిపోవలసిన అవసరంలేదు. భౌతిక ప్రపంచమూ, ఆధ్యాత్మిక ప్రపంచమూ రెండూ కూడా సరిసమానంగా వెలిగిపోతూ ఒకదాని సరసన ఇంకొకటి సాగిపోనీయండి. తన గృహస్థ ధర్మాలను నిర్వర్తిస్తూనే భగవత్సాక్షాత్కార స్థితికి తనను గొనిపోయినట్లైతే, ఏ విధంగానూ అతను నష్టపోయినట్లు కాదు. విజయం సాధించాలంటే మనం ఈ రెండు రెక్కలతోనూ పైకి ఎగరాలి. భగవంతుడిని అడవులలోనే అన్వేషించాలనడం సాధారణంగా జనుల్లో ఉన్న అస్పష్టమైన భావనే.

నా ఉద్దేశంలో భగవంతుడిని మన హృదయంలోనే శోధించాలి. గృహస్థ ధర్మాలను నిర్వర్తిస్తూ, అదే సమయంలో అంతే తీరికలేకుండా భగవద్భక్తిలో మునిగి ఉండవచ్చు. ఈ రెండు పనులూ ఒకదానితో ఒకటి పొసగవనీ, పరస్పరం వ్యతిరేకమనీ మీరనవచ్చు. కాని అది వాస్తవం కాదు. కాలక్రమేణా భగవత్ విజ్ఞత పనిచేయనారంభించి, మనసుకు అతీతమైన స్థాయి నుండి తన విద్యుక్త ధర్మాన్ని అతను నిర్వర్తిస్తాడు

తన గృహస్థ ధర్మాలు నెరవేరుస్తూనే శాశ్వత సత్వప్రాప్తి సిద్ధింప చేసికోడానికి శ్రమించే వ్యక్తి నష్టపోతాడని నేననుకోను. అదిగాక అతడు రెండు రెక్కలను బయటకు చాచి తన శాశ్వత జన్మస్థానము వైపుకు విహరిస్తూ వెడతాడు.

ఈ రెండింటిలో ఏ ఒక్కదాన్నైనా మనం అలక్ష్యం చేసినట్లయితే, మనలక్ష్యం నెరవేరదు మన అంతిమ విజయానికి జీవితంలోని రెండుభాగాలు ప్రాపంచికం, పారమార్థికం రెండూకూడ పక్కపక్కనే ఒకేవిధంగ దేదీప్యమానంగ సాగాలి. మనం రెండు రెక్కలను చాచి ఎగరవలసి ఉంది.

పరమాత్మ సూక్ష్మాతి సూక్ష్మము. ఆయన సాక్షాత్కారం పొందడానికి సూక్ష్మాతి సూక్ష్మ మార్గమొక్కటే శరణ్యము. పరమాత్మ ప్రాప్తి కొరకు సాధకుడు తన శారీరక అవసరాలను లేదా తన ప్రాపంచిక అవసరాలను అలక్ష్యము చేయమని దీని అర్థం కాదు.

ప్రాపంచిక జీవనానికి సంబంధించిన సామాన్య జీవిత కార్యకలాపాలను వదులుకోవలసిన అవసరం ఎవ్వరికీ లేదు. కాని దానితోపాటు చివరకు దేనిని పొందాలో “అది” (That) సిద్ధించుకోడానికి మాత్రం నిమగ్నులై వుండడం అవసరం.

నిర్దేశము “పూర్వపు గురువులు ధర్మము గురించి ఎన్నో వివరణలు ఇచ్చి ఉన్నారు. వారు ఏది వదల లేదని నేను తలుస్తున్నాను. అయినప్పటికీ నేను ఈ విధంగా చెపుతున్నాను. అర్థం చేసుకోవడానికి వినండి. ఒక వ్యక్తి వ్యవసాయదారునికి జన్మించాడు మరియు దానికి తగినట్లుగా మార్గాన్ని అనుసరిస్తారు. అతడు నాగలి ఎద్దులతో పొలంకి వెళతాడు మరియు గోధుమ జొన్న మొదలగునవి ఎంతో కృషితో పండిస్తాడు. అతనికి ఈ మార్గమే ప్రియమైనది గా

కనిపిస్తుంది. మరియు దానికి తన కాలాన్ని అర్పిస్తాడు. అతడు నిర్వహించి తన కర్తవ్యమని మరణం వచ్చే వరకు చేస్తాడు. ఆ పై అతడు జీవితము ప్రపంచము వదిలి వెళ్ళిపోతాడు. ఒక కర్తవ్యము అతను తప్పక నిర్వహించాడు. కానీ మరొక కర్తవ్యమును అతడు నిర్వహింప లేదు. ఈ ప్రాపంచిక విధితో పాటు అతడు 'ఆ' జీవిత ప్రయోజనమే అయిన ఆ విధిని కూడా అతడు నిర్వహించి ఉంటే అది సాంసారిక జీవితానికి శోభను చేకూర్చి ఉండేది. రెండు విషయాలు అవశరములు. రెండూ ప్రక్క ప్రక్కనే నడిచి ఉండేవి కదా లోపము ఏమిటి ? అతడు తన దృష్టికి కనబడిన బాహ్యమునకు హాజరైనాడు అతని దృష్టి దానికి ఆవల వెళ్ళలేదు. అయినా అతడు తన తల్లిదండ్రులు ఇద్దరూ అన్నివేళలా అదే లౌకిక జీవనాన్ని గడపడం చూసినప్పుడు ఎలా 'దానికి' అతీ తంగా పోతాడు ? అతనికి ఏ బిందువు నైతే నొక్కితే పైనుండి శక్తి దిగివచ్చి రూపొందుతుందో అర్థం కాలేదు. దాని వికృత రూపాన్ని మాత్రమే చూసి ఉన్నాడు. వ్యక్తిగతంగా పెంచి పెద్ద చేయబడ్డ జీవిత అవసరములు మానవ శ్రమతో సంపాదన ద్వారా తీర్చ బడుతున్నప్పుడు 'ఏదో ఉన్నది ఆవల' – 'ఆపైన అతీతంగా' అనే అనుభూతి అతనికి ఎలా కలుగుతుంది ? సమాధానం ఏమనగా అతడు ఆధ్యాత్మికత వైపుకు ఈ భౌతిక జీవనమును దృష్టిలో పెట్టుకొని కూడా వెళ్లి ఉండాల్సి ఉంది. మరియు ఎవరైతే ఆధ్యాత్మికత వైపు అతడిని నడిపించగలడో అతనితో సంబంధము సత్సంగము కలిగి ఉండాల్సింది. ఆ విధంగా అతడు ప్రాపంచిక ప్రమాదాల నుండి దూరంగా ఉండేవాడు మరియు తన జీవితము, ప్రపంచము మరింత అందంగా కనిపించేది."

FOLLOW అనుసరించు

ఇందుకు సంబంధించి అనేక కష్టములను నేను గమనించినాను. ప్రజలు తమ యిష్టాను సారము ప్రవర్తిస్తారు. అయితే ఫలితము మాత్రము నాకు, వారికి ఎంతో ఇష్టమైనది, నేను ఆశించినదై వుండాలని ఆశిస్తారు. ఫలితంగా ఒకవిధమైన ఆటంకము ఏర్పడుతుంది. దీనిని నేను చాలామంది హృదయాలలో గమనించినాను. ఇది అనంతత్వాన్ని మరుగుపరచి, అది

అభ్యాసి దృష్టిలో పడకుండా చేస్తుంది. నన్ను అన్నింటికీ బాధ్యుని చేసేటట్లయితే, నేను చెప్పినట్లుగా తప్పక అనుసరించండని మిమ్ము కోరవలసి వుంటుంది.

FOLLOWING THE GUIDE

"మృదుత్వం పెంచుకోవాలంటే పద్ధతి ఏమంటే ధోరణిలో ఎంతో విధేయత తెచ్చుకుని ప్రేమ సానుభూతి ఎంతో నింపుకుని ఎవరి హృదయం గాయ పడనీయని మనస్తత్వం కలిగి యుండి పలుకులు కూడా ఎవరి హృదయాన్ని కనీసంగా కనిష్ఠ కూడా గాయ పరచకుండా ఉండాలి. మదన్ మోహన్ లాల్ కనుక ఇది చేస్తే నన్ను అనుకరణ చేసినట్లే! అది ప్రతి వారి విధి. ఇది మార్గదర్శకుని అనుసరించడం అని పిలవబడుతుంది. ఇది నా ప్రత్యేక మార్గం ఎవ్వరూ అనుసరింపలేదు." "నేను అయినప్పటికీ నిన్ను ఈ విషయంలో అనుకరించేందుకు అనుమతి ఇవ్వలేదు. ఇది కఠినత్వము ఎగిరిపోయేట్లు చేస్తుంది. నా పరిపూర్ణ దారిద్ర్యపు లక్షణాన్ని నీవు ఎప్పటికీ అర్థం చేసుకోలేదు. అందుకే చాలా తరచుగా నీవు గందరగోళంలో పడతావు. ఈ విషయం ఇలా ఉంటుంది. 'ఆయన' (గురుదేవులు) సాన్నిధ్యంలో నేను ఒక బానిస సేవకుని వలే ఉండేవాడను. నన్ను నేను గుర్తింపు లేని వానిగా తలంచే వాడిని. బాహ్య ఆకర్షణల గూర్చి నేను పట్టించుకునే వాడిని కాదు." "నా సర్వ ఆస్తి పాస్తులు నా గృహం అన్నీ ఆయనవి మాత్రమే అనుకొని ఏ పరిస్థితుల్లోనైనా ఆనందంగా ఉండేవాడిని. నీవు కూడా దైవం ఏది ప్రసాదించినా ఆయనది మాత్రమేనని తలంచి ఎప్పుడూ కృతజ్ఞతా భావంతో ఉండుము. శివాజీ ఉదాహరణ ఉన్నది. అతని గురుదేవుల సమర్థ గురు రామదాసు బిక్ష అడిగితే దానికి బదులుగా సర్వాన్ని – భోగ-భాగ్యాలు సింహాసనం కిరీటం ఆయనకు సమర్పించి ఆ తర్వాత వాటి నన్నింటినీ ఆయనకు చెందిన వాటిగానే తలంచాడు!"

"ఈ ఉదాహరణ ప్రశంసార్హనీయం మరియు నేను చెప్పే ఉదాహరణకు అర్థానికి చాలా ఖచ్చితమైనది. ఇది చెప్పడంలో నా ఉద్దేశ్యం N1 వలె నీవు అంతయు లాలాజీకి చెందినది మాత్రమే అని అరుస్తూ ప్రకటించు కోవాలని కాదు. ఈ అనుభూతి ఉండాలి. నిజమైన వైరాగ్య ధోరణి ఉండాలి. ఇది అత్యున్నత వైరాగ్య రూపము. నీవు ఆందోళన పడవలదు. ఈ స్థితి సరిగ్గా

ఇలాంటిదే. ఈ సానుభూతిని నీలో ఇప్పటికే ఉన్నది. దాని ఔన్నత్యము చుట్టూ ఉండే పొదలు ముళ్ళు వలన కనిపించదు. ఈ విషయం నేను నేడు నీకు చెప్పినది మొత్తము శిక్షణ యొక్క 'సారాంశం' మరియు చాలా ఉన్నతమైనది. ఎవరైనా దీనిని నిజంగా అనుసరింప వచ్చును. అతడు తప్పక ఆధ్యాత్మికత ప్రసాదించే చాలా అత్యంత సూక్ష్మమైన దానిని ఆనందిస్తాడు!"

"దీనికి అత్యుత్తమ మార్గం ఒకటి: ప్రతి మంచిని దైవానికి చెందినదని భావించి చెడు ప్రవర్తన కు దూరంగా ఉండటమే! నేను ఇది నీడైరీకి బదులుగా చెప్పాను. ఈ అభ్యాసమే సరిపోతుంది. దీనిని ఏదో ఓ సామాన్యమైనదిగా తలంప వలదు. నీ డైరీలో ఆ వాక్యాలను సంక్షిప్తము చేయుము. మొత్తం ఉత్తరం నకలు చేయడం ఉత్తమం."

FOMENT పుంజుకోవడం

మనము చైతన్యవంతమైన పద్ధతులను అనుసరించాలి. ఆ పద్ధతులు ఏవి? ఏవి మనలో ప్రారంభంనుండే అనంతత్వ లక్షణాలను ప్రవేశ పెట్టగలిగేవో అవి. ఈ వాక్యములోని అర్ధాన్ని మరింత బాగుగా అవగాహన చేసుకొంటే నేను పాఠకులకు చాలా కృతజ్ఞుడనై ఉంటాను.

అసలైన మౌలిక గుణాలను తమ కేంద్రాలలోనికి గ్రహించినవారు, ఉన్నత కేంద్రాలనుండి దిగువ కేంద్రాలలోనికి భక్తి విశ్వాసాలను శక్తిని ప్రసరింపచేయునట్టి ప్రక్రియ తెలిసినవారు, అభ్యాసులు కూడ అవే గుణాలను తాము పొందగలిగేట్లు వారిలోనికి వీటిని ప్రవేశ పెట్టడానికి వీలవుతుంది. దీనికై ఒక చైతన్యవంతమైన వ్యక్తి ఆవశ్యకత ఎల్లప్పుడు కలదు. మన కేంద్రాలలో పేరుకుపోయిన ఫౌల్యతను మనము తొలగించుకోనంతవరకు, దివ్యకృప లేదా ఉన్నత కేంద్రాల ప్రభావము మనకు చాలా దూరమౌతుంది

ఒక వ్యక్తి తన శిష్యులను సర్వోన్నతమైన శక్తితో ప్రోత్సహించే సామర్థ్యాన్ని పెంపొందించుకోనంత వరకు ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వడానికి తగినవాడు కాదు.

FOOD ఆహారం

భోజన సమయమున ఈ స్థితిని మనము భావించినచో దాని ఫలితము వడియగట్టబడి తత్ప్రభావము ఆహారము పైబడును. ఆహారమును భుజింపగనే దాని ఫలితము శరీరములో ప్రవేశించి రక్తనాళములందంతటను వ్యాపించును. మనము వెలుపలినుండి లోపలికి తీసికొనిన పదార్థము సద్వినియోగమైనదని దీని భావము. దీనిచే శరీరమందలి అణువులు, సూక్ష్మాణువులు పవిత్రములగుట ప్రారంభమగును. అందుచే జనించు భావప్రేరణ ఆహారముతో గలిసి మన శారీరక, ఆధ్యాత్మిక ఆరోగ్యమునకు సహకారి యగును.

భగవంతుని స్మరిస్తూ భుజింపవలెను. ఇది మన కర్తవ్యముగ నిర్దేశింపబడినది. అందుచే మనము చేయు ప్రతికర్మయు మన ఆదర్శమగు ధ్యేయ ప్రాప్తికి సహాయపడునట్లుండవలెను. భోజన సమయమున మన ధ్యేయమగు పరతత్వముపై మన భావము నిల్చుటచే తత్ఫలితమును, దాని సహవాసమును మనము పొందుదుము. అందుచే మన పవిత్రత అభివృద్ధి చేసికొందుము.

ప్రాచ్యతత్వవేత్తలు ఆహారమును గురించి ప్రత్యేకశ్రద్ధ తీసుకొనిరి. ఆహారము పరిశుభ్రముగా తగినవిధములో వండబడవలయును. అది ఆరోగ్యమునకు సంబంధించిన విషయము. కాని అది సాత్వికాహారమై నిరంతర భగవధ్యానముతో వండబడిన యెడల దాని శక్తి ఆశ్చర్యకరమై, భగవధ్యానముతో తినినయెడల అన్ని రకముల ఆధ్యాత్మిక రోగములు నయమై, మన అభివృద్ధికి అభ్యంతరకరములైన విషయములు తొలగింపబడును. ఇదివరలోనే మన గ్రంధములందు దీనిని గురించి సమగ్రముగా వ్రాయబడియుండుటచే నేనిక్కడ చెప్పనవసరము లేదు.

నిజముగా ఆహారమునకు అత్యవసరమైన ఆరోగ్యాధ్యాత్మిక ఆధారములను పూర్తిగా అశ్రద్ధచేయుచు చపలచిత్తులై, ఒక ప్రత్యేక తరగతికి చెందని అన్యుడమాయకుడై, పవిత్రుడై, ఆధ్యాత్మికోన్నతి సాధించినవాడైనప్పటికి, ముట్టుకొన్నచో అహారము మలినమగునని

తలంచకూడదు. హిందువులు సమగ్రముగా అనుభవించుటచే నీపాటికి, నేటి ఆహారపరిస్థితి, సాంఘికముగాగాని, ఆధ్యాత్మికముగాగాని లేదని గ్రహించి భావములను బలపరచుచూ ఆధ్యాత్మిక విషయములలో ప్రమాణికుడుగా గ్రహింపదగిన వివేకానందస్వామి చెప్పిన మాటలను ఈ క్రింద నుదహరించుచున్నాను. "అర్థరహితమై, అతిశయమైన పిచ్చి, మతమును పూర్తిగా వంట ఇళ్ళకు తరిమినట్లుగా మన కులాచారము లనేకములనుబట్టి తెలియవచ్చును. ఆధ్యాత్మికతా ప్రకాశమునకట్టి మతములో సత్యమెంతమాత్రమూ నుండదు. దానిని కల్తీలేని ఒక ప్రత్యేకమగు శుద్ధ భౌతికమని చెప్పవచ్చును. అది జ్ఞానముగాని, కర్మగాని, భక్తిగాని కాదు. అదియొక ప్రత్యేకమైన పిచ్చి. దానికి తమ ఆత్మలను తగిలించినవారు తప్పక పిచ్చాసుపత్రికి వెళ్ళవలసివచ్చునేమో గాని బ్రహ్మలోకమునకు మాత్రము కాదు.

FORBEARANCE/ TOLERANCE సహనం

మనం ఓరిమి, సహనాలను అలవరచుకోవాలి. ఇతరులు మనపై మోపే నిందల్ని, విమర్శల్ని నిదానంగా భరిస్తూ మనమే ఎక్కడో తప్పుచేసి ఉంటామని భావించాలి. ఆ మహత్తర గమ్యాన్ని పొందడానికి యిదేమంత గొప్ప త్యాగం కాదు. నా అభిప్రాయాలు నీకు నచ్చినట్లనిపిస్తే దయ చేసి వాటిని అనుసరించడానికి ప్రయత్నించాలి. నీకు యిది మహాప్రశాంతతను చేకూరుస్తుంది. ఆవిధంగా చేయడానికి నీవు అసమర్థుడవని అనుకుంటే, అప్పుడు ప్రాధేయపూర్వక హృదయంతో ప్రార్థించడం తప్ప గత్యంతరం లేదు. ఈవిధంగా చేసి కోపాన్ని జయించగలిగావో లేదో చూడాలి.

"ఏ మానవుడూ కష్టాల (దుఃఖాల) నుండి తప్పించుకోలేడు: ఇది ప్రతి ఒక్కరికీ ఎక్కువ లేదా తక్కువ. ఇది మానవ లక్షణం: భగవంతుని నుండి ఏ ఆరాధకుడూ మినహాయించబడిలేడు. ఏమైనప్పటికీ, ఎంచుకున్న పెద్దల (ఋషుల) హృదయం, ప్రశాంతంగా యుండగలవు: ఇది సాధారణంగా మానవులకు మరియు ప్రత్యేకంగా ప్రసాదించిన వారికి మధ్య "ప్రత్యేకమైన లక్షణం"గా ఉంటుంది. ఇబ్బందులను భరించండి. ఒక లోపం ఖచ్చితంగా ఉంది: ఒక మనుష్యుని (జ్ఞాని = మనిషి) యొక్క హృదయ వేదన ప్రభావము కలిగించకుండ

యుండడు., (ప్రాపంచిక) కష్టాల నుండి (మరియు విపత్తుల నుండి) విముక్తి కోసం ప్రజలు చాలా తరచుగా అరణ్యాలకు దారి తీస్తారు. మన సంస్థలో, ఇవి కేవలం కఠోర సాధన తపస్సులు గృహములోనే కూర్చొనుము మరియు సహించుము.

FORCE బలము

ప్రకృతిలో ప్రతీది గోళాకారంలో ఉండడం ఆశ్చర్యకరంగా ఉంటుంది. అందువలన శక్తి ప్రవహించడానికి ఒక వర్తులమార్గం (circuit) ఏర్పడుతుంది. దైవేచ్ఛకు అనుగుణంగా చలనము వలన ఉష్ణము ఏర్పడి, దాని ద్వారా సృష్టికార్య నిర్వహణకు ధనశక్తి ఋణశక్తి పక్కనే తిరుగుతోంది.

FORESTS అడవులు

ప్రకృతి పరంగా ఉండే పరిసరాలు గల పర్వతాలకు వెళ్ళండని ప్రాచీన ఋషులు ప్రజలను ప్రోత్సహించేవారు. ఎంపిక చేయబడిన ప్రదేశము మానవ నివాసానికి చాల దూరంగా ఉండేది. పర్వత శిఖరంపై ఏ ఆలోచనను గాక, ఒక విధమైన ప్రతిధ్వని మాత్రమే వింటాడు.

మన ప్రాచీనులు, సాక్షాత్కార మార్గాలకై, క్రియాశీలక జీవనానికి దూరంగా, తమ సహచరులతోను ఇతరులతోను గల ప్రాపంచిక బంధాలన్నీ తెగదెంపులు చేసుకొని, అరణ్యాలలో అన్వేషించినారు. సహజమార్గ విధానంలో మనము మన ఇండ్లలో మన చుట్టూ ఆ వాతావరణాన్ని సృష్టించు కొంటాము.

FORGET THYSELF నిన్ను నీవు మరచిపో

సందర్భాన్ని బట్టి అరబిందో, రమణ మహర్షుల ఆలోచనాభావాలను నీవు అధ్యయనం చేయవచ్చు. కాని నీవు దేనిని అన్వేషిస్తున్నావో దానిని కూడ కొనసాగించాలి. "మహాయోగము"ను నేను కూడా చదివాను. మహర్షి వారి అనుయాయులు యీ నాటికి కూడ మానవ శరీరంలో హృదయం యొక్క స్థానము కచ్చితంగ ఎక్కడ ఉన్నది, అది కుడివైపునా లేక ఎడమవైపునా, అనే అభిప్రాయాన్ని గురించి వాదోపవాదాలు చేస్తూ దానిలోనే బాగా చిక్కుకొని

ఉన్నట్లు కనబడుతోంది. ఏమైనప్పటికి దాన్ని గురించి ఎటువంటి రహస్యం లేదు. భౌతిక హృదయ నిర్మాణాన్ని అంతటిని మన దృష్టిలోకి తీసుకొంటే, అది పూర్తిగా స్పష్టమవుతుంది. రమణ మహర్షి "నేను ఎవరిని?" అనే దానిని విచారించి తెలుసుకోమని మరీ మరీ చెబుతారు. దానికి బదులు "నేనెవరిని" అనే దానిని మరవడానికి ప్రయత్నించడం ఎంతో మంచిదని వినమ్రపూర్వకమైన ఉద్దేశం. దేహప్రజ్ఞ, ఆత్మ ప్రజ్ఞ యీ రెండూ కూడ పోవడం అవసరం. ఈ అభిప్రాయం నా స్వానుభవంపై ఆధారపడినటువంటిది.

FORGETFULNESS మతిమరుపు

గమ్యాన్ని చేరడానికి దూరాన్ని అంతటిని ఒక్క అంగలో దాటాలన్న కోరిక ఉందని అంటున్నావు. అది ఎంతో ఆశాజనకమైన విషయం. కాని అందుకు అత్యున్నత పరిమితి వరకు నీకు సహాయకరంగ ఉండేటటువంటి సరైన పద్ధతులను అనుసరించవలసి ఉంటుంది. ఈ సందర్భంగా హనుమంతుని ఉదాహరణ నీ మనస్సుకు జ్ఞాపకం తెచ్చుకోవాలి. భారతదేశము, సింహళముల మధ్యన ఉన్న సాగరాన్ని ఆయన ఒక్క అంగలో లంఘించాడని చెబుతారు. ఏవిధంగా సాధ్యమయింది? వాస్తవం ఏమిటంటే, సాధారణంగ ఆయన ఎల్లప్పుడు ఒక మరచిన స్థితిలో ఉండేవాడు. దాని ఫలితంగ అవసర సమయంలో ఆయనకు జ్ఞాపకం చేసేవరకు, తన శక్తి సామర్థ్యాలను గురించిన ఎరుకే ఆయనకు ఉండేది కాదు. సీతామాతను గురించిన సమాచారం తేవడానికి ఆయనను సింహళం వెళ్లవలసిందిగా ఆదేశించారు. ఆయన ఆ భావనలోనే (అనగా తన ప్రభువాజ్ఞను పాటించాలనే ఆలోచనలోనే గాఢంగా లీనమై ఉండడం వలన గమ్యం తప్ప మరేదీ ఆయన దృష్టిలో లేదు. దూరం గురించి కాని, సముద్రం గురించి కాని, మరి ఏ యితర కష్టం గురించి కాని ఆయనకు ఎటువంటి అభిప్రాయం లేదు. తన శక్తి సామర్థ్యాలను గురించిన స్ఫురణ కొంచెం ఆయన మనస్సులో పునరుజ్జీవింపబడి నప్పుడు, సాహస కార్యానికి ఆయన ఉపక్రమించాడు. అప్పుడాయన మార్గానికి ఏదీ అడ్డుగా నిలవలేకపోయింది. ఒక్క అంగలోనే లంకను చేరుకున్నాడు. కావున నీలో అటువంటి మరచిన స్థితినే కల్పించుకొని, మధ్యన ఉన్న విషయాలపై కాక, గమ్యం పైనే నీ భావనను దృఢంగా స్థిరపరచినప్పుడు ఒక్క అంగలోనే

దానివరకు చేరగలవు. హనుమంతుడి భావనా కేంద్రం సీతామాత. దివ్యపథమును అనుసరించే మీకు, తల్లివంటి గురువే మీ ఆలోచనా లక్ష్యం కావాలి. ఆయనే మిమ్మల్ని దైవం వద్దకు తీసుకుని వెళ్లగలడు. కావున మీరు మీ గురువును చేరుకోగలిగినట్లయితే దైవాన్ని చేరుకునే మార్గాన్ని కూడ మీరు తెలుసుకోగలరు. మీ గురువు వద్దకు మిమ్మల్ని తీసుకుని వచ్చే విధానం కూడ అటువంటిదే, అనగా మీలో మరచిన స్థితిని పెంపొందించుకోవడం

FORGOTTEN మర్చిపోయారు

మనము మొదటిసారి ఈ ప్రపంచములో పుట్టినపుడు, ఏ మూలాధారమునుండి మనము వచ్చినామో అది పరిశుద్ధమైనది కాబట్టి, మనము కూడ పరిశుద్ధులుగా ఉండినాము. కాలం గడిచే కొలది, అసంఖ్యాకములైన (లెక్కలేనన్ని) జన్మలపరంపరలో, మన చర్యల ఫలితంగా, మనచుట్టూ వివిధరకాల స్థూలత్వమును సేకరించుకున్నాము. ప్రస్తుత జన్మలో కూడ మనము కార్యకలాపాలను సాగిస్తూనే వున్నాము. ఈ చర్యలే నెమ్మదిగా మనమౌలిక పరిశుద్ధత చుట్టూ స్థూలత్వపు పొరలను ఒకదానిపై ఒకటిగా ఏర్పరచిన ఫలితముగా కాలక్రమేణా మనము, తనచుట్టూ పట్టు గూడును అల్లుకొని అందులోనే బంధింపబడిన పట్టుపురుగువలె తయారైనాము. మానవుడు ఈ స్థితికి చేరుకున్నప్పుడు అతని జీవితము (చేసేపనులు - వాటి ఫలితాలు) కృత్రిమత్వంతోను స్థాల్యతతోను నిండివుంటుంది. అతనిలోని మౌలిక పరిశుద్ధత అస్పష్టమై, తరుచు ఏమాత్రము దృష్టి గోచరము కాని కాంతి స్థితికి తగ్గింపబడును.

అతను తను మూలస్థానము యెరుక లేక అతని చేతలవలన స్థూలత్వము పెంపొంది, మూలమును క్రమేపి పూర్తిగా మరచిపోవును. ఇప్పుడు మనము మన ప్రస్తుత జన్మతో విసుగుచెందే స్థితికిచేరినాము. అయితే మన అసలు ఉనికి యొక్క పరిశుద్ధ ఆనంద స్థితి, స్మృతి మనకు లేదు. ఎందుకంటే ఈ అస్తిత్వానికి అలవాటుపడిపోయి ఆ మొదటి స్థితిని గూర్చిన స్మృతి అసలు లేకపోవడమే దీనికి కారణము. ప్రస్తుత స్థితినుండి బయటపడవలెననిన మనము మన మూలానికి తిరిగి చేరాలి. మనలను బంధించి వుంచిన పొరలను తొలగించుకుంటూ తిరిగివెళ్ళే

మార్గం కనుగొనడం మనకు సంభవం కాకపోవచ్చు, కాని అ అనంతత్వ మూలంతో సంబంధమేర్పరచుకొని తనలోని అత్యున్నత చేతనను ప్రాణాహుతి ద్వారా మనలో ప్రవేశపెట్టి మనబంధానాల చిక్కుముడులను విడదీయశక్తిగల మార్గదర్శకుని సహాయముతో ఇది సాధ్యము.

FORM రూపం

అభ్యాసంలో విశ్వాసం అభివృద్ధి చెందే ఒక నిర్దిష్ట దశలో, మనం సాధారణంగా ధ్యానంపై ఒత్తిడిని కలిగి ఉంటాము, స్పష్టంగా మానవ రూపంపై. విమర్శకులు దీనిని ఆత్మీయ భావాలకు ఆత్మహత్యగా భావించవచ్చు. ధ్యానం చేయబడిన వ్యక్తి ప్రత్యేక నైపుణ్యం కలిగిన వ్యక్తి అయితే, ఆధ్యాత్మిక శిక్షణ కోసం అభౌతిక సంపూర్ణత్వం నుండి దిగివచ్చి లేదా అత్యున్నత స్వీయ-ప్రయత్నం ద్వారా ప్రయోజనం కోసం అవసరమైన ఆధ్యాత్మిక పరిణామం యొక్క ఆధ్యాత్మిక ప్రమాణాన్ని సాధించినట్లయితే, పరిస్థితి అలా కాదు. మన ఏకాగ్రత యొక్క వస్తువుగా మారే అటువంటి ఆత్మను మనం ప్రేమించడం ప్రారంభించినప్పుడు, ప్రకృతి శక్తి మనలో ప్రవహించడం ప్రారంభిస్తుంది, ఎందుకంటే గొప్ప ఆత్మ అటువంటి శక్తులను కలిగి ఉంటుంది.

గురువు సంపూర్ణ వాస్తవికతలో తన విలీనాన్ని పొందిన గొప్ప దివ్య ఆత్మ అయితే, అతని రూపాన్ని ధ్యానించడం శిష్యులకు చాలా ప్రయోజనం. అతని శరీరం, బాహ్యరూపంలో స్థూలంగా ఉన్నప్పటికీ, నిజంగా అతని అంతరంగం వలె చక్కగా మరియు సూక్ష్మంగా ఉంటుంది. అటువంటి గురువు యొక్క రూపాన్ని మీరు ధ్యానిస్తే, మీరు మీ స్వంత స్థూలత్వాన్ని కోల్పోవడమే కాకుండా, అతని అంతరంగం యొక్క అత్యుత్తమ స్థితిని మీలో ఇముడ్చుకోవడం ప్రారంభిస్తారు. దృష్టిలో తీసుకున్న రూపం కొంతకాలం తర్వాత దృష్టి నుండి అదృశ్యమవుతుంది మరియు మీరు స్వచ్ఛమైన వాస్తవికత యొక్క విమానంలో క్రమంగా బయలుదేరుతారు. ఈ విధంగా స్వయంచాలకంగా బాహ్య రూపం నుండి, మనం లోపలికి మరియు తరువాత ప్రతిదీ అదృశ్యమయ్యే నిజమైన బిందువుకు ప్రయాణిస్తాము.

FORMALITY లాంఛనప్రాయమైన

మనం సాధారణంగా భగవంతుని పేరుతో ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రారంభిస్తాము మరియు దాదాపు ప్రతి మతంలోనూ అలా చేయడం ఆచారం. అది కేవలం లాంఛనప్రాయమైన విషయం అసలు ప్రాముఖ్యత లేనిది, మనం ఎప్పుడూ నిజమైన అర్థంలో దేవునికి అంకితం చేయము, హృదయపూర్వకంగా మనం దేవుని ఆలోచనకు చాలా దూరంగా ఉంటాము. అలా భగవంతుని స్మరణ చేయడం వల్ల ప్రయోజనం ఉండదు. ఆచారం యొక్క నిజమైన ప్రాముఖ్యత ఏమిటంటే, మన మానసిక, శారీరక కార్యకలాపాల యొక్క అన్ని దశలలో భగవంతుని ఆలోచనతో మనం సన్నిహితంగా ఉండాలి.

FOUNDATION పునాది

ఆధ్యాత్మిక ముఖ్యాంశము గురువునందు విశ్వాసము. ఏలయన నేను పైన చెప్పినట్లు ఉన్నతాధ్యాత్మిక స్థితులు సాధించుటకు సమర్థుడగు గురుసహాయము ఉపేక్షింపరానిది. అభ్యాసికి దైవ ప్రేరణ లభించుటకు అతడే మధ్యవర్తి. అందుచేత మనమెంచుకొనెడు మార్గదర్శి మహోన్నతసామర్థ్యము గలవాడును, ప్రత్యక్షానుభవము కలవాడునునై యుండుట ఆవశ్యకము. మార్గదర్శకుని సమర్థతను నిర్ణయించుటకు మనమతనితో తప్పని సరిగా కలసియుండి, అతనిని మన వశమునన్న సమస్తోపకరణముల చేతను పరీక్షింపవలెను. అట్లు మనము బుద్ధి ద్వారా మరియు అనుభవము ద్వారా అతని సామర్థ్యము గూర్చి సంతృప్తులమైనచో అతనిని మన గురువుగాస్వీకరించి, అతని నిర్దేశమునకు విధేయులము కావలయును. ఈ సూత్రమును నిరాదరించిన యెడల మనము నిర్ణయము తీసుకొనుటలో తప్పటడుగు వేయవచ్చు. మనమెవరినైనా గ్రుడ్డిగా నమ్మి, వారి బాహ్యస్వరూపజ్ఞాన ప్రదర్శనములచేత ఆకర్షితులమై అనుసరింపరాదు. ఒక వ్యక్తియొక్క నిజమైన యోగ్యతను సరిగా నిర్ణయించుటకు ఆధ్యాత్మికరంగమున అతని ప్రత్యక్షానుభవములను లెక్కలోనికి తీసుకొనవలెను. మనము ఏ సత్ తత్వమును ఆకాంక్షింతుమో దానినే అతనియందు

అన్వేషించవలెను. ఈ రీతిగా మనకు నమ్మకము కుదిరినచో మనము సహజముగా అతనిపట్ల. అంతర్గతమగు ఆకర్షణానుభూతి చెందనారంభింతుము. అతడే మన పాలిటి భాగ్యనిర్ణేతయని భావింతుము. అటుపై, ఈ భావము క్రమముగా విశ్వాసముగా పరిణతి చెంది, మనమాతనిని ప్రేమించనారంభింతుము. మనమాతని వ్యక్తిత్వమునకు తగు గౌరవమిచ్చి అతని భావములకు తలయొగ్గి, అతడు నిర్దేశించిన పథమున సాగిపోయెదము. శిక్షణక్రమములో గడించిన ఫలితముల అనుభవ జ్ఞానమే గురువుయొక్క అసాధారణ శక్తులను గూర్చి మనకు మరింత నమ్మిక యేర్పరచును. మరియు అతనినొక మానవాతీతునిగా చూడ మొదలిడుదుము. ఇప్పుడు మన విశ్వాసము మన ఆధ్యాత్మికాభివృద్ధికి చాలా సహాయకారి అగును. అది సందేహ మేఘముల పారద్రోలి, మనదోవలోని అడ్డంకులను, కష్టములను తొలగించివేయును. ఆధ్యాత్మిక స్వరూపమునకు శ్రద్ధ నిజమైన పునాది. నీవు నిక్కముగా విజయము కోరినచో సత్ తత్వమునందు శ్రద్ధ, సత్ప్రాప్తికై నీవు అనుసరించు మార్గమునందు శ్రద్ధ, విధేయతతో నీవు సేవించుచున్న యోగ్య గురువునందు శ్రద్ధ- ఇవియే నీ ఆధ్యాత్మిక మహాసౌధమునకు ఆధారశిల. ఈ శ్రద్ధ పాతుకున్నచో నీలోనొక అంతర్ శక్తి నిన్ను అవరించిన దుష్ట శక్తులనన్నింటిని విదిలింపజాలినంత గట్టిది, ఉత్పన్నమగును. అది నీకవసరము కలిగినప్పుడెల్ల కొంక్రొత్త దైవప్రేరణ నాకర్షించుటకు సహాయపడును.

కొందరు శ్రద్ధను గూర్చి దురభిప్రాయము కలిగియుందురు. వారు ఏమార్గమునవలంబించినను, ఏ గురువును సేవించిన శ్రద్ధ యొక్కటే వారి జీవిత సమస్యను పరిష్కరింపగలదని వారి నమ్మిక. ఈ అర్థరహితమగు నమ్మికకంటే తప్పుదారి పట్టించునది మరియొకటి వుండబోదు. కలకత్తా పోవుటకు తిన్నగా వ్యతిరేకదిశలో పెళ్ళి ఎవడైనను కలకత్తా చేరగలడా? స్వార్థపరుడు, మోసగాడునునగు వానికధీనుడై ఎవడైనా తాను స్వార్థరహితుడగు మహాత్ముడు కాగలడా? తన గొప్పకోసము పాటుపడువాడును, భౌతికవస్తుకాగలడా? తన గొప్పకోసము పాటుపడువాడును, భౌతికవస్తు సంపాదన బుద్ధి కలవాడునునైన ఆత్మవంచకుని అనుసరించి అసూయాహంకార దూషిత వ్యామోహబంధములనుండి తన్నుతాను

విడిపించుకోగలడా? మనము కేవలము పైపై మెరుగులు చూచి భ్రమసిపోరాదు. లోతుకువెళ్ళి, అట్టడుగునున్న సత్యమును వెలికితీయవలెను. బాహ్యమైన శక్తి జ్ఞాన వక్తృత్వ ప్రదర్శనలవలన ఆకర్షణ గ్రుడ్డినమ్మకమును పెంపొందించును. అది పెక్కు సందర్భములలో దారుణ ఫలితములకు దారితీయును. వాటికి ఆధ్యాత్మిక రంగమున గణింపేలేదు. అట్టి తప్పుడు ప్రదర్శనల మాయలో సజ్జనుడెప్పుడును గ్రుడ్డిగా పడిపోడు. నీవు త్రొక్కిన దారి యాదృచ్ఛికముగా సరియైనదైనప్పుడును, నీవెంచుకొన్న గురువు మహోన్నత శక్తిమంతుడును, బంధనాహంకారభావ విదూరుడైన యోగ్య గురువైనప్పుడును మాత్రమే గ్రుడ్డి నమ్మకము నిస్సంశయముగా చాల వుపయోగకారి. నీవప్పుడు సతత్వముతోనే సంబంధము కలిగియుందువు. కాన అట్టి గురువుయందు నీ సడలని విశ్వాసము నిన్ను ఆధ్యాత్మికోన్నత స్థితికి కొనిపోవును. వాస్తవమునకు శ్రద్ధ మనిషిని దైవముతో ఉజ్జీవింప చేయు అనుసంధానము. నిస్సంశయముగానది అమరత్వముతో ఆ సంబంధ మేర్పరచుకొనియున్న గురువుద్వారాయే జరుగగలదు. ఏర్పరుపబడినచో ఆ సంబంధము ఏ పరిస్థితిలోను తెగిపోదు. అది అంతనూ చివరివరకు నిలిచియుండును. అది తృతీయయోగ సాధనమందలి షట్సంపత్తిలో ఒకటి. ఈ దశయందు శ్రద్ధ నిజమును, నిష్కల్మషమును.

అది ఎంత దృఢముగా పాతుకొనుననగా ఎవడునూ క్షణమైనను దానినుండి దూరముకాలేడు. ఇందుకు కారణములు అతని ఊహకందవు. ఈ దశకు పూర్వము విశ్వాసము నిజముగా కృత్రిమమైనది; వివిధ కారణముల మూలమున నది పలుమారులేర్పడుచు, సడలిపోవుచు మరల పొందబడుచుండును. యోగ్యుడైన గురువు దానిపై ఆధారపడడు. శిష్యుని భక్తి, ప్రేమ, భావోద్రేకముల సహించుచు, అతడు చతుర్విధ యోగసాధనలలో చెప్పినట్లు శ్రద్ధయొక్క చివరి దశకు వచ్చువరకు గురువు ఓరిమితో వేచియుండును. అపుడు శ్రద్ధ ఆత్మార్పణ రూపము దాల్చనారంభించును. నిజమైన శ్రద్ధ చెప్పనలవిగాని సద్గుణము. అది మతపరిధికి అతీతమైనది. సడలని ధైర్యమే మనకు జయము

చేకూర్చును. ఆ సర్వవ్యాపక శక్తియే మన దారిని స్నిగ్ధమొనర్చును. వాస్తవమున అదొక్కటే మన జీవిత సమస్యను పరిష్కరించునది.

ఆధ్యాత్మిక సాధనలో గురువు యిచ్చేది ఏదైనప్పటికి అది సరైనదని, తనకు లాభదాయకమని భావించినప్పుడే గురువునందు విశ్వాసము ప్రారంభమవుతుంది. అది ఆ విధంగా జరిగేటప్పుడు అతడు దానిని విధేయతతో స్వీకరిస్తాడు. క్రమ క్రమంగా అనుభవం వలన, సాంగత్యం వలన అతడికి ఎక్కువ నమ్మకం, సంతృప్తి అనుభవానికి వచ్చి, గురువుపై ఆధారపడడం మరింత బలపడి, విధేయత వృద్ధి చెందుతుంది. ఈ ప్రకారం విశ్వాసం ఒక విధంగా పెంపొందనారంభిస్తుంది. అతడు ఎటువంటి సంశయం లేని మనోభావాన్ని పొందనారంభిస్తాడు. ఈశ్వర ప్రాప్తిని కాంక్షిస్తూ, ఎక్కువ జాగ్రత్తతో మార్గమును అనుసరించే వారి విషయంలో యీ సాధారణ క్రమం అన్వయిస్తుంది.

సాధకుడు తన సంకల్పాన్ని గురువు యొక్క సహాయంతో దృఢంగా కలుపుకోవాలి. శ్రద్ధ అంటే అర్థం అదే. శ్రద్ధయే అస్తిత్వం లేక ఆధారం. శాశ్వత సత్వప్రాప్తి ప్రారంభమయ్యేది యీ శ్రద్ధ అనే ఆధారంపైనే. శ్రద్ధ అనేది ఒకసారి ఏర్పడిన తరువాత ఎవరిచేతనూ విచ్ఛిన్నం చేయబడ లేనటువంటి అఖండ అనుబంధం. శ్రద్ధ పెంపొందించుకోని అభ్యాసి ఎన్నటికి ప్రగతిని సాధించజాలడు.

FRAGRANCE సువాసన

మనం కొంచెం కిందికి దిగి కార్యోన్ముఖులమైనప్పుడు ప్రతి అణువులోను మనదైన (ఆ దివ్య) సౌరభాన్ని అనుభవిస్తాము. ఆస్థితిని క్షణమాత్రమైనా దర్శించాలి. లేనట్లయితే ఆ స్థితిని అర్థం చేసికోవడం కష్టమవుతుంది.

FRATERNITY సహోదరభావం

"మనమంతా మానసికంగా, నైతికంగా, ఆధ్యాత్మిక పరంగా సహోదరులం. ఇదే మానవ జీవితపు ప్రధాన లక్ష్యము. ఇప్పు అవీ, ఇవీ, అన్నీ పోయినవి. నిలచినదల్లా ఆయన పనిలోనూ, పరిసరాల్లోనూ పవిత్రత మాత్రమే. ఇది మనుష్యుల ఆధ్యాత్మిక విధిని పరతత్వముతో తీర్చిదిద్దుతుంది."

"భాండారము" అనే పదంలోనే విస్తారతా భావం యిమిడి ఉంది. కేంద్రము, అదృశ్య చలనాలతో కూడిన దైవ మండలం అంతటా అది ఆవరించి ఉంది. దానిని గురించి సరిగ్గా తెలుసుకోడం చాలా కష్టం. ఈ చివరినుండి ఆ చివరివరకు విశ్వమంతటా ఉన్న వివిధ ఆవరణలు, వలయాలు అన్నీ ప్రతి సూక్ష్మాతి సూక్ష్మ అణువులో ఉన్నాయి. ఆవిధంగా ప్రతి అణువు పూర్ణ వస్తువు యొక్క గుణాలనే కలిగి ఉంది. అందువలన ప్రధాన భాండారం ఏవిధమైన ప్రేరణను యిస్తుందో అదే ప్రేరణను ప్రతి అణువు యీయగలదు.

వాస్తవ విషయానికి, నాలో నాది అనేది ఏదీ లేనే లేదు. నాలోకూడబెట్టి ఉన్నదంతా మీ అందరి కోసమే. నా జీవితకాలంలోనే దానిని ఎవరికో అప్పగించి ఆ బరువునుండి విముక్తి పొంది, నాలో ఏదీ మిగలకుండ, వెళ్లిపోవాలని నాకోరిక. ఇప్పుడు గురువర్యులు నాకప్పగించిన బాధ్యతగా నేను కలిగి ఉన్నదానిని ఆధ్యాత్మికత అనిగాని, సత్ తత్వము అనిగాని, చివరకు ఆనందమని గాని అనలేము.

FREEDOM స్వేచ్ఛ

స్వేచ్ఛ స్థితి చాలా ప్రయాసతో కూడిన యాత్రాఫలితంగానే లభిస్తుంది. స్వేచ్ఛోదయం కాగానే యాత్రవల్ల కలిగిన శ్రమ తొలగిపోతుంది. దాని భారముతో మనము కృంగి పోయియున్నామనే భావనకూడా కలుగదు. మన ప్రయాణము ఇంతటితో ముగియదు. సత్ తత్వ ప్రాప్తి మౌలికరూపమైన ఆ మూలాధారము వైపు మన ప్రయాణము ఇంకా

కొనసాగుతుంది. రంగురంగుల దృశ్యాలు అంతమై, అనంతత్వ దర్శనము తన అసలు స్థితిలో వెంటనే కనబడడం మొదలవుతుంది. అప్పటికీ యాత్ర పూర్తికాలేదు. ఇంకా కొంతయుంది. కాని అది వివరణకు అనిర్వచనీయమైనది. స్వేచ్ఛకు సంబంధించిన భావము ఎంతో కొంత అక్కడ ఉన్నది. అది అక్కడ ఉన్నంత సేపు, మన యాత్ర అంతానికి వచ్చియున్నా, అది ఇంకా మనకు బంధమే. ఆ స్థితిలో పరమాత్మ సహాయసహకారములు మాత్రమే మనలను ముందుకు తీసుకొని పోగలవు. అయితే మనము సంపూర్ణమైన మరపు స్థితిలో ఉన్నప్పుడే అది సంభవము. అందువల్లనే నేను ప్రజలు తమ్ముతాము తెలుసుకొనడం కంటే తమ్ముతాము మరచి పోవడం మంచిదని ప్రోత్సహిస్తాను.

ముక్తి అంటే అందరికి ఇష్టము. కాని "ముక్తి నుండి విముక్తులగుటకు" కొద్దిమంది మాత్రమే ప్రయత్నిస్తారు. సమర్థ గురువునకు సంపూర్ణ విధేయతవల్ల ఉన్నత స్థితి లభిస్తుంది. సత్ తత్వంతోనే పరిపూర్ణబంధము వ్యక్తిని అన్ని ఇతర బంధాల నుండి విముక్తుని చేస్తుంది. స్వేచ్ఛ మనకు కావాలి కానీ దాని నిర్వచనం మనకు తెలియదు.

FRIENDSHIP AND BONDAGE OF LOVE

"స్నేహ చిహ్నానికి ఎవ్వరికీ మినహాయింపు లేదు. అతడు సన్నిహిత బంధువు అయినా లేక ప్రియులైనా సరే! ప్రేమ బంధమునకు పేరుయే మిత్రత్వము. సన్నిహితంగా దృష్టి కలిగి చూస్తే శత్రుత్వం కూడా ఓవిధమైన బంధమే ! ఒక వ్యక్తి యొక్క సమస్యను అది కూడా పరిష్కరిస్తుంది. వ్యక్తి దాని యొక్క తగిన చిహ్నాన్ని పూర్తి మేర దానిని మోసుకు వెళ్ళ గలిగితే!

FRUIT ఫలితం

ఖచ్చితమైన విజయానికి అవసరమైన ఏకైక విషయం లక్ష్య సాధన కోసం తీవ్రమైన అశాంతి, ఇది నిజమైన గురువును మీ తలపులకు తీసుకువస్తుంది. మీ హృదయాలు దానితో నిండినప్పుడు మాత్రమే నేను నా శ్రమ ఫలాన్ని పొందుతాను, మీకు మీరే నొప్పి యొక్క సముద్రంగా మారవచ్చు. మీరు నిజంగా ఎలా ఉన్నారో అలాగే ఉండాలి మరియు నొప్పి దానికి నిదర్శనం మరియు అశాంతి దాని ముందున్నది

FUNCTIONARIES కార్యకర్త

అధికారులు ఎవరై ఉండవచ్చు? వారు దేవుళ్ళు, దేవతలు అని అనుకోవచ్చు. కాని నిశ్చయంగా వారు కాదు. వాస్తవానికి యంత్రంలోని వివిధ భాగాల వలే దేవుళ్ళు, దేవతలు ప్రకృతి యొక్క వివిధ శక్తులు. దేని ప్రసక్తి లేకుండ, వారు తమకు నియమించబడిన కార్యాన్ని యధా విధిగా నిర్వహిస్తూ ఉంటారు. వారికి దానిని మించి ఒక్క అంగుళం కూడ పోవుటకు సామర్థ్యం చాలదు. మూలంలో ఉన్న అసలు అధికారి "మనిషి". ప్రకృతి యంత్రాంగాన్ని సరిగ క్రమబద్ధం కావించి, దాని భాగాలు సక్రమంగా పనిచేయునట్లు చేసే బాధ్యత అతడిదే. ఇది కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు, కాని అది నిస్సందేహంగ యదార్థం.

ఈ స్థానముపై సర్వాధికారము సంపాదించిన పిదప మానవుడు సహజముగానే తనలో పదార్థ విజ్ఞానమునకు సంబంధించిన జ్ఞానమును ఆంతరంగికముగా పొందును. దీనిని అతడు తగు మాత్రపు సాధన, అనుభవములను పొందిన మీదట తన యిచ్చ వచ్చిన రీతిని ఉపయోగించుకొనవచ్చును. కాని, ఆధ్యాత్మికతకు చెందినంత వరకు ఈ సిద్ధులు అతనికి పనికిరావు. సమర్థవంతమైన శిక్షణా విధానమునందు అభ్యాసి బాహ్యమైన శక్తులగూర్చి ఎరుగనిస్థితిలో వుంచబడి, గురువునుండి ప్రసారితమైన శక్తి సహాయపడుచుండగా స్వచ్ఛమైన ఆధ్యాత్మికతత్వము తప్ప తదితరము అతనిని ఆకర్షించ కుండునట్లు చేయబడును. అప్పుడాతడు తనకప్పగించిన చిన్నచిన్న దైవకార్యము లొనరించుటకు తగియుండును. ఈ దశయందు ఆతని కార్యరంగము ఒక చిన్న ప్రదేశము. ఉదాహరణమునకు, ఒక పట్టణము గాని, ఒక జిల్లా గాని, అటుగాక కొంత పెద్ద విభాగముగాని కావచ్చును. అతని పని ఎట్టిదనిన అతని యాజమాన్యము క్రిందనున్న ప్రదేశమంతటనూ సంపూర్ణ ప్రకృతి ధర్మానుసారముగా ప్రతిదానిని చక్కదిద్దుటే. అతని పరిధిలో లోపములున్నచోట అతడు పూరించును. అవాంఛితములున్న వాటిని తొలగించును. అతడు ఋషియని పిలువబడును. అతని పదవి 'వసువు' అనబడును.

ధ్రువుని స్థానము దీనికంటే ఉన్నతమైనది. అతడు బ్రహ్మాండ మండలముపై యాజమాన్యము వహించును. అతడు మునుల వర్గమునకు చెందును. అతని కార్యరంగము చాల విస్తృతమైనది.అతడు వసువులపైనెల్ల అధికారము వహించును. అతని కర్తవ్యమేమన అంతరంగముననున్న వాతావరణమును అవాంఛనీయ భావముల నుండియు, ఆలోచనల నుండియు పరిశుద్ధము కావించుట. దైనందిన కార్యక్రమమునకు అతడు తాత్కాలికముగా తనకప్పగింపబడిన పెక్కితర కార్యములు కూడ నిర్వహింపవలసియుండును. శరీర నిర్మాణమునగల హృదయనికట స్థానము (Hylem shadow) లోనున్న ప్రదేశమును సంపూర్ణముగా ప్రకాశింపజేసి ఈ స్థితిని పొందనగును.

దీనికి పైన ధ్రువాధిపతి స్థానము కలదు. అతడు ధ్రువుల కార్యకలాపములను పర్యవేక్షించును. ఈ స్థితి నాభిస్థానముపై యాజమాన్యము గడించిన మీదట సాధింపనగును. ఇతని కార్యరంగము ప్రపంచమునకంతకు వ్యాపించును. కాని పనిమాత్రము ధ్రువుని పనిని పోలినది. వాతావరణమును పరిశుద్ధపరచుటకు సంబంధించిన దైనందిన కార్యక్రమమునకు తోడు ఇతడును అప్పుడప్పుడు సంభవించెడి హఠాత్సంఘటనలను, సంభవములను గమనించవలెను. ఈ దైవీయ కార్యకర్తలు మహాశక్తి సంపన్నులై గొప్ప పరిణతి చెందిన ఆత్మలు, వారు తనను భావము అణుమాత్రమును లేకుండ ప్రకృతి యొక్క యిచ్ఛానుసారముగా పనిచేయుదురు. వారి పనులు యాంత్రికముగా జరిగిపోవును. ఏ విషయమునందును వారికి వ్యక్తిగత స్వేచ్ఛకాని, నిర్ణయాధికారము కాని లేదు. ప్రకృతికి అత్యంతావశ్యకమైనట్టి ప్రత్యేక పరిస్థితులందే ధ్రువాధిపతి కంటె ఉన్నతమైన పరిషద్ పదవి ఒసగబడును. ఇతడు పైన పేర్కొనిన వివిధ కార్యకర్తల కార్యకలాపములన్నియు క్రమబద్ధము చేయుచు, మార్గదర్శకత్వము నెరపి ముఖ్యమైన పనులను తాను నిర్వర్తించుచు, వివిధ కార్యములను వారికి నిర్దేశించుచుండును. గొప్ప సాహసకృత్యముతో కూడిన కార్యములు, యుద్ధముల వంటి అన్ని ముఖ్య విషయములందును విధివిధాయకసమ ఫలితముల సమకూర్చుటకై అతని యిచ్ఛా శక్తి పనిచేయును. నిర్మాణాత్మక, వినాశాత్మక ప్రకృతి ప్రణాళిక లన్నియు అతడే

నిర్వహించును. అతని కార్యరంగ మీ ప్రపంచమునకు మాత్రమే పరిమితమైనది. మానవుడు సహస్ర దళ కమలము యొక్క కేంద్ర బిందువుపై యాజమాన్యము గడించిన మీదట ఈ స్థితి సంపాదించనగును.

మహాపరిషద్ పదవి పదవులలో కెల్ల ఉన్నతము. అది చిట్టచివరి దైవీయ పదవి. చాల అరుదుగా పొందదగినది. ప్రకృతి అత్యంతావశ్యకముగా పరిణామము చెందవలసి యున్నపుడుగాని, ప్రపంచమును పరిశుద్ధము కావింపవలసి వచ్చినపుడుగాని ఈ పదవి ఒసగబడును. ఈ పదవినందిన అతడు అత్యంతోన్నత శక్తి సంపన్నత అనుభవించును. ఇది తల వెనుక ప్రాంతమున కుడివైపు నుంచి నేను "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" లో తెలిపిన విధముగా ప్రారంభమగుచున్నది. రాజయోగమున పొందదగు అద్భుతమైన సిద్ధులు అట్టివి. శ్రద్ధగల ప్రతియొక్కడును సరియైన మార్గము ననుసరించి, సరియైన గురువు నాశ్రయించినచో వీటిని పొందనగును.

GATHERING సేకరణ, సమావేశం

ఇప్పుడు మన సభ్యుల సమావేశం గురించి వినండి. ఒకానొక పెద్దమనిషి సభామర్యాద కోసం పూజచేస్తాడు. మరి యొకరు లాంచనం కోసం పూజకు కూర్చుంటాడు. కనీసం ఈ మాత్రమైనా ఉన్నందులకు భగవంతునికి ధన్యవాదాలు. ఒక పెద్దమనిషికి ఎప్పుడో ఒకమారు పూజకు కూర్చోవడం అలవాటు, నాకు నేనుగా అతనిలో ఈ అలవాటును కలుగజేయాలని కాంక్షిస్తాడు. తమ క్లిష్ట సమయాలలో భగవంతునికి మారుగ నన్ను స్మరిస్తూ, ఆ విధంగా దైవాపచార పరిధిలోకి ప్రవేశించిన వారు కూడ ఎవరో ఒకరు ఉంటారు. ఎవ్వరికి నిజమైన శ్రద్ధ ఉన్నట్లు కనపడదు. అటువంటి వారున్నప్పటికీ, వారిని వేళ్లమీద లెక్క పెట్టవచ్చు. వారికి తపన గాని, ఆసక్తి గాని లేదు. ఒక మారు గురువర్యులు లాలాజీ ఒకరికి ఈ విధంగా వ్రాసారు. "నాకు కావలసినది సింహాలు కాని గొర్రెలు కాదు ఇంకొకరితో ఆయన "మర్యాద కోసం నా సత్సంగంలో కొన్ని గొర్రెలను కూడా చేర్చుకున్నాను" అని చెప్పారు. ఇది ఆయన అనుభవం. ఇది గుర్తుంచుకుంటే ఎవ్వరిని నిందించవలసిన పని లేదు. ఇది కేవలం నా లోపమేనని అనిపిస్తుంది.

కాని ప్రతి యొక్కరి అవసరాలను తీర్చవలసినదే. అందుకు పద్ధతులను గురించి ఆలోచించాను. ఏమీ లేని దానికన్న అదైనా కనీసం మెరుగే.

GAYATRI MANTRAM గాయత్రి మంత్రం

గాయత్రీ మంత్రము : (అభ్యాసులు కాని వారికి)

ఓం భూర్ భువః స్వః l

తత్ సవితుర్ వరేన్యమ్ ll

భర్గో దేవశ్య ధీ మహీ l

ధియో యోనః ప్రచోదయాత్ ll

ప్రతి ఉదయం ధ్యానం ప్రారంభించే ముందు పైన పేర్కొన్న గాయత్రీ మంత్ర జపం. మానసికంగా పునరావృతం చేయాలి (ప్రతిరోజు స్థిర సంఖ్య), దాని భావాన్ని ఎల్లప్పుడూ ధ్యానం చేయాలి.

GETTING RID OFF RITUALISTIC TENDENCIES

ఏదో ఒక బిందువును కుడి పాదపు బొటన వ్రేలిలో స్థిర పరచుకొని, దాని పై దృష్టిని నిలిపి ధ్యానించాలి. దైవం సర్వజ్ఞుని మరియు సర్వవ్యాపకుడు. ఈ దశ అక్కడ నిత్యమై ఉండాలి. సంపూర్ణ మహాప్రళయ సమయంలో కూడా, అది (THAT - తత్) ఇప్పుడు ఎలా ఉన్నదో అలా పరివేష్టించి ఉంటుంది. సృష్ట్యాది కాలము వచ్చి నప్పుడు, అందులో సరైన సమయములో స్వరూపాలు రూపొందినవి. మానవునిలో వ్యాపించిన దైవపు విధానం ఒక వింతైన మార్గంలో సంభవించినది, అవగాహనకు కష్ట మైనట్టిదియును అది. అవగాహన కోసం మెదడునే 'అసలు అంతిమ సత్యం' అని భావింప వచ్చును. అచటి నుండియే తేజం లేక శక్తి పూర్తి జీవిపై కేంద్రీకరింప బడినది. దాని అంచులేక ముగింపు నిజ మార్గంలో చెప్పాలంటే, ఊహాతీతము, ఎందుకంటే అది అపరిమితమైనది. అర్థం చేసుకోవడానికి మరియు వింతమార్గంలో మానవప్రాణిలో నివసించిన

విధానంలో అది పాదపు చిట్టచివరి అంచులో (THAT - తత్) దాని చివరి ముగింపు ఉన్నదని చెప్ప వచ్చును. మరియు రహస్య మైనది ఏమంటే శరీరంలోని ఈ పాదపు బొటన వ్రేలికి (శిరోపరి భాగములో) అత్యున్నత మైన భాగము ఒకే ఒక్కటియై ఉన్నది, మేధస్సు కలుషితానికి అతీతంగా. అందుచే ఈ బిందువుపై కేంద్రీ కృత దృష్టి పెట్టడమంటే, వ్యక్తి తన ఆది బిందువుపై ఏకీకృత మైనట్లే ! మరియు ఈ సాధన వాంఛా ఫలమును ప్రాప్తింప జేస్తుంది. అదియే సమస్యా పరిష్కారానికి ఆరంభం. ఎవరైతే తమ పాదాలపై తమకై తాము సాంప్ర దాయ బద్ధులై చెల్లా చెదురై పోయారో, వారు ఈ సాధన చేయవలెనని నేను ఆదేశిస్తున్నాను. వాంఛా ఫలప్రాప్తి అవగాహన చేసుకున్న వారు ఆశ్చర్యపోతారు.

కాని సామాన్యంగా సంఘము దీనిని ప్రశంసింపలేదు. ఎందుకంటే ఇది వారి అవగాహనకు అతీత మైనది. ఎందుకంటే ఇది వారు చదివిన, నేర్చిన సర్వనియమాలకు, సూత్రాలకు అతీతమైనట్టిది. ఈ విషయానికి విలువ కట్టలేము. నిజం చెప్పాలంటే రామచంద్ర అసలి-యత్ యదార్థమును (REALITY - Threadbare) ను వ్యక్తం చేసాడు. దీని యొక్క నకలు (కాపీని) ఉన్నదున్నట్లుగా పంపాలి. ఎవరైనా ఈ సాధన ఆరంభించాలంటే వ్యక్తి తన మార్గదర్శిని, సంప్రదించాలి. ఎందుకంటే సర్వమూ అతడు అత్యుత్తమంగా అవగాహన చేసుకొని ఉంటాడు."

GIFT కానుక, బహుమతి.

ఈ ప్రాపంచిక జీవితంలో ప్రతి ఒక్కరు వైపల్యాన్ని పొందడం సహజం. నీ జీవితంలో నీకిదే జరిగింది. నీవు దీనిని ప్రేమికుడైన దైవం నుండి వచ్చిన కానుకగ భావింపలేకపోతే పిశాచం వంటి క్షుద్ర శక్తి నుండి వచ్చిందనుకో. అప్పుడు నీకు కొంత ధైర్యం వస్తుంది. దైవానుగ్రహంచే ఆ భారం తొలగిపోతుంది. అది బహుశః యీ పాటికే తొలగిపోయి వుండాలి.

GITA గీత

గీతలో వివరించిన సత్యాన్ని శ్రీకృష్ణపరమాత్మ కాలావసరానికి అనుగుణంగానే అర్జునుడికి వెల్లడించాడు. ఆయన వివరించినదంతా మన ప్రయోజనంకోసమే. దానికి ఆయనకు మనమెంతో రుణపడి ఉన్నాం. కాలక్రమంలో అది మనందరికీ మార్గాన్ని చూపే దీపం అయింది. అది కేవలం ఒక వృధా ప్రసంగం కాదు. నిజమైన దివ్యపథ అన్వేషణకు అవసరమైన యదార్థ వస్తువు యొక్క ప్రత్యక్ష దర్శనం అభ్యసి తన పయనంలో అనుభూతి చెందే వివిధ స్థితులకు నేరుగా సంబంధించి ఉంటుంది. సరైన సాధన ద్వారా పొందే ఆస్థితుల యొక్క ప్రత్యక్ష ప్రాప్తికి ఇది సంబంధం కలిగి వుంది. దానిని మీరు క్షణకాలం దర్శించునట్లు చేసి, తమస్వీయ అంతః శ్శక్తుల ప్రయోగంతో తక్షణమే అదేస్థితిని మీలో కలిగించగల మహాత్ములు యీనాటికీ ప్రపంచంలో వుండవచ్చు.

మనం ఈనాడు చూస్తున్న గీత పూర్తి పాఠాన్ని చెప్పుటకు శ్రీకృష్ణపరమాత్మకు బహుశః ఎంత సమయం కావలసివచ్చి వుండెడిదో యిక్కడ పరిశీలిద్దాం. సైన్యాలు రణరంగంలో ఎదురెదురుగా నిలుచుని ఉన్నాయి. యుద్ధసమయం సమీపిస్తోందని సూచిస్తూ రణ దుందుభులు మార్మోగుతున్నాయి. ధర్మబోధ చేసి, అర్జునుని సక్రమ మార్గంలోకి తీసుకుని రావడానికి శ్రీకృష్ణ భగవానునికి సమయం ఎంత ఉంది? దానిని పఠించడానికి కొన్నిగంటలైనా పట్టుతుంది. అట్టి విపత్కర సమయంలో అది ఏవిధంగా సాధ్యం కాగలదు? ఆయన దానికి కొన్ని నిమిషములకంటె ఎక్కువ తీసుకొని ఉండరనుట సుస్పష్టం. వాస్తవం ఏమిటంటే శ్రీకృష్ణభగవానుడు అర్జునుడికి కొన్ని నిమిషములలోనే ఆ సమయానికి కావలసిన మానసిక స్థితులన్నిటిని ప్రాణాహుతి ప్రసారంచే యదార్థంగా కలిగించారు. నిజానికి అభ్యాసి ప్రగతిమార్గంలో వచ్చే స్థితులే అవి. ఈ పద్ధతి అర్జునుడిని తక్షణం ఒక మహత్తర ఆధ్యాత్మిక చైతన్య స్థితికి తీసికొనివచ్చి ఆతడి హృదయంలోని అనుచిత భవబంధ వ్యామోహాన్ని కడిగివేసింది. అట్టి శక్తి సామర్థ్యం కల పురుషుడు ఉంటేఅది యీనాటికి గూడా సాధ్యమే. కాని

ప్రజలు జీవిత పర్యంతం గీతా శ్రవణం, పారాయణం చేస్తూ వుండినప్పటికి దాని కనీస ఫలితాన్ని కూడా పొందరు. దీనిని మనం సామాన్యంగా చూస్తూనే వుంటాం. సంవత్సరాల తరబడి గీతా శ్రవణం జరిగినప్పటికీ ఇంతవరకు ఎవ్వరూ కూడా అర్జునిడి వలె మార్పును పొందలేదు. కారణం ప్రాణాహుతిచే వారి హృదయాల్లోకి గీతాసత్యాన్ని ప్రసరింపజేయగల సమర్థత దానిని పఠించి చెప్పేవారికి లేదు. దాని ఫలితంగా శ్రోతలపై ఎటువంటి ప్రభావం ఏర్పడదు. అందుచే దానిని పఠించే వ్యక్తి అందులో వివరించిన స్థితులవరకు అనుభవపూర్వకంగా ప్రవేశం పొందినవాడై, ప్రాణాహుతి పద్ధతి ద్వారా శ్రోతల హృదయాల్లోకి సూటిగా ప్రభావాన్ని చొప్పించగల విధంగా తన స్వరాన్ని కంపింప జేయాలి. అందుకు కావలసిన దృఢ సంకల్పం, ఆధ్యాత్మిక శక్తి అతడు కలిగి వుండాలి. అప్పుడు మాత్రమే దాని పఠనం శ్రోతలకు ఉపయోగకరంగా ఉంటుంది.

గీతాబోధనల విషయానికి వద్దాం. ఉన్నత తరగతికి చెందిన ప్రసిద్ధబోధకులు, గురువులు కూడా మానవుడు సకల విషయాలకు తానే కర్తనని భావించరాదని సదా చెబుతూనే వచ్చారు. కాని అదే సందర్భంగా కేవలం మననం, శ్రవణం మాత్రమే ఉపయోగకరం కాజాలవు. అనుభవ పూర్వకంగా పొందే సాధనా విధానాన్ని మనం చేపట్టాలి. కాని ఆ ప్రయోజన సిద్ధికై అవసరమయ్యే సాధనా విధానాలను గురించి ఎల్లప్పుడు మనం చీకట్లోనే కొట్టుమిట్టాడు తున్నాం. వారి ఉపన్యాసాలలో ఎక్కడా కూడా దాని ప్రస్తావన స్వల్ప సూచనగా సైనా కనబడదు. దాని ఫలితంగా "నేను కర్తను కాదు" అనితరచు వల్లె వేయడమే తాము చేయగలిగిందంతానని అదే తమకు చాలునని ఒక పొరబాటు అభిప్రాయానికి శ్రోతలు వస్తారు. వాస్తవానికి అది ఒక అంతర మానసికస్థితి. అప్పుడు అభ్యాసి యొక్క భౌతిక క్రియా కలాపాలేవి కూడ అతడి హృదయంపై ఎటువంటి ముద్రను వేయవు. తత్ఫలితంగా, తను కర్తని అనే భావం అతనిలో ఉత్పన్నమే కాదు. ముద్రలు ఏర్పడనప్పుడు సంస్కారాలు ఏర్పడవు. ఫలితంగా వాటి భోగాన్ని అనుభవించే అవకాశాలే ఉత్పన్నం కావు. ఆవిధంగా సంస్కారాలు ఏర్పడడం ఆగిపోతుంది. ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి యిది ప్రధానంగా అవసరం. వాస్తవానికి అర్జునుడిలో ప్రాణాహుతి ద్వారా ప్రసారం చేయబడిన అసలు స్థితి యిదే. దాని ప్రభావంగానే అతడు ఒక్కసారిగా ఆ మహోన్నత

చైతన్య స్థాయికి ఎదిగాడు. ఆ సమయంలో ప్రాణాహుతి ద్వారా అర్జునుడు పొందిన స్థితిని వర్ణించడానికి క్లుప్తంగా సూచనలు యీయబడ్డాయి. అవిమాటల రూపేణ కేవలం ఏడు శ్లోకాలలో పొందుపరచబడ్డాయి. గీతలో వర్ణించిన ఆత్మస్థితి యిదే విషయాన్ని మరింతగా వివరిస్తుంది. ప్రత్యక్షంగా ఆస్థితిని పొందినవాడు ఎల్లెడలా ఏకత్వాన్నే అనుభూతి చెందుతాడు. వాస్తవానికి అదే యదార్థమైన శాశ్వత సత్వప్రాప్తిస్థితి. నిష్కామకర్మకు గీతలో ఎంతో ప్రాముఖ్యత యీయబడింది. దానిని గురించి అనంతంగా చెబుతూ పోవచ్చు. కాని దాని ప్రాప్తికై తగిన సాధనా పద్ధతులను అవలంబిస్తేనే కాని అది అతని తలపుకేరాదు. యదార్థానికి యిది ఒక లయావస్థ స్థితి. అది లేకపోతే అర్జునుడికి ప్రదర్శించిన విరాట్ దర్శనం సాధ్యం కాక పోయి ఉండెడిది. అయినప్పటికీ దానికై అభ్యాసికి కూడా సరైన శక్తిసామర్థ్యం, లోతైన అంతర్ దృష్టి అవసరమౌతాయి. విరాట్ స్వరూపదర్శనం చేసిన తరువాత అర్జునుడు కూడా ఆ భయానక దృశ్యంచూడ శక్యం కాదని మొరపెట్టుకున్నాడు. దానికి కారణం అతనిలోకి ప్రాణాహుతి ద్వారా ప్రసారం చేయబడిన లయావస్థ విరాట్ మండలానికి చెందిన స్థితులకు మాత్రమే సంబంధించి వుండగా, అతడు దర్శించిన దృశ్యం విరాట్ ప్రవేశానికి ఆవల సుదూరంగా ఉన్న బ్రహ్మాండ మండలం యొక్క యావత్ సంపూర్ణ శక్తిని ప్రదర్శించింది. వాస్తవానికి ప్రతీది యీమండలం నుండే భౌతిక స్థాయికి దిగి వస్తుంది.

మహా భారత యుద్ధ వ్యూహ రచన యావత్తు అక్కడ సూక్ష్మరూపంలో ఉంది. ఈ దృశ్యాన్నే శ్రీకృష్ణభగవానుడు అర్జునుడిని ఆస్థాయి వరకు పైకి లాగి అతడి దృష్టికి తీసికొని వచ్చాడు. ఏమైనప్పటికి కొందరు వ్యక్తులు ఉన్నదానిని ఉన్నట్లుగా నమ్మటకు యిష్టపడరు. దానికి వారి కారణాలు వారికి ఉండవచ్చు. అది యీనాటికీ సుసాధ్యం, అనుభవ దర్శనీయం. అయినా దానికి ప్రత్యక్షనిదర్శనం లేదు. దానికి కావలసింది అట్టి సామర్థ్యంకల వ్యక్తి ఉండడం - సాధకుడు కూడ ఆ స్థాయికి పైకి తీసికొని రాబడగలవాడై యుండాలి. కర్తవ్య ప్రాముఖ్యతను గురించి కూడ గీత ప్రత్యేకంగా చెబుతుంది. ప్రపంచ సామాజిక వ్యవస్థకు అదే ఆధారంగా ఏర్పడుతుంది. ఇది రాజయోగ పరిధిలోకి వస్తుంది. సంస్కారాలు వదిలేటట్లు చేయడానికి యిది

అపారంగా తోడ్పడుతుంది. సర్వ ఇంద్రియాలు సద్దుమణిగి నప్పుడు యీస్థితి ప్రారంభమౌతుంది. ఈ విషయంలో కేవలం మననం కాని, శ్రవణం కాని నిరుపయోగాలు. దీనిని కేవలం అభ్యసించాలి. దానికి విశాల హృదయం కావాలి. స్వల్పకాల పరిధిలో యిది అంత సులభసాధ్యంకాదు. దానికి నిరంతర శ్రమతో కూడిన సరైన సాధన అవసరం. నేనిక్కడ చెప్పేదానిని ప్రజలు నిర్లక్ష్యం చేయవచ్చును; కాని కాల ప్రభావంచే అనేక చిక్కులతో కప్పబడి ఉన్న సత్త్వం బహిర్గతమై ప్రజలు దాని యదార్థ ప్రాముఖ్యాన్ని గుర్తిస్తారు. ఆ సమయం త్వరలో వచ్చుగాక! తథాస్తు.

COMMENTARIES ON THE GITA గీతపై వ్యాఖ్యానాలు.

మన పవిత్ర గ్రంథమైన గీత విషయంలో కూడా యిదే జరిగింది. దానిపై అనేక వ్యాఖ్యానాలున్నాయి. ఇంకా అనేకమైనవి చేర్చబడుతున్నాయి. దాదాపు ప్రతి ఒక్కరు తమ పండిత జ్ఞానం, వివేచనా శక్తుల స్థాయి నుండి దానిపై వ్యాఖ్యానించ ప్రయత్నించారు. ప్రజలు అదే ఆలోచనా స్థాయిలో దానిని గ్రహించాలని వారి ఉద్దేశం. ఈవిషయంలో వారి శారీరక పరిశ్రమ కొంతవరకు మెచ్చదగినదే, కాని అసలు ఉద్దేశం ఏమాత్రం నెరవేరదు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే యీ వ్యాఖ్యానాలు తప్పుడు అభిప్రాయాలతో అసలు నగ్న సత్యాన్ని కప్పి మరుగున పడవేసి మూలగ్రంథాన్ని మరింత జటిలం చేస్తాయి. వేరు మాటలలో చెప్పాలంటే మరిన్ని జటిల సమస్యలను కల్పించుకొని మన లోపాలను అధికంచేసుకుంటున్నాము. భగవంతుని ఆరాధన విషయంలో యిదే జరిగింది. మనిషి వలెనే ఆయన కూడా దేహాన్ని కలిగి యున్నాడని వర్ణిస్తారు. తన గొప్పతనానికి తగిన విధంగా ఆయన ఒక సువిశాల కార్య నిర్వహణారంగాన్ని కలిగి వున్న మహోత్కృష్టవ్యక్తి. అదే ఆయనకు, మనిషికి గల ఏకైక తేడా

GLORY శోభ

దైవ శోభ అద్దం వలె నిర్మలంగా వున్న హృదయంలోనే ప్రతిబింబిస్తుంది. మీ జీవిత సమస్యను పరిష్కరించడానికి కావలసిన సామర్థ్యాన్ని భగవంతుడు మీ అందరికి అనుగ్రహించుగాక!

GOAL లక్ష్యం

మన ఆలోచన, మన సంకల్పము మన గమ్యమునకు మార్గమును (సుకరము) సుగమం చేయునట్లు ప్రతి వ్యక్తియు తొలుదొల్తనే తన గమ్యమును నిర్ణయించుకొని దానిపై తన మనస్సును కేంద్రీకరించుట అత్యవసరము. ఆధ్యాత్మిక మార్గమున పయనించువాడు అంతిమస్థితిని గమ్యముగా నిర్ణయించు కొనని ఎడల గమ్యము కీవలనే నిలచి యుండును. ఏలయనగా గమ్యమును చేరుటకు ముందే మార్గమధ్యమున అనుభూతములగు స్థితులలో నేయొకటియో అంతిమస్థానమనియు లేక అదియే తన అంతిమ గమ్యమనియు యెంచి అతడచటనే నిలచిపోవును. లక్ష్య నిర్ణయము లేకపోవుటచే కలుగుబాధ ఇదియే. ప్రాపంచిక విషయములలో సైతము కార్యమును దృష్టియందుంచుకోకుండా చేయు ప్రయత్నములు విజయవంతములగుటకు కావలసినంత తీవ్రముగ నుండవు.

పెనుకటి అధ్యాయములో చర్చించినట్లుగా అది చైతన్య కేంద్రము లేక శూన్యమునకు మనము అత్యంత సన్నిహితముగానుండు అంతిమదశయే మన జీవితలక్ష్యము. అది సృష్టి సర్వస్వమునకు మూలకారణము. అందే మహాప్రళయా నంతరము సర్వమును లీనమగుచున్నది. ఈ స్థితి ప్రాప్తించుటకు మనముకూడ శూన్యులము కావలెను.

నేనిపుడు మన జీవితలక్ష్యమేదై యుండవలెనన్న అంశమునకు వత్తును. లక్ష్యము మహోన్నతమైనదై యుండవలెననుట సాధారణముగా అంగీకరించబడిన విషయము. లేకున్న అంతిమ స్థితి వరకు పురోగమించుట సందేహాస్పదము. అందువలన మానవ సాధ్యమగు మహోన్నతస్థితి ఏదో దానిని సుస్పష్ట భావన యుండుట అవసరము.

ఎచ్చట అన్నిరకాల శక్తులు బలము, చేతన మరియు ప్రేరణ కూడ పొడచూపని సంపూర్ణ శూన్యస్థితి యందు మనుష్యుడు ప్రవేశించునో అదియే పురోగతి చరమాంకము

మానవ సాధ్యమగు ఆధ్యాత్మికోన్నతియొక్క పరిమితి యిది. కనుక ఆత్మప్రాప్తి మార్గమున అత్యంతోన్నత ప్రగతి సాధించగోరినవాడు ప్రారంభమునుండియు ఈ గమ్యముపై దృష్టి నిల్పవలెను.

GOAL CLARITY లక్ష్యం స్పష్టత

మనకొక ధ్యేయము తప్పనిసరి. దానిని మనం అత్యంత స్వాభావికమైన పద్ధతిలో సాధించ ప్రయత్నించాలి. సాక్షాత్కార ప్రాప్తికి ఎన్నో పద్ధతులు వున్నాయి. కాని ఒక పద్ధతిని ఆచరించుటకు ముందు, ఏది అత్యుత్తమ విధానమని పరిశీలించడం మన ధర్మం. తన జీవిత మర్మాన్ని పరిస్కరించుకునేందుకు ఏ విధానము సరియైనదనే నిశ్చయము ఆయా వ్యక్తుల నిర్ణయం మీద, పరమాత్మ కృపమీద ఆధారపడి యుంటుంది.

GOD దైవం

దైవం ఒక్కడే; కేవలం ఒక్కడే; కావున కేవలం ఆ ఒక్కడినే సాక్షాత్కరింప జేసుకోడానికి మనం ఒక్కదానినే చేపట్టాలి. త్రిమూర్తిత్వ భావము నిన్ను అనేకత్వానికి తీసుకువెడుతుంది. దానివలన లక్ష్యము దృష్టినుండి పోతుంది. సరైన విధానాలు దొరకనంత వరకు దేవతారాధనకు అంటిపెట్టుకుని ఉండవచ్చు. కాని సరైన మార్గమును కనుగొన్నప్పుడు అంతకంటె శ్రేష్ఠమైనది, ఉన్నతమైనది అయినటువంటి దానికోసం వాటిని త్యజించి పరబ్రహ్మ ప్రాప్తికి సూటైన మార్గమును అనుసరించాలి.

దేవుడొక ప్రత్యేక మతమున గాని, తెగయందు గాని లేడు; కొన్ని పద్ధతులకు, క్రియలకు మాత్రము పరిమితుడైకూడ లేడు. కేవలము శాస్త్రములనుండియే అతనిని కనుగొనుటకును వీలుగాదు. అతనికై మనము హృదయాంతరాళమునందే అన్వేషించవలెను. దేవుని గురించిన భావములు అనేకములున్నవి. ప్రజలు వారివారి సామర్థ్యము ననుసరించియు, గ్రాహకశక్తి ననుసరించియు దైవస్వరూపమును నిర్ణయించుకొందురు. భగవంతుడు నిరంతర శక్తి స్వరూపుడనుటయే సర్వసాధారణముగా ఒప్పుకొనబడిన భావన. తాత్విక దృష్టి యింకను

బహుళతా వైవిధ్యముల కతీతమై నిర్గుణ బ్రహ్మత్వము వరకును వ్యాపించుచున్నది. అదియే సర్వసృష్టికిని సర్వాధారము లేక పరమచైతన్య కేంద్రము. చేతనాతీతము, స్పృహాతీతము. అదియే పరతత్వమగుచున్నది. దైవమే సృష్టికి మూలసత్త యనునది మరొక ఉద్దేశ్యము. వైవిధ్యము తోడను, విభేదములతోడను కూడియున్నట్లుగా సృష్టిని మనము చూచుచున్నాము. దీనికంతకును నొక సృష్టికర్త, పరిపాలకుడు వున్నాడన్ననమ్మిక కలుగుచున్నది. అతనిని ఈశ్వరుడు లేదా సగుణబ్రహ్మమని పిలుచుచున్నాము. అతడే సర్వశక్తిమంతుడును, సర్వాంతర్యామి యును, సూక్ష్మతత్వములు కలవాడునైన రూపరహిత శాశ్వతశక్తి రూపమని మనము భావింతుము. అతడే సృష్టి, స్థితి, లయకారకుడని యనుకొందుము. ఈ యథమ దృష్టితో చూచుటవలననే దేవుడు (మత సంబంధమైన దేవుడు) పూజావస్తువగు చున్నాడు; అన్ని మతములకు యిదే అంతిమ లక్ష్యమగుచున్నది. ఇంతవరకు భగవంతుడు నిరాకారుడనియు, అయితే కొన్ని గుణములు గల్గిన వాడుగా భావింపబడుచున్నాడు. సామాన్యుల కిదియే గ్రహింప వీలుకాని భావమగుటవలన వారు సులభ గ్రాహ్యమగు సాకారపద్ధతి ననుసరించి భగవంతుననవేషింపజూతురు. అందుమూలముననే కొందరు భగవంతుడున్నత స్వర్గలోక స్థితుడై దయాన్యాయములతో అందరు పాలించువాడని అనుకొందురు. కొందరు సృష్టిని నిర్వహించు సర్వశక్తి మంతునిగా తలంతురు. ఇలా అంచెలంచెలుగా నిరాకార దృష్టి నుండి సాకారదృష్టికి మరలుతున్నాము. సాకార నిరాకార భావములనుగూర్చి మన మత గ్రంథములందు చాలా చెప్పబడినది. కాని సాధారణ పరిజ్ఞానమున నున్న యీ రెండు భావములు తప్పుదారి పట్టించునట్టివే. నిజమునకు దైవము సాకారము కాదు. నిరాకారము కాదు. అతడు రెండింటికిని అతీతుడు. అతనిని సాకారుడని భావించువారు అనంతుడైన వానిని పరిమితునిగా స్వరూపాకారాదులకు కట్టివైతురు. ఇట్లు సంకుచిత భావములను కల్పించుకొన్నవారు నిరంతరము బంధములకు లోనై యుందురు. భగవంతుడు నిరాకారుడను తలపే అతనిని సృష్టి, స్థితి, లయ కారకత్వములకు పరిమితుని చేయును. దేవుని శక్తిస్వరూపునిగా నెంచుటకూడ సంకుచిత భావమే. అవ్యక్తుడు లేదా శూన్యుడను ఉన్నత భావము కూడ ఒక విధముగా కొంచెము

సత్యదూరమే. ఇకనెట్లు? ఇప్పుడు చెప్పనలవికాని స్థితి ఏర్పడుతున్నది. పైన చెప్పిన రెండు భావములకు దూరమైతిమేని మనము సరియగు దారికి వచ్చినట్లు భావింప వచ్చును. ఎంతకాలము మనము పరిమితులకు కట్టుబడి ఉందుమో అంతవరకు మత సంబంధమగు దేవుడే మన దృష్టి యందుండును. అంతవరకు మనము సాకార నిరాకార భావములలోని ఒక దానిలో చిక్కువడి యుందుము. రెండింటికిని అతీతమయినప్పుడే ఉన్నత ఆధ్యాత్మిక స్థితులను పొందుట సాధ్యమగును. వాస్తవముగా మతము ఎక్కడ అంతమగునో అక్కడే ఆధ్యాత్మికత మొదలగును.

ప్రతిచోట దీని దృష్టాంతాలు విస్తారంగా కొందరు ఇష్టదైవం ఉండాలనే భావాన్ని ప్రతిపాదిస్తారు. ఇతరులు రూపంలేని దైవన్ని, ఇంకా మరి కొందరు సుగుణ, నిర్గుణ దైవ భావాలను ప్రతిపాదిస్తారు. విరోధానికి దారితీసే తీవ్ర వాదోపవాదాలు ప్రబలినాయి. అవి పరస్పర ద్వేష భావాలను కలిగించి వివాద కారణాలవుతున్నాయి. సగుణ నిర్గుణభావాలను సమర్థించేవారు, తామొకరితో నొకరు పోటీపడుతున్నప్పటికీ, నా అభిప్రాయంలో, సమానంగానే పొరపాటు చేస్తున్నారు. అందువలన వారిలో ఏ ఒక్కరూ లక్ష్యాన్ని పొందలేకున్నారు. వాస్తవానికి ఇవి రెండూ శాశ్వత సత్యప్రాప్తి అను ఒకే లక్ష్యానికి రెండు మార్గాలు. ఈ రెండింటికి మధ్యన ఉన్నతేడా ఏమిటన, సగుణ మార్గాన్ని అనుసరిస్తూ దానికే కట్టుబడి ఉండే వారికి అనంతం అనేది శాశ్వతంగా వారి దృష్టికి అందకుండ ఉండిపోతుంది. అనగా వారు గాలిలోని నీటి ఆవిరులను గట్టి మంచుగడ్డగా ఘనీభవింప చేసారని దానర్థం. ఈ మంచుగడ్డ సముద్రంలోనికి జారిపడినప్పుడు ఓడలు దాన్ని ఢీకొని మునిగిపోవచ్చు. నిర్గుణ తత్వాన్ని ప్రబోధించే వ్యక్తి అదే సర్వ సమగ్రమని భావించి దానికే శాశ్వతంగా అంటి పెట్టుకొని ఉంటే అతడి గతికూడ అంతే. బహుశా తేడా అంటూ ఉంటే అది అతడు ఢీకొనే మంచుగడ్డ మరి కొంత దూరంలో ఉండవచ్చు. నిజంగా చెప్పాలంటే దైవం గుణుడు కాదు, నిర్గుణుడు కాదు, రెండింటికీ అతీతుడు. ఆయన అయనగానే ఉంటాడు. ఈ రహస్య మర్మాన్ని పరిష్కరించడానికి ఏం చేయాలి? దానికి ఏకైక పరిష్కారం ఆ పరబ్రహ్మము

పైనే, అది సుగుణం కాని, నిర్గుణం కాని, యీ రెండింటిలో ఏదీ కాకున్నా కాని, మన దృష్టిని స్థిరపరచి దానియందు ప్రేమను పెంపొందించుకోవడమే.

వాస్తవానికి భగవంతుడు చాలా సరళమైనవాడు, స్వచ్ఛమైనవాడు. ఆయన స్థూలరూపాలలో ఉండడు. ఆయనకు ఏ రకమైన స్థూలత్వమూ లేదు. భగవంతుడు సరళుడు, సూక్ష్మాతి సూక్ష్మమైన స్థితిని కలిగినవాడు. నిజానికి ఆ అనంతత్వం యొక్క సరళత, స్వచ్ఛతలే దానికి ముసుగులు అయ్యాయి. భగవంతుడు లేదా పరమ సతత్వాన్ని అర్థం చేసుకోవడానికి, భగవంతుడు లేడని వాదించే నాస్తికుడి వాదనతోనే ఆరంభిద్దాం. గణితంలో, ధన ఋణ విలువలు లేనిదానిని 'సున్న' అనిగానీ, 'పూర్ణము' అనిగానీ అంటారు. అంటే, గణితశాస్త్రంలో చెప్పినట్లుగా, దానికి ధనవిలువగానీ, ఋణవిలువగానీ ఇవ్వలేం. సరే, ఇప్పుడు నాస్తికుడికి ఒక ప్రశ్న వేద్దాం. మరి ఉన్నది ఏమిటి? సదా ఒకేవిధంగా ఉండే నాస్తికుడు, ప్రతీ దాని అస్తిత్వాన్ని శంకించి, 'ఇది లేదు' అని అనగలడు కానీ తన ఉనికిని మాత్రం నిరాకరించలేడు. మళ్ళీ గణితశాస్త్ర పరంగా చెప్పాలంటే, దానిని 'ఒకటి' అని చెప్పుకోవచ్చు. 'సున్నా' యొక్క ఇంద్రజాల మహిమను చూడండి. ఏదైతో ఉన్నదో, ఆ 'ఒకటి' అంకెకు కుడి ప్రక్కగా ఏమీలేదు అనే సున్నాలను ఒకదాని ప్రక్కన ఇంకొకటి చేర్చుకుంటూ వెడితే, ఈ సంఖ్య విలువ అపరిమితంగా పెరుగుతూ వృద్ధి చెందుతూనే ఉంటుంది. ఈ విస్తరణకు హద్దు లేదు. ఈ విస్తరించిన అనంతాన్ని ఉపనిషత్తులు 'మహతో మహీయాన్', అంటే అతి పెద్దదైన దానికంటే పెద్దది అని సరిగ్గానే వర్ణించాయి. ఇప్పుడు 'ఒకటి ' అంకెకు ఎడమవైపుగా లేదా ఋణాత్మకం వైపుగా సున్నాలను ఒకదాని ప్రక్కన ఇంకొకటి చేర్చుకుంటూపోతూ, ఋణాత్మక సంకల్పంగా పనిచేసే దశాంశ బిందువును ఉంచండి. మరిన్ని సున్నాలు చేర్చడం వలన ఆ ఒకటి యొక్క విలువను క్రమక్రమంగా 'సున్న'కు అతి చేరువగా తీసుకువస్తుంది. ఇలాగ స్వయంకృతాన్ని తగ్గించుకుంటూ పోవడంలోఒక హద్దు అంటూ లేదు. దీనిని ఉపనిషత్తులలో 'అణోరణీయాన్', అంటే అతి చిన్న దాని కంటే కూడా చిన్నదైనది అని సరిగ్గానే వర్ణించారు. భగవంతుని గురించిన వివాదం కేవలం ఒక బూటకం మాత్రమేనని నా విశ్వాసం. మానవజాతిలోని వివిధ సంస్కృతీవర్గాల వారి చరిత్ర గమనంలో

భగవంతుడిని గురించి ఏర్పడిన అపోహల వల్లనే నిజానికి ఈ వివాదం తలెత్తుతుంది. అందువల్ల ఈ సమస్యపట్ల ఆవేశపూరిత విధానాన్ని వదిలివేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అది మన దృష్టిని మసకపరిచి, ఆ విధంగా లక్ష్యం వైపుగా మన ప్రగతిని అడ్డగిస్తుంది. అవగాహన కోసం దానిని 'శూన్యం' అనీ లేదా 'కేంద్రం' అనీ లేదా 'ఆధారం' అనీ పిలువవచ్చు. 'ఏ 'ప్రకృతి'గానీ, ఏ విశ్వంగానీ మూలాధారం లేనిదే ఉండలేదు. ఉనికికి ఒక ఆసరా అంటూ ఉండాలి. ఆ ఆసరాయే భగవంతుడు లేదా 'బ్రహ్మము', పరమ సతత్వము. అదే పదార్థ రహిత పదార్థమూ, శక్తి రహిత శక్తి అయినట్టి 'భూమ'.

దైవం అతి నిష్కపటి, నిరాడంబరుడు అయివున్న ఏమిలేని నిరామయుడు. ఆయనకు ఘనత్వం అసలే ఉండదు. అందుచే ఆయనను పొందడానికి స్థూలత్వ, ఘనత్వాలను వదిలించుకోవడం పూర్తిగా అవసరం. మన స్వతంత్ర ఆలోచనలు, కార్య కలాపాలు, పరిసరాలచే ఘనత్వం ఏర్పడుతుంది. అందుచే మన ఆలోచనలు క్రమబద్ధం కావాలి. వ్యక్తిగత మనస్సు తనపై ఏర్పడిన భారాన్ని తొలగించుటకు సంపూర్ణ క్రమశిక్షణను పొందాలి. మనం సాధ్యమైనంత వరకు తేలిక అవ్వాలి. అప్పుడు గురుదేవులు ఒకే ఒక శ్వాసవిడుపుతో మనల్ని సాధ్యమైనంత అత్యున్నత స్థితిలో విహరింప చేయగలరు.

కొందరు 'సగుణ బ్రహ్మము' అనే భావన కన్నా 'నిర్గుణ బ్రహ్మము' అనే భావనే ఉత్తమమైనదిగా భావిస్తారు. మరి కొందరు దీనికి సరిగ్గా వ్యతిరేక భావనను విశ్వసిస్తారు. నిజానికి ఈ రెండు అభిప్రాయాలూ తప్పే. వారు 'నిర్గుణ బ్రహ్మము'ను గానీ, 'సగుణ ఈశ్వరుడి'ని గానీ చేరుకోలేరు. నిస్సందేహంగా అవి రెండు మార్గాలు. కాని లక్ష్యం ఒక్కటే. అదే శాశ్వత సత్వప్రాప్తి లేదా పరతత్వప్రాప్తి. సాధారణంగా అర్థం చేసుకున్నట్లుగా, ఈ రెండు భావనలూ ఎంతో తప్పుదారి పట్టిస్తాయి. నిజానికి భగవంతుడు 'సగుణుడూ' కాదు, 'నిర్గుణుడూ' కాదు. ఈ రెండింటికీ అతీతుడు. 'ఆయన ఆయనే'. మనమే ఆయన్ని నిర్గుణుడిగా భావిస్తాం. మనమే ఆయన్ని సగుణుడిని చేస్తాం. ఈ వాదోపవాదాలు తలెత్తకుండా ఉండేందుకు మనం

చేయవలసింది - మన దృష్టిని ఆ 'ఆదితత్వం' పైన, అది సగుణమైనా కానివ్వండి, నిర్గుణమైనా కానివ్వండి, దానిమీదే కేంద్రీకరించి ఉంచాలి. అది ఏమైనప్పటికీ దానిని ప్రేమించాలి.

భగవంతుడిని వివరించడం చాలా కష్టం, ఎందుకంటే ఆయనతో పోల్చడానికి ఏమీ లేదు. అందువల్ల మనం వ్యత్యాసంతో వివరించే పద్ధతిని విధిలేక వివరించాల్సిన వస్తుంది ఏది ఏమైనా మనం ప్రేమించాలి.

GOD'S COMMAND దేవుని ఆజ్ఞ

ప్రతి ఒక్కరు తన అంతాన్ని చేరడానికి సిద్ధంగా వుండాల్సిందే. అంటే అతడు తన అంతం ఆసన్నమైనప్పుడు విచారించకుండ వుండడానికి సాధ్యమైనంత త్వరలో అత్యున్నత ఆధ్యాత్మిక స్థాయిని పొందాలి. అందుకు భక్తి, నిరంతరస్మరణలు మాత్రమే నిశ్చయకరమైన మార్గాలు. దైవేచ్ఛకు తనని తాను పూర్తిగా అర్పించుకొని శ్రద్ధ విశ్వాసాలతో తన దృష్టిని నిజంగా మరల్చినపుడు, ఈశ్వరప్రాప్తి ఏమాత్రం కష్టమైన పని కాదు. ప్రతి దానిని దైవాజ్ఞగా భావించి తన ప్రాపంచిక బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలో శ్రద్ధ వహిస్తే దానిని చాల సులభంగ పొందడం సాధ్యం అవుతుంది.

GODS AND DEITIES దేవుళ్ళు మరియు దేవతలు

దేవతలు చనిపోయి మన రూపాన్ని ధరించి పునర్జన్మ పొందుతారు, అయితే మనం చనిపోయి దేవతలుగా మారుతాము. వారు కూడా జనన మరణాల చిక్కుల నుండి విముక్తి పొందలేరు. అందువల్ల, దేవతలను ఆరాధించడం వల్ల జనన మరణాల చిక్కుల నుండి ఎప్పటికీ బయటపడలేరు. బహిరంగంగా చెప్పాలంటే, దేవుళ్ళు మన సేవలో ఉన్నారు, మనం వారి సేవలో కాదు అని నేను చెప్పవచ్చు. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ దేవుళ్ళు మన సాక్షాత్కార సాధనలో మనకు ఎంతవరకు ఉపయోగపడతారో స్వయంగా నిర్ణయించుకోవాలి, వారు స్వయంగా దాని కోసం ఆరాటపడుతున్నప్పుడు. దేవతల సేవ ఆ ప్రయోజనం కోసం సరిపోయి ఉంటే, ఒకరు ఎప్పుడూ ఇతర మార్గాల కోసం వెతకలేరు. కాబట్టి సాక్షాత్కారం కోసం

దాహం వేసే వ్యక్తి తన దాహాన్ని తీర్చుకోవడానికి సరైన మార్గాలను కనుగొనడం అవసరం. దేవుళ్ళు అంటే ప్రకృతి యొక్క వివిధ శక్తులు, దాని రూపకల్పనలను అమలు చేయడానికి ఏర్పాటు చేయబడ్డాయి. కాబట్టి మీరు విశ్రాంతి సమయాల్లో 'దేవుని సర్వవ్యాప్తి'పై మీ ఆలోచనను ఉంచి, మీకు సమయం ఉన్నంత కాలం ఆ ఆలోచనలోనే ఉండటానికి ప్రయత్నిస్తే మంచిది. ఇది రెండు ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది, నిరంతరం జ్ఞాపకం చేసుకోవడం మరియు సంతోషకరమైన కాలక్షేపం కూడా. ఇది అందరూ చాలా గంభీరంగా పాటించాల్సిన విషయం.

GODLY WORK దైవిక పని

కార్యనిర్వహణకు కావలసిన ఏకైక సాధనమగు మనస్సు దేవునియందు లేదు. మానవుని యందు మనస్సు కలదు. దాని నాపనికి ఉపయోగించుకోవచ్చును. కాని, అతడు తన వ్యక్తిత్వభావమునకు అతీతుడైనపుడు మాత్రమే యిది వీలగును. పూర్ణ ఆత్మ అభావస్థితిని సాధించిన మీదట అతనిలో మిగిలి యుండునది మానవ మనస్సుగాదు; అది స్వచ్ఛ సంపూర్ణస్థితి యందున్న మహత్. ఈ మహత్ మానవాకృతిలో నిమిడియున్నట్లుగా పైకి కన్పించునప్పటికి ప్రకృతి దీనిద్వారా పనిచేయును.

GRACE OF GOD దేవుని దయ.

కొన్ని సమయాల్లో అదృష్టం కలసివచ్చి, కొందరికి అర్హత లేక పోయినప్పటికీ, అధ్యాత్మిక శిక్షణ ఇచ్చే గురువు లభించటం తటస్తిస్తుంది. అట్టి సందర్భాలలో అది కేవలం దైవకృప మాత్రమే.

GRATITUDE కృతజ్ఞత

ప్రేయసి యొక్క కాఠిన్యత ప్రియునికి మనోరంజకముగా నుండును. కారణమేమనగా ఆ కాఠిన్యత యందు ప్రేమను ప్రతిబింబించు సౌకుమార్యము కనబడును. ఇది అత్యంత ఆకర్షణీయముగ నుండును. అట్లే ప్రేమించిన వ్యక్తి యొక్క పరుష వాక్యములు సైతము

సంతోషమునే కల్గించును. ఈ పరుష వాక్యములను మొరటుదనముగ భావించినచో బాధాకరములగు అనుభవముల రూపముదాల్చికష్టములనబడును. ఇవి అత్యంత పరుషములైనను ప్రేమికుడు వీనిని సంతసముతో స్వీకరించి భరించును. ఈ స్థితి కలిగినపుడు ప్రేమ పరుష వాక్యములచే కలుగదగిన ఉద్రేకభావమును కృతజ్ఞతా భావముగ మార్చును. అట్లు భావించుట అవి తనను ప్రేమించిన వారికడనుండి వచ్చుటచే అతడు వానినెట్లు స్వాగతపూర్వకముగ స్వీకరించెనో అతడెంత సంతసించెనో తెలుపును.

"దైవీ మార్గమునగల్గు విపత్తులను గూర్చి క్షోభ ప్రకటింపకుము. అది మర్యాద లక్షణముగాదు. బాధననుభవింపకయే ఎవరును సౌఖ్యమును పొందజాలరు" (అని యొక కవి వాక్కు). దీని ఫలితము పరమానందమే. అతడు దానియందే నివసింప నారంభించును. తగినంత సాధనచే ఇది అతని స్వభావముగా (సహజము) మారును. తరువాత విషయము యొక్క ఎఱుకయే అంతరించును. మోహపూరితమగు భ్రమయు నశించును. ఈ స్థితి కలిగినపుడు సత్వవలయమున నోలలాడుటదప్ప మరేమియూ వుండదు. కొంతకాలమునకు ఈ భావనయు నశించును. ఇట్లు తితీక్షా ఫలితముగా కలిగెడి శక్తి సహాయముచే అతడు పైన చెప్పిన పరిధిలో ప్రవేశించును. సత్యపథసాధనా విధానములో ఇట్టిస్థితి అభ్యాసికి పలుమారు కలుగును. అది అతనికి సంతోషము కలిగించి, తత్ఫలితముగా అతడా పరిధిలో ప్రవేశించును. అచట చిత్త ప్రశాంతతను అనుభవ. పూర్వకముగ గ్రహించును. ఇపుడు పైనుండి వచ్చు ప్రతియొకటి బాహ్యమునకు బాధాకరముగను, కటువుగనునున్నను తన శ్రేయస్సుకొరకే వచ్చినవని భావించును. అవి మనకు బహుమాన రూపముగ వచ్చినవగుటచే అమూల్యములగును. దానిచే గలిగిన సంతోషాతిశయము చే వానికి సహజముగనే కృతజ్ఞతాభావము వెల్లడించు అభిలాష కల్గును.

గతంలో జరిగిన దుస్సంఘటనలు విద్యార్థిని సక్రమ మార్గానికి తీసుకొని రావడానికి ఉపాధ్యాయుని దండనగా భావించాలి. అందుకు మనం కృతజ్ఞులమై ఉండాలి.

GREATNESS గొప్పతనం

ఇలా మనము ఒకే ఒక దానిని ధ్యానించి మన ఊహకందని ఏకైక వస్తువేది కలదో దానితో సంబంధమేర్పరచుకొనినాము. ఒక అత్యున్నత భావము మన హృదయములో నుండును. సహజముగా మనమట్టి దానిలో నొకభాగమనియో, లేక దానితో పోల్చదగిన ఏ కొద్దిపాటిదనియో అనుకొందుము. దీనినే నిధిధ్యాసనము చేయుదుము. శాశ్వత సత్వప్రాప్తికై తత్ స్థానముతో మన ఆలోచన ముడిపైచి దాని సాధింప నొక మార్గమును కల్పించితిమి. దీని నభ్యసించుచుండగా, అంధకార మేఘములు విడివడి సంకల్ప శక్తి ప్రభావమున శూన్యమేర్పడును. ఆ శక్తి అతివేగముతో విజృంభించును. తత్ఫలితముగ వ్యక్తిగత అస్థిత్వము నశించి మనస్సు మాత్రమే నిలచును

GREED దురాశ

దురాశ మనము సృష్టించుకొనినది. దానిని పూర్తిగా నిర్మూలించవలెను. ఆధ్యాత్మికతకు కూడా దురాశ వుండరాదు. కొంతమంది అభ్యాసులకు వ్యక్తిగత ప్రాణాహుతి ప్రసారములను (Individual Sittings) తీసుకొనుటలో దురాశకలిగి వుండుట కనబడుచున్నది.

GRIHASTHASHRAM గృహస్థాశ్రమం

"సత్" ను పొందడానికి గృహస్థాశ్రమం ప్రతిబంధకం కాదు. మహోన్నత స్థితి సులభ సాధ్యం కావడానికి యిదే అత్యుత్తమ ఆశ్రమమని నేను భావిస్తాను. నేను గృహస్థుడను, నా గురువర్యులు కూడ గృహస్థులే. ఈ ఆశ్రమంలోనే పరిపూర్ణుడైన మహాత్ముని కనుగొనగలమని, నేను మీకు నమ్మకంగా చెప్పగలను. మనం మన బాధ్యతలను నిర్వహిస్తూ ఆ దైవాన్నే అనంతత్వముగ గుర్తుంచుకుంటాము. కర్తవ్య నిర్వహణే దైవాదేశమన్న భావం మనస్సులో ఉన్న ఎడల అదే దైవారాధన అవుతుంది.

GROSSNESS స్థూలత్వం

మూలమునుండి ప్రవహించిన ప్రవాహములు వివిధ మార్గములలో ప్రత్యక్షమై ఈ వస్తుజాలమంతయు దిగివచ్చినవి. అవి ఏకారణము లేకుండా క్రిందికి దిగిరాలేదు. నిర్ణీతమైన ఫలితములను కల్గించుటకై అవి క్రిందికి దిగివచ్చినవి. ఆ శక్తులు అనేకవిధములుగ మార్పుచెంది, నిర్దేశింపబడిన ఫలితములను కల్గించుటకై ఈ శక్తులన్నియు పలువిధములుగ ప్రవర్తింప మొదలిడినవి. ఈ శక్తులన్నియు మూలమునుండి వెలువడి తమ చర్యలను కొనసాగించినవి.

ఒక పసిబిడ్డ విషయమును చూతము. పుట్టినపుడు అతడు కదలలేకుండును. క్రమక్రమముగా అతడు కూర్చుండుట, నిలచుట, నడచుట, పరుగెత్తుట ప్రారంభించును. అనగా అతనిలో నిద్రాణస్థితియందున్న ఈ శక్తులే అతను యుక్త వయస్కుడైన తరువాత క్రమముగా ప్రకటితములై మానవుని సంపూర్ణ క్రియాశీలత చివరకు వచ్చినది. ఆ బిడ్డ జన్మ సమయమున అణచి పెట్టబడిన వస్తువు ఇపుడు పెరిగి పరిపక్వమై వేరొక రూపము దాల్చినది. ఆ పసివాని జన్మమునకు కారణమైన బిందువు సూక్ష్మముగా నున్ననూ, అతని సర్వతోముఖాభివృద్ధికి కావలసిన మూలపదార్థములన్నియు దానియందే ఇమిడియుండినవి. తల్లి అలవాట్లు, తండ్రి ఊహలు, విద్య, పరిసర ప్రభావములు తెరల రూపమున దానిని చుట్టియుండి స్థిరపడినవి. ఆ ప్రభావములు తమ పని చేయసాగినవి. ఆప్రభావములన్నియు స్వయముగా తమ తమ క్రియలనారంభించి పై పరిణామము నేర్పడెను. ఈ ప్రభావము లన్నియు భౌతిక స్పర్శ కలిగియున్నవి. అతడీ విధముగ స్థాల్యమును చెందులోపల జరిగిన పలువిధములగు మార్పుల సంఖ్య అధికమగుటచే తనలో సంభవించిన మార్పులను అతడేవిధముగా పొందినది అతనికి తెలియదు. ఇపుడాతని స్థాల్యము, దానినుండి వెలువడుటకై అతడు చేసెడి ప్రయత్నములను సైతము ప్రతిఘటించునంత స్థిరపడినది. తరువాత అవి వేరొక మలుపు తిరిగినవి. అతడు తన చుట్టునుగల ప్రపంచముతో సంబంధము ఏర్పరచుకొనెను. ఇతరులతో

సంబంధముచే ప్రభావితుడయ్యెను. పరిసరములుగూడ అతనిని ప్రభావితుని జేసెను. కోర్కెలాతని నాకర్షించినవి. ఇట్లతని ఉనికి సర్వమును మారి మారురూపము దాల్చెను. తదనుగుణముగ పదార్థ సేకరణము నతడారంభించెను. వానికి మరియు మెఱుగు పెట్టబడినది. మొదట అతని స్థితి ఏమి? అతడెట్లు మారెను. అతని జన్మమునకు మూలమగు సూక్ష్మబిందువు తన స్వరూపము ఏమియు కనబడనంతగా అణచివేయబడెనా? ఇంతియేగాదు. అతని భావనాశక్తి ప్రభావముచే అతనిలో ప్రవేశించిన స్వభావములు బలవత్తరములయ్యెను. వాని ప్రవృత్తి మిగుల బలవత్తరమై ప్రకృతి శక్తులనుండి అవి ఎక్కువ శక్తిని గ్రహింపసాగెను. కొన్నినీటిబిందువులచే నేర్పడిన చిన్నకాలువ పర్వత శిఖరమునుండి క్రిందికి దొరలుచు చిన్నవాగుగా మారి, కరిగిన మంచు మరియు చిన్నచిన్న వాగులు కలియుటచే ఎట్లు మహానదిగా పరిణమించునో అట్లే పసిబిడ్డయు ప్రారంభదశలో తనలో నిగూఢముగనున్న శక్తులు అభివృద్ధియై పరిపక్వము నొందుటచే అదేవిధముగ పరిణామము చెందును. ఆ బిడ్డ తన సంపూర్ణ రూపమును పొందుటకు కారణ భూతములైన కర్మల ఫలితమే ఆ నీటిలో కనిపించు చిన్ని అలలకు మూలము. ఇవియే కడపటి సంతోషములనబడును. కాని వానినే ఆనందమని అపార్థము చేసికొందురు. ఇట్టి దశ మానవ జీవితములో అతడు సంపూర్ణముగ మాలిన్యములచే కప్పబడియు వికసించిన యౌవన దశలోకల్గును. తానొనర్చిన కర్మల ఫలితముగా మానవుడీ రూపముతో వచ్చినపుడు అతనిస్థితి మహాసముద్ర స్థితివలెనుండెను.

లక్ష్యముగూడ మహోన్నతమైనదికాదు. సందర్భములలో ఆరాధకులు భౌతికరూపములు దాల్చియున్న దేవుళ్ళను గూర్చిన భావముతోడనే సదా సన్నిహిత సంబంధము కలిగి యుందురు. ఆ దేవుళ్ళ స్థూల శరీరములు, కార్యకలాపముల మీదనే వారి దృష్టి. ఈ స్థూల దృష్టివలని ఫలితము సాధనలో వీరు సర్వదా గ్రహించుచుబోయెడి అంతరంగిక స్థూలత్వముయును, జడత్వమేగాని యితరముగాదు. స్థూలదృష్టి సాధకుని బంధన పరిమితులలోనుంచి గమ్యస్థానము చేరుటకాని, ముక్తిని పొందుటకాని వీలు పడనీయదు. ఏళ్ళ

తరబడి సాధన చేసినప్పటికిని వారు అధమస్థితి యందుండుటకు ఇదియే కారణము. జీవనాధారమైన ప్రాణవాయువు సైతము లేని బురదగుంటలో వారు వెదుకుచున్నారనవలసి యున్నది. అట్టి దానినే వారు స్థిర నివాసముగా చేసికొని యున్నారు. ముత్యములు తయారు చేయుటకు తగినంత వెలుతురు కావలెను.

దివ్య స్థితియొక్క చైతన్యమే జీవితము. ఆ చైతన్యస్థితిలోని మన భాగమును తీసుకొని వచ్చినపుడు, భౌతిక జీవితము మొదలైనది. ఆదిలో యిది ఆ దైవత్వముతో చాలవరకు సంబంధము కలిగి యుండెను. జీవితములో ఎదుగుతున్న కొలది, చర్యలు కొనసాగుతూ, వాటి స్వభావములను బట్టి మనపై వాటి ప్రభావమును చూపెను. ఇప్పుడు మనము సమత్వమును అసమత్వస్థితికి చేరినాము. చర్య జీవితముతో సంబంధము కలిగి యుండుటవలన అది చాలా శక్తివంతమైనది. అందువలన దాని దుర్వినియోగము తప్పుడు ఫలితములను కలుగజేసి, ప్రతి కేంద్రము దాని సహజత్వమునుకోల్పోయి వివిధ గుణములను గ్రహించుట నారంభించి, దాని ఫలితముగా శరీరము మానవ కర్మాగారముగా మారిపోయి, మనమింతవరకు సేకరించుకొనినది బయటపడుట ప్రారంభించెను. ఈ పద్ధతి అనేక సంవత్సరములు కొనసాగెను. జీవిత కాలము అంతమైనప్పుడు మనము చేసుకున్న సంస్కారముల ఫలితము వలన యింకొక రూపమును పొందెదము. ఈ విధముగా చివరకు మనమే చర్యలుగా మారువరకు ప్రతి జన్మలోను వీటిని కూడబెట్టుకొనుచున్నాము. మన నాడులలోని ప్రతి కేంద్రము ఒక ధృవముగా మారి, వాతావరణములను, మార్పులను కలుగజేయుచున్నది. మన చేతలను బట్టి ధృవములు తయారగును. వీటిని తిరిగి చేయుటవలన కేంద్రము చాల దృఢమగును. దీని ఫలితముగా ఒక్కొక్క శక్తికి సంబంధించిన వివిధ కేంద్రముల నుండి వచ్చు ఆదేశములతో చుట్టుముట్టబడి మనము కలవరపడెదము. ఇప్పుడు మన జీవితము ఆధ్యాత్మికతనుండి స్థూలత్వమునకు మారినది. ఇది కొనసాగుతూ మనము అధమస్థితికి దిగజారితిమి. పరిస్థితుల ప్రభావమువలన గాని లేదా ధర్మ నిష్టాపరులైన వ్యక్తుల సాంగత్యమువలన గాని,

యేదోవిధముగా మనకు ఆధ్యాత్మిక వింజామరము వీచినపుడు, దానిని మన ప్రస్తుత స్థితితో పోల్చినచో మనకు ప్రస్తుతమున్న దానికన్న మిన్నయైన స్థితి కలదని తెలుసుకొనెదము.

పరిసరాలపై మనకుగల ఎడతెగని వ్యామోహం మనలో భారాన్ని స్థౌల్యమును కలిగిస్తుంది. సూక్ష్మత్వం పూర్తిగా పోతుంది. మనకు కనిపించిన ప్రతీది అదేవిధంగా గ్రహించబడుతుంది. ఇది మన గ్రహణ శక్తికి అడ్డు తెరగా ఉండడమే కాక, హృదయంపై, మెదడుపై కూడ దుష్ప్రభావాన్ని కలుగజేస్తుంది. ఇదే మానసిక వైఖరి మహా పండితులు, జ్ఞానుల రచనలన్నిటిలోను ప్రకటిత మయింది. విషయాలను క్షుణ్ణంగా అర్థం చేసికోవాలంటే, దానికి అవసరమైన మనఃస్థితిని అనుభవపూర్వకంగా సిద్ధించుకోవాలి. ఆతర్వాతనే బయటకు వచ్చి వాటిని యితరులకు వివరించడం సాధ్యమవుతుంది.

GUIDANCE మార్గదర్శకత్వం

నీవు నిశ్చయంగ అటువంటి వ్యక్తి అయిన నా సమర్థ గురువర్యుల మార్గదర్శకత్వంలో ఉన్నావు. నిశితంగా పరిశీలించినట్లయితే, ఆయన తేజస్సు ప్రపంచమంతటా వ్యాపిస్తున్నట్లు కనుగొనవచ్చు. ఎవరైన దానిని గురించి లోతుగా ఆలోచించినట్లయితే, అది మూలమూలలా నిండి ఉన్నట్లు చూస్తాడు. అయినప్పటికి నేను నీకు ఆధ్యాత్మికత అనెడి మత్తు పానీయాన్ని యిస్తూ అదే సమయంలో దానిని మరింత ఎక్కువగా గ్రహించడానికి నీ సామర్థ్యాన్ని పెంపొందిస్తాను. ఇంతకన్న నీకు నానుండి మరేమి కావాలి?

GUIDE మార్గదర్శకుడు (గురువు)

ఒక సాధకుడిలో అంతర్గత దైవిక శక్తిని నింపి, ఎటువంటి స్వార్థం లేకుండా దైవిక జ్ఞానాన్ని అందించగలవాడు. అటువంటి గురువు లభించడం, జీవితంలోని సమస్యలు నిస్సందేహంగా పరిష్కరించబడతాయనడానికి ఖచ్చితమైన సూచన. ఒక గురువు మార్గదర్శకత్వంలో సాధన ద్వారా మీ విధిని మీరే నిర్మించుకోండి. ఆయన లభించినప్పుడు, మిమ్మల్ని మీరు పూర్తిగా ఆయనకు అప్పగించుకోండి. ఆయన సాంగత్యం మీకు చాలా విషయాలను వెల్లడిస్తుంది,

మరియు అది ఆయన్ను కనుగొనడానికి ఒక పద్ధతిగా కూడా ఉపయోగపడవచ్చు. మీలో మీరు వెతకండి, మీలోనే మీరు కనుగొంటారు. గురువు అక్కడే ఉన్నాడు. కానీ ఎప్పుడు? మీరు లేనప్పుడు మాత్రమే.

ఒక నిజమైన గురువు కీర్తి లేదా గౌరవం కోసం ఎప్పుడూ ఆరాటపడడు, మరియు కొన్నిసార్లు బాహ్యంగా తమ హోదాకు తక్కువైన పనులను అవలంబించి, తరచుగా సాధారణ అగౌరవాన్ని ఎదుర్కొన్న సాధువుల ఉదాహరణలు ఉన్నాయి. కబీర్ గురించి చెప్పబడిన అటువంటి ఒక సంఘటన ఉంది, అది తన తప్పుడు అనుచరుల సాంగత్యం నుండి విముక్తి పొందడానికి అతనికి సహాయపడింది.

అన్ని సందర్భాలలోనూ మనకు ఒక సమర్థుడైన గురువు సహాయం అవసరం. ఆధ్యాత్మికతలో, మనం ముందుకు సాగుతూ ఉన్నత దశలను పొందుతున్న కొద్దీ, గురువు లేదా మాస్టర్ యొక్క అవసరం మరింత పెరుగుతుంది. కేవలం పుస్తకాల ద్వారా ఆధ్యాత్మికతలో ఆచరణాత్మక విధానం అసాధ్యం. పుస్తకాల ద్వారా పొందిన జ్ఞానంపై ఆధారపడిన యోగ సాధనలు మరియు అభ్యాసాలు చాలా వరకు తప్పుదోవ పట్టిస్తాయి మరియు మన ఆధ్యాత్మిక పురోగతికి హానికరం కూడా. కేవలం ఒక సమర్థుడైన గురువు యొక్క సహాయ సహకారాలు మాత్రమే మనల్ని మన గమ్యస్థానానికి చేర్చగలవు. వాస్తవ సాక్షాత్కారం కేవలం ఆచరణ రంగంలో శిక్షణ తర్వాతే వస్తుంది, మరియు దానికి జ్ఞానం లేదా పాండిత్యం పెద్దగా సహాయపడదు.

మనం ఎంచుకునే గురువు అత్యున్నత స్థాయికి చెందినవాడై ఉండటం మరియు తన ఆధీనంలో ఉన్న అసాధారణ శక్తి సహాయంతో సంక్లిష్టతలను ఒక్క చూపులోనే ఛేదించగల సామర్థ్యం కలవాడై ఉండటం కూడా అవసరం. అతను స్వయంగా పరిపూర్ణతను లేదా ఆత్మ యొక్క సంపూర్ణ నిర్మూలనను సాధించినవాడు మాత్రమే కాగలడు. మనం అటువంటి గొప్ప శక్తితో ప్రేమ మరియు ఆకర్షణ భావాలతో మనల్ని మనం అనుసంధానించుకోవాలి. ఆయన గురించి మనం మన మనస్సులో ఎలాంటి భావన కలిగి ఉన్నామనేది పెద్దగా పట్టింపు లేదు. ఒక

వ్యక్తిని మన ఆధ్యాత్మిక గురువుగా నిర్ణయించేటప్పుడు, మనం అతని పాండిత్యాన్ని లేదా అద్భుతాలను కాకుండా, సాక్షాత్కార రంగంలో అతని ఆచరణాత్మక విజయాలను పరిగణనలోకి తీసుకోవాలి అనేది స్పష్టం.

GURU గురువు

నిర్ధారణ చేయబడిన లక్ష్యము, దానిని సాధించుటకు తగు మార్గము దృష్టియందుంచుకొన్న పిమ్మట మనము మార్గదర్శకుడుగా గైకొనదగు వానిని అన్వేషింపవలెను. అతడు మనలను యోగ మార్గమున జయప్రదముగా కొనిపోగలవాడు కావలెను. అన్ని విషయములందును (ప్రాపంచిక విషయములతో సహా) సమర్థుడగు మార్గదర్శకుని సహాయము ఆవశ్యకమగుచున్నది. ప్రాపంచిక విషయములందు కొంత జ్ఞానమును సంపాదించిన తర్వాత స్వప్రయత్నముతో ముందుకుపోవుట సాధ్యపడవచ్చును. కాని, అపుడు కూడ పూర్వకాల బోధకుల అనుభవసారమందించు వారి పుస్తకములు, రచనలపై మనము ఆధారపడవలసినదే.

అందుచేతనే ఆధ్యాత్మిక అన్వేషణమున నిమగ్నులయిన వారికి గురుని సహాయము అతి ముఖ్యము, తప్పనిసరికూడ. అయినను మహనీయులు కొందరు నేరుగా దేవుని శరణార్థులై స్వప్రయత్నముతో పరిపూర్ణత సాధించిన సందర్భములు కొన్ని ఉన్నవి. కాని అట్టి దృష్టాంతములు అరుదు. అది చాల కష్టమైన మార్గము. అసాధారణ మేధాసంపన్నులు మాత్రమే దానిని అనుసరింపగలరు. దేవునకు, మానవునకు అనుసంధాన కర్త గురువే. అతడొక్కడే మనలను భగవంతుని వద్దకు సులభముగా చేర్చగలడు. మన మార్గమున చిక్కులను తొలగించగల ఏకైక శక్తి అతడే.

ఆలోచించవలసిన తరువాత అంశం సరైన మార్గదర్శకుడిని లేక గురువును ఎన్నుకోవడం. ఆధ్యాత్మిక జీవితంలో గురువు పని అత్యంత ప్రముఖమైనది; అది వెలకట్టటానికి వీలులేని అంశం. కనుక మార్గదర్శకునిగ యోగ్యుడైన వ్యక్తిని ఎన్నుకోవడంలో తగిన జాగ్రత్త తీసుకోవడం నిశ్చయంగా అవసరం. ఈ విషయంలో అత్యంత చిన్న పొరపాటు కూడ ఎంతో

విపత్కరం అవుతుంది. వాస్తవానికి దైవం మాత్రమే నిజమైన మార్గదర్శి, గురువు. మనందరం అయన నుండే వెలుగును పొందుతున్నాము. కాని తన హృదయాన్ని అంత మేరకు పరిశుద్ధం చేసికున్నవాడు మాత్రమే అక్కడనుండి అది వస్తున్నట్లు గ్రహించగలడు. ప్రాపంచిక చిక్కులలో గాఢంగ చిక్కుకొని ఉన్న సామాన్య మానవుడు దానిని గ్రహించలేడు. అందువలన ఆ విషయంలో తనకు సహాయం చేయడానికి తన సహజీవులలో ఉన్నత ప్రతిభ గల వ్యక్తి అవసరం అతనికి ఉంటుంది. మనం అతనిని మార్గదర్శి, గురువు, ప్రభువు, లేక మన యిష్టం వచ్చిన ఏ పేరుతోనైనా పిలువవచ్చు. కాని అతడు సేవ, త్యాగ భావాలతో పనిచేస్తూ పోషించే సహాయకుడు మాత్రమే. ఆయన పాత్ర అత్యంత ప్రముఖమైనది. ఎందువలనంటే, నిజమైన అన్వేషకుణ్ణి పైకి తీసుకువచ్చి అతడిలో స్థూలత్వపు ఆవరణల అడుగున పడి ఉన్న ఆ వెలుగుతో అతడిని జీవించేటట్లు చేసేది ఆయనే. ఆ విధంగా మేల్కొలుపబడిన వెలుగు బాహ్య ఆవరణలపై తన ప్రతిబింబాన్ని ప్రసరింపజేసి వాటినుండి స్థాల్యాన్ని, మాలిన్యాలను తొలగిస్తుంది. క్రమ క్రమంగ అది వృద్ధి చెంది లోతుగా ఉన్న ఆవరణలపై గూడ పనిచేస్తుంది. స్వప్రయత్నాల వలన కూడ వెలుగును మేల్కొలుపవచ్చు. కాని దానికి అనేక సంవత్సరాల పర్యంతం విడువని పరిశ్రమ కావలసి ఉంది. ఈ కారణంగా యోగ్యుడైన గురువుతో సాంగత్యం అభ్యాసికి అపారమైన విలువ గలిగినట్టిది. ఎందువలనంటే, గురువు కూడ కర్తవ్యబద్ధుడై మార్గమందలి అవరోధాలను, ఆటంకాలను తొలగించడం జరుగుతూనే ఉంటుంది.

శిష్యుడు గురువులో పూర్తిగా లయమైనప్పుడు గురువు అతడిని యింకా ముందుకు తీసికొని వెళ్ళడానికి ఆతృతతో వుంటాడు. అది కూడ ముఖ్యంగా శిష్యుడు తనంత తానుగా ముందుకు వెళ్ళలేకున్నప్పుడు. బహుశా ప్రతివారి హృదయంలో ఉత్పన్నమయ్యే ప్రశ్న ఒకటుంది. దానికి నేను సమాధానం యిస్తాను. 'అది గురువు 'బకా' (Baqua) ప్రదేశంలో పయనించే వాడైనప్పుడు, శిష్యుడు ఉన్నతమైన ప్రదేశాన్ని అవసరమైనప్పుడు చేరుకోవడం ఏ విధంగ సాధ్యమవుతుంది?" గురువు కనుక ముక్తిని పొందిన వాడే అయితే, శిష్యుడు తప్పక ఆతని సహాయాన్నిపొందుతాడు. అందుకు తన పిలుపు గురువుకు చేరునట్టి స్థితిని అతడు

పెంచుకొని వుండాలి. గురువుచే దీక్షోపదేశాన్ని పొందినవారి పిలుపే ఆయనను త్వరగా చేరుతుంది. ఇదికాక శిష్యుడి అవసరాలను తీర్చే ప్రతినిధులు, శిక్షకులు కూడ వున్నారు.

Guru Adept గురువు - ప్రవీణుడు.

రాజయోగ శాస్త్రములో నిపుణుని వెదకికొనుమని నా హృదయపూర్వకముగా పాఠకులకు సలహా యిచ్చుచున్నాను. అట్టి గురువును కనుగొనుట చాలా కష్టము. కానీ అట్టివారు ప్రపంచములో కలరని చెప్పుటలో సందేహము లేదు. వారిని కనుగొనుట సులభ పద్ధతిని చెప్పుదును. సన్యాసిగాని, గృహస్తుకాని కానిండు, ఆయన ప్రక్కన కూర్చొన్నప్పుడు, ఆత్మ స్వభావమైన ప్రశాంతత ప్రాముఖ్యమును వహించి, ఆ సమయములో నీవు నిశ్చింతగ నుందువు. అతనితో నున్నంతకాలము సత్ సంబంధము కలిగియుందువు. ఫలితము దానియంతటన జరుగును. అనగా అతడు తనకై తానేమియూ కృషి చేయకపోయినను ఫలితము సంభవించును. కాబట్టి అట్టి వ్యక్తిని మీరు నిజముగా వెదకదలచుకొన్నట్లయిన, మీరు చేయవలసినదల్లా, మీ హృదయముపైపు చూసి మీ మనఃస్థితిని మీరు పరిశీలించుకొనుడు. మిగిలిన చోట్లకంటే మనస్సు ప్రశాంతత వహించును. అంతవరకు మీ మనస్సును వేధించు పెక్కు భావములు అతనితోనున్నంత కాలము మిమ్ము విడిచిపెట్టును. కాని ఒక్క విషయము మాత్రము గుర్తుంచుకొనవలయును. మనస్సును ఏవిధముగను శ్రమపెట్టరాదు. దానికెట్టి భారమును కలుగరాదు

Conscientious Guru చిత్తశుద్ధి గల గురువు

తాను గురువునెంచుకొనుటలో పొరపడినానని గాని, గురువు యొక్క శక్తి సామర్థ్యములను సరిగా గమనించలేదని గాని కనుగొన్నచో అట్టి గురువునుండి ఎప్పుడైనను తెగదెంపులు చేసికొనుట ప్రతిమానవుని జన్మహక్కు అని నేను గట్టిగా నమ్మెదను. ఏ దశ యందైనను అతడు తానింతవరకు సాధించిన దానికంటె పై దశకు కొనిపోవు శక్తి తన గురువునకు లేదని కనుగొన్నచో స్వేచ్ఛగా మరియొక గురువును అన్వేషించుకొనవచ్చును. అట్టి పరిస్థితులలో అంతర్వివేకముగల గురువు తానే శిష్యుని పురోభివృద్ధి కుంటుపడకుండ

తనకంటే ఉన్నతుడును, యోగ్యుడును అగు వేరొకరిని వెదకికొన నిర్దేశింపవలెను. ఇదియే నిజమైనట్టియు, స్వార్థరహితుడైనట్టియు గురువు యొక్క పవిత్ర ధర్మము. శిష్యుడు విడిపోవుటకు అనుమతి కోరి, గురువు స్వార్థబుద్ధితో తిరస్కరించిన పక్షమున శిష్యుడు అతనినుండి తక్షణమే తెగదెంపులు చేసికొని, స్వేచ్ఛగా మరియొకనిని చేరవచ్చును. ఏ నైతిక ధర్మము గాని, మత ధర్మముగాని అతనిని ఎన్నడునూ నిరోధించదు.

Guru - Fraud మోసము పూరిత గురువు

ఏ పరిస్థితులలోగాని గురువుతోడి పవిత్ర బంధమును శిష్యుడు త్రెంచుకోరాదనుట ప్రజాబాహుళ్యము నమ్ముచున్న సూత్రము. ఇది కూడ ఈ మిధ్యా గురువులు తమ స్థానమును సురక్షితము కావించుకొనుటకు అనుసరించు కుయుక్తియే. ఇది పచ్చిమోసమే గాని వేరు గాదు.

Guru - Free thinker గురువు - స్వేచ్ఛా ఆలోచనాపరుడు

నేను ఎల్లప్పుడు స్వేచ్ఛగా ఆలోచించేటటు వంటి వాడిని అందువలన నా భావాలను స్పష్టంగాను, స్వేచ్ఛను వ్యక్తపరచడంలో నాకెటువంటి యిబ్బంది ఉన్నట్లు అనిపించదు.

అభ్యాసీలకు నేను ప్రవేశాన్ని యీయదలుచుకున్న అవధికి యింకా పైగా వారిని ఎవరైనా తీసుకొని వెళ్లగలిగినట్లైతే, అందుకు వారిని ఆహ్వానించడానికి నేను సదా సిద్ధంగా ఉన్నాను. దివ్యపథంలో ఒకరిని గురువుగా స్వీకరించిన తరువాత ఏ దశలోనైనా సరే అంతిమ లక్ష్యము వరకు నీకు సహాయం చేయడానికి ఆయన అసమర్థుడని తెలుసుకున్నట్లయితే నీ కాలాన్ని, శక్తిని వృధా చేయడానికి, శాశ్వతంగ నీకు ఆ అంతిమ స్థితి లేకుండ చేయడానికి తప్ప నీకు ఆయన ఏవిధంగ ప్రయోజనకారో నీకు నీవే నిర్ణయించుకోవాలి. నీ పిల్లవానికి ఒకానొక పాఠ్య విషయంలో శిక్షణను యివ్వడానికి ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తావు; కాని తరువాత ఆయన అనుకున్న ప్రయోజనాన్ని నెరవేర్చడానికి ఆ పాఠ్య విషయంలో అంత సమర్థుడు కాడని తెలుసుకుంటావు. అప్పుడు అతడి స్థానంలో పనికి మరింత యోగ్యుడిని నియమించడం తప్ప యింకేమి చేస్తావు? ఈ విషయంలో కూడ అదే విధానాన్ని అనుసరించాలి.

Guru - Capable Guideగురువు - సమర్థుడైన మార్గదర్శి

యీ సందర్భంగ, తన స్వీయ ఆవరణలు ఛేదించుకొని దానితోపాటు ఆధ్యాత్మిక పథంలో యితరులకు సహాయము సహకారము యిచ్చుటకు ప్రాణాహుతి శక్తిని కలవాడు మాత్రమే సమర్థుడైన మార్గదర్శి కాగలడని నీవు గుర్తుంచుకోవలెను.

Guru – Guide గురువు - మార్గదర్శి

తన శక్తితో మనలను ఉన్నతంగా ఎదుగుదలను తెచ్చునటువంటి మార్గదర్శిని కనుగొనడం మనకు ఖచ్చితంగా అవసరం.

భారత దేశంలో ఇంచుమించు అన్ని కాలాల్లోను, అత్యున్నత స్థాయికి చెందిన మహర్షులుండి, వారి బోధన, ప్రచారాల ద్వారా ప్రజలు ఉన్న చేతనస్థాయిలను పొందుటకు తగిన మార్గదర్శకత్వ మిచ్చినారు. అయితే వీరందరిలోను, తనలోని అంతర్గత శక్తులతోనే మనలను ప్రేరేపింపచేయగల మహాత్ముడే మన ఆధ్యాత్మిక సాధనలో సరియైన మార్గదర్శి కాగలడు. మనలోని చిక్కులను గమనించి, మన నిజమైన అవసరాలను అవగాహన చేసుకొని, ఈ మార్గములో మనలను నడిపించి, చివరకు అత్యున్నత స్థితికి చేర్చగల వారు మాత్రమే మన మార్గదర్శి. ప్రాణాహుతి లేక యోగ ప్రసార ప్రక్రియ మన మనస్సులోని అంతరంగ స్వభావాలను క్రమపరచి మనలో క్రమంగా పరివర్తన కలిగించడానికి, మనలో తక్షణ మార్పును తేగల ఒకేయొక ఫలవంతమైన ప్రక్రియ ఇదియే. మన మనస్సుకు శాశ్వతముగా అల్లకల్లోల, క్రమరాహిత్యస్థితిలో ఉంచేందుకు సమస్త విశ్వం విషపూరిత వాతావరణ ప్రభావంలో మునిగియున్న ప్రస్తుత పరిస్థితుల్లో, అన్ని ఇంద్రియాలు అదుపు తప్పి వ్యక్తిగత మనస్సు అనుక్షణం రెక్కలు కట్టుకొని ఎగిరే స్థితిలోనున్న ఈ తరుణంలో, తమ అత్యున్నత దివ్యశక్తులతో దివ్యశక్తులతో మనలను ఆదుకొని ముందుకు నడిపింపగల అట్టి మహనీయుని అవసరము మనకు ఎంతో ఉన్నది. పైన పేర్కొన్న పూజ్య గురుదేవుల రూపంలో మనకు వారి సహాయమే లభించింది.

నిజమైన గురువు ఎన్నడు కీర్తి ప్రతిష్ఠలను ఆశించడు. తమ అంతస్థుకు అప్రతిష్ఠను కలిగించే విషయాలను కొన్ని సందర్భాలలో బాహ్యంగా అనుసరించి తరచు అందరిలోను

అగౌరవాన్ని కోరితెచ్చుకున్న ఋషుల దృష్టాంతాలు వున్నాయి. కబీరును గురించి అట్టి సంఘటన ఒకటి వుంది. అది తన కపట అనుచరుల సాంగత్యంనుండి బయటపడ్డానికి ఆయనకు ఉపయోగించింది.

Guru – Brahma గురువు - బ్రహ్మ

గురువుయొక్క, దైవంయొక్క పరస్పర స్థానాల విషయంలో గురువుయొక్క సహాయము, మార్గదర్శకత్వముద్వారా ఈశ్వరప్రాప్తిని పొందదలచి నప్పుడు మాత్రమే యీ ప్రశ్న ఉద్భవిస్తుందని నేను చెబుతాను అటువంటప్పుడు వారిరువురు అనగా దైవము, గురువు కూడ అతడి దృష్టిలో ఉన్నారనడం స్పష్టమే. ఆ సందర్భంలో మూడవ వ్యక్తిని కూడ (అనగా భక్తుని యొక్క వ్యక్తిత్వం) ఏవిధంగాను నిర్లక్ష్యం చేయరాదు. ఈ ప్రకారం అది బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులవలె ఒక మూర్తిత్రయము అవుతుంది. అతడు ఆవిధంగా మూర్తిత్రయంలోనే స్థిరపడి ఉంటాడు. వేరేవిధంగా అది అనేకత్వంగ భావించబడుతుంది. కాని ఆధ్యాత్మికతకు సంబంధించినంతవరకు, మన అసలు ఉద్దేశం వివిధత్వమునుండి ఏకత్వానికి, ఆపైన దానికతీతంగ ఉన్న "అది" ఏమై ఉంటుందో దానివద్దకు పయనించడం. కాని ఆ విధంగా మనం అనుసరించే మార్గం మనం దేనిని అపేక్షిస్తున్నామో దాని వ్యతిరేకమైన దానికి తీసికొని పోతుంది. ఈ పరిస్థితులలో ఏమి చేయవలెనో ఎవరికి వారే నిర్ణయించుకోవాలి. నామట్టుకు నేను నా పద్ధతిలోనే ఆ సమస్యను ఒక సహజీవిపై ప్రేమోన్మాదాన్ని అవలంబించడం ద్వారా పరిష్కరించాను. ఇంకొకరికి కూడ యిదే పరిష్కారం కావచ్చు. కాని అది నా గురువర్యుల వంటి అమోఘ, మానవాతీత, దివ్య గురువు నిజంగా లభించినప్పుడు మాత్రమే జరుగుతుంది. అభ్యాసి గురువును దైవాన్ని ప్రేమించేటంతగా ప్రేమించాలని అంటారు. నాదృష్టిలో దానిని ఆచరించడం అసాధ్యం. ఎందువలనంటే, ప్రేమకు సమానాంతర ప్రేమ వస్తువులు ఎన్నటికి ఉండవు. మానవ హృదయం ప్రతి ఒక్కరు వచ్చి ఉండే ధర్మశాల కాదు. అనేకత్వము మాట

అటుంచి, ప్రేమ ఇద్దరిపై విధేయతను అనుమతించదు. ప్రియుడు, ప్రేయసి అనే ద్వంద్వానికి కూడ అక్కడ తావు లేదు

జబ మై థా తబ తూ నహీ అబ తూ హై నాహిం !!

ప్రేమ్ గాలీ అతి శంకరీ గామేం దో న శమాహిం !!

"నేనున్నప్పుడు నీవు లేవు; ఇప్పుడు నీవున్నావు, నేను లేను.

ప్రేమపథం మిక్కిలి యిరుకైనది అది యిద్దరిని

యిముడ్చుకోలేదు (నేను, నీవు).'

ప్రేమ పథం అటువంటిది. ఇది గురువు, దైవానికి గల పరస్పర స్థానాన్ని గురించిన ప్రశ్నకు సమాధానం కూడ. వీరిద్దరిలో ఏ ఒక్కరినైన విస్మరించాలని దానర్థం. ఇందుకు స్వామి వివేకానంద "నీ గురువే బ్రహ్మమని తెలుసుకో" అని చెప్పి మనకు జ్ఞాపకం చేస్తున్నారు. అదే ఏకైక పరిష్కారం. కాని సంపాదన కొరకై బోధనలు, ఉపదేశాలు చేస్తూ కీర్తి ప్రతిష్టలను, సంపదలను వెంటాడే వృత్తి గురువులకు యిది అన్వయించదు.

ఆధ్యాత్మిక జీవితంలో నా అనుభవం దాదాపు పరిపక్వమైనటువంటిది. దీనివలన ప్రపంచంలోని అనేక విషయాలను రుచి చూసి అనుభవించలేకపోతున్న కారణంగ మీదృష్టిలో నేను దురదృష్టవంతుడిని కావచ్చు. నా గురువర్యుల పాదాలపైపడి ఉండి నేను పూర్తిగా మూగవాడినయ్యాను. కాని అప్పటినుండే నా బాధలన్ని నిశ్చయంగ పోయాయి. నా ప్రాపంచిక జీవితం పూర్తిగా మారిపోయింది. నా చుట్టూ అంతటా ఆనంద మహాసాగరాన్ని చూడడం ప్రారంభించాను. అది గురువర్యుల కృపానుగ్రహం వలన ఆయనలో నాకున్న పరిపూర్ణ విశ్వాసం వలన జరిగింది. హృదయంనుండి నాలోకి ప్రవహిస్తున్న ఆ దివ్యధారా ప్రవాహము యొక్క ప్రభావం వలన నేను నాలోనే కోల్పోయినట్లు అనిపించింది (I felt lost within myself). ఇదంతా నన్ను ఆయనకు మరింత దగ్గరగా తీసుకువచ్చింది. ఆయనే నా సర్వస్వం.

అసలు నా ఆలోచనలో భగవంతుడు ఏవిధంగానైనా ఉన్నాడా అని నువ్వు ప్రశ్నించవచ్చు. ఆయనకు నాకు మధ్యన ఉన్న సంబంధం అటువంటిదని మాత్రమేనని నేను దీనికి సమాధానం చెబుతాను. నిజమైన ప్రతి అభ్యాసికి ఆ విధంగ ఉండడం అవసరం. శాస్త్రాలు కూడ అటువంటి అభిప్రాయాన్నే, అంటే "నీ గురువునే బ్రహ్మముగా తెలుసుకోవాలి" అని చెబుతున్నాయి. వివేకానంద స్వామి కూడ యీ విధంగా అన్నారు. "దైవము ఆయన తన పరిపూర్ణత్వ స్థితిలో ఏవిధంగా ఉన్నారో ఆ విధంగ ఆయనను గురించి మాట్లాడునప్పుడు మనం ఘోరంగ విఫలమవుతాం. ఎందువలనంటే, మన ప్రస్తుత స్వభావ కారణంగా మనం పరిమితులమై, బంధములలో ఉంటూ దైవాన్ని మానవునిగా భావిస్తాము. "

మానవుణ్ణి (మానవుడు అనగా మానవ భౌతిక రూపంలో ఉన్న గురువు) దైవంగా భావించడమనేది అపచారమని అనడం కుర్రతనపు అభిప్రాయం. నిజానికి మనం ద్వైతంనుండి ప్రారంభించి అప్రయత్నంగానే అద్వైతాన్ని చేరుతాము. దానిలో మనం లయం పొందినప్పుడు, సత్త్వం ఉదయిస్తుంది. ఏమైనప్పటికి యిది నా అనుభవం.

Gurudom గురుస్థానం

దీనివలన ఏ విధంగాను నేను సాంప్రదాయ సిద్ధమైన గురుపరంపరా విధానాన్ని ప్రతిపాదించదలచలేదు. నా దృష్టికది మానసిక ద్యాస్యం తప్ప మరోటి లేదు

(నా దృష్టిలో గురుత్వం మానసిక బానిసత్వం తప్ప మరేమీ కాదనే నా భావన.)

ఆధ్యాత్మిక తృష్ణను తృప్తిపరచుకొనుటకు గురువొకరుండుట తప్పదని దైవభక్తిపరుడగు ప్రతి హిందువుడును నమ్మినప్పటికిని దురదృష్టవశమున నేడు సరియైన మార్గదర్శకుని ఎంచుకొనుటలో కడు అశ్రద్ధ కనబడుచున్నది. ఇందుకొరకు సామాన్యముగా అర్హత, సమర్థతలను లక్ష్యపెట్టక ప్రజలెవరినో ఒకరిని ఎంచుకొనుచున్నారు. అజ్ఞాన ప్రజానీకమును ఆకర్షించుటకై గురువులని చెల్లుబడియగుచున్న కొందరు ప్రదర్శించు అద్భుతశక్తి ప్రదర్శనలచేతనో, చమత్కార వాక్కుల చేతనో ప్రేరేపితులై వారిట్లొనర్చుచున్నారు. శిష్యులకై

వేటాడువారికి కొరతలేదు. చెట్టుననున్న ఆకులవలె వారసంఖ్యాకులు. వారిలో పెక్కుమందికి గురుత్వమనునది కడు లాభదాయకమగు వృత్తి.

Guru – Pashu గురు - పశువు

కేవలము భౌతికరూపమే గురువనెడు భావమును కలిగియుండు వారు మాత్రము అత్యంత స్థూలములైన బంధనము లందును, సంకటములందును తమ్ముతాము యిరికించుకొను చున్నారు. అట్టివారికి 'గురుపశువు' అని కబీరుదాసు చక్కని పేరిడిరి.

Guru – Ingenuity గురువు - చాతుర్యం

స్వార్థలాభాపేక్షతో దొంగ దీక్షలనొసగు వృత్తి గురువులకు మాత్రమిది నిరంతర ఆందోళనకారియే. అందువలన శిష్యుని శాశ్వతముగా తమ గుప్పిటిలో వుంచుకొనుటకై వారు అతడెపుడైనా తమనుండి విడిపోదలచినచో అతనికి నరకయాతనలు తథ్యమగుట దైవ శాసనముగా చాటెదరు. అజ్ఞాన ప్రజలు గురువునకు అప్రియమగు దానిని తలచుటకేని వెరచుచు, దానిని వేదవాక్కుగా గ్రహింతురు. వారు గురువుల దురాగతములన్నింటిని సదా నోరెత్తక, తలయొగ్గి భరించుచున్నారు. మన శాస్త్రములందీ విషయమై అణుమాత్రపు సూచన కూడలేదని నా నమ్మకము. ఇది మత బోధకుల తెలివితేటల ఫలమే

Guru - Initiation గురువు -దీక్ష

శిష్యులకు దీక్ష నిచ్చు ఆచారమును (వాస్తమున కది చక్కని సూత్రముపై ఆధారపడి నప్పటికిని) దాని అంతరార్థము ఎరుగని నేటి వృత్తిగురువులలో అధికసంఖ్యాకులు తప్పుదారి పట్టించినారు. దీక్షాకాలమున కొన్ని రహస్య శబ్దములు (Mystical words) శిష్యుని చెవిలో ఊది, పూజల పేరిట కొన్ని మతాచారములను అనుసరించుమని చెప్పుటయే గురువులుగా వారి ఏకైక కృత్యము. శిష్యునిపట్ల వారి కర్తవ్యమింతటితో తీరిపోవును. ప్రతి సంవత్సరము శిష్యునకు దర్శనమిచ్చి, వానినుండి వారికి ముట్టవలసిన వార్షిక బహుమానములు అందుకొనుట తప్ప వాని అభివృద్ధికి చేయునదేమియును ఉండదు. యథార్థమునకు

శిష్యునిలో నిజమైన విశ్వాసము నెలకొనియుండి, దైవప్రేమ అతని హృదయములో దృఢపడినపుడు మాత్రమే యథావిధిగా అతనికి దీక్షనీయవలెను. శిష్యునికి దీక్ష నొసంగుట సర్వశక్తిమంతుడగు భగవంతునితో అనుసంధానమేర్పడుటను సూచించును. అటువంటప్పుడు తనయందు పెంపొందించుకొన్న గ్రాహకశక్తికి అనుగుణముగా ఆధ్యాత్మికశక్తి తనంతతానుగా శిష్యునివైపు ప్రవహింప నారంభించును. సుస్థిర సంబంధము కుదుర్చుట యన్నది గురుని శక్తి సామర్థ్యములపై నాధారపడియున్నది. దీనికి మహోన్నత శక్తి సంపన్నత కావలెను. ఒకమారు దృఢమైన సంబంధము కుదిర్చినచో అది శిష్యుడు ముక్తి పొందునంతవరకు నిలిచి యుండును. అట్టి సందర్భములందు ముక్తి పెక్కుజన్మల తర్వాత పొందవలసిన విషయము కూడ కాదు. వాస్తవమున మహోన్నత శక్తిసంపన్నుడగు గురువు పైన చెప్పినట్లు సరియైన రీతిలో శిష్యునకు దీక్ష నొసంగినట్లయిన వానితో తెగదెంపులు చేసుకొనుట యన్న ప్రశ్నయే ఉదయించదు

దీక్షోపదేశం అత్యావశ్యకమైన విషయమనడం నిజం. అది లేకుంటే గత్యంతరం లేదు. నిజమైన ఉన్నతగతులను పొందుటకు దీని సహాయం ఆవశ్యకం. ఎవరైనా తనకు తానుగా తనలో ఉన్నత గతి స్థితులను సృష్టించుకొనినట్లైతే అది వేరే విషయం. అప్పటికి కూడా ఆ మహా అనుగ్రహము (great gift) లేకుండ అతడుండి పోవును. దీక్షోపదేశం అయిన తరువాత, తండ్రి తన పుత్రుల కేవిధంగా బాధ్యుడవుతాడో ఆవిధంగా దీక్షోపదేశం కావించిన వ్యక్తి బాధ్యుడౌతాడు. పుత్రుడు ఎంత చెడ్డవాడైనప్పటికి అతనిని తన పుత్రునిగానే తండ్రి చెప్పుకుంటాడు. ఆ పితృ సంబంధం అలాగే వుంటుంది. అవును. ఆధ్యాత్మికతలోకూడా తన ఆధ్యాత్మిక వారసులు ఎవరైనప్పటికి వారిని ఆ బంధంనుండి గురువు తృంచి వేయడం ప్రత్యేక సందర్భాలలో జరుగుతుంది కాని యిది మరీ అసాధారణ సందర్భాలలోనే జరుగుతుంది. దానిని నిర్ణయింప గలిగినది గురువు మాత్రమే. అన్వేషకుడి విశ్వాసం పరిపక్వమై అతడు ప్రేమలో తగినంత లోతుగా వెళ్ళినప్పుడు మాత్రమే దీక్షోపదేశం కావింపబడుతుంది. ఇదే దీక్షోపదేశం యొక్క మూల సూత్రం.

Guru – Knowledge గురువు - జ్ఞానం

అనుభూతికి జ్ఞానము ప్రాథమిక దశ యగుటచే అది అవసరమని, అనివార్యమని అనుకొనువారు కొందరు ఉన్నారు. జ్ఞానము మేధాశక్తిచే సాధింపబడునది. అనుభూతి మేధాశక్తికి అతీతమగు ఆత్మవికాసము. అందువలన నేను వారితో ఏకీభవించను. ఆధ్యాత్మిక శాస్త్ర గ్రంథములందు మన స్థితుల గురించియు వివిధ ఆధ్యాత్మిక దశల గురించియు, చాల చదివి తెలిసికొందుము. కానీ అనుభవ సిద్ధుల విషయమున చాలా

వెనుకబడియుందుము. స్థితుల గూర్చి యితరులతో ఉపన్యసించవచ్చును. మన పాండిత్య గరిమను ప్రతిపాదింపవచ్చును. కాని, అంతర్ముఖముగ మనయందు అనుభవజ్ఞానమే ఉండదు.

Guru - Mahatma (Saint) గురువు - మహాత్మా (సాధువు)

కావున మహాత్ముడనుటకు గాని, యోగియనుటకు గాని శాస్త్ర పరిజ్ఞానము ప్రమాణము గాదు. అట్లే మహాత్ముడు గాని, గురువుగాని యగుటకు నిదర్శనము కేవలము యోగ మార్గమున అతని స్వానుభవములే గాని, వాని అద్భుత శక్తి ప్రదర్శనలు, అసాధారణ ప్రవర్తనలు కావు. మహాత్ముడనగా గొప్ప వ్యక్తియనెడి సామాన్యార్థము నాకు నచ్చదు. శాశ్వతముగా ఆత్మభావరాహిత్యము గలిగి గర్వము, అహంకారము, ఆధిక్యములనెడి భావములకు అతీతుడై యుండు మహాత్ముని ప్రాముఖ్య రహితునిగానూ, ఉపేక్షింపబడినవానిగానూ నిర్వచింతును.

ఒక మహాత్ముడు సామాన్య ప్రాపంచిక వ్యక్తికి ఏవిధంగాను భిన్నమైనవాడు కాడు. అతడి మనస్సు, ఇంద్రియాలు మాత్రం నిశ్చలమైన స్థితిలో వుండి, అతడి సంపూర్ణ అధీనంలో వుంటాయి. అతడు ప్రపంచంలోని వివిధ ఛాయా వర్ణముల ప్రభావం నుండి విముక్తుడై వుండి, తనదైన ఆ ఒక్క వర్ణ రాహిత్య స్థితిలోనే సదా నిమగ్నుడై వుంటాడు. అతడు ఒక సంతృప్తి స్థితిని, స్థిరత్వాన్ని పొంది శాంతి, నిశ్చలతా వాతావరణాన్ని ఆస్వాదిస్తాడు.

"మహాత్ముడు" అనే పదము అనేక విధాలుగ నిర్వచించబడింది. అందుకు సకారణమైన ఆధారం లేకపోలేదు. కాని దానికి నా నిర్వచనము "స్థితిరహిత వ్యక్తి" (non-being person). అది కొంత వింతగ ఉన్నప్పటికి దానిలో ఎంతో అర్థం ఉంది. ఇది ఆధ్యాత్మికతను విడిచి వెళ్ళిన వ్యక్తికి సంబంధించునని కూడ వివరించవచ్చు. కాని ఆధ్యాత్మికతను కాంక్షించే వాడికి అది ఆమోద యోగ్యము కాకపోవచ్చు. దాని అసలు అర్థాన్ని వివరించడానికి యింకా లోతుగ వెళ్లినట్లయితే, అది అర్థం కాదేమోనని నా భయం. అందువలన యీ విషయాన్ని యింతటితో ఆపివేయడం మంచిది.

సాధారణంగా మనస్సుకు రెండు లక్షణాలున్నాయి, ఒకటి ఐహికం లేక అనేకత్వానికి దారి తీస్తుంది. వేరొకటి పరతత్వం లేక ఏకత్వానికి దారి తీస్తుంది. వాటియందు సరైన సమన్వయం వుండాలి. రెండింటిలో ఏ ఒక్కదానిపై కూడ అధిక ఆసక్తి చూపిస్తే అది లోపమే అవుతుంది. సాధారణ ఐహిక జీవికి, నిజమైన మహాత్మునికి గల తేడా అక్కడే ఉంది. నిజమైన మహాత్ముడు అధోముఖంగా ఉన్న మానసిక లక్షణాలను తన యిచ్ఛానుసారంగా ఊర్ధ్వ ముఖంగా మళ్ళించ గలడు. అది సామాన్య మానవుని శక్తికి మించిన విషయం

Guru – Master గురువు - గురువు

గురుత్వం యొక్క సనాతన ఆలోచనను ఏ విధంగానూ సమర్థించాలని నా ఉద్దేశ్యం కాదు. ప్రాణాహుతి అనే యోగ ప్రక్రియ ద్వారా దైవానుగ్రహాన్ని ప్రసారం చేయగల వ్యక్తి మాత్రమే గురువు కావడానికి తగినవాడు.

అద్భుత శక్తిని కలిగివుండి, సాధకునిలో, ఒక్క చూపు మాత్రాన్నే తేజోమయస్థితి కల్పించగలవాడే నిజమైన గురువు. ఆయన మాత్రమే సాధకుని భావనలను చీకటి నుండి వెలుగు వైపుకు మరల్చగలడు. అప్పుడతడి నీచ ప్రవృత్తులు ఆ తేజస్సును గ్రహించడం ప్రారంభిస్తాయి. తేజస్సు వైపునకు అతడి మార్గము మరింత సుగమమై అతని అంతఃశక్తి పనిచేయడం ప్రారంభిస్తుంది. ఆ విధంగా అతని సమస్య పరిష్కారమై ప్రతికూల ప్రభావాలనుండి రక్షింపబడి తన కేది తనకేది లాభమో దానిని మాత్రమే గ్రహిస్తాడు. గురువు యొక్క లయాన్ని

అనుకరించడం విషేషకరము. దీనిని అనుకరిస్తే అన్ని దశలనూ అధిగమించ వచ్చును. నేను అదే చేసాను. నా ప్రస్తుతస్థితి పొందడానికి అది సహాయపడింది. అందరికి దానికి కావలసిన సామర్థ్యాన్ని దైవం అనుగ్రహించుగాక!

ఈ ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో వారు సేవాధర్మాన్ని వదలి గురుత్వాన్ని పొందాలన్న తపనను వెలువరించటం, చాలా విచారించ వలసిన విషయం. మనం లేమినుండి అధికారమునకు, సేవలనుండి నాయకత్వమునకు వృద్ధినొందితిమని చరిత్ర తెలుపుతున్న సత్యము. గురుత్వమను ఆలోచన సేవాధర్మ ఆలోచనతో నిండియున్నది. కానీ సత్పురుషులు ఆ సేవాధర్మమే ఈనాడు వారున్న ఈ స్థితికి కారణమన్న విషయమును విస్మరించారు. ఎప్పుడైతే ఆలోచనా మూలమును విస్మరిస్తారో దాని ఆకృతి పూర్తిగా భగ్నమవుతుంది. అప్పుడు సేవకుడూ ఉండడు, ఆ గురువూ ఉండడు. పరిపూర్ణమైన గురువైనచో, సరియైన శిక్షణతో, తన శిష్యులందు సువాసనలు వెదజల్లి, ఆ సువాసనలు వారిని ఆధ్యాత్మిక వనమునకు దారితీయునట్లు చేయును

<u>Guru – Mother గురువు - తల్లిగా</u>

గురువును తల్లిగా భావించుట నాదృష్టిలో అత్యంత సముచితమును, శిష్యునకు లాభదాయకమును అగును. మూర్తీభవించిన ప్రేమ, వాత్సల్య భావములే తల్లి. మాతృ హృదయము మాత్రమే తన కొడుకునకు సుఖ సంతోషములను కూర్చవలెనని సర్వదా యత్నించుచు, పుత్రునివలన కలిగిన సకలబాధలను, క్లేశములను ఓరిమితో భరించగలదు. శిష్యునకు ఆధ్యాత్మిక మాతృత్వమును వహించు నిజమైన గురువుయొక్క స్థానము గూడ నట్టిదే. అందుమూలమున, గురువు తన పుత్ర సమానుడగు శిష్యుని ఆధ్యాత్మిక సంక్షేమమును సర్వదా కని పెట్టుకొని యుండును. శిష్యునియెడల గురువునకుగల మాతృవాత్సల్యపూరిత సాన్నిహిత్యము వలననే అతని ఆధ్యాత్మిక గురువునకు అత్యంత సన్నిహితుడైయున్న పరమపిత యొక్క కృప ఆ శిష్యుని వంక ప్రసారితమగును. తల్లి ప్రేమ అందరకును తెలియును. కాని, ప్రజలు గురువు ప్రేమను కొలదిగా మాత్రమెరుగుదురు. దేవుని

ప్రేమ అంతకంటే తక్కువగా నెరుగుదురు. తల్లి బాధ్యతలు, నిజమైన గురుని బాధ్యతలు సన్నిహితముగా సమానములే. తల్లి బిడ్డను తన గర్భమునందు కొంత కాలముంచుకొనును. గురువుకూడ ఆధ్యాత్మిక శిశువును తన మానసిక పరిధిలో కొంతకాలముంచుకొనును. ఈ కాలవ్యవధిలో శిష్యుడు, గర్భములోని శిశువువలెనే, గురువునుండి శక్తిని గ్రహించి, గురువుయొక్క ఆధ్యాత్మికయోచనా తరంగములనుండి పోషణను గ్రహించును. కాలము పరిణతి చెందినపుడు అతడు దివ్యలోకమున ప్రభవించును. అటుపై అతని స్వీయ ఆధ్యాత్మిక జీవనము ఆరంభమగును. శిష్యుడు తన సర్వస్వమును గురువునకు సమర్పించి, అతని మానసికావరణమున ప్రవేశించినచో దివ్యలోకమున జన్మించుటకు ఏడుమాసములే పట్టును. కాని, ఈ క్రమము సాధారణముగా చాల ఆలస్యము కావింపబడును. ఏలయన, శిష్యుడు గురుని మానసికావరణములో ఉన్నపుడు తన స్వీయ ఆలోచనలను, అనుభూతులను వదలక అట్టేయుంచుకొనును. ఇట్లు, గురువు స్థానము తల్లిస్థానము వంటిదేయని మనము గమనింతుము. గురువును ఆధ్యాత్మిక జననిగా భావించుట మనయందు ఆధ్యాత్మిక జీవనమునకు ముఖ్యాంశములగు ప్రేమ, భక్తి మరియు శరణాగతులను పెంపొందించును.

Guru - Personal services గురు - వ్యక్తిగత సేవలు

గురువులనబడు వారిలో సేవను పెక్కుమంది గురువుల యెడల వ్యక్తిగతమగు ప్రోత్సహింతురు. ఏలయనగా అది వారికి వ్యక్తిగతమగు సుఖమును చేకూర్చి, వారి మిథ్యా గౌరవమును పోషించును గురుని పాదములు తాకుట చేతను, అవయవముల మర్దన చేయుటచేతను శిష్యునిలో పవిత్ర సంస్కారము లేర్పరుప జాలెడి ఆకర్షక శక్తిధారలు గురువునుండి శిష్యుని చేరునని వారందురు. ఇట్టి ఆచరణమువలన శిష్యుడా గురువునుండి కడు నిర్మలత్వమును, దైవభక్తిని ఆకర్షించుచున్నాడనుట నిజము కావచ్చును. కాని, వారిని నన్నొక ప్రశ్నవేయనిండు. గురువు శిష్యునకట్టి సేవ చేసినచో నిది సాధ్యముకాదా? అట్లుకాదని ఎవ్వరు సాహసించి చెప్పలేరని తలంచెదను. వ్యక్తిగత సుఖసౌకర్యములు తప్ప దీనికి మూలమగు ఉద్దేశ్యము మరొకటి లేదనుట తేటతెల్లము. నా వినమ్రోద్దేశ్యమున ఈ పద్ధతిని

కాలావసరమును బట్టి తారుమారు చేసి గురువుతానే శిష్యులకిట్టి సేవలు చేయవలెను. నిజముగా గురువు యొక్క స్థానము కడు వింతయైనది. తానొక గురువని, కాన అనుచరులందరికంటే తాను ఉన్నతస్థితి యందుండు వాడని భావించుట, గురువులో ఉండరాని అతి నీచమగు అహంకారము. భక్తి ప్రేమలతో గురువు సేవయందు తనను తాను వినియోగించుకొనుట శిష్యుని అవసరము. అంతేకాని గురువు అపేక్షింపదగిన హక్కు, విశేషాధికారముగాని కాదు. నాకొక దృష్టాంతము జ్ఞాపకమునకు వచ్చుచున్నది. ఒకమారు, ఎందు చూచినను కానవచ్చెడి యీ తెగకు చెందిన గురువులలో ఒకరిని ఒక మూడుడాశ్రయించి, శిష్యుడు కాగోరెను. తనగురుత్వపు కూటమునకు అధికముగా ఒకరు చేరుటకు గురువు హర్షించి వానికి శిష్యధర్మముల బోధించుట ప్రారంభించెను. “నీవు గురువు పట్ల సంపూర్ణ విధేయతసేవలొనర్చుచుండవలెను. ప్రతి ఉదయమును, సాయంకాలమును అతనికి సాష్టాంగప్రణామము లాచరించి, గురువు నిద్రించిన పిమ్మట పడుకొని, అతడు నిద్రమేల్కొనక పూర్వమే లేవవలెను.” పాప మా దీనుడిదియంతయు చేయ తన చేత గాదని అమాయకముగా ఇట్లడిగెను. "మీరు చెప్పినట్లు కచ్చితముగా నడచుకొనని యెడల నేమగును?” దానికిచ్చిన గట్టి ప్రత్యుత్తరము ప్రత్యుత్తరము “నీవు బహిష్కృతుడవై వినాశమొందెదవు.” సవినయముగా శిష్యుడిట్లనెను. "అయ్యా! అట్లయిన మీరు నన్ను గురువుగా స్వీకరించితిరేని మీరెంతో దయాళువులగుదురు.” గురుశిష్యులమధ్య అసూయా ఘర్షణలు చెలరేగిన సందర్భములు తరచు మనము చూచుచుందుము. ఇదంతయు దేని కారణము చేత ? ఇది కేవలము స్వార్థపరత, వ్యక్తిలాభాపేక్షల మూలముననే. అందుచేత గురువు వీడినవారె యుండవలెను.

Guru – Preachers గురువు - బోధకులు

శాస్త్రములు, తదితర పవిత్ర గ్రంథముల నుండి ఆర్జించిన జ్ఞానమును ఆధారము చేసికొని బోధించువారు గురువు తెగలో కొంత అభివృద్ధి సాధించినవారుగా పరిగణింపబడుచున్నారు. వారు మత సంస్థలను, ఆశ్రమములను స్థాపించిరి. అందు వారు తమ అనుచరుల మధ్య

రాజవైభవమును అనుభవింతురు. వారు గొప్ప సమావేశములందు ఉపన్యసింతురు. ఏమి చేయవలెనో, యేమి చేయరాదో చెప్పుచు మాయ, జీవ, బ్రహ్మలకు సంబంధించిన సమస్యల గూర్చి విశదీకరింతురు. వారి మత ధర్మోపన్యాసములను ఆలకించుటకు వేలకొలదీ ప్రజలు వచ్చి గుమిగూడి, వారి ఉన్నత భావములను అపార విజ్ఞానమును విని, వారు గొప్ప మహాత్ములని, మహర్షులని భావింతురు. ప్రజలు వారిని పెక్కు చిక్కు ప్రశ్నలడిగెదరు.వారు తాము గడించిన శాస్త్రపరిజ్ఞానమునుండి ప్రత్యుత్తరములు ఇవ్వగల్గినచో ప్రజల మనస్సులలో వారు మహాత్ములుగా తమ గొప్పతనమును ప్రతిపాదించుకొన్నట్లే. అటుపై వారే వారికి గురువులు. కాని, వాస్తవమునకు వారి పాండిత్యము పరీక్షింపబడినది గాని వారి యోగ్యత కాదు. పాండిత్యము గాని, పరిజ్ఞానముగాని మానవుని పరిపూర్ణునిగా చేయనేరవనియు, సరియైన అనుభవ జ్ఞానమే నిజమైన యోగిని గాని, మహర్షిని గాని కావించుననియు మనస్సునందు చక్కగా నాటుకొని యుండవలెను.

Guru - Professional Gurus గురువు - వృత్తిపరమైన గురువులు

ఈ వృత్తి యందు ఏకాధికారము సాధింపగోరి సన్యాసిగాని, సంసారిగాని విశిష్టవర్గమునకు చెందినవాడు తప్ప నితరుడు గురువు అగుటకు అర్హుడు కాడని వారు ప్రకటింతురు. యోగ్యతాసామర్థ్యములతో నిమిత్తము లేకుండ వారు తాము మతపరముగా ఆజన్మ జగద్గురులమని వాదింతురు. ఈ రోజులలో అసంఖ్యాకులుగా సన్యాసులు గూడ మహాత్ములవలె అభినయించి జగద్గురులమని ప్రకటించుకొనుచున్నారు. జాతికిని, మతమునకును తలవంపులు తెచ్చునట్టి వృత్తి వంచకులు తమ స్వార్థలాభములకై అజ్ఞాన ప్రజలను వంచించుచు పూర్తిగా దండనరహితులై తిరుగాడుచుండుట విచారకరము కాదా ? వారెట్టి అవాంతర ఉపద్రవము కల్పించియుండిరో ప్రజానీకము కనుదెంచి గుర్తించవలసిన సమయము ఆసన్నమైనది. గురుత్వమును అధికారవర్గీయుల ఏకాధికారముగా చిత్రించుట అసంగతము. ఇది వృత్తి గురువులచే ప్రవేశ పెట్టబడినది. ఏ పరిస్థితులలోగాని గురువుతోడి పవిత్ర బంధమును

శిష్యుడు తెంచుకోరాదనుట ప్రజాబాహుళ్యము నమ్ముచున్న సూత్రము. ఇది కూడ ఈ మిధ్యా గురువులు తమ స్థానమును సురక్షితము కావించుకొనుటకు అనుసరించు కుయుక్తియే.

కాషాయ దుస్తులను ధరించిన వెంటనే గురువృత్తిని చేపట్టిన అనేక స్వాములవార్లు తమ శిష్యులు తాము చెప్పినదంతటిని శ్రద్ధగా వినినప్పటికి కుక్కతోకవలె వంకర ప్రవృత్తి కలవారుగ మిగిలిపోతున్నారని వాపోతారు. కారణం స్పష్టమే. ఆ స్వామివారు తమ సంకల్పాన్ని ప్రయోగించక పోయి యుండవచ్చును లేదా ఆయన ఆ శక్తి లేనివాడై యుండవచ్చును. కొందరు గురువులు కష్టతరమైన, మానసిక ఒత్తిడిని కలిగించే అనేక పద్ధతులను సాధన చేయమని చెప్పి తమ శిష్యులను వారి ఖర్మకు వారిని వదిలేస్తారు. ఆ పద్ధతుల ఫలితము గురువుకు తెలియదు; శిష్యుడు కూడ తన విచక్షణా జ్ఞానాన్ని ఉపయోగించుటకు శ్రద్ధ వహించడు. ఫలితం శిష్యులకు అంతర స్థాల్యము, బుద్ధి మాంద్యం, స్వేచ్ఛా రాహిత్యం; గురువులకు అవినీతి, పతనం నైతిక నికృష్టత్వం. గురువులకు బోధించుటకు తమకుగల హక్కుపై మాత్రమే ధ్యాస ఎక్కువ; కాని తమ శిష్యుల ఎడల తమ కర్తవ్యబాధ్యతలను గురించి ఏమాత్రం పట్టించుకోరు.

Guru - Pseudo-religious leaders గురువు - నకిలీ మత నాయకులు

నకిలీని అసలుగా చిత్రించే తప్పుడు పద్ధతులను అనుసరించుటయే తమ వృత్తిగాగల వారే దీనికి ప్రధాన బాధ్యత వహించవలసి వుంటుంది. దీనివలన కలుగు దుష్పరిణామములను గురించి ఆలోచించక, వీరు ప్రజల హృదయములలోనికి విషాన్ని ఎక్కించినారు. ఆ విధముగా అమృతమునకు బదులుగా విషము యివ్వబడినది. అంటే ఆదిలోనే ఆధ్యాత్మికత గొంతు నులిమి వేయబడినది. తప్పుడు మార్గదర్శకత్వమువలన వారు తమని తాము నాశనము చేసుకోవడమే గాక, యితరులను కూడా నాశనము చేసినారు అనేది నిస్సందేహము. విద్వత్తుతోకూడిన ఉపన్యాసములు, ఉద్రేకపూరిత బోధనలు, పలువిధములైన చర్చలు- ఇవే ఈ కాలపు ప్రజల మనస్సులను ఆకట్టుకుంటున్నాయి. ప్రజలెట్లా వున్నారో వారికి అటువంటి నాయకుడే లభిస్తాడు. అతని జ్ఞాన ప్రదర్శనకు వారు పరవశులౌతారు. తనవంతుగా నాయకుడు తన ఘనతను మరింతగా వారి మీద ప్రదర్శిస్తూ పోయినాడు. ఆ విధముగా అతడే

నిజమైనజ్ఞాని అని గౌరవ పురస్కారములకు అతడే తగినవాడని వారు భావించే స్థితి ఏర్పడినది. అతని జీవితావసరములు, సుఖము క్షేమముగా గౌరవనీయంగా తీర్చబడినవి. అతని శ్రమకు లభించిన ప్రతిఫలం ఇంతే. అతని ఉపదేశాలు, బోధనలు స్వానుభవం మీద ఆధారపడినవా? లేక పుస్తకరూపంలో వున్న యితరుల అనుభవములనుండి గ్రహించినవా? అని ఎవరైనా ప్రశ్నిస్తే, "ఏదైతేనేమి? అదీ జ్ఞానమే కదా!" అని సమాధానమిస్తాడు. జ్ఞానమంటే "బ్రహ్మసత్యం, జగన్మిథ్య" అని అంగీకరించడం మాత్రమేనని కొందరు భావించేవరకు వచ్చింది. అంటే దీని అర్థం: వీరు మామిడిపండు తీపిని చర్చించుట ద్వారా దాని రుచిని అనుభవిస్తారు. ఆకలిగొన్నవానికి అన్నం అతని ఆకలి తీర్చగలదని చెప్పినంత మాత్రాన అతని ఆకలి తీరుతుందా? రుచిని వర్ణించినంత మాత్రాన వినేవానికి ఆ రుచి అనుభవమునకు వస్తుందా? ఎన్నటికీ రాదు. అయినా ఈ బూటకపు మతనాయకులు తామే నిజమైన జ్ఞానులమని, ప్రజలకు తాము గొప్ప సందేశము యివ్వగలిగినామని గొప్పగా భావిస్తారు. రంగస్థలము మీద రాజుగా నటించినవాడు ఆ తరువాతకూడ తాను రాజుననే అనుకున్నట్లుగా వుంటుంది ఈ బూటకపు ఉపదేశకుల భావన. అతడు నిజమైన రాజువలె ప్రజల మన్ననను పొందగలడా? వారిపై ప్రభావమును చూపగలడా? తన యిష్టం వచ్చినట్లుగా అతడు తనను గురించి భావించుకున్న, అతడు వాస్తవస్థితికి చాలా దూరంలో ఉంటాడు. అటువంటి బూటకపు బోధకుల అసలు విలువ, సాధన స్థాయిలను గుర్తించడము కష్టం కాదు. వారు తమ వాగ్ధాటితోనూ, తర్కవాదాల తోనూ ఇతరుల నోరు మూయించవచ్చుగాని, వీటి అడుగున వుండే అసలు నిజం బయటపడకుండా పోదు. పుస్తకాల తెలివికి మాత్రమే పరిమితమైన ఈ వంచకుల బారిన పడిన ప్రజలను భగవంతుడు రక్షించుగాక! వీరికి అసలైన జ్ఞానముతో పనిలేదు. తమకు అనుభవజ్ఞానం లేకపోయినా, ఏదోమార్గంలో ప్రజలను నడిపిస్తున్నట్లు, వారికి తాము చక్కని బోధనలు చేస్తున్నట్లు నటిస్తారు. జీవితమును గురించి వారు ఆలోచించవలసిన పనిలేదు. ఓర్పు అనేది వారికి అర్థంకాని పదము. తాము భావించే ఋషి జీవితపు ఆదర్శసూత్రములకు సహనం విరుద్ధము. ఇతరులనుండి సేవలు పొందుట వీరిజన్మ హక్కు. కాని అదేస్థాయిలో తాము వారిని సేవించుట వీరి ఘనతకు లోటు. వీరి దృష్టిలో దివ్యజ్ఞానమునకు, మర్యాదపద్ధతులకు, నీతి సూత్రములకు సంబంధము లేదు.

వీరి దృష్టిలో జ్ఞానము అస్థిరమనస్కులైన ప్రజలకు ఇవ్వడానికి పనికి వచ్చు విద్యా విషయక ప్రవాహము మాత్రమే. ఆ ప్రవాహమును వారిపైపు మళ్ళించడమే వీరి ఏకైక కర్తవ్యం. వారి ఋషిత్వ వ్యక్తిత్వమునకు ఇదే ఘనత అని వారి భావము. అభ్యాసి అంతరంగములో నిజమైన జ్ఞానపు వివిధ స్థాయిలను ఏ విధముగా మేల్కొల్పడమనేది వీరికి ఏమాత్రము పట్టని విషయము. వివిధ గ్రంథులు పరమ రహస్యమును తెలుసుకొనడము, లయావస్థ పొందడం, జ్ఞానపు వివిధ స్థాయిలను విశదీకరించడము, వాటిపై ఆధిపత్యము సంపాదించడము వీరికి అర్థమయ్యేవి కావు. తమకు తాముగా వీటి గురించి తెలుసుకుందామనుకోరు. పోనీ తెలిసినవారిని ఎవరినైనా మార్గదర్శిగా అంగీకరించి, ఆయననుండి తెలుసుకునే ప్రయత్నము చేయరు. ఈ విషయములో అందరూ అందరే అయినపుడు ఎవరివద్దనుండి వీరు తెలుసుకోవడం? గృహస్థ జీవితమును అనుసరిస్తున్నవారికి తాము గురువులమని వీరిభావన. పైగా అట్లని ప్రకటించుకుంటారు కూడా. కాని ఆ గృహస్థులనుండి తామేదైనా తెలుసుకోవాలనుకుంటే, వీరి గౌరవానికి లోటు అహంకారమునకు దెబ్బ. అసలది వీరి ఆలోచనలోనికే రాదు. ఈ అహంకార, ఆడంబరములే వారిలోని శక్తిని పూర్తిగా కప్పివేసినవి. బాహ్యరూపం చెక్కు చెదరక పోయినా, అసలు యోగ్యత లుప్తమైనది. విషయం ఇలా వుండడం లేక దాని పరిణామాలు కూడా అదేవిధముగా వుండడం జరిగినది. యోగం యొక్క వాస్తవతత్వం లుప్తమై, చిలుకపలుకుల వలె జపించడమే కావలసినదని అనుకోవడము జరిగినది. ఇదే పరిపూర్ణతకు అత్యుత్తమ చిహ్నమని ప్రచారం చేయడం జరిగినది. ఆ విధముగా వారు నిజతత్వమును గుర్తించే స్థితిలో లేకపోవడమేగాక, కనీసం బాహ్య ఆచారాల అనుకరణలో కూడా అసమర్థులైనారు. దీనికి వ్యతిరేకముగా వారిలో విరుద్ధ భావములు స్థిరపడి అవే ఇతరులకు బోధింపబడుట సంభవించినది. వీరు, ఒకవేళ భక్తిపైపు మొగ్గితే మానవ గుణ చమత్కారములు ప్రదర్శించేవారు. జ్ఞానముపైపు తిరిగితే నీతినియమాలు లేని వీరి అసలు రంగు బయటపడి వుండేది. తమ దుస్తులను దేనితో తడుపుకున్నారో, దానినే వారు పిండినారు. క్లుప్తముగా చెప్పాలంటే గురువులలోని లోపములనే ప్రజలు తమలో చదంలో

సంతరించుకున్నారు. నైతికపటిష్టతలేని వీరి నియమాలకు ఆకర్షితుడైన సామాన్యుడు తన సాధనలో వాటినే అనుసరించినాడు. చివరకు అది వీరిని అధోగతికి తీసుకొనిపోయింది.

నిజమైన జ్ఞానసాధనకు విరుద్ధంగా ఉండు పద్ధతులనే వాస్తవంగా అనుసరిస్తూ, ఇంకా వీరు తాము జ్ఞానులము అనే అహంకారముతో వున్నారు. జ్ఞానమును గురించి ఇతరులు తెలియజెప్పు దానిని గురించి వీరు పట్టించుకోరు. తాము ఏమి చెప్తారో అదే వీరికి ముఖ్యము. ఇతరులనెవరినీ కూడా సరియైన మార్గము తెలియజెప్పుటకు వీరు అంగీకరించరు. తాము పరిపూర్ణ జ్ఞానులమని భావించే వీరి అహంకారమునకు అది పెద్ద అఘాతము కలిగిస్తుంది. తమకు అట్టి అధికారము (జ్ఞానులమని భావించు) కలదనే వారు తమ అంతరంగములో భావిస్తారు. మానవుడు ఏమి సాధించవలెనని ప్రకృతి కోరుకుంటూవున్నదో వీరికి అర్థంకాదు. కారణం: దానితో వీరికి సంబంధం లేదు. కనీసం తమని తాము సరిదిద్దుకునే సమయం వచ్చిందని కూడ వీరికి తెలియదు.

Guru – Qualities గురువు - గుణాలు

పూజ్యస్మృతుడగు నా గురుదేవులు ఇందులకొక తార్కాణము. ఆయన తన జీవితమంతయు తన అనుయాయులను సోదరులుగానే చూచుకొనెను. వారు తన శిష్యులనెడి భావ మొక్కసారియైనను ఆయన మనస్సున తలసూపలేదు. వారికి వ్యక్తిగత సేవల నొనర్చుటకునైన ఆయన సర్వదా సంసిద్ధుడుగా నుండెను. అవేవి వారి దృష్టికికూడ రాకుండా పలుమార్లు ఆయన యట్లొనర్చి యుండెను. గురువు తన ఆధిక్యమును విడనాడి, తానొక సామాన్య మానవ సేవకుడని భావించుట ఆవశ్యకమని నేననుకొందును. అత్యవసర సందర్భములలో తప్ప గురువు శిష్యులనుండి వ్యక్తిగత సేవలను పొందగోరుట సమంజసము కానేరదు. అది కూడ తాను తన శిష్యుల కెంతవరకు సేవచేయ గురువులనబడు వారిలో సిద్ధమై యున్నాడో అంతమేరకే.

సహాయ అవసరంలో ఉన్న ఎవరికైనా సహాయం చేయడానికి నాహృదయం సదా సంసిద్ధంగా ఉంది. ఆకార్యాన్ని గురువుగా కాక కేవలం మానవాళి యొక్క వినమ్ర సేవకునిగ

నేను స్వీకరిస్తాను. సమర్థ గురువులుగా పనిచేసేవారు యిప్పుడూ ఉన్నారు. యిదివరలో కూడ వుండివున్నారు. కాని అందుకు బదులు నేను సేవకునిగ ఉండడానికి, సామాన్య ప్రజల ప్రయోజనానికి సేవకునిగ పనిచేయడానికి యిష్టపడుతాను. దయతో నేను చెప్పినట్లు చేయవలెను. నీ దినదినాభివృద్ధి గురించి, మరియు ఏవైన అడ్డంకులు ఉన్న ఎడల వాటిని గురించికూడ నాకు తెలుపవలెను. సతతస్మరణతో పట్టు విడువక ముందుకు సాగుతున్న ఎడల నీవు గమ్యాన్ని సులభంగ సాధింపగలవని నేను నీకు విశ్వసనీయంగ చెప్పగలను గురువు తప్పక వ్యక్తిగతవాంఛ, స్వార్థచింత వీడినవాడై యుండవలెను.

గర్వాధిక్య భావములు బొత్తిగా లేనివాడై ఉండవలెను. మరియు విశ్వ మానవకోటికి నిజమైన సేవకుడై పేరుగాని, ప్రఖ్యాతి గాని, ధనముగాని, పొందవలెనను స్వార్థపరమగు దుర్బుద్ధి లేక నిర్మల ప్రేమతో ప్రజలకు బోధించువాడై ఉండవలెను. సాధ్యమైనంతటి అత్యున్నత స్థితి వరకు అనుభవము సాధించినవాడై యుండి, ప్రాణాహుతి చేయగలశక్తి గలవాడై ఉండవలెను. సంపూర్ణ విజయమును కోరితిమేని అట్టివానినే మన మార్గదర్శిగా నిర్ణయించుకొనవలెను. అనర్హుడగు గురువు యొక్క మార్గదర్శకత్వమునకు తలయొగ్గుట కంటె జీవితాంతము గురువు లేకయే యుండుట మేలు.

గురువు తానొక వినమ్రుడనని భావించుకొని ప్రేమ, సేవభావాలతో ప్రవర్తించడం చాలా అవసరం. అతడు వ్యక్తిగతంగాను, సామూహికంగాను తన సహజీవుల సేవకు తాను పూర్తిగా అంకితం కావాలి. ఆ సేవ ఆధ్యాత్మికమైనది, శారీరకమైనది కూడ కావచ్చు. అతడు ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక సేవలోనే నిమగ్నుడై అవసరమైతే శారీరక సేవ చేయడానికి కూడ అతడు సదా సిద్ధపడి ఉండాలి. అతడు అహంకార, ఆధిక్య, గర్వ భావాలు పూర్తిగా లేని వాడై వుండాలి. అతడు కేవలం సిద్ధాంతాలను బోధించేవాడు. కాక, మానవుడు చేరుకోగలిగిన స్థితియొక్క అంతిమ అవధివరకుగల దూరాన్నంతటిని ప్రయాణించి అనంతత్వంలో సంపూర్ణలయాన్ని పొందిన అనుభవశాలి అయి ఉండాలి. అటువంటి వ్యక్తి మాత్రమే అభ్యాసిని ఆధ్యాత్మికమార్గంలో తీసికొనిపోవు గురువుగా పనిచేయడానికి అత్యంత అర్హతను కలిగి ఉంటాడు. ఆ సందర్భంలో

ఆధ్యాత్మిక శక్తి దానంతట అదే నిరంతరం అతడినుండి ప్రసరిస్తూ అతడి చుట్టూ ఉన్న వారిని ప్రభావితం చేస్తుంది. కాని అటువంటి విశిష్ట పురుషులు ప్రపంచానికి ప్రకృతిచే ప్రసాదింపబడుతారు. ప్రకృతి కార్యంకోసం మాధ్యమముగ పనిచేయడానికి ప్రకృతి యిచ్చాను సారంగ వారు ప్రపంచంలో ఆవిర్భవిస్తారు. సాధ్యమైనట్లైన, లభ్యమయినట్లైన అటువంటి ఉన్నతాత్ముడినే అన్వేషించాలి. అది కానట్లయితే, ఆయన తరువాత లభ్యమైనటువంటి, అందుబాటులో ఉన్నటువంటి ఉన్నత పురుషునితో సంబంధాన్ని పెట్టుకోవాలి. ఆయన విస్తరణ (expansion) లో తను లయమయినట్లయితే అభ్యాసి కూడా అటువంటి విస్తరణనే పొందగలడు.

నీకు అత్యంత సన్నిహితంగా ప్రియముగా నున్న నీలక్ష్యమునకు నిన్ను తీసుకుపోగల మార్గదర్శకులు భారతదేశంలో కొందరున్నారు. అయితే, నీకు తగినవారిని ఎన్నుకోవలసింది నీవే. నీ అన్వేషణలో నీకు ఆ పరమాత్మ మార్గదర్శకత్వం వహించడానికి, ఎవరిలో స్వార్థంలేక, సేవాభావము మాత్రమే ఉంటుందో అక్కడే సత్య ముంటుందని నేను చెప్పక తప్పదు. ప్రత్యేకంగా జ్ఞప్తియందుంచు కోవలసిన మరొక ముఖ్య విషయం: తనలోని అంతర్గత దివ్యశక్తులతో నిన్ను ప్రేరేపించి, నీ కర్తవ్యాన్ని సులభతరము చేయగల వ్యక్తియే నీకు ఆధ్యాత్మికతలో మార్గదర్శకత్వము వహింప సమర్థతగల వానిగా తెలుసుకొని నీవు శ్రద్ధతో ఆయనను అనుసరించాలి. అటువంటి వ్యక్తి లభించినాడంటే నీ జీవిత సమస్య విజయవంతంగా పరిష్కారమైనదనడానికి నిశ్చయమైన గుర్తు. అన్వేషకులైన మీకందరికి అట్టి మార్గదర్శి లభించాలని నా ప్రార్థన. తథాస్తు! మీకు అట్టి మార్గదర్శకుడు లభిస్తే, మీ ఆధ్యాత్మిక ఔన్నత్యానికై ప్రార్థించడం తప్ప నేను చేయవలసినదేమియూ లేదని అనుకుంటాను.

Real Guru నిజమగు గురువు

భగవంతుడే నిజమగు గురువు లేక ప్రభువు. అతని నుండియే మనము ప్రకాశమును పొందెదము. కాని, ఇప్పుడున్న పరిస్థితులలో సామాన్యమగు తెలివితేటలుగల మనుష్యునకు దైవప్రేరణ స్వయముగా పొందుట బహు కష్టము. కనుక ఆ సర్వశక్తివంతునితో అనుసంధాన

మేర్పరచుకొనియున్న మన సహజీవనుడగువ్యక్తి సహాయము అర్థింతుము. ఈ విధముగా తాను గురువునని, ప్రభువునని బయలుదేరినవాడు నిజముగా భగవంతునికి చెందవలసిన స్థానమును అక్రమముగా ఆక్రమించుకొన్న వాడగుననుట సుస్పష్టము. అందువలననది కేవలము దైవదూషణేగాని వేరుగాదు. కావున అతడు ఆ మహాప్రభుని నామమున మానవ సేవ చేయుచు, తానొక వినయ విధేయతలుగల చిన్న భగవత్సేవకుడే యని తల పోయవలెను. అప్పుడు అహంకారమునకు తావుండదు. ఈ కాలమందు దురదృష్టవశమున విరివిగానున్న అహంకార జనితమగు దుర్గుణములకును తావుండదు. ఈ దుర్గుణములు పొడచూపినచోట సత్తత్వము బొత్తిగా నుండదు. కాన, గురువుగాని, బోధకుడు గాని తన హృదయమునుండి స్వాధిక్య, స్వాతిశయ భావములను లేశమైనను లేకుండ పారద్రోలి, తాను వినయ విధేయతలు గల మానవసేవకుడని లేక సహవాసియని భావించవలెను.

Guru – Role గురువు - పాత్ర

మహాసముద్రంలో ఈదడానికి ఈతగాళ్ళు, ఈత రెండూ అవసరము. ఈత నేర్వడం ఈతగాని వంతుకాగా, ఈత నేర్పడం గురువర్యుల వంతు. మనము ఆయన చెప్పినవి త్రికరణశుద్ధిగా అనుసరించే పక్షంలో ఆయన పొందిన ఔన్నత్యపు స్థితులవరకు మనలను తీసుకుపోగల గురువర్యులు లభిస్తారు. అయితే, నిజం చెప్పాలంటే తన దివ్యశక్తులతో మనలను ప్రోత్సహించునట్టి గురువర్యులే ఇప్పుడు కావలసినది. ఉన్నతస్థాయిలలో కొన్ని స్థితులున్నవి. వాటిని మనం అధిగమించవలసి ఉన్నది. నిజానికి మనము కొంతదూరం పోగలము. ఆ తర్వాత అభ్యాసిశక్తి సూక్ష్మ శక్తిని అందుకోలేదు. అతనిని ఎవరైనా ఒక త్రోపు తోస్తే తప్ప ఆ స్థాయిని దాటిపోవడం చాల కష్టం. గురువర్యులు చేసేపని అదే.

మానవ ప్రగతిని నిర్ణయించడంలో గురువు పాత్ర అతి ప్రధానమైనది. అభ్యాసి తన స్వయంకృషితో, ఒక స్థాయి తర్వాత ఉన్నత స్థితులలోనికి ప్రగతి సాధించలేడనే విషయంలో అనుమానం లేదు. ఎందుకంటే, ఆ యాత్రలో అతనికెదురయ్యే సూక్ష్మశక్తిని అతడు అధిగమించలేడు. అధోస్థితులలో కూడా వ్యక్తి తన స్వయంకృషితోనే ప్రగతికై ప్రయత్నిస్తే అది కష్ట

సాధ్యమవుతుంది. తనకు మాత్రమే తెలిసిన మానవ చైతన్యము అక్కడ ఉంటుంది. ఒకటి తర్వాతఒకటిగా స్థితులను అధిగమిస్తూ అతడు దివ్య చైతన్యములోనికి పోవలసి వుంది. చివరికది అతనిని ధ్యేయం చేరుస్తుంది.

అదృష్టవశమున మనము సంపూర్ణ ఆధ్యాత్మికతగల గురువును పొందినాము. ఇప్పుడు మన అసమత్య ఆలోచనల ప్రభావమువలన యేర్పడిన ధ్రువములను ఛేదించు బాధ్యత ఆయన వహించెదరు. వాటిని నాశనము చేయుటవలన, మనము సరియైన వాటి తప్పుడు ప్రభావము తొలగింపబడి ఆధ్యాత్మిక స్థితికి సాగిపోయెదము. అన్నిటిని క్రమపరచి మనలను నిజస్థితికి తీసుకొని వచ్చుట గురువు గారి కర్తవ్యము. అందువలన మనకు ప్రారంభములో సంక్రమించిన దివ్యత్వము మనలో చైతన్యమునొందుట మనము గ్రహించనారంభించెదము. గురువు యేరీతిలో ఆరంభించెదరు? ఆయనలోగల పరిశుద్ధమైన దైవత్వమును అభ్యాసీలోనికి ప్రవేశ పెడుదురు. ఎందువలననగా యిది ఆయన పని. సహాయ సహకారముల కొరకు వారు కొన్ని పద్ధతులను సూచించెదరు.

దీనిలో ధ్యానము ముఖ్యమైనది. దీనిలో కూడా వారు అభ్యాసీకి తోడ్పడెదరు. పరిపరి విధములుగా పోవు మనస్సును కేంద్రము వైపు మరల్చుటయే ధ్యానమునకు సరియగు అర్థము. దీనికి హృదయముపై ధ్యానము చేయవలెను. హృదయముపై ధ్యానము యెందులకు చేయవలనను దానికి పుస్తకములలో యిప్పటికే వ్రాసియున్నాను కావున మరల దాని గురించి యిక్కడ చెప్పవలసిన అవసరము లేదు.

వాస్తవముగా చెప్పవలెనన్న, మన సాధనా విధానములో నిద్రాణస్థితిలో నున్న అభ్యాసీలోనికి దైవత్వము ప్రశిక్షకులకు యిచ్చిన పద్ధతుల ద్వారాప్రవేశ పెట్టబడును. సతతస్మరణ అభ్యాసీకి చాలా కాగలదు. గురువు అభ్యాసీలోని దట్టమైన పొరలను తొలగించుట వలన దైవత్వము వికసించుట మొదలిడును. ఈ ఆధ్యాత్మిక స్థితిలో అభ్యాసి వికసించుట మొదలిడును. ప్రశిక్షకుడు తనయందు తనకు నమ్మకము లేకుండా ప్రాణాహుతి యిచ్చిననూ లేదా అభ్యాసీ సున్నితత్వ లోపమువలన అనుభూతి చెందకపోయినను అది అతనికి

వెలుగునిచ్చును. మనందరిలోను ఒకే దివ్యశక్తి పనిచేయుటయే దీనికికారణము. అభ్యాసి స్వభావమును మార్చుట ప్రశిక్షకుని ధర్మము. సంస్థలోని ప్రశిక్షకులందరు, గురువులుగా కాకుండా, ఒక తోటి మానవునిగా, అభ్యాసీలకు మంచి సహాయము చేయుచున్నారు. ఇది యింకను అభివృద్ధి చెందుగాక.

సహజమార్గము మనలోని కేంద్రాల క్షాళనా విధానాన్ని ఉపదేశిస్తుంది. గురుదేవులు కూడ ప్రాణాహుతి ద్వారా ఈ కార్యాన్నే నెరవేరుస్తారు.

ఇక్కడ గురువర్యుల సహాయం ఇంకా అవసరమే. ఎందుకంటే, బాగా ఊతకొట్టడం అనే ఈ కార్యంలో ఊతగాడి సూక్ష్మాతి సూక్ష్మమైన బలం సహితం శక్తి తరంగాలను సృష్టిస్తుంది. అవి అతడి పురోగతికి అడ్డుగోడను నిలబెడతాయి. కేవలం అనుభవజ్ఞులైన, సమర్థులైన, అనుక్షణం కనిపెట్టుకొని ఉండే గురువు మాత్రమే ఆ తరంగాలను శాంతపరచడంలోనూ, మెల్లగా ఊతకొట్టే కళను నేర్పడంలోనూ అతడికి సహాయపడతాడు. మెల్లగా ఊతకొట్టడమంటే ఇంచుమించు తేలియాడడమే, కాని అది ఇంకా తేలియాడడం మాత్రం కాదు. ఈ రకమైన ఊత ప్రగతిని అడ్డుకునే కెరటాలను కలుగజేయదు. మెల్లగా ఊతకొట్టే స్థితి కలుగజేసే ఆనందానుభవం ఆపై ప్రగతిని అడ్డుకుంటుంది. గురువు అతడిని అందులోకి జారిపోకుండా ఉంచేందుకు కూడా సహాయపడి, ఇంకా ముందుకు తీసుకువెళతాడు.

Sadh Guru సద్గురువు

అనంతంపైపు పుస్తకములో చెప్పబడిన వివిధ జ్ఞానస్థితులపై ఆధిపత్యమును పొందిన వ్యక్తే నిజమైన దివ్యజ్ఞాని. ఈ స్థితులను అధిగమించిన వాడే గురువు కాగల యోగ్యత పొందినవాడు. ఇదికూడా దాటి, ఎవరూ, అరుదుగా కూడా చేరలేని అత్యున్నత స్థితిని చేరినవాడు సద్గురువు అని పిలువబడడానికి అర్హుడు. దాని తరువాత అతని అవగాహనకు అందనిది ఏదీ వుండదు.

Guru – Search గురువు - శోధన

ఆ చిట్టచివరి స్థితివరకు చేరినట్టి శక్తివంతుడైన గురుదేవులకై మనము అన్వేషించాలి. అట్టి గురువులు లభించుట కష్టమైనపనే, కాని, ఉపనిషత్తుల్లో చెప్పినట్లు, అట్టి శక్తివంతుడైన శిష్యుడు లభించుట కూడ అంతకష్టమైనపనే. పరతత్వ సాధనపట్ల తీవ్ర ఆకాంక్ష ఉండే అన్వేషకుని యింటి గడపవద్దకే గురుదేవులు వస్తారు.

ఇప్పుడు, ఉదయించే ధర్మసందేహమల్లా, అలాంటి వ్యక్తిని ఎలా కనుకొనడం? నా అభిప్రాయం ప్రకారం, అటువంటి గురువును పొందే అర్హత ఉన్నదీ, లేనిది వారు నిర్ణయించుకోవాలి. అది కొరవడినప్పుడు దానికి అర్హులుగా సంసిద్ధం చేసుకోవాలి. కొన్ని సమయాల్లో అదృష్టం కలసివచ్చి, కొందరికి అర్హత లేకపోయినప్పటికీ, ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చే గురువు లభించటం తటస్థిస్తుంది. అట్టి సందర్భాలలో అది కేవలం దైవకృప మాత్రమే. నా ఇష్ట వాక్కులను తిరిగి చెబుతున్నాను. '' అర్హులైన వారి వేదనతో కూడిన హృదయపూర్వక ఆర్తనలే, గురువును అతని ద్వారం వద్దకు రప్పిస్తాయి.” వ్యక్తి తనను తాను అర్హునిగావించుకొనుటకు, తన లక్ష్యమును, తన ప్రస్తుత స్థితిని పూర్తిగా దృష్టిలో ఉంచుకోవాలి. తర్వాత ఆధ్యాత్మిక వికాసమును కలుగచేసే పద్ధతులనూ, మీ లక్ష్యసాధనను, నిరోధించే వాటిని ఛేదించగలిగే పద్ధతులను అవలంబించుకొనవలెను. ఇవి సత్త్వాన్వేషణను ఏర్పరుచు మూలవాక్యములుగా గుర్తుంచుకోవాలి. మనలో దేవుని తెలుసుకొనటమే చాలనుకొనేవారే ఎక్కువ మంది కలరు. ఈ అభిప్రాయం సరియైనది కాదు. “దేవుని పొందటం” అనేదే ఆధ్యాత్మికత లోని నిజమైన భావము. ఒక క్రమమైన పద్ధతిలో మనం సాగినట్లయితే అనుభవాలు కలుగుతాయి, పరిణామపు వేళ్ళు మొదటి రోజే నాటుకుంటాయి. అనుభవాలు కూడా మొదట్లోనే ఉంటాయి కాని అవి ఊహాజనితమైన ఆలోచనలతో కూడి ఉంటాయి. అలా అదే క్రమంలో సాగుతూండగా ఆఖరున పొందే అనుభవం వేరే ఏ అనుభవాల అవసరం లేనటువంటిది .

ఖచ్చితమైన విజయానికి అవసరమైన ఏకైక విషయం లక్ష్య సాధన కోసం తీవ్రమైన అశాంతి, ఇది నిజమైన గురువును మీ తలుపు వద్దకు తీసుకువస్తుంది.

ఇప్పుడు మన అసలు స్థితిని పునరుద్ధరించుటకు తగిన వ్యక్తి కొరకు అన్వేషించెదము. పద్ధతులను వెది కెదము. చిట్టచివరకు అన్ని కేంద్రములలోనుగల మూల కేంద్రమును ఆలోచన గాఢముగా తాకినపుడు, ఇంకొకవిధముగా చెప్పవలెననిన, యేదో విధముగా అన్ని కేంద్రములలోను మూల సారమైన ఆధ్యాత్మికతను తాకినపుడు, ప్రతీ చర్యకు ఫలితము వుండును కావున, అది ఒక విధమైన ప్రకంపనలను సృష్టించును. అనగా నిజమైన ఆధ్యాత్మిక తత్వముగల వ్యక్తి వద్దకు అది మనలను తీసుకొని పోవును. దీనికి మనము తక్కువలో వున్నచో, ఆధ్యాత్మిక ముసుగులోనున్న స్థూలమైన వ్యక్తి వైపునకు సాగిపోయెదము. మన తీవ్ర తపన సతత్వప్రాప్తి కొరకే అయినచో మనము ఎల్లప్పుడు సరియగు వ్యక్తిని తప్పక పొందెదము.

అన్ని వస్తువులలోను దాగియున్న సత్ తత్వమును మనము చూడజాలకుండుట మన దురదృష్టము. కావున మనము చైతన్యస్వరూపమును, మన బాహ్యదృష్టితోనే గ్రహింపజూతుము. అయితే నేను సమర్థులైన నా సద్గురువర్యులు యాజ్ఞానుసారము ఆ సత్ తత్వ రహస్యమును వెల్లడిగావించి, ప్రజలందరికీ సమర్పింప గోరుచున్నాను.లోకము మనయందున్నది. మనము లోకమందున్నాము. దీనిలో సందేహము లేదు. అయితే ఈలోకమునకాధారభూతమై దానిలో దాగియున్న సత్ తత్వమునే మనము వెదకవలయును. ధ్యానము మున్నగు నితరసాధనములన్నియు ఈ ప్రయోజనమును సాధించుట కొరకే. భగవంతుడు మనకు గోచరింపకుండ, తన్నుతాను మరుగు పరచుకొనియున్నాడని భావింతుము. అట్లనుకొనుట మనము అప్పుడప్పుడు నక్షత్రములను జూతుము. ఇంకను ప్రయత్నించిన సూర్యుని తేజస్సును జూడగలము. సూర్యునే దర్శింపగల సమయమును వచ్చును. అయితే మనము సూర్యతేజస్సు మీదనే దృష్టి యుంచినంతకాలము - అనగా దానినే భావించుచుండునంత కాలము యధార్థమైన సూర్యుడు మనకు కనబడకయే యుండును.

సకల సృష్టికిని మూలమైన సత్ తత్వమునే మీరందరును చేరవలయునని నేను సత్యముగా హృదయపూర్వకముగ ప్రార్థించుచున్నాను.

Guru - Selection గురువు - ఎంపిక

ఎటువంటి వ్యక్తిని గురువుగా లేక మార్గదర్శిగా ఎంచుకొనవలెనను సమస్యకు పరిష్కారమన్వేషించుట కష్టముకాదు. అంతిమ లక్ష్యముపై మనము చూపు నిలిపినపుడు దాని సాధనకు శక్తిచాలనివానితో మనమెప్పుడును తృప్తిచెందజాలము. ఒక్కొక్క మహాత్ముడును, యోగియును, ఆత్మోన్నతి సిద్ధుల విషయమున ఒక్కొక్క దశను గడించియుండును. భక్తి విశ్వాసములు కలిగి వారిలో ఒకరితో సాంగత్యమేర్పరచుకొని, అతని అత్యున్నతస్థితితో సమైక్యమును సాధించితిమేని మనము కూడ తదనుగుణమగు ఆత్మోన్నతిని పొందుదుము. కనుక మహోన్నత స్థితిని పొందిన వానినే మన గురువుగా ఎంచుకొనుట అత్యంతావశ్యకము.

అందుచేతనే మనము ఎన్నుకొను మార్గదర్శకుడు అత్యంత ఉన్నత శక్తిసంపన్నుడును, తన అసాధారణ బలసహాయము చేత చూపు మాత్రమున చిక్కులను విడదీయగల సమర్థతకలవాడై ఉండవలెను. అట్టివాడు కేవలము పరిపూర్ణత్వమును పొందినవాడు లేక అహంభావము పూర్తిగా తొలగ ద్రోలినవాడు అయివుండవలెను. అందుచే మనము ప్రేమాకర్షణ భావములు కలిగి, అట్టి మహాశక్తి సంపన్నునితో సంబంధమేర్పరచుకొనవలెను. మనమదిలో అతనిగూర్చి ఏ తీరున భావించెదము అన్నది అంత ప్రధానము గాదు. అతనిని మిత్రుడని, గురువని, సేవకుడని, మనకు ఇష్టం వచ్చినట్లు పిలువవచ్చును. కాని అతడు మాత్రము సామాన్యముగా పిలుచునట్లు మన మార్గదర్శకుడుగా, గురువుగానే ఉండును

సమర్థుడైన గురువునెన్నుకొనడం నిస్సందేహంగ మిక్కిలి కష్టమైన పని. నాస్వానుభవం ఆధారంగా యోగ్యతను నిర్ణయించే ఒక సులభ పద్ధతిని నేను మీకు తెలుపుతాను. నీకు ఒక వ్యక్తిని కలయుట తటస్థించినప్పుడు అతడి సాహచర్యం వలన శాంతి, నిశ్చలతా భావం పెంపొందుతున్నదో లేదోనని మరియు మనస్సుపై ఎటువంటి భార ప్రభావాన్ని కలుగజేయకుండా, మనస్సు యొక్క చంచల ప్రవృత్తులు తాత్కాలికంగానైనా శాంతించినవో

లేదోనని అర్థం చేసికోవడానికి ప్రయత్నించాలి. అది ఆ విధంగా జరిగినప్పుడు అతడు నిన్ను మార్గమున ముందుకు తీసుకొని పోవుటకు తగిన వ్యక్తియని నిర్ధారించుకోవాలి. ఇంకొక సమస్య కూడ ఉంది. అది ఏమన అటువంటి గురువు లభించి, అందుబాటులో ఉన్నప్పటికి కూడ, అతడు ఏదో ఒక అద్భుత మహిమను ప్రదర్శిస్తేనే కాని అతనిని ఆధ్యాత్మికంగా మన సహాయానికి, రక్షణకు అద్భుత మహత్యాల్ని ప్రదర్శించే వాడు, ఆసన ప్రాణాయామాల అసాధారణ గారడీ కృత్యాలు చేసేవాడు, మాయ, జీవము, బ్రహ్మాముల తత్వంపై పండితోపన్యాసాల్నిచ్చేవాడు కాక, తన అంతఃశక్తిచే సాధన సమస్యలను పరిష్కరించి, మార్గంలోని అవరోధాల్ని తొలగించి మనకు సహాయపడేవాడు మనకు గురువుగా వుండటం అవసరం. మీలో శాంతి నిశ్చలతాభావాల్ని వృద్ధిచేసి, తన ప్రభావంచే మనస్సులోని నిర్విరామతను సద్దుమణచగలవాని సాంగత్యం అదృష్టవశాన్న లభ్యమైతే అతడు ఇంద్రియాల పరిధికతీతుడని, తన అంతఃశక్తులను ప్రయోగించి మీ జీవిత సమస్యను పరిష్కరించడంలో సహాయం చేయుటకు అర్హుడని తెలుసుకోవాలి. భక్తి ప్రేమలతో అతనితో సంబంధమేర్పరుచుకుంటే మీ స్వభావం కూడ ఆ విధంగానే రూపొందుతుంది.

ప్రతి ఒక్కరు రెండు మూడు సార్లు ఆలోచించడం అవసరం. అభిప్రాయంలో మార్గాన్న మనలను నడిపించే సామర్థ్యం కల వ్యక్తి మనకు తారసిల్లినప్పుడు మొదట అతనితో తగినంత సాంగత్యంఏర్పరచుకుని దానివలన మన మానసిక పోకడలలో ఎంతవరకు మార్పు వచ్చిందో అంటే అవి క్రమంగా సద్దుమణుగుతున్నాయా మామూలు పద్ధతిలోనే కొనసాగుతున్నాయా నిర్ణయించుకోవాలి. మన హృదయంపై అతడి సాంగత్య ప్రభావం చివరకు ఏవిధంగా వుండాలో అదేవిధంగా వుందా లేదా అనే విషయాన్ని అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి. ప్రస్తుత పతనకాలంలో అటువంటి మార్గదర్శకులు, గురువులు లభించడం నిస్సంశయంగా అరుదు. అందులో దానిపై ఆధిపత్యాన్ని కలిగిన వారు మరింత అరుదు.

Guru – Sermons గురువు - ఉపన్యాసాలు

మనము ప్రసంగముల కేగుదుము; గీతోపన్యాసముల విందుము. ప్రతిదినము నియమము తప్పక భగవద్గీతా భాగముల వల్లింతుము. దానిపై గొప్ప పండితులు రచించిన వ్యాఖ్యానములు పఠింతుము. కాని వీటివలన మనయందెట్టి ప్రత్యక్ష ఫలితము కలుగుచున్నది? మనలో ఏ యొక్క రైనను ఎన్నడైనా అందు పేర్కొనిన స్థితులలో నొక్క టైన అనుభవపూర్వకముగా గడించగల్గిరా? “జగం మిథ్య," "అహం బ్రహ్మాస్మి" యిత్యాదిపదములు వల్లించవచ్చును. కాని పదరూపమున ఉచ్చరించు దాని భావము అంతరంగికముగా అనుభవమున పొందలేదు. గీతలో శ్రీ కృష్ణభగవానుని ముఖాంతరమున విన్నప్పుడు అర్జునుడు అనుభవమున సాధించిన స్థితులు అందులో ప్రసంగించినట్లేవరును సాధించలేదు. మహాభారత యుద్ధప్రారంభ సమయమున కృష్ణపరమాత్ముడు అర్జునునికి బోధించిన దాని వ్యాఖ్యయే యిప్పటి భగవద్గీత. వాగ్రూపమున వివరించిన స్థితులే శ్రీ కృష్ణపరమాత్మ అర్జునుని హృదయమునందు ప్రసరింపజేసెను. తత్ఫలితముగా అర్జునుడు లోపలను, వెలుపలను అంతటను కూడా ఒకేస్థితి విస్తరిల్లి యుండుట ప్రత్యక్షముగా అనుభూతి చెందెను. అట్లు అతడు విన్న ప్రతి శబ్దము నేరుగా అతని హృదయమునకు చేరి శాశ్వత ఫలితము చేకూర్చెను. ఆధునిక గీతాప్రబోధకులు శ్రోతల మనస్సులందు వాంఛిత ఫలితము కల్గించలేకపోవుటకు కారణము గీతయందు వివరించియున్న స్థితులను ప్రసరింపజేయు శక్తి వీరియందు లోపించుటే. గీతలో చర్చించిన వివిధ మానసిక స్థితులు నిజానికి మానవుడు తాను ఆధ్యాత్మిక మార్గమందు పయనించునపుడు లభించు వివిధ దశలే. అవి లోననుండి తమంత తాముగా వికసించును. కాని అపక్వ దశ యందుండువారు అట్టి మానసిక స్థితిని సాధించుటకు సంప్రదాయ పద్ధతులను అనుసరించినచో అంతరంగిక స్థూలత్వము పెరిగి మన పురోగతిని నిరోధించును.

Guru – Teacher గురువు - బోధకుడు

మత సిద్ధాంతములలోని నిర్దుష్టతను వివరించగలవాడు గాని, చేయదగినవి, చేయతగనివి నిర్ణయించగలవాడు గాని నిజమైన బోధకుడు కాడు. మనలో రమారమి ప్రతి యొక్కరికిని ఇది చాలినంత తెలియును. గురువునుండి మనకు కావలసినదిం కేమనగా ఆత్మవికాసము కలుగజేయు ప్రేరణయును, యోగమార్గమున పురోగమించు సమయమున అతని ప్రత్యక్షాధారమును, విజయము కోరినచో అట్టి గురువునే వెదకికొనవలెను. కావున మనము ఆధ్యాత్మిక మార్గదర్శకుని నిర్ణయించుకొనునపుడు పరిగణింపవలసినది ప్రాప్తి క్షేత్రమున అతడు సాధించిన విజయములు తప్ప ఆతని పాండిత్యమో, అద్భుత శక్తియో కాదనుట తేటతెల్లము. తాను స్వతంత్రుడైననే నిన్ను శాశ్వత బంధవిముక్తుని జేయగలడు.

Guru – Types గురువు - రకాలు

యిప్పుడు సాధారణంగా మన మధ్యలో జరుగుతున్న ప్రతి విషయానికి బాధ్యులైన పెద్దమనుష్యులలో వివిధ రకాల వారిని గురించి ఆలోచించు. వారిలో కొందరిని గురువులుగా భావిస్తున్నాం.

వారీ క్రింది విధంగా ఉన్నారు.

1. గురు సిప్లి నిమ్న తరగతికి చెందిన గురువు
2. గురు కితాబి గ్రంథపఠన జ్ఞానానికి సంబంధించిన గురువు
3. గురు అజ్లి జన్మతః గురువు
4. గురు ఫజ్లి ఉన్నత శ్రేణి గురువు
5. గురు “అజ్లి-ఫజ్లి” జన్మతః అత్యున్నత శ్రేణికి చెందిన గురువు

నిమ్న తరగతికి చెందిన గురువు భూత ప్రేతాలను ఆరాధించమని చెబుతారు. వారికి కొన్ని మంత్ర శక్తులు తెలుసు.

గ్రంథ పఠన జ్ఞానం కల గురువులు కేవలం గ్రంథాల ప్రమాణం ఆధారంగా యితరులను సాధన చేయమని చెబుతారు. ఆ సాధనల ఉద్దేశంతో వారికి నిమిత్తం లేదు. అవి ఎటువంటి పరిస్థితులలో ప్రయోజనకరాలవుతాయో వారికి సంబంధం లేదు.

జన్మతః గురువులు ఏదో సాధనాపద్ధతులను చేయవలసిందని చెబుతుంటారు. మనుష్యులు సుడిగుండంలో చిక్కుకుపోకుండా ఉన్నట్లయితే వారు ఏదో ఒకానొక రంగంలో పరిపూర్ణత్వాన్ని పొందవచ్చు. కాని ఒకవేళ వారు, సుడిగుండంలో చిక్కుకుంటే,వారిని బయటకు లాగుట అట్టి గురువులు శక్తికి మించిన పని.

ఉన్నతశ్రేణికి చెందిన గురువులకు “ఫబ్లి” అనే పదాన్ని ప్రయోగించాను.వారు ఎల్లప్పుడు దైవకృపానుగ్రహాలను ఆస్వాదిస్తూ వాటిని యితరులను చక్కదిద్దుటకు ఉపయోగింపగల సమర్థులు. ఇంకనూ మరొక తరగతికి చెందిన గురువులు ఉన్నారు.

వారిని “అబ్లి-ఫబ్లి” అని అంటారు. వారిని కనుక్కోవడం మహా కష్టం. అత్యున్నత శ్రేణికి చెందిన యీ గురువు మహోత్కృష్టమైన ఆ మూలస్థితిని చేరి, నిరంతరం మూలంతో సంబంధాన్ని కలిగి ఉంటాడు. అందువలనే సోదరా, అటువంటి గురువునే మనం అన్వేషించాలి. అటువంటి గురువు లభ్యం కానట్లయితే మనం “ఫబ్లి" గురువుతోనే సెట్టుకురావాలి. గ్రంథవిజ్ఞానం పై ఆధారపడిన గురువు విషయంలో అన్ని రకాలైన శంకలకు అవకాశం ఉంది. అతడి ప్రవర్తన మంచిది కాక పోవచ్చు కాని ఫబ్లి, అబ్లి-ఫబ్లి, గురువులలో ఇది అసంభవం. దీన్ని ఎన్నిమార్లు చెప్పినప్పటికి నమ్మే మనస్సులేని వారు దీనిని ఎన్నటికి నమ్మరు. కబీరు మాటల్లో చెప్పాలంటే "మొత్తం కుటుంబమే అంధులైనప్పుడు ఎవరిని నేను నమ్మించగలను?”

అబ్లి గురువు (జన్మతః గురువు) విషయానికి వస్తే, అటువంటి గురువు ఆటుపోటులు లేని ఆ మూల స్థితిని కలిగి ఉన్నప్పటికీ, తన అంతరస్థితి నుండి యితరులను ఉద్దీపింపగల

సామర్థ్యం అతనికి ఉండదు. కాని ఫజ్లి గురువు దీనిని చేయగలడు. దివ్యానుగ్రహాన్ని అభ్యాసిలోకి పంపగలడు. దీనిలో రెండు రకాలున్నాయి. దివ్యకృప అప్రయత్నంగా అతనిలోకి ప్రవహించినప్పుడు, తన వంతు భాగాన్ని యితరులలోకి పంపుతాడు. ఆ దివ్యకృప ప్రవహించక మునుపు అతడా విధంగా చేయలేడు. ఆ దివ్యకృపను తను లోబరుచుకొని దాన్ని తన యిష్టం వచ్చినప్పుడు యితరుల్లోకి పంపగల సమర్థుడే ఆ కృపను పూర్తి ఎరుకతో యితరుల్లోకి పంపగలడు. మన సహజ మార్గంలో ప్రతి ప్రశిక్షకుడు పూర్తి ఎరుకతో ఆ దివ్యకృపను ప్రసారం చేయగలడు.ఈ శిక్షణా విధానం అటువంటిది.

ఇక అజ్లి-ఫజ్లిని గురించి చెప్పేదేముంది? కనురెప్పపాటులో తాను కోరిన దానిని చేయగల సమర్థుడతడు. అట్టి మహాత్ములు అరుదుగా కనబడతారు.

ఇప్పుడు నా శిక్షణలో ఉన్న సహచరుల విషయంలో, నేను వారిని నా శిష్యులని భావిస్తే నన్ను నేనే అవమానం చేసికొన్నట్లు కాదా ! గురువర్యుల అద్భుత కృపా ఫలితంగా ఎంతో దయతో త్రెంపివేయబడిన ఆ బంధాల ముడిని తిరిగి విధించుకోవడమే అవుతుంది. వారు నా శిష్యులనే భావం నేను గురువుననే భావాన్ని నాలో కలిగిస్తుంది. ఆసందర్భంలో నేనిచ్చే శిక్షణ ఎన్నటికి నిష్కళంకం కాదు, అహంకార భావం నుండి నివృత్తి కాజాలదు.స్థాయికి అప్రతిష్ఠ, అవమానాన్ని తెచ్చేది ఏదైనా నాకు ఆగ్రహాన్నికలిగిస్తుంది. ఆ పరమ ప్రభువు అతి నీచమైన యీ కళంకాన్నిశాశ్వతంగా మన సంస్థనుండి దూరంగా ఉంచుగాక! ఇప్పుడు ఎవరినీ నా శిష్యునిగా భావించకుండా ఉండుట వలన, అతడు అనుచితంగా ప్రవర్తించినప్పటికి నేను లక్ష్యపెట్టనవసరంలేదు. మీరు దీనిని మీహృదయ చక్షువుతో పరిశీలిస్తే, అది అస్తిత్వరహిత భావాన్ని(non-beingness) పెంపొందిస్తుందనే విషయాన్ని గమనిస్తారు. ఆ విధంగా ప్రారంభంనుండే మనం చివరకు చేరవలసిన ఆ భావాన్నిచేపడుతున్నాం.

Unworthy Guru అయోగ్యుడు గురువు, అనర్హుడగు గురువు

మన సంస్థయందు ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చుటకు సాధారణముగా ఈ స్థితియందు గూడ అనుమతి నొసగుటలేదు. తాను గురువునను భావమును లేశమైనను హృదయమునందు

చొరనీయకయున్నప్పుడే ఎవడైనను శిక్షణ నొసంగు కార్యమునకు తగును. తన జీవితమున నొకమారైనను తాను గురువునన్న భావము మనస్సునందు పొడసూపినవాడు జీవితపర్యంతము గురువు అగుటకు అనర్హుడగునని నా విశ్వాసము. ఈ భావము కలదనుటే అతడు తన హృదయమున స్వాభిమాన, స్వాతిశయములు కలిగియుండుటను సూచించును. గురువుననెడి భావము వచ్చినచో అది త్వరలోనే దట్టమగు అహంకార రూపమైన గర్వముగాను, అటుపై గురువులో ఉండరాని అతిహీనమగు లోపముగాను పరిణతి చెందును. అందుచేత తాను గురువుగా రంగమున ప్రవేశించక మునుపే ఈ దుర్గుణములను పోగొట్టుకొనుట అవసరము.

నీ గురువు సంస్కార, మాయాహంకార బంధములనుండి విడివడనివాడై యున్నచో నిన్నా బంధములనుండి విడిపించుట అతనికి అసాధ్యము. నీవొక స్థంభమునకును, నీ గురువు మరియొక స్థంభమునకును బంధితులై యున్నచో నీ గురువు నిన్నుబంధవిముక్తిని చేయుటెట్లు సాధ్యము? తాను స్వతంత్రుడుగానున్నవ్యక్తియే నిన్ను బంధముల నుండి విడిపించగలడు. స్వాధిక్యమును పెంపొందించుకొనుటయో, స్వలాభాపేక్షయో ప్రధానోద్దేశ్యముగాగల అనర్హులగు గురువుల మార్గదర్శకత్వమునకు లొంగినవారు అనేక సందర్భములందు ఈ కారణము చేతనే తప్పు దారినిబడిరి. ఇది దృష్టిలో నుంచుకొనియే గురువులు సాధారణముగా తప్పుడు నటనలవలన తమ పదవీ గౌరవములను కాపాడుకొనుటకు తాపత్రయపడుచుందురు. తమకంటె ఎక్కువ పురోగమించినట్టి వారి, ఎక్కువ సాధించినట్టి వారి శ్రేష్టత్వమును అంగీకరించుట వారి అధికార పదవీగర్వములకు అమోఘమగు దెబ్బ. ఇది అనాగరిక అహంకారమే కాని వేరు కాదు. అట్టి గురువును ఆశ్రయించినచో అటువంటి గర్వభావము సంక్రమించును. అది అతినీచమగు స్థూలత్వరూపము. అది ఆధ్యాత్మిక పురోగతికి తప్పక ప్రతిబంధకమగును. ఈ చెడు ఉన్నంతవరకు మోక్షమెన్నడును సాధ్యము కాదు

Guru Usurp గురువు – దోపిడి

తాను గురువునని, ప్రభువునని బయలుదేరినవాడు నిజముగా భగవంతునికి చెందవలసిన స్థానమును అక్రమముగా ఆక్రమించుకొన్నవాడగుననుట సుస్పష్టము. అందువలననది కేవలము దైవదూషణేకాని వేరుకాదు

గురువు తాను అధికుడనని, అందరికన్న గొప్పవాడిననే భావాలతో నిండినవాడై ప్రవీణుడైన మార్గదర్శిగా యీ రంగంలో ప్రవేశించినట్లైన, అతడు స్పష్టంగా అసలు గురువైన ఆ దైవంయొక్క స్థానాన్ని ఆక్రమించినట్లవుతుంది. అందువలన, అతడు యితరులకు కావలసినంత మేరకు ప్రయోజనాన్ని చేకూర్చలేడనేది నిశ్చయం.

Worthy Guru యోగ్యమైన గురువు

సాధారణముగా ఆధ్యాత్మిక బోధకుడు కనీసము బ్రహ్మాండమండలమనెడి (విరాట దేశమనియు పిలువబడు) స్థితివరకైనను పురోగతి సాధించినగాని యితరులకు శిక్షణ ఇచ్చుటకు అర్హుడని తలవరాదు. ఈ స్థూలప్రపంచములోనికి వచ్చుటకు పూర్వము ప్రతివస్తువు ఏ సూక్ష్మరూపము దాల్చియుండెనో ఆ రూపమును పొందినపుడు కలుగు దశయే బ్రహ్మాండమండల దశ. అట్టి స్థితితో అనుసంధానమేర్పరచుకొన్న గురువు నిరంతరము అక్షయశక్తి భాండాగారముతో సంబంధము కలిగియుండును. అట్లుగాక స్థితిని పొందక పూర్వమే ఎవరైనను ఇతరులకు ఆధ్యాత్మిక శిక్షణనిచ్చు పనికి పూనుకొన్నచో అతడు తనయందున్న శక్తిని కోలుపోనారంభించుటే గాక తన శిక్షణలో ఉన్నవారి సంస్కారముల చేతను, స్థాల్యము చేతను కాలుష్యమొంది తత్ఫలితముగా త్వరలో తానే నాశనము చెందును. మన సంస్థయందు ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చుటకు సాధారణముగా ఈ స్థితియందు గూడ అనుమతి నొసంగుట లేదు.

సామాన్య నియమానుసారంగ ఏవిధమైన సంకల్ప ప్రయత్నం లేకుండానే కాంతి దానంతటదే ప్రవహించాలి. ప్రజలు తమకు తెలియకుండానే ఒక వ్యక్తినుండి ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొంద నారంభించినప్పుడు, అతడు శిక్షకుడుగా చేయబడుటకు అర్హుడు

ప్రశిక్షకునిగా ఉండుటకు నీకు అర్హతలేదని అనుకుంటున్నావు. భావం ఉన్నప్పుడు ఒక వ్యక్తి ప్రశిక్షకుడు కావడానికి ఎంతోకాలం అవసరం ఉండదు. గురువర్యుల కృపవలన అప్పుడు అతనిని ఆ స్థాయికి ఒక్క క్షణంలోనే పైకి తీసికొని రావడం సాధ్యమవుతుంది.

GURUMTA 'మన్మతులు', 'గురుమతులు'

మహర్షులు శిష్యులను 'మన్మతులు', 'గురుమతులు' అని రెండు ముఖ్యవర్గములుగా విభజించిరి. తొలివర్గమునకు చెందినవారు ప్రాపంచిక దుఃఖములనుండి విడుదల, సంపదలవంటి ఏదో ఒక ప్రాపంచిక లాభము దృష్టిలో ఉంచుకొని గురువు వద్దకు వచ్చువారు. వారికోరికలు నెరవేరు ఆశ ఉన్నంతవరకే వారానికి విధేయులై యుందురు. ఈ విషయమున నిరాశ చెందినచో వారిక ఉండరు. అట్టి శిష్యుల విషయమున నమ్రతావిధేయతలన్న ప్రశ్నయే ఉదయించదు. శరణాగతి మాట చెప్పనేల? గురుమతులనబడు శిష్యులు గురువు యొక్క ఆజ్ఞలను అన్ని విషయములందును తలదాల్చి, అన్ని విధముల అతని యిచ్చకు విధేయత నమ్రతతో మొదలగును

ఇప్పుడు వివిధ తరగతులకు చెందిన శిష్యులను గురించి

చెబుతాను:

1. స్వార్థపరుడు

2. “ఫజ్లి”

3. అఫ్లా

4. భక్తుడు

5. మురాద్తమ

స్వీయ ప్రయోజనాలను పొందగోరువారు స్వార్థపరులైన శిష్యులు. ఒక వ్యక్తి మహాత్ముడు, దైవభక్తుడని తెలిస్తే వెంటనే మహాత్మునితో సంబంధమేర్పచుకుని, ప్రాపంచిక లాభాన్ని పొందాలనే భావంతో అతడి వద్దకు పరుగెడతాడు. ప్రాపంచిక విషయాలతోనే సంబంధం గల అటువంటి వ్యక్తులు ఏపని చేయరు. వారు తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేరుటకు సత్సంగంలో పాల్గొంటారు. పొగడ్తలతో కావలసిన విషయాలను నెరవేర్చుకుంటారు. ఆ పని అయిపోయిన తరువాత మెల్లగా జారుకుంటారు. వారి పని నెరవేరక పోయినప్పటికి కూడ, వెనుతిరుగుతారు. ప్రేమానుబంధాలతో వారికి ఏమాత్రం పని లేదు.

"ఫజ్లి" తరగతికి చెందినవారు అప్పుడప్పుడు ధ్యానానికి కూర్చుంటారు. అది కూడ ఆనందపూరిత వాతావరణంలో ఉత్సాహమనస్కులై ఉన్నప్పుడు మాత్రమే. వారికి ఎటువంటి హృదయానుబంధం లేదు. అఫ్లా తరగతికిచెందిన వారిలో ఉన్నతమైన ఆరాధనకు సంబంధించిన సంస్కారాలు ఉంటాయి. వారు ఆరాధనను చేయాలని, దానిని కొనసాగించాలని కోరుకుంటారు. వారిలో కొందరు పురోగమించి, భక్తుని స్థాయికి చేరుకోవచ్చు. కాని కొందరు ప్రపథమం నుండి భక్తుడి స్థితిలోనే ప్రారంభిస్తారు. గురువును ఎంతో గాఢంగా ప్రేమించువాడే భక్తుడు. అతడు సదా తన గురువుతో ఆంతరంగిక సంబంధాన్ని కలిగి ఉంటాడు. ఇటువంటి మనుష్యులు శిష్యుడికి ఉండవలసిన లక్షణాలన్నిటిని కలిగి ఉంటారు. భక్తులలో ఒకరో, యిద్దరో, అరుదుగా "మురాద్" స్థితిని పొందుతారు. గురువు యొక్క ప్రేమకు లక్ష్యవస్తువు అయిన వాడే మురాద్. వేరుమాటలలో చెప్పాలంటే, గురువు దృష్టి సదా అతడిపైనే కేంద్రీకృతమై ఉంటుంది. అతడిని ప్రేమించబడిన వ్యక్తిగా పేర్కొనవచ్చు కూడు. అటువంటి వ్యక్తులు అరుదుగా కనబడుతారు. ఈరోజుల్లో "మురాద్ కనబడడం మిక్కిలి అపురూపం. అదేవిధంగా గురువులు కూడ అరుదు. ఈ రోజుల్లో దేహానికి ఎన్ని రంధ్రాలున్నాయో అంత మంది "మురీద్" లను చూపగలం కాని "మురాద్" లు మాత్రం చాల అరుదు అని పూజ్య లాలాజీగారు ఒక ఉత్తరంలో నాకు వ్రాసారు.

HABITS అలవాట్లు

అభ్యాసి తన చుట్టును గల మోహావలయమును భేదించుటకు అనుకూలముగ తన అలవాట్లను మార్చుకొనవలెను, ఎట్లనగా చెవులు మంచి విషయములనే వినునట్లును, కనులు మంచి దృశ్యములనే చూచునట్లును, హృదయము సద్విషయములపైకి మాత్రమే పోవునట్లును ప్రయత్నించవలెను. ఆ మార్గమును అనుసరించు వానికి ఇటువంటివి మరెన్నో తెలుస్తాయి. హృదయపూర్వకముగ వలను ఛేదించు ప్రయత్నములు చేయవలెను. ప్రతి ఘట్టమునందును దీనికి ధ్యాన సాధనలు గలవు. కాని ప్రతిచోటా అభ్యాసికి దృఢసంకల్పము విశ్వాసము అత్యవసరము.

HAND AUFS HERZHANKERING ఆశయం

"హృదయం మీద ప్రమాణం చేయి." సత్యం కోసం

HANKERING కోరికలు

ఈ విధానంలో ఏకైక పరతత్వమైన ఆ దైవారాధనకు తప్ప మరి దేనికి ఎంత మాత్రం అవకాశం లేదు. దీనితో పాటు దేవుళ్లు, దేవతల ఆరాధనను కొనసాగించడం అనేది ఏమాత్రం సాధ్యం కాదు. దానిని విడిచి పెట్టలేనంత బలహీనత ఎవరికైన ఉన్నట్లయితే, దానిని విడిచిపెట్టమని నేనతడిని నిర్బంధించలేను. కాని అటువంటి సందర్భంలో అతడి ప్రగతికి నేను బాధ్యుణ్ణి కాలేను. అవసరం లేని దానిని విడిచి పెట్టడానికి వారు సిద్ధంగా లేనప్పుడు, యితర మార్గాల కొరకు యితరుల వద్దకు వారెందుకు వెళ్ళవలసి వస్తుంది? వారు యితర మార్గాలు, పద్ధతుల వెంట పడడమే, తామనుసరించే దానిలో వారికి గట్టి నమ్మకం లేదని, తమ హృదయాంతరంలో దానిలో ఏదో తప్పుని, లోపాన్ని గుర్తించారని నిరూపిస్తుంది. సరైన విధానానికి దారి చూపమని కొంతకాలం ఆ దైవకృపకై శ్రద్ధతో ప్రార్థించడమే వారనుసరించదగ్గ ఏకైక మార్గం. ప్రత్యక్ష నిదర్శనం కల సాధన కోసం అనుభవపూర్వకమైన ఆధ్యాత్మిక శిక్షణావిధానాన్ని అనుసరించడం ముఖ్యావసరం. దీనికి మనకు సరైన మార్గదర్శకత్వం కావాలి.

HANUMAN హనుమాన్

రామాయణ కాలములో (రావణాసురుని కోట దహించుటకు) లంకాదహనమునకు సింహళ ప్రాంతమందలి సముద్రజలమున కల్గొన్న ఒకానొక వాయుశక్తిని హనుమంతుడు తన చిచ్ఛక్తి ప్రభావమున నుపయోగించెను. అది యింకను అక్కడ నున్నదో లేదో నవయుగ శాస్త్రజ్ఞులు ప్రయత్నించి చూడగలరు. పాశ్చాత్యులు మహాయంత్ర సహాయమువల్ల చేయుపనిని హనుమంతుడు తన చిచ్ఛక్తిచేతనే యొనర్చెను.

HAPPIEST MAN సంతోషకరమైన మనిషి

సంతోషం లేని జీవితంలో కూడా సంతోషంగా ఉండేందుకు ప్రయత్నించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ సంతోషంగా ఉండే వాడు సాధువు, మరియు అది అతని యొక్క విధి.

సాధారణంగా ప్రాపంచిక బంధాలే దుఃఖానికి కారణాలు; అందులోను వాటికి అనుచిత ప్రాముఖ్యాన్ని ఎవరిస్తారో వారికి మాత్రమే అవి ఎక్కువ దుఃఖకారకాలు అవుతాయి. మనిషి తన దృష్టిని దుఃఖాలనుండి, క్లేశాల నుండి దూరంగా మళ్లిస్తే బాధించే లక్షణం వాటికి చాల వరకు తగ్గిపోతుంది. అందువలన వాటికి అనుచితంగ అంటి పెట్టుకోకుండా వుండే అలవాటును ఏర్పరచుకోవాలి. అప్పుడు మాత్రమే అతడు అన్ని పరిస్థితుల్లోను సంతోషంగా వుండగలడు.

HAPPINESS ఆనందము

ప్రతి జీవి ఆనందంగా, ప్రశాంతంగా వుండాలనేదే ప్రకృతిలో దాగియున్న సూత్రము. మనము దానికి వ్యతిరేకంగా జీవిస్తే, పరతత్వపు ఆజ్ఞను కాదన్నట్లే. మనంతా కుటుంబీకులమే. అయితే ఇతరులపట్ల మన ప్రవర్తనలో సమత కలిగియుండాలి. అంతేగాక డబ్బు ప్రతిచోట మనకు అవసరమే. మన పోషణకు, హాయిగా జీవించడానికి దానిని సంపాదించడం మన విధి. అయితే డబ్బును దానికొరకు మాత్రమే ప్రేమించడం ఒక జబ్బు, నీచమైన కోరిక అని 'డన్స్' అన్నాడు.

జీవితావసరాలు చాలా తక్కువగా వుండాలి. "నిరాడంబరంగా జీవించు, ఉన్నతంగా అలోచించు," అనేది ఒక ఆంగ్ల సూక్తి. బంధములలో యున్నను అనాసక్తితో యుండటమే మనకు కావలసినది.

HATHA YOGA హఠయోగం

శుద్ధిపరచుటకు హఠయోగ మెక్కువగా శారీరకాభ్యాసముల నియమించును. వాటిలో కొన్ని అనేకులకు కఠినమును, ప్రయాసకరమైనవి అగును.

" హఠయోగంలో ఆజ్ఞా చక్రము దాటి వెళ్లడం సాధ్యము కాదని నేను మీకు నమ్మకంగా చెప్పగలను. దీనికి తోడు దానిలో వేరొక తీవ్ర లోపం కూడ ఉంది. హఠయోగపు శారీరక అభ్యాసాలతో మనం సాధనను మొదలు పెట్టినప్పుడు, అవి మన శారీరక ప్రయత్నాలనే అహంభావపు ఎరుక ఆద్యంతము మనల్ని వెన్నాడుతూనే ఉంటుంది.

మార్గములో ఎదురయ్యే మరొక కష్టమేమిటంటే ఈ కాలపు ప్రజలకు 'యోగ'మంటే భయం పట్టుకుంది. ఎందుకంటే, ఎప్పుడు యోగాన్ని గురించి మాట్లాడినా, వారి మనస్సులు హఠయోగము, ప్రాణాయామము మొదలైన వాని వైపు మరలును. ఈ విధానములు చాలమందికి అపాయము కలిగించి ఉండవచ్చు.

HATRED ద్వేషం

తండ్రిని, తల్లిని, సోదరుని, పుత్రుని తమ శత్రువులుగా భావింపమని ప్రజలకు చెప్పే డాంబిక జ్ఞానులతో నేను ఏకీభవించను. నామట్టుకు నేనా సూత్రాన్ని ఏ విధంగానైనా అనుసరించడానికి ఎన్నడు యిష్టపడను. వారి అభిప్రాయం ఏమైనప్పటికీ వారు ప్రజలను వారి పవిత్రపరమోద్దేశానికి తుదకు భంగం కలిగించే వాటిని బోధిస్తూ చిక్కుల్లోకి లాగుతున్నారని నాఉద్దేశ్యం. ఆ అభ్యాసాన్ని చేపడితే అది ద్వేషవైముఖ్య భావాలను పెంపొందిస్తుంది. అవి మన ఆధ్యాత్మిక పరమోద్దేశాన్ని సమానంగా దెబ్బతీస్తాయి.

దైవం ఏ కులానికి, మతానికి, సంఘానికి చెందడు. అందువలననే మనిషికి మనిషికి ప్రాతిపదికపై భేదభావం వుండరాదు. ఇది ఒక దైవ లక్షణం. దీనిని తనలో మిళితం చేసికోడానికి ప్రతి వ్యక్తి ప్రయత్నించాలి. అట్లు గాక దీనులను, అల్పులను ద్వేష భావంతో హీనంగా చూసినట్లయితే ధర్మ మార్గాన్ని తప్పిన వారమవుతాం. దైవం ప్రతి ఒక్కరిలోను వున్నాడు. అందుచేతనే ఎవ్వరిని కూడా ద్వేష భావంతో చూడడానికి కారణం లేదు. ఇది అభ్యాసి పయనించే మార్గంలో అతడికి ఎదురయ్యే స్థితులలో ఒకటి.

HEALTHY అనారోగ్యమైన

అనారోగ్యమనే మానసిక భయాన్ని వదులుకోవాలి. నీవు ఆరోగ్యంగా ఉన్నానని భావించుము. అప్పుడు మాత్రమే నీవు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుసుకుంటావు. ఆరోగ్యంగా ఉన్నమనిషి తాను అస్వస్థుడనని సదా భావిస్తూ ఉంటే అతడు కనీసం సగమైన అస్వస్థతకు గురి అవ్వడం తథ్యం. దుర్బలత్వానికి తావు యివ్వవద్దు. ప్రకృతిలోని ప్రతీ దానిని మనిషి కలిగి ఉన్నాడు, కాని అతడు దానిని పరిగణనలోకి తీసికొనడం లేదు. మనిషి తన దృష్టిని ధ్యేయంపైనే తప్పకుండ నిలిపి ఉంచాలి. సాధన విజయవంతం కావడానికి అత్యంతావశ్యకమైన ఆరోగ్యవిషయంలో కూడా అంతే అయి ఉండాలి

HEALTH AND SELF-RESPECT

నేను చేసినట్లుగా నీవు అర్హత లేని వ్యక్తులతో సంస్థను నింప వలదు. నీవు నీ ఆరోగ్యం గూర్చి శ్రద్ధ వహింపుము. నీవు ముమ్మందు ఇంకా పని కలిగి ఉన్నావు ఔషధాలు మాత్రమే పూర్తిగా సహాయము చేయవు. కాళ్లల్లో కూడా కదలిక ఉండాలి. నీవు ఉదయం షికారుకి వెళ్ళలేక పోతే సాయంత్రం వెళ్లాలి. నీవు చాలా సమయం వృధా చేస్తున్నావు. విద్యా సంబంధమైన సామర్థ్యాన్ని వృద్ధి చేసు కోవాల్సిన అవసరముంది.

సమర్పణ: కొంత అనారోగ్యం వలన మరికొంత బద్దకం వలన నేను సరిగా పని చేయలేక పోతున్నాను. ఈ విషయంలో నాది మాత్రమే తప్పు.

జవాబు: అది నా తప్పు నీ తప్పులన్నీ సమానంగా నా తప్పులే అవుతాయి. నాకు బాధగా వున్నది. బాధను అనుభూతి పొందాను. వేళకు భోజనం చేయుము. సమయం చిక్కితే విశ్రాంతి తీసుకో. పాలు నీకు మంచివి. నెయ్యి నీకు అంతగా మంచిది కాదు. నీవు మనసులో రెండు విషయాలు గుర్తుంచుకోవాలి –

1 ఆరోగ్యము 2 ఆత్మ గౌరవం.

సమర్పణ: ఆత్మ గౌరవం అంటే మాటకు నేను అర్థం చేసుకున్నది ఇతరులు ఏది చేస్తే మనకు ఇష్టం ఉండదో అది మనం ఇతరులకు చేయరాదు.

జవాబు: ఇది అంతా సత్య-యుగానికి అన్వయిస్తుంది. దాని అర్థం తను ముక్తసరిగా ఉండటం ఎవరికి ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం, అంటే చర్చకు సుదీర్ఘమైన అవకాశం ఇవ్వకపోవడం; ఒకరి ఇంటి రహస్యాలను అందరికీ బహిర్గతం చేయకపోవడం; తనను తాను బలహీనుడిగా తలచక పోవడం; ఇతరులు నీపట్ల అసభ్యంగా మారేలా ఏదైనా మాట్లాడకూడదు- ఇదంతా ఆత్మగౌరవానికి నిర్వచనం.

హృదయం:

మా సంస్థలో అనుసరించే పద్ధతి, హృదయ స్పందనలను మీరు అనుభూతి చెందే చోట హృదయంపై ధ్యానం చేయడం. ఇదే పద్ధతిని పతంజలి కూడా చెప్పబడినది. దీని వెనుక ఒక గొప్ప తత్వశాస్త్రం ఉంది. హృదయం రక్తానికి పంపింగ్ కేంద్రం. అది శుద్ధి చేసిన రక్తాన్ని శరీరంలోని అన్ని భాగాలకు మరియు అతి చిన్న కణాలకు పంపుతుంది. ఇప్పుడు మనం ధ్యానం కోసం హృదయాన్ని కేంద్రంగా తీసుకున్నాము. మన శరీర వ్యవస్థలో ప్రవహించే రక్తం ప్రభావితమవుతుంది. ఇది కేంద్రకం మరియు అది నిర్దేశించబడిన చోటల్లా శక్తివంతమైన కదలికను సృష్టిస్తుంది. ఇది మనస్సు పనిచేయడానికి క్షేత్రం మరియు దీని ద్వారానే మనం వివేక శక్తిని అభివృద్ధి చేసుకుంటాము. దైవిక శక్తి అవరోహణ కోసం సూక్ష్మ శక్తి ఈ ప్రదేశంలో పనిచేస్తుంది. సజీవ మరియు నిర్జీవ వస్తువుల మధ్య అనుసంధాన సంబంధం అత్యంత

స్పష్టంగా అనుభూతి చెందే ఏకైక ప్రదేశం హృదయం మాత్రమే. ఈ కారణంగానే హృదయంపై ధ్యానం చేయడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాకుండా, హృదయం మనస్సు యొక్క కార్యక్షేత్రం. మనస్సు ఎల్లప్పుడూ ఉన్నట్లే ఉంటుంది. మనస్సు యొక్క కార్యక్షేత్రంగా ఉన్న హృదయాన్నే సరిదిద్దాలి. అందువల్ల, ధ్యానానికి అత్యంత సరైన ప్రదేశం, ప్రవాహం పైకి లేదా క్రిందికి ప్రవహించే చోటు మాత్రమే కాగలదు. అది హృదయం మాత్రమే కాగలదు, మరేదీ కాదు. కేవలం ఆనందం కోసం ఒకరి హృదయాన్ని అర్పించడం అధార్మికం.

మెదడు మాత్రమే అన్నింటినీ ఆలోచించినప్పుడు, మనం హృదయంపై ఎందుకు ధ్యానం చేస్తాము? హృదయం మనస్సు యొక్క కార్యక్షేత్రం, మరియు శరీరంలో మరియు మెదడులో ఉన్న అన్ని ప్రదేశాలు, వాటిలో దాదాపు అన్నీ హృదయంలోనే కనిపిస్తాయి, మరియు దానిపై ధ్యానం చేయడం ద్వారా, ఆ ప్రదేశాలన్నింటినీ శుద్ధి చేయడానికి ఇది సహాయపడుతుంది.

విలీన స్థితి, దాని పరిమితులను దాటి, తాదాత్మ్య రూపాన్ని పొందినప్పుడు, అప్పుడు వచ్చే ఆలోచనలన్నీ హృదయం నుండే ఉద్భవిస్తాయి.

హృదయం తన దిగువ స్థితిలో వ్యతిరేక దిశలో ఎలా పయనిస్తుందనేది అంత సులభంగా అర్థం చేసుకోలేని సమస్య. ఈ రహస్యాన్ని విడదీయడానికి నేను ప్రయత్నిస్తే, ఆ దశ మారిందని మరియు జీవితం రూపాంతరం చెందిందని చెప్పడం తప్ప, దానిని వ్యక్తపరచడానికి నాకు మాటలు దొరకకపోవచ్చు. అప్పుడు హృదయం లోపభూయిష్టమైన మానసిక కార్యకలాపాలకు క్షేత్రంగా ఉండటానికి బదులుగా, ప్రకృతికి ఆధారంగా మారుతుంది. ప్రతిదీ వాస్తవంగా మారుతుంది. హృదయం యొక్క స్థానం భౌతికంగా దాని స్వంత స్థానంలో ఉన్నప్పటికీ, అది కూడా మారుతుంది. 'L' 'U' గా మారుతుందని చెప్పడం మరింత అస్పష్టంగా ఉండవచ్చు, కానీ దాని వివరణ కోసం 'మౌనం' అనే పదం మాత్రమే బహుశా ఉత్తమంగా ఉపయోగపడుతుంది. నేను మాంసం మరియు రక్తంతో తయారైన హృదయాన్ని తీసుకుని దానిని రెండు భాగాలుగా విభజిస్తాను. మొదటి భాగం, పైభాగం, రెండవ భాగం, క్రింది భాగం కంటే ప్రకాశవంతంగా ఉంటుంది. పై ప్రాంతం హృదయంలో మొదటి బిందువు, మరియు క్రింది ప్రాంతం హృదయంలో

రెండవ భాగం. పైభాగం గొప్ప ఋషులు చేరే ప్రదేశం. వారు ఎంతో తపస్సు మరియు త్యాగం చేసిన తర్వాత ఈ స్థితికి చేరుకుంటారు. ఈ విషయం ఇంత దగ్గరగా ఉన్నప్పటికీ, అందరికీ అందుబాటులో ఉండదు, కేవలం నిజంగా అర్హత ఉన్నవారికి మాత్రమే లభిస్తుంది. తక్కువ స్థాయి అతీంద్రియ చైతన్యం పై ప్రాంతంలో నివసిస్తుంది. మీరు ఈ ప్రాంతంలో ఉన్నప్పుడు అనేక దైవిక విషయాల గురించి స్పృహ పొందడం ప్రారంభిస్తారు. ప్రాపంచిక విషయాలతో ఎల్లప్పుడూ మత్తులో ఉండే వ్యక్తి, ఈ తక్కువ స్థాయి అతీంద్రియ చైతన్య స్థితికి కూడా చేరుకోలేడు. క్రింది ప్రాంతం సాధారణంగా సామాన్య ప్రజల ప్రదేశం, ప్రజలు సాధారణంగా క్రింది ప్రాంతంతోనే ముందుకు సాగుతారు, ఎందుకంటే వారు తమ హృదయాన్ని ప్రకాశవంతమైన స్థితిలో ఈ (పై) భాగంలోకి ప్రవేశించడానికి వీలుగా శుద్ధి చేసుకోలేదు. వారు తమ వద్ద ఉన్న అన్ని వస్తువులతో ప్రవేశించాలనుకుంటారు. ఈ విధంగా, వారు కుడి వైపున ముందుకు సాగడానికి ప్రయత్నించి, అసాధ్యమైన దానిని సాధించడానికి ప్రయత్నిస్తారు. తన శిష్యుడిని అతని వస్తువులు లేదా ఆస్తులను విడిచిపెట్టి సరైన (నిజమైన) మార్గంలో నడిపించడం యోగ్యుడైన గురువు లేదా మార్గదర్శకుడిపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.

శరీరంలోని కొన్ని అవయవాల గురించి మీకు తెలుసు. గుండె కొట్టుకోవడం కూడా మీరు గమనిస్తారు. మీరు శ్వాసను అనుభూతి చెందుతారు, ఈ విషయాలన్నింటినీ కొన్ని అవయవాల పనితీరుతో మీరు ముడిపెడతారు. ఈ భాగాలన్నీ శరీరంలోని వేర్వేరు ప్రదేశాలలో ఉన్నాయని కూడా మీకు తెలుసు. మీకు కాలేయం, గుండె, ఊపిరితిత్తులు మొదలైన వాటి గురించి అవగాహన ఉంది. మీరు నిజంగా శరీరాన్ని ఒకే యూనిట్‌గా, కానీ వస్తువు యొక్క దృఢత్వంతో చూస్తున్నారు. మీ మనస్సులో ఇది తప్ప మరేమీ లేదు. మీకు విషయాల యొక్క నిజమైన క్రీడ తెలియదు. ఈ నాటకాలు ఎక్కడ ఆడబడుతున్నాయో మీకు తెలియదు. మీరు మీ సొంత ఆలోచనలలోనే కొట్టుమిట్టాడుతున్నారని మీకు తెలియదు. మీరు మిమ్మల్ని మీరు పూర్తిగా పరధ్యానంలోకి, కలవరంలోకి నెట్టుకున్నారు. ఈ విషయాలు ఎందుకు జరుగుతాయి? ఇలాంటి ఆలోచనలు ఎందుకు మెరుస్తాయి? ఇవి రావడానికి ఎవరు మద్దతు ఇచ్చారు? ఈ విషయాలన్నింటి పగ్గాలు ఎవరి చేతిలో ఉన్నాయి, లేదా ఎవరు పరిపాలిస్తున్నారు? గుండె

మరియు మరేమీ కాదు. మీరు మీ గుండెను ఈ విధంగా తయారు చేసుకున్నారు, దానివల్ల ఇలాంటి ఫలితాలు వస్తున్నాయి. దాని పర్యవసానం కలవరం తప్ప మరేమీ కాదు. ఈ ఆలోచనలన్నీ గుండె వలనే వచ్చాయి మరియు తదనంతరం మీ చర్యలన్నీ ఈ 'వస్తువు' చేతనే నియంత్రించబడతాయి మరియు క్రమబద్ధీకరించబడతాయి; మొదటి దశలో, తెలివిగా నిర్దేశించకపోతే తప్పుగా, సరిగ్గా నిర్దేశిస్తే సరైన మార్గంలో. అంటే అది వాటన్నింటికీ యజమాని. అది తనంతట తానుగా నియంత్రించే శక్తి. మీలోని గుండె యొక్క పరిస్థితి ఇది. అది వివిధ మార్గాలలో మరియు రంగులలో పనిచేస్తోంది. సృష్టి అనే భావనతో సర్వశక్తిమంతుని యొక్క ప్రధాన ధమని దాని ద్వారా పనిచేస్తోంది. మీ గుండెలోని లోలకం లాంటి కదలిక అదృశ్య చలనం యొక్క ప్రభావం తప్ప మరొకటి కాదు, అది తన సామర్థ్యం ప్రకారం తన స్థానంలో తన పాత్రను పోషిస్తుంది. అందువల్ల, దాని పనితీరు దాదాపు అదృశ్య చలనం వలెనే ఉంటుంది. చూడండి, ధైవిక అదృశ్య చలనం యొక్క దృశ్య రూపం. ఇది సముద్రంలోని ఒక బిందువు. ఇది కేంద్రం నుండి వెలువడిన ఒక యూనిట్ మాత్రమే. ఇది పరిమిత అర్థంలో అదే శక్తి. ఆ పెద్ద వస్తువుకు అపరిమిత శక్తులు ఉన్నాయి. అయితే, పరిమితి అనేది మీ స్వంత సంకుచిత మనస్తత్వం యొక్క ఫలితం. విశ్వ సృష్టి కోసం ప్రధాన ధమని నుండి అదృశ్య చలనం అవతరించింది మరియు అవి విశాలమైన పెద్ద వృత్తంలో వర్షంలా వ్యాపించాయి. ఈ తిరిగే చలనాలు నిస్సందేహంగా ప్రపంచాన్ని ఏర్పరిచాయి, మరియు సర్వశక్తిమంతుడు అదృశ్య చలనాల ద్వారా సృష్టించిన రూపాలను మనం చుట్టూ చూస్తున్నాము. ప్రపంచంలో మనం చూస్తున్న అద్భుతమైన ఫలితాలను సాధించిన శక్తితో మనం అనుసంధానించబడి ఉన్నామని ఇది స్పష్టంగా రుజువు చేస్తుంది. ఈ విధంగా, అన్ని వస్తువులు ఒకదానితో ఒకటి విభిన్న రీతులలో సంబంధం కలిగి ఉన్నప్పటికీ, అంతిమంగా అవన్నీ ఒకే ఒక దానితో అనుసంధానించబడి ఉన్నాయి. ఈ విషయాలన్నీ ఒక పెద్ద వలయంలో విస్తరించి ఉన్నాయి, దానికి మన హృదయం ఒక భాగంగా ఉంది. మన స్వంత సంకల్ప శక్తి వల్ల ఏర్పడిన పరిమితులు మనకు ఉన్నాయి. అందుకే మన హృదయం యొక్క అంతర్గత వలయం పైన చెప్పిన విషయాల నుండి వేరుగా ఉన్నట్లు మనం భావిస్తాము. ప్రతిదీ ఈ ప్రాంతంలోనే నివసిస్తుంది.

HEART REGION హృదయ ప్రాంతం

హృదయము రక్త మాంసములతో నేర్పడినది మాత్రమేయని సామాన్యముగా ప్రజలు తలంచెదరు. హృదయమన్న భావమెప్పుడు వచ్చినను, వారు దానిస్థితిని పైవిధముగనే హృదయప్రాంత సమగ్ర పరిశీలనలో యిదియొక పరిమితిని మాత్రమే తెలియజేయును. అది నిజానికి బాహ్యాంతర విషయములన్నింటిని ఇముడ్చుకొన్న ఒక విశాలవృత్తము. ఆది మనస్సు తరువాతి స్థితి యంతయు హృదయప్రాంతమునకే చెందును. సమస్త "చక్రములు" దాని పరిధిలోనే నిర్మింపబడినవి. మరొకవిధముగా చెప్పవలెనన్న చక్రములన్నియు హృదయప్రాంతములో ఒక భాగమనవచ్చును. మానవుడు దాటగల సమస్త స్థితులు దానియందు దాగియున్నవి. అధిచేతన (Super Consciousness) అచ్చట గలదు. "సుషుప్తి" దానిలో ఒక భాగము. నీటిలో బాతులవలె మనమందరము ప్రాంతములో ఆడుకొనుచున్నాము. ఉత్తమగతినొందిన ముక్తజీవులతో పరస్పరము సంభాషించగల స్థితి యిచ్చటనే బయలుదేరును. వ్యక్తిగతమనస్సు ఈ ప్రాంతముననే తన పాత్ర నటించును. అది భగవంతుని ముఖ్య రక్తనాళము. దానిగుండా పోనిచో మనము భగవంతుని చేరలేము. నారదుడీ ప్రాంతమున భగవత్సంకీర్తనము చేయుచుండును.

హృదయప్రాంతమందలి ఉపవృత్తములలో బ్రాకెట్లను (నిరోధకములను) భగవంతుడొసంగి యున్నాడు. అవి సడలుట ప్రారంభించి, వాటి ఉనికి చూసిన తరువాత ఆగిపోవును. చక్రముల ప్రభావమింకెంత మాత్రమునుండదు. అన్ని ప్రతిబంధకములను నీవు తొలగించెదవు. ప్రతి పనికీ ఫలితముండుట సహజముగాన, ప్రతిబంధక మొక్కొటి తొలగనే ఒక్కొక్క ఫలితము వచ్చును. చక్రములలో మూలమూలందున్న కిరణములు అదృశ్యము కాజొచ్చును. సత్యవస్తువుతో పదార్థ సమ్మేళనములో వచ్చిన కాంతి క్రమక్రమముగా తగ్గుచూ పూర్తిగా నదృశ్యమగును.

ఇక ఈ హృదయ ప్రాంతములో మిరుమిట్లుగొల్పు కాంతిగల భాగములు కొన్ని గలవు. కొన్ని సంస్థలలో ప్రజలు కొన్ని సమయములందీ కాంతిని గూడా ధ్యానించెదరు. కాంతినే

సరియైనదానిగా తలంచి కుతుహలముగా, పూర్తి సంకల్పముతో పెంబడించెదరు. ఫలితముగా ఈ కాంతి ఎక్కువగా లోపల ప్రవేశించుటకు కల్పించుచున్నారు. కాంతిశక్తి పట్టుటకు స్థలమున్నంతవరకు నిస్సందేహముగా పెరుగును. కానీ నిజము చెప్పవలెనన్న, వారు స్థూలరూపములోనున్న "మాయ" యొక్క అంచున వున్నారు.

కాంతికి నేను "స్థూల"మను పదమును ఉపయోగించాను. శాస్త్రజ్ఞులు దానిని వ్యతిరేకించవచ్చుగాని, కాంతియూ చీకటియూ కాని సత్వము దృష్ట్యా వారు సరిగా ఆలోచించినచో మొదటిది రెండవదానికంటే భారమని గ్రహించెదరు. ఇది సామాన్యముగా "త్రికుటి"లోను తరువాతనూ సంభవించును. శరీరము యొక్క పై భాగము ఈ పెద్ద వృత్తముయొక్క చివరనే యున్నది. ఈ పెద్ద వృత్తము యొక్క రంగమటువంటిది. అనుభవింపదగిన అనేక విషయములీ విశాలవృత్తమున గలవు. మాటలతో వానిని చెప్పలేము. ప్రకృతియొక్క వివిధ శక్తులు నిచ్చట నివసించును. అత్రిఋషి యిచ్చట తన బాధ్యత నిర్వర్తించు చున్నాడు. వేలకొలది సంవత్సరములు గడచిననూ, ఈ వృత్తమును దాటి యితడు పైకేగలేదు. అగస్త్యఋషి ఈ ప్రాంతముననే వర్తించుచున్నాడు. ఈ ప్రాంతమును దాటిన వ్యక్తినుండి వారు ఆజ్ఞలను పొందుచున్నారు. వీరేగాక ఈ ప్రాంతముననే పనిచేయు ఋషులు అనేకులున్నారు. నేనొక ప్రకృతి రహస్యమును చెప్పుచున్నాను. విష్ణుమూర్తిని దైవముగా పూజించుచున్నాము. ఇవ్వేళ వేళ అతని శక్తిని తెలియజేయుదును. అతను సృష్టిని రక్షించుటకై, వివిధ కణములను, సరియైన రీతిలో నుంచుచున్నాడు. అతని కృషియంతయూ ఈ వృత్తములోపలనే యున్నది. ఈ వృత్తమును దాటితినని చెప్పగల దేవుడెవ్వడునూ లేడు. శక్తిని స్వాధీనపరచుకొను సాధనమును చేకూర్చుకొన్నచో, దేవతలకంటే అత్యున్నత దశకు మానవుడు మాత్రమే పోగలడు. నిజానికి మన స్వాధీనములోగల శక్తిచే దేవతలకు, మనమే శక్తిని చేకూర్చుచున్నాము. 'మనము' అనగా ఈ ప్రాంతమును (అనగా హృదయ ప్రాంతమును దాటి మహత్లో చేరినవారు దాటిన వారని నా అభిప్రాయము. అంతేకాదు. ఆదిమనస్సును కూడ దాటినవారని చెప్పవలెను. అప్పటికినీ సరిపోదు. ఆదిమనస్సును దాటికూడ చాలా దూరము

కడచిన వారని తప్పక చెప్పవలెను. గురూపదేశము ననుసరించి పెద్దదైన హృదయ ప్రాంతము దాటుట సులభమైయున్నది. కాని ఆ గురువు అన్ని ప్రాంతములను దాటి పైకేగినవాడై మరియు ప్రాణాహుతి శక్తి కల్గినవాడైనచో మాత్రమే అట్టి సమర్థత గలవాడగునన్నది గుర్తుంచుకొనుము. అభ్యాసి పక్షమున, దృఢ సంకల్పముయన్నది నిస్సందేహముగా కావలయును. ఈ విషయము కన్పించినంత కష్టముగా నుండదు. సూక్ష్మమైన వస్తువును సాధించుటకు అభ్యాసకులు క్లిష్టపద్ధతుల ననుసరించెదరు. అది ఈ మార్గములో ముఖ్యాటంకముగా నున్నది. ఈ పెద్ద ప్రాంతమునకు చేర్చు నిచ్చెనలో క్రింది మెట్లపైనే నారదుడుండును. హృదయ ప్రాంతములో నొకమూల, నిస్సందేహముగా నారదుడు వీణ వాయించుచుండును. హృదయములో నుత్పత్తియగు తక్కువ రకపు శబ్దములో నతడు నిమగ్నుడయ్యెను. ఇంక మిగిలిన పెద్దపెద్ద ఋషుల సంగతి చెప్పదలచుకొనలేదు. వారి నిజస్థితి తెల్పినచో ప్రజలు నా పై విరుచుకొని పడుదురని భయపడుచున్నాను. కాని యతడెవ్వడైన కానిండు, నా ప్రతినిధికి మాత్రము వీరి విషయములు నేను స్పష్టపరచవచ్చును. నేను చాలా విషయములు బయట పెట్టవలసియున్నది. అందులో కొన్ని నా జీవిత కాలములోనే ప్రకాశితమగును. భౌతిక దేహము పోయిన తరువాత కొన్ని బయటికి రాగలవు. హృదయప్రాంతము దాదాపు ఆపాదమస్తకము వ్యాపించియున్నది. భగవంతుని సర్వసృష్టియు ఈ వృత్తములోపలనే యున్నది. ఈ పని విభజింపబడి వివిధ ఇంద్రియములచే చేయబడుచున్నది. హృదయప్రాంతమందలి మధ్య భాగమునకు కిందుగా పోయినచో ఎంతోమంది పనిచేయుచున్నట్లు గమనింపగలము. ఆ పనులు ప్రతి వానికి నియతములైన పద్ధతిలో జరుగును. భగవచ్ఛక్తులను వారిలో గమనింపగలము. ఆ శక్తులు యథాతథముగా ఉపయోగింపబడును. ఇది యొక పెద్ద ప్రకృతి యంత్రాగారము.

భౌతికత్వము నధిగమించి, స్వయంకల్పిత శక్తిని నిశ్శేషము చేసిన, సృష్ట్యాదినున్న స్థితిని నీవు చేరుదువు. దీనినే తిప్పిచెప్పవలెనన్న ఈ హృదయప్రాంతమందలి గ్రంథులను

విడదీసికొన్నచో శాంతివ్యాపించి, ప్రాముఖ్యము వహించును. అచ్చటగల ప్రతిదానిలోనూ (ఇప్పుడచట మూలస్వరూపమున్నది) ప్రశాంతత అధికతరమగుట కన్పించును.

నీచేసృష్టింపబడినదేమియు నుండదు. కణములు మొదలగునవి అదృశ్యమగును. మెఱుపు కాంతికూడ తగ్గి క్రమక్రమముగా నదృశ్యమగును. ఇప్పుడు భారమేమియు నుండదు. దాని యందలి సత్యమును గ్రహించుస్థితికి రాని ఆత్మకు ఆ అనుభవము ఊహాతీతమే యగును. ఆత్మకు తన్నుతాను తెలిసికొనవలెనన్న కోరిక ఎప్పుడూ వుండును. కేంద్రముతో ఏకమైనప్పుడే అది సాధ్యమగును. బాహ్య విషయములు (ఈ స్థానమందలి పైపొరలు) ఇక ఎంత మాత్రము నుండవు. ఈ పెద్ద హృదయ ప్రాంతములో విశ్వశక్తులు (Cosmic Powers) నివసించును. ఈ ప్రాంతముదాటి భగవన్మనస్సు చేరుటకు ముందు భగవత్కృషిలో ఉపయోగించు అనేక శక్తులను పొందగలవు. ఆ శక్తులను గురించి యీ పుస్తకములో నేను చర్చించుటలేదు.

HEART'S EYE హృదయ చక్షువు

అత్యుత్తమమైనవిగాను, అత్యంత ఫలదాయకంగాను చెప్పబడే సాధనా విధానాలు అనేకం వున్నాయి. నిస్సందేహంగా అవన్ని శాశ్వత సత్వ ప్రాప్తే తమ గమ్యమని చాటుకుంటాయి. కాని యిక్కడ మనం కొంచెమాగి హృదయ చక్షువుతో వాటిని పరిశీలించి అంచనా వెయ్యాలి. 'హృదయం' అనే పదాన్ని ప్రయోగించడానికి కారణం అది కేంద్రమై (Nucleus) ఎటువైపు లక్ష్యం చేయబడుతుందో అటువైపు కంపించే చలనం ఏర్పడుతుంది. మనస్సు పని చేసే రంగం యిదే. మన వివేచనాశక్తిని పెంచుకొనే సాధనం కూడ యిదే. దైవశక్తి దిగిరావడానికి సూక్ష్మశక్తులు యీ మండలంలో క్రియాత్మకం అవుతాయి. ఏదో విధంగా మన ఆలోచన దానితో జతకూడితే సరైన దానిని సంగ్రహించునట్లు దానికి శిక్షణ నిచ్చి, సత్తత్వం వైపుకు మళ్ళిస్తే సమస్య పరిష్కారమవుతుంది. కాని శాశ్వత సత్వ ప్రాప్తిని గురించిన స్పష్టమైన భావం వుంటేనే కాని అది అసాధ్యం.

HEAT వేడి

సృష్ట్యాది నుండియు ప్రజ్వలించుచున్న దివ్యాగ్ని ఇంకను చల్లారలేదు. సృష్టి చేయవలసిన సమయమాసన్నము కాగా నిద్రాణమై యున్న ఆ దివ్యశక్తి 'సృష్టి చేయవలెను' అను సంకల్పరూపమున జాగరితమయ్యెను. ఈ సంకల్ప శక్తిచే సూక్ష్మాణువులు వేడెక్కెను. దీనినుండియే సకల సృష్టి ఉద్భవించెను. ఇట్లు సృష్టి ఆరంభమైన మొదటి దినముననే తొలిపొర ఏర్పడెను. ఎడతెగని ఈ ఉష్ణీకరణ ప్రభావముచే ఆ సూక్ష్మాణువులలో చలనమేర్పడెను. చలనము తీవ్రతరమగు కొలది ఒక పొరపై మరియొక పొర చుట్టుకొనసాగెను. ఈ ప్రకంపనములు అధికమగుకొలది ఆ సూక్ష్మాణువులలో నొక విధమగు స్థూల్యత (Grossness) అభివృద్ధినొంద నారంభించెను.అస్థిరత్వముగూడ వర్ధిల్లెను. ప్రతి అణువునకును ప్రత్యేక వ్యక్తిత్వమేర్పడి అది తన కార్యము నారంభించెను.

ఈ చలనక్రియ అధికమగుకొలది పట్టుకాయచే నావరింపబడిన పట్టుపురుగువలె సత్ తత్వం ఈ పొరలచే చుట్టుకొనబడెను. అందుచే గ్రుడ్డు యొక్క తెల్లని పెంకు మాత్రమే కనబడుచు లోపలి పదార్థము కనబడని విధమున స్థూలములగు పై ఆవరణములు మాత్రము కనబడుచు వానిలో అణగియున్న సత్పదార్థము కనుమరుగైనది. క్రియ ప్రతిక్రియలు ప్రారంభమైనవి. ఆ దివ్యశక్తితో అధిక సన్నిహిత సంబంధము కలిగినవానికి తనవంతుగా ఆ శక్తిలో నెక్కువ భాగము లభించినది. సృష్టికి తొలిదినముననున్న ఉష్ణము మనుష్యునిలో ప్రకటీకృతమై క్రమముగానభివృద్ధి పరిపక్వమై స్థూల రూపముగ పరిణమించినది. ఇట్లు ప్రతిసూక్ష్మాణువు ఆ దివ్యశక్తిచే ప్రభావితమై తన భాగమును గ్రహించి తనలో నిముడ్చుకొనెను.

ప్రకృతిజనితమగు ఉష్ణమునకును, సూర్యునినుండి వెలువడు ఉష్ణమునకును చాలభేదము కలదు. సత్త్వమునుండి వెలువడిన తొలి ఉష్ణమునకు భౌతిక సంసర్గములేదు. కాని భౌతికమగు సూర్యుని వలన జనించిన ఉష్ణమును ప్రకృతిజనితమగు ఉష్ణముతో పోల్చినచో మొదటిది స్థూలతరము. ఈ రెండు ఉష్ణములమధ్య భూమ్యాకాశముల మధ్యనున్నంత

అంతరము కలదు. సూర్యునియందలి ఉష్ణము ప్రత్యక్షముగ కనబడుచున్నది. కాని శక్తియందలి ఉష్ణశక్తి నిద్రాణమై యున్నది. రెండింటికి ఉపయోగించు శబ్దము ఒకటే అయినను సూర్యుని ఉష్ణము వెచ్చదనము మాత్రమే, కాని ప్రకృతిజనితోష్ణము ప్రాణప్రవర్తకమై దానిని కాపాడును. ఇదియే ప్రాణశక్తి. ఇట్టి సూక్ష్మ విషయములను విపులముగ చర్చించుటకు తగినమాటలు లేవు. అట్టి చర్చ అసంభవము. వీలగునంతవరకు దానిని మాటలచే నిర్వచించుటకు ప్రయత్నము వాని మధ్యగల భేదము వ్యక్తిగతమగు అనుభవముపై ఆధారపడి యుండును.

HEAT OF THE SUN సూర్యుని వేడి

కొలదికాలముగా సూర్యునిలోని వేడిమి క్రమేపి తగ్గుచు వచ్చుచున్నది. సూర్యునిలో వేడిమి తగ్గిపోయినందున భూమి మీద కొంతకాలము పిమ్మట జీవకోటి జీవించుట దుర్భరమై పోవచ్చును. ఇది శాస్త్రజ్ఞులకు తీరని సమస్య అయిపోవచ్చును. భౌతిక శక్తులన్ని వశమందున్నప్పటికిని ఈ సమస్యాపరిష్కారము వారి మేధస్సుకు అందరానిది. ఇప్పుడే ఆ స్థితి వరకు అది తగ్గిపోదని నేను వారికి నమ్మకమివ్వగలను. ఇప్పటి సూర్యుని వేడిలోని తరుగుదల ప్రకృతి పరిణామ క్రమమును త్వరపరచుటకే. ఈ కార్యనిర్వహణకై నియమితుడైన మహాపురుషుడు దానిని ఈ పనికి వినియోగించు కొనుచున్నాడు. ఇది ప్రపంచ నిర్మాణ సర్వస్వమునందు ఆసన్నమైన మహాపరివర్తనమును సూచించు అమోఘమైన గురుతు. దాని తర్వాత సూర్యుడు తన పూర్వపు ప్రకాశమును పొందును. మహాప్రళయ సమయమున మరల నిదే గురుతు కనవచ్చును. కాని, అది చాలకాలము పిమ్మట రాబోవుచున్నది

HEAVINESS భారము

స్థూలరూపములగు ఆరాధనలు అంతస్సాంద్రత, మనోభారముల పెంపొందించి మన ఆధ్యాత్మికప్రగతికి గొప్ప ప్రతిబంధకములగును. కాన వాటిని ఆదరించరాదు. వాటిని నిరతము పెరుగుతున్న నమ్మకముతో ఆచరించువారు నిరతానంద సామ్రాజ్యమునకు బహుదూరమై, కపటము, స్థూలములగు ముళ్ళపొదలయందు చిక్కుకొని యుందురు.

ప్రాపంచిక బాధలు హృదయంలో భారాన్ని కలుగ చేస్తున్నాయని వ్రాసావు. నీహృదయం పూవు యొక్క మధుర పరిమళాన్ని కూడా తట్టుకోలేనంతగ క్షాళన కావించబడిందని యిది నిరూపిస్తోంది. అయినప్పటికి బాధలనేవి ఎగిరిపోయే రూపంలో ఉండాలి. వాటిని గురించిన ఎరుక హృదయానికి ఉండకూడదు.

HERO వీరోచితమైన

మన ఆలోచనలు మరియు చర్యలను నియంత్రించడానికి, మనస్సు యొక్క సరైన పనిని మనం చూడాలి, ఇది క్షణం కూడా విశ్రాంతి తీసుకోదు. మత గురువులు దానికి అన్ని చెడ్డపేర్లను ఆపాదిస్తూ, మనలోని చెడులన్నింటికీ కారణమని భావించి, దానిని మన బద్ద శత్రువుగా ప్రకటిస్తూ, తీవ్ర పదజాలంతో దూషిస్తారు. ప్రస్తుత పరిస్థితులు మరియు పరిసరాలు కూడా వ్యక్తిగత మనస్సు యొక్క నిరంతరం పెరుగుతున్న కార్యకలాపాలకు చాలా దోహదం చేస్తాయి. దాదాపు ప్రతి ఒక్కరూ, నేడు, పేదరికం, అభద్రత, బాధ మరియు పోటీ వంటి తీవ్రమైన సమస్యలను ఎదుర్కొనే అస్తిత్వం కోసం ఒక కఠినమైన పోరాటంగా భావిస్తారు మరియు దాని ప్రభావం నుండి తనను తాను కాపాడుకోవడం దాదాపు అసాధ్యం. ఫలితం నిరంతరం అశాంతి మరియు మనస్సు యొక్క కలత. మనం వాతావరణం నుండి ఒకే విషయాన్ని గ్రహిస్తాము (తీసుకుంటాము), దాని పర్యవసానంగా పరిస్థితులు మరియు పరిసరాల ద్వారా దూరంగా వెళ్తాము. మన వ్యక్తిగత మనస్సు గాలివీచు దిక్కును చూపే సాధనముగా మారింది, ప్రతి పేలుడు సమయంలో గాలి వీచే దిశ వైపు తన ముఖాన్ని తిప్పుతుంది. పోరాటంలో నిజమైన హీరో ఒకరు, వారిని ధైర్యంగా ఎదుర్కొని, వాటి ప్రభావం నుండి తనను తాను కాపాడుకుంటాడు.

HINDUISM హిందూ మతం

స్వామి వివేకానంద చెప్పినట్లు హిందూ మతం యొక్క అతి గొప్ప విశిష్టత ఒకటి ఏమిటన అది ఉన్నతోన్నత జీవితాదర్శాలను పొందడానికి ప్రజల ప్రతి ఒక్కరి అభిరుచి, మనస్తత్వం, ప్రతిభలకు తగిన విధానాలను, పద్ధతులను అందజేస్తుంది. ఇందుకొరకు, దీనిలో కొందరికి విగ్రహాలు, ప్రతిమల ఆరాధన, యితరులకు దేవుళ్ళు, దేవతల ఆరాధన, ఇంకను

యితరులకు సాకార నిరాకార ఆరాధన మొదలైనవి ఉన్నాయి. ఇంకను ఎక్కువ సామర్థ్యము కలవారికి ఇతర మార్గములగు ఉపాసన, భక్తి, జ్ఞానము మొదలైనవి కలవు. ఇంకా ఉన్నతమైన ఆదర్శాల సిద్ధికోసం యోగమార్గం ఉంది. అది వివిధ తరగతులుగ విభజింపబడింది. అందులో హఠయోగం, రాజయోగం కూడ ఉన్నాయి. ముక్తినికాని, సంపూర్ణ విమోచనను కాని పొందడానికి పూర్వం ఉన్న ఋషులు, ప్రస్తుతం ఉన్న ఋషులు దాదాపు అందరు రాజయోగము ఒక్కటి మాత్రమే మానవుడు చేరుకోగలిగిన చివరి స్థితివరకు విజయాన్ని నిశ్చయంగ కలిగిస్తుందనే విషయంలో అంగీకరిస్తారు. సంపూర్ణ విమోచనానికి అంకితమైన ప్రతి ఒక్కడు త్వరగానో ఆలస్యంగానో ఆ మార్గానికే వచ్చి తీరాలి. ఇంతవరకు రాజయోగముగా తెలియబడిన ఆ పద్ధతినుండి అనవసరమైన వాటిని తొలగించి, కొన్ని సవరణలు, మార్పులతో సహజమార్గము రాజయోగ పద్ధతులకు అత్యంత సన్నిహితంగా నడుస్తుంది

HOLI హోలీ

రేపు హోలీ పండుగ దినము. వసంత మహోత్సవములో యెంతోమంది పాల్గొనెదరు. దీనిలో పాల్గొనువారి ఉత్సాహము ఈ రోజునుండి మొదలైయుండును. కాని సోదరా వీరెవరు? వారు ఆటలాడుకొనుటపై యిష్టపడు స్వభావము కలవారు. కాని సోదరా!

యింకొంతమంది దీనిలో పాలు పంచుకొనవప్పటికి దీనిపై మక్కువ గలిగి, మరియు చూచువారు, పక్కనే నిలబడినవారు ఆ రంగుల అందములకు ఆకర్షింపబడుట యెపుడైనను సంభవించినదా. అది తప్పక జరుగునని నేను అనుకుంటాను కాని యెవరికి? ఎవరైతే రంగులను మెచ్చుకొనెదరో వారు. మన యిచ్చ దానిని గుర్తించి మెచ్చుకొననిచో ప్రయత్నము చేయవలెను. చూచుటకు కనులున్న వారు నలుపు, పసుపు, నీలము రంగుల నడుమ భేదమును బాగుగాగ్రహించెదరు. కనులకు రంగుల యొక్క నిజస్వభావమైన నలుపు, పసుపు, నీలము మొదలైన వాటి నడుమ భేదమును గుర్తించు శక్తి వున్నంతవరకు, రంగులగురించి వాస్తవ జ్ఞానమున్నదని చెప్పలేము, నేనుఈవిధముగా చెప్పెదను. తన యిచ్చలో వ్యత్యాసమున్నంతవరకు, రంగుకు తగిన గౌరవము యివ్వలేదు. ఈ హోలీ పండుగ

రంగులనడుమ భేదమును గుర్తించుటకా లేక దైవము యొక్క గొప్పతనము చాటుటకా యనునది నాకు అర్థము కాదు. నీకు నీవే నిశ్చయించుకొనుము. నీవు నన్ను అడిగినచో, దానికి నాక్లుప్తమైన సమాధానమేమనగా, యెవరైనను రంగులతో ఆడుకొనునపుడు తాను వివర్ణుడవవలెను. ఇపుడు, యేదోవిధముగా నేనుకూడా ఈ హోలీ పండుగ రంగులచేత ప్రభావితమైనచో కొంతనెమలి, కొంతచకోరముగా, తాగిన వానివలె పొందికలేని విధముగా నా సమాధానముండును. అది యేమైయుండును? ఆంగ్ల పదమైన "హోల్(whole)" యొక్క అర్థము పూర్ణము. అందువలన మనలను ఆ పూర్ణము (అనంతుని)తో అనుసంధానించుకొనిన, అదే దృష్టి మనకు కలుగును. అనగా మనలను అనంతునితో అనుసంధానించుకొనిన అదే వర్ణము మనలోను వుండవలెను. ఆ బంధము పదే పదే నెలకొల్పుకొనుచున్నందువలన దాని ఎరుక లేకుండా వుండుటవలన, అపుడు నీ రూపు లేదా ఆకారము యేమిటో చెప్పుము? మనము వెతుకుతున్న లయావస్థయే? మనము హోలీనుండి ఈ పాఠమును నేర్చుకొనిన యెంతబాగుండును.

ఈ హోలీ సందర్భములో నిన్ను అభినందించుటకు నాకు అవకాశమిచ్చెదవా? సోదరా యిది హోలీ సరససంభాషణ. ఇంతకంటె నేనేమి చేయగలను? నా స్వభావము కొద్దిగా యింకను నాలో మిగిలివున్నది. ఆ స్థితి యేమిటి? గ్రామీణ భాషలో ఈక్రింది విధముగా చెప్పెదను.

"నేను నిలుచున్నా, కూర్చున్నా, పడుకున్నా లేదా యేవిధమైన భంగిమలో నున్నా, నేను యెప్పుడూ ఒకే బిందువు (మూలము) వద్దనుందును." అనగా మూలము లేదా గమ్యము మన మనసునుండి పోరాదు. మన మూలము యెల్లపుడు మనసులో నుంచుకొనవలెను. గమ్యమును చేరుటలో యెల్లపుడు పిచ్చి ఆతురత గలవాడే దానిని చేరుకొనగలడు. దీనికన్న వేరొక మంచి విధానము నాకు తెలియదు. దీనిలో పురోగతి చెందినవారెవరైన యిదేపద్ధతి అనుసరించినారు. ఎవరినైనను వెర్రిగా ఆరాధించువాడు, ఆరాధించబడువాడు నిర్విరామతలేకుండా వుండుట సాధ్యముకాదు. సోదరా! బాధ ఉన్నపుడు, స్వస్థతకూడా వచ్చును. మన హృదయములో బాధను మనము పెంపొందించుకోవాలి. ఎవరైనా

నన్నడిగితే మన సాధనా పద్ధతులు, శ్రమంతయు దీనికొరకేనని నేను చెప్పగలను. అటువంటి బాధాతప్త హృదయములను నేను చూడగల సమయము వచ్చునా? నాలాంటి భావన నీవు వృద్ధి చేసుకొనినపుడు, అనగా, నేను నీకు యివ్వాలనుకున్న స్థితులకై నీవు ఆత్రుతతో పొందాలనుకొనినపుడు అటువంటి సమయము తప్పకవచ్చును. నీపై నాకుగల ప్రేమవలన నాగురుదేవులపై నాకుగల ఆరాధనాభావము ఫలించి, అటువంటి తీవ్రత నీహృదయములో కలిగించును. ఒక ప్రసిద్ధమైన లోకోక్తిగలదు. ఒక విధవరాలు పునిస్త్రీ పాదములు తాకినపుడు, అపుడు ఆమె రెండవ స్త్రీకూడా తనలాగే మారవలెను అని కోరుతుంది." ఇదితప్ప నావద్దనుండి యింకనీకు యేమివచ్చును? నీవు నాదగ్గరనుండి యిది తీసుకొనుము. మిగిలినవి దైవము ప్రసాదించును.

HOMAGE PERSONIFIED మర్యాదపూర్వక వ్యక్తిగా

కొన్ని సమయాల్లో ఉల్లాసం పెరుగుతుంది, లేకపోతే పరిస్థితి చాలా తేలికగా ఉంటుంది, నేను తరచుగా చాలా ప్రశాంతమైన స్థితిని అనుభవిస్తాను. లోపలా, బయటా సంస్కృతి, సభ్యత అనే భావనలు పుట్టుకొచ్చాయి. అదనపు సూక్ష్మతతో చాలా గౌరవప్రదంగా ఉండే లోపల పరిస్థితి ఇప్పుడు కొత్త ఆనందంతో గౌరవప్రదంగా ఉంది. మర్యాదపూర్వకంగా మరింత వినయం మరియు పూజలు జోడించబడినందున కొత్త ఆనందం. నిజానికి, అంతర్గత అనాగరికత మరింత అప్రియమైనదిగా కనిపిస్తోంది. కొన్ని సమయాల్లో, నన్ను నేను "మర్యాదపూర్వక వ్యక్తిగా" భావిస్తున్నాను.

HOME LAND జన్మ భూమి

మన సహచరులలో అత్యధికులు వారి స్వప్రయోజనానికి అత్యధిక ప్రాముఖ్యతనిస్తూ దానియందే నిమగ్నులై ఉన్నారని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. అనేక జన్మలు గడచిపోయినాయి. అయినప్పటికీ మన "మూలము" నకు కి తిరిగి వెళ్ళలేకపోయాము. ఇప్పటికి కూడ దాని కోసం హృదయంలో ఆకాంక్ష పునరుజ్జీవింపబడినట్లు కనబడడం లేదు. వాస్తవానికి యిదంతా దైవకృపపైనే ఆధారపడి ఉంది. నేను వారికి యివ్వగలిగినంత వరకు వారు

దానిని నానుండి పొందెదరు గాక! దానికి పైగా వారి ఆకాంక్ష యింకా కొనసాగినట్లయితే, నేను ఎంతో సంతోషంతో మరింత నైపుణ్యం కల మరొకరిని వెదకికొనమని వారికి సలహా యిస్తాను. జనులు నాకంటే ఔన్నత్యాన్ని పొందేటట్లు చూడడమే నాకత్యంత ఆనందదాయకమైన విషయం. నేనేమిటి, నేనెక్కడున్నాను అన్నది

గురువర్యులొక్కరికే పూర్తిగా తెలుసును. నేనర్థం చేసికోగలిగినది మాత్రం యింతవరకే; అది నా స్థితియొక్క అవధిని నిర్ణయించడం నాకు సాధ్యం కాదని, ఇంకా ఎంతదూరం యీదవలసి ఉందో తెలియదని; ఏమైనప్పటికీ, నా సహచరులెవరైనా ఆ తరువాత ఎప్పుడైనా దీనిని పూర్తిగా అర్థం చేసుకున్నట్లయితే అతడు యీ సమయాన్ని సంపూర్ణంగా వినియోగించుకోలేక పోయినందుకు విచారించవలసి వస్తుంది. నేను పదే పదే గుర్తుచేస్తున్నప్పటికీ వారి హృదయాలు ఎందుకు చలించకుండ వుంటున్నాయో నాకాశ్చర్యం కలిగిస్తోంది. ఇది బహుశః నాలోని కొన్ని లోపాల వలన కావచ్చు.

HONESTY నిజాయితీ.

నా ప్రతి పనిలోనూ నిజాయితీ అత్యంత ముఖ్యమైనది. చివరికి నిజాయితీ ఫలితాన్నిస్తుంది; నిజాయితీ లేకపోవడం, ప్రారంభంలోనే అది అవుతుంది. ప్రతి పనిలోనూ నిజాయితీ మరియు గంభీరత 'మంచి హృదయాన్ని తెస్తుంది

HUMAN DIGNITY

"ఈ ప్రపంచంలో ప్రతీ వారికీ కొన్ని విషయాలు అవసరము. మానవుడు ఆ న్యాయ సూత్రాలు అనుసరింపక పోతే అతడు, ఆమె "మానవుడని" పేర్కొన బడే అర్హత కలిగి యుండరు. ఒకవేళ ఎవరైనా నన్ను దైవంగా ఉండడానికి ఇష్ట పడతారా అని అడిగితే, నేను మానవుడిగా ఉండాలనే మ్రొగ్గు చూపుతానని మాత్రమే చెపుతాను. దేవుళ్ళు ఒక వాచీలో స్ప్రింగువలె చుట్ట బడిన దశలో ఉంటారు. మానవ గడియారం ఖచ్చితమైన సమయం చుపించేట్లు ఈ (Spring ఆస్ప్రింగు) చుట్లను క్రమబద్దీకరణ చేయడం ఎట్లా ? దీనికి పెద్దలు పూర్వము నుండి చెప్పిన నివారణ ఉపాయములు ఉన్నాయి. వాటిని ఉపయోగిస్తే మానవ ప్రమాణ స్థాయి యొక్క

స్థిరీకరణ నిశ్చయమవు తుంది. ఇవి దైనందిన కార్యక్రమం, సత్ప్రవర్తన, మితభావము మొదలగునవి. దాని సారంశము తులనాత్మక జీవనము. ఇప్పుడు ప్రతిదానిని ఆ మౌలిక సూత్రములకు అనుగుణంగా సరి చేయుటకు ఏమి చేయాలి ? దీనికై బాహ్యంగా పరిశిలించే ప్రవర్తన మంచిది. ఉదాహరణకు ఉదయం పెందలకడే లేవడం, శరీరకపరిశుభ్రత, నిర్ణీత వేళల్లో భోజనం మరియు ప్రజలతో మరియు పరిసరాలతో మామూలు సంభంధాలు శ్రేయోదాయకం. ఇవి ప్రాధమిక విషయాలు. ఇవి మొదట సాధించాలి. అప్పుడు వ్యక్తి ముందుకు అడుగు వేయాలి. యువకులు ఈ రోజుల్లో సామాన్యంగా ఈ విషయాల్లో అలవాట్లకు వెనుక బడుతున్నారు. మరియు ఇది ఒక పెద్ద లోపము. ఈ అలవాట్లు సాధించిన పిమ్మట దైనందిక మామూలు జీవితంలో వ్యక్తి గృహ సంబంధిత వ్యవహారాలో కొన్ని నిర్ధిష్టమైన సూత్రాలు గమనిస్తూ నిమగ్నమవ్వాలి. వ్యక్తి తన జీవన భ్రుతి సంపాదించడంతో బాటు ఇతరులకు శ్రేయస్సు కూడా చేకుర్చాలి. కాని వ్యక్తి ఈ విషయాల్లో అనవసర ఆందోళన సంక్లిష్టత పడరాదు. ప్రతి పనిలో దైవ స్మరణ ఉండాలి. ఇతరులతో ప్రవర్తించేట ప్పుడు., సమానత్వం ప్రతి బింబించాలి. దాని అర్ధము ఫలానా వ్యక్తి తనకు అప్పగించిన పని నిర్వహణలో ఏ లోటు లేకుండా చేయడమని భావించాలి. వ్యక్తి యొక్క ప్రతి చిన్న మరియు ప్రవర్తనలో ప్రేమ ఉట్టి పడుతూ ఉండాలి. పరస్పర సేవాభావము, ప్రతి వారి కర్తవ్యముగా భావించాలి. ఆయా వ్యక్తుల విషయాల్లో వారి ప్రాముఖ్యము, స్థితులను బట్టి తన ధర్మము వ్యక్తి నిర్వహించాలి. దుష్ట కార్యములకు సంబంధిచిన ఆలోచనలు వ్యక్తి హృదయము నుండి ఆవిరై పోవాలి. ప్రతి వారిని దైవ సృష్టిగా భావించి 'ఆయనను' మాత్రమే సర్వానికి గురువుగా తలంచాలి. ప్రతివారినీ ఈ దృష్టితో గౌరవించాలి. ఇది ప్రతివారికీ ఆతడు తన పవిత్ర సంస్థకు చెందినా లేకున్నా భేదము లేకుండా నిర్వర్తించాలి. సామాన్యంగా ఈ జీవన సూత్రాలు ప్రతి వారి ఎడల నిర్వర్తింప బడాలి.

HUMAN EXPERIENCE మనిషి అనుభవము, స్వనుభవము

ముల్లు గుచ్చుకొనినప్పుడు కలిగిన అనుభవముపై మనము ఇంకనూ దృష్టి పెట్టినచో, వాటిలో చాలా స్థితులు కలవు. ముల్లు గుచ్చుకొనుట వలన నొప్పి కలుగకపోవచ్చును లేదా

దానిని గురించి చెప్పుటకు అవకాశము లేకపోవచ్చును. మనిషినేకాక అనేక యితర జంతువుల పాదములలో కూడ ముల్లు గుచ్చుకొనవచ్చును. కాని కొన్ని పరిస్థితులలో దానికి అనుభవమే లేకపోవచ్చును. కొన్నిటిలో అనుభవము యొక్క అనుభవము లేకపోవచ్చును. అప్పుడే జన్మించిన శిశువులలో యిదియే జరుగును. ఎదిగిన తరువాత కూడ ఈ శరీరమునకు సంబంధించిన భాగమునకు మత్తుమందు యిచ్చి పనిచేయకుండా చేయుటవలన, ఆ భాగమునకు కలుగు బాధ మనకు అనుభవములోనికి రాదు. శరీరములోని ఒక భాగమును తీసివేసినప్పుడు, లేక మస్తిష్కము పనిచేయనప్పుడు కూడా అనుభవము మరియు దాని వ్యక్తీకరణ వీలుపడదు. ఈ విధమైన మానవుని సాధారణ అనుభవ స్థితికి దిగువనువున్న ఉదాహరణలు అనేకము కలవు.

ఉన్నతశ్రేణికి చెందిన ఇతరమైన ఉదాహరణలు కూడ కలవు. హృదయమునకు సంబంధించిన ప్రేమ లేదా బంధము, అది లౌకికమైనను లేదా ఆధ్యాత్మికమైనను, దాని తీవ్రతను బట్టి అనుభవమును మరియు బాహ్య శరీరమునకు కలుగు బాధను వ్యక్తీకరించుటను తగ్గించును. ఇంకను కొంత హద్దు దాటిన తరువాత హృదయము మరియు మనస్సు వాటి యొక్క బంధము వలన స్వాభావికముగా కలుగవలసిన అనుభవములకు అడ్డుతగులును. ఒక శాస్త్రజ్ఞుని గూర్చిన సంఘటన మనకు బాగా తెలిసినదే. అతను తన పనిలో పూర్తిగా మునిగి యున్నప్పుడు అతని కుక్క మధ్యాహ్న భోజనమును తినివేయగా ఈతడు సాయంత్రము తన సేవకుని తన భోజనము గురించి విచారించగా, అతడు భోజనము చేసినట్లు, ఖాళీ కంచమును శుభ్రము చేయుటకు తానే తీసికొని పోయితిననియు సమాధానము చెప్పెను. ఆ శాస్త్రవేత్త భోజనము యొక్క స్మరణయే లేక తాను భోజనము చేసినాననుకొని తృప్తి చెందెను. దీనిని ఉన్నత లేదా అధమ స్థితికి చెందినదని ఎవరు ఏవిధముగా భావించినను, ఇది మానవ స్థితిలోని అనుభవమునకు సంబంధించిన నిజమైన సంఘటన. అది అట్లా వుండగా, నీవు ఆ దివ్యమైన ఆధ్యాత్మిక స్థితిని అంచనా వేయవచ్చును. అచ్చట అనుభవము లేదా దాని గుర్తుకూడా మిగిలియుండలేదు. ఇటువంటి స్థితి కొన్ని సందర్భములలో మీకే అనుభవములోనికి వచ్చి

యుండవచ్చును. ఇది ఒక ఉన్నతమైన స్థితికి సంబంధించిన అనుభవముగా గుర్తుచేసుకొనుటకు దీనిని వ్రాసి పెట్టుకొని వుండవచ్చును, లేదా ఈ మరుపు హృదయము మరియు మనస్సునకు సంబంధించిన భయంకరమైన వ్యాధిగా భావించి వ్యాకులత చెందియుండవచ్చును. వాస్తవములో మంచి, చెడు, తప్పు, ఒప్పులను వారి స్వంత లాభనష్టములపై ఆధారపడి నిర్ణయించుకొనెదరు. స్వలాభములు, ఇవి యని ఎట్లు చెప్పగలమని కలుగజేయునని చివరిగా మీరు అడగవచ్చును. ఆకలిగొన్న వ్యక్తిఆహారమును స్వలాభముగా పరిగణించును. కాని ఒక శాస్త్రవేత్త ఆతని పనియందు శ్రద్ధవలన తన ఆకలిని పూర్తిగా మరచిపోయెను. ఇక్కడ మనో సంబంధమైన లాభము, శారీరక సంబంధమైన లాభముపై ప్రాధాన్యత వహించెనని మనము కనుగొనవచ్చును. ఈ శాస్త్రవేత్తకు సంబంధించిన మరియొక వృత్తాంతము కలదు. అతని పెంపుడు కుక్క బల్లపైనున్న దీపమును పడదోసెను. దీనివలన అతను గత 20 సంవత్సరములనుండి కష్టపడినదంతయు క్షణములో బూడిద పాలైనది. అపుడు ఆ శాస్త్రవేత్త తన కుక్కను నెమ్మదిగా తట్టి, “నాకు ఎంత హానిచేశావో నీకు తెలియదు” అన్నాడని చెప్పబడినది. క్రీస్తు భగవానుడు తన బాధలో కూడ "తండ్రీ, వారు చేసిన ఘోరపాపము వారికి తెలియదు. వారిని క్షమించుము.” అని తనను శిలువ వేసిన వారిని గూర్చి ప్రార్థించెను. ఇచ్చట పారమార్థికమైన లాభము ముందు మనోసంబంధమైన, భావసంబంధమైన లాభములు వాటి విలువలను కోల్పోయినవి. ఈ విధముగా మనము ముందుముందుకు పోగలిగినచో, ఉన్నతమైన అనుభవములు కలుగునపుడు, క్రింది స్థాయిలోని అనుభవములు వాటి విలువను కోల్పోవును. మరియు ఉన్నతమైన, సరళమైన అనుభవముల అవగాహనలేని వ్యక్తి తనకు ఏవిధమైన అనుభవము కలుగలేదని మాత్రమే చెప్పును.

క్లుప్తముగా చెప్పవలెననినచో ప్రతి యోగ్యమైన, నిజమైన సాధకుడు తప్పక తనకు ఆధ్యాత్మిక పురోగతిలో కలుగు అనుభవములను అవగాహన చేసుకొనగలడు. మొదటిలో శారీరకము మరియు భౌతికమైన వాటికి విలువ యివ్వవచ్చును. అయిననూ హృదయము మరియు మనస్సునకు సంబంధించిన శాంతి మరియు ఆరోగ్యము గూర్చిన అవగాహన

నెమ్మదిగా వృద్ధిచెందవలెను. వింత, గారడీ, మాయ, తంత్రము, మోసము మొదలైన పద్ధతులవలన కలుగు ఫలితము ఆధ్యాత్మికతకు మరియు బ్రహ్మవిద్యకు పూర్తిగా విరుద్ధమైనది. ఈ పద్ధతుల వెంట పడువారు ఎప్పుడూ ఈ దివ్యమైన విద్యకు పాత్రులు కాలేరు. హృదయమునకు మరియు మనస్సునకు చాలా యున్నవి. కాని మన హృదయము మరియు మనస్సును ఆత్మ మరియు భగవంతునివైపు మరల్చినప్పుడే వాటి గూర్చిన సరియైన అవగాహన మరియు అనుభవము పొందుట సాధ్యమగును. అందువలననే దీని గురించి ఈ విద్యలో హృదయము మరియు మనసులను శుద్ధిచేసుకొనుటకు ప్రత్యేకమైన శిక్షణలు ఉన్నవి. మానవ సంతతియొక్క పిత్రార్జితమైన ఈ ఉత్తమమైన ఆధ్యాత్మిక బహుమానము అన్నివిధములా సంతులత స్థితిలో నుండు మానవులకు మాత్రమే ప్రత్యేకించబడినది. అయినప్పటికి దాని గురించి సరియైన దృష్టి మరియు ప్రయత్నము మన స్వంతము చేసుకొను అదృష్టము కష్టతరమైనది. "నిజమైన మానవునిగా వుండుట మానవాళికి లభించుట కడు దుర్లభము" అని సరిగా చెప్పబడినది.

ధ్యాన సమయమందు "అనంతం" వైపు మన ప్రయాణంలో, మనం వివిధ స్థితులగుండా పయనిస్తాము. అనుభవాలు కలుగుతాయి. ప్రారంభదశలో, బహుశ, కొన్ని అనుభవాలు ఊహాజనితాలు కావచ్చు. కాని తరువాతి దశలోనివి దివ్యమైనవి.

HUMAN NOBILITY మానవ ఉదాత్తత

మానవుడెల్లపుడునూ భక్తిభావనా పరిధిలోనుండుటయే అతని మర్యాదకు పరమావధి.

HUMAN PERFECTION మానవ పరిపూర్ణత

ప్రభువు (Master)ను నిజముగా ప్రభువేయని గుర్తించి తానాతని సేవకు సంపూర్ణముగ నియుక్తుడైన దాసుడనని భావించుటయందే మానవ జీవితమునకు పరిపూర్ణత గలదు. ఇట్లు చేయుటచే ఒక వ్యక్తి తనలో శూన్యతాస్థితి (Negation) సృష్టించుకొనును. ఈ భావము భగవంతుని దృష్టిని మన వైపునకు ఆకర్షించి ఆయనతో మనకు సంబంధము కల్పించును.

ఇపుడు మనము చేయు పనులన్నియు భగవంతునకును, మనకును మధ్యగల సంబంధము విచ్ఛిన్నము గాకుండునట్లును, ప్రభువుయొక్క గొప్పదనము (ప్రభావము) మన హృదయముపై ముద్రపడి మనము భగవంతుని ప్రత్యక్షదృష్టిలో నుండునట్లును చేయవలయునను భావముతో చేయుదుము.

HUMANITY మానవత్వం

ఆత్మ పరిపూర్ణత్వంలో దివ్య లక్షణాలు పెంపొందుతాయి. దానికి వేరే దానితో సంబంధం ఉన్నట్లయితే అప్పుడు అది సంపూర్ణ శాశ్వత సత్వప్రాప్తికి సిద్ధంగా ఉన్నట్లు కాదు. జరిగిపోయిన దాని స్మృతి తనకు లేదనే ఎరుక దానికి ఉంది. స్వల్పంగా చక్కదిద్దినట్లయితే అది అగోచరమైన విషయాన్ని తెలుసుకోడానికిసహాయపడుతుంది. శాశ్వత సత్వప్రాప్తి శిఖరాగ్రాన ఉన్నప్పటికి కూడ మానవత్వం మిగిలి ఉంటుంది.

ఒక మహాత్ముడు తన అత్యున్నత ఆధ్యాత్మిక స్థితిలో కూడ, మానవత్వాన్ని పూర్తిగా తుడిచివేయలేడు. ఎందుచేతనంటే అట్టి పరిస్థితిలో జీవితం అంతమవుతుంది. ఈ మానవత్వ పరిమితి ఎల్లప్పుడు ఉంటుంది. అది ఏదోఒక పాత్ర నిర్వహిస్తుంది. అది ప్రకృతి రహస్యం.

దైవము తనను దర్శించి దూరముగానున్న వానిని ప్రేమించును. అనగా సాధకుడు ఎల్లపుడు ఆయనను సతతమూ హృదయములో స్మరణ చేయుచూ ఎల్లపుడు భక్తి భావముతోనుండి, తన మానవ స్థితిని పూర్తి ఎరుకతో ఉంచుకొనియుండవలెనని దీని అర్థము.

అక్కడ నిస్సందేహంగా లయావస్థ ఉంది. కాని ఆ స్థితిలో మనిషి సతత్వంలో లీనమై ఉన్నప్పటికి ఆవలివైపున ఉన్న యీ ప్రపంచంతో కూడ సంబంధం కలిగి ఉన్నట్లు అనుభూతి చెందుతాడు. మానవత్వం ఉండటానికి ప్రకృతి పన్నిన వ్యూహం యిది. ప్రపంచం లేనిదే మానవత్వం మనుగడే అసాధ్యం. ఇది ముఖ్యావసరం కూడ. ఎందుకంటే మనం శాశ్వతంగ కన్నుమూసే వరకు మానవులుగా జీవించడం మన ప్రథమ కర్తవ్యం. ఇది ప్రకృతి రహస్యం.

మార్పులేని అచంచల స్థితిలో ఉన్న వ్యక్తి ప్రాపంచిక పరిసరాల వలన నిస్సందేహంగ చలించబడుతాడు. మనిషి శాశ్వతత్వంలోకి పూర్తిగ దాటి వెళ్లిపోకుండ నిరోధించడానికి స్వల్ప రూపంలోనైన మానవత్వ బంధము తప్పనిసరిగ మిగిలి ఉండాలి. అత్యున్నత సామర్థ్యం కల వ్యక్తి విషయంలో ఒకటి తరచుగా సంభవిస్తుంది. ఎప్పుడైనా ఒక ఆలోచన వస్తే దాన్ని గురించి సంపూర్ణ శక్తితో ఆలోచిస్తాడు. ఫలితంగా దాని తీవ్రత మరింత వృద్ధి అవుతుంది. నిజానికి మన పని నెరవేరడానికి అవసరమయ్యే మేరవరకే మన ఆలోచనను ఉపయోగించాలి. కుటుంబ భారం మన భుజాలపై ఉంది కావున ఆందోళన మెల్లగా ప్రవేశిస్తుంది. కాని ఆందోళన అవధులను దాటిందని అనిపించినప్పుడు దానిని తాత్కాలికంగా ఆ సమయానికి విడిచిపెట్టాలి.

కేంద్ర ప్రాంతము 'రాజయోగ ప్రభావం' లో నా గురువుగారు చేసిన అద్భుత పరిశోధనను గురించి చెప్పాను. అది మనిషి సశరీరిగానే కేంద్రమండలాన్ని చేరుకోవచ్చునని. మనిషి కేంద్ర మండలాన్ని చేరుకున్నప్పుడు, అతడు క్రింది మండలాలతో కూడ సంబంధం కలిగియుండటానికి ఒక బంధము ఉంచబడుతుంది. ఈ బంధమే కనుక ఉండకపోతే ఆత్మ శాశ్వత శాంతిలో దుమికి, జీవితం అంతమవుతుంది. అందుచే అప్పుడప్పుడు క్రింది మండలాలలోని గాలిని కూడ ఆస్వాదించడం అవసరమవుతుంది. ఈ ప్రపంచంలో కేంద్రమండలాన్ని ఏదోవిధంగా చేరుకుని అత్యున్నత స్థితిలో ఉన్న ఋషికి కూడ ఉండే స్థితి యిదే.

సీత వద్ద ఒక రామ చిలుక వుంది. ఆమె దానినెంతో గాఢంగా ప్రేమించింది. అది మరణించింది. ఆమె తండ్రి జనకమహారాజు తన కుమార్తె సీతను ఎంతో ప్రేమగా చూసుకునేవాడు. అందుచే ఆమె మూలంగా అతడుకూడ దుఃఖం చెందాడు. దానివలన జనక మహారాజులాంటి మహాఋషి ఒక సామాన్య రామచిలుకపై అనుచిత వ్యామోహాన్ని పెంచుకున్నాడనే అభిప్రాయానికి కొందరు రావచ్చు. కాని ఆ అభిప్రాయాన్ని వారే విధంగా సమర్థించినప్పటికి, యితరుల బాధ చూసి దుఃఖం చెందని వ్యక్తి సామాన్యంగా వుండాల్సిన మానవత్వం లేనివాడని లేక వేరుమాటలలో చెప్పాలంటే అతడు మానవుడేకాడని నా నమ్మకం.

HUMAN WISDOM మానవ జ్ఞానం, మానవ వివేకం.

ప్రియసోదరా! భౌతిక పదార్థము యొక్క నిజతత్వాన్ని అర్థం చేసుకోలేకపోయానని సరిగ్గా వ్రాసావు. పంచదార బొమ్మకు ప్రాణంపోస్తే అదికూడా తనను గురించిన యదార్థాన్ని తెలుసుకోలేదు. నిరంతర భౌతిక పదార్థంలో జీవితాన్ని గడపడంవలన మన స్వీయ పదార్థాన్ని అంటే సతత్వాన్ని పోగొట్టుకున్నాము. ఇదొక్కటే ఆటంకం. ప్రకృతి ఏవిషయాన్ని భక్తుడినుండి రహశ్యంగా వుంచదు. ఎందుకంటే నిగూఢమైన రహశ్యం జటిలంగా వుంటుందని చెప్పవచ్చు. ఎక్కడైతే జటిలత్వం వుందో అది 'మాయ' తప్ప వేరు కాదు. ప్రకృతి తెరచిన గ్రంథం లాంటిది. కానీ దానివైపుకు ఎన్నడూ చూడం. మన దృష్టిని అంతా తలక్రిందులుగా చేసుకున్నాం. ప్రియసోదరా! మొరటుగా చెప్పాలంటే మన నైపుణ్యమంతా తలక్రిందులైనదని చెప్పవచ్చు. మనం సతత్వానికి ఎదురుగా నిలచినప్పుడే అది సాక్షాత్కారమవుతుంది. అనగా మనం పదార్థాన్ని గురించి ఆలోచిస్తున్నప్పుడు ఆత్మ వైపుకు కూడా మెల్లిగా చేరుకుంటాము. అప్పుడు రెండింటిని ఆలోచిస్తే సతత్వాన్ని గురించి మనకు కొంత అవగాహన వస్తుంది. శాస్త్రజ్ఞుల గుట్టునుబట్టబయలు చేయాల్సి వస్తుంది. నిన్ను మాత్రం ఆ వర్గంలో చేర్చను. శాస్త్రజ్ఞులు తమ కృషిని అంతనూ ధారపోసి చివరకు మనిషిని పదార్థ శక్తికి బానిస అయ్యేటట్లు చేశారని ప్రజలు నాతో చెప్పడమో లేకపోతే ఈ భావం నాకు రావడమో జరిగింది. యోగ లక్ష్యమే కనుక ప్రకృతిపై ఆధిపత్యాన్ని పొందడమైతే, దీనికన్నా యోగ లక్ష్యానికి దూరమైన విషయం వేరే ఏదైనా వుంటుందా? కానీ ప్రియసోదరా! సామాన్యమైన సర్కసు వాళ్ళు సైతం పెద్దపులి లాంటి క్రూరమృగాన్ని అదుపులో వుంచి ఆశ్చర్యం కొలిపే అద్భుత కార్యాలను ప్రదర్శించారు. శాస్త్ర సంబంధమైనవాటిని యితర వస్తువులనుపయోగించి విరుగుడు చేసి అధిగమించవచ్చునేమో గానీ, ఈ భయంకర లక్షణాన్ని జయించడం ఏ ఆమ్లానికి సాధ్యం కాదు. అందుచేతనే, సర్కస్ కళాకారుడు శాస్త్రజ్ఞుడి కంటే ఎంతో మిన్న. ప్రియ సోదరా! మానవ మేధస్సు అభివృద్ధి చెందడం వలనే పదార్థ శక్తిపై ఆధిపత్యం పొందడం సాధ్యం అవుతుంది. కానీ ఆధ్యాత్మిక మేధస్సు చేసే పని

దాని పరిణామం వేరే విషయం. అక్కడ పదార్థ శక్తి పనిచేయదు. దివ్యసంబంధమైన జ్ఞానం దీనికి వుండగా, దానికి అనగా మానవమేధస్సుకు మానవమాత్రుడికి వుండే మేధాశక్తి వుంది. సులభముగా శరణాగతి స్థితికి చేరలేనపుడు, యిది సరియైన పద్ధతి.

ఇపుడు యితర విషయములు ఒక వ్యక్తి తన మనస్సులో కోపము యొక్క వచ్చును. ప్రభావమునకు తరచుగా కాని లేదా అలవాటుగా కాని లోబడవచ్చును. అతను గురువు వద్దకు పోయినపుడు వారు దీనిని తొలగించుకొనుటకు కొన్ని పద్ధతులను సూచించవచ్చును. కొన్ని మానసిక రుగ్మతలకు స్పష్టముగా పద్ధతులను సూచించుట మంచిది కాదని నా గురుదేవులు వారి పుస్తకములో వ్రాసియున్నారు. ఒక గొప్ప యోగి అటువంటి పరిస్థితులలో మంచి ఫలితములతో కూడిన ఏ పద్ధతిని సూచించునో, అటువంటి పద్ధతిని సూచించవలెను. అదియే సరియైన పద్ధతి. ఎందువలననగా దానికి తగిన రుజువు కలదు. దైవ జ్ఞానము పొందిన గురువు ఏ పద్ధతి చెప్పిననూ అది సరియైనదే యగును.

HUMILITY వినయం

అహంభావం వ్యక్తిలో ఒక లోపము. అది తొలగిపోనంతవరకు వ్యక్తికి తన ఆధారం యేమిటో తెలియదు. వ్యక్తిలో అహంకారము పూర్తిగా తొలగింపబడినప్పుడు వుండేటటువంటి స్థితిని, 'ఆధారము' అనే పదంతో వ్యక్తీకరించడం జరిగిందని నేను భావిస్తాను. ఆ స్థితిలో జీవించడం మానవ సంస్కారం. ఆ స్థితి కొంచెం స్థూలముగా అయిన యెడల అప్పుడు అది అణుకువ, నమ్రత అనే లక్షణము పరిధిలో ప్రవేశిస్తుంది. ఆ స్థితిని పొందినప్పుడు ఆ వ్యక్తి (Of the Lord) వాస్తవమైన వ్యక్తిగా రూపొందుతాడు. ఆ స్థితిని పొందవలెనంట కొన్ని వందలమార్లు ప్రాణాహుతి ప్రసారము, ప్రార్థనలు నిర్దేశించబడినాయి.

వినయం మరియు సౌమ్యతలో గొప్పతనం ఉంది

అహంకారం సాధించలేని దానిని అణకువ సాధిస్తుంది. అందుచే మనిషి తాను అధికుడు గాని, అల్పుడు గాని, కులీనుడు గాని, కులహీనుడు గాని, బ్రాహ్మణుడు గాని, శూద్రుడు గాని యీ ఉత్తమ గుణాన్ని ఎన్నడు వీడ రాదు.

HYMNS శ్లోకాలు

మంత్రాలు వల్లించి ప్రార్థనలు మాత్రం చేస్తే అది ఆత్మతో సంబంధం లేక ముఖస్తుతిగా మాత్రమే మిగిలిపోతుంది.

HYPNOTISM హిప్నాటిజం

మెస్మెరిజం మరియు హిప్నాటిజం వంటి నీచమైన అభ్యాసాలు మనస్సు మరియు శరీరంపై భారం, అలసట మరియు నీరసాన్ని కలిగిస్తాయి. రాజ్ యోగంలో నిష్ణాతుడైన వ్యక్తి తేలికగా ఉంటాడు మరియు అదే సమయంలో ప్రశాంతత అంతటా ప్రబలంగా ఉంటుంది. ఆ వ్యక్తితో నిరంతరం సహవాసం చేయడం వల్ల రాజ యోగంలో నిష్ణాతుడిని కనుగొనడంలో మీకు స్పష్టమైన సూచనలు మరియు సూచనలు లభిస్తాయి.

ఈ విధానానికి పోలిక ఇంద్రజాల, వశీకరణ విద్యలలో అపరిష్కృతంగా కనపడుతుంది. వాటి ఫలితాలు ప్రాణాహుతి ఫలితాలకు విరుద్ధమైనట్టివి. ఈ క్షుద్రకళలలో వశీకరణ కర్త భౌతిక శక్తి ఆధారంతో తన సంకల్ప శక్తిని ఉపయోగిస్తాడు. వశీకరణానికి గురైన వ్యక్తి సంకల్పం బలహీనమై వశీకరణ పారవశ్యమైకం నుండి మేల్కొనిన తరువాత మందకొడిగాను, హృదయం బరువెక్కునట్లుగాను ఉండుట గమనించును. వశీకరణ కర్త శక్తి మీదను, వశీకరణకు గురైన వ్యక్తి యొక్క లోబడే తత్వం మీదను ఆధారపడి ఏదైన ఒకానొక వ్యాధి నయం కావచ్చు. ఒకానొక మానసిక ప్రవృత్తి కొంతవరకు అణచిపెట్టబడి ఉండవచ్చు. కాని ఆ ప్రభావం ఎంతో కాలం నిలవదు. భౌతిక వస్తువులను కాని, మానసిక రూపాలను కాని, ఏకాగ్రత కోసం లక్ష్యాలుగా ఉపయోగించి చేసే కొన్ని తీవ్ర మానసిక, ఈ సాధనలు శారీరక సాధనలచే వశీకరణ శక్తి పెంపొందుతుంది. తరచు మానసిక వైకల్యానికి, ఉన్మాదమునకు దారి తీస్తాయి. ఒక్కొక్కప్పుడు

వాటిఫలితంగా శారీరక వైకల్యాలు కూడ సంభవిస్తాయి. ఈ విధమైన సాధన చాలాకాలం తరువాతనే విజయవంతమవుతుంది. దాని ఫలితంగా మహా అయితే కొంత భౌతిక శక్తిని సంపాదింప వీలవుతుంది. అది కూడ పరిమితమైనదై ఆ శక్తి ఉన్నంత వరకు కొన్ని రకములైన కోరికలు నెరవేరుటకు మాత్రమే ఉపయోగపడుతుంది.

I AND THOU నేను మరియు నువ్వు

గురువుగారు నన్ను తన కుడి వైపున కూర్చోబెట్టి, నాకు ప్రసారం చేసి, "నేను నీవాడిని అవుతాను' నువ్వు నావాడిని అవుతావు' నేను శరీరం అవుతాను' ఆత్మగా మారుతున్నాను' అనే ద్విపద గుర్తుందా అని అడిగారు, కాబట్టి ఇక ఎవరూ నీవు వేరు అని చెప్పలేరు" అని ఆయన నాకు గుర్తు చేశారు.

నిజంగా చెప్పాలంటే నా గురువు చనిపోలేదు కానీ నేను చనిపోయినట్లు భావించాను.

I AM YOURS నేను నీకు సొంతం

మీరు నాకేది ముఖ్యంగా అవసరమని భావిస్తారో దానినే నాకు ప్రసాదించండి" అని వ్రాసావు. అంతేకాక "మీరు తప్పక నాకు ప్రసాదిస్తారని ఆశిస్తున్నాను" అని కూడ వ్రాసావు. నేను నీవాడనైనప్పుడు నాసర్వస్వం నీదేనని దీనికి నేను లౌకికంగా సమాధానం యిస్తాను. నా అసలు కోరిక కూడ నేను అమ్ముడు పోవాలనే. కాని నన్ను కొనే వారెవరు ముందుకు రావడం లేదు. దీనికి కారణము నాకెటువంటి ధరను నేను నిర్ధారించక పోవడమే. నాకెటువంటి వెల లేకుండ ఉచితంగానైనా సరే నన్ను స్వీకరించడానికి ఎవ్వరు యిష్టపడరు. కాలం ఆ విధంగా ఉంది. ఇది కూడ ఒక రకంగా నయమే. ఎముకల గూడును ఎవరేమి చేసుకుంటారు? "ఓ నానక్! ముసలి ఎద్దును పోషించి తిండి పెట్టే వారెవరు?" కావున ప్రియసోదరా! ఇంటింటికి తిరుగుతూ నన్ను నేనే అమ్మజూపుకునే పరిస్థితి లేకుండ చేయడానికి దయయుంచి నన్ను కొనుక్కోవడానికి నీవు సిద్ధం కావాలి.

ప్రియమైన సోదరా, మంచి ఆరోగ్యం మరియు సంపదపై కోరిక కొంతవరకు ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. ఇది నిస్సందేహంగా నిజం. కానీ నేను కేవలం నీకు మాత్రమే చెందాను, నీతో నీతో ఉండాలి అని కోరిక కలిగింది; అందుకే నువ్వు దాని గురించి మరింత ఆందోళన చెందుతున్నావు.

IDOL WORSHIP PROBLEMS

"విగ్రహారాధన ఎలా ఆరం భమైంది? ఎందుకోసం? ఇవి రెండు ప్రజలకు ఎక్కువగా ఆందోళన కలిగిస్తున్నవి. కొందరు దానికి అనుకూ లముగా ఉంటారు. కొందరు దానిని వ్యతిరేకిస్తారు. ఇద్దరూ యదార్థమును తెలియ కుండానే ఉంటారు. ఈ రెండింటి కీ మధ్య బిందువు, ఎవరి అనుభావానికైనా అరుదుగా అనుభావానికి రావడం చాలా కష్టము. కొందరు ఱాయిని తీసుకున్నారు. మరికొందరు ఆరాధనకై మరేదో తీసుకున్నారు. దాని కనుగుణంగా విభిన్న తరహాలకు చెందినవి సామాన్యమైన పూజలకు వచ్చినవని చెప్పవచ్చును. కొందరు గ్రంధాలకు పుష్పాలను సమర్పించడము, మరి కొందరు ఇలాంటివే చేయడం జరిగింది. (ఆరంభించారు)...నదీ నదాలు పుజించడం మొదలయినది. ఆయుధాలు కూడా పూజార్హ మైనవి.. సేవకులు పూజింపబడ్డారు. నిజం చెప్పాలంటే దైవ పుజకై లెక్కలేనన్ని పూజా రూపాలు కనిపెట్ట బడ్డాయి. ఫలితంగా అనేకత్వం నెలకొన్నది. ఏకత్వం ముసుగు వేయబడింది. తెరలపై తెరలు దానిపై ముసుగులు వేశాయి. పూజ కోసమై స్థిర పరచుటకై హృదయాన్ని ఏదైనా ఒక లక్ష్యము పై స్థిర పరచి ఉంచడం ఉత్తమం. మరి కొంత వినుము. ఒక వ్యక్తి ముందు ఎప్పుడైతే విగ్రహము స్థిర పడిందో, అది భగవంతుని పాత్ర ఎంతగా పొందినదంటే, ప్రార్ధనా దృష్టికి అదియే ఆకర్షించడం జరిగింది. ఎప్పుడైనా దైవ సహాయం కావాలి అనుకొన్నప్పుడు, దివ్య వైభవం రూపు దిద్దు కొనుటకు, మారుగా వ్యక్తి ఏకాగ్రతకు అదియే కేంద్రము అయ్యింది.

నిజానికి ప్రజలు తమ కాంక్షను భగవంతుని వైపు మళ్ళించాలి. కాని వారి భావానలు విగ్రహానికి మాత్రమే బంధింపబడి ఉంటాయి. ఒక వేళ వారు కాస్త ఉన్నతంగా వెళితే మరియు ఆ మార్గములో ఉద్ధరింప బడితే ఆనందకర మయన విషయాలు ముందుగా వారికి పరీక్ష వలె

వస్తాయి. కాని ఇక్కడ ప్రజలు తమ సంకుచిత భావనలు విగ్రహాల నుండి మరల్చుటకు ఇష్ట పడరు. విగ్రహారాధన గూర్చి ఎఱుక లో లేని కాలం కుడా ఉంది. ఆ తరువాత ఆలోచనలు తిరుగుట మొదలై, మరియు దేవతల వైపు వెళ్ళడం మొదలైనది.దేవతలు చెక్క బడటం, ధ్రువ పరచడం మేధోపరంగా మొదలయ్యింది. అయినా ఇవేవి ఆరాధనకుగాని పూజకు గాని ఉపయోగింపబడ లేదు. తరువాత వాటి ఎడల గౌరవం హృదయంలో ప్రారంభమయింది. మెల్లగా భగవంతుని భావన ఆ చెక్కడాలతో ముడి పెట్టడం మొదలయ్యింది. ఈ దిశ వైపు శిల్పి యొక్క ప్రావీణ్యత హృదయాన్ని ఆకర్షించడటం ఆరంభం అయ్యింది. పతనావస్థ కాలములు స్థూలత్వాన్ని పెంపొందిస్తూ-ఉన్నవి. అందువలన స్థూల వస్తువులదే పై చేయి అయినది. మరియు ఇష్టులైన వారు స్వార్ధ పరత్వము దృష్టి తో ఆకర్షణ ప్రవేశ పెట్ట బెడడము మొదలైంది. అది అలా చివరకు మనోధోరణి కేంద్రీకరింపబడి మరియు మొగ్గు దానికై చూపించబడినది. మరియు అత్యున్నతమైన దానికి హృదయాన్ని అర్పించే దాని యొక్క బంధాన్ని లాగివేసేంతగా ఉత్సాహము పెల్లుబికింది మరియు 'అధోలోకములు స్వార్ధ చింతనతో అల్లబడినవి'. ఇది ప్రమాదకరమూ మరియూ ప్రయోజనకరమున్నూ కుడా ! నేను మరలా నొక్కి చెప్పేదేమిటంటే ఈ విగ్రహారాధన వలన ఎవరైతే భగవానునికి మాత్రమే అను సంధానింపబడి, ఉండి, విగ్రహమనేది దృష్టి స్థిర పరచుకోనుటకు కేవలం ఒక స్థిర కఠిన సాధనమని గ్రహించే వానికే దీనివలన ప్రయోజనము ఉంటుంది. ఇది జీవితాంతమూ కాదని తెలుసుకోవాలి. కాని ఆ సమయము కొరకు నిరీక్షించాల్సి ఉంది. అప్పుడు ఇది - విగ్రహం పై ఆధార పడటం అనేది దానంతట అదే పడి పోతుంది. ఇది సాధనం మాత్రమే అని స్వీకరించినపుడు, సాధ్యమవు తుంది. ఎవరైతే మూర్ఖులో వారికే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. మరియు తమ స్థూలత్వ ధోరణి సంతృప్తి పరచేది ఏదైతే అనుసరింపరో, దానికే అంటి పెట్టు కొంటారో, వారికిదే గతి. నిజానికి దీనికి కుడా మార్గదర్శి అవసరం. ఎవరైతే కనీసం మూర్ఖున్ని కూడా ముందుకు తీసుకు వెళ్ళగలగాలనే సామధ్యము కలిగి యుండి, అతని స్థూలత్వ స్థాయికి దిగి వచ్చే వాడై ఉండాలి.

ఇది ఎక్కువగా ఆలయాల్లో జరుగుతుంటుంది. ఏదైతే జనులతో విస్తారంగా పెనవేసుకొని ఉంటుంది; వారు (తిరుగాడే ఋషులు) విగ్రహాలను మంత్ర ముగ్దులుగా చేసి దాని ముందు కుర్చుని ఉండే వారు. అక్కడకు వచ్చే వారు అందరు ప్రయోజనం పొందేట్లు చేసే వారు. ఇది విగ్రహాన్ని శక్తితో పూరించడం మరో విధానమైన కౌశల్యము. ఇది ఋషుల యొక్క పరిశోధనా సాఫల్యము. వారు అలాంటి వ్యవస్థ వచ్చినప్పుడు ఇది చేయడం ఆరంభించినారు.

IDENTITY అస్తిత్వము

"అస్తిత్వము" (Identity) ఒక సూక్ష్మ భావము వంటిదని భావించడం మేలని నా అభిప్రాయం. అది తరువాత సంకల్పంగా పరిణమిస్తుంది. దాని భావాన్ని సరిగా తెలియచెప్పడం చాల కష్టం. మూలము యొక్క ఎరుకను మన దృష్టికి ఏది తీసుకు వస్తుందో అదే అస్తిత్వమని భావించవచ్చు; లేక దానిని మూల చైతన్యము యొక్క స్వల్ప స్థూలరూపముగనైన తీసుకోవచ్చు. వేరు మాటల్లో చెప్పాలంటే అది కొద్ది స్థూల ఆవరణచే కప్పబడి ఉన్న సత్ తత్వంమని చెప్పవచ్చు. స్థూల రూపము తన ఉనికికి కారణమైన అతీత వస్తువు ఏదో ఒకటి ఉండాలనే భావాన్ని మన హృదయానికి స్ఫురింపచేస్తుంది. అప్పుడు దానికి కూడ కారణమైనది ఏదో ఒకటి ఉండి తీరాలనే నిర్ణయానికి అది దారి తీస్తుంది. ఈ కారణ కార్యపరంపర ఆ విధంగా కొనసాగుతూ, ఆ పరంపర కూడ ఎరుకనుండి తొలగిపోయే స్థితికి సాధకుడు రావచ్చు. తార్కికంగ దీనికి సైతం ఒక కారణం ఉండాలని కూడ చెప్పవచ్చు. కాని అది అంతా మానవుని ఊహకు అతీతమైన విషయం. అత్యంత సూక్ష్మ స్థితిలో అది అస్తిత్వముగా గుర్తించబడుతుందని చెప్పితే సరిపోతుంది. దేహధారి అయిన ప్రతి ఆత్మ అస్తిత్వాన్ని కలిగి ఉండాలి. ఉన్నత స్థాయిలలో అది మరింత సున్నితము, సూక్ష్మము అవుతుంది. అస్తిత్వము ఎంత సూక్ష్మమైతే,మనిషి తన జీవితంలో అంత శక్తివంతుడవుతాడు. అవతారములకు అస్తిత్వము ఉండదని కొందరి అభిప్రాయం. నేను వారితో ఏకీభవించను. ఎందువలనంటే వారికి అస్తిత్వమే లేనట్లయితే వారు తమకు నియోగించబడిన కార్యాన్ని నెరవేర్చడానికి శారీరకంగ పనిచేయడం సాధ్యపడేది కాదు. తమ కార్యాన్ని నెరవేర్చడానికి వారికి భౌతిక శరీరం అవసరమవుతుంది.

అది పెరిగి పెద్దదవుతుండడం జరుగుతుంది. కనుక యితరులకు వలెనే వారికి కూడ "అస్తిత్వము" పూర్తిగా అవసరం.

మహా ప్రళయ కాలము వరకు అస్తిత్వము నిలిచి ఉంటుంది. అప్పుడది తన వ్యక్తిత్వము లేక అస్తిత్వమును వదలి ఒకే ఒక సమిష్టి అస్తిత్వములో విలీనం అవుతుంది. అది తరువాత పునఃసృష్టికి కారణమవుతుంది. ఆ విధంగ అంతమయ్యేది వ్యక్తిత్వమే కాని అస్తిత్వము కాదు. మూలము లేక కేంద్రమున నిద్రాణమై ఉన్న క్రియవలనే అది ఆ విధంగా జరుగుతుంది. అక్కడ "ఉన్నది" (being) "లేనిది" (non-being) అను వాటికి మధ్యన ఉన్న వ్యత్యాసము నామమాత్రంగా ఉంటుంది.

విలీన స్థితి, దాని పరిమితులను దాటిన తర్వాత, గుర్తింపు రూపాన్ని సంతరించుకున్నప్పుడు, ఏ ఆలోచనలు వచ్చినా హృదయం నుండి మాత్రమే పుడుతుంది.

IDEO-MOTOR ACTION దానంతటదే ప్రారంభమవుట

మనకు లక్ష్యప్రాప్తియందు వాంఛ గాఢమైనచో మన ప్రయత్నమునకు, పురోగతికి నిర్లక్ష్యభావములడ్డు రావు. పూర్వకాలపు మహాత్ముల చరిత్రలను పరిశీలించినచో సత్ తత్వ ప్రాప్తికై జీవన సౌఖ్యములన్నింటిని వారు త్యజించిరని కనుగొందుము. వారు తమ హృదయముల అత్యంత ప్రియమైన వస్తువును పొందుటకే అన్ని రకముల బాధలు పడుచు నిష్ఠాగరిష్ఠమును, తపోనియతమును అగు జీవితములు గడిపిరి. గమ్యమును చేరవలెనను గాఢ వాంఛ వారిని ఇతరముల లెక్కచేయనీయ లేదు. ఎదుర్కొనవలసి వచ్చిన బాధలను, భంగపాట్లను లక్ష్యపెట్టక వారు తమ మార్గమున దృఢముగా నడచిరి. సాధనీయ వస్తువులందట్టి గాఢవాంఛ, లక్ష్యసాధనమునందంతటి దృఢసంకల్పము విజయప్రాప్తికి అత్యంత ఆవశ్యములు. సాంసారిక జీవితమున వ్యసనవ్యాకులములతో కూడినట్టి దుఃఖస్థితియందున్నను, దృఢసంకల్ప విశ్వాసములతో దైవముపైపు దృష్టి మరల్చినచో ఆధ్యాత్మిక రంగమున నీవు విజయము గడించగలవని నమ్మకముగా చెప్పుచున్నాను. నీవెంత తీరికలేని జీవితము గడుపుచున్నప్పటికి అది నీ దారికి అడ్డురాదు.

నీ ఉత్తరం నాకెంతో సంతోషాన్ని కలుగజేసింది. ఈ అల్పుణ్ణి గురించి ఎవరో ఒక ప్రేమికుడు తలుస్తున్నాడని భావిస్తాను. ఏమైనప్పటికి యిది నాకు అంత స్వల్ప విషయం కాదు. బహుశః నేను చేసే సేవలు నీ హృదయంలో తపనను వృద్ధి చేసే స్వభావం కలిగినవై ఉండవచ్చు. కాని నీవు, నేను యిద్దరం దానికోసం వేచి ఉండవలసి వస్తుంది. ప్రశాంతత ఒక హృదయంనుండి యింకో హృదయానికి ప్రసారం కావింపబడుతుంది.

నీవు ధ్యానాన్ని యింతవరకు ప్రారంభించకుండా ఉంటే దయచేసి యిప్పుడు ప్రారంభించు. దైవము నిన్ను అనుగ్రహించు గాక! నా గురించి నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. ఎందువలనంటే కేవలం చెప్పుకోవడమే మాన్సూర్ను ఉరికంబానికి పంపింది. ఆ రోజులు యిప్పుడు లేనప్పటికి, జనులు అపరిపక్వ దృష్టితో నన్ను అంచనా వేసే అవకాశం ఉంది. నీ హృదయమనే త్రాసులో నన్ను తూచి సత్యాన్ని తెలుసుకుంటావని నేనాశిస్తున్నాను. ప్రియ సోదరా, ఉత్తరాలలో నేను వ్యక్తం చేసిన అభిప్రాయాలను నీ హృదయంలోకి తీసుకున్నావు. అప్పుడు మరి వాటిని వ్రాసిన వ్యక్తిని నిర్లక్ష్యం చేయడం విచారకరమైన విషయం కాదా? నీవు సంకల్పించిన వెంటనే పని దానంతటదే ప్రారంభమవుతుంది. ప్రార్థన చేయి. దానిలో మునిగి ఉండడానికి ప్రయత్నించు. అది ఎంతవరకంటే భిక్షాపాత్ర మాత్రమే చేతిలో ఉండి, భిక్ష అడగడం కూడ తెలియని స్థితిలోకి వెళ్ళిపోవాలి. అటువంటి స్థితిని నీవు సృష్టించుకుంటే నీ ప్రార్థన ఎన్నటికి అలక్ష్యం చేయబడదు. ప్రేమతో వెక్కి వెక్కి ఏడ్వడాన్ని, విలపించడాన్ని అభ్యాసం చేయాలి. అది నిజంగా రాకపోయినప్పటికి కృత్రిమంగానైనా చేయాలి. ఇది చేసి ఫలితం చూడు.

IDOLATRY విగ్రహారాధన

నా గురువర్యులు చెప్పిన యింకొక రకమైన విగ్రహారాధనను నీకు తెలుపుతాను. ఒక మనిషి కనుక తన అలవాట్లకు బానిస అయినట్లయితే అతడు కూడ విగ్రహారాధకుడేనని ఆయన చెప్పారు. వాస్తవం కాని ఒక విషయాన్ని ఉందని మనం భావిస్తే అది కూడా విగ్రహారాధనే అని నేనింకా ముందుకు పోయి చెబుతాను. ఒక వ్యక్తి తన కుటుంబాన్ని, బిడ్డలను మొదలగు వారిని

ప్రేమించినట్లయితే అతడు కూడ విగ్రహారాధకుడే. భౌతిక వస్తువులపై ఆసక్తి కూడ విగ్రహారాధనే. దానిని సంపూర్ణంగా తొలగించడం ఏవిధంగా సాధ్యమవుతుంది? అటువంటి సంస్కారాలను వేటినీ ఆలోచన స్వీకరించకుండ ఉన్నప్పుడుమాత్రమే యిది సాధ్యం అవుతుంది. ఆ సంస్కారం ఒకవేళ వచ్చినప్పటికి, అసంకల్పితంగానే వెనక్కు నెట్టివేయబడుతుంది. కాని చాలవరకు పురోగమించిన తరువాతే అటువంటిది జరుగుతుంది. మనము ఉన్నతంగా పైకివెళ్ళి దానిని అందుకోవాలంటే స్థూల వస్తువులను ఆరాధించడం మానేయాలి. కొందరికి శాశ్వత సత్యప్రాప్తి యొక్క అనుభవం ప్రయోగాత్మకంగా యివ్వడం జరిగింది. అయినప్పటికి వారు శిలా విగ్రహారాధన వదలరు. కొందరి అభ్యాసీల ఉదాహరణలు నావద్ద ఉన్నాయి. వారికి నేను శాశ్వత సత్యప్రాప్తిస్థితిని అనుభవాత్మకంగా చూపించాను. అది క్షణం మాత్రమే అయినప్పటికీ వారు అనుభూతి చెంది, అదెంతో విలువైనదిగా ప్రశంసించారు. కాని వారి విగ్రహాలను వదలుకోవడానికి వారు సిద్ధపడలేదు. దానికి కారణం వారు దానికి అలవాటు పడ్డారు. వారి వివేచన జ్ఞానం కూడ పూర్తిగ మొద్దుబారిపోయింది. వారు విచక్షణా జ్ఞానాన్ని యిదివరకే కోల్పోయారు. అదే వారి పతనానికి కారణం. విచక్షణా శక్తి పోయినప్పుడు భయం ప్రవేశిస్తుంది. వారు విగ్రహారాధనను వదలిపెట్టరు. ఎందుచేతనంటే వారి పూర్వీకులు ఎంతో కాలంగా దానిని చేస్తున్నారు కావున. ఇది ఒక విషయం. మరొక విషయం ఏమిటంటే దానిని వదిలేస్తే, ఏదో విపత్తు తమ మీద వచ్చిపడుతుందని భయపడుతారు. ఇదే మన విషాద గాధ.

IGNORANCE అజ్ఞానం

ఉన్నత స్థాయిల్లో అనుభవ జ్ఞానం కూడ అంతం అవుతుంది. తారతమ్య భావం దాదాపు పోయి, తెలియకుండానే "అజ్ఞాన స్థితి" వస్తుంది. వాస్తవానికి అదే కారణంగా నేను ప్రాథమిక శిక్షణ నిచ్చుటకు పూర్తిగా అనర్హుడనైనాను. ప్రాథమిక దశలోవుండి నావద్దకు ఆధ్యాత్మిక శిక్షణకు వచ్చేవారు నా నుండి, నా ఆ స్థిని కొంచెంగాకాని లేక కనీసం దాన్ని వారేమాత్రం దానిని పోలిన స్థితిని కాని పొందుతారు. వారు యిష్టపడరు. అది వారి అభిరుచికి తగినట్టిది కాదు. ఉత్సాహకరం, ఆకర్షణమయం, ఆనంద భరితం అయిన దానిని కోరుకుంటారు. వారు

అర్థంచేసుకొనే విధంగా అది అక్కడ ఉండదు. రాబందు మానవుడి భోజనంలోని షడ్రసోపేతమైన వంటకం కన్నకుళ్ళిన మాంసం ముక్కను ఎక్కువ ప్రీతిగా తింటుంది. నేనున్నస్థితికన్న బాగా తక్కువ స్థాయినుండి వారికి ప్రాణాహుతిని యిస్తే నేను చాలా ఆయాస పడతాను. అందుకు కారణం నేనా స్థితికి అలవాటు పడక పోవడం. అయితే నేను అవసరమైనప్పుడు ఒకానొక స్థాయికి దిగిరావచ్చును, కాని అది కూడ ఒకటి రెండు నిమిషాలు మాత్రమే.

ILLUMINE

సరళంగాను, సహజంగాను వుండి ఎటువంటి స్థూల ప్రభావాలు లేకుండా వున్నవే అత్యంతసహాయకరమగు పద్ధతులు. అన్నింటికీ అతీతమైన అత్యంత సూక్ష్మాతి సూక్ష్మమైనటువంటి "దానిని" పొందడానికి మనల్ని అత్యంత తేలికగాను, అత్యంత సూక్ష్మంగాను తయారు చేసే పద్ధతులు వైపుకు మనం సహజంగానే ఆకర్షితులం అవుతాం. చిన్న బిడ్డను నవ్వించదలచినప్పుడు మనం వానివలె అమాయకత్వాన్ని నటిస్తాం. అదేవిధంగా దైవ ప్రాప్తికి మనం ఆయనవలెనే తయారు కావాలి.

సత్ తత్వములోనికి కనీసం తొంగి చూడాలనుకునేవారికి, నా ఉద్దేశములో, హృదయాంతరాలను స్పృశించే విధానమే సరియైనది. ఈ పనికై మామూలుగా ఉపయోగించే బాహ్యపద్ధతులు వాస్తవానికి నిరుపయోగాలు. అవి ధ్యేయానికి దారితీయవు. దీనికి పనికివచ్చే సరియైన పద్ధతులను కనుగొనాలంటే ఈ సృష్టి కంతటికి ఉనికినిచ్చిన కారణాల్ని లెక్కలోనికి తీసుకోవలసి ఉంటుంది. ఈ పనికై ఏదో శక్తి కచ్చితంగా పనిచేసింది. అయితే, అది ఏది? సృష్టి చేయాలనే భావగర్భితమైన సంకల్పమే అది. దానితోబాటే స్థితిలయముల భావములు కూడా అక్కడే ఉన్నవి. ఆ అంతర్భాగమయింది. సంకల్పమే మనిషిలోనికి చేరి అతనిలో మనలో ఉండే ఈ శక్తిని సరిగా ఉపయోగించుకుంటే, దీని మర్మము ఛేదింపబడుతుంది. ఈ ఆలోచనకు అన్ని శక్తులు ఉన్నాయి, కాని మానవునిలో అది మానవత్వపు హద్దులకు లోబడి ఉంటుంది.

మనము ఎదిగే కొలది ఇది శక్తిని పెంపొందించుకొని మన ఉనికికై వివిధ రంగాలను మండలాలను గ్రహిస్తుంది. ధ్యేయముపైపు మన యాత్రలో వీటన్నింటి ద్వారా మనము

పయనించవలసి ఉంటుంది. బంధనాలని పిలువబడే ఇవి పొరలుగా మారి, సత్త్వములోనికి తొంగిచూడడానికి కూడా వీలు కలిగింపవు. మహా శక్తివంతుడైన సమర్థ గురుదేవుల సహాయం లభించినప్పుడే మనము ఆ పొరలను చీల్చుకొని అనంత పరతత్వములోనికి మన యాత్రను సులభము, సుగమము చేసుకొనగలము. ప్రాథమిక దశల్లో గ్రంధులు, కేంద్రాలు, ఉపకేంద్రాలు కూడా మన ప్రగతిని అడ్డుకుంటాయి. సత్త్వసాధనలో మనము వీటిగుండా పయనింపవలసి ఉన్నది. మన తప్పుడు ఆలోచనలు, సాధనలవల్ల సంక్లిష్టతలు కూడా ఏర్పడతాయి. వాటిని మనము క్షాళన ద్వారా పూర్తిగా తొలగించుకొనవలసి యున్నది.

సత్ తత్వప్రాప్తి పట్ల ఏమాత్రము మొగ్గు కలిగి ఉన్నా, అదే నీ భవిష్యత్తును తీర్చి దిద్దుతుంది. మన భారతదేశంలో అనేక మార్గాలు ప్రచారంలో ఉన్నాయి. అవి బహుశ సరియైనవి కావచ్చు. అయితే, సరియైనదంటే ఏది? నిన్ను కలతలేని స్థితిలో ఉంచే విధానమే సరియైనది. అన్నిస్పందనములు దివ్యములు కావాలి. అది ఏవిధంగా సంభవిస్తుంది? భారము తొలగిపోయినప్పుడు తెరమరుగున వున్నదేదో అది మనసువైపు ఆవిష్కరింపబడుతుంది. మనమనుకొన్న ఫలితాన్ని ఈ విధానాలలో ఏది కలుగజేస్తే, అదే సరియైనది, సవ్యమైనది, సహజమైనది. ఈ స్థితిని నీలో పెంపొందించుకొనేందుకు ఉన్న మార్గాలలో ఏది తగిఉన్నదో నీకు నీవే యెంచుకొనవలసి ఉంటుంది. నీవు నిజంగా దానికే ప్రయత్నిస్తూ ఉండి, నీకు సరియైన గురువర్యులు లభించి ఉంటే, విషయమంతా చాల సులువౌతుంది. “అటువంటి గురువర్యులు ఎంతో శ్రమ, కాలము వ్యర్థము కాదు. ఎట్లా లభిస్తారు?” అని ప్రజలు ప్రశ్నించవచ్చు. దానికి సమాధానంగా “పై చెప్పిన దానిని తప్పక అనుసరించే శిష్యుని పొందడం ఎలా?" సరియైన మార్గాన్ని అనుసరించకపోతే, సరియైన ఫలితాలనివ్వదని ఇక్కడ స్పష్టం చేస్తున్నాను.

అత్యంత సూక్ష్మమైన దైవ ప్రాప్తికై అత్యంత సూక్ష్మవిధానమే అవసరము. ఒకే విధానము, ఒకే గురువు, ఒకే దైవము ఉండవలెను. అయితే వీటిని ఎవరికి వారే ఎంచుకొనవలసి ఉంది. అమన సంస్థయందు పాటించు పద్ధతి సమర్థమంతమగు గురువు సహాయమున ధ్యానము చేయుట. ఇది అత్యంతోపకారి; బహుశా సంపూర్ణ నిజసాధనకు ఏకైక మార్గం కూడ. ఎంతోమంది

ఒక లక్ష్యం అంటూ ఏదీ లేకుండా వారి వారి పద్ధతుల్లో దేవుణ్ణి ప్రార్థిస్తుంటారు. కాబట్టి వారు అదే కక్ష్యలోనే, ఎక్కడైతే మొదలెట్టారో అదే చోటిలో పరిభ్రమిస్తుంటారు. ప్రజలు ఎక్కువగా, ఇతరులను చూసి, వారు అనుసరించే పద్ధతులనే అవలంబిస్తారు. హిందూ మతంలో విచారకరమైన అంశం ఏమిటంటే ఋషులనుకొనే ప్రతివారు ఏదో ఒక పద్ధతిని, ఆధ్యాత్మికతలో ఎటువంటి అనుభవం లేనప్పటికీ బోధిస్తుంటారు. ఆధ్యాత్మిక పద్ధతి సక్రమమైనదై, గొప్ప ఋషుల అనుభవాలతో కూడి, పవిత్ర గ్రంధములలో మూలమైనదే యుండవలెను. మనఃపూర్తిగా వాటిని గ్రహించి, మనలను దారి మళ్ళించు పద్ధతులను అనుసరించకుండా ఉండాలి. పదకొండవ శతాబ్దంలో భారతదేశం వచ్చిన చరిత్రకారుడు ఆల్బెరొని పదాలు నా జ్ఞప్తికి వచ్చుచున్నవి. ఆయన ఈ విధంగా అన్నాడు. 'ఇతరుల ఉద్దేశాలను లక్ష్యపెట్టుటకు సిద్ధముగా లేకుండా, జీవన విధానములోని అన్ని అంశములు వారి స్వంత అభిప్రాయాలే అంతిమమయినవన్న తలంపే హిందువుల క్షీణ దశారంభమునకు కారణము'.

పరమాత్మ సరళుడు. ఆయనను పొందడానికి అనుసరించే విధానము కూడ సరళమైనది, అనువైనది అయి వుండవలెను. ఆంగ్లములో హోమోశేపియన్ (Homosapian) అని వ్యవహరింపబడే మానవుడు బుద్ధిజీవి. బుద్ధిమంతుడైన ఈ మానవుడు పరమాత్మకై అన్వేషణ సాగించినాడు. ఆలోచన శుద్ధము, దివ్యము అయినప్పుడు మూలమును నిశ్చయంగా చేరుతుంది. విశేషణములు, గుణములతో ఇది అపరిశుద్ధమవుతే సాక్షాత్కారసాధన కూడ అపరిశుద్ధమవుతుంది, హీనదశకు చేరుతుంది. స్థూల పద్ధతులు స్థూలఫలితాలనే ఇస్తాయి.

సరళము, శుద్ధము అనంతమైన పరతత్వముపై మాత్రమే ధ్యానము చేయుటవల్ల మానవుడు సంకటస్థితి నుండి రక్షింపబడుతాడు. ఇది అతనిని మరింత సరళుడుగా మారుస్తూ మూలస్థానమునకు మరింత సన్నిహితము చేస్తుంది. నీ ఆలోచనను బట్టే నీవు తయారవుతావు. (As you think so you become). అత్యంత సూక్ష్మమైన దైవ ప్రాప్తికై

అత్యంత సూక్ష్మవిధానమే అవసరము. ఒకే విధానము, ఒకే గురువు, ఒకే దైవము ఉండవలెను. అయితే వీటిని ఎవరికి వారే ఎంచుకొనవలసి ఉంది.

ఆ సర్వశక్తిమంతునికడకు కొనిపోవుదారి ఒక్కటి మాత్రమే. ఆయన్ని చేరు పద్ధతి ఎప్పుడూ ఒకటే. మరి అది నిట్టనిలువుగానున్నది. దీనిని నీవు జాగ్రత్తగా గమనించిన యెడల, అక్కడ ఒకే ఒక లంబకోణము ఉండగలదు. దివ్యత్వము ఒక క్రీడ, మరి దైవము దాని మార్గము! నురగలు కక్కుతూ, కలతనొందిస్తున్న ఆ మహాసముద్రపు కెరటములోనికి ప్రజలను ప్రవేశించేలా ఆకర్షించునది అదియే. సత్ తత్వసారమును లోనికి గ్రహించేలా చేయుట గురువర్యుల విధి అవుతుంది. దీనికొరకు గురువు అత్యవసరము. ఇది నీవు ఆలోచించవలసిన విషయము. ఆ గురువర్యుల నుండి సత్ తత్వాన్ని, సారాన్ని గ్రహింపనిదే ఆ సమస్య పరిష్కరింపబడజాలదు. నా సర్వస్వము అయిన నా గురువర్యుల లాంటి వ్యక్తి మరొకరు నాకు తటస్థపడలేదు. నేను అన్ని విషయాలను సరియైన విధముగా చర్చిస్తాను కనుక, నేను పొరబడలేదనుకుంటాను.

మనము మనలో సమతను పునరుద్ధరించుకున్నాము అని చెప్పడం ఎంత సులభం! అది సులువైనదని అనడంలో సందేహం లేదు, కాని దానిని సాధించి చూపడం చాల కష్టం, ఎందుకంటే: అసమత్యస్థితిలో మనము అనేక చిక్కులను సృష్టించుకున్నాము. మనము మార్గాన్ని ఎంచుకునేందుకు, మన జీవిత సమస్యను పరిష్కరించుకునేందుకు, మన దేశంలో సామాన్యంగా ప్రచారంలో ఉండే కఠినమైన విధానాలనే అనుసరింప చూస్తాము. అందుకే దాని ఫలితంగా నిరాశ నిస్పృహలు చోటుచేసుకొంటాయి. యెటువంటి మాలిన్యము కలిగియున్నా పవిత్రముగావించే (భోమికలు) ఎముకలు సారమునుండి గ్రాహమైన భాస్వరమును ఎంచక, భౌతిక విషయములు విశిదపరచే క్రొవ్వు సంబంధిత పదార్థములకు ప్రాముఖ్యత యిచ్చుచున్నాము. ఆ విధముగ మన పోరాటములోకష్టము మరింత అధికమౌతుంది. సులభమైన దానిని పొందడానికి సులభ పద్ధతులనే ఉపయోగించండి. సిద్ధాంతాలు ఉపయోగపడవు. చేరవలసిన గమ్యము స్వానుభవంతో కనుగొన్న వ్యక్తియొక్క

మార్గదర్శకత్వంలో నీవు అనుసరించే ఆచరణాత్మకమైన విధానమే నీ భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది.

IMITATE అనుకరించు

నా 'గురువర్యుల జీవిత కాలంలో జ్వాలచుట్టూ చేరు దీపపు పురుగులు వలె భక్తులు ఆయన చుట్టూ చేరువారు. దీపం వెలుగుతూండడం వలన ఆ విధంగా జరిగింది. వారు ఆధ్యాత్మిక మార్గంలో పురోగమిస్తూ వుండేవారు. కాని ఆయన అనంతరం పరిస్థితి మారింది. వారిలో ఆరిన ఆ జ్వాలపై తమ అంతరాగ్నితో తమను తాముగా దహించుకోగలిగినవారు అప్పుడు కొద్దిమందే వున్నారు. తనను తేజోమయంగా వుంచుకొని, దానిలో అస్తిత్వం దహింపబడుటకు చాలినంత ప్రకాశాన్ని తనలో సంగ్రహించుకున్న వ్యక్తికే యిది సాధ్యం అయింది. అందరూ అటువంటి వ్యక్తిని అనుకరించాలి. దానివలన ఆ తరువాత తమను తాము దహించు కోడానికి కావలసిన అంతర ఉష్ణం వారికి లోపించకుండ వుంటుంది.

నిజమైన శిష్యుడు తన గురువును అనుకరించడానికి ప్రయత్నించాలని చెప్పబడింది. కాని అదే సమయంలో శిష్యుడు తన గురువు చేయమని ఆజ్ఞాపించిన దానినే అనుసరించాలని, ఆయన వాస్తవంగ చేసేదానిని అనుసరించరాదని పెద్దలంటారు. ఈ రెండు ఆదేశాలను సమన్వయపరచడం ఎట్లా అన్న ప్రశ్న ఉదయిస్తుంది. నిజమైన గురువు అసాధారణ సద్గుణాలను కలిగి ఉంటాడని తెలియబడుతోంది. అవి అతడి బాహ్యానికి, అంతరానికి కూడ సంబంధించి ఉంటాయి. అభ్యాసి ఆ సద్గుణాలను అనుకరించినట్లయితే అతడు అదే విధంగా మారుతాడు. ఈ దృష్టితోనే అభ్యాసి గురువును అనుకరించాలని చెబుతారు. రెండవ ఆదేశంకూడ సరైనదే. గురువు విధించే ఆజ్ఞలను అభ్యాసి అనుసరించాలే కాని గురువు చేసే పనులను కాదు, అని ఆదేశిస్తోంది. గురువు ఆజ్ఞ నిశ్చయంగ ఎల్లప్పుడు అభ్యాసి యొక్క ప్రయోజనానికే. అందువలన దానిని ప్రశ్నించక అనుసరించడమే సముచితంగ ఉంటుంది. ఇప్పుడు ఆ ఆదేశం యొక్క తరువాత భాగమే కొంచెం తికమక పెట్టేటట్లు కనబడుతోంది. నిజానికి అది అటువంటిది కాదు. కారణం ఏమిటంటే కొన్ని అసాధారణ సందర్భాలలో గురువు సామాన్య క్రమశిక్షణ

నియమాలకు వ్యతిరేకంగా నడువలసి వచ్చే పనిని చేపట్టవలసి ఉంటుంది. ఉదాహరణకు వేశ్య వాటిక గుండా వెళ్లమని నాకు ఒకసారి ఆదేశం వచ్చింది. దాదాపు ప్రతి యింటిని శ్రద్ధతో చూస్తూ నేను ఆ వాటికగుండా పోవలసి వచ్చింది. ఎవరైన జరుగుతూ ఉంటుంది. నన్ను అక్కడ చూసి ఉన్నట్లయితే, అతడు నన్ను గురించి ఎటువంటి దురభిప్రాయాన్ని ఏర్పరచుకొని ఉండేవాడు? అటువంటి సందర్భాలు యింకా అనేకం ఉన్నాయి. ఇతరులకు కూడ యిటువంటిదే తరచు కాని ఆ కారణంగా వారెవ్వరు పతనమయ్యారని అర్థం కాదు. మీరందరు మాలిన్యం, అపవిత్రతలనుండి విముక్తి కావించబడిన మార్గంలో పయనించాలని నా కోరిక. కాని విధి వశమున నా మార్గము మురికి, మాలిన్యాల గుండా ఉంది. అక్కడ చివరివరకు కాపాడడానికి ఆ పరమ దివ్య శక్తే కనుక లేకున్నట్లయితే అసహ్యము సులభంగా కలుగుతుంది. నా ప్రపంచమే అటువంటిది. అక్కడే నేను ఉండాలి. అక్కడ ప్రశాంతత ఎంతో కొరవడింది. అయినప్పటికి దానికి బదులుగ మీరందరు ప్రశాంతతలో నివసించాలని నా కోరిక. క్లుప్తంగా చెప్పాలంటే నాకు ఉన్నది యిదే, కేవలం మురికి కాలువలను, కూపాలను చూస్తూ, వ్యధిత హృదయంతో తిరుగుతూ ఉండడం, నేను యీ స్థితిలో ఎంత గాఢంగా చిక్కుకున్నానంటే దానినుండి బయట పడడం నాకు కష్టమవుతుంది. వేరు మాటలలో చెప్పాలంటే ఇది నా జీవితం యొక్క ప్రాథమిక లక్ష్యం అయింది. నా గురువర్యులు ఒకసారి నా స్థితిని గురించి వ్యాఖ్యానిస్తూ మనిషి ఉన్నతంగ ఎంత పెదుతూ ఉంటే అతడి దృష్టిలో నిమ్నత్వం అంత ఎక్కువగా ఉంటుందని అన్నారు. కాని యుగాలు గడచినప్పటికి మానవుడికి అరుదుగ అనుగ్రహించబడే అత్యంత గొప్ప వరము.

IMPATIENCE అసహనం

సాధ్యమైనంత తక్కువ కాలములో గమ్యమును చేరవలెనను ఆతురత, నిర్విరామత త్వరితగతిని విజయమును సాధించుటకు తోడ్పడు ప్రధాన అంశములు. మనము నిజస్థితియగు శాశ్వత శాంతిని, అచంచలస్థితిని పొందువరకు క్షణమేని విశ్రమింప రాదు.

ఒకదానియందు గాఢవాంఛ కలిగినప్పుడు సహజముగా దానికొరకే ఆరాటమేర్పడును. కోరినది కైవసమగునంతవరకు శాంతి యుండదు. అందువలన గాఢవాంఛ చాల ముఖ్యమైనది.

ఏ తీరుననైనను దానిని అలవరచుకొనవలెను. ఇట్లు శాశ్వత శాంతి ప్రాప్తికి తొలిదశయందే నిర్విరామ ఆతురత మనలో పెంపొందించుకొనవలెను. దేనితో తెగదెంపులు చేసికొనవలెనో దానినే పెంపొందించుకొనమని నేను చెప్పుట చూడవింతగా తోచవచ్చును. కాని, నిశ్చితముగా త్వరితగతిని విజయము సాధించు మార్గమిదియొక్కటియే, ఈ విధముగా జనించిన నిర్విరామత తాత్కాలికమైనది. అది సాధారణ మానసికావేదనకంటే వేరై సూక్ష్మతరమును, మరింత ఆహ్లాదకరమునై దివ్యశక్తి మనలోనికి ప్రవహించుటకు హృదయ కవాటమును తెరచును. దైవలోకమునకు మన దారిని సుగమము చేయును. నీవొక మనిషిని నీటిలో ముంచినచో అతడు పట్టు విడిపించుకొనుటకు విశ్వ ప్రయత్నము చేయును. నీటినుండి వెంటనే బయటపడవలయునను ఆరాటమతనిప్రయత్నబలమును వృద్ధిపరచుటే యిందుకు కారణము. అతడు నీటినుండి బయల్వెడలునంతదాక విశ్రమింపడు. అదేతీరున తక్షణమే గమ్యము చేరవలెనను తీవ్రతరమగు ఆరాటముతో మూలమున చేయు విశ్వప్రయత్నము అనుభూతి పథమున మన నడకను వేగవంతము చేయును. అంతేగాక సాధ్యమైనంత తక్కువ కాలములో జయము కలిగించును. అదియే సత్వర విజయమునకు సులభతరమును, అతి సమర్థవంతమును అగు మార్గము.

IMPEDIMENTS ఆటంకం

మనం చేయవలసిందంతా ఆ మార్గంలో అవరోధాలైన ముళ్లు, పొదలను తొలగించి శుభ్రంగా ఉంచడం. మనఃపూర్వక సంకల్పం, తీవ్రమైన భక్తి యీ మార్గాన్ని నిర్మలంగా ఉంచుతాయి. మార్గం నిరాటంకం అయినప్పుడు హృదయం అతనిని ముందుకు నడిపిస్తూనే ఉంటుంది. మనస్సును వెంటాడే విరుద్ధ భావాలే ముఖ్య అవరోధాలు. ధ్యాన ఫలితంగా తాత్కాలిక ప్రశాంతత ఏర్పడితే దాని అర్థం మనం ఒక అడుగు ముందుకు వేసినట్లు. అది కొనసాగుతూ ఉంటే, యీ విరుద్ధ భావాలు అదృశ్యమవడం ప్రారంభమైందని తెలుస్తుంది. అది శాశ్వతస్థితిని పొందినప్పుడు దైవంతో సామీప్య భావం ప్రాధాన్యత వహిస్తుంది.

IMPRESSIONABILITY సంవేదన, ప్రభావాన్ని కలిగించడం

ఈ విషయాలు ఏదో ఒక సమయంలో బుద్ధిపై తమ ప్రభావాన్ని తప్పక కలిగి వుంటాయి. అట్లు కాకుండ ఉండటం అనేది అసంభవం. ఉప్పుగనిలోకి ఏది వెళ్ళినా అది ఉప్పుగా అవుతుంది. మన దేశంలో కొన్ని ప్రాంతాలలో నీవు మేధావి వర్గాన్ని కలుసుకునే ఉంటావు. వారు తమ భావాలనే ప్రేమిస్తారు

IMPRESSIONS ముద్రలు

మనమేపనియైనను హృదయపూర్వకముగ చేసినచో, దాని ముద్ర, మూలముపై బడి బీజరూపమున గురుతులు ఏర్పడి తత్ఫలితము అనుభవించుటచే ఆ గురుతులు తుడిచివేయబడువరకు ఉండును. ఇట్లు కర్మఫలభోగము తప్పనిది. మొదట ఈ ప్రపంచములోనికి వచ్చునపుడు ప్రతివస్తువు ఎంత స్వచ్ఛముగ నుండెనో అట్లే అన్నిటిని స్పటికమువలె స్వచ్ఛముగా నుంచుటకు ప్రకృతి ప్రయత్నించును. ఇదియే ప్రకృతి నియమము. ఏ కొద్ది మాలిన్యమైనను దాని ప్రకాశమును కప్పివేయును. ఇదియును ఒక శక్తి యగుటచే ఒక విధమగు ప్రాణమును పొందును. దీనిని మనము చేయు కర్మలతో సంబంధపరతుము. కారణమేమనగా దీనిని మనమే చేయుచున్నామను అహంభావము మనకు గలుగును. ఈ అహంకారమే మన హృదయ ఫలకముపై చెరగని ముద్ర వేయును. ఇట్టి భావములు కొన్ని ప్రోగైనచో అవి పలువిధములగు చుట్టలుగానేర్పడును. దానిలో గల ఊహాజనితమగు ఉష్ణము చురుకుదనమును గల్గించి దానియందు ఒక విధముగ మరుగుటను ప్రేరేపించును. ఇందుచే దానియందలి చైతన్యశక్తి అధికమగునట్టి ప్రవృత్తి దానియందుండును. ఇది ప్రకృతి నియమము. దీనిననుసరించి ప్రతి వస్తువును తన మూలమునకు పోగోరును. ఉష్ణముయొక్క నిరంతర సంయోగము చే దాని సౌల్యత దుర్భరమగును. ఆ భారమును వదలించుకొనుటకు అది తన మూలమునకుపోవుట అనివార్యమగును. చిన్న వస్తువులలోనుండి వచ్చిన వస్తువులు సైతము అవకాశము తగినంత యున్నచో వ్యాకోచము

చెందును. ఈ పుట్టిన వస్తువులు సహజముగా శక్తివంతములై యుండును. అందుచే వాని విస్తరణ దానికవకాశముగల పరిమాణమును బట్టి శక్తివంతముగ నుండును. ఇట్టి స్థితిలో అది మరియొక మార్గముననుసరించి భోగము కొరకు నియమితమగు ఆవరణములను సైతము ప్రభావితము చేయుచు ఇది బాధ అవకాశములుగల స్థలమునంతయు ఆక్రమించును.

IMPRESSION FORMATION –MECHANISM ముద్ర ఏర్పడు-పద్ధతి

ప్రపంచము చిన్న నల్లని అణువులను కలిగి ఉన్నది. కానీ వాటిల్లో చిరుమెరుపు కూడా ఉన్నది. అనగా మాయ పురుష కలసి మెలసి సృష్టి ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఉన్నవి.

దూరదృష్టి గల వివేకవంతులు 'దివ్య పథము' పై అభివృద్ధి కొరకు కాంక్ష కలవారు అణువుల్లోని కాంతి కలిగిన భాగమును దృష్టిలో పెట్టుకుని మేలు పొందారు. దీనికి వ్యతిరేకముగా ప్రాపంచిక మరియు వ్యర్థపనులు చేసేవారు చీకటి గోళముతో స్పర్శ పొంది అంధకారపు ప్రభావమును సమ్మతించుకొని తమలో నఖశిఖపర్యంతం చిక్కుముడులు కారణమయ్యేట్లు చేసుకుని క్రమేపీ ఘనీభవించేట్టి స్థితికి చేరుకున్నారు.

వ్యక్తి తన భావాలకు అనుగుణంగా తనలో ఆ ముద్రలను ఇలా స్వీకరించి శక్తిని తగినంతగా గ్రహించి నెమ్మదిగా మాయా ముద్రలు అతన్ని పూర్తిగా క్రమ్మివేసి అదుపు లోనికి తీసుకొనేంతగా చీకటిలో మునిగిపోతాడు.

ఇప్పుడు ఈ కణాలు వ్యక్తిలో పోగుపడినట్టివి అనువైన వాతావరణం పొంది వృద్ధి చెందుతాయి. ఈ పదార్ధము ఆ వ్యక్తి శరీరం లోని కణములను చెడగొట్టి మెదడులోని పలుచని పొర పై ప్రసరిస్తుంది. ఎప్పుడు ఈ ప్రభావము ఆరంభమవుతుందో అప్పుడు మెదడులో గల మేధా బీజము ప్రభావము చెంది ప్రతిబింబాలు ముద్రింపబడటం జరుగుతుంది. ఎప్పుడు ఇది తగినంత గాడంగా అవుతాయో అప్పుడు ఈ విధానానికి గురైన వ్యక్తి అలవాటుతనం చేత బాహ్య ప్రభావములను వేగంగా పొంది ఈ విషయాలతో సంస్కారములు ఏర్పరచు కుంటాడు. ఇప్పుడు ఈ విషయాలు లోనికి కొనసాగితే సరియైన సాంగత్యము లభించకపోతే ఈ భావాలను అడ్డు

కొనలేక వ్యక్తి స్థితి ఇంకా వేగంగా దిగజారి చెడు నుండి పరమ చెడ్డవాడిగా అవుతాడు. ఒక వేళ అదృష్టవశాత్తూ వ్యక్తి అత్యంత సమర్థుడైన 'పరిపూర్ణ గురుదేవుల' ను పొందితే తాను పొందిన గ్రుడ్డిచీకటి దశలో ఆయన ప్రాణాహుతి ద్వారా తేజస్సును పొందడం ఆరంభిస్తాడు. అప్పుడు సాధకుని భావన ఆరంభం నుండి ఇప్పటివరకూ అవిరామంగా చీకటి శక్తిని పొందిన వాడు కాంతిని పొందడం ఆరంభిస్తాడు. అతని భావన చీకటిగా బదులు కాంతివంత మవుతుంది. అంటే ఎవరైతే మొదటినుండి చీకటిని తనలోనికి ఆకర్షించుకున్న వాడు అదే పద్ధతిలో దివ్య వెలుగును తన లోనికి ప్రవేశించడం ఆరంభమవుతుంది. అలా క్రమక్రమంగా వ్యక్తి యొక్క అభివృద్ధి ప్రభావితమవుతుంది. అతను లక్ష్యాన్ని చేరుకుంటాడు. దాని అర్థం అతను చీకటి నుండి దివ్య వెలుగు వైపు పయనించడం ఆరంభిస్తాడు. అప్పుడు అతని స్వయం శక్తి యే అతనికి క్రమేపీ ఈ ప్రక్రియలో పనిచేస్తుంది.

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ఇంకా కొనసాగిస్తూ: "ఇది ప్రకృతి రహస్యము నీకు వివరింపబడినది. ఎందుకంటే నీవు హానికరమైన విషయాలు వదిలి వేసి ప్రయోజనకరమైనవి అనుసరిస్తారని. ఈ వ్యాసము నా పుస్తకములో కూడా వ్రాయాలి తద్వారా నా జీవితం తర్వాత కూడా నేను ఆదేశం ఎలా కొనసాగించానో ప్రజలకు తెలుస్తుంది. ఈ వ్యాసంలో మొదటి కొద్ది మాటలు నావి. కానీ మిగతా మొత్తం విషయాలు అతనివి అనగా రామచంద్రవి.

సామాన్య వ్యక్తులకు వాడిన మాటలను పూజ్య గురుదేవులను గౌరవంగా సంబోధించేటప్పుడు వాడరాదు మరియు ఆయన్ని ఆ హోదా వ్యక్తిగా తలంపునూ రాదు. అలాంటి అవగాహన గల వ్యక్తి గురు పశువు అని తెలియజేస్తుంది."

IMPRESSIONS FRUITION

"మనిషి యొక్క ప్రతి కర్మయూ కారణ దేహముతో స్పర్శ నెలకొని ఉన్న మనసుపై ఒక ముద్రను వదులుతుంది. ఎప్పుడు వ్యక్తి ఒక చోట మరణించి మరొకచోట పునర్జన్మ ఎత్తుతున్నాడో అప్పుడు ఆ ముద్రలు అలాగే నిలిచి ఉండి అలాగే అతనితో తిసుకు పోబడతాయి. ఒకవేళ ఈ ప్రస్తుత జన్మలో వ్యక్తి సత్కర్మలు ఆచరించకపోతే గతజన్మలో గడించిన ముద్రలు

తమ భోగాన్ని ఆరంభిస్తాయి. అనగా సరియైన వాతావరణం పొంది ఆనందించడమే లేక బాధ పడటం జరుగుతుంది. వర్తమాన జీవితంలో చేసే పనులలో చాలావాటికి బహుమతిగా లేక శిక్షను పెంటనే పొందుతాడు. కొద్ది మాత్రము ముందు రాబోయే భోగానికి తిసుకు పోబడతాయి. ఈ పరంపర కట్టు ఇలా సృష్టి యొక్క ప్రళయం వరకూ కొనసాగుతూనే ఉంటుంది. ముద్రల భోగము ఒకదాని తరువాత మరొకటి వస్తూనే ఉంటాయి మరియు ఈ పరంపర త్రెంచబడకుండా కొనసాగుతూనే ఉంటుంది. ఎప్పుడు ప్రశ్న తలెత్తుతుంది ? అది ముగింపుకు వచ్చేవరకు ఈ భోగము ఎలా ముగింపునకు తీసుకు రాబడుతుంది అని ? ఈ ప్రయోజనం అత్యుత్తమమైనది తనను తాను ఎవరికైనా సమర్పించుకొని ముద్రల భోగం గూర్చి పట్టించుకొనక పోవడమే. ప్రకృతిలో పద్దుల పుస్తకము ఎదీ ఉండదు. వ్యక్తి తన అదృష్టాన్ని తానే నిర్మించుకుంటాడు మరియు తన ముద్రల భోగ రూపాన్ని తానే సృష్టించుకుంటాడు.

మరియొక ప్రశ్నకు పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నేను ఇప్పటికే ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చి ఉన్నాను. అది ముద్రల భోగము స్థితి రూపొందేది ఎప్పుడు?? దానికి అనుకూల వాతావరణం ఎప్పుడు వస్తుందో అప్పుడు. దీనికి చక్రవడ్డి-బారువడ్డీ సమస్య లేనేలేదు. అందులో మూడవ లేక నాలుగవ స్థాన సాక్షాత్కారం లేదు. ప్రతిదీ మొలకెత్తేది పెరిగేది వేడిమి వలననే! ఇది అవగాహనకు వస్తే చాలు. అది సత్-తత్వము ఎడల మనకు గల ప్రేమ వేడిమికి, ప్రేమాగ్ని ఎంతమేర ఇవి స్పర్శ కలిగి ఉంటాయో అంతగా ముద్రలభోగస్థితిపరిపక్వం చెందుతుంది మరియు జిజ్ఞాసువు యొక్క భోగపుశక్తి వాటిని మోసుకెళ్లే స్థితిని అడ్డగిస్తుంది. మన సంస్థలో వర్తమాన కర్మల ముద్రల ఏర్పడుట 'యధార్థ రూపంలో ప్రేమ 'సత్-తత్వము' ఎడల వృద్ధి చెందితే ఆపివేయబడుతుంది. ఇహ గత కర్మల భోగము మాత్రమే మిగిలి ఉంటుంది. ఇది తత్వము మరియు వివరింప పడగలిగినది అయినప్పటికీ పేజీలు పేజీలు వ్రాయబడిన అవసరము, మరియు ఏ వ్యక్తి మధ్యవర్తిత్వం ద్వారా ఈ విషయాలన్నీ అవతరింపబడ తాయో ఆ వ్యక్తి యొక్క మనస్సు అంత దీర్ఘకాలం నిరంతరంగా ప్రకటితమయ్యే వాటి గూర్చి

పనిచేయజాలదు. అంతేకాక ఇవన్నీ గ్రహించవలసిన అవసరం కూడా లేదు. నేను ఎన్నో విషయాలు అవగాహన, కొద్ది మాటల్లో తెచ్చాను.

"ఈ కాలంలో విషయాలు ఎలా గడుస్తున్నవంటే, హాని జరుగకుండా బయట పడుట కష్టంగా ఉంది. నిజమైన మానవుడు ఎవరంటే సర్వజనుల మధ్య అనుపమ వ్యక్తిగా జీవింప గలిగే వాడు. వాతావరణము మానవ ముద్రల ప్రభావము ఎంత మేరకు తీసుకున్నదంటే ప్రజల భావనలు కలుషితం కాకుండా ఉండలేక పోతున్నాయి. ఇది మన స్వీయ లోపము. మన సంకల్పము ఎంతగా బలహీన మైనదంటే సహకార భావనయే కనబడుటలేదు. దీనికి కారణము ప్రజలు తమ వెర్రి ఆలోచలనలతో ఆనందాన్ని పొందుతున్నారు. ఎవ్వరూ కూడా ఒకపని పూర్తి అయిన తరువాత ఇంకొక పని చేపట్టుట లేదు. (రెండు మూడు పనులు ఒకేసారు చేయాలనే తాపత్రయం). ఒకే సమయంలో ఎన్నో ఆలోచనలతో హృదయం చాంచల్యత పొందుతున్నది. లేక పోతే ఒకే ఆలోచన ఎంతో ఒత్తిడితో హృదయానికి ఎంతో భారమౌతున్నది. ఈ జబ్బు పోవాలంటే దైవకార్యము ఏదో ఒకటి అంతటి గాఢమైన సంబంధముతో స్వీకరించి అదే కార్యసాధనను మోక్షమునకు పరికరంగా వృద్ధి చేసుకోవాలి. ఈ బోధనయే మనరంగములో ప్రతీవానికీ ప్రవేశపెట్ట బడుతుంది. ఈ విధానాన్ని ఎవరైతే చేపడతారో వారు చాలామేర విజయవంతులవుతారు. దానిని ఎలా అయినా అనుసరింపవచ్చును. ఆ విషయములో ఏ మాత్రం హానీలేదు. ముఖ్యమైన విషయము ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొనుటే. ప్రతీ వారూ అనుసరింప వలసిన మరొక ముఖ్యమైన విషయము. వ్యక్తి ప్రేమ, భక్తికి ఎంతగా మొగ్గు చూపాలంటే అదియే ప్రముఖ మైనదనే భావన ఉండాలి. ఇప్పుడు ప్రశ్న ఉదయిస్తుంది. ఇది ఎలా తీసుకురావాలి అనే భావన ? సమాధానము భగవత్స్వరూపాన్ని అసలైన వ్యక్తి రూపంలో ఊహించాలి. ఎవరి నైతే మనము పరిపూర్ణ వ్యక్తిగా తలంచు తామో ఆయనలో మరియు ఆయనను ప్రేమించడం ఆరంభించాలి. ఇప్పటికీ ఒక విషయము మిగిలిపోతుంది. ఈ అనుబంధ భావన వైఖరి(సెంటిమెంట్) ఎలా జనిస్తుంది. ? దానికి జవాబు సత్-ప్రవర్తనయే! సమస్య ఇప్పటికీ పరిష్కారము కాదు. ఇది ఇంకా ఆలోచన ఇస్తుంది. ఈ శీలవర్తనము ఎలావృద్ధి

చేసుకోవాలి ? జవాబు : ప్రార్థించుట మరియు ఇతరుల ఎడల గౌరవ మర్యాదలు చూపించే అలవాటు కలిగి ఉండుట. మరో ప్రశ్న ఉదయిస్తుంది. ఆ దశకు మనము ఎలా చేరుకుంటాము ? జవాబు: సత్సాంగత్యము , భక్తుల, ఋషి పెద్దల చరితలు చదవడం మరియు వినడం ! "

"కారణము నిర్మితము కాగానే ఆకృతి దానికి తగినట్లుగా రూపొందటం సృజింప బడినది. ఎప్పుడు దేహము ప్రాప్తించినది ? అందులో ఏ ఏ కర్మలు జరిగాయో అవి కారణ దేహములో ముద్రలు వదలినవి. దేహము వెనుక వదలి వేయ బడినది. ఎప్పుడు కాలము ఆసన్నమైనదో అప్పుడు. ఇప్పుడు దేహము చేత ఏదైతే నిర్మింపబదినదో అది తరువాత జన్మకు కారణంగా రూపొందినది. ఇప్పుడు ఏవే కర్మలు నిర్వహింప బడినవో ఆ జన్మ ద్వారా ఆయా కర్మలు ఉన్నంత వరకూ మరియు ముద్రింప బడిన ముద్రలు తమ వంతు వచ్చినంత వరకూ ఆది కారణమును పోషించినవి. ఈ పరంపర తెగిపోకుండా కొనసాగుతున్నది. మనం ఎన్ని కారణ దేహములను రూపొందించామో ఎవరికి తెలుసు ? ఎక్కడి నుండి అయితే ఈ పరంపర ఉనికి లోనికి వచ్చిందో అది ఒక మౌలిక కారణము కూడా ! ఇదియే ఆరంభమును తెచ్చుటకు కారణమని చెప్పవచ్చును. "

ఒక రహస్యమున్నది. ఎప్పుడు వ్యక్తి నిస్వార్థంగా శిక్షణను ఇస్తాడో అప్పుడు మాత్రమే ప్రభావముంటుంది. ఇది నిజాయితీ(ఖులూస్) అని తెలియ బడుతుంది. నేను నా దేహత్యాగము చేసిన వెంటనే నీవు కలరా పొందావు. నీ విరేచనాల రూపంలో లక్షణాలు ఇంకా ముందుగానే పొడ సూపాయి. దానికి కారణం ఏమంటే నేను ఒక్కసారిగా నిన్ను శక్తితో నింపాను. అందుచే గడ్డ కట్టుకుని ఉన్న సంస్కారాలు మురికి పరిశుభ్రం కావడం ఆరంభమైనది. ఆ బదిలీ అయిన శక్తికి తావు ఇవ్వడానికై ఇది అవసరము. ఈ అనారోగ్య సమయంలో నేను నీ చెంత ఉన్నది నిజమే మరియు నీవు బాధ పడకుండా ఆ భయంకర వ్యాధి నుండి పూర్తిగా బయటడేట్లు చేశాను. ఆ సమయంలో నీకు మార్ఫింగ్ ఇంజక్షను ఇవ్వరాదు. అది భౌతికమైన మత్తును కలగచేస్తుంది. అది క్షాళనా కార్యక్రమంపై తన ప్రభావాన్ని చూపించింది. మరియు నీవు స్వస్థత పొందడాన్ని ఆలస్యం చేసింది. లేకుంటే శక్తి త్వరగా జీర్ణం అయి ఉండేది. నీవు ఈ స్థితి గూర్చి నీ దినచర్య లో

వ్రాశావు. నీ మార్గదర్శకుని భౌతిక పతనం తరువాత నీవు అపారమైన శక్తి ని అనుభూతి చెందావు అని. ఈ దినచర్య కొందరి ప్రజల గమనింపు లోనికి వెళ్ళింది

"నేను నీ సంస్కారాల దగ్ధం మరియు భోగము స్వప్నాలలోకూడా చేశాను! మరియు వాటి రూప ధారణ చాలా ముందుగానే అంతమైంది. నీ విషయంలో నేను వాటి భోగము మనిద్దరం కలిసి అనుభవించేటట్లు తరచుగా చేసేవాడిని. నామ మాత్రంగా ఈ ముద్రలు మిగిలి ఉన్నవి. అది నీ జీవితము కొనసాగేట్లు చేయుటకు మరియు నీవు నీ భౌతిక దేహము వదల కుండా ఉండేందుకు కొన్ని అడ్డంకులు కూడ ప్రవేశపెట్టబడినవి. నీవు ఉన్న బిందువు వద్దకు ఎవరైనా సరే నిర్మలత్వం పొందకుండా చేరలేరు. ఇది నా పరిశోధన. నీవు స్థిర పడిన చోటకు ఒక వ్యక్తి ఎలా చేరడం ? ముద్రలకు వ్యతిరేకముగా అడ్డంకులను సృష్టించుట వలన. ఈ విషయం ప్రజల అవగాహనకు అతీతంగానే మిగిలిపోయి ఉంటుంది. ఇది ఒక నూతన విషయం. దృశ్యం గోచరించింది ముద్రలు మేఘమాలికల వలే ఈదు లాడుతున్నట్టు గా ఒక పరిమితిలో నీ ముందున్నది. ఈ స్థితియొక్క పథకము ఆ పరిమితి చెల్లాచెదురు అయితే తక్షణమే నీవు నీ దేహాన్ని వదిలి పయనం చేస్తావు. ఇది చాల సూక్ష్మమైన విషయం దీని అవగాహనకు ప్రజలకు ఏ మాత్రమూ సమర్ధత కలిగి ఉండరు. ఇప్పుడు నీవు నీ యొక్క కొన్ని ముద్రలు భోగానికి గురికాకుండా ఇప్పటికీ ఎలా నెలకొని ఉన్నది నీవు గమనించావు. అవి ప్రాణశక్తితో కూడి ఉన్నాయి. పథకము కనిపించినది. ముద్రలలోంచి ఒక విద్యుత్తు లాంటి ప్రవాహము చొచ్చుకొని పోతున్నది వాటి అస్థిత్వము నిలబడేందుకు అవి వెల్లడైనది. ఎప్పుడు ఈ అంతర్ వాహక శక్తి అంతమవుతుందో అప్పుడు ఈ ముద్రలభోగము పరిసమాప్తమవుతుంది. మరియు నీవు "అత్యున్నత అస్థిత్వము" వైపుకు యాత్ర కొనసాగిస్తావు.

IMPRESSIONS STOPPING

సూచనలు : "శిష్యుని కారణశరీరం గురువులో కలిసిపోయేలా చేయబడింది. గురువు ఇలా చేసిన తరువాత, శిష్యునిలో ముద్రలు (సంస్కారాలు) ఏర్పడటం ఆగిపోతుంది, స్థితి యొక్క పథకము గోచరించినది. (పరిస్థితి యొక్క ప్రణాళిక వీక్షించడానికి వచ్చింది). పిండ దేశమునకు

కారణము బ్రహ్మాండ దేశము. బ్రహ్మాండ దేశ భావనకు కారణము పరబ్రహ్మాండ దేశము. అచ్చట ఏది సంభవిస్తుందో అది బ్రహ్మాండ మండలమునకు అక్కడి నుండి అది పిండదేశమునకు అప్పుడు అది బాధ లేక ఆనందముగా అనుభూతి అవుతుంది. అంటే దీనిని ఏదైతే శారీరక బాధ లేక ఆనందముగా కనబడుతుందో అది పర బ్రహ్మాండ మండలంలో ప్రారంభము అవుతుందని చెప్పవచ్చును.

పైన ఇప్పుడు చెప్పినది చాలా సూక్ష్మమైనది. ఇప్పుడు నీ మనస్సు అదుపునకు అతీతంగా ఉన్నది. నీవు ఎప్పుడు తాపీగా ఉంటావో అప్పుడు నేను ఇంకా వివరిస్తూ వివరంగా చెప్పాను.

IMPULSE ప్రేరణ

ప్రేరణ ఒక మహోన్నతాత్మని ద్వారా వస్తున్నట్లయితే అది నిజమైనది అవుతుంది. అప్పుడది ఆ పదం యొక్క కచ్చితమైన అర్థానికి సరిపోతుంది. ఎందువలనంటే, అతడి అస్తిత్వంలోని ప్రతి అణువు అంతిమ స్థితిలో లీనమై పరిపూర్ణ స్థితిని పొంది ఉంటుంది

మన కష్టాలను ఎప్పుడైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్న మన విధానంలో ఉన్న అత్యున్నత స్థాయి కలిగిన మన తోటి జీవులలో ఒకరి నుండి మాత్రమే ఇటువంటి ప్రేరణ కోరబడుతుంది.

INATTENTIVE అజాగ్రత్త

ఒక వ్యక్తి చేసే భావనలు లేక యిదివరకే చేసివున్న భావనలు బ్రహ్మాండ మండలంలో తేలియాడుతూ శక్తిగ మార్పును పొందుతాయి. కొన్ని సమయాలలో అవి మనిషి హృదయాన్ని తాకి అతడి సామర్థ్యం, స్వభావాలకు అనుగుణంగ భావముద్రల్ని ఏర్పరుస్తాయి. కాని అతడు వాటిఎడల నిర్లక్ష్య భావంతో ఉన్నట్లయితే వాటి తీవ్రత పోయి అవి యించుమించు ప్రభావ హీనం అవుతాయి.

INCARNATION అవతార

అవతార సిద్ధాంతంలో నాకు నమ్మకం వుంది. వారిలో శ్రీరామచంద్ర ప్రభువు ఒకరు. తన పరిపాలనా కాలంలో ఆయన అపారసహాయకారిగా వున్నారు. కానీ శ్రీ కృష్ణ భగవానుని ఆగమనంతో శ్రీ రామచంద్రుని పరిపాలన అంతరించింది. ఇప్పుడున్నది శ్రీ కృష్ణభగవానుని పరిపాలన. ప్రపంచంలోకి తరువాతి అవతారము వచ్చేవరకు యిది కొనసాగుతుంది. ఇది ప్రకృతిలో గోచరమయ్యేవిషయం. మీ అవగాహనకై నేను దీనిని వెలుగులోకి తెచ్చాను.

మనం కేంద్ర బిందువుకు పైకి ఉన్నతంగా వెడుతున్న కొద్దీ శక్తి మరింత తక్కువ అవుతుంది. మనం 'సత్'కు మరింత సన్నిహితంగా వున్నామని యిది సూచిస్తుంది. ఈ అల్ప శక్తి మానవుడి వంతుకు రాగా, కేంద్ర బిందువు వద్ద ఉన్న బలవత్తర శక్తి అవతారముల వంతుకు వచ్చింది. కేంద్ర బిందువు వద్దనున్న స్థితిలో అవతారములు పూర్తిగా నింపబడి వుంటారు. శ్రీ కృష్ణ పరమాత్మ అవతార రూపంలో కేంద్రబిందువుయొక్క మండలంనుండి అవతరించగా, శ్రీ రామచంద్ర ప్రభువు ఆవలివైపునుండి అవతరించారు. ఈ కారణంగానే ఆయనలో మానవ సారూప్యత ఎక్కువగా వుంది. మానవుని గమనం ఎటువంటి ఆదర్శ జీవితాన్ని కలిగివుండడానికి ప్రయత్నించాలో ఆయన మనకు చూపారు..

అవతారలకు గుర్తింపు లేదని కొందరి అభిప్రాయం. వారికి గుర్తింపు లేకపోతే, వారికి కేటాయించిన పనిని పూర్తి చేయడానికి వారు కృషి చేసి ఉండలేరు కనుక నేను వారితో ఏకీభవించను. వారి పని కోసం వారు ఒక భౌతిక శరీరం అవసరం, అది అభివృద్ధి అని అంగీకరిస్తుంది, కాబట్టి వారికి 'గుర్తింపు' అనేది కూడా అవసరం.

ఇతర జీవాలన్నింటివలెనే, మానవుడు కూడ సృష్టిలో ఒక భాగంగా మూలశక్తి ప్రభావానికి లోనై వున్నాడు. అవతారములు కూడ అంతే. సామాన్య మానవుడికి, అవతారమునకు తేడా ఏమిటంటే మానవుడు అనేకమైన కోశములచే ఆవరింపబడి వుండగా, అవతారము చాలా వాటిని లేకుండా వుంటాడు. దివ్యత్వము వారి గ్రహణ శక్తిలో వుంటుంది,

మానవునికి అది లేకుండా వుంటుంది. ఆ విధంగా మానవునికి, అవతారములకు మూలము ఒక్కటే అయినప్పటికీ అవతారము దివ్యత్వముతో ఎక్కువ సన్నిహిత సంబంధాన్ని కలిగివుంటాడు. అవతారమునకు కావలసినదంతా శాశ్వత భాండారమునుండే వస్తుంది. తన కార్యనిర్వహణలో నడిపించడానికి ఆయనకు దివ్యాదేశాలు వస్తాయి. అవే దివ్యప్రేరణలు గాను, దేవవాణిగాను సామాన్యంగా తెలియబడుతాయి. మానవునకు కూడ దివ్యాదేశాలను పొందడం సాధ్యమే. కానీ అతడు అటువంటి ఉన్నత స్థితిని పొందినప్పుడు మాత్రమే అది జరుగుతుంది.

అవతారములు చేతనను కలిగి ఉంటాయి. కావున మనస్సు ఉండడం వారికి కూడ అవసరం అయ్యింది. కానీ వారి మనస్సు ఎక్కువ నిర్మలత్వాన్ని, ఎక్కువ సమత్వాన్ని కలిగివుంటుంది. వారి పనులు కచ్చితంగా దైవేచ్ఛకు అనుగుణంగా వుంటాయి. అవతారములు మనస్సును కలిగి వుండరని భావించడం తప్పు. అవతారములు ఒక నిర్దిష్టమైన ఉద్దేశంతో అవతరిస్తారు. తమకు అప్పగించబడిన పనిని నెరవేర్చడానికి అవసరమైన శక్తి అంతా వారికి అనుగ్రహించబడుతుంది. వేరు మాటలలో చెప్పాలంటే అదే వారిని ఈ ప్రపంచంలోకి తీసుకొని వచ్చిన సంస్కారంగా పనిచేస్తుంది. వారి పని పూర్తి అయిన తరువాత ఆ శక్తి ఉపసంహరించబడుతుంది. అవతారములు భోగానికి సంబంధించిన సిద్ధాంతాన్ని గురించి నీవు అడిగిన ప్రశ్నకు సమాధానంగా యిది సరిపోతుంది.

ప్రస్తుతం పనిచేయుచున్న వర్తమాన యుగపురుషుని గురించి నేను పరిశీలించినంత వరకు ఆయన కేంద్ర బిందువునకు అతీతమైన మండలంనుండి అవతరించారని నేను చెప్పగలను. అందువలన ఆయన అత్యున్నత శక్తులు కలిగియున్నారు. మన బాహ్య దృష్టికి అవి తక్కువగా కనపడవచ్చు. భూమిపై యింతవరకు వచ్చిన ఏ అవతారానికి కూడ మూలమువద్దన ఉన్న శక్తి అనుగ్రహించబడలేదు. దైవానుగ్రహంవలన ప్రకృతిని పరిశీలించి నేను తెలుసుకొన్న దాని ఆధారంగా నేను దీనిని వెల్లడిస్తున్నాను. ఆ విషయాలను నిజంగా తెలిసినవాడు ఆ దైవమే.

INDEBTED కృతజ్ఞతాభావన

ఎంతో కృపతో నన్ను అనంత సాగరములో యీదునట్లు చేసిన దయామయులైన నాగురువర్యులకు నేను చాల రుణపడి ఉన్నాను. లేనట్లయితే అది కేవలం మరణానంతరమే సాధ్యమై ఉండేది. ఆయన నన్ను దానియందు యింకా ముందుకు తోస్తూనే ఉన్నారు. ఇంతేకాక, ఆయన అనంత సాగరమున తను యీదులాడు మార్గంలో తాను పొందిన దానిని అంతటిని కూడ నాకు అనుగ్రహిస్తున్నారు. ప్రతి సందర్భంలోను పైకి వెడుతూ వుండడం అనంతంగా కొనసాగుతుంది.

నేను చెప్పాలంటే దేవుళ్లు వారిప్పుడు ఏవిధంగా వున్నారో నా గురువర్యులకు నన్ను నేను అర్పించుకోడానికి ముందు కూడ ఆవిధంగానే వున్నారు. కాని నన్ను ఎప్పటికైనా పైకి తీసుకురావడానికి వారిలో ఎవరికి సుముఖత లేకపోయింది. సాధనలో నాకు సహాయం చేయడానికి నా గురువర్యులు మాత్రమే నన్ను ఎంచుకున్నారు. నేను యిప్పుడు ఎవరికి రుణపడి వుండాలి? దేవుళ్లకా లేక నా సమర్థ గురువర్యులకా?

INDESCRIBABLE వర్ణించలేనిది

నేను దైవానికి ఉపయోగించిన 'శూన్యత్వము' అనే పదానికి కొంతమంది తారుమారు భావాలకు గురయ్యారు. కాని 'శూన్యత' అనే పదం మాత్రమే కాక 'తత్వం' కూడా ఉందని మరిచారు. ఎప్పుడైతే సూక్ష్మమైన వాటి గురించి మాట్లాడతామో అక్కడ వ్యక్తిరేక భావం స్ఫురించి అచ్చట వున్నదాని కోసమే వెదుకుతుంది. మనం 'అవును' అన్నప్పుడు అక్కడ 'కాదు' అనునది స్ఫురిస్తుంది. 'లేదు' అన్నప్పుడు 'లేని' తత్వము - 'శూన్యత' గోచరిస్తుంది. అవును 'అన్నప్పుడు' 'ఉన్న' తత్వము గోచరిస్తుంది. కానీ దైవము రెండింటికి అతీతమైనది. 'ఉన్న' తత్వము కాదు 'లేని' తత్వమే 'శూన్యత్వము' అదే దైవానికి పర్యాయపదం. పరతత్వమే మన అంతిమ లక్ష్యము. భగవంతుడు ఏ స్థితిలోనైనా ఉండనీయండి, అది మనకు అక్కరలేని విషయము. మనకు సంబంధించినంత వరకు 'ఉన్నది', 'లేదు'లు మాత్రమే. కాని వీటిని

ఎప్పుడు, ఎక్కడ, ఎలా నిర్వచించాలో తెలియదు. ఇది అనుభవముతో వస్తుంది. ఆ అనుభవము సాధనతో వస్తుంది.

మన పూజా విధానములో ప్రారంభ మరియు ఉన్నతమైన దశలలోని అనుభవ రాహిత్యమునకు చాలా వ్యత్యాసము కలదు. ప్రారంభములో బాహ్య శరీరముతో తనను తాను గుర్తించుకొను అహంకారము మరియు భౌతికమైన కోరికలు ఉన్నతమైన స్థితులయొక్క అనుభవములు గుర్తించుటలో అడ్డు తగులును. అయితే ఉన్నతమైన స్థితులలో అడుగు పెట్టిన పిదప తనను తాను వేగముగా మరచిపోవుటవలన నిమ్నస్థితులలోని బాధలు మరియు సుఖములను అనుభవమునకు తెచ్చుకొనుటలోని అవశ్యకతను రూపుమాపును. సంపూర్ణమైన సమతుల్య స్థితిలో మనకుగల అవగాహన నిలిచిపోవును. అచ్చట చాలా అనుభవము కలుగును కాని దానిని వ్యక్తీకరించుటకు ఏవిధమైన కోరిక మిగిలియుండదు. అనుభవము దాని వర్ణన అచట అర్థములేనివగును. దీనినే ఉపనిషత్తులలో "అనిర్వచనీయము" అని చెప్పబడినది. దీనిని బుద్ధభగవానుడు మౌనము ద్వారా వ్యక్తీకరించిరి. సూఫీయిజములోను మరియు కబీరు "అది ఏదో సరిగా అదియే" అని చెప్పుటలో వారు తృప్తినొందినారు. మన శిక్షణా పద్ధతిలోని సరళత్వము దానికదియే ముసుగుగా మారుటవలన ఆధ్యాత్మిక పురోగతిలోని ఉన్నతమైన స్థితులను గుర్తించలేక పోవుచున్నారు. ప్రాథమిక స్థితిలో యుంటూ ఏమియు పొందనివారు తాము అత్యున్నతస్థితియైన శూన్యత్వములో ఉన్నామను మైకములో, అత్యున్నత ఆధ్యాత్మిక స్థితులను గూర్చి తక్కువ చేసి మాట్లాడెదరు.

శక్తి ఉపసంహరించబడినట్లు ఉండే అనుభవం అంటే కొంచెం శూన్యత్వస్థితికి సన్నిహిత సంబంధం ఉన్నదేదో అని అర్థం. నాకు శక్తి కూడ అవసరం లేదు. కాని దాని అంతిమ స్థితే కావాలి. ఆస్థితిలో అవసరం అయినప్పుడు శక్తి అక్కడే ఉంటుంది.

INDISPENSABLE అనివార్యమైన

మానవుడు అందుకోగల అత్యున్నత స్థాయి విషయానికి వస్తే, పరమాత్మ కృపతో వ్యక్తి తేజోవలయాలన్నీ దాటి కేంద్ర మండలము (Central Region) లోనికి ప్రవేశిస్తే, అతని శరీరాణువులే శక్తిగా రూపాంతరం పొంది అతనిని అనంతంలోనికి చేరుస్తాయి. అయితే అది అభ్యాసము (సాధన), స్వయంకృషివల్ల మాత్రమే సాధ్యముకాదు. ఉన్నత స్థాయిలలో పైనుండి క్రిందకు త్రోసే శక్తి పనిచేస్తూ ఉంటుంది. కాబట్టి వ్యక్తి స్వయంకృషితో కొంత పైకిపోయినా క్రిందకు దిగజారుతాడు. అందువల్ల ఉన్నతతర కేంద్రాలలో మన ప్రవేశానికి గురుదేవుల మాస్టర్ సహాయ సహకారములు అత్యావశ్యకములు.

INDIVIDUALITY వ్యక్తిగతం

"మహత్" (Godly Mind) స్థితి నుండి విడివడిన భాగము వ్యక్తిగత మనస్సుని (చిత్తమని) పిలువబడును. అది విడివడినదని ఏలయనుకొందుము? ఎందువల్లననగా మార్గము తప్పి వ్యవహరించుచున్న మన వ్యక్తిగత మనస్సుపై మహత్ ప్రభావము లేకుండుట వలననే! మన మనస్సు ప్రాపంచిక విషయములతో నిండి, ఇంతకు పూర్వమేర్పడిన విషయ ముద్రలు మాత్రమే కలిగి, సత్తత్వము నెంత మాత్రమును తెలిసికొనలేము. ఈ ప్రాపంచిక విషయముద్రలు మిక్కిలి శక్తివంతములై మన యింద్రియములపై స్వారీచేయును. పరిసర ప్రాంతములును మనస్సులో స్థానమేర్పరచుకొనును. ఇప్పుడే మనస్సులో ముఖ్యమైనపవిత్రమైన భగద్భావమును జొప్పించితిమేని, ఇంతకు పూర్వముగల విషయముద్రలు పలుచబడ నారంభించి, క్రమక్రమముగ వాని బారినుండి మనము తొలగుదుము. 'మహత్' (Big Mind) స్థితిలోని ప్రభావము కూడ అనుభవింపబడును. ఇట్లే అభ్యాసము చేయుచున్నచో వ్యక్తిగత మనస్సును, చిచ్ఛక్తివంటి దానినిగా తెలిసికొనగలము. నీవెప్పుడేవిధముగ నిశ్చయ భావమును నీ మనస్సులో కల్గియుందువో, అప్పుడా మనస్సు యొక్క వ్యక్తిత్వము పోయినట్లుగా భావింపుము.

INDUCEMENT ప్రేరణ

నీవు నిజమైన పెద్ద మనిషివని నాకు పూర్తి విశ్వాసముంది. అందువలన నిన్ను ఎవరైనా తమకొరకు దేనినైనా చేయమని అర్థిస్తే, దాన్ని చేయడంలో నీకు నష్టం లేనట్లయితే, నీవు అందుకు తప్పక అంగీకరిస్తావని భావిస్తాను. ఇది మానవ కర్తవ్యంలో ఒక భాగం కూడా. అందువలన నేను నిన్నందుకు అర్థిస్తున్నాను. నా ప్రార్థనను అంగీకరిస్తావని ఆశిస్తున్నాను. అది నాకు లాభదాయకం, నీకు నష్టం లేనిది. నువ్వు పూజ చేయడం లేదు. నేను కూడా నన్ను చేయమని చెప్పినవిధంగా పూజ చేయడం లేదు. కనుక ఈ విషయంలో మనిద్దరం సమానంగానే ఉన్నాము. సమంగా పాపం చేస్తున్నాము కూడా. పూజ చేసేటట్లు ప్రోత్సాహం కలిగించే అనుభవం ఏదో ఒకటి నీకు తప్పకుండా కలగాలని అంటున్నావు. కానీ నేనుకూడా ఎటువంటి పూజను చేయడం లేదు. అందువలన నా కోసం చెప్పిన విధంగా నేనే దైవంపై ధ్యానం చేస్తున్నట్లు సుమారు అర్ధగంట సేపు ఆపకుండా భావించవలసిందని నిన్ను అర్థిస్తున్నాను. ప్రియ సోదరా! నా కోసం ఈ స్వల్ప సేవను నీవు చేయలేవా? నా ప్రార్థనను మన్నించి నాకు తప్పక ఉపకారం చేస్తావని ఆశిస్తున్నాను. నీ చికాకు స్వభావం నిన్ను బాధిస్తున్నట్లు చెప్పావు. అది నీ హృదయంలో పైకి లేస్తున్న చిన్న చిన్న అలల ఫలితంగానే జరుగుతోంది. నీరు ప్రశాంతంగాఉన్నప్పుడు ఇవి మాయమవుతాయి."విలపించే ఓ హృదయమా! నీ అలలలోకి లోతుగా మునిగి చూడు. అప్పుడు అక్కడ వుండేది నీవు మాత్రమే. అక్కడ నది వుండదు, ఒడ్డు ఉండదు."

నేను ఉద్యోగంనుండి విరమించాను. ఇప్పుడు ఇకమీదట నేను ఆ ప్రభువుకే సేవకున్ని. ఆయన సేవ మాత్రమే నిజానికి లాభదాయం, శ్రేయస్కరం. మీరందరూ ప్రేమ భావంతో ఆయనతో సంబంధాన్ని నిలిపి వుంచుకోవాలని నా కోరిక. నీవు కూడా దానినే కోరుతున్నావు. అది చాలా మంచిది. అదృష్టవశమున ఈ కోరిక ఎప్పటికైనా వెళ్ళి ఆదిమూలంతో కలిసినట్లయితే అప్పుడు ప్రతి కోరిక అంతమవుతుంది. ఈ సంబంధాన్ని యింకా యింకా వృద్ధి చేసుకోవాలి. సాధనలన్నీ ఆ లక్ష్యం కోసమే ఉద్దేశించబడ్డాయి. మన కోరికలు అశాశ్వతమైన ఈ ప్రపంచంవైపు

తిరిగినప్పుడు, అవి వినాశనానికి కారణమవుతాయి. వాటి ప్రవాహం పరమార్థం వైపు మళ్లినప్పుడు అవి మనల్ని తప్పక ఉజ్జీవింపచేస్తాయి. నీకు స్థిరత్వం కలిగేటట్లుగ నేను ప్రార్థించాలని కోరుతున్నావు. నా ప్రార్థనలు నోటి ద్వారా కాని, వ్రాతమూలకంగా కాని మాటలద్వారా మాత్రమే నిన్ను చేరగలవు. కాని కన్నీళ్ళ కళ్ళనే ముత్యాలతో పొదగబడిన నా హృదయమనే రత్నాల హారాన్ని నీకు అందించాలని నా కోరిక. అది నీలో పెనుతుఫానును సృష్టించుగాక! ఇక్కడ పెనుతుఫాను అన్నది ఎప్పుడో ఒకనాడు తప్పకుండ సముద్రానికి తిరిగి వచ్చే నదీతరంగాలకు వర్తిస్తుంది.

INERTIA జడత్వం

ప్రగతి యొక్క ఉన్నత దశలో నియమ ప్రకారం నిత్యాభ్యాసం చేయడం దాదాపు అసాధ్యమవుతుంది. ఆ స్థితిలో అభ్యాసి దైవంతో తన సంబంధాన్ని సజీవంగ ఉంచుకున్నట్లయితే అతడి అభ్యాసము దానంతట అదే తెలియకుండానే ఎటువంటి ప్రయత్నము లేకుండానే జరిగిపోతుంది. శ్రద్ధ విశ్వాసాలతో ముందుకు వెళ్ళుతున్నట్లయితే మన సంస్థలో ప్రతి అభ్యాసి విషయంలో యిదే జరుగుతుంది. ఉన్నతమైన లయావస్థను పొందినప్పుడు మార్గదర్శకత్వం దానంతట అదే అతడికి లభిస్తుంది. అచేతన స్థితి (దీనిలో అభ్యాసి తాను మృతిని పొందిన వానివలె అనుభూతి చెందుతాడు) ఒక ఆధ్యాత్మిక స్థితి ప్రజలు దానిని ఆధ్యాత్మికత యొక్క అంతిమ స్థితిగ తీసికొనినప్పటికి, నిజానికి అది ఆధ్యాత్మికత యొక్క ఆరంభమని భావించవచ్చు. ప్రతిఒక్కరు దానిని కాంక్షించి దానితో అనుగ్రహింపబడాలని నా కోరిక.

INESS నాదనే తత్వం

ఈ పరతత్వమును చేరు మార్గమును గురించి ప్రస్తావిస్తూ ఋషులు ఇలా చెప్పారు “ఆవల మరీ ఆవల". ఇలా మనము చెబుతుండగా, అంతా బాగానే వున్నట్లనిపిస్తుంది. అయితే మనము ఆచరించ ప్రయత్నించినప్పుడు, విషయాలు కొంత క్లిష్టతరమవుతాయి, ఎందుకంటే తగినంతగా తయారుగాలేము. మన అభ్యాసాన్ని శ్రద్ధగా చేసినప్పుడు 'నేను' అనే చైతన్యము

దూరముగాను దగ్గరిగానూ వుంటూ చివరికది సైతము మాయమగును. ఎల్లప్పుడూ మనకు కనిపించు సాధారణ తప్పిదము ఏమిటంటే, అందరూ 'నేను'ను శత్రువుగా భావిస్తారు. అది ఒక విరుద్ధ భావము. అది మన ప్రయత్నాన్ని మరీ కఠిన పరుస్తుంది, గమ్యాన్ని చేరుటకు వీలులేకుండా చేస్తుంది. మనము 'నేను'ని గురించి ఆలోచించునప్పుడు, అది మన ఆలోచనా శక్తివలన మరీ దృఢపడుతుంది, యీ ఆలోచనాశక్తి ఏకాగ్రత వలన ఏర్పడినది. 'నేను'ని మరిచిపోవటానికి ప్రయత్నించండి, అది ఎంతో సహాయకారి కాగలదు. ఒకసారి దివ్యత్వము ప్రకాశించినచో, జీవితము పట్ల నిరాసక్తత తొలగిపోతుంది. గతమును నిర్మూలించడ మనేది సహజమార్గములో ఒక భాగము.

INFINITE అవధులు లేని

వృత్తం యొక్క కేంద్రం, సూక్ష్మంగా గమనించినట్లయితే, దానిలోనే మరొక చిన్న లేదా సూక్ష్మమైన వృత్తం ఉంటుంది. అందుకని దానికి ఇంకో చక్కటి కేంద్రం ఉండాలి. ఇదే ప్రక్రియ అనంతం వరకు కొనసాగుతుంది. లేకపోతే, చిన్న వృత్తాలలో ప్రతి ఒక్కటి పెద్ద బాహ్య వృత్తానికి కేంద్రంగా పనిచేస్తుంది. కారణం లేదా ఊహ మూలం లేదా ముగింపును కనుగొనడంలో విఫలమవుతుంది

“సత్యోదయము” లో వృత్తాకార చిత్రంలో చూపిన విధంగా మాయా పరిధికి సంబంధించిన మొదటి అయిదు వృత్తాలు అవ్యక్తగత స్థితి వరకు వ్యాపించి ఉన్నాయి. తరువాతి పదకొండు వృత్తాలు అహంకారపు చివరి అవధి వరకు గల వివిధ స్థితులను ఆవరించి ఉంటాయి. అహంకార మండలం తరువాత వచ్చు కేంద్ర మండలం కూడ ఏడు వలయాలను కలిగి ఉంది. అర్థం కావడానికి వాటిని తేజోవలయాలని అనవచ్చు. ఏడువృత్తాల గుండా పయనించిన వాడు అంతిమ స్థితి అయినటువంటి పూర్తి విముక్తిని పొందుతాడు

హృదయమండలం, కేంద్ర మండలం మధ్యన ఉన్న పదకొండు వృత్తాలు అహంకారపు దశలను అన్నింటిని ఆవరించి ఉంటాయి. వాటి ద్వారా పురోగమించిన కొద్దీ స్థితి మరి మరి సూక్ష్మం అవుతుందిఈ వృత్తాలలో ప్రతి దానియందు అసంఖ్యాకములైన బిందువులు, గ్రంథులు

ఉన్నాయి. అద్భుతమైన యీ ప్రాణాహుతి పద్ధతే కనుక లేనట్లయితే సామాన్య పద్ధతిలో ఒక బిందువు నుండి మరొక బిందువుకు ప్రయాణం చేయాలంటే ఒక పూర్తి జీవితకాలం పట్టివుండేది. పరతత్వపు దిశలో మానవుడు చేరుకోగల అంతిమ పరిమితిని గురించి స్థూలంగ అంచనా వేయడానికి యిది తోడ్పడుతుంది కూడ. ఆపైన తేజో వలయాలు ఏడింటిని (Seven rings of light) దాటిన తరువాత అపారమైన, అవధులు లేని అనంతము యొక్క విశాల విస్తరణయందు ప్రవేశించి అందులో యీదులాడడం ప్రారంభిస్తాము.

ఒక మహాత్ముడు ఎంతటి ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికి, మానవత్వం యింకా మిగిలి ఉంటుంది. మానవత్వం అనేదే ఒక పరిమితి. "ప్రజలు మృత్యువు అంటే భయపడతారు, కాని సంపూర్ణ బ్రహ్మానందాన్ని పొందడానికి మరణించాలని నేను ఎంతో కోరుకుంటాను," అని కబీరు ఒకసారి అన్నారు. ఒక్కొక్కప్పుడు నేను స్వర్గ సింహాసనాన్ని అధిష్టిస్తాను, ఒక్కొక్కప్పుడు నా పాదం కంటె కూడ తక్కువ స్థాయిలో వుంటాను," అని ఒక పర్షియన్ కవి అంటాడు. ఈ పరిమితిని లేక బంధాన్ని తెంపేస్తే, అశాశ్వతమైన యీ మానవ శరీరాన్ని విడిచి ఆత్మ ఎగిరిపోతుంది. అందుచేతనే గురువులు దాన్ని ముట్టుకోరు. మన లాలాజీ కనిపెట్టిన అనేకమైన వాటిలో పదహారు వృత్తాలు ఒకటి. అది "సత్యోదయం"లో పటంలో చూపబడింది. నా గురు మహారాజ్ మరియు ఆయన చే అనుగ్రహించబడిన వారు తప్ప మరెవ్వరు వాటిని దాటి యింతవరకు వెళ్లలేక పోయారు. తను 17 వ వృత్తంలోకి ప్రవేశించాలనే సంతోషకరమైన వార్తను ఎవరైనా తీసుకుని వస్తే ఆత్మ మూలంలోకి ఎగిరిపోకుండ ఉండేట్లు అక్కడ ఒక బంధాన్ని సృష్టించడం గురువు కర్తవ్యం. నా జీవిత కాలంలోనే ప్రజలు తాము దీని వరకు ప్రవేశాన్ని పొందామన్న సంతోషకరమైన వార్తను తేవాలని నా కోరిక. కాని యిదంతా దైవం చేతిలోనే ఉంది. దీని కతీతంగా వెళ్లడానికి ఎటువంటి ఆరాధన, సాధన కూడ ఎన్నటికి సహాయపడ జాలదు. దీని వరకు ప్రవేశాన్ని పొందిన గురువు సంకల్పశక్తి మాత్రమే ప్రయాణంలో ముందుకు పోవడానికి తోడ్పడుతుంది

INFINITY అనంతం

మన తరువాత స్థితిలో, పరిమితత్వ భావము తొలగింపబడి మనము అనంతత్వంలో నిమగ్నం కాగలము. ఇప్పుడు మనము సరియైన మార్గంలోనికి వస్తాము. మనస్సునుండి పరిమితత్వంను తరిమివేసినపుడు దారి సుగమమవుతుంది. మనం అనంతంలో అనంతంవైపు ముందుకు సాగుతాము. ఫలితంగా అనంతత్వ భావన కూడ వుండదు. ఇప్పుడు సత్త్వము ఉదయిస్తుంది. ఇంకా ముందుకుపోయి మనము సత్వంలోనికి ప్రవేశించినచో 'దర్శనము' మొదలవుతుంది. అయితే ఇది అంతము కాదు. ఇంకా ముందుకు పోవాలి. ఇది కాదు, ఇది కాదు ('నేతి నేతి).

మనము చిట్ట చివరకు అనంతత్వములోనికి ప్రవేశించవలె కాబట్టి మన ప్రగతిని సూచించే గుర్తు ఏదీ ఉండకపోవచ్చు. ఏదో విధముగా మనము మానవుడు చేరగలిగిన అత్యున్నత మజిలీని లెక్కలోనికి తీసుకోగలిగితే, అప్పుడు, అదే మనకు మార్గము పొడవునా దారి చూపుతుంది. అనంతత్వ నిజతత్వాన్ని మనకు అందివ్వగల గురుదేవులను పరమాత్మ మనకు పంపుతాడు. ఆ విధంగా గాక వ్యక్తి నిజమైన సత్ తత్వాన్ని గురించిన భావనను సరిగా గ్రహించనిచో అతను తన సాధనకు చేపట్టే మార్గాలు, పద్ధతులు అతని ప్రగతికి ప్రతిబంధకాలుగానే నిలుస్తాయి. అందువల్ల తప్పనిసరిగా విజయం కలగాలంటే ధ్యేయాన్ని ప్రాప్తింప చేసుకోవాలనే గాఢమైన తపన కలిగి ఉండుట ఒక్కటే అవసరము. అదే గురుదేవుని నీ గడపవద్దకు తెస్తుంది.

INFLUENCE పలుకుబడి

దైవం యొక్క ఏకత్వంలో మనకు విశ్వాసం లేదు. మనం కొంత పరిసరాల వలన ప్రభావితమవుతాం, కొంత సాంగత్యం వలన పాడవుతాం. పాశ్చాత్య నాగరికత ప్రభావం కూడ కొంత వరకు ఉంది. ఆ విధంగ యిప్పటికే పతనం అయినాము. తప్పుడు ఆధ్యాత్మిక శిక్షణ మన

పతనాన్ని పూర్తికావించింది. ఫలితంగ ఆధ్యాత్మికతనుండి మనం వేలాది మైళ్ళ దూరం విడిపోయాము.

INGRATITUDE కృతజ్ఞత లేని

కృతజ్ఞత లేనివాడు ఆధ్యాత్మిక జ్ఞానానికి అర్హుడు కాడు. ఒకవేళ అలాంటి వ్యక్తి ఆధ్యాత్మికత వైపు మళ్లాలని కోరుకుంటే, అతను కృతజ్ఞత లేని అలవాటును విడిచిపెట్టాలి.

INITIATION దీక్ష

శిష్యులకు దీక్ష నిచ్చు ఆచారమును (వాస్తమున కది చక్కని సూత్రముపై ఆధారపడి నప్పటికిని) దాని అంతరార్థము ఎరుగని నేటి వృత్తిగురువులలో అధికసంఖ్యాకులు తప్పుదారి పట్టించినారు. దీక్షాకాలమున కొన్ని రహస్య శబ్దములు (Mystical words) శిష్యుని చెవిలో ఊది, పూజల పేరిట కొన్ని మతాచారములను అనుసరించుమని చెప్పుటయే గురువులుగా వారి ఏకైక కృత్యము. శిష్యునిపట్ల వారి కర్తవ్యమింతటితో తీరిపోవును. ప్రతి సంవత్సరము శిష్యునకు దర్శనమిచ్చి, వానినుండి వారికి ముట్టవలసిన వార్షిక బహుమానములు అందుకొనుట తప్ప వాని అభివృద్ధికి చేయునదేమియును ఉండదు. యథార్థమునకు శిష్యునిలో నిజమైన విశ్వాసము నెలకొనియుండి, దైవప్రేమ అతని హృదయములో దృఢపడినపుడు మాత్రమే యథావిధిగా అతనికి దీక్షనీయవలెను. శిష్యునికి దీక్ష నొసంగుట సర్వశక్తిమంతుడగు భగవంతునితో అనుసంధానమేర్పడుటను సూచించును. అటువంటప్పుడు తనయందు పెంపొందించుకొన్న గ్రాహకశక్తికి అనుగుణముగా ఆధ్యాత్మికశక్తి తనంతతానుగా శిష్యునివైపు ప్రవహింప నారంభించును. సుస్థిర సంబంధము కుదుర్చుట యన్నది గురుని శక్తి సామర్థ్యములపై నాధారపడియున్నది. దీనికి మహోన్నత శక్తి సంపన్నత కావలెను. ఒకమారు దృఢమైన సంబంధము కుదిర్చినచో అది శిష్యుడు ముక్తి పొందునంతవరకు నిలిచి యుండును. అట్టి సందర్భములందు ముక్తి పెక్కుజన్మల తర్వాత పొందవలసిన విషయము కూడ కాదు. వాస్తవమున మహోన్నత శక్తిసంపన్నుడగు గురువు

పైన చెప్పినట్లు సరియైన రీతిలో శిష్యునకు దీక్ష నొసంగినట్లయిన వానితో తెగదెంపులు చేసుకొనుట యన్న ప్రశ్నయే ఉదయించదు

దీక్షోపదేశం అత్యావశ్యకమైన విషయమనడం నిజం. అది లేకుంటే గత్యంతరం లేదు. నిజమైన ఉన్నతగతులను పొందుటకు దీని సహాయం ఆవశ్యకం. ఎవరైనా తనకు తానుగా తనలో ఉన్నత గతి స్థితులను సృష్టించుకొనినట్లైతే అది వేరే విషయం. అప్పటికి కూడా ఆ మహా అనుగ్రహము (great gift) లేకుండ అతడుండి పోవును. దీక్షోపదేశం అయిన తరువాత, తండ్రి తన పుత్రుల కేవిధంగా బాధ్యుడవుతాడో ఆవిధంగా దీక్షోపదేశం కావించిన వ్యక్తి బాధ్యుడౌతాడు. పుత్రుడు ఎంత చెడ్డవాడైనప్పటికి అతనిని తన పుత్రునిగానే తండ్రి చెప్పుకుంటాడు. ఆ పితృ సంబంధం అలాగే వుంటుంది. అవును. ఆధ్యాత్మికతలోకూడా తన ఆధ్యాత్మిక వారసులు ఎవరైనప్పటికి వారిని ఆ బంధంనుండి గురువు తృంచి వేయడం ప్రత్యేక సందర్భాలలో జరుగుతుంది కాని యిది మరీ అసాధారణ సందర్భాలలోనే జరుగుతుంది. దానిని నిర్ణయింప గలిగినది గురువు మాత్రమే. అన్వేషకుడి విశ్వాసం పరిపక్వమై అతడు ప్రేమలో తగినంత లోతుగా వెళ్ళినప్పుడు మాత్రమే దీక్షోపదేశం కావింపబడుతుంది. ఇదే దీక్షోపదేశం యొక్క మూల సూత్రం.

జీవిత సమస్యా పరిష్కారమునకు దీక్ష పుచ్చుకొనుటయే చాలునని కొందరనుకొందురు. ఏదే నొక విధముగా నొక గురుని యొద్ద దీక్షను పొంద గలిగినట్లయిన వారికి వేరు యత్నముగాని, సాధనగాని పనిలేదని వారి భావన. అంత్యమున గురువొసగెడి త్రోపు వలన మాయా సంస్కార బంధనముల నుండి విముక్తులై మోక్షమున కరిగెదరని వారి తలంపు. ఆ భావన వాచ్యముగా నిజమైనప్పటికిని గురువు విశిష్ట శక్తిమంతుడైయుండి, నీవు పూర్తిగా నాతని శరణు జొచ్చిననే తప్ప అంతగా ఉపయోగకారి కాదు

యదార్థమునకు శిష్యునిలో నిజమైన విశ్వాసము నెలకొనియుండి, దైవప్రేమ అతని హృదయములో నాటుకొనినపుడు మాత్రమే యథావిధిగా నతనికి దీక్షనీయవలెను. శిష్యునికి దీక్ష నొసంగుట సర్వశక్తిమంతుడగు భగవంతునితో లంకె కుదుర్చుటను సూచించును.

అట్టియెడ అతడు తన యందు పెంపొందించుకొన్న గ్రాహక శక్తి కనుగుణముగా ఆధ్యాత్మిక శక్తి తనంత తానుగా ప్రవహింప ఆరంభించును. సుస్థిర సంబంధము కుదుర్చుటయన్నది గురుని శక్తి సామర్థ్యములపై ఆధారపడి యున్నది. దీనికి మహోన్నత శక్తి సంపన్నత కావలెను. ఒకమాటు దృఢమైన సంబంధము ఏర్పడినచో అది శిష్యుడు ముక్తి పొందునంతవరకు నిలిచి యుండును. అట్టి సందర్భములందు ముక్తి పెక్కు జన్మల తర్వాత పొందవలసిన బహుదూర విషయముకూడ కాదు. వాస్తవమున మహోన్నత శక్తి సంపన్నుడగు గురువు పై నుడివినట్లు సరియైన రీతిని శిష్యునకు దీక్ష నొసంగినట్లయిన వానితో తెగతెంపులు ఏర్పరచుకొనుటన్న ప్రశ్నయే జనింపదు. కాని స్వార్థలాభాపేక్షతో దొంగదీక్షల నొసగు వృత్తి గురువులకు మాత్రము ఇది నిరంతరాందోళనకారియే.

ఆ సాధువు నన్ను దీక్ష కోసం నా చేయి అడిగాడు. నేను ఇప్పటికే దీక్ష పొందానని అనుకుని, నేను సంకోచించాను. ఏదో విధంగా అతని కోరిక తీర్చుకోవడానికి నేను నా చేయి చాచాను మరియు అతను నా చేయిపై తన చేయి వేసి దీక్ష సమయంలో చేసినట్లు చేసాడు. ఆ సమయంలో నేను చాలా ఉన్నతమైన స్థానం మేల్కొందని గ్రహించాను మరియు ఈ పరిస్థితి చాలా రోజులు కొనసాగింది.

ఒక కలలో ఒక సాధువును చూశాడు, మరియు అతని అనుమతితో ఎవరో నన్ను దీక్ష తీసుకున్నారు. అతను నా చేయిపై తన చేయి ఉంచిన తర్వాత, నేను దివ్యక్షేత్రం చేతిపై దీక్ష పొందుతున్నానని చెప్పమని నన్ను బలవంతం చేశాడు. గౌరవనీయుడైన సాధువు నన్ను క్షితిజ సమాంతరం చేతిపై దీక్ష పొందారా అని అడిగాడు. నేను అవును అని చెప్పాను. అప్పుడు మరొకరు నన్ను దీక్ష తీసుకున్నారు.

INITIATION INSTRUCTIONS

"ఎవరైనా ఈ ఆదేశాలకు వ్యతిరేకంగా దీక్షను ఇస్తే అది వ్యతిరిక్తదీక్ష అవుతుంది. నీవు ఆదేశాలు జారీ చేయనని గురుదేవులు యెడల నీ విశ్వాసాన్ని మహర్షి పెద్దలు ప్రశంసించారు అయినప్పటికీ నీ శైలి అమర్యాద పూర్వకంగా ఉన్నది. నేను నిన్ను హెచ్చరించి ఉండకపోతే

ఆధ్యాత్మిక మార్గదర్శకత్వ నాయకత్వంపైసంఘర్షణ ఉండేది మరియు ప్రయోజనం సగమే చేకూరేది. కబీర్ పంత్ నుండి నీవు పొందిన అనుమతి దృఢంగా ఉంది. నేను కబీర్ పంథా, దాదాపంత్ మరియు ఇతర వర్గాల నుండి అనుమతి పొందావు. అనుమతులు దృఢంగా నిలిచి ఉంటాయి అన్నిదీక్షలూనా చేతి మీదుగా ప్రభావితమవుతాయి మరియు వాటి అనుసంధానము కృష్ణభగవానునితో ఉంటాయి.

దీక్షా సమయంలో ప్రతిజ్ఞచేయించాలి శ్రీ కృష్ణ భగవానునిచే ఆదేశింపబడిన నియమాలు దీక్ష పొందిన వ్యక్తి అనుసరించాలి. ఇది నేను భవిష్యత్తులోని వారికోసం నిర్దేశిస్తున్నాను అవకాశం వచ్చినప్పుడు నా నుండి సమాచారం పొందవచ్చును వంశ వృక్షము గూర్చి సరియైన దానినే వచించినావు. అది సరిగ్గా అలాగే ఉంటుంది కాస్త ముందుగా చెప్పడం జరిగింది.

పూజ్య శ్రీకృష్ణుడు భగవాడు: “ఈరోజు జరిగిన పరిణామాలకు నీవు విచారపడకూడదు. నేను మిమ్మల్ని నేరుగా నా విధానము యొక్క పరంపరలో ఉంచాలనుకుంటున్నాను, తద్వారా నా పరంపర నీతో కొత్తగా ప్రారంభమవుతుంది. నీవు నీ గురుదేవులును అందులో చేర్చావు. నాకు చాలా నచ్చింది. (నీ) శైలి మాత్రమే అభ్యంతరకరంగా ఉంది. అది, నేను క్షమించాను."

“నా అనుభవం ఏమంటే నా పూజ్య గురుదేవులు ఈ ప్రవాహంతో పాటు ఒక ప్రవాహం నన్ను కృష్ణభగవానుని తో అనుసంధింపచేస్తున్నది మరియు నా గురుదేవులు అందులో చేర్చబడి లేరు అందుచే నేను అది నా స్వీయ గురుదేవులు ద్వారా రావాలని కోరుకున్నాను. సమాధానం రావడం ఆలస్యం కావడంతో నేను ఆ సంబంధాన్ని త్రెంచ బోయాను. అప్పుడు నా పూజ్య గురుదేవులు నుండి ఆదేశం అవతరించినది అలా చేయకు. నేను కూడా చేర్చబడ్డాను అని.

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: “జవాబు రావడం లో కాస్త ఆలస్యం జరిగింది కారణం నీ సమర్పణ వలన ఆయన శ్రీ కృష్ణభగవానులు ఆ ప్రవాహాన్ని నా ద్వారా చేయించాలని ఆకాంక్షించారు.”

INNER POWER అంతర్గత శక్తులు

ప్రియసోదరులారా, ఇంతవరకు మనం చర్చించిన దానితో అంతా పరిసమాప్తం కాదు. మనమింకా ముందుకు పోవలసివుంది. కాని మనకిప్పుడు జ్ఞానము సహాయపడదు. నేను 'అజ్ఞానము అని పేర్కొనిన జ్ఞానరహితస్థితి ఇప్పుడు మనదైనది. ఈ స్థితి శుద్ధమయినపుడు మనలను అది అంతిమ గమ్యమును చేరుస్తుంది. ఈ యాత్రలో మరేదీ సహాయపడ సమర్థవంతం కాదు. సారూప్య, సాయుజ్య, లయలతోకూడిన దశలన్నియు ఇప్పుడు సమసి పోయినవి. ఇప్పుడు మనలో జ్ఞానరహిత స్థితి నెలకొనివున్నది. జ్ఞానియైన వ్యక్తికి, తానీ సాగరంలో మునకవేయగనే తన జీవితము వుండదనే విషయము తెలుసు కాబట్టి, అతడు ఇందులో మునక వేయకపోవడం స్వాభావికమే (ఆశ్చర్యకర విషయం కాదు). అంటే అతనికి అంత ఎఱుక వున్నదన్నమాట! మన ఈ జ్ఞానహీనత, లేక జ్ఞానరహిత స్థితియే మనలను ఈ అగాధ అనంత సాగరములోనికి చేర్చింది. మనం ఇందులో మునక వేయగనే అంతిమ స్థితిని చేరాలనే ఆకాంక్ష ఎక్కువైనది. మనమిప్పుడు అదే భావనతో ముందుకు పోతాము. మనకిక్కడ ఏ నావ లభించదు. ఎందుకంటే అది యింతకు మునుపే మునిగిపోయింది కనుక. ఇక ఇప్పుడు ముందుకు కొనసాగడం తప్ప మరేమీ లేదు. మన యాత్రా మార్గములో మనకు లెక్కలేనన్ని చిన్న అలలు, మడతలు మిట్టపలాలు ఎదురౌతాయనుట వాస్తవం. కానీ ఇవన్నీ మౌనంగా, చైతన్యరహితంగా ఉంటాయి. వాటి ఉనికికి సంబంధించిన ఒక నామమాత్రపు ముద్ర (Impression) లీలగా మాత్రమే వుంటుంది. దీనిలో మనమింకా ముందుకు పోతాము. చివరకు ఆ ముద్ర కూడా అదృశ్యమవుతుంది. అది ఆవిధముగా అదృశ్యమైతీరవలసిందే.

ఇప్పుడు ఉపరితలం గరుకులు, మిట్లపల్లాలు లేకుండా సాఫీగా అవుతుంది. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అనే గ్రంథములో నేను పేర్కొనిన కేంద్రప్రాంతములోని ఏడు వృత్తాలు ఈపై చెప్పినస్థితినే సూచిస్తాయి. సుదీర్ఘంగా ప్రయాణం చేస్తున్న బాటసారికి, తన అలసటను కూడ మరచిపోయే స్థితి వంటిది సంభవిస్తుంది. ఇది అనుభవైకవేద్యం. ఎవరైనా

అనుభవించి పరిశీలించవచ్చును. ఇదే విధముగా మనలను సాగరపు తీరమునకు చేర్చిన జ్ఞానహీనత కూడ మన భావననుండి తొలగి, చివరకు పూర్తిగా అదృశ్యమవుతుంది. అయినా మనమింకనూ ముందుకు పోవలసివున్నది. మన జ్ఞానహీనత కూడా ఇప్పుడు అంతమయినది. ముందు ముందు కలిగే స్థితిని - అది ఇంకా ఏర్పడలేదనే చెప్పవలసి వుంది 'తమ్' అవస్థ అనుట సబబుగా వుంటుంది. ఇందులో వెలుగులేదు. చీకటిలేదు. (ప్రకాశము లేదు, అంధకారము లేదు). ఇప్పుడు ఇదే మనలను ముందుకు నడిపిస్తుంది. దీనికి అంతము లేదు. మనము ఎంత ముందుకుపోయినా, ఇది మనలను అంటిపెట్టుకునే వుంటుంది. ఇంకా ముందు ఏమున్నదో చూడగల సమర్థుడైన మహాత్ముడున్నచో అతడక్కడ ఒక బిందువును, లేక ఒక వృత్తమును (వృత్తమనుట సరియైనది) కనుగొనగలడు. కేంద్ర బిందువు చుట్టూ వృత్తం వుందనే కేంద్ర బిందువు యొక్క భావన తప్పనిసరిగా కలుగుతుంది. అనుభవము పొందగలిగిన మహాత్ముడు చాలా అరుదుగా జన్మిస్తాడు. అయినప్పటికీ, దానిని గురించి నేను కొంత చెప్పదలచినాను. అందులో ఏమున్నదో కనుగొనగలిగే, ప్రకృతి శక్తుల పుట్టుకకు మూలమైన ఆ వృత్తంలోనికి తొంగి చూడగలిగే మహాత్ముడున్నాడనే అనుకుందాము. అస్థితిలో ఆయన వెనుకకు త్రోసివేయబడతాడు. అయినా పట్టుదలతో అధిగమించి, చివరకతడు దానిని గూర్చిన కొంత విషయమును గ్రహించగలిగితే ఇక దానిని గురించి చెప్పడానికి మాటలు చాలవు. ఇదే మానవుడు సాధించగల అత్యున్నత స్థితి. దీనిని దాటిపోగలిగినవారు ఇంతవరకు ఎవరూ లేరు. భవిష్యత్తులో దీనిని ఎవరైనా సంభవింపచేయగలరేమో చూద్దాము.

అసలీ బిందువువరకు ప్రగతి సాధించుటయే ఇంచుమించు అసంభవం. ఈ ఏడు వృత్తాలు ఏమిటి? కేంద్రం నుంచి వుద్భవించే సమస్త శక్తుల గాఢమైన సారమే ఈ వృత్తాలు. ఈ కేంద్రీయ వృత్తమును చేరే అవకాశము ఇంచుమించు అసాధ్యం. అయినా దీనికీ మార్గమును తెలియజేస్తున్నాను. ఈ ఉపాయం చాలా సులభం, తేలిక. మన హృదయంలో ఎప్పుడు పైకి ఎగరాలనే ఆలోచన ఏర్పడుతుందో అప్పుడే అది ఆ కేంద్ర వృత్తంతో సంబంధము ఏర్పరచుకుంటుంది. ఈ వృత్తములో తన భావనను లయం చేయుటకు సాహసించినచో ఆ

కేంద్రపు తాత్కాలిక దర్శనము అతనికి లభిస్తుంది. తన హృదయమును జాగ్రత్తగా నిశితముగా పరిశీలించుచూ ఈ పనిని చేయవలెను. లేకుంటే హృదయము బ్రద్దలయ్యే ప్రమాదమున్నది. అది కూడా కొద్ది క్షణాలు మాత్రమే. తరువాత అతడు వెనుదిరగవలసి వుంటుంది. ఇప్పుడు నేనీ ఉపాయమును అందజేసినాను. ఇష్టమున్నవారు సాహసించవచ్చును. ఆధ్యాత్మికత యొక్క మరియొక ప్రత్యేక లక్షణము విశిష్ట సంకల్పము (special will). బహుశా ఏ కొద్దిమందికో దీని ప్రాధాన్యత తెలిసి వుండవచ్చును. అత్యున్నత ఆధ్యాత్మిక ప్రగతి స్థానమునుండి దీనిని ప్రయోగించిన దాని ప్రభావము తప్పక ఫలిస్తుందనుటలో సందేహము లేదు. అది ప్రభావము చూపగల బిందువు వరకు నిరాటంకముగా పనిచేస్తుందనే విషయం మరచి పోరాదు. ఏడు కేంద్రీయ మండల వృత్తములను దాటిన తరువాతి స్థితి నుండి దీనిని ప్రయోగిస్తే, ఫలవంతమై దాని ప్రభావము కాలక్రమేణా తప్పక బైటపడుతుంది. గ్రహాల, నక్షత్రాల గతులనే అది నిలిపివేస్తుంది. వాటి ప్రభావమును త్రిప్పికొడుతుంది. అప్రతిహతమైన ఈ విశిష్ట సంకల్పము ప్రభావమునే మన పురాణ గ్రంథములలో "బ్రహ్మ-గతి" యొక్క విశిష్ట లక్షణముగా అనేక విధముల వర్ణించుట జరిగింది. దీనిని గురించి సంపూర్ణముగా తెలుపుట అసాధ్యమైననూ, ఋషులని పేర్కొనబడిన వారు తమ స్థితిని గురించి సరైన అవగాహన కలిగి యుండుట కొరకై ఈ మాత్రమైనా తెలియజేసినాను. ఇట్టి విశిష్ట శక్తిగల వ్యక్తి మాటిమాటికి ఉదయించడనే విషయం, తన విశిష్ట సంకల్పమును ఆధ్యాత్మిక క్షేత్రంలో తప్ప, మరోవిధముగా ఉపయోగించడనే విషయం ముమ్మాటికి సత్యం ఈ విశిష్ట సంకల్పము ఏమిటి? అది అనుమానమునకు, అపార్థమునకు తావివ్వనిది. ఇందులో వ్యతిరేకత ఊహకు కూడా వుండదు. కాబట్టి ఏది మిగిలివుండాలో అదే వుంటుంది. ఆత్మవిశ్వాసం అధికమైనపుడు విరుద్ధ భావాలు దాని దారిలో నిలువలేవు. ఈ ఆత్మ విశ్వాసమును మొదటి నుండి కలిగి వుండే ధీరులు బహుశా కొందరు వుండవచ్చును. కాని వారిలో అది తన క్షేత్రమునకు (రంగమునకు) పరిమితమై పనిచేస్తుంది. అంతకంటే అధికతర క్షేత్రములలో అది పనిచేయదు. ప్రజలు దీనికై ప్రయత్నించేందుకు వీలుగా నేను ఈ రహస్యమును కొంత బయట పెడతాను. ప్రాపంచిక లేదా ఆధ్యాత్మిక విషయాలన్నింటిలోనూ వ్యక్తి ఈ శక్తిని వినియోగించుకొని, తనలో అపజయ భావన

నిరాశానిస్పృహలను చేరకుండా చేసుకొనవలెను. ఇది ప్రధానముగా ఆధ్యాత్మిక రంగమునకే చెందినదయినా, ప్రాపంచిక విషయాలలో ఈ శాస్త్రజ్ఞానమును ఉపయోగింపరాదనే నిషేధమేమీ లేదు. ఆధ్యాత్మిక వ్యక్తికి ఇది తప్పనిసరి. అతడీ శక్తిని తన యిష్టము వచ్చినపుడు ఉపయోగించవచ్చును. జ్ఞానమునకు సంబంధించిన విషయాలు గురించి తెలుపుతూ, పదార్థ విజ్ఞానముపై కూడా కొంత వెలుగును నేను ప్రసరింప చేసినాను. కాని అది మాట వరుసకు చెప్పినదే. పరిశోధించిన మీదటనే దీనిని అనుసరించవలసివుంది. ప్రకృతిలో నిర్మాణ, వినాశకర శక్తులు (సృష్టిలయములు) రెండూ యిమిడి వున్నవి. నిర్మాణ శక్తి ఎక్కడ వుందో వినాశశక్తి కూడా అక్కడే వుంటుంది. నేను మొదట పేర్కొన్నట్లుగా మొదటి గ్రంథి మధ్యలో ఒక బిందువు లేదా ఒక గింజవంటిది వున్నది. మన ఆధ్యాత్మిక సాధనలో దీనిని మనం గ్రహిస్తాము. ఈ బిందువు నుండి, పరమాణువులోని కేంద్రము వలె, సన్నని దారపు పోగులు వంటివి బయటకు వచ్చి సాలెగూడు వంటిది ఏర్పడుతుంది. దీనిలో సాయుజ్యత పొందుటకు కేంద్రములోనే మనము లయమవుతాము. 'భూమ' ఎక్కడవున్నా, ఏ స్థితిలోవున్నా దాని చుట్టూ ఒక వలయముంటుందని నేనింతకు ముందే తెలిపినాను. అర్థమయ్యేటట్లు చెప్పాలంటే దాని చుట్టు కాంతిగోళము లేదా శక్తి గోళముంటుంది.

తనలో ఎవరూ నిలచిపోవుటకు ఇది అనుమతించదు. ఈ కేంద్రకము (Nucleus) విషయము కూడా అంతే. దీని చుట్టు కూడా వలయముంటుంది. కాని ఇది ఇతరులు తనను పరిశీలించుటకు అనుమతింపనంతటి శక్తివంతము కాదు. ఈ వలయం అన్ని వినాశకర లక్షణాలు కలిగియుంటుంది. తన స్థాయిలో తాను వినాశనము సృష్టింపగలదు. కాబట్టి దీనిని ప్రాపంచిక భౌతిక పదార్థముల సృష్టిలయములకు సృష్టిలయములకు ఉపయోగింపవచ్చును. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అను గ్రంథములో నేను వివరించినట్లు, లంకను దహింప చేయుటకు హనుమంతుడు, హిందూ మహాసముద్రములోని ఇంధన వాయువును ఆకర్షించడంలో ఈ శక్తినే వినియోగించాడు. ఈ వినాశకర శక్తిని వినియోగించుటకు అనుసరించే సాధారణ పద్ధతి యిది:- ఇచ్ఛాశక్తితో ఈ శక్తిని గ్రహించి అనుకున్న ఒక ప్రత్యేక స్థలములో

ప్రయోగిస్తే, అనుకున్న ఫలితాలు లభిస్తాయి. దూర ప్రాంతములోని ఒక భాగముపై దీనిని ప్రయోగించి దానిని బూడిదగా మార్చవచ్చును. కాని శక్తినే మంచిపనికుపయోగిస్తే, కొండపై మోసెస్ దర్శించిన దివ్యకాంతి స్థితి వంటి కాంతిని సృష్టించగలదు. ఈ విధముగా దీనినుండి మంచి చెడు- రెండు విధములైన ఫలితములను పొందవచ్చును. యోగి ఎప్పుడూ మంచినే ఆశిస్తాడు. కాబట్టి ప్రత్యేకమైన, తప్పనిసరియైన పరిస్థితులలో తప్ప, వినాశనానికి ఈ శక్తిని వినియోగింపడు. తరువాతి అన్ని గ్రంథుల విషయము కూడా ఇంతే. నేను మరియొక రహస్యమును కూడా బయట పెడుతున్నాను. దైవేచ్ఛ లేనిదే గడ్డిపోచకూడా కదలదని, పక్షికూడా ఎగరలేదని మనం భక్తి పూర్వకముగా అంటూవుంటాము. అది వాస్తవము. కాని భగవంతుడు కూడ భక్తుని అభీష్టములేనిదే కదల లేడని నేనంటే నన్నుగురించి కపట మహాత్ములు ఏమనుకుంటారో నాకు తెలియదు. అయినప్పటికిని నిజానికిది వాస్తవము. నిజతత్వమును ప్రత్యక్షీకరించుకొనుటకై వాస్తవమును బయట పెట్టక తప్పదు. నా విషయమునకు వస్తే నేను ఉత్తరప్రదేశ్లోని ఫతేఘడ్కు చెందిన సమర్థగురు శ్రీ రామచంద్రజీ వారి పాదపద్మముల వద్ద నా సాధన ప్రారంభించిననాటినుండి వారినే నా సర్వస్వముగా భావించినాను. ఈ నా భావన అనంతముగా, అవిచ్ఛిన్నముగా కొనసాగుగాక! నాకు 'విముక్తి' ని ప్రసాదించిన వారు వారే! కాబట్టి నేను వేరెవ్వరితోనూ సంబంధము పెట్టుకోలేదు. ఇక ఇప్పుడు అసలు చర్చనీయాంశమునకు వస్తాను. దైవమును 'భూమి' గా లేక కేంద్రముగా అనుకుంటే ఆయనకు మనస్సు వుండదు. ఆయనకు మనస్సే కనుక వుంటే ఆయనకూడా కర్మ సిద్ధాంతమునకు లోబడి వుండేవాడు. మనవలెనే ప్రపంచములో జన్మించి యుండేవాడు. మనస్సనేది ఆయన మానవులకు ప్రసాదించిన సాధనం. అది మనకు అత్యంత అవసరము. దీనిలోని ఒక కొన మనలో వుంది. మరియొక కొన ఆయనవరకూ వ్యాపించివుంది. మన దృష్టి రెండింటి మీదనూ వుంది. మొదటి దానితో లౌకిక కార్యాలలో పాల్గొంటాము. రెండవదానితో ఆధ్యాత్మిక కార్యంలో నిమగ్నమవుతాము. ఈ రెండు కొనలను ఒకదానితో ఒకటి కలిపితే సర్వత్ర ఒకేవిధమయిన శక్తి ప్రవాహం కలుగుతుంది. దీనికై మనం సాధన చేసి, దైవపరమైన మనోభాగంలో ఏ కుదుపు (Throb) కలిగినా, అది మానవ మనోభాగములో ప్రతిధ్వనించునట్లు

చేసుకొనవలెను. తన హృదయమును ఈ విధముగా మలుచుకొని కేంద్ర ప్రాంతములోనికి ప్రవేశించి, సప్తవృత్తములను అధిగమించి, అనంతసాగరములో ఈదే శక్తి పొందిన వ్యక్తి స్థితి ఎలా వుంటుందో ఊహించుము. అతడు తప్పక 'భూమ' స్థితికి అతిచేరువగ వుంటాడు. ఇంకా ముందుకు వెళితే, అంటే 'భూమ' స్థితిలో లయావస్థ చెందితే, అప్పుడు అంతా సిద్ధించినట్లే. ఆధ్యాత్మిక క్షేత్రములో అతని కార్యకలాపములన్నీ ముగిసినట్లే. మిగిలినది ఏమైనా వుంటే, అది ఊహకు అందునట్టిది కాదు. ఈ చివరి లయావస్థ చెందిన జీవితమే జీవితము; ఇది పూర్తిగా పూర్ణ ఆత్మ అభావము (Complete negation of self) తర్వాతనే సాధ్యము. దానిని కూడా మనం లయం చేస్తే అప్పుడు జీవనం ప్రక్షాళిత అస్థిత్వమవుతుంది. అది కూడా లయమవుతే ఇక మిగిలివున్నది సత్ (Real). ఈ చివరి స్థితి కూడా లయమవుతే, తరువాత దానిని గురించి చెప్పుటకు మాటలు చాలవు. ఈ స్థితిలో వ్యక్తికి, 'భూమ'కు పేరుకు మాత్రమే భేదముంటుంది. ఇంకా ముందుకు పోతే భూమస్థితి సంపూర్ణముగా అవగతమైన తరువాతనే, తరువాతి స్థితి. భావన ఇంకా ముందుకు పోగలిగినా, పై చెప్పిన స్థితి తరువాతి స్థితి చెప్పుట కష్టము. ఈ యాత్రకు అంతము లేదు.

మనము చిట్టచివరి స్థితికి చేరి దివ్యాదేశములు గ్రహించుట ప్రారంభించినపుడు, ఆ ఆదేశములు ఎక్కడనుండి వస్తున్నాయన్న ధ్యాసకూడ మనకుండదు. ఈ స్థితి మనలో ఏర్పడినపుడు "భక్తుడు కదలిస్తేనే తప్ప భగవంతుడు కదలలేడు" అనే స్థితికి మనము చేరినామని అనుకోవచ్చును. మనమీ చివరిస్థితిని చేరుసరికి ఏకత్వ స్థితిలో వుంటాము. ఈ ఎరుక వుంటే నిజమైన ద్వంద్వ భావన ఇంకా వదలనప్పటికీ, ఇదే వాస్తవానికి అద్వైత క్షేత్రం. మరోవిధంగా చెప్పాలంటే మార్పులు లేని చివరిస్థితి ఇంకా మొదలు కాలేదనే అనవలసి వుంటుంది. నిజానికి ఈ క్షేత్రంలో ద్వైతాద్వైత భావనలు రెండూ తొలగిపోతాయి. ఒక కవిగారి మాటలలో ఈ స్థితిని ఈ విధముగా చెప్పవచ్చును. "నేను నీవు అయినాను, నేను శరీరం నీవు అందలి ప్రాణం. ఇక మీదట నీవు నేను వేరని ఎవరూ అనలేరు." ఈ స్థితిలోని చివరి హద్దువరకూ లయమై, అందులో మునిగిపోయినపుడు మనకేమి లభిస్తుంది? సూక్ష్మంగా చెప్పాలంటే,

కేంద్రపు దిగువభాగమునుండి వచ్చే శక్తులన్నీ లభించి, అభ్యాసికి ప్రకృతి చేసే కార్యములన్నింటిని చేయగలస్థితి వస్తుంది అని నేనంటాను. ప్రకృతికి సంబంధించిన శక్తులన్నీ అతనికి వశమైవుంటాయి. ప్రకృతి కార్యము కుంటుపడకుండా కొనసాగుటకు అతడే వాటికి శక్తినిస్తాడు. కొన్ని

సందర్భములలో కొందరు దేవతలు 'యజ్ఞాల' ద్వారా, కొన్ని కార్యముల సాధనకు ప్రత్యేక శక్తులను పొందినట్లు మన ప్రాచీన గ్రంథాలలో చెప్పబడివుంది. అయితే ఇంకా ద్వంద్వ క్షేత్రములో వున్నవారు మాత్రమే ఇటువంటి పనులు చేపడతారు. తనదైన అద్వైత స్థితిలో తానే మరచియున్న అభ్యాసిలో నున్నదే నిజమైన సత్యం. అస్థిత్వపు వ్యవధిని తగ్గించుటకు గాని, తనకు కావాలనుకున్న పరివర్తనమును సాధించుటకు కాని అతనికి శక్తి వుంటుంది. అతని ఇచ్చా శక్తి సర్వత్రా పనిచేస్తుంది. అయితే దీనికి కొంత కాలము పడుతుంది. ఎందుకంటే అసలీ విశ్వ నిర్మాణమునకే కాలం పట్టింది. పరిపూర్ణ ప్రజ్ఞతో (Highest Super consciousness) ధ్యాన పూర్వకముగా పరిశీలిస్తే పరిశీలిస్తే విశ్వ నిర్మాణమునకు 1,20,000 సంవత్సరములు పట్టిందని అర్థమౌతుంది. భూమకు దిగువన గల శక్తిక్షేత్రములో కేవలం ఒక ఆఘాతం (Shock) మాత్రమే సంభవించినా, దాని ప్రభావము మాత్రము ప్రకటితమౌతూ పోతూ విశ్వనిర్మాణమునకు వలసిన సామాగ్రిని సమకూర్చుకొనుటకు పైన చెప్పినంత కాలం పట్టినది. పాఠకుల మనస్సులలో ఈ విషయం మరింతగా హత్తుకొనుటకు, దీనిని ఈ విధంగా వివరిస్తాను. సృష్టికి సంబంధించిన సమస్త క్రియల గతి ప్రదక్షిణంగా సాగిపోయింది. ఇప్పుడీ గతిని వ్యతిరేక దిశలోనికి మారిస్తే, విశ్వమంతయూ లుప్తమైపోతుంది. సూర్యచంద్రుల కాంతి తరిగిపోతుంది. భూమి ఆయుస్సు (జీవితకాలం) తగ్గిపోతుంది. నేనింతకు మునుపు చెప్పినట్లు, కేంద్ర స్థానం చుట్టు వున్న వలయం (వృత్తం) తనను ఎవరినీ దాటనివ్వదు. అయిననూ కొన్ని క్షణాలైనా దానిలోనికి తొంగి చూడగల ఉన్నతోన్నతమైన ప్రత్యేక ప్రావీణ్యంగల వ్యక్తి వుంటే, ఆ మహాత్ముడు, ఆ వలయంచుట్టూ, ఈ విశ్వమును అంతం చేయాలనే సజీవభావనను తన సంకల్పశక్తి ద్వారా ప్రసరింపచేసి, దాని ప్రవాహాన్ని కేంద్రప్రాంతముపైపు మళ్ళిస్తే, ఈ విశ్వమంతా

నాశనము చేయగలడు. అప్పుడా శక్తి కేంద్రీయశక్తితో కలిసి స్పందనములను కలిగిస్తుంది. ఆ స్పందనములను వ్యాప్తి చేస్తే, అవి ఆ శక్తిని క్రిందకు తీసుకువస్తాయి. శక్తి ఉత్పత్తి ఎంత ఎక్కువౌతే, దాని చర్య అంత బలీయంగా వుంటుంది. క్రిందకు దిగుతున్న శక్తుల ప్రవాహమును ఇచ్ఛాశక్తితో కేంద్రము వైపు మళ్ళించుట మరియొక విధానము. ఆ విధముగా చేయుటవలన ఈ చలనగతి గడియారపు ముల్లుగతికి వ్యతిరేక దిశలో పనిచేస్తుంది. ఇచ్ఛాశక్తి ప్రభావము ఈ పనిని త్వరితం చేస్తుంది. ఆ విధంగా కాక, అతని ఇచ్ఛాశక్తి కేంద్రమునకు చుట్టూవుండే వృత్తమునకు మాత్రమే పరిమితమౌతే, దాని ప్రభావ ఫలితం చాలా నెమ్మది నెమ్మదిగా బయట పడుతుంది. ఇది ఇలా వుండగా మానవునిలో అంతర్గతంగా ఉండే దివ్యశక్తుల పూర్తి అవగాహన బహుశా ఎవరికీ సాధ్యంకాదు. అయినా, నేను ఈ విషయాలన్నీ సూచన ప్రాయంగా వ్యాఖ్యానించినాను. ఈ వ్యాఖ్యానం కూడా చాలా జాగరూకతతో చేయడం జరిగింది. ఈ స్థితివరకు ప్రగతి సాధించిన వ్యక్తి, ప్రకృతిలోవిశేషమైన మార్పును కలిగించాలని సంకల్పిస్తే, అతనికి ఏదీ అసంభవము కాదు. అతడు అనుసరించే పద్ధతి చాలా సూక్ష్మంగా వుంటుంది. ఫలితమును ఇవ్వకపోవడమంటూ జరుగదు. అతడు అనుసరించవలసిన విధానం యిది: తన భావనను మౌలిక స్థితితో అనుసంధించవలెను. ఈ అనుసంధానములో మాటల మధ్యవర్తిత్వమునకు అవకాశము లేదు. తను చేయవలసిన కార్యమునకు సంబంధించిన సూచన మాత్రం చాలు. అదే తన పని సాఫల్యమునకు పూనుకొంటుంది. అదే భగవదాదేశము కూడా అవుతుంది. కాని, ఇది ఎప్పుడు సంభవమౌతుంది? ఒక తీగెను ఒక కొనవద్ద స్పందింపజేస్తే, మరియొక కొనవద్ద ప్రతిస్పందిస్తుంది. అట్లే, మన హృదయంలోని స్పందనములు 'భూమ'లో ప్రతిస్పందించేంతగా భూమతో మన సంబంధం గాఢంగా ఏర్పడినప్పుడు. భక్తుడు ఈ స్థితిని అందుకున్నప్పుడు నిజానికి వినయ విధేయతలు కలిగియుండ పనిలేదు. కాని విధిగా అవి అతనిని అంటిపెట్టుకునే వుంటాయి.

నిజానికి అతని గుణ సౌమ్యతయే అతనిని ఈ స్థితికి చేర్చి, ఇందులో అంతటా స్థిరపరచింది. తదనుగుణంగానే, ప్రకృతికి అవసరమగు కార్యములు చేయుటకు అవసరమైన

ఆజ్ఞలు అతనికి అందుతూనే వుంటాయి. ఈ విషయంలో అతనికి స్వంత వ్యక్తిత్వం అనేది ఏమీ వుండదు. ఒక విధంగా అతడు 'భూమ' లో ఒక అంశము మాత్రమే. ప్రకృతి ఈ విశ్వంలో పరివర్తనం తేవాలనుకున్నప్పుడు, అరుదైన పరిస్థితులలో మాత్రమే తప్ప ఈ స్థితి ఎవరికీ అబ్బదు. విశ్వంలో ఏకసమయంలో ఇట్టి విశిష్ట వ్యక్తులు ఇరువురు ఉద్భవించుట అసంభవము. విశ్వమునకంతకూ ఒక సమయంలో ఒకే ఒక విశిష్ట వ్యక్తి మాత్రమే ఉద్భవిస్తాడు. అది కూడా ప్రకృతికి అట్టి వ్యక్తితో చాలా అవసరం ఏర్పడినప్పుడు మాత్రమే. ఇంతవరకూ నేను, అంతిమస్థితి వరకు జ్ఞానపు వివిధ దశలను వివరించినాను. మరింత తులనాత్మకముగా దీనిని వివరించ పూనుకొంటే, 'జ్ఞాన'మనే పదమే ఉచితము కాకుండా పోతుంది. ఈ అత్యున్నత స్థితిని సాధించుటకు అభ్యాసులు ప్రయత్నింతురు గాక! ఈ స్థితి తరువాత కూడా మరేదో స్థితి వుండి వుండవచ్చును. భవిష్యత్తులో రాబోయే వారికిది ఒక సూచన. వర్తమాన కాలం వారిలో కూడా కొందరు దీనిని గురించి పరిశీలించవచ్చును.

మనము చివరకు ఒకస్థితిని చేరుకొనవలెను. అచట దైవము భక్తుడు కదిలించువరకు కదలని స్థితిగా భావించవచ్చును. ఈ అంతిమస్థితికి మనము చేరినపుడు మనము ఏకత్వస్థితిలో నున్నాము. జ్ఞానశూన్యత, తన యొక్క నిర్మలమైన స్థితిలో మనలను అంతిమ స్థితికి దారి చూపును.

INNER STATE ఆంతరంగిక స్థితి

జనులు తమ ఆంతరంగిక స్థితి విషయంలో ఏమీ అనుభవానికి రావడం లేదని తరచు చెబుతారు. కాని నేను ఎప్పుడైన వారిని అందుకు ప్రయత్నించారా లేదా అని అడిగినప్పుడు తాము దానికి అసమర్థులగుట కారణంగా ప్రయత్నించలేదని మాత్రమే సమాధానం యిస్తారు. నేను వారితో ఏకీభవించను. ప్రతి ఒక్కరికి యీ సామర్థ్యము ఉందని నా విశ్వాసం. ఎందువలనంటే, అభ్యాసము చేస్తున్నప్పుడు సూక్ష్మ బుద్ధి తప్పక వృద్ధి చెందుతుంది. వాస్తవం ఏమిటంటే, వారు వృద్ధి చెందిన యీ సూక్ష్మ జ్ఞానాన్ని దీనికి కాక వేరు విషయాలకు ఉపయోగిస్తారు. సాధారణంగా దానిని దైవము వైపుకు కాక లౌకిక విషయాల వైపుకు

మళ్లిస్తారు. దాని ఫలితంగ వారు ప్రపంచానికే ఎక్కువ దృఢంగా అంటుకుపోతారు. నిజానికి వారు ఏత్యాగం చేయడానికి యిష్టపడరు. వారు సత్వము కొరకు ఎటువంటి ఆకాంక్షను కలిగి ఉండరు. వారు చేస్తున్నట్లు నటించేదంతా, వారి వినోదం కొరకు లేక బహుశః వారి కుతూహలాన్ని తృప్తిపరచుకోడానికి మాత్రమే. ఈ పరిస్థితుల్లో కూడ సాధ్యమైనంత వరకు వారికి సహాయం చేయడానికి నేను బద్ధుడనయ్యానని భావిస్తాను.

ధ్యానము తరువాత సాధకులను వారిస్థితిని గూర్చి ప్రశ్నించినపుడు, తాము ఏదీ అనుభవించలేదని తరుచుగా చెబుతూ వుంటారు. ఇపుడు, ఈ విషయమందు మొదటిది యేమిటనగా, అప్పుడప్పుడు యేది అనుభవము రాకపోవుట మరియు అసలు ఎప్పుడూకూడా యేవిధమైన అనుభవము లేకపోవుట అనుభవము లేకుండుట కూడా ఒక అనుభవమే. ఈ అనుభవములేని స్థితి కూడ అధ్యాత్మికతలో ఉన్నత స్థితి అని నేను చెప్పినచో, ఈ తత్వములోని నిజమైన సాధకులు, దీనిని వివరించమని అడిగెదరు.

మనము ఒక స్థూలమైన ఉదాహరణ తీసుకొనవచ్చును. మీరు మీ యింటినుంచి బయటకు వచ్చెదరు. మీ కాలిలో ఒక ముల్లు గుచ్చుకొనినది లేదా ఒక ప్రమాదము జరిగి బలమైన గాయముతో బాధపడుతున్నారనుకొనెదము. ఆ పరిస్థితిలో, మీ అనుభవము చెప్పుటకు చాలా వుండును. ముల్లు బయటకు తీయునప్పుడుగాని లేదా గాయము మానుచున్నప్పుడుగాని వర్ణించదగ్గ అనుభవములు గురించి చాలా ఉండును. కాని ముల్లు తీసివేసిన తరువాత లేదా గాయము మానిపోయిన తరువాత, యిపుడు నేను ఏమీ అనుభవించుట లేదని మాత్రమే చెబుతారు. తరచి తరచి అడిగినచో, యిపుడు యేవిధమైన బాధయు లేదని మాత్రమే చెబుతారు. ఇంత క్రితము కలిగిన బాధ తాలూకు జ్ఞాపకములు వున్నపుడు మాత్రమే ఇంతైనను చెప్పుట సాధ్యపడుతుంది.

ఈ ఉదాహరణ స్థూలమైన శరీరమునకు కలిగిన బాధ మరియు ఉపశమనమునకు సంబంధించినది. కాని మానవ జీవనము ఈ స్థూల శరీరముదాటి, ఇంకనూ సున్నితమైన రూపములతో ఎంతవరకు విస్తరింపబడినదో తెలియదు. ఉపశమనము, సౌఖ్యము,

అనుభవములు యొక్క స్థితి బాధ కలిగినప్పుడు ఎక్కువగా వుండును. అవియే బాధనుండి విముక్తి చెందినప్పుడు కూడా మనము చెప్పగలిగిన స్థితిలో ఉండును. ఈ ఉపశమనము స్థిరముగా వృద్ధిచెందుచున్నప్పుడు వాటినుండి వచ్చు అనుభవము మనము చెప్పలేని స్థితులలో ఉండును. దీని వివరణ ఇక్కడే మొదలగును. ఉపశమనము లేదా సుఖము అను పదములు మనకు కలిగిన బాధలనుండి బయటపడుతున్నప్పుడు దానిని తెలియ జేయుటకు వాడబడినవి. కాని మనము సుఖమునుండి విముక్తి పొందునప్పుడు చెప్పవలెనన్ని కూడా మరల ఉపశమనము మరియు సౌఖ్యము అను పదములనే వాడవలెను. దీని అర్థమేమనగా ఒక బాధనుండి విముక్తి చెందుటకూడ ఒకవిధమైన బాధయే. దీని నుండి మరల విముక్తి చెందుట ఒక సూక్ష్మమైన సుఖమును కలుగజేయును. ఈ క్రమము కొనసాగుతూ దీనికి మనము విముక్తినుండి విముక్తి పొందినామని చెప్పవలెను. మరియు తరువాత దీనినుండి కూడ విముక్తి చెందినామని ఈ విధముగా చెప్పుకొనవచ్చును. భౌతిక శరీరము దాటి హృదయమునకు, మనస్సునకు మరియు ఆత్మకు సంబంధించిన బాధలు మరియు ఉపశమనములను అనుభవములోనికి తెచ్చుకొనుటలో మరియు వాటిని చెప్పుటలో కష్టము వుండును.

దివ్యకృప (grace) పైనుండి శిక్షకుడి ద్వారా వస్తుంది. ఆ కారణంగ అభ్యాసీలకు ఒక్కొక్కప్పుడు మహోన్నత స్థితులు అనుభవానికి వస్తాయి. శిక్షకుడు తనకు తెలియకుండానే కూడ చాల ఉన్నత స్థితుల నుండి ప్రాణాహుతి ప్రసారం చేయడం కూడ జరుగుతుంది. సునిశితులైన అభ్యాసీలు ఆ ప్రభావాన్ని గుర్తిస్తారు.

INNER VOICE అంతర్గత స్వరం

కాబట్టి ప్రస్తుత ప్రాపంచిక జీవనమునకు చక్కగా సరిపడు ఆధ్యాత్మిక శిక్షణయే సామాన్యుల ఆధ్యాత్మికాభివృద్ధికి వలసిన ఏకైక విషయము. అది దురదృష్ట వశమున ఇంతవరకు నిర్లక్ష్యము చేయబడినది. అట్టి శిక్షణ కోసము పలువురి విషయమున వేరొకరి సహాయము అవసరమై యున్నది. ఆ సహాయము గురు ముఖమున లభించును. అతడే మన

భాగ్య నిర్ణేత. ఈ సహాయము అందిన వెంటనే ఆధ్యాత్మిక జీవితము జాగృతమయి, ఉన్నత మానసిక శక్తులు మన వృద్ధికి దోహద మొనర్చునట్లు ఉద్బోధితములగును.

అట్టి ప్రేరణ, మన కష్టములను ఎప్పుడైనను పరిష్కరించుటకు సన్నద్ధుడై, మనకు అందుబాటులో వున్నవాడై, మన సహచరులలో ఒకడై మహోన్నత మానసిక శక్తిసంపన్నుడైనట్టి యతనినుండియే పొందనగును. దేవుళ్ళను గాని, క్షుద్ర దేవతలను గాని గురువులుగా భావించి, శరీర ముక్తజీవులను గురువులుగా స్వీకరించి, ప్రేరణా దర్శకత్వముల బడయగోరుట పెక్కు సందర్భములలో చాల ప్రమాదకరము. ఎవరు తమ అంతర్వాణినుండి దర్శకత్వము లభించు చున్నదని అందురో వారి విషయము కూడ అట్టిదే. అంతర్వాణికి ఎక్కువ ప్రాధాన్యము ఇచ్చు వారిని నేను చూచి యున్నాను. మనస్సునందు జనించెడి సమస్త వివాదాస్పద విషయములందును చక్కని మార్గదర్శి యదియని వారు తలతురు. అంతర్వాణియను దానిపై ఆధారపడి, ఆధ్యాత్మిక రంగమున తప్పుదారి పట్టిన వారి ప్రత్యక్ష ప్రమాణములున్నవి. వాస్తవముగా వారేది అంతర్వాణియని, శరీర ముక్తజీవునినుండి ప్రేరణయని భావింతురో అది కేవలము వారి శిక్షణలేని మనస్సు యొక్క నాటకము. ఈ అవాంఛనీయాచరణము కొంతకాలమనుసరించినచో మనస్సు యోగ్యతకు మించిన శక్తియు, మితిమీరిన చురుకుదనమును కలదై, తానే ప్రశ్నించుకొని తానే సమాధానమిచ్చుకొనుటకు మొదలిడును. దీనిని ప్రజలు యోగానుభవము నందొక దశయనియు, తాము శరీర ముక్త జీవులతో పరస్పరము సంభాషింపగల శక్తి గడించితిమనియు అపార్థము చేసికొందురు. నిజముగా వారు దానికి చాలా దూరమందున్నారు. నిస్సందేహముగా అంతర్వాణి ఎన్నడును తప్పుదారిని పట్టనీయదు. కానిదానిని తెలుసుకోగల అభివృద్ధిని పొందియున్న వారు ఎందరున్నారు? అంతర్వాణిని అనుసరింతుమని గొప్పలు చెప్పుకొను వారిలో పెక్కుమందికి అది వినబడదు. వారు కేవలము మానసిక విచిత్ర ప్రవర్తనా వైఖరి చేత వెర్రి వారలగుచున్నారు. ఆ మనస్సు తనకు తానే దేనినైనను సృష్టించగలదు. అది భయంకర పిశాచములను కూడ వారి దృష్టికి తేగలదు; వృక్షములనుండి శిలలనుండి వింత శబ్దములను వారిచే వినజేయగలదు.

దీనికంతకు క్రమశిక్షణారహితమును, మలినసహితమును అగు స్థితియందున్న మనస్సు యొక్క కార్యకలాపములే మూలము. మలవిక్షేపావరణములు అనెడి పొరలను తొలగించి, మనస్సును పరిపూర్ణ సమత్వస్థితికి తెచ్చిన గాని అంతర్వాణి ప్రేరణ గాని, దర్శకత్వముగాని అర్థరహితము. అంతర్వాణి అనుసరించెదమనియు, శరీరముక్తజీవుడి బోధనలనునుండి స్వీకరింతుమనియు డాంబికములు పలుకు పెక్కుమంది ఒనర్చునది నిజముగా వికృతమును, క్రమశిక్షణా రహితమునైన వారి మనస్సుల ఆజ్ఞలను శిరసావహించుటే. అది కేవలము భ్రమ. మనము ఈ దురభ్యాసమును అలవరచుకొంటిమేని అధోగతి పాలగుదుము. అది ఎడతెగని మానసిక వ్యసనములకు, ఉపద్రవములకు దారితీయును.

భక్తులనబడు వారిలో ముఖ్యుడగు నొక పెద్ద మనిషిని నేనెరుగుదును. అతడు తాను రామాయణ కర్తయగు తులసీదాసుని గురువుగా చేసుకొని, అతని ఆత్మతో ప్రత్యక్ష అనుబంధాన్ని సాధించితినని బహిరంగముగా చెప్పుచుండెను. అతడు తానేదో సాధించితినను సంతోషముతో ఉబ్బిపోవుచు కొంతకాలము గడిపెను.

అటు తర్వాత అతనికిని స్వర్గవాసియగు అతని గురువుకును మధ్య పొందిక తప్పెను. అది త్వరలో తీవ్ర కలహమాయెను. అందువలన నిరంతరము అతడు మానసికముగా ప్రహతుడును, పీడితుడయ్యెనని అతడే చెప్పుచుండెడివాడు. తన్మూలమున మానసిక సమత్వము చెడి, అతడు మిగుల దుఃఖభాగుడాయెను. అతని ఆ దుస్థితి రెండు సంవత్సరముల తీవ్ర పరిశ్రమ చేతగాని తొలగిపోలేదు. అప్పుడతడు అదంతా భ్రమయని, ఆత్మవంచనయని, తాను తులసీదాసుని ఆత్మనుంచి వచ్చిన ప్రేరణయని అనుకొన్నదంతయు నిజముగా తన క్రమశిక్షణారహిత మగు మనస్సు యొక్క యింద్రజాలమని గ్రహింపగల్గెను. దుఃఖ భాజనస్థితి తొలగిపోయినందున ఇప్పుడతడు శాంతి నిశ్చలతలు మరల అనుభవించుచున్నాడు. వాస్తవమునకు అంతర్వాణియనగా పరిపూర్ణ పరిశుద్ధస్థితియందున్న మనస్సు యొక్క వాక్కే. మనస్సునందున్న మాలిన్యములను శుభ్రపరచి, పరిపూర్ణ ప్రశాంత సమత్వస్థితికి కొనివచ్చిన గాని అది ఎన్నడును అంతర్వాణిని ప్రతిధ్వనింపజాలదు. నిజానికి

పరిశుద్ధ మనస్కుని విషయమున అంతర్వాణియే సదా మాట్లాడును. అతనికి ఉన్నత స్థితులను పొందిన ముక్తజీవుల నుండి ప్రేరణ సంతత ధారగా ప్రవహించును. ఈ విధముగా అది కడు అపాయకరమును, పెక్కు సందర్భములందు దారుణ పరిణామములకు దారితీయునట్టిదియు అనుట స్పష్టము.

INNOVATION నూతన ఆవిష్కరణ:

ఒక వ్యక్తి తన జీవితకాలంలో కేంద్ర మండలాన్ని చేరుకోవడం మరియు దానిలో ప్రవేశించడం ఇప్పటివరకు అసాధ్యంగా పరిగణించబడింది మరియు భౌతిక శరీరంలో ఉంటూ అలా చేయడం గురించి ఎవరూ కలలో కూడా ఊహించలేకపోయారు. అయితే, ఇది ఫతేగఢ్‌కు చెందిన నా గొప్ప గురువు, సమర్థ గురు మహాత్మా రామ్ చంద్రజీ యొక్క గొప్ప ఆవిష్కరణ. ఆయన ప్రపంచంలో భౌతిక ఉనికిని కొనసాగిస్తూనే అత్యున్నత స్థాయి వరకు చేరుకున్న మొదటి వ్యక్తి, తద్వారా దానిని ఇతరులకు సాధ్యం మరియు ఆచరణీయం చేశారు.

ఒక అభ్యాసి స్వయంగా సాధారణ దినచర్య అభ్యాసం చేయకపోయినా, అతను నిజమైన అర్థంలో గురువుతో సహకరిస్తే, గురువు యొక్క ప్రసారిత శక్తి ద్వారా అతన్ని పరిపూర్ణత యొక్క అంతిమ పరిమితుల వరకు తీసుకువెళ్లవచ్చు. కానీ సాధారణంగా, ఈ స్థితిని ఒక్కసారిగా పూర్తిస్థాయిలో తీసుకువస్తే, అతని నరాలు మరియు కండరాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. సహజ్ మార్గ్ పద్ధతిలో ఈ ప్రక్రియ అభ్యాసికి ఎటువంటి శారీరక ప్రమాదం లేకుండా పూర్తిగా సురక్షితంగా చేయబడింది, మరియు ఇది మా గొప్ప గురువు యొక్క గొప్ప ఆవిష్కరణలలో ఒకటి. ఈ ప్రక్రియ అభ్యాసికి చాలా సున్నితమైన పద్ధతిలో వర్తింపజేయబడుతుంది, తద్వారా అతనికి ప్రసారం చేయబడిన స్థితి కొంతకాలం తర్వాత అతని స్పృహలోకి వస్తుంది, అప్పుడు దాని ఆవిష్కరణ ప్రభావం చూపడం ప్రారంభిస్తుంది. ఆ సందర్భంలో, అతని బాహ్య స్థితి సాధారణ దశల ద్వారా దానిని సాధించిన వ్యక్తి కంటే కొంత భిన్నంగా కనిపిస్తుంది, కానీ రెండు సందర్భాలలోనూ అభ్యాసి ఖచ్చితంగా జనన మరణాల నుండి విముక్తి పొందుతాడు.

INSENSIBILITY

ఏకాగ్రత అనేది ఎరుకతో కూడిన మానసిక కార్యకలాపం ఆగిపోయినటువంటి స్థితిని సూచిస్తుందని సామాన్యంగా అర్థం చేసుకుంటారు. కాని దానిలో యిమిడివున్న భావాన్ని యిది సరిగ వెల్లడించదు. ఈవిధమైన ఏకాగ్రత శారీరక ప్రయత్నాన్ని సూచిస్తుంది. సాధకుడు దానిని తనకు తెలిసి చేయవచ్చు లేదా తెలియకుండానైనా చేయవచ్చు. సాధారణంగ ఏదో ఒక నిర్దిష్టమైన స్థితిని గురించి తనకు తెలుసునన్న భావంతో సాధకుడు దానిని అభ్యాసం చేస్తుంటాడు. దానినే అతడు ఏకాగ్రతగా చెప్పుకుంటాడు. సాధారణంగా ప్రజలు దీనిని యింద్రియ కార్యకలాపాలను తాత్కాలికంగ ఆపివేయడం వలన కలిగిన అసహజమైన గాఢ నిద్ర అనే భావంలో తీసుకుంటారు. ఆ విధంగా అది ఏదో మత్తుమందు యొక్క మైక ప్రభావం వలన కలిగిన స్పృహలేని స్థితిని పోలి ఉంటుంది. బహుశః ఆ కారణంగానే మహాత్ములనబడే కొందరు భంగు, ఛరస్, గంజాయి వంటి వాటికి అలవాటుపడినట్లు కనబడుతారు. సాధారణంగా గురువులు ప్రాథమిక దశగా అభ్యాసిని ఏకాగ్రతను సాధన చేయమని చెబుతారు. అభ్యాసి కూడ దానిని సాధింప ప్రయత్నించడానికి పూనుకుంటాడు. కాని సంవత్సరాల తరబడి దానిని సాధించగలగడం అరుదుగా శ్రమించినప్పటికి అతడు జరుగుతుంది. అది ఎందువలన? ఏవిధంగాను కూడ యీ అపజయాన్ని అభ్యాసియొక్క ఏ లోపానికి ఆపాదించరాదు; ఆవిధంగ కాక ఆ అపజయాన్ని అనుభవ సిద్ధమైన శాశ్వత సత్యప్రాప్తి మార్గంలో అభ్యాసిని నడిపించడానికి తన పుస్తక పరిజ్ఞానాన్ని ఉపయోగించే గురువుకే ఆపాదించాలి. నిజం ఏమిటంటే ఆ గ్రంథంలో నిర్దేశించబడిన యీ పద్ధతి అంతా అసహజము; కృత్రిమం. అందుకు అవలంబించిన విధానాలు అన్నీ కూడా శారీరకమైనవి మరియు స్థూలమైనవి. దాని ఫలితంగ సూక్ష్మత్వం వైపుకు పురోగమించడానికి బదులు వారు మరింత ఘనత్వాన్ని, స్థాల్యతను సంతరించుకుంటూ చివరకు అభేద్యమైన ఒక శిలగా మారిపోతారు.

మానసిక కార్యకలాపాలను ఆపివేయడాన్నే ఏకాగ్రతగా తీసికొంటే, తనలో ఒక జడత్వ స్థితిని సృష్టించుకోడానికి ప్రయత్నించడం అభ్యాసికి అవసరం అవుతుంది. నిస్సందేహంగ దీనికి

అవసరమైన శక్తి భౌతిక పదార్థంతో కూడి పనిచేసే శారీరక శక్తే. ఆవిధంగా దీని కోసం చేపట్టిన పద్ధతి అంతా యదార్థానికి భౌతిక సాధనే అవుతుంది. ఆ భావంలో ఏకాగ్రత అనేది చేతనస్థాయిలో ఉన్న మనోస్థితికి సంబంధించినటువంటిది. దీని కార్యకలాపం భౌతికశక్తిని ప్రయోగించడంవలన తాత్కాలికంగ అణచిపెట్టబడి ఉంటుంది. విధంగా ఏర్పడిన స్థితితో పురోగమించిన వారు ఆంతరంగికంగా ఎంతో స్థూలము, కఠినము అయి సున్నిత సూక్ష్మ ప్రభావములకు పూర్తిగా మొద్దుబారిపోతారు. దీనికి తగిన ప్రత్యక్ష ఉదాహరణలు ఉన్నాయి. ఆలోచనల్ని బలవంతంగ అణచడంవలన కలిగి ఏకాగ్రత మనస్సుపై దాని భారాన్ని కలిగిస్తుంది. అందుకు ప్రయోగించే శక్తి కూడ స్థూలమైనదే అగుటవలన దాని భారం కూడ ఉంటుంది. ఈ విధంగా ఒక్కమాటలో చెప్పాలంటే స్పృహలేని స్థితిగ చెప్పబడే ఏకాగ్రత మౌలికంగా తప్పు. దానికి కారణం అది భౌతిక పదార్థంతో కలిసి ఉండడం. ఆ భావంలో ఏకాగ్రతను బురద స్థితితో పోల్చడం యుక్తంగా ఉంటుంది. దాన్నుండి అభ్యాసి తనను తాను వదలించుకొని బయట పడడం చాల కష్టం. తన ప్రయత్నాలన్నీ విరమించుకొని సాగిలపడినప్పుడే, దానిలో లోతుగ కూరుకుపోవడం నుండి తనను తాను రక్షించుకోవడం అతడికి సాధ్యం అవుతుంది. ఆ స్థితితో ఆ విధంగానే అభ్యాసం చేసేవారు మొదటినుండి చివరివరకు భౌతిక పదార్థంతోనే కొనసాగుతారు. అయితే అది వారి భౌతిక ప్రయోజనాలకు కొంతవరకు సహాయపడుతూ, వారియందు సమ్మోహన శక్తులను పెంపొందిస్తుంది. కాని స్వచ్ఛమైన ఆధ్యాత్మిక సాధనలో అదెంత మాత్రం సహాయకారి కాదు.

ప్రజలు ఏకాగ్రతలోకి వెళ్లడానికి యిష్టపడతారు. ఎందుకనగా, అది వారి యింద్రియాలకు ఆకర్షణీయంగ ఉంటుంది. అందువలన అది ఆధ్యాత్మిక సాధనలో సహాయకారి కాదనడం స్పష్టం. ఏకాగ్రతకు ఆలోచనలను అణచిపెట్టడంతో నేరుగా సంబంధం ఉంది. మన దృష్టికి సమ్మోహన విద్య వచ్చిన తరువాత మాత్రమే, యీ భావం మన మనస్సులో ప్రవేశించింది. ఎందువలనంటే, అక్కడ ఆలోచన యొక్క భౌతిక శక్తి అంతటా ఉపయోగపడింది. దానివలన ఎటువంటి ఆధ్యాత్మిక ప్రయోజనం నెరవేరదు. అయితే అది ఒక వస్తువు యొక్క స్వభావాన్ని,

గుణగణాలను తెలియజేయగలదు. కాని దానిని సిద్ధించుకోవడంలో అది ఏవిధంగానూ సహాయపడదు. అందువలన దైవాన్ని పొందడానికి అది మాత్రం సాధనం కాజాలదు. అంతేగాక అది సాధకుడిని సతత్వానికి దూరంగా ఉంచడానికి మొగ్గు చూపుతుంది. స్వచ్ఛమైన ఆధ్యాత్మికమే ధ్యానానికి ఆధారం కాగా అహంకారమే ఏకాగ్రతకు ఆధారం. నీవు మనస్సును కేంద్రీకరించి ఏకాగ్రతను సాధించినట్లయితే "నీవు" అక్కడ నిస్సందేహంగా ఉంటావు. కాని ధ్యానం చేసేటప్పుడు మాత్రం ఏదో ఉన్నతమైన దానికోసం నిరీక్షిస్తావు. కావున అహంభావానికి దూరంగా ఉంటావు ఒక ఉదాహరణ ఏమిటంటే, ఏకాగ్ర చిత్తం కోసం పట్టుబట్టడం. రాజయోగ సాధకులలో చాలా మంది ధ్యానసాధన చేసే ప్రతీసారీ దీనికోసం ఆదుర్దాగా ఎదురుచూస్తారు. యోగ సాధన చరిత్రలో ఇది భారతదేశంలోనూ, ఇతర చోట్ల కూడా ఎన్నో అనర్థాలకు దారితీసింది.

కాబట్టి ఏకాగ్రత అనే పదం యొక్క చిక్కులను పట్టించుకోకుండా అసలు మూలం నుండి దైవం తన వద్దకు వచ్చే వెలుగులో లీనమై ఉండటమే ఒక అభిలాషికి సరైన మార్గం. ఇది కేవలం `ఏకాగ్రత లేని' శక్తి మాత్రమే. జ్ఞానోదయం యొక్క ఉన్నత మరియు ఉన్నత ప్రాంతాలకు ఒక వ్యక్తి యొక్క విధానం ఆ విధంగా కొనసాగుతుంది, ఒకరు తనను తాను దైవికంగా ప్రకాశింపజేయడానికి మూలం యొక్క శక్తిని ఇముడ్చుకుంటూ ఉంటారు.

కాని ఏకాగ్రత అనేది ఆలోచనల ప్రవాహానికి సంబంధించిన స్థితిని సూచిస్తుంది. కానీ అప్పుడు రెండు కోణాలు ఉన్నాయి, ఆలోచనల ప్రవాహం. కానీ దానిలో రెండు అంశాలు ఉన్నాయి; ఒకటి మన చేతన జ్ఞానంతో ప్రవహించనప్పుడు మరియు మరొకటి దాని గురించి మనకు చేతన అవగాహన కలిగి ఉన్నప్పుడు మరియు దాని ప్రభావాన్ని మనస్సుపై పడినప్పుడు. రెండవది పరధ్యాన స్థితికి సమానం, ప్రత్యేకించి ఒకరు కొంత బాధ లేదా బాధ యొక్క ఆలోచనతో ముడిపడి ఉన్నప్పుడు. మునుపటి సందర్భంలో, ప్రవాహం నిరంతరాయంగా కొనసాగినప్పటికీ, దాని భారం ప్రభావం మనస్సుపై కనిపించదు. సాధారణంగా ఈ మానసిక స్థితి చాలా అరుదుగా కలవరపెడుతుంది. రెండోది ఏకాగ్రత అని పిలువబడే స్థితికి

చాలా పోలి ఉంటుంది, అయితే ఈ తేడాతో మాత్రమే ఇక్కడ ఏకాగ్రత యొక్క వస్తువు దైవిక ఆలోచనకు బదులుగా ఒకరి పరధ్యానం మరియు ఆందోళన.

ఆలోచన ప్రవాహం ఆకస్మికంగా ఉన్నప్పుడు అది అప్రయత్నంగా ఉంటుంది మరియు సాధారణంగా ఏకాగ్రత అని పిలువబడే స్థితికి దగ్గరగా ఉంటుంది. అందుచేత దానికి సరైన పదం `శోషణం' కావచ్చు, ఇది సహజమైన కారణం మరియు సరైన మార్గంలో ధ్యానం ఫలితంగా దానికదే అనుసరిస్తుంది. మీరు మీ వద్దకు ఆత్మను పిలవగలిగేంత వరకు ఇది అభివృద్ధి చెందుతుంది. ఆకర్షణ అత్యున్నత స్థాయికి వస్తే, గొప్ప ఆత్మ రావడానికి నిరాకరించదు.

శోషణ అర్థంలో తీసుకున్న ఏకాగ్రత (ఏకాగ్రత, ఆలోచనల ప్రవాహంతో, మనస్సుపై ప్రభావం లేకుండా) నిజమైన స్థితి. ఇది వివిధ స్థాయిలలో వివిధ రకాలుగా ఉండవచ్చు, అనగా తక్కువ ఎక్కువ మరియు అత్యధికం. ఈ విధంగా ఒక వ్యక్తి తన కవాతును అంతిమంగా కొనసాగించాలి. ఎటువంటి నిర్బంధ సంకల్పం లేదా ప్రయత్నం లేకుండా ఆలోచనను సంకల్ప (సూక్ష్మమైన ఆలోచన) రూపంలో చేపట్టడం మరియు ఎటువంటి కృత్రిమత లేదా విధింపును అమలు చేయకుండా సున్నితంగా మరియు సహజంగా దానిని కొనసాగించడం సరైన మార్గం. సహజ్ మార్గ్‌లో అనుసరించిన ప్రక్రియ అటువంటిది, వాస్తవానికి, మాస్టర్స్ ప్రాణాహుతి ద్వారా మొదటి నుండి చాలా చివరలో ఉన్న స్థితిని పరిచయం చేస్తుంది. ప్రారంభంలో, కొన్నిసార్లు, దాని యొక్క సంగ్రహావలోకనం మాత్రమే ఉన్నప్పటికీ, నిరంతర అభ్యాసం తర్వాత అదే పరిస్థితి అతనిని మొత్తం కప్పివేస్తుంది. ఈ కారణంగానే. ధ్యానం సమయంలో తరచుగా ఆలోచనల కొనసాగింపు కనిపిస్తుంది, సహజ్ మార్గ్ ద్వారా కొనసాగే ఒక విచిత్రమైన ఏకాగ్రత స్థితిని "శోషణం"గా అర్థం చేసుకోవచ్చు.

INSPIRATION ప్రేరణ

అంతః ప్రేరణ ఆ దివ్య భాండారం నుండి వస్తుందా, మూలమునుండి వస్తుందా లేక మరే యితర స్థితినుండైనా వస్తుందా అనే ప్రశ్న అస్పష్టమైనదిగ కనబడుతోంది. దానికి సమాధానంగ, నేను నిన్ను శ్వాసకోసం గాలిని ఏ పొరనుండి పీలుస్తున్నావని అడిగితే నువ్వు సరైన

సమాధానాన్ని యీయలేవు. నిజానికి యీ ప్రశ్నకు సమాధానం సహజమార్గ తత్వాన్ని అంతటిని విశదీకరిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రేరణ రావడం అనేది మూలమునుండి అవ్వనీయండి లేక యింకే యితర స్థితినుండి అవ్వనీయండి అది అన్వేషకుడి వ్యక్తిగత సామర్థ్యం పై ఆధారపడి ఉంటుంది. ప్రత్యక్ష పరిశీలన ద్వారానే దీనిని నిజంగా నిర్ణయించడం సాధ్యం అవుతుంది. బహుశః వేదాలు దానికి ఏదో సూచనను యిస్తాయి. కాని పండితులు చెప్పిన అనేక వ్యాఖ్యానాలు, భాష్యాలు విషయాలను ఎంతోహీనంగ జటిలం చేసాయి. అందువలన ఎటువంటి కచ్చితమైన నిర్ణయానికైన రావడం చాలకష్టం అవుతోంది. ఫలితంగ అంతిమ పరిష్కారాన్ని యింకా కనుక్కోవలసి ఉంది. నిజానికి సమస్యను విజయవంతంగ పరిష్కరించడానికి కావలసింది సాధనపూర్వక ప్రయత్నంతో కూడిన జీవితం మాత్రమే. దురదృష్టవశాన్న, దీనిని సాధించకుండానే జనులు పరిష్కారాలను సూచిస్తూ ఉంటారు. బహుశః దీని కన్న మహా హాస్యాస్పదమైనది మరొకటి ఏదీ ఉండదు.

INSTINCT ప్రవృత్తి

గురువర్యులచే పరిమితులు విచ్ఛిన్నం చేయబడినప్పటికీ, మానవత్వ భావం యింకా పోదు. సహజ స్వభావం తుది వరకు ఉంటుంది. సహజ స్వభావం (instinct) కూడా లీనమైతే మనిషి ఒక్కసారిగా దేహాన్ని పరిత్యజించాలి. అందుచే ఆ స్థితిలో అతడు పరిస్థితిని అనుసరించి ఇహపరాలు రెండింటిని గమనిస్తూ ఉంటాడు. అందుచే, అనంతత్వాన్ని పొందడానికి అనంత దృష్టి ఉండటం అవసరం. దాన్ని సిద్ధించుకోవడానికి అనుసరించే పద్ధతి కూడ సక్రమమైన పద్ధతి అయివుండాలి.

INSTRUMENT పరికరము

"దైవానికి మనస్సు లేదు. సత్ తత్వంతో కలపడానికి పరిణతి పొందిన మానవ మనస్సు అవసరం అవుతుంది". ఈ సందర్భంగా నేనింకో విషయం చెప్పవచ్చు. దైవానికి (బ్రహ్మము) కనుక మనస్సు ఉన్నట్లు భావిస్తే ఆ మనస్సుకు కార్య నిర్వహణ కూడ ఉండి తీరాలి. అప్పుడు దైవం (బ్రహ్మము) కూడ తన స్వీయ చర్యల ప్రభావానికి లోనుకావలసివస్తుంది. కాని ఆయన

అటువంటి ప్రభావాలన్నిటికి లోనుకాని సర్వ స్వతంత్రుడని సర్వే సర్వత్రా అంగీకరించబడింది. అనగా మనస్సుయొక్క కార్య నిర్వహణ అక్కడ లేదని అర్థం. ఇది చివరకు మనస్సే లేదనడానికి సమానం అవుతుంది. దైవాన్ని గురించి అనేక అభిప్రాయ భావాలు ఉన్న కారణంగా మాత్రమే, ఈ ఆలోచనలో ఈ చిక్కు ఉత్పన్నమైంది. దైవాన్ని గురించి మాట్లాడేటప్పుడు దైవమంటే పరిపూర్ణస్థితిలో ఉన్న బ్రహ్మమని, సర్వాతీతుడని, శక్తికి, చలనానికి, చైతన్యానికి, ఆఖరుకు మనస్సుకు కూడా అతీతుడని నా భావం. ఇప్పుడు ఏ మానవ మనస్సు ద్వారా అది పనిచేస్తుందో, ఆ మనస్సు పూర్తిగా అభావం కావింపబడి వ్యక్తిగతంగ తనదైన కార్య నిర్వహణను కలిగి ఉండదు. దాని మాధ్యమం ద్వారా కార్య రూపంలోకి వచ్చేవి అన్ని దైవసంబంధమైనవే. అందుచేతనే అది దైవానికి పరికరంగా ఉపయోగపడుతుంది.

మనిషి ప్రకృతి యొక్క పనిముట్టు. అతడు అపార శక్తిని కలిగి ఉన్నాడు. ఆ శక్తి వినియోగానికి అవసరమయ్యే పరికరాలు కూడా అతనికి ఉన్నాయి. అద్భుతమైన ఆ అపరికరమే మనస్సు. అది కేవలం మనిషి సొత్తు. మనం పూజించే దేవుళ్ళకు సైతం మనస్సు లేదు. అయితే జంతువులకు మనస్సు ఉందని అంటారు. కాని దాని స్వభావమే వేరు. సంపూర్ణ సజీవ చైతన్యంకల మనిషి యొక్క మనస్సుతో పోలిస్తే అది ఒక జడస్థితిలో వుంటుందని చెప్పవచ్చు. మనస్సుకు మూలం ప్రథమ “క్షోభ". ఆ క్షోభ సృష్టి నిర్మాణం కోసమై దైవసంకల్పం ఫలితంగా ఏర్పడింది. మానవ మనస్సు యొక్క నిజ స్వభావం అటువంటిది కావున దానిని ఈ కపట గురువులు మానవునికి అత్యంత ప్రమాదకరమైన శత్రువుగా ప్రకటించి తీవ్ర పద జాలంతో దూషించుట ఎంతో అప్రతిష్ఠకరమైన విషయం. దాని యదార్థ విలువను, గొప్పదనాన్ని వారు పరిగణించరు. అన్నింటిని కార్య రూపంలోకి తీసుకువచ్చే సాధనం వాస్తవానికి అది మాత్రమే. క్షోభ రూపంలో అవతరించినది అదే దివ్య శక్తి. మనిషి యొక్క చిన్న సృష్టిని ఇప్పుడు ఉనికిలోకి తీసుకువచ్చినది సూక్ష్మ రూపంలో ఉన్న అదే శక్తి. ప్రతి వస్తువు మూలంలో అదే శక్తి పనిచేస్తోంది. ఇప్పుడు ఆ శక్తి ఎవరిది? అది దైవానిదా? లేక మానవునిదా? సమాధానం సులభమే. దైవానికి మనస్సు లేదు కావున అది నిస్సంశయంగా మానవునిది. దైవానికి

మనస్సు ఉంటే ఆయన కూడ సంస్కార ప్రభావానికి లోనయి ఉండేవాడు. అందువలన తప్పనిసరిగా మానవ మనస్సే మూలంలో పని చేస్తుంది. మానవ మనస్సు అది చేసే చెడును గురించి చాలా వింటూ ఉంటాము. కాని అదంతా ప్రస్తుతం దిగజారిన దాని స్థితికి సంబంధించింది కావచ్చు. నిజానికి, మనస్సు తమ అసలు స్వభావాన్ని కోల్పోయేటంతగా మనమే పాడు చేసాము. అందుచే అది మనకు ఎడతెరపిలేని బాధలకు ఆలవాలంగా తయారయింది. ఆ విధంగా అది ప్రకృతి యంత్రాంగం యొక్క సక్రమ కార్య నిర్వహణకు సహాయపడక పోగా, కేవలం ఒక ఆటంకంగాను, అవరోధంగాను పని చేస్తోంది. అందువలన సర్వ అనర్థాలకు కారణంగా భావించబడే మనస్సును సరిగ ఉపయోగించినట్లయితే అదే ఏకైక నివారణోపాయం అవుతుందనే నిర్ణయానికి మనం వస్తాం.

INTELLECTUALITY మేధస్సు

ఆనందమయజీవితం గడపడం ఎలా? అనేది ప్రస్తుతము ప్రపంచం ముందున్న ప్రశ్న. సూర్యునికి వెన్నుజూపి ముందుకు పోయినప్పుడే సమస్య వస్తుంది. బుద్ధిబలము తన సంకుచిత పరిధిలోనే పనిచేస్తుంది. ఎప్పుడైనాసరే మనము విశాలదృష్టితోనే వస్తువులను గమనిస్తూ దాని పరిధిని అది అధిగమించేటట్లు దానిని విశాలతరము చేయాలి. పరిధి దాటబడగనే నీవు పరతత్వాన్ని ఆలింగనం చేసు కునేందుకు అవసరమైన ఆవిష్కారం నీలో కలుగుతుంది.

INTER-COMMUNE ఇంటర్ కమ్యూనికేషన్స్(ముచ్చట్లాడుట)

ఈనాడు ఉనికిలో ఉన్న యుగపురుషునితో సంసర్గమును సాధించి సంభాషింప కోరుతున్నావని అంటున్నావు. మంచిదే. అందుకు పద్ధతిని నేను నీకు యిదివరకే చెప్పి ఉన్నాను. దానికి దైవాన్ని మనఃపూర్వకంగ ప్రార్థిస్తూ కొంతసేపు ధ్యానంలో కూర్చోవాలి. ఆ యుగపురుషుని భౌతిక రూపము నీ దృష్టికి రావచ్చు. నీ భౌతిక నేత్రాలతో ఆయనను చూడవలెనని కోరిక ఉంటే, ఆయనను గుర్తించాలనే తీవ్ర ఆత్మత నీకు ఉన్నట్లయితే అది కూడ సాధ్యమవుతుంది. కాని తగినంత పురోగతిని సాధించిన తరువాత ఆయనతో మాత్రమే

సంసర్గించడం (Inter-communing) సాధ్యమవుతుంది. ఆయనను ఎక్కడ అన్వేషించాలనే నీ ప్రశ్నకు సరిగ్గా నీకు పైన అని మాత్రమే చెబుతాను. లేకపోతే నీ భావనా ప్రవాహము ఎంత అత్యున్నత స్థాయివరకు ప్రవహిస్తుందో అక్కడనే అన్వేషించాలని చెబుతాను. "దయ చేసి ఆయనను నాకు చూపండి," అని కూడ నీవు భావావేశంలో అడగవచ్చు. దానికి నేను చెప్పవలసిందేమిటనగా, నా ఆలోచన యిప్పుడు, యిదివరకు కూడ సదా ఆ విధంగా చేయడానికే మొగ్గి ఉంది. ఆ యుగపురుషుని దర్శనము, దాని ప్రభావాలన్నిటితో కూడ నీకు సాధ్యమయ్యేటట్లు చేయడానికి నేను ప్రయత్నిస్తున్నాను.

ఇచ్చట మూడు స్థానములు గలవు. ఒకటి పైన, రెండవది క్రింద, ఆ రెంటి మధ్యలో నెక్కడో యొక చోట మూడవది యుండును. పై స్థానము రెండవ పటములో 'A' అనియు కిందస్థానము 'B' అనియు గుర్తింపబడినవి. అచ్చట వివిధములైన మానసిక వృత్తులు (Vrittis), బీజములు సుడివడి యుండును. A, Bల మధ్య నొకస్థానము గలదు. కొంత రాజయోగాభ్యాసానంతరము, దానినొక్కినట్లయిన, ఉత్తమ లోకములందున్న విముక్తజీవులతో సంభాషించ గలవు.

INTRODUCTION INTO SYSTEM

నూతన, వ్యక్తులకు, ప్రాణాహుతిని ఇచ్చే సందర్భం వచ్చి నప్పుడు. అతడు తనకు బదులుగా నేనే కూర్చుని ప్రాణాహుతిని ఇస్తున్నారని తలంచాలి. ఇది ఇప్పుడే ప్రవేశ పెట్టబడినది. నిర్వహణా ఏర్పాటుగా. క్రొత్త వారి విషయం ఎప్పుడైనా తీసుకున్నప్పుడు, నేనే ప్రాణాహుతిని ఇస్తున్నాననియు మరియు ఆ నూతన సాధకుడు (జిజ్ఞాసువు) యొక్క హృదయం ప్రక్షాళన చేయబడు తున్నదనియు తలంచాలి. క్రొత్త వ్యక్తికి రెండు లేక మూడు రోజులు, వ్యక్తిగత సిట్టింగులు ఇవ్వబడాలి. దాని తరువాత అందరితో పాటు తీసుకొనవచ్చును. అన్ని సమయాల్లోనూ నేనే ప్రాణాహుతిని ఇస్తున్నాననే భావనను ప్రయోగించాలి. ఒకవేళ మాలిన్యము లేక స్థూలత్వము, తనలో అనుభూతి చెంది నట్లయితే, అతడు ఒంటరిగా కూర్చొని,

అతని పై ప్రాణాహుతి ప్రవాహము వర్షింస్తుందనియు, మరియు అతని స్థూలత్వం వీపు వైపు నుండి, ఆవిరి, లేక పొగరూపంలో క్షాళన, చేయ బడుతున్నదని, భావించాలి.

INTEREST ఆసక్తి

నేను ఖచ్చితంగా చెప్పలేను. ఒకవేళ ఉంటే, యీ విషయాలు వారిలో స్వతస్సిద్ధంగానే వృద్ధిపొంది ఉండాలి. అందుకు వారి హృదయాలలో ఆసక్తి ఉండి తీరాలి. సాధకుడు ఆ లక్ష్యానికి దృఢంగా కట్టుబడి ఉన్నట్లు అతడికి అనిపించినప్పుడు మాత్రమే ఆ ఆసక్తి పెంపొందుతుంది.

INTRICACIES చిక్కులు.

మనము మనలో సమతను పునరుద్ధరించుకున్నాము అని చెప్పడం ఎంత సులభం! అది సులువైనదని అనడంలో సందేహం లేదు, కాని దానిని సాధించి చూపడం చాల కష్టం, ఎందుకంటే: అసమత్యస్థితిలో మనము అనేక చిక్కులను సృష్టించుకున్నాము.

INTRODUCTION పరిచయం

మన సంస్థలో తొలి ప్రయత్నంలోనే అభ్యాసిలోనికి సత్ తత్వం ప్రవేశ పెట్టబడుతుంది. ఆతర్వాత అతడి పురోభివృద్ధికిది ఒక విత్తనంగా అవుతుంది. గురువర్యులు దానిని జాగ్రత్తగా కనిపెడుతూ ఉండడంవలన అది ప్రతికూల పరిస్థితుల ఉష్ణతీవ్రతకు లోనుకాకుండ వృద్ధి అవుతూనే ఉంటుంది. కాని మీ సతతస్మరణచే దానికి నీరు పోసి తడుపుతూ ఉండడం మీరు చేయవలసిన పని. ఆధ్యాత్మికతలో నిశ్చయంగా సత్వర అభివృద్ధినిచ్చే ఏకైక సాధనం అదే.

మన లక్ష్యాన్ని పొందే వరకు ఒక్కక్షణం కూడా విశ్రమించక, వేగంగా ముందుకు పోతూవుండాలి. మనకు సరైన మార్గం దొరికినప్పుడు, దానినే దృఢంగా అంటిపెట్టుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోను దానినుండి దూరం కాకూడదు. అన్ని రకాల స్థూల విధానాలను యాంత్రికమైన అభ్యాసాలను విసర్జించాలి మనం దిన దినమూ తేలిక. అవుతున్నామని గమనిస్తే అత్యంత సూక్ష్మం, తేలిక అయిన దాని వైపుకు సక్రమంగా పురోగమిస్తున్నామని తెలుసుకోవాలి.

INTUITION అంతర్ దృష్టి

మన తర్కం ద్వారా సత్ తత్వాన్ని చేరుకోవడం అసాధ్యం. వాస్తవానికి సత్ తత్వం భావాతీత ప్రజ్ఞకు సంబంధించిన (వాజూని) విషయం. ఇది పూర్తిగా నిజం. సూఫీలు (ముస్లిం తత్వవేత్తలు) సహజ జ్ఞాన స్థితియైన "వాజ్ దాని"నే నిజస్థితి అని భావిస్తారు. తాత్వికులు దీనికన్నా యింకా ముందుకు వెళ్ళారు. వాజూదా న్ అనేది ఎట్లయినను భౌతిక పదార్థంతో సంబంధం ఉంది. దానిలో "నేను" అనే భావం దాగి ఉంది. వాస్తవానికి దీనికి అతీతంగా ఉన్న స్థితినే నిజస్థితి అని అనాలి. తర్కజ్ఞానం దాన్ని చేరడం సాధ్యం కాదు. వ్యక్తిగత మనస్సునుండి వ్యక్తిగత అస్తిత్వం వెడలి పోయినప్పుడు కేవలం మనస్సే మిగిలి ఉంటుంది. అదొక్కటే ఉంటుంది. అప్పుడు దాన్ని మహత్ అని అనవచ్చు. కేవలం అది మాత్రమే ఆత్మయొక్క యదార్థ స్థితిని దృష్టికి తీసుకు వస్తుంది. నీవు ఆ రెండవ విషయానికి ఎంత మేరకు ప్రాధాన్యతను యిస్తావో అంతవరకు తర్కం వెళ్లగలదు.

INTUITIVE COMPREHENSION

"వేదాల ప్రేరణాత్మక అవగాహన శ్రుతి నీకు ఇప్పుడు వస్తున్నట్లుగానే సరిగ్గా అలాగే ఋషులకు దిగి వచ్చేవి. రూపుమాత్రమే కొంత భిన్నమైనది కాలానుగుణంగా! నీ అనుసంధానము ఆ పాత విధానానికి అన్వయించు కుంటే నీవు ఏదియు అర్థం చేసుకోలేవు. బ్రహ్మచర్యం అవలంబించుట ద్వారా తర తరాల వారు ఆ పథకము చాలా సహజంగా కలిగి ఉన్నారు. ఎందుకంటే అది ప్రకృతి వానికి సమంగా ఉండి ఉండేది. అది సృశించినట్లయిన చాలును. దీనిని పరిగణనలోనికి తీసుకున్న కారణంగానే శ్రుతి ఇప్పుడు ఒక విభిన్నమైన రూపు దాల్చినది. ఏదైతే నీకు వస్తున్నదో అది ఊర్ధ్వవాణి అయి ఉన్నది కూడా."

INVENTION / INNOVATION ఆవిష్కరణ

గురువుగారైన, ఉత్తరప్రదేశ్లోని ఫతేఘడ్ కు చెందిన సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ గారు కనిపెట్టిన అత్యద్భుత విషయము. దీనిని అభ్యాసము చేయుటకు, దానిలో ప్రవేశించుటకు

వారు వీలు కల్పించిరి. ఆధ్యాత్మిక చరిత్రలో నింతవరకూ అంతర్ దృష్టి ప్రసరించినంత మేరలో విషయము ఎప్పుడును కనిపెట్టబడలేదు

నా పూజ్య గురువర్యులు కూడ యీ విధానాన్ని ప్రస్తుత కాలావసరాలకు అనుగుణంగా మార్పు చేసారు. ఆధ్యాత్మిక రంగంలో వారు చేసిన అత్యద్భుత పరిశోధన ఆయన చెప్పినట్లు అభ్యాసి కేంద్ర మండలాన్ని చేరుకోడానికి సంబంధించినట్టిది. నేను నా సమర్థ గురువర్యుల అడుగుజాడలలోనే నడుస్తున్నాను.

మానవుడు కేంద్రమండలంలో ప్రవేశించడం, తన జీవితకాలంలోనే అందులో దులాడడం అసాధ్యమని యింతవరకు తెలియబడుతోంది. భౌతిక దేహంతో ఆ విధంగా చేయడం కలలో కూడ శక్యం కాదని భావించబడింది. ఫతేఘడ్ వాస్తవ్యులైన నా మహోన్నత గురువర్యులు సమర్థగురు మహాత్మారామచంద్రజీ వారి అత్యంత మహత్తరమైన నూతన పరిశోధన వలన అది సాధ్యం అయింది. ఆయన యీ ప్రపంచంలో తన భౌతిక అస్తిత్వాన్ని కొనసాగిస్తూ ఆ అత్యున్నత స్థానంవరకు తన ప్రవేశాన్ని సిద్ధింపజేసికొన్నారు. ఇతరులకు కూడ దానిని సాధించడం సాధ్యమైనది గాను, ఆచరణ యోగ్యమైనది గాను చేసినటువంటి ప్రప్రథమ పురుషుడు ఆయన.

అభ్యాసి తన నిత్యాభ్యాస క్రమాన్ని పాటించకపోయి నప్పటికి కూడ, గురువు యొక్క ప్రాణాహుతి శక్తి సహాయంతో పరిపూర్ణత్వము యొక్క చిట్టచివరి హద్దు వరకు యీ దశలను అతడు దాటగలుగుతాడు. అందుకు అతడు గురువుకు నిజంగా సహకరించాలి.

కాని సామాన్యంగ ఆ స్థితిని అంతటిని ఒక్కసారిగ సంపూర్ణ క్రియారూపంలోకి తీసికొనివచ్చినట్లయితే, అతడి నరాలు, కండరాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉంది. ఈ ప్రక్రియ సహజమార్గ విధానంలో అభ్యాసికి ఎటువంటి శారీరక ప్రమాదము కలుగకుండ ఉండే విధంగా పూర్తిగా సురక్షితం చేయబడింది. మన సమర్థ గురువర్యుల మహోన్నత నూతన పరిశోధనలలో యిదొకటి. ప్రక్రియ అభ్యాసిపై చాల మృదువుగా ప్రయోగించబడుతుంది. దాని వలన అతడికి ప్రాణాహుతి ద్వారా యీయబడిన స్థితి కొంతకాలము తర్వాత వికసించడం ప్రారంభించినప్పుడు అతడి ఎరుకకు వస్తుంది. అసందర్భంగ పైకి కనబడే అతడి స్థితి దానిని క్రమ దశలలో పొందిన

వ్యక్తి స్థితికి కొంచెం భిన్నంగ ఉన్నట్లు కనబడుతుంది. కాని యీ రెండు సందర్భాల్లోను అభ్యాసి మాత్రం జనన మరణ పరంపర నుండి నిశ్చయంగ విముక్తిని పొందుతాడు.

INVERTENDO విలోమం (తారుమారు చేయడం)

సంధ్యోపాసన సత్వ, తమః సమయములందు మాత్రమే ఏల నిర్ణయింపబడెను? రజోసమయమునందేల చేయరాదు? అను ప్రశ్న ఉదయించును. వివర్త సిద్ధాంతము (Principle of Invertendo) అందరకును తెలిసినదే. దానిననుసరించి ఆద్యంతములు రెండును గ్రహింపబడినవి. 'సత్' అనునది ఆది. 'తమ్' అనునది అంత్యము. వీనిని విలోమము చేసినచో ఆదియగు 'సత్' అంత్యముగను, అంత్యమగు 'తమ్' ఆదిగను అగును. మధ్యనుండునది మాత్రము మారక అట్లే యుండును, ఇది ఆద్యంతములను కలుపునట్టి ఆధారసూత్రము.

INVISIBLE MOTIONS అదృశ్య చలనములు

తీవ్రమైన భక్తి ఎటువంటి విచక్షణకు తావీయదు. ఆ దశకు కొంచెం పైన మానవ హృదయంలోకి దివ్య ప్రేరణలు దిగివచ్చే బిందువు ఉంది. ప్రాచీన ఋషులలో చాల తక్కువమంది దానివరకు ప్రవేశాన్ని కలిగి ఉన్నారు; ఇంకపైన ఉన్న ప్రదేశాలను గురించి చెప్పనవసరం లేదు. నిజానికి దైవాన్ని ఉనికిలోకి తీసుకువచ్చిన అసలు ప్రక్రియ అదే. దీనినే నేను "అదృశ్య చలనములు" అని అన్నాను. అవే ఆ తరువాత సృష్టికి కారణాలయ్యాయి.

IRONY OF FATE విధి యొక్క వ్యంగ్యం

తన దృష్టి పథంనుండి తొలగిపోయిన తన నిజ స్వభావాన్ని ఈ అనామకుడు మరల పొందవలెనని ఆత్మ ఆకాంక్షిస్తున్నది. సహయాత్రీకులను స్వేచ్ఛా పథములో ముందుకు సాగిపోదామని పిలుపునిస్తున్నాడు. వారు లక్ష్యాన్ని క్షేమంగా చేరడానికి నేను సహాయపడే ఉద్దేశంతోనే నేను నా సహ యాత్రీకులను ఈ విధంగా కోరుతున్నాను. మొదటి సారి చూస్తే, ఈ భావన మీకు క్రొత్తదిగా తోచవచ్చు, కాని నిదానముగ సమస్యను పరిశీలిస్తే, విధివైపరీత్యం వల్ల,

ఎక్కడనుండి నీవు వచ్చినావో, ఆ నీ జన్మస్థానానికే నీవు యాత్ర సాగిస్తున్నాననే నిర్ణయానికి తప్పక వస్తావు.

యోగము భారతదేశమందు ప్రాచీన కాలమునుండి ఆచరింపబడు చున్నది. కాని కొంతకాలము నుండి ప్రజలు స్థూలత్వము నుండి సూక్ష్మతత్వసారమును గ్రహింపగల ఈ యోగసాధనా విధానమును విస్మరించుటవలన ఈ యోగము ఆగిపోయునది. భారతదేశము ఇపుడు తనలో తాను అణగియున్న ఈ ప్రవృత్తియే బయటకు ప్రసరించుచూ ప్రకాశించుచున్నది.

JANMASHTAMI

"ఇప్పటినుండి, ప్రతి సంవత్సరమూ, శ్రీకృష్ణ జన్మాష్టమి, ఉత్సవములు, మొదటి రోజున ఉపవాస దీక్షతో జరుప బడుతుందని ప్రతీవారికీ లేఖలు, పంపించబడాలి. పగలు మాత్రం ఒక్కసారి తేలిక పాటి ఆహారము తీసుకొనవచ్చును; మరియు వ్యక్తి తన యొక్క ఆలోచనలు పవిత్ర మైనవిగా మరియు మంచివిగా ఉండేట్లు ప్రయత్నించాలి."

(సాధారణంగా భారతదేశంలో రెండు వేర్వేరు వర్గాల హిందువులు శ్రీకృష్ణుని జన్మదినాన్ని రెండు రోజులలో జరుపుకుంటారు. శాస్త్రాలను పాటించే సనాతనవాదులు, అంటే గృహస్థులు, మొదటి రోజున దీనిని పాటిస్తారు, అయితే మరింత ఉదారవాద సన్యాసి వైష్ణవులు మరుసటి రోజు దీనిని పాటిస్తారు).

JAPA జపం

జపం కేవలం బాహ్యంగా చేసే పని. అలాంటి జపంపట్ల నాకు సుముఖత లేదు. అయినప్పటికీ కొన్ని సందర్భాలలో నేను కూడ జపం చేయమని సలహా ఇస్తాను. కాని అవి మరో రకం జపాలు. నిజానికి ఇవి అభ్యాసి తన అభివృద్ధి కొరకు తానే ప్రయత్నం చేయవలసినప్పుడు చేపట్టే సాధనాలు.

నేను జపమునకు వ్యతిరేకిని కాను. కాని సాధారణంగ దానిని అనుష్ఠించే విధానాలను నేను అనుమతించను. అసలు అర్థాన్ని గురించి ఏ మాత్రం అవగాహన లేకుండ సంకల్పాన్ని

జోడించకుండ ఏవో కొన్ని పదాలను రామచిలుక వలె వల్లించడం జపం కాదు. మన విధానంలో కూడ అవసరమైనప్పుడు కొన్ని సమయాలలో జపం చెప్పబడుతుంది. కాని దాని స్వభావం, చేసే విధానం భిన్నంగ ఉంటాయి. ఉదాహరణకు సామాన్యంగా చేసే సాధనలో గాయత్రీ జపం ఒక అతి ముఖ్యమైన అంశం. కొన్ని సందర్భాలలో యితర జపాలు ఉపదేశించబడినప్పటికి, అనేకులు దానిని అనుష్ఠిస్తారు. దాన్ని చేయవలసిన విధానం యీ క్రింది విధంగా ఉంది. అభ్యాసి ధ్యాన భావంలో కూర్చొని ఆ మంత్రార్థాన్ని దృష్టిలో పెట్టుకుని మానసికంగ ఆ మంత్రాన్ని రెండు, మూడు సార్లు ఉచ్చరించాలి. అప్పుడు అతడు దాని అర్థంపై ధ్యానించడం మొదలు పెట్టాలి. పదాలు సహజంగానే అతడి ఎరుకనుండి వెళ్లిపోయి, భావం మాత్రమే మనస్సులో మిగిలి ఉంటుంది. కొంత కాలం తరువాత, అతడు దానిలో లీనమైనప్పుడు ఆ భావం కూడ అదృశ్యమై పోతుంది. అప్పుడు ఆ ప్రార్థనా భావంలో లీనమై ఉండడం తప్ప మరేదీ ఉండదు. అదే సరైన పద్ధతి. ఈ పద్ధతిలో చేసే జపం అత్యున్నత విలువను కలిగి ఉంది. అభ్యాసియొక్క ఆధ్యాత్మిక పురోభివృద్ధికి అది అపారమైన సహాయ కారి అవుతుంది.

జపాన్ని చేసే సరైన విధానం బహుశః కొద్ది మందికి మాత్రమే తెలిసి ఉంటుందని నా వినమ్రపూర్వక అభిప్రాయం. నా వద్దకు వచ్చే వారిలో అనేకులు దానిని తప్పుడు విధంగా చేయడం వలన తమ హృదయాలలో గట్టిముడిని ఒక దానిని సృష్టించుకున్నట్లు కనబడుతోంది. దానివలన ఘనత్వము, స్థూలత్వముల రూపంలో వారి హృదయాలలో స్థిరపడినటువంటి దాని ప్రభావాన్ని తీసివేయడం నాకెంతో కష్టమైనపని అవుతుంది. కొన్ని సందర్భాలలో సంవత్సరాల పర్యంతం దానిని కడిగివేయలేకపోయాను. సాధనా విధానం సూక్ష్మం కానంతవరకు, అత్యంత సూక్ష్మమైన దానిని సిద్ధింపజేసుకోవడం ఎన్నటికి సాధ్యం కాదు.

Japa - Mechanicalness జపము - యాంత్రికత

జపం ఎట్లా చేయాలో తెలియకనే ప్రజలు చేస్తారు. అట్లే పరమాత్మ తృప్తికి కాక, తమ తృప్తికే ఇతర పూజావిధానాలను వారు అనుసరిస్తారు. మీలో సహజత్వాన్ని సృష్టించాలని నేను

కోరుతుంటే, మీరు యాంత్రికతను కావాలనుకుంటారు. ఈ విధంగా మీరు అద్దాన్ని వెనుకవైపునుండి చూస్తున్నారు.



JAPA METHODS జపు విధానాలు

Three point japa త్రీ పాయింట్ జపు

మూడు బిందువుల జపము: నీ హృదయంలో దివ్య తేజస్సు కలదని అనుకొనుము. దానిలోని కొంతభాగమును శిరస్సుపై భాగమునకు తీసుకొని వచ్చి "ఓం" అని మానసికంగా ఉచ్చరించుము. దానిని మరల ఛాతీ భాగమునుండి దిగువగా "తత్" అని ఉచ్చరిస్తూ బ్రొడ్డు భాగమునకు(navel point) తీసుకొనిరమ్ము. తరువాత ఆ ఆలోచనలో బ్రొడ్డు భాగము వద్ద ఒక కుదుపును ఇచ్చి 'సత్' అని ఉచ్చరింపుము.

ఒక సారి ఉచ్ఛ్వాశ-నిచ్ఛ్వాశములను తీసి వేయుటలో మూడు సార్లు పై విధముగా చేయవలెను. అది ఒక నిరంతర వృత్తంలా అయ్యేలా చేయవలెను.



Four-point japa నాలుగు పాయింట్ల జపం, చతుర్ముఖ జపం

బి) నాలుగు బిందువుల వద్ద జపము : ఈ జపంలో 'హరి ఓం తత్ సత్' అను నాలుగు పదములు ఒక నిర్దిష్టమైన బిందువల వద్ద ఒక నిర్దిష్ట మైన ఆలోచనతో ఉచ్చరించవలెను.

మొదటి బిందువు : రెండు వ్రేళ్ళ నిడివిలో కుడి చను మొన నుండి ఛాతీవైపుగా

రెండవ బిందువు : రెండు వ్రేళ్ళ నిడివిలో ఎడమ చను మొన నుండి ఛాతీవైపుగా

మూడవ బిందువు : శిరస్సు పైన అత్యున్నత భాగము వద్ద.

పద్ధతి :

1 వ బందువువద్ద: 'హరి' అని ఉచ్చరించి, ఆనంద పారవశ్యాన్ని ఇచ్చేది భగవంతుడే అని తలచుము.

2 వ బిందువు వద్ద: ఓం' అని ఉచ్చరించి, భగవంతుడే మనకు రోజు వారి భుక్తిని ప్రసాదిస్తాడని తలచుము.

3వ బిందువువద్ద: 'తత్' అని ఉచ్చరించి భగవంతుడే ఉన్నత స్థితులను ప్రసాదిస్తారని తలచుము.

మరల 2వ బిందువు వద్దకు వచ్చి 'సత్' అని ఉచ్చరించి భగవంతుడే సర్వస్వము. నేను మీకు శరణాగతి పొందుతున్నాను అని తలచుము.

ఒక శ్వాసలో పైన మూడింటిని మూడు సార్లు చేస్తూ సంబంధిత ఆలోచనతో ఒక కుదుపును నిర్దిష్టస్థానములలో కలుగ చేయాలి.

ఈ జపము చాలా భయంకరమైన (adverse) సంస్కారములచే పీడింపు బడువారికి ఎంతో ఉపయోగకరము.

JIVA జీవము

వ్యక్తిగత ఆత్మ అయినటువంటి జీవము వ్యక్తిత్వాన్నిధరించినప్పుడు తన ఉనికిని తెలుసుకుంటుంది. ఆ వ్యక్తిత్వమే దాని ఉనికికి ఆధారం అవుతుంది. ఆదిలో జీవము, బ్రహ్మము పరస్పరం పోలి ఉన్నాయి జీవము యొక్క వ్యక్తిత్వమే ఆ రెండింటికి మధ్య భేదాన్ని కలిగించింది. ఇప్పుడు జీవము ఆత్మగా అహంకారము లేక వ్యక్తిత్వములో బంధించబడి ఉనికిలోకి వచ్చింది. అది ఉన్నత మండలము కూడ తన ప్రభావాన్ని దానిపై ప్రసరించడం ప్రారంభించింది. వివిధ వర్ణములు ఒకదాని తరువాత మరొకటి దాని చుట్టూ స్థిరపడి దానికొక కొత్త వన్నెను తెచ్చాయి. ఒకవిధంగా లోపల వివిధత్వము స్థిరపడనారంభించినది. క్రమ క్రమంగా అహంభావము పెరిగి, మరింత దట్టంగాను, సాంద్రముగాను వృద్ధి అవ్వడం ఆరంభించింది. అనుభవాలు, భావోద్రేకాలు, కోరికలు తమ మేరకు అవి దాని స్థాల్యతను ఎక్కువ చేసాయి. ఆ విధంగ జీవము, బంగారు పక్షి వలె, దేహమనే లోహపంజరంలో పూర్తిగా బంధించబడింది. ఇదంతా అహంకార పరిధిలోని సంకల్పాలు, భావోద్రేకాలు, అనుభవాలు, కోరికల క్రియ ప్రతిక్రియల ఫలితంగ సంభవించి దానిని మరింత అపారదర్శకంగా చేసాయి. జీవము యొక్క చరిత్ర అంతా సంక్షిప్తంగా యిదే. అదృష్టవశాన్న తన మూలమును తనకు గుర్తుచేసే వానితో అది చైతన్యవంతమైన సంబంధాన్ని ఏర్పరచుకోవడం సంభవించినట్లయితే, అప్పుడది ఆవరణములను ఒకదానివెంబడి మరొక దానిని వదలివేయడం ప్రారంభిస్తుంది.

JIVAN MOKSHA జీవస్ మోక్ష.

చేతనయే దివ్యకృపకి మాధ్యమంగ పనిచేస్తుంది. చేతనయే కనుక తిరిగితన పరిపూర్ణ స్థితిని పొందినట్లయితే దానినుండి వచ్చే ప్రేరణ కూడ అత్యంత పరిశుద్ధ లక్షణాన్ని, అత్యంత సూక్ష్మ స్వభావాన్ని కలిగి ఉంటుంది. దానిలో విస్తరణను పొందినపుడు, సాధకుడి సంకల్పశక్తి గుప్తశక్తి వైపుకు యింకా పురోగమిస్తుంది. సాధకుడు యింకా తన పయనాన్ని ముందుకు కొనసాగించినట్లయితే అతడు గుప్త శక్తికి అతీతంగాపోయి, జీవన్ముక్త స్థితిని పొందుతాడు.

కొన్ని విషయాలను కష్టాలని, అసలు మూలానికి విరుద్ధమని అంటాం. వాటికి ఏవిధంగ శక్తి వస్తుందని అడుగవచ్చు. వాటి ఎడల మనం చూపే శ్రద్ధకు తగినట్లుగా చైతన్య శక్తి వాటిని శక్తివంతం చేస్తుంది. ఇదే దానికి సమాధానం. క్రమంగా వాటికి ఎంతో శక్తి ఏర్పడి ఆ విషయాలు మనల్ని, మన ఆలోచనా శక్తిని కమ్మి వేస్తాయి. భక్తి, పూజల విషయంలో కూడ ఇదే జరుగుతుంది. మన దృష్టిని ఆదిమూలమైన దైవం వైపుకు మరల్చినప్పుడు, దైవమే శక్తి కావున ఆ శక్తి భక్తితో కూడ రావడం మొదలెడుతుంది. అప్పుడు దైవశక్తి అనే యీ రెండవ శక్తి క్రిందికి దిగి రావడం ప్రారంభిస్తుంది. ఈ అనావశ్యక విషయాలు వాటంతట అవే బలహీనం కావడం ఆరంభిస్తాయి. ఈ విషయాలు మన ఆధీనంలోనే ఉంటాయి. కావున మనం వాటికి శక్తిని యిస్తున్నాము. విషయం అనగా దైవభక్తి లేక పూజ దైవాధీనమైనది కావున అది 'అచట' నుండే శక్తిని గ్రహిస్తుంది. దీని తాత్పర్యం ఏమిటి? నిజంగా దైవం ఎడల మనం ఆసక్తిని చూపితే, యీ విషయాలు అన్నీ చివరకు క్షీణించిపోయి, క్రమంగా శ్రీకృష్ణపరమాత్మ వర్ణించిన ఆ స్థితి ఫలిస్తుంది. ఆ స్థితి ఏమిటి? మనిషి తాను దేనికీ కర్తను కానని భావించడం. ఈ స్థితి వృద్ధి చెంది ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు సంస్కారములు ఏర్పడడం ఆగిపోతుంది. ఈ స్థితిలోకి ఎవరైనా ఎప్పుడైనా ప్రవేశించి ముందుకు సాగినప్పుడు మిగిలేదేమిటి? అందులో ఒక భాగమే జీవన్ముక్తగతి అనగా ఒక వ్యక్తి జీవితకాలంలోనే ముక్తి స్థితిని పొందడం. ప్రజలు అనేక విధాలుగా యీ స్థితిని నిరూపించుటకు ప్రయత్నిస్తున్నారు. ఆ స్థితిని వివరించడానికి యిది ఎంత పెద్ద

పదమో! కాని ప్రియ సోదరా! అది ఎంతో తేలిక, సులభం అయిన విషయం. దీన్ని పొందడం మిక్కిలి సులభం. నమ్ము . సులభమైన విషయాన్ని ఎల్లప్పుడు మిక్కిలి అప్రయత్నంగాను, సులభంగాను పొందవచ్చును. ఇదెంతో సులభమైన విషయం, ప్రయత్నిస్తే సామాన్యులు కూడ దీన్ని పొందడం చాల సులభ సాధ్యం. నిజానికి దాన్ని గురించి ఏమీ తెలియని వారే సాధారణంగా యీ స్థితిని పొందే పద్ధతిని గురించి చెప్తారు. అంతే కాదు, వారు నిజంగా ఆధ్యాత్మిక రంగ ప్రవేశం చేసిన వ్యక్తి సాయంతో దాన్ని పొందాలని ఎన్నడు ప్రయత్నించి వుండరు. ఎల్లప్పుడు ఈ విషయం గురించి ప్రసంగించే అనుభవ శూన్యుల నుండి మాత్రమే యీ మార్గాన్ని తెలుసుకోడానికి ప్రయత్నిస్తారు.

వారు ఎక్కువగ వేదికపై ఆసువుగ ఉపన్యాసాలిచ్చే వ్యక్తుల చేతనే ప్రభావితం అవుతారు. చెప్పాలంటే ప్రకృతిపై ఆధిపత్యాన్ని పొందిన వ్యక్తుల అమాయిక హృదయాలలోనే యీ సత్య వస్తువు ఉంది. ప్రజలు యీ విషయాన్ని తెలుసుకోవడం అరుదు. ఎందువలన? సులభమైన విషయాన్ని సులభమైన మార్గం ద్వారా పొందడానికి ప్రయత్నించారు. దేవతలకు కూడా దుర్లభం అయినట్టి అసలైన జీవిత మాధుర్యాన్ని ప్రజలు చవి చూసే ఆ రోజు ఉదయించుగాక! ప్రజలు ఎల్లప్పుడు తమ కష్ట గాధల్లోనే నిమగ్నులై వుంటారు. సమయం ఏకాంతంగా కూర్చొని, నీ సమస్యల కోసం ఎంత శక్తిని వినియోగిస్తావో కనీసం ఆ మాత్రపు శక్తితో దైవాన్ని తలుచుకొనాలి. అప్పుడు ఏమిటి జరుగుతుంది? అపరిష్కృత రూపంలో ఉన్న ప్రాపంచిక విషయాలను తెలుసుకోవడం ఎంత సులభమో అంత సులభంగాను నీవు నీ దైవాన్ని తెలుసుకుంటావు.

JOURNEY ప్రయాణం (యాత్ర)

మన సహజమార్గ పద్ధతిలో యాత్ర చాలా తప్పని సరి. దీనివలన అభ్యాసికి ఆ నిర్దిష్టమైన కేంద్రము యొక్క జ్ఞానము; మరియు ఆ కేంద్రము యొక్క ప్రభావమును ఉపయోగించే పద్ధతిలోనూ మెళకువ వచ్చినప్పుడు దానిని మానవ ప్రయోజనానికై ఉపయోగించగలడని సరియైన విధంగా ఉపయోగించగలడని నాకు అనిపిస్తోంది. కాని ఇక్కడ నేను ఉదహరించేది నేను కనుగొనడమో లేక అనుభవమునకు రావడమో జరిగింది. ఇందుకు మొదట కావలసినది

సంకల్పము, అది తిరుగులేని సంకల్పము. మన సంస్థలోని ప్రతి ప్రశిక్షకునికి తగిన సంకల్పము ఉందని నేను ఘంటాపథంగా చెప్పగలను కాని ఆ సంకల్పము ఇంకా పెరగడానికి వారు తమలో తమపై సందేహమును పెట్టుకొన రాదు, తాము చేపట్టిన కార్యము గురించి, సందేహము వారికి మాష్టరు పై గల అపనమ్మకమును తెలియజేస్తుంది. అలాగే అది వారిలో సెల్ఫ్ ఎక్కువని సూచిస్తుంది. ఇక్కడ నేను చెప్పదలచుకున్న విషయం ఏమిటంటే ఎవరైతే తామే పనిచేయుచున్నారని తలంచెదరో వారి విషయంలో మాష్టరు గారి వాస్తవిక శక్తి వ్యక్తమవదు. మాస్టరు గారి పనిచేస్తున్నపుడు వారు, తాను కాదు మాష్టరే ఆపని చేస్తున్నట్లు భావించాలి లేక మాస్టరు గారి 'ఫోర్స్' పనిచేస్తున్నట్లుగా భావించాలి. ఇలా చేయటం వల్ల వారిలో తమపై తమకు నమ్మకం ఏర్పడుతుంది. అదికూడా అవసరమే. ప్రశిక్షకుడు హృదయాక్షేత్రపు పని అయిపోయిందని తలిస్తే అది వెంఠనే అయిపోతుంది. కాని అక్కడ 'నేను' ఉండకూడదు. అక్కడ ఉండవలసిన భావం ఏమిటంటే అది వారి మాష్టరు పని, వారే ఆ పనిని చేస్తున్నారని తలంచాలి. కాని ఇలా తొందర పడి చెయ్యరాదు. అలా చేస్తే నరాలపై ప్రభావము చూపే ఆస్కారము ఉంది.



(Fig. No. 3)

మామూలుగా కొంత కదలిక ఉన్నా అభ్యాసీలలో యాత్ర అంతా సులభంగా/త్వరితంగా మొదలవదు. అతను వివిధ చక్రాలలో కూడా కదలవచ్చు. దానిని మాష్టరు అక్సి-ప్రతిబింబము అనెడివారు. హృదయ మండలపు యాత్ర ప్రారంభం కావడానికి మనం కొంతకాలము ఎదురుచూదడవలసి ఉంటుంది. కాని యాత్ర తనంతట తాను మొదలవనపుడు, మనము అక్కడ ఒక (పి) అను శక్తి కేంద్రమును ఏర్పరచి, అందలి శక్తి యాత్ర మొదలగుటకు సహాయము చేయుచున్నదని సూచన నివ్వాలి. సవ్యదిశలో మనం కొద్దిపాటి కదలికను కలుగచేస్తే యాత్ర

ఆరంభమయి వెంటనే అయిపోతుంది. అందువలన మనము అలాచేయరాదు. మనము చాలా నెమ్మళంగా అణువణవు చొప్పన చేస్తుండాలి.

ఉదాహరణకు ఎవరేని ప్రశిక్షకుడు మెత్తం యాత్ర అంతా ఒక గంట కాలంలో పూర్తి చేయాలనుకుంటే అతను హృదయానికి తెలియనంత మెల్లగా సృజించి, అతను కదలికను నెమ్మదిగా మొదలు పెట్టాలి. ఎప్పుడైతే కదలిక మొదలవుతుందో. అప్పుడు అతను మొత్తం యాత్రను 15 ని॥లలో పూర్తి చేయాలను కుంటే ఆ 15 నిముషములను 5 భాగాలుగా అంటే 3 ని॥ వలె విడగొట్టి, ప్రతి స్థాయిలోను 3 నిలు వినియోగించాలి. కాని ఇది నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంటుంది. కాని ఈ పద్ధతిని ప్రొవిజనల్ పర్మిషన్ గల ప్రశిక్షకులు ఉపయోగించరాదు. అలాగే ఈ భాగములను మొదటి భాగములోని విషయాలు ప్రశిక్షకుడు ప్రయత్నించవచ్చా లేదా అనే విషయము కేవలం, ప్రశిక్షకుడే నిర్ణయించాలి. హృదయ గ్రంథిలో యాత్ర (ఒకటవ బిందువు) తగినంత మేరకు అయిన తరువాత అభ్యాసిని రెండవదయిన ఆత్మ చక్రములోనికి తీసుకువెళ్ళాలి. పైన పద్ధతినే ఉపయోగించిన అక్కడ కూడా యాత్ర పూర్తగుతుంది. అలాగునే అగ్ని జలము కంఠ చక్రము, ఆజ్ఞాచక్రములలో కూడా యాత్రను పూర్తిచేయాలి కాని అభ్యాసీ బ్రహ్మాండములమునకు వచ్చినప్పుడు ఈ పద్ధతిని ఉపయోగించరాదు.

అక్కడ మనం ఆక్షేత్రం మొక్క న్యూక్లియన్ లేదా మాష్టరు కణమును పరిగణలోనికి తీసుకొనవలయును. అది ఎప్పుడూ మధ్యలో ఉంటుంది. దానిని మనం నిర్మలీకరణగావించి సంకల్పముతో కదలికను కలుగచేసి ఉదాహరణకు ఒక ప్రిసెప్టరు 15 ని॥లో ఆ యాత్రను పూర్తి చేయాలనుకొన్నపుడు, అతను ఆ 15 ని॥ లను 5 భాగాలుగా విభజించి అందులో 1/5 వ భాగపు పని పూర్తి అయిపోయినదని ధృఢసంకల్పము చేయాలి. అలాగని మనం సూచనను వెంఠనే ఇవ్వరాదు. మెల్లగా మెల్లగా సున్నితంగా మొదటి 1/5 భాగాన్ని పూర్తిచేసి మిగతా భాగాలను కూడా అదే విధంగా పూర్తిచేయాలి.

హృదయాక్షేత్రములోనూ బ్రహ్మాండములములోనూ ఒక సాధారణ సూత్రం ఏమిటంటే ప్రశిక్షకుడు తగినంత కాలం నిరీక్షించి అభ్యాసీలో శక్తి తనంతటతాను పెరిగితే అది యాత్ర సహజంగానే జరగడానికి ఉపయోగపడేట్ల చేయాలి. నా మాష్టరు అలాగునే చాలా సహజంగానే యాత్ర జరిగేటట్లు చేసేవారు. (వారి దగ్గర అపారమైన శక్తి ఉన్నా దానిని అత్యుత్తమ పద్ధతిలో ఉపయోగించ గలిగే పద్ధతులు తెసిసిఉన్నా). కాని నాకు వారి నుండి వచ్చిన ఆదేశాలు వేరు. సాధ్యమయినంత తక్కువ కాలంలో వ్యక్తులను తయారుచేయాలి కాబట్టి నేను ఆ విధంగా చేసి మీ అందరూ కూడా చేయాలని ప్రోత్సహిస్తున్నాను.

ఉదాహరణకు ప్రశిక్షకుడు సాధ్యమయినంత త్వరితంగా యాత్రను ముంగించాలనుకుంటే అది అతను రెండుగంటలలో ముగుస్తోందని అనుకుంటే అది రెండు గంటలలోనూ ముగుస్తుంది. ఇక్కడ మీ ముందు నేను స్వయంగా అనుభవ పూర్వకంగా జరిగిన ఒక సంఘటనను తెలుపుతాను. ఒకసారి ఒక అభివృద్ధి విషయంలో ఇలాగే యాత్ర అంతా 2 గంటలలో పూర్తి కావాలని నేను ఒక సంకల్పాన్ని ఇచ్చాను. తరువాత ఆ విషయం పూర్తిగా మరచిపోయా. తరువాత అతనిని చూస్తే ఆజ్ఞాచక్రములో యాత్ర పూర్తిగా అయిపోయి ఆ చక్రము మరింత క్రియాశీలకంగా పెరగటం గమనించాను. నా మాష్టరు అప్పుడు నాకు ఆదేశించిన విధంగా ఆ అతిక్రియాశీలతను తీసివేసి అతనిని బ్రహ్మాండ మండలమునకు పంపించాను. ఈ విషయాన్ని నేను మీకు ఉపయోగకారిగా ఉంటుందని చెప్పుతున్నాను.

మీకు మార్గదర్శకత్వం మరియు పరిశోధన నిమిత్తం నేను మీకు ఇక్కడ కొన్ని విషయాలు తెలుపుతున్నాను. మనము దాటే వివిధ క్షేత్రాలు; బ్రహ్మాండము; పరబ్రహ్మాండము; ప్రపన్న, ప్రభు, ప్రపన్న-ప్రభు. వీటికి సంబంధించిన కొంత సమాచారము పర్షియన్ సాహిత్యంలో మనకు కనబడుతుంది. కాని అదికూడా కేవలం పరబ్రహ్మాండ మండలం వరకూ మాత్రమే. తరువాత ఒక సూఫీ ప్రపన్న క్షేత్రం తాలూకూ పేరు తెలియపరచలేదు కాని కొంత సమాచారాన్ని ఇచ్చాడు. దాని తరువాతకు ఎన్నో కేంద్రాలు ఉన్నాయి. వాటికి నేను ఎ.బి.సి.డి. అని పేరు పెట్టాను. ఒక అభ్యాసీ విషయంలోనయితే ఎ - జడ్ వరకు, ఎ1 -జడ్1 వరకు, ఎ2-యల్2 వరకూ

తీసుకువచ్చాను. అవి అన్ని కలసి మొత్తం 64 బిందువులు. కాని ప్రస్తుత ఈ స్థితిలో అవి అన్నీ అనిర్విచనీయమైనవి. సెయింట్ సిస్టర్ కస్తూరిగారు ఈ 64 బిందువల వద్ద ఉండే స్థితులను గురించి విపులంగా వ్యక్తీకరించారు.

అంతేకాక కేంద్రాలలో కూడా యాత్ర ఉంటుంది. అలాగే x మరియు y ల వద్ద కూడా. ఇక్కడ x, y లు ప్రధాన బిందువుల వద్ద జీవన్ముక్త స్థితి అనుభూతికి వచ్చింది. ఈ బిందువులు చూడడానికి చాలా చిన్నవిగా ఉన్నా అవి చాలా శక్తివంతమైన బిందువులు. చివరగా అభ్యాసీ కేంద్రమండలంలోనికి ప్రవేశించినపుడు యాత్ర ఉండదు. అక్కడ ఉండేది జ్ఞానము, వ్యాకోచించడం, మరియు పరతత్వపు దర్శనము మొదలగునవి మాత్రమే ఉంటాయి.

ఇవి అన్నియు..... 7 వృత్తాలు దాటిన తరువాత వస్తాయి. తరువాత ఇంక చెప్పటానికి ఏమిలేదు. అక్కడ ఇంక స్థాయికి సంబంధించిన ప్రశ్న తలెత్తదు. ఇక్కడ క్రియాశీలత అంతా అంతరిస్తుంది. భగవత్ కృపవలన ప్రతి ఒక్కరు ఈ స్థితిని చేరుకోగాక! అక్కడికి చేరుకున్న వ్యక్తి తనస్థితిని ఎట్టి పరిస్థితులలోనూ వీడలేడు - ఒకవేళ తన ప్రాణం పోయినా సరే. ఒక వేళ ఎవరికైనా ఆస్థితి గురించి ఏదోవిధంగా విశదీకరిస్తే అతను సాక్షాత్కారానికై ప్రయత్నించడు.

JNANA జ్ఞానము

సాధారణ అర్థములో ఈ పదము, భౌతిక మానసిక ఆధ్యాత్మిక విషయముల గూర్చి అవగాహన. ఆధ్యాత్మిక రంగముయందు, ఈ పదమును అది దేనిని సూచిస్తుందో అర్థముకానంత అగమ్యగోచరంగా ఉపయోగించుట జరిగినది. సాధారణ ఎఱుక మొదలు అత్యున్నత అంతరంగ జ్ఞానము వరకు ఈ పదమునే వాడుట జరిగినది. ఇది ఎక్కువ అయోమయతకు, దురవగాహనకు దారితీసింది. కొన్ని పుస్తకాలుచదివిన ఒక వ్యక్తి తన గ్రాంధిక జ్ఞానముతోనూ, వాదనాపటిమతోనూ ఇతరులను ఒప్పించగల మరియెక వ్యక్తి, అహం బ్రహ్మాస్మి, సోహం లాంటి ప్రవచనములను పదేపదే పుచ్చరించే మరొకడు -వీరంతా వారి అంతరంగస్థితులతో సంబంధము లేకుండగనే, తాము 'జ్ఞానులమ'ని ప్రకటించుకోవడము,

దానిని ప్రజలు అంగీకరించడము జరుగుతున్నది. ఒక అభ్యాసి తన సాధనలో వివిధ గ్రంథులలోని ఆధ్యాత్మిక స్థితులగుండా పయనిస్తున్నప్పుడు అంతరంగంలో పొందే అనుభవాలను తెలియ చేసేదే నిజమైన జ్ఞానము. వాస్తవమునకు జ్ఞానమనగా, ప్రతిగ్రంథిలోని స్థితులను వ్యక్తి (అభ్యాసి) తాను ప్రత్యక్షంగా అనుభవానికి తెచ్చుకోవడమే. గ్రంథులు అసంఖ్యాకంగా వున్నవి కాబట్టి, అభ్యాసి పొందిన అనుభవ స్థాయిననుసరించి, అతని జ్ఞాన స్థితులు అనేక రకములుగా ఉంటాయి. అందువలన ఒక వ్యక్తి సాధించినదెంతో నిర్వచించకనే, అతని జ్ఞానస్థాయిని తెలిసుకొనకనే, అతనిని జ్ఞాని అనుట అర్థములేని మాట. ఈ పుస్తకము ద్వారా పాఠకులకు విశదము చేయదలచిన ప్రధాన విషయము ఇదే.

చైతన్యంతో సంబంధమేర్పడి, దాని ఆనంద అనుభవమును చాలా వరకు పొందిన మీదట, శాంతిని వెదికే ఆలోచన మనలో తనకు తానై బయలుదేరింది. పరిశోధన ప్రారంభించగానే, మన మనస్సు ప్రశాంతతపై నిలిచిపోయినది. ఆ స్థితిమరింత ఆనందదాయకమైనదని మనము భావించినాము. కాని ఇంతవరకు అది ఏవిధముగా ఉన్నదీ, కనీసం దాని రుచియైనా మనకు తెలియదు. అనుభూతి మన ఆసక్తిని పెంపొందించి ఇంతవరకు దాని అనుభవము కలుగకపోయిననూ, ఇదేదో ఖచ్చితముగా సాధింపతగినదని భావించుట మొదలైనది. దీనినే మనము 'జ్ఞానము" యొక్క ప్రాథమిక దశ అని ఊహించవచ్చును. ఈ ఎఱుకను ప్రజలు నిజమైన జ్ఞానమని అనుకొనవచ్చును. కాని వాస్తవమునకు ఇది శాంతము లేక ప్రశాంతత అను స్థితి ఒకటి వున్నదనే గుర్తింపును మాత్రమే సూచిస్తుంది. ఈ కొలది ఎఱుక ఏర్పడినంతనే, అతనిని జ్ఞాని అనుట సామాన్యుని స్థాయి. సామాన్యుని దృష్టిలో జ్ఞానమునకు గుర్తింపు యింతే.

చేతన స్థితికి సంబంధించిన విషయమును పూర్తిగా తెలుసుకొని, దాని ప్రభావమును గ్రహించి దానితో మనము లయము చెందినపుడు, దానిని గురించిన సరియైన జ్ఞానము మనకు లభిస్తుంది. ఈ స్థితిని మనము పెంపొందించుకొని, చైతన్యములో (Consciousness) లయమైనపుడు దానిని గురించిన సమస్తము మన ఎఱుకకు వస్తుంది. అప్పుడు మనము ఆస్థాయివరకు "జ్ఞాని" - అనగా ఆస్థాయివరకు మనకు విశదీకృతమైనది. దానివలన లభించిన

ఆనందస్థితి మనమింకనూ ముందుకు పోవునట్లు తరువాత స్థితిలోనికి ప్రవేశించేటట్లు ప్రోత్సహిస్తుంది. మనలోని ధైర్యము మనము నిజ జీవితముపైపు ప్రగతి సాధిస్తున్నామనే సంతోషకర వార్తను మనకందజేస్తుంది. అది ప్రతి 'లయావస్థ పిదప సంభవిస్తుంది. మనము దానియందు ప్రవేశిస్తాము. అది మనము ముందుకు వెళ్ళుటకు దోహదము చేస్తుంది. ఫలితముగా మనము తరువాతి బిందువు వైపుకు కదలుట ప్రారంభిస్తాము. అక్కడ నిర్విరామత (Restlessness) వున్నా, మన సంకల్పము ధృఢముగా వుంటే, మన ప్రయత్నములు హృదయపూర్వకమైనవైతే, ముందు స్థితికంటే ఉన్నతతర స్థితి మనలో తప్పక ఉదయిస్తుంది. నిజానికి అన్నీ మనకు అందుబాటులోనే వున్నాయి కనుక మనము ఎక్కడకూ పోనవసరము లేదనే విషయము వాస్తవమైనా మనము తప్పనిసరిగా చివరిస్థితిని సాధించితీరవలెను. మన అంతరంగములోని విషమును బయటకు లాగగల మంచి మార్గదర్శకుడు లభించినచో అప్పుడు మిగిలేది అమృతము మాత్రమే

మనము ఏ స్థితిలో లయమై వున్నామో దాని సాయుజ్యతను పూర్తిగా పొందివుండడమే దానికి సంబంధించిన వాస్తవజ్ఞానమంటే. అది మనకు ఆ స్థితికి సంబంధించిన ఎరుకను పూర్తిగా ఇస్తుంది. అందుకేదీనిని వాస్తవ జీవితమని, చైతన్యంగల ప్రాణి మాత్రమే అనుభవించగలదని అంటారు. ఈ విధముగా ప్రోత్సహింపబడి మనం ఇంకా అధిక జ్ఞానమును పొందుటకే ఆకాంక్షిస్తాము.

మన ప్రాచీన గ్రంథములలో ఈ జ్ఞానమును గురించి చాలా చెప్పబడి వుందనే విషయము నిజమే కాని, దురదృష్టవశాత్తు తరువాతి కాలపు (బూటకపు) వ్యాఖ్యాతలు తాము తప్పుగా అర్థంచేసుకొనుట వలన, దీని అసలు భావము పూర్తిగా మృగ్యమై పోవు విధముగా తయారు చేసినారు.

చనిపోవుచున్న స్థితి అనుభవము కంటే బలమైనప్పుడు అది అన్ని గ్రంధులలోను ప్రారంభమగును. అనగా అభ్యాసి తన అస్థిత్వమును (వ్యక్తిత్వమును) పూర్తిగ కోల్పోయి కేంద్ర స్థితిలో సంపూర్ణముగ లీనమైపోయినట్లు దీనియర్థము.

ప్రగాఢ ప్రశాంత స్థితిని బహుశః "జ్ఞానము" అను మాటతో వివరించవచ్చు. మనము "జ్ఞానము" అను మాట ను ఉచ్చరించునపుడు 'జ్ఞ' 'న' శబ్ద ప్రవాహము మూలాక్షరము నుండి బయలుదేరి చివరి అక్షరము దగ్గర ఆగిపోయినట్లు మనకు తెలుపును. మూలమున ఏదైతే ఉన్నదో, అంత్యమున కూడా అదియే ఉండవలయునని మనకు తెలుపును. నీవు పరమాత్మ (కేవలతత్వము) జ్ఞానముతో సంబంధము కలిగియున్నప్పుడు వేర్వేరు పరిస్థితుల కనుగుణముగ సత్యతత్వము ప్రదర్శితమగును. అందువలన జ్ఞానమనగా ఒక వస్తువు అది ఏమిటి? అందులో ఏమున్నది? ఆ ఉన్నది ఏమిటి? అని తెలిసికొన గోరుటకుద్దేశింపబడినదే జ్ఞానము కాదు. దైవస్థితిని కలిగియున్నప్పుడు (దైవమును కలిగియున్నపుడు) నిజ యదార్థమును తెలుపును (True Reality) అది నిజయదార్థము యొక్క ప్రభావము వలన సృష్టింపబడిన చలనముల యొక్క ఒకానొక నృత్యము అందులో వివిధ దశలు కలవు. వాటిని "అనంతం వైపు" పుస్తకములో వివరించితిని. క్లుప్తముగా జ్ఞాన మనగా తెలుసుకొనుట కాదు. అనుభవించుట. ఇది జ్ఞానము, చైతన్యము ఒకటియే అయినప్పుడు సంభవించు స్థితి (ఒక్కటే ఐనప్పుడు) దైవము ఆయన పరిధి లో ప్రదర్శించిన దానినే మనము మన పరిధిలో ఆయన శక్తి తో ప్రదర్శింతుము.

నిజము చెప్పవలెనన్న దాని శిఖరగ్ర స్థితిలో అది ప్రళయము. ప్రళయకాలమందు ఒక్క భగవంతుడు తప్ప మరేమి మిగులదు. భగవంతుడు ఆయన పరిధి లో ఆయన కేవలము మనము మన పరిధిలో మనము కేవలము. ఆయన కేవలము ఆయన పరిపూర్ణ సమగ్ర కేవలతత్వము జ్ఞానము ఉపరితమున కదలాడును(Swims). యదార్థము ఆధారము నందు పనిచేయును(at the base) అందువలన యదార్థమే ఏకైక జ్ఞానము. అందువలన మనము యదార్థమును పొందునపుడు దాని ఎరుక మనకు కలుగును. యదార్థము యదార్థతత్వము ఐనప్పుడు (Real becomes Reality) జ్ఞానము నొసంగును. బయట కూడా యదార్థమే అయినప్పుడు అదియే జ్ఞానము.

JUSTICE న్యాయం

నా జీవితంలో నేను ఎప్పుడూ స్వలాభం కంటే న్యాయాన్ని ఉన్నతంగా ఉంచుతాను. భగవంతుడి నుండి వచ్చిన న్యాయాన్ని పట్టించుకోకుండా ప్రజలు తమ స్వల్ప కాల వ్యవధిలో చాలా ఇబ్బందికరమైన పనులు చేస్తారు.

KALA SHAKTI కాల శక్తి

ఒక రోజు నేను మామూలుగా ఇచ్చే శిక్షణ కాక వేరే ఏదేని పద్ధతిలో శిక్షణ ఇవ్వవచ్చునేమోనని ఆలోచిస్తున్నాను. 21 బిందువులు

1. 1.4.7 - భావోద్వేగాలు, వివరాలకు సంబంధించిన బిందువులు.
2. 2.5.8 - ఇవి సామ్యావ్యస్థకు సంబంధించినవి.
3. 3.6.9 - కుండలినికి సంబంధించినవి.
4. 10 టి - ఆలోచనలు.
5. 11 డి - కోరికలను అదుపుచేసే బిందువులు.
6. 12 హెచ్ - ఆకలిని నియంత్రించే బిందువులు.
7. 13 - అలవాట్లు ప్రవృత్తులు.
8. 14 - కోపానికి సంబంధించినవి.
9. 15 - సూక్ష్మస్థాయి కోరికలు.
10. 16 - దివ్య జ్ఞానమునకు.
11. 17 - ఊర్ధ్వ/నిమ్న స్థాయి కేంద్రములు కలిసేచోటు. శరీరంలో

అణువులను శక్తిగా మార్చే బిందువు.

12. 18 - అన్నింటిని పరతత్వములోనికి మార్చేబిందువు.

13. 19 - పరిణామము చెందించే బిందువు.

14. 20 - సమైక్యత, లయావస్థ.

15. 21 - విధ్వంసక అక్షి.

నేను ఆ ఆలోచనలో గాఢంగా మునిగి ఉన్నపుడు నా మాష్టరు నాకు అందులో రెండు విధాలయిన పద్ధతులున్నాయిని అని కాలశక్తి, దయాల్ శక్తి అని చెప్పారు.



అప్పుడు మీరు మాకు కాలశక్తి ద్వారానా లేక దయాళ్ శక్తి ద్వారానా శిక్షణ ఇచ్చారు అని అడిగాను. దానికి వారు దయాళ్ శక్తి ద్వారా ఇచ్చాను అని చెప్పారు. నేను దానికి ఎందుకు అలా అని అడిగాను? మాలో ఎవరికీ కాలశక్తి ద్వారా శిక్షణ ఎందుకు ఇవ్వలేదు అని అడిగాను. దానికి వారు అటువంటి శిక్షణ పొందటానికి ఎవరూ సమర్థులు కారు అని చెప్పారు.

తరువాత కొంత సమయానికి ఒక వ్యక్తి వచ్చి తనలో గల వికారాలకు సంబంధించిన సమస్యను గురించి చెప్పారు అపుడు నేను వ్యవస్థలోని ఏ బిందువుపైన పని చేస్తే అవి సహజస్థితికి వస్తాయో అని ఆలోచిస్తే - ఒక కేంద్రము స్ఫురణకు వచ్చింది. అప్పుడు దాని మీద సంకల్పాన్ని ఉపయోగించాను. తరువాత అతను నా దగ్గరకు మరల వచ్చినపుడు

వికారాలు సహజత్వానికి వచ్చాయని చెప్పాడు. అపుడు నా మాష్టరు అదే 'కాలశక్తి' యొక్క ప్రభావమని చెప్పారు.

అదే రోజు రాత్రి నేను సుమారుగా 9 బిందువులను కనుగొనడం జరిగింది (చిత్రం - 4) పటములోని వెన్నెముక మీద గల 1,4,7 బిందువులు వికారాలకు, 2,5,8 కుండలిని జాగృతం చేయడానికి అలాగే 3,6,9 బిందువులు చాలా శక్తివంతమైనవి మరియు ప్రత్యేకించి కుండలినికి చెందినవి. అందువలన ఎట్టి పరిస్థితులలోనూ 3,6,9 బిందువులను స్పృశించరాదు. కుండలిని జాగృతం చేయడానికి ఒక సులభమైన పద్ధతి ఉంది. నేను 14 బిందువులు కునుగొన్నప్పుడు, ఇంకేవి బిందువులు లేవని అనిపించినది. వెను వెంఠనే లాలాజీగారు ఇంకా 21 బిందువులు ఉన్నాయిని చెప్పారు. మరల నేను వాటి గురించి మరల ఆలోచించి 14 సం॥లలో మొత్తం అన్ని బిందువులను కునుగొన్నాను. అన్ని కేంద్రములు దివ్యశక్తితో పూర్తిగా నిండి ఉన్నాయి. ఎవరేని ప్రశిక్షకుడు, ఎవరేని అభ్యాసీ యొక్క పైనుదహరించిన బిందువులను ఉపయోగిద్దామని వాటిపై దృష్టిని కేంద్రీకరిస్తే ఒక్కదాటున శక్తి పెల్లుబికి బయటకు వస్తుంది. అది అభ్యాసికే చాలా ప్రమాదకరమైనది. దీనికి తగిన పద్ధతి ఏమిటంటే ఏదేని ఒక ప్రత్యేకమైన నిర్దిష్టమైన ప్రయోజనానికి సంబంధించిన బందువుపై దృష్టిని కేంద్రీకృతం చేసి అభ్యాసికి అవసరమైనంత మేరకే శక్తిని బయటకు తీయాలి. మరోలా, అభ్యాసీని ఈ పద్ధతిలో ఆ బిందువుపై సంకల్పపు వత్తిడిని తగినంత పెంచి, అభ్యాసీకి అవసరమైనంత మేరకు శక్తిని బయటకు తీయాలి. అవసరమైన దానికంటే అది ఎక్కువ శక్తిని బహిర్గిత పరచకూడదు. ఛాతీ, తల భాగములోని బిందువులవలె వీటిని జాగృతము చేయరాదు. దీనికి విరుద్ధంగా 1,4,7 బిందువులు వద్ద మనం శక్తిని బయటకు తీసుకు రాకూడదు. అలాకాకుండా వాటిని కొద్దిగా అదిమి వదలిపెట్టాలి. మరింతగా వాటిని అదిమితే అతను నిర్వీర్యుడవుతాడు. ఈ బిందువుల సరియైన స్థానము పటము 18లో ఇవ్వబడింది.

10 (టి) బిందువు ఆలోచనలను క్రమబద్ధకరించుట కొరకు. అలా అని ఈ బిందువు నుండి ఆలోచనలు వస్తాయని కాదు. కాని ఈ బిందువు ఆలోచనలను తగ్గించటానికి

ఉపయోగిస్తుంది. దీనికి గల ప్రక్రియ ఏమిటంటే సంకల్పాన్ని కొద్దిగా ఈ బిందువు పై అదిమి, ఏదేని ఒక మూలనుండి అవసరమయినంత మేరకు శక్తిని బయటకు తీసి వ్యవస్థ పై పనిచేయుటకు ఉపయోగించాలి. దీనిని ప్రశిక్షకుడు పర్యవేక్షిస్తుండాలి. ఆ శక్తిని వ్యవస్థ పైన తన పని పూర్తి చెయ్యాలి. అలా నిర్దిష్టమైన ప్రయోజనం చేకూరిన తరువాత ఆ వత్తిడిని తీసివేయాలి. అది అపుడు వ్యవస్థలో అంతకు మునుపు ఉన్న స్థితికి వస్తుంది. ప్రతి కేంద్రము పై ఒక విధమైన వల లాంటిది ఉంటుంది. అది లోపలిశక్తి బయటకు పొంగి పొరలకుండా అదుపులో ఉంచుతుంది. ఈ పని అంతా పూర్తిచేయుటకు కేవలం కొద్ది సెకన్లు మాత్రమే పడుతుంది.

లౌకిక పరమైన కోర్కెలను నియంత్రించే 11(డి) బిందువు కూడా అదే క్రమబద్ధికరణ విధానము 10(టి) వలె ఉంటుంది.

మిగతా బిందువులన్నింటికీ కూడా పద్ధతి ఇదే. 20 వ బిందువు అన్నింటికన్నా బలీయమైన బిందువు. అది వ్యవస్థ మొత్తాన్ని సమైక్య పరచడానికి ఉపయోగపడుతుంది. ఈ బిందువును చాలా ఉన్నత స్థితికి వచ్చిన తరువాత మాత్రమే స్పృశించాలి. అదికూడా కేవలం 2 లేక 3 సెకన్లు మాత్రమే.

ఇది నేను కేవలం ప్రిసెప్టర్లకు తెలిపేందుకు మాత్రమే వ్రాసినాను. విధ్వంసక అక్షి. ప్రకృతే స్వయంగా ఈ ప్రపంచంలోని ఏదేని భాగము వినాశనానికి గురి కావలసి వస్తే అది తెరుస్తుంది. ఈ విధ్వంసక అక్షి గురించి నేను రాజయోగ ప్రభావములో శ్రీకృష్ణ పరమాత్మ కురుక్షేత్ర సంగ్రామములో 18 రోజులు తెరచి ఉంచినట్లు మీకు ఇంతకు మునుపే తెలియచేసాను.

KALIYUGA కలియుగం

కలియుగంలో ముక్తికి నిశ్చయమైన మార్గంగా కొందరు ఋషులు సూచించిన భగవంతుని నామాన్ని పదే పదే పఠించడం గురించి, భగవంతుని నామాన్ని పఠించడం ద్వారా ఉత్పన్నమయ్యే ప్రకంపనలలో మనం కలిసిపోతే తప్ప మనం ఆశించిన ఫలితం పొందలేమని నేను నమ్ముతున్నాను. 24 గంటలపాటు నిరంతరం భగవంతుని నామాన్ని పారాయణం చేస్తే

ఆయన దర్శనం లభిస్తుందని కొన్ని గ్రంధాలు చెబుతున్నాయి. దర్శనం యొక్క సిద్ధాంతం కూడా, ప్రముఖంగా విశ్వసించబడినట్లుగా, నా స్వంత అనుభవం మరియు సాక్షాత్కారంలో అనుభవాల ఆధారంగా నాకు అస్సలు ఒప్పించలేదు.

KAMA కామ

పంచ వికారాలనబడే కామ, క్రోధ, లోభ, మోహ, అహంకారాలు మానవుని ఆధ్యాత్మికమార్గంలో ఘోరమైన ప్రతిబంధకాలని ప్రాచీన మతగ్రంధాలు పేర్కొనుటకు వాటిని తప్పుగా అర్థము చేసుకోవడమే కారణము. వీటిలో మొదటి రెండు, అంటే కామ క్రోధాలు మనకు దైవానుగ్రహములు కాగా, తరువాతి రెండు, లోభ మోహాలు మన స్వంత సృష్టి, దైవానుగ్రహములైన వాటిని మనము వదలివేయలేము. కాని వాటిని దివ్యజీవనానికి తగు విధంగా సరియైన పద్ధతులలో క్రమపరచి సరిదిద్దగలము. కామ కేంద్రానికి బుద్ధి కేంద్రంతో సన్నిహిత సంబంధం ఉన్నది. కాబట్టి ఏదోవిధంగా కామాన్ని రూపుమాపడం జరిగితే, బుద్ధి పూర్తిగా అదృశ్యమౌతుందని నేను చెప్పక తప్పదు. క్రోధాన్ని రూపుమాపితే, వ్యక్తి ఇహపరాలలో ప్రగతి సాధించలేడు. నిజానికి కార్యకలాపాలను ఉద్రేకపరచేది క్రోధమే కాబట్టి అది శరీరధారియైన ఆత్మకు జీవికి అత్యవసరము. అహంకారం విషయము కూడ ఇంతే. తననుగురించి పేర్కొనేటప్పుడు వ్యక్తి "నేను" అంటున్నప్పుడు సాధారణంగా శరీరాన్నే చూపుతున్నా, అదే సమయంలో అది అతనిలోనున్న జీవశక్తినే (దానిని ఆత్మ అనిగాని, మరే పేరుతో పిలిచినా సరే) సూచిస్తుంది. ఏదోవిధంగా వ్యక్తి శరీరభావననుండి, చివరకు ఆత్మభావననుండి బయటపడితే, తాను తీవ్రంగా పొందవలెనని కోరుకుంటున్న దానికి అత్యంత చేరువౌతాడు. పైగా పేర్కొన్న వికారాలు స్వతహాగా చెడుగులు కావు. అపాయకరములు కావు. మనమే వాటిని తప్పుగా ప్రయోగించి, దివ్యత్వము వైపు మన పయనంలో అడ్డంకులుగా తయారుచేసుకున్నాము. శుద్ధ స్థితిలో అవి ప్రాపంచికంగాగాని, ఆధ్యాత్మికంగాగాని, మన జీవితయాత్రలో అపరిమితంగా సహాయాన్ని అందిస్తాయి. కాబట్టి వాటిని బంధించడం కాని అణచివేయడంకాని మన పని కాదు, అవి సరిగా పనిచేసే విధంగా వాటిని శుద్ధపరచి సరిదిద్దడమే మన కర్తవ్యము.

KAMA, KRODHA,LOBHA,MOHA

మనిషి కి ఉద్రేకము కంటే ముఖ్యమైనది మరొకటి ఉండదు. అన్ని మత గ్రంధములలోను యీ ఉద్రేకములను అనేక విధములుగ తెలుపబడినది. దాని అసలు రూపము మరొకటి. శక్తి యొక్క మొదటి కుదుపు ఉద్రేకము. సృష్టికి అవసరమగు సర్వశక్తులతోను అది గర్భితమైయున్నది. అది అత్యున్నతమైన సూక్ష్మబుద్ధి నుండి వచ్చినది. (అవగాహన, వివేకము, మేధ) ఎందువలననగా అది దైవ సంకల్పమునకు చైతన్యము నిచ్చు అంశము. అది మన వంతుకు కూడా వచ్చినది. కాని దాని చక్కదనమును మనము కోల్పోతిమి. ఎందువలననగా దానిని "నేను" వివిధ కోణములలో నుండి చూచితిని. సూక్ష్మబుద్ధి యొక్క చరమ స్థితికి, ఉద్రేకమునకు యీ రెండింటికి కేంద్రము ఒకటే. దానిని ఎవరు ఏ విధముగును నాశనము చేయలేడు(తుడిచిపెట్టలేరు) ఎందువలననగా అది కార్యోన్ముఖతను ప్రేరేపించును. అది మనిషికి అవసరము. మనిషి బలముతో ఆధ్యాత్మికత వైపు త్రోయబడక పోయినట్లయిన అతను ఆధ్యాత్మిక జీవితములో ప్రవేశింపలేడు.

కోపము- ఉద్రేకము(కామ-క్రోధములు) దైవ నిర్మితములు, లోభమోహములు మానన నిర్మితములు(లోభము- దురాశ, తనది కాని దాని యందు ప్రగాఢ వాంఛ, మోహము- అనవసర వ్యామోహము) దైవసృష్టి ని ఎవరూ నాశనము చేయలేరు. కాని మనము వాటి ఉధృతమును తగ్గించగలము. నీ సృష్టి ని మాత్రము నీవు నాశనము గావింపుము. కేంద్రము యొక్క పరిసరముల నుండి శక్తి దిగివచ్చినపుడు అది సృష్టి కార్యమునకు తోడ్పడినది. సర్వత్ర అపసవ్య చలనముల కారణముగ పదార్థమేర్పడినది. ఆ చలనములు సెకనుకు మూడు లక్షలకు తక్కువ కాకుండా ఉండినది. ఆ చలనములు అంత ఉధృతము బలమైనవి కావోయినట్లయిన పదార్థము ఏర్పడి యుండెడిదికాదు. ఆ చలనములు కొంత పదార్థమును ఏర్పరచినవి. ఆ విధముగ ఏర్పడిన పదార్థమే సర్వ సృష్టికి ఆధారమైనది. అచ్చట చలనమున్నది. ఆ చలనము లోపల కూడా చలనమున్నది. యీ చలనములోని చలనములు పరస్పర విరుద్ధములైన ఫలితములను సంభవింపజేసినవి. అది చాలా ఉధృతమైన చలనము

. ఆ ఉధృత చలనము కొంత శక్తిని సృష్టించినది. ఆ శక్తి చివరకు క్రోధావేశముగ మారినది. ఇవన్నియు మనవంతుకు కూడా వచ్చినవి. విశ్వము యొక్క సంగ్రహ సారాంశమే మానవుడు. చలనములలోని చలనముల వలన పదార్థమేర్పడగా, ఆచలనముల ఉధృత చలనముల వలన జనించిన శక్తి, పదార్థ సంబంధమైన శక్తి ఏర్పడినది. సంకల్పము ఆ పదార్థ సంబంధమైన శక్తి యొక్క లోతులను తాకినప్పుడు ఒక విధమైన చికాకును కలిగించును. ఆ శక్తి తో వినోదించుటకు ప్రయత్నించునపుడు అతను చికాకును అనుభవించును. నిలకడలేని చలనము(unbalanced movement) స్థూలము, మాంద్యము, నిరుత్సాహము అయిన భార స్థితి కి కారణమైనది. ఆ సమత్వసమతుల స్థితికి భంగము కలుగపోయినట్లయిన సృష్టి ఉండెడిది కాదు. ప్రతి ప్రగతికి, అటు పోటులు (ఎగుడు- దిగుడులు) తప్పనిసరి.

ప్రశ్న: ఆధ్యాత్మికతకు విషం ఏది ?

జవాబు:-క్రోధం.

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: దాని మరింత వివరిస్తూ "క్రోధం వలన ఏ ప్రభావము, వస్తున్నది వ్యవస్థ భారత్వము, పొందుతుంది. మరియు ఒత్తిడి సృజింప బడుతుంది. ఫలితంగా ఆధ్యాత్మికపు నిర్మల (ఫ్రీ) మరియు అత్యంత సూక్ష్మ ప్రవాహం, వ్యవస్థలోనికి చొచ్చుకొని పయనించుటకు, విస్తరించేందుకు అవకాశం ఉండదు. మరియు భావం దాని భారము నుండి, విడివడదు. ఇప్పుడు, ప్రశ్న వ్యక్తి ఈ క్రోధం నుండి, విముక్తి పొందటం ఎలా అనేది ?? దానికి నివారణ ఇక్కడ ఉంది. వ్యక్తి తనను తాను గురుదేవులకు వినమ్రుడిగానూ, సేవకుడిగానూ భావించాలి. ఇది నమ్మకము మరియు వ్యక్తి ఆ వినమ్రత మరియు సేవకత్వపు వర్ణము, తన పూర్తి వ్యవస్థలోని ప్రతి గ్రంధిలోనూ చొచ్చుకుని పోయేట్లు అభ్యసించాలి, అనుభూతి చెందాలి. ప్రతి చోట ఈ క్రోధము పై అదుపు ప్రశంసింపబడింది. దుర్వాస మహర్షి, ప్రభు శ్రీ కృష్ణుని అతిధిగా ఉండి, పూర్తి ఆనందంగా వెనుకకు వెళ్ళినట్లు, చెప్ప బడిన సందర్భం విలువైనట్టిది కాదా ?? ప్రతి చోట శాంత హృదయం ప్రశంసలను పొందింది. మరియు ఆధ్యాత్మిక రంగములో అలాంటి హృదయం అవసరము. ఈ హృదయం ఎంత సుకుమారమూ

మరియు కోమలమూ మరియూ తేలికైనది అనగా చిన్న గాలి తెమ్మెర లోని ప్రవాహ మార్పు కూడా దానిని కదల్చుతుంది ."

KANTA CHAKRA కంఠ చక్రము

శక్తిని వేరే విధాలలో కూడ ఉపయోగించవచ్చు. ఉదాహరణకు గాన కళకు సంబంధించిన బిందువులను మేల్కొలపడానికి దానిని ఉపయోగించగలం. సరిగ్గా ఎడమ చనుమొనకు కొంచెం పైన దీపక్ రాగానికి సంబంధించిన కేంద్రం ఉంది. మేఘ రాగానికి చెందిన కేంద్రం కుడి చనుమొనకు కొంచెం పైన ఉంది. ఈ రాగాలలో పాటల్ని పాడడానికి అవసరమైన స్వరస్థాయికి యీ బిందువులు లేక ఉపచక్రాలతో సంబంధం ఉంది. దానికి కొంచెంపైగా యింకొక బిందువు ఉంది. అదే కంఠ చక్రంగ (దుర్గ స్థానము) తెలియబడుతోంది. మనిషి నవ్వే స్వభావాన్ని, ఏడ్చే స్వభావాన్ని పెంపొందించే శక్తి అక్కడ అపారంగ వుంది. గాయకుడు ఒకానొక నిర్దిష్టమైన ప్రభావాన్ని కలిగించాలనుకున్నప్పుడు, ఆ ఉద్దేశానికి నిర్దేశించబడిన ఆ బిందువు యొక్క శక్తితో తన స్వరాన్ని కలుపుతాడు. ఇందాక చెప్పిన బిందువు దుర్గ శక్తితో నిండివుంది. దానిపై ఆధిపత్యాన్ని కలవాడు సామాన్యంగ దానికి ఆపాదించేటటువంటి చర్యలనే ప్రదర్శిస్తాడు. ఈ బిందువు కూడ మాయా స్థానంగ తెలియబడుతోంది.మానవుడి ఆలోచనా ప్రవృత్తి దీన్ని సమీపించినప్పుడుఅతడికి కలలు రావడం మొదలు పెడతాయి. ధ్యానంలో కొన్ని సమయాలలో అభ్యాసి దీనిని స్పృశించడం తటస్థించినట్లయితే అతనికి కలలు రావడం ప్రారంభిస్తాయి. ప్రాణాహుతి పద్ధతి ద్వారా మాత్రమే దాని కార్యాన్ని క్రమబద్ధం చేయడం సాధ్యమవుతుంది.

KARMA కర్మ

ఒక సాధారణ నియమం ప్రకారం, శరీరం లేదా మనస్సు యొక్క ప్రతి చర్య ఏదైనా మంచి లేదా చెడు ప్రభావాన్ని కలిగి ఉండాలి. అంటే పంచేంద్రియాలపై ఖచ్చితంగా కొంత ప్రభావం ఉంటుంది. ఇప్పుడు మానసిక ఆనందం ఎంత తేలికగా ఉంటుందో, దాని ప్రభావం అంత తక్కువగా ఉంటుంది మరియు తత్ఫలితంగా బంధం తక్కువగా ఉంటుంది.

KARMA-PRARABDA కర్మ-ప్రారబ్ధ

శరీరం లేదా మనస్సు యొక్క ప్రతి చర్య కొంత ప్రభావాన్ని కలిగిస్తుంది కాబట్టి అవి భోగానికి సిద్ధంగా ఉన్నాయి. గతంలోని అన్ని ముద్రల నుండి మనల్ని మనం శుభ్రంగాచేసుకున్నప్పుడు మనం విముక్తిని పొందవచ్చు. ఇది ఖచ్చితంగా ఒక దుర్భరమైన పని.

KASBI కస్బి

ఒకానొక బిందువు లేక మండలంలో అభ్యాసి సాధించిన స్థితి గురుకృపచే ఉన్నత మండలాలలో కూడ ఒక్కొక్కప్పుడు ప్రతిబింబిస్తుంది. దాని ఫలితంగా అవి కొంతవరకు జాగృతమవుతాయి. అట్టి సందర్భములలో మన అవగాహనకు అభ్యాసి ఆ స్థితి వరకు ప్రవేశాన్ని పొందినాడని అనుకోవచ్చు. ఆ విధంగ మన ప్రవేశం రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి (నా గురువర్యులు ప్రయోగించిన ఉర్దూ పదాలలో) "అక్సి" అనగా "ప్రతిబింబించినది" కాగా రెండవది "కస్బి" అనగా "సిద్ధించుకున్నది".

KINDLE కాంతివంతం

ప్రాణాన్ని ఆహుతి యివ్వడం ద్వారా మన సంస్థ కనీసం ఒక్క వ్యక్తిలోనైనా ఆధ్యాత్మిక జ్వాలను రగిలించగలిగితే, అది వేయి యజ్ఞాలకన్న మేలైన పని. దీనిని గురించి లోతుగా ఆలోచించినట్లయితే, నీవు అనేక హృదయాలలో ఆ జ్వాలను రగిలించి ఉన్నావని తెలుసుకుంటావు. ఇంకా అనేకులలో యీ జ్వాలను రగిలించగలవని కూడ తెలుసుకుంటావు. నీవు కూడ ఆవిధంగా ప్రభావితుడైనవాడవే. ఏదో సందర్భంగా నేను వ్రాసిన ఒక చిన్న వాక్యం నిన్నెంతో ప్రభావితం చేసి, నీలో ఆరిపోయిన జ్వాలను మళ్లీ రగిలించింది. ఇది ఎంతో తేజోవంతమై ప్రజ్వరిల్లి జ్వాలలు బయటకు వెళ్లడం ప్రారంభించాయి. నీవు సరిగ్గానే ప్రారంభించావు. రంగాన్ని సిద్ధం చేయవలసి ఉంది. అది సిద్ధం చేయబడుతోంది కూడ. అటువంటి నీ హృదయానికి

ఎదురుగ జ్వాల ఆరిపోయిన హృదయాలు వచ్చినట్లయితే, వాటిలో ఎటువంటి వేడి లేకపోయినప్పటికి, అవి తప్పక రగులుకుంటాయి. నీ కార్యరంగాన్ని విస్తరింపచేయాల్సి వుంది.

KNOTS గ్రంథులు

అన్ని మండలాల్లోను, కొన్ని గ్రంథులు వున్నాయి. సృష్టి కొరకు మూలము నుండి క్రిందికి ప్రకృతిశక్తి ధార ప్రవహించినప్పుడు కలిగిన కుదుపులు గ్రంథులను ఏర్పరచాయి. అవి శక్తి కేంద్రాలయినాయి. ఈ ప్రవాహ ధారలగుండా మనం ఈదుకుంటూ పోవునప్పుడు ధ్యానశక్తి వలన ఈ గ్రంథులు వికసించి మన పురోగమనాన్ని మరింత సులభం సుగమం చేస్తాయి. ఇంకా పైకి వెళ్లినట్లయితే గ్రంథుల ప్రభావం తగ్గి, ఎంతో స్వచ్ఛంగా వున్న మండలాన్ని మనం ప్రవేశిస్తాం. ఈ విధంగా మనం దశల వారిగ పయనిస్తూ, మాయ దాదాపు పూర్తిగా నశించినట్టి స్థితిని చేరుకుంటాము. మహామహా ఋషులు కూడా సాధారణంగా యింతవరకే వెళ్లగలిగారు. కాని ఇంకా ఎంతో మిగిలి వుంది. ఆధ్యాతిక దృష్టితో పరిశీలిస్తే, మనం దాటినది కేవలం అయిదవ వృత్తమేనని ('సత్యోదయము' యందలి 23 వృత్తములుగల పటము), దాటవలసినవి పదకొండు వృత్తాలున్నాయని మాత్రం చెప్పగలను. మనం యీ పదహారింటిని దాటినప్పుడు, నేను 'రాజయోగ ప్రభావం'లో చెప్పిన కేంద్ర మండలంలో ప్రవేశిస్తాము.



ప్రతి బిందువు వద్ద సాయుజ్యత పొందుట, లయమగుట పరిపాటి అవుతుంది. ఆ క్షేత్రపు విషయ పరిజ్ఞానమునకు చివరి దశే సాయుజ్యత. దీనిలో మనము అవసరమయినంతమేర పరిభ్రమించి, పూర్తిగా అనుభూతి చెందిన పిమ్మట, తరువాతి గ్రంథి మన దృష్టిలోనికి వస్తుంది.

విడచి మరియొక గ్రంథిలోనికి ప్రవేశించునపుడు అభ్యాసి మనస్సుయందు కొద్దిగా భారమును అనుభవించు కారణంగా తమ సాధనను తరచుగా విరమిస్తుంటారను విషయము మనము జ్ఞప్తియందుంచుకొనవలెను. కాని ప్రతి అనారోగ్యానంతరము మంచి ఆరోగ్యం లభిస్తుందనే విషయమును మనం గమనిస్తే ఈ గ్రంథులను అధిగమించే మన ప్రయత్నమునకు మంచి ప్రోత్సాహము లభిస్తుంది.

1వ గ్రంథి:

ఇప్పుడు, ఈ మొదటి ఉపబిందువు (Sub-point) తరువాత వికసించు జ్ఞానస్థితిని విశదం చేస్తాను. మనము తరువాతి బిందువును చేరుటకు ఈ బిందువును దాటినపుడు అంతయూ మార్పు చెందినట్లుగా కనిపిస్తుంది. దానిలో మనము లయమైనపుడు మనలో ఒక దైవికమైన స్థితి (Godly state) ప్రబలమగుట ప్రారంభించును. సారూప్యత ఏర్పడేకొలది సమస్త జడ అజడ పదార్థములన్నింటిలోను దైవాంశ (Divine touch) ప్రతిబింబించినట్లు ఒక విచిత్ర పరిస్థితిని మనము అనుభూతి చెందుట ఆరంభిస్తాము.

ఈ బిందువు యందలి వర్ణింపనలవికానంత ఉద్రేకభావ విస్ఫోటనల కారణముగా, సమర్థవంతమైన గురువు సహాయములేని వారికి, తరచుగా ఒక రకమైన ఉన్మాదస్థితి - 'అవధూత గతి కలిగి అందుమూలముగా అదేస్థితియందు శాశ్వతముగా చిక్కుకొని, ప్రగతి పూర్తిగా శాశ్వతముగా నిలిచిపోతుంది. వాస్తవమునకు జ్ఞానమనే గ్రంథములో మొదటి అధ్యాయమువంటిది ఈ స్థితి; తాము జ్ఞానులమని, ఎరుక గలవారమని డాంబికముగా చెప్పుకొనే వారిలో ఎవరికైనా ఈ అనుభూతి వచ్చిందా? అని ప్రశ్నించి చూద్దాము! మన భావనాశక్తిని ఉపయోగించి ఈ స్థితిని పొందుటకు ప్రయత్నించిన అది కేవలము కృత్రిమముగా మాత్రమే ఉంటుంది, కానీ వాస్తవమైన సహజస్థితి కానేరదు.

ఇప్పుడు మనము తరువాతి ఉపగ్రంథిని చేరినాము. ఈ గ్రంథి యందలి స్థితికి సంబంధించిన ఎఱుక, జ్ఞానము యొక్క రెండవ దశ. మన ప్రేమ, భక్తితో ఈ గ్రంథియందు ప్రవేశిస్తే, పూర్వపు స్థితి కంటే ఇది తేలికగాను, సూక్ష్మతరముగానూవున్నదని గ్రహించగలము.

ఈ గ్రంథియందు మనము గమనించునది ఏమిటి? అది, అంతటా అన్నిటా దైవికమైన స్థితి (Godly State) నిండి వున్నదనే విషయమును మనకు తెలియజేసే స్థితి, దీనిలోనికి మనము మరింతగా చొచ్చుకొని పోయినామనినట్లుగా మనలో కొంత సరళత, సహజత్వములు ప్రతిబింబిస్తాయి. ప్రతి బిందువు వద్ద సాయుజ్యత పొందుట, లయమగుట పరిపాటి అవుతుంది. ఆ క్షేత్రపు విషయ పరిజ్ఞానమునకు చివరి దశే సాయుజ్యత. దీనిలో మనము అవసరమయినంతమేర పరిభ్రమించి, పూర్తిగా అనుభూతి చెందిన పిమ్మట, తరువాతి గ్రంథి మన దృష్టిలోనికి వస్తుంది.

గ్రంధి: వైరాగ, వేవక, పసుపు, క్రిమ్సన్. చిట్టీ లేదా గుండె. అనిమా.

Second Knot రెండవ గ్రంథి

మన భక్తియొక్క తీవ్రత ఇందులోని మనము తప్పనిసరిగా ప్రవేశించునట్లు చేస్తుంది. ఒక గ్రంథిని విడచి మరియొక గ్రంథిలోనికి ప్రవేశించునపుడు అభ్యాసి మనస్సుయందు కొద్దిగా భారమును అనుభవించు కారణంగా తమ సాధనను తరచుగా విరమిస్తుంటారను విషయము మనము జ్ఞప్తియందుంచుకొనవలెను. కాని ప్రతి అనారోగ్యానంతరము మంచి ఆరోగ్యం లభిస్తుందనే విషయమును మనం గమనిస్తే ఈ గ్రంథులను అధిగమించే మన ప్రయత్నమునకు మంచి ప్రోత్సాహము లభిస్తుంది. ఇప్పుడు ఆధ్యాత్మిక అనుభవాల స్థితి మరింత మార్పు చెందుతుంది. ముందున్న సాంద్రత ప్రభావము చెప్పుకోదగినంతగా తొలగిపోయినట్లు మనము అనుభూతి చెందుతాము. సత్త్వస్థితి స్పష్టముగా మనలో గోచరమగుట మొదలగును. పరిపూర్ణమైన పవిత్రత ఇంకా ఇక్కడకు చాలా దూరములో వున్నా, అధికమగునంతగా నిరాడంబరత ఏర్పడుతుంది. తేలికతనము చివరలో ఈ స్థితి అనుభవమునకు వస్తుంది. ఇక్కడ మన ఆత్మస్వరూపము (Glimpses of the soul) గోచరమగుట ప్రారంభమగును. మరియు ఇక్కడ మనకు అనుభవములు తదనుగుణముగానే వుంటాయి. ఈ కారణమువలననే దీనిని ఆత్మస్థానము అంటారు. నిర్మలత, సరళతలు ఈ స్థితిలోని ప్రధాన లక్షణము. కొంతవరకు సమత్వ స్థితి భావన అనుభవములోనికి వస్తుంది. ఇందులో కూడా

అసంఖ్యాకమైనఉపబిందువులు వున్నాయి. వాటి వివరణమువలన సాధనకు ప్రయోజనము లేదు, పైగా వాటి మధ్య తేడా వర్ణించుట సాధ్యము కాదు. క్లుప్తముగా చెప్పాలంటే, ఇక్కడ మనకు ఆత్మసంబంధమైన ఆనందస్థితి ముసుగులు తొలగింపబడి మనకు అందింపబడినది. ఈ క్షేత్రపు ప్రత్యేక లక్షణములతో మనకు సంబంధము ఏర్పడుతుంది. మరియు మనము ధ్యానము కొనసాగించుట ద్వారా అందులో లయము పొందవచ్చును. మొదటి ఆవరణము తొలగింపబడి, మనము ఆత్మసౌరభము (Fragrance of the soul) ఆఘ్రాణించుట మొదలైనది. లోన, బయట అంతటా అటువంటి దృశ్యములే కనిపిస్తాయి. ఈ స్థితిని పూర్తిగా సాక్షాత్కరింప చేసుకొంటేకాని మనకు జ్ఞానము లభించిందని చెప్పలేము. మానసిక ఏకాగ్రతా బలముతో దీనిని వృద్ధి చేసుకొనుటకు ప్రయత్నిస్తే, అది మోసము మాత్రమే అవుతుంది. అసాధారణ మానసిక దృశ్యాలు గోచరమౌతాయి. సందేహము లేదు. కాని ఇవి మన భావనా శక్తి ప్రయోగఫలితముగా ఏర్పడినవే కాబట్టి అవి మనలను విడిపించుకొనేందుకు వీలులేనంతగా గట్టిగా బంధించి, మనలను వలలో ఇరికించు బంధములుగా మాత్రమే పనిచేస్తాయి. ప్రారంభమునుండి చివరవరకు సరియైన విధానమును సాధనా పద్ధతిని అనుసరించు వాడే వాస్తవమునకు నిజమైన సాధకుడు.

రెండవ గ్రంథి ఆత్మ క్షేత్రమును పూర్తిగా ఆవరించివున్నది. దీనిలో అనేక ఉపబిందువులు పొరల రూపములో ఒకదానిపై ఒకటి స్థిరముగా ఏర్పడి వున్నాయి. ఈ క్షేత్రమునుండి విడివడాలంటే మనము ఈ పొరల (ఆవరణల) నుండి బయటపడవలెను. మనమిప్పుడు ఏదోవిధముగా ఈ పొరలనుండి బయటపడి, దైవకృప వలన తరువాత స్థితికి చేరుకొంటాము. దివ్యజ్ఞానపు తరువాతి స్థితిని మనము చేరినామంటే, అంతకు మునుపు మనము దాటి వచ్చిన స్థితులకు సంబంధించినంతవరకు జ్ఞానులయినామని అర్థము.

గ్రంథి: శుభ్రత, సరళత, సాధనలో క్రమబద్ధత, బూడిద తెలుపు, ప్రాణాయామం. ఆత్మ.

Third Knot మూడవ

మనకిప్పుడు కనిపిస్తున్న అన్ని వస్తువుల మూలతత్వముల సమ్మేళనమే సృష్టి నిర్మాణము. ఇక ఇప్పుడు తరువాతి స్థితి వస్తుంది. నిజమైన భక్తుడు తన నిజమైన ప్రేమతో అందలి వేడిమిని సమన్వయము చేసుకుంటాడు. ఇక్కడ మీకు నేను మరియొక విషయమును తెలియజేస్తాను. అది ఏమంటే సృష్టి మొదట్లో ఈ ప్రవాహములన్నీ దేనినుండి ఉద్భవించినవో ఆ మూలము, అప్పటికింకా పదార్థముతో మిశ్రమము చెందలేదు కనుక చల్లగా వున్నది. ప్రవాహములు బయటకు వచ్చినపుడు కుదుపులను కలిగించి, అవి అనేక రెట్లు పెరుగుతూ పోయినవి. ఏ బిందువునుండి సృష్టి క్రమము మొదలయినదో అక్కడే ఈ కుదుపులు ఎక్కువగా సంభవించినవి. దీనిని మరింత స్పష్టముగా అర్థము చేసుకొనుటకు, దీనిని మూడు భాగములు చేసి పరిశీలిద్దాము. తన చర్యలవలననే తనలో ఉష్ణము ఉత్పన్నమగునంతవరకు ఈ శీతల స్థితి కొనసాగింది.

అందులోనుండి వేడిమి ఉత్పన్నమయినప్పటినుండి ఇది వేరే రూపములో ధరించుట ప్రారంభించింది. ఇది కేంద్ర భాగము. ఈ కేంద్ర భాగమే మనలో గ్రంథి రూపములో నిలిచిపోయినది. అందులో కొన్ని ఆవృత్తములవుతున్న వలయములను మనము చూస్తాము. మీకు వాస్తవ విషయమును ఉన్నదున్నట్లుగా తెలియజేస్తున్నాను. ఆ అసలు మూలతత్వమే ఇప్పుడొక గ్రంథి రూపము దాల్చివున్నది. అసంఖ్యాకమైన క్రియప్రతిక్రియల మూలమున ఇది సాంద్రత చెంది (గుమిగూడి), పదార్థముగా మారిపోయినది. మనమిప్పుడు భావన ద్వారా అందులో లీనమై, ఇంకనూ ముందుకు పోవడానికి తగు ప్రయత్నములో దాని చుట్టూ పరిభ్రమిస్తున్నాము. మన తీవ్ర ఆకాంక్ష ద్వారా గ్రంథిలోని నిజస్థితితో ప్రత్యక్ష సంబంధము కలిగించుకొనినపుడు అది అగ్నితత్వమునకు సంబంధించి వున్నదని గుర్తిస్తాము. ఇందులో లయము చెందుటవలన అభ్యాసి అగ్నితత్వము మీద ఆధిపత్యమును సంపాదిస్తాడు. ఉపకేంద్రమును దాటగానే, దాని మౌలిక ప్రజ్ఞను మనము చేరుకొంటాము. ఇంకనూ ముందుకు

పోయి ఈ గ్రంథి స్థితిని పూర్తిగా అవగాహన చేసుకొనుటకు, ఇది సోపానంగా పనికి వస్తుంది. దీనిలో లయం చెందుటవలన ఈ క్షేత్రపు స్థితుల జ్ఞానము మనలో ఏర్పడినది. ఇది ఇప్పుడు మనది. దానిపై మనము ఆధిపత్యము సంపాదించినాము. ఈ స్థాయివరకు జ్ఞానులు మైనాము. జ్ఞానమంటే అదీ నిజమైన అర్థము. జ్ఞానియొక్క నిజస్థితి ఇది.

గ్రంథి: భక్తి, ప్రేమ, నిస్సహాయత, శరణాగతి, ప్రకాశించే జ్వాలల వంటి ప్రకాశం, అగ్ని, మహిమ

Fourth Knot నాల్గవగ్రంథి

మనము ప్రయాణము కొనసాగించి, తరువాతి ఉన్నతతర గ్రంథిలోనికి ప్రవేశిస్తాము. ఇక్కడ అగ్ని స్థితి అదృశ్యమైనది. అంటే మనము ఇంతకు మునుపు స్థితికి పూర్తిగా భిన్నమైన స్థితి, జలస్థితికి, చేరినామని అర్థము. ఇక్కడి లయస్థితిలో స్థిరపడితే, అప్పుడు ఎంత పరిభ్రమించినా ఈ తత్వముపై మాత్రమే మనకధికారము లభిస్తుంది. పరతత్వమును అన్వేషించుటకు కావలసిన ఆకాంక్షను తీవ్రతరము చేయడమే జ్ఞానము మనకిచ్చే సహాయము. ఈ ఆకాంక్ష (అన్వేషణ బుద్ధి) లేకపోతే, లేదా తక్కువైతే, సరియైన మార్గములో సత్వ్యముకై తపించకపోయినచో, అభ్యాసి ఈ బిందువువద్దనే నిలచిపోయి మహత్యములను ప్రదర్శించుట మొదలు పెడతాడు. ఈ గ్రంథిలోని స్థితిని పూర్తిగా అనుభూతిలోనికి తెచ్చుకోవాలంటే ప్రతి లయస్థితి తరువాత కలుగు సారూప్యతను పొందుటకు సహాయపడు సత్ తత్వ్యం (Absolute Reality) కై తపన కలిగివుండుట అవసరము. మన ధ్యేయము అనంతత్వము కాబట్టి, మనము ఈ గ్రంథిపై ఆధిపత్యము సంపాదించిననూ, ఆ శక్తిని మహత్యముల రూపములో ఉపయోగించవలెనని అనుకోము. విశాలమైన జలక్షేత్రము ఎదుట వున్నపుడు, ఒక వ్యక్తికి కలిగే ప్రసన్నతతో కూడిన శాంతివంటిది ఈ గ్రంథియందు వుంది. ఇక్కడి స్థితితో సాయుజ్యత పొంది అభ్యాసి దీనికి సంబంధించిన పూర్తి జ్ఞానమును సంపాదిస్తాడు.

గ్రంథి: మాస్టర్ యొక్క అంగీకారం, మానసిక ప్రశాంతత, (భోగ్) మునుపటి సంస్కారాలను నాశనం చేయడం, విన్యం, అనుకువ, నీరు, లఘిమ

Fifth Knot ఐదవ గ్రంథి

వెదకుటకు, ఆకాంక్షకు మధ్య చాలా తేడా వున్నది. రెండింటిలోనూ ఆకాంక్షయే చాలా యోగ్యమైనది. మన ఆకాంక్షే మనలను మునుపు దాటి వచ్చిన గ్రంథులన్నిటికంటే ఉన్నతమైన గ్రంథికి చేరుస్తుంది. మనమిప్పుడు ఈ గ్రంథికి చేరి, అందులో పరిభ్రమిస్తూ అనుభవపూర్వకముగా ఇక్కడి స్థితులను తెలుసుకొంటున్నాము. ఇప్పుడు దీనిపై మనకు స్థిరత్వము ఏర్పడి, ఇందులో లయమగుటకు అవసరమగు స్థితిని మన ఆకాంక్ష అందించింది. దీనివలన ఒకరకమైన విచిత్ర ప్రకృతిగల ఈ గ్రంథిని అనుభవించే అవకాశము మనకు లభించినది. ఈ దశను చేరుసరికి మనకు వాయుతత్వము మీద ఆధిపత్యము లభిస్తుంది కాని, యిక్కడ వాయువు కొంత మార్పుచెందినది. అది పెనుగాలిలా వున్నట్టుండి వీచదు. అలజడి లేకుండా ప్రశాంతముగా వుంటుంది. ఈ స్థానములో అభ్యాసి తరచుగా రెండు స్థితులను పొందుతాడు. ఈ జ్ఞాన స్థితినుండి నిజస్థితికి కదలి వెళ్ళుచున్నపుడు, కొన్ని సందర్భములలో అతనికి విచార భావన కలిగి కన్నీరు వస్తుంది. కొన్ని మార్లు అభ్యాసికి ఉద్వేగపూరితమైన నవ్వు, ఏడ్పు కలుగుతాయి. మన సాధనా విధానంలో అభ్యాసి యిక్కడ చాలా సేపు వుంచబడడు. గురుదేవుల శక్తితో అతనిలో సాయుజ్యస్థితి (Identicality) ఏర్పరుచబడి ముందుకు తీసుకొనిపోబడుట జరుగుతుంది. ఈ విధముగా యిప్పుడు అభ్యాసి ముందుకు పోవలసిన సమయము వచ్చింది. దీనితో పిండప్రదేశమునకు (భౌతిక క్షేత్రమునకు) చెందిన పరిపూర్ణజ్ఞానము లభించింది.

ప్రతి గ్రంథికి ప్రత్యేకమైన ఒక నాదం వుంటుంది. గ్రంథి ఔన్నత్యమును బట్టి నాదము యొక్క శ్రావ్యత మారుతూవుంటుంది. పైకి వెళ్ళుకొలది అది సున్నితంగా, మరింత సున్నితంగా మారుతుంది. అభ్యాసి తన దృష్టిని ఈ నాదంపైన కాని లేక వాటి ఉదాత్త అనుదాత్త స్వరాలపైనగాని కేంద్రీకరిస్తే అతనికి సిద్ధులు (మహిమలు ప్రదర్శించే శక్తులు) లభిస్తాయి. ఈ పై అయిదు గ్రంథులలోని నాదాలలో కొద్దిగా తేడాలున్నా, పరస్పరం సామ్యం వున్నది. దీనినే 'పంచాగ్ని విద్య అంటారు. దీనిపై రావణునికి పూర్తి ఆధిపత్యం వుండేది. కాని మిత్రులారా,

ఎవరినీ రాక్షసునిగా తయారు చేయుట నా వుద్దేశ్యము కాదు. కాబట్టి వీటిగురించిన రహస్యమును బయట పెట్టదలచలేదు. ఎవరైనా ఆ విధముగా కావాలనుకొన్నవారు ప్రయత్నించవచ్చును. ఈ కేంద్రములో తమకుతాముగా ప్రకంపనములు ప్రతిధ్వనిస్తున్నట్లుగా అనిపిస్తుంది. స్థితిలోని మార్పు ననుసరించి ధ్వని తీవ్రముగా గాని, మందంగా గాని వుంటుంది.

గ్రంధి: ప్రతిచోటా మాస్టర్ ఉనికి, స్థిరమైన జ్ఞాపకం, స్వచ్ఛత, దృఢత్వం, ప్రాప్తి, వాయు, లేత నీలం నుండి లేత వైలెట్,

Sixth Knot ఆరవగ్రంథి

మనమిప్పుడుబ్రహ్మాండ మండలములోనికి ప్రవేశించినాము. ఇది ఆరవగ్రంథి. ఇక్కడనుండే బ్రహ్మాండ మండలము మొదలవుతుంది. ఇక్కడ మీకొక విషయము చెప్పుట అసందర్భము కాదనుకొంటాను. అది ఏమంటే: పిండ ప్రదేశమును అధిగమించి బ్రహ్మాండ మండలములో అడుగు పెట్టిన వ్యక్తి భూమిపై జన్మించుటకై తిరిగిరాడు. ఇంతవరకూ లభించిన జ్ఞానమునకు ఫలితం యిదే. ఇప్పటినుండి అనుభవాల స్వరూపము మారుతుంది. పదార్థముల ప్రభావము చెప్పుకోదగినంతగా పలుచబడి పోతుంది. ఆ గ్రంథినుండి ముందుకు మన ప్రయాణము ఇంతకు మునుపు చెప్పినట్లుగా మామూలు పద్ధతిలోనైనా కావచ్చును, లేదా సమర్థుడైన గురువు లభించిన ఆయన సహాయముతో త్వరితగతిలోనైనా కావచ్చును. సమర్థుడైన గురువు అభ్యాసిని అవసరమైన దానికంటే ఎక్కువకాలము ఏ గ్రంథిలోనూ వుంచడు. కాబట్టి అభ్యాసిలో ఆయాగ్రంథులలోని స్థితులను తానే సృష్టించి తరువాతి గ్రంథికి తీసుకొని వెళతాడు. స్వతంత్రముగా సాధన చేసేవారు కూడా మామూలుగా సాయుజ్యత పొంది లయమగుట ద్వారానే ముందుకు పయనం సాగిస్తారు. కాని, వీరు ఇందులోని ఆకర్షణలకు లోబడి ముందుకు వెళ్ళుటకు ఇష్టపడక అక్కడే నిలిచి పోయే ప్రమాదము తరచుగా సంభవిస్తూ వుంటుంది. ఈ గ్రంథిలో కావలసినంత వెలుగువున్నా కొద్దిగా అస్పష్టత (పొగమంచు కమ్మినట్లు) కూడా వుంటుంది. ఈ గ్రంథియందలి స్థితితో సాయుజ్యత చెందినపుడు,

పొగమంచుకరిగిపోయివెలుగుమాత్రం మిగులుతుంది. మూలమునుండి వచ్చు శక్తిని అంతటా పంపిణీ చేసే కేంద్రమిదే. పిండ ప్రదేశమునకు కూడా శక్తిని సరఫరా చేస్తుంది.

గ్రంధి: బ్రహ్మాండ, పదార్థం యొక్క ప్రభావం గణనీయంగా తగ్గిపోతుంది, మబ్బుతో కాంతి, ఇస్తా, సూపర్ మెటీరియల్ గోళం

Seventh Knot ఏడవ గ్రంథి

మనమిప్పుడు ఏడవ గ్రంథిని చేరినాము. ఇది పూర్తిగా బ్రహ్మాండ మండల క్షేత్రములో వున్నది. దీనిని విరాట్ క్షేత్రము అని కూడా అంటారు. దీని ఘనతను గూర్చి ఏమని చెప్పేది? ప్రతి అభ్యాసి ఈ స్థితికి వచ్చునట్లు దైవము అనుగ్రహించు గాక! తాము ఇంకనూ ముందుకు పోగల అవకాశముందను శుభవార్త వీరికి లభించుగాక! ఇక్కడ పవిత్రత దైవభక్తి భావనలు అధికంగా వుంటాయి. అయిననూ పదార్థ ప్రభావము వుండనే వుంటుంది. మహాభారత యుద్ధంలో ప్రయోగించిన అణుశక్తి చాలా గొప్పది. ప్రతియోగి శక్తివంతమైన విద్యుచ్ఛక్తిపై పూర్తి ఆధిపత్యం కలిగి వుంటాడు.ఇట్టిశక్తి ఈ గ్రంథియందు అధికాధికంగా వున్నది. పూర్వకాలములోని యోగులలో ఈ మహాశక్తి లేని యోగులు బహుశా చాలా కొద్దిమంది మాత్రమే యుండివుంటారు. ఇది చాలా రమణీయంగా, ఆకర్షణీయంగా వుంటుంది కనుక అభ్యాసి తరచు ఇక్కడే నిలచిపోతాడు. తత్ఫలితంగా అతని ప్రగతి కుంటుపడుతుంది. ఇది ఇంత అమోఘంగా కనిపించినా యోగి దృష్టిలో ఇక్కడి స్థితి శిశువుచేతిలో ఆటబొమ్మ వంటిది. దూర్వాసమునిలో ఈ శక్తి అవధులు మించి వుండేది మరియు ఇతరులను తబ్బిబ్బుపరచి కన్నీరు తెప్పించే రుద్రశక్తితో సంబంధము కలిగి వుండేది. భారతీయులకు ఋషులంటే అత్యంత గౌరవం. అందుకే దూర్వాసమునిని రుద్రావతారంగా భావించారు. ఆధ్యాత్మిక రంగములో దూర్వాసుని వాస్తవస్థితిని గూర్చిగాని అంతవ్యతిరేక పరిణామముతో ఆయన తన జీవితధ్యేయమును ఎంతవరకూ సాధించినారనే విషయం కాని నేను వ్యాఖ్యానించదలచలేదు.

ఈ క్షేత్రము అక్షయశక్తి తరగని శక్తికి నిలయం. పిండప్రదేశములోని ప్రతియొకదానికి ఇక్కడనుండే శక్తి అందజేయబడుతుంది. ఇక్కడ సమస్తమూ సూక్ష్మాతి సూక్ష్మరూపంలో

(పరమాణు రూపంలో) వుంటుంది. ఈ ప్రాంతపు జ్ఞానము మనకు లభించగానే, ఇక్కడ ప్రత్యక్షముగా వున్న సర్వశక్తుల విషయము అవగతమౌతుంది. ఇందులో మనము లయము చెందుట ప్రారంభముకాగానే మనలోని ప్రతిబిందువులోనూ విద్యుత్ వంటి శక్తి వున్నట్లు అనుభూతి చెందగలము. ఇప్పుడు, ఈ గ్రంథిలో మన వ్యాపకత మొదలవుతుంది. విశ్వమంతా వ్యాప్తి చెందిన అనుభూతి మనము పొందుతాము. ఎందుకంటే, దీనిలో మన వ్యాప్తికి తగినట్లుగానే పిండప్రదేశములో మన వ్యాప్తి కలుగుతుంది. ప్రకృతి ధర్మాన్ని తాత్కాలికంగానైనా స్తంభింపచేయుటకు యోగులు దీనిని ఉపయోగించవచ్చును. ఎటువంటి మహాకార్యమైనా నెరవేర్చుటకు ఈ యోగశక్తిని ఏ విధంగానైనా ఉపయోగింపవచ్చును. ఈ గ్రంథిలో పూర్తిగా లయమైన వ్యక్తి భయంకర మారణాయుధాలు సైతం నిర్వీర్యం చేయగలడు. భూమి మీద భౌతికంగా సంభవించు సంఘటనలన్నీ ముందుగానే ఇక్కడ సూక్ష్మరూపంలో సంభవిస్తాయి. భవిష్యత్తులో భౌతిక ప్రపంచములో సంభవింపబోయే వాటిని ఇక్కడ ముందుగానే తెలుసుకోవచ్చును. మనకు సునిశితత్వం వుంటే విశ్వాన్ని పరిపాలించే మహాశక్తులన్నింటినీ ఈ బ్రహ్మాండమండలము లోనే అతిచిన్న బిందువుల వద్దనే చూడగలము. మారణాయుధాల ఉత్పత్తికి ఈ శక్తులను అనుసంధానించు ప్రయత్నము ఆధునిక శాస్త్రవిజ్ఞానము తీవ్రముగా చేయవచ్చును. కాని దివ్యత్వము కంటెనూ భౌతికమైన వాటిపట్లనే దృష్టి కలిగిన పాశ్చాత్య నాగరికతకు వంతపాడే వారు మాత్రమే ఇట్టి పనికి పూనుకొనవచ్చును. అయితే, యోగి మరియొక విధముగా ఆలోచిస్తాడు. మూలతత్వ గ్రాహ్యతే ధ్యేయంగాగల యోగి, ఈ శక్తులను విశ్వ కళ్యాణమునకు ప్రజాక్షేమమునకు మాత్రమే వినియోగిస్తాడు. అప్పుడప్పుడు ప్రకృతియే ఈ శక్తులను వినాశమునకు వినియోగించు సందర్భములు లేకపోలేదు. ఈ గ్రంథిని పూర్తిగా తిరిగిరావడానికి వేలకొలది సంవత్సరాలు కూడా సరిపోవు. సమర్థుడైన గురువు లభించి, ఆయన తనశక్తిచే మనలనూ అతి తక్కువ కాలంలో పూర్తిగా సందర్శించేటట్లు చేయగలిగితేనే ఇది సాధ్యపడుతుంది. ఈ వివిధ గ్రంథులను దాటి ధ్యేయం చేరుటకై మనకు అట్టి మార్గదర్శి అత్యవసరము. ఆయన ఇక్కడినుండి కాంతిని (వెలుగు) గ్రహించి, అన్ని ప్రాంతములకు పంపిణీ చేస్తారు. చంద్రుడు, నక్షత్రములు, గ్రహములు – ఇవన్నీ ఇక్కడనుండే వెలుగును పొందుతాయి.

ఈ గ్రంధికి సంబంధించిన అత్యధిక జ్ఞానము పొందు వుద్దేశముతో దీనియందు పూర్తిగా సంచరించుటకై దీనితో సాయుజ్య, లయ స్థితులను పొందుట మరియు ఈ గ్రంధితో లయావస్థ పొందుట మనకు అత్యావశ్యకము. ఈ కేంద్రములో తరచుగా చాలామంది ప్రగతికి అడ్డుగోడయిన అవధూత గతినుండి ఉన్మాదపు ఉద్రేకమును పొందుతారు. ఏదిఏమైనా సాయుజ్య లయస్థితులు మనము పొందినపుడు పరిస్థితులు మారుతాయి. మరియు ఈ కేంద్రమునకు సంబంధించిన జ్ఞానము లభిస్తుంది. అయితే పవిత్రత భావన ఇంకా వుంటుంది. కాని ఇందులో వున్న కొంత తీవ్రత, ఇందులో కొంత శక్తి వుందన్న విషయమును బలపరుస్తుంది. తాము జ్ఞానులమని ప్రకటించుకున్న వారిని, ఈ విషయములో వారికెంత జ్ఞానమున్నదని ప్రశ్నిస్తే ఏమంటారు? నిజం చెప్పాలంటే వారిలో నిజజ్ఞానస్థితి ఉదయించనే లేదు. తామేస్థితిని అందుకొనియుండక పోయినా కొందరు తాము వాటిని పొందియున్నట్లు అవాస్తవరూపములో కనిపింప ప్రయత్నించడము శోచనీయము. అవి, వారు వాస్తవమును తప్పుగా అర్థము చేసుకున్నందువల్లనైనా కావచ్చును లేదా తమ ఘనతను యితరులకు ప్రదర్శించుటకు వేసిన ఎత్తుగడైనా కావచ్చును. సమ్యక్ దృష్టి, దూరదృష్టి కలవారు అరుదు అనేది నిస్సందేహము, కాని ఏ ఒకరో అటువంటి వ్యక్తి వున్నా వారు అతనిని ఆ విధముగా అంగీకరించరు, అతడు చెప్పేది నమ్మరు, పైగా అందరూ ఏకమై తమ అల్లరితో అతని న్యాయమైన వాక్కును వినపడకుండా చేస్తారు.

వర్ణనలకు అందని ఎంత చక్కని ప్రదేశమిది! దీనిని గురించి పూర్తిగా తెలియజేయుటకు అనేక సంపుటాలు పడతాయి. ఇక్కడ మరొక విషయమును తెలియజేస్తాను. ప్రాచీన గ్రంథములలో అమోఘముగా గొనియాడబడిన శ్రీకృష్ణుని సుదర్శన చక్రము ఈ గ్రంధిలోని శక్తినే కలిగియుండేది. నేనిప్పుడే గ్రంధిని మరింత పరిశోధించి మరిన్ని విషయాలు తెలియజేస్తాను. ఇందలి గుహ్యముల లోనికి అభ్యాసి ప్రవేశిస్తే అమోఘమైన శక్తులు వలయాలుగా పరిభ్రమించుట గమనిస్తాడు. అత్యంత గరిష్టములైన వస్తువుల పైన వీటిని ప్రయోగిస్తే, అవి వీటి ప్రభావము వలన కంపించి పోవడమే గాక ముక్కలు ముక్కలై పోతాయి. వీటికి అంత అధికమైన

చలన, ఛేదన శక్తులు వున్నాయి. ఈ గ్రంథిలోనికి పూర్తిగా ప్రవేశించిన అభ్యాసికి ఇంకా అనేక విషయాలు అనుభవం లోనికి వస్తాయి.

ఈ శక్తి ఏ విధంగా వుత్పత్తి అవుతున్నది? అనేక గ్రహాలు ఒకచోట కూడినపుడు అవి తమతమ స్థానములలో నిలుచుటకు ఒక శక్తిని ఉద్భవింప చేస్తాయి. ఈ గ్రంథిపై ఆధిక్యత పొందిన వ్యక్తికి ఇటువంటి శక్తులు లభిస్తాయి. ఒక స్థితిపై అధిపత్యము వహించుట అంటే, ఔషధం దేహంలో మిళితమైనట్లు ఆ స్థితిలో లయమగుటయే.

ఈ స్థితి మనదైనపుడు దీనికంటెనూ కొంత పైగా మరియొకటి మనకు ఎదురౌతుంది. దీనిని నేను మహాకాలచక్రం అన్నాను. నక్షత్రములను, గ్రహములను వాటి స్థానములో వుంచే శక్తిని ఈ చక్రమే సృష్టిస్తుంది. శ్రీకృష్ణుని చక్రముకంటే ఇది చాలా ఎక్కువ శక్తి ప్రభావము కలది. దీని ముందు ఆ చక్రము సూర్యుని ముందు దివిటీ వంటిది. సమస్త విశ్వమును పరిపూర్ణముగా మార్చుటకై ఈ అత్యంత శక్తివంతమైన సాధనం వుపయోగపడుతుంది. ఏడవ గ్రంథి అంతమగుచోట ఈ శక్తివున్నది. ఆ కాలంలో తగు అవసరం లేని కారణముగా, శ్రీకృష్ణుడు కూడా దీనిని కలిగి యుండలేదని, తగిన క్షమార్పణలతో మీకు నేను తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఆ సమయం అసన్నమయినది. ప్రకృతి ఈ కార్యమును ఎవరికో అప్పగించి వుంటుంది. మనస్సుకు హత్తుకునేటట్లు మీకు నేను మరొక విషయము స్పష్టపరుస్తాను. ఇది కొందరికి తీవ్ర ఆఘాతము కలిగించవచ్చును. అయినా నిజం బయట పెట్టక తప్పదు. "అహం బ్రహ్మాస్మి" (నేనే బ్రహ్మను) అనేది ప్రస్తుత కాలంలో అత్యున్నత స్థితిగా, దీనిని అర్థం చేసుకున్నవారే దివ్య సంపన్నులుగా, మహాజ్ఞానులుగా భావింపబడుతూ వున్నది. కాని ఈ స్థితి తమలో వాస్తవంగా నెలకొని వున్నదని వీరెవరైనా గుండెపై చేయి పెట్టుకొని చెప్పగలరా! గోధుమ రుచిని వర్ణిస్తూ, ఇది కొద్దిగా తీపిగా వుంటుంది అని అంటే దాని రుచి వినేవారికి పూర్తిగా అవగతమౌతుందా? కాదు. దానిని అతడు తింటేనే తప్ప దాని రుచి పూర్తిగా తెలియదు. ప్రస్తుత జ్ఞానులు విషయం కూడా ఇలాగే వున్నది. ప్రత్యాక్షానుభవం లేకుండా పుస్తకాలు తిరిగేసినంత మాత్రముననే వీరు సిద్ధాంతములు ప్రకటిస్తున్నారు. ఈ దయనీయ స్థితిని గురించి నేను సత్యోదయము (Reality

at Dawn) అనే గ్రంథములో కొంత తెలియజేయడం జరిగింది. ఇక్కడ క్లుప్తముగా మరికొంత సమాచారమును తెలియజేస్తాను. ప్రతి గ్రంథిలోనూ శరీరము, ఆత్మ కలుసుకునే స్థితిలో “అహంబ్రహ్మాస్మి" భావన అనుభవములోనికి వస్తుంది. కాని ఈ గ్రంథివరకు చేరిన తరువాత ఈ అనుభవము మరింత సుస్పష్టము, వాస్తవమైనది అగును మరియు ఈ అనుభవమును అతనిలో సజీవముగా వుండునట్లు చేయుటకు, అతని మానసిక స్థితి అప్పుడు దీనితో సమన్వయం చెందుతుంది. సూర్యుని వెలుగు, వేడి; చంద్రుని కాంతి, చల్లదనం; నక్షత్రాల వెలుగు - ఇవన్నీ తనవేననిపిస్తుంది. ఎవరైనా రాముని, కృష్ణుని లేదా ఇతర మహాత్ములను గురించి మాట్లాడితే, అదంతా తనను గురించే మాట్లాడుతున్నారని నిస్సందేహముగా అనిపిస్తుంది.

ఈ అనుభవాలు కొనసాగి, అతనిస్థితి పరిపక్వమైనపుడు మరియొక పరమరహస్యం బయటపడుతుంది. ఈ స్థితితో మనము సన్నిహిత సంబంధము ఏర్పరచుకొనినపుడు అంటే మనం అనుభవములలో లయమైనపుడు (చేసినపుడు), మన దృష్టి ఉన్నత గతులవైపు తిరిగి, అది 'యథాతథం' (అది అదే) అనే భావమును మనలో రేకెత్తిస్తుంది. ప్రతి లయావస్థలోనూ ఇదే భావన కొద్దిగా కలుగుతూ వుంటుంది, కాని ఇక్కడ మరింత స్పష్టముగా కనిపిస్తుంది. దీనికి కారణము మనమిప్పుడు విశాల దివ్యక్షేత్రములో ఈశ్వరీయ మండలంలో ఉండడమే. మనము ఇంకా ముందుకు పోయి, “అది ఏమిటో అదే” (It is what it is) స్థితిలో లయమౌతే, మనకు "అంతా అతనినుండే” అనే అనుభవం తప్ప మరేమీ వుండదు.

అసంఖ్యాక దశలు కల, ఈ గ్రంథి చాలా విశాలమైనది. ఇందులోని మరియొక విశిష్ట విశేషం ఏమిటంటే ఇందులో బాగా ప్రగతి సాధించిన అనంతరము అభ్యాసి బాహ్యవస్తువులను గమనిస్తే దాని భౌతిక ఆకారం ఎదుట కనబడుతున్నా అది అక్కడ వున్నఅనుభవం అతనికి కలుగదు. అంటే దాని ఉనికికి సంబంధించిన ముద్రలు అతని హృదయంలో ఏర్పడవు. ఈ క్షేత్రమునకు సంబంధించిన ప్రధాన లక్షణం మాత్రమే నేను తెలియజేసినాను. దీనిని పూర్తిగా తెలుసుకోవాలనే శ్రద్ధాశక్తులు అభ్యాసి కలిగివుంటే, తీసుకుని వెళ్ళగల సమర్థుడైన

మార్గదర్శకుడు లభించి, ఈ గ్రంథిలో సాయుజ్యస్థితి పరిపక్వదశకు వచ్చినపుడు, తరువాతి గ్రంథికి చేరుకుంటున్నాననే శుభవార్త అతనికి అందుతుంది.

గ్రంథి: బ్రహ్మాండదేశం, విరాట్ ప్రాంతం, పవిత్రత, భక్తి, స్వచ్ఛత అనుభూతి చెందుతాయి. ఉన్నత మానసిక గోళం.

Eighth Knot ఎనిమిదవ గ్రంథి

మన తపన మనలను ఇప్పుడు ఎనిమిదవ గ్రంథికి చేర్చింది. ఇక్కడ దృశ్యమంతా మారిపోతుంది. ఏడవ గ్రంథిలో మనం అనుభవించిన స్థితి ఇక్కడ మరింత సూక్ష్మరూపంలో దర్శనమిస్తుంది. అభ్యాసికి, ఈస్థితిలో, ప్రపంచమంతా కలగా లేదా ప్రకృతియొక్క క్రీడారంగముగా (లీల) అనిపిస్తుంది. వైరాగ్యభావన- దేనితోనూ మానసిక సంబంధములేని స్థితి (Dissociation) తీవ్రతరమౌతుంది. తరువాత, వైరాగ్యంకూడా తీవ్రతలేకుండావుండి, దాని స్వరూపమును మార్చుకొంటుంది. మరియు అప్పుడే అది సంపూర్ణమైనదిగా అంగీకరింపబడుతుంది. ఇక్కడ అంతయూ అత్యంతతేలికగా అనిపిస్తుంది. భావన తన భారమును కోల్పోతుంది. మరియు అభ్యాసి శాంతిని, స్థిరత్వమును ఆనందించుట మొదలు పెడుతాడు. పరమానందకరమైన ఈ శాంతస్థితే కొలది కాలంలో సత్ తత్వము (Reality) గా పరిణామం చెందుతుంది. కాని ప్రియ సోదరులారా! ఈ నిశ్చలస్థితిలో కూడా ఆమూలతత్వగ్రాహ్యతకై (Realization of Ultimate) నిర్విరామ తపన (Restless craving)ను అనుభవము చెందువాడే నిజమైన అన్వేషి. వాస్తవమునకు ఇదే మన మార్గములోని ముళ్ళను, అడ్డంకులను తొలగించి ప్రగతిని సులభతరం చేస్తుంది.

ఈ విశ్వమంతయూ స్వప్నమని (World as dream) దానిని విధముగానే మనము భావించాలని పదేపదే మనకు చెప్పబడుతున్నది. కాని ఈ ప్రచారకులంతా దీనిని తీవ్రంగా నొక్కిపలుకుతున్నా, నా దృష్టిలో ఈ పుస్తకాల పురుగులు ఈ స్థితిని సాధించనేలేదు. నిజానికి, సరియైన సాధన వలన వ్యక్తి ఈ స్థితికి చేరితే, అది దానంతట అదే ఏర్పడుతుంది. మనస్సును

బలవంతం చేసి ఈ స్థితిని ఒప్పుకునేటట్లు చేస్తే, అది మోసపు తంత్రమవుతుంది. అది సత్యమునకు బహు దూరము. వాస్తవానికిది ఒక యాత్రికుడు తన ప్రయాణములోని ఒకానొక దశలో పొందే స్థితి మాత్రమే. ఈ భావనను మనము కృత్రిమ పద్ధతిలో సాధించ కోరుకుంటే, లేదా దానికి సంబంధించిన జ్ఞానమును మనము సాధించినామని కాని విశ్వం స్వప్నం అనుదాన్ని సాధించినామని నిర్ణయించుకుంటే అది మనలను మనమే మోసము చేసుకున్నట్లే. ఈ గ్రంథి ప్రత్యేకత ప్రశాంతత. దీనిలో మనము లయమైనామంటే ప్రశాంతతను మనలో పూర్తిగా గ్రహించుకున్నట్లే. ఈ స్థితినుండి సాయుజ్యస్థితిని పొందుటకొరకు బయటపడినపుడు, మనకు ఆ స్థితియొక్క పూర్తి అనుభూతి లభిస్తుంది. మండు వేసవిలో బాగా ఎండలో తిరిగిన వ్యక్తి చన్నీటి స్నానము చేసినపుడు పొందే ప్రశాంతస్థితివంటి స్థితి (Freshness) మనమిక్కడ పొందుతాము. అక్కడి జీవనంలో జీవించిన తరువాత, అంటే దానితో సాయుజ్యత పొంది, అక్కడి జీవనస్థితిలో లయముకూడా అయిన తరువాత లభించుస్థితి మనము తరువాతి గ్రంథిని చేరుతున్నామనే శుభవర్తమానం మనకు తెస్తుంది

గ్రంథి: ప్రరబ్రహ్మమండలం, స్వప్నంలా ప్రపంచం, వైరాగ పెరుగుదల, శాంతి, దృఢత్వం,

Ninth Knot తొమ్మిదవ గ్రంథి

ఇప్పుడు మనము తొమ్మిదవ గ్రంథిలో ప్రవేశించినాము. అనుభవముల రూపం ఇక్కడ మరింత మారుతుంది. 'భూమ' స్థితి - పరతత్వము (Absolute) తో నిజమైన సంబంధము ఏర్పడుట మొదలయ్యే బిందువును మనమిప్పుడు చేరినాము. వేరే ప్రపంచములోనికి క్రొత్తగా జన్మించినట్లు భావించునటువంటి స్థితిలోనికి ప్రవేశించినాము. ఇప్పుడు మనమీ స్థితిలో వ్యాప్తిచెందుట ప్రారంభమయి, దానితోపాటు మనము ఇప్పుడు పునర్జన్మించిన క్షేత్రము ఎవరికి చెందినదో, దానికి సంబంధించిన జ్ఞానమును పొందుటకూడా ప్రారంభిస్తాము. మన భావన దానిని పూర్తిగా చైతన్యవంతముగా అర్థము చేసుకొనుటకై దారి తీస్తుంది. మరియు మనస్సు భగవంతుని సమక్షమును గుర్తిస్తుంది. ఆయన సమక్షము (His presence) అభ్యాసిలో ఎంతలోతైన గుర్తులను (Impression) వేస్తుందంటే అంతరంగంలో ఎఱుక లేకుండగనే

పూజించుట ప్రారంభమవును. మనము ఈ స్థితియందు ప్రవేశించకముందే ప్రాపంచిక సంబంధమైన వ్యక్తిగత చర్యలన్నీ ఇంచుమించుగా శూన్యమవుతాయి, మరియు ప్రభువునకు భృత్యునకు (Servant) మధ్యగల సంబంధము మాత్రమే దృష్టియందు నిలచియుంటుంది.

ఆయన సమక్షమునకు సంబంధించిన పూజాపురస్సరమైన జ్ఞానముతో పాటు, "ఆయన ప్రభువు, మనము ఆయన భృత్యులం" అను భావన ప్రధానముగా ఈ గ్రంథిలో గోచరమవుతుంది. ఈ దశలో మన స్వభావమే మారిపోతుంది. అత్యంత వినమ్రభావన, వర్ణించనలవికాని హృదయ మార్దవం కలుగుతుంది. ఇతరుల పట్ల ద్వేషము, శత్రుత్వము వంటివి పూర్తిగా తొలగిపోతాయి. దివ్యజ్ఞానము యొక్క మొట్టమొదటి అధ్యాయము వాస్తవమునకిక్కడ ఆవిష్కృతమవుతుంది. ఈ బిందువు నుండి మన అస్థిత్వమునకు సంబంధించిన భావన కరిగిపోతుంది. మనము ఇందులో మరింతగా ప్రవేశించే కొలది మన అస్థిత్వమును తొలగించుకొనే ప్రయత్నములో మరింత విజయవంతమవుతాము. మరికొంత విశదముగా ఇక్కడి పరిస్థితిని గురించి వివరించుటకు నేను హనుమంతుని స్థితిని ఉదాహరణముగా పేర్కొంటాను. అతనికి గల ఆంతరంగిక శక్తులను ఎవరైనా జ్ఞాపకము చేస్తేనే ఆయన ఎఱుకకు వస్తాయి. కాకుంటే వాటిని ఆయన పూర్తిగా మరచి ఉండేవారు. ప్రతిగ్రంథివద్ద పొందు లయావస్థ, సారూప్యతలను పొందుతూ మనమింకనూ ముందుకు పోవలసి వున్నది. ఈ స్థితులలో మనము సాయుజ్యత పొంది అవి మరలా లయమయ్యే స్థితి కలిగినపుడు మనము తరువాత గ్రంథిని చేరుతున్నామనే సంతోషం కలుగుతుంది.

గ్రంథి: ప్రప్పనా, ఆయనే మాస్టర్ మేము అతని బానిస శత్రుత్వం మరియు చెడు సంకల్పం యొక్క అన్ని భావాలకు పూర్తిగా దూరంగా ఉంటాము. వర్ణించలేని హృదయ మృదుత్వం.

Tenth Knot పదవ గ్రంథి

మనమీ పదవ గ్రంథిని చేరగనే పూర్వపు గ్రంథిలోని స్థితులదశ మారుతుంది. ఈ ప్రపన్నతకు పరిపక్వము, అతని నెలవు మనదిగా భావించే అలవాటుకలిగి వుంటాము. అంటే

మనలో "ప్రభుదశ" మొదలవుతుంది. కాని ఈ స్థితి మనపై రుద్దబడినట్టిది కాదు, ఆ ప్రదేశపు స్వాభావిక స్థితి ఇది. ఇచటకు చేరిన అభ్యాసికి, అతడు ప్రభువుతో పెంచుకున్న అత్యంత సాన్నిహిత్యం ఫలితమును చూచినపుడు ఒక వ్యక్తి తరచు ప్రవాహపు అలలు చూచినపుడు తన హృదయంలోనే గంతులు వేస్తునట్లుగా ఎట్లు అనుభూతి చెందుతాడో అలాగే యీ స్థితిలో తనను తాను పూజ్యభావనతో సన్మానించు కోవాలనే భావన ఏర్పడుతుంది. దీనినే మరోవిధముగా చెప్పాలంటే మంచి గంధపు పరిమళం ఆఘ్రాణించే ఆనందం పొందాలంటే, ఆ చెట్టు దగ్గరకే వెళ్ళవలసివుంటుంది. కాని దాని గంధమును తన నొసటికే పూసుకుంటే, దానికి అతడు సన్నిహితము కావడమే గాక చెట్టువద్దకు వెళ్ళినప్పటి సువాసననే అనుభవిస్తాడు. ఇప్పుడు మనం ఆయన సన్నిధి యందున్నాము, మరియు అచ్చటినుండి వస్తున్న చల్లని గాలిని అనుభవిస్తున్నాము. తన కోసం ఎవరో భృత్యుడు ఎదురు చూస్తున్నాడని ప్రభువు కూడా గమనించుట మొదలవుతుంది. సృష్టికర్తగా భగవంతుని పని ఇక్కడ ముగుస్తుంది. ఇంతకు మించి సృష్టికర్తకు సంబంధం ఉండదు. తదుపరి 'భూమ' (The Absolute) పరతత్వముతో సంబంధము ప్రారంభమయి మోక్షప్రాప్తి కలుగుతుంది. ఈ స్థితి అరుదుగా గాని లభించదు. ఇచట వాయువు ఊపిరి పోసుకోదు, అనేదానికంటే అలాంటి వాయువు ఎంతో కష్టతరసాధ్యమని చెప్పవచ్చును. అది యిచ్చట తన మూలతత్వముగా మారుతుంది అనటం సబబు. దీని ద్వారా మనం పయనింపవలసి వుండి, ఆ మూలతత్వం ఏమిటి? దానిని 'శూన్యం' అనుట సరికాదు, భూమ స్థితి యొక్క ప్రతిబింబ స్థితి అనడమూ సరికాదు. ఎందుకంటే ఈ స్థితులన్నీ దానికంటే స్థూలతరములు. సాధ్యమైనంత ఖచ్చితముగా చెప్పాలంటే 'భూమ' స్థితి వున్నదని ఆ స్థితియొక్క ఉనికికి సంబంధించిన భావన మన హృదయాలలో ఉండి శాశ్వతమైన అఖండమైన అస్థిత్వముపైపు మనము పయనించవలసి వుందనేది యీ ఆధ్యాత్మికస్థితి. అప్పుడు మాత్రమే మనము తరువాతి గ్రంథిని సమీపిస్తున్నామని అర్థం చేసుకోవలసి వున్నది.

గ్రంథి: ప్రపన్న ప్రభు, మాస్టర్ లక్ష్యం, అతని ఇల్లు మాది. సారూప్యత ప్రారంభమవుతుంది.

Eleventh Knot పదునొకండవ గ్రంథి

మనము పదునొకండవ గ్రంథిలో ప్రవేశించినాము. తెరలు తొలగిపోయి అనంతత్వము గోచరమవుతుంది. మన వశంకాని నిస్సహాయతను అనుభవిస్తాము. నిరంతరం ఆయనకై తపన దానితోపాటు తత్సంబంధమైన వేదన అనుక్షణం కలుగుతాయి. ఆయన లేనిదే శాంతిగాని, విశ్రాంతి గాని వుండదు. నిజం చెప్పాలంటే ప్రశాంతత మనలను వదలిపోయింది. దీని స్థానంలో మిగిలియున్న స్థితిని శాంతి లేని శాంత స్థితి అనుట భావ్యం. ఇదీ ఈ గ్రంథి వాస్తవస్థితి. ఈ స్థితినే మనము అనుభవించి చివరకు అందులో లయమవుతాము. ఇప్పుడక్కడ ఇంకేమి మిగిలింది? గమ్యం చేరాలనే తపన వేదన తప్ప మరేమీ లేనట్లే. ఈ తపనే మనలను అంటిపెట్టుకుని, మన పురోగతికి సహాయకారి అవుతుంది. అనంతత్వంలో లీనమయిన సాయుజ్యత స్థితి పొందుచున్నపుడు యిది

అంతమవుతుంది. అది కూడా లయమైనపుడు మనం అత్యంత సూక్ష్మమైన సాయుజ్యస్థితికి చేరినామన్నమాట - ఇది మనం పండ్రెండవ గ్రంథికి చేరినామని సూచిస్తుంది.

గ్రంథి: వాస్తవిక బానిసలు ఇప్పుడు ప్రారంభిస్తారు, అతని కోసం స్థిరమైన కోరిక అతని లేకుండా విశ్రాంతి లేదా శాంతి ఉంటుంది

Twelfth Knot పండ్రెండవ గ్రంథి

మనమిప్పుడు పండ్రెండవ గ్రంథిని చేరినాము. అక్కడేముంది? వివిధ దశలలో పొందిన సాయుజ్యతలు లయావస్థలు లీనమయ్యే (లయమయ్యే) బిందువు ఇది. ఇక్కడ మనము ప్రక్షాళితమైన సాయుజ్యత స్థితిలో ప్రవేశిస్తాము. ఇక్కడి స్థితి అత్యంత స్వచ్ఛముగా వుండి సరళత్వముకూడా నూరు రెట్లు స్థూలముగా కనిపిస్తుంది. ఇంకా ముందుకు పోతే లభించే స్థితిని వర్ణించుటకు తగిన పదము ఒకవేళ లభ్యమయినా అది సరళత్వముకంటే కూడా అధిక రెట్లు భారవంతమౌతుంది. మనమిప్పుడు ప్రక్షాళితమైన సాయుజ్యతతో ముందుకు పయనించి క్రొత్త

అస్థిత్వపు రూపమును దర్శించుట ప్రారంభిస్తాము. దీని అనుభవము మనకు తరువాతి గ్రంథిలో లభిస్తుంది.

గ్రంథి: అతనితో సమానంగా, సాయుజ్యత

Thirteenth Knot పదమూడవ గ్రంథి

ఈ పదమూడవ గ్రంథిని చేరగానే సర్వత్రాశాశ్వత అస్థిత్వమును అనుభవించుట అప్రధాన గ్రంథులు అసంఖ్యాకంగా వుండుటవలన వాటిమధ్య తేడాలను తెలియజేయుటకు తగిన పదసామగ్రి లేనందువలన, నేను ప్రధాన గ్రంథులను మాత్రమే పేర్కొని విశదపరచినాను, ఇంతవరకు (ఆయా గ్రంథులలోని స్థితిగతులను) వర్ణించడానికి పదజాలం కృషిచేసింది. మన యాత్ర ఇంకా ముందుకు కొనసాగుతుంది కాని ఇక మీదటి స్థితులను తెలుపుటకు ఈ పదజాలముతో వీలుకాదు. అనేక గ్రంథులు మన మార్గములో ఎదురౌతాయి. వాటిలో ప్రతిచోటా సాయుజ్యతలు, లయావస్థలు పొంది ముందుకు పోతాము. ఈ దశకు చాలా ముందే మాయస్పర్శతొలగుతుంది. అలాగే అహంకారమూనూ. ఏమాత్రము ఉత్సాహముండదు. అయినా ప్రయాణం ఆగదు. ఇంకా ముందుకుపోతే దీని రూపం పూర్తిగా మారిపోతుంది. ఎన్నో వేల సంవత్సరముల కృషి, శ్రమల వలననే ఈ స్థితి లభిస్తుంది. కాని సమర్థుడైన గురుదేవులు లభిస్తే అతి త్వరలో మనము ముందుకు పోవడం సాధ్యపడుతుంది. అటువంటి సమర్థసద్గురువు లభించిన నాడు సులభంగా ప్రతిగ్రంథిని అధిగమించి, జ్ఞానమునకు అంతిమ అవధియైన అనంతసాగరపు తీరములు చేరగలము.

ఈ పైన తెలిపిన విషయములను తమ స్వానుభవముతో తులనాత్మకముగా పరిశీలించమని నేను అందరినీ కోరుతున్నాను. అప్పుడు మాత్రమే వారికి వాస్తవమైన జ్ఞానమంటే ఏమిటి, అది ఎక్కడ పరిసమాప్తమౌతుంది అనేది విశదముగా తెలుస్తుంది. దాని అనుభవములు ఎక్కడ అంతమవుతాయో, అక్కడ దాని కార్యం ముగుస్తుంది. అప్పటి స్థితి ఏమీ తెలియని అమాయకపు శిశువు స్థితి వంటిది. అనంతసాగరపు తీరము చేరుసరికి మనస్థితి

వాస్తవంగా యిదే. ఈ స్థితి జ్ఞానరహిత స్థితికి చెందిన రంగములోనిది. వాస్తవ జ్ఞాన స్థితి యిదే. ఆ స్థితి చివరి దశ ఇదే.

గ్రంధి: అతని శాశ్వతమైన ఉనికి అంతా ఉంది.

KNOTS COLOUS గ్రంథులు రంగులు

1వ గ్రంధి: వైరాగ, వేవక, పసుపు, క్రిమ్సన్. చిట్టీ లేదా గుండె. అనిమా.

2వ గ్రంధి: శుభ్రత, సరళత, సాధనలో క్రమబద్ధత, బూడిద తెలుపు, ప్రాణాయామం. ఆత్మ.

3వ గ్రంధి: భక్తి, ప్రేమ, నిస్సహాయత, శరణాగతి, వెలుగులు విరజిమ్మే జ్వాలలు, అగ్ని, మహిమ

4వ గ్రంధి: మాస్టర్ యొక్క అంగీకారం, మానసిక ప్రశాంతత, (భోగ్) మునుపటి సంస్కారాలను నాశనం చేయడం, వినయం, అనుకువ, నీరు, లఘిమ.

5వ గ్రంధి: ప్రతిచోటా మాస్టర్ ఉనికి, స్థిరమైన జ్ఞాపకం, స్వచ్ఛత, దృఢత్వం, ప్రాప్తి, వాయు, లేత నీలం నుండి లేత వైలెట్,

6వ గ్రంధి: బ్రహ్మాండ, పదార్థం యొక్క ప్రభావం గణనీయంగా తగ్గిపోతుంది, మబ్బుతో కాంతి, ఇస్తా, సుప్రమాటెరిల్ గోళం.

7వ గ్రంధి: బ్రహ్మాండదేశం, విరాట్ ప్రాంతం, పవిత్రత, దైవభక్తి, స్వచ్ఛత అనుభూతి చెందుతాయి. ఉన్నత మానసిక గోళం.

8వ గ్రంధి: ప్రబ్రహ్మమండలం, స్వప్నంలా ప్రపంచం, వైరాగ పెరుగుదల, శాంతి, దృఢత్వం,

9వ గ్రంధి: ప్రప్పనా, ఆయనే మాస్టర్ మేము అతని బానిస శత్రుత్వం మరియు చెడు సంకల్పం యొక్క అన్ని భావాలను పూర్తిగా లేకపోవడం. వర్ణించలేని హృదయ మృదుత్వం

10వ గ్రంధి: ప్రపన్న ప్రభు, మాస్టర్ లక్ష్యం, అతని ఇల్లు మాది. సారూప్యత ప్రారంభమవుతుంది.

11వ గ్రంధి: వాస్తవికతకు బానిసలుగ ఇప్పుడు మొదలవుతారు, అతని కోసం స్థిరమైన కోరిక అతని లేకుండా విశ్రాంతి లేదా శాంతి ఉండదు.

12వ గ్రంధి: అతనితో సమానంగా, సాయుజ్యత.

13వ గ్రంధి: అతని శాశ్వతమైన ఉనికి అంతా ఉంది.

KNOTS OR PLEXUS CROSSING

"వాటి పై అదుపు పొందకుండా కుండా కొన్ని చక్రాలను దాట వచ్చును అని ఎవరు చెప్పారు? ఈ వైజ్ఞానిక శాస్త్రము స్థూలము నుండి చాలా వేరైనట్టిది. మరియు ఏ దశ అయితే సృష్టి ఆరంభము కాక పూర్వము ఉన్నదో దానికి చెంది నట్టిది ! ఏదైతే విశ్వసృష్టికి కారణమం మరియు భౌతిక రూప ధారణ కలిగి ఉన్నదో ఆ అసలైన భావన ఇది. ఇది ఎలాంటి శక్తి అనగా తన ప్రభావమును కలిగించుటలో అపజయ మెరుగదు. అన్ని భూతములూ ఎవైతో విభిన్న దేహములు ఏర్పడేట్లు చేసినవో అవి అందులో ఉన్నాయి. ఈ భూతములు పంచ తత్వములుగా విభజించినట్లయితే అప్పుడు ప్రతీదీ విశ్వ సృష్టి కి కారణమైన ఒక్కో శక్తి ని అంశగా తీసుకుటుది. ఆరంభించడానికి మొదట్లో ఏమి ఉంది ? ప్రతి అంశకూ దాని ప్రత్యేక శక్తి కలిగి ఉన్నది మరియు దాని స్వంత ప్రత్యేకతను కలిగి ఉండుటతో బాటు అన్ని పంచ శక్తులూ అందులో కలిగి ఉన్నది. ప్రతి భూతములోనూ అన్ని పంచ శక్తులూ కలిసి పని చేస్తాయి. దానికి ప్రత్యేకత కలిగిన శక్తి మాత్రమే లేక మరియు దానికి చెందిన ప్రత్యేకత ప్రాధాన్యత వహిస్తుంది. అలా ప్రతి అంశకూ పంచ ఉప అంశలు కలిగి ఉన్నాయి. మరియు ఇవన్నియు కలిసి 25 (ఇరవై ఐదు) గా పూర్తి సంఖ్య తో వస్తుంది. ఈ మిశ్రమపు యొక్క కలయిక యే భౌతిక జీవపు సారముగా కలిగి ఉంటుంది. దీని నివాసము పిండ లేక సుగ్రా గోళములో వ్యక్తి యొక్క యోగ వ్యవస్థ లో నెలకొని ఉంటుంది. ఇది పిండ దేశపు దశ మరియు దాని సూక్ష్మ సారము బ్రహ్మాండము వరకూ ఉంటుంది. మరింత ఉన్నత సూక్ష్మ సారముగా బ్రహ్మాండ దేశములో ఏ దైతే మిగిలి ఉంటుందో అది పర బ్రహ్మాండ మండలము వరకూ ముందు ఉంటుంది. అందువల్ల ఈ విషయం సూక్ష్మ తరంగా వృద్ధియై మరింత సూక్ష్మతరమై మరియు చివరకు పరిపూర్ణ సూక్ష్మ మై లేక చక్కనిదై ఋతములో

కోల్పోబడుతుంది. ఇప్పుడు శక్తులకు సంబంధించిన ప్రశ్న ఉదయిస్తుంది. ఒక పద్మములో ఉన్న శక్తి 2,3,4 మరియు 5 పద్మములలో కూడా ఉంటుంది. అప్పుడు భిన్నత్వము ఎక్కడ ఉంటుంది ? అధః దిగువున ఉన్న లేక మొదట్లో ఉన్న వాటి కంటే ఊర్ధ్వ ఎగువన ఉన్నటువంటి లేక తరువాత లేక అతీతముగా ఉన్నటువంటి పద్మములలో శక్తి మరింత సూక్ష్మంగాను మరియు శ్రేష్టం గాను ఉంటుంది. ఉన్నత యౌగిక భాగానికి ఎవరైతే దానికి పుర్వపు భాగములను పూర్తి చేస్తారో వారే చేరెదరు లేక దాని అవసరము కలిగిన వారే చేరెదరు అని చెప్పవచ్చును.

"స్వచ్ఛతకు వ్యతిరేకంగా స్వచ్ఛతను రుద్దితే, స్వచ్ఛత (ఖులూస్) మాత్రమే వస్తుంది. ఆ భాగం (ఫ్లెక్సస్ = ప్రాంతం) ఒక్కటే పెరుగుతుంది, స్వచ్ఛత (రుద్దవలసినది) దానికి చెందుతుంది. అలాగే, శక్తి, ఉంటే, ఆ అబద్ధం అందులో నిక్షిప్తమై ఉంది, పనిలో పెట్టండి, ఫలితం ఉంటుంది భరోసా ఇవ్వండి! ప్రకృతి వాటిని పనిలో పెట్టినప్పుడు, ఆశించిన ప్రభావం ఉంది: అంతకు ముందు అది తప్ప ఏమీ జరగలేదు. సూక్ష్మమైన లేదా మంచి విషయం ఎక్కువ విస్తరణను కలిగి ఉంటుంది.విస్తరణ ద్వారా బిందువు పెరుగుదల ఆకారాన్ని సృష్టిస్తుంది (అంతరిక్షంలో). ఈ విధంగా తీసుకోండి: మీరు ఈ స్థానానికి చేరుకుంటారు; ఆపై అదే రూపాలు (కేటగిరీలు = వస్తువుల ఆకారాలు) ప్రవహిస్తాయో లేదో చూడండి మీ వ్యక్తిత్వం, సంపూర్ణత్వం నుండి మొత్తం బయటకు ప్రవహించింది.వాస్తవానికి ఈ ప్రవాహాలలో తనను తాను కలుపుకోవాలి!దీనిని శక్తిగా పేర్కొనలేమా?వీటన్నిటి యొక్క మొత్తం మరియు పదార్ధం ఒక్క జన్మ సురక్షితమైనది మాత్రమే. వచ్చే (జీవితం) మరియు వెళ్ళే (మరణం) చక్రం నుండి విముక్తి పొందాలి.

KNOWER తెలిసినవాడు

శాశ్వత సత్వ ప్రాప్తి స్థితిని పొందిన వాడు ఆధ్యాత్మిక రంగంలో తిరుగులేని సంకల్పశక్తిని పెంపొందించుకుంటాడు. అతడు మరచిన స్థితిలో (State of forgetfulness) వున్నప్పటికీ ప్రపంచంలోని విజ్ఞానశాస్త్రాలన్నిటినీ తెలిసినవాడుగా (పరిమిత భావంలో) వుంటాడు. దైవం

సర్వవిషయాలు తెలిసినవాడు. ఆయనలోలీనమైవున్న వ్యక్తి కూడ సర్వం తెలిసినవాడై (మానవ పరిమితులకు లోబడిన విషయం గుర్తుంచుకోవాలి) వుండాలి.

KNOWLEDGE జ్ఞానం

జ్ఞానం అనేది ఆత్మసాక్షాత్కారానికి ప్రాథమిక దశ కాబట్టి అది అవసరమైనది మరియు తప్పనిసరి అని కొందరు భావిస్తారు. నేను వారితో ఏకీభవించను, ఎందుకంటే జ్ఞానం అనేది కేవలం మెదడు యొక్క ఒక సాధన మాత్రమే, అయితే ఆత్మసాక్షాత్కారం అనేది ఆత్మ యొక్క జాగృతి, అందువల్ల అది జ్ఞానం యొక్క పరిధికి అతీతమైనది. నిజమైన జ్ఞానాన్ని అన్వేషించేవారికి మార్గదర్శక కాంతి ఏమిటంటే, వారు జ్ఞానాన్ని పొందడానికి ప్రయత్నించే బదులు, జ్ఞానానికి మరియు పరిపూర్ణతకు నిలయమైన ఆ దివ్య గురువును నిరంతరం అన్వేషిస్తూ ఉండాలి.

KNOWLEDGELESSNESS జ్ఞానం తక్కువ (అజ్ఞాని)

ఒకవేళ "లేకుండుట' (Not to be) యే జరిగెనేని లోకము యొక్క అస్తిత్వమే లేకపోవలయును. దీనిని ఆధ్యాత్మిక దృష్టితో పరిశీలించినచో "ఉండుట' అనునది 'ఆత్మ' యొక్క ఉనికియే. అయితే ఆత్మ లేకుండుట (non self) యను అనాత్మ భావమునకు జేరి యాలోచింతుమేని, ఉండుట (To be) అస్తిత్వమునకు(Annihilate) లేకుండుట స్వస్తిజెప్పి యను దాని యదార్థ స్థితి వరకు వెళ్లవలసియున్నది. దీని యర్థము "జీవితము కాని జీవితము' (Life without life) అగును. "మనము ఉన్నాము". "మనము లేము' ఇట్లు ఉండుట లేకుండుటకు మూలమైన ఒక భావము (One in Himself) మనలను ఒకానొక స్థితికి గొనివచ్చును. అదియే - జ్ఞానము. ఆ జ్ఞానము తనంతట తానే బహిరంగపరచినపుడు అది 'అజ్ఞానము' మాత్రమే. ఆ స్థితి యందు వ్యక్తి యొక్క కోర్కెల సముదాయమనెడి నివాసమంతయు ధ్వంసమైపోవును. విషయలిప్తమైన వ్యక్తిత్వమనెడు (Besmeared individuality) గిన్నె బ్రద్దలైపోయి తన యందేమియు ఉంచుకొనుటకు యోగ్యత లేనిదగును. రూపు రేఖలు చెడి పాడుబడిన వంటిదగునని భావము.

జ్ఞాన రహిత స్థితి మాత్రమే సహాయము చేయును. జ్ఞానియైన వ్యక్తికి, తానీ సాగరంలో మునకవేయగనే తన జీవితము వుండదనే విషయము తెలుసుకాబట్టి, అతడు ఇందులో మునక వేయకపోవడం స్వాభావికమే (ఆశ్చర్యకర విషయం కాదు.) ఇక ఇప్పుడు అందులో ముందుకు కొనసాగడం తప్ప మరేమీ లేదు. తన పరిష్వంగములోకి తీసుకొను ఒక మహాపురుషుని ఒడిలో శరణుపొందుటయే ఏకత్వము పొందు మార్గము. తన చెంతకు చేర్చుకొని తనలో ఇముడ్చుకొనగల ఒక మహాపురుషుని శరణాగతి పొందుటయే ఆయనతో ఏకత్వమును (లయావస్థను) పొందు మార్గము.

KOSA/KOSHAS కోశలు

ఉన్నత సిద్ధులను కలిగి ఉన్న మహాత్ములు సామాన్యంగ మనోమయకోశం నుండి విముక్తిని పొందుతారు. దాని అర్థం వారికి మనస్సు ఉండదని కాదు. క్రిందన ఉన్న ప్రపంచానికి వారిని కట్టి పెట్టి ఉంచిన ఆవరణను వారు పూర్తిగా తొలగించుకున్నారని దాని అర్థం. ముక్తి స్థితిలో మనిషి అయిదు కోశాల నుండి విముక్తుడవుతాడు. అట్లు కాకపోతే, అతడి అసలు స్వరూపం దృష్టిలోకి రావడం సాధ్యం కాదు. శాశ్వత సత్వ ప్రాప్తికి యీ కోశాలనుండి పూర్తిగా విముక్తిని పొందడం చాల ముఖ్యమైన అంశం. అది కూడ ఒక మనిషి జీవితకాలంలోనే సాధ్యం. సాధకుడు తన అంతిమ ధ్యేయము లేక లక్ష్యానికి దృఢంగా అంటి పెట్టుకుని ఉన్నట్లయితే యీ విషయాలన్నీ క్రమంగా వస్తాయి. ఈ కోశాలను బలవంతంగ ఛేదించడానికి ప్రయత్నిస్తే అది తీవ్రమైన పొరపాటు అవుతుంది. ఎందుకంటే, ఆ సందర్భంగా అతడు అసలు ప్రయోజనానికి దూరమైపోతాడు.

ఆనందమయనేది ఒక కోశం. అది శూన్యము లేక సున్నగ వర్ణించబడినట్టి పరతత్వ స్థితి మాత్రం కాదు. ఆనందమయ కోశం పంచ కోశాలలో ఒకటి. ఈ కోశాలన్ని నిస్సందేహంగ అవధులున్న పరిమితులు. ఆధ్యాత్మిక గ్రంథాల ప్రామాణికంగా కూడా అది నిజం. ఆనందమయ కోశం ఒక స్పష్టమైన పరిమితి కావున దానిని పరతత్వ స్థితిగ తీసికొనలేము. వాస్తవ విషయానికి అది ఆనందంతో సహా అన్నింటికికూడ అతీతమైనట్టిది. దీనిపై ఎక్కువ వివరణలు

ఈయదలుచుకోలేదు. నీ ఆనందమయ కోశం విచ్చిన్నం అయిన తరువాత నీకు వచ్చిన స్థితిలో నీ స్వీయానుభవాలు ఈ విషయాన్ని గురించి తగినంత వివరణను యిస్తాయి.

KRODHA క్రోధా

కోపాన్ని పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదు, ఎందుకంటే అది భగవంతుడిచ్చినది. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

అపజయాలు, వైఫల్యాలు దురదృష్టకరమైన ప్రభావాన్ని కలిగించి, మనస్సును పాడుచేస్తాయి. మన మొండివైఖరే కోపానికి అసలు కారణం. దుష్ప్రభావ ఫలితంగా అలవడిన మూర్ఖస్వభావము మన వివేచనా శక్తిని కప్పివేస్తుంది. ఆవిధంగా అతడు యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి, తన అభిప్రాయాలనే దృఢంగా నమ్మి యితరుల అభిప్రాయాలకు తావీయడు. నిస్సందేహంగా ఇది ఆధ్యాత్మిక మార్గంలో ఒక తీవ్ర అవరోధం.

ఒకరు తన లేఖలో తనలో కోపం వ్యక్తం చేశాడు. దానికి సమాధానం ఏమిటంటే, దాని నుంచి విముక్తి కోసం భగవంతుణ్ణి ప్రార్థించాలి, అవి కన్నీటి నివారితంగా రావాలి.

KSHAT-SAMPATTI క్షత్-సంపత్తి

వేదాంతుల తృతీయ సాధనగా పిలువబడునట్టి దానినుండి ఇది ఆరంభమగును. అది షట్సంపత్తి యనబడు ఆరు విధములైన ఆధ్యాత్మిక సిద్ధుల రూపముననుండును. వీటిలో మొదటిది శమము. ఇది ప్రశాంతతకు, నిశ్చలతకు దారితీసెడి ప్రశాంత మానసికస్థితి. మనము దీనిని సాధించినచో వివేక వైరాగ్యములు తమంతతాముగా కలుగును. వైరాగ్యమును సర్వము మిథ్య అను భావముతో చూచుట నా ఉద్దేశ్యమున కష్టమైన పద్ధతి. ఏలయన, ఇందులో నీవు నిషేధాత్మక దృక్పథము చేపట్టి, నీ దృష్టికి వచ్చిన ప్రతిదానిని తిరస్కరించవలెను. అట్లుగాక నిశ్చితాత్మక దృక్పథముతో ఒకటే విషయమును సత్యమని గ్రహించి, హృదయపూర్వకముగా దాని నంటిపెట్టుకొనియున్నచో ఇతర విషయములు సహజముగానే అప్రధానములయి పోవుటతో క్రమేపీ నీవు వాటిని గమనించనే గమనించని స్థితికి వస్తువు. ఇందుమూలమున

వాటితోటి నీ సంబంధము క్రమముగా మాసిపోవుట ఆరంభమగును. దానితో అతి సులభ మార్గమున వైరాగ్యసాధన సాధ్యమగును. ఇట్లు యోగాభ్యాసమున ప్రాథమిక విషయమే మన నిలకడలేని మనస్సును సరిగా క్రమబద్ధము చేయుట. మనస్సు పెక్కు భావములను, యోచనలను పుట్టించును. ఇంద్రియములకు, మానసికశక్తులకు ఉద్వేగము కల్గించును. శరీరమును కార్యోన్ముఖము కావించును. ప్రతిమేలును, కీడును మనస్సునందే ఉద్భవించును. మనస్సే మన సమస్త భావములను, ఉద్రేకములను, ఉద్వేగములను పాలించును.

వేదాంతుల తృతీయ సాధనవిశేషమగు షట్సంపత్తిలో మొదటిదైన శమమునుండి సాధన మొదలిడుదుము. అట్లు మొదలిడి, మనస్సును క్రమబద్ధము చేసి, చక్కగా రూపొందించుటపై మనదృష్టిని కేంద్రీకరింతుము. ఇది సమర్థుడయిన గురువర్యుని నుండి, ప్రసారితమైన శక్తిమూలమున తేలికగా సాధించబడును. సత్ తత్వము నిత్యమునైన ఒకే పదార్థముపై మన మనస్సును నిలిపి, తదితరములన్నింటిని సరి చేయక పోయినచో ఇంద్రియ నిగ్రహము (దమము) తనంత తానుగానే సమకూరును. సాధారణముగా చాలమంది మహర్షులీపద్ధతినే అవలంబింతురు. కొన్ని తెగలకు చెందిన వారు కర్మనుండి శమమునకు పోజూతురు. ఇతరులు భక్తిద్వారా శమమునకు పోజూతురు. ఇంకను కొందరున్నారు. వారు వీటి రెంటిని వీడి జ్ఞానమార్గమును చేపట్టిపోవుదురు. నిజమునకు కర్మ, ఉపాసన, జ్ఞాన మార్గమును ఒకదానికంటే ఇంకొకటి వేరైనదికాదు. అవి పరస్పరము సన్నిహిత సంబంధము గలిగి అన్నియును ఒకేస్థితి యందిమిడి యున్నవి. ఉదాహరణముగా ఉపాసనమందు మనస్సును నిగ్రహించునది కర్మ; నిగ్రహ మానసికస్థితి ఉపాసనము; దాని యెరుకయే జ్ఞానము. జ్ఞానమందు ఆలోచనా క్రమము కర్మ; ఆలోచించెడి విషయముపై నిలకడ పాటించుట ఉపాసనము; తత్ఫలమగు స్థితియే జ్ఞానము. మరి కర్మపద్ధతియందు ఆచరణగూర్చి తీర్మానించుకొనుట కర్మ; దానిని ఆచరణ లోనికి తీసికొనివచ్చుట ఉపాసనము; సాధితస్థితిని గూర్చిన యెరుకయే జ్ఞానము. ఈ విధముగా సహజ మార్గ శిక్షణా విధానమున అవి యన్నియు అత్యంత సమర్థవంతముగాను, సమిష్టిగాను తీసుకొనబడినవి. తద్వారా నిజమైన వివేక, వైరాగ్య

స్థితులు తమంతట తాముగానే లభించును. వివేక వైరాగ్యములను చేకూర్చని యే సాధనవల్లను నిజముగా ప్రయోజనము లేదు. మరియు, ఒక వ్యక్తి తన తప్పులు, లోపములు గుర్తించుట ప్రారంభించి తన హృదయాంతరమున వాటికై పశ్చాత్తాప పడుటయే వివేకము యొక్క వాస్తవరూపము.

మొదట రెండు సంపత్తులగూర్చి ప్రస్తావించితిమి. ఇప్పుడు మనము మూడవదియగు ఉపరతి సంపత్తికి వత్తుము. ఉపరతి యనగా ఆత్మ నిస్సంగత్వము. ఈ స్థితియందు మానవుడు అన్ని కోరికలకు, పరలోకమునకు సంబంధించిన కోరికలకు కూడ అతీతుడై యుండును. ఈ ప్రపంచమున నేదియు అతనిని ముగ్ధుని కావింపదు; ఆకర్షింపదు. అతని మనస్సు సర్వదా ఒకేదానిపై కేంద్రీకృతమై యుండును - అదే వాస్తవము. ఇది వైరాగ్యస్థితికంటె భిన్నము. వైరాగ్యము ప్రాపంచిక విషయములపై వైముఖ్య భావమును కల్గించగా ఉపరతి స్థితియందు ఆకర్షణ వికర్షణ భావములు రెండును కానరావు. వాస్తవముగా ఉన్నతతరమును, ఉదాత్తతరమును అయిన ఈ స్థితి యొక్క అసంపూర్ణ రూపమే వైరాగ్యము. ఈ దశయందు మన మనస్సు, ఇంద్రియములు సమగ్రముగా పరిశుద్ధగును. సమస్త బాహ్య వస్తువుల మీదను విసుగు జనించి, అవి ఏ మాత్రము గమనింపవలసినవి కావని భావించుచు వాటినుండి దూరమయిపోవుదుము. ప్రాపంచిక సంబంధము వలని ప్రభావమునుండి మనము స్వేచ్ఛపొందుదుము. అట్టి వానికి స్వర్గ సౌఖ్యముల మీదకూడ వ్యామోహము లేదు. తాత్కాలిక జన్మరాహిత్యము, మోక్షము లేక తదితర పరమోద్దేశ్యముల చేత కూడ అతడాకర్షింపబడడు.

నాల్గవ సంపత్తి తితీక్ష. ఈ దశయందు మానవుడు తనకు దేవుడిచ్చిన దానితో సంపూర్ణ సంతృప్తి పొందియుండును. బాధావమానములు, దూషణ భూషణములకు సంబంధించిన భావనలు అతనిలో వుండవు.

అయిదవది శ్రద్ధ. ఇది చాల ఉన్నతమైన స్థితి. శ్రద్ధయను అధ్యాయమున చర్చించిన ప్రాథమిక కృత్రిమ విశ్వాసము కంటే ఇది కడు భిన్నమైనది.

చివరిది సమాధానసంపత్తి. ఇది ప్రభుని యిచ్ఛతో సమాధానపడి, ఆ ఎరుక కూడ లేకుండ ఉండుస్థితి. ఈ దశయందు మానవుడు ఆ సర్వోత్కృష్ట ప్రభునికి సంపూర్ణముగా భక్తుడై ఇతరాలోచన లేమియు లేకుండును.

KSHIPTA క్షిప్తము

విజ్ఞులు మానసిక ప్రవృత్తులను అయిదు విధములుగా విభజించిరి. ఇందులో మొదటిది క్షిప్తము అనునది ఇది ఆకలి, దప్పిక, కోపము, దుఃఖమువంటి భావములు కీర్తిసంపదలవంటి కోరికలు కలిగిన విచలిత మానసిక స్థితి. రెండవది మూఢము. ఇందు సోమరితనము, మాంద్యమును పెంపొందించు ప్రవృత్తులు చేర్చబడినవి. మూడవదైన విక్షిప్తము మనస్సును పవిత్రభావములనుండి దూరము చేసి, ధ్యాన కాలమున ఆలోచనలను పుట్టించునట్టిది. నాల్గవదియగు ఏకాగ్రవృత్తి యనునది మనదృష్టిని ఏకైక విషయముపైపు లగ్నము చేయించును. చివరిది నిరోధము. ఇది మనస్సునుండి చిక్కులను కలతలను తొలగించి, మనస్సును పరిపూర్ణమగు అచంచలస్థితికి తీసికొని వచ్చును. ఈ చివరి దశను పొందుటకు సాధారణముగా మహర్షులు సుప్రసిద్ధమైన అష్టాంగయోగమును (యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన సమాధులనబడు వాటిని) నిర్దేశించిరి. సహజ మార్గం శిక్షణావిధానమున ధ్యానము ఆచరించుటకై మనస్సు ఒకే విషయముపై లగ్నము చేసి యోగదశలలో ఏడవదియగు ధ్యానము ఆరంభింతుము. అంతకు ముందుదశలను ప్రత్యేకముగా. చేపట్టుటలేదు. అవి మనము ధ్యానము చేయుచుపోవుచున్నచో తమంతతాముగా అనుభూతములగును. ఈ విధముగా మార్గమున మనకు శ్రమ, సమయము చాలవరకు కలసివచ్చును.

వాస్తవ తత్వముపై దృష్టినిలుపుటయే మనస్సుయొక్క నిర్విరామ వైఖరులను మళ్లించుటకు గల ఏకైక మార్గము.

KSHOB ఆది సంకల్పము (క్షోభ)

సృష్టిని గురించిన నిజస్థితినిగూడ నేను తెలియజేయవచ్చును. సృష్టి రూపుదాల్చక పూర్వము కేంద్రము చుట్టును అంతర్గత చైతన్యము కలదు. దానిలోను మరియు దాని పరిసరములోనూ ఆది సంకల్పము (క్షోభ) కల్గినది. దీనిని నీకర్థమైనట్లు చైతన్యమనియో, కంపనమనియో, శక్తియనియో మరేమనియో పిలువుము. అది సృష్టికి, దానికవసరమైన ప్రతిదానికి ప్రధాన కారణము. సృష్టి సమయము రాగానే అంతర్గత చైతన్యమందు అణగియున్న లేక నిద్రించుచున్న భావము పరిపక్వమై, సర్వచైతన్యము మధింపబడి ఒకానొక శక్తి ఉద్భవించి ముందుకు దూసికొనివచ్చెను. ఆ కుదుపులు నేను పైన చెప్పిన కణములుగా (గ్రుడ్లవంటివిగా) రూపొంది శక్తిని సమీకరించుకొన్నవి

సృష్టికాలమునకు పూర్వము కేవలము మూలకారణమే యుండినది. సకల వస్తువులను తమ వ్యక్తిగత అస్థిత్వమును కోల్పోయి మనకు నేడు కానవచ్చు సృష్టి సర్వము ఆ మూల కారణములో నే లీనమై బహు సూక్ష్మరూపమున ఉండెడిది. మహావృక్షపు చిన్న బీజమునందు వలె అత్యంత సూక్ష్మ రూపమున కేంద్రము సర్వసృష్టిని అంతర్లీనము కావించుకొని యుండెను. ఇట్లు, అత్యంత సూక్ష్మరూపమున యుండిన మూలకారణమే మనమీనాడు చూస్తున్న సృష్టి. కేంద్రము అచలస్థితిలో నున్న చలనములు, అతి సూక్ష్మరూపముననుండు సర్వసృష్టి ఇవి యన్నియునొకటిగా సమీకృతమై సమయమాసన్న మైనంతట యన్నియునొకటిగా సృష్టికి కారణభూతములైనవి సృష్టి కాలమున ప్రతి యొక్కటియును రూపము ఏర్పరచుకొనుచున్నది కచ్చితంగా చెప్పాలంటే సృష్టికి ఆధారమైన పదార్థాన్ని స్థిరపరచి సృష్టిని స్థాపించింది మనమే. క్షోభను కదిలించిన సంకల్పం యొక్క ప్రథమ తాకిడి తప్ప యిందులో భగవంతుని ప్రమేయం కేవలం నామమాత్రమే. భూమి అడుగున వున్న ముడి ఇనుము యంత్ర పరికరాలన్నింటికి ఏవిధంగా మూలం అయిందో అదేవిధంగా సృష్టిలోవున్న అన్ని వస్తువులకు అసలు మూలం సాగర రూపంలో వున్న పదార్థం. సంకల్పం

యొక్క తాకిడి, తీవ్రమైన చలనవేగంతో నిండి ఉంది. అది అక్కడ యింకా వుంది; సృష్టి అంతమువరకు కొనసాగుతుంది కూడ. ఈ విషయంలో సృష్టి యొక్క ఆది, అంతం కూడ ఒకే చలన వేగానికి వున్న రెండు కొనలవంటివి. అసలు శక్తి మధ్య భాగంలో వుంది. అదే విశ్వ నిర్మాణాన్ని అంతటిని ఉనికిలోకి తీసుకురావడానికి ముఖ్య పరికరం అయింది. దానికి అపారమైన శక్తి వుంది. అది విద్యుద్ఘాతాల వంటి వాటిని యిస్తుంది. ఈ మధ్య భాగం కేంద్రంగా పనిచేస్తుంది. కొంచెం క్రిందుగా ప్రధాన క్రియాశీలక శక్తి వుంది. అదే సృష్టికి కారణంగా పనిచేస్తుంది. అక్కడ యింకొక బిందువుకూడ వుంది. అక్కడ చైతన్యదాయక శక్తివంటిది ఏదో వుంది. అది సరియైన సమత్వస్థితిలో వుంది. పరిశీలించడం వలన అది కొన్ని మిల్లీమీటర్ల దూరం మాత్రమేనని అంటున్నాను. కానీ శరీర పరిమితుల్ని అధిగమించిన తరువాత దానిని సమీపంనుండి చూసినట్లయితే, అప్పుడు ఆ దూరం అనంతంగా కనబడుతుంది.

"సృష్టి సమయానికి ముందే అణువులు ఉన్నాయి" ... ఇక్కడ “అణువు" అనే పదం సామాన్యంగా వాడుకలో ఉన్న భౌతిక పదార్థపు అణువులనే భావంలో ప్రయోగించలేదు. ఎందుకంటే పదార్థం దాని సహజరూపంలో తరువాత సృష్టించబడింది. ఆ సృష్టి సమయంలో అది లేదు. అప్పుడు అక్కడ ఉన్నదానిని శక్తి అని అనడం మరింత సముచితం. ఇక్కడ ప్రయోగించిన పదం ఆ శక్తి అణువులకు సంబంధించినట్టిది. అది ఆ తరువాత ప్రథమ క్షోభయొక్క చర్య ఫలితంగా పదార్థంగా పరిణమించింది.

సృష్టి కార్యానికి ముందు పరిపూర్ణ ప్రశాంతత వ్యాపించి ఉంది. శక్తి కూడ దాని మూలంలో ఘనీభవించి ఉంది. కాని మార్పుకు సమయం వచ్చింది. చలనం జాగృతమైన వస్తువులను క్రియాత్మకం కావించింది. దాని ఫలితంగా ప్రకృతి యిచ్చానుసారంగ రూపాలు, ఆకృతులు ఏర్పడ్డాయి. దీనంతటికి మూలంలో ఏదో ఉంది, దానిని మనం క్రియాత్మక శక్తి అని అనవచ్చు. కాని దానికి కూడ ఒక ఆధారం ఉండి తీరాలి. అదేలేక పోతే అది పని చేయలేదు. అదే పరతత్వము. ఆ విధంగ సృష్టి చలన ఫలితమని, చలనము మూలము యొక్క ఫలితమని మనం నిర్ణయానికి వస్తాము.

సృష్టి నిర్మాణ సమయము వచ్చినపుడు దానికి అవసరమైన ఏర్పాట్లు (కార్యములు) మొదలైనవి, ప్రవాహములు వెలుపలికి పొరలి సూక్ష్మ కంపనము అధికమై గ్రంథుల రూపము సంతరించుకొనుట మొదలైనది. మధనము మొదలై క్రియ ప్రతిక్రియలు ప్రారంభమై వస్తువులు తమతమ ప్రత్యేక వ్యక్తిగత రూపములు దాల్చునంత వరకు కొనసాగినవి. ఈ విధముగా సృష్టికార్యము పూర్తి స్థాయికి చేరినది. అజడ జడ పదార్థములు ఉత్పన్నమైనవి. కాలక్రమేణా అన్ని వస్తువులు (పదార్థములు) వెలుగునకు వచ్చినవి. విశ్వము ఏర్పడినది. ఉష్ణము ఏర్పడి, దాని ద్వారా సృష్టికార్య నిర్వహణకు ధనశక్తి ఋణశక్తి పక్కనే తిరుగుతోంది. సృష్టి క్రమంకు దాదాపు నూటయిరవైవేల సంవత్సరాలు పట్టిందని నాకు అధిచేతనాస్థితి (Super Consciousness) లో వెల్లడైంది. ఆవిధంగా సృష్టి ఆవిర్భవించి, చలన ఫలితంగా కలిగిన ఉష్ణము, ఆకార స్వరూపాలు ఏర్పడడానికి ఆధారమైంది. ఇది మనలో కూడా వుంది. మన నిర్మాణానికంతకు ఆధారంగా వుంది. ఈ ఉష్ణాన్ని ఏదో విధంగా మితత్వ (Moderation) స్థితికి కొనివస్తే అది దాదాపు మూల ప్రవాహానికి సారూప్యం అవుతుంది

నేను ఈ రహస్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో వివరిస్తాను. శక్తి మొదలయ్యే కేంద్రం భగవంతుడు. దాని ప్రయోజనం లేకుంటే శక్తి స్తంభింపజేస్తుంది. కాబట్టి తన ఉనికిని కాపాడుకోవడానికి, అతను శక్తిని పంపాడు, అది సృష్టికి దారితీసింది.

KUNDALINI కుండలిని

చక్రాలను, వాటి ఉపబిందువులను శుభ్రపరచి చైతన్యము కావించి చివరకు కుండలినిని కూడ చేపట్టి ఉన్నతంగా పైకి వెడుతాము. కాని అభ్యాసికి తనకుగా కుండలినితో పని లేదు. అదికేవలం గురువర్యులు చూసుకొనే విషయం.

LACK OF EARNESTNESS గంభీరత లేకపోవడం

కొన్ని అరుదైన అసాధారణ సందర్భాలను మినహాయిస్తే, దాదాపు అందరి విషయంలోను వారి ఆధ్యాత్మిక పురోభివృద్ధికి అవసరమైన ప్రతిదానిని నేనే వారిలోకి చొప్పించవలసి ఉందని నా

అనుభవం నాకు తెలుపుతోంది. అయినప్పటికి ఒక్కక్షణమైన నా దృష్టిని మళ్లించినట్లైతే ప్రతి ఒక్కరు దిగజారిపోతున్నట్లు కనపడుతోంది. ఇది ఆసక్తి లేక పోవడం వలనే కాని మరి దేనివలన కాదు.

LADDER నిచ్చెన

స్పృహతో, మానవ హృదయం యొక్క అంతర్గత తృష్ణ వాస్తవికతను సాధించడం. తెలియని స్థితికి ఎదగడానికి ఇదే నిచ్చెన. ప్రార్థన యొక్క స్థితి భక్తునిది మరియు అది ప్రేమ ద్వారా బలపడుతుంది. ఇది నిచ్చెనలో మొదటి మెట్టు, ఇది అంతిమ లక్ష్యం వరకు ఎక్కడానికి మాకు సహాయపడుతుంది. ఆధ్యాత్మిక పురోగతి యొక్క అన్ని దశలు లేదా స్థితులు దానిలో ఉన్నాయి.

LADIES స్త్రీలు

వివిధరకాలైన విధుల్ని స్త్రీలు నిర్వహించవలసి వస్తుంది. అందువలన వారి విషయంలో పూజకు కాలనియమం వీలు పడదు. ఈ కారణంగా వారి విషయంలో దీన్ని గురించి నిర్బంధం చేయలేదు. కాని వారి తీరిక సమయాన్ని అందుకోసం వినియోగించవచ్చు. అది వారి విషయంలో ప్రత్యేక మినహాయింపు. అంతేగాక, దైవాజ్ఞానుసారంగ తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నామనే భావంతో వారు యింటి పనిని చేసుకుంటే అదంతా పూజగా మారి అప్రయత్నంగానే ఎల్లప్పుడు దానితోనే ఉంటారు

LALAJI లాలాజీ

మహాత్ములు యాదృచ్ఛికంగా జన్మించరు. ప్రపంచం వారికోసం ఆతురతతో ఎదురు చూస్తున్నప్పుడు వారు అవతరిస్తారు. ప్రకృతి ధర్మం అటువంటిది. ఆధ్యాత్మికతకు పుట్టినిల్లయిన భారతదేశం పురాతనమైన తన యోగవిధానాన్ని పూర్తిగా మరచిపోయి, అంధకారంలో కొట్టుమిట్టాడుతూ ఉంది. సూక్ష్మమైన ఆధ్యాత్మికత స్థానాన్ని స్థూలమైన భౌతికత్వం ఆక్రమించింది. అజ్ఞానమనే నీలిమేఘాలు అన్ని దిశలా అలుముకుంటున్నాయి.

ప్రాణాహుతి యోగప్రక్రియ హిందువులకు పూర్తిగా పరాయిది అయిపోయింది. ఆధ్యాత్మికత నిలద్రొక్కుకోలేక నిస్సహాయంగా ఊగిసలాడుతున్న ఈ దశలో, పరిస్థితులను చక్కదిద్దడానికీ మానవజాతిని ఉద్ధరించడానికీ ఒక మహానుభావుడు అవతరించవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

1873వ సంవత్సరం, ఫిబ్రవరి 2వ తేదీ, వసంతపంచమి పర్వదినాన, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఫరూకాబాద్ జిల్లా ఫతేఘడ్ గ్రామంలో ప్రకృతి శక్తి సమర్థగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ రూపంలో ఈ భూమిపై అవతరించింది. సంవత్సరంలో అత్యంత ఆహ్లాదకరమైన వసంత ఋతువుతో ఆ శుభదినం ఎంతో మనోహరంగా సమన్వయం చెంది, ప్రతి ఒక్కరి హృదయంలోనూ వసంత శోభను చిలకరించింది. వీరి రాక తోడ్కొని వచ్చిన ఆ ఆనందవేళ ఆధ్యాత్మిక జాగృతిలో ఒక క్రొత్త శకాన్ని పరిచయం చేసింది. అది మానవజాతి మనుగడకు సంబంధించిన సమస్యకు ఆచరణాత్మక పరిష్కారాన్ని వాగ్దానం చేస్తున్నది. ఆధ్యాత్మిక రంగంలో వారు తీసుకువచ్చిన మహా పునరుద్ధరణను తలచుకుంటే చాలు, భక్తి పారవశ్యంతో పరవశించిపోతాం. మహా మహా ఋషులను సహితం కలవరపెడుతున్న మనుగడకు చెందిన సమస్యకు సులభమైన పరిష్కారాన్ని వారు తెలియజేశారు.

ఈ దివ్యపురుషుడు ఒక గౌరవనీయమైన 'కాయస్థ' కుటుంబంలో జన్మించారు. వారి బాల్యంపై వారి మాతృమూర్తి ప్రభావం ఎక్కువగా ఉండేది. మహోన్నత మనసు కలిగి, నిరాడంబరంగా ఉండే ఆ మాతృదేవత ఎక్కువ సమయం దైవారాధనలూ, పూజాపునస్కారాలతోనే గడిపేవారు. తల్లిగారి ప్రభావంవల్ల వారికి బాల్య దశలోనే దైవప్రేరణ కలిగింది. ఒకరోజు ఒక సంఘటన జరిగింది. వారు తమ తోటి పిల్లలతో ఆడుకుంటున్న సమయంలో, తాము జన్మించింది ఇలా ఆడుకోవడానికి కాదనే భావనను ఏదో దివ్యశక్తి వారిలో మేల్కొలిపింది. దానితో వారేమిటో తెలుసుకొని, వారు చేపట్టవలసిన బృహత్కార్యానికి తమను తాము సన్నద్ధం చేసుకోవాల్సి వచ్చింది. వారి ఆత్మ జాగృతమయింది. వారు చిత్తశుద్ధితో అందుకు నిమగ్నులయ్యారు. కేవలం ఏడు మాసాల్లోనే వారు పరిపూర్ణత్వాన్ని పొందారు.

నిజంగా వీరిని ఒక అపూర్వ ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అప్పటినుండి వారు తమ జీవితాన్ని పూర్తిగా ఆధ్యాత్మికతకే అంకితం చేశారు. వారే మన సంస్థ ఆది గురువర్యులు.

మితస్వభావమూ, సహనమూ, భక్తిభావమూ మూర్తీభవించిన వ్యక్తి వారు. ప్రాణాహుతి ద్వారా యోగశిక్షణనిచ్చే ఒక నూతన శకం వారితోనే ప్రారంభమయింది. ఈ శిక్షణలో వారు సమర్థగురువులు. గృహస్థ ఆశ్రమంలోనే ఉంటూ, సంసార జీవితాన్ని కొనసాగిస్తున్న మానవుడిని ఒక జన్మలోనే పరిపూర్ణుడిని కావించే పద్ధతిని వారు తెలియజేశారు. గృహస్థ జీవితంలోని కష్టాలూ, కడగండ్లే వ్యక్తి ఆధ్యాత్మికోన్నతికి అవసరమయ్యే తపస్సూ, త్యాగములు అని వారు చెబుతూ ఉండేవారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఆధ్యాత్మిక శిక్షణాపద్ధతిని వారెంతగానో సరళం చేశారు. దివ్యజ్యోతి స్వరూపుడైన మన ఆది గురువర్యులు గొప్ప సామర్థ్యంతో, ఆధ్యాత్మిక హుందాతనంతో తమ జీవితంలోని ప్రతిక్షణాన్నీ మానవాళి అభ్యున్నతి కోసం వినియోగించారు. వాస్తవానికి ప్రకృతి ప్రసాదించిన అసాధారణ వ్యక్తి వారు. ఆధ్యాత్మిక రంగంలో వారు చేసిన కృషి సాధారణ ఊహకు అందనిది. వారు ఈ రంగంలో చేసిన విశిష్ట పరిశోధనల కారణంగా అత్యున్నత ఆధ్యాత్మిక స్థితిని మానవుడు అతి తక్కువకాలంలో చేరుకోగలగడం సుసాధ్యమూ, ఆచరణ సాధ్యమూ అయింది. మెరుగు పరచబడిన రాజయోగ పద్ధతిని వారు పరిచయం చేశారు. అది ఆ తర్వాత 'సహజమార్గం' గా పేరొందింది. దాదాపు 36 సంవత్సరాలు మానవాళికి సేవ చేసిన ఆ ఆధ్యాత్మిక మేధాసంపన్నుడు తమ 58వ ఏట, అంటే 1931వ సంవత్సరం ఆగష్టు 14వ తేదీన తమ భౌతికరూపాన్ని విడిచి వెళ్ళిపోయారు. వారి జీవితకాలంలో వారు చేసిన కృషి ఊహకందనిది. వారి గొప్పతనాన్ని రాబోయే తరాలవారు తెలుసుకుంటారు.

LALAJI ERA లాలాజీ యుగం

1873వ సంవత్సరములో వసంతపంచమి శుభదినాన గురువర్యుల దివ్యాత్మ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రమునందలి ఫతేఘడ్ లో సమర్థ గురు మహాత్మా శ్రీ రామచంద్రజీ వారి భౌతిక రూపంలో భువిపై అవతరించింది. ఆ శుభదినం సంవత్సరంలో అత్యంత ఆహ్లాదకరమైన

వసంతఋతువుతో మనోహరంగా సమన్వయమై ప్రతి హృదయంలోను నవ వసంత శోభను చిగురింపజేసింది. ఆయన అవతరణచే ప్రారంభమైన యీ ఆనందపూరిత సమయం ఆధ్యాత్మిక చైతన్యంలో ఒక నూతన శకాన్ని ప్రవేశపెట్టింది. మానవ జీవిత సమస్యకు అనుభవ పూర్వక పరిష్కారమును అది అందజేస్తుంది. ఆధ్యాత్మిక రంగంలో వారు తీసికొని వచ్చిన యీ అద్భుత చైతన్యం మన మనస్సు గుర్తుచేసికొన్నప్పుడు మన హృదయాలు ఆనందంతో పరవశిస్తాయి. మహోన్నత ఋషులను సైతం కలవర పెట్టిన జీవిత సమస్యకు ఆయన ఒక సులభ పరిష్కారాన్ని యిచ్చారు. ప్రత్యక్షానుభవం మాత్రమే నేనిక్కడ చెప్పే విషయంలో గల నిజాన్ని నిరూపిస్తుంది.

ఆధ్యాత్మిక ఔన్నత్య మహోన్నత శిఖరాలపై భారత దేశం ఒకానొకప్పుడుండేది. మతం, ఆధ్యాత్మికతలకు తాను జగద్గురువునని అది చాటుకున్నది. కానీ కాలగమనంలో పతనావస్థ ప్రవేశించి దాదాపు ప్రతిదానిని పోగొట్టుకుంది. కాల క్రమేణా యిదివరలో మననుండి ఆధ్యాత్మికతను గురించి నేర్చుకున్నవారు కూడ మనకు మార్గదర్శకులమని చెప్పుకొనే హీనస్థితికి దిగజారినాము. పరిస్థితిని చక్కదిద్ది సరిచేయడానికి మహాత్ములు అప్పుడప్పుడు ప్రయత్నించారు. కాని వారి ప్రయత్నాలేమైనప్పటికీ మొత్తంపై పరిస్థితి మరింత దిగజారుతూనే వచ్చింది. తుదకు మనం ప్రతి దానిని పోగొట్టుకోవడమే గాక దాని గురించే పూర్తిగా మరచినాము. ఇప్పుడు అదేదైనా మన దృష్టికి వస్తే అది మనకు పరాయి వస్తువుగ కనబడుతోంది. దానిని నమ్మడానికి కూడ మొగ్గు చూపడం లేదు. ఏదైమైనా, చాలా కాలంనుండి, మరుగున పడివున్న యీ ఆధ్యాత్మిక శాస్త్రాన్ని పునరుజ్జీవింప చేయడానికే కాక, దానిని మరల మన అనుభవ జ్ఞానానికి, అవగాహనకు తీసికొనిరావడానికే సమర్థ గురుదేవులీ ప్రపంచంలోకి వచ్చారు.

ఆ విధంగా మానవాళి ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి, మోక్షం కొరకు పరితపించే ఆత్మల విమోచనానికి ప్రాణాహుతి అనే యీ పురాతన యోగ పద్ధతి ద్వారా దైవమార్గాన సామాన్య జనులనుద్ధరించడానికి సమర్థ గురువర్యులవతరించారు. ఈ పద్ధతి మిక్కిలి ప్రాచీనమైనట్టిది. అయినప్పటికీ తరువాతి కాలంలో పూర్తిగా మరువబడింది. హైందవ ఋషులే యీ

హిందువులకీనాడు పద్ధతికి మూల పురుషులు. అటువంటిది అది లేకుండా పోయింది. ఈ మహోన్నత సేవకే యీ సంస్థ ఉంది. యీ సంస్థ కార్యకర్తలకు, ప్రశిక్షకులకు ధన, కీర్తి, ప్రతిష్ఠలకై ఎటువంటి స్వలాభాపేక్ష లేదు. వాస్తవానికి నిజమైన ఆధ్యాత్మిక గురువు యొక్క ప్రధాన కర్తవ్యాలలో యిదొక్కటి. కాని యీ యదార్థాలను ఎవ్వరూ కూడా గుర్తించక పోవడం విచారకర విషయం. దానికి కారణం ప్రత్యేక వస్త్ర ధారణ, జీవిత విధానంలో ఒక విశిష్టత లేకపోవడం వలన మనం వారికి గంభీరంగా కనపడం.

నా గురువర్యుల సామర్థ్యం మాటల్లో చెప్పనలవిగాదు. ఆయన యోగ్యతలన్నింటిని వివరించడం సూర్యుని ముందు దివిటీని వెలిగించడం వంటిది. యదార్థ భావంలో అయన సమర్థ గురువని చెప్పితే సరిపోతుంది. మానవ జీవితాదర్శాన్ని, కష్ట దుఃఖాలతో నిండివున్న యీ సాధారణ ప్రాపంచిక జీవితంలోనే దానిని సాధించగల నిశ్చయకరమైన పద్ధతిని ఆయన ప్రజల దృష్టికి తీసికొని వచ్చారు. ఆయన తెలియజెప్పిన యీ పద్ధతి మహోన్నతస్థితివరకు మనం సులభంగా ప్రవేశించేలా చేస్తుంది. దీనికై యిదివరలో గృహాన్ని, సంసారాన్ని, ప్రాపంచిక జీవితాన్ని త్యజించి సన్యాస జీవన పద్ధతిని చేపట్టవలసి వచ్చేది. సహజమైన యీ సాధనా ప్రభావాన్ని గురించి ప్రజలు విశ్వసించేటట్లు నచ్చచెప్పడమే కాకుండా ఆయన ఆధ్యాత్మిక పథంలో అత్యున్నత స్థాయివరకు వారిని విజయవంతంగా నడిపించారు కూడా.

ఆయన వెలుగులోకి తీసికొని వచ్చిన యీ సాధనా విధానం మన ప్రాపంచిక కర్తవ్య బాధ్యతలను తగురీతిగా నెరవేరుస్తూనే అత్యున్నత ఆధ్యాత్మిక పురోగతికి సులభ పద్ధతిని అమర్చింది కూడా. శ్రీ కృష్ణ పరమాత్మ కాలంలో వాడుకలో వున్న సాధన యొక్క తత్వసారం యిటువంటిదే. దీని ద్వారానే ఆయన తన కాలంలో ఆధ్యాత్మిక శిక్షణనిచ్చారు. కాలగతిన ఆ విధానం మరుగున పడిపోయి పూర్తిగా లేకుండా పోయింది. ఇప్పుడా ప్రాచీన పద్ధతి మన సమర్థ గురువర్యులచే పునరుజ్జీవింపబడి, నూతన శోభతో వెలుగులోనికి వచ్చింది. నిస్సందేహంగా ఆయన ఈ పరమోద్దేశం కొరకే ప్రపంచంలో అవతరించారు. ఆయన సాహచర్య అదృష్టం లభించిన వారు ధన్యులు. ఆయన సకల లోపరహితుడు. ఈ విషయంలో ఆయనకెవరూ సాటిలేరు.

అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మానవాళికి ఆయన చేసింది నిజంగా మాటలకతీతం. తనతో సంబంధం ఏర్పరచుకున్న వారందరిలోనూ శూన్యతా స్థితి భావాన్ని కలిగించి ఒక నూతన జీవితాన్ని ప్రసాదించారు. మానవ అస్తిత్వాన్ని విముక్తి కావించుటకది సరిపోతుంది. అత్యున్నతమైన దానిని పొందుటకు తిరుగులేని ఫలితాన్నిచ్చే అనుభవ పూర్వక పద్ధతిని ఆయన ప్రవేశపెట్టారు.

అటువంటి శక్తి సామర్థ్యాలున్న మహా పురుషులు వాస్తవానికి చాలా అరుదు. అయినప్పటికి వారు ఎల్లప్పుడూ ఉన్నారు. భవిష్యత్తులో కూడా ఉంటారు. కాని వారిని తెలుసుకోవడం నిజంగా కష్టం. అది కొంత వరకు మన పూర్వ జన్మ సంస్కారాలపై కూడా ఆధార పడుతుంది. ఇంకొక ఇబ్బంది కూడ ఉంది. ఏదో విధంగా అటువంటి మహాత్మునితో సంబంధం కలిగినప్పటికీ, చాలామంది ఆయనను ఆవిధంగా స్వీకరించుటకు యిష్టపడరు. దానికి కారణం ఆయన వద్ద ఏ ఆకర్షణ లేక పోవడమే. ఇదంతా వారు మాయా ప్రభావంలో చుట్టుకొని వుండటం వలన; అది అటువంటి స్వభావం కల వస్తువులకే వారిని అంటిపెట్టుకొని ఉంచుతుంది.

పూర్వకాలంలో గురువులు తమ శిష్యులలో దివ్యజ్ఞానాన్ని పొందే సామర్థ్యాన్ని, అర్హతను పెంపొందించుటకు వారినుండి ఎక్కువగా వ్యక్తిగత సేవను కోరేవారు. అది లేకుండా లేశమైనా ఆధ్యాత్మికతను వారికి నేర్పేవారు కారు. కాని మన సమర్థ గురువర్యులు మానవుని నిస్సహాయస్థితిని గమనించి తమ అభ్యాసీలనుండి అపార కృపచే యీ నిబంధనను వదిలేసారు. వ్యక్తిగత సేవను ఆయన తన జీవితంలో ఎన్నడు స్వీకరింపలేదు. అంతేగాక అభ్యాసీల అవసరకాలంలో ఆయనే వారికి శారీరక సేవను అర్పించారు. ఆ విధంగా ఆయన తన జీవితమంతా మానవాళి సర్వతోముఖ సేవకై అంకితమయ్యారు.

LAST STAGES చివరి దశలు

హృదయంలో దివ్యజ్యోతి ఉన్నదనే భావనతో మనము హృదయముపై ధ్యానము కొనసాగిస్తాము. ఆవిధంగా చేయడంవల్ల క్రమంగా ఉన్నతోన్నత స్థితులకు చేరుతాము. మరింత బాగా చెప్పాలంటే అభ్యాసి తన అంతరంగ చేతనలోనికి గాఢంగా చొచ్చుకొనిపోయి, వికాసమును

వ్యాపకత్వమును అనుభూతి చెందుతాడు. ఇది మొదటి దశ. అంటే మనము మనలో అనంతత్వ బీజమును నాటినామని అర్థం. అంటే మన దృష్టినుండి జారిపోయిన దానిని మరల మనము పునరుద్ధరించినామన్నమాట. అండదండపైన

ఇక ఇప్పుడు రెండవదశ దృష్టిపథంలోనికి వస్తుంది. దశలో వ్యక్తి సర్వప్రాణులలోను పరమాత్మ ఉనికిని అనుభవిస్తాడు. ఈ అనుభవము యొక్క పరిణామ లక్షణాన్ని మూడవ దశలో మనము అనుభూతి చెందుతాము. ఇందులో పై స్థితి మారి సర్వము పరమాత్మనుండేనని, అంతా ఆయన సర్వాంతర్యామిత్వమేననే అనుభూతి కలుగుతుంది. నాల్గవదశ మనము చివరకు పొందవలసిన అభావస్థితిని కలిగిస్తుంది. ప్రతి వస్తువులోను ప్రతి అణువులోను మనము ఏకరూపతను గమనిస్తాము. అనుసరిస్తున్న పద్ధతి సరియైనదై, మార్గదర్శి పరిపూర్ణుడైతే, ప్రతి సాధకుడూ ఈ దశలగుండా పయనిస్తాడు. మనము బ్రహ్మాండ మండలము చేరేవరకు క్రమముగా వచ్చే తరువాత మండలానికి పయనిస్తున్నప్పుడు ఈ విషయాలు సూక్ష్మము గావించబడతాయి. అక్కడ కూడ ఈ దశలే వస్తాయి, కాని సూక్ష్మరూపంలోనే వీటిని అనుభూతి చెందడం కలుగుతుంది. గురువు పరిపూర్ణుడు కాకపోతే, ఆధ్యాత్మికతకు సంబంధంలేని శక్తులలో అభ్యాసి మునిగిపోయే ప్రమాదం వుంది. చిట్టచివరి స్థితివరకు గురుదేవుల కార్యము కొనసాగుతూనే ఉంటుంది. ఇంతవరకు నేను, ఏయే హృదయ కేంద్రాల ద్వారా గురుదేవులు తమ కార్యాన్ని నిర్వర్తిస్తారు మనస్సును ఇంద్రియాలను క్రమబద్ధం చేయడానికి ఏయే విధానాన్ని అనుసరిస్తారు.

మన దేహములో ముఖ్య భాగమైన హృదయముపై ధ్యానముతో మొదలు పెట్టెదము. యాత్ర మొదలైనపుడు మార్పులు అనుభవములోనికి వచ్చును. మనలో కలుగు మార్పుల గూర్చి ""అనంతము వైపు" (Towards Infinity) అను పుస్తకములో వివరించబడినది కావున నేను యిక్కడ చెప్పనవసరములేదు. ప్రతి గ్రంధివద్ద నాలుగు స్థితులు అనుభూతి చెందెదము. మనము ముందుకు సాగుతున్న కొలది మనలోని మార్పులు సరళత్వమును పొందును. జీవుని యొక్క అంతిమ స్థితిని చేరువరకు యివి కొనసాగును.

పిండ దేశములోని అన్ని గ్రంధులలోను మన యాత్ర ముగిసిన పిదప మనము బ్రహ్మాండమండలమునకు చేరెదము. ఇది విశ్వ గతమైనది. ఇచట ప్రకృతి యొక్క అన్ని శక్తులు పనిచేయుచుండును. మనము వాటిలో లయమగుటకు ప్రయత్నము చేసెదము. ఇది చాల పెద్ద స్థానమనుటలో సందేహము లేదు. కాని దీని తరువాత వచ్చునవి ఇంకను విశాలమైనవి. ప్రతి గ్రంధి దాని కదియే ఒక ఖండము. మనము ఆ ప్రాంతములో పయనించునపుడు దాని పరమానందము అనుభవము లోనికి వచ్చును. దీని తరువాత మనము పరబ్రహ్మాండ మండలము లోనికి ప్రవేశించెదము. ఆ తరువాత ప్రపన్న స్థితి చేరెదము. ఇచట మనకు పరిపూర్ణమైన భక్తి మరియు భగవంతుని గొప్పతనము అనుభవములోనికి వచ్చును. దీని తరువాత ప్రభు స్థితిలో సృష్టిలో మన వంతు అనుభవములోనికి తరువాత ప్రపన్న ప్రభు స్థితిలో పై రెండు అనుభవములు సున్నితమైన స్థితిలో అనుభవములోనికి వచ్చును. దీని తరువాత వున్న 64 గ్రంధులను నేను కనుగొంటిని. ఈ గ్రంధులన్నిటిలోను యాత్ర ముగించిన వ్యక్తికి శక్తి కలుగును. గ్రంధులన్నిటినీ దాటిన పిదప కేంద్ర స్థానములో ప్రవేశించెదము. ఇది పరిపూర్ణముగా భగవంతుని సామ్రాజ్యము. నేను కనుగొనిన విధముగా అచట కాంతివంతమైన ఏడు వృత్తములు కలవు. మనకు అత్యున్నతమైన గురువు లభించినపుడు ముందునకు యాత్ర సాగించి ఈ వృత్తములను దాటెదము.

ఇంతటితో మన యాత్ర పూర్తి కాలేదు. ఈ కాంతివంతమైన వృత్తములను దాటిన పిదప, సాధకుడు ఈ విశ్వమంతా తాను విస్తరించిన అనుభూతిని పొందుట ఆరంభించును. అపుడు దివ్య జ్ఞానము యొక్క స్థితి వచ్చును. ఆ తరువాత పరమాత్మ దర్శనము మన అనుభవములోనికి వచ్చును. చివరగా బ్రహ్మములో లయావస్థ మొదలగును. ఈ స్థితిలో జీవిత సమస్య పరిపూర్ణముగా పరిష్కరిం బడును. మన ఆధ్యాత్మిక కార్యకలాపములన్నిటికి యిదియే ఆఖరి దశ. కాని యిది యెన్నటికి అంతము కాదు. ఈ క్రమమును పూర్తి చేయుటకై అనంతములో ఈదుట మొదలు పెట్టెదము. సత్ తత్వము వైపు మన ప్రయాణములో, అత్యున్నతమైన స్థితిలో మాత్రమే, శరీరములోని అణువులన్నీ శక్తిగా పరిణతి చెందుట

ఆరంభమగును. ఆ తరువాత శక్తి దాని సంపూర్ణమైన స్థితికి పరిణతి చెందును. మానవుడు పరిపూర్ణముగా దైవత్వమును పొంది, తానే ఒక శక్తిగా మార్పు చెందును.

మొదటి బిందువు అయిన హృదయమునందు ఈ దిగువ నాలుగు స్థితులు వరుసక్రమంగా అనుభవానికి వస్తాయి.

1. దివ్యశక్తి సర్వత్రా వ్యాపించి ఉందనే ఎరుక మనస్సు నందు మేల్కొనుటనే విచిత్ర స్థితి.

2. సర్వత్రా ఒక దివ్యశక్తి ఉండి, ప్రతీది దాని స్మృతి (remembrance) లో లగ్నమై ఉండడం.

3. దివ్యశక్తి యొక్క అనుభూతి కాని, స్మరణ యొక్క అనుభూతి కాని ఏదీ లేకుండ శూన్యతా (negation) భావము మాత్రము ఉండడం.

4. ప్రతీది అంతమయ్యింది. హృదయముపై ఏ గుర్తు ఉండదు; అస్తిత్వము యొక్క గుర్తుకూడ లేదు.

ఈ నాలుగు స్థితులు ప్రతిచోట, ప్రతి బిందువు వద్ద అనుభవానికి వస్తాయి. సహజ మార్గ ఆధ్యాత్మిక శిక్షణా విధానంలో ప్రతి ఒక్కరు వాటిని అనుభవిస్తారు. బహుశః సునిశిత మనస్కులు మాత్రమే ఆ స్థితులన్నింటిని వాటి అతి సూక్ష్మ వివరణములతో అనుభూతి పొందగలరు. మనము అత్యంత నిమ్నము నుండి అత్యున్నతము వరకు వివిధ కేంద్రాల ద్వారా వెడుతున్న కొద్దీ అవి సూక్ష్మతరములు అవుతాయి.

LATENT MOTIONS గుప్తా చలనం

అదృశ్యచలనము శక్తినుత్పాదనము చేయగా అది బహిర్గతమై ఒక పదార్థమును సృష్టించును. అది యర్థమగుటకై చేప గుడ్లవలె నుండు నని చెప్పవచ్చును. అదృశ్యచలనములు ఉత్పత్తిచేసిన సమీకృతశక్తి సంపత్తి ఆ గ్రుడ్లవంటి వానిలో నుండును. ఇప్పుడు ఈ మూడును కేంద్రము, అంతర్గత చైతన్యము గ్రుడ్లవంటివి) ఒకదానికొకటి విడిగా గుర్తింపలేనంత సన్నిహిత సంబంధము కల్గియున్నవి. ఈ మూడును పైకొకటిగనే కన్పించును.

సృష్టికి పూర్వము సర్వమును అచేతన స్థితిలోనుండి దాని మూలమునందు విలీనమై, వ్యక్తిత్వమును గోల్పోయి, అవి మూలముతో నైక్యమై యున్నను వాని భావముద్రలు మాత్రము అట్లే నిలచియుండెను. ఏ సత్ తత్వము యొక్క నీడయందు అవి ప్రళయాంతమువరకుండెనో దాని ప్రభావముచేతనే వాని ఉనికి యున్నంతకాలము ఆ భావముద్రలు నిలచియుండెను. ఈ సంస్కార ప్రభావము తమలోనికి గ్రహించుట ఎంతకాలము కొనసాగెనో నిశ్చయించుట మానవుని ఊహకతీతమైనది. కనీసము సృష్ట్యారంభమునుండి వాని అస్థిత్వ కాలమంతయు ఇది తప్పక కొనసాగియుండును. మూలశక్తి యొక్క కదలిక (క్షోభ) నుండి కలిగిన సంచలనమేగాని ఈ అనుభవము వేరుగాదు. ఇట్లు ప్రభావితమైన ఈ అస్థిత్వము నిశ్శబ్దముగా క్రియాత్మకమై ఇట్లే అనంత కాలము కొనసాగెను. దీనినే 'భూమ' (కేంద్రము) లోని అదృశ్యచలనమందురు. కేంద్రమున సాంద్రముగనున్న ఈ అదృశ్యచలనశక్తి పునఃసృష్టిరచనకై వెలుపలకు ప్రవహించుటకు మార్గము నేర్పరచుకొనెను. అపుడే మనుజుడుద్భవించెను. ఏ దివ్యశక్తినుండి మనుజుడుద్భవించెనో అట్టి మూలమునకు మరల చేరవలెననెడి గుప్తమగు ఆర్తి, ఆకాంక్ష అపుడే ఉద్భవించుట ప్రారంభించెను

LAYAVASTHA లయ/ లయవస్థ

సంపూర్ణ లయస్థితి. వాస్తవమునకు లయమగుట అంటే, ఒక కేంద్రములో లేదా గ్రంథిలో అభ్యాసి ప్రవేశించి అక్కడి స్థితిలో స్థిరత్వమును పొందుట, తగినంత సాధన చేసిన తరువాత అభ్యాసి ఒకానొక గ్రంథియందు ప్రవేశించి ఆ ప్రదేశమునకు సంబంధించిన పూర్తి అనుభవమును పొందుటకు అతడు దానియందు పరిభ్రమిస్తూ, కొంతకాలము ఆ ప్రదేశమంతా సంచరిస్తాడు. తద్వారా అక్కడి స్థితిని తనలోకి గ్రహించుట (Absorb) ప్రారంభిస్తాడు. దానితో అతడు పూర్తిగా సంతృప్తము కావింపబడినపుడు దానితో అతని లయస్థితి(Merging) ప్రభావితములోనికి వస్తుంది. దీనినే లయావస్థ అంటారు. కాని ఇప్పటివరకు మనము చేరిన స్థితికి చెందిన ఎఱుక కూడా మనలో ఉంటుంది. ఈ ఎఱుక ఉన్నంతవరకు, లయస్థితి పరిపూర్ణ, పరిపక్వత కలిగి ఉన్నట్లు చెప్పలేము. దీనికొరకు అతను ఇంకనూ ముందుకు పోయి 'సారూప్యత' అని

చెప్పబడు స్థిరమైన స్థితిని పొందవలసి వున్నది. ఇది కూడా చివరి స్థితి కాదు. లయస్థితి, సారూప్యతల గుర్తులు(impressions) సూక్ష్మతరమైన స్థితి "సాయుజ్యత"ను చేరవలసి వుంది.

LAYA AVASTHA IN BRAHM బ్రహ్మంలో లయ అవస్థ

మానవ జీవితం యొక్క కనీస లక్ష్యం ముక్తి, ఇదే సర్వస్వం. ఇక చేయవలసినదేమీ లేదనుకుంటారు. కానీ భగవత్ సామ్రాజ్యంలో మరింత ముందుకు అడుగు వేసిన వాడు మరింత సంతోషంగా ఉంటాడు. నా దృష్టిలో ముక్తి అనేది సత్యతత్త్వాన్ని సంకుచిత దృష్టితో చూడటమే అవుతుంది. ఎందుకంటే మానవుడు అంతిమ గమ్యస్థానము చేరాలంటే ఇంకా చాలా పయనించవలసి ఉంది. ముక్తి యొక్క ఆకర్షణ ఉన్నపుడు, ఆ తరువాత వేయవలసిన అసలైన అడుగును గురించి మనం మరచిపోతూంటాం. అదే మనుషులు సాధారణంగా చేసే పొరపాటు. మాస్టరు గనుక తన శిష్యులకు అత్యున్నతమైనదాన్ని, అదే 'లయావస్థ' లేక బ్రహ్మంలో లయమవడం, అనేది చేరుకోవాలన్న ప్రోత్సాహాన్ని ఇవ్వకపోయినట్లయితే, అది గురువు చేసే పొరపాటవుతుంది. బ్రహ్మములో ఇటువంటి లయావస్థ మొదలయ్యే వరకూ కూడా తన శిష్యులు ఎక్కడా ఆగిపోకుండా ప్రతి దశలోనూ వారిని గురువు ప్రోత్సహిస్తూ ఉండాలి.

దైవ సిద్ధాంతాలను సరిగ్గా అనుసరించని అభ్యాసీలతో సమస్య రావచ్చు చివరికి, అత్యున్నత సమర్థత గల గురువుతో అనుసంధానం ఉన్నవారైనా కావచ్చు. ఆడంబరాలతో భగవంతుని ఆరాధించేవారు కావచ్చు, కాని వాళ్ళని నిజమైన ఆరాధకులని అనడానికి లేదు. కేవలం ఒక్కరంటే ఒక్కరిని మాత్రమే పూజించేవారు మాత్రమే నిజమైన ఆరాధకులు. బాధ్యతనంతా సంపూర్ణంగా ఆ భగవంతునిపైనే విడిచిపెట్టేయగలగాలి, అటూ ఇటూ చూడకుండా ఉండాలి. మీరు ఒక్కరినే అంటిపెట్టుకొని ఉంటే మీ చేతలకు ఆయనే బాధ్యత వహిస్తాడు.

అనేకమందిని అంటిపెట్టుకొని ఉన్నప్పుడు, వాళ్ళు బాధ్యతను గుర్తిస్తారు కాని తమకున్నదానిలో మిమ్మల్ని కూడా భాగస్థునిగా చేస్తారు. అప్పుడది యథార్థం గాని యథార్థమౌతుంది. అసలైన జీవిని అంటిపెట్టుకొని ఉంటే, అసలైన పవిత్రత ప్రబలంగా ఉంటుంది. ప్రతి ఒక్కరినీ అత్యున్నత స్వభావం గల పవిత్రతతో అనుసంధానం చేయడం మిషన్ యొక్క

ప్రశిక్షకులందరి బాధ్యత. ఒక వ్యక్తి కేంద్రమండలంలోకి ప్రవేశించి, ఏడు తేజో వలయాలను దాటిన తరువాత, అతడు స్థితిరహితమైన స్థితిలోకి ప్రవేశించి, ఇంకా ముందుకు సాగుతూ ఉంటాడు. అపుడు దివ్య జ్ఞానము అతనిలో ఉదయిస్తుంది. ఆ తరువాత దివ్యమైన వివేకం కలిగి, ఆ తరువాత దైవ సాక్షాత్కారం పొందడం అనేది జరుగుతుంది. మన అభ్యాసులందరికీ భగవంతుడు ఈ స్థితిని ప్రసాదించుగాక. ఇది ఇక్కడితో అంతమైపోదు, ఎందుకంటే లయావస్థ ఇక్కడే ప్రారంభమవుతుంది. ఈ పని ఇక ప్రశిక్షకునిది కాదు, భగవంతునిదే. అయినా అతను ఇప్పటికీ గొప్ప సహాయకారిగా ఉంటాడు. మన కార్యకలాపాలన్నీ ఇక్కడ సమాప్తమైపోయినప్పటికీ, మనం అనంతంలో ఉన్నప్పుడు ఇంకా ఏదో మిగిలే ఉంటుంది. సహజమార్గ దృష్ట్యా రాజయోగ ప్రభావంలో నేను 'ఈదడం' అనే పదాన్ని వాడాను.

బ్రహ్మములో లయావస్థ మొదలైనప్పుడు, నాభి క్రింది భాగంలో చాలా వేగంగా ఏదో తిరుగుతూ ఉన్నట్లనిపిస్తుంది. ఇక్కడ నియంత్రణ అవసరం. ఇది మాస్టర్ చెయ్యవలసిన పని. ఆయన దానిని ఏదో విధంగా చేస్తారు. అపుడు ఆ వేగ భ్రమణం ఊర్ధ్వ దిశగా పయనించి, దశలవారీగా పశ్చిమ కపాలాస్థిని చేరుకుంటుంది. ఇపుడు ఈ ప్రక్రియ పూర్తయినట్లు. కానీ ఒక్కొక్కపుడు మెదడులో కొంచెం శక్తి కొనసాగుతూ ఉంటుంది. అది నెమ్మదిగా క్రమక్రమంగా తగ్గుతుంది. మానవులకు ఈ స్థితి చాలా అరుదుగా ప్రసాదించబడుతుంది. ఎవరైతే ఈ ప్రపంచానికి మరణించి, కేవలం భగవంతుని కోసమే జీవించి ఉన్నారో వారికి మాత్రమే ఈ స్థితిని ప్రసాదించడటం జరుగుతుంది. మరోవిధంగా చెప్పాలంటే, 'జీవన్మృతుని'గా మారిన వ్యక్తికే ప్రసాదించబడుతుంది. మనం పూజించే దేవతలకు అత్యున్నతమైన స్థితిని గురించిన గాలి కూడ సోక లేదు. సంపూర్ణమైన స్వేచ్ఛను కోరుతూ ఉండే ఆ దేవతలు సత్యతత్వం యొక్క పరిమితమైన దృష్టిని మాత్రమే కలిగి ఉంటారు.

భక్తి, తపస్సులు ఎంతున్నా ఇటువంటి ఫలితాలను సాధించలేవు. దీనికి ఒకే ఒక్క పరిష్కారం ఉంది: ఏ మాస్టర్ అయితే తాను స్వయంగా ఇటువంటి స్థితి రహితమైన స్థితిని కలిగి

ఉన్నాడో ఆయనతో మనం అనుసంధానం కలిగి ఉండాలి. ఆ పరబ్రహ్మను సరైన స్వరూపంలో పూజించడం తప్ప, మిగిలిన అన్ని రకాల ఆరాధనలను విడిచిపెట్టేయాలి.)

LAYA IN VARIOUS KNOTS (A)

"హృదయ బిందువు వద్ద లయ అవస్థ అనేది తనను తాను కోల్పోయే స్థితి నిరంతరం ఉండిపోవాలి, మనసులో భావనలు వస్తున్నప్పటికీ. లోనికి వచ్చే ఆలోచనలు ఎడల విముఖత ఉంటుంది. లయత్వం లేక తనను తాను కోల్పోవడం అనేది వివిధ రూపాల్లో ఉంటుంది. ప్రతి స్థితిలోనూ అది ఉంటుంది. కానీ ఒకదానికి మరొకదానికి భేదము ఉంటుంది. స్వీయ మరపు తనను తాను కోల్పోవడం యొక్క మొదటి రూపము హృదయ-క్షిప్తము(heart resolution) అని పిలవబడుతుంది. వ్యక్తిత్వములోని అనాలోచిత అసంకల్పిత భాగములోని కోరికల పోరాటము ఆపివేయబదుతుంది. ఇది సాధారణ జీవితంలో నిమ్న ప్రవృత్తుల వలన కలిగే భారము నుండి విముక్తి కలుగగా వచ్చే స్థితి."

"నీవు ఏమి ఆశ్చర్యకరమైన భావన రూపొందించావు?!! నీ హృదయపు యాత్ర ఇప్పటికే ముగించ బడినది. మొదటి ఆనంద స్థితి యొక్క దశ ఆదర్శ ఏకాగ్రత చిత్తాన్ని కలిగి ఉంటుంది. రెండవ దశ శాశ్వత సన్నిధానం. లక్ష్య వస్తువు ముందు ఉండటం అనగా జీవిత పరమార్థం లేక గమ్యము అనగా భగవానుడు లేక దైవ సాక్షాత్కారము. ఇది సాధారణ ఆనందము కాదు. మూడవ దశ దీని సూక్ష్మ సారం. దీని తర్వాత యాత్ర మొదలై ఎన్నో విషయాలు వెల్లడి చేయబడటం జరుగుతుంది. దీని కంటే అతీతమైనది అనుభవ పూర్వకంగా తెలుసుకోవలసిందే కాని అనుభూతి పూర్వకంగా కాదు. అంతే కాక దానిని మాటల ద్వారా వ్యక్తీ కరించడం సాధ్యపడదు !

"ఆత్మ యొక్క (రెండవ) బిందువు వద్ద ప్రవేశించినప్పుడు, పైన చెప్పబడినవన్నీ ఆలోచన రూపంలోనే ఉంటాయి (అనుమానం వంటి సూక్ష్మ స్థితి). భావోద్వేగ ఉత్సాహం తగ్గిపోతుంది. చుట్టూ ఒక రకమైన తేలికపాటి స్థితి అనుభూతి చెందుతుంది. నిగ్రహాన్ని ఇష్టపడే

ధోరణి అభివృద్ధి చెందుతుంది. ఆకర్షణీయమైన ధోరణి అదృశ్యమవుతుంది. సరళత ప్రబలంగా ప్రారంభమవుతుంది. ఇవన్నీ అశాశ్వతతకు సంబంధించినవి కాబట్టి, ఎంత వివరించాలి."

LAZY/LAZINESS. సోమరితనం/బద్ధకం

మీలో కొందరు తమ సోమరి అలవాట్లను అధిగమించడానికి ప్రయత్నించడం లేదని తెలిసి నేను విచారిస్తున్నాను. ధ్యేయము మీ మనస్సులో యిప్పటికి కూడ గాఢంగా నాటుకొనలేదనే నిజాన్ని యిది స్పష్టంగ సూచిస్తుంది. అది మీ దృష్టిలో ప్రధానంగా వుంటే యీ విషయంలో మీరు మీ కర్తవ్యాన్ని తప్పించుకోవడం అసాధ్యం.

సోమరితనం కూడ పుట్టవ్రణాన్ని (cancer) పుట్టిస్తుందనే విషయం నా వింత అనుభవం. సోమరితనం అంటే స్వార్థానికి లొంగిపోవడమే నన్న అభిప్రాయానికి వచ్చాను. మరో మాటలో చెప్పాలంటే ఆధ్యాత్మికాభివృద్ధికి ఆత్మహత్యా సదృశమైన స్వార్థానికి సోమరి లొంగిపోతాడు. నేను కూడా చాలా సోమరినే. కాని యిది నా ఇంటి పని విషయంలో మాత్రమే.

ఒక లోపము ఉన్నది: ప్రతివారు బద్ధకముతో ఉంటున్నారు. ప్రేమ ఉన్నది సందేహము లేదు. కానీ బద్ధకము ఏ పనీ చేయనీయడము లేదు. ఎంత పెద్ద జబ్బు!

LEARNING నేర్చుకోవడం

శాస్త్ర విజ్ఞానం, పాండిత్యాలకు వాటి ప్రాముఖ్యత వాటికి వుంది. అవి ఉన్నవారు తరచు ఉన్నతంగా గౌరవింపబడతారు. నాకు కూడా వారి ఎడల గౌరవం ఉంది. ఆ కారణంగానే సాధారణంగా నేను వారికి సకల లాంఛన పద్ధతులలో అగ్రస్థానాన్ని యిచ్చి వారి ఎడల అణకువతో ప్రవర్తిస్తాను. కాని నామట్టుకు నేను శాస్త్రజ్ఞానాన్ని ఎన్నడు కాంక్షించలేదు. అయినప్పటికి నిర్మొహమాటంగా చెప్పాలంటే ఏ విషయంలోను నాకు శాస్త్రజ్ఞానం లేదని అనుకోను. అది నాకు సంపూర్ణంగా ఉంది. దానికి కారణం నా సమర్థగురుదేవులు తనకున్న ప్రతీదానిని నాకు ప్రాణాహుతి ద్వారా ప్రసారం చేసారు; అందులో శాస్త్రజ్ఞానం కూడా ఉంది. ఆ కారణంగా అత్యంత నిమ్న స్థాయినుండి మహోన్నత స్థాయి వరకు గల అన్ని రకాల శాస్త్ర జ్ఞానం

నాకు అపారంగా వుందని భావిస్తాను. కాని దానిని వెల్లడించుటకు సాంకేతిక పదజాలాన్ని ఉపయోగించ లేకపోవచ్చు. నాగురువర్యుల నుండి నేననుకరించిన సాధు ప్రవృత్తి, స్వభావాలే దానిని పొరతో కప్పివేసి వుంచాయి.

LEISURE తీరిక

నీ జీవితంలోని సంఘటనలను వివరిస్తూ నాకు తీరికలేనట్లయితే యికపై వాటిని చదవవద్దని నన్ను కోరావు. దానికి సమాధానంగ, నా స్వీయ సృష్టినుండి నాకు తీరిక లభించిన కారణంగ నాకు సరిపడినంత తీరిక ఉందని చెప్పగలను. అందువలన యిప్పుడది పూర్తిగా మీదే. నువ్వు వివరించిన సంఘటనలు జీవితంలో సామాన్యంగ సంభవిస్తాయి.

LEISURE HOURS తీరిక సమయం

నీ తీరిక సమయాలలో "భగవంతుని సర్వవ్యాపితత్వముపై" నీ ఆలోచనను నిలిపి నీకు సమయం ఉన్నంతవరకు ఆలోచనలోనే వుండుటకు ప్రయత్నించాలి. ఇది సతతస్మరణగాను మరియు వినోద కాలక్షేపంగాను, ఈ రెండు ప్రయోజనాలను నెరవేరుస్తుంది. ప్రతి ఒక్కరు దీనిని శ్రద్ధతో అనుసరించాలి.

నా తీరిక వేళల్లో నా శిక్షణలో వున్న అభ్యాసీలను నిర్మలం కావించడంలోనే ఎక్కువగా నిమగ్నుడనై వుంటున్నాను. అది వారిలో సర్వావస్థల్లోనూ దైవ స్మరణను పెంపొందిస్తుంది. ఈ సేవ నాకు దైవారాధనకు సమానం, అందుచే అది నా ప్రథమ కర్తవ్యం. కాని అది చాలా విసుగు కలిగించే పని. అందుకు ఎక్కువ కాలం అవసరమవుతుంది. అది బహుశ అభ్యాసి సహనాన్ని అంతరింప చేస్తుంది.

LETHARGY బద్ధకం

కొన్ని రోజుల నుండి నా పరిస్థితి ఎలా ఉందంటే, నేను ఏదైనా చేయాలని అనుకున్నప్పుడల్లా బద్ధకం నన్ను దానిని చేయడానికి అనుమతించదు. ప్రతి పని వాయిదా వేయబడుతోంది. కొత్త బట్టలు కుట్టాలంటే, దానికి సమయం ఎప్పుడూ రాదు. ఎవరైనా ఎదురుగా

వస్తే నేను అతనిని పని చేయమని అడుగుతాను, లేకుంటే చేయను. ఎక్కువగా, ఆహారం తప్ప మరే ఇతర వ్యక్తిగత అవసరం నాకు తెలియదు. చాలా తరచుగా, నేను నా భోజనాన్ని మర్చిపోతాను; నా కోటుకు గుండి తక్కువగా ఉంటే, పడిపోయిన గుండిను మార్చ ను. ప్రతి పనిలో, ముఖ్యంగా నా వ్యక్తిగత పనిలో, వాయిదా వేయడం మరియు ఉదాసీనత ఉంటుంది.

LIBERATED SOULS విముక్తి పొందిన ఆత్మలు

ముక్తజీవులు జ్ఞానస్థితినిగాక (Actual Consciousness) దానిని పొందగలశక్తిని మాత్రమే కల్గి యుందురని కొంతమంది తత్వవేత్తలు వెలిబుచ్చు నభిప్రాయము సరికాక పోవుటయే గాక పెడత్రోవకూడ పట్టించును. ముక్తజీవులు జ్ఞానము (చిత్) మరియు శక్తి (Potentiality) రెంటిని వారి యిష్ట ప్రకారము ఉపయోగింప వీలుగా అభివృద్ధి చేసికొందురనుటలో సందేహము లేదు. కాని వారా రెంటికి పై స్థానములో నుందురు. అప్పుడు మాత్రమే ముక్తి లభించును. నీలో అభివృద్ధి పొందిన శక్తి (Potentiality) యున్న యెడల, శూన్యత్వ భావమునుండి సుదూరముగా నున్నట్టి దేదియో పొందితివని యర్థము.

కేంద్ర ప్రాంతములో వారీదులాడుదురు అది అపరిమిత విశాల వ్యాపితము అనంతము. పైన చెప్పిన మృత్యు రూపములో మహాప్రళయము వచ్చు సమయమున మాత్రమే ముక్తజీవులు అస్తిత్వములు కోల్పోవుదురు. కేంద్రమగు 'C' అను గుర్తునకు చుట్టునుగల ప్రదేశము ముక్తజీవులు చేరి యీదులాడు సరియైన స్థలము. ఇది యెంత విశాలమైనదంటే ఆది కాలమున ప్రపంచోద్భవ సమయమున మొట్టమొదటి ఋషి అందీదులాడుచు, ఇప్పటికిని దానిమధ్య భాగమును చేరుకొనలేదు. నేను చెప్పిన యీ విషయమును ఉత్తమ దివ్యదృష్టి గల

వారు, అనగా కేంద్ర ప్రాంతములో ప్రవేశించిన వారికి వుండదగుస్థితి కలవారు సరిచూచుకొనవచ్చును.

Liberated Souls - Sensory State

"ఎప్పుడైతే ఒక పెద్ద ఋషి, భౌతిక దేహము నుండి స్వేచ్ఛ పొందుతారో, శక్తులు ఏ వైతే భౌతిక దేహముతో సమన్వయముగా పని చేసియున్నవో అవి తమ మూలస్థానములో స్వీయ దశలలో లయమవుతాయి. మరియు ఆ వ్యక్తి యొక్క ఇంద్రియ గ్రంధులు నిద్రాణిత స్థితిలో వెళతాయి. మరో మాటల్లో చెప్పాలంటే ఇంద్రియ గ్రంధులు తమ మూల ఆధారముతో సమన్వయము పొందుతాయి. దీనినే భూమ లో ఉన్న పరమాణువులు ఆ వ్యక్తి యొక్క ఆత్మలో ఎక్కువగా నిండిపోగలవు వని చెప్పవచ్చును. పరమాణువు (Atom) అనే మాట అవగాహనకై చెప్పడినది. దానిని భూమ యొక్క (అంతిమ తత్త్వం-పరమాత్మ) లక్ష్ణము అని చెప్పడం ఇంకా ఉత్తమం. ఇలా వ్యక్తి జీవించి యున్నప్పుడు ఒక రకమైన విశాలతను (వ్యాప్తమును) సంతరించు కుంటాడు. జీవిత త్యాగము అయిన తరువాత కూడా సరిగ్గా అలాగే స్థిరంగా ఉంటుంది ఆవ్యాపకత. అది అనంత స్థితి అని పిలవడవచ్చు. అందుకే అలాంటి వ్యక్తి యొక్క అస్థిత్వము (సాన్నిధ్యము). అన్నిమారుమూలలా, ఆకాశం, లేక వాయువు వలె విశ్వవ్యాపితమై ఉంటుంది. అలా ఒకవేళ ఎవరైనా వ్యక్తి శబ్దంలేక భావన ద్వారా చర్య చేస్తే ఆచర్య ఒక విధమైన నకలు సృష్టిస్తుంది ఆ స్పందనలో. ఉదాహరణకు ఎపుడైతే ఎవరైనా ఏదైనా వస్తువును చూస్తే, ధృగ్ శక్తి దానికి ఒక కుదుపు ఇస్తుంది. మరియు తగినంతగా సునిశత్వం కలిగి యుండుటచే వ్యక్తి దాని గూర్చిన ఎఱుక కలిగి యుంటాడు. ఇలాగే విముక్త-జీవులు ప్రతి దాని గురించి ఎలా ఎఱుక కలిగి ఉంటారు అనేది ఉంటుంది."

LIBERATION విముక్తి

మన ముందున్న సమస్య బాధాదుఃఖముల నుండి తప్పించుకొనుట కాదు; బాధా దుఃఖములకు అసలు కారణమైన సంస్కారబంధమునుండి విమోచనము పొందుట సంస్కార బంధమునుండి విడుదల పొందుటే మోక్షము. మోక్షము కంటె భిన్నమైన తాత్కాలిక

జన్మరాహిత్యము (Salvation) పునర్జన్మ క్రమము యొక్క అంతము కాదు. అది యీ భ్రమణమునందొక తాత్కాలిక విరామము మాత్రమే. అది కొంతకాలము వరకే యుండెడి జననమరణ క్రమమునందలి అల్పవిరామము, దాని తర్వాత మనము మరల భౌతిక రూపము ధరింతుము. మనము మోక్షమును పొందిననే గాని అనంతమగు పునర్జన్మవృత్తము విచ్చేదము కాదు. అది మన సమస్త బాధ, దుఃఖముల పరిసమాప్తి. మోక్షము కంటె తక్కువైన దేదియు మన గమ్యము గాజాలదు. అట్టిమోక్షమునైనను జీవిత చరమ గమ్యముగా గల వారిని మనము కొలది మంది మాత్రమే చూచెదము. ఈ గమ్యము కూడ ఆధ్యాత్మికోన్నతి యందు ప్రథమ సోపానమే. ఈ స్థితి కంటే మనము క్రిందనున్నచో జీవితసమస్య పూర్తిగా పరిష్కారము కాకుండును. మోక్షము వలదనువారు కొందరున్నారు. మరల మరల ఈ భువిపై పుట్టి భక్తిపాటించుటే వారభిలషింతురు. వారి జీవితలక్ష్యము అనిశ్చితము, అనిర్దిష్టమును. భక్తికి అతీతమైన దేదియు వారు తమ లక్ష్యము కాదందురు. వాస్తవముగా వారు భక్తుని స్థితికి సంబంధించిన సమ్మోహక ప్రభావముచే ఆకర్షింపబడి అట్టి స్థితియందు కలకాలము చిక్కువడియుండుటకు ఇష్టపడెదరు. తమ తృప్తికొరకే వారట్లు చేయుదురు. చిక్కులలో ముడిపడి యున్నంత కాలము శాశ్వత బంధమునుండి విడుదలపొందుట అసంభవము. బంధవిముక్తియే ఆత్మ యొక్క సహజవాంఛ. బంధములనుండి తన్నుతాను విడిపించుకొనుటకు ఇష్టపడని వానికి పరిష్కారము లేదు

దివ్య పురుషుని ఉనికి కారణంగ ముక్తి యీనాడు చాల సులభం అయింది. సామాన్యముగ ప్రజల భావం ముక్తికి అతీతంగ పోదు. దానినే వారు మానవునికి సాధ్యమగు అంతిమ అవధిగా భావిస్తారు. కాని అది తప్పు అభిప్రాయము. వాస్తవానికి ముక్తి అనేది దివ్య పథంలో అత్యంత నిమ్న స్థితి. అందువలన అది పసిబిడ్డ ఆడుకునే ఆటబొమ్మ వంటిది మాత్రమే. దానిపై సాధించవల్సినది యింకా చాలా ఉంది. అనంత సాగరం యింకా ముందున ఉంది. అది ఒక అనంత విస్తారము. నీ దృష్టిని "దాని" పై మాత్రమే నిలిపి ఉంచి దానిని కనుగొనడానికి మరింత ముందుకు పయనించాలి.

మతపరమైన సాధనల్లో అనేకమైన వాటికి సామన్యంగ మోక్షమే అంతిమ ధ్యేయంగా భావించబడుతోంది. కాని మోక్షాన్ని రెండు విధాలుగ అంటే తాత్కాలిక జన్మ రాహిత్యంగాను, ముక్తిగాను వివరించవచ్చు. తాత్కాలిక జన్మ రాహిత్యం అంటే జనన మరణాల సామాన్య క్రమంలో అదొక తాత్కాలిక విరామ స్థితి. జనన మరణ సామాన్య క్రమంలోని యీ తాత్కాలిక విరామ స్థితి సాధకుడు పొందిన స్థితిని అనుసరించి భిన్నమైన కాలపరిమాణాలకు విస్తరించి ఉంటుంది. ఆకాలంలో ఆత్మ పునర్జన్మ లేకుండ స్వేచ్ఛను అనుభవిస్తుంది. కాని ఆ గడువు ముగిసిన తరువాత, అది మళ్లీ భౌతిక రూపాన్ని పొందడానికి ఈ ప్రపంచంలోకి తిరిగివస్తుంది. ముక్తి విషయం అట్లుగాదు. ఒక్కసారి దాన్ని సాధించినపుడు, ఆత్మ మళ్లీ భౌతికరూపాన్ని పొందడానికి అవకాశం మిగిలి ఉండదు. ముక్తి అనేది అక్షరాల జన్మ, పునర్జన్మల పరంపర యొక్క అంతమే.

LIFE జీవితం

అందువల్ల కొందరు జీవితమనగా భోగాలను అనుభవించవలెను అని, మరికొందరు జీవితము విసుగు కలిగించేది అని భావిస్తారు. ఇక్కడ జీవితము అంటే ఏమిటి? అనే ప్రశ్న కలుగుతుంది. అది ఒక అస్తిత్వస్థితి. మనము జీవించి ఉన్నంతవరకు అది శాశ్వతంగా దివ్య అస్తిత్వంతో సన్నిహిత సంబంధం కలిగి, దాని పరిమళాన్ని అన్ని దశలకూ వ్యాపింపజేస్తుంది.

జీవితానికి అర్థము ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తారు. కొందరి దృష్టిలో జీవితము నిరర్థకము. కాని అట్టి భావము ఆత్మహత్యా సాదృశ్యము. జీవితము అర్థవంతము ఏలన దానితోపాటు, ఒక శక్తి కలుగుతుంది. ఎవరైతే దానిని తమలోనే ఉంచుకోవాలని భావిస్తారో వారికది అమూల్యమైనది అనే విషయాన్ని అది గుర్తు చేస్తుంది. జీవితానికి ఆరంభము ఆధ్యాత్మిక జీవితమువైపు మరలడమే కాగలదు. జీవితంలోనే గుప్తంగా ఉంచబడే "జీవితంలోని జీవితము" దాని యొక్క అత్యున్నతస్థితి. మనము జీవించవలసిన అట్టి జీవితం కొరకు ప్రయత్నిద్దాము. మన అభ్యాసము అంతా ఆ జీవితానికి దారి చూపుతుంది.

ఇప్పుడు "జీవితానికి ఏదైనా అర్థం ఉందా?" అనే నీ ప్రశ్నను దానిని గురించి నీకు కొంత భావం గురించి ప్రస్తావిస్తాను. ఏర్పడడానికే నేనొక పద్యాన్ని యిక్కడ ఉదహరిస్తాను.

"జీవితమంటే జీవచైతన్యం; నిర్జీవ హృదయం కలవారికి దుర్దశే ప్రాప్తిస్తుంది. దాని కవితా భావం ఏమైనప్పటికి, నేనిచ్చిన యీక్రింది వివరణతో నా అభిప్రాయం స్పష్టమవుతుంది. జీవ చైతన్యమంటే ఏమిటి? అది హృదయంతో జీవించడం. అది ఎటువంటి జీవితం అవుతుంది? "నీహృదయాన్ని మరొకరికి అర్పించుకో. అప్పుడు మిగిలి ఉండేది కేవలం జీవితమే," అని నేను ఒక్క మాటలో చెప్పవచ్చు. "జీవితము" అనే పదాన్ని గురించి తరచి తరచి ఆలోచిస్తే జీవనంతో సంబంధాన్ని కలదే జీవితము అనే నిర్ణయానికి వస్తావు. అనగా యీ జీవితానికి సంబంధించి ఉన్న ఒక విధమైన జీవనము ఏదో తప్పక ఉందని నేను చెప్పినది స్పష్టపరుస్తోంది. ఆ విధంగానే ఈ జీవితం ఏ జీవనముతో సంబంధం కలిగి ఉండాలని కోరుకుంటుందో అది శాశ్వతమైనది, నాశనము లేనిది అని స్పష్టమవుతోంది. మనం మన జీవితాన్ని ఆ జీవితములో లయం చేసినట్లయితే అప్పుడు అది నిజమైన జీవితం అవుతుంది. అక్కడ ఆనందము కాని, విచారము కాని, వినోదము కాని ఉండదు. మిమ్మల్ని అందరిని ఆ జీవితానికి తీసికొని పోవాలని నా ఆకాంక్ష. నేను చెప్పినట్లుగ కేవలం అది మాత్రమే జీవిత గమ్యం. "నీ హృదయాన్ని యింకొకరికి అర్పించు,' అనే వాక్యానికి నీవెటువంటి అర్థాన్ని యిచ్చినప్పటికి అది ప్రేమ భావంతో కలిసి ఉంటే సరైనదే అవుతుంది. కాని సత్ తత్వమును కేవలం వివరణల ద్వారా తెలియజేయడం ఎన్నటికి సాధ్యం కాదనే విషయం స్పష్టం. ఎందువలనంటే అది మనస్సుతో గ్రహించడానికి చాల అతీతంగా ఉండేటటువంటిది. ప్రాపంచికతతో కప్పివేయబడిన మన అసలు అస్తిత్వాన్ని, అర్థంలేని వినోదాకర్షణల వైపు మొగ్గి వున్న మన హృదయాన్ని, సరైన దిశలో మళ్లించాలనే, దీన్నంతటిని వ్రాయడంలో నాకు గల ఉద్దేశం. జీవితంలో చేయవలసినదంతా యిదే. హృదయం దైవానికి చెందాలి, నీవు నీకే చెందాలి. ఈ విధమైన జీవితం వలన నీకేది వస్తుందన్న ప్రశ్నకు "సమాధానంగ వెనుక ఒక ఉద్దేశం ఉన్నప్పుడే లాభాన్ని పొందాలనే ప్రశ్న ఉదయిస్తుందని నేను చెబుతాను. కాని హృదయమే మనది కానప్పుడు ఉద్దేశమన్న ప్రశ్న తలెత్తదు. అప్పుడు నీవు

పొందేదేమిటి? నిజంగా నీకేది చెందుతుందో దానిని మాత్రమే. ఈ జీవితానికి పూర్వం నీకు నిశ్చయంగా యింకో జీవితముండేది. దాని ఫలితంగానే నీవు యీ జీవితంలోకి వచ్చావు. నీ పూర్వ జీవితం నీకు యిప్పుడు మళ్లీ కావాలంటే అది అసాధ్యం. రాబోయే జీవితాన్ని గురించి కూడ చింత అవసరం లేదు. కారణం నీ మనస్సును, హృదయాన్ని వేరొకరికి అర్పించినావని చెప్పావు కావున. అన్ని ప్రాంతాలకు చెందిన ఆయన బిడ్డల యొక్క సంక్షేమం కొరకు, సర్వశక్తిసంపన్నుడైన గురువర్యుల మార్గంలో పయనించు మన కార్యక్రమాన్ని సమీక్షించటానికి మళ్ళీ సమావేశమైనాము. కి లయావస్థలోని "రుచిలేని రుచిని" మనము జీవించే ప్రపంచంలోని నా సోదరీ సోదరులంతా చవి చూడవలెనని నేను కుతూహలంతో ఎదురు చూస్తున్నాను. అప్పుడే మీరంతా మన పద్ధతి యొక్క ప్రభావాన్ని గ్రహించగలరు. జీవితము జీవితము కాదు. దానికి మించి ఏదో ఉన్నది. ఆయన యెడలనే భక్తిగలిగి ఉంటే మనమందరము ఇంకా మెరుగైన రోజులను చూడగలమని విశ్వసిస్తున్నాను

ఇక్కడ ఉన్నవారేకాక సర్వమానవాళి నిజమైన జీవిత పరమార్థాన్ని పొందాలన్నదే నా జీవితాశయము. ఇదే నేను ఎప్పుడూ చెబుతున్న 'జీవితంలో జీవనము'. మీలో చాలామంది ఈ పూతోటలోని అందాలను వీక్షించలేదు, వాటి సువాసనలను గ్రోల లేదు. వాటిని పూర్తిగా మీరందరూ అనుభవించాలని ప్రార్థిస్తున్నాను. దీన్ని పొందటానికే ఆనాటి చక్రవర్తులు, రాజ్యాలు వీడి, తపోనిమిత్తమై అడవులకు వెళ్ళారు. కాని 'సహజమార్గము' ఈ సంసారిక జీవనం సాగిస్తూ, ప్రతిపనికూడా తపోమార్గంలోని భాగంగా మారుతూ మన దారిని సుగమం చేస్తూ సాగుతుంది. ఉన్నత లక్ష్యమైన పరతత్వం పొందడానికి ప్రయత్నిస్తాము.

జీవించటములో ప్రత్యేక అర్థము కలదు. కేవలము జీవించటమే కాదు ఆ అత్యున్నతమైన దానిని సాధించుటలోనూ అర్థమున్నది. ఒకడు జీవించి వుండగానే అత్మయొక్క తపన చాలా బాగా తృప్తి పరచబడగలదు. చెలియలికట్ట ఎక్కడున్నదో ఎవరికీ తెలియదు. నా గురువర్యుల శిక్షణలోని విశిష్టత ఏమనగా ఆ ఆధ్యాత్మిక జీవనము పెరుగుతున్న సామర్థ్యముతో కూడిన ప్రాపంచిక జీవనమునకు సమాంతరముగా నడుస్తుంది.

మనస్సును క్రమబద్ధము చేయటము గురువర్యుల బాధ్యతగాగల ఒక పద్ధతితో నీవు సంబంధమేర్పరచు కొనటానికి నీవు నిశ్చయించి యుండిన యెడల, దయచేసి నిజాయితీతో సాధన చేయటానికి ప్రయత్నించుము, మరి కొంతకాలము అయినంతనే నీదగు ఆ అనుభవమును పొందగలవు. ఆధ్యాత్మికములో, అంతరాయమంటూ లేదు, అక్కడ శ్రద్ధ మరియు ఆ పరతత్వప్రాప్తి నొందుటకు కావలసిన తపన వుంటే చాలు. ఈతి బాధలు మరియు మానసిక రుగ్మతలు ఆధ్యాత్మికముపై ప్రభావము వహింపజాలవు. నా గురువర్యులు నిస్సందేహంగా ప్రకటించినదేమిటంటే: “సాధన నీ బాధ్యత అయితే ఆధ్యాత్మికము నా బాధ్యత”.

LIGHT జ్యోతి

సహజమార్గ విధానం పరతత్వానికి మిక్కిలి సన్నిహితంగా వుండే అతి సూక్ష్మ పద్ధతి. అందుచేతనే అదెంతో సరళము అయినప్పటికీ సామాన్యులు దానినర్థం చేసికొనలేరు. దివ్యజ్యోతి ఉన్నదనే భావంతో హృదయంపై ధ్యానం చేయమని అదినిర్దేశిస్తుంది. కాని జ్యోతినేరూపంలోను చూడ్డానికి ప్రయత్నిస్తే కూడా. అయినప్పటికీ అతడా విధంగా చేస్తే విధి వశాన్నజ్యోతి కనబడవచ్చు. అప్పుడది మానసిక కల్పనే గాని నిజమైన కాదు. దానిని కేవలం ఒక భావనా రూపంగా తీసికోవాలి. అటువంటప్పుడది అత్యంత సూక్ష్మంగా ఉంటుంది. ఆ విధంగా మనం అత్యంత సూక్ష్మమైన దానిపైనే ధ్యానం చేస్తాం. ప్రతి మహాత్ముడు దానిని జ్యోతిగానే వర్ణించాడు. దానికి బాగా సరిపడే పదమదొక్కటే, కావున నేను దానిని ప్రయోగించక తప్పలేదు. కాని అది కొన్ని చిక్కు సమస్యల్ని సృష్టిస్తుంది. జ్యోతి అనగానే ప్రముఖంగా కాంతి భావం కలుగుతుంది. దానిని ప్రకాశవంతంగా మెరిసే వస్తువుగా తీసుకుంటాం. అసలైన దివ్యజ్యోతిని అ భావంలో తీసుకోకూడదు. దానిని "కాంతిలేని జ్యోతి” అని వర్ణించవచ్చు. అసలైన ఆ వస్తువుకిది వర్తిస్తుంది. ఇంకా సరిగ్గా చెప్పాలంటే అది చీకటి వెలుగుల కతీతమైన వస్తువు. మన సాధనా విధానంలో కూడా అభ్యాసి అప్పుడప్పుడు కాంతిని దర్శిస్తాడు. కాని మొదట్లో పదార్థం శక్తితో సంయోగం చెందినప్పుడు మాత్రమే అది సంభవిస్తుంది. అనగా శక్తి పనిచేయడం ప్రారంభించిందనడానికి అది సూచన. ఇదే కాక కాంతి మన గమ్యం కాదు. కాంతి మనకు

బాహ్యముగా గాని లేదా అంతరంగముగా గాని కనిపించిననూ అది శాశ్వత సత్యప్రాప్తి సిద్ధించిందనుటకు సూచన కాదు.

LIGHTNESS తేలికగా

అభ్యాసి తనను తాను తేలికగా భావించడం ప్రారంభిస్తే, అతను అభివృద్ధి చెందుతున్నాడని అర్థం, ఎందుకంటే ఆ సందర్భంలో అతను దేవుడు ఉన్న స్థితికి వెళుతున్నాడు. కాంతి అంటే ఒకరి స్వంత ఆలోచనల బరువును కోల్పోవడం. కాబట్టి నిజమైన కాంతి నిజమైన పదార్థాన్ని లేదా మరింత సముచితంగా, పదార్థం లేని పదార్థాన్ని మాత్రమే సూచిస్తుంది.

LIKES AND DISLIKES ఇష్టాలు మరియు అయిష్టాలు

ఏదో నచ్చడం అంటే అహంభావం. కాబట్టి, ఇష్టాలు మరియు అయిష్టాల కంటే పైకి ఎదగాలి.

LIMITATION పరిమితి

ప్రకృతి శక్తి అపారమైనది. మానవుడు తన ఆలోచన ఒకానొక వలయంలో బద్ధమై ఉన్నట్లు తెలుసుకున్నప్పుడు "పరిమితి" అనే శబ్దం అతడి గ్రహణలోకి వచ్చింది. అందువలనే తన శక్తి పరిమితమైనదని అతడు నిర్ణయించుకున్నాడు. ఈ భావం తనకు అతీతంగ అపారమైనదని భావించబడే ఏదో ఉన్నత శక్తి లేక మహత్తర శక్తి ఉందనే భావాన్ని అతనిలో కలుగజేసింది. మన కార్యరంగం చాల సంకుచితమైనదని మనం భావించినప్పుడు యీ ద్వంద్వ భావం తలెత్తింది. ఆధ్యాత్మిక ప్రగతి యొక్క ఒకానొక దశలో ఈ భావం మనస్సునుండి విధిగా తొలగింపబడాలి. ఆ విధంగా జరిగినప్పుడు మనం పరిమితికి లోనై ఉన్నామనే భావం కూడా పోగొట్టుకోవడం మిక్కిలీ సాధ్యము. పరిమితికి లోనై ఉండడం, పరిమితులకు అతీతమై ఉండడం అనే యీ రెండు భావాలు మనస్సు నుండి కడిగివేయబడినప్పుడు, మనం నిజంగా పరిమితులనుండి విముక్తిని పొందుతాము. పరిమితులనేవి దేనికి లేవో, పరిమితమైన వాటికి

ఏది అతీతమో 'దాని'తో ఆత్మ (Self) కలుపబడింది. అదృష్టవశమున ఆ ఉన్నత స్థితినుండి ప్రాణాహుతి లభించడం సంభవించినట్లైతే అప్పుడు పై సిద్ధి తప్పక సాధ్యము; అనుభవాత్మకము అవుతుంది.

నీ ఆనంద స్థితి భారంగా ఉందని చెబుతున్నావు. అనగా నీ సంబంధం కేంద్రములో (లేక అజ్ఞాన కేంద్రంలో కలుపబడిందని ఇది నిరూపిస్తోంది. అది పరిమితి కారణంగానే జరుగుతుంది. దాన్ని భారం అనడం కన్న విసుగు అనడం మరింత ఔచిత్యంగ ఉంటుంది.

నువ్విప్పుడు బాగా ఎత్తైన ప్రదేశంలో సంచరిస్తున్నావు కావున నీకు ఆహ్లాదకరమైన పిల్లవాయువు కావాలి. విసుగు అంటే అర్థం అదే. శాంతి ఎన్నటికి నిరుత్సాహ పరచదు. దానికి కారణం పైన తెలిపాను. రెండు కళ్ళూ పోవడానికి బదులు ఒక కన్నునే పోగొట్టుకున్న వాడు అదే మేలని భావించి యిష్టపడతాడు. గుడిసెలో నివసిస్తున్న వానికి అదృష్టవశాన ఒక మంచి సౌఖ్యమైన గృహం లభించినపుడు అతడు దాన్నెంతో యిష్టపడతాడు. కాని చాలాకాలం ఆ యింట్లో నివసించిన తరువాత దానికి అలవాటుపడినప్పుడు దానికన్న కూడ మేలైన గృహాన్ని గురించి ఆలోచించనారంభిస్తాడు. నువ్వెందుకు విసుగును, మందకొడితనాన్ని అనుభవిస్తున్నావో తెలియ చెప్పడానికే యీ వివరణంతా. "ఈ స్థితినుండి బయటపడాలని నా మనస్సు కోరుతున్నట్లనిపిస్తోంది; అందుచేతనే నామనస్సు యింకా సంసిద్ధంగా లేకపోయి అయినా ఉండాలి లేదా అది నిజమైన, ప్రశాంతత, ఆనందాల స్థితులు కాకపోయి ఉండాలి," అని వ్రాసావు. మనస్సు సహజ లక్షణం, మంచి విషయాలన్ని అనుభవించడమే, అది భౌతికమైనది కావచ్చు; ఆధ్యాత్మికమైనది కావచ్చు. అందుచే దాని దృష్టికి వచ్చేది ఏదైనప్పటికి ప్రశాంతత కాని, ఆనందం కాని దానితో అనుబంధాన్ని కలిగి ఉంటుంది.

LIMITLESSNESS అపరిమితత్వం

ఆ అత్యున్నత స్థితి అనుగ్రహింపబడిన వ్యక్తి దైవేచ్ఛకు పూర్తిగా విధేయుడై వుండడం అనేది నిశ్చయం. గురువు ద్వారా దైవేచ్ఛ సర్వవిధాల అతడిలో పని చేస్తుంది. అదెంతవరకంటే, దాన్నుండి అతడొక్క క్షణం కూడ దూరం కాలేడు. తన గురువుకు పరిపూర్ణంగా తనను

అర్పించుకోగల వాడే ఆ అత్యున్నత స్థితికి అర్హుడవుతాడు. కాని యిది కూడ ఆపై ప్రవేశించాల్సిన అనంతత్వ స్థితి యొక్క ప్రారంభమే. సంగ్రహంగా చెప్పాలంటే యింకా ఎంత దూరం వెళ్ళాల్సి వుందో నిర్ణయించడం ఏ విధంగాను సాధ్యం కాదు.

LINK

ఆధ్యాత్మిక ముఖ్యాంశము గురువునందు విశ్వాసము. ఏలయన నేను పైన చెప్పినట్లు ఉన్నతాధ్యాత్మిక స్థితులు సాధించుటకు సమర్థుడగు గురుసహాయము ఉపేక్షింపరానిది. అభ్యాసికి దైవ ప్రేరణ లభించుటకు అతడే మధ్యవర్తి. అందుచేత మనమెంచుకొనెడు మార్గదర్శి మహోన్నతసామర్థ్యము గలవాడును, ప్రత్యక్షానుభవము కలవాడునునై యుండుట ఆవశ్యకము. మార్గదర్శకుని సమర్థతను నిర్ణయించుటకు మనమతనితో తప్పని సరిగా కలసియుండి, అతనిని మన వశమునన్న సమస్తోపకరణముల చేతను పరీక్షింపవలెను. అట్లు మనము బుద్ధి ద్వారా మరియు అనుభవము ద్వారా అతని సామర్థ్యము గూర్చి సంతృప్తులమైనచో అతనిని మన గురువుగాస్వీకరించి, అతని నిర్దేశమునకు విధేయులము కావలయును. ఈ సూత్రమును నిరాదరించిన యెడల మనము నిర్ణయము తీసుకొనుటలో తప్పటడుగు వేయవచ్చు. మనమెవరినైనా గ్రుడ్డిగా నమ్మి, వారి బాహ్యస్వరూపజ్ఞాన ప్రదర్శనములచేత ఆకర్షితులమై అనుసరింపరాదు. ఒక వ్యక్తియొక్క నిజమైన యోగ్యతను సరిగా నిర్ణయించుటకు ఆధ్యాత్మికరంగమున అతని ప్రత్యక్షానుభవములను లెక్కలోనికి తీసుకొనవలెను. మనము ఏ సత్ తత్వమును ఆకాంక్షింతుమో దానినే అతనియందు అన్వేషించవలెను. ఈ రీతిగా మనకు నమ్మకము కుదిరినచో మనము సహజముగా అతనిపట్ల. అంతర్గతమగు ఆకర్షణానుభూతి చెందనారంభింతుము. అతడే మన పాలిటి భాగ్యనిర్ణేతయని భావింతుము. అటుపై, ఈ భావము క్రమముగా విశ్వాసముగా పరిణతి చెంది, మనమాతనిని ప్రేమించనారంభింతుము. మనమాతని వ్యక్తిత్వమునకు తగు గౌరవమిచ్చి అతని భావములకు తలయొగ్గి, అతడు నిర్దేశించిన పథమున సాగిపోయెదము. శిక్షణక్రమములో గడించిన ఫలితముల అనుభవ జ్ఞానమే గురువుయొక్క అసాధారణ శక్తులను గూర్చి మనకు మరింత

నమ్మిక యేర్పరచును. మరియు అతనినొక మానవాతీతునిగా చూడ మొదలిడుదుము. ఇప్పుడు మన విశ్వాసము మన ఆధ్యాత్మికాభివృద్ధికి చాలా సహాయకారి అగును. అది సందేహ మేఘముల పారద్రోలి, మనదోవలోని అడ్డంకులను, కష్టములను తొలగించివేయును. ఆధ్యాత్మిక స్వరూపమునకు శ్రద్ధ నిజమైన పునాది. నీవు నిక్కముగా విజయము కోరినచో సత్ తత్వమునందు శ్రద్ధ, సత్త్వప్రాప్తికై నీవు అనుసరించు మార్గమునందు శ్రద్ధ, విధేయతతో నీవు సేవించుచున్న యోగ్య గురువునందు శ్రద్ధ- ఇవియే నీ ఆధ్యాత్మిక మహాసౌధమునకు ఆధారశిల. ఈ శ్రద్ధ పాదుకొన్నచో నీలోనొక అంతశ్శక్తి నిన్ను అవరించిన దుష్ట శక్తులనన్నింటిని విదిలింపజాలినంత గట్టిది, ఉత్పన్నమగును. అది నీకవసరము కలిగినప్పుడెల్ల కొంక్రొత్త దైవప్రేరణ నాకర్షించుటకు సహాయపడును.

కొందరు శ్రద్ధను గూర్చి దురభిప్రాయము కలిగియుందురు. వారు ఏమార్గమునవలంబించినను, ఏ గురువును సేవించిన శ్రద్ధ యొక్కటే వారి జీవిత సమస్యను పరిష్కరింపగలదని వారి నమ్మిక. ఈ అర్థరహితమగు నమ్మికకంటే తప్పుదారి పట్టించునది మరియొకటి వుండబోదు. కలకత్తా పోవుటకు తిన్నగా వ్యతిరేకదిశలో వెళ్ళి ఎవడైనను కలకత్తా చేరగలడా? స్వార్థపరుడు, మోసగాడునునగు వానికధీనుడై ఎవడైనా తాను స్వార్థరహితుడగు మహాత్ముడు కాగలడా? తన గొప్పకోసము పాటుపడువాడును, భౌతికవస్తుకాగలడా? తన గొప్పకోసము పాటుపడువాడును, భౌతికవస్తు సంపాదన బుద్ధి కలవాడునునైన ఆత్మవంచకుని అనుసరించి అసూయాహంకార దూషిత వ్యామోహబంధములనుండి తన్నుతాను విడిపించుకోగలడా? మనము కేవలము పైపై మెరుగులు చూచి భ్రమసిపోరాదు. లోతుకువెళ్ళి, అట్టడుగునున్న సత్యమును వెలికితీయవలెను. బాహ్యమైన శక్తి జ్ఞాన వక్తృత్వ ప్రదర్శనలవలన ఆకర్షణ గ్రుడ్డినమ్మకమును పెంపొందించును. అది పెక్కు సందర్భములలో దారుణ ఫలితములకు దారితీయును. వాటికి ఆధ్యాత్మిక రంగమున గణింపేలేదు. అట్టి తప్పుడు ప్రదర్శనల మాయలో సజ్జనుడెప్పుడును గ్రుడ్డిగా పడిపోడు. నీవు త్రొక్కిన దారి యాదృచ్ఛికముగా సరియైనదైనప్పుడును, నీవెంచుకొన్న గురువు మహోన్నత

శక్తిమంతుడును, బంధనాహంకారభావ విదూరుడైన యోగ్య గురువైనప్పుడును మాత్రమే గ్రుడ్డి నమ్మకము నిస్సంశయముగా చాల వుపయోగకారి. నీవప్పుడు సతత్వముతోనే సంబంధము కలిగియుందువు. కాన అట్టి గురువుయందు నీ సడలని విశ్వాసము నిన్ను ఆధ్యాత్మికోన్నత స్థితికి కొనిపోవును. వాస్తవమునకు శ్రద్ధ మనిషిని దైవముతో ఉజ్జీవింప చేయు అనుసంధానము. నిస్సంశయముగానది అమరత్వముతో ఆ సంబంధ మేర్పరుచుకొనియున్న గురువుద్వారాయే జరుగగలదు. ఏర్పరుపబడినచో ఆ సంబంధము ఏ పరిస్థితిలోను తెగిపోదు. అది అంతనూ చివరివరకు నిలిచియుండును. అది తృతీయయోగ సాధనమందలి షట్సంపత్తిలో ఒకటి. ఈ దశయందు శ్రద్ధ నిజమును, నిష్కల్మషమును.

అది ఎంత దృఢముగా పాతుకొనుననగా ఎవడునూ క్షణమైనను దానినుండి దూరముకాలేడు. ఇందుకు కారణములు అతని ఊహకందవు. ఈ దశకు పూర్వము విశ్వాసము నిజముగా కృత్రిమమైనది; వివిధ కారణముల మూలమున నది పలుమారులేర్పడుచు, సడలిపోవుచు మరల పొందబడుచుండును. యోగ్యుడైన గురువు దానిపై ఆధారపడడు. శిష్యుని భక్తి, ప్రేమ, భావోద్రేకముల సహించుచు, అతడు చతుర్విధ యోగసాధనలలో చెప్పినట్లు శ్రద్ధయొక్క చివరి దశకు వచ్చువరకు గురువు ఓరిమితో వేచియుండును. అపుడు శ్రద్ధ ఆత్మార్పణ రూపము దాల్చనారంభించును. నిజమైన శ్రద్ధ చెప్పనలవిగాని సద్గుణము. అది మతపరిధికి అతీతమైనది. సడలని ధైర్యమే మనకు జయము చేకూర్చును. ఆ సర్వవ్యాపక శక్తియే మన దారిని స్నిగ్ధమొనర్చును. వాస్తవమున అదొక్కటే మన జీవిత సమస్యను పరిష్కరించునది.

ఆధ్యాత్మిక సాధనలో గురువు యిచ్చేది ఏదైనప్పటికి అది సరైనదని, తనకు లాభదాయకమని భావించినప్పుడే గురువునందు విశ్వాసము ప్రారంభమవుతుంది. అది ఆ విధంగా జరిగేటప్పుడు అతడు దానిని విధేయతతో స్వీకరిస్తాడు. క్రమ క్రమంగా అనుభవం వలన, సాంగత్యం వలన అతడికి ఎక్కువ నమ్మకం, సంతృప్తి అనుభవానికి వచ్చి, గురువుపై ఆధారపడడం మరింత బలపడి, విధేయత వృద్ధి చెందుతుంది. ఈ ప్రకారం విశ్వాసం ఒక విధంగా

పెంపొందనారంభిస్తుంది. అతడు ఎటువంటి సంశయం లేని మనోభావాన్ని పొందనారంభిస్తాడు. ఈశ్వర ప్రాప్తిని కాంక్షిస్తూ, ఎక్కువ జాగ్రత్తతో మార్గమును అనుసరించే వారి విషయంలో యీ సాధారణ క్రమం అన్వయిస్తుంది.

సాధకుడు తన సంకల్పాన్ని గురువు యొక్క సాహసంతో దృఢంగా కలుపుకోవాలి. శ్రద్ధ అంటే అర్థం అదే. శ్రద్ధయే అస్తిత్వం లేక ఆధారం. శాశ్వత సత్వప్రాప్తి ప్రారంభమయ్యేది యీ శ్రద్ధ అనే ఆధారంపైనే. శ్రద్ధ అనేది ఒకసారి ఏర్పడిన తరువాత ఎవరిచేతనూ విచ్ఛిన్నం చేయబడ లేనటువంటి అఖండ అనుబంధం. శ్రద్ధ పెంపొందించుకోని అభ్యాసి ఎన్నటికి ప్రగతిని సాధించజాలడు.

నిర్ధారణ చేయబడిన లక్ష్యము, దానిని సాధించుటకు తగు మార్గము దృష్టియందుంచుకొన్న పిమ్మట మనము మార్గదర్శకుడుగా గైకొనదగు వానిని అన్వేషింపవలెను. అతడు మనలను యోగ మార్గమున జయప్రదముగా కొనిపోగలవాడు కావలెను. అన్ని విషయములందును (ప్రాపంచిక విషయములతో సహా) సమర్థుడగు మార్గదర్శకుని సహాయము ఆవశ్యకమగుచున్నది. ప్రాపంచిక విషయములందు కొంత జ్ఞానమును సంపాదించిన సంపాదించిన తర్వాత స్వప్రయత్నముతో ముందుకుపోవుట సాధ్యపడవచ్చును. కాని, అపుడు కూడ పూర్వకాల బోధకుల అనుభవసారమందించు వారి పుస్తకములు, రచనలపై మనము ఆధారపడవలసినదే.

అందుచేతనే ఆధ్యాత్మిక అన్వేషణమున నిమగ్నులయిన వారికి గురుని సహాయము అతి ముఖ్యము, తప్పనిసరికూడ. అయినను మహనీయులు కొందరు నేరుగా దేవుని శరణార్థులై స్వప్రయత్నముతో పరిపూర్ణత సాధించిన సందర్భములు కొన్ని ఉన్నవి. కాని అట్టి దృష్టాంతములు అరుదు. అది చాల కష్టమైన మార్గము. అసాధారణ మేధాసంపన్నులు మాత్రమే దానిని అనుసరింపగలరు. దేవునకు, మానవునకు అనుసంధాన కర్త గురువే. అతడొక్కడే మనలను భగవంతుని వద్దకు సులభముగా చేర్చగలడు. మన మార్గమున చిక్కులను తొలగించగల ఏకైక శక్తి అతడే. ఆలోచించవలసిన తరువాత అంశం సరైన మార్గదర్శకుడిని లేక

గురువును ఎన్నుకోవడం. ఆధ్యాత్మిక జీవితంలో గురువు పని అత్యంత ప్రముఖమైనది; అది వెలకట్టటానికి వీలులేని అంశం. కనుక మార్గదర్శకునిగ యోగ్యుడైన వ్యక్తిని ఎన్నుకోవడంలో తగిన జాగ్రత్త తీసుకోవడం నిశ్చయంగా అవసరం. ఈ విషయంలో అత్యంత చిన్న పొరపాటు కూడ ఎంతో విపత్కరం అవుతుంది. వాస్తవానికి దైవం మాత్రమే నిజమైన మార్గదర్శి, గురువు. మనందరం అయన నుండే వెలుగును పొందుతున్నాము. కాని తన హృదయాన్ని అంత మేరకు పరిశుద్ధం చేసికున్నవాడు మాత్రమే అక్కడనుండి అది వస్తున్నట్లు గ్రహించగలడు. ప్రాపంచిక చిక్కులలో గాఢంగ చిక్కుకొని ఉన్న సామాన్య మానవుడు దానిని గ్రహించలేడు. అందువలన ఆ విషయంలో తనకు సహాయం చేయడానికి తన సహజీవులలో ఉన్నత ప్రతిభ గల వ్యక్తి అవసరం అతనికి ఉంటుంది. మనం అతనిని మార్గదర్శి, గురువు, ప్రభువు, లేక మన యిష్టం వచ్చిన ఏ పేరుతోనైనా పిలువవచ్చు. కాని అతడు సేవ, త్యాగ భావాలతో పనిచేస్తూ పోషించే సహాయకుడు మాత్రమే. ఆయన పాత్ర అత్యంత ప్రముఖమైనది. ఎందువలనంటే, నిజమైన అన్వేషకుణ్ణి పైకి తీసుకువచ్చి అతడిలో స్థూలత్వపు ఆవరణల అడుగున పడి ఉన్న ఆ వెలుగుతో అతడిని జీవించేటట్లు చేసేది ఆయనే. ఆ విధంగా మేల్కొలుపబడిన వెలుగు బాహ్య ఆవరణలపై తన ప్రతిబింబాన్ని ప్రసరింపజేసి వాటినుండి స్థాల్యాన్ని, మాలిన్యాలను తొలగిస్తుంది. క్రమ క్రమంగ అది వృద్ధి చెంది లోతుగా ఉన్న ఆవరణలపై గూడ పనిచేస్తుంది. స్వప్రయత్నాల వలన కూడ వెలుగును మేల్కొలుపవచ్చు. కాని దానికి అనేక సంవత్సరాల పర్యంతం విడువని పరిశ్రమ కావలసి ఉంది. ఈ కారణంగా యోగ్యుడైన గురువుతో సాంగత్యం అభ్యాసికి అపారమైన విలువ గలిగినట్టిది. ఎందువలనంటే, గురువు కూడ కర్తవ్యబద్ధుడై మార్గమందలి అవరోధాలను, ఆటంకాలను తొలగించడం జరుగుతూనే ఉంటుంది.

శిష్యుడు గురువులో పూర్తిగా లయమైనప్పుడు గురువు అతడిని యింకా ముందుకు తీసికొని వెళ్ళడానికి ఆత్రతతో వుంటాడు. అది కూడ ముఖ్యంగా శిష్యుడు తనంత తానుగా ముందుకు వెళ్ళలేకున్నప్పుడు. బహుశా ప్రతివారి హృదయంలో ఉత్పన్నమయ్యే ప్రశ్న ఒకటుంది. దానికి నేను సమాధానం యిస్తాను. 'అది గురువు 'బకా' (Baqua) ప్రదేశంలో

పయనించే వాడైనప్పుడు, శిష్యుడు ఉన్నతమైన ప్రదేశాన్ని అవసరమైనప్పుడు చేరుకోవడం ఏ విధంగ సాధ్యమవుతుంది?" గురువు కనుక ముక్తిని పొందిన వాడే అయితే, శిష్యుడు తప్పక ఆతని సహాయాన్నిపొందుతాడు. అందుకు తన పిలుపు గురువుకు చేరునట్టి స్థితిని అతడు పెంచుకొని వుండాలి. గురువుచే దీక్షోపదేశాన్ని పొందినవారి పిలుపే ఆయనను త్వరగా చేరుతుంది. ఇదికాక శిష్యుడి అవసరాలను తీర్చే ప్రతినిధులు, శిక్షకులు కూడ వున్నారు.

LIVING DEAD జీవచ్ఛవము

మనిషి తన దృష్టిని పూర్తిగా దైవం వైపుకు మరల్చినప్పుడు మాత్రమే వైరాగ్యము రావడం సాధ్యమవుతుంది. ఆ విధంగా జరిగినప్పుడు, మనిషి తన యందు, తనకు సంబంధించిన ప్రతి విషయమునందు కూడ ఆసక్తిలేని వాడవుతాడు. ఆవిధంగా అతడు శారీరక ప్రజ్ఞనే కాక తరువాత ఆత్మ ప్రజ్ఞను కూడ పోగొట్టుకుంటాడు. అప్పుడు మిగిలి ఉన్నది "మృత రూపంలో ఉండడము" లేక "జీవన్మృతత్వము" తప్ప వేరొకటి కాదు.

సున్న (శూన్యం) యొక్క అర్థం ఇతరులకు తెలిసినంతగా నాకు తెలియక పోవడం అనేది సాధ్యమే. ఎందువలనంటే సున్న మరొక సున్న యొక్క స్థితిని తెలిసికోలేదు. అదేవిధంగ మృతి చెందినవాడు శవం యొక్క స్థితిని తెలిసికోలేడు. ఒకవిధంగా దాన్ని సమస్తద్వంద్వాలు అదృశ్యమై మనం జీవన్మృతుల వలె తయారైన స్థితిగా చెప్పవచ్చు. లేదా, సమస్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోవునంతగా మనం సత్ తత్వంలో లయమై పోతామని చెప్పవచ్చు. సత్ కు, దాని అనుసరణకు మధ్యగల తేడాను తెలిసికోము.

LIVING DEAD (A) జీవచ్ఛవము

నా "రాజయోగ ప్రభావము గ్రంధములో "జీవన్మృతుడు"అను మాటను ఉపయోగించితిని. సాధకుడు లయ స్థితిలో లయమైనప్పుడు వచ్చుస్థితి యిది. (ఫణాయే ఫనాశా) యీ స్థితులను వ్యతిరేక మార్గములో బాగుగ వ్యక్తము చేయవచ్చును. లోకాచార పద్దతిలో (ప్రాపంచిక) నా అభిప్రాయ మిచ్చెదను. గత సంస్కారములు చాల ఉధృతమైనప్పుడు

ప్రకృతి సంస్కారముల అనుభవముల నుండి విశ్రాంతి కలిగించుటకు మరణమును సంభవింప చేయును. అందు వలన మానవుడు తరువాత జన్మలో కర్మ ఫలితములను అనుభవించుటకు కొత్త రూపముతో నూతనముగ ఉండును. ఇప్పుడు జీవితపు ఆధ్యాత్మిక ప్రమాణములకు వచ్చేదము యిక్కడ మరణమనగా మనస్సు యొక్క విసకృతస్థితి (సర్వము మరచిపోవుట జ్ఞప్తిలేక జ్ఞానము లేని స్థితి) అచ్చట ఉన్న ప్రతి విషయమును నిరాకరించును. అది ఏ విధముగ జరుగును అనే విషయము నేను నా పద్ధతిలో చెప్పుచున్నాను. మనస్సు యొక్క స్వభావము - దానిలోనికి వచ్చు ప్రతి విషయమును అది బయటికి త్రోసి వేయును. అందువలననే మనిషి ఎల్లప్పుడు ఆలోచనల తోపిడికి గురియగును. ఆలోచనలు అనునవి గాలిలోని దుమ్ము లాంటివి. అవి గాలిలో ఎగురునే గాని భవనములను నిర్మించలేవు. ఎందు వలననగా వాటిలో శక్తి లేదు. వాటికి నీవు శక్తి యిచ్చి నట్లయిన అవి చెదపుట్టవలె బలవంతమగును. ప్రతి వ్యక్తికి ఒక జీవితములోని జీవితమనగా అది చివరగా దాని సారాంశములో లయము పొందునది. (జీవితములోని జీవితము యొక్క సారాంశముతో లయము పొందుట.

మనకు వయసు పెరుగు కొలది మన విశ్రాంతిని ఊయలలోనే మరచి పోవుదుము. అదే విధముగ మనము ఆధ్యాతికములో కూడ ఉన్నత స్థితులకు పురోగమించు నపుడు మనమొక నూతన విశ్రాంతి పూరితమగు స్థితిలో ప్రవేశింతుము. ఆ స్థితిని మనము ఊహించలేము ఎందువలననగా విశ్రాంతిభావము అచ్చట ఉన్నది. మరియు మనకు విశ్రాంతి భావము మనసులోనికి రాగానే మనకు మంచము, దిండు గుర్తుకు వచ్చును. అది యించు మించు కృత్రిమమైన దగును. కృత్రిమత అనునది మనము పరస్పర విరుద్ధ భావములు (అనగా - అవును - కాదు - ధన - ఋణాత్మక భావములు)ల నుండి విముక్తి పొందినపుడు మాత్రమే తొలగి పోవును. (పైదొలగును) వ్యతిరేక భావమందు (negative) నీవు కొంత కోల్పోవుదువు. అనుకూల భావమందు (positive) నీవుకొంత పొందుదువు. అందువలన కోల్పోవుట, పొందుట అనునవి ఉన్నంత కాలమునీవు మాయతో అనుసంధింపబడియున్నావు. (ఐక్యమయి ఉన్నావు).

మనము విరామ స్థితిని, అవిరామ స్థితిగను, అవిరామస్థితిని, విరామ స్థితిగను చేరినడప్పుడు మనము అవిరామ స్థితిలో ఉన్నప్పుడు మనము విశ్రాంతిలో అనగా విరామ స్థితిలో ఉన్నాము అని చెప్పెదము. కాని దీని కొరకు ప్రతి ఒక్కరు విరామ, అవిరామముల రెండింటిని చవి చూడవలయును. ఇది నిజముగ ఆలోచన యొక్క గంభీరత(లోతు) మీద ఆధారపడియుండును. ప్రతి ఆలోచన యొక్క ఆధారము చివరకు సత్యతత్వమే. మన కోరికలన్నిటికి శక్తిని యిచ్చునది ఆ సత్యతత్వమే. మనము శక్తిని గురించి మాత్రమే ప్రధానముగ ఆలోచించెదము కాని ఆ శక్తికిఆధారమును గురించి ఆలోచించము. యిదియే అసలు విచారకరమైన విషయము. అందువలన మనము మంచిపనుల కన్న చెడు పనులనే ఎక్కువ చేయుదుము . నిజమైన శీలము దైవత్వములోనే ఏర్పడును.(saintliness) దుఃఖము సగము నివారణ అయిపోవును. నిజమైన దుఃఖము మనము దుఃఖించనిదే (మనము దేని గురించి దుఃఖించమో అదియే నిజమైన దుఃఖము - అనగా మనము నిజముగ దుఃఖించవలసినది - భగవంతుని చేరుకొనుట కొరకు).

హిందూ దేశము యొక్క ఆధ్యాత్మిక చరిత్ర మనకు చెప్పు విషయము- హిందూ దేశములోని ఋషులు ప్రపంచములోని దుఃఖముల నన్నింటిని తమకే ప్రసాదించమని భగవంతుని ప్రార్థించిరి. అందువలన మిగిలిన మానవాళి దుఃఖము నుండి విముక్తులగుదురు. సాధారణముగ ప్రజలు ఆధ్యాత్మిక పద్ధతులను దుఃఖముల నుండి విముక్తి పొందుటకు అవలంబింతురు. ఋషులు వారు ఆనందించుటకుకాక, వారి వలన యితరులు ఆనందమును పొందవలెను అని నా అభిప్రాయము. మూలమందు దుఃఖము శాంతి రెండూ ఒకటే (బాధ, ఆనందము, మూలమందు ఒకటే) నేను విదేశములకు వెళ్ళినపుడు నాకు చాలా ఆశ్చర్యమును కలిగించిన విషయము ఏమంటే అక్కడి ప్రజలు శాంతి కొరకు ప్రాకులాడుచున్నారు (Hankering after piece)వారికి శాంతి ముందున్నది తెలుసును కాని శాంతికి తరువాత ఏమున్నదో తెలిసికొనుటకు ప్రయత్నించరు. ఎవరైన దీని వివరణ గురించి అడిగి నట్లయితే శాంతి కాని శాంతి నిజమైన శాంతి యని నిర్భయముగ చెప్పగలను అది దైవమునకు దగ్గరగ

ఉండునది. శాంతి తరువాత యదార్ధము - సత్యతత్వము. అది ఎంతో ప్రియము తనలో నిన్ను యిముడ్చుకొన గలిగినది. మనము ఊయలతో ప్రారంభింతుము. సమాధితో విశ్రమింతుము (grace) యిది మానవ జీవిత సమగ్ర చిత్రము.

1942లో మా పూజ్యగురువుల కలలోకి వచ్చిరి. అందులో ఆయన చెప్పినది ప్రజలు ధనము కొరకు ప్రాకులాడెదరు. వారు నన్ను ఆధారముగ తీసుకొననిచో వారు ఏమి చేయలేరు. మా గురువు గారు ఒక ధ్యాన పద్ధతిని వివరించిరి. యీ విధమైన ధ్యానమును శరీరము యొక్క ఎరుక పూర్తిగా పోయిన తరువాత, ఆత్మ ఎరుక ప్రారంభమైన పిమ్మట మాత్రమే చేయవలెను. యీ విధమైన ధ్యానమును ఆత్మ అనే భావనను తొలగించుట ద్వారా పనిచేయును ఈ ఆత్మ భావము కూడా తప్పని సరిగ తొలగిపోవుట మంచిది. అది మన మంచి కొరకే. అది అవసరము. ఆధ్యాత్మిక చరిత్రలో (మొదటి సారిగ శరీరభావము ఆత్మ భావము రెండూ తొలగి పోవలెనని) నా అనుభవమునకు వచ్చినది. ఆ తరువాత ఎరుక యొక్క ఎరుక కూడ వీడ్కోలు చెప్పవలయును. యీ భావము "రాజయోగ ప్రభావములో" నేను వ్యక్తము చేసితిని. భౌతిక శాస్త్ర ప్రపంచము నా అభిప్రాయముతో ఏకీభవించక పోవచ్చు. ఎందువలననగా యిది పదార్ధమునకు అతీతము, శాస్త్రము దానిని విశదీకరించలేదు. నిజమైన మనఃశాస్త్రము మనలకు ఆవలనే, సత్యతత్వము దానికి అతీతము యింకను ఆవలనే.

ప్రజలు దీనిని సాధారణముగ అస్పష్టమైన, (సందేహాత్మకమైన) సందేశము అని అందురు. అందులో నూతనత్వమున్నది కాని పుష్కలత లేదు. (richness) వారికి ధనమున్నపుడు వారు ధనవంతులు. వారికి ధనము లేనప్పుడు వారుపేదవారు. ఇదియే అసలు సందేహాస్పదమైన అస్పష్ట ద్వందార్ద విషయము. ఎందువలననగా యీ రెండింటికి నిజమైన సంబంధము వారికి అర్ధము కాదు. రెండూ ఒకే ఒక తల్లి నుండి వచ్చినవి. అందువలన యీ రెండింటి కంటే తల్లి ముఖ్యము.

LIVING DEAD CONDITION METHOD

ఒక వ్యక్తి లో తలెత్తే భావన తక్షణమే గురుదేవులకు స్పృశించాలి – అంటే విధానము ఏమిటి.

"జవాబు: "ఇది గురుదేవులతో ఎంతో సాన్నిహిత సంబంధము నెలకొల్పుకుంటే సాధింప వచ్చును. ఈ విధానం వ్యక్తి తనను తాను ఆటుపోటులు పూర్తిగా అంతరించేటంతటి ప్రశాంతత నేర్చుకోవడంలో ఉంటుంది. ఇది అభ్యాసానికి సంబంధించి నటువంటిది. మరియు అది దానిద్వారానే అవగాహన చేసుకోబడుతుంది. ఇది 'మరణ స్థితి' యని తెలియబడుతుంది. నిజ అర్థంలో ఇది మాత్రమే 'జీవన్ముక్తి స్థితి' యని; (మరణించిన వ్యక్తి వంటిదిగా అయినప్పుడు). ఈ స్థితి ఎవరిలోనూ అభివృద్ధి చెందలేదు. మరియు నేను దానిని గూర్చి నా హృదయములో తపనతో (ఎవరిలోనైనా అది చూడాలని) వెళ్ళి పోయాను. దానిని చేరే ముందు అధ్యాత్మిక ఆనందము ఉన్నప్పటికీ నిజానికి అది దాని తర్వాతే ఉంటుంది. నేను ఈ స్థితిలో జనన సమయం నుండీ ఉన్నాను. మరియు ప్రియరామచంద్ర విషయము కూడా అంతే ! (అదియే) ఇప్పుడు ప్రశ్న ఉదయిస్తుంది – అది – ఎలా ఇది సాధించాలి సాధన సంక్షిప్తంగా ఇది. "సామన్యంగా నెల కొనియున్న వ్యక్తి యొక్క బాహ్య వ్యక్తీకరణ నుండి వ్యక్తి తనను తాను క్షాళన చేసుకోవాలి. ఇది ఆ అంతిమానికి సహాయకారి అవుతుంది. ఇది చాలా గొప్పవిషయం. ఇది పరిపూర్ణ లయత్వం అని కూడా తెలియ బడుతుంది. దీని తరువాత ఇక చేయవలసినది లేక అభ్యాసించాల్సినది ఉండదు. 'ఆయన వాడి' గా ఉండట మనేది ఒక కర్తవ్యము! మరియూ నా జీవిత మంతయూ నేను అలాగే ఉన్నాను. మీరు కూడా ఎన్నాడూ దానిని వదల వద్దు. ఎప్పుడూ ఆయన వారిగానే తలచండి. మీ హోదా ఎంత ఉన్నతం అయినప్పటికీనీ.. ప్రియ రామచంద్ర యొక్క నిరీక్షణ ఈ స్థితినుండియే ప్రారంభమైంది. దీని వరకూ (పూర్వము సాధించనది) అతడు జన్మతః వచ్చింది. ఎవరికీ దీనిని చూసే సామర్థ్యము లేదు. ఈ అంచనాను

దృష్టిలో పెట్టుకొని అతనికి శిక్షణ ఇవ్వడానికి. నా అవగాహనకు కూడా ఈ విషయము తరువాతి కాలంలో సంభవించింది. "

LIVING STONES జీవన రాళ్ళు

ప్రతి వస్తువును తన రూపమును పోలిన నీడనే ప్రతిబింబింపజేయును. వస్తువు సూక్ష్మమగుచో ప్రతిబింబము కూడ సూక్ష్మ లక్షణములు కలిగి యుండును. మనము స్థూలవస్తువుపై దృష్టిని కేంద్రీకరించినచో అంతర్ముఖముగా స్థూలత్వమును పొందుదుము. పవిత్ర గ్రంథముల నుండి చదివి నేర్చుకొనిన బోధకులు సమస్తమును స్థూలరూపమున బోధించుటచే అజ్ఞాన ప్రజలకు దారుణాపకారము జరిగినది. ఇది మనస్సు యొక్క వివేచనా శక్తిని నాశము కావించును. ఇట్టి భయంకరమైన స్థితిని వృద్ధిచేసికొన్నవాడు శాశ్వత దుర్గతివారిని సంకుచితము పొందినవాడే. అతడు విశాలదృష్టి పథమును కోల్పోవుటచే అతని పురోగమన శక్తి రూపుమాసిపోవును. కార్యరంగమే సమస్తమనియు, సమగ్రమనియు భావించు కూపస్థ మండూకములతో పోల్చవచ్చును. పరిమితమై, మార్గరహితమైన గోళాంతరమున వారు నిరంతరము పరిభ్రమించు చుందురు. జీవితాంతము వారదే స్థితియందు కొట్టుమిట్టాడు కొనుచుందురు.

భగవంతుని గూర్చిన కథలు, దృష్ట్యాంతములే వారికి చాలును. చాలాకాలము ఈ తీరుననే రోజు రోజుకు పటుతరమయ్యెడి ఆలోచనలతోనవి నిండి వారి మెదడులోని జీవకణములు దెబ్బతినును. తుదకు నాడీమండలమే విఘాతము చెందును. బాహ్య అస్పష్టత లోనికి ప్రవేశించి తనపని పూర్తి కావించును. వారిప్పుడు అంతర్బాహ్యముల రెంటియందును పూర్తిగా అపారదర్శకత కలిగి దివ్యప్రకాశము ప్రసరించ వీలులేనిస్థితి యందుండుదురు. వారి ఆత్మోన్నతి మార్గములన్నియు మూయబడి యుండును. అట్టివారిని సజీవపాషాణములని పిలువవచ్చును. వారీరీతిని వృద్ధిపరచుకొన్న కఠినస్థాల్యము ఉన్నత సూక్ష్మ లక్షణ లక్షితమైన స్థితులను అత్యల్ప సంబంధము కూడ కల్గియుండనీక వారిని అట్టి భావములకు దూరమునందే యుంచును. ఈ స్థాల్యము ప్రభావమున వారు మంత్రబద్ధులవలె కట్టువడి యుందురు. అదొక

ఆధ్యాత్మికదశగా వారు భావింతురు. కాని, వాస్తవమునకు వారట్టిస్థితికి బహుదూరం ముందు న్నారు. ఆధ్యాత్మిక సాధనకొరకు నా వద్దకు వచ్చువారు ఇటువంటి పద్ధతులను అనుసరించుటచే వారి హృదయములందు కలిగిన కఠిన స్థాల్యమును పోగొట్టుట యనునది చాల దుష్కరమును, ప్రయాసయుక్తమునగు కార్యమని అనుభవము తెల్పుచున్నది. అట్టి ఆత్మబంధముల నుండి ముక్తి పొందగోరువారు అటువంటి మతిహీన పద్ధతుల ఫలితముగా మనస్సును ఆవరించిన స్థాల్యపు పొరలను తొలగించుకొనవలసి యున్నది.

LOBHA లోభ

పంచ వికారాలనబడే కామ, క్రోధ, లోభ, మోహ, అహంకారాలు మానవుని ఆధ్యాత్మికమార్గంలో ఘోరమైన ప్రతిబంధకాలని ప్రాచీన మతగ్రంధాలు పేర్కొనుటకు వాటిని తప్పుగా అర్థము చేసుకోవడమే కారణము.

వీటిలో మొదటి రెండు, అంటే కామ క్రోధాలు మనకు దైవానుగ్రహములు కాగా, తరువాతి రెండు, లోభ మోహాలు మన స్వంత సృష్టి, దైవానుగ్రహములైన వాటిని మనము వదలివేయలేము. కాని వాటిని దివ్యజీవనానికి తగు విధంగా సరియైన పద్ధతులలో క్రమపరచి సరిదిద్దగలము. కామ కేంద్రానికి బుద్ధి కేంద్రంతో సన్నిహిత సంబంధం ఉన్నది. కాబట్టి ఏదోవిధంగా కామాన్ని రూపుమాపడం జరిగితే, బుద్ధి పూర్తిగా అదృశ్యమౌతుందని నేను చెప్పక తప్పదు. క్రోధాన్ని రూపుమాపితే, వ్యక్తి ఇహపరాలలో ప్రగతి సాధించలేడు. నిజానికి కార్యకలాపాలను ఉద్రేకపరచేది క్రోధమే కాబట్టి అది శరీరధారియైన ఆత్మకు జీవికి అత్యవసరము. అహంకారం విషయము కూడ ఇంతే. తననుగురించి పేర్కొనేటప్పుడు వ్యక్తి “నేను” అంటున్నప్పుడు సాధారణంగా శరీరాన్నే చూపుతున్నా, అదే సమయంలో అది అతనిలోనున్న జీవశక్తినే (దానిని ఆత్మ అనిగాని, మరే పేరుతో పిలిచినా సరే) సూచిస్తుంది. ఏదోవిధంగా వ్యక్తి శరీరభావననుండి, చివరకు ఆత్మభావననుండి బయటపడితే, తాను తీవ్రంగా పొందవలెనని కోరుకుంటున్న దానికి అత్యంత చేరువౌతాడు. పైగా పేర్కొన్న వికారాలు స్వతహాగా చెడుగులు కావు. అపాయకరములు కావు. మనమే వాటిని తప్పుగా ప్రయోగించి, దివ్యత్వము

వైపు మన పయనంలో అడ్డంకులుగా తయారుచేసుకున్నాము. శుద్ధ స్థితిలో అవి ప్రాపంచికంగాగాని, ఆధ్యాత్మికంగాగాని, మన జీవితయాత్రలో అపరిమితంగా సహాయాన్ని అందిస్తాయి. కాబట్టి వాటిని బంధించడం కాని అణచివేయడంకాని మన పని కాదు, అవి సరిగా పనిచేసే విధంగా వాటిని శుద్ధపరచి సరిదిద్దడమే మన కర్తవ్యము.

LOKAS లోకాలు

పాపాత్ములకు నరకం; అజ్ఞానులకు స్వర్గం; అమాయకులకు బ్రహ్మలోకం ఉన్నాయి. కాని విజ్ఞులకు, పండితులకు వారు స్వయంగా నిర్మించుకున్న కృత్రిమ స్వర్గం ఉంది; దుర్బలులకు ఈ అశాశ్వత ప్రపంచం ఉంది. ఈ దుర్బలులు ఎవరై ఉంటారు? వారు స్వశక్తిపై ఆధారపడని వారు, ఆత్మ విశ్వాసం లేని వారు మాత్రమే.

పై విభాగాలు సరైనవని అనుకుంటాను. నేను దీన్ని వివరిస్తే, అనేక పుటలు కావలసివస్తుంది. అందుచేతనే యీ వివరణను మీకే వదిలేస్తున్నాను

LONGING వాంఛ

మనకు లక్ష్యప్రాప్తియందు వాంఛ గాఢమైనచో మన ప్రయత్నమునకు, పురోగతికి నిర్లక్ష్యభావములడ్డు రావు. పూర్వకాలపు మహాత్ముల చరిత్రలను పరిశీలించినచో సత్ తత్వ ప్రాప్తికై జీవన సౌఖ్యములన్నింటిని వారు త్యజించిరని కనుగొందుము. వారు తమ హృదయముల అత్యంత ప్రియమైన వస్తువును పొందుటకే అన్ని రకముల బాధలు పడుచు నిష్ఠాగరిష్ఠమును, తపోనియతమును అగు జీవితములు గడిపిరి. గమ్యమును చేరవలెనను గాఢ వాంఛ వారిని ఇతరముల లెక్కచేయనీయ లేదు. ఎదుర్కొనవలసి వచ్చిన బాధలను, భంగపాట్లను లక్ష్యపెట్టక వారు తమ మార్గమున దృఢముగా నడచిరి.

సాధనీయ వస్తువులందట్టి గాఢవాంఛ, లక్ష్యసాధనమునందంతటి దృఢసంకల్పము విజయప్రాప్తికి అత్యంత ఆవశ్యములు. సాంసారిక జీవితమున వ్యసనవ్యాకులములతో కూడినట్టి దుఃఖస్థితియందున్నను, దృఢసంకల్ప విశ్వాసములతో దైవముపైపు దృష్టి మరల్చినచో

ఆధ్యాత్మిక రంగమున నీవు విజయము గడించగలవని నమ్మకముగా చెప్పుచున్నాను. నీవెంత తీరికలేని జీవితము గడుపుచున్నప్పటికి అది నీ దారికి అడ్డురాదు.

నీ ఉత్తరం నాకెంతో సంతోషాన్ని కలుగజేసింది. ఈ అల్పుణ్ణి గురించి ఎవరో ఒక ప్రేమికుడు తలుస్తున్నాడని భావిస్తాను. ఏమైనప్పటికి యిది నాకు అంత స్వల్ప విషయం కాదు. బహుశః నేను చేసే సేవలు నీ హృదయంలో తపనను వృద్ధి చేసే స్వభావం కలిగినవై ఉండవచ్చు. కాని నీవు, నేను యిద్దరం దానికోసం వేచి ఉండవలసి వస్తుంది. ప్రశాంతత ఒక హృదయంనుండి యింకో హృదయానికి ప్రసారం కావింపబడుతుంది.

నీవు ధ్యానాన్ని యింతవరకు ప్రారంభించకుండా ఉంటే దయచేసి యిప్పుడు ప్రారంభించు. దైవము నిన్ను అనుగ్రహించు గాక! నా గురించి నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. ఎందువలనంటే కేవలం చెప్పుకోవడమే మాన్సూర్ను ఉరికంబానికి పంపింది. ఆ రోజులు యిప్పుడు లేనప్పటికి, జనులు అపరిపక్వ దృష్టితో నన్ను అంచనా వేసే అవకాశం ఉంది. నీ హృదయమనే త్రాసులో నన్ను తూచి సత్యాన్ని తెలుసుకుంటావని నేనాశిస్తున్నాను. ప్రియ సోదరా, ఉత్తరాలలో నేను వ్యక్తం చేసిన అభిప్రాయాలను నీ హృదయంలోకి తీసుకున్నావు. అప్పుడు మరి వాటిని వ్రాసిన వ్యక్తిని నిర్లక్ష్యం చేయడం విచారకరమైన విషయం కాదా? నీవు సంకల్పించిన వెంటనే పని దానంతటదే ప్రారంభమవుతుంది. ప్రార్థన చేయి. దానిలో మునిగి ఉండడానికి ప్రయత్నించు. అది ఎంతవరకంటే భిక్షాపాత్ర మాత్రమే చేతిలో ఉండి, భిక్ష అడగడం కూడ తెలియని స్థితిలోకి వెళ్ళిపోవాలి. అటువంటి స్థితిని నీవు సృష్టించుకుంటే నీ ప్రార్థన ఎన్నటికి అలక్ష్యం చేయబడదు. ప్రేమతో వెక్కి వెక్కి ఏడ్వడాన్ని,

విలపించడాన్ని అభ్యాసం చేయాలి. అది నిజంగా రాకపోయినప్పటికి కృత్రిమంగానైనా చేయాలి. ఇది చేసి ఫలితం చూడు.

LORD KRISHNA కృష్ణ భగవానుడు

శ్రీకృష్ణపరమాత్మకు ఎవరినుండి తేజో ప్రకాశం వచ్చింది; అనే ప్రశ్న వేస్తే, ఆయన స్వయం ప్రకాశకుడని సమాధానం యిస్తాను. కాని అప్పుడు ఆ జిజ్ఞాసువు తాను, తదితరులు కూడ స్వయం ప్రకాశకులమని, అంతటితో తాత్విక పరిశోధన అంతా పరిసమాప్త మైందని భ్రమించి తప్పుదారిపట్టనవసరం లేదు. హృదయ తపనకు తర్క సంబంధమైన ఊహా చింతనలు ప్రత్యామ్నాయములు కావు. తర్కం ఎక్కడో ఒకచోట ముందుకు పోయే మార్గం లేక ఆగిపోయినప్పటికి హృదయం సంతృప్తి నొందదు.

LOTUS పద్మము

సర్వ వస్తువులు (జీవులు) ప్రస్తుతస్థితిని పొందుటకు ముందు, వృత్తాకారపు కదలికలు కొన్ని స్థలములందెక్కువగను, కొన్ని స్థలములందు తక్కువగను కలుగును. విద్యుచ్ఛక్తిని పెంపుచేయు బ్రాకెట్లవలె పై స్థానములు నిరోధక శక్తిని పెంపొందింపజేయుటకు తోడ్పడును. అట్టి ప్రతి బ్రాకెట్ అది చేయుపనిని బట్టి ప్రత్యేక నామముగల పద్మము (చక్రము) గుర్తింపబడినది. అందుచే నవి యన్నియూ హృదయ ప్రాంతమని పిలువబడు వృత్తములో నిండియున్నవి. ఇందు ప్రతి చక్రమునూ చేయుపనులు ప్రత్యేకముగా నుండును. మానవుల ఆధ్యాత్మికాభివృద్ధి కొంతవరకూ ఉపవృత్తములపై నాధారపడి యున్నది.

ఒక్కొక్క గ్రంధి విడివడుట యనగా ఒక్కొక్క శక్తి వచ్చుటయన్న మాట. సమర్థుడైన రాజయోగ గురువు పై భాగము మృదువుగా నుండుటకు వానినణచి వేయును. ఆ విధముగా నణచుటవలన కలిగినశక్తి అభ్యాసికి దానియంతటదే వచ్చును. పైనుండి వచ్చునట్టి చలన ఫలితమే అట్టి ప్రతి కాంతి కణము. వీటినన్నింటినీ లేకుండ చేసుకొన్నప్పుడు నీవు దాని అత్యున్నత స్థితికి చేరగలవు. వీటినన్నింటినీ పూర్తిగా నశింప చేసుకొన్నచో మొట్టమొదటగా నీవీ ప్రపంచములోనికి వచ్చుటకు ముందున్న ప్రశాంతతను అనుభవించగలవు.

మన ఆధ్యాత్మిక యాత్రలో (March to Freedom) వివిధాకృతులు, వర్ణములుగల వివిధ చక్రములు దాటవలయును. అవన్నియూ హృదయప్రాంతములో గలవు. దాని పైస్థితి యింతకు పూర్వపు అనుభవముకంటే భిన్నముగానుండును. "చక్రములు" గడచినవి. పురోగమించిన పెంటనే "ఆవరణలు" నశించును. కానీ సమర్థుడైన గురుసహాయమున తరువాతి మార్గము సుగమమగును. దృఢనిశ్చయము, గమ్యస్థానము చేర నిరంతర నిర్విరామత విజయమును సాధించును.

ఆధ్యాత్మిక యాత్ర యందు 'చక్రము' (అలంకారికముగా పద్మము) లనబడు పెక్కు స్థానములను దాటవలసి యుండును. అవియే వాస్తవిక శక్తికి, లేక మానవుని పూర్వార్జిత దివ్యశక్తికి కేంద్రములు. అవి మానవశరీరమున పెక్కుచోట్ల నున్నవి. ఆ కేంద్రముల మధ్యస్థమగు స్థలము అసంఖ్యాకములును, సంకీర్ణములునైన తంతువులచే కూర్చిన అల్లిక తీరున నుండును. పురోగమించినకొలది మనమీ మధ్యస్థమగు పొరలనెడి చిక్కులను దాటవలెను. సంస్కారములు భోగ సమాప్తికై అచట మనము చాల కాలమాగవలసి యుండును.

సహజ మార్గంలో ఒకదాని తర్వాత ఒకటిగా చక్రాలను తీసుకుంటూ ఈ విధంగా కొనసాగుతుంది. ఈ ప్రక్రియ మరింత వేగంతో ముందుకు సాగడానికి మనకు సహాయపడుతుంది.

LOVE ప్రేమ

నేను ఆయనను ఎందుకు ప్రేమిస్తున్నానో, దేనికోసం ప్రేమిస్తున్నానో ప్రేమ అంటే ఏమిటి? నాకు తెలియనప్పుడు కొన్నిసార్లు ప్రేమ స్థితిలో, భావోద్వేగం అనుసరిస్తుంది. కొన్నిసార్లు మనిషి ఏడవడం ప్రారంభిస్తాడు మరియు కొన్నిసార్లు అతను ఏడుస్తున్న స్థితిలో ఉంటాడు. భావోద్వేగం నిస్సందేహంగా మానవ బలహీనత, కానీ అది సహజంగా జరిగే విధంగా నేను దానిని అనుమతించవచ్చు. నేను ఎటువంటి హాని కలిగించను కానీ కొద్దిగా ప్రయోజనం చేకూరుస్తాను. సాధారణంగా, ఒక మనిషి దానిని భరించలేనప్పుడు ఏడుపు వస్తుంది; మరో మాటలో చెప్పాలంటే అతను భరించగల సామర్థ్యంలో ఉండాలని కోరుకుంటారు.

నా సహచరులు వారిలోనట్టి ఆవేదనను కలిగించు పద్ధతిని గూర్చి పలుమారులు నన్నడిగిరి. గాఢమగు ప్రేమ తనంతటతానుగా వారియందట్టి నిర్వ్యామత కలిగించునని చెప్పుచున్నాను. మనము గాఢముగా ప్రేమించినప్పుడు సహజముగా ప్రేమించిన వస్తువు యొక్క సామీప్యమును పొందుటకు ఆరాటపడుదుము. ప్రాపంచిక వస్తువునొక దానిని అధికముగా ప్రేమించినప్పుడు దాని తలపు మనస్సునందు మాటిమాటికి వచ్చును; దానినిగూర్చి పలుమారులు తలపోయుదుము. మన హృదయమునందు దివ్యప్రేమను పెంపొందించుకొనవలెనన్న మనము చేయవలసినదంతయు ఈ పద్ధతిని తారుమారుచేసి ఆచరించుటయే. మనము దేవుని పలుమార్లు కాని, దినములో ఎక్కువ భాగమునగాని జ్ఞప్తియందుంచుకొన్నచో మనమాతనియందు అప్రయత్నముగానే ప్రేమను అభివృద్ధిపరచు కొందుము, దానిని మనము హృదయపూర్వకముగా కొనసాగించిన, మన హృదయమునందది అతిత్వరితముగా దేవునిలో ఐక్యము నొందవలెనన్న ఆరాటమును మొలకెత్తించును. దేవునియందు ప్రేమ పెంపొందించుకొనుటకు మరొక మార్గము నాటకమున నటించునట్లు ప్రేమికుని పాత్ర ధరించి నటించుటే. కాని, యిది సూక్ష్మపద్ధతుల కసమర్థులగువారికే. ఈ పద్ధతి కృత్రిమమైనప్పటికీ కొలదికాలములోనే వాస్తవానుభూతికి దారితీసి, వాస్తవిక ప్రేమానుభూతులు, ఆరాటము హృదయమును ఆందోళనపరచనారంభించును

ప్రేమను పెంపొందించుకొనే ఏకైక మార్గం సతతస్మరణ. నిత్య కార్యకలాపాలను నిర్వర్తించేటప్పుడు నీవు వాటిని దైవాదేశాలకు విధేయుడవై నిర్వహించుచున్నట్లుగాను, అందువలన అది నీ కర్తవ్య భాగంగాను భావించాలి. ఈ సులభ పద్ధతిని సరైన భావంతో అనుసరించినట్లయితే అది పరతత్వముతో మీరు అనునిత్యం సంబంధాన్ని కలిగి వుండేలా చేస్తుంది. దానివలన మరొక ప్రయోజనం కూడా ఉంది. నీకు యికపై సంస్కారాలు ఏర్పడకుండ ఆగిపోతాయి. సతత స్మరణ దైవంతో సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తుంది. అదే భక్తిగా పరిణమిస్తుంది. సంకల్పంలోని వేడిమి ఉద్వేగాన్ని ప్రేరేపించడమే దీనికి కారణం. నీవు దీనిని ఒక అలవాటుగా మార్చుకున్నట్లయితే నీలో ప్రేమ ఎంత త్వరగా వృద్ధిచెందుతుందో గమనిస్తావు.

ఇదే వాస్తవానికి ఆధ్యాత్మిక జీవితంలో ఒక ముఖ్యాంశం కాని నావంటి వాడి విషయం గురించి చెప్పాలంటే యీ ధ్యేయంతో నేనీ రంగంలో ప్రవేశింపలేదని మీకు నమ్మకంగా చెప్పగలను. నాకు అటువంటి ఉద్దేశము కాని ఆశయం కాని లక్ష్యం కాని లేదు. నేను అన్వేషించే దానిని తప్ప మరే వస్తువును నా దృష్టిలో పెట్టుకోలేదు. నా గురువర్యులైన ఆయనను మాత్రమే అపేక్షించాను. ఆయనే నా సర్వస్వం. మరేదీ నాదృష్టిలో లేదు. కేవలం అయన రూపమే నా హృదయంతరాలంలో పాతుకుపోయి వుంది. ఆయన రూపం తప్ప మరి దేనిని నేను ఎన్నడు చూడలేదు. ప్రాపంచిక ఆనంద సౌఖ్యాలను కాని స్వర్గానంద సౌఖ్యాలను కాని నేనెన్నడు కాంక్షించలేదు. నాకు భగవంతుని ఎడల సంపూర్ణ నిరాసక్త భావం ఉండేది. నేను కాంక్షించినదంతా ఆయన గమ్యం వంటి దానిని సిద్ధించుకోవడమే. అంతకు తక్కువది కాని, మించినది కాని కాదు. నాకు ఈశ్వర ప్రాప్తికై పూర్తిగా ఎటువంటి కోరిక ఉండేది కాదు. సామాన్య భావంలో అది నేను చేసిన దైవాపచారమే కావచ్చు. నేను ఆయనపై ప్రేమతో ఎంత పిచ్చి వాడినయ్యానంటే అన్ని విషయాలను గమనించే శక్తిని కూడ పోగొట్టుకున్నాను. ఇది అంధ విశ్వాసమని జనులు ఖండించవచ్చును. కాని ప్రేమోన్మాదం నన్ను దానివైపుకు ఆకర్షించింది. ఆనందం యొక్క ఆనంద స్థితికి (blissful stage) మారుగ ప్రేమయొక్క అంధకార స్థితిలోనే తిరుగులాడుట నాకు ప్రీతికరమైంది. కాని దీనిని నాకు మాత్రమే ప్రత్యేకంగ పరిమితం కావించి ఉంచదలుచుకున్నాను. మరెవ్వరిని యీ ఉన్మాద మార్గాన్ని అనుసరించమని ప్రేరేపించను. ఆయన ప్రతి హావభావం నాకొక దేవరహస్యపు పెల్లడి. ఆయన ప్రతి వాక్కు ఒక ఆధ్యాత్మిక గ్రంథం. ఆయన ప్రతి చర్య "గ్రాహ్యేతీతము" (unknown) యొక్క వివరణ. నాకు ఎంచుకోవడం, యిష్టపడడం అన్న ప్రసక్తే లేదు.

ఆఖరుకు మంచి చెడుల విచక్షణా జ్ఞానం కూడ నాకు లేదు. ఆయనకు సంబంధించిన ప్రతీది నాకు అది ఉండవలసినట్లే, ఉందని అనిపించేది. నేను ఆయన యిచ్చకు సంపూర్ణ విధేయుడనై ఉన్నాను. ఒక్క క్షణం కూడ వేరే విధంగా ఎన్నడు తలవ లేదు. నేను అక్షరాల యీ క్రింది భావాన్ని పాటించాను.

"నీ ఆధ్యాత్మిక గురువు నీ ప్రార్థనపు కంబళిని మధ్యంతో తడుపమని చెప్పిన, ఆ విధంగానే చేయుము; ఎందువలన అనగా ఆదూరాన్నంతటిని ఆయన స్వయంగా పయనించినవాడవ్వడం కారణంగ మార్గంలోని అన్ని ఒడిదుడుకులను గురించి ఆయన బాగా తెలిసిన వాడు.

నా విషయంలో ఇదొక తీవ్రమైన దోషం అని ఎవరైన భావించవచ్చు. దానికి నా సమాధానం చాల క్లుప్తంగ ఉంటోంది. అది మజ్ను వలె నేను కూడ ప్రేమ అనే పిచ్చిలో నన్ను నేనే మరిచాను. మజ్ను ఎటువంటి వాడో లైలా యొక్క దృష్టినుండే నిర్ణయించడం చాలా ఉత్తమం. నాకు నా ప్రణయ మూర్తి అయిన లైలాతో మాత్రమే సంబంధం ఉంది. ఒక్క మాటలో నన్ను గురించి, నా స్థితి గురించి యివ్వగల వివరణ యిదే. కాని యితరులను అదే ప్రేమమార్గమును అనుసరించమని ఒత్తిడి చేయను.

ప్రేమ సర్వత్రా ప్రస్తుతించబడుతుంది. మహాభారతంలో ఒక కథ వుంది. శ్రీకృష్ణపరమాత్మ విదురుడు యింటికి వెళ్ళినప్పుడు విదురుడి భార్య వివస్త్ర అయి స్నాన మాచరిస్తోంది. శ్రీకృష్ణుడి గొంతు విని ఆనంద పరవశంలో ఆమె తలుపు తీసి బయటకు వచ్చింది. శ్రీకృష్ణుడు తనపై వస్త్రాన్ని తీసి ఆమెకు కప్పాడు. ఆమె ఆయనకు అరటిపండ్లు తినిపించింది. ఆ పారవశ్యంలో ఆమె పండును విసిరేసి తొక్కనే ఆయనకు యిచ్చింది. విదురుడు వచ్చి ఆమె చేస్తున్న పని ఏమిటో ఆమెకు గుర్తు చేసాడు. అప్పుడామె స్పృహలోకి వచ్చి ఆయనకు పండును తినిపించడం ప్రారంభించింది.

అప్పుడు కృష్ణ పరమాత్మ తొక్కను తిన్నప్పుడున్న రుచి పండును తినడంలో లేదని చెప్పడం జరిగింది. భక్తి, ప్రేమలు అంతగా ఆవహించినప్పుడు, ఆధ్యాత్మికంగా కొంచెం పురోగమించిన వారు కూడ విదురుడు భార్యకు వచ్చిన స్థితిని అనుభవం చెందుతారు.

నేను చిక్ మంగళూరు తప్పనిసరిగా వెళ్ళి తీరాలని శ్రీ 'x' వ్రాయడం జరిగింది. కాని నా ఆరోగ్యం నిరర్థకమైన యీ ప్రయాణపు శ్రమను తట్టుకొనే పరిస్థితిలో లేదు. నేనక్కడికి వెళ్లడంవలన ఆయనకు యోగ్యత లభిస్తుందని అనుకుంటున్నాడు. కాని నిజానికి అది "రాకత్"

వలనే పొందవచ్చు. దీని అర్థము నీకు తెలుసు. క్లుప్తంగా చెప్పాలంటే ప్రార్థన, భక్తి వలనే యోగ్యతను సంపాదించడం జరుగుతుంది.

కొంతకాలం ఈ ప్రాముఖ్యరహితుని వద్ద ఉండి నీవు నిజంగా నీలో ఒక స్థితిని సృష్టించుకున్నావు. అది యింకా వృద్ధి అయితే దానిని సర్వాన్ని విలీనం చేసుకోగల ప్రేమగ వివరించవచ్చు. నీవు ఎక్కడికి వెళ్లినా గాఢమైన ప్రభావాలను సృష్టించడానికి కారణం యిదే. సంస్థకు నీవు యింతవరకు చేస్తున్న సేవలకు నేనెంతో సంతోషించాను. త్వరలోనే నీకు విజయం కలుగుతుందని నమ్మకం.

ప్రేమ ద్వేషాలు రెండూ ఒకటేనని నేనంటే ఆశ్చర్యపోకండి. ప్రేమ అనుకూల భావన అయితే ద్వేషం ప్రతికూల భావన. అత్యంత దయా దాక్షిణ్యాలుగల పరమాత్మను స్మరించడానికి ప్రజలు ఇష్ట పడక పోవడం చాలా వింతగా వుంది. ఆయన చర్యలన్నీ మనకు చాల మంచి చేసేవి.

భగవత్స్మరణము లాభం లేని వ్యాపకమని ప్రజలనుకుంటారు కాని అతిపెద్ద కర్మాగారము నుండి లభించగలిగే దానికంటే దీనినుండి కలిగే లాభమెక్కువని నేనంటాను.

ప్రేమ ప్రతి కార్యమును సులభతరము గావించును. మానవుని అంతిమ లక్ష్యమునకు జేర్చు మార్గమును సుగమము గావించు నిమిత్తము, ఈ ప్రేమయే గురువర్యుల కృపావృష్టిని గురిపించి ప్రశస్తము గావించగలదు. సోక్రటీసు ప్రకారము "ప్రేమ దివ్యసుందర ప్రాప్తి కొరకు, మానవాత్మకు ఆకలి యగును". కాని నా యభిప్రాయము ప్రకారము సత్త్వము జేరుకొనుటకు ప్రేమ అంతర్యమైన మేలుకొలుపు. అందరినీ ప్రేమించు ఆయనను ప్రేమించుము. ఆ విధముగా ప్రేమించు ఆయన ద్వారా ప్రతివారు స్వతహాగా ప్రేమించబడుదురు. తథాస్తు!

నిజమైన ప్రేమ ఉంటే శరీరంలోని ప్రతి అణువు ఏడు సంవత్సరాలలోనే మార్పు చెందాలి. శిష్యుడు తన సర్వస్వమును గురువునకు సమర్పించి, ఆయన మానసికావరణమున ప్రవేశించినచో దివ్యలోకమున ప్రవేశించుటకు ఏడు మాసములే పట్టును.

Real Love నిజమైన ప్రేమ

"నిజమైన ప్రేమ ఏది అంటే తను గురుదేవులను ప్రేమిస్తున్నట్లు గానీ లేక గురుదేవులు తనను ప్రేమిస్తున్నట్లు గాని ఎఱుకలో లేకుండా ఉండటం. ఇది ఒకే ఒక వ్యక్తిలో వృద్ధి చెందుతుంది. మరియు ఆ వ్యక్తి ప్రజలు తనను ప్రేమిస్తున్నారా లేక తాను ప్రజలను ప్రేమిస్తున్నాడో అనే జ్ఞానము లేకుండా ఉంటాడు. ఎవరిలో అయితే ఇది వృద్ధి చెందుతుందో ఆ వ్యక్తి - అతడు ఒక్క దూకుతోనే 'అంతిమ అస్థిత్వం' తో సంబంధం స్థిర పరచు కుంటాడు. ప్రపంచంలో అట్టి ఉపమానము అరుదు మరియు ఇది అందరి నుండి ఆశింపతగ్గది కాదు.

Stages of Love

ప్రేమంటే ఏమిటి ? పరమాత్మ యొక్క ఛాయ మరియు మానవుని అసలు సారం! అంత దగ్గరలో ఉన్నది. వెలుగు లోనికి రాగానే నీడ వెలవెలబోతుంది. ప్రేమను అర్థం చేసుకోవడానికి మూడు దశలను స్థిరపరచుము. సామాన్యంగా లభ్యమయ్యేది ఉదాహరణ అవసరం లేదు. వ్యక్తి ప్రతి ప్రాపంచిక విషయంలోనూ అనవసరంగా జోక్యం చేసు కుంటాడు ఉపయోగం ఏమీ లేకపోయినా. లేక తన సంగతి పట్టించుకోకుండా వ్యక్తి ఆ చిన్న వ్యవహారాలలో ఏవైతే ముఖం మరియు గాఢమైన దిగ్భ్రాంతికి కారణ మవుతాయో వాటిల్లో నిమగ్నమవుతారు. కాస్త ఊరట పొందగానే దశలో మార్పు వస్తోంది వేరే దిశ వైపుగా. రెండవ దశ దీనిపై పైన ఉంటుంది. అలా చాలా పైన ఉంటుంది. అది ఇలా చెప్పబడ వచ్చును. ఇప్పుడు జాగ్రత్త ఉంటుంది నిస్సందేహంగా పనిలో చురుకుగా పాల్గొనడం కూడా ఉంటుంది. కష్టము బాగా అనుభూతి చెందుతాడు. కానీ భేదమేమంటే విచారము తీవ్రత ఆ పని ఉండదు. ఇంకా ముందుకు వెళ్తే మరియు మూడవ దశను ఎగబాకితే పనిలో పనితో బాటు భావన నిరంతరం ఉంటూనే ఉంటుంది. బాగా శ్రమించడం ఉంటుంది. ఆశించిన ఫలితం సాధించక పోయినా అది భగవానుని నుండి అలాగే ప్రాప్తించ బడిందని అని స్వీకరించడమే ఉంటుంది. ఈ దశకు చేరిన తరువాత దివ్య భావనలు ఆరంభమై మరియు బాంధవ్యము మొదలవుతుంది. కార్యమునకు పరికరంవలె సిద్ధం చేస్తుంది. అటువైపు

నుండి అనగా ప్రాపంచిక వైపు నుండి మరలి ఇటువైపుకు అనగా ఆధ్యాత్మికత వైపుకు సాగుతుంది. అంటే చివరకు దీనిని తొలగించడం మరియు అవసరమునకు తగినట్లు మాత్రం ఉండటం మాత్రమే 'పరిశుద్ధ ప్రేమకు' తొలి బిందువు. ఇక్కడ 'మార్చడం' లేక 'మళ్లింపు ఇవ్వడం' అనే వ్యక్తీకరణ అర్థవంతమైనది. హిందీలో ఓ సామెత ఉన్నది గుర్రనికి ఎంత శిక్షణ మలుపులు ఇస్తారో అంత మేర పూర్వము ఆకర్షణీయంగా మరియు ఉపయోగకరంగా అవుతుంది. దీనిని క్లుప్తంగా నిర్దేశించాను. ఈ విషయమై నిదానంగా అభివృద్ధి చెంది వ్యక్తిని క్రమేణా 'సుదూర' గమ్యానికి చేరుస్తుంది.

Love and Knowledge

భక్తి మరియు జ్ఞానం గురించి ఎంతటి శ్రేష్ఠమైన ప్రశ్న. ఒకవేళ ఎవరైనా ఒక వ్యక్తి ముత్యాల అన్వేషణలో సముద్రంలోనికి దిగినచో, అతనికి ఎటువంటి పరిస్థితి ఎదురగుననగా, ఏ ముత్యపు చిప్పను చూచినా శంఖునే పొందగలడు, అయినప్పటికి దాని నుండే ముత్యములు లభించును. అతని స్థితి ఏమైయుండును. ఎంత నిరాశ చెందుననగా, అతను ఈ ఆచరణ (ముత్యముల కొరకు వేట)నే వదలివేయు అవకాశమున్నది మరియు అతనికి ముత్యములను పొందే భాగ్యమే ఎప్పుడూ లేకుండ పోవచ్చును. జ్ఞానమే స్వచ్ఛమైనది. మలినంతో నిండియున్న విషయము యొక్క ఆకర్షణ మాలిన్యముతో నిండియున్న విషయముతో యుండును మరియు శుద్ధమైన దాని యొక్క ఆకర్షణ శుద్ధమైన దానితో యుండును.ఎప్పుడైతే ఖాళీ ఉండునో, అప్పుడు వాయువు వ్యాప్తి చెందుటకు స్థలము లభించును. ఒకవేళ ఎవరినైనా మొదటి నుండియే ఆ రుచిహీనమైన విషయముపై ఉంచినచో, ఎక్కడైతే ఖాళీ కలదో మరియు అచ్చట ముత్యములు తయారుచేయబడే విషయము తప్పనిసరిగా యున్నదో, అతని కాంక్ష (ఆకర్షణ) ఎంతవరకు ఉండగలదు. జ్ఞానం ఎటువంటి విషయమనగా, దాని వ్యాకోచ మరియు సంకోచములచే ముత్యములు తయారగును, లేక ఎలా చెప్పవచ్చుననగా ముత్యములను వాస్తవ స్థితికి తీసుకువెళ్ళినచో ఆ వస్తువు ఏదైతే దాని యొక్క యదార్థమో, అదియే తయారగును. దానంత కదే ఏర్పడు భక్తిని దాని యొక్క యదార్థస్థితికి తెచ్చినచో అది జ్ఞానము కాగలదు, మరియు

సోదరా, ఇంకా తెలియజేయనా? విజ్ఞానమును దాని యొక్క అసలు స్థితికి తీసుకొని వెళ్ళినచో, దేనినైతే అన్వేషించు చుండెదమో అదే విషయము మిగిలి యుండును. ఉద్దేశ్యమేమనగా వాస్తవంగా, యదార్థస్థితిని పరికిస్తూ మరియు దాని ఎట్టెదుట నిలిచినపుడు, జ్ఞానం మరియు భక్తి యదార్థము కాజాలదు. ఆ విషయము (గమ్యం) వీటి కంటే కూడా ఆవల ఉండగలదు. కాని భక్తి ద్వారా పయనించినచో జ్ఞానం పొందబడును. మరియు జ్ఞానము, దాని అసలు స్థితికి వచ్చినచో, ఏదైతే యదార్థమే కేవలము యదార్థమై ఉన్నదో, కేవలము అదే లభించగలదు. ఒకవేళ మనం మొదటనే జ్ఞానమును చేకొనినచో, భక్తి నుండి దూరమగుదుము. ఒకవేళ మనం భక్తిని చేకొనినచో, జ్ఞానము నుండి దూరం కాము. ఈ రెండు విషయాలు జిజ్ఞాసువు (అమర సేవకుని) కొరకు అత్యవసరమైనవి, కాని ఈ రకమైన సేవకుడు భక్తిని చేపడుతాడు మరియు అతనికి చివరలో జ్ఞానం ప్రసాదించ బడుతుంది. భక్తిని చేపట్టడము సేవకుడి యొక్క చిహ్నము, జ్ఞానము ప్రసాదించడము భగవంతుని యొక్క చిహ్నము కాగలదు. ఒక విషయమును మనము చేపట్టితిమి. రెండవ విషయము బహుమానంగా స్వతహాగా సంక్రమించినది. ఎప్పుడైతే మనం దీనిలోనికి వచ్చి చేరితిమో, అప్పుడే దానికి చేరువైతిమి. ఆ విషయము దాని యొక్క ఇంకా ముందుకు వెళ్ళినచో, యదార్థము కేవలము సారమై యుంది. యదార్థమే మిగిలి యుండెను. నా ఉద్దేశ మేమనగా భక్తిని చేకొనవలయును. జ్ఞానాన్ని స్వీకరించడములో కూడ ఎలాంటి హాని లేదు. కాని సోదరా, ఈ మార్గము కుంటిది కాగలదు.

LOVE OF GOD దేవుని ప్రేమ

నేను అనారోగ్యంతో బలహీనంగా ఉన్నాను. అయితే నేను నా గురువర్యులను స్మరిస్తే ఆ మహాత్ముని ప్రభావంనాలో ప్రవేశించి అన్ని శక్తులతో కూడిన యువకునిగా నన్ను మార్చివేస్తుంది. అనారోగ్యంతో బాధపడేవారందరూ రోగాన్ని అసహ్యించుకుంటారు. కాని అది ఒక శుద్ధి కార్యము. అపవిత్ర "సంస్కారాలు" "భోగము" నకు వచ్చినప్పుడు సృష్టికర్త దృష్టి మనపై పడుతుంది. పసిపిల్లలను లాలించే వ్యూయలవలె యిది మనకు తోడ్పడుతుంది. మంచి "సంస్కారాలు" భోగానికి వచ్చినప్పుడు కూడ దైవదృష్టి అంటే అనారోగ్యమువలన మనలోని

చెడు మనపై పడుతుంది. సంస్కారములు తొలగి మనము లబ్ది పొందెదమని అర్థమగుచున్నది. ఇదంతా ఆయన (పరతత్వం) మనపై అభిమానంతో ఆడే ఆట.

LOWER SELF PURIFICATION

"ప్రజలు నీ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతారు. నీ స్వభావమూ నా స్వభావాన్ని పోలి ఉంది. అందుకని, నీలో నా గుర్తింపు చొచ్చుకుపోతుందనే వాస్తవంపై నమ్మకం ఉంటుంది.. ఉత్తర ప్రత్యుత్తరాలు పెరుగుతాయి. మరియు బదులివ్వడం అనేది సరియైనదే. నీ సద్గుణాలు అవీ ఇప్పటికీ నీకు స్పష్టం కాలేదు. నిన్న నీకు వివరించినట్లు నీకు అప్పగించబడిన పని జీతం బత్తెం లేని నిరుపయోగమైన కష్టమని తలంప వద్దు. (గమనిక : ఇది 1-7-'44లో 'లోయర్ సెల్ఫ్ శుద్ధి' (తజ్కియా-ఇ-నఫ్సాకి సంబంధించిన అంశాన్ని సూచిస్తుంది). ఇలా అసంకల్పిత, అనాలోచిత ఇంద్రియముల ఉత్తేజిత చర్యల ద్వారా ప్రాపంచిక కోరికలు తీర్చుకున్నంత కాలమూ అధో-ఆత్మ ప్రక్షాళన పరిపూర్ణంగా జరగలేదని అర్థము. అలా అధో-ఆత్మ ప్రక్షాళన సాధించినప్పుడు వ్యక్తి కలయిక మొదలగు ప్రాపంచిక మైన వాటి నుండి ఆనందము పొందడు. కానీ పని నిర్వహింపబడుతుంది. అది జీతం బత్తెం లేని నిరుపయోగమైన పని వలె. దాని పరిధిలో ఈ సూత్రం సరియైనదే.

LOWLINESS వంటరితనం

తన నిమ్నత్వమును గుర్తించినవాడుమాత్రమే ఎత్తును అధిరోహించగలడు.

LUMINOSITY (LIGHT) కాంతి

యోగులందరును "జ్యోతి" అను పదమును ఉపయోగించిరి. సత్పదార్థమును తెలుపుటకు అది అత్యుత్తమమైన పదము గనుక నేనును దానిని వాడకయుండలేను. కాని అది కొన్ని చిక్కులను సృష్టించును. ఏలయన మనము "జ్యోతి" అనగానే "కాంతి" అనుభావమే ప్రధానముగా కలిగి, మెరయునదిగా తీసుకొన నారంభించెదము. యదార్థమైన జ్యోతియందు అట్టిభావము ఏమియులేదు. మన విధానమునందు అభ్యాసి ఒక్కొక్కప్పుడు నిస్సందేహముగ

కాంతిని దర్శించును. కాని తొలిదశయందు మాత్రమే పదార్థమునకు శక్తితో సంబంధము కలిగినపుడు మెరయుచున్న కాంతి కనపడును. మరియొక మాటలో శక్తి తన పనిని ప్రారంభించిన దనుటకు ఇది ఒక చిహ్నము మాత్రమే. నిజమైన జ్యోతి అరుణోదయవర్ణము కలది. లేదా పర్ణరాహిత్య స్థితియొక్క పేలవమైన ఛాయ. జ్యోతి అనునది దానికి సరియైన అనువాదము కానప్పటికిని (ఏలయన జ్యోతి, అది పదార్థము యొక్క భారముకంటె నిజముగా అతిభారమైనది) కేవలము అర్థము చేసుకొనుటకు ఆవిధముగా చెప్పబడినది. సాధకుడు అంతకంతకును తాను తేలికయగుచున్నట్లు అనుభవింపమొదలిడినచో అతడు పురోగమించుచున్నాడని అర్థము. ఏలయన అతడు అపుడు భగవంతుడు ఉన్న స్థితిలోనికి పోవుచున్నాడు. తేలిక అనగా వ్యక్తియొక్క ఆలోచన భారము తగ్గిపోవుట. అట్లు యదార్థజ్యోతి నిజమైన వస్తువునకే అన్వయించును. ఇంకను సరిగా చెప్పవలెనన్న అది "ద్రవ్యరహిత ద్రవ్యము".

నిర్దిష్ట సముదాయాలలోని వ్యక్తులు కూడా ఈ "జ్యోతి" పై ధ్యానం చేస్తారు. వారు అసలు విషయంగా తీసుకుంటారు దానిలో ఉత్సుకతతో తమ ఇష్టాన్ని స్వేచ్ఛగా అన్వయించుకుంటారు. ఫలితం ఏమిటంటే, కాంతి ఎక్కువ స్థాయిలో రావడానికి వారు పదార్థాన్ని విస్తరిస్తారు. కాంతిని కలిగి ఉండే సామర్థ్యం మెరుగుపడినప్పుడు దాని శక్తి పెరుగుతుంది. కానీ నిజంగా చెప్పాలంటే వారు ఘన రూపంలో మాయ అంచున ఉన్నారు. వాస్తవికత యొక్క నిజమైన అర్థంలో వెలుగు లేదా చీకటి లేని చోట వారు మొదటిదాని కంటే చాలా బరువుగా కనుగొంటారు. ఈ విషయం సాధారణంగా త్రికూటిలో మరియు అంతకు మించి జరుగుతుంది.

ప్రజలు తమ హృదయంలో కాంతిని చూసిన తర్వాత ఆత్రుతగా ఉన్నారని నేను కనుగొన్నాను, కానీ దాని వల్ల ప్రయోజనం లేదు, ఎందుకంటే ఆ కాంతి ఒక వ్యక్తి కోరుకునే ఆనందం కంటే చాలా బరువుగా ఉంటుంది.

అభ్యాసి కాంతిని చూడడానికి ప్రయత్నించకూడదు, కానీ అది ఉందని భావించాలి. ఇది చాలా తిప్పికొడుతుందని నేను చెప్పవచ్చు, నేను దాని నుండి దూరంగా ఉండటానికి ప్రయత్నిస్తాను. వాస్తవానికి కాంతి అనేది వాస్తవికత యొక్క నీడ మాత్రమే మరియు వాస్తవికత కాదు. మనం నిజమైన వాస్తవికతని పొందాలి, దానిలో కాంతి కేవలం భౌతిక ప్రదర్శన. ఇది అభ్యాస సమయంలో అనుభూతి చెందుతుంది, కానీ దానిని నిరుపయోగంగా విస్మరిస్తాము. నిజానికి వెలుతురుగానీ, చీకటిగానీ లేని చోటే మనం చివరకు చేరుకోవాలి.

MACHINE యంత్రం

నేను ఏదైనా ప్రాపంచిక లేదా ఆధ్యాత్మిక నియామకంలో మునిగిపోయినప్పుడల్లా, ఆ పని నాచేత జరుగుతోందా లేదా ఏదైనా రహస్య జీవిచేత జరుగుతోందా అనేది నాకు తెలియదు. ఒక యంత్రం మాత్రమే పనిలో ఉన్నట్లు కనిపిస్తోంది. పని చేస్తున్నది నేనే అని నాకు భరోసా ఇవ్వడానికి ప్రయత్నించినప్పటికీ, తలపు గుర్తించబడలేదు. వివిధ ప్రయోజనాల కోసం భగవంతుడు ప్రసాదించిన వివిధ అధ్యాపకులు వారి స్వంత ఇష్టానుసారం పనిచేస్తున్నట్లు అనిపిస్తుంది. ఉదాహరణకు, ఆలోచన ఆలోచనాత్మకమైన పనిని చేస్తుంది. చేయి వ్రాయడం మొదలైనవి చేస్తుంది. కానీ ఎవరు పని చేస్తున్నారో నేను తెలుసుకోలేకపోతున్నాను, ఎందుకంటే నేను పని చేస్తున్నట్లు అనిపించడం లేదు పని చేస్తున్నట్లు కనిపించడం లేదు. నన్ను నేను యంత్రంగా తీసుకుంటే, అది బహుశా నా పరిస్థితిని వివరిస్తుంది. నా పరిస్థితి త్రాసులోని పళ్ళెము లాంటిది. ఒక పళ్ళెము మీద కొంత బరువు ఉంచినప్పుడు అది బరువుగా మారుతుంది, మరియు బరువు తీసివేసినప్పుడు రెండు పళ్ళెములు సమతుల్యమవుతాయి. ఈ పోలిక నా మొత్తం పరిస్థితిని వివరిస్తుంది.

MACROCOSM బ్రహ్మాండం, విశ్వం

"సహస్ర దళ కమలము' ఇది "విరాట్ వేయి రేకుల పద్మముపైపు పయనిస్తాము. అది మండలము. ఈ బిందువు నుండే మహాభారత యుద్ధ సమయమున అర్జునుని దృష్టికి "విరాట్

రూపము" తీసికొని రాబడింది. అది బ్రహ్మాండము. సహస్రారం గుండా మన యాత్ర పూర్తయిన తరువాత మనం తల వెనుకన ఉన్న ఉబ్బెత్తు భాగాన్ని చేరుతాయి.

ఈ బిందువునకు పయనించే మార్గంలో మనము వివిధ కేంద్రాల గుండా పోతూ వాటిని దాటుతాము. వాటికి ఉండే ప్రత్యేక లక్షణములు వాటికి ఉన్నాయి.

MADNESS పిచ్చి

నామట్టుకు నేను నా పద్ధతిలోనే ఆ సమస్యను ఒక సహజీవిపై ప్రేమోన్మాదాన్ని అవలంబించడం ద్వారా పరిష్కరించాను. ఇంకొకరికి కూడ యిదే పరిష్కారం కావచ్చు. కాని అది గురువర్యుల వంటి అమోఘ, మానవాతీత, దివ్య గురువు నిజంగా లభించినప్పుడు మాత్రమే జరుగుతుంది.

నేనెటువంటి ఉన్మాదాగ్నిలో దహింపబడుతున్నానో అట్టి దానినే మీలో రగల్చాలనే ఉద్దేశంతోనే మీకు దీన్నంతా దాపరికంలేకుండ వెల్లడిస్తున్నాను. కాని దైవం తనకుతానుగా ఎవరిని పైకి లాగునో అతడే యీ అన్వేషణలో విజయం పొందుతాడు. ఈ విషయంలో నేను వెల్లడించిందంతా ప్రజలనుండి అధికమైన మెప్పుపొందుతోంది. కాని వారు తమకు తాము ఏంచెయ్యాలో అనే దాన్ని గురించి కనీసం ఆలోచించకపోవడం నాకు విచారాన్ని కలిగిస్తోంది. అయినప్పటికి, నా శక్తికొలది వారికి సేవచేయడానికి నేను ఎల్లప్పుడు సిద్ధంగానే వున్నాను.

"లైలాను మజ్ను కళ్ళతో చూడు" అనే పర్షియన్ సామెత ఒకటుంది. అంటే లైలా అనాకారి పిల్లకావున ఆమెను చూడ్డానికి మజ్ను కళ్ళు మాత్రమే కావాలి. అదేవిధంగా దైవాన్ని చూడాలంటే అట్టి ఉన్మాదపు చూపులే కావాలి.

MAHA-KAL-CHAKRA మహాకాలచక్రం

(అనంతుని చక్రం - Wheel of Supreme):- శ్రీకృష్ణుని సుదర్శన చక్రము అందరకు తెలిసినదే. అది ఒక ప్రకాశవంతమైన చక్రంగానూ చేతివ్రేలికి తగిలించుకొని త్రిప్పి, కావలసిన చోటికి పంపగల పళ్ళెము వంటి వస్తువని తెలుపబడినది. ఈ కారణము వలననే దీనిని భగవాన్

శ్రీకృష్ణుడు వ్రేలికి తగిలించుకొనే చక్రమని (finger wheel of Lord Krishna) అంటారు. విశ్వవ్యవస్థలో తదనుగుణమైన మార్పుతెచ్చుటకై భగవాన్ శ్రీకృష్ణుడు చాల శక్తివంతమైన ఈ చక్రమును ఉపయోగించుట జరిగింది. దీనియందు విరాట్ క్షేత్రపు పూర్తిశక్తి ఇమిడి వుంది. వాస్తవమునకు సుదర్శన చక్రం పళ్ళెము వంటి భౌతిక పదార్థము కాదు. కాని చక్రాకారములో పరిభ్రమించు సూక్ష్మతర శక్తి అది. దీనిపై శ్రీకృష్ణునకు పూర్తి అధికారము వున్నది. మహాకాలచక్రం ఇంతకంటేనూ మరింత శక్తివంతమైనది. కాలశక్తితో ఇది ప్రేరేపింపబడుతుంది. చాలా గొప్ప కార్యము నిర్వర్తించుటకు, అరుదైన పరిస్థితులలో, తప్పనిసరి అయినపుడు ఇది అవతరిస్తుంది. శ్రీకృష్ణుడు భూమిపై అవతరించిన నాటి పనికంటే నేడు విశ్వమును పూర్తిగా క్షాళన (Overhaul) చేసే కార్యము చాలా భారమైనది. అందువలన మరింత అధికమైన మార్పు తెచ్చుటకై మరింత శక్తివంతమైన ఈ చక్రమును ఉపయోగించుటకు ఇప్పుడు కాలం పూనుకొన్నది. ఈ కార్యమును సాధించుటకై ఈ శక్తిని తన అదుపాజ్ఞలలో వుంచుకున్న దివ్యపురుషుడు అప్పుడే భూమిపై అవతరించి తన కార్యాన్ని కొనసాగిస్తున్నాడు.

MAHA PARISHAD మహాపరిషద్

అధికారులు ఎవరై ఉండవచ్చు? వారు దేవుళ్ళు, దేవతలు అని అనుకోవచ్చు. కాని నిశ్చయంగా వారు కాదు. వాస్తవానికి యంత్రంలోని వివిధ భాగాల వలే దేవుళ్ళు, దేవతలు ప్రకృతి యొక్క వివిధ శక్తులు. దేని ప్రసక్తి లేకుండ, వారు తమకు నియమించబడిన కార్యాన్ని యధా విధిగా నిర్వహిస్తూ ఉంటారు. వారికి దానిని మించి ఒక్క అంగుళం కూడ పోవుటకు సామర్థ్యం చాలదు. మూలంలో ఉన్న అసలు అధికారి "మనిషి". ప్రకృతి యంత్రాంగాన్ని సరిగ క్రమబద్ధం కావించి, దాని భాగాలు సక్రమంగా పనిచేయునట్లు చేసే బాధ్యత అతడిదే. ఇది కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు, కాని అది నిస్సందేహంగ యదార్థం.

ఈ స్థానముపై సర్వాధికారము సంపాదించిన పిదప మానవుడు సహజముగానే తనలో పదార్థ విజ్ఞానమునకు సంబంధించిన జ్ఞానమును ఆంతరంగికముగా పొందును. దీనిని అతడు తగు మాత్రపు సాధన, అనుభవములను పొందిన మీదట తన యిచ్చ వచ్చిన రీతిని

ఉపయోగించుకొనవచ్చును. కాని, ఆధ్యాత్మికతకు చెందినంత వరకు ఈ సిద్ధులు అతనికి పనికిరావు. సమర్థవంతమైన శిక్షణా విధానమునందు అభ్యాసి బాహ్యమైన శక్తులగూర్చి ఎరుగనిస్థితిలో వుంచబడి, గురువునుండి ప్రసారితమైన శక్తి సహాయపడుచుండగా స్వచ్ఛమైన ఆధ్యాత్మికతత్వము తప్ప తదితరము అతనిని ఆకర్షించ కుండునట్లు చేయబడును. అప్పుడాతడు తనకప్పగించిన చిన్నచిన్న దైవకార్యము లొనరించుటకు తగియుండును. ఈ దశయందు ఆతని కార్యరంగము ఒక చిన్న ప్రదేశము. ఉదాహరణమునకు, ఒక పట్టణము గాని, ఒక జిల్లా గాని, అటుగాక కొంత పెద్ద విభాగముగాని కావచ్చును. అతని పని ఎట్టిదనిన అతని యాజమాన్యము క్రిందనున్న ప్రదేశమంతటనూ సంపూర్ణ ప్రకృతి ధర్మానుసారముగా ప్రతిదానిని చక్కదిద్దుటే. అతని పరిధిలో లోపములున్నచోట అతడు పూరించును. అవాంఛితములున్న వాటిని తొలగించును. అతడు ఋషియని పిలువబడును. అతని పదవి 'వసువు' అనబడును. ధ్రువుని స్థానము దీనికంటే ఉన్నతమైనది. అతడు బ్రహ్మాండ మండలముపై యాజమాన్యము వహించును. అతడు మునుల వర్గమునకు చెందును. అతని కార్యరంగము చాల విస్తృతమైనది.అతడు వసువులపైనెల్ల అధికారము వహించును. అతని కర్తవ్యమేమన అంతరంగమునన్నున్న వాతావరణమును అవాంఛనీయ భావముల నుండియు, ఆలోచనల నుండియు పరిశుద్ధము కావించుట. దైనందిన కార్యక్రమమునకు అతడు తాత్కాలికముగా తనకప్పగింపబడిన పెక్కితర కార్యములు కూడ నిర్వహింపవలసియుండును. శరీర నిర్మాణమునగల హృదయనికట స్థానము (Hylem shadow) లోనున్న ప్రదేశమును సంపూర్ణముగా ప్రకాశింపజేసి ఈ స్థితిని పొందనగును.

దీనికి పైన ధ్రువాధిపతి స్థానము కలదు. అతడు ధ్రువుల కార్యకలాపములను పర్యవేక్షించును. ఈ స్థితి నాభిస్థానముపై యాజమాన్యము గడించిన మీదట సాధింపనగును. ఇతని కార్యరంగము ప్రపంచమునకంతకు వ్యాపించును. కాని పనిమాత్రము ధ్రువుని పనిని పోలినది. వాతావరణమును పరిశుద్ధపరచుటకు సంబంధించిన దైనందిన కార్యక్రమమునకు తోడు ఇతడును అప్పుడప్పుడు సంభవించెడి హఠాత్సంఘటనలను, సంభవములను

గమనించవలెను. ఈ దైవీయ కార్యకర్తలు మహాశక్తి సంపన్నులై గొప్ప పరిణతి చెందిన ఆత్మలు, వారు తనను భావము అణుమాత్రమును లేకుండ ప్రకృతి యొక్క యిచ్ఛానుసారముగా పనిచేయుదురు. వారి పనులు యాంత్రికముగా జరిగిపోవును. ఏ విషయమునందును వారికి వ్యక్తిగత స్వేచ్ఛకాని, నిర్ణయాధికారము కాని లేదు. ప్రకృతికి అత్యంతావశ్యకమైనట్టి ప్రత్యేక పరిస్థితులందే ధ్రువాధిపతి కంటె ఉన్నతమైన పరిషద్ పదవి ఒసగబడును. ఇతడు పైన పేర్కొనిన వివిధ కార్యకర్తల కార్యకలాపములన్నియు క్రమబద్ధము చేయుచు, మార్గదర్శకత్వము నెరపి ముఖ్యమైన పనులను తాను నిర్వర్తించుచు, వివిధ కార్యములను వారికి నిర్దేశించుచుండును. గొప్ప సాహసకృత్యముతో కూడిన కార్యములు, యుద్ధముల వంటి అన్ని ముఖ్య విషయములందును విధివిధాయక సమ ఫలితముల సమకూర్చుటకై అతని యిచ్ఛా శక్తి పనిచేయును. నిర్మాణాత్మక, వినాశాత్మక ప్రకృతి ప్రణాళిక లన్నియు అతడే నిర్వహించును. అతని కార్యరంగ మీ ప్రపంచమునకు మాత్రమే పరిమితమైనది. మానవుడు సహస్ర దళ కమలము యొక్క కేంద్ర బిందువుపై యాజమాన్యము గడించిన మీదట ఈ స్థితి సంపాదించనగును.

మహాపరిషద్ పదవి పదవులలో కెల్ల ఉన్నతము. అది చిట్టచివరి దైవీయ పదవి. చాల అరుదుగా పొందదగినది. ప్రకృతి అత్యంతావశ్యకముగా పరిణామము చెందవలసి యున్నపుడుగాని, ప్రపంచమును పరిశుద్ధము కావింపవలసి వచ్చినపుడుగాని ఈ పదవి ఒసగబడును. ఈ పదవినందిన అతడు అత్యంతోన్నత శక్తి సంపన్నత అనుభవించును. ఇది తల వెనుక ప్రాంతమున కుడివైపు నుంచి నేను "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" లో తెలిపిన విధముగా ప్రారంభమగుచున్నది. రాజయోగమున పొందదగు అద్భుతమైన సిద్ధులు అట్టివి. శ్రద్ధగల ప్రతియొక్కడును సరియైన మార్గము ననుసరించి, సరియైన గురువు నాశ్రయించినచో వీటిని పొందనగును.

MAHAMAYA మహామాయా

దివ్యావతారములగు శ్రీ రామ, శ్రీకృష్ణుల దృష్టాంతములు మన ఎదుటనున్నవి. భక్తి విశ్వాసములతో వారిని ఆరాధించి మనము వారితో ఐక్యము పొందగోరుదుము. అనాలోచితముగా అదియే మన జీవితలక్ష్యమై పోవును. అప్పుడు వారి స్థితివరకు మాత్రమే పురోగతి సాధించగలము. అవతార పురుషులు శ్రీరామ, శ్రీకృష్ణులు ప్రకృతి కార్యములు నిర్వహించుటకై అతీతశక్తులను గలిగిన విశిష్ట మూర్తులై అవతరించినవారు. వివిధ ప్రకృతిశక్తులపై వారికి సంపూర్ణాధికార ముండినది. వారెప్పుడైనను వారికి ఉచితమని తోచినరీతిని వాటి నుపయోగించ గలిగియుండిరి. వారు నెరవేర్చవలసిన పనితీరున కనుగుణముగా వారి చేష్టలు పరిమితమై యుండెడివి. సూక్ష్మరూపములో వున్న దైవికశక్తి మయమగు మహామాయ యను స్థితినుండి వారవతరించిరి. అందుచే వారు అత్యంత శక్తివంతులు. అందుమూలముననే వారి జీవితకాలమున వారిద్వారా మహోత్కృష్ట ఫలితములు అనుభూతములయ్యెను. కాని మానవ సాధ్యమగు మహోన్నత స్థితి మహామాయ స్థితి కంటె మిక్కిలి అతీతమైనది. అది ఆ స్థితికంటే మహోన్నతమైనది. పెక్కుమంది పాఠకులకిది ఆశ్చర్యజనకము కావచ్చును కాని యిది సందేహాతీతమగు సత్యము.

ఒక పదానికి ముందు “మహా” అనే దానిని చేర్చడం వలన, అది ఆ పదంలో యిమిడి ఉన్న భావం కంటే ఉన్నతమైన స్థితిని సూచిస్తుంది. ఉదాహరణకు “మహా” అనే దానిని "మాయ" కు చేర్చినట్లయితే మాయ యొక్క సాధారణ స్థాయికి అతీతంగా ఉండే స్థితిని సూచిస్తుంది. “మాయ” అనే దానిని ఒకానొక మండలంలోని పరిమితులలో ఉన్నటువంటి విషయంగ తీసుకొనవచ్చు. కాని దానికంటే అతీతంగ వెళ్లినప్పుడు “మాయ” కరిగి పోతుంది. అప్పుడది “మహామాయ గ తెలియబడుతుంది. ఏమైనప్పటికి దానిని గురించిన సరైన అవగాహన అసాధ్యం. వాయు మండలపు చివరి హద్దుకు అతీతంగ వెళ్లినప్పుడు మాత్రమే వాయుమండలాన్ని గురించి నిజమైన అవగాహన సాధ్యమవుతుంది. కాని అప్పుడు కూడ

హద్దులను తెలిపే కచ్చితమైన రేఖను నిర్ణయించడం చాల కష్టమవుతుంది. ఎందువలనంటే ఆ స్థితి క్రమ క్రమంగా కరిగిపోతూ మార్పును పొందుతుంది. గాలిలో ఒక బంతిని ఎత్తుగా విసిరినావనుకో; అది నీకు బాగా కనబడుతున్నప్పటికి, అక్కడ అది కచ్చితంగా ఏ స్థానంలో వుందో నువ్వు నిర్ధారించలేవు. అనంతం నుండి వచ్చేది ఏదైనప్పటికి దానికి కనీసం ఏదో విషయంలో ఆ అనంతపు లక్షణం ఉండి తీరుతుంది. ఇప్పుడు దానిని గుర్తించేటట్లు చేసేది సాధారణంగా ఆలోచనే అని నిస్సందేహంగా చెబుతారు. కాని నిష్కర్షగా దాని భావాన్ని అర్థం చేసుకుంటే అది భావన కూడా కాదు; అది కచ్చితంగా దానికి వేరుగ ఉండేటటువంటిది. స్థూలంగ, అది చాలవరకు “అతీత భావన” (thought out) అనే దానికి సరిపోతుంది. వేరు మాటలలో చెప్పాలంటే యీ రెండూ అనగా “భావన”, “అతీత భావన" పరస్పరం కలిసి వెడుతూ ఉంటాయి. వ్యవహారానుకూలానికి భావనే దానిని గుర్తిస్తుందని చెబుతాము; కాని అప్పుడు దాని యదార్థస్థాయిని నిర్దేశించడం చాల కష్టం అవుతుంది. మనం ఆ విధంగా చేయడానికి ప్రయత్నిస్తే అనంతమైన దానిని పరిమితమైన దానిని మార్చడమే మన ఉద్దేశమని అనిపిస్తుంది. అటువంటప్పుడు “మహామాయ” మండలం యొక్క స్థానాన్ని కచ్చితంగా నిర్ణయించడం ఏ విధంగ సాధ్యమవుతుందని నీకు నువ్వే ఆలోచించుకోవాలి. అర్థం చేసుకోడానికి అది ఒక మండలం మాత్రమేనని చెబితే సరిపోతుంది.

MAHAPRALAYA మహా ప్రళయం

దానిని గూర్చి యిచట చర్చించను. పాఠకుల అభిరుచిని గుర్తించి ఈ సందర్భమున నొక విషయము మాత్రము ప్రకటింతును. మహా ప్రళయ కాలమున ధ్రువనక్షత్రము తన స్థానము నుండి కొన్ని డిగ్రీలు దూరమయి, కొంత వేడిగానగును. వాయురూపమున ఒక ప్రబలమైన శక్తి దాని నుండి పుట్టి తుదకు ప్రపంచమును, నాశనమొనర్చి వైచును. వినాశన కార్యము ఉత్తర ధ్రువమందు ఆరంభమగును.

MAHATMA మహాత్ముడు (సాధువు)

'మహాత్ముడు' అనే పదానికి బహుశా కొన్ని సహేతుకమైన ఆధారాలతోనే అనేక విధాలుగా నిర్వచనం ఇవ్వబడింది. నా నిర్వచనం ప్రకారం, అది ఒక "అస్తిత్వం లేని అస్తిత్వం", ఇది కొంత విచిత్రంగా ఉన్నప్పటికీ అర్థవంతమైనది. ఆధ్యాత్మికతకు దూరంగా ఉన్న వ్యక్తికి సంబంధించి కూడా దీనిని అర్థం చేసుకోవచ్చు. నిజమైన సాధువును లేదా యోగిని చేసేది వారి రూపం లేదా వేషధారణ కాదు. బాహ్య శారీరక లక్షణాలు అంతరంగంలోని హృదయానికి ఖచ్చితమైన సూచనలు కావు.

గురువుల కోవలో కొంచెం ఉన్నత స్థాయిలో ఉన్నవారుగా శాస్త్రాలు మరియు ఇతర పవిత్ర గ్రంథాల జ్ఞానం ఆధారంగా బోధించే మరియు ప్రచారం చేసే వారిని పరిగణిస్తారు. వారు సంస్థలను మరియు ఆశ్రమాలను స్థాపించి, అక్కడ తమ అనుచరుల మధ్య రాజులాంటి స్థానాన్ని అనుభవిస్తారు. వారు బయటకు వెళ్లి పెద్ద సభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఏమి చేయాలో మరియు ఏమి చేయకూడదో చెబుతూ, మాయ, జీవుడు మరియు బ్రహ్మం గురించిన సమస్యలను వారికి వివరిస్తారు. ప్రజలు వేల సంఖ్యలో వారి ప్రసంగాలను వినడానికి గుమిగూడి, వారి ఉన్నతమైన ఆలోచనలను మరియు విస్తారమైన జ్ఞానాన్ని ప్రశంసించి, వారిని గొప్ప మహాత్ములుగా లేదా సాధువులుగా భావిస్తారు. వారు వారిని అనేక క్లిష్టమైన ప్రశ్నలు అడుగుతారు, మరియు వారు తమ శాస్త్రజ్ఞానం నుండి వాటికి సమాధానం చెప్పగలిగితే, వారి మనస్సులలో వారి మహాత్ముని గొప్పదనం స్థిరపడుతుంది; మరియు వారు వారిని గురువులుగా అంగీకరించడానికి ప్రేరేపించబడతారు. కానీ నిజానికి వారు తమ పాండిత్యాన్ని పరీక్షించారు తప్ప, అసలైన యోగ్యతను కాదు. ఒక వ్యక్తిని పరిపూర్ణుడిని చేసేది పాండిత్యం లేదా జ్ఞానం కాదని, సరైన అర్థంలో ఆత్మసాక్షాత్కారం మాత్రమే నిజమైన యోగిని లేదా సాధువును చేస్తుందని బాగా గుర్తుంచుకోవాలి. బాహ్య రూపం, పాండిత్యం లేదా వాక్చాతుర్యంతో మిమ్మల్ని ఆకట్టుకున్న వ్యక్తి, ఆచరణాత్మక విజయాల విషయంలో అత్యంత నిమ్న స్థాయిలో

ఉండవచ్చు. కాబట్టి, జ్ఞానం నిజమైన మహాత్మునికి లేదా యోగికి కొలమానం కాదు. అదేవిధంగా, ఒక మహాత్మునికి లేదా గురువుకు నిజమైన పరీక్ష అతని అద్భుతాలు కాదు, ఆత్మసాక్షాత్కార మార్గంలోని అనుభవాలు. గొప్ప వ్యక్తిగా మహాత్మునికి ఉన్న సాధారణ అర్థం నాకు నచ్చదు. నేను మహాత్ముడిని అత్యంత అల్పమైన వ్యక్తిగా లేదా నిర్లక్ష్యం చేయబడిన వ్యక్తిగా, గొప్పతనం, అహంకారం లేదా అహంభావం వంటి అన్ని భావాలకు అతీతంగా, సంపూర్ణ ఆత్మత్యాగ స్థితిలో శాశ్వతంగా నివసించే వ్యక్తిగా నిర్వచిస్తాను. మహాత్ములు తమ మనస్సుపై నిర్మితమైన కట్టడిని తొలగించి, దానిని నియంత్రణలో ఉంచుకుంటారు. మనస్సు లేకుండా ఏ కార్యమూ సాధ్యం కాదు. ప్రకృతిలో ఏదీ తన ఉనికిని కోల్పోదు; కేవలం దాని రూపం మరియు కార్యం కాలానుగుణంగా మారుతుంటాయి. ప్రతి మనిషికి తెలివితేటలు ఉంటాయి, వాటిని సక్రమంగా లేదా దుర్మార్గంగా ఉపయోగించవచ్చు. ఉన్నత స్థాయి పురోగతిలో, ఇంద్రియాలు నియంత్రించబడి, సమతుల్యం చేయబడినప్పుడు అవి శుద్ధమైన స్థితిని పొంది, వాటి క్రియలు నిద్రాణమవుతాయి. అప్పుడు వ్యక్తి కర్మలను చేసేవాడిగా ఉండడు మరియు తత్ఫలితంగా సంస్కారాల నిర్మాణం ఆగిపోతుంది. సరైన మార్గదర్శకత్వంలో సరైన అభ్యాసాన్ని అనుసరిస్తే దీనిని సులభంగా సాధించవచ్చు.

ఒక సాధువు లేదా మహాత్ముడు సాధారణ లౌకిక మానవుడికి ఏ విధంగానూ భిన్నంగా ఉండడు, కేవలం అతని మనస్సు మరియు ఇంద్రియాలు చక్కటి క్రమశిక్షణలో ఉండి, పూర్తిగా అతని నియంత్రణలో ఉంటాయి. అతను ప్రపంచంలోని వివిధ రంగుల ప్రభావం నుండి విముక్తుడై, తన స్వంత, ఏకైక రంగులేని స్థితిలో ఎల్లప్పుడూ లీనమై ఉంటాడు. అతను శాంతి మరియు ప్రశాంతతతో కూడిన వాతావరణంలో నివసించే సంతృప్తి మరియు స్థిరత్వ స్థితిని పొందుతాడు.

భారతదేశ ఆధ్యాత్మిక చరిత్ర ప్రకారం, భారతదేశంలోని సాధువులు మానవాళి బాధల నుండి విముక్తి పొందాలని, ప్రపంచంలోని అన్ని కష్టాలను తమకు ఇవ్వమని దేవుడిని ప్రార్థించారు. ప్రజలు సాధారణంగా బాధల నుండి విముక్తి పొందడానికి ఆధ్యాత్మిక పద్ధతులను అనుసరిస్తారు.

సాధువులు ఆనందించడానికి కాదు, ఇతరులచే ఆనందించబడటానికి ఉంటారని నా అభిప్రాయం. బాధ మరియు శాంతి రెండూ వాటి మూలంలో ఒకటిగా మారతాయి.

నిజమైన వ్యక్తిత్వం సాధుత్వంలో ఏర్పడుతుంది, మరియు బాధ సగం తగ్గిపోతుంది. మనం దేనివల్ల బాధపడమో, అదే నిజమైన బాధ.

MAKING రూపొందించడం:

మనిషిని సరిగ్గా తీర్చిదిద్దడం అనేది సరైన శిక్షణ యొక్క సహజ ఫలితంగా ఉండాలి. సరైన తీర్చిదిద్దడంలో మన ఇంద్రియాలు మరియు సామర్థ్యాలన్నింటినీ ఉపయోగించడంలో సరైన నియంత్రణతో మనస్సును సరిగ్గా మలచడం ఇమిడి ఉంటుంది. అందువల్ల, ఒక సమర్థుడైన గురువు మార్గదర్శకత్వంలో లభించే సరైన శిక్షణే మనల్ని సరిగ్గా తీర్చిదిద్దడంలో అత్యంత ముఖ్యమైన అంశం, అది లేకుండా ఆధ్యాత్మికతలో ఉన్నత విజయాలు ఎప్పటికీ సాధ్యం కావు.

ఒక అభ్యాసి తనను తాను ఎలా భావించుకోవాలో అలా భావించుకుంటే, అతను తనంతట తానే దానిని నా నుండి గ్రహించడం ప్రారంభిస్తాడు.

ఒక అభ్యాసి ఎంత ఉన్నత స్థాయికి చేరుకుంటే, ముఖ్యంగా 'A' బిందువు తర్వాత, అతనికి శిక్షణ ఇవ్వడం అంత సులభం అవుతుంది. మరియు అంతర్గత సామర్థ్యాలు సరిదిద్దబడతాయి. అయినప్పటికీ, అంతర్గత సామర్థ్యాలను ప్రకృతికి అనుగుణంగా తీసుకురావడానికి శ్రమించవలసి ఉంటుంది, మరియు దీనినే నిజానికి 'రూపొందించడం' అని అంటారు మరియు ఇది చాలా శ్రమతో కూడిన పని. వ్యవస్థను శుద్ధి చేయడానికి నాకు చాలా నెలలు పడుతుంది. మనిషిని తీర్చిదిద్దడంలో ఈ శుద్ధీకరణ అత్యంత అవసరం మరియు నా దృష్టి ఎల్లప్పుడూ దీనిపైనే ఉంటుంది, మరియు ఇది పూజ్యులైన లాలాజీ గారి ఆజ్ఞ కూడా.

MAKING OF MAN మనిషిగా మార్చడం

మానవుని సక్రమ నిర్మాణము సరియైన శిక్షణా విధానపు సహజ ఫలితము. సర్వేంద్రియములను, సర్వమానసిక శక్తులను తగిన మితతత్వముతో ప్రయోగించుట ద్వారా చక్కని మానసిక రూపకల్పన మొనర్చుటలోనే సక్రమ నిర్మాణమనునది కలదు. ఈ విధముగా సమర్థవంతుడగు గురుని మార్గదర్శకత్వమున పొందెడి సరియైన శిక్షణయే మన సక్రమ నిర్మాణమందు అన్నిటికన్న ప్రధానాంశము. అదిలేక ఆధ్యాత్మికమున ఉన్నతోన్నత స్థితుల పొందుట అసాధ్యము.

అధ్యాత్మికతను ప్రసాదించడం నా గురువర్యుల వంటి ఉన్నత ప్రతిభాశీలి అయిన మార్గదర్శకునికి నిజానికి ఎంతో కాలం పట్టదు. అభ్యాసిగ రూపొందేటట్లు చేయడానికే అత్యధిక కాలం పడుతుంది భక్తి, విశ్వాసాలతో మన అభ్యాసాన్ని కొనసాగించాలి. అప్పుడు కోరిన వస్తువు దానంతట అదే మన దగ్గరకు వస్తుంది.

దేహ నిర్మాణాన్ని క్షాళనం చేయడానికి అనేక నెలలు తీసుకుంటుంది. శ్రీ " కు పెద్దగ అనుభవం కలుగకపోవడానికి కారణం యిదే. మనిషిని సరిదిద్దడానికి ఈ నిర్మలీకరణం తప్పని సరిగా అవసరం. నా దృష్టి ఎల్లప్పుడు దీనిపైనే ఉంటుంది. పూజ్య లాలాజీవారి ఆదేశం కూడ యిదే. సహజంగ ఎక్కువ పరిశుద్ధంగా ఉన్నాడు. అందుచేతనే అతడు అతి తొందరలో లాభాన్ని పొందాడు.

MALA చెడు

శుచిత్వమును గూర్చి హైందవుల ఆదర్శము నిజముగ అత్యున్నతమైనది. కాని ప్రస్తుతము ఆ ఆదర్శము మిగుల అధోగతిలోనికి వచ్చి ఊహా మాత్రముగనే నిలచినది. ఆ ఆదర్శ సిద్ధాంతములన్నియు విస్మరింపబడి వాని అవశేషములు మాత్రము స్నానము, పాదప్రక్షాళన రూపమున నేడు నిలచియున్నవి. మన గమ్యమగు శాశ్వత నిర్మల సత్త్వము పూర్తిగా

దోషరహితమై యున్నదను భావనపై మన శుచిత్వ సిద్ధాంతము ఆధారపడి యున్నది. పరమపావనమై, మల విక్షేప ఆవరణాది దోషరహితమై, అత్యున్నతమైన పరిపూర్ణ పవిత్రతయే మన ఆదర్శము. మనము ఈ త్రిదోషములచే కలుషితమైయున్నాము. కావున అట్టి ఆదర్శమునకు చాలా దిగువనున్నాము. అట్టి ఉన్నత స్థితియందుండు స్వచ్ఛతను పొందుట మన ధ్యేయముకనుక మొదట స్నానాదులవంటి బాహ్యశౌచ క్రియలచే దేహ శుభ్రతద్వారా ఆ ఆదర్శమును అనుకరించుటకు ప్రయత్నించెదము. ఈ బాహ్య ప్రయత్నముల ఫలితము మన మనస్సుపై ప్రసరించి తద్వారా మనలో ఆంతరంగిక పవిత్రత గూడ అభివృద్ధి చెందుట ప్రారంభించును.

ఈ నిరంతర కృషిని మన లక్ష్యముపై (దృఢమగునేకాగ్రతతో) జోడించుట అత్యున్నతమగు పవిత్రతాస్థితిని పొందుటకు ఉపకరించును. ఈ పద్ధతి ఇట్లు ప్రవృత్తమై నిజమగు పరిశుద్ధత మనయందు వ్యాపించి అంతఃశౌచముతోబాటు మనస్సు సహితము నిర్మలమై పవిత్రమగు భావనలను రేకెత్తించి మన పురోగమనమునకు దోహదము చేయును. ఇట్లు మనము రెండు విధములుగా లాభము పొందుచున్నాము. ఉపాసన సాధనలచే ఆంతరంగిక శుచిత్వమునకు మనము ప్రయత్నము చేయుటచే ఈ బాహ్యశౌచ ప్రక్రియలు దానికి సహాయపడి మన ఆదర్శమును సులభముగ పొందుటకు వీలగును. అంతఃశ్శౌచ బహిశ్శౌచములు రెండును అనురూపమగుచో అదియే ఒక శక్తిగా పరిణమించి మన మార్గమును సులభతరముచేసి మనము ఉన్నత స్థితికి పోవుటకు సహాయకారియగును. ఇట్లు పవిత్రతాభావన మన ఆదర్శమును పొందుటకు మిగుల ఉపయోగపడును.

మనము అతి పవిత్రమగు మూలమునుండి వచ్చితిమి. మన జననమునకు కారణమగు పవిత్రశక్తి ప్రవాహము ఆ పరమపవిత్ర స్థానమునుండియే ఉత్పన్నమైనది. అందుచే మనలో పవిత్రతా భావన సహజముగనే నెలకొనియున్నది. దానిలోనికి ఏ అపవిత్రతయు ప్రవేశింపజాలదు. సర్వసంహార సమర్థమగు కాలము సైతము దానిని ప్రభావితము చేయజాలదు. అత్యంత శక్తివంతమగు మూలమునుండి ఈ ప్రవాహము వచ్చినందున అది

సంపూర్ణ పరిశుద్ధతచే నిండియున్నది. నిజముగా ఈ ప్రవాహము జగత్సృష్టికి కారణమైన "భూమ' యొక్క ఝంకార పరిణామమే. ఇట్టి పరమ పవిత్రమైన దానివలన ప్రభవించిన ప్రతి వస్తువును మొదట పవిత్రముగనే యుండెను. కాని ప్రభావము వాని పవిత్రతను కళంకపరచెను. నాల్గవ ఆదేశములో తెలిపినట్లు ఇది మన చర్యల ఫలితమే.

MAN మనిషి

మానవుని మూలం విశ్వం యొక్క మూలం వంటిదే. అదే క్షోభ ప్రథమ చలనముగా (Primary Stir) తెలియబడుతోంది. అదే చలనాన్ని, చేతనను రేకెత్తించింది. క్షోభ యొక్క ప్రతిబింబమే మానవునిలోను, యితర ప్రాణులలోను కూడ వుంది. అది అక్కడ లేనట్లయితే ఎటువంటి చేతన సాధ్యమై వుండేది కాదు. మానవునిలో క్షోభయొక్క ప్రతిబింబం మనస్సుగా తెలియబడుతోంది. ఉనికికి అది అత్యంత ముఖ్యమైన అంశం. క్రింది ప్రదేశమైన పిండదేశంలో అది పిండ మనస్సుగాను, బ్రహ్మాండమండలంలో బ్రహ్మాండ మనస్సుగాను తెలియబడుతోంది. యింకా ఉన్నతస్థాయిలలో అది మరింత సూక్ష్మం (Refined) అవుతుంది. ఒక్కొక్క స్థాయిలో వుండే స్థితి యితర స్థాయిల్లో వుండే స్థితికి భిన్నంగా వుంటుంది

భగవంతుడు మానవుని తన ఆకారములోనే సృష్టించె నని ఈ విషయములో సామాన్యముగా విశ్వసించబడుచున్నది. ప్రపంచములో అన్ని మతములు, తత్వములు, శాస్త్రములు ఏకాభిప్రాయమునే కల్గియున్నవి. అనగా చేతులు, కాళ్ళు మొదలగు అవయవములతోను, చర్మ మాంసాదులతోను కల్గిన మానవశరీరము వంటి భౌతిక శరీరమే దైవమునకు వున్నదనికాదు. దాని సరైన అర్థము, మనుష్యునిలోగల వివిధములైన శక్తులు ప్రకృతిలో కన్పించు క్రమములో నున్నవనియే.

ఒక కవి యిట్లు చెప్పినాడు:

"యహ్ జో సూరత్ హై తేరీ

సూరత్-ఇ-జనాన్ హై యహీ!

యహీ నక్షా హై యహీ రంగ్ హై

సమాన్ హై యహీ!"

"ఆ ప్రేమమూర్తి ఆకారము వంటిదే నీ ఆకారము. దాని ఆకృతి, రంగు, సర్వము నీవంటిదే!"

మనిషి మొదట భౌతిక రూపాన్ని ధరించినప్పుడు తన అస్తిత్వము యొక్క నిజ స్వభావానికి వ్యతిరేకమైన వస్తువును తనతోకూడ తెచ్చుకున్నాడు. అనగా వ్యతిరేకాలైన యీ రెండు ఒకదానితో మరొకటి పెనవేసుకుని ఒక సరైన రూపాన్ని యిచ్చాయి. అది అగ్ని, జలము కలియడం వలన ఏర్పడిన భగ్గుమనే శబ్ద రూపంవలె కనపడింది. దానికి వాయు ప్రసరణ తోడైనప్పుడు అది లోపల రగులుకుంటూ ఆ భగ్గుమనే శబ్దానికి వున్న శక్తిని అధికం చేసింది. ఆ భగ్గుమనే శబ్దం, శక్తి ఆత్మతో అనుసంధానం కావడం వలన ఏర్పడిన చర్య మాత్రమే కాని వేరొకటి కాదు. ఆవిధంగా అది పంచ భూతాల ప్రదర్శనను చూపుతుంది. సత్త్వం కంటికి కనపడకుండ పోయింది. వస్తువులను సక్రమంగ వినియోగించక పోవడం ఏ విధంగా పరిణమించిందో ఊహించండి. ఈ అధఃపతనానికి మూలాన్ని తెలిసికోడానికి మనం కారణాన్ని, దాని ఫలితాన్ని కాని లెక్కలోకి తీసికోలేదు.

అనేక మంది ప్రజలు చీకటిలోనే తడవులాడుకుంటున్నారు. వారు రాళ్లు దైవానికి ప్రతినిధులుగ నిలుస్తాయని భావిస్తారు. వారు విచక్షణా జ్ఞానాన్ని పోగొట్టుకొని ఉన్నారు. మనిషికి, మనిషికి మధ్యన, మనిషికి, యితర జీవులకు మధ్యన ఉన్న తారతమ్యాన్ని వారు గుర్తించలేకపోతున్నారు. మనిషి అనగా ఎవరు? మానవత్వంతో నిండిన వాడే మనిషి. సరైన అర్థంలో ఒక మనిషిని అతడు ఏవిధంగా ఉండాలో అటువంటి మనిషిగా చేయగలవాడే అసలైన మనిషి. అతడే యదార్థమునకు సంపూర్ణ మానవుడు. అతడు అటువంటి వాడని ఏవిధంగా నిర్ణయించగలము? అతడు అసమాన అసాధారణ విషయాలను ప్రదర్శించే మాంత్రికుడు గాని, ఇంద్రజాలకుడు గాని కాజాలడు. కాని భక్తులలో అటువంటి ఇంద్రజాలకులు అనేక మంది ఉండవచ్చు. వారు కనిష్ట ప్రమాణంలో కూడ నిజానికి భక్తులు కారు. అయినప్పటికి వారావిధంగా

నటించే కపటులు. వారి జపమాలలోని ప్రతి పూసను పట్టుకుని "రామ్, రామ్" అని అంటూనే ఉంటారు, కాని వారి హృదయం మాత్రం భావంనుండి ఎక్కడో తిరుగులాడుతూనే ఉంటుంది.

గురువు నెన్నుకునే విషయంలో చివరి నిర్ణయానికి వచ్చేముందు, ఆధ్యాత్మిక మార్గంలో అనుభవ సిద్ధులకు సంబంధించి, ఆయన శక్తి సామర్థ్యములందు సంపూర్ణ విశ్వాసముండాలి. అందుకు ప్రత్యక్ష మార్గంలో పరిశీలన, అనుభవముల ద్వారా విషయాలను నిర్ణయించడానికి ఆయనతో సతత సాంగత్యము కలిగి ఉండాలి. ఆ విధంగా నమ్మకము కలిగినప్పుడు ఆయనను విశ్వాసపూర్వకంగా నమ్మి, ఆయనపై దృఢంగా ఆధారపడాలి. సాధన విజయవంతమగుటకు యిది అత్యావశ్యకము. క్రమ క్రమంగా ఆధ్యాత్మిక జీవితంలో అతిముఖ్యాంశమైన విశ్వాసం వృద్ధి చెందనారంభిస్తుంది. సాధకుడి దృష్టిలో గురువు రూపం ప్రధానంగ ఉండడంతో పాటు, దాని వెనుక ఆయన స్మరణ ఉంటుంది.

వస్తువులు ఆవిర్భవిస్తూ, నశిస్తూ ఉంటాయి. వాటి రెండింటికీ మధ్యనున్నదే వాస్తవమైన స్థితి. మన ఈ మార్పులేని స్థితి ఆధ్యాత్మికతకు అంతిమస్థితి. ఈ స్థితిని తెలుపడానికి ఏమీలేని స్థితి (శూన్యస్థితి) అనవచ్చు. తుదకు వ్యక్తిస్థితి అంతటినీ శూన్యపరచడం జరుగుతుంది. అప్పుడు వ్యక్తి నిజమైన మానవుడు అవుతాడు. "మానవు" ని నిర్వచించడం కష్టము. కాని మనము "నిజమైన" అనే పదాన్ని చేర్చినప్పుడు అది మానవుడు చేరవలసిన స్థాయిని సూచిస్తుంది.

MANAS మనస్సు

మనస్సునందే చెడు పుట్టుచున్నదనియు, ఆ మనస్సే చెడునకు కారణమనియు చెప్పువారితో నేను ఏకీభవింతును. కానీ, ఆ మనస్సే సద్గుణములను కలిగించి మహోన్నతమగు ఆత్మ ప్రాప్తిని సాధించుటకు సహాయపడునని జ్ఞాపకము చేయుదును. ఇట్లు దుర్గుణము లేకాక సద్గుణములును మనస్సునందే ఉద్భవించుచున్నవి. అందువలన మనస్సును కఠిన వాక్కులతో తూలనాడు వారియందు న్యాయము లేదు. మనస్సును సరిగా

రూపొందించుకొనక పోవుటే దీనికి కారణము. కావలసినది మనస్సును చిదుకగొట్టుట కాదు; చంపుటయు కాదు. సరియగు అభ్యాసముచే దానిని చక్కబరచుకొనుటే. మనస్సు గడియారములోని లోలకము వంటిది. లోలకము సక్రమముగా ఆడుచున్నంతవరకు గడియారము సరిగా పనిచేయును. అది క్రమము తప్పినచో గడియారము సరిగా పనిచేయదు. అట్లే గడియారమును పోలిన మానవునికి వాని మనోగతి కూడ క్రమబద్ధమొనర్పబడవలెను. మనస్సును తీర్చిదిద్ది, దాని కార్యకలాపములను క్రమబద్ధము చేయు పద్ధతులు కూడ మిక్కిలి సులువైనవే. తీరిక సమయములలో విచ్చలవిడిగా తిరగనిచ్చి మనస్సును మనమే పాడుచేసితిమి. ఈ అలవాటు యేండ్ల తరబడి సాగివచ్చినది. ఇప్పుడిది దాని రెండవ ప్రకృతి యైనది. దానిని మనమిప్పుడదుపాజ్ఞలలో నుంచుకొనచినచో ఫలితముండదు. దానిని బలముతో మనమెంత అణచజూతుమో అది అంత ఎక్కువగా ఎదురుతిరిగి మరింత అలజడి కలిగించును. మన ధ్యానమునందు వలెనే మనస్సును ఒక పవిత్రోద్దేశము పై నిలిపి, అవాంఛనీయమగు దానిని, నిరుపయోగమగు దానిని అందుండి తొలగించివేయుటయే మానసిక కార్యకలాపములను అదుపులో నుంచుకొనుటకు అనువగు పద్ధతి. నిరంతర సాధనతో కొలదికాలము గడచిన పిమ్మట మనస్సు సుశిక్షితమును, క్రమబద్ధమును అగును. లోని కలత తొలగిపోవును.

అంతరిక శాంతిని పొందడానికి మనస్సును సరిగా క్రమపరచడం అవసరం. కావున మానవుడి యింద్రియ వాంఛల ఫలితంగ అలజడి గురైన మనఃప్రవృత్తులను సక్రమంగా రూపొందించడాన్ని మొదటి మెట్టునుండి గమనించాలి. ఆ ప్రయోజనం కొరకు చేసే ప్రతి సాధన యొక్క మూలో దేశం నిజానికి యిదే అయి ఉండాలి. సాధకుడి మనఃప్రవృత్తులలో మితత్వాన్ని నిశ్చయంగ కలుగచేయకపోయి నట్లయితే ఏ సాధన అయినా ప్రయోజనకరం కాదు. తన మూలస్థితి యందు పరిశుద్ధంగాను, క్రమబద్ధంగాను ఉన్న మనస్సు యిప్పుడు యింద్రియాల సంపూర్ణ ప్రభావం వలన చెడిపోయి కలుషితమయింది. ఇప్పుడు దానిని సరిచేసి సక్రమం కావించాలి. దీనికి బాధ్యత పూర్తిగా సాధకునిపైనే ఉంటుంది. దాదాపు సాధనలన్నింటికి గల

మూలోద్దేశం ఒక్కటే అయినప్పటికి అది నిర్లక్ష్యం చేయబడుతోంది. మనస్సును అదుపులో పెట్టడానికి సాధారణంగా అనుసరించే కఠిన తపశ్చర్యలు, శరీర శోషణ మొదలైన పద్ధతులు మనస్సును దాని తప్పుడు పోకడలనుండి తప్పించలేవు. అవి చెడుని లోపల అణచి ఉంచడానికి మాత్రమే ఉపయోగిస్తాయి. ఎప్పుడైన విధివశాన్న ఆ అదుపు ఏదోవిధంగా సడలించబడినప్పుడు, ఆ చెడు లక్షణం ఛేదించుకుని బయటకు వస్తుంది.

అందువలన మనస్సును అధీనంలోకి తెచ్చుకోడానికి దానిని అణచడం, నిరోధించడం,శోషించడం కాక, దాన్ని క్రమేపీ రూపొందించాలి. ఈ సమస్యకు నిజమైన పరిష్కారం అందులో మాత్రమే వుంది. అదే దాన్ని తప్పుడు పోకడల నుండి తప్పించగలదు.

మనిషిలో ప్రాణధార శక్తి అయిన మనస్సు అనేక విధాల అస్పష్టమైన రీతిలో వర్ణించబడింది. కాని అది సకల ఆలోచనల్ని, భావోద్వేగాల్ని, ప్రేరణల్ని తన ఆధీనంలో ఉంచుకుంటుందన్న విషయం సర్వసామాన్యంగా ఆమోదించబడింది. అది ఎక్కువగా అందుచేతనే అది చెడువైపే విశృంఖలంగా మళ్ళుతుంది. సామాన్యంగా జీవియొక్క నిజ స్వరూపానికి విరుద్ధమై ప్రతికూలంగా ఉంటుందని భావిస్తారు. కాని అది దాని నిజస్వభావం వలన గాక తప్పుడు శిక్షణా ఫలితంగా వచ్చినట్టిది. వాస్తవానికి సుశిక్షతం కాబడి, సమత్వస్థితిలో ఉన్న మనస్సే జీవిత సమస్యను పరిష్కరించే ఏకైక పరికరం.

మనస్సు తన ఆహ్లాద ప్రభావానికే అంటిపెట్టుకుని ఉంటే, అది తన సహజ పద్ధతిలోనే ఆడుకుంటోందని అర్థం. మనస్సు అనే యీ పరికరం ద్వారానే సకల సిద్ధులు, మహిమలు నిర్వహించబడుతాయి. మనిషి దాని పరికరంగా ఉన్నంత వరకు, అది అతడిని ఎల్లప్పుడూ తనలోనే కప్పివేసి ఉంచినట్లు తెలుసుకుంటాడు. దైవాదేశాలు, ఆజ్ఞలు మనస్సు యొక్క ప్రభావానికి లోను కాని వారికే వస్తాయి.

మార్గములో మనల్ని స్థిరంగా ఉంచేది ఏది? మనల్ని ముందుకు నెట్టుతూ, సహాయాన్ని అందిస్తూ చివరి వరకూ నడిపించే ఆ శక్తి ఏది? అది మన మనస్సు మాత్రమే. దానినే మనం దుష్టమైనదని, నీచమైనదని తరచు భావిస్తాము. వాస్తవానికి మనమే దానిని అతిగ

కార్యకలాపాలలో పాల్గొనేటట్టు చేసి, అస్థిరమైన దానినిగాను, చంచలమైనదిగాను తయారు చేసి దాని అలవాట్లను పాడుచేసినాము. లేనట్లయితే అది దైవాదేశాలను, మహోన్నతస్థాయి సూక్ష్మానుభవాలన్నింటిని మనకు అందజేసే అత్యుత్తమమైన, అత్యంత ప్రయోజనకరమైన ఏకైక సాధనం. దాని పతన స్థితిలో అది మనల్ని నిస్సందేహంగా చిత్తభ్రమలకు దారితీస్తుంది. వాటిని మనం తరచుగా పురోగమన దశలని అపార్థం చేసికొంటాము. అటువంటి దుస్థితికి గురైన వ్యక్తులను నేనెరుగుదును. అది కూడ ఆధ్యాత్మికతలో ఎంతోకొంత అభిరుచికల వ్యక్తి అయితే దాని విషప్రభావ పరిమితిని లెక్క కట్టలేము. అతడు వాటిని మహాత్ములతోను, దేవుళ్లతోను గల సంసర్గముగ వివరిస్తూ దివ్యాదేశాలను పొందుతున్నట్లు చెప్పుకుంటాడు. కాని మనస్సును పరిశుద్ధమైన స్థితికి తెచ్చినట్లయితే, అది ఎన్నడూ యీ విధంగా తప్పుదారి పట్టించదు.

కొందరు వ్యక్తులు మనస్సాక్షి తమ గురువు అని చెబుతారు మరియు వారు దానిని అనుసరిస్తారు. మనస్సాక్షి అనేది మనస్ లేదా మనస్సు, బుద్ధి, లేదా బుద్ధి, చిత్త లేదా స్పృహ మరియు అహంకార్ లేదా అహంకారంతో రూపొందించబడింది. ఇవన్నీ శుద్ధి చేయబడి, సమతుల్యతలోకి వస్తే తప్ప, మనస్సాక్షి నిజమైన స్వరం ఇవ్వదు. కాబట్టి మనస్సు యొక్క అన్ని విభాగాలలో స్వచ్ఛత అవసరం.

పరమాత్మలో లేనిది, తనలో మాత్రమే ఉన్న దానితో వాదనకుదిగే వారిని ఎందరినో నేను కలవడం తటస్థించింది. కొందరు తాము తమ అంతరాత్మనే గురువుగా చేసుకున్నామని అంటారు. అయితే వారు తమ అంతరాత్మను గాక, కచ్చితంగా తమ అహంకారాన్నే గురువుగా చేసుకున్నారని నా నమ్మకము. శాస్త్రరీత్యా అంతరాత్మ అనబడేది మనస్సు, చిత్తము, బుద్ధి, అహంకారాలనే నాల్గింటి సమ్మేళనము. ఈ నాలుగు పరిపూర్ణంగా శుద్ధమైనప్పుడే అంతరాత్మ సరియైన సూచనలనిస్తుంది. ఇవి పరిశుద్ధమైనపుడే ఉన్నత శక్తులు లభిస్తాయి. అదే సమయంలో పరిశుద్ధత అంతటా వ్యాపించడం మొదలవుతుంది. సరియైన మార్గాన్ని అనుసరించకపోతే, సరియైన ఫలితాలనివ్వదని ఇక్కడ స్పష్టం చేస్తున్నాను. మనమందరము సాక్షాత్కారాన్ని కోరుతాము కాని మనలో కావలసిన తపనలేదు. మనమందరము మన

మొదటి స్థాయికి చేరాలనీ, ఈ భూలోకపు, ఆ దివ్యలోకపు జీవితాల అంతరాన్ని పరిశీలించగలగాలని ప్రార్థిస్తున్నాను.

అస్థిత్వము, స్వాభావిక స్వరూపముతోడి ఆత్మయొక్క ఉనికిని సృష్ట్యాదివరకు గుర్తించ వీలగును. సూక్ష్మాతి సూక్ష్మమగు అంతటి ప్రాథమిక స్థితి యందలి ఉనికినుండి ఆత్మ స్థూలాతిస్థూల స్వరూపములవరకు వచ్చినది. వీటిని ఆత్మను చుట్టుకొనియున్న పొరలని అనవచ్చును. తొలి పొరలు బహు సూక్ష్మమైనవి. వీటితో మనము మన మాతృభూమియగు భగవత్ సామ్రాజ్యమున వుంటిమి. అహంకారమనెడి పొరలు చేరుచు వచ్చెను. అనంతరము అపరిష్కృత రూపమున ఉన్న మనస్సు, చిత్తము, బుద్ధి, అహంకారములనునవి మన స్థాల్యమును వృద్ధిపొందించ నారంభించెను. క్రమేణ సంస్కారములేర్పడుచు వచ్చెను. అవి వాటి ఫలితములు చూపసాగెను. సద్గుణ దుర్గుణములు పొడసూపెను. మెల్లగా మన ఉనికి సాంద్రస్వరూపము దాల్చెను. సంస్కారముల ప్రభావమున సుఖ, దుఃఖ, కష్ట సుఖానుభూతులేర్పడెను. మన సుఖసౌఖ్య ప్రీతులు కష్ట దుఃఖ నిరసనలు మరికొన్ని చిక్కులను సృష్టించినవి. మనము తరచు బాధాకష్టములచే పరివేష్టితులమై యుందుము. వీటినుండి వెలికివచ్చుటే మన ప్రధాన లక్ష్యమని తలచెదము. ఇది ఈ సమస్యను కడు సంకుచిత దృష్టితో చూచుట.

మనిషి ఆత్మ చైతన్యాన్ని కలిగి వుంది. ఈ చైతన్యము స్పష్టంగా దివ్య సంకల్ప ఫలితం. ఆ దివ్య సంకల్పమే వస్తువుల రూపకల్పనకు కారణం అయింది. మన సంకల్ప ఫలితంగా మన భావనా శక్తిని ప్రయోగించి మనతో తీసుకు వచ్చిన వస్తువులను మనం తయారు చేసుకోడం జరిగింది. ఆ విధంగా మన చుట్టూ వున్నదంతా ఆత్మయొక్క నిజస్వభావానికి వ్యతిరేకంగా వుంది. శాంతి ఆత్మయొక్క లక్షణం; దానికి వ్యతిరేకమైన అశాంతి శరీర లక్షణం. కాని దీన్నంతటిని మనకు మనమే చేసుకున్నాము. ఇది మన పనే. ఇప్పుడు ఈ చర్యలు ప్రతి చర్యల ఫలితంగా ఏర్పడిన భగ్నుమనే శబ్దం మనకు బాధలు దుఃఖాల రూపంలో కనపడింది. మనం వాటికి ఏదో విధంగా శక్తిని యివ్వకుండ ఆపివేస్తే అవి నీరుపోయని మొక్కల వలె వాడిపోతాయి.

శారీరక ప్రజ్ఞతో కూడిన మన భావనను ఆత్మవైపుకు మరల్చినప్పుడు మాత్రమే ఇది సాధ్యం కాగలదు. మన తప్పుడు పనులు వలన దుఃఖాలు, క్లేశాల రూపాన్ని దాల్చిన విషయాలు వాడిపోవడం ప్రారంభిస్తాయి, లేదా అధిచేతన ఫలితంగా ఎక్కువగ ప్రభావితం అవుతాయి. కాల క్రమేణ అవి పూర్తిగా తొలగిపోతాయి. వాటి భగ్గుమనే శబ్దాలు కూడ ఆగిపోతాయి. మనిషి అప్పుడు ఆదిలో దివ్యసంకల్ప ఫలితంగా చైతన్యవంతమైన ఆత్మ ప్రజ్ఞా స్థితిలో వుంటాడు.

MANASIC PUJA మానసిక పూజ

అభ్యాసంలో విశ్వాసం అభివృద్ధి చెందే ఒక నిర్దిష్ట దశలో, మనం సాధారణంగా ధ్యానంపై ఒత్తిడిని కలిగి ఉంటాము, స్పష్టంగా మానవ రూపంపై. విమర్శకులు దీనిని ఆత్మీయ భావాలకు ఆత్మహత్యగా భావించవచ్చు. ధ్యానం చేయబడిన వ్యక్తి ప్రత్యేక నైపుణ్యం కలిగిన వ్యక్తి అయితే, ఆధ్యాత్మిక శిక్షణ కోసం అభౌతిక సంపూర్ణత్వం నుండి దిగివచ్చి లేదా అత్యున్నత స్వీయ-ప్రయత్నం ద్వారా ప్రయోజనం కోసం అవసరమైన ఆధ్యాత్మిక పరిణామం యొక్క ఆధ్యాత్మిక ప్రమాణాన్ని సాధించినట్లయితే, పరిస్థితి అలా కాదు. మన ఏకాగ్రత యొక్క వస్తువుగా మారే అటువంటి ఆత్మను మనం ప్రేమించడం ప్రారంభించినప్పుడు, ప్రకృతి శక్తి మనలో ప్రవహించడం ప్రారంభిస్తుంది, ఎందుకంటే గొప్ప ఆత్మ అటువంటి శక్తులను కలిగి ఉంటుంది.

గురువు సంపూర్ణ వాస్తవికతలో తన విలీనాన్ని పొందిన గొప్ప దివ్య ఆత్మ అయితే, అతని రూపాన్ని ధ్యానించడం శిష్యులకు చాలా ప్రయోజనం. అతని శరీరం, బాహ్యరూపంలో స్థూలంగా ఉన్నప్పటికీ, నిజంగా అతని అంతరంగం వలె చక్కగా మరియు సూక్ష్మంగా ఉంటుంది. అటువంటి గురువు యొక్క రూపాన్ని మీరు ధ్యానిస్తే, మీరు మీ స్వంత స్థూలత్వాన్ని కోల్పోవడమే కాకుండా, అతని అంతరంగం యొక్క అత్యుత్తమ స్థితిని మీలో ఇముడ్చుకోవడం ప్రారంభిస్తారు. దృష్టిలో తీసుకున్న రూపం కొంతకాలం తర్వాత దృష్టి నుండి అదృశ్యమవుతుంది మరియు మీరు స్వచ్ఛమైన వాస్తవికత యొక్క విమానంలో క్రమంగా బయలుదేరుతారు. ఈ విధంగా స్వయంచాలకంగా బాహ్య రూపం నుండి, మనం లోపలికి మరియు తరువాత ప్రతిదీ అదృశ్యమయ్యే నిజమైన బిందువుకు ప్రయాణిస్తాము.

నా గురువర్యులు చెప్పిన యింకొక రకమైన విగ్రహారాధనను నీకు తెలుపుతాను. ఒక మనిషి కనుక తన అలవాట్లకు బానిస అయినట్లయితే అతడు కూడ విగ్రహారాధకుడేనని ఆయన చెప్పారు. వాస్తవం కాని ఒక విషయాన్ని ఉందని మనం భావిస్తే అది కూడా విగ్రహారాధనే అని నేనింకా ముందుకు పోయి చెబుతాను. ఒక వ్యక్తి తన కుటుంబాన్ని, బిడ్డలను మొదలగు వారిని ప్రేమించినట్లయితే అతడు కూడ విగ్రహారాధకుడే. భౌతిక వస్తువులపై ఆసక్తి కూడ విగ్రహారాధనే. దానిని సంపూర్ణంగా తొలగించడం ఏవిధంగా సాధ్యమవుతుంది? అటువంటి సంస్కారాలను వేటినీ ఆలోచన స్వీకరించకుండ ఉన్నప్పుడుమాత్రమే యిది సాధ్యం అవుతుంది. ఆ సంస్కారం ఒకవేళ వచ్చినప్పటికి, అసంకల్పితంగానే వెనక్కు నెట్టివేయబడుతుంది. కాని చాలవరకు పురోగమించిన తరువాతే అటువంటిది జరుగుతుంది. మనము ఉన్నతంగా పైకివెళ్ళి దానిని అందుకోవాలంటే స్థూల వస్తువులను ఆరాధించడం మానేయాలి. కొందరికి శాశ్వత సత్ప్రాప్తి యొక్క అనుభవం ప్రయోగాత్మకంగా యివ్వడం జరిగింది. అయినప్పటికి వారు శిలా విగ్రహారాధన వదలరు. కొందరి అభ్యాసీల ఉదాహరణలు నావద్ద ఉన్నాయి. వారికి నేను శాశ్వత సత్ప్రాప్తిస్థితిని అనుభవాత్మకంగా చూపించాను. అది క్షణం మాత్రమే అయినప్పటికీ వారు అనుభూతి చెంది, అదెంతో విలువైనదిగా ప్రశంసించారు. కాని వారి విగ్రహాలను వదలుకోవడానికి వారు సిద్ధపడలేదు. దానికి కారణం వారు దానికి అలవాటు పడ్డారు. వారి వివేచన జ్ఞానం కూడ పూర్తిగ మొద్దుబారిపోయింది. వారు విచక్షణా జ్ఞానాన్ని యిదివరకే కోల్పోయారు. అదే వారి పతనానికి కారణం. విచక్షణా శక్తి పోయినప్పుడు భయం ప్రవేశిస్తుంది. వారు విగ్రహారాధనను వదలిపెట్టరు. ఎందుచేతనంటే వారి పూర్వీకులు ఎంతో కాలంగా దానిని చేస్తున్నారు కావున. ఇది ఒక విషయం. మరొక విషయం ఏమిటంటే దానిని వదిలేస్తే, ఏదో విపత్తు తమ మీద వచ్చిపడుతుందని భయపడుతారు. ఇదే మన విషాద గాధ.

MANIA ఉన్మాదం

ప్రకృతిలోని ప్రతిదీ మనిషికి ఉంది కానీ అతను దానిని పరిగణనలోకి తీసుకోడు. మనిషి తన దృష్టిని వస్తువుపైనే కేంద్రీకరించాలి, కాబట్టి అది ఆరోగ్యం విషయంలో ఉండాలి, ఇది ఆ

అన్వేషణ విజయవంతానికి చాలా అవసరం. ఒకే ఆలోచన, ఒకే వస్తువు మరియు ఒకే అన్వేషణ దృష్టిలో ఉండాలి మరియు అది దైవంతో ముడిపడి ఉండాలి. ప్రతి ఒక్కరూ తనలో తాను అభివృద్ధి చేసుకోవాలని నేను కోరుకునే ఉన్మాదం ఇది. అప్పుడే ఒకరు తాను కోరుకునే దాని గురించి ఒక అభిప్రాయాన్ని పొందగలుగుతారు.

ఒకే సంకల్పం, ఒకే ధ్యేయం, ఒకే మార్గం దృష్టిలో ఉండి తీరాలి. అది దైవం (Divine) తో సంబంధాన్ని కలిగి ఉండాలి. ప్రతిఒక్కరు అటువంటి ఉన్మాదస్థితిని తనలో పెంపొందించుకోవాలని నా కోరిక. అప్పుడు మాత్రమే తను ఆకాంక్షించే ""దాని" (That) యొక్క దర్శనాన్ని అతడు బహుశః పొందగలడు.

MANIFESTATION వ్యక్తీకరణలు

ప్రియసోదరులారా, ఇంతవరకు మనం చర్చించిన దానితో అంతా పరిసమాప్తం కాదు. మనమింకా ముందుకు పోవలసివుంది. కాని మనకిప్పుడు జ్ఞానము సహాయపడదు. నేను 'అజ్ఞానము అని పేర్కొనిన జ్ఞానరహితస్థితి ఇప్పుడు మనదైనది. ఈ స్థితి శుద్ధమయినపుడు మనలను అది అంతిమ గమ్యమును చేరుస్తుంది. ఈ యాత్రలో మరేదీ సహాయపడ సమర్థవంతం కాదు. సారూప్య, సాయుజ్య, లయలతోకూడిన దశలన్నియు ఇప్పుడు సమసి పోయినవి. ఇప్పుడు మనలో జ్ఞానరహిత స్థితి నెలకొనివున్నది. జ్ఞానియైన వ్యక్తికి, తానీ సాగరంలో మునకవేయగనే తన జీవితము వుండదనే విషయము తెలుసు కాబట్టి, అతడు ఇందులో మునక వేయకపోవడం స్వాభావికమే (ఆశ్చర్యకర విషయం కాదు). అంటే అతనికి అంత ఎఱుక వున్నదన్నమాట! మన ఈ జ్ఞానహీనత, లేక జ్ఞానరహిత స్థితియే మనలను ఈ అగాధ అనంత సాగరములోనికి చేర్చింది. మనం ఇందులో మునక వేయగనే అంతిమ స్థితిని చేరాలనే ఆకాంక్ష ఎక్కువైనది. మనమిప్పుడు అదే భావనతో ముందుకు పోతాము. మనకిక్కడ ఏ నావ లభించదు. ఎందుకంటే అది యింతకు మునుపే మునిగిపోయింది కనుక. ఇక ఇప్పుడు ముందుకు కొనసాగడం తప్ప మరేమీ లేదు. మన యాత్రా మార్గములో మనకు లెక్కలేనన్ని చిన్న అలలు, మడతలు మిట్టపలాలు ఎదురౌతాయనుట వాస్తవం. కానీ ఇవన్నీ మౌనంగా,

చైతన్యరహితంగా ఉంటాయి. వాటి ఉనికికి సంబంధించిన ఒక నామమాత్రపు ముద్ర (Impression) లీలగా మాత్రమే వుంటుంది. దీనిలో మనమింకా ముందుకు పోతాము. చివరకు ఆ ముద్ర కూడా అదృశ్యమవుతుంది. అది ఆవిధముగా అదృశ్యమైతీరవలసిందే.

ఇప్పుడు ఉపరితలం గరుకులు, మిట్లపల్లాలు లేకుండా సాఫీగా అవుతుంది. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అనే గ్రంథములో నేను పేర్కొనిన కేంద్రప్రాంతములోని ఏడు వృత్తాలు ఈపై చెప్పినస్థితినే సూచిస్తాయి. సుదీర్ఘంగా ప్రయాణం చేస్తున్న బాటసారికి, తన అలసటను కూడ మరచిపోయే స్థితి వంటిది సంభవిస్తుంది. ఇది అనుభవైకవేద్యం. ఎవరైనా అనుభవించి పరిశీలించవచ్చును. ఇదే విధముగా మనలను సాగరపు తీరమునకు చేర్చిన జ్ఞానహీనత కూడ మన భావననుండి తొలగి, చివరకు పూర్తిగా అదృశ్యమవుతుంది. అయినా మనమింకనూ ముందుకు పోవలసివున్నది. మన జ్ఞానహీనత కూడా ఇప్పుడు అంతమయినది. ముందు ముందు కలిగే స్థితిని - అది ఇంకా ఏర్పడలేదనే చెప్పవలసి వుంది 'తమ్' అవస్థ అనుట సబబుగా వుంటుంది. ఇందులో వెలుగులేదు. చీకటిలేదు. (ప్రకాశము లేదు, అంధకారము లేదు. ఇప్పుడు ఇదే మనలను ముందుకు నడిపిస్తుంది. దీనికి అంతము లేదు. మనము ఎంత ముందుకుపోయినా, ఇది మనలను అంటిపెట్టుకునే వుంటుంది. ఇంకా ముందు ఏమున్నదో చూడగల సమర్థుడైన మహాత్ముడున్నచో అతడక్కడ ఒక బిందువును, లేక ఒక వృత్తమును (వృత్తమనుట సరియైనది) కనుగొనగలడు. కేంద్ర బిందువు చుట్టూ వృత్తం వుందనే కేంద్ర బిందువు యొక్క భావన తప్పనిసరిగా కలుగుతుంది. అనుభవము పొందగలిగిన మహాత్ముడు చాలా అరుదుగా జన్మిస్తాడు. అయినప్పటికీ, దానిని గురించి నేను కొంత చెప్పదలచినాను. అందులో ఏమున్నదో కనుగొనగలిగే, ప్రకృతి శక్తుల పుట్టుకకు మూలమైన ఆ వృత్తంలోనికి తొంగి చూడగలిగే మహాత్ముడున్నాడనే అనుకుందాము. అస్థితిలో ఆయన వెనుకకు త్రోసివేయబడతాడు. అయినా పట్టుదలతో అధిగమించి, చివరకతడు దానిని గూర్చిన కొంత విషయమును గ్రహించగలిగితే ఇక దానిని గురించి చెప్పడానికి మాటలు చాలవు. ఇదే

మానవుడు సాధించగల అత్యున్నత స్థితి. దీనిని దాటిపోగలిగినవారు ఇంతవరకు ఎవరూ లేరు. భవిష్యత్తులో దీనిని ఎవరైనా సంభవింపచేయగలరేమో చూద్దాము.

అసలీ బిందువు వరకు ప్రగతి సాధించుటయే ఇంచుమించు అసంభవం. ఈ ఏడు వృత్తాలు ఏమిటి? కేంద్రం నుంచి వుద్భవించే సమస్త శక్తుల గాఢమైన సారమే ఈ వృత్తాలు. ఈ కేంద్రీయ వృత్తమును చేరే అవకాశము ఇంచుమించు అసాధ్యం. అయినా దీనికీ మార్గమును తెలియజేస్తున్నాను. ఈ ఉపాయం చాలా సులభం, తేలిక. మన హృదయంలో ఎప్పుడు పైకి ఎగరాలనే ఆలోచన ఏర్పడుతుందో అప్పుడే అది ఆ కేంద్ర వృత్తంతో సంబంధము ఏర్పరచుకుంటుంది. ఈ వృత్తములో తన భావనను లయం చేయుటకు సాహసించినచో ఆ కేంద్రపు తాత్కాలిక దర్శనము అతనికి లభిస్తుంది. తన హృదయమును జాగ్రత్తగా నిశితముగా పరిశీలించుచూ ఈ పనిని చేయవలెను. లేకుంటే హృదయము బ్రద్దలయ్యే ప్రమాదమున్నది. అది కూడా కొద్ది క్షణాలు మాత్రమే. తరువాత అతడు వెనుదిరగవలసి వుంటుంది. ఇప్పుడు నేనీ ఉపాయమును అందజేసినాను. ఇష్టమున్నవారు సాహసించవచ్చును. ఆధ్యాత్మికత యొక్క మరియొక ప్రత్యేక లక్షణము విశిష్ట సంకల్పము (special will). బహుశా ఏ కొద్దిమందికో దీని ప్రాధాన్యత తెలిసి వుండవచ్చును. అత్యున్నత ఆధ్యాత్మిక ప్రగతి స్థానమునుండి దీనిని ప్రయోగించిన దాని ప్రభావము తప్పక ఫలిస్తుందనుటలో సందేహము లేదు. అది ప్రభావము చూపగల బిందువు వరకు నిరాటంకముగా పనిచేస్తుందనే విషయం మరచి పోరాదు. ఏడు కేంద్రీయ మండల వృత్తములను దాటిన తరువాతి స్థితి నుండి దీనిని ప్రయోగిస్తే, ఫలవంతమై దాని ప్రభావము కాలక్రమేణా తప్పక బైటపడుతుంది. గ్రహాల, నక్షత్రాల గతులనే అది నిలిపివేస్తుంది. వాటి ప్రభావమును త్రిప్పికొడుతుంది. అప్రతిహతమైన ఈ విశిష్ట సంకల్పము ప్రభావమునే మన పురాణ గ్రంథములలో "బ్రహ్మ-గతి" యొక్క విశిష్ట లక్షణముగా అనేక విధముల వర్ణించుట జరిగింది. దీనిని గురించి సంపూర్ణముగా తెలుపుట అసాధ్యమైననూ, ఋషులని పేర్కొనబడిన వారు తమ స్థితిని గురించి సరైన అవగాహన కలిగి యుండుట కొరకై ఈ మాత్రమైనా తెలియజేసినాను. ఇట్టి విశిష్ట శక్తిగల వ్యక్తి మాటిమాటికి ఉదయించడనే

విషయం, తన విశిష్ట సంకల్పమును ఆధ్యాత్మిక క్షేత్రంలో తప్ప, మరోవిధముగా ఉపయోగించడనే విషయం ముమ్మాటికి సత్యం ఈ విశిష్ట సంకల్పము ఏమిటి? అది అనుమానమునకు, అపార్థమునకు తావివ్వనిది. ఇందులో వ్యతిరేకత ఊహకు కూడా వుండదు. కాబట్టి ఏది మిగిలివుండాలో అదే వుంటుంది. ఆత్మవిశ్వాసం అధికమైనపుడు విరుద్ధ భావాలు దాని దారిలో నిలువలేవు. ఈ ఆత్మ విశ్వాసమును మొదటి నుండి కలిగి వుండే ధీరులు బహుశా కొందరు వుండవచ్చును. కాని వారిలో అది తన క్షేత్రమునకు (రంగమునకు) పరిమితమై పనిచేస్తుంది. అంతకంటే అధికతర క్షేత్రములలో అది పనిచేయదు. ప్రజలు దీనికై ప్రయత్నించేందుకు వీలుగా నేను ఈ రహస్యమును కొంత బయట పెడతాను. ప్రాపంచిక లేదా ఆధ్యాత్మిక విషయాలన్నింటిలోనూ వ్యక్తి ఈ శక్తిని వినియోగించుకొని, తనలో అపజయ భావన నిరాశానిస్పృహలను చేరకుండా చేసుకొనవలెను. ఇది ప్రధానముగా ఆధ్యాత్మిక రంగమునకే చెందినదయినా, ప్రాపంచిక విషయాలలో ఈ శాస్త్రజ్ఞానమును ఉపయోగింపరాదనే నిషేధమేమీ లేదు. ఆధ్యాత్మిక వ్యక్తికి ఇది తప్పనిసరి. అతడీ శక్తిని తన యిష్టము వచ్చినపుడు ఉపయోగించవచ్చును. జ్ఞానమునకు సంబంధించిన విషయాలు గురించి తెలుపుతూ, పదార్థ విజ్ఞానముపై కూడా కొంత వెలుగును నేను ప్రసరింప చేసినాను. కాని అది మాట వరుసకు చెప్పినదే. పరిశోధించిన మీదటనే దీనిని అనుసరించవలసివుంది. ప్రకృతిలో నిర్మాణ, వినాశకర శక్తులు (సృష్టిలయములు) రెండూ యిమిడి వున్నవి. నిర్మాణ శక్తి ఎక్కడ వుందో వినాశశక్తి కూడా అక్కడే వుంటుంది. నేను మొదట పేర్కొన్నట్లుగా మొదటి గ్రంథి మధ్యలో ఒక బిందువు లేదా ఒక గింజవంటిది వున్నది. మన ఆధ్యాత్మిక సాధనలో దీనిని మనం గ్రహిస్తాము. ఈ బిందువు నుండి, పరమాణువులోని కేంద్రము వలె, సన్నని దారపు పోగులు వంటివి బయటకు వచ్చి సాలెగూడు వంటిది ఏర్పడుతుంది. దీనిలో సాయుజ్యత పొందుటకు కేంద్రములోనే మనము లయమవుతాము. 'భూమ' ఎక్కడవున్నా, ఏ స్థితిలోవున్నా దాని చుట్టూ ఒక వలయముంటుందని నేనింతకు ముందే తెలిపినాను. అర్థమయ్యేటట్లు చెప్పాలంటే దాని చుట్టు కాంతిగోళము లేదా శక్తి గోళముంటుంది.

తనలో ఎవరూ నిలచిపోవుటకు ఇది అనుమతించదు. ఈ కేంద్రకము (Nucleus) విషయము కూడా అంతే. దీని చుట్టు కూడా వలయముంటుంది. కాని ఇది ఇతరులు తనను పరిశీలించుటకు అనుమతింపనంతటి శక్తివంతము కాదు. ఈ వలయం అన్ని వినాశకర లక్షణాలు కలిగియుంటుంది. తన స్థాయిలో తాను వినాశనము సృష్టింపగలదు. కాబట్టి దీనిని ప్రాపంచిక భౌతిక పదార్థముల సృష్టిలయములకు సృష్టిలయములకు ఉపయోగింపవచ్చును. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అను గ్రంథములో నేను వివరించినట్లు, లంకను దహింప చేయుటకు హనుమంతుడు, హిందూ మహాసముద్రములోని ఇంధన వాయువును ఆకర్షించడంలో ఈ శక్తినే వినియోగించాడు. ఈ వినాశకర శక్తిని వినియోగించుటకు అనుసరించే సాధారణ పద్ధతి యిది:- ఇచ్ఛాశక్తితో ఈ శక్తిని గ్రహించి అనుకున్న ఒక ప్రత్యేక స్థలములో ప్రయోగిస్తే, అనుకున్న ఫలితాలు లభిస్తాయి. దూర ప్రాంతములోని ఒక భాగముపై దీనిని ప్రయోగించి దానిని బూడిదగా మార్చవచ్చును. కాని శక్తినే మంచిపనికుపయోగిస్తే, కొండపై మోసెస్ దర్శించిన దివ్యకాంతి స్థితి వంటి కాంతిని సృష్టించగలదు. ఈ విధముగా దీనినుండి మంచి చెడు- రెండు విధములైన ఫలితములను పొందవచ్చును. యోగి ఎప్పుడూ మంచినే ఆశిస్తాడు. కాబట్టి ప్రత్యేకమైన, తప్పనిసరియైన పరిస్థితులలో తప్ప, వినాశనానికి ఈ శక్తిని వినియోగింపడు. తరువాతి అన్ని గ్రంథుల విషయము కూడా ఇంతే. నేను మరియొక రహస్యమును కూడా బయట పెడుతున్నాను. దైవేచ్ఛ లేనిదే గడ్డిపోచకూడా కదలదని, పక్షికూడా ఎగరలేదని మనం భక్తి పూర్వకముగా అంటూవుంటాము. అది వాస్తవము. కాని భగవంతుడు కూడ భక్తుని అభీష్టములేనిదే కదల లేడని నేనంటే నన్నుగురించి కపట మహాత్ములు ఏమనుకుంటారో నాకు తెలియదు. అయినప్పటికిని నిజానికిది వాస్తవము. నిజతత్వమును ప్రత్యక్షీకరించుకొనుటకై వాస్తవమును బయట పెట్టక తప్పదు. నా విషయమునకు వస్తే నేను ఉత్తరప్రదేశ్లోని ఫతేఘడ్కు చెందిన సమర్థగురు శ్రీ రామచంద్రజీ వారి పాదపద్మముల వద్ద నా సాధన ప్రారంభించిననాటినుండి వారినే నా సర్వస్వముగా భావించినాను. ఈ నా భావన అనంతముగా, అవిచ్ఛిన్నముగా కొనసాగుగాక! నాకు 'విముక్తి' ని ప్రసాదించిన వారు వారే! కాబట్టి నేను వేరెవ్వరితోనూ సంబంధము పెట్టుకోలేదు. ఇక ఇప్పుడు

అసలు చర్చనీయాంశమునకు వస్తాను. దైవమును 'భూమి' గా లేక కేంద్రముగా అనుకుంటే ఆయనకు మనస్సు వుండదు. ఆయనకు మనస్సే కనుక వుంటే ఆయనకూడా కర్మ సిద్ధాంతమునకు లోబడి వుండేవాడు. మనవలెనే ప్రపంచములో జన్మించి యుండేవాడు. మనస్సనేది ఆయన మానవులకు ప్రసాదించిన సాధనం. అది మనకు అత్యంత అవసరము. దీనిలోని ఒక కొన మనలో వుంది. మరియొక కొన ఆయనవరకూ వ్యాపించివుంది. మన దృష్టి రెండింటి మీదనూ వుంది. మొదటి దానితో లౌకిక కార్యాలలో పాల్గొంటాము. రెండవదానితో ఆధ్యాత్మిక కార్యంలో నిమగ్నమవుతాము. ఈ రెండు కొనలను ఒకదానితో ఒకటి కలిపితే సర్వత్ర ఒకేవిధమయిన శక్తి ప్రవాహం కలుగుతుంది. దీనికై మనం సాధన చేసి, దైవపరమైన మనోభాగంలో ఏ కుదుపు (Throb) కలిగినా, అది మానవ మనోభాగములో ప్రతిధ్వనించునట్లు చేసుకొనవలెను. తన హృదయమును ఈ విధముగా మలుచుకొని కేంద్ర ప్రాంతములోనికి ప్రవేశించి, సప్తవృత్తములను అధిగమించి, అనంతసాగరములో ఈదే శక్తి పొందిన వ్యక్తి స్థితి ఎలా వుంటుందో ఊహించుము. అతడు తప్పక 'భూమ' స్థితికి అతిచేరువగ వుంటాడు. ఇంకా ముందుకు వెళితే, అంటే 'భూమ' స్థితిలో లయావస్థ చెందితే, అప్పుడు అంతా సిద్ధించినట్లే. ఆధ్యాత్మిక క్షేత్రములో అతని కార్యకలాపములన్నీ ముగిసినట్లే. మిగిలినది ఏమైనా వుంటే, అది ఊహకు అందునట్టిది కాదు. ఈ చివరి లయావస్థ చెందిన జీవితమే జీవితము; ఇది పూర్తిగా పూర్ణ ఆత్మ అభావము (Complete negation of self) తర్వాతనే సాధ్యము. దానిని కూడా మనం లయం చేస్తే అప్పుడు జీవనం ప్రక్షాళిత అస్థిత్వమవుతుంది. అది కూడా లయమవుతే ఇక మిగిలివున్నది సత్ (Real). ఈ చివరి స్థితి కూడా లయమవుతే, తరువాత దానిని గురించి చెప్పుటకు మాటలు చాలవు. ఈ స్థితిలో వ్యక్తికి, 'భూమ'కు పేరుకు మాత్రమే భేదముంటుంది. ఇంకా ముందుకు పోతే భూమస్థితి సంపూర్ణముగా అవగతమైన తరువాతనే, తరువాతి స్థితి. భావన ఇంకా ముందుకు పోగలిగినా, పై చెప్పిన స్థితి తరువాతి స్థితి చెప్పుట కష్టము. ఈ యాత్రకు అంతము లేదు.

మనము చిట్టచివరి స్థితికి చేరి దివ్యాదేశములు గ్రహించుట ప్రారంభించినపుడు, ఆ ఆదేశములు ఎక్కడనుండి వస్తున్నాయన్న ధ్యాసకూడ మనకుండదు. ఈ స్థితి మనలో ఏర్పడినపుడు "భక్తుడు కదలిస్తేనే తప్ప భగవంతుడు కదలలేడు" అనే స్థితికి మనము చేరినామని అనుకోవచ్చును. మనమీ చివరిస్థితిని చేరుసరికి ఏకత్వ స్థితిలో వుంటాము. ఈ ఎరుక వుంటే నిజమైన ద్వంద్వ భావన ఇంకా వదలనప్పటికీ, ఇదే వాస్తవానికి అద్వైత క్షేత్రం. మరోవిధంగా చెప్పాలంటే మార్పులు లేని చివరిస్థితి ఇంకా మొదలు కాలేదనే అనవలసి వుంటుంది. నిజానికి ఈ క్షేత్రంలో ద్వైతాద్వైత భావనలు రెండూ తొలగిపోతాయి. ఒక కవిగారి మాటలలో ఈ స్థితిని ఈ విధముగా చెప్పవచ్చును. "నేను నీవు అయినాను, నేను శరీరం నీవు అందలి ప్రాణం. ఇక మీదట నీవు నేను వేరని ఎవరూ అనలేరు." ఈ స్థితిలోని చివరి హద్దువరకూ లయమై, అందులో మునిగిపోయినపుడు మనకేమి లభిస్తుంది? సూక్ష్మంగా చెప్పాలంటే, కేంద్రపు దిగువభాగమునుండి వచ్చే శక్తులన్నీ లభించి, అభ్యాసికి ప్రకృతి చేసే కార్యములన్నింటిని చేయగలస్థితి వస్తుంది అని నేనంటాను. ప్రకృతికి సంబంధించిన శక్తులన్నీ అతనికి వశమైవుంటాయి. ప్రకృతి కార్యము కుంటుపడకుండా కొనసాగుటకు అతడే వాటికి శక్తినిస్తాడు. కొన్ని

సందర్భములలో కొందరు దేవతలు 'యజ్ఞాల' ద్వారా, కొన్ని కార్యముల సాధనకు ప్రత్యేక శక్తులను పొందినట్లు మన ప్రాచీన గ్రంథాలలో చెప్పబడివుంది. అయితే ఇంకా ద్వంద్వ క్షేత్రములో వున్నవారు మాత్రమే ఇటువంటి పనులు చేపడతారు. తనదైన అద్వైత స్థితిలో తానే మరచియున్న అభ్యాసిలో నున్నదే నిజమైన సత్యం. అస్థిత్వపు వ్యవధిని తగ్గించుటకు గాని, తనకు కావాలనుకున్న పరివర్తనమును సాధించుటకు కాని అతనికి శక్తి వుంటుంది. అతని ఇచ్చా శక్తి సర్వత్రా పనిచేస్తుంది. అయితే దీనికి కొంత కాలము పడుతుంది. ఎందుకంటే అసలీ విశ్వ నిర్మాణమునకే కాలం పట్టింది. పరిపూర్ణ ప్రజ్ఞతో (Highest Super consciousness) ధ్యాన పూర్వకముగా పరిశీలిస్తే పరిశీలిస్తే విశ్వ నిర్మాణమునకు 1,20,000 సంవత్సరములు పట్టిందని అర్థమౌతుంది. భూమకు దిగువన గల శక్తిక్షేత్రములో కేవలం ఒక ఆఘాతం (Shock)

మాత్రమే సంభవించినా, దాని ప్రభావము మాత్రము ప్రకటితమౌతూ పోతూ విశ్వనిర్మాణమునకు వలసిన సామాగ్రిని సమకూర్చుకొనుటకు పైన చెప్పినంత కాలం పట్టినది. పాఠకుల మనస్సులలో ఈ విషయం మరింతగా హత్తుకొనుటకు, దీనిని ఈ విధంగా వివరిస్తాను. సృష్టికి సంబంధించిన సమస్త క్రియల గతి ప్రదక్షిణంగా సాగిపోయింది. ఇప్పుడీ గతిని వ్యతిరేక దిశలోనికి మారిస్తే, విశ్వమంతయూ లుప్తమైపోతుంది. సూర్యచంద్రుల కాంతి తరిగిపోతుంది. భూమి ఆయుస్సు (జీవితకాలం) తగ్గిపోతుంది. నేనింతకు మునుపు చెప్పినట్లు, కేంద్ర స్థానం చుట్టు వున్న వలయం (వృత్తం) తనను ఎవరినీ దాటనివ్వదు. అయిననూ కొన్ని క్షణాలైనా దానిలోనికి తొంగి చూడగల ఉన్నతోన్నతమైన ప్రత్యేక ప్రావీణ్యంగల వ్యక్తి వుంటే, ఆ మహాత్ముడు, ఆ వలయంచుట్టూ, ఈ విశ్వమును అంతం చేయాలనే సజీవభావనను తన సంకల్పశక్తి ద్వారా ప్రసరింపచేసి, దాని ప్రవాహాన్ని కేంద్రప్రాంతముపైపు మళ్ళిస్తే, ఈ విశ్వమంతా నాశనము చేయగలడు. అప్పుడా శక్తి కేంద్రీయశక్తితో కలిసి స్పందనములను కలిగిస్తుంది. ఆ స్పందనములను వ్యాప్తి చేస్తే, అవి ఆ శక్తిని క్రిందకు తీసుకువస్తాయి. శక్తి ఉత్పత్తి ఎంత ఎక్కువౌతే, దాని చర్య అంత బలీయంగా వుంటుంది. క్రిందకు దిగుతున్న శక్తుల ప్రవాహమును ఇచ్ఛాశక్తితో కేంద్రము వైపు మళ్ళించుట మరియొక విధానము. ఆ విధముగా చేయుటవలన ఈ చలనగతి గడియారపు ముల్లుగతికి వ్యతిరేక దిశలో పనిచేస్తుంది. ఇచ్ఛాశక్తి ప్రభావము ఈ పనిని త్వరితం చేస్తుంది. ఆ విధంగా కాక, అతని ఇచ్ఛాశక్తి కేంద్రమునకు చుట్టూవుండే వృత్తమునకు మాత్రమే పరిమితమౌతే, దాని ప్రభావ ఫలితం చాలా నెమ్మది నెమ్మదిగా బయట పడుతుంది. ఇది ఇలా వుండగా మానవునిలో అంతర్గతంగా ఉండే దివ్యశక్తుల పూర్తి అవగాహన బహుశా ఎవరికీ సాధ్యంకాదు. అయినా, నేను ఈ విషయాలన్నీ సూచన ప్రాయంగా వ్యాఖ్యానించినాను. ఈ వ్యాఖ్యానం కూడా చాలా జాగరూకతతో చేయడం జరిగింది. ఈ స్థితివరకు ప్రగతి సాధించిన వ్యక్తి, ప్రకృతిలోవిశేషమైన మార్పును కలిగించాలని సంకల్పిస్తే, అతనికి ఏదీ అసంభవము కాదు. అతడు అనుసరించే పద్ధతి చాలా సూక్ష్మంగా వుంటుంది. ఫలితమును ఇవ్వకపోవడమంటూ జరుగదు. అతడు అనుసరించవలసిన విధానం యిది: తన భావనను మౌలిక స్థితితో అనుసంధించవలెను. ఈ అనుసంధానములో మాటల మధ్యవర్తిత్వమునకు

అవకాశము లేదు. తను చేయవలసిన కార్యమునకు సంబంధించిన సూచన మాత్రం చాలు. అదే తన పని సాఫల్యమునకు పూనుకొంటుంది. అదే భగవదాదేశము కూడా అవుతుంది. కాని, ఇది ఎప్పుడు సంభవమౌతుంది? ఒక తీగెను ఒక కొనవద్ద స్పందింపజేస్తే, మరియొక కొనవద్ద ప్రతిస్పందిస్తుంది. అట్లే, మన హృదయంలోని స్పందనములు 'భూమ'లో ప్రతిస్పందించేంతగా భూమతో మన సంబంధం గాఢంగా ఏర్పడినప్పుడు. భక్తుడు ఈ స్థితిని అందుకున్నప్పుడు నిజానికి వినయ విధేయతలు కలిగియుండ పనిలేదు. కాని విధిగా అవి అతనిని అంటిపెట్టుకునే వుంటాయి.

నిజానికి అతని గుణ సౌమ్యతయే అతనిని ఈ స్థితికి చేర్చి, ఇందులో అంతటా స్థిరపరచింది. తదనుగుణంగానే, ప్రకృతికి అవసరమగు కార్యములు చేయుటకు అవసరమైన ఆజ్ఞలు అతనికి అందుతూనే వుంటాయి. ఈ విషయంలో అతనికి స్వంత వ్యక్తిత్వం అనేది ఏమీ వుండదు. ఒక విధంగా అతడు 'భూమ' లో ఒక అంశము మాత్రమే. ప్రకృతి ఈ విశ్వంలో పరివర్తనం తేవాలనుకున్నప్పుడు, అరుదైన పరిస్థితులలో మాత్రమే తప్ప ఈ స్థితి ఎవరికీ అబ్బదు. విశ్వంలో ఏకసమయంలో ఇట్టి విశిష్ట వ్యక్తులు ఇరువురు ఉద్భవించుట అసంభవము. విశ్వమునకంతకూ ఒక సమయంలో ఒకే ఒక విశిష్ట వ్యక్తి మాత్రమే ఉద్భవిస్తాడు. అది కూడా ప్రకృతికి అట్టి వ్యక్తితో చాలా అవసరం ఏర్పడినప్పుడు మాత్రమే. ఇంతవరకూ నేను, అంతిమస్థితి వరకు జ్ఞానపు వివిధ దశలను వివరించినాను. మరింత తులనాత్మకముగా దీనిని వివరించ పూనుకొంటే, 'జ్ఞాన'మనే పదమే ఉచితము కాకుండా పోతుంది. ఈ అత్యున్నత స్థితిని సాధించుటకు అభ్యాసులు ప్రయత్నింతురు గాక! ఈ స్థితి తరువాత కూడా మరేదో స్థితి వుండి వుండవచ్చును. భవిష్యత్తులో రాబోయే వారికిది ఒక సూచన. వర్తమాన కాలం వారిలో కూడా కొందరు దీనిని గురించి పరిశీలించవచ్చును.

మనము చివరకు ఒకస్థితిని చేరుకొనవలెను. అచట దైవము భక్తుడు కదిలించువరకు కదలని స్థితిగా భావించవచ్చును. ఈ అంతిమస్థితికి మనము చేరినపుడు మనము

ఏకత్వస్థితిలో నున్నాము. జ్ఞానశూన్యత, తన యొక్క నిర్మలమైన స్థితిలో మనలను అంతిమ స్థితికి దారి చూపును.

MAMATA మన్మత

మహర్షులు శిష్యులను 'మన్మతులు', 'గురుమతులు' అని రెండు ముఖ్యవర్గములుగా విభజించిరి. తొలివర్గమునకు చెందినవారు ప్రాపంచిక దుఃఖములనుండి విడుదల, సంపదలవంటి ఏదో ఒక ప్రాపంచిక లాభము దృష్టిలో ఉంచుకొని గురువు వద్దకు వచ్చువారు. వారికోరికలు నెరవేరు ఆశ ఉన్నంతవరకే వారికి విధేయులై యుందురు. ఈ విషయమున నిరాశ చెందినచో వారిక ఉండరు. అట్టి శిష్యుల విషయమున నమ్రతావిధేయతలన్న ప్రశ్నయే ఉదయించదు. శరణాగతి మాట చెప్పనేల? గురుమతులనబడు శిష్యులు గురువు యొక్క ఆజ్ఞలను అన్ని విషయములందును తలదాల్చి, అన్ని విధముల అతని యిచ్ఛకు విధేయత నమ్రతతో మొదలగును.

MASTER మాస్టర్

అత్యంత మితంగా, సమతుల్యంగా, అత్యున్నత స్థాయిలో, అన్ని గొప్ప నైతిక, ఆధ్యాత్మిక విలువలతో కూడిన స్థితిలో విలీనం అయిన వ్యక్తి. అతని సహవాసం ఒకరిలో శాంతి మరియు ప్రశాంతత యొక్క అనుభూతిని ప్రోత్సహిస్తుంది మరియు అతని ప్రభావం ద్వారా మనస్సు యొక్క అశాంతి నిశ్శబ్దం చేయబడినట్లు అనిపిస్తుంది. అతను ఇంద్రియాల పరిమితిని అధిగమించాడు. ప్రేమ మరియు భక్తితో అతనితో మిమ్మల్ని మీరు అనుసంధానించడం ద్వారా మీరు కూడా తదనుగుణంగా రూపాంతరం చెందడం ప్రారంభిస్తారు. నిజమైన రుచి చూసేవాడు అతను మాత్రమే, అతను అటువంటి అద్భుతమైన శక్తిని కలిగి ఉంటాడు. ఒక సాధకుడిలో ఒక కాంతి స్థితిని సృష్టించగలడు, అతని ఆలోచనను చీకటి నుండి వెలుగులోకి మళ్లించగలడు, గతంలో చీకటి వైపు మళ్ళించబడిన అతని ధోరణులు వారిలో ప్రకాశాన్ని గ్రహించడం ప్రారంభించే వరకు. అతను బ్రహ్మనిష్ఠుడుగా ఉండటం ద్వారా తన అంతర్గత శక్తి ద్వారా మనలను

ప్రేరేపించగలడు మనం త్వరలోనే సత్య స్వరూపంలోకి ప్రవేశించడం ప్రారంభిస్తాము. ఆయన మాత్రమే మార్గం యొక్క చిక్కుల నుండి మనల్ని విడిపించగల ఏకైక శక్తి.



గురువుగారు మాల్ (స్థూలత్వం), విక్షేపం (చంచలత్వం) మరియు అవరన్ (కప్పినవి) లను తొలగించడం ద్వారా వ్యవస్థను శుభ్రపరిచే పనిలో పాల్గొంటారు మరియు ఆధ్యాత్మిక సాధన (వృత్తి) అంతటా అభ్యాసికి గొప్ప సహాయంగా ఉంటారు.

ఆధ్యాత్మిక శిక్షణ కోసం మీరు గురువు వద్దకు వెళ్లినప్పుడు, అతను మీకు కొంత ఉపయోగపడతాడని మీరు విశ్వసిస్తారు. మీరు అనుభూతిపొందినప్పుడు, మీకు విశ్వాసం అభివృద్ధి చెందుతుంది.

ఏదో ఒకవిధంగా, మనం సమర్థుడైన గురువు న పొందినట్లయితే, విషయాలు సులభంగా సాధించవచ్చు. సమర్థుడైన గురువు అంటే ప్రసారం ద్వారా అభ్యసి యొక్క పూర్తి పరివర్తనను తీసుకురాగలవాడు. ఒక గురువు స్వయంగా పరమాత్మలో కలిసిపోవాలి. అతను నిజమైన గురువు. అలాంటి గురువుని పొందితే సంవత్సరాలు ఆదా అవుతాయి. అలాంటి గురువును పొందడం చాలా కష్టమని ప్రజలు చెబుతారు. కానీ యోగ్యుడైన శిష్యుడిని పొందడం కూడా అంతే కష్టమని నేను చెప్పగలను.

"అభ్యాసి యొక్క నిజమైన ఆర్తి గురువును తన గుమ్మము వద్దకు తీసుకొనివచ్చును" మనము పై నుండి క్రిందికి దిగివచ్చితిమి. యిప్పుడు మరల మనకు పైకి వెళ్ళు చున్నాము. దానికి మనము ప్రకృతి యొక్క సూక్ష్మ శక్తులను ఆశ్రయించుచున్నాము. అభ్యాసికి వాటిని దరిజేరుట కూడ సులభముకాదు. అందులకు గురువు తప్పనిసరి అవసరము. ఏదో విధముగ అభ్యాసి స్వయంకృషి వలన ఒకానొక స్థితిని చేరుకొని, ఆ తరువాత పైకి వెళ్ళలేకపోవు చున్నప్పుడు ఒక విధమైన స్థూల స్థితి ఏర్పడును. (ఔస్ పెన్సికి ప్రకారముగా ఒక వక్రరేక-మలువు ఏర్పడును.) ఔస్ పెన్సికి ఈ విషయమును చెప్పక మునుపే మా గురువు గారు యీ విషయము చెప్పిరి.

మనం ప్రారంభించే మరియు మనం దానిపై ఒత్తిడి తెచ్చే ప్రక్రియ ఏమిటంటే, పరిపూర్ణతను సాధించిన తనలో ప్రసార సామర్థ్యాన్ని కలిగి ఉన్న ఒక గురువు శక్తి మార్గదర్శకత్వంలో హృదయంపై ధ్యానం చేయడం. అటువంటి గురువు ఆధ్యాత్మిక వృద్ధిని నిరోధించే వాటిని దూరంగా ఉంచుతాడు. అతని నుండి ఆధ్యాత్మిక తరంగాలు మన హృదయంలోకి ప్రవహిస్తూనే ఉంటాయి, ఇది రోజురోజుకూ మనల్ని ప్రశాంతంగా చేస్తుంది. మనం ధ్యానంలో లోతుగా పాతుకుపోతే, మనం మన సంబంధాన్ని కావలసిన అంతర్గత విషయంతో అనుసంధానిస్తాము. భక్తి సామర్థ్యాన్ని పెంచుతుంది, మార్గాన్ని సున్నితంగా చేస్తుంది. మనం మన హృదయాన్ని పాండిత్య శక్తికి లక్ష్యంగా చేసుకుంటే, మనం లోపల విస్తరించడం ప్రారంభిస్తాము, ఫలితంగా దీర్ఘకాలంలో మనం దైవిక సామ్రాజ్యం అంతటా విస్తరించి ఉన్నాము. మధ్య ప్రాంత హృదయంలో స్థిరపడిన వ్యక్తి తన సంకల్ప శక్తితో ఏమి చేయగలడో, ఇతరులు ఆయుధాల శక్తితో ఏమి చేయలేరు.

MASTER EGG/ CELL. మాస్టర్ ఎగ్/సెల్, ముఖ్య కణం

మిగిలిన వానికంటె నొక కణము పెద్దదై ప్రకాశవంతమై యున్నది. దానిని గురుకణమని పిలువవచ్చును. అది సరిగా మనము నివసించు ప్రపంచముతో సూటిగా కలిసి ఆధిపత్యము వహించియున్నది. అందుచేతనే మన లోకములోనున్న వ్యక్తుల వంటివారు మిగిలిన

లోకములలో కనిపించనే కన్పించరు. మనము గురుకణముతో సంబంధించి యుంటిమి. అందుచేనచ్చట నేశక్తికలదో ఆ శక్తినే మనమును కల్గియుంటిమి.

మొదటి కుదుపులో గురుకణము ఏర్పడినది. అన్నిశక్తుల సమీకరణ విజృంభణముగను, కల్గినవగుటచే దానియంత శక్తివంతము ఉండలేకపోయినవి. ఇది చిచ్చుబుడ్డి ఉదాహరణముతో మీకు స్పష్టముగా తెలియును. ముఖ్య ప్రవాహము సూటిగా మిక్కిలి వేగముగా బయటికి వచ్చును. మిగిలిన అగ్నికణములు, ఆ వేగమును శక్తిని కల్గియుండవు. కాని వానినన్నిటిని కలిపి చూచినపుడే అగ్నివృక్షమో లేక అగ్నికణముల ప్రవాహమో ఏర్పడును.

కేంద్రాధఃప్రాంతము జీవితమునకు సారములేక ఆధారము ఐనట్లే చిన్నచిన్న కణములన్నియు, ఒక పెద్దదానిలో చుట్టబడి, పెద్దకణముతో సంబంధముకల్గి యున్నవి. ఆ పెద్దకణమే గురుకణమని పిలువబడుచు వీనియన్నింటికి సారభూతమై యున్నది. అది ఒక సముద్రపు పెద్ద నీటిబొట్టు. దాని చుట్టూ యీదులాడుచున్నటువంటిది ఆ సముద్రపు నురుగు. మరొక విధముగ చెప్పవలెనన్న దీనితో బంధింపబడిన ప్రపంచములకిది శక్తి నిలయము. గురుకణమున కూడ నట్టి కెరటమేకలదై దానిశక్తి మిగిలిన కణములకు కూడ వర్తించునట్లు ఎరుంగుదురు. ఇది ప్రథమ చలనమున కల్గినది. గొప్ప వ్యక్తులెప్పుడును ప్రపంచములో నుండుట మనకు విదితమే! ఈ ప్రపంచములో పుట్టిన ఋషులు, ఆదిమూలమునుండి కేంద్రప్రాంతములోని కంపనముల రూపములోవచ్చు సూచనల ననుసరించి మిగిలిన ప్రపంచములను గూడ క్రమపఱచుచుందురు.

MASTER'S APPEAL మాష్టర్ విజ్ఞప్తి

వార్ధక్య దుర్బల కాయుడను. అయినను యదార్థమగు శాంతిని, మానవత్వమునకు సన్నిహితము గావించుటకు మిక్కిలిగ ప్రయత్నించుచున్నాను. నా యెదుటనున్న కార్యసాధనయందు నేను యోగ్యులైన స్త్రీపురుషుల సహకారమును గోరుచున్నాను. ఈ లోకము స్వర్గమగుననుటలో సంశయములేదు అయితే అందులకు దృఢమైన పరిశ్రమ

అవశ్యకము. మన యధీనమందుడునట్లు దివ్యత్వము ఎల్లవేళలయందును మనలో గట్టిపట్టు మాత్రముండవలెను. నేనెప్పుడును నిరాశుడను కాలేదు. నేను ఒంటరిగానే నా కర్తవ్యమునందు నిమగ్నుడనై యుంటిని. అట్టి దీక్షా ఫలితమే నేడు మన కళ్ళెదుట నున్నది. నా సమర్థ గురువర్యుల దివ్య హస్తము నా వెనుక వెలుగొందుచుండ నేనెల్లప్పుడును ఆత్మవిశ్వాసపూరితుడనై యున్నాను. మీ యందరినుండియు నేను ఇట్టి ప్రయోజనమునే ఆశించుచున్నాను.

MASTER'S LOVE గురువర్యులపై ప్రేమ

దైవ ప్రేమ స్థానంలో గురు ప్రేమకు సంబంధించిన నీ అభిప్రాయం ఎంతో సరైనది. ఒక సారి ఒక అభ్యాసిలో దైవ ప్రేమను పెంపొందిస్తూ ప్రాణాహుతిని యిస్తుండగా, నా గురువర్యులు దానికి బదులుగ అతడిలో గురుప్రేమను నింపమని నన్ను ఆదేశించారు. నా బిడియపు స్వభావం నన్నా విధంగా చేయనీయదు. ఎందువలనంటె, ఆ విధంగ పూజింపబడాలనే కోరిక నాలో ఉందని ఎవరైన అనుకుంటారేమోనని నా భయం. అనేక యితర సంస్థలు, కపట గురువులు, డాంభికాలు పలికే గురు వేషధారులు కూడ దీనిని ఏమాత్రం సంకోచం లేకుండ బోధించడమేకాదు, నిర్బంధిస్తారు కూడ. సిద్ధాంత రీత్యా దానిలో ఎటువంటి తప్పులేదు. అయినప్పటికి ఆచరణకు వచ్చేటప్పటికి యీ పద్ధతికి అర్హులైన వారు బహుశః ఎవరూ కూడ కనపడరు. అటువంటి సందర్భాలన్నింటిలోను ఫలితము సాధారణంగ గురువు, శిష్యుడు యిద్దరు కూడ మరింత స్థూలత్వంతో నింపబడుతారు. అత్యంత అప్రతిష్ఠకరమైన యీ దోషనుండి నా సమర్థ గురువర్యులు నన్ను కాపాడారు. ఆయన మనందరిని దానినుండి ఎల్లప్పుడు రక్షించు గాక!

MASTER'S MESSAGE మాస్టర్ యొక్క సందేశం

భారతదేశంలో చాలామందికి ప్రాణాహుతి అంటే ఏమిటో తెలియనంతగా కాలం మారిపోయింది. చాలా వరకూ అంతరించి పోయిన మూలానికి నా గురువర్యులే వెలుగును

ప్రసాదించినారు. మానవాళికి ఆయన సందేశం ఏమిటి అంటే ఏమంటే “ఓ బంధితులారా, ఇప్పుడు విముక్తులు కావడానికి ఇక ప్రయత్నించడం మొదలు పెట్టండి”.

గురువర్యుల సందేశాన్ని ఉద్ఘోషిస్తు "ఓ నిద్రిస్తున్న ప్రజానీకమా, మేలుకోండి, ఇదే సంధ్య వేళ!”. మార్పు అనునది, బహుశః, (రాత్రి కి రాత్రే) ఉన్న(ఫణంగా) విధాన వెంటనే కలుగక పోవచ్చును.

"యెడబాటన్న ప్రశ్నయే లేదు. మనందరము అతిదగ్గరవుతున్నాము. ఇది అందరికి ఒక సందేశము.”

MASTER'S PLEASURE మాస్టర్ యొక్క ఆనందం

నా అనంతరం నా స్థానంలో మీ అందరికి నేను చేస్తున్నట్లే ఆధ్యాత్మికోన్నతిని యివ్వడానికి ఒకరు నిశ్చయంగ ఉంటారు. అయినప్పటికి నా జీవిత కాలంలోనే మిమ్మల్ని ప్రగతి యొక్క అత్యున్నతాగ్రమున చూడడం నాకు అత్యంత సంతోషకారక మవుతుంది.

MASTER'S POWER గురువర్యుల శక్తి

ఇక్కడ దైవానుగ్రహం వలన గురువర్యుల శక్తి మాత్రమే అంతటా పని చేస్తోంది. దాని వలన హాని జరగడానికి ఎటువంటి అవకాశం లేదు. నీకు ఎటువంటి కష్టం కాని, చిక్కు కాని, భరింపజాలని భావోద్రేకం కాని ఉన్నట్లయితే, ఏ సమయంలోనైనా, ఎక్కడయినా ఆయనకు ప్రార్థన మూలంగ తెలియజేయి. అది తక్షణమే పోతుంది. అది నాకు తెలుస్తోందో లేదోనని చింతించవద్దు. నీ ఉద్దేశం ఏదోవిధంగా నెరవేరుతుంది.

మన ప్రగతి మార్గంలో ఒకదాని వెంబడి మరొకటిగా అనేక విభిన్న పరిస్థితులు యీదశలో వస్తాయి. కాని అక్కడ నెలకొని వున్న పరిస్థితి ఎట్టిదన అభ్యాసి స్వప్రయత్నంచేతనే ఆదశను దాటి తరువాతి దశకు చేరడానికి యత్నిస్తూ అక్కడ దివ్యశక్తి యొక్క ప్రవాహ బలాన్ని తట్టుకొనే శక్తిలేక వెంటనే క్రిందకు జారుతాడు. సమర్థుడైన గురువు యొక్క శక్తి మాత్రమే అతడిని నిలిపివుంచి దానిని అధిగమించునట్లు చేస్తుంది. మరీ ఉన్నత దశలలో ప్రవాహ బలం మరింత

అధికమౌతుంది. దానికి కారణం దైవశక్తి యింకా సూక్ష్మమై ఉంటుంది. సహజంగా ఆ సూక్ష్మశక్తి మరింత బలీయమౌతుంది.

సూక్ష్మమైన ఈ శక్తి చాలా శక్తివంతమైనది. కాబట్టి అభ్యాసి ఉన్నత స్థితులలోనికి పైకి చేరుకునే దానికి స్వయంగా ఎంత ప్రయత్నించినా బలవత్తరమైన ఈ శక్తి ప్రవాహమువల్ల అతడు క్రిందికి త్రోసివేయ బడతాడు. ఆ సందర్భాల్లో ఈ ప్రవాహము మధ్యనుండి అభ్యాసిని పైకి లాగి సత్తత్వ దర్శనాన్ని అతడు పొందేటట్లు చేయగలిగింది, గురుదేవుల చైతన్యశక్తి మాత్రమే.

MASTER'S PRESENCE మాస్టర్ యొక్క ఉనికి

నియమిత కాలంలో ధ్యానానికి కూర్చొనాలనే నీ కోరిక ప్రబలమై వృద్ధి చెందడం నాకు సంతోషకరంగా ఉంది. ఇది నిస్సందేహంగ ఉత్సాహాన్ని కలిగించే ఒక శుభసూచకము. కాని ప్రియ సోదరా, నీవు నన్ను మాత్రం అలక్ష్యము చేస్తావని నేననుకోవడం లేదు. నీవు నన్ను వదలకుండ ఉండడానికి నిర్ణయించుకుంటే, నేను ఎల్లప్పుడు నీ పక్కనే ఉండడాన్ని నీవు గమనిస్తావు. సకాలంలో అది నీకు అనుభవానికి వస్తుంది.

MASTERS SPIRITUAL DESIRE గురువర్యుల ఆధ్యాత్మిక అభిలాష

మనఃపూర్వకముగా శాశ్వత సత్యప్రాప్తిని అన్వేషించే ప్రతియొక్కరికి, దివ్యత్వ స్థితి అందించడానికి నేను సంసిద్ధంగా ఉన్నాను.

పరతత్వం సాధించడానికి కావలసిన అన్ని సహాయాలు నా శక్తిమేర చేస్తాను. కాని మీవంతు ప్రయత్నమే దీనికి ముఖ్యమైనది. మీరు ధృఢ నిశ్చయంతో, త్రికరణశుద్ధి ప్రయత్నలోపం లేకుండా సాధించాలి. ఇదే మీయందరికీ నా ప్రార్థన.

ఆశించిన గమ్యము చేరడానికి, మానవాళి ఆశలు ఫలింపచేయ డానికి, ఆయన కృప మనలను నడుపుగాక తథాస్తు.

గురువర్యుల ఆశీస్సులు భువికి అవతరించుగాక! నిరాశా బంధముల నుండి అందరినీ సహజమార్గము వాస్తవిక శాంతి ముక్తివైపు నడుపుగాక! తథాస్తు!

మీరందరేకాక, సకల జీవకోటి తమవంతు గట్టి ప్రయత్నంతో రుచిలేని రుచి అయిన సత్త్వమును, అతి తొందరగా పొందగలరని ఆ శక్తిని మీకు ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తున్నాను. మీరందరూ ఆ వెలుగును దర్శించాలని కోరుకుంటున్నాను.

మనమందరము, మన పక్షపాత వైఖరిని విడిచి, ముక్తిని ప్రసాదించే ధర్మమార్గములోకి పయనిద్దామని, నేను మనఃపూర్తిగా ప్రార్థిస్తున్నాను.

సర్వప్రాణులు తమ తమ నిజతత్వాలను తెలుసుకునేట్లు వారి అంతరంగము మేల్కొనుగాక అనే ప్రార్థనతో ముగిస్తాను. తథాస్తు

MASTER'S WORK - OBSTACLES మాస్టర్ పని - అడ్డంకులు

మరొక యిబ్బంది కూడ వుంది. అది నాకాలంలో ఎక్కువ భాగం మీ అందరి కోసం వినియోగించబడుతోంది. దీనివలన సాధారణమైన దైవకార్యానికి వినియోగించడానికి చాలినంత సమయం నాకు దొరకడం లేదు. ఆ విధంగా అనవసరంగా నా కాలాన్ని వినియోగించుకునే వారెవరు? వారిలో ఎక్కువమంది తమలో నిజానికి స్వల్ప మాత్రమైన దైవ కాంక్ష లేనివారే. సరైన రీతిలో వారు 'విధేయులై' వుండగలిగినట్లయితే నా సమయంలో ఎక్కువ భాగాన్ని మిగుల్చుకోవడం సాధ్యం అవుతుంది. నిస్సందేహంగా వారు దాన్ని పొందాలని కోరుకుంటారు. కాని దానికి భక్తి, ప్రేమలతో అర్పించుకోడానికి యిష్టపడరు. అయినప్పటికి నా మట్టుకు నేను దానిని ఏ మాత్రం లెక్క చేయను. ఎందువలనంటే నేను దానికే నియోగింపబడినానని భావిస్తాను. కావున నా సేవలన్నింటికి నాపై వారు ఏమాత్రమైన జాలి చూపెడితే, నా సమయంలో కొంతభాగమైన మిగుల్చుకొని యిత వ్యవహారాలకు నన్నునేను వినియోగించుకోగలను. అభ్యాసి తాను ఎట్లుండవలెనో ఆ విధంగా తయారయినట్లయితే, అతడు నానుండి దానిని తనంతట తానే గ్రహించడం మొదలెడుతాడు.

MATERIALISM భౌతికవాదం

ప్రపంచము నేడు క్లిష్టదశలో సాగుచున్నది. రోజురోజుకు రాజకీయ పరిస్థితి చాల క్లిష్టమై పోవుచున్నది. ఆర్థిక స్థితి కడు నిరుత్సాహకరముగా నున్నది. నైతిక, మతపర, సాంఘిక పతనము రమారమిగా చివరదశ నందుకొన్నది. అన్నిచోట్ల అశాంతి, భద్రతారాహిత్య, విద్వేష వాతావరణముతో నిండిపోయినవి. ప్రతిదేశము తన పొరుగుదేశమును అసూయా దృష్టులతో చూచుచు, తన సమస్త శక్తులను పొరుగుదేశమును దోచుకొను మార్గములు వెదకుటకై వినియోగించు చున్నది. ప్రపంచ రాజకీయ నాయకులకీ విషయములు తెలియక పోలేదు. వారు ప్రపంచము ఎదుర్కొనుచున్న వివిధ సమస్యలను సంతృప్తికరముగా పరిష్కరించుటకు మార్గములు వెదకుచున్నారు. కాని, ఈ విషయమున నెలకొల్పబడిన సమస్త సంస్థలును మొత్తము మీద ప్రోత్సాహకర ఫలితములను సాధించినట్లు కానవచ్చుట లేదు. గొప్ప రాజకీయవేత్తలు, నాయకుల మనస్సులలో ప్రధాన స్థానము పొందియున్న ప్రపంచ శాంతి సమస్య కేవలము ఎండమావివలె వుండిపోయినది.

భారతదేశ వ్యవహారముల పరిస్థితి కూడ ఏమంత తృప్తికరముగా లేదు. దేశమంతటను విభేదములు, స్వపక్షపాత భావములు ముమ్మరముగానున్నవి. స్వార్థపరత ప్రముఖపాత్ర వహించి యున్నది. నైతిక సూత్రములు నిరాదరింపబడినవి. ఆహార సమస్య చాల కఠిన సమస్యగా నున్నది. ఇన్ని యున్నప్పటికిని దేశము పురోగమించుచున్నదని మనలో కొందరు భావించుచున్నారు. మనదేశము స్వచ్ఛమైన భౌతికతా వాదముపై నాధారపడిన పాశ్చాత్య దేశముల నాగరికతా విధానము వైపు క్రమక్రమముగా సాగిపోవుటే పురోగమనమునకు గురుతుగా వారు తీసికొందురు. ఇక, భౌతికవాద శకము పరిసమాప్తి కావలెను. పాత పద్ధతులు మారి క్రొత్త పద్ధతులు నెలకొనవలసియున్నది. విద్యుచ్ఛక్తి, అణుశక్తులపై నాధారపడి యున్న నేటి ప్రపంచ నాగరికతా నిర్మాణము ఇంకెంతో కాలము నిలువబోదు. త్వరలోనే అది కూలిపోవలసి యున్నది. వాతావరణము యావత్తును సంపూర్ణ భౌతికతా భావముయొక్క

విషపూరిత ప్రభావముతో నిండిపోయి, తన్నిర్మూలనము మానవ సాధ్యము కానంతమేరకు పోయినది.

నా దృష్టికి గోచరమగు ప్రపంచ స్వరూపమును చదువరులకు చూచాయగా కనబరతును. మీరు నమ్ముడు, నమ్మకపొండు. నేనతీంద్రియ స్థితిలో గమనించి చెప్పు ప్రకృతి పరిణామమిది.

ప్రస్తుత పరిణామ ఫలితముగా దారుణమగు మార్పులు కాన వచ్చును. క్రొత్త ప్రపంచపు తీరుతెన్నులు నేడు మనము చూచుదానికంటే కడు భిన్నముగా నుండును. గ్రేట్ బ్రిటన్ దశ దుఃఖజనకముగా నుండును. అందులో కొంతభాగము, అనగా దక్షిణభాగము సముద్రములో మునిగిపోవును. లండన్ నడుమను అగ్నిపర్వత శక్తి అంతర్భూతముగా పనిచేయుచున్నది. కొంతకాలమునకది అగ్నిపర్వత స్ఫోటనముగా పైకి పొంగును. గల్ఫ్ స్ట్రీమ్ తనదారి మార్చివైచును. ఆ దేశము విపరీతముగా చల్లబడిపోవును. ఐరోపా దేశపు స్థితి కూడ అట్లే యుండును. చిన్నదేశములు రూపుమాసి పోవును. రష్యా భవిష్యత్తు అంధకార మయమై యున్నది. అది నిలువబోదు. రష్యాయొక్క ఆయుధమే దాని తలదగ్గర పిస్తోలుగా పనిచేయును. కమ్యూనిజమునకు దాని మాతృభూమిలోనే శ్మశానవాటి కాచుకొని యున్నది. అమెరికా యావత్సంపత్తిని కోల్పోవు ఆపదలో నున్నది. కొంతకాలమునకు ఆ దేశము బికారిగా తయారుకాగలదు. దాని శక్తి, గొప్పతనమును దానితో పాటే మునిగిపోనున్నవి. భారతదేశము తన ప్రాచీన వైభవమును తిరిగి పొందనున్నది. అది తన ప్రభుత్వము క్రిందనే ప్రాముఖ్యము నందుకోగలదు. దాని ఆధిక్యము బహుదూరము వ్యాపించును. ప్రపంచమంతయు దానివైపు మార్గదర్శకత్వమునకై ఎదురు చూడనున్నది. కాని భారతదేశమునకు గూడ ప్రపంచ పరిణామములో భాగము కలదు. తిరుగుబాటు సూచనలు దేశములో తలయెత్తుచున్నవి. దేశములో ఒక భాగము అనగా బెంగాలులో తూర్పు భాగము సముద్రములో మునిగిపోవును. అగ్నిపర్వత శక్తి కూడ జాగృతమయి యున్నది. అది కొన్ని భాగములకు, ముఖ్యముగా బీహారు రాష్ట్రమునకు విపరీత నష్టము కలిగించును. సుదూర భవిష్యత్తులో దక్షిణ పీఠభూమి యొక

ద్వీపముగా మారి పోవచ్చును. ప్రపంచమంతటను విపరీతముగా రక్తపాతము జరుగవచ్చును. బహుకారణముల మూలమున ప్రాణనష్ట మెంత అధికముగా జరుగనున్నదనగా ప్రపంచ జనసంఖ్య చాల వరకు తగ్గిపోవును. ఎముకలు, బూడిదలపై ప్రపంచ పునర్నిర్మాణము జరుగును. భారతదేశమున ఆధ్యాత్మికతపై ఆధారపడిన ఒక నూతన నాగరికత పుట్టును. కొంతకాలమునకు అది ప్రపంచ నాగరికతగా పరిణమించును. ఆధ్యాత్మికతను ఆధారము చేసికొనక ఏ దేశముగాని, ఏ జాతిగాని జీవింపజాలదు. ప్రతి జాతియు తన అస్థిత్వమునకై ఎప్పుడైనను అదే మార్గమవలంబించి తీరవలెను.

MATERIALISTS భౌతికవాదులు

ఆధ్యాత్మిక సాధన కోసం వచ్చినామని చెప్పుకునే వారిలో అనేకులు ఆంతరంగిక భౌతిక ప్రయోజనాలను ఆశించిన వారే. అవి తమ అభిరుచికి, అభీష్టానికి అనుగుణంగ సరిదిద్ద బడాలని వారు కోరుతారు. వారు వాటిని పొందకపోతే, తెంచుకుని బయటకు వెళ్ళిపోతారు. ఒకవేళ పొందినప్పటికి, వారి ప్రయోజనం నెరవేరింది కనుక సాధనను కొనసాగించరు. అటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

MAYA మాయ

మన పద్ధతి ఎంత సరళమైనదంటే యీ కారణం చేతనే కొన్ని సమయాలలో దాని నిజమైన అంతరార్థాన్ని ప్రజలు గుర్తించడం చాల కష్టమవుతోంది. ప్రజలు భగవంతుణ్ణి ఆయన ఎట్లున్నాడో ఆ విధంగా సరిగ్గా గ్రహింపక తమ అభిరుచులకు, అభీష్టాలకు అనుగుణంగా మనస్సులలో సృష్టించుకున్న అనేక కృత్రిమ కల్పనారూపాలలో యిమిడ్చి ఆ విధంగ ఆయనను పూర్తిగ మాయా కోశంలో పడవేయడం వలన కష్టాలు ఉత్పన్నమవుతాయి. వారు ఆయనను ఆ విధంగానే ఆరాధిస్తారు. దాని ఫలితంగ వారే మాయలో చిక్కుకుంటారు. వేరు మాటలలో చెప్పాలంటే వారు స్థూల రూపంలో ఉన్న మాయను ఆరాధించినవారవుతారు. ఇప్పుడెవరైన వారికి దీనిని వివరించడానికి పూనుకుంటే, అతడు తమను మోసగించ ప్రయత్నిస్తున్నాడని భావించి పారిపోతారు. అనేక మాయా వర్ణములలో తమకు తాముగ అద్దబడి వారి

అభిరుచులకు అనుగుణంగ పలువన్నెల విషయాలను అందజేసే మహాత్ములనే ప్రజలు ఎక్కువగా మెచ్చుకుంటారు. అత్యంత ముఖ్యమైన యీ వాస్తవాల ఎడల శ్రద్ధ వహించక ముక్తి ఎవరికి లేదో వారినుండే దానిని పొందాలని అన్వేషించడం వారు సామాన్యంగా చేసే పొరపాటు. నిజానికి వారిలో అనేకులకు ముక్తి కొరకై ఎటువంటి కోరిక లేదు. వారు తమ ప్రాపంచిక లక్ష్యాలు నెరవేరడానికి మాత్రమే దేవుళ్లను, దేవతలను అంటిపెట్టుకుని ఉంటారు. దైవాన్ని ఆరాధించే వారు కూడ కొందరుండవచ్చు. అది ఏదో సందర్భంగా మాత్రమే అది కూడకేవలం వారి స్వార్థ ప్రయోజనాలకే. వాస్తవానికి వారు యీ విధమైన ఆధ్యాత్మిక శిక్షణను పొందడానికి అర్హులు కారు. దానికి సమర్థులూ కారు. యదార్థానికి మనం 'ఐక్యత' వైపు పయనిస్తుండగా వారు మరొక ప్రక్క 'వైవిధ్యము' వైపుకు పయనాన్ని కొనసాగిస్తూ ఆలోచనా ప్రవాహాన్ని అనేక భిన్న మార్గాలలో నడిపిస్తున్నారు. ఆ విధంగ మన భావనా శక్తి విభిన్న మార్గాలలో ప్రయోగింపబడడం వలన బలహీనమై భగ్నం కాబడి శాశ్వత సత్ప్రాప్తికై మన ప్రయత్నాలు వైఫల్యం చెందుతాయి. సాధారణంగా అటువంటి వ్యక్తులను మన సత్సంగంలో చేర్చుకోను. ఎందువలనంటే, వారికై నా శ్రమంతా నిష్ఫలం అవుతుందని నా నమ్మకం. దాని ఫలితంగా వారి కొరకు నా కాలాన్ని వృధా చేయడంకంటే ఆధ్యాత్మిక ప్రయోజనం కోసం తపించే యితరులకు దానిని ఉపయోగించాలి.

వివిధములైన భౌతికావసరముల సమకూర్చుకొను ప్రాకులాటలో తగుల్కొనియున్న పెక్కురు కఠినమును, దుఃఖభాజనమునునగు జీవితము గడుపుచున్నారు. అట్టివారు వారి జీవిత సమస్యలతో నెంతవరకు సతమతమగుచున్నారనగా వారు నిర్లక్ష్యము చేయరాని అతిప్రధాన జీవితావసరమును గాని, ఆర్థికలాభమును గాని పోగొట్టుకొనిననే తప్ప భక్తి ప్రపత్తులకు తమ కాలము వినియోగించ లేమని నమ్ముచున్నారు. ఈ భావము వారిని ధర్మపథమునుండి దూరమొనరించును. కొన్నివేళల వారీ విషయము గమనించినట్లు కనిపింపవచ్చును. కాని, వారి మనస్సులు ప్రతిక్షణము అసంఖ్యాక ప్రాపంచిక జీవిత సమస్యలగూర్చి ఆలోచించుటయందే లగ్నమై యుండును. ప్రగాఢ సంతాపమునందో, దుఃఖమునందో మునిగి యున్నపుడుతప్ప వాటిని కారణమేమన, నిరతము వారి దైవముపైపు

మరలించుట లేదు. దృష్టిలో నిలిచియుండు ప్రాపంచిక లాభమునకే వారు ప్రాథమిక ప్రాముఖ్యమిత్తురు. ఇట్లు వారు మాయలో చిక్కువడి, ఎప్పుడును అందుండి బయటపడవలెనని ఆలోచింపరు.

మాయావలయము. సాధారణముగ దీనియందే మనుజులు చిక్కుపడి వారి క్రియాకలాపములను చేయుచుందురు. వేరే మాటలలో చెప్పాలంటే రూపకల్పనకు ఇదియే హేతువనదగును. మనుజునిలో గూడ ఇది అభివృద్ధినొంది ధృఢమైన గ్రంథుల రూపమున పరిణమించినది. వాటి నిప్పుడు విశేషమగు సంకల్పబలముచే తప్ప భేదింప వీలుగాదు. ఈ గ్రంథి చిక్కివలయములందు ఉపరితలమునందే స్థౌల్యము ప్రతిబింబించునట్టి రూపమును మనుష్యుడు ధరించుచున్నాడు. బాహ్యావాతావరణము, పరిసరములు గూడ దీనిపై తమ ప్రభావమును చూపును. ఈ ప్రభావమువలన ఉద్భవించిన క్రియ ప్రతిక్రియల (Actions and Reactions) ఫలితముచే చెడునుండి మరింత చెడుగా మార్చబడినది. ఈ నిరాడంబరత పరిస్థితులు ఇవన్నియు కలసి ఒక వలవలె నేర్పడగా మనుజుడు దానిలో స్వయముగ చిక్కుబడి పోవును.

మన మనస్సులో ఈ గొప్పవిశ్వమునుగూర్చి యొక భావమున్నది. మనందరికీ తెలిసినట్లు అది భగవంతుని భౌతిక వికాసము. సాధారణముగా మార్పులేని పరమ స్థితి నుండి వేరుగా గుర్తించుటకు దానిని మాయగా పరిగణింతుము. ఏవో కొన్ని కారణములను ఆధారము చేసికొని, మాయను పలు విధముల నిర్వచింప యత్నించిరి. నిజముగా దైవశక్తియే ఈ సృష్టినంతను వివిధ రూపములలోను, వివిధాకృతులతోను ఏర్పడజేసి సక్రమముగా నెరవేరునట్లు చూచుచున్నది. మనము అన్నివేళల ఈ అనంత శక్తిచే పరివృతులమై యున్నాము. మన కార్యకలాపము లన్నింటిలోను దాని ప్రభావము కనపడును. ఒక్కొక్కమాటు మనదృష్టికి వచ్చిన ఒక వస్తువునో మరియొక వస్తువునో సత్తత్వమని భావించి, దాని నంటి పెట్టుకొని మాయాగోళమున మనము పరిభ్రమించుచున్నారము. మన యింద్రియములు, భావములు, ఉద్రేకములు దానికి క్రొత్త రంగు పులిమి, మన చేతలను

తదనుగుణముగా రూపొందించును. మూల మందున్న మార్పులేని సత్తత్వముపైపు మనదృష్టి మరలు నంతవరకు ఉద్ధరించబడుదుమను ఆశయే లేక మాయాజాలమున మనము చిక్కువడి వుందుము. మాయనుండి సూటిగా జనించిన ఈ విశాల భౌతిక సృష్టివృత్తము అనంతము. అందులో మనము చక్రము అంచువలె ఎడతెగని చలనముతో పరిభ్రమించుచు కీలకస్థానమునుండి మరి మరి దూరమైపోవుచుందుము. ప్రతివృత్తమునకు కేంద్ర మెట్లుండునో అట్లే ఈ విశాల సృష్టి వృత్తమునకు కూడా కేంద్రము గాని, ఆధారము గాని వుండవలెను. దానిని కనుగొనగల్గితిమేని మన సమస్యా పరిష్కారమునకొక ఆధారము దొరికినట్లుగును.

గడం ప్రకృతియందలి భౌతిక వస్తుసముదాయ వ్యక్తీకరణము సృష్టి యందలి మూడవ అంశమునకు సంబంధించినది. మనుజులు పలువిధములగు కోరికలను గోరుచు దీనిలో చిక్కుబడియుందురు. సాధారణముగా కాంతియుతమును ప్రకాశమానమునునగు వస్తు

జాలము మన నేత్రములు నాకర్షించును. దానినే మనము 'సత్' అని భ్రమించి అపార్థము చేసికొందుము. ప్రకాశమానమగు నిది మాయయే గాని వేరుగాదు. దీనినిగూర్చి ఎక్కువగ మాటలాడువారు సత్యమునకు చేరువగ లేరు సరిగదా ఆధ్యాత్మిక పరిధికిని మిగుల దూరముగ నున్నవారే.

మనం నిత్యం కల్పించుకుంటున్న సుఖదుఃఖాల సంస్కారాలు మన ఆలోచనల యొక్క వివిధ వర్ణచాయలు మాత్రమే. అవి ఒకదానికి ఒకటి భిన్నమైనవి కావు. కాని మన ఊహాశక్తులు పనిచేయడం వలన అవి ఆవిధంగ వర్ణపూరితం అయ్యాయి. ఉదాహరణకు దయ్యాలు ఉన్నాయనే సిద్ధాంతం ఉంది. అవి నిజమైనవి కాని, కల్పించుకున్నవి కాని; అవి ఒకరిని భయపెడతాయి, మరొకరిని భయపెట్టవు. దయ్యాలంటే భయపడేవారు తరుచుగ వాటివలన హానికి గురవడాన్ని చూస్తాము. కాని వాస్తవానికి వారు ఆ దయ్యం ద్వారా తమకు తామే హానికి గురవుతున్నారనేది నిజం. అదే మాయను దయ్యంగా భావిస్తే, మనకు అపకారం చేసేది నిజంగా మాయ కాదు; మాయే కారణమని మనకు మనమే అపకారం చేసుకుంటున్నాము. మాయయొక్క అద్దం లాంటి ఉపరితలంపై మన యీ నావ తేలుతూ మనల్ని గురువర్యులకు

బహూకరించడం కోసం లోనికి తీసుకోడానికి తన రెండు రెక్కలను చాస్తోంది. ఈ మాయా జాలమే లేకుంటే ప్రపంచంలో మన ఉనికి ఎన్నటికీ సాధ్యం కాకపోయి ఉండేది. అటువంటి యోగ్యమైన, విలువైన వస్తువును ఎన్నడైన నిందించడం, దూషించడం తగునా? ఆ విధంగా చేసేవారు దాని విలువను, ఉపయోగాన్ని సరిగ్గా అర్థం చేసికోలేకపోతున్నారు. ఈ కారణంగానే అది వారికి వికృతరూపంలో కనబడుతోంది. దాని తేజోవంతమైన భాగంతో మనం సంబంధం పెట్టుకున్నట్లయితే, అది మనల్ని యింకా తేజోవంతంగ చేస్తుంది. మాయ నుండి విడిపోయినతరువాత మనం యిక్కడ ఉండవలసిన అవసరం ఏమీ లేదు. కాని ఒక్కటే అయినటువంటి ఆ "సత్" కే దృఢంగ అంటిపెట్టుకుని ఉండడం సరైన మార్గం. ప్రతి యితర విషయం ఏమాత్రం ప్రాముఖ్యతలేనటువంటిదని భావించి అలక్ష్యంచేయాలి. ఈ విధంగ మన లక్ష్యానికి అవసరమైన ప్రతీది దానంతట అదే అనుసరించి వస్తుంది. సమస్యకు అదే అత్యంత సులభమైన పరిష్కారం.

MAYA-MOHA మాయా-మోహ

సాధనకు నిజంగా అవసరమయ్యేది మాయామోహ భావాలను అణచడం. కాని ద్వేషం, విముఖత రెండూ ప్రేమకు సరిగ్గా వ్యతిరేకమైనట్టివి. వ్యామోహం కూడ అదే తరగతికి చెందుతుంది. ఇంకా ఔచిత్యంగా చెప్పాలంటే, అది అదే విషయానికి వేరొక చివర కొన వంటిది. ఆవిధంగా వ్యామోహానికి బదులు దానికి వ్యతిరేకమైన వైముఖ్య, ద్వేషభావాలను నింపితే అది అర్థరహితం అవుతుంది. ఆవిధంగా చేయుటవలన మాయామోహ భావాలనుండి ఎన్నటికిని విముక్తి కాజాలము. దానిని సక్రమంగా భర్తీ చేయగలిగేది ఆకర్షణ, వికర్షణలు రెండూ వుండని కర్తవ్య పరాయణత మాత్రమే. అందుచే తండ్రిని తండ్రిగాను, తల్లిని తల్లిగాను, పుత్రుని పుత్రుడుగాను ఆదరిస్తూ వారి ఎడల తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించడంలో తప్పేమీ లేదు. అప్పుడతడికి రెండు భావాలూ ఉండవు. వాస్తవానికి అది నిజంగా వుండవలసిన విధంగా వుంటుంది.

MEANS అర్థం

మన లక్ష్యమును నిర్ణయించుకొన్న తర్వాత దానిని అనుభవమున సాధించుటకు సాధనోపాయములు కనుగొనుట తదుపరి సమస్య. మహాత్ములు, బోధకులు ఈ విషయమును కూలంకషముగా చర్చించి యున్నారు. వారనేక సాధనా పద్ధతులను నిర్దేశించియున్నారు. ఇవి వారు నిర్ణయించిన అంతిమలక్ష్యమును సాధించుటలో సహాయ కారులు. కాని, పరబ్రహ్మస్వరూపుడగు భగవంతుని పొందుటకు మనము ఉపయోగించు సాధనోపాయములు సంపూర్ణ లయావస్థకు కొనిపోవునవియై యుండవలెను.

మతసంబంధ శక్తి ఏదో ఒక రూపంలో, నిరంతరము ప్రవహిస్తున్న దేశము మనది. జీవిత లక్ష్యాన్ని సాధించడానికి విభిన్న మార్గాలు అనుసరింపబడుతున్నవి.మనలను నిజమైన జీవిత సారములో కలిసిపోవుటకు తోడ్పడు సాధనములే సరియైనవి. ఏ పరతత్వము నుండి మనము క్రిందకు దిగి వచ్చినామో, దానితో ఒకటై యుండుటయే మన పుట్టుక పెంపుదలలోని ఉద్దేశము. మనతోబాటు మనము ఆ అనంతత్వ సారాన్నే తెచ్చుకున్నాము. ఆ అనంతత్వంలో లయమయ్యేందుకు అవసరమైన భావనా స్వేచ్ఛకై మనము దానితో అత్యంత సన్నిహితంగా ఉండడానికి ప్రయత్నించవలెను. దీనిని మనము ఉపేక్షచేస్తే మూలములో అనంతమైయున్న సత్తత్వముతో గాక, భావనా చేతనతోనే ఉండిపోతాము. మంత్రాలు వల్లించి ప్రార్థనలు మాత్రం చేస్తే అది ఆత్మతో సంబంధం లేక సాధారణ ముఖస్తుతిగా మాత్రమే మిగిలిపోతుంది.

వాస్తవానికి, నీ పరిష్కారం ప్రక్కనే ఉన్నా మహామహాబోధకులు, ఉన్నత స్థితుల సాధనకు ఏవేవో మార్గాలను పద్ధతులను సూచించడానికే ఎప్పుడూ చాలా చురుకుగా యోచించినారు. అంతరాత్మను చేరుటకు మార్గమే దైవమును చేరడానికి కూడ అతి దగ్గరి మార్గము. జీవిత లక్ష్యాన్ని సాధించడానికి అత్యంతసులువైన మార్గాన్ని అందించి, నాపూజ్య గురుదేవులు - ఫతేఘడ్ వాస్తవ్యులు సమర్థగురు మహాత్మ శ్రీ రామచంద్రజీ మహారాజ్ గారు, ఈ విషయంలో మానవాళికి అద్భుత సేవ చేసినారు. వారు సూచించిన సాధనా మార్గాలు ఎంత

సులభమైనవంటే, ఆ సౌలభ్యమే, అవి సామాన్యుల అవగాహనకు రాకుండా, వాటికి ముసుగైనది. సూక్ష్మాతి సూక్ష్మ వ్యక్తిత్వాన్ని ప్రాప్తింపచేసుకొనేదానికి సూక్ష్మములైన మార్గాలే అవసరము.

పరమాత్మ సరళుడు, సూక్ష్మాతిసూక్ష్ముడు. అత్యంత సూక్ష్మ మైన పరమాత్మను సాక్షాత్కరింప చేసుకొనుటకు దానికి తగినట్లుగానే సరళము, సూక్ష్మ మైన సాధనా మార్గములనే అనుసరించవలెను.

సహజమార్గ పద్ధతి, లేక సత్ తత్వ ప్రాప్తికి సహజమైన మార్గములోని ముఖ్యాంశములను కొన్నింటిని నేనీనాడు మీ ముందుంచుతున్నాను. ప్రాపంచిక జీవితంలో సాధారణ నిత్యకృత్యానికనువుగా సులభంగా మలచుకోగలిగే అత్యంత సరళ, సహజ పద్ధతులలో యీ విధానం నడుస్తుంది. మనస్సును, ఇంద్రియాలను అణచివేసే ఉద్దేశంతో చేసే కఠోర తపోనియమాలను, శరీరాన్ని శోషింపచేసికొనే విధానాలను వేటినీ యిది అనుమతించదు.

సహజమార్గ విధానం ఎంత సరళమైందంటే ఈ కారణంగానే ప్రజలు దీనిని బాగా అర్థం చేసుకోలేదు. వారు శాశ్వత సత్వప్రాప్తి చాలా కష్టమైనదని, దానికనేక జన్మల, యుగాల తరబడి పట్టువీడని శ్రమ అవసరమనే భావంతో వుంటారు. అయితే సత్ తత్వాన్ని గురించి అస్పష్ట భావాలతో నిండియుండి, దానిని సిద్ధింపజేసుకోవడానికి క్లిష్టమైన పద్ధతులననుసరించే వారికి అది కష్టం కావచ్చు. వాస్తవానికి మానవుడు కాంక్షించే ఆ సత్ తత్వ ఎంత సరళమైనదంటే దాని సరళత్వమే దానికి అడ్డుతెర అయింది. సరళమైన దానిని సరళ పద్ధతులద్వారానే సాధించగలం. అందువలన సరళమైన దానిని పొందడంలో నిశ్చయంగా విజయాన్ని కలిగించేవి అత్యంత సరళ విధానం మాత్రమే.

నేలపై నుండి సూదిని వ్రేళ్ళతో సులభంగా ఎత్తగలం. కాని దానికై బరువులెత్తే యంత్రాన్ని (క్రేన్ను) ప్రయోగిస్తే అది అసాధ్యమౌతుంది. శాశ్వత సత్వప్రాప్తి విషయం కూడ సరిగ్గా అటువంటిదే. అందుచే అత్యంత సరళమైన శాశ్వత సత్వప్రాప్తికి చెప్పబడిన అస్తవ్యస్త విధానాలు, క్లిష్ట పద్ధతుల వలన ప్రయోజనం నెరవేరదు. పోగా అవి సాధకుడు తనకు తానుగా

సృష్టించుకొనిన చిక్కులలో జీవితపర్యంతం ఇరుక్కొనేటట్లు చేసి బయటకు రాకుండా చేస్తాయి. వాస్తవానికి శాశ్వత సత్యప్రాప్తి అంటే నరాలు, కండరాలతో ఆటలపోటీ కాదు; కఠోర తపోనియమాలు శోషణతో కూడి వున్న శారీరక యత్నమూ కాదు; అంతఃస్థితి తన యథార్థ

స్వరూపానికి మార్పునొందుటయే శాశ్వత సత్యప్రాప్తి. దానినే సహజమార్గం పరిగణనలోకి తీసుకొంటుంది. అనవసర విషయాలను పరిగణలోనికి తీసుకొనదు.

స్థాల్యతను మరింతగా పెంచే మార్గాన్ని మనము ఒకవేళ అనుసరిస్తే సత్ తత్వ దర్శనానికి మనము చాల దూరంలో ఉండిపోతాము.

MEAT EATING మాంసాహారాన్ని తినడం

ఆధ్యాత్మికపరుడైన వ్యక్తి మాంసాహారాన్ని తినకూడదని నా గురువర్యులు చెప్పుతుండేవారు. నేను అదే పద్ధతిని అనుసరిస్తాను. నిజానికి మాంసాహారాన్ని అలవాటుగా తిన్న మహాత్ములు వున్నారు. మాంసాహారాన్ని వదులుకోవాలి.

MEDITATION ధ్యానం

అభ్యాసకులకు విజయము పొందుటకు గల రహస్యమును తెలియజేయుటకై యింకనూ కొన్ని వాక్యములు చెప్పుచున్నాను. ధ్యానమన్నది ఆధ్యాత్మికతకు పునాదివంటిది. నిజమైన గమ్యస్థానము ముందుంచుకొని ధ్యానము చేసిన, మీరు తప్పక గమ్యస్థానము చేరుదురు. గమ్యస్థానము దగ్గరకు చేర్చు అనేక మార్గములు గ్రంధములందు వివిధములుగా తగినంత చర్చింపబడి యున్నవి. సరిగా నడిపింపబడినచో గమ్యస్థానము చేర్చుటకు సహాయపడు బాహ్యశక్తులుకూడ కలవు.

ఏదో ఒక విధముగ భగవంతుని చేర వారు కృతనిశ్చయులై యున్నచో, గురుకృప వారిపై పనిచేయును. ఈ సందర్భములో, ఆవరించియున్న పొరలను చీల్చి, చిక్కులను తొలగించగల 'ప్రాణాహుతి' శక్తి గల గురు సహాయమువల్ల మాత్రమే వారి పరిస్థితి చక్కబడునని చెప్పగోరుచున్నాను. అలంకారికముగ పద్మములని (Lotuses) పిలువబడు చక్రముల (Chakras) పై ధ్యానము చేయవలసినదిగా అభ్యాసికి చెప్పబడును. రాజయోగ ప్రాథమిక దశలో ధ్యానము చేయవలసిన అవసరమేమియని కొందరు ప్రశ్నింపవచ్చును. సమాధానము సులభము, స్పష్టమునై యున్నది. చంచల స్వభావమునకు అలవాటుపడిన మన వ్యక్తిగత మనస్సును ఒక స్థానములో నిల్పుటకు ప్రయత్నించుచున్నాము. ఈ అభ్యాసము వలన మన వ్యక్తిగత మనస్సును సరియైన మార్గములో ఉంచుచున్నాము. ఎందువల్లననగా అది దీని స్వభావమును మార్చుకొనుచున్నది. దీని యనంతరము సహజముగా మన ఆలోచనలు తప్పుడు మార్గమునకు పోవు.

ధ్యానములో హృదయమందు దృఢ సంకల్పము కల్గియుందుము. అది దాని పరిసరములకును వ్యాపించును. అక్కడనుండి మన సంకల్పము శరీరమందలి చక్రములకన్నింటివరకు వ్యాపింప నారంభించును. ఆ విధముగ అన్ని చక్రములు ప్రకాశింప నారంభించును. మన సంకల్ప వృత్తము వివిధ ప్రాంతముల గుండా బోవుచు చిట్టచివరకు అత్యంత అంతర్గత వృత్తమున నిమగ్నముగానారంభించును. అచ్చట కొన్ని సమయములందు మిరుమిట్లు గొల్పు కాంతిని చూడగలము. ఎందువల్లననగా నీ హృదయమునుండి ప్రస్తుతము నీవున్న స్థానమువరకు నీవొక మార్గమేర్పరచుకొంటివి. ఆ తరువాత నీవు పురోగమించుచున్న కొలది ఆ కాంతి అదృశ్యమై పోవును. అంతేకాక వివిధ మాయా స్థితులతో నీకు సంబంధము

కల్గును. ఆ మిరుమిట్లు గొల్పు కాంతి అచ్చటనే ఉండును. దానిని దాటగానే పూర్తి ప్రశాంత వాతావరణములో నున్నట్లు తెలిసికొనగలము.

ఇచ్చట భగవత్సామ్రాజ్యము ప్రారంభమగును. ఆ తరువాత వివిధములైన స్థితులగుండా మనమందరము పోవలసియున్నది. అవియన్నియు ఈ సందర్భమున ధ్యానము అను శీర్షిక క్రింద చర్చించుట అనవసరమగుటచే విడిచి వేయుదుము. ఇప్పుడు నీ ధ్యానము నిన్ను ముఖ్య గమ్యస్థానమునకు తీసికొనిపోవుచున్నది. హఠయోగాభ్యాస మిట్టి ఫలితము నీయజాలదు. 'ఆజ్ఞా' చక్రము అది పని చేయదు. రాజయోగములోని భాగమైన ధ్యానము మాత్రమే నిన్ను చివరివరకు తీసికొని పోవును. కేంద్రమును జేరుటకు అన్యోపాయము లేదు. తరువాత కేంద్రమునుండి వచ్చిన యొక సంకల్పమే యింత పెద్ద ప్రపంచమును సృష్టించినదని తెలిసికొంటిమి. మన చెడు ప్రవర్తనచే పాడైపోయినను, అట్టి కేంద్రశక్తియే మనయందును గలదు.సహజమగు ఆ శక్తినే మనముపయోగించెదము. ధ్యానము ద్వారా ఆ శక్తినుండియే పనిచేయుదుము. ఈ విధముగా సహజముగా, ప్రకృతి శక్తితోనే ముందునకు సాగుదుము.

మనము ధ్యానించు సమయమున మనలోని కేంద్ర శక్తి జాగృతమగును. మూగుచున్న మేఘములనది తొలగించి, నశింపజేయును. అభ్యాసికి మాత్రమే అది తెలియును. అనుభవపూర్వకముగా మాత్రమే యిది తెలియనగును. వెంటనే శాశ్వతానందమున ఈదులాడుచున్నట్లు గమనింపగలవు. సర్వము నిక్కడ అంతమగును. ఇచ్చట ప్రపంచముతో సంబంధముండదు. మనస్సు శిక్షితమైనది. దానియంతటనదే క్రమబద్ధమగును. ఇంద్రియములు వశము కానారంభించును. వానిపై నీకాధిపత్యము వచ్చును. నీపై నీకు ఆధిపత్యమనగ, ప్రకృతిపై ఆధిపత్యమన్నమాట. మార్గము సుగమము కాగానే, ప్రకృతి యొక్క కార్యము నీ ఆధీనములో నున్నట్లు కనుగొనగలవు. అనగా నీయంతట నీవే పని ప్రారంభింతువు.

మేము నొక్కి చెప్పుచున్న పద్ధతి సమర్థుడైన గురుసహాయమున హృదయముపై ధ్యానించుటతో ప్రారంభమగును. ఆ గురువు పరిపూర్ణత పొంది 'ప్రాణాహుతి' శక్తి కలిగినవాడై

యుండును. అట్టి గురువు మన ఆధ్యాత్మికాభివృద్ధికి ఆటంకములను తొలగించును. అతనినుండి వచ్చు ఆధ్యాత్మికపు కెరటములు మన హృదయము లోనికెడతెగక ప్రవహించి రోజురోజునకు మనలో ప్రశాంతతను పెంచును.

సామర్థ్యముగల గురువు యొక్క ఎకైక మార్గము మార్గదర్శకత్వమున ధ్యానాభ్యాసమును చేయుటయే. నిరంతర ధ్యానాభ్యాసము చేత మనస్సు నిశ్చలమును, ప్రశాంతమును అగును. కూడని తలపులు బాధించుట మానివేయును. ప్రారంభదశయందు సాధకులు ధ్యాన సమయమున నిలకడలేని మనస్సంచారము గూర్చి పెట్టుకొను మొఱలు నేను తరచు వినుచుందును. ధ్యానాభ్యాసమునందు తొలినాటినుండి మనస్సు నిశ్చలమైయుండవలెనని వారాసింతురు. వివిధ భావములు, యోచనలు మనస్సున తిరుగాడుట చూచి వారు మిక్కిలి కలతనొందెదరు. వారికి నేనొక విషయము విశదపరచవలెను. మనస్సుయొక్క నానావిధములైన కార్య కలాపములను చక్కదిద్దుటే మన ప్రయత్నము కాని మనస్సును పనిచేయని స్థితియందుంచుట కాదు. అది సహజముగా పనిచేయు చుండుట ఆపగోరము. దానినొక క్రమబద్ధమును, సుశిక్షితమునగు స్థితికి కొనిపోజూతుము. తొలినుండియు మనస్సు యొక్క పోకడలను ఆపగలిగియుండినచో మనము జ్ఞానసాధన చేయవలసిన అవసరమే యుండదు. ఆ ఉద్దేశ్యమును సాధించుటకు ధ్యానమే మార్గము. దాని సహజ ఫలితముగా అనతికాలములోనే మానసిక కేంద్రీకరణ సిద్ధించును. ధ్యానకాలమందంతయు మనస్సున ప్రవేశించెడి అన్యోద్దేశ్యములను, యోచనలను నిరాదరణ చేసి, ధ్యానము సాగించుటయే యిందుకు తగు పద్ధతి.

సాధారణముగా ధ్యాన సమయమున అసంఖ్యాకములగు ఆలోచనలు మనస్సున చొరబారునని అనేకులు మొరపెట్టుదురు. వారు తమ మనస్సులను నిశ్చలస్థితికి తీసుకురానంతవరకు వారి సాధనలో లోపమున్నదని వారనుకొందురు. కాని, అది సరికాదు. మనము ధ్యానము చేయుచున్నాము కాని, మనస్సును కేంద్రీకరించుటకు సాధన చేయుటలేదు. ధ్యానకాలమున మన మనస్సును కలతపెట్టు అన్యాలోచనలను సరకు చేయక

తదేకముగా ధ్యానముతో సాగిపోవలెను. ఆలోచనా స్రవంతి మన నిలకడలేని చేతన మనస్సు యొక్క కార్యకలాపముల వలన ఉత్పన్నమగుచున్నది. మన చేతన మనస్సు ఆలోచనలను రూపొందించుకొనుచు అటునిటు తిరుగాడు చున్నను మనము అంతశ్చేతన మనస్సుతో ధ్యానమునందు లగ్నమై యుండవచ్చును. దీనివలన మనకు కలిగెడి నష్టమేమియు లేదు. కావలసినంత సాధన చేయగా క్రమేణా చేతన మనస్సు కూడ చక్కగా రూపొంది అంతశ్చేతన మనస్సుతో సమ్మేళనము సమకూర్చుకొననారంభించును. ఇట్లు సాధించిన ఫలితము లోతుగా నాటుకొనిపోయి చిరకాలముండునట్టిది. చివరకు ఆత్మలక్షణమగు ప్రశాంతతయే ప్రధానమగును.

ధ్యాన కాలంలో యితర ఆలోచనలు వచ్చిన ఎడల వాటిని లక్ష్యపెట్టరాదు. వాటిని వస్తే రానిండు. కాని మీరు మాత్రము మీ పనినే కొనసాగించాలి. ఉదయం మిక్కిలి సహజమైన పద్ధతిలో సుఖాసనమున ఒక గంట కూర్చొనవలెను. ఈ పద్ధతిలోని తత్వము కావాలంటే దానిని మీకు కొంతకాలము తరువాత తెలియపరుస్తాను. మీరు ధ్యానము మాత్రమే చేయాలి. ధ్యానంలో సాధారణంగా వచ్చే భావాలు, ఆలోచనలతో పెనుగులాడ కూడదు.

ఏకాగ్రత అనేది ధ్యాన ఫలితంగా వస్తుంది. ధ్యానానికి ఏకాగ్రత కావాలని కోరుతూ అందుకు మనస్సును నిర్బంధించేవారు సాధారణంగ అపజయాన్నే పొందుతారు. ఈ పద్ధతులను అభ్యసించే కాలంలో, మనస్సును అతిగా నిర్బంధించక మామూలు పద్ధతిలోనే కూర్చోవాలని గుర్తుంచుకోవాలి. ఉదయాన్న మిక్కిలి సహజ పద్ధతిలో ఒక గంట సేపు సుఖాసనమున కూర్చొనాలి. ధ్యానానికి అరుణోదయ కాలంలో కూర్చొనడం మంచిది. అది సాధ్యము కాకపోయినట్లయితే, అభ్యాసికి అనుకూలమైన ఏ నిర్ణీత సమయాన్నయినా కూర్చొనవచ్చు. బాహ్య విషయాలవలన కలతచెందక మీ పనిని మీరు కొనసాగించాలి. అభ్యాసమును మరింత నిమగ్నతతో సాగించాల్సిన అవసరాన్ని మీరు గుర్తించడానికి అవి ఒక విధంగా సహాయపడుతున్నాయని భావించాలి.

మీరు ఎంత సమయం అయినా ధ్యానం చేయవచ్చు కానీ మానసిక అలసట ఉండకూడదు.

నిర్దేశించిన విధంగా నీవు ధ్యానము తప్పక చేయాలని చెబుతాను. కనీసం కొంతకాలమైన, అదికూడ కేవలం ప్రయోగం కొరకు చేయాలి.నీవు ఏదీ చేయలేకపోయినట్లయితే నీ మనస్సులో నేను (రామచంద్ర) నీ ఆలోచనలో మునిగి ఉన్నానని మాత్రం ఊహించుము. నీ తీరిక ఘడియలలోను, నడచుచున్నప్పుడు, ఏదైనా శారీరక పరిశ్రమ చేస్తున్నప్పుడు యీ విధంగా చేయి. ఇది పూజ కాదు; ఎటువంటి సాంప్రదాయకబద్ధమైన తంతు కాదు. శరీరసంబంధమైన ముద్రల ప్రభావము లేకుండ హృదయాన్ని నిర్మలంగ ఉంచుకోడానికి, ఇంద్రియాలను వాటి లక్ష్యాన్నుండి మళ్ళించి అంతర్ముఖంగ లోపలికి మరల్చడానికి గల పద్ధతిని తెలుసుకోవాలని కోరుతున్నావు. దీనికి సమాధానంగా, ధ్యానం మాత్రమే యీ విషయాలన్నింటికి సరిపోతుందని నేను చెప్పగలను.

హృదయాన్ని రెండు భాగాలుగా విభజించాను. దాని వివరాల జోలికి పోదలుచుకోలేదు. అవి అభ్యసించి అనుభవాత్మకంగా గ్రహించ వలసిన విషయాలు. అయితే సంస్థలోని ప్రశిక్షకుల (Trainers) కు వారు చేయవలసిన పని అంతా వాటితోనే ఉంది. కనుక యివి పూర్తిగా స్పష్టం కావింపబడినాయి. వివిధ ప్రకృతి శక్తులు హృదయంలో దాగి ఉన్నాయి. వాటినుండి సంప్రాప్తించిన శక్తి దుర్వినియోగం కాకుండా ఉండడం కోసం అది వెల్లడి కానటువంటి రహస్యంగా ఉండిపోయింది.

నిమ్నస్థితిలో ఉన్న హృదయం పరివర్తన మార్గాన్ని ఏ విధంగా అవలంబిస్తుందో అనేది

అంత సులభంగా అర్థం కాని సమస్య. ఈ పరమ రహస్యాన్ని వివరించడానికి మాటలు దొరకవు. దానిని "మారిన దశ, జీవిత పరిణామం" అని మాత్రమే చెప్పగలను. అప్పుడు హృదయం దుష్టమానసిక కార్యకలాపాల నిలయంగా కాక, ప్రకృతి కార్యరంగంగా మారుతుంది. సర్వము సత్ అవుతుంది. హృదయం కూడ, శారీరకంగా దాని స్థానంలో అది ఉన్నప్పటికి, మారుతుంది. 'L' 'U'గా మారుతుందని చెబితే అది మరింత అర్థం కాని విషయం. కాని దానిని

విశదీకరించడానికి "నిశ్శబ్దం" అనే మాట మాత్రమే బాగా సరిపోతుంది. పుస్తకాన్ని మరో మాటు చదవమని అర్థిస్తున్నాను. నీవు ఆవిధంగా చేస్తే, దానిలో నీ సంశయాలన్నింటికి సమాధానాలు నాకు అత్యంత ప్రీతిపాత్రమైన అభిప్రాయాన్ని మీ ముందు వ్యక్తం చేస్తున్నాను. ఈ జగత్తు ఏ విధంగా ఉద్భవించిందో ఆలోచించడానికి మారుగా దానిని సృష్టించిన ఆ పరమాత్మను (Being) శ్లాఘించాలని నేను చెబుతాను. ఈ అద్భుతమే సృష్టి ఏవిధంగా ఏర్పడిందో మీకు వెల్లడిస్తుంది. కాని ఎప్పుడు? సత్ అయిన ఆ పరమాత్మని (Real Being) ఆయన యదార్థ స్థితిలో తెలుసుకున్నప్పుడు మాత్రమే.

పగటి పూట ధ్యానం చేయడానికి వీలుకానప్పుడు నీవు పడుకునేటప్పుడు గా లేక అర్ధరాత్రి అయిన కొంత నిద్రించిన తరువాత పరిసరాల నిశ్శబ్దంగా ఉన్నప్పుడు కాని చేయవలెను. అటువంటప్పుడ సాయంకాలం చేయవలసిన నిర్మలీకరణపద్ధతిని మొదట చేయవలెను సుమారు పదిహేను నిమిషాలు దానిని చేసిన తరువాత, నిర్దేశించిన ప్రకారం ధ్యానాన్ని సుమారు ఒక గంట సేపు చేయుము.

ధ్యాన వస్తువు సూక్ష్మ మైనదైన దానిపై చేసే ధ్యానము సూక్ష్మ మైనదనే విషయము అందరూ అంగీకరించినదే. అందువలనే సహజమార్గములో, హృదయములో దివ్యజ్యోతి ఉన్నదనే భావనతో మాత్రమే ధ్యానము చేయవలెనని మనము సూచిస్తాము. ఉపనిషత్తులు కూడా దీనిని స్థిరపరుస్తున్నవి. దివ్య తేజస్సు శక్తి ప్రసారము (ప్రాణాహుతి) ఆధారంగా ఈ విధానము రానురాను సూక్ష్మతరంగా మారి చివరకు సూక్ష్మాతి సూక్ష్మమౌతుంది.

హృదయంపై ధ్యానం అనేది అత్యంత సులభమైన పద్ధతి అని ఆయన ఉపదేశించారు. ఇది యి సంస్థలో అనుసరించబడుతోంది. ఇతర చోట్ల నాసికాగ్రం, భ్రూమధ్యము మొదలైన కొన్ని యితర స్థానాలపై ధ్యానం చేయమని బోధిస్తారు. అవి కూడ కొంతవరకు ఉపకరించవచ్చు. కాని నా అభిప్రాయంలో హృదయంపై ధ్యానం అత్యంత సులభము, ఫలప్రదము అయినట్టిది. "రాజయోగ ప్రభావం"లో యీ విషయాన్ని తగినంతగ చర్చించి యున్నాను. మనం యింత వరకు బాహ్య విషయాలపై లగ్నమై ఉన్నాం. కాని యిప్పుడు మనస్సును లోనికి మరల్చి

అంతర్ముఖులం కావాలి. మన ప్రయత్నాలలో విజయాన్ని పొందినప్పుడు మనం స్వతస్సిద్ధంగానే ఆధ్యాత్మికానుభవాలను పొందడం ప్రారంభిస్తాం. ఆధ్యాత్మిక మార్గంలో మన ప్రయాణం నిరాటంకంగా సాగిపోతుంది.

సాధారణంగా మీకు హృదయ స్పందనలు కలిగేచోట హృదయంపై ధ్యానం చేయమని నేను సలహానిచ్చెదను. దాని దృశ్యం హృదయ మండలం అంతా విస్తరింప చేయాలని నా ఉద్దేశం కాదు. అందుచే అభ్యాసి పైన చెప్పినట్లుగ, ధ్యానం చేయడానికి హృదయాన్ని తెలుసుకోవాలి,

సహజ మార్గ విధానం పరతత్వంకు మిక్కిలి సన్నిహితంగా వుండి, సూక్ష్మపద్ధతులపై నడుస్తుంది. అందుచేతనే యిది ఎంతో సరళం, సహజం అయినప్పటికీ సామాన్యులు అర్థం చేసికోలేరు. దివ్య జ్యోతి ఉందనే భావంతో హృదయంపై ధ్యానించమని అది నిర్దేశిస్తుంది. కాని విద్యుత్కాంతి లేక చంద్రకాంతివలె ఏదో ఒక రూపంలో ఆ జ్యోతిని చూచుటకు ప్రయత్నించవద్దని అభ్యాసిని ఆదేశిస్తుంది. అట్టి సందర్భంలో అక్కడ కనబడే జ్యోతి నిజమైనదికాక, అతడి మానసిక కల్పనే అవుతుంది. అభ్యాసి దానిని దివ్యభావనతో కూడిన ఒక ఊహగా మాత్రమే తీసికొని ముందుకు సాగాలని చెబుతాము. అప్పుడది అత్యంత సూక్ష్మమైనది అవుతుంది. దాని ఫలితంగా అది మనం పొందవలసిన అత్యంత సూక్ష్మమైన దాని పై ధ్యానం చేస్తాం. ప్రతి మహాత్ముడు దానికి "జ్యోతి" అనే పదాన్నే ప్రయోగించాడు. సతత్వానికి అదే అత్యుత్తమ పదం కావున నేను కూడ దానిని ప్రయోగించక తప్పదు. కాని దానివలన కొంత చిక్కు సమస్య ఏర్పడుతుంది. "జ్యోతి" అని అనగానే కాంతిమయ భావం ప్రముఖంగా కలుగుతుంది. దానిని మెరిసే కాంతిగా తీసికుంటాం. అసలైన ఆ జ్యోతికి అటువంటి స్వభావం ఏదీలేదు. అది కేవలం ఆ సత్పదార్థానికి, మరింత యుక్తంగా చెప్పాలంటే "పదార్థ రహిత పదార్థం"కు చెందుతుంది. మన పద్ధతిలో అభ్యాసి ఒక్కొక్కప్పుడు జ్యోతిని నిస్సందేహంగా సందర్శిస్తాడు. కాని మెరిసే కాంతి ప్రారంభంలో పదార్థం శక్తితో సంయోగం చెందినప్పుడు కనబడుతుంది. వేరు మాటలలో చెప్పాలంటే శక్తి పనిచేయడం ప్రారంభించినదని చెప్పడానికి ఇది ఒక సూచన మాత్రమే. నేను

“రాజయోగ ప్రభావం" లో చెప్పినట్లు నిజమైన ఆ జ్యోతి అరుణోదయవర్ణంగాను, లేక వర్ణరహిత స్థితి యొక్క అసమగ్ర ప్రతిబింబంగాను వుంటుంది.

Meditation - Attract ధ్యానం - ఆకర్షించు

హృదయంలో దివ్యజ్యోతి ఉందని భావించడమే హృదయంపై ధ్యానం చేసే పద్ధతి. ఈ పద్ధతిలో ధ్యానాన్ని ప్రారంభించినప్పుడు కేవలం ఒక్కసారి మాత్రమే లోపల ఉన్న దివ్యజ్యోతి మిమ్మల్ని ఆకర్షించుచున్నట్లు అనుకోవాలి. మీరు మాత్రము మీ పనిసే కొనసాగించాలి.

Meditation Contemplation ధ్యానం - ధ్యాస

పూజ పూర్తి చేసిన పిదప సాధకుడు తన స్థితిపై మననము చేసుకొనవలెను. ఇది సాధకుని సునిశితత్వము వృద్ధిచెందుటకు సహాయపడును.

Meditation - Divine Light ధ్యానం - దివ్య కాంతి

సహజమార్గ విధానం పరతత్వానికి మిక్కిలి సన్నిహితంగా వుండే అతి సూక్ష్మ పద్ధతి. అందుచేతనే అదెంతో సరళము అయినప్పటికీ సామాన్యులు దానినర్థం చేసికొనలేరు. దివ్యజ్యోతి ఉన్నదనే భావంతో హృదయంపై ధ్యానం చేయమని అదినిర్దేశిస్తుంది. కాని జ్యోతినేరూపంలోను చూడ్డానికి ప్రయత్నిఆదేశిస్తుంది కూడా. అయినప్పటికీ అతడా విధంగా చేస్తే విధి వశాన్నజ్యోతి కనబడవచ్చు. అప్పుడది మానసిక కల్పనే గాని నిజమైన కాదు. దానిని కేవలం ఒక భావనా రూపంగా తీసికోవాలి. అటువంటప్పుడది అత్యంత సూక్ష్మంగా ఉంటుంది. ఆ విధంగా మనం అత్యంత సూక్ష్మమైన దానిపైనే ధ్యానం చేస్తాం. ప్రతి మహాత్ముడు దానిని జ్యోతిగానే వర్ణించాడు. దానికి బాగా సరిపడే పదమదొక్కటే, కావున నేను దానిని ప్రయోగించక తప్పలేదు. కాని అది కొన్ని చిక్కు సమస్యల్ని సృష్టిస్తుంది. జ్యోతి అనగానే ప్రముఖంగా కాంతి భావం కలుగుతుంది. దానిని ప్రకాశవంతంగా మెరిసే వస్తువుగా తీసుకుంటాం. అసలైన దివ్యజ్యోతిని అ భావంలో తీసుకోకూడదు. దానిని "కాంతిలేని జ్యోతి” అని వర్ణించవచ్చు. అసలైన ఆ వస్తువుకిది వర్తిస్తుంది. ఇంకా సరిగ్గా చెప్పాలంటే అది చీకటి వెలుగుల కతీతమైన వస్తువు. మన సాధనా

విధానంలో కూడా అభ్యాసి అప్పుడప్పుడు కాంతిని దర్శిస్తాడు. కాని మొదట్లో పదార్థం శక్తితో సంయోగం చెందినప్పుడు మాత్రమే అది సంభవిస్తుంది. అనగా శక్తి పనిచేయడం ప్రారంభించిందనడానికి అది సూచన. ఇదే కాక కాంతి మన గమ్యం కాదు. కాంతి మనకు బాహ్యముగా గాని లేదా అంతరంగముగా గాని కనిపించిననూ అది శాశ్వత సత్యప్రాప్తి సిద్ధించిందనుటకు సూచన కాదు.

Meditation on Heart ధ్యానం మీద హృదయం

మెదడు మాత్రమే ప్రతిదాని గురించి ఆలోచిస్తున్నప్పుడు మనం హృదయాన్ని ఎందుకు ధ్యానిస్తాము? హృదయం అనేది మనస్సుకు పని చేసే క్షేత్రం, మరియు శరీరంలో మరియు మెదడులో ఉన్న అన్ని పాయింట్లు, దాదాపు అన్నీ, గుండెలో కనిపిస్తాయి మరియు దానిపై ధ్యానం చేయడం ద్వారా, ఆ పాయింట్లన్నింటినీ శుద్ధి చేయడంలో ఇది సులభతరం చేస్తుంది.

మనస్సు ఎప్పుడూ అలాగే ఉంటుంది. ఇది మనస్సు యొక్క కార్యాచరణ క్షేత్రంగా, సరిగ్గా అమర్చవలసినది హృదయం.

ఇది ఏవిధముగా సంభవించినదను విషయమును అర్థం చేసుకొనుట కష్టము కాదు. జడ అజడలను రెండింటినీ బంధించి వుంచిన అనుసంధానము దాని మూలము. ప్రకృతిలో విషమూ దానికి విరుగుడూ సాధారణముగా ప్రక్క ప్రక్కనే వుంటాయి. మనం జడత్వ స్థితిలో వున్నప్పుడు స్వాభావికముగానే అజడత్వస్థితిని గురించి ఆలోచిస్తాము. ఎందుకంటే అచేతన మూలములో వున్నది చేతనయే. అంతేగాక వీటి రెండింటికీ అంతర్గత సంబంధము వున్నది. మన మనస్సులో మెరిసిన మొదటి భావన మనం చేతనవైపు సాగి పోవాలని. ఇదే మన ప్రగతికి మొదటి మెట్టు అయినది. ఎత్తులో గాని, చాలా లోతులో గాని వున్న వస్తువును మన దృష్టి సరిగా గ్రహించలేదనే విషయము అందరికీ తెలిసినదే. కాని మానవుడు మధ్యస్థితిలో వుంచబడినందువలన మధ్యస్థగతి లేదా సమస్థితి ఇతనికి వచ్చినది. మనలో ఆ మధ్య బిందువు ఏమై వుంటుంది? అదే హృదయము. ఈ బిందువు వద్దనే మనము చేతన, అచేతనముల అనుసంధానమును స్పష్టముగా అనుభవింపగలము. ఇందువలననే

హృదయము మీద ధ్యానము చేయుట బహు ప్రయోజనకారి. మనకై మనమే పూనుకొనినామో లేక పరిస్థితులే మనలను ఆ వైపునకు త్రోసినవో, కారణమేమైనా, మనం చైతన్యం వైపు మొగ్గు చూపుతున్నాము. కాని చైతన్య భావము వున్నంతవరకు ప్రాపంచిక భావన వుంటుంది. దీనినే బూటకపు ద్రష్టలు జ్ఞానమని అన్నారు.

మనము సామాన్యముగ హృదయమందు ధ్యానము నిల్పెదము. హృదయము రక్తప్రసారణ కేంద్రము. రక్తమును పరిశుభ్రము చేసి వివిధ నరములకు, కణములకు అది ప్రసారము చేయును. ఇప్పుడు ధ్యాన కేంద్రముగా హృదయమును తీసికొన్నాము. శరీరమున ప్రవహించు రక్తమంతయు తత్ప్రభావము కల్గియుండును. మన ఆలోచనలవల్ల, వ్యవహారముల వల్ల ఏర్పడిన స్థాల్యము కరగిపోవును. హృదయముపై ధ్యానము నిల్పిన మొదటి దినముననే మనము పొందగల మొదటి లాభమిది.

శరీరమునందలి కొన్నిఅవయవములను నీవు ఎరుంగుదువు. గుండె కొట్టుకొనుట నీకుతెలియును. ఉచ్ఛ్వాస నిస్వాసములను గుర్తింపగలవు. వీనియన్నిటిని కొన్ని అవయవములు పనిచేయుచుండుటతో ముడిపెట్టెదవు. ఈ అవయవములన్నియుశరీరమందలి వివిధ స్థలములలో అమర్చబడినవనియు మీకు తెలియును. కాలేయము, హృదయము, ఊపిరితిత్తులు అనేమియో మీకు తెలియును. మీరు నిజముగా స్థూల శరీరము యొక్క పాత్రతో ఏకమై అభినయించుచున్నారు. ఇది తప్ప మీ మనస్సులో ఏమియూ నుండదు. నిజమైన వస్తుతత్వములు మీకు తెలియవు. ఈ నాటకములన్నియూ ఎక్కడ ఆడబడుచున్నవో మీకు తెలియవు. మీ భావములలోనే మీరెగురుచున్నారని మీకు తెలియదు. మీకు మీరే మార్గమును పూర్తిగా తప్పి చెడిపోయితిరి. ఇవన్నియూ ఎందువలన సంభవించినవి? అట్టి భావములు మనస్సులో మెరయనేల? వాని రాకకాధారమేమి? వీని కళ్ళెములన్నియూ నెవరి హస్తములందున్నవి? లేక వీని పరిపాలకుడెవ్వరు? హృదయమేగాని మరెవ్వరునూ కారు. మీకు మీరే హృదయమును ఈ

విధముగా మార్చుకొని ఇట్టి ఫలితములను గొనిదెచ్చుకొంటిరి. దీని తరువాత ఫలితము కలతచెందుటమాత్రమే!

ఈ ఆలోచనలన్నియూ హృదయమువలన కలుగును. తరువాత మీ ప్రవర్తనలన్నియూ హృదయముచేత మాత్రమే ఆజ్ఞాపింపబడి క్రమపరుపబడును. మొట్టమొదటనే తెలివితక్కువగా చేసినచో చెడిపోవుటకునూ, తెలివిగా చేసినచో బాగుపడుటకునూ, హృదయమే బాధ్యత వహించును. అనగా అన్నింటికీ హృదయమేయజమాని. దానికదే అదుపులో పెట్టుకోగల వ్యవస్థ. మీలోగల హృదయ పరిస్థితి యిట్టిది. వివిధ మార్గములలో చిత్రవిచిత్రముగా అది పనిచేయుచున్నది. సృష్టి చేయు సంకల్పముతోనున్న సర్వశక్తిమంతుని ముఖ్య రక్తనాళము దానిగుండా పనిచేయుచున్నది. మీ హృదయము లోలకమువలె కొట్టుకొనుటకు కేంద్రాధోభాగమున అదృశ్యచలన ఫలితమేగాని అన్యము గాదు. అట్టి అదృశ్యచలనములతో సంబంధము కలిగియుండుటచే యధాశక్తిగా తన స్థలములో హృదయమును అట్టి పనియే చేయుచున్నవి. ఆ విధముగా కేంద్రాధోభాగమున అదృశ్య చలనము చేయు పని ఎట్టిదో దాదాపు యిదియునూ అట్టిదే! ఓహో! చూడుడు! భగవంతుని అదృశ్య చైతన్యమునకు దృశ్యమాన రూపమిదియే! ఇది మహాసముద్రపు నీటిబొట్టు. ఇదియూ కేంద్రము నుండి వచ్చిన యొక అంశము మాత్రమే. పరిమిత భావముతో ఆ శక్తియే యిది. చైతన్యము అనంత శక్తివంతమైనది. పరిమితి మీ సంకుచిత స్వభావ ఫలితముగ నేర్పడినదే. అదృశ్య చలనములు ప్రపంచ సృష్టికి ప్రధాన నాళమునుండి అవతరించి, విశాలాకాశ వృత్తమునందు తుంపరలుగా వ్యాపించినవి. నిస్సందేహముగా వృత్తాకారములో తిరుగు ఈ చలనములు ప్రపంచమునేర్పరచినవి. మన చుట్టునూ 'సర్వ శక్తిమంతునిచే సృష్టింపబడిన ఆకృతులను అదృశ్య చలనములే అని గ్రహింపగలము. ప్రపంచములోనికి అత్యద్భుత ఫలితములను దెచ్చిన ఆ మహాశక్తితో మనకు సంబంధము గలదని యిది స్పష్టము చేయును. ఆ విధముగా ప్రపంచములోని సర్వ పదార్థములు ఒకదానికొకటి సంబంధము లేనట్లు కన్పించినను, తుదకివి యన్నియూ ఆ ఒకే వస్తువునకు సంబంధించియే యున్నవి. విశాలవృత్తము గుండా సంచరించు వానిలో మన

హృదయముగూడ నొక భాగమని గ్రహింపగలము. మన సంకల్పశక్తి చేతనే మనము పరిమితులను కల్పించుకొంటిమి. అందుచేతనే మన హృదయము యొక్క అంతర్ వృత్తము, పైన చెప్పిన వానినుండి విడివడినట్లు కనుగొందుము. ప్రతీది ఈ ప్రాంతములో నుండునదే. జీవరాశులన్నియూ మార్పునొంది వాటి మూలమును చేరుకొన్నప్పుడు ప్రళయమువచ్చును.

Meditation - Points A and B ధ్యానం - పాయింట్లు A మరియు B

ఆ ఆలోచన మొదటగా 'A' లో పుట్టును. 'A' వద్ద పునఃపునఃఏది ఆలోచించినను దానికి తగినట్లుగానే నీ విధి మారును. 'B' వద్ద సమస్త విషయ వాంఛలు పోయినట్లు ధ్యానించిన ఫలితము చాల తక్కువ కాలములో పొందగలవు. అది యనుభవము ద్వారా తెలియవలెనేగాని దానిని ఊహించనైనా ఊహించలేవు. సత్యపథము పద్ధతిలోని అభ్యాసకులు ఈ స్థానములపై అభ్యాసముచేసి గమనార్హమైన యభివృద్ధిని సాధించుచున్నారు. ఈ రెండు స్థానములపై సాధన క్రమపద్ధతిలో జరిగినచో, కోరికలు తొందరలో నశించును. A, Bల మధ్యనున్న ఒక స్థానము సరిగా నుపయోగింపబడనిచో నాశనము తటస్థించును గాన ఆ స్థానము రహస్యముగా నుంచబడినది. అందుచే నేనాస్థానమును బహిర్గతము చేయుటలేదు.



Point 'A' పాయింట్ 'A'

A, B స్థానములను సరియైన కొలతలతో తెలుపుచున్నాను. శరీరమందలి ఎడమ భాగమున అనగా ఎడమ ఊపిరితిత్తికి అడుగు భాగమునకు దగ్గరగా హృదయమున్నది. ఎడమ చనుమొనకు తిన్నగా కుడివైపుగా రెండు వేళ్ళ దూరము కొలువుము. అక్కడనుండి సరిగా క్రిందకు మూడు వేళ్ళ దూరము వరకు సాగుము. ఇది A అను స్థానము. A నుండి తిన్నగా

క్రిందకు రెండు వేళ్ళ దూరము వెళ్ళుము. నీ క్రింది ప్రక్క ఎముకకు సరిగాపైన B అను స్థానమును కల్గొందువు. కొలతలు ఎవరివేళ్ళతో వారే తీసికొనవలయును.

ఆ ఆలోచన మొదటగా 'A' లో పుట్టును. 'A' వద్ద పునఃపునఃఏది ఆలోచించినను దానికి తగినట్లుగానే నీ విధి మారును.

Point 'B' పాయింట్ 'B'

A నుండి తిన్నగా క్రిందకు రెండు వేళ్ళ దూరము వెళ్ళుము. నీ క్రింది ప్రక్క ఎముకకు సరిగాపైన B అను స్థానమును కల్గొందువు. కొలతలు ఎవరివేళ్ళతో వారే తీసికొనవలయును.

'B' వద్ద సమస్త విషయ వాంఛలు పోయినట్లు ధ్యానించిన ఫలితము చాల తక్కువ కాలములో పొందగలవు. అది యనుభవము ద్వారా తెలియవలెనేగాని దానిని ఊహించనైనా ఊహించలేవు

09.00 P.M. Prayer09.00 P.M. ప్రార్థన

మన సత్సంగములో నేనొక విషయాన్ని ప్రవేశ పెట్టదలుచు కున్నాను. సరిగ్గా రాత్రి తొమ్మిది గంటలకు ప్రతి అభ్యాసీ అతడు ఎప్పుడు ఎక్కడున్నా సరే తన పనిని ఆపి పదిహేను నిముషాల పాటు సోదరీసోదరులు ఎల్లరు భక్తి ప్రేమలచే నింపబడుతున్నారని నిజమైన విశ్వాసం వారిలో దృఢంగా వృద్ధి చెందుతోందని ధ్యానం చేయాలి. దాని విలువ అపారమైనది. దీనిని వారి ప్రత్యక్షానుభవంతో మాత్రమే తెలిసికొనడం సాధ్యం అవుతుంది.

Meditation- Form ధ్యానం- రూపం

మనము సహజముగా మానవాకారమును ధ్యానింపవలసినదిగా నొక్కి చెప్పుదుము. బహుశః విమర్శకులు దానిని ఆధ్యాత్మికానుభూతికి ఆత్మహత్యవంటి దానినిగా పరిగణింపవచ్చును. ఆ ధ్యానింపబడు మనుష్యుడు ఒక ప్రత్యేక తరగతికి చెందినవాడై, ఆధ్యాత్మిక శిక్షణ నిచ్చుటకై నిర్గుణ బ్రహ్మనుండి వచ్చిన వాడైనను లేక స్వయంకృషితో, శిక్షణ

నిచ్చుటకు తగిన ఆధ్యాత్మిక పరిణతి పొందిన వాడైనను నష్టముండదు. మనము ఉత్తర ప్రదేశ్, ఫతేఘడ్కు చెందిన సమర్థగురు శ్రీ మహాత్మా రామచంద్రజీ మహారాజ్ గారిని ఉదాహరణగా తీసికొందుము. ఈయన విషయము కొలది కాలములోనే ప్రకాశితమై ప్రపంచము ఆ తరువాత నెల్లపుడును ఆయనను గుర్తుంచుకొనును. ఆయన ప్రకృతితో ఏకమై యున్నారు. అట్టి గొప్ప మహాత్ముని ధ్యానించిన యెడల మనము వెదకుచున్న వస్తువు దానియంతట నదే వచ్చును. గణిత పద్ధతిలో చెప్పవలెనన్న A, B కి సమానమై, C. A తో సమానమైన, C, B తో సమానమగును. అట్టి వారిని మీరు గురువుగా ఎన్నుకొన్నచో మీ జీవిత సమస్య సులువుగా పరిష్కరింపబడును. నేనొక ఉదాహరణ మిచ్చెదను. అర్జునుడు కృష్ణుని "నిన్ను పూజించువారు కొందరు, భగవంతుని పూజించువారు కొందరు. ఇందులో ఎవరు గొప్ప యోగులు?" అని యడిగెను. శ్రీ కృష్ణ భగవానుడు "స్థిర విశ్వాసముతో నన్ను పూజించు వారు ఉత్తమయోగులు. సర్వవ్యాపి, సర్వజ్ఞుడు, సర్వశక్తివంతుడునైన నిర్గుణ బ్రహ్మానుపాసించువారు ఎక్కువ కష్టపడవలసి వచ్చును. ఎందువల్లననగా, నిజానికి ఈ మార్గము అతి కష్టము. స్వయంకృషితో నొక వ్యక్తి దీనిని దాటుట దుస్సాధ్యము" అని సమాధానమిడెను. మన ధ్యేయ వస్తువగు, అట్టి మహాత్ముని ప్రేమించితిమేని, అతనికి అత్యద్భుత శక్తులుండుటచే, ప్రకృతి శక్తి అతని గుండా మనకు ప్రసరించును. చెడు ప్రవర్తన చే పాడైన మన భావములు, అనుభవములు, స్వస్వరూపముల దాల్చి పరమ పవిత్రములగును. స్వస్వరూపములనగా మొదటగా మానవాకారమును దాల్చునప్పటి స్థితులని నా యభిప్రాయము. మన లోక వ్యవహారములు అనియతములగుట చేతను, మనస్సు శిక్షణ లేనిదగుట చేతను, అట్టి మహాత్ముని లేక మహానుభావుని శరణు వేడెదము.

గురువు పరమ పరతత్వముతో ఐక్యముసాధించిన గొప్ప దివ్య పురుషుడైనచో అతని రూపమును ధ్యానించుట శిష్యులకు అత్యంత ఉపయోగకారి. పైకి చూచుటకు అతని శరీరము స్థూలాకారము ఐనప్పటికిని గుణవిశేషమున అతని అంతరాత్మవలె నిజముగా సూక్ష్మమును, శుద్ధమునునైనది. అట్టి గురువు రూపమును ధ్యానించినచో నీవు నీ స్థాల్యమును

పోగొట్టుకొనుట ప్రారంభించుటేకాక నీలో అతని అంతరాత్మయొక్క అత్యంత సూక్ష్మ స్థితిని సాధించ మొదలిడుదువు. దృష్టియందుంచుకొన్న రూపము, కొలదికాలము పిమ్మట మాయమై పోవును. క్రమేపి, నీవు పరిశుద్ధ సత్యరంగమున కాలిడుదువు. "శ్రీ రామచంద్ర దశాదేశములు" అను నా పుస్తకమునందు, ఒక వస్తువును కొంతకాలముపాటు ఎడతెగక చూచినచో దృష్టినుండి ఆకారమెట్లు మాయమగునో చర్చించి యున్నాను. ఈ రీతిగా సహజముగానే అటుపై బాహ్యరూపమునుండి అంతరముగా పయనింతుము. సర్వమును అదృశ్యమై సత్యాంశమును చేరుకొందుము.

నా ఉత్తరాలు కొన్నింటిలో నా గురువర్యులకు "హృదయం మరియు ఆత్మ" అనే పదాలను తరచు నేను ఉపయోగించానని చెప్పడం అప్రస్తుతం కాకపోవచ్చు. అది చాల సహజరీతిలో జరిగింది. అలంకార ప్రాయంగ చెప్పాలంటే, ఆయనే నా ప్రేమకు ఏకైక లక్ష్యమని నేను చెప్పవచ్చు. వాస్తవానికి నేను కేవలం ఆయననే, ఆయనను మాత్రమే తప్ప విముక్తిని గాని లేక అటువంటి విషయాన్ని దేనినైనా గాని ప్రేమించినవాడిని కాను. ఇతరులను అదే మార్గాన్ని అనుసరించమని నేను ప్రోత్సహించినట్లయితే అది నా యొక్క దురంహకార పూరిత చర్య కాకుండాపోతుందా? ఎందువలనంటే ఆరాధింపబడాలి, పూజింపబడాలి అనే కోరిక నా హృదయంలో ఉందని అది సూచిస్తుంది. నా గురువర్యులు ధ్యానింపబడడానికి అత్యంత యోగ్యులు. కావున వారు అందుకు అర్హులనడంలో సందేహం లేదు. ఆయన సంపూర్ణంగ అహంకార భావాలు, కోరికలు, ప్రాపంచిక బంధాలనుండి విముక్తి పొందిన ఆత్మనిష్ఠులు. "ఆత్మనిష్ఠ" (devoted to his own self) అనే పదం ఉన్నత శ్రేణికిచెందిన ఒకానొక ఆధ్యాత్మిక స్థితికి సంబంధించినది. సామాన్యంగా అది మానవునికి అనుగ్రహించబడదు. ఈ కారణంగానే నేను ఆయనను సాధ్యమైనంత గాఢంగా ప్రేమించాను. సంపూర్ణంగ ఆయనలో నన్ను నేను లయం చేసుకోడానికి హృదయ పూర్వకంగ ప్రయత్నించాను. అదే నా జీవిత సాధన అయింది. దానికి కారణం అద్వితీయుడు, సాటిలేని వాడు అయినటువంటి గురువర్యుని నేను పొంది ఉన్నాను. దానినుండి సాధించిన ప్రయోజనాలను వివరించడానికి నాకు మాటలు చాలవు. ఒక్క

మాటలో చెప్పాలంటే ఆయన అనంత కృపాసాగరం. అందులోనే మనమందరం లీనం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో అది ఏవిధంగ సాధ్యం కాగలదో యీ క్రింది దృష్టాంతము వలన స్పష్టం చేయవచ్చు. నిన్ను “C” గాను, నన్ను “B” గాను భావించు. ఇప్పుడు “C” అనే వ్యక్తి “B”లో లయం కాగా “B” అప్పటికే “A” అనే వ్యక్తిలో లయమై ఉన్నాడు. దాని వలన అప్పుడు "C" అంతిమ లక్ష్యమైన “A” లో లయాన్ని సాధించినట్లుకాదా? నా గురువర్యుల వంటి మహోన్నత పురుషుడు లభించకపోవడం వలన, అందుబాటులో లేకపోవడం వలన మనకు చేరువలో ఉన్న ఆయన తరువాతి ఉత్తమ పురుషుని మనం పూర్తిగా వినియోగించుకోవాలి.

మనస్సునేవిధంగ లగ్నం చేసి ఉంచాలి అనే విషయంలో, నా అభ్యాస కాలంలో నేనేం చేసేవాడినో మీకు వివరిస్తాను. ఈ నాటి వలెనే, అప్పుడు కూడ నా గురువర్యులే నా సర్వస్వం. హృదయం లోపల వెలుపలకూడ వారి రూపాన్నే ధ్యానించే వాడిని. నీవు ఆయనను చూడనందున దీనిని ఆచరించమని నీకు చెప్పను. ఈ విధానమువలన నాకు కలిగిన లాభము మాటలలో చెప్పనలవి కానిది. పతంజలి "యోగ దర్శనము” లో 37వ సూత్రం (వీతరాగ విషయం వా చిత్తమ్ |. 37) దీనిని పూర్తిగా బలపరుస్తోంది. అయినప్పటికి కొందరికిది అభ్యంతరకరం కావచ్చు. మహాత్ముల చిత్రాలపై ధ్యానం చేయడానికి నేను అస్సలు ఇష్టపడను.

నా జీవితంలో అధిక భాగాన్ని నేను సతతస్మరణకై అంకితం చేసాను. కృప వాత్సల్యములతో పెంచిన నా గురువర్యులు ఫతేఘడ్ వాస్తవ్యులు సమర్థగురు మహాత్మ శ్రీ రామచంద్రజీ మహారాజ్ వారి పవిత్ర పాదాల వద్దకు ప్రవేశం పొందినప్పుడు నా వయస్సు ఇరవై రెండు సంవత్సరాలు. అప్పటి నుండి సదా నా గురువర్యుల భక్తిపూర్వక ఆరాధనే నా జీవితపు ఏకైక లక్ష్యం, ప్రధానమైన అన్వేషణ అయ్యింది. ఇది మొదటి నుండి ఈ చివరి వరకు (అనగా నా ప్రస్తుతస్థితి వరకు) కొనసాగుతోంది. ఆరాధనా లక్ష్యముగా వారినే నా హృదయములోకి తీసుకున్నాను. ఇతరులెవ్వరిని కూడా నా దృష్టిలోనికి ఎన్నడూ తీసికొనలేదు. ఇప్పుడు కూడా తీసికొనను. యీ భావాన్ని దైవం శాశ్వతంగా నిలిపి వుంచుగాక! నా గురువర్యుని తప్ప మరెవ్వరిని నేను స్వీకరించలేదు. ఆయనపైగాక మరెవ్వరిపైనను ఆధారపడలేదు. ఇది

నిజమైన శిష్యుని ప్రాథమిక కర్తవ్యము. విజయానికి ఏకైక కీలకము. హృదయంనుండి మాలిన్యాలను తొలగించి, సకల అవరోధములను అధిగమించుటకు సహాయపడే సాధనం అదొక్కటే. ఇది గ్రంథులను వికసింపజేస్తుంది. నిజానికి సమస్త సాధనల యొక్క యదార్థ సారం యిదే. ఒకసారి దానిని రుచి చూసినవాడు జీవితంలో ఎన్నటికి దానిని వదులుకోడు. అంతేగాక మరే వైపునకు మొగ్గడు. మన పూజ్య గురువర్యులు,మహా ఋషులందరూ అనుసరించిన విజయవంతమైన విధానమిదే. నాకు సంబంధించినంతవరకు, నా దైనందిన చర్య అంతటా ఈ పద్ధతి హృదయంలో దానంతట అదే కొనసాగి శాశ్వతంగా అలవాటుగా మారింది. క్లుప్తంగా, నా జీవితాధారం అదే. ప్రస్తుతం నా ఆధ్యాత్మిక ఔన్నత్యం వరకుగల అన్ని దశలను అధిగమించడానికి అది తోడ్పడింది. అందువలన నా జీవితానుభవం ఆధారంగా విజయవంతమైన ఫలితాలను, గురువు యొక్క సంపూర్ణ సహాయాదరణలను నిశ్చయంగా కలిగించే ఏకైక పద్ధతి యిదేనని నేను గట్టిగా చెప్పగలను. గాఢంగా నాటుకునేటటువంటి దాని ప్రభావమును మీరందరూ సాధన పూర్వకంగా అనుభవించాలని నా కోరిక. ఈ పద్ధతిని అవలంబించాలని కోరేవారు దాని వివరాలను స్వయంగా అడిగి తెలుసుకోవచ్చును. ఇందులో అనేక దశలు వున్నాయి. అభ్యాసీ ఒక్కొక్క దశను అధిగమించినప్పుడు దాని తరువాత దశను గురించి అడుగవచ్చును. అంతేగాక సాధనామార్గంలో అతని అనుభవాల దశలగురించి తెలుపుతూ వుండవచ్చును. ఈ విధానాన్ని నా గురుదేవులు వారు జీవించివున్న కాలంలో నాకు తెలియజెప్పారు. కాని ఈ సందర్భంగా దృష్టిలో వుంచుకోవలసిన అత్యంత ముఖ్యమైన విషయం ఒకటుంది. అభ్యాసి దీనిని అనుసరించడానికి పూనుకున్నప్పుడు ఎటువంటి వ్యక్తినుండి ఈ విధానాన్ని స్వీకరించాలో నిర్ణయించుకోవాలి. దీనికి నా గురువర్యుల దృష్టాంతం యిప్పటికే మన ముందుంది. పరిపూర్ణమైన సమత్వము మరియు సమతూకపు స్థితిలో లయమైన వారే దానికి అత్యంత అర్హుడైన వ్యక్తి. అటువంటి వారినే ఈ విధానానికి ఎంచుకోవాలి.

ఆధ్యాత్మిక శాస్త్రంపై ఆధారపడివున్న, ఈ అద్భుత పద్ధతి అభ్యాసీకి అపారమైన విలువగలిగినట్టిది. నా విషయంలో ఈ పద్ధతి దానంతట అదే ప్రారంభమయింది. వాస్తవానికి ఈ

పద్ధతిలో గురువు రూపాన్ని ధ్యానించడం పరోక్షంగా కనబడుతుంది. అందువలన ధ్యానానికై చేపట్టే రూపం మహోత్కృష్టమైన సకల ఆధ్యాత్మిక విలువలతో అనుగ్రహింపబడినట్టి మహాసమర్థుడైన వ్యక్తిదై వుండటం ముఖ్యావసరం. అట్టి సందర్భంలో ఈ పద్ధతి అభ్యాసీలో అటువంటి సద్గుణాలు పెంపొందడానికి ఉపకరిస్తుంది. ఈ విధానం ఒకానొక వైజ్ఞానిక శాస్త్ర సూత్రంపై ఆధారపడింది. అభ్యాసి ధ్యానం చేసేటప్పుడు అతడి భావనలు హృదయంలో శూన్యతను సృష్టిస్తాయి. ప్రకృతి ధర్మం ప్రకారం సమతుల్యస్థితి కొనసాగాలంటే ధ్యానం దేనిపై చేస్తున్నాడో దాని శక్తిచే ఆ శూన్యత నింపబడటం ప్రారంభమౌతుంది. అది జరుగుతూ వున్నంతకాలం ఆ శక్తి దానంతట అదే ప్రవహిస్తూ వుంటుంది.

అందుకు మనం మన దాని రూపాన్ని వీక్షించడానికి ప్రయత్నించము. మనం నిర్గుణ పరతత్త్వాన్ని సమీపించవలసి ఉంది. ఎదుటనున్న ఆ గురువు రూపాన్ని స్వీకరించాలి. కాని అది కూడా, ఆ గురువు అత్యున్నత సమర్థుడని సర్వత్రా ఆమోదింపబడినప్పుడు మాత్రమే జరగాలి. ఆయన అత్యంత పూజనీయులైన నా ఆధ్యాత్మిక పితృదేవుని వలె దైవంలో సంపూర్ణ లయావస్థ స్థితిని పొందినవాడై ఉండాలి. 37వ యోగ సూత్రంలో పతంజలి కూడా ఇదే చెప్పాడు. ఈ విధానంలో మనకు ఎదురయ్యే నాలుగు స్థితులను 'రాజయోగ ప్రభావము'లో వివరించాను. ఆఖరు స్థితి అహంకారాన్ని దాదాపుగా అంతమొందిస్తుంది. ఇది తిరుగులేని విధానం. నా ఆధ్యాత్మిక జీవితమంతటా నేను దీనినే అనుసరించాను. అటువంటి గురువు లభించినప్పుడు ఆయన రూపంపై ధ్యానం చేయవచ్చు. లేనట్లయితే సూటిగా ఆ భగవంతుని ప్రార్థించే విధానమే అన్నిటికంటే ఉత్తమం

గురువునే ధ్యానవస్తువుగా స్వీకరించుపద్ధతి నిస్సందేహముగా శక్తివంతమైనదే కాని, ఆ గురువు నిజముగా నున్నత శ్రేణికి చెందినవాడై, అనంతములో లీనమై, ప్రకృతి స్వరూపునిగా మార్పు చెందియున్నపుడు మాత్రమే శక్తివంతమగును. అన్యధా యైనచో

అభ్యాసికి వ్యతిరేక ఫలితములు కల్గి వాని అంతిమోద్దేశ్యమునకు అభ్యంతరము కలుగును.

Meditation - Retain ధ్యానం – నిలుపుకోండి

పూజ ముగించిన తర్వాత స్థితిని చూడాలి లేదా ఆలోచించాలి. ఇది అతనికి సున్నితత్వాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.

ధ్యానమువలన మనకు లభించిన ఫలితమును దినములో ఎక్కువ సమయము నిలుపుకొనుటకు ప్రయత్నము చేసి అదే స్థితిలో మనము యుండగలినంత సమయము ఉండిన, ఒకవిధముగ దైవము యొక్క సతతస్మరణలో యుండి మన పురోగతి సులభముగా వేగవంతమగును

Special Meditations ధ్యానం- ప్రత్యేకం

1. అన్నింటిలో మొదటిది, మొత్తం ఇంద్రియాలు పూర్తిగా శుద్ధి అయ్యాయని, జ్ఞానేంద్రియాలు (జ్ఞానేంద్రియాలు) మరియు క్రియలు (కర్మేంద్రియాలు) వాటి అసలు (వాస్తవ) లక్షణాన్ని పొందాయని ఒక దృఢమైన భావన (ఊహ) కలిగి ఉండాలి. ఇది జరిగింది (సాధించబడింది) అనే దృఢ సంకల్పాన్ని కలిగి ఉండాలి. స్థితిని సాధించడానికి ఒక నిమిషం పని. దీని ఉద్దేశ్యం ఏమిటంటే, పూర్తిగా శుద్ధి చేయబడిన తర్వాత, అంతిమ స్థితి (జాత్)లోకి ప్రవేశించాలి.

ప్రత్యేక ధ్యానం యొక్క రెండవ దశలో: ఐదు ఇంద్రియాలు దృష్టి, శ్రవణం, ఘ్రాణ, తృప్తి మరియు సోమాస్థిసిస్ వాటి వాస్తవ స్థితి మరియు అక్కడ ఉనికిలో ఉన్న పరిపూర్ణ లక్షణాన్ని విలీనం చేశాయనే భావన (ఆలోచన) కలిగి ఉండాలి. ఆ తర్వాత ఇంద్రియాలన్నీ నిజమైన మరియు పరిపూర్ణమైన సమతుల్యతలో కలిసిపోయాయని ఊహించుకోండి. లక్ష్యం, వచ్చింది అని, దృఢ విశ్వాసంతో దాన్ని పూర్తి చేయండి.

2. నేలపై వెల్లకితలా కదలిక లేని విధంగా పడుకోవలెను. అంతరంగంలో మాష్టరు కృప వలన పరిశుద్ధిగావించ బడిన బిందువులు, గురువుగారి నుండి శక్తిని గ్రహించి తగు విధంగా అభివృద్ధి చెందుచున్నవనే, నీకు భావముపై ధ్యానము చేయవలెను. నీలో సమత్వము

ఏర్పడునంతవరకు ఈ విధమైన ధ్యానమును చేయవలెను. అదే భావములో మునిగి ఉండవలెను. ఇది ఉన్నత స్థితులను అధిరోహించుటకు ఎంతో సహాయకారి.

3. కుడి కాలు బొటనవేలు యొక్క ముందు జాయింటు మధ్య భాగమున ఒక బిందువును గుర్తించుము. ఈ బిందువు గుండా పరతత్వపు శక్తి నీలోనికి ప్రవేశించి మాయ యొక్క అణువులు కరిగి పోవుచున్నట్లుగా ధ్యానము చేయవలెను. దీని వలన మాయను త్వరితగతిన విడువుటకు అవకాశము కలదు.



కానీ ఈ ధ్యానము మాష్టరు గారికి పూర్తి భక్తి ప్రపత్తులు కలిగిన వారు మాత్రమే మాష్టరు గారి అనుమతి తీసుకొని సాధన చేయవలెను.

MEDITATION ON THE MASTER FORM (Shaghal Rabta) గురువు రూపాన్ని ధ్యానం

ఈ (కొత్తగా కనిపెట్టబడిన) పద్ధతి గురువు మరియు శిష్యుడు ఇద్దరికీ కలిసి ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ పద్ధతి ప్రకారం, ఒక సాధకుడికి హృదయంలో గురువు రూపాన్ని ధ్యానం చేయమని చెబితే, ధ్యానం చేయడానికి ఏ రూపాన్ని తీసుకుంటున్నాడో ఆ పెద్దవాడు పరమాత్మతో అనుసంధానించబడి ఉన్నాడనే ఆలోచనను కలిగి ఉండాలని అతనికి సూచించాలి. ఈ దృఢమైన భావనతోనే ధ్యానం ప్రారంభించాలి. గురువు (షఘుల్ రబ్తా) రూపంలో ధ్యానం ప్రారంభించి, సాధనలో నిమగ్నమయ్యే ముందు, ఈ ఆలోచనను ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే, అది ఇంకా మంచిది. కాంతి ఆలోచనను ధ్యానం చేయమని సాధకుడికి చెప్పినట్లయితే,

దృఢమైన భావన నుండి తీసుకోబడిన కాంతి పరమాత్మ యొక్క వెలుగు అనే ఆలోచనను కలిగి ఉండాలని అతనికి సూచించాలి.

MEDITATION ON SOUL

నేను ఆత్మమీద ధ్యానము చేయు, చివరిదశలో ఉన్నప్పుడు కలలో మా గురువుగారు కేవలం ఆత్మమీదనే ధ్యానము చేయమని చెప్పిరి. దానికి పద్ధతి కూడా వివరించిరి. అది యీ క్రింద నీయబడునది. ప్రక్క మీద తిన్నగా పరుండి కదలికలేకుండా కొంతసేపు ఆత్మమీద ధ్యానము చేయుము.

నేను ఆ విధముగ ఒకనెల రోజుల పూర్తిగా చేసితిని. దానికి వీలైనంత ఎక్కువ కాలము వినియోగించుటకు ఉద్యోగమునకు ఆ నెలరోజులు సెలవు పెట్టితిని. అది అంతయు మా గురువుగారి అనుగ్రహము వలననే. కేవలము మా గురువుగారి వలన మాత్రమే యీ పద్ధతి అంతయు దానంతటదే నా మనసులోనికి వచ్చినది. ప్రతి దశ, దాని తరువాత దశకు అవసరమైన కీలకమును (రహస్యమును) తెలిపెడిది.

Meditation - Thoughtsధ్యానం ఆలోచనలు

అవాంఛిత ఆలోచనలను ఆహ్వానించని అతిథులుగా పరిగణించండి మరియు వాటిని పట్టించుకోకుండా ఉండండి, అవి ప్రాధాన్యతను పోగొట్టుకొను.

ఆలోచనలను నిలుపుటకై, వాటిపై శ్రద్ధ చూపినపుడు సహజముగా మన ఏకాగ్రత వాటిపై వుండి, తద్వారా శక్తిని పుంజుకొని ధృడతరములవుతాయి.

*నా సహచరులు యిచ్చే ఫిర్యాదుల వల్ల మీ అందరికీ ధ్యానంలో వచ్చే ఆలోచనల గురించి చెప్పాలనుకుంటున్నాను. ధ్యానము చేసేటప్పుడు వచ్చే ఆలోచనలు వీధిలో ఆడే పిల్లల వంటివి. మీ దృష్టి ఆలోచనలపై లేనప్పుడు, అవి మీ పై ఏ మాత్రం వాటి ప్రభావాన్ని చూపవు. అసలుఅవి మనను కలవరపరచవు. మనమే ఆ అనుభూతి పొందుతాం. ఆ ఆలోచనలపైకి దృష్టి కేంద్రీకరించకుంటే సరిపోతుంది. పిలవని పేరంటానికి వచ్చిన అతిథులని వదిలేస్తే సరి. అవి

పడటానికి లేచే కెరటాలవంటివి. అవి తమ స్థానంలోంచి వైదొలగి, ఆ స్థానాన్ని, దైవత్వంకోసం వదలి వెళ్ళిపోతాయి. ఎప్పుడైతే ధ్యానంలో పటుత్వం, తెరలను ఛేదిస్తుందో అప్పుడు, అక్కడి కొద్దిపాటి శూన్యత ఈ ఆలోచనలను ఆకర్షిస్తుంది. ఆలోచన ఎగసినపుడు, ఏకాగ్రత లోపిస్తుంది. ఆలోచనలు మొనతో జోక్యం చేసుకొనవు. మీరే వాటితో జోక్యం చేసుకొంటారు. కొందరు భయాన్ని, కొందరు ప్రేమను వ్యక్తపరుస్తున్నారు. ప్రేమ, భయాలు రెండూ ఒకే కేంద్రమునుండి వచ్చినవి. మన లౌకికమైనవిషయాలలో పడితే అవి భయాన్ని కలుగజేస్తాయి. కానీదివ్యత్వముపైపు మన దృష్టి మరలినప్పుడు దైవత్వమే గోచరిస్తుంది. ఈ రెండూ అత్యంత అతిశయమైనవి ఎందుకంటే యివి ఒకే కేంద్రానికి చెందినవి. కాని మనం తెలివిగా మంచిదానిని తీసుకొని చెడును వదలివేయాలి. ఇది అంతా మన మంచి కొరకే.

దైవము యొక్క సర్వవ్యాప్తముపైన లేదా దానిని పోలినదానిపై ధ్యానము లేదా నిధిధ్యాసనము చేయుట మొదలిడిన వెంటనే ఆలోచనలు వుదయించుచున్నవని జనులు తరచుగా ఫిర్యాదు చేయుట నాకు బోధపడని విషయము. ధ్యానసమయములోను లేదా యితరసమయములందు వచ్చు ఆలోచనలను పట్టించుకొనవలదని అభ్యాసులందరికి నా నిర్దిష్టమైన ఆదేశము. అవి పోవుటకే బైటకు వచ్చును. పూర్తి ఆలోచనారహిత స్థితి సాధ్యము కాదు.

అవాంఛనీయమగు యోచనలనుండి తప్పుకొనవలెనెనినచో వాటిని పిలువని పేరంటముగా భావించి నిరాదరణ చేయుటయే అన్నిటికంటెను మేలైన మార్గము. అప్పుడవి నీరుపోయని మొక్కలవలె వాడిపోవును. చివరికా పవిత్రోద్దేశ్యమే ప్రధానముగా నిలిచియుండును. దీనిని సాధించుటకు ఏకైక మార్గము సామర్థ్యముగల గురువు యొక్క మార్గదర్శకత్వమున ధ్యానాభ్యాసమును చేయుటయే.

నీ ఆలోచనలను, భావాలను ఆహ్వానింపబడని అతిథులుగా భావించుము. అప్పటికి కూడ అవి నిన్ను యింకా బాధిస్తుంటే అవి నావని నీవి కావని మాత్రం అనుకోవాలి. ఈ పద్ధతి చాల ఫలవంతమైనది. ఆశించిన ఫలితాన్ని యివ్వడంలో అది ఎన్నటికి విఫలం కాదు.దీనివలన

నీకు కలిగిన ఫలితాలను నాకు తెలుపుతూ వుండాలి. ఆలోచనలను ఒక్క క్షణంలో నిలిపివేయడం సాధ్యమే కాని అది మనకు ప్రయోజనకరం కాదు. ఎందువలనంటే, ముక్తిని పొందడానికి, పూడ్చబడిన ఆలోచనలను వాటి "భోగము" పూర్తి అయిన పిమ్మట బయటకు నెట్టి వేయడం అవసరం.

అనేకమంది అభ్యాసీలు సాధనను ప్రారంభించినప్పటికిఆలోచనలు, వస్తున్నాయని సతతము తమ బాధను మొరపెట్టుకుంటారు. దీనికి బాధ్యులెవరు? నేనా లేక అభ్యాసీయేనా? నామట్టుకు నేను అభ్యాసి ఎక్కువ వ్యాకులం చెందుతాడేమోనని అతడి మనస్సునుండి వ్యతిరేక ప్రభావములను బయటకు లాగివేస్తూనే ఉంటానని నిశ్చయముగ చెప్పగలను. కాని నా దృష్టిని తమ వైపుకు కనీసం ఆకర్షించని వారిని గురించి నేనేమి చేయగలను?

MEEKNESS సౌమ్యత

ప్రతి ఒక్కరికి క్లేశములు వున్నాయి. నాకు కూడ నావి వున్నాయి. వాటి గురించి నాగురువర్యులకు వ్రాసాను. క్రింద ఈయబడిన ఆయన సమాధానం సువర్ణాక్షరాలలో వ్రాయదగినవి.

"దుఃఖాలకు గురవ్వడం మంచిది. గృహమే విధేయత, సహనాలకు శిక్షణా కేంద్రం. జీవితపు దైనందిన సంఘటనలను ఓరిమితో సహించడం అత్యున్నత తపస్సు, త్యాగాల రూపం. అందువలన కోపోద్రేకాలకు మారుగ సాధు స్వభావాన్ని అలవరచుకోవాల్సి వుంది.

సాధుత్వము అంటే ఇతరులచే నిందింపబడినప్పటికి, తప్పు తనదే అని భావించే మనస్తత్వానికి అన్వయిస్తుంది. అందుకు తనకు విధింపబడిన దానికి అతడు లోబడి వుండాల్సి వస్తుంది.

MEND చక్కదిద్దు

నైతికపటిష్టతలేని వీరి నియమాలకు ఆకర్షితుడైన సామాన్యుడు తన సాధనలో వాటినే అనుసరించినాడు. చివరకు అది వీరిని అధోగతికి తీసుకొనిపోయింది. నిజమైన జ్ఞానసాధనకు

విరుద్ధంగా ఉండు పద్ధతులనే వాస్తవంగా అనుసరిస్తూ, ఇంకా వీరు తాము జ్ఞానులము అనే అహంకారముతో వున్నారు. జ్ఞానమును గురించి ఇతరులు తెలియజెప్పు దానిని గురించి వీరు పట్టించుకోరు. తాము ఏమి చెప్తారో అదే వీరికి ముఖ్యము. ఇతరులనెవరినీ కూడా సరియైన మార్గము తెలియజెప్పుటకు వీరు అంగీకరించరు. తాము పరిపూర్ణ జ్ఞానులమని భావించే వీరి అహంకారమునకు అది పెద్ద అఘాతము కలిగిస్తుంది. తమకు అట్టి అధికారము (జ్ఞానులమని భావించు) కలదనే వారు తమ అంతరంగములో భావిస్తారు. మానవుడు ఏమి సాధించవలెనని ప్రకృతి కోరుకుంటూవున్నదో వీరికి అర్థంకాదు. కారణం: దానితో వీరికి సంబంధం లేదు. కనీసం తమని తాము సరిదిద్దుకునే సమయం వచ్చిందని కూడ వీరికి తెలియదు.

ప్రకృతి ఆదేశం మేరకు మొత్తం ప్రపంచమును పూర్తిగా పరివర్తనము చెందించే కార్యక్రమంలో పరతత్వమునందు స్థిరముగా నిలబడగల అర్హత సంపాదించుటకుయీ 'జ్ఞానుల'మని భ్రమపడే వారు అహంకార, ఆడంబరములు తొలగించుకొనుటకు ఉపయోగపడుతుందనే ఆకాంక్షతో మాత్రమే వ్రాయబడినది. కాలం తప్పకుండా పరిస్థితులను సంస్కరిస్తుంది. కాని ఈ కార్యక్రమములో మనతోబాటు వీరు కూడా భాగం పంచుకొని సహకరిస్తే మరింత బాగుంటుంది. నేను ఈ పుస్తకము వ్రాయుటలోని ఉద్దేశ్యము ఎవరినీ

MENTAL JUGGLERY మానసిక తర్కము

ఆధ్యాత్మిక మార్గంలో ప్రజలకు మార్గదర్శకత్వం వహిస్తామని చెప్పుకునే యీనాటి గురువులు ప్రజలకు వారి పురోగమనం గురించి తప్పుడు ఆశలు కల్పించి అటువంటి మార్గాలనే అనుసరించమని ప్రోత్సహిస్తారు. ప్రజలు కూడా తమవైపునుండి తామనుసరించ వలసినదిగా చెప్పబడిన పద్ధతులు వారి భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక ప్రగతికి సంబంధించినవా లేదా అనే దానిని అర్థం చేసికోడానికి ఎన్నటికీ ప్రయత్నించరు. అనేకుల విషయంలో వారు ప్రగతిని సాధించినట్లుగా భావించబడినప్పటికీ, వాస్తవానికి వారు జీవ, మాయ, బ్రహ్మాలను గురించిన తాత్విక వివాదములందే ఎక్కువగ చిక్కుకొని ఉన్నట్లు కనబడుతోంది. ప్రజలు ఒక మహాత్ముని

దర్శనానికి వెళ్లినప్పుడు వారికి మరే యితరమైన ముఖ్యోద్దేశము ఉండదు. వారికి సాధారణంగా యివి మాత్రమే చర్చనీయాంశాలవుతాయి.

అటువంటి సమస్యలకు పరిష్కారమార్గం ఒకవేళ లభ్యమైనప్పటికీ అది వారి ఆధ్యాత్మిక ప్రయోజనానికి ఏవిధంగానైనా ఉపకరిస్తుందా లేదా అనే ప్రశ్న యిప్పుడు ఉత్పన్నమవుతుంది. లేదనడమే దానికి సరైన జవాబని నేననుకుంటాను. అప్పుడు దానివలన వారికి కలిగిన ప్రయోజనం ఏమిటి? అది కేవలం మానసిక తర్కమే కాని వేరు కాదు.

MERGING లయం

1931, ఆగస్టు 15 ఉదయం, అత్యున్నతమైన శక్తి నాలోన, బయట అంతటా నా అనుభవానికి వచ్చినది. దానిని. నా గురుదేవులే కలిగించినారని నా అంతరాత్మ స్థిరపరచినది. 1931, ఆగస్టు 14 రాత్రే నా గురుదేవులు మహాసమాధి చెందినారు, కాని ఆ విషయం నాకు అప్పటివరకు తెలియదు. గొప్ప మనశ్శక్తి గల ఋషులు సాధారణంగా తమ శక్తులను యితరులకు దత్తం చేసే విధానం ఇదే.' నిజానికి ఇది నాలో మా గురుదేవులు లయం.

సాయంత్రం నా గురువుగారు మరణించారనే విషాద వార్త గురించి నాకు తెలియజేసారు. ఇది నాకు తీవ్ర ఆఘాతాన్ని కలిగించినది, కొన్ని సంవత్సరాలు ఇది కొనసాగినది, ఇప్పటికీ వున్నది కాని, దానితీవ్రత కొంత తగ్గినది. వారి అంత్యక్రియలకు హాజరగుటకై నేను శలవు తీసుకున్నాను, కాని నాకు విరేచనాలు మొదలగుటచేత నా శలవంతా అనారోగ్యానికే సరిపోయినది, చివరకు దీనిని కలరాగా తీర్మానించడం జరిగినది. ఒక నాటి ఉదయం 7 గం॥ లకు వారిని నేను కలలో చూచినాను. "విరేచనాలు ఎట్లా వున్నాయ్ ?" అడిగి నారు. ఇంకా వున్నాయి", " అని నేను అన్నాను. అలోపతిక్ వైద్యం మానేయమని అన్నారు. ఆ క్షణం నుండే వదిలేసినాను.

"నీ ఆధ్యాత్మిక స్థితి ఎట్లా వున్నది?" అని అడిగినారు. అది నీకు బాగా తెలుసు", అని నా సమాధానం. అది నీ బాధ్యతే అనే అర్థంలో అన్నాను. “అట్లా ?", అన్నారు వారు. “అంతే ప్రభూ!”

అని నేను అన్నాను. ఉన్నట్లుండి వారు ఒక్కసారి సంచలనము కలిగేట్లుగా ప్రాణాహుతి ప్రసారము చేసినారు. నా శరీరం నఖశిఖపర్యంతం ఆధ్యాత్మిక శక్తితో నిండిపోయినట్లయినది. రెండవ సారి అదే విధంగా చేయగా నా హృదయం బ్రద్దలయ్యే స్థితి కలిగి నది, నా గుండెలో నొప్పి వచ్చినది. మూడవ ప్రసారం నన్ను అంతంచేసి వుండేదే. కాని ఈ స్థితికోసమే ప్రాచీన ఋషులు అరణ్యాలో అనేక సంవత్సరాలు ఘోర తపస్సు చేసినారు, ఆ అధ్యాత్మికతకై తమ సర్వస్వాన్ని ధారపోసినారు. అందువలన వారిని మూడవ ప్రసారము చేయవద్దని అభ్యర్థించడం నాకు తగినపనికాదు. ఆ సమయంలో నేను నా గురుదేవుల వద్దకు వెళ్ళినది కూడ అందుకే. ఇప్పుడది ఏ ఖర్చులేకుండగనే నాకు లభిస్తున్నది. ఈ భావాన్నే నేను మరో విధంగా వ్యక్తం చేసినాను. "ఓ గురుదేవా! నేను మరణించినా సరే, లెక్క పెట్టను," అన్నాను. ఇది వినిన వెంటనే వారు ఒక్కసారి ఉలిక్కిపడినటులై, ప్రాణాహుతిని నిలిపివేసినారు.

ఆ ప్రాణాహుతి ఫలితాన్ని ఇప్పుడు తెలియజేస్తాను. కొన్ని దినాలవరకు నా శరీరంలోని ప్రతి స్వేద రంధ్రంలోను, కణ కణంలోను వారే వున్నట్లుగా నాకు కనబడినది. కొంతకాలం ఇది ఇట్లే కొనసాగినది. ఇది మహర్షులు కూడ గాఢంగా కోరుకునే వరమొన్నత స్థితి. గురుదేవులలో నా సంపూర్ణ లయావస్థను ఇది తెలుపుచున్నది.

గురూజీ మహారాజ్ భౌతికకాయాన్ని విడిచిపెట్టి, భగవంతునితో కలిసిపోవడం వల్ల నాలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. గురువుగారి పట్ల నాకు ఎలాంటి ప్రేమ లేదని రుజువైంది. ప్రేమ ఉంటే నేను వార్త విన్న వెంటనే అతనిని అనుసరించేవాడిని. అతను లేకుండా నాకు ఏదీ నచ్చదు అనేది నిస్సందేహంగా నిజం. గుండెపై ప్రబలంగా ఉన్న ద్రవ స్థితి గుండెకు మాత్రమే తెలుసు. కొన్ని సమయాల్లో నా హృదయం ఏదో అడవికి లేదా కొండకు వెళ్లాలని కోరుకుంటుంది, నేను అన్ని విలాసాలు, సుఖాలు, నవ్వులు మరియు జోకులకు వీడ్కోలు చెప్పాలి. దానిని కాపాడుకోవడానికి గురువు నాకు సహాయం చేయుగాక.

నేను ఏ విధంగానూ ఓదార్చలేదు, మరియు గురువు లేకుండా ప్రపంచం చీకటిగా మరియు నిరుత్సాహంగా ఉంది, మరియు ప్రతి క్షణం అతనిని కలవాలని హృదయం

కోరుకుంటుంది. భార్య, పిల్లలు మరియు తల్లిదండ్రుల పట్ల ప్రేమ సానుభూతి, కర్తవ్యం మరియు గౌరవం రూపంలో మాస్టర్ తన మోర్టల్ కాయిల్‌ను విడిచిపెట్టడానికి చాలా కాలం ముందు మాత్రమే ఉంది మరియు కోరిక లేదు. ఎలాగైనా నేను ఈ శరీరాన్ని విడిచిపెట్టాలని నా హృదయం ఎప్పుడూ కోరుకుంటుంది. జీవితం ఇంకా ఎంత ఉందో తెలియదు.

MERGENCE IN MASTER

"ప్రతి వారు నా వంటి తుల్యావస్థను వృద్ధి చేసుకొనుటకై యత్నించాలి. అప్పుడు ఏ రహస్యమూ మిగిలి ఉండదు. అందులో ఎంత లోటు ఉంటే అంత మేర ఈలోటు ఉంటుంది. ఇది మాత్రమే నిజమైన లయత్వం. దానిని సాధించుటకు ఎంతయో సాధన అవసరము."

"అంతిమ సత్యంలో లయమయ్యే విధానం సరళం మరియు సులభం. అది చక్కగా కనుగొనబడింది. ఒక విధానం తన గురువులో లయం కావడం. రెండవది 'అంతిమ సత్యం' తో సూటిగా సంబంధ మేర్పరుచు కొని, మరియు లయం కావాడం. 'అంతిమ సత్యం' లో సూటిగా లయ మయ్యే విధానంలో వ్యక్తి తలంపు ద్వారా విస్తృత మొనర్చుకుని, అనుభూతి మరియు తన వ్యాపకతను సర్వత్రా ఉన్నట్లు నమ్మగల్గాలి – అనగా మొత్తము, భూగోళము మరియు వాతావరణములో తన వ్యాపకతను అనుభవింప గలిగి ఉండాలి. ఈ అభ్యాసం ఇంకా మెరుగు పరచి తన స్వీయ విస్తారత మరియు వ్యాపకత భూగోళము మరియు వాతావరణములో ఒక్కటిగా, సమానంగా అనుభవం పొందడం ఆరంభం కావాలి; మరియు తనను తాను కోల్పోవుతున్నట్లు అనుభూతి ఆరంభం అవుతుంది పైకి ; మరియు క్రమేపి అప్పుడు ఈ తలంపు కూడా కరిగి పోతుంది. గురుదేవులతో లయత్వం కై ప్రయ త్నించాలియని నేను అభిప్రాయ పడుతున్నాను. అందుచే సాధింపబడింది నిలిచి ఉంటుంది మరియు కొన సాగుతుంది. 'అంతిమ సత్యం' తో సూటియైన లయత్వం చాలా (సూక్ష్మమైనది) మరియు ఉత్తమమైనది కాని దానికి ఉదాహరణ ఇప్పటి వరకూ కబీరు మాత్రమే ! అతని లోని ఈసామర్థ్యం 'దివ్యవరం'; మరియు మొట్ట మొదటి రోజు నుండి, అతనిలో ఉన్నది మరియు తరువాత అది వికసించినది. నా స్వీయ పూజ్య గురుదేవులు దానిని, తన స్వీయ గురుదేవుల లో పూర్తి

లయం అయిన తరువాత స్వీకరించారు. ఈ సాధన అత్యున్నత దశకు అధిగ మించిన తరువాత దానంతట అదే వస్తుంది."

MESMERISM

ఒక్క విషయము మాత్రము గుర్తుంచుకొనవలయును. మనస్సును ఏవిధముగను శ్రమ పెట్టరాదు. దానికెట్టి భారమును కలుగరాదు. ఎందువల్లననగా ఈ స్థితి (వేధించు భావములు రాకుండ, మనస్సును నిశ్చలస్థితికి తెచ్చుట) (వశీకరణము) "మెస్మరిజమ్, హిప్నాటిజమ్" వంటి క్షుద్ర శాస్త్రములలో ప్రవీణులైన వారిచేగూడ తీసికొని రాబడవచ్చును. కానీ రెంటికి భేదమేమన్న రెండవదానిలో భారము, అలసట, మందకొడితనము, మానసికముగా, శారీరకముగ కలుగును. మొదటిదానిలో తేలికదనము, ప్రశాంతత అంతటా వ్యాపించి మనకానందము కలుగును. దానిని మొదటలోనే మీరు గ్రహింపలేక పోవుట సంభవించిన అట్టి మనుష్యునితో తరచూ కలసియున్నచో ఈ సందర్భములో కావలసిన సూచనలు మీకు తప్పక రాగలవు.

ఈ విధానానికి పోలిక ఇంద్రజాల, వశీకరణ విద్యలలో అపరిష్కృతంగా కనపడుతుంది. వాటి ఫలితాలు ప్రాణాహుతి ఫలితాలకు విరుద్ధమైనట్టివి. ఈ క్షుద్రకళలలో వశీకరణ కర్త భౌతిక శక్తి ఆధారంతో తన సంకల్ప శక్తిని ఉపయోగిస్తాడు. వశీకరణానికి గురైన వ్యక్తి సంకల్పం బలహీనమై వశీకరణ పారవశ్యమైకం నుండి మేల్కొనిన తరువాత మందకొడిగాను, హృదయం బరువెక్కునట్లుగాను ఉండుట గమనించును. వశీకరణ కర్త శక్తి మీదను, వశీకరణకు గురైన వ్యక్తి యొక్క లోబడే తత్వం మీదను ఆధారపడి ఏదైన ఒకానొక వ్యాధి నయం కావచ్చు. ఒకానొక మానసిక ప్రవృత్తి కొంతవరకు అణచిపెట్టబడి ఉండవచ్చు. కాని ఆ ప్రభావం ఎంతో కాలం నిలవదు. భౌతిక వస్తువులను కాని, మానసిక రూపాలను కాని, ఏకాగ్రత కోసం లక్ష్యాలుగా ఉపయోగించి చేసే కొన్ని తీవ్ర మానసిక, ఈ సాధనలు శారీరక సాధనలచే వశీకరణ శక్తి పెంపొందుతుంది. తరచు మానసిక వైకల్యానికి, ఉన్మాదమునకు దారి తీస్తాయి. ఒక్కొక్కప్పుడు వాటిఫలితంగా శారీరక వైకల్యాలు కూడ సంభవిస్తాయి. ఈ విధమైన సాధన చాలాకాలం

తరువాతనే విజయవంతమవుతుంది. దాని ఫలితంగా మహా అయితే కొంత భౌతిక శక్తిని సంపాదింప వీలవుతుంది. అది కూడ పరిమితమైనదై ఆ శక్తి ఉన్నంత వరకు కొన్ని రకములైన కోరికలు నెరవేరుటకు మాత్రమే ఉపయోగపడుతుంది.

METHODS పద్ధతులు

సరళంగాను, సహజంగాను వుండి ఎటువంటి స్థూల ప్రభావాలు లేకుండా వున్నవే అత్యంతసహాయకరమగు పద్ధతులు. అన్నింటికీ అతీతమైన అత్యంత సూక్ష్మాతి సూక్ష్మమైనటువంటి "దానిని" పొందడానికి మనల్ని అత్యంత తేలికగాను, అత్యంత సూక్ష్మంగాను తయారు చేసే పద్ధతులు వైపుకు మనం సహజంగానే ఆకర్షితులం అవుతాం. చిన్న బిడ్డను నవ్వించదలచినప్పుడు మనం వానివలె అమాయకత్వాన్ని నటిస్తాం. అదేవిధంగా దైవ ప్రాప్తికి మనం ఆయనవలెనే తయారు కావాలి.

సత్ తత్వములోనికి కనీసం తొంగి చూడాలనుకునేవారికి, నా ఉద్దేశములో, హృదయాంతరాలను స్పృశించే విధానమే సరియైనది. ఈ పనికై మామూలుగా ఉపయోగించే బాహ్యపద్ధతులు వాస్తవానికి నిరుపయోగాలు. అవి ధ్యేయానికి దారితీయవు. దీనికి పనికివచ్చే సరియైన పద్ధతులను కనుగొనాలంటే ఈ సృష్టి కంతటికి ఉనికినిచ్చిన కారణాల్ని లెక్కలోనికి తీసుకోవలసి ఉంటుంది. ఈ పనికై ఏదో శక్తి కచ్చితంగా పనిచేసింది. అయితే, అది ఏది? సృష్టి చేయాలనే భావగర్భితమైన సంకల్పమే అది. దానితోబాటే స్థితిలయముల భావములు కూడా అక్కడే ఉన్నవి. ఆ అంతర్భాగమయింది. సంకల్పమే మనిషిలోనికి చేరి అతనిలో మనలో ఉండే ఈ శక్తిని సరిగా ఉపయోగించుకుంటే, దీని మర్మము ఛేదింపబడుతుంది. ఈ ఆలోచనకు అన్ని శక్తులు ఉన్నాయి, కాని మానవునిలో అది మానవత్వపు హద్దులకు లోబడి ఉంటుంది.

మనము ఎదిగే కొలది ఇది శక్తిని పెంపొందించుకొని మన ఉనికికై వివిధ రంగాలను మండలాలను గ్రహిస్తుంది. ధ్యేయముపైపు మన యాత్రలో వీటన్నింటి ద్వారా మనము పయనించవలసి ఉంటుంది. బంధనాలని పిలువబడే ఇవి పొరలుగా మారి, సత్వములోనికి

తొంగిచూడడానికి కూడా వీలు కలిగింపవు. మహా శక్తివంతుడైన సమర్థ గురుదేవుల సహాయం లభించినప్పుడే మనము ఆ పొరలను చీల్చుకొని అనంత పరతత్వములోనికి మన యాత్రను సులభము, సుగమము చేసుకొనగలము. ప్రాథమిక దశల్లో గ్రంధులు, కేంద్రాలు, ఉపకేంద్రాలు కూడా మన ప్రగతిని అడ్డుకుంటాయి. సత్త్వసాధనలో మనము వీటిగుండా పయనింపవలసి ఉన్నది. మన తప్పుడు ఆలోచనలు, సాధనలవల్ల సంక్లిష్టతలు కూడా ఏర్పడతాయి. వాటిని మనము క్షాళన ద్వారా పూర్తిగా తొలగించుకొనవలసి యున్నది.

సత్ తత్వప్రాప్తి పట్ల ఏమాత్రము మొగ్గు కలిగి ఉన్నా, అదే నీ భవిష్యత్తును తీర్చి దిద్దుతుంది. మన భారతదేశంలో అనేక మార్గాలు ప్రచారంలో ఉన్నాయి. అవి బహుశ సరియైనవి కావచ్చు. అయితే, సరియైనదంటే ఏది? నిన్ను కలతలేని స్థితిలో ఉంచే విధానమే సరియైనది. అన్నిస్పందనములు దివ్యములు కావాలి. అది ఏవిధంగా సంభవిస్తుంది? భారము తొలగిపోయినప్పుడు తెరమరుగున వున్నదేదో అది మనసువైపు ఆవిష్కరింపబడుతుంది. మనమనుకొన్న ఫలితాన్ని ఈ విధానాలలో ఏది కలుగజేస్తే, అదే సరియైనది, సవ్యమైనది, సహజమైనది. ఈ స్థితిని నీలో పెంపొందించుకొనేందుకు ఉన్న మార్గాలలో ఏది తగిఉన్నదో నీకు నీవే యెంచుకొనవలసి ఉంటుంది. నీవు నిజంగా దానికే ప్రయత్నిస్తూ ఉండి, నీకు సరియైన గురువర్యులు లభించి ఉంటే, విషయమంతా చాల సులువౌతుంది. "అటువంటి గురువర్యులు ఎంతో శ్రమ, కాలము వ్యర్థము కాదు. ఎట్లా లభిస్తారు?" అని ప్రజలు ప్రశ్నించవచ్చు. దానికి సమాధానంగా "పై చెప్పిన దానిని తప్పక అనుసరించే శిష్యుని పొందడం ఎలా?

సరియైన మార్గాన్ని అనుసరించకపోతే, సరియైన ఫలితాలనివ్వదని ఇక్కడ స్పష్టం చేస్తున్నాను.

అత్యంత సూక్ష్మమైన దైవ ప్రాప్తికై అత్యంత సూక్ష్మవిధానమే అవసరము. ఒకే విధానము, ఒకే గురువు, ఒకే దైవము ఉండవలెను. అయితే వీటిని ఎవరికి వారే ఎంచుకొనవలసి ఉంది.

అమన సంస్థయందు పాటించు పద్ధతి సమర్థమంతమగు గురువు సహాయమున ధ్యానము చేయుట. ఇది అత్యంతోపకారి; బహుశా సంపూర్ణ నిజసాధనకు ఏకైక మార్గం కూడ.

ఎంతోమంది ఒక లక్ష్యం అంటూ ఏదీ లేకుండా వారి వారి పద్ధతుల్లో దేవుణ్ణి ప్రార్థిస్తుంటారు. కాబట్టి వారు అదే కక్ష్యలోనే, ఎక్కడైతే మొదలెట్టారో అదే చోటిలో పరిభ్రమిస్తుంటారు. ప్రజలు ఎక్కువగా, ఇతరులను చూసి, వారు అనుసరించే పద్ధతులనే అవలంబిస్తారు. హిందూ మతంలో విచారకరమైన అంశం ఏమిటంటే ఋషులనుకొనే ప్రతివారు ఏదో ఒక పద్ధతిని, ఆధ్యాత్మికతలో ఎటువంటి అనుభవం లేనప్పటికీ బోధిస్తుంటారు. ఆధ్యాత్మిక పద్ధతి సక్రమమైనదై, గొప్ప ఋషుల అనుభవాలతో కూడి, పవిత్ర గ్రంధములలో మూలమైనదే యుండవలెను. మనఃపూర్తిగా వాటిని గ్రహించి, మనలను దారి మళ్ళించు పద్ధతులను అనుసరించకుండా ఉండాలి. పదకొండవ శతాబ్దంలో భారతదేశం వచ్చిన చరిత్రకారుడు ఆల్బెరొని పదాలు నా జ్ఞప్తికి వచ్చుచున్నవి. ఆయన ఈ విధంగా అన్నాడు. 'ఇతరుల ఉద్దేశాలను లక్ష్యపెట్టుటకు సిద్ధముగా లేకుండా, జీవన విధానములోని అన్ని అంశములు వారి స్వంత అభిప్రాయాలే అంతిమమయినవన్న తలంపే హిందువుల క్షీణ దశారంభమునకు కారణము'.

పరమాత్మ సరళుడు. ఆయనను పొందడానికి అనుసరించే విధానము కూడ సరళమైనది, అనువైనది అయి వుండవలెను. ఆంగ్లములో హోమోశేపియన్ (Homosapian) అని వ్యవహరింపబడే మానవుడు బుద్ధిజీవి. బుద్ధిమంతుడైన ఈ మానవుడు పరమాత్మకై అన్వేషణ సాగించినాడు. ఆలోచన శుద్ధము, దివ్యము అయినప్పుడు మూలమును నిశ్చయంగా చేరుతుంది. విశేషణములు, గుణములతో ఇది అపరిశుద్ధమవుతే సాక్షాత్కారసాధన కూడ అపరిశుద్ధమవుతుంది, హీనదశకు చేరుతుంది. స్థూల పద్ధతులు స్థూలఫలితాలనే ఇస్తాయి.

సరళము, శుద్ధము అనంతమైన పరతత్వముపై మాత్రమే ధ్యానము చేయుటవల్ల మానవుడు సంకటస్థితి నుండి రక్షింపబడుతాడు. ఇది అతనిని మరింత సరళుడుగా మారుస్తూ మూలస్థానమునకు మరింత సన్నిహితము చేస్తుంది. నీ ఆలోచనను బట్టే నీవు తయారవుతావు. (As you think so you become).

అత్యంత సూక్ష్మమైన దైవ ప్రాప్తికై అత్యంత సూక్ష్మవిధానమే అవసరము. ఒకే విధానము, ఒకే గురువు, ఒకే దైవము ఉండవలెను. అయితే వీటిని ఎవరికి వారే ఎంచుకొనవలసి ఉంది.

ఆ సర్వశక్తిమంతునికడకు కొనిపోవుదారి ఒక్కటి మాత్రమే. ఆయన్ని చేరు పద్ధతి ఎప్పుడూ ఒకటే. మరి అది నిట్టనిలువుగానున్నది. దీనిని నీవు జాగ్రత్తగా గమనించిన యెడల, అక్కడ ఒకే ఒక లంబకోణము ఉండగలదు. దివ్యత్వము ఒక క్రీడ, మరి దైవము దాని మార్గము! నురగలు కక్కుతూ, కలతనొందిస్తున్న ఆ మహాసముద్రపు కెరటములోనికి ప్రజలను ప్రవేశించేలా ఆకర్షించునది అదియే. సత్ తత్వసారమును లోనికి గ్రహించేలా చేయుట గురువర్యుల విధి అవుతుంది. దీనికొరకు గురువు అత్యవసరము. ఇది నీవు ఆలోచించవలసిన విషయము. ఆ గురువర్యుల నుండి సత్ తత్వాన్ని, సారాన్ని గ్రహింపనిదే ఆ సమస్య పరిష్కరింపబడజాలదు. నా సర్వస్వము అయిన నా గురువర్యుల లాంటి వ్యక్తి మరొకరు నాకు తటస్థపడలేదు. నేను అన్ని విషయాలను సరియైన విధముగా చర్చిస్తాను కనుక, నేను పొరబడలేదనుకుంటాను.

మనము మనలో సమతను పునరుద్ధరించుకున్నాము అని చెప్పడం ఎంత సులభం! అది సులువైనదని అనడంలో సందేహం లేదు, కాని దానిని సాధించి చూపడం చాల కష్టం, ఎందుకంటే: అసమత్యస్థితిలో మనము అనేక చిక్కులను సృష్టించుకున్నాము. మనము మార్గాన్ని ఎంచుకునేందుకు, మన జీవిత సమస్యను పరిష్కరించుకునేందుకు, మన దేశంలో సామాన్యంగా ప్రచారంలో ఉండే కఠినమైన విధానాలనే అనుసరింప చూస్తాము. అందుకే దాని ఫలితంగా నిరాశ నిస్పృహలు చోటుచేసుకొంటాయి. యెటువంటి మాలిన్యము కలిగియున్నా పవిత్రముగావించే భోమికల సారము నుండి గ్రాహమైన భాస్వరమును ఎంచక, భౌతిక విషయములు విశదపరచే క్రొవ్వు సంబంధిత పదార్థములకు ప్రాముఖ్యత యిచ్చుచున్నాము. ఆ విధముగ మన పోరాటములోకష్టము మరింత అధికమౌతుంది.

సులభమైన దానిని పొందడానికి సులభ పద్ధతులనే ఉపయోగించండి. సిద్ధాంతాలు ఉపయోగపడవు. చేరవలసిన గమ్యము స్వానుభవంతో కనుగొన్న వ్యక్తియొక్క

మార్గదర్శకత్వంలో నీవు అనుసరించే ఆచరణాత్మకమైన విధానమే నీ భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది

IMPRACTICAL METHODS ఆచరణ సాధ్యం కాని పద్ధతులు

నేడు సాధారణముగా పెక్కుమంది బోధకులు అనుసరించు ఆధ్యాత్మిక శిక్షణా పద్ధతులు మన ప్రాపంచిక జీవనమునకు భిన్నమైన కఠిన నియమ నిబంధనలపై ఆధారపడి యున్నవి. సాధారణముగా బోధకులు ప్రజలను ప్రాపంచిక విషయములతో సంబంధములు తెంచుకొని, ప్రత్యేక జీవనవిధానముగైకొని, నిర్బంధము పాటించవలెననియు, గంటల తరబడి భక్తి సాధన యొనర్చవలె ననియు ఉద్బోధింతురు. అట్టి శిక్షణ ప్రాపంచిక బంధములనుండి విడివడలేనట్టియు, భక్తి సాధనలకంతకాలము వినియోగింపలేనట్టియు సామాన్య ప్రజల కుద్దేశింపబడినది కాదనుట స్పష్టము. ఈ కారణముననే వారి బోధనలు కోరిన ఫలము నీయజాలకున్నవి. కాగా వారెంతో ప్రయత్నించియు ప్రజలను తదనుగుణముగా తీర్చిదిద్ద లేకపోవుచున్నారు. దీనికి మూలము వారు ప్రత్యక్ష సాధకులు గాక సిద్ధాంత వాదులగుటే. మోక్షము కొరకు ప్రజాసామాన్యమున ఎన్నడైనా ప్రపంచము త్యజించసాధ్యమా? నిశ్చయముగా కాదు. సామాన్య ప్రజలకట్టివారి బోధనవలన కలుగు మేలేమి? ఆధ్యాత్మికమున ఉన్నత సిద్ధులు గృహస్థాశ్రమమునసాధ్యముకావనెడి తప్పు భావనను ప్రకటించుటకుకూడ కొందరు వెనుదీయకున్నారు. పలుమార్లు గంగానదిలో మునుగుమనియు, పిండితో చేసిన గుళికలు చేపలకు ఆహారముగా నిమ్మనియు, శాస్త్రములు మరిమరి చదువు మనియు చెప్పుట తప్ప సామాన్య ప్రజలకు బోధించుటకు వారి వద్ద ఏమియును లేదు.

METHOD OF OFFERING PRAYER

నేను అతనికై (ప్రయోజనంకై) M1 ఒక సులభమైన సూత్రం చెప్తున్నాను. దానిని అతడు ఒక నిర్ణీత సమయంలో ప్రతీ రోజూ చేయాలి. అదిప్రార్థన. అతని లోపాలు భావనల రూపంలో అతనికి గోచరించే వాటిని దైవం ముందుంచి, వాటిని తొలగించమని ప్రార్థించాలి. మామూలు

సాధన దీనితో పాటిస్తూండాలి. చల్లని వస్తువైన గంధం నుండి అగ్ని జనించుట లేదా ? ఎండు కలప ఉష్ణ విధానము ద్వారా సూటిగా (తిన్నగా) చేయబడుట లేదా ? అతడు ఇతరులు తనవైపు ఆకర్షింప బడేట్లుగా తనను తాను తీర్చిదిద్దు కోవాలి. ఈ విషయంలో ఇంకేమి కావాలన్నా అతడు నన్ను సంప్రదించ వచ్చును. నేను బదులిస్తాను. ఈ విషయము అతని శిష్యుల లోనికి కూడా ప్రాకుతుందేమోనని నేను భయపడు తున్నాను. ఈ విషయంలో నేను ప్రత్యేకంగా హెచ్చరిస్తున్నాను మరియు ఆదేశిస్తున్నాను. ఒట్టి ఆధ్యాత్మికత మాత్రమే సరిపోదు. దానిని చాలాకొలది మంది మాత్రమే అవగాహన చేసుకోగలరు. సామాన్యంగా ప్రజలు బాహ్య వ్యక్తీకరణ బట్టే అంతరంగమును కనుగొంటారు. భాషణములో ఆకర్షణ, సూక్ష్మమైన ఒంపులు, సొంపులు ఉండాలి. ఇది నేను వారి కోసము చెపుతున్నాను. ఒక వ్యక్తికి ఆధ్యాత్మికంగా ఏలోటూ లేక పోయినప్పటికీ, దాని వ్యక్తీకరణ తగిన స్థాయిలో లేక పోయినట్లయితే నేను అతడిని సంపూర్ణుడని పేర్కొనను. తన ప్రయోజనము నెరవేర్చు కొనడ మనేది వేరే విషయము. అయినప్పటికీ ఇప్పుడు నేను రెండో విషయములోనికి వస్తున్నాను. ఒకవ్యక్తి తన ప్రయోజనము నెరవేర్చుకొని, ఇతరులను తీర్చిదిద్దే సామర్థ్యము తాను తీర్చిదిద్దు కోకపోతే నేను ఆవ్యక్తిని స్వార్థపరుడు అనడానికి సిద్ధము. ఈ పలుకులు బహుశా చాలా కఠినంగా అని పించవచ్చు. కాని ఇవి మాత్రమే అత్యుత్తమ మాధుర్యం కలిగి యున్నవి. అతడు వీటిని స్వీకరించడానికి సంసిద్ధుడైతే నేను M1కి ఇచ్చిన ఈ నిర్దేశం నీచేత కూడా వ్రాయబడాలి. మరియూ ఇది తరచుగా ఎక్కువ సందర్భాలలో చదువ బడాలి. దాని స్మరణ అది తాజాగా ఉంచ బడటానికై!

“నేను నిన్ను ప్రపంచం నుండి దూరంగా ఉండమని అడగటం లేదు. కానీ దైవం తో నివసించమని మాత్రమే కోరుతున్నాను. ఏ పనిచేసినా ఆయనతోనే ఉండమని చెబుతున్నాను. ప్రసిద్ధ పర్షియన్ కవిత.. ఎవరైనా ఒకవేళ అలాంటి దశ తనలో తెచ్చుకున్నట్లుయిన దాని అర్థము అతడు లేక ఆమె ప్రార్థన యొక్క అసలు దశ లోనే ఉంటున్నారు. అన్ని వేళల్లో ఆయనవైపు కేంద్రీకృతము కావడమంటే వ్యక్తి తన ‘గురుదేవులు’ ను ‘గురుదేవులు’గా తనను

తాను ఆయన వాడిగా అంటే బానిసగా తలంచినట్లే! ఆ విధంగా సేవకత్వ సంబంధము స్థిర పడుతుంది. ఆ వ్యక్తి దైవాన్ని దైవముగా అవగాహన చేసుకొని సేవకత్వ నియమానికి చెంత విచ్చేసినట్లే! ఈ దశకు అందరూ చేరగలరా ? అవును. కానీ ఎంతో అలవాటు అయిన తరువాతనే ఎవరైతే ఈ దశకు చేరతారో వారు ప్రార్థనా రంగములో ఉంటారు. అతనికి ఏ విషయమైనా వినమ్రంగా తన గురుదేవులకు నివేదించే హక్కు ఉంటుంది. ప్రార్థనా సమయంలో ప్రతి వారు ఈ వినమ్ర ముద్ర లోనికి రావాలి. అప్పుడు మాత్రమే ప్రార్థన సమ్మతించ బడుతుంది. వ్యక్తి తన యొక్క పరిధిని గురుదేవులు యొక్క పరిధి లోనికి తీసుకొని వచ్చే ఈ సంబంధమే ప్రేమ ! ఒక్కసారి కలుపబడితే దానిని మరల ఎన్నటికీ ఏ విధంగాను త్రెంప లేనట్టి సూత్రము ఇది. గమ్యము సుదూరంలో ఉంది. ఇది ప్రతి వారికి తెలుసు. కానీ దానిని సులభము చేసేది స్మరణయే. ప్రేయసి యొక్క స్మరణయే ప్రియుని ఆయన సామీప్యానికి తెస్తుంది. ఈ సంబంధపు పరిమితుల్లో ఉండే ప్రేమకు తగినట్లుగా ఆవైపు పురోగతి ఉంటుంది. మనము ఈ సంబంధాన్ని మనతో తెచ్చాము. దీనిని అభివృద్ధి చేయడమే మన కర్తవ్యముగా మిగిలి ఉంటుంది. అంటే మనం ఆయన దగ్గరకు ఎంత మేరకు వెళ్ల గలుగు తున్నాము అంతగా ఇది అభివృద్ధి చెందుతుందని నీవు అనవచ్చును. ఇది భక్తులకు చెందిన ప్రార్థనా స్థితి అయి ఉన్నది మరియు అది భక్తి ప్రేమల ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతుంది. ఇది పరమాత్మ-అంతిమ సత్యం వరకు మనలను చేర్చే నిచ్చెన. ఇలా ఒక దానితో ఒకటి కలిపి ఉన్న ఎన్ని నిచ్చెనలు జత చేస్తే అవన్నీ జనం ఆయనను చేరుటకు సహాయపడటానికి అని ఎవరికి తెలుసు? అన్ని గమ్యాలు దీనిలో మాత్రమే ఉన్నాయి. ప్రార్థనకు నిర్దిష్టమైన సమయం అనేది స్థిరపరచే పని లేదు. పైన పేర్కొన్న భావన ఎప్పుడు ఉంటుందో అప్పుడు ప్రార్థన ఆరంభించవచ్చును. మరియు ఒకవేళ ఆ ధోరణి లేకుంటే అది సృష్టించుకోవాలి. ప్రార్థన ఎప్పుడూ ఎవరైతే నిజమైన మాష్టరు మరియు గురుదేవులు అని పిలవ బడటానికి అర్హుడో ఆ గురుదేవులకు అర్పించాలి!! తన అత్యున్నత గురుదేవులకి (Supreme Master) కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మినహా ప్రాపంచిక విషయాల గూర్చి ప్రార్థించుట మూర్ఖత్వము మరియు పరిపక్వ జ్ఞానములో లోటు మాత్రమే అయినప్పటికీ గురుదేవులచే ఆదేశించబడిన ప్రార్థన చేయడమనేది సరే అది మంచిది. ఇది అత్యున్నతమైన

మానవ సంస్కృతి క్రిందకి వస్తుంది మరియు ఆయనను మన గురుదేవులుగా సమ్మతించి హృదయ పూర్వకంగా ఆయన పై ఆధార పడి ఆయనకు శరణాగతి చెందడాన్ని ఇది సూచిస్తుంది."

"ఇప్పుడు ప్రశ్న ఉదయిస్తుంది ఇతరుల శ్రేయస్సుకై ఎలాంటి ప్రార్థనా విధానం అనుసరింప బడాలి? సమాధానం ఏమంటే ఎవరైతే ప్రయోజనం పొంద పడాలో వారు వ్యక్తి తాను ప్రార్థనా సమయంలో ఏ దశ కైతే వస్తున్నాడో అదియే దశ సృష్టింపబడేట్లు తీసుకొని రావాలి. ఇది సాధించడం ఎలా ? సర్వపాలకుని సామ్రాజ్యము ముందు మనమంతా వినమ్ర సేవకులం. చిన్న భిక్షగాళ్లమనే భావన మరియు అందరం ఆయన వైపుకు కేంద్రీకృతులము. మన వినమ్ర హోదాతోనే అయి ఉన్నాడు అనే భావన వారందరిపై ముద్ర వేయాలి. అతడు తన సర్వస్వమూ తన గురుదేవు ముందు సమర్పణ చేయాలి మరియు ఆయన సంకల్ప తరంగానికి తలవంచాలి. మరియు ఆయన అసలు రూపమునే అనుసరించి అన్ని వైపుల నుండి సంకోచించుకుని ఈ ప్రపంచమంతా అంధకార శిథిలమయం వలె భావించి గురుదేవుల వైపుకి కేంద్రీకరింప బడి ఉండాలి. ఆయన స్మరణలోనే అన్ని స్మరణలు ఇమిడేటట్లు మరియు తనలోని ప్రతి అణువణువు ఆ ఒక్క స్మరణతోనే ఉండిపోయట్లు చూసుకోవాలి ! ఇదియే పరి పూర్ణ లయము (Perfect Merging (Fana-E-Mutlaq) అని పిలువబడుతుంది. ఒక మానవుడు ఈ దశను తనలో సృష్టించుకొంటే నేను ఆ వ్యక్తిని నఖశిఖ పర్యంతము ప్రార్థనా స్వరూపముగా స్వీకరించాలని అర్థం చేసుకున్నాను. మరియు అలాంటి వ్యక్తి యొక్క ప్రతి ఆలోచనా గురుదేవుల సంకల్ప తరంగాల వలె ఖచ్చితంగా ఉంటుంది. ఏది జరిగినా గురుదేవుల సంకల్ప తరంగము ద్వారా జరుగుతుంది. అందుకే ఆ సంకల్ప తరంగము పైననే ఆధారపడి ఉంటారు. హిందీ కవిత.

"అలాంటి వ్యక్తి ఎన్నడూ ''దివ్య అధిపత్యానికి'' వ్యతిరేక భావనగా కేంద్రీకరింపబడడు. గురుదేవులు ఆదేశం ఏదై ఉంటుందో దానినే కోరుకుంటాడు. ప్రజలు ఇలాంటి ప్రార్థనను సమర్పించుటకు సిద్ధం కావాలి. ఎవరైనా ఇది పరిపూర్ణము చేసుకున్నా లేక ఈ దశలో

స్థిరపడినా అప్పుడు ఆయన స్మరణ తప్ప ఇంక మిగిలింది ఏమిటి నాకు తెలుపుము ? మరియు అది ఏ విధమైన స్మరణ ? అది ఏవిధమైన స్మరణ అంటే అటువంటిది ఎన్నడూ జరగదు !!! ఎంతో మది పెద్ద పెద్ద వాళ్ళు దీనికై పరితపించి పరితపించి వెళ్ళిపోయారు ! కాని కనీసం తీరాన్ని కూడా చేరలేదు. "కేవలం పరితపించడం మాత్రం మిగిలిపోయింది !"

METHODS OF MERGING IN KNOTS

వ్యక్తికి అతనికి మెదడు నుండి నిరంతరం హృదయానికి ప్రాణాహుతిని ఇవ్వడం. నేను కాని ప్రియ రామచంద్ర కాని ఈ విధానము పై మొగ్గము. ఎందుకంటే అవసరమైన దాని కంటే ప్రాణాహుతి ప్రసరించే అవకాశము మెండుగా ఉంది. అయినప్పటికీ ఈ ఉపాయం ఉన్నది మరియు అది సరియైనదే !

"రెండవ సాధన: వ్యక్తి యొక్క సూక్ష్మ దేహము ముందు ఉన్నదని తలచి ఆ సూక్ష్మ దేహపు హృదయానికి ప్రాణాహుతిని ఇవ్వడం.... వ్యక్తి దీనిని చేస్తూ ఉంటే అభివృద్ధి చక్కగా కొన సాగుతుంది. ఈ ఉపాయంలోనే ద్వితీయ శాఖ ఇలా ఉంటుంది. ఇది అందరి వలన కాదు. దీనికి చాలా సంస్కారి మరియు సునిశిత వ్యక్తి అవసరము. ఈ పద్ధతిలో వ్యక్తి తన స్వీయ సూక్ష్మ దేహానికి ప్రసారం చేయాలి. లయత్వం పొందే వరకు మరియు తర్వాత. అందులో శాశ్వతంగా జీవించే స్థితి ఉద్భవిస్తుంది. ఈ స్థితిలో ప్రాణాహుతి కై తర్వాత బిందువును, అనగా ఆత్మ బిందువును తీసుకోవాలి. ఎప్పుడు ఈ బిందువు వద్ద లయత్వం పొంది, అందులో శాశ్వతంగా నెలవు సాధించామో, అపుడు తర్వాత బిందువు పైన అగ్నిని తీసుకోవాలి. అలాగే తరువాత జల, వాయు బిందువులపై కూడా పద్ధతి ఇలాగే కొన సాగించాలి. దీని వలన ప్రయోజనం మంచి విశద రీతిలో యాత్ర కొనసాగుతుంది. అపుడు మొత్తం పిండదేశాన్ని జాగృతం చేసి అపుడు ఈ పూర్ణ దశను బ్రహ్మాండ మండలం అని పిలవబడే మెదడుకు బలవంతంగా సంబంధం మొనర్చాలి. అపుడు ఇదే పద్ధతి, వ్యక్తి యొక్క స్థితిని విస్తృత మొనర్చుటకై ఇక్కడ నుండి వ్యక్తి యొక్క స్వీయ సూక్ష్మ దేహానికి ప్రాణాహుతిని ఇవ్వాలి. ఎపుడు ఇక్కడ కూడా లయత్వ, శాశ్వత నెలవు (సాయుజ్యత) సాధింపబడుతుందో అపుడు ఈ దశ తర్వాత ఉన్నత మండలానికి

తీసుకుని పోవాలి. అనగా పరబ్రహ్మాండ మండలానికి మరియు అక్కడ నుండి వ్యక్తి యొక్క స్వీయ సూక్ష్మ దేహానికి ప్రాణాహుతిని ఇవ్వాలి. అక్కడ కూడా లయత్వం లో లయత్వం సాయుజ్యత (బాకా) మొదలయిందో అపుడు ఇంకా ఉన్నత మండలానికి తోసుకొని వెళ్ళాలి. ఇదే సాధనతో. దానికి ఆవల ఆలోచన(భావన) పని చేయదు. మరియు శక్తి యుతమైన మార్గదర్శి - అవసరము. నేను ఈ విధానము మన సంస్థలో నెలకొల్పాలని కోరుతున్నాను."

METHOD OF TRAINING

"ఈ పద్ధతిని ఏ వ్యక్తి అయితే బ్రహ్మాండ మండలం(కుబ్రా) దాటాడో అతనిపై ప్రయోగించాలి. ఆ పై అతని పర-బ్రహ్మాండ మండలములోని(ఉలియా) దశకు శక్తిని ఇచ్చుట అభిలాషనీయమని తలంపుము. ఆ హోదా కంటే దిగువన ఉన్న వ్యక్తికి ఈ నైపుణ్యాన్ని ప్రయోగించుట తప్పు. నేను ఇది నీ అనుభవానికి ఆరంభము నుండి తీసుకొచ్చాను. ఇది పర బ్రహ్మాండ ప్రాంతమునకు మాత్రమే! దానికి ఆవల మరొక విధానము ఉన్నది. అది బ్రహ్మాండములో చొచ్చుకొని పోయిన కణములు వీటికంటే తక్కువ తేజం కలవి. పిండ దేశానికి చెందిన ఐదు ఆనంద స్థితులకు వేరే విధానపు శిక్షణ అవసరం. అది కూడా నేను నీకు ఇప్పుడు అనుభవానికి తెస్తున్నాను. వివరించడం కష్టం. ఇవి ప్రయోగ పూర్వకంగా మాత్రమే అవగాహనకు తీసుకురావచ్చు.

నీవు సూచనలుగా వీటిని గమనికగా వ్రాయము.

1. హృదయము (ఖల్బ): హృదయ బిందువు వద్ద చొచ్చుకొని పోయిన కణములు కాస్త చీకటిని కలిగి ఉంటాయి. కానీ వాటిల్లో అది స్థూలత్వం కాదు. స్థూలత్వం ఉంటే అవి అప్పుడు భౌతిక అణువులు అయి ఉంటాయి

2. ఆత్మ (రూహ్): ఇచ్చట ఈ కణముల బాహ్య పొర మాత్రము రాలి పోతుంది.

3. అగ్ని(సిర్రా): ఇచట ఉండే కణములు ఎలా ఉంటాయంటే వేడి మరియు తేజస్సు ఓ పెద్ద ప్రకాశిత అగ్ని అంశం నుండి లాగ బడినట్లుగా. ఒకవేళ ఈ బిందువు చురుకుగా ఉండాలని

కోరుకుంటే ప్రకాశత్వం ఉండడానికి అనుమతించ బడుతుంది. అనగా తీసి వేయబడదు లేక అది స్పృశిం పబడదు.

4. జలము (ఖఫీ): ఈ బిందువు వద్ద పైన చెప్పబడిన అగ్ని భూతము మార్పు చెంది ఊరకే అగ్ని యొక్క ఊహను మాత్రమే ఇస్తుంది దానిని మాటల్లో వ్యక్తం చేయలేం.

5.వాయువు (ఆఖ్ఫా): కంఠ చక్రం అని కూడా పిలవబడుతుంది. ఇక్కడ కణములు ఒక విధమైన విద్యుత్తేజపు నీలి వర్ణం కలిగి ఉంటాయి. ఇంతవరకు వరకు మాత్రమే చెప్పవచ్చును.

(సూఫీ వాఙ్మయము లో ఉపయోగించే అరబిక్ పదాలను ఇక్కడ బ్రాకెట్లలో ఇవ్వబడినవి. ఇహ చివరి మూడు బిందువుల విషయం లో నైతే కేవలం రహస్య లేక మార్మిక స్వభావమును మాత్రమే సూటిగా తీసుకొనవలయును)

MIND మనస్సు

మనస్సునందే చెడు పుట్టుచున్నదనియు, ఆ మనస్సే చెడునకు కారణమనియు చెప్పువారితో నేను ఏకీభవింతును. కానీ, ఆ మనస్సే సద్గుణములను కలిగించి మహోన్నతమగు ఆత్మ ప్రాప్తిని సాధించుటకు సహాయపడునని జ్ఞాపకము చేయుదును. ఇట్లు దుర్గుణము లేకాక సద్గుణములును మనస్సునందే ఉద్భవించుచున్నవి. అందువలన మనస్సును కఠిన వాక్కులతో తూలనాడు వారియందు న్యాయము లేదు. మనస్సును సరిగా రూపొందించుకొనక పోవుటే దీనికి కారణము. కావలసినది మనస్సును చిదుకగొట్టుట కాదు; చంపుటయు కాదు. సరియగు అభ్యాసముచే దానిని చక్కబరచుకొనుటే. మనస్సు గడియారములోని లోలకము వంటిది. లోలకము సక్రమముగా ఆడుచున్నంతవరకు గడియారము సరిగా పనిచేయును. అది క్రమము తప్పినచో గడియారము సరిగా పనిచేయదు. అట్లే గడియారమును పోలిన మానవునికి వాని మనోగతి కూడ క్రమబద్ధమొనర్పబడవలెను. మనస్సును తీర్చిదిద్ది, దాని కార్యకలాపములను క్రమబద్ధము చేయు పద్ధతులు కూడ మిక్కిలి సులువైనవే. తీరిక సమయములలో విచ్చలవిడిగా తిరగనిచ్చి మనస్సును మనమే

పాడుచేసితిమి. ఈ అలవాటు యేండ్ల తరబడి సాగివచ్చినది. ఇప్పుడిది దాని రెండవ ప్రకృతి యైనది. దానిని మనమిప్పుడదుపాజ్ఞలలో నుంచుకొనచినచో ఫలితముండదు. దానిని బలముతో మనమెంత అణచజూతుమో అది అంత ఎక్కువగా ఎదురుతిరిగి మరింత అలజడి కలిగించును. మన ధ్యానమునందు వలెనే మనస్సును ఒక పవిత్రోద్దేశము పై నిలిపి, అవాంఛనీయమగు దానిని, నిరుపయోగమగు దానిని అందుండి తొలగించివేయుటయే మానసిక కార్యకలాపములను అదుపులో నుంచుకొనుటకు అనువగు పద్ధతి. నిరంతర సాధనతో కొలదికాలము గడచిన పిమ్మట మనస్సు సుశిక్షితమును, క్రమబద్ధమును అగును. లోని కలత తొలగిపోవును.

అంతరిక శాంతిని పొందడానికి మనస్సును సరిగా క్రమపరచడం అవసరం. కావున మానవుడి యింద్రియ వాంఛల ఫలితంగ అలజడి గురైన మనఃప్రవృత్తులను సక్రమంగా రూపొందించడాన్ని మొదటి మెట్టునుండి గమనించాలి. ఆ ప్రయోజనం కొరకు చేసే ప్రతి సాధన యొక్క మూలో దేశం నిజానికి యిదే అయి ఉండాలి. సాధకుడి మనఃప్రవృత్తులలో మితత్వాన్ని నిశ్చయంగ కలుగచేయకపోయి నట్లయితే ఏ సాధన అయినా ప్రయోజనకరం కాదు. తన మూలస్థితి యందు పరిశుద్ధంగాను, క్రమబద్ధంగాను ఉన్న మనస్సు యిప్పుడు యింద్రియాల సంపూర్ణ ప్రభావం వలన చెడిపోయి కలుషితమయింది. ఇప్పుడు దానిని సరిచేసి సక్రమం కావించాలి. దీనికి బాధ్యత పూర్తిగా సాధకునిపైనే ఉంటుంది. దాదాపు సాధనలన్నింటికి గల మూలోద్దేశం ఒక్కటే అయినప్పటికి అది నిర్లక్ష్యం చేయబడుతోంది. మనస్సును అదుపులో పెట్టడానికి సాధారణంగా అనుసరించే కఠిన తపశ్చర్యలు, శరీర శోషణ మొదలైన పద్ధతులు మనస్సును దాని తప్పుడు పోకడలనుండి తప్పించలేవు. అవి చెడుని లోపల అణచి ఉంచడానికి మాత్రమే ఉపయోగిస్తాయి. ఎప్పుడైన విధివశాన్న ఆ అదుపు ఏదోవిధంగా సడలించబడినప్పుడు, ఆ చెడు లక్షణం ఛేదించుకుని బయటకు వస్తుంది.

అందువలన మనస్సును అధీనంలోకి తెచ్చుకోడానికి దానిని అణచడం, నిరోధించడం,శోషించడం కాక, దాన్ని క్రమేపీ రూపొందించాలి. ఈ సమస్యకు నిజమైన పరిష్కారం అందులో మాత్రమే వుంది. అదే దాన్ని తప్పుడు పోకడల నుండి తప్పించగలదు.

మనిషిలో ప్రాణధార శక్తి అయిన మనస్సు అనేక విధాల అస్పష్టమైన రీతిలో వర్ణించబడింది. కాని అది సకల ఆలోచనల్ని, భావోద్వేగాల్ని, ప్రేరణల్ని తన ఆధీనంలో ఉంచుకుంటుందన్న విషయం సర్వసామాన్యంగా ఆమోదించబడింది. అందుచేతనే అది ఎక్కువగా చెడువైపే విశృంఖలంగా మళ్ళుతుంది. సామాన్యంగా జీవియొక్క నిజ స్వరూపానికి విరుద్ధమై ప్రతికూలంగా ఉంటుందని భావిస్తారు. కాని అది దాని నిజస్వభావం వలన గాక తప్పుడు శిక్షణా ఫలితంగా వచ్చినట్టిది. వాస్తవానికి సుశిక్షతం కాబడి, సమత్వస్థితిలో ఉన్న మనస్సే జీవిత సమస్యను పరిష్కరించే ఏకైక పరికరం.

మనస్సు తన ఆహ్లాద ప్రభావానికే అంటిపెట్టుకుని ఉంటే, అది తన సహజ పద్ధతిలోనే ఆడుకుంటోందని అర్థం. మనస్సు అనే యీ పరికరం ద్వారానే సకల సిద్ధులు, మహిమలు నిర్వహించబడుతాయి. మనిషి దాని పరికరంగా ఉన్నంత వరకు, అది అతడిని ఎల్లప్పుడూ తనలోనే కప్పివేసి ఉంచినట్లు తెలుసుకుంటాడు. దైవాదేశాలు, ఆజ్ఞలు మనస్సు యొక్క ప్రభావానికి లోను కాని వారికే వస్తాయి.

మార్గములో మనల్ని స్థిరంగా ఉంచేది ఏది? మనల్ని ముందుకు నెట్టుతూ, సహాయాన్ని అందిస్తూ చివరి వరకూ నడిపించే ఆ శక్తి ఏది? అది మన మనస్సు మాత్రమే. దానినే మనం దుష్టమైనదని, నీచమైనదని తరచు భావిస్తాము. వాస్తవానికి మనమే దానిని అతిగ కార్యకలాపాలలో పాల్గొనేటట్టు చేసి, అస్థిరమైన దానినిగాను, చంచలమైనదిగాను తయారు చేసి దాని అలవాట్లను పాడుచేసినాము. లేనట్లయితే అది దైవాదేశాలను, మహోన్నతస్థాయి సూక్ష్మానుభవాలన్నింటిని మనకు అందజేసే అత్యుత్తమమైన, అత్యంత ప్రయోజనకరమైన ఏకైక సాధనం. దాని పతన స్థితిలో అది మనల్ని నిస్సందేహంగా చిత్తభ్రమలకు దారితీస్తుంది. వాటిని మనం తరచుగా పురోగమన దశలని అపార్థం చేసికొంటాము. అటువంటి దుస్థితికి గురైన

వ్యక్తులను సేనెరుగుదును. అది కూడ ఆధ్యాత్మికతలో ఎంతోకొంత అభిరుచికల వ్యక్తి అయితే దాని విషప్రభావ పరిమితిని లెక్క కట్టలేము. అతడు వాటిని మహాత్ములతోను, దేవుళ్లతోను గల సంసర్గముగ వివరిస్తూ దివ్యాదేశాలను పొందుతున్నట్లు చెప్పుకుంటాడు. కాని మనస్సును పరిశుద్ధమైన స్థితికి తెచ్చినట్లయితే, అది ఎన్నడూ యీ విధంగా తప్పుదారి పట్టించదు.

Mind - Control మానసిక నియంత్రణ

హిందూదేశం ఆధ్యాత్మికతకు నిలయం. అందువలన తత్వచింతన అన్ని యుగాలలోను చైతన్యవంతంగా ఉంది. మనిషిలో నిద్రాణంగా ఉన్న శక్తులు ఆధ్యాత్మిక భూమికై లోతుగా పాల్గొనే జాడ కనపడుతున్న సమయం యిది. ప్రపంచం కూడ మానవ స్వరూప సర్వస్వాన్ని ఆధ్యాత్మిక పునాదిపై నిర్మించడంలో తన వంతు కార్యాన్ని అది నిర్వర్తిస్తోంది. ఈనాడు అందరు శాంతి మార్గాన్ని ప్రపంచంలో అన్వేషించడం అత్యంత సంతోషకరమైన విషయం. కొన్ని దేశాలు సిరిసంపదలతో నిండి ఉన్నప్పటికి శాంతి కొరవడింది. శాంతిని సంపాదించడానికి అవలంబించే బాహ్య విధానాలు వ్యర్థాలు. మనం శాంతి అన్వేషకులమై అంతర్ముఖులం కానిచో అణుమాత్రమైనా అది లభ్యం కాదు. శాంతిని పొందడానికి విభిన్న పద్ధతులు అనుసరింపబడుతున్నాయి. ఎవరి స్వభావానికి తగినట్టుగా వారు ఆయా పద్ధతులను అనుసరిస్తారు.

ఈ రోజులలో గురువులు మనస్సును నిగ్రహించే భారాన్ని ఎక్కువగా శిష్యులకే వదలివేస్తారు. నిజానికి అది అభ్యాసికి కఠిన సమస్యగ తయారవుతుంది. తత్ఫలితంగా అతడు కష్టాలను అధిగమించలేకపోతున్నాడు. అటువంటి పరిస్థితులలో గురువులు తాము చేయవలసినదేమీ లేదని భావిస్తారు. మరోమాటలో గురువుపైబడిన కర్తవ్య బాధ్యత శిష్యుని మీదకు నెట్టివేయబడింది. యోగ మార్గ సాధనతో బాటు నిజమైన భక్తి ప్రక్కనే ఉంటే ఫలితం సత్వరమే లభిస్తుంది. భక్తి సాధన ద్వారా ప్రియతమునితో సత్వరమే అనుబంధం ఏర్పడుతుంది. అక్కడ ప్రియతముని స్మరణ వుండి మనిషిని ప్రగాఢ చైతన్య స్థితిలోకి వెళ్ళుటకు తోడ్పడుతుంది.

బ్రహ్మ నిష్ఠచే పొందిన అంతఃశ్శక్తిచే మనలను ఉద్దీపింపచేయగల గురువు ఏదోవిధంగా మనకు లభ్యం అయితే అప్పుడు కష్టం చాలవరకు తీరినట్లే. త్వరలోనే మనం సత్వము (Real Being) లోకి తొంగి చూడడం మొదలెడుతాం. విభిన్న పేర్లతో వ్యవహరింపబడే యోగ పద్ధతులు అనేకం ఉండవచ్చును. నేను సహజ మార్గం పేరిట సవరింపబడిన యోగ పద్ధతిని మీకు సమర్పిస్తున్నాను.

అభ్యాసి లోపల దివ్యజ్యోతి ఉందనే భావంతో హృదయంపై ధ్యానం చేయవలెనని చెప్పబడింది. మల, విక్షేప, ఆవరణలను తొలగించి నిర్మలీకరణము చేయడంలో గురువు నిమగ్నులవుతారు. అభ్యాసి ఆధ్యాత్మిక జీవితమంతటికీ అది మహోపకారిగా ఉంటుంది.

మనం అసలు మూలంనుండి దిగి వచ్చాము. మనం తిరిగి అక్కడకు చేరుకోవాలంటే విభిన్న చక్రాలను దాటుకుంటూ ఊర్ధ్వంగా వెళ్లవలసివస్తుంది. ఇక్కడ సహజమార్గం పద్ధతి గురించికాక, పైకి ఎదగాలనే అభిప్రాయాన్ని ఏర్పరుచుకున్న వారికి అవసరమైన కొన్ని విషయాలను గురించి వివరిస్తాను. సహజమార్గంలో శిక్షణ కారణశరీరం నుండి ప్రారంభమవుతుంది. అక్కడ సంస్కారాలు బీజ రూపంలో ఉంటాయి. అభ్యాసికి వచ్చు ఆలోచనలను ఆపివేయడం జరగదు. కాని వివిధ నరముల కేంద్రములను, మానస సరోవరాన్ని (Chit Lake) కూడ పరిశుద్ధం చేయడానికి ప్రయత్నిస్తాము. ఆలోచనా తరంగాలు ప్రారంభమయ్యే మానస సరోవరము యొక్క అట్టడుగు భాగాన్ని మేము శుభ్రం చేస్తాము. ఆ తరంగాలను ఆపడంలో ఏదోవిధంగా విజయం పొందితే అవి ఉత్పన్నం కావడానికి కారణమైన పదార్థం యధాతథంగా ఉంటుంది. సంకల్ప బలంతో ఆలోచనా తరంగాలను ఆపుచేయడం సాధ్యం అవుతుంది. కాని ఆ ఆలోచనా తరంగాలకు కారణమైన పదార్థం మాత్రం ఆవిధంగానే ఉండిపోతుంది. దానిని తొలగించకపోతే ముక్తి సాధ్యం కాజాలదు. మూలాన ఉన్న విషపదార్థం తొలగిపోయే విధంగా మనం సహజ పద్ధతిలో ముందుకు పోవాలి. ఆలోచనలు దండెత్తుతున్నాయని మన సహచరులు కూడ చెబుతూ ఉంటారు. కాని అదే సమయంలో ఆలోచనలు అంతగా బాధించక పోవడం గమనించి వారు సంతోషిస్తారు.

పూర్వ సంస్కారాల వలయంనుండి విముక్తిని పొందినప్పుడు మాత్రమే ముక్తిని (Liberation) పొందగలమని మన పవిత్ర గ్రంథాలు చెబుతాయి. మన ప్రస్తుతపు సంస్కారాలు వాటంతట అవే అధీనంలోకి వచ్చి, కొత్త సంస్కారాలు ఏర్పడకుండా ఉంటాయి. అది ఒక ఆధ్యాత్మిక స్థితి. చైతన్య స్థితి (Consciousness) లోకి లోతుగా వెళ్ళినప్పుడు, దానిని సహజమార్గంలో సులభంగా చేరగలం.

మనస్సు సృష్టించే ఆలోచనలు పూర్వపు సంస్కారాలను భోగంలోకి తీసికొని రావడానికి ఎంతో సహాయపడతాయి. యోగ పద్ధతులను అనుసరించడం వలన, దాని ఫలితంగా సంస్కార భోగం వెంటాడడం వలన, ఇంకా ఎక్కువ కష్టాలు, రుగ్మతలు, రోగాలు, విపత్తులు తమను బాధిస్తాయని కొందరు వ్యక్తులు భయపడతారు. వారి భయాలు నిజమే కావచ్చు. కాని అటువంటివి ఏమైనా సంభవిస్తే, అప్పుడు గురువు ఉండటమే వ్యర్థమౌతుంది. వాటి తీవ్రతను తొలగించుకోవడానికి అభ్యాసి తనకు తానుగా శ్రమిస్తాడు.

గురుశక్తి కూడ వాటిని దహించి వేయడానికి అభ్యాసి చేసే ప్రయత్నాలలో చాలవరకు తోడ్పడుతుంది. పాఠకులకు ఈ పద్ధతి పరాయిదిగా కనబడవచ్చు. కాని అది యింతవరకు మరగునపడిన పురాతన పద్ధతి. అనేక సంస్కారాలు భోగింపబడడానికి ముందుకు వచ్చినప్పటికి, అభ్యాసి అనుకున్నంతగా ఈ భోగ ఫలితం తీవ్రంగా ఉండదు. క్షాళన అంటేనే వీటన్నిటినీ తొలగించడం అని అర్థం. క్షాళన ఆశించిన ఫలితాన్ని సత్వరమే తీసుకువస్తుంది.

మనం దిన దినానికి తేలికగాను, సూక్ష్మంగాను అయి అత్యంత సూక్ష్మమైన దానితో సంయోగం పొందవచ్చు.

సహజమార్గంలో దివ్యకృప అభ్యాసిలోనికి ప్రాణాహుతి ప్రక్రియ ద్వారా చొప్పింపబడుతుంది. వాస్తవంగా చూస్తే, అత్యంత తక్కువ వ్యవధిలో అభ్యాసి ఆధ్యాత్మిక ఔనత్యానికి, అతనిలోని సంక్లిష్టతల తొలగింపుకు, ప్రాణాహుతి ప్రక్రియ సహాయము వల్ల కలిగే ఫలితము ఒక దశాబ్దములో కూడ స్వయంకృషితో పొందడం సాధ్యపడదు. ప్రాచీన గ్రంథాలలో నియమించిన పద్ధతుల ప్రకారం స్వతంత్రంగా ధ్యాన కార్యక్రమాన్ని చేపడితే, ఘోరమైన కష్టాలు

ఎదురౌతాయి. పాత పద్ధతిలో వ్యక్తి తన మనస్సు యొక్క ఎడతెగని చర్యలను అణచివేయడానికి నిరంతరం శ్రమించవలసి వుంటుంది. కాలమంతా ఈ పనితోనే సరిపోతుంది. వాస్తవంగా ధ్యానం చేసేందుకు ఏమీ మిగలదు. ధ్యాన సమయమంతా ఆలోచనలను, స్వభావాలను అదుపులో పెట్టుకునేందుకే సరిపోతుంది.

అత్యంత కష్టమైన దీనిని అధిగమించడానికి సహజమార్గంలోని సాధకుడు, మనస్సు, ఇంద్రియాలు, గుణగణాలు పరిపూర్ణంగా క్రమపరుపబడివున్న గురుదేవుని శక్తితో తనను తాను అప్పుడు గురుదేవునిలోని శక్తి అనుసంధానించు కొనవలెను. అభ్యాసి మానసిక స్వభావాలను కూడ క్రమపరచడం ప్రారంభిస్తుంది. అందువల్ల విజయసాధనకు గురుదేవుల సహాయం అత్యంత ప్రధానమైనది.

Mind - Fickle Mindedness మనస్సు - చంచలమైన మనస్సు

మానసిక చాంచల్యము మన జీవితంలో ఒక అంతర్భాగం అయింది. దానికి కారణం మన వ్యక్తిగత మనస్సును ఆ మార్గంలోనే నడిపించాము. మనం ప్రపంచంలోకి మొట్టమొదట వచ్చినప్పుడు అది ఆవిధంగ లేదు. పరిసరాలు, వాతావరణం, మన అలవాట్లు వాటి ప్రభావాన్ని అవి కలిగించాయి. దాని ఫలితంగా మనం పూర్తిగా చెడినాము. కాని వాస్తవానికి మనం మాత్రమే దీనంతటికి బాధ్యులం. కావున దానిని తిరిగి సరైన మార్గానికి తీసుకురావడం మనపై ఆధారపడి ఉంది. కేవలం దీనికొరకే మనస్సును దాని చంచల స్వభావం నుండి విడిపించడానికి మనం ధ్యానసాధన చేయాలి.

Mind - Origin మనస్సు - మూలం

మానవ మనస్సు యొక్క మూలాన్ని గురించిన నా స్వీయ పరిశోధనను మీకు చెప్పెదను. సృష్టి సమయము ఆసన్నమైనప్పుడు కేంద్రానికి దిగువ ప్రదేశంలో ఒక క్షోభ ఏర్పడింది. అదే సృష్టికి ఆధారమయింది. అది మొదటిలో పరిపూర్ణ స్థితిలో ఉండి, అది దైవానికి మిక్కిలి దగ్గరగా ఉన్న స్థితి. ఇదే మానవునిలో మనస్సుగ కనబడింది. దీనికి ఆవల దైవమే

ఉన్నాడు. దీనినే నేను “రాజయోగప్రభావం”లో కేంద్రమని అన్నాను. ఇప్పుడు మనస్సు దాని ప్రస్తుత స్థితిలో ఎంతవరకు భ్రష్టుపట్టిందో మీరు ఊహించండి. అది తిరిగి పరిశుద్ధము కావింపబడి అసలు స్థితికి తీసికొని రాబడినప్పుడు అది ఏది సరైనదో దానినే బహిర్గతం చేస్తుంది. ప్రాణాహుతిద్వారా మనస్సును ఒక్కసారిగ దాని మూల స్థితికి తీసుకొని రావచ్చును. అందుకు అటువంటి మహాప్రజ్ఞుడైన గురువు అదృష్టవశమున మనకు లభించడం మాత్రమే కాదు, అభ్యాసి కూడ ప్రాణాహుతి యొక్క తీవ్ర శక్తిని తట్టుకోగలిగిన వాడై ఉండాలి.

మనస్సు పుట్టుకను గురించి విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేయబడ్డాయి. అత్యంత సూక్ష్మమైన దాని ఉనికి యొక్క మూలాన్ని సృష్టి ఏర్పడిన సమయంలో కనుగొనవచ్చు. అప్పుడు అది పరిపూర్ణస్థితిలో వుండి క్షోభ లేక ప్రేరణ రూపంలో కనబడింది. ప్రథమ స్థితిలో అది సృష్టి నిర్మాణానికి క్రియాత్మకం కాబడిన ఆ మూల శక్తికి దగ్గరగా పోలి వుంది. "రాజయోగ ప్రభావం” లో నేనీ విషయాన్ని విశద పరిచాను. అది యీవిధంగా ఉంది.

“ఈగ్రంథంలో విశదీకరించిన మానవ మనస్సు పుట్టుకకు సంబంధించిన సిద్ధాంతం పూర్తిగా సహేతుకమైన ఆధారాలపై నిలచివుంది. నిద్రాణమైయున్న దైవ సంకల్పం ప్రథమ క్షోభను చలనంలోకి తీసికొనివచ్చి, ఉనికికే కారణం అయింది. ఆ క్షోభ అంతర్గతంగా ఉన్న శక్తులను చలనవంతం చేసింది. సృష్టి కార్యం, ప్రతిప్రాణిలోను చైతన్యం చలనశక్తి ప్రారంభమైనాయి. మనిషిలో అది మనస్సుగా తెలియ వచ్చింది. క్షోభలో వలెనే దాని మూలంలో కూడా నిద్రాణమై ఉన్న అదే సంకల్పం ఉంది. ఆవిధంగా మానవ మనస్సు మూలశక్తి లేక ప్రథమ క్షోభలో ఒక అంతర్భాగమై, దానితో సన్నిహిత సారూప్యాన్ని కలిగి వుంది. అందువలనే, ఆరెండింటి విధులు చాల వరకు ఒకే విధంగావుంటాయి.”

మనస్సు ఆ విధంగా విశ్వాన్ని ప్రస్తుత భౌతిక రూపంలోకి తీసికొని వచ్చుటకు ఒక నిర్మాణాత్మక అంశంగా పనిచేసింది. పరబ్రహ్మము తరువాత వెనువెంటనే సంభవించిన క్షోభే మనస్సు మతాలలో వివరించినట్లు సృష్టి దాని ఉద్దేశం. సృష్టి భావం దానిలోనే చేరివుంది. కాని నియమ ప్రకారం, పరస్పర వ్యతిరేకమైన రెండు వస్తువులు ఎల్లప్పుడు కలిసే ఉంటాయి.

పరిణామ (Evolution), విపరిణామ (Involution) కార్యక్రమాలు రెండు ఏకకాలంలో పనిచేస్తాయి. సృష్టికార్యం ఎక్కడైతే వుందో అందులోనే వ్యతిరేక పోకడలు కలిగిన విచ్ఛిన్నకర చర్య కూడ అంతర్గతమై ఉంటుంది. సహజంగానే, అది రెండు విధములైన శక్తిగ పరిణమించింది. వస్తువులను ఉనికిలోనికి తీసుకు వచ్చే ధనాత్మక శక్తి ఒకటి; ఋణాత్మక శక్తి రెండవది. మన ఉనికిని పూర్తిగా విలయం కావించుకున్న తర్వాత మూలాన్ని చేరుకోవాలంటే, మనం ఋణాత్మకం కావడం అవసరం. దానికిదొకటే మార్గం.

మానవుని మనస్సునకు మూలకారణమైన దానికి సంబంధించిన సిద్ధాంతమిచ్చట సకారణముగ వివరింపబడినది. భగవదిచ్ఛతో కలిగిన ప్రప్రథమ సంచలనమే (క్షోభకు) యీ ప్రపంచ అవిర్భావమునకు దారితీసినది. ఆ చైతన్యము అంతర్గతమైన శక్తిని విజృంభింపజేసి సృష్టి కార్యక్రమమును ప్రారంభించినది. చైతన్యవంతమైన ఆ మూలశక్తియే ప్రతి మనుష్యునిలోని ముఖ్య చైతన్యశక్తిగా మార్పునొందినది. మనుష్యునిలో నది మనస్సని పిలువబడుచున్నది. దానికి మూలమై ఆ నిశ్చల శక్తియే యున్నది. ఈ విధముగ మానవుని మనస్సు ఆది చైతన్య శక్తిలో భాగమై దానితో తుల్య రూపము గలదియై యున్నది. అందుచే రెండింటి క్రియా స్వరూపములును చాల దగ్గర సంబంధ సామ్యములను గల్గియున్నవి.

Mind - Regulation మనస్సు - నియంత్రణ

మహాత్ములకు మనస్సు విచ్ఛిన్నం చేయబడి కాని, నాశనం చేయబడి కాని ఉంటుందా అనే నీ ప్రశ్న విచిత్రంగా ఉంది. కృత్రిమమైన వస్తువే నాశనం కావించబడుతుందని నా నమ్మకం. స్థూలమైన పొరలచే కప్పబడినదే కృత్రిమమైన వస్తువు. ఒక కట్టడాన్ని కూల్చివేస్తే దాని నేల దెబ్బతినకుండానే ఉంటుంది. ఇప్పుడు మనస్సు నిజంగా నాశనం చేయబడిందా లేక కేవలం మార్పునే పొందిందా అన్న దానిని నీవే నిర్ణయించాలి. నేను దానిని మనస్సు క్రమబద్ధం కావడమని అంటాను. అనగా దానిపై నిర్మించబడిన కట్టడం తొలగించబడిందని మాత్రమే దానర్థం. కాని దానిని పూర్తిగా లేకుండా చేసుకోవాలని కోరినట్లయితే, అప్పుడు క్షోభ అనగా ఉనికికి ఆధారమైన మూలశక్తిని తప్పనిసరిగా వదులుకోవాలి. మనస్సు లేనిదే ఏపని సాధ్యం

కాదు. ప్రకృతిలో ఉండే ఏ వస్తువు తన ఉనికిని పోగొట్టుకోదు. కేవలం రూపము, కార్యనిర్వహణ మాత్రమే అప్పుడప్పుడు మారుతూ ఉంటాయి. ప్రతి మనిషికి తెలివితేటలు ఉన్నాయి. ఒకడు దానిని మంచి పనికి ఉపయోగిస్తే, మరొకడు దానిని చెడు పనికి ఉపయోగిస్తాడు. ఉన్నత దశలలో పురోగమిస్తున్నప్పుడు యింద్రియాలు క్రమబద్ధములై, సమత్వాని పొందుతాయి. అది ఒక పరిశుద్ధ స్థితిని పొంది, వాటి క్రియాకలాపాలు నిద్రాణమవుతాయి. అప్పుడు సాధకుడు తాను ఏ పనికి కర్తగా ఉండడు. అందువలన సంస్కారాలు ఏర్పడడం ఆగిపోతుంది. సరైన మార్గదర్శకత్వంలో సక్రమ పద్ధతిలో అభ్యాసాన్ని అనుసరించి నట్లయితే దీనిని పొందడం సులభ సాధ్యమవుతుంది

Mind - Tendencies మనస్సు - ధోరణులు

విజ్ఞులు మానసిక ప్రవృత్తులను అయిదు విధములుగా విభజించిరి. ఇందులో మొదటిది క్షిప్తము అనునది ఇది ఆకలి, దప్పిక, కోపము, దుఃఖమువంటి భావములు కీర్తిసంపదలవంటి కోరికలు కలిగిన విచలిత మానసిక స్థితి. రెండవది మూఢము. ఇందు సోమరితనము, మాంద్యమును పెంపొందించు ప్రవృత్తులు చేర్చబడినవి. మూడవదైన విక్షిప్తము మనస్సును పవిత్రభావములనుండి దూరము చేసి, ధ్యాన కాలమున ఆలోచనలను పుట్టించునట్టిది. నాల్గవదియగు ఏకాగ్రవృత్తి యనునది మనదృష్టిని ఏకైక విషయముపైపు లగ్నము చేయించును. చివరిది నిరోధము. ఇది మనస్సునుండి చిక్కులను కలతలను తొలగించి, మనస్సును పరిపూర్ణమగు అచంచలస్థితికి తీసికొని వచ్చును. ఈ చివరి దశను పొందుటకు సాధారణముగా మహర్షులు సుప్రసిద్ధమైన అష్టాంగయోగమును (యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన సమాధులనబడు వాటిని) నిర్దేశించిరి. సత్యపథ శిక్షణావిధానమున ధ్యానము ఆచరించుటకై మనస్సు ఒకే విషయముపై లగ్నము చేసి యోగదశలలో ఏడవదియగు ధ్యానము ఆరంభింతుము. అంతకు ముందుదశలను ప్రత్యేకముగా. చేపట్టుటలేదు. అవి మనము ధ్యానము చేయుచుపోవుచున్నచో

తమంతతాముగా అనుభూతములగును. ఈ విధముగా మార్గమున మనకు శ్రమ, సమయము చాలవరకు కలసివచ్చును.

వాస్తవ తత్వముపై దృష్టినిలుపుటయే మనస్సుయొక్క నిర్విరామ వైఖరులను మళ్లించుటకు గల ఏకైక మార్గము.

MIND REGION మనోప్రాంతము

హృదయప్రాంతమును దాటిన తరువాత ప్రథమ మనస్సు (First Mind or Super-Mind of God)లో ప్రవేశింతుము. అక్కడ పొందు అనుభవమును వర్ణించుటకు భాష చాలదు. ఈ బృహత్ ప్రాంతము సూచించు కొన్ని గుర్తులు మాత్రమే కలవు. హృదయప్రాంతములో మనము పొందునది ఊహాతీతమైనది. మనమిప్పుడంతకంటే గొప్పస్థితిని గురించి మాట్లాడు కొందము. హృదయప్రాంతముయొక్క సారమచ్చటనున్నది. ప్రస్తుత ప్రపంచము యొక్క స్వరూపము ఆ ప్రథమ మనస్సువలన ఏర్పడినదే! అచ్చట అంతయు శక్తియే! యుండును. కలయికగా, కాంతిగాని లేదు. హృదయ ప్రాంతపు అసలు స్వరూపములో ప్రశాంతత ప్రాముఖ్యమును వహించునని చెప్పితిమి. ప్రశాంతత ఎట్టిదో ఎవరును ఊహించలేరు. కాని ఏదోవిధముగా దానిని చెప్పవలెనన్నిన, హృదయప్రాంతములో వ్యాపించు ప్రశాంతతను క్షాళనము చేసినచో మనోప్రాంతములో గల ప్రశాంత లక్షణమును చూచాయగా తెల్పును. ప్రశాంతతయన్న భావము మాత్రమే అచ్చట నుండును. మరొకవిధముగ చెప్పవలెనన్న ప్రశాంతమునే మరిపించు స్థితి (Forgetful State of Calmness) యచ్చట బలీయముగా నుండును. కాని మనము అది మాత్రమే కాదు పొందవలసినది. ప్రాంతములో ప్రవేశించినపుడు మన అనుభవశక్తి ఎక్కువగా అభివృద్ధిపొందును. ఇప్పుడెవరికి వారనుభవించుటయే మిగిలి యుండును. అక్కడనుండి సాకారము, ప్రకాశము బహిర్గతమగును. అక్కడ చైతన్యము కలదు. అదృశ్య చలనము సృష్టిసంకల్పముతో కలిసినపుడు శక్తి అధోముఖముగా విజృంభించును. దాని ఫలితమే మన మీ ప్రపంచములో కను అసంఖ్యాకములైన వైవిధ్యములు. అచట వాయువు వీచదు. ఇది భగవంతుని మిక్కిలి శక్తివంతమైన ప్రాంతము. నీకర్థముకావలెనన్న

భగవంతుని యంత్రాగారము పని చేయునట్లు చేయు ఒకానొక శక్తి నిలయము (Powerhouse) అని పిలువవచ్చును. చలనరహిత వస్తువులు (అదృశ్య చలనముగా కన్పించుచు) ఎక్కువ శక్తివంతములై కంపనలను ప్రోత్సహించుచు అచ్చట ఉండును. ఈ విషయము అనుభవించవలసినదే కాని వివరించి చెప్పుట చాలా కష్టము. ఎంత తెలియనిదైనను, చైతన్యమచ్చట ఉన్నదన్నపుడు ప్రశాంతత ఎట్లుండగలదని ప్రజలు సందేహింపవచ్చును. అచ్చటి ప్రశాంతత క్షాళన పరచినదై యుండునని, అది తెలియనిదని సృష్టిని గురించిన యభిప్రాయము ఏ విధముగ ఊహాతీతమో, అట్టిదిగానే చెప్పుచున్నాను. అయినను ఇది కొంతవరకు ఉపయోగపడును. శూన్యత్వమని చెప్పబడిన ప్రదేశమునకు మనమింకను చేరలేదు. మనమీ స్థితికి ఎప్పుడు చేరగలము? సమానముగా మారగల్గినప్పుడే అది సాధ్యము. ఈ శూన్యస్థితిని మనమచ్చటి స్థితితో చేరుటకు ప్రథమ మనస్సునుండి మనము శక్తిని పొందుదుము. దేవదూతలు కూడ ఈ స్థితికొరకు తపించెదరు. ఈ స్థితి,స్థితులన్నింటిని అధిగమించిన జీవన్ముక్తులకు మాత్రమే సాధ్యము. దివ్య ప్రకాశము కూడ నింక కొద్దిగా మిగిలియున్నను ఇప్పుడది అదృశ్యమగును. కానీ ఎక్కడ? కొద్ది దూరము పోయిన తరువాత మాత్రమే అది కూడా మాయమగును. అనగా నీవు పొందదగు స్థానమును ప్రవేశించుటకు ఏర్పాట్లు చేసికొనుచున్నావన్నమా దివ్యప్రకాశము యొక్క పరిమితి కొలది మార్గము వరకే వ్యాప్తి యుండును. ఆ తరువాత కేవలము ఊహయే మిగిలి యుండును. ముందునకు సాగుము. అది కూడ పోవును. ఇచ్చట భాషకు తావులేదు. మనోప్రాంతము దాటబడినది.

MIRACLES మహిమలు (అద్భుతాలు)

ప్రాణాహుతి శక్తి గల రాజయోగి మహిమలను నిస్సందేహంగ ప్రదర్శించగలడు. కాని అది అతడి పవిత్ర స్థానానికి అప్రతిష్టకరమైనది. కావున అతడట్లు చేయడానికి ఎన్నడు యిష్టపడడు. పైగా మహిమలు ఏవిధంగాను నిజమైన విశ్వాసాన్ని పెంపొందించవు కావున అవి ఏమాత్రం ముఖ్యమైనవి కావని ప్రత్యక్షానుభవం సంపూర్ణంగ నిరూపిస్తుంది. క్రీస్తు ఉదాహరణ మన ముందున ఉన్నది. ఆయన తన జీవితమంతా మహిమలను ప్రదర్శించారు. అట్లయినప్పటికీ,

ఆయనకు పన్నెండు మంది శిష్యులు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకడు తరువాత ఆయనకు శిలువ వేయించడానికి కుట్ర పన్నాడు! ప్రజలలో విశ్వాసం పెంపొందించడానికి ఆయన మహిమలు నిరుపయోగము లైనాయని అది నిరూపిస్తోంది. వాస్తవానికి ఆయనుదాత్తమైన బోధనే ఆ తర్వాత ఆయనకు అంత పెద్ద అనుచరవర్గాన్ని చేకూర్చింది. అందువలన మహిమలపై కాక సతతత్వముపైనే దృష్టిని నిలిపి ఉంచడం మనకు ఎంతో మేలు, శ్రేయస్కరం. మహిమలు చాలా అల్ప విషయాలనడంలో సందేహం లేదు. అవి అల్ప సిద్ధులు సామాన్య శక్తులు కల వారిచే కూడ ప్రదర్శింపబడుతాయి. ఒక మహాత్ముని కాని, యోగిని కాని గుర్తించడానికి మహిమ ప్రమాణం కాదు. పైగా ఇది దుర్బలులను, నమ్మి మోసపోయెడి ప్రజలను తమ గురుత్వపు వలలో చిక్కించుకోడానికి చతురులైన గురువులు ఉద్దేశపూర్వకంగా చేసే మోసము.

సోదరా! నేనెక్కడ నుండి మహిమలను ప్రదర్శించగలను? నాదృష్టి ఎప్పుడు అటువైపు లేదు. మీరు ఎప్పుడైన ఏదైన కావాలని కోరినప్పుడు, కొన్ని మహిమలు సంభవిస్తాయి. నాకు మహిమలను ప్రదర్శించే శక్తి ఉందని నాగురువర్యులు చెప్పారు. నాకా నమ్మకం కూడ తప్పక వుంది. అయినప్పటికీ నేను ఎట్టి పరిస్థితుల్లోను దాని వైపు మొగ్గు చూపను. రెండవది ప్రజలను ఆకర్షించేది ఎల్లప్పుడు బోధనలు మాత్రమే. ఏసుక్రీస్తు తన జీవితమంతా మహిమలను ప్రదర్శించారు. కాని ఆయన పన్నెండుగురు శిష్యులను మాత్రమే సంపాదించుకోగలిగారు. వారిలో ఒకరు ఆయనకు శిలువ వేయడానికి కుట్ర పన్నేటంత కృతఘ్నుడుగ మారాడు. ఆయన మరణించిన తరువాత ఆయన బోధనలు ప్రపంచాన్నంతా ఆకర్షించాయి. హిందువులు ఆరోజుల్లో సముద్రయానం దైవాపచారమని భావించడం ఆయనకు సహాయపడిన మరో విషయం. నేను చెప్పదలచిన ఒక విషయం ఏమిటంటే నా గురువర్యుల కృపచే నేను చేయగలిగిన మహిమలు ఎవ్వరూ చేయలేదని, కాని చూడ గలవారే దీన్ని తెలుసు కుంటారు. సోదరా ప్రకృతి కార్య నిర్వహణలో ఆ విధంగా చేయడం తప్పనిసరి అవుతుంది.

అద్భుత మహిమలను ప్రదర్శించే శక్తి కావాలంటే మాయావిక స్థితితో నిండి వున్న ఆ శక్తి ప్రవాహ భాగంతో సంబంధం ఏర్పరచుకొనాలి. దివ్యత్వం లేక దైవసిద్ధులను గురించిన ఆలోచనతో నిమిత్తం లేకుండ చేసే ధ్యానం మహిమా శక్తులను పెంపొందిస్తుంది. ఇది ఒక సూచన మాత్రమే. దానిని యింతకు మించి వివరింప దలుచుకోలేదు. భాగవత పురాణంలో కూడా ధ్యానంచే అద్భుత మహిమా శక్తులను పొందే విధానాలు తెలుపబడ్డాయి. కాని దాని చివర మహా విష్ణువు చెప్పిన మాటలు యివి "ఎవరు భక్తితో నన్ను పొందగోరెదరో వారు నాతోపాటు, మహిమల్ని కూడ పొందుతారు" ఇది నగ్న సత్యం.

అద్భుత మహిమలను ప్రదర్శిస్తూ ఆకర్షించే వారియందు సామాన్యంగ ప్రజలు మోజుపడతారు. సాధనా ఫలితంగా యీ సామర్థ్యం దానంతటదే బయటపడినప్పటికీ, అది యోగసిద్ధికి ఏ విధంగాను ప్రమాణం కాదు. అంతేకాక నిజమైన రాజయోగి దానిని ప్రదర్శించడానికి ఎన్నడూ యిష్టపడడు.

మహిమలు సంభవిస్తాయి. వాటిని రెండు తరగతులుగా విభజించవచ్చు. మొదటి రకం ఎల్లప్పుడూ దైవమునకు, రెండవరకం ప్రాపంచికమునకు ఉద్దేశింపబడినవి. మొదటి రకము మహిమలు సూక్ష్మవిధానాలను అనుసరించేవారిలో చైతన్యవంతమై మనందరం ఎదుర్కొంటున్న జీవిత సమస్యను పరిష్కరిస్తాయి. దీనికి విరుద్ధంగా స్థూల విధానాలను అనుసరించేవారిలో రెండవ రకము మహిమలు పెంపొంది హృదయానికి భారతరమౌతాయి. అయితే యీ నీచసిద్ధుల స్థితులలో లీనమైన వాడు మొత్తం మీద చెప్పుటకు ఒక చిక్కుముడి వలె అవుతాడు. దానితోపాటు తనలోనే ఒక సుడిగుండాన్ని ఏర్పరచుకుని దానిలో మునిగి పోతాడు. ఆ శక్తిని యితరులపై ప్రయోగిస్తే వారుకూడ అదే సుడిగుండంలోకి లాగ బడుతారు. దైవ సంబంధమైన కార్యనిర్వహణాభారం అప్పగింపబడిన వారిలో సూక్ష్మసంబంధమైన మహిమలు వృద్ధి అవుతాయి. మన సంస్థలో గురువుపై దృఢ విశ్వాసం కల అభ్యాసి యీ సూక్ష్మసంబంధమైన కాని గురువర్యుల మహిమా శక్తులు లేకుండ ఉండడం అరుదు. గురువర్యుల హస్తం అతడిని అదుపులో ఉంచి, పెడత్రోవ పట్టకుండ చేయుటకు అతనిని కుడి,

ఎడమల వైపునకు కూడ తొంగి చూడ నీయదు. అతడు వాటి ఎరుకను కూడ కలిగి వుండడు. కాని తనకు అప్పగించబడిన ఆ దైవకార్యం యొక్క స్వభావం కేవలం దివ్య సంబంధమైన మహిమా శక్తులను పెంపొందించే "హైలెమ్ షాడో (Hylem Shadow) జాగృతం కావింపబడినప్పుడు వాటిని గురించి అతడికి తెలుస్తుంది. ఈ విషయంపై మరికొన్ని వివరాలలోకి నేను వెళ్లను. మనిషిని సక్రమ మార్గంలో పెట్టగలిగితే అదే అత్యుత్తమమైన మహిమలలో ఒకటని చెబితే సరిపోతుంది.

MIRAGE: భ్రమ లేదా ఎండమావి.

ఈ రోజుల్లో ప్రపంచం ఒక క్లిష్టమైన దశను దాటుతోంది. రాజకీయ పరిస్థితులు రోజురోజుకు అత్యంత క్లిష్టంగా మారుతున్నాయి. ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్టంగా మారింది. నైతిక, మతపరమైన మరియు సామాజిక అధోకరణం దాదాపు తుది పరిమితిని చేరుకుంది. ప్రతిచోటా పోటీ, అశాంతి మరియు అభద్రతా వాతావరణం నెలకొంది. ప్రతి దేశం తన పొరుగువారిని అసూయతో చూస్తుంది మరియు దానిని దోపిడీ చేసే మార్గాలను కనుగొనడంలో తన వనరులన్నింటినీ ఉపయోగిస్తుంది. ప్రపంచంలోని రాజనీతిజ్ఞులు, ఈ వాస్తవాల గురించి పూర్తిగా తెలియని వారు కాదు, ప్రపంచం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని చేరుకోవడానికి అన్ని మార్గాలను ప్రయత్నిస్తున్నారు. అయితే ఇందుకోసం ఏర్పాటైన అన్ని సంస్థల కృషి మొత్తం మీద ప్రోత్సాహకర ఫలితాలు వచ్చేలా కనిపించడం లేదు. గొప్ప రాజకీయ నాయకులు మరియు రాజనీతిజ్ఞుల మనస్సులలో ప్రపంచ శాంతి సమస్య కేవలం భ్రమ లేదా ఎండమావి.

MIRE, ఊబి

సాధారణంగా ఊబిలోచిక్కుకున్న వానికి ఊబిని గురించి తప్ప మరిదేనిని గురించి అతడికి తెలియదు. తనను సంపూర్ణంగ రహితం చేసుకున్న వ్యక్తి యొక్క స్మరణ ఎప్పుడో ఒకనాడు అటువంటి స్థితిని తీసుకొని రాకుండ ఉండడం సాధ్యం కాగలదా? ఊబిలో

చిక్కుకున్నట్లు కాకుండ, నీ హృదయం ప్రేమలో మునిగి ఉన్నట్లు నీవు అనుభవించడం లేదా? అందువలన ఊబి అన్న ప్రశ్న ఎన్నటికి ఉత్పన్నము కాదు.

ఆయనతో కలవాలనే తీవ్ర ఆకాంక్ష ఏర్పడినప్పుడు ఆయనలో ఒకవిధమైన ప్రేరణ కలగడం మొదలెడుతుంది. కాని, సోదరా! ఆకాంక్షను ఎవరు కలిగించుకోవాలి? ఆ తీరిక ఎవరికి ఉంది? మన ఊబిలోనే మనం పడి ఉన్నాము. కేవలం దానిలోనే ఆనందాన్ని పొందుతున్నాం. కాని ఇక్కడ బాధ కూడా ఆనందమే. అంతమాత్రమున మనం మహాత్ములమైనామని అర్థము కాదు.

సామాన్యంగా చెప్పవలెనన్న, ప్రతి యొక్కడు తన స్వీయ ఆలోచన పైనే పిచ్చి వ్యామోహాన్ని కలిగి యుంటాడు. ప్రజలు ఏవిధమైన దుస్థితినైనా భరించగలరు. కావున నేను బాధను ఆనందమని అన్నాను. కాని మనం మన స్వీయ దుస్థితినుండి బయటకు అడుగు వేయుటకు యిష్టపడము. అందుకు కారణం వంటింటినుండి బయటకు అడుగు వేసిన క్షణముననే, వంటిల్లు మలినమై పోతుంది. ఒక అడుగు వంటింటిలోను రెండవది బయట ఉంటాయి. మనం బయటపడి అదే సమయంలో వంటిల్లు మలినం కాకుండా ఉండటానికి రెండు అడుగులూ వంటింటినుండి బయట పెట్టాలని కూడ ఆలోచించము.

MISERIES కష్టాలు

జీవులకు అన్నివేళలా కష్టాలు, దుఃఖాలు వుంటాయి. అయినప్పటికి మనకు శరీరము మీద అధిక వ్యామోహము వుంటుంది. అది చివరివరకు మనలను విడువదు. మనము పునర్జన్మను కూడా కోరుకుంటాము. మన కోరిక ప్రకారము సంపన్న గృహంలో జన్మించాలనుకున్నా, రాజకుటుంబంలో జన్మించాలను కున్నా, అది ఒకటే. ఏలన వ్యక్తి శరీరం దాల్చి జీవుడైనాడంటే చాలు అది యెంత సూక్ష్మ రీతిలో వున్నా దుఃఖము మొదలవుతుంది.

ఒక వ్యక్తి వివిధ రకాల వస్తువులను తన ఉపయోగార్థమై కలిగి వుండవచ్చు. అందులో కొన్ని అతడికి నచ్చనివి, అప్రియములైనవి వుండవచ్చు. అయినప్పటికి వాటినన్నిటిని

అందంగా అమర్చి, అవి వుండవలసిన స్థానాలలో వాటిని భద్రంగా వుంచుతాడు. దుఃఖాలు, క్లేశాలతో కూడి వున్న తను ఆర్జించిన వస్తువుల విషయంలో కూడ మనిషి అదే విధంగా వుండాలి మానవ శరీరం ఆత్మకు నిలయం. ప్రియమైనవి కానిండు అప్రియమైనవి కానిండు అన్ని వస్తువులు అక్కడ వున్నాయి. అవన్నిఆయా సందర్భాలలో మన ప్రయోజనాన్ని నెరవేర్చడానికి వున్నాయి. అవసరానికి మనకు ఉపయోగపడేటట్లు వాటిని సక్రమ రీతిలో వుంచాల్సింది మనమే. నిజానికి వాటిని వినియోగించడంలోను, అమర్చడంలోను గల అస్తవ్యస్తమే కష్టమును సృష్టిస్తోంది. కాని అదీక్ష వాటిలో స్వతః లేదు. ఇది క్లేశముల నైజము. వాటిని సరిగా ఉపయోగిస్తే అవి మనకు లాభదాయకములవుతాయి. తప్పుగా ఉపయోగిస్తే మన ప్రయోజనానికి హానికరములవుతాయి. ఈ సమస్యకు ఫలప్రదమైన పరిష్కారం ఏమిటన వాటిని ఒక్క మహాత్ముని అధీనానికి అర్పించుకొని, వాటితో నీకు పూర్తిగా ఎటువంటి సంబంధం లేకుండ చేసుకోడం. సమస్యలు, వ్యాకులాలు, దుఃఖాలు అప్పుడు ఉపశమించి, కర్తవ్యం తప్ప మరేది దృష్టిలో వుండదు. సాధన సర్వస్వానికి సారం అయినట్లు శరణాగతి భావాని అది తెలియజేస్తుంది.

జనులు తరచుగ తమ కష్టాలను గురించి బాధపడుతుంటారు. వాటికి బాధ్యత అంతా దైవంపైనే నెట్టి వేస్తారు. తమను బాధ పెట్టడానికి ఆయనే తమకు కష్టాలను తీసికొని వస్తున్నాడని అంటారు. కాని వారి బాధలన్నిటికి ఆయన హృదయం జాలి, కరుణలతో ఎన్నడూ చలించదా? బహుశః చలించదని వారు సాధారణంగా గమనిస్తారు. అటువంటి క్రూరుడైన కంటకుడి నుండి ఎందుకు దూరంగ ఉండకూడదు? అటువంటి మనుష్యులను నీవు సంతృప్తిపరచగలవా? విజ్ఞాన శాస్త్రం, తత్త్వ శాస్త్రం కూడ ఆ ప్రశ్నకు ఏదో సమాధానాన్ని యిస్తాయనడంలో సందేహం లేదు. కాని తుదకు అవన్నీ మౌనం వహిస్తాయి. అందువలన నీవు ఆ పద్ధతులలో ఆలోచించి ఎందుకు చింతపడుతావు? అంతరిక ప్రశాంతతను అనుభవించడానికి ఆ పద్ధతి నిశ్చయంగ వ్యతిరేకం. మనం వస్తువుల నిజతత్వాన్ని గ్రహించడానికే ఎల్లప్పుడు ప్రయత్నించాలి. ఆధ్యాత్మికతలోని అంతరార్థం యిదే.

ఈ ప్రపంచంలో జన్మించిన ప్రతి వాడూ దుఃఖాలను చవి చూడడం తప్పదు. వాటి బారి నుండి అతడు తప్పించుకొనలేడు. అందుచేతనే మనం తపస్సులోకి పోయి వీటిని వదిలించుకోడానికి ప్రయత్నం చేస్తాం. ఋషులు దానికే పూర్తిగా అంకితం అయ్యారు. ఈ దుఃఖాలను అధిగమించడానికి అతి పవిత్రమైన దైవిక భావనలకు మనం అంకితమవ్వడం తప్ప వేరే ఉపాయం లేదు. ఒక నదికి, కాలువలు వలన ఆ నది ప్రధాన ప్రవాహం బలహీన మవుతుంది. అదే విధంగ మన ఆలోచనలు ఆ ప్రధాన శక్తి ప్రవాహాన్ని చెల్లాచెదురు చేస్తున్నాయి. అనేక కాలువలను త్రవ్వడం వలన నదీ ప్రవాహం వడిగా వుండదు. మన విషయం కూడ అంతే. మన భావాలకు ఆలోచనలకు ఎల్లప్పుడు రెక్కలు వచ్చినట్లు కనబడుతుంది. అందువలన అవి ప్రధాన ప్రవాహాన్ని మరింత బలహీనపరిచాయి. పూజా సమయంలో వీటన్నిటిని మనం కూడదీసి ఒకటిగా చేసి ఒకే ఒక ప్రవాహంగ చేస్తాము. ఏశక్తి నుండి అనేక కాలువలు ఏర్పడ్డాయో, శక్తే ఆలోచనకు ఉంటుంది. అందుచే అనంత విస్తారంలోకి మరిమరి లోతుగా పోవడమే మనం అవలంబించే పద్ధతి. 'దాని' వైపుకు పోవు శక్తి నలుమూలలకు విస్తరించిన వీటిని పవిత్ర ఆలోచనల శక్తివైపుకు లాక్కుంటుంది. దాని ఫలితంగ చెల్లాచెదరైన అనావశ్యక విషయాలు ప్రధానమైన ఆ మహత్తర ప్రవాహంలోకి వస్తాయి. అది యిప్పుడు మన ప్రధాన లక్ష్యం, గమ్యస్థానం అయిన సర్వశక్తిమంతుని వైపుకు ప్రవహిస్తుంది.

అనురాగ బంధం నుండి పుట్టినదంతా దుఃఖమే. బాధ, ఆనందాలు రెండు కూడ దుఃఖాలకే దారి తీస్తాయి. "మనిషి జన్మించకుండా ఉంటే, యీ దుఃఖ పరిస్థితులకు అతడు గురి కాకుండ ఉండెడివాడు. సంకల్పశక్తే జన్మకు కారణం. అదే జన్మించాలనే ఉన్ముఖతగాను, లక్షణంగాను పరిణమిస్తుంది. ప్రాపంచిక వస్తువులు ఎడల మానసిక అనుబంధం, తీవ్ర ఆకాంక్ష యీ లక్షణానికి కారణం. ఈ అనుబంధానికి కారణం వస్తువులను, దృశ్యాలను, శబ్దాలను అనుభవించి ఆనందించాలనే మన తపన, తృష్ణ. మన కోరికలకు కారణం, మధురానుభూతులతో కూడిన మన పూర్వానుభవము ఏదేని ఒక వస్తువుతో స్పర్శేంద్రియాల సంపర్కం ఉన్నప్పుడు మాత్రమే ఇంద్రియానుభూతి కలుగుతుంది. పంచేంద్రియాలు మనస్సు కనుకలేనట్లయితే యీ సంపర్కం

అన్న ప్రశ్నే లేదు దేహం, మనస్సుకల జీవిమీద ఈ ఆరు అవయవాల అస్తిత్వం ఆధారపడి ఉంది. అదే గ్రహణశక్తికల మానవ అస్తిత్వ నిర్మాణం. ఈ జీవే కనుక ప్రాణం లేనిదై, చైతన్యం లేనిదై వుంటే, తల్లి గర్భంలో పెరిగి ఉండేది కాదు. కాని తల్లి గర్భంలోని పిండంలోకి దిగి వచ్చే యీ చైతన్య శక్తి మన పూర్వ జీవితపు సంస్కారాల ఫలితమే. పునర్జన్మకై తయారు చేసుకునే సంస్కారాలకు కారణం అవిద్య. పరిపూర్ణ శాశ్వత సత్వప్రాప్తిని పొందినట్లయితే పునర్జన్మకు కారణమయ్యే ఎటువంటి కర్మ మనలో ఉదయించదు.' ఈ విధంగా మహాత్ముడైన బుద్ధుడు చెప్పడం జరిగింది.

గౌతమ బుద్ధుడు వ్యక్తం చేసిన యీ భావాలతో నేను సంపూర్ణంగ ఏకీభవిస్తాను. మన ఆధీనంలో ఉన్న సర్వశక్తిని వినియోగించి మన ప్రధాన గమ్యం వైపుకు పురోగమిస్తే, యీ ప్రపంచమే మనకు ఒక అప్రధాన విషయం అవుతుంది. ధ్యానపద్ధతికి పరిపక్వత వచ్చేవరకు దాన్ని చేయడం కొనసాగించాలి. ఇది ధ్యానం యొక్క చివరి దశ. సత్యవస్తువుతో మనం ఐక్యం అయినప్పుడు, దాని తరువాత వచ్చు విషయాలు మనం వాటిని గమనించనంతగా మసకవుతాయి. వేరు మాటలలో చెప్పాలంటే, యీ విషయంలో మనం అంధులమై, సత్యవస్తువుపై దృష్టిని ఎక్కువగా పెడుతాం. మనం పూర్తిగ వీలినం అయ్యే ప్రమాణానికి, దీనిని తీసుకు వస్తాము. ఈస్థితి వచ్చినప్పుడు మనం ముక్తిస్థితిలో ఉన్నామనే భావం కలుగుతుంది. ఈ స్థితి పరిపక్వమైనప్పుడు సర్వ దుఃఖాలు అంతమవుతాయి. బాధ ఉండదు; విచారముండదు; ఆనందముండదు; సంతోషముండదు. ఇప్పుడు యీ శరీర యంత్రాంగం మనపై ఎటువంటి సంస్కారాలను ఏర్పరచకుండ పనిచేస్తుంది. మరో మాటలో, శరీరం మన కర్తవ్య బాధ్యతలకు అనుగుణంగా తనంతట తానుగా పనిచేసే ఒక యంత్రంగా తయారవుతుంది. ఇక్కడే ప్రతీది అంతమవుతుంది. సంస్కారాలు ఏర్పడవు. ఇక్కడ మనంతట మనమే సంపూర్ణ శరణాగతితో అర్పించుకుంటాం. ఇదే భగవద్గీతలోని తత్వం. దేవతలు కూడ పరితపించే స్థితి యిదే. ఇది కేవలం మానవుడికే ప్రత్యేకించబడింది. ప్రియమిత్రుడా! నీవు దీనికై పరితపించడం లేదా? మనలో ప్రతి ఒక్కరు యీ లక్ష్యాన్ని పొందడానికి ప్రయత్నించాలి. ఈ విషయం

కనిపించేటంత కష్టమైనది కాదు. నాకు మాత్రం యిది చాలా సులభమైన విషయం. పవిత్ర భావన నిమగ్నత యీ లక్ష్యాన్ని సిద్ధింప చేస్తుంది.

మనకు సంక్రమించిన వస్తువులలో ఏ దోషం లేదు. అత్యంత పరిశుద్ధములైన ఆ వస్తువులను మనం దుర్వినియోగపరచడం వలన మాత్రమే దోషం వాటిలో ప్రవేశించింది. అవే చివరకు క్లేశములుగ పరిణమించాయి. ఇప్పుడు వాటిని నివారించాల్సిన అవసరం మనకు వుంది. హృదయంలో ఆరోగ్య భావాన్ని పునరుజ్జీవింప చేసేది అనారోగ్యం మాత్రమేనని నేను మళ్లీ చెబుతాను. ఈ విషయాలు సత్ తత్వపు యదార్థ స్వభావానికి వ్యతిరేకంగా వుండి దుఃఖాలుగ తెలియబడుతున్నాయి. ఇప్పుడవి ఏ విధంగ బలాన్ని పుంజుకుని, శక్తివంతం అవుతున్నాయో చూద్దాము. ఇవి మన అధీనంలో వుండడం వలన మననుండి శక్తిని పొందుతాయి. రెండవది మాత్రం దైవం అధీనంలో వుండడం వలన ఆయన నుండే శక్తిని పొందుతుంది. మనము వాటిని (దుఃఖాలు) ఎంత లక్ష్యపెడితే అవి అంత ఎక్కువగ మన ఆలోచనా ప్రభావము వలన బలాన్ని పొందుతాయి. కాల గమనంలో అవి మన భావోద్వేగాలను అన్నింటిని కమ్మివేసేటంతగ బలపడతాయి. మహాశక్తివంతమైన ఆ దైవం వైపుకు మరలుటే దీనికి గల ఏకైక పరిష్కారం. అప్పుడు దివ్యశక్తి లోపలికి ప్రవహించడం ఆరంభించి, కేశములను పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది. మనిషి క్రమ క్రమంగ 'గీత'లో ఎంతో గొప్పగా చెప్పబడిన స్థితిని పొందడం ప్రారంభిస్తాడు. ఆస్థితిలో యింకా ముందుకు పురోగమిస్తే సంస్కారాలు ఏర్పడడం ఆగిపోయిందని దాని అర్థం. అది అతడిని జీవన్మోక్షస్థితికి తీసుకువెడుతుంది.

MISSION సంస్థ

ఆయన ప్రతినిధిగా నాకాయన వెలిబుచ్చిన అభీష్టాలను అనుసరించి యీ సంస్థ స్థాపించబడింది. ప్రస్తుత కాలావసరాన్ని తీర్చడానికి "సహజ మార్గము" అను పేర ఒక నూతన విధానం ప్రవేశ పెట్టబడింది. నూతనంగా ప్రవేశపెట్టబడిన యీ సహజమార్గ విధానం ద్వారా సమర్థ గురుదేవుల సిద్ధాంతాలను ప్రచారంచేయడం, తద్వారా నిద్రించుచున్న సామాన్య జన బాహుళ్యంలో దివ్య చైతన్యాన్ని కలిగించి జాగృతం చేసి ఆధ్యాత్మిక ప్రగతి మార్గంలో వారిని

సక్రమంగా ఉంచడం యీ సంస్థ లక్ష్యాలు. ఈ ఉద్దేశం నెరవేరాలంటే ప్రస్తుత జీవిత పరిస్థితులకేమాత్రం సరిపడని నిర్బంధ, కఠోర నియమాలతో కూడిన పాత యాంత్రిక విధానాలను పక్కకు నెట్టాలి; వాటి స్థానే అశక్తుడు, అశాశ్వతుడు, అల్పాయుష్కుడు అయిన యిప్పటి మానవుని శారీరక మానసిక దౌర్బల్యాలకనుగుణంగా వుండే సరళమైన సహజ విధానాన్ని ఏర్పరచడం అవసరం. అంతేగాక ఆధునిక జీవితంలో మానవుని కార్యకలాపాలు నిత్యం అధికమౌతున్నాయి. అవి పాత విధానాల్లో నిర్దేశించిన ప్రయాసకరమైన సుదీర్ఘ సాధనలన్నీ ఆచరించడానికి అవసరమయ్యే కాలాన్ని మానవులకు తగినంతగా లభ్యం కానీయవు.

మన గురువర్యుల బోధనలను ప్రతిహృదయానికి అందించడం ద్వారా మానవత్వాన్ని వినాశంనుండి కాపాడడమే మన సంస్థ చేసే సేవలోని పరమార్థం. ఈనాడు మానవజాతి, 'భౌతికత' అనే అజ్ఞానాందకారంలో తారాడుతున్నది. భయము, దురాశ, అసూయలు మానవుని తమచేజిక్కించుకున్నాయి. విలువల గురించిన భావనలు నశించిపోయినవి. మీదపడి ఉన్న ఈ అంధకారం నుండి తొలగించి, నిజముగా మానవుని పునరుద్ధరించగలది ఆధ్యాత్మిక దీపమే. భగవంతుడు మననుండి ఆశించిన స్థాయికి మనము ప్రగతి సాధించే విధంగా మనలో ప్రతియొక్కరి హృదయంలోను ఆ అనంతత్వ జ్యోతి ప్రకాశించుగాక!

మన సంస్థ ముఖ్యోద్దేశమేమిటంటే ఇప్పుడున్నటువంటి అనాధ్యాత్మికము స్థానములో ఆధ్యాత్మికమును ప్రతిష్టింపచేయా లన్నదే, అదియు సహజమార్గముద్వారా, గురువర్యుల సందేశాన్ని ఉద్ఘోషిస్తు "ఓ నిద్రిస్తున్న ప్రజానీకమా, మేలుకోండి, ఇదే సంధ్యవేళ!". మార్పు అనునది, బహుశః, ఉన్న విధాన వెంటనే కలుగక పోవచ్చును. మన సంస్థలోని సభ్యులందరూ ప్రేమ, ఓర్పు మరియు పరస్పర సహకారముతో వ్యవహరించిన యెడల, సంస్థ లక్ష్యము తప్పక సాధింపబడగలదు. సూర్యునిలా ప్రకాశింప గలిగే వ్యక్తులు మన సంస్థలో వుండటము నాకెంతో అవసరము. మన పద్ధతి సరైనదని తెలిసినచో ప్రజలు తమంతట తామే ఆకర్షింపబడెదరు. వందలాది గొర్రెలకంటే ఒక సింహము వుండటము ఎంతో మేలు; అయితే మానవులుగా

ఇతరులకు ఆధ్యాత్మికముగా మేలు చేయుటకు మనము తప్పక ప్రయత్నము చేయాలి. గురువర్యుల మార్గంలో నిజాయితీతో కూడిన ప్రయత్నము ఎన్నడూ వృధాపోదు. శుభమగుగాక.

మనందరము ఒకటి. సహజమార్గము సమీక్షతపరచడానికి వెలిసింది. సంస్థ పూర్వాపరాలను పరిశీలించినప్పుడు క్రమశిక్షణ యొక్క వాస్తవికమయిన తత్వాన్ని మనం గుర్తించే అవకాశము ఉంది. రెండు వైపులు కనిపిస్తున్నాయి. కాని అందు కొంతలోపము ఉంది. మన సంస్థను మన హృదయములో ఉంచుకొన్నట్లయితే ఆ లోపాన్ని సులువుగా తొలగించగలము. సంస్థ మనస్సులో మాత్రమే ఉండరాదు. కాని చాలామందిలో అది మనస్సులోనే ఉంటూ ఉన్నది. ఇక మిగిలినదేమనగా ఆ భావము(సంస్థ హృదయంలోనే ఉండడము) సామాన్య దృష్టికి తీసుకొనిరావలసి ఉన్నది. నీటిలోని బుడగలవలె అనేక వక్రాలు ఆటంకాలవలె ఉన్నాయి. వాటిని మనము చాలా సులభంగా తొలగించవచ్చు. ఎందుకంటే మీ వెనుక శక్తి పనిచేయుచున్నది. ఆ శక్తిని గూర్చిన జ్ఞానము మనలో కించిత్తు అయిననూ లేదు.

రానున్న సంఘటనలకు కూడ సహకారము జీవము. కాని ప్రజలు ఊగిసలాడుతూ ఉంటే శక్తిని వృధా చేసినవారవుతారు. మానవాళి శ్రేయస్సు, మనమంతా వారి సరియైన క్రమములో పెట్టడమనే సామూహిక ప్రయోజనము కోసము ఏకము కావించబడ్డాము.

సేవను పొందడంకంటే, సేవ చేయడం మేలు ధ్యేయముతో శ్రీ రామచంద్ర మిషన్, షాజహాన్పూర్ నిలచింది. అందరినీ ఒకే సరళిలోను, క్రమశిక్షణతోనూ మలచి మానవాళికి సేవచేయటం జరుగుతుంది.

మిషన్లోని అన్ని కేంద్రాలు లాలాజీ మహరాజ్కు చెందినవి, నిర్దిష్ట వ్యక్తి కావు మేము ఆయన ఆదేశాలు మరియు సూచనల ప్రకారం పని చేస్తున్నాము. ఇప్పటికైనా ఈ వ్యక్తులు తమను తాము మార్చుకోకపోతే మరియు వారికి సహాయం చేయడానికి నేను ఎంతగానో ప్రయత్నించినప్పటికీ వారి సహకారం అందించకపోతే, వారికి సద్గురువు యొక్క దయతో మహాసముద్రం లభించిందని వారి గురించి చెప్పవలసి ఉంటుంది, కానీ వారి అజ్ఞానం వల్ల. వారు

అనంతం కోల్పోయారు. మిషన్ యొక్క అభ్యాసాలు మరియు గురువులు పురాతన బోధనను ఆచరణలో పెట్టాలి.

"నాకు 'నాది' అని ఏమీ లేదు; అందులో చిన్నది 'మీది'. మనందరికీ మేలు చేసేవన్నీ ఇక్కడే ఉన్నాయి."

MISTAKE తప్పు

అందరూ తప్పులు చేస్తారు మరియు తప్పు చేయడం మానవుల స్వభావం. "నేను ఇతరుల తప్పులన్నింటినీ క్షమిస్తాను కానీ నీలో ఒక్కటి కూడా క్షమించను" అని మా మాస్టర్ నాతో చెప్పారు. నాకు ఎటువంటి సందేహం లేదు, ఈ ప్రత్యేక శిక్షణ పద్ధతి అతని ప్రత్యేక ప్రేమకు కారణంగా ఉంది.

MOCKERY అపహాస్యం

ప్రాపంచిక ప్రయోజనాల పరంగా రూపొందించబడిన జీవిత లక్ష్యాలు దాదాపు అర్థరహితమైనవి. ప్రాపంచిక సుఖాలు లేదా లాభాలను పొందడం కోసం భగవంతుడిని సంతోషపెట్టడానికి భక్తిని ఆచరించడం అపహాస్యం.

MODERATION సమత్వము

ఆధ్యాత్మిక మార్గమును అనుసరించు మానవునిలో సమత్వము ఒక ప్రధాన లక్షణము, సమత్వమనునదొక ! విస్తృతార్థముగల పదము. అది మనుష్యుని జీవిత కార్యకలాపములందు ప్రతి ఘట్టమునకును విస్తరించును. దాని అర్థము సర్వేంద్రియములందును, సర్వమానసిక శక్తులందును చక్కని సమత్వము కలిగియుండుట; ఏవేళను మనస్సుపై ఎట్టి ప్రభావమును చూపక ఏ పనికిగాని సహజముగా కావలసినదానికంటె ఎక్కువయు, తక్కువయు కాకుండుటే- అది. నేడు సాధారణముగా అందరి విషయమునను సమత్వము కలత చెంది యున్నది. దీనికి కారణమేమనగా దృష్టికందిన ప్రతిదానికి మనము తగని ప్రాముఖ్యమునిత్తుము. అటుపై మన ఆలోచనా శక్తిచే దానిని బలపరతుము. ఇందుమూలమున అది తక్కినవాటికంటె

దృఢతరమగును. మన మీ అలవాటును కలిగించుకొని వేరువేరు విషయములందు వేరు వేరు తీవ్రతలతో ప్రయోగింతుము. దాని పర్యవసానము వ్యాకులము, మానసిక ఘర్షణ తప్ప వేరు కాదు. ఇది కష్టములకు, వ్యసనములకు మూలకారణము. మన మితస్వభావమును, సమత్వమును తిరిగిపొందిననే గాని సత్ తత్వప్రాప్తి అసాధ్యము. అది, సృష్టి ఆరంభమున అన్నియును ఏ పరిపూర్ణ సమత్వస్థితి యందుండెనో ఆ నిజస్థితితో సన్నిహితభావము కలిగియుండును. కాలక్రమేణా అది క్షీణింపనారంభించెను.

మన యింద్రియములు, మానసిక శక్తులు సమత్వమును కోల్పోయి, అంతయు తారుమారైనది. ఇప్పుడు మనము మన యింద్రియములందు, మానసికశక్తులందు మితభావమును మరల కలిగించుటకే వాటిని అదుపులో పెట్టవలెను. మితభావమును అలవరచుకొనుటకు సరళమును, వినయ సమ్మిళితమునగు భాషణయు, మర్యాద కలిగి వ్యవహరించుట . సహజీవనులయెడ ప్రేమ సహృదయతలు, పెద్దల యెడ గౌరవభావము, అప్రతీకార స్వభావమువంటి బాహ్యజీవన వ్యవహారములందు కూడ ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. మన నిర్మాణ కార్యమునకు ఈ అలవాట్లెంతో సహాయకారులు. సమత్వము ప్రకృతి లక్షణము. చక్కగా సమత్వమును పెంపొందించుకొన్నట్లయిన మనమొక తీరుగా ప్రకృతితో సమ్మేళనము సాధించినట్లే. అదియే ఆధ్యాత్మికతకు మూల సారము.

ఆధ్యాత్మికతకు అత్యంత అవసరమైన మరో విషయం సమత్వము. ఈ పదంలో విస్తారమైన భావం ఇమిడి వుంది. అది ఇతరులకు ఆమోద యోగ్యంగా వుండేటట్లు మన బాహ్య జీవన విధానాల్ని సరిదిద్దు కోవడానికి మాత్రమే సంబంధించినది కాదు. అది మన మానసిక శారీరక కార్యరంగానికంతటికి విస్తరించినటువంటి విషయం. మా పూజ్య గురువర్యుల అభిప్రాయంలో ఒక వ్యక్తికి ఏ విషయంలోనైనా సమత్వం లోపించినట్లయితే, అతడు ఎంత ఉన్నత స్థితిలను పొందినప్పటికి, ఆధ్యాత్మిక రంగంలో కనీసం అడుగు మోపినవానిగ కూడ పరిగణించనక్కర లేదు. నిజానికి సమత్వమనగా మనలోని అస్థిమిత ప్రవృత్తులు చాలవరకు

సద్దుమణిగి వుండటమే. ఇంకా ఏదైనా మిగిలి వుంటే అది మనం విహరిస్తున్న మండలం యొక్క స్థితికి సంబంధించి ఉంటుంది.

MOHA

పంచ వికారాలనబడే కామ, క్రోధ, లోభ, మోహ, అహంకారాలు మానవుని ఆధ్యాత్మికమార్గంలో ఘోరమైన ప్రతిబంధకాలని ప్రాచీన మతగ్రంధాలు పేర్కొనుటకు వాటిని తప్పుగా అర్థము చేసుకోవడమే కారణము.

వీటిలో మొదటి రెండు, అంటే కామ క్రోధాలు మనకు దైవానుగ్రహములు కాగా, తరువాతి రెండు, లోభ మోహాలు మన స్వంత సృష్టి, దైవానుగ్రహములైన వాటిని మనము వదలివేయలేము. కాని వాటిని దివ్యజీవనానికి తగు విధంగా సరియైన పద్ధతులలో క్రమపరచి సరిదిద్దగలము. కామ కేంద్రానికి బుద్ధి కేంద్రంతో సన్నిహిత సంబంధం ఉన్నది. కాబట్టి ఏదోవిధంగా కామాన్ని రూపుమాపడం జరిగితే, బుద్ధి పూర్తిగా అదృశ్యమౌతుందని

నేను చెప్పక తప్పదు. క్రోధాన్ని రూపుమాపితే, వ్యక్తి ఇహపరాలలో ప్రగతి సాధించలేడు. నిజానికి కార్యకలాపాలను ఉద్రేకపరచేది క్రోధమే కాబట్టి అది శరీరధారియైన ఆత్మకు జీవికి అత్యవసరము. అహంకారం విషయము కూడ ఇంతే. తననుగురించి పేర్కొనేటప్పుడు వ్యక్తి "నేను" అంటున్నప్పుడు సాధారణంగా శరీరాన్నే చూపుతున్నా, అదే సమయంలో అది అతనిలోనున్న జీవశక్తినే (దానిని ఆత్మ అనిగాని, మరే పేరుతో పిలిచినా సరే) సూచిస్తుంది. ఏదోవిధంగా వ్యక్తి శరీరభావననుండి, చివరకు ఆత్మభావననుండి బయటపడితే, తాను తీవ్రంగా పొందవలెనని కోరుకుంటున్న దానికి అత్యంత చేరువౌతాడు. పైగా పేర్కొన్న వికారాలు స్వతహాగా చెడుగులు కావు. అపాయకరములు కావు. మనమే వాటిని తప్పుగా ప్రయోగించి, దివ్యత్వము వైపు మన పయనంలో అడ్డంకులుగా తయారుచేసుకున్నాము. శుద్ధ స్థితిలో అవి ప్రాపంచికంగాగాని, ఆధ్యాత్మికంగాగాని, మన జీవితయాత్రలో అపరిమితంగా సహాయాన్ని అందిస్తాయి. కాబట్టి వాటిని బంధించడం కాని అణచివేయడంకాని మన పని కాదు, అవి సరిగా పనిచేసే విధంగా వాటిని శుద్ధపరచి సరిదిద్దడమే మన కర్తవ్యము.

MOKSHA మోక్షము

మన ముందున్న సమస్య బాధాదుఃఖముల నుండి తప్పించుకొనుట కాదు; బాధా దుఃఖములకు అసలు కారణమైన సంస్కారబంధమునుండి విమోచనము పొందుట సంస్కార బంధమునుండి విడుదల పొందుటే మోక్షము. మోక్షము కంటె భిన్నమైన తాత్కాలిక జన్మరాహిత్యము (Salvation) పునర్జన్మ క్రమము యొక్క అంతము కాదు. అది యీ భ్రమణమునందొక తాత్కాలిక విరామము మాత్రమే. అది కొంతకాలము వరకే యుండెడి జననమరణ క్రమమునందలి అల్పవిరామము, దాని తర్వాత మనము మరల భౌతిక రూపము ధరింతుము. మనము మోక్షమును పొందిననే గాని అనంతమగు పునర్జన్మవృత్తము విచ్చేదము కాదు. అది మన సమస్త బాధ, దుఃఖముల పరిసమాప్తి. మోక్షము కంటె తక్కువైన దేదియు మన గమ్యము గాజాలదు. అట్టిమోక్షమునైనను జీవిత చరమ గమ్యముగా గల వారిని మనము కొలది మంది మాత్రమే చూచెదము. ఈ గమ్యము కూడ ఆధ్యాత్మికోన్నతి యందు ప్రథమ సోపానమే. ఈ దినికంట మనము క్రిందనున్నచో జీవితసమస్య పూర్తిగా పరిష్కారము కాకుండును. మోక్షము వలదనువారు కొందరున్నారు. మరల మరల ఈ భువిపై పుట్టి భక్తిపాటించుటే వారభిలషింతురు. వారి జీవితలక్ష్యము అనిశ్చితము, అనిర్దిష్టమును. భక్తికి అతీతమైన దేదియు వారు తమ లక్ష్యము కాదందురు. వాస్తవముగా వారు భక్తుని స్థితికి సంబంధించిన సమ్మోహక ప్రభావముచే ఆకర్షింపబడి అట్టి స్థితియందు కలకాలము చిక్కువడియుండుటకు ఇష్టపడెదరు. తమ తృప్తికొరకే వారట్లు చేయుదురు. చిక్కులలో ముడిపడి యున్నంత కాలము శాశ్వత బంధమునుండి విడుదలపొందుట అసంభవము. బంధవిముక్తియే ఆత్మ యొక్క సహజవాంఛ. బంధములనుండి తన్నుతాను విడిపించుకొనుటకు ఇష్టపడని వానికి పరిష్కారము లేదు.

దివ్య పురుషుని ఉనికి కారణంగ ముక్తి యీనాడు చాల సులభం అయింది. సామాన్యముగ ప్రజల భావం ముక్తికి అతీతంగ పోదు. దానినే వారు మానవునికి సాధ్యమగు

అంతిమ అవధిగా భావిస్తారు. కాని అది తప్పు అభిప్రాయము. వాస్తవానికి ముక్తి అనేది దివ్య పథంలో అత్యంత నిమ్న సిద్ధి. అందువలన అది పసిబిడ్డ ఆడుకునే ఆటబొమ్మ వంటిది మాత్రమే. దానిపై సాధించవల్సినది యింకా చాలా ఉంది. అనంత సాగరం యింకా ముందున ఉంది. అది ఒక అనంత విస్తారము. నీ దృష్టిని "దాని" పై మాత్రమే నిలిపి ఉంచి దానిని కనుగొనడానికి మరింత ముందుకు పయనించాలి.

మతపరమైన సాధనల్లో అనేకమైన వాటికి సామన్యంగ మోక్షమే అంతిమ ధ్యేయంగా భావించబడుతోంది. కాని మోక్షాన్ని రెండు విధాలుగ అంటే తాత్కాలిక జన్మ రాహిత్యంగాను, ముక్తిగాను వివరించవచ్చు. తాత్కాలిక జన్మ రాహిత్యం అంటే జనన మరణాల సామాన్య క్రమంలో అదొక తాత్కాలిక విరామ స్థితి. జనన మరణ సామాన్య క్రమంలోని యీ తాత్కాలిక విరామ స్థితి సాధకుడు పొందిన స్థితిని అనుసరించి భిన్నమైన కాలపరిమాణాలకు విస్తరించి ఉంటుంది. ఆకాలంలో ఆత్మ పునర్జన్మ లేకుండ స్వేచ్ఛను అనుభవిస్తుంది. కాని ఆ గడువు ముగిసిన తరువాత, అది మళ్లీ భౌతిక రూపాన్ని పొందడానికి ఈ ప్రపంచంలోకి తిరిగివస్తుంది. ముక్తి విషయం అట్లుగాదు. ఒక్కసారి దాన్ని సాధించినపుడు, ఆత్మ మళ్లీ భౌతికరూపాన్ని పొందడానికి అవకాశం మిగిలి ఉండదు. ముక్తి అనేది అక్షరాల జన్మ, పునర్జన్మల పరంపర యొక్క అంతమే.

MOODHA

విజ్ఞులు మానసిక ప్రవృత్తులను అయిదు విధములుగా విభజించిరి. ఇందులో మొదటిది క్షిప్తము అనునది ఇది ఆకలి, దప్పిక, కోపము, దుఃఖమువంటి భావములు కీర్తిసంపదలవంటి కోరికలు కలిగిన విచలిత మానసిక స్థితి. రెండవది మూఢము. ఇందు సోమరితనము, మాంద్యమును పెంపొందించు ప్రవృత్తులు చేర్చబడినవి. మూడవదైన విక్షిప్తము మనస్సును పవిత్రభావములనుండి దూరము చేసి, ధ్యాన కాలమున ఆలోచనలను పుట్టించునట్టిది. నాల్గవదియగు ఏకాగ్రవృత్తి యనునది మనదృష్టిని ఏకైక విషయముపైపు లగ్నము చేయించును. చివరిది నిరోధము. ఇది మనస్సునుండి చిక్కులను కలతలను తొలగించి,

మనస్సును పరిపూర్ణమగు అచంచలస్థితికి తీసికొని వచ్చును. ఈ చివరి దశను పొందుటకు సాధారణముగా మహర్షులు సుప్రసిద్ధమైన అష్టాంగయోగమును (యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన సమాధులనబడు వాటిని) నిర్దేశించిరి. సత్యపథ శిక్షణావిధానమున ధ్యానము ఆచరించుటకై మనస్సు ఒకే విషయముపై లగ్నము చేసి యోగదశలలో ఏడవదియగు ధ్యానము ఆరంభింతుము. అంతకు ముందుదశలను ప్రత్యేకముగా. చేపట్టుటలేదు. అవి మనము ధ్యానము చేయుచుపోవుచున్నచో తమంతతాముగా అనుభూతములగును. ఈ విధముగా మార్గమున మనకు శ్రమ, సమయము చాలవరకు కలసివచ్చును.

వాస్తవ తత్వముపై దృష్టినిలుపుటయే మనస్సుయొక్క నిర్విరామ వైఖరులను మళ్లించుటకు గల ఏకైక మార్గము.

MOMENTUM: ఉద్వేగం, ప్రారంభ

అన్ని సృజనాత్మక కార్యకలాపాల సవ్యదిశలో ఉన్నాయి, ఇప్పుడు దానిని వ్యతిరేక సవ్యదిశలో మార్చినట్లయితే విశ్వం కరిగిపోవడం ప్రారంభమవుతుంది. సూర్యుడు మరియు చంద్రుడు తమ కాంతిని కోల్పోవడం ప్రారంభమవుతుంది మరియు భూమి యొక్క ఉనికి యొక్క వ్యవధి తగ్గుతుంది.

MONOPOLY గుత్తాధిపత్యం

తమ వృత్తిపై గుత్తాధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి వారు (గురువులు) 'విశేషాధికారాలు గల వర్గానికి చెందినవారు తప్ప మరెవరికీ గురువుగా ఉండే హక్కు లేదు, వారు సన్యాసి అయినా గృహస్థుడైనా సరే' అని ప్రకటిస్తారు. వారు తమ సామర్థ్యాలతో, యోగ్యతతో సంబంధం లేకుండా, జన్మహక్కు ద్వారా తామే ప్రపంచ మత గురువులమని చెప్పుకుంటారు. ఈ రోజుల్లో సన్యాసులు కూడా, మహాత్ములుగా నటిస్తూ, జగద్గురువులమని, అంటే ప్రపంచానికి గురువులమని చెప్పుకుంటూ గుంపులు గుంపులుగా తిరుగుతున్నారు. దేశానికి, మతానికి

అవమానకరమైన ఇటువంటి వృత్తిపరమైన మోసగాళ్లు, తమ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి అమాయక ప్రజలను మోసం చేయడానికి, వంచించడానికి ఎటువంటి శిక్ష లేకుండా స్వేచ్ఛగా తిరుగుతుండటం చూస్తే బాధగా అనిపించడం లేదా?

ఇటువంటి వ్యక్తుల వల్ల ఏమి జరిగిందో ప్రజలు కళ్లు తెరిచి చూడాల్సిన సమయం ఆసన్నమైంది. ఒక విశేషాధికార వర్గానికి గురుత్వం గుత్తాధిపత్యంగా ఉండటం ఒక అసంబద్ధమైన విషయం, దీనిని వృత్తిపరమైన గురువులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రచారం చేస్తున్నారు.

MORALITY నీతివంతము

"నీతివంతమైన ధైర్యమే" ఆధ్యాత్మికతకు ఆధారము. అది మనము నీతివంతముగా నున్నపుడు వృద్ధి చెందును. "ఒక వ్యక్తి ఆధ్యాత్మికముగా ఉన్నతి సాధించినప్పటికీ, అతని నీతివంతమైన నడవడిక సందేహాస్పదమైనచో, అతను ఆధ్యాత్మికంగా కొంతైనా ఎదగని వాడని నేను (పూజ్య లాలాజీ గారు) చెప్పెదను." అని నా పూజ్య గురుదేవులు చెబుతుండెడివారు. నిజమైన భావనలో నీతివంతమనగా యేమిటి? మనలోని అన్ని శక్తులు సమత్వస్థితికి చేరి సరిగా ఉపయోగపడుటయే. ఇది యేవిధముగా సాధ్యమగును? మనిషి తన అహంకారమును వీడినప్పుడు యిది వృద్ధిచెందుట మొదలిడును. అందువలన యేమతములో ఇచ్చిన పద్ధతులైనా దీని కొరకే. దీనికి సహజమార్గములోని పద్ధతులు చాలా సులభమైనవి. "అహం" నకు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చినచో నీతి నశించును. ఆత్మను దైవత్వము వైపు మళ్లించు పాత్రను ప్రశిక్షకులు మాత్రమే పోషించవలెను.

MORTAL నైతిక

నేను మధ్యాహ్నం నిద్రపోతున్నాను. నేను చాలా సూక్ష్మమైన స్థితిలో ఉన్నానని భావించాను, మరియు నా హృదయం ఒక గజల్‌ని పాడుతూ ఉంది కానీ మహాత్ముడి ఆలోచన మనస్సును పట్టుకుంది. ఎవరైనా నన్ను మేల్కొలిపినప్పుడు గజల్ మొదటి పంక్తి పూర్తిగా నా

ఆలోచనలోకి ప్రవేశించలేదు. మొదటి పంక్తి యొక్క అర్థం మరణించినమనిషికి కేవలం రెండు గజాల స్థలం సరిపోతుంది.

MOTIVE: ఉద్దేశ్యం

ఈ విధమగు జీవితము నుండి నీ కేమి వచ్చునను నీ ప్రశ్నకు సమాధానముగ వెనుక ఒక ఉద్దేశముంది అన్నప్పుడు మాత్రమే లాభము పొందుట అను ప్రశ్న ఉదయించునని నేను చెప్పవచ్చును. కాని హృదయమే మనది కానపుడు ఉద్దేశమను ప్రశ్న ఏ విధముగను ఉత్పన్నము కాదు. అప్పుడు నీ వేమి పొందగలవు ? నిజముగా ఏది నీకు చెందునో దానిని మాత్రమే. ఈ జీవితమునకు పూర్వము నీకు నిశ్చయముగా ఒక జీవితముండి యుండినది. దాని ఫలితముగానే నీవు ఈ జీవితము లోనికి వచ్చితివి. నీ పూర్వ జీవితము ఇప్పుడు మరల కావలయునని నీవు కోరినచో అది అసాధ్యము. నీవు చెప్పునట్లుగా నీ మనస్సును, హృదయమును ఇంకొకరికి సమర్పించితివి. కావున రాబోవు జీవితమునకు కూడ చింతన యుండరాదు.

MOULDING మలచుకోనుట

ఇతరులలో ప్రేమ మరియు భక్తి భావాన్ని రేకెత్తించేలా నీ జీవనాన్ని మలచుకో.

ప్రకృతిలోని నిరాడంబరత, సరళత్వం ఆ ప్రకృతికే అడ్డు తెరలైనాయని నేను యిదివరకే వేరే చోట చెప్పాను. నిరాడంబరత్వ స్థాయికి మన దృష్టి మారితేనే కాని, దానిలోకి తొంగి చూడడం కూడ అసాధ్యమౌతుంది. మన విధానంలో అటువంటి సామర్థ్యం అభ్యాసీలో అతని స్వీయ సాధన ఫలితంగాను, గురువర్యుల ప్రాణాహుతి ఫలితంగాను అభివృద్ధి చెందనారంభిస్తుంది. సునిశితత కలిగిన వాడు దీనిని బాగా అర్థం చేసికొనగలడు. కాని అట్టి శక్తి సామర్థ్యాలను నిజంగా అర్హులైన వారు మాత్రమే నిశ్చయంగా కలిగివుంటారు. అయితే మానవుని ప్రస్తుత పతన స్థితి కారణంగా యీ నిబంధనను మార్చవలసి ఉంటుంది. కొందరు అనేక విధాల అనర్హులైనప్పటికీ, ఆంతరంగికంగా శాశ్వత సత్వ ప్రాప్తికై తపిస్తూ సాధనను చేపట్టడానికి ఉద్యుక్తులౌతారు. అట్టి

వారికి అవకాశం కలుగజేయడానికి యీ నిబంధనను మార్చవలసి ఉంటుంది. ఆ సందర్భంలో వారిని సక్రమంగా తీర్చిదిద్దే బాధ్యతను కూడ గురువు స్వీకరిస్తాడు. అతడు తన సంకల్ప శక్తిచే వారిలో తగిన సామర్థ్యాన్ని పెంచుతాడు కూడ.

ఈ విషయాన్నే దృష్టిలో వుంచుకొని, గురువర్యులు ప్రస్తుత కాలావసరాలకు అనువైన యీ అద్భుత విధానాన్ని ఎంతో కృపతో మానవాళికి అనుగ్రహించారు. ఈ పద్ధతి సామాన్య మానవుని సాధారణ జీవిత విధానానికి అనుగుణంగా నడుస్తుంది. ఇదే యీపద్ధతి యొక్క అత్యంత విశేషకరమైన అంశము. ఐహికం, ఆధ్యాత్మికం అనే జీవితంలోని రెండు భాగాలు కూడ సమానంగా ప్రకాశించేటట్లు చేయడానికి తన జీవిత కర్తవ్య బాధ్యతల ఎడల తగు శ్రద్ధ వహిస్తారు. యీ భావాన్ని కేవలం బోధించడం కాని, ప్రచారం చేయడం కాని మన ఉద్దేశం కాదు. వాటిని ఆచరణలోకి కొనివచ్చి దైనందిన జీవితంలో ప్రయోగించాలి కూడా.

MOVED తరలించబడింది

ఈ క్రింది సంఘటననుండి నా హృదయ పరిస్థితిని మీరూహించి గలరు. నిన్నటిరోజున నేను ఆఫీసునుండి తిరిగి వస్తూండగా రోడ్డు (బాట) ప్రక్కన గాయంతో అంతిమ శ్వాసను విడుస్తున్న ఒక కోతిని చూసి ఎంతో చలించాను. నేను ఏమీ చేయలేకపోయాను. ఒక్క నిమిషం పాటు నిలబడి భవిష్యత్తులో దాని స్థితి మెరుగు అగుటకు ప్రాణాహుతిని ప్రసారం చేసాను. ఇంతకంటే ఎక్కువ చేయడ నాకిష్టం లేదు.

MOVEMENT: ఉద్యమం

కేంద్రాలనుండి శక్తి క్రిందికి దిగి వచ్చినప్పుడు, అది సృష్టికై పని ప్రారంభించినది. అంతటా వ్యతిరేక దిశలో చలనములు ఏర్పడినవి. ఈ చలనముల ఫలితంగా పదార్థములు ఏర్పడినవి. ఈ చలనములు క్షణానికి సుమారు మూడు లక్షలకు తక్కువ కాకుండ కలిగినవి. ఈ చలనము ఇంత బలంగా వుండక పోయివుంటే పదార్థములేర్పడి వుండేవికావు. ఇది కొంత పదార్థముల నేర్పరచగా, అదే సర్వసృష్టికి కారణమై నది. చలనము, చలనములో చలనము

ఏర్పడడమువలన వివిధ ఫలితాలు కలిగినవి. ఒక సారి చాల ఎక్కువ చలనం సంభవించి నది. అది కొంత శక్తి కి కారణమైనది. ఆశక్తి చివరకు క్రోధముగా మారినది. ఇవన్నీ మన భాగానికి వచ్చినవి. విశ్వపు సూక్ష్మరూపమే మానవుడు. అక్కడ అధిక చలనము వుండుటవలన అది భౌతిక లక్షణాలుగల శక్తిగా తయారైనది . మన ఇచ్ఛ తనలోతును కదిపినపుడు, అది ఒక విధమైన కోపాన్ని కలిగిస్తుంది. దీనితో ఆడుకునేవారికి దాని అనుభవం లభిస్తుంది. అస్థవ్యస్థ చలనమువల్ల భారము ఏర్పడినది. సమత చెడకుండ వుంటే, అసలు సృష్టియే వుండేది కాదు. ప్రతి అభి వృద్ధికి వెనుక హెచ్చుతగ్గులు అవసరము.

మార్పు అన్ని అభివృద్ధికి ఆధారం. మార్పు వృద్ధిని ఇస్తుంది, మరియు పెరుగుదల కదలికను ఆపుతుంది.

MUMUKSHU ముముక్షు

ఇది నాలుగు సాధనలలో చివరిది. ఒక వ్యక్తి ఈ దశకు వచ్చినప్పుడు సంపూర్ణ వాస్తవికతతో సన్నిహిత అనుబంధాన్ని పెంపొందించుకోవడం లేదా అస్థిత్వం లేని స్థితిలో వాస్తవంగా విలీనం చేయడం మినహా ఇప్పుడు సాధించాల్సినది చాలా తక్కువ. ఇది సాక్షాత్కారం యొక్క ఆచరణాత్మక దశ మరియు పాత యోగా విధానంలో ప్రాథమిక సాధనల యొక్క శ్రద్ధగల సాధన తర్వాత సాధించవచ్చు.

MYSTERIOUS అనూహ్యమైన

ఇది అంతా తాను మారవలెననే సంకల్పం ఆ వ్యక్తిలో ఉండుట వలనే కాని, గురువు కేవలం నామమాత్రంగానే కారకుడని కొందరు సంశయాత్ములు చెప్పవచ్చు. అట్టి శక్తే శ్రీ కృష్ణపరమాత్మకు ఉంటే కురుక్షేత్ర సంగ్రామాన్ని తీసికొని వచ్చుటకు బదులు దుర్యోధనునికి హృదయ పరివర్తనను ఏల కలిగించలేదు? నిరర్థక వ్యక్తిని లేక నిర్జీవ వస్తువును మార్గదర్శకునిగా స్వీకరించి మహాయోగిగా మారిన ఎవరో వ్యక్తిని గురించిన కథలనేకములను చెప్పవచ్చుకూడ. కాని వాస్తవ తత్వమును తెలిసికొనే ప్రయత్నానికి ఇది ఆటంకం కానవసరం

లేదు. ఎందువలన అనగా దైవం అందుకు వారు ఒక అనుసరించే విధానాలు అనూహ్యమైనవి. కొందరు తమ స్వీయ ఆలోచనా వైఖరి కారణంగా మోసపోతారు, కొందరు దివ్య కృప (Divine grace) చే జ్ఞాన దీప్తిని పొందుతారు.

శూన్యత్వ స్థితియన్న నీ కర్థమైనదా? ఇది గొప్ప తత్వము. నేను వివరించుచున్నాను. ప్రజలు దీనిని మొదటలో గ్రహింపవచ్చును లేక గ్రహింపలేక పోవచ్చును. కాని కాలక్రమేణా అది యట్టిదని వారు తప్పక తెలిసికొందురు. వారు భగవచ్చేష్టలు చిత్రవిచిత్రములుగా నుండునని చెప్పుదురు. ఎందువల్లననగా తెరవెనుక రహస్యము వారికి తెలియకుండ దాచబడినది. అసలు దైవము యొక్క స్వరూపము, కేంద్రము దగ్గర చేరి ఆ కెరటములలో నీదులాడుచున్న వారికి మాత్రమే కన్పించును. ఇది నా ప్రకృతి పరిశీలనమనియు, యదార్థానుభవమనియు నమ్ముడు. శరీరమందలి ప్రతి అణువుపై నా గురువర్యులు కురిపించు ఆశీర్వచన ఫలితములవల్లను, రాజయోగము పూర్తిగా నభ్యసించుటవల్లను ఈ స్థితి నాకు కల్గినది.

MYSTERYమర్మాలు

ప్రకృతిలోని మర్మాలను బయట పెట్టడానికి మానవుడు నిర్విరామంగా కృషి చేసిన

ఫలితంగా జ్ఞాన సరిహద్దులు విశాలములైనవి. అందువల్లనే ప్రకృతిలో తాను చూచే వాటన్నింటిలోనికి అతని పరిశోధన కొనసాగుతూవుంది. మనం దేనికొరకైనా అన్వేషిస్తే, దానిని గురించి ఆలోచించడానికి కొంత విషయము దొరుకుతుంది. దానిని అధిగమించిపోతే, అనేక రహస్యములు ఎదురౌరాయి. అసలు ఆలోచనే మరింత పరిణామము చెందినప్పుడు, మనము ప్రతి విషయమును లోతుగా తరచి చూచెదము. మన ప్రాచీనులు, ఈవిధముగా ఈ విశ్వానికి గల అసలు కారణము, మానవునికి దేవునికి మధ్యగల సంబంధము, ప్రకృతికి ప్రాతినిధ్యం వహించే స్థిరచర విలువలు మొదలగు వాటిని ప్రత్యక్షంగా కనుగొనడానికి ప్రయత్నించినారు. మనము అందులోనికి నిజంగా తొంగిచూడగలిగితే, అక్కడ అణువులు, కణాల రూపంలో సృజనాత్మక, వినాశనాత్మక శక్తులను కనుగొంటాము. అందులో శక్తి చాపములు (Power Arcs) కూడ కనుగొంటాము. తమ ఉనికికి సంబంధించిన పూర్తి వివరణలతో అనుకూల

ప్రతికూల జీవాణువులను కూడ చూస్తాము. నిగూఢంగా కనబడే ఈ శక్తులనన్నింటిని సృజనాత్మక కార్యాలలో వినియోగించుటకే మన ప్రాచీన ఋషులు ప్రతినబూనినారు. వారు వీటన్నింటికి అతీతంగాకూడ పోయి సమస్త ఉనికికి (అస్తిత్వానికి మూలకారణమైన కొన్ని చలనములను కనుగొన్నారు. మనమీ స్థితివరకుపోతే, వాటి అస్తిత్వపు ఎరుకను తెలియజేసే కేంద్రాన్ని, దాని క్షేత్రాన్ని చూస్తాము. మనమిప్పుడు మన ఇంకా ముందుకు పోదాము. దానికి దిగువన ఏమున్నది? సమస్తము కేంద్రముపైపు మొగ్గుతున్నట్లు, అసలు కేంద్రమే పరిధిపైపు విస్తరిస్తున్నట్లు గమనిస్తాము. దీని తర్వాత మనము మన ఉనికికిగల విలువను తెలుసుకొనడానికి పూనుకున్నాము. మన చుట్టూ ఆవరించి ఉన్న ఆ అత్యున్నత శక్తి యొక్క సహాయమును అనుభూతి చెందినాము. ఈ సృష్టి మూలముపైపు మన భావనయే మన దృష్టిని మళ్ళించింది. క్రమంగా మనం మానవ శరీరములోని చలనముల పనిని తెలుసుకొనగలిగినాము. కేంద్ర మండలము వరకు మన ప్రగతికి దారి తెరువబడింది.

మనం మన జీవిత సమస్యను ఏదో విధంగా పరిష్కరించుకో గలిగితే మనమీ రహస్యాన్ని పరిష్కరించినట్లేనని నేననుకుంటాను. మనలను మనము గమనించినప్పుడు మానవుడు విశ్వసారమని కనుగొన్నాము. ఇది మన ప్రగతికి దోహదం చేసింది. మనలోని కేంద్రాలను, వాటి చలనాలను, వాటి కార్యకలాపాలను, మానవ మనస్సు, శరీరం చేసే పనులను అధ్యయనం చేయడానికి ఇది దారి తీసింది. మనలో ఉండే శక్తిని మనం వినాశనకర పనులకు కూడ వినియోగించవచ్చు. కాని మన ప్రాచీనుల పవిత్ర ప్రతిజ్ఞననుసరించి మనమా భావాన్ని పూర్తిగా వదిలేసి, ఆ శక్తిని మానవ పరివర్తనకై వినియోగిస్తాము. నిజంగా మనము సృజనాత్మకత లోనికి తొంగి చూస్తే, దాని సరసనే వినాశనమును కూడ చూస్తాము. ఈ రెండింటికిమనలోని మధ్యస్థ స్థితులు కూడ వున్నవి. వీటిని శాస్త్రజ్ఞులు ఇంకా పరిశోధింపవలసి వుంది. ఈ విషయాలతో మనకు సంబంధము లేదు. కాబట్టి మనము వీటిని వదిలేస్తాము. సృజనాత్మకత వైపు వస్తాము. ఈ భావనతో మనలోనికి మనము తొంగిచూస్తే, ఉన్నత కేంద్రాలు మనలోనికి కేంద్రాలలోనికి తమ వెలుగును ప్రసరింప చేస్తున్నట్లు, కాని మన తప్పుడు ఆలోచనలు ఆచరణలవల్ల వాటి

ప్రభావము మన కేంద్రాలపై ఏమాత్రము పడలేదని గమనిస్తాము. ఈ కేంద్రాలపై స్థాల్యతపొరలు ఎంత దట్టంగా స్థిరపడిపోయినవంటే అవి పూర్తిగా దుర్భేద్యములుగా తయారైనవి. మానవ శరీరంలో ఎన్నో కేంద్రాలున్నవి. అవి ఆధ్యాత్మికంగా, ప్రాపంచికంగాకూడ తమ పనులు నెరవేరుస్తాయి. సామాన్య ప్రజల మంచి కోసం వీటన్నింటిని పరిశోధించి తెలుసుకొనవలసిన అవసరమెంతైనా ఉన్నది. మానవుల భౌతికాభివృద్ధికి తమ శక్తుల వినియోగింప ఇష్టములేని బలహీనులకు మాత్రమే ఇది పరిశోధనా విషయంగా తయారైనదని చెప్పబడింది. భౌతికవాదంలో తమకు తామే పరిమితుల నేర్పరుచుకొన, ఈ కాలపు నాగరికతలను ఆదర్శాలుగా చూపిస్తూ మనలో చాలామంది ఆధ్యాత్మికతను విమర్శిస్తున్నారు. పరిమితమైన దానిని మాత్రమే ప్రయత్నించుటయే దీనికి కారణము.

MYTRI మైత్రి

నేను అనారోగ్యంతో బలహీనంగా ఉన్నాను. అయితే నేను నా గురువర్యులను స్మరిస్తే ఆ మహాత్ముని ప్రభావంనాలో ప్రవేశించి అన్ని శక్తులతో కూడిన యువకునిగా నన్ను మార్చివేస్తుంది. అనారోగ్యంతో బాధపడేవారందరూ రోగాన్ని అసహ్యించుకుంటారు. కాని అది ఒక శుద్ధి కార్యము. అపవిత్ర "సంస్కారాలు" "భోగము" నకు వచ్చినప్పుడు సృష్టికర్త దృష్టి మనపై పడుతుంది. పసిపిల్లలను లాలించే వూయలవలె యిది మనకు తోడ్పడుతుంది.

మంచి "సంస్కారాలు" భోగానికి వచ్చినప్పుడు కూడ దైవదృష్టి అంటే అనారోగ్యమువలన మనలోని చెడు మనపై పడుతుంది. సంస్కారములు తొలగి మనము లబ్ధి పొందెదమని అర్థమగుచున్నది. ఇదంతా ఆయన (పరతత్వం) మనపై అభిమానంతో ఆడే ఆట.

NAKEDNESS నగ్నత్వం.

ఇంతవరకు నాకు ఒక దాని తరువాత యింకొకటిగ అనేక ఆవరణలున్నాయి. కాని యిప్పుడు నాకున్న ప్రస్తుత ఆవరణను నిశితంగా పరిశీలిస్తే అది చిట్టచివరిదైన నగ్నత్వపు ఆవరణ మాత్రమేనని తెలుస్తుంది. దానిని వదలి వేసినప్పుడు దాని స్థానంలో మరొకటి

రాకూడదు. మీరందరు అటువంటి నగ్నత్వపు ఆవరణ చేతనే కప్పబడి ఉండాలని నా అభిమతం. కాని బాహ్య ఆవరణమైన యీ భౌతిక శరీరం యొక్క ఆకర్షణలలోను, వ్యామోహాలలోను చిక్కుకొని ఉన్నంతవరకు అది సాధ్యం కాదు.

NATURALNESS సహజసిద్ధంగా

ప్రతీ ఇతర విషయంలోనూ చిత్తశుద్ధిగల సాధకుడి వైఖరిని కలిగి ఉండాలి. అంటే ప్రతీదీ గ్రహిస్తూ, సహజసిద్ధంగా దానిని పనిచేయనిస్తూ, వృద్ధిచెందనివ్వాలి. ఈ వైఖరి అత్యంత త్వరితగతిన ప్రగతి సాధ్యమయ్యేలా చూడడం కోసమే.

NATURE ప్రకృతి

సృష్టి, విధ్వంస శక్తులు రెండూ ప్రకృతిలో ఉన్నాయి. ఎక్కడైతే సృష్టి శక్తి ఉంటుందో దానితో పాటు విధ్వంసం చేసే శక్తి కూడా ఉంటుంది. మొదటి గ్రంధి మధ్యలో బిందువు వంటిది ఉంటుంది. మన ఆధ్యాత్మిక అన్వేషణలో మనం ఈ బిందువును తీసుకుంటాము, దీని కేంద్రకం నుండి సన్నని తీగ వంటి ఏర్పరుస్తాయి. మనల్ని మనం ఈ బిందువులో లేదా కేంద్రకంలో విలీనం చేసుకుంటాము, తద్వారా ఒకే విధమైన స్థితికి చేరుకుంటాము. దాని చుట్టూ ఒక వృత్తం ఉంది, కానీ దానిలో ఎవరినీ పరిశీలించకుండా నిరోధించేంత శక్తివంతమైనది కాదు. ఈ వృత్తం అన్ని విధ్వంసక లక్షణాలను కలిగి ఉంది మరియు దాని స్వంత పరిధిలో విధ్వంస స్థితిని సృష్టించగలదు; అంటే, ఇది ప్రపంచంలోని ఏదైనా భౌతిక వస్తువులను తయారు చేయడంలో లేదా మార్చడంలో ఉపయోగించవచ్చు. అటువంటి విధ్వంసక మూలకాలను వర్తింపజేయడానికి సాధారణ ప్రక్రియ ఏమిటంటే, వాటిని సంకల్ప బలంతో సృష్టించడం మరియు ఆశించిన ఫలితాలను ప్రభావితం చేయడానికి నిర్దిష్ట ప్రదేశంలో వాటిని గుర్తించడం. వృత్తం యొక్క బలాన్ని కొంత సుదూర భాగంపై వేయడం సాధ్యమవుతుంది, ఫలితంగా అది బూడిదగా మారుతుంది. కానీ దానిని మంచి ప్రయోజనం కోసం ఉపయోగించినట్లయితే, అది మోషే పర్వతం వద్ద చూసినట్లుగా కాంతి స్థితిని సృష్టించగలదు. ఈ విధంగా, దాని ద్వారా మంచి మరియు చెడు ఫలితాలు రెండింటినీ తీసుకురావచ్చు. కానీ ఒక యోగి ఎల్లప్పుడూ మంచిని

లక్ష్యంగా చేసుకుంటాడు, అతను ప్రత్యేకంగా నియమించబడిన పరిస్థితులలో తప్ప ప్రతికూల ఫలితాల కోసం దానిని ఎప్పుడూ ఉపయోగించడు. కింది అన్ని గ్రంధిల విషయంలో కూడా ఇదే పరిస్థితి.

ప్రకృతి తెరిచిన పుస్తకం. కానీ మనం మన దృష్టిని ఎన్నడూ చూడని స్థాయిలో విలోమం చేసాము. నిజం చెప్పాలంటే చెప్పాలంటే, మన బుద్ధి మారిందని చెప్పవచ్చు. ప్రకృతి యొక్క దృఢమైన కన్ను ఇప్పుడు పూర్తి శక్తితో అధోకరణం వైపు మళ్లింది మరియు సమీప భవిష్యత్తులో జరగబోయేది సాధారణ భావనకు మించినది కావచ్చు. నియమం ప్రకారం, సమయం అవసరానికి అనుగుణంగా పనిచేయడానికి తన అధికారాలను కలిగి ఉన్న వ్యక్తి యొక్క పనిలో ప్రకృతి ఎప్పుడూ జోక్యం చేసుకోదు. ఈ సంబంధానికి సంబంధించి ఏ పని చేసినా అది నా బాధ్యతకు సంబంధించినది, అది నా గురువు యొక్క సంకల్పం మరియు ఆజ్ఞకు పూర్తిగా లోబడి ఉండటంలో ప్రకృతి యొక్క దయతో నిగ్రహించబడింది. ప్రకృతి, ఆమెతో చేయి చాచింది, ఈ రోజు నిన్ను తన ఒడిలోకి తీసుకెళ్లేందుకు ఉవ్విళ్లూరుతోంది. దైవానుగ్రహం పూర్తి శక్తితో ప్రవహిస్తోంది. ఈరోజు ఉన్నటువంటి సమయం వేల సంవత్సరాల కాలంలో మళ్లీ పునరావృతం కాకపోవచ్చు.

NATURE'S PRODIGY ప్రకృతి అత్యద్భుతలు

మహాత్మా సమర్థ గురు శ్రీ రామ చంద్రాజీ (లాలాజీ) అట్టి యున్నత శ్రేణికి చెందిన ఆధ్యాత్మిక ఘనతతో తన జీవితములోని ప్రతిక్షణమును, మానవజాతి నుద్ధరించుటకై వారు కృషిచేసిరి. 36 సం||లు మానవ సమాజమునకు సేవచేసి 58వ ఏట 14-8-1931న తమ భౌతిక కాయమును వీడిరి. వారు నిజముగా ప్రకృతియొక్క అత్యద్భుత శక్తులు మూర్తీభవించిన వ్యక్తి వారి జీవిత కాలములో వారుచేసిన కృషి ఊహాతీతము. తరువాతి తరములవారు కాలక్రమేణా వారి శక్తియుక్తులను గ్రహింపగలరు.

ఈ విషయం త్వరలో వెలుగులోకి వస్తుంది మరియు ప్రపంచం అతన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. అతను ప్రకృతితో ఒకరు.

NATURE'S MACHINERY ప్రకృతి యంత్రాలు

వాస్తవానికి ప్రకృతి యంత్రాంగ కార్యక్రమం యావత్తు మనస్సు, మాయ అనే ఈ రెండింటిపై మాత్రమే ఆధాపరపడి ఉంది. కాని అవి అనుభవహీనులచే చాల వక్రంగా చిత్రీకరించబడ్డాయి. మనం దివ్యత్వాన్ని చేరుకోడానికి సహాయపడే ప్రధాన అంశాలు రెండేనని వారికి తెలియదు. నిజానికి మానవ జీవితానికి మనస్సు ఒక చివర అయితే, మాయ యింకొక చివర అవుతుంది. సత్ తత్వం యొక్క మహాసముద్ర తీరాన్ని చేరడానికి మన ప్రయాణంలో ఆరెండు కలిసి ఒక నావవలె ఉపయోగిస్తాయి ఇంతవరకు ప్రతి ఒక్కరు శాశ్వతంగా ఆ సత్ త్వంలో లయం చెందాలని భావిస్తుండగా నేను మహా సముద్రం గురించి మాట్లాడటం ప్రజలకు ఆశ్చర్యం కలిగించవచ్చు. పవిత్ర గ్రంథాలు కూడా ఈ విషయాన్ని తగినంత స్పష్టంగా విశదపరచలేదు.

NAUGHT

ప్రియసోదరులారా, ఇంతవరకు మనం చర్చించిన దానితో అంతా పరిసమాప్తం కాదు. మనమింకా ముందుకు పోవలసివుంది. కాని మనకిప్పుడు జ్ఞానము సహాయపడదు. నేను 'అజ్ఞానము అని పేర్కొనిన జ్ఞానరహితస్థితి ఇప్పుడు మనదైనది. ఈ స్థితి శుద్ధమయినపుడు మనలను అది అంతిమ గమ్యమును చేరుస్తుంది. ఈ యాత్రలో మరేదీ సహాయపడ సమర్థవంతం కాదు. సారూప్య, సాయుజ్య, లయలతోకూడిన దశలన్నియు ఇప్పుడు సమసి పోయినవి. ఇప్పుడు మనలో జ్ఞానరహిత స్థితి నెలకొనివున్నది. జ్ఞానియైన వ్యక్తికి, తానీ సాగరంలో మునకవేయగనే తన జీవితము వుండదనే విషయము తెలుసు కాబట్టి, అతడు ఇందులో మునక వేయకపోవడం స్వాభావికమే (ఆశ్చర్యకర విషయం కాదు). అంటే అతనికి అంత ఎఱుక వున్నదన్నమాట! మన ఈ జ్ఞానహీనత, లేక జ్ఞానరహిత స్థితియే మనలను ఈ అగాధ అనంత సాగరములోనికి చేర్చింది. మనం ఇందులో మునక వేయగనే అంతిమ స్థితిని చేరాలనే ఆకాంక్ష ఎక్కువైనది. మనమిప్పుడు అదే భావనతో ముందుకు పోతాము. మనకిక్కడ ఏ నావ లభించదు. ఎందుకంటే అది యింతకు మునుపే మునిగిపోయింది కనుక. ఇక ఇప్పుడు

ముందుకు కొనసాగడం తప్ప మరేమీ లేదు. మన యాత్రా మార్గములో మనకు లెక్కలేనన్ని చిన్న అలలు, మడతలు మిట్టపల్లాలు ఎదురౌతాయనుట వాస్తవం. కానీ ఇవన్నీ మౌనంగా, చైతన్యరహితంగా ఉంటాయి. వాటి ఉనికికి సంబంధించిన ఒక నామమాత్రపు ముద్ర (Impression) లీలగా మాత్రమే వుంటుంది. దీనిలో మనమింకా ముందుకు పోతాము. చివరకు ఆ ముద్ర కూడా అదృశ్యమవుతుంది. అది ఆవిధముగా అదృశ్యమైతీరవలసిందే.

ఇప్పుడు ఉపరితలం గరుకులు, మిట్లపల్లాలు లేకుండా సాఫీగా అవుతుంది. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అనే గ్రంథములో నేను పేర్కొనిన కేంద్రప్రాంతములోని ఏడు వృత్తాలు ఈపై చెప్పినస్థితినే సూచిస్తాయి. సుదీర్ఘంగా ప్రయాణం చేస్తున్న బాటసారికి, తన అలసటను కూడ మరచిపోయే స్థితి వంటిది సంభవిస్తుంది. ఇది అనుభవైకవేద్యం. ఎవరైనా అనుభవించి పరిశీలించవచ్చును. ఇదే విధముగా మనలను సాగరపు తీరమునకు చేర్చిన జ్ఞానహీనత కూడ మన భావననుండి తొలగి, చివరకు పూర్తిగా అదృశ్యమవుతుంది. అయినా మనమింకనూ ముందుకు పోవలసివున్నది. మన జ్ఞానహీనత కూడా ఇప్పుడు అంతమయినది. ముందు ముందు కలిగే స్థితిని - అది ఇంకా ఏర్పడలేదనే చెప్పవలసి వుంది 'తమ్' అవస్థ అనుట సబబుగా వుంటుంది. ఇందులో వెలుగులేదు. చీకటిలేదు. (ప్రకాశము లేదు, అంధకారము లేదు. ఇప్పుడు ఇదే మనలను ముందుకు నడిపిస్తుంది. దీనికి అంతము లేదు. మనము ఎంత ముందుకుపోయినా, ఇది మనలను అంటిపెట్టుకునే వుంటుంది. ఇంకా ముందు ఏమున్నదో చూడగల సమర్థుడైన మహాత్ముడున్నచో అతడక్కడ ఒక బిందువును, లేక ఒక వృత్తమును (వృత్తమనుట సరియైనది) కనుగొనగలడు. కేంద్ర బిందువు చుట్టూ వృత్తం వుందనే కేంద్ర బిందువు యొక్క భావన తప్పనిసరిగా కలుగుతుంది. అనుభవము పొందగలిగిన మహాత్ముడు చాలా అరుదుగా జన్మిస్తాడు. అయినప్పటికీ, దానిని గురించి నేను కొంత చెప్పదలచినాను. అందులో ఏమున్నదో కనుగొనగలిగే, ప్రకృతి శక్తుల పుట్టుకకు మూలమైన ఆ వృత్తంలోనికి తొంగి చూడగలిగే మహాత్ముడున్నాడనే అనుకుందాము. అస్థితిలో ఆయన వెనుకకు త్రోసివేయబడతాడు. అయినా పట్టుదలతో అధిగమించి, చివరకతడు దానిని గూర్చిన

కొంత విషయమును గ్రహించగలిగితే ఇక దానిని గురించి చెప్పడానికి మాటలు చాలవు. ఇదే మానవుడు సాధించగల అత్యున్నత స్థితి. దీనిని దాటిపోగలిగినవారు ఇంతవరకు ఎవరూ లేరు. భవిష్యత్తులో దీనిని ఎవరైనా సంభవింపచేయగలరేమో చూద్దాము.

అసలీ బిందువువరకు ప్రగతి సాధించుటయే ఇంచుమించు అసంభవం. ఈ ఏడు వృత్తాలు ఏమిటి? కేంద్రం నుంచి వుద్భవించే సమస్త శక్తుల గాఢమైన సారమే ఈ వృత్తాలు. ఈ కేంద్రీయ వృత్తమును చేరే అవకాశము ఇంచుమించు అసాధ్యం. అయినా దీనికీ మార్గమును తెలియజేస్తున్నాను. ఈ ఉపాయం చాలా సులభం, తేలిక. మన హృదయంలో ఎప్పుడు పైకి ఎగరాలనే ఆలోచన ఏర్పడుతుందో అప్పుడే అది ఆ కేంద్ర వృత్తంతో సంబంధము ఏర్పరచుకుంటుంది. ఈ వృత్తములో తన భావనను లయం చేయుటకు సాహసించినచో ఆ కేంద్రపు తాత్కాలిక దర్శనము అతనికి లభిస్తుంది. తన హృదయమును జాగ్రత్తగా నిశితముగా పరిశీలించుచూ ఈ పనిని చేయవలెను. లేకుంటే హృదయము బ్రద్దలయ్యే ప్రమాదమున్నది. అది కూడా కొద్ది క్షణాలు మాత్రమే. తరువాత అతడు వెనుదిరగవలసి వుంటుంది. ఇప్పుడు నేనీ ఉపాయమును అందజేసినాను. ఇష్టమున్నవారు సాహసించవచ్చును. ఆధ్యాత్మికత యొక్క మరియొక ప్రత్యేక లక్షణము విశిష్ట సంకల్పము (special will). బహుశా ఏ కొద్దిమందికో దీని ప్రాధాన్యత తెలిసి వుండవచ్చును. అత్యున్నత ఆధ్యాత్మిక ప్రగతి స్థానమునుండి దీనిని ప్రయోగించిన దాని ప్రభావము తప్పక ఫలిస్తుందనుటలో సందేహము లేదు. అది ప్రభావము చూపగల బిందువు వరకు నిరాటంకముగా పనిచేస్తుందనే విషయం మరచి పోరాదు. ఏడు కేంద్రీయ మండల వృత్తములను దాటిన తరువాతి స్థితి నుండి దీనిని ప్రయోగిస్తే, ఫలవంతమై దాని ప్రభావము కాలక్రమేణా తప్పక బైటపడుతుంది. గ్రహాల, నక్షత్రాల గతులనే అది నిలిపివేస్తుంది. వాటి ప్రభావమును త్రిప్పికొడుతుంది. అప్రతిహతమైన ఈ విశిష్ట సంకల్పము ప్రభావమునే మన పురాణ గ్రంథములలో "బ్రహ్మ-గతి" యొక్క విశిష్ట లక్షణముగా అనేక విధముల వర్ణించుట జరిగింది. దీనిని గురించి సంపూర్ణముగా తెలుపుట అసాధ్యమైననూ, ఋషులని పేర్కొనబడిన వారు తమ స్థితిని గురించి సరైన అవగాహన కలిగి యుండుట కొరకై

ఈ మాత్రమైనా తెలియజేసినాను. ఇట్టి విశిష్ట శక్తిగల వ్యక్తి మాటిమాటికి ఉదయించడనే విషయం, తన విశిష్ట సంకల్పమును ఆధ్యాత్మిక క్షేత్రంలో తప్ప, మరోవిధముగా ఉపయోగించడనే విషయం ముమ్మాటికి సత్యం ఈ విశిష్ట సంకల్పము ఏమిటి? అది అనుమానమునకు, అపార్థమునకు తావివ్వనిది. ఇందులో వ్యతిరేకత ఊహకు కూడా వుండదు. కాబట్టి ఏది మిగిలివుండాలో అదే వుంటుంది. ఆత్మవిశ్వాసం అధికమైనపుడు విరుద్ధ భావాలు దాని దారిలో నిలువలేవు. ఈ ఆత్మ విశ్వాసమును మొదటి నుండి కలిగి వుండే ధీరులు బహుశా కొందరు వుండవచ్చును. కాని వారిలో అది తన క్షేత్రమునకు (రంగమునకు) పరిమితమై పనిచేస్తుంది. అంతకంటే అధికతర క్షేత్రములలో అది పనిచేయదు. ప్రజలు దీనికై ప్రయత్నించేందుకు వీలుగా నేను ఈ రహస్యమును కొంత బయట పెడతాను. ప్రాపంచిక లేదా ఆధ్యాత్మిక విషయాలన్నింటిలోనూ వ్యక్తి ఈ శక్తిని వినియోగించుకొని, తనలో అపజయ భావన నిరాశానిస్పృహలను చేరకుండా చేసుకొనవలెను. ఇది ప్రధానముగా ఆధ్యాత్మిక రంగమునకే చెందినదయినా, ప్రాపంచిక విషయాలలో ఈ శాస్త్రజ్ఞానమును ఉపయోగింపరాదనే నిషేధమేమీ లేదు. ఆధ్యాత్మిక వ్యక్తికి ఇది తప్పనిసరి. అతడీ శక్తిని తన యిష్టము వచ్చినపుడు ఉపయోగించవచ్చును. జ్ఞానమునకు సంబంధించిన విషయాలు గురించి తెలుపుతూ, పదార్థ విజ్ఞానముపై కూడా కొంత వెలుగును నేను ప్రసరింప చేసినాను. కాని అది మాట వరుసకు చెప్పినదే. పరిశోధించిన మీదటనే దీనిని అనుసరించవలసివుంది. ప్రకృతిలో నిర్మాణ, వినాశకర శక్తులు (సృష్టిలయములు) రెండూ యిమిడి వున్నవి. నిర్మాణ శక్తి ఎక్కడ వుందో వినాశశక్తి కూడా అక్కడే వుంటుంది. నేను మొదట పేర్కొన్నట్లుగా మొదటి గ్రంథి మధ్యలో ఒక బిందువు లేదా ఒక గింజవంటిది వున్నది. మన ఆధ్యాత్మిక సాధనలో దీనిని మనం గ్రహిస్తాము. ఈ బిందువు నుండి, పరమాణువులోని కేంద్రము వలె, సన్నని దారపు పోగులు వంటివి బయటకు వచ్చి సాలెగూడు వంటిది ఏర్పడుతుంది. దీనిలో సాయుజ్యత పొందుటకు కేంద్రములోనే మనము లయమవుతాము. 'భూమ' ఎక్కడవున్నా, ఏ స్థితిలోవున్నా దాని చుట్టూ ఒక వలయముంటుందని నేనింతకు ముందే తెలిపినాను. అర్థమయ్యేటట్లు చెప్పాలంటే దాని చుట్టు కాంతిగోళము లేదా శక్తి గోళముంటుంది.

తనలో ఎవరూ నిలచిపోవుటకు ఇది అనుమతించదు. ఈ కేంద్రకము (Nucleus) విషయము కూడా అంతే. దీని చుట్టు కూడా వలయముంటుంది. కాని ఇది ఇతరులు తనను పరిశీలించుటకు అనుమతింపనంతటి శక్తివంతము కాదు. ఈ వలయం అన్ని వినాశకర లక్షణాలు కలిగియుంటుంది. తన స్థాయిలో తాను వినాశనము సృష్టింపగలదు. కాబట్టి దీనిని ప్రాపంచిక భౌతిక పదార్థముల సృష్టిలయములకు ఉపయోగింపవచ్చును. "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అను గ్రంథములో నేను వివరించినట్లు, లంకను దహింప చేయుటకు హనుమంతుడు, హిందూ మహాసముద్రములోని ఇంధన వాయువును ఆకర్షించడంలో ఈ శక్తినే వినియోగించాడు. ఈ వినాశకర శక్తిని వినియోగించుటకు అనుసరించే సాధారణ పద్ధతి యిది:- ఇచ్ఛాశక్తితో ఈ శక్తిని గ్రహించి అనుకున్న ఒక ప్రత్యేక స్థలములో ప్రయోగిస్తే, అనుకున్న ఫలితాలు లభిస్తాయి. దూర ప్రాంతములోని ఒక భాగముపై దీనిని ప్రయోగించి దానిని బూడిదగా మార్చవచ్చును. కాని శక్తినే మంచిపనికుపయోగిస్తే, కొండపై మోసెస్ దర్శించిన దివ్యకాంతి స్థితి వంటి కాంతిని సృష్టించగలదు. ఈ విధముగా దీనినుండి మంచి చెడు- రెండు విధములైన ఫలితములను పొందవచ్చును. యోగి ఎప్పుడూ మంచినే ఆశిస్తాడు. కాబట్టి ప్రత్యేకమైన, తప్పనిసరియైన పరిస్థితులలో తప్ప, వినాశనానికి ఈ శక్తిని వినియోగింపడు. తరువాతి అన్ని గ్రంథుల విషయము కూడా ఇంతే. నేను మరియొక రహస్యమును కూడా బయట పెడుతున్నాను. దైవేచ్ఛ లేనిదే గడ్డిపోచకూడా కదలదని, పక్షికూడా ఎగరలేదని మనం భక్తి పూర్వకముగా అంటూవుంటాము. అది వాస్తవము. కాని భగవంతుడు కూడ భక్తుని అభీష్టములేనిదే కదల లేడని నేనంటే నన్నుగురించి కపట మహాత్ములు ఏమనుకుంటారో నాకు తెలియదు. అయినప్పటికిని నిజానికిది వాస్తవము. నిజతత్వమును ప్రత్యక్షీకరించుకొనుటకై వాస్తవమును బయట పెట్టక తప్పదు. నా విషయమునకు వస్తే నేను ఉత్తరప్రదేశ్లోని ఫతేఘడ్కు చెందిన సమర్థగురు శ్రీ రామచంద్రజీ వారి పాదపద్మముల వద్ద నా సాధన ప్రారంభించిననాటినుండి వారినే నా సర్వస్వముగా భావించినాను. ఈ నా భావన అనంతముగా, అవిచ్ఛిన్నముగా కొనసాగుగాక! నాకు 'విముక్తి' ని ప్రసాదించిన వారు వారే! కాబట్టి నేను వేరెవ్వరితోనూ సంబంధము పెట్టుకోలేదు. ఇక ఇప్పుడు అసలు చర్చనీయాంశమునకు

వస్తాను. దైవమును 'భూమి' గా లేక కేంద్రముగా అనుకుంటే ఆయనకు మనస్సు వుండదు. ఆయనకు మనస్సే కనుక వుంటే ఆయనకూడా కర్మ సిద్ధాంతమునకు లోబడి వుండేవాడు. మనవలెనే ప్రపంచములో జన్మించి యుండేవాడు. మనస్సనేది ఆయన మానవులకు ప్రసాదించిన సాధనం. అది మనకు అత్యంత అవసరము. దీనిలోని ఒక కొన మనలో వుంది. మరియొక కొన ఆయనవరకూ వ్యాపించివుంది. మన దృష్టి రెండింటి మీదనూ వుంది. మొదటి దానితో లౌకిక కార్యాలలో పాల్గొంటాము. రెండవదానితో ఆధ్యాత్మిక కార్యంలో నిమగ్నమవుతాము. ఈ రెండు కొనలను ఒకదానితో ఒకటి కలిపితే సర్వత్ర ఒకేవిధమయిన శక్తి ప్రవాహం కలుగుతుంది. దీనికై మనం సాధన చేసి, దైవపరమైన మనోభాగంలో ఏ కుదుపు (Throb) కలిగినా, అది మానవ మనోభాగములో ప్రతిధ్వనించునట్లు చేసుకొనవలెను. తన హృదయమును ఈ విధముగా మలుచుకొని కేంద్ర ప్రాంతములోనికి ప్రవేశించి, సప్తవృత్తములను అధిగమించి, అనంతసాగరములో ఈదే శక్తి పొందిన వ్యక్తి స్థితి ఎలా వుంటుందో ఊహించుము. అతడు తప్పక 'భూమ' స్థితికి అతిచేరువగ వుంటాడు. ఇంకా ముందుకు వెళితే, అంటే 'భూమ' స్థితిలో లయావస్థ చెందితే, అప్పుడు అంతా సిద్ధించినట్లే. ఆధ్యాత్మిక క్షేత్రములో అతని కార్యకలాపములన్నీ ముగిసినట్లే. మిగిలినది ఏమైనా వుంటే, అది ఊహకు అందునట్టిది కాదు. ఈ చివరి లయావస్థ చెందిన జీవితమే జీవితము; ఇది పూర్తిగా పూర్ణ ఆత్మ అభావము (Complete negation of self) తర్వాతనే సాధ్యము. దానిని కూడా మనం లయం చేస్తే అప్పుడు జీవనం ప్రక్షాళిత అస్థిత్వమవుతుంది. అది కూడా లయమవుతే ఇక మిగిలివున్నది సత్ (Real). ఈ చివరి స్థితి కూడా లయమవుతే, తరువాత దానిని గురించి చెప్పుటకు మాటలు చాలవు. ఈ స్థితిలో వ్యక్తికి, 'భూమ'కు పేరుకు మాత్రమే భేదముంటుంది. ఇంకా ముందుకు పోతే భూమస్థితి సంపూర్ణముగా అవగతమైన తరువాతనే, తరువాతి స్థితి. భావన ఇంకా ముందుకు పోగలిగినా, పై చెప్పిన స్థితి తరువాతి స్థితి చెప్పుట కష్టము. ఈ యాత్రకు అంతము లేదు.

మనము చిట్టచివరి స్థితికి చేరి దివ్యాదేశములు గ్రహించుట ప్రారంభించినపుడు, ఆ ఆదేశములు ఎక్కడనుండి వస్తున్నాయన్న ధ్యాసకూడ మనకుండదు. ఈ స్థితి మనలో

ఏర్పడినపుడు "భక్తుడు కదలిస్తేనే తప్ప భగవంతుడు కదలలేడు" అనే స్థితికి మనము చేరినామని అనుకోవచ్చును. మనమీ చివరిస్థితిని చేరుసరికి ఏకత్వ స్థితిలో వుంటాము. ఈ ఎరుక వుంటే నిజమైన ద్వంద్వ భావన ఇంకా వదలనప్పటికీ, ఇదే వాస్తవానికి అద్వైత క్షేత్రం. మరోవిధంగా చెప్పాలంటే మార్పులు లేని చివరిస్థితి ఇంకా మొదలు కాలేదనే అనవలసి వుంటుంది. నిజానికి ఈ క్షేత్రంలో ద్వైతాద్వైత భావనలు రెండూ తొలగిపోతాయి. ఒక కవిగారి మాటలలో ఈ స్థితిని ఈ విధముగా చెప్పవచ్చును. "నేను నీవు అయినాను, నేను శరీరం నీవు అందలి ప్రాణం. ఇక మీదట నీవు నేను వేరని ఎవరూ అనలేరు." ఈ స్థితిలోని చివరి హద్దువరకూ లయమై, అందులో మునిగిపోయినపుడు మనకేమి లభిస్తుంది? సూక్ష్మంగా చెప్పాలంటే, కేంద్రపు దిగువభాగమునుండి వచ్చే శక్తులన్నీ లభించి, అభ్యాసికి ప్రకృతి చేసే కార్యములన్నింటిని చేయగలస్థితి వస్తుంది అని నేనంటాను. ప్రకృతికి సంబంధించిన శక్తులన్నీ అతనికి వశమైవుంటాయి. ప్రకృతి కార్యము కుంటుపడకుండా కొనసాగుటకు అతడే వాటికి శక్తినిస్తాడు. కొన్ని సందర్భములలో కొందరు దేవతలు 'యజ్ఞాల' ద్వారా, కొన్ని కార్యముల సాధనకు ప్రత్యేక శక్తులను పొందినట్లు మన ప్రాచీన గ్రంథాలలో చెప్పబడివుంది. అయితే ఇంకా ద్వంద్వ క్షేత్రములో వున్నవారు మాత్రమే ఇటువంటి పనులు చేపడతారు. తనదైన అద్వైత స్థితిలో తానే మరచియున్న అభ్యాసిలో నున్నదే నిజమైన సత్యం. అస్థిత్వపు వ్యవధిని తగ్గించుటకు గాని, తనకు కావాలనుకున్న పరివర్తనమును సాధించుటకు కాని అతనికి శక్తి వుంటుంది. అతని ఇచ్చా శక్తి సర్వత్రా పనిచేస్తుంది. అయితే దీనికి కొంత కాలము పడుతుంది. ఎందుకంటే అసలీ విశ్వ నిర్మాణమునకే కాలం పట్టింది. పరిపూర్ణ ప్రజ్ఞతో (Highest Super consciousness) ధ్యాన పూర్వకముగా పరిశీలిస్తే పరిశీలిస్తే విశ్వ నిర్మాణమునకు 1,20,000 సంవత్సరములు పట్టిందని అర్థమౌతుంది. భూమకు దిగువన గల శక్తిక్షేత్రములో కేవలం ఒక ఆఘాతం (Shock) మాత్రమే సంభవించినా, దాని ప్రభావము మాత్రము ప్రకటితమౌతూ పోతూ విశ్వనిర్మాణమునకు వలసిన సామాగ్రిని సమకూర్చుకొనుటకు పైన చెప్పినంత కాలం పట్టినది. పాఠకుల మనస్సులలో ఈ విషయం మరింతగా హత్తుకొనుటకు, దీనిని ఈ విధంగా వివరిస్తాను. సృష్టికి సంబంధించిన సమస్త క్రియల గతి ప్రదక్షిణంగా సాగిపోయింది. ఇప్పుడీ గతిని వ్యతిరేక

దిశలోనికి మారిస్తే, విశ్వమంతయూ లుప్తమైపోతుంది. సూర్యచంద్రుల కాంతి తరిగిపోతుంది. భూమి ఆయుస్సు (జీవితకాలం) తగ్గిపోతుంది. నేనింతకు మునుపు చెప్పినట్లు, కేంద్ర స్థానం చుట్టు వున్న వలయం (వృత్తం) తనను ఎవరినీ దాటనివ్వదు. అయిననూ కొన్ని క్షణాలైనా దానిలోనికి తొంగి చూడగల ఉన్నతోన్నతమైన ప్రత్యేక ప్రావీణ్యంగల వ్యక్తి వుంటే, ఆ మహాత్ముడు, ఆ వలయంచుట్టూ, ఈ విశ్వమును అంతం చేయాలనే సజీవభావనను తన సంకల్పశక్తి ద్వారా ప్రసరింపచేసి, దాని ప్రవాహాన్ని కేంద్రప్రాంతముపైపు మళ్ళిస్తే, ఈ విశ్వమంతా నాశనము చేయగలడు. అప్పుడా శక్తి కేంద్రీయశక్తితో కలిసి స్పందనములను కలిగిస్తుంది. ఆ స్పందనములను వ్యాప్తి చేస్తే, అవి ఆ శక్తిని క్రిందకు తీసుకువస్తాయి. శక్తి ఉత్పత్తి ఎంత ఎక్కువౌతే, దాని చర్య అంత బలీయంగా వుంటుంది. క్రిందకు దిగుతున్న శక్తుల ప్రవాహమును ఇచ్ఛాశక్తితో కేంద్రము వైపు మళ్ళించుట మరియొక విధానము. ఆ విధముగా చేయుటవలన ఈ చలనగతి గడియారపు ముల్లుగతికి వ్యతిరేక దిశలో పనిచేస్తుంది. ఇచ్ఛాశక్తి ప్రభావము ఈ పనిని త్వరితం చేస్తుంది. ఆ విధంగా కాక, అతని ఇచ్ఛాశక్తి కేంద్రమునకు చుట్టూవుండే వృత్తమునకు మాత్రమే పరిమితమౌతే, దాని ప్రభావ ఫలితం చాలా నెమ్మది నెమ్మదిగా బయట పడుతుంది. ఇది ఇలా వుండగా మానవునిలో అంతర్గతంగా ఉండే దివ్యశక్తుల పూర్తి అవగాహన బహుశా ఎవరికీ సాధ్యంకాదు. అయినా, నేను ఈ విషయాలన్నీ సూచన ప్రాయంగా వ్యాఖ్యానించినాను. ఈ వ్యాఖ్యానం కూడా చాలా జాగరూకతతో చేయడం జరిగింది. ఈ స్థితివరకు ప్రగతి సాధించిన వ్యక్తి, ప్రకృతిలోవిశేషమైన మార్పును కలిగించాలని సంకల్పిస్తే, అతనికి ఏదీ అసంభవము కాదు. అతడు అనుసరించే పద్ధతి చాలా సూక్ష్మంగా వుంటుంది. ఫలితమును ఇవ్వకపోవడమంటూ జరుగదు. అతడు అనుసరించవలసిన విధానం యిది: తన భావనను మౌలిక స్థితితో అనుసంధించవలెను. ఈ అనుసంధానములో మాటల మధ్యవర్తిత్వమునకు అవకాశము లేదు. తను చేయవలసిన కార్యమునకు సంబంధించిన సూచన మాత్రం చాలు. అదే తన పని సాఫల్యమునకు పూనుకొంటుంది. అదే భగవదాదేశము కూడా అవుతుంది. కాని, ఇది ఎప్పుడు సంభవమౌతుంది? ఒక తీగెను ఒక కొనవద్ద స్పందింపజేస్తే, మరియొక కొనవద్ద ప్రతిస్పందిస్తుంది. అట్లే, మన హృదయంలోని స్పందనములు 'భూమ'లో ప్రతిస్పందించేంతగా

భూమతో మన సంబంధం గాఢంగా ఏర్పడినప్పుడు. భక్తుడు ఈ స్థితిని అందుకున్నప్పుడు నిజానికి వినయ విధేయతలు కలిగియుండ పనిలేదు. కాని విధిగా అవి అతనిని అంటిపెట్టుకునే వుంటాయి.

నిజానికి అతని గుణ సౌమ్యతయే అతనిని ఈ స్థితికి చేర్చి, ఇందులో అంతటా స్థిరపరచింది. తదనుగుణంగానే, ప్రకృతికి అవసరమగు కార్యములు చేయుటకు అవసరమైన ఆజ్ఞలు అతనికి అందుతూనే వుంటాయి. ఈ విషయంలో అతనికి స్వంత వ్యక్తిత్వం అనేది ఏమీ వుండదు. ఒక విధంగా అతడు 'భూమ' లో ఒక అంశము మాత్రమే. ప్రకృతి ఈ విశ్వంలో పరివర్తనం తేవాలనుకున్నప్పుడు, అరుదైన పరిస్థితులలో మాత్రమే తప్ప ఈ స్థితి ఎవరికీ అబ్బదు. విశ్వంలో ఏకసమయంలో ఇట్టి విశిష్ట వ్యక్తులు ఇరువురు ఉద్భవించుట అసంభవము. విశ్వమునకంతకూ ఒక సమయంలో ఒకే ఒక విశిష్ట వ్యక్తి మాత్రమే ఉద్భవిస్తాడు. అది కూడా ప్రకృతికి అట్టి వ్యక్తితో చాలా అవసరం ఏర్పడినప్పుడు మాత్రమే. ఇంతవరకూ నేను, అంతిమస్థితి వరకు జ్ఞానపు వివిధ దశలను వివరించినాను. మరింత తులనాత్మకముగా దీనిని వివరించ పూనుకొంటే, 'జ్ఞాన'మనే పదమే ఉచితము కాకుండా పోతుంది. ఈ అత్యున్నత స్థితిని సాధించుటకు అభ్యాసులు ప్రయత్నింతురు గాక! ఈ స్థితి తరువాత కూడా మరేదో స్థితి వుండి వుండవచ్చును. భవిష్యత్తులో రాబోయే వారికిది ఒక సూచన. వర్తమాన కాలం వారిలో కూడా కొందరు దీనిని గురించి పరిశీలించవచ్చును.

మనము చివరకు ఒకస్థితిని చేరుకొనవలెను. అచట దైవము భక్తుడు కదిలించువరకు కదలని స్థితిగా భావించవచ్చును. ఈ అంతిమస్థితికి మనము చేరినపుడు మనము ఏకత్వస్థితిలో నున్నాము. జ్ఞానశూన్యత, తన యొక్క నిర్మలమైన స్థితిలో మనలను అంతిమ స్థితికి దారి చూపును.

NAVEL POINT నాభి బిందువు

దురదృష్టవశాన్న ఏదీ సాధించకుండానే ప్రపంచంలోకి గురువులుగ వచ్చి యితరులు అనుసరించడానికి పద్ధతులను సాధనలను చెప్పేటటువంటి వారు యీనాడున్నారు. వీరిలో

హిందూ సమాజంలో ఉన్నతవర్గంగ పేర్కొనబడే దానికి చెందినవారు కూడ ఉన్నారు. నా వ్యక్తిగతానుభవాన్ని బట్టి వారిలో అనేకుల హృదయాలలో పాషాణం వంటి ఘనత్వం దృఢంగా పాతుకొనిపోయి ఉండడాన్ని నేను గమనించాను. వారు సాధారణంగా విగ్రహాలు, ప్రతిమల ఆరాధనకు గట్టిగా అంటిపెట్టుకుని ఉన్నవారు. కొన్ని సందర్భాలలో వారి హృదయాలలో విచిత్రమైన ముడుతలను, గీతలను నేను కనుగొన్నాను. ఎక్కువగా అవి ధ్యానానికి, ఏకాగ్రతకు అవలంబించిన తప్పుడు పద్ధతుల ఫలితంగా ఏర్పడ్డాయి. ధ్యానానికి అత్యంత యోగ్యమైన బిందువులు ఏమిటన దివ్యధార ఎక్కడనుండి ఊర్ధ్వముఖంగాను లేక అధోముఖంగాను ప్రవహిస్తుందో అవి మాత్రమే. అవి హృదయం లేక త్రికుటి (కనుబొమల మధ్య కేంద్రము) మాత్రమే. నాభి బిందువుపై ధ్యానము చక్కిలిగింత భావాన్ని కలిగించి చివరకు మనస్సును ఉద్రేకపరచి, కామోద్రేకాలను మరింత శక్తివంతము కావించడం తప్ప దానికి ఆధ్యాత్మికంగ ఎటువంటి ప్రయోజనం లేదు

NEARNESS సామీప్యతా (సమీపం)

తన భక్తునియొక్క హృదయపూర్వక సంకల్పమును గూర్చిన విశ్వాసము ప్రభువునకు గలిగినచో, అతని దివ్యసహాయము తప్పక లభించును. సందేహములేదు. భక్తునియొక్క ప్రతిచర్యవలన అనంతము యందు స్పందనమేర్పడినచో, భక్తుడు తన భావమును మహాత్ముని (Great Being) పై కేంద్రీకరించినాడని గురుతు. ఇది ప్రేమికుల దృష్టాంతమును మనకు జ్ఞప్తికి తెచ్చుచున్నది. ఇందుచే భక్తునకును ప్రభువునకును మధ్య గల దూరము తగ్గిపోయి, తాను ప్రభువునకు దూరముగ నున్నానను భావము మాసిపోవుట ఆరంభించును. సామీప్యతా భావము క్రమక్రమముగా వృద్ధియగుటచే, అతడు సత్ తత్త్వములో లీనమగుట సంభవించును. అపుడు దూరముగ నున్నానను భావము నశించి సృష్టిసమయమున మూలమునందు గల్గిన అదృశ్య చలన రూపమును ధరించును. ఈ విధముగా ఆ విలీనస్థితి శాశ్వతము స్థిరము.

NECESSITY OF RIGHT COMPANY

"దుష్ట సాంగత్యం గూర్చి ఇంతకు ముందే నీవు చెప్పావు. నిద్రించేటప్పుడు నేడు తబలా ధ్వని వినబడి నట్లుగా! అది నిజంగా ఒక ముద్రయే! దానిని నేను నిర్మలీకరణ చేశాను. ఇక్కడ నీవు సాంగత్యం యొక్క ప్రభావం చూశావు. దాని గూర్చి కనీసం ఊహ కూడా కలుగని వారి గూర్చి ఏమని నేను చెప్పను? చాలామంది విషయంలో మంచి చెడు సాంగత్యముల ఎడల అసలు విచక్షణ కూడా లేదు. సూక్ష్మంగా పరిశీలిస్తే మన ఉద్దేశ్యానికి వ్యతిరేకంగా ఉండేది ఏది అయినా అది హానికరం! నీవు వెళ్లిన చోట (A..) వద్ద వాతావరణం చాలా చెడ్డగా ఉంది. ప్రతి కణము ఇంద్రియ శక్తిచే ప్రభావితమై చెడగొట్టబడిఉన్నది. ఇది నీవు గమనించినంత త్వరగా మరొక వ్యక్తి ఎవరు సంస్కార ముద్రలను గుర్తింపలేరని నేను గట్టిగా చెప్పగలను. మరొక విషయం నీవు ఆ ముద్రలకు గురి కాకుండా దానిని నిర్మూలిస్తావు. సాధ్యమైనంత వరకూ చెడు సాంగత్యము నకు వీలైనంత దూరంగా ఉండటం మంచిది. నిస్సహాయత అనేది వేరే సంగతి. నిజానికి అట్టి స్థలాలకు వెళ్ళడానికి నీకు నిషేధము లేదు. ఎందుకంటే నీ శక్తి వాతావరణం నుండి ముద్రలను నిర్మూలిస్తుంది. కానీ ఇతరులకు అది ఎంత హానికరమో ఆలోచించు. వారు ఈ ఉదాహరణ అనుసరిస్తే నీవు పెద్ద మార్కెట్ కు వెళ్లేదారిలో నేను నిన్ను కావాలని ఆ దారిగుండా వెళ్ళేటట్లు చేశాను. ఆ స్థలం యొక్క వాతావరణము చాలా ఘోరంగా ఉంది. దానిని నేను క్షాళన చేయించాలని ఇష్ట పడ్డాను. నీతోనే ఉన్న ఇతరులు వారు ఆరంభకులు. వారికి నేను ఏ మాత్రము ఈ ఆజ్ఞ జారీచేయను. దీని అర్థము ప్రతివారు చెడు సాంగత్యం వదిలివేయడానికి జాగ్రత్త వహించాలి."

NECTAR జీవనామృతము

బంధవిముక్తి సాధించుటకొరకు మనము చేయవలసిన కృషి దైవగుణములతో సన్నిహితముగా పొందిక గలిగి, భగవంతునితో సమగ్ర సాదృశ్యము సాధించుచు అత్యంత తేజోవంతమును, సూక్ష్మతమమును అగుటయే. కార్యసాధనకు కావలసిన ప్రమాణమువరకు

తన్నుతానెవడు అభివృద్ధి పరచుకోగలడో వానికే, కేవలము వానికి మాత్రమే దివ్య జీవనామృతము లభించును.

NEGATION అభావము (నిరాకరణ).

ఆత్మ అభావము (negation) గురించి నేను అంతగా చెప్పడానికి గల కారణం అది లేకుండా గ్రంథులు విడివడటం, మనం వ్యాప్తి చెందడం సాధ్యం కావు. గోధుమ గింజల్లో ప్రతి దానికి ఒక సంపూర్ణ వస్తుత్వం (ఉనికి) ఉంటుంది. వాటిని పిండిగా తిరగలిలో విసరినప్పుడు వాటిపై పొరలు విడిపోయి అవి తమ ప్రత్యేక వస్తు లక్షణాన్ని పోగొట్టుకుంటాయి. ఆత్మ అభావము అంటే ఘనరూపం లేక భావ దశ ఏర్పడడానికి దోహదం చేసిన ఆ శక్తిని రహితం చేసికోవడం. గోధుమ గింజవలె మనిషి తన స్థూల స్థితిని సంపూర్ణంగ కలిగి వున్నంతవరకు అతడి వ్యక్తిగత అస్తిత్వం పరిగణనలోకి వస్తుంది. గోధుమగింజను తిరగలిలో విసరినప్పుడు లేక రహితం కావించినప్పుడు మాత్రమే మరింత సన్నగాను సూక్ష్మంగానూ అయి తన ప్రత్యేక అస్తిత్వాన్ని పోగొట్టుకుంటుంది. క్రమంగా స్థూల అణువులు విచ్ఛిన్నమై బంధాలు తెగిపోతాయి. వేరు మాటల్లో చెప్పాలంటే భావస్థితి (Positiveness) పోయి సమరూపస్థితి ప్రవేశిస్తుంది. అది సత్ మన సంబంధాన్ని మరింత సన్నిహితం కావిస్తుంది. అప్పుడు మనిషి ధనాత్మకం కాదు, ఋణాత్మకం కాదు రెండింటికి అతీతుడు. నేను నా గురువర్యులను ఆ భావంతో తప్ప మరే విధంగానూ ఎన్నడూ స్వీకరించలేదు. మిత్రులైనా, శత్రువులైనా ఆయన కాంతే ప్రతి హృదయంలో ప్రకాశిస్తున్నట్లు అనుభూతి చెందాను. దాని ఫలితంగా ప్రతి జీవిలోను నా స్వీయాత్మే ఉన్నట్లు అనుభవానికి రావడం ప్రారంభమైంది. శునకం కూడా నాకు దగ్గర బంధువుగా కనబడింది. వ్యత్యాస భావం ప్రతీది పోయింది. బంగారం ముద్ద, మట్టి ముద్ద కూడ విలువలో నాకు ఒకటిగానే ఉన్నాయి. తారతమ్య భావం దాదాపు నశించి, సంబంధ బాంధవ్యాల ముడి పూర్తిగా తెంపివేయబడింది. నా రక్త బంధువు లెవ్వరిని ఎన్నడు బంధుభావంతో చూడలేదు. నా తండ్రి, తల్లి, సోదరుడు, బిడ్డలు అందరూ నా దృష్టికి వారు ఉండవలసిన విధంగా కనబడెడివారు. ఇది సామాన్య సిద్ధి కాకపోయినప్పటికి సహజమార్గం యొక్క సరళమైన సాధన

ద్వారా సులభంగా దీనిని పొందవచ్చును. ఈస్థితి తగినంత ప్రగతి తర్వాత కాలక్రమేణ దానంతటదే వస్తుంది. ఇది వాస్తవానికి వైరాగ్యం యొక్క ఉన్నత స్థితి.

ఈ సందర్భమున నొక ముఖ్యవిషయము చెప్పవలెను. ఏ వస్తువునైనను తదేక దృష్టితో చూచినచో అది క్రమముగా సమసిపోయినట్లు తోచి దాని ప్రతిబింబము మాత్రము మిగులును. చివరకు ఇదియు అదృశ్యమగును. దీనికి కారణమేమనగా భౌతికమగు వస్తువు భౌతికాకారమును మాత్రమే చూచుటకు తగిన సామర్థ్యము కలిగియున్నది. దానికావల చూచుశక్తి దానికావలనున్న సున్నితమగు శక్తికే సాధ్యమగును. ఈ ప్రక్రియ చూచునట్టి శక్తి అదృశ్యమగు వరకు సాగును. అయినను దానికావలనేదియో ఊహామాత్ర చైతన్య స్వరూపముతో నిల్చును. ఇంకను ముందుకు పోయినచో ఇదియును అదృశ్యమై ఉనికి యొక్క భావము సైతము అదృశ్యమగును. కడపట శూన్యతా స్థితి. అదే సత్ తత్వము. ఈ కేంద్రమును చేరి ఆ స్థితిలో లీనమైనగాని ఈ అనుభూతిని గ్రహించుట, వర్ణించుట, సాధ్యముగాదు. కాని ఏదియులేదు అని చెప్పుటయు ఒక స్థితియే కానిచో దానినట్లు వర్ణించుట ఎందులకు? ఇంకను ముందుకు పోయినచో?....

అభ్యాసి అభావస్థితివరకు, ఇంకా దానికి అతీతంగా కూడ పురోగమించడం ఏవిధంగా సాధ్యమవుతుంది? అది మొట్టమొదట ఆ స్థితిని తనకు తానుగా పొందిన గురువర్యుల కృపానుగ్రహం వలన కావచ్చు. కాని అందుకు గురువర్యులు తమ కృపని అనుగ్రహించునట్లు ప్రేరేపించే తీవ్రభక్తి, ప్రేమలను అభ్యాసి తనలో పెంపొందించుకోవాలి.

అభావస్థితిని, దానికి అతీతంగా వున్న ఉన్నత స్థితులన్నింటిని యిచ్చువాడు దైవం మాత్రమేనని నేను ఉద్ఘాటిస్తున్నాను. కాని నామట్టుకు నేను పొందినదంతా కేవలం నా ప్రియ గురువర్యుల నుండే వచ్చిందని నిశ్చయంగా చెప్పగలను. మానసిక ప్రవృత్తులను ఆయనవైపుకే మలచినందుకు నేను దైవానికి కూడ కృతజ్ఞుడనై వున్నాను. దైవ సహాయాన్ని పొందే విధానం కూడ గురువర్యులు సహాయాన్ని పొందే విధానం వంటిదే. నన్ను ఇది సూటిగా దైవ ప్రేమకు తీసుకు వెళ్ళింది. దీనిని అత్యున్నత వరంగా తెలిసికోవాలి. ఈ విధానం అత్యున్నత

విలువ, ప్రభావాలను కలిగి వుంది. అయినప్పటికి కొద్దిమంది మాత్రమే యీ విధానాన్ని అనుసరించగలిగారు.

మనం నిర్మించుకున్నది అంతా పోయినప్పుడే మనం అంతిమ గమ్యం చేరుతాం. అక్కడ పరిపూర్ణ శూన్యతా స్థితిలో ఉంటూ తనను తానే ఎక్కడా కనుగొనలేని స్థితి అనుభవానికి వస్తుంది. ఒక ఉర్దూ కవి అదే స్థితిని గురించి యీ క్రింది పద్యంలో చెప్పాడు.

"హమ్ వహాఁహై జహాఁ సేహమ్ కో భీ కుచ్ హమారీ ఖబర్ నహీఁ ఆతీ."

"మన స్వీయాత్మను గురించిన ఎటువంటి వార్త కూడ మనకు అందని చోట ఉన్నాము".

మనం కొంచెం కిందికి దిగి కార్యోన్ముఖులమైనప్పుడు ప్రతి అణువులోను మనదైన (ఆ దివ్య) సౌరభాన్ని అనుభవిస్తాము.

యదార్థ భావంలో నా జీవితం జీవితమే కాదు. నేను దాన్ని ఒక ఉనికి స్థితి అనంటే అప్పుడది ఒక శాశ్వత ఉనికి అవుతుంది. అది ఏదైన అతీతమైనది అయితే దానినప్పుడు మీకు యిష్టమైన పేరుతో పిలువవచ్చు. అది ఆవిధంగా వుండుటవలన, తాకిడి ప్రయోగంవలన మాత్రమే నా చేతనత్వాన్ని పునరుజ్జీవింప చేయడం సాధ్యమవుతుంది. అట్టి తాకిడిని ప్రయోగింప సమర్థులు బహుశ కొద్దిమందే వున్నారు. అయినప్పటికి సమయం వచ్చినప్పుడది వృద్ధిచెందుతుందని నావిశ్వాసం. అంతర స్థితిలో లయాన్ని పెంపొందించుకొనడం చేతను, లేదా "అలంకరించు వాని చేతిలోని శవం" వలె అగుటకు ఆత్మ అభావమును గరిష్ఠ పరిమితివరకు సాధించడం చేతను ఆ సామర్థ్యాన్ని పొందడం సాధ్యమవుతుంది.

గురువునుండి వచ్చేదంతా అంగీకరింపతగినది, స్వీకరింపతగినది అనే భావంతో అదే సరైనదని నమ్మి, విశ్వసించడంతో యీ స్థితి ప్రారంభమవుతుంది. కాని ఇంతవరకు అది కేవలం ఒక భౌతిక దృక్పథమో లేక వేరు మాటలలో ఒక నిర్మాణానికి పునాది రచన మాత్రమే. తదుపరి అది విశ్వాసముగా కనబడుతుంది. అదే తరువాత క్రిందిస్థాయిలో ఆత్మోన్నతి భావాన్ని నేపథ్యంలో కలిగి వుండి ఒక అపరిష్కృత రూపంలో కనపడుతుంది.

ఏదీ లేకుండా వుండడం కంటె ఏదో కొంచెం వుండడం మేలు. కనుక యిది కూడ ఏమంత చెడ్డది కాదు. ఈ భావం తనకుందన్న ఎరుకే లేకుండ అతడిలో దృఢంగా స్థిరపడినట్లయితే అప్పుడది నిజమైన విశ్వాసానికి నాంది అవుతుంది. ఆ విధంగా విశ్వాసాన్ని పెంపొందించుకొని గురువర్యులలో వున్న సర్వస్వాన్ని సంగ్రహించు కొని, వాస్తవానికి అతడు గురువర్యుల అడుగుజాడలలో కదులుతాడు. ఇది అసాధారణ సిద్ధి కావున కొద్దిమంది మాత్రమే దీనిని పొందగలరు. కారణంగా అందుకు తన ప్రయత్నాలను వదులుకోవాలని దాని భావం కాదు. జనులు సామాన్యంగా తమ వ్యక్తిగత, కుటుంబ, సంఘ విషయాలకు సంబంధించిన ఆలోచనల కారణంగానే ముందుకు పోలేక ఆగిపోతారు. తమ పనులకై వారు పధకంపై పధకం తయారు చేస్తూనే వుంటారు. కాని వారు తమ మానసిక స్థితిని మెరుగు పరచుకోవడానికి గాని, సరిదిద్దుకోవడానికి గాని శ్రద్ధ వహించరు. ఈ విషయం వైపుకు వారి దృష్టిని మరల్చడం వారికి అత్యధిక ప్రయోజనకరం కాదా? ఇతరుల శ్రేయస్సు కోసం సేవ చేయడం నిస్సందేహంగా మంచిదే; కాని మొదట తన నైతిక ఔన్నత్యం ఎడల శ్రద్ధ వహించడం యింకా మేలైన విషయం. ఈ విధంగా మానసిక సమత్వం పునరుద్ధరింపబడి అది సర్వకార్యాల్లోను అతడికి ఎంతో సహాయంగా వుంటుంది. దీనిని దైవం అనుగ్రహించిన మహోన్నత కానుకలలో ఒకటిగా పరిగణించవచ్చు. ఎవ్వరు తనను తాను అర్హునిగా చేసుకుంటారో, వారి కొరకు దైవ కృప ప్రవహిస్తుంది. అందువలన ప్రతి ఒక్కరు తాను పొందగోరుతున్న ఆ అనంతత్వము (ultimate object) యొక్క సజీవ చైతన్యాన్ని తన హృదయంలో కలిగివుండి ఏవిధంగా తయారు కావలసి వుందో ఆ విధంగా తయారగుటకు శ్రద్ధ వహించాలి.

నా జీవిత కాలంలోనే మీరందరు అన్నిటికి అతీతమైన అత్యున్న స్థితిని గాని కనీసం పూర్తి అభావ స్థితిని గాని పొందాలని నాకోరిక. సమర్థవంతమైన సహజ మార్గ విధానంలో యిదేమంత కష్టం కాద మహోత్కృష్టులైన దివ్య గురువర్యుల కృపానుగ్రహం నడుపబడుచున్న మన సంస్థలో తప్ప మరెక్కడా ఇటువంటి సమర్థవంతమైన ఆధ్యాత్మిక శిక్షణా పద్ధతి లభించదని నేను దృఢంగా చెప్పగలను. దివ్యత్వానికి అటువంటి రాచబాటను అనుసరించేవారు అన్ని కాలాల్లోను,

అన్ని యుగాల్లోను ఎల్లప్పుడు కొద్దిమంది మాత్రమే అనుట నిశ్చయం. ముక్తి ఎవరికి నిర్దేశించబడిందో వారు మాత్రమే ఆసక్తి, ఉత్సాహాలతో దీని వైపుకు ఆకర్షింపబడతారు. శూన్యత్వ స్థితిలో ఉన్న వ్యక్తి తనంతట తానుగా యితరుల విషాదాన్ని చూసినప్పుడు విచారం చెందాలి; ఆనందాన్ని చూసినప్పుడు ఆనందించాలి. కాని యిది పైపైన మాత్రమే ఉండాలి. ఆ తరువాత తన యధా స్థితికి వచ్చేయాలి.

కాని ప్రియ సోదరా నేనేం చేయను? ఈ సామాన్య మానవమాత్రుడి ఎముకల్లో సారం ఏదీ మిగల్లేదు. ఈ కారణంగానే నేనంటే ప్రజలకు యిష్టం ఉండకపోవచ్చు. ఇప్పుడు అద్దంలో నాముఖాన్నే చూసుకుంటూ, నన్ను చూసి నేనే మురిసి పోవలసిందేనా? కాని అలా చేస్తే దాంట్లో నా బింబమే నాకు కనబడదేమోనని నా భయం. అయినప్పటికి, ఏమీలేని దానిలో కూడ ఏదో కొంత ఉండి తీరాలని నా అభిప్రాయం. అవును యిది వాస్తవం. ఎందువలనంటే శూన్యతలో మాత్రమే సతత్వం కనబడుతుంది.

ప్రియ సోదరా, నువ్వు గురు దక్షిణ గురించి నన్నడిగావు. నువ్వే గురువని నేను భావిస్తాను. అందుచేతనే సేవకుడు చేసిన పనికి అతడి నుండే యజమాని కూలిని అడగడం ఆశ్చర్యంగా వుంది. ఇంకొకటి కూడ వ్రాయమంటావా? కాని నేను నాప్రావీణ్యతను ప్రదర్శిస్తున్నానని అనుకుంటారేమోనని భయంగా ఉంది. ప్రియసోదరా, నాకు దైవం కాని శిష్యుడు కాని లేనప్పుడు నా ప్రావీణ్యతను ఎవరికి చూపెడతాను? దైవానుగ్రహం వలన నేను యించుమించు ఎల్లప్పుడు శూన్యతా స్థితిలోనే ఉంటున్నాను. అక్కడ నేను లేను, నా దైవం లేదు. ప్రజలు నన్ను నాస్తికుడంటారని నాభయం. నాస్తికత్వాన్ని ఎప్పుడో ఛేదించుకున్నాను. ఇది నా గురువర్యుల ఆశీర్వాద కారణంగానే జరిగింది.

“విగ్రహారాధన అయినా 'అల్లా' (దైవం) నామ జపం అయినా, ఆ పూజలో నిజమైన విశ్వాసం లేకుండ ఉండదు," అని ఓకవి చెప్పాడు. ప్రియ సోదరా, శూన్యత్వ స్థితి ఉప్పు లేని రాయివంటిది. దాన్నుండి విడిపోవడానికి నువ్వు యిష్టపడవు. ఉప్పు లేని రాయిలో సారం ఏముంటుంది. అందువలన యీ శిక్షణా విధానంలో ప్రాణాహుతిని ప్రసారం చేసేటప్పుడు యీ

స్థితినుండి కిందికి దిగి రావలసి ఉంటుంది. కాని నేనట్లు చేయలేను. ఈ కారణంగానే సంస్థ నియమావళిలో అభ్యాసికి నమ్మకం కలిగేవిధంగ శాంతి, ప్రశాంతతలు తప్ప మరే భావోద్వేగం అతడిలో సృష్టింపబడదు. కాని ఒక్క క్షణం పాటు నా పూర్వస్థితిలో ప్రవేశించినంత మాత్రంలోనే ఆ స్థితియొక్క ప్రతిబింబం నా అనుభవానికి వచ్చేది. నేను ఒక సారి ఎవరికో యీ విధంగ వ్రాయడం నాకు గుర్తు. "ప్రియసోదరా! నువ్వే నాకు ఆధ్యాత్మిక శిక్షణను యిచ్చావు. నీవలన మాత్రమే నేను ఆధ్యాత్మికతలో పురోగమించాను." ఇది పూర్తిగా సరైన భావం. నేను అటువంటి స్థితికి వచ్చినప్పుడు నాకు నువ్వే గురువుగా కనబడుతావు. అంతేకాదు. నువ్వే గురువు అవుతావు. కేవలం మీరందరే నాకు శిక్షణను యిచ్చారని ఒప్పుకుంటాను. మీరు ఏమైనా అనండి. నా సహచరులు వారి తప్పుల్ని గురించి, తెలివి తక్కువ తనంగురించి నాకు చెప్పాలని కోరుతాను. కాని నేను యితరులనుండి దీన్ని ఆశించేటప్పుడు మొట్టమొదటగా నా తెలివి తక్కువ తనాన్ని !!

వారి ముందుంచాలి. ఒకప్పుడు ఒకానొక పండితుడు తన విద్యా పాండిత్యాలను చూసి గర్వపడుతూ విజ్ఞానరంగంలో నేనోడిపోయానని భావించాడు. ఈ గర్వాన్ని పెంచుకోవడం అతడికిమంచిది కాదని భావించాను. అందువలన నేను వెనక్కి తిరిగి ఒకప్పటి నా పూర్వస్థితిని పొంది అప్పుడు అతడికి ఉత్తరం వ్రాసాను. నేను వ్రాసిన దానిని తెలుసుకుంటే నీకు నవ్వొస్తుంది. "రాముణ్ణి, కృష్ణుణ్ణి యీ ప్రపంచంలోకి పంపింది నేనొక్కడినే! కేవలం నేనే ఋషులకు శ్రుతులన్నీ ప్రత్యక్షమయ్యేటట్లు చేసాను;" అని వ్రాసాను. తరచు నువ్వు అంధకారంలోనే ఉంటున్నట్లుగ ఎందుకు అనిపిస్తుందో నీకిప్పుడు అర్థం అయి ఉంటుంది.

NEGLIGENCE నిర్లక్ష్యం

ధ్యానముగాని, అట్టి యితర సాధనగాని చేయు తీరిక లేదనుట నేడు కొందరు తరచు చెప్పెడి సాకు. కాని, “ఎక్కువగా పనియున్నవారికే ఎక్కువ తీరిక యుండు” నను సామెత అందరికీ తెలిసినదే. మనిషికి తాను చేయవలసిన పనికంటే కాలమెక్కువని తలచెదను. సమయము చాలలేదని చెప్పుటకు కారణము దాని దుర్వినియోగమే. సమయము చక్కగా

వినియోగించుకొన్నచో అది కొద్దియని, చాలుటలేదని అనుటకగత్యముండదు. ఇక కొందరున్నారు. వారు తాము భక్తి, ధర్మములను పాటించకుండుట తీరికలేకపోవుటవలన కాదని, అది వారలవాటుపడిన సోమరితనమువలనని మొగమాటము లేక ఒప్పుకొందురు. ఈ సోమరితనము వారికి దాటరానిది. వారు తమ వృత్తి వ్యాపారములందెప్పుడును నిర్లక్ష్యమును, సోమరితనమును చూపరు. వ్యక్తిగతముగా యిబ్బంది కూడ వారు వాటియందు యున్నను, అస్వస్థతగానున్నను సంపూర్ణోత్సాహము కనబరచెదరు. దీనికి కారణము కేవలము ఆర్థికలాభము వారి దృష్టియందుండుటయే. భౌతిక లాభముపై గల వారి ఆపేక్ష యిబ్బందిని గాని, అసౌకర్యమును గాని, నీయదు.

సాధనకు నిర్లక్ష్యం విషంతో సమానం. కావున దానిని ఏవిధంగానైనా సరే వదులుకోవాలి. గురువర్యుల గొప్పదనం మనస్సుపై స్థిరంగా ఏర్పడి, ఆయనతో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉన్నట్లయితే, నిర్లక్ష్యం ఎన్నటికి ప్రవేశించదు. అయినప్పటికి ఆ విషయంలో సాధకుడు తను కావలసిన ప్రమాణాన్ని చేరలేకపోయినట్లు భావించినట్లయితే, అతడికి ప్రార్థనే శరణ్యం అవుతుంది. వాస్తవానికి యీ విషయాలు లయావస్థ బాటలో తొలిమెట్టు వంటివి. అందులో తగినంతగ పురోగమించినప్పుడు పతనం చెందే అవకాశం చాలమేరకు తగ్గుతుంది. పతనాన్ని నివారించడానికి ఫలప్రదమైన ఏకైక సాధనము గురువు రూపంపై ధ్యానం చేయడం. నిజమైన అర్థంలో ఆయన గురుపై ఉండాలి. సారూప్యతను పొందడంలో యీ పద్ధతి ఎక్కువ సహాయపడుతుంది. ఆధ్యాత్మిక పథంలో అది ఒక అత్యున్నత సిద్ధి. దానిని ఉన్నతమైన లయావస్థ స్థితిగ వివరించవచ్చు.

NERVOUSNESS మనోబలము లేకుండుట

మనోబలము లేకుండుటను నీకు నీవే తొలగించుకొనవలెను. సైనికుడు యుద్ధరంగంలో ఎన్నడునూ భీతిచెందడు. ఏలన అతనికి ఒక లక్ష్యము ఉంటుంది.

NETWORK మూలపదార్థముల నిర్మాణము

సృష్టికి పూర్వము వున్న సంపూర్ణమగు ప్రశాంతత దానియందు కలిగిన క్షోభ కారణముగా కలత చెందబడి రూపము లేర్పడుటకు కారణమయ్యెను. సృష్టించబడిన సకల వస్తువులును మూలశక్తి యొక్క ప్రతిబింబమును గ్రహించెను. నిజశక్తియొక్క అంశరూపమును తమతో తెచ్చుకొనినందున వాని చర్యలు మూలవస్తువు యొక్క క్రియయో ప్రతిక్రియయోయై యుండెను. ఇట్లు ఒక సాలెగూడు రూపొంద నారంభించినది. ఈ వలనిర్మాణమునందలి ప్రతి సూక్ష్మాణువును తన సమ్మేళనములో ఈ శక్తిని గలిగియుండి అది తన మూలమును చేరు సమయమాసన్నమగువరకు అట్లేయుండును. మనుష్యుడు సృష్టించబడినపుడు అతని స్థితి నిద్రాణముగ నుండెను. అతడు తనవెంట గొనివచ్చిన నిద్రాణమైయున్న మూలపదార్థములింకను వ్యక్తముగాలేదు. క్రమముగా వానికి సంక్రమించిన శక్తులు వికాసము జెందనారంభించెను. తొలిక్షోభకు కారణమగు యదార్థ ఇచ్ఛాశక్తి (Original thought) మనుజునిలోగూడ ఉండుటచే అది దాని పరిమాణముననుసరించి వ్యక్తము కాసాగెను. అది దైవీశక్తి చర్యలను బోలిన చర్యలను ప్రదర్శింపసాగెను కాని దైవ సంకల్పము అధోముఖముగ ప్రసరించుటచే మనుజుని సంకల్పశక్తి దానికి భిన్న ప్రవృత్తితో తన స్వంత సృష్టిని చేయసాగెను. అతడు భిన్నమార్గము ననుసరించుటచే అతని చర్యలన్నియు ప్రకృతి చర్యలకు వ్యతిరేకముగ నుండెను. ఈ రెండువిధములగు చర్యలు (దైవ, మానవ చర్యలు) సమానములే యైనను, మానవుని చర్యలచే కల్పించబడిన వ్యక్తిగత వలయము పవిత్రత, స్వచ్ఛతల విషయమున దైవచర్య చే కల్పింపబడిన వానికి వ్యతిరేకముగనుండెను. భగవత్సృష్టి భగవదేచ్ఛా కల్పితసమయము ముగిసినంతనే ముగియును. కాని మానవుని స్వయం కల్పిత సృష్టివలయము అతడు తన ఊహాకల్పిత కంపనా ప్రభావమును నాశము చేసికొనిననేగాని ముగియదు. మానవుని భావ కంపనములు దివ్యసంకల్ప కంపనములకంటెను వ్యతిరేకముగ నుండుటచే ఆ కంపనల యొక్క సహజస్థాల్యత మనుజునిలో సైతము ప్రవేశించెను.

భగవత్కల్పిత కంపనములు సహజముగ నిర్మలములును, సూక్ష్మములును అగుటచే అవి వాని సహజ స్వభావమును నిల్పుకొనగల్గెను. కాని మానవ సంకల్ప కంపనములు వక్రగతి గలవయ్యెను. ఇదియే వానియందలి భేదము. పరతత్వము యందుగల సర్వ శక్తులను మనుజుని యందును గలవు. తొలిక్షోభ సమయమున వెలువడిన సూక్ష్మణు సముదాయము అతని సంకల్పశక్తి యందును ఉండుటయే దీనికి కారణము. కాని వానిది వ్యతిరేక వైఖరియగుటచే వాని చర్యలును వ్యతిరేక మార్గమున పయనించి పరావృత్తిమార్గమున వినియోగింపబడ జొచ్చెను. ఇవన్నియు కలసి చిక్కులు అధికమగుటకు తోడ్పడెను. వానియందలి ప్రతి సూక్ష్మణువును భగవంతుని సువ్యక్తస్పష్ట ప్రకాశమువలె మిగుల బలవంతమును, శక్తివంతమును అయ్యెను. ఈ విధముగ మనుజుడు స్వయముగా ఒక చిన్న సృష్టిని గావించెను. అతని శక్తులన్నియు ఈ విధముగా ఉజ్జీవనములగుటచే బలసంపన్నములై మొండిపట్టుదల గలవయ్యెను. అతని మనస్సు భావనలు వానితో సహకరింప మొదలిడెను. దీని ఫలితమే భావనా ప్రపంచ సృష్టి. ఆరుబయట విహరింపుమని ఒక ప్రవృత్తి అతనిని ప్రోత్సహించును. మరియొక ప్రవృత్తి జలుబు చేయును అను నెపముతో దానిని వారించును. మూడవది మరియొకటి, నాల్గవది వేరొకటి చెప్పును. ఐదవది ధనము నార్జింపుమనియు, ఆరవది ఉద్యోగము సంపాదింపుమనియు కోరును. అధిక శ్రమ వలదని ఏడవది, ఒక ధనవంతునియండ జేరి వానిని తృప్తిపరచి తద్వారా ఆస్థిని పొందవచ్చునని ఎనిమిదవది తెల్పును. మరొకటి వివాహమాడి సంతానవంతుడుగానిచో ఈ ఐశ్వర్యము నిరర్థకమని తెల్పును. చివరకతడు వివాహమాడి సంతానవంతుడు అగును. బిడ్డలు పెద్దవారగు కొలది వారిని విద్యావంతులుగా జేయు సమస్య ఎదురౌను. ఒకనాటకమందిరమున 'జమీలా' మంచి అభినయము చేయుచున్నదని విని ఇపుడతనికి నాటకము చూడకోరిక కలుగును. అతడచట కేగి ఆ వినోదమును నాలుగైదు సార్లు చూచును. జమీలా యొక్క సోయగము వయ్యారము ఆ నాటకమును మరల మరల చూచుటకు అతనిని ప్రోత్సహించును. ఆమె వాల్చూపులు వయ్యారములు అతనికి ఉద్వేగము కలిగించును. అమెను గూర్చిన ప్రతి విషయము అతనిని ఆకర్షించును. ఇది ప్రేమగా పరిణమించును. ఇప్పుడతడు అదే ఆలోచనను తీవ్రము చేయుట

మొదలు పెట్టును. తత్ఫలితముగా ఆలోచనకు శక్తిని యిచ్చెను. అది అలవాటుగా మారెను. ఈ వలయమంతయు మరింత తీవ్రతరమగుట మొదలయ్యెను. ఈ అలవాటు అతనికి ప్రపంచమంతయు జమీలావలె కనిపించు ప్రవృత్తి ఏర్పడుటకు ప్రేరణ యిచ్చును. కాని జమీలా యొక్క నిరంతర ఆలోచన కారణంగా అతనికి సన్మార్గమున ధనము సంపాదించుటకు సమయము దొరకదు. ధనము కొరకు దొంగతనము చేయవలెనని అనుకొనును. కాని అతనిలో భయాన్ని కలుగజేస్తుంది. కాని జమీలా ఆలోచన అతనిని విడువక చిట్టచివరకు పెడత్రోవలో దొంగతనము చేయుటకు సిద్ధపడేలా చేస్తుంది. అతని మొదటిస్థితి ఏమి! ప్రస్తుతస్థితి ఏమి! అతడు తన భావనావలయమున చిక్కి ఈ విధముగా తయారయ్యెను. ఇదే విధముగా మరికొన్ని సంఘటనలు మరికొన్ని చిక్కులను కల్పించి ఈ వలయమును దృఢతరమొనర్చును. వానియందలి స్థాల్యత అభివృద్ధియగును. తత్ఫలితంగా భోగాలాలసత, కోపము, కామేచ్ఛ మొదలగువానికి దాసుడగును. క్లుప్తంగా చెప్పాలంటే అతనిలో దుష్టప్రవృత్తుల సమ్మేళనమేర్పడును. ఇంతకు పూర్వమతడనుసరించిన మార్గమును క్రమముగా వదలి మనస్సును సన్మార్గముపై కేంద్రీకరించినచో పై విషవలయమునుండి అతడు వెనుకకు మరలగలడు.

NIRODH నిరోధము

విజ్ఞులు మానసిక ప్రవృత్తులను అయిదు విధములుగా విభజించిరి. ఇందులో మొదటిది క్షిప్తము అనునది ఇది ఆకలి, దప్పిక, కోపము, దుఃఖమువంటి భావములు కీర్తిసంపదలవంటి కోరికలు కలిగిన విచలిత మానసిక స్థితి. రెండవది మూఢము. ఇందు సోమరితనము, మాంద్యమును పెంపొందించు ప్రవృత్తులు చేర్చబడినవి. మూడవదైన విక్షిప్తము మనస్సును పవిత్రభావములనుండి దూరము చేసి, ధ్యాన కాలమున ఆలోచనలను పుట్టించునట్టిది. నాల్గవదియగు ఏకాగ్రవృత్తి యనునది మనదృష్టిని ఏకైక విషయముపైపు లగ్నము చేయించును. చివరిది **నిరోధము**. ఇది మనస్సునుండి చిక్కులను కలతలను తొలగించి, మనస్సును పరిపూర్ణమగు అచంచలస్థితికి తీసికొని వచ్చును. ఈ చివరి దశను పొందుటకు

సాధారణముగా మహర్షులు సుప్రసిద్ధమైన అష్టాంగయోగమును (యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన సమాధులనబడు వాటిని) నిర్దేశించిరి. సత్యపథ శిక్షణావిధానమున ధ్యానము ఆచరించుటకై మనస్సు ఒకే విషయముపై లగ్నము చేసి యోగదశలలో ఏడవదియగు ధ్యానము ఆరంభింతుము. అంతకు ముందుదశలను ప్రత్యేకముగా. చేపట్టుటలేదు. అవి మనము ధ్యానము చేయుచుపోవుచున్నచో తమంతతాముగా అనుభూతములగును. ఈ విధముగా మార్గమున మనకు శ్రమ, సమయము చాలవరకు కలసివచ్చును.

వాస్తవ తత్వముపై దృష్టినిలుపుటయే మనస్సుయొక్క నిర్విరామ వైఖరులను మళ్లించుటకు గల ఏకైక మార్గము.

NISHKAM KARMA నిస్కామకర్మ

ధర్మము ధర్మము కొరకే యనునది నిస్సంశయముగా నిస్కామకర్మ. మన జీవితలక్ష్యమును సాధించుట మన విద్యుక్త ధర్మము.

NISHKAM UPASANA నిష్కామోపాసనా

భగవద్గీతలో నున్న నిష్కామోపాసనా సిద్ధాంతము ప్రత్యేకోద్దేశము దృష్టిలోనుంచుకొనక భక్తి నవలంబించవలెనని ఉద్బోధించుచున్నది. ఏ ప్రాపంచిక వస్తువు మీదనూ దృష్టి నిలుపక మరియు మన కోరికలను తృప్తిపరచుకొనుటయందు నిర్లక్ష్యముతోనూ భక్తిసాధన సాగించవలెనని దాని యర్థము. అంతేగాని, జీవిత లక్ష్యముపై మనస్సును లగ్నము చేయకూడదని కాదు. పురోగాములగు వారికది అత్యంతావశ్యకము. జీవిత లక్ష్యమనగా మనము చేరవలసిన అంతిమ స్థానమే గాని యితరము కాదు. అనగా అది మన జన్మస్థానము యొక్క పూర్వస్మృతి లేక, మనము చిట్ట చివరకు చేరుకోవలసినట్టి యిప్పటి స్థూలాస్థిత్వము యొక్క ఆదిమస్థితి. ఆ గమ్యస్థానమును గురించిన భావమునే మనస్సునందు సజీవముగా ఉంచుకొందుము. దానికై భక్తిని విద్యుక్త ధర్మముగా మాత్రమే సాధన చేసెదము.

NON-BEING అస్తిత్వరాహిత్య

అభావ స్థితి పొందిన తరువాత కూడ సాధించవలసింది ఎంతో వుంది. దానికి లక్షలాది సంవత్సరాలు కూడ సరిపోవు. అంతం ఏది, ఎక్కడ అనే దానిని నిర్ణయించడం చాల కష్టం. ఆ ప్రతిపాదనను అంగీకరించడానికి ప్రజలు సుముఖంగా వుండక పోవచ్చు. నేను అస్తిత్వరాహిత్యాన్ని "సత్"గ చిత్రీకరిస్తున్నాను కావున, ఇదంతా వ్యర్థం, నిరర్థకం అని వారు అనవచ్చు. కొంతవరకు వారు చెప్పేది సమర్థనీయమే. ఎందువలనంటే, అస్తిత్వంలో వున్న వ్యక్తి "అస్తిత్వరాహిత్య" భావాన్ని ఊహించలేదు. అది కేవలం అస్తిత్వరాహిత్య స్థితియొక్క అస్పష్ట ప్రతిబింబానికి మాత్రమే సూచిస్తుంది. వాస్తవం ఏమిటంటే అస్తిత్వ రహిత స్థితిలో వుండి ఆ స్థితియొక్క ప్రతిబింబం ఏదీ కూడ లేకున్నట్లయితే దానినప్పుడు అభావస్థితి యొక్క పరిపూర్ణతగా భావింపవచ్చు. కాని యివి మహా మహా ఋషుల సామాన్య అవగాహనకు కూడ అతీతమైనవి కావచ్చు

NON-ENTITY అవ్యక్తిత్వాము

'A' తాను చేసే పని సర్వస్వాన్ని తన గురువర్యునికి అంకితం చేసి ప్రారంభిస్తే కాలక్రమంలో అది ఎంత మంచి అగునో ఊహించుము. ప్రతీదీ తన గురుదేవుని కోసమే చేస్తాడు. అంతేకాదు. అతను తన గురువే చేస్తున్నాడనే భావంతో ప్రతీదీ చేస్తాడు. అతడా విధంగా భావించాలి. ఎందుకన తను, గురువు యిద్దరు కలిసి ఎగురుచున్నారు కావున, నిజం చెప్పాలంటే 'A' తన ఊహకు ప్రాణం పోసాడు. అతడి లక్ష్యమునకు చైతన్యం వచ్చింది.

ఇప్పుడు రెండింటికి జీవం వచ్చింది. ఆరోజు ఉదయంనుండే అతడు తన పనిని ప్రారంభిస్తాడు. తన దైనందిన స్నానపానాదులు అంతటిని తన గురువే చేస్తున్నారని తలుస్తూ చేస్తాడు. ఉదయం తీసుకునే ఆహారాన్ని తన గురువే తీసుకుంటున్నారనే భావంతో చేస్తాడు. ఆఫీసుకు వెళ్ళడం, ఆఫీసు పని చేయడం తన గురువే చేస్తున్నారనే తలంపుతో చేస్తాడు. ఇప్పుడు ఆఫీసునుండి తిరిగి వస్తున్నప్పుడు వచ్చే మధ్య దారిలో ఆకర్షణీయమైన నృత్యమును

చూస్తాడు. అతని దృష్టి ఆ నాట్యాన్ని అభినయిస్తున్న రూపం వైపుకు పోతుంది. అప్పుడు నిన్ను నీవు నిగ్రహించుకోలేకపోతే ఏమనుకుంటావు? నాట్యమును చూస్తున్నది నీవు కాదు, ఆ దృశ్యాన్ని చూస్తున్న నీనేత్రాలు ఆ గురువు గారివే అని భావించాలి. అది నీకు చేసే మంచి ఏమిటి? ఒక్కసారిగ ఆ నాట్యాన్ని చూడాలనే ఉత్సాహం పోతుంది. వెంటనే నీ గురువర్యుల శక్తి ప్రవహించనారంభించి, అప్పుడే రేకెత్తిన ఆ ఉత్సాహం నుండి విముక్తుడవుతావు. ఆఫీసు పని పూర్తిచేసి యిప్పుడు యింటికి వస్తావు. ఆఫీసు నుండి చాలా గంటల తరువాత తిరిగి వచ్చిన నిన్ను చూసి నీ బిడ్డలు ఎంతో ఆనందించడాన్ని గమనిస్తావు. వారు సంబరపడడం చూసి నీవు ముచ్చట పడుతావు.

అది సహజం కూడ. అప్పుడేమి చేస్తావు? నీ దృష్టి వారివైపుకు మళ్ళింది. తాత్కాలికంగా నీ పవిత్ర భావమునుండి కొంచెము దూరమైనావు. అంతరంగంలో ఉన్న నీ గురువే వినోదిస్తున్నారని భావిస్తే అనుసరించిన యీ పద్ధతి సంపూర్తి అవుతుంది. దాని ప్రభావం ఏమీ లేకుండడాన్ని గమనిస్తావు. నీ స్వీయ ఆలోచనల నుండి దూరంగానూ ఉంటావు.

ఇప్పుడు యింకొక పని జరుగుతుంది. స్నేహితులు వస్తారు. వారు కాలక్షేపం కబుర్లు ముచ్చటిస్తారు. నీవు కూడా వారి సంభాషణలోకి దిగుతావు. అది అనుదినం జరిగే విషయము. నీవు కాక, నీ గురువే వారితో ముచ్చటిస్తున్నట్లు భావింపుము. అదే ఉత్తమోత్తమ అభ్యాసమని చెప్పగలను. నీ దైనందిన చర్యలోను నీ కార్యక్రమాలు అన్నింటిలోనూ అదేవిధంగా నీకు నీవే సర్దుకు పోగలవు. నీవు నడుస్తున్నప్పుడు సమయంలో నీ గురువర్యుని గురించి ఆలోచించు. కాని నీవు ఆ రెండు పనులను ఒకే సారి చేసినట్లైతే ఎంతో శ్రేయస్కరం. నీ గురువుని గురించి తలవడం, అదే సమయంలో నీ గురువే నడుస్తున్నారనే భావాన్ని కూడ కలిగి ఉండడం జరుగుతాయి. ఆ విధంగా చేస్తే నీవు రెట్టింపు శక్తితో కొనసాగుతున్నావని అర్థం. అదేవిధంగా ధ్యానం చేసేటప్పుడు నీ గురువే తన స్వీయ రూపం మీద ధ్యానం చేస్తున్నారని భావించాలి.

ఈ అలవాటును అలవరచుకున్నట్లయితే కాలక్రమంలో నీపై దాని ప్రభావం ఏమై ఉంటుంది? నీకు యిక ముందు సంస్కారాలు ఏర్పడవు. అనగా భవిష్యత్ భోగానికి అవసరమైన పరిస్థితులను కల్పించే లక్షణం క్రమంగా వృద్ధి చెందడం ఆగిపోయిందని అర్థం.

అదే తాత్కాలిక జన్మరాహిత్యానికి మార్గం. కాని మన లక్ష్యం దానికన్న ఉన్నతమైనది. తరువాత వచ్చు అంతులేని పునర్జన్మ వలయం నుండి విముక్తి పొందాలని మన కోరిక. ఈ పద్ధతి చివరకు అవ్యక్తిత్వానికి దారి తీస్తుంది. దీనిని ఆచరించి దాని ఫలితాన్ని అనుభవించాలి. అనతికాలంలోనే అది లభ్యమౌతుంది.

నేను అన్నింటినీ పోగొట్టుకున్నానని అతడికి తెలిసినప్పుడు నిజానికి అతడు దానిని

ఎందుకు కాంక్షించాలి? ఎక్కడ ఆధ్యాత్మికత సమృద్ధిగా ఉన్నట్లు అతడు తెలుసుకుంటాడో ఆ ప్రదేశానికే అన్వేషకుడు ఎల్లప్పుడు వెడుతాడు. కాని నేనిప్పుడు అది పూర్తిగా లేనివాడినయ్యాను. అందువలన వారి ప్రయోజనం నెరవేరడానికి నేను పూర్తిగా తగనివాడను. ఇతరులను నావైపుకు ఆకర్షించేది నాలో మరింకేమి ఉంది? బహుశః అది వారి ఎడల నాకున్న ప్రేమ వలనే కావచ్చు. కాని అది కూడ నాలో కనపడదు. ఎందువలనంటే, దాని వివిధ వర్ణములు అన్ని తారతమ్యాలను పోగొట్టుకొని ఒక్కదానిలోనే లయమైనాయి. బహుశః అది వారి విశ్వాసం వలన కూడ కావచ్చు. ఆ విశ్వాసం నాహృదయాంతరాళంలో వారికి అందుకు సూచనను ఒక దానిని యిస్తుంది. ఉనికి యొక్క ఎరుక దైవభావాన్ని మనస్సుకు తీసుకు వస్తుందనడం స్పష్టమైన విషయం. కాని ఉనికే అవ్యక్తిత్వము (non-entity) కావించబడినప్పుడు పరిష్కారం ఏమిటి? నిజమైన ప్రేమికుడై, అవ్యక్తిత్వాన్నే యదార్థంగా అన్వేషించేవాడు మాత్రమే అటువంటి స్థితిని చేరుకున్న వ్యక్తిని ఎరుకలోకి తీసుకోగలుగుతాడు. ఆ సందర్భంగా అతడు తనను పూర్తిగా శూన్యం లేక ఖాళీ చేసుకోడానికి, ప్రతీదానిని అతడికి అర్పించుకుంటాడు. అవ్యక్తిత్వ స్థితియొక్క చరమావస్థే అంతిమస్థితి. అదే "భూమ"గ తెలియబడుతోంది. కాని ఆ అస్తిత్వ రహిత స్థితి (Beingless state) ని దృష్టిలో ఉంచుకోవడం సాధ్యం కానందువలన గుణబేధాలు దానిలో ప్రవేశ పెట్టబడినాయి. మనిషి సహజ సిద్ధంగా

భౌతికత వైపు మొగ్గి ఉన్నాడు; కావున తన స్థాయికి సమానంగ దైవాన్ని కింది స్థాయికి తీసుకువస్తాడు. మానవుడు తన జాతికి చెందిన వారినే ప్రేమించగలడని పెద్దలంటారు. ఇప్పుడు గురువు తన జాతివాడే కావున అతడు మూర్తీభవించిన దైవంగ భావించబడుతాడు. దాని ఫలితంగ పరతత్వంతో సంబంధం ఉన్న వాని ఆలోచనకు ఆ గురువే లక్ష్యం అవుతాడు. సూర్యకిరణాలన్నీ అన్ని ప్రదేశాలలోను ఒకే రీతిగ పడినప్పటికి, విభిన్న భాగాలు విభిన్నప్రభావాలను గ్రహిస్తాయి. అవి వాటి స్వభావ సామర్థ్యాలను అనుసరించి ఉంటాయి. ఆ విధంగా సూర్యుడి కిరణాలను సూటిగ గ్రహించడానికి మనిషి భూమధ్యరేఖ యొక్క స్థానాన్ని పొందవలసి ఉంటుంది. ఆ ప్రభావాన్ని తనలోనే ఉంచుకోడానికి అతడు పరిశుద్ధంగాను, నిర్మలంగాను కూడ ఉండాలి.

NOTHINGNESS శూన్యత్వము

నేను దైవానికి ఉపయోగించిన 'శూన్యత్వము' అనే పదానికి కొంతమంది తారుమారు భావాలకు గురయ్యారు. కాని 'శూన్యత' అనే పదం మాత్రమే కాక 'తత్వం' కూడా ఉందని మరిచారు. ఎప్పుడైతే సూక్ష్మమైన వాటి గురించి మాట్లాడతామో అక్కడ వ్యక్తిరేక భావం స్ఫురించి అచ్చట వున్నదాని కోసమే వెదుకుతుంది. మనం 'అవును' అన్నప్పుడు అక్కడ 'కాదు' అనునది స్ఫురిస్తుంది. 'లేదు' అన్నప్పుడు 'లేని' తత్వము - 'శూన్యత' గోచరిస్తుంది. అవును 'అన్నప్పుడు' 'ఉన్న' తత్వము గోచరిస్తుంది. కానీ దైవము రెండింటికి అతీతమైనది. 'ఉన్న' తత్వము కాదు 'లేని' తత్వమే 'శూన్యత్వము' అదే దైవానికి పర్యాయపదం. పరతత్వమే మన అంతిమ లక్ష్యము. భగవంతుడు ఏ స్థితిలోనైనా ఉండనీయండి, అది మనకు అక్కరలేని విషయము. మనకు సంబంధించినంత వరకు 'ఉన్నది', 'లేదు'లు మాత్రమే. కాని వీటిని ఎప్పుడు, ఎక్కడ, ఎలా నిర్వచించాలో తెలియదు. ఇది అనుభవముతో వస్తుంది. ఆ అనుభవము సాధనతో వస్తుంది.

మన పూజా విధానములో ప్రారంభ మరియు ఉన్నతమైన దశలలోని అనుభవ రాహిత్యమునకు చాలా వ్యత్యాసము కలదు. ప్రారంభములో బాహ్య శరీరముతో తనను తాను

గుర్తించుకొను అహంకారము మరియు భౌతికమైన కోరికలు ఉన్నతమైన స్థితులయొక్క అనుభవములు గుర్తించుటలో అడ్డు తగులును. అయితే ఉన్నతమైన స్థితులలో అడుగు పెట్టిన పిదప తనను తాను వేగముగా మరచిపోవుటవలన నిమ్నస్థితులలోని బాధలు మరియు సుఖములను అనుభవమునకు తెచ్చుకొనుటలోని అవశ్యకతను రూపుమాపును. సంపూర్ణమైన సమతుల్య స్థితిలో మనకుగల అవగాహన నిలిచిపోవును. అచ్చట చాలా అనుభవము కలుగును కాని దానిని వ్యక్తీకరించుటకు ఏవిధమైన కోరిక మిగిలియుండదు. మరియు అనుభవము మరియు దాని వర్ణన అచట అర్థములేనివగును. దీనినే ఉపనిషత్తులలో "అనిర్వచనీయము" అని చెప్పబడినది. దీనిని బుద్ధభగవానుడు మౌనము ద్వారా వ్యక్తీకరించిరి. సూఫీయిజములోను మరియు కబీరు "అది ఏదో సరిగా అదియే" అని చెప్పుటలో వారు తృప్తినొందినారు. మన శిక్షణా పద్ధతిలోని సరళత్వము దానికదియే ముసుగుగా మారుటవలన ఆధ్యాత్మిక పురోగతిలోని ఉన్నతమైన స్థితులను గుర్తించలేక పోవుచున్నారు. ప్రాథమిక స్థితిలో యుంటూ ఏమియు పొందనివారు తాము అత్యున్నతస్థితియైన శూన్యత్వములో ఉన్నామను మైకములో, అత్యున్నత ఆధ్యాత్మిక స్థితులను గూర్చి తక్కువ చేసి మాట్లాడెదరు.

శక్తి ఉపసంహరించబడినట్లు ఉండే అనుభవం అంటే కొంచెం శూన్యత్వస్థితికి సన్నిహిత సంబంధం ఉన్నదేదో అని అర్థం. నాకు శక్తి కూడ అవసరం లేదు. కాని దాని అంతిమ స్థితే కావాలి. ఆస్థితిలో అవసరం అయినప్పుడు శక్తి అక్కడే ఉంటుంది.

NOTHING WHATSOEVER ఏమి లేదు

నా స్థితి మాటల ద్వారాగాని, వ్రాతమూలకంగా గాని వ్యక్తపరచలేనట్టిది. అయినా నా బుద్ధికి అందినంతవరకు నా స్థితిని మీముందు ఉంచుతాను. నా స్థితిని "చెప్పుకోవలసినది ఏమీ లేదు" అని అంటే అది సరిగా వుంటుందనుకుంటాను. ప్రారంభంలో ఏవిధముగా వున్నదో ఇప్పటి స్థితికూడ విధముగానే వున్నది. అంటే అ నేను చూడవలసినవి చూచి, బయలుదేరిన స్థలానికే తిరిగి వచ్చినానన్నమాట. నేను దానిని గురించి ఫిర్యాదు చేయడం లేదు కాని, నా స్థితి కొంత

నిరుత్సాహకరంగానే వున్నది. నాలో ఆంతరంగికంగా వున్న శక్తి, స్థితులను పూర్తిగా మరచిపోయేంతగా నిరుత్సాహము నా భావనలో అంతలోతుగా, బలంగా నాటు కొని పోయినది. భౌతికంగా పొందిన అనుభవాలు నా ఆంతరంగిక దృష్టినుండి ఆదృశ్యమైనవి. శాపంవలన వ్యక్తి తన శక్తులు తానే మరచిపోయినట్లు, అటువంటి స్థితియే నాలో ఏర్పడినది. ఒకప్పుడు నాలో, “నేను ఆజ్ఞాపిస్తున్నాను, లే” అని ధైర్యంగా ఆదేశించగల స్థితి ఉండేది. ఇప్పుడు, "దేవుని ఆజ్ఞ అయింది, లే, నాయనా" అని కూడ అనడానికి భయపడే స్థితి నాది. ప్రతిది గురుదేవులు ఆదేశించినట్లే, వారి ఇచ్ఛమేర కే నెరవేర్పబడతాయి. నేనొక పాపిని, దైవమునుండి దూరముచేయబడిన వాడిని, దిక్కు లేని వాడిని అని నేను భావిస్తాను. మరో లోకానికి కావలసిన 'సద్ది' నేనింకా తయారు చేసుకోలేదు. పరమార్థాన్ని సాధించడానికి నేను ఏ విధంగాను కష్టపడలేను. ఈ విధంగా మరీ మరీ భావించి, నా స్థితిని గురించి నేను తరచు ఏడ్వాలని అనుకుంటాను. జీవించివుంటే, మరణంలోని ఆనందాన్ని అనుభవిస్తున్నాను.

NOTIONS భావనలు

ప్రియ సోదరా, ప్రతి ఒక్కరినీ పవిత్ర మార్గానికి తీసుకురావడం వంటి అన్ని పనులను విశిష్ట యుగపురుషుడు(Special Personality) చేయగలడని నేను భావించడం లేదు.

శ్రీ కృష్ణ పరమాత్మకు కూడ దుర్యోధనుడి మనస్సును సక్రమంగా మార్చడం సాధ్యం కాలేదు.

అటువంటి వ్యక్తులు అనేకులు అప్పుడున్నారు. చివరకు ఆయన మహాభారత యుద్ధాన్ని తీసుకురావలసి వచ్చింది. ఇప్పుడు కూడ యుద్ధాలు, రక్తపాతం వలన ప్రపంచంలో ఎక్కువ భాగం నిర్మానుష్యం కావడానికి అవకాశం వుంది. శ్రీ కృష్ణ పరమాత్మభక్తులు మాత్రమే ఆయన వలన లాభం పొందగలిగారు. అందుచే విశిష్ట యుగపురుషుడే ప్రజలను ఆధ్యాత్మికతవైపు మారుస్తారని చెప్పడం సరికాదు. విశిష్ట యుగపురుషుని వలన మనం లాభం పొందవచ్చునని నీవు ఇచ్చిన సూచన ఎంతో సమంజసమైనది.

సత్ తత్వప్రాప్తి చాలా కష్టమైన, క్లిష్టమైన పనియని చెప్పబడింది. ఇది ప్రజలకు నిరుత్సాహాన్ని కలిగించి, వారు దాని నుండి భయపడి పారిపోయేట్లు చేసింది. అటువంటి అభిప్రాయాలు మన ప్రగతి పథంలో సహకరించే ఏకైక పరికరమైన సంకల్పాన్ని బలహీన పరుస్తాయి, కాబట్టి వీటిని మనం మనస్సునుండి తొలగించుకోవాలి.

అభ్యాసి యొక్క కోర్కెల చేతనూ, ముందే అనుకున్న అభిప్రాయాల చేతనూ నిర్దేశించబడే సమస్త కృత్రిమత్వమూ, పెడత్రోవపట్టిన ఉద్ఘాటనలూ చాలా తరచుగా సరిదిద్దలేనంత హానికరమైనవిగా ఋజువవుతాయి. అందువల్ల కాంతి, వగైరా దృశ్యాలను కృత్రిమంగా కల్పించుకోకూడదు లేదా వాటికోసం పట్టుబట్టకూడదు. కాని ధ్యానంలో వాటంతట అవే వచ్చినప్పుడు వాటిని కేవలం గమనించి వ్రాసుకోవాలి. వాటిలో దేనిపట్లా వ్యక్తిగత అనురక్తి లేకుండా ఉండాలి.

జీవిత సమస్యాపరిష్కారమునకు దీక్ష పుచ్చుకొనుటయే చాలునని కొందరనుకొందురు. ఏదేని ఒకవిధముగా ఒక గురునియొద్ద దీక్షను పొందగలిగినట్లయిన వారికి వేరేయత్నముగాని, సాధనగాని అవసరము లేదని వారు భావింతురు. అంత్యమున గురువొసగెడి త్రోపువలన మాయ, సంస్కారములనెడి బంధములను అతిక్రమించి వారు మోక్షమును పొందెదరని వారి తలంపు. ఆ భావన సిద్ధాంతపరముగా నిజమైనప్పటికిని గురువు విశిష్ట శక్తిమంతుడైయుండి, నీవు పూర్తిగా అతని శరణుజొచ్చిననే తప్ప అది అంతగా ఉపయోగకారి కాదు.

NUCLEAR METHOD అణుపద్ధతి

మనిషి ఏదో విధంగ తనలోని పశుత్వాన్ని వదిలి నిజమైన మానవుడగుటకు ఒక పద్ధతి కనుక తెలిస్తే ఎంతో బాగుంటుందని నా తీరిక వేళల్లో అనుకుంటుండేవాడిని. సృష్టిలోను, నాలోను అంతటా పరిశీలించినప్పుడు, నేను రెండు విద్యుత్ యంత్రాలను (డైనమో)లను చూసాను. మొదటిది వ్యక్తిగత సృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రం, రెండవది విశ్వసృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రం. ప్రస్తుతానికి నేను రెండవ యంత్రం జోలికి పోవడం లేదు. ఎందువలనంటే దానిని ఉపయోగించే శక్తి ఆ విశిష్ట యుగపురుషుడికి మాత్రమే వుందని నాకు

తెలుసు కావున. సామాన్య మహాత్ములెవ్వరు దీన్ని గురించి కనీసం ఆలోచించలేరు. ప్రస్తుతం మన సంస్థలో దాన్ని ఉపయోగించగలవారు ఇద్దరు, ముగ్గురు ఉన్నారు. కాని యీ విషయంలో నేను వారికెటువంటి సూచనను యివ్వదలుచుకోలేదు. దానికి కారణం నేను వారు అక్కడ ఉండడానికి ప్రత్యేకమైన శక్తిని యివ్వాలి. లేనట్లయితే వారి యీ జీవితం దానిలో లయం అవుతుంది. నేనిప్పుడు వ్యక్తిగత సృష్టికి సంబంధించిన విద్యుత్ యంత్రాన్నిగురించి చెప్తాను. నాగురువర్యుల అనుగ్రహం వలన దీన్ని పరిష్కరించగలిగాను. ఆయనిచ్చిన పరిష్కారం చాలా మంచిది. నేను దాన్ని గురించి భావించినదంతా కూడ సరైనదేనని నాగురువర్యులు కూడ ఆమోదించారు. ఈ పరిష్కారంలో ప్రమాదం ఏమీలేదు. అది చాల ప్రయోజనకరమైన సాధనం. దాన్ని ప్రయోగించే వ్యక్తి ఎంతో మెళకువగ ఉండాలి. పరిశీలన నిమిత్తం ఇద్దరిని తీసికొన్నాను. కాని జీవిత కాలమంతటికి కేవలం ఒక్క ప్రయోగమే సరిపోతుందా లేక కొంత విరామం తరువాత అనేకమార్లు ఆ ప్రయోగాలను తిరిగి చేయాలా అన్నది చూడాల్సివుంది. నేను ప్రాణాహుతి ప్రసారం చేసిన వారిలో మార్పుల సూచనలు కనపడుతున్నాయి; అది ఏరకం మార్పు అనేది, ఆవిషయం దృష్టిలో వున్నప్పుడు మాత్రమే. తెలిసికోడానికి వీలవుతుంది. ఈ విధానాన్ని 'అణుపద్ధతి" అని అనవచ్చు.

OBEDIENCE

ఇందుకు సంబంధించి అనేక కష్టములను నేను గమనించినాను. ప్రజలు తమ యిష్టాను సారము ప్రవర్తిస్తారు. అయితే ఫలితము మాత్రము నాకు, వారికి ఎంతో ఇష్టమైనది, నేను ఆశించినదై వుండాలని ఆశిస్తారు. ఫలితంగా ఒకవిధమైన ఆటంకము ఏర్పడుతుంది. దీనిని నేను చాలామంది హృదయాలలో గమనించినాను. ఇది అనంతత్వాన్ని మరుగుపరచి, అది అభ్యాసి దృష్టిలో పడకుండా చేస్తుంది. నన్ను అన్నింటికీ బాధ్యుని చేసేటట్లయితే, నేను చెప్పినట్లుగా తప్పక అనుసరించండని మిమ్ము కోరవలసి వుంటుంది.

OBEDIENCE TO MASTER (A)

"రెండే ప్రభావితమైన విధానం విధానములు ఉన్నవి. వ్యక్తి తనకు తాను ఆధ్యాత్మిక మార్గదర్శికి శరణాగతుడు కావాలి. ఎలాగంటే స్నానము చేయించే వారి చేతిలో ఉన్న మరణించిన వ్యక్తి వలె! లేకుంటే వ్యక్తి తనకు తాను శ్రమిస్తూ ఆదేశాలను పాటిస్తూ గురుదేవులు యొక్క ప్రాణాహుతి ద్వారా తనను తాను అర్హత పొందే వానిగా లాభం పొందుటకై తీర్చి దిద్దు కోవాలి. రెండవ రకానికి చెందిన వారు లభ్యమవుతారు. మొదటి విధానము అనుసరించే వారు కూడా కనిపిస్తారు. కానీ చాలా కొద్ది మంది మాత్రమే. నిజం చెప్పాలంటే మొదటి విధానమును సరిగ్గా అనుసరించే వారి విషయంలో చేయడానికి ఏమీ మిగలదు. అయినప్పటికీ అతడు కూడా ఆదేశాలను పాటించడంలో అన్ని పరిస్థితుల్లోనూ బాధ్యుడు గానే ఉంటాడు. మినహాయింపు లేకుండా నియంతృత్వం ఎప్పుడు ప్రభావితం గానే ఉంటుంది. ప్రత్యేకంగా ఆధ్యాత్మికత విషయంలో అలా చెప్పడం లో నా ఉద్దేశ్యం ఏ వ్యక్తికి అయితే దివ్య ఆదేశములు అవతరిస్తాయో అతడు ఆదేశములకు శిరసావహించడం విషయం లో ఏవిధమైన మరోమాట లేదు అని చెప్పేది లేదు"

OBLIGATION బాధ్యత

తమ కర్మఫల భోగమునకు బయట సహాయమేది కలుగునో దానిని జనులు ఇతరులవలన అపకారము లేక హింసకలిగినట్లు భావింతురు. అజ్ఞాన వశమున మనుజులు వారి కర్మఫల భోగముకొరకు ఏ బయటి వస్తువునుండి సహాయము కల్గునో ఆ విషయమై తమ భావములను విష పూరితములుగా చేసికొనుచున్నారు. ఇది అనుచితము ఎందుకనగా, నిన్ను పరిశుద్ధునిచేయుటకై సహాయపడి ఒక విధముగ ఉపకారము చేసిన ఈ విషయమునెడల నీవు కృతజ్ఞతాబద్ధుడవు గావలసియున్నావు. ఇందుచే బాహ్యకారణము (అదేదైనను సరియే) వలన జరిగిన కార్యమేదైనను అది మిత్రచర్యయే కాని సాధారణముగ మన భావన ఆ మేరకు పోలేదు. ఇట్టి చర్యయొక్క మూలతత్వము ఇంతకు ముందెన్నడును ఈ విధముగ

వివరింపబడకపోవుటచే ఈ సిద్ధాంతము అసాధారణముగ కనబడవచ్చును. ప్రతి విషయమును ప్రభువు నుంచి వచ్చినట్లుగానే భావింపవలెనని సలహా యిచ్చుట అవి కల్పించిన వారిపై ఆగ్రహము కల్గి మన ప్రవర్తన కలుషితము గాకుండుట కొరకే. అందుచే ఎచటనుండియైనను కష్టము కల్గినచో అది చివరకు మన శ్రేయస్సు కొరకేగాన అట్టి వాని యెడల మన హృదయము అప్రయత్నముగా సంతోషించి ఆ వ్యక్తిపట్లగాని వస్తువునెడగాని కృతజ్ఞతా భావము గలిగించును.

OCCIPITAL PROMINENCE పుర్రే వెనుకభాగము

ఇప్పుడు మానవశరీరములో వీనిస్థితి మీకు చెప్పుదును. నాచే వివరింపబడిన కేంద్రము మనుష్యుని Occipital prominence అని పిలువబడు పుర్రే వెనుకభాగమున, పటములో చూపబడినట్లు కలదు. అది మూలతత్వముతో మాత్రమే సంబంధము కల్గియున్నది. జీవితసారమది. శరీరమును కాపాడుటకు ముఖ్యావసరమగు శక్తులన్నీ దానికి కలవు. అది వెంట్రుకకంటె సన్నమైన ఒక గుజ్జువంటి పదార్థము. దాని రంగు, పైన చెప్పబడినట్లు, సంధ్యా సమయమందలి బూడిదరంగుగాని లేక దాని అసమగ్ర ప్రతిబింబముగాగాని యుండును. కేంద్రము దగ్గర పైన వర్ణించిన కణములు ఈ స్థానము దగ్గరకూడ భౌతిక రూపములో మనకు సరిగా కనబడును. అవి యన్నియు కేంద్రము దగ్గరి గురుకణముతో సంబంధము కల్గియున్నవి. మాటలతో చెప్పుట సాధ్యముకాక అనుభవపూర్వకముగా మాత్రమే తెలియదుగు ఈ విషయము మీకు అర్థమగునట్లు చెప్పగలిగితినో లేదో నాకు సందేహముగా నున్నది. వివరించుటకు సాధ్యమైనంతవరకు దానిని చెప్పితిని. ఇదియంతయు నా అనుభవము లేక ప్రకృతి పరిశీలనము. నా గురువుగారు నన్ను తయారు చేసి, దయతో నాకీ దివ్యదృష్టి నొసంగినారు. దాని ఫలితమే యిది.

ONENESS ఏకత్వం

నీ వ్యక్తిగత మనస్సును ఆది మనస్సుయొక్క స్థితికి తీసికొనివచ్చిన, అక్కడనుండి ఆది మనస్సు పైకి దుమికి కేంద్ర స్థానమైన భగవంతునిలో ప్రవేశించుటయే మిగిలియుండును. అట్టి స్థితితో నేకీభవించినట్లు తెలిసికొన్నచో సత్వ స్వరూపమును తెలిసికొన్నట్లే! అందులో నీవు

మునిగి తేలుచుందువు. దాని అంతమెవరికిని తెలియదు. ఆ స్థితి నీకు రాగానే ఎల్లెడల స్వచ్ఛత, నిరాడంబరత, ప్రశాంతత అనుభవించగలవు. నిర్విరామముగ అట్టి స్థితిలో నివసించ మొదలు పెట్టినపుడు పై మూడు స్థితులు కూడ పోయినట్లనిపించును. అనగా ఆ మూడింటి సంస్కారములు కూడ నీలో నుండవు. ఏకత్వ భావమచ్చట పరిపాలించుచున్నది. మన ప్రాథమికాభ్యాసము వలననే దీనిని పొందవచ్చును. ఈ పద్ధతి ప్రభావమును జూచి అభ్యాసము ప్రారంభింపుము.

OPENING OF PLEXUS

ఏదైతే పరిగణన లోనికి తీసుకోవాలో ఆ చక్రానికి ప్రాణాహుతి ఆ వైపుకు కొనసాగించాలి మరియు అది సామర్థ్యమునకు తగినంతగా తెరువబడాలి. ఇది అందరికి, ప్రతి వారికి తెలుసు. సరే అవశ్యకతగా మిగిలినది ఏమంటే ఏదైతే ఆ చక్రాన్ని తనంత తానుగా వికసింప జేసి ఆ వైపుగా అభివృద్ధి చేస్తుందో ఆ పదార్థాన్ని వ్యక్తి తన సంకల్పముతో చక్రములో అలాంటి చైతన్యమును సృష్టింపగలుగుట. చెప్పేదే మనగా ఆయా నిర్దిష్టమైన పద్మము లేక ఆ చక్రమములో ఎలాంటి శక్తి సృష్టింప బడలి అంటే అది వికసింపజేస్తూ తన దైన ప్రయత్నం ద్వారా కోరిన ఫలితాన్ని ఇవ్వగలగాలి ఆ వైపుగా. ఈ విషయం అనుభూతి ద్వారా బాగా గ్రహించబడుతుంది. ఈ విధానం ప్రతి చక్రము పైనను ప్రయోగింపబడి వచ్చును. ఎప్పుడు ఆ ఒక్క చక్రమనే తీసుకోవాలి అనుకుంటామో అప్పుడు ఇది చాలా గొప్ప ప్రయోజనాలను నెరవేరుస్తుంది. ఈ విధానము వ్యక్తిగతంగా మార్గదర్సకుని వద్దకు రావడమునకు తక్కువ సమయమే కలిగి ఉంటాడో అతనికి బాగా ప్రయోజనకారి.”

ORGANIZATION STRUCTURE

ఎవరు సంస్థను నిర్వహించాలో వారు తాము ఎలా ఇతరులను తీర్చి దిద్దాలనుకుంటున్నారో అలా తమను తాము నమూనాగా నిర్మించుకోవాలి. ఉదాహరణకు ఒక వ్యక్తీ తానూ మధుర పదార్థాలు బాగా తింటూ అలవాటు పడి ఇతరులను అలాతీపి పదార్థాలను తినకుండా చూడడం. అలాంటి వ్యక్తీ మొదట తాను తీపి వస్తువులను మానివేసి అప్పుడు

ఇతరులు తినకుండా ఉండేట్లు ఉద్దేశ్యం కలిగించాలి. నా జీవిత మంతా ఇదే నా సాధన ! నేను ఇతరులు ఏమి అభ్యసించవలేనని కోరుకున్నానో వాటిని మొదట నేను అభ్యసించే వాడిని. ఈ సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు అడుగులు వేయవలయును. ఒక విషయం విలువైనది ఉంది గుర్తుంచుకోవడానికి ఏ లోపమైన అది బహిరంగంగా కాని లేక రహస్యంగా కాని శిక్షకునిలో ఉన్నట్లయితే అది చాలా దూరం పోతుంది. మరియు ఎవరైతే తన మార్గదర్శి రూపం పై ధ్యానం చేస్తారో ఆ సాధకునిలో త్వరగా చొచ్చుకొని పోతుంది. అదియే కారణము గురువు రూపం పై ధ్యానం చేయడానికి. ఆ గురువు స్థితి సమతుల్య స్థితికి వచ్చి ఉండాలి. మరియు ఆధ్యాత్మిక రంగములో నిషేధింపబడిన లోపములు బాగా లేని వారై ఉండాలి. అలాగే నైతిక సూక్ష్మత్వం కలిగిన వ్యక్తి అయి ఉండాలి. ఈ రూపం పై ధ్యానం అనేది ప్రతీ వారికీ చెప్పరాదని నా ఉద్దేశ్యము. ఆ స్థితిని చేరే వరకూ ఆ శిక్షణ ఇచ్చే శిక్షకుడు ఇది ఉపయోగింప రాదు. అందుకే ప్రతి శిక్షకుడు తనను తానూ తీర్చి దిద్దు కోవాలి. తనకు తాను ఎలాంటి స్థితిని నిర్మించుకొనాలనగా తన రూపంపై అతని శిష్యుడు ధ్యానం చేయగల స్థితికి తాను చేరుకోవాలి !"

ORIENTATION TO GOAL ములామునకు కలుపు విధానం

"మొట్టమొదట శిష్యుని యొక్క బంధము అతని స్వీయ గురువు మరియు అత్యున్నత పరిపాలకునికి స్థిరపరచ బడుతుంది. అపుడు శిష్యుడు హృదయము నుండి (మేధస్సు మెదడు) చిత్ కు సంబంధము మొదట స్థిర పరచ బడుతుంది. దాని తర్వాత హృదయం నుండి మనస్సు ద్వారా అత్యున్నత పరిపాలకునకు సంబంధము స్థిర పరచబడాలి. మరియు ఇది సూక్ష్మము –(తేలిక)– శక్తి తో ప్రసాదింపబడాలి".

ORIENTATION TO MASTER

సూచనలు: "ప్రజలు అయోమయానికి ప్రతిరూపాలుగా మారారు. ముందుగా, వారిని ఒకే ఆలోచనకు తీసుకురావాలి, అది గురువు ఆలోచన. వేరే ఏ వ్యక్తి ఆలోచనను కూడా వారు స్వీకరించవద్దని వారిని హెచ్చరించాలి. ఈ విషయంలో మీరు కూడా వారికి సహాయం చేయాలి.

ఆలోచన యొక్క పరిణతి మీ బాధ్యత. ఎవరైనా దానిని వ్యతిరేకిస్తే, అతనికి వేరే (సంస్థ) చోటు వెతకమని చెప్పాలి. ఇదే ఈ సంస్థ యొక్క ఆధారం."

"ఏదైనా అసాధారణమైనది జరిగితే వ్యక్తి వెంటనే గురుదేవులు యొక్క దిశాత్మక సహసంబంధం (orientationనియుత) 'అభౌతిక మధ్యవర్తిత్వము' వైపు కేంద్రీకరింపబడాలి.

"ఈ కాలములో శిష్యుల సంఖ్య గురువుల సంఖ్య వలె కనబడుతున్నది. అనగా ఒక వ్యక్తి తన ఇష్టం వచ్చిన మంది శిష్యులను కలిగి యుండ వచ్చును. మరియు గురువులు కూడా చౌకగానే దొరుకుతున్నారు. ఏది ఏమైనా ఈ విషయము పతన కాలాన్ని సూచిస్తున్నది. శిష్యుడు నిజానికి ఎవరైతే గురువు అడుగుజాడలలో నడుస్తాడో అతడు గురువు యొక్క ఆలోచన ఏదైనా సరే శిష్యుని మనస్సుకు తట్టాలి మరియు గురువు యొక్క సంకల్పము ఏది అయి ఉంటుందో శిష్యుడు దానినే అనుభూతి చెందాలి. అంతర్గత సమన్వయం గురువుతో కలిగి ఉండటమే ప్రధాన విషయం. ఇది సత్సంగము ద్వారానే సాధించబడుతుంది మరియు ఇది మాత్రమే ఆ వైపుకు వస్తుంది, అనగా గమ్యాన్ని జేరడానికి సహాయకరమని ఋజువు జేస్తుంది. ఏకైక దృష్టితో ఉండట మనేది గురువుతో సంబంధాన్ని వృద్ధి చేస్తుంది. నా ఉద్దేశ్యము గాఢ సంబంధము అభివృద్ధి అవుతుంది. విశ్వాసము నమ్మకము ఉంటే ఒక విధానము ఉంది. దానిని పొందుటకై భక్తితో కూడిన మహనీయుల యొక్క సహాయము తీసుకోవాలి. ఏదైనా ఎంతని చెప్పను ? పూర్తి సారాంశం ఏమంటే వ్యక్తి సాధ్యమైనంత ప్రయత్నము చేయాలి. ఏది ఏమైనా పెద్దల ఉదాహరణలు ముందు ఉన్నవి. అవి దృష్టిలో పెట్టుకోవడానికి ఈ పని అప్పగించబడిన వ్యక్తి మరియు ఈ పనిలో నిమగ్నమై ఉన్న వ్యక్తి, ఆ వ్యక్తి ప్రత్యేకంగా అనవసర విషయాలకు దూరంగా ఉండాలి. దాని అర్థము వ్యక్తి అనవసర విషయాల బరువు తగ్గించుకోవడానికి భహిర్భుమికి వెళ్లి వచ్చినట్లుగా మెలగాలి. ఇలాంటి అనవసర విషయాలతో మెలిగినప్పటికీ తన హృదయానికి కుదుపులు లేకుండా చూసుకోవడమే ప్రయోజనము. ఇది ఒక అలవాటుగా ప్రభావితం చేసుకుంటే ఆ అలవాటే అనుకూలములు పూర్తిచేసుకుని ఎక్కడెక్కడ ఏమేమి అవసరమో అది చూసుకుంటుంది. ఈ నిర్దేశము యొక్క మొత్తము ఉద్దేశం ఏమిటి ? తన

గురువుతో అదే గాఢము దృఢమయిన సంబంధము స్థిరపరచు కోవాలి. ఏ మార్గంలో నైనా సాధ్యమైనంతవరకు మరియు ఇతర విషయాలు దానికి అప్రధాన విషయాలుగా ఉండాలి.

"అందరికీ అత్యున్నతమైన ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వాలని నేను ఇష్టపడతాను; కానీ ప్రజలు ప్రాపంచిక చిక్కులను వదిలించుకోరు. సందేహం లేదు, నేను నేనే, కాని అభ్యాసీ యొక్క శ్రద్ధ ఈ (ఈశ్వరుని) వైపు మళ్ళవలయునుగా! ఒకవేళ వదలలేకున్నచో, కనీసము వాటి నుండి ముఖం త్రిప్పుటకైనా మనస్సు కోరుకొనవలయును. ఏదో కొంత చేయవలయును. ఎంత సులభమైన విషయము. కష్టముల నుండి దృష్టిని దూరం కావించవలయును మరియు తన బంధాన్ని ఇటు (భగవంతుని) వైపు మళ్ళించవలయును. ఇంత కంటే సులభమైన పద్ధతి ఎచ్చట కూడా లభించదు. ఇచ్చట బాధ్యత గురువుపై ఆధారపడియుంది. శిష్యుడు స్వేచ్ఛగా ఉండును. కేవలము దృఢవిశ్వాసము యొక్క లోపం యుంచరాదు, మరియు అతని (గురువు)తో చివరివరకు అంటి పెట్టుకుని యుండవలయును. ప్రతి పనిలో అతడు (గురువు) చేర్చబడియున్నట్లుగా భావించవలయును. మరియు ఆజ్ఞా పాలనను చేస్తున్నట్లు భావించవలయును. తనంతతానుగా కేవలమాతనిపై వదలి వేయు ప్రయత్నము చేయవలయును. తమకు ధనం అవసరమైనప్పుడు జనులు ధనవంతుడైన వ్యక్తితో స్నేహమునకై ప్రయత్నము చేయుదురు. అతన్ని సంతోషంగా ఉంచుటకు అన్ని రకాల ప్రయత్నాలు అవలంబించుదురు మరియు ఎప్పుడైతే (అతను) సంతోషించునో అతనికి అత్యంతోన్నత సేవలు చేయుటకు జనులు సిద్ధంగా యుందురు; ఎందుకనగా తనతో (అతని) సహవాస సంబంధము (పరిచయము) ఎప్పుడైనా ఏ రీతిగా వృద్ధిచెందగలదనగా, ప్రతి అవసరమైన విషయము పూర్తికాబడుతూ యుండగలదు. ఈ ఉద్దేశ్యము కొరకై ఏ రీతిలో ఇతరుల కొరకై జాగురూకతతో పనిని నిర్వర్తించెదరో చెప్పండి. భగవంతుని విషయంగా కూడ ఒకవేళ ఎవరేని ఇలా చేసినచో మరియు అతనిని సంతోషపరచగలిగినచో, ఏమి ధనికుని వద్దలేని ఆ భగవత్ కృప దిగి రాకుండ యుండడమనునది సంభవమవగలదా?,

ORTHODOXY పూర్వాచారవైదిక సాంప్రదాయం (సనాతన ధర్మం)

పూర్వాచారవైదిక సాంప్రదాయం తన ఎదుటనే కట్టుకున్న అడ్డుగోడ వంటిదని, దానివలన దారి మూసి వేయబడుతుందని నా అభిప్రాయం. ఇది ఏదో విధంగా ప్రవేశిస్తుంది. ఎంతో కాలంగా ముస్లింలను గమనిస్తూ ఉండటం వలన యీ లోపం మనలోకి ప్రవేశించింది. అట్లు కాకున్న ఏ ఒక్క అణువు కూడ మనకుండిన నదీ ప్రవాహాన్ని అడ్డుకోలేదు.

OWNING UPOF TO CONDITIONS

ఒక ధ్యానాభ్యాసం చాలా ప్రయోజనకారి. అతడు పక్క పైన గానీ మరేదైనా గానే తన వీపు పై పడుకొని అలాగే కొంత సేపు ఎఱుకతో ఉండాలి. కానీ ఏమీ కదలరాదు. అప్పుడు అతడు ఇలా సూచన ఇచ్చుకోవాలి 'తన మార్గదర్శకునిచేత అంతవరకూ జాగృతం చేయబడిన ఆధ్యాత్మిక బిందువులన్నీ వికసిస్తున్నాయి మరియు మార్గదర్శకుని శక్తి అన్నింటి నుండి చొచ్చుకుపోతున్నదని దృఢ భావన కలిగి ఉండాలి. ఈ అభ్యాసం చేస్తూ ఎప్పుడు తుల్యావస్థ వృద్ధి చెందుతుందో అప్పుడు అతడు అదే భావనతో ఉండి అలా పడుకొని ఉండాలి. ఇది చాలా ప్రయోజనకారి అని ఋజువు అవుతుంది.

PAIN ఆవేదన

ప్రతి వ్యక్తికి తనదైన ఆవేదన, దుఃఖాల గాధ వుంది. నాకు కూడ వుంది; కాని దాని స్వభావమే వేరు. అదృష్టము నన్ను వరించినప్పుడు నాకు నా గురువర్యులు పాదసాన్నిధ్యం లభించి, వారి యిచ్ఛకే నన్ను నేను సంపూర్ణంగా అర్పించుకున్నాను. త్వరలోనే నేను అభివృద్ధి చెందించుకొనిన ఒక విచిత్ర మానసికస్థితి, చాలాకాలం సాగింది. దాని అనంతరం నాలో ఒక వేదనా భావం (impatience) ఉత్పన్నమై కొనసాగింది. అచిరకాలంలోనే అది ఒకవిధమైన నిర్విరామతగాను, ఆవేదనగాను వృద్ధిచెందింది. కొంత కాలానికి దాని బాధలు చాలా తీవ్రతరమైనాయి. ఆధ్యాత్మికతతో సంబంధంలేని యితర వ్యక్తి ఎవరికైన అట్టి స్థితి సంభవించినట్లయితే అతడు ఆత్మహత్యకు తలపడి వుండేవాడు. కాని "నీ యిచ్ఛాను సారమే

జరుగనీ" అనే భావం నాలో లోతుగానాటుకొని వుండి నాకు దానిని సహించుటకు కావలసిన ధైర్యాన్ని, ఉపశమనాన్ని కలిగించింది. దానిని ఆవేదనా కాంక్ష అని, నిర్విరామతయని, తపన అని యిష్టం వచ్చినట్లుగా విధంగానైనా చెప్పుకోవచ్చు. అది నా హృదయానికెంత ప్రీతికరమైనదంటే దానికై నేను వేలాదిజన్మలనైనా త్యాగం చేయుటకు వెనుకాడను. అదే ఆవేదన నాలో తిరిగి జనించాలని నా కోరిక. దానికి ఎటువంటి సంతోషం, ఆనందం కూడా సాటి రావు. దానికేదీ సాటిలేదు. దానికై స్వర్గానందాన్ని కూడ త్యజించడానికి సిద్ధపడతారు. ప్రజలు దీనిని ఒక వెర్రి ఆవేశస్థితిగా అపార్థం చేసుకుంటారేమోనని నా భయం. కాని ప్రియసోదరులారా! ఆకలితోవున్న మనిషికి కావల్సింది ఆహారం మాత్రమే, మరియు నా నిర్మాణం సర్వస్వం ఆ విధంగానే రూపొందింది. ఈ కారణంగానే నేను మీ అందరిలోను యీ ఆవేదన జనించాలని ఎంతో ఉత్సాహంతో అభిలషిస్తున్నాను. ఇది నాకు కూడ సంతృప్తికి కారణం అవుతుంది. ఆ విధంగా ఈ విషయంలో నాకు సంతృప్తి కలిగించుట మీవంతు కర్తవ్యం కాదా? నాయందు భక్తి లేశమాత్రమైన వున్నవాడైతే అతడు నా జీవిత కృషి, తపనలకు ప్రతిఫలంగ నాకు శాంతిని, ఉపశమనాన్ని తప్పక కలిగించే సాధనను చేపట్టడానికి ఉద్యుక్తుడౌతాడు. అది సాధకుని ప్రాథమిక కర్తవ్యం. లోకులు శాంతినే కాంక్షిస్తారు. అందుచే వారిని లక్ష్య సిద్ధికై నిర్విరామతతో కూడిన ఆకాంక్షను చేపట్టమని ప్రేరేపించుటెట్లు? ఈ నిర్విరామతలో వున్న ఆకర్షణలు శాంతిలో వున్న వాటికన్న ఎంతో ఉత్తమమైనవని నేను నమ్మకంగా చెప్పగలను. జనులు పేర్కొనే శాంతి నిస్సందేహంగా ఒక ఉన్నత సిద్ధే కావచ్చు. దీని రుచి అభ్యాసికి ధ్యానంలో అనుభవానికి వస్తుంది. కాని దీనికి కేంద్రబిందువు ఒకటి ఉండాలని అది తెలుపుతుంది. నిర్విరామత పరాకాష్ఠ ను చేరుకున్నప్పుడు అది శాంతికి నాంది అవుతుంది. అది ఆ విధంగా జరగవచ్చు. లేనట్లయితే ఆవేదన, తపనల కొరకు కాక శాంతి, నిశ్చలతలను (peace, tranquility) పొందుటకే తాము ఆధ్యాత్మిక క్షేత్రంలో అడుగిడినామని చెప్పడానికి ఎవ్వరైనా ముందుకు రావచ్చునని నా భయం. అతడి దృక్పథంలో అతను సరికావచ్చు. కాని నా దృక్పథంలో మొదటిది ఎవరైతే కేవలం దైవంపైనే తమ దృష్టిని స్థిరంగా స్థాపితం చేస్తారో వారికి మాత్రమే చెందుతుందని చెబుతాను. రెండవది మాత్రం మైకపారవశ్యాను భూతిని మాత్రమే పొందగోరే వారికి చెందుతుందని

చెప్పవచ్చు. దీనిని పొందడం ఏమంత కష్టం కాదు. కాని ఆ "ఆవేదన" సాధించడం నిజానికి పసిపిల్లల ఆటవంటిది కాదు. మహా మహా ఋషులు సైతం దీనికై నిరంతరం తపించి గతించారు. వారిలో అనేకులు "శాంతి" ని నిశ్చయంగా చవి చూసి వుంటారు. కాని మనం దీని కాంతిరవ్వకై వేలాది శాంతి, నిశ్చలతాస్థితుల్ని (peace, calmness) పరిత్యజించడానికి సిద్ధపడవచ్చు. అటువంటి దానిని మనము రుచి చూడాల్సి వుంది. అసాధారణ పురుషులు ఈ ప్రపంచంలో ఉద్భవించడానికి తోడ్పడే నిర్మాణానికి యిది పునాది. మానవాళి సేవకు బహుశ అదే అత్యుత్తమ మార్గమని కూడ చెప్పవచ్చు. ఈ మార్గాన్ని అనుసరించేవాడు విజయాన్ని పొందకుండ వుండడు. అభ్యాసి పురోగమన మార్గంలో ఆటంకాలు ఏవీ లేకుండ చేయడానికి గ్రంథుల్ని (knots) విడదీయడంలో ఇది అపారంగా తోడ్పడుతుంది. కాని ఆధ్యాత్మిక శిక్షణకై నావద్దకు వచ్చు వారిలో అనేకులు శాంతిని పొందాలనే ఆతృతతో వున్నట్లు కనపడుతోంది. వారి ఈ కోరికను తీర్చడానికి నేను సమ్మతించవలసి వస్తోంది. ఆ విధమైన నిర్విరామంతో కూడిన ఆవేదనను పొందాలని నిజంగా ఆశించే అభ్యాసీల దృష్టాంతాలు నా దగ్గర అరుదుగా వున్నాయి. వాస్తవానికి, నిజమైన శాంతిస్థితి గ్రహణ శక్తికి అతీతమైనది. దానికి వైరుధ్యమనేది ఎక్కడా ఉండదు. అంత సరిగా కాకపోయినప్పటికి, దానిని 'శాంతికే శాంతి' (Peace of Peace) అని లేక "శాంతిసార" (essence of peace)మని రమారమిగ చెప్పవచ్చు. దీనినే ఒక కవి యీ విధంగా అన్నాడు.

దర్దకా హద్దే గుజరనా హై దవా హోం జానా

ఆవేదన తీవ్రత దాని అవధులను దాటినప్పుడు దానికి అదే నివారణ అవుతుంది.

సంగ్రహంగా యిదే నా అవేదనామయ గాధ. బహుశ మీకు దీనిని నేను బాధతో కూడిన మాటల్లో వివరించి వుంటాను. మీకు మీరే వేదనా సాగరమయ్యే విధంగా మీ హృదయాలు నిండి వెల్లువలై ప్రవహించినప్పుడు మాత్రమే నా శ్రమ ఫలాన్ని నేను పొందుతాను. అప్పుడది ఏమవుతుంది.? ఆవేదనా కాదు, నిర్విరామత కాదు; సంయోగం కాదు, వియోగం కాదు; శాంతి కాదు, దాని విరుద్ధము కాదు! దేని కోసం మనం యీ ఆవేదనను పెంపొందించుకున్నామో అదే

యిది. నా హృదయాంతరాళం నుండి వచ్చిన యీ పలుకులు మీ అందరిలోను ఆశించిన ఫలితాన్ని కలుగజేయుగాక! ఇది ఏమాత్రం కష్టం కాదని నేను నమ్మకంగా చెప్పగలను. దివ్యపథంలో కష్టమనేది ఏదీ ఉండదు. దీనికి కావలసినదంతా ఏకాగ్రతతో కూడిన దృఢ సంకల్పం ఒక్కటే. అప్పుడు నీవన్వేషించే ప్రతీది నీకు అతి సమీపంగానే వున్నట్లు, నీతోనే వున్నట్లు గమనిస్తావు. అంతే కాదు నిజానికి నీవన్వేషిస్తున్నది ఏదైతే వుందో అది నీవే. దీనికి కావలసినది మార్గ మధ్యంలో వున్న కలుపు మొక్కల్ని, పొదల్ని దగ్ధం చేయగల దహించి వేసే హృదయం ఒక్కటే. యదార్థానికి నీవు ఏదైవున్నావో దానిగానే వుండాలి. ఆవేదన దాని నిదర్శనం; నిర్విరామత దాని ముందు సూచన.

నలభై రోజులకు పైగా నేనీ స్థితిలో వుండిపోయాను. ఆ తరువాత దాని దశమారి అదొక నిర్విరామ వేదానా భావంతోకూడిన ఆంతరంగిక శాంతి రూపాన్ని దాల్చింది. ఇది సుమారు ఇరవై రెండు సంవత్సరాలు నిర్విరామంగా కొనసాగింది. క్లుప్తంగా చెప్పాలంటే నా అభ్యాస కాలమంతా ప్రతిఒక్కరు కాంక్షించే శాంతి, నిశ్చలతలకు మారుగా ఆవేదనాత్మక నిర్విరామతతోనే గడిచిపోయింది. కాని అది ప్రత్యేకంగా నావంతే అయింది. నాతోటి సహచరులెవ్వరుకూడ అందులో ఏమాత్రం పాలుపంచుకోలేదు. దానికొరకు నా హృదయంలో నేనొక విచిత్రమైన ఆకర్షణను కలిగివున్నాను. శాంతి అంటే అదొక ఆవేదన,

నిర్విరామతస్థితిగా నేను అపార్థంచేసికొని వుండవచ్చు. కాని కాలం యిప్పుడు మారి, ప్రతిఒక్కరు శాంతియొక్క అసలు అర్థాన్ని పూర్తిగా గ్రహించి వుండటంచేత, వారు దానివైపుకు మొగ్గుచూపుతూ, ఆకాంక్షిస్తున్నారు! అటువంటి ఆలోచన నా మనస్సులో ఎప్పుడుకూడ ఉదయించలేదు. అందువలన నాకు 'శాంతి'ని అనుగ్రహించమని నా గురువర్యులను ప్రేరేపించినానని, నా పేరుకు మచ్చ తెచ్చుకోకుండా తప్పించుకొన్నాను. నాకున్నదేదో అదంతా నాకొక వరం. అందుకు నా పరమ గురువర్యులకు నేనెంతగానో రుణపడి వున్నాను.

ముఖ్యంగా నేనెంతో ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఒకటుంది. లక్ష్యప్రాప్తికి అభ్యాసి నిర్విరామంతో కూడిన ఆతృత, వేదనతో కూడిన తపనలకు సమానమైన తీవ్ర ఆకాంక్షను

అలవర్చుకోవాలి. సులభంగా విజయాన్ని సాధించడానికి ఈ వేదన లేక నిర్విరామత భావాన్ని పెంచుకోవాలి. వేదన, అస్తిమితత్వాల కోసంకాక, శాంతి నిశ్చలతలను సాధించడానికే ఈ ఆధ్యాత్మిక రంగంలో అడుగెట్టామని ఎవరైనా చెప్పవచ్చని నా భయం. వారి దృష్టిలో అది సరైనదే కావచ్చు. కాని నా దృష్టిలో మొదటిపైన వేదన, అస్తిమితత్వాలు దివ్యత్వాన్ని పొందగోరే వారికి అవసరం కాగా తరువాతపైన శాంతి నిశ్చలతలు మమైక పారవశ్యాన్ననుభవించగోరే వారికి చెందుతాయి. ఈ తరువాతి దానిని సాధించడం ఏమంత కష్టం కాదు. కాని మొదటి దానిని పొందడం పసిపిల్లలాటవంటి సులభ కార్యం కాదు. అనేకులు శాంతి స్థితిని రుచి చూసి వుండవచ్చును. ఇప్పుడు మనం మొదటి దానిని రుచి చూద్దాం. ఆ స్థితి రవంత మాత్రమే అయినప్పటికీ దానికి వేలాది శాంతి నిశ్చలతాస్థితుల్ని వదులుకోడానికి సిద్ధపడవచ్చు. వాస్తవానికి అసాధారణ మహాపురుషులు ఈ ప్రపంచంలో అవతరించడానికి కావలసివే నిర్మాణ కార్యక్రమానికంతటికి ఇది పునాది. నిజమైన ప్రశాంతత్త యొక్క అసలు స్థితి మనం అర్థం చేసికొనే శక్తికతీతం. అక్కడ ఎటువంటి వైరుధ్యాలకు తావులేదు. యదార్థానికి అది ప్రశాంతత కాదు, నిర్విరామత కాదు, సంయోగం కాదు, వియోగం కాదు, ఆనందం కాదు. దానికి విరుద్ధమైంది కాదు. మన వేదనంతా దానికోసమే పెంచుకున్నాం. మీరందరూ ఆ బాధ చవిచూచెదరు గాక! అలవర్చుకోవడానికదేమంత కష్టం కాదు. దానికి కావలసినదంతా దృఢ సంకల్పం, దానిపై తదేక దృష్టి. అప్పుడు నీవన్వేషిస్తున్న వస్తువు నీకు మరీ సమీపంగా ఉన్నట్లు తెలుస్తుంది. అదేకాదు!: నీవన్వేషిస్తున్న వస్తువు నువ్వే అవుతావు. దానికి మార్గంలో అనావశ్యకాలైన కలుపు మొక్కల్ని, పొదలను దగ్ధం చేయగల దహించి వేసే హృదయం కావాలి.

PANCH AGNI VIDYA పంచతత్వా విద్య, పంచ అగ్ని విద్య

భూమి, అగ్ని, నీరు, వాయువు, ఆకాశములు అనేవి పంచతత్వాలు. ఇవి పిండప్రదేశములోని పంచకోశములతో సన్నిహిత సంబంధము కలిగివుంటాయి. ఈ కోశాలు మానవ హృదయక్షేత్రంలో ఏర్పరుపబడి వున్నాయి. ఈ కేంద్రములపై ఆధిపత్యం సంపాదించుట అంటే, వీటితో సన్నిహిత సంబంధముగల పై అయిదు మూలతత్వములపైన అదుపు అని

అర్థము. సమస్త భౌతిక శక్తులు, ప్రత్యక్షముగాను లేక పరోక్షముగాను ఈ పంచమూలతత్వములపై ఆధారపడి యున్నవి. యోగి ఈ ఐదు బిందువులపై ఆధిపత్యముపొంది, మంచి కార్యములకు ఆ శక్తులను వినియోగిస్తాడు.

PARALLEL TO DEATH మరణానికి సమానమైన

మనం ఈ ప్రపంచంలోకి వచ్చినప్పటినుండి, బాధలు లేకుండ ఎన్నడు లేము. మన మూలమునకు తిరిగి వెళ్ళడం సాధించేవరకు కూడ మనం వాటినుండి విముక్తులం కాము. రాముడు, కృష్ణుడు వంటి అవతార పురుషులు కూడ వారు యీ భూమిపై వున్నంత వరకు బాధలు అనుభవింపక తప్పలేదు. నిజానికి బాధ, దుఃఖాల నుండి విముక్తి పొందడమే జీవితపు ప్రధాన అన్వేషణ అయ్యింది. "స్వతంత్రానికి మార్గం కారాగారం ద్వారానే వుంది", అని గాంధీ మహాత్ముడు ఒకసారి అన్నట్లు చెప్పడం జరిగింది. ప్రపంచాన్ని ఒక కారాగారంగా తీసికొన్నట్లయితే, పైన చెప్పింది ఆధ్యాత్మిక భావంలో కూడ ఎంతో సముచితంగ సరిపోతుంది. పూర్తి నిరాశతో జనులు తరచు జీవితాన్ని చాలించాలని కోరుతుంటారు. కాని అభిప్రాయంలో అటువంటి పరిస్థితులలో మరణానికి సమానమైన జీవితాన్ని ప్రసాదించమని దైవాన్ని ప్రార్థించడం ఇంకా ఎంతో మేలు.

PARABRAHMANDA పరబ్రహ్మాండ-మండలం

నా అనుభవం నాకు తెలియజేసేదేమిటంటే, పరబ్రహ్మాండ-మండలం తర్వాత మరో మూడు ప్రాంతాలు ఉన్నాయి, వాటిలో ప్రతిదాని పరిస్థితికి అనుగుణంగా నేను పర్షియన్ భాషలో పేర్లు పెట్టాను. ఆ తర్వాత లెక్కలేనన్ని బిందువులు ఉన్నాయి, వాటిలో ప్రతిదానికి దాని స్వంత ప్రత్యేక పరిస్థితి ఉంటుంది. నేను సాధారణంగా ఈ బిందువులను ఒక్కొక్కటిగా తీసుకుంటాను.

PARALLELISM సమాంతరము

సృష్టి ఏర్పడక పూర్వము ఆది దైవస్థితి మాత్రమే ఉండెడిది. అందులో సమస్త సారము ఇమిడ్చుకొని ఉన్నది. "క్షోభ"తో వీటి వ్యక్తీకరణ మొదలయింది. ఈ క్షోభ అంతర్గత చైతన్యంలో

ఒకవిధమైన మధనమును రేకెత్తించినది. చైతన్యం పునరుజ్జీవనం పొందింది, దానితో శక్తికి ఉత్సాహము పుట్టి, సృష్టి వ్యక్తీకరణకు చర్య మొదలయింది. ఈ చర్య పరతత్వంతో పరిపూర్ణ పొందిక కలిగి ఉన్నప్పటికి, ఈ స్థితికి వచ్చుటలో అది భిన్నమైన మార్గాన్ని అనుసరించినది, కాబట్టి బాహ్య ఆకారంలో దానికంటే భిన్నంగా కనిపించింది. దానికి మానవ రూపకల్పనతోగల సన్నిహిత సంబంధంవల్ల దీనిని మానవతా పథము (Line of humanity) అనవచ్చును.

ఇప్పుడీ రెండు పథములు - దివ్యత, మానవతలు - ఒక దాని సరసన ఒకటిగా, సమాంతరముగా, చైతన్యవంతంగా నడుస్తున్నవి. సృష్టి చేయుటయే మూలము యొక్క ప్రధానమైన వుద్దేశము కావున, మానవతా పథము ప్రాధాన్యతను సంతరించుకొని, సూక్ష్మస్థితిలో, మానవునితోబాటు సృష్టి మొదలైనది. మరొక విధంగా చెప్పాలంటే మానవతాపథము సమస్త నిర్మాణానికి మూలాధారమయిందని అనవచ్చు. అయితే దీని చర్యలు, దీనితో సమాంతరంగా పురోగమిస్తున్న దైవత్వ పథము యొక్క అంతర్గత చర్యలకు అనుగుణంగా ఉండినది. అందువల్ల శక్తి సక్రమంగా పనిచేస్తూ అకారాలను స్వరూపాలను బహిర్గతం చేయడం కొనసాగించింది. మానవతాపథము దివ్యత్వపథముతో పొందిక గలిగి పనిచేయక పోయివుంటే, నిజంగా అది అంత బాగుగా పనిచేసి ఉండేది కాదు. క్లుప్తంగా చెప్పాలంటే, మానవత దైవత్వంతో సమాంతరంగా పయనిస్తూ దానితో ఏకీభవించి పనిచేసింది.

చర్యలు అనేకరెట్లు పెంపొందుతూ పోయినవి. మిగిలినవాటితో సహా మానవుడుకూడా క్రమంగా స్థూలరూపం పొందడం ప్రారంభమైంది. మానవ సృష్టిలో అంతర్భాగముగా దైవత్వము వుండుటవలన, పరమాత్మ మానవునిలో అంతర్యామిగా వున్నాడని అంటారు. ఇంచుమించు అన్ని మతాలవారు ఈ అభిప్రాయాన్నే కలిగియున్నారు. దివ్యత్వపథముతో మానవతాపథము సంబంధము కలిగియుంటూ, దివ్యత్వముపైపు పయనిస్తున్నపుడు మన అంతిమధ్యేయం నెరవేరుతుంది.

ఈ రెండూ దైవమునుండి, అంటే అనంతత్వంనుండి ఉద్భవించినవే కావడం వల్ల దివ్యత్వము వలెనే మానవత్వం కూడా పరిశుద్ధ రూపంలో ఉండినది. దానిలోని చైతన్య శక్తి

స్థాయి నామమాత్రముగా లేదా నిద్రాణస్థితిలో ఉండినదని కూడా అనవచ్చును. గా చర్యలు ప్రతి చర్యలవల్ల ప్రతి చర్యలవల్ల ఏర్పడిన తీవ్ర సంచలనములు (Jerks) ఒక విధమైన జాగృతిని కలిగించినవి, ఫలితంగా వ్యత్యాస, వ్యతిరేఖభావములు బయటపడడం మొదలయింది. శీతోష్ణములు విభిన్న మార్గాలలో సాగుతూ ఆకారాలను పెంపొందించినవి. ఇవన్నీ మానవనిర్మాణంలో ప్రవేశించడంవల్ల అతని ఉనికి వీటన్నింటి మిశ్రమముగా తయారైనది.

వీటన్నింటిని వాటి వాటి తొలిస్థితులకు తీసుకొనిరావడమే ఇప్పుడు మనము చేయవలసిన పని. లేదా అవి దివ్యత్వముతో తమ సంబంధాన్ని తిరిగి ఏర్పరచుకొనేటట్లు వాటిని సమత్వస్థితికి, నిర్మల స్థితికి పునరుద్ధరించాలి. దీనిని సాధించడానికి వాటిలోనికి తగిన సమతాస్థితిని ప్రవేశ పెట్టడం మాత్రమే సరియైన పద్ధతి. పరతత్వ ప్రాప్తికి సహజ విధానమైన మన సహజమార్గములో మనము ఆ పనే చేస్తాము.

మానవుని పరిపూర్ణంగా దైవీకరణము గావించటమంటే ఏమిటో ప్రజలందరికి పూర్తిగా అర్థంకావడానికే ఈ ప్రకృతి రహస్యాన్ని ఇక్కడ నేను వివరించడం జరిగింది. సహజమార్గ మౌలిక సూత్రాలను వివరించే అవకాశం నాకు కలిగినందుకు చాలా సంతోషంగా వుంది.

ఆ విధంగా సహజమార్గ పద్ధతిలోని ధ్యాన ప్రభావం వలన మానవతారేఖ దిశలో పనిచేసే బలం యొక్క తీవ్రతను తగ్గించుకుంటూ వెళ్తాం. దివ్యత్వం ఆ విధంగా వృద్ధి చెందనారంభించగా, సమాంతరతతగ్గిపోనారంభిస్తుంది. ఇంకో మాటలో చెప్పాలంటే, మానవత్వం దైవశక్తితో నిండిపోనారంభిస్తుంది. కాలక్రమేణా ఆ దివ్యశక్తి అంతటా నెలకొనడం ఆరంభిస్తుంది. ఈ స్థితులు పూర్తిగా స్థిరపడినప్పుడు, సమాంతరం వెళ్ళిపోయి, మానవత్వం తన సృష్టించేశక్తితో బాటుగా ప్రాధాన్యత లేనిదిగా అవుతుంది. ఈ విధంగా చూస్తే, అనంతుడైన భగవంతుడూ, అలాగే తను చేరుకోగలిగే అత్యున్నత స్థాయిలోనున్న మనిషి కూడా మానవత్వం పరిధిలోనే ఉన్నట్లు. మానవ పరిమితులు పోగానే, ఆత్మ విస్తరణ అపరిమితమవుతుంది. ఎంతగా అంటే, విశ్వమంతా అతడిలోనే ఉన్నట్లనిపిస్తుంది. అప్పుడు విశ్వంలో ఎక్కడ ఏది సంభవించినా, అది అతడి

హృదయంలో ప్రతిధ్వనిని కలిగిస్తుంది. అప్పుడు ప్రకృతిలోని ప్రతీదీ అతడి ఎరుకలోనూ, దృష్టిలోనూ ఉంటుంది.

PARISHID

అధికారులు ఎవరై ఉండవచ్చు? వారు దేవుళ్ళు, దేవతలు అని అనుకోవచ్చు. కాని నిశ్చయంగా వారు కాదు. వాస్తవానికి యంత్రంలోని వివిధ భాగాల వలే దేవుళ్ళు, దేవతలు ప్రకృతి యొక్క వివిధ శక్తులు. దేని ప్రసక్తి లేకుండ, వారు తమకు నియమించబడిన కార్యాన్ని యధా విధిగా నిర్వహిస్తూ ఉంటారు. వారికి దానిని మించి ఒక్క అంగుళం కూడ పోవుటకు సామర్థ్యం చాలదు. మూలంలో ఉన్న అసలు అధికారి "మనిషి". ప్రకృతి యంత్రాంగాన్ని సరిగ క్రమబద్ధం కావించి, దాని భాగాలు సక్రమంగా పనిచేయునట్లు చేసే బాధ్యత అతడిదే. ఇది కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు, కాని అది నిస్సందేహంగ యదార్థం.

ఈ స్థానముపై సర్వాధికారము సంపాదించిన పిదప మానవుడు సహజముగానే తనలో పదార్థ విజ్ఞానమునకు సంబంధించిన జ్ఞానమును ఆంతరంగికముగా పొందును. దీనిని అతడు తగు మాత్రపు సాధన, అనుభవములను పొందిన మీదట తన యిచ్చ వచ్చిన రీతిని ఉపయోగించుకొనవచ్చును. కాని, ఆధ్యాత్మికతకు చెందినంత వరకు ఈ సిద్ధులు అతనికి పనికిరావు. సమర్థవంతమైన శిక్షణా విధానమునందు అభ్యాసి బాహ్యమైన శక్తులగూర్చి ఎరుగనిస్థితిలో వుంచబడి, గురువునుండి ప్రసారితమైన శక్తి సహాయపడుచుండగా స్వచ్ఛమైన ఆధ్యాత్మికతత్వము తప్ప తదితరము అతనిని ఆకర్షించ కుండునట్లు చేయబడును. అప్పుడాతడు తనకప్పగించిన చిన్నచిన్న దైవకార్యము లొనరించుటకు తగియుండును. ఈ దశయందు ఆతని కార్యరంగము ఒక చిన్న ప్రదేశము. ఉదాహరణమునకు, ఒక పట్టణము గాని, ఒక జిల్లా గాని, అటుగాక కొంత పెద్ద విభాగముగాని కావచ్చును. అతని పని ఎట్టిదనిన అతని యాజమాన్యము క్రిందనున్న ప్రదేశమంతటనూ సంపూర్ణ ప్రకృతి ధర్మానుసారముగా ప్రతిదానిని చక్కదిద్దుటే. అతని పరిధిలో లోపములున్నచోట అతడు పూరించును. అవాంఛితములున్న వాటిని తొలగించును. అతడు ఋషియని పిలువబడును. అతని పదవి 'వసువు' అనబడును.

ధ్రువుని స్థానము దీనికంటే ఉన్నతమైనది. అతడు బ్రహ్మాండ మండలముపై యాజమాన్యము వహించును. అతడు మునుల వర్గమునకు చెందును. అతని కార్యరంగము చాల విస్తృతమైనది.అతడు వసువులపైనెల్ల అధికారము వహించును. అతని కర్తవ్యమేమన అంతరంగముననున్న వాతావరణమును అవాంఛనీయ భావముల నుండియు, ఆలోచనల నుండియు పరిశుద్ధము కావించుట. దైనందిన కార్యక్రమమునకు అతడు తాత్కాలికముగా తనకప్పగింపబడిన పెక్కితర కార్యములు కూడ నిర్వహింపవలసియుండును. శరీర నిర్మాణమునగల హృదయనికట స్థానము (Hylem shadow) లోనున్న ప్రదేశమును సంపూర్ణముగా ప్రకాశింపజేసి ఈ స్థితిని పొందనగును.

దీనికి పైన ధ్రువాధిపతి స్థానము కలదు. అతడు ధ్రువుల కార్యకలాపములను పర్యవేక్షించును. ఈ స్థితి నాభిస్థానముపై యాజమాన్యము గడించిన మీదట సాధింపనగును. ఇతని కార్యరంగము ప్రపంచమునకంతకు వ్యాపించును. కాని పనిమాత్రము ధ్రువుని పనిని పోలినది. వాతావరణమును పరిశుద్ధపరచుటకు సంబంధించిన దైనందిన కార్యక్రమమునకు తోడు ఇతడును అప్పుడప్పుడు సంభవించెడి హఠాత్సంఘటనలను, సంభవములను గమనించవలెను. ఈ దైవీయ కార్యకర్తలు మహాశక్తి సంపన్నులై గొప్ప పరిణతి చెందిన ఆత్మలు, వారు తనను భావము అణుమాత్రమును లేకుండ ప్రకృతి యొక్క యిచ్ఛానుసారముగా పనిచేయుదురు. వారి పనులు యాంత్రికముగా జరిగిపోవును. ఏ విషయమునందును వారికి వ్యక్తిగత స్వేచ్ఛకాని, నిర్ణయాధికారము కాని లేదు. ప్రకృతికి అత్యంతావశ్యకమైనట్టి ప్రత్యేక పరిస్థితులందే ధ్రువాధిపతి కంటె ఉన్నతమైన పరిషద్ పదవి ఒసగబడును. ఇతడు పైన పేర్కొనిన వివిధ కార్యకర్తల కార్యకలాపములన్నియు క్రమబద్ధము చేయుచు, మార్గదర్శకత్వము నెరపి ముఖ్యమైన పనులను తాను నిర్వర్తించుచు, వివిధ కార్యములను వారికి నిర్దేశించుచుండును. గొప్ప సాహసకృత్యముతో కూడిన కార్యములు, యుద్ధముల వంటి అన్ని ముఖ్య విషయములందును విధివిధాయకసమ ఫలితముల సమకూర్చుటకై అతని యిచ్ఛా శక్తి పనిచేయును. నిర్మాణాత్మక, వినాశాత్మక ప్రకృతి ప్రణాళిక లన్నియు అతడే

నిర్వహించును. అతని కార్యరంగ మీ ప్రపంచమునకు మాత్రమే పరిమితమైనది. మానవుడు సహస్ర దళ కమలము యొక్క కేంద్ర బిందువుపై యాజమాన్యము గడించిన మీదట ఈ స్థితి సంపాదించనగును.

మహాపరిషద్ పదవి పదవులలో కెల్ల ఉన్నతము. అది చిట్టచివరి దైవీయ పదవి. చాల అరుదుగా పొందదగినది. ప్రకృతి అత్యంతావశ్యకముగా పరిణామము చెందవలసి యున్నపుడుగాని, ప్రపంచమును పరిశుద్ధము కావింపవలసి వచ్చినపుడుగాని ఈ పదవి ఒసగబడును. ఈ పదవినందిన అతడు అత్యంతోన్నత శక్తి సంపన్నత అనుభవించును. ఇది తల వెనుక ప్రాంతమున కుడివైపు నుంచి నేను "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" లో తెలిపిన విధముగా ప్రారంభమగుచున్నది. రాజయోగమున పొందదగు అద్భుతమైన సిద్ధులు అట్టివి. శ్రద్ధగల ప్రతియొక్కడును సరియైన మార్గము ననుసరించి, సరియైన గురువు నాశ్రయించినచో వీటిని పొందనగును.

PARTICLES కణాలు

శరీర కణాలు నాశనంమవుతూనే ఉంటాయి నిరంతరం తయారవుతూ ఉంటాయి, కొత్త కణాలు నిరంతరం తయారవుతూనే ఉంటాయి. మనం వాటిని ప్రేమ యొక్క వెచ్చదనంతో ప్రేరేపించినప్పుడు, కణాలు దాని ప్రభావాన్ని చూపడం మరియు రూపాంతరం చెందడం ప్రారంభిస్తాయి. మన మొత్తం జీవి ఆ విధంగా రూపాంతరం చెందే సమయం రావచ్చు. అంటే నిజమైన అర్థంలో పరివర్తన లేదా పూర్తి మార్పు. పాత కణాల స్థానంలో వచ్చిన కొత్త కణాలు, ప్రేమ ప్రభావంతో నింపబడతయి, ఖచ్చితంగా మెరుగ్గా ఉన్నతంగా ఉంటాయి. కానీ దానితో ఉండటం అనే ఆలోచనను కూడా మనస్సు నుండి తొలగించాలి. దీనిని అర్థం చేసుకోవడం లేదా వివరించడం కొంచెం కష్టం, సాధించడం, పొందడం అంత కష్టం కాదు. కాబట్టి, మనల్ని మనం తిరస్కరించుకున్నప్పుడు, మన యొక్క ప్రగతిశీల పెరుగుదలకు మన స్థితి మనకు అనుకూలంగా మారుతుంది.

గురువుపై నాకు నమ్మకం ఉంది. ఆయన కోరుకున్నప్పుడు, అదే జరుగుతుంది. కలరా దాడికి ముందు ఒక రాత్రి, గురువు మరణించినప్పుడు, నేను కన్నీళ్లతో హృదయంలోని రాతి భవనాన్ని మృదువుగా చేస్తున్నాను. అధిక అశాంతి ఉంది మరియు శరీరంలోని ప్రతి కణంలో గురువు యొక్క ప్రతిరూపం ఉందని నేను అకస్మాత్తుగా భావించినప్పుడు కళ్ళు మూసుకున్నాయి. గురువు లేని ఒక్క కణం కూడా లేదు. ఆ స్థితి చాలా రోజులు నిరంతరం అనుభూతి చెందింది.

గురువు ఒక ప్రసారాన్ని ఇచ్చారు, అది మొత్తం శరీరంలోని అన్ని కణాలలో ప్రతిధ్వనిని సృష్టించింది, పక్షులు లోపల ఉన్నట్లుగా, మరియు శరీరంలోని ప్రతి కణాన్ని ఎవరో మింగుతున్నట్లు అనిపించింది.

PASSIONS అభిరుచులు

కోరికలు అంతరించిపోతే, తెలివితేటలు పూర్తిగా పోతాయి. కారణం ఏమిటంటే కోరికలు ప్రేరణను సృష్టిస్తాయి మరియు ప్రేరణ తెలివితేటలను సృష్టిస్తుంది. కాబట్టి వాటిని క్రమబద్ధీకరించాలి. మరో మాటలో చెప్పాలంటే, జంతు కోరిక మానవ అభిరుచిగా రూపాంతరం చెందాలి.

మనిషికి అభిరుచి అంత ముఖ్యమైనది మరొకటి లేదు. అన్ని మతాల గ్రంథాలలో కోరికలు వివిధ మార్గాల్లో సంబంధం కలిగి ఉన్నాయి. నిజమైన చిత్రం మరొకటి. శక్తి యొక్క మొదటి కుదుపు అభిరుచి. ఇది సృష్టికి అవసరమైన అన్ని శక్తులతో నిండి ఉంది. ఇది అత్యున్నత తెలివితేటల నుండి వచ్చింది ఎందుకంటే అది దేవుని చిత్తానికి క్షణం ఇవ్వడానికి మూలకం. ఇది మన వాటాకు కూడా వచ్చింది, కానీ "నేను" దానిని వివిధ కోణాల నుండి చూసినందున దాని అందం కోల్పోయింది. అత్యున్నత తెలివితేటలు మరియు అభిరుచి యొక్క కేంద్రం ఒకటే. దానిని ఏ విధంగానూ లేదా ఏ పద్ధతి ద్వారానూ నాశనం చేయలేము, ఎందుకంటే అది మనిషికి అవసరమైన దానిని చర్యలోకి ప్రేరేపిస్తుంది. మనిషి దాని వైపు శక్తితో కదిలించకపోతే అతను ఆధ్యాత్మిక జీవితంలోకి ప్రవేశించలేడు.

కామోద్రేకాలు నిర్మూలించబడినట్లయితే, మేధాశక్తి పూర్తిగా నశిస్తుంది. దీనికి కారణం కామోద్రేకాలే ప్రేరణను సృష్టిస్తాయి. ప్రేరణ మేధాశక్తిని సృష్టిస్తుంది. అందువలన మనం వాటిని క్రమబద్ధం మాత్రమే చేయాలి. వేరు మాటలలో చెప్పాలంటే, పాశవిక కామం మానవీయ కామంగా మార్పును పొందాలి.

దుష్ట మోహం అనుభవించబడుతోంది. కానీ దాని స్థితి ఎక్కువగా దాని అణువులతో పాటు అంతరిక్షంలో విడుదల చేయబడిన విద్యుత్తు లాంటిది, అంటే, శరీరం లోపల ఇంద్రియాల ప్రవాహం ప్రవహిస్తోందని ఒక క్షణం ఊహించుకోండి కానీ అది నన్ను తాకదు. మోహాలు వాటిలో ఎక్కువగా పాల్గొంటున్నప్పుడు ఆలోచన వాటిలో ఎక్కువగా ఉంటుంది మరియు ఆ పరిస్థితి జంతువులా ఉంటుంది. ఆలోచన చాలా కాలం పాటు వాటిలో ఎప్పుడూ పాల్గొనలేదు. దీని కారణంగా ఎవరికైనా ముళ్ళు వేయబడినట్లుగా బాధ ఉంది, మరియు అతను వాటిపై నడవవలసి వస్తుంది. ఈ పరిస్థితి నాపై ఉంటే నేను ఏ దుర్మార్గపు ప్రాంతంలోకి దిగుతానో నాకు తెలియదు. ప్రార్థన ద్వారా (క్లియర్) శుద్ధి చేయబడిన హృదయ ప్రాంతంలో ఒక రకమైన పొగమంచు ఉన్నట్లు అనిపిస్తుంది, కానీ మళ్ళీ తిరిగి వస్తుంది. నాభిలో ఒక సంచలనం అనుభూతి చెందుతుంది. ఇంద్రియాల యొక్క ఏదైనా బిందువు మండించబడిందా లేదా నా గత దుష్ట చర్యలు నన్ను అధిగమించాయా అని నాకు తెలియదు.

PATH మార్గం

గొప్ప గురువులు ఎల్లప్పుడూ ఉన్నత దృక్పథం యొక్క సాధనాలు మరియు పద్ధతులను రూపొందించడానికి చురుకుగా ఆలోచిస్తూనే ఉన్నారు, అయితే పరిష్కారం చాలా దగ్గరగా ఉంది. నిజంగా మీకు దగ్గరగా ఉన్న మార్గం దేవునికి దగ్గరగా ఉన్న మార్గం. నా పూజ్యమైన గురువు, ఫతేఘర్‌కు చెందిన మహాత్మా రామ్ చంద్రజీ మహారాజ్, జీవిత లక్ష్యాన్ని సాధించడానికి సులభమైన మార్గాలను అందించడం ద్వారా ఈ విషయంలో మానవాళికి అద్భుతమైన సేవ చేశారు.

మీ ప్రార్థన, భక్తి మరియు పవిత్ర ఆలోచనల ద్వారా మీరు ఇతరులను దారిలోకి తీసుకురావచ్చు. సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రజలందరూ క్రమంగా సరైన మార్గంలోకి వస్తారు. ప్రతి ఒక్కరి భావోద్వేగాలు సంస్కారాలు భిన్నంగా ఉంటాయి తదనుగుణంగా ప్రతి ఒక్కరికీ ఒక ప్రత్యేక సమయం ఉంటుంది. సంస్థలో అనుసరించే వ్యవస్థను సహజ పధతి లేదా సహజ మార్గం అని పిలుస్తారు.

మనం అంతిమ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకోకుండా సాధన సాధనను కొనసాగిస్తే, మన స్థానం గమ్యం గురించి ఎటువంటి ఆలోచన లేకుండా ప్రయాణించే ప్రయాణికుడి స్థానం అవుతుంది. గమ్యాన్ని దృష్టిలో ఉంచుకున్నప్పుడే ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొనవచ్చు. ఇప్పుడు మనల్ని మార్గంలో దృఢంగా ఉంచేది ఏమిటి? మనల్ని ముందుకు నెట్టే మరియు మనకు సహాయం చేసే మరియు నడిపించే ఆ శక్తి ఏది?

మన చింతనా శక్తి - చింతనా - మనస్సు మాత్రమే, తరచుగా దుష్టమైనవి నీచమైనవిగా పరిగణించబడుతున్నాయి. వాస్తవానికి, దానిని అతి చురుకైనదిగా, నిర్ణయాత్మకం కానిదిగా ఊగిసలాడేదిగా చేయడం ద్వారా మనమే దాని అలవాట్లను పాడు చేసుకున్నాము; - లేకుంటే అది మనలోని ఉత్తమమైన, ఏకైక మరియు అత్యంత ఉపయోగకరమైన సాధనం, ఇది మాత్రమే దైవిక ఆదేశాలను ఉన్నత స్థాయిల యొక్క అన్ని సూక్ష్మ అనుభవాలను మనకు తెలియజేస్తుంది. దాని చెడిపోయిన స్థితిలో, అది నిస్సందేహంగా మనల్ని భ్రాంతులకు దారి తీస్తుంది, వీటిని తరచుగా అభివృద్ధి దశలుగా తప్పుగా అర్థం చేసుకుంటా ము. కానీ మనస్సును శుద్ధి చేసిన స్థితికి తీసుకువస్తే, అది ఈ మార్గంలో ఒకరిని ఎప్పటికీ తప్పుదారి పట్టించదు.

సంకల్పం, విశ్వాసం అనేవి సాక్షాత్కార మార్గంలో సులభమైన విజయానికి దోహదపడే ప్రాథమిక అంశాలు. తుది లక్ష్యం గురించి మన మనస్సులో స్పష్టమైన మరియు ఖచ్చితమైన భావన ఉండటం చాలా అవసరం. మనం కోరుకునే తుది లక్ష్యానికి నేరుగా దారితీసే సరైన మార్గాన్ని మనం ఎంచుకోవాలి. కాబట్టి, మీరు సాక్షాత్కారం కోసం స్వీకరించిన మార్గం నిజంగా సరైనదేనా అని నిర్ధారించడానికి సాధ్యమైన ప్రతి మార్గాన్ని ప్రయత్నించడం ప్రారంభంలోనే

అవసరం. ఒక వస్తువు యొక్క యోగ్యతలను అంచనా వేయడంలో మనం పూర్తిగా ఆలోచించాలి, మనకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను ఉపయోగించాలి. చివరికి దాని యోగ్యతలను మనం ఒప్పించినప్పుడు, మనం విశ్వాసం మరియు స్థిరత్వంతో దానికి కట్టుబడి ఉండవచ్చు. ఈ విధంగా ఉంచబడిన విశ్వాసం నిజమైనది శాశ్వతమైనది, అయితే బాహ్యంగా ఆకర్షణీయమైన లక్షణాలు అందమైన భౌతిక విజయాల ప్రదర్శన ద్వారా అందించబడిన ప్రేరణ ద్వారా ప్రోత్సహించబడిన విశ్వాసం అస్సలు విశ్వాసం కాదు, కానీ దానిని పట్టుదల అని సరిగ్గా పేర్కొనవచ్చు. దానికి స్థిరమైన పునాది లేదు మరియు ప్రతికూల పరిస్థితులలో అదృశ్యమవుతుంది

PATRAపాత్రుడవు (అర్హత కలిగిన వ్యక్తి)

నిన్ను మరువ వద్దని కోరావు. నా ప్రియతముని నేను కూడ ఏవిధంగాను మరువరాదని కోరుకుంటాను. నీ యీ కోరిక తప్పక నెరవేరుతుందని భావించు. నీలో అహంకారమనేది ఏదీ లేదు. నీ స్థితి ఏమైనప్పటికి అది దైవంనుండి వచ్చిందనే భావించు. నీ స్థితి నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. నువ్వు నిజంగా పాత్రుడవు (అర్హత కలిగిన వ్యక్తివి). ఆ విధంగా గాకుండ జనులు నావద్దకు వస్తూంటారు, వెడుతూంటారు, కాని నన్ను తనతో కూడ ఎవ్వరు తీసికొని పోరు. నీవు నిజంగా నన్ను నీతో తీసికొనిపోయావు. నీ ప్రస్తుత స్థితి నీ పనికి అవరోధంగా మారినట్లయితేను లేక భరింప శక్యం కానిదైతేను నాకు తప్పక వ్రాయి. నేను దాన్ని సరిదిద్దగలను. దైవకృపవలన నీకు తప్పక కొంత ప్రశాంతత వస్తుంది... ఇది నీకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తుంది. నీవు సంస్థకు అపారమైన సేవను చేస్తావనడంలో సందేహం ఏమీ లేదు. నన్ను స్మరించినంతనే నేను నీ ప్రక్కనే ఉన్నట్లు నీ అనుభవానికి రావచ్చు. దైవము నీకు స్థిరత్వాన్ని ప్రసాదించు గాక! నీవు వేగంగా పురోగతిని సాధించుదువు గాక! చివరకు నీవు సంస్థకు చాల విలువైన వ్యక్తిగా కాగలవు. చేయవలసినదేమైనా ఉంటే అది నీవు, నీ సహచరులే చేయాలి. ఏమైనప్పటికి నేను ఆధ్యాత్మికత యొక్క విత్తనాన్ని నాటాను. ఆ వృక్షం త్వరలోనే తప్పక ఫలిస్తుంది. కాని దాని సంరక్షణ బాధ్యత యిప్పుడు మీ అందరిపైనే ఉంది. నీ మిత్రులకు

నీవొక సజీవ సందేశంగ అయినందుకు భగవంతునికి ధన్యవాదాలు. వారు ఈ సంస్థయొక్క ప్రాముఖ్యతను అర్థం చేసికోడానికి అది సరిపోతుంది.

PATRIMONY పిత్రార్జితమైన

మానవ సంతతియొక్క పిత్రార్జితమైన ఈ ఉత్తమమైన ఆధ్యాత్మిక బహుమానము అన్నివిధములా సంతులత స్థితిలో నుండు మానవులకు మాత్రమే ప్రత్యేకించబడినది. అయినప్పటికి దాని గురించి సరియైన దృష్టి మరియు ప్రయత్నము మన స్వంతము చేసుకొను అదృష్టము కష్టతరమైనది. "నిజమైన మానవునిగా వుండుట మానవాళికి లభించుట కడు దుర్లభము". అని సరిగా చెప్పబడినది.

PEACE శాంతి

ప్రస్తుత ప్రపంచము అశాంతి అయోమయాలతో కూడిన స్థితిలో వుంది. ప్రతియొక్కరు శాంతికోసం బాధపడుతున్నట్లున్నది. అయితే, శాంతికై చేసే ప్రయత్నాలన్నీ విజయవంతమౌతున్నట్లు లేవు. దీనికి కారణం ఈ ప్రయత్నాలన్నీ బాహ్యమైనవే. వాస్తవానికి ఈ సమస్యకు ప్రపంచంతో గల సంబంధం చాలదూరం. నిజానికిది మొదట వ్యక్తికి సంబంధించిన సమస్య. తరువాతనే సమాజానికి చెందినది. కాబట్టి దాని పరిష్కారం కూడ అదే క్రమంలో ఉండాలి. ప్రపంచశాంతి వ్యక్తిగత శాంతితో చాల సన్నిహిత సంబంధం కలిగివుంది. కాబట్టి, వ్యక్తియొక్క అంతర్గత మానసిక స్థితిని మనము లెక్కలోనికి తీసుకోవాలి. మానవుని మనస్సును ప్రశాంతత మరియు క్రమ స్థితికి తీసుకువస్తే బయటి ప్రపంచములోని సమస్తము అదే రీతిలో దానికదే ఒక క్రమస్థితికి వస్తుంది. ప్రపంచానికి నిజమైన ఆధారము పోయింది. ఇది చాల విచారకర విషయము. దానిని పునరుద్ధరించడానికి, మానవుల వ్యక్తిగత మనస్సులలో శాంతి ప్రశాంతతల భావన పెంపొందడానికి తగిన పద్ధతులను అనుసరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనికై మనము చేయవలసినది ఏమంటే, ఆయా వ్యక్తుల మానసిక స్వభావాలను తగు విధంగా సరిదిద్దితే, అవి తమ ప్రభావముతో వారి మనస్సులను సరియైన రీతిలో మలచి క్రమపరుస్తాయి. వ్యక్తిగత మనస్సు విశ్వమనస్సు స్థాయికి ఎదిగినప్పుడే ఇది

సాధ్యము. ఆ విధంగా ఊహించు! అప్పుడు సమస్యేలేదు. ప్రస్తుత స్థితిలో, శాంతి ప్రశాంతతలు తమలోనే లోటుగానున్న వ్యక్తిగత మనస్సులు, ప్రపంచములో శాంతిని సాధించాలని ప్రయత్నిస్తున్నాయి. ఇది పరిహాసాస్పదంగా లేదూ? మానవులకు అందుబాటులో ఉండే ఒకే ఒక్క మార్గము ఆధ్యాత్మిక జీవనాన్ని అనుసరించడమే. అయితే, దురదృష్టవశాత్తు, ఈనాడు అదీలేదు. ఫలితంగా అయోమయతకు దారితీసింది.

ఈ ప్రయోజనం కోసం అనేక మార్గాలు మరియు అభ్యాసాలు సూచించబడ్డాయి మరియు సూచించబడ్డాయి, కానీ అతి ముఖ్యమైన లక్షణం దాదాపు ప్రతిచోటా లోపించింది. ఏ సాధన (సాధన) వ్యవస్థకైనా మనస్సు యొక్క ధోరణులను సరిగ్గా రూపొందించడం ప్రాథమిక అంశం. కాబట్టి మనస్సు యొక్క నియంత్రణ అన్ని ఆధ్యాత్మిక సాధనలకు ఆధారం అయి ఉండాలి. దాని ఆదిమ స్థితిలో పూర్తిగా స్వచ్ఛంగా మరియు క్రమబద్ధంగా ఉన్న మనస్సు ఇప్పుడు మన తప్పుడు మార్గాలు మరియు పనుల ద్వారా చెడిపోయి కలుషితమైంది. దాని ఆదిమ స్థితిని తిరిగి పొందడానికి ఇప్పుడు దానిని సరిదిద్దాలి.

మనము ఆధ్యాత్మికంగా ప్రగతి సాధిస్తున్న కొలది ఈ ప్రశాంత స్వభావము కూడ మారుతూపోయి చివరకు 'శాంతిగాని శాంతి లభిస్తుంది. మనము ఆధ్యాత్మికముగా ప్రగతి సాధించాలంటే పరిమితిలోని అపరిమితితో (అనంతత్వముతో) మొదలు పెట్టాలి. ఈ విధంగా మనము సత్ తత్వంతో సంబంధ మేర్పరచుకుంటాము.

PEACE SATISFACTION AND RESTLESNESS

నేను మా గురువు గారు దగ్గరకు వెళ్ళేటప్పటికి ఆయన దగ్గరకు ప్రజలు సాక్షాత్కారము కొరకే వచ్చెడివారు. యిప్పుడు నా దగ్గరకు వచ్చేవారిలో చాలామందికి మనశ్శాంతి మాత్రమే కావలెను. కాల ప్రభావము ఆ విధమైన మార్పును తీసుకువచ్చినది (కాలము ఆవిధముగ మారిపోయినది) అశాంతి ఎల్లెడల అలుముకొనియున్నది. ప్రతి ఒక్కరు మనశ్శాంతి కే ఆరాటపడుచున్నారు. కాని యిక్కడ ఉన్న చిక్కు అంతా ప్రశాంతత అనగా ఏమిటో ఎవరికి తెలియదు. ఒకరు ప్రతిదినము భగవంతుని ఆరాధించుచూ, ఒక రోజు ఆరాధించక

పోయినట్లయిన అతనిలో అశాంతి బయలుదేరును. అతని ఆరాధనకు ఆటంకము కలగకపోయినట్లయిన అతనికి సంతృప్తి కలుగును. ప్రజలు సంతృప్తి నే శాంతి అనుకొందురు. అందువలన వారికి శాంతి లేదు. కేవలము సంతృప్తియే. వాస్తవముగ అశాంతి,శాంతి నుండి లేక విరామ స్థితి నుండి వచ్చును. అది దైవత్వములోనికి దాని మార్గమును తొలగికొనిపోవును. శాంతి అను పదార్థము మనకు కావలెను. దానికి అశాంతి అనెడు ఆయుధమును (సాధనమును- పనిముట్టును) ఉపయోగింతుము.అశాంతి నుండి మనము పొందునది శాంతి.అశాంతిదైవత్వము వైపు పురోగమించునట్లు చేయును. ప్రశాంత స్థితి నిద్రాణము (నిద్రకు సంబంధించినది) సంతృప్తి స్థితి చైతన్యము. ప్రశాంతత దాని అంతిమ స్థితి యందు అది శాంతి కాని శాంతి, మరియు సంతృప్తి దాని చివరి దశయందు, స్థూలము భారము, శాంతి భగవంతుని నిశ్శబ్దత వైపు ను తాకును, సంతృప్తి భగవంతుని చైతన్యము వైపు తాకును. నీవు నిజమైన స్థితిని పొందవలెనన్న చైతన్యము ఉండవలెను. సంతృప్తి మానవుని సృష్టి. శాంతి భగవంతుని సృష్టి.

PEEP INTO REALITY పరతత్వములోనికి తొంగిచూచుట (వాస్తవికతను పరిశీలన)

దివ్యత్వము మనవైపు ఎప్పుడు మరులుతుందో అప్పుడు మన పయనము సుగమమవుతుంది. భక్తిపూర్వక హృదయంతో అనంతత్వాన్ని సాధించాలని నిశ్చయించినప్పుడ మన యాత్రలో అనేక ఆధ్యాత్మిక స్థితులను అనుభూతి చెందుతావ తాను వెనుదిరిగి ప్రకృతికి అనుగుణంగా అతి సూక్ష్ముగా మారుచున్న వ్యక్తిలో మాత్రమే సత్ తత్వం ఉదయిస్తుంది. స్థాల్యత పూర్తిగా తొలగిపోనిదే పరతత్వములోనికి పరతత్వములోనికి తొంగిచూచుట కూడ సాధ్యపడదు. దారిలో ప్రతిబంధకములుంటే దానికి మనమే బాధ్యులము. ఇవన్నీ తొలగింపబడితే తప్ప సత్ తత్వావిర్భావమును మనము ఆశించలేము. సూక్ష్మాతి సూక్ష్మమైన స్థితిని సాధించడానికి సూక్ష్మ మార్గాలనే మనము అనుసరించాలి. దానికి విరుద్ధంగా మన మార్గాలు స్థాల్యములయితే మనలో ముందేవున్న స్థాల్యతకు తోడుగా వక్రతను కూడ ఏర్పరచుకొనడం ప్రారంభిస్తాము. మనలోని ప్రతి రక్తనాళము స్థూల ప్రభావముతో ధృవాలను

(Pole) యేర్పరచి స్థాల్యతను పెంచుతుంది. గురువర్యుల శక్తితో వాటిని నాశనం చేస్తే తప్ప అనంతత్వానికి మార్గం తెరువబడదు.

PENANCE తపస్సు

సామాన్య జీవనము గడుపు మానవుని పురోభివృద్ధికి దుఃఖములెంతో సహాయ కారులు. సాంసారిక బాధలు, ప్రాపంచిక కష్టముల గూర్చి మా గురువిట్లనెడివారు. "ఓర్పు, సహనమునకు మన గృహమే శిక్షణా రంగము. గృహస్థజీవనములోని యొడిదుడుకులను ప్రశాంతముగా సహించు మహోన్నతమగు తపస్సు. అది మిగిలిన తపశ్చర్యలన్నిటికంటే ఉత్తమమైనది. కావున, ఈ పరిస్థితులలో మనము చేయవలసినదేమనగా కోప దుఃఖభావములకు లొంగక తప్పు మనయందేయున్నదని భావించి, ప్రశాంత చిత్తముతో వాటిని భరించవలెననెడి వినమ్రవైఖరిని పూనుటయే. అడవిలో ఏకాకిగా జీవించుట, ప్రపంచవ్యవహారములతో సంబంధము లేకుండుట కొందరికి శాంత సహన గుణ సాధక మార్గములు కావచ్చును. కాని మనకు స్నేహితుల, బంధువుల ఖండన దూషణములే మహోన్నతమగు తపస్సు; విజయ సాధనకు సూటి మార్గము కూడ." నిజమునకు బాధలను, కష్టములను ఓరిమితో సహించుటయే మనకు తోడ్పడును. కావున అవి మన పురోగతికి విలువైన ఆస్థిపాస్తులు. వాటిని దుర్వినియోగపరచితిమేని ఫలితములు నాశనమగుటయేగాక వాటివలన లభించు మేలైన సదుపాయములను కూడ మనము పోగొట్టుకొందుము.

సాధుత్వము అంటే ఇతరులచే నిందింపబడినప్పటికి, తప్పు తనది అని భావించే మనస్తత్వానికి అన్వయిస్తుంది. అందుకు తనకు విధింపబడిన దానికి అతడు లోబడి వుండాల్సి వస్తుంది. సంతృప్తిని, సహనాన్ని, జీవిత బంధాలనుండి విముక్తిని అలవరచుకోడానికి అన్నిటికి దూరంగా వుండడం, ఏకాంతత, సంబంధాలను తెంచుకోడం అనే పద్ధతుల్ని యితరులు అనుసరించవచ్చు. కాని మనకు కుటుంబం, మిత్రులు, సంఘం వీటి నిందల్ని, దూషణల్ని సహించడమే అత్యున్నత తపస్సు, త్యాగాల రూపం.

PENDULAM లోలకం

మనస్సు గడియారపు లోలకం లాంటిది. లోలకం యొక్క కదలిక నియంత్రించబడినంత కాలం గడియారం సరిగ్గానే కొనసాగుతుంది. అది చెదిరిపోతే గడియారం పని చేయదు. అదేవిధంగా ఈ మానవ గడియారానికి మనస్సు యొక్క కదలికను బాగా నియంత్రించడం , సర్దుబాటు చేయడం అవసరం.

PERFECT పరిపూర్ణునిగా

లాలాజీ మహారాజ్ ఒకసారి, బాబూజీ మహారాజ్‌ను పరిపూర్ణునిగా ఎలా తీర్చిదిద్దారో వివరించారు:

"ఏదైనా చక్రాన్ని (ఫ్లెక్సస్) తెరవాలనుకున్నప్పుడు, పవిత్రం చేయాలనుకున్నప్పుడు లేదా కరుణ కలిగించాలనుకున్నప్పుడు, తన స్వంత ఆలోచన, అలాగే అభ్యాసి ఆలోచన, ఆ బిందువుకు తీసుకెళ్లాలి. అభ్యాసి ఆలోచనను అక్కడ వదిలి, తన ఆలోచనను వెనక్కి తీసుకోవాలి.

నా జీవితకాలంలోనే నేను నిన్ను పరిపూర్ణునిగా తీర్చిదిద్దాను, కానీ పైన చెప్పిన విధానాన్ని పూర్తిగా ఉపయోగించలేదు.

నేను నిన్ను అత్యున్నత స్థితికి తీసుకెళ్లి, శరీరాన్ని వదిలిన తరువాత కూడా, తిరిగి నీపై పని కొనసాగించాను. దాని ఫలితాన్ని నువ్వు పొందావు. నీ శరీరంలోని ప్రతి కణం గుండా నేను లోపలికి వెళ్లి బయటికి వచ్చినట్టు, ఆ విధంగా నేను నీపై పని చేశాను. ఈ విధంగా నీవు పూర్తిగా పరిపూర్ణుడవయ్యావు."

PERFECTION పరిపూర్ణత

నన్ను అడగవలసినది మరేదైనా ఉందా? ఇంకా ఒకటి ఉందని నేననుకుంటాను. అది “పరిపూర్ణత్వాన్ని పొందుటెట్లు?” అని. అంతేనా కాదా? సమర్థుడైన గురువు లభించినట్లైతే అదే మాత్రం కష్టం కాదని నేను కచ్చితంగా చెప్పగలను. అటువంటి వానిని యిప్పుడు అన్వేషించాలి. మిత్రుడిగా నేను నీకు యిచ్చే సలహా అది. అతడు లభించినప్పుడు, పూర్తిగా నీవు అతనికి అర్పించుకో. ఆయన సాహచర్యం వలన నీకనేక విషయాలు తెలుస్తాయి. అదే అతనిని కనుగొనే పద్ధతిగా పనికొస్తుంది. నీ సమయాన్ని ఎంతో వృధా చేసాను. సమాధానంగా ఒకే ఒక వాక్యం సరిపోతుంది. అది "నీలోనే అన్వేషించు; నీలోనే ఆయనను కనుగొంటావు. ప్రభువు అక్కడనే ఉన్నాడు. కాని ఎప్పుడు? నీవు అక్కడ లేనప్పుడు మాత్రమే” .

PERFECT IGNORANCE

అజ్ఞానపు తెర తొలగిపోగానే లభించుదానిని జ్ఞానమని ఎప్పటికైనా అనవచ్చునా? నిశ్చయముగా అనరాదు. రెండు విరుద్ధములను దృష్టిలో పెట్టుకుని, ఎవరైనా బాహ్యార్థంలో దీనిని జ్ఞానమని అనవచ్చు, కాని అది సరికాదు. ఈ పదం జ్ఞానార్థాన్ని తనలో ప్రతిబింబిస్తూ వుందా? లేదు. ఆత్మను, అధిగమించినపుడు కలిగే ఎఱుకయే జ్ఞానము. సత్త్వప్రాప్తి అంటే పరతత్వంలో ఏకంకావడమే. అటువంటప్పుడు జ్ఞానమునకు సంబంధించిన ప్రశ్న ఎన్నటికీ ఉదయించదు. అయితే ఆ స్థితి ఏమై వుంటుంది? జ్ఞానహీనతా - ఏమీ తెలియని స్థితా - అజ్ఞానమా - మరేమి? అదేదో అటువంటిదే అయివుంటుంది. దాన్ని మాటలలో వర్ణించుట సాధ్యంకాదని చెప్పవచ్చును. ఈ స్థితిని తెల్పుటకు చాలావరకు యోగ్యమైన పదం, నేను ఇంతకు ముందు చెప్పినట్లు “పరిపూర్ణ అజ్ఞానము". ఆధ్యాత్మిక మార్గములో చరించే వ్యక్తి చీకటి నుండి వెలుగులోనికి పయనిస్తాడని అనుకొంటూ వుంటాము. అంధకారం అవిద్య అయితే (సామాన్యముగా అందరూ భావించే అర్థంలో) విద్య వెలుగు. సహజ మార్గం వెలుగును ధ్యేయంగా తీసుకోదు. వెలుగు కాని చీకటి గాని కాక, రెండింటికి అతీతమయిన అనంతమునకు

మనం చేసే యాత్రలో, దారి మధ్యలో మనము పొందు ఒక స్థితిమాత్రమే ఇది. అదేవిధముగా అవిద్య (అజ్ఞానము) నుండి మనము ప్రారంభించి, విద్య (జ్ఞానము) గుండా పయనించి, అవిద్య విద్య కాని, రెండింటికి అతీతమయిన, ఆ స్థితికి చేరుకుంటాము. వెలుగు చీకటిలలో ఏదీకాని, అవిద్య విద్యలలో రెండూకానట్టి, ఆ స్థితిని, సరిగా తెలియజెప్పగల పదమేదైనా వుందా? ప్రపంచ సారస్వతంలో దీనికి ఖచ్చితంగా సరిపోయే శబ్దమేదైనా లభిస్తుందా? ముమ్మాటికీ లేదు. కాబట్టి నేను దానిని "పరిపూర్ణ అజ్ఞానము" అని అంటాను. ఇది ప్రాథమికమైన, స్థూలరూపంలోని, అజ్ఞానం కంటే భిన్నమైనది.

PHILOSOPHERS తత్వవేత్తలు

సామాన్యముగ తత్వవేత్తలు ఆధ్యాత్మికత యొక్క ఆంతర్యమును సకారణముగ చర్చించి తెలియ ప్రయత్నించిం కాని అనుభవపూర్వకమైన దృష్టితో గాదు. వాడుకలో యుండు హేతు వాదము (తర్కము) దోషయుతము కావచ్చును. మనల నపమార్గము పట్టింపవచ్చును. కాని తత్వ విషయము అనవసర సాధనమైన తర్కము లేకుండ అంతరదృష్టితో సూటిగా చూడబడిన యెడల దాని సహజ స్వరూపము మనకు అవగతమగును. ప్రపంచ విషయములు ఆయా పరిస్థితులయందు వర్ణింపలేనంత మార్పును పొందియున్నవి. కొంతమంది సృష్టి శకమును నిర్ణయించుటకు ప్రయత్నించినను అనాదియైన ప్రపంచ జన్మము యొక్క సరియైన తేది గుర్తింపబడనే లేదు. ఆ వృత్తులనేకములుగా జరుగుచు పెరుగుచునే యున్నవి. అన్నింటికీ అతీతమైన స్థితికి ఎదిగిన తర్వాతే మనము ఎల్లప్పుడును విషయములను కనిపెట్టుటకు ప్రయత్నించవలెను. విషయ పరిజ్ఞానము సరిగా తెలియవలెనన్న తత్వవేత్తలకు కావలసిన ముఖ్య విషయమిది. పాశ్చాత్య తత్వవేత్తలవలెనే మన తత్వవేత్తలును సామాన్యముగ స్వానుభవము లేకుండగనే విషయములను నిర్ణయించుటకు ప్రయత్నించిరి. ఒకానొక తత్వవేత్త తాను తత్వవేత్త అయినంత మాత్రము చేత, చెడిపోడనిగాని, భ్రష్టుపడడని గాని, చెప్పుట సరికాదని నా యభిప్రాయము. కాని స్వానుభవపూర్వకమైన జీవితము గడుపుచు విషయములను పరిశీలించినట్లయిన చెడిపోవుటకు, భ్రష్టు పడుటకును అవకాశముండదు.

హిందూ దేశములోని ఋషులు సామాన్యముగ తత్వముచే కోరబడినంత స్థితికి వారభివృద్ధి పొందకపోయినను, మొదట అనుభవ పూర్వకమైన జీవితములో ప్రవేశించియే తత్వ పరిశీలనకు పూనుకొనిరి. వారు పురోగమించిన స్థితినుండి యధాశక్తిగా తత్వ విషయ రహస్యములను బహిర్గత మొనర్చుటకు ప్రయత్నించిరి. దాని ఫలితముగా విభిన్నములైన పద్ధతులలో ఆరు రకముల తత్వమార్గము లేర్పడిన. మన అభ్యాసము పూర్తియైన తరువాత మాత్రమే మనము విషయములను వివరించుటకు ప్రయత్నింపవలయును. కొద్దిలో చెప్పవలెనన్న మన "గ్రంథులు" వానియంతట నవే విచ్చుకోన ప్రారంభించినపుడు మనము విషయములను గ్రహించుట ప్రయత్నించవలెను. అదియే నేను తరువాత చెప్పబోవు కేంద్రప్రాంతము యొక్క దృష్టియై యున్నది. ఆ స్థానమునుండి మన నిర్ణయమునకు వచ్చు ప్రతి విషయమును కించిదోషము కూడ లేక యుండును.

తత్వవేత్తలు సామాన్యముగా ఇతరులను తమ ఆలోచనల వైపునకే లాగుకొందురు. కాని అది సరియైన మార్గము కాదని నాకనిపించును. నిజానికి ప్రత్యక్ష స్వానుభవము మాత్రమే తన్ను తాను తెలిసికొనుటకు సహాయపడును. ఇతర మార్గముగాని పద్ధతిగాని, గ్రంథము గాని, వేదము గాని, యీ విషయములో ఉపయోగపడదు.

PHILOSOPHY తత్వము

తత్వమనునది తర్కముపై గాక అంతర్దృష్టిపై నాధారపడిన విషయము. పాశ్చత్య తత్వవేత్తలు చెప్పినట్లు సందేహములతో గాక అది ఆశ్చర్యములతో కూడియున్నది. అందుచే విషయముల సత్య స్వరూపము తెలిసికొనుటకు తత్వమార్గములో అనుభవపూర్వకమైన జీవితము గడపుట యెంతేనియవసరము.

ఆధ్యాత్మిక అసంతృప్తి అనేది మన భారతీయ తాత్విక సంప్రదాయంలో తాత్విక కృషికి ఆరంభ బిందువుగా సరిగ్గానే గుర్తింపును పొందింది.

సిద్ధాంతపరమైన తత్వజ్ఞాన ఫలితంగానే గందరగోళ స్థితి ఏర్పడుతోంది. తత్వజ్ఞానాన్ని ఆశ్రయించిన వాడు గందర గోళంలో తనే కొట్టుకు పోతాడు. సత్త్వ విషయంలో గందరగోళ పరిస్థితి ఏమాత్రం ఉండదు.

అతడు త్వరగా పురోగమించాలని నేను కోరుతాను. కాని వాస్తవం ఏమిటంటే అతడ తన ఆధ్యాత్మిక దేవాలయాన్ని సంశయమనే యిసుక పునాదిపై నిర్మించాలని కోరుతున్నాడు. సంశయమే తత్వశాస్త్రానికి జీవసారం. నా అభిప్రాయంలో తత్వశాస్త్రం "ఆశ్చర్యము" నుండే ప్రారంభం కావాలి. మన సాధనా విధానంలో ఒక దశలో ఆశ్చర్యానుభవం దానంతట అదే అభ్యాసిలో సృష్టించబడుతుంది. నేనా స్థితిలో అనేక సంవత్సరాలున్నాను. ఈ స్థితి ప్రవేశించిన తరువాత ఆధ్యాత్మికత సంపూర్ణంగ ఒక కొత్త మలుపును తీసుకుంటుంది.

PIND DESH పిండస్థానము

సాధన కాలమున గడించు వివిధ ఆధ్యాత్మిక దశలును ప్రకృతి కార్యమును చక్కబెట్టుటకు వుత్పన్నమగు ప్రత్యేకశక్తి సామర్థ్యములతో కూడియుండును. హృదయభాగమునందు అత్యంత నిమ్నమైన పిండదేశమనబడు ప్రదేశము వివిధములైన ఉప స్థానములతో కూడి యున్నది. ప్రాచీన హిందూమత సాహిత్యమున సాధారణముగా పంచాగ్ని విద్యయని పేర్కొనబడుదానికిది కేంద్రస్థానము.

మనం వివిధ శక్తి కేంద్రాలను జాగృతం చేస్తూ ఒక క్రమ పద్ధతిలో ముందుకు సాగిపోతాము. ఇది మన అభ్యాసానికి ఎంతో ఉపయోగకరం. ఈ బిందువులలో ప్రతి ఒక్కటి ఒక విశిష్ట లక్షణాన్ని కలిగి ఉంది. జీవ కేంద్రమైనట్టి హృదయంతో మనం ప్రారంభిస్తాము. గమ్యాన్ని పొందేవరకు మనం దీనిపైనే ధ్యానం చేస్తూ ఉంటాము. అందులో ఐదు బిందువులు లేక ఉపకేంద్రాలు ఉన్నాయి. మన యాత్రలో వానిగుండా వెళ్లడం జరుగుతుంది.

PIOUS EARNINGS పవిత్రమై సంపాదన

ప్రకృతియందు లభించెడి ప్రతివస్తువు అతి పవిత్రమైనది. కారణమేమనగా దాని మూలము పవిత్రమైనది కనుక. మనము సంపాదించెడి వస్తువులుగూడ నైతికమును పవిత్రము అగు మార్గమున సంపాదింపబడినచో అవియును పవిత్రములే యగును. వాని ప్రభావము సమీపముననున్న ఆవరణములను సైతము ప్రభావితముచేసి మానవ శరీరమను ఈ సాలీడు గూటిని సైతము పవిత్రముచేయును. పవిత్రమార్గమున సంపాదింపబడిన వస్తువులకు మహర్షులు అత్యంత ప్రాముఖ్యత నొసగుట కిదియే కారణము.

PLACE స్థలము

ఆ స్థలమునందు ప్రవేశింపగనే ఆ పనికి దోహదము చేయు భావములు మనలో రేకెత్తును. సత్ తత్వముతో భావనారూప సంబంధము కల్పించుకొనిన మనుజునకు ఆ మూల తత్వమునుండి శక్తి లభించి అతడు శక్తివంతుడగును. ఒకడొక పనిచేయ సంకల్పించుకొన్నచో సంకల్పమును, ఆ కార్యమును కలుపునట్టి సూత్రము బలవత్తరమైన తన భావనాశక్తియొక్క బలమునుబట్టి, మూలతత్వమునుండి అతడు శక్తిని పుంజుకొన నారంభించును. ఆ శక్తి లోనికి ప్రవహింపనారంభించినపుడు ఒకానొక నిర్ణీతసమయములో దానితో మనకు అనుసంధానము కలుగుచున్నది. అపుడు కార్యస్మృతి మన హృదయములందు పునఃప్రవృత్తమగుచున్నది. అపుడేదియో ఒకవిధమున దానితో మన అనుబంధమును భావించుటకు మనము ఆరంభింతుము. మనము ధ్యానమునకు కూర్చుండునట్టి గది గాని, స్థలముగాని మన భావనాశక్తిచే ప్రభావితమగుటచే ఒక పవిత్రతా భావము ఆ ప్రదేశము నావరించ నారంభించును. ఆ స్థల ప్రభావము మన కార్య పరిపూర్ణతకు మనకు మిగుల సాయపడును. ప్రభావమును వలసినంత విస్తరింప చేయగల్గుట మన వ్యక్తిగత సామర్థ్యములపై ఆధారపడియుండును. ఇట్టి స్థల ప్రభావము కాలము గడచినను సమసిపోదు. యాత్రికులు నేటికిని అట్టి శక్తిచే ప్రభావితులు అగుచున్నారనుటకు పవిత్ర యాత్రాస్థలములే ప్రత్యక్ష సాక్ష్యములుగా నున్నవి. ఇంతియేగాదు.

వాయువు సర్వవ్యాప్తి యగుటచే ఈ పవిత్ర వాతావరణ సౌరభమును చుట్టుప్రక్కలనుండు పొరలకుగూడ వ్యాపింపచేయును. ప్రతి పొరయందును సంకోచ, వ్యాకోచములు వుండుటచే పై విధముగ సంక్రమించిన ప్రభావము క్రమక్రమముగ అభివృద్ధియై విస్తరించును.

PLAY GROUND క్రీడా స్థలం

మీ అందరికీ నా హృదయము ఒక క్రీడా రంగంగా అర్పిస్తున్నాను. దానిని ఒకడు తన వినోదముకొరకు విలాస స్థలంగ ఉపయోగించు కోవచ్చు; లేదా పిచ్చివానివలె తిరుగుటకు ఎడారిగానైనా ఉపయోగించుకోవచ్చు. అయినప్పటికి పోయినదేమీ లేదు. దాన్ని అతడు తన యిష్టం వచ్చినట్లు ఏవిధంగనైన ఉపయోగించుకోవచ్చు. ప్రతి ఒక్కరు దాని యందు స్వేచ్ఛగా స్థిరపడవచ్చు. ఆ ప్రదేశంలో ఒకడు తన స్వీయ ప్రతిబింబాన్ని, మరొకడు భగవంతుని ప్రతిబింబాన్ని దర్శించవచ్చు. సమానత్వము అనేది ప్రకృతి యొక్క లక్షణము.

PLEASURES ఆనందాలు

వ్యక్తి బాల్యంలో, తన లేతవయస్సులో, ఆటవస్తువులంటే ఇష్టపడతాడు. కొంత పెద్దయిన తర్వాత ఆటవస్తువుల మీద ఇష్టముండదు. తన ఆనందానికై సూక్ష్మతరములైన ఇతరములకై అన్వేషిస్తాడు.

PLEDGE ప్రతిజ్ఞ

నాలో ఉన్నదంతా సర్వమానవాళికే. ఏవిధమైన దాపరికము, భేదభావము లేకుండ ఆధ్యాత్మికతను దశదిశలా విస్తరింప చేస్తానని గురు దక్షిణగ నా గురువర్యులకు నేను పవిత్రమైన వాగ్దానం చేసాను. దానికి నేను బద్ధుడను. అది నేనిప్పుడు చేస్తున్నాను. నా జీవితమంతా చేస్తూనే ఉంటాను. నీవు మాత్రం నిరుత్సాహపడనవసరం లేదు. నీ విషయాన్ని నీవు నిజంగా నాకు అప్పగించి ఉంటే, నీ పరిపూర్ణత్వానికి నా సంపూర్ణ సహకారం ఉంటుందని మాట యిస్తున్నాను. అందుకు మాత్రం నీవు కూడ చేయవలసిన దానిని చేయాల్సి వుంటుంది.

PLUNGE మునిగి

నా వరకు నేను ఏది చేయాలో, ఎక్కడికి వెళ్లాలో తెలియక బీటలు వారిన హృదయంతో అనంతంలోకి లోతుగా మునిగానని మాత్రం చెప్పగలను. ఆయన తనకు యిష్టమైన చోటికి నన్ను తీసికొని పోదురు గాక! సర్వస్వం ఆయనపైనే ఆధారపడి ఉండి.

సాధారణంగా, మునిగివున్న వ్యక్తి కనీసం ఒక్కసారైన ఉపరిభాగం పైకి లేవాలి. నేను కూడ ఆ విధంగా చేసాను; కాని నాకు తెలియని ఎక్కడికో నన్ను నిశ్శబ్ద తరంగాలు తీసికొని పోతున్నాయని మాత్రమే తెలుసుకున్నాను. అంతం అనేది తెలియక ముందు ముందుకు పోతూనే వున్నాను.

POINTS బిందువులు

నేను చెప్పగలను. సంకల్పశక్తితో కేవలం స్పృశించినంతనే ఒక్క క్షణంలో కోరుకున్న స్థితిని సృష్టించగల బిందువులు కూడా కొన్ని శరీరంలో వున్నాయి. ఆ పద్ధతులను నీపై ప్రయోగించడానికి అవసరమైన స్థితులను నీవు నీలో సృష్టించుకోవాలని నేను అపేక్షిస్తాను. లేనట్లయితే యీ అపరిపక్వ దశలో అది అపాయకరం అవుతుంది. ఈ పద్ధతులను ఎంతో ఉన్నత ప్రగతిని సాధించిన సాధకులందు, మరియు ప్రత్యేక సందర్భాలలోను మాత్రమే తగిన ముందు జాగ్రత్తతో ప్రయోగించడం సాధ్యమవుతుంది. అటువంటి పద్ధతులచే మనిషి తన అసలు మూలస్థితిని ఒక్క క్షణంలో పొందగలడు. దీన్నంతటిని వినోదం కోసం మాత్రమే వివరించాను

POINT OF EFFECTIVENESS

ఈ బిందువు కనుగొన బడినది. ఈ బిందువు A మరియు B బిందువుల మధ్య దారిలో ఉంటుంది. దానికి బాగా దగ్గర లో సుషుప్తి నివాసం ఉంటుంది. అక్కడ నుండి ఒక లైను హృదయపు పై సగ భాగము వరకు వెళ్తుంది. ఈ ప్లాను మ్యాపు లో రెండు భాగాలుగా చూప బడింది.

"ఒక పర్షియన్ కవిత ఉన్నది. ఈ సుడిగుండం లో వెయ్యి పడవలు ధ్వంసం అయ్యాయి. ఒక్క చెక్క ముక్క కూడా ఒడ్డు పైన కనిపించలేదు. హిందూ ఋషులు చాలా తరచుగా ఈ బిందువును 'బన్వర్ గుఫ'/సుడి గుండపు గుహ యని పెరెడినారు. వారి ఆలోచన యాత్ర మెదడు లోని ఈ భాగమునకు వెళ్ళినది. మరియు అది సుడి గుండపు గుహ అని ఊహించారు. నిజానికి ఇది దాని ప్రతిబింబము.

POISON విషము

నకిలీని అసలుగా చిత్రించే తప్పుడు పద్ధతులను అనుసరించుటయే తమ వృత్తిగాగల వారే దీనికి ప్రధాన బాధ్యత వహించవలసి వుంటుంది. దీనివలన కలుగు దుష్పరిణామములను గురించి ఆలోచించక, వీరు ప్రజల హృదయములలోనికి విషాన్ని ఎక్కించినారు. ఆ విధముగా అమృతమునకు బదులుగా విషము యివ్వబడినది. అంటే ఆదిలోనే ఆధ్యాత్మికత గొంతు నులిమి వేయబడినది. తప్పుడు మార్గదర్శకత్వమువలన వారు తమని తాము నాశనము చేసుకోవడమే గాక, యితరులను కూడా నాశనము చేసినారు అనేది నిస్సందేహము. విద్వత్తుతోకూడిన ఉపన్యాసములు, ఉద్రేకపూరిత బోధనలు, పలువిధములైన చర్చలు- ఇవే ఈ కాలపు ప్రజల మనస్సులను ఆకట్టుకుంటున్నాయి. ప్రజలెట్లా వున్నారో వారికి అటువంటి నాయకుడే లభిస్తాడు. అతని జ్ఞాన ప్రదర్శనకు వారు పరవశులౌతారు. తనవంతుగా నాయకుడు తన ఘనతను మరింతగా వారి మీద ప్రదర్శిస్తూ పోయినాడు. ఆ విధముగా అతడే నిజమైనజ్ఞాని అని గౌరవ పురస్కారములకు అతడే తగినవాడని వారు భావించే స్థితి ఏర్పడినది. అతని జీవితావసరములు, సుఖము క్షేమముగా గౌరవనీయంగా తీర్చబడినవి. అతని శ్రమకు లభించిన ప్రతిఫలం ఇంతే,

POSITIVE OUTLOOK ఉత్తమత్వము (సానుకూల దృక్పథం)

తరువాత అతడు అభ్యాసము చేయవలసిన విషయము ఎల్లపుడు ఉత్తమత్వమునే ఆలోచించుచూ నుండుట. గమ్యస్థానము చేరలేమను భావమునకు ఏవిధముగనూ లొంగకూడదు. ఈ సందర్భములో దృఢ సంకల్పము చాలా అవసరము.

మనము చాలా తెలివిగలవారముగా భావించుట, అనుమానము లేకుండా, ఎంత తప్పిదమో, తెలివిమాలినవారము లేదా దుర్బలులము అని భావించుట కూడా అంతకన్న పెద్ద తప్పిదము.

POTENTIALITY సంభావ్యత

సహజంగా దైవభావమే దానితోపాటు అత్యున్నత శక్తి యొక్క భావాన్ని తీసుకొని వస్తుంది. మనయందు అదేవిధమైన శక్తిని పెంపొందించుకోడానికి దానికే మనం అంటిపెట్టుకుని ఉంటాము. ఇది సహజం అనడంలో సందేహం లేదు; అంతే కాదు ముఖ్యావసరం కూడ. తారతమ్య పద్ధతులచేకూడ యీ తేడా మన అవగాహనకు తీసుకురాబడుతుంది. మనకంటే గొప్పది, శక్తివంతమైనది ఏదో ఒకటి మనదృష్టిలో ఉంటేనేకాని మనం మనకు అతీతంగా ఎన్నటికి పోలేము. పరోక్షంగ ఇదే మన దృష్టికి కేంద్రం అవుతుంది. ఆధ్యాత్మిక పథంలో అన్వేషకుడు దైవము మహత్తరశక్తి అనే భావాన్ని తుడిచివేసు కున్నట్లయితే అతడు దానివైపుకు ఎన్నడు ముందుకు పోలేదు. అందువలన ఆ భావాన్ని కలిగి ఉండడం అవసరం. కాని అది కూడ, దాని మూలంలో ఏది ఉందో తెలుసుకునేటంతవరకు మాత్రమే ఉంటే చాలు. శక్తి ఎక్కడనుండి బయలుదేరిందో ఆ మూలములో ఎటువంటి క్రియలేదు. అక్కడ క్రియే కనుక ఉండి ఉంటే దానినుండి బయటకు వచ్చిన వస్తువులు తునాతునకలైన స్థితిలో ఉండి ఉండేవి. సృష్టికూడ యీనాడు మనకున్నట్లుగ ఎన్నటికీ ఏర్పడి ఉండేది కాదు. ఈ వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని దైవం యొక్క పరిపూర్ణ స్థితిలోకి తొంగి చూసినట్లయితే అక్కడ ఒక పరమ చైతన్యకేంద్రం కనబడుతుంది. అది శూన్యత్వానికి సమానంగా ఉంటుంది. మూలములో ఉన్న 'శక్తి రహిత శక్తి' లో పాలుపంచుకున్న వ్యక్తి అత్యంత శక్తివంతుడు అవుతాడు ప్రతిచర్యకుగల పరమచైతన్య కేంద్రం ఎప్పుడూ అచేతనంగా ఉంటుంది. ఇది ప్రకృతి సత్యం. ఇది అన్ని రంగాలకు అన్వయిస్తుంది.

POWER శక్తి

ఆ కణశక్తిని భేదించి, దానిని ఒక యోగి ఉపయోగించినచో ప్రజలు అణ్వస్త్రము మాట మరచిపోవుదురు. నాశనము కలుగజేయుటకు అట్టి శక్తి విభేదనము గావించి దానినెప్పుడైన నుపయోగించగల సామర్థ్యము ఒక్క అర్జునునకు ఉండెడిది. కాని ఆనాటి యుద్ధధర్మముల ననుసరించి ఉపసంహారములేని ఆయుధము నుపయోగించకూడదు. అందుచే అర్జునుడు దాని నుపయోగించలేదు. కురుక్షేత్ర సంగ్రామము సంభవింపనున్న సమయములో సమాలోచనము చేయు సమయమున భీష్మపితామహుడు ఈ విషయము దుర్యోధనునకు తెలిపెను.

అందుచే ప్రస్తుత కాలములో అణుశక్తిని భేదించుట యన్నది యింతకుముందు ప్రపంచమునకు పూర్తిగా తెలియని విషయము కాదు. ఇంతకంటె పూర్వకాలమునకు సంబంధించిన విషయము నాకు తెలిసినది.

మానవ శరీరంలో ప్రతి అణువు అపారశక్తిని కలిగి వుంది. విశ్వం యావత్తు దీనితో సన్నిహిత సంబంధాన్ని కలిగివుంది. వెన్నుపాములోని ప్రతి బిందువు అత్యధిక శక్తితో నిండివుంది. కాని దీన్ని యింతవరకు గుర్తించనే లేదు. జనులందరు కుండలిని కోసమే విలపిస్తూ, అది జాగృతం కావాలని వెర్రిగా పరితపిస్తున్నారు మెదడులోని వివిధ కణాల ముఖ్య భాగ నిర్మాణంలోగల ప్రతి అణువుకు కుండలినీ శక్తిని మించిన ప్రబల శక్తి వుంది. కాని ఇంతవరకు ఎవ్వరు కూడ దాన్ని మానవాళి శ్రేయస్సు కొరకు ఉపయోగించడానికి ప్రయత్నించలేదు. అభిప్రాయం జ్ఞానులలో అనేకమందికి ఆమోద యోగ్యం కాకపోవచ్చు. నేను దాన్ని వారికి ప్రదర్శించినప్పటికీ దాన్ని గ్రహించడానికి చాలినంత సునిశితత్వం వారికి లేకపోవచ్చు. ఏదేమైనప్పటికి, ప్రజలు దాన్ని అర్థం చేసికొని అనుభూతి చెందే సమయం తప్పక వస్తుంది. ఆ అత్యున్నతస్థితిని పొందుటకు ఎటువంటి మూల్యం చెల్లించనవసరం లేకుండ ప్రజలు

తమలో తీవ్రమైన ఆసక్తిని సృష్టించుకోవాలి. కాని వారినుండి ప్రతిస్పందన చాల తక్కువగా వుంది. ఇది బహుశ నా లోపాలు కొన్నిటి కారణంగా జరుగవచ్చు. ఏమైనప్పటికి దాన్ని నానుండి పొందడానికి ఎవ్వరు ముందుకు రానట్లయితే, నేను దాన్ని పూర్తిగా వదిలివేయవచ్చు. ఈవిధంగా దాన్ని గ్రహించే సామర్థ్యం వున్న వారు ఎవరైనా దాన్ని గ్రహించవచ్చు. ఈ భావం నాలో పొంగి పొరలుచున్నప్పటికి అది తనంతతానుగా బయటకు ప్రవహించిపోకుండ నేను దాన్ని అదుపులో వుంచానని నమ్మకంగా చెప్పగలను. ప్రకృతిలోని గ్రంథులలో ఒకదాన్ని స్పృశించినంతనే అది బయల్వెడలి ప్రవహించేటట్లు చేయవచ్చు; కాని యీ సమయంలో దైవ సంకల్పం అది కాదు.

POWERLESS శక్తిహీనత

మానవుడు శక్తిహీనుడు. 'శక్తిహీనత' అనే పదం సాధారణంగా కేంద్రమైన దేవునికి వర్తిస్తుంది, నిజానికి ఆయనకు తనంతట తానుగా ఎటువంటి శక్తి లేదు. శక్తిహీనత తనలో తాను శక్తి అనే భావనను కలిగి ఉంటుంది, అది కేంద్రంలో ఉన్నట్లే స్తంభించి ఉన్న స్థితిలో ఉంటుంది. ఇప్పుడు ఆ కేంద్రమే సమస్త శక్తికి మూలమని మనకు తెలుసు. అంటే, శక్తిహీనతగా భావించబడే ఆ స్తంభించిన లేదా స్థిరమైన స్థితే శక్తికి నిజమైన మూలం. ఒక్క మాటలో చెప్పాలంటే, క్రియారూపంలో ఉన్న శక్తిని పవర్ అంటారు, అదే స్తంభించిన (స్థిర) స్థితిలో ఉన్నప్పుడు అది శక్తిహీనత అవుతుంది. ఈ విధంగా, శక్తిహీనతే శక్తికి మూలం లేదా ఆధారం అని, లేదా ఒక రకంగా చెప్పాలంటే, అది తనలో తాను అత్యంత గొప్ప, అపరిమితమైన శక్తి అని మనం ఒక నిర్ధారణకు వస్తాము.

ఒకవేళ ఎవరైనా బాహ్య క్రియను, లేదా మరో మాటలో చెప్పాలంటే శక్తి యొక్క ప్రవాహాన్ని ఆపగలిగితే, అది సమతుల్యం చెంది, తత్ఫలితంగా అత్యంత ప్రభావవంతంగా మారుతుంది. మీరు ఆ అంతిమ స్థితిలో శోషణ శక్తిని పొందాలని నేను కోరుకుంటున్నాను, అది మూలంలో స్తంభించి ఉన్నప్పటికీ, ఇచ్ఛానుసారం చురుకుగా ఉంటుంది. కానీ అది సాధ్యం కావాలంటే, ఒకరి వ్యక్తిగత మనస్సు సరిగ్గా నియంత్రించబడి, సమతుల్యం కావాలి, మరియు

తన సొంత సంకల్పాన్ని పూర్తిగా శూన్యం చేయాలి. అప్పుడు అతనిలో మిగిలి ఉండేది 'శూన్యం' తప్ప మరేమీ కాదు.

POWERLESSNESS శక్తిహీనత, శక్తిరహితము

మానవుడు శక్తిహీనుడు. నిజానికి అసలైన శక్తి హీనతా భావమే ఒక శక్తి. “శక్తి” (power), “శక్తిరహితము” (Powerless) అనే యీ రెండు పదాలను ఉచ్చరిస్తున్నప్పుడు ధ్వని విషయంలో వాటిని పరిశీలిద్దాము. “శక్తి” (power) అనే పదంలో స్వరస్థాయి ఒక స్థానం వద్ద హెచ్చించబడుతుంది. దాని ఫలితంగ అది పొట్టిదైంది. "శక్తి రహితము”(powerless) అనే పదంలో అది రెండు స్థానాలలో అనగా ప్రారంభంలోను, చివరలోనూ ఉంది. "శక్తిరహితము” (Powerless) అనే పదానికి రెట్టింపు శక్తి ఉందనే నిర్ణయానికి ఇది మనల్ని తీసుకొని వస్తుంది. “శక్తివంతము” (powerful) అనే పదాన్ని కూడ మనం యిప్పుడు తీసుకుందాము. దానిలో మూడు శబ్దవిభాగాలు ఉన్నాయి, కావున అది కూడ హెచ్చుగా ధ్వనిస్తుంది. అందులో రెండు విభాగాలు సమాన శక్తిని కలిగి వున్నాయి. ఒక చోట ఉంచబడిన సమాన శక్తులు పరస్పర వ్యతిరేకాలుగా పనిచేస్తూ వికర్షించుకుంటాయి. కావున ఆ క్రియ క్రియ ప్రభావహీనమవుతుంది. "శక్తి రహితము' (powerless) అనే పదము సామాన్యంగ కేంద్రము అయినటువంటి దైవానికి ప్రయోగించబడుతుంది. నిజానికి దానిలో ఏ శక్తి లేదు. శక్తి రహితత్వములో శక్తి భావం యిమిడి ఉంది. అది సరిగ్గా కేంద్రంలో ఏవిధంగా ఉందో అక్కడ ఆ విధంగా ఒక అచేతన స్థితిలో ఉంది. కేంద్రము శక్తి అంతటికి మూలముగా తెలియబడుతోంది. అనగా రహితత్వముగ వివరించబడే ఆ అచేతన స్థితే శక్తిని నిజంగా ఉత్పత్తి చేస్తుంది. సంక్షిప్తంగ ఒక్కమాటలో చెప్పాలంటే కార్యరూపంలో ఉన్నబలమే శక్తి; అచేతన స్థితిలో అది శక్తి రహితము. ఆవిధంగా శక్తిరహితమే శక్తికి మూలము లేక ఉత్పత్తి స్థానమని, ఒక భావంలో అదే అత్యంత అపరిమితమైన శక్తి అని మనం నిర్ణయానికి వస్తాము.

బాహ్య కార్యకలాపాన్ని, వేరు మాటలలో శక్తి బయటకు ప్రవహించడాన్ని ఏదోవిధంగ అరికట్టగలిగితే, అది సమత్వాన్ని పొందుతుంది. ఫలితంగా అది అత్యంత ప్రభావవంతం

అవుతుంది. ఆ అంతిమస్థితిలో మీరందరు లయమును పొందాలని నేను కోరుతున్నాను. అది మూలంలో అచేతనంగ ఉండి, ఇచ్చానుసారంగ క్రియాత్మకం అవుతుంది. కాని తన సంకల్పాన్ని పూర్తిగ రహితం చేసుకుని, వ్యక్తిగత మనస్సును సరైన విధంగ క్రమబద్ధము కావించి, సమత్వమును పొందేటట్లు చేసినప్పుడు మాత్రమే అది సాధ్యము అవుతుంది. అప్పుడు అతనిలో మిగిలి ఉండేది "శూన్యము" తప్ప మరేదీ కాదు.

POWERS అధికారాలు

అందువలనే, ప్రకృతి సంపూర్ణశక్తితో యిప్పుడు తన తీక్షణ దృష్టిని దీనివైపుకు సారించింది. సమీప భవిష్యత్తులో ఏం జరుగుతుందనేది సామాన్య ఊహకు మిక్కిలి అతీతమైన విషయం. సాధారణంగా ప్రకృతి కాలానుగుణంగా పని చేయడానికి ఎవరికి తన శక్తులను ప్రసాదించిందో అతడి పని నిర్వహణలో ఎన్నడు జోక్యం చేసుకోదు. ఈ సందర్భంగా నాకు అప్పగించబడిన కార్యం ఏదైతే ఉందో అదంతా ప్రకృతియొక్క అత్యంత కృపానుగ్రహంచే పదును పెట్టబడి నన్ను సంపూర్ణంగా నా గురువర్యులు యిచ్చకు, ఆజ్ఞకు బద్ధునిగా చేసింది. ఆ కారణంగానే యీ విషయంలో ప్రస్తుతం గురువర్యుల ఆజ్ఞలకోసమే ఎదురుచూడడం జరుగుతోంది.

PRABHU

హృదయంలో దివ్యజ్యోతి ఉన్నదనే భావనతో మనము హృదయముపై ధ్యానము కొనసాగిస్తాము. ఆవిధంగా చేయడంవల్ల క్రమంగా ఉన్నతోన్నత స్థితులకు చేరుతాము. మరింత బాగా చెప్పాలంటే అభ్యాసి తన అంతరంగ చేతనలోనికి గాఢంగా చొచ్చుకొనిపోయి, వికాసమును వ్యాపకత్వమును అనుభూతి చెందుతాడు. ఇది మొదటి దశ. అంటే మనము మనలో అనంతత్వ బీజమును నాటినామని అర్థం. అంటే మన దృష్టినుండి జారిపోయిన దానిని మరల మనము పునరుద్ధరించినామన్నమాట. అండదండపైన

ఇక ఇప్పుడు రెండవదశ దృష్టిపథంలోనికి వస్తుంది. దశలో వ్యక్తి సర్వప్రాణులలోను పరమాత్మ ఉనికిని అనుభవిస్తాడు. ఈ అనుభవము యొక్క పరిణామ లక్షణాన్ని మూడవ

దశలో మనము అనుభూతి చెందుతాము. ఇందులో పై స్థితి మారి సర్వము పరమాత్మనుండేనని, అంతా ఆయన సర్వాంతర్యామిత్వమేననే అనుభూతి కలుగుతుంది. నాల్గవదశ మనము చివరకు పొందవలసిన అభావస్థితిని కలిగిస్తుంది. ప్రతి వస్తువులోను ప్రతి అణువులోను మనము ఏకరూపతను గమనిస్తాము. అనుసరిస్తున్న పద్ధతి సరియైనదై, మార్గదర్శి పరిపూర్ణుడైతే, ప్రతి సాధకుడూ ఈ దశలగుండా పయనిస్తాడు. మనము బ్రహ్మాండ మండలము చేరేవరకు క్రమముగా వచ్చే తరువాత మండలానికి పయనిస్తున్నప్పుడు ఈ విషయాలు సూక్ష్మము గావించబడతాయి. అక్కడ కూడ ఈ దశలే వస్తాయి, కాని సూక్ష్మరూపంలోనే వీటిని అనుభూతి చెందడం కలుగుతుంది. గురువు పరిపూర్ణుడు కాకపోతే, ఆధ్యాత్మికతకు సంబంధంలేని శక్తులలో అభ్యాసి మునిగిపోయే ప్రమాదం వుంది. చిట్టచివరి స్థితివరకు గురుదేవుల కార్యము కొనసాగుతూనే ఉంటుంది. ఇంతవరకు నేను, ఏయే హృదయ కేంద్రాల ద్వారా గురుదేవులు తమ కార్యాన్ని నిర్వర్తిస్తారు మనస్సును ఇంద్రియాలను క్రమబద్ధం చేయడానికి ఏయే విధానాన్ని అనుసరిస్తారు.

మన దేహములో ముఖ్య భాగమైన హృదయముపై ధ్యానముతో మొదలు పెట్టెదము. యాత్ర మొదలైనపుడు మార్పులు అనుభవములోనికి వచ్చును. మనలో కలుగు మార్పుల గూర్చి ""అనంతము వైపు" (Towards Infinity) అను పుస్తకములో వివరించబడినది కావున నేను యిక్కడ చెప్పనవసరములేదు. ప్రతి గ్రంధివద్ద నాలుగు స్థితులు అనుభూతి చెందెదము. మనము ముందుకు సాగుతున్న కొలది మనలోని మార్పులు సరళత్వమును పొందును. జీవుని యొక్క అంతిమ స్థితిని చేరువరకు యివి కొనసాగును.

పిండ దేశములోని అన్ని గ్రంధులలోను మన యాత్ర ముగిసిన పిదప మనము బ్రహ్మాండమండలమునకు చేరెదము. ఇది విశ్వ గతమైనది. ఇచట ప్రకృతి యొక్క అన్ని శక్తులు పనిచేయుచుండును. మనము వాటిలో లయమగుటకు ప్రయత్నము చేసెదము. ఇది చాల పెద్ద స్థానమనుటలో సందేహము లేదు. కాని దీని తరువాత వచ్చునవి ఇంకను విశాలమైనవి. ప్రతి గ్రంధి దాని కదియే ఒక ఖండము. మనము ఆ ప్రాంతములో పయనించునపుడు దాని

పరమానందము అనుభవము లోనికి వచ్చును. దీని తరువాత మనము పరబ్రహ్మాండ మండలము లోనికి ప్రవేశించెదము. ఆ తరువాత ప్రపన్న స్థితి చేరెదము. ఇచట మనకు పరిపూర్ణమైన భక్తి మరియు భగవంతుని గొప్పతనము అనుభవములోనికి వచ్చును. దీని తరువాత ప్రభు స్థితిలో సృష్టిలో మన వంతు అనుభవములోనికి తరువాత ప్రపన్న ప్రభు స్థితిలో పై రెండు అనుభవములు సున్నితమైన స్థితిలో అనుభవములోనికి వచ్చును. దీని తరువాత వున్న 64 గ్రంధులను నేను కనుగొంటిని. ఈ గ్రంధులన్నిటిలోను యాత్ర ముగించిన వ్యక్తికి శక్తి కలుగును. గ్రంధులన్నిటినీ దాటిన పిదప కేంద్ర స్థానములో ప్రవేశించెదము. ఇది పరిపూర్ణముగా భగవంతుని సామ్రాజ్యము. నేను కనుగొనిన విధముగా అచట కాంతివంతమైన ఏడు వృత్తములు కలవు. మనకు అత్యున్నతమైన గురువు లభించినపుడు ముందునకు యాత్ర సాగించి ఈ వృత్తములను దాటెదము.

ఇంతటితో మన యాత్ర పూర్తి కాలేదు. ఈ కాంతివంతమైన వృత్తములను దాటిన పిదప, సాధకుడు ఈ విశ్వమంతా తాను విస్తరించిన అనుభూతిని పొందుట ఆరంభించును. అపుడు దివ్య జ్ఞానము యొక్క స్థితి వచ్చును. ఆ తరువాత పరమాత్మ దర్శనము మన అనుభవములోనికి వచ్చును. చివరగా బ్రహ్మములో లయావస్థ మొదలగును. ఈ స్థితిలో జీవిత సమస్య పరిపూర్ణముగా పరిష్కరిం బడును. మన ఆధ్యాత్మిక కార్యకలాపములన్నిటికి యిదియే ఆఖరి దశ. కాని యిది యెన్నటికి అంతము కాదు. ఈ క్రమమును పూర్తి చేయుటకై అనంతములో ఈదుట మొదలు పెట్టెదము. సత్ తత్వము వైపు మన ప్రయాణములో, అత్యున్నతమైన స్థితిలో మాత్రమే, శరీరములోని అణువులన్నీ శక్తిగా పరిణతి చెందుట ఆరంభమగును. ఆ తరువాత శక్తి దాని సంపూర్ణమైన స్థితికి పరిణతి చెందును. మానవుడు పరిపూర్ణముగా దైవత్వమును పొంది, తానే ఒక శక్తిగా మార్పు చెందును.

మొదటి బిందువు అయిన హృదయమునందు ఈ దిగువ నాలుగు స్థితులు వరుసక్రమంగా అనుభవానికి వస్తాయి.

1. దివ్యశక్తి సర్వత్రా వ్యాపించి ఉందనే ఎరుక మనస్సు నందు మేల్కొనుటనే విచిత్ర స్థితి.

2. సర్వత్రా ఒక దివ్యశక్తి ఉండి, ప్రతీది దాని స్మృతి (remembrance) లో లగ్నమై ఉండడం.

3. దివ్యశక్తి యొక్క అనుభూతి కాని, స్మరణ యొక్క అనుభూతి కాని ఏదీ లేకుండ శూన్యతా (negation) భావము మాత్రము ఉండడం.

4. ప్రతీది అంతమయ్యింది. హృదయముపై ఏ గుర్తు ఉండదు; అస్తిత్వము యొక్క గుర్తుకూడ లేదు.

ఈ నాలుగు స్థితులు ప్రతిచోట, ప్రతి బిందువు వద్ద అనుభవానికి వస్తాయి. సహజ మార్గ ఆధ్యాత్మిక శిక్షణా విధానంలో ప్రతి ఒక్కరు వాటిని అనుభవిస్తారు. బహుశః సునిశిత మనస్కులు మాత్రమే ఆ స్థితులన్నింటిని వాటి అతి సూక్ష్మ వివరణములతో అనుభూతి పొందగలరు. మనము అత్యంత నిమ్నము నుండి అత్యున్నతము వరకు వివిధ కేంద్రాల ద్వారా వెడుతున్న కొద్దీ అవి సూక్ష్మతరములు అవుతాయి.

PRACTICES అభ్యాసం

ఈ పద్ధతిలో చెప్పబడిన సాధనలు ధ్యానానికి కళ్ళు మూసుకోవడానికి సంబంధించిన లాంఛన ప్రాయమైన యాంత్రిక విధానాలు మాత్రమే కావు. వాటికొక స్పష్టమైన లక్ష్యం, ఉద్దేశం, అంతము ఉన్నాయి. దానిలో రెండంశాలు ఉన్నాయి. ఒకటి అభ్యాసం; రెండవది సాధన మార్గంలో చిక్కుల్ని, అవరోధాన్ని తొలగిస్తూ ప్రాణాహుతి లేక యోగశక్తి ప్రసారం ద్వారా అభ్యాసి పురోగమనాన్ని త్వరితం చేసే గురు సహాయం. పూర్వపు సాధన విధానాలలో తన ఆటంకాలను, అవరోధాన్ని తొలగించుకోడానికి అభ్యాసి మాత్రమే తీవ్రకృషి చేయవలసి యుండగా, గురువు బాధ్యత అభ్యాసీకి కొన్ని యాంత్రిక సాధనలను చేయమని చెప్పడంతోనే తీరిపోయేది. అయితే సహజ మార్గంలో ఆ విధంగా జరగదు. ఈ విషయంలో బాధ్యత ఎక్కువగా గురువుపైనే ఉంటుంది. ఆయన ప్రాణాహుతి ద్వారా తనశక్తిని ప్రయోగించి అభ్యాసి మనస్సునుండి చిక్కుల్ని, అవరోధాల్ని తొలగిస్తారు.

కొందరు అభ్యాసులు తాము వ్యక్తిగతంగా సాధన చేసేటప్పుడు నాతో కూర్చున్నప్పుడు కలిగేటంత ప్రశాంతత, నిమగ్నతలు కలగడం లేదని తరచు చెప్పుతుంటారు. అది సహజమే ఎందుకంటే వారి ప్రధాన లక్ష్యం శాంతిని పొందడమే కాని, శాశ్వత సత్ప్రాప్తి కాదు. ఇంతే కాక వారు యింటివద్ద ఎంత కాలం, ఎన్నిమార్లు సాధన చేస్తారని నేను స్వతంత్రించి అడిగితే, అనేక సందర్భాలలో వారమంతటిలో మొత్తం మీద ఒక గంటకూడ వారు సాధన చేయడం లేదని స్పష్టమవుతుంది. కొన్ని సంస్థల్లో రోజుకు ఆరుగంటలు అంతకన్న ఎక్కువ కాలం కూడ ధ్యానం చేస్తూ, మిగతా కాలాన్ని సత్సంగానికి వినియోగించాలని నిర్దేశిస్తారు. నేను మాత్రం ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక అరగంట మాత్రమే చేయాలని చెబుతాను. కాని యీ మాత్రానికి కూడ వారు తమకు సమయం దొరకడం లేదని ధ్యాన కాలంలో నిమగ్నతను పొందలేకున్నామని సాకులు చెబుతారు. ఏమైనప్పటికి వారికి వారే కారణాన్ని తెలిసికోగలరు. కాని వారు అంగీకరిస్తే వారిలో శ్రద్ధ, భక్తి లోపించడమే దీనికి కారణమని నేను వారికి చెప్పగలను. అంతర్గతంగా దైవం ఎడల భక్తి కలవానికి ధ్యానం అతడి కర్తవ్యంలో ఒక భాగం అవుతుంది. అప్పుడు ఆసక్తి, నిమగ్నత లోపించడం అన్న ప్రశ్నే వుండదు.

PRAKRITI ప్రకృతి

సృష్టికాలమున కేంద్రం చుట్టూ తిరుగుతూ ఉన్న చలనం యొక్క ఫలితంగ ప్రకృతి ఆవిర్భవించింది. ఆ చలనం శక్తిని జనింపజేసింది. తరువాత అదే సృష్టికి కారణమైంది. మహాప్రళయ కాలంలో ప్రకృతి తన అస్తిత్వాన్ని (existence) పూర్తిగా పోగొట్టుకుంటుందని నేను భావిస్తాను. ఎందువలన అనగా పదార్థ సముదాయం వలన ఏర్పడిన ఎటువంటి వస్తువైన మిగిలి ఉన్నట్లైతే నిజానికి మహా ప్రళయం సంభవించినట్లు కాదు. దాని తరువాత మిగిలినది ఏదైనా ఉంటే అది ఒక్కటి మాత్రమే. అర్థం కావడానికి మనం దానిని శూన్యము లేక ఆధారము అని అనవచ్చు. ఆధారం లేకుండ ఏ ప్రకృతి, ఏ విశ్వము కూడ నిలువ లేదు. అస్తిత్వానికి ఆధారమంటూ ఒకటి ఉండి తీరాలి. ఆ ఆధారమే దైవం, లేక బ్రహ్మము. నిలబడటానికి ఎటువకంటి ఆధారం లేనట్లయితే అది అర్థరహితం అవుతుంది.

PRALAYA ప్రళయము

కేంద్రమున సాంద్రముగనున్న అదృశ్యచలనశక్తి పునఃసృష్టిరచనకై వెలుపలకు ప్రవహించుటకు మార్గము నేర్పరచుకొనెను. అపుడే మనుజుడుద్భవించెను. ఏ దివ్యశక్తినుండి మనుజుడుద్భవించెనో అట్టి మూలమునకు మరల చేరవలెననెడి గుప్తమగు ఆర్తి, ఆకాంక్ష అపుడే ఉద్భవించుట ప్రారంభించెను ఏలయన ఆ దివ్యశక్తి మిగులు శక్తివంతమగుటచే మనుజుని తన వైపునకాకర్షింప దొడగెను ఆ శక్తిసారమే సంచలనానంతరము సృష్టికి కారణభూతమై మానవునకును సంక్రమించెను. కాని, చలనమే దాని యాధారమగుటచే అది అచేతన స్థితికి వ్యతిరేకముగ నుండెను. అట్టి అచేతన స్థితికి చేరవలెనను కోర్కె మనుజునిలో రేకెత్తగనే అతనిలోని చేతనను సాధ్యమైనంతవరకు నిద్రాణస్థితికిగొనిరావలసిన ఆవశ్యకత అతనికి గల్గెను. అతడందులకై · మార్గముల నన్వేషింపసాగెను. చిట్టచివరికి సత్త్వముతో సంబంధముగల అదృశ్య చలనశక్తి ఆ తత్త్వముకంటెను స్థాల్యము గలదైనట్లే మనుజుడును తన గమ్యమగు సత్త్వమును చేరుటకు ఏదేనొక స్థూలమగు సాధనమును చేపట్టుట ఈ తలంపు ప్రళయ సమయమందలి అవసరమని తలపోసెను

మహా ప్రళయకాలమున సహజరీతినే మనమీస్థితిని పొందుట నిస్సంశయము. కాని, మనము ప్రయత్నించునదేమనగా దానిని వీలైనంత త్వరితముగా పొంది, దుఃఖపూరితములగు పెక్కుజన్మలనుండి తప్పించుకొనుట. సమస్తమును అనగా సృష్టి కేంద్రమునకు మఱలిపోవుటకు మహాప్రళయమెట్లు ఆవశ్యకమో అట్లే ఆ స్థితిని పొందుటకు మనము మన ప్రళయమును స్వయంకృతములగు సమస్త సంస్కారములను క్షయము కావించుట సాధించి తీరవలెను. అనగా మనదనువాటినుండి ముక్తి పొంది, సృష్టి కాలమున ఏ స్వాభావిక స్థితియందుంటిమో అదే స్థితి గైకొనవలెను.

ఇప్పుడు మనం క్రిందికి వచ్చిన స్థితికి తిరిగి వెళ్ళాలనుకుంటున్నాము. సర్వశక్తిమంతుడు ప్రపంచాన్ని సృష్టించినప్పుడు, కేంద్రం క్రింద నుండి సృష్టి శక్తులను తన

సంకల్ప శక్తి ద్వారా, వివిధ రూపాల్లో మరియు రంగుల్లో, వల యొక్క ఫైబర్‌ల వలె, సృష్టిని పూర్తి చేయడానికి సృష్టించినప్పుడు చేసినట్లుగా, ఒక సమయంలో మన కేంద్ర శక్తిని ఉపయోగిస్తాము. సృష్టి లేనప్పుడు అది అతనితో ఒకటిగా ఉంది. అతను తన కేంద్రంలో ఉన్నాడు మరియు దిగి వచ్చిన విషయాలు అతనిలోకి తిరిగి వెళ్ళినప్పుడు లేదా కేంద్రం అని పిలువబడే అసలు బిందువుకు (పుస్తకంలో తరువాత వివరించినట్లు) తిరిగి వెళ్ళినప్పుడు అక్కడే ఉంటాడు. మేము వివిధ రంగులు మరియు రంగుల మా స్వంత (ఫైబర్) వలయలను నేయడం ప్రారంభించాము మరియు మేము ఎల్లప్పుడూ వాటితోనే ఉంటాము

ఇప్పుడు మనము మన కేంద్రమునకు పోదలచినాము. దానికై జీవములన్నిటిని మొదటి స్థితికి తీసికొని వెళ్ళుట సహజ పద్ధతి. మన మవతరించు సమయముననున్న మన ప్రళయ స్థితిని కల్పించుకొనుటకే మనము ధ్యానములో మనస్సు నిశ్చలముగ నొకే స్థానమునొద్ద చేరునట్లు చేయ ప్రయత్నింతుము.

PRANA ప్రాణ

ప్రాణశక్తి సర్వవ్యాప్తి యగుటచే దాని ప్రభావపు పరిధినుండి ఏదియు తప్పించుకొనజాలదు. ఇది ఆహారమునకు వెలుపలను లోపలను గలదు. దీనితో మన భావనాశక్తిని అనుసంధానము చేసినచో రాపిడిచే అగ్నికణము పుట్టునట్లు నూతనమగు శక్తిపుట్టును. దానికంటెను వేరుగాను పరిశుద్ధముగను ఉండును. సత్ తత్వము తోడి సంసర్గము వలన ఉద్భవించిన శక్తి మనలను ప్రభువు వైపు గొంపోవును. అది దానికంటెను క్రిందిశక్తి అందుకు సమర్థముగాదు. మానవుని ఊహాశక్తి అచటివరకు పోజాలదు. ఇది ఆద్యంతరహితమగు స్థితికి మన మార్గమును సుగమము చేయును.

PRANAHUTI ప్రాణాహుతి

ప్రాణాహుతి యను ఈ పురాతన విధానమీ దేశమున ప్రారంభింపబడి, ఉపయోగింపబడి, మన పూర్వ మహర్షులచే విస్తారముగా పుట్టిన ఈ దేశమునందే పూర్తిగా నశించిపోయి, నేడు ఏ

కొలది మందియో తప్ప నమ్మువారు కూడ లేనిదశకు వచ్చుట అత్యంత దుఃఖకరము. అది ఇంద్రజాలమనియు, సమ్మోహన విద్యయనియు కొందరు దుర్వ్యాఖ్య కావించి హేళన చేయజూతురు. ఈ అంశమును "శ్రీ రామచంద్ర రాజయోగప్రభావము" అను నా గ్రంథమున విపులీకరించి యున్నాను

ప్రాణాహుతి చేయగల శక్తి అత్యున్నత స్థితికి చెందిన యోగసిద్ధి. దీనిచే యోగి తన ఇచ్ఛాశక్తితో ఎవరియందైనను యోగశక్తిని లేక దైవీక ప్రకాశము గాని ప్రసారించి వారి యందు ఆధ్యాత్మిక పురోగతికి అవాంఛితము, అనవసరము అయిన వాటిని తీసివేయగల సమర్థుడు. అతడీ శక్తిని తన చుట్టు సమావేశమైయున్న వారి మీదనే గాక తనకు బహుదూరమందున్న వారిమీద కూడ ప్రసరించేయగలడు. ఈ శక్తిని స్వాధీనపరచుకొన్న వాడు చూపు మాత్రమున, అభ్యాసి తాను జీవిత కాలమంతయు వెచ్చించికాని పొందలేనియట్టి మానసికస్థితిని ప్రస్తుతస్థితికంటె కడుంగడు ఉన్నతమైనదానిని తాత్కాలికముగాగాని, శాశ్వతముగాగాని కల్గింప జాలును. ఇది వట్టి మాట కాదు. సత్యవచనము. ఎవరేని కోరినచో ఎప్పుడైనను ప్రత్యక్షముగా పరీక్షించి చూడవచ్చును. ప్రాణాహుతిశక్తి వలన మహర్షులు పలుమారు కేవలము చూపుమాత్రమున మానవుని ప్రవృత్తినే మార్చివేసియున్నారు. మా గురుదేవులును ఫతేఘడ్ వాస్తవ్యులు సమర్థ గురు శ్రీ రామచంద్రజీ, స్వామి వివేకనందుడు మరికొందరిట్టి మహాత్ముల దృష్టాంతములు దీనికి నిదర్శనములు. నా గురువర్యుల కృపచే నేను ప్రజాసామాన్యానికి తెలియని ఒక గొప్ప రహస్య మర్మాన్ని వెల్లడి చేయడానికి ప్రయత్నిస్తాను. శ్రీ కృష్ణపరమాత్మ, వివేకానందస్వామి, గురువర్యులు వంటి మహోన్నత వ్యక్తి ఒక మనిషి జీవిత గమనాన్ని అంతటిని మార్చివేయడం ఒక మహాద్భుతం. ఇది ఏ విధంగా జరుగుతుంది?

ప్రాణాహుతి సంకల్పశక్తి ద్వారా పనిచేసి ఎల్లప్పుడు సత్ఫలితాల నిస్తుంది. ఆధ్యాత్మిక శిక్షకుడు సాధకుడి మనస్సును తీర్చిదిద్దుటకు తన సంకల్పాన్ని ప్రయోగించినట్లైతే అది అమోఘమైన సార్థక ఫలితాలను యిస్తుంది.

సమర్థుడైన శిక్షకుడు ప్రాణాహుతి యోగశక్తి ద్వారా సాధకుని మనస్సులోని నీచ ప్రవృత్తులను బలహీనం కావించి, అతని హృదయాంతరాళంలో దివ్యతేజో బీజాన్ని నాటును. ఈ ప్రక్రియలో శిక్షకుడు అపార దివ్య శక్తి (Divine infinite power) ప్రేరితమైన తన స్వీయ సంకల్పశక్తిని ఉపయోగించును. ఒకవిధంగా అతడు 'దానిని' (that) గుర్తెరిగి దానినే తన సంకల్పమనే కటకం ద్వారా సాధకుడి హృదయంపై కేంద్రీకృతం చేస్తాడు. మొదట్లో సాధకుడికి ఎటువంటి అనుభూతి ఉండక పోవచ్చును. కారణం అతడు ఇంద్రియాల ద్వారా మాత్రమే అనుభవం పొందుటకు అలవాటుపడినాడు, కాని దివ్యశక్తి యింద్రియాలకు అతీతం. కొంతకాలం తరువాత అట్టి ప్రాణాహుతి ఫలితాలు అతడి అనుభవానికి రావచ్చు. అవి అతడి ముఖ్యాంగాలు పని చేసే విధానాలలోను, అతడి మానసిక ప్రవృత్తులలోను సూక్ష్మ మైన మార్పుల రూపంలో కూడా ఉంటాయి.

ఈ విధానానికి పోలిక ఇంద్రజాల, వశీకరణ విద్యలలో అపరిష్కృతంగా కనపడుతుంది. వాటి ఫలితాలు ప్రాణాహుతి ఫలితాలకు విరుద్ధమైనట్టివి.

ప్రాణాహుతి శక్తి పవిత్ర మనస్సు ద్వారా పని చేయు ఒక దివ్య శక్తి అనే విస్పష్టమైన నిర్ణయానికి సాధకుడు యీ పాటికి వచ్చి ఉండవచ్చు. మనస్సు ఏ విధంగా పరిశుద్ధం కావింపబడుతుంది? అది ఏ విధంగ ఆ దివ్యశక్తితో అనుసంధింపబడుతుంది? మన ఆలోచన శాశ్వతంగా దైవంతో కలుపబడినప్పుడు యివి జరుగును. ఈ సమాధానం చెప్పడానికి సులభమే. మరి ఆలోచనను దైవంతో శాశ్వతంగ కలపడం ఎట్లు? దానికి అనేక సమాధానములు యీయబడ్డాయి. కాని నా హృదయాంతరం నుండి ఉప్పొంగి పైకి వెడలిన రహస్యం ఏమిటన ఆ పనిని చేసేవారు, చేసినవారు, చేస్తున్నవారు నా గురువర్యులే అని.

నా గురువర్యులను నేను చూసినప్పుడు ఆయన తేజస్సుతో నా హృదయం నిండిపోయింది.

ఆయననే నిరంతరం నా ప్రభువుగా, నా గురువుగా, నా ఆత్మగా స్మరించడం మొదలెట్టాను. నిజమైన అన్వేషకులు ఎల్లరు ఆయనను పొందెదరు గాక! తథాస్తు!!!

"భౌతిక పరమాణువులను శక్తిగా మార్చవచ్చు." ఈ అభిప్రాయం అంత వివాదాస్పదమైనట్టిది కాదు. ఎందుచేతనంటే, అత్యంత సునిశిత స్థితిలోకి వచ్చినప్పుడు పదార్థము శక్తిగా మారుతుంది. వేరు మాటలలో చెప్పాలంటే పదార్థం స్థూలతర స్థితిలో ఉన్న శక్తి మాత్రమేనని చెప్పవచ్చు. అది ఒక శాస్త్ర సంబంధమైన సూత్రం. నాకు తెలిసినంతవరకు అది ఆధునిక విజ్ఞాన శాస్త్రం చేత ఆమోదించబడింది కూడ. మన ప్రాణాహుతి విధానంలో యిది ప్రాథమిక ఆధారం. "ప్రాణాహుతి పదార్థాన్ని శక్తిగాను, శక్తిని పరతత్వం గాను మారుస్తుంది." అని నీవే చక్కగ వ్యక్తం చేసావు.

మానవుని అస్థిత్వంలోని ఈ మార్పులన్నింటిని సహజమార్గంలో అత్యంత సహజపద్ధతిలో, ప్రాణాహుతి ద్వారా తీసుకొనిరావడం జరుగుతుంది. ఈ విధానములో మనస్సును క్రమపరచే కర్తవ్యము, వాస్తవానికి గురుదేవులదేగాని, అభ్యాసిది కాదు. వ్యక్తి మనస్సు విశ్వమనస్సు స్థితికి ఎదిగినప్పుడు అది తన అసలు స్వరూపాన్ని పొంది వ్యక్తికి తగిన మార్గదర్శకత్వాన్ని ఇస్తుంది.

వాస్తవముగా సృష్టికి కారణమైన 'క్షోభ' యొక్క ప్రతిబింబమే మానవ మనస్సు. ఈ చర్య సవ్యగతిలో(ప్రదక్షిణముగా) మొదలయింది కాబట్టి ప్రకృతిలోని ప్రతీది గోళాకారంలో ఉన్నట్లు మనము గమనిస్తాము. ఈ విధంగా వ్యక్తి మనస్సు దివ్యమనస్సు (క్షోభ)లో అంతర్భాగమే. ఏదోవిధంగా దాని అధోముఖ కార్యకలాపాలను మూలముపైపు త్రిప్పగల్గితే, అది పరమ ప్రశాంతతను పొందుతుంది. దివ్యవ్యక్తిత్వముగల మహాశక్తివంతుడైన వాని సహాయ సహకారములవల్ల మాత్రమే వ్యక్తి తన మనస్సును మూలము పైపు మరలించగలడని, నా వ్యక్తిగతానుభవము ఆధారంగా, తెలియజేస్తున్నాను. ఈ విషయంలో అట్టి మహావ్యక్తి యొక్క సంకల్ప శక్తులు మాత్రమే అవసరము.

ప్రాణాహుతి ప్రసారము యొక్క మొట్టమొదటి, ఇంచుమించు తక్షణ ప్రభావము మాటలతో వర్ణింపలేని శాంతి ప్రశాంతతలు. ధ్యానంలో కలిగే ఈ అనుభవము మనము తిరిగి చేరవలసిన ఆ మూలమును మనకు మెల్లమెల్లగా జ్ఞప్తికితెస్తుంది. పదేపదే, కలిగే ఈ అనుభవాలు మన

అసలైన నిజస్థితి స్మృతిని బలపరచి మన ఇప్పటి జీవితపు బంధనాలను విడదీస్తాయి. ప్రాణాహుతి ప్రసారము జ్ఞాపకపు లోలోతులలోనికి తీసుకువెళ్ళే కొద్ది, మూలము వైపు మనయాత్ర దృఢంగా స్థిరపడును.

ఇట్టి అనుభవం మీకందరికీ కలగాలని నా కోరిక.

ప్రశిక్షకుడు ప్రవేశ పెట్టు దివ్యజ్యోతి వివిధ కేంద్రములకు పయనించి, వున్నత కేంద్రములలోకూడా అభ్యాసీ ఒక విధమైన ప్రకంపనలను అనుభూతి చెందును

నిద్రాణమైన స్థితిలో ఉన్న మానవునికి ప్రాణాహుతి నూతన జీవితాన్ని ప్రసాదిస్తుంది. మానవులకు ప్రత్యేకించబడిన అత్యున్నత స్థితిని చేరడంకోసం మనలను తయారు చేస్తుంది. అంతేకాదు, పురోగతికి ప్రతిబంధకంగా ఉన్న వాటిననన్నిటినీ తొలగిస్తూ మనలో పరివర్తన తీసుకొని వస్తుంది.

సాధనకు గురువు యొక్క సహాయం ముఖ్యమైన అంశం. కావున ప్రాణాహుతి అనే యోగపద్ధతి ద్వారా శక్తిని ప్రసారం చేస్తూ ముందుకు నడిపించగల సమర్థుడైన గురువును అన్వేషించడం సాధకుడి బాధ్యత. ఆశించిన ఫలితాన్ని తీసుకురావడానికి యిది మాత్రమే ఫలప్రదమైన పద్ధతి. సహజ మార్గ విధానంలో ప్రాణాహుతి పద్ధతి ద్వారా దివ్యకృప సాధకుడివైపు మరల్చబడుతుంది. వాస్తవాని అభ్యాసియొక్క ఆధ్యాత్మికోన్నతికి ప్రాణాహుతి అత్యంత స్వల్పవ్యవధిలో ఏంచేస్తుందో దానిని స్వప్రయత్నాలు ఒక పూర్తి దశాబ్ద కాలంలో కూడ చేయలేవు. గ్రంథాలలో చెప్పబడ్డ పురాతన పద్ధతులకు అనుగుణంగ ధ్యానాన్ని స్వతంత్రంగా అభ్యసించినప్పుడు తరచు తీవ్ర సమస్యలు ఉత్పన్నమవుతాయి. పూర్వ పద్ధతి ప్రకారం చేసే అభ్యాసంతో మనస్సు యొక్క నిర్విరామ క్రియా కలాపాలను ఆపడానికి దానితో పెనుగులాడుతూనే ఉండాలి. ఈ పెనుగులాట నిజానికి ఎటువంటి ప్రయోజనం లేకుండ యావత్కాలం కొనసాగుతూనే ఉంటుంది. ఆ విధంగా ధ్యానం దాదాపు జరగనే జరగదు. కాలమంతా కేవలం పెనుగులాటలోను, చిత్తవృత్తులను అణచడంలోను వృధా అవుతుంది. ఈ మహత్తర కష్టాన్ని అధిగమించడానికి, సహజమార్గ విధానంలో మనం సంపూర్ణంగా సుశిక్షితమై

క్రమశిక్షణలో ఉన్న మనస్సును కలిగిన గురువు యొక్క శక్తితో మనలను కలుపుకోవాలి. అప్పుడు ఆయన శక్తి సాధకునిలో ప్రవహించడం మొదలు పెట్టి అతడి మనఃప్రవృత్తులను క్రమబద్ధం కావిస్తుంది. అందుచే అభ్యాసికి అత్యంత నిశ్చయమైనట్టి విజయాన్ని యీయడంలో ప్రాణాహుతికి ప్రధాన విలువ ఉంది. దైవ కృపవలన ప్రాణాహుతిద్వారా సహాయం చేయగల గురువును మనం పొందగలిగి నప్పుడు యుగాల తరబడి జన్మ జన్మల పర్యంతం అలసట కలిగించే శ్రమ మనకు తప్పుతుంది. అందుచే నీ మార్గదర్శకునిగా అటువంటివానిని అన్వేషించమని నేను మనఃపూర్వకంగా సలహా యిస్తాను. అటువంటి వారు అరుదు అయినప్పటికి వారు నిశ్చయంగ ఉన్నారు. నిజంగా పట్టుదల కనుక ఉంటే అసలైన అన్వేషకుడు అటువంటి వానిని గుర్తించడంలో ఎన్నటికి విఫలం కాడు.

ప్రాణాహుతి పద్ధతి ద్వారా వ్యాధులు అభ్యాసి దేహంలో ఎన్నటికి ప్రవేశించవనే విశ్వాసంతో ఉండుము. ఇది నా అనుభవం, నా గురువర్యుల అనుభవం కూడ. అదేగాక, కొన్ని వ్యాధులు నిర్మలీకరణ పద్ధతి ఫలితంగా బయటకు నిశ్చయంగ పోతాయని అనేక సార్లు అనుభవానికి వచ్చింది.

PRANA PRATISHTA ప్రాణప్రతిష్ఠ

కొంతకాలము ప్రారంభకులు స్థూలరూపమును గాని, విగ్రహరూపమును గాని అవలంబించెదరు. అటుపిమ్మట తర్వాతి దశకు పోవుదురు. అదియును గాక, ఇందుకొరకు నిర్దేశించబడిన విగ్రహము ఆధ్యాత్మిక శక్తిచే పూరింపబడి యుండును. అందువలన భక్తిశ్రద్ధలతో దానిచెంత చేరియున్నవారు ఆ ఆధ్యాత్మికశక్తి ప్రసారమువలన లాభము పొందుదురు. ఆధ్యాత్మికశక్తిని విగ్రహమునందు ప్రవేశ పెట్టగల ధీమంతులు అరుదు. అయినను ప్రాణప్రతిష్ఠ లాంఛనముగా జరుగుతూనే ఉంది. తత్ఫలితముగా వేలయేండ్ల క్రితము ఇట్లు ఆధ్యాత్మిక శక్తిచే పూరింపబడిన స్థలములు, విగ్రహములు వాటిశక్తి దాదాపు కోల్పోయినవి. అందుచే భక్త్యారాధనలకై అచ్చటికి పోవువారికి కలుగు లాభమేమియు లేదు. భగవంతుని కొరకు వేరే రకముగా ఆరాధన చేయలేని అతి తక్కువ స్థితి యందుండు మానసిక దుర్బలుల కొరకే

నిస్సందేహముగా ఈ పద్ధతులు ప్రవేశ పెట్టబడినవి. ఇట్టి ఆరాధనను విడువని పట్టుదలతో చాలాకాలమనుసరించినచో ఎట్టి ఆధ్యాత్మికానుకూలము లేకపోవుటయే గాక ఆరాధనలోని ఉద్దేశ్యమే భంగపడుచున్నది.

PRAPANNA/ PRAPANNA PRABHU

హృదయంలో దివ్యజ్యోతి ఉన్నదనే భావనతో మనము హృదయముపై ధ్యానము కొనసాగిస్తాము. ఆవిధంగా చేయడంవల్ల క్రమంగా ఉన్నతోన్నత స్థితులకు చేరుతాము. మరింత బాగా చెప్పాలంటే అభ్యాసి తన అంతరంగ చేతనలోనికి గాఢంగా చొచ్చుకొనిపోయి, వికాసమును వ్యాపకత్వమును అనుభూతి చెందుతాడు. ఇది మొదటి దశ. అంటే మనము మనలో అనంతత్వ బీజమును నాటినామని అర్థం. అంటే మన దృష్టినుండి జారిపోయిన దానిని మరల మనము పునరుద్ధరించినామన్నమాట. అండదండపైన

ఇక ఇప్పుడు రెండవదశ దృష్టిపథంలోనికి వస్తుంది. దశలో వ్యక్తి సర్వప్రాణులలోను పరమాత్మ ఉనికిని అనుభవిస్తాడు. ఈ అనుభవము యొక్క పరిణామ లక్షణాన్ని మూడవ దశలో మనము అనుభూతి చెందుతాము. ఇందులో పై స్థితి మారి సర్వము పరమాత్మనుండేనని, అంతా ఆయన సర్వాంతర్యామిత్వమేననే అనుభూతి కలుగుతుంది. నాల్గవదశ మనము చివరకు పొందవలసిన అభావస్థితిని కలిగిస్తుంది. ప్రతి వస్తువులోను ప్రతి అణువులోను మనము ఏకరూపతను గమనిస్తాము. అనుసరిస్తున్న పద్ధతి సరియైనదై, మార్గదర్శి పరిపూర్ణుడైతే, ప్రతి సాధకుడూ ఈ దశలగుండా పయనిస్తాడు. మనము బ్రహ్మాండ మండలము చేరేవరకు క్రమముగా వచ్చే తరువాత మండలానికి పయనిస్తున్నప్పుడు ఈ విషయాలు సూక్ష్మము గావించబడతాయి. అక్కడ కూడ ఈ దశలే వస్తాయి, కాని సూక్ష్మరూపంలోనే వీటిని అనుభూతి చెందడం కలుగుతుంది. గురువు పరిపూర్ణుడు కాకపోతే, ఆధ్యాత్మికతకు సంబంధంలేని శక్తులలో అభ్యాసి మునిగిపోయే ప్రమాదం వుంది. చిట్టచివరి స్థితివరకు గురుదేవుల కార్యము కొనసాగుతూనే ఉంటుంది. ఇంతవరకు నేను, ఏయే హృదయ

కేంద్రాల ద్వారా గురుదేవులు తమ కార్యాన్ని నిర్వర్తిస్తారు మనస్సును ఇంద్రియాలను క్రమబద్ధం చేయడానికి ఏయే విధానాన్ని అనుసరిస్తారు.

మన దేహములో ముఖ్య భాగమైన హృదయముపై ధ్యానముతో మొదలు పెట్టెదము. యాత్ర మొదలైనపుడు మార్పులు అనుభవములోనికి వచ్చును. మనలో కలుగు మార్పుల గూర్చి ""అనంతము వైపు" (Towards Infinity) అను పుస్తకములో వివరించబడినది కావున నేను యిక్కడ చెప్పనవసరములేదు. ప్రతి గ్రంధివద్ద నాలుగు స్థితులు అనుభూతి చెందెదము. మనము ముందుకు సాగుతున్న కొలది మనలోని మార్పులు సరళత్వమును పొందును. జీవుని యొక్క అంతిమ స్థితిని చేరువరకు యివి కొనసాగును.

పిండ దేశములోని అన్ని గ్రంధులలోను మన యాత్ర ముగిసిన పిదప మనము బ్రహ్మాండమండలమునకు చేరెదము. ఇది విశ్వ గతమైనది. ఇచట ప్రకృతి యొక్క అన్ని శక్తులు పనిచేయుచుండును. మనము వాటిలో లయమగుటకు ప్రయత్నము చేసెదము. ఇది చాల పెద్ద స్థానమనుటలో సందేహము లేదు. కాని దీని తరువాత వచ్చునవి ఇంకను విశాలమైనవి. ప్రతి గ్రంధి దాని కదియే ఒక ఖండము. మనము ఆ ప్రాంతములో పయనించునపుడు దాని పరమానందము అనుభవము లోనికి వచ్చును. దీని తరువాత మనము పరబ్రహ్మాండ మండలము లోనికి ప్రవేశించెదము. ఆ తరువాత ప్రపన్న స్థితి చేరెదము. ఇచట మనకు పరిపూర్ణమైన భక్తి మరియు భగవంతుని గొప్పతనము అనుభవములోనికి వచ్చును. దీని తరువాత ప్రభు స్థితిలో సృష్టిలో మన వంతు అనుభవములోనికి తరువాత ప్రపన్న ప్రభు స్థితిలో పై రెండు అనుభవములు సున్నితమైన స్థితిలో అనుభవములోనికి వచ్చును. దీని తరువాత వున్న 64 గ్రంధులను నేను కనుగొంటిని. ఈ గ్రంధులన్నిటిలోను యాత్ర ముగించిన వ్యక్తికి శక్తి కలుగును. గ్రంధులన్నిటినీ దాటిన పిదప కేంద్ర స్థానములో ప్రవేశించెదము. ఇది పరిపూర్ణముగా భగవంతుని సామ్రాజ్యము. నేను కనుగొనిన విధముగా అచట కాంతివంతమైన ఏడు వృత్తములు కలవు. మనకు అత్యున్నతమైన గురువు లభించినపుడు ముందునకు యాత్ర సాగించి ఈ వృత్తములను దాటెదము.

ఇంతటితో మన యాత్ర పూర్తి కాలేదు. ఈ కాంతివంతమైన వృత్తములను దాటిన పిదప, సాధకుడు ఈ విశ్వమంతా తాను విస్తరించిన అనుభూతిని పొందుట ఆరంభించును. అపుడు దివ్య జ్ఞానము యొక్క స్థితి వచ్చును. ఆ తరువాత పరమాత్మ దర్శనము మన అనుభవములోనికి వచ్చును. చివరగా బ్రహ్మములో లయావస్థ మొదలగును. ఈ స్థితిలో జీవిత సమస్య పరిపూర్ణముగా పరిష్కరిం బడును. మన ఆధ్యాత్మిక కార్యకలాపములన్నిటికి యిదియే ఆఖరి దశ. కాని యిది యెన్నటికి అంతము కాదు. ఈ క్రమమును పూర్తి చేయుటకై అనంతములో ఈదుట మొదలు పెట్టెదము. సత్ తత్వము వైపు మన ప్రయాణములో, అత్యున్నతమైన స్థితిలో మాత్రమే, శరీరములోని అణువులన్నీ శక్తిగా పరిణతి చెందుట ఆరంభమగును. ఆ తరువాత శక్తి దాని సంపూర్ణమైన స్థితికి పరిణతి చెందును. మానవుడు పరిపూర్ణముగా దైవత్వమును పొంది, తానే ఒక శక్తిగా మార్పు చెందును.

మొదటి బిందువు అయిన హృదయమునందు ఈ దిగువ నాలుగు స్థితులు వరుసక్రమంగా అనుభవానికి వస్తాయి.

1. దివ్యశక్తి సర్వత్రా వ్యాపించి ఉందనే ఎరుక మనస్సు నందు మేల్కొనుటనే విచిత్ర స్థితి.

2. సర్వత్రా ఒక దివ్యశక్తి ఉండి, ప్రతీది దాని స్మృతి (remembrance) లో లగ్నమై ఉండడం.

3. దివ్యశక్తి యొక్క అనుభూతి కాని, స్మరణ యొక్క అనుభూతి కాని ఏదీ లేకుండ శూన్యతా (negation) భావము మాత్రము ఉండడం.

4. ప్రతీది అంతమయ్యింది. హృదయముపై ఏ గుర్తు ఉండదు; అస్తిత్వము యొక్క గుర్తుకూడ లేదు.

ఈ నాలుగు స్థితులు ప్రతిచోట, ప్రతి బిందువు వద్ద అనుభవానికి వస్తాయి. సహజ మార్గ ఆధ్యాత్మిక శిక్షణా విధానంలో ప్రతి ఒక్కరు వాటిని అనుభవిస్తారు. బహుశః సునిశిత మనస్కులు మాత్రమే ఆ స్థితులన్నింటిని వాటి అతి సూక్ష్మ వివరణములతో అనుభూతి

పొందగలరు. మనము అత్యంత నిమ్నము నుండి అత్యున్నతము వరకు వివిధ కేంద్రాల ద్వారా పెడుతున్న కొద్దీ అవి సూక్ష్మతరములు అవుతాయి.

PRARABDA KARMA ప్రారబ్ధ కర్మ

ఆధారం లేనట్లయితే అది అర్థరహితం అవుతుంది. ఇక ప్రారబ్ధ కర్మ గురించి చెప్పాలంటే, ఆ సంస్కారాలు భోగానికి సిద్ధమై ఉన్న దృశ్యఙ్ఞ నాకు కనబడింది. ప్రతి చర్య శారీరకం గాని, మానసికం గాని కొంత ప్రభావాన్ని కలుగజేస్తుంది. గత సంస్కారాలన్నింటిని తొలగించుకున్నప్పుడే మనం ముక్తిని పొందగలము. నిజానికది ప్రయాసతో కూడిన పని. రాజయోగంలో అభ్యాసం వలన సరైన మార్గదర్శకత్వం వలన అవి దాదాపు దగ్ధమై వున్న స్థితిలో భోగాని వస్తాయి. ఆధ్యాత్మికతలో అత్యంత ఆవశ్యకమైన గురువు యీ పూర్వ సంస్కారాలను స్వప్నావస్థలో కూడ భోగానికి తీసుకుని వచ్చే కార్యక్రమాన్ని నిర్వహించగల సమర్థుడైతే భోగ కార్యక్రమం నిద్రలో కూడ కొనసాగుతుంది. భక్తి సాధనల ద్వారా మనంతట మనమే యీ ముసుగు తెరనుండి బయట పడవలసి ఉంటుంది.

PRASAD ప్రసాదం

నేను తరచు భగవత్ సృష్టిపట్ల ప్రేమతో దుఃఖించుచున్నాను. ఇతరులు తిని వదలివేసిన ఆహారాన్ని పవిత్ర ప్రసాదంగా భావించి, తినాలని చాల ఇష్టపడుచున్నాను. ఆ వ్యక్తి ఏ మతానికి లేదా ఏ కులానికి చెందిన వాడైనా సరే, అతడు వదలి వేసిన ఆహారం ప్రసాదంగా తినాలని అనుకుంటాను.

ఉదయం నా పరిస్థితి చాల ప్రశాంతంగా, ఆనం దంగా వున్నది. ఇతరులు వదిలేసిన ఆహారం తీసుకోవడం అనుమ తింపబడినదనే భావన వదలకుండా వున్నది. ప్రతి వ్యక్తిలోను గురూజీ మహరాజ్ వున్నారని నేను అనుభూతి చెందినందువలన, వారు వదలిన ఆహారము ప్రసాదమే కాబట్టి అట్లా తినాలనే గాఢమైన కోరిక కలిగినది.

PRAYER ప్రార్థన

ప్రార్థన యెందువలన అవసరము? ఎందువలననగా ప్రార్థనా సమయములో మనము దీనతతో వేడుకొను స్థితిలో, శరణాగతికి అతి దగ్గరగా చేరెదము. మనము సులభముగా శరణాగతి స్థితికి చేరలేనపుడు, యిది సరియైన పద్ధతి.

భక్తికి చిహ్నము ప్రార్థన. అది మనము పవిత్రమైన దివ్యత్వముతో సంబంధమేర్పరచుకొన్నామని తెలుపును. ప్రార్థన చేయునపుడు మనమా కేంద్రబిందువును చేరుటకు ప్రయత్నింతుము. అత్యంత సరళమును ప్రశాంతమును నగు దైవ సంకల్పమునకు ప్రపన్నులమైనచో అట్టి స్థితిని పొందవచ్చును. ప్రార్థన విజయాని అత్యంత ముఖ్యమైన మరియు తిరుగులేని సాధనము.

పరాజయము లేనిదియు, చాలా ముఖ్యమైనదియు, తప్పనిసరిగా జయప్రదమైనదియునగు మార్గము ప్రార్థన. ఇది మనము భక్తి, ప్రేమలతో శరణుజొచ్చెడు. దేవునితో అనుసంధానమును ఏర్పరచును. దేవుని ఎదుట మన వాస్తవస్థితిని ప్రదర్శించుచు, పరిపూర్ణముగా అతని యిచ్ఛకు దాసులమై కడుంగడు వినమ్రులమై ప్రార్థన చేయవలెను. ఇదియే నిజమైన ప్రార్థనా విధానము. నిజమైన భక్తులమగు మనము ప్రభువుయొక్క ఇచ్ఛతో తృప్తినొందవలెను. మనశ్శాంతి మిక్కుటముగా కలతచెందిన అసాధారణ సందర్భములు తప్ప, తృణప్రాయములగు ప్రాపంచిన లాభములకై భగవంతుని ప్రార్థించుట అవివేకము. పూర్తిగా తమ్ముతామే మరచిపోయి, అతనియెడల ప్రేమ ప్రపత్తులతో పూర్తిగా లీనమైన మనస్సునుకలిగి, సర్వజ్ఞుడును, సర్వ శక్తిమంతుడునునైన

మహాప్రభువును నిరంతరము ధ్యానించవలెను. ఇది సరియగు ధ్యానమార్గము. ఇటులొనర్చిన ధ్యానము అరుదుగా గాని వ్యర్థముగా గాదు. ఈ విషయము మరింత విశదముగా నేను నా “శ్రీ రామచంద్ర దశాదేశములు" యను పుస్తకమున చర్చించి యున్నాడను.

ప్రేమ మరియు భక్తితో నిండిన హృదయముతో ప్రార్థ చేయవలెనని చెప్పుటకు కారణమేమనగా ఆ స్థితిలో మనలో శూన్య ఏర్పడి, భగవత్కృపా ప్రవాహము దానివైపు మరల్చబడును. దేనిచే భగవత్కృపారస ధార మనపై నేరుగా పడునంతటి ఆకర్షణ కలుగు నో దానికవకాశము కలుగజేయుటకు "భగవత్కృపారసమును గ్రోలనెంచు పిపాసుడా! నీ హృదయమును ఖాళీ చేసికొనుము, ద్రాక్షరసముతో నిండియున్న సీసా ఖాళీ గిన్నెపై మాత్రమే వంగుతుంది" అని ఒక కవి పల్కియున్నాడు. అభ్యాసము క్రమముగా కొనసాగుచో మనుష్యుడు తానెప్పుడును ప్రార్థనయందే నిమగ్నుడైయున్న స్థితికి వచ్చును. పైవిధముగా సాధన చేసిన అభ్యాసికి ఈ స్థితి ఎప్పుడు కలుగునో అపుడే భగవత్కృపారసము అతనివైపు ప్రవహింప మొదలిడును. ఈ స్థితి తుదిఘట్టము చేరినపుడు మనుజుడు ప్రార్థనయందే ఉండనారంభించును. ప్రాపంచిక సంబంధమగు కార్యములు నెరవేర్చుచున్నను అతడాస్థితియందే యుండును. ప్రాపంచిక కార్యములు అతని స్థితికి విఘ్నము కలిగింపజాలవు. "ప్రపంచ సంబంధములను త్రెంచికొనుడని నేను మిమ్ములను కోరను. కాని ఏపని చేసినను హృదయపూర్వకమగు భగవచ్చింతనతో దివ్య సాన్నిధ్యమందుండుడు" అని యొక కవి మాట. ఇట్టి మానసిక స్థితిని అలవరచుకొన్నచో మనుజుడు నిరంతరము ప్రార్థనయందే నిమగ్నుడై యుండును. ఈ స్థితిలో తాను ప్రభువుకి సేవకుడనని గ్రహించి, ప్రభువుయొక్క ప్రభుత్వము అర్థము చేసికొనినచో శాశ్వత భక్తి సంబంధమును ఏర్పరచుకొన్నట్లే. తగినంత సాధన చేసిన పిదప ప్రతి వ్యక్తియు ఈ స్థితిని పొందగలడు. ఇట్టి స్థితిని పొందినవాడిలో వినమ్రతా భావం నిర్విరామంగా నెలకొనియుంటుంది. తనకు గావలసిన దానిని వినయగా పూర్వము ప్రభువు నెదుటవిన్నవించుకొనుటకు అతనికి స్వాతంత్ర్యము కలదు. స్వేచ్ఛగలదు. కాబట్టి ప్రార్థనా సమయమున ప్రతి వ్యక్తియు ఇట్టి స్థితిని పొందవలెను. అపుడే ప్రార్థన అంగీకరింపబడును. ఈ విధముగా అంతరంగములో ఏర్పడిన ప్రేమ బంధము ప్రభువు వరకూ విస్తరిస్తుంది. ఒకసారి ఇట్టి సంబంధము నెలకొనినచో అది ఇక విచ్ఛిన్నము కాజాలదు. అయినను మన గమ్యము బహు దూరమని అందరును ఎరుగుదురు. కాని మన సంకల్పబలము అట్టిదగుటచే మనలను ఆ గమ్యమునకు సులభముగ చేర్చును. ప్రియుని స్మృతి ప్రియతముని అతని సమీపమునకు

చేర్చును. ఈ సామీప్యతకు అవధి లేదు. ప్రేమ అధికమగుకొలది ప్రేమించెడి వ్యక్తి ప్రభువునకు చేరువగును. జగత్పితతోటి ఈ బాంధవ్యము మనకు పుట్టుకతో వచ్చినదే. వారసత్వముగా లభించినది. కాని ఈ బాంధవ్యము అభివృద్ధి చేసికొని ఎల్లప్పుడును ఆ జగత్పితకు సన్నిహితులముగానుండునట్లు చేసికొనుట మన కర్తవ్యము. ప్రార్థనా భావము భక్తి భావముతో మిళితమైననే దానికి బలము చేకూరును. ఇదియే గమ్యమును చేర్చుటకొరకేర్పడిన నిచ్చెనలో తొలిమెట్టు. ఈ మెట్లే ఒకదానికొకటి జతయై ఆవలి గట్టునకు చేర్చుటయందు సహాయకారులగును. ఆధ్యాత్మికాభివృద్ధి యందలి అన్ని స్థితులును దీనియందున్నవి.

ప్రార్థనకు నియమితమగు సమయములేదు. ప్రార్థన చేయవలెనని అనిపించినప్పుడు చేయవచ్చును లేదా అవసరమైనపుడు అట్టిస్థితిని మనము కలిగించుకొనవలెను. సర్వశక్తియుతుడును, ప్రభువును అగు ఆతని, లేక అట్లనుటకు తగిన వానిని మాత్రమే మనము ప్రార్థించవలెను. బానిసలను ప్రార్థించుట సరికాదనియభిప్రాయము. బానిసలనగా మానవుని ఆధీనమందుంచబడిన శక్తులు. వానికి మనుష్యుని నుండియే శక్తి లభించును. తరువాత కాల ప్రభావముచే వాని శక్తి క్షీణించింది. అత్యవసరమును అతిముఖ్యమును నగు విషయమునందు దప్ప కేవలము ప్రాపంచిక లాభములకై ప్రభువును ప్రార్థించుట మూర్ఖత, అవివేకము అగును. దైవనిర్ణీతములగు విషయములలో ప్రభువును ప్రార్థించుట మంచిది. ఇది మర్యాద లక్షణము. మరియును మన ప్రభువును హృదయపూర్వకముగా మనము నమ్మియున్నామనియు అతనిపై సంపూర్ణముగా ఆధారపడి యున్నామనియు అనుటకు ప్రమాణము.

ప్రతి వ్యక్తికిని అత్యంత శుభమును కలుగజేయు ప్రార్థన ఎట్లుండవలెననగా ప్రార్థనచేయు సమయమున సామాన్యముగ మన సేస్థితియందుండునో ఆ స్థితికి తాను రావలెను. నిజమగు సేవకుడు వినమ్రభావముతో తానొక అల్ప భిక్షుకునివలె ప్రభువు నొద్దకేగుచున్నానను భావమును హృదయమున కలిగియుండవలెను. అపుడే ఆ ప్రభువు ఇచ్చకు లోబడి ఆయనకడ తానేది యైనను నివేదించుకొనవలెను. ఆయన యిచ్చకు అధీనము గావలెను.

ఆయనకు సర్వము సమర్పించుకొనిన తరువాత తన నిజ రూపము నాతడు ధరించవలెను. అన్ని వైపులనుండి సంకోచించుకొని అన్ని ప్రాపంచిక విషయములపై మోహమును విడచి తన మనస్సును ఆయనవైపు సంపూర్ణముగ మరల్చవలెను. జ్ఞాపకము తెచ్చికొను ప్రతి విషయమును పరతత్వము యొక్క జ్ఞాపకముతో మిళితముగావలెను. ఈ స్మరణ ప్రతియణువునందును స్పందింపవలెను. దీనినే ఆత్మ నిరసనమనవచ్చును. ఇట్టి స్థితి మానవుడు తనలో అలవరచుకొనినచో అతడు నఖశిఖపర్యంతము ప్రార్థనారూపమేయని అర్థము చేసికొనవలెనని నా అభిప్రాయము. అట్టి వాని ప్రతి ఊహయు భగవంతునికి యిష్టమగునూహయే. దైవేచ్ఛకు వ్యతిరిక్తమగు దానిని అతడెప్పుడును భావింపడు. అతని మనస్సు ప్రభువు నిచ్ఛకనుగుణమగు దానినేకోరును.

ఇట్టి ప్రార్థన చేయుటకు మనుజులను ప్రేరేపించవలెను. ఎవరైనను ఇట్టి స్థితిని పొంది దానిలో స్థిరపడినచో ఇకనతడు చేయవలసినది ఎరుకలేని స్మరణ తప్ప మరేమియు లేదు. గొప్ప యోగులు సైతము ఇట్టి స్థితియొక్క అంచులకైనను చేరలేక తృష్ణతో నిలిచిపోయిరనవచ్చును. వారికి ఆకాంక్షయే మిగిలెను. ఇదేమి సామాన్య విషయముకాదు. దీని ప్రాముఖ్యతను గూర్చి వినిన ఆశ్చర్యచకితులగుదురు. అచట అత్యంత సరళత్వము కలదు. అచట సూక్ష్మ ప్రకంపనలున్నను దానిని ప్రశాంతత యనికూడ చెప్పనలవిగానంత ప్రశాంతత నిండియుండును. దానిని తీక్షణతయని గాని ఉద్వేగమనిగాని అనజాలము. అది వెలుగందుమా! ఇదియును సరిగాదు. వెలుగుకానిచో చీకటియందుమా! అదియును సరిగాదు. మరి ఇకనేమి? ఈ స్థితి బహుశః ఎవరికిని నచ్చదు. నిజమునకు ఇది అన్నింటికి అతీతమైన స్థితి. అది సకల స్థితులకును అంతిమస్థితి. పరిపూర్ణ స్థితి. విశ్వమూలము. ఇంతకన్నను నేనేమి చెప్పెదను?... ప్రభువు ఇట్టి స్థితి మీకందరకు సిద్ధించునవకాశము అనుగ్రహించుగాక. తథాస్తు.

సద్బిందువుపై నిలిపిన దృష్టియే ప్రార్థనకు చిహ్నమని భావింపవలెను. ఇచట నుండియే మనము బయలు దేరినది. అనవసరమగు ఆ ఆవరణలను తొలగించుటయే దీనికి తొలి స్థితి

అనవచ్చును. దీనిని ఆదియని నేనెందులకంటినని జనులు ఆశ్చర్యపడవచ్చును. దేనిని ఆరంభదశయని అంటిమో అది నిజముగా చైతన్యమందలి ఒక స్థితి. చేతనత్వము ప్రతిస్థితి యందున్నను చేతనత్వము మాత్రము ఉన్నతశ్రేణికి చెందినది. దీనికి తరువాత స్థితులను గూర్చి చర్చించలేదు. ఏమనగ వాటివరకు దృష్టి సారించుట కష్టము మరియు దాని చిట్టచివరిస్థితి ఊహాతీతము. అక్కడ ఏకత్వము సంపూర్ణస్థితి యందుండును. ఈ స్థితిలో ప్రవేశించుటకు పూర్వమే ప్రార్థన చేయనగును. ఈ మూడు స్థితులను నిజముగ రెండున్నరయని మాత్రమే చెప్పనగును. ఏలయనగా దీని తరువాత ఎఱుకయు (Awareness) గ్రహించుటకొరకు నుండదు. మొదటినుండి చివరవరకుగల అవకాశమని మనము అట్లనుకొనవచ్చును. మధ్యస్థితి కూడా వీనిలో నిమిడియున్నది. ఆది అని నేనన్నది నిజముగ మన స్వస్థలము, దీనిని ప్రార్థనలో తొలి మెట్టు లేక మొదట అని ఒప్పుకొనుట కొంత కష్టమే. ఉన్నత విద్యనభ్యసించు తలపుతోను, ఉన్నత భావములను చర్చించు ఊహతోను, ఉన్నత సమస్యలను పరిష్కరించు భావముతోను ఒక బాలుడు అక్షరములను నేర్చుకొనుట దీనికి ఉపమానముగా గ్రహింపవచ్చును. ఆ బాలుడు అక్షరములు, పదసముదాయము అను వానిలో చిక్కియున్నను వాని యెదుటనున్న ఆదర్శము ఉన్నతమైనది. అంతిమస్థితితో పోల్చి చూచినచో ఈ తొలిమెట్లు అనవసరము నిరుపయోగము అని తోచును. ప్రార్థన చేయ మొదలిడు ప్రతి వ్యక్తియందును ఈ మొదటి స్థితియే యుండును. కాని అంతిమస్థితి (గమ్యము) దృష్టియందున్నచో అది స్థూల స్వభావమును గూడ ప్రభావితము చేయును. క్రమక్రమముగా అతని దృష్టిలో అంతిమస్థితి మాత్రమే నిలచియుండి అతడు దానియందే స్థిరపడును. ఈ మొదటి స్థితిని ఎవరు ప్రయత్నపూర్వకముగ పొందుదురో వారు దానిని విస్తరింపజేతురు. విస్తరింప చేయుటయన దానిని ఊదిబుడగవలె పెద్దది చేయుటయని యర్థముగాదు. నిజమగుశక్తిని దానితో జోడింపవలెను. స్థాల్యత్వము తేలికతనముగను, లేక సూక్ష్మతగను మారునంతవరకు అది అభివృద్ధియైనచో, ఏదియో సూక్ష్మాతిసూక్ష్మముగ నున్నదను భావనాలేశముగల పరిధిలోనికి ప్రవేశించినట్లు అతడు గ్రహింపవలెను.

మనకు ప్రార్థన అత్యవసరమని అంగీకరించితిమి కనుక అది యెట్లు చేయవలెనో తెలిసికొనుట అవసరము. అభ్యాసికి ఈ చిన్నప్రార్థన తగినదని నా యభిప్రాయము.

“ఓ ప్రభూ! మానవజీవనమునకు నీవే యదార్థ లక్ష్యము

మా ఆధ్యాత్మికోన్నతికి ప్రతిబంధకములయిన కోరికలకు మేము బానిసలము

ఆ స్థితికి మమ్ము గొనిపోవుటకు నీవే ఏకైక దైవము, శక్తివి.”

ప్రపంచము ప్రస్తుత రూపములో ఉద్భవించినపుడు కేంద్ర బిందువు అన్ని ప్రాణుల అంతరాంతరములలో నెలకొనియుండెను. ఇది పరతత్వము యొక్క అంశమే గావున మన దృష్టిని కేంద్రము వైపునకే మరల్చును. ప్రార్థన చేయునపుడు మానసికముగా మనమా కేంద్రబిందువును చేరుటకు ప్రయత్నింతము. అట్టి స్థితిని మనలో సృష్టించుకొన్నపుడే అది సులభమగును. దీనికి అభ్యాసము అవసరము. అత్యంత సరళమును ప్రశాంతమునునగు

దైవసంకల్పమునకు ప్రపన్నులమైనచో అట్టి స్థితిని పొందవచ్చును. ఇది స్థూలదృష్టికి మిగుల కష్టమని తోచినను వాస్తవమునకు అట్లుగాదు. అట్టి స్థితిని భావనా పూర్వకముగా ఆకాంక్షించు వారికి మాత్రము ఇది సులభమే. పరతత్వముపట్ల ఆకాంక్ష గలిగినచో మనుజుడు ప్రార్థనా స్థితిలో నున్నట్లే. ఇది అందరును ప్రయత్నపూర్వకముగా సాధింపదగినది. ఒక క్షణమైనను అట్టిస్థితిలో మనుజుడు నిలువగలిగినచో అతని ప్రార్థన అంగీకరింపబడినట్లే. నిరంతర సాధనచే నిది నెరవేరును. దీనిని ప్రతిదినమును అభ్యాసము చేయుట అత్యవసరము.

PRAYER(P) ప్రార్థన

మానవాళి బాధల నుండి ఉపశమనానికి ప్రార్థనను సమర్థవంతమైన సాధనంగా ఉపయోగించవచ్చని అన్ని మతాలు ఏకగ్రీవంగా ఒప్పుకున్నాయి. మనం వారి కోసం ఏదైనా చేయాలనుకుంటే, ఇది కేవలం మనుషులకే కాదు, జీవరాశులన్నింటికీ కూడా చేయవలసిన అవసరం ఉంది. ప్రార్థనను ఒక పద్ధతిగా అందిస్తే, అది లక్షలాది మంది బాధలను తీర్చేదిగా మారుతుంది. దీనిని చేసే విధానం, దానిపై వ్యాఖ్యానం ఇప్పటికే మన మిషన్ యొక్క ప్రార్థనలో

పొందుపరచబడి ఉంది. మీరు ప్రార్థన చేయడానికి సంసిద్ధులైనప్పుడు, అది దైవిక స్థాయి నుండి కాక, మానవ స్థాయి నుండి జరిగేలా జాగ్రత్త వహించండి. మీరు ఉన్నతస్థాయి కేంద్రాలకు చేరిన వారయితే, మీ ప్రార్థన, దిగువ స్థాయి కేంద్రాలలో ఉన్న వారి కంటే మరింత ప్రభావవంతంగా ఉంటుంది. దైవానికి ప్రార్థన చేయడం మానవ కర్తవ్యం కాబట్టి, మానవ స్థాయి నుండి నిర్ణయాత్మకంగా ఆరంభించండి. మన ఉద్దేశం మాస్టారుగారిని ప్రార్థించాలని ఉంది, కాబట్టి రెండు స్థాయిలలోనూ దీనిని చేయవచ్చు. మన సంస్థలో, అభ్యాసీలు కేంద్ర మండలానికి చేరుకోవడం ప్రారంభించారు, అందుకు మన మాస్టర్ గారి యశస్సుకి ధన్యవాదాలు. వారు చాలా తేలికగా దివ్య క్షేత్రంలో స్థాపించుకొని ప్రార్థించగలరు. వారు ఆ క్షేత్రంలో తమను తాము స్థిరపరచుకుంటే, వారి ప్రార్థన ప్రభావవంతంగా మారడమే కాకుండా, అది నెరవేరడం కోసం పరిస్థితులను సృష్టించడం ప్రారంభిస్తుంది. మీరు పూర్తిగా ఉన్నత స్థాయి క్షేత్రాలలో స్థిరపడటానికి సమయం పట్టినప్పటికీ విజయం మాత్రం తథ్యం.

ఒక వ్యక్తి ఏదైనా ఒక పనిని నెరవేర్చమని లేదా ఎవరినైనా వేదన మరియు బాధల నుండి ఉపశమనం కలిగించమని, కేంద్ర మండలం నుండి ప్రార్థిస్తే, ఎవరి కోసం ప్రార్థన చేస్తారో వారికి కష్టాలను కలిగించే సంస్కారాలు, ప్రార్థనచేసే వారిలోకి ప్రవేశించే ప్రమాదం ఉంది. ఇది వ్యక్తిగతంగా నా అనుభవంలో జరిగింది. అందువల్ల, కేంద్ర మండలంలోకి ప్రవేశించిన నా సహచరులను, కేంద్ర మండలంలో ఉన్నప్పుడు, మానవజాతి యొక్క ఆధ్యాత్మిక ప్రయోజనం కోసం తప్ప మరి దేనికి ప్రార్థనలు చేయవద్దని నేను హెచ్చరిస్తున్నాను.

PRECEPTORS / TRAINERS ప్రశిక్షకుడు

మన సంస్థలో ప్రశిక్షకులలో ఒక్కరుకూడా వారు చేసే ప్రాణాహుతి ప్రసారాలన్నిటిలో మాయా లక్షణం అవలేశమైన ఉండదని గమనించి ఆనందిస్తావు. అతడినుండి అభ్యాసికి ప్రవహించేది పరిశుద్ధమైన తరంగాలు మాత్రమే. నా ఉద్దేశంలో పవిత్రత, ధర్మం సర్వత్రా వృద్ధిచెందడానికి, ఎటువంటి పరిస్థితులలోను కూడ అట్టి పవిత్ర విధానాలకు అంటిపెట్టుకుని ఉండాలి. ఈ ప్రపంచ వికాసానికి పనిచేసే అట్టి మహానుభావులు తయారు కావాలని నేను

ప్రార్థిస్తున్నాను. కాలం మాత్రమే ఫలితాలను వెలుగులోకి తీసుకుని వస్తుంది. భావి ప్రపంచానికి ఉపయోగకరంగా ఉండి సహాయపడే అట్టి మహాత్ములను తయారు చేయడానికి మనం హృదయ పూర్వకంగా ప్రయత్నించాలి. కొంతమంది మననుండి విడిపోయినంత మాత్రాన నష్టమేమీ లేదు. ఎందుచేతనంటే మనతో ఈ స్వల్పకాలంపాటు వారికి ఉన్నసంబంధంలో వారు సంపాదించినది ఈ జన్మలో కాకపోయినా, తరువాతి జన్మలో నయినా ఉపయోగపడతాయి.

సహజమార్గ విధానంలో కేంద్రాలు, ఉపకేంద్రాలలో అణగారివున్న శక్తి వాటి సక్రమ కార్యనిర్వహణకై జాగృతమవుతుంది. కేంద్రాలు జాగృతమైనప్పుడు వాటి ప్రభావం నిమ్న కేంద్రాలపై పడడం ప్రారంభిస్తుంది. అది దివ్యత్వంతో సంయోగం చెందినప్పుడు, నిమ్న కేంద్రాలు వాటిలో లయమౌతాయి.

ఆ విధంగా ఉన్నత కేంద్రాలు నిమ్న కేంద్రాలను అధీనంలోకి తెచ్చుకుంటాయి. నిమ్న కేంద్రాలు కూడ వాటిని ఆవరించి ఉన్న స్థూలతర ప్రభావంనుండి విడుదల కావడానికి పరిశుభ్రం కాబడుతాయి. అది మాత్రమే సహజమైనటువంటి విధానం. సహజమార్గంలో అనుసరించే పద్ధతి తప్ప మరేది అటువంటి ఫలితాలను ఎన్నటికి తీసుకురాజాలదు. అభ్యాసి సామర్థ్యం పెంపొందించుకుంటే గురువుపై అచంచల విశ్వాసం వున్నసంస్థలోని ప్రతి ప్రశిక్షకుడు ఒక్క క్షణంలోనే అటువంటి ఫలితాలను తీసికొని రాగలడు.

ప్రశిక్షకుడు క్రమశిక్షణ లేనివాడైతే అతడా పనికి యింకెంత మాత్రం అర్హుడుకాడు.

ప్రశిక్షకుడిని అవమానించడం తేలికైన విషయం కాదు. అది నాగురువర్యులను అవమానించినట్లే అవుతుంది.

అభ్యాసీకి అవసరమైన ఆధ్యాత్మిక వస్తము సహజమార్గములోని ఆధ్యాత్మిక సాధన వలన మాత్రమే నేయబడును. అందువలన ప్రశిక్షకులు చాల కఠిన పరిశ్రమ చేయవలెను. ప్రశిక్షకుని సాయము లేకుండా ఉన్నత స్థానములను అధిగమించుట సాధ్యము కాదని నేను ఖచ్చితముగా చెప్పగలను. ఎందువలననగా జీవము తన శక్తితో ఉన్నతస్థితులనుండి క్రిందకు

వచ్చినది. ఈ సూక్ష్మశక్తి చాల బలమైనది. అభ్యాసీ తన స్వయంకృషితో ముందుకు పోవలెనని ప్రయత్నించినచో అతడు క్రిందికి త్రోసివేయబడును. ఏలన అతడు ఈ సూక్ష్మశక్తి చెంతకు పోలేడు. కొన్ని స్థితులవరకు అభ్యాసీ త్వరితగతిని చేరుకొనగలడు. కాని ఆపైన స్వయంగా అతనికి సాధ్యముకాదు. ప్రశిక్షకునికి ఈ "కేంద్రముల యొక్క ఎరుక మరియు వాటియందుగల శక్తిపై అవగాహన ఉండును. అతను అన్నిటినీ క్రమపద్ధతిలో ఉంచుటకు, తనకు నేరుగా వచ్చు దైవశక్తిని ఉపయోగించును". అభ్యాసీ తన స్వశక్తితో ముందుకు పోవలెనని ప్రయత్నము చేసినను లేదా ఒక స్థితిలో గురువును నిర్లక్ష్యము చేసినను, అతను ఒక అడ్డంకి యేర్పరుచుకొనును. అది ఒక చిక్కుముడిగా యేర్పడి అతని యెదుగుదలకు అడ్డంకిగా మారును. దీనిని ప్రాణాహుతి ప్రసారమను పద్ధతివలన మాత్రమే సరిచేయగలము.

ప్రశిక్షకులు తమ సంకల్పశక్తితో పనిచేసెదరు. అభ్యాసీ చక్కని ఫలితములు త్వరితముగా పొందుటకు సహాయపడు విధానములు కలవు. వీటిని నేను యిప్పటికే ప్రశిక్షకుల కొరకు వ్రాసియున్నాను. సంస్థ యొక్క ప్రశిక్షకులు తమ అనుభవములను వీటికి చేర్చమని నేను కోరుతున్నాను. అభ్యాసీల కొరకు ప్రశిక్షకులు పాటించు విధానములు ధ్యానము మరియు ప్రార్థన. అభ్యాసుల యొక్క ఉన్నతి కొరకు అవసరమైన యితర పద్ధతులను ప్రశిక్షకులు వారంతట వారే ఆశ్రయించెదరు.

PREDICT జరుగబోయే వాటిని ముందుగా తెలుపుట

నా బాల్యంలో, నేను కొన్ని జరుగబోయే వాటిని గురించి ముందుగనే చెప్పినాను, అవన్నీ నిజమైనాయి. కొన్ని వందల సంవత్సరాల తర్వాత ఏమి జరుగబో తున్నదో ముందే ఎట్లా తెలుసుకోవచ్చునో చెప్తాను. మన మెదడు లోని ఎడమ భాగంలో అధిప్రజ్ఞస్థితి వున్నది. అది అన్ని ప్రశ్నలకు సమాధానాలిస్తుంది. రాబోయే సంఘటనలను ఆలోచిస్తూ వాటిని ఈ కేంద్రానికి మళ్ళి స్తే, "తెలుస్తాయి." అయితే ఈ భావనలు ఏ విధమైన వొత్తిడి లేకుండ, స్వాభావికంగా వుండవలెను. వొత్తిడిచేస్తే, కృషి అస్వాభావిక మౌతుంది, ఫలితంగా స్థాల్యత ఏర్పడుతుంది. ఈ

పద్ధతిని పరమ ప్రశాంత స్థితిలో అనుసరించవలెను. ఈ పద్ధతికి భ క్తి తత్పరత కూడ అవసరము.

భవిష్యత్తులో జరిగే సంఘటనలను ముందుగనే చెప్పడానికి నేను నాలో ఉన్న సామర్థ్యం విషయానికొస్తే, నేను దాని గురించి బాధపడనని స్పష్టంగా చెప్పగలను. కానీ ఇది గురువు యొక్క కోరిక , కొన్ని సమయాల్లో నేను వారి నుంచి కొన్ని సూచనలు పొందుతాను, దానితో మనం మానవ మర్యాదల విషయంలో సంతృప్తి చెందాలి. అది భక్తి యొక్క ప్రాథమిక సూత్రం. మన కోరికలకు సంబంధించిన దానిని మనం కోరుకుంటే, మనం నిజమైన అర్థంలో లొంగిపోయామని చెప్పలేము. లొంగిపోయిన సందర్భంలో, అభ్యాస సంకల్పం గురువు యొక్క సంకల్పంలో కలిసిపోతుంది.

PREJUDICE పక్షపాతం, దురభిప్రాయము

దురభిప్రాయము అత్యంత దుష్టమైనది. అంతకంటె అది ఆధ్యాత్మిక జీవనమునకు ప్రాణాంతకమైన విషమనుట సబబు. అది మానవుని విశాల దృక్పథమును పోగొట్టి, అతనిని సంకుచిత దృష్టిగలవానినిగా చేయును. అది కల్పించెడి సంకుచిత బుద్ధివలన అభివృద్ధి, పురోగతులను పొందు అవకాశము నాశనమైపోవును. దురభిమానము ఇతరులపై ద్వేషము కల్గించును. అదియే అహంభావము యొక్క పరోక్షరూపము. ఈ దుర్గుణమును పెంపొందించుకొన్నవారు తమ అహంకారమనెడి గొలుసునకు ఇంకొక ఉంగరమును చేర్చికొన్న వారగుదురు. తత్ఫలితముగా వారు సత్ తత్వము నకు మరింత దూరమగుదురు. అనంతత్వము అనుభవమున సాధించుట ఇట్లు అసాధ్యమగును.

ఆధ్యాత్మిక మార్గములో పక్షపాతము, దురభిమానములను ఒక విధమైన అహంకారముగా అనుకొనవచ్చునని, పెద్ద అడ్డంకియని జీవితకాలము అనుభవముతో కనుగొనినాను.

PRESENT EDUCATION SYSTEM ప్రస్తుత విద్యావిధానం

మన విద్యావిధానం విచిత్ర వర్ణములతో కూడిన పాశ్చా ఆలోచనా సరళిచే రూపుదిద్దుకుంది. అది జీవితావసరాలను, అవి ఉండవలసిన పరిమితిని దాటి అసహజమైన రీతిలో పెరిగేటట్లు చేస్తోంది. ప్రజలు జీవితాంతం తమ శారీరక, మానసిక శక్తి యావత్తును వినియోగించి వాటి సముపార్జనకే ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారు. అదే వారి జీవితపు ప్రధానోద్దేశం అయింది అపజయాలు, వైఫల్యాలు వారిపై దురదృష్టకరమైన ప్రభావాన్ని కలిగించి, వారి మనస్సును పాడుచేస్తాయి.

PRIDE AND ARROGANCE మూర్ఖపు మరియు అహంకారం

ఒక రాజు తాను రాజునని భావించి, అనుక్షణం దానినే పునశ్చరణం కావిస్తే అతడు తన చుట్టూ అనేకానేక స్థూలత్వ ఘనత్వ ఆవరణలను చేర్చుకుంటున్నాడని దానర్థం. సందర్భంగా ప్రతి ఒక్కరు అతనిని దురహంకారని, డాంబికుడని నిందిస్తారు. అది మితిమీరినప్పుడు అతడు రెండవ రావణాసురుడుగా రూపొందుతాడు. రావణాసురుడికి గల అనేక శిరస్సులలో గార్దభ శిరస్సు ఒకటుంది. అది అతడి మూర్ఖపు దురహంకారానికి సంకేతం. రాజు తనకు తానే ప్రభువునని అనుకోవడం నిజానికి సరికాదు. ఇతరులే అతడిని ప్రభువుగా గౌరవించాలి. అతడు తన వంతుకు మాత్రం సాధుస్వభావాన్ని, కారుణ్యాన్ని కలిగి, బలహీనులకు, బీదవారికి సహాయకుడుగా వుండాలి. అప్పుడే అతడు తన ప్రజల సంపూర్ణ గౌరవాన్ని సంపాదించగలడు.

అతి ప్రాథమిక సిద్ధే సర్వస్వమని అదే తమకు సరిపోవునని తలచి ప్రజలు ఎందుకు అహంకరిస్తున్నారో నాకు ఆశ్చర్యమేస్తుంది. అయినప్పటికి వారు గర్వం, అహంకారాలకు వ్యతిరేకంగా వేదికలపై నుండి బోధిస్తారు. అనుభవానికి రాని వారి వేదశాస్త్ర విజ్ఞానమే బహుశః దీనికి కారణం కావచ్చు. సాధారణంగా ఆధ్యాత్మిక రంగంలో ఎటువంటి అనుభవాత్మక సిద్ధి పొందక మునుపే ఆధ్యాత్మిక శిక్షణను యితరులకు యిచ్చుటకు పూనుకునేవారు తరచుగా యీ దుష్ట లక్షణం పాలవుతారు. ఇప్పటికే ఉన్న అహంకారపు గొలుసులో గర్వం, అహంకారం

అనేవి మరొక లంకె అవుతాయి. నీచమైన యీ చెడునుండి కాపాడుకోవడానికి మన సంస్థలో నిర్దేశించిన విధంగా మనఃపూర్వక ప్రార్థనచే దైవంతో నేరుగా సంబంధం కలిగి వుండాలి. ఈ ప్రాథమిక సూత్రాన్ని అలక్ష్యం చేస్తే, అతడు సాధనలో లేశ మాత్రం కూడా ఆసక్తి లేనివాడని, దానిని కేవలం ఒక వినోద కాలక్షేపంగా మాత్రమే చేపట్టాడని నేను నమ్ముతాను.

గర్వము, దురహంకారములను విడనాడవలెను. సద్గుణములను లక్ష్యపెట్టనివాడు తన ధర్మమార్గము నుండి తప్పి చివరకు ఆధ్యాత్మిక మార్గమును కూడా తప్పును.

PRIDE OF CASTE కులాధిక్యము

కబీరు యీ భావాన్ని తన పద్యాలలో ఒకదాంట్లో ఎంతో చక్కగా చెప్పాడు.

"ప్రభువు యొక్క అనంతకృపకు తమను తాము అర్పించుకొని నిమ్న జన్మలు ముక్తిని పొందగా, ఉన్నత జన్మలు కులాధిక్య గర్వంతో నిండినవారై తుదకు తామే మునిగిపోయారు".

అందుచే ఈ దుర్గుణంనుండి ప్రతి ఒక్కరు విముక్తులు కావడానికి తప్పక ప్రయత్నించాలి.

PRICIPLES OF LIFE

"ఈ వ్యక్తులందరికీ నీ తోటి సూటియైన సంబంధము ఉంటుంది. నీవు అనుమతిస్తే తప్ప ఎవరూ నీ పని లో జోక్యం చేసుకోలేరు. ఈ పని పరిపూర్ణంగా చేయబడితే ఇంకా వృద్ధి చేయవచ్చును లేక అందులో పరిపూర్ణత పొందారనే నమ్మకం ధృడపరచబడినట్లు చేయవచ్చును. నిరుపయోగమైన సంభాషణలు విడనాడాలి. మూర్ఖపు ప్రలాపనలు విడనాడాలి. ఊహా లోకాల్లో ఊరేగే పుస్తకాలు చదవడం మానివేయాలి. 'ఆయన్ని' తప్ప మరెవ్వరి ప్రేమతోను హృదయం ఆర్ద్రతో చూడరాదు. స్నేహమనే పిచ్చి వదలి వేయాలి. భగవంతు ఒక్కడినే మిత్రునిగా స్వీకరిచాలి. 'దివ్య ప్రేమ' భరితమైన మత గ్రంధాలు చదువ వచ్చును. కష్టమూ గాడమూ ఐన తత్వ శాస్త్రాన్ని చదువ వలసిన అవసరము లేదు. పరస్పర ప్రవర్తన సోదర సంబంధమై ఉండాలి. (ఒకరి ఎడల ఒకరికి సానుభూతి, కష్ట సమయాలలో సాయం చేయడం మొదలగునవి) సత్ప్రవర్తన ఈ విధానంలో ముఖ్యసారము. ప్రతి ఒక్కరూ ఈ సూత్రాలను పాటించాలి.

తెల్లవారుజామునే లేవడం, ధ్యానం చేయడం, ప్రార్థనలు చేయడం, ఇంటి విధులను సక్రమంగా నిర్వహించడం వంటి స్పష్టమైన మంచి ప్రవర్తన సూత్రాలకు కట్టుబడి ఉండటం ప్రతి ఒక్కరిపై విధిగా ఉంటుంది.

PRICIPLES OF LIVING

(ఆధ్యాత్మిక క్రమశిక్షణ యొక్క కొత్త వ్యవస్థ క్రింద జీవించే సూత్రాల గురించి): "జీవిత సూత్రాలు చాలా సరళంగా ఉండాలి. నిజం మాట్లాడే అలవాటు చాలా సరళంగా ఉండాలి. నిజం మాట్లాడే అలవాటు పెంచుకోవాలి. (పనికిరాని) శ్రవణ-దృశ్య ఆనందాలకు దూరంగా ఉండటం. పిల్లల పట్ల ఆప్యాయత. పెద్దల పట్ల గౌరవం. తల్లిదండ్రులకు సేవ. నిజాయితీగా జీవించడం. మంచి ఉద్దేశ్యంతో మిగిలిపోయింది. వేరొకరికి చెందినదానిపై అత్యాశ కలిగి ఉండకుడదు. ఇతరులను బెదిరించే వైఖరిని అవలంబించడం మానుకోవడం. చల్లగా, ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించవలెను. ఒకరి హృదయానికి గాయం కలిగించే ఉపన్యాసాలపై నిగ్రహం. ఇన్ని (సూత్రాలు) ఉన్నప్పటికీ, శత్రువు ముఖంపై కత్తి దూయడం నిషేధించబడలేదు, అయితే ఇది (కత్తిని తీయడం) ఎవరికైనా (తనతో సహా) రక్షణ కోసం అని గుర్తుంచుకోవాలి. . ప్రార్థన మరియు పూజ (సంధ్య) ప్రతిరోజు రెండుసార్లు చేయాలి. మారిన సమయాల దృష్ట్యా, నేను సంధ్యను మూడోసారి ఆదేశించలేదు. గాయత్రి తప్పనిసరి. ఇవి సాధారణ సూత్రాలు, ప్రతి ఒక్కరూ గమనించాలి.

పైన పేర్కొనబడిన నియమాలు పూజ్య శ్రీకృష్ణుడు భగవాడుచే నిర్దేశింపబడినవి, సాధనకు సంబంధించినవి. దైవాన్ని ఒకే ఒక్కడిగా భావించవలెను. నిరుపయోగమైన పూజా విధానాలు వదిలి వేయాలి. మత దురభిమానాన్ని తిరస్కరించాలి. దైవం మాత్రమే పూజకి అర్హుడు. అందుచే దైవం ఒక్కడు మాత్రమే ఆరాధింపబడాలి. గురువు గౌరవింపబడాలి ఇతరులకు ప్రయోజనకరములైన సూత్రములను అనుసరింపబడాలి. జీవితం ఎంత సరళంగా చేసుకోవాలంటే దానిని చూడగానే ప్రజలలో సద్భావన ముద్ర వేయాలి. నేను ఎల్లప్పుడూ ఇప్పటికి కూడా విగ్రహారాధనకు వ్యతిరేకుదడను. దాని స్థూలత్వం హృదయాన్ని

చెడగొడుతుంది. దీక్ష సమయంలో దీని ప్రభావానికై ప్రతిజ్ఞ తీసుకోవాలి. అంతేకాకుండా కూడా ఈ నియమాలన్నీ సత్ప్రవర్తనకు చెందినవి, అవసరము. విగ్రహారాధన కఠినంగా నిషేధంపబడాలి. అతడు ఈ నూతన వ్యవస్థ లో చేరదలచుకుంటే అతడు కూడా ఈ నియమాలను సమ్మతించాలి ఉంటుంది.

PRINCIPLES OF NATURE (Asbat and Nafee)

ప్రకృతి లో రెండు సూత్రములు ఉన్నవి. ఒకటి ధనాత్మకం మరియు రెండవది ఋణాత్మకం. ఋణాత్మక మనేది బహిర్గతం లేక తొలగింపుకు గుర్తు. ఎప్పుడు నీ పాపము, అధర్మము వృద్ధి చెందుతుందో., అది ఈ 'శక్తి' చేత తొలగింపబడుతుంది. ధనాత్మకం అనేది కోల్పోయిన దానిని పూరించడం. సృష్టి ఆరంభం నుండి ఈ రెండు సూత్రములు పని చేస్తూనే ఉన్నాయి. నిజంగా ఏదైతే లోటుగా ఉంటున్నదో అది భక్తులచే పూరింప బడుతున్నది. మరియు ఏదైతే అతిగా ఉన్నదో అది కూడా వారి చేతనే సమాన స్థాయికి తేబడుతున్నది. ప్రకృతికి కాళ్లు చేతులు లేవు. అది నిరంతరం కొనసాగే యంత్రము. నీవు అనగా 'అంతిమ తత్త్వానికి' అంకితమైన వాళ్ళు మాత్రమే దానిని ప్రకృతి యంత్రాన్ని బలహీన మొనర్చినా లేక ధృడ పరచినా చేసేది. ప్రకృతి యంత్రాంగం ఎప్పుడు ధృడంగా ఉంటుందో ఆ కాలాన్ని స్వర్ణయుగం అంటారు. ఈ యంత్రాంగము ఎంత మేర బలహీన మవుతుందో ఆ కాలములు అంతగా పతనం చెందుతాయి. సత్య, త్రేతా, ద్వాపర, కలి యుగములు అన్నియు కూడా ప్రకృతి యంత్రాంగము యొక్క ధృడ – బలహీనతఅను అనుసరించి ధర్మాలను అనుసరించి చేసిన కాల విభజన లే! వర్తమానకాలంలో ఈ యంత్రము చాలా వదులుగా పనిచేస్తున్నది. దాని వివిధ అంగాలు చాలా బలహీనమైన పోయాయి. అందుచే ప్రకృతి దృష్టి ఈ వైపుకు కేంద్రీకృతమైనది. ఫలితము స్పష్టము. ప్రకృతిలో నిజానికి ఏది రహస్యము లేదు. అది చాలా సరళమైనది. పూజ్య గురుదేవులు పరిపూర్ణత యే దానికి ఋజువైనట్టిది. గురుదేవులు సేవకునిలో సంబంధిత అసలు స్థితి పరిశీలన చేసి గ్రహించే సామర్థ్యము కలిగి ఉండడమే అవసరమైన షరతు. నీ సత్సంగములో ఏ ఇబ్బందులు ఉన్నా అవన్నీ ఇక్కడ నుండే అనగా రామచంద్ర ద్వారా

పరిష్కరింప పడతాయని నీ క్రింద ఉన్న దృవ అధిపతికి ఆదేశం పంపు. మరియు ఇచ్చిన ప్రతి ఆదేశము 'దైవ' ఆదేశముగా స్వీకరించి నిర్వర్తింప వలెను.

PRISON కారాగారము

నిజానికి మనవల్ల భ్రష్టము చేయబడిన దై కారాగారము అనదగిన ప్రపంచంలో మనం జీవిస్తున్నాము. మనము దుష్ట ఆలోచనలను గ్రహిస్తాము. దాని ప్రభావము ఈ ప్రపంచంలో ఉన్నది. మనం నిజానికి చెరసాలలో ఉన్నప్పటికినీ చెరసాలలో ఉన్నాము అనే భావముతో ఉండరాదు. నేరస్తులు ఖైదులో ఉంటారు. ప్రభుత్వాధికారులు కూడ ఖైదులో ఉంటారు. నేరస్తులు తాము ఖైదులో ఉన్నాము అని భావిస్తారు, ప్రభుత్వాధికారులు ఖైదులో ఉన్నాము అని భావింపరు. కష్టాలు ఉన్నచోటే అమృతము కూడా ఉంటుంది.

PROBLEM సమస్య

స్వీయ సాక్షాత్కారానికి అతి తక్కువ ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది, అసలు ఇవ్వబడకపోవచ్చు కూడా; ఇది జీవితంలో అత్యంత కీలకమైన సమస్య. ప్రతిరోజూ ఒక దేవుడిని లేదా దేవతను స్తుతిస్తూ కొన్ని శ్లోకాలు పఠించడం లేదా పూజ పేరుతో కొన్ని యాంత్రిక ఆచారాలను పాటించడం మాత్రమే సామాన్య ప్రజలకు నేర్పించబడుతుంది. వారు తమ జీవితాంతం అదే చేస్తారు, కానీ బహుశా దానివల్ల వారికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. వారిలో అంతర్గత ప్రశాంతత ఇప్పటికీ కొరవడి ఉంటుంది. కోరికలు, ప్రలోభాలు మరియు భావోద్వేగాల వంటి మనసు యొక్క కార్యకలాపాలు ఎప్పటిలాగే ఉంటాయి.

మన ముందున్న నిజమైన సమస్య, ప్రపంచాన్ని త్యజించిన కొద్దిమందికి ఆధ్యాత్మిక శిక్షణకు మార్గాలను అందించడం కాదు, సాధారణ ప్రజలకు అందించడం. వారి లౌకిక విధులతో పాటు భక్తిపరమైన విధులు కూడా అనేకం ఉంటాయి మరియు వాటిని వారు సురక్షితంగా విస్మరించలేరు. వాస్తవానికి, వారు వాటిలో దేనినైనా నిర్లక్ష్యం చేస్తే తమ విధిలో విఫలమైనట్లే. వారికి ఆధ్యాత్మిక జీవితంతో పాటు లౌకిక జీవితం కూడా సమానంగా ప్రకాశవంతంగా సాగడం

అత్యవసరం, మరియు దీని కోసం మనం సరైన మార్గాలను కనుగొనాలి. జీవిత సమస్యను పరిష్కరించడానికి మనం దాని లోపలికి (హృదయం యొక్క అంతర్భాగంలోకి) లోతుగా వెళ్లాలి.

PROBLEM OF LIFE జీవిత సమస్య

జీవిత సమస్యను గురించి తీవ్రముగా యోచించినవారు మానవ సముదాయమున ఏ కొద్దిమంది మాత్రమో యుందురు. వారైనను సాధారణముగా సంకుచిత దృక్పథమునే గైకొని యుందురు. కోరిన సౌకర్యములతో గూడిన సుఖమయ జీవనమును పొందుటే వారి ముందున్న సమస్య. అనగా, అత్యున్నత సౌఖ్యమును, లోకమునందు ప్రాధాన్యమును గడించుటే వారి జీవితాశయము. అవి పొందగలిగినచో వారి జీవితములు జయప్రదములైనట్లును, లేనియెడల కానట్లును వారు తలంతురు. వారు గొప్ప వ్యక్తులుగా, తత్వవేత్తలుగా, శాస్త్రజ్ఞులుగా, రాజ్యతంత్రజ్ఞులుగా ప్రపంచవ్యాప్త ప్రఖ్యాతిని, ఐశ్వర్యమును సంపాదింపవచ్చునుగాని వారి జీవితసమస్య మాత్రము అపరిష్కృతముగానే యుండును. మరణమనిన కేవలము రూప పరివర్తనమే గాన ఈ సమస్య మరణముతో కూడా అంతమొందదు. మన మరుసటి జన్మ అది యేదైనప్పటికిని, మరణానంతరమే ప్రారంభమగును. ఈ జన్మకు పూర్వము అనేక జన్మలు అనేక రూపములలో కలిగినట్లే మరణానంతరము ఇతర జన్మలు కలుగవచ్చును. జనన మరణ చక్రభ్రమణము నిరవధికముగ సాగిపోవుచుండును. మనయెదుటనున్న సమస్య కేవలం ఈ జన్మకు పరిష్కారము కనుగొనుట కాదు; అది ముందు జన్మల కన్నిటికిని పరిష్కారము కనుగొనుట. విశాలదృష్టితో పరికించిన మహాప్రళయము వరకుగల వివిధ సమయములలో ఆత్మయొక్క వివిధ స్థూలకారణ రూపములకంతటికి ఈ సమస్య వ్యాపించుచున్నది.

PROCEDURE FOR PREPARING PREFECT AND PRECEPTOR

- "మన హృదయం మనల్ని స్వయంచాలకంగా బలవంతం చేసినప్పుడు, మరియు ఆలోచన పునరావృతమైనప్పుడు, మనం దానిని పైన పేర్కొన్న ఆదేశంగా తీసుకోవాలి.

రెండవది, మనం ఒక పని చేసే వరకు మనం అశాంతిని అనుభవిస్తాము. ఈ స్థితిని పొందకుండా అనుమతి ఇవ్వడానికి తొందరపడకూడదు". Lalaji Maharaj

- నేను ఎవరికైనా ఉన్నత పనికి అనుమతి ఇచ్చినప్పుడు, ఆ సమయంలో అవసరమైన మేరకు స్వరం ద్వారా ఉత్పత్తి అయ్యే శక్తిని నేను నియంత్రిస్తాను. ఆ సమయంలో శరీర నరాలు మొదలైన వాటి మొత్తం చట్రం ఆధ్యాత్మిక శక్తితో నిండి ఉంటుంది.
- పూర్తి అనుమతిలో, ముందుగా పిండ-దేశ్ యొక్క అన్ని బిందువులను శుభ్రపరచాలి, ఆపై విధానం ఇవ్వాలనుకుంటున్న ఉన్నత ప్రాంతం యొక్క బిందువులను శుభ్రపరచాలి. అభ్యాసి యొక్క స్థితిని అతని మెదడు మరియు హృదయం తట్టుకోగలిగేంత వరకు తెరవాలి.
- ప్రాణహూతి ప్రసారం రెండు ప్రాంతాలలో పనిచేస్తుంది మరియు కావలసిన స్థితి అమలులోకి వస్తుంది. నేను అతన్ని పని చేయమని అడుగుతున్నాను (పూర్తి అనుమతి).

PROCEEDING TOWARDS DIVINITY దివ్యత్వముపైపు పయనము

భగవంతుడు లేడు అనే భావంతో మనము ఉండరాదు. మనము ఉండవలసిన స్థానము అదియే (దైవమే). జీవితానికి ప్రధాన లక్ష్యము, కొందరు తెలిసి, కొందరు తెలియకుండాను మనమంతా ఆ దివ్యత్వముపైపు పయనిస్తున్నాము. ఎరుకతో పయనించేవారు నిశ్చల జలాలలో ఈదుతూ ఉన్నట్లున్నారు. ఎరుకలేకుండా పయనించే వారు ఎడారి ఇసుకలో కాళ్ళు, చేతులు జాడిస్తున్నారు. నిజానికి గురు వర్యులు ఇద్దరికీ (అభ్యాసి, దైవము) మధ్యవర్తి. ఆయన అభ్యాసికి, దైవానికి మధ్య సంబంధము నెలకొల్పటానికి ప్రయత్నిస్తారు. అలా జరిగితే ఆయన కర్తవ్యము కొంతభాగము నెరవేరినట్లే.

నీ ప్రార్థన, భక్తి, పవిత్ర భావాలతో యితరులను నీవు యీ మార్గానికి తీసికొని రాగలవు.

ఎందుచేతనంటే మనతో ఈ స్వల్పకాలంపాటు వారికి ఉన్న సంబంధంలో వారు సంపాదించినది ఈ జన్మలో కాకపోయినా, తరువాతి జన్మలో నయినా అభివృద్ధి చెందుతుంది. ఆ విధంగా మన శ్రమ ఏ విధంగాను వృధాకాదు.

అందరు తమంత తాముగ దైవం వైపుకు పురోగమింతురా లేక దైవసంకల్పం వలన ఆ విధంగ జరుగుతుందా అని ప్రశ్నించారు. అందుకు సమాధానంగ ప్రతి నదీ తన స్వయంప్రతిపత్తిని సంపూర్ణంగ కోల్పోయి మహా సముద్రంలో తనకు తానుగ కలుస్తుందని చెప్పి సరిపోతుంది. సముద్రం నదిలో కలవడానికి రాదు. అదేవిధంగ మనం మూలం వైపుకు వెడతాము. దానిలో అందరూ లయం కావలసిన సమయం వస్తుంది. అదే మహాప్రళయ కాలము. మనం మన ప్రయాణ మార్గాన్ని తగ్గించడానికి మాత్రమే సాధన చేస్తాము. ఆ విధంగ అంతవరకు వచ్చే అనేక జన్మల దుఃఖ పరంపరనుండి రక్షింపబడుతాము.

PSYCHOLOGY మనో విజ్ఞాన

మనో విజ్ఞాన శాస్త్రము దీని గురించి తెలుపును కాని దీనికి పరిహారము తెలియజేయలేదు. సహజమార్గము మాత్రమే దానిలో సహజత్వమును తీసుకొని వచ్చును.

PUJA పూజ

కష్టాలను అధిగమించడానికి ఏకైక పరిష్కారం స్వచ్ఛమైన స్వభావం యొక్క దైవిక ఆలోచనల వైపు మనల్ని మనం అంకితం చేయడం. మన ఆలోచనలు నదిలోని కాలువలు నదిని బలహీనపరుస్తున్నట్లు ప్రధాన ప్రవాహాన్ని వెదజల్లుతున్నాయి. ఇన్ని కాలువలు తవ్వితే నది ఉద్ధృతంగా ప్రవహించదు. మన విషయంలోనూ అలాగే ఉంది. మన ఆలోచనలు మరియు ఆలోచనలు ఎల్లప్పుడూ రెక్కలు కలిగి ఉన్నట్లు కనిపిస్తాయి మరియు అవి ప్రధాన స్రవంతిని బలహీనపరిచాయి. పూజ సమయంలో మనం ఈ వస్తువులను గీస్తాము మరియు వాటిని ఒక ప్రవాహంలో ఏకీకృతం చేస్తాము. ఎన్ని మార్గాలు చేశారో అదే శక్తి ఆలోచనకు ఉంటుంది. కాబట్టి మనం అవలంబించే ప్రక్రియ ఏమిటంటే, మనం విశాలమైన విస్తీర్ణంలోకి లోతుగా వెళ్తాము.

మూలము వైపు వెళ్ళే శక్తి అన్ని మూలలకు వ్యాపించిన విటిని పవిత్రమైన ఆలోచనల శక్తి వైపు ఆకర్షిస్తుంది. ఫలితం ఏమిటంటే, చెల్లాచెదురుగా ఉన్న నిరుపయోగమైన విషయాలు ఇప్పుడు సర్వశక్తిమంతుడి వైపు ప్రవహించే ప్రధాన మరియు అత్యున్నత ప్రవాహానికి వస్తాయి - మన గమ్యం యొక్క ప్రధాన లక్ష్యం ఆ గమ్యం ప్రదేశం చేరడం .

సాధకుడు (అభ్యసి) శ్రద్ధ మరియు పట్టుదలతో అభ్యాసానికి తనను తాను అంకితం చేసుకోవాలి. సాధారణంగా, ప్రజలు సమయాభావం గురించి ఫిర్యాదు చేస్తారని నేను గుర్తించాను, ఇది పూజలో క్రమబద్ధతను పాటించకపోవడానికి వారికి తగిన సాకు. ఈ పూజ (జీవన ధ్యానం) మినహా ప్రతి ఒక్కరూ తన అభిరుచి మరియు ఇష్టపడే ప్రతిదానికీ సమయాన్ని వెతుక్కోవాలని నేను భావిస్తున్నాను. సహజంగానే, కారణం సమయం లేకపోవడం కాదు, ఆసక్తి లేకపోవడం. కానీ నేనెప్పుడూ దాని కోసం ఎక్కువ సమయం కేటాయించనప్పుడు, అదే సమయంలో నేను దానిని ఏ రోజు కోల్పోలేదు, ఈ విషయంలో నేను ఏమి చెప్పగలను? నా గురువుకు దాని గురించి తెలుసు, కానీ అదే సమయంలో నేను నిరంతరం స్మరించుకోవడంలో ఉన్నాను మరియు దానిని ఒక్క క్షణం కూడా కోల్పోలేదు. ఈ కారణంగానే నా గురువుకు నా తక్కువ సమయం అభ్యాసానికి ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నిజానికి, నేను ఎక్కువసేపు ధ్యానం కోసం కూర్చున్నప్పటికీ, ఏ క్షణంలోను నేను ధ్యానానికి దూరంగా ఉండను. తత్ఫలితంగా, పూజ యొక్క రోజువారీ దినచర్య నుండి నా గురువు నుండి నేను ఉపశమనం పొందినప్పుడు, నేను చాలా సంతోషించాను, అయితే ఇది ఆచరణాత్మక కోణంలో మినహాయింపు కాదు, కానీ ఇది పద్ధతిలో మాత్రమే మార్పు.

ఒక నిర్దిష్ట వ్యక్తిపై వచ్చిన స్థితులకు నేను దేవునికి కృతజ్ఞుడను. ఈ స్థితులు శాశ్వతంగా ఉండేలా భగవంతుడు ఆశీర్వదిస్తాడు. ఇతరులు వాటిని వర్ణించరు, వారి ఆలోచనలను వ్యక్తీకరించే సామర్థ్యాన్ని కలిగి ఉండరు. కానీ వారు వాటిని అనుభవించరని నేను అనుకుంటున్నాను. చాలా మంది ప్రజలు విధిగా పూజలు చేస్తూనే ఉంటారు. అసలైన ఉద్రేకం మరియు బాధ మరియు అశాంతి అక్కడ లేవు, లేకుంటే వారు ఖచ్చితంగా పరిస్థితులను

అనుభవించి ఉంటారు, ప్రతి రోజు వారిలో కొత్త జీవితం నింపబడి ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ ఇది కూడా సరిపోతుంది మరియు ఏమీ చేయకపోవడం కంటే వెయ్యి రెట్లు ఉత్తమం.

నేను ఏమి చేసినా పూజలా అనిపిస్తుంది, అంటే నవ్వడం, మాట్లాడటం మరియు ఇతర అన్ని పనులు పూజ లేదా పూజలో చేర్చబడినట్లు అనిపిస్తుంది. ఈ పనులన్నీ చేస్తున్నప్పుడు, నేను వాటన్నింటి నుండి విముక్తి పొందుతాను. ఒక ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, నేను ధ్యానం లేదా జపం చేస్తున్నప్పుడు ఎవరు చేస్తున్నారో, ఎవరి కోసం చేస్తున్నారో అర్థం కావడం లేదు.

స్త్రీలు తమ ఖాళీ సమయాన్ని పూజ కోసం వినియోగించుకోవచ్చు. ఇది వారి విషయంలో ప్రత్యేక భత్యం. అంతేకాకుండా, వారు దేవుని ఆజ్ఞకు లోబడి తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారనే ఆలోచనతో వారు తమ ఇంటి పనిని కొనసాగిస్తే, అదంతా పూజగా రూపాంతరం చెందుతుంది వారి వైపు నుండి ఎటువంటి చేతన ప్రయత్నం లేకుండా వారు దానితో ఉంటారు.

PUNISHMENTS శిక్షలు

ఒక తప్పుకే మనిషికి నాలుగు శిక్షలు ఏవిధంగ యివ్వబడినాయి? మనిషి ఒక జటిలమైన ప్రాణి. అతడొక మంచిని కాని చెడును కాని చేస్తున్నప్పుడు, మనస్సు ఆలోచిస్తుంది, హృదయం నిర్ణయిస్తుంది, మానవ అవయవాలు వాటి పనిని అవి చేస్తాయి. మంచి, చెడు ఈ రెండింటి విషయంలోను మనస్సు నుండి, హృదయం నుండి సహాయం వస్తుంది. అప్పుడు పని చేసిన యింద్రియాలు కూడ తప్పు చేసినవే అవుతాయి. ఇవి శరీరంలో ఒక భాగం కావున శరీరం కూడ బాధ్యతను కలిగి వుంది. మనం చెడు విషయాలను గురించి ఆలోచించేటప్పుడు వాతావరణంలో చెడు భావాల ముద్రలను వదులుతాం. అందుకు ప్రకృతి మనల్ని వేరుగా శిక్షిస్తుంది. వ్యక్తి తను చేసిన తప్పుననుసరించి కష్టతరమైన జీవితాన్ని కాని, నరకాన్ని కాని పొందుతాడు. అతడు నరకంలో ఎంతవరకు శిక్షింపబడవలసి వుందో అంతవరకు శిక్షింపబడతాడు. మిగిలినది యీ లోకంలో మరో జన్మనెత్తడం ద్వారా అనుభవించాల్సి వుంది.

తను చేసిన పని చెడ్డదని భావించిన మనస్సు శిక్షను అనుభవించింది. దాని ప్రభావం చెడ్డది. ఇదే హృదయానికి శిక్ష. సంఘంకూడ అతడిని గేలిచేసి నిరసించింది. అతడు వాతావరణాన్ని పాడు చేసిన వాడు కావున అతడికి నరకం ప్రాప్తించింది. శరీరం దాని అవయవాలు పొందినది మూడవ శిక్ష. ఆవిధంగ తప్పును చేయడంలో తోడ్పడినవి అన్నీ శిక్షను పొందాయి.

'నాప్రియురాలిని చూసినప్పుడు, నామనస్సు చలించింది. తప్పు కన్నులదే, కాని హృదయానికి గాయం అయింది"

కోరికలు సఫలం కావడం ఒక శిక్షగా భావించడానికి బదులు అసలు కోరికలు ఉండడమే ఒక విధమైన శిక్షగా తీసికొనడం మంచిది.

PUPPET కీలుబొమ్మ

ఒక నాట్య ప్రదర్శనలోని కీలుబొమ్మల వలె మనం ఆడుతున్నాము. మనం మాత్రమే దాన్ని ఆనందిస్తున్నాము. మనం దాని అకర్షణలలో ఎంత లీనమై పోయామంటే దానిలో మనం గట్టిగా పాతుకొని ఉన్నాము. బయటపడాలనే భావం భావం ఎప్పటికైన కలిగినట్లయితే, మనం చిక్కుకొని ఉన్న ఆ పాశం మనకు బాగా బలమైన బంధం అవుతుంది. దాన్నుండి బయట పడాలని మనం ఎక్కువగా కోరుకుంటున్న కొలది మనపై దాని పట్టు మరింతగా బిగుస్తుంది. మన ప్రయత్నాలన్నీ నిష్ఫలమవుతాయి.

ఆకర్షణీయమైన యీ వినోదం మన దృష్టిని దాన్నుండి మరల్చనీయదు. దాన్నుండి బయటపడ్డానికి సాధ్యమయ్యే మార్గం ఒకే ఒకటుంది. అదేమిటంటే దాని మూల కారణాన్ని పరిగణించి దాన్నే పరతత్వంగ భావించాలి. మనం దాని మూలాన్ని మన ఆలోచనలోకి పదేపదే తీసుకుంటున్నప్పుడు, అదే భావం మన హృదయంలో స్థిరపడుతుంది. దీనినే స్మరణగ తీసుకోవచ్చు. కాని యిది మూలముతో కలుపబడింది. కావున మన ఆలోచన పరతత్వము వైపు వెడుతుంది. దీన్నే మనం ధ్యాన సాధనవలన వృద్ధి చేసుకుంటాము. మనం దాన్ని చేయడం ప్రారంభించినప్పుడు, ఆ మూలమునుండే సహాయం క్రిందికి ప్రవహిస్తుంది. నీవు

దానితో సంబంధాన్ని ఏర్పరచుకున్నప్పుడు, బాహ్యాకర్షణలు వాటంతట అవే మాయమవుతాయి. నీవు అభ్యాసం చేయడానికి నిర్ణయించుకోవడం మంచిదే, కాని అది సఫలం కావడం కూడ నీపైనే ఆధారపడి ఉంది. సత్ తత్వం యొక్క భావము నీలో లోతైన ముద్రను వేసినట్లయితే, ధ్యానం దానంతట అదే మొదలై తీరుతుంది.

PURIFICATION నిర్మలీకరణ

మనిషి మనస్సును కలిగి ఉంటాడు, ఇది విశ్వం ఏర్పడటానికి దారితీసిన ప్రాధమిక ప్రకంపనల ప్రభావంతో చర్యలోకి వచ్చిన శక్తిలో ఒక భాగం. ప్రకంపనల మూలంలో ఉన్న సంపూర్ణ స్థితి మానవ మనస్సు లేదా మానస్ యొక్క పునాదిలో కూడా ఉంటుంది. కానీ మనస్సు యొక్క అధిక కార్యాచరణ కారణంగా, ఆ సంపూర్ణ స్థితి యొక్క అవగాహన పోతుంది మరియు అది నిస్తేజంగా పెరిగినట్లు కనిపిస్తుంది. సహజ్ మార్గ్ వ్యవస్థలో ప్రాథమిక అన్వేషణ ఏమిటంటే, దాని స్థూల మరియు అసంబద్ధ ధోరణుల నుండి విముక్తి పొందేందుకు, ప్రారంభ దశలోనే సరైన శుభ్రత మరియు మనస్సు యొక్క నియంత్రణను చూడడం.

సహజ్ మార్గ్ కేంద్రాలను శుభ్రపరిచే పద్ధతిని సిఫారసు చేస్తుంది మరియు మాస్టర్ స్వయంగా దానిని ప్రసార ప్రక్రియ ద్వారా చేస్తారు. మాల్ (స్థూలత్వం) విక్షేపం (చంచలత్వం) మరియు అవరన్ (కవరింగ్‌లు) తొలగించి సిస్టమ్‌ను శుభ్రపరిచేందుకు మాస్టర్ హాజరవుతారు. నా తీరిక వేళల్లో నా శిక్షణలో ఉన్న అభ్యాసాలను శుభ్రం చేయడంలో నేను ఎక్కువగా బిజీగా ఉంటాను, వారిలో భగవంతుని స్మరణను పెంపొందించుకోవడం కోసం, ఈ సేవ నాకు భగవంతుని ఆరాధనకు ప్రత్యామ్నాయం, అందుకే నా ముందున్న కర్తవ్యం. కానీ ఇది చాలా దుర్భరమైన పని మరియు చాలా కాలం అవసరం, ఇది బహుశా అభ్యాసకుని ఓపికను పోగొట్టవచ్చు.

ఒక సాధారణ నియమం ప్రకారం, శుభ్రపరిచే ప్రక్రియ అమలులో ఉన్నప్పుడు, లేదా ముద్రలు మరియు బంధాలు వదులుతున్నప్పుడు ధ్యానం పట్ల పెద్దగా ఆసక్తి కనబరచదు, వాస్తవానికి ఇది ఏకైక ప్రభావవంతమైన పద్ధతి, మరియు అతని పవిత్ర కారణానికి గొప్పగా ఉపయోగపడుతుంది. కానీ నేను ఈ విధంగా ముందుకు సాగుతున్నప్పుడు, శాంతి మరియు

సంతృప్తి కోసం అతని తృష్ణకు కూడా నేను భత్యం ఇవ్వాలి, అతను కోరుకునే మరియు విలువైనది. ఈ కారణంగా అతను నా నుండి ఈ రకమైన ప్రసారాన్ని పొందుతున్నప్పుడు మధ్యవర్తిత్వం పట్ల ఆసక్తి చూపనప్పుడు, అతను దాని వల్ల ప్రయోజనం లేదని భావించి, తత్ఫలితంగా సత్సంగాన్ని విడిచిపెట్టాడు. అతను తన ఆధ్యాత్మిక శిక్షణ కోసం మార్గాలు మరియు మార్గాల కోసం నిబంధనలను నిర్దేశించకూడదు, ఎందుకంటే అభ్యాసకుడికి ఏది ఉత్తమమో ఉపాధ్యాయుడు మాత్రమే అర్థం చేసుకోగలడు.

సాయంకాలం సుఖాసనమున అర్ధగంట కూర్చొని క్లిష్టతలు, జటిలమైన నీ పూర్వాలోచనలు నీ శరీరంలోని స్థాల్యత, ఘనత్వములన్నీ నీ వెనుకభాగంనుండి కరిగిపోతున్నట్లు లేదా పొగరూపంలో ఆవిరైపోతున్నాయని భావించుము. అది నీ మనస్సును క్షాళన కావించడానికి తోడ్పడి, మన సమర్థ గురువర్యుల ఫలప్రదమైన ప్రభావాన్ని గ్రహించేటట్లు చేస్తుంది. నీవు యీ అవాంఛనీయ పదార్థమునుండి విముక్తుడవు అయినట్లు గుర్తించిన వెంటనే నేను తగిన చర్య తీసికుంటాను.

సాయంకాలం చేసే క్షాళన పద్ధతి వలన ప్రజలు ప్రయోజనం వారు దాన్ని చేసే విధానం పొందడం లేదని తెలుస్తోంది. లోపభూయిష్టంగ వుండడమే దానికి కారణం. మీ కేంద్రంలో సత్సంగాన్ని నిర్వహించే వారందరికి చెప్పి, నీవు కలిసే వారందరికి మాట పూర్వకంగ వివరించాలి. నిజానికి వారు మొదట స్థూలత్వం పై ధ్యానం చేయడం ప్రారంభించి, అప్పుడు అది వెనుక వైపునుండి పొగ రూపంలో వెళ్ళిపోతున్నట్లు భావిస్తారు. నిజం చెప్పాలంటే వారు అది పొగ రూపంలో వెళ్ళి పోతోందని భావిస్తూ దాన్ని సంకల్ప శక్తితో బయటకు నెట్టి వేయాలి.

ఈ పద్ధతులను అభ్యసిస్తున్నప్పుడు ఒకరు తన మనస్సును ఎక్కువగా బలవంతం చేయకూడదని గుర్తుంచుకోవాలి, కానీ సాధారణ మార్గంలో మాత్రమే కూర్చోవాలి. ఈ శుభ్రపరిచే ప్రక్రియను ఉదయం కూడా ధ్యాన సాధనకు ముందు ఐదు నిమిషాల పాటు పునరావృతం చేయాలి. వ్యక్తిగత అభ్యాసం యొక్క అవసరాలకు అనుగుణంగా ఇతర శుభ్రపరిచే మార్గాలు కూడా సూచించబడవచ్చు మరియు ఇక్కడ వివరంగా పేర్కొనవలసిన అవసరం లేదు. వ్యక్తిగత

ఆత్మ యొక్క శుద్ధీకరణ కోసం శుభ్రపరిచే ప్రక్రియ మానవ సంకల్ప రూపంలోని ఆలోచన యొక్క అసలు శక్తిని ఉపయోగిస్తుందని చెప్పడం సరిపోతుంది, ఇది గుర్తింపు యొక్క సూక్ష్మమైన సారాంశం యొక్క సాక్షాత్కారం యొక్క నిటారుగా మరియు జారే మార్గంలో అధిరోహించడానికి వీలు కల్పిస్తుంది.

ప్రశిక్షకులు అభ్యాసులలోని స్థాల్యతలను తొలగించి శుద్ధిచేస్తూవుంటే, వారు మరల వాటిని తమచుట్టూ చుట్టుకుంటున్నారు. మీ కాళ్ళమీదనే మీరు నిలబడవలసి ఉన్నట్లుగా, ఈ సమస్యకు పరిష్కారం కూడ మీరే అన్వేషించవలసి ఉంది. దీనికి తగిన శక్తి అవసరమనుటలో సందేహంలేదు. దీనికై మా సహాయము తప్పని సరి.అది ఎల్లప్పుడూ మీ అందుబాటులోనే ఉంటుంది.

నిర్మలీకరణ చర్య జరుగుతున్నప్పుడు గాని, ముద్రలు, బంధములు సడలించబడుతున్నప్పుడు గాని సర్వ సాధారణంగా సాధకుడు ధ్యానంలో అంత ఎక్కువ ఆసక్తిని అనుభవించడు. వాస్తవానికి అదొక్కటే ప్రయోజనకర మార్గం; అతడి పవిత్రాశయానికి అది అత్యంత సహాయకారి. కాని నేనావిధంగా చేస్తూ పోతున్నప్పుడు, అతడు ఎంతో విలువిచ్చి కాంక్షించే శాంతి, సంతృప్తులకు అతడు పడే తపనకు కూడ నేను అవకాశమీయవలసి వస్తుంది. నానుండి ఈ విధమైన ప్రాణాహుతిని పొందేటప్పుడు ధ్యానంలో అతడికి ఆసక్తి వుండదు. దాని ఫలితంగా అది నిరుపయోగమని భావించి అతడు సత్సంగంనుండి వైదొలగుతాడు.

PURITY స్వచ్ఛత

శుచిత్వమును గూర్చి హైందవుల ఆదర్శము నిజముగ అత్యున్నతమైనది. కాని ప్రస్తుతము ఆ ఆదర్శము మిగుల అధోగతిలోనికి వచ్చి ఊహా మాత్రముగనే నిలచినది. ఆ ఆదర్శ సిద్ధాంతములన్నియు విస్మరింపబడి వాని అవశేషములు మాత్రము స్నానము, పాదప్రక్షాళన రూపమున నేడు నిలచియున్నవి. మన గమ్యమగు శాశ్వత నిర్మల సత్త్వము పూర్తిగా దోషరహితమై యున్నదను భావనపై మన శుచిత్వ సిద్ధాంతము ఆధారపడి యున్నది. పరమపావనమై, మల విక్షేప ఆవరణాది దోషరహితమై, అత్యున్నతమైన పరిపూర్ణ పవిత్రతయే

మన ఆదర్శము. మనము ఈ త్రిదోషములచే కలుషితమైయున్నాము. కావున అట్టి ఆదర్శమునకు చాలా దిగువనున్నాము. అట్టి ఉన్నత స్థితియందుండు స్వచ్ఛతను పొందుట మన ధ్యేయముకనుక మొదట స్నానాదులవంటి బాహ్యశౌచ క్రియలచే దేహ శుభ్రతద్వారా ఆ ఆదర్శమును అనుకరించుటకు ప్రయత్నించెదము. ఈ బాహ్య ప్రయత్నముల ఫలితము మన మనస్సుపై ప్రసరించి తద్వారా మనలో ఆంతరంగిక పవిత్రత గూడ అభివృద్ధి చెందుట ప్రారంభించును.

ఈ నిరంతర కృషిని మన లక్ష్యముపై (దృఢమగునేకాగ్రతతో) జోడించుట అత్యున్నతమగు పవిత్రతాస్థితిని పొందుటకు ఉపకరించును. ఈ పద్ధతి ఇట్లు ప్రవృత్తమై నిజమగు పరిశుద్ధత మనయందు వ్యాపించి అంతఃశౌచముతోబాటు మనస్సు సహితము నిర్మలమై పవిత్రమగు భావనలను రేకెత్తించి మన పురోగమనమునకు దోహదము చేయును. ఇట్లు మనము రెండు విధములుగా లాభము పొందుచున్నాము. ఉపాసన సాధనలచే ఆంతరంగిక శుచిత్వమునకు మనము ప్రయత్నము చేయుటచే ఈ బాహ్యశౌచ ప్రక్రియలు దానికి సహాయపడి మన ఆదర్శమును సులభముగ పొందుటకు వీలగును. అంతఃశ్శౌచ బహిశ్శౌచములు రెండును అనురూపమగుచో అదియే ఒక శక్తిగా పరిణమించి మన మార్గమును సులభతరముచేసి మనము ఉన్నత స్థితికి పోవుటకు సహాయకారియగును. ఇట్లు పవిత్రతాభావన మన ఆదర్శమును పొందుటకు మిగుల ఉపయోగపడును.

మనము అతి పవిత్రమగు మూలమునుండి వచ్చితిమి. మన జననమునకు కారణమగు పవిత్రశక్తి ప్రవాహము ఆ పరమపవిత్ర స్థానమునుండియే ఉత్పన్నమైనది. అందుచే మనలో పవిత్రతా భావన సహజముగనే నెలకొనియున్నది. దానిలోనికి ఏ అపవిత్రతయు ప్రవేశింపజాలదు. సర్వసంహార సమర్థమగు కాలము సైతము దానిని ప్రభావితము చేయజాలదు. అత్యంత శక్తివంతమగు మూలమునుండి ఈ ప్రవాహము వచ్చినందున అది సంపూర్ణ పరిశుద్ధతచే నిండియున్నది. నిజముగా ఈ ప్రవాహము జగత్సృష్టికి కారణమైన "భూమ' యొక్క ఝంకార పరిణామమే. ఇట్టి పరమ పవిత్రమైన దానివలన ప్రభవించిన ప్రతి

వస్తువును మొదట పవిత్రముగనే యుండెను. కాని ప్రభావము వాని పవిత్రతను కళంకపరచెను. నాల్గవ ఆదేశములో తెలిపినట్లు ఇది మన చర్యల ఫలితమే.

PUZZLE చిక్కు ప్రశ్న

నేనొక చిక్కు ప్రశ్నవేయాలనుకొంటున్నాను "దైవం ఎవరని ఎక్కువ ప్రేమిస్తాడు?" ఆయనను ఒకసారిమాత్రమే దర్శించి వుండి అయినప్పటికీ ఆయనకు దూరంగా వుండేవాడిని! దీనిపై ఒకటి రెండు వాక్యాలు వ్రాయాలనుకుంటున్నాను. దైవం నుండి ఎప్పుడు విడిపోయాము? మూలాన్ని వదలి ప్రస్తుత రూపమైన మానవ దేహాన్ని ధరించినపుడు. అటువంటి మహామూలంనుండి బయలుదేరి, దానికెంతో దిగువనున్న సూక్ష్మతలానికి వచ్చినప్పుడు పంచభూతాల పంజరంలో మనం నివాసాన్ని ఏర్పరచుకున్నాము. భక్తి పరిధిలో వుండి పాంచభౌతికమైన మన ప్రస్తుత స్థితిని అర్థం చేసుకొనడానికి మనం దాని స్మరణను కూడా కొనసాగించాలి. దైవ లక్షణాలకు సంబంధించినంతవరకు యిప్పుడు మనమున్న ప్రదేశం దైవానికి అనేక మైళ్ళ దూరంలో వుంది. శాశ్వత సత్వప్రాప్తి తరువాత కూడా దైవానికి మానవుడికి గల తారతమ్య భావం కొనసాగాలని దాని అర్థం. క్లుప్తంగా చెప్పాలంటే శాశ్వత సత్వప్రాప్తి తరువాత మానవ సహజ ధర్మాన్ని విడనాడరాదు.

QUALITIES OF ASPIRANT AND CAUTION TO TRANERS

సూచనలు: " తగు స్థాయికి కంటే తక్కువ ఉన్న ఎల్లయ్య, దానయ్య, పుల్లయ్య (టామ్స్, డిక్స్ మరియు హ్యారీలు) ల తో మన సంస్థ (సత్సంగు) నింపబడటం నాకు ఇష్టం లేదు.

సమర్పణ: అనుమతి పొందిన ప్రిసెప్టర్లు తెలియకుండా అలా చేస్తున్నారు. ఇలాంటి పొరపాట్లు చేయకుండా వారికి కొంత వెలుగు ఇస్తే బావుంటుందేమో!

జవాబు: ఈ ప్రశిక్షకుని అనుమతి కలిగి యుండి అలాంటి పొరపాట్లు తమ తెలివి తేటలు ఉపయోగించ కుండా తమ ఉత్సాహముతో అలా చేస్తుంటారు. అటువంటప్పుడు వారు కొత్త

వ్యక్తులను సత్సంగంలో తీసు కొనుటకు ముందు నిన్ను సంప్రదించడం బాగుంటుందని నేను తలుస్తున్నాను. ఈ విషయంలో మదన్ మోహన్ లాల్ ఒక్కడికే మినహాయింపు.

QUERY ప్రశ్న

భగవంతుడు మనిషికి ప్రతి ప్రశ్నకు తలుపును మూసేశాడు. వాక్చాతుర్యంలో సాహబాన్ (చైనీస్ తత్వవేత్త) యొక్క మేధస్సును పొంద గలిగాడు, కానీ ఎవరూ పవిత్రమైన సర్వశక్తిమంతుని జ్ఞానాన్ని పొందలేరు". ఆ ముసుగు ఏమిటో లోతైన ఆలోచన ద్వారా మాత్రమే కనుగొనవచ్చు.

QUEST భావన, భావించినప్పుడు

ఒకడున్నాడని దైవం భావించినప్పుడు అతడిని లోనికి తీసికొనడానికి దివ్యకృప కదలివస్తుంది. అన్వేషణ ఆవేదనతో నిండిన హృదయంతో కొనసాగినట్లయితే, అది ఎంతో శక్తివంతమవుతుంది. అప్పుడు ఆ ప్రభువు తనకు తానే అతడిని అన్వేషించడానికి బయలుదేరుతాడు. అతడి తీవ్రమైన ఆత్రుత తపనాత్మకమైన వేదనతో కూడి అతడిలో ఆ దివ్య కృప ప్రవహించేటట్లు ఒక శూన్యాన్ని సృష్టించి వారిరువురికి మధ్య ఒక వారధిని ఏర్పరుస్తుంది.

QUESTIONS AND ANSWERS ప్రశ్నలు మరియు సమాధానాలు

ఈ విషయములో కొంత ప్రగతి సాధించినవారు ఏవో కొన్ని ప్రశ్నలు వేసి, వాటినే ప్రతి మహాత్ముని ప్రశ్నిస్తూ, తమకు ప్రశ్నించడంలో నేర్పుందనే విషయాన్ని ప్రదర్శిస్తారు. సాధారణంగా వాళ్ళు అడిగే ప్రశ్నలలో ఒకటి: ఇన్ని బాధలు, కష్టాలతో నిండిన ఈ ప్రపంచాన్ని దేవుడెందుకు సృష్టించాడు? అని. అదే సమయములో వారు తమను తాము గమనిస్తే, ఆ ప్రశ్నకు సమాధానాన్ని తమలో తామే కనుగొనగలరు. ఇదే ప్రశ్న నన్ను చాలా సార్లు వేసినారు. దీనికి కొన్ని మార్లు దివ్యచైతన్య శక్తి పరంగాను, మరికొన్ని మార్లు తదితరంగాను నేను సమాధానమివ్వడం జరిగింది

చాలామంది దివ్యత్వాన్ని గురించి ఊరకే ప్రశ్నలు వేస్తుంటారు. అయితే దానిని ఏ విధంగా పొందాలనే భావన సాధారణంగా వారి మనస్సులలో కనిపించదు. మామిడి పండును తిని రుచి అనుభవిస్తే తప్ప దానిని గురించి ఊరకే మాట్లాడుతూపోతే తెలియదు. సత్ తత్వ (పరతత్వ) మనేది పిరికివారికి కాదని నేను చెప్పవలసి వుంటుంది. ధైర్యముగలవారు మాత్రమే అనంతత్వాన్ని చేరడానికి సాహసిస్తారు. ప్రజలను ఆ విధముగా మార్చుటే సహజమార్గ కర్తవ్యము.

QUINTESSENCE శ్రమల సారము

ఫకీరు ఎప్పుడు కదులుతూనే ఉండడం మంచిది. నువ్వు ఎక్కడా ఆగిపోవలసిన అవసరం లేదు. నీ అంతిమ స్థితి కేవలం "అక్కడే". దానిని చేరుకునే ముందు ఆనందం కూడ వదలి వెళ్ళిపోతుంది. అక్కడ స్థితి ఎలా ఉంటుంది? దానిని అజ్ఞానమని అందామంటే, అది కూడ మనల్ని విడిచి పోతుంది. దానిని తెలియజేయగల పదం మాత్రం ఒకటి ఉంది. అది "పరిపూర్ణ అజ్ఞానము" లేక "అజ్ఞానత". నేను దీనినే శాశ్వత స్థితి అంటాను. యదార్థానికి ఇదే 'సత్' తెర. ఆధ్యాత్మికత అప్పటికి ఎలాగూ తొలగిపోయి ఉంటుంది. ఇదే సమస్త కృషి, శ్రమల సారమని చెప్పవచ్చు. అందుచేతనే, ప్రియసోదరా, యీ విషయాన్ని ఎన్నడు ప్రజలు కాంక్షించలేదు. అట్లు కానట్లయితే దీనినిప్పటికే పొంది ఉండేవారు. దాన్ని గురించిన సరైన అభిప్రాయం ఎవ్వరికీ లేనప్పుడు దానిని కాంక్షించేవారు మాత్రం ఎవరుంటారు? దానిని ప్రజల దృష్టికి తీసికొని వచ్చిన వారు నా గురువర్యులు. ఆయనకు ధన్యవాదాలు "పరిపూర్ణ అజ్ఞానము" (అజ్ఞానత) అనే పదాన్ని అవును, కాదు అను వాటికి మధ్యనున్నది ఏదో "అదే"ననే భావంలో తీసికోవచ్చు. ఇది కబీరు అభిప్రాయం.

RADIATION ప్రసరించడం, వ్యాపించడం

నేటి సమాజములోని విద్యావంతుల ముందీ విధానముగూర్చి తరచు ప్రస్తావించినపుడు కొందరు మతబోధకులు ప్రాణాహుతియందే విశేషము లేదని ప్రజలకు చెప్పి, ఈ విషయమున తమ శక్తిహీనతను సమర్థించుకొనుచున్నారు. సాధారణముగా ఒక మహాత్ముని సన్నిధినిగాని,

మహర్షి సన్నిధినిగా ఉన్నపుడు మనసును కలవరపరచు ఆలోచనలు కొంతవరకు తొలగిపోయి, కొలది సేపు ప్రశాంతత కలుగును. ఇది ఆ మహాత్ముని ప్రాణాహుతి వలని ప్రభావమని వారందురు. తమ అశక్తతను కప్పిపుచ్చుకొని ప్రజలను మోసపుచ్చు ఉద్దేశ్యముతో వారీ వివరణము ఒసంగుచున్నారు. ఏది ప్రాణాహుతి యని వారు వివరింతురో అది ఆ మహాత్మునినుండి తమంతతాముగా ప్రసారమగు దివ్యపరమాణువులు. అవి అచట సమావేశమైన అంద ప్రభావితులను చేయును. తత్ఫలితముగా వారచట ఉండునంతవరకు వారిలో కొంత ప్రశాంతత నెలకొనును. అది సహజానుభవమే కాని ప్రాణాహుతి కానేరదు. అట్టి పరమాణువులు కేవలము మహాత్మునినుండి, మహర్షినుండి మాత్రమే ప్రసరించుటలేదు. అవి ప్రతియొక్క నినుండియు అతడు పవిత్రుడుగాని, దుర్మార్గుడుగాని, సాధువుగాని, క్రూరుడుగాని ప్రసరించును. కొంతకాలము భక్తిరహితుడో, నైతిక పతితుడో అగు వాని చెంత నున్నచో వానినుండి అటువంటి భక్తిరహిత పరమాణువులే ప్రసరించి, ప్రభావితుల కావించును. తత్ఫలితముగా అప్పటికి మనస్సులోని ఆలోచనలును అదేధోరణిలో సాగును. అట్టి ప్రసార ప్రభావము స్వల్పకాలము మాత్రమే యుండి, ఆ వాతావరణమునుండి దూరమైన వెంటనే మాయమగును. ఇందు మూలముననే మత బోధకులు తరచు ప్రజలు బోధనలను అనుసరించుటలో నిర్లక్ష్యభావము చూపుచున్నారని నిందింతురు. ప్రజలు వారి ఉపదేశముల ఆలకించి వెళ్ళి, దానిలో ఇసుమంతయు మనస్సునందు వుంచుకొనక తాము విన్నదంతయు అప్పటికప్పుడే వదలివేయుదురని చెప్పుదురు. ఇందుకు నిందించవలసినది ఉపదేశకునిగాని, ప్రజలను కాదని నా తలపు. ఏలయన, తాను వేదికపై నుండి బోధింపతలచినది వారి హృదయములలో ప్రతిపాదించుటకు వలయు శక్తి సామర్థ్యములు అతనిలో లేవు. సంకీర్తనల గూర్చియు ఇటువంటి భావములే వెలిబుచ్చెదరు. అట్టి సందర్భములందు జనించెడి ప్రశాంత వాతావరణము ప్రాణాహుతి ప్రభావమేయని యందురు. వాస్తవమునకది బృందగానములోని సంగీత శబ్దతరంగ ప్రభావమే. సమస్త సంగీత సదస్సులందును మన మిట్టి అనుభవమే పొందుదుము. అట్టి తరుణములందు మన మనస్సు ఏకైక లక్ష్యముపై కేంద్రీకృతమై యుండును. మనమే యితర విషయములను పాటింపకుందుము. సంకీర్తనమునందు మన

ఆలోచనలేదో నొక పవిత్రాశయముపై లగ్నమైయుండును గాన దానినే మన హృదిలో స్వతస్సిద్ధముగా అనుభూతి చెందుట ప్రారంభింతుము. దీనికి ప్రాణాహుతితో నెట్టి సంబంధము లేదు.

RAJA JANAK జనక మహారాజు

జనక మహారాజు ఆయన కాలంలో ఒక గొప్ప మహాత్ముడిగా భావించబడేవాడు. అప్పుడు ఆయనకున్న సరైన స్థితిని గురించి పునర్విమర్శ చేయడానికి కొన్ని మాటలు చెబుతాను. మహాత్ములలో ఆయనకు ఒక ఉన్నత స్థానం ఉండేది. ఆ కాలంలో ఉన్న మహా ఋషులు కూడ తమ పుత్రులను, శిష్యులను ఆయన వద్ద ఉన్నత శిక్షణ పొందడానికి పంపేవారు. కాని మహాత్ముడిగా ఆయనకు ఉన్న ప్రాముఖ్యత అంతా కేవలం ఆయన ఆధ్యాత్మిక సిద్ధుల వలనే గాక, ఆయన మహారాజుగ ఉండడం వలన కూడ వచ్చింది. ఆయన ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని గురించి చెప్పాలంటే, ఆయన హృదయ మండలాన్ని దాటి అవ్యక్త గతిని పొంది మనో మండలాన్ని అప్పుడే ప్రవేశించాడు. మనోమండలంలో ఉన్న పదకొండు వృత్తాలన్నిటిలోను ఆ నాటికి ఆయన మొదటి దానిని మాత్రమే దాటి, ఒకటి రెండు వృత్తాల మధ్యన ఉన్న ప్రదేశంలో తిరుగులాడుతూ ఉన్నాడు

RAJA YOGA రాజయోగము

ఆత్మస్వరూపుడైన భగవంతుని తెలిసికొనుటకు సాధనముగ మహర్షుల చే ననుసరింపబడిన రాజయోగము ఒక ప్రాచీన శాస్త్రమైయున్నది. రామాయణమునకు చాలకాలము పూర్వమే హిందూదేశములో అది వ్యాపించియున్నది. సూర్యవంశజుడైన దశరథునకు 72 తరములు ముందు జీవించిన ఒకానొక మహర్షిచే రాజయోగము ప్రవేశ పెట్టబడినది. అతడు జీవిత సమస్యలు సులభముగ పరిష్కరింపబడుటకై, స్వాతంత్ర్యము పొందగల సరియైన పద్ధతి నొకదానిని కనిపెట్టుటకై చాల కాలము తీవ్రముగా ఆలోచించెను. అతడు 'కేంద్ర ప్రాంత్రము' (Central Region) లో ఈదులాడుచు ఎక్కువగా 'కేంద్రము' (Centre) నకే సంబంధించి యుండెను. అతని స్థితి, ప్రకృతి ఆదేశానుసారము మార్పు కొరకై

కృషి చేయుచున్న ప్రస్తుత వ్యక్తిని బోలియుండెను. ఈ విషయమై తీవ్రముగ చాల కాలమాలోచించి యొక పద్ధతిని కనిపెట్టెను. అది యభివృద్ధి పొంది తుదకు రాజయోగముగ పరిణతినందినది. కేంద్రముతో అతనికి సన్నిహిత సంబంధమేర్పడగనే ప్రపంచ నిజస్వరూపమును, దానికి మూలమైన శక్తి ఉనికిని అతడు కనుగొనెను. కేంద్రాథఃప్రదేశమునుండి కలిగిన ఒకానొక శక్తి యొక్క కదలికయే ప్రస్తుత ప్రపంచావిర్భావమునకు కారణమని యతడు కల్గొనెను. ఆ చైతన్యవంతమైన ఆలోచనయే(సంకల్పమే) 'ఉపాదాన కారణ మనియు 'క్షోభ' యనియు పిలువబడును. చిట్టచివరికి అదియొక్క శక్తి ఫలితమనియు ఆ శక్తి మానవుని చిచ్ఛక్తికి తుల్యమై, దానితో నేకీభవించుననియు అతడొక నిర్ణయమునకు వచ్చెను'. సహజముగ ఆలోచనయే అట్టి ఫలితముల నుత్పత్తి చేయుననియు, దాని శక్తి యనంతమనియు, అతడు ఊహించెను. మనకు నియతమైన చిచ్ఛక్తి నుపయోగించి అతడు శిక్షణ ప్రారంభించెను. యోగములకు రాజైన రాజయోగమునకు ఆధారమదియే! మనలోగల రాజలక్షణము ఆలోచనయే! అదియే అభివృద్ధిపొంది మన గమ్యస్థానమునకు నడపును. ఆయా కాలములందలి ఋషులు వారివారి స్వానుభవములు పెరిగినకొలది దానినభివృద్ధిపరచుచు వచ్చిరి. చెప్పవలెనన్న ఆలోచనయే చివరకు సత్త్వరూపము దాల్చి అసలు రూపమున ప్రత్యక్షమగును. ఉన్నతస్థితికి చెందిన దివ్యదృష్టిగల వారు దీనినంతను సరిచూచుకొనవచ్చును. ఈ శాస్త్రమునే అనేక పద్ధతులలో బోధింపవచ్చును. కాని మూల సూత్రమన్నిట సమానమే! ఈ శక్తితో భగవంతునితో సన్నిహిత సంబంధమేర్పరచుకొందుము. అప్పుడప్పుడు కాలానుగుణముగ గొప్ప గొప్ప ఋషుల చేత యిది అభివృద్ధి చేయబడినది. యోగతత్వమును విపులముగ చర్చించుచు వ్యాఖ్యానములు వ్రాయబడినవి. వాని సారాంశము మనుష్యుడు తన దృక్పథమునభివృద్ధి పరచుకొనుటయైయున్నది. ఎవడు తన సూక్ష్మత్వమును అభివృద్ధి పరచుకొనునో వానికి విషయముల మాయా స్వరూపములు అవగతమై వాటి నిజస్వరూపము గోచరించును.

ధ్యేయప్రాప్తికి వివిధ పద్ధతులు, సాధనలు కలవని చెప్పగలను. అవి సత్ప్రాప్తిమార్గమున కొంతదూరము మిమ్ములను గొనిపోవచ్చును గాని ఎంతవరకన్న విషయమిచ్చట నేను చర్చించదల పెట్టను. దానిని చదవరుల గుణగ్రహణ ప్రావీణ్యతకు, అనుభవ జ్ఞానమునకు వదిలివేతును. కాని, నిర్గుణ నిర్మల రూపము దాల్చి, ప్రకృతితో సమగ్ర సమ్మేళనము కలిగియుండునట్టి అంతిమ గమ్యస్థానము లేదా మానవ సాధ్యమగు మహోన్నతస్థితి యేదియో ఆ స్థితికి కొంపోవునది రాజయోగము, కేవలము రాజయోగము మాత్రమేయని ఘంటాపథముగా చెప్పుదును. ఏ యితర పద్ధతిగాని, సాధనగాని అట్టి ఫలముల నీయజాలదు. కాన, మహోన్నతస్థితిని లక్ష్యముగా నుంచుకొన్నచో ఈ శాస్త్రమును చేపట్టక తప్పదు. ఇందులకు నిజముగా సమర్థుడైన మార్గదర్శకుని సహాయ సముద్ధరణలు అతి ముఖ్యావసరములు. నేటి తీవ్ర సమస్య కూడ అదే. కాని నిజమైన అన్వేషకుడాతని ఎల్లప్పుడూ పొందగలడని నిశ్చయముగా చెప్పుచున్నాను

రాజయోగప్రభావము చూపితిని. మన భవిష్యత్తును నిర్మించగలది అది యొక్కటియే! అది స్వయం సంపూర్ణమైనది. అభ్యాసానుభవములు మాత్రమే దానిని తెలియజేయును. నన్ను గ్రుడ్డిగా నమ్ముమని నేను చెప్పను. కాని దానిని యిప్పటినుండి

హృదయపూర్వకముగా అభ్యాసము చేసి అనుభవముద్వారా తెలిసి కొనుమని ప్రార్థించుచున్నాను. రాజయోగాభ్యాసమునకు ఇంకను యితర పద్ధతులు కూడా కలవు. కాని ఈ పద్ధతి ఎక్కువ తగినట్టిదని నమ్ముడు. ఈ శాస్త్రముల్లో నిపుణుని వెదకికొనుమని

నా హృదయపూర్వకముగా పాఠకులకు సలహా యిచ్చుచున్నాను. అట్టి గురువును కనుగొనుట చాలా కష్టము. కానీ అట్టివారు ప్రపంచములో కలరని చెప్పుటలో సందేహము లేదు.

శాశ్వత సత్ప్రాప్తికి అనేక సాధనములు, అభ్యాసములు చెప్పబడినాయి. వీనిలో సత్వర విజయాన్ని నమ్మకంగా కలిగించే దానినే మనం ఎన్నుకోవలసి వస్తుంది. అది ఏమిటి అనేది ప్రతి వ్యక్తి తనకు తానుగా నిర్ణయించుకోవాలి. సూచన కోసమై, స్వామి వివేకానందుని వివేచనాత్మక అభిప్రాయాన్ని నేను క్రింద ఉదహరిస్తున్నాను. “మనిషిని అత్యున్నత ఆధ్యాత్మిక స్థాయివరకు

విజయవంతంగా తీసుకునిపోగలిగేది కేవలం రాజయోగము మాత్రమే. ప్రాణాహుతిద్వారా తన స్వీయ అంతర శక్తులను ప్రయోగించు సామర్థ్యము కలవాడు తప్ప యితరులు ఎవ్వరు మార్గదర్శకుడు గాను, గురువు గాను ఉండుటకు అర్హుడు కాడు.

సాధకుడు మనస్సు యొక్క నిరంతర క్రియాశీల పోకడలు సద్దుమణగడం కోసమై అత్యంత సూక్ష్మ సాధనలతో పురోగమిస్తాడు. ఇంతే గాక, దీనిని అభ్యసిస్తున్నప్పుడు, అతడు శరీర భావానికి ఎల్లప్పుడు దూరంగా ఉంటాడు. దానికి కారణం అతడు తన దృష్టిని అత్యంత సూక్ష్మమైన దానిపైనే నిలిపివుంచుతాడు.

రాజయోగములో మనము సామాన్యముగా ధ్యానముతో ప్రారంభించెదము. అట్లు చేయుటలో గొప్ప తత్వార్థము గలదు.

ముక్తి స్థితికి ఒకనిని తీసికొని రావాలంటే అందుకు అతడి ఆత్మను అనంతము వైపుకు మరల్చడమే-సహజ మార్గ పద్ధతి. దాని ఫలితంగా అతడు తన జీవితాంతము పురోభివృద్ధి చెందుతూనే యుండి చివరకు తన గమ్యమగు ముక్తిని పొందుతాడు. అటువంటి అద్భుత ఫలితాలను తీసికొని రావడం ప్రాణాహుతి శక్తిని తన ఆధీనంలో కలిగి ఉన్న యోగ్యుడైన గురువుకు తప్ప మరెవ్వరకు సాధ్యము కాదని, నిశ్చయ విజయాన్ని తప్పక యిచ్చే మార్గము రాజయోగమేనని నేను ఢంకా మ్రోగించి చాటగలను. కాని ముక్తికై మనఃపూర్వకమైన ఆకాంక్షతో ప్రేరేపింపబడిన వారికి, నిజంగా విధిచే నియుక్తులైన అదృష్టవంతులకు మాత్రమే యిది ప్రాప్తిస్తుంది. పతంజలి నిర్దేశించిన విధానంలో వరుస క్రమంలో వచ్చే వివిధ యోగాంగాలు అన్నీ కూడ సహజ మార్గ పద్ధతిన చేసే నిత్య సాధనలో పొందుపరచబడ్డాయి. అభ్యాసి వాటిని ఒక్కొక్కటిగ ప్రత్యేకంగ అభ్యసించనవసరం లేకుండానే పూర్తి చేయబడుతాయి. ప్రాణాహుతి సహాయముద్వారా మాత్రమే అది సాధ్యము. కావున హెచ్చు సంఖ్యలో అభ్యాసీలు వచ్చి దాని వలన లాభాన్ని పొందాలని నేను ఆశిస్తున్నాను.

REAL ESSENCE నిజమైన సారాంశం

మన సత్సంగ సమూహము కొంత భిన్నమైనది. మనలను గూర్చి కూడా మనకు తెలియరాని స్థితిలో మనమున్నాము. మనకు సహజంగానే స్థిరత్వమున్నది. దానిని సమతాస్థితితో కూడిన సమతాస్థితి అని వర్ణించవచ్చును. దాని తరువాతనే ప్రతిదీ ఆరంభమైనది. మరోలా చెప్పాలంటే సృష్టి (బ్రహ్మ), స్థితి(విష్ణు), లయ(మ హేశ్వరుడు) కారకులు అవతరించక పూర్వమే మనమున్నాము. అయితే యిప్పుడు అక్కడ యేమి వున్నది? మహత్ వున్నదా? వున్నది అనలేము. మనము చేరవలసిన గమ్యము యేది?

మనము దానిని అత్యంత అల్పత్వము అనవచ్చును. దానిని మనము ఆవింధంగా పిలువదలిస్తే దాని గూర్చి ఏమాత్రము తెలియనంత అల్పత్వము. ఇది ఒకవిధమైన ఔన్నత్యమే అంటే సాదృశ్యాత్మకము. అందు సాదృశ్యాత్మక జ్ఞానం కూడా వుండదు. సోదరులారా! యిది యదార్థమైన సారము.

REAL EYES నిజమైన చూపు, నిజమైన నేత్రాలు

'నేత్రాకారంగల నర్గీస్ పుష్పం తనకు చూపులేదని వేల సంవత్సరాలుగా విలపిస్తోంది. ఉద్యానవనంలో నిజమైన నేత్రాలు కలది జన్మించేది చాలా అరుదు.

REAL HERO నిజమైన ధీరుడు

నిలకడలేని మానసిక యోచనలను, కర్మలను నియమబద్ధము చేయుటకు మనము మనస్సును సక్రమముగా పనిచేయునట్లు చూడవలెను. మత బోధకులు మనస్సును పరుషవాక్కులు తో తూలనాడుట పలుమారులు విన్నాను. వారు దానికి అపనామములు ఆపాదించి, మన బద్ధశత్రువని ప్రకటింతురు. దీనికి కారణము సుస్పష్టము. మనలోనున్న చెడునకంతటికి అదియే కారణమని వారు భావింతురు. అందుచే దాని ఆజ్ఞలను పాటించక దానిని అణగత్రొక్కవలయునని బోధింతురు. కానీ, వివిధ మానసిక చేష్టలను అరికట్టుట గాని,

దాని ఆజ్ఞలను ఉల్లంఘించుటగాని దుష్కరము. వారి అనుభవ రహితములగు ఉపదేశములును, ఉపన్యాసములును ఈ విషయమున నిరుపయోగములు. అట్టి ఉపన్యాసములు విన్నవారిలో ఏ కొందరుకూడా ఎన్నడునూ ప్రత్యాక్ష్యానుభవ ఫలితమును పొందజాల రైరి. అంతియేగాక ప్రస్తుత పరిస్థితులు, పరిసరములు కూడ ఎల్లప్పుడును వృద్ధియగుచుండు మానసిక కార్యకలాపములకు దోహదము చేయును. నేడు జీవితమును ప్రతియొక్కరును పేదరికము, రక్షణలేమి, వ్యసనము, విద్వేషములనెడి తీవ్రసమస్యలను ఎదుర్కొనవలసిన జీవనపు పోరాటముగా భావించుచున్నారు. తత్ప్రభావమునుండి ముక్తులగుట దుస్సాధ్యమగుచున్నది. దీని ఫలితము నిరంతర మానసిక క్షోభ. వాతావరణమునుండి మనము దీనిని ఆస్వాసింతుము.

ఆ కారణమున మనము పరిస్థితులచేతను, పరిసరముల చేతను దూరముగా తీసికొని పోబడుదుము. మనస్సు గాలికోడి అయిపోవును. అది ఏ దిశగా గాలివీచిన ఆ దిశకు మొగము చూపును. ఈ పోరాటమున ధైర్యసాహసములతో పరిస్థితుల నెదుర్కొని, వాటి ప్రభావమునకు లోనుకాకుండు వాడే నిజమైన ధీరుడు.

REAL MAN నిజమైన మనిషి

మనిషి తన దృష్టిని అంతరాత్మవైపు మళ్ళించినప్పుడే నిజమైన మనిషి అవుతాడు. అసలైన సత్య అన్వేషణ అందులోనే ఉంది. దీనిని అనుసరించే వాడు దేనినుండి సమస్తము వచ్చిందో ఆ మండలంలో తన స్థానాన్ని స్థిరపరచుకొని ఉంటాడు. వేరు మాటలలో, అతడు ప్రధాన మూలంతో సంబంధాన్ని ఏర్పరచుకుంటాడు. అప్పుడు మిగిలి ఉన్న ఒకే ఒక విషయం దాని విస్తరణ. ఇందుకోసం నిర్దేశించబడిన అభ్యాసము సరిపోతుంది. నేను అత్యంత సులభ పద్ధతులను చెబుతాను. అయినప్పటికి కొందరు వాటిని ఎక్కువగ లక్ష్యపెట్టరు. కారణం వారికి నిజమైన తపన లేకపోవడం కావచ్చును. తపన సృష్టించబడినప్పుడు (దైవము ఆవిధంగా సంకల్పించుగాక!) లక్ష్య సిద్ధి, అనే సమస్య ఎంతో కాలం పట్టదు.

మనము యిప్పుడు ఒక నూతన జీవితమున ప్రవేశించవలసి ఉంది. అది మన యీ బాహ్య జీవితము వెనుకన ఉన్న జీవితము. నిజమైన మనిషి యీ పైకి కనపడే మనిషి వెనుక ఉన్నాడని కూడ మనం చెప్పవచ్చు. నీవు యిప్పుడు నిజమైన జీవితమునందు ప్రవేశించాలని కోరుతున్నావు కాబట్టి నిజమైన మనిషిని నీవు అన్వేషించవలసి ఉంది. మనిషి వెనుకన ఉన్న మనిషి లేక మనిషికి అతీతమైన మనిషే ఆ నిజమైన మనిషి. అటువంటి మహాపురుషుడు ఉన్నయెడల ఆయనను హృదయ చక్షువుతో మాత్రమే గుర్తింపగలము. ఆయన ఉనికి దేహమునందలి ప్రతికణములోను, ప్రతి అణువులోను అనుభవానికి రాగలదు. ఆయన భౌతిక శరీరాన్ని కలిగి ఉన్నప్పటికి దానికి ఆయన ఏవిధంగాను సంబంధించి వుండడు. ఆయన శూన్యమునకు అత్యంత సమీపంగ ఉంటాడు. విశ్వము యావత్తు ఆయన ఆవరణగా ఉంటుంది. అదే ఆయన క్రీడారంగము. ఎడారి యిసుకలోను, సాగర తరంగాలలోను కూడ ఆయన ఉన్నట్లు చూస్తావు. సూర్య, చంద్ర, నక్షత్రాల వెలుగులో ఆయన ఉనికిని చూస్తావు. అయన ప్రతీచోట, నరకంలోను, స్వర్గంలోను కూడ ఉంటారు. కాని ఆయనను గుర్తించుట ఎట్లు అనేదే అసలు సమస్య. నిజానికి నా గురువర్యుల కృపచే నామీద ప్రవాహంగ వచ్చిపడుతున్న అసలు విషయము అదే; దానినే నేను ప్రాణాహుతి ద్వారా అభ్యాసీలకు యిస్తాను. అందుకు నేనెటువంటి ప్రతిఫలాన్ని ఆశించక దానిని నాకర్తవ్య భావంగా తీసికొంటాను. అయినప్పటికి అది రుణము (ఈ పదాన్ని సాధారణ అర్థంలో తీసికొనకుండ) రూపంలో అభ్యాసినుండి దానంతట అదే రావలసి ఉంటుంది. ఈ విధంగా చెప్పడంలో అది అభ్యాసి వంతునకు అతడినుండి రావలసిన ప్రతిస్పందన మాత్రమేనని నా భావము.

"పూజ్య స్వామి వివేకానంద జీ నీగురించి చాలా రహస్యాలు బయటపెట్టారు. నా ప్రస్తావన నీ ప్రశంసల గురించి కాదు. సంఘటనల గురించి ఎవరికైనా ఏదైనా గ్రహించే హక్కు ఉంది. ప్రజలు అవతార్ స్థితి గురించి ఒక భావనను కలిగి ఉంటారు. వారి హృదయాలను దగ్గరగా కూర్చోవడం మరియు అతని నుండి ప్రసారం పొందడం ద్వారా, ఒక వ్యక్తి పాపాల నుండి విముక్తి పొందగలడు.రాముడు మరియు శ్రీకృష్ణుడి అవతారం విషయంలో ఖచ్చితంగా ఈ విషయం

ఉంది. నిస్సందేహంగా వారి దగ్గరికి చేరుకున్నారు, నిస్సందేహంగా బాధల సాగరాన్ని దాటారు. ఇది ఏమైనప్పటికీ అలాగే కొనసాగుతుంది; మరియు ఈ విషయం ప్రతి అవతారానికి అనుబంధంగా ఉంటుంది. అయితే, ఇది విముక్తిని ఇవ్వడానికి ఒక హాస్యము కాదు; అది వేరే వ్యవహారం!ఈ విషయం కేవలం తన చేతుల్లోనే జరుగుతుందని ఎవరైనా గర్విస్తారా?నిజం చెప్పాలంటే, ఎవరినైనా దాటేలా చేయడం - సరైన పదం లేకపోవడం వల్ల నేనేం చెప్పను - పాఠశాలలో ఉద్యోగం. -అబ్బాయి ! నిజమైన మనిషి అతడే నిజమైన అర్థంలో ఎవరినైనా విముక్తి చేస్తాడు! ఒక వేళ మూసివేసిన తర్వాత పంపినట్లయితే, చుట్టబడిన చుట్ట (రీకాయిలింగ్) ప్రక్రియ పూర్తయినప్పుడు తీరిగి యధాస్థితికి రావాలి. అసలు విషయం, చెప్పాలంటే, విముక్తి! నేను చెప్పాలా చేయగలిగిన వ్యక్తి ఎవరైనా ఉన్నారా! అవును, ప్రకృతి దీన్ని (వాయిద్యం) ఎవరి చేతిలో ఉంచిందో వారు ఒకరు ఉన్నారు: ఒకరు మాత్రమే అలా ఉంటారు! నేను ఇంకా ఒక విషయం చెప్పాలి, ఏమైనప్పటికీ: ఒకరిని బాధలకుగురి కాకుండా (లేదా ఆనందించకుండా) ముద్రల నుండి విముక్తి కల్పించడం కూడా ప్రకృతి ధర్మానికి విరుద్ధం! ఈ సామర్థ్యం (శక్తి) ఉండగలిగే వ్యక్తులు ఉన్నారు; కానీ ముద్రల నిర్మూలనకు సంబంధించి వారికి నైపుణ్యం లేదు. అలాగని వారు మౌనం వహించారు! ఈ విషయంలో ప్రకృతి నిజంగా మిమ్మల్ని పూర్తి స్థాయిలో ఉంచింది: ఇది మీకు రెండు రకాల నైపుణ్యాలను ప్రసాదించింది. అయితే, నీవు ఈ విధనం చాలా అరుదుగా ఉపయోగించాలని నీకు నా సలహాతెలుసుకుంటారు మరియు అర్థం చేసుకుంటారు? అటువంటి సామర్థ్యం (గ్రహణశక్తి) ఎవరికి ఉంది? అయ్యో,! సరే, అయ్యో, ఈ స్థితిని అర్థం చేసుకోవడానికి ఎవరూ ఉండరు! నీవు ఈ వస్తువును నీహృదయంలో మోస్తూ వెళ్లిపోతారు. ఎవరైనా (కనీసం ఒక్కరైనా) నీ నుండి ఈ రహస్యాన్ని అవకాశం మేరకు తీసుకోవచ్చు. నేను నిర్మాణం చేసాను; కానీ ఒకటి మాత్రమే సాధ్యమవుతుంది. నా జీవిత లక్ష్యం ఇది మాత్రమే! నేను అలాంటి "శూన్య స్థతి" వ్యక్తిని సృష్టించగలనని దేవుడు ఇప్పుడే నిరూపించాడు! సోదరుడు, అటువంటి వ్యక్తికి, ఈ పదం మాత్రమే సముచితమైనది: సరిపోయేంత ఇతర పదం అందుబాటులో లేదు. అందరూ అలాగే ఉండేందుకు ప్రయత్నించాలి! నా (ఆధ్యాత్మిక) సంతానం అలా రావాలి, ఆమేన్!

ఒక మహాత్ముని కొరకు అనగా గొప్ప ఆత్మ కొరకు “ఏమిలేని” అనే ఇటువంటి పదము వాడబడినదని తరచుగా జనులు ఉలిక్కి పడవచ్చును. నా భాషా పదజాలములో మహాత్ముని కొరకై ఇంతకంటే మంచి పదం దొరకదు. దీని అర్థం " మహాత్మా " అని అర్థం! " (అత్యంత గ్రేట్ సోల్). ఇది అతని అర్హత మాత్రమే! ఈ గమనికలు చాలా గోప్యంగా (పెరుగుతూ) ఉంటాయి, ఎవరైనా వీటిని ఎగతాళి చేయవచ్చు మరియు అన్నింటినీ ఇలా తీసుకోండి. స్వయంగా (రామ చంద్ర) చెప్పిన ప్రశంసలు! నేను ఈ విషయాలను అటువంటి సమూహములో పరిమితం చేయాలనుకుంటున్నాను, దాని నుండి ప్రజలు పాఠాలు నేర్చుకోగలరు.

"ప్రియమైన సోదరా, ఒక వ్యక్తిలో ఈ విషయాలు రావచ్చు, అతను ఒక విషయం తప్ప కోరిక లేనివాడు; మరియు అతని ప్రతి ప్రయత్నమూ ఆ విధంగానే చేయబడుతుంది! (పాజ్) దీనికి సమాధానం ప్రశ్న ఇలా ఉంటుంది: నీవు ఆ విధంగా చేసినా అంటే ముద్రలను నిర్మాలించినా, నీవు దేనికీ దోషిగా ఉండలేరు. ముద్రల నిర్మాలన నీ సామర్థ్యానికి మాత్రమే ఉంది. అయితే, నా సలహా కేవలం నేను పైన నిర్దేశించినది, అంటే సామర్థ్యం (శక్తి) ఉన్నప్పటికీ దానిని ఉపయోగించకూడదని. నీకు ఆనుజ్ఞ ఉంటే ఎప్పుడూ వేనుకంజవేయకు! ఎవరైతే ఈ విషయాలను వీలైనంతవరకు తీసుకొనేటటువంటివాడు లభించుగాక!."

REAL SPIRIT నిజమైన ఆత్మ

కొందరు వ్యక్తులు యీ విధానంలో నిర్దేశించబడిన పద్ధతులు వాటంతట అవే అంతిమ లక్ష్యప్రాప్తికి సరిపోవునన్న భావంతో ఉన్నట్లు కనబడుతున్నారు. కాని అది సరికాదు. సహజ మార్గ సాధనా విధానాన్ని గురించి చెప్పేటప్పుడు దాని యదార్థ తత్వాన్ని మీ దృష్టికి నేను తీసుకురావలసి ఉంటుంది. అభ్యాసి తన మనస్సును కేవలం దాని బాహ్య అంశాల మీదనే ఉంచరాదు. దురదృష్టవశాన్న ప్రజలు తమ దృష్టిని కేవలం లాంఛనప్రాయమైన నియమాలు, పద్ధతుల మీదనే ఉంచి యదార్థతత్వాన్ని అలక్ష్యం చేస్తున్నారు. ఈ విధానంలో ఆధ్యాత్మిక శిక్షణ, ప్రాణాహుతి ద్వారా జరుగుతున్నప్పటికి అత్యంత ముఖ్యము, తప్పని సరి అయిన ఒక విషయాన్ని అభ్యాసి తనలోనే అభివృద్ధి పరచుకోవాలి. అది అభ్యాసానికి అనుబంధంగ

ఉండవలసిన భక్తి ప్రేమలు. ఈ అంశాన్ని సాధకుల పురోగతిని త్వరితం చేయడానికి శ్రీ కృష్ణ పరమాత్మ రాజయోగంలో ప్రవేశపెట్టారు

REAL SUBSTANCE సత్పదార్థం, నిజమైన పదార్థం

మన ప్రయాణ మార్గంలో "సత్యోదయము"లో వివరించిన వృత్తాల గుండా మనం పోవలసివస్తుంది. ప్రతి అణువులో కూడ వృత్తాలతోపాటు యావత్తు విశ్వాన్ని మీరు చూడవచ్చు, కానిమనకు సరిగా అర్థం కావడానికి చాలా సమయం, అనుభవం కావలసి ఉంటాయి. కావున మనం సత్పదార్థాన్ని (Real substance) చూడాలి కాని అది ప్రదర్శించే దృశ్యాన్ని మాత్రం కాదు. హృదయానికి పై, క్రింది భాగాలను చూపిన పటము అర్థం చేసికోడానికి ఊహాధారంగా వేసింది మాత్రమే.

REALISATION సాక్షాత్కారము

ఆలోచనా ఫలితమే క్రియ. అదే ఒక భావన అయితే పదాలుంటాయి. ఆలోచనా ఫలితమే క్రియ. అదే ఒక భావన అయితే వీటన్నిటిని క్షీణింపజేస్తే, సత్యోదయము ప్రారంభమై ఫలపుష్పాదులనిచ్చే పూర్తి స్థాయికి పెరుగుతుంది. భగవంతునిలో ఐక్యమవుట అతి ముఖ్యమైనది. అది తనగురించి తనకి ఏమియు తెలియని నిరాడంబరమైన, సాధారణమైన వ్యక్తికి సిద్ధిస్తుంది. సత్ తత్వాన్వేషణ మనిషిని సక్రమమైన మార్గంలో పెడుతుంది. అది అతని నిద్రాణమైన స్థితినుండి కొత్త జీవితాన్ని యిచ్చి మనిషి చేరుకోగల ఉన్నత స్థితులకు సిద్ధము చేస్తుంది. ఇది మాత్రమేకాక మొత్తము జీవకోటి అభివృద్ధిలో అన్ని అడ్డంకులనూ ఛేదించి, రూపురేఖలను మార్చివేస్తుంది. సత్త్వ ప్రాప్తికి నిజమైన "మరణానికే మరణం" "అంతానికే అంతం". ఈ స్థితిలో ఎవరైతే పూర్తిగా నిమగ్నమౌతారో అప్పుడు వారికి మార్గము తెరువబడుతుంది.

శాశ్వత సత్యప్రాప్తి ఒక అనుభవపూర్వక అన్వేషణ. దానికి అభ్యాసానుభవం ద్వారా కలిగే ప్రత్యక్ష జ్ఞానము ముఖ్యావసరం. అన్వేషణకు అవసరమని చెప్పబడే కఠోర జీవిత నియమాలు

సామాన్య మానవ జీవితమునందు ఆచరణ యోగ్యములు కావు. నేడు ప్రపంచానికి కావలసినది శాస్త్రీయ పద్ధతులపై ఆధారపడి, మనం సామాన్య జీవితముతో సన్నిహిత సంబంధము కలిగిన సమర్థవంత మైన విధానం. మన సమర్థ గురువర్యులు యీ సమస్యలన్నింటి పరిగణించుచు, మన శారీరక, మానసిక దుర్బలతలను, స్వల్ప ఆయుఃపరిమాణాన్ని దృష్టిలో ఉంచుకొని తన కృపా కటాక్షముచే మనకు యీ అత్యంత సులభమార్గాన్ని ప్రసాదించారు. ఇది సాధ్యమైనంత అతి స్వల్ప కాలంలో అనవసర శ్రమ, ప్రయాసలు లేకుండ మహోన్నత విజయాన్ని తప్పక కలుగజేస్తుంది.

వాస్తవానికి శాశ్వత సత్వప్రాప్తిలో ఎటువంటి ఆకర్షణ కాని, వినోదం కాని లేవు; ఆఖరికి శాంతి, ఆనందం, సత్త్వప్రాప్తి యొక్క ఎరుక కూడ అందులో ఉండదు. అది మార్పు లేకుండా ఎడతెగక కొనసాగే ఒక అచేతన స్థితి.

ప్రతి ఒక్కరు శాంతినే కోరుతారు. అనగా శాశ్వత సత్వప్రాప్తి వారి లక్ష్యం కాదని దానర్థం. అటువంటప్పుడు అతడు శాంతినే పొందుతాడు, కాని శాశ్వత సత్వ ప్రాప్తిని మాత్రం పొందడు. శాశ్వత సత్వ ప్రాప్తే కనుక అతడి ధ్యేయం అయినట్లయితే శాంతి దానంతట అదే వెంటనే వస్తుంది. 'మనం శాశ్వత సత్వప్రాప్తి అంటే ఏమిటో తెలుసుకోవాలని మాత్రమే కోరకూడదు; దానిని పొందడానికి కూడ ప్రయత్నించాలి.

సత్ తత్వ ప్రాప్తిని ఒక మార్పులేని స్థితిగ నిర్వచించడం మరింత బాగుంటుంది. వేల సంవత్సరాల పర్యంతం కూడ అది మానవుడికి అరుదుగ ప్రసాదించబడుతుంది. దానిని సంపూర్ణంగ పొందిన గురువు లభించడం తటస్థించినట్లయితే, అభ్యాసి కూడ దాని యందు తీవ్రమైన ఉత్సాహం, నిజమైన ఆతురత కలిగి ఉన్నట్లయితే దాన్ని సులభంగ పొందడం సాధ్యమవుతుంది. కాని "ఉన్నది" (అస్తిత్వము) అనే భావం ఉన్నంత వరకు అది సంపూర్ణమైన సత్త్వ ప్రాప్తికాదు. అందువలన ఆనందం అనేది కూడ లోపమని అనుకోవచ్చు. సోదరా, దాని గురించి భయపడవద్దు. అది ఎంత సూక్ష్మ స్థితి అంటే దానిని దైవం ఎవరికి అనుగ్రహిస్తాడో వారు దానికై అత్యంత కష్టమైన బాధను కూడ అనుభవించడానికి సిద్ధపడుతారు కాని దాన్ని ఒక్క

క్షణంకూడా వదులుకోడానికి యిష్టపడరు. నీకు అర్థం కావడానికి, నువ్వు సంతృప్తి చెందడానికి అది సరిపోతుందని నేను నమ్ముతాను. నీవు యిక్కడనుండి వెళ్ళి పోయావు, అయినప్పటికి నీ స్మృతిని మాతో వదలి వెళ్ళావు. ఇక్కడనుండి వెళ్లిపోయినప్పుడు, తనకు ఆతిధ్యాన్ని యిచ్చిన వానిని తనతోకూడ తీసుకొని వెళ్ళిపోయినటువంటి అతిధివి నీవు. నీవు నా సందేశాన్నిమిత్రులకు అందజేసి ఉంటావు. ఇప్పుడది వారి హృదయాలలో స్థిరపడేటట్లు చేయడం గురువర్యులపై ఆధారపడి ఉంది.

ఇందుకు సాధారణముగా అనుసరించబడు విధానము కర్మఉపాసన, జ్ఞానము అని మూడుగా విభజింపబడినది. వివిధ మతములకు ఇది ఏకైక ఆధారముగా నున్నది. ఈ విషయమ సర్వత్ర అనుసరించబడు నాలుగు సాధనలు (సాధన చతుష్టయము) చాలవరకు ఒక్కటే.

ప్రతి మతచింతనాపరుడు, వైజ్ఞానిక శాస్త్ర పరిశోధకుడు అత్యంత సూక్ష్మ పని చేస్తోందని అభిప్రాయపడతాడు. పెడత్రోవ పట్టిన మీ ఆలోచనలచే సంతరించుకున్న స్థాల్యతనుండి మీరు విముక్తిని పొందితే, దీనిని సులభంగా తెలిసికొనగలరు. సూక్ష్మత్వం వైపుకు మనం కదలడానికి అది దోహదం చేసినట్లైతే పద్ధతి సక్రమమైనదని మీరు యిప్పుడు సులభంగా ఊహించవచ్చు కాని అది మిమ్ముల యింకా స్థూలత్వంతో నింపితే అది తప్పేగాక మిమ్ములను క్రిందికి లాగి వేస్తుంది కూడా. శాశ్వత సత్ తత్వ ప్రాప్తి చాలా దూరం అవుతుంది.

Realisation - Common Man సత్ తత్వ ప్రాప్తి (సాక్షాత్కారము) - సామాన్యుడు

సత్ తత్వ ప్రాప్తి సామాన్య మానవుల అందుబాటులో లేదని ఇంచుమించు అన్ని రకాల ప్రచారం చేయబడింది. తమకుతాము "గురువు"లమని చెప్పుకునేవారి వలన ప్రచారం చేయబడిన ఈ తప్పుడు భావన యించుమించు ప్రతివారి హృదయంలోను గాఢంగా నాటుకొనిపోయి, ఫలితంగా ఈనాడు ఉన్నత స్థితుల పట్ల ఆకాంక్ష కూడా వారిలో కరువైంది.

మతానికి సంబంధించిన ఆచార్యాధిపత్య పరంపరలో నున్న వారితో సమానంగా లేదా ఇంకా అధికంగా, సత్ తత్వ ప్రాప్తిని పొందడానికి తగిన హక్కు, అర్హతలు సామాన్య మానవునికి

ఉన్నాయనే విషయాన్ని మీ హృదయాలలో నాటుకునేటట్లు నేను చెప్పదలచినాను. సరియైన, సహజమైన మార్గాన్ని పరిపూర్ణ భక్తి విశ్వాసాలతో అనుసరించడం ఒక్కటే కావలసింది. సరళమైన ఈ సత్యాన్ని తెలుసుకొని దానిని తన నిత్య జీవిత కార్యక్రమం చేసుకోమని సహజమార్గము ప్రజలను ప్రేరేపిస్తుంది.

REALISE గ్రహించు

సాధకుడు నిజమైన అన్వేషకుడుగ ముందుకు వచ్చినట్లయితే యీ పద్ధతి యొక్క అసలైన యోగ్యత వెలుగులోకి వస్తుంది. దానిని గ్రహించుకొనే శక్తిని పొందేటట్లుగ తమను తయారు చేసుకోడానికి కృషి చేసే అభ్యాసిలు అరుదు. అప్పుడు కూడ నేను వారియందు దానిని అప్పుడప్పుడు చొప్పిస్తూ ఉంటాను. కాని నేను భౌతిక కాయాన్ని వీడునప్పుడు దానినంతటిని నాతో తీసికొనిపోవలసి వస్తుందేమోనని నా భయం. ప్రతి మనిషికి తనలో ప్రవేశ పెట్టబడిన స్థితుల ప్రభావాన్ని గుర్తించడం అవసరం. అప్పుడు మాత్రమే అది యితరులను ఉన్నత స్థితికి తీసికొని పోవడానికి ఉపయోగపడగలదు. అందుకోసం అనేక స్థితులు, అనేక బిందువులు నిర్దేశింపబడినాయి. యింకా ఎన్నో కనిపెట్టబడుతున్నాయి. కాని వాటిలో కనీసం ఒకటి, రెండింటిని కూడ ఉపయోగించే సామర్థ్యాన్ని ప్రదర్శించేవారు ఎవ్వరూ లేరు. అయినప్పటికి ప్రతి అభ్యాసి ప్రతి బిందువు వద్ద గల స్థితిని రుచి చూడాలనే తీవ్ర ఆకాంక్ష నన్ను దహించివేస్తోంది. అభ్యాసి దానియందు కొంచెమైన పాలుపంచుకున్నట్లయితే, అతడు విశేషంగ మార్పును పొందుతాడు. ఆ మేరకు ఆధ్యాత్మిక శిక్షణకు అర్హుడైన వానిని కనుగొనుట చాల కష్టమని నా గురువర్యులు కూడ దృఢ పరిచారు.

REALITY వాస్తవికత

మానవుడపేక్షించే ఆ సత్త్వం నిజానికి మిక్కిలి సరళమైనది స్పష్టమైనది. ఆకారణంగానే అది సామాన్యులర్థం చేసికొనుటకు దొరకనిది. దానిని పొందాలంటే మనం కూడా దాని వలెనే సరళంగా తయారు కావాలి. అందుకు మనం అవలంబించే పద్ధతి కూడ అదే విధంగా సరళంగాను, సహజంగాను వుండడం ప్రధానమైన విషయం.

సత్ తత్వము శక్తికి, భావావేశానికి, ఉష్ణానికి అతీతంగ వుంటుంది. ఉష్ణము ఉనికిలోకి వచ్చుటకు ముందు ఉన్న స్థితిని అది పోలి ఉంది. వాస్తవానికి అది అనుభూతికి, అవగాహనకు అతీతం. నిజమైన అర్థంలో సత్ తత్వ ము అంటే అదే.

ఇప్పుడు మరొకసారి అదే శాస్త్రవిజ్ఞాన ప్రశ్న వస్తుంది. నేను కొంతవరకు సమాధానాన్ని యిచ్చానని అనుకొంటున్నాను. నీకింకా కావాలంటే మనం ఆ మార్గంలోనే వున్నామని, మనం సత్ తత్వనికి అనుగుణంగానే వున్నామని చెప్పాలి. అప్పుడు కేవలం సత్ తత్వమే మన దృష్టిలో వుందని నిశ్చయంగా చెప్పగలము. మనమే ఆవిధంగా అయ్యాము. మనం అసలైన జ్ఞానానికి (Real knowledge) నిలయమైనాము. అంతేకాదు; యిప్పుడు మనమే జ్ఞానమైనాము. ఒకరు చెప్పినట్లు మనం దానిలో పూర్తిగా విలయమై నప్పుడు అవి గణిత సంకేతాలకన్నా యదార్థాలనడం సరియైనది. ఏది సరైన విషయమో అదే దృష్టికి వస్తుంది. మార్గాన్న పయనించేవారైనప్పటికి అతడికి అదే విషయం దృష్టికి వస్తుంది. దీనిలో కవితాపరమైన ఊహాకల్పిత విషయాలున్నాయని అతిశయోక్తికి కూడా అవకాశం కలదని నీవనుకోవచ్చు. నిజమే, ప్రియ సోదరా! సత్యవస్తువును చూపడానికి దాని పరిసరాల నిర్మాణ కల్పనచే దాన్నితెలుసుకోవడానికి చేసే ఆలోచనకు అది తోడ్పడుతుంది, నేను కూడా తరచు కవిత్వ సహాయాన్ని తీసుకోవడం తప్పదు. ఉదాహరణకు నేనీ చిన్న పద్యాన్ని వ్రాస్తాను.

"ప్రేమికుడు బలహీనుడు,

ప్రియురాలు అతి సుకుమారి,

ఎవరైనా వచ్చి తెరను తొలగించండి"

దీనర్థాన్ని బాగా ఆలోచిస్తే ప్రేమికుడు, ప్రియురాలు యిద్దరు కూడా అచేతనులని తేలిపోతుంది. అదే అసలు స్థితి.

ప్రాచీన భారతీయ ఋషులు మానవజాతి శ్రేయస్సు కొరకై ఎంతయో కృషిగావించిరి. కాని వారిలో చాలామంది సత్ తత్వ రహస్యమును యోగ్యులైన కొందరకు మాత్రమే అందుబాటులో

నుంచిరి. అయితే నేను సమర్థులైన నా సద్గురువర్యుల యాజ్ఞానుసారము ఆ సత్ తత్వ రహస్యమును వెల్లడించింది, ప్రజలందరికీ సమర్పింప గోరుచున్నాను.

REBIRTHS పునర్జన్మలు

అనుక్షణము ఏర్పడునట్టి సంస్కారములన్నింటిని భోగముద్వారా సమాప్తము చేయుట ఒకే జీవితకాలమున సాధారణముగా సాధ్యము కాదు. ఇట్లు, మన జన్మాంతమున మనలో పెక్కు సంస్కారములు ప్రోవైయుండును. వాటి భోగమునకు అవకాశము కల్పించు పునర్జన్మకు, ఈ సంస్కారములే కారణములు. కాని, సంస్కారముల సమాప్తికి బదులు దురదృష్టవశమున, సమసిన వాటికంటె నెక్కువగా క్రొత్త చేర్చుకొందుము.

నా సమర్థ గురువర్యుల పవిత్ర పాదాల వద్దకు చేరినప్పుడు నేనీ విషయాలన్నిటి ఎడల అంధుడిగా ఉన్నాను. గ్రంథాలు నిరుపయోగాలని భావించి దూరంగా ఉంచాను. కేవలం ఆయనలో మాత్రమే నాకు ఆసక్తి ఉండేది. ప్రపంచానికి చెందింది ఏదీ కూడ నన్ను ఆకర్షించ లేకపోయింది. ఈ ప్రపంచంలో ఆసక్తిని కలిగి ఉండి, ఆనందాన్ని పొందుతున్నంతవరకు అందులో మళ్లీ మళ్లీ జన్మించడాన్ని ఎన్నటికి అధిగమించలేము. కాని ప్రపంచంనుండి శారీరకంగ తెగతెంపులు చేసుకోవడం, ఏవిధంగాను పరిష్కారం కాదు.

RECITATION పారాయణం, జపించడం

కలియుగంలో అనునిత్యం భగవన్నామాన్ని జపించడమే ఖచ్చితమైన ముక్తి మార్గమని కొందరు మహాత్ములు చెబుతారు. భగవన్నామ జపము వలన ఉత్పన్నమయ్యే ప్రకంపనలలో మనం లీనమైతేగాని ఆశించిన ఫలితం తప్పక నెరవేరడం అనేది ఎన్నటికీ సాధ్యం కాదని నా నమ్మకం. నిర్విరామంగా 24 గంటలూ దైవనామాన్ని జపిస్తే ఆయన దర్శనం అవుతుందని కొన్ని పురాణ గ్రంథాలు చెబుతాయి. చాలాకాలం క్రిందట ఒకసారి నా తల్లిగారు ఎంతో శ్రద్ధతో ఆ విధంగా చేసారు, కాని దానివలన ఫలితం కనబడలేదు. అందరు నమ్మే ఈ దర్శన సిద్ధాంతం నా

ఎంతమాత్రం నమ్మకాన్ని కలిగించడంలేదు. ఇది శాశ్వత సత్ తత్త్వప్రాతి విషయంలో నా స్వానుభవం ఆధారంగా చెప్పగలను.

నేను కూడ కొన్ని సందర్భాలలో రామనామాన్ని మనస్సులోనే జపించమని సలహా ఇస్తాను. అప్పుడు మన ఆలోచన ఎల్లప్పుడు ఆయన సర్వవ్యాపిత లక్షణంపైనే నిలిచి వుండాలి. ఈ విధానం నిరంతరస్మరణ స్థితిని నెలకొల్పడంలో కూడ సహాయకారిగా ఉంటుంది. ఖచ్చితంగా చెప్పాలంటే, మనం నిజానికి ఏ జపమూ చేయము. మన ఆలోచనను ఆ లక్షణంపై నిలిపి ఉంచుతామే గానీ, దాని రూపాన్ని వీక్షించడానికి ప్రయత్నించము. మనం నిర్గుణ పరతత్త్వాన్ని సమీపించవలసి ఉంది.

RECITE పఠించండి

సాధారణంగా మనం చూస్తున్నట్లుగా, ప్రజలు జీవితాంతం గీతను వింటారు మరియు పఠిస్తారు, కానీ దానివల్ల వారిపై కనీస ప్రభావం కూడా పడదు. సంవత్సరాల తరబడి గీతను విన్నప్పటికీ, అర్జునుడిలా మారినవారు ఇప్పటివరకు ఎవరూ లేరు. దీనికి కారణం, ఇతరులకు పఠించేవారు దాని సత్యాన్ని వారి హృదయాల్లోకి ప్రసరింపజేయలేకపోవడం, దీనివల్ల వినేవారిపై ఎలాంటి ప్రభావం కలగదు. ఆ ప్రయోజనం కోసం, పఠించేవారు అందులో చెప్పబడిన విషయాలకు అనుగుణంగా ఆచరణాత్మక దృక్పథాన్ని కలిగి ఉండాలి, మరియు ప్రసార ప్రక్రియ ద్వారా ఆ శబ్దం యొక్క ప్రభావాన్ని వినేవారి హృదయాల్లోకి తీసుకువెళ్ళడానికి అవసరమైన బలమైన సంకల్పం మరియు ఆధ్యాత్మిక శక్తులను కలిగి ఉండాలి. అప్పుడు మాత్రమే దాని పఠనం వినేవారికి ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు రామ నామాన్ని మానసికంగా జపించడం మంచిదని సలహా ఇస్తారు.

REFLECTION ప్రతిబింబం

ప్రతిబింబమును కలుగజేయు ప్రపంచమనగా బ్రహ్మాండమని నా అర్థము. అచట సంభవించునదంతయు తేజోరూపమునననుండి ఈ ప్రపంచమునకు స్థూలరూపమున వచ్చును.

బ్రహ్మాండమునకు తేజోరూపమునవచ్చునదంతయు అంతకు పైనగల ప్రపంచమునుండియు, ఇట్లు క్రమముగా వచ్చును. ఈ క్రమములో ఈ ప్రపంచము చివర పొర. అందుచే దీనిని క్రమబద్ధము చేసినచో ఈ ఫలితము క్రమముగా అత్యున్నత స్థానమును చేరి అది సహజముగా సులభముగా పరిశుద్ధమగును. దీనివలన పైనున్న వస్తువు పరిశుద్ధమగుటకు మనముసహాయపడుదుము. ఈ క్రమములో ఆ మొట్టమొదటి పొర శుద్ధమగును. ఇట్లు మన పని సులభముగాను, సహజముగాను నెరవేరును.

REFUGE శరణాగతి

హృదయం నిర్ణయాత్మకమైనందువలన, వ్యాకుల మనస్తత్వం వలన, మనస్సు అనేక సందర్భాలలో కల్లోల స్థితికి గురవుతుంది. ఒకసారి ఏర్పడిన అలవాటు సంకల్ప శక్తి వలన బలీయం అవుతే సాధారణంగా దాన్ని అధిగమించడం అత్యంత కష్టమవుతుంది. కొన్ని సమయాల్లో అది మనిషిని క్రమంగ అధఃపతనం యొక్క అత్యంత నిమ్నస్థాయికి దిగజారుస్తుంది. తన చెంతకు చేర్చుకొని తనలో ఇముడ్చుకొనగల ఒక మహాత్ముని శరణాగతి పొందుట ద్వారా దాన్నుండి నువ్వు బయట పడాలని నేను నిన్ను మళ్ళీ అర్థిస్తున్నాను. కొన్ని సందర్భాలలో నిస్సంశయంగ నీవు లోలోపల సుముఖతను చూపుతున్నావు. అయినప్పటికి కావలసింది ఒకటి వుంది. అది దృఢమైన తీవ్ర సంకల్పం. అదేమంత కష్టం కాదు. సరైన పద్ధతిలో చేయడానికి పూనుకుంటే అది బహుశ అత్యంత సులభం. ఇంచుమించు ప్రతి ఒక్కరు అందుకు ఏదోవిధంగ ఆసక్తి చూపుతున్నారు. నా గురించి చెప్పవలసి వస్తే దాన్ని గురించి నేనెన్నడు చింతపడలేదు. బాహ్య దృష్టికి అది నాతప్పే కావచ్చు, కాని అందుకు నావింత స్వభావమే కారణం. నా గురువర్యులే సర్వస్వమని భావించి ఎల్లప్పుడు ఆయన్నే గ్రుడ్డి భక్తితో ఆరాధిస్తూ వుండిపోయాను. నేనెన్నడు తప్పొప్పులను గురించి యాతనపడలేదు. సమస్తము కేవలం ఆయనను గురించిన ఆలోచనలోనే లీనమై వుండేది. దేవుళ్లు, దేవతల ఆరాధనకు సంబంధించినంత వరకు నాకెప్పుడు వారి అవసరం కలగలేదు. ఇప్పుడూ లేదు. నేను కోరింది ఆయన స్థితినే. నా అంతిమ గమ్యం ఆయన గమ్యము వంటిదే. నేను మరి దేనిని కాంక్షించలేదు.

నన్ను ఉనికిలోకి తీసుకొని వచ్చింది దైవమేనని అనడంలో సందేహం లేదు. ప్రతి వ్యక్తి వలెనే, నాకు అన్నింటిని సక్రమంగ నిర్వహించుటకు శక్తి యుక్తుల్ని ప్రసాదించింది ఆయనే. కాని మనం తప్పుగ ఉపయోగించడం వలన అవే మనకు అవరోధాలై ప్రభువుకు సేవకునికి మధ్య తెరగా నిలిచాయి. గమ్యాన్ని చేరడానికి మనం చేసే అత్యుత్తమ ప్రయత్నాలన్నీ ఆ తెర ఉపరిభాగంపై కేవలం ఒక సన్నని చినుగును చేయడంతోనే ఆగిపోతాయి. అంతకన్న పైకి పోవడం అనేది శాశ్వతంగ అసాధ్యమైన విషయం. ఇప్పుడు యీ సన్నని చినుగును దాటి పైకి తీసుకొని వెళ్ళేవారు ఎవరుంటారు? కనీసం నామట్టుకు నాగురువర్యులు తప్ప మరెవ్వరు లేరు. నేనెవరికి రుణపడి వుండాలి. దైవానికా లేక నా గురువర్యులకా? నాకు మాత్రం సమాధానం సుస్పష్టమే. అంతటికీ నా గురువర్యులకే రుణపడి వున్నాను. ఈ రుణాన్ని తీర్చడం ఎట్లు? నాకున్న ఒకే ఒక మార్గం మీ అందరికి నా శాయశక్తుల సేవ చేయడమే. మీ అందరు సంపూర్ణ విముక్తులు కావాలని నేను మనఃపూర్వకంగా కోరుతున్నాను. కాని గులాబి పుష్పం ఎక్కడైతే వుంటుందో అక్కడే ముల్లు కూడ వుంటుంది. గులాబి పూవులను కోరేవాడు ముళ్లకు ఎన్నడు భయపడడు. కారాగారం ద్వారానే మోక్షానికి మార్గం వుందని గాంధీ మహాత్ముడు ఒకమారు అన్నట్లు చెబుతారు. అందువలన ఆధ్యాత్మిక మార్గం రాళ్లతో నిండివున్న నేలమీదుగాను, ముళ్లపొదల గుండాను వుందని నేను కూడ ఒకసారి నాగురువర్యులకు వ్రాసిన ఉత్తరంలో నా అభిప్రాయాన్ని వ్యక్తం చేసాను. నేనొకమారు ఎంతో తీవ్రమైన బాధ, అశాంతి స్థితిలో వుండడం జరిగింది. ప్రాపంచిక విషయాలలో ఆసక్తి వున్న ఏ వ్యక్తి అయినా సరే నా పరిస్థితుల్లో ఆత్మహత్యే మేలని భావించేవాడని నేనప్పుడు నా గురువర్యులకు వ్రాసాను. కాని నా గురువర్యుల అమిత శక్తి ప్రభావంవలన అదంతా నాకు ఆనందంగానే కనపడింది. నేను పేదరిక జీవితాన్నే ఎంచుకున్నాను. ఉప్పు, రొట్టె తప్ప వేరొకటి ఏదీ లేకుండ వుండడమే నాకు ఎంతో ఆనందంగా వుండేది. ఇంతవరకు ఎవ్వరు కూడ తనలో అటువంటి స్థితిని కలుగజేసే అవకాశాన్ని నాకు యివ్వకపోవడం శోచనీయకరమైన విషయం. ఒకరి విషయంలో మాత్రమే నేను ఒకమారు ఆ స్థితిని బలవంతంగా కలిగించడానికి ప్రయత్నించాను. కాని నేను ఆ ప్రయత్నంలో ఎక్కువ దూరం వెళ్ళకుండానే ఆపివేయమని నాకు పైనుండి ఆదేశం వచ్చింది. నా సహచరులకు ఆ విధమైన

శిక్షణను యిచ్చినట్లయితే, వారిలో సాధు స్వభావులు నానుండి మెల్లగ తప్పుకుంటారు, దుడుకు స్వభావం కలవారు బహిరంగ శత్రుత్వానికి పాల్పడతారని అనుకుంటాను. నా విషయంలో మాత్రం నేను ఆ సమయంలో నా ఆలోచనల్లోనే ఎంత లీనమై వుండేవాడినంటే, అప్పుడు కుక్కతిన్న భోజనంలో ఎంగిలి మెతుకులను తినడం కూడ నాకు ఆనందంగా వుండేది. ఒక మానవ జాతికి చెందిన తక్కువ కులస్తుడి గురించి కాని, అంటరాని వానిని గురించి కాని వేరే చెప్పనవసరం లేదు. అందుకు నా కెప్పుడూ సావకాశం కలుగకపోవడం అనేది వేరు విషయం. నాకూ, శునకానికీ మధ్య భేదము వుందని నా హృదయానికి ఎప్పుడూ అనిపించలేదు. నేను అంతర్గతంగ బాధలతో నిండివున్నప్పుడు నాకు వున్న స్థితి యిది. ఆ విధంగా యిరవై ఒక్క సంవత్సరాలు నిర్విరామంగా నాకు శిక్షణ యిచ్చినందుకు, నేను నా గురువర్యులకు రుణపడి వున్నాను. ఆ దశ అయిన తర్వాత మాత్రమే నేను ప్రశాంతతను పొందనారంభించాను. ఇప్పుడు నేను అనుభవిస్తున్న శాంతి ఆ కాలంలో నాకున్న బాధ మొత్తం కన్న ఎంతో ఎక్కువ. పైగా ఆ సమయంలో నన్ను నా తండ్రి జాగ్రత్తగా గమనిస్తూ తన సంరక్షణలో వుంచారు. దైవం ఎడల నాకున్న ఆసక్తిని పసికట్టి, ఏదో రోజున నేను గృహాన్ని, ప్రపంచాన్ని పరిత్యజించి అరణ్యవాసం చేస్తానేమోనని ఆయన భయపడేవారు. ఆ కారణంగా, నాపై గట్టి నిఘా విధించారు. నా గురువర్యుల వద్దకు వెళ్లడానికి కూడ నన్ను అనుమతించే వారు కాదు. నా జీవితమంతటిలో కేవలం సుమారు పదిమారులో ఏమో నేను శారీరకంగ ఆయన వద్దకు వెళ్లగలిగాను. అయినప్పటికి నేను దానికి ఎక్కువగా బాధపడలేదు. దానికి కారణం యిటువంటి అనవసర విషయాలపై ఎక్కువగా ఆలోచించి బాధపడడానికి నాకు తీరిక సమయం లేదు. నా గురువర్యుల కృపానుగ్రహంచే నాలో పెంపొందిన భావరాహిత్య స్థితి కారణంగానే యిదంతా జరిగింది. నిజానికి ఇది “మానవ ఆరాధన” (Man - worship) యొక్క అద్భుత పరిణామం.

REGIONS స్థానములు, ప్రాంతాలు

విశాలమైన అనంతములో, హృదయస్థానము, మనోస్థానము మరియు కేంద్రస్థానమని మూడు స్థానములు కలవు. దీనిని నేను కేంద్రమైన యిరువది మూడు వృత్తములు గల చిత్రము

విశదీకరించినాను. వీటిలో మొదట అయిదు వృత్తములు మాయ యొక్క స్థితులను తెలియజేయును. తరువాత పదకొండు వృత్తములు అహంకారము యొక్క స్థితులను తెలియజేయును. చివరి ఏడు వృత్తములు కేంద్రస్థానములోని తేజో వృత్తములను (Rings of splendour) తెలియజేయును. మూలసారము కేంద్రము. ఈ స్థానములను పదమూడు ముఖ్యమైన గ్రంధులు మరియు వాటియావల ఆధ్యాత్మిక యాత్రగా కూడా బోధపరచితిని.

హృదయ మండలం శిఖరం (సహస్రారం వరకు విస్తరించి ఉంది. దాని తరువాత మనో మండలం ఉంది. అది తల వెనుక భాగం వరకు విస్తరించి ఉంది. 'రాజయోగ ప్రభావం"లో నేను సూచించినట్లు దానిలో అధిచైతన్యం కూడ ఉంది; కాని అది అంత చైతన్యవంతం కాదు.

బ్రహ్మాండం ఆజ్ఞాచక్రం నుండి ప్రారంభమౌతుంది. పిండప్రదేశాన్ని దాటిన తరువాత ఆజ్ఞా చక్రానికి వస్తాం. ఆ విధంగా మానస సరోవరము బ్రహ్మాండంలోనే ఉంది. సరస్వతి బిందువు కూడ అక్కడే ఉంది. "రాజయోగ ప్రభావం"లో హృదయ మండలం ఆపాద మస్తకం వ్యాపించి ఉందని చెప్పాను. సృష్టి యావత్తు శిఖరం (సహస్రారం) వరకు ఉన్న యీ పరిధిలోనే ఉంది.

పరబ్రహ్మాండ మండలం తరువాత మరో మూడు మండలాలు ఉన్నాయని నా అనుభవం తెలుపుతోంది. వాటికి పర్షియను భాషలో ఒక్కొక్కదాని స్థితి ననుసరించి పేర్లు పెట్టాను. దాని తరువాత అసంఖ్యాకాలైన బిందువులున్నాయి. ప్రతిదానికి ఒక ప్రత్యేక స్థితి ఉంది. సాధారణంగ యీ బిందువులను ఒక్కొక్కటిగ తీసుకుంటాను.

ఈ బిందువులన్నీ సహస్రారం (శిఖరం)లో ఉన్నాయి. సహస్రారం తరువాత హృదయమండలం అంతమవుతుంది. అప్పుడు మనో మండలానికి వస్తాము. అక్కడ కూడ ఒక విధమైన అధిచైతన్యస్థితి ఉంది. “రాజయోగ ప్రభావం”లో నేను దానిని చర్చించలేదు. దానికి కారణం అది దైవం తన కార్య నిర్వహణకై వినియోగించే పరికరంగా పనికి వస్తుంది. ఇతర అధిచైతన్య స్థితులన్నీ సామాన్యంగ మొగ్గవంటి స్థితిలో కనబడతాయి. అవి తెరుచుకున్నప్పుడు సంపూర్ణంగా వికసించిన పుష్పాలుగ మారుతాయి, కాని ఈ అధిచైతన్య స్థితి ఒక తలక్రిందు స్థితిని కలిగి యుండి దాని పుష్పదళాలు క్రిందికి తిరిగి ఉన్నాయి. దాని ద్వారా పయనించిన

అభ్యాసి కేంద్రమండలాన్ని చేరుకున్నప్పుడు అధిచైతన్యస్థితి, అతడు దివ్యశక్తుల్ని పొందడానికి తోడ్పడుతుంది. కాని దానిని ప్రసాదించడం పూర్తిగా దైవంపైనే ఆధారపడి వుంది. దానిని సంగ్రహించడం అభ్యాసికి అసాధ్యం. అభ్యాసి గురువుపై సంపూర్ణ భక్తి విశ్వాసాలతో కేంద్రమండలంలో ప్రవేశించినప్పుడు, అది తనకు తానే తెరచుకొనుట ప్రారంభిస్తుంది. అది కేవలం అనుభవాత్మక విషయం.

REGION OF HUMMILITY (A)

డిక్టేషన్ కొనసాగింది: "మీరు స్వీకరించిన వినయం, కుతుబ్-ఉల్-అఖ్తబ్‌ను మించిన తదుపరి దశ. ఈ వినయ స్థితిని సృష్టించడంలో, ధైర్యం (మరియు ఆత్మవిశ్వాసం) తగ్గుతుంది. నిస్సందేహంగా, ఒకరు దానిని చేరుకోవాలి. మన సహచరులలో, మీతో పోల్చడానికి దైవిక ప్రత్యక్షత స్థితికి చేరుకునే అవకాశం ఎవరికీ లేదు."

మీరు నాకు ఏ పని అప్పగించినా, దానికి నేను బాధ్యత వహిస్తాను." [లాలాజీ]

REGULARITY IN PRACTICE క్రమబద్ధముగా అభ్యాసము

అభ్యాసము క్రమబద్ధముగా నుండవలెను. ధ్యానములో శ్రద్ధ కలిగిన సగము పని పూర్తియినట్లే.

RELATIONSHIP సంబంధం

నిజమైన భక్తుడు, ఆత్మ నివేదనా (శరణాగతి) స్థితిలోనే, వాస్తవానికి భగవదిచ్ఛకు, ప్రభువుకు సంపూర్ణంగా ఆత్మ నివేదితుడై దివ్యకృప అనే సూర్యకాంతిని అనుభవించును. అదే భక్తునికి భగవంతునికి మధ్యనుండవలసిన సంబంధము. ఇదే సంబంధాన్ని మనము సర్వత్ర పోషించుకోవాలి. ఎందుకంటే మనలను అధిమానస స్థితియనే అత్యున్నత స్థితికి చివరకు చేర్చేది ఆ సంబంధము మాత్రమే. ఈ స్థితిలోనే మన అస్తిత్వపు నిజస్వరూపము వ్యక్తమవుతుంది

RELATIONSHIP WITH MASTER

"ఆధ్యాత్మికత లో ఉన్నత అభివృద్ధిని కాంక్షించే ఏ వ్యక్తికి అయినా పూజ్య రాధాజీ సూచించిన విధానం తప్ప మరొకటి లేదు మరియు అవసరమైన స్థితి ద్వారానే మన రంగంలో ఎవరైనా అభివృద్ధి చెందారు. ఇది నా ఉదాహరణను కూడా చేర్చి ఉంది. దీనిని నేను తన విధానంలో ప్రవేశ పెట్టిన మొదటగా ప్రజలు తమ గురుదేవులు ఎడల తన అనుభూతిని తండ్రిగానో, ప్రియునిగానో, గురువుగాను లేక మిత్రునిగానో వృద్ధి చేసుకొనిమ్ము. అనుభూతి అనడంలో నా ఉద్దేశ్యము శిష్యుడు తన లో గురుదేవులు యెడల 'ప్రేమ' స్థిరపరచుకొని బాంధవ్యం పెంచుకోవడం అని. అప్పుడు వారు ఆయన్ను అనుసరించవచ్చు. అత్యుత్తమ బాంధవ్యము మరి నీవు నాతో నెలకొల్పుకున్నావు అది. ఏది ఏమైనప్పటికీ వ్యక్తికి గురుదేవులు ఎడల గల మన ప్రవృత్తిని బట్టి మొగ్గు చూపుతుంది. పూజ్య రాధాజీ బాంధవ్యాన్ని మరో రూపంలో స్వీకరించింది. నేను కూడా దానికి ఉదాహరణ అయినప్పటికీ ప్రతివారికి ఈ బాంధవ్యాన్ని నొక్కి చెప్పరాదు. కొందరిలో దీని వైపు మొగ్గు చూపించ లేక పోయే స్థితి ఉండవచ్చు. అటువంటి వారి విషయంలో ఈ ఉపాయం ఉపయోగకరంగా ఉండదు. ఇది గొప్ప హృదయం గల వ్యక్తి యొక్క పని. ఇది అందరూ చిల్లర వ్యక్తులతో పంచుకున వలసినది కాదు. చాలా అరుదైన వారు మాత్రమే దానిని అనుసరిస్తారు. ఇది సత్సంగంలో ప్రముఖముగా చెప్పబడ వచ్చును. అనుసరించవలసిన రూపము ఏదైనా కావచ్చును."

RELIGION సంబంధం

మానవ సృష్టి మొదలయినప్పటినుండి బాహ్యదృశ్యముల అంతర్గత రహస్యము వెలువరించుటకును, ప్రధాన సత్యము గ్రహించుటకును దైవారాధన చేయుటయే మానవజాతి యొక్క అన్వేషణై యున్నది. ఇదియే మతాభ్యుదయమునకు మూలము. ఆరాధకుడు శాశ్వత స్వర్గానందమునో లేదా తాను అంతిమ లక్ష్యముగా భావించినటువంటి మరొక స్థితినో దృష్టియందు కల్గియుండును. గొప్ప మతకర్తల స్వానుభవములపైన ఆధారపడి

నియమబద్ధములయిన సాంప్రదాయములు, కర్మ కాండలతో గూడి ప్రపంచమున మతములు పుట్టినవి. అయితే, వేల సంవత్సరములు గతించి, పరిసరములన్నియు మారిపోయి, జీవిత విధానము సమూలముగా పరివర్తన చెందినప్పటికీ పాత నియమములు, పద్ధతులే అనుసరింపబడుచున్నవి. వాటి మూలోద్దేశము మాయము కాగా బాహ్య సాంప్రదాయములు మాత్రము మిగిలియున్నవి. తత్ఫలితముగా మత విధానమునకు కాలదోషము పట్టినది. అందుచే, నేటి మత విధానము పూర్వకాలమునకు చెందిన అవశేషమన్నను, మృతకళేబరమున మిగిలిన అస్థికలన్నను తప్పుకాబోదు. మనము వాస్తవముగా నిజమైన మతమును గోతిలో పాతివైచితిమి. కేవలము మతము పేరిట చప్పట్లు చరుచుట తప్ప మనమేమియు చేయుటలేదు. మతము యొక్క నిజతత్వము రూపుమాసి పోగా దాని స్థానమున సాంప్రదాయములు మాత్రము మిగిలియున్నవి. బాహ్యరూపమగు విధులు, విధానములు మాత్రమే కనిపించుచున్నవి. అవి మాత్రము అత్యంత ఛాందసత్వముతోడను, పట్టుదలతోడను, సత్వస్వరూప స్పర్శ లేశమైనను లేకుండ అనుసరింపబడుచున్నవి. సత్త్వము నందు మన నమ్మిక గుర్తించవీలుగానట్టి అధమస్థితికి పతనమై పోయినది. అదియే కర్మకాండ సాంప్రదాయ రూపమునకు వికృతి చెందినది. అది క్రమముగా దిగజారి దురదృష్టవశమున ఈ కాలపు మతము యొక్క శాశ్వత లక్షణమయిన మూఢ విశ్వాసముగనో, దురభిప్రాయముగనో పరిణమించుచున్నది. సాంప్రదాయములపై మనకుగల గ్రుడ్డి నమ్మకము సత్త్వము విషయమున అంధకారములో ఉంచును. అందుచే మనము మనకు తెలియకయే ఇతర సాంప్రదాయములందు, కర్మకాండలందు నమ్మికగలవారి యెడల మనలో ద్వేషభావములను పెంపొందించుకొందుము. దీని ఫలితముగా భిన్న మతానుయాయుల మధ్య అసూయావైరములు వున్నవి.

ప్రపంచములోని మతములన్నియు, వాటి అవసరము కలిగినపుడు మొదలైనవి. మనకు మనిషి అంతరంగము నుండి కొన్ని, బాహ్య విషయములనుండి కొన్ని మొదలైనవి. అవి అన్నియు మతమును మించి భగవత్ తత్వమును ముచ్చటించుటకు ప్రయత్నించినవి.

ఆసక్తిగల వారికి సత్ తత్వమును తెలుసుకొనుటకు యివి సహాయపడినవి. వాటి ప్రయత్నము చాలవరకు ఫలించినను, కొన్నిటిలో ఫలించలేదు. ఎందువలననగా మతము సామాన్యులకు, ఆధ్యాత్మికత ఎన్నదగిన కొద్దిమందికి మాత్రమే ఉద్దేశింపబడినవి. వారి వారి తెలివి, అభిప్రాయములననుసరించి, లక్షలాదిమంది మతమును అనుసరించెదరు. అందుచేత వారి మనస్తత్వముల నాధారముగా యిది అనేక శాఖలుగా విడిపోయినది. ఇవి ఒకవైపు చాలా ఉన్నతమైన భావములు కలిగియుంటూ, మరియొక వైపు స్థూలమైన నడవడిక కలిగి యున్నవి. పరిస్థితుల ప్రభావమువలన వీటిలో స్థూలత్వము మరియు సూక్ష్మత్వము రెండును కలవు సూక్ష్మమైన మనస్సు కలిగిన వారికి దీనిలోని గొప్పతనము బోధపడును. స్థూల మనస్సు కలవారికి, స్థూలత్వము మాత్రమే గోచరించును. ఆలోచన స్థూలమైనది కావున మతముతో స్థూలత్వమును జోడించినారు. అనేక మార్లు అసత్యమునే చెప్పిన అదే సత్యముగా మారును. అదే ఇచట జరిగి, వారి మూడ్ఢ నమ్మకములు, మతములో భాగమైనవి.

సాధారణంగా దేవునకు, మనుష్యునకు అనుసంధానము కల్గించున భావింపబడునట్టిది మతము. దానికి మూలాధారమైన విశ్వప్రే నేడు సమూలముగా మాయమగుటచే భగవంతుని చేరుట కది ప్రతిబంధకమైపోయినది.

మతమనేది దైవ సాక్షాత్కారమనే బాటలో దారిచూపే స్తంభములాంటిది, అయితే సరైన దారిని నీకు నీవే ఏర్పరుచుకోవలసి వుంటుంది.

<u>Religion - Fate మతం - విధి</u>

మనకే కష్టము సంభవించినను అది మన కర్మఫలమేయనుటలో ప్రపంచమందలి మతములన్నియు ఏకాభిప్రాయము కలిగియున్నవి. ఈ నియమమునకు వ్యతిరేకముగ ఎవరికిని ఎప్పుడును బాధ కలుగనేరదు. అందువలన మనకేది సంభవించినను అది మన విధివిలాసమే యని నిర్ణయించుకొందురు మన విధికి స్వయముగ మనమే కారకులమనుట వాస్తవము.

Religion - Formality మతం-లాంఛనాలు (ఆచారము)

తరచు భగవంతుని స్మరించుట చాల సహాయకారి అయినప్పటికిని శాశ్వత సత్ తత్వంప్రాప్తి విషయమున అంతిమ విజయమునకు, మనకు కావలసినదంతియే కాదు. సాధారణముగా మనము యేముఖ్య కార్యమైనప్పటికిని దేవుని పేరున మొదలిడుదుము. అట్లు చేయుట అన్ని మతముల వారికిని ఆచారమే కాని దానిలో ఏ అంతరార్థము లేదు. మనము నిజముగా భగవంతునికి అంకితము చేయుట లేదు. హృదయాంతరములో వాస్తవమునకు భగవంతుడనెడి భావమునకే కడుదూరమందున్నాము. ఈ విధంగా దేవుని స్మరించుటయన్నది నిరర్థకము. ఆచారములోని అంతరార్థమేమనగా మనదైహిక, మానసిక కార్యకలాపము లన్నింటిలోను భగవద్భావముతో సాన్నిహిత్యము కలిగియుండుట.

సాంప్రదాయములపై మనకుగల గ్రుడ్డి నమ్మకము సత్ తత్వము విషయమున అంధకారములో ఉంచును అందుచే మనము మనకు తెలియకయే ఇతర సాంప్రదాయములందు, కర్మకాండలందు నమ్మికగలవారి యెడల మనలో ద్వేషభావములను పెంపొందించుకొందుము. దీని ఫలితముగా భిన్న మతానుయాయుల మధ్య అసూయావైరములు వున్నవి.

Religion - Gods And Deities మతం - దేవతలు మరియు దేవతలు

దేవుళ్లు, దేవతలను గురించి చెప్పాలంటే దేవతలు మరణించి మన రూపాన్ని పొందుతుంటే, మనం మృతి చెంది దేవతల మవుతున్నామని చెప్పవచ్చు. వారు కూడ జనన మరణ బంధముల నుండి విముక్తిని పొందినవారు కారని దాని అర్థము. ఆ విధంగ దేవతారాధన సాధకుడిని ఎన్నటికి జన్మ, మరణ బంధములనుండి బయటపడవేయలేదు. కచ్చితంగా చెప్పాలంటే, నిజానికి దేవుళ్లే మన సేవకు ఉన్నారు గాని, మనం వారి సేవకు లేము. ఈ నిజాన్ని సరిగ్గా గుర్తించి, ఈ దేవుళ్ళే, శాశ్వత సత్వ ప్రాప్తికి తపిస్తున్నప్పుడ అందుకు మనంచేసే సాధనలో వారు మనకు ఎంతవరకు సహాయకారులవుతారనే దానిని ఎవరికి వారే నిర్ణయించుకోవాలి. ఈ ప్రయోజనం నెరవేరడానికి, దేవుళ్ళ సేవే సరిపోయినట్లయితే సాధకుడు

యితర పద్ధతులను ఎన్నడూ అన్వేషించడు. అందువలన శాశ్వతసత్వప్రాప్తికై తపించేవాడు తన తపన తీరడానికి సరైన పద్ధతులను కనుక్కోవడం అవసరం.

వాస్తవానికి దేవుళ్లు ప్రకృతి కార్యనిర్వహణకై నియోగించబడిన వివిధ శక్తులు మాత్రమే. కావున ఆవిషయంలో వారు ఒక యంత్రంలోని వేర్వేరు భాగాల వంటివారు. అవతార పురుషులు కూడా దైవాన్ని ఆరాధించమని సాధారణంగా ప్రజలను ప్రోత్సహించారు. వారిని అనుసరించేవారు వారి సలహాను అక్షరాల పాటించవలసిందే. దేవతలను స్తుతిస్తూ, పాడే ప్రార్థనా గీతాలు భక్తి భావాన్ని పెంపొందించవచ్చు. ఆవిధంగా అవి కొంతవరకు ఉపయోగపడతాయి. కానీ నీ అసలు సమస్యాపరిష్కారానికి అవి నీకెన్నడూ సహాయపడవు.

వేర్వేరు ఆకారములలో దేవుళ్ళను, దేవతలను పూజించుట సాకార సిద్ధాంతము యొక్క స్థూల వృద్ధియే. ప్రకృతి శక్తులను, వృక్షనదీపర్వతాదులను పూజించుటలో ఈ సిద్ధాంతము యొక్క పతనస్థితి మరింతగా గోచరించును. ఎంత వికారము! యజమానిని కొలుచుటకు బదులు సేవకులు సేవించుచున్నాము. యజమానుని పూర్తిగా నిర్లక్ష్యము చేయుచున్నాము. మనలో పాతుకొనిపోయిన దురభిప్రాయములకు వ్యతిరేకముగ ఒక్క పదమైనా వినుటకు తయారుగాలేము. అందుచే నేడు మనము తెగలను, మత విధానములను చూచుచున్నాము. ప్రతిఒక్కరు వారి వారి దేవుళ్ళనో, దేవతలనో వారి వారి నిర్దిష్ట మార్గములలో పూజించుచున్నారు. స్పష్టముగా వారి దృష్టియందున్న గమ్యస్థానము ముక్తికూడ కాదు. పెక్కు సందర్భములలో అది ఏదో ఒక దుఃఖవిముక్తి కొరకో, ఆర్థిక లాభము కొరకో అయియున్నది. పరిస్థితుల ప్రాబల్యమువలననో, ఆత్మ వికాస విషయములందు అంధకారమున ఉన్న గురువుల అపమార్గ దర్శకత్వమువలననో కొందరు ఇటువంటి పూజలు చేయుటకు పూనుకొనుచున్నారు. భగవద్గీతయందు శ్రీకృష్ణపరమాత్మ ఈ విషయమును చక్కగా విశదీకరించెను. దేవుళ్ళను పూజించు వారెంతైనను ఆ దేవుళ్ళకు పరిమితమైన స్థితులవరకు వెళ్ళగలరు. అది ముక్తికన్న చాలా తక్కువ స్థితి. ఆ దేవుళ్ళే అంతకంటే ఉన్నత స్థితికి పోలేకున్నారు. వారి స్థితిని మించిపోవుట అనెడిది వారి భక్తుల విషయమున అసాధ్యమని

వేరుగా చెప్పనవసరము లేదు. కావున సత్ తత్వమును పొందదలచినచో దేవుళ్ళు, దేవతలు నిరుపయోగులనుట తేటతెల్లము. ఈ `అంశమును నా "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అను పుస్తకమున మరింత స్పష్టముగా విశదపరచి యున్నాను.

సాధారణముగా ప్రాపంచిక లాభముల కొరకై దేవుళ్ళు, దేవతల వెంటబడి మూర్ఖముగా అనుసరించు యాంత్రిక పూజా విధానము కూడ అసంగతమైనదే. అవి పూజలేకావు, అట్టి పూజా విధానము చేపట్టినవారు శ్రామికుల పాత్ర నిర్వహింతురనియే యనవచ్చును. వారు దినాంతమున వారి శరీర శ్రమకు తగిన కూలీ భక్తిశ్రద్ధలతో పూజించుటచే స్థిరముగా వారి మనసులందు నాటుకొనిపోయిన భగవంతుని స్థూలరూపము అంతరంగిక స్థాల్యమును కల్గించును. అట్లే చాలాకాలము ఆరాధనలు సాగించిన యెడల స్థూలత్వము బాగుగా గట్టిపడి పోయి, సత్ తత్వమునకు వారు దూరమగుదురు. అట్టి సందర్భములలో ఫలితములు ప్రతియొక్కరికి తెలిసినవే.

పండితులైనట్టి మత బోధకులు సామాన్యంగ దేవుళ్లను, దేవతలను ఆరాధించమని జనులను ప్రోత్సహిస్తారు. కాని విషయాలను తాను స్వయంగ అనుభూతి చెంది తెలుసుకున్న అనుభవజ్ఞుని విషయంలో ఆ విధంగచేయడం ఎన్నడు జరుగదు. పండితులు కేవలం గ్రంథాల్నే అధ్యయనం చేస్తారు; అనుభవజ్ఞుడు గ్రంథాల సారాన్ని రుచి చూసి ఉంటాడు. ఆ విధంగా వారి మధ్య అపారమైన వ్యత్యాసం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో అంతిమ స్థితి వరకు పయనించిన వాడు మాత్రమే, యితరులను విజయవంతంగ నడిపించగలడు. పండితులైన గురువులు దారి ఎక్కడకు వెడుతుందో తెలుపడానికి దారి ప్రక్కన ఉండే గుర్తు స్తంభాల వంటివారు. వారు చేయగలపని అంతా యిదే. భౌతికత్వంనుండి విముక్తిని పొందడమే లక్ష్యంగా కలవారు భౌతిక రూపాలపైన, స్థూల భావాలపైన ఆధారపడడం నిస్సందేహంగ ఎంతో వింతగ ఉంది. తమకే లేనటువంటి ఆ మహోన్నత స్థితికి దేవతలు మిమ్మల్ని ఎన్నటికి తీసుకుని వెళ్లలేరు. అది నిశ్చయం. నీ సూక్ష్మ అస్తిత్వాన్ని కూడ నీవు అంతం చేసుకోవలసి ఉండగా, మొదట వివరించిన

పద్ధతులచే నీ భౌతిక అస్తిత్వాన్ని మరింత బలపరుస్తున్నావు. వేరు మాట్లలో చెప్పాలంటే అది ఆధ్యాత్మిక మరణమే.

సర్వసామాన్యంగా హిందువులలో దేవతారాధన మరీ ఎక్కువగా ప్రబలి ఉంది. దీనిని పిల్లల శ్రేయస్సు గురించో, ప్రాపంచిక లాభం పొందాలనే లక్ష్యంతోనో చేస్తారు. ఎక్కువగా స్త్రీలే దీనిని ఆశ్రయించి పట్టుకొని ఉండడానికి కారణం పిల్లలను కని, పెంచేవారు వారే కనుక. అందువలననే వారి అనురాగ బంధాలు బలంగా పెరుగుతాయి. వారి వంతు కార్యాన్ని వారిని చెయ్యనీయండి. మన వంతు పనిని మనం చెయ్యాలి.

Religion - Idol Worship మతం - విగ్రహారాధన

నిర్గుణబ్రహ్మను ఆరాధించుట సామాన్యప్రజలకు దుర్లభమని, వారి అభివృద్ధికొరకు మహర్షులు కొన్ని అనుకూల మార్గములను ఏర్పరిచిరి. వారు సామాన్య ప్రజలకు సులభగ్రాహ్యమగు స్థూలరూపముతో ప్రారంభించిరి. సులభగ్రాహ్యమగునవి వేరు వేరు జనులకు వేరు వేరుగా నుండును. అధమ స్థితి యందుండు వారికి అనుకూలముగా ఆ మహర్షులు స్థూలరూపములను ఆరాధించుట అంగీకరించిరి. ఉన్నత స్థితి యందుండు ఇతరుల విషయమున తేజస్సు, జ్యోతి లేదా ఏదో దివ్యగుణమువంటి సూక్ష్మరూపమును వారు ప్రవేశ పెట్టిరి. ప్రారంభ దశయందు ఉన్నత సంస్కార మనస్కులకు భగవంతుని గూర్చిన సూక్ష్మభావనయే చాలును. ఈ విధముగా అధమస్థితియందుండు వారికి మాత్రమే మూర్తి, చిత్రములవంటి స్థూల పద్ధతులను వారు నియమించిరి. అదికూడ తాత్కాలికముగా మాత్రమే. వారుకొంత అభివృద్ధి సాధించిన మీదట వాటిని విడిచి సూక్ష్మపద్ధతులను చేపట్టి తరువాతి దశను అందుకొను నట్లు చేసెడివారు. ఇది అక్షరాభ్యాస కాలమున చిన్న బిడ్డలచే అక్షరములు ముద్రలపై దిద్దించుట వంటిది. అభ్యాసానంతరము సహాయము లేక సొంతముగా బిడ్డలు వ్రాయగల్గునప్పుడు అక్షరములు ముద్రలు అవసరము లేదు. ఇట్లు కొంతకాలము ప్రారంభకులు స్థూలరూపమును గాని, విగ్రహ రూపమును గాని అవలంబించెదరు. అటుపిమ్మట తర్వాతి దశకు పోవుదురు. అదియును గాక, ఇందుకొరకు నిర్దేశించబడిన

విగ్రహము ఆధ్యాత్మిక శక్తిచే పూరింపబడి యుండును. అందువలన భక్తిశ్రద్ధలతో దానిచెంత చేరియున్నవారు ఆ ఆధ్యాత్మికశక్తి ప్రసారమువలన లాభము పొందుదురు. ఆధ్యాత్మికశక్తిని విగ్రహమునందు ప్రవేశపెట్టగల ధీమంతులు అరుదు. అయినను ప్రాణప్రతిష్ఠ లాంఛనముగా జరుగుతూనే ఉంది. తత్ఫలితముగా వేలయేండ్ల క్రితము ఇట్లు ఆధ్యాత్మిక శక్తిచే పూరింపబడిన స్థలములు, విగ్రహములు వాటిశక్తి దాదాపు దాదాపు కోల్పోయినవి. అందుచే భక్త్యారాధనలకై అచ్చటికి పోవువారికి కలుగు లాభమేమియు లేదు. భగవంతుని కొరకు వేరే రకముగా ఆరాధన చేయలేని అతి తక్కువ స్థితి యందుండు మానసిక దుర్బలుల కొరకే నిస్సందేహముగా ఈ పద్ధతులు ప్రవేశ పెట్టబడినవి. ఇట్టి ఆరాధనను విడువని పట్టుదలతో చాలాకాలమనుసరించినచో ఎట్టి ఆధ్యాత్మికానుకూలము లేకపోవుటయే గాక ఆరాధనలోని ఉద్దేశ్యమే భంగపడుచున్నది. ఈ భావమునే సంత్ కబీరు క్రింది పద్యములో చక్కగా ప్రకటించెను.

పాహన్ పూజే హరి మిలే, తో పూజియే పహాడ్ |

తాతే యహ చక్కీభలీ, పీస్ ఖాయ్ సంసార్ ||

"రాతిని పూజించుటవలన దేవుని చేరగల్గినట్లయిన, నేను పర్వతమునే పూజించుటకు సిద్ధముగా నున్నాను. కాని, ఈ పనికి లోకపోషణార్థమై ధాన్యము విసరునట్టి తిరుగలిరాయి మెరుగు"

భౌతిక ఘనస్వరూపములలో విగ్రహములను చేసి, వాటిని స్థూలపద్ధతిలో ఆరాధించుట, రూపములకు, చిహ్నములకు నియమనిష్ఠలకు మొండిగా కట్టుబడియుండుట నిజమైన విశ్వాసమును కల్గింపవు. స్వచ్ఛమును, సరళమునైన భౌతిక వాదము విద్వేషమును పెంపొందించును కాని అనుసరించువారిలో యదార్థమగు విశ్వాసము నెలకొనదు. ప్రోత్సాహముననుసరించి దేనినైనను గ్రుడ్డిగ నమ్ముదురు.వారి మార్గము నేమాత్రము పరికించుటకు కూడ యిష్టపడరు. నేరుగా సత్ తత్వము దరికి కొంపోవు కొన్ని యితర మార్గములు ఫలదాయకమైనవని ఒప్పుకొనువారున్నారు. కాని వారు ఆ మార్గములనుసరించుటకు సిద్ధముగా లేరు. ఇందుకు కారణము తాము తొలుత చేపట్టిన

మార్గమును వారు వీడలేమందురు. వాస్తవమునకు వారికి సత్ తత్వమునందు నమ్మికలేదు. వారికి నియమనిష్టలయందే విశ్వాసము. దీనిని తప్పక వైషమ్యభావమని పిలవదగును. వారి దృష్టి పరిమితమనియు, వారు సత్ తత్వమును అన్వేషించుటకై ఎదగలేక పోవుచున్నారనియు దీని అర్థము. వారి కర్మ బంధింపబడి సర్వదా ఆ సంకుచిత పరిధిలోనే వుండిపోవుదురు. నిజముగా మనలను ఏది ఉన్నతిపొందనీయక క్రిందకు లాగునది యుంచునో దానిని శ్రద్ధ అని పిలవరాదు.

శాశ్వత సత్ తత్వముప్రాప్తికి అనేక మార్గాలు నిర్ణయించబడ్డాయి. ప్రతి ఒక్కటి ఆయావ్యక్తుల ప్రత్యేక అభిరుచి, మనస్తత్వాలకు సరిపోతుంది. అత్యంత నిమ్న తరగతికి చెందినవాడు ధ్యానానికి మనస్సు పెట్టడు. అతడు తన అంతర స్థాల్య కారణంగా ఘనమైన వస్తువులతో ప్రారంభించి ప్రతిమరూపమే సర్వశక్తిమంతుడైన భగవంతుడనే భావంతో పూజిస్తాడు. కాని దురదృష్టవశాన్న ప్రతిమ రూపాన్నేదైవంగా స్వీకరించి దైవానికి సంబంధించిన మహోన్నత భావాన్ని పూర్తిగా వదిలేస్తాడు. మనస్సులో స్థిరపడి ఉన్న ఆ ప్రతిమను పోలిన ఊహాకల్పిత రూపాన్ని దృష్టిలో పెట్టుకొని, తన ఊహలో దానికి పుష్పములు, మంచి గంధం, హారతులను అర్పిస్తూ చేసే యాంత్రిక పూజను నిత్యకృత్యంగా కొనసాగించేవారిని కొంచెం ప్రగతి సాధించిన వారుగ భావింపబడుతారు. దీనిని వారు మానసిక పూజ అని చెప్పి, అదొక ఉన్నత దశగా భావిస్తారు. వాస్తవానికి వారు మొదటి తరగతికి చెందిన వారికన్న ఏ విధంగాను మిన్న కాదు. రెండు సందర్భాలోనూ ఫలితం సరిగ్గా ఒక్కటే. చివరకు వారు శిలవలె ఘనంగా అవుతారు.

Religion - Religious Feuds మతం - మత కలహాలు

ఆత్మ, భగవంతుడు, సృష్టి రహస్యము మొదలగు వాని గూర్చి ప్రతి యొక్కరును ఏదోతీరున మాటాడుచుండుట మనము వినుచుందుము. కాని, ఈశ్వరప్రాప్తి పొందిన వానిని గాని, భగవంతునితో పరిచయముగల వానినిగాని అన్వేషించినచో వారిలో బహుశః మన కొక్కరును అట్టి వారు దొరకరు. ఈ కారణముననే వివిధమత ప్రతినిధులమధ్య నిరంతర మత

ద్వేషము ప్రబలి యున్నది. భగవంతుని గూర్చి చాల వచింతురు. కాని, అంతరంగమున వారు కటిక నాస్తికునికంటె మేలుగా నుండరు. ఆతని ఉనికిని మాటలలో నొప్పుకొందురు. హృదయములో అతని ఉనికిని గూర్చి బొత్తిగా యెరుగనట్లే గనబడెదరు. వారికి భగవంతుని ఏకైక ఉపయోగము తాము దుఃఖమునందును, కష్టమునందును నున్నపుడే. అట్టి తరుణములందు తమ మొరవిని, అతడు వారి బాధలను తొలగించవలెనని ఆశింతురు. ముఖ్యముగా కోరికలు నెరవేరవలె ననియే వారు భగవంతుని ప్రార్థింతురు. నిజానికి యిది వాస్తవ ప్రేమ, భక్తి భావములకు అత్యంత దూరము. ఏ మేలు కోరియో, ప్రాపంచిక లాభము కోరియో కాక కేవలము ప్రేమ కొరకే ఆతనిని ప్రేమించువాడే నిజమైన భక్తుడు.

REMEMBRANCE స్మరణ

నేను నా సహచరులను అభినందిస్తున్నాను. అ అగోచరము వైపు వెళ్ళండి. అందరినీ ప్రేమించే ఆయనను (దైవమును) ప్రేమించండి. గమ్యము ఎంతో దూరము లేదు. స్మరణమే దానికి గల సాధనము. అందరికీ దీవెనలు.

REMOVAL OF DEFECTS

"ఏవి వదిలించుకోవాలని కుంటున్నావు వాటిని అలా తొలగించు కొనుటకు చికిత్స ఏమంటే 'శక్తి భాండాగారము రామచంద్ర (ఆధ్యాత్మిక వారసునివైపు నుండి) అటువంటి శక్తిని లాగవలయును. శక్తి భాండాగారము నుండి లాగ బడిన ఈ శక్తి తొలగించవలసిన దాని పై ప్రవహిస్తూ మొండిగా వృద్ధి చెందిన దేదో అది దాని కదే ప్రభావమును కోల్పోవుతున్నదని ధృఢ భావన చేయాలి. అవశ్యకమైన క్షాళన కోసం ప్రయోజనం కొరకు తగిన ప్రవాహము శక్తి గృహము నుండి వచ్చు చున్నది మరియు అవాంఛితమైన ప్రభావము పూర్తిగా తొలగించబడినది అనే భావన చేయాలి. క్షాళన అనేది అత్యవసరమైన విషయం ఎందుకంటే అసలు వస్తువు మురికికి కల్మషానికి శక్తిని ప్రసాదిచకుండా చూసుకోవాలి.

REMOVAL OF GLOOMINESS

సోమరితనాన్ని తొలగించుటకై మరొక విధానం, అది సులభము మరియు ప్రతివారు అభ్యసించ గలిగేది. అది ఇలా ఉంటుంది. ప్రతి వారి వెనుక ఉన్నటు వంటి, ప్రత్యేక శక్తి ద్వారా, వ్యక్తి తన స్వీయ మోముపై ప్రసరింపజేయాలి. కనులు సంరంక్షింప బడవలెను. మరియు ఆ నిర్దిష్ట శక్తి మోముకి కృపా స్థితిని తీసుకు వస్తున్నదని భావనను తీసుకోవాలి. ఇది ప్రయో జనాన్ని కొని తెస్తుంది."

REMOVAL OF UNWANTED CRAVING

ఎవరికైనా ఏదైనా తినుబండారం పై ప్రత్యేక ఇష్టత ఉంటే అప్పుడు దాని సారము అనగా ఇష్టమైన రుచి సారము కిందకు నాలుకను స్పృశించేట్లుగా తీసుకు రావచ్చును. అది ఆ వ్యక్తిలో గ్రహింపకలిగేట్లు చేయవచ్చును. ఇలా ఎక్కువ సార్లు మరల మరల చేస్తే ఆ వ్యక్తి నుండి ఆ ఇష్టత తొలగించ బడుతుంది.

RENUNCIATION

వైరాగ్యము లేక అనాసక్తి యోగమార్గమున నిస్సంశయముగా నొక ముఖ్యదశ. వైరాగ్యము అలవరచుకొనకున్నచో మాయాజాలమునుండి తప్పించుకొనజాలము. కానీ, అంతమాత్రాన గృహముతోడను, కుటుంబముతోడను, లోక వ్యవహారములతోడను తెగతెంపులు చేసుకొని సన్యాసి జీవనముగైకొనవలెనని కాదు. గృహము, కుటుంబము విడచి, ప్రాపంచిక సంబంధములు తెంచుకొని ఏకాంత స్థలమునకేగుటయే వైరాగ్య సాధనోపాయమను వారితో నేను ఏకీభవించను. అట్టి నిర్బంధమార్గమున సాధించిన వైరాగ్యము యదార్థము కాజాలదు. ఏలయన, ప్రపంచముతో బాహ్య సంబంధములు బలవంతముగా త్రెంచుకొన్నను వారు ఆంతరంగికముగా యింకనూ దానిని అంటిపెట్టుకొని యుందురు.

వైరాగ్యమనగా ప్రాపంచిక వస్తువులపై వ్యామోహము లేకుండుటయేగాని వస్తువులను కలిగియుండకపోవుటకాదు. గృహస్థ జీవితమున సంపదలు, ప్రాపంచిక సంబంధములు

అత్యావశ్యకములు. అట్టి జీవితము వైరాగ్యమునకు గాని, శాశ్వత సత్యప్రాప్తికి గాని ప్రతిబంధకము కాదు. కానీ, యిందుకు ప్రాపంచిక వస్తువులతో తగని రీతి వ్యామోహము పెంచుకోరాదు. జీవితకాలమంతయు గృహస్థ జీవితమును గడపుచునే పరిపూర్ణత్వమును పొందిన మహాత్ముల దృష్టాంతములు పెక్కు కలవు. వైరాగ్యమనునది నిజముగా మనస్సు యొక్క అంతర్గతమగు స్థితి. అది వస్తువులు అశాశ్వతము లనియు మరియు మార్పు చెందుననియు మన దృష్టికి తెచ్చి, వాటిపై నిర్వ్యామోహభావము కలిగించును. అతని దృష్టి పరివర్తన రహితము, శాశ్వతమగు తత్వముపై సదా లగ్నమై యుండి అతనికి ప్రీతి, ద్వేషభావములు లేకుండును. వైరాగ్యమనగా యిదియే. మానసికముగా మనమిట్టి స్థితిని పొందినప్పుడు కోరికలనుండి విడుదల పొందినవారమగుదుము. ఉన్నదానితో మనము తృప్తి పొందుదుము. కోరికలంత మొందుటతో సంస్కారములేర్పడుట నిలిచిపోవును. మన జీవితకాలములో పూర్వమునుంచి వున్న సంస్కారములను అనుభవించి పోగొట్టుకొనుటే యిక మిగిలియున్నది. మన కోరికలవలనను, కర్మలవలనను కలిగిన సంస్కారములను కారణ శరీరమునుండి నశింపజేయుటకు వలసిన భోగభూమిని సృష్టించి ప్రకృతికూడ ఈ కార్యమునందు మనకు చేయూతనిచ్చుచున్నది. ఈ పొరలు తొలగిపోయినపుడు మనము సూక్ష్మతరములగు స్థితులను పొందనారంభింతుము.

పాట కచేరీ జరుగుచున్న ప్రాంతమునుండి చాల దూరముననున్న వానికి దాని శబ్దము విన్పించదు. దగ్గరలోనున్న మరియొకనికి పరధ్యానములో నున్నచో విన్పించి విన్పించనట్లుండును. అతడు సంగీతము పట్ల గాక తన పవిత్ర భావనలోనే నిమగ్నుడగును. ఇట్టి మానసిక స్థితి అతడెట్లు చేకూర్చుకొనును? దీనికి సమాధానము పైన చెప్పినట్లుగ తాను ముఖ్యమని భావించిన విషయమందు నిమగ్నుడగుటయే! అప్పుడు సహజముగా అప్రధాన విషయములు ప్రభావమతనిపై నుండదు. అది వైరాగ్యస్థితి. ప్రపంచ విషయములపట్ల కల్గియున్న అశ్రద్ధ భావము ప్రస్తుతము అతనికున్న పవిత్ర శాశ్వత సత్యప్రాప్తి భావన తప్ప, మిగిలిన ప్రధానేతర విషయముల ప్రభావమతని హృదయముపై పడకుండ చేయును. అభ్యాసికి

తనలోనే తాను తన గమ్యస్థానము వెదకికొనుటయే ముఖ్యమైన విషయము. వైరాగ్యమునకై చాలమంది కష్టపడి కృషి చేయుచున్నారు. ఎంత సులభముగా నది యిట లభ్యమైనది! అతని దృష్టి గమ్యస్థానమందు తప్ప అన్యమున లేకుండుటచే విలువలేని ప్రపంచ విషయముల నన్నిటిని అతడు కోల్పోవును.

రాజయోగ ప్రాథమికాభ్యాసము వలననే నీవు వైరాగ్యమును పొందగలిగితివి నీ వ్యక్తిగత మనస్సు, ఒక విధముగ శాశ్వతానందస్థితితో జతపర్చబడినది (బంధింపబడినది).

మరొక విధముగా చెప్పవలెనన్న నీ వ్యక్తిగత మనస్సునుండి ఆ ఉన్నతస్థితి వైపునకు మార్గము నేర్పరచుకొంటివి. అనంత శక్తివంతుని ప్రశాంతస్థితి యొక్క మృదువైన కెరటములు మనస్సు వైపునకు ప్రవహింపనారంభించును. అందుచేత కొంతకాలమునకు దానితో ఏకము కాగలవు.

ఈనాడు వైరాగ్యమనగా ప్రపంచసంబంధము లేక, సన్యాసి వేషములో సాంసారిక జీవిత విధులన్నిటిని విడచుటయని మాత్రమే సామాన్యముగా భావించబడుచున్నది. ఈ విధముగ బలవంతమైన భౌతిక నిస్సంగత్వము గాని, జీవితావసర విషయముల పట్ల నిర్లక్ష్య ద్వేషములను పెంపొందించుకొనుట గాని, మరి యిట్టి యే యితరమైనది గాని వైరాగ్య మనిపించుకొనదు. మన సాధారణ జీవితావసరములకంటే ఎక్కువైన (అధికమైన) వాటి పట్ల విముఖత కలిగియుండు అంతర్గత భావము మాత్రమే వైరాగ్యమనబడును. ఆ విధముగ, సామాన్యుడు కూడ, ప్రపంచ సాంసారిక జీవితమును గడపుచు, ఆస్తిపాస్తులు కల్గియు, జీవితావసర వస్తువుల ననుభవించుచునే యీ ప్రపంచ జీవితములోనే వైరాగ్యమును సంపాదించవచ్చును.

మానవుడు తనకు తెలియకనే తనకైతాను సృష్టించుకొన్న పరిసరాలచే సాధారణముగా ఎంతగా ఆకర్షింపబడినాడంటే, దానికి అతీతముగా వెళ్ళటానికి ఎప్పుడోగాని ఆలోచించడు. అయితే ఇది ఎలా సాధ్యపడగలదు? దానిని గురించి ఆలోచించినప్పుడు, మనకు తెలియునదేమిటనగా మనము మనలో ఒక ఆలోచనల సముదాయాన్ని ఏర్పరచుకొన్నాము.

దానికి మన బుద్ధి బలముతో పెంపొందింపబడిన ఉద్వేగాలను చేకూర్చుచున్నాము. అన్నిమూలలనుండి వచ్చే అభిప్రాయాలు అదే శృతిని చెవులలో ప్రతిధ్వనింపజేస్తూ ప్రత్యేక బలాన్నిస్తూ, వాతావరణ ప్రభావాన్ని ఇంకా దృఢపరుస్తున్నాయి. ఈ నరుని నిస్సహాయత ఒక సాకుగా పరిగణింప వచ్చును. అయితే నేను చెప్పునదేమిటంటే, ఇవి వినాశకరముగా మనము గుర్తించినప్పుడు, అక్కడ కొంత దారిమార్పు ఏర్పడవచ్చు. ఇది వైరాగ్య పథములో మొదటి మెట్టుగా గ్రహించవచ్చు, మరి అప్పుడే మన ఆలోచన ఉన్నతమైనదీ, మేలైనదైన వేరొక దానిపై స్థిరపడుతుంది. దానిని దృఢముగా గ్రహించి ఎట్టిపరిస్థితులలోనూ అంటిపెట్టుకొని వుండటమే మన కర్తవ్యము. వైరాగ్యము మనలో దానంతటదే వృద్ధి చెందుతుంది.

గృహస్థుడిలోనే ఆయన నివాసం ఏర్పరచుకొని ఉంటాడు." మనం నిజానికి సర్వదా భగవంతునితోను, భగవంతునిలోను ఉండడానికి ప్రయత్నించాలి. ఆయననుండి ఒక్క క్షణం కూడ ఎన్నటికి దూరం కాకూడదు. మనం యీ స్థితి వరకు వచ్చినప్పుడు, మనం నిరంతరం వైరాగ్య స్థితిలోనే ఉంటాము. ఈ విధంగా భగవంతునితోటి అనుబంధము ప్రపంచంతోటి నిస్సంగత్వంగ పరిణమిస్తుంది. అదే నిజమైన వైరాగ్యము.

అనాసక్తి (వైరాగ్యము) అనునది నిజముగా మనస్సు యొక్క అంతర్గతమగు స్థితి. అతని దృష్టి పరివర్తన రహితము, శాశ్వతమగు తత్వముపై సదా లగ్నమై యుండి అతనికి ప్రీతి, ద్వేషభావములు లేకుండును.

దైవముపైపునకు దృష్టిని మరల్చినప్పుడు మాత్రమే వైరాగ్యము చాల సులభంగ వృద్ధి చెందగలదు. నామట్టుకు నేను వారి దృష్టిని దైవము వైపు మళ్లించి నా యిచ్ఛాశక్తిచే దానిని అక్కడ నిలిపి ఉంచుతాను. దీని అనుభూతిని వారు అనుభవించి గుర్తిస్తారు కూడ. కాని వారు దానిని భౌతిక ప్రయోజనాల కొరకు మాత్రమే ఉపయోగిస్తారు. కొన్ని సందర్భాలలో వారు దానిని ప్రాపంచిక విషయాల కొరకు క్రిందికి లాగుతూనే ఉంటారని నా విశ్వాసం.

REPENTANCE పశ్చాత్తాపం

భక్తునకు భగవంతుని దృష్టి ఎల్లప్పుడును తనవైపే ప్రసరించునట్లును, తానాయనకు అత్యంత సమీపముగ నుండునట్లు చేసికొనుటకంటెను తప్ప వేరొక విషయముతో పనిలేదు. అపుడు హృదయమందలి ఔదార్యత, సరళత్వము మరొక క్రొత్త మలుపు తిరుగును. భగవంతుని తన ప్రభువుగా స్వీకరించిన తరువాత భక్తుడు తాను నేరస్థుడను భావముతో తెలియక చేసిన దోషములను నియమ విరుద్ధములగు కార్యములను ఆయన యెదుట మనవిచేసికొనవలెను. ఇట్లు చేయుటచే తన నిస్సహాయస్థితి స్పష్టమగును. ఈ విధముగ తన వినమ్రభావమును భగవంతునకు నచ్చునట్లు చేసినచో ఆయనకు తన భక్తుడు చేసిన దోషములను ప్రార్థనాపూర్వక హృదయముతో పశ్చాత్తాపమును వెలిబుచ్చుటచే అతడు క్షమింపబడుటకు అర్హుడే యను భావము కలుగును. ఏలయనగా నిస్సహాయస్థితి యొక్క కల్పన భక్తుని హృదయమున గలదు. అందుచే నతడీ విషయమును స్వామి ఎదుట నివేదించినాడు. దీనియందు ఒక సున్నితమైన మార్దవము, మాధుర్యము కలవు. దీనిని మాటలచే వ్యక్తము చేయుటకు వీలుగాదు. మరియు అది అతని వాస్తవమైన దీనత్వపు భావనలను వెలిబుచ్చును. అనగా వానిలోనున్న ప్రతిబంధకములు నశించి, వాని భారము పోయినదని భావము. దీనిచే వాని హృదయము ఇప్పుడు నిర్మలమై యున్నది. కావున భక్తుడు మల, విక్షేప, ఆవరణాది దోషరహితమైన దివ్యశక్తి ప్రవాహమువలె స్వచ్ఛమగ స్థితిలో నుండును. ఈ స్థితి ప్రకృతిసార రూపమగు సరళత యను స్థితిని పోలియుండును. ఈ స్థితి అభివృద్ధియైనచో దీనిలో అతడు సంపూర్ణముగ లీనమైతినను భావము కలుగునట్లు చేయును. తప్పులు చేయుట మానవ నైజమగుటచే భక్తుడు సంపూర్ణముగ దోషరహితుడు కాజాలడు. కాని ఆ దోషములు నిర్జీవములై ఒక వ్యక్తి తను చేసిన తప్పులకు పశ్చాత్తాపం చెంది వచ్చి, ఆధ్యాత్మికత్వం వైపుకు మొగ్గు చూపినట్లయితే అతడిని చేర్చుకోవలసి వుంటుంది. కాని అతడు ఆ తప్పులను తిరిగి చేయకూడదు. తను చేసిన పాపాలకు పశ్చాత్తాపంతో దైవంవైపుకు దృష్టిని

మరల్చినట్లయితే అతడు త్వరలోనే పునీతుడౌతాడు. తన పాపాలకు విలపిస్తూ క్షమింపుమని వేడుకోవడం యిందులో వుంది. పవిత్ర ఖురాన్ గ్రంథంలో యీ విధంగా వ్రాసి వుంది "భక్తుడు కనుక క్షమించమని ప్రార్థిస్తూ విలపిస్తే నేను సిగ్గుపడి అతడిని మరల స్వీకరిస్తాను".

REPRESENTATIVE ప్రతినిధి.

గురువర్యులు ఆశయం నెరవేరునట్లు కనబడే నేటి సమయ సంతోషకరమైనది. ప్రతి ఒక్కరు దానికై గట్టి ప్రయత్నం చేస్తున్నా కాని దైవం నిర్ణయించినవాడు మాత్రమే విజయాన్ని సాధిస్తాడు. కాని గురువర్యుల సంస్థ, దాని వెనుకగల ఉద్దేశం ఏమై వుండవచ్చును? దానికి సమాధానం సులభం. ఒక సమర్థ గురువు దివ్య లోకాలకు వెడుతున్నప్పుడు తన నుండి దీక్ష పుచ్చుకున్న శిష్యులలో ఒకరి తన ప్రతినిధిగా నియమించుట సామాన్యంగా జరుగుతుంది. ప్రతినిధి తన సహచరుల శ్రేయస్సును పరిరక్షించాలి. దానికై అతడు గురువర్యుల నుండే నేరుగా వెలుగును పొందుతాడు. వాస్తవానికి అతడి పని అత్యంత క్లిష్టమైనట్టిది. గురువు అనుమతిలేనిదే అతడు అంగుళం కూడా కదలడంకాని, ఒక్క నీటి చుక్కనైనా తీసికొనడంగాని చేయలేడు. అత్యంత స్వల్పమైన పొరబాటుకు కూడా గురువు యొక్క అయిష్టతకు గురి అవుతాడు.

గురువర్యులు తమ జీవితకాలంలోనే ఈ ప్రకటన ఎందుకు చేయలేదనే వివాదాస్పద విషయం ఒక్కటి తలెత్తుతుంది. దానికికారణం వ్రాత ప్రతులలో యిదివరకే వివరించడం జరిగింది. ఎవరైనా సరే పరిశీలించవచ్చును. ఇవి, యితర వాస్తవాలు కూడా ప్రజలు సంతృప్తి పొందడానికి సరిపోతాయి. పరిస్థితులు కూడా వాటంతట అవే వాటిని వెల్లడి చేస్తాయి. అంతేగాక ఏ గురువు కూడా భౌతిక కాయాన్ని చాలించే చివరి క్షణంలోగా తన ప్రతినిధిని ప్రకటించాల్సిన అవసరం లేదు. దానికనేక దృష్టాంతాలున్నాయి. ఇంతకన్న ఋజువు అవసరం లేదు. కావున పైన చెప్పిన దాంతో సరిపోతుందని భావిస్తాను. ఎవరైనా ప్రయత్నించి విషయాలను తమకు తాము నిర్ధారించుకోవచ్చును. ఇదేకాక నా రోజువారి డైరీ (దిన చర్య పుస్తకం) దానితో బాటు గురువర్యులు అప్పుడప్పుడు దానిపై చేసిన వ్యాఖ్య దీనికి సరిపడే సాక్ష్యం (రుజువు)

గురువర్యులు వారి సహచరులతో మాట్లాడేటప్పుడు నా డైరీనుండి తరుచు ఉదహరించే వారు. దానినుండి వారు ఉదహరించిన వాక్యాలు "శ్రీ రామ సందేశ్" అను గ్రంథంలో యిదివరకే కనబడ్డాయి. ఈ విషయాలు అన్నింటితోబాటు 1931 ఆగష్టు 15వ తేదీన (గురువర్యులు అనంతంలో లయమయిన అ రోజు) నా డైరీ వ్రాతప్రతి నా ప్రస్తుత స్థితిని గురించి స్పష్టమైన నిదర్శనాలు. ప్రతి ఒక్కరు వారికి ఏవిధంగా సాధ్యమైతే ఆ విధంగా దీన్ని నిర్ధారించుకోడానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాను. కాని స్వార్థపరులు కొందరు స్వలాభాపేక్షతో వాస్తవాలను అనేక విభిన్న మార్గాలలో తప్పుగా చిత్రీకరిస్తూ అపఖ్యాతిపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అందువలన దానికి సంబంధించిన సంఘటనల వివరాలను మీ ముందుంచుతున్నాను. నా ప్రస్తుత స్థితి 1944 ఏప్రిల్ ఆఖరు వారంలో బహిర్గతం కాబడింది. గురువర్యులతో నేరుగా సందానం ఏర్పడింది. ఆ ప్రకారము మే 4వ తేదీన వారి ప్రత్యక్ష ఆదేశాలకు బద్ధుడనై పనిచేయడం ప్రారంభించాను. సవివరంగా గ్రంథస్తం చేయబడ్డాయి. ఆ రోజునుండే వారి సహచరులందరికి ప్రాణాహుతినిస్తూ వారిలో పెడదారిని పట్టిన భావాలను (గురువర్యులు వాటిని నులిమివేయునట్లుండే పుండు బాధగా వర్ణించారు) అరికట్టడానికి ప్రయత్నించాను. దానిని వారు బ్రహ్మానంద స్థితిగా అపార్థం చేసుకున్నారు. కొంత కాలమట్లే సాగించాను, కాని దానివలన సాధించిన సత్ఫలితాలను ఇతరుల ప్రావీణ్యతకు ఆపాదించడం వలన ఆ తరువాత ఆపివేయమని నాకు ఆదేశం వచ్చింది. ఇది నాకెంతో విచారాన్ని కలిగించింది.

ప్రియ సోదరులారా! ఈ విషయంలో నాకెటువంటి స్వలాభాపేక్ష లేదు. అంతేకాదు ధన కీర్తులకై ఎటువంటి కోరికా లేదు. మహా గురువర్యులతో సంబంధం పెట్టుకొన్న వారందరూ ప్రయోజనాన్ని పొందాలని, గురువర్యులు ఆశయం నెరవేరాలని నా అభిలాష. ఇది మనందరి సంతృప్తికి కారణం అవుతుంది.

ఇంతవరకు వున్న అనుసంధానము ఇప్పుడిక లేదు. ఇది మీకాశ్చర్యాన్ని కలిగించవచ్చు. దివ్యాదేశాల ప్రకారం అది త్రెంపివేయబడింది. దాని స్థానంలో మరొకటి ఏర్పరచబడింది. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దాన్నే చేరుకోవాలి.

అందువలన మీరందరు క్రొత్తగా ఏర్పడ్డ ఈ అనుసంధానము వైపుకు మరలి మీ సంబంధాలను సరిదిద్ది చక్కపరుచుటకు నాకు అవకాశాన్ని యివ్వండి. అదెంత త్వరగా జరిగితే అంత మేలు. అదిలేనినాడు గురువర్యుల అనంత కృప పోగొట్టుకోవడం జరుగుతుంది.

RESEARCH పరిశోధన

ఈ రంగములో కూడా పరిశోధనలు జరిగినవి. మా గురుదేవులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రములోని ఫతేఘడ్ నివాసి శ్రీ రామచంద్రజీ మహారాజ్ వారు దివ్యత్వాన్ని త్వరగా చేరగల విధంగా 'యోగా'న్ని సవరి పునర్నిర్మించినారు.

ఈ కాలములో ఈ శాస్త్రములో పరిశోధనలు సామాన్యముగా అశ్రద్ధ చేయబడుచున్నవి. తెలిసికొని పరిష్కరించుకొనవలసిన విషయములు అనేకమున్నవి. కాని సముద్రములో లోతుకు మునిగినపుడే రత్నములేరుకొనగలరు.

RESERVED సంయమనం

బహుశా నాపై ఉన్న వారి అపారమైన ప్రేమ మరియు భక్తి అనే భావనతో ప్రజలు తమ శారీరక రుగ్మతలను తొలగించే సేవను నా నుండి కోరడానికి ప్రేరేపించబడతారు, ఇది లౌకిక ప్రయోజనాల కోసం తమ కోరికలను వెలిబుచ్చడానికి వారికి ధైర్యాన్ని ఇస్తుంది. ఇది ఈనాటికీ కొనసాగుతోంది మరియు నేను ఏదో ఒక వైపు నుండి నిరంతరం ఈ రకమైన కోరికలను స్వీకరిస్తూనే ఉన్నాను.

బహుశా ఈ కారణం చేతనే గురువులు సాధారణంగా శిష్యులతో సంయమనం పాటించాలని సలహా ఇవ్వబడుతుంది.

RESIGNATION రాజీనామా

అంతయు భగవంతునకు అర్పించుట అనగా తానేమియు చేయక, తనకు కావలసినవన్నియు భగవంతుడిష్టపడినచో ఇచ్చునని ఎల్లకాలము ఆతనిపై ఆధారపడి,

సోమరిగా నుండుటకాదు. స్వప్రయత్నము లేనిదే భగవంతుని సహాయము లేదనెడినానుడి అక్షరాల నిజము. ఇహపరసంబంధమైన మన బాధ్యతలు నిర్వహించు టకు శ్రమించకపోయినచో మనము మన పవిత్రధర్మమును నెరవేర్చని వారమగుదుము. మనస్సునందు ఉంచుకోవలసిన విషయమేమనగా భగవదిచ్ఛానుగుణముగా నడచుకొని, ఫలితము ఏదయినప్పటికిని తృప్తిపడవలెను. ఈ స్థితికి వచ్చినపుడు మనము భగవంతునికి నిజమైన భక్తులమైనట్లును అటుపై సరియైన సత్పథమునందు పయనించుచున్నట్లును తలపవచ్చును.

RESOLVE పరిష్కారము

ఆనంద సాగరాన్ని చేరాలనే దృఢంగా సంకల్పించిన వ్యక్తి దాన్ని పొందకుండ పోవడాన్ని నేనెన్నడు చూడలేదు. సరైన విధానం మీ ఆధీనంలో వున్నప్పుడు, విజయాన్ని సాధించలేక పోవడానికి కారణం లేదు.

REST విశ్రాంతి

వృద్ధాప్యంలో మిగిలినవి మర్చిపోతాం. అదేవిధంగా, మనం ఆధ్యాత్మికతలో చాలా అభివృద్ధి చెందినప్పుడు, మనం కొత్త విశ్రాంతి స్థితిలోకి ప్రవేశిస్తాము, మనం ఊహించలేము, ఎందుకంటే విశ్రాంతి ఆలోచన ఉంది; మరియు విశ్రాంతి ఆలోచన మనస్సులోకి వచ్చినప్పుడు మనం మంచం మరియు దిండును గుర్తుంచుకోవడం ప్రారంభిస్తాము మరియు అది దాదాపు కృత్రిమంగా మారుతుంది. ప్రతికూల మరియు సానుకూల ఆలోచనల నుండి మనం విముక్తి పొందినప్పుడే కృత్రిమత్వం పోతుంది. ప్రతికూలంగా మీరు ఏదో కోల్పోతారు, సానుకూలంగా మీరు ఏదో పొందుతారు. కాబట్టి నష్టాలు మరియు లాభం ఉన్నప్పుడు, మీరు మాయకు అనుగుణంగా ఉంటారు.

మిగిలిన వాటికి అశాంతి అని పేరు పెడితే అశాంతిలో 'నేను విశ్రాంతిలో ఉన్నాను' అంటాం.. అయితే దీని కోసం అందరూ విశ్రాంతి, అశాంతి రెండింటినీ రుచి చూడాలి. ఇది నిజంగా

ఆలోచనల లోతును బట్టి ఉంటుంది.''భగవంతుడు నామస్మరణలో నిమగ్నమైనప్పుడే నా మనసు ప్రశాంతంగా ఉంటుంది.

జీవితం ఊయల నుండి ప్రారంభించి సమాధిలో విశ్రాంతి తీసుకుంటాము. ఇది మానవ జీవితానికి సంబంధించిన మొత్తం జీవిత చిత్రం.

RESTLESS అశాంతత

ప్రస్తుత కాలంలో మనస్సు యొక్క అశాంత ప్రవృత్తులు విపరీత స్థాయికి చేరుకున్నాయి. స్వల్ప ఆదాయంతో ఒకడు, పెరుగుతున్న తన అవసరాలు గురించి యింకొకడు, ఆరోగ్యం, సౌఖ్యము, కీర్తి మొదలైన వాటిగురించి యింకా మరొకడు బాధపడడం చూస్తున్నాము. ధనికులు వారు కాంక్షించే వస్తువులలో అధికమైన వాటితో అనుగ్రహించబడతారు. అది వారి అదృష్టం. అయినప్పటికీ వారికి కూడ ఏదో ఒక రకమైన బాధలున్నాయి. బహుశ యీ ప్రపంచంలో శాంతి విరామాలు కలవారు ఎవ్వరు లేరు. ప్రతి ఒక్కడు ఎక్కువగా తన వ్యక్తిగత అవసరాలు, కోరికలకు సంబంధించిన సమస్యలనే ఎదుర్కొనవలసి వస్తోంది. అవే అతనికి దుఃఖాలను, కష్టాలను సృష్టిస్తున్నాయి.

యోగాభ్యాసమున ప్రాథమిక విషయమే మన నిలకడలేని మనస్సును సరిగా క్రమబద్ధము చేయుట. మనస్సు పెక్కు భావములను, యోచనలను పుట్టించును. ఇంద్రియములకు, మానసికశక్తులకు ఉద్వేగము కల్గించును. శరీరమును కార్యోన్ముఖము కావించును. ప్రతిమేలును, కీడును మనస్సునందే ఉద్భవించును. మనస్సే మన సమస్త భావములను, ఉద్రేకములను, ఉద్వేగములను పాలించును ప్రజలందరికీ ఆధ్యాత్మిక అంతిమ దశల అనుభూతి ఇవ్వాలన్నదే నా ప్రగాఢ వాంఛ. సహజమార్గానికి సంబంధించిన. బోధనలన్ని అత్యున్నతమైనవి. ఎందుకంటే, ఇది ఒక వ్యక్తి తాలుకా అంతిమ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని దానిని ఎలా సాధించ వచ్చునో బోధిస్తుంది. అత్యున్నత క్రమానికి చెందిన వాటిలో, ఉన్నతమైనవి సాధించటం కోసం సహకరించటమే, ఏ బోధనైన తమ లక్షం గావించుకోవటం అవసరం. దైవ సాధనే లక్ష్యం గావించుకొని, మీరంతా నిర్విరామంగా కృషి చేయడం కొనసాగిస్తేనే

నాకు నిజమైన శాంతి లభిస్తుంది. నా నిర్విరామత దీనికోసమే! ఈ విధంగా మీరెంత నిర్విరామ కృషి జరిపితే, నాకంత ప్రశాంతత లభిస్తుంది. మీరొ విషయాన్ని విశ్వసించండి! జ్ఞప్తి పెట్టుకోండి! నేను, ప్రజలకు చేసే సేవకు తగిన ప్రతిఫలం నాకు ప్రశాంతత రూపంలో లభించాలంటే, మీరంతా విశ్రాంతిలేకుండా, కృషి చేయడం అనే ఒకేవొక విధానాన్ని అవలంబించాలి. 'దీనికి' సంబంధించిన భావనలో లోతుగా మనం నిమగ్నమైపోదాం!

RESTLESSNESS

My strong desire is that I should give people an inkling of the final state of spiritual evolution. Teachings of Sahaj Marg are of the highest because it teaches the maintenance in view of one's final goal. It is necessary for any teaching which aims at the attainment assist in the attainment of the Highest, to be of the highest order. My restlessness lies in this, that you should continue to be restless to achieve the goal of attainment of the Divine which alone can give me Real Peace. To the extent that you are restless in this manner, to that extent peace will accrue to me. If you believe and remember this that for all the service rendered by me to people, the return that comes to me is peace, then the only method for you is to remain restless. Let us get so deeply involved in the thought of 'This", that no thought arises at all of “That”.

RESTLESSNESS నిర్విరామత

ఆధ్యాత్మిక పరిణామం యొక్క అంతిమ స్థితి గురించి ప్రజలకు ఒక సూచన ఇవ్వాలనేది నా ప్రగాఢ కోరిక. సహజమార్గానికి సంబంధించిన. బోధనలన్ని అత్యున్నతమైనవి. ఎందుకంటే, ఇది ఒక వ్యక్తి తాలుకా అంతిమ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని దానిని ఎలా సాధించ వచ్చునో బోధిస్తుంది. అత్యున్నత క్రమానికి చెందిన వాటిలో, ఉన్నతమైనవి సాధించటం కోసం సహకరించటమే, ఏ బోధనైన తమ లక్ష్ం గావించుకోవటం అవసరం. దైవ సాధనే లక్ష్యం గావించుకొని, మీరంతా నిర్విరామంగా కృషి చేయడం కొనసాగిస్తేనే నాకు నిజమైన శాంతి లభిస్తుంది. నా నిర్విరామత దీనికోసమే! ఈ విధంగా మీరెంత నిర్విరామ కృషి జరిపితే, నాకంత ప్రశాంతత లభిస్తుంది. మీరొ విషయాన్ని విశ్వసించండి! జ్ఞప్తి పెట్టుకోండి! నేను, ప్రజలకు చేసే

సేవకు తగిన ప్రతిఫలం నాకు ప్రశాంతత రూపంలో లభించాలంటే, మీరంతా విశ్రాంతిలేకుండా, కృషి చేయడం అనే ఒకేవొక విధానాన్ని అవలంబించాలి. 'దీనికి' సంబంధించిన భావనలో లోతుగా మనం నిమగ్నమైపోదాం!

RESTRAINT సంయమనం

ప్రారంభకునకు కావలసిన మరియొక బాహ్య విషయము మనోవాక్కాయ కర్మలలో నిగ్రహమునభ్యాసము చేయుట. దానివలన యితరుల మనస్సునకు ఎట్టిబాధయు కలుగరాదు. ఆ విధముగ చేయనిచో అతని హృదయము తానే పాడు చేసుకొన్నవాడగును. అతనికి దాని ప్రతిక్రియ కన్పించకుండగనే ప్రభావము చూపును.

RETURN పునరాగమనం

భగవంతుడు నిర్దేశించిన కాల పరిమితి ముగియగానే భగవంతుని సృష్టి యొక్క పునరాగమనం అమల్లోకి వస్తుంది మరియు మనిషి యొక్క సృష్టి యొక్క పునరాగమనం అంటే అతని నిర్మాణం, అతనిల్లో కలిగి ఉన్న ప్రకంపనల శక్తిని రద్దు చేసినప్పుడే సాధ్యమవుతుంది. అవి (ప్రకంపనల శక్తిని) వాటి కోసం ఏర్పాటు చేశారు.

REVELATIONS దైవ సంబంధమైన రహస్యాలు

దైవ సంబంధమైన రహస్యాలు యిప్పుడు కూడా ఎక్కువగా తమ యదార్థ స్థితిని తిరిగిపొంది, అసలు మూలంతో సంబంధాన్ని సిద్ధించుకొన్న వారికి తెలియవస్తాయి. అది సముచితం కూడాను. అది ఎల్లప్పుడు తెలిసిన భాషలోనే వస్తుంది. అది మనస్సును తాకుతుంది. తాను నేర్చిన భాషాపదముల ద్వారానే వాటిని గుర్తిస్తాడు. దైవ రహస్యాలు ఎక్కువగా కవిత్వరూపంలోనే వెల్లడవుతాయని స్వామి వివేకానంద గారు వ్రాసియున్నారు. కనీసం తన పరిసరాలలో చిక్కుకొని సత్ తత్వాన్ని పోగొట్టుకోకూడని నిజమై అన్వేషకుని విషయంలోనైనా, ఆయన చెప్పినట్లు జరుగదు. పొగ అగ్నిని సూచిస్తుంది. అదేవిధంగా పరిసరాలు తమతో సంబంధం వున్న దానినే సూచిస్తాయి.

REVERT తిరోగమనం, వెనకకు

సాధారణంగా మనం మొదట వివిధత్వము నుండి ఏకత్వానికి పోతాము. కాని అంతములో మార్గము మారి మనం మరల వివిధత్వము వైపుకు పయనించ నారంభిస్తాము. మనం ఎక్కడనుండి బయలుదేరామో తుదకు అక్కడకే చేరాల్సి ఉందని దానర్థం. పరతత్వము వైపుకు మన ప్రయాణంలో, ఆరాధన విషయంలో కాని మరే విషయంలో కాని, మనం అదే మార్గాన్ని అనుసరించడం అవసరం. వాస్తవానికి అదే అసలైన ఆధ్యాత్మిక మార్గం. కాని దైవ కృపచే ఎవరైన యింకా అతీతంగా వెళ్లినప్పుడు, అతడు ఏకత్వము, వివిధత్వము అనే యీ రెండు స్థితులతోను సంబంధం కల అత్యున్నత శ్రేణికి చెందిన వాడైతేనే కాని, మూలము యొక్క ఎరుకను (consciousness of the Base) కూడ నిలుపుకొనడం కష్టమవుతుంది.

REVERENTIAL OBLATION

ఒకసారి నీవు మా నాన్నగారి తద్దినపు రోజున ఫతేఘర్ చేరావు. నా ముందు చెంబులో నిండుగా నీరు ఉంచి నేను నా పితృదేవతలకు తర్పణం అర్పించడంలో నిమగ్నమయి ఉన్నాను. నీవు ఆ పద్ధతిని అప్పటికప్పుడే గ్రహించగలిగావు. ఇప్పుడు నేను అప్పుడు ఏమి వదిలి పెట్ట బడినది అదే చెబుతున్నాను. దైవము అనుకూలిస్తే ఎవరైనా సాధకుడు ప్రాణాహుతిని స్వీకరించేటప్పుడు మెదడులోని ఉష్ణాన్ని వృద్ధి చేసుకుంటే అప్పుడు ఈ పద్ధతి ఏదైతే నేను నీకు ప్రయోగ పూర్వకంగా ఇచ్చానో దానిని అనుసరించడం ఉపయోగకరంగా ఉంటుంది. ఆ పద్ధతి ఇలా ఉంటుంది: ఒక గ్లాసు లేక చెంబు ఏదైతే రాగి లేక ఇత్తడి మరియు ఒక విధమైన తెల్ల లోహం ఫూల్ అని పిలువబడేది ముందు ఉంచుకొని జలము యొక్క తాజాదనమును స్థిరపరచుకొని చాలాసూక్ష్మ రూపంలో దానిని సాధకుని (మెదడు) మేధస్సుకి కేంద్రీకరించాలి. రెండు లేక మూడుసార్లు ఆ విధంగా అతడు నివారణ పొందగలడు. ఇదియే పిచ్చిని నివారించడానికి కూడా ఉపయోగపడుతుంది. కానీ దీని ఉపయోగాన్ని నిషేధించడం జరిగింది. బాహ్య ప్రయోగ రీత్యా పితృదేవతలకు ప్రయోజనం చేకూర్చడానికి మంచి పద్ధతి ఇది. కానీ ప్రతి వారు దీనిని ఉపయోగించలేరు."

REVIVALపునరుజ్జీవనం

ఈ పురాతన యోగ ప్రసార వ్యవస్థ రాజయోగానికి ఆధారం, కానీ తరువాతి కాలంలో దీనిని నిజమైన మూలకర్తలైన హిందువులకు ఇది దాదాపుగా పోయింది. నా గురువు, ఫతేఘర్‌కు చెందిన సమర్థ గురు మహాత్మా రామ్ చంద్రజీ మహారాజ్ అద్భుతమైన ప్రయత్నాల కారణంగా, చాలా కాలంగా మరచిపోయిన ఈ వ్యవస్థ పునరుద్ధరించబడి వెలుగులోకి వచ్చింది.

RIGHT THINKING సరైన ఆలోచన

నీలో సక్రమ ఆలోచనా సరళి యింకా పెరగలేదని అన్నావు. అది నీకు ఎప్పటికి రానేరాదని అనుకుంటున్నావా?

"మూలము యొక్క ఉషఃసౌందర్యానికి కొద్దిగా మెరుగులు దిద్దనీయండి." ప్రజలు నిన్ను శాస్త్రవేత్తగా భావిస్తున్నారు. అది వారికి సంబంధించిన విషయం. దానికి నీవెందుకు వ్యధ చెందుతున్నావు? నిన్ను కనీసం ఎంతో కొంతవానిగా చూస్తున్నారు. అందుకు దైవానికి ధన్యవాదాలు. నా విషయంలో సామాన్యంగా ప్రజలు నన్నొక వెర్రివానిగా భావిస్తున్నారు. అందుకు నేను కూడ బాధపడి ఉండాలి. ఎందువలనంటే నాకు తెలిసి ఉన్నంతవరకు నేను వెర్రివాడను కాను. కాని నీ విషయంలో దీనికి కారణం కనబడడం లేదు. ఎందుచేతనంటే వారు నిన్ను ఉత్తముడవని, గొప్పవాడివని అనుకుంటున్నారు. అందువలన నీవు కూడ ఆ విధంగ ఆలోచించడం సరైనది కాదు.

RINA రుణము

నిజానికి నా గురువర్యుల కృపచే నామీద ప్రవాహంగ వచ్చిపడుతున్న అసలు విషయము అదే; దానినే నేను ప్రాణాహుతి ద్వారా అభ్యాసీలకు యిస్తాను. అందుకు నేనెటువంటి ప్రతిఫలాన్ని ఆశించక దానిని నాకర్తవ్య భావంగా తీసికొంటాను. అయినప్పటికి అది రుణము (ఈ పదాన్ని సాధారణ అర్థంలో తీసికొనకుండ) రూపంలో అభ్యాసీనుండి దానంతట అదే రావలసి ఉంటుంది. ఈ విధంగా చెప్పడంలో అది అభ్యాసి వంతునకు అతడినుండి రావలసిన

ప్రతిస్పందన మాత్రమేనని నా భావము. నీవు నీకుగా ప్రతిస్పందిస్తేనే గాని అంతర్గత సంక్షోభాన్ని, అలజడులను క్రమబద్ధము కావించడం ఎన్నటికి సాధ్యం కాదు.

నిజం చెప్పాలంటే ప్రతి ఒక్కడు మూడు విధాలైన రుణాలను తీర్చవలసి ఉంటుంది. నీవు కూడా యీ రుణాలను తీరుస్తున్నావు. సోదరా, "ఋషి ఋణము" కు బదులు "గురువర్యుల ఋణము' అనే మాటలను ఉపయోగించడానికి యిష్టపడతాను. నేను ఈ ఋణాన్ని తీర్చాలని అభిలషిస్తున్నాను. నాగురువర్యులు నన్ను తయారు చేసిన విధంగ నేను కూడ ఒక వ్యక్తిని ఆ విధంగా తయారుచేయగలిగినప్పుడు మాత్రమే యిది సాధ్యమవుతుంది. కాని ఆ ఋణాన్ని తీర్చడం కూడ నిజానికి నా గురువర్యుల చేతుల్లోనే ఉంది.

RITUALS ఆచారాలు

మీమాంశ దర్శనంలో సూచించిన కర్మకాండను శంకరాచార్యులవారు తమ వేదాంత తత్వంలో వ్యతిరేకించారు. కాని పై అభిప్రాయములలో దేనితోనూ నాకు సంబంధం లేదు. నిస్సందేహంగా కర్మకాండ కొంతవరకు మాత్రమే సాత్విక ప్రవృత్తులను పెంపొందించడంలో సహాయపడుతుంది. అవి ఆధ్యాత్మికరంగంలో అడుగు పెట్టడానికి తగిన రంగాన్ని సిద్ధము

ROBBERY దోపిడీ

నా వద్ద ఉన్నదంతా దోచుకోమని మరియు వారి వద్ద ఉన్నదాన్ని నాకు ఇవ్వమని నేను తరచుగా అభ్యసికి అడుగు తాను. న్యాయమైన మార్పిడి దోపిడీ కాదు. నిజానికి వారిది ఇంతవరకు సంస్కారాల రూపంలో తమ ఆస్తులుగా కూడబెట్టుకున్నవే. దీని వలన అందరూ గురువు పరిధి లోనికి వస్తారు, తద్వారా గణనీయమైన జాప్యం ఏర్పడుతుంది. వారి స్వంత సృష్టికి సంబంధించినవి, లోతుగా నిమగ్నమై ఉంటాయి. దానిని కలిగి ఉండటానికి తనను తాను సిద్ధం చేసుకునేందుకు గురువుకి అందించడానికి సిద్ధంగా ఉండాలి, వాటిని తీసుకుందుకు నేను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాను. కానీ ఇప్పటివరకు అతనికి అందించడానికి గిన్నెను అంచు వరకు నింపడానికి ఎవరూ రాలేదు.

ROUTINE నిత్యకృత్యము

మీరు ప్రతి విషయాన్ని గురువుకి అంకితం చేస్తూ మీరు మీ స్వంత పనిలో తీరిక లేకుండా కొనసాగితే, దీర్ఘకాలంలో అది మీకు ఎలాంటి మేలు చేస్తుందో ఊహించుకోండి. ఒక పని చేస్తున్నప్పుడు, మీరు దాన్ని మీ కోసం చేయడం లేదని అనుకోండి, బదులుగా గురువు తన కోసం చేస్తున్నాడని అనుకోండి. మీ ధ్యానం సమయంలో కూడా, మీరు కాకుండా మీ గురువు స్వయంగా తన రూపాన్ని ధ్యానిస్తున్నారనే ఆలోచనను మీరు కలిగి ఉంటే, అది అద్భుతమైన ఫలితాలను తెస్తుంది.

నీవు అన్ని పనుల్లో నిన్ను నీవు సర్దుబాటు చేసుకోవచ్చు మరియు నీ గురువు మీ స్థానంలో ప్రతిదీ చేస్తున్నారనే భావనను పెంపొందించుకోవచ్చు మరియు దృక్పథాన్ని కొనసాగించవచ్చు, మీరు అన్ని సమయాలలో నిరంతరం స్మృతిలో ఉండటమే కాదు, మీ చర్యలు ఎటువంటి అభిప్రాయాన్ని కలిగించవు. మీరు తదుపరి సంస్కారాలు చేయడం మానేస్తారు.

SACRIFICE త్యాగం

ఈనాడు స్వల్ప త్యాగం కూడ అత్యుత్తమ ఫలితాలను యివ్వడంలో ఎక్కువ ప్రయోజనకారి కావచ్చు. దివ్యధార అప్పుడే ప్రవహిస్తోంది. ఆ అనంత మహాసముద్ర తీరాన్ని చేరడం కోసం కనీస త్యాగమైన చేయడానికి అందరు సిద్ధపడుదురు గాక! వారు అక్కడ దివ్యత్వం యొక్క చల్లను ఆహ్లాదకరమైన వాయువును పీల్చగలరు.

నిజమైన త్యాగం అంటే ఉద్యోగాన్ని వదలి అరణ్యానికి పోవడం కాదు. నిన్ను నీవు విలయం చేసుకోవడమే. నిజమైన అన్వేషకునికి కావలసిందదే.

SADGURU సద్గురువు:

ఒక వ్యక్తి తన అస్తిత్వంలోని ప్రతి దశలోనూ ప్రబలంగా ఉండే పరిస్థితులపై పూర్తి పట్టు సాధించినప్పుడు, అతడిని నిజమైన అర్థంలో దివ్యజ్ఞానాన్ని తెలిసినవాడిగా పరిగణించవచ్చు.

ఎవరు ఆ పరిస్థితులను అధిగమిస్తారో, వారు గురువు లేదా బోధకుడు కావడానికి అర్హులు. ఎవరు అరుదుగా మాత్రమే చేరుకోగల స్థాయిని కూడా అధిగమిస్తారో, వారు సద్గురువు అని పిలవబడటానికి అర్హులు. అంతకు మించిన ఉన్నత స్థితిలో, ఆయన సమగ్ర జ్ఞాన పరిధిలో లేనిది ఏదీ ఉండదు.

SADHANA సాధన

సాధనలో రెండంశాలున్నాయి. ఒకటి అభ్యాసం, మరొకటి గురువు సహాయం. దైవకృప యొక్క ప్రవాహాన్ని ఆకర్షించడంలో అభ్యాసికి సహాయకరంగ ఉండే ఆంతరిక స్థితులను సృష్టించుకోడానికి మాత్రమే అభ్యాసం ఉద్దేశించబడింది. ఇందులో స్వప్రయత్నం యిమిడి ఉంది. కాని స్వప్రయత్నం మాత్రమే సరిపోదు. అది గురు సహాయంతో అనుసంధించబడాలి.

అంతిమ విజయం నిశ్చయంగా సిద్ధించాలంటే అంతిమ లక్ష్యంకూడా సదా దృష్టియందు ఉండాలి. అంతిమ లక్ష్యం దృష్టియందు లేకుండా మన సాధనను కొనసాగిస్తూపోతే, మన స్థితి, గమ్యములేని ప్రయాణీకుని వలె ఉంటుంది. గమ్యాన్ని సదా దృష్టిలో ఉంచుకున్నప్పుడు మాత్రమే ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొనడం సాధ్యమవుతుంది.

సాధన యొక్క ఆచరణాత్మక అంశానికి సంబంధించి కూడా, ఆచరణాత్మకమైన ఆధ్యాత్మిక శిక్షణా మార్గాన్ని చేపట్టడం ప్రతి ఒక్కరికీ అవసరమే. అందుకు సరైన మార్గదర్శకత్వం కోసం అన్వేషించాలి.

SADHANA CHATUSHTAYA సాధన చతుష్టయము

ఈ వెలుపలి ఘనస్థితినుండి మనము ఒకటి తర్వాత ఒకటిగా సూక్ష్మస్థితులు దాటుకొనుచు తిన్నగా కేంద్రము వైపు పోవుదుము. స్థూలశరీరమునుండి మనశ్శరీరమునకును, అటుపై కారణ శరీరమునకును పోవుదుము. అట్లే తక్కిన పొరలను దాటుచూ పోవుదుము. ఇందుకు సాధారణముగా అనుసరించబడు విధానము కర్మ, ఉపాసన, జ్ఞానము అని మూడుగా విభజింపబడినది. వివిధ మతములకు ఇది ఏకైక ఆధారముగా

నున్నది. ఈ విషయమున సర్వత్ర అనుసరించబడు నాలుగు సాధనలు (సాధన చతుష్టయము) చాలవరకు ఒక్కటే.

ఈ సాధనలలో మొదటిది వివేకము. మనము ప్రపంచములో చాల వస్తువులను చూచుచున్నాము. కాని వాటి స్థితిని గమనించినచో అవి మార్పు చెందునట్టివని అనగా మనము సాధారణముగా పిలుచునట్టి మాయ యొక్క వివిధ రూపములే అవి అని గ్రహింతుము. ఈ తీరున లోతుకు వెళ్ళి దీనియంతు తేల్చవలెనని మనమంతరంగమున ఉత్సాహము చూపుదుము. ఇట్లు మన దృష్టి మార్పు చెందునట్టి వస్తువుల మీదనుండి ఆ మార్పులేని, శాశ్వతతత్వముపైకి మరలును. ప్రాపంచిక వస్తువులపై ఆసక్తి పోవును. వాటితో మనకు చతుష్టయములోని రెండవదియగు వైరాగ్యమునకు తీసికొనిపోవును. ఇతర కారణములవలన కూడ వైరాగ్యస్థితి రావచ్చును. ఉదాహరణకు ప్రాపంచిక వస్తువులను మనసుదీర అనుభవించిన మీదట కొన్ని సమయములందు మనము ఆంతరంగికముగా వాటి యెడ విముఖత్వము చెందెదము. అట్టి తరుణములలో మన దృష్టి స్వాభావికముగానే ఒక ఉన్నతాశయముపైపు మొగ్గు చూపగా మనము దైవచింతనకు జాగృతమైనట్లు అనుభూతి చెందెదము. రెండవది ప్రపంచములోని దుర్మార్గము, విశ్వాసద్రోహములవలన గాఢముగా విచలితమైనచో మనము విసుగు పుట్టి, ఆంతరంగికముగా ప్రాపంచిక వస్తువులపై విముఖత్వము చెందెదము. అసంతృప్తి, వైరాగ్య భావములు మనము మన సన్నిహితులను పోగొట్టుకొని, వియోగ దుఃఖములో వున్నపుడును కలుగును. కాని అట్టి సమయములందు కలిగిన వైరాగ్యము ఎప్పుడోకాని నిజమైనదిగాను, స్థిరముగా నిలుచునదిగాను ఉండదు. ఆ కష్ట పరిస్థితులు పోవుట తోడనే అవియును మాయమగును.

కబీరుదాసుని చూడవలెనని యొకడు అతడు కబీరుదాసు గృహమును వెళ్ళినట్లు కథ యొకటున్నది. అతడు కబీరుదాసు సమీపించి అడుగగా కబీరు తన బంధువులలో ఒక చనిపోయినందున వానిని దహనము కావించుటకై శ్మశానవాటికకు పోయెనని తెలిపెను. కాని, అతడు కబీరుదాసుని ఇంతకు మున్నెన్నడును చూడకపోవుటచే అతనిని అందరిలో గుర్తించుట

కష్టమని తలచెను. అందుచే అతనిని సులువుగా గుర్తించుటకై ఒక ఉపాయము చెప్పిరి. శ్మశానవాటిక యొద్దనున్న వారందరి ముఖము చుట్టును వున్న తేజోమండలము చూడమని చెప్పిరి. శ్మశానవాటికకు పోవునపుడా పరివేషములు అందరి ముఖముల చుట్టును ప్రకాశమానముగా కాన్పించును. రానురాను అవి కాంతి తరిగి, చివరకు వారు తిరిగివచ్చునంతకు మటుమాయమగును. కాని, కబీరు ముఖమును చుట్టియుండు పరివేషము మాత్రము సర్వదా ఒకేకాంతితో ప్రకాశించును. దీనిని బట్టి అట్టి హఠాత్సంభవముల మూలమున కల్గెడి వైరాగ్య భావము సాధారణముగా క్షణికమనియు, అది పరిస్థితులలో మార్పువచ్చిన తోడనే మారిపోవుననియు తెలియును. ఏలయన, ఆ హఠాత్తయిన ఆఘాతము తాత్కాలికముగా వైరాగ్య భావమును కల్గించినప్పటికిని, ఆశలు, భోగలాలసతలు బీజరూపమున నింకను హృదయాంతరమున గాఢముగా నాటుకొని యుండి, అనుకూల వాతావరణమేర్పడిన వెంటనే భేదించుకొని పైకి రావచ్చును. యథార్థరూపమున కలకాలముండెడి ఫలితములతో వైరాగ్యభావమును పెంపొందించుకొనుట కేవలము అంతరంగమును పూర్తిగా పరిశుద్ధపరచి, తగినరీతి సమతాభావము నెలకొనజేసిన మీదటనే వీలగును.

వేదాంతులు వైరాగ్యమును మరియొక రకముగా సాధన చేసెదరు. కనిపించునదంతయు మాయయనియు, అందుచేత క్షణికము, అబద్ధము అనియు భావించి, మూలసత్వము, బ్రహ్మమని వారు ఊహాకల్పిత నిర్ణయమునకు వత్తురు. అది కేవలము బాహ్యకర్మలలోను, అలవాట్లలోను మాత్రమే మార్పు తెచ్చునట్లుగా తమ భావనకు బలము నిచ్చుటకు వారు తమ ఇచ్ఛాబలమును ప్రయోగింతురు. అందువలన, ఈ ఫలితము చాలవరకు బాహ్యమైనదే. దీర్ఘకాల నిరంతర సాధనల వలన అది యేకొద్దిగానో లోనికి ప్రతిబింబించవచ్చును. అనుభవముతో సాధించనిది, కేవలము కల్పనచేత బలవంతముగా కలిగినది యగు వివేకమునకు చక్కని ఆధారపీఠము లేదు. ఈ విషయమును తరచి పరిశీలించినచో వాస్తవముగా వివేక వైరాగ్యములు సాధనలు కావనియు, అవి కేవలము కొన్ని

సాధనల ఫలితములనియు తెలియవచ్చును. భక్తి, ప్రేమ, స్మరణల వంటి కొన్ని యోగసాధనలను విడువక చేయునపుడు వివిధ దశలయందు వృద్ధిచెందెడి మానసికస్థితియే వివేకము లేక వైరాగ్యము. ఇంద్రియములన్నియు సమూలముగా పరిశుద్ధము కావింపబడిననే తప్ప వివేకము యథార్థముగా వృద్ధి పొందదు. మానసము చక్కగా క్రమబద్ధము, సుశిక్షితము కావింపబడి, అహంకారము పరిశుద్ధ స్థితిని పొందినపుడే ఇది సంభవించును. ఈ రీతిగా కోరిన ఫలితములను సాధించుటకు అనుసరించిన సాధనల ఫలితమే వివేకము. వేదాంతులు ద్వితీయ సాధనయగు వైరాగ్యము కూడ ఈ విధముగానే వివేకము యొక్క ఫలితమే. ఈ రీతిగా ఇవి యోగమున ప్రాథమిక సిద్ధులు మాత్రమే. అంతేగాని వివిధ దశలను సాధించు సాధనోపాయములు మాత్రము కావు. సహజ మార్గయోగ విధానమున వివేక వైరాగ్యములు అభ్యాసి పొందవలసిన సాధనలుగా చూడబడక అతని పురోగమన అవసరమున తమంతతాముగా ఉత్పన్నమగుటకు వదలివేయబడును. వేదాంతుల తృతీయ సాధనగా పిలువబడునట్టి దానినుండి ఇది ఆరంభమగును. అది షట్సంపత్తి యనబడు ఆరు విధములైన ఆధ్యాత్మిక సిద్ధుల రూపముననుండును. వీటిలో మొదటిది శమము. ఇది ప్రశాంతతకు, నిశ్చలతకు దారితీసెడి ప్రశాంత మానసికస్థితి. మనము దీనిని సాధించినచో వివేక వైరాగ్యములు తమంతతాముగా కలుగును. వైరాగ్యమును సర్వము మిథ్య అను భావముతో చూచుట నా ఉద్దేశ్యమున కష్టమైన పద్ధతి. ఏలయన, ఇందులో నీవు నిషేధాత్మక దృక్పథము చేపట్టి, నీ దృష్టికి వచ్చిన ప్రతిదానిని తిరస్కరించవలెను. అట్లుగాక నిశ్చితాత్మక దృక్పథముతో ఒకటే విషయమును సత్యమని గ్రహించి, హృదయపూర్వకముగా దాని నంటిపెట్టుకొనియున్నచో ఇతర విషయములు సహజముగానే అప్రధానములయి పోవుటతో క్రమేపీ నీవు వాటిని గమనించనే గమనించని స్థితికి వస్తువు. ఇందుమూలమున వాటితోటి నీ సంబంధము క్రమముగా మాసిపోవుట ఆరంభమగును. దానితో అతి సులభ మార్గమున వైరాగ్యసాధన సాధ్యమగును. ఇట్లు యోగాభ్యాసమున ప్రాథమిక విషయమే మన నిలకడలేని మనస్సును సరిగా క్రమబద్ధము చేయుట. మనస్సు పెక్కు భావములను, యోచనలను పుట్టించును. ఇంద్రియములకు, మానసికశక్తులకు ఉద్వేగము కల్గించును. శరీరమును కార్యోన్ముఖము

కావించును. ప్రతిమేలును, కీడును మనస్సునందే ఉద్భవించును. మనస్సే మన సమస్త భావములను, ఉద్రేకములను, ఉద్వేగములను పాలించును.

వేదాంతుల తృతీయ సాధనవిశేషమగు షట్సంపత్తిలో మొదటిదైన శమమునుండి సాధన మొదలిడుదుము. అట్లు మొదలిడి, మనస్సును క్రమబద్ధము చేసి, చక్కగా రూపొందించుటపై మనదృష్టిని కేంద్రీకరింతుము. ఇది సమర్థుడయిన గురువర్యుని నుండి, ప్రసారితమైన శక్తిమూలమున తేలికగా సాధించబడును. సత్ తత్వము నిత్యమునైన ఒకే పదార్థముపై మన మనస్సును నిలిపి, తదితరములన్నింటిని సరకు చేయక పోయినచో ఇంద్రియ నిగ్రహము (దమము) తనంత తానుగానే సమకూరును. సాధారణముగా చాలమంది మహర్షులీపద్ధతినే అవలంబింతురు. కొన్ని తెగలకు చెందిన వారు కర్మనుండి శమమునకు పోజూతురు. ఇతరులు భక్తిద్వారా శమమునకు పోజూతురు. ఇంకను కొందరున్నారు. వారు వీటి రెంటిని వీడి జ్ఞానమార్గమును చేపట్టిపోవుదురు. నిజమునకు కర్మ, ఉపాసన, జ్ఞాన మార్గమును ఒకదానికంటే ఇంకొకటి వేరైనదికాదు. అవి పరస్పరము సన్నిహిత సంబంధము గలిగి అన్నియును ఒకేస్థితి యందిమిడి యున్నవి. ఉదాహరణముగా ఉపాసనమందు మనస్సును నిగ్రహించునది కర్మ; నిగ్రహ మానసికస్థితి ఉపాసనము; దాని యెరుకయే జ్ఞానము. జ్ఞానమందు ఆలోచనా క్రమము కర్మ; ఆలోచించెడి విషయముపై నిలకడ పాటించుట ఉపాసనము; తత్ఫలమగు స్థితియే జ్ఞానము. మరి కర్మపద్ధతియందు ఆచరణగూర్చి తీర్మానించుకొనుట కర్మ; దానిని ఆచరణ లోనికి తీసికొనివచ్చుట ఉపాసనము; సాధితస్థితిని గూర్చిన యెరుకయే జ్ఞానము. ఈ విధముగా సత్యపథ శిక్షణా విధానమున అవి యన్నియు అత్యంత సమర్థవంతముగాను, సమిష్టిగాను తీసుకొనబడినవి. తద్వారా నిజమైన వివేక, వైరాగ్య స్థితులు తమంతట తాముగానే లభించును. వివేక వైరాగ్యములను చేకూర్చని యే సాధనవల్లను నిజముగా ప్రయోజనము లేదు. మరియు, ఒక వ్యక్తి తన తప్పులు, లోపములు గుర్తించుట ప్రారంభించి తన హృదయాంతరమున వాటికై పశ్చాత్తాప పడుటయే వివేకము యొక్క వాస్తవరూపము.

మొదట రెండు సంపత్తులగూర్చి ప్రస్తావించితిమి. ఇప్పుడు మనము మూడవదియగు ఉపరతి సంపత్తికి వత్తుము. ఉపరతి యనగా ఆత్మ నిస్సంగత్వము. ఈ స్థితియందు మానవుడు అన్ని కోరికలకు, పరలోకమునకు సంబంధించిన కోరికలకు కూడ అతీతుడై యుండును. ఈ ప్రపంచమున నేదియు అతనిని ముగ్ధుని కావింపదు; ఆకర్షింపదు. అతని మనస్సు సర్వదా ఒకేదానిపై కేంద్రీకృతమై యుండును - అదే వాస్తవము. ఇది వైరాగ్యస్థితికంటె భిన్నము. వైరాగ్యము ప్రాపంచిక విషయములపై వైముఖ్య భావమును కల్గించగా ఉపరతి స్థితియందు ఆకర్షణ వికర్షణ భావములు రెండును కానరావు. వాస్తవముగా ఉన్నతతరమును, ఉదాత్తతరమును అయిన ఈ స్థితి యొక్క అసంపూర్ణ రూపమే వైరాగ్యము. ఈ దశయందు మన మనస్సు, ఇంద్రియములు సమగ్రముగా పరిశుద్ధగును. సమస్త బాహ్య వస్తువుల మీదను విసుగు జనించి, అవి ఏ మాత్రము గమనింపవలసినవి కావని భావించుచు వాటినుండి దూరమయిపోవుదుము. ప్రాపంచిక సంబంధము వలని ప్రభావమునుండి మనము స్వేచ్ఛపొందుదుము. అట్టి వానికి స్వర్గ సౌఖ్యముల మీదకూడ వ్యామోహము లేదు. తాత్కాలిక జన్మరాహిత్యము, మోక్షము లేక తదితర పరమోద్దేశ్యముల చేత కూడ అతడాకర్షింపబడడు.

నాల్గవ సంపత్తి తితీక్ష. ఈ దశయందు మానవుడు తనకు దేవుడిచ్చిన దానితో సంపూర్ణ సంతృప్తి పొందియుండును. బాధావమానములు, దూషణ భూషణములకు సంబంధించిన భావనలు అతనిలో వుండవు.

అయిదవది శ్రద్ధ. ఇది చాల ఉన్నతమైన స్థితి. శ్రద్ధయను అధ్యాయమున చర్చించిన ప్రాథమిక కృత్రిమ విశ్వాసము కంటే ఇది కడు భిన్నమైనది.

చివరిది సమాధానసంపత్తి. ఇది ప్రభుని యిచ్ఛతో సమాధానపడి, ఆ ఎరుక కూడ లేకుండ ఉండుస్థితి. ఈ దశయందు మానవుడు ఆ సర్వోత్కృష్ట ప్రభునికి సంపూర్ణముగా భక్తుడై ఇతరాలోచన లేమియు లేకుండును.

మనము తృతీయ సాధనలోని వివిధ స్థితులను చర్చించితిమి. ఇప్పుడు చతుస్సాధనములలో చివరిదయిన ముముక్షుస్థితిని గూర్చి ముచ్చటింతము.

ఈ దశకు వచ్చినపిమ్మట మానవుడు సాధించవలసినది పరతత్వముతో సన్నిహిత సమ్మేళనము పెంపొందించుకొనుట లేక రూపరహిత స్థితిలో ఐక్యము సాధించుట తప్ప ఇంకేమియు లేదు. ఇది శాశ్వత సత్వప్రాప్తియందు సాధ్యమగుదశ. ప్రాచీన యోగపద్ధతిలోని ప్రాథమిక సాధనలను శ్రద్ధతో అనుష్టించి దీనిని సాధించనగును. ఈ పాత పద్ధతికి భిన్నముగా ఆధునిక సహజమార్గ విధానము అష్టాంగ యోగమునందున్న వివిధ దశలను ఒకదాని తరువాత ఒకటిగా, విడివిడిగా తీసుకొనదు. ఈ విధానమున ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులన్నియు ధ్యాన పద్ధతినందు ఒకేమాటు చేపట్టబడుచున్నవి. ధ్యానము మనలను క్రమేపీ ఏకాగ్రతకు లేదా సమాధిస్థితికి కొనిపోవును. ఇట్లు యోగమున అంతిమ దశయగు సమాధిస్థితికి సహజముగానే మనము చేరుకొందుము.

SAFEGUARD రక్షణ

భక్తియొక్క మరియొకస్థితి ఇపుడు కలుగును. తప్పులను చేయవలదని ఈ స్థితి అతనికి హెచ్చరిక చేయును. ఈ స్థితి సర్వశక్తి యుతుడగు ప్రభువునకు తాను మరల తప్పులను చేయకుండునట్లు రక్షణగా తానున్న స్థితితో తనకు సంతృప్తిని గూర్చునట్లు చేయు ప్రార్థనగా పరిణమించును. మనము భక్తిభావముతో భగవంతుని సన్నిధిని చేరితిమి. కనుక ప్రకృతి నియమములను ఉల్లంఘించునట్టి ఏ పనియుచేయక విధి నియమములకు లోబడి ప్రవర్తింపవలసిన అవసరమేర్పడును. తనకును ప్రభువునకును మధ్యగల దూరము వీలగునంత తక్కువగా చేసికొన్నచో, అనగా ప్రభువునకు వీలగునంత సన్నిహితుడుగా నుండునట్లు చేసికొనినచో ఇది సాధ్యమగును. ఇందులకు ప్రభువు ఎల్లప్పుడును మన హృదయకమలమునందే నెలకొని యున్నాడను నిరంతర భావనయే ఉత్తమమగు మార్గము.

SAHAJ MARG సహజ మార్గ

పూజ్య గురుదేవుల రూపంలో మనకు వారు సంస్కరించిన రాజయోగాన్ని ప్రవేశ పెట్టినారు. అదే తరువాత “సహజ మార్గము"గా రూపొందినది. మన సంస్థలో మనమిప్పుడు అనుసరించే ఈ పద్ధతి అనంతత్వాన్ని సాధించేందుకు సహజమైన సరళమైన మార్గాన్ని మనకు

అందిస్తుంది. అదుపు తప్పిన మన ఇంద్రియాల క్రమరాహిత్య చర్యలే ఈ మార్గములో మనకు ప్రధానమైన అడ్డంకులు. దీని పరిష్కారానికి, ఇంద్రియాలను అదుపు చేయడం లేదా వాటిని అణచివేయడం వంటి పాత పద్ధతులు అంత ప్రయోజనకరమైనవి కావు. నిజంగా ఈ పద్ధతులు మనలను కష్టాలనుండి గట్టెక్కించవు.

ఇంద్రియాల కార్యకలాపాలను క్రమపరచుటలోనే పరిష్కారం ఉంది. మానవుని దైనందిన జీవితములో ఏమాత్రము పనికిరాని ఈ మోటు పద్ధతులను సహజమార్గము ఎప్పటికి సూచించదు. సహజమార్గ ఆధ్యాత్మిక శిక్షణా పద్ధతిలో ఇంద్రియాల కార్యకలాపాలు సహజ పద్ధతులలో సరియైన మార్గంలో క్రమపరుచబడి అవి వాటి మౌలిక స్థితికి, అంటే మనము మొదటిసారిగా మానవ రూపాన్ని సంతరించు కున్నప్పటి (శుద్ధ) స్థితికి తీసుకొని రావడం జరుగుతుంది. అంతేగాక, స్వతంత్రంగా వ్యవహరించే క్రింది స్థాయి కేంద్రాలు ఉన్నతస్థాయి చేతనా కేంద్రాల అదుపులోనికి తీసుకొని రాబడి, తద్వారా వాటి కుటిల చర్యలు నిలిపివేయబడతాయి. ఈ ఉన్నతస్థాయి కేంద్రాలు కూడ తమవంతుగా అవి దివ్యకేంద్రాల అదుపులోనికి వస్తాయి. తద్వారా సమస్తము దివ్యముగా తీర్చిదిద్దబడడము మొదలవుతుంది.

సహజమార్గ విధానము యాదృచ్ఛికముగా (అకస్మాత్తుగా) ఉద్భవించలేదు. గాఢ ఆకాంక్షతో ఎదురుచూస్తున్న మానవాళికి అది దయతో ప్రసాదించబడింది. సహజమార్గము పరతత్వ ప్రాప్తికి సహజమైన విధానమును అనుసరిస్తుంది. దైనందిన జీవితంలో ప్రజలు అనుసరించడానికి ఈ విధానము ధ్యానంతో ప్రారంభమౌతుంది. పరమాత్మలో నిగూఢంగానున్న కృపను ఆహ్వానించే ప్రధాన మూలాధారము ధ్యానమే. ప్రపంచ ప్రారంభంతోనే దాని అంతము కూడ మొదలైనట్లుగా, ఈ మొదలే దాని అంతమౌతుంది.

ఈ పాత పద్ధతికి భిన్నముగా ఆధునిక సహజమార్గ విధానము అష్టాంగ యోగమునందున్న వివిధ దశలను ఒకదాని తరువాత ఒకటిగా, విడివిడిగా తీసుకొనదు. ఈ విధానమున ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులన్నియు ధ్యాన పద్ధతినందు ఒకేమాటు చేపట్టబడుచున్నవి.

సహజమార్గ పద్ధతి కేంద్రంలోను, ఉపకేంద్రాల్లోను నిద్రాణంగా వున్న శక్తులను మేల్కొలుపుతుంది. అవి సక్రమంగా పనిచేసేటట్లు చేస్తుంది. ఉన్నత కేంద్రాలు జాగృతమైతే వాటి ప్రభావం నిమ్న కేంద్రాలపై పడుతుంది. అవి దివ్యత్వంతో సంయోగం చెందినపుడు నిమ్న కేంద్రాలు వాటిలో లయమౌతాయి. ఆ విధంగా పై కేంద్రాలు కింది వాటిని అధీనంలోకి తీసుకుంటాయి. కింది కేంద్రాలు కూడా వాటిపై స్థిరపడి ఉన్న స్థూల ప్రభావాల నుండి విముక్తి పొందుటకు క్షాళన కావింపబడతాయి. అది మాత్రమే అత్యున్నత ఫలితాన్ని తీసుకొని రాగల సరైన అత్యున్నత సహజవిధానం. అట్టి అత్యున్నత ఫలితాలను, అతి తక్కువ కాలంలోనే, మానవ జీవితంలోని కొద్ది కాలంలోనే మనకు అందించగలది సహజమార్గ సాధన తప్ప మరే సాధన లేక పూజ లేదని నేను ధైర్యంగా, ఘంటాపథంగా చెప్పగలను. సహజమార్గమంటే అదే.

సహజమార్గ శిక్షణా విధానం చాలా ఉన్నత ప్రమాణాన్ని కలిగిన విధానం. అది సరిగ్గా మూలాన్ని తాకుతుంది. కేంద్రం నుండి పరిధి వరకు కొనసాగుతుంది. అది కేంద్రం నుండి పరిధి వరకు విస్తరించే పురోగమనం. అది లోతుగా నాటుకొని శాశ్వత ఫలితాన్ని కలిగిస్తుంది కాని కొందరు గురువులు వేరే పద్ధతిని అనుసరిస్తారు. వారు అభ్యాసి యింద్రియాలను నిర్వీర్యం కావించడానికి వారి స్థూల చైతన్యపు బాహ్య పొరలను స్పృశించి ఆవిధంగా ఒక అపస్మారక స్థితిని సృష్టిస్తారు. ఆ విధంగా కలిగించిన ప్రభావం ఆ సమయంలో అభ్యాసికి ఆనందకరంగా ఉన్నప్పటికి దాని ఫలితంగా చివరకు మానసిక మాంద్యం కలిగి మేధాశక్తి నశిస్తుంది. సహజమార్గ విధానంలో అభ్యాసి మేధాశక్తి దివ్యజ్ఞాన శక్తిగా మార్పుచెందేటంత వరకు అద్భుతంగ వృద్ధి చెందుతుంది. తగినంత సునిశితత్వం ఉన్నవాడు తన అస్తిత్వంలో క్రమంగా వచ్చే ఈ మార్పును గమనించగలుగుతాడు.

మన ఈ పద్ధతిలో గురుదేవుల సహాయాన్ని సమృద్ధిగా పొందుతాము, అదే ఈ విధానములోని ప్రధాన లక్షణము. ఆధ్యాత్మిక యత్నంలో చివరివరకు సహాయమందివ్వడానికే ఈ సరళమైన ధ్యాన పద్ధతి నిర్దేశంపబడింది. పరీక్షించనిదే దీనిని నమ్మవద్దు. అన్వేషకులు

ప్రయత్నించి, అనుభూతి చెంది దీనిపై విశ్వాసముంచడానికి వీలుగా ఈ సహజమర్గము తెరచియుంచిన పుస్తకము వంటిది.

ఎవరైనను హృదయముతో ఈ విధానమును చూచినపుడు ఆశ్చర్యమునొందెదరు. ఇపుడు ది తత్వప్రాప్తి చాలా సులభమైనది. ఇది చాలా కష్టమైనదను పాత అభిప్రాయము యిప్పుడు తుడిచి పెట్టుకొని పోయినది. సహజమార్గ విధానమని పిలువబడుచున్న ఈ సాధనా విధానములో ముఖ్యమైన ప్రాణాహుతి ప్రసారమను ప్రక్రియవలన పని సులభమైనది.

అనంతుని లేదా సత్ తత్వమును ప్రాప్తించుకొనుటకై నాచేప్రతిపాదించబడిన పద్ధతి సహజమార్గముగా ప్రసిద్ధిచెందినది. దురదృష్టవశమున సత్ తత్వమును ప్రాప్తించుకొనుట సామాన్య మానవుని శక్తికి అతీతమై బహుకష్టమైనదిగా యింతవరకు భావించబడినది. మత పెద్దల బోధనలు మరియు ప్రవచనముల అనుచిత ప్రచారమువలన, ఈ దురభిప్రాయము ప్రతివాని హృదయములోను అంతర్గతముగా స్థిరపడి, ఉన్నతమైన ఆశయములను అపేక్షించుట యించుమించు ప్రతివాని హృదయములోను నిర్వీర్యమైపోయినవి.

నిజము చెప్పవలెనన్న ప్రకృతి యొక్క సరళతే ఒక తెరగా మన పురోగతిలో ప్రతిబంధకమైనది. సహజమార్గ విధానములో ప్రశిక్షకుని ప్రాణాహుతి సహకారముతో ఈ శ్రమతోకూడిన కార్యమును సులువుగా నిర్వర్తించవచ్చును. మన ఆలోచనలు మరియు చేతలవలన కలిగిన భావముద్రలు మనసునుండి తొలగించినపుడు యోగము స్థిరపడుట ప్రారంభించును. సహజమార్గము ప్రారంభమునుండి దీనితోనే కొనసాగును.

సహజమార్గ శిక్షణా పద్ధతిలో, పతంజలి మహర్షి చెప్పిన యోగ పద్ధతిలోని ఏడవమెట్టు అయిన 'ధ్యానం' నుండి ప్రారంభిస్తాం. ధ్యానాన్ని అభ్యసించడానికి మనసును ఒకే బిందువు దగ్గర నిలిపి ఉంచుతాం. ధ్యాన దశకు ముందు ఉండే ఆరు దశలనూ మనం వేర్వేరుగా తీసుకోం. కాని ధ్యానసాధన చేస్తూ వెళ్తే, అవి వాటంతట అవేఆచరణలోకి వస్తాయి. ఆ విధంగా మన కాలమూ, శ్రమ ఎంతో ఆదా అవుతాయి.

"సహజ మార్గ" పద్ధతిలో శిక్షకుడు, అభ్యాసి అభివృద్ధి మార్గములో పొందే అడ్డంకులను తొలగించుతూ, దివ్య తేజస్సును అతనిలో ప్రసరింపజేస్తాడు. అదే అభ్యాసి స్వయంగా పొందటానికి వందల ఏళ్ళు పట్టవచ్చు. అదికాక తనను పరిశుద్ధ పరచుకోవటంలో తరచూ విఫలం అవుతాడు. మనం హృదయం మీద ధ్యానంతో మొదలెట్టి, ధ్యాన విషయాన్ని సూక్ష్మాతి సూక్ష్మంగా వుంచుతాము. పూర్వపు ప్రమాణముల ఆధారంగా శ్రీ రామానుజాచార్యులు స్థూల రూపములపై ధ్యానమును నిషేధించారు.

SHAB-E-QADR

షాబ్-ఎ-ఖాదిర్ దీనిని భాషాపరంగా అనువదించ వలెనన్న మహారాత్రియని అనువదించవలెను. రమ్జాన్ సమయములో ఇది వచ్చును. యీ రాత్రి భగవంతుడిని స్మరించినట్లయిన సహస్ర రాత్రులు భగవంతుడిని స్మరించిన ఫలితము వచ్చును. యీ మాటను, ఉర్దూ, పర్షియన్ భాషలలో ఆధ్యాత్మికపరంగా , ఉపయోగింతురు.

SALIK ముందుకు (సాగినవాడు) ప్రయాణించినవాడు

ఫలములు ఆయిన అత్యంత దైవిక శ్రద్ధ, సంతృప్తి వీటిని పొందడం అభ్యానికి సంతోషదాయకము. కాని, దీనికి ముందు చెప్పిన స్థితిలో భయభక్తులతో కూడిన గౌరవముంది. "పరమాత్ముని సాన్నిహిత్యాని"కి సంబంధించిన సంతోషకర వార్తను అది అందచేస్తుంది. ఈ పరమాత్మునితో సాన్నిహిత్యము, స్నేహము వల్ల సాలిక్ (ఈ పథములో స్థిరపడి, చాలాముందుకు సాగినవాడు), ఆ పరమాత్మ తేజస్సును వరంగా పొందుతాడు. పరమాత్మ తేజస్సుకు, పరమాత్మ గుణాలకు చాలా తేడా వున్నది. హనుమంతుని వినయ గుణాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నప్పుడు ఎవరైనా ఆనందం పొందకుండ వుంటారా ? ఎవరై నా జ్ఞాపకము చేసినప్పుడే వారికి మన ధ్యేయం మామిడిపండు తినడమా, లేక చెట్లు, ఆకులు లెక్క పెట్టడమా? నిరాశ నిస్పృహలున్నప్పటికి, డాంబికులైన యితరులు చేయలేని పనులను ఒక 'సాలిక్' చేస్తే, అది గొప్ప కార్యసిద్ధి కాదా ? తన సేవకుడై న వాడు, తన ఎదుట, వెనుక, వానికున్న శక్తిని గురించి డాంబికాలు పలుకుతూ వుంటే, అతని గురుదేవులకు ఎంత అసహ్యము కలుగుతుంది ? ఎంత

కోపం వస్తుంది ? వాని పొగరు వలన, గురుస్థానాన్ని దురాక్రమించడం వలన అతడు అతని స్థితి నుండి తొలగింపబడడం అత్యంత సంభవం.

SAINTLINESS పవిత్రత

మానవ జీవన విలువలను సంరక్షించుకొనుటకు, ఎదుటి వారు మనకై వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించారా లేదా అనే పట్టింపు లేకుండా, మానవాభ్యుదయమునకు మన విధి మనం నిర్వర్తించాలి. కొద్దిగా కష్టనష్టాలుండి త్యాగాలు చేయవలసివచ్చినా, యిదియే మనము సాధించవలసిన మహోన్నతమైన నీతి అనేది నా నమ్మకం. ఇది పవిత్రత లో ఒక భాగం.

SALVATION జన్మరాహిత్యము

మన ముందున్న సమస్య బాధాదుఃఖముల నుండి తప్పించుకొనుట కాదు; బాధా దుఃఖములకు అసలు కారణమైన సంస్కారబంధమునుండి విమోచనము పొందుట సంస్కార బంధమునుండి విడుదల పొందుటే మోక్షము. మోక్షము కంటె భిన్నమైన తాత్కాలిక జన్మరాహిత్యము (Salvation) పునర్జన్మ క్రమము యొక్క అంతము కాదు. అది యీ భ్రమణమునందొక తాత్కాలిక విరామము మాత్రమే. అది కొంతకాలము వరకే యుండెడి జననమరణ క్రమమునందలి అల్పవిరామము, దాని తర్వాత మనము మరల భౌతిక రూపము ధరింతుము. మనము మోక్షమును పొందిననే గాని అనంతమగు పునర్జన్మవృత్తము విచ్ఛేదము కాదు. అది మన సమస్త బాధ, దుఃఖముల పరిసమాప్తి. మోక్షము కంటె తక్కువైన దేదియు మన గమ్యము గాజాలదు. అట్టిమోక్షమునైనను జీవిత చరమ గమ్యముగా గల వారిని మనము కొలది మంది మాత్రమే చూచెదము. ఈ గమ్యము కూడ ఆధ్యాత్మికోన్నతి యందు ప్రథమ సోపానమే. ఈ మట్టమునకంటే మనము క్రిందనున్నచో జీవితసమస్య పూర్తిగా పరిష్కారము కాకుండును. మోక్షము వలదనువారు కొందరున్నారు. మరల మరల ఈ భువిపై పుట్టి భక్తిపాటించుటే వారభిలషింతురు. వారి జీవితలక్ష్యము అనిశ్చితము, అనిర్దిష్టమును. భక్తికి అతీతమైన దేదియు వారు తమ లక్ష్యము కాదందురు. వాస్తవముగా వారు భక్తుని స్థితికి సంబంధించిన సమ్మోహక ప్రభావముచే ఆకర్షింపబడి అట్టి స్థితియందు కలకాలము

చిక్కువడియుండుటకు ఇష్టపడెదరు. తమ తృప్తికొరకే వారట్లు చేయుదురు. చిక్కులలో ముడిపడి యున్నంత కాలము శాశ్వత బంధమునుండి విడుదలపొందుట అసంభవము. బంధవిముక్తియే ఆత్మ యొక్క సహజవాంఛ. బంధములనుండి తన్నుతాను విడిపించుకొనుటకు ఇష్టపడని వానికి పరిష్కారము లేదు

దివ్య పురుషుని ఉనికి కారణంగ ముక్తి యీనాడు చాల సులభం అయింది. సామాన్యముగ ప్రజల భావం ముక్తికి అతీతంగ పోదు. దానినే వారు మానవునికి సాధ్యమగు అంతిమ అవధిగా భావిస్తారు. కాని అది తప్పు అభిప్రాయము. వాస్తవానికి ముక్తి అనేది దివ్య పథంలో అత్యంత నిమ్న సిద్ధి. అందువలన అది పసిబిడ్డ ఆడుకునే ఆటబొమ్మ వంటిది మాత్రమే. దానిపై సాధించవల్సినది యింకా చాలా ఉంది. అనంత సాగరం యింకా ముందున ఉంది. అది ఒక అనంత విస్తారము. నీ దృష్టిని "దాని" పై మాత్రమే నిలిపి ఉంచి దానిని కనుగొనడానికి మరింత ముందుకు పయనించాలి.

మతపరమైన సాధనల్లో అనేకమైన వాటికి సామన్యంగ మోక్షమే అంతిమ ధ్యేయంగా భావించబడుతోంది. కాని మోక్షాన్ని రెండు విధాలుగ అంటే తాత్కాలిక జన్మ రాహిత్యంగాను, ముక్తిగాను వివరించవచ్చు. తాత్కాలిక జన్మ రాహిత్యం అంటే జనన మరణాల సామాన్య క్రమంలో అదొక తాత్కాలిక విరామ స్థితి. జనన మరణ సామాన్య క్రమంలోని యీ తాత్కాలిక విరామ స్థితి సాధకుడు పొందిన స్థితిని అనుసరించి భిన్నమైన కాలపరిమాణాలకు విస్తరించి ఉంటుంది. ఆకాలంలో ఆత్మ పునర్జన్మ లేకుండ స్వేచ్ఛను అనుభవిస్తుంది. కాని ఆ గడువు ముగిసిన తరువాత, అది మళ్లీ భౌతిక రూపాన్ని పొందడానికి ఈ ప్రపంచంలోకి తిరిగివస్తుంది. ముక్తి విషయం అట్లుగాదు. ఒక్కసారి దాన్ని సాధించినపుడు, ఆత్మ మళ్లీ భౌతికరూపాన్ని పొందడానికి అవకాశం మిగిలి ఉండదు. ముక్తి అనేది అక్షరాల జన్మ, పునర్జన్మల పరంపర యొక్క అంతమే.

SAMADHAN

ఈ వెలుపలి ఘనస్థితినుండి మనము ఒకటి తర్వాత ఒకటిగా సూక్ష్మస్థితులు దాటుకొనుచు తిన్నగా కేంద్రము వైపు పోవుదుము. స్థూలశరీరమునుండి మనశ్శరీరమునకును, అటుపై కారణ శరీరమునకును పోవుదుము. అట్లే తక్కిన పొరలను దాటుచూ పోవుదుము. ఇందుకు సాధారణముగా అనుసరించబడు విధానము కర్మ, ఉపాసన, జ్ఞానము అని మూడుగా విభజింపబడినది. వివిధ మతములకు ఇది ఏకైక ఆధారముగా నున్నది. ఈ విషయమున సర్వత్ర అనుసరించబడు నాలుగు సాధనలు (సాధన చతుష్టయము) చాలవరకు ఒక్కటే.

ఈ సాధనలలో మొదటిది వివేకము. మనము ప్రపంచములో చాల వస్తువులను చూచుచున్నాము. కాని వాటి స్థితిని గమనించినచో అవి మార్పు చెందునట్టివని అనగా మనము సాధారణముగా పిలుచునట్టి మాయ యొక్క వివిధ రూపములే అవి అని గ్రహింతుము. ఈ తీరున లోతుకు వెళ్ళి దీనియంతు తేల్చవలెనని మనమంతరంగమున ఉత్సాహము చూపుదుము. ఇట్లు మన దృష్టి మార్పు చెందునట్టి వస్తువుల మీదనుండి ఆ మార్పులేని, శాశ్వతతత్వముపైకి మరలును. ప్రాపంచిక వస్తువులపై ఆసక్తి పోవును. వాటితో మనకు చతుష్టయములోని రెండవదియగు వైరాగ్యమునకు తీసికొనిపోవును. ఇతర కారణములవలన కూడ వైరాగ్యస్థితి రావచ్చును. ఉదాహరణకు ప్రాపంచిక వస్తువులను మనసుతీరా అనుభవించిన మీదట కొన్ని సమయములందు మనము ఆంతరంగికముగా వాటి యెడ విముఖత్వము చెందెదము. అట్టి తరుణములలో మన దృష్టి స్వాభావికముగానే ఒక ఉన్నతాశయముపైపు మొగ్గు చూపగా మనము దైవచింతనకు జాగృతమైనట్లు అనుభూతి చెందెదము. రెండవది ప్రపంచములోని దుర్మార్గము, విశ్వాసద్రోహములవలన గాఢముగా విచలితమైనచో మనము విసుగు పుట్టి, ఆంతరంగికముగా ప్రాపంచిక వస్తువులపై విముఖత్వము చెందెదము. అసంతృప్తి, వైరాగ్య భావములు మనము మన సన్నిహితులను పోగొట్టుకొని, వియోగ దుఃఖములో వున్నపుడును కలుగును. కాని అట్టి సమయములందు

కలిగిన వైరాగ్యము ఎప్పుడోకాని నిజమైనదిగాను, స్థిరముగా నిలుచునదిగాను ఉండదు. ఆ కష్ట పరిస్థితులు పోవుట తోడనే అవియును మాయమగును.

కబీరుదాసుని చూడవలెనని యొకడు అతడు కబీరుదాసు గృహమును వెళ్ళినట్లు కథ యొకటున్నది. అతడు కబీరుదాసు సమీపించి అడుగగా కబీరు తన బంధువులలో ఒక చనిపోయినందున వానిని దహనము కావించుటకై శ్మశానవాటికకు పోయెనని తెలిపెను. కాని, అతడు కబీరుదాసుని ఇంతకు మున్నెన్నడును చూడకపోవుటచే అతనిని అందరిలో గుర్తించుట కష్టమని తలచెను. అందుచే అతనిని సులువుగా గుర్తించుటకై ఒక ఉపాయము చెప్పిరి. శ్మశానవాటిక యొద్దనున్న వారందరి ముఖము చుట్టును వున్న తేజోమండలము చూడమని చెప్పిరి. శ్మశానవాటికకు పోవునపుడా పరివేషములు అందరి ముఖముల చుట్టును ప్రకాశమానముగా కాన్పించును. రానురాను అవి కాంతి తరిగి, చివరకు వారు తిరిగివచ్చునంతకు మటుమాయమగును. కాని, కబీరు ముఖమును చుట్టియుండు పరివేషము మాత్రము సర్వదా ఒకేకాంతితో ప్రకాశించును. దీనిని బట్టి అట్టి హఠాత్సంభవముల మూలమున కల్గెడి వైరాగ్య భావము సాధారణముగా క్షణికమనియు, అది పరిస్థితులలో మార్పువచ్చిన తోడనే మారిపోవుననియు తెలియును. ఏలయన, ఆ హఠాత్తయిన ఆఘాతము తాత్కాలికముగా వైరాగ్య భావమును కల్గించినప్పటికిని, ఆశలు, భోగలాలసతలు బీజరూపమున నింకను హృదయాంతరమున గాఢముగా నాటుకొని యుండి, అనుకూల వాతావరణమేర్పడిన వెంటనే భేదించుకొని పైకి రావచ్చును. యథార్థరూపమున కలకాలముండెడి ఫలితములతో వైరాగ్యభావమును పెంపొందించుకొనుట కేవలము అంతరంగమును పూర్తిగా పరిశుద్ధపరచి, తగినరీతి సమతాభావము నెలకొనజేసిన మీదటనే వీలగును.

వేదాంతులు వైరాగ్యమును మరియొక రకముగా సాధన చేసెదరు. కనిపించునదంతయు మాయయనియు, అందుచేత క్షణికము, అబద్ధము అనియు భావించి, మూలసత్వము, బ్రహ్మమని వారు ఊహాకల్పిత నిర్ణయమునకు వత్తురు. అది కేవలము

బాహ్యకర్మలలోను, అలవాట్లలోను మాత్రమే మార్పు తెచ్చునట్లుగా తమ భావనకు బలము నిచ్చుటకు వారు తమ ఇచ్ఛాబలమును ప్రయోగింతురు. అందువలన, ఈ ఫలితము చాలవరకు బాహ్యమైనదే. దీర్ఘకాల నిరంతర సాధనల వలన అది యేకొద్దిగానో లోనికి ప్రతిబింబించవచ్చును. అనుభవముతో సాధించనిది, కేవలము కల్పనచేత బలవంతముగా కలిగినది యగు వివేకమునకు చక్కని ఆధారపీఠము లేదు. ఈ విషయమును తరచి పరిశీలించినచో వాస్తవముగా వివేక వైరాగ్యములు సాధనలు కావనియు, అవి కేవలము కొన్ని సాధనల ఫలితములనియు తెలియవచ్చును. భక్తి, ప్రేమ, స్మరణల వంటి కొన్ని యోగసాధనలను విడువక చేయునపుడు వివిధ దశలయందు వృద్ధిచెందెడి మానసికస్థితియే వివేకము లేక వైరాగ్యము. ఇంద్రియములన్నియు సమూలముగా పరిశుద్ధము కావింపబడిననే తప్ప వివేకము యథార్థముగా వృద్ధి పొందదు. మానసము చక్కగా క్రమబద్ధము, సుశిక్షితము కావింపబడి, అహంకారము పరిశుద్ధ స్థితిని పొందినపుడే ఇది సంభవించును. ఈ రీతిగా కోరిన ఫలితములను సాధించుటకు అనుసరించిన సాధనల ఫలితమే వివేకము. వేదాంతులు ద్వితీయ సాధనయగు వైరాగ్యము కూడ ఈ విధముగానే వివేకము యొక్క ఫలితమే. ఈ రీతిగా ఇవి యోగమున ప్రాథమిక సిద్ధులు మాత్రమే. అంతేగాని వివిధ దశలను సాధించు సాధనోపాయములు మాత్రము కావు. సత్యపథయోగవిధానమున వివేక వైరాగ్యములు అభ్యాసి పొందవలసిన సాధనలుగా చూడబడక అతని పురోగమన అవసరమున తమంతతాముగా ఉత్పన్నమగుటకు వదలివేయబడును. వేదాంతుల తృతీయ సాధనగా పిలువబడునట్టి దానినుండి ఇది ఆరంభమగును. అది షట్సంపత్తి యనబడు ఆరు విధములైన ఆధ్యాత్మిక సిద్ధుల రూపముననుండును. వీటిలో మొదటిది శమము. ఇది ప్రశాంతతకు, నిశ్చలతకు దారితీసెడి ప్రశాంత మానసికస్థితి. మనము దీనిని సాధించినచో వివేక వైరాగ్యములు తమంతతాముగా కలుగును. వైరాగ్యమును సర్వము మిథ్య అను భావముతో చూచుట నా ఉద్దేశ్యమున కష్టమైన పద్ధతి. ఏలయన, ఇందులో నీవు నిషేధాత్మక దృక్పథము చేపట్టి, నీ దృష్టికి వచ్చిన ప్రతిదానిని తిరస్కరించవలెను. అట్లుగాక నిశ్చితాత్మక దృక్పథముతో ఒకటే విషయమును సత్యమని గ్రహించి, హృదయపూర్వకముగా దాని నంటిపెట్టుకొనియున్నచో

ఇతర విషయములు సహజముగానే అప్రధానములయి పోవుటతో క్రమేపీ నీవు వాటిని గమనించనే గమనించని స్థితికి వస్తువు. ఇందుమూలమున వాటితోటి నీ సంబంధము క్రమముగా మాసిపోవుట ఆరంభమగును. దానితో అతి సులభ మార్గమున వైరాగ్యసాధన సాధ్యమగును. ఇట్లు యోగాభ్యాసమున ప్రాథమిక విషయమే మన నిలకడలేని మనస్సును సరిగా క్రమబద్ధము చేయుట. మనస్సు పెక్కు భావములను, యోచనలను పుట్టించును. ఇంద్రియములకు, మానసికశక్తులకు ఉద్వేగము కల్గించును. శరీరమును కార్యోన్ముఖము కావించును. ప్రతిమేలును, కీడును మనస్సునందే ఉద్భవించును. మనస్సే మన సమస్త భావములను, ఉద్రేకములను, ఉద్వేగములను పాలించును.

వేదాంతుల తృతీయ సాధనవిశేషమగు షట్సంపత్తిలో మొదటిదైన శమమునుండి సాధన మొదలిడుదుము. అట్లు మొదలిడి, మనస్సును క్రమబద్ధము చేసి, చక్కగా రూపొందించుటపై మనదృష్టిని కేంద్రీకరింతుము. ఇది సమర్థుడయిన గురువర్యుని నుండి, ప్రసారితమైన శక్తిమూలమున తేలికగా సాధించబడును. సత్ తత్వము నిత్యమునైన ఒకే పదార్థముపై మన మనస్సును నిలిపి, తదితరములన్నింటిని సరకు చేయక పోయినచో ఇంద్రియ నిగ్రహము (దమము) తనంత తానుగానే సమకూరును. సాధారణముగా చాలమంది మహర్షులీపద్ధతినే అవలంబింతురు. కొన్ని తెగలకు చెందిన వారు కర్మనుండి శమమునకు పోజూతురు. ఇతరులు భక్తిద్వారా శమమునకు పోజూతురు. ఇంకను కొందరున్నారు. వారు వీటి రెంటిని వీడి జ్ఞానమార్గమును చేపట్టిపోవుదురు. నిజమునకు కర్మ, ఉపాసన, జ్ఞాన మార్గమును ఒకదానికంటే ఇంకొకటి వేరైనదికాదు. అవి పరస్పరము సన్నిహిత సంబంధము గలిగి అన్నియును ఒకేస్థితి యందిమిడి యున్నవి. ఉదాహరణముగా ఉపాసనమందు మనస్సును నిగ్రహించునది కర్మ; నిగ్రహ మానసికస్థితి ఉపాసనము; దాని యెరుకయే జ్ఞానము. జ్ఞానమందు ఆలోచనా క్రమము కర్మ; ఆలోచించెడి విషయముపై నిలకడ పాటించుట ఉపాసనము; తత్ఫలమగు స్థితియే జ్ఞానము. మరి కర్మపద్ధతియందు ఆచరణగూర్చి తీర్మానించుకొనుట కర్మ; దానిని ఆచరణ లోనికి తీసికొనివచ్చుట ఉపాసనము; సాధితస్థితిని

గూర్చిన యెరుకయే జ్ఞానము. ఈ విధముగా సత్యపథ శిక్షణా విధానమున అవి యన్నియు అత్యంత సమర్థవంతముగాను, సమిష్టిగాను తీసుకొనబడినవి. తద్వారా నిజమైన వివేక, వైరాగ్య స్థితులు తమంతట తాముగానే లభించును. వివేక వైరాగ్యములను చేకూర్చని యే సాధనవల్లను నిజముగా ప్రయోజనము లేదు. మరియు, ఒక వ్యక్తి తన తప్పులు, లోపములు గుర్తించుట ప్రారంభించి తన హృదయాంతరమున వాటికై పశ్చాత్తాప పడుటయే వివేకము యొక్క వాస్తవరూపము.

మొదట రెండు సంపత్తులగూర్చి ప్రస్తావించితిమి. ఇప్పుడు మనము మూడవదియగు ఉపరతి సంపత్తికి వత్తుము. ఉపరతి యనగా ఆత్మ నిస్సంగత్వము. ఈ స్థితియందు మానవుడు అన్ని కోరికలకు, పరలోకమునకు సంబంధించిన కోరికలకు కూడ అతీతుడై యుండును. ఈ ప్రపంచమున నేదియు అతనిని ముగ్ధుని కావింపదు; ఆకర్షింపదు. అతని మనస్సు సర్వదా ఒకేదానిపై కేంద్రీకృతమై యుండును - అదే వాస్తవము. ఇది వైరాగ్యస్థితికంటె భిన్నము. వైరాగ్యము ప్రాపంచిక విషయములపై వైముఖ్య భావమును కల్గించగా ఉపరతి స్థితియందు ఆకర్షణ వికర్షణ భావములు రెండును కానరావు. వాస్తవముగా ఉన్నతతరమును, ఉదాత్తతరమును అయిన ఈ స్థితి యొక్క అసంపూర్ణ రూపమే వైరాగ్యము. ఈ దశయందు మన మనస్సు, ఇంద్రియములు సమగ్రముగా పరిశుద్ధగును. సమస్త బాహ్య వస్తువుల మీదను విసుగు జనించి, అవి ఏ మాత్రము గమనింపవలసినవి కావని భావించుచు వాటినుండి దూరమయిపోవుదుము. ప్రాపంచిక సంబంధము వలని ప్రభావమునుండి మనము స్వేచ్ఛపొందుదుము. అట్టి వానికి స్వర్గ సౌఖ్యముల మీదకూడ వ్యామోహము లేదు. తాత్కాలిక జన్మరాహిత్యము, మోక్షము లేక తదితర పరమోద్దేశ్యముల చేత కూడ అతడాకర్షింపబడడు.

నాల్గవ సంపత్తి తితీక్ష. ఈ దశయందు మానవుడు తనకు దేవుడిచ్చిన దానితో సంపూర్ణ సంతృప్తి పొందియుండును. బాధావమానములు, దూషణ భూషణములకు సంబంధించిన భావనలు అతనిలో వుండవు.

అయిదవది శ్రద్ధ. ఇది చాల ఉన్నతమైన స్థితి. శ్రద్ధయను అధ్యాయమున చర్చించిన ప్రాథమిక కృత్రిమ విశ్వాసము కంటే ఇది కడు భిన్నమైనది.

చివరిది సమాధానసంపత్తి. ఇది ప్రభుని యిచ్ఛతో సమాధానపడి, ఆ ఎరుక కూడ లేకుండ ఉండుస్థితి. ఈ దశయందు మానవుడు ఆ సర్వోత్కృష్ట ప్రభునికి సంపూర్ణముగా భక్తుడై ఇతరాలోచన లేమియు లేకుండును.

మనము తృతీయ సాధనలోని వివిధ స్థితులను చర్చించితిమి. ఇప్పుడు చతుస్సాధనములలో చివరిదయిన ముముక్షుస్థితిని గూర్చి ముచ్చటింతము.

ఈ దశకు వచ్చినపిమ్మట మానవుడు సాధించవలసినది పరతత్వముతో సన్నిహిత సమ్మేళనము పెంపొందించుకొనుట లేక రూపరహిత స్థితిలో ఐక్యము సాధించుట తప్ప ఇంకేమియు లేదు. ఇది శాశ్వత సత్వప్రాప్తియందు సాధ్యమగుదశ. ప్రాచీన యోగపద్ధతిలోని ప్రాథమిక సాధనలను శ్రద్ధతో అనుష్టించి దీనిని సాధించనగును. ఈ పాత పద్ధతికి భిన్నముగా ఆధునిక సహజమార్గ విధానము అష్టాంగ యోగమునందున్న వివిధ దశలను ఒకదాని తరువాత ఒకటిగా, విడివిడిగా తీసుకొనదు. ఈ విధానమున ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులన్నియు ధ్యాన పద్ధతినందు ఒకేమాటు చేపట్టబడుచున్నవి. ధ్యానము మనలను క్రమేపీ ఏకాగ్రతకు లేదా సమాధిస్థితికి కొనిపోవును. ఇట్లు యోగమున అంతిమ దశయగు సమాధిస్థితికి సహజముగానే మనము చేరుకొందుము.

SAMADHI సమాధి

ధ్యానం మనల్ని ఏకాగ్రత లేదా సమాధి స్థితికి నడిపిస్తుంది. ఈ విధంగా మనం సహజంగా సమాధికి వెళ్తాము, ఇది యోగా యొక్క చివరి దశ.

మేధావులు సమాధికి ఎక్కువ ప్రాముఖ్యమిచ్చిరి. అది సర్వ కార్యకలాపముల లక్ష్యమని కూడా కొందరు పేర్కొనిరి. వారు సత్యతత్వమును గమనించలేదు. మనము "సత్యము" అని పలికిన ప్రవాహము సున్నితము, మృదువుగ ఉండును. కాని మనము

“సమాధి” అని పలికిన “ధి అను దానిలో ఒత్తిడి ఉన్నది. అనగా ఆ మాటలోనే హెచ్చు తగ్గులు, ఎగుడు దిగుడులు ఉన్నవి. ప్రకృతిలో హెచ్చు తగ్గులులేవు. ఈదుట మునుగుట అనునవి వేర్వేరు విషయములు. నదిలో ఈదుట మనకు తెలుసు. నేలమీద ఈదుట మనము మొదట నేర్చు కొనవలెను. ఆ తరువాత మునుగుట, నీవు సమాధి స్థితిలో నీటిలో మునగవలెనన్న 'ధి'లో నున్న హెచ్చు తగ్గులు నీవు పూర్తిగా మునుగుటకు వీలు పడనీయదు. నా పద్ధతిలో సమాధి అను మాటకు అర్థమిచ్చెదను. దానిని యీ విధముగా చెప్పగలను. “సమ+ఆధి” సమ అనగా సమతులము - సమస్థితి (Balanced) "ఆది” మొదట ఉన్న అనగా మొదట ఆదిలో ఉన్న పరిస్థితి. ఆ పరిస్థితి మనము యిక్కడికి మొట్ట మొదటి సారిగ వచ్చినపుడు అని అర్థము. యిప్పుడు దానిని ఉపయోగించుటకు మనము “ఆధి” అను మాటను “సమ” అను మాటకు అతికించవలయును. మనము యీ విషయమును కూడా మన ప్రయత్నమునకు లాభదాయకముగ చేసితిమి. అందువలన "ఆధి” “సమ” స్థితికి పోవుటకు సాధన మగును (Instrument) ఇప్పుడు నా అనుభవమును తెలిపెదను. అది మనిషి తిమ్మిరెక్కిన స్థితిలో మేల్కొనుట. వంటిది. యీ తిమ్మిరి స్థితి తెరవెనుకనుండును మరియు కార్యక్రమము నిరాటంకముగ కొనసాగును. మరొక మాటలో అది స్పృహలేని స్థితిలో స్పృహ యిట్టి స్థితిలో ఉండిన వ్యక్తి దైవకార్యమును తన స్వీయ కార్యమును (ప్రాపంచిక వ్యవహారమును) అత్యంత చాక చక్యముగ నిర్వర్తించగలడు. నా అభిప్రాయములో యీ స్థితి కొరకు దేవతలు కూడా ఆరాటపడెదరు. కాని అది మానవుల వంతుకు మాత్రమే దక్కును దానికి పైన ఏమి ఉన్నది, దానిని కేవలము మౌనము మాత్రమే వర్ణించగలదు. దాని తరువాత ఒకటి ఉన్నది. దానికి నేను మౌనము (నిశ్శబ్దము Silence) అను మాటను ఉపయోగించినట్లయిన అది “సత్యవస్తువు" నకు అపచారము అగును (ధూషణ). ఆకలిలో మరణించుట దైవత్వము కాదు.

Samadhi - Nirvikalpa Samadhi నిర్వికల్ప సమాధి

నిర్వికల్ప సమాధిని గురించి అడిగావు. సహజంగా అది ఒక యోగసిద్ధి; కాని అది నీ సమస్యను పరిష్కరించదు. అది నిన్ను తాత్కాలిక జన్మరాహిత్యస్థితికి తీసుకురాగలదు.

కాని "సత్యోదయము"లో చెప్పినట్లుగ ముక్తి అనేది వేరొక విషయం. దైవంతో సమానంగ అత్యంత సూక్ష్మతను పొందినప్పుడు మాత్రమే నీవు ముక్తికి అర్హుడవని భావించవచ్చు. మన అభ్యాసంలో దానికే ప్రయత్నించడం జరుగుతుంది.

నీవు నిర్వికల్ప సమాధిని పొందినావనుకుందాం. అప్పుడు కూడ కల్పన ఏదో ఒక రూపంలో మిగిలే ఉంటుంది. అంతేకాక దానిలో పొందిన జడస్థితి నిరంతరం కొనసాగడం సాధ్యం కాదు. ఎందుచేతనంటే మన కర్తవ్య బాధ్యతలను కూడ శ్రద్ధతో నిర్వహించాల్సి ఉంటుంది కనుక. వాటిని కూడ పట్టించుకోకుండా వుంటామనుకుందాం. అప్పుడు కూడ దేహాన్ని కాపాడుకోవలసిన పవిత్ర కర్తవ్యమొకటి మనకింకా ఉంది, పరిపూర్ణత్వాన్ని పొందడానికి అది కూడ తప్పనిసరిగ అవసరం. ఒకేస్థితి నిరంతరం నెలకొని ఉంటే వాస్తవానికి దాన్ని గురించి శ్రద్ధ వహించం.

Samadhi - Sahaj Samadhi సహజ సమాధి

మనం సర్వదా ప్రాపంచిక పనులు, కర్తవ్యాలలో నిమగ్నులమై ఉన్నప్పటికి పరిశుద్ధము, సరళము అయిన సత్త్వముతో ప్రతిక్షణం అంటిపెట్టుకొని ఉండడమే నిజమైన సమాధి స్థితి. దానినే సహజ సమాధి అంటాము. అది ఒక మహోన్నత సిద్ధి, నిర్వాణానికి అసలు ఆధారం. దాని యోగ్యతలను మాటలలో వర్ణించలేము. కాని దానిలో వసించు వ్యక్తి దానిని గ్రహింపగలుగుతాడు. దాని పేరు సూచిస్తున్నట్లుగ అదేమంత సులభం కాదు. సంత్ కబీరు దానినిగురించి ఎంతో గొప్పగ చెప్పడం జరిగింది. అదే పొందయోగ్యమైన విషయం.

Samadhi - Samadhi Forms సమాధి- సమాధి రూపాలు

సమాధి మూడు రకములు. మొదటి దానిలో మానవుడు తన్ను తాను కోలుపోయినట్లుగాని, మునిగి పోయినట్లుగాని భావించును. అతని యింద్రియజ్ఞానము, భావములు, ఉద్రేకములు తాత్కాలికముగా నిశ్చైతన్యములు కావింపబడుటతో అప్పటికి మాత్రమవి చచ్చిపోయినట్లుండును. అతడు మృతప్రాయమైన నిద్రావస్థలోనుండి, యేమియు

నెరుగని వానివలె నుండును. రెండవ రకమునందు మానవుడు ఒక అంశము మీద గాఢముగా మనస్సు నిలిపినవాడు ఐనప్పటికిని, అందు నిమగ్నమైనట్లు అనుభూతి చెందడు. దీనిని ఎరుకలేని స్థితిలోని ఎరుకగల స్థితిగా వర్ణించవచ్చును. స్పష్టముగా అతనికి ఏ ఎరుకయు లేదుగాని ఛాయారూపమాత్రమై లోన ఎరుక కలదు. ఒకడొక సమస్యనుగూర్చి దీర్ఘముగా ఆలోచించుచు వీధివెంబడి పోవుచుండును. అతడందులో సంపూర్ణముగా నిమగ్నమైపోయి, ఇతరమేదియు గుర్తించుటలేదు. దారిలో దేనినీ చూచుట కూడలేదు. చుట్టును వినవచ్చు శబ్దములను కూడ వినుట లేదు. అతడొక స్పృహలేని మానసిక స్థితిలో సాగిపోవును. అయినప్పటికిని అతడు దారి ప్రక్కనున్న చెట్టును ఢీకొనడు; ఆ దారివెంట వచ్చు మోటారుకారు అతనిని పడగొట్టుటయు లేదు. అతడు తనకు తెలియకుండగనే ఈ అవాంతరములను గమనించి, తదనుగుణముగా ప్రవర్తించుచున్నాడు. ఈ చర్యలనతడు గమనించుటలేదు. ఇది స్పృహలేని స్థితిలోనే స్పృహగల ఒకానొక స్థితి. ఈ మానసిక స్థితియందు యితర వస్తువులగూర్చిన జ్ఞానము నిద్రాణస్థితియందు వున్నట్లు కనిపించి, మనస్సుపై ఎటువంటి ప్రభావము లేకుండును. మూడవ రూపము సహజసమాధి రూపము. ఇది మనస్సును కేంద్రీకరించుటయందు అత్యుత్తమ పద్ధతి. ఈ స్థితియందు మానవుడు తన పని తాను చూచుకొనుచుండును. మనస్సు కూడ పనిలో లీనమై యుండును. కానీ అతని హృదయాంతరాళములో సతతత్వముపైనే అతని మనస్సు లగ్నమై యుండును. అతని బాహ్యమనస్సుతో అతడు బయట పనులను చక్కబెట్టుచున్నాడు. అదే సమయమున అతని అంతర్మనస్సు దైవ సంబంధమైన ఆలోచనలతో నిండియుండును. అతడు ప్రాపంచిక కార్యములలో నిమగ్నుడై యున్నట్లు కనిపించినను అతడు సర్వదా సమాధిస్థితి యందుండును. ఇది అత్యంతోన్నతమైన సమాధిస్థితి. ఈ స్థితిని శాశ్వతముగా సాధించిన పిమ్మట చేయవలసినది బహుకొద్దిగా మాత్రమే ఉంటుంది.

SAMASAM సమసమం

మీ యొక్క అపారమైన దయ వల్ల, స్థితి మరియు స్థితిరహితం అనే ఆలోచన, విచక్షణ మిగల్లేదు. ఇప్పుడు, ఉన్నది ఉన్నట్లే అనే విధంగా మాత్రమే ఈ పరిస్థితిని అర్థం చేసుకోగలం. నేను తెలివైనవాడిని కాదు, పిచ్చివాడిని కూడా కాదు. వేరుగా ఉండటం లేదు, కలయిక కూడా లేదు. సంబంధం లేదు, విరక్తి కూడా లేదు మరియు ఏకాంతం లేదు, సమూహం కూడా లేదు. "ఏదీ దాగి లేదు మరియు ఏదీ వ్యక్తమవలేదు" అనేది ఇప్పుడున్న పరిస్థితి. పరిమితి మరియు అపరిమితం అనే ఆలోచన హృదయం నుండి అదృశ్యమైంది. కాలం మరియు కాలపరిమితి అనే భావన కేవలం ఊహాజనితం, మరియు అది అవగాహనకు అందడం లేదు. గతం, వర్తమానం మరియు భవిష్యత్తు ఒకే రూపాన్ని కలిగి ఉన్నట్లు అనిపిస్తున్నాయి. దీని నుండి నేను ఈ నిర్ధారణకు వస్తాను, నా కార్యక్షేత్రం లేదా కలయిక స్థానం, కాలం మరియు ప్రదేశం యొక్క బంధాల నుండి విముక్తి పొందిన ఆ బిందువు వద్ద ఉంది. మరియు నిజంగా, ఆ బిందువు యొక్క ఒక క్షణకాల దర్శనం కలిగినప్పుడు, దాని పరిస్థితి (మాటలతో గానీ, కలంతో గానీ వ్యక్తపరచలేనిది) సమసమంగా, మరియు బంధాలు లేనిదిగా అనిపిస్తుంది. ఓర్పు మరియు సంతృప్తి ఖచ్చితంగా అనుభూతి చెందుతున్నాయి, మరియు లొంగిపోవడం, శరణాగతి అనే భావన తీవ్రంగా ఉంది

SAMAVASTHA

మెదడు మాత్రమే ప్రతిదాని గురించి ఆలోచిస్తున్నప్పుడు మనం హృదయాన్ని ఎందుకు ధ్యానిస్తాము? హృదయం అనేది మనస్సుకు పని చేసే క్షేత్రం, మరియు శరీరంలో మరియు మెదడులో ఉన్న అన్ని పాయింట్లు, దాదాపు అన్నీ, గుండెలో కనిపిస్తాయి మరియు దానిపై ధ్యానం చేయడం ద్వారా, ఆ (పాయింట్ల) బిందువులన్నింటినీ శుద్ధి చేయడంలో ఇది సులభతరం చేస్తుంది.

మనస్సు ఎప్పుడూ అలాగే ఉంటుంది. ఇది మనస్సు యొక్క కార్యాచరణ క్షేత్రంగా, సరిగ్గా అమర్చవలసినది హృదయం.

ఇది ఏవిధముగా సంభవించినదను విషయమును అర్థం చేసుకొనుట కష్టము కాదు. జడ అజడలను రెండింటినీ బంధించి వుంచిన అనుసంధానము దాని మూలము. ప్రకృతిలో విషమూ దానికి విరుగుడూ సాధారణముగా ప్రక్క ప్రక్కనే వుంటాయి. మనం జడత్వ స్థితిలో వున్నప్పుడు స్వాభావికముగానే అజడత్వస్థితిని గురించి ఆలోచిస్తాము. ఎందుకంటే అచేతన మూలములో వున్నది చేతనయే. అంతేగాక వీటి రెండింటికీ అంతర్గత సంబంధము వున్నది. మన మనస్సులో మెరిసిన మొదటి భావన మనం చేతనవైపు సాగి పోవాలని. ఇదే మన ప్రగతికి మొదటి మెట్టు అయినది. ఎత్తులో గాని, చాలా లోతులో గాని వున్న వస్తువును మన దృష్టి సరిగా గ్రహించలేదనే విషయము అందరికీ తెలిసినదే. కాని మానవుడు మధ్యస్థితిలో వుంచబడినందువలన మధ్యస్థగతి లేదా సమస్థితి ఇతనికి వచ్చినది. మనలో ఆ మధ్య బిందువు ఏమై వుంటుంది? అదే హృదయము. ఈ బిందువు వద్దనే మనము చేతన, అచేతనముల అనుసంధానమును స్పష్టముగా అనుభవింపగలము. ఇందువలననే హృదయము మీద ధ్యానము చేయుట బహు ప్రయోజనకారి. మనకై మనమే పూనుకొనినామో లేక పరిస్థితులే మనలను ఆ వైపునకు త్రోసినవో, కారణమేమైనా, మనం చైతన్యం వైపు మొగ్గు చూపుతున్నాము. కాని చైతన్య భావము వున్నంతవరకు ప్రాపంచిక భావన వుంటుంది. దీనినే బూటకపు ద్రష్టలు జ్ఞానమని అన్నారు.

మనము సామాన్యముగ హృదయమందు ధ్యానము నిల్పెదము. హృదయము రక్తప్రసారణ కేంద్రము. రక్తమును పరిశుభ్రము చేసి వివిధ నరములకు, కణములకు అది ప్రసారము చేయును. ఇప్పుడు ధ్యాన కేంద్రముగా హృదయమును తీసికొన్నాము. శరీరమున ప్రవహించు రక్తమంతయు తత్ప్రభావము కల్గియుండును. మన ఆలోచనలవల్ల, వ్యవహారముల వల్ల ఏర్పడిన స్థాల్యము కరగిపోవును. హృదయముపై ధ్యానము నిల్పిన మొదటి దినముననే మనము పొందగల మొదటి లాభమిది.

శరీరమునందలి కొన్నిఅవయవములను నీవు ఎరుంగుదువు. గుండె కొట్టుకొనుట నీకుతెలియును. ఉచ్ఛ్వాస నిస్వాసములను గుర్తింపగలవు. వీనియన్నిటిని కొన్ని అవయవములు పనిచేయుచుండుటతో ముడిపెట్టెదవు. ఈ అవయవములన్నియుశరీరమందలి వివిధ స్థలములలో అమర్చబడినవనియు మీకు తెలియును. కాలేయము, హృదయము, ఊపిరితిత్తులు అననేమియో మీకు తెలియును. మీరు నిజముగా స్థూల శరీరము యొక్క పాత్రతో ఏకమై అభినయించుచున్నారు. ఇది తప్ప మీ మనస్సులో ఏమియూ నుండదు. నిజమైన వస్తుతత్వములు మీకు తెలియవు. ఈ నాటకములన్నియూ ఎక్కడ ఆడబడుచున్నవో మీకు తెలియవు. మీ భావములలోనే మీరెగురుచున్నారని మీకు తెలియదు. మీకు మీరే మార్గమును పూర్తిగా తప్పి చెడిపోయితిరి. ఇవన్నియూ ఎందువలన సంభవించినవి? అట్టి భావములు మనస్సులో మెరయనేల? వాని రాకకాధారమేమి? వీని కళ్ళెములన్నియూ నెవరి హస్తములందున్నవి? లేక వీని పరిపాలకుడెవ్వరు? హృదయమేగాని మరెవ్వరునూ కారు. మీకు మీరే హృదయమును ఈ విధముగా మార్చుకొని ఇట్టి ఫలితములను గొనిదెచ్చుకొంటిరి. దీని తరువాత ఫలితము కలతచెందుటమాత్రమే!

ఈ ఆలోచనలన్నియూ హృదయమువలన కలుగును. తరువాత మీ ప్రవర్తనలన్నియూ హృదయముచేత మాత్రమే ఆజ్ఞాపింపబడి క్రమపరుపబడును. మొట్టమొదటనే తెలివితక్కువగా చేసినచో చెడిపోవుటకునూ, తెలివిగా చేసినచో బాగుపడుటకునూ, హృదయమే బాధ్యత వహించును. అనగా అన్నింటికీ హృదయమేయజమాని. దానికదే అదుపులో పెట్టుకోగల వ్యవస్థ. మీలోగల హృదయ పరిస్థితి యిట్టిది. వివిధ మార్గములలో చిత్రవిచిత్రముగా అది పనిచేయుచున్నది. సృష్టి చేయు సంకల్పముతోనున్న సర్వశక్తిమంతుని ముఖ్య రక్తనాళము దానిగుండా పనిచేయుచున్నది. మీ హృదయము లోలకమువలె కొట్టుకొనుటకు కేంద్రాధోభాగమున అదృశ్యచలన ఫలితమేగాని అన్యము గాదు. అట్టి అదృశ్యచలనములతో సంబంధము కలిగియుండుటచే యధాశక్తిగా తన స్థలములో హృదయమును అట్టి పనియే

చేయుచున్నవి. ఆ విధముగా కేంద్రాధోభాగమున అదృశ్య చలనము చేయు పని ఎట్టిదో దాదాపు యిదియునూ అట్టిదే! ఓహో! చూడుడు! భగవంతుని అదృశ్య చైతన్యమునకు దృశ్యమాన రూపమిదియే! ఇది మహాసముద్రపు నీటిబొట్టు. ఇదియూ కేంద్రము నుండి వచ్చిన యొక అంశము మాత్రమే. పరిమిత భావముతో ఆ శక్తియే యిది. చైతన్యము అనంత శక్తివంతమైనది. పరిమితి మీ సంకుచిత స్వభావ ఫలితముగ నేర్పడినదే. అదృశ్య చలనములు ప్రపంచ సృష్టికి ప్రధాన నాళమునుండి అవతరించి, విశాలాకాశ వృత్తమునందు తుంపరలుగా వ్యాపించినవి. నిస్సందేహముగా వృత్తాకారములో తిరుగు ఈ చలనములు ప్రపంచమునేర్పరచినవి. మన చుట్టునూ 'సర్వ శక్తిమంతునిచే సృష్టింపబడిన ఆకృతులను అదృశ్య చలనములే అని గ్రహింపగలము. ప్రపంచములోనికి అత్యద్భుత ఫలితములను దెచ్చిన ఆ మహాశక్తితో మనకు సంబంధము గలదని యిది స్పష్టము చేయును. ఆ విధముగా ప్రపంచములోని సర్వ పదార్థములు ఒకదానికొకటి సంబంధము లేనట్లు కన్పించినను, తుదకివి యన్నియూ ఆ ఒకే వస్తువునకు సంబంధించియే యున్నవి. విశాలవృత్తము గుండా సంచరించు వానిలో మన హృదయముగూడ నొక భాగమని గ్రహింపగలము. మన సంకల్పశక్తి చేతనే మనము పరిమితులను కల్పించుకొంటిమి. అందుచేతనే మన హృదయము యొక్క అంతర్ వృత్తము, పైన చెప్పిన వానినుండి విడివడినట్లు కనుగొందుము. ప్రతీది ఈ ప్రాంతములో నుండునదే. జీవరాశులన్నియూ మార్పునొంది వాటి మూలమును చేరుకొన్నప్పుడు ప్రళయమువచ్చును.

SAMSKARAS సంస్కారాలు

మానవుడు తనకు తాను గొప్పవాడుగా రూపొందనూ వచ్చు లేక పతనమూకావచ్చు. ఇప్పుడది ఏవిధంగా జరుగుతుందో ఒక్క క్షణం ఆలోచిద్దాం. ప్రపంచం నల్లగాను, దట్టంగానువున్న సూక్ష్మాతి సూక్ష్మ పరమాణువులచే కూర్చబడి వుంది. కాని వాటి మధ్య అస్పష్టమైన కాంతి కూడవుంది. ప్రకృతి, పురుషుడు ప్రక్కప్రక్క వున్నాయనే భావాన్ని అది దృవపరుస్తుంది. దివ్యోన్ముఖులైడ్ విజ్ఞులు, వివేకవంతులు ప్రకాశవంతమైన ఈ భావాన్ని దృష్టిలో వుంచుకొని లాభాన్ని పొందుతారు. దీనికి భిన్నంగా భౌతిక విషయాకర్షణకి

లోబడినవారు, ఆ నల్లని పరమాణువులతో సంబంధాల నేర్పరుచుకొని దానివలన స్థూలతర ఫలితాలను సంతరించుకుంటూనే ఉంటారు. నిరంతరాలోచనా పరంపర ఫలితంగా అవి ఘనీభవిస్తాయి. ఆలోచనలు భావముద్రలనేర్పరుస్తాయి. అని బలియమై ఆవరణల క్రింద ఏర్పడుతాయి. అవే మాయావిక ప్రభావాలు స్థిరపడడానికి అనుకూల పరిస్థితులను యేర్పరుస్తాయి. ఆ విధంగా శరీరాణువులపై బడిన ప్రభావం మెదడు యొక్క కేంద్రంపై ప్రతిబింబిస్తుంది. ఇది సంస్కారములేర్పడడానికి దారి తీస్తుంది. అవి గాఢంగా నాటుకొని సులభంగా లోబరుచుకుంటాయి. దుష్ట ప్రవృత్తులకు దోహదం చేసే పరిసరసాంగత్యాలకు అతడి మనస్సు మరింత గట్టిగా అంటిపెట్టుకొనేటట్లు చేస్తాయి. ఆ విధంగా అతడు హీనాతి హీనుడవుతాడు. ఈ దశలో సద్గురు శక్తి మాత్రమే అతడి అంతరంగిక స్థితిలో మార్పును తీసికొనివచ్చి అతడిని కాపాడుతుంది.

SAMYAMA సంయమనము

పతంజలి మహాఋషి సంయమన (Method of control) విధానం గురించి తన గ్రంథంలో వివరించాడు. ఒక యోగికి వుండే అత్యధిక శక్తివంతమైన ఆయుధం అదేనని ఆయన భావిస్తాడు. దీని సహాయంతోటే తన ఆధ్యాత్మిక శక్తిద్వారా యోగి ప్రతి వస్తువును గురించి తన దేహనిర్మాణంలోని అంతరస్థితులన్నిటి గురించి తెలుసుకుంటాడు. శరీరంలో యంత్రాంగం యావత్తు చేసే పనిని అతడు చూడగలడు. శరీరంలోని ఏ భాగమైనాసరే దాని సమగ్ర స్వరూపం అతడి దృష్టికి వస్తుంది. ఎట్టిశక్తినైనా సరే ఆయన దానినే ప్రదేశంలో ఉపయోగించ తలచినప్పటికీ, ప్రయోగించగలడు. ఎంత స్వల్ప విషయమైనా అది ఆయన దృష్టినుండి తప్పించుకోజాలదు. ఆవిధంగా చూచుటకు పద్ధతి వుంది. ఏ ప్రదేశాన్ని గురించి అయితే ఆ యోగి తెలుసుకొనగోరునో దానిని తన సంకల్ప బలంతో బయటకు తీసి దాని సంపూర్ణ ప్రభావాన్ని వాతావరణంలో విస్తరింప చేస్తాడు. ఈ విధంగా తను చూడగోరేది ఏదైనా దాని సమగ్ర స్వరూపం ఆయనకు కనబడుతుంది. దానికి అతడికి చాలా తక్కువ కాలం మాత్రమే పడుతుంది. దానిని చూసి ఆ ప్రభావాన్ని అవగాహన చేసికోవడానికి కొంత సమయం తీసికుంటుంది.

SANDHYA సంధ్యా

బాహ్యశక్తి ప్రభావమునకులోనైన వస్తువులన్నియు వాని పరిమాణము ననుసరించి సూర్యకిరణ ప్రభావమునకు లోనగును. బాహ్య కారణములచే ఉత్పత్తి కొంత కాలమునకు తగ్గిపోవును. అది సంపూర్ణముగ తగ్గిపోయిన వెంటనే నిజమగు సౌఖ్యము కల్గును. వేసవి కాలమును గమనించినచో, బాహ్యకారణము (సూర్యరశ్మి యొక్క తీవ్రత)చే కలిగిన కొంత సమయము తరువాత ఉపశమించే ఉష్ణ తీవ్రతను పూర్తిగా తొలగించగనే మనకు కొంత సౌఖ్యము, విశ్రాంతి తప్పక అనుభూతములగును. బాహ్య ఉష్ణప్రభావము క్రమముగ తగ్గి శైత్య ప్రభావము ప్రవేశించు సమయము, అనగా ఈ రెంటి సంధి సమయమే సంధిగతి యనబడుచున్నది. మహాత్ముల దృష్టిలో ఇదియే సంధ్య మరియు ఉపాసనకు అత్యుత్తమ సమయము. ఉష్ణమునకు వ్యతిరేకముగ ప్రభవించిన వస్తువు ఉద్భవించిన కాలమిదియే. సృష్టి సమయమున ఉద్భవించిన ఉష్ణోగ్రతకు పూర్వముండినదియు ఈ వస్తువే. ప్రకృతికత్యంతానుగుణమైనది లేక సన్నిహితత్వమును చెందియుండినది ఇదియే. మన గమ్యస్థానమగు అంతిమస్థితియొక్క ప్రతిబింబమిదియే. ఇట్లు మనము బయలుదేరు స్థానము మనము చేరవలసిన స్థానమునకు మిగుల సన్నిహితముగను, అనుగుణముగను నున్నది.

మధ్యాహ్న సమయమున గూడ సంధ్యోపాసన ముఖ్యమేకాని సమయమున శక్తి మరియొక రూపమున వినియోగింపబడుచున్నది. అప్పుడు సూర్య కిరణములు సూటిగ ప్రసరించుటచే ఉష్ణోగ్రత ఎక్కువగుచున్నది. మూలము నుండి వెలువడు ప్రకృతి యొక్క శాశ్వతోష్ణము సూర్యుని యుష్ణముతో సంబంధము గల్గియుండును. ఈ విధముగ భౌతికమగు సూర్యుని ఉష్ణ శక్తి వలన మనము పరశక్తితో పరోక్షముగ సంబంధముగల్గి దానికి మిగుల సన్నిహితులమగు చున్నాము. ఉష్ణోగ్రతా ప్రభావము క్రమముగ తగ్గి దాని వలన సంపూర్ణ ఫలితము మనము పొందువరకు ఈ సంబంధముండును. దీని తరువాత వచ్చు స్థితి యొక్క అనుభూతిని మనకు చవిచూపి, మనము మరింత సన్నిహితులమగుటకు ఇది సహాయపడును. అందుచే మహర్షులు మధ్యాహ్న సమయమునగూడ సంధ్యోపాసన

చేయవలెనని ఉద్బోధించిరి. కారణమేమన సూర్యకిరణములు తాము ఎక్కడనుండి ఉద్భవించునో స్థానము పరతత్వమునకు సమీపమున ఉన్నదిగనుక పరతత్వ ప్రభావముతో ఎడతెగని సంబంధము గల్గియుండును. మధ్యాహ్న సమయమున సూర్యకిరణములు సూటిగా ప్రసరించుటచే వాని సామీప్యమువలన గలిగెడి ఫలితము ప్రత్యక్షముగ నుండును. సూర్యునినుండి వచ్చునట్లు అగపడు ఉష్ణము నిజముగా అణువులయొక్క ఉష్ణమే. అందుచే మధ్యాహ్న సమయమున మనము ధ్యానము చేసినచో మనకెఱుక లేకయే మన భావనాశక్తి కేంద్రము లేక పరతత్వముతో సంబంధము ఏర్పరచుకొనును. మరియొక విధముగ చెప్పవలెనన్నచో మనమొక సమస్యను పరిష్కరింపదలచినచో ముందుగా పరిష్కారమును ఊహించుకొందుము, అట్లే జీవిత సమస్యా పరిష్కారమునకు అది ఎంత అస్పష్టముగా కనిపించిననూ వాస్తవతత్వము ఒకటి కలదని ఊహింతుము. దీనికి కారణమేమన చివర ఘట్టమును మనము చేరగనే సాధారణముగా ఇంతకు పూర్వ విషయములను గూర్చిన జ్ఞానము నశించును. ఈ విధముగ ఆ అత్యధికోష్ట ప్రభావమును మనము మనకు అనుకూలముగ వినియోగించుకొందుము. కాని మధ్యాహ్న సమయమందలి భౌతికోష్ణముకూడా తీవ్రముగనుండుటచే సత్యపథమునందు మధ్యాహ్న సంధ్యోపాసనము ఆవశ్యకమని నియమింపబడలేదు. మధ్యాహ్నము తరువాత క్రమముగ ఉష్ణము తగ్గుట ప్రారంభించును. వేరేవిధముగా చెప్పవలెనన్న మనము చల్లదనముపైపు కదలుచూ శీతోష్ణములు సమానముగాగల బిందువును సమీపింతుము. ఇదియే సంధ్యోపాసనకు మనకు నియమింపబడిన సమయము. ఇది చల్లదనమునకు మనము అత్యంత సన్నిహితులమై చేసెడి ధ్యానమువలన ఆ సమయము యొక్క సంపూర్ణమగు ఫలితమును పొందునవకాశము మనకు గలదు. కాలము గడచుకొలది మనము క్రమక్రమముగ మిక్కిలి చల్లదనమునకు సన్నిహితులమగుచు చివరకు అత్యంత సన్నిహిత స్థానమును సమీపింతుము. అదియే ఉషఃకాలము. ఈ సమయమున సూర్యకిరణములు తక్కువ ప్రభావము కలిగియుండును. అందుచే ప్రకృతియొక్క స్వభావసిద్ధమగు ఫలితమును బట్టియే ధ్యాన సంధ్యోపాసనలకు సమయ నిర్ణయము చేయబడుట సశాస్త్రీయము.

బాహ్యమందలి ఉష్ణత శరీరమునుండి వెలువడిన ఇతర ప్రభావములు సూర్యరశ్మిశక్తిచే మరల మన శరీరములో ప్రవేశింప కుండుటకును సంధ్యా సమయమందలి ప్రశాంతత యొక్క సంపూర్ణ ఫలితమును మనము పొందుటకును సూర్యోదయమునకు ముందే సంధ్యోపాసన గావింపవలెనని నిర్దేశింపబడినది.

SANG-E-BENAMAK"సంగ్-ఇ-బేనమక్"

అతడు కొంచెం సేపు ధ్యానం చేయడానికి ప్రయత్నించినా ఊపిరి ఆడదు. దానికి కారణం అతడు ఎటువంటి సాంద్రత లేని మండలంలో యీదుతున్నాడు కావున. ఈదశలో ఆత్మ శాశ్వత తత్వాన్ని పొందుతుందని అంటారు. కాని అది పొరబాటు అభిప్రాయం. తానెవరిననే ఎరుక అతడికి యింకా వుంటుంది. దీనికే వారు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు. ఈ దశలో దేహ కణాలు అన్నీ శక్తివంతంగా మారి చివరకు దాని అంతిమస్థితిని పొందడం జరుగుతుంది. అక్కడ అందం లేదు; ఆకర్షణ లేదు; ఆనందం (ప్రజలు అర్థం చేసికొనే భావంలో) లేదు. అది రుచిలేని స్థితి. మార్పులేనట్టిది. శాశ్వతంగా వుండేటటువంటిది. దానిని "సంగ్-ఇ-బేనమక్" ఉప్పదనం తీసివేసిన ఉప్పురాయి గడ్డవంటిదని మరింతౌచిత్యంగా చెప్పవచ్చు.

SANKIRTANISTS సంకీర్తనవాదులు, బృందగానము చేతుయు వారు

సాధారణముగా మరింత ఉన్నతమైనదని భావింపబడు వేరొక ఆరాధనా పద్ధతి, తమకు నచ్చిన దేవునినో, దేవతనో పొగడుచు బృందగానము చేయుట, రాత్రులందు జనులు జట్టులుగా గుమిగూడి ప్రశాంత వాతావరణమును చెదరగొట్టుచు గొంతులెత్తి బృందగానము చేతురు. వారు ఆ విధముగా తాము భగవంతుని పవిత్ర నామము వీలైనంతమంది చెవులకెక్కించుట అనెడి పవిత్ర ధర్మము నిర్వర్తించుచున్నామని భావింతురు. ఇంతేకాదు, కొన్ని సమయములందు శబ్దప్రసారముకొరకు దూరశ్రవణ యంత్రములను గూడ వాడుదురు. దినమంతయు కష్టించుటచే అలసియో, జబ్బుచే బాధపడుచుండియో కలతలేని విశ్రాంతిని అవసరమయ్యెడి వారికి కలిగెడి అసుఖమును వీరు లెక్కచేయరు. అట్లే ప్రశాంత నిశాసమయములలో భగవద్ధ్యానము నాచరించు వారికి కూడా తీవ్రతరమగు కలతను కల్గింపవచ్చును. మీదు మిక్కిలి నేడు

సామాన్యముగా అనుసరించు విధానము ఆధ్యాత్మిక ప్రగతికి అంతగా ఉపయోగకారి కాదు. అందుచే దానివలన వాస్తవిక ప్రయోజనమును లేదు. సంకీర్తకుల గానమును వ్యాధిగ్రస్తుని మూల్గులకు చక్కగా పోల్చదగును. ఆ మూల్గులవలన తాత్కాలికముగా అతడు ఊరడి చెందవచ్చునే కాని నిజముగా బాధ నుంచి విముక్తి పొందలేడు. గానమాధుర్యము యొక్క ప్రభావమునకు ముగ్ధులగుట తప్ప ఈ గానముకూడా సంకీర్తకులకు నిరుపయోగమే. అది అప్పటికి మాత్రము వారి ఆలోచనలను అరికట్టుటలో సహాయపడును. తాత్కాలికముగా ఆశయప్రాప్తి పొందినట్లనిపించును. అట్టి దశలో మన ఆలోచనలవలన అంతరంగమున స్పందనములు పుట్టును. ఈ స్పందనములు వృద్ధిచెందినపుడు అవి శక్తి సృష్టించును. ఆ శక్తి శబ్దముతో గూడి వేగంగా బయటకు ప్రవహించును. ఈ స్పందనములు వ్యక్తుల ఆలోచనానుభూతుల ప్రభావమును మోసికొనివచ్చును. అందుచే అపవిత్రమనస్కుల దుష్ప్రభావముల చేత నిష్కల్మష మనస్కుల పవిత్ర ప్రభావము కలుషితమయి పోవచ్చును. కావున, ఇట్టి కార్యములందు పరిపూర్ణ లాభము పొందవలెనన్న దుష్టవ్యక్తులను దూరమందుంచవలెను. చైతన్య మహాప్రభువు అనుసరించిన పద్ధతి అటువంటిదే. అతడు మంచితనమును, భక్తిభావమును కలవారుగా తాను పూర్తిగా నెరిగినవారి తోడనే సంకీర్తనలు జరిపించెడి వారు. సంకీర్తనలు తలుపులు మూసివైచిన మందిరములందే జరుగుచుండెడివి. బయటివారికి ప్రవేశము లేదు. నిజముగా సంకీర్తనలు ప్రాథమిక పురోగతి సాధనములు కావు. కొంత పురోగతి సాధించిన పిమ్మట, అదియును కొలదిగా మాత్రమే ఉపయోగపడును.

SANSKRIT సంస్కృతము

సంస్కృత భాష మిక్కిలి సహజమైనదని దానికి కారణం అదే ప్రారంభం కావున. పరస్పరం చెప్పుకోవడానికి, అవగాహన చేసుకోవడానికి వారు అనుభూతి చెందినదానికి అనుగుణంగా నాలుకను కదలించారు. సంస్కృత భాష యొక్క అక్షరమాలను గురించి ఆలోచిస్తే సహజమైన ప్రకంపన రూపంలో హెచ్చుతగ్గులు దానిలో వున్నాయని తెలుసుకుంటావు. ప్రతి ప్రకంపనను

వారు అనుభూతి చెంది ఆ భాషలో వ్రాసారు. దాన్ని సంస్కృతము (దివ్యమైనది) అని పిలువనారంభించారు. వారికి ఆ దివ్య రహస్యాలు ప్రత్యేకించి ఏ భాషలోను విదితం కాలేదు.

SARUPYATA

అత్యల్పంగా మానవ జీవితం యొక్క లక్ష్యం విముక్తి మరియు ఇది అన్నింటికీ మరియు తగినంతగా భావించబడుతుంది. అయితే ఈ భగవంతుని రాజ్యంలో మరింత ముందుకు అడుగులు వేసే వ్యక్తి సంతోషంగా ఉంటాడు. నా అభిప్రాయం ప్రకారం విముక్తి అనేది వాస్తవికత యొక్క చాలా సంకుచితమైన దృక్పథం ఎందుకంటే మనం మనిషి యొక్క అంతిమ గమ్యాన్ని చేరుకోవడానికి మరియు నిరంతరం ప్రయాణించాలి. విముక్తి యొక్క ఆకర్షణ ఉన్నప్పుడు మనం తదుపరి మరియు నిజమైన దశను మరచిపోతాము మరియు అది మానవులలో సాధారణ లోపం.

తన శిష్యులను మనం లయ- అవస్థ అని పిలుస్తున్న అత్యున్నత స్థాయికి వెళ్లమని ప్రోత్సహించకపోతే అది కూడా గురువు యొక్క తప్పు. దైవిక సూత్రాలకు పూర్తిగా కట్టుబడి ఉండని పక్షంలో అతను అత్యున్నత స్థాయిని కలిగి ఉన్నప్పటికీ మాస్టర్‌కు స్వయంగా ఇబ్బందులు తలెత్తవచ్చు. భగవంతుని అన్ని సామాగ్రితో ఆరాధించే వారు ఉన్నారు మరియు ఉండవచ్చు కానీ మీరు వారిని నిజమైన ఆరాధకులు అని పిలవలేరు.

ఒకరిని ఒక్కరే ఆరాధించేవారే నిజమైన ఆరాధకులు. వారు తమ బాధ్యతను పూర్తిగా భగవంతునిపై వేయాలి. మీరు ఒకరితో జతకట్టినప్పుడు, అతను మీ పనికి బాధ్యత వహిస్తాడు మరియు మీరు చాలా మందితో జతచేయబడినప్పుడు, వారు బాధ్యతగా భావిస్తారు కానీ వారు కలిగి ఉన్నదానిలో మిమ్మల్ని భాగస్వామ్యం చేస్తారు మరియు ప్రతి విషయం అవాస్తవంగా మారుతుంది. మీరు నిజమైన జీవికి అనుబంధంగా ఉన్నప్పుడు మాత్రమే నిజమైన స్వచ్ఛత ఆధిపత్యం చెలాయిస్తుంది. ప్రతి శరీరాన్ని అత్యున్నత స్వభావం యొక్క స్వచ్ఛతతో అనుసంధానం చేయడం మిషన్ యొక్క గురువులందరి విధి.

ఒక వ్యక్తి సెంట్రల్ రీజియన్‌లోకి ప్రవేశించి, స్ప్లెండర్ యొక్క ఏడు వలయాలను దాటినప్పుడు అతను స్థితిలేని స్థితిలోకి ప్రవేశిస్తాడు మరియు మరింత ముందుకు వెళ్తాడు. అప్పుడు అతనిలో దివ్య జ్ఞానము ఉదయిస్తుంది. దాని తరువాత దైవిక జ్ఞానం తరువాత సంపూర్ణ దృష్టి వస్తుంది. భగవంతుడు అహ్యాసీలందరికీ ఈ స్థితిని ప్రసాదిస్తాడు. కానీ విషయం ఇక్కడితో ముగియలేదు, ఎందుకంటే లయ-అవస్థ ఇప్పుడు వచ్చింది, నేను ఇప్పుడు వ్రాసినది దేవుడి పని మరియు గురువు యొక్క పని కాదు, కానీ ఇప్పటికీ అతను గొప్ప సహాయం చేస్తాడు. మన కార్యకలాపాలన్నింటిలో ఇది ఒకటి అయినప్పటికీ, మనం అనంతంలో ఉన్నప్పుడు ఏదో ఒక విషయం ఉంటుంది. నేను సహజ్ మార్గ్ తెలుగులో రాజ్ యోగా యొక్క సమర్థతలో “ఈత” అనే పదాన్ని వ్రాసాను. లయ-అవస్థ ఐ బ్రహ్మాం ప్రారంభమైనప్పుడు నాభి క్రింద చాలా వేగంగా భ్రమణం జరుగుతుంది మరియు అక్కడ నియంత్రణ అవసరం మరియు అది ఏ విధంగానైనా చేయగల గురువు యొక్క పని. అప్పుడు అదే భ్రమణ కదలిక పైన ప్రయాణిస్తుంది మరియు ఆక్సిపిటల్ ఎముక వద్ద దశలకు చేరుకుంటుంది. ఇప్పుడు ప్రక్రియ పూర్తయింది కానీ కొన్ని సార్లు మెదడులో కొద్దిగా శక్తి కొనసాగుతుంది, ఇది క్రమంగా తగ్గుతుంది. ఇది మానవులకు అరుదుగా లభించే పరిస్థితి. కానీ ప్రపంచానికి చనిపోయిన మరియు దేవునికి మాత్రమే సజీవంగా ఉన్న అతనికి మాత్రమే మరొక మాటలో చెప్పాలంటే "చనిపోయాడు". మనం పూజించే దేవతలకు అత్యున్నతమైన గాలి కూడా లభించలేదు. వారు పూర్తిగా స్వేచ్ఛను కోరుకునే వాస్తవికత యొక్క పరిమిత వీక్షణను పొందారు. భక్తి లేదా తపస్సు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వదు. భగవంతుని ఆరాధనను మినహాయించి, సరైన రూపంలో ఉన్న సంపూర్ణమైన ఆరాధనను మినహాయించి, ఈ స్థితిలేని స్థితిని పొందిన అటువంటి గురువుకు మనం జతకట్టడానికి ఒకే ఒక పరిహారం ఉంది.

SASTRAS శాస్త్రాలు

భగవత్ సాక్షాత్కారం పొందాలని లేదా స్వర్గ సుఖాన్ని, అప్సరసల ఆనందకరమైన సాంగత్యాన్ని పొందాలని ఆశించే వారికి శాస్త్రాలు విలువైనవి కావచ్చు. అవి దైవ సంబంధిత

విషయాలతో వ్యవహరిస్తాయి మరియు ఆ కారణంగా వాటికి గొప్ప ప్రాముఖ్యత ఇవ్వబడింది. వాటిలో చాలా వరకు అస్పష్టత ఉందని కూడా ఒప్పుకోవలసిందే. వేదాలలో హేతువుకు అంగీకారయోగ్యం కాని దేనినీ అంగీకరించకూడదని మరియు అనుసరించకూడదని మనువు స్పష్టంగా పేర్కొన్నాడు. వాటి ఆధ్యాత్మిక యోగ్యత విషయానికొస్తే, అవి ప్రాథమిక నియమాలు మరియు సూత్రాలతో వ్యవహరిస్తాయి కాబట్టి, అవి నిజానికి ఆధ్యాత్మికతను ప్రారంభించే వారి కోసం ఉద్దేశించబడ్డాయని నేను నిస్సందేహంగా చెప్పగలను. మీరు వాటిలోని ఏ శ్రుతిని తీసుకున్నా, అది ప్రాథమిక దశకు అవసరమైన విషయాలకు సంబంధించినదని మీరు కనుగొంటారు. అయితే, ఒకరిని పండితుడిగా లేదా తత్వవేత్తగా మార్చడానికి సైద్ధాంతిక జ్ఞానం కోసం వాటిని అధ్యయనం చేయవచ్చు, కానీ ఆచరణాత్మక రంగంలో వాటి ఉపయోగం అంతగా లేదు.

శాస్త్రాలు ఒకదానికొకటి విరుద్ధంగా ఉంటాయి, కానీ అవి మనకు ఆలోచించడానికి మరియు ఒక పరిష్కారానికి రావడానికి అవకాశం కల్పిస్తాయి కాబట్టి అవి మనకు విలువైనవి. వాటికి మరో యోగ్యత కూడా ఉంది. అదేమిటంటే, అవి ప్రతి ఒక్కరి అభిరుచి, మానసిక స్థితి మరియు మేధో స్థాయికి అనుగుణంగా ఆధ్యాత్మిక పురోగతికి మార్గాలను మరియు పద్ధతులను అందిస్తాయి.

SATSANGH సత్సంగం

భౌతికత్వంపై నియంత్రణ సాధించాలంటే, మీరు ఆధ్యాత్మికత (చైతన్యం)పై నియంత్రణ కలిగి ఉండాలి మరియు మనమందరం అదే పని చేస్తాము. ఆధ్యాత్మికతపై నియంత్రణ సాధించే పద్ధతులు మీకు ఇప్పటికే తెలుసు, దీనికి సాధన మరియు సత్సంగం అత్యంత అవసరం.

కేవలం ప్రశ్నలు, సమాధానాలు ఒక మనిషిలోని రహస్య అంతరంగాన్ని ఎప్పటికీ వెల్లడించలేవని నేను నమ్ముతాను. దీనిని కేవలం సన్నిహిత సాంగత్యం (సత్సంగం) మరియు సాధన (అభ్యాసం) ద్వారా మాత్రమే తెలుసుకోగలం.

సత్సంగం ప్రయోజనకరమైనది మరియు తప్పనిసరి, కానీ మానవ సేవ చేయడం వల్ల అది తప్పిపోయినా ఎలాంటి నష్టం లేదు.

ఉదయం సుమారు 7.30 గంటలకు పరావర్తన ప్రభావం ఏదో ఒక ఉన్నత స్థాయికి చేరుకుందని నాకు అనిపించింది, కానీ ఆ స్థితిని వారు వెల్లడించలేదు. సత్సంగం జరిగి ఉంటే అది త్వరగా వెల్లడయ్యేది.

నేను ధ్యానం చేస్తున్నప్పుడు, తీవ్రమైన భావోద్వేగ స్థితి నన్ను ఆవరించింది మరియు నా నోటి నుండి ఒక బలహీనమైన కేక వెలువడింది. ఈ రోజుల్లో మేల్కొన్న అంశాలు అపరిమితమైన స్వచ్ఛత, సున్నితత్వం మరియు సూక్ష్మతను కలిగి ఉన్నాయి, కానీ ఆ సమయంలో కొద్దిపాటి బలహీనత అనిపిస్తుంది. నిజానికి, సత్సంగం, విశ్వాసం మరియు గురువు యొక్క కృప లేకుండా ఈ స్థితిలో ఉన్నతి అసాధ్యం. ఈ అంశం ఎంత సున్నితమైనది మరియు తేలికైనది అంటే దానిని వ్యక్తపరచలేము.

మన సత్సంగంలో నేను ప్రవేశపెట్టాలనుకుంటున్న ఒక విషయం ఏమిటంటే, రాత్రి సరిగ్గా 9.00 గంటలకు ప్రతి అభ్యాసి, ఆ సమయంలో వారు ఎక్కడ ఉన్నప్పటికీ, తమ పనిని ఆపి 15 నిమిషాల పాటు ధ్యానం చేయాలి. ఆ సమయంలో సోదర సోదరీమణులందరూ ప్రేమ మరియు భక్తితో నిండిపోతున్నారని, వారిలో నిజమైన విశ్వాసం బలపడుతోందని భావించాలి. ఇది వారికి అపారమైన విలువను ఇస్తుంది, దానిని వారి ఆచరణాత్మక అనుభవం మాత్రమే వెల్లడిస్తుంది.

ప్రతి సత్సంగి ఈ సంస్థను తన సొంతంగా భావిస్తే, సంస్థలో ఇప్పుడు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అదృశ్యమవుతాయి. మనం మన పిల్లలను మన సొంతంగా భావించినప్పుడు, వారి సౌకర్యం కోసం ఎలాంటి కష్టాలనైనా భరించడానికి సిద్ధంగా ఉంటాము.

ఇప్పుడు, మన సమావేశం గురించి వినండి. కొంతమంది పెద్దమనుషులు మర్యాద కోసం పూజ చేస్తారు మరియు మరొకరు లాంఛనం కోసం అందులో కూర్చుంటారు. సరే, దేవుడి దయవల్ల కనీసం ఇంతైనా ఉంది. కొంతమంది పెద్దమనుషులకు అప్పుడప్పుడు పూజలో

కూర్చోవడం అలవాటు ఉంది, మరియు ఈ అలవాటును నా చేతే తమలో ఏర్పరచాలని కోరుకుంటారు. సరే, అంతకంటే మంచిది ఏముంది. బహుశా కష్టాల మరియు ఇబ్బందుల సమయాల్లో దేవుడికి బదులుగా నన్ను గుర్తుచేసుకోవడం ద్వారా ఎవరో ఒకరు దైవదూషణ అనే పరిధిలోకి కూడా ప్రవేశించవచ్చు. నిజమైన ఆసక్తి ఎవరికీ ఉన్నట్లు కనిపించడం లేదు. ఒకవేళ అలాంటి వారు ఉన్నా, వారిని వేళ్ళ మీద లెక్కించవచ్చు; వారికి ఎలాంటి తపన గానీ, కోరిక గానీ లేదు. లాలాజీ 'నాకు సింహాలు కావాలి, గొర్రెలు కాదు' అని రాశారు మరియు ఒక పెద్దమనిషితో 'మర్యాద కోసం నేను నా సత్సంగంలో గొర్రెలను కూడా చేర్చుకున్నాను' అని చెప్పారు. ఇది ఆయన అనుభవం. ఈ విషయాన్ని గుర్తుంచుకుంటే, ఎవరిపైనా ఎలాంటి ఫిర్యాదు మిగలదు. ఇది కేవలం నా తప్పే అనిపిస్తుంది. కానీ అలాగని, ప్రతి ఒక్కరినీ చూసుకోవాలి కదా.

SATI సతి

సీతాపూర్ జిల్లాలో యిటీవల జరిగిన 'సతి' సంఘటన, ఆ సమయంలో ఆమె మానసిక స్థితిని తెలుసుకోవాలనే ఆలోచన ఆసక్తులను నాలో కలుగజేసింది. భర్తపై ఆమెకు గల తీవ్రమైన ప్రేమ ఆమెను ప్రేరేపించిందనే విషయం స్పష్టం. ఆ కారణంగా ఆమె ఆ ఎడబాటును భరించలేక మరణించిన భర్త చితిపై ఆత్మాహుతి చేసికొనుట మేలని భావించింది. భర్తపై ఆమెకు గల ప్రేమను, నా ప్రభువైన గురువర్యులపై నాకు గల ప్రేమతో పోలిస్తే నాకు సిగ్గు వేస్తుంది. నాకర్థం అయినంతవరకు ఆమె చేసిన యీ పని భర్తతో ఆ తరువాత శాశ్వతంగా సన్నిహితమై ఉండాలనే తీవ్ర ఆకాంక్షచే ప్రేరేపించబడింది. సతియొక్క ప్రధానోద్దేశం అయితే ఆమెకు తన భర్తతో శాశ్వత సంబంధాన్ని కొనసాగించడమే. గురువు తన భౌతిక రూపాన్ని వీడిన తరువాత ఆయనతో తన సంబంధాన్ని కొన సాగించాలని కాంక్షించే నిజమైన శిష్యునితో పోల్చడం బాగుంటుంది. అటువంటి అంకిత భావం కల శిష్యుడు సతితో సమానం కాడా? ఇప్పుడు పురుషుడు, ప్రకృతి సిద్ధాంతాన్ని కొంచెం సేపు పరిశీలిద్దాం. ప్రకృతిలో పురుషుడు ధనాత్మక (Positive) శక్తి అని

ప్రకృతి ఋణాత్మ (Negative) శక్తి అని భావిస్తారు. స్త్రీ లింగంగా ఆడది ప్రకృతి లేక ఋణాత్మకానికి ప్రతినిధి అయితే పుంలింగంగా మగవాడు పురుషుడు లేక ధనాత్మకానికి ప్రతినిధి. శిష్యుడు ధనాత్మకమైన గురువు తలంపులోనే లీనమై ఉంటాడు. దానికి తను ఋణాత్మకం అవడం అవసరం. గణిత శాస్త్ర దృష్ట్యా యీ రెండు పదాలను పరిశీలిస్తే, మొదటిది ఆధారం లేక సున్నకు పైగా పోవుటకు వర్తించగా తరువాతది క్రిందికి పోవడానికి వర్తిస్తుంది. మానవుడి ప్రస్తుత స్థితి ప్రారంభస్థానం లేక ఆధారం అనుకొనండి. అందుచే విలయం లేక శూన్యస్థితి (Negation) అంటే క్రిందికి వెళ్లడం లేక త్యజించడం లేక బాహ్యంగా కనబడుతున్న భౌతిక అస్తిత్వ నిర్మాణాన్ని కావించిన అన్నింటిని రహితం చేసుకోవడం. దానిని సత్ తత్వ వైపుకు పురోగమనంగా భావించరాదా? అట్లయితే శూన్యత్వం వైపుకు పురోగమించే వ్యక్తి క్రమంగా ధనాత్మకంగా మారతాడని దానర్థం. సతి అయిన స్త్రీ ఆ విధంగా పురుషునిగా మారుతుందనే నిర్ణయానికి రావచ్చు. కచ్చితమైన ఆధ్యాత్మిక భావంలో ధనాత్మకం పురుషత్వ భావరహితమైన దానికి వర్తిస్తుంది. ఆ సందర్భంలో అదప్పుడు స్త్రీత్వానికి సమాంతరం కావచ్చును. కాని అది కూడ కాదు; ఏలన స్త్రీత్వం శూన్యతతో కలుపబడి మనం ఋణాత్మకం అయినాము కావున ఆ విధంగా అతడు స్త్రీ కూడా కాదు. అప్పుడేమిటి?

నిజార్థంలో అది ధనాత్మకం కాదు; ఋణాత్మకం కాదు. రెండింటికి అతీతమైనది. దీనిని నేనీ విధంగా చెప్పడానికి ప్రయత్నించాను.

"నీటి బొట్టు మహా సముద్రంలో లయం అయినప్పుడు అది

తనకు తానే మహా సముద్రంగా మారుతుంది"

ఆధ్యాత్మికతకు సంబంధించినంతవరకు అదే ప్రేమ యొక్క అంతిమ అవధి. మనిషి లింగ భేదాలకతీతమైన వానితో గాఢమైన అనుబంధాన్ని పెట్టుకొంటే తను కూడ చివరకు ఆ విధంగా అవుతాడు. ఇప్పుడు సతికి తన భర్త పురుషుడనే భావం, పురుషుడిగా అతడిపై ఆమెకు గల తీవ్ర అనురాగం ఆమెను ఆ భావానికే గట్టిగా కట్టిపెట్టి వుంచి విముక్తి స్థితికి ఆమె ప్రవేశాన్ని

అడ్డగిస్తాయి. అదేవిధంగా శిష్యుడు గురువు ధనాత్మక, ఋణాత్మకాలకు అతీతుడనే భావంపై మనస్సును నిలుపకపోతే, అతడెన్నటికి అంతిమ లక్ష్యాన్ని సాధించలేడు.

మహోన్నత స్థాయికి చెందిన సతి మానవ దేహ నిర్మాణానికి కావలసిన మూల వస్తువులపై ఆధిపత్యాన్ని పొందుతుందని నేను విశ్వసిస్తాను. ఆమె ఆలోచన సదా దేహం మీదనే కేంద్రీకృతమై, అంతకన్న పైకి పోదు కావున ఇలా జరుగుతుంది. కాని ఆమె భర్త

మహోన్నత స్థాయిని పొందినవాడైతే ఆమె కూడ ఊర్ధ్వంగా అతడి స్థాయికి లాగబడడం దానంతట అదే జరుగుతుంది. ఇది నా అభిప్రాయం. శాస్త్రాలు దీనిని గురించి ఏమి చెబుతాయో నాకు తెలియదు. నాకు సంబంధించినంతవరకు గురువు ఆధ్యాత్మిక ఔన్నత్యంలో అత్యున్నత అగ్రస్థానాన్ని చేరుకోని వాడైతే, అతని శిష్యుడుకూడ ఆ పరమప్రభువుతో ప్రత్యక్ష సంబంధం ఏర్పరచుకుంటే గాని కావలసిన ప్రమాణానికి బాగా దిగువగానే ఉండడం నిశ్చయం. బహుశః ఆ కారణంగానే ఆ పరమప్రభువు ఎడల ప్రత్యక్ష ప్రేమకు ప్రాముఖ్యాన్ని యిస్తున్నారు.

సతి అయిన స్త్రీకి భర్తపైగల అనురాగం, భక్తి, త్యాగం ఎంతో ప్రశంసనీయమైనవి. అయినప్పటికి ఆమె విముక్తిస్థితిని చేరలేక పోవడం ఆశ్చర్యకరంగా కనబడుతుంది. నా అభిప్రాయంలో ఆమె అతడిని మానవ మాత్రుడైన భర్తగాను, సంరక్షకుడుగాను తీసికోవడమే దానికి కారణం. దీనికి భిన్నంగా, ఆమె భర్త తన స్వీయ అస్తిత్వభావానికి దూరంగా ఉన్నవాడైతే (అది మిక్కిలి అరుదైన విషయం) ఆమె తనకు తానే అటువంటి నిమ్న భావాన్ని మించి పైకి పెడుతుంది. ఒక విధంగా ఆమె విముక్తి పొందకుండా ఉండడానికి ఒక రకంగా ఆమె భర్తే బాధ్యుడు అవుతాడు.

SATISFACTION సంతృప్తి

చాలమంది తాము అనుసరించే పద్ధతులతోనే సంతృప్తిపడి ఉండడం వల్ల, పునర్నిర్మింపబడిన రాజయోగ విధానమైన మన సహజమార్గ పద్ధతి ప్రభావమును పరీక్షించడానికి కూడ అంగీకరించరు. వారి పూజావిధాన అలవాట్లవల్ల వారు బాహ్య

పద్ధతులతోనే సంతృప్తిపడి ఉన్నారు. దానినే వారు ఆధ్యాత్మిక ప్రగతి అనుకుంటున్నారు. కాని అటువంటిదేమి అందులో లేదు. సంతృప్తినే ప్రశాంతగా వారు భావిస్తున్నారు. కాని, సంతృప్తి అనేది ఇంద్రియాలకు సంబంధించిన స్థూలమైనదైతే, ప్రశాంతత ఆత్మకు సంబంధించినది. ఈ పూజను వారొక్క దినము చేయకపోయినా ఏదో పోగొట్టుకొన్నట్లుగా భావిస్తారు.అయితే అక్కడ ప్రశాంతత చోటు చేసుకొని ఉంటే అటువంటి భావన ఉదయించదు.

SATPAD సత్పథము

దీనినిగూర్చి ఎక్కువగ మాటలాడువారు సత్యమునకు చేరువగ లేరు సరిగదా ఆధ్యాత్మిక పరిధికిని మిగుల దూరముగ నున్నవారే. కాని ఈ విషయమును వినుటకుగాని గ్రహించుటకు గాని అలవిగానంత జడతాస్థితిని మనుజులు పెంపొందించుకొనియున్నారు. జ్యోతి మరియు తమస్సుల కావలనున్న సత్త్వము వీరి దృష్టికి దూరమైనది. సంస్థయొక్క చిహ్నమునందు చూపబడినది ఇదియే. మనుజునియొక్క పరిపూర్ణత్వమునకు నిజమగు స్థితి ఇదియే. ఈ స్థితినుండి పతనమగునవకాశమే లేదు. వేదాంతశాస్త్రమునందిది మిగుల సున్నితమగు అంశము. జ్యోతి మరియు తమస్సులుగాని యిట్టిస్థితిని యోగులు సత్పథమనిరి. ఇది సరిగాదు. ఇది సత్పథమున కతీతమైనది. ఈ స్థితియును నిజముగ జ్యోతి మరియు తమస్సులకు పరముగనున్న సత్ తత్వము యొక్క ప్రతిబింబము మాత్రమే. నిజముగ సత్ తత్వము దీనియావలగలదు. ఈ విషయము పాఠకులనేకులకు ఆశ్చర్యము కలిగించవచ్చును. అందుచే ఆధ్యాత్మికముగ చాల పురోగమించి సంపూర్ణ విషయపరిజ్ఞానముగల వారికి మాత్రమే ఇది వ్రాయబడినది. ఈ జ్ఞానము ఆచరణద్వారా అనుభవ సిద్ధమగునేగాని మత విషయక ప్రామాణ్యములచే లభింపదు. ఇది యొక విశిష్టమార్గము, ప్రత్యేకమగు శాస్త్రము. ప్రకృతిని అంతర్దృష్టితో జూచు సామర్థ్యముగల వారికేగాని యితరులకు ఈ శాస్త్రమును గ్రహించు యోగ్యతకలుగదు. అంతవరకును దీనిని తెలిసికొనుటకును గ్రహించుటకును వీలుకాదు. దీని పరిధి సమీపమునకైనను చేరనలవిగాదు. ప్రకృతిలో గమనింపదగినది ఏదియోయున్నదని తెలిసికొనుటకు మాత్రమే మతము సహకారియగును. కాని ముత్యములను గ్రహించుటకు

అగాధమగు సముద్రపు లోతులకు మునుగక తప్పదు. సత్ తత్వము యొక్క పవిత్రత, అమాయికత, నిరాడంబరతలే దానిని మరుగుపరచు తెరవలెనున్నవి.

పాండిత్య ప్రకర్ష కల మహాత్ములు శాశ్వత సత్ తత్వ ప్రాప్తిస్థితిని అనేక భిన్న విధాలుగ నిర్వచించడానికి ప్రయత్నించారు. కాని దానిని నిర్వచించ గలిగితే అది శాశ్వత సత్వ ప్రాప్తి కాజాలదు. నిజానికి అది ఒక మూగ స్థితి (Dumb State). దానిని వివరించడానికి ఏ పదం చాలదు. లోపల, వెలుపల కూడ కాంతిని అనుభూతి చెందడం కాని, దర్శించడం కాని ఏమాత్రం శాశ్వత సత్ తత్వ ప్రాప్తి కాదు. నా అభ్యాసపు తొలిదశలో నేను తరచు కాంతిని దర్శించి అనుభూతి చెందేవాడిని. కాని అది గమ్యం కాదు. నాగురువర్యులు ఎంతో మెళకువతో అందించిన సహాయంతో నేను డాక్టరు కె.సి. వరదాచారి గారు (మన విధానానికి) చెప్పినట్లు "కాంతి నుండి బూడిద వర్ణం" వరకు ముందుకు పయనించాను. వాస్తవానికి మనం చివరకు చేరేది కాంతి భావంతో కూడిన జ్యోతి కాదు. అది మన సంస్థ చిహ్నం సూచించిన విధంగా చీకటి వెలుగు రెండూ లేని గమ్యస్థానం. అది బహుశః ఏమైవుండవచ్చు అనేది మాటలకు అతీతం.

తమ హృదయంలో ప్రకాశాన్ని చూడ్డానికి ప్రజలు పరితపిస్తున్నారని నాకు తెలుసు. కాని దానివలన ప్రయోజనం లేదు. దానికి కారణం ఆ ప్రకాశం సాధకుడు కాంక్షించే వాస్తవానందం కంటే ఎంతో భారంగా వుంటుంది. అభ్యాసి ప్రకాశాన్ని చూడడానికి ప్రయత్నించరాదు. అది అక్కడ వుందని మాత్రమే భావించాలి. ఇది నాకెంతో అసహ్యాన్ని కలిగిస్తుంది. దాన్నుండి దూరంగా వుండటానికి నేను ప్రయత్నిస్తాను. నిజానికి ప్రకాశం సత్ తత్వము ఛాయ మాత్రమే కాని అది మాత్రం సత్తత్వం కాదు. మనం నిజమైన సత్ తత్వాన్ని పొందాలి; ప్రకాశం దాని స్థూల రూపం మాత్రమే. అభ్యాస కాలంలో మనం దీన్ని అనుభూతి చెందుతాం, కాని దాన్ని అనావశ్యకమైనదిగా భావించి లక్ష్యపెట్టం. వాస్తవానికి మనం చివరకు ఎక్కడ ప్రకాశం గాని, అంధకారం గాని వుండవో అక్కడకు చేరాల్సి వుంది.

SAYUJYATA సాయుజ్యత

మరియొక విషయము తెలియజేయవలసి వుంది. ప్రతి గ్రంథిలోను లయమైన తరువాత, మనకు లభించే సారూప్యస్థితే వాస్తవమునకు, చివరిదశ కాదు. ఈ సారూప్య స్థితికూడ అంతకంటే సూక్ష్మమైన సాయుజ్యస్థితిలో లీనమౌతుంది. అది లభించినపుడే మనము పొందిన జ్ఞానము పరిపూర్ణమవుతుంది. ఇప్పుడు ఈ సాయుజ్యత స్థితిని మనము పొంది, ఇంతకంటే ఉన్నతమైన జ్ఞానమును పొందుటకు ముందుకు వెళతాము.

SCOLDINGS నిందలు

ప్రేమలో మందలింపులను కూడ సహిస్తాం. కాని ప్రియసోదరా, ఆ మందలింపులలో ఒక వింత మాధుర్యం ఉంది. ఆ మందలింపులు కూడ ప్రేమ మైకంలో ఉన్నప్పుడు మాత్రమే రాగలవు. అటువంటి మందలింపులో జారత్వం కాని, నీతి బాహ్యత గాని ఉండదు. ప్రసిద్ధి చెందిన సూరదాస్ పద్యాన్ని నేను వ్రాస్తాను. అతడు కృష్ణుడిపై ప్రేమతో ఆ పద్యాన్ని పాడాడు. "నేను బలహీనుడనని తలచి నీవు నాచేతి పట్టునుండి తప్పించుకుంటున్నావు; కాని నా హృదయం నుండి బయటకు వెళ్లగలిగినప్పుడే నీవు నిజమైన మగాడివని భావిస్తాను." అతడు గ్రుడ్డివాడు కావడంచేత ఒక బావిలో పడ్డాడు. అప్పుడు దీన్ని వ్రాసాడు. శ్రీ కృష్ణపరమాత్మ అతనిని బయటకు తీసికొనిరాగా, కృష్ణుడి చేతిని పట్టుకొని ఆయనను వెళ్లనీయనని అన్నాడు. కాని కృష్ణుడు అతడి పట్టునుండి విడిపించుకుని, పారిపోవడం జరిగింది.

అందరు తప్పులు చేస్తారు. తప్పు చేయడం మానవ సహజం. ప్రియసోదరా, నా గురువర్యులు నాతో యీ విధంగా అన్నారు. "ఇతరులు చేసిన తప్పులన్నింటిని క్షమిస్తాను కాని నీది ఒక్కటి కూడ క్షమించను," అని. ఈ ప్రత్యేక ఆదరణ ఆయనకు గల విశిష్ట ప్రేమవలనేనని, మాత్రం సందేహంలేదని నేను ఆనందించాను. దీనికొక కథ వుంది.

మజ్ను తన ప్రియురాలు లైలాతో ఎడబాటు కారణంగా శరీరానికి బూడిద పూసుకొని భిక్షాటనకు బయలుదేరాడు. ప్రతి గురువారం లైలా పేదలకు రొట్టెలు పంచి యిచ్చేది. మజ్నుకూడ తన వద్దకు భిక్షా పాత్రతో రావాలని ఆమె అసలు ఉద్దేశం. యివ్వడానికి బదులుగ అతడి పాత్రను పగులగొట్టేది. ప్రవర్తనకు మజ్ను మత్తెక్కిన ఆనందపారవశ్యంతో నాట్యం చేసేవాడు. "నువ్వెంత మూర్ఖుడవు! ఆమె అందరికి రొట్టెను యిస్తూ, నీ పాత్రను పగులు కొడుతున్నప్పటికి నువ్వు వెర్రిప్రేమలో పడి నాట్యం చేస్తున్నావు" అని అక్కడివారు అతనితో అనగా "ఈ ఆదరణ నాఒక్కడికి మాత్రమే. ఇదే ఆమె ప్రేమలోని విశిష్ఠత," అని అతడు సమాధానం చెప్పాడు.

SCYTHE OF TIME నశించుటకు కాలము

భారతదేశము రాజకీయ స్వాతంత్ర్యము పొందినది. కాని ఆత్మ స్వాతంత్ర్యమింకను పొందవలసి యున్నది. విశాల దృక్పథమునకు స్వతంత్రాలోచనమునకు సామర్థ్యము కొరవడియుండుటే ఆత్మ స్వాతంత్ర్య ప్రాప్తికి ముఖ్య ప్రతిబంధకము. వాతావరణమంతయు దురభిప్రాయముతోడను, విరోధభావము తోడను నిండియున్నది. సమాజము యొక్కయు, సంస్కృతియొక్కయు నిర్మాణము యావత్తు అదే పునాదిపై నిలిచి యున్నది. భిన్నమతముల మధ్యనున్న అసూయలే మన నాగరికత పతనమగుటకు మూలకారణము. ఒక్కొక్కటియు భిన్నమైన విభాగముగా ఏర్పడి భారతదేశమున నేడు 3000 లకు తక్కువగాక కులములున్నవి. ఈ కులములన్నియు మొట్టమొదట వివిధ వృత్తులను అనుసరించు పనివారల సంఘములే. ఇవి వృత్తి విభజన నిమిత్తము ఏర్పరచబడినవి. కాని, నేడు ప్రతి తెగను సమాజమునుండి విడివడి ప్రత్యేకమగు స్వతంత్ర విభాగమై వేరొక తెగపై ఈర్ష్యాద్వేషభావములను పెంపొందించుకొనుచున్నది. ఈ విధముగా సమాజమంతయు విచ్ఛిన్నస్థితికి దారితీయుచున్నది. కాని, ఈ కీడు త్వరలో నశించుటకు కాలమాసన్నమగుచున్నది. దీనిని తుదముట్టించుటకై ప్రకృతియే పూనుకొనుచున్నది. కాల ఖడ్గము తప్పించుకొనరానిది. కులద్వేషము రెచ్చగొట్టు వారికిది హెచ్చరిక. వారు సకాలములో

సరిదిద్దుకొనక పోయినచో తీవ్రపరిణామములనుండి తప్పించుకొనలేరు. భగవత్ సంకల్పము జరిగియే తీరును.

పరమాత్మను నిర్గుణ పరబ్రహ్మమును పొందుటకు విశ్వములోని మతాలన్ని ఏదో యొక మార్గాన్ని నియమించినవి. అవి జీవితపు ఆదర్శాలను కూడా నిర్ణయించినవి. చాలమంది ప్రజలు వాటిని అనుసరించుట మొదలు పెట్టినారు. కాని, కాలం గడిచేకొలది వీరిలో మార్పులు కలిగి ప్రక్కదారులు పట్టినారు. ఈ ప్రపంచపు నిత్యజీవన పరిస్థితులకు వారు ఆకర్షింపబడి జీవనావసరాలకు వారు యితర విధానాలను అనుసరించినారు. కళలు, వృత్తులు పెంపొంది వివిధ రకాల దేవతల రూపాలను ఈ కళాకారులు తీర్చిదిద్దగా, ప్రజలు వాటిని పూజించనారంభించినారు.

SECRETS రహస్యాలు

కొన్ని సంస్థలలో సాధన కోసం అనుసరించే సాధారణ దినచర్యను తరచుగా రహస్యంగా ఉంచుతారు. వారిలో అధికారికంగా చేరడానికి అంగీకరించిన వారికి మాత్రమే దానిని తెలియజేస్తారు. అసలు వారి అంతిమ ఉద్దేశ్యం ఏమిటో పూర్తిగా అర్థం కాదు. ప్రకృతికి రహస్యాలు లేవు మరియు దైవిక మార్గాన్ని అనుసరిస్తున్నానని చెప్పుకునే వ్యక్తికి కూడా ఎలాంటి రహస్యాలు ఉండకూడదని నేను భావిస్తున్నాను.

ఈ రోజుల్లో పరిస్థితి ఎలా తయారవుతోందంటే, దానిని వ్యక్తపరచడం అసాధ్యం, మరియు ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో నేను దానిని వ్యక్తపరచలేనేమోనని భయపడుతున్నాను. మనస్సు నిర్వికార స్థితి వైపు వెళ్లడం లేదు, లేదా ఏదైనా రంగులమయమైన స్థితి యొక్క భావన కూడా కలగడం లేదు. అయినప్పటికీ, మనస్సు గ్రహించిన బాహ్య ప్రభావాలు నిశ్చలమైన నీటిపై పొగమంచు లేదా పొగ రూపంలో అనుభూతి చెందుతున్నాయి. కానీ అవి ప్రబలంగా ఉన్న నిశ్చల స్థితిలో ఎలాంటి మార్పును కలిగించడం లేదు (దీనిని నేను వర్ణించలేని దాని ప్రభావంగా భావిస్తున్నాను). నేను అపారమైన శాంతిలో తీవ్రమైన అశాంతిని చూస్తున్నాను. అశాంతికి హద్దు లేదు. దానిపై మరింత శ్రద్ధ పెడితే, ఆ

పరిస్థితిని నీటి నుండి బయటపడిన చేపతో పోల్చవచ్చు. ఆత్మవిస్మృతి స్థితి క్షయవ్యాధి లేదా దీర్ఘకాలిక రోగి లాంటిది, అతని శరీరంలోని ఏ భాగంలోనూ శక్తి ఉండదు మరియు అతని కార్యకలాపాలు ఆగిపోయి ఉంటాయి. సాధన మరియు ఉపాసన చేయడం కూడా పూజ లేదా అభ్యాసంగా అనుభూతి చెందడం లేదు, కేవలం దినచర్యగా మాత్రమే అనిపిస్తోంది. ధ్యాన సమయంలో సమాధి మరియు లీనమవడం రెండూ కలుగుతాయి. కానీ దాని నుండి నాకు ఆనందం లభించడం లేదు. తినడం, త్రాగడం మరియు ఇతర పనుల విషయంలో కూడా ఇదే పరిస్థితి. మనస్సు కొంత నిరాసక్తత చెందింది. భగవంతుని స్మరణ గురించిన ఆలోచన ఒక ఆలోచనలాగా లేదా మసక జ్ఞాపకంలాగా మిగిలి ఉంది. ఇది వర్షాకాలంలో గదిలో వేలాడుతున్న ఒక గుడ్డ ముక్కలాగా, కొద్దిగా తడిగా మారి, తేలికపాటి తడి వాసనను సంతరించుకున్నట్లు ఉంది. నా ప్రస్తుత పరిస్థితిని నేను దైవిక రహస్యం యొక్క స్థితిగా భావిస్తున్నాను. ఈ పరిస్థితిని ఏ అపరిచితుడికైనా చెబితే అతను దానిని ఎప్పటికీ నమ్మడు, ఒకవేళ నమ్మితే అతను దారి తప్పిపోతాడు. కబీర్ దాస్ జీ తన మేధావి శిష్యుడు ధర్మదాస్ జీని ఈ క్రింది విధంగా హెచ్చరించడంలో ఆశ్చర్యం లేదు:

'ఓ ధర్మదాస్, నేను నిన్ను వేలసార్లు వేడుకుంటున్నాను, దైవిక రహస్యం బయటకు వెళ్లకూడదు'.

SEED విత్తనం

మన సంస్థలో, దీర్ఘకాలంలో విత్తనంగా పనిచేసే సంకల్పం యొక్క మొదటి కదిలికతో వాస్తవికత అభ్యాసంలోకి చొప్పించబడింది. విత్తనం సులభంగా పెరగడానికి మరియు ప్రతికూల పరిస్థితులలో మండే వేడి గాలులు దానిని కాల్చకుండా ఉండటానికి ఈ ప్రక్రియ సాధారణంగా ఒకరి గురువు చేత చేయబడుతుంది. శిష్యుడు సాక్షాత్కార మార్గంలో అవసరమైన ఏకైక మార్గం నిరంతరం స్మరణ.

నేను ఆధ్యాత్మికత యొక్క బీజాన్ని నాటాను. చెట్టు త్వరలో ఫలాలను ఇస్తుంది, కానీ దాని పోషణను చూసుకోవడం మీ అందరిపై ఉంది.

SEEKER అన్వేషకుడు

ఇపుడు అన్వేషకుడు ఎటువంటి వ్యక్తి అయివుండాలి అనేది తరువాతి ప్రశ్న. అతడు ప్రాపంచికాకర్షణల ఎడల విముఖత్వాన్ని కలిగివుండి ఒకే లక్ష్యం, ఒకే ఉద్దేశంతో ప్రేరేపితుడై లక్ష్య సిద్ధికి తనకు ఏది తోడ్పడుతుందో దానిని గురించే అనునిత్యం యోచించువాడై వుండాలి. అటువంటి అన్వేషకుడు సమర్థుడైన గురువును పొందడంలో ఎన్నటికి విఫలం చెందడు. ఆట్టి అన్వేషకుడు అసందర్భపు ఆలోచనా ప్రవాహం వలన ఎన్నటికి పెడత్రోవ పట్టడు. అతడు తన సాధనకే గట్టిగా అంటిపెట్టుకొని వుండి సక్రమ మార్గంలో దృఢంగా నిలుస్తాడు. అతడు తీవ్ర ఆకాంక్షచే ప్రేరేపింపబడి ఎల్లప్పుడు తన పురోగమనాన్ని వేగపరిచే యింకా మేలైన పద్ధతుల అన్వేషణలోనే ఉంటాడు. అతడి అంతర ప్రకాశమే మార్గంలో అతడికి విజయానికి కీలకం యిదే. చాలా ఎక్కువగ సహాయం చేస్తుంది. ఋషులు ఎందరో దీనిగురించి విశేషంగా చెప్పారు. క్లుప్తంగా చెప్పాలంటే, నిశ్చయకరమైన విజయానికి కావలసినదంతా సరైన విధానాలు, హృదయ పూర్వక ప్రయత్నాలతో కూడిన తీవ్ర ఆకాంక్ష.

ప్రస్తుత యుగంలో ముక్తిని పొందగోరు నిజమైన అన్వేషకులు కొద్దిమంది మాత్రమే వున్నారు. ఎందువలనంటే, భౌతిక భోగ భాగ్యాల యొక్క రమ్యమైన ఆకర్షణలతో పోలిస్తే యీ లక్ష్యం ప్రయోజనకరం కాదని సాధారణంగా ప్రజలు భావిస్తారు.

అత్యున్నత స్థాయికి తప్పక తీసికొని వెళ్లే మానసిక స్థితిని తమలో సృష్టించుకోడానికి కొందరు గట్టిగ శ్రమిస్తారు. అయినప్పటికి యదార్థానికి నిజమైన అన్వేషకులనేవారు దొరకడం అరుదు.

నిజమైన అన్వేషకుడి పాత్రను నిర్వహించు వంతు యిప్పుడు నీది. నీవు లక్ష్యాన్ని పొందడానికి సహాయపడే పద్ధతులను అవలంబించాలి.

SELF ఆత్మ (నేనే)

ఆత్మ అనగా నేమి? అది మనస్సు యొక్క ప్రభావము వలన యేర్పడిన స్థూలమైన స్థితి. ఇంకా వివరముగా అందరికీ అర్థమగునట్లు చెప్పవలెనన్న, “ఆత్మ తనకు తానుగా అస్థిత్వమునొంది, ఒక ప్రత్యేక శక్తిగా తయారగును”. మనము సమర్థ గురువు చేతులలో నున్నచో 'మనిషి మనిషినిపించుకొనుటకు' కావలసినవన్నియు వాటంతటవే క్రమేపి సమకూరును. వాస్తవముగా చెప్పవలెనన్న, మన సాధనా విధానములో నిద్రాణస్థితిలో నున్న అభ్యాసీలోనికి దైవత్వము ప్రశిక్షకులకు యిచ్చిన పద్ధతుల ద్వారా ప్రవేశ పెట్టబడును. సతతస్మరణ అభ్యాసీకి చాలా ఉపయోగం కాగలదు.

SELF-CONFIDENCE ఆత్మ విశ్వాసం

యధార్థమును గుర్తించుటలో అతి ముఖ్యాంశమేమనగా విజయసాధన యందు మన శక్తి సామర్థ్యములమీది నమ్మకము. పూర్వకాలపు ఋషులలో మహోన్నతులగు వారు సాధించిన అత్యున్నత సంపూర్ణ స్థితియైనను గడించుటకు మనము అసమర్థుల మని, బలహీనులమని క్షణమైనను భావించుట అర్థరహితము.

ప్రతి ఒక్కరు విజ్ఞులను కొనియాడుతారు. నేను కూడ ఆ విధంగ చేస్తాను. దైవం కూడ బలహీనులకు సాయం చేయడని నేనొక చోట పరిహాసానికి చెప్పాను. ఆత్మ విశ్వాసం లేని వాడే బలహీనుడు.

SELF DISSOLUTION సంపూర్ణ విజయం

సంపూర్ణ విజయాన్ని సిద్ధించుకోడానికి ఆత్మవిలయం ఒక్కటే మార్గం. పట్టువిడువకుండా దాన్ని కొనసాగించాలి. ప్రేమ, భక్తి అనేవి సహజంగా దాని ముఖ్యమైన అంశాలు. ఆత్మ విలయాన్ని కావించుకున్నవాడు శాశ్వత ఉనికిలోకి ప్రవేశిస్తాడు. అదే పొందదగిన నిజమైన జీవితం; జీవితగమ్యం కూడ. ఇది గురుదేవుల జీవిత కాలంలోనే పొందడం సులభసాధ్యం. ఎందుచేతనంటే, అయన శక్తి ఆయన జీవించి ఉండగా నిరంతరం ప్రవహిస్తూ

ఉంటుంది. ఆ తరువాత అది కష్టం. అందుకే "ఆరిన జ్వాలలో ఆత్మాహుతి చేసికొన గల సామర్థ్యం ప్రతిదీపపు పురుగుకు ఉండదు" అని పెద్దలనడం జరిగింది. (సొక్తన్ బర్ షమ్మా కుష్త అరె హర్ పర్వానా నేస్త)

SELF EFFORT స్వయంకృషి

స్వయంకృషితో కొందరు, కొన్ని సందర్భములలో పరిమిత దూరం వరకు పయనించగలుగవచ్చును. కాని అందుకు చాలా సమయం పడుతుంది. మరియూ మార్గము పొడుగున సుడిగుండాలలో చిక్కుకొనిపోయే ప్రమాదం వుంది. ఈ మార్గములో ఉపబిందువులు (Sub-points) లెక్కలేనన్ని వున్నాయి, మరియూ ప్రతి బిందువు వద్ద సాయుజ్యత, లయావస్థ స్థితులు మరల మరల కలుగుతుంటాయి

సత్ తత్వము అనేది ఎటువంటిదై ఉంటుందో మాటలలో వివరించడం ఎంతో కష్టం. అర్థం చేసికొనడానికి దానిని ఆధ్యాత్మిక దశలన్నింటి యొక్క అంతిమ స్థితిగ చెప్పవచ్చు. ఆ పైన అది కూడ అదృశ్య స్మృతి కూడ వెనుకకు వెళ్లిపోతుంది. అప్పుడు మనము ఒక సమతల ప్రదేశాన్ని చేరుతాము. అక్కడ మన యీదులాట అనంతంగా సాగిపోతుంది. ఆ అనంత ప్రదేశం యొక్క అనుభవాన్ని పొందడానికి ఉత్సాహం చూపే వ్యక్తికి, అతడు తన భావ ముద్రలన్నింటిని పక్కకు నెట్టిన తరువాతనే అందులోకి ప్రవేశించాలని నేను చెబుతాను.

నేను పైన చెప్పినదంతా కేవలం స్వీయ ప్రయత్నం సాధించడం చాల కష్టం. దానికి కారణం మనం పైపైకి వెడుతున్నప్పుడు ప్రకృతి శక్తి సూక్ష్మాతిసూక్ష్మంగా అవుతుంది. శక్తి ఎంత ఎక్కువగా సూక్ష్మమైతే, అది అంత బలీయమవుతుంది. ఈ దశలో తన స్వీయ శక్తిచే అభ్యాసిని పైకి నెట్టగల సమర్థుడైన గురువు యొక్క సహాయ సహకారాలు అత్యంతావశ్యకం. కాని నా దృష్టిలో గురుశక్తితో పైకి నెట్టబడినప్పటికి, ఆ గురువు తన శక్తిని ప్రయోగించ అతడక్కడ నిలబడునట్లు చేయక పోయినట్లయితే మరల క్రిందికి జారిపోయే ప్రమాదం యింకా ఆవిధంగానే ఉంటుంది. నా సహచరులలో ఒకరిని బ్రహ్మాండమండలం యొక్క నాల్గవ దశకు అతీతంగా పైకి తీసికొనిపోయి, స్వయంగా నేనే ఆ స్థితి యందు ప్రవేశించి, విషయాలను ఒకసారి ప్రత్యక్ష

పరిశీలన చేశాను. స్వప్రయత్నంతో ఆ తరువాత దశను చేరుకోడానికి ఒక వేయి సంవత్సరాల కాలం పడుతుందని యింకా పైకి వెళ్ళడానికి అయిదు వేల సంవత్సరాలు పట్టునని తెలుసుకొన్నాను. ఆధ్యాత్మిక దశలపై లెక్కలేనన్ని ఉంటాయి. అందువలన వాటిలో ప్రయాణించుటకు పట్టేకాలాన్ని లెక్కకట్టడానికి వీలుకాదు. కేవలం ప్రాణాహుతి శక్తి మాత్రమే యీ కాలవ్యవధిని తగ్గించి వేల సంవత్సరాలు పట్టే గమనాన్ని ఒక జీవిత కాలంలోనే పూర్తి చేయడానికి వీలు కలిగిస్తుంది.

నేను కేవలం కొన్ని ముఖ్యాంశాలను మాత్రమే ప్రస్తావించాన ప్రతిచోట ప్రాణాహుతి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాను. అందుకు కారణం దీనికన్న మేలైన మరింత ప్రతిభావంతమైన ప్రగతి కారక విధానాన్ని నేనింతవరకు చూసి వుండలేదు. గురువుయొక్క మహోన్నత శక్తి మన స్వప్రయత్నంతో కలిసి పురోగమన శక్తిని ద్విగుణీకృతం చేస్తుంది. ఇంతేగాక యీ విధంగా తన స్వప్రయత్నం యొక్క ఎరుక అణగివుండి స్థూల యాంత్రిక విధానాలను ఆచరించేవారిలో కలిగే అహంకార భావాన్ని ఎన్నటికి వృద్ధి చెందకుండ ఉంచుతుంది. "రాజయోగ ప్రభావం"లో నేను సూచించినట్లుగా, ఇప్పుడు కాలం మారిపోతోంది. అందువలన మన పూజ్య గురువర్యులు మహాత్మ శ్రీ రామచంద్రజీ ప్రవేశ పెట్టిన విధానాలే ప్రపంచమంతటా ఆచరణలో ఉంటాయి.

తమ ఆధ్యాత్మిక శిక్షణని తమకు తామే నిర్వహించుకొనడం సాధ్యము కాగలదనే పొరబాటు భావం కొందరిలో ఉంది. నేను యీ విషయాన్ని చర్చించడంలో గల ఉద్దేశం ఆ తప్పు భావాన్ని తొలగించడమే. అది కొంత పరిమితి వరకు మాత్రము సాధ్యము కావచ్చు. అది కూడ సాధకుడు విశేష సామర్థ్యాలతో అనుగ్రహించబడి నప్పుడు మాత్రమే. అటుపై అది పూర్తిగా అసంభవం, అసాధ్యం. అందువలన మన సహచరులలో నిజంగా సమర్థుడైన వాని సహాయాన్ని అన్వేషించడమే ఏకైక పరిష్కారం.

SELFISHNESS స్వార్థం

సాధారణంగా ప్రతి ఒక్కరిలో కొంత వరకు స్వార్థం కనిపిస్తుంది, కానీ అది దాని సరైన పరిమితులను అధిగమించినప్పుడు అది తీవ్రమైన లోపంగా మారుతుంది. ఆధ్యాత్మికత విషయానికొస్తే, దానిలో కొంత భాగం కూడా అసంఖ్యాకమైన లోపాల సృష్టికర్తగా మారవచ్చు.

SELF SURRENDER శరణాగతి

మనము మహాప్రభువుతో ఏకత్వము సాధించుటకై భక్తిని పాటింతుము. మనము అతనిపట్ల భక్తి విశ్వాసములు గల్గియుందుము. క్రమేణ, మనమాతనికెంత సన్నిహితులమై పోదుమనగా తక్కినవాటి ప్రాధాన్యత మన దృష్టి నుంచి తొలగిపోతుంది. ఇది మనము ఆ ప్రభుని యిచ్ఛకు తలయొగ్గుట. వేరే మాటలలో చెప్పిన ఇది శరణాగతి ప్రారంభము. అది మన విశ్వాసముతోబాటు వృద్ధిచెందుచు పోవును. అది మానసిక చాంచల్యమును ఆపి, మనలను నిశ్చలస్థితికి దెచ్చును. కొంత కాలమునకు మన మనస్సును ఇతర విషయములన్నిటినుండి దూరము చేయు ఒకానొక గొప్ప శక్తి మనలను ఆకట్టుకొనుచున్నట్లు అనుభూతి చెందుట ప్రారంభింతుము. మన యింద్రియములన్నివేళల సక్రమవర్తనము కలిగియుండి అనవసర కార్యకలాపములనుండి వైదొలగుదుము. శరణాగతియన, స్వార్థచింతన ఏమాత్రము లేక ఆ మహాప్రభుని యిచ్ఛకు సంపూర్ణముగా తన్నుతాను సమర్పించుకొనుటేకాని వేరుకాదు. ఈ స్థితియందు స్థిరముగా నుండినచో అది సంపూర్ణ అభావస్థితికి దారితీయును. మనమా మహాప్రభుని శరణుజొచ్చిన, అతనినుండి ఒక మహోన్నత నిరంతర దివ్య శక్తిధారను ఆకర్షింప నారంభింతుము. ఈ స్థితియందు మానవుడు తన ప్రభుని యిచ్ఛానుసారమే ఆలోచించును లేక నడచుకొనును. ప్రపంచమందేదియు తనది కాదనియు, ప్రతిదియు ప్రభునియొక్క పవిత్ర నిధియనియు భావించి, ప్రతిపనియును ప్రభుని ఆజ్ఞానువర్తియై యొనర్చుచున్నట్లు తలచి, చేయును.

అతని యిచ్ఛ సంపూర్ణముగా ప్రభుని యిచ్ఛకు విధేయమైపోవును. దశరథుని కుమారుడగు భరతుడు అయోధ్యా పురజనులతోగూడి అడవికి వెళ్ళి, తన సోదరుడగు రాముని నగరమునకు తిరిగి రమ్మని ప్రార్థించుట శరణాగతిని గూర్చిన చక్కని దృష్టాంతము. రాముడు ప్రజల ప్రార్థనలు విని, భరతుడు తనను రమ్మన్నచో తాను రాజధానికి వచ్చుటకు నిరభ్యంతరముగా అంగీకరింతునని గంభీరముగా చెప్పెను. కన్నులన్నియు భరతునివైపు తిరిగెను. అతడు స్వయముగా రాముని తిరిగిరమ్మని కోరుటకే అక్కడకు వచ్చియుండెను. అయినను, అతడు నెమ్మదిగా ఇట్లు బదులు పలికెను. "ఆజ్ఞాపించుటకాదు, అనుసరించుట మాత్రమే నేను చేయగల్గినది."

భగవద్గీత కూడ శరణాగతిని గూర్చి చెప్పును. అది తేలికగా సంపాదింపవీలగు సామాన్య విషయముకాదు. అది, ఇంద్రియమానసిక శక్తులు పూర్ణ అభావము చెందిన తర్వాతనే ప్రారంభమగును. ఇందుకు మనము ప్రాథమిక భక్తి సూత్రములనుసరించి సాగిపోవుదుము. మనము మన గురువును మానవాతీతునిగా తలచి, అతనికి విధేయులమగుదుము. మనము ఆయన దృష్టిని ఆకర్షించుటకై భక్తివిశ్వాసములతో సర్వవిధముల అతనిని ప్రేమించెదము. ఇందు నిమిత్తము కేవలమనుకూలార్థమే ప్రాపంచిక బాంధవ్యరూపమున మనము అతనితో సంబంధ మేర్పరచుకొందుము. అతనిని మనము తండ్రిగా, సోదరునిగా, ప్రభునిగా లేక ప్రియునిగా తలపోయవచ్చును. ఈ విధానమును హృదయపూర్వకముగా పాటించినచో శిష్యునకు చాల ఉపయోగకారి. ఈ రీతిగా నెలకొల్పబడిన గట్టి ఆకర్షణాబంధము భక్తి, శరణాగతులకు దారి ఏర్పరచును.

నేను యింతకు పూర్వము చెప్పిన విధముగా అభ్యాసీలు హృదయముపై ధ్యానము చేసెదరు కాని గురువుకు లోబడియుండు లక్షణము వారికి యుండవలెను. ధర్మ మార్గములో శరణాగతి కష్టమైనది. శరణాగతివలన మంచి ఫలితములుండును. ప్రజలు సాధారణముగా దేవాలయములకుపోయి విగ్రహము ముందు తలవంచి మాటలలో మాత్రమే శరణాగతిని వ్యక్తపరచెదరు. అది శరణాగతి కానేకాదు. బిడ్డపై పులి దాడి చేసినపుడు కూడ ఆ బిడ్డ తల్లి

ఒడిలోనికే చేరును. తనతల్లి పులినుండి కాపాడునో లేదో ఆ బిడ్డకు తెలియదు. శరణాగతి కూడ ఈ విధమైన స్థితియే. "భగవంతునిపై ఆధారపడినామను భావన" కలిగియుండుటయే నేను తెలియజేయు అత్యుత్తమమైన శరణాగతి మార్గము. దానికి ముందు, యింతక్రితమే చెప్పిన విధముగా, ఒక సమర్థ గురువుకు లోబడియుండు గుణము తప్పక కలిగి యుండవలెను. మనము శరణాగతులమైనప్పుడు నేను చేయుచున్నానను భావముండును. దీనిని పూర్తిగా విడిచిపెట్టవలెను. లేనిచో శరణాగతి గాక అహంకారము వృద్ధి చెందును. భక్తిని సక్రమముగా ఆచరించినపుడు, దానియొక్క ఫలితమే శరణాగతి. భగవంతునితో ఆంతరంగిక అనుబంధము కలిగి యుండుటయే భక్తి. భక్తి మరియు ప్రేమ శరణాగతికి ముఖ్యమైన సాధనములు. అభ్యాసీ తాను దేనిని ప్రేమిస్తున్నాడో, యెందులకు ప్రేమిస్తున్నాడో కూడా తెలియని స్థితిలో నున్నప్పుడు, అది భక్తియొక్క అత్యుత్తమమైన దశ. మన పురాణములలో శ్రీ కృష్ణభగవానునికి సంబంధించిన యిటువంటి సన్నివేశములు కలవు. తాను వేరు అను భావము కలిగి యుండుట వలన, అది శరణాగతి భావమును అడ్డుకొనుటయేకాక మనము ఆశించిన దానికి విరుద్ధమైన ఫలితములను కలుగజేయును.

ఒక పులికి తాను పులి అను భావన కలిగినచో, దాని పిల్లలపై దాడి చేయును. ఒక మనిషి తాను మనిషినను భావము కలిగినచో, యితరులను రాకాసివలె హింసించును. సంపూర్ణ శరణాగతులమైనట్లు మనకు యేవిధముగా తెలియును? అభ్యాసీ సహజముగా అందరికీ ఒదిగి యున్నాడని తెలిసినపుడు, అతను సంపూర్ణ శరణాగతుడైనట్లు మనకు తెలియును. ఆత్మనివేదన ఆత్మనివేదన పరిపూర్ణమైనపుడు, దాని భావము కూడా పోయి, అది పూర్తి సహజత్వముగా మారును. "సహజత్వము పొందుట అభ్యాసి యొక్క ముఖ్య విధి కావలెను" శరణాగతి, సహకారము ఈ రెండును ఒక దానితో ఒకటి కలిసి యుండును.

మరొక్క విషయం: హృదయాన్ని అర్పించడానికి గట్టి సంకల్పము మాత్రమే సులువైన మార్గము. అయితే, ఈ సంకల్పము ఎంత సూక్ష్మము, తేలిక అయితే, దాని చర్య అంత ప్రతిభావంతంగా ఉంటుంది. చైతన్యపు లోపలి పొరలలో చాల లోతుగా వుండే అల్పమైన బీజము

వంటి సంకల్పచర్య త్వరలో తన శాఖలను నలు దెసల విస్తరించిన పరిపూర్ణమైన మహావృక్షంగా వృద్ధి చెందుతుంది.

ఈ విధానాన్ని అనుసరిస్తే, ప్రారంభదినం నుండే త్యాగ బుద్ధి తప్పక, ఏర్పడుతుంది. ధైర్యంగా అడుగు ముందుకు వేయడమే దీనికి కావలసినది. నిజమైన అన్వేషకుడు జ్యోతిని దర్శించి తన నిజాత్మ పిలుపునకు మేల్కొనుగాక.

స్థూలమైన, అపారదర్శమైన పొరలను ఒకదానిపై ఒకటి చేర్చి వ్యక్తిగత భౌతిక యునికి రూపంలో మనమే మనదైన ఒక చిన్న సృష్టిని ఏర్పరచుకొని యున్నాము. ఇప్పుడు మనము చేయవలసిన పని అపారదర్శకమైన ఈ పొరలను ఒక్కటొక్కటిగా తొలగించుకొని, సృష్టి ప్రారంభ సమయంలో మనముండిన పరిపూర్ణ స్థితి (absolute sate) పొందుట మాత్రమే. మన 'సహజమార్గ' తత్వసారమిదే. అంటే మనము మనదైన చిన్న సృష్టిని లయము చేయుట, లేక మనకు మనము పొరలచాటునుండి బయలు పడుట చేయవలెను.

ఈ ఫలాన్ని పొందడానికి సులువైన, రూఢియైన మార్గము మహోన్నతుడైన గురుదేవునకు నిన్ను నీవు వాస్తవముగా సమర్పించుకొని (శరణాగతిచెంది) "జీవన్ముక్తుడవు" కావలెను. ఈ శరణాగతి భావనను బలవంతంగా, యాంత్రికంగా ఏర్పరచుకుంటే అది నీ మనస్సుకు యదార్థమైనది (శుద్ధమైనది) ఎప్పటికీ కానేరదు.

ఏమాత్రపు శ్రమగాని, ఒత్తిడిగాని కలిగించక, దానికదే (స్వతహాగా) ఈ స్థితి పొందవలెను. శరణాగతుడైనావనే భావన లేశమున్నా, అది సరియైన శరణాగతి కాదు. నీవు నిజంగా శరణాగతుడవైనావంటే ఇక నీవు చేయవలసినది ఏమిలేదని నా అభిప్రాయము. ఈ స్థితిలో నీవున్నప్పుడు నీవు ఆ సత్త్వంతో ఎల్లవేళల సన్నిహితుడవై యుంటావు. ఆ దివ్య తేజో ప్రవాహము నీలోనికి ఎడతెగకుండ ప్రవహిస్తుంది.

మీ జీవిత సమస్యను సులభముగా అత్యంత సమర్థవంతమైన రీతిలో సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో పరిష్కరించుకునేందుకు సహాయపడడానికే ఈ విషయాలన్ని ఇప్పుడు మీ దృష్టికి తేవడం జరిగింది. ఈ కృషిలో మీ అందరికీ విజయము సిద్ధించాలని నా ప్రార్థన. తథాస్తు.

మహాపురుషుల దర్శనం కావాలని నీవు కోరడం మంచిదే. నీ ఆత్మ దర్శనం కలగడానికి మాత్రమే ప్రయత్నించడం యింకా మంచిది. మూలస్థితిని ఒక్కసారిగా పొందాలనే కోరిక నీకు లేదని అన్నావు. కారణం అది ఎక్కువ కాలం నిలవదని నీ భావం మంచిదే. దీనిని నాకు వదిలేయడం మరింత ఉత్తమం! సామాన్యంగ ఆధ్యాత్మిక యాత్ర దశలవారీగా ఒకదాని తరువాత యింకొకటి చేపడుతూ, పూర్తి కావింపబడుతుంది. నేను నీ సామర్థ్యాన్ని దృష్టిలోకి తీసికొనకుండ నిర్లక్ష్యం చేస్తే సరైన శిక్షణను ఏవిధంగ యివ్వగలను? దయచేసి అధైర్యపడవద్దు. గృహాన్ని, సంసారాన్ని వదలివేయాల్సిన ప్రశ్నే లేదు; ప్రాణానికి ఎటువంటి ప్రమాదము కూడ లేదు. నిన్ను నీవు అర్పించుకున్నావని అంటున్నావు. కాని దాన్ని సంపూర్ణంగ చేస్తున్నావో లేదోనని మళ్లీ సంశయం వ్యక్తం చేస్తున్నావు. అది సందిగ్ధంగా ఉంది. నీవు సమర్పించుకున్నప్పుడు, సంశయమన్న ప్రశ్న ఏ విధంగాను ఉత్పన్నం కాదు. అందుచే సంశయాన్ని వదలుకోవాలి. అభ్యాసి మనస్సులో సహకార భావం ఉత్పన్నమైనప్పుడు అతడు శరణాగతి యొక్క మొట్టమొదటి దశకు చేరినట్లు అవుతుంది. దేనికైనా నీవు ధైర్యంగా నిర్ణయానికి రావాలి. దృఢ సంకల్పంతో లోపలికి అడుగు వేయాలి. నీకు విజయము తప్పక సిద్ధిస్తుంది.

మానవ జీవితంలో ఆటుపోటులు రెండూ సహజం. ఆధ్యాత్మికత ప్రభావంగ నీ స్వభావం మారినప్పుడు అవి తగ్గుతాయి. భవిష్యత్తులో జరుగబోవు సంఘటనలను తెలుసుకుని చెప్పే సామర్థ్యాన్ని గురించి నేను పట్టించుకోనని స్పష్టంగా చెబుతాను. కాని గురువర్యులు ఇష్టానుసారంగ అప్పుడప్పుడు వాటిని గురించి నాకు కొన్ని సూచనలు వస్తూంటాయి. మానవ మర్యాదను అనుసరించి వాటితోనే మనం తృప్తిని చెందాలి. అదే భక్తి యొక్క ప్రాథమిక నియమం. మన కోరికలకు సంబంధించిన దాన్ని అన్వేషిస్తే మనం నిజానికి

సమర్పించుకున్నామని చెప్పుకోలేము. శరణాగతి విషయంలో అభ్యాసి యొక్క యిచ్ఛ, గురువు యిచ్ఛలో లయమవుతుంది.

సరియైన మార్గం యేమంటే, నీవు ఎవరివైనను సరే. దీని అంతటితోను అంతిమ లక్ష్యం వైపు సాగవలెను. ఆ వైపు దృష్టి మరలకుండా యేమాత్రం కూడా మిగిలి వుండరాదు. దీని భావము యేమంటే, వున్నవన్నీ అంటే భౌతికము, ఆధ్యాత్మికము, సమస్తమూ కూడా ఆయనకు అర్పణ చేయవలెను. నీ దగ్గర స్మృతి (స్మరణము) తప్ప మరి యిక యేమియు మిగిలియుండరాదు.

దైవానికి ఆత్మ సమర్పణ కావించుకోవడమే వాస్తవానికి చేయవలసింది. మొదట యీ విషయం కష్టమనిపించవచ్చు; కాని నిజానికది అత్యంత సులభం

SENSELESSNESS చేతనారహిత స్థితి

ధ్యానకాలమందు బలమునుపయోగించి సామాన్య మనఃకృత్యములను అరికట్టి తాత్కాలిక చేతనారహిత స్థితిని గాని, మెదడు యొక్క చర్యలను నిలిపివుంచడం గాని కల్పించుట నేను నిజమెరుగని ప్రారంభకునకు గమనించినాను. నిస్సందేహముగా అత్యంతాకర్షనీయమగును. ఈ అసాధారణ శక్తి ప్రదర్శనమునకు అతడు ముగ్ధుడగును.

ఉద్దేశ్యములో ఇదంతయు తమ గురుత్వమును ప్రతిపాదించుకొనుటకే, అసంఖ్యాకమగు శిష్య వర్గమును ఆకర్షించుటకు ఆతురపడువారి గారడియే గాని వేరుగాదు. స్వీయప్రాముఖ్యమే ప్రధానోద్దేశ్యముగాగల ఆధ్యాత్మికోప దేశకుడు తన శక్తిని కేవలము దుర్వినియోగ పరచుచున్నాడని యందును. అది సాధన మరియు ఆధ్యాత్మిక ప్రగతికి ప్రమాదకరము, అట్లు అణచినట్టి గాని, తొలగగొట్టినట్టి గాని ఆలోచనలు మరింత శక్తితో ప్రతీకారచర్య మొదలిడి, వ్యవస్థను మొత్తము చెడగొట్టును. పైగా, ఈ పద్ధతి అంతరంగిక భారమును, బుద్ధి మందగించునట్లు చేయును. అట్టి సాధనకు దీర్ఘకాలము లోనైనవాడు వివేక జ్ఞానమును కోల్పోయి సత్త్వ ప్రాప్తిని పొందు శక్తిని కోల్పోయి, మొద్దుబారిపోవును.

కొలదికాలమునకు అతడు పూర్తిగా చెడిపోయి నిజమగు ఆధ్యాత్మిక శిక్షణకుకూడ అనర్హుడగును. దినదిన ప్రవర్ధమానమగు తేలికదనము అనుభవమునకు రాని అభ్యాసి తప్పుడు ఆధ్యాత్మిక శిక్షణను పొందుచున్నాడని తెలియవలెను.

SENSITIVITY సున్నితత్వం, సూక్ష్మ బుద్ధి

జనులు తమ ఆంతరంగిక స్థితి విషయంలో ఏమీ అనుభవానికి రావడం లేదని తరచు చెబుతారు. కాని నేను ఎప్పుడైన వారిని అందుకు ప్రయత్నించారా లేదా అని అడిగినప్పుడు తాము దానికి అసమర్థులగుట కారణంగా ప్రయత్నించలేదని మాత్రమే సమాధానం యిస్తారు. నేను వారితో ఏకీభవించను. ప్రతి ఒక్కరికి యీ సామర్థ్యము ఉందని నా విశ్వాసం. ఎందువలనంటే, అభ్యాసము చేస్తున్నప్పుడు సూక్ష్మ బుద్ధి తప్పక వృద్ధి చెందుతుంది. వాస్తవం ఏమిటంటే, వారు వృద్ధి చెందిన యీ సూక్ష్మ జ్ఞానాన్ని దీనికి కాక వేరు విషయాలకు ఉపయోగిస్తారు. సాధారణంగా దానిని దైవము వైపుకు కాక లౌకిక విషయాల వైపుకు మళ్లిస్తారు. దాని ఫలితంగ వారు ప్రపంచానికే ఎక్కువ దృఢంగా అంటుకుపోతారు. నిజానికి వారు ఏత్యాగం చేయడానికి యిష్టపడరు. వారు సత్వము కొరకు ఎటువంటి ఆకాంక్షను కలిగి ఉండరు. వారు చేస్తున్నట్లు నటించేదంతా, వారి వినోదం కొరకు లేక బహుశః వారి కుతూహలాన్ని తృప్తిపరచుకోడానికి మాత్రమే. ఈ పరిస్థితుల్లో కూడ సాధ్యమైనంత వరకు వారికి సహాయం చేయడానికి నేను బద్ధుడనయ్యానని భావిస్తాను.

ధ్యానము తరువాత సాధకులను వారిస్థితిని గూర్చి ప్రశ్నించినపుడు, తాము ఏదీ అనుభవించలేదని తరుచుగా చెబుతూ వుంటారు. ఇపుడు, ఈ విషయమందు మొదటిది యేమిటనగా, అప్పుడప్పుడు యేది అనుభవము రాకపోవుట మరియు అసలు ఎప్పుడూకూడా యేవిధమైన అనుభవము లేకపోవుట అనుభవము లేకుండుట కూడా ఒక అనుభవమే. ఈ అనుభవములేని స్థితి కూడ అధ్యాత్మికతలో ఉన్నత స్థితి అని నేను చెప్పినచో, ఈ తత్వములోని నిజమైన సాధకులు, దీనిని వివరించమని అడిగెదరు.

మనము ఒక స్థూలమైన ఉదాహరణ తీసుకొనవచ్చును. మీరు మీ యింటినుంచి బయటకు వచ్చెదరు. మీ కాలిలో ఒక ముల్లు గుచ్చుకొనినది లేదా ఒక ప్రమాదము జరిగి బలమైన గాయముతో బాధపడుతున్నారనుకొనెదము. ఆ పరిస్థితిలో, మీ అనుభవము చెప్పుటకు చాలా వుండును. ముల్లు బయటకు తీయునప్పుడుగాని లేదా గాయము మానుచున్నప్పుడుగాని వర్ణించదగ్గ అనుభవములు గురించి చాలా ఉండును. కాని ముల్లు తీసివేసిన తరువాత లేదా గాయము మానిపోయిన తరువాత, యిపుడు నేను ఏమీ అనుభవించుట లేదని మాత్రమే చెబుతారు. తరచి తరచి అడిగినచో, యిపుడు యేవిధమైన బాధయు లేదని మాత్రమే చెబుతారు. ఇంత క్రితము కలిగిన బాధ తాలూకు జ్ఞాపకములు వున్నపుడు మాత్రమే ఇంతైనను చెప్పుట సాధ్యపడుతుంది.

ఈ ఉదాహరణ స్థూలమైన శరీరమునకు కలిగిన బాధ మరియు ఉపశమనమునకు సంబంధించినది. కాని మానవ జీవనము ఈ స్థూల శరీరముదాటి, ఇంకనూ సున్నితమైన రూపములతో ఎంతవరకు విస్తరింపబడినదో తెలియదు. ఉపశమనము, సౌఖ్యము, అనుభవములు యొక్క స్థితి బాధ కలిగినప్పుడు ఎక్కువగా వుండును. అవియే బాధనుండి విముక్తి చెందినప్పుడు కూడా మనము చెప్పగలిగిన స్థితిలో ఉండును. ఈ ఉపశమనము స్థిరముగా వృద్ధిచెందుచున్నప్పుడు వాటినుండి వచ్చు అనుభవము మనము చెప్పలేని స్థితులలో ఉండును. దీని వివరణ ఇక్కడే మొదలగును. ఉపశమనము లేదా సుఖము అను పదములు మనకు కలిగిన బాధలనుండి బయటపడుతున్నప్పుడు దానిని తెలియ జేయుటకు వాడబడినవి. కాని మనము సుఖమునుండి విముక్తి పొందునప్పుడు చెప్పవలెనని కూడా మరల ఉపశమనము మరియు సౌఖ్యము అను పదములనే వాడవలెను. దీని అర్థమేమనగా ఒక బాధనుండి విముక్తి చెందుటకూడ ఒకవిధమైన బాధయే. దీని నుండి మరల విముక్తి చెందుట ఒక సూక్ష్మమైన సుఖమును కలుగజేయును. ఈ క్రమము కొనసాగుతూ దీనికి మనము విముక్తినుండి విముక్తి పొందినామని చెప్పవలెను. మరియు తరువాత దీనినుండి కూడ విముక్తి చెందినామని ఈ విధముగా చెప్పుకొనవచ్చును. భౌతిక శరీరము దాటి

హృదయమునకు, మనస్సునకు మరియు ఆత్మకు సంబంధించిన బాధలు మరియు ఉపశమనములను అనుభవములోనికి తెచ్చుకొనుటలో మరియు వాటిని చెప్పుటలో కష్టము వుండును.

దివ్యకృప (grace) పైనుండి శిక్షకుడి ద్వారా వస్తుంది. ఆ కారణంగ అభ్యాసీలకు ఒక్కొక్కప్పుడు మహోన్నత స్థితులు అనుభవానికి వస్తాయి. శిక్షకుడు తనకు తెలియకుండానే కూడ చాల ఉన్నత స్థితుల నుండి ప్రాణాహుతి ప్రసారం చేయడం కూడ జరుగుతుంది. సునిశితులైన అభ్యాసీలు ఆ ప్రభావాన్ని గుర్తిస్తారు.

SENSUALITY CONTROL

"ఇంద్రియ లోలత్వము. (హదీస్-ఎ-నఫ్సా). ఇది ఒక వ్యక్తి తనకు తాను సాలెగూటిలోని సాలె పురుగు వలే బంధింపబడి కుదుపు ఇస్తే తప్ప ఆ దారాలు త్రెంప బడకుండా ఉండే స్థితి కలవానికి అన్వయింప బడుతుంది."

"దీనిని నివారించు కోవడానికి పద్ధతి: "ఎప్పుడైతే ఇంద్రియ లాలస పనిచేయడం ప్రారంభిస్తుందో అప్పుడు సర్వ వ్యాపకతా భావన పై నిమగ్నం చేయడం లోనే ఉన్నది. ఇక్కడ ఆలోచన అనేది వ్యక్తి తన జీవితంలో అన్నింటిలోనూ ఏదైతే అత్యుత్తమంగా భావించిన లక్ష్యము యొక్క ఏకైక భావనను విస్తరింప చేస్తున్నాడో దానిని. దానిని క్షాళన చేసే విధానము ప్రాణాహుతి ద్వారా ఆ తంత్రులను చేధించడంలో ఉంది. ఇది వ్యక్తి తనకు తానుగా కూడా ఉపయోగించవచ్చును. మహానుభావులు కూడా దీనికి బలైపోయారు. దీనిని వదిలించు కోవడానికి మరొక సాధనం ఉన్నది. అది ఈ దారాలను తన మార్గదర్శకునిలో విలీనం చేయడం. ఇది చాలా శక్తివంతమైన చికిత్స. ఇది కొంతకాలం క్రిందట నేను వినియోగించాను. నా జీవిత కాలంలో నేను ఒకే ఒక్కసారి ఈ ఫిర్యాదు చేశాను. ఈ తంత్రులను లయం చేయడానికి సాధనం వాటిని తీసుకుని తన మార్గదర్శకుని తో అనుసంధానం కలిగేట్లు చేయడం. ఈ చికిత్స ఎవరికీ తెలియదు. ఇది నా స్వీయ పరిశోధన."

మొదట కావాల్సిన వ్యక్తిని ఎంతో క్షాళన చేయబడాలి. విభిన్న విధానముల ద్వారా తగినంతగా చక్కగా క్షాళన చేయబడిన తరువాత మొత్తము దశ ఆత్మకు ఆవలగా పరిపూర్ణ పవిత్రత పొందేట్లు, చొచ్చుకు పోయే ప్రభావమును ఇచ్చేట్లుగా ప్రాణాహుతి ని ప్రవేశ పెట్టబడాలి. ఎప్పుడు నీ ఆధ్యాత్మిక గురువు యొక్క సంకల్పము ఆ నిర్మల ప్రాణాహుతి క్షేత్రమును క్షాళన మొనర్చింది అని హామీ ఇస్తుందో అప్పుడు ఆ కావలసిన వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక శక్తిని క్షోభిత మొనర్చి శుద్ధమొనర్చ బడిన దశల ఖాళీలను నింపవలెను. ఈ అభ్యాసము అప్పుడప్పుడు ప్రయోగిస్తూ ఉండవలెను. ఎందుకంటే మానవ నైజం ఎప్పుడూ ఎదో ఒక దానిలో నిమగ్నమై ఉంటుంది. మరియు దీని ఫలితము భగవానునికి పుర్తిగా అనుసంధానింపబడక పొతే ఏదో ఒక లోటుగానీ మరేదో మానవ నైజముచే సృజింప బడుతుంది."

SENSUOUSNESS

ఒక సాధకుడు తన మోక్ష మార్గములో త్రికుటిని చేరినప్పుడు అటువంటి పరిస్థితులు సంభవంచును. అక్కడికి చేరిన తరువాత అభ్యాసికి కలిగిన అనుభవములు : సూర్యుడు ప్రకాశించుచున్నప్పుడు కూడా చీకటి ఆవరించియుండుట అనుభవము కలుగును.

SERF సేవకుడు

ఎవరినైనను దివ్యశక్తియుతుడగు ప్రభువు అని భావించినంతనే మనమాతని సేవకులమగుదుము. ఇక ఆ ప్రభువును సేవించుటయే సేవకుని పని. భరతుని విషయమును చూడుడు. అతను ప్రభువగు శ్రీ రామచంద్రునిపై గల భక్తి ప్రపత్తులుకాక వేరు వాటితో తన హృదయమును కలుషితము కానివ్వలేదు. ఆదర్శమగు భక్తికి చిహ్నమగు ఆ భరతుని ఉదాహరణము మన దృష్టిలో నుండవలెను. ఇదియే భక్తిసంబంధము. ఇట్టి భక్తియే ప్రభువును సేవకునితో కలుపు సంబంధము.

SERVICE సేవ

ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వ్యక్తి, తన ఆధీనంలో ఉన్న సర్వ సాధనోపాయాలను వినియోగించుకుంటూ పురోగమిస్తాడు. అతడి మనస్సు, యింద్రియాలు సేవకు అంకితం చేయబడాలి. సేవ అనేది భక్తి దిశలో ఒకమెట్టు కాని ఏ విధంగాను అదే సర్వస్వమని, సరిపోవునని కాదు. ఇంద్రియాలతో సహా ఈ భౌతిక శరీరం చేసే ఒకానొక కార్యమే సేవ. దాని నేపధ్యంలో మనస్సుకూడా ఉంది. అదే దానిలోకూడా ఉండాలి. శారీరక క్రియలన్నీ మనోకార్య కలాపాలకు లోబడి వుంటాయి అని చెప్పవచ్చు. కావున దేహం సేవలో నిమగ్నమై ఉన్నప్పుడు, మనస్సు కూడా దానితో ఉండాలని అనవచ్చు. నా భావం అది కాదు. ప్రేమానురాగాల భావంతో ప్రేరేపించబడినప్పుడు ఆపని సక్రమంగా ఉంటుంది. లేకపోయినట్లయితే అది ఏదో ఒక స్వార్థ భావంతో ముడిపడి వుండిలాంఛన ప్రాయమాత్రంగా మిగిలిపోతుంది. ఆ సందర్భంలో ఫలితం పూర్తి వ్యతిరేకంగా ఉంటుంది. ప్రధమ ఆశయం భక్తిని పెంచుకోవడం. దీనికి సేవ అనేది ఒక సాధనం మాత్రమే. మన ఆశయం న్యాయమైనదై ఉన్నప్పుడు మాత్రమే మనం నిజార్థంలో సేవచేస్తాము. ఆ సేవ ప్రేమతో పాటు, కర్తవ్య భావాన్ని కూడ తనలో యిముడ్చుకుని ఉంది. ఆరెండింటిని విడదీయలేము.

కొందరు సేవా కార్యక్రమాలలో పాల్గొనినట్లు పైకి కనబడక పోయినప్పటికీ తమ హృదయంలో ఇతరుల ఎడ సానుభూతి భావాన్ని కలిగి ఉండవచ్చు. అదికూడ కనీసం కొంతవరకు మంచిదే. కాని వారు ఒక కాలితో మాత్రమే నడుస్తున్నారని చెప్పవచ్చు. దివ్యత్వంలో దృఢంగా స్థిరపడివుండి హృదయంలో భగవంతుని ధ్యాస తప్ప మరేది లేని ఆ ఉన్నతాత్ములను ఉద్దేశించి నేను చెప్పడం లేదు. నిజానికి అట్టి మహాత్ములు మిక్కిలి అరుదుగ ఉన్నారు. కర్తవ్య బాధ్యతగ వారు చేయునది ఏదీ ఉండదు. ప్రేమతీవ్రతచే రెండుగా చీలిన హృదయం కలవారై దాని ఎరుక కూడ వారికి ఉండదు. ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే దానిని నిర్ణయించగల స్థితిలో వారు వుండరు. కాని అంతిమ దశను పొందిన పిమ్మట, వారు కూడ వేరే మార్గంలో

అయినప్పటికి పూర్వపు స్థితికి రావలసి ఉంది. అప్పుడు వారి సేవలు చైతన్య స్మృతికి (conscious knowledge) అతీతంగా ఉండి, సేవాభావంకూడ మనస్సులో ఉండదు. పని అంతా అసంకల్పితంగాను (automatic) అప్రయత్నం గాను జరుగుతుంది. ఏరకమైన ఆలోచన, ప్రయత్నం ఎరుకలో ఉండదు.

సేవ చేయాలనే నీ ఆలోచనే నీ ఆధ్యాత్మిక శిక్షణారంగంలోకి మనుషులను తీసుకు వస్తుంది. ఆధ్యాత్మిక పరుడైన మనిషి ఆలోచనే అతడి ఆలోచనా స్వభావాన్ని అనుసరించి తగిన వాతావరణాన్ని సృష్టిస్తుంది. కాని మనందరం మానవ మాత్రులం. కావున మానవ విజ్ఞత ఎటువంటి పద్ధతులు కావాలని కోరుతుందో వాటిని మనం అవలంబించాలి. ఇది మన కర్తవ్యం కూడ. ఒక్కసారి కెరటం పైకి లేచినప్పుడు దాన్ని శాంతింపచేయడం అసాధ్యం.

మనం ఆ కెరటాన్నే లేపడానికి ప్రయత్నించాలి. ఎటువంటి ప్రచారం ఉండకూడదని నేను కోరుతున్నాను. అయినప్పటికి ప్రతి పని సేవా భావంగ మార్పు చెందక పోతే అది దానంతటదే ప్రచారం అవుతుంది. అందుచేతనే దయతో ఆ మార్పును పొందడానికి ప్రయత్నించు. మనం చేస్తున్నది అదే.

ప్రకృతి తప్పక నీ నుండి పనిని స్వీకరిస్తుంది. నీవు త్వరలోనే పనికి సిద్ధం కావాలి. నీవు పని చేయడం తప్పనిసరి. పరిమితులను కొంచెం సడలించవలసి వుంది.

మనం ఒక పని చేసేటప్పుడు అడ్డంకులు రావడం చాలా సహజం. అవి క్రమంగా తొలగిపోతాయి. భగవంతుణ్ణి అన్వేషించే మంచివారు అన్ని చోట్లా వుంటారు. మనం మన సేవలను సక్రమంగా చేస్తే విజయం తప్పక పొందుతాము. దివ్యత్వము క్షణమైన సరే పొందినవారు ధన్యులు. 'సహజమార్గం'లో చాల ఉన్నతమైన విషయాలు కొన్ని సమయాల్లో క్రింది దశలలోనే పొందగలుగుతారు. భగవద్భక్తితో ప్రకృతి ప్రతియొక్కరిని దహించి వేయుచున్నది.

SERVICE AND SACRIFICE సేవా మరియు త్యాగాలు

సేవా, త్యాగాలు రెండే ఆధ్యాత్మిక దేవాలయ నిర్మాణానికి అవసరమైన పరికరాలు. ప్రేమ వాటికి పునాది. నిస్వార్థంగా చేసిన సేవ ఏదైనా ఉపకరిస్తుంది. సేవలో ఆరాధనా భావం ఉండి, మన దైనందిన చర్యలోవలెనే దానిలో కూడా మనము నిమగ్నమవ్వాలి. దానికి అత్యంత సులభపద్ధతి ప్రతీ దానిని దైవాజ్ఞగా స్వీకరించి, తన కర్తవ్యంగా భావించడం. ఈ ప్రపంచంలో మనకున్న ప్రతీది దైవంనుండే వచ్చిందని మనం గుర్తుంచుకోవాలి. మన తోటి మానవులు కూడ ఆయనచే సృష్టింపబడినవారే. ఆయన ప్రతీదానికి ప్రభువు. మనం ప్రత్యేకంగా సంరక్షించడానికి కొందరిని ఆయన మనకు అప్పగించినప్పటికి కూడ మనమంతా ఆయన బిడ్డలం. ఈ విధంగా మనం అనుచిత బంధాలనుండి విముక్తి పొందుతాము. ఈ భావం లోతుగా పాతుకుంటే కర్తవ్యభావంతో వారికి సేవ చేస్తాము. అదే సమయంలో ఆ మహా ప్రభువును కూడ స్మరిస్తాము. ఇది చివరకు అలవాటుగా మారి సతతస్మరణ అవుతుంది.

SERVICE TO THE MASTER గురువుకు సేవ

సంస్థకు సేవ ప్రతి అభ్యాసి యొక్క కర్తవ్యమేగాక, అది అతడికి ఆధ్యాత్మికంగా ఎంతో లాభదాయకమని గుర్తించిన వారు కొద్దిమంది మాత్రమే ఉన్నట్లు కనబడుతోంది. ఇంతేగాక ఏది అభ్యాసికి ధ్యేయంగా ఉండవలసి ఉందో అదే గురువుకు కూడ ప్రీతికరం కావచ్చు. కాని అత్యంత సాధారణమైన యీ విషయాన్ని జనులు లెక్కలోకి తీసికోనప్పుడు ఏమి చేయాలి? దురదృష్టవశాన్న తమ అభిరుచికి, యిష్టానికి సరిపడని దానిని దేనినైనా పొందినప్పుడు, అది న్యాయమైనది, సక్రమమైనది అయినప్పటికి, దానికి కూడ విసుగు చెందే వారు కొందరు ఉండవచ్చు.

సంస్థకు సేవ చేయాలనే సంకల్పం నీ హృదయంలో ప్రాముఖ్యతను సంతరించుకుంటోందని తెలిసికొని సంతోషించాను. ఈ సంకల్పమే తుదకు నీ ఆధ్యాత్మిక

అభివృద్ధిని ఎక్కువ చేయడానికి తోడ్పడుతుంది. నీవు ఒక నదిని గురించి తలంచినంతనే నీ హృదయం ఆహ్లాదాన్ని కలిగించే దాని చల్లదనాన్ని అనుభవించడం మొదలెడుతుంది.

SHABDA

సరియైన శిక్షణావిధానమున ప్రారంభదశ యందే అభ్యాసి మనోవైఖరి దైవోన్ముఖమగును. ఇందుకొరకు పండితులయిన మత గురువులు మత గ్రంథములనుండి గ్రహించిన శారీరక మానసిక బాహ్యాచరణములను విధించుచున్నారు. వాటిని పాటించుట ప్రజలకెంతయో దుష్కరమగు కార్యము. అందుచే వారు ప్రగతి లేకుండ ప్రారంభదశయందే చిక్కుకొని యుందురు. శాశ్వతముగాను, లోతుగాను పాతుకొనిపోవు భక్తి కల్గించుటకై అభ్యాసి మనోవైఖరిని దైవోన్ముఖమొనర్చు పనిని సమర్థవంతుడగు గురువు తన ఆత్మశక్తిని ఉపయోగించి, స్వయంకృషి తోడనే సాధించవలెను. మన మనస్సు భగవంతునివైపు మొగ్గగానే మనము సహజముగా మన కార్యాచరణము లన్నింటిలో పరమశక్తితో సాంగత్యమును అనుభూతి చెందుట ప్రారంభింతుము. మన మనస్సునందు ఇట్టిస్థితి శాశ్వతముగా నెలకొన్నప్పుడు మనము చేయు ప్రతిపనియు భక్తిలో భాగమనియో, దైవారాధనమనియో అనిపించును. ఆ విధముగా మనము నిరంతరమును దైవచింతన గలవారమగుదుము. అభ్యాసి హృదయాంతర్గత స్పందనలను అనుభూతి చెంద నారంభించును. ఇది 'శబ్దము' లేక 'అజప' మనెడి ఆధ్యాత్మికస్థితికి ఆరంభము. మనము సరియైన గురుసహాయమును పొంది, సక్రమ మార్గమున పయనించినచో ఈ స్థితి తనంతతానుగానే ఉత్పన్నమగును. బహుకాలముగా బాహ్యజపము చేయుచుండువారు కొందరు నిదురలోగూడ సాధారణముగా జపము చేయుచుందురు. దీనినే అజపము లేక శబ్దమని అపార్థము చేసికొందురు. నిజమునకది సరికాదు. నిరంతరాభ్యాసము వలన వారి నాలుకయు, హృదయమును దానికి అలవాటుపడిపోయి, ఆ చర్య వారునిద్రించునపుడు, స్మృతి పెట్ట తప్పినప్పుడుకూడ సాగిపోవును. కానివారు ఆ అభ్యాసము కొంత కాలము విరమించినచో అది నిలచిపోవును ఇది అభ్యాసబలమేగాని ప్రత్యక్ష అజపానుభవము కాదు. పెక్కేండ్ల కఠిన పరిశ్రమానంతరము

పొందదగు ఉన్నతాధ్యాత్మిక సాధనగా భావించు అజపస్థితి ప్రాణాహుతి విధానమునందు సక్రమశిక్షణ ద్వారా కేవలము కొన్ని వారములలో లేదా కొన్ని దినములలోనే గడింపవీలగు స్థితియే.

SHAG-E-QADR షబ్ - ఏ- క్వాదర్

నేను రాముడు మరియు కృష్ణుడిని అని భావించాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో 'నేనే దేవుడను' అనే ఫీలింగ్ తీవ్రతతో అనుభవంలోకి వచ్చింది. మరుసటి రోజు పరిస్థితి మారలేదు. సాయం త్రం 6-30 నుండి 9 గం॥ లవరకు విచిత్రంగా తీవ్రత ప్రబలినది. రాత్రికూడ స్థితి తీవ్రంగా వున్నది. కాని హాయిగావున్నది. గుండె చాలా వేగముగా కొట్టుకొన్నది. ఈ స్థితిని వివరించడానికి నాకు పదాలు చాలవు. ఈ రాత్రిని 'షబ్-ఏ-క్వాదర్' అనడంలో అప్రస్తుతము లేదనుకుంటాను. 'షబ్ - ఏ- క్వాదర్' అనుదానికి పూజనీయ రాత్రి లేదా పూజించదగిన రాత్రి అని ప్రతిపదార్థం చెప్పవచ్చును. మహమ్మ దీయులు ఈ 'షబ్ - ఏ-క్వాదర్ 'రంజాన్ దినాలలో వస్తుందని, ఆ రాత్రి దేవుని స్మరిస్తే, వేయిరాత్రులు దేవుని స్మరించిన ఫలితం లభిస్తుందని నమ్ముతారు. ఉర్దూ, పర్షియన్ సాహిత్యాలలో ఈ పదాన్ని తత్త్వవిచార సందర్భంగా ఉపయోగిస్తారు.

SHASTRAS శాస్త్రాలు

ఈశ్వర ప్రాప్తిని కాని, స్వర్గానందాన్ని కాని, స్వర్గంలోని అప్సరసల ఆనందదాయక సహవాసాన్ని కాని కాంక్షించే వారికి శాస్త్రాలు విలువైనవి కావచ్చు. నాకు అటువంటి కోరికలు లేవు కావున అవి నాకంత ఉపయోగించలేదు. ఇంతేగాక, శాస్త్రాలు దైవానికి సంబంధించిన విషయాలను చర్చించినప్పటికి, ఆ కారణంగానే వాటికి ఎక్కువ ప్రాముఖ్యత వచ్చినప్పటికీ, వాటియందు ఎన్నో సందిగ్ధ విషయాలుకూడ ఉన్నాయని ఒప్పుకుంటారు. వాటిని సంరక్షించడానికి మను మహర్షి వేదాలలో సహేతుకం కానిది ఏది ఉన్నప్పటికి దానిని స్వీకరించరాదని అనుసరించరాదని స్పష్టంగ నిర్దేశించారు. వాటి ఆధ్యాత్మిక విలువగురించి చెప్పాలంటే, అవి ప్రాథమిక నీతినియమాలను చర్చించేవి కావున వాస్తవానికి అవి ఆధ్యాత్మిక

ప్రారంభకులకు మాత్రమే ఉద్దేశించబడినాయని నేను ఖచ్చితంగ చెప్పగలను. వాటి శ్రుతులలో దేనినైనా పరిగణించినట్లయితే, అదిప్రాథమిక దశయొక్క అవసర విషయాలకు సంబంధించిందని తెలుసుకుంటావు. అయితే వాటిని సిద్ధాంతపరమైన విజ్ఞానం కోసం అధ్యయనం చేసి ఒక మహాపండితుడు గాను, తాత్వికుడు గాను కావచ్చు. కాని ఆచరణ రంగంలో వాటి ఉపయోగం ఏమంత ఎక్కువ కాదు.

వాస్తవానికి అనంత సాగర తీరాలను చేరినప్పటి స్థితినుండే ఆధ్యాత్మిక రంగం ప్రారంభమవుతుంది. ఆ స్థితికి ముందు అక్కడ ఉన్నట్లు కనబడేది ఏదైన, అది ఆధ్యాత్మికత యొక్క ప్రతిబింబం మాత్రమేనని భావించవచ్చు. శ్రుతులన్నీకూడ నిశ్చయంగ ఆ స్థాయికి దిగువన గల స్థితులకు సంబంధించినట్టివి. ఇంతేగాక, అవి చాలా భాగం పరిసరాలచేతను మరియు అవి ఎక్కడ కూర్చబడినాయో ఆ ప్రాంతాల భౌగోళిక పరిస్థితుల చేతను ప్రభావించబడినాయి. ఉదాహరణకు, శాస్త్రాలలో ఏదైన ధ్రువప్రాంతాలలో వ్రాయబడి నట్లయితే, రోజు స్నానం చేయాలన్న నియమం, మాంసాహారంపై నిబంధన నిశ్చయంగ ఉండిఉండవు. వాస్తవానికి అవి ఆయా ప్రదేశాలలోని పరిసరాలకు పరిస్థితులకు అనుగుణంగా వాటిని రచించిన ఋషుల వ్యక్తిగత అనుభవాలపై ఆధారపడి ప్రవర్తన, క్రమశిక్షణలను గురించి సాధారణ నియమాలను తెలుపుతాయి.

శాస్త్రాలు పరస్పర విరుద్ధాలుగా ఉంటున్నాయి. కాని మనం ఆలోచించి, ఒక పరిష్కారానికి రావడానికి అవి అవకాశాన్నిస్తాయి. కావున అవి మనకు విలువైనవి. ఇంతేకాక వాటికి యింకొక సుగుణం కూడ ఉంది. అవి ప్రతి మనిషి అభిరుచి, మనస్తత్వం, మానసిక స్థాయికి తగినట్లు వారి ఆధ్యాత్మిక పురోగమనానికి విధానాలను పద్ధతులను చెబుతాయి.

SHATTER త్యజించి

స్వకల్పిత భావనా వలయమును భేదించి చివరకు పొందవలసిన పరిశుద్ధస్థితిని పొందుటకై తనలోనున్న దుర్విషయములను త్యజించి, సకల సమర్థుడగు గురుదేవుని

పాదపద్మముల నాశ్రయించుటయే సన్మార్గము. ఆద్యంతములులేని అనంత సాగరమున ఈదులాడుచున్న అట్టి మహాపురుషుడే మనలనుద్ధరించి గమ్యమును చేర్చుటకు సమర్థుడు.

ఆ అత్యున్నత దశను పొందడానికి మార్గంలో మన ప్రగతికి అవరోధాలైన పరిమితులను ఛేదించుకొనడం అవసరం. లక్ష్యము మనస్సులో దృఢంగా స్థిరపడితే అనవసరమైన ప్రతి వస్తువు దాని ఆకర్షణను కోల్పోతుంది. సాధకుడు దాని బంధాల నుండి విముక్తుడవుతాడు.

SHELTER

అభ్యాసంలో విశ్వాసం అభివృద్ధి చెందే ఒక నిర్దిష్ట దశలో, మనం సాధారణంగా ధ్యానంపై ఒత్తిడిని కలిగి ఉంటాము, స్పష్టంగా మానవ రూపంపై. విమర్శకులు దీనిని ఆత్మీయ భావాలకు ఆత్మహత్యగా భావించవచ్చు. ధ్యానం చేయబడిన వ్యక్తి ప్రత్యేక నైపుణ్యం కలిగిన వ్యక్తి అయితే, ఆధ్యాత్మిక శిక్షణ కోసం అభౌతిక సంపూర్ణత్వం నుండి దిగివచ్చి లేదా అత్యున్నత స్వీయ-ప్రయత్నం ద్వారా ప్రయోజనం కోసం అవసరమైన ఆధ్యాత్మిక పరిణామం యొక్క ఆధ్యాత్మిక ప్రమాణాన్ని సాధించినట్లయితే, పరిస్థితి అలా కాదు. మన ఏకాగ్రత యొక్క వస్తువుగా మారే అటువంటి ఆత్మను మనం ప్రేమించడం ప్రారంభించినప్పుడు, ప్రకృతి శక్తి మనలో ప్రవహించడం ప్రారంభిస్తుంది, ఎందుకంటే గొప్ప ఆత్మ అటువంటి శక్తులను కలిగి ఉంటుంది.

గురువు సంపూర్ణ వాస్తవికతలో తన విలీనాన్ని పొందిన గొప్ప దివ్య ఆత్మ అయితే, అతని రూపాన్ని ధ్యానించడం శిష్యులకు చాలా ప్రయోజనం. అతని శరీరం, బాహ్యరూపంలో స్థూలంగా ఉన్నప్పటికీ, నిజంగా అతని అంతరంగం వలె చక్కగా మరియు సూక్ష్మంగా ఉంటుంది. అటువంటి గురువు యొక్క రూపాన్ని మీరు ధ్యానిస్తే, మీరు మీ స్వంత స్థూలత్వాన్ని కోల్పోవడమే కాకుండా, అతని అంతరంగం యొక్క అత్యుత్తమ స్థితిని మీలో ఇముడ్చుకోవడం ప్రారంభిస్తారు. దృష్టిలో తీసుకున్న రూపం కొంతకాలం తర్వాత దృష్టి నుండి అదృశ్యమవుతుంది మరియు మీరు స్వచ్ఛమైన వాస్తవికత యొక్క సమతలంలో క్రమంగా బయలుదేరుతారు. ఈ విధంగా స్వయంచాలకంగా బాహ్య రూపం నుండి, మనం లోపలికి తరువాత ప్రతిదీ అదృశ్యమయ్యే నిజమైన బిందువుకు ప్రయాణిస్తాము.

SIGNALS సంకేతాలు

ఆలోచన సరిగ్గా ఉండాలి. మీరు కొంచెం ఆలోచించినా అది సరైనది హృదయ సంకేతం దానిని ధృవీకరించాలి. దివ్య సాధనాలు ఏమిటో తెలుసుకోవడానికి కావాల్సి దానిని ప్రజలు పట్టించుకోరు. మనస్సు ఆలోచిస్తుంది మరియు హృదయం దాని సరైన సంకేతాలను ఇస్తుంది. గుండె వివిధ స్వభావం యొక్క సంకేతాలను ఇస్తుంది. వాటిని అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఈ విషయాన్ని సంతృప్తికరంగా వ్యక్తీకరించడానికి నాకు ఇప్పటివరకు పదాలు దొరకలేదు. కానీ మనిషి సాధన చేస్తే దాని స్వభావాన్ని 'తెలుసుకుంటాడు'. దానిపై ఏకాగ్రత పెడితే శరీరంలోని ప్రతి కణం కూడా మాట్లాడుతుందని నా అనుభవంలోకి వచ్చింది.

SIGNS సూచన

బాగు పడాలనే భావన వుందంటే, అది ప్రగతికి ఖచ్చితమైన సూచన.

మనం గమ్యాన్ని సమీపిస్తున్నామని సూచించే గుర్తులు మూడు వున్నాయి. అవి దివ్య చర్యలు, దివ్య జ్ఞానము, దివ్య భావనలు. వీటిని నీలో పెంచుకోడానికి ప్రయత్నించాలి.

నీవు వైరాగ్య స్థితికి చేరాలని ఉత్సాహపడుతున్నందుకు నాకు ఆనందంగా ఉంది. నిస్సందేహంగా దానిని పొందుతావు. కాని అందుకు నీవు తగినంతగా పరిశుద్ధుడవు కావాలి. అది నీ మీద కూడ ఆధారపడి ఉంది. దీనికొరకే సాయంకాల అభ్యాసమును చేయవలసిందిగా చెప్పబడింది. నీవు ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతున్నావని నేను భావిస్తాను. దీనిని అర్థం చేసికోడానికి నేనొ సూచన యిస్తాను. నీవు తేలికతనాన్ని స్వల్పంగానైనా అనుభూతి చెందుతూ వుండవచ్చు. క్రమక్రమంగా నీలోని క్లిష్టతలు తొలగిపోయి ఆధ్యాత్మిక శక్తి నీలోనికి ప్రవహిస్తోందనడానికి ఇదొక నిదర్శనం. దీనిని అనుభవించి ఆ ప్రకారం నాకు తెలియపరచుము.

SILENCE నిశ్శబ్దం

కొద్దిమంది నాకు వారి వత్తిడుల గురించి ఫిర్యాదులు చేస్తుంటారు. వాటిని తొలగించమని కోరుతుంటారు. వత్తిడి ఎక్కు వైనప్పుడు, అంతకుముందున్నది తొలగిపోతుందనే విషయాన్ని

మరచిపోతారు. ఆ వత్తిడిలేని స్థితిలో వత్తిడి బలంగా లేనప్పటికి కొద్దిగా మాత్రం దాని తాలుకు బరువు వుంటుంది. ఆ రెండు లేనప్పుడు, ఒక నిశ్శబ్ద స్థితి, కొద్దిగా మాత్రం శూన్యము ఉంటుంది. పూర్తి శూన్యత ఉండదు. కాని మనకి వీలయినంగా శూన్యత కావాలి. ఆ సంపూర్ణ శూన్యత భగవంతుడు మాత్రమే. మనం దైవత్వంలో ఐక్యం అవుతున్నప్పుడు ఆ శూన్యస్థితి తనంతట తానే కరిగిపోతుంది. అది అతి దగ్గరవుతుంది. నిశ్శబ్దత, ఆధ్యాత్మికతలోని ఒక భాగంలోని కొన్ని రేణువులు మాత్రమే. అదే సత్ తత్వము కాదు. విశదీకరించాలంటే నిశ్శబ్దత దైవానికి అతి దగ్గరలోనిది.

నిశ్శబ్దతకు ఆధారమైన ఆసనము నిశ్శబ్దమే. బయట అనేక కీటకాలున్నా మనకంటికి కనిపించని కీటకాలున్నట్లే, నిశ్శబ్దతను మనము చూడలేకున్నా, నిరంతర అభ్యాసం వల్ల ఈ 'సహజమార్గము'లో చూడగలుగుతాము. ప్రార్థన ఈ విషయంలో చాలా ముఖ్యమైనది. ధ్యానము ద్వారా బయటి శబ్దాలనుండి బయటి నిశ్శబ్దతకు, క్షాళన ద్వారా బయటి నిశ్శబ్దంనుంచి లోపని నిశ్శబ్దానికి చేరెదము. ప్రార్థనతో దైవస్పర్శ పొంది మన లక్ష్యమునకు దగ్గరగా చేరెదము. దీనిని ఒక క్రమమైన మార్గములో చేస్తే మనం అమృతాన్ని పొందగలం. సక్రమంగా చేయనిచో హాని కలుగజేయును. సక్రమమైన మార్గము, పద్ధతులు మన 'సహజమార్గములో స్పష్టంగా తెలుపబడి ఉన్నవి.

మనము లక్ష్యమును గురించి ఆలోచించునప్పుడు, దానిపట్ల గల అనురాగము ఆ దూరాన్ని మన కనుచూపుమేరలోనికి తీసుకు వస్తుంది, ఎందుకంటే మనము అలాంటి ఆలోచనకు అలవాటు పడియున్నాము కనుక. మొదట మనము పదార్థమునకు వెనుక ఏదైతే వున్నదో, దానిలోనికి ప్రవేశిస్తాము, మరి మనము అడుగును మాత్రమే తాకుతున్నాము, కానీ ఆ సత్త్వమును కాదు. ఒక శబ్దం యొక్క ప్రతిధ్వని ఎక్కువ దూరము ప్రయాణము చేసినప్పుడు అది క్షీణింపనారంభిస్తుంది, ఆ తర్వాత చుట్టుప్రక్కల అంబరా నిశ్శబ్దమే. మనము ఇంకా వున్నత స్థితిలోనికి వెళ్లగలము అనటానికి ఇది ఒక సూచన అని నేను నమ్ముతున్నాను. మనము లోతుల్లోనికి వెళ్ళి ముత్యములు తెచ్చుకొనే విధంగా నిశ్శబ్దము ఎక్కడి నుంచి

మొదలవుతుందో దానిలోనికి ప్రవేశించినప్పుడు దీన్ని సాధించవచ్చు మనిషి వివేకమంతా ప్రతికూల విషయాలను అనుకూలముగా మార్చుకొనుటలోనే వుంది. మరోలా చెప్పాలంటే, మొత్తము భౌతి శక్తిని ఆధ్యాత్మిక శక్తిగా మార్చటానికి విజయవంతులయ్యేలా మనము ప్రయత్నించాలి; మనకు సమర్థవంతులైన గురువర్యులు లభించినప్పుడు అది సహజమార్గ విధానములో సంభవిస్తుంది. మన దేహములోని అన్ని కణములు ఆధ్యాత్మికముగావింపబడి ఆ సత్ తత్వము తన ప్రకాశమును వెలుపలికి వెదజల్లనారంభిస్తుంది. నా సేవల వల్ల పూర్తి ప్రయోజనమును పొందే సాధకులను నేను తయారు చేస్తున్నాను.

SILENCE NATURE నిశ్శబ్దం

"సంభాషణల్లో హృదయం పెట్టక ఉన్నట్లయితే అది నిశ్శబ్దం అని పిలవబడుతుంది. అనగా అవసరమైనపుడు సంభాషణ కొనసాగుతున్నప్పటికీ వ్యక్తికి అందులో ఇష్టత లేక ఉన్నట్లైతే అది నిశ్శబ్దం.

SILENCING OF PASSIONS

"అనుసరించవలసిన జీవన నియమాల గురించి ఇంతకు ముందుగానే నిర్దేశించడమైనది. కేవలం ఒక్క పద్ధతి అన్నింటికన్నా మెరుగైనది. కాని అది చాలా కష్టం. ఆ పద్ధతి వ్యక్తి తన ఇంద్రియ లోలతలన్నింటినీ నిశ్శబ్ద పరచడం లో ఉంటుంది. అది ఎంత వరకూ అంటే ఇహ అతనికి దేనితోనూ, ఎవరితోనూ సంబంధం ఉండదు. ఈ స్థితి యొక్క రుచి ప్రియ రామ చంద్ర సాంగత్యం లో ఎవరైనా కొంత రుచి చూడవచ్చు. మరియు ఇది ఇప్పటికే అందుబాటులో ఉంది."

SIMPLE METHOD సూక్ష్మపద్ధతి

ప్రాణాహుతి అను యోగ పద్ధతి మీద ఆధారపడిన సూక్ష్మపద్ధతి మనకు ఉంది. అభ్యాసికి ఆధ్యాత్మిక పథంలో అదెంతగానో తోడ్పడుతుంది. కొంత కాలం చేసిన పిమ్మట మాత్రమే దాని ప్రభావం తెలుస్తుంది. సూక్ష్మ విషయాన్ని పొందవలసి ఉంది కావున సూక్ష్మ పద్ధతినే

ప్రయోగిస్తాం. ఈ భావం హృదయంలో లోతుగా నాటుకున్న ఎడల, అది సత్వరమే ఫలితాన్ని యివ్వడం తథ్యం.

SIMPLICITY నిరాడంబరత, సరళత

నిరాడంబరత ప్రకృతికి ప్రాణము. పరతత్వమందలి అవ్య క్తశక్తియొక్క ప్రతిబింబమే ఇది. ఇది పెరుగుదలకు తోడ్పడును. అనంతత్వము యొక్క స్వచ్ఛము పూర్ణము అయిన రూపము ఇదియేనని చెప్పుట సముచితము. వాస్తవమునకు ఇదియే ప్రకృతియొక్క జీవపదార్థము. వాస్తవముగా దీనినుండియే క్రియాశక్తి ఉత్పన్నమగును. ఇదియే మూలము.

ఈ విషయములను తీవ్రముగ ఆలోచించి అభ్యసించుటకొరకై వీనిని విశదపరచితిని.

సాధకులు తాము స్వయముగా కల్పించుకొన్న విషవలయమును భేదించుకొని ప్రకృతి సారమగు ఆ నిగూఢశక్తిని మరల తమ సొంతము చేసికొనుటకు ప్రయత్నించమని పాఠకులకు విన్నవించుచున్నాను. ప్రతి ఒక్కరును ప్రత్యక్షముగనున్న ప్రకృతి యొక్క నిరాడంబరతను ఆదర్శముగా తీసికొని, పాతవాసనలు నశించినదేదియో దానితో దానిలో లీనమొనర్చి తాదాత్మ్యమునొంది సకలేంద్రియములను గమ్యమును చేరుటకు బ్రయత్నించవలెను. అపుడు మాత్రమే ఆయన వైపు నిజముగా మనము పయనించు చున్నామని తలపనగును.

చిట్టచివరగా శాశ్వత సత్వప్రాప్తికై నీవు ఆర్తిగా ఉంటే, ప్రకృతిలాగా నిరాడంబరంగా ఉండడానికి ప్రయత్నించి, అటువంటి పద్ధతులనే అది పసిబిడ్డను ముద్దాడి మురిపించడానికి పసిపిల్లల చేష్టల్ని ఏ విధంగా అనుకరిస్తావో అదేవిధంగా చెయ్యాలి.

SINCERITY విశ్వాసము

దృఢ విశ్వాసముతో (శ్రద్ధతో) మీరు నిజంగా స సత్ తత్వప్రాప్తికై ఆకాంక్షిస్తే, మీరు చేయవలసిన పని అంతా నిర్మల హృదయంతో ఆ అనంతత్వముతో సన్నిహిత సంబంధ మేర్పరచుకొని దానివైపు మీ దృష్టిని మరలించుట మాత్రమే. అప్పుడా దివ్య ప్రకంపన మీలోని నరనరాల గుండా ప్రవహించి నిజమైన భక్తిప్రేమలు మీ హృదయాలలో రగుల్కొల్పుతుంది.

నీవు సూక్ష్మంగా అయినప్పుడే అస్తిత్వం యొక్క సూక్ష్మస్థితిని అనుభవంలో గ్రహించగలవు. కాని దానిని మాటలతో చెప్పనలవి కాదు. ఆధ్యాత్మికత అనే నదీజలాన్ని అంతటినీ ఔపోసన పట్టవలెను అనే వాంఛ వ్యక్తికి ఉండవలెను. అప్పుడు అంతరంలోనూ, బయటగల వాస్తవశక్తి ఉదయించు సమయము ఆసన్నమవుతుంది. మనము వాంఛించిన దానిని అనుభూతి చెందుతాము. అట్టడుగున ఉన్న బీజము దగ్ధమయినప్పుడు అవగాహన కలుగుతుంది.

SINGING AT SATSANGS సత్సంగులో పాటలు పాడటం

"నా సత్సంగులో పాటలు పాడటం ఆరంభించండి; కాని గాయకులు లేక వాద్యకారులకు లేక కవ్వాలి గాయకుల కై పంపించాల్సిన అవసరంలేదు – ఈ ప్రయోజనం కై ఏ వ్యక్తి అయితే ప్రాణాహుతిని ఇవ్వగలడో అతడు మాత్రమే గానం చేయాలి. సామాన్యంగా సత్సంగులో పాల్గొన్న వారంతా పాడరాదు. ప్రాణాహుతి నిచ్చే వ్యక్తి అవసరమని భావిస్తే మరియు సమావేశంలోని సాధకుల మనస్సులో ఏకాగ్రత లోపించి నట్లయితే, అపుడు అతడు ఒకరు లేక ఇద్దరు, వ్యక్తులు ఎవరైతే ప్రత్యేకం గా ప్రేమ పొర్లి ఉంటారో వారిని గానం చేయమని అడగవచ్చును. కాని ఇది ప్రతి సందర్భములోనూ కాదు. ప్రాణాహుతి ప్రసార సామర్థ్యము గల వ్యక్తులే ఈ విషయంలో ముఖ్యులు, సమావేశం మరియు సమాధి వద్ద, అది నీదే కాని లేక నాది అయినా, వేశ్యలను ఎన్నండూ పిలువ బడరాదు గానం చేయడానికై. ఈ ముందు జాగ్రత్త చర్య ఖచ్చితంగా గమనించాలి.

SINNER పాపాత్ముడు

'పాపాత్ములకు దైవకృప అనుగ్రహింపబడినప్పుడు, పాపాత్ములు కానివారు దాన్ని అవమానంగా భావించారు", అని ఒకానొక కవి ఎంతో అందంగ చెప్పాడు.

గునాహ్రోన్ కో పూచ్చా జో వుస్కి రహమత్ నే

బహుత్ కాఫీ హువే జో గునాహగరన ధే !

తాను పాపాత్ముడనని అనుకోవడం వినమ్రతకు ఒక గుర్తు. కాని యీ భావం ఇస్లాం మతానికి సంబంధించినది. బహుశా మన మతంలో దీన్ని గురించి ఎక్కడా చెప్పలేదు. వాస్తవానికి దీంట్లో మర్యాదకు సంబంధించిన విషయం ఒకటుంది. మనం పాపాత్ములమని భావించుకున్నప్పుడు, మన హృదయం ఆయన కృపను మన వైపుకు లాక్కోవడం ప్రారంభిస్తుంది. ఈ స్థితిలో మనం పూర్తిగా ఆయన కృపపై ఆధారపడినప్పుడు ఎంతో ప్రయోజనాన్ని పొందుతాం. ఇది శరణాగతిలో ఒక భాగం. మనం ఒక ఉన్నతమైన దానివైపుకు పురోగమించేటప్పుడు, మన అల్పత్వం అనుభవానికి రావడం మొదలెడుతుంది. దాని ఫలితంగా మనం ఆ దైవకృష కోసమే చూస్తుంటాం. మనం అస్తిత్వం లేని వాళ్లం అవుతాము అంటే ఆ దైవకృప కోసం మనం శూన్యాన్ని సృష్టించుకున్నామని దానర్థం. సత్తత్వం గురించి చెప్పే దీనిని అన్వేషకుడు మాత్రమే దాన్ని తెలుసుకోగలడు.

SOHBATI సహచరుడు

"గురుదేవులు అంటే ఆదర్శంగా తీసుకోబడినవాడు; మరియు గురుదేవుల సహచరుడు (అసోసియేట్) ఆ ఆదర్శాన్ని పక్వానికి తీసుకువచ్చే వ్యక్తి. ప్రాపంచిక బాధల నుండి నీ హృదయాన్ని కాపాడుకో. ఇది సాంగత్యం ద్వారా సాధించబడుతుంది. ధృవుని (ధృవ-స్థిర ధృవ నక్షత్రం లేదా ప్రాంతీయ వ్యక్తిత్వం) దశ వరకు ఉన్న వ్యక్తి యొక్క సహవాసం ప్రయోజనకరంగా ఉంటుంది మన గతించిన ప్రతినిధులు ధృవునితో సంబంధము పొంది ఉన్నవారు.

SOLIDITY దృఢత్వం

మనం నిత్యం ప్రాపంచిక విషయాలతో మునిగి ఉంటాము. మనం ఏమీ చేయకపోతే, మన ఆలోచనలకు విశ్రాంతి సమయంలో రెక్కలు వచ్చినట్లు అనిపిస్తుంది. మేము ఎల్లప్పుడూ గందరగోళంలో ఉంటాము. మన వ్యక్తిగత మనస్సు అలాంటి పాత్రలకి అలవాటు పడింది, కాబట్టి మనం ప్రతిదానిని అత్యద్భుతంగా మార్చుకున్నాము. మన తప్పులు చేయడంలో మన చర్యలు మరియు ఆలోచనలు చాలా ముఖ్యమైనవి. మనము వివిధ రకాల ఆలోచనలతో సంబంధంలో

ఉన్నప్పుడు, అవి మన భావోద్వేగ భావాలు మరియు భావాలపై ముద్రలు వేస్తాయి. ఇంద్రియాలన్నీ చెడిపోయి తప్పుడు మార్గాన్ని అవలంబిస్తాయి. అటువంటి అభ్యాసం చాలా కాలం పాటు కొనసాగినప్పుడు, మేము వాటిని మరింత దిగజార్చాము. ఇంద్రియాలు మరియు ఇంద్రియాలపై మనం చేసే గుర్తులు వాటిని బోధ లేదా జ్ఞానం లేని శిలలాగా దృఢంగా మారుస్తాయి. ఆత్మ, నిస్సందేహంగా, చర్య తీసుకోలేదు, కానీ మనం అలాంటి అడ్డంకులు మరియు కవచాలను సృష్టిస్తాము, అది పట్టు పురుగు యొక్క కోకన్ వలె చుట్టుముట్టబడి ఉంటుంది. అప్పుడు ఏమి జరుగుతుంది? మనం ఆత్మలోకి కూడా చూడలేము, దానిని గ్రహించడం ఏమిటి. మన దుర్మార్గపు ఆలోచనలు మరియు చర్యల ప్రభావంతో మనం మన వివక్ష మరియు సరైన జ్ఞానాన్ని పాడుచేస్తాము. పైన చెప్పినట్లుగా, ఈ దృఢత్వ స్థితికి చేరుకున్న వారు రాజయోగం బోధన కిందకు రావడానికి ఇష్టపడరు. అందుకే మనం చెప్పే మాటలకు జనం మొగ్గు చూపుతారు.

దృఢత్వం మన స్వంత ఆలోచనలు, చర్యలు మరియు పరిసరాల ప్రభావంతో వస్తుంది. అందువల్ల, మన ఆలోచనలు తప్పనిసరిగా నియంత్రించబడాలి, వ్యక్తిగత మనస్సు పూర్తిగా క్రమశిక్షణలో ఉండాలి, తద్వారా స్థిరపడిన బరువును తీసివేయాలి.

SOLUTION పరిష్కారము

మనయెదుట నున్న సమస్య కేవలం ఈ జన్మకు పరిష్కారము కనుగొనుట కాదు; అది ముందు జన్మల కన్నిటికిని పరిష్కారము కనుగొనుట. విశాలదృష్టితో పరికించిన మహాప్రళయము వరకుగల వివిధ సమయములలో ఆత్మయొక్క వివిధ స్థూలకారణ రూపముల కంతటికి ఈ సమస్య వ్యాపించుచున్నది.

SOUL ఆత్మ

అస్థిత్వము, స్వాభావిక స్వరూపముతోడి ఆత్మయొక్క ఉనికిని సృష్ట్యాదివరకు గుర్తించ వీలగును. సూక్ష్మాతి సూక్ష్మమగు అంతటి ప్రాథమిక స్థితి యందలి ఉనికినుండి ఆత్మ

స్థూలాతిస్థూల స్వరూపములవరకు వచ్చినది. వీటిని ఆత్మను చుట్టుకొనియున్న పొరలని అనవచ్చును. తొలి పొరలు బహు సూక్ష్మమైనవి. వీటితో మనము మన మాతృభూమియగు భగవత్ సామ్రాజ్యమున వుంటిమి. అహంకారమనెడి పొరలు చేరుచు వచ్చెను. అనంతరము అపరిష్కృత రూపమున ఉన్న మనస్సు, చిత్తము, బుద్ధి, అహంకారములనునవి మన స్థాల్యమును వృద్ధిపొందించ నారంభించెను. క్రమేణ సంస్కారములేర్పడుచు వచ్చెను. అవి వాటి ఫలితములు చూపసాగెను. సద్గుణ దుర్గుణములు పొడసూపెను. మెల్లగా మన ఉనికి సాంద్రస్వరూపము దాల్చెను. సంస్కారముల ప్రభావమున సుఖ, దుఃఖ, కష్ట సుఖానుభూతులేర్పడెను. మన సుఖసౌఖ్య ప్రీతులు కష్ట దుఃఖ నిరసనలు మరికొన్ని చిక్కులను సృష్టించినవి. మనము తరచు బాధాకష్టములచే పరివేష్టితులమై యుందుము. వీటినుండి వెలికివచ్చుటే మన ప్రధాన లక్ష్యమని తలచెదము. ఇది ఈ సమస్యను కడు సంకుచిత దృష్టితో చూచుట.

మనిషి ఆత్మ చైతన్యాన్ని కలిగి వుంది. ఈ చైతన్యము స్పష్టంగా దివ్య సంకల్ప ఫలితం. ఆ దివ్య సంకల్పమే వస్తువుల రూపకల్పనకు కారణం అయింది. మన సంకల్ప ఫలితంగా మన భావనా శక్తిని ప్రయోగించి మనతో తీసుకు వచ్చిన వస్తువులను మనం తయారు చేసుకోడం జరిగింది. ఆ విధంగా మన చుట్టూ వున్నదంతా ఆత్మయొక్క నిజస్వభావానికి వ్యతిరేకంగా వుంది. శాంతి ఆత్మయొక్క లక్షణం; దానికి వ్యతిరేకమైన అశాంతి శరీర లక్షణం. కాని దీన్నంతటిని మనకు మనమే చేసుకున్నాము. ఇది మన పనే. ఇప్పుడు ఈ చర్యలు ప్రతి చర్యల ఫలితంగా ఏర్పడిన భగ్నమనే శబ్దం మనకు బాధలు దుఃఖాల రూపంలో కనపడింది. మనం వాటికి ఏదో విధంగా శక్తిని యివ్వకుండ ఆపివేస్తే అవి నీరుపోయని మొక్కల వలె వాడిపోతాయి. శారీరక ప్రజ్ఞతో కూడిన మన భావనను ఆత్మవైపుకు మరల్చినప్పుడు మాత్రమే ఇది సాధ్యం కాగలదు. మన తప్పుడు పనులు వలన దుఃఖాలు, క్లేశాల రూపాన్ని దాల్చిన విషయాలు వాడిపోవడం ప్రారంభిస్తాయి, లేదా అధిచేతన ఫలితంగా ఎక్కువగ ప్రభావితం అవుతాయి. కాల

క్రమేణ అవి పూర్తిగా తొలగిపోతాయి. వాటి భగ్గుమనే శబ్దాలు కూడ ఆగిపోతాయి. మనిషి అప్పుడు ఆదిలో దివ్యసంకల్ప ఫలితంగా చైతన్యవంతమైన ఆత్మ ప్రజ్ఞా స్థితిలో వుంటాడు.

SOUL DANCE ఆత్మ నృత్యం

అతడికి సహజమార్గంలో క్రింది దశలలో స్వల్పమైకపు స్థితిని పోలిన ఒకరకమైన తన్మయత్వాన్ని తరచు అనుభవిస్తాము. కాని అది పైన ఉదహరించిన జడత్వ స్థితికి నిశ్చయంగ విభిన్నమైనది. ఈ స్థితిని ప్రశాంతత యొక్క ఆనంద స్థితియని చెప్పడం మరింత యుక్తంగ ఉంటుంది. అది యింద్రియాల భార ప్రభావంతో బరువెక్కినటువంటిది కాదు. అభ్యాసి యింద్రియ ప్రభావంనుండి పూర్తిగా వేరుపడినట్లు భావిస్తాడు. దీనిని ఆత్మనృత్యంగా చెప్పవచ్చు. అది ఒక ఉన్నత స్థాయి నృత్యం. ఒక నర్తకుడు ఆ నాట్యంలో పూర్తిగ లీనమైనప్పుడు, అది శ్రీ కృష్ణ పరమాత్మ నాట్యానికి సమానం అవుతుంది. అది చూసేవారిని ఒక పారవశ్య స్థితికి తీసుకువెడుతుంది. కాని యీ రకమైన నృత్యం యిప్పుడు అస్సలు తెలియదు, వాడుకలో లేదు. పురాతన గ్రంథాలు కూడ దానిని స్పష్టంగ ఉదహరించలేదు. శివుని తాండవ నృత్యానికి, దీనికి ఎక్కువ పోలిక వుంది. కాని శివుని నృత్యం యిది కచ్చితంగ ఒకటే కావు. అది మరింత స్థూలమైనది.

SOUL ESSENCE (Sar Tattva)

నిన్న (గుర్తుగా) వ్రాయబడిన ప్రాణాహుతి విధానము గూర్చి, ప్రకృతి సూత్రాలను దృష్టిలో పెట్టుకొని మరింత విశద పరుస్తున్నాను. నిరంతర పరిభ్రమణ చైతన్యముతో ఘనత్వము (స్థూలత) పొందిన అణువుల వైపుగా పరిపూర్ణ రూపములో నున్న భూమాను కేంద్రీకరించడంలోఉన్నది ఆ విధానం. అయినప్పటికీ అణువుల యొక్క ఆకృతి నిలిపే ఉంచాలి. పూర్తిగా తుడిచి పెట్టరాదు. ఇచట ఒక హెచ్చరిక ఉన్నది. ఈ విధమైన ప్రాణాహుతి, త్వర-త్వరగా, వరుసగా ఇవ్వరాదు, మరియు దానిని పొందే అర్హత ప్రతి ఎల్లయ్య, పుల్లయ్యలకు ఉండదు. నేను ఈ విధానాన్ని "సర్వసారము" అని తెలుపు తున్నాను."

SOUND ధ్వని

పెదకుటకు, ఆకాంక్షకు మధ్య చాలా తేడా వున్నది. రెండింటిలోనూ ఆకాంక్షయే చాలా యోగ్యమైనది. మన ఆకాంక్షే మనలను మునుపు దాటి వచ్చిన గ్రంథులన్నిటికంటే ఉన్నతమైన గ్రంథికి చేరుస్తుంది. మనమిప్పుడు ఈ గ్రంథికి చేరి, అందులో పరిభ్రమిస్తూ అనుభవపూర్వకముగా ఇక్కడి స్థితులను తెలుసుకొంటున్నాము. ఇప్పుడు దీనిపై మనకు స్థిరత్వము ఏర్పడి, ఇందులో లయమగుటకు అవసరమగు స్థితిని మన ఆకాంక్ష అందించింది. దీనివలన ఒకరకమైన విచిత్ర ప్రకృతిగల ఈ గ్రంథిని అనుభవించే అవకాశము మనకు లభించినది. ఈ దశను చేరుసరికి మనకు వాయుతత్వము మీద ఆధిపత్యము లభిస్తుంది కాని, యిక్కడ వాయువు కొంత మార్పుచెందినది. అది పెనుగాలిలా వున్నట్టుండి వీచదు. అలజడి లేకుండా ప్రశాంతముగా వుంటుంది. ఈ స్థానములో అభ్యాసి తరచుగా రెండు స్థితులను పొందుతాడు. ఈ జ్ఞాన స్థితినుండి నిజస్థితికి కదలి వెళ్ళుచున్నపుడు, కొన్ని సందర్భములలో అతనికి విచార భావన కలిగి కన్నీరు వస్తుంది. కొన్ని మార్లు అభ్యాసికి ఉద్వేగపూరితమైన నవ్వు, ఏడ్పు కలుగుతాయి. మన సాధనా విధానంలో అభ్యాసి యిక్కడ చాలా సేపు వుంచబడడు. గురుదేవుల శక్తితో అతనిలో సాయుజ్యస్థితి (Identicality) ఏర్పరుచబడి ముందుకు తీసుకొనిపోబడుట జరుగుతుంది. ఈ విధముగా యిప్పుడు అభ్యాసి ముందుకు పోవలసిన సమయము వచ్చింది. దీనితో పిండప్రదేశమునకు (భౌతిక క్షేత్రమునకు) చెందిన పరిపూర్ణజ్ఞానము లభించింది.

ప్రతి గ్రంథికి ప్రత్యేకమైన ఒక నాదం వుంటుంది. గ్రంథి ఔన్నత్యమును బట్టి నాదము యొక్క శ్రావ్యత మారుతూవుంటుంది. పైకి వెళ్ళుకొలది అది సున్నితంగా, మరింత సున్నితంగా మారుతుంది. అభ్యాసి తన దృష్టిని ఈ నాదంపైన కాని లేక వాటి ఉదాత్త అనుదాత్త స్వరాలపైనగాని కేంద్రీకరిస్తే అతనికి సిద్ధులు (మహిమలు ప్రదర్శించే శక్తులు) లభిస్తాయి. ఈ పై అయిదు గ్రంథులలోని నాదాలలో కొద్దిగా తేడాలున్నా, పరస్పరం సామ్యం వున్నది. దీనినే

'పంచాగ్ని విద్య అంటారు. దీనిపై రావణునికి పూర్తి ఆధిపత్యం వుండేది. కాని మిత్రులారా, ఎవరినీ రాక్షసునిగా తయారు చేయుట నా వుద్దేశ్యము కాదు. కాబట్టి వీటిగురించిన రహస్యమును బయట పెట్టదలచలేదు. ఎవరైనా ఆ విధముగా కావాలనుకొన్నవారు ప్రయత్నించవచ్చును. ఈ కేంద్రములో తమకుతాముగా ప్రకంపనములు ప్రతిధ్వనిస్తున్నట్లుగా అనిపిస్తుంది. స్థితిలోని మార్పు ననుసరించి ధ్వని తీవ్రముగా గాని, మందంగా గాని వుంటుంది.

SPACE AND TIME ఆకాశం మరియు సమయం

సృష్టికి పూర్వం అంతటా "ఆకాశమే" ఉంది. దైవం ఉనికిలోకి రావడం, తరువాత వచ్చిన పరిణామం. అది కనబడడానికి కొంతకాలం పట్టింది. ఆకాశం అనంతము, శాశ్వతము. కావున దైవం కూడ శాశ్వతమేనని, మనం నిర్ణయించుకున్నాము. దైవం ఉనికిలోకి వచ్చిన తరువాత కాలము ఏర్పడింది. ఆ విధంగ దైవం యొక్క సృష్టికి ఆకాశమే తల్లిగ అయింది; కాలము దాని అభావ స్థితి, ప్రతి వస్తువు అనంతంలోనే అంతం కావలసి వుంది. చలనం ప్రతివస్తువులో కూడ వుంది. అది ఎంతో స్వల్పంగాను, అదృశ్యంగాను వుండవచ్చు. "అప్పుడు ఆకాశమును ఎవరు సృష్టించారు?" అనే ప్రశ్నను కూడ అడుగవచ్చు. దైవాన్ని, విశ్వాన్ని సృష్టించవలసిన అవసరమే ఆకాశం యొక్క ఉనికికి కారణం అయింది అని చెప్పడమే దీనికి వీలైన సమాధానం. అది ఉంది; ఎల్లప్పుడు ఉంటుంది; అందువలన అది శాశ్వతమైనట్టిది. అయితే దానికి బదులుగా ఆకాశాన్నే ఎందుకు పూజింపకూడదు? దీనిని గురించి కచ్చితమైన సూచన ఒకటి ఋగ్వేదంలో ఉంది. కాని దానిని సరిగా వివరించక పోవడం వలన ఆ మర్మ రహస్యం పరిష్కారం కాకుండానే ఉండిపోయింది. ఎవరైన తనలో ఆకాశస్థితి వంటి దానిని పెంపొందించుకున్నట్లయితే, అతడు అప్పుడు అత్యున్నత స్థితిని చేరుకున్నట్లే. అది అభావస్థితి యొక్క అంతిమ దశకు సమాధానమవుతుంది. ప్రతి ఒక్కరు తప్పక దానినే కోరడం యుక్తమైన పని. ఈ పరిష్కారం ఆశ్చర్యకరంగా ఉందనడంలో సందేహం లేదు. అది పూర్తిగా సరైనది కూడ. ఆకాశము పరబ్రహ్మము. అది అణువులతో కూడి ఉన్నది కాదు. దానిలో ఎటువంటి చలనము లేదు కూడ. అది పూర్తిగా స్వచ్ఛమైనది. అందులో ఏదీ కూడ కలవలేదు. అయితే దానిని అందరి

మనస్సులకు స్పష్టమయ్యేటట్లు తెలియ చెప్పడం చాల కష్టం. పాశ్చాత్యులు పడక కుర్చీ తత్వజ్ఞానానికి యీ సిద్ధాంతం సరిపోక పోవచ్చును. న్యాయంగా దీనిని వేదాలకు చేర్చిన ఒక నూతన అనుబంధంగా భావించవచ్చు.

ఆకాశము శూన్యప్రదేశము అయితే, అవకాశము కాలం అవుతుంది. ఈ రెండూ పరస్పర విరుద్ధాలు. కాలము ఆకాశము చే సృష్టించబడింది. దానిని ఆకాశం యొక్క స్థూలరూపంగా భావించవచ్చు. వాస్తవానికి ఈ విశ్వం కాలము లేక అవకాశము యొక్క ప్రత్యక్ష రూపం; అంతర్ వృత్తము దైవాన్ని సృష్టించడానికి, బాహ్యవృత్తము విశ్వాన్ని సృష్టించడానికి దారితీసాయి. రెండింటికి మధ్యనవున్న భాగమే కాలవ్యవధి (duration). మహాప్రళయ కాలంలో జరిగేవిధంగా బాహ్య ఆవరణ ఆ మధ్యనవున్న భాగంతో విలీనమైనప్పుడు ఆకాశం మాత్రమే మిగిలివుంటుంది. అనగా అస్తిత్వము (Identity) ఆకాశంగా మార్పును పొందుతుంది. వేరుమాటలలో చెప్పాలంటే అస్తిత్వమే ఆకాశం అవుతుంది.

SPARTAN స్పార్టను(spartan) మనస్తత్వం

భగవంతుడు అరణ్యవాసి అయినట్లుగ, ఆయనను అరణ్యం మధ్యలోనే అన్వేషించాలనే ప్రజ్ఞా విశ్వాసం వ్యర్థం మరియు అర్థరహితం కూడ. ఆయనను మన హృదయాంతరాళంలోనే అన్వేషించడం మరింత ఉత్తమం అని నా నమ్మకం. కాని అందుకు స్పార్టనుల(spartans) మనస్తత్వం అవసరం అవుతుంది. వారు రణరంగం నుండి విజయాన్ని సాధించి డాలుతో తిరిగి రావడమైనా చేస్తారు లేక రణరంగంలోనే డాలుపైన వేసుకొని వీరమరణాన్ని పొందుతారు.

Diseases relief by Prayer

ఎవరైనా రోగికి ప్రయోజనం చేకూరాలంటే ప్రార్థనా పరంగా రాగి, ఇత్తడి, శ్వేత లోహం (హిందీ లో పూల్ అంటారు) మిశ్రమముతో చేయబడిన పళ్ళెంలో నిండుగా నీరు పోసి ఆ నీటిలో రోగి యొక్క మోము స్పష్టంగా కనబడేట్లు చేసి అప్పుడు అతని ఆరోగ్యం బాగుండాలని ప్రార్థించాలి. అయినప్పటికీ రోగి యొక్క అంతిమ దశలో రోగనివారణకు ప్రార్థన ఉపయోగపడదు. అతనికి అతని చెడు కర్మలను జీవితకాలంలో చేసినవి క్షమించమని ప్రార్థన చేయాలి. ఈ పద్ధతి

క్షయ వ్యాధిగ్రస్తుల విషయంలో కఠినంగా నిషేధింపబడినది. అయినా ప్రార్థన సమర్పించాలంటే అది భావనను ప్రార్థన నుండి వేరుచేసి చేయాలి. దీర్ఘకాలం రోగములకు ప్రార్థన కర్తవ్య పరంగా విడిగా చేయాలి. అక్కడ నీరు పెట్టాల్సిన అవసరం లేదు.

Diseases relief by Cleaning

రోగి యొక్క సూక్ష్మ శరీరాన్ని అతని స్థూలదేహం నుండి విడదీయాలి. మరియు రోగి యొక్క రోగాన్ని ఆ సూక్ష్మం దేహంలో పెట్టాలి. ఆ వ్యక్తిని ఎంతకాలం రోగం నుండి విముక్తునిగా ఉంచదలచు కున్నామో అంతవరకూ సూక్ష్మం దేహం అతనిలో ప్రవేశ పెట్టరాదు.రోగమును ఆ సూక్ష్మ దేహములో ఉంచి ఆరోగాన్ని క్షాళన చేసిన తరువాత. అపుడు సూక్ష్మం దేహాన్ని తిరిగి స్థూల దేహంలో ప్రవేశ పెట్టాలి. ఈ విధానం ప్రతి చిల్లర వ్యక్తుల పై మరల మరల ప్రయోగింపరాదు. ఇది ఏదైనా ప్రత్యేక అవసరం కలిగితేనే ఆ సమయంలో మాత్రమే వినియోగించాలి. ఈ విధానం దీర్ఘ కాలం ప్రయోగించాల్సి వస్తే సూక్ష్మ దేహాన్ని ఒక భావనా చక్రం లో పరిమితం చేయాలి. ఎప్పుడు ఆ రోగాన్ని మరల ఆ రోగికి ఇవ్వదలచు కున్నప్పుడు ఆ చక్రాన్ని ధ్వంసం చేయాలి.

Diseases relief by Use of Amulets

"ఎవరైనా మానసిక ఆందోళన వల్లగాని లేక అనారోగ్యముచే తపనతో ఉన్నా కానీ, లేక పీడకలలతో బాధ పడటం కానీ, లేక తెలియని కారణంతో అపస్మారకంగా, ఏడ్చే పిల్లల ఏడ్పులకు లేక బీదరికపు క్లిష్ట పరిస్థితులకు, గాని లేక నిరుద్యోగానికి గానికి కూడా, ప్రియ రామచంద్ర పేరిట తాయెత్తును, ఇవ్వ వచ్చును."

"యుద్ధ రంగములో ఎవ్వరినైనా రక్షించాలను కొన్నా లేక తల్లి గర్భం లో పిండము సురక్షితంగా ఉండాలన్నా, లేక పసిబిడ్డ, చనిపోవుటచే ప్రసవం తరువాత, వచ్చే జబ్బులకూ, పూజ్య శ్రీకృష్ణభగవానుని పేరు మీదుగా తాయెత్తును, ఇవ్వ వచ్చును. ఎవ్వరైనా తల్లికి మాటి మాటికి గర్భ శ్రావములు అవుతుంటే ఆమె తాను గర్భవతిగా ఉన్నప్పుడు ఇదియే తాయెత్తును మెడలో ధరింపవలెను, వచ్చును. ప్రసవం తరువాత ఆ తాయెత్తునే పసిబిడ్డ మెడలో ధరింప-జేయాలి."

"తాయెత్తులకై హిందీ భాషకే (మాటలకే) ప్రాముఖ్య మివ్వాలి. తాయెత్తుల విషయంలో ఒక జాగ్రాత్తను, గమనించాలి. తాయెత్తులు కాలి క్రింద పడి నలుగ రాదు. ఏదైనా నదీ ప్రవాహానికి దానిని, సమర్పిస్తే మంచిది.

ఏదైనా అంటు వ్యాధులు వస్తే నన్ను గుర్తుంచు కోవచ్చు; కాని మనస్సులో ఒకటి గుర్తుంచు కోవాలి. నా పేరు, స్వామి వివేకానందజీ తో బాటు, వెళుతుంది."

ప్రతి - తాయెత్తు, 'ఓం' అనే అక్షరంతో ప్రారంభం కావాలి. నేను ఎవ్వరికైతే అనుజ్ఞ ఇచ్చానో వారుగానీ లేక ఎవ్వరైనా నా ద్వారా అనుమతి ఇచ్చినా గాని వారు మాత్రమే వీటిని ప్రసాదించాలి. ఈ తాయెత్తులన్నీ ప్రజలకు తెలియ జేయబడాలి. ప్రజలు వాటి ప్రయోజనం పోదేట్లుగా ! 'ప్రజలు' అనడంలో నా ఉద్దేశ్యం మంచివారు మరియు దైవ భక్తులుయని. ఈ విషయంలో ఇది కూడా అవసరమైన-షరతు.

"ఇప్పటి వరకూ భౌతికత్వమే ఉంది. దీనికి ఆవల ఆధ్యామిక రంగము ఉన్నది. ప్రాధమిక ఆధ్యాత్మిక విధానము మరియు ఎక్కువగా అభివృద్ధి చెందిన విధానము, ఏదైతే బ్రహ్మాండ మండలమునకు దిగువ నున్న, బిందువులన్నీ పూర్తిగా జాగృతమైనట్టి, సాధకులు, ఉపయోగిస్తారు (అవి ఇప్పటికే నీకు తెలుప బడినవి, 29-05-1945వి)

Fatigue Overcome Techniques

ఏదైనా యాత్ర వల్ల బాగా అలసట చెందినట్లు అనుభూతి చెందితే మరియు శక్తిలో లోటు కనిపిస్తే నీవు వెంటనే శరీరపు అణువులను తరచూ వాటిని బ్రహ్మాండ శక్తిలో లయం చేయుము. ఇది ఒకటి లేక రెండు నిమిషాల కంటే ఎక్కువ పట్టదు. ఈ విధానము అనుసరించడంలో ఏదైనా పొరపాటు జరిగితే నేను చెబుతాను. ఏదైనా దైవము క్షమించు గాక అనారోగ్యం సంభవిస్తే నేను వెంటనే చికిత్స చేస్తాను. జలం సిద్ధంగా ఉంచుము. అది కాకుండా నీకై నీవే చేయగలిగినది నేను సూచిస్తున్నాను.

Diseases

ఏదైనా ఇబ్బంది జీర్ణవ్యవస్థలో వచ్చినా లేక విరేచనాలు పట్టుకుని దైవం క్షమించుగాక అప్పుడు సూర్యుని గూర్చి దృఢ సంకల్పము చేసి నీవు నీడలో ఉన్నప్పటికీ ఎరుపు వర్ణము కిరణాలు నీ జీర్ణ వ్యవస్థకు తీసి కోనుము మరియు ఈ విధానమును 5 నిమిషములు చేయవచ్చును. అంతకంటే ఎక్కువ దీనిని సాధన చేస్తే వేడిమిని అనుభూతి చెందుతారు. దైవము నీకు నివారించు గాక ఒక వేళ దగ్గు జలుబు లాంటివి వస్తే అప్పుడు నీవు నీలి-ఊదా వర్ణపు కిరణాలను సూర్యుని నుండి నీ ఛాతి లోనికి తీసి కోనుము. ఈ సాధన 10 నిమిషములు చేయవచ్చును. శరీరంలోఎక్కువ అలసట ఉన్నట్లనిపిస్తే నా అంతట నేనే దానిని తొలగిస్తాను. కానీ నీకు నీవే దానిని తొలగించుకోవాలంటే దానికి పద్ధతి ఏమంటే బ్రహ్మాండమండల నుండి చాలా మృదువైన జల్లులు మీ శరీరంలోని ప్రతి అణువు పైన వర్షించి నీలో తాజాదనాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నది అనే దృఢ సంకల్పం చేయాలి. ఎక్కువ దూరం నడవాల్సిన అవసరం వస్తే భూమి వెనుకకు వెళ్ళుతుంది మరియు నీ అడుగులు ముందుకు వస్తున్నాయనే భావన దృఢంగా చేయాలి. ఇది దూరాన్ని తగ్గిస్తుంది. ఈ భావనఎంత దృఢంగా ఉన్నత దశలో చేస్తావో అంత త్వరగా నీవు ఆ దూరం చేరగలుగుతావు. ఇవి అద్భుత సిద్ధులు మరియు సామాన్యంగా మామూలు ఆదేశాలకు ఇవి – అద్భుతాలు నిషేధింప బడినవి. దూరము ఎక్కువగా నడవాలంటే మరో పద్ధతి ఉంది. నీ కోసం మాత్రమే నేను సరియైన సమయంలో చెబుతాను. అది నీకై మరో విధానం ఉంది. కానీ అది నీకు మాత్రమే. నీవు ఏ శక్తిని ఉపయోగించాల్సి ఉందో ఆ శక్తికి అధిపతి అయిన దేవుని సహాయం కోసం పిలువుము. దానికి సంబంధించిన పని ఆ దేవుని చేత చేయబడుతుంది. అది అతని కర్తవ్యమే అయి ఉంటుంది. ఈ పని సులభం.

SPECIAL PERSONALITY ప్రత్యేక వ్యక్తిత్వం

ప్రపంచం పూర్తి పతన దిశలో దిగజారుతున్నప్పుడు మానవ మనస్సు పెడదారి పట్టుటవలన ఉత్పన్నమైన దుష్ప్రభావం నుండి విముక్తి గావించడానికి యుగపురుషులు, కొన్ని సమయాలలో మహాత్ములు, ప్రవక్తలు, అవతారాల రూపంలో అవతరిస్తారని యించుమించు ప్రపంచం యావత్తు నమ్ముతోంది. ఆవిధంగా ప్రక్క కార్యం ఎవరో ఒక మానవాతీత వ్యక్తి ద్వారా మాత్రమే నెరవేరుతుంది దానికి కారణం అన్నింటిని కార్యరూపంలోకి తెచ్చే మనస్సును అతడు కలిగి ఉండడం. అతడికి ఉన్న ఆ మనస్సు పరిపూర్ణస్థితిలో ఉంది క్షోభ రూపంలో ఉన్న ఆ దివ్య శక్తికి దాదాపు సరిపోలి ఉంటుంది.

ప్రకృతిలో మార్పు యిప్పుడు అవసరమై యున్నది. పూర్తిగా 'మరమ్మత్తు' చేయబడవలెను. దీనికొక ప్రత్యేక వ్యక్తి ఉద్భవించినాడని నమ్ముడు. అతడు రెండున్నర సంవత్సరముల నుండి తన కృషి ప్రారంభించి చేయుచున్నాడు. అతని సూచనలను అనుసరించి, ప్రపంచ ప్రజానీకముచే సామాన్యముగా నెరుగబడక, ఆధ్యాత్మిక రంగములో ఉత్తమస్థితిని సాధించిన యీ నాటి గొప్ప ఋషులు, పనిచేయుచున్నారు. ఇంకను ఎక్కువమంది వ్యక్తులు ముందుగల పని నెరవేర్చబడుటకై తయారు కాబడుచున్నారు.

కన్నులుండి చూడగల్గినచో అతని కృషి, దాని ప్రభావము చూచి తెలిసికొనవచ్చును. ముందు చేయవలసిన పని చాల ముఖ్యమైనది. మార్పు తెచ్చుటయే 'ఆఖరి' ఫలితము. కొంతకాలము పట్టవచ్చును. కాని ఫలితము తప్పదు. తరువాత ప్రపంచము తన స్వస్వరూపముతో ప్రకాశించును. దానికై యతడు రంగమును సిద్ధపరచుకొన్న తరువాత అతని యాజ్ఞలననుసరించి, వివిధ ప్రకృతి శక్తులు అతని సలహాలతో పని చేయుటకు ప్రారంభించు సమయము సమీపములోనే ఉన్నది. ఆ ప్రకృతి శక్తులు పనిచేయుటకెదురు చూచుచున్నవి. ప్రకృతి యంత్రాంగము సరిగా పనిచేయుస్థితిలో నుండుటకు అట్టి వ్యక్తి సూటిగా శక్తిని పొందును. ముక్తజీవులతో సంభాషించగల శక్తి సామర్థ్యములు కల్గి యోగజమైన ఉన్నతస్థితిలో నున్న దివ్యదృష్టిగల్గి, బాగుగ నభివృద్ధి పొందిన ఋషులు, సూటిగా వానితో సంభాషించిగాని, ప్రకృతిని చూచిగాని, యీ విషయములన రూఢి పరచుకొనవచ్చును. మిగిలినవారు కాలక్రమముగా ఫలితములను స్థూలముగనే తిలకించగలరు.

మీకు నిజము చెప్పవలెనన్న, ప్రపంచములో మార్పు తెచ్చుటకు ఇప్పుడుద్భవించిన వ్యక్తి విశ్వమంతటికి నొక్కడే గలడు. అతని కిష్టమైనచో ఏ సమయములోనైనను సూర్యునిలోను, చంద్రునిలోను, కారణ శరీరము (Astral form)లో ప్రత్యక్షమవగలడు. ఆ వ్యక్తి మనదేగాక యితర ప్రపంచముల పనికూడ చేపట్టును. మీ

మీ దృష్టినభివృద్ధి పరచుకొన్నచో, భౌతికముగ అతడొక్క చోటన ఉన్నప్పటికి, భగవత్ సామ్రాజ్యమందెల్లెడ నతడు వ్యాపించియున్నట్లు గ్రహించగలరు. ప్రజలు దీనిని అలంకారముగను, ఊహానాటకముగను తీసికొనవచ్చును. కాని వారి యభిప్రాయములతో మేమెంత మాత్రము నేకీభవింపము. అతడు ప్రకృతి ధర్మము పూర్తిగా నభినయించు చున్నాడు.

ఇంతకు పూర్వము వర్ణింపబడిన వ్యక్తివంటివాడు ఎవరికినీ మిత్రుడు గాని, శత్రువుగాని కాడు. అతడు సమదృష్టి కలిగియుండును. దానిని ఎప్పుడునూ వీడడు. అతడొకవేళ నట్టి అసమానతను ఒక్క క్షణమైన చూపించినచో, వాతావరణము వ్యతిరేకించి దుఃఖ భూయిష్ట ఫలితములు కల్గును. అట్లు కొంతకాలము సాగినచో ఛాయామాత్ర ప్రజా హృదయములు

నశించును ఆ స్థితిలో సంస్కారములన్నియూ పోయి, లోక వ్యవహారములు వానియంతటవే జరుగును. కానీ సంస్కారములట్లే మిగిలియున్నచో జీవిత సమస్యా పరిష్కారము జరగనేజరుగదు.

అచ్చటికి చేరినవారు వారికీయబడిన సూచనల ననుసరించి ప్రకృతిని క్రమపరచుచుందురు. సూచనలు 'ఆదిమూలము' (Absolute Base) యొద్దనుండి వచ్చును. ఆ ఆదిమూలమునుండి సూచనలు ఎట్లువచ్చునది నేను తెల్పగలను. అట్టి అనుభవమును పొందువరకు దానిని అపార్థము చేసుకొనుటకు అవకాశమున్నది కావున నేను దానిని చెప్పుటలేదు. ప్రత్యేక శక్తులతని కొసగబడును. వానితో నతడు పనిచేయ ప్రారంభించును. భగవత్సృష్టి యొక్క స్పర్శ యతనికి తగిలి అతనిని తదనుగుణముగా మలచును. భగవంతుని ప్రతి ఆజ్ఞయు అతనిగుండా పోవును. ప్రకృతిలో ప్రతి విషయమును గ్రహించి, తెలుసుకొనగలడు. విషయము స్పష్టముగా అతని కంటికగుపించును. ఏకత్వము ప్రాముఖ్యము వహించును. బహిరంతరముల సర్వత్ర దానినే అనుభవించును. ఒక రాతిని మనుష్యుని, లేక ఒక మొక్కను అవియున్న స్థూలరూపములలో నిర్ణయింపడు పరిమితులిచ్చట అంతమొందును. ఇది తుది గమ్యస్థానము. జీవిత సమస్య పూర్తిగా పరిష్కరింపబడినది. పూజలు ధ్యానము ఇచ్చట అవసరములేదు. ప్రకృతికి సంబంధించిన వివిధ శక్తులు అతని యాజ్ఞకు లోబడియుండును. వానితో నతడు పనిచేయించును. ఆ శక్తులతనికి విధేయముగ నుండును. అట్టి వ్యక్తి విశ్వమంతటిలో ఒకే కాలములో నొక్కడు మాత్రమే యుండును. మహాప్రళయ సమయము వచ్చినపుడు, ఆ సమయములోనున్న అట్టి వ్యక్తి సృష్టిని లయముచేయుటకై ప్రత్యేకముగా నియమింపబడిన ముక్తజీవితో కలిసి పనిచేయును. పైన చెప్పిన ముక్తజీవుడు మిగిలిన వారికంటె కేంద్రమునకు చాల దగ్గరనున్నవాడై యుండును. ముక్త జీవులు చేరు స్థలము 6వ పటములో చూపబడినది.

భారతదేశ పరిస్థితి, ప్రపంచ పరిస్థితి కూడ మెరుగుపడుతుందనే ఆశ పూర్తిగా వుంది. ప్రపంచ మార్పుకై పనిచేస్తున్న యుగపురుషుడు తన కార్యాన్ని యించుమించు పూర్తి చేసాడు.

అది చాలా నెమ్మదిగా భూమికి భౌతిక రూపంలో వస్తోంది. అది ఒక్క సారిగా మిక్కిలి వడిగా వచ్చినట్లయితే ఆ యుగపురుషుడు తన కార్యము పూర్తి అయ్యింది కావున వెంటనే ఈ లోకాన్ని విడిచి వెళ్ళవలసి వస్తుంది.

నేను వివిధ సంస్థల అధిపతులను అనేకమార్లు కలిసాను. ప్రతిచోట ప్రాణాహుతి విచారకరంగా లోపించింది. అంతేకాక వారిలో అనేక మందికి అది చాలా కొత్త విషయం కూడ. ఇది నాకు ఎంతో ఆశ్చర్యాన్ని, విచారాన్ని కలిగించింది. స్వామి వివేకానందునకు ప్రాణాహుతిని యీయగల సమర్థత ఉండినది. కాని అటువంటి మహాపురుషులు ఎప్పుడూ కూడ అరుదుగానే ఉంటారు. మా పూజ్య గురువర్యుల వంటి మహాపురుషులు ఏ కారణం లేకుండ జన్మించరు. ప్రపంచం వారి కొరకు ఆతృతతో నిరీక్షిస్తూ కాచుకొని ఉన్నప్పుడే వారు అవతరిస్తారు. అటువంటి మహోన్నత మహాపురుషులు, అవతారపురుషులు ఉపాసనా విధానాలను, పద్ధతులను కాలావసరానికి తగినట్లు మార్పు చేయడానికే భౌతిక రూపంలో అవతరిస్తారు. శ్రీకృష్ణ పరమాత్మ విషయం కూడ అటువంటిదే. ఆ కాలంలో ఆయన ఒక మహాగురువు.

SPECIAL WILL ప్రత్యేక సంకల్పం, అజేయ సంకల్పాన్ని

నామట్టుకు నేను ఆధ్యాత్మిక కార్యమునందు ఉన్నప్పుడు విజయాన్ని సాధించడంలో నాకెన్నడు కొంచెమైన సందేహం కలుగదు. ఆ కారణంగానే నా ఆధ్యాత్మిక జీవితమ అంతటిలోను నేను ఎన్నడు నిరాశను పొందలేదు. అచంచల సంకల్పమే దాని రహస్యం. మీరందరు ఆ విధమైన అజేయ సంకల్పాన్ని పెంపొందించుకోవాలని నా కోరిక. నీవు దాన్ని చాటి సులభంగ చేయగలవు.

SPIDER'S WEB సాలెగూడు

శిశువు విస్మయం చెందినపుడు ఆలోచన ప్రారంభమగును. దానిని వ్యక్తీకరించుటకు తల్లితండ్రులనుండి తగిన సారము అతనికి లభించును. ఆలోచనలు కూడినపుడు శక్తి పుట్టును. అప్పుడు వాటి చలనము మొదలగును. అతను మాటలాడుట నేర్చుకొనువరకు ఇది

కొనసాగుతునే యుండును. ఇపుడు వ్యక్తీకరించుటకు భాష కలదు. ఆ శిశువు తనకు తానుగా భావము వ్యక్తీకరించుటకు భాషను ప్రయోగించును. దీని కేంద్రము మనస్సులో వుండును. ఇది తనకు ముందుగా యిచ్చిన సూచనలతో పనిచేయును. ఇప్పుడు తల్లితండ్రులు యిచ్చిన వివిధ సూచనలు, కొంత కాలము తరువాత తన కైతాను యిచ్చుకొన్నవి, వివిధ ఆలోచనలకు మూలమగును. వాటిని నెరవేర్చుటకు అనుగుణముగా, కేంద్రము అనేక మార్గములను యేర్పరుచుకొనును. వేరువిధముగా చెప్పవలెనన్న, కేంద్రముచుట్టూ సాలెగూడు తయారగును. దీని తీవ్రతను బట్టి వివిధ మార్గములు యేర్పడుటయే కాక, అవి దృఢమగును. శిశువు ఈ వలలో చిక్కుకొనును. సూచనల వలన ప్రవేశపెట్టిన ఈ భౌతిక శక్తిని తీసివేయువరకు, సమత్వమును సాధించుట సాధ్యముకాదు.

SPEECH వాక్ శక్తి, ప్రసంగం

చూసే వాడికి మాట్లాడే శక్తి లేదు. వాక్ శక్తి ఉన్నవాడికి చూసే శక్తి లేదు. అంటే ఈ పరిస్థితి వర్ణించలేనిది. మాస్టారు నన్ను నడపగలిగేలా చేసిన బిందువు యొక్క వివరణ ప్రసంగం లేదా కలం ద్వారా చేయలేము. ఏది ఏమైనప్పటికీ, ఆత్మ పరిస్థితులు లేదా గుండెపై దిగజారిన ప్రభావాలు సమర్పించబడుతున్నాయి. కొన్ని నెలల క్రితమే దగ్గరితనం పెరిగే పరిస్థితి నెలకొంది. ఇప్పుడు దూరం లేదా సమీపంలో ఉన్న భావన లేదు. ఉన్నది ఉనికిలో ఉంది.

SPIRIT ఉత్సాహం,

కొంతమంది వ్యక్తులు ఈ వ్యవస్థలో నిర్దేశించబడిన అభ్యాసాలు అంతిమ లక్ష్యాన్ని సాధించడానికి తమంతట తాముగా సరిపోతాయని అభిప్రాయపడుతున్నట్లు అనిపిస్తుంది, కానీ అది ఖచ్చితంగా అలా కాదు. సహజ్ మార్గ్ క్రింద సాధన గురించి ప్రస్తావిస్తున్నప్పుడు నేను దాని యొక్క నిజమైన స్ఫూర్తికి దృష్టిని ఆకర్షించాలి. అభ్యాసి తన మనస్సును దాని బాహ్య లక్షణాలపై మాత్రమే స్థిరపరచకూడదు. దురదృష్టవశాత్తు ప్రజలు తమ దృష్టిని అధికారిక నియమాలు మరియు పద్ధతులపై మాత్రమే ఉంచుతారు మరియు నిజమైన ఆత్మను విస్మరిస్తారు. వ్యవస్థలో, ఆధ్యాత్మిక శిక్షణ · ప్రసారం ద్వారా అందించబడినప్పటికీ, అభ్యసి తనలో తాను అభివృద్ధి

చెందడానికి అత్యంత ముఖ్యమైన మరియు అనివార్యమైన విషయం మిగిలి ఉంది. అభ్యసనకు అనుబంధంగా ఉండటమే ప్రేమ మరియు భక్తి. అభ్యాసం యొక్క పురోగతిని వేగవంతం చేయడానికి ఈ లక్షణాన్ని శ్రీకృష్ణుడు రాజయోగంలో ప్రవేశపెట్టాడు.

SPIRITUALITY ఆధ్యాత్మికత.

భారతదేశం ఆధ్యాత్మికతకు నిలయం. అందుకే, ఊహాగానాలు మరియు సత్యాన్ని అన్వేషించడం అన్ని యుగాలలో ఇక్కడ చురుకుగా ఉంది. మానవుని నిద్రాణ శక్తులు ఆధ్యాత్మిక స్థాయిలో మరింత లోతుగా కదులుతున్న సమయం ఇది. ఆధ్యాత్మికత ఆధారంగా మనిషి యొక్క మొత్తం నిర్మాణాన్ని నిర్మించడంలో ప్రపంచం కూడా తనదైన పాత్రను పోషిస్తోంది. ఈ రోజు అత్యంత ప్రోత్సాహకరమైన లక్షణం ఏమిటంటే, వారందరూ శాంతి మార్గాన్ని వెతుకుతున్నారు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో చాలా సంపద ఉన్నప్పటికీ, శాంతి కోరుకోవడం. శాంతిని సంపాదించడానికి బాహ్య మార్గాలను వ్యర్థంగా అవలంబిస్తారు. మనం లోపలికి తిరిగి, శాంతిని కోరుకోకపోతే, మనకు దానిలో ఒక ధాన్యం కూడా లభించదు. శాంతిని భద్రపరచడానికి వివిధ పద్ధతులు అవలంబిస్తున్నారు; ఒకరు దానిని తమ సొంత స్వభావానికి అనుగుణంగా స్వీకరిస్తారు.

భౌతిక తత్వంతో నిండివున్న ఈ యుగంలో ఆధ్యాత్మికత ఒక విభిన్న మార్గాన్ని పట్టింది. ప్రయోగాత్మక విలువ అసలు విషయం కన్నా సదా ముందే ఉంటోంది. ప్రస్తుతం ఒక మహాత్ముని తెలుసుకొనుటకు అసలైన పరీక్ష అతడి యదార్థ అంతరస్థితి కాదు. అతడి బాహ్య స్వరూపం మాత్రమే. అంతరస్థితులను ప్రయోగాత్మకంగా పరిశోధించి తెలుసుకొనే పద్ధతులు అరుదుగా లభ్యం అవుతాయి. కావున ప్రాచీన ఆధ్యాత్మిక శిక్షణా విధానాలు ప్రక్కకు నెట్టబడ్డాయి. అందువల్లనే యిప్పుడు ముందుగా పాఠకులకు అవలంబించవలసిన సరైన జీవన పద్ధతులను వివరించడం అవసరం అవుతుంది. అందుచే ఆధ్యాత్మిక శిక్షణా పద్ధతి అంతా ఆధారపడి ఉన్న ఆ అసలైన హేతువులను పాఠకులు ఊహించుకొనుటకు ఏదో ఒకటి వ్రాయడం అవసరమైంది. నా గ్రంథాలు ఈ రంగంలో నాకున్న స్వానుభవంపై ఆధారపడి వ్రాయబడినవి. నేను అనావశ్యక

వ్యాఖ్యానాలను వదలి, ప్రాథమిక విషయాలను మాత్రమే చర్చించాను. వాటియందు చెప్పిన విషయాలు నేను చేపట్టిన కార్యక్రమంలో అసలు భాగానికి సరిగా వర్తిస్తాయి.

ఆధ్యాత్మికత యెంతటి సూక్ష్మ మానసికస్థితి అనగా దానితో పోల్చినపు తదితరములన్నియు బరువైనవిగను, స్థూలమైనవిగను కనిపించును. రోజాపూవు యొక్క మనోహర పరిమళమువలన ఇంద్రియములకు అనుభూతమగునట్టి మృదుభావము కూడ దానికంటె మరింత భారమైనది, దానిని ప్రకృతితో చక్కగా సమ్మేళనమును సాధించిన పరిపూర్ణ ప్రశాంత స్థితి యని నేను వచింతును. ఈ మానసిక స్థితిలో సర్వేంద్రియములును, బుద్ధి శక్తులును నిద్రాణ దశయందుండును. అవి యాంత్రికముగా మనస్సుపై ఎటువంటి ముద్రను వేయక పనిచేయును. దాని ఉన్నత స్థితులలో పరిపూర్ణ ప్రశాంతత యొకటి. కాని నిజస్థితి యింకను కడుదూరమందున్నది. ఆ స్థితి యందు ప్రశాంతతా జ్ఞానము కూడ నశించును. ప్రశాంతతా జ్ఞానము కూడ మనస్సుపై కొంత భారమును, అదెంత స్వల్పమైనప్పటికిని కల్గించుచున్నది. అసలు ప్రశాంతతే యెరుగని స్థితియందున్నచో యదార్థమునకు సంస్కారభావముల ప్రభావమునుండి, తద్భారమునుండి మనము దూరమయినట్లే. ఈ దశయందలి స్థితి వింతయైనది. అది ఆనందము కాదు. తద్భిన్నముకాదు. ఈ దశయందలి స్థితిని తెలుపుటకు మాటలు చాలవు. మనము చివరకు పొందవలసిన స్థితి యట్టిది. అందుకు ఎవరు పైన వర్ణించినట్టి స్థితియందే నిరంతరముగా నధివసించుచుండి, తన ఆత్మబలముచే అభ్యాసి హృదయమందు ఆధ్యాత్మికస్థితులను ప్రసారించుటకును, అందలి క్లిష్టతావరోధముల నిర్మూలించుటకును శక్తి సామర్థ్యములు కలిగియుండునో అతడు, కేవలమతడే గురువు కాదగియున్నాడు. దీనికంటె అధోదశయందున్న వ్యక్తి ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చుటకనర్హుడు.

వాస్తవానికి ఎటువంటి రంగు, వాసన, రుచి లేనట్లు అవడంలోనే నిజమైన ఆధ్యాత్మికత వుంది. దీనికి కారణం దైవానికి యివేమీలేవు. మన విధానంలో, సాధకుడిని సతత్వం వరకు తీసుకొని వెళ్ళడానికి ప్రయత్నం జరుగుతుంది. ఏ ఒక్క వర్ణమైనా మిగిలి వుంటే పరిశుద్ధత ఏమాత్రం వుండజాలదు. ఈ విషయాలన్ని నీకు తెలుసు.

ఆధ్యాత్మికత అనేది చాల సులభమైన విషయం. దాన్ని సిద్ధింప చేసికోడానికి ఏమంత కాలం పట్టదు. కేవలం భక్తి శ్రద్ధలను వృద్ధి చేసుకోవాలి. మరల మరల స్మరించడం ద్వారా భక్తి కలుగుతుంది.

'ఆధ్యాత్మికత' దివ్యత్వమునందు సమాప్తమగును. కాగాదివ్యత్వము దాని మూలమగు సత్త్వమందు అంతమగును. సాధకుడు ముక్తి పొందిన పిమ్మట, భగవంతుని సామీప్యస్థితిని చేరును. అచట మౌనముకూడా మౌనమగును. జీవన్ముక్తికూడ ఆధ్యాత్మికతయందు ఒక అధ్యాయము. భౌతిక తత్త్వము అదృశ్యమైన పిమ్మట భౌతిక విజ్ఞానము దానిని వివరింపజాలదు. ఆధ్యాత్మికత, అత్యున్నతమైన చైతన్యము యొక్క అనుభూతియే. ఇది విశుద్ధమును, సంపూర్ణమగు దివ్యత్వముతో కూడిన అంతటా సమత్వమైన స్థితియందు ప్రవేశించు సింహద్వారము. సత్ తత్వము తో పోల్చుకొనినచో మనము (వ్యక్తి) సర్వ శక్తివంతుడునగు మహాసాగరమందు ఒక బిందువుతో సమానమగును. మనమంతా ఏదో ఒకవిధముగ, బిందువు (నీటిబొట్టు) నదీ స్థితి నుండి స్వరూపమును పొంద ప్రయత్నింపవలసియున్నది.

హిందువుల ఆధ్యాత్మికతకు, ముస్లిం సూఫీల ఆధ్యాత్మికతకు మధ్య విస్తారమైన భేదం ఉంది. సూఫీలది ఆధ్యాత్మికత, పదార్థముల సమ్మేళనం. హిందువులది "సత్" కు అత్యంత సమీపంగ ఉంటుంది.

SPIRITUAL CONSCIOUSNESS

మనఃపూర్వకముగా శాశ్వత సత్యప్రాప్తిని అన్వేషించే ప్రతియొక్కరికి, దివ్యత్వ స్థితి అందించడానికి నేను సంసిద్ధంగా ఉన్నాను.

పరతత్వం సాధించడానికి కావలసిన అన్ని సహాయాలు నా శక్తిమేర చేస్తాను. కాని మీవంతు ప్రయత్నమే దీనికి ముఖ్యమైనది. మీరు ధృఢ నిశ్చయంతో, త్రికరణశుద్ధి ప్రయత్నలోపం లేకుండా సాధించాలి. ఇదే మీయందరికీ నా ప్రార్థన.

ఆశించిన గమ్యము చేరడానికి, మానవాళి ఆశలు ఫలింపచేయ డానికి, ఆయన కృప మనలను నడుపుగాక తథాస్తు.

గురువర్యుల ఆశీస్సులు భువికి అవతరించుగాక! నిరాశా బంధముల నుండి అందరినీ సహజమార్గము వాస్తవిక శాంతి ముక్తివైపు నడుపుగాక! తథాస్తు!

మీరందరేకాక, సకల జీవకోటి తమవంతు గట్టి ప్రయత్నంతో రుచిలేని రుచి అయిన సత్త్వమును, అతి తొందరగా పొందగలరని ఆ శక్తిని మీకు ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

మీరందరూ ఆ వెలుగును దర్శించాలని కోరుకుంటున్నాను.

మనమందరము, మన పక్షపాత వైఖరిని విడిచి, ముక్తిని ప్రసాదించే ధర్మమార్గములోకి పయనిద్దామని, నేను మనఃపూర్తిగా ప్రార్థిస్తున్నాను.

సర్వప్రాణులు తమ తమ నిజతత్వాలను తెలుసుకునేట్లు వారి అంతరంగము మేల్కొనుగాక అనే ప్రార్థనతో ముగిస్తాను. తథాస్తు.

SPIRITUAL DESTINY ఆధ్యాత్మిక గమ్యం

"మనమంతా మానసికంగా, నైతికంగా, ఆధ్యాత్మిక పరంగా సహోదరులం. ఇదే మానవ జీవితపు ప్రధాన లక్ష్యము. ఇప్పు అవీ, ఇవీ, అన్నీ పోయినవి. నిలచినదల్లా ఆయన పనిలోనూ, పరిసరాల్లోనూ పవిత్రత మాత్రమే. ఇది మనుష్యుల ఆధ్యాత్మిక విధిని పరతత్వముతో తీర్చిదిద్దుతుంది."

SPIRITUALITY DEFINITION

"ఆధ్యాత్మికతకు ఎన్నో నిర్వచనాలు ఉన్నాయి మరియు ప్రజలు వివిధ దశల వద్ద దానికి వివిధ నిర్వచనాలు ఇచ్చారు. ప్రతివారు తన స్థితికి అనుగుణంగా నిర్వచనాన్ని నిర్మించారు. కానీ అది ఎంత సరళమైన మార్గం అంటే దాని గుండా ప్రయాణము చేసిన తరువాత మనసుకు

పట్టిన ఆ దుమ్ము, ధూళి, మొదలగునవి అన్ని యాత్ర చేసిన తర్వాత వదిలేస్తాయి. మరియు భావనలు ఎలా మలుపు తిరుగుతాయి అంటే అవి నిశ్చలమైనట్లుగా దేనిగూర్చి ఎఱుక లేనట్లుగా అవుతాయి. ఏదీ కూడా ఉండదు కనీసం సూక్ష్మ విషయం కూడా దృష్టిలో ఉండదు. స్వీయ ఎఱుకదనం కానీ కుటుంబం గూర్చి గాని కనీసం 'భూమ' గురించి తపన కాంక్ష గానీ ఉండదు. ఇది ఒక అత్యుత్తమమైనది. నిజమైన స్థితిలో ఇది చాలా అరుదుగా కాని లభ్యం కాదు. ఇది మాత్రమే నిజమైన ఆధ్యాత్మికత. దీనిని చేరిన తర్వాత పంచేంద్రియాల తమ తమ స్థానాలలో లయమై ఉంటాయి. సంబంధిత వ్యక్తి తనకి శవం వలె ఉన్నట్లు గమనిస్తాడు. అచట సర్వ భాగ్యము ఉన్నప్పటికీ వ్యక్తి దాని గూర్చి ఎఱుక కలిగి ఉండడు. మరో మాటలో చెప్పాలంటే సృష్టి ఆరంభ సమయాన అప్పుడే తాజాగా అవతరించిన వానిగా ఉంటాడు ఆ వ్యక్తి.

SPIRITUAL INHERITORS ఆధ్యాత్మిక వారసత్వం

ప్రపంచం అశాశ్వతం కావున ప్రతి ఒక్కరు ముందో, వెనుకో నిష్క్రమించవలసినదే. కాని కొందరు ఎటువంటి బరువు సామాగ్రి లేకుండ వెడతారు. కొందరు బరువు సామాగ్రితో వెడతారు. చాలా మంది సిరిసంపదలను తమ వెనుక విడిచి వెడుతారు. కేవలం దీనివల్లనే వారి వారసుల మనస్సులలో వారి స్మృతి చిరస్మరణీయంగా ఉండిపోతుంది. కాని ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడైన వ్యక్తి సంపద వేరుగా ఉంటుంది. ఏమీలేనివాడై ఉంటాడు. సకల సంపదలతో నిర్గమిస్తాడు. ఏమీలేని వాడుగా ఉండి సర్వాన్ని కలిగిన వానిని అన్వేషించడం అంటే ఏకాకిగా అయి ఏకైక ప్రభువును అన్వేషించడమే. ఏమీలేనివాడై ఉండటమంటే నా అర్థంలో యిదే. అతడికి ప్రాపంచిక సంబంధమైన సౌఖ్యాలు, విలాసాలు, భోగ భాగ్యాలతో నిమిత్తం లేదు. తన జీవిత కాలంలోనే అతడు వాటి దాస్య శృంఖలాలనుండి విముక్తుడై ఉంటాడు. నా భావంలో సంపన్నుడంటే అతడు ప్రయాణానికి కావలసిన గ్రాసాన్ని అనగా తన ఆధ్యాత్మిక సంపాదనల యదార్థసారాన్ని, తనతో తీసుకు వెళతాడు. గృహస్థునివలె అతడు తన ఆధ్యాత్మిక సముపార్జనలను తన ఆధ్యాత్మిక వారసులకు వదలి వెడతాడు. ఒక్కొక్కరు తమ సామర్థ్యాన్ని అనుసరించి దాని పరిమాణాన్ని పొందుతారు. మిగిలినది అతడి స్థానాన్ని అలంకరించు వ్యక్తి సంపూర్ణంగా గ్రహిస్తాడు. ఇది

దీక్షోపదేశం పొందిన సభ్యులకు (initiated members) మాత్రమే చేరుతుంది. న్యాయ సమ్మతంగా ఆధ్యాత్మిక సంతతి మాత్రమే దానికి అర్హులు. తమ గురువుపై విశేష ప్రేమాభిమానం కలిగి లయావస్థను పొందిన వారికి కూడ కొంత భాగం చేరుతుంది. అది సక్రమమే కూడ. ఆధ్యాత్మికతలో నిజంగా అర్హులైన వారికే వాటా ముడుతుంది. అందువల్లనే ఆ ఆధ్యాత్మికతకై అర్హతను పొందమని అభ్యాసీలను మరల మరల వేడుకుంటాను. దానికి రెండు విషయాలు అవసరం. అవి ప్రేమ, విధేయతలు. ఈ రెండు విషయాలు ఒకదానిపై యింకొకటి పరస్పరం ఆధారపడి వుంటాయి.

SPIRITUAL JOURNEY ఆధ్యాత్మిక ప్రయాణం

ఇప్పుడు మనల్ని యిక్కడకు తీసుకు వచ్చిన ఆ శక్తి ప్రవాహం ద్వారా బలవంతంగా పైకి వెళ్ళుటకు ప్రయత్నిస్తే, అది అభ్యాసికి చాలా కష్టమైనపని అవుతుంది. అందువలన మనం వేరే మార్గాన్ని అనుసరిస్తాం. మొదట పక్క వైపుగా వెళ్లి రెండవ బిందువు వైపుకు పయనించి, ఆ తరువాత వరుసగా మూడు, నాలుగు, ఐదు బిందువులకు ప్రయాణం చేస్తాము. ఈ విధంగా యీ బిందువుల వద్దనున్న మాధ్యమిక శక్తులను (Sub-Powers) వినియోగించి, యీ ప్రయత్నానికి శక్తిని పొందుతాం.

SPIRITUAL MOTHER ఆధ్యాత్మిక తల్లి

అతని గురించి మనం మన మనస్సులో ఎలాంటి భావనను కలిగి ఉంటాము అనేది పెద్దగా పట్టింపు లేదు. మనం అతనిని మన స్నేహితుడు, గురువు, సేవకుడు లేదా మనం ఎంచుకోవడానికి ఇష్టపడేవాటిని పిలుస్తాము. కానీ అతను సాధారణంగా పిలవబడే మార్గదర్శి లేదా గురువు తర్వాత మిగిలిపోతాడు. గురువును తల్లిగా భావించడం శిష్యులకు అత్యంత సముచితమైనది మరియు ప్రయోజనకరమైనది అని నా అభిప్రాయం. తల్లి అంటే ప్రేమ మరియు ఆప్యాయత యొక్క స్వరూపం. ఒక తల్లి హృదయం మాత్రమే తన కొడుకు వల్ల కలిగే అన్ని కష్టాలను మరియు కష్టాలను ఓర్పుతో భరించగలదు, తన కొడుకు సుఖాన్ని మరియు ఆనందాన్ని అందించడానికి ప్రయత్నిస్తూనే ఉంటుంది. శిష్యుని ఆధ్యాత్మిక తల్లి అయిన

నిజమైన గురువు లేదా గురువు యొక్క స్థానం అదే. అలాగే శిష్యుడి ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం గురువు ఎల్లప్పుడూ ఆరాటపడతాడు. గురువుకు తన శిష్యుడితో ఉన్న ఆప్యాయత కారణంగానే, తన ఆధ్యాత్మిక తల్లి (గురువు)తో చాలా సన్నిహితంగా ఉన్న గొప్ప తండ్రి దృష్టి శిష్యుడైన అతని వైపు మళ్లింది. తల్లి వాత్సల్యం అందరికీ తెలుసు కానీ గురు వాత్సల్యం గురించి ప్రజలకు తెలుసు కానీ భగవంతుని వాత్సల్యం ఇంకా తక్కువ. తల్లి మరియు నిజమైన గురువు యొక్క విధులు ఒకేలా ఉంటాయి. తల్లి తన కడుపులో ఒక బిడ్డను నిర్ణీత వ్యవధిలో ఉంచుతుంది. గురువు కూడా ఆధ్యాత్మిక బిడ్డను తన మానసిక గోళంలో కొంత కాలం పాటు ఉంచుకుంటాడు. ఈ కాలంలో శిష్యుడు, కడుపులో ఉన్న శిశువు వలె, శక్తిని పీల్చుకుంటాడు మరియు గురువు యొక్క ఆలోచనల ఆధ్యాత్మిక తరంగాల నుండి పోషణను పొందుతాడు. సమయం పరిపక్వమైనప్పుడు అతను ప్రకాశవంతమైన ప్రపంచంలో జన్మించాడు మరియు అతని స్వంత ఆధ్యాత్మిక జీవితం ప్రారంభమవుతుంది. శిష్యుడు తనకు అన్ని వస్తువులను అప్పగించి గురువు యొక్క మానసిక గోళంలోకి ప్రవేశిస్తే, అతన్ని ప్రకాశవంతమైన ప్రపంచంలోకి అందించడానికి ఏడు నెలలు మాత్రమే పడుతుంది. కానీ గురువు యొక్క మానసిక గోళంలో జీవిస్తున్నప్పుడు శిష్యుడు తన స్వంత ఆలోచనలు మరియు భావాలను స్పృహలో ఉంచుకోవడం వలన ఈ ప్రక్రియ సాధారణంగా గణనీయమైన సమయం వరకు ఆలస్యం అవుతుంది. ఈ విధంగా గురువు యొక్క స్థానం తల్లితో సమానంగా ఉంటుందని మనం గుర్తించాము. ఆధ్యాత్మిక తల్లిగా గురువు యొక్క భావన మనలో ప్రేమ, గౌరవం మరియు లొంగిపోయే భావాలను ప్రోత్సహిస్తుంది, ఇవి ఆధ్యాత్మిక జీవితానికి ప్రధాన కారకాలు.

SPIRITUAL REGENERATION ఆధ్యాత్మిక పునరుత్పత్తి

ప్రతిచోట ప్రజలలో ఆధ్యాత్మికత కొరవడింది. ఈ లోటును మన కృషి భర్తీ చేయటానికి మనమందరము కృషి చేయాలి. మన కృషి ఉన్నప్పటికినీ మనము సఫలీకృతులం కాలేదు. మన కృషిలో లోపం ఉన్నది అని కాదు. కాని ప్రజలు తగినంత సహకారము అందించుటలేదు. మనకు శక్తి ఉన్నది. కాని దానిని ఆహ్వానించే వైఖరిలేదు. కాలక్రమేణ అదికూడా పెరుగుతుంది.

మన సంస్థయొక్క వాణి ప్రతిధ్వనించినప్పుడు అది దాదాపు ప్రతిచోట అలుముకొని ముందు వెనుకలలో తన ఫలితాలను కలిగిస్తుంది. కాబట్టి మన కృషి ఎన్నడునూ వృథాకాదు. ఎడతెరిపి లేకుండా నీటి బిందువులు పడుతూవుంటే నది ఏర్పడుతుంది.

మానవులందరియెడల మనము సుహృద్భావంతో ఉండవలెను. అప్పుడు శక్తి అప్రయత్నముగా వారివైపు ప్రసరిస్తుంది. ఆధ్యాత్మిక పునర్వికాసానికి ఇది మొదటి మెట్టు అని నా భావము. ఈ పునాదిపైన ఆధ్యాత్మిక మందిరాన్ని నిర్మించాలి. మానవాళి సంక్షేమం కోసం కృషిచేయాలి అనే ఉద్దేశం ఉన్నచో నీకు అది సహజంగానే లభిస్తుంది. మంచి మార్గం గైకొనడానికి, ప్రజలకు తగు రీతిలో బోధించుట మన కర్తవ్యము. మానవాళికి నీవు కొంత మంచి చేసినట్లయితే అది నీ కర్తవ్యమే కాని కోరిక కాదు. నా గురువుగారు నాకు ప్రసాదించిన హృదయము ఎంత విశాలమైనది అంటే, దానితో మానవాళినంతటినీ కప్పివేయవలెనని ఉన్నది. నా గురువర్యుల సహాయం నాకు అండగా ఉన్నది.

నేను అన్యులకు సేవజేయు అభిలాషను నాయందు పెంపొందించుకొంటిని. కావున, లోకమున మానసికమగు అస్థిరత, మూఢత మున్నగు లక్షణములను కలిగించే అలోచనలు కార్యములతో సతమతమగుచుండు మానవులను సేవించుటకు తగిన ఉత్తమ సాధనములను నిరంతరమును అన్వేషించుచున్నాను. విషమున్నచోట అమృతముకూడ ఉండును. మనము సూర్యునికి అభిముఖముగ నిల్చున్నచో మనకు వెలుతురు లభించును. కాని సూర్యునికి వెన్ను జూపి నిల్చున్నచో మనకు చీకటి లభించును. అనగా మన ప్రయత్నము చేత మనకు వెలుగు చీకటులు రెండును లభించుచున్నవి. మన కార్యమునకు మనము కర్తృత్వమును అంటగట్టుకొనినచో, అప్పుడు కష్టములెదురగును. యదార్థమునకు ముండ్ల పొదలయందును అతి సుందర పుష్పములు వికసించును. అవి నేత్రపర్వముగను మనోహరముగను నుండును. అట్లే భగవంతుడును, తన వృక్షమునకు (సృష్టికి) ఒక పుష్పమగుచో మనము భగవంతుని అనుగ్రహమును పొందుదుము, కాని ఆ చెట్టు (సృష్టి) వలన మాత్రము గాదు. ఇంటి ఆవరణమున, మురుగు కాలువలు మున్నగునవి యుండును. అవి ఉపయోగకరములుగ

నుండునట్లు వాటిని వాడుకొనవలయును గాని వాటిని పగులగొట్ట బోము. వాటిని ఇంకను శ్రేష్ఠములుగ నుండునట్లు మార్చుకొందుము గాని నాశనము చేయము.

అట్లే సంఘమందు మంచివారున్నారు. అయితే వారికి ఆధ్యాత్మికత పట్ల శ్రద్ధాసక్తులు లేవు. అట్టి వారికి, ఆధ్యాత్మికతా సౌరభము, పరమళము లభించెనేని వారు తమ వ్యక్తిత్వమును పునరుజ్జీవింపజేసికొని, పరిణామము (Transformation) పొందు మార్గమున ముందడుగు వేయుదురు. కనుక మనము వారిపట్ల శ్రద్ధ బూనవలెను.అందరి స్థితిని చక్కబరుప బ్రయత్నింపవలెను. వారియందు సత్ తత్వ ప్రాప్తికొరకు తృష్ణ ఉదయించి, వారు సద్గురువర్యుల శరణమునకు వచ్చునట్లు తగిన ప్రయత్నము జేయవలెను.

SPIRITUAL RENAISANCE ఆధ్యాత్మిక పునరుజ్జీవనం

దైవజ్ఞానం ఒక విజ్ఞాన శాస్త్రము. మూల భాండాగారంనుండి (గ్రంథుల రూపంలో) ప్రవహించు ప్రకృతి శక్తికి సృష్టి, విలయాలు రెండింటిని చేయగల సామర్థ్యము కలదు. భారతదేశ ఋషులు సృజన శక్తిని ఎల్లప్పుడు మానవజాతి పునరుద్ధరణకు వినియోగించారు. విధ్వంసక శక్తికూడ విస్తారంగా ఉంది. అణుబాంబు సైతం దీనికి సమానం కాదు. ప్రస్తుతం యీ శక్తి కూడ యిప్పుడున్న దానికి బదులుగా ఒక కొత్త ప్రపంచాన్ని నిర్మించడానికి వినియోగించబడుతోంది. ఆధ్యాత్మిక పునరుజ్జీవనం యిప్పటికే ఆరంభమైంది. మరియు భారతదేశం మళ్ళీ ప్రపంచానికి నాయకత్వం వహిస్తుంది.

SPIRITUAL SPHERES ఆధ్యాత్మిక గోళాలు

శూన్యస్థితి యందు మనుష్యుడు ప్రవేశించునో అదియే పురోగతి చరమాంకము.

దీనినొక పటము రూపమున విశదీకరించితిని. 'C' కేంద్రముగా రచించిన ఏకకేంద్ర వృత్తములు రమారమి మన పురోగమనమునందు దాటునట్టి వివిధాధ్యాత్మిక స్థితులను తెలుపును. వెలుపలి వృత్తమునుండి మన పయనమారంభించి తదనంతరదశ ప్రాప్తించుటకు ప్రతివృత్తమును దాటుచు కేంద్రము వైపు పోదుము. ఇది అత్యంత విస్తారమైనది. నేను

మోక్షమును గూర్చి ప్రస్తావించినచో నది అత్యంత దూరస్థమనియు, పెక్కు జన్మలు విడువని పట్టుదలతో కూడిన ప్రయత్నములతో గాని పొందరానిదనియు ప్రజలు అనుకొందురు. పటములో మోక్షస్థితి రెండు, మూడు వృత్తముల మధ్యనున్నది. మోక్షసాధనకై మనము దాటవలసిన వివిధ స్థితులను దాదాపు ఒకటిన్నర వృత్తములలో సాధించనగును. మోక్షము తేలికగ సాధించదగినది కాదని సాధారణముగా నమ్ముదురు. కాని పైన చెప్పిన దానిని బట్టి మోక్ష స్థితివరకు వచ్చిన పిమ్మట నింకను సాధించవలసినది ఎంతయున్నదో రమారమిగా తెలియవచ్చును. మోక్ష స్థితి పొందిన తర్వాత మనము ఇతర వృత్తముల దాటుచును ఐదవ వృత్తము వరకు పోదుము. ఇది అవ్యక్తగతియను దశ. ఈ దశయందు మానవుడు మాయా పరిమితులనుండి సంపూర్ణముగా ముక్తుడై యుండును. ఈ స్థితివరకు పూర్వకాల మహర్షులలో కొలదిమంది మాత్రమే వెళ్ళగలిగిరి. వారిలో జనక మహారాజు ఒకరు. అతడు సాధించినది ఎంతోగొప్పదిగా భావింపబడి ఆ కాలపు మహర్షులు కూడ, తమ పుత్రులను, శిష్యులను జనకునివద్దకు శిక్షణకొరకు పంపుచుండిరి. నా "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" అను పుస్తకమున వర్ణించినట్లిపుడు హృదయమండలము దాటితిమి. అయిదవ వృత్తముదాటి మనోమండలమున ప్రవేశింతుము. దాని తరువాతిపదునొకండు వృత్తములు అహంకారపు వివిధ దశలను తెలియజేయును. మనము 16వ వృత్తము సమీపించునప్పటికి అహంకార భావములనుంచి ఇంచుమించు విముక్తి పొందిన వారవుదుము. ఈ ప్రాంతములోని స్థితి సూక్ష్మతరమై మరియు మున్ముందుకు సాగుటచే సూక్ష్మాతి సూక్ష్మమగుచున్నది. అందలి స్థితి యించుమించు అనూహ్యము. మహర్షులలో మహోన్నతులగు వారియందు కూడ ఈ స్థితి నందుకొన్న వారరుదు. నేను చూడగలుగు నంతవరకు పూర్వకాల మహర్షులలో కబీరు తప్ప ఈ దశ (16వ వృత్తము) వరకు పురోగమించి యుండిన వారు కానరారు. ఈ 16వ వృత్తము కూడా అధిగమించిన మీదట మిగిలి యుండునది ఇంకనూ స్థూలత్వరూపముననున్న వ్యక్తిగత అస్థిత్వము మాత్రమే. మనమిప్పుడు కేంద్ర ప్రాంతమును ప్రవేశింతుము. అచ్చట ఏడు వృత్తములు కానవచ్చును. వాటిని భావప్రకటన కొరకు తేజస్సు అని పిలుతును. మన పురోగమనమున వీటిని కూడ అధిగమింతుము. పైన చెప్పిన స్థూలత్వముతో కూడిన వ్యక్తిగత

అస్థిత్వము సాధ్యమయినంత చివరి పరిమితివరకు సూక్ష్మతరమగుచు పోవును. కేంద్రమునకు అత్యంత సన్నిహితమైన స్థానమును మనము ఇప్పుడు సాధించితిమి. ఇది మానవ సాధ్యమగు మహోన్నత స్థితి.

ఇచ్చట మనము యదార్థస్థితితో సన్నిహిత సమ్మేళనము కలిగి యుందుము. ఆత్మకును, భగవంతునకును మధ్య నామ మాత్రభేదము వుండవలసి యున్నది. కావున కేంద్రముతో సంపూర్ణ సమైక్యము సాధ్యము కాదు. మానవ సాధ్యమగు ఆధ్యాత్మికోన్నతియొక్క పరిమితి యిది. కనుక ఆత్మప్రాప్తి మార్గమున అత్యంతోన్నత ప్రగతి సాధించగోరినవాడు ప్రారంభమునుండియు ఈ గమ్యముపై దృష్టి నిల్పవలెను. ప్రపంచములోని మహర్షులు, యోగులందు బహుకొద్దిమంది మాత్రమే దానిని గూర్చిన భావనను కల్గియుండిరి. అనేక సందర్భములలో వారి పురోగతి ఎంతైనప్పటికిని రెండవ, మూడవ వృత్తము వరకే. ఇంత ప్రాథమిక దశయందుండి కూడ వారు కొన్ని సందర్భములలో తాము సాధించిన పురోగతి చాల గొప్పదని భావించుట దురదృష్టము. దైవజ్ఞులని పిలువబడుచు, బహిఃస్వరూప సౌందర్యములను చూచి మోసపోవు మూర్ఖ జనులచే పరిపూర్ణత పొందిన వారుగా గౌరవింపబడుచున్న కొందరి స్థితిని చక్కగా నిర్ణయించుటకు వీలగుటకే నేనిది యంతయు చెప్పితిని.

SPIRITUAL SUICIDE ఆధ్యాత్మికంగా ఆత్మహత్య

ప్రజలకు దైవంపై నమ్మకం లేదు. నాఆరోగ్యం పై నాకూ నమ్మకం లేదు. తన ఆరోగ్యంపై నమ్మకం లేక పోవడం బలహీనతకు సూచన. దైవంపై నమ్మకం లేకపోవడం ఆధ్యాత్మికంగా ఆత్మహత్య చేసుకున్నట్లేనని సూచిస్తుంది.

SPIRITUALITY TERMS ఆధ్యాత్మికపదాలు

కొన్ని సామాన్యంగా వాడబడే ఆధ్యాత్మిక సిద్ధాంతము మరియు సాధనకు చెందిన కొన్ని నిర్దిష్ట సాంకేతిక పదాలకు వివరణ:

1.శాంతి(Peace): పరిపూర్ణ శాంతికి ఇతరుల నిందలు, దూషణలు పెల్లుబికి వచ్చి మీద పడినా బోర్లించిన కుండపై పడిన నీరు ఎలా ప్రభావం కల్గింపదో అలాంటి మనస్తత్వము అవసరము, తప్పని సరి, బలవంతపు పరిస్థితుల్లో ప్రదర్శించే సహనము ఈ నిర్వచనం క్రిందకు రాదు. ప్రాధమిక దశల్లో అలవాటు ఏర్పరచు కోవడానికై తప్పని సరియనేది అవసరము.

2. బాంధవ్యం:(Conjugation): ఎపుడు అన్ని కోర్కెలు మరియు తగవులు {ఒక్క సారిగా బద్దలై పోవడం} [Outbursts] అయిపోయిన తరువాత బాంధవ్యం ఉంటుంది. కలయికకై గాఢ వాంఛ గాని లేక వియోగం గూర్చి తపన గాని, లేకుండా ఉండాలి. అయినప్పటికీ ఎవరైనా ఇది ప్రారంభం నుండి అనుసరిస్తే అది పూర్తిగా తప్పు అవుతుంది. మరియు పెడత్రోవ పట్టిస్తుంది. కాంక్ష అనేది లయత్వం కొరకై మాత్రమే ఉండాలి. అది జిజ్ఞాసువు అయిన భక్తుని విధి. మరియు అది దైవ కృపకు మిగిలి ఉంటుంది. భక్తుణ్ణి, కోర్కెలకు, తగవులకు, అతీతుణ్ణి చేయడం. ఆధ్యాత్మికత అనేది తేలిక దనపు నామం. దానిని క్లుప్తంగా ఒక్క మాటలో చెప్పాలంటే ; అది లేకుంటే నేను దాని పరిపూర్ణ నిర్వచనం నేను ఎక్కడో ఇచ్చియే ఉన్నాను. (ఇది వరకే)

3. కాంక్ష (Passion/Longing) : ఇది రెండు రకాలైనవి. అధమము, మరియు ఉన్నతము. అధో: స్థాయికి చెందిన కాంక్ష నిరంతరం మానసిక ప్రవృత్తిలో ఉద్రిక్తత (ఆవేశం) ఉంటుంది. ఇది ప్రాధమిక దశల్లో ఎక్కువ ప్రయోజనకారి. ఉన్నత కాంక్ష రూపం గురించి స్వామి వివేకానందజీ వివరించారు. నీ ప్రేమ కలపలో దాగి ఉన్న అగ్ని వంటిది. అర్థమేమనగా అంతర్గత ప్రేమాగ్ని జ్వలిస్తూనే ఉంటుంది, కొనసాగుతుంది. కాని హృదయంలో తిరుగు బాటుదనం(ఆవేశం), స్పృజింపబడదు. కాంక్ష యొక్క నిజమైన అర్థం మోహం (అనుబంధము). మోహపు గణనీయత, బాంధవ్య, బంధపు గాఢత్వాన్ని బట్టి , వృద్ధి చెందుతుందని చెప్పవచ్చును.

4. భగవంతుని సాక్షాత్కారానికి (సులూక్) మార్గంలో సత్ప్రవర్తన అత్యున్నతమైన ప్రేమ రూపంలో నిది., సర్వమూ అని నా ఉద్దేశ్యం. వ్యక్తి యొక్క స్వీయ స్థితి, నిద్రాణిత దశలో ఉన్నట్లు, కనిపిస్తుంది. దాని యొక్క రెండవ స్థాయి రూపాలు ఉన్నాయి. ప్రధమ స్థాయికి చెందిన సత్ప్రవర్తన దైవ మార్గం లో కనుగొన బడటం అరుదు.

5. విశ్వాసం/నిశ్చయత: విశ్వాసం ఒక వ్యక్తి యొక్క బంధము ఆయనతో ఎంతగా స్థిరంగా నెలకొన బడాలంటే అది మరల్చు దామన్నా అఖరుకి అదుపు తప్పి అలా చేద్దామన్నా అంత మేరకు వచ్చినప్పుడు, కూడా స్థిరంగ ఉంటే అదీ విశ్వాసము. అలాంటి విశ్వాసాన్ని సాధించడానికి ప్రయత్నించాలి.

6.ఆధారపడటం/ఆలంబన/అర్పితం (Dependency/Faith):

క్లుప్తంగా చెప్పాలంటే ఏ సమయంలో నైనా సరే ఆయన పై తప్ప మరెవ్వరిపై ఆధారపడ కుండా ఉండటం. ఆయన సాయం తప్ప మరే ఇతరుల సాయంపై ఆధారపడ కుండా ఉండటం.

7. కృతజ్ఞతా భావము (Gratitude/Thankfulness) :

సర్వ పరిస్థితుల లోనూ ఆనందంగా ఉండటమే కృతజ్ఞతా భావన.

8. విధి (Gratitude/Obligation): ఎన్నడూ ఆయన స్మరణను మరచి పోకుండా ఉండుట. మరియు ఆయనను ప్రతి క్షణమూ తలచుటయే ! మన స్వంతదనం యనుకోవడం – ఈ దశయే విధి. ఆయన అంటే దైవము. ప్రాపంచిక విధి యనేది ఇక్కడ అర్ధము కాదు.

9. తృప్తి (Contentment/Patience):

అన్ని పరిస్థితులలోనూ తృప్తిగా ఉండుట. తన మనస్సులో అంత కంటే మంచి గూర్చి (ఎక్కువ) జరుగవలెనని కోరుకోక పోవడం.

10. ఆవేదన/వాంఛ:

దైవం గూర్చి తప్ప మరే దాని గూర్చి ఆవేదన చెందరాదు.

11. (Longing/Pining):

అవిశ్రాంతముగా ఉండుటయే దీని అర్ధము. మరియు ఇది ప్రేమ యొక్క అసలుదనానికి చేర్చుతుంది. ఇది అర్ధముగానే (మాటల్లో) మిగిలిపోతుంది. ఇపుడు అసలు నిర్వచనము

వినుము. నిజమైన పరితాపము హృదయములో ఆ ప్రవాహము తప్ప మరేదీ తలెత్తి నప్పుడే వస్తుంది.

12. ప్రపంచము (World):

ఎచ్చట ప్రతీవారు తన ప్రతిఫలము కోరుకుంటారో అదే ఇది.

13. ఊర్ధ్వ గమనం (Transcendence/Hereafter): ఇక్కడ ఎవరూ ఎవరితో ఏమీ చేయనక్కరలేదు. అంటే ఇతరుల ఎడల మోహం ఉండదు.

స్వామి వివేకానందజీ కూడా కొన్ని నిర్వచనాలు ఇచ్చారు. : ఒకరిపై ఒకరు ఆధారపడటం ప్రపంచ విషయంగా నా ప్రభువు యొక్క భావన. దీనికి వ్యతిరేకమైనది, పరలోకం.స్వర్గం ఈ రెండు లేనటువంటిది తప్ప ఏమీ కాదు. స్వర్గం అనగా నా అర్థం (ఉద్దేశం) అది ఒక స్థితి.

ప్రియ M1 ఇపుడు పర్షియను కవిత నానుండి వచ్చేనది రాసుకో ! "ఎక్కడ ఏ కష్టమూ మిగలదో అదీ స్వర్గము. ఎపుడూ ఎవరూ ఎవ్వరి కోసం ఏమీ చేయనవసరం లేదో అదీ ! "

అది ఒక స్థితి మాత్రమే.

14. మాయ (Phenomenal-Reality):

అది భగవంతుని యొక్క అంధకార పక్షము.

15: పురుష (Purusha):

అది భగవంతుని యొక్క తేజోమయ పక్షము.

SPIRITUAL TREASURE ఆధ్యాత్మిక నిధి

తన తండ్రి ఐశ్వర్యం తనదేనని ఒక పసిబిడ్డ ఏవిధంగ నిరంతరం అనుకుంటుందో, సరిగ్గా అదేవిధంగా నా గురువర్యుల అపార ఆధ్యాత్మిక సంపద నాకు చెందదని నా ఆధ్యాత్మిక జీవితంలో ఎన్నడు కూడ ఒక్క క్షణమైన ఊహించలేదు. నేను దానిని సంపూర్ణంగా కలిగి ఉన్నాను. అదే

సమయంలో, నాతో సంబంధమున్న యితరులకు దానిని ప్రసాదించడంలో నేను లోభిత్వాన్ని చూపను. కాని సాధకుడు దానిని తన స్వంతం చేసుకోడానికి ప్రయత్నం చేయనప్పుడే సమస్య ఉత్పన్నం అవుతుంది.

SPOILING పాడు చేయడం,

ప్రపంచంలో మన కార్యకలాపాలు దైవ క్షేత్ర వాతావరణంపై ఎటువంటి ప్రభావాన్ని కలుగచేస్తాయో మనం సరిగ్గా అర్థంచేసికోము. మన కార్యకలాపాలు హృదయాంతర భావాలతో కలిసినప్పుడు విశ్వాంతరాళంలో నాటుకునేటట్లు ప్రభావ ముద్రలను సృష్టిస్తాయి.

అవి మానవ మనస్సును ప్రభావితం చేస్తాయి. విశ్వాంతరాళంలో ఉన్న ఆ శక్తి చర్యవలన అవి మరింత శక్తివంతమవుతాయి. అవి తాకినప్పుడు, ప్రజల హృదయాలు వాటి ప్రభావాన్ని గ్రహించి మరీ ఎక్కువగా ఆలోచనలను ఉత్పన్నం చేస్తాయి. ఈ విధంగా మనం పుట్టినప్పటినుండి విశ్వాంతరాళాన్ని పాడు చేస్తూనే ఉన్నాము. ఆ కారణంగానే మనం ఒక క్షణమైనా ఆలోచనలేకుండ ఎన్నడూ ఉండ లేము.

STABILITY MEANING

"నిశ్చల దశను ప్రజలు అవగాహన చేసుకోవడం లేదని నాకు అనిపిస్తున్నది. ఇప్పుడే ఈ సమస్య పైకి రావడం అనేది మంచిది. నిశ్చలత అనగా స్థిరత్వం అనగా గురుదేవులు ఏదైతే ప్రసాదించారో అది నిలిచి ఉండటం. ఆ పై దానికేమీ అర్థం లేదు. మదన్ మోహన్ లాల్ చెప్పాలనుకున్న దశ యొక్క యదార్థ అర్థమేమంటే 'సత్-తత్వాన్ని' అనుభవింపబడాలి. మదన్ మోహన్ లాల్ ఈ విషయం తనకు లభ్యం కాలేదని అనుకుంటున్నాడా ప్రజలు 'సత్-తత్వాన్ని' కూడా తప్పుగా అర్థం చేసుకున్నారు మరియు దానిని ఆకర్షణ చురుకుదనం మొదలు పదాలతో అనుసంధిస్తున్నారు. అది పూర్తిగా పొరబాటు. 'సత్-తత్వాన్ని' ఉన్నప్పుడు అనుభవింప బడేది ఎలాంటిది అనగా అది ఉదాహరణకు సూర్యుడు మరియు దాని ప్రతిబింబము లేక ఛాయవలె. స్థితి అనేది ఒక విషయంపై ఆధారపడి నట్టిది మరియు స్థిరత్వం

ఉండదు. ఈ స్థితి వివరణకు అతీతమైనది. అనుభవం ద్వారానే అర్థం చేసుకోబడుతుంది. అది ప్రత్యేకమైన విషయము. అది 'సత్-తత్వాన్ని' యొక్క సంకేతం మాత్రమే ఇస్తుంది.

STAGES OF PROGRESS ప్రగతి దశలు

హృదయంలో దివ్యజ్యోతి ఉన్నదనే భావనతో మనము హృదయముపై ధ్యానము కొనసాగిస్తాము. ఆవిధంగా చేయడంవల్ల క్రమంగా ఉన్నతోన్నత స్థితులకు చేరుతాము. మరింత బాగా చెప్పాలంటే అభ్యాసి తన అంతరంగ చేతనలోనికి గాఢంగా చొచ్చుకొనిపోయి, వికాసమును వ్యాపకత్వమును అనుభూతి చెందుతాడు. ఇది మొదటి దశ. అంటే మనము మనలో అనంతత్వ బీజమును నాటినామని అర్థం. అంటే మన దృష్టినుండి జారిపోయిన దానిని మరల మనము పునరుద్ధరించినామన్నమాట. అండదండపైన

ఇక ఇప్పుడు రెండవదశ దృష్టిపథంలోనికి వస్తుంది. దశలో వ్యక్తి సర్వప్రాణులలోను పరమాత్మ ఉనికిని అనుభవిస్తాడు. ఈ అనుభవము యొక్క పరిణామ లక్షణాన్ని మూడవ దశలో మనము అనుభూతి చెందుతాము. ఇందులో పై స్థితి మారి సర్వము పరమాత్మనుండేనని, అంతా ఆయన సర్వాంతర్యామిత్వమేననే అనుభూతి కలుగుతుంది. నాల్గవదశ మనము చివరకు పొందవలసిన అభావస్థితిని కలిగిస్తుంది. ప్రతి వస్తువులోను ప్రతి అణువులోను మనము ఏకరూపతను గమనిస్తాము. అనుసరిస్తున్న పద్ధతి సరియైనదై, మార్గదర్శి పరిపూర్ణుడైతే, ప్రతి సాధకుడూ ఈ దశలగుండా పయనిస్తాడు. మనము బ్రహ్మాండ మండలము చేరేవరకు క్రమముగా వచ్చే తరువాత మండలానికి పయనిస్తున్నప్పుడు ఈ విషయాలు సూక్ష్మము గావించబడతాయి. అక్కడ కూడ ఈ దశలే వస్తాయి, కాని సూక్ష్మరూపంలోనే వీటిని అనుభూతి చెందడం కలుగుతుంది. గురువు పరిపూర్ణుడు కాకపోతే, ఆధ్యాత్మికతకు సంబంధంలేని శక్తులలో అభ్యాసి మునిగిపోయే ప్రమాదం వుంది. చిట్టచివరి స్థితివరకు గురుదేవుల కార్యము కొనసాగుతూనే ఉంటుంది. ఇంతవరకు నేను, ఏయే హృదయ కేంద్రాల ద్వారా గురుదేవులు తమ కార్యాన్ని నిర్వర్తిస్తారు మనస్సును ఇంద్రియాలను క్రమబద్ధం చేయడానికి ఏయే విధానాన్ని అనుసరిస్తారు.

మన దేహములో ముఖ్య భాగమైన హృదయముపై ధ్యానముతో మొదలు పెట్టెదము. యాత్ర మొదలైనపుడు మార్పులు అనుభవములోనికి వచ్చును. మనలో కలుగు మార్పుల గూర్చి ""అనంతము వైపు" (Towards Infinity) అను పుస్తకములో వివరించబడినది కావున నేను యిక్కడ చెప్పనవసరములేదు. ప్రతి గ్రంధివద్ద నాలుగు స్థితులు అనుభూతి చెందెదము. మనము ముందుకు సాగుతున్న కొలది మనలోని మార్పులు సరళత్వమును పొందును. జీవుని యొక్క అంతిమ స్థితిని చేరువరకు యివి కొనసాగును.

పిండ దేశములోని అన్ని గ్రంధులలోను మన యాత్ర ముగిసిన పిదప మనము బ్రహ్మాండమండలమునకు చేరెదము. ఇది విశ్వ గతమైనది. ఇచట ప్రకృతి యొక్క అన్ని శక్తులు పనిచేయుచుండును. మనము వాటిలో లయమగుటకు ప్రయత్నము చేసెదము. ఇది చాల పెద్ద స్థానమనుటలో సందేహము లేదు. కాని దీని తరువాత వచ్చునవి ఇంకను విశాలమైనవి. ప్రతి గ్రంధి దాని కదియే ఒక ఖండము. మనము ఆ ప్రాంతములో పయనించునపుడు దాని పరమానందము అనుభవము లోనికి వచ్చును. దీని తరువాత మనము పరబ్రహ్మాండ మండలము లోనికి ప్రవేశించెదము. ఆ తరువాత ప్రపన్న స్థితి చేరెదము. ఇచట మనకు పరిపూర్ణమైన భక్తి మరియు భగవంతుని గొప్పతనము అనుభవములోనికి వచ్చును. దీని తరువాత ప్రభు స్థితిలో సృష్టిలో మన వంతు అనుభవములోనికి తరువాత ప్రపన్న ప్రభు స్థితిలో పై రెండు అనుభవములు సున్నితమైన స్థితిలో అనుభవములోనికి వచ్చును. దీని తరువాత వున్న 64 గ్రంధులను నేను కనుగొంటిని. ఈ గ్రంధులన్నిటిలోను యాత్ర ముగించిన వ్యక్తికి శక్తి కలుగును. గ్రంధులన్నిటినీ దాటిన పిదప కేంద్ర స్థానములో ప్రవేశించెదము. ఇది పరిపూర్ణముగా భగవంతుని సామ్రాజ్యము. నేను కనుగొనిన విధముగా అచట కాంతివంతమైన ఏడు వృత్తములు కలవు. మనకు అత్యున్నతమైన గురువు లభించినపుడు ముందునకు యాత్ర సాగించి ఈ వృత్తములను దాటెదము.

ఇంతటితో మన యాత్ర పూర్తి కాలేదు. ఈ కాంతివంతమైన వృత్తములను దాటిన పిదప, సాధకుడు ఈ విశ్వమంతా తాను విస్తరించిన అనుభూతిని పొందుట ఆరంభించును. అపుడు

దివ్య జ్ఞానము యొక్క స్థితి వచ్చును. ఆ తరువాత పరమాత్మ దర్శనము మన అనుభవములోనికి వచ్చును. చివరగా బ్రహ్మములో లయావస్థ మొదలగును. ఈ స్థితిలో జీవిత సమస్య పరిపూర్ణముగా పరిష్కరిం బడును. మన ఆధ్యాత్మిక కార్యకలాపములన్నిటికి యిదియే ఆఖరి దశ. కాని యిది యెన్నటికి అంతము కాదు. ఈ క్రమమును పూర్తి చేయుటకై అనంతములో ఈదుట మొదలు పెట్టెదము. సత్ తత్వము వైపు మన ప్రయాణములో, అత్యున్నతమైన స్థితిలో మాత్రమే, శరీరములోని అణువులన్నీ శక్తిగా పరిణతి చెందుట ఆరంభమగును. ఆ తరువాత శక్తి దాని సంపూర్ణమైన స్థితికి పరిణతి చెందును. మానవుడు పరిపూర్ణముగా దైవత్వమును పొంది, తానే ఒక శక్తిగా మార్పు చెందును.

మొదటి బిందువు అయిన హృదయమునందు ఈ దిగువ నాలుగు స్థితులు వరుసక్రమంగా అనుభవానికి వస్తాయి.

1. దివ్యశక్తి సర్వత్రా వ్యాపించి ఉందనే ఎరుక మనస్సు నందు మేల్కొనుటనే విచిత్ర స్థితి.

2. సర్వత్రా ఒక దివ్యశక్తి ఉండి, ప్రతీది దాని స్మృతి (remembrance) లో లగ్నమై ఉండడం.

3. దివ్యశక్తి యొక్క అనుభూతి కాని, స్మరణ యొక్క అనుభూతి కాని ఏదీ లేకుండ శూన్యతా (negation) భావము మాత్రము ఉండడం.

4. ప్రతీది అంతమయ్యింది. హృదయముపై ఏ గుర్తు ఉండదు; అస్తిత్వము యొక్క గుర్తుకూడ లేదు.

ఈ నాలుగు స్థితులు ప్రతిచోట, ప్రతి బిందువు వద్ద అనుభవానికి వస్తాయి. సహజ మార్గ ఆధ్యాత్మిక శిక్షణా విధానంలో ప్రతి ఒక్కరు వాటిని అనుభవిస్తారు. బహుశః సునిశిత మనస్కులు మాత్రమే ఆ స్థితులన్నింటిని వాటి అతి సూక్ష్మ వివరణములతో అనుభూతి పొందగలరు. మనము అత్యంత నిమ్నము నుండి అత్యున్నతము వరకు వివిధ కేంద్రాల ద్వారా వెడుతున్న కొద్దీ అవి సూక్ష్మతరములు అవుతాయి.

STATELESSNESS స్థితిరహిత స్థితి

సాధారణంగా మనస్సుకు రెండు లక్షణాలున్నాయి, ఒకటి ఐహికం లేక అనేకత్వానికి దారి తీస్తుంది. వేరొకటి పరతత్వం లేక ఏకత్వానికి దారి తీస్తుంది. వాటియందు సరైన సమన్వయం వుండాలి. రెండింటిలో ఏ ఒక్కదానిపై కూడ అధిక ఆసక్తి చూపిస్తే అది లోపమే అవుతుంది. సాధారణ ఐహిక జీవికి, నిజమైన మహాత్మునికి గల తేడా అక్కడే ఉంది. నిజమైన మహాత్ముడు అధోముఖంగా ఉన్న మానసిక లక్షణాలను తన యిచ్ఛానుసారంగా ఊర్ధ్వ ముఖంగా మళ్ళించ గలడు. అది సామాన్య మానవుని శక్తికి మించిన విషయం. ఏకత్వ స్థితిలో పూర్తిగా ప్రవేశించినట్టి మహాత్ముడు ఆ తర్వాత మరల అనేకత్వం వైపుకు మళ్ళుతాడు. వేరే విధంగా చెప్పాలంటే ఏకత్వ స్థితిలో పూర్తిగా విలయం చెందినప్పుడు, రహితం చేసుకోవడానికి మరేమీ మిగలదు. అందుచేత, విపర్యయం (reversion) అంటే పూర్వస్థితిని తిరిగి పొందడము జరుగుతుంది. కేంద్రం తన మండలంలో ఉనికి స్థితిని యిముడ్చుకొని ఉండి ఆ తర్వాత ఏవిధంగా రూపాలలో పరిణమిస్తుందో అదేవిధంగా జరుగుతుంది. నిజమైన లయ స్థితికి "ఏకత్వంలో లయం" అనే దానికి కారణం అక్కడ పదం సరైనది కాదని దాని అర్థం. ఏకత్వంకూడ ఉండదు కావున. దానికి అత్యంత యుక్తమైన పదం "అది అదే" (It is as it is) కాని ఆదశలో ఆనందంకాని, ఆకర్షణ కాని వుండదు. ఆఖరికి బ్రహ్మానందం కూడా వుండదు. అది స్థితిరహిత స్థితి. ఈ స్థితికి తీసికొని రాబడిన వాడు తాను సర్వనాశనం అయ్యానని అనుకోవచ్చు. దానికి కారణం అతడు ఉత్సాహాన్ని కాని, ఉల్లాసాన్ని కాని, ఆనందాన్ని కాని అనుభవించడు. అదే వాస్తవానికి అపేక్షించవలసిన నిజమైన ఆనంద స్థితి. కాని అప్పుడు ఆనంద భాండాగారమని శాస్త్రాలలో యిచ్చిన వర్ణనకు యిది సరిపోదు. కాని అది పొరపాటు భావం మాత్రమే. నిజమైన ఆనందానికి ఉల్లాస భావంతో ఏ విధంగాను సంబంధం ఉండదు. మధ్య దశలలో వచ్చే స్థితులు అనుభవంలోకి రాకుండానే ఆ స్థితికివస్తే సాధకుడికి నమ్మిక ఉండదు. నిగ్రహం ఉండదు.

ఇప్పుడు ఆ అంతిమ స్థితి దృష్టిలో ఉన్నప్పుడు, దానినే తదేకంగా చూచుటవలన దానినుండి ప్రసరించే అయస్కాంత శక్తి ప్రభావంచే చివరకు అతడి దర్శన శక్తి పూర్తిగా మూసుకుపోయి సత్ యొక్క మౌలిక లక్షణం అయిన స్థితిరహిత స్థితి స్థిరపడడం మొదలౌతుంది.

STEADFASTNESS నిశ్చలబుద్ధి, స్థిరత్వం

యోగమార్గమున పూర్తి నమ్మికతోడను, ఆత్మవిశ్వాసముతోడను కష్టములను గాని, భంగపాట్లను గాని లక్ష్యపెట్టక ధైర్యశాలియగు యుద్ధవీరుని తీరున పయనించనగును.

శిలవలె దృఢముగా నున్నపుడు విజయము దానంతటదియే చేకూరును. చంచల స్వభావమువలన మనః పూర్వకమైన ప్రయత్నములు కొరవడి, సాధారణముగా పూర్తి విజయము చేకూర్చక, తరుచుగా భంగపాటు కలుగజేయును.

నిశ్చలబుద్ధి గలిగిన సాధకుడు అసందర్భమైన ఆలోచనా ప్రవాహములో కొట్టుకొని పోడు. ఆతను సాధనకు కట్టుబడి మార్గములో స్థిరముగానుండును.

STRAYED దారి తప్పింది

ఆధ్యాత్మిక పరిధిలో నైతిక విలువలను పెంపొందించుకొనుట ముఖ్యము. దీని ప్రాముఖ్యత ఆధ్యాత్మిక ప్రగతికంటే తక్కువ కాదు. పూజ్య లాలాజీ మహారాజ్ కూడా ఆధ్యాత్మిక ప్రగతిపథంలో నైతిక విలువల ప్రాముఖ్యతను నొక్కిచెప్పినారు. ఒక చోట అయన ఈ విధముగా వ్రాసినారు "ప్రతివ్యక్తి, ప్రతి సాధకుడు మొదటి నుండి తన నైతిక ప్రవర్తనను నిలుపుకొనుటకు, పెంపొందించుకొనుటకు ఎక్కువగా కృషి చేయవలెనని నేను చెప్పెదను. ఇతరులకు ఆక్షేపణకరమైన ఏ మాటయు మన నోటినుండి రాకూడదు. అటులనే యితరులకు బాధాకరమైన ఎటువంటి పని చేయరాదు. నేను ఆధ్యాత్మికతకన్న నైతిక విలువలనే ఎక్కువగా ప్రేమిస్తాను. ఒక వ్యక్తి నైతిక విలువలను పెంపొందించుకొనక ధ్రువపథము చేరుకొన్నను ఆతడు నిజమైన తత్వజ్ఞానమును అర్థము చేసుకొనలేదని నేను భావించెదను."

మన సంస్థయొక్క అభ్యాసులలో ప్రవర్తనాలోపములుండ రాదని నేను అభిలషించినాను. కాని నేను అట్లనుకొనిన లాభమేమి? అందరితోను ఒక్కటై యుండుట అభ్యాసులలో లోపించినది. వారంతటవారు యే పనిచేయుటకు యిష్టపడుట లేదు. వారి ఉన్నతి కొరకు అవసరమగునవన్నియు నా అంతర్గత శక్తులను ఉపయోగించి నేనే చేయవలెనని వారు కోరుకొందురు. వారు ధ్యానము మరియు నిత్య సాధన చేయు కోరిక కలుగునట్లు, వారికి పురోగతిని కల్పించి వారిలో ఈ విషయములపై శ్రద్ధ కలుగునట్లు, వారంతట వారు ఏమియు చేయకుండా నా శక్తులను ఉపయోగించి నేను చేయవలెనని అభిలషించెదరు. వారి జీవితపు అలవాట్లలో కొద్దిగానైనను మార్పులు వారు అనంత సాగరమును కోల్పోయిరి చేసుకొనక, వారికి బోధించిన సాధనను ఏమాత్రము ఆచరించరు.

కాని వారిలో ఏదైనా లోపము కాని లేదా వారిలో ఏ ఒక్కరిలోనైన ఆధ్యాత్మిక పురోగతిలో తేడా కాని కనిపించినచో దానికి బాధ్యత మరియు నింద నేనే భరించవలెను. నాకు వేరొక యిబ్బంది కూడా కలదు. సాధకుల సహకారము లేకున్నా వారిపై నాకుగల సానుభూతి వలన ఎల్లప్పుడు వారికి సహాయము చేయవలెనను అభిలాష కలదు. అందువలన వారికి నాపైనున్న గౌరవముతో మర్యాదపూర్వకముగా నన్ను కోరిన వెంటనే సహాయము చేయుటకు సిద్ధమైయుండెదను. నాలోని ఆధ్యాత్మికతను అంతయు అమితముగా వారు దానిని ఆకళింపుచేసుకొనుటకు సిద్ధముగా ఉన్నారా లేదా అనునది పట్టించుకొనక వారిలో చొప్పించవలెనని నా ప్రగాఢమైన కోరిక. ఇంతకన్న నేనేమి చేయగలను? ఇంకను వారికి ఎంత శక్తినీయవలెనని పరికించిన యింద్రియములు వశము తప్పి, మొత్తమంతయు రంగరించి వారిచేత త్రాగించవలెనను కోరిక కలుగును. కాని దీనికి కూడా ఒకరు లేదా యిద్దరు మాత్రమే అర్హత కలిగియుందురు. ఇదే నా అదృష్టము. అందరి పని విజయవంతముగా సంపూర్ణము కావలెననునది నా ప్రగాఢమైన కోరిక. ఎవ్వరి ప్రయత్నము వృధాగా పోదు. కాని ప్రయత్నము చేయుటయే కష్టముగా కనపడుచున్నది. ఇది నేను ఎంత చెప్పినను అర్థము చేసుకొనరు. వారి స్వస్థానము చేరుకొనకుండా అనేక లక్షల జన్మలు గతించిపోయినవి. అయినను వారికి ఆ

అవసరము లేనట్లుగా వ్యవహరించుట మిక్కిలి విచారించవలసిన విషయము. ఇప్పటికిని ఎవ్వరికిని ఆ దిశగా పయనించుటకు యిచ్చ లేనపుడు నేను ఏమి చేయవలెనో నాకు పాలుపోవటము లేదు.

నా సహాధ్యాయులపై ఎనలేని ప్రేమతో నా హృదయము పూర్తిగా నిండిపోయింది. నేను చేయగలిగిన సేవ వారికి చేసినను నాకు తృప్తి కలుగుటలేదు. వారిలో ఎక్కువమంది అతి తక్కువ సమయములో కనీసం నా ఆధ్యాత్మిక స్థితికైనను ఎదగవలెనని నా హృదయములోని ప్రగాఢమైన కోరిక. ఈ సందేశము సరియగురీతిలో ప్రజలలో చాలామందికి చేరవలెనను ఉద్దేశముతోను మరియు వారిని మేల్కొలిపి, వారి నడవడిక, శీలము, ప్రవర్తనలను సరియైన రీతిలోనికి తీసుకొనివచ్చుటకు అనేకమంది శిక్షకులను నియమించితిని.

భారతదేశములో పురాతనకాలమందు ఈ పద్ధతి బహిరంగ పరచకుండా రహస్యముగా నుంచబడినది. దానివలన పూర్వకాలములోని ఋషులు దీనిని తమ శిష్యులలో కొద్దిమందికి మాత్రమే బోధించిరి. వీరిలో కొంతమందికి దీనిని యితరులకు అందించు శక్తి లేకపోయెను. కాలానుగుణంగా మార్పులు, పరిస్థితులుకూడ దీనిపై ప్రభావము చూపెను. క్రమముగా ఈ పద్ధతి మరుగునపడినది. సత్యము కనుమరుగై దాని వ్యతిరేకభావనలు, తారతమ్య భేదములు పుట్టుకొనివచ్చి చిన్నపాటి విజయములతో ప్రజలు సంతృప్తిచెంది అదియే పూర్తి విజయముగా నమ్మిక మొదలిడిరి. ఆధ్యాత్మిక నావ సరస్సులో పూర్తిగా మునిగి మరుగుపడినది. చూచువాళ్లందరకు యిదియే పరిపూర్ణమైనదిగా తోచుచున్నది. అందరూ సరస్సును చూచి ఆకర్షింపబడుచున్నారు తప్ప ఎవ్వరికీ సాగరమును గూర్చిన ఆలోచన కొంచెమైననూ లేదు. ఆ విధముగా వారు ఒక పరిమితికి లోబడియుండుటవలన త్వరితముగా స్థూలత్వము పెంపొంది స్థూలశరీరమునకు విపరీతమైన ప్రాముఖ్యత పెరిగిపోయినది.

అప్పుడు అహంకార బంధము మితిమీరి వారు నిజానికి గొప్పవారు కాకపోయినను గొప్పవారను అభిప్రాయము బలపడినది. ఈ విధమైన అభిప్రాయములు మన శిక్షకులలో కూడ ఉదయించుట ప్రారంభమై ఈ వ్యాధి నిర్మూలింపబడుటకు బదులుగా వ్యాపించుచున్నది. వారికి

శక్తినిచ్చుట నాకు ప్రమాదముగా పరిణమించినది. దైవమును చేరుటకు మరియు యితరులకు మేలుచేయుటకు ఈ శక్తి కలదు. కాని యిటువంటి వ్యక్తులలో స్వార్థపరమైన లాభములకు యిది ప్రేరేపించుచున్నది. దీనికి తోడు యితరులకు తప్పుడు విధానములు బోధించుటకు వారి సాధనను కూడ తర్కించుట ప్రారంభించినారు. శిక్షకులైనను వారుకూడా అభ్యాసులుగా కొనసాగెదరను విషయమును వారు పూర్తిగా మరచిపోయినారు. ప్రారంభములో ధ్యానసాధనకు చెప్పిన వివరణములతో కూడిన సూత్రములు, పద్ధతులకు వారి స్వంత భావములను చొప్పించి అభ్యాసులకు వారి సాధనాపద్ధతిలో మార్పుచేసిన విధానములను బోధించుచున్నారు. కొంతమంది శిక్షకులు ఒక పద్ధతి, మరికొంతమంది యింకొక పద్ధతిని బోధించుచున్నారు. సూక్ష్మమైన సాధనాపద్ధతులలో ఏ మాత్రము మార్పు చేసినను విపరీతమైన ఫలితములు కలుగునని వారికి తెలియుట లేదు. అనంతత్వమునంతను పొందినానని ఏ ఒక్కడైన చెప్పు కొనగలడా? వడ్లగింజంత సత్ తత్వమును పొందినను అది ఎంత విలువైనదనగా ఈ ప్రపంచములోని ఐశ్వర్యమంతయు దానికి సరితూగదు. వారికి శక్తినిచ్చినది వాస్తవమే. కాని అహంకారము మరియు స్వార్థపూరితమైన దృష్టిలో కూరుకుపోయి ఈ శక్తిని వినియోగించవలెనని వారు కోరుకొనుచున్నారు. ఇది నాపై రెండింతల భారము మోపునని వారు ఎప్పుడూ ఆలోచించరు. (ఒకటి ఆధ్యాత్మికముగా వారిని ముందుకు నడిపించుటకు, రెండవది వారు సృష్టించుకుని పెంపొందించుకొనిన అహంకార బంధనములనుండి వేరుచేయుటకు). వారు చేయు ఈ చిన్న తప్పిదమువలన నాకు పని భారము ఎంతగా పెరుగునో వారికి అర్థము కాదు. బహుశా దీనిని అంగీకరించు స్థితిలో వారు లేరు. వాళ్ల అహంకారముపై విశ్వాసము పెంచుకొని అదియే శక్తిగా భావించి దానిలో చిక్కుకొనినారు. వారు దీనిలో ఎంతగా లీనమైనారనిన వారిని బయటకు తీసుకొనివచ్చుటకు చేయు ప్రయత్నము, ఉక్కునుండి పప్పుదినుసులను తీయుటను పోలియున్నది. వారు శక్తి అను పదమును మాత్రమే నేర్చుకొన్నారు. కాని శక్తి అనగా యేమిటి అను దానిని అర్థము చేసుకొని, దానిని యితరుల మేలుకొరకు యేవిధముగా ఉపయోగించవలెనను ప్రయత్నము చేయుటలేదు. మరికొంతమంది ఉప్పుడు బియ్యమును పప్పుదినుసుగా భ్రమపడి దానితోనే అమితమైన

సంతోషమును పొందెదరు. వారు దారి తప్పినారనునది మాత్రమే వారి గురించి చెప్పగలిగినది. వారు వారి విధియైన ధర్మమును వీడినారు కాబట్టి తిరిగి దారిలోనికి తీసుకొనివచ్చుట దాదాపు కష్టసాధ్యమైనది. నేను పడిన శ్రమకంతటికియిదే లభించిన బహు మానము. అటువంటి వారికి నేనేమి చెప్పగలను? ఇది నా విధి అని మాత్రమే చెప్పగలను.

సంస్థకు సంబంధించిన అన్ని కేంద్రములు మహాత్మ లాలాజీ మహారాజ్ వారివి కాని ఏ ఒక్కరిసొత్తు కాదు. వారి ఆదేశముల ననుసరించి మనందరము పనిచేయుచున్నాము. ఇప్పటికైనను వారు తమలో మార్పు తెచ్చుకొని నాతో సహకరించనిచో, నేను వారికి సహాయపడుటకు చేయు దృఢప్రయత్నములను లక్ష్య పెట్టనిచో, సద్గురువు కృపవలన వారికి అనంత సాగరము లభించినను, వారి తెలివితక్కువ వలన దానిని కోల్పోయెదరు. సంస్థలోని అభ్యాసులు మరియు శిక్షకులు సనాతన బోధనలను ఆచరణలో పెట్టవలెను. "నాది అనునది నాకు ఏమియు లేదు. నాకున్నది ఏకొద్ది మాత్రమైనదైనను అది మీదే. అందులో మనందరికి అంతా మేలు చేయునదియే వున్నది"

STRENGTH OF MIND మనోబలం (మనస్సు యొక్క బలం)

నివారణ: "పిండ మనస్సు బ్రహ్మాండ మనస్సులో లయము పొందితే మానసిక బలంలో పెరుగుదల ఉంటుంది. నీకు అది అవసరం లేనప్పటికీ నీ భావనకు వెనుక శక్తి ఉన్నది.

STRUCTURE OF THE WORLD ప్రపంచం యొక్క నిర్మాణం

ప్రపంచము నేడు క్లిష్టదశలో సాగుచున్నది. రోజురోజుకు రాజకీయ పరిస్థితి చాల క్లిష్టమై పోవుచున్నది. ఆర్థిక స్థితి కడు నిరుత్సాహకరముగా నున్నది. నైతిక, మతపర, సాంఘిక పతనము రమారమిగా చివరదశ నందుకొన్నది. అన్నిచోట్ల అశాంతి, భద్రతారాహిత్య, విద్వేష వాతావరణముతో నిండిపోయినవి. ప్రతిదేశము తన పొరుగుదేశమును అసూయా దృష్టులతో చూచుచు, తన సమస్త శక్తులను పొరుగుదేశమును దోచుకొను మార్గములు వెదకుటకై వినియోగించు చున్నది. ప్రపంచ రాజకీయ నాయకులకీ విషయములు తెలియక పోలేదు. వారు

ప్రపంచము ఎదుర్కొనుచున్న వివిధ సమస్యలను సంతృప్తికరముగా పరిష్కరించుటకు మార్గములు వెదకుచున్నారు. కాని, ఈ విషయమున నెలకొల్పబడిన సమస్త సంస్థలును మొత్తము మీద ప్రోత్సాహకర ఫలితములను సాధించినట్లు కానవచ్చుట లేదు. గొప్ప రాజకీయవేత్తలు, నాయకుల మనస్సులలో ప్రధాన స్థానము పొందియున్న ప్రపంచ శాంతి సమస్య కేవలము ఎండమావివలె వుండిపోయినది.

భారతదేశ వ్యవహారముల పరిస్థితి కూడ ఏమంత తృప్తికరముగా లేదు. దేశమంతటను విభేదములు, స్వపక్షపాత భావములు ముమ్మరముగానున్నవి. స్వార్థపరత ప్రముఖపాత్ర వహించి యున్నది. నైతిక సూత్రములు నిరాదరింపబడినవి. ఆహార సమస్య చాల కఠిన సమస్యగా నున్నది. ఇన్ని యున్నప్పటికిని దేశము పురోగమించుచున్నదని మనలో కొందరు భావించుచున్నారు. మనదేశము స్వచ్ఛమైన భౌతికతా వాదముపై నాధారపడిన పాశ్చాత్య దేశముల నాగరికతా విధానము వైపు క్రమక్రమముగా సాగిపోవుటే పురోగమనమునకు గురుతుగా వారు తీసికొందురు. ఇక, భౌతికవాద శకము పరిసమాప్తి కావలెను. పాత పద్ధతులు మారి క్రొత్త పద్ధతులు నెలకొనవలసియున్నది. విద్యుచ్ఛక్తి, అణుశక్తులపై నాధారపడి యున్న నేటి ప్రపంచ నాగరికతా నిర్మాణము ఇంకెంతో కాలము నిలువబోదు. త్వరలోనే అది కూలిపోవలసి యున్నది. వాతావరణము యావత్తును సంపూర్ణ భౌతికతా భావముయొక్క విషపూరిత ప్రభావముతో నిండిపోయి, తన్నిర్మూలనము మానవ సాధ్యము కానంతమేరకు పోయినది.

నా దృష్టికి గోచరమగు ప్రపంచ స్వరూపమును చదువరులకు చూచాయగా కనబరతును. మీరు నమ్ముడు, నమ్మకపొండు. నేనతీంద్రియ స్థితిలో గమనించి చెప్పు ప్రకృతి పరిణామమిది.

ప్రస్తుత పరిణామ ఫలితముగా దారుణమగు మార్పులు కాన వచ్చును. క్రొత్త ప్రపంచపు తీరుతెన్నులు నేడు మనము చూచుదానికంటే కడు భిన్నముగా నుండును. గ్రేట్ బ్రిటన్ దశ దుఃఖజనకముగా నుండును. అందులో కొంతభాగము, అనగా దక్షిణభాగము సముద్రములో

మునిగిపోవును. లండన్ నడుమను అగ్నిపర్వత శక్తి అంతర్భూతముగా పనిచేయుచున్నది. కొంతకాలమునకది అగ్నిపర్వత స్ఫోటనముగా పైకి పొంగును. గల్ఫ్ స్ట్రీమ్ తనదారి మార్చివైచును. ఆ దేశము విపరీతముగా చల్లబడిపోవును. ఐరోపా దేశపు స్థితి కూడ అట్లే యుండును. చిన్నదేశములు రూపుమాసి పోవును. రష్యా భవిష్యత్తు అంధకార మయమై యున్నది. అది నిలువబోదు. రష్యాయొక్క ఆయుధమే దాని తలదగ్గర పిస్తోలుగా పనిచేయును. కమ్యూనిజమునకు దాని మాతృభూమిలోనే శ్మశానవాటి కాచుకొని యున్నది. అమెరికా యావత్సంపత్తిని కోల్పోవు ఆపదలో నున్నది. కొంతకాలమునకు ఆ దేశము బికారిగా తయారుకాగలదు. దాని శక్తి, గొప్పతనమును దానితో పాటే మునిగిపోనున్నవి. భారతదేశము తన ప్రాచీన వైభవమును తిరిగి పొందనున్నది. అది తన ప్రభుత్వము క్రిందనే ప్రాముఖ్యము నందుకోగలదు. దాని ఆధిక్యము బహుదూరము వ్యాపించును. ప్రపంచమంతయు దానివైపు మార్గదర్శకత్వమునకై ఎదురు చూడనున్నది. కాని భారతదేశమునకు గూడ ప్రపంచ పరిణామములో భాగము కలదు. తిరుగుబాటు సూచనలు దేశములో తలయెత్తుచున్నవి. దేశములో ఒక భాగము అనగా బెంగాలులో తూర్పు భాగము సముద్రములో మునిగిపోవును. అగ్నిపర్వత శక్తి కూడ జాగృతమయి యున్నది. అది కొన్ని భాగములకు, ముఖ్యముగా బీహారు రాష్ట్రమునకు విపరీత నష్టము కలిగించును. సుదూర భవిష్యత్తులో దక్షిణ పీఠభూమి యొక ద్వీపముగా మారి పోవచ్చును. ప్రపంచమంతటను విపరీతముగా రక్తపాతము జరుగవచ్చును. బహుకారణముల మూలమున ప్రాణనష్ట మెంత అధికముగా జరుగనున్నదనగా ప్రపంచ జనసంఖ్య చాల వరకు తగ్గిపోవును. ఎముకలు, బూడిదలపై ప్రపంచ పునర్నిర్మాణము జరుగును. భారతదేశమున ఆధ్యాత్మికతపై ఆధారపడిన ఒక నూతన నాగరికత పుట్టును. కొంతకాలమునకు అది ప్రపంచ నాగరికతగా పరిణమించును. ఆధ్యాత్మికతను ఆధారము చేసికొనక ఏ దేశముగాని, ఏ జాతిగాని జీవింపజాలదు. ప్రతి జాతియు తన అస్థిత్వమునకై ఎప్పుడైనను అదే మార్గమవలంబించి తీరవలెను.

STUMBLING BLOCK తొట్రుపాటుకు గురిచేసే అడ్డంకులు

మానవాళికి ఎన్నో సమస్యలున్నాయి; మరిఅలాంటప్పుడు ఒకడు ఒక సమస్యతోనే పెనుగులాడుతుంటే అతనికి అది అడ్డుగోడై నిలుస్తుంది. నిరాశలు మనల్ని పిరికి వాళ్ళుగా చేస్తాయి, మనము ఎలాగైనాసరే నిరాశలో 'ని' అన్న పదాన్ని తొలగించగలిగితే అక్కడ మిగిలేది 'ఆశ' కదా. అంటే మనము దేన్నో ఒకదానిని పొందటానికి ఆశపడాలి; మరి ఒక పనిని సాధించుటకు ఆశ కలుగగానే, ఆ పనిని మనము సాధింపజాలమని ఎన్నడూ అనుకోము. అంటే ఒక విధమైన అల నెమ్మదిగా పని చేస్తున్నది, మరి నీవు దానిని అనుసరిస్తున్నావు. అలాంటప్పుడు, గతాన్ని గురించిగాని భవిష్యత్తుని గురించిగాని ఎలాంటి భావన లేదక్కడ భగవత్ సామ్రాజ్యములో పులిలా వుండుము, మరి నీ ప్రగతి తథ్యము అనుకొనుము.

STYLE OF SPEECH సంభాషణా శైలి

"సంభాషణా శైలి నా వలె ఉండాలి. ధ్వనిలో హెచ్చు తగ్గులు లేకుండా ఉండాలి. ఇంకా చెప్పాలంటే సృష్టి ఆరంభము నుండి సమంగా ప్రవహిస్తున్న దివ్యప్రభావ రీతిలో ఉండాలి. నేను దానినే అనుసరించాను. దాని ప్రయోజనాలు లెక్కలేనన్ని.., వర్ణనాతీతము. ఇది ఒక తత్త్వము. ఎపుడు భాషణా ప్రవాహము 'సత్ – తత్త్వము' తో సమన్వయంతో కొనసాగుతుందో అపుడు (సత్యానికి, భాషణకు) మధ్య బాంధవ్య దశ వృద్ధి చెంది, దాని ద్వారా దివ్యమార్గము, అభివృద్ధి చెందే ఆరంభము దానంతట అదే అవుతుంది. ఇది ప్రభావితం చేసేట్లుగా ఫలవంత మౌతుంది. ఏదైతే మాట్లాడ బడుతుందో అది శ్రోతల హృదయాల్లో హత్తుకు పోబడుతుంది. మరో మాటల్లో ఓ విధమైన బాంధవ్యము సత్య-ప్రవాహముతో నెల కొంటుంది. మరియు ఎపుడైతే బాంధవ్యము స్పృజింపబడిందో అపుడు ప్రభావము ఉండి తీరాలి. ఎవరైనా దీనిని అనుకరిస్తే అపుడు ఏది చెప్ప బడాలో, సరియైనదో ఆపలుకులే ఉపన్యాసములో ప్రవాహములా వస్తాయి. ఈ విషయము నా చరితములో కూడా వ్రాయ బడుతుంది. ఈ నైపుణ్యం అనేది స్వరంలో హెచ్చు తగ్గుల స్థాయిని తగ్గించడానికి మొదటిగా ఉంటుంది. సంభాషించే టప్పుడు ప్రయత్నించడంలో ఈ ప్రవాహము

'తత్' తో బాంధవ్యము సాధించేంత వరకూ వృద్ధి పొందుతూ ఉంటుంది. సరిగ్గా కావలసినంత మేర వరకూ. దేనినైతే (ఆవేశం) పదును అని కూడా అందురో, మొట్టమొదట దానిని దూరం చేయుటకు ప్రయత్నించవలయును. అది బాగా స్థూలత్వం, కొంత మిగిలి ఉండటం ఈ విషయములో అది ఏమాత్రమూ రానీయ రాదు. నేను చెప్పేదాని అర్ద మేమంటే, సంభాషణా ప్రవాహము దానితో ఏ విధమైన భారమూ మోసుకొని పోరాదు. దీనికి ఉదాహరణ వాయు ప్రసరణలు, ఇది చాలకష్టము . అయినా స్థిరమైన , కృషి ధైర్యము, గురుదేవులు, కృప కూడా వాటితో, ప్రతీదీ సాధించడం సాధ్యమే ! ఒక పర్షియను కవిత "ఎక్కడా – కష్టము లేదు, సౌలభ్యము రాకుండా ఏదీ కూడా ఉండదు. అది మానవుణ్ణి నిరాశ పడకుండా, ఉపయోగ పడుతుంది."

SUBMISSION సమర్పణ

విధేయత నమ్రతతో మొదలగును. ఆధ్యాత్మికముగా మహోన్నతస్థితులు సాధించిన గురువుయొక్క మహోత్కృష్టశక్తులచే గాఢముగా ముగ్ధులమైతిమేని మన అంతరంగమున అతని ఆజ్ఞలను శిరసావహించుటకు సమ్మతింతుము. కాని, తరచుగా ఆ ప్రభావము మనము అతని యెదుట ఉన్నపుడే ఉండును. దూరముగా నున్నపుడు మనము అతని గూర్చి తలచము. కొంతకాలము అతనిని పలుమార్లు కలిసికొనుచుండినట్లయిన మనకు ఆ మహాత్మునితో సాన్నిహిత్యము కలుగును. అతని సర్వోత్కృష్టత మన హృదయములో స్థిరపడుట మొదలిడును. ఆధ్యాత్మిక పురోగతికి సంబంధించిన అన్ని విషయములందును మనము అతనిని మన మార్గదర్శకునిగా అంగీకరించుదుము. తత్ఫలితముగా అతనిని మనము తరుచు జ్ఞాపకము చేసికొందుము. అతని సమున్నత సామర్థ్యమును గూర్చి మనకు సంపూర్ణముగా నమ్మిక ఏర్పడినప్పుడే యథార్థముగా మన విధేయత ఆరంభమగును. మనమిట్లు విధేయతకలిగి, నిర్దేశించినట్లు సాధన చేయుదుము. మన చేతల చే అతనిని తృప్తిపరచజూతుము. మంచి, చెడుల తారతమ్యజ్ఞానము కూడ మన హృదయములో ప్రాముఖ్యము వహించనారంభించును. మనము చెడునుండి దూరమగుటకు ఉత్సహింతుము.

అందు మూలమున మనము సదాచార పద్ధతిని అవలంబింతుము. పునర్జన్మల దుఃఖములనుండి రక్షింపబడుటయే మనమీ పద్ధతిని అవలంబించుట యొక్క ముఖ్యోద్దేశ్యము.

నీకు ధనం కొరత ఉన్నప్పుడు వ్యాకులం చెందుతావని వ్రాసివున్నావు. ఇది బాధాకరమైనదనడంలో సంశయం లేదు. కాని దానికి రెండంశాలున్నాయి. ఒకటి మనిషి కలత చెంది ఏమీ చేయడానికి అతనికి తోచనప్పుడు, మరొకటి అతడు విధేయ భావంతో నిశ్చలంగాను, ప్రశాంతంగాను ఉండేటప్పుడు, ఇద్దరు ఆ కష్టాన్ని" అధిగమించడానికి సకల ప్రయత్నాలు చేస్తారు; అయినప్పటికి కొంచెం తేడా ఉంది. ఒక రోగి ఉదాహరణను తీసికొందాం. అతడికి ఇద్దరు సేవకులు పరిచర్యలు చేస్తున్నారు, వారు అతనికి సకాలంలో ఆహారము, ఔషధము యిస్తూ అతడి సౌకర్యాలను అన్నిటిని చూస్తూ సపర్యలు చేస్తున్నారనుకో. కాని అతడి వ్యాధి తీవ్రతను చూపి వారిలో ఒకడు ఆందోళన చెంది కలవరపడుతుండగా, మరొకడు ఎంతో నిశ్చలంగాను, నిబ్బరంగాను ఉన్నాడు. నీ అభిప్రాయంలో యిద్దరిలో ఎవరు ఆ రోగికి ఎక్కువ సేవను అందిస్తున్నారు." వారిద్దరు అతడికి ప్రేమ పూరిత హృదయంతో నిజాయితీగ సేవ చేస్తున్నప్పటికి, మనోనిబ్బరంతోను, నిశ్చలతతోను ఉన్నవాడు రెండవ వానికన్న ఆ రోగికి ఎక్కువ సహాయకారి అని నీవు తప్పకుండా చెబుతావు. నీ గృహచ్ఛిద్రముల విషయంలో కూడ యింతే. నీవు ప్రశాంతంగాను, నిశ్చలంగాను ఉన్నప్పుడే వాటికి పరిష్కారం యింకా బాగా లభించడం సాధ్యమవుతుంది. మనం దైవేచ్ఛకు లోబడి మన పనిని సదా కర్తవ్య భావంతో కొనసాగించాలి. అసలైన జీవిత మాధుర్యాన్ని ఇది నీకు రుచి చూపిస్తుంది.

ముక్తి ప్రాపంచికి బంధాలనుండి వ్యక్తిని విడుదల చేయగలదు. వ్యక్తి తన పరిణామాన్ని కోరినప్పుడు ప్రకృతి అతనికి సహాయపడుతుంది. వైద్యుడు తాను రోగిని ఎంతగానో ప్రేమిస్తూ ఉన్నప్పటికినీ అతనికి చేదు మాత్రలు ఇస్తాడు. తన సృష్టి అర్హము పవిత్రము, పరిశుద్ధము అయినదిగా ఉండాలని భగవంతుడు తలుస్తాడు. పరిణామానికి అవసరమైనది ప్రతిది ఉండేటట్లు దైవము చూడడము ఒక ప్రకృతి నియమము. “పని చేతకాని వాడు పనిముట్లను నిందిస్తాడు”, అనే ఒక సామెత ఉన్నది. మనము ఏదైతే చెడ్డది, ఇబ్బందితో కూడినది అని భావిస్తామో అదే

ముక్తికి మార్గము అవుతుంది. నా గురువుగారు కాలేయంలో వ్రణంతో బాధపడుతూ ఒక శిష్యుని కంటతడిని చూచి "నా అనారోగ్యాన్ని క్షణంలో నయం చేసుకోగలను, కాని నేను దైవేచ్ఛను మారలేదు" అని అన్నారు.

SUBTLENESS సూక్ష్మత

మన సంస్థలో అనుసరించే సాధనా పద్ధతి హృదయంపై ధ్యానం చేయుట. ఇదే సాధన పతంజలిచే గూడా చెప్పబడింది. ఈ విధానం యొక్క మౌలిక సూత్రం "రాజయోగ ప్రభావం"లో యిదివరకే చర్చించబడింది. దానిని మరల యిక్కడ చర్చించదలుచు కోలేదు. మనలోని స్థాల్యాన్ని బయటకు తోసి మహాసూక్ష్మస్థితిని పొందుటకు యీ విధానం ఎంతగానో తోడ్పడుతుంది. దైవం సంపూర్ణ స్థూలరహితుడని మనకు తెలుసును. కావున ఈశ్వర ప్రాప్తి అంటే అటువంటి సూక్ష్మత్వ స్థితిని సాధ్యమైన చిట్టచివరి అవధివరకు పొందుట అని అర్థం. సహజ మార్గంలో మన లక్ష్యమిదే. ఆవరణల రూపంలో స్థిరపడిన స్థాల్యతనుండి విముక్తి పొందడానికి ఈ విధానం సహాయపడుతుంది.

SUCCESS విజయము

దృఢనిశ్చయము, గమ్యస్థానము చేర నిరంతర నిర్విరామత విజయమును సాధించును.

SUDARSHAN CHAKRA సుదర్శన చక్రము

శ్రీకృష్ణుని సుదర్శన చక్రము అందరకు తెలిసినదే. అది ఒక ప్రకాశవంతమైన చక్రంగానూ చేతివ్రేలికి తగిలించుకొని త్రిప్పి, కావలసిన చోటికి పంపగల పళ్ళెము వంటి వస్తువని తెలుపబడినది. ఈ కారణము వలననే దీనిని భగవాన్ శ్రీకృష్ణుడు వ్రేలికి తగిలించుకొనే చక్రమని (finger wheel of Lord Krishna) అంటారు. విశ్వవ్యవస్థలో తదనుగుణమైన మార్పుతెచ్చుటకై భగవాన్ శ్రీకృష్ణుడు చాల శక్తివంతమైన ఈ చక్రమును ఉపయోగించుట జరిగింది. దీనియందు విరాట్ క్షేత్రపు పూర్తిశక్తి ఇమిడి వుంది. వాస్తవమునకు సుదర్శన చక్రం

పళ్ళెము వంటి భౌతిక పదార్థము కాదు. కాని చక్రాకారములో పరిభ్రమించు సూక్ష్మతర శక్తి అది. దీనిపై శ్రీకృష్ణునకు పూర్తి అధికారము వున్నది.

SUFFERINGS బాధలు

ప్రపంచం దుఃఖాలు, బాధలతో నిండి వుంది. కొందరు బాధతో మూలుగుతున్నారు; కొందరు తమ ఆప్తుల మరణానికి దుఃఖిస్తున్నారు; ఇతరులు పేదరికం, అనారోగ్యం, క్లేశములతో వ్యాకులం చెంది వున్నారు. అదృష్టం వరించిన వారు కొద్దిమంది మాత్రమే వున్నట్లు కనబడుతున్నారు. కాని వారికి కూడ వారి కష్టాలు, బాధలు వున్నాయి. పేదవారికి ధనవంతుడు కాలేదని చింత; ధనికుడు మరింత ధనికుడు కాలేదని చింత; అధిక ధనవంతునకు అందరికంటే శ్రీమంతుడు కాలేదని చింత. దీనికి పరిమితే లేదు బాధలు, దుఃఖములు మనమార్గమున మరొక తీవ్రప్రతిబంధకము. ప్రపంచమందు దాదాపు ప్రతియొక్కడును తననెదుర్కొన్నట్టియు, తాను పోగొట్టుకొనగోరునట్టియు దుఃఖముల గూర్చి మొరలిడును. కాని, అతడు సరియైన సాధనోపాయములను ఉపేక్షించును. వాంఛాపరిపూర్తియే దుఃఖములు తొలగించు మార్గమని తలంచును. కాని అవి అలా పరిష్కారము కావు. సాధారణముగా దుఃఖములను అవాంఛనీయములుగా భావింతురు. కాని, దుఃఖములను స్వయముగా కోరుకొన్న మహర్షులునూ వున్నారు. వారు వాటిని వరములుగా తలచి, వాటికొరకై పలుమారు భగవంతుని ప్రార్థించి యున్నారు. మనము దుఃఖమూలమును అన్వేషించినచో ఈ సమస్యయొక్క అసలు రహస్యము విశదమగును. భగవత్సంకల్ప జనిత సృష్టి కార్యమువలన ఆత్మకు ప్రజ్ఞ కలదు. అట్లే, ఆత్మయును తన చిన్న సృష్టిని ఆరంభించి, తన చుట్టూ తాను సృష్టించిన వస్తు సముదాయమును చేర్చుకొన్నది. సృష్టికి ఒక చలనము, ఒక కదలిక ప్రధానమైనది. అదే రీతిని ఆత్మయొక్క చిన్న సృష్టికి కూడా కలత, కదిలికలే కావలసియున్నవి. మనకు సంకల్పబలముకూడ కలదు. ఈ సృష్టికార్యము నిర్వహించ వలసిన అంగములకు పుష్టినిచ్చుటకు దీనిని వినియోగింతుము. అవి మన ఎదుట సుఃఖ దుఃఖములు, సౌఖ్యాసౌఖ్యముల రూపమున కనిపించును. మనస్సుకూడా ఎల్లప్పుడునూ

జాగరూకమైయున్నందున మనలో ఒక వస్తువుపై ప్రీతిని, వేరొకదానిపై నిరసన భావమును పుట్టించుచు వ్యతిరేక భావములను కలిగించుచున్నది. ఈ రీతిని దుఃఖములు పుట్టుచున్నవి. ఈ మానవుని మానసిక సృష్టి అంతయు వివిధ విషయములయొక్క సముచిత సంబంధములగూర్చి జ్ఞానము లేకపోవుటచే కలుగుచున్నది. మన కామములు, ఉద్రేకములు, ఉద్వేగములు కూడా మన విపత్తులను పెంపు చేయుటలో దోహదకారులై, కొన్ని వేళల సర్వవినాశన సమర్థమగు భయంకరమైన తుఫాను రేపుచున్నవి. దానికి మనము సాధారణముగా పరిస్థితులే కారణమనుచున్నాము. కానీ, అది దురభిప్రాయము. బాహ్యరూపమగు మానవ శరీరమునకు మనస్సే కేంద్రము. శరీరముద్వారా ప్రదర్శింపబడునది ప్రతియొక్కటియును కేంద్రమగు మనస్సునుండి బయల్వెడలును.

మన మనస్సు సమభావస్థితికి వచ్చినచో పరిస్థితులు గాని, పరిసరములు గాని దానిపై ఎట్టి ప్రభావము కలిగించజాలవు; అంతరంగమున అలజడియుండదు. అన్ని పరిస్థితులందును శాంతి నిశ్చలతలు నెలకొని యుండును. మోహములు, ఉద్రేకములు, వాంఛలు వాటి తీవ్రతను కోల్పోవును. దుఃఖ సంతోష మనోవ్యాకులతలు అదృశ్యములగును. కోర్కెలే దుఃఖమునకు మూల కారణము. కావున, కోరికల తెగనాడుటే దుఃఖ పరిష్కారమార్గము.

కోరికలెంత తగ్గిన దుఃఖములంత తగ్గును. కానీ కోరికలు లేకుండుట మరొక సమస్య. కోరికలు ఒక వలగా అల్లుకొనును. దానిలో మనము చిక్కుబడియుందుము. అందుండి బయటపడుటకు మనమెంత తీవ్రముగా ప్రయత్నింతుమో అంత బిగువుగా వల త్రాళ్ళు మనలను పెనవైచుకొనిపోవును. ఈ చిక్కులనుండి మన దృష్టి మరల్చి నిజమైన వాస్తవతత్వముపై దృష్టి నిలుపుట ఒక్కటే మనము వాటినుండి విడుదల పొందుటకు మార్గము. వాటియెడల నిర్లక్ష్యభావమును అలవరచుకొన్నచో అవి మన దృష్టినుండి త్వరలో మాయమగుట ప్రారంభించును. తత్ఫలితముగా మన దుఃఖములు తగ్గిపోవును. సత్యము మాత్రమే స్థిరముగా మన దృష్టియందు నిలిచియుండును. మిగిలినవన్నియు వాటి ఆకర్షణలను, ప్రాధాన్యమును కోల్పోవును.

జీవితములో బాధలు, దుఃఖములు, బొత్తిగా లేకుండుటన్నది అసంభవము, అసహజమును. వాస్తవముగా అవి మనకు మేలు . చేకూర్చుటకొరకు ఉద్దేశింపబడినవి. అవి రోగిని ఆరోగ్యవంతు నొనర్చుటకై యిచ్చు చేదు మాత్రలవంటివి. అత్యుత్తమ వస్తువునైనను దుర్వినియోగపరచిన ముప్పు కలుగును. కష్టముల విషయములో కూడ అంతే. సకాలములో సక్రమముగా వినియోగపరచుకొన్నచో ఏదైనను దీర్ఘకాలమున సత్ఫలములనిచ్చును. దుఃఖములు వాస్తమునకు మన మార్గమును సుగమము చేయును. సామాన్య జీవనము గడుపు మానవుని పురోభివృద్ధికి దుఃఖములెంతో సహాయ కారులు.

బాధలను, దుఃఖాలను నేను స్వయంగ అనుభవించాను. బాగా ఆలోచించిన మీదట బాధ, అనారోగ్యాలు వేరే రూపంలో ఉన్న ప్రకృతి వరాలనే నిర్ణయానికి నేనిప్పుడు వచ్చాను. అవి సంస్కార ఫలితాల నుండి విముక్తి పొందడానికి తోడ్పడుతాయి. ఆ సంస్కార అవశేషాలనుండి విముక్తి పొందినప్పుడు ఆధ్యాత్మిక ప్రగతి నిరాఘాటంగా సాగిపోతుంది. మనస్సు అంతర్ముఖంగా దానివైపు మొగ్గివున్నప్పుడు మాత్రమే అది సాధ్యం.

బాధలకు, కష్టాలకు జీవితంలో వాటి స్థానం వాటికి వుంది. ప్రతి ఒక్కరు వాటిలో పాలు పంచుకుంటున్నారు. మహాఋషులకు కూడ వారి కష్టాలు బాధలు వారికి వున్నాయి. ప్రపంచంలో కష్టాలే లేకుంటే, మనిషి ఆలోచన వాటి ఆవలివైపు వరకు అనగా ఆనందం వైపు వరకు వెళ్ళడం ఎన్నటికీ సాధ్యం కాకుండ వుండేది. ఆ విధంగా మనిషికుండే క్లేశమే దాన్నుండి విముక్తి పొందే మార్గాన్ని తెలుసుకునేటట్లు ప్రేరేపిస్తుంది. వేరు మాటల్లో, అవి ప్రేరణలుగా పని చేస్తాయి. బొగ్గును వజ్రముగ మార్చవచ్చునని మనకు తెలుసు. అనగా అమరికలో మార్పు వస్తువులకు ఒక కొత్త శోభను యిస్తుందని దాని అర్థం. ఒక వస్తువు దాని అమరిక సరిగా వున్నప్పుడు ఉపయోగంగాను, ఆనందకరంగాను ఉంటుంది. అది సరిగా లేనప్పుడు బాధాకరంగాను, అందవికారంగాను అవుతుంది. క్లేశముల విషయంలో కూడ అంతే. మనోవాంఛలు మన విచక్షణా శక్తిని ఎంతగానో కమ్మివేసాయి. దాని ఫలితంగా జీవిత సంబంధమైన విషయాల యొక్క యదార్థ విలువలకు మనం పూర్తిగా అంధులం అయినాము.

వాస్తవానికి జీవితంలో ప్రతీది మన అంతిమ శ్రేయస్సు కోసమే; అవి మనకు ప్రయోజనకరంగ వుండే రీతిలో మార్చడానికి వాటిని సక్రమంగ వినియోగించుకోవడం మాత్రం మనం నేర్చుకోవాలి. కాని దురదృష్టవశాన్న పెడత్రోవ పట్టిన మనఃప్రవృత్తులు మనల్ని నడిపించుట వలన వరకు మనందరం తప్పుదారిలో వెడుతున్నాము. మనస్సు యొక్క నీచపు పోకడలకు అనుగుణంగ మనం ప్రతి వస్తువును సంస్కార విహీన దృష్టితోనే చూస్తున్నాము. మన దృష్టికి ప్రతి వస్తువు స్థాల్యతలోను, సాంద్రతలోను పెరుగుతూ వచ్చింది. ఆ విధంగా హృదయం, మెదడు ప్రభావితములై అదే లోపాన్ని సంక్రమించుకున్నాయి. ఆవరణలు ఒకదాని తరువాత యింకొకటి చేరడం మొదలు పెట్టి సత్తత్వాన్ని దృష్టినుండి మరుగుపరిచాయి. సత్త్వం ఒక్కసారిగా తన ప్రవాహ ధాటితో హృదయంలో ప్రసరించి ఆంతరంగికంగ మేలుకొలిపే సమయం హఠాత్తుగ వస్తుంది. అంతవరకు యిది కొనసాగుతుంది. అప్పుడు మనిషి నిజమైన విలువలను సక్రమంగా అర్థంచేసికొని తన కల్లోలస్థితిని సరిదిద్దుకోడానికి ప్రేరేపించబడతాడు.

ఓర్పు వలననే మనకు ఫలితము లభించును. దీనిని ప్రతి అభ్యాసీ కష్టించి సాధించాలి.

SUGGESTIONS సలహాలు

వ్యక్తి తన జీవిత సమస్యను సులభంగా పరిష్కరించుకోదలిస్తే, తన మనస్సుకు సరియైన సూచనలను ఇవ్వవలెను. ఈ విధంగా చేయగల స్థితి సాధనవల్ల తనను తాను సక్రమంగా మలుచుకోవడం వలన కలుగుతుంది. దివ్యమైన తన స్వస్థితిలో ఉండిపోవడం చాల సులభము. ప్రగతికి ఇదే నిశ్చయమైన దారి.

SUICIDE ఆత్మహత్య

నా గురువుగారి సంకల్పానికి నన్ను నేను పూర్తిగా అర్పించుకున్న తర్వాత, నాలో ఒక విచిత్రమైన మానసిక స్థితి ఏర్పడింది, అది తర్వాత నాలో ఒక సహనం లేని భావనగా మారి, అలానే కొనసాగింది. అది త్వరలోనే ఒక రకమైన అశాంతిగా మరియు బాధగా పరిణమించింది. కొంతకాలానికి ఆ బాధలు ఎంతగా తీవ్రమయ్యాయంటే, ఆధ్యాత్మికతతో సంబంధం లేని

మరెవరికైనా అలాంటి పరిస్థితి ఎదురైతే, వారు ఆత్మహత్య చేసుకోవడానికి మొగ్గు చూపి ఉండేవారు. కానీ నాలో గాఢంగా పాతుకుపోయిన 'నీ సంకల్పమే నెరవేరాలి' అనే భావన, దానిని భరించడానికి నాకు ధైర్యాన్ని మరియు ఓదార్పును ఇచ్చింది.

నా గురువుగారి అపారమైన ప్రభావం వల్ల, తీవ్రమైన కష్టాల, అశాంతి యొక్క స్థితి, ప్రాపంచిక విషయాలపై ఆసక్తి ఉన్న ఏ మనిషికైనా ఎదురైతే అతను ఆత్మహత్య చేసుకోవడానికే ఇష్టపడేవాడు, అలాంటి స్థితి నాకు ఆహ్లాదకరంగా అనిపించింది. అలాంటి స్థితిని ఇతరులకు అందించే అవకాశం ఇప్పటివరకు బహుశా ఎవరూ నాకు ఇవ్వకపోవడం నా దురదృష్టం. నేను నా సహచరులకు ఇలాంటి శిక్షణ ఇస్తే, వారిలో సున్నిత మనస్కులు నా నుండి నిశ్శబ్దంగా దూరమైపోతారని, అయితే తొందరపాటు స్వభావం ఉన్నవారు బహుశా బహిరంగ వ్యతిరేకతకు పాల్పడతారని నేను భావిస్తున్నాను.

SUKSHMA SHARIR

అవాంఛిత ఆలోచనలను ఆహ్వానించని అతిథులుగా పరిగణించండి మరియు వాటిని పట్టించుకోకుండా ఉండండి, అవి ప్రాధాన్యతను పోగొట్టుకొను.

ఆలోచనలను నిలుపుటకై, వాటిపై శ్రద్ధ చూపినపుడు సహజముగా మన ఏకాగ్రత వాటిపై వుండి, తద్వారా శక్తిని పుంజుకొని ధృడతరములవుతాయి.

*నా సహచరులు యిచ్చే ఫిర్యాదుల వల్ల మీ అందరికీ ధ్యానంలో వచ్చే ఆలోచనల గురించి చెప్పాలనుకుంటున్నాను. ధ్యానము చేసేటప్పుడు వచ్చే ఆలోచనలు వీధిలో ఆడే పిల్లల వంటివి. మీ దృష్టి ఆలోచనలపై లేనప్పుడు, అవి మీ పై ఏ మాత్రం వాటి ప్రభావాన్ని చూపవు. అసలుఅవి మనను కలవరపరచవు. మనమే ఆ అనుభూతి పొందుతాం. ఆ ఆలోచనలపైకి దృష్టి కేంద్రీకరించకుంటే సరిపోతుంది. పిలవని పేరంటానికి వచ్చిన అతిథులని వదిలేస్తే సరి. అవి పడటానికి లేచే కెరటాలవంటివి. అవి తమ స్థానంలోంచి వైదొలగి, ఆ స్థానాన్ని, దైవత్వంకోసం వదలి వెళ్ళిపోతాయి. ఎప్పుడైతే ధ్యానంలో పటుత్వం, తెరలను ఛేదిస్తుందో అప్పుడు, అక్కడి కొద్దిపాటి శూన్యత ఈ ఆలోచనలను ఆకర్షిస్తుంది. ఆలోచన ఎగసినపుడు, ఏకాగ్రత లోపిస్తుంది.

ఆలోచనలు మొనతో జోక్యం చేసుకొనవు. మీరే వాటితో జోక్యం చేసుకొంటారు. కొందరు భయాన్ని, కొందరు ప్రేమను వ్యక్తపరుస్తున్నారు. ప్రేమ, భయాలు రెండూ ఒకే కేంద్రమునుండి వచ్చినవి. మన లౌకికమైనవిషయాలలో పడితే అవి భయాన్ని కలుగజేస్తాయి. కానీదివ్యత్వముపైపు మన దృష్టి మరలినప్పుడు దైవత్వమే గోచరిస్తుంది. ఈ రెండూ అత్యంత అతిశయమైనవి ఎందుకంటే యివి ఒకే కేంద్రానికి చెందినవి. కాని మనం తెలివిగా మంచిదానిని తీసుకొని చెడును వదలివేయాలి. ఇది అంతా మన మంచి కొరకే.

దైవము యొక్క సర్వవ్యాప్తముపైన లేదా దానిని పోలినదానిపై ధ్యానము లేదా నిధిధ్యాసనము చేయుట మొదలిడిన వెంటనే ఆలోచనలు వుదయించుచున్నవని జనులు తరచుగా ఫిర్యాదు చేయుట నాకు బోధపడని విషయము. ధ్యానసమయములోను లేదా యితరసమయములందు వచ్చు ఆలోచనలను పట్టించుకొనవలదని అభ్యాసులందరికి నా నిర్దిష్టమైన ఆదేశము. అవి పోవుటకే బైటకు వచ్చును. పూర్తి ఆలోచనారహిత స్థితి సాధ్యము కాదు.

అవాంఛనీయమగు యోచనలనుండి తప్పుకొనవలెనెనినచో వాటిని పిలువని పేరంటముగా భావించి నిరాదరణ చేయుటయే అన్నిటికంటెను మేలైన మార్గము. అప్పుడవి నీరుపోయని మొక్కలవలె వాడిపోవును. చివరికా పవిత్రోద్దేశ్యమే ప్రధానముగా నిలిచియుండును. దీనిని సాధించుటకు ఏకైక మార్గము సామర్థ్యముగల గురువు యొక్క మార్గదర్శకత్వమున ధ్యానాభ్యాసమును చేయుటయే.

నీ ఆలోచనలను, భావాలను ఆహ్వానింపబడని అతిధులుగా భావించుము. అప్పటికి కూడ అవి నిన్ను యింకా బాధిస్తుంటే అవి నావని నీవి కావని మాత్రం అనుకోవాలి. ఈ పద్ధతి చాల ఫలవంతమైనది. ఆశించిన ఫలితాన్ని యివ్వడంలో అది ఎన్నటికి విఫలం కాదు.దీనివలన నీకు కలిగిన ఫలితాలను నాకు తెలుపుతూ వుండాలి. ఆలోచనలను ఒక్క క్షణంలో నిలిపివేయడం సాధ్యమే కాని అది మనకు ప్రయోజనకరం కాదు. ఎందువలనంటే, ముక్తిని

పొందడానికి, పూడ్చబడిన ఆలోచనలను వాటి “భోగము” పూర్తి అయిన పిమ్మట బయటకు నెట్టి వేయడం అవసరం.

అనేకమంది అభ్యాసీలు సాధనను ప్రారంభించినప్పటికిఆలోచనలు, వస్తున్నాయని సతతము తమ బాధను మొరపెట్టుకుంటారు. దీనికి బాధ్యులెవరు? నేనా లేక అభ్యాసీయేనా? నామట్టుకు నేను అభ్యాసి ఎక్కువ వ్యాకులం చెందుతాడేమోనని అతడి మనస్సునుండి వ్యతిరేక ప్రభావములను బయటకు లాగివేస్తూనే ఉంటానని నిశ్చయముగ చెప్పగలను. కాని నా దృష్టిని తమ వైపుకు కనీసం ఆకర్షించని వారిని గురించి నేనేమి చేయగలను?

SUMMARISATION OF SENSES ఇంద్రియాల సంక్షిప్తరూపాలు

అవి సంక్షిప్తరూపాలను పొందినపుడు మన పునరుత్పత్తికి క్రొత్త శక్తిగా తయారౌతాయి. ఇది మనకు సహాయపడే మరొక అంశము. దీనిని మనము సాధిస్తే మనమింకా మున్ముందు స్థాయిలకు చేరేందుకు తగిన ఆధారాన్ని ఏర్పరచుకున్నట్లే. ద్వైవిక ప్రభావము మనలో యింకిపోయినప్పుడు 'నేను' అన్నది తగిన విధముగా మలచుకొని సరిదిద్దబడుతుంది. అప్పుడు మూలమే శక్తిగా మారి మన ఔన్నత్యానికి తోడ్పడుతుంది. ఈ శక్తి మన శరీరములోని ప్రతి అణువును ప్రభావితము చేస్తుంది. ఇవి అన్నియు నిజా జీవితములోని అంతర్భాగములు. ఈ జీవితాన్ని మనము 'జీవితములోని జీవితము" అని నిస్సందేహంగా అనవచ్చు మనమెదుర్కొనే ముఖ్యమైన ఇబ్బంది యేమిటంటే అవివేక మార్గంలోనికి మళ్ళింపబడిన మన చర్యలే ఆటంకాలవుతాయి ఆలోచనల ఫలితంగా చర్యలేర్పడతాయి. చర్యల ఫలితంగా ఆలోచన లేర్పడుతాయి. (Actions are the results of thoughts, and thoughts are our own actions). నిజం చెప్పాలంటే మనస్సుకు మనమే తప్పుడు సూచనలిస్తాము. నా ఈ అభిప్రాయాన్ని మీరు కాదనవచ్చు. అటువంటి సూచనలను మనము ఎట్లా ఇస్తున్నాము. పరిసరాలు అట్టి భావాలు ఏర్పడడానికి గల పరిస్థితులను సృష్టిస్తాయి. మనము అట్లాంటి పరిసరాల్లోనే సంచరిస్తాము.

SUPER CONSCIOUSNESS - INFERIOR TYPE అధిచేతనస్థితిని తక్కువ స్థాయి

'U' అని గుర్తింపబడిన పై భాగము హృదయములో ప్రథమ భాగము, 'L' అని గుర్తింపబడిన క్రింది భాగము హృదయములో ద్వితీయ భాగము. పై భాగము గొప్ప ఋషులు చేరుస్థానము. ఎన్నో యజ్ఞయాగాదులు, ఎంతో తపస్సు చేసిన మీదట వారీ స్థితికి వత్తురు. దగ్గరలో నున్నను, నిజముగా అర్హతగలవానికి మాత్రమే తప్ప, ప్రతివ్యక్తికి ఈ స్థితి తెలియజేయబడదు. క్రిందిభాగము సాధారణముగా ప్రజాసామాన్యముండు స్థానము. తక్కువ స్థాయిలోని అధిచేతన (Super Consciousness of the inferior type) 'U' అని గుర్తింపబడిన స్థానములో నుండును. ఈ స్థానములో నున్నపుడు భగవద్విషయ జ్ఞానము తెలిసికొనుటకు ప్రారంభించెదవు. ఈ తక్కువ స్థాయిలోని అధిచేతన స్థితిని కూడ ప్రపంచ విషయోన్మత్తుడైన మానవుడు పొందలేడు.



మన అధిచేతన ఉత్తమ తరగతికి చెందిన అధిచేతనస్థితిని చేరువరకు ఈ ప్రాంతములో పయనించును.

SUPER CONSCIOUSNESS - SUPERIOR TYPE (D1) ఉత్తమ తరగతికి చెందిన అధిచేతనస్థితిని

A, B స్థానములను శుభ్రపరచుకొనుచు పై భాగములో ప్రవేశించితివేని యింకొకరకమైన అధిచేతన స్థితిని పొందుటకర్హత సంపాదించుకొందువు. B అను స్థానమును పూర్తిగా

శుభ్రపరచుకొన్నవాడు ఈ తరువాత చెప్పబోవు అధిచేతనాస్థితిలో ప్రవేశించు శుభవార్తను పొందగల్గును.



హృదయములో (1వ పటము) పై భాగము (U) కుడివైపు గలదు. ఇక్కడ (3వ పటము) అదే ఎడమవైపున గలదు. క్రింది భాగము (L) కుడివైపుకు గలదు.

ఇక్కడ A1, B1, అను రెండు స్థానములు హృదయములోని A, B ల వంటివి గలవు. D1 అను స్థానములో ఉత్తమ అధిచేతన (Superior sort of Super-consciousness) గలదు. A1 వద్ద కలుగు భావములు (Aతో పోల్చినప్పుడు ఉత్తమ తరగతికి చెందుట యన్నది మాత్రమే భేదము. ఉత్తమ స్థితులు పరిపాలింప ప్రారంభించుటకు B1, స్థానమును పరిశుభ్రపరచుకొను బాధ్యత అభ్యాసికి వదలబడినది. హృదయములోని A, B స్థానములను ఎంతవరకు శుభ్రపరచుచుందువో అంతవరకు ఇచ్చటను శుభ్రపడుచుండును. సామాన్యముగ ప్రజలు అధోభాగమని పిలువబడు కుడివైపునకు వెళ్ళెదరు. ఎందువల్లననగా అంతకంటే ఉత్తమస్థితిలో ప్రవేశింపగల్గునట్లుగా హృదయమును వారు పరిశుభ్రపరచుకొనలేరు. వారికిగల సమస్త వాసనలతోను దీనిలో ప్రవేశించుటకు ప్రయత్నింతురు. ఎడమవైపునకుసాగు ప్రయత్నము చేయుచు అసాధ్యమును యత్నించుచున్నారు. అట్టి స్థితిలో శిష్యుని, వాని వాసనలనన్నింటిని వదలించి సరియైన త్రోవలో నడిపించుట, సమర్థుడైన గురువుపై నాధారపడియున్నది. ఇచట హృదయ ప్రాంతములోని బృహత్ వృత్తములో భాగమైన విశ్వము (Cosmos) మొదలగుచున్నది. ఇచ్చట అభ్యాసకులు కాంతిని మిక్కిలి ప్రకాశవంతముగా

అనుభవింతురు. కాని ఇది మన గమ్యస్థానము కాదు. ఈ పెద్ద హృదయవృత్తము దాటుటకు ముందు దానిని చీల్చుకొని పోవలెను.

SUPER CONSCIOUSNESS - SUPER FINE STATE (D2)) అధిచేతనయొక్క అతి సూక్ష్మస్థితి

అట్లే యిప్పుడు మనము D2 అని పిలువబడు పై స్థానమునకు వచ్చెదము. నాల్గవ పటములో చూపబడినట్లు కుడివైపు భాగము క్రింద స్థానము ఇచ్చట అధిచేతనయొక్క అతి సూక్ష్మస్థితి (Superfine state of Super-consciousness) చూడగలము. ఇది యంతయు హృదయమందలి 'B' అను స్థానముపై నాధారపడి యున్నది. అంతర్గర్భము వరకు దానిని పరిశుభ్రము చేసిన, నిన్ను A2 అను స్థానమువద్ద అది దింపును. ఆ స్థానము D2 అను ప్రాంతములో కలదు.

అధిచేతన యొక్క అత్యుత్తమస్థితికి కొలది క్రిందుగా (అనగా పుణెవెనుక) "మనో ప్రాంతము" ప్రారంభమగును. అచ్చట మరల రెండు భాగములు, అట్టి స్థానములనే కల్గియున్నవి. తరువాత నేను చూపబోవు పటములోని స్థానమును చేరుకొనుటకై, పై స్థానములు సులభముగా దాటబడును. సంక్షిప్తముగానైనను, హృదయ ప్రాంతమును గురించి తగినంతగానే నేను చర్చించితిని. అటనుండి మన పురోగతిలో నెదుర్కొను ఉత్తమ స్థితులను గురించి యికముందు చెప్పెదను.

SUPER CONSCIOUSNESS - SUPER FINEST STATE (D3) అధిచేతనయొక్క అతి సూక్ష్మస్థితి

మనోప్రాంతము దాటగనే కేంద్రప్రాంతము వచ్చును. సూక్ష్మమైన అధి చేతన ప్రాంతములో వచ్చును. సత్యపథమునకు సంబంధించిన “శ్రీ రామచంద్ర దశాదేశములు" నందు చెప్పబడినట్లుగా, వివర్త సిద్ధాంతము (Theory of Invertendo) మరల వచ్చును. హృదయము యొక్క కుడి భాగములో ఏ పద్ధతి యున్నదో, యీ ప్రాంతములో కూడ కుడి భాగమున అదే పద్ధతి యున్నట్లు తెలిసికొందుము. D3 అన్నది అధిచేతనకు చివరిదశ. అక్కడ అన్నిదశలును అంతమై శూన్యత్వము మిగులును. అది అధిచేతనకు అత్యుత్తమ స్థితి

125



Hypothalamus (D3)

.

ఈ విధమైన అధిచేతన దేవతావతారములకు ప్రత్యేకించబడినది. కొన్ని సమయములందిట్టి స్థితి ఒకానొక విశిష్ట మూర్తిమత్వము (Special Personality) నకు కూడ కలుగజేయబడును. కాని యిట్టిది చాలా అరుదుగా ప్రత్యేక పరిస్థితులలో ప్రపంచమును మార్చుటకై వచ్చిన వ్యక్తులకు మాత్రమే చెల్లును. అతని స్థితి దేవతావతారముల తరువాతిది

యగును. ప్రకృతి మార్పుకై చేయునతని విధి నిర్వహణలో సాక్షాత్తు అవతార పురుషుని స్థితినే అనుభవించును.

SUPERFICIAL KNOWLEDGE

A man is born today; he goes on growing, developing his senses and faculties by stages. A time comes when he gets ripened, both in wisdom and folly. Occasions sometimes arise when he has to make clear-cut decisions as to what he should do to serve his ultimate purpose. He comes across men of knowledge and learning who put things to him in diverse colours. They talk about the philosophy of dvaita, Advaita and visishtadvaita. He hears them and takes impressions thereof. He takes into his understanding the views about God, man and the universe and also about maya, Jiva and Brahman. All the discussions and the interpretations bring to his view the same thing in numerous different colours. He presumes that he has acquired the real knowledge of things and is able to interpret a thing in several different ways. But that is all mere superficial knowledge having no relation to the actual realisation of the thing. Of what avail can that knowledge be in the practical field? This is generally the case with most people.

Generally learned men, though I respect them much, express their opinion about realization or its condition on the basis of their learning, and not upon their empirical knowledge which is really the dependable one. For that reason, I regret to say that realization has now become a present-day art. The reality has sunk down deep, leaving its outer cover for the artists to paint with colours according to their mental taste and skill. The result is that people begin to focus their attention on those very paintings and get in to them to an extent which is neither spiritual nor real. I believe one must not have any right to touch the subject of realization, unless he has attained it in true sense, whereby the Divine wisdom has awakened in him.

SUPERFICIAL KNOWLEDGE మిడి మిడి జ్ఞానం

ఒక మనిషి యీనాడు జన్మిస్తాడు; పెరుగుతూ ఉంటాడు. క్రమక్రమంగా అతడి యింద్రియాలు, శక్తి సామర్థ్యాలు వృద్ధి చెందుతాయి. జ్ఞానంలో, అజ్ఞానంలోను కూడ అతడు పరిపక్వతను పొందే సమయం వస్తుంది. తన అంతిమ ప్రయోజనం నెరవేరడానికి తాను

ఏంచేయాలో దానిగురించి కచ్చితమైన నిర్ణయాలను తీసుకోవలసిన సందర్భాలు అప్పుడప్పుడు ఉత్పన్నమవుతాయి. విషయాలను విభిన్న వర్ణాలలో చిత్రీకరించే పండితులు, జ్ఞానులు అతడికి తటస్తపడుతారు. వారు ద్వైతము, అద్వైతము, విశిష్టాద్వైతముల తత్వాన్ని గురించి మాట్లాడుతారు. వారు చెప్పేది విని వాటినుండి కొన్ని భావాలను ఏర్పరచుకుంటాడు. దైవము, మానవుడు, విశ్వము మరియు మాయ, జీవుడు, బ్రహ్మములను గురించి కూడ అభిప్రాయాలను తన అవగాహనలోకి తీసుకుంటాడు. ఆ చర్చలు, వివరణలు అన్నీ ఒకే విషయాన్ని అనేక విభిన్న వర్ణాలలో అతడి దృష్టికి తీసుకువస్తాయి. తను విషయాలను గురించి నిజమైన జ్ఞానాన్ని పొందానని, ఒకే విషయాన్ని అనేక విభిన్న రకాలుగ వివరించగలనని భావిస్తాడు. కాని అదంతా అసలు వస్తువును నిజంగా సిద్ధింపజేసుకోడానికి ఎటువంటి సంబంధం లేని పైపై జ్ఞానం మాత్రమే. ఆచరణ రంగంలో ఆ జ్ఞానం ఎందుకు ఉపయోగిస్తుంది? సాధారణంగ అనేక వ్యక్తుల విషయంలో యిదే జరుగుతుంది.

నేను పండితులను ఎక్కువగా గౌరవిస్తాను. అయినప్పటికి సాధారణంగా వారు శాశ్వత సత్వప్రాప్తి స్థితిని గురించి విశ్వసింపదగిన అనుభవాత్మక జ్ఞానంపై కాకుండ, తమ శాస్త్ర పాండిత్యాన్నే ఆధారంగా తీసికొని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. ఆకారణంగా శాశ్వత సత్వప్రాప్తి యీనాడొక ఆధునిక కళగా అయిందని చెప్పడానికి నేను చింతిస్తున్నాను. సత్త్వం దాని బాహ్యపొరను కళాకారులు తమ మానసిక అభిరుచికి, నైపుణ్యానికి తగినట్లు విభిన్నవర్ణాలలో చిత్రీకరించుకునేటట్లుగా లోతుగా కూరుకుని పోయింది. దాని ఫలితంగా ప్రజలు తమదృష్టిని ఆ చిత్ర లేఖనాల పైనే కేంద్రీకరించ వాటిలో చాల వరకు మునిగి వున్నారు. అది ఆధ్యాత్మికత కాదు, నిజ భావంలో దానిని పొంది దాని నుండే యదార్థమైనది కాదు. అతడిలో దివ్య జ్ఞానం కలిగివుంటే కాని శాశ్వత సత్వప్రాప్తి విషయాన్ని స్పృశించడానికి కూడ ఎటువంటి హక్కు లేదని నేన నమ్ముతాను.

SUPERFLUOUS ITEM నిరుపయోగమైన అంశం

నాకుండే యిబ్బందులను గురించి చెప్పాలంటే, దీనంతటితో పాటు నాకు అప్పగించబడిన ప్రకృతి కార్యనిర్వహణ ఎడల నాకర్తవ్యాన్ని నెరవేర్చడంలో నేను శ్రద్ధ వహించవలసి వస్తుంది. అది మాత్రమే కాక నా సహచరుల యొక్క ఆధ్యాత్మిక శిక్షణను కూడ గమనించాల్సి ఉంది. నా స్థానంలో ఉన్నవానికి అది ఏమంత తక్కువ శ్రమతో కూడిన పనికాదు. అందువలన అంతటి శ్రమను నా హృదయం, మెదడు తట్టుకొనలేదని నేను తెలుసుకున్నాను. ఇంతేగాక, నాపై బలవంతంగ విధింపబడిన యీ అనవసరపు అంశము నాకు అప్పగించబడిన ప్రకృతి కార్యానికి తీవ్ర అవరోధాన్ని కలిగిస్తోంది. దాని ఫలితంగ అది ఎంతో నష్టపోతోంది. వారి శారీరక రుగ్మతలను నివారించడానికి వైద్యులు అనేకులు తమ చుట్టూ ఉండగా యీ రకమైన సేవను వారు నానుండి ఎందుకు కోరవలసి వస్తోందో నేను అర్థం చేసికొనలేక పోతున్నాను. అటువంటి రోగాలకు చికిత్స చేసే వైద్యుడు తన శ్రమలకు విశేషంగా ప్రతిఫలాన్ని పొందుతాడు. కాని నాకు ప్రతిఫలంగ వారు తమ ఆలోచనను కొంచెమైన దైవం వైపుకు మరల్చడం కూడ చేయరు. భావిలో (రాబోవు కాలంలో)అది వారికే ప్రయోజనకరం అయివుండేది.

అక్కడ యింకొక సమస్య కూడ ఉంది. అది సభ్యుల సంఖ్య పెరగడంతో బాటు రోగ నివారణ కార్యము కూడ బాగా పెరిగే అవకాశం ఉంది. దాని ఫలితంగ యీ అవసరాన్ని తీర్చడం ఏదో ఒకరోజున అసాధ్యం కావచ్చు.

SUPER-HUMAN BEING అత్యున్నత వ్యక్తి,

మన గురువును అత్యున్నత దైవిక శక్తిగా భావించి ఆయనకు సమర్పించుకుంటాం. అతనిని విశ్వాసం మరియు భక్తితో ప్రేమిస్తాము, అతని దృష్టిని అభిమానాన్ని ఆకర్షించడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తాము.

గురువే సాక్షాత్కారానికి సంబంధించిన అంతిమ స్థితిలో విలీనమైతే, అత్యున్నత దైవిక శక్తిగా గురువు యొక్క ఆలోచన ఆధ్యాత్మిక సాధనలో చాలా సహాయకారిగా ఉంటుంది. అతని మార్గదర్శకత్వంపై ఆధారపడతారు, అతన్ని అతి మానవుడిగా భావిస్తారు.

వ్యవస్థ యొక్క సమర్థత మన ఆలోచనలో ఉంది మరియు ఒక్కటి మాత్రమే - అత్యున్నత స్వభావం. దానిని గురువు (మాస్టర్) లేదా ఏకాగ్రత వస్తువు అని పిలుస్తాము. మాస్టర్‌ను ఏకాగ్రత వస్తువుగా తీసుకునే ప్రక్రియ నిస్సందేహంగా చాలా ప్రభావవంతంగా ఉంటుంది, అయితే గురువు నిజంగా అత్యున్నతమైన వ్యక్తిగా ఉన్నప్పుడు, అనంతంలో కలిసిపోయినప్పుడు లేదా ప్రకృతి వ్యక్తిత్వంగా రూపాంతరం చెందినప్పుడు మాత్రమే. అది లేకుంటే అభ్యసిపై ఉత్పన్నమయ్యే ప్రభావం అతని అంతిమ ప్రయోజనానికి విరుద్ధంగా మరియు అత్యంత హానికరంగా ఉంటుంది. మనకు ఒకే ఆలోచన ఉంది మరియు ఒక నిర్దిష్ట వ్యక్తిత్వం, అత్యున్నత రూపంలో చాలా ఇతర విషయాలు ద్వితీయంగా కనిపించడం ప్రారంభిస్తాయి. మేము ఒకే విషయానికి ప్రాముఖ్యతనిస్తాము.

SUPER-MIND

హృదయప్రాంతమును దాటిన తరువాత ప్రథమ మనస్సు (First Mind or Super-Mind of God)లో ప్రవేశింతుము. అక్కడ పొందు అనుభవమును వర్ణించుటకు భాష చాలదు. ఈ బృహత్ ప్రాంతము సూచించు కొన్ని గుర్తులు మాత్రమే కలవు. హృదయప్రాంతములో మనము పొందునది ఊహాతీతమైనది. మనమిప్పుడంతకంటే గొప్పస్థితిని గురించి మాట్లాడుకొందము. హృదయప్రాంతముయొక్క సారమచ్చటనున్నది. ప్రస్తుత ప్రపంచము యొక్క స్వరూపము ఆ ప్రథమ మనస్సువలన ఏర్పడినదే! అచ్చట అంతయు శక్తియే! యుండును. కలయికగా, కాంతిగాని లేదు. హృదయ ప్రాంతపు అసలు స్వరూపములో ప్రశాంతత ప్రాముఖ్యమును వహించునని చెప్పితిమి. ప్రశాంతత ఎట్టిదో ఎవరును ఊహించలేరు. కాని ఏదోవిధముగా దానిని చెప్పవలెననిన, హృదయప్రాంతములో వ్యాపించు ప్రశాంతతను క్షాళనము చేసినచో మనోప్రాంతములో గల ప్రశాంత లక్షణమును చూచాయగా తెల్పును.

ప్రశాంతతయన్న భావము మాత్రమే అచ్చట నుండును. మరొకవిధముగ చెప్పవలెనన్న ప్రశాంతమునే మరిపించు స్థితి (Forgetful State of Calmness) యచ్చట బలీయముగా నుండును. కాని అది మాత్రమే కాదు మనము పొందవలసిన ప్రాంతములో ప్రవేశించినపుడు మన అనుభవశక్తి ఎక్కువగా అభివృద్ధిపొందును. ఇప్పుడెవరికి వారనుభవించుటయే మిగిలి యుండును. అక్కడనుండి సాకారము, ప్రకాశము బహిర్గతమగును. అక్కడ చైతన్యము కలదు. అదృశ్య చలనము సృష్టిసంకల్పముతో కలిసినపుడు శక్తి అధోముఖముగా విజృంభించును. దాని ఫలితమే మన మీ ప్రపంచములో కను అసంఖ్యాకములైన వైవిధ్యములు. అచట వాయువు వీచదు. ఇది భగవంతుని మిక్కిలి శక్తివంతమైన ప్రాంతము. నీకర్థముకావలెనన్న భగవంతుని యంత్రాగారము పని చేయునట్లు చేయు ఒకానొక శక్తి నిలయము (Powerhouse) అని పిలువవచ్చును. చలనరహిత వస్తువులు (అదృశ్య చలనముగా కన్పించుచు) ఎక్కువ శక్తివంతములై కంపనలను ప్రోత్సహించుచు అచ్చట ఉండును. ఈ విషయము అనుభవించవలసినదే కాని వివరించి చెప్పుట చాలా కష్టము. ఎంత తెలియనిదైనను, చైతన్యమచ్చట ఉన్నదన్నపుడు ప్రశాంతత ఎట్లుండగలదని ప్రజలు సందేహింపవచ్చును. అచ్చటి ప్రశాంతత క్షాళన పరచినదై యుండునని, అది తెలియనిదని సృష్టిని గురించిన యభిప్రాయము ఏ విధముగ ఊహాతీతమో, అట్టిదిగానే చెప్పుచున్నాను. అయినను ఇది కొంతవరకు ఉపయోగపడును. శూన్యత్వమని చెప్పబడిన ప్రదేశమునకు మనమింకను చేరలేదు. మనమీ స్థితికి ఎప్పుడు చేరగలము? సమానముగా మారగల్గినప్పుడే అది సాధ్యము. ఈ శూన్యస్థితిని మనమచ్చటి స్థితితో చేరుటకు ప్రథమ మనస్సునుండి మనము శక్తిని పొందుదుము. దేవదూతలు కూడ ఈ స్థితికొరకు తపించెదరు. ఈ స్థితి,స్థితులన్నింటిని అధిగమించిన జీవన్ముక్తులకు మాత్రమే సాధ్యము. దివ్య ప్రకాశము కూడ నింక కొద్దిగా మిగిలియున్నను ఇప్పుడది అదృశ్యమగును. కానీ ఎక్కడ? కొద్ది దూరము పోయిన తరువాత మాత్రమే అది కూడా మాయమగును. అనగా నీవు పొందదగు స్థానమును ప్రవేశించుటకు ఏర్పాట్లు చేసికొనుచున్నావన్నమా దివ్యప్రకాశము యొక్క పరిమితి కొలది మార్గము వరకే

వ్యాపి యుండును. ఆ తరువాత కేవలము ఊహయే మిగిలి యుండును. ముందునకు సాగుము. అది కూడ పోవును. ఇచ్చట భాషకు తావులేదు. మనోప్రాంతము దాటబడినది.

SUPERSTITION మూఢనమ్మకం

యోగమార్గాన్ని అనుసరించినట్లైతే, జీవితాంతము వరకు తీవ్రమైన బాధలను, కష్టాలను ఎదుర్కోవలసి ఉంటుందని కొందరు అంటారు. అది మానసిక దుర్బలత్వము, మూఢవిశ్వాసాలు ఉన్నటువంటి వారి అభిప్రాయం. ప్రత్యక్ష ఆధారాల ప్రమాణంగా అభిప్రాయాన్ని ఎన్నడు ఆమోదించరాదు. అయినా, ఒక్క జన్మలో బాధలను అనుభవించినట్లైతే తరువాతి జన్మలన్నింటి దుఃఖాలనుండి రక్షించబడే అవకాశం ఉన్నప్పుడు ఆ విధంగ జరిగినప్పటికి అందు తప్పేముంది? కావున దయచేసి నీ విచక్షణా జ్ఞానమును ఉపయోగించి నీకు ఏది నచ్చినట్లు అనిపిస్తుందో దానినే చేయాలి లేకపోతే అనుభవజ్ఞుడైన వాని అనుభవంపైనైనా ఆధారపడాలి.

దీపము లేనిచో చీకటి ఆవరించును. వివేక హీనులైనపుడు మూఢులగుదురు. సత్ తత్వము లేనిచో సైతానులగుదురు. ఇపుడు వారు స్థూలమైన దశకు చేరుకొనిరి. వేరు విధముగా చెప్పవలెననిన వారిలో పశుత్వము వ్యాపించి, జంతు సంబంధమైన స్థితికి చేరుకొనిరి. నేను ఈ ఆవును పెంచినాను కావున కావలసినంత ధనము చేకూరినది, ఈ గుర్రమును పెంచితిని కావున నాకు మనుమడు కలిగినాడు అను ఆలోచనలను వారు అప్పుడప్పుడు చేయుదురు. ఇటువంటి భావములను వారు పెంచుకొనెదరు. ఇటువంటి పరిస్థితులు కొంతకాలము సాగినచో, అనేకమైన యితర భావములను పెంపొందించును. వీటినే మనము మూఢనమ్మకములని పిలిచెదము. వాటికి ఒక అర్థము లేదని వాటంతటవే తెలియజేయుచున్నవి. కాని యిది మాత్రము స్థూలమైన ఆలోచనల యొక్క ఫలితము. స్థూలత్వము యొక్క ఉన్నత తత్వము గ్రహించినపుడు, మనము ఆధ్యాత్మిక తత్వములో నున్నట్లు భావించెదము. ఇదికూడా మూఢ భక్తియే. వాస్తవము కానిదానిని వారు వూహించెదరు. పాలలో మద్యమును కలిపినచో అవి యింక యెంతమాత్రము పాలు కావు కదా!

పాతబడిన ఏ మతములోనైనా అటువంటి పరిస్థితులు చోటు చేసుకొనును. దానిని సరిచేయుటకై సత్ పురుషులు జన్మించెదరు. కాని అటువంటి సత్పురుషులు అన్నివేళలలో రాకపోవుట మన దురదృష్టము. ఎందువలననగా, దీనికి వారలను మనము ఆహ్వానించము. ఎందువలన వారిని మనము ఆహ్వానించము? ఎందువలననగా ప్రజల మూఢ భక్తియే మతముగా మారినది. వారు దానిలో యెంతగా పాతుకుపోయినారనగా, దానికన్న ఉన్నతమైన దానిగురించి ఆలోచించుస్థితిలో లేరు. ఈ మూఢభక్తిని అధిగమించిన శక్తిగలవారినే సత్పురుషులని అంటారు. ఈ ప్రపంచములోని వ్యక్తులను మార్చుచేయుటకు అట్టి చైతన్యము కావలెను. వ్యాధులను వైద్యుడు నయము చేయగలడు కాని గొర్రెల కాపరి చేయలేడు.

SUPER-SUPRAMENTAL అతీత అధిమనస్సు

శ్రీ అరబిందో, 'అధిమనస్సు (Super Mind)' ను గురించి ఎంతో గొప్పగా చెప్పారు. దానిని ఆయన భూమిపైకి తీసుకు వస్తున్నానని చెప్పుకున్నారు. కానీ ప్రపంచంలో యుగపురుషుడి రూపంలో ఏదో అతీత శక్తి ఉనికిలో ఉన్నప్పుడు వాస్తవానికి అది ఎల్లప్పుడూ దిగివస్తూనే ఉంటుంది. ప్రపంచ స్వరూపాన్ని మార్చడానికి అదంతట అదే పనిచేసే శక్తి వాస్తవానికి 'అధిమనస్సు' కాదు. అది అంతకంటే బలమైనటువంటి అత్యంత సూక్ష్మశక్తి. అర్థం కావడానికి నేను దానిని "అతీత అధిమనస్సు' "(Super supramental)" అని పిలువవచ్చు. అది సత్వ, రజో, తమో గుణాల స్థాయికి పైన వుంది. అంతకన్న పైన యింకా మహత్తరమైనటువంటి శక్తి వుంది. ప్రకృతియొక్క ప్రత్యేక కార్యనిర్వహణకు అవతరించిన యుగపురుషుడు దానిని ఉపయోగించగలడు. అది యిప్పుడు ఆయనచే ఉపయోగించబడుతోంది కూడ. సహజమార్గానికి ధ్యేయం ఈ అత్యున్నత స్థితే.

SUPPLICATION నిజమైన ప్రార్థన

ఒక భక్తుడు తన పట్ల గురువు యొక్క సన్నిహిత శ్రద్ధ మరియు అతని పట్ల అతని సామీప్యత తప్ప మరేమీ పట్టించుకోడు. హృదయంలోని ఉదాత్తత ఇప్పుడు మరో మలుపు తిరిగింది. ఆయనను గురువుగా అంగీకరించినప్పుడు, అతను తనకు తెలియకుండా చేసిన ప్రతి

తప్పును లేదా సూత్రానికి విరుద్ధమైన దేనినైనా అపరాధ భావంతో అతని ముందు ఉంచవచ్చు. ఈ విధంగా ఒకరు గురువుపై తన స్వంత సౌమ్యతను ఆకట్టుకుంటారు, భక్తుడు చేసిన తప్పు నిజంగా క్షమించదగినదని భావించడం ప్రారంభిస్తాడు, ఎందుకంటే ప్రార్థన యొక్క భావన అతని హృదయంలో ఉంది, దాని కోసం అతను దానిని గురువుకు సమర్పించాడు. మృదుత్వం అతని నిజమైన ప్రార్థన యొక్క భావాలను వెల్లడిస్తుంది. అంటే అతనిలో ఉన్న అవరోధాలు తొలగిపోయి, దాని బరువు తగ్గుతుంది.

SUPPORT సహాయం

భర్తృహరి మహారాజు దైవచింతనకు జాగృతుడైనప్పుడు అతనికి తల వాల్చుకోవడానికి ఒక దిండుండేది. కొంతకాలానికి అది పనికి రాదని తలచి వదులుకున్నాడు. దిండు "ఆధారానికి" అంటే "దైవాధారానికి" సంకేతం. వేరు మాటల్లో చెప్పాలంటే తన సర్వస్వాన్ని వదులుకొని దైవంపై ఆధారపడడం అని అర్థం. సామాన్య గృహస్థ జీవితంలో యిది సాధ్యమైతే అది అన్నిటికంటె విలువైనది కాదా? తన ప్రాపంచిక బాధ్యతలు నిర్వహిస్తూ దైవ చింతనలో ఎల్లప్పుడు నిమగ్నమై వుండడం ఎట్లు? ఈ రెండు పరస్పర వ్యతిరేకాలు కావున, వాటిని ఒకేసారి అనుసరించడం సాధ్యం కాదని అనవచ్చు, కాని అది సరికాదు. దీన్ని హృదయపూర్వకంగా చేసినట్లయితే, ఇది ఎంతో సులభంగా ఆచరించడానికి సాధ్యమయ్యే విషయం. కాల క్రమేణ అతడిలో దైవజ్ఞానము మేల్కొని, తన జీవిత కార్యక్రమాలన్నిటిలో దానిని ఉపయోగిస్తూ పనిచేయడం ప్రారంభిస్తాడు. తన గృహస్థ ధర్మాలు నెరవేరుస్తూనే శాశ్వత సత్యప్రాప్తి సిద్ధింప చేసికోడానికి శ్రమించే వ్యక్తి నష్టపోతాడని నేననుకోను. అదిగాక అతడు రెండు రెక్కలను బయటకు చాచి తన శాశ్వత జన్మస్థానము వైపుకు విహరిస్తూ వెడతాడు.

నా సేవలకు సంబంధించినంతవరకు నాకు సాధ్యమయిన దానిని చేయడానికి నేను ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నాను. నా గురువర్యులు మీ అందరికోసమై నాకు అప్పగించిన ఆస్తిగా నేను కలిగి ఉన్న దానిని మీ అందరికి పంచిపెట్టడానికి సదా ఆత్రుతతో ఉన్నాను. దాన్నంతటిని తీసుకునిపోయేటంత సమర్థులుగ మిమ్మల్ని చేయడంలో నా సేవలను స్వీకరించమని,

అంతేకాదు, అత్యున్నత సేవచేసేటట్లు నన్ను నిర్బంధించమని నేను మిమ్మల్ని హృదయపూర్వకంగ అర్థిస్తున్నాను. నన్ను శారీరకంగ చూసే అవకాశం లభించనంతవరకు, నేను అప్పుడే అక్కడ నీతో ఉన్నానని భావించు. ఇది నీలో లీనస్థితిని పెంపొందించడానికి సహాయపడుతుంది.

మీరందరూ ఈ విషయాన్ని పరిశీలించి, ఆ ప్రకారం నడచుకోవాలని నా కోరిక. కాలం తిరిగి ఎన్నడూ రాదు. అందుచే మనకు అధిక ప్రయోజనము కలిగేటట్లు దానిని వినియోగించుకోవాలి. సమర్థ గురుదేవుని నిజమైన అనుచరునిగా స్వల్ప సహాయం, శుభాకాంక్షలు తప్ప యివ్వడానికి మరేది నాకు లేదు. ఎవ్వరినీ తమ ప్రాపంచిక సముపార్జితాలను దాని కోసం ప్రతి ఒక్కరు తమ యావచ్ఛక్తిని వినియోగిస్తారని ఎదురు చూస్తున్నాను. నేను భౌతికంగా జీవించి ఉన్న కాలంలో మీరు సాధించి నేర్చిన సిద్ధులు నేనీ ప్రపంచాన్ని వీడిన తర్వాత కూడా మీకు ఉపయోగిస్తాయి. కాని యిప్పుడు దానిని అలక్ష్యం చేసి, నేనీ భౌతిక ప్రపంచాన్ని వదలి వెళ్ళిన తరువాత కూడా నా యందు అనురాగాన్ని పెంపొందించుకొని దానిని పొందగలమనే భావంలో మీరుంటే అప్పుడది మిక్కిలి దుర్లభం అవుతుంది.

SURAT సూరత్

సంవత్సరముల సాధన తరువాత ధ్యానము గంభీరమైనప్పుడు ఆలోచన ఊర్ధ్వముఖముగ ప్రయాణించుచున్నప్పుడు " నా అంతట నేనే శక్తిని" అని భావించుచు ఒకానొక దశను చేరుకొనును. అది సురత్ దివ్య దృశ్యములతో తటస్థ పడినప్పుడు సంభవించును. అది దాని స్వభావము ను వీడి దైవ స్వభావమును సంతరించు కొనును. అచ్చట సాధకుడు "నేనేబ్రహ్మను" అని భావంచుట ప్రారంభించును. సురత్ కు అర్థము చెప్పెదను. ఆలోచన అత్మతో సంబంధమేర్పడినప్పుడు మూడవది ఒక కాంతి కణము(Spark) వెలువడును. ఇది సురత్ అనబడును. ఇది ఉన్నత స్థితులను చేర్చును. (అత్యంతఉన్నత స్థితులను) . ఆలోచనలు వెనుకబడిపోవును. దైవ పరిధిలో ఆలోచన లకు తావులేదు.

కొంతకాలము తరువాత సురత్ ముందుకు సాగిన తరువాత దైవ లక్షణములను సంభవించజేయును. నేను అనునది తుడిచి వేయబడినది. అందువలన సాధకుడు సహజముగనే మరికొంత ముందుకు సాగును. ప్రతి ఒక్క అడుగు పురోగమనము మరికొంత అధికపు దైవత్వమును గొని వచ్చును. అందువలన అతని ఆలోచనలో దైవత్వమే మెలగుచుండును. అప్పుడు దైవము యొక్క గొప్పతనమును అనుభవించుట ప్రారంభమగును. అతని మనసుకూడ అందులకు శిక్షణ పొందినది. అచ్చట అతను "సర్వము ఆయన నుండియే" అను భావమును పెంపొందించు కొనును. దానికి ఒక అడుగు వెనుకకు వేసిన భగవంతుని లక్షణములో ఒక భాగమైన "అంతయు బ్రహ్మమే" అనునది తెలుపబడును. యిది తాను యదార్థముతో నిండిపోవుట, దాని ఆవల స్థితికి మధ్యస్థమైనదాని ప్రభావము. అంతయు భగవంతుని నుండియే అను అనుభవమును పొందును.

ఈ దశలన్నియు పూర్తి అయిన పిమ్మట సాధకుడు ముందు చెప్పబడిన వాటన్నిటికి అతీతమైన వాడిని అని అని అనుభూతి చెందును. ఆ విధముగ బ్రహ్మ యొక్క నిజస్థితి, తన యొక్క నిజస్థితి తెలుసుకొనుట ప్రారంభించును. అన్నిటిని అధిగమించి వాటికి అతీతముగ వెళ్ళుట అనునది నిశ్శబ్దము. అప్పుడు నిశ్శబ్దము కూడ నిశ్శబ్దమగును.)

SUREST TEST నిజమైన నిదర్శనము, ఖచ్చితమైన పరీక్ష

దినదిన ప్రవర్థమానమగు తేలికదనము అనుభవమునకు రానిచో అభ్యాసి తప్పుడు ఆధ్యాత్మిక శిక్షణను పొందుచున్నాడని తెలియవలెను. మనస్సునందును, భావమునందును నిరవధికంగా తేలికదనము అభివృద్ధిచెందుటయే ఆధ్యాత్మిక పురోగతికి నిజమైన నిదర్శనము.

SURRENDER శరణాగతి

లక్ష్యాన్ని సాధించడానికి సులభమైన , నిశ్చయమైన మార్గం ఏమిటంటే, మిమ్మల్ని మీరు సమర్థుడైన గురువుకు అప్పగించి, మీరే జీవశవంగా మారడం. ఈ లొంగిపోయే భావన, బలవంతంగా లేదా యాంత్రిక మార్గాల ద్వారా పెంచబడినట్లయితే, అరుదుగా నిజమైనదని

రుజువు అవుతుంది. మనస్సుపై కనీసం ఒత్తిడి లేకుండా అది మీలో స్వయంచాలకంగా అభివృద్ధి చెందాలి. స్వీయ జ్ఞానాన్ని నిలుపుకుంటే, అది కూడా నిజమైన శరణాగతి కాదు. మీరు నిజమైన అర్థంలో లొంగిపోయినప్పుడు ఏమి చేయాలి? ఏమిలేదు. ఈ స్థితిలో ఒక అభ్యాసకుడు వాస్తవికతతో ఎల్లవేళలా సన్నిహితంగా ఉంటాడనికి మరియు దైవిక ప్రకాశం యొక్క ప్రవాహం ఎటువంటి విరామం లేకుండా అతనికి ప్రవాహాన్ని కొనసాగిస్తుందని నేను నమ్ముతున్నాను. ఈ విధంగా మీరు మీ జీవిత సమస్యను అతి తక్కువ సమయంలో సులభమయిన మరియు అత్యంత ప్రభావవంతమైన మార్గంలో పరిష్కరించుకోవచ్చు.

అభ్యసి మనస్సులో శరణాగతి యొక్క ఆలోచన ఉద్భవించినప్పుడు అతను శరణాగతి యొక్క మొదటి స్థితికి చేరుకున్నాడు. నిజానికి మనం చేయవలసింది భగవంతునికి లొంగిపోవడమే. ఈ పద్ధతి ప్రారంభంలో కష్టంగా అనిపించవచ్చు కానీ ఇది నిజంగా చాలా సులభం.

సమర్థుడైన గురువుతో సఖ్యత సాధించడానికి మనం భక్తిని పాటిస్తాము. సమర్థుడైన గురువుని విశ్వాసంతో మరియు భక్తితో చూస్తాము. మనం ఆయనకు చాలా సన్నిహితంగా ఉంటాం, ప్రతి ఇతర వస్తువు మన దృష్టిలో ప్రాముఖ్యతను కోల్పోతుంది. ఇది గురువు యొక్క ఇష్టానికి లొంగడం, మరో మాటలో చెప్పాలంటే స్వీయ శరణాగతి ప్రారంభం. మన విశ్వాసం బలపడే కొద్దీ అది అభివృద్ధి చెందుతూ ఉంటుంది. ఇది మనస్సు యొక్క చాంచల్యంను నిలిపివేసి నిశ్చల స్థితికి తీసుకువస్తుంది. కాలక్రమేణా, మన మనస్సును అన్నిటి నుండి దూరంగా నడిపించే ఏదో ఒక గొప్ప శక్తి ద్వారా మనల్ని మనం అధిగమించినట్లు అనుభూతి చెందడం ప్రారంభమవుతుంది. అవయవాలు (ఇంద్రియాలు) యొక్క సరైన పనితీరుకు అన్ని సమయాలలో అంటుకునే అవాంఛిత కార్యకలాపాల నుండి మనం విముక్తి పొందుతాము. ఈ స్థితి మనని మనం అర్పించు కోవడం అనేది గురువు యొక్క ఇష్టానికి పూర్తిగా సమర్పించడమే తప్ప మరొకటి కాదు. ఈ స్థితిలో శాశ్వతంగా ఉండడం నిరాకరణ స్థితికి దారి తీస్తుంది. మనం సమర్థుడైన గురువుకు లొంగిపోయినప్పుడు, అతని నుండి అత్యున్నతమైన దైవిక శక్తి యొక్క

స్థిరమైన ప్రవాహాన్ని మనం ఆకర్షించడం ప్రారంభిస్తాము. ఈ స్థితిలో ఒక వ్యక్తి తన గురువు ఇష్టాన్ని మాత్రమే ఆలోచిస్తాడు లేదా చేస్తాడు. అతను ప్రపంచంలో తనకు చెందినవిగా ఏమీ భావించలేడు ప్రతిదీ గురువు నుండి వస్తుంది భావిస్తాడు మరియు అతను దానిని తన గురువు నుండి వస్తుంది అని భావించి ప్రతిదీ చేస్తాడు. అతని సంకల్పం గురువు యొక్క చిత్తానికి పూర్తిగా లోబడి ఉంటుంది.

భగవద్గీత కూడా శరణాగతి స్థితి గురించి చెబుతుంది. సులభంగా సాధించడం మామూలు విషయం కాదు. ఇది అన్ని ఇంద్రియాలు మరియు సామర్థ్యాలను పూర్తిగా తిరస్కరించిన తర్వాత ప్రారంభమవుతుంది, దీని కోసం మనం ప్రాథమిక భక్తి నియమాల ద్వారా ముందుకు వెళ్తాము.

హృదయ లొంగిపోవడాన్ని సులభమైన మార్గంలో ప్రభావితం చేయడానికి, సంకల్ప చర్య మాత్రమే అవసరం. అంతేకాకుండా, తేలికైన మరియు సున్నితమైన సంకల్పం దాని పని మరింత ప్రభావవంతంగా ఉంటుంది. విత్తనం రూపంలో ఒక చిన్న పరిమాణంలో పడి ఉన్న సంకల్ప చర్య, త్వరలో దాని కొమ్మలను విస్తరించి పూర్తి స్థాయి చెట్టుగా అభివృద్ధి చెందుతుంది. ఈ పద్ధతిని అవలంబించడం వల్ల మొదటి రోజు నుంచే త్యజించే వైఖరి వస్తుంది. ధైర్యమైన ప్రారంభం మాత్రమే ప్రయోజనం కోసం అవసరం.

సమర్పణ, దాని అత్యధిక శిఖరం వద్ద శరణాగతి అవుతుంది. సమర్పణ అంటే నాది నేను అనే ఆలోచనను వదిలేయడం. దీనికి సులభమైన మార్గం ఏమిటంటే, మనం దాదాపు అన్ని సమయాలలో భక్తితో భగవంతునిపై ఆధారపడటం. మీరు లొంగిపోవడానికి ప్రయత్నిస్తే నేను ఉంది, అది అభివృద్ధి చెందుతుంది, దానిని మరింత బలంగా మరియు బలంగా చేస్తుంది. ఈ విధంగా నీటిలో దూకడానికి ప్రయత్నించే బదులు అగ్నిలోకి దూకుతాడు.

శరణాగతి అనే పదం ద్వారా అంతిమ మార్గంలో పయనించడం, సంపూర్ణ పరిపూర్ణత సాధించడానికి ఇదే ఏకైక మార్గం. మీరు ఒక పని చేసినంత మాత్రాన అది సరైన మార్గం కాదు మరియు మీరు లొంగిపోయే స్థాయికి దూరంగా ఉంటారు, ఎందుకంటే అహంభావం కూడా ఉంటుంది. శరణాగతి అహం యొక్క ఏదైనా చేతన ఆలోచన నుండి దానంతట అదే వస్తుంది.

అక్కడ అంతా ఇంతకు ముందు లేదా తర్వాత ఆలోచన లేకుండా క్షణం అవసరాన్ని బట్టి దానంతట అదే మార్గంలో సాగిపోతుంది. అయితే ఈ విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. సరైన స్థాయికి చేరుకోని లేదా పరిపూర్ణత యొక్క తుది పరిమితిని చేరుకోని వ్యక్తికి లొంగిపోవడం మన అంతిమ ప్రయోజనానికి చాలా హానికరం. కానీ అదే సమయంలో, ఒకరు నిజంగా అలా ఉన్నారా లేదా అని నిర్ణయించడం చాలా కష్టం. అది సంస్కారాల ప్రభావానికి లోనయ్యే అదృష్టం. ఈ విషయంలో ప్రార్థన కూడా సహాయం చేస్తుంది, తద్వారా మాత్రమే మీరు ప్రకృతి తరంగాలలో అలలను సృష్టించగలరు. దాని ప్రతిచర్య స్వయంచాలకంగా ఉంటుంది మరియు పరిష్కారం స్వయంగా వస్తుంది.

పూర్తి నిరాకరణను సాధించడం గురించి మాట్లాడకుండా, సత్ తత్వంతో చూడడం తమను తాము కలుపుకోవడానికి ప్రయత్నిస్తున్న కొద్దిమంది వ్యక్తులను మాత్రమే చూడడం విచారకరం. దాని కోసం ఏకైక మార్గం లొంగిపోవడమే, అయితే ఇది చాలా కష్టమైన పని, ముఖ్యంగా వారి స్వంత బరువుతో మునిగి పోయిన వారికి.

SURRENDER (A) సమర్పణ, ఆత్మార్పణ

ధ్యాన సమయములో నేనొక విచిత్రమైన అనుభవమును పొందితిని, దానిని నా దినపట్టికలో యీ విధముగా వ్రాసితిని. దాని యీ దిగువ వ్రాసిన పద్యపాదము తెలుపును . " ప్రార్థనలో శిరస్సు వంచకుండా నమస్కారము(అభివాదము) చేసిన అది నమస్కారమెట్లగును?. అది అహంకారమే అగును. అది నమస్కారమను మాటయే పొరబాటగును. పరిమితమైన ఎరుక కరిగిన ఆత్మార్పణ లేక విధేయత, దైవ ధూషణయే కాని ఆత్మార్పణ కానేరదు.

ఆధ్యాత్మిక శిక్షణకు గురువు దగ్గరకు వెళ్ళినపుడు సామాన్యముగ ఆయన నీకు ఉపయోగపడగలడని నమ్ముదువు. గురువు యొక్క ఉపయోగమును నీవు అనుభవించునపుడు నీలో నమ్మకము పెంపొందును. అత్యంత శిఖరాగ్ర స్థితిలో గురువు కు విధేయత కలిగియుండుట ఆత్మార్పణయగును. సాక్షాత్కారము లక్ష్యముగ కలవారికి ఆత్మార్పణ ఏ విధముగ పొందగలము? అనునది సర్వ సామాన్యమైన ప్రశ్న. ఆత్మార్పణ అనగా

"నేను" లేదు మరొక మాటలో నేను అను భావము తొలగింపుట భగవంతునియందు భక్తి శ్రద్ధలతో సర్వవేళలయందు అధారపడి యుండుటయే. దీనికి అత్యంత సులభమైన మార్గము. నీవు ఆత్మార్పణ కొరకు ప్రయత్నించినట్లయిన "నేను" అను భావముండును. అది క్రమముగ శక్తివంతమై దానిని వృద్ధి పొందునట్లు చేయును. ఈ విధంగా నీటిలోకి దూకడానికి ప్రయత్నించే బదులు అగ్నిలోకి దూకుతారు.

ఆయన సంకల్పము పై ఆధార పడటం మరియు పరిపూర్ణ సమర్పణ అంతిమ దిశ గా ఉంటుంది. నిస్సందేహముగా అయినప్పటికీ అది ఆరంభమే ! మరియు ముగింపు శూన్యము, ఎక్కడా లేదు. అది ఎక్కడైనా పైకి రావచ్చును. పరిసీలింపబడిన దేమంటే పెద్దలు చాలా తరచుగా ఇక్కడి నుండియే (ఆయన సంకల్పమునకై పరిపూర్ణముగా) శరణాగతులై యుండుట ప్రారంభించినారు, ఇది కూడా సంభవించినది. మరియు ఇదియే యాత్ర సమయంలో ప్రాప్త మైనది. చాలా తరచుగా ఇది వ్యక్తి యొక్క అదృష్టానికి కొన్ని దశలు దాటిన తరువాత కలిగినది. ఇదంతా వ్యక్తి యొక్క ధైర్యము పై ఆధార పడి ఉన్నది. అదీ గాక ఆయన సంకల్పమే ఈ అత్యుత్తమ దశను భక్తునికి ప్రసాదించాలి. పరిపూర్ణ పేదరికపు లక్షణమునకు సూచన. వినమ్రత, మృదుత్వము, తదేక దృష్టి మొదలగునవి.

సమర్పణ: నన్ను నేనే నీకు సమర్పించుకున్నప్పుడు ప్రతి పని కూడా నీకు సమర్పించినట్లు అవుతుంది ?

జవాబు: అలాగయితే పరిపూర్ణంగా హాయిగా ఉండు. అయినప్పటికీ నీ మనస్సులో పనిని గూర్చి చైతన్య భావన ఉండాలి ఎందుకంటే నీవు నా పరికరం కనుక!

SUSCEPTIBLE అనుమానించదగినది

నాతో యింకొక ఇబ్బంది కూడ వుంది. సహజంగా నేను దయార్ద్ర హృదయుడను. బాహ్య ఒత్తిడులకు ఎంతో సులభంగా లొంగేవాడిని. దీని ఫలితంగా సహాయోపకారాలకై చేసే అభ్యర్థనలు ఏ విధంగాను అన్యధా ఆక్షేపణీయం కాకుండా వుంటే, వాటిని తిరస్కరించలేను.

ఇది నా లోపాలలో ఒకటిగా పరిగణించవచ్చు. కాని దానికి నాకు గల కారణాలు నాకున్నాయి. వాటిని వెల్లడించడం నాకు యిష్టంలేదు. అయినప్పటికి నా హృదయాంతరంలో మీరందరు మీకు మీరుగ దాని రుచిని చవి చూడాలని కోరుతున్నాను. అందుచే అది నా లోపంగానే వుండి నావరకు మాత్రమే పరిమితమై వుండాలి. వాస్తవ విషయానికి తన ఆధ్యాత్మిక ప్రయత్నానికి సంబంధించి నానుండి ఎవ్వరేది కోరినప్పటికి, నేను చేయగలిగిందంతా చేసి వారు కోరిన దానిని యివ్వడానికి నేను ఆంతరింగికంగా ప్రేరితుడనవుతాను. ఉదాహరణకు, నా వద్దకు వచ్చే వారిలో అనేకులు శాంతి కావాలనే ఆత్రతతో వున్నట్లు కనపడుతున్నారు. అందుచే వారి కోరికలననుసరించి ఆ ప్రకారంగానే వారికి ప్రాణాహుతి ద్వారా కలిగిస్తున్నాను. అట్లు నేను వారి నిజమైన లక్ష్యానుసరణను ఆపి, వారికి శాంతిని మోతాదులలో యివ్వడం తప్పనిసరి అవుతోంది. ఆవిధంగా నిజమైన లక్ష్యానుసరణ ఎంతో ఆలస్యం అవుతోంది. అందుచే కచ్చితమైన ఆధ్యాత్మిక పద్ధతులలో వారి ఆధ్యాత్మిక శిక్షణను కొనసాగించడం నాకు వీలు కావడం లేదు.

SWIMMING ఈత

కేంద్రంప్రాంతంలోని కాంతి యొక్క ఏడు వలయాలను దాటిన తరువాత, ఒకరు విశాలమైన మరియు అపరిమితమైన విస్తీర్ణంలోకి ప్రవేశించి, దానిలో ఈత కొట్టడం ప్రారంభిస్తారు. ఇక్కడ గురువు యొక్క సహాయం ఇంకా అవసరం, ఎందుకంటే అతని భారీ ఈత చర్యలో ఈతగాడు యొక్క సూక్ష్మమైన శక్తి కూడా పురోగతికి వ్యతిరేకంగా అడ్డంకిని నిర్మించే శక్తి తరంగాలను ఏర్పాటు చేస్తుంది. అనుభవజ్ఞుడైన, సమర్థుడైన మరియు శ్రద్ధగల గురువు మాత్రమే అలలను స్థిరపరచడంలో సహాయం చేస్తాడు మరియు ఈతగాడికి తేలికైన ఈత కళను నేర్పిస్తాడు, ఇది దాదాపు తేలియాడేలా ఉంటుంది, కానీ ఇప్పటికీ తేలడం లేదు, ఏ రకమైన ఈత ప్రత్యర్థి తరంగాలను ఏర్పాటు చేయదు. ఈతగాడు మరింత పురోగతికి ఆటంకం కలిగించే కాంతి స్థితిని ఆస్వాదించకుండా ఉండేందుకు కూడా గురువు సహాయం చేస్తాడు, గురువు అతనిని తదుపరి ప్రయాణంలో తీసుకెళతాడు.

అంతా సవ్యంగా ఉన్నప్పుడు దైవిక శక్తితో పూర్తిగా ప్రసరింప చేసినప్పుడు, కేంద్రం ప్రాంతంలో ఈత ప్రారంభమవుతుంది, కానీ కాంతి వలయాలను దాటిన తర్వాత మాత్రమే. ఈత ప్రారంభించడానికి, చాలా అధిక శక్తి సహాయం అవసరం.

SYSTEM వ్యవస్థ

ప్రారంభంలో, ఆ కాలపు విజ్ఞులు, సాక్షాత్కారమున నిశ్చయముగా దారితీయు 'యోగసాధన'కు తగిన పూజావిధానమును సూచించినారు. అయితే ప్రకృతి నియమానుసారం నివృత్తిని ప్రవృత్తి, ప్రవృత్తిని నివృత్తి అనుసరిస్తుంది. వారి మనస్సులు నిజమూల తత్వముపైపు ముందుకు సాగకపోవడం వల్ల ప్రతిమలు దైవస్వరూపములైనవి. అసలైన పూజా విధానము మరుగునపడినది. దాని ఫలితాన్ని ఇప్పుడు మనము చూస్తున్నాము. దివ్యక ప్రసారానికే ప్రతిబంధకంగా తయారయ్యే విధంగా స్థాల్యత పెరిగింది.

స్థాల్యత పెంపుదల యిదేవిధంగా కొనసాగితే, ఉన్నతోన్నత స్థితులను చేరుట అసాధ్యమవుతుంది. సహజమార్గ విధానములోన గొప్పదనమేమిటంటే పరమాత్మ కృప అభ్యాసిలోనికి ప్రవేశించి అంతరంగాన్ని శుద్ధిచేయడమే. ఈ ఈ స్థాల్యత పెంపుదల అట్లే ఉంటే అభ్యాసి అడుగడుగునా తప్పటడుగు వేయడం లేదా జాగుచేయడం సంభవిస్తుంది.

పరతత్వము సూక్ష్మాతిసూక్ష్మమైనది. మనము ఏదోవిధంగా పరతత్వమంత సూక్ష్మంగా మారగలిగితే ఆయనలో మనము ఒకటైనామని అర్థము. సహజమార్గ విధానంలో మనం ప్రారంభం నుండే సూక్ష్మంగా ఎదగడానికి ప్రయత్నిస్తాము. గురువుగారు కూడా దానికొరకే ప్రయత్నిస్తారు. మనము కర్తవ్య నిష్టలో నుండుట వలన అదే మనలను సూక్ష్మస్థితికి తెస్తుంది. మరోచోట నేను చెప్పినట్లు, మనలో యేర్పడిన కృత్రిమతను అదుపుచేసి, దైవిక తత్వం కలిగి ఉండడానికి ప్రయత్నిస్తాము కూడా. ఈ విధానంలో మన దృష్టి సర్వస్వము సూక్ష్మత వైపునకే మరలింపబడి ఉంటుంది. కాబట్టి 'యోగ' రీత్యా మనలో స్థాల్యతను పెంచే వాటిని విడిచి పెట్టేస్తాము. మన ప్రయత్నము ఆ విధంగా కొనసాగి చివరకు స్థాల్యత మనలను వీడిపోవు

సమయము వస్తుంది. సూక్ష్మత కూడా తన ఆకర్షణను కోల్పోతుంది. దాని తర్వాత వచ్చేదేది? మనము కోరుకున్నది మనము అన్వేషిస్తున్నది మాత్రమే. మీకందరికీ అట్టి స్థితిగాని స్థితి లభించాలని నా హృదయపూర్వక ప్రార్థన.

మన సంస్థలో అనుసరించే పద్ధతి హృదయంపై ధ్యాన చేయడం. పతంజలి కూడ యీ పద్ధతినే చేయమని చెప్పారు. ఈ విధానం యొక్క మూలసూత్రం గురించి నా 'రాజయోగ ప్రభావం'లో చర్చించాను. నేను మళ్లీ దాని గురించి యిక్కడ చెప్పదలుచుకోలే వ్యక్తి అస్తిత్వమునుండి స్థాల్యతను విసర్జించుటలోను, అత్యంత సూక్ష్మత్వాన్ని పొందుటలోను యీ పద్ధతి అపారంగా తోడ్పడుతుంది. దైవము సంపూర్ణ స్థూలరహితుడు. అందువలన అటువంటి సూక్ష్మము మరియు పరిశుద్ధము అయిన స్థితిని పొందడమే ఈశ్వర ప్రాప్తి అవుతుంది. ఇదే యీ విధానంలోని అత్యుత్తమ గుణ విశేషం. ఆవరణల రూపంలో పేరుకొని పోయిన స్థూలత్వమునుండి అభ్యాసి విముక్తుడగుటకు యిది సహకరిస్తుంది. ఈ విషయంలో ప్రాణాహుతి పద్ధతి ద్వారా గురువు చేసే సహాయము అత్యంత ముఖ్యం.

ఈ విధానంలో (సహజమార్గ) ఆత్మ చుట్టూ మేఘంలా క్రమ్మివున్న దట్టమైన ఆ మబ్బువర్ణం పోయేటట్లు స్థూలత్వాన్ని తొలగించడానికి ఎక్కువ ప్రాముఖ్యత యీయబడుతుంది. అది సంస్థలోని ప్రశిక్షకులు అందరూ చేయవలసిన కర్తవ్యంలో ఒక ముఖ్య భాగం. కాని ఈ విషయంలో అభ్యాసి తనకు తానుగా చేసుకోవలసింది ఎంతో మిగిలి వుంది. అందుకు ఒక పద్ధతి అతడికి నిర్దేశించబడింది.

TALKIE అతిగా మాట్లాడేవాడు

నేను మాట్లాడేటప్పుడు నేను అతిగా మాట్లడతాను అని తరచుగా భావిస్తాను. విద్యుత్తు మరియు చలనచిత్రంలో వెనుక భాగంలో గ్రామోఫోన్ అమర్చబడి ఉంటాయి. తెరపై కాంతిని విసిరినప్పుడు దానిపై చిత్రాలు కనిపిస్తాయి. చిత్రాలపై ధ్వని ముద్రలు ఉన్నాయి. గ్రామోఫోన్ యొక్క ధ్వని ఈ ముద్రలకు సంబంధించినది, అంటే, గ్రామఫోన్ నుండి చిత్రాలు జీవాన్ని

పొందుతాయి కానీ, బాహ్యంగా కనిపించే వ్యక్తికి, చిత్రాల నుండి ధ్వని వస్తున్నట్లు అనిపిస్తుంది. నా విషయంలో కూడా అలాగే ఉంది.

TAM (తమ్)ఆనందం

ఆ ఆది మనస్సునకు వెనుక 'కేంద్రము' అని పిలువబడు తమానము (State of Tam) కలదు. ఇది "శ్రీరామచంద్ర దశాదేశములు" అను గ్రంథమున స్పష్టముగా వివరింపబడి యున్నది. నీ వ్యక్తిగత మనస్సును ఆది మనస్సు యొక్క స్థితికి తీసికొనివచ్చిన, అక్కడనుండి మనస్సు పైకి దుమికి కేంద్ర స్థానమైన భగవంతునిలో ప్రవేశించుటయే మిగిలియుండును. లోకులకు అత్యల్పముగ తెలిసిన ఒక పరమరహస్యమును నేడు వెలువరించుచున్నాను. సామాన్యముగా సత్ అనునదే సత్వమనియు అదియే పరతత్వమును తెలిసికొనుటకు ప్రమాణమనియు మనుజుల యభిప్రాయము. కాని దాని వెనుకనున్న రహస్యమేదియో వారికి తెలియదు. ఇదియే నిజమునకు “తమ్” యొక్క రంగము. నిజముగ కేవలము 'తమ్' స్థానమే నిజమగు యోగి పొందదగిన గమ్యము. ఈ స్థానమును చేరుట మిగుల దుర్ఘటమనుటలో సందేహము లేదు. సత్ స్థానమును పొందుట మిగుల సులభము కాని తమ్ స్థానము అంత సులభముగ సిద్ధించునది కాదు. దానికావల నేదియు లేదు. సాధారణముగ మనుజులు దీనిని గూర్చి ఎక్కువగా మాటలాడినను దానిని సమీపించుటకై ప్రయత్నము చేయువారు చాల అరుదు. పవిత్రత, ప్రశాంతత, నిరాడంబరతకూడ అచటలేవు. నిజమునకు అది వీనికి ఆవల నున్నది. అనేక జన్మల నిరంతర సాధనా ఫలితముగ పొందదగు స్థానమిదియే. ప్రపంచమునందలి గొప్ప యోగులు సైతము ఈ స్థానమును చేరలేదని నేను ధైర్యముతో చెప్పగలను. మీరు వెదుకబోవు సత్యజీవనమగు శూన్యతాస్థితి దీనియందేగలదు. ఈ స్థానమును చేరుటకుముందే సకల కర్మక్షయమగును. నేనీనాడు బహిరంగపరచిన దైవరహస్యము ఇదే. అదియే సత్ స్థితి యొక్క కేంద్ర బిందువు. అన్వేషకులు ఎంతగా కృషి చేసినప్పటికి ఈ సతిస్థితిని పొందలేకపోయిరి. గ్రాహ్యశక్తి ద్వారా దీనిని సమీపింపజాలము. ఈ 'తమ్' స్థితిని మనుజులు తమ క్రూరశత్రువుగ భావింతురు. కాని ఇట్టి సంపూర్ణ అజ్ఞానస్థితిలో

మునిగియున్న వారిని ఎవరినైనను మనము గమనించినచో అతడు అత్యున్నత స్థితిని పొందియుండియు పసిబిడ్డ వలె తనస్థితిని తాను తెలియని స్థితిలోనున్నట్లు కనుగొందుము. అట్టిస్థితిలో 'సత్' స్థితియొక్క సూక్ష్మాంశ స్పర్శ లేశమైనను అతనికి గలిగినచో వెంటనే అతడు తానున్న 'తమ్' స్థితిని గుర్తింప మొదలిడును. ఈ రెండు స్థితులయొక్క సంధియే మరియొక నూతన స్థితి ఉద్భవించుటకు కారణమగును. ఈ స్థితియే సృష్టికి ఆధారమైన స్థితితో సమానమైనది. వివర్త సిద్ధాంతము ఇచ్చట కూడా వర్తించును.

జ్ఞానమును (చిత్) సృష్టిచేయు సమర్థత కొరకై మనము వెదకుచున్నాము. దీనిని కూడ దాటిన నిజమైన, పవిత్రమైన, సూక్ష్మమైన భగవంతుని పంచ నుందుము. ఈ తత్వము సమగ్రముగా, భాషచే వర్ణింపబడ లేనంత, ఉన్నత స్థితిలోనున్నది.

సమర్థతను (Potentiality) మనము వెదకవలెనన్న, మీకర్థమైనదా? దానికి మూలమేది? ఎచ్చటనుండి వచ్చును? నిజమైన యోగికి విశ్రాంతి స్థలమైన 'తమ్' స్థానమునుండి వచ్చును. తమ్ అనగా సత్వరజస్తమో గుణములలో నొకటి గాదు. "శ్రీ రామచంద్ర దశాదేశములు"లో చెప్పబడిన స్థితిని తెలియజేయునట్టిది మాత్రమే! వారి స్థితి గతులను బట్టి ముక్తజీవులు, ఇప్పుడు వర్ణింపబడిన 'తమిస్థితి' పొందుదురు.

TARGET లక్ష్యం

నా వేదనా పూరిత ఆక్రందన మీ జాలి గుండెను కదలిస్తుందని ఆశిస్తాను," అని నీవు అన్నావు. నా గురువర్యులు ప్రపంచంలోని దుఃఖాలన్నింటికి నన్ను గురిచేసారు. నేను కనీసం ఒక్కరినైనా అందుకోసం తయారు చేయాలని కోరుతానని మాత్రమే నేను దీనికి సమాధానంగా చెప్పగలను.

TEACHER శిక్షకుడు

ఈ విధానంలోని గొప్ప వింత ఏమనగా, శిక్షణను పొందిన శిక్షకుడు నిజానికి తాను ఒకానొక స్థితిని స్వయముగ చేరకున్నప్పటికీ, అభ్యాసులు ఆ స్థితిని ప్రాణాహుతి ద్వారా రుచి

చూడగలిగేటట్లు చేయగలడు. దీనికి కారణం అభ్యాసికి ప్రాణాహుతి ద్వారా యిచ్చేది ఏదైనా, దానిని స్వయంగా చేసేవాడు నిజానికి శిక్షకుడు మాత్రం కాదు. శిక్షకుడు వ్యక్తిత్వం ద్వారా సమస్తం చేసేది ఆ సమర్థ గురువర్యులే. ఆవిధంగా శిక్షకుడి వ్యక్తిగత పరిమితులు అభ్యాసిపై ఎటువంటి ప్రభావాన్ని కలిగి ఉండవు. ప్రాణాహుతి ద్వారా బాహ్యానికి అతడు ప్రసారం చేస్తున్నట్లు కనపడేది అంతా నేరుగ అనంతం (Unlimited) నుండే వస్తుంది. ఏమైనప్పటికి శిక్షకుడు అభ్యాసి వైపుకు ప్రవాహగమనాన్ని కదిలించడానికి తన సంకల్ప శక్తిని తగినంతగ అభివృద్ధి పరచుకొని ఉండాలి.

TECHNIQUE FOR BALANCED CONDITION

ప్రకృని సర్వవేళలా పరిశీలించడంలో ఉంటుంది. ప్రకృతి యొక్క సరళత మరియు సౌరభము. ప్రకృతి యొక్క ఏకత్వపు అంచనాను రూపొందించు కొని దానిని శాశ్వతంగా దృష్టిలో ఉంచు కోవాలి. అదియే దశ అంతరంగములో మరియు బాహ్యములో ఆవృతమైనట్లుగా నెలవై ఉన్నట్లుగా, భావించాలి. వ్యక్తి సర్వకాలమూ ఇదే తలంపుతో ఉండాలి. కాని ఈ అత్యుత్తమ సౌశీల్యము, బలంచే పొందేది కాదు. దైవ కృప ప్రసాదింప బడక పోతే సాధ్యమయ్యేది కాదు. (పర్షియను కవిత). 'ధృవ' స్థితికి అతీతంగా వెళ్ళిన వారికే నేను ఇది అభ్యసింపుటకు అనుజ్ఞ ఇస్తున్నాను.

TECHNIQUES FOR SPECIAL TRANSMISSION

మూలము యొక్క క్షోభ వెనుక యున్న స్థితిలో నీకు నీవుగా లయమొంది ప్రాణాహుతినిచ్చినచో, అత్యద్భుతమైన ప్రభావముండును. కాని ఈ పద్ధతి ప్రతి వారు చేయలేరు.) రామచంద్ర ఇప్పుడే ఈ విధానానికి మరింత మెరుగు పరచే ప్రభావము కలుగ చేసాడు. మానవునిలో ఉన్నట్టి క్షోభలో నిమగ్నమై యున్న అణువుల అంధకారమును మొదట తీసివేయాలి. దాని పై ప్రకాశతము దానిని ఓ రకమైన పదార్థమని పేర్కొన వచ్చును.. దానిని కూడా తీసి వేయవలెను. కాని నిర్మాణపు ఆకృతిని అన్ని వేళలా భద్రంగా ఉంచాలి. మూడవ దశ మరింత ఉత్తమ మైనట్టిది. చెప్పుకో దగినట్టిది. ఇప్పుడే అతని భావనకు తట్టింది.

ఆ విధానములో ఉన్నదే మంటే ప్రకాశపు భావాన్ని కూడా ఏదైతే అణువుల్లో పరిణామ క్రమంలో గ్రాహింపబడి ఉన్నదో దానిని తొలగించ వలెను. ఇప్పుడు అచట పవిత్రత ఉన్నది. ఆ బిందువునకు ఋషులు మరియు యోగులే చేరుకున్నారు. ఎన్నో ఏండ్లు పూజలు ప్రార్ధనలు అభ్యసించి నప్పటికీ ఆ బిందువు ఇంకనూ సుదూరంగానే ఉంటున్నది. ఈ విధానము ద్వారా సాధకుడు., చేరుటకు కష్ట సాధ్యమైన ఆ స్థలములో తన మొదటి అడుగును వేయ గల్గుతాడు. వేదాలలో పురాణాల్లో ఏ శ్లోకాలైతే ప్రశంసించ బడ్డవో మరియు ఊర్ధ్వ గమనానికి విలువైనవిగా వర్ణింప బడ్డాయో అవి మొట్ట మొదట ప్రాణాహుతిలోనే స్పష్ట మౌతాయి. ఆ బిందువు ఏమిటి ? ఇస్లాంలోని అత్యున్నత కృపను పొందిన సూఫీ యోగులు., దానిని పవిత్రత మరియు పుణ్యమండలమని పేరిడిరి. (ఆలం-ఏ-ఖుద్సా). మరియు మన స్వీయ (హిందూ) గ్రంధాలలో ఇది అవ్యక్త గతి లేక మాయా రహిత దశ యని తెలియ జేయ బడినది. ఈ విధానాలు ప్రయోగింప బడితే మాయా గ్రంధులు చెదిరి పోవుట ఆరంభ మౌతుంది. యాత్ర ఆరంభానికై,ఇప్పటి వరకూ ఈ విధానం ఎవ్వరి భావనకు తట్టలేదు. ఇది అన్ని కష్టాలు కరిగి పోయేట్లు చేస్తుంది. మరియు శిష్యుడు ఎంతో శ్రమను తగ్గించుకో గలుగు తాడు. ఈ విధానం నిరంతర సాధనగా చేపట్టితే నా భాగ్యానికి ప్రాప్తించిన స్థితి సులభంగా సాధింప బడుతుంది.

ప్రత్యేక-ఆదేశము: మూడవ దశకు చెందిన ప్రాణాహుతిని తరువాత దశలో ప్రవేశ పెట్ట బడవలెను. మొదటి దాని గురించి సామాన్య మైన అనుజ్ఞ ఉంది. మరియు రెండవ దాని గురించి, ప్రత్యేక మైన వారికి మాత్రమే అనుమతించ బడింది.

ఈ రోజుల్లో మనస్సు చాలా అవిశ్రాంతంగా ఉంటున్నది. మరియు దానికి అను గుణంగానే వాతావరణము ఏర్పరచ బడి ఉంటున్నది. అందుచే చిత్త వృత్తులు శాంతిని పొందలేకున్నవి. అందువల్ల నేను ఎవరైతే సమర్ధులో నా వారసులలో (ఆధ్యాత్మిక-సంతానం) వారిని మొట్టమొదట ఈ చిత్తవృత్తులపై అదుపును అభ్యసించమని ఆదేశిస్తున్నాను. సామాన్యంగా ఎవరికైతే ఏ ఏ బిందువుల వద్ద ఎంత బలాన్ని ఉపయోగించాలో లేక ఈ విధాల ద్వారా ఏఏ అభ్యాసాలు చేయాలో ఈ అవగాహన తగినంత లేనివారు. వారిని నేను హృదయపు సూక్ష్మ

ఔన్నత్యాన్ని స్వీకరింపమని అడుగు తున్నాను. కాని ప్రతి బిందువునూ క్షాళన చేస్తుండ వలెను, ఇప్పటివలె."

TEMPLE దేవాలయము

మీతో కలిసి ఉండడము నాకు చాలా ఆనందం కలిగించినది. నా సహచరులందరూ ఒకచోట కలిసినప్పుడు అది నాకు దేవాలయమౌతుంది. వారు వారి హృదయాలను దేవాలయాలుగా చేసుకోవడం వారి విధి. నియమిత పద్ధతిలో మీరు ధ్యాన సాధన చేస్తున్నందులకు చాల సంతోషం. అయితే కొందరు ధ్యానమైన వెంటనే తమకు దానితో సంబంధములేనట్లు ఉంటారు. పరమాత్మను గురించిన భావము మరచిపోయి, పగలంతా తమను గురించిన స్మృతిలోనే ఉంటారు. దైవకార్యానికై తమనుతాము రూపుదిద్దుకోవలసిన కర్తవ్యము వారిదే. వారంతా ఈ సంస్థ మనదని, మన దైవమిదేయని, ప్రారంభంనుండే భావిస్తే, అపుడు ఆయన స్మరణలో ఎంతో సహాయాన్ని పొందుతారు.

TEST పరీక్ష

నేను నిన్ను పరీక్షించాలని అనుకోవడం లేదు. నేను ఎప్పుడైనా నిన్ను పరీక్షించాలనుకుంటే అది నన్ను నేను పరీక్షించుకున్నట్లే. సందేహం ఉన్నప్పుడే పరీక్ష అనే ప్రశ్న తలెత్తుతుంది, కానీ నాకు దేనిపైనా సందేహం లేదు. ఈ పరిస్థితిని కొనసాగించినట్లయితే, ప్రతి సమస్య మీ అవగాహనకు చాలా స్పష్టంగా కనిపిస్తుంది.

THEATRE నాటకశాల, నాటకరంగం

ప్రపంచం ఒక సాధారణ నాటకరంగంలాగా కనిపిస్తుంది, మరియు ప్రజలు నాటకరంగంలో పాత్ర పోషిస్తున్నట్లు అనిపిస్తుంది మరియు నేను వారి నాటకాన్ని ఆస్వాదిస్తున్నాను. టిక్కెట్లు కొనుక్కున్న తర్వాత ప్రజలు నాటకాన్ని చూసినప్పుడు సంతోషంగా ఉన్నప్పుడు నేను ఆనందాన్ని పొందుతాను. సాయంత్రం, నేను కూర్చున్నప్పుడు, దేనికీ దాని ఉనికి లేదని నేను భావించాను. సినిమా తెరపై జనాలంతా చిత్రాల్లా కనిపించారు. సాయంత్రం నేను మార్కెట్‌లో

కూరగాయలు కొంటున్నప్పుడు, ప్రపంచమే నాటకరంగం అని, అందరూ అందులో పాత్ర పోషిస్తున్నారని, నేను ప్రేక్షకుడినని భావించాను.

THEORY OF BLOOD-HOUNDS

"ప్రియ రామచంద్ర ఇప్పుడు చేసినది, రక్తార్పణం చేసే వేట కుక్కల సిద్ధాంతానికి చెందినది. కణములలో ఉన్న ఆధ్యాత్మిక అణువులను, అధ్యామిక ఉధృతిని ఆడ్డుకొనే ఇతర పదార్ధాలను, మ్రింగి వేసేటంతటి పదునును కలుగ చేయడంలోనూ అలా ఆధ్యాత్మిక భూతమును తేజోవంతమును చేయడంలోనూ, ఉన్నది, ఈవిధానం. ఇది చాలా మంచి పద్ధతి మరియు ఆధ్యాత్మికతలో ప్రత్యేకించి నట్టిది. ప్రతి బిందువు వద్ద దానిని విడిగా, ప్రభావితంగా పెట్టవచ్చును. ఈ ప్రభావ పూరిత ఆయుధం వల్ల ప్రతి చక్రము, సరి చేయబడుతుంది ఇది పూర్తిగా స్వీయ ఛాలకమైన కార్యము. ఈ విధానములో వ్యక్తి తన సంకల్పము, లేక ఆధ్యాత్మిక శక్తి ద్వారా తన తలంపు యొక్క కణాలను ప్రవేశ పెట్టి, అవి అడ్డువచ్చే విషయాలను తొలగించవ్రేయడమో లేక లోపాలను తమలోనికి తీసుకునే సామర్థ్యాన్ని పొందగలిగేట్లు చేయాలి. వ్యవస్థలలో లేక కణములలో ప్రవేశ పెట్టే ఆలోచనా కణములు, అంత మేర సామర్థ్యం కలిగి యుండేట్లుగా ఉండాలి. లోపాలను లేక అడ్డంకి అంశాలులను, తమలోనికి తీసుకోవడం వలన తమను తాము రూపం కోల్పోయేట్లు కాకుండా ఉండేంత ఉన్నత శక్తిగల అణువులను అప్పుడప్పుడు బలపూరితములను చేయడంగాని లేక మాటిమాటికి వాటిని బలపచర్చ వలసిన అవసరంలేనంత పదునుగా మొట్టమొదటిగా ప్రవేశ పెట్టడం చేస్తే ఇంకా ఉత్తమం. నేను ఏమైన అప్పుడప్పుడు బలం పెంపొందించే విధానమే ఉత్తమమని తలుస్తున్నాను.!"

THOUGHT ఆలోచన

ఆత్మస్వరూపుడైన భగవంతుని తెలిసికొనుటకు సాధనముగమహర్షులచే ననుసరింపబడిన రాజయోగము ఒక ప్రాచీన శాస్త్రమైయున్నది. సూర్యవంశజుడైన దశరథునకు 72 తరములు ముందు జీవించిన ఒకానొక మహర్షిచే నది ప్రవేశపెట్టబడినది. ఆ మహర్షి ఈ విషయమై తీవ్రముగ చాల కాలమాలోచించి యొక పద్ధతిని కనిపెట్టెను. ఆదియొక శక్తి

ఫలితమనియు ఆ శక్తి మానవుని చిచ్ఛక్తికి సమతుల్యమై, దానితో నేకీభవించుననియు నతడొక నిర్ణయమునకు వచ్చెను. మనలోగల రాజలక్షణము ఆలోచనయే! అదియే అభివృద్ధిపొంది మన గమ్యస్థానమునకు నడుపును.

ఆ ఆలోచన దృఢమైనప్పుడు సత్ తత్వాన్వేషణ క్రియారూపం దాల్చి పెంపొందుతుంది. ఎవ్వరైతే అట్టడుగు వరకు వెళ్ళగలుగుతారో వారు ముక్యములు పొందగలుగుతారు. అలాగే సత్ప్రాప్తి కొరకు గాఢమైన మీ కోరిక గమ్యానికి దగ్గర చేస్తుంది. ఆధ్యాత్మిక ప్రయోజనమును పొందాలనుకొనేవారు, దృఢ నమ్మకముతో సత్ దృష్టిని మరియు మంచి నీతి మార్గము అలవరచుకొని, తమను తాము ప్రోత్సాహపరచుకొనవలెను.

భావన గాఢమైనప్పుడు, దాని ప్రభావము వలన మధ్య కొంత విరామ వ్యవధి ఏర్పడుతుందనేది సాధారణ నియమము. దీనిలో అధిక శక్తి వుంటుంది. కేంద్రంతో పూర్తిగా సామరస్యత ఉంటుంది. కాబట్టి, అక్కడ ఈ విరామ సమస్య ఏమాత్రమూ ఏర్పడదు. శక్తి వేగమును గురించిన ఊహకాని, మానసిక ప్రత్యక్ష క్రీయాశీలత విషయముయొక్క ఊహకాని అక్కడ వుండవు. ఎందుకంటే అది పరతత్వమైనప్పటికీ కేంద్రము, లేక అనంతమునకు మనస్సులేదు.

నేడు నేను మన రాజయోగపద్ధతి యొక్క అత్యంత ఆశ్చర్యకరమైన ప్రభావమును వివరించుచున్నాను. చాల కొద్దిమంది మాత్రమే యీ పద్ధతి యొక్క ప్రభావము నెరుంగుదురు. మానవాతీతమైన ఏకైక శక్తి నొక దానినే మనమూహించెదము. మనము దానిని గురువని కాని ధ్యానవస్తువ'ని కాని పిలిచెదము. మానవాతీత స్థితిలో గల ఒకానొక వ్యక్తిని మాత్రమే మనము ధ్యానించెదము. వెంటనే మిగిలిన విషయములు అప్రధానములై ఆ ఆకృతికే మనము సంబంధించి యుందుము. ఆ ఏకైక వస్తువునకే మనము ప్రాధాన్యము నిచ్చెదము. ఒక కాలువలోనికి పంపు గొట్టము ద్వారా మనము నీటిని వదలినచో అది గొట్టమునకు మొదటగల యంత్ర సహాయమును పొందుచు దాని స్వశక్తి వలనను కొంతదూరము పోవును. అట్లే సర్వశక్తివంతుడను కాలువలోనికి ప్రారంభమున మన సంకల్పశక్తియను యంత్రమునుంచి,

ఆలోచనయను గొట్టముద్వారా పయనించెదము. ఆ సంకల్పశక్తి వ్యక్తిగతమైన మనస్సునుండి వచ్చి మన మార్గమును సుగమము చేయును. వ్యక్తిగత మనస్సు అను సరియైన స్థానము నుండి ఒకానొక వస్తువును బయటికి పంపుచున్నామని తలంచెదము. శక్తివేగము దిన దినమునకు పెరుగును. మన వ్యక్తిగత మనస్సు గూడ సద్గతి చెందుచున్నదన్న భావము గల్గి, బలవంతమై చెడు శిక్షణ ప్రభావమును వీడ నారంభించును. అది రెండు విధములగు పనులనెరవేర్చును. వ్యక్తిగత మనస్సును శుభ్రపరచుచునే మానవ జీవిత గమ్యస్థానమును అందుబాటులోనికి తెచ్చును.

ఈ స్థితికి చేరగనే శాశ్వత ప్రశాంత మరియు ఉదాత్త సముద్రము లోనికి దూకుట గమనించగలము. ఆ సముద్రపు కెరటముల మధ్య, శాశ్వతముగ నివసించునంతటి దృఢాభిప్రాయము కల్గగనే, యితర అధోగతి విషయములన్నియు మటుమాయ మగుచున్నట్లు అనిపించును. ముందేర్పరచుకొన్న ఆలోచనలు తప్ప ఇతర ఆలోచనలు రావు. తత్ఫలితముగా నీవాదరించు నితర ప్రపంచ విషయములన్నియు, పర్వత శిఖరముననున్న వానికి లోయలోని వస్తువులవలె అల్పములై గోచరించును. ఆ అల్ప విషయములను నీ వెప్పుడాదరించవో అప్పుడే వాని యందాసక్తియు నుండదు. పోను పోను గమ్యస్థానము కంటికి స్పష్టముగా గోచరించి నీవు సరిగా సూటిగా తలంచిన విషయము తప్ప యితరమేదియు నుండదు. ప్రపంచ విషయ సాంగత్యమునుండి విముక్తుడవగుదువు. అనగా నీవు ప్రపంచములో తిరుగుచున్నను ప్రపంచ విషయములు నాదరించవని నా యభిప్రాయము. అట్టి స్వభావము కల్గియున్నంత కాలము ఈ స్థితియే కొంతకాలము కొనసాగును. గాఢనిద్రలోనున్న మనుష్యుడు కండూతి భావము (దురద పెట్టుట) ఎట్లు సంతృప్తిపరచి ప్రవర్తించునో అట్లే కాలము గడచినకొలది నీవును స్వతంత్రుడవై ప్రపంచ కార్యములపట్ల తెలియకయే సంతృప్తికరముగా ప్రవర్తింతువు.

THOUGHT FORCE / POWER ఆలోచన శక్తి

మానవునిలోని భావనాపటిమయే దివ్యత్వానికి అత్యంత సన్నిహితమైనదనే విషయము అంగీకరించబడినది.

మన ఆలోచనవల్లనే మన యీ ప్రస్తుత క్షీణస్థితి కలిగింది. అందువల్ల ఆలోచనల సహాయముతోనే మనము ఉన్నత స్థితులకు పరిణామము చెందగలము. కాబట్టి వాటిని మనము దివ్యత్వాన్ని అనుసరించడానికి వినియోగిస్తే, అది మనలను చివరకు ధ్యేయానికి దగ్గరగా చేరుస్తుంది. నీ ధ్యేయము నీ ఎదుట ఉన్నది అంటే నీకు ఉత్సాహము కలిగించి, నీవు మరింత ముందుకు పోగలిగేటట్లు నిన్ను తయారుచేయగల స్వచ్ఛమైన గాలి నీవైపు వీస్తున్నదన్నమాట. తన 'లక్ష్యము ఎప్పుడు సాధిస్తామా అనే నిర్విరామ మానసిక స్థితి సాధకునకు ఉంటే, ఆ మార్గంలో మొదటి అడుగు వేయగానే తరువాతి స్థితులు వాటికవే అతనిని అనుసరిస్తాయి. అనేక ధ్యేయాలను కలిగి వాటిని సాధించడానికి వివిధ మార్గాలను అనుసరించకుండా ఉండాలంటే వ్యక్తికి ఒకే ధ్యేయం అవసరము. ఫలితాన్ని గురించి యోచించక తన కర్తవ్యాన్ని నెరవేర్చాలనే విషయాన్ని శ్రీకృష్ణపరమాత్మ నొక్కి చెప్పినారు. ఆయన 'నిష్కామకర్మ'ను ఎందుకు సూచించినారు? ఎందుకంటే: ఫలితాన్ని గురించి నీవు ఆలోచించినప్పుడు దాని ప్రభావమువలన ధ్యేయమువైపు కర్తవ్యానికై నిన్ను ప్రోద్బలము చేయవలసిన శక్తి విచ్ఛిన్నమౌతుంది. ఆ విధంగా వ్యక్తిలోని శక్తి వివిధ మార్గాలగుండా ప్రవహించే నదిలోని నీరు వలె వృధా అవుతుంది. కాబట్టి ఒకే ఒక ధ్యేయాన్ని కలిగి, దానిని సాధించడానికి సర్వశక్తులను వినియోగింప ప్రయత్నించాలి. ఫలితాన్ని గురించి ఆలోచింపరాదు. లేకుంటే, నీవు నీ శక్తిని అనేక మార్గాలలో వినియోగించడం వల్ల ఆ శక్తి చాలావరకు నిరర్థకమవుతుంది.

THOUGHTLESS ఆలోచనలేని స్థితి

విశ్వాంతరాళాన్ని దాటి పోగలవారు నిస్సందేహంగా దాదాపు ఆలోచనలేని స్థితికి వస్తారు. మానవుడు తను సామాన్యంగా చేసే పని, అదెటువంటిదైనప్పటికి, తన హృదయంపై ఎటువంటి భారం, ప్రభావం లేకుండా కర్తవ్య భావంతో చేసుకుంటూ పోతే, అతడు తనను కాని విశ్వాంతరాళాన్ని కాని పాడు చేయడు. అందువల్లనే శ్రీకృష్ణపరమాత్మ నిజమైన కర్తవ్య భావాన్ని గుర్తించాల్సిన అవసరం గురించి ఎంతగానో చెప్పడం జరిగింది.

THOUGHTS DURING TRANSMISSION ప్రాణాహుతి ప్రసార సమయమున వచ్చు ఆలోచనలు

ప్రాణాహుతి ప్రసార సమయమున వచ్చు ఆలోచనలు సమర్థుడైన ప్రశిక్షకుడు కూడ ధ్యాన సమయంలో ఆలోచనలు అతిక్రమించి వస్తున్నాయని వాపోతాడు. నా గురువర్యులు ఒకానొక రచనలో చెప్పినట్టుగ ప్రాణాహుతి ప్రసారం జరిగేటప్పుడు శిక్షకుడి సూక్ష్మ శరీరం అతడికి తెలిసినా తెలియక పోయినా, ఆభ్యాసి శరీరంలో ప్రవేశిస్తుంది. అందువలన అభ్యాసికి వచ్చే అలలవంటి ఆలోచనలు అతడికి వస్తాయని నేను నమ్మకంగా చెప్తాను. అదృష్టవశమున, నీకు చాల మంచి అభ్యాసీలు ఉన్నారు. కావున చెడు ఆలోచనలు, దుష్ట సంకల్పాలు నిన్ను ముట్టడించవు. దురదృష్టవశాత్తు నేను కొందరు వ్యక్తులకు ప్రాణాహుతిని యిచ్చేటప్పుడు నాలో పెగటు కలిగించే భావాలు కలగడాన్ని నేను గమనించాను. అప్పుడు నేను వారిని సంస్థ సభ్యులుగ స్వీకరించ డానికి నిరాకరించాను. ఇంకొక వ్యక్తి విషయంలో అతడికి నేను ప్రాణాహుతి యిచ్చినప్పుడు అతడు వేశ్యాలోలుడు కావున నాకు దిగంబర స్త్రీల దృశ్యాలు రావడాన్ని గమనించాను. అందుచే నేను అతడిని మన సంస్థలోకి చేర్చుకోలేదు. గురువర్యులు కూడ రెండు సందర్భాలలో అటువంటి అనుభవాలనే చూడడం తటస్థించింది. సమర్థుడైన ప్రశిక్షకుడు తనలో అటువంటి ఆలోచనలు కలగడాన్ని తగ్గించదలుచుకుంటే ప్రాణాహుతిని ప్రసారం చేసేటప్పుడు అభ్యాసి వ్యక్తిగత మనస్సును అటువంటి క్రియాకలాపాన్ని ఆపివేయమని సూచనను యివ్వవచ్చు. అది సహాయపడుతుంది. కాని ఈ పద్ధతిని తరచుగ ప్రయోగించరాదు. దానికి కారణాలు ప్రశిక్షకులు తమ వ్యక్తిగత మనస్సు సహాయంతోనే అభ్యాసీలనుగురించి అనేక విషయాలు తెలుసుకుంటారు.

THRIFTY పొదుపుగా

వీలైనంతవరకు పొదుపుగా ఉండడానికి ప్రయత్నించు. భావంలో పొదుపంటే బిడ్డలకు యిబ్బంది కలిగించే లోభిత్వం కాదు

THIRST దాహం

సాక్షాత్కారం కోసం దాహం ఉన్న వ్యక్తి తన దాహాన్ని తీర్చడానికి సరైన మార్గాలను కనుగొనడం అవసరం. 9 సంవత్సరాల వయస్సు నుండి నేను సత్ తత్వము కోసం ఒక రకమైన దాహాన్ని అనుభవించాను. నేను నీటిలో మునిగిపోయిన వ్యక్తి వలె గందరగోళంగా మరియు కలవరపడ్డాను.

ప్రార్థనలు చేయమని ప్రజలను ప్రోత్సహించాలి, అక్కడ ఒకరు నిజ స్వరూపులుగా ఉంటారు. ఒక వ్యక్తి సాధించి, స్థిరపడితే అతనికి జ్ఞాపకం తప్ప ఇంకేం మిగిలి ఉంటుంది అది కూడా స్పృహలోకి రానిది. గొప్ప సాధువులు కూడా దాని అంచుకు చేరుకోకుండా దాహంతో ఉన్నారు. వారు ఎప్పటికీ దాని కోసం తహతహలాడుతూనే ఉన్నారు. ఇది మామూలు విషయం కాదు. దాని అసలు ప్రాముఖ్యతను గ్రహిస్తే ఎవరైనా ఆశ్చర్యపోతారు. విపరీతమైన సరళత ఉంది మరియు ప్రకంపనలు ఉన్నప్పటికీ, భావోద్వేగ ఉద్రేకాలను గురించి చెప్పలేనంత పరిపూర్ణ ప్రశాంతత ఉంది. వాస్తవానికి ఇది ప్రతిదానికీ ముగింపు. అన్ని దశలు బిందువులు వద్ద ముగుస్తాయి. ఇది సంపూర్ణ వాస్తవికత - ప్రతిదానికీ మూలం - చివరకు మనం చేరుకోవాల్సిన అంతిమ గమ్యం. అంతకు మించి ఏముంది....? దాని సాక్షాత్కారంతో ఆశీర్వదించబడే అవకాశాన్ని భగవంతుడు మీ అందరికీ ప్రసాదిస్తాడు. ఆమెన్.

మీకు సాక్షాత్కారం కోసం అభిలాష కలిగి ఉంటే, ప్రకృతి వలె సరళంగా ఉండటానికి ప్రయత్నించండి.

TIES సంబంధాలు

ప్రేమలో ఏక రూపత వున్నట్లు అనిపించుచున్నది. బాంధవ్య సంబంధాలు తెగిపోయినట్లుగా వున్నది. గౌరవనీయులైన మా తండ్రిగారిపట్ల, మా ఇంటి సేవకునిపట్ల నాకు సమాన గౌరవభావం వున్నది. నా కుమారునిపట్ల వలెనే ఇతరులు పిల్లలపట్ల కూడ సమాన ప్రేమవున్నది. నావునికికి, ఒక కుక్కవునికికి తారాత్మ్యములేదు అన్నంతగా నా వ్యక్తిత్వంపై

నాకెంత మక్కువ వున్నదో కుక్కపట్లకూడ అంతే మక్కువ వున్నది. మట్టిని, బంగారమును రెండింటిని సమానంగా నేను భావించుచున్నాను. పవిత్రులను, పరమనీచులను ఒకే దృష్టితో చూచుచున్నాను.

నా తల్లి, తండ్రి, సోదరుడు, మొదలైన వారిపట్ల బంధనాలలో తగుల్కొ నేంత ప్రేమ నాకు లేదని తెలిసినది. ప్రేమలో ఏకత్వం అనుభూతికి వచ్చినది. ప్రాపంచిక బంధనాలన్నీ కూడ తెగిపోయినట్లనిపించినది.

నా శరీరంలోని సూక్ష్మతలు స్థూలతల మధ్య సంబంధం పూర్తిగా తెగిపోయి, నైలు నదిలోని నీళ్ళవలె, వేర్వేరు అయినట్లుగా కనుగొన్నాను. నేనేమైనా మాట్లాడినా, చేసినా, లేక "నేను, నాది" అని అన్నా, అవన్నీ నా సూక్ష్మదేహపు ప్రోద్బలమువలననే, అన్ని పనులను నెరవేర్చేది సూక్ష్మదేహమేనని అనిపిస్తుంది. ఈ విషయాన్ని నేను దీర్ఘంగా ఆలోచించిన మీదట కనుగొన్నాను. పని చేస్తున్నప్పుడు ఈ భావముండితీరవలసిన అవసరములేదు. ప్రాపంచిక లేదా కార్యాలయపు పనులు చేస్తున్నప్పుడు ఎవరు ఆ పని చేస్తున్నారో నాకు తెలియడములేదు. నాలోని ఈ సూదృస్థితి, తనలో మీ ప్రభావము ప్రస్ఫుటంగా కనిపించే శిశువువలె కనిపిస్తున్నది. దానిని శిశువు అనడంలో అందులో శక్తిసామర్థ్యాలు స్వాభావికంగా వున్నాయి, కాని ఇంకా వృద్ధిచెందలేదు అని నా వుద్దేశ్యము.

TIME కాలము

ఇంకా సృష్టి ఏర్పడక మూలతత్వము మాత్రమే వున్నప్పుడు 'కాలము' అనే ప్రశ్న ఉదయించనేలేదు. మూలము లేక ఆధారములో సృష్టిభావన ఏర్పడినపుడు, అందులో ఏమీ వుండేది కాదు. అది చలన ప్రభావము కొనసాగుచూ శక్తిగా మారి తన ప్రవృత్తితో కార్యముపైపు మళ్ళినది. తన కార్యమును నెరవేర్చుటకు దానికి క్షేత్రము లేక ఆధారము సహజంగా అవసరమవుతుంది. మూల భావనకు, తత్ఫలితముగా సంభవించిన తరువాతి అస్థిత్వమునకు మధ్య అంటే కారణమునకు కార్యానికి మధ్య కొంత వ్యవధి అప్పటికే ఏర్పడి వుంది. దీనిని 'అవధి' లేక 'కాలము' అని అనుట సముచితము. ఇది కార్యమునకు క్షేత్ర (రంగ) మయినది.

ఈ విధముగా కాలము శక్తిలో లీనమై సృష్టి కార్యాన్ని కొనసాగించే పనిలో తానే శక్తిగా రూపాంతరం చెందినది.

ఈ విధంగా భావనకు క్రియకు మధ్య ఏ వ్యవధి వుందో అదే శక్తి. దానినే మనము కాలము అంటున్నాము. మన సామర్థ్యమునకు తగినట్లు, మనలో కూడా ఆ శక్తి భాగమైవున్నది. ఈ శక్తిని వినియోగించుటకు సర్వము, అనంతము అయిన కేంద్రీయ శక్తితో దీనిని లయం చేయవలసి వుంది. ఆధునిక శాస్త్రము తయారు చేసిన "మెగాటన్ బాంబ్'తో సహా ఏదీకూడా ఈ మహాశక్తికి సాటిరాదు. ఆధునిక శాస్త్రము దీనిని పూర్తిగా గ్రహించినట్లు లేదు. ఒకవేళ గ్రహించినా, దీనిని వినాశనకర కార్యమునకే వినియోగించి వుండేది.

మహత్తరమైన ఇచ్ఛాశక్తిని వినియోగించి, ఈ శక్తిని భూమికి తీసుకొని వచ్చి కార్య నిర్వహణలో వినియోగించవచ్చు. అత్యున్నత స్థితిలో వున్న యోగి తెలిసికాని తెలియక కాని ఈ శక్తిని కలిగి వుంటాడు. నా దృష్టిలో అన్ని శక్తులకు మూలమైన ఈ శక్తిని గురించిన పూర్తి జ్ఞానము లేనిదే భౌతిక శాస్త్రములో విజ్ఞానము సంపూర్ణము కాదు.

సృష్టి ఎక్కడ నుండి ఆవిర్భవించిందో కాలం యొక్క మూలము కూడ అక్కడే ఉందని కనుగొనగలము. క్షోభ కార్య రూపంలోకి వచ్చుటకు పట్టిన వ్యవధే కాలం. పరిపూర్ణ స్థితిలో అదొక శక్తి. సమర్థులైన యోగులు దానిని వినియోగింపగలరు. పూర్వమందున్న మహాత్ములకు దానిని గురించి ఏమీ తెలియదని కాదు. కొన్ని సందర్భాలలో వారు దానిని నిర్మాణాత్మక ప్రయోజనాలకై ఉపయోగించినప్పటికీ వారు దానినొక శక్తిగా ప్రకటించలేదు. అది ఒక మహోన్నత సిద్ధి. దానిని సాధించిన వాడు అంతరిక్షం (Space)పై కూడా ఆధిపత్యం పొందుతాడు.

TIMIDITY పిరికితనము

మరొక కొమ్మ మొలిచింది. ఇది ఉద్వేగంతో కూడుకొని వున్నది కాబట్టి, కొన్ని సమయాలలో కొద్దిగా, మరికొన్ని సమయాలలో తీవ్రత, ఇంకా కొన్ని సమయాలలో మరింత

తీవ్రంగా వ్యాపించడం మొదలై నది. మొదట్లో దాని కాలపరిమితి కొద్దిగానే ఉండేది. తరు వాత రాను రాను గంటలు, అనేక మార్లు చివరకు చాల దినాల వరకు ఆ స్థితి కొనసాగినది. ఉద్వేగస్థితి తొలగిపోగానే, పిరికితనము కాలాన్ని ఆవరించినది. నన్ను నేను పాపిగా, పరిహాసపు పేరుగల వానిగా, లోపభూయిష్ఠునిగా, అపరిశుద్ధునిగా భావించినాను. అన్ని భావాలు అదృశ్యమైనాయి. నా హృదయం దేనివల్ల సంతోషాన్నిపొందడంలేదు. తోలుబొమ్మలాటలోవలె, దారాలు కదిలిస్తే కార్యాలు నెరవేరుతున్నాయి. పాటలకు (రాగాలకు) అనుగుణంగా నాట్యం చేస్తాను.

నాకు దత్తం(ఇచ్చిన) చేసిన ధైర్యం, నాలోని లోపం వలననో లేక పొరపాటువలననో, ఇప్పుడు లేదు. అయినప్పటికిని, అవసరమొచ్చినప్పుడు, క్షత్రియ తెగకు చెందిన ఒక బలహీనుడు, పిరికివాడైన వ్యక్తి, తన జాతి పేరు ప్రఖ్యాతులు, తన తెగ వీరత్వాన్ని గుర్తు చేసుకున్నప్పుడు, ధైర్యసాహసాలను పుంజుకొని, ఆ తెగ, జాతి గర్వపు ప్రభావంతో ఒక్కొక్కప్పుడు తనకున్న శక్తికంటే గొప్పగా కార్యదీక్షను చూపించునట్లుగా, నేను నన్ను భావించుకొంటాను.

TORPIDITY పనికిరాని

సాధారణంగా జనులు స్పృహ లేని స్థితిని, జడత్వ స్థితిని సృష్టించుకోవాలని మనస్సును సహజంగా పనిచేయకుండ ఆపివేయాలని మొదట ఉద్దేశపడతారు. నేటి గురువులు కూడ ప్రజలలో విశ్వాసాన్ని కలుగజేయాలని ఆతృతతో అటువంటి పద్ధతులే ఉపయోగిస్తారు. వాస్తవానికి అవి మనల్ని ఆధ్యాత్మిక పరిధికి ఎంతో దూరంగా తీసికొనిపోతాయి. వారి అనుచరులు కూడ తమ విచక్షణాజ్ఞానాన్ని కోల్పోయి దాని వివిధ ఛాయలు, వర్ణాలలో దానిని నిర్ణయించగల సమర్థతలేని వారయ్యారు. వారు కేవలం వర్ణమయతలోనే ఆసక్తి కలిగి వుంటారు. వారి యాంత్రిక మనస్సులకు యాంత్రిక సాధనలను చెప్పి నడిపించే యాంత్రిక గురువు మాత్రమే వారికి కావాలి. దాని ఫలితంగ వారు శాశ్వతంగ యాంత్రిక ఉత్పాదన యొక్క ఆకర్షణలోనే ఇరుక్కొని ఆగిపోతారు. కాని అందుకు వారిని మాత్రమే నిందించరాదు. మహాత్ములుగాను,

ప్రపంచ మత గురువులుగాను నటించే ఆడంబర ప్రచారకులు వేదికలపైనుండి వారిలో నిదానంగా ప్రయోగించిన విష ప్రచారం యొక్క ప్రభావం వారిని అచేతనం కావిస్తుంది. నిజానికి వారు ఆ విష ప్రచారం యొక్క ప్రభావంతో పూర్తిగా నింపబడి ఉంటారు. దాని ఫలితంగ వారు కొన్ని మాదక ద్రవ్యాలను ఉపయోగించడం వలన ఆకర్షణలవలన సృష్టింపబడిన అనేకరకాలైన మైకపు ప్రభావానికి అలవాటుపడుతారు. గురువులు కూడ వారి అనుచరులలో అటువంటి మైకపు ప్రభావాన్నే కలిగిస్తారు. అది వారి యింద్రియాభిరుచికి అనుగుణమైనది, కావున ఎక్కువగా యిష్టపడుతారు. గురువు స్థితి, శిష్యుడు స్థితి కూడ అటువంటిదే. ఒకడు తాను గొప్పవాడినని గర్వభావంతో నిండి వుండగా, ఇంకొకడు ఇంద్రియ భోగ వాంఛలో మునిగి ఉంటాడు. దానిని వారు ఆనందస్థితి అని పూర్తి తప్పు వివరణను యిస్తారు. నిజానికి ఆధ్యాత్మిక రంగం ఇంద్రియాల పరిధికి అవతలనుండే మొదలవుతుంది. నిర్మొహమాటంగా చెప్పాలంటే ఇంద్రియాల అవధులను దాటని గురువు నిజానికి గురువే కాడు. అతడు జడత్వాన్ని తప్ప మరి దేనిని యీయలేడు. ఆధ్యాత్మిక స్థితిగ అది ఊహించడానికి కూడా భయంకరమైనట్టిది.

TRADITION సంప్రదాయం

సంఘటనలు వస్తూపోతుంటాయి. కాని వాటి స్మృతి మాత్రము మిగిలి, రాబోయే తరానికి, ఈ భవనం మంచిపని కోసం ఇవ్వబడిందనే విషయాన్ని నిరంతరం జ్ఞప్తి చేస్తూ, ఆధ్యాత్మిక కార్యకలాపాలు సుఖంగా గడచిపోవుటకు రాబోయేతరం వారు కూడ ఆవిధంగా చేస్తే బాగుంటుందని ప్రోత్సహిస్తుంది.

TRAGEDY విషాదం.

సాధారణంగా మానవుని పోకడ భగవంతునివైపే అనడంలో సందేహము లేదు. కాని విషాదకర విషయము కూడ దాని వరసనే మొదలౌతుంది. వారు భగవంతుని తనవంటి వానిగా మాత్రమే భావించి ఆ సూక్ష్మాతి సూక్ష్మ అస్తిత్వాన్ని స్థూలమార్గంలో పొందాలని ప్రయత్నిస్తారు.

TRAINER శిక్షకుడు

సాధారణ నియమం ఏమిటంటే, ఎటువంటి ఉద్దేశపూర్వక ప్రయత్నం లేకుండానే కాంతి స్వయంచాలకంగా ప్రవహించడం ప్రారంభించాలి. మరియు ప్రజలు తమకు తెలియకుండానే ఒక వ్యక్తి నుండి ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొందడం ప్రారంభించినప్పుడు, అప్పుడే అతను శిక్షకుడిగా నియమించబడటానికి అర్హుడు.

TRAINING శిక్షణా

సహజమార్గము అను ఈ ఆధ్యాత్మిక శిక్షణా విధానములో తొలుదొల్తనే అభ్యాసి మనస్సు యొక్క అధోముఖ గమన స్వభావమును గురువు తన స్వశక్తిచే బలహీనపరచి అది సహజముగనే దైవాభిముఖ మగునట్లు చేయును. ఇదియే ఈ పద్ధతియొక్క శిక్షణా సిద్ధాంతము మరియు పునాది కూడా. ఈ మానసికస్థితి ఉన్నత చైతన్యభూమికకు చెందినదిగా రెండవది నిమ్నభూమికకు చెందియుండును. ఈ మార్గమున ఆధ్యాత్మిక శిక్షణ నిచ్చు మూలసూత్రము వేదాంతులకు విచారణీయము. సందర్భమున నొక గొప్ప సాధుసత్తముని పల్కులనిందు పొందుపరచెదను. “ప్రభువు సాధకుని ప్రతి ప్రశ్నకును సమాధానము వచ్చునట్టి ద్వారములను బంధించినాడు". “చైనా దేశపు వేదాంతియగు సత్ బాన్ కుగల విజ్ఞానము అలంకారయుత వాక్చాతుర్యమును మనుజుడు పొందగలడేమోగాని సర్వశక్తిమంతుని గూర్చిన విజ్ఞానమును ఎవరూ పొందజాలరు” అని యొక కవి పల్కియున్నాడు. అట్టి సర్వశక్తిమంతుని మన దృష్టి నుండి మరుగుపరచు తెర ఏదియో అది ప్రగాఢమగు భావనచేతనే గోచరించును. దైవమునుగూర్చి మనము భావించునపుడు మన భావనాశక్తియే ఆ తత్వముచుట్టును ఒక వలయమును కల్పించును. సత్ తత్వమును గురించిన జ్ఞానము మనకు గలుగనీయక ఆటంకపరచునది ఈ వలయమే. ప్రతి ప్రశ్నకును కావలసిన సమాధానమునకు అడ్డువచ్చునది ఈ గ్రంథియే. ఈ గ్రంథిని మనమతిక్రమించి భావనాపరిధిని దాటగల్గినచో మిగుల సూక్ష్మ విషయములు సైతము మనకు విశదముగ గోచరించును. కాని ఈ వలయము దీని

లోపలనున్న మరియొక వలయము యొక్క ప్రతిబింబమే. దీనిలోనికి మనము బలవంతముగ ప్రవేశింపగల్గినచో మూలరహస్యము మనకు గోచరమగును. కాని ఈ అవధులను భేదించుట వ్యక్తిగత సూక్ష్మాణువులను భేదించుకొనిన వానికే సాధ్యము. కాని ఇది చాలా అరుదు. ఎందుకనగా ఇట్టి సాధనసంపద చాల అరుదగు వాని విషయమునదప్ప అనుష్ఠానమునకు రాజాలదు. అయినను తన యిచ్ఛాశక్తిచే ఈ పరమాణువులను భేదింపగలిగిన సమర్థుడుద్భవించినచో ఈ వలయము అదృశ్యమై చిన్నాభిన్నమైన దృష్టి దృశ్యముతో నభిన్నమగుచున్నది. అట్టి విజ్ఞానము గలిగియుండుటకు అతడు ఆ సూక్ష్మాణువులను వాని ప్రథమ స్థితిలో నుండునట్లుగా సంధానము చేయుశక్తిగలవాడై యుండవలెను. అట్టి వ్యక్తి ఎపుడైనను పుట్టియుండెననుట సామాన్యులకు ఊహాతీతము. కాని అట్టి వ్యక్తులు కచ్చితముగ కొందరుద్భవించి యున్నారని నా దృష్టికి రూఢిగ గోచరించుచున్నది. సూక్ష్మాణుభేదనము తర్వాత నుండెడి స్థితి అదృశ్య చలనము (క్షోభ)తో సమానము. అట్టి వాని సంకల్ప శక్తి సృష్టికి పూర్వమును, మహాప్రళయము తరువాతను ఎట్లుండునో అట్లే నిగూఢముగ నుండును. సృష్టికి కారణభూతమగు నిగూఢ సంకల్పశక్తియే ఛేదింపబడిన ఈ సూక్ష్మాణువులను మరల సరిచేయును. అపుడు వానికి మధ్య అవధి, హద్దులేనేలేదు.

వివిధములగు చక్రములవద్ద వివిధములగు గ్రంథులు గలవు. మరికొన్ని ఏర్పడు అవకాశముగలదు. ఈ గ్రంథుల భేదనమునకు తనయందలి గ్రంథులను స్వయముగ భేదించుకొనిన మహాపురుషుని అండదండలు అత్యవసరము. అందుచే విషయములను తీవ్రముగ ఆలోచించి అభ్యసించుటకొరకై వీనిని విశదపరచితిని. సాధకులు తాము స్వయముగా కల్పించుకొన్న విషవలయమును భేదించుకొని ప్రకృతి సారమగు ఆ నిగూఢశక్తిని మరల తమ సొంతము చేసికొనుటకు ప్రయత్నించమని పాఠకులకు విన్నవించుచున్నాను.

ఉన్నత స్థితులను పొందుటకు ఆధ్యాత్మిక శిక్షణ కేవలము ప్రాణాహుతి విధానముననే సాధ్యమనియు, వేరు విధానమున కాదనియు ఇక్కడ నొక్కి వక్కాణించుచున్నాను.

కఠిన పరిశ్రమతో కూడిన విడువని యత్నములు పెక్కు జీవితముల పర్యంతము సలుపవలసినట్టిదియు, అత్యంత కష్టసాధ్యమనియు ఇంత వరకు భావింపబడుచున్న భగవంతుని సత్ తత్వప్రాప్తి, వాస్తవముగ అట్టిది కాదు. భగవంతుడు సరళుడు. అటువంటి సరళమైన మార్గముననే అతనిని పొందగలము. జీవిత కఠిన నియమ నిబంధనలును, శాశ్వత సత్వప్రాప్తికై గురువులు నిర్దేశించిన ప్రయాసకరమగు సాధనలు, ప్రజలు సత్ తత్వప్రాప్తి తమశక్తి సామర్థ్యములకు అతీతమని నమ్మునంతవరకు విషయములను క్లిష్ట పరచి వైచినది. మనస్ఫూర్తిగా దృష్టిని సత్ తత్వప్రాప్తి వైపు మరల్చినచో అది యేమాత్రము కష్టము కాదని హృదయపూర్వకముగా, విశ్వసనీయముగా చెప్పుచున్నాను. సంపూర్ణ విజయమునకు వలసినదంతయు లక్ష్యసాధన కొరకు స్థిర సంకల్పమును, సరియగు సాధనయు, మార్గదర్శకత్వమును.

ఆధ్యాత్మిక శిక్షణ 'అంతశ్శుద్ధి' లేక 'చక్రములను శుద్ధిచేయుట"తో ప్రారంభమగును. ఆధ్యాత్మిక పురోగమనమున అది అత్యంత ప్రధానాంశము. ఈ విధముగా అంతశ్శుద్ధితో ప్రారంభమగు సక్రమ శిక్షణా విధానమును నిరాదరించినచో యోగమార్గమున సాధించిన శక్తి దుర్వినియోగమునకు దారి తీయును.

సహజమార్గము విధానమున అది గురువునుండి ప్రసారితమైన శక్తి సహాయముతో సులభమైన మానసికాభ్యాసముల చేతనే సాధింపనగును.

మనము మన అభివృద్ధికి అడ్డుతగిలెడి ప్రతిబంధకములను, చిక్కులను తొలగించు సామర్థ్యము గలిగి, శక్తిమంతుడైన గురువు దారిచూపగా ఈ పనికై మన యోచనాబలమును సరియైన మార్గములో ఉపయోగించుకొందుము. అట్టి గురువు మన ఆధ్యాత్మిక జీవన సంరక్షణకై కావలసినంత శక్తిని మనలో ప్రతిపాదించును. ఈ తేలికయిన ఆధ్యాత్మిక విధానము ప్రతియొక్కరును అతడు పురుషుడుగాని, స్త్రీగాని, బాలుడుగాని, వృద్ధుడు గాని, గృహస్థుడు గాని, విరక్తుడు గాని మహోన్నతాధ్యాత్మిక స్థితులను సాధించ వీలగునట్లు చేసినది.

ఈ విధముగా మనస్సును సుశిక్షితమును, క్రమబద్ధమును చేసి, యింద్రియ, మనశ్శక్తులందు మితభావము నెలకొల్పి, ఆత్మయందు తేలికదనము నెలకొల్పునట్టిదియే వాస్తవమైన ఆధ్యాత్మిక శిక్షణ. అట్టి శిక్షణ పొందినంతనే అంతరంగిక ప్రశాంతత, నిశ్చలతలు సంప్రాప్తమయి పురోగమించుట సాధ్యమగును. ఇందుకు ప్రాణశక్తిని తనకిష్టమువచ్చిన రీతిలో ఉపయోగింప సమర్థుడై, సమున్నత శక్తిమంతుడగు యోగ్యుడైన గురువు యొక్క మధ్యవర్తిత్వము తప్పనిసరిగా అవసరమగును. అట్టి గురువునకు సంపూర్ణభక్తి విశ్వాసములతో అభ్యాసి తప్పక విధేయుడు కావలెను.

అందువలన ఆధ్యాత్మికాభ్యాసి అంతశ్శుద్ధికిని లేదా చక్రపరిశుద్ధీ కరణమునకును తగు ప్రాధాన్యమునిచ్చును. ఇంద్రియ, మానసికశక్తుల వినియోగమునందు సంపూర్ణమైన మితతత్వము కలిగి నిజమైనట్టియు, సమర్థుడైనట్టియు గురువు యొక్క సహాయమున అతి సహజముగా పొందుచూ సత్యపథమున పయనించుటయే సరియైన శిక్షణాక్రమము.

నా గురువర్యుల ఆధ్యాత్మిక శిక్షణా విధానాలు ఎటువంటి ప్రాపంచిక వాసనలులేని పూర్తి స్వచ్ఛమైనవి. కొందరు మహాత్ములు అటువంటి భౌతికపరమైన ఆకర్షణలను యివ్వచూపి కొంతవరకు విజయాన్ని సాధిస్తారని నాకు తెలుసు. కాని యీ విధంగా చేయుటకు వారు సరైనమార్గాన్ని వదలి, ఆధ్యాత్మిక వ్యతిరేక పద్ధతులను ఆశ్రయిస్తారు. నాకు మాత్రం యిది ఆమోదయోగ్యం కాని విషయం: మహా చేదు మాత్రవంటిది. నా గురువర్యులు నిర్దేశించిన విధానాన్నే నేను కచ్చితంగా పాటిస్తాను. ఎట్టి పరిస్థితులలోను ఆధ్యాత్మిక వ్యతిరేక పద్ధతులను అవలంబించుటకు యిష్టపడను.

Training - Objective శిక్షణ - లక్ష్యం

మనకున్న సమస్య లోకమును పరిత్యజించిన ఏ కొలది మందికో ఆధ్యాత్మిక శిక్షణా సౌకర్యములు కల్పించుట కాదు. అది భక్తి సంబంధమైనవియే గాక నిర్లక్ష్యము చేయవీలుకాని ప్రాపంచిక ధర్మములనేకములుగల సర్వజనులకు ఆధ్యాత్మిక శిక్షణా నుకూలములు సమకూర్చుట. ఇందులో దేనినైనను నిర్లక్షించినచో వారు ధర్మచ్యుతి పొందినట్లే. వారికి

ఆధ్యాత్మిక ప్రాపంచిక జీవనములు రెండును సమాన తేజస్వంతములై ప్రక్క ప్రక్కన సాగవలెను. ఇందుకు మనము సరియైన సాధనలను కనిపెట్టవలెను.

Training - Defective Training శిక్షణ - లోపభూయిష్ట శిక్షణ

ఏదో ఒక విధముగా పెక్కుమందికి భగవంతుని యెడ సహజానురక్తి యుండును గాని భగవత్ప్రాప్తి యందు జయమొందిన వారు మాత్రము చాల అరుదే. కారణము శిక్షణా మార్గదర్శకత్వములు లోప భూయిష్టములగుటే. అవి అభ్యాసకుని వాస్తవ మార్గమునకు తత్కారణమున ఎల్లకాలము అతడు దారి తప్పిన వాడై పోవును. సామాన్య సామర్థ్యము గల వ్యక్తికి తాను పొందెడి శిక్షణ సక్రమమైనదా కాదా అని తీర్మానించుట మిక్కిలి కష్టమైన పని. ఒక వ్యక్తి తాను గురువుగా స్వీకరించిన వాని నిర్దేశములను అణకువతో, మారు మాటాడక అనుసరించును. అతడు కోరినట్లు సాధన చేయును. అట్టి వ్యక్తి తాను సరియైన మార్గమున నడుపబడుచున్నాడా లేదా యని తెలిసికొనుట చాల కష్టము. అనుభూతి విషయమున కడు నజ్ఞానులైయున్న ప్రజలకిది పెద్ద సమస్య. నీరుల్లిని, వెల్లుల్లిని, పచ్చ ముల్లంగిని తినకూడదను బోధకులు పలువురున్నారు. అర్థరహితమగు సాధనలను, ఆచరణలో ఒక్క అడుగైనను సత్యమునకు చేరువగా కొనిపోజాలని వందలాది నియమములను పాటించుమని నిర్బంధింతురు. ఇది శిక్షణయే కాదు. అట్టి బోధకులు నిజముగా తమ్ముతాము వంచించుకొనుటే గాక తమ బోధనలు వినువారిని కూడ వంచించుచున్నారు. అంతర్గత శాంతి, మానసిక నిశ్చలత, నిరాడంబరత, తేలికతనము అనునవి సాధనల సహజ ఫలితముగా సమకూరకున్నచో నీవు తప్పుదారియందు పయనించుచున్నావనియు, నీవు పొందెడి శిక్షణ లోప భూయిష్టమనియు నిశ్చయముగా గ్రహింపవచ్చును.

కొందరు మత ప్రబోధకులు, ప్రజలు తమ మనస్సులను దైవికయోచనలందే నిమగ్నమొనర్చియుంచుటకు కొన్ని యాంత్రిక సాధనలు చేయవలెనని, అందులకు రోజుకు ఎనిమిది గంటలైనా వినియోగించవలెనని నిర్బందింతురు. మెదడుని విసిగించునట్టి, మనస్సును క్రుంగించునట్టి సాధనలను విధించు శిక్షణా విధానమును నేను తీవ్రముగా

ఖండింతును. అట్టి శిక్షణవలన సహజముగా మనోవికాసమునకు దారియుండక సత్ తత్వప్రాప్తి శక్తి మందగించి పోవును. ఈ పద్ధతి బాలునిలో ఏకాగ్రత కల్గించవలయునని వానిని చితుకమోదుట వంటిది. కావలసినట్లుగా మనస్సును రూపొందించుటకు గాని, చక్రములు శుభ్రపరచుటకు గాని గురువులచే సాధారణముగా పురస్కరింపబడు శారీరక సాధనలు కఠినపరిశ్రమతో గూడి దీర్ఘమై, ప్రయాసకరమైనవగుటవలన అంత ఉపయోగకరములు గావు.

నేటి మన నైతిక, ధార్మిక పతనములకు చాలవరకు మన పరిసరములును, క్రమ విరుద్ధమగు మన శిక్షణయును మూలములు. మనస్సును చక్కగా తీర్చిదిద్దుట యనునది అన్ని విద్యారంగము లందును, శిక్షణా రంగములందును బొత్తిగా నిర్లక్షింపబడుచున్నవి.

మర్యాదాప్రదమైనట్టియు, సౌఖ్యప్రదమైనట్టియు జీవనమును కూర్చిపెట్టదగిన ప్రాపంచిక శిక్షణనొసంగుటకు సాధ్యమైనన్ని యత్నములు సాగుచున్నవి. కాని, ఆత్మానుభూతి కవసరమగు సరియైనశిక్షణ పూర్తిగా నిరాదరింపబడుచున్నది. అత్యంతావశ్యకమైన జీవితసమస్యకేదైనను ప్రాధాన్యమునిచ్చుచున్నచో నది అత్యంత స్వల్పమైనదే. ప్రజా సామాన్యము నేర్చుకొన్నదంతయు కేవలము దేవునిగాని, దేవతను గాని స్తుతించుచు ప్రతి దినము కొన్నిశ్లోకములు వల్లించుటయో, పూజరూపమున కొన్ని యాంత్రిక విధులు ప్రజా సామాన్యము నేర్చుకొన్నదంతయు కేవలము దేవునిగాని, దేవతను గాని స్తుతించుచు ప్రతి దినము కొన్ని శ్లోకములు వల్లించుటయో, పూజరూపమున కొన్ని యాంత్రిక విధులునిర్వర్తించుటయో మాత్రమే. ఇది వారు జీవితాంతము ఆచరింతురు గాని లాభము బహుశః శూన్యమే. అంతః ప్రశాంతత వారిలో ఇంకను కొరవడియే యుండును. వాంఛలు, మనశ్చాంచల్యములు, భావోద్రేకముల వంటి మానసిక కార్యకలాపములు యధాపూర్వకముగా నుండుచున్నవి సాధ్యమైనంతవరకు దైవ గుణములను మానవుడు తనలో సమ్మిళితము గావించుకొనుట ఆరంభించుటే శిక్షణ యొక్క ప్రధానోద్దేశము. వాంఛలు, మనశ్చాంచల్యములు, భావోద్రేకముల వంటి మానసిక కార్యకలాపములు యధాపూర్వకముగా నుండుచున్నవి. సాధ్యమైనంతవరకు దైవ గుణములను మానవుడు తనలో సమ్మిళితము గావించుకొనుట

ఆరంభించుటే శిక్షణ యొక్క ప్రధానోద్దేశము. దీనిని సాధించనియెడల శిక్షణా విధానము లోపభూయిష్టము, తత్ఫలితముగా నిరూపయోగమును.

Training - Difficulties in Training శిక్షణ - శిక్షణలో ఇబ్బందులు

నా వద్దకు వచ్చే ప్రతి వ్యక్తిలోను ఆసమయానికి ఎంతవరకు వీలగునో అంతమేరకు మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అది నా కర్తవ్యంగా భావిస్తాను. కాని అది ఆవ్యక్తిపై కూడ కొంత వరకు ఆధారపడి ఉంటుంది. మార్పును అది పనిచేసే ప్రకారం దానిని పనిచేయనివ్వడం అతడి వంతు. ఎక్కడైతే ఈ సహకారం ఉండదో, ఆ సమయానికి సాధన చేయడానికి ఆకర్షితుడైనప్పటికి ఆ వ్యక్తి కొంతకాలం తరువాత మానేస్తాడు.

నాకు అనేక రకాలైన యిబ్బందులు ఉన్నాయి. సాధకుడికి ఆధ్యాత్మిక విషయాలను చర్చించి నచ్చచెప్పడం, ఆధ్యాత్మిక తపనను, స్థిరత్వాన్ని కలిగించడం, తీర్చిదిద్ది మార్పు తీసుకు రావడం, చివరగా ఆధ్యాత్మిక మార్గంలో దృఢంగా నిలబడునట్లు చేయడం వంటి ప్రతి విషయానికి నేనే బాధ్యత వహించాలి. అయినప్పటికి అవతలి వైపునుండి పూర్తి సహకారం వచ్చినట్లయితే దీనికి నేను బాధపడను. కాని కొన్ని సందర్భాలలో ఈ సహకారం కూడ లేకపోవడం శోచనీయ పరిస్థితి. వారు అపేక్షించేది అంతా బాహ్యమైనవి, భౌతికమైనవి. మన విధానం ప్రత్యేకంగా ముక్తిని, దాని కతీతంగా ఉండే స్థితులను సిద్ధించుకోడానికే. అందుచేతనే అది క్షుద్ర లక్ష్యాలకు దూరమైన విధానం. దీనినే నా తొలి పరిచయం నుండి ప్రతి ఒక్కరికి యిస్తాను. కాని ఇది సంపూర్ణత్వాన్ని సంతరించుకునేటట్లు పరిపక్వత పొందాలంటే కొంత కాలం పడుతుంది. అందుకు అతడు ఆతృతగ ఉండాలి కూడ. నిజమైన తపన లేకుండ నావద్దకు వచ్చేవారికి ఈ మార్పు వారిలో లోతుగ వేళ్ళూని, క్రమంగా దాని ఫలితాలు బహిర్గతమయ్యేంత వరకు ఓరిమి ఉండదు. నాకు నేనుగా సర్వస్వాన్ని వారిలోకి బలవంతంగా చొప్పించడానికి పూనుకుంటేనే తప్ప అటువంటి వారి విషయంలో ఏం చెయ్యాలో అర్థంకాక దిక్కుతోచదు. కాని అది ప్రమాదకరమైన పద్ధతి.

TRAINING TO WOMEN స్త్రీలకు శిక్షణ:

మహిళలకు శిక్షణ ఇచ్చే ఉత్తమ విధానము మొదటిగా వారిని తమ ఎదురుగా ఆసీనుడయ్యేట్లు కాకుండా పక్క వైపు కూర్చునే ఆసనం వేయుట మంచిది. తెర ఉంటే ఉపయోగకరము. ఆరంభమయ్యేటప్పుడు ఒక భావన ఒకసారి చేయాలి. దైవము ప్రకృతిని కూడా సృష్టించాడు. మరియు అందులో నెలకొని ఉన్న అణువులు 'భూమ' గా మార్పు చెందుతున్నాయి. అప్పుడు ప్రాణాహుతి ప్రారంభించాలి. ప్రసారము చాలా ప్రశాంతంగా తేలికగా మరియు సుగంధ భరితమైన ఉండాలి. ఆమె పురుషుని వలె ఎక్కువ కాలము హృదయ బిందువు వద్ద ఉంచబడరాదు. కానీ దీని అర్థము అవసరమైనంత కాలము మొదట బిందువు యాత్ర పూర్తి అయ్యేవరకు ఆమెను అచ్చట ఉంచరాదని కాదు. ఆమె శిక్షణకు అనుజ్ఞ అవగానే ఆమెను ఆత్మ బిందువు వద్దకు ఆలస్యం లేకుండా తీసుకు రావాలి. పదునైన ప్రాణాహుతి ఎన్నడూ ఇవ్వరాదు. ఏ దశలోనైనా ఈ సంగతిని గుర్తుంచుకోవాలి. స్త్రీకి ప్రాణాహుతి ఇచ్చేటప్పుడు వారికి గృహస్థ ధర్మములు, భర్త ఉన్నట్లయితే అతణ్ణి ప్రేమించడం మొదలు విషయాలను పాఠములుగా చెప్పవలెను. విధవ స్త్రీ అయితే దైవం ఎడల ప్రేమ పెంచుకోమని ఆదేశము ఇవ్వాలి. విశ్వాసం ధృఢంగా ఉండి శిక్షకుడు కూడా చాలా దృఢమైన వాడు మరియు ఉన్నత సామర్థ్యము ఉన్నవాడైతే ఆమె 'మార్గదర్శకుని' యొక్క ఆత్మనే దైవ స్వరూపంగా భావించి దానిని ధ్యానింపవచ్చును. ఏ విషయంలోనూ గురుదేవులు రూపం పై ధ్యానమును ఉపదేశించరాదు. ఆమె అది అనుసరించడానికి అనుజ్ఞ ఇవ్వరాదు. అది నిషేధింపబడిన కూడా ఆమె భర్తను కలిగి ఉన్నట్లయితే ఈ సాధనను చేయవచ్చును. అది అనుమతింపగల విషయమే. ఆధ్యాత్మిక మార్గదర్శకుడు కూడా ఆమె పిచ్చగా తన యెడల ప్రేమలో పడకుండా ముందు జాగ్రత్త వహించాలి. అందుకు వారికి శిక్షణ చాలా కష్టము. అందు వలననే ప్రకృతి వారికి ఈ విషయాల్లో ఎంత వరకు అవసరమో దానికి అతీతంగా భాగము ఇవ్వడం లేదు. ఈ సాధన అవివాహిత బాలికలకు చాలా ప్రత్యేక సందర్భములలో తప్ప ఇవ్వరాదు. వారి విషయంలో

ప్రార్థన మరియు సరళమైన పూజా విధానము చెప్పుటలో తప్పులేదు. నా అవగాహనలో అవివాహితులైన బాలికలను 'శ్రీకృష్ణ భగవానుని' భక్తురాలిగా చేస్తే మంచిది. కాని వారి మనసులో శ్రీ కృష్ణ భగవానుడు ఎంతో పూజ్యనీయుడు మరియు అత్యంత పవిత్రమూర్తి అనే దృఢమైన భావన కలిగి ఉండాలి. పురాణాలలో వ్రాసిన ఆయన గుణశీల విషయాలు అపోహలు మరియు తప్పు అని గ్రహించగలగాలి. వారు లేకుండగా ప్రాణాహుతి ఇవ్వడంలో హాని లేదు.

స్త్రీల కోసం (ఆధ్యాత్మిక) సాధన విధానం:

ప్రతి స్త్రీ, వివాహి అయినా, కన్య లేదా వితంతువు అయినా, ఆమె అంతటా (మరియు ప్రతిదీ) వ్యాపించి ఉన్నదానిపై ధ్యానం చేస్తుందనే దృఢమైన భావన (ఆలోచన) కలిగి ఉండాలి.

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "నేను ఇంతకంటే మెరుగైన పద్ధతిని ఎప్పుడూ చూడలేదు. ఇది నిజంగా మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది."

TRAINING TECHNIQUES FOR YATRA

" కఠిన (శ్రమకరమైన విధానపు ఆధ్యాత్మిక శిక్షణను పొందుటకు సంసిద్ధులయ్యే ధైర్యము ఎవరికైన ఉన్నదా? అవసరమైన షరతులు ఏవంటే 25 సంవత్సరములు) బ్రహ్మాంచర్యము కఠినంగా పాటించాలి. మరియు ధృడ శరీరము వృద్ధి చెందించు కోవాలి. అప్పుడు వ్యక్తి గృహస్థునిగా జీవితం గడపాలి. సంతానం పొందిన పిదప, భార్యా భర్తల బాంధవ్యము కొంతకాలము, ప్రామాణిక గ్రంధాల నియమాలకు తగ్గట్లు నిర్వహింపబడవలెను. ఈ కాలములో కూడ అభ్యాసాలు మరియు ధ్యానము మొదలగునవి కొనసాగించాలి. కాని ఆరోగ్యం (భౌతిక, మానసిక) ప్రతి మెట్టులోనూ సంరక్షింప బడాలి. 40 సంవత్సరలు వరకు దివ్య సాన్నిధ్యపు, విజ్ఞాన శాస్త్రము, మరియు వ్యవస్థ లో నిపుణిడిగా అగుటకై, అధిక కృషి సల్పాలి. 41 వ సంవత్సరపు ప్రారంభములో గృహస్థునిగా పరి త్యాగము చేసి మార్గదర్శి చెంతనే నివసించడం, ఆరంభించాలి. మరియు ఈ బాంధవ్యము. తప్ప మరేదీ నిలిచి ఉండ రాదు. నేను అనుకున్న విధంగా ఇప్పుడు ప్రియ రామచంద్ర కనుగొన్నట్టి, మరియు తలచినట్టి, శిక్షణ ప్రారంభము కావాలి.

ఆ పద్ధతి ఇది : "వ్యక్తి తనలోని ప్రతి యొక గ్రంధిమీద పూర్తి బలంతో పనిచేసి అనంతత్వంలోని శక్తి ఆయా గ్రంధుల్లోని కణ కణంలోను నిండిపోయేట్లు చూడవలెను. దానికి అనేక సంవత్సరాలు పడుతుంది. అణువణువు వేర్వేరుగా తీసుకొని పూర్తిగా శుద్ధి చేయవలెను. ఇదేపని ప్రతి గ్రంధి (లేక చక్రము)లోనూ చేయవలెను. పిండ స్థానంలోని చక్రాలన్నీ శుద్ధి అయిన తర్వాత బ్రహ్మాండ పరిధిలోని చక్రాల విషయం చేపట్టవలెను. తరువాత పర బ్రహ్మాండమండలం చేరి పై విధంగానే ప్రతి బిందువును శుద్ధిచేయవలెను. ఈ స్థితి కూడ పూర్తిఅయిన తర్వాత శరీరంలోని అణువణువును తీసుకొని ప్రతి చోట పై చెప్పినంత శ్రమను పడవలసి వున్నది. శరీరపు కణాలన్నీ శుద్ధి చేయబడిన తర్వాత, వాటిలో ఒకేవిధమైన వైఖరిని ఏర్పరచవలెను. అంటే ఆ పాదమస్తకము అవన్నీ ఒకే వైఖరిని ప్రదర్శించవలెను. ఇది పూర్తి అయిన తర్వాత అనంతత్వము (Ultimate)తో దీనిని పూర్తిగా అనుసంధిం చవలెను. ఒకరి జీవితంలో ఈ పద్ధతి అనుసరిస్తే, జీవిత కాలమంతా ఒకే ఒక వ్యక్తి ని తయారుచేయడానికి వీలుపడుతుంది. కాని ఆ విధముగా తయారైన వ్యక్తికి సమానులెవరూ వుండరు.

"నిర్దిష్టమైన బిందువులు మరియు ప్రాంతములకు ప్రాణాహుతి చాలా తరచుగా ఉపయోగించబడుతుంది. మరియు ప్రయోజనాన్ని తెస్తుంది ఒక పద్ధతిగా నింపబడుతుంది మరియు సరియైన దారిలో ఉంటున్నది. ప్రయోజనములు కూడా. సాధింప పడుతున్నాయి మరియు ఏది భావిస్తున్నామో అది నిర్వహింపబడుతున్నది. పెద్దలు నిరంతరము విజయం పొందారు. మరియు కోరిన గమ్యాన్ని చేరారు. ఈ ఆధ్యాత్మిక విద్యకు సంబంధించి నిరంతరము పరిశోధనలు మరియు కనుగొనడములు జరిగాయి. అయినప్పటికీ ఎందుకు మనం చాలా అత్యున్నత వ్యవస్థ ను చూసామో దానిని ఎందుకు మన ఆధ్యాత్మిక శిక్షణ కై అనుసరించి ఎన్నో సంవత్సరాల సమయాన్ని రక్షించుకో కూడదు. !?

"మనం హృదయ బిందువు నుండి మొదలు పెడతాము. హృదయము యొక్క శిక్షణ ప్రత్యేకంగా ప్రియ రామచంద్ర కు వెల్లడి చేయబడినది. ఈ విభాగము గూర్చి అవగాహన చేసుకోవడానికి ప్రజలు అతని నుండి స్పష్టికరణలు పొందవచ్చు. ఈ విషయం లో మరిన్ని

ప్రకటితములు రాబోతున్నాయి. అవి తగిన సమయం లో వెలుగులోకి వస్తాయి. ఇప్పుడు నేను ఈ విషయం ఇక్కడ వదలి ఉప ప్రధాన విషయానికి వస్తాను. దానిని ప్రియ రామ చంద్ర ఇప్పుడే బహిర్గతం చేసాడు. ప్రజలు దానిని ఆదేసింప బడినట్లుగా అభ్యసించాలి. నేను దానిని సంక్షిప్తంగా ప్రస్తావిస్తాను. ప్రకృతి మానసము యొక్క కార్య నిర్వహరణ లో ఖాళీగా ఏ స్థలమూ ఉండదు. ఎవరు ఎక్కడ ఉన్నారో అతడు ఆమె ఆ పరిధిలో పనిచేసి తీరాలి. ఒక వేళ అది మెరుగు పడితే దాని యొక్క మొత్తము క్షేత్రము క్షాళన అవుతుంది. అందువలన మన గమ్యము లేక అంతిమ ప్రయోజనము కల్గిన శక్తి తో ఆ మనస్సులో చొచ్చుకొని పోయే దృష్టిని పెట్టినట్లయితే అది ఉత్తమము. అప్పటికే చెడిపోయినట్టి ఆక్షేత్రమును కుడా దీనితో అత్యుత్తమం గా క్షాళన చేయుట మొదట పని. ఈ విధానము బాగా తగినట్టిదియని నేను భావిస్తున్నాను. ప్రతి పద్మము లోనూ ఈ స్థితియే నెలకొని యుంటుంది. మరియు ఈ శిక్షణా విధానమే ప్రతీ చోటా ప్రయోగించాలి. లేక పొతే వ్యక్తి హృదయానికి మాత్రమే ప్రాణాహుతిని ఇవ్వడం కొనసాగించ వచ్చును. అక్కడి నుండి అన్ని బిందువులూ తేజస్సును పొందుతాయి. అయినప్పటికీ ఈ విషయం లో నిస్సందేహముగా నెమ్మది యైన అభివృద్ది యనే సమస్య ఉంటుంది. లేకుంటే హృదయాన్ని కొంత దశ కు తీసుకొని వచ్చి ఇతర బిందువులు మొదలగునవి ఏవైతే అసలు సారాన్ని కల్గి ఉంటాయో వాటిని ఒక దాని తరువాత ఒకటిగా తీసుకొనవచ్చును."

TRANSMISSION ప్రసారము

ఆజ్ఞాచక్రం ద్వారా కాని, దానికి కొంచెం పైనుండి కాని ప్రాణాహుతిని ప్రసారము చేస్తే అభ్యాసి తేలికతనాన్ని అనుభవం చెందేట్లు చేస్తుంది. మానస సరోవరముకు ఎంతో పైన ఉన్న బిందువుపై ప్రాణాహుతి ప్రసార విషయంలో, అభ్యాసికి తేలికదనం అనుభవానికి రాదు కాని ఆ శక్తిని తట్టుకోలేనట్టయితే ఏదో ఒత్తినట్లు అనిపిస్తుంది. సూర్యుడు ఎల్లప్పుడు ప్రకాశించే ఆ ప్రదేశం మన జన్మస్థలం (మూలము). అక్కడ చీకటికి తావు లేదు. కాంతి కూడ అక్కడ నిష్క్రమిస్తుంది. మన యోగులు పొగను చూసి అగ్ని ఉందని చెప్పేటటువంటి తక్కువ స్థాయివారు కాదు. వారుపదార్థాన్ని నేరుగా చూస్తారు. నిజమైన సహజావస్థకు చేరుకున్న వ్యక్తి, ప్రతి వ్యక్తిగత ఆత్మ

యొక్క అసలు మార్గాన్ని ప్రకృతి పర్యవసానాన్ని తనయందే తెలుసుకొనగలడు. కొంచెం ఏకాగ్రత ఉంటే అది దీన్నంతటినీ వెల్లడిస్తుంది.

నీవు పూజను ప్రారంభించినందుకు భగవంతునికి ధన్యవాదాలు; లేనట్లయితే అది నాలోపమేనని నేను భావించి ఉండేవాడిని. ధ్యానాన్ని నీవు ఆరంభించినప్పుడు "నీటి బుడగకన్ను నీటి ముఖాన్ని త్వరలోనే చూస్తుంది" అని నేను గాఢంగా నమ్ముతాను. భగవంతుడు నీకు పట్టుదలను, నిలకడను ప్రసాదించు గాక! ఏదో ఒక విశేష శక్తి నీ దేహాన్ని ఆధీనంలోకి తీసికొని యితర శక్తులను అన్నిటిని ప్రక్కకు తొసివేస్తూ నీచే అభ్యాసాన్ని చేయిస్తోందని అంటున్నావు. దైవానుగ్రహం వలన నా ప్రాణాహుతిని స్వీకరించడం మొదలు పెట్టావు. నా ప్రార్థన యిప్పుడు ఫలప్రదమవుతోందని యిది నిరూపిస్తోంది. నీ ప్రగతికి యిదొక మంచి చిహ్నముగా భావించవచ్చు. అది ఆ విధంగా ఉన్నప్పుడు, నీవు తన్మయత్వ స్థితిని, తేలికతనాన్ని అనుభవించక పోవడానికి కారణం కనబడుట లేదు.

నా అనుభవం ప్రకారం అభావ స్థితికి సమానమైనటువంటి స్థితి రహిత స్థితినుండి వచ్చే సున్నిత ప్రాణాహుతి అభ్యాసిపై అద్భుత ప్రభావాన్ని చూపెడుతుందనే నిర్ణయానికి నేను వచ్చాను. భావావేశంతో యిచ్చే శక్తివంతమైన ప్రాణాహుతి ఆ విధంగా చేయజాలదు.

TRANSMISSION FOR ADVANCEMENT

ఎప్పుడు ఒక వ్యక్తిని పిండదేశము నుండి బ్రహ్మాండ మునకు తీసుకు వెళ్ళాల్సి ఉంటుందో, అప్పుడు, లయత్వ స్మృతి-ప్రవాహాన్ని, (సూరత్) పిండ దేశము నుండి

బ్రాహ్మ్ండములోనికి తెచ్చుకుటకు బదులుగా, బ్రహ్మ్డ మండలములోనే ఆ ప్రవాహాన్ని సృజించాలి. మరియు ఈ లయత్వ స్మృతి-ప్రవాహాలు రెండింటినీ ప్రక్క ప్రక్కనే వృద్ధి చెందేట్లు, వీలుకల్పించాలి మరియు ఇంకా మున్ముందుకు వెళ్ళాలి. భావన యొక్క ఒక అంచు పిండ దేశములో ఉంచి, ఆవలి అంచు బ్రహ్మ్ండ మండలము వైపునకు కేంద్రీ కరించాలి. పిండ మండలము వైపునకు కేంద్రీక రించ బడిన అంచునుండి, ప్రవాహములు, పిండ దేశపు, పంచ సూక్ష్మ బిందువులపై, ప్రసరింప చేయాలి. దీని ప్రయోజనం పిండ దేశము పరిపూర్ణ దశకు తీసుకు రాబడటము, మరియు బ్రహ్మ్ండము తెరువబడేట్లు చేయడము. ; మరియు రెండు మండలాలకు, ధృఢత్వము, ప్రక్క ప్రక్క – చేకూర్చడము. ఇదే విధానము ముందున్న బిందువులు మరియు మండలాలకు, ఒసంగవచ్చును.

TRANSMISSION FOR OTHERS

"ఎవరైనా ఒక వ్యక్తి వచ్చి ప్రాణాహుతికి కూర్చొని తన గమ్యమును చేరుకోవాలని ఆశిస్తాడో అతనికై కూడా ఓ విధానము ఉన్నది. ఈ విధానము సన్యాసులు చేస్తే మంచిది. విధానము ఇలా ఉంటుంది. ఉపవాసము మూడు రోజులు ఉండాలి. పూర్తిగా ఆహారం మానివేయాలి. నీరు మాత్రం తీసుకోవచ్చు. అవసరానికి తగినట్లు ఉప్పు, సోడా కొంత మేరకు వాడ వచ్చును. సువాసనలు, సెంట్లు సాధ్యమైనంత వరకు వాడరాదు. ఈ మూడు రోజులూ కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత వ్యక్తి శవాసనంలో పరుండాలి. ఒక ధృడ సంకల్పము చేసుకోవాలి --- 'భూమ' యొక్క స్థితి తన మెదడుతో సంబంధము కలిగి యుండి., అది తన హృదయం ప్రశాంత స్థితిలో దిగుచున్నదని సాధ్యమైనంత వరకూ ఈ ధ్యానము మూడు రోజులు చేయాలి. దాని తరువాత ఈ అభ్యాసము ఉదయము మరియు సాయంకాలము మరియు పెక్కుసార్లు (రాత్రింబగళ్ళు) మూడు నెలల పాటు చేయాలి. పవిత్ర భావనలు ఉండేట్లుగా ప్రయత్నించాలి. మూడు నెలల తరువాత మరల మూడు రోజులు వీలైతే వారం రోజులు ఉపవాసం చేయాలి. మరియు శవాసనంలో ధృడ సంకల్పము చేయాలి. హృదయం ఇప్పటికే నిండి పోయింది. మరియు ఇప్పుడు అదే దశ. భూమ యొక్క ప్రకాశము ఆత్మ బిందువు లోనికి

చొచ్చుకొని పోతున్నదని. ఎపుడు ఈ రెండు (హృదయం,ఆత్మ) సరియైనవో. అపుడు మూడు నెలల తరువాత మరల ఉపవాసము ఉండాలి. కనీసం మూడు రోజులు, ఎక్కువగా ఉండగల్గితే వారం రోజులు, ధృఢ కాయులైతే 15 రోజులు అవసరం. ఇదే ధృడ సంకల్పము. అగ్ని, ఆపైన 4, 5 బిందువులవద్ద కూడా చేయాలి. 5 వ బిందువు వద్ద అయితే ఉపవాసం 21 రోజులు ఉందాలి. అయినప్పటికి ధ్యానం ప్రతి రోజూ హృదయం వద్ద-నే చేయాలి. ధృడ సంకల్పము తో ఆ రోజు వరకూ, తపస్సు, సాధనతో ఏ ఏ బిందువులు నిండి నాయో అవన్నీ ఉపవాస దీక్ష రోజు వరకూ బిందువు నిండినవి యనియు, దివ్య ప్రకాశము, వర్షించుచున్నది భావన కలిగి ఉండాలి.

"ఎప్పుడు పిండదేశము ఈ విధానము వలన పరిపూర్ణత్వము పొందుతుందో, అపుడు ఆ వ్యక్తి బ్రహ్మాండ మండలం పై దృష్టి పెట్టవచ్చును. కాని అది భిన్నత్వమైనట్టిది. ఆ పద్ధతి శక్తి నంతటిని, పిండదేశపు, లాగివేసి, ఆ పై తన పిండ మనస్సును, బ్రహ్మాండ మానసంలో నెలకొల్పాలి మరియు అక్కడనుండి నేరుగా శక్తిని పొందాలి. అపుడు ఈ విధానం ఆ పైదశలకు.... అనగా బ్రహ్మాండాతీత మరియు ఇంకా ఇంకా అలా ముందుకు చేయవచ్చును."

ఈ విధానం బ్రహ్మాండ మండలంలో అనంత శబ్దాన్ని స్పందింప చేయునట్లుగా ధృడ సంకల్పం చేయడం మరియు ఆ ప్రతి ధ్వని హృదయంలోనికి పంపించడం. ఈ భావన ఏది ఏమైనా ఒక దాని తరువాత ఒకటిగా స్వల్ప వ్యవ ధుల్లో చేయాలి. శక్తి సృష్టింపబడిన దానికి అనుగుణంగా భావన చేయాలి. ఏ బిందువు వద్ద అయిననూ దాని ప్రతిధ్వనిని ప్రవేశపెడితే అనంత శబ్దం వెంఠనే జాగ్రుత మవ్వడం ఆరంభమవుతుంది. అయినప్పటికీ నేను ఈ విధానాన్ని నిషేధిస్తున్నాను. (శాశ్వత శబ్దం – అనంతవాణి స్పందన గూర్చి). సామాన్యంగా సరియైన బ్రహ్మచర్యం స్థిర పడేవరకూ".

TRANSMISSION METHODS

The new method నూతన విధానం

నూతన విధానం ఎలా ఉంది ? మొట్ట మొదట పిండ దేశమందలి బిందువులు సంకల్పబలంతో నిర్మలీ కరణ చేయబడాలి. అప్పుడు అభ్యాసి ఎంత మేర తీసుకువెళ్ళాలో

అంతవరకు బిందువులు, ప్రాంతములు బ్రహ్మాండ మండలానికి చెందినవి నిర్మలీ కరణ చేయ బడాలి. దాని తరువాత సహజ విధంగా పిండ మండలం వికసింప చేయబడాలి. అలాగే ముందు బిందువులు బ్రహ్మాండం మరియు దానికి ఆవలి వాటిని కూడా సహజ విధంగా వికసింపచేయాలి. ఒకే సమయంలో రెండింటి పైనా కేంద్రీకరిస్తే పిండ దేశపు మరియు తదుపరి దశలు పరిపూర్ణత్వం పక్కపక్కనే పొందుతాయి. ఈ విధానానికి తప్పక బ్రహ్మచర్యము అవసరం మరియు మెదడు తగినంత దృఢంగా ఉండాలి.

రెండవ పద్ధతి ఏమంటే అభ్యాసి యొక్క హృదయము మెదడుల దృఢత్వపుస్థితికి అనుగుణముగా బిందువులను వికసింప చేయడం. కానీ ఈ అంచనా ప్రతి వ్యక్తిలోనూ ఉండదు. అందుకే ప్రతి వారు ఈ విధానాన్ని ఉపయోగించి ఆరంభింపలేరు. అది అతనికి అంటే రామచంద్రకు మాత్రమే చెల్లుతుంది.

Method of Awakening జాగృత విధానం

విధానం ఇది: హృదయానికి ప్రాణాహుతి ప్రసారం చేసేటప్పుడు బ్రహ్మాండ మరియు పరబ్రహ్మాండ ప్రాంతములు కూడా జాగృతం అవుతున్నాయి అనే భావన చేయాలి. హృదయపు అత్యున్నత పరిమితి వరకు ఇది చేరుతుంది. ఏ బిందువు లేక మండలపు సూక్ష్మత్వాన్ని భావనలో తీసుకున్నామో అది చిగురిస్తుంది. మరియు మార్గము స్పష్టమవుతుంది. ఉదాహరణకు బ్రహ్మాండ మండలము తెరువబడ వలననే భావన తీసుకుంటే భావన ఆ పరిమితి వరకు చేరుతుంది. దానికి క్రింద ఉన్న అన్ని బిందువులపై తేజస్సు ప్రసరింపచేస్తుంది మరియు ఇది ఎప్పుడూ మార్గాన్ని సుగమం చేస్తుంది. ప్రతి శిక్షకుడు ప్రధమ పేజీలో వ్రాయవలసిన విధానము ఇది. ఈ విధానం అభ్యాసిని ఉన్నత బిందువు వరకు తీసుకు వెళుతుంది. మరియు దానికి ముందు ఉన్న విధానం నా పరిశోధన. రహస్యంగా ఉంచబడింది. రామచంద్ర దానిని అవగాహన చేసుకున్నాడు. కాని నేను దానిని పరిపూర్ణంగా వెల్లడి కావడానికి సమ్మతింపలేదు. ఎందుకంటే అతడు దానిని అందరికి వ్యక్తం చేయకుండా ఉండటానికి. అది ప్రతి బిందువు పూర్తిగా వికసించడానికి ఉపయోగపడే విధానము. దానిని ఉపయోగించే వ్యక్తి ఒక నిశ్చయమైన భావన

చేయాలి. తన హృదయంలో స్థిర బిందువు ఆవల జాగృతం జరగకుండా చూడాలి. శిక్షకుని చేరిక పరిమితి వరకు అది సాయం చేస్తుంది. రామచంద్ర ఎలా 'కూర్చ' పడ్డాడో అదంతా నా కార్యమే కాకుండా అతని కృషి కూడా ఉన్నది. నాకు ఒక ప్రత్యేకత - సామర్థ్యం ఉన్నది. నేను పనిని పూర్తిచేయుటకు జాగృదావస్థ నుండి స్వప్న అవస్థకు వరకు తీసుకు వెళ్లే వాడిని. జాగ్రదావస్థలో నేను పూర్తి చేయలేని దానిని స్వప్నావస్థలో ముగించే వాడిని.

Method of Control

ప్రియ రామచంద్ర నాకు ఒక విధానము సూచించాడు. అది ఎంతో సూక్ష్మం గా ఉంది. అది ప్రాణాహుతి లో హెచ్చు తగ్గుల వల్ల ఉత్పన్నమయ్యే పెక్కు సమస్యలకు పరిష్కారం తెచ్చినది. ధృవ అధిపతికి లేక అత్యుత్తమ దశ పొందిన వ్యక్తి జిజ్ఞాసి సామర్థ్యము కంటే ఎక్కువగా ప్రసాదింపబడిన ప్రాణాహుతి రామచంద్రకు బదిలీ అవ్వాలనే భావన చేసుకోవాలి. మరియు అది, సరిగ్గా ప్రసాదించబడినది, సాధకునికి కొద్దికొద్దిగా చొప్పున మొత్తం ఇముడ్చు కోవడం అవుతున్నది మరియు గ్రహింప బడుతున్నది. ఈ రెండు భావనలు కలిసి మెలిసి ఉండాలి. ప్రతి ధ్రువుడు సునిశితత్వం పెంచు కోవడానికి ప్రయత్నించాలి.

From The Point of Heart

ఏదైనా ఒక నిర్దిష్టమైన బిందువును నిర్మలీకరణ చేయాలంటే ప్రాణాహుతి ని ఆ బిందువు నుండి ఇవ్వాలి. సాధకుని ఏ దశ నుండి అయినా దాటించాలను కుంటే ప్రాణాహుతిని హృదయ బిందువునుండి ఇవ్వాలి.

Transmission -Method

"ఎప్పుడైతే ఒకవ్యక్తి ప్రశిక్షకుని ముందు ప్రాణాహుతికై కూర్చుంటాడో, అతడు మొదట సాధకుని హృదయాన్ని నిర్మలీకరణ చేయాలి. అపుడు అన్ని బిందువులూ కాస్తంత నిర్మలీకరణ చేయబడాలి. సాధనకు అడ్డంకులు కల్గించే భౌతిక లోపాలు తొలగింపబడాలి. నా ఉద్దేశ్యము బిందువులన్నీ పూర్ణంగా వికసింపబడేంత వరకూ నిర్మలీకరణ చేయాలని కాదు. కాని మార్గములో అడ్డు వచ్చే దుమ్ము, ధూళి తోలగించుటయే ! దాని తరువాత సాధకుని యొక్క

మెదడు యొక్క సూక్ష్మ ప్రవాహము, అతని హృదయానికి మళ్ళింప చేసి మరియు ఈ ప్రవాహము, కొంత మేర పవిత్ర మొనర్చి., తరువాత సాధకుని కారణదేహమునకు, అనుసంధింప చేయాలి. అప్పుడు శిక్షకుడు తాను సాధకునిలో ఏమి చొప్పింప చేయదలచాడో దానిని బీజ రూపంలో అభ్యాసీ కారణ దేహములోనికి ప్రవేశ పెట్టాలి. మరియు కారణ దేహపు అరలు సరియైన విధంగా, గాఢంగా (లోతుగా) తయారు చేయాలి. (బీజరూపంలో ప్రవేశ పెట్టినవి ఉండేట్లుగా) ప్రభావము కారణ దేహము నుండి వృద్ధి చెందుతుంది. అందుచే కారణ దేహములో ఏదైతే బీజ రూపంలో ఉంటుందో అది అనుభవింపవలసిన భోగ రూపంగా అవతరిస్తుంది (దిగివస్తుంది). కాని నేను మరల ఇద చెప్తున్నాను.ఇదిసామాన్య మైన వ్యక్తికి సాధ్యమయ్యే పని కాదు."

Counteracting Method – of ILL Effects

"ఈ విధానానికి వ్యతిరేక విధానము కూడా ఉంది. పైన చెప్పిన విధానాన్ని ఎవరైనా సిగ్గు, ఎగ్గులు లేకుండా లేక ఇంద్రియ సంబంధిత లోభంతో లేక తాను ఇతరులతో పూజింప బడవలెనని అనుసరిస్తే ఈ సాధనా ప్రభావము తొలగింపబడ వచ్చును. ప్రతికూల విధానము ఇలా ఉంటుంది. (చెడకొట్టబడిన) సాధకుని కారణ దేహము బ్రహ్మాండ మండలపు కారణ దేహమునకు అనుసంధింపబడాలి. బ్రహ్మాండ మండలమునకు ఉన్న మార్గాన్ని శుభ్ర పరచిన తరువాత సూక్ష్మ-బ్రహ్మాండ లోకములో ఆ నిర్దిష్టమైన లోటు తీసి వేయవలసినదిగా పథకము వేయాలి. సంబంధిత వ్యక్తి చేరిక బ్రహ్మాండము వరకూ ఉంటే ప్రతికూల చర్యకు ఇంకా ఉన్నత స్థాయిని తీసుకోవాలి. ప్రతీ వారికీ అంత వరకూ చేరిక ఉండదు."

For Improving Character

“ఈ విధానంలో ఇతర వ్యక్తి యొక్క సూక్ష్మ దేహం, వ్యక్తి తన భావనలో తీసుకోవాలి; మరియు దేహపు కణములు నిలిచి ఉండేట్లు చూడాలి. భావనలోనికి తీసుకోవడం అనడంలో నా ఉద్దేశ్యం ప్రాణాహుతి ప్రసారం చేయడం జిజ్ఞాసువులో ఏమేమి నైతిక లక్షణములు శిక్షకుడు ప్రవేశ పెట్టాలను కుంటాడో అవి అతనిలో ప్రవేశ పెట్టాలి. ఇది ఏమైనప్పటికి మొదట సిట్టింగులోనే ప్రవేశ

పెట్టడానికి ప్రయత్నించ రాదు. అంతరంగం నుండి, అది చేయుటకై ప్రకాశం పొందిన తరువాతనే చేయ బడాలి.

Method Of Connection – For Best Results

"విధానం ఇలా ఉంది: ఏ వ్యక్తి కైతే అత్యుత్తమ, అసమాంతర శిక్షణ ఇవ్వబడాలని ఉంటుందో ఆ వ్యక్తి యొక్క అనుసంధానము తన స్వీయ హృదయంతో స్థిర పరచు కోవాలి; తన స్వీయ భావనా అనుసంధానముతో కూడిన దానిని అసలు భాండాగారములో మునక వేయించాలి. ఒకవేళ ఉన్నతర స్థితి తీసుకురావాలని ఆశిస్తే ఆవ్యక్తితో స్థిర పర్చబడిన తన స్వీయ అనుసంధానమును, తన స్వీయ హృదయంపై లాగుకుని మరియు ఆ విషయం యొక్క సూత్రం అచట అడుగు పెట్టేట్లు చేయాలి. అలా అసలు కృప యొక్క ఊట ఎవరి సూత్రము అక్కడకు తేబడిందో ఊరుతూ (స్రవిచడం) ఉంటుంది. మరియు అసలు కృప యొక్క ప్రయోజనం నిరంతరం లభ్య మౌతుంటుంది.

Method of Yatra

" రామచంద్ర ఈ విధానమును మెరుగు పర్చాడు., మరియు అది చిన్న విషయమే – ఎచట గురుదేవుల దశ నెలకొని ఉన్నదో అక్కడ సూత్రమును స్థిర పరచి ఉంచాలి. ఇచట గురుదేవులు అంటే నేను కాదు ఎవరైతే ఈ విధానం ఉపయోగిస్తున్నారో వారని! నాకై నేనే ఈ విషయం గూర్చి ఎఱుకలో ఉన్నాను. మరియు నేను ఈ విధానం ప్రియ రామచంద్ర విషయంలో ఉపయోగించాను. అప్పుడు , అతడు నాకు వ్రాసాడు. తన దినచర్య గురుదేవులు ప్రవాహం తన హృదయంపై 24 గంటలు వస్తున్నది. ఈ చిట్ట చివరి విధానం సామాన్యంగా నిషేధింప బడాలి. ఈ విధానం వినియోగించే వ్యక్తి నాచేత ధృవ పరచుకోవాల్సి ఉంటుంది. అతడు మరింత మెరుగు పరచాడు దీనిని. ఏదైనా పద్మములు జాగృతం చేయాలన్నా లేక కృపతో నింపబడాలన్నా తన స్వీయ భావనా ప్రవాహమును ఏ వ్యక్తి పైన అయితే ఈ విధానం ప్రయోగింప బడుతుందో ఆ వ్యక్తి యొక్క భావనా ప్రవాహంతో కలిపి , ఆ నిర్దిష్ట మైన పద్మంపై తీసుకు రావాలి. మరియు అపుడు అతడిని అచట వదలాలి. తన స్వీయ భావన వెనుకు తీసుకు రావాలి. "

To A New Entrant

ప్రశ్న: కొత్తగా చేరే వారికి ప్రాణాహుతి ఎలా ఇవ్వాలి.

జవాబు: : "సముద్ర కెరటం వలె ఒకేసారి కాకుండా, హృదయముపై ఒక బిందువును గుర్తించుకొని ప్రాణాహుతి ధారను సున్నితంగా ప్రసరింపచేయవలెను. ప్రాణాహుతి ధారను అవసరమునకు తగు రీతిగా పెంచవలెను".

Method To Exclude

ఎవరి నుండి ప్రాణాహుతిని పొందడం ఇష్టం లేదో ఆ వ్యక్తిని కలవ కుండా ఉండటమే మంచిది. ఒకవేళ నీవు స్వయంగా ఫలానా వక్తికి ప్రాణహుతి స్వీకరింకుడ చేయలి అంటే అది ఊహాత్మక గోడ వలన సాధించబడుతుంది.

Satsang – Procedure

నిర్వహణలో పెద్ద సముహమునకు (గుంపునకు) ప్రాణాహుతి నివ్వడంలో ఎంతటి సులభ విధానము కనిపెట్టబడినది' అందరి మనస్సులు త్రాళ్లవలె లాగి ఒక్క స్థానంలోనే స్థిరపరచాలి. ఈ స్థానమున దృఢ సంకల్పముతో ప్రాణాహుతి నిలిస్తే చాలా మంది ప్రజల మనస్సులు నిలుపుదల దశకు వచ్చినట్టు చూడవచ్చును. మరియు వారిలో ఎవరు ఈ ప్రభావము నుండి మినహాయింపు పొందుట అసాధ్యము. స్థిరపరచ బడ్డ బిందువు వద్ద వ్యక్తి తన స్వీయ ధృడ సంకల్ప బలము తో, ఏక దృష్టితో ఎంత పదునుగా ప్రాణాహుతిని ఇస్తాడో అంత ప్రభావం చురుకుగా ఉంటుంది. ఇది ఈ ప్రాణాహుతిలో మొదటి దశ. ఇప్పుడు రెండవ భాగము మొదలవుతుంది. వినండి ! ఈ మనస్సులు ఏవైతే తాళ్ల వల్లే పైకి లాగబడి ఒక స్థానంలో స్థిర పరచబడినవో అవి పైకి కనబడిన పెద్ద సమూహములోని వారి ఆలోచనలపై సూక్ష్మ ప్రభావం ఉంటుంది. ఈ ప్రవాహము ఉన్నతమైన ప్రవాహమునకు కలుపబడి, ఆ బంధము అనంతములో కోల్పోయినట్లయిన అక్కడి నుండి శక్తిని కేంద్రీకరించితే అప్పుడు ప్రాణాహుతి నిచ్చే వ్యక్తి అదుపు ఉన్న వాడు అయితే మనస్సులు ధ్వంసము అయ్యే ప్రమాదము ఉంది. ఈ విధానమును ప్రయోగించగలిగే ఆవకాశము ఉన్నట్లయితే వ్యక్తి ఎవరైతే పర్యవేక్షకుని చేత అలాంటిది శక్తి

ప్రసాదింపబడి ఉంటారో అతడు లేక ఆమె తన హోదా మరియు సంకల్పమును పూర్తి బలముతో కేంద్రీకరించడం నుండి దూరంగా ఉండాలి. అది అవసరమైనంత మేర ఉపయోగించాలి.

Sensitivity – Development

ఎప్పుడు ఒక వ్యక్తి యొక్క నిశితత్వం, అభివృద్ధి చేయవలెననే కోర్కె కలిగిందో, అప్పుడు మొదటగా ఒక మినుకు మినుకు నక్షత్రం ఆ వ్యక్తి హృదయంలో ప్రవేశ పెట్టబడినదనే ధృఢ భావన, స్థిర పరచుకోవాలి. మరియు ఆ నక్షత్రం యొక్క ప్రకాశ తత్వం, పొందేంతగా దాని సునిశిత తేజస్సును తన స్వీయ సంకల్పంచే ఉత్తేజ పరచాలి. అప్పుడు ఆ తేజస్సును ఆ వ్యక్తి హృదయంతా విస్తరింప చేయాలి. మరియు ఆ నక్షత్రం యొక్క సంబంధం, మెదడుతో వ్యవస్థీ కరింప చేయాలి. కొద్ది రోజులు ఇది అప్పుడప్పుడు చేస్తుండాలి., అది శాశ్వత రూపు దాల్చే వరకు. అది ఇంకా పదునెక్కాలి (షార్ప్) అని తలంచితే, నక్షత్రం బదులు సూర్యుణ్ణి స్థిర భావన చేయాలి. ఏదేమైన ప్పటికినీ నేను దీనిని, కొన్ని ప్రత్యేక సందర్భాలలో తప్ప అనుమతించను. అదీ ఎవరైతే నాతో గాని ఋషి పెద్దలతో గానీ ఎంతో గాఢంగా సంబంధం నెలకొల్పుకుని ఉండి, ఈ విషయంలో వెలుగు ప్రసరింప చేయుట, మరియు అనుజ్ఞ ఒసంగుట, మొదలగు వాటిని పొందగలిగే వ్యక్తికే దీనిని, అంచనా వేయగలిగే శక్తి ఉంటుంది. ఈ స్థితి అవతార పురుషులకు, మాత్రమే లభ్యము. అందుచే అది సామాన్యంగా కఠినంగానిషేధింపబడినది. చంద్రుని యొక్క భావన ఎన్నడూ స్థిర పరచు కోరాదు. అది వేడిని తగ్గించి మందకొండి తనాన్ని సృజిస్తుంది. ఎక్కువ ముందు జాగ్రత్త మరియు ఖచ్చిత మైన, అంచనా వేయటం అవసరం, సూర్య భావన స్థిర పరచు కోవడానికి కూడా. నా నుండి అనుజ్ఞ పొదితేతప్ప ఈ సాధనలు వేటినైనా ఉపయోగించుటను, నేను కఠినంగా నిషేధిస్తున్నాను. ఈ సాధనకు (తారకు) అవసరమైన ప్రత్యేక విషయం ఏమంటే, ఈ అభ్యాసం ప్రయోగించే వ్యక్తి యొక్క ఇంద్రియ తత్వములు, నిద్రాణిత దశకు వచ్చి యుండాలి. మరియు ఈ సంధర్భానికి బాగా తగినట్టి వ్యక్తి ఎవరంటే ఈ దశలో శాశ్వత తత్వం సాధించిన వ్యక్తి. మరియు ఎప్పుడు భావన చేసినా కూడా అతనికి ఇంద్రియ తత్వములు లేనట్లుగా ఉండాలి. మరియు ఏ విధమైన అనుభవమూ తలెత్తరాదు.

ఇతరుల విషయంలో చాలా ప్రత్యేక వ్యక్తులు, ఏ వ్యవధి కాలంలో నైనా సరే, తను ఇంద్రియత్వములను, నిద్రాణిత మొనర్చిన వారు ఈ విధానం ఇతరులపై ప్రయోగింప వచ్చును. కాని వారు అది ఆ వ్యవధిలోనే చేయాలి. అప్పాటికీ కూడా నేను ఈ విధానం వినియోగించడం నిషేధించాను.

Sensuality – Control

ఇది నూతన రకము అయిన ప్రాణాహుతి ఇది. ఎవరికైతే ప్రాణాహుతి ఇవ్వబడుతుందో అతని ఇంద్రియాలపై తను కోల్పోయిన ఇంద్రియ ప్రవృత్తిని కేంద్రీ కరించడంలోఉంది. అయినప్పటికీ ఈ నూతన కౌశల్యాన్ని ప్రయోగించే ముందుగా, ఎవరికి ప్రాణాహుతిని ఇస్తున్నారో అతని ఇంద్రియ ప్రవృత్తులు క్షాళన చేయ బడాలి. ఈ పద్ధతిని అమలులో పెట్టవలయును మరియు ప్రియ రామచంద్ర దీనికి పరిశోధకునిగా భావింపవలెను."

Special Transmission Techniques

మూలము యొక్క క్షోభ వెనుక యున్న స్థితిలో నీకు నీవుగా లయమొంది ప్రాణాహుతినిచ్చినచో, అత్యద్భుతమైన ప్రభావముండును. కాని ఈ పద్ధతి ప్రతి వారు చేయలేరు.) రామచంద్ర ఇప్పుడే ఈ విధానానికి మరింత మెరుగు పరచే ప్రభావము కలుగ చేసాడు. మానవునిలో ఉన్నట్టి క్షోభలో నిమగ్నమై యున్న అణువుల అంధకారమును మొదట తీసివేయాలి. దాని పై ప్రకాశము దానిని ఓ రకమైన పదార్ధమని పేర్కొన వచ్చును.. దానిని కూడా తీసి వేయవలెను. కాని నిర్మాణపు ఆకృతిని అన్ని వేళలా భద్రంగా ఉంచాలి. మూడవ దశ మరింత ఉత్తమ మైనట్టిది. చెప్పుకో దగినట్టిది. ఇప్పుడే అతని భావనకు తట్టింది. ఆ విధానములో ఉన్నదే మంటే ప్రకాశపు భావాన్ని కూడా ఏదైతే అణువుల్లో పరిణామ క్రమంలో గ్రాహింపబడి ఉన్నదో దానిని తొలగించ వలెను. ఇప్పుడు అచట పవిత్రత ఉన్నది. ఆ బిందువునకు ఋషులు మరియు యోగులే చేరుకున్నారు. ఎన్నో ఏండ్లు పూజలు ప్రార్ధనలు అభ్యసించి నప్పటికీ ఆ బిందువు ఇంకనూ సుదూరంగానే ఉంటున్నది. ఈ విధానము ద్వారా సాధకుడు., చేరుటకు కష్ట సాధ్యమైన ఆ స్థలములో తన మొదటి అడుగును వేయ గల్గుతాడు.

వేదాలలో పురాణాల్లో ఏ శ్లోకాలైతే ప్రశంసించ బడ్డవో మరియు ఊర్ధ్వ గమనానికి విలువైనవిగా వర్ణింప బడ్డాయో అవి మొట్ట మొదట ప్రాణాహుతిలోనే స్పష్ట మౌతాయి. ఆ బిందువు ఏమిటి ? ఇస్లాంలోని అత్యున్నత కృపను పొందిన సూఫీ యోగులు., దానిని పవిత్రత మరియు పుణ్యమండలమని పేరిడిరి. (ఆలం-ఏ-ఖుద్సా). మరియు మన స్వీయ (హిందూ) గ్రంధాలలో ఇది అవ్యక్త గతి లేక మాయా రహిత దశ యని తెలియ జేయ బడినది. ఈ విధానాలు ప్రయోగింప బడితే మాయా గ్రంధులు చెదిరి పోవుట ఆరంభ మౌతుంది. యాత్ర ఆరంభానికై,ఇప్పటి వరకూ ఈ విధానం ఎవ్వరి భావనకు తట్టలేదు. ఇది అన్ని కష్టాలు కరిగి పోయేట్లు చేస్తుంది. మరియు శిష్యుడు ఎంతో శ్రమను తగ్గించుకో గలుగు తాడు. ఈ విధానం నిరంతర సాధనగా చేపట్టితే నా భాగ్యానికి ప్రాప్తించిన స్థితి సులభంగా సాధింప బడుతుంది.

ప్రత్యేక-ఆదేశము: మూడవ దశకు చెందిన ప్రాణాహుతిని తరువాత దశలో ప్రవేశ పెట్ట బడవలెను. మొదటి దాని గురించి సామాన్య మైన అనుజ్ఞ ఉంది. మరియు రెండవ దాని గురించి, ప్రత్యేక మైన వారికి మాత్రమే అనుమతించ బడింది.

ఆజ్ఞ:

ఈ రోజుల్లో మనస్సు చాలా అవిశ్రాంతంగా ఉంటున్నది. మరియు దానికి అను గుణంగానే వాతావరణము ఏర్పరచ బడి ఉంటున్నది. అందుచే చిత్త వృత్తులు శాంతిని పొందలేకున్నవి. అందువల్ల నేను ఎవరైతే సమర్ధులో నా వారసులలో (ఆధ్యాత్మిక-సంతానం) వారిని మొట్టమొదట ఈ చిత్తవృత్తులపై అదుపును అభ్యసించమని ఆదేశిస్తున్నాను. సామాన్యంగా ఎవరికైతే ఏ ఏ బిందువుల వద్ద ఎంత బలాన్ని ఉపయోగించాలో లేక ఈ విధాల ద్వారా ఏఏ అభ్యాసాలు చేయాలో ఈ అవగాహన తగినంత లేనివారు. వారిని నేను హృదయపు సూక్ష్మ ఔన్నత్యాన్ని స్వీకరింపమని అడుగు తున్నాను. కాని ప్రతి బిందువునూ క్షాళన చేస్తుండ వలెను, ఇప్పటివలె."

Universal Love-Development

"ఎచ్చట అన్ని అస్థిత్వాలు నాస్తి(noon-entities) అవుతాయో మరియు ఏకత్వమే-ఏకత్వమై ఉన్నట్లు కనబడుతుందో అచ్చట విశ్వప్రేమ ఉంటుంది. ఎప్పుడు ఈ స్థితి వృద్ధి చెందుతుందో అప్పుడు మరియు ఒక వ్యక్తి దానిని ఉత్తేజపరచాలనుకుంటే అప్పుడు అతడు తనను అందులో కలుపుకొని దానిని తనకు అప్పుడు ఆపాదించు కోవాలి లేక దానిని అనుసరించాలి. దీనికి ముందు ఎవరైనా ఆ స్థితిని ఉత్తేజ పరచడం చేస్తే, ఉదాహరణకు అతడు పదిమంది పై ప్రేమ సృష్టించుకొంటే 20 మంది మిగిలి ఉంటారు. ఇంతకు ముందు ఉన్న స్థితికి పదును పెట్టాలనుకుంటే వ్యక్తి తనను కలుపుకొని ఉన్న స్థితిని ప్రేమ మరియు ప్రేమ పూర్వకమైనదిగా మాత్రమే తలంచాలి. ఘటన దృశ్యమాన మైనది. దానిని మాటల్లో వర్ణించడం చాలా కష్టం.

Ganga – Jamuna Transmission

రామచంద్ర ప్రియతమునిచే ఒక విధమైన నూతన ప్రాణాహుతి విధానము ఆరంభమవుతుందని అది గంగా-జముని అని పిలవబడుతుంది. అనగా నా యొక్క మరియు శ్రీకృష్ణ భగవానుని ప్రాణాహుతి యొక్క మిళితము.

[లాలాజీ సాహెబు గంగా తీర వాసి, ఫతేఘర్, ఉత్తర ప్రదేశ్. - శ్రీ కృష్ణ భగవానులు యమునా తీరవాసి, మధుర. అందుచే వారి 'సమ్మిళిత-శక్తి - గంగా-జముని' అని 'ఆ పవిత్ర నామం' తీసుకోబడినది]

గంగా జముని ప్రాణాహుతి అని పేర్కొనడం లో నా ఉద్దేశ్యము రెండు మూలకములూ మిళితముగా వెళుతున్న వనియూ లేక నీవు 'నా మరియు ఆయన - శ్రీ కృష్ణ ప్రభువు ప్రవాహములు' మిళితమై ఉంటాయి అని అనవచ్చు. ప్రపంచమంతయు నీతో తేజ మయం అవుతుంది. దాని ప్రశంస ప్రజలను నీ భౌతిక దేహత్యాగం తర్వాత చేరుతుంది."

TRANSMISSION – TECHNIQUES ప్రసార సాంకేతికతలు

ప్రాణాహుతి అనగా మానవ పరిణమమునకు దైవశక్తిని ఉపయోగించుట. మేధావుల ప్రకారముగ మానవుడు ఒక సాంఘిక జంతువు. అనగా మనిషిలో జంతుత్వమున్నదని అర్థము. ఆ పరిణామ క్రమములో సాంఘిక జంతువు, జంతువుకు అతీతముగను, అతీతజంతువు నుండి మనిషిగను , మనిషి నుండి మనిషి వెనుక ఉన్న మనిషిగను మార్పు చెందును. ఇది ప్రాణాహుతి వలన సంభవించు మానవ పరిణామ క్రమము. మనసు యొక్క స్వభావములు మార్పు చెందును. ప్రతి విషయమును అతను, సక్రమమైన పద్ధతిలో చేయనారంభించును. అతని శక్తులను సరియైన విధముగ ఉపయోగించుట నేర్చుకొనును. మనను సుశిక్షితమై చివరగా దైవత్వమును పొందును.ప్రాణాహుతి అటువంటి గొప్ప ఫలితము ఇచ్చును. యీ లక్ష్యము సాధించుటకే యీ ప్రాణాహుతి సాధనము ను ఉపయోగింతుము. ప్రాణాహుతి వలన ప్రతి పరిణామ దశలోను దైవత్వము తొంగి చూచును. చివరగా దైవముగ మారుటలో (దైవత్వమును పొందుటలో) అంతమొందును.

TRANSCIENCY మార్పులేని స్థితి

సంఘటనలు వస్తుంటాయి, పోతుంటాయి, కాని మనం మాత్రం మార్పు లేకుండా అట్లే వుంటాము. మనలను మనము నిశితంగా పరిశోధన చేసుకుంటే అందులో మార్పులేని స్థితి ఉందని గమనిస్తాము. అయితే, మనకు ఇష్టమున్నా లేకపోయినా, మార్పు చెందేదానితో కూడ మనకు సంబంధం ఉంది. ఇవి రెండూ కూడా మనకు బంధనములే. ప్రశాంత జీవితం గడపాలనుకుంటే మనం వీటన్నింటికి అతీతంగా ఎదగవలసి వుంది. మన సంస్థలోని పద్ధతిని శ్రద్ధతో సాధనచేస్తే, ఈ ఫలితాలను అది తప్పక అందిస్తుంది.

TRANSFORMATION పరివర్తన

అరుచిలో ఒక ప్రత్యేకమైన వింత రుచి ఒకటి వుంది. ప్రతి ఒక్కడు దుఃఖాలలో కనీసం కొంత వరకైన చిక్కుకొని వున్నాడు. వాటిని అలక్ష్యం చేస్తూ అన్ని పరిస్థితుల్లోను తృప్తులుగాను, సంతుష్టులుగాను వుండడానికి ప్రయత్నించే వారే ఉంటారు. దానికి గల ఏకైక మార్గం ప్రేమానురాగ భావాలతో కేవలం ఆనందంగా ఆ మహాశక్తిలో ఆత్మను నిమగ్నం చేసుకోవడం. అనవసరపు విషయాలను కుక్కల మొరుగుగా పరిగణించవచ్చు. అప్పుడు అతనిలో ప్రతీది మితత్వస్థితిని, సమత్వ స్థితిని దాల్చి క్రమబద్ధ మవడం ప్రారంభిస్తుంది.

"మానవ పరిణామము" అనే పదంలో యిమిడి వున్న సరైన అర్థం యిదే.

సాధారణంగా ప్రజలు, ప్రారంభదశలో, తమ మానసిక చర్యల నిలుపుదలను లక్ష్యంగా ఏర్పరచుకుంటారు. ఇంద్రియాలకు అతీతంగానున్న మహాశక్తితో లేక పరిమితులను అధిగమించిన వ్యక్తితో అభ్యాసి సంబంధం ఏర్పరచుకుంటే, దీనిని సులభంగా పొందవచ్చు.

అట్టి మహావ్యక్తితో మనము భక్తి ప్రేమలచేత అనుసంధించుకొని, సరియైన పద్ధతిలో సాధన (ధ్యానం) చేస్తే, తగిన విధంగా పరివర్తన చెందడం ప్రారంభిస్తాము. క్లుప్తంగా చెప్పాలంటే, మనలను పరిమితులకు, ఉద్రేకాలకు కట్టిపడవేసే బంధనాలను మనము ఒక్కొటొక్కటిగా తెంపివేయవలసివున్నది.

పరమాత్మ కృపవలన ప్రపంచానికి, మానవులకందరకు శాంతిభద్రతలు నొసంగు గాక!

Transformation - Particles పరివర్తన - అణువులు

నీవు శాస్త్రవేత్తవు కావున దేహంలోని అణువులు నిరంతరం తయారవుతూ, నశిస్తూ ఉంటాయని అంగీకరించాల్సి వస్తుంది. అందువలన మనలో నిత్యం క్రొత్త అణువులు నిర్మాణం అవుతున్నాయని అర్థమవుతుంది. మనం అణువులను ప్రేమానురాగంతో నింపితే, అవి ఆ ప్రభావాన్ని గ్రహించి క్రొత్తగా రూపొందుతాయి. ఆ విధంగ మన అస్తిత్వము అంతా కూడా

సంపూర్ణంగ మారే సమయము రావచ్చు. నిజానికి పరివర్తన లేక సంపూర్ణ పరిణామం అంటే అదే. పాత అణువుల స్థానంలో వచ్చిన కొత్త అణువులు ప్రేమయొక్క ప్రభావంతో నిండి ఉండడం వలన అవి ఖచ్చితంగ యింకా మేలైనవి, శ్రేష్ఠమైనవి. కాని దానితోపాటు అస్తిత్వ భావాన్ని కూడ మనస్సు నుండి పూర్తిగా కడిగి వేయాలి. దీనిని అర్థం చేసికోడానికి కొంచెం కష్టమైనప్పటికీ సాధించి పొందడం అంత కష్టం కాదు.పూర్తిగ కడిగి వేయాలి. దీనిని అర్థం చేసికోడానికి కొంచెం కష్టమైనప్పటికి సాధించి పొందడం అంత కష్టం కాదు. అందుకు సరియైన క్షేత్రం అవసరం. బాగా ఎరువులు వేసి సారవంతం చేయబడిన క్షేత్రంలో అందమైన మొక్కలు ఎంతో బాగా పెరుగుతాయి. అదేవిధంగా మనల్ని శూన్యం (negate) చేసుకొన్నప్పుడు, మొక్క క్రమంగా ఏపుగా పెరగడానికి క్షేత్రం అనుకూలమవుతుంది.

TRAVEL ప్రయాణం

సాక్షాత్కార మార్గంలో ప్రయాణీకులు తేలికగా ప్రయాణించాలని సూచించారు. సంస్కారాలతో భారంతో ఉంటే స్వంత సంస్కారాలు బరువు రూపంలో భారంగా ప్రయాణంలో ముందుకు సాగడానికి ఉంటాయి. అనుకూలమైన ప్రయాణం కోసం సంస్కార భారం నుండి ఉపశమనం పొందాలి; ఒకరు తన బరువైన సామానును గురువుకు అప్పగించి, దాని భారం నుండి ఉపశమనం పొందవచ్చు. సంస్కారాలు భోగాన్ని చేయడం ద్వారా వాటిని కొంచెం పక్కన పెట్టడం సుదీర్ఘమైన మరియు దుర్భరమైన ప్రక్రియ. ఎవరైనా తేలికైనదాని కంటే తేలికగా మారాలి.

TRAVEL LIGHT తేలికగా పయనించు

రైల్వే శాఖ వారు తోటి ప్రయాణీకుల సౌకర్యార్థమై రైలు ప్రయాణీకు లందరికీ "తేలికగా పయనించుము" అని సామాన్యంగా సూచిస్తారు. సాక్షాత్కార మార్గంలో ప్రయాణం చేసేవారికి కూడా యిదే వర్తిస్తుంది. సంస్కారములు, మొదలైన వాని రూపంలో ఉన్న సామాగ్రి భారంతో కృంగి పోతూ, మార్గాన పయనిస్తున్నామని మనకు తెలుసు. మన ప్రయాణం సౌకర్యకరంగా ఉండాలంటే ఆ భారంనుండి విముక్తులం కావాలి. అది రెండు విధాలుగా నెరవేరుతుంది.

మొదటిగా రైలు ప్రయాణంలో బరువు సామాగ్రి నేవిధంగా రైలు గార్డుకు అప్పగిస్తామో అదే విధంగా ఈ ప్రయాణంలో గూడా బరువు సామాగ్రిని గురువు అధీనానికి అప్పగించి దాని భారంనుండి విముక్తి పొందాలి. వేరే మాటల్లో అది శరణాగతి భావాన్ని తెలియజేస్తుంది. మన సామాగ్రినంతటిని గురువుకు అర్పించినప్పుడు, వాటి జంఝాటనా భారంనుండి స్వేచ్ఛను పొందుతాం. వేరొక పద్ధతి, వాటి భోగాన్ని కొద్ది కొద్దిగా అనుభవిస్తూ వదిలించుకుంటూ పోవాలి. కాని అది సుదీర్ఘమైన విసుగు పుట్టించే పద్ధతి. మిక్కిలి కష్టం కూడా. ఏదో విధంగా చివరకు మనం అతి తేలికగా అవ్వాలి.

TREASURE నిధి

ఎప్పుడూ తన తండ్రి సంపదను తనదేనని భావించే పిల్లవాడిలా, నా ఆధ్యాత్మిక జీవితమంతా, నా గురువుగారి దగ్గర ఉన్న అపారమైన ఆధ్యాత్మిక నిధి ఏ కోణంలో నాది కాదని నేను ఒక్క క్షణం కూడా ఊహించలేను. నేను దానిని పూర్తి స్థాయిలో కలిగి ఉన్నాను; మరియు అదే సమయంలో నాతో అనుబంధించబడిన ఇతరులకు దానిని ప్రసాదించడంలో నేను ఎప్పుడూ పిసినిగొట్టుగా ఉండను. కానీ దానిని తన సొంతం చేసుకోవడానికి ప్రయత్నించనప్పుడు కష్టం తలెత్తుతుంది.

TRIKUTI'త్రికుటి'

'త్రికుటి' (కనుబొమల మధ్య ప్రదేశం) ని కూడా ఇందుకు తీసుకోవచ్చు. కాని దానికి సాధకుడు చాలా శ్రమపడవలసి వస్తుంది కాబట్టి సామాన్య జనానికి అది అంత సులువైన పని కాదు. అభ్యాసీ ధ్యానాన్ని సరిగా సాధన చేయకపోతే, పోను పోను ఎన్నో సంక్లిష్టతలను కూడా అది కలుగజేయవచ్చు.

ఎప్పుడూ “అథో-ఆత్మ ప్రక్షాళన కావించబడుతుందో” (Tazkia e-Nafsa) అప్పుడు విచక్షణాపూర్వక బుద్ధి యొక్క అభ్యాస సామర్థ్యము ఉత్తేజ మవుతుంది. సామాన్యంగా హృదయం లేక అథో-ఆత్మ అనవసరంగా ప్రాపంచిక విషయాలలో మునిగి ఉంటుంది.

ఆలోచనలకు మూలము రెండు కనుబొమల మధ్య పాలభాగము పైన - దానిని సాంకేతికపరంగా త్రికుటి లేక 2 దళాల పద్మము లేక ఆజ్ఞ చక్రము లేక దృఢ నిశ్చయ బిందువు అని కూడా పిలవబడుతున్నది.

TRINITY త్రిమూర్తిత్వం

ప్రతి వస్తువులోను, సూక్ష్మాతి సూక్ష్మ అణువులోనుకూడ త్రిమూర్తిత్వం ఉంది. ప్రతి బీజాణువులోను యీ మూడు గుణాలు ఉన్నాయి. అవి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కార్య విధులను పోలి ఉంటాయి. అనగా ఒకదానిలో సృష్టి శక్తి, రెండవ దానిలో పెరుగుదల శక్తి, మూడవ దానిలో విధ్వంసక శక్తి ఉన్నాయి. ఒక్కొక్క దాని కార్యనిర్వహణలోను సరైన పొందిక ఉంది. దాని నుండి మనం ఒక్కొక్క దాని క్రియ, ప్రతిక్రియలను పరిశీలించి వాటి ఫలితాలను గుర్తించగలం.

TROUBLES ఇబ్బందులు

ప్రాపంచిక కష్టాలను గురించి చెప్పాలంటే, భౌతిక రూపాన్ని కల వ్యక్తి ఎవ్వడూ వాటినుండి విముక్తుడు కాలేడు. మన అవతారములు కూడ కష్టాలనుండి విముక్తులు కాలేదు. జన్మజన్మలనుండి మనకు సంక్రమించే కష్టాలను అంతం చేసుకోవాలి. కష్టాలతోనున్న వారిని మనతో పోల్చుకొంటే, మన బాధలు తక్కువస్థాయిలో వుండటాన్ని మనం తప్పక గమనిస్తాము. దానికి కారణం ఏదో లోపల అంతటా ఆవరించి ఉండి మన బాధలు ఉద్భృతం అయినట్లు అనిపించకుండ చేస్తుంది.

చాలా మంది అభ్యాసీలు వారి కష్టాల గురించి వ్రాస్తూ, నన్ను వాటిని తొలగించమని వ్రాస్తుంటారు. వారికే కాకుండా మీ అందరికీ నే చెప్పేదేమిటంటే కష్టాలు ఒక నిశ్శబ్దస్థితిని జ్ఞప్తికి తెస్తాయి. మనం అసౌకర్య స్థితిలో సుఖాన్ని పొందుతాం. మనం అసౌకర్య స్థితిలో ఉన్నప్పుడు దాని వ్యతిరేక స్థితిని జ్ఞప్తికి తెచ్చుకొంటాం. దాన్ని పొందటం కోసం ఆరాటం పడతాం. ఈ విధంగా మనం ఊరట చెంది శాంతిస్తాం. నిజం చెప్పాలంటే, కష్టాలు ప్రకృతి మన మంచికే కలిగిస్తుంది.

.

TRUST నమ్మకం

గురువు సామర్థ్యాన్ని సమగ్రంగా నిర్ధారించి, ఆయన సర్వ విధాలా అర్హుడని తెలిసికొన్న పిమ్మట, సర్వస్వాన్ని ఆయనకే వదలి ఆయనను విశ్వసించి, అనుసరించడమే

సక్రమమైన మార్గం. అభ్యాసికి ఏది అత్యుత్తమమో గురువు మాత్రమే అర్థం చేసికొనగలడు. కావున అతడు తాను ఆధ్యాత్మిక శిక్షణను పొందునప్పుడు దానికి పద్ధతులను, విధానాలను నిర్దేశించరాదు.

నమ్మకము, అపనమ్మకము అనేవి రెండు. ఈ రెండూ అవసరమే. అయితే మనం చేస్తున్న పనేమిటంటే నమ్మకము అవసరమైన చోట్ల అపనమ్మకాన్ని, అపనమ్మకము అవసరమైన చోట్ల నమ్మకాన్ని కలిగి ఉంటున్నాము.

TRUSTEESHIP ధర్మకర్త

గృహస్థులమగు మనము నిస్సందేహముగా అనేక విషయములను గమనించవలసియుండును. మన కుటుంబమును పోషించవలెను; మన పిల్లల చదువుల కేర్పాటు చేయవలెను; వారికోరికలను, అవసరములను గమనించవలెను; మనము వారిని వేడినుండియు, రోగమునుండియు చలినుండియు, కష్టములనుండియు, కాపాడవలెను; యివిగాక యిటువంటివి ఇంకెన్నియో, యిట్టి అవసరములకొరకు డబ్బును, ఆస్తిని గడింతుము; దగ్గరుంచుకొందుము. కానీ, సంపదలపై తగని వ్యామోహము పెంచుకొనుటే నిజమైన కీడు. ఇదియే మన బాధలకు ముఖ్య కారణము. ఆకర్షణ వికర్షణ భావములేవియు లేక జీవితములో ప్రతికార్యమును మన ధర్మమని తలచి చేయగలిగియున్నచో మనమొక విధముగా ప్రాపంచిక బంధములనుండి విడుదల పొందినట్లే. మనము పెక్కు వస్తువులను కూడబెట్టి, వాడుకొనుచుండినను లోకమును పరిత్యజించినట్లే. అప్పుడు మనవద్దనున్న

ప్రతియొక్కటియు మన ధర్మములు నిర్వర్తించుటకై మహాప్రభువు యిచ్చిన ఒక పవిత్ర నిధి యనిపించును.

ఎవ్వరినీ తమ ప్రాపంచిక సముపార్జితాలను వదలి, సంసార జీవితాన్ని వర్జించాలని నేను చెప్పను. కాని ప్రతి దానిని ప్రభువుచే తనకప్పగించబడిన బాధ్యతగా తీసుకొని జాగ్రత్త వహించాలి. వాస్తవానికి అదే నిజమైన జీవితం, ఐహిక ఆధ్యాత్మిక సమస్యలన్నిటికి అదే పరిష్కారం.

TRUTH సత్యస్థితి

ప్రజలు దీనిని 'సత్యస్థితి' (Truth)యని పిలువ వచ్చును. మనము చేరినస్థితి నిజముగా 'సత్యస్థితి' కాదు. సత్యస్థితి వెనుక విడిచిపెట్టబడినది. ఇంక మనమెంత మాత్రము అందులో నివసించుటలేదు. సత్యమన్న మాటలో నేదో యొకటి లేనిది యున్నట్లు భాసించుచున్నది. అక్కడ నేమియు లేదు. నిజానికి శూన్యత్వముగా వర్ణింపబడిన స్థితినుండి తీసివేయబడిన పిప్పి వంటిది ఈ సత్యము. ఇంకను స్పష్టముగా చెప్పవలెనన్న చేతన రూపములో (Consciousness) కన్పించు 'సత్యస్థితి'ని ప్రజలు సామాన్యముగా మెచ్చుకొందురు. జ్ఞానస్థితి (చిత్) మన గమ్యస్థానము కాదు. పిల్లలు ఆడుకొను ఆట వస్తువు మాత్రమే అది. చేతనత్వము ఉండవలసిన నిజస్వరూపములో వెచ్చటనుండునో, అచ్చటకు మనము చేయవలెను. మందులు తయారు చేయబడు మూలరసము (Mother Tincture)నకై మనము వెదక వలెను.

TRUTHFULNESS సత్యసంధత

"ఎల్లప్పుడు సత్యసంధతను కలిగియుండుము. దుఃఖములు నీ శ్రేయస్సుకొరకు భగవంతుని వరములుగా భావించి ఆయనకు కృతజ్ఞుడవై యుండుము."

సత్యసంధతయనగా తనవిషయమై ఉన్నది ఉన్నట్లు కనబరచుట. ఈ స్థితియందున్న మనుష్యుడు అప్రయత్నముగనే (జోహైసోహై) "ఏది కలదో అదియేయున్నది" అనును. ఈ

స్థితిని వర్ణించుటకు మాటలు చాలవు. నిజముగ ఇదియే సత్యస్థితి. ఇది యొక స్థితియని పలుకుట దాని నిజస్వభావమును కళంకపరచుటయే. అందుచే దానిని స్థితియనుటయు సమంజసముగాదు. ఇది నిజముగా ప్రళయ సమయమున సర్వశక్తులును లయించి పరిపూర్ణస్థితి మాత్రమే నిలచియుండెడి బిందువు. నాచే ఉపయోగింపబడిన సత్ తత్వము అను శబ్దము దాని నిజ స్వరూపమును విశదీకరింపదు. ఏల యనగా అచట అన్ని భావములు, జ్ఞానము అంతమొందును. దీనిని శక్తి యన్నచో దానికి భౌతికాచ్ఛాదనమును కల్పించినట్లగును. అందుచే దీనిని వివరించుట యించుమించు అసాధ్యము. దీనిని 'శూన్యత' యనినను దేని యొక్కయో అస్పష్ట ప్రతిబింబమైనను లీలగా నున్నట్లగును. కాని దానిపై భావనను (Thought) కేంద్రీకరించినచో ఏదియో యొకటి అస్పష్టముగనున్నట్లు ఊహ నిలచియుండి భౌతిక చైతన్యత పునఃప్రవృత్తమగును. ఈ రెండు భావములనుగూడ మనసుచే నిరాకరించిననూ దాని మూలమునందేదియో సూక్ష్మముగానున్నట్లు తోచును. అది ఏదియో ఇతమిత్థముగ చెప్పజాలము. అందుచే "ఏది కలదో అదియేయున్నది" అనుటకంటెను వేరు విధముగా దానిని చెప్పనలవిగాదు. దానిననుకరించుటకు భావనా ప్రపంచమునుండి విడివడియుండుటే మార్గము. అది సాధనపై ఆధారపడియున్నది. సత్కర్మ, సత్ప్రవర్తన ద్వారా దానిని చేరవచ్చును. సంశయ రహితస్థితి ఇందులకు సహాయపడును. కాని గమ్యము చేరుటకు ముందే ఈ స్థితియూ అంతరించవలెను. అపుడు మాత్రమే సత్యస్థితియొక్క ఎఱుక కల్గును. ఈ ఎఱుకయు అంతరించినచో మనము దాని ప్రాథమిక స్థితికి చేరినట్లు భావింపవచ్చును.

ప్రకృతి చర్యలవలె మన చర్యలు సైతము పైన చెప్పబడిన స్థితితో నేకముగను సహజముగను ఉండుటకై మనము సత్యసంధతను అలవరచుకొనవలెను. ఇచట భక్తి ఆరంభమగును. భక్తునకు భక్తి విషయమగు విధులు స్ఫురించి అతని మనస్సులో ప్రభువును గూర్చిన స్మృతి హత్తుకొనును.

ULTIMATE అంతిమ

ఇతర అనుభవాలు అన్ని నశించినప్పుడు పరతత్వానుభవం ప్రారంభమవుతుంది. మానవ మాత్రుడికి సాధ్యమయ్యేంత మేరకు బ్రహ్మంలో లయావస్థను పొందిన వారు అందులో ఒక్కొక్కప్పుడు పూర్తిగాను, ఒక్కొక్కప్పుడు కొంచెం తక్కువగాను మునిగి ఉంటారు. బ్రహ్మంలో సదా సంపూర్ణంగా లీనమై ఉన్నవారు ఏ పనినైనా చేయగలరు, కాని శిలాప్రతిమవలె కనపడతారు.

ULTIMATE STAGE పరతత్వస్థితి, అంతిమస్థితి

నేను పరతత్వస్థితిని గురించి వ్రాస్తే, శాస్త్రవేత్తలు బహుశః నాపై విరుచుకు పడతారు. పరతత్వ అవధిని గురించి వివరించడం మహాకష్టం. అయినప్పటికి నేనిది మాత్రం వ్రాస్తాను. అభ్యాసి తనను, దైవాన్నీ కూడ మరచినప్పుడు అతడు మరల తిరిగి ఎన్నటికి యీ ప్రపంచంలోకి ఏ రూపంలోనూ రాలేడు. ఆ స్థితిలో అతడొక మహాసముద్రంలో మునిగి ఉంటాడు. అతడికి “అది” తప్ప వేరేదీ ఉండదు. దానికి ముందు ఆ మరో ప్రపంచం కొరకు తన ప్రపంచాన్ని త్యాగం చేసి ఉండేవాడు. ఇప్పుడు ఆ మరో ప్రపంచాన్ని కూడ త్యాగం చేయగలిగితే కేవలం సత్ తత్వమే మిగిలి ఉంటుంది.

UNCLEANLINESS అపరిశుభ్రత

అపరిశుభ్రతనునితో నేను కూర్చున్నానో, అతని అపరిశుభ్రత నన్ను అశాంతికి గురి చేస్తుంది మరియు ఎవరికైనా అలాంటి అపరిశుభ్రత ఉంటే నాకు వాంతి వచ్చినట్లు అనిపిస్తుంది. ఇతరుల అపరిశుభ్రత భావన కొనసాగింది, కానీ అ అంతకుముందు ఇబ్బంది లేదు.

UNEASINESS అశాంతి , అసౌకర్యం

ఉదయం అరగంటపాటు ఉద్రిక్తత నెలకొంది.

సౌలభ్యాన్ని దాటి వెళ్లడం అశాంతి. సారూప్యత భంగం అయినప్పుడు మనిషి స్పృహలోకి వస్తాడు. సౌలభ్యం ఉన్నంత వరకు ఎలాంటి భంగం కలగదు. ధ్యానం ద్వారా మనం పొందే స్థితి వికర్షణను కలిగిస్తుంది. మనస్సు యొక్క ధోరణులు బయటికి వెళుతున్నప్పుడు దానితో సంబంధంలోకి వచ్చినప్పుడు లేదా మరో మాటలో చెప్పాలంటే, ధోరణులు సులభత క్షేత్రాన్ని తాకినప్పుడు, దాని వ్యతిరేకత అనుభూతి చెందుతుంది. కాబట్టి మనం కూడా మనస్సు యొక్క బయటికివెళుతున్న ధోరణులను శాంతపరచడానికి ప్రయత్నించాలి. నేను ఇప్పుడు మీకు అసౌకర్యం గురించి కొంత ఇస్తున్నాను. ఒక వ్యక్తి ఏదో ఒకవిధంగా అశాంతిలో తేలికగా అనుభూతి చెందడం ప్రారంభించినట్లయితే, అది దానిలో ప్రవేశించే బయటికివెళుతున్న ధోరణులకు చోటు ఇవ్వదు.

మధ్యాహ్నం విపరీతమైన అశాంతి ఉంది నాకు ఇంటి నుండి పారిపోవాలని భావించాను. గుండె బరువెక్కింది. ప్రపంచానికి వీడ్కోలు పలికిన తర్వాత నేను విహరించాలనుకున్నాను. వాతావరణంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు అనిపించింది, మోహము కామత్వము యొక్క అసంబద్ధమైన ఆలోచనలు దానిలో తేలియాడుతున్నట్లు అనిపించింది. ప్రపంచం యొక్క ఆలోచనలు దాని నైతికత యొక్క చిత్రం వీక్షణలో ఉంది. ఎలాగూ ఉపశమనం లభించకపోవడంతో నిద్ర పోయాను. నిద్ర లేవగానే నాకు ఊరట కలిగింది. అశాంతి , ఆందోళన తీవ్రంగా ఉన్నాయి. నీళ్లలో కొన్ని క్షణాలు ఉండేలా చేసిన అశాంతి లాంటిది. నా తీవ్ర అసౌకర్యానికి సంబంధించి ఒక అంచనా వేయవచ్చు. సాధువు రక్షకుని యొక్క ఆదరణను పొందే అదృష్టం లేని వ్యక్తి, అటువంటి అశాంతికి గురవుతాడు, అతను ఆత్మహత్యకు పాల్పడే అవకాశం ఉంది. గురువుతో నా అనుబంధానికి ముందు నాలో ఈ పరిస్థితి చాలా కాలంగా ఉంది, కానీ నేను ఇటీవల అనుభవించిన మేరకు కాదు.

UNFAILING WILL విఫలం కాని సంకల్పం

సంకల్పం మానసిక స్థాయితో సంబంధం కలిగి వుంది. గమ్యాన్ని దృష్టిలో వుంచుకొని ఆలోచిస్తూ, మానసికంగా పనిచేయడం ప్రారంభిస్తావు. ఇది చివరివరకు కొనసాగుతుంది. ప్రతి రంగంలోను యిది కొత్త జీవితాన్ని సంతరించుకొంటూ పోతుంది. అది పవిత్రంగా వున్నంత మేరకు త్వరగా పనిచేస్తూ, సందేహాలనుండి విముక్తి పొందుతుంది. అంటే దాని శక్తి వృద్ధి చెందుతూనే వుంటుంది. మహామాయ అని పిలువబడే ప్రాపంచిక రంగాలన్నింటిలోను అది చేసే పనులు ఫలవంతంగా ఉంటాయి. ఆ తరువాత అది స్వచ్ఛమైన మూల స్వరూపాన్ని పొందుతుంది. నిజానికది ఒక అమూల్యమైన ఆభరణం వంటిది. ఆ స్థాయికి చేరుకున్నప్పుడు, ఎవరినైనా సరే ఒక ఆధ్యాత్మిక స్థాయినుండి మరొక ఆధ్యాత్మిక స్థాయికి క్షణ మాత్రంలోనే తీసుకొని పోవడం చాల సులభం అవుతుంది. మనిషి బ్రహ్మలో గాఢంగా లీనమైవున్న బ్రహ్మనిష్ఠుడు అయినప్పుడు, అతడి సంకల్పం అజేయమవుతుంది. కాని, సోదరా, అటువంటి స్థాయికి ఎదిగిన ఈ సంకల్పశక్తి దైవకార్యాలకు మాత్రమే సహాయపడుతుంది. "అనంతం వైపు" అనే పుస్తకంలో నువ్వు చదివి వుండొచ్చు. మనిషి తన సందేహపు ఆధారాన్ని నిర్మాలించినట్లయితే సంకల్పం మహా శక్తివంతం అవుతుంది. పాశ్చాత్య తత్వం సందేహం మీద ఆధారపడి ఉంది. కాని ప్రాచ్యతత్వంలో దానికి స్థానం లేదు. సందేహానికి తావిస్తే యింట్లో దొంగకు స్థానం కల్పించినట్లవుతుంది. సోదరా, యీ విషయాలన్ని అవంతట అవే అభ్యాసం ద్వారా తెలుస్తాయి. పద్ధతి సరైనదై వుండాలి, గురువు సమర్థుడై వుండాలి. స్థూలత్వాన్ని తొలగించుకొని, అతి సూక్ష్మస్థితులలో వసిస్తూ కొనసాగాలి.

UNGODLINESS భక్తిహీనత

ఆలోచనలకు జీవముంది. అవికూడ యితరుల జీవితాలపై తమ ప్రభావాన్ని చూపుతాయి. అయితే విషాదకర విషయమేమంటే మనం మన ఆలోచనలతో తేళ్ళను పాములను సృష్టించి యితరులను పీడిస్తున్నాము. ఈ స్థితిలో అవి ఆధ్యాత్మిక కార్యాన్ని

నిర్వర్తించకపోగా దైవ వ్యతిరేకత అనే రొంపిలోకి లోతుగా కూరుకుపోయేట్లు చేస్తాయి. కాలానుగుణంగా మనము మేల్కొని యితరుల మంచికై - ఇది ఆధ్యాత్మిక సేవకన్నా తక్కువస్థాయిదైనా మనము మంచి పద్ధతులను ఆచరించాలి

UNIFORMITY ఏకరూపత

సమానత్వము అనేది ప్రకృతి యొక్క లక్షణము. ప్రతి ఒక్కడు దానియందు తనకు చెందవలసిన భాగాన్ని పొందుతాడు. భగవంతుడు "సంవృత్తి" మరియు "సమదర్శి" గాను తెలియబడుతున్నాడు. నిజమైన గురువుకూడ తన హృదయం నిండా సమానత్వ భావాన్ని కలిగి ఉండాలి. అట్లు గాక పోయినట్లయిన, ఆ పనికి అతడెంత మాత్రము అర్హుడు కాడు.

UNIVERSAL LAW OF NATURE

ప్రకృతి యొక్క సార్వత్రిక ధర్మము ప్రకారముగ మార్పు తప్పనిసరి. మనము యీ రోజు చూచినది. రేపు మరొకటిగ ఉండును బేధము చాల స్వల్పము కావచ్చు. రాత్రి తరువాత పగలు వచ్చును. ప్రతి మార్పు ఏదో ఒక ఫలితము నిచ్చును. మార్పే కనుక లేకపోయినట్లయిన ప్రాధమిక సూత్రమే లేదు. ప్రాధమిక సూత్రమే లేకుంటే (సమగ్ర, సంపూర్ణ, స్వతంత్ర) మూలతత్వమే లేదు. మార్పు యొక్క విధానము ద్వారానే ప్రపంచములోని ప్రతి విషయము ఫలితమును యిచ్చును.

ఒక కవి యీ విధముగ చెప్పెను..

ఆకాశం మరియు భూమి అక్కడ ఉంటే, ఆ కణం ప్రకాశవంతంగా పెరగడానికి ఉద్దేశించబడింది. నిజంగా విప్లవం అన్ని అభివృద్ధికి ఆధారం. కదలిక వృద్ధిని ఇస్తుంది, పెరుగుదల కదలికను ఆపుతుంది.

UNINVITED GUESTS అవాంఛిత అతిథులు

అవాంఛిత ఆలోచనల నుండి మిమ్మల్ని మీరు తపించుకోవడానికి ఉత్తమమైన మార్గం వాటిని ఆహ్వానించబడని అతిథులుగా భావించడం మరియు వాటిని గురించి పట్టించుకోకుండా

ఉండటం. అవి నీళ్ళు పోయని మొక్కల వలె ఎండిపోతాయి మరియు చివరికి పవిత్రమైన ఆలోచన ప్రధానంగా ఉంటాయి. దానిని సాధించడానికి ఏకైక మార్గం, సమర్థుడైన గురువు మార్గదర్శకత్వంలో ధ్యానం చేయడం. ధ్యానంలో నిరంతరం అభ్యాసం చేయడం ద్వారా మనస్సు ప్రశాంతంగా మారుతుంది మరియు అవాంఛిత ఆలోచనలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా ఉంటాయి.

మీ ఆలోచనలను ఆహ్వానించబడని అతిథులుగా పరిగణించండి. అవి మిమ్మల్ని మరింత ఇబ్బంది పెడితే, అవి మీవి కాకుండా నావి అని ఊహించుకోండి. ఈ ప్రక్రియ చాలా ప్రభావవంతంగా ఉంటుంది మరియు ఆశించిన ఫలితాన్ని తీసుకురావడంలో ఎప్పుడూ విఫలం కాదు. ఒక్క క్షణంలో ఆలోచనలు ఆగిపోతాయి, కానీ అది మనకు ఆసక్తి కలిగించదు, ఎందుకంటే ముక్తిని పొందడం కోసం, వాటి భోగాన్ని పూర్తి చేసిన తర్వాత ఆలోచనలను విసిరేయడం చాలా అవసరం.

UNIVERSE విశ్వం

ఈ విశ్వం గురించి మన మనస్సులో ఒక ఆలోచన ఉంది, అది మనకు తెలిసినట్లుగా, భగవంతుని భౌతిక స్వరూపం. సాధారణంగా మనం దానిని మారని సంపూర్ణ వాస్తవికత నుండి వేరు చేయడానికి, మాయ లేదా భ్రమగా చూస్తాము. గణిత శాస్త్రం మొత్తం సున్నా అనే దాని మీద ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు, ఈ అపరిమితమైన విశ్వం కోసం మనం ఉనికి యొక్క అన్ని విధానాలు ప్రారంభమైన సున్నా లేదా దాని ఆధారాన్ని గుర్తించాలి.

UNMINDFUL పట్టించుకోని

ప్రజలు దేవుని గురించి మంచిగా మాట్లాడతారు కానీ అంతర్లీనంగా వారు నాస్తికుల కంటే మెరుగైనవారు కాదు. వారు దేవుని ఉనికిని మాటలలో అంగీకరిస్తారు కానీ హృదయంలో వారు దేవుని ఉనికిని పూర్తిగా పట్టించుకోనట్లు కనిపిస్తారు. వారు బాధలో లేదా కష్టాలలో ఉన్నప్పుడు వారికి భగవంతుని ఏకైక ప్రయోజనం. అలాంటి సందర్భాలలో ఆయన తమ కష్టాలను

తొలగించడానికి వారి పిలుపుకు హాజరవుతారని వారు ఆశిస్తారుచారు. వారు తమ కోరికల కోసం ప్రధానంగా ఆయనను ప్రార్థిస్తారు. ఇది నిజంగా నిజమైన ప్రేమ మరియు భక్తి ఆలోచన నుండి కాదు .

UNIVERSAL BROTHERHOOD సహోదరు భావన, సౌభ్రాత్తత్వ భావన

"అందరినీ సహోదరులవలె భావించి వారియెడ ఆ విధముగనే వర్తింపుము."

మానవుడెల్లపుడునూ భక్తిభావనా పరిధిలోనుండుటయే అతని మర్యాదకు పరమావధి. మూలమునుండి వచ్చినవన్నియు ఒకేచోటునుండి వచ్చినవను భావమునతడు కలిగియుండవలెను. ఒకే తల్లికి జన్మించిన బిడ్డలందరును ఒకే విధమగు బాంధవ్యము కలిగియున్నట్లు జగత్పిత సంతానమగు నందరును సోదర భావముచే బంధింపబడి యున్నారు.

ఈ విషయములో నిమిడియున్న రహస్యము పూర్తిగా అవగాహనము చేసికొనబడి యుండలేదు. ప్రతి వస్తువును క్రియారూపములో ప్రవేశ పెట్టిన కదలిక ఏదికలదో అట్టి సత్ తత్వము. కేంద్రబిందువుతో అందరుకు సంబంధముగలదు. దానిని వేరుపరచినట్టిది వాస్తవమైనది ఏదియు లేదు. మన భావములు, చర్యల యొక్క ప్రభావమే సోదరులమును మిత్రులమునుగు మనలను ఒకరికొకర పరాయివారి వలె మార్చినది. మన స్వార్థపరతయే వారు మనకు పరాయివారని తోచునట్లు చేసినది. సోదరసంబంధము మనలో నెలకొనవలెనన్నచో మనలో నాటుకొనియున్న ఈ భేదభావము నశింపజేయుట అవసరము. భక్తుని కనులను కప్పు తెరలలో నిది యొకటి. ఒక కుటుంబములోనివ్యక్తుల సంఖ్య అధికమైనకొలది వారిలో ఒకరికొకరికి దూరభావము స్వయముగనే కల్గును. అట్లే కాలము గడిచే కొద్దీ, దూరము ఎక్కువగుకొలది సోదరులును, బంధువులును దూరస్థులైనట్లు కనబడుదురు. అందరును ఒకటే అను భావము మన హృదయమునుండి అదృశ్యమైనట్లనిపించును. వారు మనసోదరులు, బంధువులు అను స్థూలభావము మాత్రము నిల్చియుండును. మనము ఆ భావమునే ప్రేమింతుము. ఏది మూలవస్తువై ఆ అన్నిటియందును వ్యాపించియుండెనో

దానినుండి మన దృష్టి మరలినది. ఆ వస్తువు యొక్క ప్రభావమునుండి ఏ ప్రతీక జన్మించెనో, అదియే మన దృష్టిలో మిగిలెను. మనము దీనినే మనకు వీలగునంతగా ప్రేమించితిమి. కాని ఆ ప్రేమయను దానిలో నిగూఢమై విరోధభావము ఇమిడియుండును. ఇట్టి భావమే స్థిరముగ నిలచి వ్యతిరేక ఫలము నిచ్చును. ప్రతివ్యక్తియు ప్రత్యేకము అని తోచి ఒకరికొకరిమధ్య వేర్పాటుభావము కల్గించును. ఇవన్నియు గలసి వ్యక్తిగత బంధమువలె పరిణమించి మనుష్యునిలో చిత్తవృత్తిగా పరిణమించిన దివ్యశక్తి ప్రవాహమే అన్ని ప్రాణులయందును ప్రవహించుచున్నదను జ్ఞానమే నశించును.

ఒకరొకరిని వేర్పరచునట్టి స్వకల్పిత భావనా వలయమును ఛేదించి అందరమును సోదరులమే అను భావమును మనస్సున హత్తుకొనునట్లు చేసికొనుటచే విశ్వమానవ సౌభ్రాతృత్వ భావన ఏర్పడును. ఈ భావన సహజముగా పరస్పర సన్నిహిత సంబంధముగా కనబడును. దీని అభ్యాసము మనకు నిజమైన జ్ఞానమును పొందుటకు సహాయపడును. అపుడు వాస్తవమగు వస్తువే మనయెదుట మిగిలిపోవును. ఈ వస్తువు సంపూర్ణముగ మన దృక్పథమునందున్నచో పరస్పర మైత్రీ సంఘటనము అగును. ఈ సంబంధముతోడనే మన వ్యవహారములెట్లు పరిణమించునో అట్లు మనము ఆ మైత్రియొక్క సౌరభము ననుభవింతుము. దీనివలన మున్ముందు సాధనామార్గము సులభమైపోవును.

మన విధానంలో ఇది సాధనకు ముఖ్యావసరాలైన పరస్పర ప్రేమ, సేవ, త్యాగ భావంతో కూడిన సర్వ మానవ సౌభ్రాతృత్వరూపంలో ఉంటుంది. శిష్యులు తమలో పవిత్ర సంస్కారాలను పెంపొందించుకుంటారనే మిషతో, వారినుండి వ్యక్తిగత సేవను తమ హక్కుగా భావించి కోరడాన్ని తీవ్రంగా ఖండిస్తాము. దానికి భిన్నంగా, గురువు సేవా భావంతో పనిచేస్తూ అవసరం వచ్చినప్పుడు తాను శిష్యునకు ఆధ్యాత్మింగానే కాక, శారీరకంగ కూడ సేవ చేయాలనే అభిప్రాయాన్ని మనము సమర్థిస్తాము.

UNIVERSE అనంతవిశ్వము

గణితశాస్త్ర మంతయు 'పూజ్యము' అనే చక్రము ఆధారముపై నిలిచియున్నది. ఇప్పుడు మనము అనేక అస్తిత్వములుకల ఈ అనంతవిశ్వమునకు అట్టి ఆధారము లేక పూజ్యము ఏదియో, దానిని అన్వేషించవలెను. సూక్ష్మముగా పరిశీలించినచో వృత్తకేంద్రముకూడ మరొక బహుసూక్ష్మ రూపమగు వృత్తమే. అందుచేత దానికికూడ మరింత సూక్ష్మరూపమగు కేంద్రముండి తీరవలెను. ఈ పద్ధతి అనంతముగా సాగిపోవును. వేరే మాటలలో చెప్పవలెనన్న చిన్న వృత్తము ప్రతి యొక్కటియు దానిని ఆవరించిన బాహ్యవృత్తమునకు కేంద్రమగును. హేతువాదముగాని, భావనా పటిమగాని దీనికి మూలమునుగాని, అంతమునుగాని కనుగొన లేకున్నది.

ఇప్పుడొక వ్యక్తి దైవంలో లీనమై ఉండగా మరొక వ్యక్తి ఆ దైవం యొక్క భౌతిక ప్రదర్శనలో లీనమై ఉన్నాడనుకోండి. వారు పొందేదేమిటి? ఒకడు సతత్వాన్ని, మరొకడు దాని అనుకరణను పొందుతాడు. అందుకు దైవాన్ని తప్పుపట్టగలమా? నిశ్చయంగ తప్పు పట్టలేము. రెండు సందర్భాలలోను దైవధార ఒక్కటే. కాని వారు ఒక్కొక్కరు తమ శక్తి సామర్థ్యాలను అనుసరించి దానిలో పాలుపంచుకుంటారు. అందరకు ఒకే ప్రభువైన ఆ దైవంతో సంబంధం కలవాడనై ఉన్నతులు, నిమ్నులు; గొప్ప, చిన్న అనే భావము లేశమాత్రమైన లేకుండ నా సహచరులందరితోను నేను సమానుడినని భావిస్తాను. వాస్తవానికి, మానవ రూపంలో ఉన్న వ్యక్తి మానవతాదృష్టిలో గొప్పవాడుగను, అధికుడుగాను భావింపబడినప్పటికి యదార్థమునకు అతడు అత్యంత అల్పుడే కావచ్చు. అతడు వ్యక్తిగతంగ శూన్యము కంటె ఏమీ ఎక్కువ కానప్పటికి అతడి అల్పత్వమే అతడి గొప్పతనం అవుతుంది. సున్నకు దాని ప్రాముఖ్యం దానికి ఉంది. ఎందువలనంటే దానిని ఏదేని ఒక సంఖ్యకు చేర్చినప్పుడు, అది దాని విలువను పది రెట్లు పెంచుతుంది. భక్తి చివరకు మనలను యింతవరకు తీసికొని వస్తుంది.

UNIVERSAL LOVE విశ్వ ప్రేమ

ఎవరైనా “విశ్వ ప్రేమ"ను గురించి మాట్లాడినప్పుడు నేను చాల సంతోషపడతాను. ఈ కాలపు పెద్దలు, సాధారణంగా, విశ్వ ప్రేమను ప్రచారం చేస్తారేగానీ, దాని కొరకు మార్గాలను అన్వేషించరు. ద్వేషాన్ని తొలగిస్తే విశ్వప్రేమ అక్కడే వుంటుందని నేనంటాను. అబద్ధాలు పలికే వ్యక్తి తన అలవాటును తొలగించుకోవాలనుకుంటే, అతను నిజం చెప్పడం మొదలు పెట్టాలి. ఎందుకంటే, అట్లా అయితే సహజపద్ధతిలో ఏకాగ్రత ఆధారంగా అతనికి ఒకవిధమైన మంచి నడత అలవడుతుంది. అట్లాగాక, అబద్ధమనే దానిని తొలగించుకోవాలని ప్రయత్నించి, దానిపై శ్రద్ధ కనబరిస్తే, దానిపై ఏకాగ్రత చూపినట్లయి, దానికి శక్తినిచ్చినట్లవుతుంది, ఫలితంగా అది మరింత బలపడుతుంది. విశ్వప్రేమ విషయము కూడ అంతే. పట్టుగూడులో పట్టుపురుగున్నట్లు అది మరుగున పడిపోతుంది.

పిల్లలు ఒకసారి తల్లితో, మరొకసారి తండ్రితో, ఎక్కువ అనురాగంతో ప్రవర్తిస్తారు. అది వారి సైజము. దీనికంతా మూలమైన ప్రేమ అక్కడ వున్నది కాబట్టి ఆ అనుబంధం కూడా వుంది.

జల పక్షి, బాతులవలె మనం జీవించాలి. అవి నీటినుండి బయట పడగానే వాటి రెక్కలకు తడి అంటదు. అదేవిధంగా మనం కూడా మన తల్లిదండ్రులను, కుటుంబంలోని యితరులను వ్యామోహము లేని విధంగా ప్రేమించాలి. ఆధ్యాత్మికముగా మన భావములను ఈవిధముగనే వ్యక్తము చేయవచ్చును. అంత గాఢమైన మాతృప్రేమ ఆ వ్యక్తి తన యాత్రలో ఒక అడుగు ముందుకు వేసినాడనే విషయాన్ని మొదటిసరిగా వ్యక్తం చేస్తుంది. ప్రేమాధిక్యతకు అది గుర్తు. అన్ని వైపులకు చలించే మూలంనుండి అతడిప్పుడు ప్రేమను గురించి నేర్చుకొనడం ప్రారంభమయింది. ఇప్పుడు మనస్సులో అడ్డుతెరలు తొలగించుకొంటే అతడు అందరికీ ప్రేమను సమానముగా పంచి ఆ అనుభూతిని పొందుతాడు, అప్పుడదే విశ్వప్రేమ అవుతుంది. అట్టిపరిస్థితుల్లో తండ్రి, తల్లి, భార్య, భర్త మొదలైన వారందరికీ సమాన భాగం లభిస్తుంది. ప్రేమ

చెడ్డది కాదు. దాని సక్రమ వినియోగము మనకు తెలియదు. మన సాధనా విధానము దానినే మనకు కాలక్రమేణా నేర్పుతుంది.

మనము దివ్యశక్తినుండి ఆవిర్భవించినాము. అది మనకు ఆధారము. కాని అది మనకు కనుమరుగైనది. మనలను మనం నిలబెట్టుకొనవలెనంటే దానిని మనం తిరిగి పొందవలెను. ప్రేమయే సత్ తత్వముపైపు అంతర్గతంగా జాగృతము కావడానికి మార్గము.

ఈ మౌలిక సూత్రాన్ని దృష్టియందుంచుకొని సహజమార్గము ముందుకు వచ్చినది.

UNKNOWN తెలియని

మానవ హృదయం సత్ ప్రాప్తికై అంతరంగా తపించడమే, వైజ్ఞానికంగా (consciously) సత్ తత్వప్రాప్తి గ్రాహ్యాతీతము (ప్రజ్ఞ) వైపు వెళ్ళడానికి యిది నిచ్చెనవంటిది. ఈ తపన తీరినప్పుడు మనం ఎవరో మనకే తెలియకుండా అవుతాం. ఆవిధంగా ఒక మరచిన స్థితిలోకి ప్రవేశిస్తాము. అక్కడ మనల్ని మనమే సంపూర్ణంగా మరచి, దేహాత్మల ఎరుక కూడ పూర్తిగా లేకుండ వుంటుంది. హృదయానికి భారం కలిగించే అస్తిత్వపు భావముద్రలు అన్ని కడిగివేయబడతాయి. తానెవరు, యితరులెవరు అనేదాన్ని కూడ అక్కడ ఊహింపజాలడు. సంబంధ బాంధవ్యాల ముడి తెంచి వేయబడుతుంది. తనకు ఎవరితోను సంబంధంలేదని భావిస్తాడు. క్లుప్తంగా చెప్పాలంటే తన అస్తిత్వాన్నే (entity) పోగొట్టుకుంటాడు. అతడు చేసే పనులు అతనిపై ఎటువంటి ముద్రను వేయజాలవు. సంస్కారాలు ఏర్పడడం ఆగిపోతుంది. వాటి ప్రభావంనుండి విముక్తి పొందుతాడు. ఆవిధంగా అతడు శ్రీకృష్ణ భగవానుడు గీతలో ఎంతో మనోహరంగా వివరించిన నిష్కామకర్మస్థితిని పొందుతాడు. ఈ దశలో మనిషి సృష్టి ఆవిర్భవానికి పూర్వం నెలకొని వున్న స్థితిని పోలి ఉన్న సమత్వస్థితిని దాదాపు సాధిస్తాడు. అతడి హృదయం ప్రశాంతతో నిండి వుండి, మనస్సు సుశిక్షిత మౌతుంది. ఒక్క క్షణం కూడ విడిపోలేనంతగా అతడు బ్రహ్మంలో లీనమైవుంటాడు. అందువలన యిటుపై అతడు దైవంపైనా

లేక తనపైన కూడ ధ్యానం చేయజాలడు. అయినప్పటికి అతడు కొంచెం సేపు ధ్యానం చేయడానికి ప్రయత్నించినా ఊపిరి ఆడదు.

నిజమైన ప్రేమ, దివ్యత్వముతో కూడిన పరిశుద్ధమైన మనస్సులో వ్యక్తీకరింపబడుతుంది. మనని మనం పూర్తిగా మరువగలిగిన స్థితిలోనే, అవ్యక్తమైన దానిని తెలుసుకో గలుగుతాము. కొన్ని సమయాల్లో ఇవన్ని వచ్చి వెళ్ళిపోతూ ఉంటాయి. వాటిని గ్రహించి మనయందు స్థిరపరుచుకోవాలి. ఇక్కడి నుంచి మీరు పై స్థాయికి పయనిస్తారు.

UNLIMITEDNESS అపరిమితము

"ఎందుకు" అన్న ప్రతి ప్రశ్నకు సమాధానం యివ్వడం అసాధ్యమన్న అభిప్రాయం వలన నీవు కొంత కలవరపడినట్లు కనబడుతోంది. నేను నీకు కొన్ని దృష్టాంతాలను యిస్తాను. విత్తనం ముందా లేక చెట్టు ముందా అన్న సమస్యకు యింతవరకు పరిష్కారమే లభించలేదు. కాని విత్తనమే ముందు వచ్చిందని నా అభిప్రాయం. అది దివ్యప్రకంపనల కదలికల వలన, తాకిడుల వలన మాత్రమే జరిగింది. అసలు జగత్తు ఎందుకు సృష్టించబడింది, దైవం ఎక్కడనుండి వచ్చాడు? అని కూడ అడగవచ్చు. వీటికి సమాధానం ఏమై ఉంటుందో నీకు నీవే ఊహించు. దైవాన్నే ఆయన ఎక్కడనుండి వచ్చాడని ప్రశ్నించగలిగితే, ఆయన సమాధానాన్ని యివ్వలేకపోయి ఉండేవాడని నేననుకుంటాను. ఒకవేళ ఆయన సమాధానాన్నిస్తే అప్పుడు ఆయన దైవమే కాజాలడు. ఎందువలనంటే ఆయన సమాధానంతో ఆయనకు పరిమితి ఏర్పడి, ఆయన అనంతత్వం పోతుంది.

UNREST అశాంతి, అస్థిమితత్వం

అస్థిమితత్వం, కలతలు మన కాలంలో ప్రస్ఫుటంగా కనపడే అంశాలు. ఆధునిక నాగరికత కూడ చాలామేరకు దీనికి బాధ్యత వహించాలి. ఈ అస్తవ్యస్తస్థితిని అధిగమించడానికి ఎక్కువ సమయం, పరిశ్రమ అవసరం అవుతాయి. దివ్య ప్రభువు ఎడల మనఃపూర్వక ప్రేమ,

భక్తి మాత్రమే దీనిని తొలగించ గలవు. అన్ని విధాల ఇది మాత్రమే దానికి తిరుగులేని పద్ధతి. విజయానికి అత్యంత రూఢైన మార్గం.

UPANISHADS ఉపనిషత్తులు

చాలాకాలం గడిచిన తరువాత పంచభూతాల ధ్యాసలో నిమగ్నమైన పిమ్మట నిరంతరం దానినే తలపోయుట వలన భావన దానిపైనే స్థిరపడినట్లనిపించింది. ఇదిగాక ఆధ్యాత్మికం అనబడే ఆ మూలప్రవాహం గురించి వారు తిరిగి ఆలోచించడం ప్రారంభించారు.

దీని ఫలితమే ఉపనిషత్తులు. ఇది వారి సరైన ఆలోచనా విధాన ఫలితం. ఇప్పుడు పరిణామ స్వరూపం ఇందులో యిమిడి వుందని, ఇది మానసిక పరిశ్రమ యొక్క యితిహాసం అయిందని నిర్ణయింపకుందువా?

పైన చెప్పినది కేవలం ఒక పామరుడు వెల్లడించుకున్న ఉపోద్ఘాతం మాత్రమే. ఇది అతడి మానసిక యోచనా ఫలితం. (అతడి పరిపక్వ ఆలోచనా సారం)

UTTAR KASHI ఉత్తర కాశి

ఉత్తర కాశిని గురించిన నా భావాలను యీ క్రింది విధంగ సంగ్రహంగ వివరించవచ్చు. అది హిమాలయ పర్వతపులోయలలో ఒకదానిలో ఉన్న చిన్న ఊరు. కాని చుట్టూ అన్ని వైపుల ఎత్తైన పర్వతాలు ఉన్నాయి. ప్రక్కనే భగీరథీ నది రాతిమయ ప్రదేశంపై దొర్లుతూ, ప్రవహిస్తూ గట్టిగా ఘోషిస్తూ ఉంటుంది. సుమారు మూడు వేలకు సమానమైన జనాభాలో ప్రధానంగా సాధువులు, వారి శిష్యులు, పరిచారకులు ఉంటారు. వారు విభిన్న పీఠాలకు, సంస్థలకు చెందినవారై వివిధ ఛాయలు, వర్ణములు కల స్వంత ఆశ్రమాలను కలిగి ఉన్నారు. యాత్రీకులకు ఆశ్రయమిచ్చే ధర్మశాలలు అనేకమైనవి ఉన్నాయి. సుమారు 57 మైళ్ల దూరాన ఉన్న గంగోత్రికి వెళ్లే యాత్రీకులు రాత్రికి విశ్రమించడానికి ఆ ఊరు ఉపయోగపడుతోంది. గంగానదికి ఆదిమూలమైన గోముఖం, గంగోత్రికి యింకా పధ్నాలుగు మైళ్ల దూరంలో ఉంది. గోముఖ శిలకు వెనుక ఒక పెద్ద హిమఖండం ఉంది. అదే ఆనదికి నీరును యిస్తుంది. ఆస్థలము యొక్క ప్రకృతి

దృశ్యం ముఖ్యంగా ఆ స్థలానికి ఏడు మైళ్ల దూరంలో ఉన్న హర్సాల్ యొక్క ప్రకృతి దృశ్యం ఎంతో రమణీయంగ ఉంటుంది.

ఇది పవిత్ర స్థలంగా తెలియబడుతోంది. బహుశః అందుకే అక్కడ మహోన్నతాత్ములు, గొప్ప గొప్ప సాధువులు దానిని నివాసంగా చేసుకుని ఉంటారని ప్రతీతి. మహాత్ములుగ ప్రచారం పొందినవారు ప్రత్యేకంగ ధరించే కాషాయ వస్త్రాలను వారందరు ధరించి ఉంటారు. అయినప్పటికి ఆ సాధు, విరాగుల బృందమంతటలోను నిజంగా దైవాన్ని అన్వేషించే వారు ఒక్కరైనా కనబడకపోవడం నాకు అవగాహనకు చాలా తీవ్రమైన నిరాశను కలిగించింది. దాదాపు ప్రతి ఒక్కరు ఆసన ప్రాణాయామ వ్యాయామ సాధనలను చేయడంలోనే తమ సంపూర్ణ శక్తి ఉత్సాహాలను వెచ్చిస్తూ తీరిక లేకుండ ఉండి, తమ అసామాన్య ప్రయత్నాలకు దర్పంతో ఉప్పొంగిపోతూంటారు. ఈ శారీరక శ్రమే కాకుండ, వారు ధ్యానము, భక్తి మెదలైన వాటిని కూడ శారీరకంగ అభ్యసించడానికి ఎక్కువ కాలాన్ని వినియోగిస్తారు. వారికి భగవంతుని తెలిసికోవడమన్న ప్రశ్నే లేదు. శాశ్వత సత్యప్రాప్తి అనేది నిఘంటువులోని అర్థానికి తప్ప వారి అవగాహనకు అతీతమైనటువంటిది. వారి భావంలో ధ్యానమంటే మెదడును మందకొడిగా ఉండేటట్లు చేసుకోవడం. అనేకులు పిచ్చిగా కాంక్షించే సమాధిని వారు మొద్దుబారిన ఒక స్థితిగ భావిస్తారు. వేరు మాటలలో చెప్పాలంటే, దాదాపు అందరూ కూడ దైవాన్ని అన్వేషించడానికి బదులు, యదార్థానికి తమ స్వార్థాన్నే అన్వేషిస్తారు. రాజయోగానికి మూలసారమైన ప్రాణాహుతి వారికి పూర్తిగా పరాయిదైన వస్తువు. దాన్ని అర్థం చేసికోవడం, అనుభవించడం మాట అటువుంచి దాని గురించి ఒక్కమాటను కూడ వారు వినిపించుకోరు. అది వారి అహంకార, ప్రతిష్ఠలకు తీవ్ర అఘాతంగ ఉంటుంది. ఆ ప్రదేశం యొక్క అద్భుతాలు అటువంటివి. మనిషికున్న రెండు కళ్లు చూడగలిగే దానికంటే అవి నిజానికి అక్కడ ఎక్కువగా ఉన్నాయి. అన్నింటిని చూడడానికి బదులుగా దేనిని చూస్తే సర్వము దానంతట అదే దృష్టికి గోచరమవుతుందో "దానిని" మాత్రమే చూసి ఉండినట్లయితే ఎంతో బాగుండి ఉండేది.

ఆ ప్రదేశము యొక్క ప్రకృతి దృశ్య సౌందర్యంపట్ల నాకు ఆసక్తి లేదు. అది నాకు ఎటువంటి ఆకర్షణను కలిగించలేదు. ఎందువలనంటే నేను అనంతము యొక్క నిరామయ ఎడారిని అప్పటికే చూసి ఉన్నాను. అదే నాదృష్టిలో కళకళలాడుతూ వికసించి ఉన్న ఆకుపచ్చటి వృక్షసంపద యొక్క అసలు సారము. దానికే నేను అలవాటుపడిఉన్నాను. హృదయపు గాయాలకు అది నాకు ఉపశమనాన్ని కలిగిస్తుంది. ప్రీతికరమైన ఈ గాయాలు, ప్రేమ గుచ్చుకొంటున్నట్లుండే వేదనతో పీడించబడేవారికి మాత్రమే ఉంటాయి.

VACUUM శూన్యత

మానసిక వృత్తులు సద్దుమణగడం అభావ దశకు చేరినప్పుడు, అది అంతరంగిక, శూన్యత ప్రారంభమైనదని చూపడానికి ఒక సూచన. ప్రస్తుత యుగపు భౌతిక విజ్ఞాన శాస్త్రము కూడ సంపూర్ణ శూన్యత ఎన్నటికి సాధ్యము కాదని కచ్చితంగా తెలుపుతోంది. శూన్యత సంపూర్ణంగ జరిగిన పిమ్మట కూడ కొంచెము వాయువు వుండి తీరుతుంది. ఈ విజ్ఞాన శాస్త్ర సిద్ధాంతాన్ని నా స్వీయపద్ధతిలో నేను వివరిస్తాను. శూన్యీకరణము సంపూర్ణముగ జరిగిన తర్వాత అప్పుడు మిగిలేది ఏమైన అది దాని నిజమైన సారము. అది అపార బలము కలది; శక్తివంతమైనది. అత్యంత ప్రాణాంతకమైనట్టి విధ్వంసకర ఆయుధాల నిర్మాణానికి యీ శక్తి ఉపయోగపడగలదు. అది మన ఆధ్యాత్మిక ప్రయోజనానికి కూడ అపారమగు విలువను కలిగి ఉంది. మానవుడు తనయందు అటువంటి శూన్యతను సృష్టించుకున్నప్పుడు అతడు ఎంతో ఉన్నత శక్తిమంతుడు అవుతాడు. అతడి సంకల్పము యొక్క స్వల్ప చలనము కూడ అత్యంత గొప్ప ఫలితాలను యిస్తుంది. కాని నానుండి దానిని పొందడానికి సిద్ధపడే వారెవ్వరు లేనట్లు కనబడుతోంది. దానిని సంపూర్ణంగ పొందడానికి సిద్ధపడేవానిని కనుగొనడంలో నా తీవ్ర ఆకాంక్ష యింతవరకు ఫలితాన్ని యిచ్చినట్లు కనబడడం లేదు. ఏకొద్దిమందికో ప్రవేశంగల, నిర్జన ఎడారి వంటి ఆ దైవ సామ్రాజ్యానికి స్వల్పకాలం పాటు వినోడయాత్ర చేయడానికి బహుశః ఎవ్వరికి ఇచ్చ లేదు. దానికి ఏ విధమైన అంతము లేదు. అభావ స్థితి చివరి దశ కాదు. అది కూడ మన

అంతిమ లక్ష్యము కాదు. మన అంతిమ లక్ష్యము భూమ స్థితికి లేక పరతత్వానికి అతీతంగ చాలా దూరంలో ఉంది.

పూర్ణ అభావ స్థితిని పొందడం అనగా చిట్టచివరి పరిమితివరకు శూన్యం చేసుకోవడం. అయినప్పటికి సంపూర్ణ శూన్యం మాత్రం ఎన్నడు ఎట్టి పరిస్థితులలోను సాధ్యం కాదు. ఏదేమైనప్పటికి, అభావాన్ని మరిచే స్థితినే సంపూర్ణ అభావ స్థితిగ తీసికోవచ్చు. అది అపారశక్తివంతమైనట్టిది. మహా అవతార పురుషులు కూడ దీనిని కలిగి వుండలేదు. ఆ విధంగా సంపాదించినట్టి మహాశక్తిని బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల వంటి దేవుళ్ళు కూడ ధిక్కరింపలేరు. మన సహజమార్గ విధానంలో సామాన్యంగా అనుసరించే పద్ధతి అదే. మొట్టమొదటినుండి అభ్యాసి క్రమంగా శూన్యీకరణం వైపుగా పురోగమించడం ప్రారంభిస్తాడు. కాని యిది నెరవేడానికి సరైన గురువు పూర్తిగా అవసరం అవుతాడు.

VAGARIES వైవిధ్యాలు

నా పరిస్థితి బహుశ మిక్కిలి దుఃఖకరమైనది. అభ్యాసి యొక్క చపలత్వాలన్నిటికి నన్ను మాత్రమే బాధ్యుడిగా ఎంచుతున్నారు. మన సహచరులలో కొందరు తాము ఏ విధంగాను కృషి చేయడానికి లక్ష్యపెట్టక, నా అంతశ్శక్తులను ప్రయోగించి వారికి సమస్తం నేనే చేయాలని ఆశిస్తారు. నేనే వారిని సత్సంగానికి వచ్చేటట్లు చేయాలని కోరుతారు. నేనే వారిని నిత్యాభ్యాసంలో స్థిరపరచాలి; సాధనా మార్గంలో వారిని నిశ్చలంగా నిలిపి, ఆధ్యాత్మిక మండలాలను, దశలను దాటేటట్లు చెయ్యాలి. ఇదంతా నా ఇచ్ఛాశక్తులతో నేను చెయ్యాలి. వారు మాత్రం తన జీవిత విధానాన్ని సవరించుకోవడానికి గాని, తమ అలవాట్లను తీర్చిదిద్దుకోడానికి గాని, ఆఖరుకు వారికి చెప్పినట్లు చేయడానికి గాని, అభ్యసించడానికి గాని తమంత తాము ఏదీ చేయడానికి యిష్టపడరు. ఇదంతా యీ విధంగా వున్నప్పటికీ వారి వెనుకబడినతనానికి, అభివృద్ధి లోపానికి నన్నే తప్పుపడుతారు. నేను కూడ నా వింత స్వభావం మూలంగా ఆ విధంగానే భావిస్తాను. అందు మూలంగా వారి శ్రద్ధ, సహకారాలు లేకపోయినప్పటికి, ఒక్కొక్కరి విషయంలో ఏది అత్యుత్తమమని అనిపిస్తుందో దానిని బలవంతంగా వారిలో చొప్పించడానికి

ప్రయత్నిస్తాను. ఉన్నతస్థితుల నన్నింటిని ఒక్కసారిగా యివ్వనందుకు ఒక అభ్యాసి ఒకటి రెండు సందర్భాలలో నాపై నిందమోపేటంత వరకు వెళ్ళాడు. ఇటువంటిది వేరే ఎక్కడైనా జరుగగలదని ఎప్పుడైనా ఊహింపగలరా? నిశ్చయంగా అట్లు జరుగదనడంలో నాకు సంశయం లేదు. అయినా యిక్కడ మాత్రం ఆ విధంగా ఎందుకు వుంది? ఈ విషయంలో నేను అతి దయాళువుగా వుండడమే బహుశ దీనికి కారణం. ఇదెంతవరకు సమర్థనీయం అన్నది మీనిర్ణయానికే వదిలేస్తున్నాను.

VAIRAGYA వైరాగ్యము, అనాసక్తి

వైరాగ్యము లేక అనాసక్తి యోగమార్గమున నిస్సంశయముగా నొక ముఖ్యదశ. వైరాగ్యము అలవరచుకొనకున్నచో మాయాజాలమునుండి తప్పించుకొనజాలము. కానీ, అంతమాత్రాన గృహముతోడను, కుటుంబముతోడను, లోక వ్యవహారములతోడను తెగతెంపులు చేసుకొని సన్యాసి జీవనముగైకొనవలెనని కాదు. గృహము, కుటుంబము విడచి, ప్రాపంచిక సంబంధములు తెంచుకొని ఏకాంత స్థలమునకేగుటయే వైరాగ్య సాధనోపాయమను వారితో నేను ఏకీభవించను. అట్టి నిర్బంధమార్గమున సాధించిన వైరాగ్యము యదార్థము కాజాలదు. ఏలయన, ప్రపంచముతో బాహ్య సంబంధములు బలవంతముగా త్రెంచుకొన్నను వారు ఆంతరంగికముగా యింకనూ దానిని అంటిపెట్టుకొని యుందురు.

వైరాగ్యమనగా ప్రాపంచిక వస్తువులపై వ్యామోహము లేకుండుటయేగాని వస్తువులను కలిగియుండకపోవుటకాదు. గృహస్థ జీవితమున సంపదలు, ప్రాపంచిక సంబంధములు అత్యావశ్యకములు. అట్టి జీవితము వైరాగ్యమునకు గాని, శాశ్వత సత్యప్రాప్తికి గాని ప్రతిబంధకము కాదు. కానీ, యిందుకు ప్రాపంచిక వస్తువులతో తగని రీతి వ్యామోహము పెంచుకోరాదు. జీవితకాలమంతయు గృహస్థ జీవితమును గడపుచునే పరిపూర్ణత్వమును పొందిన మహాత్ముల దృష్టాంతములు పెక్కు కలవు. వైరాగ్యమనునది నిజముగా మనస్సు యొక్క అంతర్గతమగు స్థితి. అది వస్తువులు అశాశ్వతము లనియు మరియు మార్పు

చెందుననియు మన దృష్టికి తెచ్చి, వాటిపై నిర్వ్యామోహభావము కలిగించును. అతని దృష్టి పరివర్తన రహితము, శాశ్వతమగు తత్వముపై సదా లగ్నమై యుండి అతనికి ప్రీతి, ద్వేషభావములు లేకుండును. వైరాగ్యమనగా యిదియే. మానసికముగా మనమిట్టి స్థితిని పొందినప్పుడు కోరికలనుండి విడుదల పొందినవారమగుదుము. ఉన్నదానితో మనము తృప్తి పొందుదుము. కోరికలంత మొందుటతో సంస్కారములేర్పడుట నిలిచిపోవును. మన జీవితకాలములో పూర్వమునుంచి వున్న సంస్కారములను అనుభవించి పోగొట్టుకొనుటే యిక మిగిలియున్నది. మన కోరికలవలనను, కర్మలవలనను కలిగిన సంస్కారములను కారణ శరీరమునుండి నశింపజేయుటకు వలసిన భోగభూమిని సృష్టించి ప్రకృతికూడ ఈ కార్యమునందు మనకు చేయూతనిచ్చుచున్నది. ఈ పొరలు తొలగిపోయినపుడు మనము సూక్ష్మతరములగు స్థితులను పొందనారంభింతుము.

పాట కచేరీ జరుగుచున్న ప్రాంతమునుండి చాల దూరముననున్న వానికి దాని శబ్దము విన్పించదు. దగ్గరలోనున్న మరియొకనికి పరధ్యానములో నున్నచో విన్పించి విన్పించనట్లుండును. అతడు సంగీతము పట్ల గాక తన పవిత్ర భావనలోనే నిమగ్నుడగును. ఇట్టి మానసిక స్థితి అతడెట్లు చేకూర్చుకొనును? దీనికి సమాధానము పైన చెప్పినట్లుగ తాను ముఖ్యమని భావించిన విషయమందు నిమగ్నుడగుటయే! అప్పుడు సహజముగా అప్రధాన విషయములు ప్రభావమతనిపై నుండదు. అది వైరాగ్యస్థితి. ప్రపంచ విషయములపట్ల కల్గియున్న అశ్రద్ధ భావము ప్రస్తుతము అతనికున్న పవిత్ర శాశ్వత సత్యప్రాప్తి భావన తప్ప, మిగిలిన ప్రధానేతర విషయముల ప్రభావమతని హృదయముపై పడకుండ చేయును. అభ్యాసికి తనలోనే తాను తన గమ్యస్థానము వెదకికొనుటయే ముఖ్యమైన విషయము. వైరాగ్యమునకై చాలమంది కష్టపడి కృషి చేయుచున్నారు. ఎంత సులభముగా నది యిట లభ్యమైనది! అతని దృష్టి గమ్యస్థానమందు తప్ప అన్యమున లేకుండుటచే విలువలేని ప్రపంచ విషయముల నన్నిటిని అతడు కోల్పోవును.

రాజయోగ ప్రాథమికాభ్యాసము వలననే నీవు వైరాగ్యమును పొందగలిగితివి నీ వ్యక్తిగత మనస్సు, ఒక విధముగ శాశ్వతానందస్థితితో జతపర్చబడినది (బంధింపబడినది).

మరొక విధముగా చెప్పవలెనన్న నీ వ్యక్తిగత మనస్సునుండి ఆ ఉన్నతస్థితి వైపునకు మార్గము నేర్పరచుకొంటివి. అనంత శక్తివంతుని ప్రశాంతస్థితి యొక్క మృదువైన కెరటములు మనస్సు వైపునకు ప్రవహింపనారంభించును. అందుచేత కొంతకాలమునకు దానితో ఏకము కాగలవు.

ఈనాడు వైరాగ్యమనగా ప్రపంచసంబంధము లేక, సన్యాసి వేషములో సాంసారిక జీవిత విధులన్నిటిని విడచుటయని మాత్రమే సామాన్యముగా భావించబడుచున్నది. ఈ విధముగ బలవంతమైన భౌతిక నిస్సంగత్వము గాని, జీవితావసర విషయముల పట్ల నిర్లక్ష్య ద్వేషములను పెంపొందించుకొనుట గాని, మరి యిట్టి యే యితరమైనది గాని వైరాగ్య మనిపించుకొనదు. మన సాధారణ జీవితావసరములకంటే ఎక్కువైన (అధికమైన) వాటి పట్ల విముఖత కలిగియుండు అంతర్గత భావము మాత్రమే వైరాగ్యమనబడును. ఆ విధముగ, సామాన్యుడు కూడ, ప్రపంచ సాంసారిక జీవితమును గడపుచు, ఆస్తిపాస్తులు కల్గియు, జీవితావసర వస్తువుల ననుభవించుచునే యీ ప్రపంచ జీవితములోనే వైరాగ్యమును సంపాదించవచ్చును.

మానవుడు తనకు తెలియకనే తనకైతాను సృష్టించుకొన్న పరిసరాలచే సాధారణముగా ఎంతగా ఆకర్షింపబడినాడంటే, దానికి అతీతముగా వెళ్ళటానికి ఎప్పుడోగాని ఆలోచించడు. అయితే ఇది ఎలా సాధ్యపడగలదు? దానిని గురించి ఆలోచించినప్పుడు, మనకు తెలియునదేమిటనగా మనము మనలో ఒక ఆలోచనల సముదాయాన్ని ఏర్పరచుకొన్నాము. దానికి మన బుద్ధి బలముతో పెంపొందింపబడిన ఉద్వేగాలను చేకూర్చుచున్నాము. అన్నిమూలలనుండి వచ్చే అభిప్రాయాలు అదే శ్రుతిని చెవులలో ప్రతిధ్వనింపజేస్తూ ప్రత్యేక బలాన్నిస్తూ, వాతావరణ ప్రభావాన్ని ఇంకా దృఢపరుస్తున్నాయి. ఈ నరుని నిస్సహాయత ఒక సాకుగా పరిగణింప వచ్చును. అయితే నేను చెప్పునదేమిటంటే, ఇవి వినాశకరముగా మనము

గుర్తించినప్పుడు, అక్కడ కొంత దారిమార్పు ఏర్పడవచ్చు. ఇది వైరాగ్య పథములో మొదటి మెట్టుగా గ్రహించవచ్చు, మరి

అప్పుడే మన ఆలోచన ఉన్నతమైనదీ, మేలైనదైన వేరొక దానిపై స్థిరపడుతుంది. దానిని దృఢముగా గ్రహించి ఎట్టిపరిస్థితులలోనూ అంటిపెట్టుకొని వుండటమే మన కర్తవ్యము. వైరాగ్యము మనలో దానంతటదే వృద్ధి చెందుతుంది.

గృహస్థుడిలోనే ఆయన నివాసం ఏర్పరచుకొని ఉంటాడు." మనం నిజానికి సర్వదా భగవంతునితోను, భగవంతునిలోను ఉండడానికి ప్రయత్నించాలి. ఆయననుండి ఒక్క క్షణం కూడ ఎన్నటికి దూరం కాకూడదు. మనం యీ స్థితి వరకు వచ్చినప్పుడు, మనం నిరంతరం వైరాగ్య స్థితిలోనే ఉంటాము. ఈ విధంగా భగవంతునితోటి అనుబంధము ప్రపంచంతోటి నిస్సంగత్వంగ పరిణమిస్తుంది. అదే నిజమైన వైరాగ్యము.

అనాసక్తి (వైరాగ్యము) అనునది నిజముగా మనస్సు యొక్క అంతర్గతమగు స్థితి. అతని దృష్టి పరివర్తన రహితము, శాశ్వతమగు తత్వముపై సదా లగ్నమై యుండి అతనికి ప్రీతి, ద్వేషభావములు లేకుండును.

దైవముపైపునకు దృష్టిని మరల్చినప్పుడు మాత్రమే వైరాగ్యము చాల సులభంగ వృద్ధి చెందగలదు. నామట్టుకు నేను వారి దృష్టిని దైవము వైపు మళ్లించి నా యిచ్ఛాశక్తిచే దానిని అక్కడ నిలిపి ఉంచుతాను. దీని అనుభూతిని వారు అనుభవించి గుర్తిస్తారు కూడ. కాని వారు దానిని భౌతిక ప్రయోజనాల కొరకు మాత్రమే ఉపయోగిస్తారు. కొన్ని సందర్భాలలో వారు దానిని ప్రాపంచిక విషయాల కొరకు క్రిందికి లాగుతూనే ఉంటారని నా విశ్వాసం.

Vairagya - Non-Attachment Attachment వైరాగ్యము -వ్యామోహరహిత

మనమందరము గృహస్థులము. మన వ్యవహారములన్నిటిలోనూ మనము మితంగా వుండవలెను. నీటిలోని బాతులు, జలపక్షులవలె జీవితం గడపవలెను. అవి నీటినుండి బయటకు వచ్చినప్పుడు వాటికి తడి అంటదు. అదేవిధంగా మనము అన్నింటినీ

ప్రేమించవలెను. కాని వ్యామోహములో పడరాదు. నిజం చెప్పాలంటే మనము వ్యామోహరహిత వ్యామోహాన్ని నేర్చుకొంటాము.

VASU

అధికారులు ఎవరై ఉండవచ్చు? వారు దేవుళ్ళు, దేవతలు అని అనుకోవచ్చు. కాని నిశ్చయంగా వారు కాదు. వాస్తవానికి యంత్రంలోని వివిధ భాగాల వలే దేవుళ్ళు, దేవతలు ప్రకృతి యొక్క వివిధ శక్తులు. దేని ప్రసక్తి లేకుండ, వారు తమకు నియమించబడిన కార్యాన్ని యధా విధిగా నిర్వహిస్తూ ఉంటారు. వారికి దానిని మించి ఒక్క అంగుళం కూడ పోవుటకు సామర్థ్యం చాలదు. మూలంలో ఉన్న అసలు అధికారి "మనిషి". ప్రకృతి యంత్రాంగాన్ని సరిగ క్రమబద్ధం కావించి, దాని భాగాలు సక్రమంగా పనిచేయునట్లు చేసే బాధ్యత అతడిదే. ఇది కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు, కాని అది నిస్సందేహంగ యదార్థం.

ఈ స్థానముపై సర్వాధికారము సంపాదించిన పిదప మానవుడు సహజముగానే తనలో పదార్థ విజ్ఞానమునకు సంబంధించిన జ్ఞానమును ఆంతరంగికముగా పొందును. దీనిని అతడు తగు మాత్రపు సాధన, అనుభవములను పొందిన మీదట తన యిచ్చ వచ్చిన రీతిని ఉపయోగించుకొనవచ్చును. కాని, ఆధ్యాత్మికతకు చెందినంత వరకు ఈ సిద్ధులు అతనికి పనికిరావు. సమర్థవంతమైన శిక్షణా విధానమునందు అభ్యాసి బాహ్యమైన శక్తులగూర్చి ఎరుగనిస్థితిలో వుంచబడి, గురువునుండి ప్రసారితమైన శక్తి సహాయపడుచుండగా స్వచ్ఛమైన ఆధ్యాత్మికతత్వము తప్ప తదితరము అతనిని ఆకర్షించ కుండునట్లు చేయబడును. అప్పుడాతడు తనకప్పగించిన చిన్నచిన్న దైవకార్యము లొనరించుటకు తగియుండును. ఈ దశయందు ఆతని కార్యరంగము ఒక చిన్న ప్రదేశము. ఉదాహరణమునకు, ఒక పట్టణము గాని, ఒక జిల్లా గాని, అటుగాక కొంత పెద్ద విభాగముగాని కావచ్చును. అతని పని ఎట్టిదనిన అతని యాజమాన్యము క్రిందనున్న ప్రదేశమంతటనూ సంపూర్ణ ప్రకృతి ధర్మానుసారముగా ప్రతిదానిని చక్కదిద్దుటే. అతని పరిధిలో లోపములున్నచోట అతడు పూరించును. అవాంఛితములున్న వాటిని తొలగించును. అతడు ఋషియని పిలువబడును. అతని పదవి 'వసువు' అనబడును.

ధ్రువుని స్థానము దీనికంటే ఉన్నతమైనది. అతడు బ్రహ్మాండ మండలముపై యాజమాన్యము వహించును. అతడు మునుల వర్గమునకు చెందును. అతని కార్యరంగము చాల విస్తృతమైనది.అతడు వసువులపైనెల్ల అధికారము వహించును. అతని కర్తవ్యమేమన అంతరంగముననున్న వాతావరణమును అవాంఛనీయ భావముల నుండియు, ఆలోచనల నుండియు పరిశుద్ధము కావించుట. దైనందిన కార్యక్రమమునకు అతడు తాత్కాలికముగా తనకప్పగింపబడిన పెక్కితర కార్యములు కూడ నిర్వహింపవలసియుండును. శరీర నిర్మాణమునగల హృదయనికట స్థానము (Hylem shadow) లోనున్న ప్రదేశమును సంపూర్ణముగా ప్రకాశింపజేసి ఈ స్థితిని పొందనగును.

దీనికి పైన ధ్రువాధిపతి స్థానము కలదు. అతడు ధ్రువుల కార్యకలాపములను పర్యవేక్షించును. ఈ స్థితి నాభిస్థానముపై యాజమాన్యము గడించిన మీదట సాధింపనగును. ఇతని కార్యరంగము ప్రపంచమునకంతకు వ్యాపించును. కాని పనిమాత్రము ధ్రువుని పనిని పోలినది. వాతావరణమును పరిశుద్ధపరచుటకు సంబంధించిన దైనందిన కార్యక్రమమునకు తోడు ఇతడును అప్పుడప్పుడు సంభవించెడి హఠాత్సంఘటనలను, సంభవములను గమనించవలెను. ఈ దైవీయ కార్యకర్తలు మహాశక్తి సంపన్నులై గొప్ప పరిణతి చెందిన ఆత్మలు, వారు తనను భావము అణుమాత్రమును లేకుండ ప్రకృతి యొక్క యిచ్ఛానుసారముగా పనిచేయుదురు. వారి పనులు యాంత్రికముగా జరిగిపోవును. ఏ విషయమునందును వారికి వ్యక్తిగత స్వేచ్ఛకాని, నిర్ణయాధికారము కాని లేదు. ప్రకృతికి అత్యంతావశ్యకమైనట్టి ప్రత్యేక పరిస్థితులందే ధ్రువాధిపతి కంటె ఉన్నతమైన పరిషద్ పదవి ఒసగబడును. ఇతడు పైన పేర్కొనిన వివిధ కార్యకర్తల కార్యకలాపములన్నియు క్రమబద్ధము చేయుచు, మార్గదర్శకత్వము నెరపి ముఖ్యమైన పనులను తాను నిర్వర్తించుచు, వివిధ కార్యములను వారికి నిర్దేశించుచుండును. గొప్ప సాహసకృత్యముతో కూడిన కార్యములు, యుద్ధముల వంటి అన్ని ముఖ్య విషయములందును విధివిధాయకసమ ఫలితముల సమకూర్చుటకై అతని యిచ్ఛా శక్తి పనిచేయును. నిర్మాణాత్మక, వినాశాత్మక ప్రకృతి ప్రణాళిక లన్నియు అతడే

నిర్వహించును. అతని కార్యరంగ మీ ప్రపంచమునకు మాత్రమే పరిమితమైనది. మానవుడు సహస్ర దళ కమలము యొక్క కేంద్ర బిందువుపై యాజమాన్యము గడించిన మీదట ఈ స్థితి సంపాదించనగును.

మహాపరిషద్ పదవి పదవులలో కెల్ల ఉన్నతము. అది చిట్టచివరి దైవీయ పదవి. చాల అరుదుగా పొందదగినది. ప్రకృతి అత్యంతావశ్యకముగా పరిణామము చెందవలసి యున్నపుడుగాని, ప్రపంచమును పరిశుద్ధము కావింపవలసి వచ్చినపుడుగాని ఈ పదవి ఒసగబడును. ఈ పదవినందిన అతడు అత్యంతోన్నత శక్తి సంపన్నత అనుభవించును. ఇది తల వెనుక ప్రాంతమున కుడివైపు నుంచి నేను "శ్రీ రామచంద్ర రాజయోగ ప్రభావము" లో తెలిపిన విధముగా ప్రారంభమగుచున్నది. రాజయోగమున పొందదగు అద్భుతమైన సిద్ధులు అట్టివి. శ్రద్ధగల ప్రతియొక్కడును సరియైన మార్గము ననుసరించి, సరియైన గురువు నాశ్రయించినచో వీటిని పొందనగును

VEDAS వేదాలు

వేదం అనగా నిజానికి యీ విశ్వం సృష్టింపబడటానికి ముందు ఉన్న స్థితి. దైవం నీకు ఆ స్థితిలోని ఆనందాన్ని అనుగ్రహించుగాక! నీవు దీనిని నిశ్చయంగా పొందుతావు. అందువలనే యీ విశ్వ సృష్టి నిర్మాణ సమయంలోనే వేదాలు పుట్టాయనడం నిజం. అవి గ్రంథాల రూపంలో మలచబడ్డాయి. ఆ స్థితులకు ఒక రూప కల్పన యీయబడినట్లయింది. అప్పుడు ఉన్నది ఏమిటి? ఒకే మథన ప్రక్రియ స్థితి, అణుసృష్టి ఉంది. అణు నిర్మాణ వస్తువు యీ మథన ప్రక్రియ చర్యల ఫలితంగా ఏర్పడింది. మరోమాటలో ఇది యీ మథన ప్రక్రియ ఫలితంగా ఏర్పడిన అణువుతో సంబంధం కలిగి ఉంది. ఇప్పుడు ఫలితం అనేక యితర రూపాలను ధరించింది.

అదేమైనప్పటికీ వారి మానసిక స్థితి వాటి మూలమందే నిలిచి ఉంది. ఆస్థితి ఏమైనప్పటికి అది నిశ్చయంగా శాస్త్రీయమైనదని చెప్పవలెను. ఎందువలనంటే ప్రాణవాయువు (oxygen), ఉదజని (Hydrogen) ల సమ్మేళన ఫలితంగ నీరు ఉద్భవించి తీరుతుంది. అట్లు జరుగకుండ ఉండడం అసంభవం. ప్రయోగం జరిపిన వారు ఎవరైనా, ఎల్లప్పుడూ ఒకే ఫలితాన్ని

యిచ్చేదాన్ని మాత్రమే శాస్త్రీయమని అంటాను. ఫలితం ఏదైనప్పటికీ దృష్టి దాని అసలు స్థితి మీద పడినప్పుడు, అది మూలము యొక్క జ్ఞానాన్ని తీసుకు వచ్చింది. వేదకాలం నాటి ఋషులు యీ ప్రవాహధారల మథన క్రియచే ఏర్పడిన అస్పష్టమైన శబ్దాన్ని ఆధారంగా తీసుకుని యీ శబ్దానికి ఏది మూలమో "దాని" అన్వేషణలో ఉండిరి. అందుచేతనే ఋగ్వేదంలో తొలి భాగాలను పఠిస్తున్నప్పుడు నేను విన్నదానిలో యీ శబ్దమే ఉపయోగించబడింది. వేరు మాటలలో చెప్పాలంటే, సత్యవస్తువును తెలియజేసే కీలకం యిదే. వారు యీ కీలకాన్ని తెలుసుకున్నారు. సత్య వస్తువు బహిర్గతం అవడం ప్రారంభించింది. ఇప్పుడు యీ విషయమంతా వేరొక మలుపు తీసుకుంది. అనగా, ఆధ్యాత్మికత ప్రయోజనం కోసమై ఒక నూతనాధ్యాయం వెలికి వచ్చింది. ఆలోచన మరింత తీవ్రంగా దూర తీరాలకు విహరించడం ప్రారంభించింది. ఋషులు శబ్దం ద్వారా సతత్వాన్ని సూచనా మాత్రంగా తెలుసుకున్నప్పుడు దానిలో యింకా మరింత లోతుకు వెళ్లడానికి నిశ్చయించుకున్నారు. వారు దానిలోకి వెళ్ళి సత్ తత్వముతో కలిపే ఆ లంకె యొక్క భాగాన్ని పట్టుకున్నప్పుడు, వారు గ్రహించిన మొదటి పాఠం "ఏకోహం బహుష్యం" (ఒకటే అనేకం కావడం అనుభావం. కాని ఇది సత్యవస్తువు యొక్క లౌకికత్వం, అనగా దానియొక్క నిమ్న భావం. ఇప్పుడు వారి ఆలోచన యింకా ముందుకు దాటి వెళ్ళి, సత్ తత్వముతో కలిపే లంకె పై భాగాన్ని వారు పట్టుకోవడం జరిగింది. ఇది ప్రవాహ చలనముల వలన కలిగిన ప్రతి ధ్వని అని, దీనికి అతీతంగా కూడ ఏదో ఉందని వారు గ్రహించారు. వారి అన్వేషణ కొనసాగి, "ఏకోహం బహుష్యాం" అను యీ భావాన్ని దాటి వెళ్ళింది. ఇప్పుడు అటువంటి లౌకికత్వాన్ని విడిచి పెట్టడం జరిగింది. మరోలా చెప్పాలంటే, మొదట్లో మన దృష్టిలో ఉన్న ఆ సత్యవస్తువు యొక్క స్థూల రూపం మరుగై పోయి, మనం దానికి అతీతంగ దాటి వెళ్లాము. అప్పుడు ఏమి జరిగింది? ఇదెంత వరకు కొనసాగగలదు అనే అనుమానంతో ద్వంద్వ భావంపైకి రావడం ప్రారంభించి, ఆత్మపై భారాన్ని మోపింది. వారు దాన్ని గురించి లోతుగా ఆలోచించారు. ఆవిధంగా లోతుగా ఆలోచించుట వలన, కేవలం మానవ స్వభావం వలెనే మనం మనపై భారాన్ని మోపుకుంటున్నామనే ఆలోచన వారికి వచ్చింది. దీన్ని పూర్తిగా అర్థం చేసుకున్నప్పుడు, మన స్వభావం, ఆలోచన మనలో పాతుకొని ఉన్న ఆ సత్య వస్తువుతో

అనుసంధింపబడి ఉంటాయి. ఆలోచన ఆ ప్రవాహంలో యీదడం ప్రారంభించిందా అన్నట్లుంటుంది. వారు ముందుకు వెళ్ళి మథన క్రియ ఫలితంగా సత్ తత్వము కాదని సూచన ప్రాయంగ తెలుసుకున్నారు. ఇప్పుడు యింకా ముందుకు అడుగులు వేశారు. పైన వర్ణించిన మధ్యభాగానికి ప్రవేశము యిదే. యింకా ముందుకు పురోగమించడంవలన, ఆనందము యొక్క పరిమళం అనుభవానికి రావడం మొదలవుతుంది. భావన దానితో ఏకమైనప్పుడు అది అనుభవానికేవిధంగా వచ్చిందనే ప్రశ్న ఉదయించవచ్చు. భావనలో మనం గ్రహించిన ఆ రేణువుల స్థూలరూపమే ఆ మీగడవంటింది. అదే దానికి ఒకేఒక సమాధానం. ఆనంద స్థితి రావడం, మనం కూడా అక్కడ వుండడం, దానిని అనుభవించడం కూడ జరిగింది. ఇదే మనం అన్వేషిస్తున్న వస్తువు అనే నిర్ణయానికి వచ్చాము. కొందరు అక్కడనే వుండిపోయారు. మిగిలిన వారు యీ సచ్చిదానందస్థితిని కూడ దాటి ముందుకు వెళ్ళారు. ముందుకు వెళ్లినప్పుడు ఒకానొక స్థితిలో వారు మునిగి ద్వంద్వాతీత స్థితిలో చిక్కుకొని ఆగిపోయారు. దీనితరువాత వేదాలు బహుశః మౌనం వహించాయి. అవి దీనిని అనిర్వచనీయమని చెప్పి “నేతి! నేతి!" అంటే "ఇది కాదు, ఇది కాదు” అని ప్రకటించాయి.

వేదాలలో వైరుధ్యాలు ఉన్నట్లు పైకి కనపడుతోంది. ఫలితంగ షడ్దర్శనాలు ఏర్పడ్డాయి. ఈ విధంగా ఒక్కొక్క దర్శనము దాని సిద్ధాంతాలను అది రూపొందించింది. అవి ఆ దిశలో తాత్వికునకు గల జ్ఞానము, అవగాహన, అనుభవముల ఆధారంగా రూపొందాయి. కాని వేదాలలో ఏ భాగం సహేతుకంగా ఉంటుందో అదే నిజానికి వేదమని మను మహర్షి చెప్పడం చాల సమర్థనీయంగ ఉంది. నిస్సందేహంగ యిది ఆయన ఔన్నత్యాన్ని చాటుతోంది. ప్రపంచంలోని శాస్త్రాలన్నిటిలోను, వేదాలు మాత్రమే ఆ విధంగ నిష్కర్షగ చెబుతాయి. కాని వాస్తవమైన శాశ్వత సత్య ప్రాప్తి విషయంలో వేదాధ్యయనానికి ప్రాముఖ్యత ద్వితీయ పక్షమే. అధ్యయనం అనే పదం అడుగున ఉన్న సత్ తత్వాన్ని సాధన పూర్వకంగ సిద్ధింపజేసుకొనడమనే భావాన్ని సూచిస్తుంది. దానిని గ్రంథపఠనం వలన గాని, నమ్మకం వలన గాని, తర్కంవలన గాని, వాదము

వలన గాని పొందలేము. దానిని కేవలం అధిచేతన గ్రహణ శక్తిచే మాత్రమే పొందడం సాధ్యమవుతుంది.

VEDANTISTS వేదాంతులు

వేదాంతులు వైరాగ్యాన్ని వేరే విధంగా ఆచరిస్తారు. వారు చూసేదంతా మాయ అని నమ్మేలా తమ ఊహలను బలవంతం చేస్తారు, అందుకే క్షణికావేశంలో దిగువన ఉన్న వాస్తవికత బ్రహ్మ అని నిర్ధారించారు. వారు ఆలోచనను బలోపేతం చేయడానికి వారి సంకల్ప శక్తిని ప్రయోగిస్తారు, తద్వారా వారు దానిని అలవాటు చేసుకుంటారు, బాహ్య చర్యలు మరియు అలవాట్లలో మాత్రమే మార్పును కలిగిస్తారు. అందువల్ల, ప్రభావం ఎక్కువగా బాహ్యంగా ఉంటుంది. అయినప్పటికీ, సుదీర్ఘమైన మరియు నిరంతర అభ్యాసం తర్వాత ఇది కొంతవరకు అంతర్గతంగా ప్రతిబింబిస్తుంది. అదేవిధంగా ఆచరణాత్మకత లేకుండా కేవలం ఊహ యొక్క బలవంతం ద్వారా ప్రేరేపించబడిన వివేకానికి ఎటువంటి ఆధారం లేదు. ఆ విధంగా వివేకా అనేది వాస్తవానికి ఆశించిన ఫలితాలను తీసుకురావడానికి అనుసరించిన అభ్యాసాల ఫలితం. ఇప్పుడు వైరాగ్యల, వేదాంతుల రెండవ సాధన కూడా వివేకం యొక్క ఫలితం. అవి యోగాలో ప్రాథమిక సాధనల దశలు అవి సాధనలు కాదు.

VEHICLE వాహనం

ఏదో రోజున తమ శరీరాన్ని వదిలేయాల్సి వుంటుందని ప్రతి ఒక్కరికి నిశ్చయంగా తెలుసు. అయినప్పటికి వారు అవసరమైన యితర విషయాలను కూడ వదులుకొని, దానిపైనే మితిమీరిన అనుచితాసక్తిని కనబరుస్తున్నారు. దాన్ని పూర్తిగా అలక్ష్యం చేయమని మిమ్మల్ని ప్రోత్సహించడం నా ఉద్దేశం కాదు. అది కూడ మహాపాపమే. శరీరానికి తీసుకోవలసిన జాగ్రత్త, సరైన పోషణ విషయంలో తప్పక శ్రద్ధ వహించాలనే నా అసలు ఉద్దేశం. కాని ఆ శ్రద్ధ దైవానికి, తనకు, యితరులకు కూడ శరీరం తన విద్యుక్తధర్మాలను నిర్వర్తించడంలో సంపూర్ణంగా సమర్థవంతమై వుండేవిధంగా సరైన అవసరాలకు అనుగుణంగా వుండాలి.

VEILS పరదాలు

సృష్టికి పూర్వము అంతటను ప్రశాంతత నెలకొనియుండెను. అట్టి ప్రశాంతత క్రిందికి దిగివచ్చినపుడు దానితోబాటు తన సహజసత్య సారమును వెంటగొని వచ్చెను. ఈ రెంటియొక్క స్థితి ఇంచుమించుగ ఒకటే. క్రమముగ ఈ సత్యసారమును ఆవరణము తరువాత ఆవరణము ఆవరించెను. ఆ పని చేసినది మనమే. ఆ ప్రశాంతతా ప్రవాహమునందలి యలలు పెద్ద సముద్రమును సృష్టించెను. అనేక నీటి బిందువులు చేరి నదిగా నేర్పడెను. వీనికి మూలము ఒక్కటే. సత్యసారమై మనతో వచ్చిన ఆది బిందువే. పర్వత సానువులనుండి దొరలిన నీటి బిందువులే నదిగా ప్రవహించినవి. సత్య సారమగు బిందువు చుట్టును అనవసరమగు మరికొన్ని నీటి బిందువులు చేరి మూలబిందువును సంపూర్ణముగ ఆవరించి దాని ప్రతిబింబ రూపమును దాల్చదొడగెను. అనగా దానికి స్థూలరూపమును కల్పించినవి. మనమొక వస్తువును చూచినచో దాని స్థూలరూపమే మొదట మన కంటికి కనిపించును. తదేక దీక్షతో ఆ వస్తువును గమనించినచో స్థూలరూపము గూడ కరగిపోయి దాని ఆకారము మాత్రమే నిల్చును. ఇంకను అభ్యాసము చేసినచో ఈ ఊహారూపము సైతము అదృశ్యమగును. మరియు ప్రయత్నించినచో సారభూతమగు బిందువును కప్పి పెద్ద చేసిన బిందువులన్నియు అదృశ్యమై చివరకు అసలు బిందువు మాత్రమే మిగులును. విశ్వముయొక్క ఉనికికి మూలమగు ఆ సద్బిందువు అనగా ఏ బిందువు మనకు మన భాగముగా లభించినదో దానిపై దృష్టిని నిలిపి ప్రతి పని చేసినచో ఈ స్థితిని పొందుదుము.

VIBRATIONS ప్రకంపనం

సాధారణముగా మరింత ఉన్నతమైనదని భావింపబడు వేరొక ఆరాధనా పద్ధతి, తమకు నచ్చిన దేవునినో, దేవతనో పొగడుచు బృందగానము చేయుట, రాత్రులందు జనులు జట్టులుగా గుమిగూడి ప్రశాంత వాతావరణమును చెదరగొట్టుచు గొంతులెత్తి బృందగానము చేతురు. వారు ఆ విధముగా తాము భగవంతుని పవిత్ర నామము వీలైనంతమంది చెవులకెక్కించుట అనెడి

పవిత్ర ధర్మము నిర్వర్తించుచున్నామని భావింతురు. ఇంతేకాదు, కొన్ని సమయములందు శబ్దప్రసారముకొరకు దూరశ్రవణ యంత్రములను గూడ వాడుదురు. దినమంతయు కష్టించుటచే అలసియో, జబ్బుచే బాధపడుచుండియో కలతలేని విశ్రాంతిని అవసరమయ్యెడి వారికి కలిగెడి అసుఖమును వీరు లెక్కచేయరు. అట్లే ప్రశాంత నిశాసమయములలో భగవద్ధ్యానము నాచరించు వారికి కూడా తీవ్రతరమగు కలతను కల్గింపవచ్చును. మీదు మిక్కిలి నేడు సామాన్యముగా అనుసరించు విధానము ఆధ్యాత్మిక ప్రగతికి అంతగా ఉపయోగకారి కాదు. అందుచే దానివలన వాస్తవిక ప్రయోజనమును లేదు. సంకీర్తకుల గానమును వ్యాధిగ్రస్తుని మూల్గులకు చక్కగా పోల్చదగును. ఆ మూల్గులవలన తాత్కాలికముగా అతడు ఊరడి చెందవచ్చునే కాని నిజముగా బాధ నుంచి విముక్తి పొందలేడు. గానమాధుర్యము యొక్క ప్రభావమునకు ముగ్ధులగుట తప్ప ఈ గానముకూడా సంకీర్తకులకు నిరుపయోగమే. అది అప్పటికి మాత్రము వారి ఆలోచనలను అరికట్టుటలో సహాయపడును. తాత్కాలికముగా ఆశయప్రాప్తి పొందినట్లనిపించును. అట్టి దశలో మన ఆలోచనలవలన అంతరంగమున స్పందనములు పుట్టును. ఈ స్పందనములు వృద్ధిచెందినపుడు అవి శక్తి సృష్టించును. ఆ శక్తి శబ్దముతో గూడి వేగంగా బయటకు ప్రవహించును. ఈ స్పందనములు వ్యక్తుల ఆలోచనానుభూతుల ప్రభావమును మోసికొనివచ్చును. అందుచే అపవిత్రమనస్కుల దుష్ప్రభావముల చేత నిష్కల్మష మనస్కుల పవిత్ర ప్రభావము కలుషితమయి పోవచ్చును. కావున, ఇట్టి కార్యములందు పరిపూర్ణ లాభము పొందవలెనన్న దుష్టవ్యక్తులను దూరమందుంచవలెను. చైతన్య మహాప్రభువు అనుసరించిన పద్ధతి అటువంటిదే. అతడు మంచితనమును, భక్తిభావమును కలవారుగా తాను పూర్తిగా నెరిగినవారి తోడనే సంకీర్తనలు జరిపించెడి వారు. సంకీర్తనలు తలుపులు మూసివైచిన మందిరములందే జరుగుచుండెడివి. బయటివారికి ప్రవేశము లేదు. నిజముగా సంకీర్తనలు ప్రాథమిక పురోగతి సాధనములు కావు. కొంత పురోగతి సాధించిన పిమ్మట, అదియును కొలదిగా మాత్రమే ఉపయోగపడును.

మనిషి సృష్టించిన కంపనాలు దైవిక కంపనాలకు విరుద్ధంగా ఉండటం వలన వాటి స్థూల రూపాలు మనిషి ఉనికిలోకి వచ్చాయి, అయితే దైవిక కంపనాలు సూక్ష్మంగా సూక్ష్మంగా ఉండటం వలన వాటి అసలు స్వభావాన్ని నిలుపుకున్నాయి. రెండు రకాల కంపనాల మధ్య వ్యత్యాసం ఏమిటంటే, మొదటిది విస్తృత ధోరణిని కలిగి ఉండగా, రెండవది మొదట్లో ఉన్నట్లే ఉంటుంది.

VIDEHA MOKSHA జీవన్ముక్తి విదేహ ముక్తి, విదేహ మోక్షం,

జీవన్ముక్తి, విదేహముక్తి అనే పదాలు సాధారణంగా అనేక విభిన్న అర్థాలలో ప్రయోగించబడుతున్నాయి. రామాయణ గ్రంథకర్త తులసీదాసు "విదేహ" అనే పదాన్ని జనక మహారాజు విషయంలో ఉపయోగించాడు. కాని అది ఆయన కుల నామమే కాని, ఆయన ఆధ్యాత్మిక సిద్ధులతో దానికి ఎటువంటి ప్రమేయంలేదు. ఈ రెండు పదాలు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక స్థితులను సూచిస్తాయి. ఆ రెండు స్థితులు చాల వరకు ఒకే విధంగా ఉంటాయి. "జీవన్ముక్తి" అనే పదం శారీరక ప్రజ్ఞ నుండి విముక్తి అయినపుడు కలిగే స్థితిని సూచిస్తుంది. ఈ స్థితి పరిపక్వానికి వచ్చినప్పుడు, అది "విదేహ ముక్తి" అని అనబడుతుంది.

అజ్ఞానం మరియు జ్ఞానం ఒకే విషయం యొక్క రెండు అంత్య భాగాలు. కొంత వరకు దీనిని అజ్ఞానం అని పిలుస్తారు, ఆ తరువాత అది జ్ఞానంగా మారుతుంది. అవి అయస్కాంతం యొక్క రెండు ధ్రువాల వంటివి. అందువల్ల అవిద్య (అజ్ఞానం) విద్య (జ్ఞానం) లేకుండా ఉనికిలో లేదు మరియు అవిద్య లేకుండా విద్య. ఒకటి ఉంటే మరొకటి కూడా ఉండాలి. అంటే అజ్ఞానం యొక్క తెర తొలగిపోయినప్పుడు, అవిద్య మరియు విద్య రెండూ తొలగిపోతాయి. అందువల్ల అవిద్య అవిద్య మరియు విద్య రెండింటిలోనూ ఉన్న మొత్తం గోళాన్ని కప్పివేస్తుంది. అది నిజమైన అర్థంలో సాక్షాత్కార స్థితి - ఇక్కడ అవిద్య లేదా విద్య లేవు. అప్పుడు అది ఏమిటి? రెండింటిలో ఏదీ లేదు - పరిపూర్ణ జాప్యం, అజ్ఞానం లేదా పూర్తి అజ్ఞానం లేని స్థితి, దీనిని బాల్యంలో ఉన్నట్లుగానే అజ్ఞాన స్థితిగా సూచించవచ్చు. అజ్ఞానం వాస్తవానికి జ్ఞానం యొక్క అత్యున్నత స్థాయి. అంటే మనం అజ్ఞాన స్థాయి నుండి ప్రారంభించి చివరికి ఉన్నత అజ్ఞాన

స్థితిలో (లేదా నేను పిలిచే పూర్తి అజ్ఞానం) ముగుస్తాము. జ్ఞాన గోళం (ఈ పదం యొక్క ప్రసిద్ధ అర్థంలో) ఒక మధ్యంతర దశ మాత్రమే. నిజంగా అది జ్ఞాన గోళం అయినంత వరకు, అది నిజమైన అర్థంలో అజ్ఞానమే.

VIDYA AND AVIDYA విద్య మరియు అవిద్య

జ్ఞాన, అజ్ఞానములు రెండూ, ఒకే వస్తువుకు రెండు చివరలు, ఒక హద్దువరకు దానిని అజ్ఞానమని అంటారు. తరువాత అది జ్ఞానముగా మారుతుంది. ఒకే అయస్కాంతపు రెండు ధృవాల వంటివి ఇవి. విద్య (జ్ఞానము) లేనిదే అవిద్యకు (అజ్ఞానమునకు) అస్థిత్వము లేదు, అవిద్యలేనిదే విద్యలేదు. ఒకటి వుంటే మరియొకటి వుండి తీరుతుంది. అంటే అజ్ఞానపు తెర తొలగిపోగానే అవిద్యావిద్యలు రెండూ అంతమౌతాయని దీని భావము. అంటే అవిద్యా విద్యల క్షేత్రములు రెండూ, అవిద్యా పరిధిలోనే యిమిడి వుంటాయి. ఈ రెండింటికీ అతీతముగా వుండేదే 'తమ్' స్థితి.

వాస్తవానికి ఇదే శాశ్వత సత్వప్రాప్తి. ఇందులో అవిద్య, విద్యలు రెండూ లేవు. మరి అయితే అక్కడ ఏముంది? రెండింటిలో ఏదీలేదు. అక్కడ వున్నది పరిపూర్ణ గుప్తస్థితి. ఏమీ తెలియని స్థితి లేదా పరిపూర్ణ జ్ఞాన శూన్యత. దీనిని శైశవంలో కనిపించే అజ్ఞానపుస్థితి అనవచ్చు. నిజానికి అజ్ఞానము, జ్ఞానపు పరాకాష్ట (అత్యుత్తమ చివరిదశ). అంటే మనము మామూలు అజ్ఞానపు స్థితితో ప్రారంభించి చివరకు ఉన్నతతర అజ్ఞానపు స్థితి (నేనన్నట్లు ఇది పరిపూర్ణ అజ్ఞాన స్థితి) లో అంతమవుతాము. సాధారణముగా అందరూ అనుకునే అర్థంలో జ్ఞానరంగం ఒక మధ్యస్థమైన స్థితి మాత్రమే. అంటే నిజానికి జ్ఞానక్షేత్రం కేవలం అజ్ఞానపు పరిధిలోనే ఇమిడి వుందన్నమాట.

VIKARAS వికారాలు, ప్రవృత్తులు

పంచ వికారాలనబడే కామ, క్రోధ, లోభ, మోహ, అహంకారాలు మానవుని ఆధ్యాత్మికమార్గంలో ఘోరమైన ప్రతిబంధకాలని ప్రాచీన మతగ్రంధాలు పేర్కొనుటకు వాటిని తప్పుగా అర్థము చేసుకోవడమే కారణము.

వీటిలో మొదటి రెండు, అంటే కామ క్రోధాలు మనకు దైవానుగ్రహములు కాగా, తరువాతి రెండు, లోభ మోహాలు మన స్వంత సృష్టి, దైవానుగ్రహములైన వాటిని మనము వదలివేయలేము. కాని వాటిని దివ్యజీవనానికి తగు విధంగా సరియైన పద్ధతులలో క్రమపరచి సరిదిద్దగలము. కామ కేంద్రానికి బుద్ధి కేంద్రంతో సన్నిహిత సంబంధం ఉన్నది. కాబట్టి ఏదోవిధంగా కామాన్ని రూపుమాపడం జరిగితే, బుద్ధి పూర్తిగా అదృశ్యమౌతుందని

నేను చెప్పక తప్పదు. క్రోధాన్ని రూపుమాపితే, వ్యక్తి ఇహపరాలలో ప్రగతి సాధించలేడు. నిజానికి కార్యకలాపాలను ఉద్రేకపరచేది క్రోధమే కాబట్టి అది శరీరధారియైన ఆత్మకు జీవికి అత్యవసరము. అహంకారం విషయము కూడ ఇంతే. తననుగురించి పేర్కొనేటప్పుడు వ్యక్తి "నేను" అంటున్నప్పుడు సాధారణంగా శరీరాన్నే చూపుతున్నా, అదే సమయంలో అది అతనిలోనున్న జీవశక్తినే (దానిని ఆత్మ అనిగాని, మరే పేరుతో పిలిచినా సరే) సూచిస్తుంది. ఏదోవిధంగా వ్యక్తి శరీరభావననుండి, చివరకు ఆత్మభావననుండి బయటపడితే, తాను తీవ్రంగా పొందవలెనని కోరుకుంటున్న దానికి అత్యంత చేరువౌతాడు. పైగా పేర్కొన్న వికారాలు స్వతహాగా చెడుగులు కావు. అపాయకరములు కావు. మనమే వాటిని తప్పుగా ప్రయోగించి, దివ్యత్వము వైపు మన పయనంలో అడ్డంకులుగా తయారుచేసుకున్నాము. శుద్ధ స్థితిలో అవి ప్రాపంచికంగాగాని, ఆధ్యాత్మికంగాగాని, మన జీవితయాత్రలో అపరిమితంగా సహాయాన్ని అందిస్తాయి. కాబట్టి వాటిని బంధించడం కాని అణచివేయడంకాని మన పని కాదు, అవి సరిగా పనిచేసే విధంగా వాటిని శుద్ధపరచి సరిదిద్దడమే మన కర్తవ్యము.

VIKSHEPA విక్షేప

శుచిత్వమును గూర్చి హైందవుల ఆదర్శము నిజముగ అత్యున్నతమైనది. కాని ప్రస్తుతము ఆ ఆదర్శము మిగుల అధోగతిలోనికి వచ్చి ఊహా మాత్రముగనే నిలచినది. ఆ ఆదర్శ సిద్ధాంతములన్నియు విస్మరింపబడి వాని అవశేషములు మాత్రము స్నానము, పాదప్రక్షాళన రూపమున నేడు నిలచియున్నవి. మన గమ్యమగు శాశ్వత నిర్మల సత్త్వము పూర్తిగా దోషరహితమై యున్నదను భావనపై మన శుచిత్వ సిద్ధాంతము ఆధారపడి యున్నది. పరమపావనమై, మల విక్షేప ఆవరణాది దోషరహితమై, అత్యున్నతమైన పరిపూర్ణ పవిత్రతయే మన ఆదర్శము. మనము ఈ త్రిదోషములచే కలుషితమైయున్నాము. కావున అట్టి ఆదర్శమునకు చాలా దిగువనున్నాము. అట్టి ఉన్నత స్థితియందుండు స్వచ్ఛతను పొందుట మన ధ్యేయముకనుక మొదట స్నానాదులవంటి బాహ్యశౌచ క్రియలచే దేహ శుభ్రతద్వారా ఆ ఆదర్శమును అనుకరించుటకు ప్రయత్నించెదము. ఈ బాహ్య ప్రయత్నముల ఫలితము మన మనస్సుపై ప్రసరించి తద్వారా మనలో ఆంతరంగిక పవిత్రత గూడ అభివృద్ధి చెందుట ప్రారంభించును.

ఈ నిరంతర కృషిని మన లక్ష్యముపై (దృఢమగునేకాగ్రతతో) జోడించుట అత్యున్నతమగు పవిత్రతాస్థితిని పొందుటకు ఉపకరించును. ఈ పద్ధతి ఇట్లు ప్రవృత్తమై నిజమగు పరిశుద్ధత మనయందు వ్యాపించి అంతఃశౌచముతోబాటు మనస్సు సహితము నిర్మలమై పవిత్రమగు భావనలను రేకెత్తించి మన పురోగమనమునకు దోహదము చేయును. ఇట్లు మనము రెండు విధములుగా లాభము పొందుచున్నాము. ఉపాసన సాధనలచే ఆంతరంగిక శుచిత్వమునకు మనము ప్రయత్నము చేయుటచే ఈ బాహ్యశౌచ ప్రక్రియలు దానికి సహాయపడి మన ఆదర్శమును సులభముగ పొందుటకు వీలగును. అంతఃశ్శౌచ బహిశ్శౌచములు రెండును అనురూపమగుచో అదియే ఒక శక్తిగా పరిణమించి మన మార్గమును

సులభతరముచేసి మనము ఉన్నత స్థితికి పోవుటకు సహాయకారియగును. ఇట్లు పవిత్రతాభావన మన ఆదర్శమును పొందుటకు మిగుల ఉపయోగపడును.

మనము అతి పవిత్రమగు మూలమునుండి వచ్చితిమి. మన జననమునకు కారణమగు పవిత్రశక్తి ప్రవాహము ఆ పరమపవిత్ర స్థానమునుండియే ఉత్పన్నమైనది. అందుచే మనలో పవిత్రతా భావన సహజముగనే నెలకొనియున్నది. దానిలోనికి ఏ అపవిత్రతయు ప్రవేశింపజాలదు. సర్వసంహార సమర్థమగు కాలము సైతము దానిని ప్రభావితము చేయజాలదు. అత్యంత శక్తివంతమగు మూలమునుండి ఈ ప్రవాహము వచ్చినందున అది సంపూర్ణ పరిశుద్ధతచే నిండియున్నది. నిజముగా ఈ ప్రవాహము జగత్సృష్టికి కారణమైన "ఓమ' యొక్క ఝంకార పరిణామమే. ఇట్టి పరమ పవిత్రమైన దానివలన ప్రభవించిన ప్రతి వస్తువును మొదట పవిత్రముగనే యుండెను. కాని ప్రభావము వాని పవిత్రతను కళంకపరచెను. నాల్గవ ఆదేశములో తెలిపినట్లు ఇది మన చర్యల ఫలితమే.

VIRAT విరాట్

ఆధ్యాత్మిక ప్రగతిని సాధించిన మనిషి స్థితిని ఒక మహాసాగరంతో పోల్చవచ్చు. మహాసాగరంలో అలలు ఉవ్వెత్తున లేచినప్పుడు నీటి పైభాగంలో ఏర్పడిన నురుగుకు పైన పొరల్లాంటి వాటిని చూస్తాము. అదేవిధంగా ఒకానొక మండలంలో నెలకొని ఉన్న స్థితికి ఉపరితల స్థాయిపై ఆలోచనలు, భావాల రూపంలో తేలియాడే విషయాలు అటువంటివి అనేకం ఉంటాయి. అవి, దానిలో ఈదులాడే వ్యక్తిని తాకుతూ పక్కకు పోతుంటాయి. అవి ఎన్నటికి అతని దృష్టిని కొంచెమైనా ఆకర్షించవు. తను యీదులాడుతున్న ఆధ్యాత్మిక స్థితిలో సాధకుడు లీనమై ఉన్నప్పుడు అలల చర్య ఫలితంగ మళ్లీ మళ్లీ పుడుతూ నాశనం అయ్యే క్షణికమైన ఆ నురుగు చెక్కలనుండి దూరంగ అతడి దృష్టి మరల్చబడడం ఆశ్చర్యకరం కాదు. అవి ఆ మండలంలో ఉండేటటువంటి పరిశుద్ధతకు, మృదుత్వానికి ఏమాత్రం భంగం కలిగించవు. బ్రహ్మాండ మండలం లేక విరాట్ స్థితి అటువంటిది. మార్గంలో మనస్సులో ఉత్పన్నమయ్యే తాత్కాలిక ఆలోచనలు ఆ మండలంలో ఉండే అలల క్రియ, ప్రతిక్రియల చర్యలచే ఏర్పడిన నురుగు చెక్కల్లా ఉంటాయి. అవి

క్షణికమైనవి మాత్రమే. వాటికి ఎటువంటి ప్రాముఖ్యత లేదు. అవి అక్కడ ఉండటానికి కారణం ఏమిటన మొట్టమొదటి రోజునుండే మనం ఎడతెరిపి లేకుండ ఆలోచనా పరంపరను తయారు చేస్తూనే ఉన్నాం. అవన్నీ ఆ మండలంలో తేలియాడుతూ, దానిలో ప్రయాణించే వారినందరిని తాకుతూ ఉంటాయి. ఇది సహజమే. కాని అవి తనవేనని సాధకుడు భావించడం మొదలు పెట్టినప్పుడు అత్యంత విచారకరమైన దశ ప్రారంభిస్తుంది. ఇది అభ్యాసీ చేసే అత్యంత తీవ్రమైన పోరబాటు. అది వేరే విధంగా అతడిలో "నాది" అనే భావం ప్రముఖంగా ఉందని సూటిగా తెలుపుతుంది. ఈనాడు జ్ఞానులము అని చెప్పుకునే వారిలో యిది చాలా సామాన్యంగా కనబడుతోంది.

VISUDDHA-CHAKRA విశుద్ధ చక్రం

మన దేహ నిర్మాణంలో ప్రవేశించిన ఆ శక్తి ప్రవాహం అస్పష్టమైన కంపనాలను సృష్టించి ఒక సున్నితమైన శక్తి ఏర్పడడానికి కారణమైనది. ఆ సున్నిత శక్తి మన దేహాణువుల ద్వారా విశుద్ధి చక్రంలోకి దిగినది. ఈ చక్రాన్ని అనేక పేర్లతో ఉదహరిస్తుంటారు. ఇది పిండ బ్రహ్మాండ మండలాల కూడలి. ఇదే మాయకు స్థానం. అక్కడ అపారమైన శక్తి ఉన్నట్లు కనుగొనబడింది. మనిషి ఆలోచన యీ ప్రదేశాన్ని స్పృశించినప్పుడు అతనికి స్వప్నాలు వస్తాయి. అగ్నిచక్రం దీనికి సమీపంలోనే ఉంది. శాస్త్రీయ రాగాలు ఆరింటిలో ఒకటి అయిన దీపక్ రాగాన్ని పాడినప్పుడు ఆరిపోయిన జ్యోతి తిరిగి వెలుగుతుంది. ఆ రాగం యీబిందువు నుండే గానం చేయబడుతుంది. అది యీ బిందువు నుండి హృదయంలోకి దిగి వచ్చినప్పుడు తనతోపాటు మాయా స్థితిని తీసుకు వస్తుంది. కాని దాని తరువాత స్థితి కూడా దానిలో నిద్రాణ స్థితిలో ఉంటుంది. ఇప్పుడిది మూడు శాఖలుగా చీలుతుంది.

మధ్యశాఖ కొంచెము క్రిందికి దిగి వచ్చి 'A' బిందువు ఉన్నచోట ఒక విధమైన గ్రంథిగా ఏర్పడుతుంది. మిగిలిన రెండు శాఖలు కుడి, ఎడమలకు వెడుతాయి. ఎడమవైపు అది హృదయం క్రింది భాగం లోకి ప్రవేశించును.

VIVEKA వివేకం

సంఘటనలు వస్తుంటాయి, పోతుంటాయి, కాని మనం మాత్రం మార్పు లేకుండా అట్లే వుంటాము. మనలను మనము నిశితంగా పరిశోధన చేసుకుంటే అందులో మార్పులేని స్థితి ఉందని గమనిస్తాము. అయితే, మనకు ఇష్టమున్నా లేకపోయినా, మార్పు చెందేదానితో కూడ మనకు సంబంధం ఉంది. ఇవి రెండూ కూడా మనకు బంధనములే. ప్రశాంత జీవితం గడపాలనుకుంటే మనం వీటన్నింటికి అతీతంగా ఎదగవలసి వుంది. మన సంస్థలోని పద్ధతిని శ్రద్ధతో సాధనచేస్తే, ఈ ఫలితాలను అది తప్పక అందిస్తుంది.

VOICE కంఠ ధ్వని, మాట

ఆ మహోన్నత స్థితిని పొందడానికి మూలం (Base) వద్ద తన హృదయవాణిని వినిపించేటట్టుచేయడం అవసరమవుతుంది. ఏవిధంగా నెరవేరుతుంది? దానికి సమాధానం సులభం. సాధ్యమైనంత ఎక్కువగా సామీప్యతను పొందడం. దానినేవిధంగా పొందగలం? దానికి సాధన, అభ్యాసం తప్ప మరేదీ లేదు. అభ్యాసము దృఢంగా హత్తుకొని పోవుటకు గల ఫలప్రదమైన మార్గం ఒక్కటే. అది అనంతత్వంతో (unlimited) దృఢంగా తాను సంబంధాన్ని ఏర్పరుచుకోవడం. లేదా వేరు మాటలలో అనంతత్వంతో సంబంధాన్ని ఏర్పరుచుకొని పరిపూర్ణత్వస్థితిని పొందిన వానితో సంబంధాన్ని కలిగి ఉండడం. ఆవిధంగా మీరు సంబంధం ఏర్పరుచుకున్నప్పుడు ఆ మహా పురుషుడు మిమ్ములను తన హృదయంలో ఆప్తునిగా స్వీకరించాడని అర్థం. ఆయన హృదయంలోకి లోతుగా పోవాలనే మీ ప్రయత్నం, మీరు పరతత్వం (Ultimate) వైపునకు మార్గాన్ని అనుసరిస్తున్నారని తెలుపుతుంది.

VRITTIS వృత్తులు, తలంపులు

సామాన్యంగా అభ్యాసి ఒక పొరపాటు భావంలో పడుతూ ఉంటాడు. తన చిత్తవృత్తులను పూర్తిగా శూన్యం చేసికొనే తలంపుతో దానికి నేరుగ సంబంధించినట్టి సాధనలను అనుసరిస్తాడు.

సాధనను ఒక సంకుచిత రంగానికే పరిమితం చేస్తాడు. దీని ఫలితంగా అతడు యిందియాలు లేక మానసిక వృత్తులతో యావజ్జీవ పోరాటం చేయవలసి వస్తుంది. ఇది తరచు మెదడుపై విపరీత ఫలితాలను కలుగచేస్తుంది. న అభిప్రాయంలో మాన సికవృత్తులలో పెనుగులాడుటకు బదులు వారు వారి ధ్యేయానికి గట్టిగా అంటిపెట్టుకుని ఉన్నట్లయితే విజయము మరింత సులభము, నిశ్చయము అవుతుంది. ఇంతేగాక వారు చేయు ప్రయత్నాలు వారి యందు ప్రాణాహుతిచే ప్రవేశ పెట్టబడిన మహత్తర శక్తిచే బలవత్తరము కావించబడితే, సంవత్సరాలు పట్టే పని క్షణములోనే పూర్తి చేయబడుతుంది. ప్రాణాహుతి సహాయంతో, అభ్యాసి తన మానసిక వృత్తులతో సమర్థవంతంగ వ్యవహరించడం మిక్కిలి సులభమవుతుంది. సమర్థుడైన గురువు ప్రాణాహుతిద్వారా తన శక్తిని ప్రయోగించడంవలన అభ్యాసి మనోవృత్తులను ఊర్ధ్వముఖంగ మళ్లిస్తాడు. దానిఫలితంగా అవి రూపొంది ఇదివరకటి కంటె నిశ్చలంగాను, ప్రశాంతంగాను అవుతాయి. ఆయన అభ్యాసియొక్క పిండ-మనస్సును (స్థూల వ్యక్తిగత చైతన్యము) (Material- particularised consciousness) తగినవిధంగా పరిశుద్ధము గావించి, దానిని బ్రహ్మాండ మనస్సు (సూక్ష్మతర లేక విశ్వచైతన్యము) (Subtler or cosmic consciousness) యొక్క స్థితిలో మునిగేటట్లు చేస్తారు. ఈ ప్రక్రియ అత్యున్నత స్థాయిలవైపుకు అభ్యాసి గమనాన్ని త్వరితం చేస్తుంది. కాలక్రమాన ఉన్నతస్థాయి యొక్క స్థితిలో సంపూర్ణ లయాన్ని పొందినప్పుడు, అది తన యదార్థ స్వభావాన్ని గుర్తించి, అనవసరమైన బాహ్యమైన విషయలోలత్వాన్నివదులుకుంటుంది. ఆ ప్రకారం మానసిక వృత్తులు అభావము కావడం దానంతట అదే ఫలించి, సాధకుడి యదార్థ ప్రకృతి బహిర్గతం అవుతుంది.

VYAVAHARA వ్యవహార

మన భావననుండియే మనకు శక్తి కల్గును. మన సృష్టికిని, దైవ సృష్టికిని మధ్య నైసర్గికముగా మధురమగు సమత్వ భావమును మనము సృష్టించుకొన్నపుడే ఇది సాధ్యమగును. వ్యవహారమను పదమునకు మిగుల విపులమగు అర్థము గలదు.

పరతత్వమునకు తరువాతగల విశ్వమునంతయు ఈ పదము ఆవరించుకొనదగు వ్యాపకముగలదై యున్నది. దైవ కార్యములలో సమత్వము గలదు. కాని అది ఒక ప్రత్యేకార్థములో మాత్రమే గలదు. ఉదాహరణకు అతడు అందరకును సమానముగ వెలుగును, శ్వాసించుటకు గాలిని, త్రాగుటకు నీటిని ప్రసాదించును. ఇట్లు ప్రాణికోటి పెరుగుటకును, మన ఉనికిని పోషించుటకును అతడెన్నియో సృష్టించి యున్నాడు. ఇదియే ప్రకృతిచర్యల యందలి సమత్వమని చెప్పనగును.

మరికొన్నివిషయములలో వాని వ్యవహారము వేఱువిధముగ నుండును. అవి ప్రత్యేక విధముగా వర్ణింపబడినవి. మన యెదుట బంకమట్టి ముద్ద నుంచినపుడు ఆ ముద్దపై మనకు గలుగు అభిమానము కంటెను దానితో చేయబడిన వస్తువుపై మనకు అభిమానమెక్కువగా నుండును. అట్లే మానవుడు తన ప్రవర్తనను సరియగు పద్ధతిలో మార్చుకొని భగవంతుని సమీపించినచో ఆయన దృష్టి వాని విషయములో వేరొకవిధముగ నుండును. అందుచే ఆయన దృష్టిని మనపై కేంద్రీకరించుటకు సహాయపడు విధమున మనము మన ప్రవర్తనను మార్చుకొనవలెను. ఆయనదృష్టి మనపై పడవలెనన్న మనము వెలుగును నేరుగాబడయుటకు భూమధ్య రేఖ గావలెను. భగద్వ్యవహారమిట్లున్నది. మనము దీని ననుకరించవలెను. మన యెడల భగవంతుడు ఎట్టివి చేసెనో, ఎట్టివి చేయుచున్నాడో అట్టి వ్యవహారములే మనదైనందిన జీవితములో మనము చేయవలెను. ప్రకృతియందలి ఈ రహస్యమును గమనించి మనము మన నిత్యజీవితములో దీనిని ఆచరణ యందుంచవలెను. పైన వివరించిన ప్రకృతి వ్యవహారములు పలువిధముల వ్యక్తీకరింపబడియున్నవి. వస్తువులయందలి వివిధ వర్ణములు దీనికి తార్కాణము. పూదోటలో వికసించిన పుష్పములలో ఒకటి ఎఱ్ఱగను దాని ప్రక్కనేగల మరియొక పుష్పము పసుపు లేక నీలముగను ఉండును. ఇట్లు ప్రకృతి వివిధ వర్ణములలో తన ప్రకాశమును వ్యక్తము చేయుచు ప్రతివస్తువు తన యోగ్యత, సామర్థ్యములకు దగిన రీతిని ప్రకృతి శక్తిని స్వీకరించునట్లు చేయును. అనగా ప్రకృతి వాని విషయములో ప్రత్యేక పద్ధతిలో వ్యవహరించును. ఈ విషయము దృష్టిలో నుంచుకొని

మనము ఇతరుల యొక్క అవసరములకు, హక్కులకు అనుగుణముగా మన వ్యవహారములను చక్కబఱచుకొని వానిని ప్రకృతి వ్యవహారములతో తాదాత్మ్యముగా నుండునట్లు చూచుకొనవలెను. ఈ చర్య దానికి, దాని ఫలితమునకు నూతనమగు శక్తినిచ్చును. ఇందుచే ప్రజలు మనచే నాకర్షింపబడుదురు. ఈ వస్తువు సరిగా సమకూర్చినచో మరియు దీనియందలి భాగము ఇతరులకీయ నిచ్చగించినచో వారి ఆకర్షణ స్వయముగ మీ వైపు వాలును. ఈ ఆకర్షణమునే ప్రీతి యందురు. ఇతరుల యోగ్యత నీ దృష్టియందున్నపుడు సామరస్యము పుట్టుటవలన నీలో కలిగిన శక్తిప్రభావమునకు ఆధీనులైన ఇతరులకు వారి హృదయములందు నీపై ప్రేమ జనించి నీ విషయములో వారు నీకనుగుణముగ ప్రవర్తింతురు.

WAITING నిరీక్షణ

నిరీక్షణ అనేది ఒక విధమైన తీవ్రమైన జ్ఞాపకం, ఇది ఆధ్యాత్మికతకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒక కవి కూడా ఇలా వ్రాశాడు, “ప్రేమించినవారి కోసం ఎదురుచూడడంలో నాకు లభించిన ఆనందం కలయికలో పొందలేకపోయాను.”

WAKE UP (AWAKEN) మేల్కొలపండం

మానవకోటితో నాకు గల అఖండ అనుబంధం వల్ల, నాలో అంతర్భాగమైయున్న నా సహచర ప్రాణుల హృదయాలలో, నీటిబుడగలవలె ఇవే భావములు ఉప్పొంగుటకు, వారి హృదయాలు శాంతి ఆనందములతో పొంగి పొర్లుటకు, వారి హృదయాలు శాంతి ఆనందములతో పొంగి పొర్లుటకు, వారి హృదయాంతర్గత భావాలను నివేదిస్తున్నాను. ఇక్కడ, తదితర ప్రదేశాలలో నున్న మీ అందరితోను నా హృదయం బంధింపబడివుంది. క్రమేణ ఆ హృదయాలపై, ఎడతెగని నిశ్శబ్దతలో, ప్రభావము చూపేందుకు ప్రేరణ కలిగిస్తున్నది. కాని, పరతత్వప్రాప్తికి అవసరమైన తన ఆధ్యాత్మిక బాధ్యతలకు ప్రతి ప్రాణి మేల్కొనవలసి యున్నది.

WARNINGS హెచ్చరిక

కాని ఈ హెచ్చరిక అంతటిని ఎవ్వరు లెక్క చేయకపోవడం శోచనీయకరమైన విషయం. ఆ మాత్రపు సామర్థ్యాన్ని వారిలో పెంపొందించుకోడానికి ప్రయత్నించే వారెవ్వరు లేనట్లు కనపడుతోంది. వాతావరణమంతా అత్యంత శక్తివంతమైన దివ్యశక్తితో నిండి వుంది. ముక్తి ఎన్నడైన అంత సులభంగాను, చవుకగాను ఉండగలదా? ఇతర విషయాలను, భావాలను అన్నిటిని ప్రక్కకు నెట్టి ప్రతి ఒక్కరు తమ దృష్టిని అంతటిని దానిపై మాత్రమే ఉంచవలసిన సమయము యిదే ననడం నిశ్చయం. మీ కర్తవ్య బాధ్యతలతో పాటు సర్వాన్ని విసర్జించి మీ ప్రాపంచిక జీవితాన్ని వదలుకోమని ప్రోత్సహించడం నా భావం కాదు. ఈ సమయాన్ని మీకు సాధ్యమైనంత అత్యుత్తమంగ ఉపయోగించుకుంటూ గురువర్యులకు శరణాగతి భావంతో సమర్పించుకోవాలని చెప్పడమే నాభావం.

WARP AND WOOF (పడుగు మరియు పేకల)

ఈ ఆదేశమందలి తత్వము స్థూలముతో ఆరంభించి మన గమ్యమగు సూక్ష్మముతో అంతమొందును. ప్రసన్నమగు చిత్తవృత్తి తన ప్రసన్న భావమును క్రింది పొరలపై సైతము సోకునట్లు వడియగట్టి వానిని పరిశుద్ధమొనర్చును. ఈ స్థితి దైవీస్థితికి తర్వాతిదని భావింపవచ్చును. దానిపై మనసు లగ్నముచేయుట యనగా మన అంతిమగమ్యమును దృష్టిలో నుంచుకొనుటయే. మరియొకవిధముగా చెప్పవలెనన్నచో దేనితర్వాత అదియే (That alone) కలదో ఆ స్థానమునుండియే మనము బయలుదేరుట. ప్రకృతిచే స్వయముగా పడుగుపేకల రూపమున కలిపివేయబడినది ఇదియే. దీనిని ప్రకృతి యొక్క భౌతికావస్థ అనవచ్చును. కాని భౌతికము అనునది నామ మాత్రమే. ఇది సత్ యొక్క సహజస్వభావమును తెలియపరచును. ఇది మానవునియొక్క భావనా వలయములోనికి వచ్చుటచే భౌతికము అను పదము ఉపయోగింపబడినది. మనము దీనిని మాయయొక్క

మేలిముసుగు అని అపార్థము చేసికొనవచ్చును. కాని అది సరిగాదు. మాయావరణమునందంతటను వ్యాపించియుండును.

Way of life నీజీవిత విధానం

నీవు ఎప్పుడూ నీజీవిత విధానాన్ని నన్ను ఉదాహరణల గడపాలి. ఏ వ్యక్తి నైనా కోపగించే టప్పుడు నీ హృదయం అందులో నిమగ్నమవ్వకుండా చూడు, ఎందుకంటే అలా జరిగితే నేను అతని నాశనము తెచ్చేందుకు బద్ధుడనై ఉంటాను. ఆందోళన చెందవద్దు ఎవరైనా వేలకొలది శాపనార్థాలు నిందలు నీపై వేయని, నీవు దానిని సహించుము. దీని అర్థము ఎవరైనా నిన్ను నిందిస్తే నీవు తిరిగి అతనిని నిందించకు అవసరమైతే త్రిప్పి కొట్టవచ్చును. కానీ ఎన్నడు నీ హృదయంలో అతడి గూర్చి చెడుగా తలంపును కోరుకొన రాదు. భూకామందుగా సంబంధించిన వ్యవహారములలో నీవు నీ స్వీయ విధానం అనుసరించుము. అక్కడ ఈ నియమము వర్తింపదు. అయినా కొంత మేర అదుపు కలిగి యుండుము. కోర్టులలో కేసులు వేయవచ్చును. తీర్పు(ఉత్తరువు) పొందవచ్చును. సందర్భం వచ్చినదంటే ఆయుధాలతో సంఘర్షణకు దిగినా హాని లేదు, అన్ని పరిస్థితులలోనూ నేను నీతోనే ఉంటాను. మోసగించబడిన అమాయకుడికి రక్షణ ఇవ్వడం నీ కర్తవ్యం. అవసరమైన వేళ నీవు శిక్షించిన అందులో తప్పులేదు.

WEAKNESS బలహీనత

నాకు సాధ్యమైనంతవరకు నీ అంతర స్థితిని పరిశీలించాను. అక్కడ ఆరోగ్యకరమైన అభివృద్ధికర సూచనలు ఉన్నట్లు కనుగొన్నాను. కొన్ని చిక్కులు కూడ అక్కడ ఉన్నాయనడంలో సందేహం లేదు. కాని నీవు నీ సాధనను కొనసాగించినట్లయితే వాటిని సులభంగ తొలగించవచ్చు. నీలో ఏదైన దుర్బలత్వాన్ని గమనించినట్లయితే దయవుంచి దానిని నాదిగా భావించి నీ అభ్యాసాన్ని ధైర్యంగా కొనసాగించు. ఆ విధంగా బాధ్యత నాకు మారుతుంది. నీవు దాని ప్రభావంనుండి విముక్తుడవు అవుతావు. ఇది చేయడానికి చాల సులభం. దీనిని చేసి

ఫలితాలను గమనించు. సాధారణంగా దీనికొరకు అనుసరించే జటిల పద్ధతులు పరిస్థితులను మరింత విషమింపజేసి, మరింత జటిలమయ్యేటట్లు చేస్తాయి సత్ తత్వ ప్రాప్తి చాల సరళమైన విషయం.

WEAKNESS REMOVAL

"మాయ మరియు పురుషుల కలయిక కల్గిన బిందువు ఒకటి ఉన్నది. ఇది మాయ(NATURE) యొక్క అంతిమ దశ మరియు పురుష(GOD) యొక్క ఆరంభ బిందువు. ఈ రెండింటి కలయిక వలన ఒక బలాన్విత శక్తి సృజింప బడుతుంది. దానిని సుడిగుండపు దశయని పిలువ వచ్చును. దానిలో దానిలో ఉన్న బలమును దృష్టిలో పెట్టుకొని. అత్యంత బలహీన సమయంలో, అందువలన, వ్యక్తి యొక్క భావనకు ఆ సుడి గుండపు రూపులో నున్న శక్తితో స్పర్సను తెచ్చు కోవలెను. మరియు ఆ వ్యక్తి యొక్క దేహములోనికి వచ్చే దాని మార్గమును తెరువ వచ్చును. ఆ శక్తి యొక్క స్పర్స తో కూడిన భావనను తీసుకు వచ్చే టప్పుడు., సుడి గుండపు దశను, స్థితిని (నిశ్చలంగానే) భావించాలి. అలా వ్యక్తి యొక్క వ్యవస్థ లో దాని ప్రతి ధ్వని లేకుండా చూసుకోవాలి. అయినప్పటికీ దీని అభ్యాసము ప్రతీ వారి ఉపయోగార్ధము కాదు. ఈ బిందువు వరకూ చేరిన వారు మాయ లేక ప్రకృతికి అతీతంగా వెళ్ళిన వారు మాత్రమే దీనిని అభ్యసించ వచ్చును. ఏది ఏమైనా కొంత ప్రయోజనం ప్రతీ వారు పొంద వచ్చును. దైవత్వస్థితి (పుణ్య) మండలములో ప్రవేశించిన వ్యక్తి దీనిని చక్కగా అభ్యసింప గల్గుతాడు. ఈ అభ్యాసీకి ఒకటి లేక రెండు నిమిషాలు అర్పించ వచ్చును.

WEALTH సంపద

పూజ్యులైన గురువు గారు 'సంపద కోసం ఆరాటపడే వ్యక్తులు ఉన్నారు కానీ వారు నన్ను ఆధారం చేసుకుంటే తప్ప ఏమీ చేయలేరు' అని అన్నారు.

తాజాదనం ఉంది కానీ సంపద లేదు. వారు సంపద పొందినప్పుడు ధనవంతులు; వారు దానిని పొందనప్పుడు వారు పేదవారు. ఈ రెండింటి మధ్య నిజమైన సంబంధాన్ని వారు అర్థం

చేసుకోనందున ఇది నిజమైన అస్పష్టత. రెండూ ఒకే తల్లి నుండి వచ్చాయి, కాబట్టి ఈ రెండు విషయాల కంటే తల్లి చాలా ముఖ్యమైనది.

WILL ఇచ్ఛ, సంకల్పం

చుక్కానిలేని పడవ గమ్యస్థానమును చేరజాలదుగదా! మనుజుని రూపమను నౌక ఆధ్యాత్మిక సాగరమున ప్రయాణము చేయుచున్నట్లు భావించినచో ప్రయాణము విజయవంతముగ సాగుటకు చుక్కాని ఎంతయు నవసరము. ఆధ్యాత్మిక క్షేత్రముయందు గమ్యము చేరుటకు సహాయపడునది దృఢనిశ్చయమను చుక్కానియే. మార్గమధ్యమున నెన్నియో సుడిగుండము లుండవచ్చును. కాని మన సంకల్పబలము, దృఢవిశ్వాసము, ఈ యాటంకముల నధిగమించి నేరుగా గమ్యమును చేరుటకు మనకు సహాయపడును.

మన దృష్టి ఆధ్యాత్మిక జీవనముపై కేంద్రీకరింపబడియుండుటచే మనము అత్యున్నతమగు పరతత్వముతో ప్రత్యక్షసంబంధము గలిగి నట్టిదియునగు ఆదర్శమునే గైకొందుము. ఈ విధముగా ఆద్యంతరహితమగు ఆ అనంత పరతత్వము చేరుటయే మానవుని ప్రథమ కర్తవ్యము. కాని గమ్య నిర్ణయము సక్రమమైనది కానిచో, ప్రయాణము పూర్తియగుట విజయవంతమగుట కష్టము.

సాధారణముగా జనులు సందేహ మనస్కులై దైవము దిశకేగుదురు. వారు యదార్థ తత్వమును సాధించుటకు తాము చాల అసమర్థులమనియు, బలహీనులమనియు అనుకొందురు. తొలి దశయందే దృఢతరమగు సంకల్పబలమును చేకూర్చుకొని చివరవరకు దానినట్లే కాపాడుకొన్నచో సంపూర్ణ విజయము సాధించకపోవుట జరగదు. దృఢమనస్కుడై రంగమున ప్రవేశించినచో సగము దారి దాటినట్లే. దృష్టి సారించినంతనే కష్టములు, నిరుత్సాహములు కరిగిపోవును. విజయమార్గము సుగమమగును. అనిశ్చిత సంకల్పము హృదయపూర్వకముగాని యత్నముగా మారి సాధారణముగా పాక్షిక విజయమున గాని, లేక తరచు అపజయమున గాని అంతమొందును. మన దృఢసంకల్పము తనంతట తానుగా అజ్ఞాత మూలములనుండి శక్తి లభింపజేసి కార్యసాధనకు దోహదము చేయును.

సదా వృద్ధిపొందుచున్నట్టి ఆరాటము, ఆసక్తులతో కూడిన దృఢసంకల్పము లక్ష్యసాధన విషయాలున మన ప్రయత్నబలమును పెంపొందించును. దానివలన మనము మన ఆధ్యాత్మిక క్షేమమునకు, పురోగతికి తోడ్పడునట్టి ప్రతి సూచనను గ్రహించుచు అనన్య సత్ తత్వముతో సంబంధము కలిగియుందుము. సాధ్యమైనంత తక్కువ కాలములో గమ్యమును చేరవలెనను ఆతురత, నిర్విరామత త్వరితగతిని విజయమును సాధించుటకు తోడ్పడు ప్రధాన అంశములు. మనము నిజస్థితియగు శాశ్వత శాంతిని, అచంచలస్థితిని పొందువరకు క్షణమేని విశ్రమింప రాదు. ఒకదానియందు గాఢవాంఛ కలిగినప్పుడు సహజముగా దానికొరకే ఆరాటమేర్పడును. కోరినది కైవసమగునంతవరకు శాంతి యుండదు. అందువలన గాఢవాంఛ చాల ముఖ్యమైనది. ఏ తీరుననైనను దానిని అలవరచుకొనవలెను.

సాధన చేయడానికి తాము బలహీనులమని కొందరు భావించడం నిజంగా ఆశ్చర్యకరంగా ఉంటుంది. యదార్థానికి వారు బలహీనులు కారు. ఒక మహాత్మునికి ఎటువంటి శక్తి, ఆత్మబలము కలవో వాటినే సామాన్య మానవుడు కూడ కలిగి ఉన్నాడు. వారి మధ్యగల ఒకే ఒక భేదమేమిటన మహాత్ముడు తన ఆత్మ చుట్టూ ఉన్న ఆవరణను ఛేదించుకుని ఉండగా, సామాన్యుడు పట్టు పురుగు తన గూటిలో ఉండే విధంగా ఉంటాడు. ఈ ఆవరణలను తోసివేయుటకు అతడు దృఢంగ తీర్మానించుకున్నట్లయితే, అతనిని భూమిమీద ఏ శక్తి ఆపలేదు. మానవుని ఆధ్యాత్మిక అభివృద్ధికి కావలసినది దృఢ సంకల్పం మాత్రమే. అది ఉన్నప్పుడు గమ్యము కనుచూపుమేరలో ఉంటుంది. నీకు యీ రెండు ఉన్నప్పుడు అపజయానికి పూర్తిగా అవకాశము ఉండదు. "సత్"ను నిశ్చయంగ సిద్ధించుకోడానికి ఒక్కసారి దృఢంగా సంకల్పిస్తే సరిపోతుంది. దృఢ సంకల్పంతో ఆధ్యాత్మిక రంగాన్ని ప్రవేశిస్తే సగం దూరాన్ని దాటినట్లే అవుతుంది. అప్పుడు తనకు ఏదీ అడ్డు నిలవదు. అందువలన దయ చేసి గమ్యాన్ని చేరలేననే పొరబాటు భావంలో ఉండడం మానుకోవాలి. రాయివలె దృఢంగా ఉండాలి; విజయము దానంతట అదే తప్పక ఉదయిస్తుంది. గురువునందు విశ్వాసము ఎంతో గణనీయమైనది.

మనం సాధనను ప్రారంభించి అంతిమ లక్ష్యాన్వేషణలో ఉన్నప్పుడు, మన సాధనకు దోహదకారిగా కనబడే దానిపైనే మనస్సును నిలిపి ఉంచుతాం. దాని ఫలితంగా ప్రతీది దైవ సంకల్పం మీదనే ఆధారపడి ఉంటుందని మనం ఊహించడం ప్రారంభిస్తాము. ఆ విధంగ మనం ఆ దైవ సంకల్పంతో సంబంధాన్ని కలిగి ఉంటాము. అది క్రమంగ సామీప్యత, అనురాగాలుగా పరిణమిస్తుంది. నిజానికి లయావస్థ స్థితి ప్రారంభమైందని దాని అర్థం. దానికై మనం భక్తి, ప్రేమ మొదలుగా మన ప్రయోజనానికి దోహదం చేసే అన్ని యితర పద్ధతులను ఆచరిస్తాము. సర్వస్వతంత్రమైన మన సంకల్పం మన పరిమితమైన పరిధివరకు విస్తరించి ఉంటుందని, దైవ సంకల్పం ఆయన అనంత స్థితివరకు విస్తరిస్తుందని మనం చెప్పవచ్చు. మనం మన పరిమితులను, బంధాలను ఛేదించుకునేటంత వరకు మన సంకల్పం ఆ దైవ సంకల్పం ఒకటేనని చెప్పుకోలేము. ఇదే మనం చేసే అసలు సాధన. సత్ తత్త్వంతో లయాన్ని పొందడానికి మనం దీనిని చేస్తాం. 'అనంతము వైపునకు" అనే మరో పుస్తకంలో యీ విషయం చర్చించబడింది. దానిలో మనిషి తన వ్యక్తిగత అస్తిత్వము కోల్పోయిన తర్వాత బ్రహ్మముతో ఏవిధంగా ఐక్యం అవునో నేను వివరించి ఉన్నాను. దివ్యసంకల్పానికి, మానవ సంకల్పానికి మధ్యన ఉన్న సంబంధాన్ని యీ విధంగా వివరించవచ్చు. మనం దివ్యసంకల్పంపై దృష్టిని సారించినప్పుడు, ఆ మహత్తర విషయం అల్పతర విషయాన్ని ఆకర్షించమొదలిడుతుంది. మన పరిమితులను అన్నిటిని విచ్ఛిన్నం చేసుకున్న తరువాత పరబ్రహ్మతో ఏకత్వాన్ని పొందినప్పుడు మనం ద్వంద్వాతీత స్థితిలో నివసించడం ప్రారంభిస్తాం. కాని మనం ద్వంద్వ స్థితినుండి మొదలెట్టి ప్రయాణం చేసిన తరువాత చిట్టచివరకు అప్రయత్నంగానే ద్వంద్వాతీత స్థితికి చేరుకుంటాం.

సంకల్పం మానసిక స్థాయితో సంబంధం కలిగి వుంది. గమ్యాన్ని దృష్టిలో వుంచుకొని ఆలోచిస్తూ, మానసికంగా పనిచేయడం ప్రారంభిస్తావు. ఇది చివరివరకు కొనసాగుతుంది. ప్రతి రంగంలోను యిది కొత్త జీవితాన్ని సంతరించుకొంటూ పోతుంది. అది పవిత్రంగా వున్నంత మేరకు త్వరగా పనిచేస్తూ, సందేహాలనుండి విముక్తి పొందుతుంది. అంటే దాని శక్తి వృద్ధి

చెందుతూనే వుంటుంది. మహామాయ అని పిలువబడే ప్రాపంచిక రంగాలన్నింటిలోను అది చేసే పనులు ఫలవంతంగా ఉంటాయి. ఆ తరువాత అది స్వచ్ఛమైన మూల స్వరూపాన్ని పొందుతుంది. నిజానికది ఒక అమూల్యమైన ఆభరణం వంటిది. ఆ స్థాయికి చేరుకున్నప్పుడు, ఎవరినైనా సరే ఒక ఆధ్యాత్మిక స్థాయినుండి మరొక ఆధ్యాత్మిక స్థాయికి క్షణ మాత్రంలోనే తీసుకొని పోవడం చాల సులభం అవుతుంది.

ఆధ్యాత్మిక పథంలో ఉన్న వ్యక్తి మనస్సు, ఆత్మలను సాధ్యమైనంత వరకు తేలికగ వుంచుకోవడం అవసరం. తానుఅన్వేషిస్తున్నదాని తలంపు యొక్క భారమునుండి కూడ విముక్తుడవ్వాలి. వాస్తవానికి యిదే దృఢ సంకల్పం యొక్క అసలు రహస్యం. మీకీ నాడు దాన్ని వెల్లడిస్తున్నాను. అటువంటి సందర్భంలో ఏర్పడిన ఆలోచన ఎటువంటిదైనప్పటికి అది కార్యరూపం దాలుస్తుంది. ఈ స్థితిలో శాశ్వతత్వాన్ని పొందితే అది ఒక ఉన్నత శ్రేణికి చెందిన సిద్ధి అవుతుంది.

ఇక్కడ ఆసీనులైన సోదరీ సోదరులందరూ ఏదో విధంగా, భగవంతుని లేదా పరతత్వాన్ని పొందాలని ప్రగాఢమైన కోరిక కలిగి ఉన్నారు. ఎవరి మనసులో ఈ సత్ తత్వా ప్రాప్తిని పొందాలనే కాంక్ష దృఢంగాను, మనస్పూర్తిగాను ఉంటుందో వారికి తప్పక సత్ తత్వా ప్రాప్తి స్థితిని చేర్చుటకు సాధనములు తప్పక లభిస్తాయి. 'మనసుంటే మార్గముంటుంది'

సాంసారిక జీవితమున క్లేశములు, వ్యాకులములతో కూడినట్టి దుఃఖస్థితియందున్నను దృఢసంకల్పము, శ్రద్ధ మరియు విశ్వాసములతో దైవముపైపు దృష్టి మరల్చినచో ఆధ్యాత్మిక రంగమున నీవు విజయము గడించగలవని నమ్మకముగా చెప్పుచున్నాను.

WILL POWER DEVELOPMENT

" ఒక వ్యక్తి యొక్క సంకల్ప శక్తిని ఏ సాధన లేక ధ్యానము లేకుండా ఏ విధంగా ధృడ పరచుకోవాలి? జవాబు-ఏమిటంటే: ఏదైనా ఒక పనిని ప్రముఖం గా ప్రధాన మైనదిగా తీసుకుని, మిగతా పనులు రెండవ దానిగా, మూడవ దానిగా తలచడం. అయినా ఈ సమస్య ఇంకా తీరలేదు. వ్యక్తి ఇలా సంభవించేటట్లు ఆరంభించడం, మరియు ఆ అలవాటు అభివృద్ధి

అయ్యేటట్లు ప్రభావితం కావటంఎట్లా ఈ ప్రశ్నకు బదులు ఏమనగా వ్యక్తి మొదటగా సంకల్పబలం వృద్ధి చెందాలనే ధృడ నిశ్చయము తీసుకోవాలి. అపుడు అతనీ పనిని చేపట్టాలి. ఫలితము దీనికి ఏమనగా ప్రియ రామచంద్ర పూర్వం సూచించిన కారణ అస్థిత్వపు తత్త్వరీత్యా ఒక ముద్ర అక్కడ ఏర్పడుతుంది. మరియు ఈ దృష్టితో చేసిన పని సహాయకారి అవుతుంది. కారణ దేహములో దాని ముద్ర గీచేది ఎలా అనే అనే ప్రశ్న ఉదయిస్తుంది. సమాధానం దృష్టి యొక్క ఏకాగ్రత. సమస్య ఇంకా తీరలేదు. ఏకాగ్రదృష్టి ఎలా రూపొందుతుంది. ? దీనికి ప్రత్యుత్తరం వ్యక్తి మొదట ఏకాగ్ర దృష్టి ఉన్నదనే భావన స్వీకరించడం. ఇది కల్పనయని పిలవ బడుతుంది. దీనినే ప్రియ రామచంద్ర తరచుగా " గురుదేవులు రూపం పై ధ్యానం చేయడంలో అనుకరించేవాడు/అనుసరించేవాడు. మరియు అది అతని పరిశోధన. కల్పనా విధానము అనేది ఏది జరుగబడాలో అదేభావన ధృడంగా ఉంచుకోవడం మరియు విజయం చేకూర్చుకోవడం; మరియు దానికి వ్యతిరేక భావన స్పృజింపబడరాదు. ఈ సాధన ఏ ప్రాపంచిక పనులలో నైనా ప్రయోగింపవచ్చును. అది సరియైనదైతే! "

WINE DIVINE నిజమైన సత్ తత్వం, దివ్యమృతం

స్వామి వైరాగ్యానంద మా గురువుగారితో పరిచయం ఉంది. స్వామి వైరాగ్యానంద తన శిష్యునితో 'శ్రీరామచంద్రుడు తన గురువుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు అని అన్నారు. స్వామి వైరాగ్యానంద దివ్య శరీరంను విడిచిపెట్టినప్పుడు, అతను తన శక్తిని శ్రీరామచంద్రుడునికి బదిలీ చేసి అతనిలో పూర్తిగా లీనమయ్యారు. నేను నా గురువుకు ప్రాతినిధ్యం వహించే సమయం త్వరలో వస్తుందని నాకు తెలియజేయమని స్వామి తన శిష్యుడిని కోరాడు. శిష్యుడు మళ్ళీ తిరిగి వచ్చి దాని గురించి నాకు అబద్ధం చెప్పాడు, కొంతకాలం తర్వాత అతను మళ్ళీ తన గురువు వద్దకు వెళ్ళాడు. ఇప్పుడు సమయం వచ్చిందని, నాకు చెప్పమని అడిగాడు. ఒక వారం తర్వాత ఆధ్యాత్మిక పరిస్థితి మెరుగు పరడం ప్రారంభించింది నేను సత్ తత్వం యొక్క నిజమైన స్ఫూర్తిని ఆస్వాదించడం ప్రారంభించాను.

"నేను మౌనం; పేయసి మౌనం;

రాత్రి మౌనం; చంద్రుడు మౌనం;

సర్వం పోయింది బ్రహ్మానందానుభూతిలో".

WISDOMజ్ఞానం

ప్రతి జ్ఞాన రేణువుకు అవసరమైన జ్ఞానం కనీసం పది రెట్లు ఎక్కువగా ఉండాలి. అంత జ్ఞానం ఉంటే, లక్ష్యం ఖచ్చితంగా మన దృష్టిలో ఉంటుంది మరియు మనం వాస్తవిక రంగంలోకి వెళ్లడానికి మరింతగా ప్రేరణ పొందుతాము.

అభ్యాసీలు వివేకముతో శిక్షకులు మంచి విషయములను లేదా చేతలను అనుకరించవలెను.

ఒరనుండి తీసిన ఖడ్గం చేసే పని నరకడమే అయినప్పటికి, అందెంతగానో స్తుతించబడింది. ఇప్పుడు అది తనని, తన మిత్రుడిని కాక శత్రువుని మాత్రమే దెబ్బతీయునట్లు ఉపయోగించడానికి తెలివి తేటలు అవసరం.

ఉపన్యాసకుని బోధించిన ఉపన్యాసం అన వ్యక్తిగత అనుభవం ఆధారంగా ఉందా లేదా అతను పుస్తకాల నుండి అరువు తెచ్చుకున్న ఇతరుల అనుభవం ఆధారంగా ఉందా అని ఎవరైనా అతనిని ప్రశ్నిస్తే, అతను 'ఏదైనా కావచ్చు, అది చాలా జ్ఞానం' అని మాత్రమే చెబుతాడు. భౌతిక ప్రపంచం యొక్క తాత్కాలిక స్వభావాన్ని దైవిక అనంత స్వభావాన్ని అంగీకరించడం మాత్రమే జ్ఞానం సూచించేదని కొందరు అనుకుంటారు. (రొట్టె) ఆహారము ఆకలిని తీర్చగలదని బోధించడం ద్వారా మనిషి ఆకలిని తీర్చగలదా? ఖచ్చితంగా కాదు. కానీ ఈ నకిలీ మత నాయకులు తాము ఒక గొప్ప ఉపన్యాసం ఇచ్చామని, తాము నిజమైన జ్ఞానులమని (నిజమైన జ్ఞానం తెలిసినవారు) చాలా గొప్పగా భావిస్తారు. ఇది వేదికపై రాజు పాత్రను పోషించి, ఆ తర్వాత తనను తాను నిజమైన అర్థంలో రాజుగా భావించుకునే వ్యక్తి లాంటిది. నిజమైన రాజు పొందే గౌరవం మరియు ప్రభావాన్ని అతను ఎప్పుడైనా పొందగలడా? ఒక వ్యక్తి తాను కోరుకున్నది ఊహించుకోనివ్వండి, కానీ అది ఎల్లప్పుడూ వాస్తవికతకు దూరంగా ఉంటుంది. వ్యర్థ బోధకుల

నిజమైన విలువ విధానం వారి స్థాయిని ప్రత్యక్షంగా నిర్ధారించడం కష్టం కాదు. అయితే, వారు తమ పాండిత్య జ్ఞానం యొక్క తార్కిక ప్రదర్శన ద్వారా ఇతరులను సంతృప్తి చేయవచ్చు, కానీ ఇప్పటికీ (దిగువన)అంతర్గతంఉన్న వాస్తవికత చాలా అరుదుగా బయటపడకుండా ఉంటుంది. తమను తాము పుస్తకాలకే పరిమితం చేసుకునే అటువంటి మోసగాళ్ల చేతుల్లో ఉన్న వారిపై దేవుడు దయ చూపాలి.

నిజమైన జ్ఞానం అంటే అలాంటి వ్యక్తికి సంబంధించినది కాదు, వారు తాము ఎప్పుడూ ప్రయాణించని మార్గంలో ప్రజలకు బోధించి నడిపిస్తున్నట్లు నటిస్తారు. జీవించడం వారికి ఇబ్బంది కలిగించదు, సహనం వారికి పరాయి పదం, సహనం వారి సాధు ప్రవర్తన నియమావళికి విరుద్ధం. ఇతరుల నుండి వ్యక్తిగత సేవను అంగీకరించడం వారి జన్మహక్కు, అదే విధంగా ఇతరులకు సేవ చేయడం వారి ఉన్నత గౌరవానికి తక్కువ. వారికి దైవిక జ్ఞానం మర్యాద మంచి ప్రవర్తన యొక్క ఈ అత్యంత సాధారణ నియమాలన్నింటికీ పూర్తిగా ప్రత్యేకమైనవి. వారి దృష్టిలో జ్ఞానం అనేది చంచలమైన మనస్సు గల వ్యక్తుల కోసం ఉద్దేశించిన విద్యా ప్రవాహం మాత్రమే, దానిని వారి వైపు మళ్లించడం వారి ఏకైక పని.

వారి సాధు వ్యక్తిత్వం యొక్క గొప్పతనం అంతా ఇదే. అభ్యాసి మనస్సులోని నిజమైన జ్ఞానం యొక్క వివిధ స్థితులను మేల్కొల్పడం వారి ఆందోళన కాదు. గ్రంథిల (ముడులు) రహస్యాలను అర్థం చేసుకోవడం లేదా లయవస్థ (విలీనం) పొందడం జ్ఞానోదయం యొక్క వివిధ స్థితులను విప్పడం నైపుణ్యం సాధించడం వారి భావనకు మించినది. వారికి దాని గురించి ఏమీ తెలియదు, ఎవరి నుండి అయినా నేర్చుకోవడానికి మరియు ఈ విషయంలో అతని మార్గదర్శకత్వాన్ని అంగీకరించడానికి వారు దిగజారరు. ఈ వ్యర్థం అహంకారం ఆత్మను పూర్తిగా నాశనం చేశాయి బాహ్య రూపం ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నప్పటికీ నిజమైన యోగ్యత పోతుంది. ప్రతిదీ నిజస్థితిని తీసుకుంది.

యోగం యొక్క ప్రాముఖ్యత కోల్పోయింది , చిలుకలాంటి పారాయణాలు మాత్రమే ప్రయోజనం కోసం అవసరమని భావించారు. ఇది పరిపూర్ణతకు అత్యున్నత చిహ్నంగా అంతటా

బోధించబడటం ప్రారంభమైంది. అందువల్ల, వారు వాస్తవికతకు అంధులుగా ఉండటమే కాకుండా, వారి బాహ్య అభ్యాసాల ద్వారా, బాహ్య మార్గాల్లో కూడా దానిని అనుకరించలేకపోయారు. దీనికి విరుద్ధంగా, ప్రతికూల ఆలోచనలు వారి మనస్సులలో స్థిరపడటం ప్రారంభించాయి వారు ఇతరులకు అదే బోధించడం ప్రారంభించారు. భక్తి (శక్తి) వైపు తిరిగితే వారు మానవ లక్షణాలను సరదాగా ప్రదర్శించడం ప్రారంభించారు , వారు జ్ఞానం (జ్ఞానం) వైపు మొగ్గు చూపితే వారి దురాశ దాని నిజమైన రంగుల్లో బయటపడింది. తమ వస్త్రంలో తడిసిన దానిని మాత్రమే వారు పిండారు. సంక్షిప్తంగా, ఆ గురువులలో ఉన్న లోపాలను ప్రజలు వారసత్వంగా పొందారు.

ఒక మనిషికి అపారమైన సంపద వచ్చి దాని గురించి గర్వంగా ఉందనుకుందాం. అది ఎవరికీ హాని కలిగించదు కాబట్టి అతను ఎటువంటి పాపం చేయడు. దాని ఫలితంగా మనిషి జ్ఞానం మొద్దుబారిపోతుంది.

WISH కోరిక

శాంతి మరియు సౌకర్యాల కోసం దేవుడు వారి కోరికలను అంగీకరించాలని ప్రజలు ఆశిస్తున్నారు. దేవుడు అలా చేయకపోతే, వారు తమ పట్ల అనర్హమైన నిర్లక్ష్యం చేశారని నిందించడం ప్రారంభిస్తారు మరియు అతనిని పూర్తిగా విస్మరించడం ప్రారంభిస్తారు. ఫలితంగా వారు ఎప్పుడూ అసంతృప్తి మరియు నిరుత్సాహాన్ని ఎదుర్కొంటారు, వారికి మనశ్శాంతి ప్రశ్నార్థకం కాదు. కానీ ఈ పరిస్థితి కొన్నిసార్లు వారి ఆలోచనలను భగవంతుని వైపు మళ్లించడానికి ఒక ఆధారాన్ని ఏర్పరుస్తుంది, కొన్ని సందర్భాల్లో వారి మనస్సులో దేవునిపై విశ్వాసాన్ని సృష్టిస్తుంది.

అభ్యసిలు నా జీవితంలో 17వ వృత్తంలో చేరిపోయారనే సంతోషకరమైన వార్తను నాకు అందించాలని కోరుకుంటున్నాను. అయితే ఇదంతా దేవుడి చేతిలోనే ఉంది. ఏ ఆరాధన, ఏ అభ్యాసం, ఇంతకు మించిన సహాయం చేయలేవు. ఇంతవరకు తన దృక్పథాన్ని

భద్రపరచుకున్న గురువు సంకల్పం మాత్రమే ఈ ప్రయాణంలో కొనసాగడానికి సహాయపడుతుంది.

నేను ఉద్యోగం నుండి పదవీ విరమణ చేసాను మరియు ఇప్పుడు నేను భగవంతుని యొక్క సేవకునిగా ఉన్నాను, అతని సేవ మాత్రమే నిజంగా చెల్లించబడుతుంది మరియు ప్రతిఫలదాయకం. మీరందరూ ఆయనతో ప్రేమ సంబంధాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను. మీరు కూడా అదే కోరుకుంటున్నారు ఇది చాలా మంచిది. దురదృష్టవశాత్తు ఈ కోరిక అసలు మూలంతో చేరడానికి ఎప్పుడైనా విడిపోతే, ప్రతి కోరికకు ముగింపు దానివల్ల జరుగుతుంది.

ఈ సంబంధాన్ని మరింత అభివృద్ధి చేయాలి , అభ్యాసాలన్నీ ఆ లక్ష్యం కోసం మాత్రమే ఉద్దేశించబడ్డాయి. మన కోరికలు ఈ మర్త్య (దివ్య) ప్రపంచం వైపు మళ్లినప్పుడు, అవి వినాశనం అవుతాయి. వాటి ప్రవాహాన్ని దైవ (ఆధ్యాత్మిక) ప్రపంచం వైపు మళ్లించినప్పుడు అవి మనల్ని ఉత్తేజపరుస్తాయి. కానీ కన్నీటి కన్నుల ముత్యాలతో పొదిగిన నా హృదయ రత్నాల హారాన్ని మీకు అందచేయాలని అనుకుంటున్నాను. ఇది మీలో ఒక తుఫానును సృష్టిస్తుంది, తద్వారా నది నీరు ఏదో ఒక రోజు సముద్రంలోకి తిరిగి వస్తాయి.

WONDER అద్భుతం

తత్వశాస్త్రం 'అద్భుతం' నుండి ప్రారంభం అయిందని నా అభిప్రాయం. మన సాధనా విధానంలో, అభ్యాసంలో అద్భుత అనుభూతిని సృష్టించే దశ వస్తుంది. నేను ఆ స్థితిలో కొన్ని సంవత్సరాలు ఉండిపోయాను. ఈ కొత్త ఆధ్యాత్మిక నాలో రావడంతో నా ఆధ్యాత్మికత పూర్తిగా కొత్త మలుపు తిరిగింది

WORKSHOP కర్మాగారం

ప్రపంచం భగవంతుని సజీవ బింబం. దాని అంతటా ఆయన శక్తి పనిచేస్తోంది. సువిశాలమైన ప్రకృతి కర్మాగారం దాని కార్య నిర్వహణకు అవసరమయ్యే సామాగ్రితో

అమర్చబడి ఉంది. కేంద్రంనుండి శక్తి ప్రవహిస్తూ ఆ యంత్రాలను చలనంలో ఉంచుతుంది. ఒక్కొక్క విధమైన పనికి ఒక్కొక్క ప్రత్యేక యంత్ర విభాగం ఉంది. శక్తి తిరుగుతూనే ఉంటుంది. కాని వాటి ఉద్దేశం, పరమార్థాల గురించి, సంభవిస్తున్న సంఘటనల గురించి దానికి ఎటువంటి ఎరుక ఉండక చివరకు మాత్రం నిర్దేశించబడిన ఫలితాలను యధావిధిగా యిస్తుంది. బాహ్యకారణాల వలన కాని, దాని యంత్ర భాగాలు సక్రమంగా పని చేయక పోవడం ఫలితంగా కాని సంభవించే ఎట్టి ప్రమాదాన్ని, అవరోధాన్ని, విపత్తులను అది అలక్ష్యం చేయదు. అందువలన యంత్రాంగం సమర్థవంతంగా పని చేయుటకు, ఏదీకూడ వదులుగాను, లోపభూయిష్టంగాను ఉండకుండ అన్ని భాగాలు సక్రమంగా ఉండటం అవసరం. దీనికై మేస్త్రీలుగాను, పర్యవేక్షకులుగాను, అధికారులు గాను, పనిచేయుటకు క్రింది స్థాయి కార్య నిర్వాహకులు ఉన్నారు. యంత్రాంగంలోని వివిధ భాగాల పనులను సరిగ క్రమపరచి, సమన్వయం చేయడం వారి విధి. (ఈ అధికారులు ఎవరై ఉండవచ్చు? వారు దేవుళ్ళు, దేవతలు అని అనుకోవచ్చు. కాని నిశ్చయంగా వారు కాదు. వాస్తవానికి యంత్రంలోని వివిధ భాగాల వలే దేవుళ్ళు, దేవతలు ప్రకృతి యొక్క వివిధ శక్తులు. దేని ప్రసక్తి లేకుండ, వారు తమకు నియమించబడిన కార్యాన్ని యధా విధిగా నిర్వహిస్తూ ఉంటారు.)

WORLD IS UNREAL ప్రపంచం స్వప్నం (అవాస్తవం)

ఈ ప్రపంచం ఒక స్వప్నం లాంటి మిథ్య అని అంటారు. ప్రపంచం గురించి ఆవిధంగ భావించాలని పండితులైన గురువులు ప్రజలకు బోధిస్తారు. కాని స్వప్నావస్థలో ఉన్నంత కాలం ఎవ్వరు కూడ స్వప్నాన్ని మిథ్య అని ఎన్నడు అనుకోరు. అదేవిధంగా, మనం యీ

మిథ్యాప్రపంచంలో ఉన్నంత కాలం అది మనకు ఎన్నడు మిథ్యగా కనబడదు. మనం మేల్కొన్నప్పుడు కాని, ఆ స్వప్నం అంతమైనప్పుడు కాని మాత్రమే స్వప్నం అసత్యంగా కనపడుతుంది. మనం అదేవిధంగ మనం భౌతిక ప్రజ్ఞాస్థితికి అతీతంగా వెళ్ళినపుడు మాత్రమే యీ ప్రపంచం మిథ్యగా కనపడుతుంది. కాని కేవలం “ఈ జగత్తు మిథ్య, ప్రతీదీ మాయ, భ్రమ" అని అనుకొనడం వలన గాని, ఊహించడం వలన కాని, నిరంతరం వల్లె వేయడం వలన కాని

దీనిని పొందడం ఎన్నటికీ సాధ్యం కాదు. ఆ స్థితి పెంపొందాలంటే సరైన సాధనా విధానం అవసరం.

WORLD PEACE ప్రపంచ శాంతి

ప్రపంచ శాంతి అవసరం యీనాడు సర్వత్ర గుర్తించబడుతోంది. అధికారంలో ఉన్న వారు దాన్ని సాధించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. కాని ఆ ఉద్దేశానికై అనుసరించే విధానాలు యింతవరకు సత్ఫలితాలను యిస్తున్న సూచన కనబడడం లేదు. ప్రపంచ శాంతికి చేసే ప్రయత్నాలు ఎక్కువ ఫలప్రదమైనట్లు కానరావడం లేదు. కారణం ఏమిటంటే అవి కేవలం బాహ్యపరమైనవై, సమస్య యొక్క అంచులను మాత్రమే స్పృశిస్తున్నాయి. వాస్తవానికి వ్యక్తిగత మనస్సు యొక్క అంతరిక స్థితిని పరిశీలిస్తే కాని ప్రపంచ శాంతి ఎన్నటికి సాధ్యం కాదు. ప్రపంచ శాంతికి వ్యక్తిగత శాంతితో సూటిగ సంబంధం ఉంది. అందుకు వ్యక్తిగత మనస్సును కావలసిన స్థాయికి తీసుకొని రావలసి వుంది. వ్యక్తిగత మనస్సును సుస్థిర విరామ ప్రశాంత పరిస్థితికి తీసుకొని వచ్చినట్లయితే, ప్రపంచంలో ప్రతి వస్తువు అతడికి అదేరకంగా కనబడుతుంది. అందువలన ప్రతివ్యక్తిలోను శాంతి, సంతృప్తిస్థితిని పెంపొందించడానికి పద్ధతులను తెలుసుకోవడం ముఖ్యావసరం. ఈ విధంగ ప్రపంచశాంతిని పొందడానికి మనం చేయవలసినదంతా కూడా ప్రజల ఒక్కొక్కరి మనఃప్రవృత్తులను రూపొందించడం. అనగా మితత్వస్థితిని ప్రవేశపెట్టడానికి, మనస్సును సరైనవిధంగ క్రమబద్ధం కావించాలి. ప్రపంచంలో శాంతిని తీసుకు వచ్చే మార్గం యిదొక్కటే. కావున మనందరం వ్యక్తిగతంగా మనశ్శాంతిని పెంపొందించుకోడం అత్యవసరం. కాని అది ప్రత్యేకంగా ఆధ్యాత్మికత పరిధికి సంబంధించినది. కావున అందుకు ఆధ్యాత్మిక పద్ధతులనే అనుసరించడం అవసరం అవుతుంది.

WORLD TEACHERS జగద్గురువులు

ఉన్నత భావాలను ఉపదేశిస్తున్నప్పటికి ఆంతరంగికంగ అధికులము, గొప్పవారము అనే గర్వంతో మత్తెక్కిన వారై దివ్యజ్ఞానాన్ని బోధించే జగద్గురువులు వుంటారు. వారివలె

కనబడుటకు అన్ని విధాల ప్రయత్నించు మహాత్ములను, సాధువులను నీవు తరుచు చూస్తూ ఉంటావు. వారి అసలు యోగ్యతను తెలిసికొనుటకు హృదయాలలోకి నీవు ఒక్కసారి చూసినప్పుడు వారిని గురించి నీకెటువంటి అభిప్రాయం ఏర్పడుతుంది? వారియందు గౌరవ భావాన్ని కలిగించేది ఏదీ నీకు కనబడదనడం నిశ్చయం. హిందీ పదం "మాన్" (స్వాతిశయము) తిరగబడినప్పుడు "నామ్" (నామము) అవుతుంది. దానితో వారి భౌతిక రూపం తక్షణమే దృష్టికి వస్తుంది. ఆ విధంగ వారు భౌతిక రూపానికే బద్ధులై ఉండి దానివలన మరింత వ్యామోహాలను, బంధాలను వారికి వారే సృష్టించుకున్నారు.

WORRIES చింతలు, క్లేశాలు

ప్రపంచంలో దుఃఖాలు లేనివారు ఎవ్వరు లేరు. వాస్తవానికి క్లేశాలుండడమే మనిషి ఉనికికి అసలైన నిదర్శనం. నిజానికి ఆదిలో మానవుని ఉనికిలోకి తీసుకు వచ్చిన అసమత్వ క్రియ ఫలితంగానే క్లేశములు వచ్చాయి. ఇది వ్యాకోచ సంకోచాలను కలుగజేసే ప్రకృతి శక్తుల పరస్పర చర్యలు. దాని ఫలితంగా ఆవరణలు ఏర్పడడం ప్రారంభమైంది. ఇప్పుడు మనిషి తన దృష్టి నంతటిని వాటిపై నిలిపి వుంచి, అందు మూలంగ వాటి ప్రభావం తగ్గుతుందని భావిస్తే అది యించుమించు అసాధ్యం. ఈ అన్వేషణలో యీ ఒక్క జీవితం మాట అటుంచి, యుగాలు పర్యంతం గడిచిపోతాయి. అంతేగాక తన స్వయంకృతముల వలన మరీ ఎక్కువ చిక్కుల్ని కల్పించుకుంటూ వెడతాడు. ప్రకృతి మనకు అనుగ్రహించిన శక్తులను దుర్వినియోగం చేయడం అంటే నిజానికి అదే. శక్తుల వ్యాకోచ సంకోచాల వలన ఏర్పడిన పరిమితులను పూర్తిగా తొలగించడంలో మనం నిమగ్నమైతే మన ఉద్దేశం సక్రమంగ నెరవేరుతుంది. అందువలన ప్రకృతి శక్తులు మనిషిలో చేతనత్వాన్ని ఎక్కడనుండి అధికం చేయడం ప్రారంభిస్తాయో ఆ స్థాయినుండి మనం మొదలెట్టడం అవసరం. ప్రజలు దీన్ని చేయడానికి పూనుకోకుండా వుండడానికి కారణం వారు దానికే విధమైన ప్రాముఖ్యాన్ని యివ్వక పోవడమే. ఎందుచేతనంటే, స్పష్టమైన లక్ష్యం కాని, ఉద్దేశం కాని వారి దృష్టిలో లేదు. విలుకాడు తాను కొట్టవలసిన వస్తువుపై తన దృష్టిని తీక్షణంగ నిలిపితే కాని అతడు ఆ లక్ష్యాన్ని కొట్టడం ఎన్నటికి సాధ్యం కాదు.

WRONG HABITS దురభ్యాసాలు

ప్రజలు తమ దురభ్యాసాలను అధిగమించడానికి ప్రయత్నించరు. ఎందువలనంటే వారు అప్పుడు ప్రయాసకు లేదా స్వల్ప అసౌకర్యానికి లోనుకావలసి వస్తుంది. అది అలాగే ఉన్నప్పటికి ఫరవాలేదు. కాని లక్ష్యప్రాప్తికై వారు సరైన మార్గాన్ని అనుసరిస్తూ దానికై తీవ్ర ఆకాంక్షచే ప్రేరేపించబడినట్లయితే యీ విషయాలు ఏవీ వారి మార్గానికి అవరోధాలుగా నిలువకుండ ఎండుటాకుల వలె రాలిపోతాయి.

WRONG MAKING చెడు పనులు

ప్రపంచ విషయములతో మనమెప్పుడును తీరికలేక యుందుము. మనమేమియు చేయకున్నచో, తీరిక సమయములో మన భావములకు రెక్కలున్నట్లు అనిపించును. మనమెల్లప్పుడు నియమరహితమై, గందరగోళములో నుందుము. మన వ్యక్తిగత మనస్సు అట్టి స్వభావమున కలవాటు పడినది. మనమావిధముగ అంతయు తలక్రిందులు చేసితిమి. మన పనులు, ఆలోచనలు చెడు ప్రవర్తనలో ఎక్కువ బాధ్యత వహించును. వివిధ ఆలోచనలతో సంబంధము పెట్టుకొన్నచో మన తీవ్ర అనుభవముల మీద ఇంద్రియముల మీద వాని భావముద్ర పడును. ఇంద్రియములన్నియు పాడై, చెడుత్రోవ పట్టును. అది చాలా కాలము కొనసాగగనే వానిని మరింత చెడగొట్టుదుము. ఆ విధముగ ఇంద్రియాదుల పైబడిన మచ్చలు, వానిని విజ్ఞాన వివేకములు లేని రాళ్లవలె ఘనీభవింప చేయును.

ఆత్మకు నిస్సందేహముగా నట్టి మార్పుండదు. కాని ఆటంకములు, సంస్కారములు మొదలగు వానిచే, పట్టుపురుగు చుట్టు గూడేర్పడినట్లు ఆత్మ కప్పబడి యుండును. అప్పుడేమి సంభవించును? ఆత్మపైపు తొంగికూడ చూడలేము. ఇక దానిని తెలిసికొనుటయెట్లు? క్రూర భావముల, వ్యవహారముల ఫలితముగ మనము వివేకమును, సరియైన జ్ఞానమును చెడగొట్టుకొందుము. ఈ స్థాల్యస్థితిని, పైన చెప్పిన రీతిగా, చేరుకొన్నవారు రాజయోగపద్ధతి సంగీకరించుటకు యిష్టపడరు. అందుచేతనే కొందరు ప్రజలు మనము చెప్పినదానిని వినిపించుకొనరు.

ఆధ్యాత్మిక అవసరాలకు అనుగుణంగా మానవాళి మేల్కొనే సమయమాసన్నమైంది. సృష్టి ప్రవాహవేగం మానవునిలో బాహ్య లక్షణాలను ఏర్పరచింది. ఆ కారణంగానే, కాలం గడిచేకొలది మానవుడు అనేక ప్రపంచాలను తనకుతానుగా సృష్టించుకున్నాడు. ఫలితంగా అతడు సంక్లిష్టుడుగా తయారైనాడు. అతనిలోని ప్రస్తుత అపరిపక్వ మానసిక స్థితికి అతని చర్యలే కారణం.

WRONG METHODS తప్పు పద్ధతులు

దురదృష్టవశాన్న ఏదీ సాధించకుండానే ప్రపంచంలోకి గురువులుగ వచ్చి యితరులు అనుసరించడానికి పద్ధతులను సాధనలను చెప్పేటటువంటి వారు యీనాడున్నారు. వీరిలో హిందూ సమాజంలో ఉన్నతవర్గంగ పేర్కొనబడే దానికి చెందినవారు కూడ ఉన్నారు. నా వ్యక్తిగతానుభవాన్ని బట్టి వారిలో అనేకుల హృదయాలలో పాషాణం వంటి ఘనత్వం దృఢంగా పాతుకొనిపోయి ఉండడాన్ని నేను గమనించాను. వారు సాధారణంగా విగ్రహాలు, ప్రతిమల ఆరాధనకు గట్టిగా అంటిపెట్టుకుని ఉన్నవారు. కొన్ని సందర్భాలలో వారి హృదయాలలో విచిత్రమైన ముడుతలను, గీతలను నేను కనుగొన్నాను. ఎక్కువగా అవి ధ్యానానికి, ఏకాగ్రతకు అవలంబించిన తప్పుడు పద్ధతుల ఫలితంగా ఏర్పడ్డాయి. ధ్యానానికి అత్యంత యోగ్యమైన బిందువులు ఏమిటన దివ్యధార ఎక్కడనుండి ఊర్ధ్వముఖంగాను లేక అధోముఖంగాను ప్రవహిస్తుందో అవి మాత్రమే. అవి హృదయం లేక త్రికుటి (కనుబొమల మధ్య కేంద్రము) మాత్రమే. నాభి బిందువుపై ధ్యానము చక్కిలిగింత భావాన్ని కలిగించి చివరకు మనస్సును ఉద్రేకపరచి, కామోద్రేకాలను మరింత శక్తివంతము కావించడం తప్ప దానికి ఆధ్యాత్మికంగ ఎటువంటి ప్రయోజనం లేదు.

YAJNAS యజ్ఞములు

మన మహాత్ములు, సన్యాసులు భారతదేశపు ఆర్థిక స్థితిని గురించి పట్టించుకోకుండ ఎన్నో డబ్బాల నేతిని హోమంలో పోసి ఆహుతి చేస్తారు. ఎడతెరిపి లేకుండ ఇరవైనాలుగు గంటలూ రెండు, మూడు నెలలపాటు వారు అగ్నికి కానుకలను ఆహుతి చేస్తారు. ఏ

మహాత్ముడైనా సరే తనను తాను ఉద్ధరించుకోవాలనుకున్నప్పుడు భారతదేశపు సంపదను హోమంలో దగ్ధం చేయడంతో ప్రారంభిస్తాడు. ప్రతి సంవత్సరం అటువంటి వార్తలను మనం వింటూనే ఉంటాం. దక్షిణ భారతంలో పరిస్థితిని గురించి నాకు తెలియదు. బహుశః అక్కడ కూడ వారు ఆవిధంగా చేస్తారేమో. ఆవిధంగా చేయని వారు ప్రజలను కుండలిని అనే ఎండమావిలోకి ఆకర్షిస్తారు. ఇంత చేసినప్పటికి మన మహాత్ములలో ఒక్కరుకూడ కనీసం ఒక్క వ్యక్తి హృదయంలోనైనా యింతవరకు ఆధ్యాత్మిక జ్వాలను రగల్చక పోగా వారి బిడ్డలకు ఉపయోగపడి, హృదయం, మెదడు సక్రమంగా పెరగడానికి దోహదం చేసే నేతిని మాత్రం అతి ఎక్కువగా దగ్ధం చేసారు. ప్రాణాన్ని ఆహుతి యివ్వడం ద్వారా మన సంస్థ కనీసం ఒక్క వ్యక్తిలోనైనా ఆధ్యాత్మిక జ్వాలను రగిలించగలిగితే, అది వేయి యజ్ఞాలకన్న మేలైన పని.

YATRA యాత్ర

ప్రశిక్షకుడు చేయు వేరొక పని యేమనగా వివిధమైన స్థానములకు మరియు కేంద్రములకు యాత్రను ప్రారంభించెదరు. స్వయంకృషివలన యాత్ర చాల కొద్దిమందిలో మాత్రమే సాధ్యపడును.

YEARNING ఆర్తుత

మనమందరము సాక్షాత్కారాన్ని కోరుతాము కాని మనలో కావలసిన తపనలేదు. మనమందరము మన నిజస్థితికి చేరాలనీ, ఈ భూలోకపు, ఆ దివ్యలోకపు జీవితాల అంతరాన్ని పరిశీలించగలగాలని ప్రార్థిస్తున్నాను.

సూక్ష్మ విషయం యేమంటే మన సర్వస్వము ఆయనకు 'నీ శిరస్సును సమర్పించి దైవాన్ని పొందవచ్చునంటే అది మంచి చౌకబేరమే అని నీవు తెలుసుకోవాలి'.

ప్రభువు యొక్క సంకల్పాన్ని ఆనందంతో అంగీకరించబడడాన్ని ప్రాచీన ఋషులు శరణాగతి అని భావించినారు. ఇప్పుడు నేను ఒక ఆదేశమును యిచ్చుచున్నాను. ఆయన

చేరుకోవాలి అనే పవిత్రము, సరళము అయిన 'తపన' వుండవలెను. ఆరంభంలో వాస్తవ తపన లేకపోయిననూ అనుకరింపుము. ఎవరైననూ ఎల్లవేళలా ఒక పిచ్చివానిని అనుకరిస్తే అతడు పిచ్చివాడు కావలసినదే. అదే విధంగా ఒక వ్యక్తి ప్రభువును (పరతత్వము) చేజూచినప్పుడు తుదకు ఆ సత్ తత్త్వం తప్పక కలుగుతుంది. తదాస్తు!

YOGA

ఆత్మస్వరూపుడైన భగవంతుని తెలిసికొనుటకు సాధనముగ మహర్షుల చే ననుసరింపబడిన రాజయోగము ఒక ప్రాచీన శాస్త్రమైయున్నది. రామాయణమునకు చాలకాలము పూర్వమే హిందూదేశములో అది వ్యాపించియున్నది. సూర్యవంశజుడైన దశరథునకు 72 తరములు ముందు జీవించిన ఒకానొక మహర్షిచే రాజయోగము ప్రవేశ పెట్టబడినది. అతడు జీవిత సమస్యలు సులభముగ పరిష్కరింపబడుటకై, స్వాతంత్ర్యము పొందగల సరియైన పద్ధతి నొకదానిని కనిపెట్టుటకై చాల కాలము తీవ్రముగా ఆలోచించెను. అతడు 'కేంద్ర ప్రాంత్రము' (Central Region) లో ఈదులాడుచు ఎక్కువగా 'కేంద్రము' (Centre) నకే సంబంధించి యుండెను. అతని స్థితి, ప్రకృతి ఆదేశానుసారము మార్పు కొరకై కృషి చేయుచున్న ప్రస్తుత వ్యక్తిని బోలియుండెను. ఈ విషయమై తీవ్రముగ చాల కాలమాలోచించి యొక పద్ధతిని కనిపెట్టెను. అది యభివృద్ధి పొంది తుదకు రాజయోగముగ పరిణతినందినది. కేంద్రముతో అతనికి సన్నిహిత సంబంధమేర్పడగనే ప్రపంచ నిజస్వరూపమును, దానికి మూలమైన శక్తి ఉనికిని అతడు కనుగొనెను. కేంద్రాధఃప్రదేశమునుండి కలిగిన ఒకానొక శక్తి యొక్క కదలికయే ప్రస్తుత ప్రపంచావిర్భావమునకు కారణమని యతడు కల్గొనెను. ఆ చైతన్యవంతమైన ఆలోచనయే(సంకల్పమే) 'ఉపాదాన కారణ మనియు 'క్షోభ' యనియు పిలువబడును. చిట్టచివరికి అదియొక్క శక్తి ఫలితమనియు ఆ శక్తి మానవుని చిచ్ఛక్తికి తుల్యమై, దానితో నేకీభవించుననియు అతడొక నిర్ణయమునకు వచ్చెను'. సహజముగ ఆలోచనయే అట్టి ఫలితముల నుత్పత్తి చేయుననియు, దాని శక్తి యనంతమనియు, అతడు ఊహించెను. మనకు నియతమైన చిచ్ఛక్తి నుపయోగించి అతడు

శిక్షణ ప్రారంభించెను. యోగములకు రాజైన రాజయోగమునకు ఆధారమదియే! మనలోగల రాజలక్షణము ఆలోచనయే! అదియే అభివృద్ధిపొంది మన గమ్యస్థానమునకు నడపును. ఆయా కాలములందలి ఋషులు వారివారి స్వానుభవములు పెరిగినకొలది దానినభివృద్ధిపరచుచు వచ్చిరి. చెప్పవలెనన్న ఆలోచనయే చివరకు సత్త్వరూపము దాల్చి అసలు రూపమున ప్రత్యక్షమగును. ఉన్నతస్థితికి చెందిన దివ్యదృష్టిగల వారు దీనినంతను సరిచూచుకొనవచ్చును. ఈ శాస్త్రమునే అనేక పద్ధతులలో బోధింపవచ్చును. కాని మూల సూత్రమన్నిట సమానమే! ఈ శక్తితో భగవంతునితో సన్నిహిత సంబంధమేర్పరచుకొందుము. అప్పుడప్పుడు కాలానుగుణముగ గొప్ప గొప్ప ఋషుల చేత యిది అభివృద్ధి చేయబడినది. యోగతత్వమును విపులముగ చర్చించుచు వ్యాఖ్యానములు వ్రాయబడినవి. వాని సారాంశము మనుష్యుడు తన దృక్పథమునభివృద్ధి పరచుకొనుటయైయున్నది. ఎవడు తన సూక్ష్మత్వమును అభివృద్ధి పరచుకొనునో వానికి విషయముల మాయా స్వరూపములు అవగతమై వాటి నిజస్వరూపము గోచరించును.

ధ్యేయప్రాప్తికి వివిధ పద్ధతులు, సాధనలు కలవని చెప్పగలను. అవి సత్త్వప్రాప్తిమార్గమున కొంతదూరము మిమ్ములను గొనిపోవచ్చును గాని ఎంతవరకన్న విషయమిచ్చట నేను చర్చించదల పెట్టను. దానిని చదవరుల గుణగ్రహణ ప్రావీణ్యతకు, అనుభవ జ్ఞానమునకు వదిలివేతును. కాని, నిర్గుణ నిర్మల రూపము దాల్చి, ప్రకృతితో సమగ్ర సమ్మేళనము కలిగియుండునట్టి అంతిమ గమ్యస్థానము లేదా మానవ సాధ్యమగు మహోన్నతస్థితి యేదియో ఆ స్థితికి కొంపోవునది రాజయోగము, కేవలము రాజయోగము మాత్రమేయని ఘంటాపథముగా చెప్పుదును. ఏ యితర పద్ధతిగాని, సాధనగాని అట్టి ఫలముల నీయజాలదు. కాన, మహోన్నతస్థితిని లక్ష్యముగా నుంచుకొన్నచో ఈ శాస్త్రమును చేపట్టక తప్పదు. ఇందులకు నిజముగా సమర్థుడైన మార్గదర్శకుని సహాయ సముద్ధరణలు అతి ముఖ్యావసరములు. నేటి తీవ్ర సమస్య కూడ అదే. కాని నిజమైన అన్వేషకుడాతని ఎల్లప్పుడూ పొందగలడని నిశ్చయముగా చెప్పుచున్నాను

రాజయోగప్రభావము చూపితిని. మన భవిష్యత్తును నిర్మించగలది అది యొక్కటియే! అది స్వయం సంపూర్ణమైనది. అభ్యాసానుభవములు మాత్రమే దానిని తెలియజేయును. నన్ను గ్రుడ్డిగా నమ్ముమని నేను చెప్పను. కాని దానిని యిప్పటినుండి హృదయ పూర్వకముగా అభ్యాసము చేసి అనుభవముద్వారా తెలిసి కొనుమని ప్రార్థించుచున్నాను. రాజయోగాభ్యాసమునకు ఇంకను యితర పద్ధతులు కూడా కలవు. కాని ఈ పద్ధతి ఎక్కువ తగినట్టిదని నమ్ముడు. ఈ శాస్త్రములో నిపుణుని వెదకికొనుమని నా హృదయపూర్వకముగా పాఠకులకు సలహా యిచ్చుచున్నాను. అట్టి గురువును కనుగొనుట చాలా కష్టము. కానీ అట్టివారు ప్రపంచములో కలరని చెప్పుటలో సందేహము లేదు.

శాశ్వత సత్ తత్త్వ ప్రాప్తికి అనేక సాధనములు, అభ్యాసములు చెప్పబడినాయి. వీనిలో సత్వర విజయాన్ని నమ్మకంగా కలిగించే దానినే మనం ఎన్నుకోవలసి వస్తుంది. అది ఏమిటి అనేది ప్రతి వ్యక్తి తనకు తానుగా నిర్ణయించుకోవాలి. సూచన కోసమై, స్వామి వివేకానందుని వివేచనాత్మక అభిప్రాయాన్ని నేను క్రింద ఉదహరిస్తున్నాను. "మనిషిని అత్యున్నత ఆధ్యాత్మిక స్థాయివరకు విజయవంతంగా తీసుకునిపోగలిగేది కేవలం రాజయోగము మాత్రమే. ప్రాణాహుతిద్వారా తన స్వీయ అంతర శక్తులను ప్రయోగించు సామర్థ్యము కలవాడు తప్ప యితరులు ఎవ్వరు మార్గదర్శకుడు గాను, గురువు గాను ఉండుటకు అర్హుడు కాడు.

సాధకుడు మనస్సు యొక్క నిరంతర క్రియాశీల పోకడలు సద్దుమణగడం కోసమై అత్యంత సూక్ష్మ సాధనలతో పురోగమిస్తాడు. ఇంతే గాక, దీనిని అభ్యసిస్తున్నప్పుడు, అతడు శరీర భావానికి ఎల్లప్పుడు దూరంగా ఉంటాడు. దానికి కారణం అతడు తన దృష్టిని అత్యంత సూక్ష్మమైన దానిపైనే నిలిపివుంచుతాడు.

రాజయోగములో మనము సామాన్యముగా ధ్యానముతో ప్రారంభించెదము. అట్లు చేయుటలో గొప్ప తత్వార్థము గలదు.

ముక్తి స్థితికి ఒకనిని తీసికొని రావాలంటే అందుకు అతడి ఆత్మను అనంతము వైపుకు మరల్చడమే-సహజ మార్గ పద్ధతి. దాని ఫలితంగా అతడు తన జీవితాంతము పురోభివృద్ధి

చెందుతూనే యుండి చివరకు తన గమ్యమగు ముక్తిని పొందుతాడు. అటువంటి అద్భుత ఫలితాలను తీసికొని రావడం ప్రాణాహుతి శక్తిని తన ఆధీనంలో కలిగి ఉన్న యోగ్యుడైన గురువుకు తప్ప మరెవ్వరకు సాధ్యము కాదని, నిశ్చయ విజయాన్ని తప్పక యిచ్చే మార్గము రాజయోగమేనని నేను ఢంకా మ్రోగించి చాటగలను. కాని ముక్తికై మనఃపూర్వకమైన ఆకాంక్షతో ప్రేరేపింపబడిన వారికి, నిజంగా విధిచే నియుక్తులైన అదృష్టవంతులకు మాత్రమే యిది ప్రాప్తిస్తుంది. పతంజలి నిర్దేశించిన విధానంలో వరుస క్రమంలో వచ్చే వివిధ యోగాంగాలు అన్నీ కూడ సహజ మార్గ పద్ధతిన చేసే నిత్య సాధనలో పొందుపరచబడ్డాయి. అభ్యాసి వాటిని ఒక్కొక్కటిగ ప్రత్యేకంగ అభ్యసించనవసరం లేకుండానే పూర్తి చేయబడుతాయి. ప్రాణాహుతి సహాయముద్వారా మాత్రమే అది సాధ్యము. కావున హెచ్చు సంఖ్యలో అభ్యాసీలు వచ్చి దాని వలన లాభాన్ని పొందాలని నేను ఆశిస్తున్నాను.

YOGI యోగి

కేవలం రాచ దుస్తులే ఒక వ్యక్తిని నిజమైన రాజుగా చేయలేవని మనకు తెలుసు. అదేవిధంగా బాహ్యరూపం గాని, దుస్తులు కాని ఒక వ్యక్తిని నిజమైన మహాత్మునిగాను, యోగిగాను చేయలేవు. బాహ్యమైనట్టి శారీరక లక్షణాలు లోపల ఉన్న హృదయాన్ని తెలుపడానికి నిశ్చితమైన సూచనలు కావు. నిజమైన ప్రేమ భావంతో ప్రేరితుడైన వాడు మాత్రమే హృదయమున్న వ్యక్తిని గుర్తించగలడు.

సిద్ధాంతములకు, అభ్యాసములకు చాల భేదము కలదు. రాత్రింబవళ్లు ఒకే విషయమును చెప్పుచున్నచో మీకు క్షణికమైన మానసికాభిరుచి కలుగవచ్చునే తప్ప, దానివల్లనెట్టి ప్రయోజనము లేదు. ఆధ్యాత్మిక రంగములోనికి భక్తి, శ్రద్ధ, విశ్వాసములతో రండు. మూఢాభిప్రాయములను పారద్రోలి అభ్యాసమునకు సిద్ధముకండు. పురాణములు పదేపదే చదివిన ఆధ్యాత్మికతాధికారము కలుగునన్న అపోహలో పడవద్దని కోరుదును. ఆ విధముగ చేసి తత్వవేత్త కావచ్చును. పండితుడు కావచ్చును. కానీ ప్రేమ, భక్తితో కూడిన సరియైన అభ్యాసములేనిచో యోగి మాత్రము కాలేడు. గోధుమను అనేక పర్యాయములను తినినను,

దాని రుచి యిట్టిదని మాటలతో చెప్పలేనట్లు అనుభవ విషయములను మాటలతో చెప్పుట చాల కష్టము.

పైన చెప్పిన దాని నిజస్థితిని తెలిసికొనుటకు ప్రజలు సంసిద్ధులగు శుభోదయము వచ్చుగాక!

YONI యోనులు

నేను 84 లక్షల యోనుల నుండి పుట్టుచున్న ఆనందమును అనుభవించుచున్నాను. అను భావము వలన గత రెండు సంవత్సరములుగా ఏ ఒక్క రోజు నేను బాధను అనుభవించని రోజు లేదుమానసిక భౌతిక బాధలు అనుభ వించుచున్నాను. కలలో కూడా కర్మభోగమును అనుభవించు చున్నాను. ఒకరు బల్లెముతో నన్ను పొడిచెదరు. మరొకరు బాధను కలిగించేదరు మొదలగునవి.

ZAAT విశ్వము

విశ్వమును సమిష్టిగ గ్రహించినప్పుడు ఆత్మ విశ్వవ్యాపి యగుటచే అది మనుజునియందును సర్వవ్యాపియై యున్నది.

ZERO పూజ్యము

గణితశాస్త్ర మంతయు 'పూజ్యము' అనే చక్రము ఆధారముపై నిలిచియున్నది. ఇప్పుడు మనము అనేక అస్తిత్వములుకల ఈ అనంతవిశ్వమునకు అట్టి ఆధారము లేక పూజ్యము ఏదియో, దానిని అన్వేషించవలెను. సూక్ష్మముగా పరిశీలించినచో వృత్తకేంద్రముకూడ మరొక బహుసూక్ష్మ రూపమగు వృత్తమే. అందుచేత దానికికూడ మరింత సూక్ష్మరూపమగు కేంద్రముండి తీరవలెను. ఈ పద్ధతి అనంతముగా సాగిపోవును. వేరే మాటలలో చెప్పవలెనన్న చిన్న వృత్తము ప్రతి యొక్కటియు దానిని ఆవరించిన బాహ్యవృత్తమునకు కేంద్రమగును. హేతువాదముగాని, భావనా పటిమగాని దీనికి మూలమునుగాని, అంతమునుగాని కనుగొన లేకున్నది.

ఇప్పుడొక వ్యక్తి దైవంలో లీనమై ఉండగా మరొక వ్యక్తి ఆ దైవం యొక్క భౌతిక ప్రదర్శనలో లీనమై ఉన్నాడనుకోండి. వారు పొందేదేమిటి? ఒకడు సతత్వాన్ని, మరొకడు దాని అనుకరణను పొందుతాడు. అందుకు దైవాన్ని తప్పుపట్టగలమా? నిశ్చయంగ తప్పు పట్టలేము. రెండు సందర్భాలలోను దైవధార ఒక్కటే. కాని వారు ఒక్కొక్కరు తమ శక్తి సామర్థ్యాలను అనుసరించి దానిలో పాలుపంచుకుంటారు. అందరకు ఒకే ప్రభువైన ఆ దైవంతో సంబంధం కలవాడనై ఉన్నతులు, నిమ్నులు; గొప్ప, చిన్న అనే భావము లేశమాత్రమైన లేకుండ నా సహచరులందరితోను నేను సమానుడినని భావిస్తాను. వాస్తవానికి, మానవ రూపంలో ఉన్న వ్యక్తి మానవతాదృష్టిలో గొప్పవాడుగను, అధికుడుగాను భావింపబడినప్పటికి యదార్థమునకు అతడు అత్యంత అల్పుడే కావచ్చు. అతడు వ్యక్తిగతంగ శూన్యము కంటె ఏమీ ఎక్కువ కానప్పటికి అతడి అల్పత్వమే అతడి గొప్పతనం అవుతుంది. సున్నకు దాని ప్రాముఖ్యం దానికి ఉంది. ఎందువలనంటే దానిని ఏదేని ఒక సంఖ్యకు చేర్చినప్పుడు, అది దాని విలువను పది రెట్లు పెంచుతుంది. భక్తి చివరకు మనలను యింతవరకు తీసికొని వస్తుంది.

****